ఈనాడు అల్లూరి సీతారామరాజు

శుక్రవారం 19 డిసెంబరు 2025

వీరు చూడరు.. వారు ఆగరు!

అక్రమార్కుల చెరలో జడ్పీ ఆస్తులు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో రూ.కోట్ల విలువైన జిల్లా పరిషత్తు స్థలాలు, భూములు ఆక్రమణదారుల చెరలో చిక్కుకున్నాయి. ఉన్న అరకొర ఆస్తుల నుంచి ఆదాయం రావడం లేదు. గత తెదేపా హయాంలో జడ్పీ ఆస్తులను జాయింట్ కలెక్టర్ ప్రత్యేక కమిటీ వేసి పరిక్షించే వారు. వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆస్తులన్నీ ఆక్రమణలకు గురయ్యాయి. జిల్లా విభజన తర్వాత జడ్పీ ఆస్తులను పట్టించుకునే నాథుడే లేకపోవడంతో అన్యాక్రాంతమవుతున్నాయి.

అరకులోయలో నిరుపయోగంగా అతిథి గృహం

ఉమ్మడి విశాఖ జిల్లాలో జడ్పీకి 330 పైగా ఆస్తులున్నాయి. వీటిలో 290 వరకు జడ్పీ ఉన్నత పాఠశాలల స్థలాలే ఉన్నాయి. మిగతా వాటిలో కొన్ని ఖాళీ స్థలాలు, మరికొన్ని అతిథి గృహాలున్నాయి. కొన్నేళ్లుగా జడ్పీ పాలకవర్గం పట్టించుకోకపోవడం.. కోర్టు కేసులు, ఆక్రమణలపై అధికారుల ఉదాసీనత తదితర కారణాలతో ఆక్రమణదారుల హవా సాగుతోంది. విశాఖ మొదలు అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో రూ. వంద కోట్లకుపైగా ఆస్తులు చేజారిపోయాయి. అల్లూరి జిల్లాలోని అతిథి గృహాలన్నీ నిర్వహణ లేక మూలకు చేరాయి.

● అల్లూరి జిల్లాలో అరకు లోయ, పాడేరు, చింతపల్లి తదితర పర్యాటక ప్రాంతాల్లో జడ్పీ అతిథి గృహాలున్నాయి. అప్పట్లో రూ.కోట్లు ఖర్చు చేసి వీటిని నిర్మించారు. నిర్వహణ పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

● అనకాపల్లి పట్టణ పరిధిలో శారదా నదిని అనుకుని దొంగల గెడ్డకు ఇరువైపులా జిల్లా పరిషత్తుకు 10 ఎకరాలకుపైగా భూములున్నాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో స్థానిక నేతలు తమ అనుచరులకు పప్పు బెల్లంలా పంచారు. ప్రస్తుతం 25 సెంట్ల స్థలమే ఉంది. దీన్నీ వశం చేసుకునేందుకు కొంత కాలంగా ఆక్రమణదారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

● అచ్యుతాపురం మండలం దోసూరులో ఉన్నత పాఠశాల స్థలం విషయమై కొన్నేళ్లుగా కోర్టులో కేసు నడుస్తోంది. అనకాపల్లిలో అన్నమయ్య పార్కు స్థలం జిల్లా పరిషత్తుకు సంబంధించినదేనని రెవెన్యూ, జడ్పీ అధికారులు చెబుతున్నారు. దీనికి హద్దులు నిర్ణయించకపోవడంతో క్రమంగా ఆక్రమణలకు గురవుతోంది. ప్రస్తుతం ఈ స్థలం నిరుపయోగంగా ఉంది. అనకాపల్లి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహమూ వినియోగంలో లేదు.

● **చర్యలు తీసుకుంటాం:** జడ్పీ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా పరిషత్తు సమావేశంలో ఆస్తుల సంరక్షణ, అభివృద్ధికి ప్రతిపాదన చేయనున్నాం. ఉమ్మడి జిల్లాలో 12 అతిథిగృహాలున్నాయి. వీటిని ఆధునికీకరించి ఆదాయ వనరులుగా మార్చుకుంటాం.
– నారాయణమూర్తి, జడ్పీ సీఈవో

మోదకొండమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

పాడేరు, న్యూస్‌టుడే: మోదకొండమ్మ అమ్మవారిని అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మనీష్‌కుమార్ నిగమ్ కుటుంబ సభ్యులతో గురువారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబునాయుడు, సభ్యులు హరి, రామకృష్ణ, ప్రసాద్‌నాయుడు, బోనంగి రమణ స్వాగతం పలికారు. అమ్మవారి చిత్రపటం బహూకరించారు.

ఆలయ సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మనీష్‌కుమార్ నిగమ్ కుటుంబసభ్యులు

తూకమిలా.. బియ్యం పంపిణీ ఎలా?

రేషన్ కార్డుదారులకు కోత

అనంతగిరి, న్యూస్‌టుడే

పౌర సరఫరాల శాఖలో పారదర్శకత తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం నూతన విధానాలు అమలు చేస్తోంది. ఇందులో భాగంగానే ఎంఎల్ఎస్ గోదాములను జీసీసీ నుంచి పౌర సరఫరాల శాఖకు అప్పగించింది. కార్డుదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేసి డిపోలను ఆన్‌లైన్ చేసింది. ఈపోస్‌లో వేలిముద్ర వేసిన తర్వాతే బియ్యం సరఫరా చేసేలా చర్యలు చేపట్టింది. ఇంత చేస్తున్నా.. బియ్యం బస్తాల తూకంలో తేడాలొస్తున్నాయి. ఫలితంగా కార్డుదారులందరికీ బియ్యం పంపిణీలో కోత పెట్టాల్సి వస్తోంది.

■ జిల్లాలోని 22 మండలాలలో సుమారు 2.8 లక్షల రేషన్ కార్డుదారులు ఉన్నారు. ఒక్కో మండలానికి 30 నుంచి 40 వరకు రేషన్ డిపోలు ఉన్నాయి. పాడేరు డివిజన్ పరిధిలో 400 వరకు డిపోలున్నాయి. కొన్ని మండలాల్లో ఎంఎల్ఎస్ గోదాములు ఉండగా.. వీటి నుంచే బియ్యం, ఇతర సరకులు డిపోలకు సరఫరా అవుతున్నాయి. బియ్యం, పంచదార వంటివి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో సరఫరా అవుతుండగా, ఇతర సరకులను జీసీసీ సరఫరా చేస్తోంది.

బియ్యం బస్తా బరువు 41.5 కేజీలే ఉన్నట్లు చూపుతున్న ఎలక్ట్రానిక్ కాటా

■ డిపోలకు సరఫరా అచ్చే బియ్యం ఒక్కో బస్తా 50 కేజీల చొప్పున లెక్కించి పంపుతున్నారు. కొందరు డీలర్లు దగ్గరుండి బస్తాలను తూకం వేయించి దిగుమతి చేస్తుండగా, చాలా వరకు డిపోలకు పౌరసరఫరాల సిబ్బంది వాహనాల్లో తరలిస్తున్నారు. బియ్యం బస్తాలను డిపోలో తూకం వేసినప్పుడు బరువు తక్కువగా ఉంటున్నాయని డీలర్లు చెబుతున్నారు. బస్తాల పరంగా లెక్కగట్టి పంపిణీ చేస్తుండగా.. తూకం వేస్తే ఒక్కో బస్తా 42 కేజీలే బరువు ఉంటున్నాయని వాపోతున్నారు. ప్రతి నెలా ఇదే పరిస్థితి ఉంటోందని వారు చెబుతుండగా.. పౌర సరఫరాల శాఖ నుంచి గోదాములకు వచ్చినప్పుడే బస్తాల బరువుల తక్కువ ఉంటోందని గోదాము సిబ్బంది చెబుతున్నారు.

■ **నష్టపోకుండా చర్యలు:** తూకం వేసి బస్తాలు దిగుమతి చేయాలని గతంలోనే ఆదేశించాం. ఎవరికి నష్టం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదు. డిపోల నిర్వాహకులు, కార్డుదారులు నష్టపోకుండా చర్యలు చేపడతాం.
– మోహన్‌బాబు, జిల్లా పౌరసరఫరాల అధికారి

విద్యార్థుల ఉన్నతికి 'నిర్మాణ్'

కలెక్టర్ దినేష్‌కుమార్‌ను అభినందించిన సీఎం

ఈనాడు డిజిటల్, పాడేరు: విద్యార్థుల ఉన్నతే లక్ష్యంగా జిల్లాలో అమలు చేస్తున్న 'సూపర్ 50 ఇన్‌స్పిరేషన్ ఇంజిన్ ఆఫ్ నిర్మాణ్' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. అమరావతిలో గురువారం రెండో రోజు కలెక్టర్ల సదస్సులో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను సీఎం ముందుంచారు. విద్యార్థుల్లో నైపుణ్యం, సామర్థ్యాన్ని పెంచేలా ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. సీఎం స్పందిస్తూ.. ఇలాంటి వినూత్న కార్యక్రమాలను కలెక్టర్లే స్వయంగా పర్యవేక్షించి ముందుకు తీసుకెళ్లాలి. చదువుతోపాటు విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలు, క్రీడలు నేర్పించాలని సూచించారు. సాయంత్రం జరిగిన సమావేశానికి కలెక్టర్ దినేష్‌కుమార్‌తో పాటు ఎస్పీ అమిత్ బర్దార్ హాజరయ్యారు. శాంతిభద్రతల పరిరక్షణ, గంజాయి నిర్మూలన, నేరాల నియంత్రణపై ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి దిశానిర్దేశం చేశారు.

సమావేశంలో కలెక్టర్ దినేష్‌కుమార్

నీటి విడుదల పెంపు

మోతుగూడెం, న్యూస్‌టుడే: డొంకరాయి నుంచి నీటి విడుదలను 3 వేల క్యూసెక్కులకు పెంచినట్లు డ్యాం ఏఈ శివశంకర్ తెలిపారు. జలాశయ నీటిమట్టం 1037 అడుగులు కాగా.. గురువారం మధ్యాహ్నం ఒంటి గంటకు 1036.40 అడుగుల చేరిందన్నారు. 7వ నంబరు గేటు నుంచి 2 వేలు, 6వ గేటు నుంచి వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఏఈ పేర్కొన్నారు.

మీ బడిలో వసతులు ఉన్నాయా?

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే

పాఠశాలకు ప్రహరీ ఉందా. ప్రవేశ ద్వారం బాగుందా. మధ్యాహ్న భోజనం ఎక్కడ వండుతున్నారు. వంటశాల పరిసరాలు శుభ్రంగా ఉన్నాయా అంటూ సదుపాయాలు, సమస్యలపై ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో అడుగుతున్న ప్రశ్నల్లో ఇవి కొన్ని. ఈ సమాచారం ఆధారంగా పాఠశాలలను ఒకటి నుంచి నాలుగు కేటగిరీలు చేస్తారు.

■ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సీఆర్ఎంటీల ద్వారా ప్రత్యేక యాప్‌లో 111 అంశాలకు సంబంధించి సర్వే చేస్తోంది. మండల, జిల్లా పరిషత్తు, ఎయిడెడ్, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో ఈ సర్వే సాగుతోంది. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్ఎంటీలు ఈ వివరాలు సేకరిస్తున్నారు. తమ పరిధిలోని పాఠశాలలను సందర్శించి సమగ్ర వివరాలను యాప్‌లో పొందుపరుస్తున్నారు.

పాఠశాలలో వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది

జిల్లాలో ఇలా..

సర్వే చేస్తున్న పాఠశాలలు	:	2,913
క్లస్టర్లు	:	116
సీఆర్ఎంటీలు	:	108
విద్యార్థులు	:	1,63,576

ఏయే అంశాలంటే..: ■ గ్రీన్ చాక్ బోర్డులు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవసరమైన బల్లలు, కుర్చీలు, వ్యర్థాల నిర్వహణ, బడితోట, ఆర్వో ప్లాంట్ పనితీరు, పాఠశాలల్లో మైదానాలు, ప్రమాదకరంగా ఉన్న గుంతలు, కట్టడాలు, విద్యుత్తు పరికరాలు వంటివి పరిశీలిస్తున్నారు. ■ తరగతి గదుల్లో వెలుతురు, విద్యుత్తు సదుపాయం, సరిపడా ఫ్యాన్లు ఉన్నాయా, స్విచ్ బోర్డులు ఎంత ఎత్తులో ఉన్నాయి? తదితర అంశాలను ఆరా తీస్తున్నారు. ■ పరీక్షల నిర్వహణ, అదనపు తరగతులు, దూర ప్రాంతాల నుంచి వస్తున్న విద్యార్థుల కోసం తీసుకుంటున్న చర్యలను పరిశీలిస్తున్నారు. ■ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు గుర్తించడం, సమస్యలు ఎక్కువగా ఉన్న బడులకు ప్రాధాన్యం కల్పిస్తామని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. 'యాప్‌లో నమోదు చేసిన వివరాలు ప్రభుత్వానికి నివేదించి పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. రంపచోడవరం, చింతూరు, పాడేరులలో సీఆర్ఎంటీలకు ఒక రోజు శిక్షణ ఇచ్చా'మని సమగ్ర శిక్షా సీఎంవో ప్రకాష్ చెప్పారు.

నెలాఖరులోగా పూర్తి: పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న సర్వే జిల్లాలో శరవేగంగా జరుగుతోంది. ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు, సభ్యుల సమక్షంలో వివరాలు ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు. నెలాఖరులోగా పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతాం. – డాక్టర్ స్వామి నాయుడు, ప్రాజెక్టు అధికారి, సమగ్ర శిక్షా

జాఫ్రాతో అభివృద్ధి పథం

■ గిరిజన రైతులకు ప్రోత్సాహం ■ 8,124 మొక్కల పంపిణీ

రంపచోడవరం, న్యూస్‌టుడే

ఏజెన్సీలో గిరిజన రైతులు జాఫ్రా సాగుతో అభివృద్ధి పథంలో పయనించేలా కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. జీడిమామిడి తోటలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారంతా జాఫ్రా సాగుకు ఆసక్తి చూపుతున్నారు. పందిరిమామిడిలోని ఉద్యాన పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సి. వెంగయ్య క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. మారేడుమిల్లి, వై.రామవరం, రంపచోడవరం, రాజవొమ్మంగి మండలాల్లో పలువురు రైతులు సాగుకు శ్రీకారం చుట్టారు. గతంలో ఒక్క మారేడుమిల్లి మండలంలో సాగు చేసేవారు. నాలుగు మండలాలకు చెందిన రైతులు 230 మంది ముందుకు రావడంతో 2023-24లో రెండు వేలు, 2024-25లో ఐదు వేలు, ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు వరకు 8,124 మొక్కలు పంపిణీ చేశారు.

రైతులకు పంపిణీ చేసేందుకు నర్సరీ నుంచి వ్యాన్‌లో పంపిస్తున్న జాఫ్రా మొక్కలు

★ జాఫ్రా గింజలకు మార్కెట్‌లో డిమాండు అధికంగా ఉంది. జీడిమామిడి పిక్కలకు కేజీ రూ.100 నుంచి రూ.120 వరకు ధర ఉంటే.. జాఫ్రా గింజలు కేజీ రూ.500 నుంచి రూ.600 వరకు ధర పలుకుతున్నాయి. నాటిన మూడేళ్ల నుంచి దిగుబడులు ప్రారంభమవుతాయి. ఒక్కో చెట్టు నుంచి మూడు కేజీల వరకు గింజలు వస్తాయి. తుని, కాకినాడలలో మార్కెటింగ్ సదుపాయం ఉంది.

★ రంపచోడవరం మన్యంలో జీడిమామిడి తర్వాత అధికంగా జాఫ్రా సాగవుతోంది. పందిరిమామిడి ఉద్యాన పరిశోధన స్థానంలో ప్రత్యేకంగా నర్సరీ ఏర్పాటు చేశారు. ఇక్కడి నుంచి ఏటా రైతులకు మొక్కలను పంపిణీ చేస్తున్నారు. జీడిమామిడి కంటే అధిక ఆదాయం వస్తుండటంతో సాగు చేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారు. డిమాండుకు సరిపడా అందజేసేందుకు మూడేళ్లుగా నర్సరీ ద్వారా మొక్కల పంపిణీని పెంచుతున్నట్లు సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంగయ్య పేర్కొన్నారు.

చిన్నారులకు సృజన పోటీలు

పెందుర్తి, న్యూస్‌టుడే: యాక్సిస్ బ్యాంకు ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు స్ప్లాష్ పేరిట 2013 నుంచి ఆన్‌లైన్ సృజన పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది చేపడుతున్న పోటీల్లో పాల్గొనాలని ఆ సంస్థ ఆహ్వానం పలుకుతోంది.

పోటీ కేటగిరీలు:

➤ కళకు సంబంధించి - చిత్రలేఖనం, రేఖాచిత్రం, డిజిటల్ ఆర్ట్

➤ సాహిత్య విభాగంలో - వ్యాసరచన, పద్యాలు, సృజనాత్మక సాహిత్యం

➤ క్రాఫ్ట్‌లో - హస్తకళలు, శిల్పం, వినూత్న ఆకృతులు

థీమ్ ఇదే..

» 7-10 ఏళ్లలోపు పిల్లలకు - 'నా కలల జీవితంలో ఒక రోజు'

» 11-14 ఏళ్లలోపు పిల్లలకు - 'నేను కలగన్న భవిష్యత్తు' అనే అంశాలకు సంబంధించి అభ్యర్థులు ఆయా కేటగిరీల్లో నమూనాలను పంపవచ్చు.

బహుమతులు ఇలా..:

★ విజేతలకు దుబాయ్‌లో జరిగే వర్క్‌షాప్‌లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. ★ రూ.10లక్షల వరకు ఉపకార వేతనాలు, జాతీయ స్థాయి గుర్తింపు, ధ్రువపత్రాలు అందిస్తారు.

నమోదు ఇలా..:

www.axisbanksplash.in వెబ్‌సైట్‌లో పాఠశాల వివరాలతో నమోదు చేసుకోవాలి.

★ పోటీ చేయబోయే కేటగిరీని ఎంపిక చేసుకోవాలి.

★ నిబంధనలకు అనుగుణంగా రూపొందించిన నమూనాలను అప్‌లోడ్ చేయాలి.

★ విజేతలను ఆన్‌లైన్‌లో ప్రకటిస్తారు.

★ నమోదుకు చివరి తేదీ: 24-12-2025

శెభాష్.. సుప్రియ..!

ఏఎంసీ వైద్యురాలికి పతకాల పంట

విశాఖపట్నం, న్యూస్‌టుడే: వైద్య విద్యకు సంబంధించి వివిధ పోటీల్లో పాల్గొని, ప్రతిభ చూపుతున్న ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ) న్యూరోసర్జరీ విభాగం పీజీ డాక్టర్ అంకుష్ సుప్రియకు పలు అవార్డులు దక్కాయి. తాజాగా భారత న్యూరాలజికల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇండోర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి, పలువురి ప్రశంసలు అందుకున్నారు.

ఇవీ విజయాలు..!

★ విద్యార్థి దశలో నిర్వహించిన అనేక పోటీల్లో పాల్గొని 9 బంగారు పతకాలు సొంతం చేసుకున్నారు. ★ 2024లో జరిగిన తెలంగాణ న్యూరోసైంటిస్ట్స్ కాన్ఫరెన్స్‌లో, చెన్నైలో జరిగిన జాతీయ సదస్సులో పరిశోధన పత్రాలు సమర్పించి.. మొదటి బహుమతులు గెలుచుకున్నారు. ★ ఈ ఏడాది ఏపీ, తమిళనాడు, దిల్లీలో జరిగిన వైద్య సదస్సుల్లో పరిశోధన పత్రాలు సమర్పించి.. అవార్డులు సాధించారు. వీటితో పాటు ఇతర పురస్కారాలు సొంతం చేసుకున్నానని, భవిష్యత్తులో మరిన్ని కీలక పరిశోధనలు చేస్తానని డాక్టర్ సుప్రియ పేర్కొన్నారు.

కుటుంబ నేపథ్యం..!

▸▸ హైదరాబాద్‌కు చెందిన అంకుష్ సుప్రియ తల్లిదండ్రులు సుధారాణి, సునీల్ ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తున్నారు. ఆమె భర్త డాక్టర్ జీపీ.చక్రవర్తి కేజీహెచ్ న్యూరోసర్జరీ విభాగంలో సహాయ ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్నారు.

▸▸ ఉస్మానియా వైద్య కళాశాలలో ఎంబీబీఎస్, ఎంఎస్ (సర్జరీ) పూర్తి చేసిన సుప్రియ, మూడేళ్ల కిందట ఏఎంసీ న్యూరో సర్జరీ విభాగంలో ఎంసీహెచ్ (ఎన్ఎస్) కోర్సులో చేరారు.

పన్నుల వసూలులో మొదటి స్థానం

సీలేరు, న్యూస్‌టుడే: ఇంటి పన్నుల వసూలులో అల్లూరి సీతారామరాజు జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా పంచాయతీ అధికారి కె.పూర్ణచంద్రశేఖర్ తెలిపారు. సీలేరులో గురువారం మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, పంచాయతీరాజ్ కమిషనర్ చొరవతో పన్నుల వసూలుపై దృష్టిసారించామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.4.16 కోట్లు పన్నుల రూపంలో వసూలు చేసినట్లు చెప్పారు. స్వర్ణ పంచాయతీ యాప్‌లో ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపడుతున్నామని, ఉదయం 7 గంటలకే జడ్పీ సీఈవో, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తూ ఫొటోలను పంచాయతీరాజ్ కమిషనర్‌కు పంపుతున్నట్లు వెల్లడించారు. రోజూ ఉదయం 10 గంటలకు జరిగే వీడియో కాన్ఫరెన్స్‌లో ఆ రోజు ఎంత చెత్త సేకరించింది, తడి, పొడి చెత్త వేరే చేసిన వివరాలను వెల్లడిస్తున్నట్లు పేర్కొన్నారు. వీధి దీపాల ఏర్పాటు, నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, సిబ్బంది సహకారంతో పింఛన్ల పంపిణీలోనూ అగ్రగామిగా నిలుస్తున్నట్లు చెప్పారు. ప్రతి నెలా రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు వర్మీకంపోస్టు విక్రయాలు చేయాలని కమిషనర్ ఆదేశించారన్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో జరగనున్న పెసా మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సర్పంచి దుర్జో, కార్యదర్శి పరుశురాం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీపీవో పూర్ణచంద్రశేఖర్

ప్రయాస లేకుండా పత్రం అందేలా..

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వారు ఏటా జీవన ప్రమాణ పత్రం పొందాలి. వాటి కోసం పింఛనుదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నానా తంటాలు పడేవారు. ఈ ఇక్కట్లకు స్వస్తి పలికేందుకు కేంద్ర ప్రభుత్వం 'జీవన్ ప్రయాణ్ యాప్'ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా సులువుగా ధ్రువపత్రాలు పొందేలా ప్రణాళిక సిద్ధం చేసింది.

మకోసం

ధ్రువపత్రం పొందడం ఇలా.. : యాప్‌లో ఆధార్, చరవాణి నంబర్లు, ఈ మెయిల్ ఐడీ నమోదు చేయగానే పింఛనుదారుల పూర్తి వివరాలు ప్రత్యక్షమవుతాయి. పేరు, పీపీవో సంఖ్య, బ్యాంకు, డిపార్ట్‌మెంట్, పింఛను మంజూరు ఏజెన్సీ వివరాలు పొందుపరచాలి. తర్వాత ఫేస్ స్కాన్ చేస్తే లైవ్ సర్టిఫికెట్ జనరేట్ అనే సందేశం వస్తుంది. గతంలో జీవన పత్రం పొందని వారు వివరాలను కొత్తగా నమోదు చేయాల్సి ఉంటుంది.

★ గిరిజన ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్న వారికి ఈ యాప్‌తో ప్రయాస తగ్గినట్లే. ★ ప్రతి సంవత్సరం డిసెంబర్‌లోగా కేంద్ర ప్రభుత్వ, ఫిబ్రవరిలోగా రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు పత్రాలు సమర్పించాలి. జిల్లా ఖజానా కార్యాలయాల్లో ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసి పింఛనుదారుల పత్రాలు తీసుకుని నమోదు చేసుకుంటారు.

ఇగ్నో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) దూరవిద్య, ఆన్‌లైన్ కోర్సులకు జనవరి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రాంతీయ సీనియర్ సంచాలకులు డాక్టర్ ధర్మారావు తెలిపారు. డిప్లమో, డిగ్రీ, పీజీ కోర్సులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఫీజులు ఆన్‌లైన్ విధానంలోనే చెల్లించాలన్నారు. 2026 విద్యా సంవత్సరానికి శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో ఇగ్నో అధ్యయన కేంద్రాన్ని పునః ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. వివరాలకు ignouadmission.samarth.edu.in వెబ్‌సైట్ చూడవచ్చన్నారు.

వృత్తివిద్యా కోర్సులకు..

దయాల్బాగ్ విద్యా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తివిద్యా కోర్సులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కోర్సుల సమన్వయకర్త దక్షిణామూర్తి తెలిపారు. ఆఫీస్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ (ఏడాది వ్యవధి. విద్యార్హత ఇంటర్), చరవాణి మరమ్మతులు, నిర్వహణ (మూడు నెలల వ్యవధి. విద్యార్హత పదోతరగతి.), టై అండ్ డై (మూడు నెలల వ్యవధి. విద్యార్హత 8వ తరగతి.) కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెలాఖరులోగా దరఖాస్తులు పంపాలన్నారు. వివరాలకు 99633 40611 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

అడుగుకో గుంత.. ఎన్నాళ్లీ చింత?

పాడేరు- పెదబయలు ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనాదారులు నానా అవస్థలు పడుతున్నారు. పెదబయలు మండలం మంగబంద సమీపంలో కల్వర్టు వద్ద సుమారు రెండు అడుగుల లోతులో గుంత పడింది. ఈ ప్రధాన రహదారిలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి రహదారిని బాగు చేయాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, పెదబయలు గ్రామీణం

కానిస్టేబుల్ బాబూరావుకు ఘన స్వాగతం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: కానిస్టేబుల్ ఉద్యోగం సాధించడంతోపాటు గ్రామానికి రహదారి మంజూరు చేయించిన లకే బాబూరావుకు గురువారం ఘనస్వాగతం లభించింది. ఎలుగురాతిబండ గ్రామానికి రహదారి మంజూరు చేయాలని సీఎం చంద్రబాబును కోరగా.. ఆయన ఆదేశాలతో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రూ.3.9 కోట్లు మంజూరు చేశారు. స్వగ్రామానికి చేరుకున్న బాబూరావుకు గ్రామస్థులు, తల్లిదండ్రులు ఘనస్వాగతం పలికారు. వారంతా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలతో అభిషేకం చేశారు. దేవరాపల్లి సర్పంచి బుజ్జిబాబు, కూటమి నాయకులు శేఖర్, రీమల్ పాల్, రాము, రాంబాబు, మహేష్, ఆదివాసీ పార్టీ అధ్యక్షుడు రాజుబాబు, రామచంద్రుడు పాల్గొన్నారు.

సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న బాబూరావు, గ్రామస్థులు

తగ్గని గోదావరి

దేవీపట్నం, న్యూస్‌టుడే: గండి పోశమ్మ ఆలయం వద్ద గోదావరి ఉద్ధృతి కొనసాగుతోంది. గురువారం సాయంత్రానికి ఆలయం పూర్తిగా నీటమునిగింది. మైదాన ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులు కొండపై నుంచే అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయం నుంచి రెండు బోట్లలో సందర్శకులు పాపికొండల విహారయాత్రకు వెళ్లారని కంట్రోల్ రూం అధికారులు తెలిపారు. వరద పెరిగిన నేపథ్యంలో కొండమొదలు, వాడపల్లి, తాళ్లూరు పరిసర ప్రాంతాల్లో ఇసుక తెన్నెలు నీట మునిగాయి.

పెదవలస బీట్ అధికారిపై ప్రత్యేక దర్యాప్తు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సిగినాపల్లి అటవీ ప్రాంతంలోని రంగురాళ్ల క్వారీ వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని డీఎఫ్‌వో నరసింహరావు చెప్పారు. రంగురాళ్ల తవ్వకాల వ్యవహారంలో పెదవలస బీట్ అధికారిపై ప్రత్యేక దర్యాప్తు కొనసాగుతోందన్నారు. చింతపల్లి అటవీ శాఖ డివిజనల్ కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ.. రంగురాళ్ల క్వారీ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన కొంత మంది వ్యక్తులు బేస్‌క్యాంపు సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ తవ్వకాలకు యత్నిస్తున్నారన్నారు. అటవీశాఖ సిబ్బందిని రంగంలోకి దించి తవ్వకాల ప్రయత్నాలు అడ్డుకున్నామన్నారు. దీనికి బాధ్యులను గుర్తించి కేసులు నమోదు చేశామన్నారు. తొమ్మిది నెలలుగా క్వారీ వద్ద నిరంతర నిఘా, బందోబస్తు కొనసాగుతుందని పేర్కొన్నారు. బేస్‌క్యాంపు, 24 గంటల గస్తీ ఏర్పాటు చేశామన్నారు. సిగినాపల్లి అటవీ ప్రాంతం చుట్టుపక్కల 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, ఎవరైనా నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సిగినాపల్లి అటవీ ప్రాంతంలో అటవీశాఖ అధికారులు మూసివేసిన రంగురాళ్ల క్వారీ

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

ఈపీడీసీఎల్‌కు వాజ్‌పేయీ జాతీయ అవార్డు

సీఎండీకి అవార్డును అందజేస్తున్న వాసు

విశాఖ పట్నం, న్యూస్‌టుడే: గిరిజనుల ఆవాసాలకు విద్యుత్తు అందించడంలో విశేష కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ(ఏపీఈపీడీసీఎల్) ప్రతిష్ఠాత్మక భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయీ జాతీయ అవార్డు లభించింది. 'ఎంపవరింగ్ గ్రోత్, ప్రిజర్వింగ్ రూట్స్- ది పీఆర్ విజన్ ఫర్ 2047' అనే నినాదంతో ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన 47వ పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా(పీఆర్ఎస్ఐ)-2025 సదస్సులో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి, ఆ రాష్ట్ర స్పీకర్ రీతూ ఖండూరీ భూషణ్ చేతుల మీదుగా అవార్డును ఈపీడీసీఎల్ పీఆర్వో వాసు జి.ఎస్.ఎస్.ఎస్.వాసు అందుకున్నారు. ఆ అవార్డును గురువారం సంస్థ సీఎండీ పృథ్వీతేజ్‌కు వాసు అందజేశారు.

పట్టు పరిశ్రమతో రైతుల ఆర్థికాభివృద్ధి

పాడేరు, న్యూస్‌టుడే: పట్టు పరిశ్రమతో రైతులు ఆర్థికంగా బలోపేతమయ్యేలా చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ అన్నారు. పాడేరులోని పట్టు పరిశ్రమ ప్రధాన కేంద్రాన్ని గురువారం సందర్శించారు. స్కిల్ సమగ్ర-2 పథకంపై పట్టు రైతులకు అవగాహన సదస్సులో మాట్లాడారు. జిల్లాలో 400 మంది రైతులు సుమారు 800 ఎకరాల్లో మల్బరీ సాగు చేస్తున్నారు. మల్బరీ ఉత్పత్తి చేసే ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, ఇతర కులాల రైతులకు 75 శాతం రాయితీలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పలువురు రైతులకు యంత్రాలు, రోగ నిరోధక మందులు, రేరింగ్ పరికరాలు పంపిణీ చేశారు. జిల్లా పట్టు పరిశ్రమల అధికారి కె.అప్పారావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్ పాల్గొన్నారు.

యంత్రాలు పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, చిత్రంలో పట్టు పరిశ్రమ అధికారులు

ఉపాధి పథకం నిర్వీర్యానికి యత్నం

పాడేరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం యత్నిస్తోందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పాలికి లక్కు ఆరోపించారు. గుర్రగరువులో గురువారం ప్రధాని నరేంద్రమోదీ దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. కూలీలకు బకాయి ఉన్న వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.

✦ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలకు నిరసనగా ఈనెల 19వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద సత్యాగ్రహ మౌనదీక్షలతో నిరసన చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పాచిపెంట అప్పలనర్సయ్య పిలుపునిచ్చారు. సీపీఎం నాయకులు సుందరరావు, వి.దాస్ పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు

కూనవరం, న్యూస్‌టుడే: మారుమూల పైదిగూడెం, పాలగూడెం, మెట్టరామవరం గ్రామాల్లో విశాఖపట్నానికి చెందిన వనవాసీ కల్యాణాశ్రమం ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహించారు. వైద్యుడు శ్రీనివాసరావు మూడు గ్రామాల్లో సుమారు వంద మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ముందుగా ప్రార్థనా గీతం ఆలపించారు. భాజపా నాయకులు రామారావు, ప్రసాదు, పవన్‌కుమార్, కామయ్య, ముత్తయ్య, శ్రీను పాల్గొన్నారు.

డిజిటల్ నైపుణ్యాలపై అవగాహన

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: డిజిటల్ నైపుణ్యాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చలపతిరావు అన్నారు. పీఎం ఉషా కార్యక్రమంలో భాగంగా కళాశాలలో గురువారం కంప్యూటర్ అక్షరాస్యతపై అయిదురోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. మార్కెట్ లింక్ కోర్సులు, పరిశ్రమ కనెక్షన్లు, ఆర్థిక అక్షరాస్యత, డేటా నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తామని శిక్షకుడు ఉమరుల్ ఫరూక్ అలీ, పాడేరు డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్‌సెల్ సమన్వయకర్త నిర్మల పాల్గొన్నారు.

సుస్థిర జీవనోపాధులపై శిక్షణ

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం విజన్ బిల్డింగ్‌పై శిక్షణ నిర్వహించారు. సంఘ కార్యదర్శి దేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీపీఎం కనకారావు.. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సుస్థిర జీవనోపాధులు, సామాజిక భద్రత వంటి పలు అంశాలపై ఏపీఎంలు, ఎల్‌సీలు, సీసీలకు, వీవో లీడర్లకు అవగాహన కల్పించారు. ఏపీఎంలు రామాంజనేయులు, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నాపెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లోకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కులో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు.. www.ramojifilmcity.com** లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: **76598 76598**

మోతుగూడెంలో ప్రసూతి సేవలు ప్రారంభం

మోతుగూడెం, న్యూస్‌టుడే: మోతుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి సేవలు ప్రారంభయ్యాయి. వైద్యాధికారిణి అభిజ్ఞ గురువారం గిరిజన మహిళకు తొలి కాన్పు చేశారు. ఇక్కడ ఈ ఏడాది నవంబర్‌లో సమారిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ ఆధ్వర్యంలో రూ.3.2 లక్షలతో ప్రసూతి గదిని నిర్మించారు. వైద్యాధికారిణి మాట్లాడుతూ.. గర్భిణులు సమీప ఆరోగ్య కేంద్రాల్లో వైద్య పరీక్షలు చేయించుకుని.. వైద్యుల సూచనలు, సలహాలు తప్పక పాటించాలన్నారు. స్టాఫ్ నర్సు సుబ్బలక్ష్మి, ఆరోగ్య కార్యకర్త పోలోజు ఉత్తర, సిబ్బంది పాల్గొన్నారు.

మోతుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తొలి కాన్పు చేసిన వైద్యాధికారిణి అభిజ్ఞ, సిబ్బంది

చిరుత పులి పాదముద్రల గుర్తింపు

పులి పాదముద్రలు పరిశీలిస్తున్న డీఆర్వో సతీష్, సిబ్బంది

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు అటవీశాఖ రేంజి పరిధిలో చిరుత పులి సంచారంపై అటవీశాఖాధికారులు గురువారం అధ్యయనం చేసి జాడలను గుర్తించారు. బుధవారం సాయంత్రం ద్విచక్రవాహనదారులకు చిరుత పులి కనిపించినట్లు సామాజిక మాధ్యమాల్లో, పత్రికల్లో వార్తలు రావడంతో అటవీశాఖ రేంజ్ అధికారి ఎస్.వెంకటరావు ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి డీఆర్వో సతీష్, సిబ్బంది గురువారం ఉదయం నుంచి దారాలమ్మ ఆలయం, సప్పర్ల రెయిన్‌గేజ్ మధ్యలో పులి జాడల సేకరణపై దృష్టిసారించారు. ఈ మేరకు సప్పర్ల రెయిన్‌గేజ్ సమీపంలో చిరుతపులి అడుగులు గుర్తించామని తెలిపారు. ఈ విషయాన్ని చింతపల్లి డివిజనల్ అటవీశాఖాధికారి వై.వి.నర్సింహరావు దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. సమీప గ్రామాలకు వెళ్లి అప్రమత్తంగా ఉండాలని స్థానికులను సూచించారు.

భార్యను హత్య చేసిన భర్తకు జీవితఖైదు

విశాఖలీగల్, న్యూస్‌టుడే : భార్యను హతమార్చిన భర్తకు జీవితఖైదుతో పాటు రూ.20వేల జరిమానా విధిస్తూ ఆరో అదనపు జిల్లా న్యాయస్థానం/ జిల్లా మహిళా సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి వి.శ్రీనివాసరావు గురువారం తీర్పు ఇచ్చారు. పోలీసుల వివరాల ప్రకారం.. అల్లూరి జిల్లా చింతపల్లి మండలం దబ్బగరువు గ్రామానికి చెందిన ఎస్.బాబూరావు(33) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. మద్యానికి బానిసై, ఓ రోజు డబ్బుల కోసం భార్యను డిమాండ్ చేశాడు. ఆమె నిరాకరించడంతో.. 2017 ఏప్రిల్‌లో కత్తితో హత్య చేశాడు. మృతురాలి సోదరుడి ఫిర్యాదుతో ఎ.అన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచడంతో, సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా తీర్పు ఇచ్చారు.

అంబులెన్స్ లేక అవస్థలు

అనంతగిరి, న్యూస్‌టుడే: లుంగపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ లేకపోవడంతో అత్యవసర వేళలో రోగులు అవస్థలు పడుతున్నారని ఎంపీపీ జయప్రదిని అన్నారు. అంబులెన్స్ రెండు నెలల క్రితం మరమ్మతుకు గురైందని పేర్కొన్నారు. అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఉప్ప వీహెచ్‌సీకి చెందిన అంబులెన్స్‌ను తాత్కాలికంగా కేటాయించారని, ప్రస్తుతం అది కూడా పాడైందని పేర్కొన్నారు. గురువారం ఓ మహిళ పాముకాటుకు గురికాగా.. ఆసుపత్రికి చేర్చేందుకు అవస్థలు పడాల్సి వచ్చిందని చెప్పారు.

కార్పొరేట్ చదువు.. డిజిటల్ బోధన

ఐఐటీ నిపుణులతో ప్రత్యేక తరగతులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అడుగులు పడుతున్నాయి. వీరికి కార్పొరేట్ స్థాయి చదువులు ఉచితంగానే అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీల్లో సీట్లు సాధించేలా ప్రత్యేక బోధన సాగుతోంది. విద్యాశాఖ ఆధ్వర్యంలో 'విద్యా శక్తి' పథకం కింద చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తాజాగా ఆదేశాలు జారీ అయ్యాయి. విద్యార్థుల ప్రగతిని సమీక్షించేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నారు.

▸ ఉన్నత చదువుల కోసం ప్రైవేటుగా కార్పొరేట్ సంస్థలకు రూ.లక్షల్లో రుసుం చెల్లించాలి. నిరుపేద విద్యార్థులకు ఆ స్థాయి విద్య ఎంతో భారమని భావించిన సర్కారు 'విద్యా శక్తి'తో వారికి ఊరట కల్పిస్తోంది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని ఆరు నుంచి తొమ్మిదో తరగతుల విద్యార్థులకు డిజిటల్ విద్యా బోధన జరుగుతోంది. ఐఐటీ మద్రాసుకు చెందిన నిపుణులు బోధించిన పాఠాలను రికార్డు చేసి తెరపై ప్రదర్శిస్తున్నారు.

తరగతి గదిలో డిజిటల్ తెరపై పాఠ్యాంశాల బోధన

▸ జిల్లా వ్యాప్తంగా 182 పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలవుతోంది. ఈ ఏడాది ఆగస్టులోనే ప్రారంభమైనా.. సాంకేతిక సమస్యలతో కొంతకాలం నిలిచి పోయింది. తాజాగా అందుబాటులోకి తీసుకువచ్చారు. విద్యార్థులందరూ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చూడాలని సమగ్రశిక్షా అధికారులకు ఇటీవల ఆదేశాలు జారీ అయ్యాయి.

▸ ఎంపిక చేసిన పాఠశాలల్లో రోజూ గంట సమయం డిజిటల్ తరగతులు కేటాయిస్తున్నారు. సైన్స్, గణితం, ఆంగ్లం సబ్జెక్టులపై గ్రామీణ విద్యార్థులు పట్టు సాధించేందుకు, ఈ దిశగా వారిని తీర్చిదిద్దే బాధ్యతను ఆ సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులకు అప్పగించారు.

▸ కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లోనూ ఈ విధానం అమలవుతోంది. రోజూ ఒక్కో తరగతికి రెండు సబ్జెక్టుల చొప్పున ఎంపిక చేసి సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ప్రత్యేక బోధన చేస్తున్నారు. విద్యార్థులు నేర్చుకున్న అంశాలపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ ప్రగతిని అంచనా వేస్తున్నారు. మద్రాసు ఐఐటీ నుంచి ఇటీవల సరఫరా అయిన ఓఎంఆర్ షీట్లతో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించామని జిల్లా సమగ్ర శిక్షా ఏఎంవో కెజియా తెలిపారు.

విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు

మారేడుమిల్లి కేజీబీవీని తనిఖీ చేస్తున్న జాయింట్ డైరెక్టర్ రాఘవరెడ్డి

మారేడుమిల్లి, వై.రామవరం, న్యూస్‌టుడే: గిరిజన విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర పాఠశాల విద్య జాయింట్ డైరెక్టర్ వై.రాఘవరెడ్డి పేర్కొన్నారు. మారేడుమిల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వచ్ఛ హరిత విద్యాలయాల ఎంపికలో భాగంగా ఆయన పాఠశాల నిర్వహణ, సదుపాయాల కల్పన, విద్యార్థినులకు అందిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. సమగ్ర శిక్షా సీఎంవో జ్ఞానప్రకాశ్, సీఆర్పీ కాంతమణి, పాఠశాల ప్రత్యేక అధికారిణి మయూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. వై.రామవరం మండలంలోని పెద్ద ఉలాపాడు పాఠశాలను సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమగ్ర శిక్ష సీఎంవో జ్ఞానప్రకాశ్ పాల్గొన్నారు.

ఇంధన పొదుపుతో భవితకు వెలుగు

అరకులోయ పట్టణం: ఇంధన పొదుపుతో భవిష్యత్తుతరాలకు వెలుగు ఇద్దామని అరకులోయ విద్యుత్తు ఉపకార్యాలయం డీఈఈ మోహన్ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా అరకులోయ మహిళా డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఏఈఈ ముఖేష్, ప్రిన్సిపల్ చలపతిరావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తం

దేవీపట్నం, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ మోసాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని దేవీపట్నం ఎస్సై షరీఫ్ పేర్కొన్నారు. దేవారంలో గురువారం రాత్రి ప్రజలకు అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనాలపై ప్రయాణించే ప్రతిఒక్కరూ శిరస్త్రాణం ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సుతోపాటు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలన్నారు. గ్రామాల్లో కోడి పందేలు నిర్వహించినా, వాటిని ప్రోత్సహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

దేవారంలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై షరీఫ్

పల్స్ పోలియో 21న

గంగవరం, న్యూస్‌టుడే: ఈనెల 21 నుంచి 23 వరకు నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని గంగవరం పీహెచ్‌సీ వైద్యాధికారిణి భావన పేర్కొన్నారు. గురువారం స్థానిక పీహెచ్‌సీలో సిబ్బంది, ఆశా కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ఈనెల 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండలంలో శతశాతం పూర్తిచేయాలని ఎంపీపీ వెంకటలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఎంపీడీవో యాదగిరీశ్వరరావు అధ్యక్షతన వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

సిబ్బందితో మాట్లాడుతున్న వైద్యాధికారిణి భావన

ముంపు గ్రామంగా గుర్తించండి

కూనవరం, న్యూస్‌టుడే: పోలవరం ముంపులోని ప్రాధాన్యత గ్రామంగా పల్లూరును గుర్తించాలని కోరుతూ ఆ గ్రామస్థులు గురువారం ధవళేశ్వరంలో పోలవరం ఏవో అభిషేక్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఆనకట్ట కట్టిన తరువాత మా గ్రామం చుట్టూ నీరు మాత్రమే ఉంటుందని, మధ్యలో మేముంటామని ఆయనకు వివరించారు. పునరావాసం, పరిహారాలు ఇవ్వాలని కోరారు.

పోలవరం ఏవో అభిషేక్‌కు వినతిపత్రం ఇస్తున్న పల్లూరు గ్రామస్థులు

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

చింతపల్లి: మహిళలు పొదుపుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణిస్తూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని శ్రీమహిళా మాతోట మాక్స్ సొసైటీ సీఈఓ నెల్లూరి సత్యనారాయణ అన్నారు. చింతపల్లిలో గురువారం సంఘ ఆరో మహాజన సభ జరిగింది. సొసైటీ ఛైర్‌పర్సన్ లోచలి శారద అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సత్యనారాయణ మాట్లాడారు. మాక్స్ ద్వారా నెలకు రూ.50 లక్షల వరకూ రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. సంఘం అమలు చేస్తున్న కార్యక్రమాలు, మహిళలకు ఆర్థికంగా అందిస్తున్న తోడ్పాటు అంశాలను మాక్స్ మేనేజరు బాబూరావు వివరించారు. సమన్వయకర్తలు వెంకటసుబ్బారావు, అచ్చిబాబు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

మహాజనసభలో మహిళా మాతోట పరస్పర సహకార పరపతి సంఘం సభ్యులు, మాక్స్ సీఈఓ సత్యనారాయణ తదితరులు

ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాల మంజూరుకు చర్యలు

మోతుగూడెం, న్యూస్‌టుడే: చింతూరు మండలం మోతుగూడెం పంచాయతీ ఆవరణలో తహసీల్దార్ సయ్యద్ హుస్సేన్, ఎంపీడీవో శ్రీనివాసుదొర, డీఆర్వో భానుప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఇందులో రెవెన్యూ, అటవీ, పంచాయతీ రాజ్ శాఖాధికారులు గిరిజనుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. పంచాయతీ పరిధిలోని గిరిజనులు ఐటీడీఏ పీవో శుభం నొఖ్వాల్‌కు తాము సాగు చేసుకుంటున్న భూములకు ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలను మంజూరు చేయాలని మీకోసంలో దరఖాస్తులు అందజేశారు. అందుకు స్పందించిన పీవో చింతూరు అటవీశాఖ డీఎఫ్‌వో, రెవెన్యూ తహసీల్దార్, పంచాయతీరాజ్ ఎంపీడీవోకు గ్రామసభ నిర్వహించి నివేదికను ఐటీడీఏకి పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. గత చట్టాలను అనుసరించి ఎవరైతే గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్నారో వారి ఆధారాలన్నింటిని సమర్పించాలన్నారు. ఎంపీటీసీ సభ్యుడు వేగి నాగేశ్వరరావు, పెసా కమిటీ ఉపాధ్యక్షులు ఊలయ్య, పంచాయతీ అభివృద్ధి అధికారి గుంపెనపల్లి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ సయ్యద్ హుస్సేన్

40 మందికి కు.ని. శస్త్రచికిత్సలు

కొయ్యూరు, న్యూస్‌టుడే: రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 40 మంది పురుషులకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేశారు. ఫ్యామిలీ ప్లానింగ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జనార్దన్ పలువురికి శస్త్రచికిత్స చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సంతానం కలిగిన వారికి ముందుగా ఈ శస్త్రచికిత్సలు చేయడం ప్రారంభించామన్నారు. ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. స్థానిక వైద్యాధికారి స్నేహలత, సీహెచ్‌వో ప్రశాంత్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యాధికారి స్నేహలతతో మాట్లాడుతున్న జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జనార్దన్

వరి కుప్ప దగ్ధం

హుకుంపేట: మెరకచింత గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో దూసురు నాగేశ్వరరావు, సుబ్బారావులకు చెందిన వరి కుప్ప కాలి బూడిదైంది. కష్టపడి పండించిన పంట అగ్నికి ఆహుతైందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని కోరుతున్నారు.

శ్రమదానంతో వంతెనకు మరమ్మతు

గంగవరం, న్యూస్‌టుడే: గంగవరం- గోకవరం ప్రధాన రహదారిలో కామరాజుపేట వద్ద వంతెనపై ఏర్పడిన గుంతలను గంగవరం మండలం గార్లపాడుకు చెందిన యువత శ్రమదానంతో పూడ్చారు. దీనిపై పలుమార్లు ఆర్‌అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అది తూర్పుగోదావరి జిల్లా గోకవరం పరిధిలోకి వెళ్లిపోయిందని రంపచోడవరం ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోలేదు. చాలాకాలంగా ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించిన యువత రాత్రి సమయంలో శ్రమదానంతో బ్రిడ్జి జాయింట్ల వద్ద ఏర్పడిన గుంతలను కాంక్రీట్‌తో పూడ్చారు.

మరమ్మతు చేస్తున్న యువకులు

చెరకు రసంతో తాండ్ర

ఫలించిన విద్యార్థినుల ప్రయోగం

అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలోని వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు చెరకు రసంతో తాండ్ర తయారు చేయడంలో సఫలీకృతులయ్యారు. మార్కెట్‌లో మామిడి పండ్లతో చేసే తాండ్ర ఎక్కువగా లభిస్తోంది. ఎక్కువ రోజులు నిల్వ ఉంటే పురుగులు చేరడమో, బూజు పట్టడమో జరుగుతుంది. దీనికి ప్రత్యామ్నాయంగా చెరకు రసంతో తాండ్ర తయారు చేయడంపై వ్యవసాయ పాలిటెక్నిక్ తృతీయ సంవత్సరం విద్యార్థులు ఎస్.దీప్తిగౌతమ్, జె.దేవి, జి.రమ్య (శ్రీకాకుళం), కె.శ్రావణి (విజయనగరం), ఎ.దుర్గాసిరి (తెనాలి), పి.ధనలక్ష్మి (పార్వతీపురం), ఆర్.భవ్యశ్రీ (సబ్బవరం) దృష్టిసారించారు. అధ్యాపకుల సూచనలతో మూడు నెలలు పరిశోధనలు చేసి ఎట్టకేలకు విజయం సాధించారు. ఆ వివరాలను పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పీవీకే జగన్నాథరావు, టీచింగ్ అసోసియేట్ డాక్టర్ డి.నాగేశ్వర్, అసిస్టెంట్లు బి.ఎం.ఖాన్, వసంతసాయికుమారి వెల్లడించారు. **అనకాపల్లి, న్యూస్‌టుడే**

చెరకు రసం మరగ బెడుతున్న విద్యార్థులు

తయారీ ఇలా...

లీటరు చెరకు రసం పాత్రలో పోసి వేడి చేయాలి. పైకి తేలే మలినాలను తొలగించాలి. అర్ధగంట సేపు మరగబెట్టిన తర్వాత కొద్దిగా పెక్టిన్ కలపాలి. ఐదు నిమిషాలు మరగనిచ్చి దించేయాలి. చల్లారిన తర్వాత 250 గ్రాముల తాండ్ర తయారవుతుంది. దీన్ని ముక్కలుగా కోసుకోవచ్చు. రుచి కోసం నిమ్మ, అల్లం రసం, యాలుకల పొడిలో ఏదో ఒకటి కలపవచ్చు. నెల రోజుల వరకు నిల్వ ఉంటుంది. ఎక్కువ రోజులు నిల్వ ఉండేలా పరిశోధనలు చేస్తున్నారు. పావు కేజీ తాండ్ర తయారీకి రూ.100 నుంచి రూ.120 వరకు ఖర్చవుతుంది. ఆరోగ్యానికి హాని చేసే ఎటువంటి రసాయనాలు కలపరు. చెరకు రసంలో ఇనుము, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, యాంటీ ఆక్సిడెంట్లు, కార్బోహైడ్రేట్లు, విటమిన్-బి తదితర పోషక విలువలుంటాయి.

వస్తువుల కొనుగోలులో అప్రమత్తం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: కల్తీ, నకిలీ వస్తువుల విక్రయాల నేపథ్యంలో ప్రతి వినియోగదారుడు కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి రమేష్ పేర్కొన్నారు. జి.మాడుగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పని సరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రమేష్

సరకుల పంపిణీపై విచారణ

సీలేరు, న్యూస్‌టుడే: దుప్పిలవాడ పంచాయతీ వలసపల్లి మినీ అంగన్‌వాడీలో సరకుల పంపిణీలో వచ్చిన ఆరోపణలపై ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు మోహిని గురువారం విచారణ నిర్వహించారు. వలసగెడ్డ కొత్తూరు నుంచి వలసపల్లికి సరకుల పంపిణీని పరిశీలించారు. ఫోన్ నంబర్లు లింక్ కాని వారికి సరకులు పంపిణీ చేయకపోవడంతో గ్రామస్థులు ఆరోపించినట్లు పర్యవేక్షకురాలు గుర్తించారు.

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: పేద గిరిజనులు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం ధాత్రి అభా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ పథకాన్ని అమలు చేస్తోందని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు ఎన్.కిషోర్ అన్నారు. గురువారం ఆయన స్థానిక పశువైద్యశాలలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

చోరీ కేసులో నిందితుడికి ఏడాది జైలు

పెద్దాపురం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల చోరీ కేసులో అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం వణకరాయి ప్రాంతానికి చెందిన అప్పారావుకు ఏడాది సాధారణ జైలుశిక్ష, రూ.1,000 జరిమానా విధించారు. ఈ కేసుకు సంబంధించి పెద్దాపురం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎల్.దేవీరత్నకుమారి గురువారం తీర్పునిచ్చినట్లు ఎస్సై మౌనిక తెలిపారు. జరిమానా చెల్లించకుంటే మరో మూడు నెలలు సాధారణ జైలుశిక్ష విధిస్తూ తీర్పులో పేర్కొన్నారన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	113	110
లైవ్	140	130
డ్రెస్డ్	203	230
స్కిన్‌లెస్	231	240

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా
పాడేరు: 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గుజ్జు మామిడివలసలో రైతుసేవా కేంద్రం భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. ప్రస్తుతం కుండలలో ఈ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. - అరగాటి రామిరెడ్డి, జీఎంవలస,
✓: భవన నిర్మాణాన్ని పూర్తిచేస్తాం. - రవికిశోర్, ఎంపీడీవో

పెదబయలు, న్యూస్‌టుడే: సీకరి పంచాయతీ ప్రధాన రహదారి నుంచి పురుగుడుపుట్టు వరకు సీసీ రోడ్డు నిర్మించాలి. - రాంబాబు, పురుగుడుపుట్టు,
✓: పంచాయతీ సిబ్బందితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం. - ఎల్ పూర్ణయ్య, పరిపాలనాధికారి, పెదబయలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: సుజనకోట పంచాయతీ తలారుపుట్టు కూడలి నుంచి కుమ్మరిపుట్టు గ్రామానికి వెళ్లే రహదారి రాళ్లతో నిండి ప్రమాదకరంగా ఉంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - విశ్వనాథం, స్థానికుడు,
✓: తారురోడ్డు నిర్మాణానికి ప్రతిపాదించాం. నిధులు విడుదలైతే పనులు చేపడతాం. - రమేష్, సర్పంచి, సుజనకోట

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి మండలంలో ఈనెల 19న విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తు సంస్థ ఏఈ ప్రభాకరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 133 కేవీ విద్యుత్తు పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

మలుపులో ముప్పు.. ఏదీ కనువిప్పు?

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: జిల్లాలోని ఘాట్‌రోడ్లలో మలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. పాడేరు-చోడవరం, అరకులోయ-శృంగవరపుకోట, పాడేరు- చింతపల్లి, చింతపల్లి- కృష్ణదేవిపేట, మారేడుమిల్లి, చింతూరు ఘాట్‌రోడ్లలో ప్రయాణం భయాందోళనకు గురిచేస్తోంది. పాడేరు నుంచి డుడుమ, జోలాపుట్టు వరకు ఉన్న 70 కి.మీ.ల రహదారిలో వందకు పైగా మలుపులు ఉన్నాయి. గంపరాయి, కిలగాడ, గుమ్మాఘాటీలో రక్షణగోడలు లేక వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు.

★ పాడేరు నుంచి చోడవరం వెళ్లే మార్గంలో మలుపులో రెండేళ్ల క్రితం ఆర్టీసీ బస్సు బోల్తాపడి ఒకరు మృతి చెందారు. ఈ మార్గంలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. 30 కి.మీ.ల మేర ఉన్న ఈ మార్గం ఇరుకుగా ఉంది. రోడ్డు విస్తరణ చేపట్టక.. వాహనాల రద్దీ పెరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. రక్షణగోడలు శిథిలమై, కూలిపోయాయి. వాహనాలు అదుపు తప్పి లోయలోకి దూసుకుపోయి పలువురు మృత్యువాత పడుతున్నారు. రెండేళ్ల వ్యవధిలో జరిగిన ప్రమాదాల్లో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. అరకు నుంచి అనంతగిరి, ఎస్.కోట వెళ్లే మార్గంలో 40 కి.మీ.ల మేర ఘాటీలో ప్రమాదకరమలుపులు ఉన్నాయి. ఈ మార్గాన్ని విస్తరించక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

కిలగాడ ఘాట్‌రోడ్డులో ప్రమాదకర మలుపు

రక్షణగోడలు ఏవీ?

పాడేరు నుంచి జోలాపుట్టు వరకు ఉన్న 70 కి.మీ.ల రహదారిని విస్తరించినప్పటికీ.. మలుపుల్లో రక్షణగోడలు నిర్మించక వాహనాలు అదుపుతప్పినపుడు ప్రమాదాలు జరుగుతున్నాయి. గంపరాయి, కిలగాడ, అడుగులపుట్టు, కొత్తపల్లి మధ్య మలుపుల వద్ద భయంకర పరిస్థితులు నెలకొన్నాయి. రోడ్డు విస్తరించి మలుపుల వద్ద రక్షణగోడలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

కమ్మేసిన పొగమంచు

రాజవొమ్మంగి, అరకులోయ, న్యూస్‌టుడే: రాజవొమ్మంగిలో గురువారం ఉదయం 516-ఈ జాతీయ రహదారిపై దట్టమైన పొగమంచు కురిసింది. 8.30 గంటల దాకా మంచు తెరలు వీడలేదు. వాహనదారులు లైట్లు వెలిగించి రాకపోకలు సాగించారు. గత కొద్దిరోజుల నుంచి చలి తీవ్రత పెరగడంతో చిన్నారులు, వృద్ధులు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. అరకులోయలో చలి తీవ్రతతో స్థానికులు అల్లాడుతున్నారు.

అరకులోయలో కారుపై పేరుకుపోయిన మంచు

రహదారిపై పడుతున్న మంచు

సీఐటీయూ మహాసభలు 31 నుంచి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో నిర్వహించే అఖిల భారత సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్ కోరారు. చింతపల్లి వ్యాపార సముదాయాల వద్ద గురువారం కరపత్రాలు ఆవిష్కరించారు. జాతీయ ఉపాధి హామీపథకం చట్టం రద్దుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. సీఐటీయూ నాయకులు మోరి వెంకటరమణ, పాంగి ధనుబాబు, నాగేశ్వరరావు, వెంకట్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

హుకుంపేట, న్యూస్‌టుడే: పసుపు రైతులకు ఉచితంగా ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. గడ్డిపుట్టు గ్రామంలో ఆదివాసీలు పండిస్తున్న పసుపు పంటను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. గిరిజన సంఘం నాయకులు కృష్ణారావు, రైతులు పాల్గొన్నారు.

కార్యదర్శి సేవలు అభినందనీయం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: లోదొడ్డి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ పెద్దాపురం మండలం మర్లవ పంచాయతీకి ఉద్యోగోన్నతిపై వెళ్తున్న హేమశ్రీ సేవలు అభినందనీయమని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, లోదొడ్డి సర్పంచి లోతా రామారావు అన్నారు. సచివాలయంలో హేమశ్రీ, దుశ్శర్తి సచివాలయానికి బదిలీపై వెళ్తున్న డిజిటల్ సహాయకుడు కృష్ణారెడ్డిని గురువారం సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు వాటర్ క్యాన్ల అందజేత

మోతుగూడెం, న్యూస్‌టుడే: లోయరు సీలేరు ప్రాజెక్టు మోతుగూడెం ఏపీ జెన్కో వెల్ఫేర్ కమిటీ ఉద్యోగులకు మినరల్ వాటర్ ప్లాంట్ నుంచి తాగునీటి పంపిణీకి ఉద్యోగికి రెండు చొప్పున వాటర్ క్యాన్లను అందించారు. వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్, సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీరు కేవీ రాజారావు గురువారం వీటిని పంపిణీ చేశారు. ఎస్ఈ చిన కామేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు బాలకృష్ణ, వరప్రసాద్, ఎస్ఏవో ప్రసాద్, కాలనీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నిలిచిన సంకేతాలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కండ్రుంలో నెలరోజులుగా బీఎస్ఎన్ఎల్ సేవలు మూగబోయాయి. ఉద్యోగులు, వినియోగదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఉద్యోగుల ముఖ హాజరు నమోదుకు అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బీఎస్ఎన్ఎల్ సేవలు పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

గిరిజనులకు వితరణ

చింతపల్లి, న్యూస్‌టుడే: చెరువులవెనంలో నివసిస్తున్న ఆదివాసీ గిరిజన కుటుంబాలకు గురువారం విజయవాడ, గుంటూరుకు చెందిన జగదీష్, రమేష్ కుటుంబసభ్యులు రగ్గులు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. సన్ చారిటీ వ్యవస్థాపకుడు సూరెడ్డి అప్పలనాయుడితో కలిసి దాతలు చెరువులవెనం చేరుకుని వాటిని పంపిణీ చేశారు. మాజీ సర్పంచి రమునాథ్, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

రగ్గులు, నిత్యావసరాలు అందిస్తున్న అప్పలనాయుడు తదితరులు

రహదారికి కోత

మాడల పంచాయతీ దబుగుడ నుంచి దోమలజోరు వరకు పీఎంజీఎస్‌వై నిధులతో నిర్మించిన రహదారి కోతకు గురవుతోంది. ఈ రహదారిని రెండేళ్ల క్రితం నిర్మించారు. ఇప్పుడిప్పుడే కోతకు గురవుతున్న రహదారికి మరమ్మతులు జరిపితే భవిష్యత్తులో రోడ్డు సక్రమంగా ఉండే అవకాశం ఉంది. పంచాయతీరాజ్ ప్రాజెక్ట్స్ ఇంజినీరింగ్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - అరకులోయ, న్యూస్‌టుడే

యథేచ్ఛగా ఆక్రమణలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: అరకు పంచాయతీ కేంద్రంలో ప్రభుత్వ భవనాలు ఆక్రమణకు గురవుతున్నాయి. జాతీయ రహదారికి సమీపంలో గతంలో ఇందిర క్రాంతి పథకంలో భాగంగా పోస్టల్ టెక్నాలజీ కేంద్రాన్ని కొనసాగించారు. ప్రభుత్వాలు మారడంతో ఈ భవనాన్ని వినియోగించకుండా అధికారులు వదిలేశారు. ప్రస్తుతం స్థానికులు భవనం ముందు శాశ్వత దుకాణాల నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని గిరిజనులు కోరుతున్నారు.

అరుకులో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భవనం

సామాజిక భవనంలోనే చదువులు

కొయ్యూరు మండలం కొమ్మిక పంచాయతీ కక్కిరపాలెం ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం అసంపూర్తిగా ఉండిపోయింది. విద్యార్థులు పరాయిపంచన చదువుకుంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడులో భాగంగా నూతన భవనాలు మంజూరు చేశారు. స్లాబు వేసి వదిలేశారు. కొన్నాళ్లుగా అక్కడి సామాజిక భవనంలోనే 26 మంది విద్యార్థులకు బోధన సాగుతోంది. భవన నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. - కొయ్యూరు, న్యూస్‌టుడే

శరవేగంగా అన్న క్యాంటీన్ నిర్మాణం

అరకులోయవాసులకు అన్న క్యాంటీన్ సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. కూటమి ప్రభుత్వం ఈ ప్రాంతంలోని పేదలకు రూ.5కే భోజన సౌకర్యాన్ని కల్పించాలనే ఉద్దేశంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తోంది. స్థానిక పట్టుపరిశ్రమ శాఖ కార్యాలయం సమీపంలో ఈ భవన నిర్మాణం శరవేగంగా సాగుతోంది. - అరకులోయ, న్యూస్‌టుడే

అరకులోయలో నిర్మాణంలో ఉన్న అన్న క్యాంటీన్ భవనం

పరిశోధనల పండగ ప్రారంభం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి. ప్రయోగాలపై ఆసక్తి చూపే వారికి ఇదో చక్కని అవకాశం. పరిశోధనల పండగ వచ్చేసింది. మండల స్థాయిలో గురువారం నిర్వహించగా.. జిల్లా స్థాయిలో శుక్రవారం ప్రదర్శనలు ఏర్పాటుకానున్నాయి. ప్రభుత్వ, స్థానిక సంస్థల యాజమాన్యాల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చు.

★ మండల స్థాయి ప్రదర్శనల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు పాడేరులో జరిగే జిల్లా స్థాయి ప్రదర్శనల్లో పాల్గొనను న్నారు. ఒకటి నుంచి తొమ్మిది తరగతుల విద్యార్థులు అర్హులు. ఒక్కో పాఠశాల నుంచి ఏడు బృందాలు పాల్గొనవచ్చు. ఒక్కో బృందం నుంచి ఒక ప్రదర్శనను అనుమతిస్తారు. వీటిలో ఉత్తమమైన వాటిని ఒక్కొక్కటి చొప్పున జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారు. విజేతలుగా నిలిచిన వారిలో విద్యార్థి వ్యక్తిగత విభాగం నుంచి రెండు, ఉపాధ్యాయ వ్యక్తిగత విభాగం నుంచి రెండు, గ్రూప్ విభాగం నుంచి (ఇద్దరు విద్యార్థులు) చొప్పున ఏడు ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారు.

★ సుస్థిర వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ, ప్రత్యామ్నాయ ప్లాస్టిక్, పునరుత్పాదక శక్తి, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వినోద గణిత భావనలు, ఆరోగ్యం పరిశుభ్రత, నీటి నిల్వలు, పొదుపు నిర్వహణ అంశాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులు వ్యక్తిగత విభాగాల్లో ఈ అంశాలను ఎంచుకోవచ్చు.

నేడు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు

★ ప్రస్తుత పోటీల్లో నేర్పు, నైపుణ్యంతో ప్రదర్శనాంశాలు ఉండాలి. జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులకు సైన్స్ క్విజ్ ఉంటుంది. విజేతలను జాతీయ స్థాయిలో జరిగే సైన్స్ ఎక్స్‌పోజర్ యాత్రకు ఎంపిక చేస్తామని జిల్లా విద్యాశాఖాధికారి రామకృష్ణారావు, సైన్సు అధికారి రామారావు చెప్పారు.

ఎవరి కోసమో ఎదురుచూడకుండా..!

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని ఎదురుచూడకుండా గిరిజనులు శ్రమదానంతో సమస్యలు పరిష్కరించుకుంటున్నారు. మారేడుమిల్లి నుంచి బొడ్లంక మీదుగా గుర్తేడు వెళ్లే ప్రధాన రహదారిలో ఉప్పరిగోతుల సమీపంలో ఘాట్‌రోడ్డు అధ్వానంగా మారింది. అధికారులు, ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకున్నా ప్రయోజనం లేకపోవడంతో ఉప్పరిగోతుల గ్రామ యువత చందాలు వేసుకుని సామగ్రి సమకూర్చుకున్నారు. రెండు రోజులపాటు కష్టపడి రహదారికి మరమ్మతులు చేసుకున్నారు. నరసింహులు, సునాధర్, గోపాల్, రవి, రామకృష్ణ పాల్గొన్నారు.

ఘాట్‌రోడ్డుకు మరమ్మతు చేస్తున్న యువత

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: నూతనంగా ఏర్పడే గుర్తేడు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని గుర్తేడు ఎస్సై **ఎన్.రాజ్‌కోటి** వెల్లడించారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆయన రంపచోడవరంలో ఎస్సైగా శిక్షణ పొందారు.

పెసా చట్టంపై శిక్షణ తరగతులు

వై.రామవరం, మారేడుమిల్లి, గంగవరం, న్యూస్‌టుడే: పెసా చట్టంలోని అంశాలు, నిబంధనలపై ప్రజాప్రతినిధులు, పెసా కమిటీల ప్రతినిధులకు వై.రామవరంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బాపన్నదొర తెలిపారు. 20వ తేదీన గుర్తేడు సచివాలయం వద్ద ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈనెల 19, 22 తేదీల్లో మారేడుమిల్లిలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవి కిశోర్ వెల్లడించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించే ఈ శిక్షణ తరగతులకు విధిగా హాజరుకావాలని కోరారు. గంగవరంలో 19, 20, 22 తేదీల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వై. లక్ష్మణరావు పేర్కొన్నారు.

21న మెగా వైద్యశిబిరం

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ఈ నెల 21న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి హాజరవుతున్నారని చెప్పారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం ఈ వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

నేడు ప్రజాదర్బార్..

స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10.30 గంటల నుంచి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అన్ని శాఖల అధికారుల సమక్షంలో ప్రజాదర్బార్‌ను నిర్వహించి సమస్యలపై వినతిపత్రాలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

కాలనీల్లో వసతులు కల్పించండి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: పునరావాస కాలనీల్లో వసతులు కల్పించిన తరువాత ఓట్లు, కార్డులు అక్కడకు బదిలీ చేయాలని కొండరెడ్ల సంఘం నాయకుడు ముర్ల కనకారెడ్డి విజ్ఞప్తి చేశారు. జీడిగుప్పలో గురువారం అధికారులు, సర్పంచి మూట్ల బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పునరావాస కాలనీలో ఇళ్లు ఇంకా కొన్ని అసంపూర్తిగా ఉన్నాయని పేర్కొన్నారు. రహదారులు, మురుగునీటి కాలువలు, గుడి, బడి నిర్మాణాలు జరగలేదన్నారు. వాటిని త్వరగా పూర్తిచేయాలన్నారు. రెవెన్యూ, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో గ్రామస్థులు, సంఘ సభ్యులు

కానిస్టేబుల్ పోస్టుల భర్తీ అభినందనీయం

రంపచోడవరం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం పోలీసు రిక్రూట్‌మెంట్‌లో ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో సీఎం చంద్రబాబు కానిస్టేబుల్స్ పోస్టులను భర్తీ చేశారని మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. యువతకు ఉద్యోగాలను కల్పిస్తామని 2019లో జగన్ హామీ ఇచ్చి ఒక్కపోస్టును కూడా భర్తీ చేయకుండా మోసం చేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వీరందరినీ న్యాయం చేసిందని పేర్కొన్నారు. ఈ నెల 22 నుంచి శిక్షణకు పంపిస్తున్నట్లు తెలిపారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

మోతుగూడెం, న్యూస్‌టుడే: పొల్లూరు జలవిద్యుత్కేంద్రం శిఖరంపై ఉన్న అటకేశ్వరస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అర్చకస్వామి అయినవిల్లి కుమార్‌స్వామి శర్మ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన జరిగింది. సీలేరు విద్యుత్తు కాంప్లెక్స్ సీఈ రాజారావు, ఎస్ఈ చిన కామేశ్వరరావు, డీఈలు బాలకృష్ణ, వరప్రసాద్, నాగ శ్రీనివాసరావు, ఎస్ఏవో వరప్రసాద్, కమిటీ సభ్యులు రత్నాకర్, గోవిందస్వామి, పేపకాయల శ్రీను పాల్గొన్నారు.

అటకేశ్వరస్వామి ఆలయంలో భక్తుల పూజలు

సైబర్ నేరాలపై అప్రమత్తం

అరకులోయ, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైం సీఐ వెంకటరమణ అన్నారు. అరకులోయలోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. చరవాణికి వచ్చే అనుమానాస్పద లింక్‌లను తెరవకూడదన్నారు. ఆన్‌లైన్‌లో కనిపించే మోసపూరిత ప్రకటనలకు స్పందించి.. వ్యక్తిగత వివరాలు వెల్లడించకూడదని పేర్కొన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సీఐ హిమగిరి, ప్రిన్సిపల్ బిందు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ వెంకటరమణ

యోగాతో మానసిక ప్రశాంతత

కొయ్యూరు, న్యూస్‌టుడే: యోగాతో ఒత్తిడికి దూరమై మానసిక ప్రశాంతత లభిస్తుందని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుధ అన్నారు. కళాశాలలో గురువారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ధ్యానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యోగా చేయడం ద్వారా మనస్సుని అదుపులో ఉంచుకోవచ్చని సంస్థ సభ్యులు జలుమూరి వెంకట గిరిబాబు, కె.హరిదేవ్‌లు తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.కె.టి.మహాలక్ష్మి, పీడీ ఎల్. రమణమ్మ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

సమయపాలన పాటించకపోతే చర్యలు

సీలేరు, న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోతే సిబ్బందిపై చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి కె.పూర్ణచంద్రశేఖర్ హెచ్చరించారు. సీలేరు సచివాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు. బుధవారం చింతూరు సచివాలయ డిజిటల్ సహాయకుడు సమయానికి రాకపోవడంతో సస్పెండ్ చేశామని తెలిపారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆ సమయంలో క్లాప్ మిత్ర లేకపోవడంతో డీపీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త వేరు చేయకపోవడంపై మండిపడ్డారు. అనంతరం దుర్గావీధిలో పారిశుద్ధ్య పరిస్థితిని పరిశీలించారు. మరో పది రోజుల్లో సీలేరు సందర్శిస్తానని, పరిస్థితులు చక్కదిద్దాలని కార్యదర్శి పరుశురాంకు సూచించారు. ట్రాక్టర్‌కు తొట్టె ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య సిబ్బందిని పెంచడానికి అనుమతులు కావాలని సర్పంచి దుర్జో, వార్డు సభ్యుడు పాపారావు డీపీవోను కోరారు.

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఐ.పోలవరంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా పంచాయతీ చంద్రశేఖర్ ఆదేశాలపై సుప్రీం లోకల్ ట్రైనింగ్ సెంటర్‌గా మార్పు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారని ఎంపీపీ బందం శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం ఈ కేంద్రంలో సేంద్రియ ఎరువులు తయారు చేసేందుకు వర్మీ పిట్స్‌లోకి సర్పంచి కుంజం వెంకటలక్ష్మి, ఎంపీపీ శ్రీదేవి వానపాములను వదిలిపెట్టారు. డీపీఆర్‌సీ మోహన్, ఎఫ్‌టీసీ సుబ్బారావు, సచివాలయ కార్యదర్శి మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న డీపీవో పూర్ణచంద్రశేఖర్

గిరిజనుల సంక్షేమమే ధ్యేయం

అరకులోయ, న్యూస్‌టుడే: గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఆర్టీసీ రీజియన్ ఛైర్మన్ దొన్నుదొర పేర్కొన్నారు. చినలబుడు పంచాయతీ గొందివలసలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో దొన్నుదొర సమక్షంలో సుమారు 100 మంది గిరిజనులు తెదేపాలో చేరారు. చినలబుడు మాజీ ఉప సర్పంచి చిరంజీవితోపాటు దొరవలస, గొందివలస గ్రామాల్లోని గిరిజనులు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా దొన్నుదొర మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. తెదేపా నాయకులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆర్టీసీ రీజియన్ ఛైర్మన్ దొన్నుదొర

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు పరిసర ప్రాంత పిల్లల్లో సృజనాత్మకత, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏపీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు సునీల్ ఒక ప్రకటనలో తెలిపారు. మాదక ద్రవ్యాలకు నో చెపుదాం అనే ఉప అంశంపై ఈ పోటీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆరు నుంచి 12వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. ఈ పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం విడుదల చేశారు.

కరపత్రం విడుదల చేస్తున్న గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు

రంపచోడవరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్య కళాశాలలను ప్రైవేటీకరించే ఆలోచనను విరమించుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జుత్తుక కుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఐటీడీఏ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఏపీవో డీఎన్‌వీ రమణ ఆందోళనకారుల వద్దకు వచ్చి మాట్లాడారు. ఆయనకు వినతిపత్రం అందజేశారు. కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రైవేటు వ్యక్తుల చేతిలో పెట్టి దోపిడీకి తెరలేపారని ఆరోపించారు. జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలు గోము దుర్గ, నాయకులు దినేష్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, లింగారెడ్డి, సోమిరెడ్డి, చంద్రరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు వైద్య కళాశాలలో సీపీఐ జిల్లా కమిటీ కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీపీపీ విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రమాదకరమైందన్నారు. సీపీఐ నాయకులు కూడా రాధాకృష్ణ, పోతురాజు, సింహాచలం, ఉల్లి సూరిబాబు, అమర్, దేవుళ్లు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరంలో ఏపీవో రమణకు వినతిపత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు

క్రిస్మస్ ముందస్తు సంబరాలు

హుకుంపేట, న్యూస్‌టుడే: మన్యంలోని గ్రామాల్లో క్రిస్మస్ సందడి నెలకొంది. పాస్టర్ ఆధ్వర్యంలో పట్టం పంచాయతీ మారుమూల కమ్మురిపుట్టులో క్రిస్మస్ ముందస్తు వేడుకలు నిర్వహించారు. చిన్నారుల క్రిస్మస్ గీతాలు ఆకట్టుకున్నాయి. పాస్టర్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, సంఘ సభ్యులు రాజారావు, ఆనంద్, సమూయేలు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు, న్యూస్‌టుడే: బూదరాళ్ల పంచాయతీ కునుకూరులో సెమీ క్రిస్మస్ వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. సియోనుకుమారి కేక్ కోశారు. ఏసు క్రీస్తు జనన విధానాన్ని వివరించారు. చిన్నారుల నృత్యాలు అలరించాయి. పాస్టర్ జోసెఫ్ పాల్గొన్నారు.

కుమ్మరిపుట్టులో పాటలు పాడుతున్న చిన్నారులు

విద్యార్థుల మరణాలకు ఉపాధ్యాయులు బాధ్యులా?

పాడేరు, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలను తక్షణమే అధికారులు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) జిల్లా అధ్యక్షులు మహేశ్వరరావు డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులపై ఆ శాఖ అధికారుల నిర్బంధాన్ని ఖండిస్తూ గురువారం పాడేరు ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమాల్లో విద్యార్థుల మరణాలకు బాధ్యులను చేస్తూ ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం తగదన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో వార్డెన్లను నియమించక.. సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరతతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. రాత్రిపూట బస చేయడానికి సరైన వసతులు లేవని, ఉపాధ్యాయినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయులు రాత్రి బస నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉపాధ్యాయ సంఘాలతో ఐక్య పోరాటం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి ధర్మారావు మాట్లాడుతూ.. 2011 ముందు నియమితులైన ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని కోరారు. జడ్పీ పీఎఫ్‌కు సంబంధించిన ఆన్‌లైన్ స్లిప్ సమస్యలను పరిష్కరించాలని, ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ధర్మారావు, దేముడు, కన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.రఘునాథ్, సీహెచ్ నాగేశ్వరరావు, జె.దేముడు, నారాయణ, శ్యామ్, ప్రసాద్, ధనుమతి, రాజారావు, శ్రావణ్, దుక్కు, శ్రీను, ఎస్ గంగాధర్ పాల్గొన్నారు.

రిలే దీక్ష శిబిరంలో యూటీఎఫ్ నాయకులు

(c) eenadu

గ్రామీణ సమస్యలు ప్రస్తావించండి

ఈనాడు మీతోడు

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల నిర్వహణలో సమస్యలను ప్రస్తావించేందుకు 'ఈనాడు' మీకు అవకాశం కల్పిస్తోంది. డయల్ యువర్ జడ్పీ సీఈవో కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇందులో పాల్గొని ప్రజలు ప్రస్తావించే సమస్యలపై స్పందించడానికి జిల్లా పరిషత్తు **సీఈవో వి.జ్యోతిబసు** అంగీకరించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, మండల పరిషత్తు కార్యాలయాలు, గ్రామ సచివాలయాల సిబ్బంది పనితీరు, జడ్పీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, డీడీవో కార్యాలయాల ద్వారా అందే సేవలు, జడ్పీ మంజూరు చేసిన సీపీడబ్ల్యూఎస్, పీడబ్ల్యూఎస్ పథకాల గురించి గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని గ్రామీణ ప్రాంత ప్రజలు మాట్లాడొచ్చు. ఇందుకు మీరు చేయాల్సిందల్లా ఈ కింది నంబరుకు ఫోన్ చేసి విషయాన్ని సూటిగా ప్రస్తావించడమే.

జడ్పీ సీఈవోతో ఫోన్ ఇన్ నేడు

98499 03355 | తేదీ: శుక్రవారం (19.12.2025) | సమయం: ఉదయం 10.30 నుంచి 11.30 వరకు

భద్రత ముఖ్యం

రాజధాని అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వందలాదిమంది కార్మికులు రేయింబవళ్లు పనులు చేస్తున్నారు. ఎక్కడా ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా... ప్రమాదాలు వాటిల్లకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కార్మికులకు తీసుకుంటున్న భద్రత చర్యలపై ప్రపంచ బ్యాంకు బృందం కూడా పరిశీలించింది. సంబంధిత సూచికలు.. సూచనలతో బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. కార్మికులు తప్పనిసరిగా ధరించాల్సిన శిరస్త్రాణం, చేతికి గ్లౌజులు, బూట్లు, బ్రైట్‌గా కనిపించేలా చొక్కాలు, క్యాప్‌లు ఇవన్నీ ప్రదర్శనగా ఉంచారు. **- ఈనాడు, అమరావతి**

ఆలోచన మెరిసింది.. ఆవిష్కరణై నిలిచింది..

న్యూస్‌టుడే, తాడేపల్లి

విజ్ఞానదాయకంగా రాష్ట్ర యువజనోత్సవం

మొగల్రాజపురం సిద్ధార్థ కళాశాల విద్యార్థినుల గరగ నృత్యం

తాడేపల్లి మండలం వడ్డేశ్వరం కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయంలో రాష్ట్ర యువజనోత్సవాలు గురువారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం అలరించాయి. సమాజహితానికి దోహదపడేలా ఆయా కళాశాలల విద్యార్థులు నూతన ఆలోచనలతో రూపొందించి ప్రదర్శించిన వివిధ ప్రాజెక్టులు ఆలోచింపజేసేలా ఉన్నాయి.

మహిళల ఆత్మరక్షణకు ఎలక్ట్రిక్ ఫుట్‌వేర్

నేటి సమాజంలో మహిళలకు రక్షణ కరవైంది. బయటకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి. అనుకోని ఘటనల నుంచి వారిని వారు రక్షించుకునేందుకు అవసరమైన ఫుట్‌వేర్‌ను రూపొందించాం. ఫుట్‌వేర్‌లో చిన్న సెన్సార్ ఏర్పాటు చేశాం. పాదం బొటనవేలు కింద ఉండే దీన్ని రెండుసార్లు నొక్కితే ముందుగా ఇందులో మనం ఎవరెవరి నంబర్లయితే ఫీడ్ చేశామో వారికి ఆపదలో ఉన్నట్లు లొకేషన్‌తో పాటు సమాచారాన్ని అందిస్తుంది. వారికి ఈ సమాచారం చేరినట్లుగా మహిళ ధరించిన ఫుట్‌వేర్ నుంచి వైబ్రేషన్ వస్తుంది. దీంతో మహిళ తనకు రక్షణ లభిస్తుందని ధైర్యంగా ఉంటుంది. జీపీఎస్ విధానం ద్వారా ఇది పని చేస్తుంది. దీని వల్ల సదరు మహిళకు రక్షణ కలుగుతుంది.
– హసిని, మంజుభార్గవి, బీటెక్, కేబీఎన్ కాలేజ్, విజయవాడ

సౌరశక్తి తోడుగా.. ముందుకు సాగిపోదా

పెరుగుతున్న పెట్రోల్ ధరలతో పాటు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు సోలార్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాన్ని తయారు చేశాం. బ్యాటరీ విధానంతో నడిచే వాహనానికి విద్యుత్తు అవసరం. కానీ సోలార్‌తో పనిచేసే దానికి అవసరం లేదు. ఎలాంటి ఖర్చు ఇందులో ఉండదు. వాతావరణానికి ముప్పు వాటిల్లే అవకాశం లేదు. సోలార్ నుంచి ఎలక్ట్రిక్ కన్వర్ట్ చేసి వినియోగిస్తాం. 40 ఓల్ట్స్ సోలార్ ప్యానల్ మూడింటిని వినియోగించాం. బ్యాటరీ రీఛార్జి చేస్తే 30 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. దీనికి సోలార్ ప్లేటు ఉండడం వల్ల నిరంతరం బ్యాటరీ ఛార్జి అవుతూ ఉంటుంది. ఏడు రోజుల్లో తయారు చేశాం. దూర ప్రాంతానికి ప్రయాణించే వారికి సౌలభ్యంగా ఉంటుంది.
– నీరజ్యోతి ప్రకాష్, కోయని యువరాజ్, చరణ్‌తేజ, ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల, గుడ్లవల్లేరు, కృష్ణా జిల్లా

మదనపల్లి జ్ఞానాంబికా డిగ్రీ కళాశాల విద్యార్థినుల బంజారా నృత్యం

స్మార్ట్ పార్కింగ్ సిస్టం

రద్దీగా ఉండే మాల్స్, సినిమాహాళ్లు, ఇతర ప్రాంతాల్లో వాహనాలు నిలిపేందుకు స్థలం ఉందా? లేదా అని ముందుగా తెలుసుకునేందుకు స్మార్ట్ పార్కింగ్ సిస్టం రూపొందించాం. దీని ద్వారా పార్కింగ్ ప్రదేశంలో ఖాళీగా ఉన్న స్లాట్‌ను గుర్తిస్తుంది. కారును వెంటనే నిలిపే అవకాశం ఉంది. అదే ప్రాంతంలో ఎలక్ట్రిక్ కార్ ఛార్జింగ్ అయ్యే ఏర్పాటు చేశాం.
–మోహన మణికంఠ, సత్య ప్రవీణ్, సురేష్ బాబు, ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం

పర్యావరణ హితంగా శానిటరీ ప్యాడ్స్

ప్లాస్టిక్‌తో తయారవుతున్న శానిటరీ ప్యాడ్స్ వల్ల అనేక అనర్థాలు ఉత్పన్నమవుతున్నాయి. వాటి నుంచి రక్షణ పొందేందుకు ప్రకృతి సిద్ధంగా శానిటరీ ప్యాడ్స్ రూపొందిస్తున్నాం. అరటి బోదెలను తీగలుగా లాగి దాని అల్లికతో దూది ఏర్పాటు చేసి ప్యాడ్స్ తయారు చేస్తున్నాం. దీనివల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. సౌలభ్యంగా ఉంటుంది. పర్యావరణ పరిరక్షణకు వీటిని రూపొందించాం.
– ధన మహర్షి, ఫల్గుణ, దివ్య, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల, కాకినాడ

మీ నైపుణ్యానికి అద్దం... రెజ్యూమ్

వెబ్‌సైట్‌లో నమోదుకు అవకాశం

రెండు ఉద్యోగాలు సాధించా.. నేను సీఎస్ఈ 4వ సంవత్సరం చదువుతున్నాను. అధ్యాపకులు ఇచ్చిన సూచన మేరకు లింక్డ్ ఇన్ వెబ్‌సైట్‌పై అవగాహన పెంచుకుని.. నా స్కిల్స్‌కు సంబంధించిన సమాచారాన్ని అందులో పొందుపరిచా. వివిధ బహుళజాతి కంపెనీలు ప్రాంగణ ఎంపికలకు ఆహ్వానించాయి. ముఖాముఖీల్లో పాల్గొని గౌట్, ఏపీఆర్ హబ్ టెక్నాలజీస్‌కు ఎంపికయ్యా. **- వి. మహేష్**

న్యూస్‌టుడే – పొన్నూరు

పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలంటే ఎంతో నైపుణ్యం అవసరం. చాలామంది విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం ఉన్నా.. ఆ విషయం సంస్థలకు తెలియాలంటే రెజ్యూమ్ కీలకం. కొన్ని బహుళజాతి కంపెనీలు, స్టార్టప్ సంస్థలు వాటిని పరిశీలించి కోరుకున్న అర్హతలున్నవారినే ఎంపిక చేసుకుంటున్నాయి. ఇందు కోసం బహుళజాతి కంపెనీ www.linkedin.com ఉచితంగా రెజ్యూమ్ (వ్యక్తిగత సమాచారం) నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించింది. దానిని బహుళజాతి కంపెనీల నిపుణులతోపాటు విదేశాల్లో ఉన్న కంపెనీల సీఈవో, మేనేజర్లు కూడా పరిశీలిస్తున్నారు. విద్యార్థులకు ఏయే కోర్సుల్లో అవగాహన ఉంది? వారి వ్యక్తిగత ఇష్టాయిష్టాలు ఇతర సమాచారాన్ని పరిశీలించాక ప్రాంగణ ఎంపికలకు ఆహ్వానిస్తున్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు ఇదొక సువర్ణ అవకాశమని కళాశాలల అధ్యాపకులు చెబుతున్నారు. వ్యక్తిగత సమాచారంపై ఆధారపడి కంపెనీల ప్రతినిధులు ఏటీఎస్ మార్కులు కేటాయిస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్న ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్

ఇంజినీరింగ్ కళాశాలలు: 42
విశ్వవిద్యాలయాల సంఖ్య: 8
విద్యార్థులు: 1.50 లక్షలు

ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవాలి.. – టీవీ వంశీకృష్ణ, సీఎస్ఈ విభాగ నిపుణులు

సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను విద్యార్థులు ఎప్పటికప్పుడు పరిశీలించి తెలుసుకుంటుండాలి. సమాచార సేకరణలో వెనుకబడితే మంచి అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉంది. లింక్డ్ఇన్ వెబ్‌సైట్‌లో రెజ్యూమ్‌ను పొందుపర్చడం ద్వారా మంచి అవకాశాలను సొంతం చేసుకోవచ్చు. ఈ విషయం చాలామంది విద్యార్థులకు తెలియడం లేదు.

అవినీతికి 'సహకారం'

విచారణాధికారులుగా అక్రమార్కులు

ఈనాడు, అమరావతి

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలోని శాఖలు, సొసైటీల్లో జరుగుతున్న అక్రమాలపై '51 విచారణ' అనంతరం సహకార శాఖ అధికారులు చేసే సర్‌ఛార్జి విచారణాధికారులు బాధ్యులపై చర్యలకు ఉత్తర్వులు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో సహకార శాఖ నుంచి సర్‌ఛార్జి విచారణ చేస్తున్న ఇద్దరు అధికారులు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగుల నుంచి ముడుపులు డిమాండ్ చేస్తున్నారు. తాము తప్పు చేయలేదని, ఇతరులు చేసిన తప్పుల వల్ల తాము ఇరుక్కుపోయామని, అక్రమాలు చేయనందున ముడుపులు ఇవ్వలేమని చెప్పిన ఉద్యోగులపై ఆగమేఘాల మీద నివేదికలు తయారు చేసి ఉత్తర్వులు జారీ చేస్తున్నారు. తమ వాదన వినిపించే అవకాశం ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. సహకారశాఖలో వైకాపా ప్రభుత్వ హయాంలో డిప్యూటేషన్‌పై ఇతర శాఖకు వెళ్లి రూ.కోట్లలో అక్రమాలకు పాల్పడి ఛార్జి మెమోలు అందుకున్న అధికారి, గతంలో ముడుపులు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన అధికారి కీలక ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం.

ఏడాది అవుతున్నా ముందడుగు పడలే!

డీసీసీబీ బ్యాంకు పరిధిలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆయా శాఖల్లో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ కావడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు సహకార శాఖ అధికారులు వెళ్లి విచారణ చేసి నివేదికలు ఇస్తున్నారు. ఈ క్రమంలో అక్రమాలకు పాల్పడిన ఉద్యోగులపై సర్‌ఛార్జి విచారణ చేసే క్రమంలో అప్పటికే అవినీతి ఆరోపణలు ఉన్న అధికారులు విచారణ చేయడం వివాదాస్పదమవుతోంది. బ్యాంకు సొమ్ము దుర్వినియోగం వెనుక ఉన్న సూత్రధారుల పాత్రను బహిర్గతం చేయడంలో అంతులేని నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకుపై విచారణకు ఆదేశించి ఏడాది అవుతున్నా ఇప్పటికీ ముందడుగు పడలేదు.

ముడుపులిస్తే ఒకలా.. లేదంటే మరోలా..

ఒక అధికారి సర్‌ఛార్జి విచారణలో కొందరు ఉద్యోగుల నుంచి రూ.లక్షలు ఇస్తే నామమాత్రపు చర్యలతో సరిపెడతానని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఒక అధికారి అయితే కొందరు ఉద్యోగులను కాపాడడమే ధ్యేయంగా విచారణాధికారులను ప్రభావితం చేస్తున్నారు. వైకాపా హయాంలో సొసైటీలు, బ్యాంకు బ్రాంచీల్లో రూ.22కోట్లకుపైగా దుర్వినియోగం జరిగితే విచారణలో అంతులేని నిర్లక్ష్యం చేసి అక్రమార్కులకు వంతపాడారు. ఒక బ్యాంకు శాఖలో జరిగిన అక్రమాలపై విచారణ చేయడం, బాధ్యులపై చర్యలు తీసుకోవడం వెనువెంటనే జరిగిపోయాయి. ఆరోపణలున్న అధికారులను కీలక విచారణలు అప్పగించడంపై అంతర్యమేమిటో వారికే తెలియాలి.

పదిసూత్రాలపై.. ప్రత్యేక కార్యాచరణ

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, కలెక్టరేట్, నెహ్రూనగర్

స్వర్ణాంధ్ర 2047లో భాగంగా ముఖ్యమంత్రి సూచించిన పది సూత్రాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. రెండు రోజుల కలెక్టర్ల సదస్సులో భాగంగా సీఎం, ఉన్నతాధికారులు పలు అంశాలపై చేసిన సూచనలు పరిగణనలోకి తీసుకుని పనిచేస్తామని పేర్కొన్నారు. 'పేదరికం లేని సమాజం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధికల్పన, మానవ వనరుల అభివృద్ధి, నీటిభద్రత, సాగులో సాంకేతికత, ప్రపంచస్థాయి ప్రమాణాలతో లాజిస్టిక్స్, స్వచ్ఛాంధ్ర వంటి లక్ష్యాల సాధనకు కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తాం. ఎంఎస్ఎంఈలకు ప్రాధాన్యం ఇచ్చి తయారీ రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగయ్యేలా చూస్తాం. ధాన్యం సేకరణపై దృష్టి సారించి రైతులకు మద్దతు ధర దక్కేలా చర్యలు తీసుకుంటున్నాం. వర్షాకాలంలో డ్రెయిన్ల వల్ల ఎదుర్కొన్న ఇబ్బందులను సీఎం దృష్టికి తీసుకెళ్లాను. వేసవిలో ప్రత్యేక కార్యాచరణతో డ్రెయిన్లు పూడిక తీసి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూసుకోవాలని సూచించారు. జిల్లాలో రాజధాని అమరావతి నిర్మిస్తున్నందున పలు ప్రాజెక్టులు వస్తున్నాయని, అవి సకాలంలో ప్రారంభించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం సూచించారని' కలెక్టర్ వివరించారు.

పాల్గొన్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్

★ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని మార్పులు తీసుకొచ్చాం. మరింత సమర్థంగా నిర్వహించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నాం. కొన్ని సమస్యలను వెసులుబాటు ఆధారంగా అర్జీ అందిన రోజే పరిష్కరించేలా చర్యలు చేపడతాం. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు సమర్థంగా చేరవేయాలని, శాంతిభద్రతలు అదుపులో ఉన్నప్పుడే ప్రశాంతత నెలకొని పెట్టుబడిదారులు రావడానికి మార్గం సుగమం అవుతుందని' సీఎం దిశా నిర్దేశం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

పక్కాగా లెక్క!

ఈనాడు, అమరావతి

జీఎంసీ వాహనాలకు జీపీఎస్ ట్రాకర్లు

చెత్త తరలించే వాహనాలు ఎన్ని ట్రిప్పులు నడిచాయో తెలియదు.. శివారు కాలనీలకు ట్యాంకర్లు ఎన్నిసార్లు నీటిని తీసుకెళ్లాయో లెక్క లేదు.. ఫలానా ప్రాంతంలో పూడిక తీశామంటూ ఒకరు... పదిసార్లు రోడ్లను శుభ్రంగా ఊడ్చేశామంటూ మరొకరు... ఇలా మాటల్లో చెప్పే లెక్కలన్నీ చేతల్లో కనిపించని పరిస్థితి. వాస్తవాలేమిటో తేల్చలేని యంత్రాంగం నిర్లిప్తత. కాకిలెక్కల మాటున ప్రజాధనం దుర్వినియోగమవుతుండగా... జీఎంసీపై భారం పడుతోంది. ఈ నేపథ్యంలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు అధికారులు దృష్టి పెట్టారు. ఇందుకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించనున్నారు. జీఎంసీకి చెందిన అన్ని వాహనాలకు జీపీఎస్ ట్రాకర్లు పెడుతున్నారు.

చెత్త తరలించే ఆటోలు

★ జీఎంసీకి వివిధ రకాల వాహనాలు 300కుపైగా ఉన్నాయి. ఇందులో చెత్త తరలించేందుకు ఉద్దేశించిన ఈ-ఆటోలే 220 వరకు ఉన్నాయి. కొన్ని మరమ్మతులకు గురయ్యాయి. వీటితోపాటు శివారు కాలనీలకు నీటిని సరఫరా చేసేందుకు కొన్ని ట్యాంకర్లను అద్దెకు తీసుకున్నారు.

★ ఒక ట్రిప్పే తరలించి.. నాలుగు ట్రిప్పులు రాసుకున్నా గుర్తించలేని దుస్థితి. క్షేత్రస్థాయి సిబ్బంది కుమ్మక్కవడంతో కాకి లెక్కల బాగోతం తలనొప్పిగా తయారైంది. దీనికి చెక్ పెట్టేందుకు జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రత్యేక వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. వారం రోజుల వ్యవధిలో ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నది లక్ష్యం. ఈ ట్రాకర్లను నూతనంగా ఏర్పాటు చేస్తున్న కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానిస్తారు.

నిరంతర పరిశీలన

జీఎంసీకి చెందిన కీలక కార్యకలాపాలన్నీ కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షిస్తారని అధికారవర్గాలు తెలిపాయి. రోజువారీ ఉదయం చెత్త తరలింపు, నీటి సరఫరా, ఆక్రమణలు.. ఇలా అన్ని సమస్యలపైనా ప్రజలు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా సిబ్బంది సహా సమాచార వ్యవస్థలు అందుబాటులో ఉంటాయి. ప్రత్యేకాధికారులనూ నియమించనున్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సిబ్బంది పనితీరు, ప్రజల నుంచి అందే సమాచారాన్ని ఉన్నతాధికారులు కార్యాలయంలో నుంచే పర్యవేక్షించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

స్కాన్ చెయ్.. అభిప్రాయం చెప్పేయ్..

చౌకధరల దుకాణాల వద్ద సమస్యలకు చెక్

జిల్లాలో చౌకధరల దుకాణాలు: 972
రేషన్ కార్డులు: 5,95,299

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాయితీ సరకులు పొందే కార్డుదారులు.. వారి ఇబ్బందులను అధికారుల వద్దకు వెళ్లి తెలియజేయడం శ్రమతో కూడుకున్న పని. ఇకపై అటువంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ప్రభుత్వమే రేషన్ దుకాణాల నిర్వహణకు సంబంధించి కార్డుదారుల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు సాంకేతికతతో ముందుకొచ్చింది. కార్డుదారులు చేయాల్సిందల్లా.. స్మార్ట్ ఫోన్‌లో రేషన్ దుకాణం వద్దనున్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అభిప్రాయాన్ని చెప్పేయొచ్చు.

★ ప్రభుత్వం గతంలో ఉన్న ఎండీయూ వాహనాలను నిలిపివేసి ఈ ఏడాది జూన్ నుంచి చౌక ధరల దుకాణాల ద్వారా కార్డుదారులకు రేషన్ సరకులు పంపిణీ చేస్తోంది. ఈ క్రమంలో కార్డుదారులకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే. . వెంటనే వారి అభిప్రాయాన్ని తెలిపేలా క్యూఆర్ కోడ్‌ను అందుబాటులో ఉంచింది. కార్డుదారులు రేషన్ దుకాణం వద్ద బ్యానర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి.. రేషన్ దుకాణం నంబరు నమోదు చేయాలి. వెంటనే ఈ నెల రేషన్ తీసుకున్నారా.. సరకుల నాణ్యతపై సంతృప్తిగా ఉన్నారా.. తూకానికి సంబంధించి తేడాలున్నాయా.. డీలరు మర్యాదగా వ్యవహరిస్తున్నారా.. సరకులకు ఏమైనా అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారా.. ఇలా ప్రశ్నలు కనిపిస్తాయి. వాటికి కార్డుదారులు అవును, కాదు అని సమాధానం ఎంపిక చేసి సబ్మిట్ కొట్టాలి. అనంతరం కార్డుదారుల ఫోన్ నంబర్‌ను టైప్ చేస్తే ఓటీపీ వస్తుంది. ఓటీపీ నమోదు చేస్తే కార్డుదారుల అభిప్రాయం నేరుగా ప్రభుత్వ వెబ్‌సైట్‌కు చేరుతుంది. ఆ ఫిర్యాదుల ఆధారంగా అధికారులు చర్యలు చేపడతారు.

డీఆర్‌డీఏ ఎఫ్ఏసీ పీడీగా విజయలక్ష్మి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్‌గా వి.విజయలక్ష్మికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ.. కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఉత్తర్వులు జారీ చేశారు. పీడీగా బాధ్యతలు నిర్వహించిన టి.వి.విజయలక్ష్మి ఈనెల 9న విధుల నుంచి రిలీవ్ కావడంతో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయలక్ష్మిని ఇన్‌ఛార్జి పీడీగా నియమించారు. రెగ్యులర్ పీడీని ప్రభుత్వం నియమించడంలో ఆలస్యమవుతుండడంతో ఆర్థిక అంశాలతో పాటు పరిపాలన అంశాలపై నిర్ణయం తీసుకోవడానికి వీలుగా ఎఫ్ఏసీ పీడీగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

నూరేళ్ల చరిత్రకు సాక్ష్యం నల్లచెరువు

గుంటూరు నగరం నడిబొడ్డున ఉన్న నల్ల చెరువు ప్రాంతం గురించి తెలియని వారు ఉండరు. ఇక్కడ 100 ఏళ్ల కిందట 15 ఎకరాల్లో చెరువు ఉండేది. దీనిని నల్లచెరువుగా పిలిచేవారు. 1977లో తుపాను తాకిడికి చెరువు కట్టపై నివాసం ఉండే వారితో పాటు, చుట్టుపక్కల ప్రాంతాల్లో గుడిసెల్లో ఉండేవారు మృత్యువాతపడ్డారు. పీకలవాగు నుంచి శవాలు కొట్టుకొచ్చి నల్లచెరువులో తేలియాడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. నాటి ప్రధాని ఇందిరాగాంధీ నల్లచెరువు కట్ట ప్రాంతంలో పర్యటించి మృతుల కుటుంబాల్ని పరామర్శించారు. అప్పట్లో మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు ఇక్కడి పరిస్థితుల్ని ఇందిరాగాంధీకి వివరించి ఇక్కడి చెరువులోని కొంతభాగాన్ని పూడ్పించారు. కట్టపై ఉండేవారికి శాశ్వత నివాసం కోసం ప్రధాని చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు ఇప్పించారు. ప్రస్తుతం నల్లచెరువు జీరో లైను నుంచి 25వ లైను వరకు నివాసగృహాలు వెలిశాయి. ఆ ప్రాంతానికి ఇందిరాకాలనీ అని నామకరణం చేశారు. మిగిలిన కొంతభాగంలో నగరపాలికలో పని చేసే వర్కర్స్‌కు ఇళ్లు ఇవ్వడంతో దానికి వర్కర్స్ కాలనీ అని పేరు వచ్చిందని నాటి పెద్దలు చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

కుమారుడి పుట్టిన రోజు ఘర్షణ.. తల్లి ఆత్మహత్య

ప్రత్తిపాడు (కాకుమాను), న్యూస్‌టుడే : పిల్లల పుట్టినరోజు వేడుకలను తల్లిదండ్రులు ఆనందంగా చేసుకోవడం చూస్తుంటాం.. కానీ కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యుల మధ్య జరిగిన గొడవతో తల్లి ఆత్మహత్యాయత్నం చేసి చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం.. ప్రత్తిపాడు మండల యనమదలకు చెందిన సాంబశివరావుకు యడ్లపాడు మండలం చెంఘీజ్‌ఖాన్ పేటకు చెందిన కల్పనతో 2023లో వివాహం జరిగింది. వారికి ఓ కుమారుడు ఉన్నారు. 15న కుమారుడి పుట్టిన రోజు కారణంగా భర్త, అత్తమామలతో కల్పనకు గొడవ జరిగింది. అప్పటి నుంచి మనస్తాపం చెందింది. 17న బుధవారం ఇంట్లో గడ్డి మందు తాగింది. కుటుంబ సభ్యులు గుంటూరులో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి మృతి చెందింది. దీనిపై ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కమ్మేస్తోంది.. కబళిస్తోంది..

న్యూస్‌టుడే, నెహ్రూనగర్

దాడులు చేస్తున్నా డ్రగ్స్‌తో దొరుకుతూనే ఉన్నారు
నాటి వైకాపా ప్రభుత్వ పాపమే యువతకు శాపమై..

నవంబరు 27న ఏటుకూరు రోడ్డులోని ఓ ఇంట్లో పెద్ద మొత్తంలో లిక్విడ్ గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేశారు.

డిసెంబరు 7న లాల్‌పురం రోడ్డు డొంక వద్ద ఆరుగురు గంజాయి విక్రేతలను పోలీసులు అరెస్టు చేశారు.

తాజాగా ఓ ముఠా గుంటూరులో ఓ బాలికను మత్తుకు బానిసను చేసిన వైనం తెలుసుకున్న ఆమె తల్లి మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం చేయడం అందరినీ కలచివేసింది.

గంజాయి, డ్రగ్స్ ముఠాలు రెచ్చిపోతున్నాయి. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో యువతకు పార్టీల పేరుతో గంజాయి, మత్తు పదార్థాలు అలవాటు చేస్తున్నాయి. ధనార్జనే ధ్యేయంగా డ్రగ్స్ విక్రయిస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి. గత వైకాపా ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు యథేచ్ఛగా డ్రగ్స్ రవాణా, విక్రయాలు సాగించడంతో కొందరు యువత వాటికి బానిసలుగా మారారు. ఇందుకోసం సులువుగా డబ్బులు సంపాదించడానికి గంజాయి, డ్రగ్స్ రవాణా, అమ్మకాలు సాగిస్తున్నారు. నాటి వైకాపా ప్రభుత్వం చేసిన పాపం నేటి యువతకు శాపంగా మారింది.



స్వాధీనం చేసుకున్న గంజాయి

★ కూటమి పాలనలో ఉక్కుపాదం. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపడానికి కూటమి ప్రభుత్వం ఈగల్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఏడాది కాలంలో 3,737 కిలోల గంజాయిని జప్తు చేసింది. దానిని గత ఫిబ్రవరిలో డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తా, ఈగల్ విభాగం ఐజీ ఆకే రవికృష్ణ సమక్షంలో దహనం చేశారు. ఇటీవల ఎస్పీ వకుల్ జిందాల్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులను ఏర్పాటు చేశారు. గత మూడు నెలల్లో 150 మందిని అరెస్టు చేసి పెద్దమొత్తంలో గంజాయి, డ్రగ్స్ జప్తు చేశారు. అయినా మత్తుపదార్థాల విక్రయిస్తూ యువకులు దొరుకుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

హాట్‌స్పాట్లు ఇవే..

పాతగుంటూరు, నల్లచెరువు, ఏటుకూరురోడ్డు, లాల్‌పురం, నెహ్రూనగర్, న్యూగుంటూరు, నగరంపాలెం, శ్రీనివాసరావుతోట, గుజ్జనగుండ్ల, పట్టాభిపురం, అరండల్‌పేట, కోబాల్డుపేట, ఆదిత్యానగర్, శారదాకాలనీ, హౌసింగ్ బోర్డుకాలనీ, నల్లపాడు హాట్‌స్పాట్లుగా మారాయి.

★ ఉద్యోగ, ఉపాధి నిమిత్తం హైదరాబాద్, బెంగళూరు వెళ్తున్న కొందరు యువకులు అక్కడ డ్రగ్స్‌కు అలవాటుపడి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, రైళ్ల ద్వారా అక్రమంగా రవాణా చేస్తున్నారని పోలీసుల దర్యాప్తులో తేలింది. వీటిపై పోలీసులు దృష్టి సారించాల్సి ఉంది.

తాగి వాహనం నడిపిన ఐదుగురికి వారం జైలు

20 మందికి రూ 1.24 లక్షల జరిమానా

లారీ డ్రైవర్‌కు శ్వాస పరీక్షలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్ జిందాల్ గురువారం హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాలతో బుధవారం నగరంలో ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఐలు అశోక్‌కుమార్, సింగయ్య తమ సిబ్బందితో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. తాగి వాహనాలు నడిపిన 25 మందిపై కేసులు నమోదు చేశారు. తూర్పు ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో 14, పశ్చిమ ట్రాఫిక్ పరిధిలో 11 మంది ఉన్నారు. గురువారం 25 మందిని న్యాయస్థానంలో హాజరుపర్చగా 20 మందికి రూ.1.24లక్షలు జరిమానా, ఐదుగురికి వారం రోజులు జైలుశిక్ష విధించినట్లు ట్రాఫిక్ డీఎస్పీ తెలిపారు.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ
ప్రాంతీయ కార్యాలయము, కృష్ణాప్లాజా, డి.నెం.26-21-22, నగరంపాలెం, జిటి రోడ్డు, గుంటూరు, ఎ.పి., పిన్-522004. ఫోన్: 0863-2241184, 2243572 Email: zogtr@unionbankofindia.com

ఆవరణ కావలెను

ప్రముఖ జాతీయ బ్యాంక్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి బ్యాంకు అవసరాలకు అనుగుణంగా మార్పులు చేయడానికి వీలుగా ఉండే... చక్కగా నిర్మించిన / నిర్మాణంలో ఉన్న / లేదా నిర్మించబోయే ఆవరణ 1) **కొలకలూరు బ్రాంచి ఏరియా (కొలకలూరు మెయిన్ రోడ్డు, కొలకలూరు, తెనాలి మండలం, గుంటూరు జిల్లా-522307)**లో ప్రస్తుతము ఉన్న దగ్గర లేదా చుట్టుప్రక్కల **కొలకలూరు బ్రాంచి** కొరకు గ్రౌండ్ ఫ్లోర్ నందు తగినంత పార్కింగ్ స్థలంతో సుమారు **1400 +/- 10% చ॥అ॥ల** కార్పెట్ ఏరియా గల ఆవరణ కావలెను. (యజమానులు / ఇంటి యజమానులు బ్యాంక్ స్పెసిఫికేషన్ల ప్రకారము స్ట్రాంగ్ రూమ్ నిర్మించవలసి ఉంటుంది).
2) చంద్రమౌళినగర్ ఆఫ్ సైట్ ఎటియమ్ కొరకు ప్రస్తుతము ఉన్న దగ్గర లేదా చుట్టుప్రక్కల చంద్రమౌళినగర్, గుంటూరు ఏరియాలో ఆఫ్-సైట్ ఏటీఎం ఆవరణ నిమిత్తం, ప్రధాన రహదారికి అభిముఖంగా, మంచి ముఖద్వారంతో కూడిన, ప్రాధాన్యంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో సుమారు 60-100 చ॥అ॥ల కార్పెట్ ఏరియా గల ఆవరణ కావలెను.
ఆస్తి యజమానులు సంబంధిత లోకల్ అథారిటీస్ నుండి వాణిజ్య భవనమునకు వాణిజ్య ఉపయోగం కోసం అవసరమైన అనుమతితో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కలిగి ఉండవలెను. ఆసక్తి గల యాజమాన్యం లేదా యాజమాన్యం తరఫున చర్చలు జరపడానికి అధికారం కలిగిన వారు తమ టెక్నికల్ బిడ్/ ప్రైస్ బిడ్ ఫార్మాట్స్‌ను మా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్** లేదా ఏ ఇతర శాఖ నుండి అయినా పొందగలరు. లేదా వెబ్‌సైట్: **www.unionbankofindia.co.in** లేదా **http://etenders.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకొనగలరు. సదరు ఫార్మాట్స్‌ను తమ టెక్నికల్ బిడ్ మరియు ప్రైస్ బిడ్లను వేరు వేరు సీల్డ్ కవర్లలో ఉంచి, కవర్లపై విడివిడిగా 1) టెక్నికల్ బిడ్ **కొలకలూరు బ్రాంచి / చంద్రమౌళినగర్ ఆఫ్‌సైట్ ఎటియమ్** కొరకు మరియు 2) ప్రైస్ బిడ్ **కొలకలూరు బ్రాంచి / చంద్రమౌళినగర్ ఆఫ్‌సైట్ ఎటియమ్** కొరకు అని ప్రముఖంగా వ్రాయవలెను. సదరు ఆ విధంగా వ్రాసిన కవర్లను **ది.09.01.2026, సాయంత్రం 3 గం॥లలోగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్** చిరునామాలో సమర్పించవలెను. సదరు సమర్పించిన టెక్నికల్ బిడ్ **ది.09.01.2026, సాయంత్రం 5 గం॥లకు** యాజమాన్య వ్యక్తులు / యాజమాన్యం తరఫున చర్చలు జరపడానికి అధికారం కలిగిన వారి సమక్షంలో తెరువబడును. పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ లేదా గవర్నమెంట్/ సెమి గవర్నమెంట్ బాడీస్ వారి లీజుకు తగినట్లుగా ఉన్న ఆస్తికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఏవిధమైన కారణము చూపకనే బిడ్స్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంక్ వారికి హక్కుకలదు.
తేది: 19-12-2025 సం/- డిప్యూటీ జనరల్ మేనేజర్ & రీజనల్ హెడ్

(c) eenadu

స్థానికంగా ఉంటారా.. తాపీగా వస్తారా..?

వసతిగృహాల సంక్షేమాధికారుల నివాసంపై ఉత్తర్వుల అమలేదీ?

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే

రాష్ట్రంలోని ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల అధికారులైన హెచ్‌డబ్ల్యూవోలు, గురుకులాల ప్రధానాచార్యులు.. వారు పనిచేసే కేంద్రాల్లోనే నివాసం ఉండాలని ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. వసతి గృహాల్లో క్వార్టర్లు ఉంటే.. అక్కడ ఉండాలని.. లేకపోతే.. ఆ గ్రామ పరిధిలోనే నివాసం ఉండాలని స్పష్టం చేసింది. దాంతో ఇకనైనా హెచ్‌డబ్ల్యూవోలు, ప్రధానాచార్యులు స్థానికంగా ఉంటారా? లేదా? అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గుంటూరు నగరం కేంద్రంగా హెచ్‌డబ్ల్యూవోలు నివాసం ఉంటూ హాస్టళ్లకు రాకపోకలు సాగిస్తుండడమే దీనికి కారణం.

జిల్లాలో సంక్షేమ శాఖల వసతి గృహాలకు సంబంధించి వివరాలివీ..

విభాగం	వసతి గృహాలు	గురుకుల పాఠశాలలు
సాంఘిక	33	3
బీసీ	27	-
గిరిజన	3	3
మైనార్టీలు	2	2
దివ్యాంగులు	1	-
ఏపీఆర్ఎస్	-	1
మొత్తం	66	9

విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకమే..

జిల్లాలోని 66 వసతి గృహాల్లో 4,468 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. 9 గురుకులాల్లో 2,450 మంది చదువుతున్నారు. వేల సంఖ్యలో విద్యార్థుల సంక్షేమం, భద్రతను చూడాల్సిన హెచ్‌డబ్ల్యూవోలు, ప్రధానాచార్యులు స్థానికంగా నివాసం ఉండకపోవడంతో.. వారి భద్రత ప్రశ్నార్థకంగా మారిందనే భావన వ్యక్తమవుతోంది. ★ పెదనందిపాడు మండలం పాలపర్రు బీసీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులు అస్వస్థతకు గురైనపుడు హెచ్‌డబ్ల్యూవో అందుబాటులో లేకపోవడంతో సహాయక సిబ్బంది గ్రామస్థులకు సమాచారం ఇవ్వగా.. స్పందించి వారి వాహనాల్లో విద్యార్థులను స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించడంతో ప్రమాదం తప్పింది. ఇలాంటి సంఘటన జరిగినపుడు ఉన్నతాధికారులు హడావుడి చేయడం, తర్వాత మిన్నకుండిపోతున్నారనే విమర్శలున్నాయి.

సరకులు పక్కదారి పట్టే అవకాశం

ఉదయం, సాయంత్రం వేళల్లో హాస్టళ్లలో ఉండి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరకులు సిబ్బందికి ఇచ్చి ఆహారం, కూరలను సిద్ధం చేయించాల్సి ఉండగా ఎక్కువ మంది సరకులను ముందు రోజే ఇచ్చి తర్వాత తాపీగా వస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. దాంతో సహాయ సిబ్బంది సరకులు దారి మళ్లించి అరకొరగా వండుతున్నారనే ఫిర్యాదులు లేకపోలేదు.
★ ఇటీవలే విద్యార్థుల ముఖచిత్ర హాజరు విధానం (ఎఫ్‌ఆర్‌ఎస్‌)ను ప్రభుత్వం ప్రవేశపెట్టడంతో కొందరు హెచ్‌డబ్ల్యూవోలు సహాయ సిబ్బందితో హాజరు నమోదు చేయిస్తున్నారు. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి రోజులైనా హెచ్‌డబ్ల్యూవోలు గుంటూరు, తెనాలి నుంచి విధులకు హాజరవుతుండడం గమనార్హం.

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లొకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కులో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

ఆహార ధాన్యాల కొరత నివారించడమే లక్ష్యం

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: ఆహార ధాన్యాల కొరతను నివారించేలా శాస్త్రవేత్తలు పరిశోధనలు చేయాలని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మీదేవి అన్నారు. గుంటూరుకు సమీపం లాంలోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జాతీయ నూనెగింజల పరిశోధన స్థానం హైదరాబాద్, ఆంగ్రూ సంయుక్త ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ (వీకేఎస్ఏ)లో గుర్తించిన వ్యవసాయ ప్రాముఖ్య అంశాలపై పరిశోధన ప్రణాళికను రూపొందించేందుకు గురువారం కార్యశాల జరిగింది. ఐఐఓఆర్ సంచాలకులు, నోడల్ అధికారి డాక్టర్ ఆర్.కె.మాథుర్ అధ్యక్షత వహించారు. శారద జయలక్ష్మీదేవి మాట్లాడుతూ రైతులు, ప్రజలకు ఉపయోగపడేలా పరిశోధనలు చేయాలన్నారు. మాథుర్ మాట్లాడుతూ రానున్న ఐదేళ్ల కాలానికి రాష్ట్రంలో వరి, మొక్కజొన్న, పత్తి, మిరప, అపరాలు, మామిడి పంటల్లో పరిశోధన, విస్తరణ అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి, ఐసీఏఆర్‌కు నివేదిక పంపుతామన్నారు. గుంటూరు ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో ఎస్సీ ఉప ప్రణాళిక కింద రైతులకు నువ్వు పంట విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆంగ్రూ పరిశోధన, విస్తరణ విభాగాల సంచాలకులు పి.వి.సత్యనారాయణ, జి.శివనారాయణ, శ్రీవెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త శ్రీలత, మత్స్య విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త సుగుణ, ఆంగ్రూ శాస్త్రవేత్తలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆంగ్రూ వీసీ శారద జయలక్ష్మీదేవి

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	50,648
అమ్మకాలు:	51,757
నిల్వలు:	12,711

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా ధరలు)

334	10,000-17,300
నంబర్ 5	12,000-15,400
273	11,500-14,400
341	10,500-16,500
సూపర్ 10	12,000-16,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-16,000
బాడిగ	10,500-16,500
దేవనూరు డీలక్స్	11,000-17,500
ఆర్మూర్	10,000-12,700

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-16,800
నంబర్ 5	11,000-15,200
341	11,000-16,600
4884	11,500-14,500
సూపర్ 10	12,000-16,700

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	11,000-14,800
బాడిగ	10,000-16,300
దేవనూరు డీలక్స్	10,500-15,800
తాలు	5,200-7,700

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

91.9 FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

APSRTC
టెండరు ప్రకటన
పల్లె వెలుగు
నెల్లూరు, జోన్-III పరిధిలో గల 5 జిల్లాల లోని (నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు) 28 ఖాళీ స్థలములను 15 సంవత్సరాల కాల వ్యవధితో వ్యాపార నిమిత్తం అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు టెండర్లు పిలవబడమైనది. (1) Schedule Download : Start Date & Time : 20.12.2025, 10:30 hrs, End Date & Time : 07.01.2026, 17:00 hrs. (2) Tenders submission Date & Time (Off-line) : 08.01.2026, 10:30 hrs(Start) to 14:00 hrs(end), at Executive Director's Office, Nellore. (3) Tenders Opening Date & Time (Off-line) : 08-01-2026, at 15:00 hrs, at Executive Director's Office, Nellore. (4) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ : www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (5) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.
T.No.:797(08)/OS-15/NLR(Zone-III)/2025, తేది:19.12.2025 సం/- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జోన్-III, నెల్లూరు.

దేశాభివృద్ధిలో పరిశోధనల పాత్ర కీలకం

ఏపీ వీఐటీలో జాతీయ స్థాయి ఆవిష్కరణల పోటీ అన్వేషణ్- 2025

తుళ్లూరు, న్యూస్‌టుడే : అమరావతిలోని వీఐటీ ఏపీ యూనివర్సిటీలో గురువారం భారత విశ్వ విద్యాలయాల సంఘ ఆధ్వర్యంలో విద్యార్థుల పరిశోధన, ఆవిష్కరణల పోటీ (సౌత్ జోన్) అన్వేషణ్- 2025 కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో ఈ నెల 17, 18 రెండు రోజుల పాటు యూనివర్సిటీలో నిర్వహించారు.
★ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంగళగిరిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.అహంతెం శాంతా సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువత చేసే పరిశోధనలు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కృత్రిమ మేధలో ప్రపంచంలో నైతిక, ఆధారాల ఆధారిత ప్రభావంతమైన శాస్త్రీయ విచారణ అవసరాన్ని వివరించారు. గౌరవ అతిథిగా హాజరైన జీనియస్ ఫిల్టర్ అండ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పంచుమర్తి లక్ష్మీ భీమేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ పరిశోధన కార్యకలాపాలను వాస్తవ ప్రపంచ పారిశ్రామిక, సామాజిక సవాళ్లతో అనుసంధానించాలని సూచించారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) జాయింట్ డైరెక్టర్ డా.అమరేంద్ర పాణి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.
★ కార్యక్రమంలో 34 విశ్వ విద్యాలయాల నుంచి మొత్తం 964 మంది విద్యార్థులు పరిశోధన పోటీకి పేర్లు నమోదు చేసుకున్నారు. 273 మంది యువ పరిశోధకులు తమ పరిశోధనల ఆవిష్కరణలను ప్రదర్శించటానికి పోటీలకు ఎంపికయ్యారు. 36 మంది సభ్యులతో కూడిన నిర్వాహక బృందానికి వీఐటీ ఏపీ విశ్వవిద్యాలయ అధ్యాపకులు, సమన్వయకర్త డా.సంతను మండల్, డా.సోమ్య రంజన్ సాహూ (సహ సమన్వయకర్త) నాయకత్వం వహించారు. ఏపీ వీఐటీ వైస్ ఛాన్సలర్ డా.పి అరుల్మోళి వర్మన్, రిజిస్ట్రార్ డా. జగదీష్ చంద్ర ముదిగంటి పాల్గొన్నారు.

పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అహంతెం శాంతా సింగ్, వీఐటీ ఏపీ యూనివర్సిటీ ప్రతినిధులు

వసూళ్లకు దిగితే.. కఠిన చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

నగరపాలకసంస్థ: పేదల నుంచి బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ సిబ్బందిని హెచ్చరించారు. గురువారం ఆస్పత్రిలోని తన ఛాంబర్‌లో ఎన్టీఆర్ వైద్యసేవ, ఇతర విభాగాల సిబ్బందితో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అక్రమ వసూళ్లపై ఇటీవల 'పీడించేస్తున్నారు' శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితమైన నేపథ్యంలో సిబ్బందితో సమావేశమైన ఆయన హెచ్చరికలు జారీ చేశారు. ప్రతి ఒక్కరూ నిబంధనల మేరకు నడుచుకోవాలని, ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

పోష్ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాల్సిందే

మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ శైలజ

కలెక్టరేట్(గుంటూరు): మహిళలు భద్రతతో కూడిన స్నేహపూర్వక వాతావరణంలో విధులు నిర్వహించేందుకు వీలుగా పోష్ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో మహిళల సంక్షేమం, భద్రత, వారి హక్కులు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల చట్టం 2013పై జిల్లా స్థాయి అవగాహన సదస్సు గురువారం జరిగింది. [illegible] పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు [illegible] ఫిర్యాదు చేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. పురుషులతో పాటు మహిళలు స్నేహపూర్వక వాతావరణంలో పనిచేసినప్పుడే 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని తెలిపారు. పనిచేసే చోట వేధింపులను నిరోధించేందుకు 2013లో పోష్ చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు. ప్రతి సంస్థలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు తప్పనిసరి అన్నారు. పర్యవేక్షణ అధికారులు సైతం కొన్ని సందర్భాల్లో వేధింపుల [illegible] జేసీ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులపై మహిళలు భయపడకుండా [illegible] డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, ఉద్యోగినులు, పోలీసులు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో ఐదు స్క్రబ్‌టైఫస్ కేసులు

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: గుంటూరు జీజీహెచ్‌లోని ప్రత్యేక వార్డులో గురువారం నాటికి ఐదు యాక్టివ్ స్క్రబ్ టైఫస్ కేసులున్నాయి. కొత్తగా ఎవరూ చేరలేదు. రోజువారీగా రికవరీ మెరుగ్గా ఉందని జీజీహెచ్ వర్గాలు తెలిపాయి. ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 85 స్క్రబ్‌టైఫస్ కేసులు నమోదయ్యాయని వైద్య, ఆరోగ్యశాఖ వర్గాలు వివరించాయి.

ప్రభుత్వ ఆధీనంలోనే వైద్య కళాశాలలు కొనసాగించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టిన సీపీఐ నాయకులు

గోరంట్ల (గుంటూరు), న్యూస్‌టుడే: పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణం విషయంలో పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల మాట్లాడుతూ పీపీపీ విధానం.. దళిత, గిరిజన, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు వైద్య విద్య దూరం చేసేలా ఉందన్నారు. జీవో 107, 108ని రద్దు చేయాలని యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ అప్పటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య కళాశాలలను పీపీపీ పేరుతో ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసేందుకు పూనుకున్నారని విమర్శించారు. ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్య అన్నారు. ప్రభుత్వ ఆధీనంలోనే వైద్య కళాశాలలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. వైద్య కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో, ప్రభుత్వ వనరులతో నిర్మించిన వైద్య కళాశాలలను పీపీపీ విధానం పేరుతో ప్రైవేటుపరం చేస్తామంటే కుదరదన్నారు. ఈ విధానం వల్ల వైద్య కళాశాలల్లో రిజర్వేషన్ అమలు జరగదన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ఆప్ నాయకుడు వెంకట నరసింహారావు, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సహాయ కార్యదర్శులు మేడా హనుమంతరావు, చిన్ని తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ రైతులకు శిక్షణ

కలెక్టరేట్(గుంటూరు): ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు, ఫీల్డ్ ఇన్‌స్పెక్టర్లకు కలెక్టరేట్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో పార్టిసిపేటరీ గ్యారెంటీ సిస్టమ్స్ (పీజీఎస్) ఇండియా సర్టిఫికేషన్ జారీ ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ శిక్షణలో వివిధ జిల్లాల నుంచి ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయ సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.రాజకుమారి, థిమాటిక్ లీడ్ బిజయ్ సింగ్. . ఇండియా సర్టిఫికేషన్ ప్రాముఖ్యత, ప్రకృతి వ్యవసాయ విధానాలు, క్షేత్ర స్థాయిలో తనిఖీ సమయంలో పాటించాల్సిన ప్రమాణాలు, డాక్యుమెంటేషన్ ప్రక్రియ, రైతులకు మార్గనిర్దేశం చేసే విధానాలపై అవగాహన కల్పించారు. రైతులకు నాణ్యమైన సర్టిఫికేషన్ అందించడం ద్వారా వారి ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE

PLOT FOR SALE

VINUKONDA

వినుకొండ దొనకొండ 133 గజాలు (2.75 సెంట్లు) ఇంటి స్థలం కేవలం 99999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767.

GENERAL

గుంటూరు, పేరేచర్ల NRI IT కాలేజి ప్రక్కన ORRకి మధ్య APCRDA ప్లాట్లు కలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

గోరంట్ల, ఆదిత్రి ప్రక్కన 1500, 3000 గ||, గ|| 13500 అడివి తక్కెళ్ళపాడు టాప్ కిడ్స్ దగ్గరలో 600, 1600 గ|| క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్ 87908 94569.

LEASE/ RENT

GENERAL

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +918790945555, +918712345233.

TO LET

COMMERCIAL

పేరేచెర్ల, క్రికెట్ స్టేడియం ఎదురు, 25000 బాయిలర్ కోళ్ల సామర్థ్యం గల పౌల్ట్రీ 5 షెడ్స్ అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. 98662 50965.

JOBS

Wanted Construction site engineer having experience to work at Chirala area. Send resume to Whats app 90320 79294.

Panini Granites Pvt. Ltd. – Vacancies A reputed Granite Export Unit invites applications from fresh graduates (any discipline) for the following departments: Marketing Quality, Raw Material Marking, • Accounts Interested candidates may send their CV to: contact@paninigranites.com Contact: 8008511287.

గుంటూరు అమరావతి రోడ్‌లో గల కోనసీమ కట్స్ కర్రీస్ పాయింట్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన వర్కర్స్ కావలెను. 93902 28899.

గుంటూరు, ఆటోనగర్, HP పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంపు బాయ్స్/ గర్ల్స్ కావలెను. PT/FT. 77996 89889, 80745 46302.

ది సెంట్రల్ పబ్లిక్ స్కూల్ 4/19 బ్రాడీపేట, గుంటూరు నందు వాచ్‌మెన్‌గా పనిచేయుటకు భార్య భర్తలుగా ఉన్న వారు కావలెను. వెంటనే సంప్ర. ✆: 08632233291.

తెనాలి దగ్గర, దుగ్గిరాలలోని ప్రముఖ కాపీ పరిశ్రమలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, ప్యాకింగ్ బాయ్స్ కావలెను. రూమ్, క్యాంటీన్ సౌకర్యం కలదు. ✆ 92980 11777, 80961 61777.

గుంటూరు మెయిన్‌రోడ్డు లక్ష్మీపురం నందు ట్రాన్స్ మీడియా టెక్నాలజీస్ (A.P) ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు టెక్నీషియన్స్ (M) కావలెను. 90598 12327, 96034 33369.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Senior Construction Site Incharges గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 50000/- నుండి 60000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: Civil Diploma మరియు Civil Engineering. వయస్సు:30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరము లకు సంప్రదించ గలరు. ఫోన్ నెంబర్: 89784 80429.

చిరంజీవ చిట్‌ఫండ్స్ గుంటూరులో పనిచేయుటకు ABM (M/F) కావలెను. శాలరీ 20K+ ఇన్సెంటీవ్ కలదు. సంప్ర: 72888 87749.

గుంటూరులోని ప్రముఖ పిల్లల హాస్పిటల్ నందు పనిచేయుటకు 1) ఫార్మసిస్ట్ 2) నర్సులు 3) ఆయాలు కావలెను. 85199 93945.

గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ అగ్రికంపెనీలో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. అర్హత: 10th ఆపైన. 2వీలర్ తప్పనిసరి. 91216 67272, 93467 45423.

గుంటూరు అరండల్‌పేట ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు HR మరియు రిక్రూటర్ కావలెను. 90308 22899, 97805 59999.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 3 సం||ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం||లలోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

బ్యాడ్‌గాల్స్ సినిమా బృందం సందడి

కళాశాలలో చిత్ర బృందం

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే : సాంకేతిక యుగంలో యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా మేలు కలిగించే చిత్రాలను తెరకెక్కించడం బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందని కళాశాల అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ అన్నారు. ఆర్‌వీఆర్‌జేసీ కళాశాలలో బ్యాడ్‌గాల్స్ సినిమా బృందం సందడి చేసింది. ఫణి ప్రదీప్ దర్శకత్వంలో చిత్ర షూటింగ్ పూర్తి చేసుకొని ఈనెల 25న విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో చిత్ర బృందం గురువారం కళాశాల సందర్శించింది. నటులు విద్యార్థులతో కలిసి నృత్యాలు చేసి అలరించారు. అంచల్ పాయల్, రోహన్ హీరో, హీరోయిన్‌గా నటించగా చంద్రబోస్ పాటలు రాశారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

పౌరసరఫరాల సంస్థ డీఎం తులసి బదిలీ

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ తులసి రాష్ట్ర కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గురువారం ఆమె గుంటూరు జిల్లా మేనేజర్‌గా విధుల నుంచి రిలీవ్ అయ్యారు. ఇన్‌ఛార్జి బాధ్యతలను బాపట్ల జిల్లా డీఎం శ్రీలక్ష్మికి అప్పగిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నిద్ర మాత్రలు మింగిన వివాహిత

గుంటూరు (నగరంపాలెం), న్యూస్‌టుడే: కోర్టులో కేసుకు హాజరైన ఓ మహిళ స్పృహ తప్పి పడిపోవడంతో పోలీసులు, కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో వెంటనే గుంటూరు సర్వజనాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు కృష్ణ తులసీనగర్‌కు చెందిన కోపూరి శ్రీలక్ష్మికి, స్థానిక ఉపాధ్యాయుడికి చెల్లని చెక్కు కేసులో వివాదం నెలకొంది. దీనిపై కోర్టులో కేసు వాయిదా ఉండడంతో గురువారం ఉదయం 11 గంటలకు హాజరయ్యారు. కోర్టు హాలులో న్యాయమూర్తి ఎదుట తన బాధను వ్యక్తం చేస్తూ.. కళ్లు తిరిగి పడిపోయారు. వెంటనే పోలీసులు, కుటుంబ సభ్యులు ఆమెను జీజీహెచ్ తరలించారు. నిద్రమాత్రలు అధికంగా మింగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీలక్ష్మి అపస్మారక స్థితిలోకి వెళ్లగా.. జీజీహెచ్ వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

చికిత్స పొందుతున్న కోపూరి శ్రీలక్ష్మి

నాడు వైకాపా నేతల వేధింపులు తాళలేక...

వైకాపా ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకుల వల్ల ఇబ్బందులకు గురైన బాధితులు.. ఆదర్శ మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలిగా పని చేస్తున్న కోపూరి శ్రీలక్ష్మి వద్దకు వచ్చేవారని కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితులకు అండగా ఉంటుందనే కక్షతో అప్పటి వైకాపా నాయకులు శ్రీలక్ష్మిపై తప్పుడు కేసులు బనాయించి, భౌతికంగా దాడికి పాల్పడినట్లు ఆరోపించారు. ఆమెకు ఉన్న రెండు ప్లాట్లను లాగేసుకొన్నారన్నారు. అప్పట్లో వైకాపా ప్రభుత్వ తీరును నిరసిస్తూ దిల్లీలో చేతి బొటన వేలు కోసుకుందన్నారు. ఇప్పుడు చెల్లని చెక్కు కేసులో న్యాయం జరగడంలేదని మానసిక ఆందోళనకు గురై నిద్ర మాత్రలు మింగినట్లు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, రిటైల్ ధర - 155, చికెన్ విత్‌స్కిన్ - 225, చికెన్ స్కిన్‌లెస్ - 256.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -123 రిటైల్ ధర 150 చికెన్ విత్ స్కిన్ - 218, చికెన్ స్కిన్‌లెస్ - 248.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, 144, 155 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య

ఫిరంగిపురం న్యూస్‌టుడే : గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం మేరికపూడిలో కౌలు రైతు బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, బంధువుల వివరాల మేరకు.. షేక్ మస్తాన్ వలీ (69) కౌలు రైతు. 2 ఎకరాల్లో పత్తి, 3 ఎకరాల్లో మిరప పంట సాగు చేశాడు. ప్రతికూల వాతావరణం, తెగుళ్ల కారణంగా సాగులో తీవ్ర నష్టాలు రావటంతో సుమారు రూ.15 లక్షల మేర అప్పు అయింది. ఇది తీరే మార్గం లేక పొలంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి ఉద్యాన అధికారుల సమీక్ష సమావేశం నేడు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఉద్యాన శాఖ అధికారుల సమీక్ష సమావేశం గుంటూరులోని జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో శుక్రవారం జరగనుంది. ఆయా జిల్లాలకు చెందిన ఉద్యాన శాఖ అధికారులు, రాష్ట్ర సంచాలకుల కార్యాలయ అధికారులు హాజరు కానున్నారు. ఆ శాఖ రాష్ట్ర సంచాలకులు కె.శ్రీనివాసులు సమీక్షిస్తారు. ఆ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

ఎత్తిపోతల పథకం పరిశీలన

ఎత్తిపోతల వద్ద విద్యుత్తు ఎస్‌ఈ రమేష్, పీజీసీ నీటి సంఘ కమిటీ ఛైర్మన్ కుసుమ తదితరులు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: కొప్పర్రు ఎత్తిపోతల పథకాన్ని గురువారం విద్యుత్తు శాఖ ఎస్‌ఈ రమేష్, పీజీసీ నీటి సంఘ కమిటీ ఛైర్మన్ కల్లూరి కుసుమ, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌ఈ మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం పథకానికి చెందిన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లను దొంగలు అపహరించారని, కొత్తది అమర్చుతామని పేర్కొన్నారు. కుసుమ మాట్లాడుతూ 2022 నుంచి వైకాపా ప్రభుత్వం పథకం మరమ్మతులు పట్టించుకోలేదని.. దీంతో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. పథకాన్ని త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఆమె రాజుపాలెం, పల్లపాడు వద్ద మల్లాయపాలెం మేజర్ కాలువ పరిశీలించారు. సాగునీటి కోసం ఆందోళన వద్దని, మొక్కజొన్న పూర్తయ్యే వరకు నీటిని అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యుత్తు శాఖ డీఈ సత్యనారాయణ, ఏఈ మురళీకృష్ణ, ఎల్‌వి బి.శ్రీనివాసరావు, ఏఈ ఎన్‌ఎస్‌వి రమేష్‌బాబు, తెదేపా నాయకులు వెంకటప్పయ్య, పెద్దన్న, సురేష్, శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, కె.సురేష్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి శిక్షణ

సమావేశంలో సూచనలు చేస్తున్న కమిషనర్ అలీం బాషా

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో పారిశుద్ధ్య సిబ్బందికి, మెప్మా సిబ్బందికి, స్వచ్ఛ ఆంబాసిడర్లకు నగరపాలక సంస్థ కమిషనర్ అలీం బాషా గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఐటీసీ మిషన్ సంస్థ సహకారంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఐటీసీ సంస్థ సిబ్బంది ద్వారా తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే విధానాన్ని ప్రజలకు వివరించనున్నట్లు ఆయన తెలిపారు. తడిచెత్త, పొడిచెత్త సేకరణలో భాగంగా పొడిచెత్తను సంపద కింద మార్చే ప్రక్రియను స్వచ్ఛభారత్ సంస్థ ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు, వ్యాపారులు చెత్తను కాలువల్లో, రోడ్లపై వేయకుండా సిబ్బందికి అందించాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ కమిషనర్ బి.శ్రీకాంత్, అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, సెక్రటరీ డి.శ్రీనివాసరావు, ఐటీసీ మారి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.మురళీ, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్.ఎస్ ఉమాకాంత్, మేనేజర్ సుధ తదితరులు పాల్గొన్నారు.

భవనం శిథిలం.. ఆకతాయిలకు ఆవాసం

తాడికొండ, న్యూస్‌టుడే

అధ్వానంగా పోలీస్ క్వార్టర్స్ పరిసరాలు

ఆకతాయిలకు, మందుబాబులకు తాడికొండ పోలీస్ క్వార్టర్స్ అడ్డాగా మారింది. ఇందులో మద్యం తాగుతున్నారు. గ్రామంలోని జెండాచెట్టు సెంటర్ సమీపంలో ఉన్న ఈ భవనం ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉంది. ఇళ్లలోని వ్యర్థాలను క్వార్టర్స్ ప్రాంగణంలో పడేస్తున్నారు. ఈ భవన ప్రాంగణం ప్రైవేటు వాహనాలకు, కార్యక్రమాలకు ఆసరాగా మారింది. తాడికొండలో పోలీస్ క్వార్టర్స్‌ను అభివృద్ధి చేస్తే సిబ్బంది నివాసానికి ఉపయోగా పడుతుంది. దీనిపై తాడికొండ సీఐ వాసు మాట్లాడుతూ పోలీస్ క్వార్టర్స్‌లో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను ఇప్పటికే అడ్డుకున్నట్లు చెప్పారు. ప్రాంగణాన్ని శుభ్రం చేయించామని, భవనాన్ని పునరుద్ధరించి .. ఆ ప్రాంతంలో పార్కింగ్ కాంప్లెక్స్, పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

చూశాం.. ఎంతో నేర్చుకున్నాం

రాష్ట్ర యువజనోత్సవం సందర్శించిన యువత • ఆవిష్కరణలు అద్భుతమని వెల్లడి

తాడేపల్లి, న్యూస్‌టుడే

గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయంలో గురువారం రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ నిర్వహించిన యువజనోత్సవంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు భారీగా తరలివచ్చారు. విజ్ఞానం, వినోదం, ఆహ్లాదం వాతావరణంలో సాగిన కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. వారికి తెలియని విషయాలను తెలుసుకున్నారు. ఇలాంటి సదస్సులు యువతకు ఎంతో దోహద పడతాయని అభిప్రాయపడ్డారు.

నిపుణుల సలహాలతో ఉన్నత స్థితికి

యువజనోత్సవాల్లో ఎంతో మంది యువ నిపుణులు ఇచ్చిన సలహాలు, సూచనలు పాటిస్తే మంచి భవిష్యత్తు ఏర్పడుతుంది. ఎంతో మంది దేశ, విదేశాల నుంచి వచ్చారు. వారు ఇచ్చిన ఆలోచన కార్యరూపంలో పెడితే ప్రతి ఒక్కరూ ఒక ఎంటర్‌ప్రెన్యూర్‌గా మారతారు. వారి ఆలోచనలతో సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులు రూపొందించి అమలు చేయగలుగుతారు. అందిపుచ్చుకోవడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిసింది.
- గాయత్రి, లావణ్య, డిగ్రీ, వీజే డిగ్రీ కళాశాల, మంగళగిరి, గుంటూరు జిల్లా

విద్యార్థుల్లో సృజనాత్మకతకు దోహదం

ఎంతో మంది విద్యార్థులు తమలో దాగిన సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి యువజనోత్సవాలు ఉపయోగపడతాయి. వివిధ కళాశాలల నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులు వచ్చారు. వారి ఆలోచనలు తెలుసుకున్న తర్వాత భవిష్యత్తులో ఎలాంటి ప్రాజెక్టులు తయారు చేయాలో అవగాహన వచ్చింది. యువ పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల్లో నిపుణులు చెప్పిన విషయాలు భవిష్యత్తుకు ఉపయోగంగా ఉన్నాయి.
- లోకేష్, దినేష్, రవి, అష్రఫ్, విజయవాడ

నూతన విషయాలు తెలుస్తాయి

యువజనోత్సవాలకు అన్ని కళాశాలల నుంచి యువత రావడం ద్వారా నూతన విషయాలు తెలుస్తాయి. ఎంతో మంది విద్యార్థులు వారి ఆలోచనలతో రూపొందించిన ప్రాజెక్టుల ప్రదర్శించారు. వీటి వల్ల ప్రజలకు ఉపయోగాలు ఎన్నో ఉన్నాయి. వీటిని ప్రోత్సహించేందుకు ఇలాంటి వేదికలు దోహదపడతాయి. చూసేందుకు వచ్చిన మా లాంటి వారు కూడా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు.
- మణికంఠ, నీలేష్, దిలీప్‌నాయుడు, పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాల విజయవాడ

ఆకట్టుకున్న చిత్రకళ

చిన్నతనం నుంచి చిత్రకళ అంటే ఇష్టం. కొవిడ్ సమయంలో ఇంట్లో ఉండి బొమ్మలు గీయడం ప్రారంభించాను. గీసిన బొమ్మలకు ఆదరణ లభించడంతో దీనిపై మక్కువ పెంచుకున్నాను. అప్పటి నుంచి వివిధ రంగులతో వివిధ రూపాల్లో ఉన్న బొమ్మలు గీశాను. 30 చిత్రాలు ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించాను. పెన్సిల్, వాటర్ కలర్స్, ఆయిల్ పేస్టుతో చిత్రాలు గీశాను. కళను ప్రదర్శించడమే కాకుండా దాని ద్వారా ఆదాయం కూడా లభిస్తుంది.
- కేశవర్ధన్, విద్యార్థి, తుళ్లూరు, గుంటూరు జిల్లా

ఆలోచనలు పంచుకుంటాం

యువజనోత్సవంలో వినూత్న ఆలోచనలతో వచ్చిన విద్యార్థుల వల్ల కొన్ని నూతన విషయాలు తెలుస్తాయి. ఆధునిక సమాజంలో పెరుగుతున్న పోటీతత్వంలో ఎవరు ఏ విధంగా ఆలోచిస్తున్నారు.. వాటిని ఏవిధంగా అందిపుచ్చుకోవాలనే ఉద్దేశంతో ఉన్న వారంతా రావడం వల్ల ఒకరి ఆలోచనలు మరొకరు పంచుకుంటారు. దీనివల్ల ఐక్యతా భావం పెంపొందుతుంది.
- దేవిశ్రీ, తూ.గో జిల్లా, కీర్తి, కృష్ణా జిల్లా

గోదాదేవికి సారె సమర్పణ

కార్యక్రమంలో మహిళలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పరిధిలోని సీతానగరం కొండపై విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గురువారం అమ్మవారికి మహిళలు సారె సమర్పించారు. అమ్మవారిని అలంకరించారు. భక్తులు పాల్గొన్నారు.

మదర్ తాటిపత్రి జ్ఞానమ్మ 150వ వర్ధంతి 20న..

జ్ఞానమ్మ (పాతచిత్రం)

ఫిరంగిపురం న్యూస్‌టుడే: సెయింట్ ఆన్స్ సిస్టర్స్ సంస్థ వ్యవస్థాపకురాలు, దైవసేవకి మదర్ తాటిపత్రి జ్ఞానమ్మ 150వ వర్ధంతి ఉత్సవాన్ని ఈ నెల 20న ఫిరంగిపురం బాలయేసు దేవాలయ ప్రాంగణంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. ముఖ్య అతిథిగా హైదరాబాద్ అగ్ర పీఠాధిపతి మహా పూజ్య కార్డినల్ పూల ఆంథోని, వివిధ పీఠాల పీఠాధిపతులు, గురువులు, మఠకన్యలు, పూర్వ విద్యార్థులు జ్ఞానమ్మను స్మరించేందుకు వస్తున్నారని వారు పేర్కొన్నారు.

పురుగు మందులు స్వాధీనం

ఈమని (దుగ్గిరాల), న్యూస్‌టుడే: లైసెన్స్ లేకుండా మండలంలోని ఎరువుల దుకాణాలకు పురుగు మందులు సరఫరా చేస్తున్న గుంటూరుకు చెందిన వ్యక్తిని మండల వ్యవసాయ శాఖ అధికారి అజయ్‌బాబు ఈమనిలో గుర్తించారు. అతని నుంచి రూ.3 లక్షల విలువైన సరకును స్వాధీనం చేసుకుని ఆర్‌ఎస్‌కేలో ఉంచారు. తనకు లైసెన్స్ ఉందని, ఇంటి వద్ద ఉందని అతను చెప్పాడు. సరకు దుకాణాలకు సరఫరా చేసేటప్పుడు వెంట లైసెన్స్ తేవాలని ఏవో సూచించారు. శుక్రవారం దీన్ని చూపిస్తే వదిలేస్తామని.. లేదంటే సరకు సీజ్ చేస్తామని ఏవో వెల్లడించారు.

పిచ్చిచెట్లు పెరుగుతున్నాయ్

మండలంలోని మందపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనుక భాగంలో పిచ్చిచెట్లు పెరుగుతున్నాయి. దీంతో విషప్రాణులు సంచరిస్తున్నాయి. దీనికి తోడు వర్షం కురిసినప్పుడు ఆవరణలో నీరు నిలుస్తోంది. దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంది. అధికారులు పిచ్చిచెట్లు తొలగించి, నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.
- మేడికొండూరు, న్యూస్‌టుడే

దేవున్ని నమ్ముకున్న వ్యక్తి నడత, నడక సవ్యంగా ఉండాలి

మాట్లాడుతున్న వర్ల రామయ్య, వేదికపై ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, పిల్లి మాణిక్యరావు తదితరులు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దేవుడిని నమ్ముకున్న వ్యక్తి నడత, నడక సవ్యంగా ఉండాలని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఛైర్‌పర్సన్ ఉన్నం ఝాన్సీరాణి ఆధ్వర్యంలో తెదేపా మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. పినపాటి కరుణాకరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వర్ల రామయ్య మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టే రాష్ట్రంలో అన్ని మతాల వాళ్లు ప్రశాంతంగా ఎవరి పనులు వారు చేసుకుంటున్నట్లు చెప్పారు. మంగళగిరి నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోసం సమస్త భారాన్ని నారా లోకేశ్‌పై వేసి సంతృప్తిగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ నీ వలే పొరుగు వ్యక్తిని ప్రేమించాలనే క్రీస్తు సందేశాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ సమర్థ పాలకుని వల్లే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ క్రీస్తు బోధనలు అనుసరించాలని సూచించారు. కూటమి నాయకులు కేసంనేని శ్రీఅనిత, పసుపులేటి శ్రీనివాసరావు, కొంగర జోగేంద్ర ప్రసాద్, పాటిబండ్ల హరిప్రసాద్, వెనిగళ్ల శ్రీకృష్ణప్రసాద్, గూడూరు వెంకట్రావ్, యేళ్ల జయలక్ష్మి, కనికళ్ల చిరంజీవి, అద్దేపల్లి గణేష్ పాల్గొన్నారు.

వసతి గృహాలు.. సమస్యలకు నిలయాలు

ఫిరంగిపురంలో అద్దె ఇంట్లో వసతి గృహం

ఫిరంగిపురం మండలంలో ఏళ్లుగా ప్రభుత్వ వసతి గృహాలు సమస్యలతో సతమతమవుతున్నాయి. ఫిరంగిపురం సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం ఎదుట ప్రభుత్వ ఖాళీ స్థలం ఉంది. అందులో పిచ్చిగడ్డి పెరుగుతోంది. విష ప్రాణులు తిరుగుతున్నాయి. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. దుర్వాసన వస్తోంది. అదే గ్రామంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ (బీసీ) బాలుర వసతి గృహానికి సొంత భవనం లేదు. ఏళ్లుగా అద్దె ఇంట్లో నిర్వహిస్తున్నారు. ఇరుకుగా ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మరో పక్క ప్రభుత్వానికి ఖర్చు పెరుగుతోంది. సంబంధిత అధికారులు సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.
- మేడికొండూరు, న్యూస్‌టుడే

సీడ్ యాక్సెస్ రోడ్డులో యువకుడి మృతి

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని ప్రాంతంలోని సీడ్ యాక్సెస్ రోడ్డుపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల వివరాల ప్రకారం.. కృష్ణా జిల్లా, పామర్రు మండలం, కొమరవోలుకు చెందిన ఎం.ఫణీంద్ర (31) బుధవారం రాత్రి సీడ్ యాక్సెస్ రోడ్డులో ద్విచక్ర వాహనంపై వెళుతూ రాయపూడి సమీపంలో ఆగి ఉన్న ట్రాలీని ఢీకొట్టాడు. దీంతో రోడ్డుపై పడిన యువకుడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు కారులో తుళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తుళ్లూరు ట్రాఫిక్ పోలీసులు మృతదేహాన్ని మంగళగిరి వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పశ్చిమ బెంగాల్ వాసి ఆత్మహత్య

తుళ్లూరు, న్యూస్‌టుడే: పశ్చిమ బెంగాల్‌కు చెందిన అర్జున్‌దాస్ (34) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతను ఐనవోలు టిడ్కో గృహాల్లో అద్దెకు ఉండేవాడు. తాను అద్దెకు ఉంటున్న గదిలో గురువారం ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తుళ్లూరు ఎస్సై కలగయ్య కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు. మృతికి కారణాలు తెలియరాలేదు.

ఉండవల్లి కూడలిలో ఇరువర్గాల ఘర్షణ

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని ఉండవల్లి కూడలిలో మద్యం దుకాణంలో రెండు వర్గాలు ఘర్షణ దిగాయి. పోలీసుల వివరాల మేరకు.. మద్యం దుకాణంలో మద్యం తాగిన బంధువర్గంలో ఇరువర్గాల మధ్య వివాదం రేగి.. పరస్పరం కొట్టుకున్నారు. ఒక వర్గంలోని వ్యక్తిపై రౌడీషీట్ ఉంది. మరొకరు జేబుదొంగ. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇనుము, డీజిల్ చోరీ

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: పలకలూరు రోడ్డు నారాయణ కళాశాల సమీపంలోని సన్‌సిరి వెంచర్‌లో నిల్వ చేసిన ఇనుము, డీజిల్, నిర్మాణ సామగ్రి, బోల్టులను గురువారం దొంగలు చోరీ చేశారు. తాపీ మేస్త్రీ నూతక్కి ప్రసాదు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆలయంలో భక్తునిపై దాడి

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో ఇద్దరు భక్తుల మధ్య ఏర్పడిన వివాదం ఘర్షణకు దారి తీసింది. క్యూలైన్లో ఉన్న భక్తుడిపై మరో భక్తుడు భౌతిక దాడికి పాల్పడ్డాడు. రాజ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లేందుకు క్యూ లైన్లో కదలకుండా ఉన్న ఓ భక్తుడిని వెనుక ఉన్న వ్యక్తి ముందుకు సాగాలని కోరాడు. దీంతో అతను తనను ప్రశ్నించిన వ్యక్తిపై దాడికి పాల్పడ్డాడు. ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరా దృశ్యాలు పరిశీలించి.. చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

పెదనందిపాడు : బహుమతులు పొందిన విద్యార్థులతో అధికారులు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి కలిగి ఉండాలని ఎంఈవో జాకబ్ అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ఎంపీడీవో లక్ష్మీదేవి ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ విభాగాలకు చెందిన ప్రదర్శనలు పాఠశాలల విద్యార్థులు తిలకించారు. పాలపర్రు ప్రభుత్వ పాఠశాలకు చెందిన మేధా నివాస్ (6వ తరగతి) రూపొందించిన మంకీ గన్ ఆకట్టుకుని అతను వ్యక్తిగత బహుమతి సాధించాడు. అప్న జడ్పీహెచ్ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జవహర్ రాణి, నాగరాజు, సాయిప్రసాద్ బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా పెదనందిపాడు కళాశాల అధ్యాపకులు లక్ష్మారెడ్డి, గీతాలక్ష్మి వ్యవహరించారు.

కాకుమాను: కాకుమాను, ప్రత్తిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో సైన్స్ ప్రదర్శనలను ఎంఈఓలు కెనడీ, రమాదేవి పరిశీలించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు అలరించాయి.

మేడికొండూరు: మేడికొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ఎంఈవో నాగేశ్వరరావు దీన్ని ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయిని జయప్రద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాకుమాను : ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంఈఓ కెనడీ

మేడికొండూరు : వివరాలు తెలుసుకుంటున్న ఎంఈవో నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు

పెదనందిపాడు ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు ఎస్సైగా సీహెచ్ సత్యనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నల్లపాడు నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలను రక్షించడమే తన ధ్యేయమని, సమస్యలుంటే ప్రజలు తనను నేరుగా కలవచ్చని చెప్పారు. ఇప్పటి వరకు ఎస్సైగా పని చేసిన మధుపవన్ గుంటూరుకు బదిలీ అయ్యారు.

విద్యార్థుల భాగస్వామ్యం అవసరం

గుంటూరు రూరల్: గ్రామీణ వికాసమే లక్ష్యంగా ప్రభుత్వ కార్యక్రమాల్లో విద్యార్థుల భాగస్వామ్యం అవసరమని ఆర్వీఆర్‌జేసీ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. కళాశాలలోని 8 ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఓబులనాయుడుపాలెం, పొత్తూరు, యనమదల, చౌడవరం, కొండెపాడు, కోయవారిపాలెం, బొర్రావారిపాలెం, తిక్కిరెడ్డిపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి శుభ్రమైన జీవన విధానం, వ్యక్తిగత పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ డి.లక్ష్మణ్ విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల అనర్థాలు వివరించారు. ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ, కృష్ణప్రసాద్, ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి జేవీ సుధీర్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, RANGA REDDY SABBASANI (Old Name) S/o. SABBASANI BALIREDDY residing at H.No. s3-374, Srirama Nagar, Near 6th APSP, Mangalagiri, Guntur District, Andhra Pradesh, India., i have Changed my name as SABBASANI BALA RANGA REDDY (New Name) S/o. SABBASANI BALIREDDY. Hereafter my name is known as SABBASANI BALA RANGA REDDY (New Name) S/o. SABBASANI BALIREDDY.

డాక్యుమెంట్స్ పోయినవి

గుంటూరు, తుళ్ళూరు మం, పెదపరిమి గ్రామం డోర్ నెం:6-5రు భాష్యం సాంబశివరావు గారి కుమారుడు భాష్యం శ్రీధర్ కాపురస్తులు నా పేరిట తుళ్ళూరు మండలం, పెదపరిమి గ్రామ డి.నెం. 352రు నందు య. 0-52 శెంట్లు భూమి తాలూకు డాక్యుమెంటు నెం. 9063/2024రు మరియు దీనికి సంబంధించిన లింక్ దస్తావేజు నెం. 5949/2016రు, నెం.326/2009రులను మరియు ఖాతా నెం. 3053రు తో గల పాసు పుస్తకము (పేరు. కొమ్మారెడ్డి వెంకట రెడ్డి గారి భార్య కొమ్మారెడ్డి రత్నకుమారి) ఒరిజినల్ కాగితములను తీసుకొని పెదపరిమి లో మా ఇంటి వద్ద నుండి తేదీ. 15-09-2025న బైక్ పై తుళ్ళూరు వెళుతుండగా దారి మధ్యలో పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ ఫోన్ నెం: 9705416611కు తెలియజేయగలరు.

చలపతి ఫార్మసీలో ఓపెన్ చెస్ టోర్నమెంట్ 21న..

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ వెంకట రామారావు తదితరులు

తాడికొండ, న్యూస్‌టుడే: స్థానిక మోతడక చలపతి ఫార్మసీ కళాశాలలో డిసెంబర్ 21న రాష్ట్ర స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్- 2025 నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకట రామారావు తెలిపారు. గుంటూరుకు చెందిన శ్రీ ఆనంద్ ఈ చెస్ వింగ్స్ అండ్ ఏపీసీఏ విభాగం వారి ఆధ్వర్యంలో టోర్నమెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అన్ని కళాశాలల వారు పాల్గొనవచ్చని తెలిపారు. కళాశాల ఛైర్మన్ వైవీ ఆంజనేయులు సహకారంతో ఇది ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రవేశ రుసుం రూ.500 అని, విజేతలకు రూ.50 వేలు అందిస్తామని అన్నారు. డిసెంబర్ 20 లోపు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పోస్టర్లు ఆవిష్కరించారు.

సెమీ క్రిస్మస్ వేడుక

వేడుకలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయలక్ష్మి తదితరులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సెంటర్ బృందం గురువారం సెమీ క్రిస్మస్ వేడుక నిర్వహించింది. ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ విజయలక్ష్మి పాల్గొని కేకు కోశారు. శాంతి, సామరస్యంతో క్రీస్తు మార్గాన్ని అనుసరించాలని సూచించారు. వైద్యాధికారి అనూష, డీపీఎంవో డాక్టర్ సుజాత, కొప్పురావుకాలనీ యూపీహెచ్‌సీ వైద్యుడు శ్రీనివాస్, గిరిధర్ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ సంజయ్, చిత్రంలో అధ్యాపకులు

మేడికొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఎన్ఆర్ఐటీ కళాశాలలో సాంకేతిక పరిజ్ఞానంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సు గురువారంతో ముగిసింది. ఎబ్రాడ్ యాస్పరెంట్ సంస్థ సహకారంతో రెండు రోజులు ఇది నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్‌బాబు, ప్రిన్సిపల్, డాక్టర్ సంజయ్, అకడమిక్ డైరెక్టర్ కోటా శ్రీనివాస్ మాట్లాడుతూ కృత్రిమమేధ, చాట్‌బాట్, క్వాంటమ్ కంప్యూటింగ్ పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఏవో సీతారామయ్య, అధ్యాపకులు సౌజన్య, కోటేశ్వరరావు, రెహమాన్, నరేష్, మౌలాలి, ఎబ్రాడ్ యాస్పరెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పింఛన్ల మంజూరుకు 8,705 దరఖాస్తులు

శాఖమూరులో గ్రామసభ నిర్వహిస్తున్న సీఆర్డీఏ అధికారులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో భూమి లేని నిరుపేదలకు నెల నెలా ఇచ్చే పింఛన్ల కోసం మొత్తం 8,705 దరఖాస్తులు వచ్చాయి. రాజధాని పరిధిలోని తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి మండలాల పరిధిలోని మొత్తం 25 పంచాయతీల్లో సీఆర్డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. వీటిలో కొత్తగా 8243 మంది పింఛన్లు కోరుతూ దరఖాస్తు చేసుకోగా గతంలో తొలగించిన వాటిని పునరుద్ధరించాలని 462 మంది దరఖాస్తు చేసుకున్నారు. సీఆర్డీఏ సామాజిక అభివృద్ధి విభాగం గ్రూప్ డైరెక్టర్ రాములు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై నిరసన

తాడేపల్లి, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రైతు సంఘం గురువారం నిరసన వ్యక్తం చేసింది. తాడేపల్లి మండలం గుండిమెడలో ప్రభుత్వం చేసిన చట్టం ప్రతులను దహనం చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ గాంధీజీ పేరుతో కొనసాగుతున్న పథకం పేరును మార్పు చేశారంటే ఆయన్ని అవమానించినట్లే అన్నారు. చేసిన చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు పల్లెకృష్ణ, బత్తుల సంసోన్ పాల్గొన్నారు.

పెదనందిపాడు: ఉపాధి హామీ పథకానికి సంబంధించి గాంధీజీ పేరు తొలగించడం అన్యాయమని రైతు సంఘ జిల్లా సహాయ కార్యదర్శి పి.రామారావు అన్నారు. స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో గురువారం నిర్వహించిన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి సీఐటీయూ మండల నాయకుడు రమేష్‌బాబు అధ్యక్షత వహించారు. సమావేశంలో పింఛనుదారుల సంఘ నాయకులు రామారావు, రైతు సంఘ నాయకులు రాజేంద్ర, లక్ష్మీ, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ జిల్లా జట్టు ఎంపిక

తాడికొండ, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా షూటింగ్ బాల్ జట్టు ఎంపికలు తాడికొండలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా కళాశాలలో గురువారం నిర్వహించారు. జిల్లా సీనియర్ షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యనిర్వహణ కార్యదర్శి అనిల్ పర్యవేక్షణలో ఎంపికలు పూర్తి చేశామని కళాశాల ప్రిన్సిపల్ సునీత తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి 120 మంది పాల్గొన్నారు. వారిలో 24 మంది ఎంపికయ్యారు. వీరు డిసెంబర్ 25న ప్రకాశం జిల్లా కారేడులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. వ్యాయామ ఉపాధ్యాయులు బేరెళ్ల శ్రీనివాసరావు, సతీష్, నాగరాజు, వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాణహుతి సహిత ధ్యానంపై రెండు రోజుల ఉచిత శిక్షణ

మంగళగిరి, న్యూస్‌టుడే: శ్రీరామచంద్ర చైతన్య స్రవంతి ఆధ్వర్యాన ప్రాణహుతి సాహితీ ధ్యానంపై మంగళగిరిలోని వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలో ఈనెల 20, 21 తేదీల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు చైతన్య స్రవంతి ప్రతినిధులు గురువారం ప్రకటించారు. 18 నుంచి నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న వారు హాజరు కావచ్చని తెలిపారు. పేర్లను 98487 58664 నంబరులో సంప్రదించి నమోదు చేసుకోవచ్చని కోరారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు కోట కృష్ణ గారి కుమారుడు శివ శంకర్, 3-662/11, అయ్యప్పస్వామి దేవాలయం దగ్గర, ఉండవల్లి, గుంటూరు జిల్లా -522501 గారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా:

నా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని (1) సురేష్ కుమార్ చౌదరిగారి భార్య శారద దేవి, తరుపున జీపీఏ ఏజెంట్ వసనాజీగారి కుమారుడు దుదారామ్ చౌదరి,(2) మావా రామ్ గారి కుమారుడు దయారామ్ గార్ల నుండి కొనుగోలు చేయుటకు మూజువాణీగా విక్రయ ఒప్పందము చేసుకొనియున్నారు. సదరు విక్రయదారులు విక్రయ ద.నెం.12127/2017, తేది.10-11-2017, యస్.ఆర్.ఓ. విజయవాడ ద్వారా రిజిష్టరు పొందియున్నారు. సదరు ఆస్తికి లింకు దస్తావేజులు (1) విక్రయ ద.నెం.2380/1998, (2) పార్టీషన్ ద.నెం.669/1981, (3) విక్రయద.నెం.3570/1980, అన్ని యస్.ఆర్.ఓ మంగళగిరి, మరియు (4) జీపీఏ ద.నెం.71936/2024 యస్.ఆర్.ఓ. విజయవాడ అయివున్నవి. ఒరిజినల్ లింకు పార్టీషన్ ద.నెం.669/1981 లో 11వ పేజీ లోగడనే పూర్వులు వద్ద పోయినది. అవిధంగా దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై తెలిపిన విక్రయదారులు ఉమ్మడి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో ఉన్నది, సదరు ఆస్తి నిర్వివాద ఆస్తి అని సదరు విషయములు వాస్తవములని, సదరు దస్తావేజు ఏవిధంగాను దుర్వినియోగం చేయలేదని నా క్లయింటును నమ్మించి యున్నారు.

సదరు విషయమును నమ్మి నా క్లయింటు సదరు ఆస్తి విక్రయించుట గానీ, ఏదైనా నేషనలైజ్డ్ బ్యాంకు, ప్రైవేటుబ్యాంకు, ఇతర ఋణసంస్థల నుండి గానీ, వ్యక్తుల నుండి గానీ ఋణమును పొందగోరుచున్నారు. సదరు ఆస్తుల విక్రయం, తనఖాపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ ఈబహిరంగ ప్రకటన తేది నుంచి వారం రోజులలోగా నాకు లిఖితపూర్వకంగా తెలియజేయవలెను. తదుపరి క్లయిములు నా క్లయింట్సును గానీ, సదరు ఋణ దాతలైన నేషనలైజ్డ్ బ్యాంకు, కార్పొరేట్/ ప్రైవేటుబ్యాంకు, ఇతర ఋణ సంస్థలనుగానీ, వ్యక్తులనుగానీ బైండు చేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిష్టారు వారి యిలాకా, తాడేపల్లి మండలం, ఉండవల్లి గ్రామ పంచాయితీ ఏరియాలోని ఉండవల్లి గ్రామం తాలూకా డి.నెం. 169/3రు దాఖలా చ.గ.280లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు: తూర్పు:- ట్రంకు రోడ్డు మార్జిన్, అ.42-0లు, దక్షిణం:- యిమ్మడిశెట్టి బాలసరోజిని వగైరాల ఆస్తి, అ.60-0లు, పడమర:- అ.30లు వెడల్పుగల జాయింటు రోడ్డు, అ.42-0లు, ఉత్తరం:- బావిశెట్టి లక్ష్మీనరసింహస్వామి భార్య కుమారుల ఆస్తి, అ.60-0లు

మంగళగిరి,
ది. 19-12-2025

ఇట్లు, వాకా రామగోపాల్ గౌడ్, న్యాయవాది,
డోర్ నెం.1-443, కొత్తపేట, మంగళగిరి,
సెల్ నెం: 9848116475.

(c) eenadu

తెనాలి

• తెనాలి • పొన్నూరు

కళా వేదిక.. క్రీడా కోర్టులు నేడు ప్రారంభం

సిద్ధమైన కళా వేదిక

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం నందివెలుగు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో కళా వేదిక.. క్రీడా కోర్టులను శుక్రవారం సాయంత్రం మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించనున్నారు. ప్రవాస భారతీయ దంపతులు ధూళిపాళ్ల సుధాకర్, మాధురి ప్రధాన దాతలుగా రూ.20 లక్షల వ్యయంతో వీటిని రూపొందించారు. ధూళిపాళ్ల సుధాకర్ తాతయ్య, అమ్మమ్మ 'కన్నెగంటి రామ్మోహనరావు, శకుంతలమ్మ' పేర్ల మీద వేదిక ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు శివపార్వతి తెలిపారు.

24 నుంచి క్రిస్మస్ సెలవులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి ఈ నెల 24 నుంచి 28 వరకు క్రిస్మస్ సెలవులు ప్రకటిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 29 నుంచి కళాశాలలు పునఃప్రారంభం అవుతాయని చెప్పారు. ఏఎన్‌యూలోని ప్రొఫెషనల్ కళాశాలలకు మాత్రం ఈ నెల 23 నుంచి 26 వరకు సెలవులు కేటాయించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.(క్వింటా)

అత్యధికం:1000
అత్యల్పం:600
సగటు:800

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి పట్టణ బుర్రిపాలెం రోడ్డు పర్చూరు వారి వీధిలో నెల రోజుల నుంచి వ్యర్థాలు తరలించడం లేదు. రోడ్డు వెంబడి గుట్టలుగా పడి ఉన్నాయి. **- మురళి, స్థానికులు - బుర్రిపాలెం రోడ్డు**

? తెనాలి పట్టణ టీచర్స్ కాలనీలో మురుగు కాలువలు శుభ్రం చేయక పోవడంతో పూడికలతో నిండిపోయి దోమలు, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. **- జగన్మోహన్‌రావు, టీచర్స్ కాలనీ**

? తెనాలి పట్టణ పాండురంగపేట చౌదరి గార్డెన్స్ దగ్గర వీధి దీపాలు వారం రోజులుగా వెలగడం లేదు. **- సుబ్రహ్మణ్యం, పాండురంగపేట** ✔ సంబంధిత విభాగాల సిబ్బందికి తెలిపి సమస్యను సత్వరం పరిష్కరిస్తాం. **- రామఅప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్ - న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

? పొన్నూరు పరిధిలోని 27వ వార్డులో వీధి దీపం వెలగడం లేదు. మరమ్మతులు చేసే విధంగా చూడాలి. **- షేక్ బాజీ, 27వ వార్డు** ✔ పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. **-షేక్ హసీనా, సహాయ ఇంజినీరు**

? పొన్నూరు పరిధి శాంతినగర్‌లోని మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకున్నాయి. వాటిని తొలగించే విధంగా చర్యలు చేపట్టాలి. **-కె.చంద్రమోహన్, శాంతినగర్** ✔ వ్యర్థాలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. **- పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి**

✦ పట్టణ పరిధిలోని 14వ వార్డులో రెండు రోజులుగా చెత్త తొలగించడం లేదని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. కార్మికులతో శుభ్రం చేయించారు. **- న్యూస్‌టుడే, పొన్నూరు**

✦ తెనాలి ఆర్ఆర్‌నగర్ రాజీవ్ గృహ కల్ప వద్ద వ్యర్థాలు పేరుకున్నాయని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. కార్మికులతో వాటిని తొలగింపజేశారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

అంచు దిగితే... అంతే సంగతులు

ప్రమాదకరంగా వంతెనలు

న్యూస్‌టుడే, పొన్నూరు

జడవల్లి వెళ్లే రహదారిలో ఇలా..

గ్రామాలను అనుసంధానం చేసే మార్గాల్లో నిర్మించిన వంతెనలు ప్రమాదకరంగా మారాయి. గత వైకాపా పాలనలో నూతన వంతెనల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేస్తామని చెప్పిన ఆనాటి నాయకులు మాటలతోనే కాలయాపన చేశారు. ఏళ్లు గడిచినా నిధులు మంజూరు చేయలేదు. మండల పరిధిలోని జడవల్లి, వడ్డిముక్కల, పచ్చలతాడిపర్రు, దొప్పలపూడి, మాచవరం, చింతలపూడి తదితర ప్రాంతాల్లో కాలువపై ఏర్పాటు చేసిన వంతెనలు ప్రమాదకరంగా ఉన్నాయి. వంతెనల అడుగు భాగం శ్లాబు పగుళ్లిచ్చి ఊడిపడుతున్నాయి. కొన్ని వంతెనలు ఏ క్షణంలో కూలుతాయో తెలియని పరిస్థితి.

ముందే స్పందిస్తే మేలు..

వంతెనలు కూలిపోక ముందే అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. కొన్ని వంతెనలకు ఇరువైపులా ఉన్న సైడు వాల్స్ విరిగిపోయాయి. వాహనాలు రాకపోకలు సాగించే క్రమంలో ఎదురెదురు వాహనాలు వచ్చినప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయపడుతున్నారు. కొన్ని వంతెనలు ఇరుకుగా మారాయి.. ఈ మార్గాల్లో రాకపోకలు నిర్వహించే వాహనాల సంఖ్య పెరగడంతో అందుకు అనుగుణంగా వంతెన నిర్మాణ పనులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. వంతెనల వద్ద అక్కడక్కడ రహదారులు కోతకు గురయ్యాయి. దీంతో రహదారి దిగి ఎక్కే సమయంలో వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే అధికారులు స్పందించి నూతన వంతెనలు, రక్షణ గోడలు, వంతెనలపై రహదారులు నిర్మించేందుకు నిధులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నివేదిక ఉన్నతాధికారులకు పంపుతాం..

దీనిపై పొన్నూరు ఎంపీడీవో చంద్రశేఖర్‌ను న్యూస్‌టుడే వివరణ కోరగా.. ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామని వెల్లడించారు.

వర్తమాన అంశాలపై పట్టు.. భవితకు మెట్టు

విజేతలకు బహుమతులు అందిస్తున్న వీరనారాయణరావు, ఉపాధ్యాయులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: వర్తమాన అంశాలపై పట్టు.. భవితకు మెట్టు అని.. విద్యార్థులు రోజూ దినపత్రికలు చదవడం ద్వారా చాలా వరకు అవగాహన పెంచుకోవచ్చని వివేక విద్యాసంస్థల అధినేత డాక్టర్ రావిపాటి వీరనారాయణ పేర్కొన్నారు. 'ఈనాడు' ప్రతిభ పాటవ పోటీల్లో భాగంగా గురువారం తెనాలి వివేక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలను ఆయన పర్యవేక్షించి మాట్లాడారు. 7 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పెద్ద సంఖ్యలో పోటీలో పాల్గొన్నారు. వర్రా షణ్ముఖేశ్ (9వ తరగతి), యలమంచిలి భార్గవిసాయి (10వ తరగతి), షేక్ పజ్రుల్లా (7వ తరగతి) వరుసగా తొలి మూడు స్థానాలలో నిలువగా సీతాచలం వెంకట్రామ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామరాజు విజేతలను అభినందించి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. ఉపాధ్యాయులు శివకుమార్, అలిల, కోమలి, తేజస్విని, విజయప్రసాద్, రాజేశ్వరి, కృష్ణకుమారి పాల్గొన్నారు.

పరీక్ష రాస్తున్న విద్యార్థులు..

ఏజీపీగా వట్టికూటి లీలాప్రసాద్



పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీగా పట్టణ పరిధిలోని వైష్ణవీనగర్‌కు చెందిన వట్టికూటి లీలాప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఆయన మూడు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగుతారు. ఈ సందర్భంగా గురువారం న్యాయవాదులు, సహచరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

పవర్ లిఫ్టింగ్‌లో ఏఎన్‌యూ కళాశాల విద్యార్థుల సత్తా

ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్న ఏఎన్‌యూ మహిళా జట్టు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో స్త్రీ, పురుషుల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు గురువారం నిర్వహించారు. ఈ పోటీల్లో ఏఎన్‌యూ వ్యాయామ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. నిడుబ్రోలు పీబీఎన్ కళాశాలకు చెందిన స్వరూపా ఉత్తమ లిఫ్టర్‌గా నిలిచారు. విజేతలకు ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బడేటి వెంకటరామయ్య, ఏఎన్‌యూ వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పాల్‌కుమార్ బహుమతులు ప్రదానం చేశారు. ఇందులో ప్రతిభ చాటిన వారిని జనవరి 10 నుంచి 15 వరకు భోపాల్‌లోని సేజ్ విశ్వవిద్యాలయంలో జరిగే సౌత్ వెస్ట్ జోన్ పోటీలకు ఎంపిక చేయనున్నారు. కార్యక్రమంలో వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు శేషగిరిరావు, బాను ప్రసాద్, బాబు, ఉదయ్‌కిరణ్, రమేష్‌బాబు, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు

ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంఈవో యూస్లిలత

కొల్లిపర, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుందని మండల విద్యాశాఖ అధికారిణి యూస్లిలత అన్నారు. గురువారం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రాజెక్టులను ప్రదర్శించారని చెప్పారు. ఉత్తమ ప్రాజెక్టులను తయారు చేసిన విద్యార్థులు ఎస్.అమూల్య, బి.అక్షయ ప్రథమ బహుమతి సాధించారని తెలిపారు. తూములూరు, అత్తోట పాఠశాలల విద్యార్థులు ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు వెంకటరావు, నాగమల్లేశ్వరరావు, సీఆర్‌పీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష క్వింటాళ్ల ధాన్యం కొనుగోలే లక్ష్యం

మాట్లాడుతున్న తహసీల్దారు మహమ్మద్ జియావుల్‌హక్

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరులో లక్ష క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. ఇప్పటి వరకు 35 వేల క్వింటాళ్లు కొనుగోలు చేశామని తహసీల్దారు మహమ్మద్ జియావుల్‌హక్ పేర్కొన్నారు. గురువారం పట్టణ పరిధిలోని తహసీల్దారు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైస్ మిల్లు యజమానులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా నిబంధనల మేర ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. గోతాలు లేవని సాకులు చెప్పొద్దని.. రైతులను ఇబ్బంది పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పొన్నూరులో ఆరు రైస్ మిల్లులు ఉన్నాయని, అందులో మూడింటికి బ్యాంకు గ్యారంటీ ముగిసిందని. . వారు తిరిగి వెంటనే రెన్యూవల్ చేయించుకోవాలని చెప్పారు. ఏడీఏ రామకోటేశ్వరి, ఏఈవో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువ నిర్మాణం పూర్తి

స్పందనకు స్పందన

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని 1వ వార్డు వైష్ణవీనగర్‌లో గత వైకాపా పాలనలో సిమెంటు మురుగు కాలువ నిర్మించాలని స్థానికులు కోరారు. నిధులు ఇస్తామని అప్పటి నేతలు చెప్పినా అవి మంజూరు కాలేదు. ఈ నేపథ్యంలో అక్టోబరు 15న 'నిధులు మంజూరు చేస్తే.. సమస్యలు తీరు' అనే శీర్షికతో 'ఈనాడు'లో చిత్రవార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పురపాలిక అధికారులు 200 మీటర్ల మేర కాలువ నిర్మించేందుకు రూ.4 లక్షలు మంజూరు చేశారు. ఆ నిధులతో కాలువ నిర్మాణ పనులు పూర్తి చేశారు.

పాస్టర్లకు నిత్యావసర సరకుల పంపిణీ

తెనాలి మండలం నందివెలుగు జాషువా నగర్‌లోని ఇమ్మానుయేల్ ప్రార్థనా గృహంలో పాస్టర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు రెవరెండ్ కె.అబ్రహం, మండల అధ్యక్షుడు రెవరెండ్ ఎ.భానుప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, ఈరే మినిస్ట్రీస్ అధినేత బిషప్ సుధీర్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై 300 మంది పాస్టర్లకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. కేక్ కోసి.. క్రిస్మస్ ట్రీ వెలిగించి సందేశాలు అందించారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

సుస్థిర జీవనోపాధి సృష్టించుకుందాం

మాట్లాడుతున్న వెలుగు డీపీఎం విజయలక్ష్మి

కొల్లిపర, న్యూస్‌టుడే: సుస్థిర జీవనోపాధుల కోసం గ్రామైక్య సంఘ ప్రతినిధులు కృషిచేయాలని వెలుగు ప్రాజెక్టు డైరెక్టరు విజయలక్ష్మి అన్నారు. కొల్లిపర స్త్రీశక్తి భవనంలో గురువారం నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యం, పౌష్టికాహారం, వ్యవసాయ రంగాల్లో ముందుండాలని సూచించారు. ఐకమత్యం.. ప్రభుత్వ సేవలు డ్వాక్రా మహిళలకు అందించడంలో సమగ్ర అవగాహన అనివార్యమని వివరించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజరు (ఐబీ విభాగం) శివప్రసాద్‌రెడ్డి, ఏపీఎం రమాదేవి, టీవోటీ ఎం.సుబ్బారావు, జోజిబాబు తదితరులు పాల్గొన్నారు.

పక్షుల కేంద్రం నిర్వహణ పట్టదా..?

తుప్పుపట్టి ఊడిపోయిన పైకప్పు

ఉప్పలపాడు పక్షుల కేంద్రం నిర్వహణ అధ్వానంగా మారింది. వేల సంఖ్యలో ఉన్న వివిధ జాతుల పక్షులను చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. దీని నిర్వహణ బాధ్యతను అటవీశాఖ తీసుకుంది. కానీ సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందనే విమర్శలున్నాయి. లోపల ఉన్న క్యాంటీన్ కోసం రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటు అందుబాటులో లేదు. మరోవైపు సిట్టింగ్ బల్లలపై ఉన్న రేకులు ఊడిపోయాయి. పిల్లలు ఆడుకునే పార్కు శిథిలావస్థకు చేరింది. ఆట సామగ్రి తుప్పుపట్టిపోవడంతో తొలగించారు. కొత్తవి ఏర్పాటు చేయలేదు. దీంతో పిల్లలు ఆటలకు దూరమవుతున్నారు. పక్షులను వీక్షించే బైనాక్యులర్‌ను అందుబాటులో ఉంచకుండా దాచిపెట్టారు. టికెట్టు కొని లోపలికి వస్తే నిరాశే మిగులుతోందని పర్యాటకులు వాపోతున్నారు. పక్షుల కేంద్రం కమిటీ, అటవీశాఖ మధ్య సమన్వయం లేకపోవడంతో ఈ దుస్థితి వచ్చిందని గ్రామస్థులు, పర్యాటకులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, పెదకాకాని**

మలుపు.. ప్రమాదాలకు పిలుపు

తెనాలి మండలం కొలకలూరు-గుడివాడ ప్రధాన మార్గంలో కొమ్మమూరు కెనాల్ మలుపు అత్యంత ప్రమాదకరంగా ఉంది. దాదాపు 20 అడుగుల మేర కాలువ వెంబడి ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కొద్ది నెలల కిందట మొక్కజొన్న లోడుతో వెళ్తున్న రెండు లారీలు కాలువలో పడిపోయాయి. రోడ్డు అంచులు కూడా కోతకు గురవ్వడంతో రివిట్‌మెంట్ నిర్మాణం, రక్షణ చర్యలు తీసుకోవాలని.. అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

వరుస కట్టిన 'చెత్త' ట్రాక్టర్లు

పట్టణ పరిధిలోని 40 వార్డుల్లో సేకరించిన చెత్తలో కొంత ట్రాక్టర్లలో నింపుకుని కంపోస్టుయార్డుకు తరలిస్తుంటారు. ఈ ట్రాక్టర్లలో తెచ్చి పోసిన చెత్త రాకపోకలకు అవరోధంగా ఉందని బయోమైనింగ్ అధికారులు అభ్యంతరం చెబుతున్నారు. అంతేకాదు వారి లారీలు వెళ్లే వరకు చెత్త పోయకుండా అడ్డుకోవడంతో గురువారం చెత్త నింపుకుని వచ్చిన ట్రాక్టర్లు ఒకదాని వెనుక ఒకటి వరుస కట్టాయి. దీంతో చెత్త తరలింపు ఆలస్యమవుతోంది. అధికారులు ఈ పంచాయితీ తీర్చడంలో జాప్యం చేయడంతో సమస్య మరింత జఠిలమవుతుంది. **- న్యూస్‌టుడే, తెనాలి(కొత్తపేట)**

పేదలకు వస్త్రాలు.. నిత్యావసరాల వితరణ

తెనాలి టౌన్: పెన్నీ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దర్శకుడు దిలీప్‌రాజా గురువారం తెనాలి మండలం పెదరావూరులో పేదలకు నూతన వస్త్రాలు.. నిత్యావసరాలు పంపిణీ చేశారు. ప్రదీప్, నరేష్, ఏసయ్య తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: TENALI :: O.S. 220 OF 2022

Between:
Vemuri Girija Devi ... Plaintiff
And
Talluri Varakumari ...Defendants
And others

To
D3.**Talluri Ravi Kiran**
s/o late Jakharaiah, aged about 33 years, r/o Hindu, Dr.No.20-36-211, Chinaravuru, Church Road, Tenali.
D4.**Talluri Ravi Teja**
s/o late Jakharaiah, aged about 31 years, r/o Hindu, Dr.No.20-36-211, Chinaravuru, Church Road, Tenali.

Please take notice that as per the orders of the Hon'ble Court Dt.22-10-2025 The matter stands for appearance in person or through advocate at 10.30am on 31-12-2025 before the Hon'ble Court failing which the matter will be decided as ex-parte.

K.Geetha Madhavi
Advocate
Dr.No.1-8-2, Pulipakavari Street
Nazerpet, Tenali. **Ph:9490343121**

బీ ఫార్మసీ ఫలితాల విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని ఫార్మసీ కళాశాలలో ఈ ఏడాది సెప్టెంబరులో నిర్వహించిన పరీక్షల ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ గురువారం విడుదల చేశారు. బీ ఫార్మసీ 4వ సెమిస్టర్‌లో 1623 మంది పరీక్ష రాయగా 1160, ఆరో సెమిస్టర్‌లో 1702 మంది పరీక్ష రాయగా 1356 మంది ఉత్తీర్ణులయ్యారని సీఈ తెలిపారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకన కోసం ఈ నెల 30లోపు ఒక్కో పేపర్‌కు రూ.2070 చెల్లించాలని వెల్లడించారు. మరిన్ని వివరాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

కొల్లిపరలో నేడు ప్రజాదర్బార్

కొల్లిపర, న్యూస్‌టుడే: కొల్లిపరలో శుక్రవారం నిర్వహించే ప్రజాదర్బార్ (గ్రీవెన్స్)లో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని అర్జీలు స్వీకరిస్తారని తెదేపా మండల అధ్యక్షులు భీమవరపు చినకోటిరెడ్డి గురువారం తెలిపారు. పార్టీ కార్యాలయంలో సాయంత్రం 4 గంటల నుంచి అర్జీల స్వీకరణ ప్రారంభం అవుతుందని చెప్పారు. మండల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంరక్షణ కేంద్రానికి తరలింపు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: రోడ్డు మీద గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లడంతో బుధవారం రాత్రి తెనాలి త్రీ టౌన్ పోలీసుల వద్దకు చేరిన 18 నెలల బాబును పోలీసులు గుంటూరులోని శిశు సంరక్షణ కేంద్రానికి గురువారం తరలించారు. బుధవారం అర్ధరాత్రి వరకు సీఐ సాంబశివరావు, సిబ్బంది బాలుడి కుటుంబ సభ్యుల ఆచూకీ కోసం గాలించారు. ఓ మహిళ ఈ బాబును తీసుకుని సంచరించిందనే సమాచారంతో దర్యాప్తు చేశారు. బాలుడి తండ్రిగా భావిస్తున్న వ్యక్తిని గుర్తించారు. బాబు ముఖంపై గాయాలు ఎలా అయ్యాయో.. ఇతర సమాచారంపై దర్యాప్తు చేస్తున్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసశర్మ

చేబ్రోలు, న్యూస్‌టుడే: ఈ నెల 21న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ శ్రీనివాసశర్మ కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల టాస్క్‌ఫోర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల వైద్యాధికారి దుర్గాప్రసాద్, పీపీఆర్డీ రవిశంకర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ విభాగంలో మెరుగైన ఉపాధి అవకాశాలు

మాట్లాడుతున్న ఆచార్య దువ్వూరి సత్యనారాయణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: వ్యర్థాల నిర్వహణ.. వనరుల పునర్వినియోగం వంటి విభిన్న విభాగాల్లో ప్రస్తుతం మెరుగైన అవకాశాలు ఉన్నాయని.. స్వయం ఉపాధితో వ్యాపారవేత్తలుగా రాణించవచ్చని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయ ఆచార్యులు దువ్వూరి సత్యనారాయణ తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా తెనాలి జేయంజే మహిళా కళాశాలలో 'పర్యావరణ విభాగంలో ఉపాధి అవకాశాలు, ప్రతి కుటుంబం నుంచి వ్యాపారవేత్త' అంశాలపై మాట్లాడారు. కరస్పాండెంట్ సిస్టర్ థెరసమ్మ గాదె, ప్రిన్సిపల్ సిస్టర్ శాంత, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ రోజ్లిన్, సుధాకరయ్య, సుష్మ, కమిటీ ప్రతినిధులు పర్యవేక్షించారు.

తవ్వి.. వదిలేశారు

పట్టణంలోని 1వ వార్డులో తాగునీటి పైపునకు లీకు ఏర్పడగా మరమ్మతులు నిమిత్తం గొయ్యి తవ్వారు. పనులు పూర్తయినా దానిని పూడ్చకపోవడంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు.. పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పొన్నూరు**

ఉత్సాహంగా వైజ్ఞానిక ప్రదర్శన

చేబ్రోలు, న్యూస్‌టుడే: నారాకోడూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఎంఈఓలు రాయల సుబ్బారావు, ఆర్ చలపతిరావు ప్రారంభించారు. నారాకోడూరుకు చెందిన రిత్విక్ తయారు చేసిన స్మార్ట్ ఇరిగేషన్ సిస్టం, డి.రవిశంకర్ తయారుచేసిన ఆటోమేటివ్ డ్రైవర్ లెస్ కార్, కేసీ స్కూలు నుంచి పద్మినీ ప్రియ తయారు చేసిన మ్యాథమెటికల్ మోడల్ తదితర 7 ప్రాజెక్టులు జిల్లా స్థాయికి ఎంపికయ్యాయి. టీచర్ ఎగ్జిట్ విభాగంలో వేజండ్ల ఉపాధ్యాయుడు నాగరాజు తయారుచేసిన ప్రాజెక్టు జిల్లా స్థాయికి ఎంపికైంది. ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు, సైన్సు ఉపాధ్యాయులు ఎం.వెంకటేశ్వరావు, ఆంజనేయులు, రవికుమార్, నాగరాజు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్

తక్కెళ్లపాడు(పెదకాకాని), న్యూస్‌టుడే: స్థానిక ఈబీసీ కాలనీలో ఎంపీటీసీ సభ్యుడు కొమ్మూరి మహేష్‌బాబు ఆధ్వర్యంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్ చౌదయ్య క్రీస్తు గీతాలు ఆలపిస్తూ విశ్వాసులకు సందేశాన్ని అందించారు. ప్రతి ఒక్కరూ దేవుని మార్గాన్ని అనుసరించాలని చెప్పారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

కళాశాల ఏర్పాటుకు అనుమతి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి గాంధీనగర్‌లోని తాడిబోయిన వారి వీధిలో జనరల్ నర్సింగ్ మిడ్ వైఫరీ మేనేజ్‌మెంట్ కోర్సు కళాశాల ఏర్పాటుకు హ్యాపీ హెల్త్ కేర్ సైన్సెస్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ తెనాలి వారికి వైద్యారోగ్య కుటుంబ సంక్షేమశాఖ గురువారం ఉత్తర్వులు జారీచేసిందని.. 45 సీట్లతో నిర్వహించుకోవడానికి అవసరమైన అనుమతి పత్రం కూడా మంజూరు చేసినట్లు ప్రతినిధులు తెలిపారు.

అక్రమ వసూళ్లు చేసే వ్యక్తులను నమ్మొద్దు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ పేర్లు వాడుకుని కొందరు వ్యక్తులు అక్రమంగా నగదు వసూలు చేసి బ్లాక్ మెయిల్ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని.. అలాంటి వారిని నమ్మొద్దని ఆర్ఎస్ఎస్ తెనాలి ప్రముఖ్ కోట రాజేష్ కుమార్ కోరారు. ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. ఎం.శ్రీనివాసరావు, సెక్రటరీ రామాంజనేయులు, హనుమంత ప్రసాద్ పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఈ నెల 23న నిర్వహించనున్న ఐక్య గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకల గోడ పత్రికను గురువారం తెనాలి గౌతమ్ గ్రాండ్‌లో ఆవిష్కరించారు. సుద్దపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేకల సురేష్, బిషప్ జాన్‌పాల్, సాల్మన్, విలియంకేరి, కత్తెర డేవిడ్, శరత్, రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠుని హుండీ ఆదాయం రూ.73.33 లక్షలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి వైకుంఠపురంలోని శ్రీలక్ష్మి పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కించినట్లు ఈవో అనుపమ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 5 నెలలకు గాను రూ.73.33 లక్షల ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. 71 గ్రాముల బంగారం, 683 గ్రాముల వెండి వచ్చినట్లు తెలిపారు.

ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై నిరసన

తాడేపల్లి, న్యూస్‌టుడే : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రైతు సంఘం గురువారం నిరసన వ్యక్తం చేసింది. తాడేపల్లి మండలం గుండిమెడలో ప్రభుత్వం చేసిన చట్టం ప్రతులను దహనం చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ.. గాంధీజీ పేరుతో కొనసాగుతున్న పథకం పేరును మార్పు చేశారంటే ఆయన్ని అవమానించినట్లే అన్నారు. చేసిన చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

యువతిపై అత్యాచారం.. నిందితుడిపై కేసు

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని ఓ ప్రాంతానికి చెందిన 18 సంవత్సరాల యువతిపై మండల పరిధిలోని చింతలపూడికి చెందిన వీరకుమార్ గురువారం అత్యాచారానికి పాల్పడి గాయపరిచాడు. వెంటనే అప్రమత్తమైన యువతి కుటుంబ సభ్యులు వైద్య పరీక్షలు నిమిత్తం పొన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరనాయక్ తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి దర్యాప్తు చేస్తున్నారు.

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ కాలనీకి చెందిన 17 సంవత్సరాల బాలిక ఈ నెల 15న ఇంటి నుంచి వెళ్లి ఈ రోజు వరకు తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు త్రీ టౌన్ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు.

క్రైం కార్నర్

మహిళ మెడలోని చైన్ లాక్కుని పరారీ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం అంగలకుదురుకు చెందిన ఓ మహిళ గురువారం సాయంత్రం కోపల్లె డొంక రోడ్డులో వెళ్తుండగా.. ద్విచక్ర వాహనంపై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలోని రెండు సవర్ల బంగారపు గొలుసు లాక్కుని పరారయ్యాడు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డుపై హఠాత్తుగా వ్యక్తి మృతి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని మార్కెట్ వంతెన సమీపంలో గురువారం నడిచి వెళుతున్న వ్యక్తి ఒక్కసారిగా ఫుట్‌పాత్‌పై కుప్పకూలి మృతి చెందారు. అమర్తలూరుకు చెందిన అతను అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ వైద్యశాలకు వెళ్లడానికి తెనాలి వచ్చి ఇలా మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరుజిల్లా, తెనాలి పట్టణం, నాజరుపేట, పుట్టావారి వీధి, డోర్ నెం.1-39-28/5/1రు కాపురస్తుడు ప్రతాపగిరి వెంకటరమణ గారి కుమారుడు ప్రతాపగిరి ప్రదీప్ కుమార్ గారి తరపున వారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా నాక్లయింటు దిగువ షెడ్యూలు ఆస్థిని లేటు యంద్రపాటి రామచంద్రమూర్తి గారి కుమార్తె మరియు బండ్రెడ్డి మహేశ్వరరావు గారి భార్య క్రిష్ణప్రియ మరియు (లేటు) యంద్రపాటి రామచంద్రయ్య గారి కుమారుడు కళ్యాణ్ శ్రీనివాస్ గార్ల వద్ద దిగువ షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేయుటకు నిశ్చయించుకొని, విక్రయ అగ్రిమెంట్‌ను వ్రాయించుకొనియున్నాడు. సదరు ఆస్థిని రిజిష్టరు చేయించుకొను నిమిత్తం నాక్లయింటు సిద్ధముగాయున్నందున ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవ్వరికైనా, ఆక్షేపణలు, అభ్యంతరములు, తనఖాలు మరియు జప్తులు, అప్పులు వగైరాలు ఏమైనా వున్న యెడల ఈ రోజు నుండి 10 రోజులలోపు దిగువ అడ్రసుకు వ్రాతపూర్వకమైన ఆధారాలతో సంప్రదించగలరు. గడువులోపల ఎటువంటి అభ్యంతరములు వగైరాలు రానిచో షెడ్యూలు ఆస్థిని నిష్పేచి ఆస్థిగా భావించి నాక్లయింటు సక్రమమైన విక్రయ దస్తావేజును పొందగలరు. గడువు అనంతరం వచ్చు అభ్యంతరములు షెడ్యూలు ఆస్థిని గాని, నాక్లయింటు హక్కులను గాని బద్ధపరచజాలవు.

షెడ్యూలు: గుంటూరు డి॥ తెనాలి సబ్ డి॥ యిలాకా, తెనాలి మున్సిపల్ ఏరియా విస్తరణ పరిధిలో చేరిన చినరావూరు గ్రామ డి.నెం.132/2రు. **తూర్పు:** యంద్రపాటి సత్యన్నారాయణ, యంద్రపాటి పవన్‌కుమార్ గార్ల ఆస్థి 58'-08", **దక్షిణం:** ఉమ్మడిశెట్టి సత్యన్నారాయణ గారి ఆస్థి హద్దు 20'-6", **పడమర:** మున్సిపల్ బజారు హద్దు 58'-6", **ఉత్తరం:** జంధ్యాల వారి వీధి అనే మున్సిపల్ బజారు హద్దు 21'-0". ఈ హద్దుల మధ్య 135.2 చ.గ.లు లేక చ.మీ 113.04ల్లు స్థలం యిందలి ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ డాబా మరియు ఆర్.సి.సి ఫస్టు ఫ్లోరు మేడ.

ఇట్లు, **తాడిబోయిన శ్రీనివాసరావు,** అడ్వకేట్,
కొత్తపేట, తెనాలి. ✆: **98483 63744**

గుంటూరు పశ్చిమ

దర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 42, వంగ 24, బెండ 45, పచ్చిమిర్చి 36, కాకర 53, బీర 55, క్యాలీఫ్లవర్ 28, క్యాబేజీ 24, క్యారెట్ 39, క్యాప్సికమ్ 59, కొత్తిమీర 20, ఆకుకూరలు 10, దొండ 44, బంగాళదుంప 30, ఉల్లిపాయలు 30, నిమ్మకాయలు 25, అల్లం 80, వెల్లుల్లి 120, గోరుచిక్కుళ్లు 49, దోస 34, సొర 24, పొట్ల 40, అరటికాయ 10, పెద్దచిక్కుళ్లు 50, చామదుంప 24, బీట్‌రూట్ 34, కీరదోసకాయ 44, బీన్స్ 95. - న్యూస్‌టుడే, పట్టాభిపురం

సీఏ రంగంలో అపార అవకాశాలు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: చార్టర్డ్ అకౌంటెన్సీ రంగంలో అపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ)కు చెందిన దక్షిణ భారత ప్రాంతీయ మండలి ఛైర్‌పర్సన్ సీఏ రేవతి రఘునాథన్ పేర్కొన్నారు. స్థానిక టీజేపీఎస్ కళాశాలలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమానికి రేవతి రఘునాథన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న వృత్తి అవకాశాలు, అవసరమైన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐఆర్సీ ఉపాధ్యక్షుడు సీఏ మధ్యాల సుబ్బారావు గౌరవ అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం అధ్యక్షత వహించగా.. కళాశాల ప్రిన్సిపల్ బీపీహెచ్ కామేశ్వరశర్మ, పీజీ ప్రిన్సిపల్ ఎస్.అనితాదేవి, రవికుమార్, శ్రీనివాసరావు, నిర్మలారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

స్పందనకు వందనం

కాలువలో పూడికతీత: శ్రీరామనామ క్షేత్రం ప్రధాన వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ చంద్ర దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువలో పూడిక తీయించారు.

చెత్త సమస్య పరిష్కారం: మస్తాన్‌దర్గా వెనుక వీధిలో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సిబ్బందిని పంపి చెత్త, వ్యర్థాలను తొలగించారు. - న్యూస్‌టుడే, నగరంపాలెం

20న కవితకు పురస్కార ప్రదానం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఈ నెల 20న ఆలాపన సంస్థ ఆధ్వర్యంలో సుప్రసిద్ధ చలనచిత్ర కథానాయక కవితకు 'దొరకునా ఇటువంటి సేవ' కార్యక్రమంలో భాగంగా పురస్కారం ప్రదానం చేసి సత్కరించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏసుకొండలు సౌజన్యంతో శనివారం సాయంత్రం ఆరు గంటలకు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సూపర్‌స్టార్ కృష్ణ స్మారక సంగీత విభావరి తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

కర్రసాములో.. చిచ్చర పిడుగులు

సౌత్‌జోన్ పోటీల్లో పతకాలు సాధించిన నగర విద్యార్థులు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే

విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా పలు రకాల క్రీడల్లోనూ రాణిస్తున్నారు. ఆత్మరక్షణకు దోహదపడే ప్రాచీన యుద్ధ కళ అయిన కర్రసాముపై పలువురు మక్కువ చూపుతున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కోచ్‌లు రవివర్మ, సిద్ధార్థవర్మల దగ్గర శిక్షణ తీసుకుంటున్నారు. ఈ నెలలో గుంటూరు టీజేపీఎస్ కళాశాలలో సిలంబం అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్‌జోన్ సిలంబం ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. పోటీల్లో సత్తా చాటుతున్న నగర విద్యార్థుల గురించి తెలుసుకుందాం.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..

మేము అక్కాతమ్ముళ్లం. తల్లిదండ్రులు ఏటీ అగ్రహారంలో షాపులో పని చేస్తారు. మమ్మల్ని చదివిస్తున్నారు. కర్రసాము నేర్చుకుంటామంటే సరేనన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కోచ్ రవి వర్మ దగ్గర సాధన చేస్తున్నాం. ఆసక్తి ఉండటంతో త్వరగా నేర్చుకున్నాం. గతంలో జిల్లా స్థాయిలో పతకాలు పొందాం. సౌత్‌జోన్ సిలంబం ఛాంపియన్‌షిప్ పోటీల్లో బంగారు పతకాలు సాధించాం. కర్రసాము నేర్చుకుంటే కర్ర లేకపోయినా చేతితో దాడి చేయొచ్చు.

- బమ్మిడి పావని, మోక్షజ్ఞ వినయ్‌కుమార్

పట్టుదలతో సాధన చేశాం..

కర్రసాము అంటే చాలా ఇష్టం. ఇది నేర్చుకుంటే ఎంతమంది వచ్చినా ఎదుర్కోగలమనే ధైర్యం ఉంటుంది. రోజూ ఉదయం రెండు గంటలు సాధన చేస్తున్నాం. ఈ విద్య నేర్చుకోవడం వల్ల బాలికలకే కాదు.. అందరికీ ఆత్మరక్షణగా ఉంటుంది. టీజేపీఎస్ కళాశాలలో జరిగిన సౌత్‌జోన్ సిలంబం ఛాంపియన్‌షిప్ పోటీల్లో మొదటి ప్రయత్నంలోనే బంగారు, వెండి పతకాలు సాధించాం. **-సయ్యద్ మహమ్మద్ ఇర్షాద్, అడకా లోకేనాథ్**

అత్యవసర పరిస్థితుల్లో అండగా..

ఎవరైనా వేధిస్తుంటే.. వారిని ఎదుర్కొనేందుకు కర్రసాము ఉపయోగపడుతుంది. ఆరు నెలలుగా నేర్చుకుంటున్నాం. గతంలో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించాం. టీజేపీఎస్ కళాశాలలో జరిగిన సౌత్‌జోన్ సిలంబం ఛాంపియన్‌షిప్ పోటీల్లో బంగారు పతకాలు గెలుపొందాం. మన వద్ద ఏదో ఒక విద్య ఉంటే అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలుస్తుంది. క్రీడల్లో రాణిస్తూ ఉన్నత ఉద్యోగం చేయాలన్నదే లక్ష్యం. **- కె.గుణశేఖర్, ఎస్.శివనాగసాయి వెంకట సంతోష్‌రామ్**

సమాజాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: సమాజాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని ఏఎన్‌యూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎ.దివ్యతేజోమూర్తి అన్నారు. జేకేసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 2, 3 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం గురువారం ప్రారంభమైంది. దత్తత గ్రామాలైన నేతాజీనగర్, పద్మానగర్, కృష్ణ తులసీనగర్ ప్రాంతాల్లో జరిగే ఈ శిబిరంలో ఆయా ప్రాంతవాసులకు ఉపయోగపడే పలు కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిర్వహిస్తారని ప్రిన్సిపల్ ఎ.గోపీచంద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.సాంబశివరావు, ఎన్ఎస్ఎస్ పీవోలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రదర్శనలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త దివ్యతేజోమూర్తి, వాలంటీర్లు

ప్రతిభ చాటి.. ప్రశంసలు పొంది..

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: జడ్పీ ప్రాంగణంలోని శ్రీవత్సవాయి విద్యావిహార్ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు గురువారం నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాల్లో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఆర్.వైష్ణవ మణికంఠ (10వ తరగతి), ఎ.జీవనలక్ష్మి (10వ తరగతి), ఎ.పూర్విక (9 తరగతి) వరుస స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ పీవీ సీతామహాలక్ష్మి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు సయ్యద్ అమీర్, సీహెచ్.నాగమల్లేశ్వరి, జి.వేదశ్రీ, రామచంద్రకుమార్‌లు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపల్ సీతామహాలక్ష్మి, ఉపాధ్యాయులు

చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో రెయిన్‌బో ఆర్ట్స్ అకాడమీ గుజరాత్ వారు నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో ఎస్వీఆర్ కాలనీలోని సుమేధ హైస్కూల్ విద్యార్థులు పతకాలు సాధించారని డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు.

రోడ్డు ఇలా.. రాకపోకలెలా..?

కృష్ణనగర్ భవిష్యనిధి ప్రాంతీయ కార్యాలయం రహదారిలో బేబీ చిప్స్ పోసుకుంటూ వెళ్లడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పక్కనే నిర్మిస్తున్న డ్రెయిన్ పనులకు బేబీ చిప్స్‌ను వాహనాల్లో తరలించారు. టిప్పర్లలో ఓవర్ లోడింగ్‌తో తీసుకురావడంతో రహదారి అంతా చిన్న కంకరరాళ్లు పడ్డాయి. దీంతో ఆ రహదారిలో రాకపోకలు సాగించే వాహనచోదకులు యాతన పడాల్సి వచ్చింది. బేబీ చిప్స్, డస్ట్ మిశ్రమం పడడంతో వాహనాల టైర్లు జారి కొందరు వాహనచోదకులు పడబోయారు. పాదచారులకు చిప్స్ గుచ్చుకుని ఇక్కట్లు పడాల్సి వచ్చింది. **-న్యూస్‌టుడే, పట్టాభిపురం**

దారంతా కుప్పలు.. ప్రయాణికులకు తిప్పలు..

కృష్ణనగర్ ఐదో లైనులో రోడ్డు పైనే భారీ మట్టి, ఇసుక కుప్పలు పోయడంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు వీల్లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. నగరంలో పలు అభివృద్ధి పనులు జరుగుతుండటంతో ఈ రహదారి మీదుగా రాకపోకలు సాగించేందుకు అనువుగా ఉంది. ఈ రోడ్డులో ఓ వైపు రేకులు, బండలు పేర్చారు. సగానికి పైగా మట్టి కుప్పలతో ఆక్రమించేయడంతో వాహనచోదకులు పడుతున్న వెతలు అన్నీఇన్నీ కావు. అసలే ఇరుకుగా ఉన్న రహదారిలో ఈ విధంగా భవన నిర్మాణ సామగ్రి పెట్టడంతో అందరికీ తలనొప్పిగా పరిణమించింది. **-న్యూస్‌టుడే, పట్టాభిపురం**

వైభవంగా చండీ హోమం

బృందావన గార్డెన్స్ ద్వారకా ప్రాంగణంలోని భారతి ద్వారకా విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి మాసశివరాత్రి సందర్భంగా విశ్వశాంతిని కాంక్షిస్తూ చండీహోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు 9 మంది వేదపండితుల నిర్వహణలో విశేష అభిషేకాలు, అర్చనలు, లక్ష్మీగణపతి, చండీ, రుద్ర హోమాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు. ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, గుంటూరు సాంస్కృతికం**

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, సంగడిగుంట కాపురస్తులు లేటు షేక్ జానీ గారి కుమారుడు షేక్ సలీమ్ గారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు తండ్రిగారి పేరుతోగల తనఖా దస్తావేజు నెం.4616/1993 యస్.ఆర్.ఓ.గుంటూరు, ద.నెం.4938/1969 మరియు 663/1986 యస్.ఆర్.ఓ.గుంటూరు గల దస్తావేజులతోపాటు మరికొన్ని డాక్యుమెంట్లను తీసుకొని ది.15-12-2025న సంగడిగుంట నుండి గుంటూరుజిల్లా రిజిస్ట్రారు ఆఫీసుకు వెళ్ళుచూ కూరగాయల మార్కెట్ వద్ద జిరాక్స్ కొరకు ఆగి చూసుకొనగా సదరు పైతెలిపిన దస్తావేజులు కనిపించలేదు. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నాకుగాని, నాక్లయింటుకు గాని అందజేసిన వారికితగిన బహుమతి ఇవ్వబడును. అట్లుగాక సదరు దస్తావేజులను ఉపయోగించి ఎవరైనా అన్యాక్రాంతము జరిపిన యెడల నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

శ్రీరామ్ రాజీవ్ ఆనంద్, అడ్వకేట్
నగరంపాలెం, గుంటూరు. సెల్: 9440225170

ఏడాదిన్నరలోనే ఎంతో ప్రగతి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేసి చూపించామని ఎమ్మెల్యే గళ్లా మాధవి స్పష్టం చేశారు. రూ.1.89 కోట్లతో చైతన్యపురి కాలనీలో నిర్మించిన రహదారిని ఆమె గురువారం ప్రారంభించారు. హనుమయ్యనగర్‌లో రూ.55 లక్షలతో చేపట్టనున్న డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ 'ఈ రహదారి నిర్మాణానికి ఎన్నో అవరోధాలు ఎదురయ్యాయి. కాంట్రాక్టర్ సగం పనులు చేసి వదిలేసి వెళ్లడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మళ్లీ రీటెండర్‌కు వెళ్లి పనులు చేపట్టాల్సి వచ్చింది. ఆరు నెలల తర్వాత ప్రజలకు నాణ్యమైన రోడ్డు అందించాం. వైకాపా అయిదేళ్ల పాలనలో అభివృద్ధిని అటకెక్కించారు. జరిగిన అరకొర అభివృద్ధి పనుల్ని కొన్ని ప్రాంతాలకే పరిమితం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నాం'.. అని వివరించారు. కార్యక్రమంలో కార్మిక శాఖ విశ్రాంత అధికారి ఎస్.వై.శ్రీనివాస్, కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, తెదేపా నాయకులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, సాంబయ్య, నాగుల్‌మీరా, బెజవాడ శివరామకృష్ణారెడ్డి, పాటిబండ్ల విజయ్, ములకా సత్యవాణి, కురాకుల శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురి కాలనీ రహదారిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

పోలీసుల అదుపులో బెట్టింగ్ ముఠా

పట్టాభిపురం, న్యూస్‌టుడే: పెద్ద ఎత్తున క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరిని పట్టాభిపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వికాస్‌నగర్ మూడో లైనులోని ఒక ఇంట్లో ఆన్‌లైన్‌లో బిగ్‌బాస్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే సీఐ గంగా వెంకటేశ్వర్లు అక్కడకు చేరుకుని పోలీసులతో కలిసి దాడి చేశారు. ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో పోలీసులు రూ.12.30 లక్షల నగదు, ఫోన్ పేలో బ్యాలెన్స్ రూ.6,26,813, అయిదు సెల్‌ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, ఐడీ కార్డులు, బ్లూటూత్ కెమెరా వాచ్‌లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు జిల్లా, గుంటూరు టౌన్, 6వ లైను, ఎస్.వి.ఎన్.కాలనీ, రాజ్యలక్ష్మి టవర్స్, ఫ్లాట్ నెం.8రు కాపురస్తుడు వేముల చిన వెంకటేశ్వర్లు గారి కుమారుడు వేముల వెంకట కృష్ణ ప్రభాకర్ గారి సంజాయిషీ పొంది తెలియజేయునది. షెడ్యూలు ఆస్తిని అనగా 261.77 చ.గ. స్థలమును కోండ్రు వెంకటయ్యగారి కుమారుడు కోటయ్యగారు ది.25-08-1994న దఖలు దస్తావేజు నెం.6817/1994 ద్వారా తన కుమార్తెయైన వెంకటరత్నం@రోజాకు, ఆమె భర్త దుప్పాటి ఏసురాజుకు జాయింటుగా గుంటూరు జిల్లా రిజిస్ట్రారువారి ఆఫీసునందు రిజిస్టర్ చేసియున్నారు. తదనంతరం వారివురు ఆస్తిని స్వాధీనపరచుకుని సంపూర్ణ హక్కుభుక్తములతో అనుభవించుచున్న ఆస్తిని తన కుటుంబ అవసరముల నిమిత్తం సదరు ఏసురాజు షెడ్యూలు ఆస్తిలో తనకు గల 1/2 వంతు అనగా 130.88చ.గ. స్థలమును విక్రయించుటకు బహిరంగపరచగా, నా క్లయింటు రూ.30,00,000/-లకు కొనుగోలుచేయుటకు సిద్ధపడి ది.03-11-2023న రూ.18,00,000/-లు చెల్లించి విక్రయ అగ్రిమెంటును పొందియున్నారు. తదనంతరం నా క్లయింటు ఫోన్ పే ద్వారా వివిధ దఫాలుగా రూ.5,52,000/-లను సదరు ఏసురాజుకు చెల్లించియున్నారు. ఇది ఇలావుండగా సదరు ఏసురాజుగారు నవంబర్,2024లో ఇంటస్టేట్‌గా మరణించినారు. ఆయన మరణానంతరం అతని కుటుంబ సభ్యులను శేషించిన విక్రయ ప్రతిఫలము పుచ్చుకుని 130.88 చ.గ. స్థలమును తన పేరిటకు రిజిస్టర్ చేయమని కోరిననూ వారు కాలయాపన చేసిన దరిమిలా నా క్లయింటు వారికి మిగిలిన విక్రయ ప్రతిఫలం పుచ్చుకుని సదరు ఆస్తిని తన పేరిట రిజిస్టర్ చేయమని కోరుచూ నోటీసు పంపియున్నారు. పిదప వారు రిజిస్టర్ చేయుటకు ముందుకు రాని కారణంచేత దుప్పాటి ఏసురాజుగారి వారసులు అయిన దుప్పాటి వెంకటరత్నం@రోజాకు, దుప్పాటి జాన్‌వంశీ, దుప్పాటి దివ్యలు పై స్థానిక 4వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, గుంటూరు నందు ఓయస్ నెం. 49/2025 గా దావాను దాఖలు చేసినారు. సదరు దావాలో పై వారలు కోర్టులో హాజరైనారు. తదుపరి కోర్టువారు ది.12-12-2025న నా క్లయింటు పరంగా దావాను డిక్రీ పాస్ చేస్తూ చ.గ.130,88ల స్థలమును 3నెలల లోగా మిగులు విక్రయ ప్రతిఫలమును పుచ్చుకుని నా క్లయింటు పేరిట రిజిస్టర్ చేయమని తీర్పు ఇచ్చియున్నారు. సదరు దావాలో కోర్టు తీర్పును మరుగుపరచి పైవారలు షెడ్యూలు ఆస్తిని అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నించుచున్నట్లుగా నా క్లయింటుకు తెలియవచ్చినది. పై వారలకు మొత్తము షెడ్యూలు ఆస్తినందు అనగా 261.77చ.గ.ల స్థలమునందు పూర్తి హక్కులు, క్లయిములు వగైరాలు లేవనియు, షెడ్యూలు ఆస్తి విషయమై వారు ఎవరితోనైనా ఎటువంటి లావాదేవీలు జరిపిననూ, అవి చట్టరీత్యా చెల్లుబడి కావనియు, మరియు నా క్లయింటును గానీ, విక్రయ అగ్రిమెంట్ కు సంబంధించిన 130.88చ.గ.ల ఆస్తిని గానీ బైండు చేయజాలవనియు మరియు అట్టివారు నా క్లయింటు తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురనియు తెలియజేయటమైనది.

షెడ్యూలు: గుంటూరు డి॥, ప్రస్తుతము కొరిటెపాడు స.డి, గోరంట్ల గ్రామ పంచాయితీ ఏరియా, ప్రస్తుతం గుంటూరు కొత్త మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన కొరిటెపాడు గ్రామము తాలూకు డి.నెం.107రు మింజుమలె 261.77చ.గ.ల ఖాళీ స్థలమునకు **హద్దులు.తూర్పు:** 30అ.ల వెడల్పు గలరోడ్డు,అ.38లు,**దక్షిణం:** గద్దె పీరమ్మగారి తాలూకు ఆస్తి హద్దు, అ.60లు,**పడమర:** ఉడతా శేషయ్యగారి తాలూకు ఆస్తి హద్దు, అ.37లు, **ఉత్తరం:** మాదాసు రామచంద్రరావుగారి ఆస్తి హద్దు,అ.62.9 లు.,పై హద్దుల మధ్యగల 261.77చ.గ.లు లేదా 218.86 చ.మీ.ల స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము, నా క్లయింటు కొనుగోలు చేసిన అనిర్దిష్టపు, అవిభాజ్యపు 1/2వ వంతు అనగా 130.88చ.గ.లు లేక 109.42చ.మీ.ల ఖాళీ నివేశన స్థలము.

మన్నె విశ్వ తేజ, న్యాయవాది,
పేరేచర్ల, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా. సెల్: 8074235399

కళాశాలలో సెమీక్రిస్మస్ వేడుకలు

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: జేకేసీ కళాశాల రోడ్డులోని ఆర్వీఆర్ విద్య కళాశాలలో సెమీక్రిస్మస్ వేడుకలు గురువారం నిర్వహించారు. కార్యదర్శి గద్దె మంగయ్య క్రిస్మస్ ప్రాధాన్యం వివరించారు. విద్యార్థులు క్రీస్తు గీతాలు ఆలపించి, నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా కేకు కోసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.రవికుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

శాంతా క్లాజ్ వేషధారుడితో కళాశాల ప్రతినిధులు

విద్యార్థికి అభినందన

జాతీయ స్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన శ్రీచైతన్య కళాశాల మహతి క్యాంపస్ సీనియర్ ఇంటర్ విద్యార్థి డేనియల్ నిహాల్‌ను ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్ అభినందించారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో డేనియల్ నిహాల్ అండర్-19 కేటగిరిలో రజత, కాంస్య పతకాలు సాధించి వచ్చే జనవరి 4 నుంచి 8వ తేదీ వరకు మణిపూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. కార్యక్రమంలో డీన్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, గుంటూరు క్రీడలు**

చంద్రబాబుకు పురస్కారం.. తెలుగు ప్రజలకు గర్వకారణం

పట్టాభిపురం, కలెక్టరేట్: ముఖ్యమంత్రి చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు రావడం ఆయన పనితీరు, నిబద్ధతకు నిదర్శనమని ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్ పేర్కొన్నారు. చంద్రబాబుకు అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. గుంటూరులోని క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సీబీఎన్ బ్రాండ్‌తో ఏపీలో పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయన్నారు. చంద్రబాబు పాలనలో దేశంలోనే ఏపీ నంబర్‌వన్ కావడం ఖాయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రతిష్ఠాత్మక అవార్డు రావడం రాష్ట్ర ప్రజలకు గర్వకారణమని అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు అంతర్జాతీయ స్థాయిలో పేరు, ప్రఖ్యాతలు ఉన్నాయని, ఆయన గొప్ప పాలనాదక్షుడని తెలిపారు.

ఓబీసీల డిమాండ్ల పరిష్కారానికి కేంద్ర మంత్రులు సానుకూలం

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: ఓబీసీల ప్రధాన డిమాండ్ల పరిష్కారానికి పలువురు కేంద్ర మంత్రులు సానుకూల దృక్పథంతో స్పందించారని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. ఇటీవల దిల్లీలో కేంద్ర మంత్రులు అమిత్‌షా, వీరేంద్రకుమార్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయులు పలువురు ఎంపీలను కలిసి సమస్య విన్నవించగా.. సానుకూలంగా స్పందించారన్నారు. జనగణనతో పాటే సమగ్ర కుల గణన చేపట్టేలా, ఓబీసీలకు రిజర్వేషన్లు కేటాయించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించాలని కోరామన్నారు. సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, నాయకులు సంసాని శ్రీనివాసరావు, జగదీష్, వర్తనపల్లి కాశీవిశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భార్య స్నేహితురాలిపై దాడి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఒక మహిళపై దాడి చేసిన వ్యక్తిపై పట్టాభిపురం ఠాణాలో కేసు నమోదైంది. ఫిరంగిపురానికి చెందిన విజయ్‌కుమార్‌తో పొసగక భార్య భూమిక ఎస్వీఎన్ కాలనీలో స్నేహితురాలు నీలిమతో కలిసి ఉంటుంది. భార్య తనను వదిలేసి రావడానికి కారణం నీలిమ అని మనసులో పెట్టుకున్న విజయ్‌కుమార్ ఆమెపై దాడి చేశాడు. గాయాలపాలైన నీలిమ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసుల అదుపులో గంజాయి విక్రేతలు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గంజాయి విక్రయిస్తున్న ఐదుగురిని అరండల్‌పేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శారదకాలనీ, నల్లచెరువు, రాజీవ్ గాంధీనగర్‌కు చెందిన ఐదుగురు గంజాయి విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు బ్రాడీపేట ఒకటో లైనులో ఐదుగురు గంజాయి విక్రేతల్ని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ఐదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

అరండల్‌పేట ఎస్ఐగా లావణ్య

పట్టాభిపురం, న్యూస్‌టుడే: పాతగుంటూరు ఠాణా ఎస్ఐ లావణ్య అరండల్‌పేట ఠాణాకు బదిలీ అయ్యారు. ఆమె ఈమేరకు ఇక్కడకు వచ్చి విధుల్లో చేరారు. అరండల్‌పేట ఠాణా ఎస్ఐ రోజాలత లాలాపేట ఠాణాకు బదిలీ అయ్యారు.

జీఎంసీకి శ్రీనివాస ప్రసాద్

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: మచిలీపట్నంలోని ప్రభుత్వ వైద్య కళాశాల డీవీఎల్ విభాగాధిపతిగా పని చేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ డి.ఎస్.ఎస్.శ్రీనివాసప్రసాద్ గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలకు బదిలీ అయ్యారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ కార్యదర్శి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రతాపరెడ్డి విడుదల

గోరంట్ల, న్యూస్‌టుడే: వైకాపా సోషల్ మీడియా యాక్టివిస్టు వజ్రాల తారక్ ప్రతాపరెడ్డి గురువారం సాయంత్రం జైలు నుంచి విడుదలయ్యారు. ఆయన్ను మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైకాపా నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా, వైకాపా రాష్ట్ర కార్యదర్శి గులాం రసూల్, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పరామర్శించారు.

WANTED JUNIOR LECTURERS
Require Junior Lecturers for 11th & 12th (Salary 20K-25K)
❖ Maths, Physics & Chemistry
For school details check our website: www.drklppublicschool.com
Secretary & Correspondent: Dr. K.KRISHNA PRASAD
✦ Drop your resume in the office
Dr. K.L.P. PUBLIC SCHOOL
CBSE, Nursery to XII Class
Run by Nagarjuna Education Society
JKC College Road,Guntur-522006, A.P.
WhatsApp : © 8333901598
E-mail: klppublicschool@yahoo.com
KALYANI ADS

బోంబేడయింగ్ since 1879
షోరూమ్ మానస గుంటూరు 36వ వార్షికోత్సవ సేల్
15% సంపూర్ణ వస్త్రశ్రేణిపై డిస్కౌంట్ స్పెషల్ ఆఫర్
19 డిసెంబర్ 25 నేడే ఆఖరి రోజు
కింగ్‌సైజ్ డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 2999 లేదా క్వీన్‌సైజ్ డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 2699
1 కొనండి 2 ఉచితం
మీడియం డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ 2కొనండి 60% డిస్కౌంట్ పొందండి.
రు.799ల సింగిల్ బెడ్‌షీట్స్ 3కొనండి కేవలం రు.1000లు మాత్రమే
ప్యాంట్ బిట్స్ 3 కొనండి కేవలం రు.1000లు మాత్రమే
పిల్లో 1కొనండి 1ఉచితం
ఫ్లోర్‌మాట్స్ 1కొనండి 1ఉచితం
రు.799ల టర్కిష్‌టవల్ రు.299లు మాత్రమే
రు.399ల పిల్లో కవర్స్ పెయిర్ 1కొనండి 1ఉచితం
సుందరం / శ్రీమాన్ లుంగీ 1కొనండి 1ఉచితం
గమనిక: ప్రత్యేక స్కీములున్న వాటికి 15% డిస్కౌంట్ వర్తించదు.
ప్రెస్టేజియస్ బోంబే డయింగ్ షోరూమ్ **మానస**
చర్చి కాంపౌండ్, బ్రాడీపేట, మెయిన్‌రోడ్, గుంటూరు. ఫోన్: 2235071

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
KVB Karur Vysya Bank — Smart way to bank
డి.నెం.22-4-105, జిన్నాటవర్ సెంటర్ దగ్గర, లాలాపేట, గుంటూరు-522003.
☎ 0863-2235399, సెల్: 9949624490, email: guntur@kvbmail.com

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)లకు నిబంధనతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తి అమ్మకం ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ... [illegible]

క్ర.సం.	సదుపాయం ప్రకృతి	అకౌంట్ నెంబరు	బకాయి మొత్తం (రూ.)	డిమాండ్ నోటీసు తేదీ
01	Open Cash Credit	1403223000000904	30.11.2025 తేదీనాటికి రూ.10,51,03,716.07	01.12.2025

... [illegible]

రిజర్వు ధర: రూ.1,25,00,000/- ; ఇ.ఎం.డి: రూ.12,50,000/- ; బిడ్ పెంపుదల: రూ.1,00,000/- ... [illegible]

తేది : 17.12.2025
ప్రదేశం : గుంటూరు
సం/- అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

FURNITURE & HOME PRODUCTS EXPO

నూతన సంవత్సర 70% తగ్గింపు అమ్మకం
19 20 21 22 డిసెంబర్ - 2025
శుభమ్ కన్వెన్షన్ సెంటర్, రింగ్ రోడ్, గుంటూరు
టైమింగ్ : 10.30 AM - 8.30 PM
నేడు గ్రాండ్ ఓపెనింగ్ • ఉచిత ప్రవేశం

Events PROMPT | VISITOS ENQUIRY : 93913 91162 | 9566187502

గుంటూరు తూర్పు

ఇలాగైతే రాకపోకలు ఎలా?

ఆటోనగర్ రైల్వేగేటు వద్ద ట్రాక్ అధ్వానంగా ఉంది. పట్టాల మధ్య అంచులో కంకరరాళ్లు గుట్టగా ఉన్నాయి. దీంతో రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
-ఆటోనగర్ (పెదకాకాని), న్యూస్‌టుడే

సాంబశివరావుకు నాయకుల నివాళి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : సీపీఎం, సీఐటీయూ నాయకులు సాంబశివరావు (81) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెల్సిందే. గురువారం గుంటూరులోని నివాసంలో సాంబశివరావు చిత్రపటానికి సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు జంగాల అజయ్‌కుమార్, మాల్యాద్రి, హనుమంతరావు, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ధరవరలు... ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి...(కిలో రూ.) టమాట 38, వంగ 22, బెండ 44, పచ్చిమిర్చి 40, కాకర 39, క్యారెట్ 50, క్యాబేజీ 23, బీర 28, దొండ 44, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 25, గోరుచిక్కుళ్లు 49, దోస 28, పొట్ల 39, చామదుంప 22, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 10, మెంతికూర రూ.15, కొత్తిమీర 20, బీట్‌రూట్ 30, కీర 39, క్యాప్సికం 69, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 94, సొర 12, అరటి 8. **-న్యూస్‌టుడే, పట్నంబజారు**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: ★ బాలాజీనగర్ మూడో లైన్‌లో చెత్తకుప్పలు రెండు రోజులుగా ఉండడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికులు ప్రకాశరావు 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో చెత్తకుప్పలు తరలించారు. ★ ఆనందపేట 7వ లైన్‌లో సైడుకాల్వల్లో పూడిక చేరి మురుగునీరు పారడం లేదని స్థానికులు నూరుల్లా 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్య ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కాల్వల్లో పూడిక తీయించారు.

కర్రసాములో.. చిచ్చర పిడుగులు

సౌత్‌జోన్ పోటీల్లో పతకాలు సాధించిన నగర విద్యార్థులు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే

విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా పలు రకాల క్రీడల్లోనూ రాణిస్తున్నారు. ఆత్మరక్షణకు దోహదపడే ప్రాచీన యుద్ధ కళ అయిన కర్రసాముపై పలువురు మక్కువ చూపుతున్నారు. తల్లిదండ్రులు ప్రోత్సాహంతో కోచ్‌లు రిషివర్మ, సిద్ధార్థవర్మల దగ్గర శిక్షణ తీసుకుంటున్నారు. ఈ నెలలో గుంటూరు టీజేపీఎస్ కళాశాలలో సిలంబం అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్‌జోన్ సిలంబం ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. పోటీల్లో సత్తా చాటుతున్న నగర విద్యార్థుల గురించి తెలుసుకుందాం.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..

మేము అక్కాతమ్ముళ్లం. తల్లిదండ్రులు ఏటీ అగ్రహారంలో షాపులో పని చేస్తూ.. మమ్మల్ని చదివిస్తున్నారు. కర్రసాము నేర్చుకుంటామంటే సరేనన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కోచ్ రిషి వర్మ దగ్గర సాధన చేస్తున్నాం. ఆసక్తి ఉండడంతో త్వరగా నేర్చుకున్నాం. గతంలో జిల్లా స్థాయిలో పతకాలు వచ్చాయి. సౌత్‌జోన్ సిలంబం ఛాంపియన్‌షిప్ పోటీల్లో బంగారు పతకాలు సాధించాం. కర్రసాము నేర్చుకుంటే కర్ర లేకపోయినా చేతితో దాడి చేయొచ్చు.
- బమ్మిడి పావని, మోక్షజ్ఞ వినయ్‌కుమార్

పట్టుదలతో సాధన చేశాం..

కర్రసాము అంటే చాలా ఇష్టం. ఇది నేర్చుకుంటే ఎంతమంది వచ్చినా ఎదుర్కోగలమనే ధైర్యం ఉంటుంది. రోజూ ఉదయం రెండు గంటలు సాధన చేస్తున్నాం. ఈ విద్య నేర్చుకోవడం వల్ల బాలికలకే కాదు.. అందరికీ ఆత్మరక్షణగా ఉంటుంది. టీజేపీఎస్ కళాశాలలో జరిగిన సౌత్‌జోన్ సిలంబం ఛాంపియన్‌షిప్ పోటీల్లో మొదటి ప్రయత్నంలోనే బంగారు, వెండి పతకాలు సాధించాం. **-సయ్యద్ మహమ్మద్ ఇర్షాద్, అడకా లోక్‌నాథ్**

అత్యవసర పరిస్థితుల్లో అండగా..

ఎవరైనా వేధిస్తుంటే.. వారిని ఎదుర్కొనేందుకు కర్రసాము ఉపయోగపడుతుంది. ఆరు నెలలుగా నేర్చుకుంటున్నాం. గతంలో కుడో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించాం. టీజేపీఎస్ కళాశాలలో జరిగిన సౌత్‌జోన్ సిలంబం ఛాంపియన్‌షిప్ పోటీల్లో బంగారు పతకాలు గెలుపొందాం. మన వద్ద ఏదో ఒక విద్య ఉంటే అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలుస్తుంది. క్రీడల్లో రాణిస్తూ ఉన్నత ఉద్యోగం చేయాలన్నదే లక్ష్యం. **- కె.గుణేశ్వర్, ఎస్.శివనాగసాయి వెంకట సంతోష్‌రామ్**

WANTED JUNIOR LECTURERS
Require Junior Lecturers for 11th & 12th (Salary 20K-25K)
Maths, Physics & Chemistry
For school details check our website: www.drklppublicschool.com
Secretary & Correspondent: Dr. K.KRISHNA PRASAD
✦ Drop your resume in the office
Dr. K.L.P. PUBLIC SCHOOL
CBSE, Nursery to XII Class
Run by Nagarjuna Education Society
JKC College Road,Guntur-522006, A.P.
WhatsApp : ✆ 8333901598
E-mail: klppublicschool@yahoo.com

ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

జేసీ అశుతోష్ శ్రీవాస్తవకు వినతిపత్రం ఇస్తున్న యూటీఎఫ్ నాయకులు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులందరికి టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్(టెట్) నుంచి మినహాయింపు ఇవ్వాలని, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జేసీ అషతోష్ శ్రీవాస్తవ, డీఈవో సలీంబాషాకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ ఛైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ.. అవసరమైన మేరకు విద్యాహక్కు చట్టంలో అర్హతల నిబంధనలను సెక్షన్ 23(2) సవరణ చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ మాట్లాడుతూ పది విద్యార్థులకు వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక పేరిట ఒత్తిడి తగ్గించాలని, సాధారణ సెలవుదినాలు, పండగ రోజుల్లో తరగతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు యు.రాజశేఖరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచడం సరికాదన్నారు. జూన్‌లో బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు సెలవు మంజూరులో కలుగుతున్న ఇబ్బందులు తొలగించాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు ఎండీ షకీలాబేగం, జిల్లా కార్యదర్శులు సీహెచ్ ఆదినారాయణ, సాంబశివరావు, గోవిందయ్య, రాష్ట్ర కౌన్సిలర్లు బి.ఆదిలక్ష్మి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

'నిర్బంధ తీరులో పనిచేయించడం సరికాదు'

డీఈవో సలీంబాషాకు వినతిపత్రం ఇస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: పది విద్యార్థులకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక పేరుతో ఉపాధ్యాయులను నిర్బంధ తీరులో పనిచేయిస్తూ ఆందోళనకు గురిచేయడాన్ని అధికారులు విరమించుకోవాలని ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఏపీటీఎఫ్ నాయకులు 15 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఈవో సలీంబాషాకు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బసవలింగారావు మాట్లాడుతూ దశాబ్దాల అనుభవం ఉన్న ఉపాధ్యాయుల కార్యాచరణ ప్రణాళికకు అవకాశం లేకుండా రాష్ట్ర ఎస్‌సీఈఆర్‌టీ ఆదేశాల మేరకు అమలు చేయాలని నిర్బంధం చేయడం తగదన్నారు. విద్యార్థులు అందరికీ వంద శాతం రావాలని ఒత్తిడి చేయడం ఏమి శాస్త్రీయతని ప్రశ్నించారు. గతంలో జిల్లాలో మంచి ఫలితాలు రావాలంటూ విపరీతంగా ఒత్తిడి పెట్టడం వల్ల ఒక ఉపాధ్యాయుడు చనిపోయి ఉద్యమం జరిగిన విషయం అధికారులు మరిచిపోరాదన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాలీద్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగశివన్నారాయణ, జనార్దనరావు, దాస్ తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధి ఆనవాళ్లు లేకుండా వైకాపా విధ్వంసం'

పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: అభివృద్ధి ఆనవాళ్లు అనేవి లేకుండా వైకాపా నేతలు ఐదేళ్ల పాటు విధ్వంసం చేశారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ విమర్శించారు. రామిరెడ్డితోట, అలీనగర్, మారుతీనగర్ తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, పైపులైన్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రూ.1.46 కోట్ల అభివృద్ధి పనులకు ఒకే రోజు భూమి పూజ చేసినట్లు తెలిపారు. 20 ఏళ్లుగా మొండిగేటు విస్తరణ లేక ఇబ్బందులు పడుతున్నారని, రైల్వే అధికారులతో చర్చించి రూ.8కోట్లు మంజూరు చేయించామని వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ షజీల, తెదేపా నాయకులు పఠాన్ జమీర్, గాలి సతీష్, మీరవలి, అశోక్ తదితరులు పాల్గొన్నారు. ★ ఎమ్మెల్యే నసీర్ క్యాంప్ కార్యాలయంలో మక్కా యాత్రకు వెళ్లే వారితో కలిసి ప్రత్యేక దువా నిర్వహించారు. హజ్ యాత్రికుల సేవ చంద్రబాబు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నారని వివరించారు. విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణానికి ముందడుగు వేశామన్నారు.

బయో డీజిల్ అక్రమ విక్రేతల అరెస్ట్

విజిలెన్స్ అధికారులు జప్తు చేసిన బయో డీజిల్

గుంటూరు నేరవార్తలు, గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: బయో డీజిల్ అక్రమంగా విక్రయిస్తున్న ముగ్గురిని గురువారం విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. విజిలెన్స్ ఎస్పీ సూర్యశ్రావణ్‌కుమార్ ఆదేశాలతో విజిలెన్స్ అధికారుల బృందం ఏటుకూరు బైపాస్ రోడ్డు లారీ పార్కింగ్ కార్యాలయం వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్కడ లైసెన్సు లేకుండా, బిల్లులు లేకుండా వాహనాలకు అక్రమంగా వైట్ ఆయిల్ (బయో డీజిల్) విక్రయిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఆరు డ్రమ్ముల్లో ఉన్న 1170 లీటర్ల బయో డీజిల్ జప్తు చేశారు. బావిరెడ్డి సాయికుమార్, నిశ్శంకర శ్రీనివాసరావు, కిరణ్‌కుమార్ అక్రమ వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించారు. వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని స్థానిక పోలీసులకు తెలిపారు. తనిఖీల్లో విజిలెన్స్ సీఐ చంద్రశేఖర్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎస్సై అమీర్, సీఎస్‌డీటీ దుర్గారావు, తూనికలు, కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్ సునీల్ పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో.. సత్తాచాటారు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ ఎన్.లక్ష్మీ సుభద్ర

పట్నంబజారు, న్యూస్‌టుడే: విద్యార్థులు కృషి, పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని గుంటూరు చలమయ్య సాధు సుబ్రహ్మణ్యం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.లక్ష్మీ సుభద్ర అన్నారు. సంగడిగుంటలోని కళాశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో జూనియర్, సీనియర్ ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు. కె.ప్రసాద్ ప్రథమ, సీహెచ్.మనోహర్ వెంకటసాయి ద్వితీయ, టి.శశి తృతీయ స్థానాలతో విజేతలుగా నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ లక్ష్మీ సుభద్ర బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాగజ్యోతి, స్వాతి, రమ్య, పాండురంగారావు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి

విజేతలకు బహుమతులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకుని వాటి సాధనతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని యాదవ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నల్లగొర్ల గంగాధరరావు అన్నారు. పాతగుంటూరులోని యాదవ జూనియర్ కళాశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్ నిర్వహించారు. బి.మంజునాథ్‌సింగ్ ప్రథమ, షేక్ మునిర ద్వితీయ, షేక్ నూజిఫా సుహన తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విజేతలకు కాలేజీ ప్రిన్సిపల్ గంగాధరరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సెక్రటరీ మైలా అంజయ్య, కో-ఆర్డినేటర్ నల్లగొర్ల ప్రత్యూష, ఏఓ జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల వేలానికి నామమాత్ర స్పందన

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: జీఎంసీ రెవెన్యూ విభాగం పరిధిలో ఖాళీగా ఉన్న పలు దుకాణాలకు అద్దె ప్రాతిపదికన కేటాయించేందుకు గురువారం బహిరంగ వేలం నిర్వహించారు. అదనపు కమిషనర్ ఎస్.ఎన్.ప్రసాద్ ఆధ్వర్యంలో జనన, మరణ రిజిస్ట్రేషన్ విభాగం ఎదుట ఈ వేలం పాట నిర్వహించారు. రాజాగారి తోట శ్రీనాథపీఠం దుకాణ సముదాయం, బీఆర్ స్టేడియం కాంప్లెక్స్, బీఆర్ స్టేడియం కాంప్లెక్స్ మొదటి అంతస్తులోని దుకాణాలు, ఎల్ఎల్ ఆర్ వద్ద మొదటి అంతస్తులోని దుకాణాలు, ఏటుకూరురోడ్డు బోసు బొమ్మ కూడలి వద్ద దుకాణం, లాలాపేట ట్రావెన్సర్ బిల్డింగ్ కాంప్లెక్స్, పాతగుంటూరు పోలీసుస్టేషన్ వద్ద ఏపీ ఎఫ్‌డీసీ దుకాణ సముదాయాల్లో మొత్తం 15 దుకాణాలకు వేలం నిర్వహించారు. వీటిలో ఐదు దుకాణాలను మాత్రమే తీసుకునేందుకు పాటదారులు ముందుకొచ్చి పాడుకున్నారు. వేలం నిర్వహణలో డీసీలు శ్రీనివాస్, వెంకటకృష్ణయ్య, బి.శ్రీనివాసరావు, రెవెన్యూ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

బోంబేడయింగ్ since 1879
షోరూమ్ మానస గుంటూరు 36వ వార్షికోత్సవ సేల్
15% సంపూర్ణ వస్త్రశ్రేణిపై డిస్కౌంట్ స్పెషల్ ఆఫర్
19 డిసెంబర్ 25 నేడే ఆఖరి రోజు
కింగ్‌సైజ్ డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 2999 లేదా క్వీన్‌సైజ్ డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 2699
1 కొనండి 2 ఉచితం
సుందరం / శ్రీమాన్ లుంగీ 1కొనండి 1ఉచితం
గమనిక: ప్రత్యేక స్కీములున్న వాటికి 15% డిస్కౌంట్ వర్తించదు.
మానస

KVB Karur Vysya Bank
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

క్ర.సం.				
01	Open Cash Credit	1403223000000904	30.11.2025 నాటికి రూ.10,51,03,716.07	01.12.2025

రిజర్వుధర: రూ.1,25,00,000/- ; ఇ.ఎం.డి: రూ.12,50,000/- ; బిడ్ పెంపుదల: రూ.1,00,000/-
SARFAESI Act, 2002
తేది : 17.12.2025
ప్రదేశం : గుంటూరు
సం/- అధీకృత అధికారి
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడదాం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో గురువారం నగరంలోని విద్యా సంస్థల్లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పవన్‌కుమార్, సమీర్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. హోమియో వైద్యులు పవన్ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలతో పాటు చదువుపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో నగర అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్, సౌమ్య, నాయకులు యశ్వంత్, సుభాని, షాలి, విజయ్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ అబ్దుల్ అజీజ్

పట్నంబజారు, న్యూస్‌టుడే: గంజాయి విక్రయిస్తున్న యువకుడిని గురువారం పాత గుంటూరు పోలీసులు అరెస్టు చేశారు. పాత గుంటూరు పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ అబ్దుల్‌అజీజ్ వివరాలు వెల్లడించారు. ఆదర్శనగర్‌కు చెందిన దొంత ప్రవీణ్ చెడు వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించేందుకు గంజాయి విక్రయాల ఊబిలోకి దిగాడు. వైజాగ్‌కు వెళ్లి గంజాయి కొనుగోలు చేసి గుంటూరుకు తీసుకొచ్చి వాటిని అధిక ధరకు అమ్ముతున్నాడు. అలా వచ్చిన సొమ్ముతో మద్యం తాగి అల్లరిచిల్లరగా తిరుగుతున్నాడు. గురువారం నందివెలుగు రోడ్డులో అతడిని అరెస్టు చేసి 1,100 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో పాతగుంటూరు సీఐ వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితాల్లో అంధకారమే

పట్నంబజారు, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పాతగుంటూరు సీఐ వెంకటప్రసాద్ సూచించారు. పాతగుంటూరులోని ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వాడకం వల్ల విద్యార్థుల జీవితాలు అంధకారంలో మగ్గుతాయన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాల వాడకంపై కలిగే అనర్థాల గురించి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో షేక్ సజ్జ, డి.వెంకటేశ్వరరావు, బి.రమేష్, ఎం.రజని తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి
గుంటూరు, పాత గుంటూరు, బూరెల వారి వీధి, డోర్ నెం:16-18-109/A, పుల్లేటికుర్తి శ్రావణి, w/o మహేష్ (సెల్ నెం: 7095523597) కాపురస్తులు. నా పేరిట గుంటూరు, పొన్నూరు రోడ్, కరెంట్ ఆఫీస్ వెనుక, డి నెం:970, ప్లాట్ నెం:76/A, నందు 55 చ॥గ॥ స్థలంకి సంబందించిన డాక్యుమెంట్ నెం: 3746/2011రు గా గుంటూరు SRO రిజిస్టర్ కాబడినది. తేదీ:1-12-2025న మా ఇంటి వద్ద నుండి అంకమ్మ తల్లి గుడి వద్ద గల ఫొటోస్టాట్ కోసం వెళ్లగా దారి మధ్య లో పోయినవి. ఎవరికైనా దొరికినచో పైన ఉన్న నెంబర్ తెలియజేయగలరు.

బహిరంగ ప్రకటన
నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, సంగడిగుంట కాపురస్తులు లేటు షేక్ జానీ గారి కుమారుడు షేక్ సలీమ్ గారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు తండ్రిగారి పేరుతోగల తనఖా దస్తావేజు నెం.4616/1993 యస్.ఆర్.ఓ.గుంటూరు, ద.నెం.4938/1969 మరియు 663/1986 యస్.ఆర్.ఓ.గుంటూరు గల దస్తావేజులతోపాటు మరి కొన్ని డాక్యుమెంట్లను తీసుకొని ది.15-12-2025న సంగడిగుంట నుండి గుంటూరుజిల్లా రిజిస్ట్రారు ఆఫీసుకు వెళ్ళుచూ కూరగాయల మార్కెట్ వద్ద జిరాక్స్ కొరకు ఆగి చూసుకొనగా సదరు పైతెలిపిన దస్తావేజులు కనిపించలేదు. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నాకుగాని, నాక్లయింటుకు గాని అందజేసిన వారికితగిన బహుమతి ఇవ్వబడును. అట్లుగాక సదరు దస్తావేజులను ఉపయోగించి ఎవరైనా అన్యాక్రాంతము జరిపిన యెడల నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.
శ్రీరామ్ రాజీవ్ ఆనంద్, అడ్వకేట్
నగరంపాలెం, గుంటూరు. సెల్ : 9440225170

20న స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర

మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

నగరపాలకసంస్థ: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెలా 3వ శనివారం జరిగే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర(సాసా) ఈ నెల 20న 'పర్యావరణ రంగంలో ఉపాధి అవకాశాలు' అంశంపై శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతుందని, జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా అధికారులు, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. జీఎంసీ స్టాల్స్‌లో ఆయా శాఖల నుంచి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే అంశాలను ప్రతిబింబించేలా నమూనాలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఏసీ ఓబులేసు, ఏపీ పీసీబీ, ఎస్సీ కార్పొరేషన్, ఎస్ఈఈడీఏపీ, మెప్మా, విద్యాశాఖ, ఏపీ సీపీడీసీఎల్, వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, నెహ్రూ యువ కేంద్రం, జిల్లా అధికారులు, జీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థి స్థాయిని బట్టి బోధించాలి

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి వంద రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న స్లిప్ టెస్ట్‌లో వస్తున్న మార్కుల ఆధారంగా విద్యార్థి స్థాయిని గుర్తించి దాన్ని బట్టే బోధన విధానం ఉండేలా చూసుకోవాలని డీఈవో సలీంబాషా సూచించారు. గురువారం పాతబస్టాండ్ పరీక్ష భవన్ హాల్‌లో స్లిప్ టెస్ట్‌ల నిర్వహణ, ప్రత్యేక తరగతుల్లో బోధన విధానాలపై సమావేశం నిర్వహించారు. స్లిప్ టెస్ట్‌ల ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని సమగ్రంగా విశ్లేషించాలని, వచ్చిన ఫలితాల ఆధారంగా ఆయా సబ్జెక్టుల్లో లోపాలు, బలహీనతలు గుర్తించి బోధన తీరులో మార్పు చేసుకోవాలని సూచించారు.

బీమా బిల్లు వ్యతిరేకిస్తూ నిరసన

బ్యాంకు, బీమా సంఘాల నాయకులు, ఉద్యోగుల ప్రదర్శన

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బీమా రంగంలో విదేశీ ఈక్విటీ పెంపుదల దేశ ప్రయోజనాలకు హానికరమని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ సంఘ నాయకులు వీవీకే సురేష్ అన్నారు. గురువారం అరండల్‌పేటలోని ఎల్ఐసీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. సబ్కా బీమా సబ్కీ రక్ష-2025 పేరుతో ఇన్సూరెన్స్ చట్టాల సవరణ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ బీమా, బ్యాంకు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టినట్లు సురేష్ తెలిపారు. కార్యక్రమంలో కిషోర్‌కుమార్, కోటిరెడ్డి, కల్యాణ్, నాగపావని, బాషా, సాంబశివరావు, శ్రీనివాస్, రాంబాబు, హనుమంతరావు, మధుబాల, రవిశంకర్, సైదులు, గోపాలకృష్ణ, ప్రశాంత్‌కుమార్, రాజేశ్వరావు పాల్గొన్నారు.

లక్ష్యం నిర్దేశించు.. కష్టపడి సాధించు..

కెరీర్ గైడెన్స్ ఎక్స్‌పోలో జీసీడీవో సుజాత, ఇతర అధికారులు

గుంటూరు విద్య: ప్రతి విద్యార్థిని ఉన్నత లక్ష్యం నిర్దేశించుకుని కష్టపడాలని జీసీడీవో సుజాత అన్నారు. గురువారం చౌత్రా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కోసం ఎక్స్‌పో నిర్వహించారు. భవిష్యత్తులో తమ స్థాయిలో ఏ దిశగా పయనించాలని కోరుకుంటున్నారో ఈ ఎక్స్‌పో ద్వారా తెలుసుకోవచ్చన్నారు. విద్యార్థినులు వారి అభీష్టం మేరకు సంబంధించిన వేషధారణలో కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పద్మజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

FURNITURE & HOME PRODUCTS EXPO
నూతన సంవత్సర 70% తగ్గింపు అమ్మకం

19 20 21 22 డిసెంబర్ - 2025
శుభమ్ కన్వెన్షన్ సెంటర్, రింగ్ రోడ్, గుంటూరు
టైమింగ్ : 10.30 AM - 8.30 PM
నేడు గ్రాండ్ ఓపెనింగ్ • ఉచిత ప్రవేశం

VISITORS ENQUIRY : 93913 91162 | 9566187502

వ్యవసాయం, సేవ, పరిశ్రమ రంగాల్లో మెరుగైన వృద్ధి రేటు

కలెక్టర్ల సమావేశానికి హాజరైన ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, కలెక్టర్ బాలాజీ

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: వ్యవసాయం, సేవా, పరిశ్రమల రంగాల్లో జిల్లా మంచి వృద్ధి రేటు సాధిస్తోంది. గ్రాస్ డిస్ట్రిక్ట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ (జీడీడీపీ)లో జిల్లాకు రెండో ర్యాంకు వచ్చింది. 2025-26కు సంబంధించి జీడీడీపీ లక్ష్యం రూ.1,02,558 కోట్లు కాగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు రూ.47,009 కోట్లతో అన్ని జిల్లాల కంటే ఎక్కువగా 45.84 శాతం లక్ష్యం సాధించింది. వ్యవసాయ రంగంలో ఈ ఏడాది జీవీఏ లక్ష్యం ఏలూరు జిల్లాకు అత్యధికంగా రూ.60,007 కోట్లు నిర్దేశించగా.. రెండో అత్యధిక జిల్లాగా కృష్ణాకు రూ.45,679 కోట్లుగా నిర్ణయించారు. ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు విశాఖ 50.47 శాతం లక్ష్యం సాధించి తొలి స్థానంలో నిలవగా.. కృష్ణా 47.78 శాతం సాధించి రెండో స్థానంలో నిలిచింది.

సేవా రంగంలో 12వ స్థానం

★ పరిశ్రమల రంగంలో రూ.10,254 కోట్ల జీవీఏ జిల్లా లక్ష్యం కాగా.. 41.89 శాతం చేరుకొని 18వ స్థానంలో నిలిచింది. వచ్చే మార్చి నాటికి రూ.5,958 కోట్ల జీవీఏ సాధించాల్సి ఉంది. సేవా రంగంలో విశాఖ, ఎన్టీఆర్, తిరుపతి, గుంటూరు జిల్లాల కంటే మెరుగైన ప్రగతిని కృష్ణా జిల్లా సాధించింది. జిల్లాలో రూ.38,223 కోట్ల జీవీఏను లక్ష్యంగా పెట్టుకోగా.. 45.83 శాతం పూర్తిచేసి 12వ స్థానంలో నిలిచింది. 2026 మార్చి నాటికి రూ.20,707 కోట్ల జీవీఏ సాధించాల్సి ఉంది. విజన్-2047లో భాగంగా నిర్దేశించిన లక్ష్యాల దిశగా అడుగులు పడుతున్నాయి. బుధ, గురువారాల్లో జరిగిన కలెక్టర్ల సమావేశంలో 2025-26 ఆర్థిక ఏడాదిలో ఇప్పటి వరకు వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగంలో సాధించిన ప్రగతి, లక్ష్యాల నివేదికను కలెక్టర్ ప్రభుత్వానికి అందించారు. ★ జిల్లాలో వ్యవసాయం, సేవా, పరిశ్రమ రంగాల్లో లక్ష్యం రూ.94,156 కోట్లు కాగా.. ఇప్పటి వరకు రూ.43,636 కోట్లు సాధించింది. ఇంకా రూ.50,520 కోట్ల జీవీఏ సాధించాల్సి ఉంది.

వదిలిస్తారా.. వదిలేస్తారా..!

★ అక్రమార్కులపై మైనింగ్ శాఖ కొరడా
★ రూ.100 కోట్ల మేర నోటీసుల జారీ..

ఈనాడు, అమరావతి

'విజయవాడ రూరల్ మండలం, కొత్తూరు- తాడేపల్లి, వేమవరం, జి.కొండూరు పరిధిలో వైకాపా హయాంలో విచ్చలవిడిగా మట్టి తవ్వేశారు. లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వి.. రూ.వందల కోట్లు కొల్లగొట్టారు. సర్వే నంబర్ల వారీగా ఎవరెవరు ఎంత మట్టి అక్రమంగా తవ్వారనే లెక్కలు తేల్చి.. సదరు సంస్థలు, వ్యక్తులకు ఎన్టీఆర్ జిల్లా గనులు, భూగర్భ శాఖ ఆధ్వర్యంలో నోటీసులు జారీ చేస్తున్నారు. జరిమానాతో కలిపి రూ.100 కోట్లు చెల్లించాలని.. నోటీసులిచ్చిన విషయం వెలుగుచూసింది. సహ చట్టం ద్వారా వివరాలను కోరగా.. ఈ విషయం బయటపడింది.'

గుట్ట, కట్ట, పొలం దేన్నీ వదల్లేదు.. కొత్తూరు- తాడేపల్లి, వేమవరం, విజయవాడ రూరల్ పరిధిలో.. 10.48 లక్షల క్యూబిక్ మీటర్లలో మట్టిని తవ్వుకుపోయినట్లు గుర్తించారు. ఈ మట్టికి వాస్తవంగా చెల్లించాల్సింది.. రూ.10.89కోట్లు, జరిమానా రూ.46.96 కోట్లు కలిపి... రూ.57.85 కోట్లు చెల్లించాలని నోటీసులు జారీ చేశారు.

వైకాపా జమానాలో కొత్తూరు రెవెన్యూ పరిధిలో విచ్చలవిడిగా తవ్వేసిన తీరు..

ఈ ప్రదేశం ఇప్పుడు ఓ పెద్ద చెరువులా..

జి.కొండూరు పరిధిలోనూ భారీగానే.. ✪ వెలగలేరు పరిధిలోనూ.. 5.75 లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వేశారని గుర్తించి.. ఈ మట్టికి రూ.6.01 కోట్లు, జరిమానాగా రూ.25.90 కోట్లు చెల్లించాలని నోటీసులిచ్చారు. ✪ చల్లగుండ్ల అజయ్ రూ.7.04 కోట్లు, డి.దేవేంద్రరావు రూ.11.12 కోట్లు, బాషా రూ.1.70 కోట్లు, కొందరికి రూ.12.05 కోట్లు చెల్లించాలని తాఖీదులిచ్చారు. ✪ అత్యధికంగా చప్పిడి రవివర్మ, పావులూరి నాగేశ్వరరావు కలిపి రూ.30.99 కోట్లు, యు.గోపాలరావు రూ.3.44 కోట్లు, పి.మాధవరావు రూ.2.89 కోట్లు, పి.నాగేశ్వరరావు రూ.1.52 కోట్లు చెల్లించాలని నోటీసులిచ్చారు. మేఘా ఇంజినీరింగ్ సంస్థ కూడా అనుమతి తీసుకున్న దాని కంటే అదనంగా తవ్వినందుకు.. రూ.16.92 కోట్లు చెల్లించాలని తాఖీదులిచ్చిన విషయం వెలుగుచూసింది.

✪ కరీంఖాన్ - రూ.55.69 లక్షలు, పరికల శ్రీనివాసరావు - రూ.37.92, టి.నాగేశ్వరరావు రూ.36.62, కె.శేఖర్‌బాబు 30.54, బొడ్డు ప్రకాశరావు రూ.27.36, ఐఆర్‌పీ ఇన్‌ఫ్రా రూ.21.20 లక్షలు మేర చెల్లించాలని నోటీసులిచ్చారు.

పి.నైనవరం పరిధిలో.. విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామ రెవెన్యూ పరిధిలోనూ భారీగా మట్టిని తవ్వుకుపోయారు. 2.60 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వేసినందుకు డి.వెంకటేశ్వరరావు అనే వ్యక్తికి రూ.14.42కోట్లు చెల్లించాలంటూ నోటీసులు ఇచ్చారు.

సందేహాల వెల్లువ.. ఈ నోటీసులను ఏడాది కిందటి నుంచే జారీ చేయడం ఆరంభించారు. కానీ.. ఇప్పటివరకూ వీటిపై ఎలాంటి చర్యలు మాత్రం తీసుకోలేదు. సర్కారు ఖజానాకు రావాల్సిన ఈ డబ్బులను రికవరీ చేసే ఉద్దేశం అధికారులకు ఉందా? లేదా? అనే సందేహాలు వెల్లువెత్తుతున్నాయి.

వజ్రోత్సవం.. అనురాగ సౌరభం

పూర్వ విద్యార్థులు, ప్రముఖుల సమక్షంలో తపాలా బిళ్లను ఆవిష్కరిస్తున్న వెంకయ్యనాయుడు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం - న్యూస్‌టుడే, గుడివాడ: గుడివాడ అక్కినేని నాగేశ్వరరావు కళాశాల వజ్రోత్సవ వేడుకలు ఆద్యంతం ఆనందభరితంగా సాగాయి. మూడోరోజు గురువారం ముగింపు వేడుకలో పూర్వవిద్యార్థులు సందడి చేశారు. పలు సేవాకార్యక్రమాలు, కళాశాల అభివృద్ధికి వితరణలతో.. సమాజ శ్రేయస్సు కోరుతూ చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి.. దేశ విదేశాల్లో స్థిరపడిన విద్యార్థులు విచ్చేసి.. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల కలయికలు, గత స్మృతుల కలబోతలతో వేడుక కనుల పండువగా జరిగింది. 'మా తరగతి ఇదే.. ఈ బెంచీలోనే కూర్చునే వాళ్లం. ఇక్కడే ప్రశంసలు అందుకున్నానని' జ్ఞాపకాలను కుటుంబ సభ్యులు, మిత్రులతో పంచుకున్నారు.

'అక్కినేని నాగేశ్వరరావు కళాశాల విద్యా ప్రయాణం చారిత్రక మైలు రాయి. 'ఈనాడు' సంస్థల ఛైర్మన్ దివంగత రామోజీరావు వంటి ఎందరో మేధావులను తీర్చిదిద్దింది. నైపుణ్యాభివృద్ధి, మానవ వనరుల వికాసం, విజ్ఞాన సమాజ స్థాపనకు ఇలాంటి విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ కళాశాల మరిన్ని మైలురాళ్లను సాధించి.. ఎన్నో వేడుకలు నిర్వహించాలి.'

- గవర్నర్ అబ్దుల్ నజీర్ సందేశం

'ఈ వజ్రోత్సవ వేడుకతో.. కళాశాల మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. విద్యా సంస్థ స్థాపన నుంచి దాని అద్భుత ప్రయాణంలో తోడ్పడిన విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి శుభాభినందనలు. వికసిత్ భారత్ నిర్మాణంలో కళాశాల చేస్తున్న కృషి అందరికి ఆదర్శనీయం'

- ధర్మేంద్ర ప్రధాన్ (కేంద్ర విద్యా శాఖ మంత్రి) సందేశం

విజయపథం...

తొలుత ప్రిన్సిపల్ డాక్టర్ పీజేఎస్ కుమార్ కళాశాల సాధించిన విజయాలు.. చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ★ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు, తదితరులు కళాశాల శిలాఫలకాన్ని, వజ్రోత్సవ తపాలా స్టాంపును ఆవిష్కరించారు. ★ ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్‌రాజా, కామినేని శ్రీనివాస్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిండు మనసుల త్యాగఫలం.. పీఎన్‌బీఎస్

విజయవాడలోని పండిట్ నెహ్రూ ఆర్టీసీ బస్టాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆసియాలోనే రెండో పెద్ద బస్టాండ్‌గా దీనికి పేరుంది. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కృషి, ఆలోచనలతో దాదాపు 22 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించారు. దీని వెనుక ఉన్న కథ మీకు తెలుసా.. ఒకప్పుడు ఈ ప్రాంతాన్ని భాస్కరరావుపేటగా పిలిచేవారు. సిటీకి మధ్యలో ఉండడంతో బస్టాండ్ నిర్మాణానికి అనువుగా ఉంటుందని ప్రభుత్వం భావించింది. ప్రత్యామ్నాయంగా ఇక్కడ నివాసం ఉంటున్న వారికి స్థలాలు ఇవ్వాలని ఆలోచనతో అప్పటి మేయర్ టి.వెంకటేశ్వరరావు సూచన మేరకు 1986లో భవానీపురం ఊర్మిళానగర్ రైతుల నుంచి ఎకరం రూ.95 వేలు చొప్పున 27 ఎకరాల పొలాన్ని కొనుగోలు చేశారు. ఆ ప్రాంతంలో ఐదు ప్రధాన రహదారులు, 42 అంతర్గత రహదారులకు రూపకల్పన చేశారు. భాస్కరరావుపేటలో సొంత స్థలాలు ఉన్న వారికి ఊర్మిళానగర్‌లో కేటాయించారు. అద్దెలకు ఉండే వారిని పాయకాపురం, రాజీవ్‌నగర్ తదితర ప్రాంతాలకు తరలించారు. ఒక్క ఊర్మిళానగర్‌లోనే 864 మందికి స్థలాలు ఇవ్వడం విశేషం. ఒక్కో కుటుంబానికి రూ.5,116 చొప్పున ఇచ్చారు. అనంతరం విజయవాడ బస్టాండ్ రూపకల్పన చేశారు.

– భవానీపురం, న్యూస్‌టుడే

మేలుకోరేలా.. మేలుకొనేలా..!

బాపులపాడు మండలం వీరవల్లికి చెందిన 'తానా' ఫౌండేషన్ కార్యదర్శి రాజా కసుకుర్తి.. ఉద్యాన మొక్కలు పెంచుతుంటారు. తన వ్యవసాయ క్షేత్రంలో పంటలకు పురుగుల మందు పిచికారీ చేసే సమయంలో అధికారులు, వైద్యులు చెప్పే సూచనలు, జాగ్రత్తలను తూచా తప్పకుండా పాటిస్తారు. అంతే కాదు.. తోటి రైతులు వారి పొలాల్లో తెగుళ్ల నివారణ కోసం రసాయన మందులు పిచికారీ చేసే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడంతో అనారోగ్యానికి గురవుతున్న సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఇటీవల రూ.50 లక్షలతో మండల పరిధిలోని వారికి అధునాతన పవర్ స్ప్రేయర్లు ఉచితంగా పంపిణీ చేశారు. వాటితో పాటు రక్షణగా ధరించేందుకు ప్రత్యేక దుస్తులు, చేతులకు గ్లౌజులు, ఎయిర్ ఫిల్టర్‌తో కూడిన మాస్కు, కళ్లను పూర్తిగా మూసి ఉంచేలా కళ్లజోడు, గొడుగు, టార్చిలైట్‌తో కూడిన కిట్లు అందజేస్తూ రైతు రక్షకుడిగా వ్యవహరిస్తున్నారు.

– హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే

భవానీ దీక్షల విరమణల రెండో విడత ఆదాయం రూ.3.21 కోట్లు

ఇంద్రకీలాద్రి: ఈనెల 11 నుంచి 15 వరకు నిర్వహించిన భవానీ దీక్షల విరమణ సందర్భంగా భక్తులు దుర్గగుడి హుండీల్లో సమర్పించిన కానుకలను గురువారం లెక్కించగా రూ.3,21,22,542 ఆదాయం వచ్చినట్లు ఈవో శీనా నాయక్ తెలిపారు. కానుకలతోపాటు 182 గ్రాముల బంగారం, 12.376 కిలోల వెండి వస్తువులను మొక్కుల రూపంలో చెల్లించారు. విదేశీ కరెన్సీ 190 యూఎస్ఏ డాలర్లు, 5 ఆస్ట్రేలియన్ డాలర్లు, 25 కెనడా డాలర్లు, 5 సౌదీ రియాల్స్ వచ్చినట్లు పేర్కొన్నారు. రెండ్రోజుల్లో రూ.4,49,13,187 ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. లెక్కింపును దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, సభ్యులు పద్మావతి ఠాకూర్, సరిత పర్యవేక్షించారు.

ఆలోచన మెరిసింది.. ఆవిష్కరణై నిలిచింది..

విజ్ఞానదాయకంగా రాష్ట్ర యువజనోత్సవం

న్యూస్‌టుడే, తాడేపల్లి

విద్యార్థులు నూతన ఆలోచనలతో రూపొందించి ప్రదర్శించిన వివిధ రకాల ప్రాజెక్టులు ఆలోచింపజేసేలా ఉన్నాయి. సమాజహితానికి దోహద పడేందుకు వివిధ కళాశాలల విద్యార్థులు నూతన ఆలోచనలతో తయారు చేసిన ప్రాజెక్టులను తాడేపల్లి మండలం వడ్డేశ్వరం కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయంలో గురువారం ప్రారంభమైన రాష్ట్ర యువజనోత్సవాల్లో ప్రదర్శించారు.

మహిళల ఆత్మరక్షణకు ఎలక్ట్రిక్ ఫుట్‌వేర్

నేటి సమాజంలో మహిళలకు రక్షణ కరవైంది. బయటకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి. అనుకోని ఘటనల నుంచి వారిని వారు రక్షించుకునేందుకు అవసరమైన ఫుట్‌వేర్‌ను రూపొందించాం. ఫుట్‌వేర్‌లో చిన్న సెన్సార్ ఏర్పాటు చేశాం. పాదం బొటనవేలు కింద ఉండే దీన్ని రెండుసార్లు నొక్కితే ముందుగా ఇందులో మనం ఎవరెవరి నంబర్లయితే ఫీడ్ చేశామో వారికి ఆపదలో ఉన్నట్లు లొకేషన్‌తో పాటు సమాచారాన్ని అందిస్తుంది. వారికి ఈ సమాచారం చేరినట్లుగా మహిళ ధరించిన ఫుట్‌వేర్ నుంచి వైబ్రేషన్ వస్తుంది. దీంతో మహిళ తనకు రక్షణ లభిస్తుందని ధైర్యంగా ఉంటుంది. జీపీఎస్ విధానం ద్వారా ఇది పని చేస్తుంది. దీని వల్ల సదరు మహిళకు రక్షణ కలుగుతుంది.

- హాసిని, మంజుభార్గవి, బీటెక్, కేబీఎన్ కాలేజ్, విజయవాడ

స్మార్ట్ పార్కింగ్ సిస్టం

రద్దీగా ఉండే మాల్స్, సినిమాహాళ్లు, ఇతర ప్రాంతాల్లో వాహనాలు నిలిపేందుకు స్థలం ఉందా? లేదా అని ముందుగా తెలుసుకునేందుకు స్మార్ట్ పార్కింగ్ సిస్టం రూపొందించాం. దీని ద్వారా పార్కింగ్ ప్రదేశంలో ఖాళీగా ఉన్న చోటును గుర్తిస్తుంది. కారు వెంటనే పార్క్ చేసుకోవడానికి సౌలభ్యంగా ఉండేలా యాప్ రూపకల్పన చేశాం. వెబ్‌పేజీ ద్వారా మానిటరింగ్ జరుగుతుంది. సమయం వృథా కాదు. అదే ప్రాంతంలో ఎలక్ట్రిక్ కార్ ఛార్జింగ్ అయ్యే ఏర్పాట్లు చేశాం.

- మోహన మణికంఠ, సత్య ప్రవీణ్, సురేష్‌బాబు, ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం

సౌరశక్తి తోడుగా.. ముందుకు సాగిపోదా..

పెరుగుతున్న పెట్రోల్ ధరలతో పాటు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు సోలార్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాన్ని తయారు చేశాం. సోలార్ నుంచి ఎలక్ట్రిక్ కన్వర్టు చేసి వినియోగిస్తాం. 40 ఓల్ట్స్ సోలార్ ప్యానల్ మూడింటిని వినియోగించాం. బ్యాటరీ రీఛార్జి చేస్తే 30 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. నిరంతరం బ్యాటరీ ఛార్జి అవుతూ ఉంటుంది. దూర ప్రాంతానికి ప్రయాణించే వారికి మధ్యలో పెట్రోల్, ఛార్జింగ్ సమస్యలు ఉండవు.

-నీరజ్యోతి ప్రకాష్, కోయని యువరాజ్, చరణ్‌తేజ, ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల, గుడ్లవల్లేరు, కృష్ణా జిల్లా

జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశం నేడు

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ (డీఆర్‌సీ) సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అధ్యక్షతన మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నారు.

ఆధునిక విధానంలో డొంకరోడ్డు నిర్మాణం

చిన ఓగిరాలలో రహదారి పనులు

ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో పంట పొలాల్లోని వ్యవసాయ ఉత్పత్తులు, ఎరువులు, పశుగ్రాసం రవాణా చేయడానికి డొంక రోడ్లు రైతులకు ఎంతో ఉపయోగపడతాయి. తరచూ ధ్వంసమయ్యే వీటిని పటిష్ఠంగా నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఆధునిక విధానాన్ని ఎంచుకున్నారు. సున్నం, సిమెంట్, మట్టి కలిపి సాయిల్ స్టెబిలైజేషన్ సిస్టం(నేల స్వభావాన్ని స్థిరీకరించడం) ద్వారా నిర్మిస్తున్నారు. ఈ మేరకు ఉయ్యూరు మండలంలోని చిన ఓగిరాల నుంచి పెద ఓగిరాల ఫ్యాక్టరీ డొంకరోడ్డులో 70 మీటర్ల మేర ప్రయోగాత్మకంగా పనులు చేస్తున్నారు. దీనికి రూ.36 లక్షలు ఖర్చు చేస్తున్నారు. మంచి ఫలితాలు వస్తే ఈ విధానాన్ని రాష్ట్రంలోని ఇతర చోట్ల అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. సంబంధిత పనులను పంచాయతీ రాజ్ డీఈ శ్రీనివాస్ గురువారం పరిశీలించారు.

పసి మోములపై కర్కశ కత్తి

విజయవాడలో పిల్లల విక్రయ ముఠా అరెస్టు! ■ నెలలో ఐదుగురిని తెప్పించి.. ఇద్దరి విక్రయం

ఈనాడు, అమరావతి

ఉత్తరాది రాష్ట్రాల నుంచి పిల్లలను తెప్పించి.. విజయవాడ కేంద్రంగా విక్రయిస్తున్న పది మంది సభ్యుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. భవానీపురంలో పోలీసుల తనిఖీల్లో దారుణం వెలుగుచూసింది. ఆపై విజయవాడ, సత్తెనపల్లిలో బృందాలుగా ఏర్పడి దాడులు చేసి ఐదుగురు చిన్నారులను రక్షించారు. వీరిలో అప్పటికే ఇద్దరిని విక్రయించారు. నిందితులు గతంలో వివిధ కేసుల్లో అరెస్టయి జైలుకెళ్లారు. నెల కిందటే విడుదలైనా.. మళ్లీ పిల్లల విక్రయాలు ప్రారంభించారు. సీపీ రాజశేఖర్‌బాబు గురువారం వివరాలు వెల్లడించారు.

జైలుకెళ్లినా మారలేదంతే.. విజయవాడవాసి బలగం సరోజిని.. సులభంగా డబ్బు సంపాదించేందుకు సంతానం లేని వారికి పిల్లలను విక్రయించే మార్గాన్ని ఎంచుకుంది. విజయవాడ, పరిసరాల వారితో కలిసి ముఠాగా ఏర్పడింది. దిల్లీ, ముంబయిలో పలువురితో సంబంధాలు పెట్టుకుని.. వాళ్లతో విజయవాడకు పిల్లలను తెప్పించి ఒక్కో బిడ్డను రూ.3-4 లక్షలకు విక్రయిస్తూ.. రూ.50 వేలు కమీషన్ తీసుకుంటుంది. మార్చిలో విజయవాడలో పిల్లలను విక్రయిస్తుండగా సరోజిని, ఫరీనా, కొందరిని అరెస్టు చేయగా జైలుకు వెళ్లొచ్చారు. సృష్టి ఫర్టిలిటీ కేసులో హైదరాబాద్ పోలీసులు సరోజిని, ఫరీనా, నందినిలను అరెస్టు చేశారు. సరోగసీ, ఎగ్ డోనార్స్‌తో మాట్లాడి వీరు డాక్టర్ నమ్రత వద్దకు తీసుకెళ్లేవారు. ఈ కేసులో జైలుకెళ్లి నెల కిందట విడుదలయ్యారు.

దిల్లీ, ముంబయి నుంచి రప్పిస్తూ..

జైలు నుంచి విడుదలయ్యాక సరోజిని... దిల్లీ, ముంబయి సరఫరాదారులతో సంబంధాలు నెరిపింది. ఒక్కొక్కరితో రూ.1-2 లక్షలకు మాట్లాడుకుంది. ఉత్తరాది రాష్ట్రాల్లో పిల్లలను పోషించలేని పేదల నుంచి తీసుకుని.. విజయవాడకు తెచ్చి సరోజినికి ఇస్తారు. ✦ నెల కిందట ముంబయివాసి కవిత.. తన సహాయకులు నూరి, సతీష్‌లతో ఓ శిశువును విజయవాడకు పంపింది. శిశువును తీసుకున్న సరోజిని.. బ్లెస్సీ ఇంట్లో ఉంచింది. పిల్లలు లేని కొత్తపేట ప్రాంత దంపతులకు రూ.3.70 లక్షలకు అమ్మింది. ✦ 15 రోజుల కిందట ముంబయి ముఠా ఓ శిశువును తెచ్చి సరోజినికివ్వగా.. సత్తెనపల్లిలో బాబావలి, నందిని ఇంట్లో ఉంచింది. ✦ మూడు రోజుల కిందట ముంబయి నుంచి మరో శిశువు రాగా.. సరోజిని సత్తెనపల్లిలో ఉంచింది. ✦ బుధవారం వేకువన దిల్లీ నుంచి కిరణ్‌శర్మ, భారతిలు ఇద్దరు చిన్నారులను తీసుకుని విజయవాడ వచ్చారు. సరోజిని, బ్లెస్సీ, విజయలక్ష్మి వెళ్లి శిశువులను తీసుకుని.. బ్లెస్సీ ఇంట్లో ఉంచారు. వెంటనే ఓ శిశువును పాయకాపురం వుడా కాలనీ దంపతులకు రూ.3.50 లక్షలకు అమ్మారు.

పోలీసులు రక్షించిన చిన్నారులు

మెరుపుదాడితో వెలుగులోకి..

✦ ఇదే సమయంలో పోలీసులు బ్లెస్సీ ఇంటిపై దాడి చేశారు. అప్పటికే ఒక శిశువును విక్రయించగా.. మిగిలిన చిన్నారిని రక్షించారు. ఈముగ్గురిని అరెస్టు చేసి.. వీరిచ్చిన సమాచారంతో సత్తెనపల్లిలో వలి ఇంటిపై దాడి చేసి.. అక్కడి ఇద్దరు శిశువులను, అమ్మిన ఇద్దరు పిల్లలను రక్షించారు. మొత్తంగా ఐదుగురిని శిశు సంరక్షణ కేంద్రానికి తరలించారు.

మూడు కేసులు నమోదు...

సరోజిని, విజయలక్ష్మి, బ్లెస్సీ, నందిని, బాబావలి, మణి, ఫరీనా, వంశీ కిరణ్ కుమార్, యోహాన్, శ్రీనివాసరావులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిపై భవానీపురం, నున్న, కొత్తపేట ఠాణాల్లో.. బీఎన్ఎస్ 143, జువైనల్ చట్టం 81, 87 సెక్షన్ల కింద కేసులు పెట్టారు. సరోజినిపై నున్న, హైదరాబాద్‌లో కేసులున్నాయి. విజయలక్ష్మిపై మంగళగిరి, ఏలూరు, కోదాడ, జనగాం, సూర్యాపేటల్లో ఐదు కేసులు.. ఫరీనాపై నున్న, హైదరాబాద్‌లో ఒక్కో కేసు, నందినిపై హైదరాబాద్‌లో ఒక కేసు ఉంది.

అదుపులో కిరణ్‌శర్మ, భారతి

బుధవారం వేకువన ఇద్దరు చిన్నారులను తెచ్చిన కిరణ్‌శర్మ, భారతి.. నగరంలో ఓ హోటల్‌లో దిగారు. మధ్యాహ్నం డబ్బులు ఇస్తామనడంతో ఆగిపోయారు. ఇంతలో పోలీసులకు సరోజిని ముఠా దొరకడంతో. . వీరు పరారయ్యారు. రంగంలోకి దిగిన ప్రత్యేక బృందం దిల్లీ వెళ్లి.. వీరిని అదుపులోకి తీసుకొని విజయవాడకు తెస్తోంది.

22న జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

పెడన గ్రామీణం: జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఈ నెల 22న మచిలీపట్నం లేడియాంప్తిల్ కళాశాలలో ఉంటుందని జిల్లా సైన్సు అధికారి జాకీర్ అహ్మద్ తెలిపారు. నిర్దేశిత ఏడు అంశాల్లో ఒక్కో మండలం నుంచి విద్యార్థులు ఏడు నమూనాలు, ఒక ఉపాధ్యాయుడి నమూనాతో హాజరు కావాలన్నారు. గురువారం మండల స్థాయిలో ఏర్పాటు చేసి జిల్లా స్థాయికి నమూనాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం, గ్రీన్ ఎనర్జి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, లెక్కలు, ఆరోగ్యం, పరిశుభ్రత, నీటి నిల్వ, నిర్వహణ అంశాల్లో నమూనాలు తయారు చేయాలని వివరించారు.

(c) eenadu

వజ్రోత్సవాల పైలాన్‌ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

వెంకయ్యనాయుడుని సన్మానిస్తున్న ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ కొల్లి శ్రీనివాసరావు

మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావును పలకరిస్తూ...

మధుర స్మృతుల నిలయం.. ఏఎన్నార్ కళాశాల

ఈనాడు డిజిటల్ – మచిలీపట్నం, న్యూస్‌టుడే – గుడివాడ

'మధుర స్మృతులకు నిలయం అక్కినేని నాగేశ్వరరావు కళాశాల' అని పూర్వ విద్యార్థులు నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఇక్కడ చేరకు ముందు వరకు చదువులో వెనుకపడి సాధారణ విద్యార్థులుగా ఉండేవారమని, అప్పటి అధ్యాపకుల ప్రత్యేక చొరవతో మెరుగై ఉన్నత స్థానాలకు చేరుకున్నామని గుర్తుచేసుకున్నారు. వజ్రోత్సవాల సందర్భంగా గురువారం నిర్వహించిన వేడుకలో కళాశాలతో తమ అనుబంధాన్ని నెమరువేసుకున్నారు.

- ఎంజాయ్ చేస్తూ చదువుకుంటున్నట్లే చేసే పనిలోనూ ఆనందాన్ని వెతుక్కోవాలి. ఒంటరిగా సాధించిన విజయం కంటే నలుగురితో కలిసి సాగించిన ప్రయాణం అద్భుతం. విజయాలు వాటంతట అవే వస్తాయి. కళాశాల వజ్రోత్సవాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో పాటు ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిదాయక అనుభవాలు తెలపడం ఆనందదాయకం. **- ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**
- నాగేశ్వరరావు విలువల గురించి ఎక్కువ మాట్లాడేవారు. నేటి సమాజానికి ఆయన స్ఫూర్తిదాయకం. కళాశాలలో విలువలతో కూడిన విద్యను నేర్పుతూ మరింత ముందుకు తీసుకెళ్లాలి. **- ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్**
- అనుకున్న లక్ష్యం కోసం అర్ధాకలితో పోరాడి అక్కినేని నాగేశ్వరరావు ఎన్నో విజయాలు సాధించారు. అందుకు ఈ కళాశాలే ఉదాహరణ. **- ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా**
- స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు ప్రవేశపెట్టడం శుభపరిణామం. దీనికి పూర్వ విద్యార్థుల సహకారం కావాలి. **- రావి వెంకటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్**
- నేను పదో తరగతి మొదట ఫెయిల్. ఈ కళాశాలలో చేరకు ముందు వెనుక పడిన విద్యార్థిని. ఇక్కడి అధ్యాపకుల కృషితో ఫస్ట్ క్లాస్ స్టూడెంట్‌గా ప్రశంసలు అందుకున్నా. ఈ స్ఫూర్తితోనే ప్రొఫెసర్ అయ్యా.. నోబెల్ బహుమతి వరకు వెళ్లా. కాలేయ సంబంధిత వ్యాధి హెపటైటిస్-సి వైరస్‌కు వ్యాక్సిన్ తయారు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. వచ్చే 3ఏళ్లలో దాన్ని సాధిస్తాం. ఇలా సైన్స్‌లో ప్రావీణ్యం సాధించడానికి ఈ కళాశాలే ముఖ్య కారణం. **- పూర్వ విద్యార్థి ప్రొఫెసర్ గుంటక రామిరెడ్డి**
- ఈ వేడుక చూస్తుంటే నాన్న సినిమా మూగ మనుషులులోని పాటలో 'పోయినోళ్లందరు మంచోళ్లు.. ఉన్నోళ్లు పోయినోళ్ల తీపి గుర్తులు' అని చెప్పాలనిపించింది. నాగేశ్వరరావు తీపి గుర్తులు ఈ కళాశాల. వృత్తి విద్య కోర్సులతోనే దేశం త్వరగా అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయాలి. **- అక్కినేని వెంకట్**
- అక్కినేని నాగేశ్వరరావు గుర్తుగా పలు కార్యక్రమాలు చేసుకోవడం మా అదృష్టం. **- అక్కినేని ఫౌండేషన్ ఛైర్మన్ తోటకూర ప్రసాద్**

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్ సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్ సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందడోలికలు తేలేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్దా ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోకంలో సందర్శకులు ఆనందం పొందారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ అందాలు, ఆకట్టుకొనే లొకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్త విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, లైవ్ షోలు, సాహస, బర్డ్ పార్కుల్లో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. కళలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారణలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోకం కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో ఈ వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. మరిన్ని వివరాలకు.. www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

కార్నివాల్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివాల్ - 2026' వేడుక సిద్ధమైంది. ఇక్కడ ఎవర్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలవనున్నాయి. అదిరిపోయే ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ అండ్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

నిరసన తెలుపుతున్న యూటీఎఫ్ నాయకులు

టెట్‌పై రివ్యూ పిటిషన్ వేయాలి

కలెక్టరేట్ (మచిలీపట్నం): టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేయాలని ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో సోమవారం టెట్ సమస్య పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేపీ ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షౌకత్‌హుస్సేన్, కనకారావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులు రెండేళ్ల వ్యవధిలో టెట్ పరీక్షలో తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాల్సి ఉందన్నారు. లేకుంటే వారిని సర్వీస్ నుంచి తొలగించాలన్న ఆదేశాలతో ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ విషయంలో ప్రభుత్వాలు సత్వర న్యాయం చేసే దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు జె. లెనిన్‌బాబు, నాయకులు ప్రభాకరరావు, నరేంద్ర, వరలక్ష్మి, రమణ పాల్గొన్నారు.

విశాఖపట్నం ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసు రద్దు

గన్నవరం గ్రామీణం: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి విశాఖపట్నం వెళ్లాల్సిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమాన సర్వీసు గురువారం రాత్రి రద్దయింది. రాత్రి 8 గంటలకు ఐఎక్స్2743 సర్వీసు విమానాశ్రయం నుంచి 165 మందితో బయలుదేరే సమయంలో సాంకేతికలోపం తలెత్తినట్లు పైలట్ గుర్తించారు. అప్రమత్తమైన పైలట్ విమానాన్ని నిలిపివేశారు. సాంకేతిక లోపం సరిచేసేందుకు మరింత సమయం పట్టడంతో సర్వీసును రద్దు చేస్తున్నట్లు సంస్థ అధికారులు ప్రకటించారు. దీంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు. సదరు విమానంలో విశాఖపట్నం వెళ్లాల్సిన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ప్రయాణికులు విమానాశ్రయం నుంచి తిరిగి వెళ్లారు.

ప్రకృతి సమతుల్యతతోనే జీవి మనుగడ

ప్రదర్శనలో ఉంచిన ఉత్పత్తులను పరిశీలిస్తున్న శితికంఠానందస్వామి, విజయరామ్ తదితరులు

గూడూరు, న్యూస్‌టుడే: ప్రకృతితో మమేకమై జీవించడం ద్వారా అందరం ఆరోగ్యంగా ఉంటామని రామకృష్ణ మిషన్ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు శితికంఠానందస్వామి అన్నారు. గూడూరు మండలం పినగూడూరులంక గోసదన్‌లో సౌభాగ్య విధానంలో పంటల సాగుపై సేవ్ సంస్థ నిర్వాహకులు మేకపోతుల విజయరామ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. గురువారం నిర్వహించిన తరగతుల్లో శితికంఠానందస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రకృతి సమతుల్యతతోనే జీవి మనుగడ సాధ్యమన్నారు. ప్రకృతి వ్యవసాయంలో పండించే పంట ఆరోగ్యకరమైందన్నారు. విజయరామ్ తాను సాగు చేసిన విధానం గురించి రైతులకు వివరించారు. వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. శితికంఠానందస్వామితో పాటు రైతులు క్షేత్రస్థాయిలో పంటలను, వాటితో తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు.

వెంకటనరసమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపసభాపతి రఘురామకృష్ణరాజు. చిత్రంలో ఎమ్మెల్యేలు, ఇతర నేతలు

కంభంపాటి వెంకటనరసమ్మకు నివాళి

పెద్దఅవుటపల్లి(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యులు కంభంపాటి రామ్మోహన్ తల్లి వెంకటనరసమ్మ(99) బుధవారం తెల్లవారుజామున మరణించారు. విషయం తెలుసుకున్న ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, పలువురు తెదేపా ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు ఆమె చిత్రపటానికి గురువారం నివాళులర్పించారు. ఎమ్మెల్యేలు వర్ల కుమార్‌రాజా, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురామ్ తదితరులు రామ్మోహన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

పామర్రు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను బ్యాంకర్లు అర్హులందరికీ అందించాలని నాబార్డు ఏజీఎం విల్లింగ్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన బ్యాంకర్ల సంయుక్త సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. లీడ్ బ్యాంకు మేనేజర్ రవీంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, డీఆర్‌డీఏ పీడీ హరహరనాథ్, అన్ని బ్యాంకుల మేనేజర్లు, ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఎకనామిక్ టైమ్స్ అవార్డు గర్వకారణం

అవనిగడ్డ: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ది ఎకనామిక్ టైమ్స్ ప్రతిష్ఠాత్మకమైన బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ -2025 అవార్డుకు ఎంపిక చేయడం గర్వకారణమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. గత 18 నెలల్లో రాష్ట్రానికి సుమారు రూ.10.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించి రికార్డు సృష్టించారని చెప్పారు. ఒరిజినల్ సీఈవో ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్నారని పేర్కొన్నారు.



నాట్స్ ప్రతినిధుల బృందంతో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఎమ్మెల్యేలు రాము, కామినేని శ్రీనివాస్

ఏ స్థాయికి ఎదిగినా మూలాల్ని మరచిపోకూడదు

గుడివాడ, గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: మనం ఏ దేశంలో ఉన్నా కన్నతల్లిని, మనం జీవిస్తున్న భూమాతను ఎన్నటికీ మరువరాదని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. స్థానిక ఐఎంఏ హాలులో నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజంలో మానవ సంబంధాలు మృగ్యం కాకుండా కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలన్నారు. జై ఆంధ్ర ఉద్యమ కాలం నుంచి గుడివాడ వాసులు తన వెంటే ఉన్నారని, గుడివాడ అంటే తనకు చాలా ఇష్టమన్నారు. విదేశాలకు వెళ్లి ఎంత ఆర్జించినా రాని తృప్తి మన దేశంలో ప్రజలకు సేవ చేస్తే వస్తుందన్నారు. నాట్స్ ప్రతినిధులు వారి జన్మభూమిని మరచిపోకుండా ఇక్కడ ప్రజలకోసం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి సేవ చేయడం అభినందనీయం అన్నారు. మనం ఏ స్థాయికి ఎదిగినా మూలాలను మరచిపోకూడదన్నారు. నేడు స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ల అధిక వాడకం వలన శరీరంలో కూడా మార్పులు వచ్చి పిల్లల్లో నరాల బలహీనతలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ విదేశాలలో ఉన్నా తమ పుట్టిన ఊరిలో సేవ చేస్తున్న నాట్స్ వారిని అభినందిస్తున్నామన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ప్రసంగించారు. నాట్స్ ఛైర్మన్ పిన్నమనేని ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 40 మంది వైద్యులు సుమారు 2 వేల మందికి ఉచిత వైద్య సేవలను అందించారు. నాట్స్ అధ్యక్షుడు శ్రీహరి మందాడి, ఐఎంఏ గుడివాడ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, నాయకులు డాక్టర్ పొట్లూరి వంశీకృష్ణ, డాక్టర్ పాలడుగు వెంకట్రావు, మన్నెం భవానీ శంకర్, బూరగడ్డ శ్రీకాంత్, దావులూరి సురేంద్ర బాబు, లింగం ప్రసాద్, పిన్నమనేని బాబ్జీ, దింట్యాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్న వైద్యురాలు

☛ ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో విస్తృత సేవలందించేందుకు కృషి చేస్తున్నామని నాట్స్ ఛైర్మన్ పిన్నమనేని ప్రశాంత్ తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు 100 ప్రాంతాల్లో వివిధ సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా నాట్స్ అండగా నిలుస్తుందన్నారు.

ఆ భూములు మా స్వాధీనంలో లేవు

అజ్జంపూడిలో 'అదనంగా' సమీకరించాల్సిన విషయంలో హైకోర్టులో సీఆర్‌డీఏ కౌంటర్

ఈనాడు, అమరావతి: కృష్ణా జిల్లా గన్నవరం విమానాశ్రయం విస్తరణలో భాగంగా అజ్జంపూడి గ్రామ పరిధిలో అదనంగా సమీకరించదలచిన 59 ఎకరాల భూసమీకరణ ప్రక్రియ తుది దశకు చేరలేదని, భూయాజమాన్య హక్కులను నిర్ధారించే దశలో ఉందని సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు హైకోర్టులో ప్రాథమిక కౌంటర్ వేశారు. ఆ 59 ఎకరాలు తమ స్వాధీనంలో లేవన్నారు. ఆ భూముల సమీకరణ విషయంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, సీఆర్‌డీఏ కమిషనర్ తుది ఆమోదం తెలపలేదన్నారు.

☛ విమానాశ్రయ విస్తరణ కోసం అజ్జంపూడి, అల్లపురం, బుద్ధవరం, చిన్నఅవుటుపల్లి, కేసరపల్లి గ్రామాల పరిధిలో 837 ఎకరాలు సమీకరణకు 2015లో నోటిఫికేషన్ ఇచ్చారని గుర్తుచేశారు. 'అల్లపురం, బుద్ధవరం గ్రామాల్లోని 432 మంది యజమానులు ప్లాట్లను ఇచ్చేందుకు నిరాకరించారు. తమ ప్లాటుకు బదులు సమీప ప్రాంతంలో మరో ప్లాటు ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో అదనంగా భూమి సమీకరించేందుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. అజ్జంపూడి గ్రామ పరిధిలో 59 ఎకరాలు అదనంగా సమీకరించేందుకు మచిలీపట్నం సంయుక్త కలెక్టర్ నోటిఫికేషన్ జారీచేశారు. సమీకరణ ప్రక్రియ తుది దశకు చేరలేదు. గతంలో ప్లాట్‌కు ప్లాట్ ఇవ్వాలని కోరిన యజమానులు.. మనసు మార్చుకొని భూసమీకరణ పథకం కింద ప్లాట్లు ఇచ్చేందుకు సిద్ధమని, ఈ మేరకు ప్రభుత్వానికి వినతి ఇచ్చారు. వారి అభ్యర్థన పరిశీలనలో ఉంది. అజ్జంపూడి గ్రామంలో అదనంగా సమీకరించేందుకు ప్రతిపాదించిన భూముల విషయంలో ముందుకెళ్లాలా? లేక ఆ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలా అనే అంశంపై సీఆర్‌డీఏ అథార్టీ సమావేశంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. భూముల విషయంలో వాస్తవ పరిస్థితులను తెలియజేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్‌ను కోరాం. ఆ వివరాలు అందుకున్నాక భూసమీకరణకు సంబంధించిన చట్టబద్ధ ప్రక్రియ ఎప్పటిలోగా పూర్తవుతుందో సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేస్తాం" అని సీఆర్‌డీఏ కమిషనర్ ప్రాథమిక కౌంటర్‌లో పేర్కొన్నారు.

☛ గన్నవరం విమానాశ్రయం విస్తరణ నిమిత్తం భూసమీకరణ పథకం కింద కృష్ణా జిల్లా అజ్జంపూడి గ్రామంలోని తమ భూములిచ్చామని, వాటికి సీఆర్‌డీఏ, రాష్ట్ర ప్రభుత్వం వార్షిక కౌలు చెల్లించడం లేదని పేర్కొంటూ మన్నం కృష్ణమూర్తి, మరో ముగ్గురు హైకోర్టులో వ్యాజ్యం దాఖలుచేశారు. ఇటీవల ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు కౌంటర్ వేయాలని ప్రతివాదులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీఆర్‌డీఏ కమిషనర్ ప్రాథమిక కౌంటర్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై 2026 ఫిబ్రవరి 3న తుది విచారణ జరుగుతుంది.

సమస్యల పరిష్కారానికి జనసేన నేత నిరాహార దీక్ష

దీక్షలో కూర్చొన్న చలమలశెట్టి రమేష్

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: మల్లవల్లి పారిశ్రామికవాడ నిర్వాసితులకు న్యాయం చేయడంతో పాటు, బాపులపాడు గ్రామ పంచాయతీలో 2014లో అసాధారణంగా పెంచిన ఇంటి పన్నుల భారం నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేస్తూ జనసేన గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి చలమలశెట్టి రమేష్ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. హనుమాన్‌జంక్షన్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి ఆయన దీక్ష ప్రారంభించారు. ఈ ఏడాది మార్చిలోనూ తక్షణమే ఇంటి పన్నులు తగ్గించాలంటూ నిరాహార దీక్ష చేశారు. అధికారులు స్పందించి ఓ కమిటీ వేసినా ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మరోవైపు గత పదేళ్లుగా పరిహారం కోసం పోరాటం చేస్తున్న మల్లవల్లి పారిశ్రామికవాడ నిర్వాసితులకు న్యాయం చేయాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రమేష్ డిమాండ్ చేస్తున్నారు. దీనిపై కూడా ఎలాంటి ప్రకటన రాకపోవడంతోనే తాను నిరాహార దీక్షకు ఉపక్రమించానని ఆయన చెబుతున్నారు. అధికారంలో ఉండి కూడా దీక్ష చేస్తున్నందుకు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తనను క్షమించాలని, రెండు కీలక సమస్యల పరిష్కారం కోసమే ఈ మార్గాన్ని ఎంచుకున్నానని రమేష్ పేర్కొంటున్నారు. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ఆయనతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు వేగిరెడ్డి పాపారావు, నాయకులు చింతల వెంకటశివఅప్పారావు, వేగిరెడ్డి బాలాజీ, చిన్నాల గణేష్, గ్రామస్థులు వచ్చి సంఘీభావం తెలిపారు.

పోలీసు కస్టడీకి వంశీ అనుచరులు

ఈనాడు - అమరావతి: సత్యవర్ధన్‌పై దాడి, అపహరణ కేసులో వల్లభనేని వంశీ అనుచరులు నలుగురిని పటమట పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు రెండు రోజుల కస్టడీలో భాగంగా గన్నవరం కారాగారంలో ఉన్న తేలప్రోలు రాము, నెల్లూరు జైలులో ఉన్న కొమ్మా కోట్లు, వజ్రకుమార్, యర్రంశెట్టి రామాంజనేయులను కస్టడీకి తీసుకున్నారు. నెల్లూరు కేంద్ర కారాగారం నుంచి ముగ్గురు నిందితులు రావడం ఆలస్యమైంది. వారికి వైద్య పరీక్షలు నిర్వహించి పటమట స్టేషన్‌కు తెచ్చేసరికి గురువారం సాయంత్రం అయింది. దీంతో తొలి రోజు విచారణ సాగలేదు. నిందితులను సాయంత్రం విజయవాడ కారాగారంలో అప్పగించారు. తిరిగి శుక్రవారం ఉదయం కస్టడీకి తీసుకోనున్నారు.

ఈడుపుగల్లులో జాతీయ స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలు

కబడ్డీ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, బోడే వెంకట్రామ్ తదితరులు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఈడుపుగల్లు పరిధిలో ఉన్న సీతారామా గార్డెన్‌లో జాతీయ స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా గురువారం 51వ జూనియర్ నేషనల్ కబడ్డీ ఛాంపియన్‌షిప్-2025 పోస్టర్‌ను రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తనయుడు వెంకట్రామ్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే ఏడాది జనవరి 15 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న ఈ పోటీల్లో రాష్ట్రంలోని అన్ని కబడ్డీ అసోసియేషన్ జట్లు పాల్గొంటాయని చెప్పారు. కార్యక్రమంలో యలమంచిలి శ్రీకాంత్, నందమూరి విష్ణువర్ధనరావు పాల్గొన్నారు.

ఉద్యోగుల గ్రీవెన్స్ డే వాయిదా

కలెక్టరేట్ (మచిలీపట్నం): కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ఉద్యోగుల గ్రీవెన్స్ డేని సోమవారానికి వాయిదా వేసినట్లు కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశం ఉన్నందున ఈ మార్పు చేసినట్లు పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -123 రిటైల్ ధర 150 చికెన్ విత్ స్కిన్ - 218, చికెన్ స్కిన్‌లెస్ - 248.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, 149, 160 చికెన్ విత్ స్కిన్ - 266 చికెన్ స్కిన్‌లెస్ - 276.

100 రోజుల ప్రణాళికను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీవైఈవో రవికుమార్

గుడివాడ, న్యూస్‌టుడే: పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన 100 రోజుల ప్రణాళికను విజయవంతం చేయాలని గుడివాడ డివిజన్ ఉప విద్యాధికారి కొండా రవికుమార్ సూచించారు. ఏజీకే పాఠశాలలో హిందీ భాషోపాధ్యాయులకు జరుగుతున్న ఓరియంటేషన్ కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. కామన్ పరీక్షల బోర్డు కార్యదర్శి విజయ్, అధికారులు సీహెచ్.రజిని, బి.బాలాజీ, టి.నరేంద్ర బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పింగళి వెంకయ్య ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు జగదాంబ కన్నుమూత



రాంనగర్, న్యూస్‌టుడే: పింగళి వెంకయ్య ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు కేహెచ్‌ఎస్ జగదాంబ(87) మృతి చెందారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్ రాంనగర్ గుండు ప్రాంతంలోని తన నివాసంలో బుధవారం రాత్రి కన్నుమూశారు. ఏపీలోని కృష్ణా జిల్లా మచిలీపట్నంలో జన్మించిన ఆమె.. నగరంలోని రాంనగర్‌లో స్థిరపడ్డారు. అనంతరం జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య ఛారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి ఆయన నిజమైన వారసులను దేశానికి పరిచయం చేశారు. ట్రస్టు ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలనూ చేపడుతున్నారు. 2009లో పింగళి వెంకయ్య గౌరవార్థం.. కేంద్ర ప్రభుత్వంతో 5 రూపాయల తపాలా బిళ్లను విడుదల చేయించడంలో ఆమె కీలకంగా వ్యవహరించారు. పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలనే నినాదంతో తన తుదిశ్వాస వరకు పనిచేశారు.

కారు బైకు ఢీకొని యువకుడి మృతి

చప్పిడి అజయ్

పెదపారుపూడి: చేతికి అందివచ్చిన కొడుకు కుటుంబానికి ఆసరాగా ఉంటాడనుకున్న తరుణంలో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన ఘటన పెదపారుపూడిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుడివాడ రూరల్ మండలం కాశిపూడి గ్రామానికి చెందిన చప్పిడి అజయ్(24) బైకుపై పెదపారుపూడి మీదుగా గుడివాడ వెళుతున్న క్రమంలో భూషణగుళ్ల నుంచి విజయవాడ వెళ్తున్న కారు పశువుల ఆసుపత్రి మలుపులో ఢీకొంది. బైకుపై వెళ్తున్న అజయ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్థులు వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి మెరుగైన చికిత్సకు గుడివాడ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ అజయ్ మృతిచెందాడు. వెంకటరావు, మరియమ్మ దంపతులకు ముగ్గురు పిల్లలు. అజయ్, విజయ్ కవల పిల్లలు. వీరికి ఒక చెల్లెలు ఉంది. తండ్రికి పక్షవాతం రావడంతో బాధ్యత అంతా అజయ్ మీదపడింది. దీంతో అజయ్ కొద్దికాలంగా విజయవాడలో ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటున్నాడు. తల్లిదండ్రులను చూసేందుకు నాలుగు రోజుల క్రితం కాశిపూడి వచ్చాడు. గుడివాడకు పని మీద వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరించే అజయ్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

FOR SALE

Established &Running International Brand GYM 8000Sqft, Fully Operational Invest 2Cr, Serious Investors only ✆ 99854 26699

REAL ESTATE

PLOT FOR SALE

చతుర్భుజ ప్రాపర్టీస్ గేటెడ్ కమ్యూనిటీలో CRDA అప్రూవ్డ్ ఓపెన్ Plots కంకిచర్ల, పామర్రు, పరిటాల, పెనమలూరులో కలవు. ✆ 99481 10645.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

3999/- 6999/- చ.గ. గన్నవరం మల్లవల్లి 4వేల ఎకరాల ఇండస్ట్రియల్ హబ్ దగ్గర Kతాడేపల్లి Gకొండూరు ఆగిరిపల్లిలలో EMI కలదు. ✆ 83749 36634

COMMERCIAL SPACE FOR SALE

HYD శంషాబాద్‌లో నెలకు 30,000/- అద్దె వచ్చే కమర్షియల్ స్పేస్ 36 లక్షలకే (EMI కలదు). ✆ 99124 04355, 80086 20685.

TO LET

COMMERCIAL

విజయవాడ రైల్వేస్టేషన్- అద్దెకు టిఫిన్ సెంటర్ స్థలం- 4,500 sq.ft ప్రధాన వాణిజ్య స్థలం. 24 గంటల అనుమతి, రోజువారీ సందర్శకుల సంఖ్య 1,00,000, అధిక దృశ్యమానత & డిమాండ్. M: 90758 91045

JOBS

Wanted Accounts Executive to work a reputed company at Vijayawada. Mini. 2 to 3 year experience in tally. Cont: 91333 99257.

BMR Arnika Silver Jewellery M.G.Road, Vij. wanted for Manager & Cashier &Sales Executives Preference Experience Persons ✆ 80085 26933, 98488 28638

గుడివాడలో ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ టీం లీడర్స్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. సు:సెల్: 63057 89434.

విజయవాడ కానూరులోని Lift Manufacturing కంపెనీ నందు పనిచేయుటకు Male Helpers కావలెను. 95539 12123.

ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి Exp గల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ A:25-30Y, S :18-25K, Q: డిగ్రీ, లేడీ టెలికాలర్ కావలెను. ✆99495 58181, 81215 58181

కానూరు ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ నందు లేడీ కంప్యూటర్ ఆపరేటర్, మేనేజర్-1, ఆఫీస్ సూపర్‌వైజర్స్-2, గ్యారేజ్ సూపర్‌వైజర్- 1, మెకానిక్స్- 2, బొలెరో డ్రైవర్ కావలెను. హిందీ వచ్చిన వారికి ప్రాధాన్యత ✆ 86889 08675, 91542 97951

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

ముఖ్యమంత్రికి అవార్డు.. తెలుగు ప్రజలకు దక్కిన గౌరవం

బూరగడ్డ వేదవ్యాస్

మచిలీపట్నం(కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు ప్రకటించడం హర్షణీయమని మాజీ డిప్యూటీ స్పీకర్, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. ఆయన కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ గత 18 నెలల్లో రాష్ట్రానికి దాదాపు రూ.10.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రాష్ట్రాన్ని ఉద్యోగాల కల్పనకు నిలయంగా మార్చడమే లక్ష్యంగా శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి దక్కిన ఈ గౌరవం.. తెలుగు ప్రజలకు దక్కినదిగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

ధర వరలు

టమాట 45, వంగ 20, బెండ 44, పచ్చిమిర్చి 40, కాకర 48, క్యాబేజీ 24, క్యారెట్ 44, దొండ 45, బంగాళదుంప 28, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుడు 48, దోస 35, సొర 25/20, అరటికాయ 7.8, చిక్కుళ్లు 45, బీర 40, చామదుంప 26, మునగ 20/18, కంద 40, బీట్‌రూట్ 36, కీరదోస 46, బీన్స్ 90, క్యాప్సికం 60, అలసందలు 50, చిలకడదుంప 40, కొత్తిమీర 17/08, పుదీనా 15/05 **శుక్రవారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి, ఫోన్ 9182361295లో సంప్రదించవచ్చు.**

-మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

సినిమాలు

రేవతి: అవతార్-3
మినీరేవతి: గుర్రంపాపిరెడ్డి
సిరికృష్ణ: అఖండ-2
సిరివెంకట్: అవతార్-3

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందన: ★ నగరంలోని పంచాయతీరాజ్ కాలనీలో రహదారి పక్కన ఉన్న చెత్తను తొలగించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, ఆ ప్రాంత వాసులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. కమిషనర్ బాపిరాజు స్పందించి.. సమస్య పరిష్కరించారు.

? నగరంలోని 4వ డివిజన్ శివషామియానా సందులో కుక్కల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. **-వసంతరావు, స్థానికుడు** ✔ కుక్కల సమస్య పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటాం.

- బాపిరాజు, నగరపాలక సంస్థ కమిషనర్.

– మచిలీపట్నంకార్పొరేషన్, న్యూస్‌టుడే

తెదేపా నాయకుడి మృతికి సంతాపం

సీతారామపురం(మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: మచిలీపట్నం మండలం సీతారామపురానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు బొల్లా నాగేశ్వరరావు(80) గురువారం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని తెదేపా నాయకులు సందర్శించి నివాళులర్పించారు. గొర్రెపాటి గోపీచంద్, కాగిత వెంకటేశ్వరరావు, లంకె శేషగిరిరావు, బొల్లా వెంకటేశ్వరరావు, ఈడే రాంబాబు, కొల్లూరి సురేష్ తదితరులు ఉన్నారు.

పథకం పూర్తయ్యేనా.. సాగునీటి కష్టాలు తీరేనా..!

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

ఓ వైపు కాలువల ద్వారా సరఫరా చేసే నీరు వృథాగా డ్రెయిన్లలో కలుస్తుంటే.. మరో వైపు బందరు, పెడన నియోజకవర్గాల్లో శివారు ప్రాంతాల పొలాలకు నీరు అందించేందుకు రైతులు మోటారు ఇంజిన్లు ఏర్పాటు చేసినా సక్రమంగా అందని పరిస్థితి నెలకొంది. ఈ సమస్య పరిష్కరించే లక్ష్యంతో తెదేపా హయాంలో కానూరు ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించారు. అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం వాటిని పట్టించుకోకపోవడంతో అసంపూర్తిగా మిగిలిపోయింది.

అసంపూర్తిగా పంపుల పనులు

వేలాది ఎకరాల ఆయకట్టు

బందరు, పెడన, గూడూరు మండలాల్లో విస్తరించిన లజ్జబండ మేజర్ డ్రెయిన్ 25 కిలోమీటర్లకు పైగా విస్తరించి ఉంది. దీని పరిధిలో వేలాది ఎకరాల ఆయకట్టు ఉంది. బందరు మండలంలో శివారు ప్రాంతం కానూరు, పెడన మండలంలోని వివిధ ప్రాంతాల పొలాలు ఉన్నాయి. కొన్నేళ్లుగా సక్రమంగా సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మోటారు ఇంజిన్ల ద్వారా నీటిని తోడి పంటలకు అందిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు గత తెదేపా ప్రభుత్వ హయాంలో డ్రెయిన్‌పై కానూరు ఎత్తిపోతల పథకం నిర్మించేందుకు 2018లో రూ.83.72 లక్షలు మంజూరయ్యాయి. ఆయా పనులు చివరి దశకు చేరిన సమయంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పూర్తి చేయాలని అప్పటి పాలకులకు అనేకసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు.

చొరవ తీసుకోవాలని వినతి

ప్రస్తుతం కాలువలకు నీరు విడుదల చేసినా శివారు ప్రాంతాల రైతులు వారి పొలాలను తడుపుకొనేందుకు డ్రెయిన్ పొడవునా మోటారు ఇంజిన్లతో కుస్తీ పట్టాల్సి వస్తోంది. అయితే అవి చోరీకి గురికావడం, పైపులను కత్తిరించుకుని వెళ్లిపోతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. వీటిపై రైతులు పోలీసులకు ఫిర్యాదులు కూడా చేశారు. కానూరు ఎత్తిపోతల పథకం అందుబాటులోకి వస్తే.. ఈ దుస్థితి ఉండేది కాదని రైతులు వాపోతున్నారు. పథకం పనులు అసంపూర్తిగా మిగిలిపోవడంతో ఇప్పటి వరకు చేసినవి కూడా అక్కరకు రాకుండా పోతాయని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని ఈ వేసవిలో పథకం పనులు పూర్తిచేసి, వచ్చే ఖరీఫ్ సీజన్‌కు అందుబాటులోకి తెచ్చేలా చూడాలని కోరుతున్నారు.

ప్రతిభ చూపి.. విజేతలుగా నిలిచి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వివిధ పాఠశాలల ప్రతినిధులు పేర్కొన్నారు. నగరంలోని ఇ.కె.బాలభాను, బాలాజీ విద్యాలయం పాఠశాలల్లో గురువారం 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించిన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించగా ఆయా పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ చాటారు. ఇ.కె. బాలభాను విద్యాలయంలో నిర్వహించిన పోటీల్లో కేవీహెచ్ఎస్ఆర్ జయంత్(9వ తరగతి), ఎం.ఉదయనందన్(8వతరగతి), ఆర్.జాహ్నవి(8వతరగతి)లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు వైస్‌ఛైర్మన్ ఎల్.రమేష్, హెచ్ఎం కె.ఫణికుమారితోపాటు ఉపాధ్యాయులు సీహెచ్ సాయిఫణీంద్ర, ఎండీ అబ్దుల్లా తదితరులు బహుమతులు అందజేశారు.

★ బాలాజీ విద్యాలయంలో నిర్వహించిన పోటీల్లో బి.భానుప్రణీత్‌నాయక్(9వ తరగతి), సీహెచ్ వాహ్నిఅక్షయ(8వతరగతి), జి.మహేష్(8వతరగతి)లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. ఉపాధ్యాయులు టీఎస్‌కే చైతన్య తదితరులు బహుమతులు అందించగా.. కరస్పాండెంట్ కొమరగిరి చంద్రశేఖర్, హెచ్ఎం హిమబిందు విజేతలకు అభినందించారు.

ఇ.కె.బాలభాను విద్యాలయంలో విద్యార్థులతో పాఠశాల వైస్‌ఛైర్మన్ తదితరులు

బాలాజీ విద్యాలయంలో బహుమతులు అందుకున్న వారితో ఉపాధ్యాయులు

వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

మచిలీపట్నం(గొడుగుపేట),న్యూస్‌టుడే: వెంకటస్వామి సేవలు చిరస్మరణీయమని డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ అన్నారు. మాజీ ఎమ్మెల్యే బొర్రా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా బస్టాండ్ కూడలిలోని ఆయన విగ్రహానికి వివిధ పక్షాల నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ, తెదేపా రాష్ట్ర నాయకుడు కొనకళ్ల జగన్నాథరావు(బుల్లయ్య), జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రొండి కృష్ణయాదవ్ తదితరులు మాట్లాడుతూ తెదేపా బందరు నియోజకవర్గ మొదటి ఎమ్మెల్యేగా వెంకటస్వామి గుర్తింపు పొందారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశారన్నారు. న్యాయవాదిగా అనేకమంది పేదలకు సేవలు అందించారని పేర్కొన్నారు. బొర్రా విఠల్, విగడ్డం రాజు, పల్లపాటి వెంకట్రావు, వేమూరి నాగార్జున, బొర్రా రమేష్ తదితరులు పాల్గొని నివాళుల అర్పించడంతో పాటు మొక్కలు నాటారు.

విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పట్టాభి భవనంపై సీఎం నిర్ణయం హర్షణీయం

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: డా.భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందనపై భవన నిర్మాణ సాధన కమిటీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గోపీచంద్, భవన సాధన కమిటీ నాయకులు

ఆ మేరకు స్మారక భవనం కోసం కేటాయించిన స్థలం వద్ద గురువారం చంద్రబాబు చిత్రపటానికి వారు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ తదితరులు మాట్లాడుతూ.. కలెక్టర్ల సదస్సులో పట్టాభి స్మారక భవన నిర్మాణ విషయం ప్రస్తావన వచ్చిన వెంటనే అందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి.. కలెక్టర్ బాలాజీని ఆదేశించడం శుభపరిణామమన్నారు. సీఎం నిర్ణయంతో ఆరేళ్లుగా వైకాపా నాయకులు చేస్తున్న కుట్రలకు తెరపడిందన్నారు. కార్యక్రమంలో పీవీ ఫణికుమార్, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, శ్రీధర్, హరికృష్ణ, నాగరాజు, మాధవ, శర్మ, అంజిబాబు, శాస్త్రి, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

20న న్యాయ సేవా సదస్సు

పెడన, న్యూస్‌టుడే: ఈ నెల 20న స్థానిక తోటమూలలోని పెడన ఫంక్షన్ హాల్లో న్యాయ సేవా సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కె.అనిల్‌కుమార్ చెప్పారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య హాజరుకానున్న ఈ సదస్సులో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేసేలా అవగాహన కల్పిస్తారని చెప్పారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు

గూడూరు, న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. గూడూరు సామాజిక ఆసుపత్రిని గురువారం ఆయన సందర్శించారు. రోగులతో మాట్లాడి వసతులపై ఆరాతీశారు. ఆసుపత్రిలో అనేక సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. వైద్యులు, సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. డీసీఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహస్వామి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బేతాళస్వామి, రాసంశెట్టి దుర్గారావు, కూటమి నాయకులు బాసంశెట్టి శ్రీను, పోతన రామోజీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

40 గోకులాల నిర్మాణం పూర్తి

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో 40 గోకులాల(పశువుల షెడ్లు) నిర్మాణం పూర్తి అయినట్లు ఉపాధి హామీ ఏపీవో ఎండీ వజీర్ తెలిపారు. మండల పరిధిలో ఉరివి గ్రామంలో నిర్మాణంలో ఉన్న గోకులాల్ని పరిశీలించి మాట్లాడారు. మండలానికి 57 గోకులాలు మంజూరు కాగా 40 పూర్తయినట్లు పేర్కొన్నారు.

అన్నసమారాధన వాయిదా

పెడన, న్యూస్‌టుడే: గ్రామదేవత పైడమ్మ తల్లి ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 3న అన్న సమారాధన నిర్వహిస్తామని ఆలయ ఈవో గోవాడ వెంకట కృష్ణారావు తెలిపారు. ఈ నెల 21గా ముందు ప్రకటించామని, వివిధ కారణాలతో కార్యక్రమాన్ని 3కు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

పల్స్ పోలియో విజయవంతానికి పిలుపు

కృత్తివెన్ను, న్యూస్‌టుడే: ఈ నెల 21న నిర్వహించే పల్స్ పోలియోను విజయవంతం చేయాలని ఎంపీపీ కూనసాని గరుడప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నూతులపాటి శ్రీనివాసరావు, వైద్యులు సాయిసందీప్, మిధున, సీహెచ్‌వో గంగాధరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బంటుమిల్లి, న్యూస్‌టుడే : ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని పెదతుమ్మిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సువర్చల అన్నారు. గురువారం పీహెచ్‌సీ వద్ద ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం ఈ నెల 21వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఎంపీహెచ్ఈవో ఏడుకొండలరావు, సూపర్‌వైజర్ ఎం.యేసుదాసు, హెల్త్ అసిస్టెంట్ రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

కృత్తివెన్ను: ప్రదర్శనలో ఎంపీపీ గరుడప్రసాద్, వైద్య సిబ్బంది

ఫిర్యాదుపై విచారణ

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయ డిప్యూటీ డెమో నాగరత్నంపై వచ్చిన ఫిర్యాదుపై ఉన్నతాధికారులు విచారణ చేశారు. అర్హత లేకున్నా ప్రైవేటు ఆసుపత్రి, ల్యాబ్‌లకు సంబంధించిన పత్రాలపై సంతకాలు చేశారని గతంలో డీఎంహెచ్‌వోగా పనిచేసిన శర్మిష్ఠ రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ అధికారిగా పశ్చిమగోదావరి జిల్లా డీఎంహెచ్‌వో గీతాబాయిని నియమించారు. దీంతో ఆమె స్థానిక డీఎంహెచ్‌వో కార్యాలయానికి వచ్చి, సంబంధిత పత్రాలను పరిశీలించడంతో పాటు వివిధ అంశాలపై గురువారం విచారణ చేశారు. నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు.

పాఠశాలలో కుళాయిల ట్యాపుల చోరీ

మచిలీపట్నం(గొడుగుపేట),న్యూస్‌టుడే: నగరంలోని లేడి యాంప్తిల్ పాఠశాల ప్రాంగణంలోని కుళాయిల ట్యాపులు చోరీకి గురయ్యాయి. భోజనాలు చేసే ప్రాంతంతో పాటు మరుగుదొడ్లు తదితర చోట్ల ఉన్న కళాయిల ట్యాపులను గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి ఎత్తుకెళ్లారని ఉపాధ్యాయులు తెలిపారు. ఇత్తడివి కావడంతో దొంగిలించినట్లు భావిస్తున్నారు.

పొక్లెయిన్ స్వాధీనం

పెడన, న్యూస్‌టుడే: పెడన మండలం జింజేరులో చెరువుల అక్రమ తవ్వకంపై అధికారులు చర్యలు చేపట్టారు. తవ్వకానికి వినియోగించిన పొక్లెయిన్‌ను గురువారం సీజ్ చేశామని తహసీల్దార్ అనిల్‌కుమార్ చెప్పారు. అనుమతులు లేకుండా తవ్వకాలు జరిపిన వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

బీమా రంగంలో విదేశీ పెట్టుబడులు ప్రమాదకరం

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను నూరుశాతానికి పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రమాదకరమని వివిధ సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గురువారం ఎల్ఐసీ డివిజన్ కార్యాలయం వద్ద కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 'సబ్కా బీమా సబ్కీ రక్ష-2025 పేరుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించినా పార్లమెంటు ఆమోదించడం సరికాదన్నారు. ప్రదర్శనలో ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, బీమా సంస్థలకు చెందిన తొమ్మిది ఉద్యోగ సంఘాలు పాల్గొన్నాయి. నాయకులు జి.కిశోర్‌కుమార్, డి.వాసు, వై.స్వామినాథ్, ప్రసాద్, శ్రీనివాస్, ఝాన్సీ, రాధాకృష్ణమూర్తి, గుప్తా తదితరులు ప్రసంగించారు.

కొవ్వొత్తులతో ప్రదర్శన చేస్తున్న వివిధ సంఘాల నాయకులు

భళా.. బాలల ప్రతిభ

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: విద్యార్థులు సామాజిక అవసరాలు తీర్చే ప్రయోగాలు చేసి, పరిశోధకులుగా ఎదగాలని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. బందరు, పెడన నియోజకవర్గాల్లోని ఆయా మండలాల్లో మండల స్థాయిలో ప్రయోగాల ప్రదర్శన గురువారం నిర్వహించారు. మచిలీపట్నంలోని చిలకలపూడి పాండురంగ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఏడు అంశాలపై నమూనాలను ప్రదర్శించారు. మండల స్థాయిలో ఉత్తమ నమూనాలను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని ఎంఈవో దుర్గాప్రసాద్ తెలిపారు. మచిలీపట్నంలోని ప్రదర్శనను ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

పెడన: విజేతలతో గురుకుల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సదరన్ ఇండియా సౌత్ ఫేర్ 2026లో భాగంగా నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని నమూనాలు ప్రదర్శించారు. ఏడు విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో కంచడం, అర్తమూరు, పెందుర్రు, పెదతుమ్మిడి, నెహ్రూనగర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు మణికంఠ స్వామి, మోక్షిత, అరుణ, మనోజ్, మానస, ఫణి, సాహితీలు ప్రదర్శించిన నమూనాలు ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. వీరిని ఎంఈవోలు ముబీనా బాను, వెంకటేశ్వరరావు అభినందించారు.

పెడన, న్యూస్‌టుడే: బల్లిపర్రు డా.అంబేడ్కర్ బాలికల గురుకులంలో గురువారం సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్, కెరీర్ ఎక్స్‌పో నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈప్రదర్శనలో వివిధ ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు తమ ఆవిష్కరణలను ప్రదర్శించారు. ఈప్రదర్శనలో ఎంపిక చేసిన నమూనాలను జిల్లా స్థాయికి పంపించనున్నట్లు ఎంఈవో సలోమి చెప్పారు. అగ్రికల్చర్‌లో నూతన విధానం అన్న అంశంలో గురుకుల విద్యార్థినులు జె.అనూష, కె.సింధూ భవానీలు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం అన్న అంశంలో గురుకుల విద్యార్థినులు పి.నందినీ, ఎంఈ తులసీలు, గ్రీన్ ఎనర్జీలో బల్లిపర్రు హైస్కూలు విద్యార్థినులు ఈ.మహేశ్వరి, ఎం.అనూహ్య ఎమర్జెంట్ టెక్నాలజీలో నందిగామ హైస్కూలు విద్యార్థులు ఆర్.గాయత్రి, వై.వక్షిణి, మాథ్స్ మోడలింగ్‌లో గురుకుల విద్యార్థినులు జి.మన్విత, మావ్య, ఆరోగ్యం, పరిశుభ్రత అంశంలో నందిగామ విద్యార్థి పి.వినయ్, నీటి నిర్వహణలో గురుకుల విద్యార్థిని మమతశ్రీ విజేతలుగా నిలిచినట్లు ఎంఈవో తెలిపారు. ఎంఈవో-2 వైవీ హరినాథ్, గురుకుల ప్రిన్సిపల్ ఎన్.రూతమ్మ తదితరులు ప్రదర్శనను పర్యవేక్షించారు.

మచిలీపట్నం: విద్యార్థుల నమూనాలను పరిశీలిస్తున్న ఎంఈవో తదితరులు

గోడ పత్రికల ఆవిష్కరణ

బంటుమిల్లి: విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు విజ్ఞప్తిచేశారు. ఈమేరకు గురువారం స్థానిక అంబేడ్కర్ కూడలి వద్ద 'చలో విశాఖపట్నం' గోడ పత్రికలను ఆవిష్కరించారు. వంగల రాజు, కొమ్మలపాటి రవి, సాహిద్, కృష్ణ, బొడ్డు నాగరాజు, ఎం ప్రసాద్, కే నాగభూషణం, నాగేంద్ర కుమార్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని అంశాలపై అవగాహన అవసరం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: విద్యార్థులు అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలని ఎంఈవో దుర్గాప్రసాదు అన్నారు. నగరంలోని రాంజీ హైస్కూల్లో కెరీర్ ఫెస్ట్-2025 ఎక్స్‌పో పోటీలు నిర్వహించారు. హెల్త్‌కేర్ అండ్ పారామెడికల్, ఆర్ట్స్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, వ్యవసాయం తదితర అంశాలపై నిర్వహించిన పోటీల్లో నగరంతో పాటు మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈవో తెలిపారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

20 ఏళ్లుగా అసంపూర్తిగానే..!

పెడన, న్యూస్‌టుడే: పెడన మండలం బంటుమిల్లి ప్రధాన కాలువపై కమలాపురం లాకుల వద్ద నిర్మించిన వంతెన అసంపూర్తిగా మిగిలింది. డెల్టా ఆధునికీకరణలో లాకులపై 2004లో కొత్త వంతెన నిర్మించారు. ఈవంతెనకు ఇరువైపులా అప్రోచ్ రోడ్లను నిర్మించలేదు. శిథిల స్థితికి చేరిన ఈ వంతెనపై నుంచి వాహనాల రాకపోకలు జరుగుతున్నాయి. ప్రజాప్రతినిధులు జలవనరుల శాఖ నిధులను వెచ్చించి వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బంటుమిల్లి కాలువపై ఇలా..

వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని షార్కీ మెమోరియల్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఎంఈవోలు దుర్గాప్రసాదు, వైఎస్ఆర్కే గురుప్రసాద్ పర్యవేక్షించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

మచిలీపట్నం: పోటీలో పాల్గొన్న విద్యార్థులు

బంటుమిల్లి,న్యూస్‌టుడే: స్థానిక ఎంఈవో కార్యాలయం వద్ద సాంకేతికత ద్వారా వినియోగదారులకు సమర్థ, సత్వర న్యాయం అనే అంశంపై నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో కొమ్మారెడ్డి, సెయింట్ జాన్స్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కొమ్మారెడ్డి హైస్కూల్ విద్యార్థి ప్రత్తి మహిధర్ ప్రథమ స్థానం, సెయింట్ జాన్స్ హైస్కూల్ విద్యార్థులు పులి భరత్ ప్రథమ, ఎం.దీక్ష, కె.కీర్తన, బి.జ్ఞానామృతలు ద్వితీయ స్థానాలు సాధించారు. ప్రథమ స్థానం పొందిన వారు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

బాల్య వివాహాల నియంత్రణ సామాజిక బాధ్యత

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నియంత్రణ సామాజిక బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య అన్నారు. గురువారం నగరంలోని న్యాయ సేవా సదన్‌లో న్యాయవాదులు, పారాలీగల్ వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాల నియంత్రణపై ప్రజలను చైతన్యం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయవాదులు, పారాలీగల్ వలంటీర్లు దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం-2006లో అమల్లోకి వచ్చిందన్నారు. దీని ప్రకారం అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయి 21 ఏళ్లు నిండితేనే వివాహానికి అర్హత ఉన్నట్లు తెలిపారు. ఆ లోపు వయసు ఉన్నవారికి పెళ్లి చేస్తే రెండేళ్ల జైలు శిక్ష, రూ.2 లక్షల జరిమానా విధించే అవకాశం ఉందన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కృష్ణయ్య

ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: పది విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని డీఈవో యూవీ సుబ్బారావు అన్నారు. గురువారం ఆయన నగరంలోని లేడీ యాంప్తిల్ పాఠశాలను సందర్శించారు. అసెంబ్లీ నిర్వహణను పరిశీలించడంతో పాటు ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న వంద రోజుల ప్రణాళిక తదితరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయపాలన పాటిస్తూ చదవాలన్నారు. సందేహాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఈవో సుబ్బారావు

ఆర్థిక క్రమశిక్షణ, అక్షరాస్యత ముఖ్యం

బంటుమిల్లి,న్యూస్‌టుడే: యువతకు ఆర్థిక క్రమశిక్షణ ఎంత ముఖ్యమో ఆర్థిక అక్షరాస్యత కూడా అంతే ముఖ్యమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జగన్మోహన్‌రావు అన్నారు. గురువారం ఆర్‌బీఐ సహకారంతో ఇండియన్ బ్యాంక్ వారు ఆర్థిక అక్షరాస్యత అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకులు అందిస్తున్న వివిధ రకాల సేవలను వివరించారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కౌన్సిలర్లు పి.విజయభాస్కర్, జి.సుధీర్, అధ్యాపకులు రామారావు, జ్యోత్స్న, బండి దేవరాజు, ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో అవగాహన పత్రాలతో ప్రిన్సిపల్ జగన్మోహనరావు తదితరులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ

పెనమలూరు, న్యూస్‌టుడే: జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో కానూరుకు చెందిన కందెపి సుహాస్ సత్తాచాటాడు. బిహార్‌లోని భాగల్పూర్‌లో ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు జరిగిన 37వ సబ్‌జూనియర్ జాతీయ బ్యాడ్మింటన్-2025 పోటీల్లో అండర్-13 విభాగంలో కాంస్య పతకం సాధించాడు. సుహాస్‌ను పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గురువారం తన కార్యాలయంలో అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ప్రోత్సహించారు.

సుహాస్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

◆ పోరంకి సెంటర్‌లో బందరు రోడ్డుపై కొన్ని రోజులుగా చెత్త తీయడం లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ షేక్‌నజీర్ సిబ్బందిని పంపి చెత్త తీయించారు.

◆ కానూరు సనత్‌నగర్‌లో మురుగు పూడికతీత పనులు చేపట్టడం లేదని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన శానిటరీ అధికారి సుధాకర్ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. - కానూరు, పోరంకి, న్యూస్‌టుడే

మహిళల హక్కులపై అవగాహన

కానూరు, న్యూస్‌టుడే: మహిళలు వారి హక్కుల నిమిత్తం ధైర్యంగా పోరాడాలని ఏసీపీ టి.దైవప్రసాద్ అన్నారు. వీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. మహిళల రక్షణ విషయంలో పోలీసులు ఎప్పుడూ ముందుంటారని చెప్పారు. ఎవరైనా అసభ్యంగా మాట్లాడినా, కామెంట్లు చేసినా, ఫోన్‌కు సందేశాలు పంపినా కూడా లైంగిక వేధింపుల కిందికే వస్తుందని స్పష్టం చేశారు. ప్రిన్సిపల్ కొండపల్లి శివాజీబాబు, ఎంబీఏ విభాగాధిపతి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ రహదార్లకు మహర్దశ

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే: గన్నవరం నియోజకవర్గ పరిధిలో పంచాయతీరాజ్ రహదారులకు మహర్దశ పట్టింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో వీటి పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. కనీస మరమ్మతులు కూడా లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారాయి. కూటమి ప్రభుత్వం వీటిని అభివృద్ధి చేసేలా కార్యాచరణ ప్రారంభించింది. రూ.10.84 కోట్ల సాస్కి నిధులతో మూడు మండలాల్లో 23.48 కి.మీ మేర పనులు చేపట్టేందుకు అనుమతులు మంజూరయ్యాయి.

అధ్వానంగా తయారైన తిప్పనగుంట-కానుమోలు రహదారి

ఎమ్మెల్యే చొరవ: 2019-24 మధ్య కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని కీలక రహదారుల అభివృద్ధి నామమాత్రంగా కూడా జరగలేదు. దీంతో ఎక్కడికక్కడ గుంతలు పడి, ఛిద్రమయ్యాయి. వాటిపై రాకపోకలు ప్రజలకు నరకప్రాయంగా మారింది. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తొలినాళ్లలోనే యార్లగడ్డ వెంకట్రావు వీటి అభివృద్ధికి హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో నిధుల మంజూరుకు కృషి చేశారు.

తొమ్మిది పనులు.. రూ.10.84 కోట్లు: నియోజకవర్గంలోని మూడు ప్రధాన మండలాలైన గన్నవరం, బాపులపాడు, విజయవాడ గ్రామీణ మండలాల్లో తొలివిడతగా 9 కీలక రహదారుల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. స్థానికంగా నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా దాదాపు రూ.20 కోట్లు కేటాయించాలని ఎమ్మెల్యే ప్రతిపాదనలు రూపొందించగా.. ప్రస్తుతానికి రూ.10.84 కోట్లు కేటాయించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పనులు ప్రారంభంకానున్నాయి.

వివరాలు ఇలా..

మండలం	పనులు	అంచనా వ్యయం (రూ.కోట్లు)
గన్నవరం	6	6.72
బాపులపాడు	2	3.90
విజయవాడ గ్రామీణం	1	0.22

మార్గాలివే..: ముస్తాబాద-సున్నపైడూరుపాడు అప్రోచ్‌రోడ్డు, కేసరపల్లి-జుక్కలనెక్కలం-ముస్తాబాద, సూరంపల్లి-వీన్ రోడ్డు, చిక్కవరం-పురుషోత్తపట్నం, మాదలవారిగూడెం అప్రోచ్ రోడ్డు, ముస్తాబాద పెద్ద చెరువు రోడ్డు, తిప్పనగుంట-కానుమోలు, ఎంఎన్‌కే-బిళ్లనపల్లి.

సమస్యలా.. ఆర్డీవోకు చెప్పండి

20న 'ఈనాడు' ఆధ్వర్యంలో 'డయల్ యువర్ ఉయ్యూరు ఆర్డీవో'

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ నెల 20న 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'డయల్ యువర్ ఉయ్యూరు ఆర్డీవో' కార్యక్రమం ద్వారా రైతులు, ప్రజలు వారి సమస్యలను నేరుగా ఆర్డీవో బి.ఎస్.హెలాషారోన్‌కు చెప్పుకోవచ్చు. ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు, ఎన్నిసార్లు రైతు సేవా కేంద్రానికి వెళ్లినా అధికారులు పట్టించుకోకపోవడం, దళారుల పెత్తనం, లారీలు, గోనె సంచుల కొరత, రీసర్వేలో లోపాలు, రెవెన్యూ సమస్యలు ఏవైనా ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' మీకు కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా ఈ నంబర్లకు ఫోన్ చేయడమే.

ఫోన్ నంబర్లు.. 9848402231, 8712693673
తేదీ.. 20-12-2025 (శనివారం)
ఫోన్ చేయాల్సిన సమయం: మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు

క్విజ్‌లో రాణించి.. బహుమతులు సాధించి

పోరంకి, గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పోరంకిలోని ఎన్ఆర్ ఇంగ్లిషు మీడియం హైస్కూల్, సంవిధ విద్యాపీఠ్ పాఠశాల, గన్నవరం పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా క్విజ్‌పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ★ పోరంకి ఎన్ఆర్ ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో భరత్, హితేష్‌రామ్‌సాయి, ధనుష్‌సాయి ★ సంవిధ విద్యాపీఠ్ పాఠశాలలో రోహిత్‌సాయి, జ్యోత్స్న, ప్రతీక ★ గన్నవరం పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో కె.వేదాంత్ సాయి, బి.వినయ్ చక్రవర్తి, వి.వెంకటేశ్వరాం వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ఆయా ప్రిన్సిపాళ్లు ఆర్ఎస్ఎన్‌ప్రసాద్, రామ్మోహనాచారి, ఎస్.గాయత్రీదేవి బహుమతులు అందజేశారు.

పోరంకి ఎన్ఆర్ ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో బహుమతులు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపల్ ఆర్ఎస్ఎన్‌ప్రసాద్

సంవిధ విద్యాపీఠ్ పాఠశాలలో.. ప్రిన్సిపల్ రామ్మోహనాచారి, కవిత

గన్నవరం పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో.. ప్రిన్సిపల్ గాయత్రీదేవి

కాంట్రాక్టర్ల కోసం పనుల వ్యయం పెంచొద్దు

పెనమలూరు, న్యూస్‌టుడే: అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో కాంట్రాక్టర్ల కోసం వాటి వ్యయాన్ని పెంచొద్దని, ప్రజలకు అవసరమైన పోటీ పనులు చేయాలని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అధికారులకు స్పష్టం చేశారు. తాడిగడప పురపాలిక పరిధిలో అభివృద్ధి పనులు, కుళాయి, ఇంటి పన్నుల వసూళ్లు, రహదారులు, డ్రెయిన్ల నిర్మాణం తదితర అంశాలపై గురువారం ఆయన తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కానూరు, యనమలకుదురు, పోరంకి గ్రామాల్లో కొన్ని చోట్ల అవసరానికి మించి ఎక్కువ వ్యయంతో పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కాంట్రాక్టర్లు దక్కించుకున్న పనులు ప్రారంభించని మూడు కంపెనీలను తొలగించాలని ఆదేశించారు. వివిధ అంశాల్లో మదింపు, ఆదాయం పెంచే మార్గాలను వివరించారు. సుమారుగా రూ.6 కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశాల గురించి వెల్లడించారు. కొత్త ఇంటి పన్నుల విధింపు, పన్ను వసూళ్ల ద్వారా రూ.2 కోట్ల ఆదాయం సమకూర్చుకోవచ్చని సూచించారు. కానూరు, యనమలకుదురు, పోరంకిలో కొత్తగా ఇంటి పన్నులు చెల్లించాల్సిన వారి వివరాలు, ఫోన్ నంబర్లను తనకు అందజేయాలన్నారు. కమిషనర్ నజీర్, తెదేపా నేత అనుమోలు ప్రభాకరరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

పోరంకి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతుల కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. పోరంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.41 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గదులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వెలగపూడి శంకరబాబు, అనుమోలు ప్రభాకరరావు, తాతపూడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నయనానందకరం రామలింగేశ్వరుడి శాంతికల్యాణం

యనమలకుదురు, న్యూస్‌టుడే: యనమలకుదురు శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో మాసశివరాత్రిని పురస్కరించుకుని స్వామివారి శాంతి కల్యాణం నయనానందకరంగా నిర్వహించారు. గురువారం ఉదయం స్వామి వారికి రుద్రాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. సాయి భజన బృందంతో భజనలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ అభివృద్ధి ప్రధాన సంగా నరసింహారావు ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈవో భవానీ, అర్చకులు సాగర్, భక్తులు పాల్గొన్నారు.

స్వామివారి ఊరేగింపులో భక్తులు

ఆలయ నిర్మాణానికి రూ.3.50 లక్షల విరాళం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు [illegible] చెరువు వద్ద నిర్మిస్తున్న శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి ఆలయానికి హనుమాన్‌జంక్షన్‌కు చెందిన గుత్తా శ్రీనివాస్, పద్మలత దంపతులు రూ.3.50 లక్షలు విరాళంగా అందజేశారు. గురువారం ఆలయ నిర్మాణకర్తలు గూడపాటి రత్నశేఖర్, తమిరి రమేష్, కొల్లి వెంకట్రావు, తుమ్మల నారాయణరావు, కాకుల శ్రీనులకు ఈ మొత్తాన్ని అందించారు.

విరాళం అందిస్తున్న శ్రీనివాస్, పద్మలత దంపతులు

ధాన్యం కొనుగోళ్ల వ్యవహారాలపై విచారణ

పెనమలూరు, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోళ్లలో వెలువడుతున్న ఆరోపణలపై 'సంచులు లేవు.. లారీలు రావు' అనే శీర్షికన గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి వ్యవసాయ, రెవెన్యూ అధికారులు స్పందించి విచారణ జరిపారు. వ్యవసాయశాఖాధికారి శైలజ, పెనమలూరు మండల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఛైర్మన్ కిలారు బాలాజీలు తాడిగడప ఆర్‌ఎస్‌కే కార్యాలయంలో రైతులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. తేమశాతంపై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి. ఆర్‌ఎస్‌కేల్లో 17 శాతం చూపుతున్నా మిల్లర్ల వద్ద మాత్రం 19 చూపుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం విక్రయాల్లో ఓ మిల్లరుకు తాము నగదు చెల్లించాల్సి వచ్చిందని, ఆ మొత్తం తిరిగి చర్యలు తీసుకోవాలని కొందరు అన్నదాతలు అధికారులను కోరారు.

తాడిగడపలో రైతుల నుంచి వివరాలు సేకరిస్తున్న వ్యవసాయశాఖాధికారి శైలజ

మావోల కస్టడీ పిటిషన్‌పై జిల్లా కోర్టులో అప్పీలు చేసుకోండి

ఈనాడు - అమరావతి: తాము అరెస్టు చేసిన నలుగురు మావోయిస్టులను కస్టడీలోకి తీసుకుని నగరంలోనే విచారించేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ పటమట పోలీసులు గురువారం ఎంఎస్‌జే కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మావోయిస్టులను నెల్లూరు కారాగారంలో మూడు రోజుల పాటు విచారించేందుకు నాలుగో ఏసీజేఎం కోర్టు ఇచ్చిన తీర్పుపై పోలీసులు గురువారం ఎంఎస్‌జే కోర్టులో అప్పీలు చేశారు. మావోలను నెల్లూరు నుంచి విజయవాడకు తీసుకొచ్చి.. ఇక్కడే విచారించేలా అనుమతి ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన న్యాయాధికారి.. మచిలీపట్నంలోని జిల్లా కోర్టులో దాఖలు చేసుకోవాలని సూచించారు. ఈ పిటిషన్ తిరిగి శుక్రవారం బందరులోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టులో అప్పీలు చేయనున్నారు.

పంట కాలువ రోడ్డులో ట్రాఫిక్ కష్టాలు తీరేదెప్పుడో?

కానూరు, న్యూస్‌టుడే: పంట కాలువ రోడ్డులో ట్రాఫిక్ కష్టాలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. వాహనాలను రహదారిపై అడ్డగోలుగా పార్కింగ్ చేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పంట కాలువ రోడ్డు సనత్‌నగర్ నుంచి పోలీసుస్టేషన్ వరకు మూడు కిలోమీటర్ల వరకు ఉంది. ఈ రోడ్డు వెంట గత ఆరు నెలల్లో అనేక రెస్టారెంట్లు, వ్యాపార సముదాయాలు, మద్యం దుకాణాలు ఏర్పాటు చేశారు. వీటికి సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడం సమస్యగా మారింది. ఆయా దుకాణాలకు వచ్చే కొనుగోలుదారులు వారి వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. ఐదు నిమిషాల నుంచి గంట వరకు ఆ వాహనాలు రోడ్డుపైనే ఉంటున్నాయి. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుంది. వీటికి తోడు రాత్రి సమయాల్లో చిరు వ్యాపారులు రోడ్లను ఆక్రమించి మరీ తోపుడు బండ్లను పెడుతున్నారు. ఈ రోడ్డులో ఉండే తులసీనగర్ ప్రాంతం, నాగార్జున ఆసుపత్రి ప్రాంతం, కూడలిలో వ్యాపారాలు చేస్తున్నారు. రాత్రి 11 వరకు వాహనదారులు ట్రాఫిక్‌లో చిక్కుకుంటూ గమ్యస్థానానికి చేరుకోవాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. కామయ్యతోపు నుంచి పంట కాలువ రోడ్డు కూడలి వరకు కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఈ అంశంపై ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

దుకాణాల ఎదుట రోడ్డుపైనే వాహనాలను నిలిపిన కొనుగోలుదారులు

రద్దీ వేళల్లో సిబ్బందిని ఉంచి పర్యవేక్షిస్తాం
వెంకటనారాయణ, ట్రాఫిక్ సీఐ, పెనమలూరు

కానూరు పంట కాలువ రోడ్డులో వాహనాలను అడ్డగోలుగా పార్కింగ్ చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. గతంలో అలాంటి వారిని గుర్తించి హెచ్చరించాం. పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకున్నాం. మళ్లీ ఒసారి పరిశీలించి ఆక్రమణలను తొలగిస్తాం. రద్దీ వేళల్లో పోలీసు సిబ్బందిని అక్కడే ఉంచి పర్యవేక్షిస్తాం.

నిరుపయోగంగా రూ.లక్షల యంత్రం, ట్రాక్టర్

కంకిపాడు, న్యూస్‌టుడే: సఫాయి కర్మచారీ రోజ్‌గార్ యోజన కింద ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కంకిపాడుకు చెందిన లబ్ధిదారులకు అందజేసిన డ్రెయిన్లలో మురుగు తీసే యంత్రం.. గత నాలుగేళ్లుగా ఆరుబయట పడేశారు. వానకు తడిచి ఇప్పటికే తుప్పుపట్టి చాలా వరకు పాడైంది. స్వయం ఉపాధి నిమిత్తం ఐదుగురు పారిశుద్ధ్య కార్మికులకు రూ.లక్షల విలువైన ట్రాక్టర్లు, ట్రక్, మినీ జేసీబీని రాయితీపై రుణ ప్రాతిపదికన 2019లో అందజేశారు. చిన్నపాటి డ్రెయిన్లలో మురుగు, వ్యర్థాలను తొలగించడానికి అనువుగా యంత్రం రూపొందించారు. దీన్ని రెండేళ్లు ఉపయోగించుకున్న తర్వాత వివిధ కారణాలతో పక్కన పడేశారు. స్థానిక సంపద కేంద్రంలో ఆరుబయట నిరుపయోగంగా ఉంచిన ట్రాక్టరు చాలావరకు పాడైంది. ట్రక్‌ను మాత్రం గ్రామ పంచాయతీ ఉయోగించుకుంటోంది.

నాలుగేళ్లుగా ఆరుబయట ఉంచిన మురుగు తోడే యంత్రం

ఆలయ వార్షికోత్సవం

గండిగుంట(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: గండిగుంట అయ్యప్పస్వామి దేవాలయంలోని సాయిబాబా ఆలయం 22వ వార్షికోత్సవ వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో బాబా విగ్రహన్ని ప్రతిష్ఠించి రెండు దశాబ్దాలు పూర్తయిన సందర్భంగా దాతలు బొప్పిడి ఉషారామకృష్ణ దంపతులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉయ్యూరు సీఐ టీవీవీ రామారావు, ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మండవ జయదేవ్, ఆలయ కమిటీ సభ్యులు కంచర్ల గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న రామారావు, జయదేవ్ తదితరులు

విద్యతోపాటు నైతికత ముఖ్యం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు విలువలతో కూడిన విద్యతో పాటు నైతికత, సమాజం పట్ల బాధ్యత ఎంతో ప్రధానమని శ్రీశ్రీనివాస అక్షరాలయ, గ్రావిటీ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పరుచూరి శ్రీనివాసరావు అన్నారు. జమాతే-ఎ-ఇస్లామి హింద్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం అక్షరాలయలో "పొరుగువారి హక్కులు అవగాహన ఉద్యమం" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డాక్టర్ పరుచూరి, ప్రిన్సిపల్ నీలిమలు బహుమతులు అందించారు. పిల్లల్లోని సృజనాత్మకతను గుర్తించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం అవసరమని సంస్థ కన్వీనరు అబ్దుల్ రెహ్మాన్ చెప్పారు. కార్యక్రమంలో అబ్దుల్ ఖదీర్, రవూఫ్, అక్బర్ షరీఫ్‌లు పాల్గొన్నారు.

పింఛనర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

ఉయ్యూరు, న్యూస్‌టుడే: పింఛనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నాగళ్ల రాజేశ్వరమ్మ, జానకిరామయ్య విజ్ఞాన మందిరంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఉయ్యూరు ప్రాంత పెన్షనర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె.సాంబిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా కె.ఎ.విశ్వమోహన్, కార్యదర్శిగా హసన్ అహ్మద్, కోశాధికారిగా టి.ఎన్.ఎం.కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షుడిగా పి.రవికుమార్, సలహాదారుడిగా ఎం.డి.ఫారూక్‌తో పాటు మరో 18 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు.

పర్యావరణహితంగా నాణ్యమైన ఉత్పాదకతే లక్ష్యం

సూరంపల్లి(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: పర్యావరణహితంగా నాణ్యమైన ఉత్పాదకతే లక్ష్యంగా ఔత్సాహిక, మహిళా పారిశ్రామికవేత్తలు కృషి చేయాలని ఎలీప్ ఛైర్‌పర్సన్ కనకదుర్గ పేర్కొన్నారు. గన్నవరం మండలం సూరంపల్లిలో ఎలీప్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని 'జీరో ఎఫెక్ట్-జీరో డిఫెక్ట్'పై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో జనశిక్షణ సంస్థ అధినేత విద్యాకన్నా, జెడ్‌ఈడీ ప్రతినిధి వెంకటకృష్ణారావుతో కలిసి కనకదుర్గ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పర్యావరణ ప్రతికూల ప్రభావాన్ని తగ్గిస్తూ.. నాణ్యమైన ఉత్పత్తుల దిశగా కృషి చేయాలంటూ పలు సలహాలు, సూచనలు చేశారు. ఎలీప్ ప్రతినిధులు, మహిళా పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మహిళలతో ఎలీప్ ఛైర్‌పర్సన్ కనకదుర్గ తదితరులు

పరిశోధనాత్మక ఆలోచనలు చేయండి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సైన్స్ ఎగ్జిబిషన్ల ద్వారా సృజనాత్మకతతో పాటు పరిశోధనాత్మక ఆలోచనలు ఉత్పన్నమవ్వాలని విద్యాశాఖ ఉయ్యూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారిణి పద్మారాణి అన్నారు. ఉయ్యూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఆకునూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుర్గాసాగర్, మండల సైన్స్ అధికారిణి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న డీవైఈవో పద్మారాణి

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

వచ్చే ఏడాది జరగనున్న పదో తరగతి పరీక్షల్లో ప్రతి పాఠశాల నూరుశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా అడుగులు వేయాలని పద్మారాణి అన్నారు. పదో తరగతి వంద రోజుల కార్యాచరణలో భాగంగా ఉయ్యూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు ఉపాధ్యాయులకు ఏడు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. డివిజన్ పరిధిలో ఉన్న ఏడు మండలాల్లోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఎంఈవో దుర్గాసాగర్ పాల్గొన్నారు.

విద్యుత్తు పొదుపుపై అవగాహన అవసరం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు పొదుపు, ప్రత్యామ్నాయ విద్యుత్తు అంశాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని విద్యుత్తుశాఖ ఉయ్యూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు బి.వెంకట సుధాకర్ అన్నారు. జాతీయ విద్యుత్తు పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఉయ్యూరులోని మండల పరిషత్ పాఠశాలలో విద్యుత్తుశాఖ ఆధ్వర్యంలో గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈఈ సుధాకర్‌తో పాటు డీఈఈ హేమకుమార్, ఏఈఈ బసవశాస్త్రిలు బహుమతులు అందించారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదిక నేడు

పెనమలూరు: పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకు అర్జీల రూపంలో అందజేయవచ్చని వివరించారు.

భూమిని సంరక్షించాలి

ఉయ్యూరుగ్రామీణం, న్యూస్‌టుడే: ధాత్రి మాతా బచావో కార్యక్రమంలో భాగంగా ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని వ్యవసాయాధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యవసాయాధికారి పద్మావతి, ఆర్డీవో హెలాషారోన్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో పచ్చిరొట్ట ఎరువులను వేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవడానికి రైతులందరూ విధిగా పంట వ్యర్థాలను భూమిలో కలియదున్నేలా చేయాలన్నారు. గన్నవరం, పామర్రు, మొవ్వ ఏడీఏలు సునీల్, స్వర్ణలత, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక సంస్కరణలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు

యనమలకుదురు, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన పారిశ్రామిక సంస్కరణలు, వ్యాపార అనుకూల విధానాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శౌంఠి శివరామప్రసాద్ అన్నారు. గురువారం యనమలకుదురులోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించినందుకు ఎకనమిక్ టైమ్స్ ఏటా అందించే 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును చంద్రబాబుకు ప్రకటించటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరాస్వామి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శివరామప్రసాద్. చిత్రంలో తాడిశెట్టి వీరాస్వామి

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి అదృశ్యం

పెనమలూరు, న్యూస్‌టుడే: భార్య పుట్టింటికి వెళ్లిపోయిందనే మనస్తాపంతో ఓ వ్యక్తి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. పోలీసుల వివరాల ప్రకారం.. దేవల దుర్గారావు యనమలకుదురు ఇందిరానగర్ నివాసి. ఆయనకు మద్యం తాగే అలవాటుంది. తరచూ భార్యతో గొడవ పడుతుండేవాడు. ఐదు నెలల క్రితం భార్య అతనితో విభేదించి పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి దుర్గారావు తాగుడుకు మరింత బానిసయ్యాడు. ఈ నెల 16న ఇంటి నుంచి వెళ్లిపోవడంతో తల్లి తిరుపతమ్మ గురువారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మద్యం మత్తులో దుర్గారావు కరవుకాల్వలో దూకినట్లు పెనమలూరు పోలీసులకు సమాచారం అందింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉయ్యూరు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీవిశ్వశాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న ఓ విద్యార్థి ఇంటి నుంచి కళాశాలకు వెళ్లి తిరిగి రాలేదని తల్లిదండ్రులు పట్టణ పోలీసుస్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశారు. కళాశాలకు రాలేదని సంబంధిత ప్రతినిధులు చెబుతున్నారని, ఆచూకీ కనిపెట్టాలని కోరారు.

జూదశిబిరంపై పోలీసుల దాడి

పెనమలూరు, న్యూస్‌టుడే: పెనమలూరులోని ఓ ఇంట్లో నిర్వహిస్తున్న జూదశిబిరంపై పోలీసులు బుధవారం రాత్రి దాడి చేసి 13 మందిని అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.22 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరంతా గోసాల, కానూరు, పెనమలూరు, పోరంకి ప్రాంతాలకు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రహదారి సమస్యకు ఎట్టకేలకు మోక్షం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: పెరికీడు వద్ద 216-హెచ్ జాతీయ రహదారిని అనుసంధానం చేసే వసంతవాడ ఆర్‌అండ్‌బి రహదారి నిర్మాణానికి ఆటంకాలు తొలగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో రూ.58 కోట్ల వ్యయంతో 18 కి.మీ మేర ఈ రహదారిని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ చేపట్టారు. కానీ, అరకొరగానే పనులు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిర్మాణం పూర్తిచేశారు. కాకపోతే 216-హెచ్ జాతీయ రహదారితో అనుసంధానమయ్యే మలుపులో స్థల వివాదం కారణంగా పనులు జరగలేదు. దీంతో సుమారు 50 మీటర్ల మేర రోడ్డు అధ్వానంగా తయారైంది. ఈ సమస్యను గ్రామస్థులు ఆర్డీసీ డైరెక్టర్ గరికపాటి శివశంకర్ దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించిన ఆయన గురువారం దగ్గరుండి ఆక్రమణలు తొలగింపజేశారు. ఆర్‌అండ్‌బి అధికారులు సత్వరమే పనులు ప్రారంభించారు.

ఆక్రమణల తొలగింపును పరిశీలిస్తున్న గరికపాటి శివశంకర్

ప్రకటన

నాక్లయింటు ఎన్.టి.ఆర్.జిల్లా,విజయవాడ,గొల్లపూడి ఎన్.టి.ఆర్.కాలనీ, వెంకయ్య నగర్,డోర్ నెం.16-172 రు కాపురస్తులు శౌంటి హేమాద్రినాథ్ గారి భార్య లక్ష్మీ స్వరూప గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా,ఈ దిగువ షెడ్యూలు ఆస్తి నారాయణమ్మ గారికి క్రయ దస్తావేజు నెం.11802/1981 రుగా సంక్రమించగా తదుపరి వారు జీవించి యుండగానే వారి జీవిత కాలములో డి.09-12-1999 వతేదీన ఒక ఆన్ రిజిస్టరు వీలునామాను వ్రాసి మరి ఏ ఇతర వీలునామాను వ్రాయకుండానే అదియే ఆఖరు వీలునామాగా ఉంచి డి.12-10-2002 వతేదీన పరమపదించినారనియు,వారి మరణానంతరము వీలునామాలో అంశములను అనుసరించి శౌంటి హేమాద్రినాథ్ గారు స్వాధీనపరచుకొని తదుపరి డి.04-10-2025 వతేదీన వారి భార్య గారైన శౌంటి లక్ష్మీ స్వరూప గారికి దఖలు పరచి అందుకు గాను దఖలు దస్తావేజు నెం.12624/2025 రుగా రిజిస్టరు చేయించినారని తెలియచేయుచున్నారు.కనుక ఈదిగువ [illegible] అభ్యంతరములు.కోర్టు జప్తులు,ఇంజక్ష[illegible] ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు [illegible] ద్వారా పంపవలెసినది,లేనిచో అభ్యంతర[illegible] ఏకమొత్తముగా గాని, విడివిడి దస్తావే[illegible] అభ్యంతరములు నా నాక్లయింటును [illegible] ఎన్.టి.ఆర్.జిల్లా,విజయవాడ రూరల్ [illegible] 79-2 మరియు 79-3 ర్లు దాఖలా [illegible] సుందర్ కుమార్ గారి ఆస్తి,పడమర [illegible] నాలుగు హద్దుల మధ్య చ.గ 266.2[illegible] అందలి యావత్తు ఈజ్ మెంటు హక్కు[illegible]

పి. రామమోహనరావు, దామ లక్ష్మణ కుమార్, అడ్వకేట్స్,
డోరు నెం.23-2-1, సత్యనారాయణపురం, విజయవాడ-11. సెల్: 9392114922

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

విద్యార్థుల విజయం

యువజన మహోత్సవాల్లో భాగంగా కూచిపూడి రోటరీక్లబ్ నిర్వహించిన బాలికల టగ్ ఆఫ్ వార్ పోటీలలో ప్రథమస్థానం సాధించిన మోపిదేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టుతో ఉపాధ్యాయులు - మోపిదేవి, న్యూస్‌టుడే

రైతుల తరఫున సన్మానం

మోపిదేవి, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలులో సమర్థవంతంగా తహసీల్దార్ హరినాథ్ పనిచేశారని మోపిదేవి సహకార సంఘ ఛైర్‌పర్సన్ పరుచూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం రైతుల పక్షాన తహసీల్దార్‌ను సన్మానించారు.

శ్రీసదాశివమూర్తికి అధివాస పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దంపతులు

శ్రీకైవల్యాశ్రమంలో కుంభాభిషేక పూజలు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం పాగోలులోని శ్రీకైవల్యాశ్రమ చలాచల బోధోపదేశ మందిర ప్రాంగణంలోని కమలాత్మికా సహిత అచలేశ్వర మందిర కుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన గురువారం పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్-విజయలక్ష్మి దంపతులు, యువనేత మండలి వెంకట్రామ్ పూజలు చేశారు. మందిరంలో ఒకే పానవట్టంపై ఉన్న సహస్ర లింగాలను దర్శించుకొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

? మా గ్రామంలోని మసీదు రక్షణ భూమిని నిషేధిత జాబితాలో చేర్చారు. దీనికి ఆనుకుని ఉన్న 350 ఎకరాలు రైతుల భూమినీ నిషేధిత జాబితాలో చేర్చేశారు. రైతులు వారి పిల్లల పెళ్లిళ్లకు అమ్ముకోవాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. న్యాయం చేయగలరు. –సయ్యద్ అజీమ్, రైతు, మల్లాయపాలెం.

✔ ఈ భూముల వ్యవహారం ఉన్నతాధికారుల దృష్టిలో ఉంది. ఆదేశాలు రాగానే సమస్య పరిష్కారం అవుతుంది. –కిరణ్ కుమార్, తహసీల్దారు, గుడివాడ.

? మల్లాయపాలెం గ్రామంలో తాగునీటి సరఫరాకు ట్యాంకు లేదు. చౌటపల్లి గ్రామం నుంచి ట్యాంకర్లు తెచ్చి నీరు సరఫరా చేస్తున్నారు. అవి మురికిగా వస్తున్నాయి. అధికారులు చర్యలు తీసుకోగలరు. –సయ్యద్ అజీమ్, రైతు, మల్లాయపాలెం.

✔ నిధుల సౌలభ్యాన్ని బట్టి తగు చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాం. – ఎంపీడీవో బి.వై.విష్ణు ప్రసాద్, గుడివాడ.

మూలకణ దానం కోసం విద్యార్థుల నుంచి శ్వాబ్ సేకరిస్తున్న ఎమ్మెల్యే రాము

అక్కినేని ఇంజినీరింగ్ కళాశాల శిలాఫలకం ఆవిష్కరణలో మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు, ఎమ్మెల్యేలు, తదితరులు

నిర్మాత అక్కినేని వెంకట్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్‌లకు జ్ఞాపికలు అందజేస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

మూలకణ దానానికి యువత ముందుకు రావాలి

గుడివాడ, న్యూస్‌టుడే: ప్రజల్ని పీడిస్తున్న పలు రకాల మహమ్మారిల నుంచి రక్షించుకోవాలంటే అందరూ మూలకణ దానానికి సిద్ధం కావాలని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల వజ్రోత్సవ కమిటీ కార్యదర్శి డాక్టర్ సూరపనేని శ్రీనివాస్ పేర్కొన్నారు. కళాశాలలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో తలసేమియా, రక్త కేన్సర్ బాధితుల్ని రక్షించాలంటే ఈ మూలకణ దానం అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకే అక్కినేని నాగేశ్వరరావు కళాశాల వజ్రోత్సవాల సందర్భంగా గత మూడు రోజులుగా రక్త మూలకణ దాన రిజిస్ట్రేషన్ ప్రత్యేక డ్రైవ్‌ను ధాత్రి ఫౌండేషన్ సహకారంతో నిర్వహించామన్నారు. దీనిలో ఏఎన్నార్ కళాశాల, వీకేఆర్ పాలిటెక్నిక్ కళాశాల, ఇంజినీరింగ్ కళాశాలలు, శ్రీరామా నర్సింగ్‌హోమ్, మాగంటి హాస్పిటళ్లలో జరిగిన ప్రత్యేక డ్రైవ్‌లో 400 మందికి పైగా మూలకణ దానానికి తమ బకల్ శ్వాబ్‌ను ఇచ్చి పేర్లు రిజిష్టర్ చేసుకున్నారన్నారు. దేశంలో మూలకణ దానం చేస్తామని రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు 0.09 శాతం మాత్రమే ఉన్నారన్నారు. యువత ముందుకు వచ్చి మూలకణ దానానికి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

గుడివాడ, న్యూస్‌టుడే: క్రీస్తు నేర్పిన శాంతి, ప్రేమ మార్గాలు అనుసరణీయమని పురపాలక సంఘ కమిషనర్ సింహాద్రి మనోహర్ పేర్కొన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన మాట్లాడారు. క్రిస్మస్ కేకు కోసి పంపిణీ చేశారు. ఇన్‌ఛార్జి సహాయ కమిషనర్ కె.శరత్ చంద్ర, ఎంఈ ఏఎస్ఎన్.ప్రసాద్, ఏవో జీటి నాయుడు, మేనేజర్ నిర్మల పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ సింహాద్రి మనోహర్

వ్యాసరచన పోటీలో విద్యార్థుల ప్రతిభ

అవనిగడ్డ: విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'ఇంధన పొదుపు.. ప్రగతికి మలుపు' అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. బహుమతులు ప్రదానం చేశారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎన్.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏఈ సత్యనారాయణ, టి.ప్రసాద్ పాల్గొన్నారు.

ఎల్ఈడీ లైట్ల అందజేత

వేమవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని ప్రసిద్ధ వేమవరం శ్రీకొండలమ్మతల్లి దేవస్థానానికి ఏలూరు జిల్లా ముదినేపల్లికి చెందిన చిలుకూరి రామకృష్ణ--నాగపద్మ దంపతులు రూ.50 వేల విలువైన 8 ఎల్ఈడీ లైట్లను ఛైర్మన్ ఈడే మోహన్‌కు అందజేశారు. వీటిని గురువారం ఆలయం ఎదుట దేవస్థానం ఆవరణలో ఏర్పాటు చేశారు.

వివేకానందుని బోధనలు భావితరాలకు స్ఫూర్తి

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: వివేకానందుని బోధనలు భావితరాలకు విలువలు కలిగిన విద్యను అందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని భారత వికాస్ పరిషత్ అధ్యక్షురాలు తిరుమలశెట్టి హారిక అన్నారు. స్వామి వివేకానంద మహోత్సవాల్లో భాగంగా గురువారం త్రివేణి స్కూల్‌లో 150మంది విద్యార్థులతో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. అంకెం సత్యవతి, ఎ.వెంకటేశ్వరరావు, రామ్మోహనరావు, పి.చంద్రశేఖర్, ప్రసాద్ పాల్గొన్నారు.

పదవులకు ఆశ పడని వ్యక్తి వెంకట్రామయ్య

నాగాయతిప్ప(మోపిదేవి), న్యూస్‌టుడే: నాగాయతిప్ప సహకార సంఘ మాజీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వేములపల్లి వెంకట్రామయ్య పదవులు కావాలని అడగలేదని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. వెంకట్రామయ్య సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. నడకుదిటి జనార్దనరావు, రావి నాగేశ్వరరావు, బళ్లా ప్రసాద్, వేములపల్లి రవిచంద్ర, బాలకోటేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యలా.. ఆర్డీవోకు చెప్పండి

20న 'ఈనాడు' ఆధ్వర్యంలో 'డయల్ యువర్ ఉయ్యూరు ఆర్డీవో'

ఈనాడు మీతోడు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ నెల 20న 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'డయల్ యువర్ ఉయ్యూరు ఆర్డీవో' కార్యక్రమం ద్వారా రైతులు, ప్రజలు వారి సమస్యలను నేరుగా ఆర్డీవో బి.ఎస్.హెలాషారోన్‌కు చెప్పుకోవచ్చు. ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు, ఎన్నిసార్లు రైతు సేవా కేంద్రానికి వెళ్లినా అధికారులు పట్టించుకోకపోవడం, దళారుల పెత్తనం, లారీలు, గోనె సంచుల కొరత, రీసర్వేలో లోపాలు, రెవెన్యూ సమస్యలు ఏవైనా ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' మీకు కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా ఈ నంబర్లకు సూచించిన సమయానికి ఫోన్ చేయడమే.

బి.ఎస్.హెలాషారోన్

9848402231, 8712693673 | 20.12.2025 (శనివారం) | సమయం: మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు

ఎమ్మెల్యే చొరవ.. వందేళ్ల సమస్యకు పరిష్కారం

కోసూరు(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ మండలం కోసూరు తురకపాలెంలో నెలకొన్న వందేళ్ల నాటి సమస్యకు పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్‌రాజా పరిష్కారం చూపారు. దీంతో గ్రామవాసులు ఆనందోత్సాహాలతో ఎమ్మెల్యేను అభినందిస్తుండగా ఇందుకు సహకరించిన కలెక్టర్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. వివరాలలోకి వెళితే.. కోసూరు పంచాయతీ పరిధిలోని కోసూరు తురకపాలెంలో దాదాపు 500 మంది జీవిస్తుంటారు. గ్రామరీ సర్వే నెంబరు 696లో 13 ఎకరాల 23 సెంట్ల భూమి వందేళ్లుగా ప్రభుత్వ చెరువు భూమిగా నమోదై ఉంది. దీంతో గ్రామంలో తమ సంతానానికి కూడా భూములు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం లేకుంది. కనీసం బ్యాంకులలో రుణాలు పొందే అవకాశం లేకపోయింది. ఈ సమస్యను ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పినా పరిష్కారం కాలేదు. ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా గ్రామానికి చెందిన వీరంకి రాంబాబుతో మార్చి 17న రెవెన్యూ అధికారులకు ఈ సమస్యపై అర్జీ దాఖలు చేయించారు. జులై 17న ఉయ్యూరు ఆర్డీవో హేలాషారోన్ ప్రజా ఇబ్బదులపై సిఫార్సు చేస్తూ కలెక్టరుకు నివేదిక పంపారు. దీనిపై కలెక్టరు డి.కె.బాలాజీ స్పందించి గ్రామకంఠంగా మార్పుచేసి ఈనెల 16 న ఉత్తర్వులను పంపారు. దీంతో గ్రామస్థులు తమ సమస్య ఎట్టకేలకు పరిష్కారమైందని ఆనందోత్సాహంలో మునిగితేలారు.

సత్కారం

పామర్రు, న్యూస్‌టుడే: పింఛనర్ల దినోత్సవంలో భాగంగా స్థానిక పరుచూరి కృష్ణమూర్తి దంపతులను గురువారం ఘంటసాల, ఎన్టీఆర్ కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకటము రళీకృష్ణ నేతృత్వంలో సన్మానించారు. కార్యక్రమంలో వరప్రసాద్, మాచిరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శనలో ఎమ్మెల్యే కుమార్‌రాజా తదితరులు

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

భట్లపెనుమర్రు (కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ మండలం భట్లపెనుమర్రులోసెమీ క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరిగాయి. సీబీఎం చర్చి పాస్టర్ పాల్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శనలతోపాటు క్రిస్మస్ పాటల గీతాలాపన అందరినీ ఆకట్టుకుంది. ముఖ్యఅతిథిగా పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్‌రాజా పాల్గొన్నారు. కేకు కోసి స్వీట్లు పంచారు. కోసూరు డీసీ ఛైర్మన్ శ్రీనివాసరావు, తెదేపా నాయకులు శ్రీధర్, అశోక్‌కుమార్, చంటి, నాగేశ్వరరావు, దయాకరరావు పాల్గొన్నారు.

పెదపారుపూడి, న్యూస్‌టుడే: క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా సతీమణి వర్ల విశ్రమ అన్నారు. మోపర్రు గ్రామంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రీస్తు కీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో వర్ల చైతన్య దంపతులు, గ్రామస్థులు, మహిళలు, పాస్టర్‌లు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

గుడివాడ(సత్యనారాయణపురం): విద్యార్థి దశ శారీరక, మానసిక మార్పులతో కూడిన సమయమని, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గుడివాడ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్, చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ సుగుణావతి తెలిపారు. రోటరీ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థినులతో మార్గదర్శక ఆరోగ్య అవగాహన కార్యక్రమం సందర్భంగా మాట్లాడారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య సేవల తనిఖీ

గుడివాడ, న్యూస్‌టుడే: రావి భద్రయ్య మెమోరియల్ పశు వైద్యశాలను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎన్.చిన్న నరసింహులు గురువారం తనిఖీ చేశారు. పెంపుడు కుక్కలు, పశువుల పోషకులను ఆయన ఆసుపత్రిలో ఉన్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పశువుల యజమానులకు పలు సలహాలు ఇచ్చారు. పశు వైద్యశాల నూతన భవనం కోసం దాతలను సంప్రదించాలన్నారు. ఉప సంచాలకులు డాక్టర్ పి.రత్నశ్రీ, డాక్టర్.సి.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పశు వైద్య సేవలను పరిశీలిస్తున్న డాక్టర్ ఎన్.చిన్న నరసింహులు

ప్రతీ బిడ్డకు పోలియో చుక్కలు వేయించాలి

గుడివాడ, న్యూస్‌టుడే: పోలియో మహమ్మారిని పారదోలాలంటే ఐదు సంవత్సరాలలోపు వయస్సు గల ప్రతీ బిడ్డకు పోలియో చుక్కలు వేయించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ తెదేపా కార్యాలయంలో పల్స్ పోలియో ప్రచార పోస్టరును పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజాతో కలిసి ఆవిష్కరించారు. ఈనెల 21న గుడివాడ, పామర్రు నియోజకవర్గాలలోని పిల్లలకు నూటికి నూరు శాతం పోలియో చుక్కలు వేయించాలన్నారు. కమిషనర్ సింహాద్రి మనోహర్, వైద్యాధికారి సురేష్, ఏఎంసీ ఛైర్మన్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వీరంకిలాకు(పమిడిముక్కల): ఈనెల 21న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై మండలస్థాయి ఆరోగ్య కమిటీ సమావేశం గురువారం వీరంకిలాకులో జరిగింది. వీరంకిలాకు, కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులు సంయుక్తంగా ఈ సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ వి.సీతారామరాజు, తహసీల్దారు కె.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

20న పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక

అవనిగడ్డ, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ శనివారం మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కేవీ నాంచారయ్య, పి.రవి, ఏసురత్నం తెలిపారు. క్రీడాకారులు ఒరిజినల్ ఆధార్ కార్డుతో హాజరు కావాలని చెప్పారు. క్రీడాకారుల బరువు 85 కేజీల లోపు ఉండాలి. ఈనెల 26 నుంచి 28 వరకు కర్నూలులో రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయన్నారు. వివరాలకు 9704063555, 9949397456 నెంబర్లను సంప్రదించాలన్నారు.

అవనిగడ్డ తహసీల్దార్‌గా శ్రీనివాసరావు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతిపై బదిలీ కావడంతో ఆయన స్థానంలో శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన్ను రెవెన్యూ సిబ్బంది ఘనంగా సత్కరించారు.

తెదేపా నేతల నివాళి

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: జలవనరుల శాఖలో ఏఈగా విధులు నిర్వర్తించిన పులిగడ్డ వెంకటేశ్వరరావు మృతి బాధాకరమని తెదేపా నాయకులు పర్చూరి దుర్గాప్రసాద్, బండే శ్రీనివాసరావు అన్నారు. గురువారం పులిగడ్డలోని వెంకటేశ్వరరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఉప ఎంపీపీ పి.పిచ్చేశ్వరరావు, మేడికొండ విజయ్, కోట రత్నారావు పాల్గొన్నారు.

కారులో మంటలు

నందిగామ, నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఐతవరం మద్రాస్ ఫిల్టర్ కాఫీ హోటల్ సమీపంలో గురువారం ఓ కారులో పొగలు, మంటలు చెలరేగాయి. గుడివాడకు చెందిన రోహిత్‌తో పాటు నలుగురు యువకులు కారులో హైదరాబాద్‌కు వెళుతున్నారు. ఐతవరం వద్దకు రాగానే కారులో ఒక్కసారిగా మంటలురాగా అప్రమత్తమైన యువకులు కీసర టోల్‌ప్లాజా, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. కారు బ్యాటరీల వద్ద కర్పూరం ప్యాకెట్ లభించింది. ఈ ప్యాకెట్ ఎవరైనా పెట్టారా? అన్న అనుమానం వ్యక్తం అవుతోంది. కారు ఇంజిన్ పూర్తిగా దగ్ధం అయ్యింది. ప్రమాదం నుంచి యువకులు సురక్షితంగా బయటపడ్డారు.

సీడ్ యాక్సెస్ రోడ్డులో యువకుడి మృతి

తుళ్లూరు, న్యూస్‌టుడే : రాజధాని ప్రాంతంలోని సీడ్ యాక్సెస్ రోడ్డుపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల వివరాల ప్రకారం.. కృష్ణా జిల్లా, పామర్రు మండలం, కొమరవోలుకు చెందిన ఎం.ఫణీంద్ర (31) బుధవారం రాత్రి సీడ్ యాక్సెస్ రోడ్డులో ద్విచక్ర వాహనంపై వెళుతూ రాయపూడి సమీపంలో ఆగి ఉన్న ట్రాలీని ఢీకొట్టాడు. దీంతో రోడ్డుపై పడిన యువకుడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు కారులో తుళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తుళ్లూరు ట్రాఫిక్ పోలీసులు మృతదేహాన్ని మంగళగిరి వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

విద్యార్థులకు కంటి పరీక్షలు

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: విద్యార్థులలో వచ్చే కంటి సమస్యల పట్ల అశ్రద్ధ చేయొద్దని ఎన్టీఆర్ జిల్లా సన్‌రైజ్ వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ ఎ.విజయలక్ష్మి చెప్పారు. మండలంలోని కోడూరు, లింగారెడ్డిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో గురువారం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 300 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు గళ్లా కృష్ణ, కార్యదర్శి పి.మంగయ్య, కోశాధికారి బాలాజీ, డాక్టర్ బి.రామమోహన్‌రావు, వాసన్ ఐ కేర్ వైద్యులు నితిన్, వినోద్, యర్రంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు కె.నాంచారయ్య పర్యవేక్షించారు.

కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ నితిన్

వంద రోజుల ప్రణాళిక అమలుపై పరిశీలన

వేకనూరు(అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: వేకనూరులోని జడ్పీ పాఠశాలలో 10వ తరగతి విద్యర్థులకు విద్యాశాఖ అమలు చేస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తీరును ఎంపీడీవో మరియాదేవి గురవారం పరిశీలించారు. రోజూవారీగా నిర్వహించే పరీక్షల జవాబు పత్రాలను, బోధన తీరును గమనించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు కె.నాగభూషణం పాల్గొన్నారు.

ప్రతిభా పాటవ పోటీలకు స్పందన

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో వరుసగా 4వ నెలలో గురువారం నిర్వహించిన క్విజ్ పోటీకి విశేష స్పందన లభించింది. కరెంట్ ఎఫైర్స్‌పై 18 మార్కులు, జనరల్ నాలెడ్జికి 7 మార్కులు కేటాయించి, క్విజ్ పోటీ నిర్వహించారు. స్థానిక ఎస్వీఎల్ క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బి.నందగోపాల్ ప్రథమ, ఎన్.మానస ద్వితీయ, బి.జస్వంత్‌సాయి తృతీయ స్థానాలు సాధించారు. ప్రిన్సిపల్ ఎన్వీ నాగేశ్వరరావు విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

విజేతలతో ప్రిన్సిపల్ ఎన్వీ నాగేశ్వరరావు

నీటితీరువా వసూళ్లపై శ్రద్ధపెట్టండి

పమిడిముక్కల, న్యూస్‌టుడే: మండలంలో రెవెన్యూ సిబ్బంది నీటి తీరువా వసూళ్లపై శ్రద్ధపెట్టి జిల్లాలో ముందంజలో నిలవాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు సిబ్బందిని ఆదేశించారు. సాధారణ తనిఖీలో భాగంగా గురువారం ఆయన స్థానిక తహసీల్దారు కార్యాలయానికి వచ్చి వివిధ దస్త్రాలను పరిశీలించారు. డీఆర్వోతోపాటు డిప్యూటీ తహసీల్దారు వై.లక్ష్మీనారాయణ, సీనియరు అసిస్టెంట్ బి.సునీత దస్త్రాల తనిఖీలో పాల్గొన్నారు. తహసీల్దారు కె.నవీన్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న డీఆర్వో

నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి

నిడుమోలు(కూచిపూడి) నిడుమోలు జిల్లా పరిషత్ ప్లస్ పాఠశాలను ఉయ్యూరు డివిజనల్ ఉప విద్యాశాఖ అధికారిణి పద్మరాణి గురువారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల యాక్షన్ ప్లాన్ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతిలో విద్యార్థులందరూ నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థి ఉదయం, సాయంత్రపు వేళ నిర్వహించే అదనపు తరగతులకు హాజరై వంద రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎ.భానుప్రకాష్, పాఠశాల హెచ్ఎం కె.అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్చకుడి మృతి

పామర్రుగ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో పేరొందిన ఉండ్రపూడి-పోలవరం అడ్డరోడ్డులోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు, ఆలయ ట్రస్టు బోర్డు సభ్యుడు అగ్నిహోత్రం రామాచార్యులు(69) అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన దాదాపు 40 ఏళ్ల నుంచి సదరు ఆలయంలో అర్చకుడిగా ఉన్నారు.

పాలకమండలి సభ్యునికి సన్మానం

చల్లపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘ అధ్యక్షులుగా, విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి పాలకమండలి సభ్యులుగా ఎంపికైన జి.వి.నాగేశ్వరరావు ఘంటశాల గ్రామంలో సంఘ కో-కన్వీనర్ అందే జగదీష్ ఇంటికి గురువారం విచ్చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు.

ఉద్యం రిజిస్ట్రేషన్‌పై అవగాహన

అవనిగడ్డ: ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి, వారికి వివిధ రాయితీలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారి వై.నాగేంద్ర భూపాల్ చెప్పారు. గురువారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో డ్వాక్రా మహిళల్ని ఉద్దేశించి మాట్లాడారు. ఇప్పటి వరకు ఉద్యం రిజిస్ట్రేషన్ పొందని వారు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వ్యాపార సంస్థలను పోర్టల్‌లో నమోదు చేయించారు. ఏపీఎం శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.

ప్రసంగిస్తున్న అధికారి నాగేంద్రభూపాల్

చెక్కుల పంపిణీ

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ, భట్లపెనుమర్రు గ్రామాల్లో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. మొవ్వలో దేవాభక్తుని బిందుకు రూ.30,786లు, భట్లపెనుమర్రులో పెరుమాళ్ల సీతానాగసాయి పద్మజకు రూ.45,503 చెక్కును బాధితులకు ఎమ్మెల్యే కుమార్‌రాజా కూటమి నాయకులతో కలిసి పంపిణీ చేశారు.

జిల్లా స్థాయి పోటీలకు 7 అంశాల ఎంపిక

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్‌ఫేర్‌లో సుమారు 30 అంశాలను ప్రదర్శించారు. 7 అంశాలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఎంఈఓలు శివ శంకర్‌రావు, పిచ్చయ్య, ప్రధానోపాధ్యాయిని కె.సుజాత, తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ఎంపీడీఓ సీతారామరాజు ప్రారంభిచిన ఈ ప్రదర్శనలో . ఏడు విభిన్న అంశాల్లో 70 మంది విద్యార్థులు 35 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఏడు అశాలు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక చేసినట్టు ఎంఈఓ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. ఉపాధ్యాయులకు సంబంధించి హనుమంతపురం ఉపాధ్యాయుడు ఎం.శ్యామ్‌కుమార్ ప్రదర్శించిన లెట్ మీ లివ్ ఎంపికైంది. మండల సైన్స్ ఆఫీసర్ సీహెచ్ రవికుమార్, ప్రధానోపాధ్యాయిని జి.మెర్సీ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాడంకి విద్యార్థినుల డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు

నమూనాల్ని పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు

చీర కట్టు.. చక్కని జట్టు..

ఫిక్కీ ఫ్లో విజయవాడ ఛాప్టర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ చీర దినోత్సవాన్ని విజయవాడలోని ఓ హోటల్లో నిర్వహించారు. సభ్యులు సంప్రదాయ వస్త్రాలతో ర్యాంప్ వాక్ చేసి హొయలొలికించారు. విజేతలకు కలెక్టర్ సతీమణి సుప్రీత బహుమతులు అందజేశారు.

- లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే

సేవారంగంలో భేష్!

పారిశ్రామిక ప్రగతిలోనూ జిల్లా ముందంజ

2025-26లో జీవీఏ పథం (రూ.కోట్లలో)

విభాగం	లక్ష్యం	సాధించింది	సాధించాల్సింది	ర్యాంకు
సేవారంగం	69,220	27,613	41,607	01
పరిశ్రమలు	21,113	9,460	11,653	04
వ్యవసాయం	12,632	3,957	8,675	22

ఈనాడు, అమరావతి: సేవా రంగంలో జిల్లా అద్భుతమైన వృద్ధి రేటుతో దూసుకుపోతోంది. విశాఖ, గుంటూరు, తిరుపతి జిల్లాల కంటే మెరుగైన ప్రగతి సాధించింది. విజన్-2047లో భాగంగా నిర్దేశించిన లక్ష్యాల దిశగా అడుగులు పడుతున్నాయి. బుధ, గురువారాల్లో జరిగిన కలెక్టర్ల సమావేశంలో 2025-26 ఆర్థిక ఏడాది ఇప్పటి వరకు వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగంలో సాధించిన ప్రగతి, లక్ష్యాల నివేదికలు కలెక్టర్ ప్రభుత్వానికి అందించారు. స్థూల అదనపు విలువ జోడింపు(జీవీఏ)తో జిల్లా మెరుస్తోంది.

సేవారంగం నెంబర్-1: ★ జిల్లాలో వ్యవసాయంతో పోలిస్తే సేవా, పారిశ్రామిక రంగాల్లో వృద్ధి కనిపిస్తోంది. ★ తిరుపతి, తర్వాత ఆధ్యాత్మికంగా ప్రాధాన్యత, రైల్వే, ఆర్టీసీ, హోటల్, పర్యాటకం తదితర అంశాల్లో మంచి ఆదాయం, రాజధాని కావడంతో సేవల రంగం పురోగతి సాధిస్తోంది. ★ సేవారంగంలో అత్యధికంగా రూ.27,613 కోట్ల జీవీఏతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ★ పారిశ్రామిక రంగంలోనూ ప్రగతి పథంలో ఉంది. రూ.9,460 కోట్ల జీవీఏతో విశాఖ, తిరుపతి, అనకాపల్లి తర్వాత నాలుగో స్థానంలో ఉంది. ★ నగరీకరణ ఎక్కువగా ఉండడంతో వ్యవసాయ రంగంలో 22వ స్థానంలో ఉంది. ★ 2025-26 ఆర్థిక ఏడాదిలో జీడీవీఏ రూ.1,02,965 కోట్లకు పెరగాలని లక్ష్యం కాగా ఇప్పటికి రూ.41,029 కోట్లకు చేరింది.

ఆలోచన మెరిసింది.. ఆవిష్కరణై నిలిచింది..

విజ్ఞానదాయకంగా రాష్ట్ర యువజనోత్సవం

న్యూస్‌టుడే, తాడేపల్లి

విద్యార్థులు నూతన ఆలోచనలతో రూపొందించి ప్రదర్శించిన వివిధ రకాల ప్రాజెక్టులు ఆలోచింపజేసేలా ఉన్నాయి. సమాజహితానికి దోహద పడేందుకు వివిధ కళాశాలల విద్యార్థులు నూతన ఆలోచనలతో తయారు చేసిన ప్రాజెక్టులను తాడేపల్లి మండలం వడ్డేశ్వరం కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయంలో గురువారం ప్రారంభమైన రాష్ట్ర యువజనోత్సవాల్లో ప్రదర్శించారు.

మహిళల ఆత్మరక్షణకు ఎలక్ట్రిక్ ఫుట్‌వేర్

నేటి సమాజంలో మహిళలకు రక్షణ కరవైంది. బయటకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి. అనుకోని ఘటనల నుంచి వారిని వారు రక్షించుకునేందుకు అవసరమైన ఫుట్‌వేర్‌ను రూపొందించాం. ఫుట్‌వేర్‌లో చిన్న సెన్సార్ ఏర్పాటు చేశాం. పాదం బొటనవేలు కింద ఉండే దీన్ని రెండుసార్లు నొక్కితే ముందుగా ఇందులో మనం ఎవరెవరి నంబర్లయితే ఫీడ్ చేశామో వారికి ఆపదలో ఉన్నట్లు లొకేషన్‌తో పాటు సమాచారాన్ని అందిస్తుంది. వారికి ఈ సమాచారం చేరినట్లుగా మహిళ ధరించిన ఫుట్‌వేర్ నుంచి వైబ్రేషన్ వస్తుంది. దీంతో మహిళ తనకు రక్షణ లభిస్తుందని ధైర్యంగా ఉంటుంది. జీపీఎస్ విధానం ద్వారా ఇది పని చేస్తుంది. దీని వల్ల సదరు మహిళకు రక్షణ కలుగుతుంది.

- హాసిని, మంజుభార్గవి, బీటెక్, కేబీఎన్ కాలేజ్, విజయవాడ

స్మార్ట్ పార్కింగ్ సిస్టం

రద్దీగా ఉండే మాల్స్, సినిమాహాళ్లు, ఇతర ప్రాంతాల్లో వాహనాలు నిలిపేందుకు స్థలం ఉందా? లేదా అని ముందుగా తెలుసుకునేందుకు స్మార్ట్ పార్కింగ్ సిస్టం రూపొందించాం. దీని ద్వారా పార్కింగ్ ప్రదేశంలో ఖాళీగా ఉన్న చోటును గుర్తిస్తుంది. కారు వెంటనే పార్క్ చేసుకోవడానికి సౌలభ్యంగా ఉండేలా యాప్ రూపకల్పన చేశాం. వెబ్‌పేజీ ద్వారా మానిటరింగ్ జరుగుతుంది. సమయం వృథా కాదు. అదే ప్రాంతంలో ఎలక్ట్రిక్ కార్ ఛార్జింగ్ అయ్యే ఏర్పాట్లు చేశాం.

- మోహన మణికంఠ, సత్య ప్రవీణ్, సురేష్‌బాబు, ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం

సౌరశక్తి తోడుగా.. ముందుకు సాగిపోదా..

పెరుగుతున్న పెట్రోల్ ధరలతో పాటు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు సోలార్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాన్ని తయారు చేశాం. సోలార్ నుంచి ఎలక్ట్రిక్ కన్వర్టు చేసి వినియోగిస్తాం. 40 ఓల్ట్స్ సోలార్ ప్యానల్ మూడింటిని వినియోగించాం. బ్యాటరీ రీఛార్జి చేస్తే 30 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. నిరంతరం బ్యాటరీ ఛార్జి అవుతూ ఉంటుంది. దూర ప్రాంతానికి ప్రయాణించే వారికి మధ్యలో పెట్రోల్, ఛార్జింగ్ సమస్యలు ఉండవు.

-నీరజ్యోతి ప్రకాష్, కోయని యువరాజ్, చరణ్‌తేజ, ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల, గుడ్లవల్లేరు, కృష్ణా జిల్లా

సాంకేతికతతో నేరాలు నియంత్రించాం

కలెక్టర్ల సమావేశంలో సీపీ రాజశేఖరబాబు

హాజరైన పోలీస్ కమిషనర్, కలెక్టర్

ఈనాడు - అమరావతి: సాంకేతికత, సీసీ కెమెరాల వినియోగంతో నేరాలను నియంత్రించామని సీపీ రాజశేఖరబాబు తెలిపారు. గురువారం ఆయన కలెక్టర్ల సమావేశంలో పాల్గొని నగరంలో నేరాల నియంత్రణకు చేసిన కృషి.. భవిష్యత్తు కార్యాచరణను సీఎం చంద్రబాబుకు వివరించారు. నగరంలోని పోలీస్ శాఖ పరిధిలోని సీసీ కెమెరాలు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లను అనుసంధానం చేసి వాటి పనితీరు పరిశీలించేందుకు డీహెచ్ఎమ్ఎస్ (డివైజ్ హెల్త్ మేనేజ్‌మెంట్ సిస్టం) అనే డ్యాష్ బోర్డును తయారు చేశామని తెలిపారు. దీనిని ప్రారంభించేందుకు రావాలని సీఎం చంద్రబాబును కోరగా ఆయన అంగీకరించారు. 'ప్రజలు, వివిధ సంస్థల భాగస్వామ్యంతో 10 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. వాటి నిర్వహణ, పర్యవేక్షణకు సురక్ష అనే సొసైటీని ఏర్పాటు చేస్తాం. క్రైమ్ డిటెక్షన్ 84 శాతంగా ఉంది. నేరం జరిగిన 36 గంటల్లో నిందితులను అదుపులోకి తీసుకుంటున్నాం. నగరంలోని 3300 మంది హిస్టరీషీటర్ల వివరాలు, వేలిముద్రలు, చిత్రాలు అన్ని డిజిటలైజ్ చేశాం. ముఖ గుర్తింపు విధానంలో నేరస్థుల వివరాలు అనుసంధానం ద్వారా... నవరాత్రులు, భవానీ దీక్షల సమయంలో ఆలయానికి వచ్చిన వారిని గుర్తించి అదుపులోకి తీసుకున్నాం. దొంగతనాలు 32.9 శాతం తగ్గించామని' వివరించారు.

చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరి

విద్యాధరపురం: ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి సుహాసిని తెలిపారు. గురువారం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనే వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎం, బూత్ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. జిల్లాలో 966 బూత్‌ల పరిధిలో 2,48,900 మంది చిన్నారులకు చుక్కలు వేయించే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. సీఎంవోహెచ్ అర్జునరావు, ఏఎంవోహెచ్ గోపాలకృష్ణ, ఎస్ఎంవో భవానీ పాల్గొన్నారు.

వదిలిస్తారా.. వదిలేస్తారా..!

ఈనాడు, అమరావతి

★ అక్రమార్కులపై మైనింగ్ శాఖ కొరడా
★ రూ.100 కోట్ల మేర నోటీసుల జారీ..

'**వి**జయవాడ రూరల్ మండలం, కొత్తూరు- తాడేపల్లి, వేమవరం, జి.కొండూరు పరిధిలో వైకాపా హయాంలో విచ్చలవిడిగా మట్టి తవ్వేశారు. లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వి.. రూ.వందల కోట్లు కొల్లగొట్టారు. సర్వే నంబర్ల వారీగా ఎవరెవరు ఎంత మట్టి అక్రమంగా తవ్వారనే లెక్కలు తేల్చి.. సదరు సంస్థలు, వ్యక్తులకు ఎన్టీఆర్ జిల్లా గనులు, భూగర్భ శాఖ ఆధ్వర్యంలో నోటీసులు జారీ చేస్తున్నారు. జరిమానాతో కలిపి రూ.100 కోట్లు చెల్లించాలని.. నోటీసులిచ్చిన విషయం వెలుగుచూసింది. సహ చట్టం ద్వారా వివరాలను కోరగా.. ఈ విషయం బయటపడింది.'

గుట్ట, కట్ట, పొలం దేన్నీ వదల్లేదు.. కొత్తూరు- తాడేపల్లి, వేమవరం, విజయవాడ రూరల్ పరిధిలో.. 10.48 లక్షల క్యూబిక్ మీటర్లలో మట్టిని తవ్వుకుపోయినట్లు గుర్తించారు. ఈ మట్టికి వాస్తవంగా చెల్లించాల్సింది.. రూ.10.89కోట్లు, జరిమానా రూ.46.96 కోట్లు కలిపి... రూ.57.85 కోట్లు చెల్లించాలని నోటీసులు జారీ చేశారు.

వైకాపా జమానాలో కొత్తూరు రెవెన్యూ పరిధిలో విచ్చలవిడిగా తవ్వేసిన తీరు..

ఈ ప్రదేశం ఇప్పుడు ఓ పెద్ద చెరువులా..

జి.కొండూరు పరిధిలోనూ భారీగానే.. ✪ వెలగలేరు పరిధిలోనూ.. 5.75 లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వేశారని గుర్తించి.. ఈ మట్టికి రూ.6.01 కోట్లు, జరిమానాగా రూ.25.90 కోట్లు చెల్లించాలని నోటీసులిచ్చారు. ✪ చల్లగుండ్ల అజయ్ రూ.7.04 కోట్లు, డి.దేవేంద్రరావు రూ.11.12 కోట్లు, బాషా రూ.1.70 కోట్లు, కొందరికి రూ.12.05 కోట్లు చెల్లించాలని తాఖీదులిచ్చారు. ✪ అత్యధికంగా చప్పిడి రవివర్మ, పావులూరి నాగేశ్వరరావు కలిపి రూ.30.99 కోట్లు, యు.గోపాలరావు రూ.3.44 కోట్లు, పి.మాధవరావు రూ.2.89 కోట్లు, పి.నాగేశ్వరరావు రూ.1.52 కోట్లు చెల్లించాలని నోటీసులిచ్చారు. మేఘా ఇంజినీరింగ్ సంస్థ కూడా అనుమతి తీసుకున్న దాని కంటే అదనంగా తవ్వినందుకు.. రూ.16.92 కోట్లు చెల్లించాలని తాఖీదులిచ్చిన విషయం వెలుగుచూసింది. ✪ కరీంఖాన్ - రూ.55.69 లక్షలు, పరికల శ్రీనివాసరావు - రూ.37.92, టి.నాగేశ్వరరావు రూ.36.62, కె.శేఖర్‌బాబు 30.54, బొడ్డు ప్రకాశరావు రూ.27.36, ఐఆర్‌పీ ఇన్‌ఫ్రా రూ.21.20 లక్షలు మేర చెల్లించాలని నోటీసులిచ్చారు.

పి.నైనవరం పరిధిలో.. విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామ రెవెన్యూ పరిధిలోనూ భారీగా మట్టిని తవ్వుకుపోయారు. 2.60 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వేసినందుకు డి.వెంకటేశ్వరరావు అనే వ్యక్తికి రూ.14.42కోట్లు చెల్లించాలంటూ నోటీసులు ఇచ్చారు.

సందేహాల వెల్లువ.. ఈ నోటీసులను ఏడాది కిందటి నుంచే జారీ చేయడం ఆరంభించారు. కానీ.. ఇప్పటివరకూ వీటిపై ఎలాంటి చర్యలు మాత్రం తీసుకోలేదు. సర్కారు ఖజానాకు రావాల్సిన ఈ డబ్బులను రికవరీ చేసే ఉద్దేశం అధికారులకు ఉందా? లేదా? అనే సందేహాలు వెల్లువెత్తుతున్నాయి.

ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం

ఎన్టీఆర్ కలెక్టరేట్: జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. మొత్తం 1,50,000 మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యంగా ఉండగా, ఇప్పటివరకు 14,236 మంది రైతుల నుంచి 1,02,781.560 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశారు. 24 గంటల్లోగా నగదు చెల్లిస్తున్నారు. ఇప్పటివరకు రూ.218.72 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సతీష్ తెలిపారు. మొత్తం 18.75 లక్షల గోనె సంచులు అవసరం కాగా, 31.96 లక్షల సంచులను అందుబాటులో ఉంచినట్టు వెల్లడించారు.

కాలనీ పేరు.. రైల్వే బొగ్గు లైను

విజయవాడలో రైల్వే బొగ్గు లైను కాలనీకి ఒక ప్రత్యేకత ఉంది. 1950 సంవత్సరానికి ముందు అన్ని బొగ్గు ఇంజిన్లు ఉండేవి. వాటికి ఇక్కడే బొగ్గు నింపడంతో దానికి రైల్వే బొగ్గు లైన్ కాలనీగా మారింది. విజయవాడ స్టేషన్‌కు కూత వేటు దూరంలోనే ఉంటుంది ఈ కాలనీ. బొగ్గును రైల్వే స్టేషన్‌కు లేదా లోకో షెడ్‌కు చేరవేసే ప్రత్యేకమైన రైలు మార్గం (లైన్) ఉండే ప్రాంతం కావడంతో ఆ ప్రాంతానికి బొగ్గు లైన్ అనే పేరు స్థిరపడిపోయింది. గతంలో లారీలు బొగ్గు లోడుతో బయట నుంచి వచ్చి ఇక్కడికి చేరుకుంటాయి. అనంతరం ఆ బొగ్గును ఇంజిన్‌లో లోడ్ చేసేవారు. ఇదే ప్రాంతంలో రైల్వే ఉద్యోగుల క్వార్టర్స్ ఆ ప్రాంతంలో ఉండడం వల్ల అది కాలనీగా మారింది. ప్రస్తుతం ఈ కాలనీలో రైల్వే ఉద్యోగులు నివసిస్తున్నారు.

- విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే

నిండు మనసుల త్యాగఫలం.. పీఎన్‌బీఎస్

విజయవాడలోని పండిట్ నెహ్రూ ఆర్టీసీ బస్టాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆసియాలోనే రెండో పెద్ద బస్టాండ్‌గా దీనికి పేరుంది. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కృషి, ఆలోచనలతో దాదాపు 22 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించారు. దీని వెనుక ఉన్న కథ మీకు తెలుసా.. ఒకప్పుడు ఈ ప్రాంతాన్ని భాస్కరరావుపేటగా పిలిచేవారు. సిటీకి మధ్యలో ఉండడంతో బస్టాండ్ నిర్మాణానికి అనువుగా ఉంటుందని ప్రభుత్వం భావించింది. ప్రత్యామ్నాయంగా ఇక్కడ నివాసం ఉంటున్న వారికి స్థలాలు ఇవ్వాలని ఆలోచనతో అప్పటి మేయర్ టి.వెంకటేశ్వరరావు సూచన మేరకు 1986లో భవానీపురం ఊర్మిళానగర్ రైతుల నుంచి ఎకరం రూ.95 వేలు చొప్పున 27 ఎకరాల పొలాన్ని కొనుగోలు చేశారు. ఆ ప్రాంతంలో ఐదు ప్రధాన రహదారులు, 42 అంతర్గత రహదారులకు రూపకల్పన చేశారు. భాస్కరరావుపేటలో సొంత స్థలాలు ఉన్న వారికి ఊర్మిళానగర్‌లో కేటాయించారు. అద్దెలకు ఉండే వారిని పాయకాపురం, రాజీవ్‌నగర్ తదితర ప్రాంతాలకు తరలించారు. ఒక్క ఊర్మిళానగర్‌లోనే 864 మందికి స్థలాలు ఇవ్వడం విశేషం. ఒక్కో కుటుంబానికి రూ.5,116 చొప్పున ఇచ్చారు. అనంతరం విజయవాడ బస్టాండ్ రూపకల్పన చేశారు.

– భవానీపురం, న్యూస్‌టుడే

మేలుకోరేలా.. మేలుకొనేలా..!

బాపులపాడు మండలం వీరవల్లికి చెందిన 'తానా' ఫౌండేషన్ కార్యదర్శి రాజా కసుకుర్తి.. ఉద్యాన మొక్కలు పెంచుతుంటారు. తన వ్యవసాయ క్షేత్రంలో పంటలకు పురుగుల మందు పిచికారీ చేసే సమయంలో అధికారులు, వైద్యులు చెప్పే సూచనలు, జాగ్రత్తలను తూచా తప్పకుండా పాటిస్తారు. అంతే కాదు.. తోటి రైతులు వారి పొలాల్లో తెగుళ్ల నివారణ కోసం రసాయన మందులు పిచికారీ చేసే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడంతో అనారోగ్యానికి గురవుతున్న సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఇటీవల రూ.50 లక్షలతో మండల పరిధిలోని వారికి అధునాతన పవర్ స్ప్రేయర్లు ఉచితంగా పంపిణీ చేశారు. వాటితో పాటు రక్షణగా ధరించేందుకు ప్రత్యేక దుస్తులు, చేతులకు గ్లౌజులు, ఎయిర్ ఫిల్టర్‌తో కూడిన మాస్కు, కళ్లను పూర్తిగా మూసి ఉంచేలా కళ్లజోడు, గొడుగు, టార్చిలైట్‌తో కూడిన కిట్లు అందజేస్తూ రైతు రక్షకుడిగా వ్యవహరిస్తున్నారు.

– హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే

వజ్రోత్సవం.. అనురాగ సౌరభం



పూర్వ విద్యార్థులు, ప్రముఖుల సమక్షంలో తపాలా బిళ్లను ఆవిష్కరిస్తున్న వెంకయ్యనాయుడు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం - న్యూస్‌టుడే, గుడివాడ: గుడివాడ అక్కినేని నాగేశ్వరరావు కళాశాల వజ్రోత్సవ వేడుకలు ఆద్యంతం ఆనందభరితంగా సాగాయి. మూడోరోజు గురువారం ముగింపు వేడుకలో పూర్వవిద్యార్థులు సందడి చేశారు. పలు సేవాకార్యక్రమాలు, కళాశాల అభివృద్ధికి వితరణలతో.. సమాజ శ్రేయస్సు కోరుతూ చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి.. దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు విచ్చేసి.. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల కలయికలు, గత స్మృతుల కలబోతలతో వేడుక కనుల పండువగా జరిగింది. 'మా తరగతి ఇదే.. ఈ బెంచీలోనే కూర్చున్నాం.. ఇక్కడే ప్రశంసలందుకున్నానని' ఒకప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.. గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభినందన సందేశం పంపించారు.

విజయపథం... తొలుత ప్రిన్సిపల్ డాక్టర్ కుమార్ కళాశాల విజయాలు.. కార్యక్రమాలను వివరించారు. ★ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు, తదితరులు శిలాఫలకాన్ని, వజ్రోత్సవ తపాలా స్టాంపును ఆవిష్కరించారు.

విజ్ఞాన పాఠం.. విజయ గీతం

రోజుకు పది గంటలు పాటలు విని పోటీ పరీక్షల్లో విజయం సాధించామని రాబోయే రోజుల్లో పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు చెప్పనున్నారు. ఇదేంటి.. సరిగానే విన్నామా...! అన్న సందేహం రాక తప్పదు. అవునండీ ఇది నిజమే.. రోజుకు 8 నుంచి 12 గంటలు కష్టపడి చదివాం అని చెప్పే రోజుల నుంచి పాటలు విన్నాం అనే రోజులొచ్చాయి. ఏఐ(కృత్రిమ మేధ) సాంకేతిక పరిజ్ఞానంతో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం కొన్ని ఆడియోలు, వీడియోలు వచ్చేశాయి. తెలుగు, ఆంగ్లంతో పాటు వివిధ సబ్జెక్టులకు సంబంధించి, జనరల్ నాలెడ్జ్ వంటి అంశాలు అభ్యర్థులకు అర్థం కావడానికి ఈ పద్ధతి పుట్టుకొచ్చింది. సంగీతానికి చలించని శరీరం ఉండదనే నానుడి ఇక్కడ వర్తించినట్లు అవుతోంది. ప్రస్తుతం ఇవి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు వరంగా మారాయి. వినే వాటి కన్నా చూసే అంశాలే మెదడులో నిక్షిప్తమై ఉంటాయని నిర్వాహకులు వీటిని రూపొందించారు. అలంకారాలు, వృత్తాలు, సంధులు, తదితరాలు ఇందులో ఉన్నాయి. ప్రస్తుతం ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్), ఏపీపీఎస్సీకి సిద్ధమవుతున్న లక్షల మంది అభ్యర్థులు వీటిని చూస్తూ, ఆలకిస్తున్నారు. ఇంటర్ నేషనల్ స్టోన్ బోర్డు యూనివర్శిటీ ఏఐ ఉపయోగంలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని ఇప్పటికే ప్రకటించింది.

– ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే

పసి మోములపై కర్కశ కత్తి

విజయవాడలో పిల్లల విక్రయ ముఠా అరెస్టు!

నెలలో ఐదుగురిని తెప్పించి.. ఇద్దరి విక్రయం

ఈనాడు, అమరావతి

ఉత్తరాది రాష్ట్రాల నుంచి పిల్లలను తెప్పించి.. విజయవాడ కేంద్రంగా విక్రయిస్తున్న పది మంది సభ్యుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. భవానీపురంలో పోలీసుల తనిఖీల్లో దారుణం వెలుగుచూసింది. ఆపై విజయవాడ, సత్తెనపల్లిలో బృందాలుగా ఏర్పడి దాడులు చేసి ఐదుగురు చిన్నారులను రక్షించారు. వీరిలో అప్పటికే ఇద్దరిని విక్రయించారు. నిందితులు గతంలో వివిధ కేసుల్లో అరెస్టయి జైలుకెళ్లారు. నెల కిందటే విడుదలైనా.. మళ్లీ పిల్లల విక్రయాలు ప్రారంభించారు. సీపీ రాజశేఖర్‌బాబు గురువారం వివరాలు వెల్లడించారు.

జైలుకెళ్లినా మారలేదంతే.. విజయవాడవాసి బలగం సరోజిని.. సులభంగా డబ్బు సంపాదించేందుకు సంతానం లేని వారికి పిల్లలను విక్రయించే మార్గాన్ని ఎంచుకుంది. విజయవాడ, పరిసరాల వారితో కలసి ముఠాగా ఏర్పడింది. దిల్లీ, ముంబయిలో పలువురితో సంబంధాలు పెట్టుకుని.. వాళ్లతో విజయవాడకు పిల్లలను తెప్పించి ఒక్కో బిడ్డను రూ.3-4 లక్షలకు విక్రయిస్తూ.. రూ.50 వేలు కమీషన్ తీసుకుంటుంది. మార్చిలో విజయవాడలో పిల్లలను విక్రయిస్తుండగా సరోజిని, ఫరీనా, కొందరిని అరెస్టు చేయగా జైలుకు వెళ్లొచ్చారు. సృష్టి ఫర్టిలిటీ కేసులో హైదరాబాద్ పోలీసులు సరోజిని, ఫరీనా, నందినిలను అరెస్టు చేశారు. సరోగసీ, ఎగ్ డోనార్స్‌తో మాట్లాడి వీరు డాక్టర్ నమ్రత వద్దకు తీసుకెళ్లేవారు. ఈ కేసులో జైలుకెళ్లి నెల కిందట విడుదలయ్యారు.

దిల్లీ, ముంబయి నుంచి రప్పిస్తూ..

జైలు నుంచి విడుదలయ్యాక సరోజిని... దిల్లీ, ముంబయి సరఫరాదారులతో సంబంధాలు నెరిపింది. ఒక్కొక్కరితో రూ.1-2 లక్షలకు మాట్లాడుకుంది. ఉత్తరాది రాష్ట్రాల్లో పిల్లలను పోషించలేని పేదల నుంచి తీసుకుని.. విజయవాడకు తెచ్చి సరోజినికి ఇస్తారు. ✦ నెల కిందట ముంబయివాసి కవిత.. తన సహాయకులు నూరి, సతీష్‌లతో ఓ శిశువును విజయవాడకు పంపింది. శిశువును తీసుకున్న సరోజిని.. బ్లెస్సీ ఇంట్లో ఉంచింది. పిల్లలు లేని కొత్తపేట ప్రాంత దంపతులకు రూ.3.70 లక్షలకు అమ్మింది. ✦ 15 రోజుల కిందట ముంబయి ముఠా ఓ శిశువును తెచ్చి సరోజినికివ్వగా.. సత్తెనపల్లిలో బాబావలి, నందిని ఇంట్లో ఉంచింది.✦ మూడు రోజుల కిందట ముంబయి నుంచి మరో శిశువు రాగా.. సరోజిని సత్తెనపల్లిలో ఉంచింది. ✦ బుధవారం వేకువన దిల్లీ నుంచి కిరణ్‌శర్మ, భారతిలు ఇద్దరు చిన్నారులను తీసుకుని విజయవాడ వచ్చారు. సరోజిని, బ్లెస్సీ, విజయలక్ష్మి వెళ్లి శిశువులను తీసుకుని.. బ్లెస్సీ ఇంట్లో ఉంచారు. వెంటనే ఓ శిశువును పాయకాపురం వుడా కాలనీ దంపతులకు రూ.3.50 లక్షలకు అమ్మారు.

పోలీసులు రక్షించిన చిన్నారులు

మెరుపుదాడితో వెలుగులోకి...

✦ ఇదే సమయంలో పోలీసులు బ్లెస్సీ ఇంటిపై దాడి చేశారు. అప్పటికే ఒక శిశువును విక్రయించగా.. మిగిలిన చిన్నారిని రక్షించారు. ఈముగ్గురిని అరెస్టు చేసి.. వీరిచ్చిన సమాచారంతో సత్తెనపల్లిలో వలి ఇంటిపై దాడి చేసి.. అక్కడి ఇద్దరు శిశువులను, అమ్మిన ఇద్దరు పిల్లలను రక్షించారు. మొత్తంగా ఐదుగురిని శిశు సంరక్షణ కేంద్రానికి తరలించారు.

మూడు కేసులు నమోదు...

సరోజిని, విజయలక్ష్మి, బ్లెస్సీ, నందిని, బాబావలి, మణి, ఫరీనా, వంశీ కిరణ్ కుమార్, యోహాన్, శ్రీనివాసరావులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిపై భవానీపురం, నున్న, కొత్తపేట ఠాణాల్లో.. బీఎన్ఎస్ 143, జువైనల్ చట్టం 81, 87 సెక్షన్ల కింద కేసులు పెట్టారు. సరోజినిపై నున్న, హైదరాబాద్‌లో కేసులున్నాయి. విజయలక్ష్మిపై మంగళగిరి, ఏలూరు, కోదాడ, జనగాం, సూర్యాపేటల్లో ఐదు కేసులు.. ఫరీనాపై నున్న, హైదరాబాద్‌లో ఒక్కో కేసు, నందినిపై హైదరాబాద్‌లో ఒక కేసు ఉంది.

అదుపులో కిరణ్‌శర్మ, భారతి

బుధవారం వేకువన ఇద్దరు చిన్నారులను తెచ్చిన కిరణ్‌శర్మ, భారతి.. నగరంలో ఓ హోటల్‌లో దిగారు. మధ్యాహ్నం డబ్బులు ఇస్తామనడంతో ఆగిపోయారు. ఇంతలో పోలీసులకు సరోజిని ముఠా దొరకడంతో.. వీరు పరారయ్యారు. రంగంలోకి దిగిన ప్రత్యేక బృందం దిల్లీ వెళ్లి.. వీరిని అదుపులోకి తీసుకొని విజయవాడకు తెస్తోంది.

(c) eenadu

25th Year ANNIVERSARY Celebrations
గ్రాండ్ మోడరన్ సూపర్ మార్కెట్ లో
గ్రాండ్ ఆఫర్లు
ప్రతి రూ.500/- కొనుగోలుపై
రూ.25/- నుండి రూ.5000/- విలువగల బహుమతులు ఉచితంగా పొందండి.
& ఇంకా మరెన్నో ఆఫర్లు
ఈ ఆఫర్ డిసెంబర్ 19 నుండి 22-2025 వరకు మాత్రమే
బెంజ్‌సర్కిల్, యం.జి.రోడ్, విజయవాడ-10. ఫోన్: 0866-2482626.

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లొకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కుల్లో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు.. www.ramojifilmcity.com** లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

భవానీ దీక్షల విరమణల రెండో విడత ఆదాయం రూ.3.21 కోట్లు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రి ఈనెల 11 నుంచి 15 వరకు శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన భవానీ దీక్షల విరమణ సందర్భంగా భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను గురువారం లెక్కించగా రూ.3,21,22,542 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఈవో శీనానాయక్ తెలిపారు. భక్తులు సమర్పించిన కానుకలతో పాటు 182 గ్రాముల బంగారం, 12.376 కిలోల వెండి వస్తువులను మొక్కుల రూపంలో చెల్లించారు. కానుకలతోపాటు విదేశీ కరెన్సీ 190 యూఎస్‌ఏ డాలర్లు, 5 ఆస్ట్రేలియన్ డాలర్లు, 25 కెనడా డాలర్లు, 5 సౌదీ రియాల్స్ వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. రెండ్రోజుల్లో రూ.4,49,13,187 ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. కానుకల లెక్కింపును దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, సభ్యులు పద్మావతి ఠాకూర్, సరిత పర్యవేక్షించారు.

గుణదల సీఐ, సబ్ రిజిస్ట్రార్‌లపై కేసు నమోదు

స్థలం తనఖా వ్యవహారంలో కోర్టు ఆదేశాలు అమలు

మధురానగర్, న్యూస్‌టుడే: ఒక యువతికి చెందిన స్థలాన్ని ఆమెకు తెలియకుండా తనఖా పెట్టిన కేసులో న్యాయస్థానం ఆదేశాల మేరకు గుణదల సీఐ, గుణదల సబ్ రిజిస్ట్రార్‌తోపాటు ఏలూరుకు చెందిన శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, మరికొందరిపై గుణదల పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేశారు. గంగిరెడ్డుల దిబ్బకు చెందిన శీలం లాలిత్యకు గుణదల విజయ మేరీ స్కూలు సమీపంలో కొంత స్థలం ఉంది. ఈ స్థలాన్ని లాలిత్య భర్త రాజు, ఛాయాదేవి తదితరులు ఆమెకు తెలియకుండా ఏలూరుకు చెందిన శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో రూ.50 లక్షలకు తనఖా పెట్టారు. ఆ తరువాత మరో వ్యక్తి పేర రిజిస్టర్ చేశారు. దీనిపై లాలిత్య న్యాయస్థానంలో కేసు వేశారు. విచారణ అనంతరం దీనిపై గుణదల సబ్ రిజిస్ట్రార్, సీఐ, శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌తోపాటు లాలిత్య భర్త రాజు, ఛాయాదేవి, నల్లి శేషుకుమార్, పెద్ద సుబ్బారావు తుల్లిమిల్లి, సురేష్‌కుమార్ తుల్లిమిల్లి, ఏడుకొండలు కూరాకుల, శోభన్‌బాబు మన్మధలపై కేసు నమోదు చేయాలని 1వ అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలతో గుణదల పోలీసులు కేసు నమోదు చేశారు.

అనిల్ చోఖ్రా, వెంకటేశ్ నాయుడు పిటిషన్లపై ముగిసిన వాదనలు

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో నిందితుడు రోనక్ కుమార్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. సిట్ అధికారులకు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేసేందుకు తదుపరి విచారణను ఈ నెల 23కి వాయిదా వేసింది. తమకు జైలులో వసతులు కల్పించాలని కోరుతూ అనిల్ చోఖ్రా, వెంకటేశ్ నాయుడు పిటిషన్లపై కోర్టు విచారణ జరిపింది. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం.. తీర్పును రిజర్వ్ చేసింది. ఈనెల 20న ఉత్తర్వులిస్తామని తెలిపింది.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఆఫీస్ చిరునామా: 29-37-141, 2వ ఫ్లోర్, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002
(రూల్ 8(3) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
[illegible]
ప్రదేశం : విజయవాడ
తేది : 17-12-2025
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మధుర స్మృతుల నిలయం.. ఏఎన్నార్ కళాశాల

ఈనాడు డిజిటల్ - మచిలీపట్నం, న్యూస్‌టుడే - గుడివాడ

'మధుర స్మృతులకు నిలయం అక్కినేని నాగేశ్వరరావు కళాశాల' అని పూర్వ విద్యార్థులు నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఇక్కడ చేరకు ముందు వరకు చదువులో వెనుకపడి సాధారణ విద్యార్థులుగా ఉండేవారమని, అప్పటి అధ్యాపకుల ప్రత్యేక చొరవతో మెరుగై ఉన్నత స్థానాలకు చేరుకున్నామని గుర్తుచేసుకున్నారు. వజ్రోత్సవాల సందర్భంగా గురువారం నిర్వహించిన వేడుకలో కళాశాలతో తమ అనుబంధాన్ని నెమరువేసుకున్నారు.

వజ్రోత్సవాల పైలాన్‌ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ కొల్లి శ్రీనివాసరావు

- నాగేశ్వరరావు విలువల గురించి ఎక్కువ మాట్లాడేవారు. నేటి సమాజానికి ఆయన స్ఫూర్తిదాయకం. కళాశాలలో విలువలతో కూడిన విద్యను నేర్పుతూ మరింత ముందుకు తీసుకెళ్లాలి. **- ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్**
- నేను పదో తరగతి మొదట ఫెయిల్. ఈ కళాశాలలో చేరకు ముందు వెనుక పడిన విద్యార్థిని. ఇక్కడి అధ్యాపకుల కృషితో ఫస్ట్ క్లాస్ స్టూడెంట్‌గా ప్రశంసలు అందుకున్నా. ఈ స్ఫూర్తితోనే ప్రొఫెసర్ అయ్యా.. నోబెల్ బహుమతి వరకు వెళ్లా. కాలేయ సంబంధిత వ్యాధి హెపటైటిస్-సి వైరస్‌కు వ్యాక్సిన్ తయారు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. వచ్చే 3ఏళ్లలో దాన్ని సాధిస్తాం. ఇలా సైన్స్‌లో ప్రావీణ్యం సాధించడానికి ఈ కళాశాలే ముఖ్య కారణం. **- పూర్వ విద్యార్థి ప్రొఫెసర్ గుంటక రామిరెడ్డి**
- ఈ వేడుక చూస్తుంటే నాన్న సినిమా మూగమనుషులులోని పాటలో 'పోయినోళ్లందరు మంచోళ్లు.. ఉన్నోళ్లు పోయినోళ్ల తీపి గుర్తులు' అని చెప్పాలనిపించింది. నాగేశ్వరరావు తీపి గుర్తులు ఈ కళాశాల. వృత్తి విద్య కోర్సులతోనే దేశం త్వరగా అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయాలి. **- అక్కినేని వెంకట్**
- ఎంజాయ్ చేస్తూ చదువుకుంటున్నట్లే చేసే పనిలోనూ ఆనందాన్ని వెతుక్కోవాలి. ఒంటరిగా సాధించిన విజయం కంటే నలుగురితో కలిసి సాగించిన ప్రయాణం అద్భుతం. విజయాలు వాటంతట అవే వస్తాయి. కళాశాల వజ్రోత్సవాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో పాటు ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిదాయక అనుభవాలు తెలపడం ఆనందదాయకం. **- ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**
- అనుకున్న లక్ష్యం కోసం అర్ధాకలితో పోరాడి అక్కినేని నాగేశ్వరరావు ఎన్నో విజయాలు సాధించారు. అందుకు ఈ కళాశాలే ఉదాహరణ. **- ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా**
- స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు ప్రవేశపెట్టడం శుభపరిణామం. దీనికి పూర్వ విద్యార్థుల సహకారం కావాలి. **- రావి వెంకటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్**
- అక్కినేని నాగేశ్వరరావు గుర్తుగా పలు కార్యక్రమాలు చేసుకోవడం మా అదృష్టం. **- అక్కినేని ఫౌండేషన్ ఛైర్మన్ తోటకూర ప్రసాద్**

పోలీసు కస్టడీకి వంశీ అనుచరులు

తొలి రోజు సాగని విచారణ

ఈనాడు - అమరావతి: సత్యవర్ధన్‌పై దాడి, అపహరణ కేసులో వల్లభనేని వంశీ అనుచరులు నలుగురిని పటమట పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు రెండు రోజుల కస్టడీలో భాగంగా గన్నవరం కారాగారంలో ఉన్న తేలప్రోలు రాము, నెల్లూరు జైలులో ఉన్న కొమ్మా కోట్లు, వజ్రకుమార్, యర్రంశెట్టి రామాంజనేయులను కస్టడీకి తీసుకున్నారు. నెల్లూరు కేంద్ర కారాగారం నుంచి ముగ్గురు నిందితులు రావడం ఆలస్యమైంది. వారికి వైద్య పరీక్షలు నిర్వహించి పటమట స్టేషన్‌కు తెచ్చేసరికి గురువారం సాయంత్రం అయింది. దీంతో తొలి రోజు విచారణ సాగలేదు. నిందితులను సాయంత్రం విజయవాడ కారాగారంలో అప్పగించారు. తిరిగి శుక్రవారం ఉదయం కస్టడీకి తీసుకోనున్నారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ...
SBI భారతీయ స్టేట్ బ్యాంక్
యస్ఎంఇ పటమట బ్రాంచి (00578), ఆటోనగర్ బస్ స్టాప్ దగ్గర, ఆటో నగర్, విజయవాడ-520 007, ఎన్టీఆర్ జిల్లా.
డిమాండ్ నోటీసు
[illegible]
తేది : 18-12-2025
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అప్పులు తీర్చలేక ఆత్మహత్య

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట పట్టణంలోని కోదాడ రోడ్డులో గల డాలర్స్ కాలనీకి చెందిన మహ్మద్ ఇబ్రహీం (30) బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం... డాలర్స్ కాలనీలోని ఒక అపార్ట్‌మెంట్‌లో భార్య, పాప, తల్లిదండ్రులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆయన హైదరాబాద్‌లో ఒక ప్రైవేట్ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్ పని చేస్తున్నారు. బుధవారం రాత్రి జగ్గయ్యపేట వచ్చిన ఇబ్రహీం ఇంటికి వెళ్లకుండా రాత్రి 8 గంటల సమయంలో తల్లిదండ్రులు నివాసం ఉండే అపార్ట్‌మెంట్ సమీపంలోని ఖాళీ స్థలంలో చాకుతో గొంతు కోసుకున్నాడు. అదే సమయంలో కొందరు బాలురు రక్తపు మడుగులో ఉన్న ఆయన్ను చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వారొచ్చి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి చిల్లకల్లు ఎస్సై సూర్యశ్రీనివాస్ విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆన్‌లైన్‌లో క్రికెట్, బెట్టింగ్‌లకు అలవాటు పడి అధికంగా అప్పులు చేశారు. అవి తీర్చలేక చాకుతో గొంతు కోసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. మృతుడి బ్యాగ్‌లో చాకు, సూసైడ్ నోట్ లభించాయి. ఆయన భార్య యాసెన్ సూసైడ్ నోట్‌లోని చేతిరాతను గుర్తించి నిర్ధారించారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహ్మద్ ఇబ్రహీం (పాత చిత్రం)

ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ హత్య కేసులో ఐదుగురికి జైలు

నిందితులంతా కుటుంబ సభ్యులే

కృష్ణలంక, న్యూస్‌టుడే: విజయవాడ నగరంలో సంచలనం సృష్టించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ హత్య కేసుకు సంబంధించి మృతుడి కుటుంబ సభ్యులు ఐదుగురికి న్యాయస్థానం కఠిన కారాగార శిక్ష విధిస్తూ గురువారం తీర్పునిచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ మహమ్మద్ ఆయూబ్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ కుటుంబంతో లబ్బీపేట పోలీస్ క్వార్టర్స్‌లో నివాసం ఉండేవారు. 2016 డిసెంబరు 19వ తేదీన గిరిపురంలో ఉంటున్న బంధువుల ఇంట్లో దిన కార్యక్రమానికి ఆయూబ్.. కుటుంబ సభ్యులతో వెళ్లగా భోజనాల విషయంలో కొడుకులకు, తమ్ముళ్లకు మధ్య గొడవ జరిగింది. ఆయూబ్‌కు, కుటుంబ సభ్యులకు మధ్య గతం నుంచి ఆస్తి గొడవలు ఉండడంతో ఇంటికొచ్చిన తరువాత భార్య, కూతుళ్లు, కొడుకులతో అతడికి వివాదం జరిగింది. గొడవ పెద్దదైన క్రమంలో పెద్ద కూతురు నీలోఫర్ సుల్తానా బ్యాట్‌తో తండ్రి తలపై గట్టిగా కొట్టడంతో రక్తస్రావమై ఘటనా స్థలంలో ఆయూబ్ మృతి చెందారు. హత్య విషయాన్ని బయటకు రానీయకుండా రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాలని కుటుంబ సభ్యులు నిర్ణయానికి వచ్చి అతడి శవాన్ని కారులో ఎక్కించి జి.కొండూరు మండలం వెలగలేరు పరిసరాల్లో పడేశారు. దీనికితోడు మృతుడి శవానికి సమీపంలో ద్విచక్ర వాహనాన్ని పడేసి వారంతా ఇంటికి చేరుకున్నారు. 21వ తేదీన మృతుడి పెద్ద కుమారుడు షేక్ సద్దాం హుస్సేన్. . తన తండ్రి జికొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లుగా అక్కడి పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. జి.కొండూరు పోలీసులు ప్రమాదంపై కేసు నమోదు చేసి విచారిస్తున్న క్రమంలో ఆయూబ్ తండ్రి ఇచ్చిన సమాచారం మేరకు మృతుడి ఇంటి పరిసరాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. అనంతరం కుటుంబ సభ్యులే అతడిని హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించినట్లుగా నిర్ధారించి హత్య కేసుగా మార్చి కృష్ణలంక పీఎస్‌కు బదిలీ చేశారు. అప్పటి కృష్ణలంక సీఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించి కుటుంబ సభ్యులే అతడిని హత్య చేసినట్టు నిర్ధారించారు. ఏ1గా షేక్ నీలోఫర్ సుల్తానా, ఏ2గా షేక్ సద్దాం హుస్సేన్, ఏ3గా షేక్ ఇమ్రాన్ హుస్సేన్, ఏ4గా షేక్ జకీరున్నీసా, ఏ5గా షేక్ నజియా సుల్తానాలను 2017 ఏప్రిల్ 13వ తేదీన పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపర్చారు. విచారణలో నేరం రుజువైనందున ఏ1, ఏ2, ఏ3లకు ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా, ఏ4కు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి బి.అబ్రహం తీర్పునిచ్చారు.

మావోల కస్టడీ పిటిషన్‌పై జిల్లా కోర్టులో అప్పీలు చేసుకోండి

ఈనాడు - అమరావతి

తాము అరెస్టు చేసిన నలుగురు మావోయిస్టులను కస్టడీలోకి తీసుకుని నగరంలోనే విచారించేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ పటమట పోలీసులు గురువారం ఎంఎస్‌జే కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మావోయిస్టులను నెల్లూరు కారాగారంలో మూడు రోజుల పాటు విచారించేందుకు నాలుగో ఏసీజేఎం కోర్టు ఇచ్చిన తీర్పుపై పోలీసులు గురువారం ఎంఎస్‌జే కోర్టులో అప్పీలు చేశారు. మావోలను నెల్లూరులో కాకుండా విజయవాడకు తీసుకొచ్చి.. ఇక్కడే విచారించేలా అనుమతి ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన న్యాయాధికారి.. మచిలీపట్నంలోని జిల్లా కోర్టులో దాఖలు చేసుకోవాలని సూచించారు. ఈ పిటిషన్ తిరిగి శుక్రవారం బందరులోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టులో అప్పీలు చేయనున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -123 రిటైల్ ధర 150 చికెన్ విత్ స్కిన్ - 218, చికెన్ స్కిన్‌లెస్ - 248.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ [illegible]

ఆశ చూపించి.. అందినంత దోచుకుని..

గంపలగూడెం, విస్సన్నపేట, న్యూస్‌టుడే : విస్సన్నపేట లైఫ్ ఈజ్ బ్యూటీపుల్ సంస్థ నిర్వాహకులు పేదలకు మాయమాటలు చెప్పి రెండేళ్లలో భారీగా లూటీ చేశారు. 2023 మార్చిలో ఎల్‌బీఎఫ్‌ను స్థాపించిన నందూరు దుర్గాప్రసాద్, భార్య శివాని అధిక వడ్డీ ఆశ చూపి డిపాజిటర్ల నుంచి అందినంత దోచేశారు. సంస్థలో 20 నెలల్లో వివిధ జిల్లాల నుంచి సభ్యులుగా చేరిన వారి నుంచి పెట్టుబడులు పెరగడం ఆ మేరకు తిరిగి వారికి చెల్లించేందుకు తగిన సొమ్ము లేకపోవడంతో బోర్డు తిప్పేసేందుకు నిర్ణయించుకున్నట్లు సమాచారం. ముందస్తు ప్రణాళికతో డిపాజిటర్ల సొమ్ము దారి మళ్లించి గుట్టుచప్పుడు కాకుండా ఆస్తులు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది.

కొన్ని పత్రాలు వెలుగులోకి.. ఒక వైపు శివాని కోసం విస్సన్నపేట పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టిన ఆమె ఆచూకీ లభ్యం కాలేదు. మరో వైపు మద్దులపర్వకు చెందిన ఆమె తల్లిదండ్రులను ప్రతిరోజు విస్సన్నపేట పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి విచారిస్తున్నారు. దీనిపై ఆయన నుంచి సరైన సమాచారం రావడం లేదని పోలీసులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం కూడా వివిధ ప్రాంతాలకు చెందిన ఎల్‌బీఎఫ్ సంస్థ బాధితులు విస్సన్నపేట స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. ఇప్పటికే పదుల సంఖ్యలో తమకు న్యాయం చేయాలని ఠాణా బాట పట్టారు. విజయవాడకు చెందిన ఎల్.బీ. అరవింద రూ.3 లక్షలు, రేపూడికి చెందిన బి.వెంకట నర్సయ్య రూ.50 వేలు, బి.వెంకటకృష్ణ రూ.7.50 లక్షలు, ఏలూరుకు చెందిన ఎం.రాజు రూ.5 లక్షలు, విజయనగరానికి చెందిన డి.సత్యగోవిందమ్మ రూ.లక్ష, ఆగిరిపల్లికి చెందిన బి.ఎస్.రవళి రూ.లక్ష వరకు 2023 ఆగస్టు నుంచి 2024 డిసెంబరు మధ్య ఎల్‌బీఎఫ్‌లో డిపాజిట్ చేసినట్లు కొన్ని పత్రాలు వెలుగులోకి వచ్చాయి. ఈ క్రమంలో సంస్థలో మేనేజర్లుగా పని చేసిన వారిని పోలీసులు పిలిచి విచారిస్తున్నారు. దీనిపై ఇప్పటికే 20 మందికిపైగా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఇందులో కొందరు పోలీసులు కూడా బాధితులుగా ఉన్నట్లు సమాచారం.

91.9 FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఆఫీస్ చిరునామా: 29-37-141, 2వ ఫ్లోర్, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002
(రూల్ 8(3) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
[illegible]
ప్రదేశం : పొన్నవరం
తేది : 17-12-2025
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

FOR SALE

Established &Running International Brand GYM 8000Sqft, Fully Operational Invest 2Cr, Serious Investors only ✆ 99854 26699

REAL ESTATE

PLOT FOR SALE

చతుర్భుజ ప్రాపర్టీస్ గేటెడ్ కమ్యూనిటీలో CRDA అప్రూవ్ ఓపెన్ Plots కంచికచర్ల, పామర్రు, పరిటాల, పెనమలూరులో కలవు. ✆ 99481 10645.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

3999/- 6999/- చ.గ. గన్నవరం మల్లవల్లి 1400 ఎకరాల ఇండస్ట్రియల్ హబ్ దగ్గర Kతాడేపల్లి, జి.కొండూరు ఆగిరిపల్లిలలో EMI కలదు. ✆ 83749 36634

COMMERCIAL SPACE FOR SALE

HYD శంషాబాద్‌లో నెలకు 30,000/- అద్దె వచ్చే కమర్షియల్ స్పేస్ 36 లక్షలకే (EMI కలదు). ✆ 99124 04355, 80086 20685.

TO LET

COMMERCIAL

విజయవాడ రైల్వేస్టేషన్- అద్దెకు టిఫిన్ సెంటర్ స్థలం- 4,500 sq.ft ప్రధాన వాణిజ్య స్థలం. 24 గంటల అనుమతి, రోజువారీ సందర్శకుల సంఖ్య 1,00,000, అధిక దృశ్యమానత & డిమాండ్. M: 90758 91045

JOBS

Wanted Accounts Executive to work a reputed company at Vijayawada. Mini. 2 to 3 year experience in tally. Cont: 91333 99257.

BMR Arnika Silver Jewellery M.G.Road, Vij. wanted for Manager & Cashier &Sales Executives Preference Experience Persons ✆ 80085 26933, 98488 28638

గుడివాడలో ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ టీం లీడర్స్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. సెల్: 63057 89434.

విజయవాడ కానూరులోని Lift Manufacturing కంపెనీ నందు పనిచేయుటకు Male Helpers కావలెను. 95539 12123.

ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి Exp గల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ A:25-30Y, S :18-25K, Q: డిగ్రీ, లేడీ టెలికాలర్ కావలెను. ✆ 99495 58181, 81215 58181

కానూరు ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ నందు లేడీ కంప్యూటర్ ఆపరేటర్, మేనేజర్-1, ఆఫీస్ సూపర్‌వైజర్స్-2, గ్యారేజ్ సూపర్‌వైజర్- 1, మెకానిక్స్- 2, బొలేరో డ్రైవర్ కావలెను. హిందీ వచ్చిన వారికి ప్రాధాన్యత ✆ 86889 08675, 91542 97951

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరువూరు

• తిరువూరు • మైలవరం

20న పాఠశాల సముదాయ సమావేశాలు

గంపలగూడెం, న్యూస్‌టుడే : తిరువూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు శనివారం పాఠశాల సముదాయ సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు విద్యా శాఖ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు జారీ అయినట్లు ఏ.కొండూరు ఎంఈవో- 2 ఈ.శేషరావు గురువారం తెలిపారు. తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు, విస్సన్నపేట మండలాల పరిధిలో మొత్తం 12 క్లస్టర్లలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తారు. ఇందులో ఇటీవల జరిగిన ఎస్ఏ- 1 పరీక్షల ఫలితాలు, వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక, టీఎల్ఎంపై సమీక్ష నమూనా పాఠాలు బోధిస్తారు.

మామిడి కాయల తరలింపు

విస్సన్నపేట: మండల కేంద్రంలో గురువారం మేలు రకమైన తోతాపురి మామిడి కాయలు టన్ను రూ.70,000లు ధర పలికాయి. ముంబయి వాసి మార్కెట్‌కి 10 టన్నుల లారీ ద్వారా ఎగుమతి చేసినట్లు మామిడి వ్యాపారి రాయల కిట్టు తెలిపారు.

సందడిగా సెమీ క్రిస్మస్ వేడుక

జి.కొండూరు, న్యూస్‌టుడే : స్థానిక సామాజిక భవనంలో క్రైస్తవ ఆరాధన సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఇందులో అధిక మంది విశ్వాసులు పాల్గొని క్రైస్తవ గీతాలను ఆలపిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం నిర్వాహకులు కేకు కోసి పంచి పెట్టారు. పాస్టర్ డా.ప్రభుకుమార్, సంఘస్తులు పాల్గొన్నారు.

గీతాలాపన చేస్తున్న చిన్నారులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

- కొండపల్లి పురపాలికలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ వెంకటరత్నం స్పందించారు. ఆయా ప్రాంతాలను పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు. వీధుల్లో చెత్త బండ్లు వెళ్లాలని, డ్రెయిన్లను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. **- న్యూస్‌టుడే, కొండపల్లి**
- రెడ్డిగూడెం పంచాయతీ 2వ వార్డులోని డ్రెయినేజీలో పూడిక పేరుకుందని స్థానికులు 'ఈనాడు' మేమున్నాం... మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారులకు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఎస్.రామారావు స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పూడిక తీయించారు. **- న్యూస్‌టుడే, రెడ్డిగూడెం**
- నరసాపురం ఉప్పర బజారులో చెత్త పేరుకుందని స్థానికులు మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా సమస్యను పంచాయతీ అధికారులకు తెలిపారు. గ్రామ కార్యదర్శి జి.స్వాతి స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి శుభ్రం చేయించారు. **- న్యూస్‌టుడే, విస్సన్నపేట**
- తిరువూరు 18వ వార్డులోని డ్రెయిన్లలో మట్టి, పిచ్చిమొక్కలు పెరిగాయని స్థానికుడు సాయి భాస్కరరావు సమస్యను అధికారులకు తెలిపారు. శానిటరీ అధికారి స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు. **- న్యూస్‌టుడే, తిరువూరు టౌన్**

గంపలగూడెంలో ప్రజాదర్బార్ నేడు

గంపలగూడెం, న్యూస్‌టుడే : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి.సరస్వతి గురువారం తెలిపారు. మండల పరిధిలోని ప్రజలు ఇందులో దరఖాస్తులు అందజేయవచ్చన్నారు. అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని ఆమె కోరారు.

22న సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ

గంపలగూడెం, న్యూస్‌టుడే : భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమం తిరువూరులో ఈ నెల 22న నిర్వహిస్తున్నట్లు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కే.నాగుల్‌మీరా గురువారం తెలిపారు. ఇందులో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన చెప్పారు.

చుక్కలు వేద్దాం.. మహమ్మారిని తరిమేద్దాం

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే

పోలియో మహమ్మారి చిన్నారుల దరి చేరకుండా ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు వైద్యారోగ్య శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 21న జాతీయ రోగ నిరోధక దినోత్సవం(ఎన్ఐడీ) నిర్వహించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ రోజు వైద్య శాఖ మార్గదర్శకాల మేరకు ఐదేళ్ల లోపు చిన్నారులకు చుక్కలు వేయనున్నారు. దీనికి ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు ఒక రోజు శిక్షణ ఇవ్వనున్నారు. తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు, విస్సన్నపేట మండలాల్లో ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి 116 కేంద్రాలు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో 16,291 మంది చిన్నారులకు చుక్కలు వేసేందుకు 656 మంది సిబ్బందిని నియమించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఐదేళ్లలోపు చిన్నారులు

అధికారులకు ప్రోత్సాహకాలు

భారతదేశం 14 ఏళ్లుగా పోలియో రహితంగా ఉంది. 2011లో దేశంలో చివరి కేసు నమోదైంది. పోలియో రహిత స్థితిని దేశంలో కొనసాగించేందుకు భారత ప్రభుత్వం ఈ ఏడాది మరోసారి అయిదేళ్ల లోపు చిన్నారులకు చుక్కలు వేయాలని నిర్ణయించింది. ఇందుకు శని, ఆదివారం గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో టీకాలపై వివిధ మాధ్యమాలు, వనరుల ద్వారా ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ఇమ్యునైజేషన్ అధికారి తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు అవగాహన ప్రదర్శనలు నిర్వహించాలి. కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే డీఐవో, ఎస్ఈఐఓలకు నివేదించాలి. ఇందులో పాల్గొన్న సిబ్బంది, అధికారులకు ప్రోత్సాహకాలు ఉంటాయి.

అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. 0-5 ఏళ్ల చిన్నారులకు చుక్కలు వేయాల్సి ఉంది. తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా తమ పిల్లలను కేంద్రాలకు తీసుకొచ్చి పోలియో మందు వేయించాలి. చుక్కలు వేయడంపై సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నాం. **- ఎ.కనకదుర్గా భవాని, చౌటపల్లి పీహెచ్‌సీ వైద్యురాలు**

దివ్యాంగ విద్యార్థుల మధ్య జన్మదిన వేడుక

జి.కొండూరు, న్యూస్‌టుడే : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న భవిత కేంద్రంలోని దివ్యాంగ విద్యార్థుల నడుమ మాజీ ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు జన్మదిన వేడుక గురువారం చేసుకున్నారు. విద్యార్థులకు కేకు, మిఠాయిలు పంచిపెట్టారు. వీరికి స్టిమ్యులేటర్ అవసరమని సిబ్బంది కోరగా వారంలో ఏర్పాటు చేస్తానన్నారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

ఇబ్రహీంపట్నం (గ్రామీణం), న్యూస్‌టుడే : ప్రస్తుత జీవన విధానంలో మహిళలు ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని శాంతివన్ ఫౌండేషన్ అధ్యక్షుడు లంకె జనార్దన్ తెలిపారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా గురువారం శాంతివన్ యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూలపాడులోని మహిళలకు ప్రత్యేకంగా ధ్యాన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మగువలు యోగా నేర్చుకోవడం ద్వారా కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు.

పోటీ పడ్డారు.. బహుమతులు సాధించారు

మైలవరం, న్యూస్‌టుడే : క్విజ్‌లో పోటీ పడిన పలువురు విద్యార్థులు పతకాలు సాధించారు. ప్రతిభ చాటి ప్రశంసా పత్రాలు పొందారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా గురువారం స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాలలోని విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయి. ఇందులో కె.ఉదయ్ కుమార్, ఎన్.జయరాంనందు(7వ తరగతి), ఎం.లావణ్య(8వ తరగతి) విద్యార్థులు వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు. వీరికి పాఠశాల కరస్పాండెంటు వి.మల్లిగార్జునన్, ప్రిన్సిపల్ ఆర్.మధు, ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు.

మైలవరం : విజేతలతో మల్లిగార్జునన్, ఉపాధ్యాయులు

విస్సన్నపేట : గెలుపొందిన వారితో నరసింహారావు, సరోజ కుమారి తదితరులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజన శక్తులను వెలికితీయడానికి 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలు తోడ్పడతాయని స్థానిక లిటిల్ స్టార్ స్కూల్ కరస్పాండెంటు వైవీ నరసింహారావు అన్నారు. ఈ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో జి.కార్తీక్, పీవీఎన్ మణికంఠ, డి.ప్రభుకుమార్(9వ తరగతి) విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంటు వైవీ నరసింహారావు, ప్రిన్సిపల్ కె.సరోజ కుమారి విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.

గ్రామాన్ని విభజించి ప్రత్యేక పంచాయతీగా ప్రకటించండి

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : ఎ.కొండూరు మండలం రేపూడి గ్రామ పంచాయతీ విభజన కోరుతూ పాత రేపూడిలో గ్రామస్థులు చేపట్టిన నిరసన దీక్ష గురువారం కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో మేరకు రేపూడి నుంచి పాత రేపూడి గ్రామాన్ని విభజించి ప్రత్యేక పంచాయతీగా ప్రకటించాలని నినాదాలు చేశారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సత్వరమే విభజన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నెస్పీ డీసీ ఛైర్మన్ కటారి కోటేశ్వరరావు, నాయకులు కృష్ణకుమారి, ఎం.ఏలియాబాబు, బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన దీక్షలో పాల్గొన్న గ్రామస్థులు

తిరువూరులో యూటీఎఫ్ జిల్లా మహాసభ

విస్సన్నపేట, న్యూస్‌టుడే : తిరువూరులో ఈ నెల 21న జరగనున్న నాలుగో జిల్లా మహాసభను విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బీసీహెచ్‌వీ సూర్యనారాయణ కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద దీనికి సంబంధించిన కరపత్రాలను ఎంఈవోలు కె.శంకర్రావు, ఈ.సుధాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్.చంటిబాబు, ఏ.మురళీకృష్ణ, సంఘ నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న శంకర్రావు, సుధాకర్ తదితరులు

కాల్వలకు నీరు విడుదల

గంపలగూడెం, న్యూస్‌టుడే : ఎన్నెస్పీ రెండో జోన్‌లోని మధిర బ్రాంచి కెనాల్‌కు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కప్పలబంధం నియంత్రిక 72వ కి.మీ నుంచి గురువారం 1190 క్యూసెక్కుల సాగర్ జలాలు విడుదలైనట్లు ఏఈ మహేష్ బాబు తెలిపారు. గంపలగూడెం మండల సరిహద్దులోని 23వ కి.మీ వద్దకు 587 క్యూసెక్కులు చేరాయని, అక్కడ నుంచి దిగువన మేజర్ల వారీగా గంపలగూడెం 30, ఊటుకూరు-1కి 80, పెదకొమిర 30, మధిర 60, నిదానపురం 70 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

తిరువూరు, ఎ.కొండూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే : మాస శివరాత్రి సందర్భంగా గురువారం తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు మండలాల్లోని శివాలయాల్లో అర్చకులు శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

గంపలగూడెం, తిరువూరు, ఎ.కొండూరు, న్యూస్‌టుడే : ధనుర్మాసం సందర్భంగా పాత తిరువూరులో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటాచలస్వామి గుడిలో గురువారం అర్చకుడు డీవీ.కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో గోదా రంగనాయక స్వామి విగ్రహాలకు లక్ష తులసీ దళార్చన నిర్వహించారు. గంపలగూడెం, తిరువూరు, ఎ.కొండూరు మండలాల్లోని వైష్ణవాలయాల్లో గోదాదేవికి విశేష పూజలు, తిరుప్పావై పాశురాలు పఠించారు.

తిరువూరు ఆలయంలో లక్ష తులసీ దళార్చన

భక్తిశ్రద్ధలతో ఇరుముడుల కార్యక్రమం

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : రాఘవాపురంలో అయ్యప్ప స్వామి దీక్షాపరుల ఇరుముడులు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. భక్తులకు అన్నసమారాధన చేపట్టారు.

శబరిమల బయలుదేరిన అయ్యప్ప స్వాములు

సమావేశాలు జయప్రదం చేయాలని పిలుపు

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే: సీఐటీయూ ఆధ్వర్యంలో విశాఖలో నిర్వహించే అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ తిరువూరులో సీపీయం నాయకుల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. సీపీయం మండల కార్యదర్శి బి.వేంకటేశ్వరావు, ఇశ్రాయేలు, రమేష్, బాబు, గురవయ్య, ఆనందరావు, జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో సీఐటీయూ నాయకుల ప్రదర్శన

హద్దులు లేని వేగం.. ప్రమాదాలు అధికం

కొండపల్లి, ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే

అతి వేగంతో జరుగుతున్న ప్రమాదాలను నివారించాలన్న పోలీసుల ఆలోచన కొందరి దుర ఆలోచనతో మరికొన్ని ప్రమాదాలు జరిగేటట్లుగా చేస్తోంది. విజయవాడ- హైదరాబాద్(65) జాతీయ రహదారి గొల్లపూడి నుంచి కంచికచర్ల వరకూ కొంత కాలంగా ప్రమాదాలకు కొదవలేకుండా పోయింది. నిత్యం ఏదో ప్రమాదం సంభవిస్తూనే ఉంది.

ఇబ్రహీంపట్నం పెట్రోల్ బంకు వద్ద జాతీయ రహదారిపై పడిన కంకర రాళ్లు

బూడిద లారీలు, టిప్పర్లు, ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు హద్దులు లేని వేగంతో ప్రయాణిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న గ్రామాల పరిధిలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వీటిని నివారించాలని ఇబ్రహీంపట్నం పోలీసులు అనేక చోట్ల సీసీ కెమెరాలు పెట్టారు. అయితే ఈ ప్రయత్నం ప్రమాదాలను గుర్తించడానికి మాత్రమే ఉపయోగపడింది. ఈ నేపథ్యంలో బ్లాక్‌స్పాట్‌లను గుర్తించాలని పోలీసులు మరో ఆలోచన చేశారు.

బ్లాక్ స్పాట్‌లు గుర్తింపు..

ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, అక్కడ చర్యలు తీసుకోవాలని పోలీసులు భావించారు. ఈ విధంగా జాతీయ రహదారిపై కంచికచర్ల నుంచి గొల్లపూడి ప్రారంభం వరకూ 12 బ్లాక్ స్పాట్‌లను గుర్తించారు. ఆయా చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో వాహనాల వేగం తగ్గి పోలీసుల ప్రయత్నం సఫలమైంది. అయితే మండల పరిధి, శివార్లలో ఉన్న కంకర క్రషర్ల నుంచి లోడుతో వెళ్లే లారీలు కొత్త సమస్యను తెచ్చి పెట్టాయి. అధిక లోడుతో వెళ్లే ఈ లారీలు బారికేడ్ల వద్ద మలుపు తిప్పుకొంటున్నప్పుడు కంకరంతా రహదారిపై పడిపోతోంది. దీంతో రాత్రి, తెల్లవారుజామున వెళ్లే ద్విచక్ర వాహనదారులు పలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు అధిక లోడ్లతో వెళ్తున్న లారీలకు జరిమానాలు విధించారు. వీరిని నివారించాలని భావించిన క్రషర్ల యాజమాన్యాలు పరోక్షంగా ట్రాఫిక్ సిబ్బందిపై ఆరోపణలను కమిషనరేట్‌కు పంపారు. దీంతో వారు మిన్నకుండా ఉండిపోయారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విస్సన్నపేట, న్యూస్‌టుడే : స్థానిక ఎంఈవో కార్యాలయం వద్ద గురువారం మండలంలోని ఉపాధ్యాయులు గత నెలలో ఎ.కొండూరు మండలం సీఆర్పీగా పని చేస్తూ మృతి చెందిన గుగులోతు నాగపండు కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ.1,05,000లు ఎంపీడీవో చేకు చిన్న రాట్నాలు చేతుల మీదుగా అందించారు. ఎంఈవోలు శంకరరావు, సుధాకర్, ఉపాధ్యాయులు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : ఇటీవల మృతి చెందిన గుగులోతు నాగపండు కుటుంబానికి ఎంఈవో-1 ఎం.రాజశేఖర్ రూ.25 వేలు ఆర్థిక సాయం చేశారు. కుమ్మరికుంట్లలో నాగపండు కుటుంబ సభ్యులను ఉపాధ్యాయులతో కలిసి ఆయన పరామర్శించారు. ఎన్.జార్జ్‌వాషింగ్టన్, డి.సురేష్, భవాని శంకర్, పాపారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

నాగపండు భార్యకు నగదు అందిస్తున్న ఎంపీడీవో చిన్న రాట్నాలు

గాంధీజీ పేరు మార్చడం దేశానికి అవమానం

మైలవరం: మహాత్మా గాంధీజీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి ఆయన పేరును తొలగించడం ఆయనకు, దేశానికి జరిగిన అవమానమేనని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ పేర్కొన్నారు. పేరు మార్పును నిరసిస్తూ గురువారం స్థానిక నూజివీడు రోడ్డులోని గాంధీజీ, పొట్టిశ్రీరాములు విగ్రహాల వద్ద చిత్రపటాలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రామకృష్ణ, గిరికుమార్, నాగేశ్వరరావు, దుర్గారావు, సుధాకర్, ఆనందరావు, పాల్గొన్నారు.

మైలవరంలో కాంగ్రెస్ నాయకుల నిరసన

దుస్థితికి చేరిన ఎత్తిపోతల పథకం

జి.కొండూరు, న్యూస్‌టుడే : తారకరామ ఎత్తిపోతల పథకం దుస్థితికి చేరి నిరుపయోగంగా మారిందని తక్షణమే నిర్వహణ చేపట్టాలని ఏపీ ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని కోరారు. విజయవాడ ఇరిగేషన్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన బోర్డు సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. తారకరామ ఎత్తిపోతల నిర్వహణ లేకపోవడంతో దాదాపు పది వేల ఎకరాల ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారే వీలుందని సభ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే నిర్వహణ చేపట్టి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ లీలాకృష్ణ, మేనేజింగ్ డైరెక్టర్ తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

చదువే జీవితానికి ప్రధానం

మాట్లాడుతున్న హనిమిరెడ్డి, పక్కన అధ్యాపకులు

మైలవరం, న్యూస్‌టుడే : బోధనలో అభ్యసన ముఖ్య పాత్ర పోషిస్తుందని, చదువే జీవితానికి ప్రధానమని స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ దాత హనిమిరెడ్డి పేర్కొన్నారు. కళాశాలలోని తెలుగు విభాగం ఆధ్వర్యంలో గురువారం క్రియేటివ్ లెర్నింగ్ మెటీరియల్స్ అనే అంశంపై వారం రోజుల కార్యశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి.రంగారావు మాట్లాడుతూ విద్యా బోధనను బోధనోపకరణాలు సులభతరం చేస్తాయని వివరించారు. తెలుగు విభాగాధిపతి ఎం.దేవానంద్ కుమార్ మాట్లాడుతూ బోధనోపకరణాల సాయంతో చెప్పిన పాఠ్యాంశాలు జీవితాంతం గుర్తుంటాయని చెప్పారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ బి.సుభాషిణి, అధ్యాపకులు ఫణికుమార్, జె.రాముడు, శ్రీనివాస్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేత నార్త్ మండల జట్టు

మైలవరం, న్యూస్‌టుడే : లీప్ టోర్నమెంటులో భాగంగా విజయవాడ డివిజన్ ప్రభుత్వ ఉపాధ్యాయుల క్రికెట్ తుది పోటీని స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి క్రీడా ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. విజయవాడ నార్త్, ఈస్ట్ జట్ల మధ్య జరిగిన పోటీలో నార్త్ జట్టు విజయం సాధించింది. ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన ఇరు జట్లకు ఎంఈవో బాలు స్టేడియంలో పతకాలు అందజేశారు.

ప్రథమ స్థానం సాధించిన వారితో ఎంఈవో బాలు

సహజ వనరులను పొదుపుగా వినియోగిద్దాం

కొండపల్లి: ప్రకృతి వనరులను పొదుపుగా వినియోగించకపోతే భవిష్యత్తులో పెనుముప్పు తప్పదని జెన్‌కో శిక్షణ కేంద్రం ముఖ్య ఇంజినీర్ బి.శ్రీధర్ అన్నారు. ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమాన్ని శిక్షణ కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణం తీవ్రమైన వేడిమిని సంతరించుకొందన్నారు. దీనికి అనేక రకాల కారణాలు లేకపోలేదన్నారు. కార్యక్రమంలో శిక్షణ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కేంద్రం వద్ద ఇంజినీర్లు, అధికారులు

సాధించిన ట్రోఫీలు, ధ్రువపత్రాలతో విద్యార్థులు

కరాటే పోటీల్లో ప్రతిభ

గొల్లపూడి, న్యూస్‌టుడే : కరాటే పోటీల్లో కొత్తూరు తాడేపల్లిలోని సెయింట్ బెనెడిక్ట్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని బీఆర్.అంబేడ్కర్ మెమోరియల్ న్యూ షావోలిన్ కుంఫూ అకాడమి ఆధ్వర్యంలో తాజాగా జరిగిన కరాటే పోటీల్లో ఈ పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులు పలు బహుమతులు సాధించారు. వీటిలో ఆరు బంగారు, రెండు రజత, ఆరు కాంస్య పతకాలున్నాయి. ఈ మేరకు విద్యార్థులను, పీఈటీ రాజశేఖర్‌ను పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ చిన్నప్ప గురువారం అభినందించారు.

టీఎన్‌టీయూసీ కార్మిక పరిషత్ సమావేశం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : టీఎన్‌టీయూసీ కార్మిక పరిషత్ జనరల్ బాడీ మీటింగ్‌ను ఇబ్రహీంపట్నం సంగమం వద్ద గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డ్రైవర్లు, కండెక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కార్మిక నాయకులు పురపాలిక ఛైర్మన్ చిట్టిబాబును కోరారు. ఉచిత బస్సు ప్రయాణం నేపథ్యంలో బస్సులను ఎక్కువబడితే అక్కడ నిలపడంతో మైలేజీ సమస్య వస్తుందని వాపోయారు. డ్రైవర్లు, కండెక్టర్లకు అధికారుల ఒత్తిడి అధికమైందని ఆవేదన చెందారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

విస్సన్నపేట, న్యూస్‌టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ విస్సన్నపేట ఆధ్వర్యంలో స్థానిక సిద్ధార్థ విద్యా సంస్థలో రెడ్డిగూడెం మండలం నాగులూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఆంధ్ర హాస్పిటల్ గొల్లపూడి వారి సహకారంతో విస్సన్నపేట వికాస్ విద్యాసంస్థలో వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో పలువురు విద్యార్థులు రక్తదానం చేశారు. లయన్స్ క్లబ్ వారు రక్తదానం చేసిన వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఆంధ్ర హాస్పిటల్ వైద్య సిబ్బంది, విద్యా సంస్థల కుటుంబం పాల్గొన్నారు.

ప్రణాళికా బద్ధంగా విద్య..

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా విద్యను అభ్యసించాలని లయన్స్ మాజీ గవర్నర్ అన్నవరపు కోటిరెడ్డి పేర్కొన్నారు. విస్సన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నాగులూరు జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం వరలక్ష్మి, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు రాయల అరుణ కుమారి, రెడ్డిగూడెం వికాస్ కళాశాల ప్రిన్సిపల్ డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విస్సన్నపేట: వైద్య శిబిరంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, వైద్యులు

గద్దె అనూరాధకు శుభాకాంక్షలు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : తెదేపా జిల్లా నూతన అధ్యక్షురాలుగా ఎంపికైన గద్దె అనూరాధను రెడ్డిగూడెం మండలానికి చెందిన తెదేపా నాయకులు విజయవాడలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పి.కిరణ్‌కుమార్ రెడ్డి, తెలుగు యువత మండల మాజీ అధ్యక్షుడు వి.వెంకటేశ్వర రెడ్డి(పెద్దబాబు), డీసీ ఛైర్మన్ ఎన్.బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : ఎ.కొండూరు మండల తెదేపా నాయకులు గద్దె అనూరాధను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు బి.పీక్లానాయక్, ఏఎంసీ మాజీ అధ్యక్షుడు ఎ.రమేష్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.బీమానాయక్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు పిట్టా చైతన్య తదితరులు ఆమెను సత్కరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

విస్సన్నపేట, న్యూస్‌టుడే : బతుకు తెరువు కోసం ఒడిశా రాష్ట్రం పూరి జిల్లా మల్లు గ్రామం నుంచి వలసొచ్చి విస్సన్నపేట మండలం కొండపర్వలో ఏడేళ్లుగా జీవిస్తున్న మహాపాత్రో సురేష్ దంపతుల ఏకైక కుమారుడు మహాపాత్రో గురుదేవ్(23) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మృతుడు మహాపాత్రో గురుదేవ్ కొంతకాలంగా విస్సన్నపేటలోని ఓ కార్ల షోరూంలో స్పేర్ పార్ట్స్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నాడు. కొండపర్వ ఫ్యాన్లు కంపెనీలో వైండింగ్ పని మేస్త్రీగా తండ్రి పని చేయడంతో కుటుంబమంతా అక్కడే ఉంటున్నారు. ఎప్పటిలాగే కుమారుడు గురుదేవ్ గురువారం ఉదయం విధులకు వెళ్లేందుకు స్కూటీపై కొండపర్వ నుంచి బయలుదేరాడు. విస్సన్నపేట వద్దకు రాగానే వెనుక నుంచి వేగంగా వస్తున్న లారీ స్కూటీకి ఢీకొనడంతో గురుదేవ్ అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి ఇటీవలే పెళ్లి సంబంధం కుదిరింది. కుటుంబమంతా సొంత రాష్ట్రానికి వెళ్లి శుభకార్యం జరుపుకోవాలని అనుకుంటున్న వేళలో ఇలా జరగడంతో తల్లిదండ్రులు విలపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విస్సన్నపేట ఎస్సై రామకృష్ణ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం గురుదేవ్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులు ఒడిశాకు తీసుకెళ్లారు.

మహాపాత్రో గురుదేవ్ (పాత చిత్రం)

శిరస్త్రాణం.. నిలిపిన ప్రాణం

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : శిరస్త్రాణం ధరించిన ఇద్దరు ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడ్డ సంఘటన తుమ్మలపాలెం వద్ద బుధవారం రాత్రి జరిగింది. ఇబ్రహీంపట్నానికి చెందిన పంగా వెంకటేష్, అతని మిత్రుడు శిరస్త్రాణాలు ధరించి బైక్‌పై విజయవాడ బయలుదేరారు. తుమ్మలపాలెం వద్ద రోడ్డు పక్కనున్న వాహనాన్ని తప్పించే క్రమంలో ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం తుక్కు తుక్కు కాగా వీరిద్దరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ సంఘటనతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఎస్సై లక్షణరావు అక్కడికి చేరుకుని 108 సిబ్బందిని పిలిపించి క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేయించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

అఖండ-2 చిత్రాన్ని వీక్షించిన ప్రభుత్వ విప్

నందిగామ, న్యూస్‌టుడే: ప్రముఖ హీరో బాలకృష్ణ నటించిన అఖండ-2 చిత్రాన్ని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య గురువారం నందిగామ విజయ టాకీస్‌లో వీక్షించారు. ఎన్టీఆర్ అభిమాన సంఘాల జాతీయ ఉపాధ్యక్షుడు వడ్లెల్లి సాంబశివరావు, తెదేపా నాయకులు ఏపూరి రామారావు, కామా బాబూరావు, రంగిశెట్టి హాస్టెన్, దారెల్లి రాజీవ్‌గాంధీ, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

21న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నందిగామ, న్యూస్‌టుడే: ఈ నెల 21న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఆర్వీఎస్ ప్రసాదరావు గురువారం తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీపీ రమాదేవి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

20న హిందూ మహాసమ్మేళనం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 20న నందిగామలో నిర్వహించే హిందూ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఐతవరం గ్రామంలోని ఆయన స్వగృహంలో భాజపా, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు ఆయనను కలిసి ఆహ్వానించారు. ఇటువంటి హిందూ సమ్మేళనాలు గ్రామగ్రామాన నిర్వహించాలని ఆయన వారికి సూచించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు తొర్లికొండ సీతారామయ్య, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కొమరగిరి వాచస్పతి, కేదార్‌నాథ్, అడపా సాంబ, బాద్ధ ఆంజనేయులు, వందేమాతరం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందన వందనం

జుజ్జూరు రహదారిలో శ్రీచైతన్య పాఠశాల సమీపంలో కాలువలో వ్యర్థాలు నిల్వ ఉండి దుర్వాసన వస్తోందని స్థానికులు ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం స్పందించి సిబ్బందితో కాలువలో వ్యర్థాలు తీయించారు. ★ కంచికచర్ల ప్రణీత కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని కాలనీకి చెందిన నరేష్ ఫిర్యాదు చేశారు. స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ దిబ్బయ్య సిబ్బందితో నియంత్రికకు సరి చేయించి సమస్య పరిష్కరించారు. ★ పేరకలపాడు ఎస్సీ కాలనీలో తాగు నీటి పైపు లైను పగిలి తాగు నీరు వృథాగా పోతోందని గ్రామానికి చెందిన రాజేష్ ఫిర్యాదు చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరసింహారావు స్పందించి సిబ్బందితో పైపు లైనుకు మరమ్మతులు చేయించారు. ★ కంచికచర్ల హనుమాన్‌పేటలో రహదారి పక్కన వ్యర్థాలు పేరుకుపోతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం స్పందించి సిబ్బందితో వ్యర్థాలను తీయించారు. - కంచికచర్ల, న్యూస్‌టుడే

పల్స్ పోలియో గోడపత్రిక ఆవిష్కరణ

చందర్లపాడు, న్యూస్‌టుడే: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఈ నెల 21న నిర్వహించనున్న పల్స్ పోలియో విజయవంతం చేయాలని కోరుతూ గోడపత్రికను తహసీల్దారు వాసిరెడ్డి రామకోటేశ్వరరావు గురువారం ఆవిష్కరించారు. వైద్యాధికారులు సుమని రూత్, వల్లీ వచ్చిన అంగన్వాడీ సూపర్‌వైజర్లు, ఆశా కార్యకర్తలు అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎంపీహెచ్‌వో యలమందయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి శస్త్రచికిత్సలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని అనిగండ్లపాడు గ్రామానికి చెందిన 29 మంది వృద్ధులకు జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి శుక్లాల శస్త్రచికిత్సలు చేయించారు. ఈనెల 17న విజయవాడలో వీరికి శస్త్రచికిత్సలు చేయించారు.

మిరప తోటల పరిశీలన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: గుంటూరు లాం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ జి.క్రాంతికిరణ్ మండలంలోని రామిరెడ్డిపల్లి, జొన్నలగడ్డ గ్రామాల్లో గురువారం మిరపతోటలను పరిశీలించారు. మిరప పంటను ఆశించిన నల్లతామర పురుగుల ఉద్ధృతిని తగ్గించడానికి సమగ్ర యాజమాన్యపద్ధతులు పాటించాలని సూచించారు. నేల సామర్థ్యం, మట్టిపరీక్షలు, ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. నందిగామ ఉద్యాన అధికారి వర్షిని తదితరులు పాల్గొన్నారు.

పల్లెలకు దూరం.. ప్రయాణికులకు భారం

కంచికచర్ల, వీరులపాడు, న్యూస్‌టుడే

ప్రజా రవాణాలో కీలకమైన ఆర్టీసీ సేవలు క్రమంగా పల్లెలకు దూరమవుతున్నాయి. లాభాలు ఉండడం లేదని, ఆక్యుపెన్సీ రేటు తక్కువగా ఉందని రకరకాల కారణాలతో ఆర్టీసీ అధికారులు కొన్ని గ్రామాలకు సర్వీసులు నిలిపి వేశారు. దీంతో పల్లె వాసులకు ప్రయాణం భారంగా మారింది. ఇటీవల ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నా ఆయా ప్రాంతాలవారికి దక్కకుండా పోతోంది. నందిగామ నియోజకవర్గంలో ఎక్కువగా కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో ఈ పరిస్థితి నెలకొంది.

★ కంచికచర్ల మండలంలోని 16 గ్రామాలకు జాతీయ రహదారిపై ఉన్న పరిటాల, కీసరకు మినహా మిగతా 14 పల్లెలకు ఒక్క ఆర్టీసీ సర్వీసు కూడా నడపడం లేదు.

★ వీరులపాడు మండలంలోని 22 గ్రామాలు ఉండగా కంచికచర్ల-మధిర ప్రధాన రహదారిలో ఉన్న జగన్నాథపురం, జుజ్జూరు, అల్లూరు, పెద్దాపురం గ్రామాలకు మాత్రమే ఆర్టీసీ సర్వీసులు నిర్వహిస్తోంది. పొన్నవరం, జమ్మవరం, వెల్లంకి, కొణతాలపల్లి, వీరులపాడు, దొడ్డదేవరపాడు, వి. అన్నవరం, జయంతి, చౌటపల్లి, చట్టన్నవరం గ్రామాలకు ఉదయం, సాయంత్రం సమయాల్లో ఒకటి, రెండు సర్వీసులు మాత్రమే ఉన్నాయి.

వీరులపాడు వద్ద ఆటో ఎక్కుతూ..

దాచవరం, చెన్నారావుపాలెం, రంగాపురం, గోకరాజుపల్లి, నరసింహారావుపాలెం, నందలూరు, తాటిగుమ్మి గ్రామాలకు కనీసం ఒక్క సర్వీసు కూడా లేదు.

ఆర్టీసీ బస్సులు లేక అవస్థలు

★ చందర్లపాడు మండలంలోని 28 గ్రామాలకు ఉస్తేపల్లి, వెలది, బ్రహ్మభొట్లవారిపాలెంలకు బస్సులు నడవడం లేదు. మిగతా గ్రామాలకు అరకొరగా సర్వీసులు నడపుతుండడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

★ నందిగామ మండలంలో ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న గ్రామాలకు మినహా ఇతర గ్రామాలకు ఆర్టీసు సర్వీసులు లేక ప్రయాణికులు ఆటోలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది.

ఆటోలే శరణ్యం: సుమారు రెండు దశాబ్దాల క్రితం అన్ని మారుమూల గ్రామాలకు సైతం బస్సులు నడిపిన ఆర్టీసీ.. నష్టాల సాకుతో కేవలం ప్రధాన రహదారులపై మాత్రమే బస్సులు నడుపుతుండడంతో పల్లె వాసులకు రవాణా కష్టాలు తప్పడం లేదు. తమ దైనందిన కార్యకలాపాలకు ఆటోలపై ఆధారపడాల్సి వస్తోంది. దీంతో ఆటో డ్రైవర్లు పరిమితికిమించి ప్రయాణికులను ఆటోలో ఎక్కిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఆటోల్లో ప్రయాణం వల్ల తమ జేబులు గుల్లవ్వడమే కాక ప్రయాణ భద్రత కరవయ్యిందని ప్రయాణికులు వాపోతున్నారు. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వచ్చే సమయంలో ఆటోల్లో ప్రయాణం మరింత క్లిష్టంగా ఉంటుందని విద్యార్థులు, తల్లిదండ్రులు తెలిపారు. ఆర్టీసీ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అవసరమున్న అన్ని గ్రామాలకు బస్సులు తిరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పప్పు దినుసులకు ప్రభుత్వ మద్దతు ధర

నందిగామ, న్యూస్‌టుడే: ఖరీఫ్ 2025-26లో పెసర, మినుముల నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ ద్వారా కనీస మద్దతు ధరతో(ఎంఎస్‌పీ) కొనుగోలుకు కూటమి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసిందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పంట తూకం, రవాణా, చెల్లింపులు వేగంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని తెలిపారు.

త్వరలో అందుబాటులోకి పాల సేకరణ కేంద్రాలు

కంచికచర్ల, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేపట్టి, అసంపూర్తిగా మిగిలిన పాల శీతలీకరణ, పాల సేకరణ కేంద్రాలపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి నందిగామ డివిజన్ పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకుడు డా.జి.మోజెస్ వెస్లీ స్పందించారు. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో అసంపూర్తి భవనాలను ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు సహకారంతో త్వరలో వినియోగంలోకి తెచ్చేలా తగు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

ప్రతిభ చాటి.. విజేతలుగా నిలిచి..

విజేతలతో ప్రిన్సిపల్ చావా కృష్ణయ్య

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని స్థానిక నాగార్జున పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్, క్రీడలపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎన్.కె.నవీన, సాయి సుశీల్, జి.లోకేశ్ సమ్మఖ్య పాఠశాల ప్రిన్సిపల్ చావా కృష్ణయ్య అభినందించి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

రోడ్డెక్కిన మురుగు!

గూడెంమాధవరంలో మురుగు నీరు రోడ్డెక్కింది. రోడ్డుకు ఒక వైపున్న కాలువలో పూడిక చేరి మురుగు పారకపోవడంతో దాన్ని రెండో వైపున్న కాలువలోకి మళ్లించేందుకు సీసీ రోడ్డు మీద కాలువ తవ్వారు. దీంతో గ్రామస్థులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి మురుగు మళ్లించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గూడెంమాధవరం(వీరులపాడు)

రహదారి బాగుపడేదెప్పుడో?

రాఘవాపురం-కమ్మవారిపాలెం ఆర్‌అండ్‌బీ రహదారిపై గుంతలుపడి ద్విచక్ర వాహనచోదకులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. రోడ్డుపై కంకర రాళ్లు మొనతేలి బైకులు జారుతున్నాయి. రాత్రివేళ టిప్పర్లతో గ్రావెల్ తరలించడం వల్ల పలుచోట్ల గుంతలు పడ్డాయి. ఈ మార్గంలో రెండుచోట్ల నిర్మించిన కల్వర్టులు కుంగి ప్రమాదకరంగా మారాయి. గతంలో రహదారిపై పలుచోట్ల తాత్కాలికంగా మరమ్మతులు చేసినా రహదారి రూపుకోల్పోయింది. నిత్యం రామవరప్పాడు, కమ్మవారిపాలెం గ్రామ ప్రజలు ఈ దారి మీదుగా నందిగామకు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రజాప్రతినిధులు స్పందించి రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని వాహనచోదకులు కోరుతున్నారు. -నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

సత్యమ్మతల్లిని దర్శించిన డీసీపీ

రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణను సత్కరిస్తున్న ఆలయ ఛైర్మన్ మాధవ్

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: అంబారుపేట సత్యమ్మతల్లిని గురువారం రాత్రి విజయవాడ రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. డీసీపీని ఆలయ ఛైర్మన్ మంచాల మాధవ్ సత్కరించారు. నందిగామ మున్సిపల్ కమిషనర్ లోవరాజు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఎన్టీఆర్ ఆశయాల బలోపేతమే లక్ష్యం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి తెదేపా కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ, మండల నాయకులు భవిష్యత్తులో రాష్ట్రస్థాయి నేతలు కావాలన్నదే తెదేపా లక్ష్యమని పేర్కొన్నారు. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఆశయాలు బలోపేతం చేయాలన్నారు. నిబద్ధత, అంకితభావంతో పని చేయాలని చెప్పారు.

మాట్లాడుతున్న నెట్టెం రఘురాం

శిరస్త్రాణ ధారణపై అవగాహన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ వైజంక్షన్ వద్ద గురువారం ద్విచక్ర వాహన చోదకులకు సీఐ వైవీఎల్ నాయుడు శిరస్త్రాణం ధారణపై అవగాహన కల్పించారు. సీపీ రాజశేఖరబాబు ఆదేశాలతో వాహనాలను తనిఖీ చేశారు. ఎస్సైలు మోహనరావు, మహతి తదితరులు పాల్గొన్నారు. నందిగామలో ట్రాఫిక్ ఎస్సై నరేష్ వాహనాలను తనిఖీచేసి హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు.

రాష్ట్ర స్థాయి వక్తృత్వ పోటీలకు ఎంపిక

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చందాపురం తపస్య ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల విద్యార్థిని తాటి పూజిత రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ శాఖమూరు అమర కృష్ణప్రసాద్, ఛైర్మన్ రజని గురువారం తెలిపారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన జిల్లా స్థాయి వక్తృత్వ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచి ఈనెల 23న విశాఖపట్నంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని చెప్పారు. విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు.

ఉత్సాహంగా కెరియర్ ఫెస్ట్

పోస్టర్లు ప్రదర్శిస్తున్న విద్యార్థులతో ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో గురువారం కెరియర్ ఫెస్ట్ నిర్వహించారు. విద్యార్థులు తమ ఆలోచనలను ఆవిష్కరించి వ్యక్తిగత అభివృద్ధి, వారి భవిష్యత్తు లక్ష్యాలను పోస్టర్ల ద్వారా తెలిపారు. ప్రధానోపాధ్యాయిని పొదిలి విజయలక్ష్మి విద్యార్థులను అభినందించారు. ★ లింగాలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం కెరియర్ ఫెస్ట్ నిర్వహించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను చిత్రలేఖనం ద్వారా వివరించారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో త్వరలో జిల్లాస్థాయి కెరియర్ ఫెస్ట్ నిర్వహిస్తారని కౌన్సెలర్ వనదుర్గ తెలిపారు.

ఎన్టీఆర్ వర్సిటీ బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక నేడు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన చిన్నకాకానిలోని ఎన్ఆర్ఐ వైద్య కళాశాలలో వర్సిటీ పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి తెలిపారు. వర్సిటీకి అనుబంధంగా ఉన్న వైద్య, దంత, ఆయుర్వేద, హోమియోపతి, యునాని, బీఎన్‌వైఎస్, ఫిజియోథెరపీ, బీఎస్‌సీ నర్సింగ్, బీఎస్‌సీ ఎంఎల్‌టీ కళాశాలల విద్యార్థులు ఎంపిక పోటీలో పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు చెన్నైలోని ఎస్ఆర్ఎం వర్సిటీలో జరిగే సౌత్ జోన్ అంతర్ వర్సిటీ బాస్కెట్‌బాల్ పోటీల్లో ఎన్టీఆర్ వర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు. ఆసక్తిగల క్రీడాకారులు తగు అర్హత పత్రాలతో 19వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్ఆర్ఐ కళాశాల వ్యాయామ సంచాలకునికి రిపోర్టు చేయాలన్నారు.

కారులో మంటలు

నందిగామ, నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఐతవరం మద్రాస్ ఫిల్టర్ కాఫీ హోటల్ సమీపంలో గురువారం ఓ కారులో పొగలు, మంటలు చెలరేగాయి. గుడివాడకు చెందిన రోహిత్‌తో పాటు నలుగురు యువకులు కారులో హైదరాబాద్‌కు వెళుతున్నారు. ఐతవరం వద్దకు రాగానే కారులో ఒక్కసారిగా మంటలురాగా అప్రమత్తమైన యువకులు కీసర టోల్‌ప్లాజా, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. కారు బ్యాటరీల వద్ద కర్పూరం ప్యాకెట్ లభించింది. ఈ ప్యాకెట్ ఎవరైనా పెట్టారా? అన్న అనుమానం వ్యక్తం అవుతోంది. కారు ఇంజిన్ పూర్తిగా దగ్ధం అయ్యింది. ప్రమాదం నుంచి యువకులు సురక్షితంగా బయటపడ్డారు.

చిరునామా ఇక్కడ.. తరగతులు అక్కడ!

కంచికచర్ల, న్యూస్‌టుడే : కంచికచర్లలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్న స్థానికుల కోరిక దశాబ్దాలుగా నెరవేరకుంది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో కంచికచర్లలో సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల చెంతనే 10 ఎకరాల స్థలాన్ని కేటాయించి అనుమతులు సైతం మంజూరు చేసింది. భవనాల నిర్మాణానికి నిధుల లేమితో ఏడేళ్ల క్రితం మంజూరైన కళాశాల విజయవాడలోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో నిర్వహిస్తున్నారు. దీంతో కళాశాల చిరునామా ఇక్కడ, తరగతులు అక్కడ అన్నచందాన నాటి నుంచి డిగ్రీ విద్యార్థులు విజయవాడలోనే విద్యాభ్యాసం సాగిస్తున్నారు. కంచికచర్లలో కళాశాలకు కేటాయించిన భూమిలో పిచ్చి మొక్కలు పెరిగి అడవిలా మారింది. విషసర్పాలకు నిలయంగా మారడంతో పక్కనే ఉన్న జూనియర్ కళాశాల విద్యార్థులు బిక్కుబిక్కు మంటూ కాలం గడుపుతున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికైనా ఈ ప్రాంత పేద విద్యార్థులకు కళాశాలను అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

పిచ్చి మొక్కలతో అడవిని తలపిస్తున్న కళాశాల స్థలం

వృద్ధులకు అన్నదానం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: లచ్చపాలెం వృద్ధాశ్రమంలో గురువారం వృద్ధులకు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దివంగత జూలకంటి శ్రీనివాసరావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి శ్రీదేవి, కుమారుడు నీలేష్ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు పి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు, కోశాధికారి కె.వాసు తదితరులు పాల్గొన్నారు.

'దళితులంటే గౌరవం లేదు'

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు దళితులంటే గౌరవంలేదని వైకాపా ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మంగలపూడి కోటిబాబు, జిల్లా కార్యదర్శి గుడేటి శ్రీనివాసరావు విమర్శించారు. గురువారం స్థానిక వైకాపా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైకాపా ఎస్సీసెల్ నాయకులు పాపట్ల స్వామి, పాకాలపాటి కృష్ణ, పెసరమల్లి స్టాలిన్, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్‌లో వీరులపాడు జట్టు ప్రతిభ

జట్టుతో ఎంఈవో పాల్ కెనడీ తదితరులు

జుజ్జూరు (వీరులపాడు), న్యూస్‌టుడే : నందిగామ డివిజన్ స్థాయిలో పురుష ఉపాధ్యాయుల విభాగంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన వీరులపాడు మండల ఉపాధ్యాయుల జట్టును ఎంఈవో పాల్ కెనడీ గురువారం అభినందించారు. డివిజన్ పరిధిలోని ఏడు మండలాల ఉపాధ్యాయుల జట్లకు వారం నుంచి జగ్గయ్యపేటలోని ఆర్టీసీ డిపో మైదానంలో పోటీలు నిర్వహించారు. జగ్గయ్యపేట, వీరులపాడు మండలాల జట్లు ఫైనల్స్‌లో తలపడగా వీరులపాడు మండలం జట్టు విజయం సాధించింది. జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన అల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ శిక్షకుడు పిడిమర్తి శరత్ మాన్ ఆఫ్ ది మ్యాచ్, మాన్ ఆఫ్ ది సిరీస్ కైవసం చేసుకున్నట్లు ఎంఈవో కెనడీ తెలిపారు. త్వరలో జరగబోవు జిల్లా స్థాయి పోటీలకు నందిగామ డివిజన్ నుంచి వీరులపాడు జట్టు ప్రాతినిధ్యం వహించనుంది.

ఎత్తిపోతల నిర్వహణకు రూ.1,638 కోట్లతో ప్రతిపాదనలు

విజయవాడ(ఎన్టీఆర్ కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్రంలో రానున్న అయిదేళ్ల కాలానికి 778 ఎత్తిపోతల పథకాల నిర్వహణ/ఆపరేషన్ నిమిత్తం రూ.1,638 కోట్ల అంచనాతో ప్రతిపాదనలను సిద్ధం చేసి, ప్రభుత్వానికి నివేదించినట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ(ఏపీఎస్ ఐడీసీ) ఛైర్మన్ వేగెళ్ల లీలాకృష్ణ తెలిపారు. ఐడీసీ పాలకవర్గ సమావేశాన్ని విజయవాడలోని జలవనరుల శాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. లీలాకృష్ణ మాట్లాడుతూ..రాష్ట్రంలో 1,003 ఎత్తిపోతల పథకాల పరిధిలో 8.32 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్నట్టు చెప్పారు. 611 పథకాల పునరుద్ధరణ/నవీకరణ కోసం రూ.716.10 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదించినట్టు వివరించారు. రైతులకు సాగునీటిని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఐడీసీ డైరెక్టర్ పెమ్మసాని నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పల్నాడు జిల్లాలో 200 ఎత్తిపోతలు ఉన్నాయి. గత వైకాపా ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లు జోక్యం చేసుకుని వీటికి మరమ్మతులు చేయించి, రైతులకు మేలు చేసేలా చూడాలని కోరారు. డైరెక్టర్లు అంకెం ఇందిరా ప్రియదర్శిని, పి.కృష్ణకుమారి, జి.లోకేష్‌కుమార్, కె.నారాయణరావు, మడక పార్వతి, కె.సత్యగౌరి, సిరిగినీడి వెంకటేశ్వరరావు, పత్తి చంద్రశేఖర్, పి.వెంకట సుధాకర్‌రెడ్డి, ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్(సీఈ) ఎస్.తిరుమలరావు, మైనర్ ఇరిగేషన్ సీఈ వై.శ్రీనివాస్, జి.వి.భారతి (డిప్యూటీ సెక్రటరీ, డబ్ల్యూఆర్డీ) పాల్గొన్నారు.

సీఐ నాయుడికి అభినందన

నందిగామ, న్యూస్‌టుడే: మెగా లోక్‌అదాలత్-25లో ఎక్కువ కేసులు పరిష్కరించడంలో స్థానిక కోర్టు, పోలీస్ స్టేషన్ ప్రథమ స్థానంలో నిలిచాయి. గురువారం స్థానిక జిల్లా కోర్టులో సీఐ వైవీఎల్ నాయుడును జిల్లా అదనపు జడ్జి పి.శ్రీనివాసరావు, ఏడీఎం కోర్టు జడ్జి జి.వందన, సబ్ జడ్జి వి.సత్యలక్ష్మీప్రసన్నలు సత్కరించారు.

ఎన్నెస్పీ స్థల సర్వే

రికార్డు పరిశీలిస్తున్న తహసీల్దార్ సురేష్‌బాబు, పీసీ ఛైర్మన్ వీరబాబు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలోని అయిదెకరాల ఎన్నెస్పీ స్థలాన్ని గురువారం సర్వే చేశారు. ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, డీసీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ నీటి సంఘాల అధ్యక్షులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ స్థలాన్ని సర్వే చేసి కంచె ఏర్పాటుచేయాలని కోరారు. రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఎన్.సురేష్‌బాబు, ఎన్నెస్పీ డీఈఈ శశికుమారి, డివిజనల్ సర్వేయరు బసవారావు, నీటిసంఘం అధ్యక్షుడు మన్నెం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

విజయవాడ సిటీ: జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన శుక్రవారం విజయవాడ గుణదలలోని సెయింట్ జోసెఫ్ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ తెలిపారు. ప్రదర్శన ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

ఇంటి పన్ను వసూలుపై సమావేశం

కంచికచర్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో వసూలు చేసే ప్రతి పన్ను నగదును తప్పనిసరిగా ఆయా పంచాయతీ ఖాతాలకు జమ చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి జీఎల్‌వీఎన్.రాఘవన్ సూచించారు. ఇంటి పన్ను, నీటి పన్నుల వసూలుపై కంచికచర్లలో పంచాయతీ కార్యదర్శులతో ఆయన గురువారం సమావేశం నిర్వహించారు. పలు పంచాయతీల పన్ను వసూలు పురోగతిని సమీక్షించారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

విప్ సౌమ్యను సన్మానిస్తున్న పాస్టర్లు, మహిళలు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ బాబూ జగజ్జీవనరామ్ భవన్‌లో పాస్టర్స్ ఫెయిత్ ఫైర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరై సందేశం ఇచ్చారు. విప్ సౌమ్యను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, పాస్టర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వదిలేస్తారా.. ఉపయోగిస్తారా?

కంచికచర్ల, న్యూస్‌టుడే

వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం ఫలితంగా గ్రామాల్లో చేపట్టిన పలు ప్రభుత్వ భవనాల నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలిపోయాయి. నిధులు సకాలంలో విడుదల చేయకపోవడంతో గుత్తేదారులు వీటి నిర్మాణం నిలిపివేయడంతో ఇప్పటివరకు వెచ్చించిన నిధులు సైతం వృథా కానున్నాయి. ఉపాధి హామీ పథకం ద్వారా నందిగామ నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో మొత్తం 208 భవనాల నిర్మాణాన్ని రూ.53.95 కోట్లతో అంచనాతో చేపట్టారు. ఇప్పటివరకూ రూ.26.83 కోట్లు ఖర్చు చేయగా ఇంకా రూ.27.12 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. కేవలం 76 భవనాలు మాత్రమే పూర్తయ్యాయి. అసంపూర్తిగా మిగిలిన భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. పలు గ్రామాల్లో సొంత భవనాలు లేక ఉన్న ఒక్క భవనంలోనే విధులు నిర్వహించాల్సి రావడంతో ప్రజలకు, ఉద్యోగులకు ఇబ్బందిగా ఉంది. కూటమి ప్రభుత్వమైనా అసంపూర్తిగా మిగిలిన భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

వీరులపాడు మండలం జయంతిలో అసంపూర్తిగా రైతు సేవా కేంద్రం

చేపట్టిన భవనాలు	పూర్తి అయినవి	అసంపూర్తిగా ఉన్నవి
గ్రామ సచివాలయాలు	56	39
రైతు సేవా కేంద్రాలు	58	22
హెల్త్ క్లినిక్స్	42	14
పాల శీతలీకరణ కేంద్రాలు	30	1
డిజిటల్ గ్రంథాలయాలు	22	0

711 మందికి వైద్య సేవలు

జగ్గయ్యపేట గ్రామీణం: మండలంలోని షేర్‌మహమ్మద్ పేటలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 711 మందికి కంటి, వైద్య సేవలు అందించారు. అవసరమైన వాళ్లకు శస్త్రచికిత్సలు చేయించి కళ్లజోళ్లు అందిస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

మందులు ఇస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

డాక్యుమెంట్ పోయినది
పువ్వాడ అప్పారావు, S/o. రత్తయ్య, కంచికచర్ల గ్రామం, NTR జిల్లా, కంచికచర్ల గ్రామ రెవెన్యూ పరిధిలో కంచికచర్ల సబ్ రిజిస్ట్రార్ ఇలాకా డాక్యుమెంట్ నెంబర్ 56/1989 కంచికచర్లలో జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా జారిపడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు.
Cell: 99481 40096.

విజయవాడ తూర్పు

27న స్థాయీ సంఘ సమావేశం

విజయవాడ నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సమావేశం ఈ నెల 27న జరగనుంది. ఈ మేరకు సమావేశ తేదీని ప్రకటించడంతో కార్పొరేషన్ కార్యదర్శి విభాగం అధికారులు గురువారం అన్ని విభాగాల ప్రధాన అధికారులకు సర్క్యులర్ పంపారు. ఆయా విభాగాల అధికారులు వివిధ ప్రతిపాదనలను నిర్దేశిత గడువులోపు కార్యదర్శి విభాగానికి పంపాలని తెలిపారు. అధికారులు ప్రతిపాదించే అంశాల ఆధారంగా స్థాయీ సంఘ సభ్యులు తీర్మానాలు చేయనున్నారు. ప్రధాన ఎజెండా కింద పలు ప్రతిపాదనలు చర్చకు రానున్నాయి.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

స్పందనకు వందనం

✦ మూడో డివిజన్ గుణదల ఈఎస్ఐ రోడ్డు ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పొంగుతున్నాయని స్థానిక నివాసి గాబ్రియేలు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని పంపించి యంత్ర సాయంతో పూడిక తీయించారు. ✦ 3వ డివిజన్ గుణదల చిన్నరైస్ మిల్లు వంతెన ప్రాంతంలో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి కనకదుర్గ మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందిని పంపించి ఫాగింగ్ చేయించారు.
✦ 4వ డివిజన్ కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీలో 4-6/151 విద్యుత్ స్తంభానికున్న దీపం వెలగట్లేదని స్థానిక నివాసి నాగేశ్వరరావు ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని పంపించి కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. – న్యూస్‌టుడే, కరెన్సీనగర్

పరిశోధనలపై దృష్టి

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: విద్యార్థులు వినూత్నంగా ఆలోచించడంతో పాటు పరిశోధనలపై ఆసక్తి చూపాలని ఐర్లండ్ దేశంలోని ఎలిలిల్లీ ఫార్మాసంస్థలో క్వాలిటీ అష్యూరెన్స్ సీనియర్ అసోసియేట్ డి.సంతోష్ అన్నారు. సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ఫార్మకాగ్నసీ విభాగ ఆధ్వర్యంలో ఫార్మా రంగాలలో ఉపాధి అవకాశాల పై గురువారం సదస్సు నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఫార్మాస్యూటికల్ రంగంలో ఉపాధి అవకాశాలు గురించి తెలియజేశారు. కార్యనిర్వాహణాధికారి వి.కరుణశ్రీ, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఘంటా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమించేసి.. అద్దెకిచ్చేసి..

కృష్ణలంక సర్వీసు రోడ్డులో చిరువ్యాపారుల తిష్ట

రహదారి పక్కన ఆటోలు, టిఫిన్ బండ్లతో ఇలా..

కృష్ణలంక, న్యూస్‌టుడే: కృష్ణలంక ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన సర్వీసు రోడ్డు ఆక్రమణలకు నెలవుగా మారింది. కొంత మంది జీవనోపాధి పేరుతో రోడ్డుపై ముందుగా తోపుడు, టిఫిన్ బండ్లు పెట్టి కేవలం.. అనంతరం వాటిని అద్దెలకిచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా కళ్ల ముందు కన్పిస్తున్నా అధికారులు చోద్యం చూస్తుండడం విమర్శలకు తావిస్తోంది.

కృష్ణలంక సర్వీసు రోడ్డు సుమారు 2 కిలోమీటర్లు విస్తరించి ఉంది. 20, 21, 22 డివిజన్ల పరిధిలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. 20వ డివిజన్ ఎమ్ హోటల్ సెంటర్ నుంచి నుంచి 22వ డివిజన్ స్వర్గపురి వరకు ప్రధానంగా రోడ్డుకు ఇరువైపులా వాహనాలను ఇష్టారాజ్యంగా నిలుపుదల చేస్తున్నారు. దీంతో పాటు టిఫిన్, నూడిల్స్, కూరగాయలు, పండ్ల బండ్లు ఏర్పాటు చేస్తుండడంతో రోడ్డు ఉనికి ప్రశ్నార్థకంగా మారిపోయింది.

● రోడ్డుకు అనుసంధానించి డివిజన్లు ఉండడంతో ఆయా డివిజన్ల ప్రజలు సర్వీసు రోడ్డు ద్వారానే రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. మొదట్లో రోడ్డు మొత్తం కేవలం రెండు ప్రవేశమార్గాల ఏర్పాటుతో ఇబ్బందులు పడ్డ ప్రజలు ఆందోళన కారణంగా ఆయా డివిజన్లలో పలుచోట్ల మెట్ల మార్గాల తరహాలో ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేశారు. జాతీయ రహదారి నుంచి ప్రవేశించేందుకు నిర్దేశించిన మార్గాలు ఆక్రమణలకు లోనవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఒక్కో మెట్ల మార్గం నుంచి వేరొక మార్గం వరకు నెలకొని ఉన్న స్థలాన్ని కొందరు తమ గుప్పిట్లో పెట్టుకుని అద్దెలకిస్తున్నట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీఎంసీ పరిధిలోని రోడ్డును ఇతరులు అద్దెలకివ్వడంపై ప్రజలు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. జీవనోపాధి పేరుతో సాగుతున్న ఈ తతంగాన్ని అరికట్టకపోతే భవిష్యత్తులో మరిన్ని అనర్థాలు తలెత్తే అవకాశం ఉంటుందన్న అభిప్రాయం ప్రజల నుంచి వ్యక్తం అవుతోంది. పట్టణ ప్రణాళికా విభాగం, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాల్సిందిగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

నీటి పరీక్షలు నిర్వహించాలి

సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని అన్ని ప్రాంతాల్లో నిత్యం నీటి పరీక్షలు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బందరురోడ్డు, సూర్యారావుపేట, గిరిపురం, వేమూరి శ్యామలాదేవి రోడ్డు, ఏపీ రామారావు మార్గం, క్రీస్తురాజపురం, గుణదల, గంగిరెద్దులదిబ్బ, మహానాడు రోడ్డు ప్రాంతాల్లో ఆయన గురువారం పర్యటించారు. గంగిరెద్దులదిబ్బ నీటి ప్లాంట్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నీటి నమూనాలు సేకరించి తగిన పరీక్షలు చేయాలని అన్నారు. అవసరమైతే పైపులైన్ల మార్పులను ఆదేశించారు. నగరంలోని ఏ ప్రాంతంలోనూ నీటిపైపులైన్ల లీకులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కొండ ప్రాంతంలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని అసిస్టెంట్ ఇంజినీర్లు, ఎమినిటీస్ కార్యదర్శులను ఆదేశించారు. కె.షమ్మీ, వి.సత్యకుమారి, సామ్రాజ్యం, మోహనబాబు, గోపాలనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇటుకల తయారీపై మహిళలకు శిక్షణ

కరెన్సీనగర్: ఎంపీ కేశినేని శివనాథ్ ఫౌండేషన్, ఎనిఎ అండ్ ఈడీ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్ఐఆర్‌డీలో 3 రోజుల శిక్షణలో భాగంగా మొదటి రోజున ఎన్టీఆర్ జిల్లాకు చెందిన 35 మంది మహిళలకు బ్రిక్స్ తయారీపై శిక్షణ అందించారు. వీటి ద్వారా ఆదాయ మార్గాలు, పర్యావరణ పరిరక్షణ అంశాలతో పాటు నైపుణ్యాల అభివృద్ధి చేసుకుంటున్నారు. కంప్రెస్డ్ స్టెబిలైజ్డ్ ఎర్త్ బ్లాక్స్, ఆధునిక గృహ నిర్మాణ పద్ధతులపై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. డిసెంబరు 20 వరకు శిక్షణ కొనసాగుతాయని నిర్వాహకులు సి.కత్తిరేషన్, రమేష్‌శక్తి వేల్, మహ్మద్ ఖాన్‌లు తెలిపారు.

పాఠశాలల్లో వసతుల కల్పనకు కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పాటు అనేక వసతులు కల్పిస్తోందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. గురువారం 9వ డివిజన్ పటమటలంకలోని కొమ్మ సీతారావమ్మ జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.23 లక్షలతో నిర్మించే కెమిస్ట్రీ ల్యాబ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థులు 50 శాతం దాటేది కాదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సరైన మెనును అమలు చేయడం వల్ల విద్యార్థుల సంఖ్య 90 శాతానికి చేరిందని తెలిపారు. డీఈవో ఎల్.చంద్రకళ, నాయకులు యలమంచిలి దేవేంద్ర, పేరేపి ఈశ్వర్, చిలకలపూడి నరసింహారావు, అన్నాబత్తుల బాబి శ్రీదేవి, గల్లా రవి, చలసాని రమణ, గద్దె రమేశ్, కర్ణ రమేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మలత తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ రోబోటిక్స్‌లో విద్యార్థుల ప్రతిభ

పృథ్వీ, భార్గవ్‌లను అభినందిస్తున్న నిర్వాహకులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో ఈ నెల 14న నిర్వహించిన ఇంటర్ స్కూల్ నేషనల్ రోబోటిక్స్ పోటీల్లో గురునానక్ రోడ్డులోని డాన్‌బాస్కో సీబీఎస్ఈ పాఠశాల చదువుతున్న 8వ తరగతికి చెందిన విద్యార్థులు పృథ్వీ, భార్గవ్‌లు తయారు చేసిన ఆస్ట్రో రోబో ప్రాజెక్టుకు ప్రథమ బహుమతి లభించింది. నీతి ఆయోగ్ వారి నేషనల్ ఇన్నోవేషన్ హబ్ సెంటర్‌లో పాఠశాల విద్యార్థులకు రోబోటిక్స్, డ్రోన్ తయారీలో శిక్షణ ఇస్తుంది. విజేతలను పాఠశాల ప్రిన్సిపల్ సుమ, డైరెక్టర్ ఎస్.నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.

సిద్ధమవుతున్న కార్గో కార్యాలయం

విజయవాడ బస్ స్టేషన్, న్యూస్‌టుడే: వినియోగదారులకు, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆర్టీసీ కొరియర్ అండ్ పార్సిల్ కార్యాలయం నూతన హంగులతో ముస్తాబవుతోంది. ఎరైవల్ బ్లాక్‌లో ఉన్న కొరియర్ అండ్ పార్సిల్ కార్యాలయం వద్ద పార్సిల్ బుకింగ్‌కు వచ్చిన వారికి ఏసీ గదులను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో బుకింగ్‌కు వచ్చిన వారు ఏసీ గదుల్లో కూర్చునే వెసులుబాటును ఆర్టీసీ అధికారులు కల్పిస్తున్నారు. త్వరలో వినియోగదారులకు ఈ సదుపాయం అందుబాటులోకి వస్తుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

ట్రస్టు సేవలు అభినందనీయం

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జస్టిస్ జాస్తి చలమేశ్వర్

విజయవాడ సిటీ: గత దశాబ్ద కాలంగా కృష్ణప్రసన్న వివేకానంద యూత్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ అన్నారు. గురువారం నగరంలోని టిక్కిల్ రోడ్డులో ఏర్పాటు చేసిన కృష్ణ లా అసోసియేట్స్ కార్యాలయాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. జస్టిస్ చలమేశ్వర్ మాట్లాడుతూ ఈ కార్యాలయం న్యాయం కోసం వచ్చే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. న్యాయవాది కృష్ణ ప్రసన్న వైట్ల మాట్లాడుతూ తమ కార్యాలయంలో ప్రతి నెల రెండు, నాల్గవ ఆదివారాల్లో ప్రజలకు ఉచితంగా న్యాయ సలహాలు అందిస్తామని, ఈ సేవలను నగర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. హిందూ ధర్మ పరిషత్ ఛైర్మన్ దాసరి శ్రీనివాసులు, సీఏ సుంకర అక్కయ్యనాయుడు, సిద్ధార్థ అకాడమీ కోశాధికారి సూరెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్ఎల్‌వీ గ్రూప్ ప్రతినిధి రాజు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

మంటలార్పే విధానాన్ని వివరిస్తున్న కార్పొరేషన్ అగ్నిమాపక విభాగం అధికారులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని వ్యాపార సంస్థలు కచ్చితంగా అగ్నిప్రమాదాల నివారణా చర్యలు పాటించాలని నగరపాలక సంస్థ డీఎఫ్‌వో మాల్యాద్రి సూచించారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలపై నగరంలోని పలు ప్రాంతాల్లో వివిధ మాల్స్, వాణిజ్య సముదాయాలు, వ్యాపార సంస్థలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి, అగ్నిప్రమాదాల నివారణా పరికరాలు పరిశీలించారు. వాటిని ఏ విధంగా ఉపయోగించాలో సిబ్బందికి అవగాహన కలిగించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యాపార సంస్థ స్మోక్ డిటెక్టర్లు, స్ప్రింక్లర్లు, అలారం కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్ఎఫ్‌వో నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి

అర్జీదారు సమస్య వింటున్న క్రాంతి కుమార్

కరెన్సీనగర్: ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వేదికగా ప్రజాదర్బార్ కార్యక్రమం కీలకపాత్ర పోషిస్తోందని తెదేపా యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ అన్నారు. నాలుగో డివిజన్ భారతీనగర్‌లో గురువారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి హాజరై ప్రజల సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, డివిజన్ అధ్యక్షులు వడ్లపట్ల గోపాలకృష్ణ, రాజామణి, వేదవ్యాస్, సురేంద్ర, బత్తుల దుర్గారావు, నగీనా, కోడూరు వాసు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధన పత్రాల పరిశీలన

సమావేశంలో వీసీ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: జనవరి 12న డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు జయంతి సందర్భంగా నిర్వహించే 'పరిశోధన దినోత్సవం' రోజున విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉత్తమ పరిశోధకుడి అవార్డు ప్రకటించనుంది. దీనిని పురస్కరించుకొని ఆరోగ్య విశ్వవిద్యాలయంలో ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ అధ్యక్షతన పీజీ మెడికల్, అండర్ గ్రాడ్యుయేట్ల నుంచి 125 దరఖాస్తులను స్వీకరించి పరిశీలన చేపట్టింది. రిజిస్ట్రార్ రాధికారెడ్డి, పరిశోధన, అభివృద్ధి డైరెక్టర్ ఎం.లక్ష్మీసూర్యప్రభ, పబ్లికేషన్స్ డైరెక్టర్ కె.సుధ, ఫైనాన్స్ అధికారి టి.కృష్ణ, అనంతపురం ఎండోక్రైనాలజీ ఆచార్యులు ఎల్.బ్రహ్మానందం, మంగళగిరి ఎయిమ్స్ ఫ్యామిలీ మెడిసిన్ ఆచార్యులు రాజీవ్ అరవిందాక్షన్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ టి.కార్తీక్, నిమ్రా మెడికల్ సైన్సెస్ రీసెర్చ్ కో-ఆర్డినేటర్ మహబూబ్ వి.షేక్, హైదరాబాద్ జెరోహరమ్ ప్రేరణ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ సైంటిస్ట్ పి.రోజారాణిలు పాల్గొన్నారు.

గద్దె అనూరాధకు సన్మానం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షురాలిగా గద్దె అనూరాధ పేరు పరిశీలనలో ఉన్న కారణంగా ఆమెను మూడో డివిజన్ నాయకులు సన్మానించారు. డివిజన్‌లోని శ్రీరామచంద్రనగర్‌లోని తెదేపా కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో గద్దె రమేశ్ బాబు, యలమంచిలి పండు, సీతారామయ్య చౌదరి, తాడి బాబూరావు, పేరేపి ఈశ్వర్‌లు పాల్గొన్నారు.

సౌత్ కోస్టల్ రైల్వే నూతన కార్యవర్గం ఎన్నిక

విజయవాడ (రైల్వేస్టేషన్): సౌత్ కోస్టల్ జోన్‌కు ఎంప్లాయీస్ సంఘ్ జోనల్ కమిటీని గురువారం విజయవాడలో ఎన్నుకున్నారు. జోనల్ అధ్యక్షుడిగా టి.వి.చంద్రమౌళేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ఆకుల రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శిగా మర్రి రాఘవయ్య, జాయింట్ ప్రధాన కార్యదర్శిగా యడ్ల నాగేంద్రబాబు, ఏజీఎస్‌లుగా ఎ.రాధిక సుప్రియ, కె.నాగేశ్వరరావు, కోశాధికారిగా వై.సురేష్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

విజేతలతో ప్రిన్సిపల్ రమేశ్ తదితరులు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ హిందీ ప్రచార ప్రణాళికలో భాగంగా పీబీ సిద్ధార్థ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు గురువారం నవ భారతం- నవ ఖాదీ, హిందీ భాష ఉపయోగం, జాతీయోద్యమంలో ఖాదీ పాత్ర, గ్రామీణ చేనేత పరిశ్రమల ఆవశ్యకత అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బీఎస్సీ ప్రథమ సంవత్సరం విద్యార్థులు బి.భావన, జి.అక్షయ, ఎన్.యామిని ప్రథమ స్థానంలో నిలిచారు. కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేశ్, ఖాదీ, గ్రామీణ కమిషనర్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ రవికుమార్, హిందీ కార్యాలయ అధికారి ఎస్.ఉదయకిరణ్ వీరికిఇ బహుమతులు అందజేశారు.

దాడి కేసులో జైలుశిక్ష.. జరిమానా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: దాడి కేసులో నిందితుడికి 6 నెలల సాధారణ జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ 1వ అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎం.ఎస్.కరీముల్లా గురువారం తీర్పు చెప్పారు. గిరిపురానికి చెందిన రాజేష్ 2021 జనవరి 14న ఇంటికి వస్తుండగా ఏసోబు అడ్డుకుని గునపంతో తలపై కొట్టాడు. దీంతో బలమైన గాయం కాగా..దీనిపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. మొత్తం 9 మంది సాక్షులను విచారించారు. నిందితుడు ఏసోబుపై నేరం రుజువు కావడంతో అతనికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

నేడు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

విజయవాడ సిటీ: జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన శుక్రవారం విజయవాడ గుణదలలోని సెయింట్ జోసెఫ్ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ తెలిపారు. ప్రదర్శన ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

ఉత్సాహంగా కృష్ణా వర్సిటీ ఫుట్‌బాల్ టోర్నీ

పోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఆంధ్రా లయోలా కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజులు జరుగుతున్న కృష్ణా వర్సిటీ అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ పోటీలో పలు జట్లు ఉత్సాహంగా తలపడ్డాయి. నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో జరుగుతున్న ఈ పోటీలో నాకౌట్ దశలో పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు 4-0 గోల్స్ తేడాతో డాక్టర్ ఎల్‌హెచ్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(మైలవరం) జట్టుపై విజయం సాధించి లీగ్ దశలో ప్రవేశించింది. సాయంత్రం జరిగిన లీగ్ పోటీల్లో ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు 4-1 గోల్స్ తేడాతో ఆంధ్రా లయోలా కళాశాల జట్టుపై, పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు 2-0 గోల్స్ తేడాతో కేబీఎన్ కళాశాల జట్టుపై విజయం సాధించాయి. పోటీలను కళాశాల ప్రిన్సిపల్, పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి ఫాదర్ మెల్కియోర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమాన్ని పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.చౌదయ్య పర్యవేక్షించారు.

రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్‌లో కాంస్యం

జీవన్ సందేశ్‌ను అభినందిస్తున్న శారదాదేవి, రమేష్‌బాబు తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: మొగల్రాజపురంలోని శారద విద్యా సంస్థలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి కె.జీవన్ సందేశ్ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ పోటీల్లో కాంస్య పతకం కైవసం చేసుకున్నాడని కళాశాల జీఎం జీవీ రావు తెలిపారు. ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు గుంటూరులో జరిగిన 69వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-19 బాలబాలికల ఫెన్సింగ్ పోటీలో ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జీవన్ సందేశ్ తృతీయ స్థానం సాధించడం ద్వారా రాష్ట్ర జట్టులో స్థానం సాధించాడని పేర్కొన్నారు. త్వరలో జరిగే 69వ జాతీయ స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు జీవన్ సందేశ్ ప్రాతినిధ్యం వహిస్తాడని వివరించారు. గురువారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జాతీయ పోటీలకు ఎంపికైన జీవన్ సందేశ్‌ను శారదా విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.రమేష్‌బాబు, ఎండీ వై.శారదాదేవి, కళాశాల సలహాదారుడు ఈఎస్ఆర్కే ప్రసాద్‌లు అభినందించారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని జీవన్ సందేశ్‌ను అభినందించారు.

'చూడకుండా చదవడం'పై కార్యశాల



కరెన్సీనగర్, న్యూస్‌టుడే: బెంగళూరులోని ఎనేబుల్ ఇండియా సంస్థ సహకారంతో ఆంధ్రా లయోలా కళాశాలలోని ఉన్నత విద్య ప్రత్యేక అవసరాల విభాగం(హెప్సాన్) సంయుక్త ఆధ్వర్యంలో గురువారం దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు 'చూడకుండా చదవడం'పై కార్యశాల నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్, కరస్పాండెంట్ ఫాదర్ రెక్స్ ఏంజిల్ ప్రారంభించి మాట్లాడారు. ముఖ్య అతిథిగా విజువల్లీ ఛాలెంజ్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి.రవీంద్రబాబు పాల్గొన్నారు. ఎనేబుల్ ఇండియా నిపుణులు వై.రాజేష్, వి.నాగబాబు కార్యశాలలో ఉపయోగించిన యాప్‌లను వివరించారు. సుమారు 75 మంది దృష్టి లోపం ఉన్నవారు పాల్గొనగా, కార్యశాలను హెప్సాన్ సమన్వయకర్త జి.సహాయ భాస్కరన్ పర్యవేక్షించారు.

జిల్లా వాలీబాల్ బాలుర జట్టుకు నాలుగో స్థానం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు జరిగిన 69వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-14 బాలబాలికల వాలీబాల్ పోటీలో జిల్లా బాలుర జట్టు నాల్గవ స్థానాన్ని సాధించిందని జట్టు కోచ్ ఎస్.రత్నం తెలిపారు. గురువారం ముగిసిన పోటీల్లో జిల్లా బాలుర జట్టు మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో పశ్చిమ గోదావరి జట్టుతో హోరాహోరీగా తలపడి ఓటమిపాలై నాల్గవ స్థానంలో నిలిచింది. జట్టులో రాణించిన ఎ.సంపత్‌కుమార్ (చిత్తాపూర్), ఎ.లికేష్‌చౌదరి(విజయవాడ), బాలికల విభాగంలో ఆర్.మనస్వి (గొల్లపూడి), కె.తేజస్విని (గోసాల)లు రాష్ట్ర బాలబాలికల జట్టులో స్థానం సాధించారని పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా జట్లకు మేనేజర్లుగా వ్యవహరించిన బి.నాగమణి (పీడీ, వత్సవాయి), కె.సాంబశివరావు(పీడీ, భాస్కరరావుపేట)లను, రాష్ట్ర జట్లకు ఎంపికైన క్రీడాకారులను పలువురు అభినందించారు.

ఎన్టీఆర్ వర్సిటీ బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక నేడు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన చిన్నకాకానిలోని ఎన్ఆర్ఐ వైద్య కళాశాలలో వర్సిటీ పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి తెలిపారు. వర్సిటీకి అనుబంధంగా ఉన్న వైద్య, దంత, ఆయుర్వేద, హోమియోపతి, యునాని, బీఎన్‌వైఎస్, ఫిజియోథెరపీ, బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ ఎంఎల్‌టీ కళాశాలల విద్యార్థులు ఎంపిక పోటీలో పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు చెన్నైలోని ఎస్ఆర్ఎం వర్సిటీలో జరిగే సౌత్ జోన్ అంతర్ వర్సిటీ బాస్కెట్‌బాల్ పోటీల్లో ఎన్టీఆర్ వర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు. ఆసక్తిగల క్రీడాకారులు తగు అర్హత పత్రాలతో 19వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్ఆర్ఐ కళాశాల వ్యాయామ సంచాలకునికి రిపోర్టు చేయాలన్నారు.

21న జిల్లా సీనియర్ కబడ్డీ జట్టు..

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక రైల్వే క్రీడా ప్రాంగణంలో ఈ నెల 21వ తేదీన ఎన్టీఆర్ జిల్లా సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని ఎన్టీఆర్ జిల్లా కబడ్డీ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి తోకల సుధాకర్ తెలిపారు. పాల్గొనే క్రీడాకారులకు వయోపరిమితి లేదని, శరీర బరువు 85 కేజీల్లోపు ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఒరిజనల్ ఆధార్ కార్డుతో అదే రోజు సాయంత్రం 3 గంటలకు రైల్వే క్రీడా ప్రాంగణంలో హాజరవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 94919 60547, 77029 59293 నంబర్లపై సంప్రదించాలన్నారు.

ఎన్టీఆర్ వర్సిటీ టీటీ జట్టు..

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఐజీఎంసీ స్టేడియంలో జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం హాలులో గురువారం జరిగిన డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీ పురుషుల టేబుల్ టెన్నిస్ జట్టు ఎంపిక పోటీల్లో రాష్ట్రంలోని వర్సిటీకి అనుబంధంగా ఉన్న పలు కళాశాలలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లీగ్ పద్ధతిలో పోటీలు నిర్వహించి ప్రతిభగల క్రీడాకారులను వర్సిటీ జట్టుకు ఎంపిక చేస్తామని వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి తెలిపారు. ఎంపికైన జట్టు సభ్యులను త్వరలో ప్రకటిస్తామని ఆయన చెప్పారు.

టెట్ నుంచి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయించాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్ రాయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి ఇప్పటికి నాలుగు నెలలైనా.. రాష్ట్ర ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయకపోవడం సరికాదని, వెంటనే పిటిషన్ వేయాలని మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. గురువారం ధర్నా చౌక్‌లో యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 2010 ముందు నియమితులైన లక్ష మంది ఉపాధ్యాయులు టెట్ పాస్ కాకపోతే వాలంటరీ రిటైర్‌మెంట్ చేసి పంపాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఉపాధ్యాయులు ఆందోళనలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్పీ మనోహర్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య, జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడారు ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏవోతోపాటు డీఈవో చంద్రకళకు వినతిపత్రం ఇచ్చారు.

In The Court of the Vth Addl Dist Judge at Vijayawada
CMA No. 16/2024

Between:-
Y.Nishanth Krishna **...Appellant**
and
3. Jonnalagadda Seshachala Sarma, S/o Rama Rao, R/o D.No. 28-4-11, Peddibotlavari Street, Governorpet, Vijayawada.
4. Jonnalagadda Dileep, S/o Seshachala Sarma, R/o 28-4-11, Peddibotlavari Street, Governorpet, Vijayawada.
... Respondant No. 3 & 4

ఈ నెంబరు CMAలో తమ Court వారి ఉత్తర్వులు ప్రకారము సదరు Respondant No. 3 &4కు ఎన్నిసార్లు Noticeలు పంపించినా అందుకొనకపోవుటచే తమ Court వారు paper publication order pass చేసియున్నారు. సదరు Respondant No. 3&4 ది. 8-1-2026వ తేదీన ఉ॥ 10.30 ని॥లకు పై Court వారి ఎదుట హాజరై ఆక్షేపణలు వున్న తెలుపుకొనవలెను. లేనియెడల వారి పరోక్షమున CMA No. 16/2025 తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా : 8-1-2026

డి.శ్రీనివాసరెడ్డి, కె.లావణ్య
అడ్వకేట్స్, విజయవాడ

ప్రకటన

విజయవాడ వాస్తవ్యులు అయిన గోలి సుబ్బారావు గారి కుమారుడు గోలి బాల సత్య శ్రీనివాసరావు అలియాస్ శ్రీనివాస్ ఆర్ గోలి గారు మరియు శ్రీనివాస్ ఆర్ గోలి గారి భార్య మరియు మిర్తిపాటి సింహాచలం గారి కుమార్తె గోలి శివ సూర్య కుమారి అలియాస్ సూర్య కె మిర్తిపాటి గార్లకు చెందిన చ.గ. 533-33లు స్థిరాస్తి స్థలము అందలి గ్రౌండ్, ఫస్ట్ మరియు కొద్దిపాటి సెకండ్ ఫ్లోర్లుగా గల ఆర్.సి.సి డూప్లెక్స్ బిల్డింగును నా క్లయింట్ విజయవాడ వాస్తవ్యులు అయిన గౌతమ్ అగర్వాల్ గారి భార్య మమత అగర్వాల్ గారు క్రయం పొందుటకు ఒప్పందం కుదుర్చుకొని, విక్రయ అడ్వాన్సు చెల్లించియున్నారు. సదరు ఆస్తిపై చెల్లదగిన బాకీలు గాని, తనఖాలు గాని, ఏవిధములైన క్రయములు గాని, యెట్టి అన్యాక్రాంతములు ఉన్నయెడల దిగువ తెలిపిన నా క్లయింట్ చిరునామాకు లిఖిత పూర్వకముగా రిజిస్టర్ పోస్టు విత్ ఎకనాలెడ్జ్‌మెంట్ ద్వారా ఈ ప్రకటన తేదీ నుండి పది రోజులు లోపుగా తెలియచేయవలసినది. దరిమిలా నా క్లయింట్ పై తెలిపిన వారలకు బాలెన్స్ క్రయ ప్రతిఫలము చెల్లించి, వారలనుండి సక్రమమైన రిజిస్టర్ విక్రయ దస్తావేజు పొందగలవారనియు, దరిమిలా వచ్చు యెట్టి క్లయిములు నా క్లయింటును బైండు చేయజాలవని ఇందువమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: యన్.టి.ఆర్ జిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రారు కార్యాలయ పరిధి, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, గుణదల గ్రామ రీ సర్వే నెం. 464/1 మరియు 461 అసెస్మెంట్ నెం.1073142215, డోరు నెం. 54-20/2-11బిర్లు దాఖలా. **తూర్పు:** షేక్ ఖాదర్ వలి వగైరాల ఆస్తి అ.60-0లు, **దక్షిణం:** డి.వి.కుటుంబరావు గారి ఆస్తి అ.80-0లు, **పడమర:** అ.33-0లు వెడల్పు గల మున్సిపల్ రోడ్డు అ.60-0లు, **ఉత్తరం:** కాశీనాధుని కృష్ణవేణి గారి ఆస్తి అ.80-0లు.
ఈ హద్దుల మధ్య చ.గ.533-33లు స్థిరాస్తి స్థలము అందలి గ్రౌండ్, ఫస్ట్ మరియు కొద్దిపాటి సెకండ్ ఫ్లోర్లుగాగల ఆర్.సి.సి. డూప్లెక్స్ బిల్డింగ్ వగైరా యావత్తు కట్టడము, అందుకు సంబంధించిన యావద్విశిష్ట కలప వగైరా సామానుతో సహా అందలి ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సర్వీస్ కనెక్షన్లు, వాటి సెక్యూరిటీ డిపాజిట్ సహా అందలి లెట్రిన్లు, బాత్‌రూమ్‌లు డ్రైనేజీ కనెక్షన్ సహా మున్సిపల్ వాటర్ ట్యాప్, సర్వీస్ కనెక్షన్, దాని సెక్యూరిటీ డిపాజిట్‌తో సహా మోటార్ వగైరా యావత్తు వసరులుతో సహా యావత్తు యాజ్‌మెంట్ హక్కులతో సహా నా క్లయింటు విక్రయము పొందబోవుచున్నారు.

నా క్లయింట్ చిరునామా:
మమత అగర్వాల్,
భర్త : గౌతమ్ అగర్వాల్
డోరు నెం. 40-15/2-2, వైశాలి టవర్స్,
బృందావన్ కాలనీ, విజయవాడ,
యన్.టి.ఆర్.జిల్లా

ఇట్లు
M.D.N. Nageswara Gupta,
Advocate,
H.R.T. Residency,
GF-104, Siddhartha Nagar,
Vijayawada, NTR District

విజయవాడ పశ్చిమ

ఎల్‌ఓసీ పత్రం అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఎమ్మెల్యే సుజనాచౌదరి సహకారంతో ఎల్‌ఓసీ మంజూరైంది. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న 46వ డివిజన్ అంబేడ్కర్ నగర్‌కు చెందిన సరళకు రూ.3.89 లక్షల ఎల్‌ఓసీ ప్రభుత్వం మంజూరు చేసింది. గురువారం ఎల్‌ఓసీ పత్రాన్ని భవానీపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో భాజపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు.

మహాత్మాగాంధీ పేరు తొలగింపుపై నిరసన

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ గాంధీహిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం గాంధీహిల్‌పై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జంధ్యాల శంకర్, వైస్ ఛైర్మన్, వై.రామచంద్రరావు తదితరులు మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగింపు చర్యలు మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రావి శారద, జాయింట్ సెక్రటరీ, సభ్యులు జి.రష్మి, జి.నియంత, చెన్నుపాటి నజీర్, సాధిక్, శివ శంకర్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

★ రథం సెంటర్‌లో చెత్త తరలించడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన పారిశుద్ధ్య అధికారులు సిబ్బందితో చెత్త తీయించారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

? చిట్టినగర్ కర్మెల్ చర్చి ఎదురు వీధిలో పక్క కాలువలో పూడిక తీయడం లేదు. **- కబీర్, స్థానికుడు.**

✔ పరిశీలిస్తాం. **- వేణు గోపాల్, స్థానిక శానిటరీ అధికారి.**

? పాత రాజరాజేశ్వరి పేట బీరువాల కంపెనీ వీధిలో రోడ్డు పై చెత్త దర్శనం ఇస్తుంది. **-మీరా, స్థానికుడు.**

✔ చెత్త తరలిస్తాం. **- రంగారావు, స్థానిక శానిటరీ అధికారి.**

– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

రోడ్డుపై వ్యర్థాల తొలగింపు

రోడ్డు పగలగొట్టిన శిథిలాలు, ఇతర వ్యర్థాలు భీమనవారిపేట, బలగంశెట్టి వారి వీధి అడ్డ రోడ్డులో వదిలేయడంతో వాహన చోదకులు పడుతున్న ఇబ్బందుల నేపథ్యంలో ఈనెల 17న తేదీన 'ఈనాడు' విజయవాడ పశ్చిమ 'పేజీలో 'ఎవరూ పట్టించుకోకపోతే ఎలా' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన పారిశుద్ధ్య అధికారులు సిబ్బందితో వ్యర్థాలు తొలగించారు. దీంతో రాకపోకలకు మార్గం సులభంగా ఉంటుందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

20న పరవస్తు సాహితీ సదస్సు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఈనెల 20న పరవస్తు చిన్నయ సూరి జయంతి పురస్కరించుకొని చిన్నసూరి సాహితీ పీఠం, పోలవరపు కళా సమితి సంయుక్తంగా గోపాల్‌రెడ్డి రోడ్డులోని బుక్ ఫెస్టివల్ లైబ్రరీ ప్రాంగణంలో సాహితీ సదస్సును నిర్వహిస్తున్నట్లు సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.శేషగిరిరావు ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కానున్న సాహితీ సదస్సులో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, విశ్రాంత ఐఏఎస్ అధికారి దువ్వూరపు రామారావు, చిన్నయ సూరి సాహితీ పీఠం అధ్యక్షుడు టి.శోభనాద్రి, ప్రపంచ తెలుగు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచంద్ సాహితీ వేత్తలు పాల్గొంటారని పేర్కొన్నారు.

రీల్స్ మత్తులో ప్రమాదాల బాట

రోడ్లపై యువకుల ఫీట్లు..

సామాజిక మాధ్యమాల్లో పోస్టులు

భవానీపురం, న్యూస్‌టుడే

సామాజిక మాధ్యమాల్లో పెట్టేందుకు యువకులు ప్రమాదకరంగా ఫీట్లు చేస్తున్నారు. రహదారులపై ఇష్టం వచ్చినట్లు వెళ్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ప్రశ్నించే వారిపై దాడులకు పాల్పడుతున్నారు. పోలీసుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టం వచ్చినట్లు తిరుగుతున్నారని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

★ కనకదుర్గ పైవంతెన, భవానీపురం క్రాంబ్వే రోడ్డు, జాతీయ రహదారి తదితర ప్రాంతాల్లో యువకులు ద్విచక్ర వాహనాలపై ఇష్టారాజ్యంగా వెళ్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో లైక్‌లు, వీక్షణల కోసం.. ఫాలోవర్స్‌ను పెంచుకోవడానికి ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్నారు.

★ పగలు, రాత్రి తేడా లేకుండా రోడ్లపై తిరుగుతూ ద్విచక్ర వాహనాల ముందు టైర్ గాల్లోకి లేపి వెళ్తున్నారు. ఆ విధంగా వెళ్లే దృశ్యాలను ఇంకొకరు వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పెడుతున్నారు.

క్రాంబ్వే రహదారిపై ప్రమాదకరంగా వెళ్తున్న యువకులు

ప్రమాదకరంగా ప్రయాణం..

యువకులు ద్విచక్ర వాహనాలపై ఫీట్లు చేయటం వల్ల ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉంది. గతంలో కూడా ఈ విధంగా ఫీట్లు చేసి ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో కనకదుర్గ పైవంతెనపై వాహనాల పోటీలు ఎక్కువగా జరుగుతున్నాయి. భవానీపురం వైపు నుంచి కనకదుర్గమ్మ గుడి వరకు పోటీలు పెట్టుకుంటున్నారు. యువకులు ఒకరితో ఒకరు పోటీలు పెట్టుకుంటున్నారు.

★ ఖరీదైన బైక్‌లు, అధిక సీసీ వాహనాల్లో వెళ్తున్నారు. రాత్రి సమయంలో పోలీసులు నిఘా తక్కువగా ఉండడంతో ఆ సమయంలో పోటీలు పడుతున్నారు. పోలీసుల పర్యవేక్షణ తక్కువగా ఉండడంతో అడ్డు అదుపు లేకుండా పోయిందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

★ ఒక్కో ద్విచక్ర వాహనంపై ముగ్గురు, నలుగురు కూడా కూర్చుని ప్రయాణం చేస్తున్నారు. మరి ముఖ్యంగా మైనర్లు కూడా బైక్ రేసింగ్‌లకు అలవాటు పడుతున్నారు.

★ పోలీసులు ద్విచక్ర వాహనాలపై ఫీట్లు చేసే యువకులను గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రహదారులపై ప్రమాదకరంగా వెళ్లే వారిని గుర్తించేందుకు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

'ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ రాజకీయం'

భవానీపురం, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ పేరుతో కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తుందని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మ ఆరోపించారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పథకాల నుంచి విమానాశ్రయాల వరకు రాహుల్‌గాంధీ కుటుంబసభ్యుల పేర్లు ఎందుకు పెట్టారని విమర్శించారు. వికసిత్ భారత్ రోజ్‌గార్ ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వెల్లడించారు. ఉపాధి హామీ పథకం పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచితే సంతోషించాల్సిన ఆ పార్టీ నాయకులు బాధపడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్, వైకాపా నాయకులకు అసత్యాలు ప్రచారం చేయడం అలవాటుగా మారిందన్నారు. ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ హయాంలో మెడికల్ కళాశాలలను పూర్తి చేయకుండా.. ఇప్పుడు పీపీపీకి వ్యతిరేకంగా కోటి సంతకాలతో గవర్నర్‌ను కలవడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు.

సుపరిపాలనకు ప్రజాదర్బార్ నిదర్శనం

అర్జీలు తీసుకుంటున్న కూటమి నాయకులు

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: సుపరిపాలనకు ప్రజాదర్బార్ నిదర్శనమని మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న తెలిపారు. 34వ డివిజన్ కేదారేశ్వరపేట మసీద్ సెంటర్ 4వ లైన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు గురువారం ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి పశ్చిమ నియోజకవర్గ తెదేపా నాయకులు.. డివిజన్ అధ్యక్షుడు అడ్డూరి కొండలరావు అధ్యక్షతన ప్రజాదర్బార్ నిర్వహించారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు తమ సమస్యలు తెలిపేందుకు తరలి వచ్చారు. అర్జీలు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని కోరారు. కొన్ని అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించారు. రేషన్ కార్డ్ మ్యాపింగ్, కొత్త రేషన్ కార్డ్, టిడ్కో ఇళ్లు, ఇంటి స్థలాలు, పింఛన్లు, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సమస్యలు, సీనియర్ సిటిజన్ సమస్యలపై అధికంగా అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు ప్రతి వారం నియోజకవర్గంలో ఒక్కో డివిజన్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తామని చెప్పారు. వచ్చిన అర్జీలకు పదిహేను రోజుల్లో పరిష్కారం చూపించే దిశగా ఎంపీ కార్యాలయ సిబ్బంది ప్రభుత్వాధికారులతో కలిసి చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో 34వ డివిజన్ తెదేపా కార్యదర్శి కళాతన్వి, కొట్టేటి హనుమంతరావు, ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఎం.ఎస్.బేగ్, ఫతావుల్లా పరిశపోగు రాజేష్ గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పాల మాధవ, రాష్ట్ర నగరాల సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ సుకాశి కిరణ్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గాంధీహిల్‌పై 'బ్యాడ్ గర్ల్స్' చిత్ర బృందం సందడి

విద్యాధరపురం, విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ పాటకు సంగీతం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నట్లు సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ తెలిపారు. 'బ్యాడ్ గర్ల్స్' చిత్రం విడుదల సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు దుర్గమ్మ దర్శనం చేసుకున్న అనంతరం పాతబస్తీలోని గాంధీకొండపై విలేకరుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా రూబెన్స్ మాట్లాడుతూ.. సందేశాత్మక చిత్రంగా 'బ్యాడ్ గర్ల్స్' పేరుతో దర్శకుడు మున్నా రూపొందించారని చెప్పారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు విశేష స్పందన వస్తున్నాయన్నారు. దర్శకుడు మున్నా మాట్లాడుతూ.. నేటి సమాజంలో నిజజీవితాల ఆధారంగా ఈ చిత్రం తీశామన్నారు. నలుగురు అమ్మాయిలు ఇంటి నుంచి సింగపూర్ వెళ్లిన తర్వాత వారి వచ్చిన మార్పులు కథ అని తెలిపారు. కార్యక్రమంలో కథానాయకుడు రోహన్, కథనాయకులు పాయల్ చెంగప్ప, రోషిణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్, దర్శకుడు మున్నా తదితరులు

రైల్వే ఆస్తులను కాపాడుకోవాలి

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఆర్‌ఎం మోహిత్ సోనాకియా, రామయ్య, భరణి భాను ప్రసాద్, రాఘవేంద్ర, వెంకటేశ్వరరావు తదితరులు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే : రైల్వే ఆస్తులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్‌ఆర్ఈఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాఘవయ్య సూచించారు. గురువారం రైల్వే ఆడిటోరియంలో నిర్వహించిన 114వ జనరల్ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్(డీఆర్‌ఎం) మోహిత్ సోనాకియా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాఘవయ్య మాట్లాడుతూ.. రైల్వే కాలనీల్లో, క్వార్టర్ శిథిలావస్థలో ఉన్నాయని అన్నారు. ప్రైవేటీకరణ పేరుతో రైల్వేలను కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందని చెప్పారు. ఏడో వేతన సంఘంలో పే రివిజన్ కోసం పదేళ్లు ఆగనవసరం లేదని రిపోర్టు ఇచ్చిన ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. టెక్నీషియన్-2ను 1లో కలపాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండరును డీఆర్‌ఎంతో కలిసి ఆవిష్కరించారు. సికింద్రాబాద్, హైదరాబాద్, గుంటూరు, రాజమహేంద్రవరం, డివిజన్ల నాయకులు, సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

నీటి పరీక్షలు నిర్వహించండి

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ నగరపాలక సంస్థ: నగరంలోని అన్ని ప్రాంతాల్లో నిత్యం నీటి పరీక్షలు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బందరురోడ్డు, సూర్యారావుపేట, గిరిపురం, వేములు శ్యామలాదేవి రోడ్డు, ఏలూరు రాఘవయ్య పార్కు, క్రీస్తురాజపురం, గుణదల, గంగిరెద్దులదిబ్బ, మహానాడు రోడ్డు ప్రాంతాల్లో ఆయన గురువారం పర్యటించారు. గంగిరెద్దులదిబ్బ నీటి ప్లాంట్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నీటి నమూనాలు సేకరించి తగిన పరీక్షలు చేయాలని అన్నారు. అవసరమైతే పైపులైన్లు మార్చాలని ఆదేశించారు. నగరంలోని ఏ ప్రాంతంలోనూ నీటిపైపులు లీకులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కొండ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని అసిస్టెంట్ ఇంజినీర్లు, ఎమినిటీస్ కార్యదర్శులను ఆదేశించారు.

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున ఉదయం 3 గంటలకు సుప్రభాత సేవ, 3.30 గంటలకు వస్త్రాలంకరణ సేవ, 4 గంటలకు దేవి ఖడ్గమాలార్చన నిర్వహిస్తారు.

★ **ఉదయం:** 5 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం క్యూలైన్లో అనుమతిస్తారు. యాగశాలలో ఉదయం 6.30 గంటలకు గణపతి హోమం, 7 గంటలకు రుద్ర హోమం, 7.30 గంటలకు నవగ్రహ శాంతి హోమం, 8 గంటలకు మృత్యుంజయ హోమం, 8.30 గంటలకు చండీహోమం నిర్వహిస్తారు. ప్రాకార మండపంలో ఉదయం 7.30 గంటలకు లక్ష కుంకుమార్చన, 8 గంటలకు శ్రీచక్రనవావరణార్చన, మల్లేశ్వరాలయ ప్రాంగణంలో 9 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు.

★ **మధ్యాహ్నం:** 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పంచభోగ నివేదన చేస్తారు. అన్ని దర్శనం క్యూలైన్లు నిలిపి వేస్తారు. వీఐపీ, ప్రోటోకాల్ దర్శనాలు ఈ సమయంలో ఉండవు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు దర్శనాలకు భక్తులను అనుమతిస్తారు.

★ **సాయంత్రం:** సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన సేవ(గురువారం మాత్రమే), 6 గంటల నుంచి 7 గంటల వరకు నివేదన, వేద స్వస్తి, పంచహారతులు నిర్వహిస్తారు. అన్ని దర్శనాలను ఈ సమయంలో నిలిపి వేస్తారు. రాత్రి 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు.

★ ప్రతి రోజు రాహుకాలంలో నటరాజ స్వామి ఆలయ ప్రాంగణంలో రాహుకేతు పూజలు జరుగుతాయి. టికెట్ రుసుము చెల్లించిన భక్తులను మాత్రమే అనుమతిస్తారు. www.kanakadurgamma.com,https://www.aptemples.ap.gov.in వెబ్ సైట్ల ద్వారా ఆర్జిత సేవా టికెట్లు, ఇతర సమాచారం అందుబాటులో ఉంది. వాట్సప్ నంబర్ 95523 00009 ఆర్జిత సేవలు, దర్శనం టికెట్లు, విరాళాలు ఇవ్వొచ్చు.

★ ఉదయం 11 నుంచి 3 గంటల వరకు మల్లికార్జున మహా మండపం రెండో అంతస్తులో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తారు.

★ దుర్గగుడి ఘాట్ రోడ్డులో ఓంకార మలుపు వద్ద ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ కౌంటరులో భక్తులు దర్శనం, ఆర్జిత సేవల టికెట్లు, విరాళాలను ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు.

కాలువకు మరమ్మతులు ఎప్పుడో?

చిట్టినగర్ సమీపంలోని మరుపిళ్ల చిట్టి పార్కు ఎదురుగా గండమాల అచ్చమ్మ వీధి ప్రధాన రహదారి పక్కన అవుట్ ఫాల్ డ్రెయిన్ పాడైంది. కాలువ అంచు భాగం పూర్తిగా దెబ్బతింది. చిన్నపాటి వర్షం కురిసిన కొండ ప్రాంతం నుంచి నీరంతా దిగువ భాగానికి చేరుకుంటుంది. దీంతో కాలువ పొంగి మురుగు నీరు, వర్షం నీరు కలిసి రోడ్డుపై ప్రవహిస్తున్నాయి. దీనికితోడు రోడ్డుపై గుంతల కారణంగా రాకపోకల సమయంలో అవస్థలు పడుతున్నామని వాహన చోదకులు వాపోతున్నారు. ఉప్పలపాటి రామచంద్రరాజు వీధిలో రోడ్డు పక్కన కాలువ కూడా ఇదే పరిస్థితి. సంబంధిత అధికారులు స్పందించి పాడైన కాలువలకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

బాలికల వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన

విద్యాధరపురం, న్యూస్‌టుడే: బాలికల వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన పెరిగేందుకు వైద్యుల సహకారం అవసరం అని సుజనా ఫౌండేషన్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ పైలా సురేష్‌బాబు పేర్కొన్నారు. పాతబస్తీలోని సుందరమ్మ బాలికల ఉన్నత పాఠశాలలో సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సులో సురేష్‌బాబు మాట్లాడుతూ.. విద్యార్థినులకు అవగాహన కల్పించేందుకు సుజనా ఫౌండేషన్ ప్రతి సదస్సులో మహిళా వైద్యులను భాగస్వాములను చేస్తుందన్నారు. మహిళా వైద్యురాలు శ్రీలక్ష్మి విద్యార్థినుల ఆరోగ్యంపై సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గ్రీష్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సురేష్‌బాబు, వైద్యురాలు శ్రీలక్ష్మి, ప్రిన్సిపల్ గ్రీష్మ, వెంకటరమణ తదితరులు

వినియోగదారులకు మెరుగైన సేవలు

విజయవాడ బస్ స్టేషన్, న్యూస్‌టుడే: వినియోగదారులకు, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆర్టీసీ కొరియర్ అండ్ పార్సిల్ కార్యాలయం నూతన హంగులతో ముస్తాబవుతుంది. ఎరైవల్ బ్లాక్‌లో ఉన్న కొరియర్ అండ్ పార్సిల్ కార్యాలయం వద్ద పార్సిల్ బుకింగ్‌కు వచ్చిన వారికి ఏసీ గదులను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో బుకింగ్‌కు వచ్చిన వారు ఏసీ గదుల్లో కూర్చునే వెసులుబాటును ఆర్టీసీ అధికారులు కల్పిస్తున్నారు. త్వరలో వినియోగదారులకు ఈ సదుపాయం అందుబాటులోకి వస్తుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

ముస్తాబవుతున్న ఆర్టీసీ కొరియర్ అండ్ కార్గో కార్యాలయం

సౌత్ కోస్టల్ రైల్వే నూతన కార్యవర్గ ఎన్నిక

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: సౌత్ కోస్టల్ జోన్‌కు ఎంప్లాయీస్ సంఘ్ జోనల్ కమిటీని గురువారం విజయవాడలో ఎన్నుకున్నారు. జోనల్ అధ్యక్షుడిగా టి.వి.చంద్రమౌళేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ఆకుల రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శిగా మర్రి రాఘవయ్య, జాయింట్ ప్రధాన కార్యదర్శిగా యడ్ల నాగేంద్రబాబు, ఏజీఎస్‌లుగా ఎ.రాధిక సుప్రియ, కె.నాగేశ్వరరావు, కోశాధికారిగా వై.సురేష్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఎన్నికైన సభ్యులు

సాంస్కృతిక పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విజేతలతో కళాశాల కార్యదర్శి శ్రీనివాస్, ప్రిన్సిపల్ కృష్ణవేణి,వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణ

చిట్టినగర్, న్యూస్‌టుడే: సాంస్కృతిక పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతులు అందుకున్నట్లు కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు. ఇటీవల పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విశ్లేషక్-2కె25 పేరుతో అంతర్ కళాశాలల సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. వాటిల్లో విజేతల అభినందన కార్యక్రమం కళాశాల కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. జానపద నృత్య విభాగంలో తమ విద్యార్థులు అలీ, హాసిని, బాలు, సుధీర్ ప్రథమ బహుమతి సాధించారని వివరించారు. శాస్త్రీయ నృత్య విభాగంలో కావ్య ద్వితీయ బహుమతి, రీల్స్ మేకింగ్ పోటీల్లో సాయిలత, కావ్య, గౌతమి, నిఖిత, తన్మయి ద్వితీయ బహుమతులు అందుకున్నారని తెలిపారు. విజేతలను కళాశాల కార్యదర్శి టి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ కె.రామకృష్ణ, అసోసియేషన్ సమన్వయకర్త మణి తదితరులు అభినందించారు.

పశ్చిమ తహసీల్దారుకు ఉద్యోగోన్నతి

ఇంతియాజ్‌పాషాతో కార్యాలయ అధికారులు, సిబ్బంది

భవానీపురం, న్యూస్‌టుడే: విజయవాడ పశ్చిమ తహసీల్దారు ఇంతియాజ్ పాషాకు డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగోన్నతి లభించింది. ఈ సందర్భంగా ఇంతియాజ్ పాషాకు కార్యాలయ సిబ్బంది గురువారం సన్మానం చేసి వీడ్కోలు పలికారు. విజయవాడ వరదలు సమయంలో, దసరా ఉత్సవాలు, భవానీ దీక్షల విరమణ సమయంలో తహసీల్దారు అందించిన సేవలు మరువలేనివని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరాలని ఆకాంక్షించారు.

గుర్తు తెలియని వాహనం ఢీ.. ఇద్దరికి గాయాలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. పాతరాజరాజేశ్వరీపేటకు చెందిన యడ్ల దిలీప్.. వాళ్ల అన్నయ్య కిరణ్ కేరళ నుంచి నగరానికి రావడంతో ఆయన్ను తీసుకు రావడానికి రైల్వే స్టేషన్ చేరుకున్నాడు. కిరణ్ ద్విచక్రవాహనం నడుపుతుండగా.. దిలీప్ వెనుక కూర్చున్నాడు. ఎర్రకట్ట మీదుగా ఇంటికి వస్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఎదురుగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. గమనించిన స్థానికులు వారిని 108 వాహనంలో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి..

భవానీపురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు గాయపడినట్లు భవానీపురం పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి... భవానీపురం బ్యాంకుసెంటర్ వద్ద ఎం.తిరుపతమ్మ(70) కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటూ రైతుబజారులో పని చేస్తుంటారు. ఈనెల 14వ తేదీ ఉదయం ఇంటి వద్ద నుంచి రైతుబజారుకు వెళ్తుండగా బ్యాంకుసెంటర్ వద్ద గొల్లపూడి నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. దీంతో గాయపడిన ఆమెను నగరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జనవరిలో అంతర్ కళాశాలల పోటీలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ దాని విభాగాల ఆధ్వర్యంలో జనవరి 7, 8 తేదీల్లో వైబ్రేషన్స్-2కె26 పేరుతో అంతర్ కళాశాల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి అమర్ సుధీర్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ప్రచార ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్రీడా విభాగాలతో పాటు కంప్యూటర్స్ అనుబంధ రంగాల్లో చోటుచేసుకున్న నూతన అంశాలకు సంబంధించిన పోటీలు ఉంటాయని చెప్పారు. వాటితో పాటు పలు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తునట్లు తెలిపారు. ఇతర జిల్లాల నుంచి విద్యార్థులు హాజరు అవుతారని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్.శరవణకుమార్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

గోడ ప్రతులు ఆవిష్కరణలో కళాశాల అధ్యాపకులు

టెట్ నుంచి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయించాలి

గాంధీనగర్: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్ రాయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి ఇప్పటికి నాలుగు నెలలైనా..రాష్ట్ర ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయకపోవడం సరికాదని, వెంటనే పిటిషన్ వేయాలని మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. గురువారం ధర్నాచౌక్‌లో యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 2010 ముందు నియమితులైన లక్ష మంది ఉపాధ్యాయులు టెట్ పాస్ కాకపోతే వాలంటరీ రిటైర్‌మెంట్ చేసి పంపాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఉపాధ్యాయులు ఆందోళనలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టంలో కూడా సవరణ చేసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుడికి మినహాయింపు ఇచ్చేలా ఎన్‌సీటీఈ నిబంధనలు రూపొందించాలని కోరారు. యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్పీ మనోహర్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య, జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడారు. కలెక్టర్ కార్యాలయంలో ఏవోతోపాటు డీఈవో చంద్రకళకు వినతిపత్రం ఇచ్చారు.

వైకాపాది నకిలీ ఉద్యమం

భవానీపురం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల పీపీపీ విధానంపై వైకాపా నకిలీ ఉద్యమం చేస్తుందని భాజపా సీనియర్ నాయకుడు నాగోతు రమేష్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సంతకాల మాటున తెచ్చిన వాటిల్లో సగం సంతకాలు వైకాపా కార్యకర్తలు పెట్టినవేనని విమర్శించారు.

లింకు దస్తావేజు పోయినది

విజయవాడ. చేబ్రోలు పాల్ సోల్మన్ రాజు. S/o చేబ్రోలు పూర్ణచంద్రరావు (తల్లి) చేబ్రోలు రుక్మాబాయి (సెల్ నెం. 8019789544) H.No: 16-5/4, బ్రాహ్మణవీధి, తటవర్తి బిల్డింగ్స్, విజయవాడ అర్బన్ అను నా తల్లి గారి పేరిటకు తెలంగాణా రాష్ట్రంలోని, చర్లపల్లి, మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ S.R.O. నందు రిజిస్ట్రారు కాబడిన దాఖలు దస్తావేజు నెం.4134/1982 ను 15/12/2025వ రోజున చేబ్రోలు పాల్ సోల్మన్ రాజు అను నేను నా తల్లి గారి పేరు మీద (చేబ్రోలు రుక్మాబాయి) ఉన్న దస్తావేజును ఇంటి నుండి బ్రాహ్మణవీధి సెంటర్‌కు ఫొటోస్టాట్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గమధ్యలో పైన పేర్కొన్న దస్తావేజు పోయినది. ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన యెడల పై చిరునామాకి తెలియజేయగలరు.

80197 89544

ప్ర క ట న

నా క్లయింటు ఎన్.టి.ఆర్.జిల్లా,విజయవాడ, వించిపేట,నైజాంగేటు,ఫోర్‌మెన్ బంగ్లా రోడ్డు,డోర్ నెం.8-33-167 రు కాపురస్తులు కొమ్మవరపు రాంబాబు గారి కుమారుడు కనకయ్యా గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా,ఎన్.టి.ఆర్.జిల్లా,విజయవాడ వెటర్నరీ కాలనీ,పెరల్స్‌ప్లాజా,ఎస్.ఎఫ్-1,ప్లాటు నెం.10 రు కాపురస్తులు బొర్రా లక్ష్మణరావు గారి కుమారుడు వెంకట శివకుమార్ గారికి చెందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కొనదలచి కొంత పైకము బయనాగా చెల్లించి అగ్రిమెంటు పొందియున్నారు. ఈ దిగువ షెడ్యూలు ఆస్తి సుంకర ఉషారాణి గారి తరుపున నెం.3547/2014 రుగా రిజిస్టరు కాబడిన అస్వాధీనపు విక్రయ అగ్రిమెంట్ కం జనరల్ పవర్ అఫ్ అటార్నీ ఏజెంటు భోగాది శ్యామ్ ప్రసాద్ గారి వలన క్రయమును పొంది వారిచే విక్రయ దస్తావేజు నెం.122/2016రు పొందిన రీత్యా వెంకట శివకుమార్ గారికి సంక్రమించి ఆరోజు నుండి ఈరోజు వరకు వారి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో అనుభవిస్తుయున్న ఆస్తిఅని తెలియచేయుచు నా క్లయింటుకు విక్రయించదలచి విక్రయ అగ్రిమెంటు ఇచ్చియున్నారని తెలియచేయుచున్నారు.అయితే ఈ దిగువ షెడ్యూలు ఆస్థికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం.3952/1995 రును, 5739/1985 ర్లు గైరువీలు (పోయినవి) అయినవని తెలియచేయుచున్నారు. కనుక ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై ఎవరికైనను ఏవిధములైన చెల్లదగు అభ్యంతరములు.కోర్టు జప్తులు,ఇంజక్షన్లు, భాగలబ్ద తగాదాలు వగైరాలు ఏదైనా వున్నచో ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు ఈ దిగువ తెలిపిన అడ్రస్‌కు రిజిస్టరు పోస్టు తిరుగుటపా ద్వారా పంపవలసినది, లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి నా క్లయింటు పైన తెలిపిన వారికి పూర్తి క్రయ ధనమును చెల్లించుటకొరకు ఏదేని బ్యాంకులలో ఋణమును పొంది సదరు ఋణమును పైన తెలిపినవారికి చెల్లించి వారిచే సంబంధిత రిజిస్ట్రారు వారి ఆఫీసులో నా క్లయింటు క్రమమైన విక్రయ దస్తావేజును రిజిస్టరు చేయించుకొనగలరు. తదుపరి వచ్చు క్లయిములు, అభ్యంతరములు నా క్లయింటును ఏ విధముగాను బైండు చేయజాలవు. ఆస్థి షెడ్యూలు: ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ, వించిపేట,అబ్దుల్ రజాక్ వీధి,రెవెన్యూ వార్డు నెం.8,బ్లాకు నెం.7,ఎన్.టి.ఎస్ నెం.122,పాత అసెస్మెంట్ నెం.10178 దరిమిలా అసెస్మెంట్ నెం.69993 రు ప్రస్తుత అసెస్మెంట్ నెం.1073028376,ప్రస్తుత వార్డు నెం.36,డోర్ నెం.8-29-21 రు ఖాతాలా స్థిరాస్తికి హద్దులు.తూర్పు:రాజు గారి ఆస్తి,దక్షిణము:కుప్పమ్మ గారి ఆస్తి,పడమర:మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు,ఉత్తరము:మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు. . పై నాలుగు హద్దుల మధ్య చ.గ 100.0 ర్లు లేక చ.మీ 86.613ర్లు స్థిరాస్తి నివేశన స్థలము అందలి కట్టడములు అందలి యావత్తు ఈజ్‌మెంటు హక్కులతో సహా. **పి. రామమోహనరావు, దాము లక్ష్మణ కుమార్, అడ్వకేట్స్, డోరు నెం.23-2-1, సత్యనారాయణపురం, విజయవాడ-11, సెల్: 9392114922**

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ మధ్య

విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు

మధురానగర్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈనాడు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా అజిత్‌సింగ్‌నగర్‌లోని శ్రీరామ్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో టి.మాన్య ప్రథమ, ఎస్.సాత్విక్ ద్వితీయ, ఎన్. భార్గవ్ సాయి తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు బహుమతులు అందించారు.

విజేతలతో పాఠశాల యాజమాన్యం

కస్తూరిబాయిపేట (సీతారాంపురం), న్యూస్‌టుడే: కస్తూరిబాయిపేటలోని మదర్ థెరిసా హైస్కూల్‌లో గురువారం 'ఈనాడు ప్రతిభా పాటవ' పోటీల్లో భాగంగా పాఠశాల స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్‌పై నిర్వహించిన ఈ పోటీల్లో పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. టి.రాహుల్ పీటర్ ప్రథమ, డి.భవ్యశ్రీ ద్వితీయ, ఎస్‌కే సమీర్ బాను తృతీయ బహుమతులను గెలుపొందారు. స్కూల్ అకడమిక్ ఇన్‌ఛార్జి ప్రసన్న, ప్రధానోపాధ్యాయుడు మూర్తిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఇన్‌ఛార్జి సోమలత విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

బహుమతులు అందజేస్తున్న సోమలత, ప్రసన్న, మూర్తిరాజు

వాహనం ఆగిందా నరకమే

మధురానగర్, న్యూస్‌టుడే

అజిత్‌సింగ్‌నగర్, పాయకాపురం, న్యూరాజరాజేశ్వరీపేటలకు ప్రధానమైన మార్గం అజిత్‌సింగ్‌నగర్ పై వంతెన నిత్యం వాహనదారులను వణికిస్తోంది. పై వంతెనపై ఒక్క వాహనం ఆగిందా..దాని వెనుక వాహనాలు బారులుగా నిలిచిపోతాయి. అజిత్‌సింగ్‌నగర్ పరిసర ప్రాంతాలను కలిపే ప్రధానమైన మార్గం కావటంతో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.

◆ అజిత్‌సింగ్‌నగర్ పైవంతెన సింగిల్ లైనది. ఎదురెదురుగా రెండు భారీ వాహనాలు ఎదురుపడితే మిగిలిన వాహనాలు వెళ్లేందుకు కుదరదు. ఏ భారీ వాహనమైనా వంతెనపై నిలిచిపోయిందా ఇక ట్రాఫిక్ ఆగిపోవాల్సిందే. గురువారం రాత్రి ఇదే విధంగా నగరపాలక సంస్థ వాహనం నిలిచిపోగా ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. పరిస్థితి చక్కదిద్దేందుకు ట్రాఫిక్ పోలీసులు వ్యయప్రయాసలకోర్చారు. సీఐ సువర్ణ రాజు, ఎస్సై కృష్ణ జేసీబీ సాయంతో వాహనాన్ని తరలించారు.

అండర్ బ్రిడ్జి ఉపయోగిస్తే మేలు

అజిత్‌సింగ్‌నగర్ పైవంతెన దిగువన ఆర్‌యూబీ ఉంది. ఈ మార్గం ద్వారా ద్విచక్రవాహనాలను మళ్లిస్తే పైవంతెనపై ఒత్తిడి తగ్గుతుంది. అదే విధంగా భారీ వాహనాల రాకపోకలపై నియంత్రణ విధించి పగటి పూట టిప్పర్లు, కంకర లారీలు, ట్రాక్టర్లను వంతెనపైకి అనుమతించకుండా ఉంటే చాలా వరకు ట్రాఫిక్ సమస్యలు తప్పుతాయి.

పైవంతెనపై నిలిచిన నగరపాలకసంస్థ వాహనం

డివిజన్ల సంఖ్య: 8
జనాభా : 75,000
పై వంతెనపై వెళ్లే వాహనాలు
ద్విచక్రవాహనాలు: 30,000
కార్లు, ఆటోలు: 15000
సిటీ బస్సులు: 200

27న స్థాయీ సంఘ సమావేశం

విజయవాడ నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం ఈ నెల 27న జరగనుంది. ఈ మేరకు సమావేశ తేదీని ప్రకటించడంతో కార్పొరేషన్ కార్యదర్శి విభాగం అధికారులు గురువారం అన్ని విభాగాల ప్రధాన అధికారులకు సర్క్యులర్ పంపారు. ఆయా విభాగాల అధికారులు వివిధ ప్రతిపాదనలను నిర్దేశిత గడువులోపు కార్యదర్శి విభాగానికి పంపాలని తెలిపారు. అధికారులు ప్రతిపాదించే అంశాల ఆధారంగా స్థాయి సంఘ సభ్యులు తీర్మానాలు చేయనున్నారు. ప్రధాన ఎజెండా కింద పలు ప్రతిపాదనలు చర్చకు రానున్నాయి.

ధర వరలు

వంకాయలు-20/24, టమాటా-44, బెండ-44, పచ్చిమిర్చి-40, కాకర-48, బీర-40/46, క్యాలీ ఫ్లవర్-30/25, క్యాబేజీ-24, క్యారెట్-44, దొండ-44, బంగాళదుంప-28, ఉల్లిపాయలు-30, గోరుచిక్కుడు-48, దోస-30/35, సొర-25/20, పొట్ల-35, అరటికాయ-7/8, చామదుంప-24, అల్లం-74, మునగ-20/18, ఆకుకూరలు (కట్ట)-3, కంద-40, బీట్ రూట్-36, కీరదోస-46, బీన్స్-90, క్యాప్సికమ్-60, చింతకాయలు-60, నిమ్మ (డజను)-20/18, కొత్తిమీర-8/15, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చి మామిడి-20/22 (నిన్నటివి). నగరంలోని రైతు బజార్లలో ఈధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. **-ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ.**

నీటి పరీక్షలు నిర్వహించాలి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని అన్ని ప్రాంతాల్లో నిత్యం నీటి పరీక్షలు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బందరురోడ్డు, సూర్యారావుపేట, గిరిపురం, వేముల శ్యామలాదేవి రోడ్డు, ఏఎస్ రామారావు మార్గం, క్రీస్తురాజపురం, గుణదల, గంగిరెద్దులదిబ్బ, మహానాడు రోడ్డు ప్రాంతాల్లో ఆయన గురువారం పర్యటించారు. గంగిరెద్దులదిబ్బ నీటి ప్లాంట్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నీటి నమూనాలు సేకరించి తగిన పరీక్షలు చేయాలని అన్నారు. అవసరమైతే పైపు లైన్లు మార్చాలని ఆదేశించారు. నగరంలోని ఏ ప్రాంతంలోనూ నీటిపైపులు లీకులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కొండ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని అసిస్టెంట్ ఇంజినీర్లు, ఎమినిటీస్ కార్యదర్శులను ఆదేశించారు. కె.షమ్మీ, పి. సత్యకుమారి, సామ్రాజ్యం, మోహన్‌బాబు, గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలు చేస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గవర్నర్‌పేట, మధురానగర్, న్యూస్‌టుడే: లైన్ల తనిఖీలు, మరమ్మతుల కారణంగా గవర్నర్‌పేట, మధురానగర్ సెక్షన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు. ★ గవర్నర్‌పేట సెక్షన్‌లో ఉదయం 7 నుంచి 10.30 గంటల వరకు పోలీస్ కంట్రోల్‌రూం పరిసరాలు, పట్టాభిరామయ్య వీధి, పాటిబండ్ల వారి వీధి, ఆంజనేయస్వామి గుడి వీధి, పొట్టి స్వామి వీధి, తానియా హోటల్ ఏరియా, మందపాటి వారి వీధి, టైర్ భవన్‌రోడ్డు, బందరులాకులు ఏరియా, విజయకృష్ణా సూపర్‌బజార్ ప్రాంతం... ★ మధురానగర్ సెక్షన్ పరిధిలో ఉదయం 8 నుంచి 10.30 గంటల వరకు రఘునాథరావువీధి, కళ్లేపల్లి వారివీధి, గొట్టుముక్కల వారి వీధి, బుద్ధంరాజు వారి వీధి, లైబ్రరీ రోడ్డు, ఆంజనేయస్వామి గుడి రోడ్డు, శ్రీదేవి బార్ రోడ్డు, పాత పోస్టాఫీస్ రోడ్డు, రిలయన్స్ టవర్ రోడ్డు, బుడమేరు వంతెన, వెంకటేశ్వర స్వామి రోడ్డు, దర్గా రోడ్డు, రామకృష్ణాపురం మెయిన్‌రోడ్డు..తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ తెలిపారు.

బీమా చట్టాల సవరణ ప్రమాదకరం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: బీమా చట్టాల సవరణ ప్రమాదకరమైందని, విలువైన దేశీయ పొదుపులను విదేశీ మూలధనానికి అప్పగించడమే దీని లక్ష్యమని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం డివిజనల్ సంయుక్త కార్యదర్శి సిహెచ్.కళాధర్ పేర్కొన్నారు. గురువారం బీసెంట్‌రోడ్డులోని ఎల్ఐసీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను 100 శాతానికి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని విమర్శించారు. ఎల్ఐసీ యూనియన్ ఉపాధ్యక్షుడు తులసీరావు మాట్లాడుతూ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీసెంట్‌రోడ్డు ఎల్ఐసీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న జీవిత బీమా సంస్థ ఉద్యోగులు

ఎత్తిపోతల పథకాల నిర్వహణకు రూ.1,638 కోట్లతో ప్రతిపాదనలు

విజయవాడ(ఎన్టీఆర్ కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్రంలో రానున్న అయిదేళ్ల కాలానికి 778 ఎత్తిపోతల పథకాల నిర్వహణ/ఆపరేషన్ నిమిత్తం రూ.1,638 కోట్ల అంచనాతో ప్రతిపాదనలను సిద్ధం చేసి, ప్రభుత్వానికి నివేదించినట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ(ఏపీఎస్ ఐడీసీ) ఛైర్మన్ వేగెళ్ల లీలాకృష్ణ తెలిపారు. ఐడీసీ పాలకవర్గ సమావేశాన్ని విజయవాడలోని జలవనరుల శాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. లీలాకృష్ణ మాట్లాడుతూ..రాష్ట్రంలో 1,003 ఎత్తిపోతల పథకాల పరిధిలో 8.32 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్నట్టు చెప్పారు. 611 పథకాల పునరుద్ధరణ/నవీకరణ కోసం రూ.716.10 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదించినట్టు వివరించారు. రైతులకు సాగునీటిని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఐడీసీ డైరెక్టర్ పెమ్మసాని నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పల్నాడు జిల్లాలో 200 ఎత్తిపోతలు ఉన్నాయి. గత వైకాపా ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లు జోక్యం చేసుకుని వీటికి మరమ్మతులు చేయించి, రైతులకు మేలు చేసేలా చూడాలని కోరారు. డైరెక్టర్లు అంకెం ఇందిరా ప్రియదర్శిని, పి.కృష్ణకుమారి, జి.లోకేష్‌కుమార్, కె.నారాయణరావు, మడక పార్వతి, కె.సత్యగౌరి, సిరిగినీడి వెంకటేశ్వరరావు, పత్తి చంద్రశేఖర్, పి.వెంకట సుధాకర్‌రెడ్డి, ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్(సీఈ) ఎస్.తిరుమలరావు, మైనర్ ఇరిగేషన్ సీఈ వై.శ్రీనివాస్, జి.వి.భారతి (డిప్యూటీ సెక్రటరీ, డబ్ల్యూఆర్డీ) పాల్గొన్నారు.

సమావేశంలో ఐడీసీ ఛైర్మన్ లీలాకృష్ణ, సీఈ తిరుమలరావు, డైరెక్టర్లు

టెట్ నుంచి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయించాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్ రాయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి ఇప్పటికి నాలుగు నెలలైనా.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయకపోవడం సరికాదని, వెంటనే పిటిషన్ వేయాలని మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. గురువారం ధర్నా చౌక్‌లో యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 2010 ముందు నియమితులైన లక్ష మంది ఉపాధ్యాయులు టెట్ పాస్ కాకపోతే వాలంటరీ రిటైర్‌మెంట్ చేసి పంపాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఉపాధ్యాయులు ఆందోళనలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టంలో కూడా సవరణ చేసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుడికి మినహాయింపు ఇచ్చేలా ఎన్‌సీటీఈ నిబంధనలు రూపొందించాలని కోరారు. యూటీఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్పీ మనోహర్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య, జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడారు. ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏవోతోపాటు డీఈవో చంద్రకళకు వినతి పత్రం ఇచ్చారు.

ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

లోక్‌భవన్ పరిసరాల్లో నిషేధాజ్ఞలు

విజయవాడ నేరవార్తలు: లోక్‌భవన్, పరిసరాలు అత్యంత భద్రత కలిగిన ప్రాంతాలని, శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిర్వహణ దృష్ట్యా అక్కడ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు అమల్లో ఉన్నాయని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో లోక్‌భవన్, మహాత్మాగాంధీరోడ్డు, సివిల్ కోర్ట్స్, స్టేట్ గెస్ట్ హౌస్, కలెక్టరేట్ వద్ద ప్రజలు గుమికూడరాదు. ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, పాదయాత్రలు, ప్రదర్శనలు, సమావేశాలు నిర్వహించరాదు. డీజేలు, లౌడ్‌స్పీకర్లు, డ్రోన్లు వంటివి ఉపయోగించరాదని పేర్కొన్నారు. ఇతరులెవరూ రోడ్లపై గుమికూడకుండా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

21న గ్రంథావిష్కరణ

విజయవాడ: ప్రముఖ కథా రచయిత శ్రీకంఠస్ఫూర్తి రచించిన 'కథ మళ్లీ మొదలైంది' గ్రంథాన్ని ఈనెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు రామవరప్పాడులోని 'కే' హోటల్‌లో ఆవిష్కరించనున్నట్లు శ్రీకంఠస్ఫూర్తి సాహితీ కళావేదిక కన్వీనర్ కె.వంశీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథులుగా మంత్రి కందుల దుర్గేష్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పాల్గొంటారని చెప్పారు. సాహితీవేత్త జి.వి.పూర్ణచందు అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో డాక్టర్ గుమ్మా సాంబశివరావు, అవదానుల మణిబాబు గ్రంథ సమీక్ష చేస్తారని వెల్లడించారు.

పేపర్ ప్లేట్ల తయారీ వ్యాపారం పేరుతో మోసం

మధురానగర్, న్యూస్‌టుడే: పేపర్ ప్లేట్ల తయారీలో భాగస్వామ్యం ఇస్తామంటూ మోసం చేసిన దంపతులపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి గాంధీనగర్‌కు చెందిన రెంటాల విజయలక్ష్మి ప్రైవేట్ స్కూల్ టీచర్‌గా పనిచేస్తున్నారు. ఆమె అయోధ్యనగర్‌లోని తల్లిదండ్రుల ఇంటికి అపుడప్పుడు వచ్చేవారు. ఈ క్రమంలో వారి పక్కింట్లో ఉండే దంపతులు గబ్బిట వరలక్ష్మి, దుర్గాప్రసాద్ పరిచయమయ్యారు. వారు తాము పేపర్ ప్లేట్ల తయారు చేస్తుంటామని, దానిలో వాటా ఇస్తామనడంతో..వారి మాటలు నమ్మి విడతల వారీగా 2022 నుంచి 2024 జులై 24 మధ్యకాలంలో రూ.18.35 లక్షలు పంపించారు. ఆ తరువాత భాగస్వామ్యం ఇవ్వకపోగా డబ్బులు కూడా చెల్లించలేదు. ఈ క్రమంలో ఈనెల 15న విజయలక్ష్మి అయోధ్యనగర్‌లోని వరలక్ష్మి ఇంటికి వచ్చి డబ్బులు తిరిగివ్వమని అడిగారు. వరలక్ష్మి దంపతులు ఆమెతో ఘర్షణ పడి మరోసారి డబ్బులు అడిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. దీనిపై బుధవారం అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దాడి కేసులో జైలుశిక్ష, జరిమానా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: దాడి కేసులో నిందితుడికి 6 నెలల సాధారణ జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ 1వ అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎం.ఎస్.కరీముల్లా గురువారం తీర్పు చెప్పారు. గిరిపురానికి చెందిన రాజేష్ 2021 జనవరి 14న ఇంటికి వస్తుండగా ఏసోబు అడ్డుకుని గునపంతో తలపై కొట్టాడు. దీంతో బలమైన గాయం కాగా..దీనిపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. మొత్తం 9 మంది సాక్షులను విచారించారు. నిందితుడు ఏసోబుపై నేరం రుజువు కావడంతో అతనికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

గంజాయి మత్తులో యువకుడి వీరంగం

విజయవాడ(మధురానగర్), న్యూస్‌టుడే: గంజాయి మత్తులో యువకుడు ఒక ఇంటిపై దాడి చేసి వీరంగం సృష్టించిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ లూనా సెంటర్‌కు చెందిన యోగేష్‌కు స్థానికంగా ఉండే ఒక మహిళతో గొడవలు ఉన్నాయి. ఈ క్రమంలో బుధవారం యోగేష్ ఆమె ఇంటి వద్దకు వెళ్లి గొడవ చేశాడు. ఇంటి తలుపులు పగలగొట్టాడు. చంపుతానంటూ బెదిరించాడు. దాదాపు అరగంట సేపు వీరంగం వేశాడు. ఈ సంఘటనతో స్థానికులు బెంబేలెత్తారు. యువకుడు మత్తులో కేకలు వేస్తూ వీరంగం వేస్తుండడంతో ముందుకు వెళ్లేందుకు ఎవరూ సాహసించలేదు. స్థానికులు ఫిర్యాదు చేసిన దాదాపు అరగంట తరువాత పోలీసులు అక్కడకు చేరుకున్నారు. మత్తులో ఉన్న యోగేష్‌ను స్టేషన్‌కు తరలించారు. మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాయితో ఇంటిపై దాడి చేస్తున్న యువకుడు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

'మహాత్మా గాంధీ పేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం'

భవానీపురం, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ పేరుతో కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలు చేస్తోందని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మ పేర్కొన్నారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పథకాల నుంచి విమానాశ్రయాల వరకు రాహుల్‌గాంధీ కుటుంబ సభ్యుల పేర్లు ఎందుకు పెట్టారని విమర్శించారు. వికసిత్ భారత్ రోజ్‌గార్ ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వెల్లడించారు. ఉపాధి హామీ పథకం పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచితే సంతోషించాల్సిన ఆ పార్టీ నాయకులు బాధపడుతున్నారని తెలిపారు. దశాబ్దాలుగా ఉపాధి హామీ పథకం ద్వారా కాంగ్రెస్ పార్టీ నాయకులు అవినీతికి పాల్పడ్డారని పేర్కొన్నారు. కాంగ్రెస్, వైకాపా నాయకులకు అసత్యాలు ప్రచారం చేయడం అలవాటుగా మారిందన్నారు. ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ హయాంలో మెడికల్ కళాశాలలను పూర్తి చేయకుండా.. ఇప్పుడు పీపీపీకి వ్యతిరేకంగా కోటి సంతకాలతో గవర్నర్‌ను కలవడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు.

కానిస్టేబుల్‌కు సత్కారం

విజయవాడ నేరవార్తలు: క్రైం ఏడీసీపీ కార్యాలయంలో పనిచేస్తున్న హోంగార్డు నానుబాల సాయికుమార్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. గురువారం సీసీఎస్ కార్యాలయంలో సాయికుమార్‌ను సీసీఎస్ సిబ్బంది సత్కరించారు. ఆయన హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవంలో 8 సార్లు పరేడ్ కమాండర్‌గా పనిచేశారు. విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించేవాడని ఏడీసీపీ రాజారావు అభినందించారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

విజయవాడ బస్ స్టేషన్, న్యూస్‌టుడే: వినియోగదారులకు, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆర్టీసీ కొరియర్ అండ్ పార్సిల్ కార్యాలయం నూతన హంగులతో ముస్తాబవుతుంది. ఎరైవల్ బ్లాక్‌లో ఉన్న కొరియర్ అండ్ పార్సిల్ కార్యాలయం వద్ద పార్సిల్ బుకింగ్‌కు వచ్చిన వారికి ఏసీ గదులను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో బుకింగ్‌కు వచ్చిన వారు ఏసీ గదుల్లో కూర్చునే వెసులుబాటును ఆర్టీసీ అధికారులు కల్పిస్తున్నారు. త్వరలో వినియోగదారులకు ఈ సదుపాయం అందుబాటులోకి వస్తుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

కండ్రికలో క్రిస్మస్ వేడుకలు

పాయకాపురం, న్యూస్‌టుడే: న్యూ డైమండ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో కండ్రిక కేర్, షేర్ స్కూల్ వెనుక సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తనయుడు సిద్ధార్థ, బీవో డబ్ల్యూసీ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు అతిథులుగా హాజరై కేకు కోశారు. వారు సంఘస్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎస్కే బాబు, భాగ్యలక్ష్మి, ఆకుల సూర్యప్రకాష్, కంచేటి నాగరాజు, రోశయ్య, కోటి, దుర్గారావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కేకు కోస్తున్న రవితేజ, రఘురామరాజు తదితరులు

జనవరిలో అంతర్ కళాశాలల పోటీలు

చిట్టినగర్: పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ దాని విభాగాల ఆధ్వర్యంలో జనవరి 7, 8 తేదీల్లో వైబ్రేషన్స్-2కే26 పేరుతో అంతర్ కళాశాల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి అమర్ సుధీర్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ప్రచార ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్రీడా విభాగాలతో పాటు కంప్యూటర్స్ అనుబంధ రంగాల్లో చోటుచేసుకున్న నూతన అంశాలకు సంబంధించిన పోటీలు ఉంటాయని చెప్పారు.

'వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించాలి'

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలతోపాటు కీలక ప్రభుత్వ రంగ సంస్థలనూ ప్రైవేటీకరించే ప్రమాదకర విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్ -ప్రైవేట్-పార్టనర్‌షిప్ (పీపీపీ)పేరిట ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం ప్రజా వ్యతిరేక చర్యని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలను చంద్రబాబు ప్రభుత్వం పీపీపీ విధానంలో ప్రైవేటీకరించే విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం విజయవాడ ధర్నాచౌక్‌లో సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పీపీపీ విధానాన్ని వెంటనే రద్దు చేసి, ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగించాలని, తక్షణమే ప్రభుత్వం జారీజేసిన ఉత్తర్వులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మేధావుల ఫోరం నాయకులు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ నాయకులు జి.కోటేశ్వరరావు, దోనేపూడి శంకర్, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు వి.జాన్సన్‌బాబు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య మాట్లాడారు. ధర్నాలో దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర నాయకులు కరవది సుబ్బారావు, బుట్టి రాయప్ప, సయ్యద్ అఫ్సర్, లంకా దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కంచర్ల భార్గవ్, లంకా గోవిందరాజులు, రంజిత్, జగదీశ్, ఓర్సు భారతి, విద్యార్థులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామకృష్ణ, వేదికపై చలసాని శ్రీనివాస్, దోనెపూడి శంకర్, కోటేశ్వరరావు తదితరులు

మార్కెట్ సెస్ వసూళ్లు అరికట్టండి

గాంధీనగర్, న్యూస్‌టుడే: కొన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీలు నిబంధనలకు విరుద్ధంగా మార్కెట్ సెస్‌లు వసూలు చేస్తున్నాయని, దీనిపై తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వ్యాపారులు, ప్రాసెసర్లు, వ్యవసాయ ఆధారిత ఎంఎస్ఎంఈలు తమ మార్కెట్ పరిధి వెలుపల కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తులపై కొన్ని మార్కెట్ కమిటీలు సెస్సులు వసూలు చేస్తున్నాయని, దీనిపై మంత్రి అచ్చెన్నాయుడికి వినతిపత్రం సమర్పించగా ఆయన వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు భాస్కరరావు తెలిపారు.

బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక నేడు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన చిన్నకాకానిలోని ఎన్ఆర్ఐ వైద్య కళాశాలలో వర్సిటీ పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి తెలిపారు. వర్సిటీకి అనుబంధంగా ఉన్న వైద్య, దంత, ఆయుర్వేద, హోమియోపతి, యునాని, బీఎన్‌వైఎస్, ఫిజియోథెరపీ, బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ ఎంఎల్‌టీ కళాశాలల విద్యార్థులు ఎంపిక పోటీలో పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు చెన్నైలోని ఎస్ఆర్ఎం వర్సిటీలో జరిగే సౌత్ జోన్ అంతర్ వర్సిటీ బాస్కెట్‌బాల్ పోటీల్లో ఎన్టీఆర్ వర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు. ఆసక్తిగల క్రీడాకారులు తగు అర్హత పత్రాలతో 19వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్ఆర్ఐ కళాశాల వ్యాయామ సంచాలకునికి రిపోర్టు చేయాలన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

విజయవాడ నగరపాలక సంస్థ: నగరంలోని వ్యాపార సంస్థలు కచ్చితంగా అగ్నిప్రమాదాల నివారణా చర్యలు పాటించాలని నగరపాలక సంస్థ డీఎఫ్‌వో మాల్యాద్రి సూచించారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలపై నగరంలోని పలు ప్రాంతాల్లో వివిధ మాల్స్, వాణిజ్య సముదాయాలు, వ్యాపార సంస్థలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి, అగ్నిప్రమాదాల నివారణా పరికరాలు పరిశీలించారు. వాటిని ఏ విధంగా ఉపయోగించాలో సిబ్బందికి అవగాహన కలిగించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యాపార సంస్థ స్మోక్ డిటెక్టర్లు, స్ప్రింక్లర్లు, అలారం కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్ఎఫ్‌వో నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో వ్యభిచార ముఠా

విజయవాడ, న్యూస్‌టుడే: గాంధీనగర్‌లోని ఓ హోటల్‌లో వ్యభిచారం జరుగుతుండగా..నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం అర్ధరాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం నలుగురు యువతులు, ఒక విటుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువతులు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కాగా, విటుడు విజయవాడకు చెందిన వ్యక్తి అని పోలీసులు తెలిపారు.

'వైకాపాది నకిలీ ఉద్యమం'

భవానీపురం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల పీపీపీ విధానంపై వైకాపా నకిలీ ఉద్యమం చేస్తుందని భాజపా సీనియర్ నాయకుడు నాగోతు రమేష్‌నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సంతకాల మాటున తెచ్చిన వాటిల్లో సగం సంతకాలు వైకాపా కార్యకర్తలు పెట్టినవేనని విమర్శించారు.

నేడు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

విజయవాడ సిటీ: జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన శుక్రవారం గుణదలలోని సెయింట్ జోసెఫ్ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ తెలిపారు. ప్రదర్శన ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

సౌత్ కోస్టల్ రైల్వే ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన సభ్యులు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: సౌత్ కోస్టల్ జోన్‌కు ఎంప్లాయీస్ సంఘ్ జోనల్ కమిటీని గురువారం విజయవాడలో ఎన్నుకున్నారు. జోనల్ అధ్యక్షుడిగా టి.వి.చంద్రమౌళేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ఆకుల రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శిగా మర్రి రాఘవయ్య, జాయింట్ ప్రధాన కార్యదర్శిగా యడ్ల నాగేంద్రబాబు, ఏజీఎస్‌లుగా ఎ.రాధిక సుప్రియ, కె.నాగేశ్వరరావు, కోశాధికారిగా వై.సురేష్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నాగమానసాదేవికి ప్రత్యేక పూజలు



అన్న ప్రసాద వితరణ ప్రారంభించిన సిద్ధార్థ

గవర్నర్‌పేట: మార్గశిర మాసం ఆఖరి గురువారం సందర్భంగా లెనిన్‌కూడలిలోని శిర్డీ నాగసాయిబాబా నాగమానసాదేవి మందిరంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు జరిగాయి. తెదేపా యువ నాయకుడు బొండా సిద్ధార్థ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆఖరి గురువారం సందర్భంగా నాగమానసాదేవి వద్ద ఐశ్వర్య దీపం వెలిగించారు. మందిరం వ్యవస్థాపకుడు సుధాస్వామి, వెన్నా రామాంజనేయులు, లక్ష్మీరమాదేవి, కోడెబోయిన శివరామకృష్ణప్రసాద్, కవి, దాసరి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.

21న జిల్లా సీనియర్ కబడ్డీ జట్టు ఎంపిక

విజయవాడ క్రీడలు: స్థానిక రైల్వే క్రీడా ప్రాంగణంలో ఈ నెల 21వ తేదీన ఎన్టీఆర్ జిల్లా సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని ఎన్టీఆర్ జిల్లా కబడ్డీ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి తోకల సుధాకర్ తెలిపారు. పాల్గొనే క్రీడాకారులకు వయోపరిమితి లేదని, శరీర బరువు 85 కేజీల్లోపు ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఒరిజినల్ ఆధార్ కార్డుతో అదే రోజు సాయంత్రం 3 గంటలకు రైల్వే క్రీడా ప్రాంగణంలో హాజరవ్వాలన్నారు.

ఈనాడు
అనకాపల్లి
శుక్రవారం 19 డిసెంబరు 2025

సాగర్‌నగర్ టు సౌత్‌కొరియా..

రోలర్ స్కేటింగ్ హాకీలో రాణింపు | భారత జట్టుకు ప్రాతినిధ్యం

ఆడిన చోట అదరగొట్టి

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : యార్లగడ్డ మోనిష్ రోలర్ స్కేటింగ్ హాకీలో అద్భుత ప్రతిభ చూపి అంతర్జాతీయ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. సాగర్‌నగర్‌కు చెందిన మోనిష్.. మూడో ఏట నుంచే స్కేటింగ్‌లో ఆసక్తి చూపిస్తుండటంతో తల్లిదండ్రులు శిక్షణ ఇప్పించారు. దీంతో చదువుతో పాటు స్కేటింగ్‌లోనూ రాణిస్తూ జిల్లా.. రాష్ట్ర.. జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించాడు. భారత జట్టులోనూ చోటు దక్కించుకున్నాడు.

“ ఫెడరేషన్ కప్‌కు హాజరవగా.. అందులో స్వర్ణం, రజితం సాధించడంతో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కింది. 2024 సెప్టెంబర్‌లో ఇటలీలో జరిగిన ప్రపంచ ఛాంపియన్ షిప్ పోటీల్లో, ఈ ఏడాది జులైలో దక్షిణ కొరియాలో జరిగిన ఏసియన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించాడు. అక్కడ కూడా మంచి ప్రతిభ చూపాడు. అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణం సాధించడమే తన లక్ష్యమని చెప్తున్నాడు.

మోనిష్ ఖాతాలో
ఇప్పటి వరకు మోనిష్ ఖాతాలో 14 జిల్లాస్థాయి పతకాలు, 9 రాష్ట్రస్థాయి పతకాలు, 4 జాతీయ స్థాయి పతకాలు ఉన్నాయి.

జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన నేడు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావునాయుడు గురువారం తెలిపారు. చోడవరం జడ్పీ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం 9 గంటలకు వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభమవుతుందన్నారు. జిల్లా పరిధిలోని 24 మండలాల నుంచి విద్యార్థులు తయారు చేసిన 215 నమూనాల ప్రదర్శన ఉంటుందన్నారు. హెచ్‌ఎంలు, సైన్స్ ఉపాధ్యాయులు వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యార్థులను తీసుకురావాలని సూచించారు.

చెరకు రసంతో తాండ్ర

ఫలించిన విద్యార్థినుల ప్రయోగం

అనకాపల్లి, న్యూస్‌టుడే

అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలోని వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు చెరకు రసంతో తాండ్ర తయారు చేయడంలో సఫలీకృతులయ్యారు. మార్కెట్‌లో మామిడి పండ్లతో చేసే తాండ్ర ఎక్కువగా లభిస్తోంది. ఎక్కువ రోజులు నిల్వ ఉంటే పురుగులు చేరడమో, బూజు పట్టడమో జరుగుతుంది. దీనికి ప్రత్యామ్నాయంగా చెరకు రసంతో తాండ్ర తయారు చేయడంపై వ్యవసాయ పాలిటెక్నిక్ తృతీయ సంవత్సరం విద్యార్థులు ఎస్.దీప్తిగౌతమ్, జె.దేవి, జి.రమ్య (శ్రీకాకుళం), కె.శ్రావణి (విజయనగరం), ఎ.దుర్గాసిరి (తెనాలి), పి.ధనలక్ష్మి (పార్వతీపురం), ఆర్.భవ్యశ్రీ (సబ్బవరం) దృష్టిసారించారు. అధ్యాపకుల సూచనలతో మూడు నెలలు పరిశోధనలు చేసి ఎట్టకేలకు విజయం సాధించారు. ఆ వివరాలను పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పీవీకే జగన్నాథరావు, టీచింగ్ అసోసియేట్ డాక్టర్ డి.నాగేశ్వర్, అసిస్టెంట్లు బి.ఎం.ఖాన్, వసంత సాయికుమారి వెల్లడించారు.

చెరకు రసం మరగ బెడుతున్న విద్యార్థులు

తయారీ ఇలా...
“ లీటరు చెరకు రసం పాత్రలో పోసి వేడి చేయాలి. పైకి తేలే మలినాలను తొలగించాలి. అర్ధగంటసేపు మరగబెట్టిన తర్వాత కొద్దిగా పెక్టిన్ కలపాలి. ఐదు నిమిషాలు మరగనిచ్చి దించేయాలి. చల్లారిన తర్వాత 250 గ్రాముల తాండ్ర తయారవుతుంది. దీన్ని ముక్కలుగా కోసుకోవచ్చు. రుచి కోసం నిమ్మ, అల్లం రసం, యాలుకల పొడిలో ఏదో ఒకటి కలపవచ్చు. నెల రోజుల వరకు నిల్వ ఉంటుంది. ఎక్కువ రోజులు నిల్వ ఉండేలా పరిశోధనలు చేస్తున్నారు. పావు కేజీ తాండ్ర తయారీకి రూ.100 నుంచి రూ.120 వరకు ఖర్చవుతుంది. ఆరోగ్యానికి హాని చేసే ఎటువంటి రసాయనాలు కలపరు. చెరకు రసంలో ఇనుము, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, యాంటీ ఆక్సిడెంట్లు, కార్బోహైడ్రేట్లు, విటమిన్-బి తదితర పోషక విలువలుంటాయి.

వీరు చూడరు.. వారు ఆగరు !

అక్రమార్కుల చెరలో జడ్పీ ఆస్తులు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో రూ.కోట్ల విలువైన జిల్లా పరిషత్తు స్థలాలు, భూములు ఆక్రమణల చెరలో చిక్కుకున్నాయి. ఉన్న అరకొర ఆస్తుల నుంచి ఆదాయం రావడం లేదు. గత తెదేపా హయాంలో జడ్పీ ఆస్తులను జాయింట్ కలెక్టర్ ప్రత్యేక కమిటీ వేసి పరిరక్షించేవారు. వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆస్తులన్నీ ఆక్రమణలకు గురయ్యాయి. జిల్లా విభజన తర్వాత జడ్పీ ఆస్తులను పట్టించుకునే నాథుడే లేకపోవడంతో అన్యాక్రాంతమవుతున్నాయి.

★ ఉమ్మడి విశాఖ జిల్లాలో జడ్పీకి 330పైగా ఆస్తులున్నాయి. వీటిలో 290 వరకు జడ్పీ ఉన్నత పాఠశాలల స్థలాలే ఉన్నాయి. మిగతా వాటిలో కొన్ని ఖాళీ స్థలాలు, మరికొన్ని అతిథి గృహాలున్నాయి. కొన్నేళ్లుగా జడ్పీ పాలకవర్గం పట్టించుకోకపోవడం.. కోర్టు కేసులు, ఆక్రమణలపై అధికారుల ఉదాసీనత తదితర కారణాలతో ఆక్రమణదారుల హవా సాగుతోంది. విశాఖ మొదలు అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో రూ.వంద కోట్లకుపైగా ఆస్తులు చేజారిపోయాయి. అల్లూరి జిల్లాలోని అతిథిగృహాలన్నీ నిర్వహణ లేక మూలకు చేరాయి.

అరకులోయలో నిరుపయోగంగా అతిథిగృహం

★ అనకాపల్లి పట్టణ పరిధిలో శారదా నదిని ఆనుకుని దొంగ గెడ్డకు ఇరువైపులా జిల్లా పరిషత్తుకు 10 ఎకరాలకుపైగా భూములున్నాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో స్థానిక నేతలు తమ అనుచరులకు పప్పుబెల్లంలా పంచారు. ప్రస్తుతం 25 సెంట్ల స్థలమే ఉంది. దీన్నీ వశం చేసుకునేందుకు కొంత కాలంగా ఆక్రమణదారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

★ అల్లూరి జిల్లాలో అరకులోయ, పాడేరు, చింతపల్లి తదితర పర్యాటక ప్రాంతాల్లో జడ్పీ అతిథి గృహాలున్నాయి. అప్పట్లో రూ.కోట్లు ఖర్చు చేసి వీటిని నిర్మించారు. నిర్వహణ పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

★ అచ్యుతాపురం మండలం దోసూరులో ఉన్నత పాఠశాల స్థలం విషయమై కొన్నేళ్లుగా కోర్టులో కేసు నడుస్తోంది. అనకాపల్లిలో అన్నమయ్య పార్కు స్థలం జిల్లా పరిషత్తుకు సంబంధించినదేనని రెవెన్యూ, జడ్పీ అధికారులు చెబుతున్నారు. దీనికి హద్దులు నిర్ణయించకపోవడంతో క్రమంగా ఆక్రమణలకు గురవుతోంది. ప్రస్తుతం ఈ స్థలం నిరుపయోగంగా ఉంది. అనకాపల్లి పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహమూ వినియోగంలో లేదు.

చర్యలు తీసుకుంటాం
జడ్పీ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా పరిషత్తు సమావేశంలో ఆస్తుల సంరక్షణ, అభివృద్ధికి ప్రతిపాదన చేయనున్నాం. ఉమ్మడి జిల్లాలో 12 అతిథిగృహాలున్నాయి. వీటిని ఆధునికీకరించి ఆదాయ వనరులుగా మార్చుకుంటాం.
– నారాయణమూర్తి, జడ్పీ సీఈవో

పారిశ్రామిక ప్రగతి.. ఉపాధిపై మార్గదర్శనం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో పారిశ్రామిక ప్రగతి సాధించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలెక్టర్ విజయకృష్ణన్‌కు మార్గదర్శనం చేశారు. అమరావతిలో గురువారం రెండో కలెక్టర్ల సమావేశానికి కలెక్టర్‌తోపాటు ఎస్పీ తుహిన్‌సిన్హా హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, శాంతిభద్రతల పరిరక్షణ, అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన తదితర వివరాలను ముఖ్యమంత్రి వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణ, గంజాయి నిర్మూలన, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడించారు. సామాన్యుడికి ప్రభుత్వ సేవలు చేరువ చేయాలని, పాలనలో పారదర్శకత పెంచేలా వ్యవహరించాలని సీఎం చంద్రబాబునాయుడు వారికి దిశానిర్దేశం చేశారు.

సదస్సులో కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా

భూవివాదాల్లో నేతల ప్రమేయం

కలెక్టర్ల సదస్సులో చర్చనీయాంశం

ఈనాడు, విశాఖపట్నం: విశాఖ పరిసర ప్రాంతాల్లో కొందరు ప్రజాప్రతినిధులు భూవివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని, దీంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ తరహా భూవివాదాలపై ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని, నేతల ప్రమేయంతో అధికారులు జోక్యం చేసుకోలేని దుస్థితి ఏర్పడుతుందన్నారు. దీనిపై ఉక్కుపాదం మోపాలని సీఎం చంద్రబాబు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

అలా కబ్జా: కలెక్టర్ల సమావేశంలో నేతల ప్రమేయంపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నేరుగా సీఎం వద్ద ప్రస్తావించడం ప్రస్తుతం జిల్లాలో చర్చనీయాంశమవుతోంది. కూటమి పార్టీలకు చెందిన కొందరు ఎమ్మెల్యేలపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. ఎమ్మెల్యేలతో పాటు నియోజకవర్గ బాధ్యులు, ఇతర నాయకులు పలువురు భూవివాదాల్లో తలదూర్చుతున్నారు. కొందరైతే నేతల పేర్లతో దర్జాగా ఆక్రమణలకు దిగుతున్నారు. కొన్ని చోట్ల కీలక ప్రజాప్రతినిధులే స్థిరాస్తి వ్యాపారుల స్థలాలు కబ్జాకు పాల్పడుతున్నారు. కొంత స్థలం కొనుగోలు చేసి సమీప భూముల మీద కన్నేస్తున్నారు. జీవీఎంసీ పరిధిలో పార్కుల స్థలాలను కొట్టేసే ప్రయత్నాలు చేయడం, రహదారుల పేరుతో టీడీఆర్‌లు తీసుకోవడం వంటి ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం జిల్లాకు సంబంధించిన నేతల అంశాన్ని ప్రస్తావించి వీరి ప్రమేయాన్ని నియంత్రించాలని సీఎంను కోరారు.

చర్చించిన అంశాలివే: రాష్ట్రంలోనే విశాఖ జిల్లా స్థూల ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉంది. వచ్చే సమావేశానికి ఇది మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారని కలెక్టర్ హరేందిర ప్రసాద్ ‘ఈనాడు’కు తెలిపారు. రెండు రోజుల సదస్సులో చర్చించిన అంశాలను తీసుకొని వాటిలో ముందుండేలా చేస్తామన్నారు. పేదరిక నిర్మూలన, నీటి సంరక్షణ, వైద్యఆరోగ్య కల్పన వంటి పది సూత్రాల మిషన్‌పై పూర్తిగా దృష్టిసారిస్తామన్నారు. అందులోని అంశాలను జిల్లాలో అమలు చేసి వృద్ధి రేటు పెంచుతామన్నారు. రెవెన్యూకు సంబంధించిన మ్యూటేషన్ సత్వర పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

శెభాష్.. సుప్రియ..!

ఏఎంసీ వైద్యురాలికి పతకాల పంట

విశాఖపట్నం, న్యూస్‌టుడే : వైద్యవిద్యకు సంబంధించి వివిధ పోటీల్లో పాల్గొని, ప్రతిభ చూపుతున్న ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ) న్యూరోసర్జరీ విభాగం పీజీ డాక్టర్ అంకుశ్ సుప్రియను పలు అవార్డులు వరించాయి. తాజాగా భారత న్యూరాలజికల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇండోర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి, పలువురి ప్రశంసలు అందుకున్నారు.

ఇవీ విజయాలు..!

★ విద్యార్థి దశలో నిర్వహించిన అనేక పోటీల్లో పాల్గొని 9 బంగారు పతకాలు సొంతం చేసుకున్నారు. ★ 2024లో జరిగిన తెలంగాణ న్యూరోసైంటిస్ట్స్ కాన్ఫరెన్స్‌లో, చెన్నైలో జరిగిన జాతీయ సదస్సులో పరిశోధన పత్రాలు సమర్పించి... మొదటి బహుమతులు గెలుచుకున్నారు. ★ ఈ ఏడాది ఏపీ, తమిళనాడు, దిల్లీలో జరిగిన వైద్య సదస్సుల్లో పరిశోధన పత్రాలు సమర్పించి.. అవార్డులు సాధించారు. వీటితో పాటు ఇతర పురస్కారాలు సొంతం చేసుకున్నానని, భవిష్యత్తులో మరిన్ని కీలక పరిశోధనలు చేస్తానని డాక్టర్ సుప్రియ పేర్కొన్నారు.

కుటుంబ నేపథ్యం..!

▶▶ హైదరాబాద్‌కు చెందిన అంకుశ్ సుప్రియ తల్లిదండ్రులు సుధారాణి, సునీల్ ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తున్నారు. ఆమె భర్త డాక్టర్ జీపీ.చక్రవర్తి కేజీహెచ్ న్యూరోసర్జరీ విభాగంలో సహాయ ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్నారు.

▶▶ ఉస్మానియా వైద్య కళాశాలలో ఎంబీబీఎస్, ఎంఎస్ (సర్జరీ) పూర్తి చేసిన సుప్రియ, మూడేళ్ల కిందట ఏఎంసీ న్యూరో సర్జరీ విభాగంలో ఎంసీహెచ్ (ఎన్‌ఎస్) కోర్సులో చేరారు.

సీఎం చంద్రబాబు పర్యటన ఇలా..

అనకాపల్లి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 20న అనకాపల్లి జిల్లా పర్యటనకు రానున్నారు. ఈ పర్యటన వివరాలను నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పీలా గోవిందసత్యనారాయణ గురువారం వెల్లడించారు. ఉండవల్లిలోని నివాసం నుంచి ఉదయం 10 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరుతారు. తాళ్లపాలెం పంచాయతీ బంగారయ్యపేటకు 11.15 గంటలకు చేరుకుంటారు. స్థానికంగా ఓ ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడతారు. గ్రామంలో నిర్వహించే స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. స్థానికంగా ఏర్పాటు చేసిన ప్రజావేదికలో పాల్గొంటారు. సుమారు గంటన్నరసేపు గ్రామస్థులతో సమావేశమవుతారు. జాతీయ రహదారికి సమీపంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద మధ్యాహ్నం 2.30 గంటలకు చేరుకుంటారు. గంటసేపు తెదేపా కార్యకర్తలతో సమావేశమవుతారు. అనంతరం జంగాలమదుం కూడలిలో ఏర్పాటు చేసిన అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. ఇక్కడి నుంచి సాయంత్రం 4 గంటలకు హెలికాప్టర్‌లో తిరుగుపయనం అవుతారని గోవింద సత్యనారాయణ చెప్పారు.

సభాస్థలం, హెలిప్యాడ్ పరిశీలన

కశింకోట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన నేపథ్యంలో సభా ప్రాంగణం, హెలిప్యాడ్‌ను సీఎం ప్రోగ్రాం సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ గురువారం పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, కార్పొరేషన్ ఛైర్మన్లు బత్తుల తాతయ్యబాబు, మళ్ల సురేంద్ర, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, ప్రోగ్రాం కమిటీ సభ్యులు రఘు, కశింకోట మండల నాయకులు, డీఎస్పీ శ్రావణి పాల్గొన్నారు.

డీఎస్పీ శ్రావణితో మాట్లాడుతున్న ప్రోగ్రాం సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్

సమష్టి కృషి.. సమకూరిన వసతి

కేజీబీవీల్లో అందుబాటులోకి భవనాలు

మాకవరపాలెంలో ప్రారంభానికి సిద్ధంగా భవనం

★ తెదేపా ప్రభుత్వ హయాంలోనే కస్తూర్బా పాఠశాలల్లో ఇంటరు తరగతులకు శ్రీకారం చుట్టారు.. జిల్లాలోని 20 విద్యాలయాల్లో దశల వారీగా అమలులోకి వచ్చాయి. విద్యార్థినుల కోసం ఇన్నాళ్లు ఆయా చోట్ల తాత్కాలిక వసతి, ఉన్న వసతితో సర్దుబాటు చేస్తూ వచ్చారు. ఈ క్రమంలో కొన్నిచోట్ల ఇబ్బందులు తప్పడంలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ సమస్యపై దృష్టిసారించింది.

నక్కపల్లి, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతోంది. సమష్టి కృషితో విద్యాపరంగా భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. కేజీబీవీల్లో రూ.కోట్లు వెచ్చించి చేపట్టిన ఇంటర్ కళాశాల డార్మెటరీ భవనాలు అందుబాటులోకి రానున్నాయి. తద్వారా విద్యార్థులకు వసతి సమస్య తీరనుంది.

★ జిల్లాలో రూ.21.52 కోట్లతో 13 చోట్ల భవన నిర్మాణాలు చేపట్టారు. ఒక్కో భవనంలో ఆరు డార్మెటరీలు, నాలుగు మరుగుదొడ్లు, నాలుగు స్నానాల గదులున్నాయి. ఎస్.రాయవరంలో వసతి సమస్య కారణంగా పనులు ప్రారంభం కాలేదని సమగ్రశిక్షా ఈఈ నరసింహారావు చెప్పారు.

బొడ్డపాడు పాఠశాల హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: దేవరాపల్లి మండలం బొడ్డపాడు మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయినికి డీఈవో అప్పారావునాయుడు షోకాజ్ జారీ చేశారు. పాఠశాలలో చదవని ఇద్దరి విద్యార్థుల హాజరును కొనసాగిస్తున్న కారణంగా ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ విద్యార్థులు దేవరాపల్లిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నట్లు గుర్తించామన్నారు. ఆ పాఠశాల కరస్పాండెంట్‌కు నోటీసులు జారీచేశామన్నారు.

కౌలు రైతులకూ పంట రుణాలు

గరిష్ఠంగా రూ.లక్ష వరకు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కౌలు రైతులకు తీపి కబురు. సాగుదారులతోపాటు వీరికి పంట రుణాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. భూములకు కౌలు చెల్లించడంతోపాటు పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేయాల్సిన పరిస్థితులను తప్పించేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి (పీఏసీఎస్) సంఘాల ద్వారా రుణాల మంజూరుకు ఆదేశాలు జారీ చేసింది.

★ జిల్లా వ్యాప్తంగా 24 మండలాల్లో 1.74 లక్షల మంది కౌలు రైతులున్నారు. ప్రభుత్వం ఆరు వేల మందికి సాగు హక్కు పత్రాలు ఇచ్చేలా లక్ష్యంగా ఇటీవల గ్రామసభలు నిర్వహించి 5567 మందికి మంజూరు చేసింది. ఈ పత్రాలు పొందిన వారంతా పీఏసీఎస్‌ల నుంచి రుణం తీసుకోవచ్చు.

నిబంధనలివీ.. ★ చెల్లుబాటు అయ్యే కౌలు హక్కు పత్రం ఉండాలి. ★ పీఏసీఎస్‌లో సభ్యత్వం ఉండటంతో పాటు స్థానికంగా నివాసం ఉండాలి. ★గరిష్ఠంగా రూ.లక్ష వరకు రుణం మంజూరు చేస్తారు. వ్యక్తిగతంగా/ సంఘంగా రుణం పొందవచ్చు. ★అసలు, వడ్డీతో కలిపి ఏడాదిలోపు రుణం చెల్లించాల్సి ఉంటుంది. ★డీకేటీ, అసైన్డ్ భూములు సాగు చేస్తున్న వారూ అనర్హులే. ★ కనీసం ఎకరా భూమి సాగులో ఉండాలి.

కార్పొరేట్ చదువు..

డిజిటల్ బోధన

ఐఐటీ నిపుణులతో ప్రత్యేక తరగతులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అడుగులు పడుతున్నాయి. వీరికి కార్పొరేట్ స్థాయి చదువులు ఉచితంగానే అందుబాటులోకి వచ్చాయి. ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీ, ఎన్ఐటీల్లో సీట్లు సాధించేలా ప్రత్యేక బోధన సాగుతోంది. విద్యాశాఖ ఆధ్వర్యంలో ‘విద్యా శక్తి’ పథకం కింద చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తాజాగా ఆదేశాలు జారీ అయ్యాయి. విద్యార్థుల ప్రగతిని సమీక్షించేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నారు.

▶▶ ఉన్నత చదువుల కోసం ప్రైవేటుగా కార్పొరేట్ సంస్థలకు రూ.లక్షల్లో రుసుం చెల్లించాలి. నిరుపేద విద్యార్థులకు ఆ స్థాయి విద్య ఎంతో భారమని భావించిన సర్కారు ‘విద్యా శక్తి’తో వారికి ఊరట కలిగిస్తోంది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని ఆరు నుంచి తొమ్మిదో తరగతుల విద్యార్థులకు డిజిటల్ విద్యా బోధన జరుగుతోంది. ఐఐటీ మద్రాసుకు చెందిన నిపుణులు బోధించిన పాఠాలను రికార్డు చేసి తెరపై ప్రదర్శిస్తున్నారు.

తరగతి గదిలో డిజిటల్ తెరపై పాఠ్యాంశాల బోధన

▶▶ జిల్లా వ్యాప్తంగా 182 పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలవుతోంది. ఈ ఏడాది ఆగస్టులోనే ప్రారంభమైనా.. సాంకేతిక సమస్యలతో కొంతకాలం నిలిచి పోయింది. తాజాగా అందుబాటులోకి తీసుకువచ్చారు. విద్యార్థులందరూ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చూడాలని సమగ్రశిక్షా అధికారులకు ఇటీవల ఆదేశాలు జారీ అయ్యాయి.

▶▶ ఎంపిక చేసిన పాఠశాలల్లో రోజూ గంట సమయం డిజిటల్ తరగతులకు కేటాయిస్తున్నారు. సైన్స్, గణితం, ఆంగ్లం సబ్జెక్టులపై గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టు సాధించవచ్చు. ఈ దిశగా వారిని తీర్చిదిద్దే బాధ్యతను ఆ సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులకు అప్పగించారు.

▶▶ కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లోనూ ఈ విధానం అమలవుతోంది. రోజూ ఒక్కో తరగతికి రెండు సబ్జెక్టుల చొప్పున ఎంపిక చేసి సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ప్రత్యేక బోధన చేస్తున్నారు. విద్యార్థులు నేర్చుకున్న అంశాలపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ ప్రగతిని అంచనా వేస్తున్నారు. మద్రాసు ఐఐటీ నుంచి ఇటీవల సరఫరా అయిన ఓఎంఆర్ షీట్లతో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించామని జిల్లా సమగ్ర శిక్షా ఏఎంవో కెజియా తెలిపారు.

జల వనరుల గణన...

భవితకు ధీమా

పాయకరావుపేట, న్యూస్‌టుడే

జిల్లాలో చిన్నతరహా నీటి వనరుల గణన చురుగ్గా జరుగుతోంది. ప్రతి గ్రామంలోనూ తాగు, సాగునీటి వనరులను గుర్తించి యాప్‌లో నమోదు చేస్తున్నారు. చెరువులు, పంట కాలువలు, భూగర్భ జలాలు, సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, బోర్ల వివరాలను విస్తీర్ణంతో సహా లెక్కిస్తున్నారు. ఐదేళ్లకోసారి కేంద్ర ప్రభుత్వం గణన చేయిస్తోంది. ఇప్పటికే ఆరు విడతల గణన పూర్తయింది. కొవిడ్ కారణంగా ఏడో విడత గణన రెండేళ్లు ఆలస్యమైంది.

★ ఆరో విడతలో ఎన్ని చెరువులు, బోర్లు, ఇతర వనరులు గుర్తించారు. ప్రస్తుతం ఏడో విడతలో అవి ఎలా ఉన్నాయి, ఆక్రమణలకు గురయ్యాయా అనే అంశాలను పరిశీలిస్తున్నారు. ఆక్రమణలకు గురైతే వాటి వివరాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక అందజేయనున్నారు. వీఆర్‌వో, ప్రణాళిక శాఖ సిబ్బంది నేతృత్వంలో ఈ వివరాలు సేకరిస్తున్నారు.

రెవెన్యూ గ్రామాలు	:	732
సర్వే చేపట్టినవి	:	707
చిన్ననీటి వనరులు	:	38,775

పాయకరావుపేటలో సర్వే చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

★ గ్రామాల్లో జల వనరుల వివరాలన్నీ సమగ్రంగా సేకరిస్తున్నారు. ఖరీఫ్, రబీ పంటలకు ఎంత నీరు అందుబాటులో ఉంటుందో, సాగు వివరాలపై ఆరా తీస్తున్నారు. ఎక్కడ చూసినా గ్రామాల్లో చెరువులు అన్యాక్రాంతమయ్యాయి. పాయకరావుపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో చెరువులు చాలా వరకు అక్రమార్కుల గుప్పెట్లో చిక్కుకోగా, భూగర్భ జలాలు తగ్గడంపై నివేదిక రూపొందిస్తున్నట్లు జిల్లా ఉప గణాంకాధికారి భానూజీ చెప్పారు. ఇప్పటివరకు 90 శాతం సర్వే చేశామని, ఈ నెలాఖరుకు పూర్తవుతుందన్నారు.

వృత్తివిద్యా కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ

విశాఖపట్నం, న్యూస్‌టుడే: దయాల్బాగ్ విద్యా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తివిద్యా కోర్సులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కోర్సుల సమన్వయకర్త దక్షిణామూర్తి తెలిపారు. ఆఫీస్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ (ఏడాది వ్యవధి. విద్యార్హత ఇంటర్), చరవాణి మరమ్మతులు, నిర్వహణ (మూడు నెలల వ్యవధి. విద్యార్హత పదోతరగతి.), టై అండ్ డై (మూడు నెలల వ్యవధి. విద్యార్హత 8వ తరగతి.) కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెలాఖరులోగా దరఖాస్తులు పంపాలన్నారు. వివరాలకు 99633 40611 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

ఇగ్నో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు..

ఇగ్నో దూరవిద్య, ఆన్‌లైన్ కోర్సులకు జనవరి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రాంతీయ సీనియర్ సంచాలకులు డాక్టర్ ధర్మారావు తెలిపారు. డిప్లమో, డిగ్రీ, పీజీ కోర్సులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఫీజులు ఆన్‌లైన్ విధానంలోనే చెల్లించాలన్నారు. 2026 విద్యా సంవత్సరానికి శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో ఇగ్నో అధ్యయన కేంద్రాన్ని పునః ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. వివరాలకు ignouadmission.samarth.edu.in వెబ్‌సైట్ చూడవచ్చన్నారు.

అరచేతిలో డిజిటల్ లైబ్రరీ

మీకోసం

చోడవరం గ్రామీణం, చీడికాడ, న్యూస్‌టుడే: వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులతోపాటు వివిధ రంగాల్లో నైపుణ్యం పెంచుకునే విద్యార్థుల కోసం భారత ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీని అందుబాటులోకి తీసుకువచ్చింది. పాఠశాల విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకునేలా 4 కోట్లకుపైగా పోటీ పరీక్షల పుస్తకాలను డిజిటలైజేషన్ చేసి ఉంచింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఆధ్వర్యంలో డిజిటల్ గ్రంథాలయాన్ని రూపొందించింది. ఇందులో విషయ నిపుణుల వీడియోలు అందుబాటులో ఉంటాయి. పాఠశాల స్థాయి నుంచి మొదలుకొని కళాశాల వరకు ఇంజనీరింగ్, న్యాయవిద్య, వైద్యం, సాహిత్యం, సంస్కృతి ఇలా అన్ని విభాగాలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అన్ని భాషల్లో సంక్షిప్తంగా ఉంచారు.

వినియోగించుకోవడం ఇలా: స్మార్ట్‌ఫోన్, డెస్క్‌టాప్, ల్యాప్‌టాప్‌ల్లో ఈ డిజిటల్ లైబ్రరీని సులువుగా వినియోగించుకోవచ్చు. ఇందుకోసం ఇందుకుగాను తొలుత ఏదైనా సెర్చ్ ఇంజిన్ లోకి ndl.iitkgp.ac.in లింక్‌పై క్లిక్ చేయాలి. డిజిటల్ లైబ్రరీ తెరచుకున్న తర్వాత మనకు ఏ అంశం కావాలో ఎంచుకుని చదువుకోవచ్చు. అలాగే సంబంధిత వీడియోలు వీక్షించడమే కాకుండా డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు ఉంది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఎల్ఐ) అని టైపు చేస్తే ప్లేస్టోర్ నుంచి యాప్ డౌన్‌లోడు చేసుకోవచ్చు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
పదవీ విరమణ శుభాకాంక్షలు
ఈనాడు క్లాసిఫైడ్స్
జన్మదిన శుభాకాంక్షలు
జయంతి, వర్ధంతి
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
అంత్యక్రియలు,
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లొకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని

సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కుల్లో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ అన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు

దేవరాపల్లి, న్యూస్‌టుడే

అనకాపల్లి జిల్లాలో ధాన్యం సేకరణ చురుగ్గా సాగుతోంది. జిల్లాలో 65 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ కేంద్రంలో నలుగురు సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం దేవరాపల్లి, చీడికాడ, కె.కోటపాడు, మాడుగుల, రావికమతం, చోడవరం మండలాల్లోని 22 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి ఇప్పటి వరకు సుమారు 5,522 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. మిగతా మండలాల్లోనూ కోతలు పూర్తయి కుప్పలు పెట్టారు. ఈ ఏడాది 35 వేల నుంచి 40 వేల మెట్రిక్ టన్నుల వరకు రైతుల నుంచి ధాన్యం వస్తుందని అధికారులు భావిస్తున్నారు. అంతకు మించి వచ్చినా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

రైతుల కల్లాల్లోనే ధాన్యం తూకం వేస్తున్న సిబ్బంది

రైతు చెంతకే అన్ని సౌకర్యాలు: రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు రైతుల సేవా కేంద్రాలతో పాటు ఫార్మర్ ప్రొడ్యూసర్, ఆర్గనైజేషన్, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, విశాఖ అగ్రిటెక్, అవనిమిత్ర ఫార్మర్ ప్రొడ్యూసర్, ఆర్గనైజేషన్ తదితర సంస్థలకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. పండిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించే వరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటోంది. సరకు విక్రయించిన కొన్ని గంటల్లోనే డబ్బును రైతుల ఖాతాలో జమ చేసేందుకు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఏదైనా సాంకేతిక సమస్యతో డబ్బు జమకాకపోతే దాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులకు అప్పగించింది.

రోజు గడవక ముందే సొమ్ము చేతికందింది : నేను 126 బస్తాల ధాన్యం మా పీఏసీఎస్ ద్వారా విక్రయించాను. రోజు గడవక ముందే నా బ్యాంకు ఖాతాలో రూ.1.19 లక్షలు జమ అయ్యాయి. ఇంకా ధాన్యం అమ్మకానికి ఉంది. ఎవరి ప్రమేయం లేకుండా రైతుల నుంచి ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేయడం ఆనందంగా ఉంది. – పోతల పాత్రునాయుడు, ఎం.అలమండ, దేవరపల్లి మండలం



జిల్లాలో మేమే ముందుంటాం : జిల్లాలో ధాన్యం కొనుగోలులో గత ఏడాది మేమే ముందున్నాం. ఈ ఏడాది అదే కొనసాగించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఇప్పటి వరకు సుమారు 300 మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేశాం. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక బాధ్యత తీసుకుంటున్నాం. – గొర్లె గోవింద, అధ్యక్షుడు, పీఏసీఎస్ ఎం.అలమండ

ధాన్యం ఎంత వచ్చినా కొంటాం : ధాన్యం కొనుగోలులో వెనకాడొద్దని జిల్లా కలెక్టరు విజయకృష్ణన్ ఆదేశించారు. ఎంత మంది ధాన్యం తెచ్చినా కొనుగోలు చేస్తాం. ఒక్కో కొనుగోలు కేంద్రానికి 5 వేల గోనె సంచులు ఇచ్చాం. ఎక్కడ కొరత ఉన్నట్లు గాని, చిరిగిన గోనె సంచులు పంపినట్లు మాకెక్కడా నుంచి ఫిర్యాదు రాలేదు. ఒక వేళ వస్తే సమస్య పరిష్కరిస్తాం. ధాన్యం కొనుగోలు చేసిన కొన్ని గంటల్లోనే రైతుకి డబ్బు బ్యాంకు ద్వారా చెల్లిస్తున్నాం. – పి.జయంతి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజరు

ఇంటర్ పరీక్షలపై అవగాహన

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సిలబస్ మారిన నేపథ్యంలో పరీక్షా విధానం, మార్కులపై అనకాపల్లిలో గురువారం అధ్యాపకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటర్ బోర్డు జిల్లా అధికారి వినోద్‌బాబు, విద్య వనరుల ప్రతినిధి మోహన్‌కుమార్ మాట్లాడుతూ రెగ్యులర్ ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఏడు సబ్జెక్టుల్లో 32 పేజీలు, బ్యాక్‌లాగ్ విద్యార్థులకు 24 పేజీలు సమాధాన పుస్తకాలు ఇస్తారని అవగాహన కల్పించారు.

ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసు రద్దు

గన్నవరం గ్రామీణం: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి విశాఖపట్నం వెళ్లాల్సిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమాన సర్వీసు గురువారం రాత్రి రద్దయింది. రాత్రి 8 గంటలకు ఐఎక్స్2743 సర్వీసు విమానాశ్రయం నుంచి 165 మందితో బయలుదేరే సమయంలో సాంకేతిక లోపం తలెత్తినట్లు పైలట్ గుర్తించారు. అప్రమత్తమైన పైలట్ విమానాన్ని నిలిపివేశారు. సర్వీసును రద్దు చేస్తున్నట్లు సంస్థ అధికారులు ప్రకటించారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ప్రయాణికులు విమానాశ్రయం నుంచి తిరిగి వెళ్లారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి: యూటీఎఫ్

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ఎదుట గురువారం ఉపాధ్యాయులు ధర్నా చేపట్టారు. జిల్లా కార్యదర్శి సత్యం మాట్లాడుతూ 2011 ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పింఛను విధానాన్ని వర్తింపచేయాలన్నారు. పదో తరగతి వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఉపాధ్యాయులను సెలవు దినాలో పనిచేయాలనే నిబంధనను రద్దు చేయాలని కోరారు. జీపీఎఫ్ అర్జీలు ... సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించాలన్నారు. ధర్నా అనంతరం డీఈఓ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి, వెంకటరావు, గుత్తుల సూర్యప్రకాశ్, శేషు, చైతన్య, స్వామి, అలివేలు, శరగడం జగ్గారావు, సూర్యప్రకాశ్, రాము పాల్గొన్నారు.

డీఈఓ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ నాయకుల నిరసన

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఏఎస్‌పేట విద్యార్థిని ఎంపిక

కశింకోట, న్యూస్‌టుడే: అంతర రాష్ట్ర ఖోఖో పోటీలకు ఏఎస్‌పేట జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు వ్యాయామోపాధ్యాయులు జయబాబు తెలిపారు. ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు ప్రకాశం జిల్లా ... జరిగే అంతర రాష్ట్ర ఖోఖో పోటీల్లో జూనియర్స్ బాలికల విభాగంలో పాఠశాలకు చెందిన అంబటి లాస్య ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు, ఎస్.ఎం.సి ఛైర్మన్ అంబటి చిన్న అప్పి, గ్రామ పెద్దలు అభినందించారు.

లాస్యను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తదితరులు

రుణాల మంజూరులో అలసత్వం తగదు

కోటవురట్ల, న్యూస్‌టుడే: బ్యాంకు రుణాల మంజూరులో నిర్లక్ష్యం తగదని లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ సత్యనారాయణ సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మాకవరపాలెం, కోటవురట్ల, నాతవరం మండలాల్లోని బ్యాంకర్లు, వెలుగు, పశు సంవర్ధక శాఖ అధికారులతో గురువారం సమావేశమయ్యారు. ఖరీఫ్‌లో రైతులకు 80 శాతం రుణాలు అందించామని, రబీలో అందించే రుణాలపై ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

కోటవురట్ల, న్యూస్‌టుడే: కోటవురట్ల కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు బాల్య వివాహ అనర్థాలపై గురువారం అవగాహన కల్పించారు. రాష్ట్రీయ కిశోర్ స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా, ఆరోగ్య శాఖ కౌన్సిలర్ రాము రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బాల్య వివాహాలు చేసుకోవడం వలన కలిగే నష్టాలను తెలియజేశారు. హెచ్‌వి.జయమ్మ, కేజీబీవీ ప్రిన్సిపల్ సరితాదేవి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న లేగదూడల ప్రదర్శన

ఎలమంచిలి, న్యూస్‌టుడే: పాడి రైతులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశుసంవర్ధక అధికారి బి.రామ్మోహన్ కోరారు. సోమలింగపాలెంలో రాష్ట్రీయ గోకుల మిషన్, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం లేగదూడల ప్రదర్శన జరిగింది. రామ్మోహన్ మాట్లాడుతూ పాడి పశువులకు ఎప్పటికప్పుడు టీకాలు వేయించాలన్నారు. పోషకాహారం అందిస్తే అధిక పాల దిగుబడినిస్తాయన్నారు. జిల్లా నలుమూలల నుంచి రైతులు లేగదూడలను ప్రదర్శనకు తీసుకువచ్చారు. వీటిలో మూడింటిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. రైతులకు మినరల్ మిక్చర్ ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఎలమంచిలి సహాయ సంచాలకులు గంగాధర్, అచ్యుతాపురం సహాయ సంచాలకులు గణేష్, కన్నమ్మ, శిరీష, హరిప్రియ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో అధ్యాపకుడు..

ధ్రువపత్రం అందజేస్తున్న కళాశాల ప్రతినిధులు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలల వ్యాయామ అధ్యాపకుడు (అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్) కిల్లో శత్రుఘ్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. గుంటూరు జిల్లా పెదనందిపాడులో ఈ నెల 13, 14 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి 45వ మాస్టర్ వెటరన్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని జావెలిన్ త్రో, ట్రిపుల్ జంప్ పోటీల్లో బంగారు పతకాన్ని పొందారు. డిస్కస్ త్రో లో వెండి పతకాన్ని దక్కించుకున్నారు. ఫిబ్రవరి నెలలో జరగనున్న జాతీయస్థాయి వెటరన్ పోటీల్లో ఆయన పాల్గొంటారని చెప్పారు. కళాశాలలో గురువారం ప్రిన్సిపల్ డాక్టర్ గెల్లా జయబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్ష, కరస్పాండెంట్లు శ్రీధరాల కృష్ణ పేర్రాజు, పెంటకోట వెంకట రామారావు ఆయనను అభినందించి, ధ్రువపత్రాలను అందజేశారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Madhurawada Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. PYLA PYDAM NAIDU** S/o Pyla Demudu by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within Seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

Anakapalli District, Sabbavaram Sub-District, Sabbavaam Mandalam, Tavvavanipalem Gram Panchayat, Amruthapuram Village accounts dry land covered by S. No.256-1 an extent of Ac.0.82 cents in which an extent of Ac.0.06 cents or 290.4 Sq. yards or 242.80 Sq. meters of vacant site is bounded by:
East: 10 feet width road; **South:** Site of Pyla Pydam Naidu; **West:** Vacant site of Dogga Samudram; **North:** Site of Pyla Pydam Naidu.

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Dt.18.12.2025. Mobile No. **9885166648** Mail: **sreenivaskoduri@gmail.com**

డ్రైవింగ్ శిక్షణకు ఆర్టీసీలో అన్ని సదుపాయాలు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఏపీఎస్ ఆర్టీసీలో పూర్తిస్థాయిలో హెవీ డ్రైవింగ్‌లో శిక్షణకు అవసరమైన అన్ని సదుపాయాలు ఉన్నాయని ఎస్సీ కార్పొరేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్య పద్మ తెలిపారు. అనకాపల్లి డిపో ఆవరణలో హెవీ డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు గురువారం ధ్రువపత్రాల పంపిణీ చేశారు. జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ప్రవీణ మాట్లాడుతూ ఇప్పటివరకు 173 మంది అనకాపల్లిలో శిక్షణ అందజేశామన్నారు. డిపో మేనేజర్ హనుమశ్రీ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ కార్యమంలో కార్పొరేషన్ ప్రతినిధి భాస్కరరావు, శిక్షణ కేంద్రం బాధ్యులు బాపు నాయుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ పైనుంచి జారి పడి కూలీ దుర్మరణం

పరవాడ: వాహనం పైనుంచి కింద పడడంతో ఓ కూలీ మృతి చెందినట్లు సీఐ మల్లికార్జునరావు తెలిపారు. ఆ వివరాలిలా.. వెన్నెలపాలెం గ్రామానికి చెందిన కూండ్రపు శ్రీనివాసరావు (45) ఈనెల 16వ తేదీన చీడికాడ మండలం అప్పలరాజుపురం గ్రామంలోని పొలంలో పని చేసేందుకు వెళ్లాడు. పని పూర్తయ్యాక బుధవారం రాత్రి పరవాడ-లంకెలపాలెం మార్గంలో అందరితో కలిసి తిరిగి ట్రాక్టరుపై బయలుదేరాడు. ఆ సమయంలో డ్రైవర్‌కు ఎడమవైపున కూర్చున్న అతడు ఫార్మా సింహాద్రి కూడలికి వచ్చేసరికి ట్రాక్టర్ పైనుంచి జారి పడడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.

రహదారి విస్తరణ వేగవంతం చేయండి

మునగపాక, న్యూస్‌టుడే: అనకాపల్లి-అచ్యుతాపురం రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఆర్‌అండ్‌బీ డీఈకి సూచించారు. మునగపాక రిక్షా స్టాండ్ వద్ద కృష్ణంరాజు ఛానల్‌పై పాత వంతెనను తొలగించి కొత్తగా చేపట్టిన పనులను గురువారం పరిశీలించారు.

మునగపాక కూడలిలో విస్తరణ పనులు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

రూ.42 వేలు వేతనం ఉన్నా ఈఎస్‌ఐ పరిధిలోకి

అనకాపల్లి, న్యూస్‌టుడే: సామాజిక భద్రత కోడ్ - 2020 గత నెల 21 నుంచి అమలులోకి వచ్చిందని ఈఎస్‌ఐ అసిస్టెంటు డైరెక్టరు వి.శ్యాంప్రసాద్ తెలిపారు. స్థానిక గాంధీనగరంలో గురువారం జిల్లాలోని ప్రైవేట్ సంస్థల యాజమానులతో ఆయన సమావేశమయ్యారు. సామాజిక భద్రత కోడ్, ఈఎస్‌ఐపై దాని ప్రభావంపై మాట్లాడారు. సామాజిక భద్రతా కోడ్ ఈఎస్‌ఐ చట్టంతోపాటు తొమ్మిది కార్మిక చట్టాలు కలిపి తయారు చేశారన్నారు. రూ.42 వేల స్థూల వేతనం ఉన్న ఉద్యోగులు ఈఎస్‌ఐ పరిధిలోకి వస్తారన్నారు. ఇటువంటి ఉద్యోగులు అందరిని ఈఎస్‌ఐలో నమోద చేయాలన్నారు. నెలాఖరు లోపు దీన్ని పూర్తి చేయాలని తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

మాట్లాడుతున్న ఎస్బీఐ రీజనల్ మేనేజర్ మహోపతిరావు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఖాతాదారులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్బీఐ రీజనల్ మేనేజర్ మహోపతిరావు సూచించారు. గుడివాడ బ్రాంచ్‌లో గురువారం నిర్వహించిన ఎస్బీఐ అన్నదాత ఉత్సవ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలకు బ్యాంకు రాయితీపై రుణాలు మంజూరు చేస్తుందని తెలిపారు. అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్పవద్దని, ఎలాంటి సమాచారం తెలియజేకూడదన్నారు. రీజనల్ బ్యాంకు అధికారులు రమేష్, శ్రీనివాస్, స్థానిక బ్రాంచి మేనేజర్ తేజ, కొత్తరేవుపోలవరం సర్పంచి మల్లే లోవరాజు, గుడివాడ మాజీ సర్పంచి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

బాలలకు 'లిటిల్ స్టార్' సినిమా ప్రదర్శన

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: చిల్డ్రన్స్ ఫిలిం అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని సినిమా థియేటర్లలో గురువారం 'లిటిల్ స్టార్స్' చలనచిత్రాన్ని ప్రదర్శించారు. విద్యార్థులకు చదవు, మానసిక వికాసంపై అవగాహన పెంచడానికి జాయింట్ కలెక్టర్, విద్యాశాఖ సంయుక్త ఆదేశాలలో జిల్లా అంతటా పది రోజులపాటు బాలల చలనచిత్ర ప్రదర్శనలు చేపడుతున్నట్లు చిల్డ్రన్స్ ఫిలిం అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. చిత్రప్రదర్శనల ద్వారా వచ్చే నగదును సీఎం రిలీఫ్ ఫండ్, అనాథ ఆశ్రమాల నిర్వాహణ, పర్యావరణ పరిరక్షణకు వినియోగిస్తామని చిల్డ్రన్స్ ఫిలిం అసోసియేషన్ ఛైర్మన్ యువీ సంతోష్, జిల్లా నిర్వాహకుడు కారుకుండి కన్నబాబు, పేర్కొన్నారు. సినిమా థియేటర్ల యాజమాన్య సభ్యులు మళ్ల వెంకటరావు, డీవీవీ గోపాలరాజు, తాకాశి నగేష్, చలమల వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

వైద్యకళాశాలలు ప్రైవేటీకరిస్తే పేద విద్యార్థులకు అన్యాయం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరించడం వల్ల వైద్య విద్య చదివే పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాలాజీ పేర్కొన్నారు. వైద్యకళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా అడ్డురోడ్డులో గురువారం పలు కళాశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. బాలాజీ మాట్లాడుతూ వైద్య కళాశాలలను ప్రభుత్వ రంగంలోనే నడపాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం కేటాయించాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు చిన్నా, తాతాజీ, మహేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డురోడ్డులో విద్యార్థుల మానవహారం

EENADU e Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్. స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇస్తాం. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396999669.

REAL ESTATE

FLAT FOR SALE

MADHURAWADA

మారికవలస ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గర నేషనల్‌హైవే ఆనుకొని 2BHK, 3BHK Flats కొరకు సంప్ర 6304618287, 9014572121

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

121 Sqyds North East Corner (Cellar- G-1) House for Sale 2700 Sqft at Just 3300 Per Sft Brand New ✆ 9885824528.

LAND FOR SALE

SEETHAMMADHARA

484 sq.yd, prime location corner land, no broker direct contact Phone No: 9441887237

GENERAL

పూసపాటిరేగ మం. గోవిందపురం రోడ్డు, హైవేకి 1/2km తా.రోడ్డు ఫేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట &13ఎకరాలు 100' రోడ్డు ఉన్న స్థలం అమ్మకం. 9440255187

PLOT FOR SALE

GENERAL

VMRDA Approved Plots for Sale. Spot Registration Nr.Bhogapuram Anandapuram Bheemili Kothavalasa. Ph: 8333747577

TO LET

GENERAL

760 Sft. N/F Shop/ Godown / Office for Tolet at 33 Feet Road, Chaluvathota, Allipuram, Visakhapatnam. Ph.: 7981235939.

COMMERCIAL

SIRIPURAM

Commrl 2 flrs 1550 sft each 3BHK lift car AC Furnishd kitchn cellar VIP Rd CBM Compound. ✆ 9848194142, 9290876448.

JOBS

A Fast Growing Org. No: 1 Position in AP & TG Looking for Vizag Branch. * Chief Managers: M/F * Professional Officers : M/F * Team Leaders: M/F. Qlf : Any Degree Retd/ VRS/ Insurance and Retired in Public Sector People/ Housewives. Interviews: 19th & 20th. ✆ 9441013349, 9980873738.

RECRUITMENT

One of World Largest Corporate Company Requires for Operations in Vizag
Part Time / Full Time
Age: above 40 only (Male/Female) Married.
• Salary: Fixed Payout • Flexible Work Timings • Huge Incentives
Special Invitation to Sales & MKTG Executives / Retired Government / Private Employees.
• Monthly Pension • Direct Company Offer • Family Medical Benefit • International & Domestic Family Trip
Call between 9AM to 7PM **HR Ph: 76710 21629, 90143 21629.**
Srinivas, Aishwarya Towers, R&B Jn., Nr. NAD Kotha Road, Vizag.

WANTED
Freelance HR (M/F)
Bank based Company
Offering **Part Time / Full Time** Employments. **Age:** above 30yrs. **Qlf:** Any Degree / MBA (HR) **Exp:** 2 to 3 Yrs. **Salary :** 30k to 50k. **Job Location:** Vizag. Kalyani, Nr NAD Kotha Road, Vizag.
Contact HR between 10am to 7pm
83096 55089

WALK-IN-INTERVIEW
A Reputed ORG. No:1 Position in Two States Required the Following Candidates in Visakha Region and Branches.
❖**REGIONAL MANAGERS:** VACANCIES - 6
☛**Qlf:** Retd; & Working Regional Heads in any Sectors.
Package: Yearly 15 to 25 Lakhs.
❖**MANAGERS/ MANAGER TRAINEES - P.R.O'S:** VACANCIES - 30 Posts.
☛**Qlf:** Working/ VRS in any Private Companies.
☛**Package:** Per Month 60,000 to 90,000 (Nego.)
INTERVIEWS ON: 19th & 20th to - Dec-25
Con: Y.K. RAO - DGM
DOCTORS COLONY - VSP
✆**8121100599**

JOB OPPORTUNITY
A well estd. Org. No.1 position in AP & TG shortly open New Branches at Vizag Division. Wanted the below candidates.
❖**CHIEF MANAGERS: M/F**
Qlf: Retd. / Would be Retd. / VRS / State / Central any Dept. **Mothly Package:** 1,25,000/- (Salary + Other allowances nego.)
❖**CLIENT SUPPORTING MANAGERS: M/F**
Qlf: Any Degree; **Age:** 30 years +; Min 1 year exp. in any org. **Monthly Package:** 60,000/- (Salary + Other allowances nego)
Interviews on 19th, 20th Dec. 2025 TIMINGS: 9 AM to 7 PM
Con: MEGHANATH - Sr. DGM
N.E.LAYOUT, VIZAG
✆**9963666488**

వాలెట్ పార్కింగ్ డ్రైవర్స్ కావలెను. జగదాంబ, RTC కాంప్లెక్స్ ఏరియాలకు. జీతము: 18,000/- & ఇతర సదుపాయాలు కలవు. డ్యూటి 9 గం॥. ✆ 8309564664/ 9603216460.

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

వైజాగ్‌లోగల షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువకులు కావలెను. జీతం: 15,000/- Ph: 9154296343, 9154296345.

ప్రముఖ అగ్రికల్చర్ వెంచర్ నందు పనిచేయుటకు సీనియర్ న్యూట్రీషనిస్ట్స్ కావలెను. మంచి జీతం+ ఇన్సెంటివ్ కలదు. 9896939399.

FACULTY/ TEACHERS

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీ కొరకు టెలీకాలర్స్ ఇంటర్/ డిగ్రీ. 8K. 9AM-6PM & పా॥ JL's 6.30PM-9.30PM. B.Sc. / B.Tech. 4K. 9848577745/ 9666694545.

SECURITY GUARDS

వైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం॥ డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మాడుగుల బాలికకు వెన్నెముక శస్త్రచికిత్స

విశాఖపట్నం, న్యూస్‌టుడే : కింగ్‌జార్జ్ ఆసుపత్రిలో (కేజీహెచ్) బాలికకు క్లిష్టమైన వెన్నెముక శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందాన్ని గురువారం సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి అభినందించారు. అనకాపల్లి జిల్లా మాడుగులకు చెందిన తేజస్విని (9) తీవ్రమైన మెడనొప్పి, తల నిలపలేక పోవడం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుండడంతో... కుటుంబీకులు నవంబరు 7న కేజీహెచ్ న్యూరోసర్జరీ విభాగంలో చేర్పించారు. రోగ నిర్ధారణ పరీక్షలు చేసిన వైద్యులు, బాలికకు వెన్నెముక సమస్యతో పాటు, క్షయ వ్యాధితో ఉన్నట్టు గుర్తించారు. న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ ఎం.ప్రేమ్‌జిత్‌రే ఆధ్వర్యంలో కార్డియోథొరాసిక్ సర్జరీ, ఆర్థోపెడిక్, ఎనస్థీషియా విభాగాలకు చెందిన వైద్యులు, సిబ్బంది ఈనెల 6వ తేదీన రూ.4 లక్షల విలువ చేసే శస్త్రచికిత్స ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఉచితంగా చేశారు. ప్రస్తుతం బాలిక కోలుకుందని, ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్ వాణి తెలిపారు. డాక్టర్ బాబూనాగేంద్ర, డాక్టర్ జీపీ.చక్రవర్తి, డాక్టర్ బీవీఎన్.రామన్, ఆర్ఎంఓ డాక్టర్ బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

కోలుకున్న చిన్నారితో కేజీహెచ్ వైద్య బృందం, సూపరింటెండెంట్

ప్రభుత్వ స్థలంలో యూకలిప్టస్ తోట నరికివేత

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కోడూరులో కలెక్టర్ బంగ్లా వద్ద సర్వే నంబరు 45 లోని ప్రభుత్వ భూమిలో యూకలిప్టస్ తోటను అక్రమంగా నరికేశారు. రాజకీయ పార్టీకి చెందిన నేత ఒకరు ఈ స్థలం తనదని 4.52 ఎకరాల్లో ఉన్న తోటను నరికి వ్యాన్‌లో తరలించారు. సమాచారం అందుకున్న వీఆర్వో నాగరాజు అక్కడకు చేరుకుని కలపను తరలించకుండా అడ్డుకుని వీఆర్ఏను కాపలాగా ఉంచారు. తోట విలువ రూ.50 లక్షల వరకు ఉంటుందని రెవెన్యూ అధికారులు అంచనా. గతంలో ఈ సర్వే నంబరులో ఏమైనా డీపట్టా ఇచ్చారా అన్న విషయాన్ని ఆరా తీస్తున్నారు.


పరికి వేసిన చెట్లు

10 లీటర్ల నాటుసారా పట్టివేత

నక్కపల్లి, న్యూస్‌టుడే: మండలంలో అక్రమంగా తరలిస్తున్న పది లీటర్ల నాటుసారాను పట్టుకున్నట్లు ఎస్సై కె.సన్నిబాబు గురువారం తెలిపారు. చందనాడకు చెందిన దారా సత్యనూకరాజు బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై అయిదు సీసాల్లో నాటుసారా తరలిస్తున్నట్లు సీఐ జె.మురళికి అందిన విశ్వసనీయ సమాచారంతో ఎస్సై సిబ్బంది కలిసి తనిఖీ చేశారు.

వేధింపుల కేసులో భర్త అరెస్టు

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: భార్యను వేధింపులకు గురి చేస్తూ, మరో యువతితో అక్రమ సంబంధం నడుపుతున్న వక్తిని పేట పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎస్సై పురుషోత్తం తెలిపిన వివరాల మేరకు కాకినాడ జిల్లా రౌతులపూడికి చెందిన పల్లా స్వామి రెండేళ్ల క్రితం పాయకరావుపేట మండలం నామవరం గ్రామానికి చెందిన మహిళని వివాహం చేసుకున్నాడు. అప్పటి నుంచి భార్యను సక్రమంగా చూడకుండా ఆమెకు తెలియకుండా మరో యువతితో వివాహేతర సంబంధం పెట్టుకుని వేధింపులకు పాల్పడుతున్నాడు. దీనిపై అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: విజయరామరాజుపేటలో అగ్నిప్రమాదానికి గురైన వృద్ధురాలు కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది ఈ నెల 11వ తేదీన భర్నికాన మంగమ్మ (74) తులసికోట వద్ద దీపానికి చీర అంటుకోవడంతో అగ్నిప్రమదానికి గురైంది. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు మనుమ మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై భాస్కరరావు కేసు నమోదుచేశారు.

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	113	110
లైవ్	140	130
డ్రెస్డ్	203	230
స్కిన్‌లెస్	231	240

(c) eenadu

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: అవతార్3, రామచంద్ర, షిర్డిసాయి: **అఖండ-2,** వెంకటేశ్వర: **గుర్రంపాపిరెడ్డి,** పర్తిసాయి: **అవతార్3 (తెలుగు3డి),** సత్యనారాయణ స్క్రీన్1: **అవతార్3,** స్క్రీన్2: **మోగ్లీ,** **అచ్యుతాపురం:** శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **ఉదయం, మొదటి ఆట అఖండ-2, మ్యాట్నీ, రెండో ఆట ఆంధ్ర కింగ్ తాలుకా,** బాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-2: **నాలుగు ఆటలు అఖండ-2**

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతూ తీర్మానం

ఎలమంచిలి గ్రామీణం: ఎలమంచిలి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, లేకుంటే అనకాపల్లిలోనే కొనసాగించాలని గురువారం మండల పరిషత్ ప్రత్యేక సమావేశంలో తీర్మానం చేసినట్లు ఎంపీపీ రాజాన శేష పేర్కొన్నారు. రెవెన్యూ సాధన సమితి సభ్యుల విజ్ఞప్తి మేరకు ఈ తీర్మానం చేసినట్లు తెలిపారు. సాధన సమితి సభ్యులు ఆడారి జగన్నాథం, మళ్ల కొండబాబు, వైస్ ఎంపీపీ ఉమా పాల్గొన్నారు.

యాత్రను విజయవంతం చేయండి

అచ్యుతాపురం, మునగపాక, న్యూస్‌టుడే: అటల్-మోదీ సుపరిపాలన యాత్రను విజయవంతం చేయాలని భాజపా జిల్లా ఉపాధ్యక్షులు రాజాన సన్యాసినాయుడు, మునగపాక మండల భాజపా అధ్యక్షుడు మళ్ల కాళేశ్వరరావు కోరారు. అచ్యుతాపురం, నాగులాపల్లిలో భాజపా కార్యక్రమంలో గురువారం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ యాత్ర ఈనెల 20న అనకాపల్లిలో ముగియనున్నదన్నారు. భాజపా నాయకులు కోరుపోలు చిన్నారావు, కూండ్రపు నాయుడుబాబు తపాల్గొన్నారు.

తెదేపా ప్రజా దర్బార్ నేడు

అచ్యుతాపురం: అచ్యుతాపురంలో శుక్రవారం తెదేపా ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పీలా తులసీరామ్ తెలిపారు. తెదేపా కార్యాలయంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

అచ్యుతాపురం: ఎం.జగన్నాథపురం, యర్రవరం, మళ్లవరం, ఉప్పవరం, నరేంద్రపురం, తంతడి, రాజానపాలెం, దోసూరు, మడుతూరు గ్రామాల్లో శుక్రవారం ఉదయం పది నుంచి సాయంత్రం నాలుగు గంటలవరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈపీడీసీఎల్ ఈఈ రాజశేఖర్, ఏఈలు శ్రీనివాసరావు, భానుప్రకాశ్ తెలిపారు.

కలెక్టర్ వద్దకు మత్స్యకారులు

నక్కపల్లి: రాజయ్యపేట మత్స్యకార నాయకులు శుక్రవారం కలెక్టర్ వద్దకు వెళ్లనున్నట్లు తహసీల్దారు ఆర్.నరసింహమూర్తి తెలిపారు. ఈనెల 20న సీఎం తాళ్లపాలెం రానున్న నేపథ్యంలో బల్క్‌డ్రగ్ పార్కు అంశంపై మంత్రి అనిత ఆధ్వర్యంలో సీఎంతో వీరంతా ఇక్కడే సమావేశం కానున్నారని చెప్పారు.

మురుగు సమస్యకు పరిష్కారం చూపండి

అచ్యుతాపురం: మోసయ్యపేట మురుగు సమస్యకు పరిష్కారం చూపాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకులు ఎంపీడీఓ చిన్నారావును కలిసి గురువారం వినతిపత్రం అందించారు. కొమ్మోజు రమణ ఇంటి నుంచి రామాలయం వరకు నిరంతరం రోడ్డు మీదే నిల్వ ఉండిపోతుందన్నారు. రొంగలి లక్ష్మి, నారాయణమ్మ, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా కార్యక్రమాలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అచ్యుతాపురంలోని ప్రశాంతి కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గురువారం కుమారపురం, మునుసూరిపాలెం గ్రామాల్లో స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. ఎన్ఎస్ఎస్ అధికారులు రామునాయుడు, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: హిందూ ఖర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భట్లపూడిలో నిర్వహిస్తున్న శిబిరంలో 4వ రోజు మహిళా సాధికారత, ఫిజికల్ ఫిట్‌నెస్ అంశంపై అవగాహన కల్పించారు. కోమల్ కుమార్ ఫిజికల్ ఫిట్‌నెస్ కాంపిటేటివ్ ఇన్‌స్టిట్యూట్ అధినేత శివకుమార్ పాల్గొన్నారు. గొలగాంలో నిర్వహిస్తున్న శిబిరంలో సైబర్ సెక్యూరిటీ అంశంపై బెంగళూరుకు చెందిన గోపి వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ప్రోగ్రాం అధికారి రామకృష్ణారావు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గ ఎంపిక

ఎలమంచిలి గ్రామీణం: యూటీఎఫ్ మండల శాఖ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం ఎలమంచిలిలో నిర్వహించారు. అధ్యక్షులుగా బి.వి.రాణి, గౌరవాధ్యక్షులుగా ఎ.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా సీతా బాలాజీ, సహాధ్యక్షులుగా మళ్ల శ్రీనివాస్, కోశాధికారిగా గౌతమ్‌లను ఎన్నుకున్నారు.

మోడల్ ప్రశ్నపత్రాల అందజేత

నక్కపల్లి: మండలంలోని డీఎల్‌పురం, వేంపాడు, నక్కపల్లి తదితర హైస్కూలు వెళ్లి ఏపీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఏపీ ఉపాధ్యాయ సంఘం నేతలు నమూనా ప్రశ్నపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు గారా రాజబాబు, కోలంగి సతీష్, నాయకులు పి.వెంకటరావు, డీఆర్‌కే శాస్త్రి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత

కోటవురట్ల: పీఎంశ్రీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేశారు. సర్పంచి అనిల్ కుమార్, తెదేపా నేత జానకీ శ్రీను, హెచ్‌ఎం సుకుమార్ అందించారు.

పిక్కలు పీకేస్తున్నా పట్టించుకోరా!

అనకాపల్లి పట్టణం, పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే

» అనకాపల్లిలో గాంధీనగరం, విజయరామరాజుపేట, విద్యుత్తునగర్‌లలో ఒకేరోజు కుక్క 23 మందిని గాయపర్చింది. ఈ సంఘటనలో అనకాపల్లిలో భయాందోళనలు రేకెత్తించింది.

» పాయకరావుపేట మండలం కుమారపురం, మంగవరం, అరట్లకోట, సత్యవరం, శ్రీరాంపురం, పాయకరావుపేటలో కుక్కలు సమస్య అధికంగా ఉంది. నిత్యం ఆయా చోట్ల కుక్కకాట్లుకు గురై ఆసుపత్రులకు వచ్చే బాధితుల సంఖ్య అధికంగానే ఉంటోందని వైద్య సిబ్బంది తెలుపుతున్నారు.

» కోట్నివీధిలో ఇంట్లో ఉన్న మహిళపై కుక్క దాడిచేసింది. తీవ్రంగా గాయపర్చడంతో కేజీహెచ్‌లో చికిత్స అందించడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది.

కుమారపురం వీధిలో కుక్కల గుంపు

» అనకాపల్లిలో కుక్కలు కరవడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు. ఏవీధిలో చూసినా కుక్కలు గుంపులుగా ఉంటున్నాయి. చిన్నారులు, మహిళలు, వృద్ధులను ఎక్కువగా ఇవి గాయపరుస్తున్నాయి. వీటిని నివారించేలా జీవీఎంసీ అధికారులు చర్యలు చేపట్టడం లేదు.

అనకాపల్లి ఆసుపత్రికి వచ్చిన కుక్కకాటు బాధితులు

ఏడాది	బాధితులు
2024	2,971
2025 నవంబరు	3,305

» అనకాపల్లిలో కుక్కలకు కు.ని శస్త్ర చికిత్సలు చేయడానికి విభాగాన్ని ఏర్పాటుచేశారు. దీని కోసం భవనాన్ని కేటాయించారు. ఇది పనిచేయడం లేదు. సిబ్బంది విధులకు హాజరుకావడం లేదు. ఎక్కడైనా కుక్కలు కరిస్తే ఉన్నతాధికారుల ఆదేశాలతో అధికారులు హడావుడి చేయడం తప్ప వీటిని అరికట్టే చర్యలు తీసుకోవడం లేదు. అనకాపల్లి ఆసుపత్రికి కుక్క కాటు బాధితులు రోజుకి ఎనిమిది నుంచి పదిమంది వరకు వస్తున్నారు. అనకాపల్లిలోని వీధుల్లో కుక్కలు ఎన్ని ఉన్నాయన్నది వివరాలు జీవీఎంసీ అధికారుల వద్ద లేవంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. జోనల్ కమిషనర్ చక్రవర్తి మాట్లాడుతూ కుక్కలు పట్టుకుని కు.ని శస్త్రచికిత్సలు చేయించులా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

క్విజ్‌లో మెరిసి.. ప్రశంసలు అందుకుని

పాయకరావుపేటలో క్విజ్ పోటీ

బహుమతులు అందుకున్న విద్యార్థులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మెదడుకు పదును పెట్టే విద్యార్థులు క్విజ్‌లో మెరిశారు. పట్టణంలోని శ్రీప్రకాష్ జూనియర్ కళాశాలలో గురువారం 'ఈనాడు, ఈటీవీ' ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని సత్తా చాటారు. వీరిలో వై.లోహిత, జి.మోనిష్, కె.సుమతి విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. ప్రిన్సిపల్ వి.వి.ఎస్.భానుమూర్తి, అకడమిక్ ఇన్‌ఛార్జి డి.శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: జీవీఎంసీ ప్రధాన ఉన్నత పాఠశాల విద్యార్థులు క్విజ్ పోటీల్లో ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి బహుమతులు సాధించారు. ప్రతిభ చూపిన అలేఖ్‌కుమార్, ఎం.పార్థు

విజేతలతో పాఠశాల కరస్పాండెంట్ ప్రకాశరావు

నాగసైతన్య, ఆర్.నాగసైతన్యలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మాజీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ☛ సెయింట్ ఆన్స్ పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపారు. విజేతలకు షణ్ముఖ, ఎన్.హేమంత్, రేష్మ శ్రీతకు పాఠశాల కరస్పాండెంట్ ప్రకాశరావు, హెచ్ఎం ఉమాదేవి బహుమతులు అందజేశారు.

పోటీలో జీవీఎంసీ ఉన్నతపాఠశాల విద్యార్థులు

విజేతలకు బహుమతులు పంపిణీ

ప్రమాదకరంగా తరగతి గది

రేగుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారాయి. భవనం పైకప్పుల స్లాబ్, బీమ్‌లు పెచ్చులూడి పడుతున్నాయి. ఇక్కడ పాఠశాల భవనాల్లో విద్యార్థులు చదువుకోవాలంటేనే భయపడుతున్నారు. పైనుంచి ఎప్పుడు పెచ్చులు పడి గాయాలపాలవుతామోనన్న భయంతో బిక్కుబిక్కు మంటూ చదువుతున్నారు. ఒక పక్క విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేక ఇరుకు గదుల్లో పాఠాలు వింటున్నారు. మరోపక్క పైనుంచి పడుతున్న పెచ్చుల భయం. ఇటు విద్యార్థులు అటు ఉపాధ్యాయులు నిరంతరం భయం మధ్య గడుపుతున్నారు. ఏటువంటి ప్రమాదం వాటిల్లకముందే పాఠశాల భవనానికి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఎలమంచిలి

భక్తుల విరాళాలతో మోదకొండమ్మ ఆలయం

మునగపాక, న్యూస్‌టుడే: వారంతా చిరు వ్యాపారులు. సంతల్లో ఎండు చేపలు, ఇతర సామగ్రి విక్రయిస్తూ జీవనం సాగిస్తుంటారు. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాల్లో సంతలకు నిత్యావసర సరకులు తీసుకెళ్లి విక్రయిస్తుంటారు. పాడేరు మోదకొండమ్మను ఎక్కువ పూజిస్తుంటారు. ఆ అమ్మవారి ఆలయం తమ గ్రామంలోను నెలకొల్పి నిత్యపూజలు చేసుకుందామని తలచారు. అంతే ఆచరణలో పెట్టారు. తలో కొంత విరాళం వేసుకుని మునగపాకలో మోదకొండమ్మ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సుమారు రూ.40లక్షలతో ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. గర్భగుడితోపాటు మండప నిర్మాణం పూర్తయింది. గర్భగుడి గోపురం నిర్మాణపనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఆలయ నిర్మాణానికి గ్రామంలోని పెద్దలు చేయూత నిస్తున్నారని బీరా శ్రీను తదితరులు తెలిపారు.

ప్రధాన రహదారిలో చీకట్లు వీడేదెన్నడో

పేట ప్రధాన రహదారిలో చీకట్లు వీడటం లేదు. తాండవ వంతెన నుంచి వై కూడలి వరకు వీధి దీపాలు అక్కడక్కడ మాత్రమే వెలుగులీనుతున్నాయి. ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న షాపింగుమాల్‌లు, దుకాణాలు రాత్రి 9 తర్వాత మూసి వేస్తే రోడ్డుపై చీకటిదే రాజ్యంగా చెప్పాలి. దీనికితోడు రోడ్లపైనే ఆవులు, కుక్కలు తిష్ఠ వేస్తున్నాయి. చీకటిలో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. జాతీయ రహదారిపై వై కూడలిలో ఉన్న దీపాలు వెలగడం లేదు. అధికారులు స్పందించి కొత్తవి ఏర్పాటు చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, పాయకరావుపేట**

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద వెలగని దీపాలు

వ్యర్థాలతో ఇబ్బందులు

అడ్డురోడ్డు-రేవుపోలవరం ఆర్అండ్‌బీ రహదారిపై గుర్రాజుపేట కూడలి వద్ద డెయిరీ ఫాం వ్యర్థాలు ప్రవహిస్తున్నాయి. ఇక్కడ వ్యర్థాలు మురుగునీటి కాలువను తలపిస్తున్నాయి. కొన్ని నెలలుగా ఈ ప్రాంతంలో ఇదే పరిస్థితి నెలకొంది. ఆర్అండ్‌బీ, పంచాయతీ అధికారులు వ్యర్థాల విడుదల నిలుపుదలపై దృష్టిసారించాలని వాహనచోదకులు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, ఎస్.రాయవరం**

కనకమహాలక్ష్మికి ప్రత్యేక పూజలు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: కర్రివానిపాలెంలోని కనక మహాలక్ష్మి అమ్మవారికి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. మార్గశిర మాసం ఆఖరి గురువారం కావడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన నిర్వహించారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

కశింకోట కనకమహాలక్ష్మి అమ్మవారి దేవాలయం ఆవరణలో కోలాటాలు చేస్తున్న మహిళలు

కశింకోట: కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడానికి అశేషభక్తజనం తరలివచ్చారు. ఉదయం అర్చకులు వెలవలపల్లి బాబ్జీ, కృష్ణల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం దేవాలయం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. దేవాలయం ఆవరణలో మహిళల కోలాటం అందరినీ ఆకట్టుకుంది. రాత్రి అమ్మవారి తెప్పోత్సవం నిర్వహించారు.

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలిలో కనకమహాలక్ష్మి అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. ఉత్సవ కమిటీ ఛైర్మన్ కొఠారు సాంబశివరావు, ఊటకూటి రమేష్ నాయుడు, ఏబీఎల్ రాజు, పిల్లా రాము, కొఠారు నరేష్ తదితరులు

ఉత్సవ విగ్రహానికి పూజలు చేస్తున్న మహిళలు

పాల్గొన్నారు. ✦ పట్టణంలోని మహిళలు తెల్లవారుజామున మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు కాపాడేలా వీరు తెల్లవారుజామున దేవుడి చిత్రపటాన్ని పట్టుకుని ఇంటింటా తిరిగుతున్నారు.

మునగపాక, న్యూస్‌టుడే: గణపర్తిలో గురువారం గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో మేలుకొలుపులు నిర్వహించారు. ఎంపీటీసీ మాజీ సభ్యురాలు మారిశెట్టి కనక రామలక్ష్మి, మాజీ సర్పంచి కర్రి జయలక్ష్మి సీతారాముల భక్తిగీతాలు ఆలపిస్తూ ప్రతీ దేవాలయానికి మేలుకొలిపారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: ధనుర్మాస వేడుకల్లో భాగంగా ఉపమాకలో వెంకన్న గురువారం సప్పర వాహనంపై ఊరేగారు. భక్తుల గోవింద నామస్మరణ నడుమ తిరువీధుల్లో ఊరేగించారు.

రోగులకు రొట్టెల పంపిణీ

నక్కపల్లి, కోటవురట్ల, న్యూస్‌టుడే: జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి గెడ్డం బుజ్జి జన్మదిన వేడుకలను గొడిచెర్లలో గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షుడు నల్లల రత్నాజీ ఆధ్వర్యంలో కూటమి నాయకులు కేకును కోశారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యాధికారి సంధ్య చేతుల మీదుగా రోగులకు రొట్టె, పాలు అందించారు. కార్యక్రమంలో గెడ్డం చైతన్య, వెలగా సుధాకర్, వైబోయిన రమణ, జగ్గన్నదొర, నల్లల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

గొడిచెర్లలో రొట్టె, పాలు పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు

కోటవురట్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు జనసేన మండల అధ్యక్షులు శ్రీనివాస్, వైద్యాధికారుల చేతుల మీదగా పండ్లు, రొట్టెలను అందించారు. సుంకపూరులో కేకు కోశారు. జనసేన నాయకులు వెంకటరమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పక్షవాతం నివారణపై అవగాహన

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: మెదడులో రక్తం గడ్డకట్టి పక్షవాతానికి గురవుతున్న రోగులు పెరుగుతున్నారని న్యూరాలజిస్టు డాక్టర్ రుద్రభట్ల పవన్‌కుమార్ తెలిపారు. అనకాపల్లిలో పక్షవాత నివారణపై రోగులకు గురువారం అవగాహన కల్పించారు. మారుతున్న జీవనశైలితో ఈ వ్యాధి గ్రస్తులు పెరుగుతున్నారన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/s. SHRIRAM FINANCE LIMITED, ANAKAPALLI Branch, Anakapalli District,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. ALLU RAMU NAIDU** S/o Late Maha Lakshmi by keeping the below mentioned schedule property as Security by way of Registered Mortgage. As such if any one has any claims, charges, mortgages, Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices, otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULES OF THE PROPERTY

Item No.01: (Property covered under document No.4527/2022) Anakapalli District, Kotauratla Sub-District, Makavarapalem Mandalam, Tamaram Gram panchayat and revenue village accounts zeriothy dry land covered by S. No.151-9 an extent of Ac.0.04.136 cents or 200.182 Sq. yards or 167.378 Sq. meters of vacant site is measured and bounded by: **East:** Gedda bund - 176 links or 116.16 feet or 35.428 meters; **South:** Site of Allu Ramu Naidu - 21 links 13.86 meters or 4.227 meters; **West:** Site of Allu Ramu Naidu - 176 links or 116.16 feet or 35.428 meters; **North:** R & B Road - 26 links 17.16 meters or 5.233 meters

Item No.02: (Property covered under document No.4494/2022) Anakapalli District, Kotauratla Sub-District, Makavarapalem Mandalam, Tamaram Gram panchayat and revenue village accounts zeriothy dry land covered by S. No.151-9 an extent of Ac.0.09.5 cents or 49.99 Sq. yards or 384.61Sq. meters in which after selling an extent of 230 Sq. yards remaining extent of 230 Sq. yards 192.30 Sq. meters of vacant site is measured and bounded by: **East:** Land of vendor - 116.14 feet; **South:** Land of vendor - 17.82 feet; **West:** Site sold to Lalam Lova Lakshmi - 116.14 feet; **North:** R & B Road - 17.82 feet

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments,
Behind Rythu Bazar,
Seethammadhara,
Visakhapatnam-13.
Mobile No.9885166648
Mail: sreenivaskoduri@gmail.com

VISAKHAPATNAM
Dt.18.12.2025.

ఆకట్టుకున్న మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు

పాయకరావుపేట, కోటవురట్ల, న్యూస్‌టుడే: పేటలోని ప్రభుత్వ, కోటవురట్ల మండలం జల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గురువారం నిర్వహించిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పేటలో కూటమి నాయకులు తోట నగేష్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, తెదేపా పట్టణశాఖ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియంకేరీ తదితరులు ప్రదర్శనలో నమూనాలను తిలకించారు. జల్లూరులో ఎంఈఓలు రామారావు, లక్ష్మీనారాయణ హాజరై ప్రాజెక్టుల వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బృంద విభాగంలో కొడవటిపూడి, విద్యార్థుల వ్యక్తిగత విభాగంలో కె.వెంకటాపురం ఉపాధ్యాయుల వ్యక్తిగత విభాగంలో కోటవురట్ల ఉన్నత పాఠశాలలు ప్రథమ స్థానాలు దక్కించుకున్నాయి.

నక్కపల్లి, న్యూస్‌టుడే: చినదొడ్డిగల్లు ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన మండలస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయుడు వి.బాలాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 14 పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు అయిదు అంశాలకు సంబంధించి మొత్తం 39 నమూనాలను ప్రదర్శించారు. ఇందులో ఉత్తమ ప్రదర్శనలు అయిదింటిని జిల్లా స్థాయికి ఎంపిక చేశారని ఎంఈఓలు కె.నరేశ్, ఆర్.నాగన్నదొర వెల్లడించారు. కార్యక్రమంలో నోడల్ హెచ్.

చినదొడ్డిగల్లులో విద్యార్థుల ప్రదర్శన

అచ్యుతాపురంలో ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎంఈఓలు, ఉపాధ్యాయులు

ఎం. వేమగిరి నూకరాజు, ఉప ఎంపీపీ వెలగా ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కశింకోట, న్యూస్‌టుడే: జిల్లా విద్యావైజ్ఞానిక ప్రదర్శనకు నర్సింగబిల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. కశింకోట బాలికోన్నతపాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన రెండు ప్రాజెక్టులు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రవికుమార్ తెలిపారు.

రైతులకు రుణాలు పెంచాలి

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతనిప్పుల అగ్రహారం పీఏసీఎస్‌ను రూ.30 కోట్ల టర్నోవర్‌కు తీసుకు వెళ్లేలా కృషి చేయాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. ఈ పీఏసీఎస్ ఛైర్మన్‌గా బంటు రవి, డైరెక్టర్లుగా జెర్రిపోతుల రమణ, గనిరెడ్డి రాజుల గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు, డీసీఎంఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీ, భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఛైర్మన్, డైరెక్టర్లతో ఎమ్మెల్యే కొణతాల తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | ఎలమంచిలి- 80085 74726 | పాయకరావుపేట- 80085 74750

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: జీవీ కోటేశ్వరరావు వీధిలో కాలువ నిర్మాణ పనులు చేపట్టక మురుగు పారడం లేదు. దోమలు పెరిగిపోతున్నాయి. **– ప్రకాశరావు, అనకాపల్లి, ✓:** కాలువ నిర్మించి సమస్యను పరిష్కరిస్తాం. **– చక్రవర్తి, జీవీఎంసీ జోనల్ కమిషనర్, అనకాపల్లి.**

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: ఎలమంచిలి పట్టణంలోని స్టేషన్ రోడ్డులో ఆక్రమణలు పెరిగిపోయాయి. వాహనాల పార్కింగ్‌కి స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. **– వి.సుమతి ఎలమంచిలి, ✓:** మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించాం. ఇక్కడి ఆక్రమణలు తొలగిస్తాం. **– ప్రసాదరాజు కమిషనర్ ఎలమంచిలి.**

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: చేపలబజారు ప్రాంతంలో మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదు. **– కె.శివ, అనకాపల్లి, ✓:** కాలువలు శుభ్రం చేయిస్తాం. **– రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్, అనకాపల్లి.**

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని పండరీపురం వద్ద డ్రైనేజీలో మురుగు పేరుకుపోయింది. కాలువలో నీరు నిల్వ ఉంటోంది. **– పి.సుబ్బారావు, స్థానికుడు, ✓:** పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటాం. **– కె.డేవిడ్, ఈవో**

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ?: అందలాపల్లిలోని భగీరథీ అమ్మవారి ఆలయాన్ని దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకున్నా అభివృద్ధి చేయడంలేదు. ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలి. **– నాగేశ్వరరావు, అందలాపల్లి, ✓:** సమస్యను దేవాదాయశాఖాధికారుల దృష్టికి తీసుకెళ్తాను. అభివృద్ధి అవకాశాలను పరిశీలించి నివేదిక పంపిస్తాం. **– చిన్నారావు, ఎంపీడీఓ, అచ్యుతాపురం**

ఏకగ్రీవంగా ఎన్జీవో కార్యవర్గాల ఎన్నికలు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి తాలూకా యూనిట్ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా **తంటపురెడ్డి నాగేశ్వరరావు** ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఎన్జీవో హోంలో గురువారం తాలూకా యూనిట్ ఎన్నికలు నిర్వహించారు. కార్యదర్శిగా కె.అప్పలనాయుడు, కోశాధికారిగా పి.సుబ్బారావులను ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షులుగా రాజు, ఉపాధ్యక్షులుగా మహేశ్వరరావు, రమణబాబు, అశోక్, మోహన్‌రావు, జె.సన్యాసమ్మ ఎన్నికయ్యారు. కార్యనిర్వహణ కార్యదర్శిగా జి.నానాజీ, సంయుక్త కార్యదర్శులుగా తిరుమలరావు, అప్పలకొండ, నాగేశ్వరరావు, టి.సన్యాసమ్మ, రేవతిలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా నారాయణ వ్యవహరించారు.

కోటవురట్ల: ఎన్జీవో నూతన కార్యవర్గం ఏర్పాటైంది. కోటవురట్ల మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం ఈ ఎన్నికలు నిర్వహించారు. తాలూకా పరిధిలోని కోటవురట్ల, మాకవరపాలెం, నాతవరం మండలాల్లోని ఉద్యోగులందరూ హాజరై, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కేవీస్వీ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా శేషు, మణికంఠ, మదీన, కార్యదర్శిగా సీహెచ్.రాజగోపాల్, సంయుక్త కార్యదర్శులుగా రఘురాం, జయలక్ష్మి, భారతి, కమల నెహ్రూ, కోశాధికారి ఆర్.వి.సత్యనారాయణ ఎన్నికయ్యారని చెప్పారు.

ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

వైకల్యానికి కుంగిపోవద్దు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: వైకల్యానికి కుంగిపోకుండా ఎదగడానికి దివ్యాంగులు ధైర్యంగా అడుగులు వేయాలని నన్నయ్య విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి ముర్రు ముత్యాలనాయుడు పేర్కొన్నారు. స్థానిక దివ్యాంగుల పాఠశాలను గురువారం సందర్శించిన ఆయన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపించిన చిన్నారులకు బహుమతులు అందించారు. వెదురువాడ ప్రభుత్వ పాఠశాలలో 25మంది విద్యార్థులకు సత్యసాయి భక్తులు దుస్తులు పంపిణీ చేశారు. ఉపతహసీల్దార్ శ్యామ్, శంకరరావు, రాజు, కృష్ణంరాజు పాల్గొన్నారు.

దుస్తులు అందించిన వెదురువాడ విద్యార్థులతో సత్యసాయి ఆధ్యాత్మికసంస్థ ప్రతినిధులు

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: అన్నగారు వస్తున్నారు, అమరకావ్యం, పైసావాలా, డ్రైవ్, ఆడి 2: ఆడి 3: అఖండ-2, ఆడి 4: అఖండ-2, మిస్టర్ యస్, రాజా: అఖండ-2, బంగార్రాజు: మోగ్లీ, **చోడవరం:** శ్రీసాయిలక్ష్మి: ఆంధ్రా కింగ్ తాలూకా, సాయిలక్ష్మి: పాంచ్ మినార్, పూర్ణా: అఖండ2

జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి బల్లంకి కృపవరుడు జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికయ్యారు. ఇందుకు సంబంధించిన ఎంపిక ప్రమాణపత్రాన్ని ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ గురువారం అధ్యాపకుల సమక్షంలో అందజేశారు. ఎంపికపై ఏయూ వైస్ ఛాన్సలర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం సమన్వయకర్త, ప్రొఫెసర్ రెడ్డి సింహాచలం ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

స్కేటింగ్ పోటీల్లో ప్రజ్ఞకు పతకం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి స్కేటింగ్ పోటీల్లో నర్సీపట్నానికి చెందిన ఐదో తరగతి విద్యార్థిని లగుడు లక్ష్మీప్రజ్ఞ ప్రతిభ చూపి పతకం సొంతం చేసుకుంది. విశాఖలోని పుడా పార్కులో రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 17న చేపట్టిన పోటీల్లో బాలిక గెలుపొందింది. 8 నుంచి 10 లోపు వయసు బాలల రోడ్డు స్కేటింగ్ విభాగంలో కాంస్యం సాధించి ప్రశంసలు అందుకుంది.

పతకంతో ప్రజ్ఞ

డెబ్రిస్ వేస్తే... డేంజర్‌లో పడతారు

చోడవరం పంచాయతీలో పక్కా చర్యలు

చోడవరం, న్యూస్‌టుడే: ఎక్కడ పడితే అక్కడ డెబ్రిస్ వేయడం, ఖాళీ కొబ్బరి బొండాలను రహదారి పక్కన పడేసేవారిపై పంచాయతీ అధికారులు కొరడా ఝుళిపించేందుకు సిద్ధమవుతున్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న పలువురి తీరుతో చోడవరంలో అంతర్గత, ప్రధాన రహదారులన్నీ ఛిద్రమయ్యాయి. దీనికితోడు కాలువలన్నీ పూడికతో నిండిపోయి పారిశుద్ధ్య సమస్య తలెత్తుతోంది.

▼ అడ్డూఅదుపూ లేకుండా నిర్మాణ శిథిలాలను డ్రైన్లలో వేసి పూడ్చేస్తున్నారు. ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలకు నోటీసులు జారీ చేయాలని పంచాయతీ తీర్మానించింది. త్వరలో చర్యలు తీసుకోనుంది.

కొరవడిన పర్యవేక్షణ.: డెబ్రిస్ వేయడంపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, ప్రజాప్రతినిధులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. కాలువలన్నీ కప్పేస్తూ రాత్రికి రాత్రే బడ్డీలు వెలుస్తున్నాయి. కాలువలు, రహదారులను కప్పేసేందుకు డెబ్రిస్‌ను తరలిస్తున్న ట్రాక్టర్ యజమానులపై ఎలాంటి చర్యలు ఉండటం లేదు. ఎక్కడికక్కడ ఇలా కాలువలను కప్పేయడంతో మురుగు సరిగా ప్రవహించక దోమలు ప్రబలుతున్నాయి. ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

ప్రధాన రోడ్డులో డెబ్రిస్, ఖాళీ కొబ్బరి బొండాలను తొలగిస్తున్న పొక్లెయిన్

కేసులు పెడతాం.: డెబ్రిస్, కొబ్బరి ఖాళీ బొండాలు ఇష్టారాజ్యంగా రోడ్డు పక్కన పడేవారిపై చర్యలు తీసుకుంటాం. ఎమ్మెల్యే రాజు సూచనల మేరకు వివరిస్తాం. వీటిని తొలగించేందుకు పొక్లెయిన్ అద్దె విపరీతంగా ఖర్చవుతోంది. - కె. శ్రీనివాసరావు, కార్యదర్శి, చోడవరం పంచాయతీ

దీటైన సమాధానాలు.. ప్రతిభకు ప్రశంసలు

పోటీల్లో పాల్గొన్న బాలికలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఇన్‌ఛార్జి హెచ్ఎం గంగాధరరావు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: క్విజ్ ప్రశ్నలకు దీటైన సమాధానాలు సంధించిన విద్యార్థులు అందరి ప్రశంసలు అందుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన మర్రి దెల్లి, వంతల పవిత్ర, లోకా శాంతిశ్వరరావులకు స్కూల్ ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎన్.గంగాధరరావు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. హెచ్ఎం తెలుపుల పర్యవేక్షణలో ఉపాధ్యాయులు ఆదినారాయణ, అప్పలరాజు, ధర్మరాజు పాల్గొన్నారు.

జనరల్ నాలెడ్జ్‌లోనూ...

చోడవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు జనరల్‌నాలెడ్జ్‌ పైనా ఆసక్తి చూపుతున్నారు. వర్తమాన అంశాలు క్రమంలో ముందు వరుసలో ఉంటున్నారు. గురువారం గాంధీగ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. సమకాలీన అంశాలు, జనరల్‌నాలెడ్జ్‌పై క్విజ్ పోటీల్లో అడిగిన ప్రశ్నలకు చక్కగా సమాధానాలు చెప్పారు. ఎం.సత్య హేమంత్, సీహెచ్ జగదీష్, సీహెచ్ యోగేంద్ర విజేతలుగా నిలిచారు. వీరికి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు(ఇన్‌ఛార్జి) జె.జె.ప్రసాద్ బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు బి.ఎస్. గోవింద, జి.అర్జునరావు, దేవి సహకరించారు.

పాల్గొన్న విద్యార్థులు

బహుమతులతో విజేతలు, ఇన్‌ఛార్జి హెచ్ఎం ప్రసాద్ తదితరులు

కార్మిక వ్యతిరేక నిర్ణయాలపై పోరుబాట

చోడవరం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు, కార్మిక వ్యతిరేక నిర్ణయాలపై అందరం ఒక్కటిగా పోరుబాట పట్టాల్సిన అవసరముందని పీపుల్ ఫర్ ఇండియా ప్రతినిధి అజశర్మ అన్నారు. స్థానిక ఎల్ఐసీ కార్యాలయ ఆవరణలో గురువారం సాయంత్రం పీపుల్ ఫర్ ఇండియా అనకాపల్లి జిల్లా ఫోరం ఆధ్వర్యంలో ఏఐఐఈఏ ఆధ్వర్యంలో 'లేబర్ కోడ్స్-కార్మిక రంగంపై ప్రభావం-2025'పై సెమినార్ జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఏఐఐఈఏ బేస్ యూనిట్ చోడవరం శాఖ అధ్యక్షులు బి.శ్రీరత అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో కార్యదర్శి భూపతి అప్పారావు కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జె.ఎన్.శాస్త్రి, పీపుల్ ఫోరం జిల్లా కో-కన్వీనర్ జి.ఎస్.కామేశ్వరరావులు వేదికపై కూర్చుకున్నారు. డా.ప్రాత రాజశేఖర్, భూపతి అప్పారావు మాట్లాడారు.

మాట్లాడుతున్న అజశర్మ

ఒరిగిన స్తంభం సరి చేయండి..!

చీడికాడ మండలం ఎల్.బి.పట్నం-మాడుగుల మార్గంలో విద్యుత్ స్తంభం ఒరిగిపోయింది. ఇది రహదారి పక్కనే ప్రమాదకరంగా ఉండటంతో ఎప్పుడు కూలిపోతుందో తెలియక స్థానిక రైతులు, పాదచారులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ సంస్థ అధికారులు స్పందించి ఒరిగిన స్తంభాన్ని సరి చేయాలని కోరుతున్నారు. - చీడికాడ, న్యూస్‌టుడే

పెరిగిన చలి.. దట్టంగా మంచు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: గత వారం రోజులుగా చలి విపరీతంగా పెరగడంతోపాటు రెండు రోజులుగా ఉదయం పది గంటల వరకు మంచు కురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాచపల్లి వద్ద గురువారం ఉదయం 10 గంటల సమయంలో దట్టంగా కురుస్తున్న మంచులో లైట్లు వేసుకొని రాకపోకలు సాగించారు. చలికి భయపడి పెద్దలు ఇంటి నుంచి బయటకు రావడంలేదు.

అదనంగా సాగు.. ఆదాయం బాగు

రోలుగుంట, న్యూస్‌టుడే: ఈఏడాది ఖరీఫ్ సాగు ఆశాజనకంగా ఉండటంతో అన్నదాతల్లో ధాన్యపు రాసులతో మార్కెట్లు సందడిగా ఉన్నాయి. మద్దతు ధరలు కొంత ఆందోళన కలిగించినా దిగుబడి విషయంలో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. మండలంలో వరి సాధారణ 24పంచాయతీలకు సంబంధించి సగటున 5వేల ఎకరాలుగా ఈ ఏడాది అదనంగా 5,500ఎకరాల్లో సాగైంది. ఇక్కడి నేల ఆధారంగా సగటున ఎకరానికి 25నుంచి 29 బస్తాల దిగుబడి వచ్చే అవకాశాలున్నాయని వ్యవసాయాధికారుల అంచనా. తర్వాత 12,195బస్తాలు వరకు దిగుబడి వస్తాయని చెబుతున్నారు. అంతకన్నా ఎక్కువ 2వేల టన్నులకు పైగా మార్కెట్ జరగవచ్చని భావిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే స్థానిక పీఏసీఎస్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రస్తుత మార్కెట్ ధరను పరిగణనలోకి తీసుకుంటే 100కిలోల బస్తా రూ.2,369లకు ఉండగా మరింత మెరుగైన రకమైతే రూ.2,389లకు పలుకుతుందని మండల వ్యవసాయాధికారి చిరంజీవి 'న్యూస్‌టుడే'కి తెలిపారు. రైతులకు ప్రైవేటు వర్తకులకు విక్రయించాల్సి వస్తే అక్కడ సగటున 75 కిలోలకు రూ.1,822లకు తక్కువ లేకుండా కొనుగోలు చేయాల్సి ఉందని ఈఅంశాలను అన్నదాతలు గమనించాలని తెలిపారు.

ధాన్యం తూకం వేస్తున్న వర్తకులు

చుక్కపల్లిలో రాష్ట్రస్థాయి ఎడ్లబళ్ల పోటీలు

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం చుక్కపల్లిలో ఈనెల 21న మధ్యాహ్నం రాష్ట్రస్థాయి ఎడ్లబళ్ల పరుగు పోటీలను నిర్వహించనున్నారు. మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేస్తున్నట్లు వైకాపా నాయకులు చెప్పారు. గెలుపొందిన ఎడ్లబళ్ల విజేతలకు బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు.

తూటిపాలలో వినియోగదారుల వారోత్సవాలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: వినియోగదారుల వారోత్సవాలను తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ప్రారంభించారు. 18న పాఠశాల స్థాయిలో, 19న మండలస్థాయిలో, 20న జిల్లాస్థాయిలో, 23న రాష్ట్రస్థాయిలోనూ విద్యార్థులకు వ్యాసరచన, ఎలక్యూషన్ పోటీలు నిర్వహించి రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిలో ప్రథమ, తృతీయ, ద్వితీయ స్థానాల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు బాజ్జీరావు తెలిపారు. విద్యార్థులకు వినియోగదారుల హక్కులను వివరించారు. ఉపాధ్యాయులు రాము, లోవరాజు పాల్గొన్నారు.

వరహాపురంలో ఆధార్ శిబిరాలు

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం ఖండివరం గ్రామ సచివాలయం, వరహాపురం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ హేమసుందరరావు చెప్పారు. పిల్లలకు కొత్త ఆధార్ నమోదు, మార్పులు, చేర్పులు చేసుకోవచ్చన్నారు. విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

మాకవరపాలెం, న్యూస్‌టుడే: మాకవరపాలెం ఆర్టీసీ బస్టాండ్ వద్ద పాత సామాన్ల లోడుతో వెళుతున్న లారీ గురువారం రాత్రి ప్రమాదానికి గురైంది. నర్సీపట్నం నుంచి లోడుతో వెళుతున్న లారీ బస్టాండ్ వద్ద డివైడర్లను తప్పించబోయి ఒక్కసారిగా స్టీరింగ్‌ను పక్కకు తిప్పాడు. దీంతో లారీ అదుపుతప్పి తిరగబడిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలుకాలేదు. ఇదే పగటి సమయంలో అయితే రహదారంతా రద్దీగా ఉండేదని ఘోర ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు చెబుతున్నారు.

తాగునీటి గొట్టానికి మరమ్మతు

చోడవరం, న్యూస్‌టుడే: ప్రధాన తాగునీటి గొట్టానికి ఏర్పడిన రంధ్రాన్ని గురువారం పంచాయతీ సిబ్బంది, తాగునీటి సరఫరా విభాగం అధికారులు మరమ్మతులు జరిపి మూసివేశారు. ఈ నెల 18న నీటి గొట్టానికి ఏర్పడిన రంధ్రం విషయమై తాగునీటి పైప్‌లైన్‌కు రంధ్రం అనే శీర్షికన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. చోడవరం పంచాయతీ, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులు స్పందించి తాగునీటి గొట్టానికి మరమ్మతు చేశారు.

ఘనంగా ముగిసిన మార్గశిర మాసోత్సవాలు

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో లక్ష్మమ్మ పేరంటామ్మ ఆలయంలో మార్గశిర మాసోత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం భక్తులతో ఆలయం రద్దీగా మారింది. చివరి రోజు కావడంతో ఉదయం నుంచి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. లక్ష్మమ్మకు పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అన్నదానంలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు భక్తులకు ప్రసాదాన్ని అందించారు.

అన్నదానం వద్ద భక్తుల రద్దీ

అబ్బురపరచిన ఆవిష్కరణలు

వస్తువులు పరిశీలిస్తున్న ఎంఈవో తలుపులు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులు విభిన్న నమూనా వైజ్ఞానిక ఆవిష్కరణలతో అబ్బురపరుస్తున్నారు. మండల వైజ్ఞానిక ప్రదర్శన గురువారం ఇక్కడి జడ్పీ ప్రధాన హైస్కూల్లో ఏర్పాటు చేశారు. ఏడు విభాగాల్లో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో 42 నమూనాలు ప్రదర్శించారు. విజేతలు రూపొందించిన నమూనాలు జిల్లా పోటీకి పంపించారు. ఎంఈవో చీడిపల్లి తలుపులు తదితరులు పర్యవేక్షించారు.

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. వైజ్ఞానిక ప్రదర్శనను ఎంఈఓ బొంజుబాబు, ఎస్సై సతీష్ ప్రారంభించారు. 13 పాఠశాలల నుంచి 65 మంది విద్యార్థులు నమూనాలను ప్రదర్శించారు. కోనాం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమస్థానం సాధించారు. చుక్కపల్లి హెచ్ఎం వెంకటరమణ పాల్గొన్నారు.

రావికమతం, న్యూస్‌టుడే: మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు రావికమతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగాయి. మండలంలోని 11 జడ్పీ హైస్కూళ్లు, 7 ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. 54 విద్యా వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. ఎంపీపీ పైల రాజు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో సీతారామస్వామి, ఎంఈవో-2 బ్రహ్మాజీ, ప్రధానోపాధ్యాయులు బి.వి.శ్రీనివాస్ వైజ్ఞానిక నమూనాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు వేపాడ సత్యనారాయణ, డి.జయశ్రీ, కె.పద్మ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

చీడికాడకు కొత్త 108 వాహనం వచ్చిందోచ్

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలానికి చాలా ఏళ్ల తర్వాత కొత్త 108 అంబులెన్స్ ప్రభుత్వం అందించింది. మండలానికి చెందిన వాహనం పాతది కావడంతో కొన్నాళ్లుగా సిబ్బంది నిర్వాహణకు ఇబ్బంది పడ్డారు. కొత్తగా ఇటీవల మండలానికి 108 అంబులెన్స్ కేటాయించడంతో సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కొత్త వాహనంతో ప్రమాద సంఘటనకు సత్వరమే చేరుకునేందుకు అవకాశం ఉంటుందని సిబ్బంది చెబుతున్నారు.

మండలానికి కేటాయించిన 108 కొత్త అంబులెన్స్

ప్రత్యేక పంచాయతీ చేయాలి

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని గుడివాడ పంచాయతీ శివారు పిల్లవానిపాలెం గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీ చేయాలని కోరుతూ ఆ గ్రామస్థులు గురువారం గుడివాడలోని గ్రామ సచివాలయం వద్ద ధర్నాకు దిగారు. గుడివాడ నుంచి విడదీసి ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామస్థులు ఏకగ్రీవంగా తీర్మానించి ఆ ప్రతిపాదనతో కూడిన వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు ఇవ్వగా తీసుకోడానికి ఆయన నిరాకరించారని చెప్పారు. గ్రామ సచివాలయం వద్ద ధర్నా చేపట్టినట్టు మాజీ సర్పంచి కన్నంనాయుడు, పుప్పాలరాము తెలిపారు.

ధర్నా చేస్తున్న పిల్లవానిపాలెం గ్రామస్థులు

రాజుబాబును ఆదర్శంగా తీసుకోవాలి

గొలుగొండ, న్యూస్‌టుడే: దివంగత నేత మాకిరెడ్డి రాజుబాబును ఆదర్శంగా తీసుకుని అవినీతిపై యువత పోరాడాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు జి.రాధాకృష్ణ పేర్కొన్నారు. గురువారం చోద్యంలో రాజుబాబు వర్ధంతి సభకు హాజరై మాట్లాడారు. ఏళ్ల తరబడి సాగులో ఉన్న వందలాది ఎకరాల భూములపై పేద రైతులకు ఉద్యమాల ద్వారా హక్కు కల్పించారని గుర్తుచేశారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర సభ్యుడు మేకా సత్యనారాయణ, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాజుబాబు స్మారక స్తూపం వద్ద సీపీఐ నేతలు

75 గోకులం షెడ్ల నిర్మాణం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లి మండలంలో 75 గోకులం షెడ్లు నిర్మాణంలో ఉన్నాయని ఉమ్మడి విశాఖ జిల్లా పశు సంవర్ధకశాఖ ఉప సంచాలకుడు డా. చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని మామిడిపల్లి పశువైద్యశాలను ఆయన గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డుల్ని పరిశీలించారు. మందుల స్టాకును పరిశీలించి పాడిరైతులతో మాట్లాడారు. పశువైద్యాధికారిణి ప్రియాంక పాల్గొన్నారు.

పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్

గొలుగొండ, న్యూస్‌టుడే: కొత్త ఎల్లవరం జడ్పీ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఐటీడీపీ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి గణేష్ తన సొంత నిధులతో స్టడీ మెటీరియల్ సమకూర్చారు. నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ చేతులు మీదుగా వీటిని విద్యార్థులకు అందించారు. మెరుగైన విద్యను పిల్లలకు అందించడం అందరి బాధ్యతగా గుర్తించాలని రాజేష్ పేర్కొన్నారు. చదువులో ప్రతిభచూపే విద్యార్థులకు తమవంతుగా తగిన సహకారం అందిస్తామని చెప్పారు. స్థానిక సర్పంచి రాంబాబు, విద్యాభివృద్ధి కమిటీ ఛైర్మన్ రాజులనాయుడు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులు

అవగాహనతో అనర్థాలు దూరం

చీడికాడ, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని మాడుగుల ఐసీడీఎస్ సీడీపీఓ ఎర్రయ్యమ్మ అన్నారు. చీడికాడ మండలం అప్పలరాజుపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. 18 ఏళ్లు నిండిన తర్వాతనే వివాహం చేయాలని సూచించారు. హెచ్ఎం సతీష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గొలుగొండ, న్యూస్‌టుడే: పోలియోతో చిన్నారులకు కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారి శ్యామ్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఆశా, అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బందికి గురువారం ఏర్పాటు చేసినా శిక్షణ శిబిరానికి హాజరై సూచనలు చేశారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సీడీ పీఓ శ్రీగౌరి, ఎంఈఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

నర్సీపట్నం అర్బన్: భవితకు బాటలు వేసుకోవాల్సిన కొంతమంది కళాశాల విద్యార్థులు విలువైన సమయాన్ని నర్సీపట్నం ఆర్టీసీ బస్టాండ్‌లో వృథా చేసుకుంటున్నారు. కళాశాల విడిచిపెట్టి గంటలు గడుస్తున్నా ఇళ్లకు వెళ్లకుండా గడుపుతున్నారు. ఇలాంటి వారందరికీ పట్టణ సీఐ ఎస్.కె.గఫూర్ గురువారం సాయంత్రం కౌన్సెలింగ్ నిర్వహించారు. కళాశాల గుర్తింపు కార్డు తప్పనిసరిగా ధరించాలని, పుస్తకాల బ్యాగు వెంట ఉండాలని స్పష్టం చేశారు. ఆడపిల్లలను వేధించినా, అసభ్యంగా మాట్లాడినా కేసు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.

జీవన ప్రగతి పండగ

దేవరాపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థి తన అభిరుచికి తగిన వృత్తి గురించి ముందుగా అవగాహన కలగడానికి జీవన ప్రగతి పండగ-2025 ను ప్రభుత్వం ప్రతీ పాఠశాలలో నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మండలంలోని తెనుగుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఉత్సవాన్ని గురువారం నిర్వహించారు. కొంత మంది విద్యార్థులు వివిధ వృత్తులకు సంబంధించిన వేషధారణలు వేసుకున్నారు. వాటి ప్రాముఖ్యత గురించి, భవిష్యత్తులో ఏ వృత్తిలో స్థిరపడితే తన జీవితంలో ఎంత మేలు జరుగుతుందనే విషయంపై అవగాహన చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డీఎస్ఎస్‌వీ ప్రసాదు, ఆంగ్ల ఉపాధ్యాయుడు పెద్దాడ వెంకటరమణతో పాటు సహచర ఉపాధ్యాయులు పద్మావతి, కొండమ్మ, సోములమ్మ, జగన్, శ్రీనివాసరావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



వివిధ వేషాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

వజ్రగడలో క్రికెట్ టోర్నీ

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 21 నుంచి మాకవరపాలెం మండలం వజ్రగడలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ జరగనుంది. ఈ పోటీల ప్రచార గోడపత్రికను శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం పోటీల నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. గ్రామీణ క్రికెట్ క్రీడాకారుల నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు ఈ పోటీని నిర్వహిస్తున్నామని తెలుగుయువత ఉపాధ్యక్షుడు లగుడు చంద్రశేఖర్ తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.20వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10వేలు అందజేస్తామని వివరించారు.

ప్రచార పత్రిక ఆవిష్కరిస్తున్న సభాపతి అయ్యన్న

ప్రైవేటీకరణ తక్షణం ఆపాలి

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: పీపీపీ పేరుతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తక్షణం ఆపాలని పీడీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.భాస్కర్ తెలిపారు. గురువారం చోడవరంలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను విద్యార్థి నాయకులతో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలలో 10 కాలేజీలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేపడుతోందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 21తేదీన పీడీఎస్ఓ ఆధ్వర్యంలో విజయవాడలో బాలోత్సవ్ భవన్‌లో రాష్ట్ర సెమినార్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సెల్ఫ్ ఫైనాన్స్ పేరుతో సీట్ల అమ్మకానికి వైకాపా ప్రభుత్వం తెరతీసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ఓ నాయకులు వరహాలునాయుడు, కుమార్, యశ్వంత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ ముందస్తు వేడుకలు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని బోయిలకింతాడలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు గురువారం జరిగాయి. సియోను ప్రార్థనా మందిరంలో మండల పరిషత్ కోఆప్షన్ మెంబరు, పాస్టర్ దండే జాన్ విక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కోశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బూరె బాబూరావు పాల్గొన్నారు.

వేడుకలో పాల్గొన్న క్రీస్తు ఆరాధికులు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

మాకవరపాలెం: మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరా నిలిపి నిలిపివేస్తామని ఏఈ బాలకృష్ణ తెలిపారు.

గొలుగొండ, దేవరాపల్లి: ఏటిగైరంపేట విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని గొలుగొండ, రోలుగుంట మండలాల్లో పలు గ్రామాలకు నేడు సరఫరా నిలిపి వేస్తున్నట్లు డీఈ అప్పారావు తెలిపారు. ▼పినకోట ఫీడర్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్తుశాఖ ఏఈఈ కర్రి శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫీడర్‌లో విద్యుత్తు లైను పనులు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతాయన్నారు.

సుపరిపాలనతో సమగ్రాభివృద్ధి

నర్సీపట్నం అర్బన్: ప్రధాని మోదీ అభివృద్ధిలో దేశాన్ని అగ్రగామిగా నిలిపారని భాజపా జిల్లా నాయకుడు కె.సత్యనారాయణ అన్నారు. స్థానికంగా నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈనెల 20న అనకాపల్లిలో వాజ్‌పేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణకు తరలిరావాలని కోరారు.

యువకుల రక్తదానం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 71మంది రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. వీరందరికీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రతినిధులు ఫ్లాస్కులు బహుమతిగా అందజేశారు. ఎ.ఎస్.రాజా వాలంటరీ బ్లడ్ సెంటర్ సిబ్బంది దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ డి.రాఘవేంద్రరావు మాట్లాడుతూ ప్రాణాపాయంలో ఉన్నవారికి రక్తం ఎంతో అవసరం ఉంటుందన్నారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్‌టీ రామారావు, కె.సతీష్ పర్యవేక్షించారు. పిల్లల వైద్యుడు మనోజ్‌కుమార్, దంతవైద్యుడు కె.రవి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న యువకులు

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

చోడవరం న్యూస్‌టుడే, గౌరీపట్నం పంప్‌హౌస్ నుంచి చోడవరంలోని రెండు తాగునీటి పథకాలకు నీటిని తెచ్చే గొట్టాలు పెద్దేరు వంతెన వద్ద లీకవుతోంది. **– దాడి కనక శ్రీనివాస్,** మాజీ సర్పంచి, గాంధీగ్రామం,

✓: పరిశీలించి లీక్‌ను అరికట్టేలా చర్యలు తీసుకుంటాం. **– అల్లు సూర్యనారాయణ,** డీఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్

పనివాళ్లు కాదు...

పాఠశాల విద్యార్థులు!

నర్సీపట్నం ఐదురోడ్ల కూడలిలోని జడ్పీ ప్రధాన హైస్కూల్ మేడపైన గురువారం మండల పరిధి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో తాము రూపొందించిన వైజ్ఞానిక నమూనాలు పెట్టుకోవడానికి నిర్వాహక బాధ్యులు తగిన ఏర్పాట్లు చేయలేదు. దీంతో దిగువన తరగతి గదుల్లోని ఇనుప డెస్క్ టేబుళ్లను మేడమీద ఏర్పాటు చేసిన గదిలోకి విద్యార్థుల చేత ఇలా మోయించి తీసుకువెళ్లారు. బరువైన వీటిని మేడపైకి చేర్చేందుకు పిల్లలు ఇబ్బంది పడ్డారు. ఈ ప్రదర్శన మేడపైనా కాకుండా పాఠశాల వరండాలో ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని పలువురు అభిప్రాయపడ్డారు. **– న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్**

ఇనుప బల్లని మెట్ల దారిలో మేడపైకి తీసుకు వెళ్తున్న విద్యార్థులు

(c) eenadu

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్
స్క్రీన్-1: **అఖండ-2**
స్క్రీన్-2: **మోగ్లీ**

ఇంధన పొదుపుతోనే భవిత

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఇంధన పొదుపును విధిగా పాటిస్తేనే భవిష్యత్తు ఉంటుందని మల్కాపురం ఏడీఈ మాధవి అన్నారు. గురువారం వికాస్‌నగర్ ప్రభుత్వ ఐటీఐలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఒత్తిడిని అధిగమిస్తే సత్ఫలితాలు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: యాంత్రిక జీవితంలో ఒత్తిడిని అధిగమిస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంస్థ కొత్తగాజువాక ఇన్‌ఛార్జి బీకే మణి అన్నారు. గురువారం గాజువాక కేంద్ర మెడిటేషన్ సెంటర్‌లో ప్రపంచ ధ్యాన వేడుకల్లో భాగంగా ధ్యాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

పెందుర్తి

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: నాయుడుతోట శ్రీసాయిమాధవనగర్ సెక్టార్-2లోని వీధిదీపాలు సరిగా వెలగడం లేదు. –రామారావు, శ్రీసాయిమాధనగర్ ✓: వెలగని వీధిదీపాలకు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. –హరిబహదూర్, ఏఈ, జోన్–8

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ చిరికి వారి నివాసాల నుంచి తానాం శ్మశానవాటిక వరకు స్తంభాలున్నా వీధిదీపాలు లేవు. –పైడంనాయుడు, పరవాడ ✓: త్వరలో వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. –రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం దుర్గానగర్ కాలనీలో వ్యర్థాలు భారీగా పేరుకుపోయి దుర్గంధం భరించలేకపోతున్నాం. –పి.రాంబాబు, దుర్గానగర్ కాలనీ, సబ్బవరం ✓: ఈ విషయాన్ని మండల పరిషత్ సమావేశంలో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. –పి.ఆనందరావు గ్రామకార్యదర్శి, సబ్బవరం

?: అసకపల్లి నుంచి పైడివాడ అగ్రహారం వెళ్లే రహదారిపై ఎక్కడికక్కడ గోతులు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నాం. –కె.సోమేశ్వరరావు, సబ్బవరం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి రహదారి నిర్మాణానికి కృషి చేస్తాం. –పి.పద్మజ, ఎంపీడీవో సబ్బవరం

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ గొర్లెవానిపాలెం జేఎన్ఎన్‌యూఆర్ఎం, టిడ్కో నివాస సముదాయ ప్రాంతాల్లో వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద వెంటాడుతోంది. –స్థానికులు. ✓: మీప్రాంతంలో వ్యర్థాలను తరలించడానికి చర్యలు తీసుకుంటాం. –రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ

ఎట్టకేలకు వీధి కుక్కల నియంత్రణ చర్యలు

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు దొగ్గవానిపాలెం సమీప శేషాద్రినగర్‌లో వీధికుక్కల బెడద అధికంగా ఉంది. ఈ సమస్యపై గురువారం ఈనాడులో 'శేషాద్రినగర్‌లో శునకాల బెడద' శీర్షికన వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. సంబంధిత సిబ్బందిని పంపించి శునకాల నియంత్రణ చర్యలు చేపట్టారు. సిబ్బంది పలు వీధికుక్కలను పట్టుకుని ప్రత్యేక వాహనంలో నగర శివారు ప్రాంతాలకు తరలించారు.

మురుగు సమస్య పరిష్కరించరూ..

సబ్బవరం, న్యూస్‌టుడే: పాత సబ్బవరం గంగిరెడ్ల కాలనీలో రోడ్లు, డ్రైనేజీల సమస్య పట్టి పీడిస్తోందని పాత సబ్బవరం గంగిరెడ్ల కాలనీకి చెందిన ప్రజలు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు సోదరుడు వెంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్థానిక నాయకులు బి.పద్మ, గండి దేముడు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: 97వ వార్డు చినముషిడివాడ ద్రోణంరాజునగర్‌లో పెందుర్తి ఆదర్శ్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ సేవా శిబిరంలో భాగంగా గురువారం మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపల్ ఫ్లోరా, కాలనీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు కనకరాజు, కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ పీవో సంధ్యారాణి పాల్గొని విద్యార్థులతో మొక్కలు నాటించారు. అనంతరం ముగింపు వేడుకలు జరిగాయి.

గుంతలకు మరమ్మతులు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ-లంకెలపాలెం మార్గంలో ఏర్పడిన గుంతలకు ఎట్టకేలకు మరమ్మతులు చేపట్టారు. కొన్నాళ్లుగా ఈ మార్గంలోని ఈ.భోనంగి రాణార్ కంపెనీ సమీపంలో పెద్దపెద్ద రాకాసి గుంతలు పడడంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు, ఫార్మా ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో వెలువడిన కథనానికి ఆర్అండ్‌బి అధికారులు సందించారు. తక్షణ మరమ్మతులు చేపట్టి గుంతలను పూడ్చడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చోరీలపై అప్రమత్తంగా ఉండాలి

అగనంపూడి, న్యూస్‌టుడే : రాత్రి సమయాల్లో చోరీలు జరగకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని దువ్వాడ క్రైమ్ సీఐ శ్రీనివాసరావు సూచించారు. గురువారం జూబ్లీహిల్స్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అపార్ట్‌మెంట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గాజువాక తెలుగు మహిళా అధ్యక్షురాలు జి.కనకభవానీ, కాలనీ సంఘ ప్రతినిధులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, మాతృనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కర్మాగారాన్ని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించండి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : సెయిల్‌లో ఫైనాన్స్ విభాగంలో పనిచేసిన అనుభవంతో విశాఖ ఉక్కులోని ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దాలని ఉక్కు ఎస్సీ, ఎస్టీ సంఘ నాయకులు నూతన డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వినయ్‌కుమార్‌కు విన్నవించారు. కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో తనవంతు కృషిచేస్తానని ఈ సందర్భంగా వినయ్‌కుమార్ హామీ ఇచ్చినట్టు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బి.తౌడన్న, బి.మల్లయ్య, బి.డి.నాయక్, ఎల్వీ రమణారావు, పైడికొండలరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి..

పట్టించుకోని యంత్రాంగం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.భోనంగి కొండవాలు ప్రాంతం ఫార్మా వ్యర్థాల డంపింగ్‌కు అడ్డాగా మారింది. సింహాద్రి కూడలికి కూతవేటు దూరంలో ఉన్న కొండ ప్రాంతంలో రాత్రి వేళ పెద్దఎత్తున వ్యర్థాలు డంప్ చేస్తున్నారు. పరవాడ, అచ్యుతాపురం ఫార్మా సంస్థల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళ వాహనాల్లో రసాయన వ్యర్థాలు వేసి వెళ్తుండటంతో ఈప్రాంతం కాలుష్యమయం అవుతోంది. పీసీబీ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ.భోనంగిలో ఇటీవల జరిగిన 'మన పల్లెకు మన ఎమ్మెల్యే' కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుకు ఈ సమస్యపై స్థానికులు ఫిర్యాదు చేశారు. ★ కొండ ప్రాంతంలో పెద్దలోయ(గొయ్యి) ఉంది. అచ్యుతాపురం ఫార్మా వ్యర్థాలను ఇక్కడ పెద్ద ఎత్తున పడేసి నిప్పు పెడుతున్నారు. దట్టంగా అక్కడ మంటలతో కూడిన దట్టమైన పొగ ఏర్పడుతోంది. మాడిన దుర్వాసన రావడంతో స్థానికులు అనారోగ్యానికి గురవుతున్నారు. ఒక రోజు గడిచినా పొగ, మంటలు అదుపులోకి రావడం లేదని అంటున్నారు. కొందరు తుక్కు దుకాణదారులు ఫార్మా సంస్థల నుంచి వీటిని తీసుకొచ్చి ఇక్కడ పారబోస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈనెల 17వ తేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇక్కడ వ్యర్థాలకు నిప్పు పెట్టగా ఈనెల 18వ తేదీ రాత్రికి కూడా పొగలు, మంటలు అదుపులోకి రాకపోవడంతో స్థానికులు ఇబ్బందులకు గురయ్యారు.

కొండవాలు ప్రాంతంలో వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో ఇలా..

ప్రజారోగ్యంతో చెలగాటమా..

ఇక్కడ ఫార్మా వ్యర్థాలతో పాటు బాయిలర్ బొగ్గు బూడిద కూడా డంప్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈప్రాంతంలో వందలాది బొగ్గు వ్యర్థాల కుప్పలున్నాయి. ఒక్కోసారి వేడిగా ఉన్న వ్యర్థాలను ఇక్కడ పడేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కొద్దిరోజుల క్రితం బొద్దపువానిపాలెం గ్రామానికి చెందిన పశువుల కాపరి(వృద్ధుడు) బొద్దపు మహాలక్ష్మినాయుడు కొండ ప్రాంతానికి పశువులను మేతకు తీసుకెళ్లగా....వేడిగా ఉన్న వ్యర్థాల పైనుంచి చూసుకోకుండా నడిచి వెళ్లడంతో కాళ్లు కాలిపోయి పెద్దఎత్తున పొక్కులు వచ్చాయి. గతంలో ఇక్కడ పశువులు, గొర్రెలు, మేకలు చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు.

ప్రత్యేక నిఘా పెడతాం....

వ్యర్థాలు డంపింగ్ చేసే ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటాం. పారిశ్రామిక వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లోకి రాకుండా చర్యలు చేపడతాం. ఫార్మా సెజ్‌లో స్థలాను మరింత పటిష్ఠం చేస్తాం. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఇక్కడ వ్యర్థాలు డంప్ చేసేవారిని గుర్తించి చర్యలు తీసుకుంటాం. –ముకుందరావు, ఈఈ, కాలుష్య నియంత్రణ మండలి.

చురుకైన సమాధానాలకు చక్కని బహుమతులు

ఈనాడు-ఈటీవీ ప్రతిభా పాటవ పోటీలకు విశేష స్పందన

క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు, విజేతలకు బహుమతులు అందిస్తున్న పాఠశాల యాజమాన్య ప్రతినిధులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా గురువారం పెందుర్తిలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిక్కు ప్రశ్నలకు చురుకైన సమాధానాలిచ్చారు. విద్యార్థులు ఎస్.గిరినాథ్ (ప్రథమ), ఎం.హార్తిక్ (ద్వితీయ), డి.రితేశ్ (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ కేఎస్ఎన్ రాజు, డైరెక్టర్లు అజిత్ వర్మ, వైష్ణవి వర్మ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

నిధుల దుర్వినియోగంపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వెన్నెలపాలెంలో ఏపీ కల్యాణ మండపం ద్వారా పంచాయతీకి వస్తున్న నిధులు దుర్వినియోగం అయ్యాయని... దీనిపై విచారణ చేయించాలని తెదేపా నాయకులు పైలా రఘు సన్యాసిరావు, బొంది నాయుడు, లోకిరెడ్డి అబినాయుడు తదితరులు కోరారు. ఈమేరకు వెన్నెలపాలెంలో గురువారం ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ మండపం ద్వారా పంచాయతీకి రూ.69లక్షల ఆదాయం రాగా....ఇందులో రూ.47 లక్షలు మాత్రమే పంచాయతీ ఖాతాలో జమ చేశారని...మిగతా రూ.22 లక్షలు దారి మళ్లించారని ఆరోపించారు. దీనిపై విజిలెన్స్ విభాగంతో విచారణ జరిపించాలని కోరారు. స్థానికులు వెన్నెల గిరి, పైలా ప్రసాదు, గొంప మారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

పరవాడ, న్యూస్‌టుడే: గ్రామాల్లో వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. మన పల్లెకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఈ.బోనంగి, పి.బోనంగి, వెన్నెలపాలెం గ్రామాల్లో గురువారం ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను స్థానికులు ఘనంగా సత్కరించారు. స్థానిక నాయకులు పైలా జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు, కన్నూరు వెంకటరమణ, బొద్దపు శ్రీనివాసరావు, ఎంపీడీవో రమేశ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తాడి గ్రామాన్ని తరలించాలి

నినాదాలు చేస్తున్న గ్రామస్థులు

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మాసిటీ కాలుష్య కోరల్లో చిక్కుకున్న తమ గ్రామాన్ని తరలించాలని తాడి గ్రామస్థులు గురువారం ఆందోళన చేపట్టారు. గ్రామాన్ని తరలించి కాలుష్యం నుంచి విముక్తి కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. ఫార్మాసంస్థల నుంచి విడుదలయ్యే కాలుష్యం వల్ల ప్రజలు రోగాలబారిన పడుతున్నందున తక్షణమే గ్రామాన్ని తరలించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

అన్నప్రసాద పథకానికి రూ.1.11లక్షల విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి హైదరాబాద్‌కు చెందిన వారాహి చలన చిత్ర సంస్థ తరపున గురువారం రూ. 1,11,000 విరాళంగా సమర్పించారు. విరాళాన్ని సంస్థ ప్రతినిధి నగదు రూపంలో పీఆర్వో కార్యాలయంలోని సీనియర్ సహాయకుడు వి.సూర్యనారాయణకు అందజేశారు. వారిని పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

దాత ప్రతినిధికి ధ్రువపత్రం అందిస్తున్న ఆలయ ఉద్యోగి

ఇంటి నుంచే చెత్తను వేరు చేయాలి

రాజయ్యపేటలో తయారైన వర్మీ కంపోస్టును పరిశీలిస్తున్న డీఎల్‌డీవో ఉషారాణి

పెందుర్తి, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో ఇళ్ల నుంచి వ్యర్థాలు సేకరించినప్పుడే తడి, పొడి చెత్తను వేరు చేసి గ్రీన్ అంబాసిడర్లకు అందజేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా స్థాయి అభివృద్ధి అధికారి (డీఎల్‌డీవో) సి.ఉషారాణి అధికారులను ఆదేశించారు. పెందుర్తి మండలంలోని రాజయ్యపేట, గుర్రమ్మపాలెం పంచాయతీల్లో గురువారం ఆమె పర్యటించారు. రాజయ్యపేటలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో తయారవుతున్న వర్మీ కంపోస్టు నాణ్యత పరిశీలించారు. రైతుబజార్ల ద్వారా వర్మీ కంపోస్టు విక్రయాలకు ఉన్న అవకాశాలపై చర్చించారు. అనంతరం గుర్రమ్మపాలెం గ్రామ సచివాలయంలో సిబ్బందితో సమావేశమై వివిధ సర్వేలపై సమీక్షించారు. పీఎం సూర్య ఘర్ యోజన పథకాన్ని విస్తృతం చేయాలని ఆదేశించారు. పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పాశుర విన్నపం.. భక్తజన పరవశం

వేంకటాద్రిపై పూజలందుకుంటున్న స్వామివారు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గురువారం తిరుప్పావై సేవా కాలం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు స్వామి, అమ్మవార్లకు ధూపదీప సేవలు, ఆరాధనలు, సేవాకాలం నిర్వహించారు. తిరుప్పావై మూడవ పాశురాన్ని విన్నపం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాశుర పారాయణం చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

వేడుకగా ధనుర్మాసోత్సవాలు

గోదాదేవి

వేపగుంట, న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో మూడవరోజు తిరుప్పావై పాశుర విన్నపం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లక్ష్మీపురం పోర్టుకాలనీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు జరిగాయి. చింతలగ్రహారం కృష్ణాలయంలో ధర్మకర్త ఆళ్ల తాతారావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.

సింహాచలం, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా సింహగిరిపై జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా గురువారం అప్పన్న ఆలయంలో అమ్మవారి సేవ సంప్రదాయబద్ధంగా జరిగింది. అర్చకులు ఆండాళ్ అమ్మవారిని చూడముచ్చటగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. వేద పారాయణలు, నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ ఆలయ బేడామండపంలో తిరువీధి నిర్వహించారు. అనంతరం తిరుప్పావై సేవాకాలంలో భాగంగా మూడవ పాశురాన్ని విన్నపం చేశారు. స్వామి, అమ్మవార్లను ఆలయ ఆస్థాన మండపంలో కొలువుదీర్చి ధూపదీప సేవలు చేపట్టారు.

ప్రత్యేక అలంకరణలో ఆండాళ్ అమ్మవారు

వైభవంగా స్వర్ణ పుష్పార్చన

పూజలందుకున్న ఉత్సవ మూర్తులు

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. బంగారు సంపెంగ పుష్పాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

గోవిందుడికి గరుడ వాహన సేవ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రినాథుడి సన్నిధిలో గురువారం గరుడ వాహన సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం జరిగింది. అర్చకులు గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని వెండి గరుడ వాహనంపై అధిష్ఠింపజేశారు. తులసీ దళాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. భక్తులు స్వామికి ప్రదక్షిణలు చేసి వింజామర సేవలు జరిపారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

'అమెరికన్ కార్నర్' కార్యక్రమాలు అభినందనీయం

లారా విలియమ్స్‌కు జ్ఞాపిక, పుస్తకాలు అందిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంతో అమెరికా కాన్సుల్ అనుబంధం మరింత బలోపేతం కావాలని హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం ఆమె ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించి వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్‌తో సమావేశమయ్యారు. ఏయూలోని అమెరికన్ కార్నర్ కేంద్రం చేపట్టిన కార్యక్రమాలు ఎంతో సంతృప్తి ఇచ్చాయన్నారు. కరిక్యులం, పరిశోధనలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కరిక్యులంలో ఆంత్రప్రెన్యూర్ ఒక భాగం కావాలని సూచించారు. నూతన రంగాల్లో కలిసి పనిచేయాలని కోరారు. వీసీ మాట్లాడుతూ ప్రస్తుతం అకడమిక్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అవుట్‌రీచ్ విభాగాలలో పనిచేస్తున్నామన్నారు. కొన్ని కార్యక్రమాల్లో అమెరికన్ కార్నర్‌తో కలిసి పనిచేయడానికి ఏయూ సిద్ధంగా ఉందని వివరించారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీని అక్కడి పార్లమెంట్ సభ్యులు, మంత్రులు కలవగా, వారిలో పలువురు ఏయూ పూర్వ విద్యార్థులు ఉండటం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా లారా విలియమ్స్‌ను శాలువాతో సత్కరించి, పుస్తకాలు, జ్ఞాపిక అందజేశారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఏయూలోని అమెరికన్ కార్నర్ సమన్వయకర్త ఆచార్య పాల్ డగ్లస్ తదితరులు పాల్గొన్నారు.

'పీపీపీ విధానంతో.. భవిష్యత్తులో ఇబ్బందులు'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్వహణను పీపీపీ విధానంలోకి మార్చే ప్రయత్నాలను విరమించుకోవాలని సీపీఐ నాయకుడు జేవీ.సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. గురువారం జగదాంబకూడలి వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహణ బాధ్యతలు చూడాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.రెహమాన్, సహాయ కార్యదర్శి కె.సత్యనారాయణ, నాయకులు పి.చంద్రశేఖర్, ఎ.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

జగదాంబకూడలిలో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

20న మెగా కంటి వైద్య శిబిరం

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి దరి ఫార్మాసిటీ పునరావాస కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఈనెల 20న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఫైజర్ ఫార్మా పరిశ్రమ యాజమాన్యం సామాజిక బాధ్యత కింద శంకర్ ఫౌండేషన్ సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేయనుంది.

ప్రధాన మార్గంలో పొంచి ఉన్న ప్రమాదం

దర్పణం

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి అన్నక్యాంటీన్ సమీపంలో ప్రమాదం పొంచి ఉందని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి పెట్రోల్ బంకు నుంచి అన్నక్యాంటీన్ వైపు వచ్చే బీఆర్టీఎస్ సేవా మార్గంలో గతంలో తాగునీటి పైపులైను లీకేజీ ఏర్పడింది. మరమ్మతుల కోసం గొయ్యి తవ్వి పనులు పూర్తయ్యాక మట్టితో కప్పి వదిలేశారు. దాంతో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పెందుర్తి అన్నక్యాంటీన్ సమీపంలో ఇలా..

మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంఈవో దివాకర్‌రావు, నమూనాలు ప్రదర్శించిన విద్యార్థులు

పరవాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు సైన్స్ తదితర రంగాల్లో రాణించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈవోలు దివాకర్‌రావు, సాయిశైలజ అన్నారు. పరవాడ జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను వీరు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా 13 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 8, 9 తరగతుల విద్యార్థులు 9 థీమ్స్‌లో.. సుమారు 30కి పైగా నమూనాలను తీర్చిదిద్ది ఇక్కడ ప్రదర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తిలకించి వాటి ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. మండలస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన 9 నమూనాలను ఈనెల 19, 20 తేదీల్లో జరగనున్న జిల్లాస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రభుత్వ హైస్కూల్‌లోనూ గురువారం సైన్స్ ఫెయిర్ జరిగింది. మండలంలోని 8హైస్కూళ్లు, ఒక ప్రాథమికోన్నత పాఠశాల నుంచి 22 ప్రాజెక్టులను ఇక్కడ ప్రదర్శించినట్లు ఎంఈవో ఎస్.లక్ష్మణరావు తెలిపారు. వీటిలో ఎంపిక చేసిన 9 ప్రాజెక్టులను జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌కు పంపిస్తామన్నారు.

బాలుడు కనిపించడం లేదని ఫిర్యాదు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : పాఠశాలకు వెళ్లి కనిపించకుండా పోయిన బాలుడి ఆచూకీని పోలీసులు ఎట్టకేలకు గుర్తించారు. దీనికి సంబంధించి దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజీవ్‌నగర్‌కు చెందిన దంపతులు బలిరెడ్డి వరాహనాగకృష్ణ, దుర్గ దంపతుల కుమారుడు లిఖితసాయి సింహాద్రి (8) ఈనెల 12న స్కూలుకు వెళ్లి తిరిగిరాలేదు. అయితే బంధువైన వరలక్ష్మి బాలుడిని తీసుకెళ్లినట్లు తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి వరలక్ష్మి వద్ద బాబు క్షేమంగా ఉన్నట్లు గుర్తించారు. అయితే ఆ బాబును 18 నెలల వయసప్పుడు వరలక్ష్మి వద్ద నుంచి వరాహనాగకృష్ణ దంపతులు పెంపకానికి తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. ఆర్థిక లావాదేవీల వల్ల వరలక్ష్మి బాలుడిని తీసుకెళ్లినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఎస్సై శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట పరిసర ప్రాంతాల్లోని పలు చర్చిల్లో సెమీక్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆరు బయట ప్రదేశాల్లో వేదికలు ఏర్పాటు చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వేపగుంట బీసీకాలనీ సమీప విక్టర్ ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ చర్చి ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలు జరిగాయి. పాస్టర్ ఓలివ్‌గ్రీన్ అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సండే స్కూల్ విద్యార్థుల ఆటపాటలు, నమూనా క్రీస్తు మందిరాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

వేపగుంట బీసీకాలనీ వేదికపై సామూహిక ప్రార్థనలు

మహాసభల్ని విజయవంతం చేయాలి : సిటూ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖలో నిర్వహించే సీఐటీయూ(సిటూ) మహాసభల్ని విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏవీ.నాగేశ్వరరావు అన్నారు. గురువారం జగదాంబ కూడలిలోని సిటూ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో స్టార్ మేకర్ సత్యానంద్ పాల్గొని మహాసభల ప్రచార గీతాల సీడీని ఆవిష్కరించారు. మహాసభలకు దేశవ్యాప్తంగా 1600 మంది ప్రతినిధులు హాజరవుతారని నాగేశ్వరరావు తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు బయట ప్రపంచానికి తెలిసేలా ప్రచార గీతాలను రూపొందించామని ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో గాయకుడు వంగపండు దుష్యంత్, నాయకులు ఆర్‌కేఎస్‌వీ.కుమార్, నరసింహారావు, కె.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీడీని ఆవిష్కరిస్తున్న స్టార్ మేకర్ సత్యానంద్, తదితరులు

ఉవ్వెత్తున ఎగసి.. ఇళ్లను ముంచేసి

కళ్యాణదుర్గం మండలం మల్లాపురంలోని ప్రాథమిక పాఠశాల సమీపంలో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం పైప్‌లైన్‌కు రంధ్రం పడి నీరంతా వృథా అయ్యాయి. కళ్యాణదుర్గం నీటి పథకం పంప్‌హౌస్ నుంచి నూతిమడుగుకు నీటిని సరఫరా చేసే ప్రధాన ఇనుప పైపు తుప్పుపట్టింది. లీకేజీతో బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం ఉదయం వరకు నీరు వృథాగా పారి పక్కనే ఉన్న రెండు ఇళ్లల్లోకి చేరాయి. ఆయా కుటుంబ సభ్యులు రాత్రంతా జాగరణ చేశారు. నీరు చేరడంతో ఇంట్లోని వస్తువులు, గింజలు తడిసిపోయాయని వారు వాపోయారు. ఈవిషయాన్ని గ్రామీణ నీటి సరఫరా విభాగం డీఈ శిరీషా దృష్టికి తీసుకెళ్లగా పైపునకు మరమ్మతులు చేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం**

రైలు ఇంజిన్ మొరాయింపు..

మూడు గంటలు ప్రయాణికులకు నరకం

బసంపల్లి (చెన్నేకొత్తపల్లి) : సాంకేతిక సమస్యతో ప్యాసింజర్ రైలు మూడు గంటలపాటు నిలిచిన సంఘటన చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లి గ్రామ రైల్వే స్టేషన్‌లో గురువారం చోటు చేసుకుంది. ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. బెంగళూరు నుంచి అనంతపురం వెళ్లే ప్యాసింజర్ రైలు బసంపల్లి స్టేషన్‌లో ఆగింది. తిరిగి అక్కడి నుంచి బయలుదేరే క్రమంలో ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో మొరాయించింది. లోకో పైలట్ సమస్యను రైల్వే ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారు అక్కడికి చేరుకుని మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించే సరికి 3 గంటల సమయం పట్టింది. సమస్య పరిష్కరించిన తరువాత రైలు అక్కడి నుంచి అనంతపురం వైపు కదిలింది. అయితే స్టేషన్ పరిధి, చుట్టు పక్కల ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు అసౌకర్యానికి లోనయ్యారు. ఎట్టకేలకు రైలు కదలడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

ఉద్యానం.. అగ్రపథం

- రాష్ట్రంలో మొదటి, రెండు స్థానాల్లో అనంత, శ్రీసత్యసాయి జిల్లాలు
- జీడీడీపీలో 10, 14 ర్యాంకులకు పరిమితం

ఈనాడు, అనంతపురం: పండ్ల సాగులో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు రాష్ట్రంలోనే మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను ఉద్యాన రంగంలో స్థూల విలువ జోడింపు (గ్రాస్ వాల్యూ యాడెడ్)లో అనంతపురం జిల్లా లక్ష్యం రూ.21,228 కోట్లు కాగా సెప్టెంబరు వరకు రూ.5,759 కోట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. శ్రీసత్యసాయి జిల్లా లక్ష్యం రూ.13,946 కోట్లు కాగా రూ.3,218 కోట్లు సాధించి రెండో స్థానంలో నిలిచింది. అనంతపురం జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ) లక్ష్యం రూ.82,487 కోట్లు కాగా ప్రథమార్థంలో రూ.31,719 కోట్లు సాధించింది. ఇంకా రూ.50,768 కోట్లు రాబట్టాల్సి ఉంది. శ్రీసత్యసాయి జిల్లా జీడీడీపీ రూ.70,005 కోట్లు కాగా రూ.27,428 కోట్లు సాధించింది. ఇంకా రూ.42,577 కోట్లు రాబట్టాల్సి ఉంది. బుధవారం అవరావతిలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో సమర్పించిన నివేదికలో వ్యవసాయ, ఉద్యాన, పరిశ్రమల రంగాల్లో ప్రగతి ఆశాజనకంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది.



> సుస్థిర అభివృద్ధిలో అనంతపురం 81 పాయింట్లు, శ్రీసత్యసాయి 79 పాయింట్లతో ఏ గ్రేడ్ సాధించాయి.

గుడ్ల ఉత్పత్తిలో వెనకడుగు

మాంసం ఉత్పత్తిలో శ్రీసత్యసాయి జిల్లా మొదటిస్థానంలో ఉంది. ఆ రంగంలో జీవీఏ లక్ష్యం రూ.7,668 కోట్లు కాగా రూ.3,386 కోట్లు సాధించింది. అనంతపురంలో రూ.4,382 కోట్లకు గాను రూ.2,229 కోట్లు సాధించింది. పాలు, గుడ్ల ఉత్పత్తిలో రెండు జిల్లాలు పూర్తిగా వెనకబడ్డాయి. చేపల ఉత్పత్తిలో 22, 23 స్థానాలకు పరిమితమయ్యాయి.

వాట్సప్ సేవలు బాగు

పౌరసేవలను మరింత సులభతరం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర పేరుతో ప్రవేశపెట్టిన వాట్సప్ సేవల్లో రెండు జిల్లాలు మెరుగ్గా రాణిస్తున్నాయి. ఈ సేవలపై ప్రభుత్వం ప్రజాభిప్రాయం తీసుకుంది. వాట్సప్ గవర్నెన్స్ గురించి తెలుసా? అని అడగ్గా శ్రీసత్యసాయి జిల్లాలో 35.3 శాతం మంది అవును అని, 64.7 శాతం లేదు అని. . అనంతపురం జిల్లాలో 33.8 శాతం అవును అని, 66.2 శాతం మంది లేదు అని సమాధానమిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లాలో 24.9 శాతం, అనంతపురంలో 23.8 శాతం మంది వాట్సప్ సేవల్ని వినియోగించుకున్నారు.

గోడ పత్రాలను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు, డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి రాజశేఖర్

బాల్య వివాహాలను నియంత్రించాలి

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: బాల్య వివాహాల నియంత్రణకు విశేషంగా కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు అన్నారు. జిల్లా కోర్టులోని తన ఛాంబర్‌లో బాల్య వివాహాల నియంత్రణ కార్యాచరణ గోడ పత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు 100 రోజుల కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. సంబంధిత శాఖల అధికారులతో కలసి అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఆడపిల్లలకు చదువు పట్ల ఆసక్తి పెంచాలన్నారు. చిన్న వయసులో వివాహం చేయడంతో శారీరకంగా, మానసికంగా ఎదుగుదల సాధ్యం కాదన్నారు.

అభివృద్ధి, శాంతిభద్రతలపై దిశానిర్దేశం

సదస్సులో పాల్గొన్న కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీశ్

జిల్లా సచివాలయం : అనంత జిల్లా అభివృద్ధి, శాంతిభద్రతల అంశాల్లో అగ్రభాగాన ఉండేలా శ్రద్ధ చూపాలంటూ సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీశ్ పాల్గొన్నారు. జిల్లాల వారీగా చర్చించే క్రమంలో అనంత జిల్లాకు సంబంధించి పైవిధంగా సీఎం సూచించారు. తొలుత కలెక్టర్ జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న రెవెన్యూ రికార్డులు, దస్త్రాల డిజిలైజేషన్ ప్రక్రియ గురించి చెప్పారు. ఆ తర్వాత సీఎం మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ జిల్లా ముందుండేలా చూడాలన్నారు.

స్టేషన్‌కు వెళ్లకుండా

ఎఫ్ఐఆర్ డౌన్‌లోడ్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రజలకు మరింత సులభమైన, వేగవంతమైన, పారదర్శకమైన పోలీస్ సేవలు అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 'మన మిత్ర' సేవలను విస్తృత పరిచింది. ప్రతి ఎఫ్ఐఆర్ నమోదు అనంతరం ఫిర్యాదుదారులు తమ ఎఫ్ఐఆర్ ప్రతిని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సులభంగా డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించింది.

ఎలా చేయాలి..

ఫిర్యాదుదారు 95523 00009 నంబరును చరవాణిలో సేవ్ చేసి వాట్సాప్‌లో 'Hi' అని పంపాలి. మెనూ నుంచి పోలీస్ ..సర్వీసెస్.. డౌన్‌లోడ్ ఎఫ్ఐఆర్‌ను ఎంపిక చేసుకోవాలి. అవసరమైన వివరాలను నమోదు చేసి ఎఫ్ఐఆర్ ప్రతిని వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

★ ఈ సేవల ద్వారా ప్రజలకు సమయం ఆదా కావడంతో పాటు, పోలీస్‌సేవల్లో మరింత పారదర్శకత పెరుగుతుంది. జిల్లా పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ల అధికారులు ఈ సేవపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

హెచ్చెల్సీ వాటా నేటితో పూర్తి

- వెనువెంటనే కేసీ కాలువ కోటా..
- జనవరి 15 వరకు ప్రవాహం

కాలువలో పారుతున్న నీరు

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: తుంగభద్ర ప్రధాన ఎగువ కాలువ (టీబీ హెచ్చెల్సీ) నీటి వాటా శుక్రవారంతో (19న) పూర్తి కానుంది. దామాషా నిష్పత్తి (ప్రొరేట్) ప్రకారం టీబీ మండలి కేటాయించిన నీటి కేటాయింపులో భాగంగా హెచ్చెల్సీకి 25.755 టీఎంసీలు లభించాయి. ఈ ఏడాది జులై 17న డ్యాం వద్ద నీరు విడుదల చేయగా.. జిల్లా సరిహద్దుకు అదే నెల 19వ తేదీన చేరాయి. ఆనాటి నుంచి ఇప్పటి దాకా నిర్విఘ్నంగా ప్రవాహం కొనసాగుతోంది. ఎపుడూ లేనివిధంగా ఈసారి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం ఏర్పడలేదు. గురువారం నాటికి టీబీ డ్యాం వద్ద 25.330 టీఎంసీలు విడుదల చేయగా.. జిల్లా సరిహద్దుకు 22.808 టీఎంసీలు చేరినట్లు గణంకాలు నమోదు చేశారు. నిర్దేశిత వాటాలో కేవలం 0.0425 టీఎంసీలు మాత్రమే సరఫరా కావాలి. శుక్రవారం నాటికి మిగిలిన జలాలు జిల్లాకు చేరుతాయి. వెనువెంటనే కేసీ కాలువ మళ్లింపు (డైవర్షన్) వాటా ప్రారంభం కానుంది. ఇదే విషయాన్ని హెచ్చెల్సీ ఎస్‌ఈ సుధాకర్‌రావు పేర్కొన్నారు. తాగు, సాగునీటికి ఏ ఇబ్బంది ఉండదన్నారు. రబీలో వరి పంట వేయవద్దని ఇప్పటికే రైతులకు అవగాహన కల్పించామన్నారు.

నిండుగా జలాశయాలు

హెచ్చెల్సీ ప్రధాన కాలువ, గుంతకల్లు ఉప కాలువ(జీబీసీ), పీఏబీఆర్ లింకు కాలువ, ఎమ్పీఆర్ దక్షిణ, ఉత్తర, తాడిపత్రి, పులివెందుల.. ఇలా అన్ని ప్రధాన కాలువల్లో నీటి ప్రవాహం అంతరాయం లేకుండా కొనసాగుతోంది. జలాశయాలు సైతం నిండుగా కనిపిస్తున్నాయి. కణేకల్లు చెరువులో 0.242 టీఎంసీలు, పీఏబీఆర్‌లో 5.128, ఎమ్పీఆర్‌లో 4.841, సీబీఆర్‌లో 9.410, చాగల్లులో 0.854, పెండేకల్లులో 0.411, సుబ్బరాయసాగర్‌లో 0.010, ముచ్చుకోటలో 0.097 టీఎంసీల ప్రకారం నిల్వ ఉన్నాయి.

3 టీఎంసీలు అదనం

కేసీ కాలువ వాటా కింద హెచ్చెల్సీకి అదనంగా 3 టీఎంసీలు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ జలాలను జనవరి 15 దాకా తీసుకునే అవకాశం ఉంది. తొలుత 2 టీఎంసీలు కేటాయించినా.. తాజాగా మరొక టీఎంసీ ఇస్తామని ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది. మొత్తంగా 3 టీఎంసీలు హెచ్చెల్సీకి రానున్నాయి. ఇప్పటిదాకా హెచ్చెల్సీ నీటి ప్రవాహం 163 రోజులుగా నడుస్తోంది. మరో మూడు వారాలకుపైగా ప్రవాహం కొనసాగనుంది.

చలి పంజా.. అనంత గజగజ

రోజురోజుకు తగ్గుతున్న ఉష్ణోగ్రతలు

హిందూపురంలో రహదారిని కమ్మేసిన పొగమంచు

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంత జిల్లాలో చల్లని గాలులు వీస్తున్నాయి. దీనికితోడు చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. ప్రజలను గజగజ వణికిస్తోంది. ఉదయం తొమ్మిది గంటలైన బయటకు రాలేని పరిస్థితి. పొగమంచు కమ్మేస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనులకు వెళ్లే కూలీలు, రైతులు వణికిపోతున్నారు. చలి తీవ్రతతో పంటల ఎదుగుదలకు, తెగుళ్లు ఆశించి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు రావడంతో జలుబు, దగ్గు, ఆయాసం, ఊపిరితిత్తుల వంటి జబ్బులు పెరిగిపోతున్నాయి. ఆరోగ్య సమస్యలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది డిసెంబరులో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గాలిలో తేమశాతం పెరిగింది.

ఉష్ణోగ్రత వివరాలు

తేదీ	కనిష్ఠం	గరిష్ఠం
11	13.4	29.6
12	13.4	30.0
13	12.0	29.2
14	13.0	29.6
15	14.0	29.4
16	14.6	29.2
17	16.8	27.2
18	13.2	26.4

ఇంకా పెరిగే అవకాశం ఉంది

- డాక్టర్ గుత్తా నారాయణస్వామి, వాతావరణ ప్రధాన శాస్త్రవేత్త(రేకులకుంట)

జిల్లాలో చలి తీవ్రత పెరిగింది. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది ఉష్ణోగ్రతలు పడిపోయాయి. సంక్రాంతి పండగ వరకు చలి మరింత పెరిగే అవకాశం ఉంది. ఉదయం పొగమంచు కమ్మేయడంతో పంటలకు ఆశించే తెగుళ్లకు మధ్యాహ్న సమయంలో పురుగు మందులు పిచికారీ చేసుకోవాలి. ప్రధానంగా కూరగాయలు, పూలతోటలను పాలిథిన్ సంచులతో రక్షించుకోవాలి. ఉదయం సూర్యకాంతి తర్వాతే వృద్ధులు, పిల్లలు బయటకు వెళ్లాలి.

విద్యుత్తు సరఫరాను నియంత్రించే టైమర్లు

ఇంధన పొదుపు.. పురస్కారాల వైపు!

జాతీయ స్థాయిలో రైల్వే డివిజన్‌కు అగ్రతాంబూలం

గుంతకల్లు, న్యూస్‌టుడే: సమర్థులైన విద్యుత్తు ఇంజినీర్ల కృషి కారణంగా ఏటా గుంతకల్లు డివిజన్‌కు చెందిన విద్యుత్తు విభాగం (ఆపరేషన్) జాతీయ స్థాయిలో ఇంధనం పొదుపు విషయంలో ప్రథమ స్థానంలో నిలుస్తోంది. దీనికి గుర్తింపుగా రాష్ట్రపతి నుంచి పురస్కారాలు అందుకోవడం విశేషం. ఉన్నతాధికారుల సహకారం, తోడ్పాటు, సూచనలతో కిందిస్థాయి ఇంజినీర్లు ఇంధనం పొదుపు పనులను పూర్తి చేస్తూ రైల్వేకు పెద్దఎత్తున నిధులను ఆదా చేస్తున్నారు.

- ప్రస్తుత ఏడాది గుంతకల్లులోని డీజిల్ ట్రాక్షన్ శిక్షణ కేంద్రం, ఇదే కేంద్రానికి సంబంధించిన కేంద్ర వసతి గృహం మొదటి బహుమతి, రాయచూరు రైల్వే స్టేషన్ ద్వితీయ బహుమతిని అందుకున్నాయి. వాటిని రైల్వే ఉన్నతాధికారులు ఈనెల 14న దిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు కేంద్ర విద్యుత్తుశాఖామంత్రి మనోహర్ లాల్ నుంచి అందుకున్నారు.

క్షేత్రస్థాయిలో కార్యాచరణ

రైల్వే అధికారులు సాధారణ విద్యుత్తును తక్కువ వినియోగిస్తూ సౌర విద్యుత్తును ఉత్పత్తి చేసి వివిధ రైల్వే కార్యాలయాలు, రైల్వేస్టేషన్‌లకు సరఫరా చేస్తున్నారు. సొంతంగా ఉత్పత్తి చేస్తున్న సౌర విద్యుత్తును కూడా ఆదా చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి విక్రయిస్తుండటం విశేషం. ఉదాహరణకు డీజిల్ ట్రాక్షన్ శిక్షణ కేంద్రం, వసతి గృహాలకు సంబంధించి 47,204 యూనిట్ల సౌరవిద్యుత్తును ఉత్పత్తి చేస్తూ ఇందులో 11,418 యూనిట్ల విద్యుత్తును మాత్రం వినియోగించుకొని మిగిలిన 35,786 యూనిట్ల విద్యుత్తును రాష్ట్ర విద్యుత్తు శాఖకు సరఫరా చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక యూనిట్‌కు రూ.3 వంతున రైల్వేకు చెల్లిస్తోంది.

ఇలా సాధ్యం

- రైల్వే కార్యాలయాల్లో సిబ్బంది ఉన్న సమయంలో విద్యుత్తు దీపాలు వెలగడం, సిబ్బంది లేకపోతే దీపాలు వాటంతట అవే ఆరిపోయే పరికరాలను ఏర్పాటు చేశారు.
- గ్రీజర్‌లు, నీటి కూలర్లు అవసరమైన సమయంలో పని చేసేలా సెన్సార్లను బిగించారు.
- ప్రతి విద్యుత్తు పరికరానికి టైమర్లను ఏర్పాటు చేసి విద్యుత్తును పొదుపు చేస్తున్నారు.
- అన్ని చోట్ల ఎల్‌ఈడీ దీపాలనే వినియోగిస్తున్నారు.
- సెన్సార్ల వినియోగంతో రైల్వేకు మూడు విభాగాల నుంచి రూ. 30 లక్షలు విద్యుత్తు ఆదా నుంచి మిగులుతుండటం విశేషం.
- సీనియర్ డీఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడీఆర్ఎం సుధాకర్, సీనియర్ డీఈఈ శ్రీనిబాష్‌ల ఆధ్వర్యంలో సీనియర్ సెక్షన్ ఇంజినీర్లు సాయి హరికృష్ణ, మధుసూదన్‌రావ్, రామమోహన్‌తో పాటు ఇతర ఇంజినీర్లు ఇంధనాన్ని పొదుపు చేసే విధానాలను పర్యవేక్షిస్తుంటారు.

ఆదర్శమూర్తికి అశ్రుతర్పణం

జననం: 01-07-1933
మరణం: 18-12-2025

కీ॥శే॥ డా॥ శ్రీ ఎండూరు రామసుబ్బయ్య గారు
Medical Superintendent (Retd.)
రాంనగర్, అనంతపురము

మాటలకందని సేవాభావం, మంచితనముతో పవిత్రమైన వైద్య వృత్తి నందు తన విశిష్టమైన సేవలతో జిల్లా ప్రజలందరి హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పరుచుకొన్న మానవతామూర్తి కీ॥శే॥ డా॥ శ్రీ ఎండూరు రామసుబ్బయ్య గారు తేది: 18-12-2025 గురువారం స్వర్గస్తులైనారని తెలియజేస్తూ.. దైవ సన్నిధికి చేరిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. శోకతప్త హృదయాలతో.. మీ..

భార్య: కీ॥శే॥ శ్రీమతి ఎండూరు సరస్వతమ్మ

కుమారులు: - కోడళ్లు:
Lt.General వై.వి.కె.మోహన్ - వై.గీతా
Retd. Indian Army
డా॥ వై.వెంకటేశ్వరరావు - వై.కవిత
Dr. Venkat Diagnostic Lab, ATP

కూతుళ్లు: - అల్లుళ్లు:
వి.రమాదేవి - వి.సి.చౌదరి
Retd. Sr. Manager Indian Bank
డా॥ వై.మాధవిలత - డా॥ ఎం.రవీంద్రబాబు
Madhavi Hospital, ATP

మనుమళ్లు, మనుమరాళ్లు: డా॥ దీపిక, డా॥ అభిషేక్, శృతి, రవిచంద్, డా॥ శశాంక, డా॥ హేమలత, సాకేత్, సుహృత, డా॥ శ్రేయాస్, డా॥ శ్రీవాణి, సిరి. మునిమనుమళ్లు, అద్వైత్, రియాన్స్, సుమితా

అంత్యక్రియలు: 19-12-2025వ తేది శుక్రవారం ఉదయం 11-00 గం॥లకు డి.నెం. 6-3-43, రాంనగర్‌లోని మా స్వగృహం నుండి బయలుదేరి "గుత్తి రోడ్డులోని హరిశ్చంద్ర ఘాట్ " నందు అంత్యక్రియలు జరుగును. ఫోన్: 9331111139, 8639061547

(c) eenadu

విద్యార్థుల భవిష్యత్తు మెరుగుకు ఒప్పందం

అవగాహన ఒప్పందంలో జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, సంస్థ ప్రతినిధులు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగావకాశాల మెరుగు పరచడానికి ప్రైవేటు సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని జేఎన్‌టీయూ వీసీ సుదర్శన రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య పేర్కొన్నారు. బెంగళూరుకు చెందిన ఎం.ఎస్. ఎక్సెల్ రెడ్ టెక్, జేఎన్‌టీయూ మధ్య గురువారం అవగాహన ఒప్పందం జరిగింది. వీసీ మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్, ఎమర్జింగ్ టెక్నాలజీపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి ఈ ఒప్పందం తోడ్పడుతుందన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు, అధ్యాపకులకు నైపుణ్య శిక్షణ ఇస్తారన్నారు. స్వయంప్రతిపత్తి కోర్సుల కంటెంట్ అభివృద్ధి కృషి జరుగుతుందన్నారు. పారిశ్రామిక ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. అధ్యాపకులు శిక్షణ ఇవ్వడం వల్ల అధునాతన సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు అందిస్తారన్నారు. ఈ ఒప్పందం విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందన్నారు. ఓఎస్‌డీ దేవన్న, స్కిల్‌డెవలప్‌మెంట్ డైరెక్టర్ శోభాబిందు, డీవీ సత్యనారాయణ, ప్రైవేటు సంస్థ ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, సుభాష్‌చంద్రబోస్ పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో పర్యవేక్షకుడి పునర్నియామకం

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో పర్యవేక్షకుడిగా పనిచేస్తున్న ఎం.డి.నాగభూషణం ఉద్యోగాన్ని వైకాపా ప్రభుత్వ హయాంలో విధుల నుంచి తొలగించారు. రెడ్డిరాజ్యంలో పనిచేయలేం.. అని ఆయన వ్యాఖ్యలు చేయడం అప్పట్లో వివాదంగా మారింది. దీంతోపాటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారంటూ ఆయనను ఉద్యోగం నుంచి రాజీనామా చేయించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు తనకు జరిగిన అన్యాయాన్ని విన్నవించారు. జేఎన్‌టీయూ పాలకమండలి సమావేశంలో ఎం.డి.నాగభూషణం విషయం చర్చించారు. ఉద్యోగం తిరిగి కల్పించేందుకు పాలకమండలి ఆమోదించింది. ఆయనతో రాతపూర్వక ఒప్పంద పత్రం స్వీకరించి, ఉద్యోగం కల్పిస్తూ నియామక పత్రం అందజేశారు.

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి



రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందించేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్దా ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శకులను ఆనందింపజేశాయి. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ అందాలు, ఆకట్టుకునే లొకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, డెడ్స్ లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కుల్లో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా ఉత్తేజపరిచేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. కళలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారణలు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలు ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు అలరించనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. రుచికరమైన విందు, అపరిమిత పానీయాలు, వినోదభరిత సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ అన్ డ్రైవర్, జీటీ కేర్ సౌకర్యం వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకునేవారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

నేటి నుంచి ఎస్కేయూ అంతర్ కళాశాలల మహిళా క్రీడోత్సవాలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అనుబంధ అంతర్ కళాశాలల మహిళా క్రీడోత్సవాలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. రెండురోజుల పాటు ఆర్ట్స్ కళాశాలలో ఈ పోటీల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ పోటీల్లో రెండు జిల్లాల పరిధిలోని 15 కళాశాలల జట్లు పాల్గొంటాయి. షటిల్ బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, చెస్, క్రికెట్, హాకీ, ఖోఖో, బాక్సింగ్ పోటీలు నిర్వహించి ఇందులో ప్రతిభ చూపిన మహిళలను దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ఎంపిక చేస్తారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ఎస్కేయూ వీసీ బి.అనిత, అనంతపురం ఎమ్మెల్యే డీబీ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు పోటీల కార్యనిర్వాహక ఛైర్‌పర్సన్ డాక్టర్ పి.పద్మశ్రీ హాజరు కానున్నారు.

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి ధనుర్మాస పూజల్లో భాగంగా శుక్రవారం వేకువజామునే పూజలు మొదలవుతాయి. ఉదయం 5 నుంచి 7 గంటల వరకు, 8 గంటల నుంచి 10 గంటల వరకు రెండు పర్యాయాలు అభిషేకాలు. తర్వాత మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది.

క్రీడోత్సాహం.. ఆదర్శం

అంతర్జాతీయంగా ఖ్యాతి తెచ్చేందుకు సాధన

హిందూపురం, హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఒకరు 38 సంవత్సరాలు పోలీస్ శాఖలో వివిధ హోదాలో సేవలు అందించి క్రీడలపై ఉన్న ఉత్సాహంతో అథ్లెటిక్ పోటీల్లో పాల్గొనగా మరొకరు హిందూపురం గ్రామీణ మండలం మలగూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పీడీగా పని చేస్తూ విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇస్తూనే అథ్లెటిక్ పోటీల్లో పాల్గొని రాణిస్తున్నారు.

పదవీ విరమణ చేసినా పట్టు వదలక

షాట్‌పుట్‌లో శిక్షణ పొందుతున్న వీవీ గిరి

పట్టణానికి చెందిన విశ్రాంత డీఎస్పీ వీవీ గిరి 38 సంవత్సరాలు పోలీస్‌శాఖలో వివిధ స్థాయిలో సేవలు అందించి ప్రత్యేక గుర్తింపు పొందారు. తండ్రి వెంకటరామప్ప ప్రోత్సాహంతో విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకొన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగిగా చేరిన తర్వాత విధి నిర్వహణలో తలమునకలై ఆటలకు దూరమయ్యారు. ఇటీవల పదవీ విరమణ చేయటంతో మళ్లీ ఆటలు మొదలెట్టారు. షాట్‌పుట్, డిస్క్‌త్రో, జావెలిన్‌తో విభాగాల్లో రాణించేందుకు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం శిక్షణ పొందుతున్నారు. జాతీయ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13, 14 తేదీల్లో రాష్ట్ర ఫెడరేషన్ బాపట్ల ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన 7వ ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్ పోటీలు అండర్ 60 షాట్‌పుట్, డిస్క్‌త్రోలో ప్రతిభ కనబరచి రెండు బంగారు పతకాలు, హ్యామర్ త్రోబాల్‌లో వెండిపతకం సాధించారు. 2026, జనవరి 30, 31, ఫిబ్రవరి 1వ తేదీల్లో రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరిగే పోటీలకు అర్హత సాధించారు. జాతీయ పోటీల్లో ప్రతిభ కనబరచి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలన్నదే లక్ష్యం అంటున్నారు ఈ విశ్రాంత డీఎస్పీ.

శిక్షణ ఇస్తూ క్రీడల్లో రాణిస్తూ

ఎన్‌సీసీ విద్యార్థినులతో పీడీ రమేశ్‌బాబు

హిందూపురం గ్రామీణ మండలం మలగూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్న రమేశ్‌బాబు విద్యార్థులకు రోజూ క్రీడల్లో శిక్షణ ఇస్తూ తానూ పాల్గొని వివిధ విభాగాల్లో రాణించి పతకాలు సాధిస్తున్నారు. గత సంవత్సరం విశాఖపట్నంలో అండర్ 50 విభాగంలో నిర్వహించిన అథ్లెటిక్ జాతీయ పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించారు. ఆదే సంవత్సరం మలేసియాలో జరిగే అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించినా అనివార్య కారణాలతో వెళ్లలేకపోయారు. ఈనెల 13, 14 తేదీల్లో రాష్ట్ర ఫెడరేషన్ బాపట్ల ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన 7వ ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్ పోటీలు అండర్ 55 విభాగంలో డిస్క్‌త్రోలో బ్రాంచ్, జావలిన్ త్రోలో సిల్వర్ మెడల్స్ సాధించి అంతర్జాతీయ ఛాంపియన్ పోటీలకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ పోటీల్లో విజయం సాధించాలన్నదే తన ఆశయం అంటున్నారు ఈ పీడీ.

చలికాలంలో చర్మసమస్యలు ఎదుర్కొంటున్నారా!

◆ చర్మవ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్ చల్ల నీలిమతో ఫోన్‌ఇన్

ఈనాడు మీ తోడు

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: చలికాలంలో చిన్న పిల్లల నుంచి వయసు పైబడిన వారి వరకూ చర్మ సమస్యలు ఎదురవుతుంటాయి.? ఈ కాలంలో చర్మం పొడిబారటం, చేతులు, ముఖం, శరీరంపై మచ్చలు, దద్దుర్లు రావటం వంటి ఇతర సమస్యలు వస్తుంటాయి! వీటి నివారణకు ఎలాంటి చికిత్సలు తీసుకోవాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే చర్మ సమస్యలు రాకుండా ఉంటాయో తెలుసుకోవాలనుకుంటున్నారా.. అయితే మీకోసం ఈనాడు-మీతోడు ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల చర్మవ్యాధుల విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న వైద్య నిపుణురాలు చల్లా నీలిమతో ఫోన్‌ఇన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. మీరు నిర్దేశిత సమయంలో ఫోన్ చేసి సమస్యను తెలియజేస్తే ఆమె విని సమస్య పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలియజేస్తారు.

ఫోన్ చేయాల్సిన తేదీ	: 20-12-2025 (శనివారం)
సమయం	: ఉదయం 9 నుంచి 10.30 గంటల మధ్య
ఫోన్ చేయాల్సిన నంబర్లు	: 8008573008

పెనుకొండ, మడకశిరలో ఎంఐజీ ప్లాట్ల విక్రయం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: త్వరలోనే అహుడా సారథ్యంలో పెనుకొండ, మడకశిర ప్రాంతాల్లో ఎంఐజీ లేఅవుట్ల ప్లాట్ల విక్రయానికి సంబంధించి వేలం నిర్వహించాలని అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్, వైస్ ఛైర్మన్, జేసీ శివనారాయణ శర్మ తెలిపారు. గురువారం జేసీ బంగ్లా కార్యాలయంలో అహుడా అధికారులతో ప్రత్యేక సమీక్ష జరిగింది. హిందూపురం, కోడూరు ఎంఐజీ లే అవుట్ల పనులకు శంకుస్థాపన చేయాలని సూచించారు. అక్రమ లే అవుట్లపై కఠిన చర్యలకు ఉపక్రమించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే అనుమతులు తీసుకున్న వారు మూడేళ్లలోపే పనులు పూర్తి చేసి యజమానులకు అప్పగించాలన్నారు. అనంత నగరంలో స్విమ్మింగ్ పూల్, జిమ్, ఫుడ్ కోర్టు ఏర్పాటుకు ప్రణాళిక తయారీ చేయాలన్నారు. ధర్మవరం మండలం కొణుతూరు లే అవుట్ల ప్లాట్ల విక్రయానికి సంబంధించి అహుడా కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు. అంతకుముందు ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. అహుడా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ప్రణాళిక అధికారి ఇషాక్, ఈఈ దుష్యంత్, డీఈ రేవంత్, జీపీఓ హరీష్‌చౌదరి, సర్వేయర్ శరత్, ఏఓ రవిచంద్రన్ పాల్గొన్నారు.

కురాకులపల్లి పంచాయతీలో రూ.15 లక్షల దుర్వినియోగం

గ్రామ కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: కంబదూరు మండలం కురాకులపల్లి గ్రామ పంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధులు భారీగా దుర్వినియోగం జరిగాయి. మొత్తం రూ.15 లక్షలు అవినీతి జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ అక్రమాలకు బాధ్యుడైన పంచాయతీ కార్యదర్శి వి.అశ్వర్థరెడ్డిని వరుసగా రెండోసారి సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో 3వేల మంది ఇంటి పన్నుదారులకు ఒకే ఆధార్ నంబరును అనుసంధానం చేయడం వల్లే సస్పెండ్ చేశారు. పంచాయతీకి విడుదల చేసిన నిధులు అశ్వర్థరెడ్డి తన భార్య ఖాతాకు రూ.10 లక్షల వరకు మళ్లించినట్లు నిర్ధారణ కావడంతో అతన్ని సస్పెండ్ చేశామని డీపీఓ నాగరాజునాయుడు తెలిపారు. గ్రామ కార్యదర్శులపై ఎలాంటి ఆరోపణలు వచ్చినా చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

తపోవనం: అపరిష్కృతంగా ఉన్న ప్రభుత్వ పింఛనుదారుల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విశ్రాంత అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె చంద్రశేఖర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు చెల్లించడంతో పాటు పెన్షనర్ల సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, అధ్యాపకులకు డీఆర్ బకాయిలు, పీఆర్‌సీ, ఐఆర్, ఇతర అలవెన్సులు మంజూరు చేయడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తోందన్నారు. ఫలితంగా పింఛనుదారుల సమస్యల జీవితాలు అతలాకుతలంగా మారాయని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేకంగా పెన్షనర్లకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పెన్షనర్ల బకాయిలు చెల్లించడానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు.

టెట్‌పై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలి

ఏఓ అలెగ్జాండర్‌కు వినతి పత్రం అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు విధిగా టెట్ పరీక్ష ఉత్తీర్ణత కావాలన్న దానిపై ప్రభుత్వం తగిన చొరవ తీసుకోవాలి. సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసేందుకు చర్య తీసుకోవాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్‌కు యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య వినతి అందజేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తామని చెప్పినా ఇప్పటిదాకా ఎలాంటి పురోగతి లేదన్నారు. మొన్న జూన్‌లో బదిలీ పొందిన టీచర్లను సత్వరమే రిలీవ్ చేయాలన్నారు. 1146 అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించే క్రమంలో టీచర్లను రిలీవ్ చేయాలన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలల టీచర్లు చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. పదో తరగతి వంద రోజుల ప్రణాళిక బోధనలో సెలవు రోజులను మినహాయింపు ఇవ్వాలన్నారు. యూటీఎఫ్ నాయకులు రమణయ్య, సుబ్బరాయుడు, చంద్రమోహన్, నాగేంద్ర, చంద్రశేఖర్, రామాంజనేయులు, మంజునాథ్, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో మార్పులు

మాట్లాడుతున్న పరీక్షల ప్రత్యేక అధికారి రమేష్

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షల్లో మార్పులు జరిగాయి. అందుకు అనుగుణంగా విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఇంటర్ పరీక్షల ప్రత్యేక అధికారి రమేష్ పేర్కొన్నారు. అనంత జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన ఈ సదస్సుకు ప్రధాన వక్తగా ఆయన హాజరయ్యారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు సిలబస్ మారింది. అలాగే పరీక్ష విధానంలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. గణితం 1, 2 సబ్జెక్టులుగా 150 మార్కులకు పరీక్షలు ఉండేవి. ఇక నుంచి ఒకే పేపరు 100 మార్కులకు ఉంటుందన్నారు. పరీక్ష తప్పిన విద్యార్థులకు పాత విధానంలో పరీక్షలు ఉంటాయి. వాటిని అధ్యాపకులు గుర్తించాలన్నారు. బయాలజీలో బాటనీ, జువాలజీ రెండు పరీక్షలు ఒకే సారి ఉంటాయి. సమాధానపత్రాలు తారుమారు కాకుండా ఇన్విజిలేటర్లు జాగ్రత్తలు తీసుకోవాలని. పరీక్షల షెడ్యూల్‌లో కూడా మార్పులు చేశామన్నారు. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 21 వరకూ పరీక్షలు జరుగుతాయన్నారు. నూతన జాతీయ విద్యావిధానం ప్రకారం సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టినట్లు వివరించారు. సైన్స్ విద్యార్థులు 60 మార్కులకు కాకుండా 85 మార్కులకు పరీక్షలు రాయాల్సి ఉంటుందన్నారు. ఇన్‌ఛార్జి ఆర్జేడీ సురేష్‌బాబు, ఆర్ఐఓ వెంకటరమణనాయక్, కొత్తూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

సొరంగ మార్గం ఏర్పాటు చేయండి

నితిన్ గడ్కరీకి వినతిపత్రం అందిస్తున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: శింగనమల మలుపు వద్ద సొరంగ మార్గం ఏర్పాటు చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కోరారు. గురువారం దిల్లీలో కేంద్ర రహదారుల, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్‌హెచ్-544డి జాతీయ రహదారి పనులు కొనసాగుతున్నాయని, తాడిపత్రి ప్రధాన రహదారిలోని శింగనమల మలుపు వద్ద సొరంగ మార్గం లేకపోవడంతో ప్రజలు, రైతులు, వాహనదారులు, ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని మంత్రికి వారు వివరించారు. సొరంగ మార్గం ఏర్పాటు చేస్తే పరిసర గ్రామాల ప్రజలకు, పొలాలకు వెళ్లే రైతులకు, విద్య, వైద్య అవసరాలకు కోసం వెళ్లే ప్రజలకు, విద్యార్థులకు రాకపోకలు సులువవుతాయని విన్నవించారు. మంత్రి సానుకులంగా స్పందించినట్లు వివరించారు.

వృద్ధురాలి మృతిపై విచారణ కమిటీ

అనంతపురం (వైద్యం): సూపర్‌స్పెషాల్టీ వైద్యశాలలోని కార్డియాలజీ విభాగంలో చికిత్స పొందుతూ శ్రీసత్యసాయి జిల్లా యర్రాయపల్లి గ్రామానికి చెందిన కృష్ణమ్మ బుధవారం చెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ తల్లి మృతి చెందిందని కుటుంబసభ్యులు ఆరోపించటంతోపాటు నగరంలోని ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వృద్ధురాలి మృతదేహానికి గురువారం సర్వజన వైద్యశాలలోని మార్చురీలో ఫోరెన్సిక్ వైద్యులు శవ పంచనామా చేశారు. అనంతరం ఆమె మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. వృద్ధురాలి మృతికి సంబంధించి విచారణ చేసి నివేదిక అందజేసేందుకు వైద్యుల బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి తెలిపారు. ఫొరెన్సిక్ వైద్యులు నివేదిక అందిన తరువాత ఆమె మృతికి కారణాలు వెల్లడవుతాయని తెలిపారు.

డాక్టర్ రామసుబ్బయ్య మృతి వైద్యరంగానికి తీరనిలోటు

రామసుబ్బయ్య పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సునీత, తదితరులు

రాంనగర్, ఆర్కేనగర్: వైద్య రంగంలో విశేష సేవలందించిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ రామసుబ్బయ్య మృతి చెందడం అత్యంత బాధాకరమని, వైద్యరంగానికే తీరని లోటని పలువురు తెదేపా నేతలు పేర్కొన్నారు. అనంతపురంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు, రెడ్‌క్రాస్ సొసైటీ ఏర్పాటుకు ఎంతో కృషి చేశారన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీత, పరిటాల శ్రీరామ్ గురువారం రామసుబ్బయ్య పార్థివ దేహంపై పూలదండ వేసి నివాళుర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ కుటుంబంతో ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైద్యసేవలో వివిధ హోదాల్లో ఎనలేని సేవలందించారని ఆయన కొనియాడారు. మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్, పలువురు వైద్యాధికారులు.. రామసుబ్బయ్య మృతికి సంతాపం తెలియజేశారు. రామసుబ్బయ్య పార్థివ దేహానికి వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంతవెంకట్రామిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంలో అవ్వా, మనవడి మృతి

లక్ష్మీకాంతమ్మ, లోకేశ్ రెడ్డి

పామిడి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎద్దులపల్లి గ్రామ విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనం, ఆటో ఢీకొనడంతో ఇద్దరు దుర్మరణం చెందారు. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు పామిడి నుంచి ఎద్దులపల్లి గ్రామానికి అవ్వ, మనవడు ఆలూరు లక్ష్మీకాంతమ్మ(74), మనవడు లోకేశ్ రెడ్డి(22) ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలోకి రాగానే వజ్రకరూరు వైపు నుంచి పామిడి వైపునకు బియ్యం తరలిస్తున్న ఆటో ఎదురుపడి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈఘటనలో గాయపడిన ఆటో డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. ఈఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవిప్రసాద్ తెలిపారు.

పరిష్కార వేదిక.. చిత్తశుద్ధి రాలేదింకా!

ఉదయం 11:35 అవుతున్నా ఖాళీగా కుర్చీలు

ప్రతి గురువారం అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలో పలు సమస్యలకు సంబంధించి అనంతపురం అహుడా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. ఉదయం 10.30 గంటలకు జరగాల్సిన ఫిర్యాదుల స్వీకరణ 11.35 గంటలు దాటినా కనీసం ఒక్క అధికారి కూడా హాజరు కాలేదు. జేసీ పని ఒత్తిడి, ఇతర కారణాలతో హాజరు కాలేని పక్షంలో ఇతర అధికారుల్లో కనీసం ఎవరో ఒకరైనా ఉండి అర్జీలు స్వీకరించకపోవడం బట్టి ఇక్కడి అధికారులకు ఏ మేరకు చిత్తశుద్ధి ఉందో స్పష్టం అవుతోంది. ఇతర సమావేశాలు ఉంటే కొందరు హాజరు అయి కొందరైనా కూర్చొని అర్జీలు స్వీకరించాల్సి ఉన్నా అలా చేయలేదు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల పరిధి నుంచి తమ సమస్యలు తెలియజేయడానికి వచ్చిన ప్రజలు గంటల తరబడి వేచి ఉన్నారు. మధ్యాహ్నం 12.30 గంటల తర్వాత ఛైర్మన్ వరుణ్, కొందరు అధికారులు హాజరై మొక్కుబడిగా ఫిర్యాదులు స్వీకరించి ముగించారు.

- జేసీ శివనారాయణ శర్మ క్యాంపు కార్యాలయంలో అహుడా అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెనుకొండ, మడకశిర ఎంఐజీ లే అవుట్‌లో ప్లాట్లు విక్రయం, హిందూపురం, కోడూరు లేఅవుట్లలో పనులు ప్రారంభానికి శంకుస్థాపన చేయాలన్నారు. **- న్యూస్‌టుడే, అనంత నగరపాలక**

కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం

కలెక్టరేట్ ముందు బైఠాయించి సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నాయకుల నిరసన

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: వైద్యవిద్యలో పీపీపీ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ.. సీపీఐ, ఏఐఎస్ఎఫ్, అనుబంధ ప్రజాసంఘాల సారథ్యంలో గురువారం చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. విద్యార్థి నాయకులు బారికేడ్లను తోచుకుని కలెక్టర్ కార్యాలయ గోడ పైకి ఎక్కి నినాదాలు చేశారు. తొలుత అనంత నగర ప్రధాన వీధుల్లో నిరసన ర్యాలీ చేపట్టారు. ఆ తర్వాత కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఇక్కడి ప్రధాన గేటు ముందు నడిరోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన నినాదాలతో హోరెత్తించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డి.జగదీశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సి.జాఫర్, జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె.రాజారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎపుడూ లేనివిధంగా గత వైకాపా ప్రభుత్వం 107, 108 జీవోలను తెచ్చి ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 50శాతం సీట్లను అమ్మకానికి పెట్టారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అడుగు ముందుకేసి జీవో 590తో ఏకంగా పీపీపీ విధానాన్ని తీసుకొస్తామంటూ చెప్పడం పేదలకు అన్యాయం చేయడమేనని విమర్శించారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేస్తున్నారంటూ ఆరోపించారు. సత్వరమే ఆ జీవోలను రద్దు చేయకపోతే మున్ముందు ప్రజా పోరాటాలను ఉద్ధృతం చేస్తామన్నారు. సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శి రమణయ్య, కృష్ణుడు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజేశ్, రమేశ్, నాగార్జున, కుళ్లాయిస్వామి, సంతోశ్‌కుమార్, పెద్దయ్య, హనుమంతు, నరేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

TO LET

COMMERCIAL

ATP, **గుత్తిరోడ్,** మెయిన్ రోడ్‌కు Opp: ఉమా గోడౌన్, 37' వె. x 200' పొ గల కార్నర్ ప్లాటు, టీకేఫ్, హోటల్స్, షోరూమ్స్‌కు బాడుగకు కలదు. సంప్ర: 9494311597, 9440093337.

JOBS

బెంగళూరులో పనిచేయుటకు ప్రముఖ వస్త్ర దుకాణంలో అనుభవం గల సేల్స్‌మెన్స్ కావలెను. ESI+ PF+ జీతం: 17K కలదు. ✆ 7019632854.

WE ARE HIRING
- SALES MANAGER 5-10 years experience
- AWM SERVICE 3-5 years experience
- SERVICE ADVISOR 3-5 years experience
- MECHANICS 5 years experience

Candidates can contact
NAVATA AUTOMOTIVES ✆ 9246494959

FACULTY/ TEACHERS

అనంతపురం విద్యానికేతన్, BKS నందు 6-10 తరగతులకు తెలుగు, ఇంగ్లీష్, హిందీ టీచర్లు కావలెను. అనుభవం కల వారికి ప్రాధాన్యత. సెల్: 9701278002

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకు అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు : 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

గ్రామ చెరువు పరిశీలన

కుందుర్పి: మండ్లి సాగునీటి చెరువును డ్వామా పీడీ సలీం, ఏపీఓ మురళీధర్‌తో కలిసి గురువారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా గ్రామాల సమీపంలోని సాగునీటి చెరువులు, కుంటల్లో పూడికలు తొలగించి సుందరీకరణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా పర్యాటకాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

బాలికల భవిష్యత్తుకు భరోసానిద్దాం

ఉరవకొండ, న్యూస్‌టుడే: బాలికల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భరోసా ఇస్తే వారు ధైర్యంగా ముందుకు వెళ్లి ఉన్నతంగా రాణించడానికి ఆస్కారం ఉంటుందని సీడీపీవో శ్రీదేవి పేర్కొన్నారు. ఉరవకొండ మండలం రేణుమాకులపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం భాస్కర్ అధ్యక్షతన వివిధ అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు.

రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త చంద్రాయుడు సూచించారు. గురువారం కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శాఖ ఏడీ ఎల్లప్ప ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో పంటలకు సంబంధించి యాజమాన్య పద్ధతులు, సాంకేతిక పద్ధతులను రైతులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఆరు మండలాల వ్యవసాయ అధికారులు శ్రావణ్‌కుమార్, పృథ్వీసాగర్, విజయ్‌కుమార్, గోపాల్, మహేష్, వాసుకిరాణి, శాస్త్రవేత్తలు మల్లికార్జున, బాలాజీనాయక్, హరణి, శిరీషా, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేవీకే ప్రధాన శాస్త్రవేత్త చంద్రాయుడు

పురపాలకం.. నవపథం!

- ఇంటింటి చెత్తసేకరణకు కొత్త పరికరాలు
- తప్పిన పారిశుద్ధ్య కష్టాలు

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం పురపాలక సంఘానికి మంచి రోజులొచ్చాయి. మొదటి గ్రేడు మున్సిపాలిటీగా పేరున్నా తాగునీటి ట్యాంకర్లు, పారిశుద్ధ్య పరికరాలు, కార్మికుల కొరత వేధిస్తుండేది. ప్రధానంగా పట్టణంలో చెత్తకుప్పలు, ఇంటింటి చెత్త సేకరణ, వ్యర్థాలను డంపింగ్ యార్డుకు చేర్చటానికి ముప్పుతిప్పలు పడేవారు. ఇప్పుడా పరిస్థితికి స్వస్తి పలికారు. రూ.59 లక్షలతో కొత్త పరికరాలు కొనుగోలు చేశారు. ఇంటింటి చెత్త సేకరణకు ఉన్న అవరోధాలను అధిగమించారు.

కూటమి ప్రభుత్వం రాకతో..

కూటమి ప్రభుత్వం రాయదుర్గం పురపాలక సంఘానికి స్వచ్ఛభారత్ కింద రూ.25లక్షలు మంజూరు చేయటం, మున్సిపల్ సాధారణ నిధులు రూ.34లక్షలతో పారిశుద్ధ్య పరికరాలు కొనుగోలు చేశారు. తద్వారా రెండు కొత్త ట్రాక్టర్లు, ట్యాంకర్లు, ట్రాలీలు, 24 పుష్ కార్టులు, వీల్‌బారోస్, 42 డంపింగ్ బిన్‌లు, చెత్తబుట్టలు సమకూరాయి.

● ఇది వరకు పురపాలక సంఘంలో ఉన్న ఏకైక కంపాక్టరు తరుచుగా మరమ్మతుకు గురవుతుండేది. ఐదు ట్రాక్టర్లలో ఒకటి మాత్రం వినియోగంలో ఉండేది కాదు. మిగిలిన వాటి పరిస్థితి కూడా అంతంతే. కొత్త వాహనాల సరఫరాతో ఇకపై రోజు వారి చెత్త సేకరణకు ఇబ్బందులు తప్పాయి.

ట్యాంకర్లతో నీటి సరఫరా

పురపాలక సంఘంలో ప్రస్తుతం రెండు నీటి ట్యాంకర్లు ఉన్నాయి. పైపులు పగిలినా, విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగినా రెండు ట్యాంకర్ల ద్వారా పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా కష్టమయ్యేది. ప్రైవేటు ట్యాంకర్లను ఏర్పాటు చేయాల్సి వచ్చేది. ప్రస్తుతం రెండు కొత్త ట్యాంకర్లు రావటంతో ఎప్పుడునీటి సమస్యలు ఎదురైనా అన్ని ప్రాంతాలకు వెంటనే సరఫరా చేసేందుకు వీలు కలుగుతుంది.

పురపాలక సంఘానికి కొత్తగా వచ్చిన ట్రాక్టర్లు

ప్రణాళికతో సమస్యలకు పరిష్కారం

ఇది వరకు ఉన్న సమస్యలకు పరిష్కారం లభించింది. ప్రధానంగా పారిశుద్ధ్య పరికరాలు, ట్రాక్టర్ల కొనుగోలుతో ఇబ్బందులు తప్పాయి. ఇక నుంచి పురపాలక వాసులకు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రణాళికతో ముందుకెళ్తాం.

- వి.దివాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్, రాయదుర్గం

పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం చేద్దాం

బొమ్మనహాళ్: మండలంలో ఈనెల 21న ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి చల్లా శ్రీలక్ష్మి, సీహెచ్‌వో ఈశ్వరయ్య అన్నారు. గురువారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలకు కార్యక్రమ నిర్వహణపై పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో సీహెచ్‌వో ఈశ్వరయ్య, సూపర్‌వైజర్ రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలో 30మంది బాధితులకు రూ.8.89లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు గురువారం సాయంత్రం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆయన స్వగృహంలో పంపిణీ చేశారు. కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖరీదైన చికిత్స చేయించుకోలేని నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక చేయూతనిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, కౌన్సిలర్ ప్రశాంతి, కె.హనుమంతు, పోరాళు పురుషోత్తం, వన్నారెడ్డి, మోహన్‌రెడ్డి, సోము తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలవ

విద్యార్థులకు నగదు బహుమతుల ప్రదానం

రాయదుర్గం, న్యూస్‌టుడే: జిల్లాలో కౌశల్ 2025 ప్రతిభా పాటవ పోటీల్లో పట్టణంలోని కళ్యీమఠం ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు బహుమతులు సాధించారు. గురువారం అనంతపురంలోని ఉపాధ్యాయ భవన్‌లో జరిగిన అభినందన సభలో జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్ ప్రథమ బహుమతి సాధించిన ఓంకార్, నవీన్ కుమార్‌లకు రూ.1500లు, మెమొంటో, ప్రశంసాపత్రం, ద్వితీయ బహుమతి పొందిన తరుణ్‌కి వేయిరుపాయల నగదు, మెమొంటో, ప్రశంసాపత్రాన్ని అందజేసినట్లు హెచ్ఎం.తాజున్ బీ తెలిపారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

కుందుర్పి, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంత్‌బాబు గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించారు. పలువురు ఫిర్యాదుదారుల భూ సమస్యలపై ఆరా తీసి, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఓబిళేసు, ఉప తహసీల్దార్ తిప్పేస్వామి, వీఆర్ఓలు పాల్గొన్నారు.

కంబదూరు: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ తహసీల్దారు బాలకిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ డేలో భూ సమస్యలపై క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

కుందుర్పి: అర్జీదారులతో సమస్య తెలుసుకుంటున్న ఆర్డీవో వసంత్‌బాబు

శెట్టూరు: శెట్టూరు తహసీల్దారు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ఇకపై ప్రజలు ఇక్కడే ఇవ్వాలని తహసీల్దారు ఈశ్వరమ్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇకపై అనంతపురం కలెక్టరేట్‌కు వెళ్లవద్దని, ఆ రోజు అన్ని శాఖల అధికారులు ఇక్కడే హాజరు అవుతారని అర్జీదారులు అన్నీ రకాల సమస్యలను విన్నవించుకోవచ్చని తెలిపారు.

అధికారుల తీరుపై ఆగ్రహం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాల్లో అన్ని పంచాయతీలకు పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన పరికరాలు వచ్చాయని, మన నియోజకవర్గంలోనే పూర్తి స్థాయిలో ఎందుకు రాలేదని, దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఆయన బహిష్కరించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ధనుంజయనాథ్ అధ్యక్షతన పంచాయతీలకు చెత్త సేకరణ బండ్లు, చెత్తబుట్టలు ప్రారంభించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే తన పరికరాలపై ఆరా తీసి, పారిశుద్ధ్య పరికరాలు వచ్చిన తర్వాత వస్తానని అక్కడి నుంచి వెళ్లిపోయారు.

కోటి సంతకాలతో వైకాపా హంగామా : వైకాపా కోటి సంతకాల సేకరణ అని హంగామా చేస్తున్నారని, జగన్ ఎక్కడా ఒక్క సంతకం చేసింది లేదని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రజావేదిక కార్యక్రమంలో ఆరోపించారు. గురువారం సీడీపీవో లక్ష్మీప్రసన్న అధ్యక్షతన అంగన్‌వాడీలకు 5జీ చరవాణి పంపిణీ కార్యక్రమం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతే అంగన్‌వాడీలకు మూడుసార్లు వేతనాలు పెంచామని చెప్పారు. మార్కెట్‌యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గౌతమి, సీడీపీవో పద్మావతి, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణభార్గవ్, సీనియర్ నాయకులు మల్లికార్జున, రామాంజనేయులు, వై.పి.రమేష్, వెంకటేశులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

చరవాణులను చూపుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ప్రజాప్రతినిధులు, సీడీపీవోలు

వైకాపాను వీడి తెదేపాలో చేరిక..

కూటమి ప్రభుత్వం అభివృద్ధిని చూసి పలువురు పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. మండలంలోని పాపంపల్లికి చెందిన 11 కుటుంబాలకు చెందిన వైకాపా వారు పార్టీలో చేరగా వారికి కండువాలు వేసి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు.

సీసీ రోడ్డు నిర్మించండి

డి.హీరేహాళ్‌లోని కురుబ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం ముందు ఉన్న ప్రధాన దారిలో రోడ్డు ఇలా గుంతలు పడి మురుగు నీరు చేరుతోంది. పిల్లలు, వృద్ధులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ మట్టిదారిలో రాకపోకలు సాగించాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సీసీ రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డి.హీరేహాళ్

ఇలా ఉంటే నడిచేదెలా..?

విడపనకల్లు మండలం హావళిగి గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు లేక దారినిండా మురుగునీరు ప్రవహిస్తోంది. నిత్యం మురుగునీటిలో నడవాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. దీంతో దోమల వ్యాప్తి పెరిగి వ్యాధులకు గురవుతున్నామన్నారు. అధికారులు రహదారులకు ఇరువైపులా మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, విడపనకల్లు

నియంత్రిక మార్చరూ..

ఉరవకొండ పట్టణంలోని కరిబసవస్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాల తరగతి గదులకు సమీపంలో ప్రహరీకి లోపల ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. మార్చాలని హెచ్ఎం సత్యనారాయణ విద్యుత్తు అధికారులతో పాటు పీజీఆర్ఎస్‌లోనూ ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. దీంతో విద్యార్థులు నిత్యం భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మార్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఉరవకొండ

వందశాతం ఫలితాల సాధనకు కృషి

కణేకల్లు, న్యూస్‌టుడే: వందరోజుల ప్రణాళిక పక్కాగా అమలుచేసి పదో తరగతి విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని తహసీల్దారు బ్రహ్మయ్య, ఎంపీడీఓ విజయసింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంఈఓ లక్ష్మన్న, భవానీ శంకర్ ఆధ్వర్యంలో మండలంలోని ఉన్నత పాఠశాలల హెచ్ఎంల సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఈఓఆర్డీ చంద్రమౌళి, హెచ్ఎంలు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం తరలిస్తే కఠిన చర్యలు

కణేకల్లు, న్యూస్‌టుడే : ఆంధ్రా సరిహద్దులో కర్ణాటక మద్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య హెచ్చరించారు. గురువారం సహాయ కమిషనర్ హనుమంతరావు, ఏఈఎస్ శ్రీరామ్‌లతో స్థానిక ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం విలేకరులతో ఆంధ్రా సరిహద్దు వెంట కర్ణాటక మద్యం తరలించకుండా పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అక్రమ మద్యం అమ్మకాలపై పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవాలని సీఐ ఉమాబాయిను ఆదేశించారు.

క్రీడా దుస్తుల వితరణ

కుందుర్పి, న్యూస్‌టుడే: మండలంలోని అపిలేపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బిసి తిమ్మప్ప, ఎస్ఎంసీ ఛైర్మన్ తిమ్మరాజు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ నెల 19 శుక్రవారం మండలంలో కదరంపల్లి గ్రామంలో నిర్వహించే మండల స్థాయి క్రీడా పోటీలకు పాల్గొనే విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేసినట్లు హెచ్ఎం తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోకేష్, రాజు పాల్గొన్నారు.

వార్డుల్లో సమస్యలు పరిష్కరించండి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో పలు వార్డుల్లో అనేక సమస్యలు ఉన్నాయని, క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని 13వ వార్డు తెదేపా నాయకులు నాగరాజు మున్సిపల్ ఛైర్‌పర్సన్ గౌతమిసోమశేఖర్‌ను కోరారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో నూతన ఛైర్‌పర్సన్‌ను కలిసి సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఛైర్‌పర్సన్ తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సీపీ నాగరాజు, వేణు, గోవిందప్ప, శివ, శ్రీరాములు, ముదిగల్లు శీనా, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

దుర్గం ఏపీఎంగా రియాజ్‌బేగ్

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం వెలుగు కార్యాలయ ఏపీఎంగా రియాజ్ బేగ్ గురువారం నూతన బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న నారాయణస్వామి జిల్లా వ్యవసాయ జీవనోపాధి విభాగానికి బదిలీ అయ్యారు. అక్కడ పని చేస్తున్న తనను ఇక్కడ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు మహిళా సంఘాలకు చేర్చి వారి జీవనోపాధి మెరుగుపరిచేలా కృషి చేస్తానని అన్నారు.

ముళ్లపొదల తొలగింపు

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: డి.హీరేహాళ్ నుంచి హెచ్.సిద్ధాపురం గ్రామానికి పోవుదారిలో ముళ్ల పొదలు పెరిగాయని ఈ నెల 5వ తేదిన 'మలుపులో జాగ్రత్త' అనే శీర్షికతో ఈనాడులో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి కంప చెట్లను తొలగింపజేశారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా శివ

రాయదుర్గం: భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా శివను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల తిరుపతిలో జరిగిన ఎస్ఎఫ్ఐ మహాసభల్లో రాష్ట్ర ప్రతినిధులు, పరిశీలకుల ఆధ్వర్యంలో ఎంపిక చేశారు.

వసతిగృహ నిర్మాణానికి స్థల పరిశీలన

కళ్యాణదుర్గం గ్రామీణం: మండలంలోని పాలవాయి గ్రామంలో బాలికల వసతి గృహం నిర్మాణానికి గురువారం తహసీల్దారు భాస్కర్ స్థలాన్ని పరిశీలించారు. జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థలం అనువుగా ఉందా లేదా అని ఆరా తీశారు. హెచ్ఎం వెంకటేశులు, కమిటీ ఛైర్మన్ హనుమంతరాయుడు పాల్గొన్నారు.

రోడ్డు సమస్యకు పరిష్కారం

శెట్టూరు, న్యూస్‌టుడే: మండలంలోని కరిడిపల్లిలో రహదారి సమస్యను తహీల్దారు ఈశ్వరమ్మ గురువారం గ్రామానికి వెళ్లి రైతులు, గ్రామస్థుల సమక్షంలో పరిష్కరించినట్లు స్థానికులు తెలిపారు. సర్వేనంబరు 103లో పొలాలకు వెళ్లడానికి 8మంది రైతులు పంటలు సాగు సమయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని నేటితో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు.

రాయితీ పశువుల దాణా పంపిణీ

కణేకల్లు, న్యూస్‌టుడే: రాయితీ పశువుల దాణాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని యర్రగుంట పశువైద్యురాలు మృదుల పేర్కొన్నారు. గురువారం గ్రామ పశువైద్యశాలలో రైతులకు 50శాతం రాయితీతో సరఫరా అయిన 150 బస్తాలను పంపిణీ చేశారు. బస్తా ధర రూ.1,110లు కాగా, రాయితీతో రూ.555లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రెండు పశువులు గల రైతుకు ఒక బస్తా, నాల్గు పశువులుంటే గరిష్ఠంగా రెండు బస్తాలు పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

దంపతులపై దాడి

ఉరవకొండ: మండలంలోని మైలారంపల్లిలో శంకరయ్య ఆయన భార్య లక్ష్మిపై అదే గ్రామానికి చెందిన లింగమయ్య అతని కుటుంబ సభ్యులు గురువారం దాడి చేసినట్లు సీఐ మహానంది తెలిపారు. చేపల పెంపకం విషయంలో వీరి మధ్య కొన్నాళ్ల క్రితం గొడవ జరిగిందన్నారు. ఇదే విషయమై మళ్లీ గొడవ పడ్డారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఈవో తదితరులు

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: కూడేరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను ఎంఈవో మహమ్మద్‌గౌస్, హెచ్ఎం శ్రీదేవి ప్రారంభించారు. ఆయా పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. మొదటి స్థానంలో కరుట్లపల్లి, రెండో స్థానంలో కేజీబీవీ, మూడో స్థానంలో జల్లిపల్లి పాఠశాలల విద్యార్థుల ప్రదర్శనలు నిలిచాయి. వీరు ఈ నెల 20న జిల్లాస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని అధికారులు తెలిపారు.

ఇరువర్గాల ఘర్షణ

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రాయంపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి రథోత్సవం అనంతరం దేవాలయం డబ్బులు వేలం నిర్వహించే సందర్భంగా బుధవారం రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఘర్షణలో రాజు అనే యువకుని తలకు తీవ్రగాయాలయ్యాయి. ఏటా గ్రామ ప్రజలందరూ కలిసి రథోత్సవం అనంతరం ఆదాయ, వ్యయాలు లెక్కించి మిగిలిన సొమ్మును గ్రామ ప్రజలకు వడ్డీలకు అప్పుగా ఇస్తారు. ఈ విషయంలో రెండు వర్గాలు ఘర్షణ పడగా, రాయదుర్గం అర్బన్ సీఐ జయనాయక్ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. ఘర్షణ నేపథ్యంలో ఒక వర్గానికి చెందిన మద్దానప్ప, రాజు, శ్రీరాములు, భరత్, దొడ్డయ్య, సూరిస్వామి మరో వర్గానికి చెందిన చిత్తయ్య, గోపాల్, శివకుమార్, రామకృష్ణ, రామాంజినేయులు పైన రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామని సీఐ తెలిపారు.

మీ అంతు చూస్తామంటూ పోలీసులపై రుబాబు

అనంతపురం, న్యూస్‌టుడే: మీ అంతు చూస్తామంటూ పోలీసులపై ఓ ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన నాయకులు రుబాబు ప్రదర్శించిన ఘటన గురువారం రాత్రి ఉరవకొండలో చోటు చేసుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు.. భూతగాదా విషయంలో విడపనకల్లు పోలీస్ స్టేషన్‌లో ఇటీవల ఓ కేసు నమోదైంది. కేసు ఎలా నమోదు చేశారంటూ అధికార కూటమిలోని ఓ పార్టీకి చెందిన నాయకులు ఉరవకొండ అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ మహానందిని గట్టిగా ప్రశ్నించారు. తగిన ఆధారాలతో బాధితుడు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామని ఆయన బదులిచ్చారు. అంతటితో ఊగిపోయిన వారు ఫిర్యాదికే వత్తాసు పలుకుతారా.. మీ అంతు చూస్తామంటూ సీఐతో పాటు పోలీసు సిబ్బందిపై బెదిరింపులకు దిగారు. సర్ది చెప్పే ప్రయత్నం చేసినా వినకుండ పోలీసులను అసభ్య పదజాలంతో దూషించారు. అడ్డుకోబోయిన పోలీసులపై తమ ప్రతాపాన్ని చూపారు. ఈ ఘటనతో కాసేపు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో అలజడి నెలకొంది. విధుల్లో ఉన్న సెంట్రీ కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు నలుగురిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసినట్లు తెలిసింది. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్న నాయకులు

కుట్టు శిక్షణతో స్వయం ఉపాధి

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: కుట్టు శిక్షణతో మహిళల ఉపాధికి అవకాశం కలుగనుందని పలువురు పేర్కొన్నారు. కూడేరు మండలం అరవకూరులో గురువారం మంత్రి పయ్యావుల కేశవ్ సూచనలతో ఇన్ఫునెన్స్ చారిటబుల్ ఫౌండేషన్ 50శాతం రాయితీతో 80 మంది మహిళలకు కుట్టు మిషన్లను అందించింది. వాటిని స్థానిక తెదేపా నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మహిళలకు శిక్షణ ఇచ్చి, వారు ఉపాధి పొందేలా చూస్తామని ఆ సంస్థ ఛైర్మన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ప్రసాద్, నరేశ్, సంస్థ డైరెక్టర్ వన్నూరుస్వామి, మండల సమన్వయకర్తలు మర్రిస్వామి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల వినియోగం మేలు

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: మిరప పంటలో రైతులు సేంద్రియ ఎరువులను వినియోగించడం ద్వారా ప్రయోజనాలను ఉంటాయని జిల్లా ఉద్యాన అధికారిణి ఉమాదేవి, ఏడీ దేవానంద్, డివిజన్ అధికారిణి యామిని పేర్కొన్నారు. కూడేరు మండలం ముద్దలాపురంలో గురువారం వీటి వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. వీటి వల్ల నేలసారం పెరిగి, అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు.

మిరప పంటలో ఎరువుల వినియోగం గురించి రైతులకు వివరిస్తున్న అధికారులు

స్వగ్రామంలో ముగిసిన సినీ దర్శకుడి అంత్యక్రియలు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం ఇంద్రావతి గ్రామానికి చెందిన సినీ దర్శకుడు కిరణ్‌కుమార్(50) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. గురువారం మృతదేహాన్ని సొంత గ్రామానికి తీసుకువచ్చారు. ఆయన కొన్నేళ్లుగా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. కిరణ్‌కుమార్ మృతదేహానికి అర్జున్‌రెడ్డి సినిమా దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా, యాంకర్ శశికుమార్, సినీ హీరో సందీప్, స్థానిక ఉపాధ్యాయులు సురేశ్‌బాబు, రవీంద్రనాథ్ తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

సమగ్ర కుటుంబ సర్వేపై సమావేశం

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాధాకృష్ణ, ఈఓఆర్డీ సత్యబాబు, ఏఓ భాస్కర్ బాబు ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వేపై గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సర్వే జనవరి 15 లోగా పూర్తి చేయాలని ఎంపీడీఓ రాధాకృష్ణ సిబ్బందికి తెలియజేశారు.

'రాష్ట్రాలపై భారం మోపేందుకే జీ రామ్ జీ'

ఉరవకొండ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉపాధి భారాన్ని రాష్ట్రాలపై మోపడానికే జీరామ్‌జీని తీసుకువచ్చిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి ఆరోపించారు. గురువారం ఉరవకొండలో గాంధీ విగ్రహం వద్ద ఆ పథకానికి సంబంధించిన ప్రతులను దహనం చేసి, నిరసన వ్యక్తం చేశారు. మహాత్మగాంధీ పేరుతో ఉన్న పథకాన్ని రద్దు చేయడం దారుణం అన్నారు. పని దినాలను 120 రోజులకు పెంచడం ఓ భ్రమేనన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు సురేశ్, వెంకటేశ్, సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

జీరామ్‌జీ జీవో ప్రతులను దహనం చేస్తున్న వ్యవసాయ కార్మిక, కౌలు రైతు సంఘం నాయకులు

ఖోఖోలో శాంతేష్ సత్తా..

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: మారుమూల గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించిన శాంతేష్ ఖోఖో క్రీడలో రాణిస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. గుమ్మగట్ట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన శాంతేష్ పాఠశాల స్థాయి నుంచే ఖోఖో ఆటపై మక్కువ ఉన్నప్పటికి అక్కడి పరిస్థితులు అనుకూలించలేదు. ఇంటర్మీడియట్ చదువు కోసం కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరిన తరువాత ఖోఖో ఆటపై దష్టి సారించాడు. శాంతేష్‌కు ఉన్న ఆసక్తిని గుర్తించి అప్పటి పీడీలు ఖోఖో ఆటలో తర్ఫీదు ఇచ్చారు. దీంతో 2021లో జాతీయ స్థాయికి ఎంపికై తొలిసారి ఆంధ్రప్రదేశ్ జట్టులో ఖోఖో ఆటలో తన క్రీడా ప్రతిభా సామర్థ్యాన్ని చాటాడు.

జాతీయ స్థాయిలో తృతీయ స్థానం

గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న శాంతేష్ ఈ ఏడాది మార్చి నెలలో ఒడిశా రాష్ట్రంలోని పూరీలో జరిగిన 57వ సీనియర్ జాతీయస్థాయి పురుషుల విభాగంలో రాష్ట్ర జట్టు తరుపున పాల్గొని ప్రతిభ కనబరిచాడు. అక్టోబర్‌లో కర్ణాటక రాష్ట్రంలోని దావనగిరిలో జరిగిన 31వ సీనియర్ సౌత్ జోన్ నేషనల్ టోర్నమెంట్‌లో రాష్ట్ర జట్టులో ప్రాతినిధ్యం వహించాడు. ఈ టోర్నమెంట్‌లో రాష్ట్ర జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. జట్టును విజయతీరాలకు తీసుకెళ్లడంలో శాంతేష్ ప్రధాన భూమిక పోషించాడు.

అందరి ప్రోత్సాహంతోనే..

ఖోఖో క్రీడలో చక్కగా రాణిస్తున్నానంటే, మా అమ్మ వెన్నంటి ఉండి ప్రోత్సహించమే కారణం. దీనికి తోడు జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు భీమ్‌రెడ్డి, కార్యదర్శి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు పుల్లారెడ్డి, కార్యదర్శి సీతారాంరెడ్డిలు నన్ను ముందుకు నడిపించారు. ఆటపై మరిన్ని మెలకువలు నేర్చుకుని భవిష్యత్తులో దేశజట్టు తరపున ఆడాలన్నదే నా ధ్యేయం.

ట్రోఫీతో శాంతేష్

(c) eenadu

గుంతకల్లు

• గుంతకల్లు • శింగనమల • తాడిపత్రి

గొడవలు సృష్టిస్తే కేసులు తప్పవు

చిన్నవడుగూరులో గడ్డివాము వద్ద సోదాలు చేస్తున్న పోలీసులు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఫ్యాక్షన్ గ్రామమైన చిన్నవడుగూరులో గురువారం అనుమానితులు, రౌడీషీటర్ల ఇళ్లు, గడ్డివాముల్లో సోదాలు చేపట్టారు. ఈసందర్భంగా గ్రామంలోని అన్ని కాలనీల్లో ఆయన సిబ్బందితో పర్యటించి ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గొడవలకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, కొత్తవ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

నెట్టికంటయ్య కోవెలకు వెలుగులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ప్రాంగణంలో విద్యుత్తు వెలుగులు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులు రాత్రి వేళలో ఇబ్బందులు లేకుండా వారి సౌకర్యార్థం కోసం ఈవో ఆలయం చుట్టూ లైటింగ్స్, ప్రధాన రాజుగోపురం ఎదురుగా సెంట్రల్ లైటింగ్స్‌ను ఏర్పాటు చేయడం విశేషం.

ఆలయ ప్రాంగణంలో విద్యుత్తు దీపాలు

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య : బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీలో హైస్కూల్ కొట్టాల, పోతలయ్యవీధిలో రెండు రోజులుగా తాగునీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.
- బాషా, బుక్కరాయసముద్రం

సమాధానం: పంచాయతీ సిబ్బందితో మాట్లాడి రెండు కాలనీలకు తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటాం. **-సదాశివ, డిప్యూటీ ఎంపీడీవో**
-న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం

సమస్య: గుంతకల్లులో పాత బస్టాండు ఏరియాలో మున్సిపల్ మూత్రశాలల వద్ద చెత్త పేరుకుపోయి అపరిశుభ్రంగా ఉంది. **- బాషా**
సమాధానం: చెత్తను తొలగిస్తాం. **- గంగాధర్, శానిటేషన్ కార్యదర్శి, 19వ సచివాలయం**
-న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

పోర్టర్‌లైన్ కాలనీ.. సమస్యలే అన్నీ!

కాలనీలో చెత్తాచెదారంతో కూడిన ఇరుకు వీధి

గుంతకల్లు, న్యూస్‌టుడే: గుంతకల్లు పట్టణంలోని పాత కాలనీల్లో ఒకటైన పోర్టర్‌లైన్‌లో వివిధ సమస్యలతో ప్రజలు సతమతమౌతున్నారు. నాలుగు దశాబ్దాల కిందట నిర్మించిన సిమెంటు రోడ్లు ధ్వంసమైయ్యాయి. మున్సిపల్ అధికారులు మరమ్మతులు చేయలేదు. కొత్తవి నిర్మించలేదు. గతంలో ఇక్కడ ప్లాన్ ప్రకారం ఇళ్ల నిర్మాణం జరగకపోవడంతో ఇరుకైన వీధులతో ఇబ్బంది పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కాలనీని నిర్లక్ష్యం చేస్తున్నారన్న విమర్శలున్నాయి.

పురపాలిక	: గుంతకల్లు
కాలనీ	: పోర్టర్‌లైన్
నివాస గృహాలు	: 2 వేలు
జనాభా	: 10 వేలు

ఇదీ పరిస్థితి

● ఇక్కడ ఎక్కువ నిరుపేదలు నివసిస్తున్నారు. సిమెంటు రోడ్లు శిథిలమై, మురుగు కాలువలు దెబ్బతిన్నాయి. కొన్ని రోడ్లు చాలా ఇరుకుగా ఉండడంతో కాలనీ ప్రజలు వాహనాలను నడపడానికి అవస్థ పడుతున్నారు. ఓ ఇంటి గోడ కూలిపోయి రాళ్లు రోడ్డుమీదపడ్డాయి. వాటిని తొలగించక పోతుండడంతో కాలనీ ప్రజలు రాకపోకలకి నానా ఇబ్బంది పడుతున్నారు.

● ఆదిఆంధ్రా మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను అధికారులు గత ఏడాది మూసేశారు. కాలనీలోని పిల్లలు దూరంలో ఉన్న పాఠశాలలకు వెళ్లాల్సి వస్తోంది. కొన్నిచోట్ల మురుగు కాలువలపై ఉన్న కల్వర్టులు దెబ్బతిన్నాయి. మహిళల కోసం నిర్మించిన మరుగుదొడ్లను అధికారులు సచివాలయంగా మార్చేశారు. మహిళలకు సామూహిక మరుగుదొడ్లను నిర్మించలేదు. ఇక్కడ చిన్ననీటి పథకాలు లేవు. కుళాయిల నుంచి వచ్చే నీరు చాలక ప్రజలు అవస్థ పడుతున్నారు. ప్రధాన రహదారి కూడా కొన్నిచోట్ల పాడైపోయింది. సమస్యలను పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరతున్నారు.

సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తాం

పోర్టర్‌లైన్‌లో సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం. రోడ్డుమీద పడ్డ ఇళ్ల రాళ్లను తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. రోడ్లు, మురుగు కాలువలు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. నిధులు మంజూరైన వెంటనే పనులను చేపడతాం. సమస్యల విషయాన్ని కౌన్సిల్ దృష్టికి తీసుకెళతాం. **- హరికృష్ణ, మున్సిపల్ ఏఈ**

నగదు లావాదేవీలకు అగచాట్లు

యాడికి, న్యూస్‌టుడే: యాడికిలో కెనరా బ్యాంకు ఏటీఎం మూతపడి ఏడాదికి పైగా అయింది. దీని గురించి బ్యాంకు ఉద్యోగులు పట్టించుకోవట్లేదని ఖాతాదారులు వాపోతున్నారు. యాడికి కెనరా బ్యాంకు శాఖలో దాదాపు 30 వేలకు పైగా ఖాతాదారులు ఉన్నారు. నగదు విత్‌డ్రా, జమ చేయాలన్నా బ్యాంకులో గంటల కొద్ది నిరీక్షించాల్సి వస్తోంది. అందులోనూ కొత్త ఏటీఎం కార్డులు పొందితే పిన్ నంబరును జనరేట్ చేసుకోవడానికి ఏటీఎం కేంద్రం తప్పనిసరి. స్థానికంగా కేంద్రం లేని కారణంగా తాడిపత్రి లేదా గుత్తికి అదనపు ఖర్చుతో వెళ్లాల్సివస్తోందని పలువురు వాపోతున్నారు. బ్యాంకు అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

ఆక్రమణలపై నిరసన

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలోని అంబేడ్కర్ కాలనీలోని ఆక్రమణలపై గురువారం ప్రజలు నిరసన తెలిపారు. కాలనీలో కొందరు రోడ్లు, మురుగు కాలువలపై అక్రమ నిర్మాణాలను చేపతున్నట్లు ఆరోపిస్తూ కాలనీ వాసులు పురపాలిక కార్యాలయానికి చేరుకుని ఆందోళన చేపట్టారు. కాలనీలో ఆక్రమణలను తొలగించాలని వారు డిమాండు చేశారు. రోడ్లు, డ్రెయిన్లు ఆక్రమిస్తూ బంకులు ఏర్పాటు చేసి బాడుగలకు ఇస్తున్నారన్నారు. మురుగుకాలవల్లో చెత్తచెదారం పేరుకుపోతున్నా పారిశుద్ధ్య సిబ్బంది శుభ్రం చేయడంలేదని కమిషనర్ జబ్బార్‌మియాకు ఫిర్యాదు చేశారు.

ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. మండలంలోని పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు వ్యర్థాలతో పలు ఆకృతులను తయారు చేశారు. ప్రదర్శనను తిలకించేందుకు పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు తరలి వచ్చారు. ప్రదర్శన వారిని ఆలోచింపచేసింది. ఈకార్యక్రమాన్ని హెచ్.ఎం.లు సుంకన్న, నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టారు.

21న మెగా రక్తదానం

శింగనమల, న్యూస్‌టుడే : శింగనమలలోని రామస్వామి ఆలయ పరిసరాల్లో గురువారం వైకాపా కార్యకర్తల సమావేశం జరిగింది. నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రి సాకె శైలజానాథ్ గారు మాట్లడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 21న నార్పల మండల కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. నాయకులు ,కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని కోరారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

పామిడి, న్యూస్‌టుడే: ఈ నెల 21న పట్టణంలోని భావసార క్షత్రియ కల్యాణ మండపంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పట్టణ లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ [illegible] తిరుపతి నాయుడు పేర్కొన్నారు. బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి నేత్ర నిపుణుల ఆధ్వర్యంలో పరీక్షలు చేసి అవసరమైతే ఉచిత కంటి శస్త్ర చికిత్సలను చేయిస్తామన్నారు. వీరిని ప్రత్యేక బస్సులో బెంగళూరు కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి శస్త్ర చికిత్స అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తామన్నారు.

'చందాలు అడగడం సరికాదు'

యల్లనూరు(తాడిపత్రి), న్యూస్‌టుడే: యల్లనూర మండలంలోని ప్రసిద్ధిగాంచిన కొడవండ్లపల్లి పెద్దమ్మ ఆలయ పునఃనిర్మాణం కోసం పెద్దారెడ్డి ప్రజలతో చందాలు అడగడం సిగ్గుచేటమని మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన నివాసంలో సామాజిక మాధ్యమాల్లో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని అమ్మవారి ఆలయ ఆదాయాన్ని దోచుకున్నాడని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ఆలయ నిర్మాణం కోసం గ్రామాల్లోకి వెళ్లి ప్రజలను చందాలు అడగడం సరికాదన్నారు. మీ తండ్రి, అన్న పరువు పోగొట్టొద్దు అని హితవు పలికారు. ఆలయ నిర్మాణానికి రూ.40 లక్షలు అవసరమని చెప్తున్నావే.. అందుకు తాను రూ.20లక్షలు ఇస్తానని, పెద్దారెడ్డి కూడా మిగిలిన డబ్బులు ఇవ్వాలని ఆయన తెలిపారు. ఇందులో యల్లనూరు మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి

చోరీల కట్టడికి చర్యలు తీసుకుంటాం : ఏఎస్పీ

యాడికి, న్యూస్‌టుడే : యాడికి మండలంలో ఇటీవల చోటు చేసుకున్న పలు చోరీల ఘటనా ప్రాంతాలను తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి గురువారం పరిశీలించారు. చందన, దైవాలమడుగు, రాయలచెరువులో వివిధ తోటల్లో మోటారు నుంచి స్తంభానికి ఉన్న విద్యుత్తు తీగలను గత ఏడాది నుంచి గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్తున్నారు. ఆదానీ సిమెంటు పరిశ్రమలోని కాలనీలో ఉద్యోగుల ఉంటున్న మూడిళ్లలోకి చొరబడి వెండి, నగదు ఎత్తుకెళ్లారు. ఈ ఘటనా స్థలాలను ఏఎస్పీ పరిశీలించారు. చోరీలపై పలువురు ఉద్యోగులను ఆరా తీశారు. ఇకపై చోరీల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలతో పాటు, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రాత్రి పూట గస్తీ తిరగాలని సీఐ కె.శ్రీనివాసులును ఆదేశించారు. చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

పరిశ్రమలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని మండల విద్యాధికారులు గురుప్రసాద్, రాముడు సూచించారు. మండలంలోని గుత్తిఅనంతపురం సమీపంలో ఉన్న మాసినేని సీబీఎస్ఈ పాఠశాలలో ఫిట్‌ఇండియా ప్రోగ్రాంలో భాగంగా రెండు రోజులపాటు జరిగిన క్రీడాపోటీల్లో గురువారం వారు పాల్గొని విద్యార్థులకు సూచనలు అందించారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ మాసినేని అమరేంద్ర తెలిపారు. అనంతరం కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పరుగుపందెం పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాల యాజమాన్యం మాసినేని స్వాతి, ప్రధానోపాధ్యాయులు కల్యాణం శంకర్, పవన్, చంద్రశేఖరరెడ్డి, పీఈటీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో విద్యార్థులు

సీసీఎల్ జీవో విడుదలపై హర్షం

యాడికి, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయునులకు సీసీఎల్ జీవో విడుదల చేయడంపై ఉపాధ్యాయునులు ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కలిసి ఉపాధ్యాయునులకు సంబంధించి చైల్డ్ కేర్ లీవ్స్ (సీసీఎల్) ప్రత్యేక జీవో ఇచ్చారు. ఈ జీవోతో ఉపాధ్యాయునులు పదవీ విరమణ పొందేలోగా వాడుకునే వెసులుబాటు కలిగిందని యాడికి నంబర్-4 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయినులు శైలజ కుమారి, వరలక్ష్మి, పద్మావతి, నాగలక్ష్మి తెలిపారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలుపుతూ.. జీవో ప్రతులను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు రవీంద్ర, చంద్రశేఖర్, రంగస్వామిరెడ్డి పాల్గొన్నారు.

జీవో ప్రతులతో ఉపాధ్యాయులు

బాల్యవివాహాలతో అనర్థాలు

తాడిపత్రి, న్యూస్‌టుడే : తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్య వివాహాలు చేయడంతో అనే సమస్యలతో ఇబ్బంది పడాల్సి వస్తుందని తాడిపత్రి కోర్టు న్యాయమూర్తి అనిల్‌కుమార్ నాయక్ తెలిపారు. గురువారం స్థానిక పుట్లూరు రోడ్డులో ఉన్న కస్తూర్బా జనరల్ పాఠశాలలో బాలికల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకోవడంతో చిన్నవయసులో ఎలాంటి అవగాహన లేకపోవడంతో గొడవలు, ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. బాలికలను బాగా చదివించాలని, అంతేకాకుండా విద్యార్థులను కూడా తమ తల్లిదండ్రులకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఓ మునెమ్మ, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి అనిల్‌కుమార్ నాయక్

'అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోంది'

గార్లదిన్నె, గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కల్లూరు నుంచి ముంటిమడుగు కొత్తపల్లి గ్రామానికి వెళ్లే తారురోడ్డు నిర్మాణ పనులను గురువారం ఆయన సందర్శించి పరిశీలించారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల పరిశుభ్రతే లక్ష్యం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని పంచాయతీలకు త్రిచక్ర సైకిళ్లు పంపిణీ చేస్తున్నామని ఎంపీడీవో సాల్మన్‌రాజు తెలిపారు. గురువారం ఆయన ఎంపీపీ సునీతతో కలిసి పంచాయతీ అధికారులకు సైకిళ్లు ఇచ్చారు. డిప్యూటీ ఎంపీడీవో సదాశివ, సుకన్య, పీఆర్ ఇంజినీరు మద్దిలేటి, కార్యదర్శులు రామాంజనేయులు, మురళీ, కేశు, శారద, చిన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పాటవ పోటీలు

తాడిపత్రి: తాడిపత్రిలోని పుట్లూరు రోడ్డులో ఉన్న కస్తూర్బా జనరల్ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా విద్యార్థులకు ప్రస్తుత అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో మొదటి, రెండు, మూడో బహుమతులు సాధించిన వెంకటబిందు, రాధిక, పరిమళకు పాఠశాల ప్రిన్సిపల్ మునెమ్మ, పలువురు ఉపాధ్యాయినులు బహుమతులు అందజేశారు.

గుంతకల్లు, న్యూస్‌టుడే : విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొంటే పోటీ పరీక్షలను సులభంగా ఎదుర్కోగలరని పాతగుంతకల్లులోని విజ్ఞాన్‌జ్యోతి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమతి అన్నారు. పాఠశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో సమకాలీన అంశాలపై క్విజ్ పోటీలు జరిగాయి. పోటీల్లో విద్యార్థులు చందన, హారిక, అర్జున్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందుకున్నారు. ప్రధానోపాధ్యాయిని విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

పామిడి, న్యూస్‌టుడే : పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో గురువారం స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశాలతో ఆరో అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ [illegible] ఆధ్వర్యంలో 100 రోజుల బాల్య వివాహాల నివారణ కార్యక్రమంపై అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డీఎల్ఎస్ఏ సెక్రటరీ రాజశేఖర్, గుత్తి సీనియర్ సివిల్ జడ్జి కాశీవిశ్వనాథ ఆచారి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కేజీబీవీ ప్రత్యేక అధికారిణి సౌభాగ్యలక్ష్మీ, ప్యానల్ అడ్వకేట్ గంగాధర్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కాశీవిశ్వనాథ ఆచారి

రంగరాయల చెరువును బాగు చేస్తాం : పీడీ

శింగనమల, న్యూస్‌టుడే : శింగనమలలోని రంగరాయల చెరువుకు 'మన చెరువు' అభివృద్ధి పథకం కింద రూ.50 లక్షలతో ప్రతిపాదనలు పంపామని డ్వామా పీడీ సలీమ్ బాషా తెలిపారు. ఈ పథకం కింద చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్, కొబ్బరి తోట, చిన్న పిల్లల పార్కు, నక్షత్రవనం తదితర వాటితో చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి ఎంపీడీవో భాస్కర్, ఏపీఓ భాగ్యలక్ష్మి ఈసీ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు కట్ట పరిశీలనలో పీడీ సలీమ్ బాషా తదితరులు

పోరాటాల ఫలితమే పురస్కారం

గుంతకల్లు, న్యూస్‌టుడే : దళితుల సమస్యల పరిష్కారానికి కొన్నేళ్ల నుంచి పోరాటాలు చేస్తున్న కసాపురానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్వామిదాస్ జాతీయ స్థాయి పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందని గుంతకల్లు దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు ఆనంద్ అన్నారు. స్వామిదాస్ మూడు రోజుల కిందట డాక్టర్ అంబేద్కర్ ఫెలోషిప్ పురస్కారాన్ని దిల్లీలో దళిత సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ సుమనాక్షర్ చేతుల మీదుగా అందుకున్నారు. పురస్కారాన్ని అందుకున్నందుకు ఆయన్ను గురువారం దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మానించారు. ఐక్యవేదిక నాయకులు అరుణ్, ఆనంద్‌రాజు, మహేశ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్వామిదాస్‌ను సత్కరిస్తున్న దళిత ఐక్యవేదిక నాయకులు

మురుగు సమస్య పరిష్కరించరూ!

తాడిపత్రిలోని సుంకులమ్మపాలెంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో రహదారిపై మురుగు పరుగులు పెడుతోంది. మ్యాన్‌హోళ్ల నుంచి వచ్చే మురుగుతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇళ్ల ముంగిట మురుగు ప్రవహిస్తుండడంతో కాలనీవాసులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. దోమలు ప్రబలడంతో పాటు దుర్వాసన వెదజల్లి అనారోగ్యం బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం**

అక్కరకురాని చేతి పంపు

గుంతకల్లు, న్యూస్‌టుడే : పట్టణ వాసుల సౌకర్యార్థ ప్రజాధనంతో ఏర్పాటుచేసిన చేతిపంపు నిరుపయోగంగా మారింది. మరమ్మతులు గురి కావడంతో ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం గేదెలను కట్టేయడానికి వినియోగిస్తున్నారు. మరమ్మతులు చేయిస్తే కాలనీవాసులకు ఉపయోగపడుతుందని స్థానికులు అంటున్నారు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. **-న్యూస్‌టుడే, గుంతకల్లు**

రక్షణ గోడను విస్మరించారు!

మండల పరిధిలోని రాఘవేంద్రకాలనీ శివారులో తడకలేరు వాగు అత్యంత ప్రమాదకరంగా మారింది. రాఘవేంద్ర కాలనీ నుంచి అనంతపురానికి వెళ్లే మార్గంలో ఉన్న తడకలేరు వాగుపై నూతన వంతెన నిర్మించారు. వంతెన దిగే సమయంలో దాదాపుగా 150 అడుగుల మేర రక్షణ గోడ నిర్మించకుండా వదిలేశారు. రాత్రి సమయంలో వాహన చోదకులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వాహనాలు వంతెనపై నుంచి పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. అధికారులు స్పందించి వంతెనకు రక్షణగోడ నిర్మించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం**

ట్రాక్టర్ బోల్తా.. నలుగురికి గాయాలు

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తి శివారులోని ఓ ప్రైవేట్ పాఠశాల వద్ద పాత హైవేలో గురువారం ట్రాక్టర్ బోల్తాపడటంతో నలుగురు గాయపడ్డారు. తురకపల్లికి చెందిన ట్రాక్టర్ గుత్తి వైపు వస్తుండగా చక్రం ఊడిపోవడంతో ట్రాక్టర్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈఘటనలో ట్రాక్టర్‌లో ఉన్న హమాలీలు నాగరాజు, ఓబులేసుతోపాటు మరో ఇద్దరు గాయపడ్డారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

శింగనమల, న్యూస్‌టుడే : మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జనవరి రెండో వారం నుంచి కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని వ్యవసాయశాఖ అధికారి అన్వేష్ కుమార్ తెలిపారు. క్వింటా కంది రూ.8 వేలతో కొనుగోలు చేస్తారన్నారు. గత ఖరీఫ్ 2025లో కంది పంట సాగు చేసి ఈ-పంట నమోదు చేసుకున్న రైతులందరూ గ్రామ రైతు సేవా కేంద్రంలో వ్యవసాయశాఖ సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ప్రస్తుత రబీలో 2025-26లో సాగు చేసిన పంటలకు ఈ-పంట నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

కార్మికులకు చేయూత

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు మున్సిపాలిటీలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపర్చడానికి అవసరమైన చర్యలు తీసకుంటున్నామని మున్సిపల్ అధ్యక్షురాలు భవానీ, తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి అన్నారు. గుంతకల్లు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పారిశ్రామిక వేత్త జగదీశ్ గుప్తా గురువారం మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఉచితంగా వర్షం నుంచి ఇబ్బంది పడకుండా ఉండడానికి కోట్‌లను పంపిణీ చేశారు. అభయా విద్యానిధి వ్యవస్థాపక అధ్యక్షురాలు వసుంధర, సహాయ కమిషనర్ లక్ష్మి కౌన్సిలర్ కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

తూకాల్లో తకరారు!

పంట విక్రయాల్లో మోసపోతున్న రైతులు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: ఏటా పంటలను పండించిన సంబరం రైతులకు ఉన్నాలేకున్నా వాటిని విక్రయించేందుకు పడే కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఈసారి పత్తిపంటను అధికంగా సాగు చేయగా ప్రస్తుతం పంట చేతికొచ్చేదశలో ఉంది. దళారులు గ్రామాల్లో మాటువేసి రైతులకు మాయమాటలు చెప్పి తక్కువ తూకాలతో రైతులను మోసం చేస్తున్నారు.

● పత్తి పంటనే కాకుండా వరి, కొర్ర, జొన్న, మొక్కజొన్న, ఆముదం, కంది, మిరప, పంటలను అమ్ముకునేందుకు తూకాలు సరిగలేక రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది.

పెద్దవడుగూరులో ఖాళీ ఆటోను వేబిడ్జి వద్ద తూకం వేయిస్తున్న రైతులు

ఏటా మండలం నుంచి లక్షల క్వింటాళ్ల మేరకు పత్తి పంట దిగుబడులు వస్తున్నా వాటిని విక్రయించేందుకు ఇక్కడ సరైన కొనుగోలు కేంద్రాలు లేక బళ్లారి, ఆదోని, తాడిపత్రి ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయించేవారు. ఐదేళ్లుగా సరిగా పంట దిగుబడులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో మరోవైపు తక్కువ తూకాలు వేస్తూ దళారులు రైతులను మరింత మోసం చేస్తున్నారని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు.

ఇదీ దళారుల లెక్క!

పత్తిలో క్వింటాకు రెండు కిలోల చొప్పున, కొర్రలకు క్వింటాకు నాలుగు కిలోల నాలుగు వందల గ్రాముల చొప్పున తరుగు తీసుకోవడం వల్ల చాలామంది రైతులు నష్టపోవాల్సి వస్తోంది. వీటిని నిలువరించాల్సిన అధికారులు ఇటువైపు రాకపోవడంతో మధ్యదళారులు ఆడిందే ఆటగా సాగుతోంది.

రవాణాభారంతో స్థానికంగానే విక్రయాలు

ప్రస్తుతం ప్రభుత్వం గుత్తి, తాడిపత్రి ప్రాంతాల్లో పత్తి పంటకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా పంటను తీసుకెళ్లడానికి రవాణాఛార్జీల భారం అధికం కావడంతో కొందరు రైతులు స్థానికంగా విక్రయిస్తూ నష్టపోవాల్సి వస్తోంది. కేంద్రాల్లో మొదటి రకం పత్తికి రూ. 8,100 నిర్ణయించగా, నాణ్యతలేని పత్తిని కొనుగోలు చేయరనే ఉద్దేశంతో వచ్చిన కాడికి వచ్చింది అంటూ నష్టాలకే విక్రయిస్తూ మరింత నష్టపోతున్నారు. మధ్య దళారుల ధర క్వింటా రూ6,400 వరకు ఉంటుండగా ప్రభుత్వం పెట్టిన ధరలకు చాలా వ్యత్యాసం ఉంది.

కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోండి

ప్రస్తుతం ప్రభుత్వం పత్తిపంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. అక్కడికే రైతులు తీసుకెళ్లి పేర్లు నమోదు చేసుకోవాలి. దీంతో రైతులకు కొంతవరకైనా మోసాలు తగ్గిపోవచ్చు. దళారులకు దిగుబడిని అమ్మి మోసపోకూడదు. **- మునికృష్ణ, మండల వ్యవసాయాధికారి, పెద్దవడుగూరు**

ఎమ్మెల్యే ఆదేశాలతో విచారణ

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : కనంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత ఏడాది స్మార్ట్ టీవీ దెబ్బతినింది. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు గురువారం జిల్లా ఉపవిద్యాశాఖాధికారి శ్రీనివాసులు, ఎంఈవో తారా చంద్రానాయక్, శింగనమల సీఐ కౌలుట్లయ్య అధికారులు పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఘటనపై విచారణ చేశారు. త్వరలోనే నిందితులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. స్మార్ట్ టీవీకి మరమ్మతులు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

దెబ్బతిన్న టీవీని పరిశీలిస్తున్న అధికారులు

(c) eenadu

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

మొదటిరోజు 34,310 మందికి పోలియో చుక్కలు లక్ష్యం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలో 34,310 మంది చిన్నారులకు మొదటి రోజే చుక్కల మందు వేసి లక్ష్యాన్ని చేరుకోవాలని డిప్యూటీ కమిషనర్, ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి డాక్టర్ పావని పేర్కొన్నారు. గురువారం నగరపాలక కౌన్సిల్ హాల్లో నగర ఆరోగ్య కేంద్రాల్లోని మెడికల్ అధికారులు, ఆరోగ్య కార్యదర్శులు, ఆశాలకు పల్స్‌పోలియోపై సమావేశం నిర్వహించారు. ఈనెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. నగరంలో 120 బూత్‌లు, 8 ట్రాన్సిట్ పాయింట్లు, 12 మంది సూపర్ వైజర్లను నియమించామన్నారు.

కదలడు.. వదలడు

తపోవనం : అనంతపురం గ్రామీణ పంచాయతీ కార్యదర్శిగా ఉన్న శ్రీధర్‌రావుకు పదోన్నతి పొంది రిలీవ్ అయినా పాత సీటు వదలకుండా అక్కడే విధులు నిర్వర్తించడంపైనా సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పంచాయతీ కార్యాలయంలోనే మకాం పెట్టి దందాలు చేస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదులు అందాయి. ఆయనకు గ్రామ, వార్డు సచివాలయాల మండల అధికారిగా పదోన్నతి లభించింది. అనంతపురం గ్రామీణ మండలానికి పోస్టింగ్ ఇచ్చారు. గ్రామీణ పంచాయతీ కార్యదర్శి పోస్టే ముద్దంటూ నిరంతరం అక్కడే మకాం వేయడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ విషయాన్ని డీపీఓ దృష్టికి వెళ్లగా విచారణ చేయిస్తామని హామీ ఇచ్చారు.

ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, డైరెక్టర్ లక్ష్మీదేవి, తదితరులు

పాపంపేటను ప్రత్యేక పంచాయతీ చేయండి

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : అనంతపురం గ్రామీణం ఎ.నారాయణపురం పంచాయతీ నుంచి పాపంపేట పంచాయతీగా వేరు చేశారు. గతంలోనే కొందరు అడ్డుకోవడంతో ఎన్నికలు జరగలేదు. ఈసారైనా ఎన్నికలు నిర్వహించి ప్రత్యేక పంచాయతీ చేయాలని పాపంపేట వాసులు కోరారు. గురువారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. సమస్యలను ఓపిగ్గా వింటూ ప్రజలను ఆరా తెలుసుకున్నారు.
● బీసీ కమ్యూనిటీ భవనానికి, మారెమ్మ అమ్మవారి దేవాలయానికి ప్రహరీలతోపాటు భజన మందిరాన్ని నిర్మించాలని ఆత్మకూరు మండలం పి.కొత్తపల్లి ప్రజలు కోరారు. సనపలో సీసీ రోడ్లు వేయాలని, ముదిగుబ్బ తండా వరకు ఉన్న చెరువులో దెబ్బతిన్న బీటీ రోడ్డును మరమ్మతులు చేయాలని తండాలో వాటర్ ట్యాంకు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు విన్నవించారు. పంపనూరులో సీసీ రోడ్డు, సచివాలయానికి ప్రహరీ, ఆంజనేయస్వామి భజన మందిరం నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని సమస్యల్ని పరిష్కరిస్తామన్నారు.

నగర బాగుకు కొత్త విధానాలు

అశోక్‌నగర్, న్యూస్‌టుడే: ప్రజలకు సంబంధించి తాగునీరు, వీధి లైట్లు, పారిశుద్ధ్యం అత్యంత ప్రామాణికం. రోజు వారీ అంశాలకు సంబంధించినవి కావడంతో ఆయా సమస్యలను వేగంగా పరిష్కరిస్తేనే ప్రజల్లో సానుకూలత ఉంటుంది. నగరంలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను వేగంగా పరిష్కరించడం కోసం నగరపాలకలో ఇటీవల సరికొత్త అంశాలకు శ్రీకారం చుట్టడంతో ఇకనైనా కొంతమెరుగు అయ్యే అవకాశం ఉంటుందనే భావన వ్యక్తం అవుతోంది.

డీజిల్ బిల్లులు తగ్గేనా?

నగరపాలక వాహనాలు

ఇంజినీరింగ్ విభాగంలో పాలనను వికేంద్రీకరణ చేశారు. గతంలో నగరపాలకకు సంబంధించిన వాహనాలు, వాటి మరమ్మతులు, డీజిల్ అంతా ఒక డీఈ చేతిలోనే ఉండేది. డీజిల్ కూడా గతంలో కంటే ఎక్కువగా వినియోగిస్తుండటంతో అవినీతి జరుగుతోందన్న విమర్శలు వచ్చాయి. ఒక్కరికే నిర్వహణ భారంగా ఉండేది. ఈనేపథ్యంలో తాజాగా పని విభజన చేశారు. డివిజన్ల వారీగా విభజించి ముగ్గురు డీఈలకు, ఆరు మంది ఏఈలకు వాహనాల మరమ్మతులు, డీజిల్ పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించారు.

వాకీటాకీల వినియోగం

నగరంలో ఏప్రదేశంలో ఏం జరిగినా వెంటనే తెలియజేయడానికి వాకీటాకీలు వినియోగించే వారు. వాటిని కొన్ని నెలలుగా పని చేయకుండా మూలన పడేయడంపై 'ఈనాడు'లో మూగబోయిన వాకీటాకీలు శీర్షికన కథనం ప్రచురించడంతో నగరపాలక కమిషనరు స్పందించి తక్షణమే వాకీటాకీలకు అవసరం అయిన బ్యాటరీలు, నంబర్ల బటన్‌లు ఇతరత్రా పరికరాలు కొనుగోలు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. 80 వాకీటాకీలను వినియోగం లోకి తీసుకొచ్చారు. వాటితో పారిశుద్ధ్యం, తాగునీరు ఇతరత్రా వాటిని మాట్లాడుకోవడానికి వినియోగిస్తున్నారు.

తాగునీటి సరఫరాకు రెగ్యులర్ ఫిట్టర్లు

నగరంలో తాగునీరు సరఫరా మరింత పకడ్బందీగా చేయాలనే ఉద్దేశంతో ఫిట్టర్లుగా ఉన్న పొరుగు సేవల ఉద్యోగుల స్థానంలో రెగ్యులర్ ఉద్యోగులను నియమించారు. నగరంలోని ట్యాంకుల వారీగా పర్యవేక్షించే విధులను అప్పగించారు. నీటి సరఫరాకు సంబంధించి నిల్వ ఉండే సామాగ్రిని ఇన్‌చార్జి నియమించారు.

సర్కిల్‌కు ఒకరు..

పారిశుద్ధ్యం మెరుగు పరచడానికి ఒక్కో సర్కిల్‌కు ఒకరు వైద్య ఆరోగ్య శాఖ నుంచి ఆరోగ్య సహాయకులను రెగ్యులర్ వారిని ఐదు మందిని నియమించారు. ఆయా సర్కిళ్లలో వారు శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో మేస్త్రీలుగా ఉన్న వారే శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా వ్యవహరించే వారు. మేస్త్రీలుగా ఆప్‌కాస్ట్‌లో ఉన్న వారు విధులు నిర్వహించే వారు. వారం నుంచి రెగ్యులర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రావడంతో పారిశుద్ధ్యంలో కొంత మార్పు వస్తోంది. ఆరంభ శూరత్వం కాకుండా నిరంతర ప్రక్రియ కావాల్సి ఉంది. ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారిగా డిప్యూటీ కమిషనరు డాక్టర్ పావనిని నియమించారు.

రాంనగర్ ప్రధాన రోడ్డులో చెత్త, మురుగు

మేమున్నాం.. మీకు తోడుగా

లక్ష్మీనగర్: 9849771687
అరవింద్‌నగర్: 8008573004
రాప్తాడు: 6304766286

సమస్య: అశోక్‌నగర్ వంతెన వద్ద చెత్త ఎక్కువగా ఆగి మురుగు వెళ్లక దుర్వాసన వస్తోంది. **- మహేష్**
సమాధానం: అడ్డంగా ఉన్న చెత్తను తొలగించే ఏర్పాట్లు చేస్తాం.

సమస్య: కోవూరునగర్ శివారులో చెత్త ట్రాక్టర్లు రావడం లేదు. రోడ్డు మీద పడేస్తున్నారు. **- శారద**
సమాధానం: వెంటనే చెత్త ట్రాక్టర్లు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటాం. రోజు చెత్త సేకరణ చేయిస్తాం.

(పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి డాక్టర్ పావని సమాధానాలు ఇచ్చారు.) – న్యూస్‌టుడే, అశోక్‌నగర్

సమస్య: హౌసింగ్ బోర్డు రాజీవ్ చిల్డ్రన్స్ పార్కు- ఎల్ఐజీ బస్టాపు రహదారిలో గుంత ఏర్పడి చాలా రోజులైంది. **- పార్వతి, గృహిణి**
సమాచారం : అతి త్వరలో సమస్య పరిష్కరిస్తాం. **- పావని, నగర పాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి**
– న్యూస్‌టుడే, శారదానగర్

ప్రతి ఒక్కరిని కుటుంబ డేటా సర్వేలో చేర్చాలి

అనంత నగరపాలక,న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరితో సమగ్ర కుటుంబ డేటా సేకరణ చేపడితే సర్వేకు సార్థకత ఒనగూరుతుందని మాస్టర్ శిక్షకులు రాఘవేంద్ర, వరప్రసాద్, అమర్నాథ్‌లు పేర్కొన్నారు. గురువారం నగరపాలక న్యూ కౌన్సిల్‌హాల్లో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై నగరంలోని అన్ని సచివాలయాల్లోని వార్డు కార్యదర్శులకు మూడు విడతలుగా అవగాహన కల్పించారు. శుక్రవారం నుంచి సర్వే ప్రారంభమవుతుందన్నారు. సచివాలయం ఉద్యోగులు సర్వే బాధ్యతలు నిర్వహిస్తున్నార న్నారు. ప్రతి కుటుంబం ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి వివరాలతో పాటు పలు కీలక అంశాలను నమోదు చేయాలన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

తపోవనం : గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయి. తొలి విడత కింద రూ. 34.17 కోట్లు విడుదలైనట్లు డీపీఓ నాగరాజునాయుడు తెలిపారు. టైడ్ గ్రాంట్ కింద రూ. 20.50 లక్షలు, బేసిక్ గ్రాంట్ కింద రూ. 13.66 కోట్లు విడుదల చేసినట్లు ఆయన వివరించారు. ఈ నిధులు త్వరలో పంచాయతీ ఖాతాలకు జమ చేస్తామని ఆయన వివరించారు.

తెరపై ఈనాడు

కమలానగర్, న్యూస్‌టుడే : గాయత్రి, నీలిమ, ఎస్వీ సినిమా : **అవతార్ ఫైర్ అండ్ యాష్,** గౌతమి : **కుర్రం పాపిరెడ్డి,** గంగ, గౌరి, త్రివేణి, శాంతి : **అఖండ-2..** తరంగిణి : **మౌగ్లీ,** సుధా : **ఆంధ్రాకింగ్ తాలూకా.**

రూ.12 కోట్ల అంచనాతో పంపనూరు ఆలయ అభివృద్ధి

అనంతపురం (వ్యవసాయం): ఆత్మకూరు మండలం పంపనూరు సుబ్రమణేశ్వరస్వామి ఆలయం అభివృద్ధికి రూ. 12 కోట్లతో అంచనాల వేసి ప్రతిపాదనలు సిద్ధం చేశామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. గురువారం పంపనూరు ఆలయం అధికారులు, పండమేరు శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఆలయాల్లో చేపట్టే అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే చర్చించారు. ఏఏ ఆలయానికి ఎంతెంత నిధులు కావాలన్న దానిపై ఆరా తీశారు. పంపనూరు ఆలయానికి రూ. 12 కోట్లు, పండమేరు ఆలయానికి రూ. 3-6 కోట్లతో అంచనాలు సిద్ధం చేశామని అధికారులు తెలిపారు.

అయ్యప్పస్వామి జన్మవృత్తాంత నాటికలో చిన్నారుల వేషధారణ

మెట్ల అలంకరణ

వైభవం.. పడి పూజోత్సవం

అనంత సాంస్కృతికం: శ్రీరామభక్తమండలి ఆధ్వర్యంలో అంబేడ్కర్ నగర్‌లో గురువారం సందడిగా జరిగిన అయ్యప్పస్వామి జన్మవృత్తాంత నృత్య నాటిక ఆద్యంతం ఆకట్టుకుంది. రమేశ్ డ్యాన్స్ ఆర్గనైజేషన్, శ్రీనృత్య కళానిలయం, శ్రీలక్ష్మి డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్త నిర్వహణలో జరిగిన నాటికలో 63 మంది చిన్నారులు పాల్గొన్నారు. 5ఏళ్ల నుంచి 12 ఏళ్లలోపు బాలబాలికలు పాత్రోచితంగా నటించారు.

● స్థానిక అంబేడ్కర్ నగర్‌లో అయ్యప్పస్వామి పడి పూజోత్సవం గురువారం వైభవంగా జరిగింది. 18 మెట్లు, శబరి గిరీషుడు కొలువు దీరిన దృశ్యం నేత్రపర్వమైంది. మహాగణపతి, లక్ష్మీనారాయణ పూజతో ఉత్సవం ప్రారంభమైంది. రుత్వికుడు ప్రసాద్ నంబూద్రి అయ్యప్పస్వామి అష్టోత్తర శతనామావళి, సహస్రనామం, లక్ష్మీ అష్టోత్తరం లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నగరంలో నేటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు

అనంత సాంస్కృతికం: అయ్యప్పస్వామి, శ్రీరామభక్త మండలి ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్‌లో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు అయ్యప్పస్వామిగ్రామోత్సవం వైభవంగా జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రసాద్‌నంబూద్రి అర్చక బృందం పూజలు చేసిన అనంతరం ఉత్సవం ప్రారంభమై పురవీధులగుండా నిర్వహిస్తామన్నారు.
● నగరంలోని విష్ణువాలయాల్లో ధనుర్మాశం పూజలు జరుగుతాయి. శుక్రవారం తెల్లవారుజాము సుప్రభాతానికి బదులుగా తిరుప్పావై పూజలు జరుగుతాయని అర్చకులు పేర్కొన్నారు.
● అశోక్‌నగర్ సత్యదేవాలయంలో శుక్రవారం ఉదయం 6 గంటలకు తిరుప్పావై 5వ పాశురం పఠనం జరుగుతుంది. నృత్య గురువు సంధ్యామూర్తి పఠన కర్తగా వ్యవహరిస్తారు.
● చెరువుకట్ట మహిమాన్విత ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం 6.30కు స్వామివారికి పానకాల అభిషేకం, క్షీరాభిషేకం జరుగుతుందని ఆలయ అర్చకుడు మురళిస్వామి తెలిపారు.

ఆకట్టుకుంటున్న చేనేత హస్తకళా ప్రదర్శన

కమలానగర్, న్యూస్‌టుడే : నగరంలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ప్రదర్శన ఆకట్టుకుంటోందని నిర్వాహకులు సంజయ్ జైన్ పేర్కొన్నారు. పదేళ్లుగా అంబేద్కర్ భవన్‌లో ప్రతి ఏటా చేనేత హస్తకళా ప్రదర్శన చేపడుతున్నట్లు గురువారం మాట్లాడారు. అనంత నగర ప్రజలతోపాటు జిల్లావ్యాప్తంగాను ప్రజలు చేనేత హస్త కళా ప్రదర్శనలో పాల్గొని తమను ఆదరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రసిద్ధిగాంచిన బాగల్పూర్, కాంతా వర్క్, హ్యాండ్ బ్లాక్, మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, ప్రింటెండ్ శారీస్, లెనిన్ శారీస్, కలంకారి, బెంగాలి కాటన్, లేడీ ఫ్యాన్సీతో పాటు గోల్డ్ జ్యువెలరీ వంటివి ఏర్పాటు చేశామన్నారు. కళాసిల్క్, హస్తకళ చేనేత ప్రదర్శన, అభరణాలు, చిన్న పిల్లలకు ఆట వస్తువులు అందుబాటులో ఉంచామన్నారు. 70కి పైగా చేనేత ఉత్పత్తుల అందుబాటులో ఉన్నాయని, ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని, జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాలువల్లో కదలని మురుగు

కాలువల్లో మురుగు నిలిచిపోయి దుర్గంధం వస్తోంది. అనంతపురం రూరల్ ఆకుతోటపల్లి పంచాయతీ కార్యాలయం దారిలో కాలువల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు ముందుకు ప్రవహించక దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. కాలువలు క్రమం తప్పకుండా శుభ్రం చేసేలా అధికారులు చూడాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, రాప్తాడు

చెత్త కుండీ ఏర్పాటు చేయండి

నిత్యం జన సంచారం ఉంటున్న కమలానగర్‌లో వీధులు చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయి. డీసీఎంఎస్ కార్యాలయ రోడ్డు కాలువ పక్కనే చెత్తనే వేయడంతో చెత్త మొత్తం కాలువలో పడి మురుగు నిలిచిపోతోంది. తీవ్ర దుర్వాసన వస్తోంది. చెత్త రోడ్డుపైనే పడేస్తుండటంతో ఈ సమస్య ఎదురవుతోంది.
- న్యూస్‌టుడే, కమలానగర్

తరగతులకు తప్పకుండా హాజరుకావాల్సిందే

ఎస్కేయూ: వర్సిటీలో విద్యార్థులు తప్పకుండా తరగతులకు హాజరు కావాల్సిందేనని ఎస్కేయూ ఇన్‌చార్జి వీసీ ఆచార్య అనిత పేర్కొన్నారు. ఇన్‌ఛార్జి వీసీ గురువారం ఎస్కేయూలోని తెలుగు, ఇంగ్లిష్, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో చర్చించారు. తరగతులకు హాజరైతేనే పరీక్షలకు అనుమతిస్తామన్నారు. అధ్యాపకులు సక్రమంగా తరగతులు నిర్వహించాలని, మెరుగైన బోధన అందించాలన్నారు. అధ్యాపకులు, విద్యార్థుల హాజరు పట్టిక తనిఖీ చేశారు. ఆయా విభాగాల వద్ద శుభ్రంగా లేకపోవడంతో స్వీపర్‌ను పిలిపించి మందలించారు.

భక్తిశ్రద్ధలతో చక్రస్నానం

అనంత సాంస్కృతికం: స్థానిక హెచ్ఎల్సీ కాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం స్వామి వారి చక్రస్నానం సందడిగా జరిగింది. ఆలయంలో ఏడు రోజులుగా పలు ధార్మిక కార్యక్రమాలు జరిగాయి. గురువారం హోమ పూర్ణాహుతి నిర్వహించారు. పలు ప్రాంతాల అర్చక బృందం హాజరై నిర్వహించిన వేద మంత్రోచ్ఛారణ మైకుల ద్వారా హోరెత్తించింది. అనంతరం స్వామివారిని కెనాల్ వరకు ఊరేగించారు. అక్కడ పూజలు నిర్వహించి చక్రస్నానం జరిపారు.

1, 2 తరగతులకు విద్యాసామగ్రి పంపిణీ

అనంతపురం విద్య: ప్రాథమిక పాఠశాలల్లోని 1, 2 తరగతుల విద్యార్థుల్లో అభ్యసన స్థాయి మెరుగుపరచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తోంది. ఎఫ్ఎల్ఎన్‌కి సంబంధించిన పఠన సామగ్రి జిల్లా విద్యాశాఖకు ప్రభుత్వం సరఫరా చేసింది. వాటిని డీఈవో ప్రసాద్‌బాబు, డీసీఈబీ కార్యదర్శి గంధమనేని శ్రీనివాసులు గురువారం పరిశీలించారు. ఈనెల 20న జరిగే క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం రోజున పాఠశాలలకు పంపిణీ చేయాలని ఎంఈవోలకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో రాణించాలి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో రాణించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటాలని డీఈవో ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. భారతీయ విజ్ఞానమండలి, పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా ఆన్‌లైన్‌లో నిర్వహించిన కౌశల్‌క్విజ్-2025 జిల్లాస్థాయి పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో డీఈవో చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. రాష్ట్రస్థాయికి అర్హత సాధించిన విద్యార్థులకు ఈనెల 27న తిరుపతిలో రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలు జరుగుతాయన్నారు. డీసీఈబీ కార్యదర్శి గంధమనేని శ్రీనివాసులు, కౌశల్‌జిల్లా సమన్వయకర్త ఆనందభాస్కరరెడ్డి, జిల్లా సైన్స్‌సెంటర్ అధికారి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేస్తున్న డీఈవో ప్రసాద్‌బాబు తదితరులు

మాజీ సైనికుల పాలీ క్లినిక్ ఏర్పాటుకు కృషి

తపోవనం: భారత సైన్యంలో లెఫ్టినెంట్ జనరల్‌గా పని చేసిన వైవీకే మోహన్ తండ్రి డాక్టర్ వై.రామసుబ్బయ్య మృతి జిల్లాకు తీరని లోటని జిల్లా మాజీ సైనికుల సంఘం సభ్యులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామసుబ్బయ్య కుమారుడు మోహన్ సైన్యంలో ఉన్నతమైన పదవిలో పనిచేసిన సమయంలో జిల్లాకు పాలీ క్లినిక్ తీసుకురావడంలో కృషి చేశారని గుర్తుచేశారు. ఉమ్మడి జిల్లాలోని మాజీ సైనికులకు ఎంతో సాయం చేశారని పలువురు తెలిపారు. జిల్లాకు వైద్య కళాశాల మంజూరు కావడం వెనుక రామసుబ్బయ్య పాత్ర ఎంతోఉందన్నారు. భారత సైన్యానికి ఒక గొప్ప అధికారిని అందించిన తండ్రిగా చిరస్థాయిగా నిలిచారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ సంఘం అధ్యక్షుడు కెప్టెన్ షేకన్న, సభ్యులు తిమ్మారెడ్డి, రవికుమార్, అబ్దుల్‌ఖాదర్, బి. హుస్సేన్, పెంచలయ్య, వెంకటనాయుడు గురువారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

రామసుబ్బయ్య భౌతిక కాయానికి గౌరవవందనం చేస్తున్న మాజీ సైనికులు

అ వీ.. ఇ వీ..

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థి ఎంపిక

రుద్రంపేట: స్థానిక రుద్రంపేట పీవీకేకే ఐటీ కళాశాలలో మొదటి సంవత్సరం ఈఈఈ చదువుతున్న విద్యార్థి దాసరి కార్తీక్‌ను రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రమేశ్‌బాబు తెలిపారు. నేడు ప్రకాశం జిల్లాలో జరిగే ఖోఖో పోటీల్లో అనంతపురం జట్టు తరపున రాష్ట్రస్థాయిలో ఆడుతున్నట్లు తెలిపారు. గురువారం కళాశాలలో విద్యార్థి కార్తీక్‌ను ఛైర్మన్ పల్లె కృష్ణకిశోర్ రెడ్డి అభినందించారు. యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ఏఓ మనోహర్ రెడ్డి, పీడీ దనుంజయ పాల్గొన్నారు.

జీతాల సమస్య తీర్చండి..

తపోవనం: జడ్పీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గురువారం జడ్పీ సీఈఓ శివశంకర్‌కు ఎస్టీయూ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. శ్రీసత్యసాయి జిల్లాలోని ఎన్‌పీ కుంట మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వలేమని ఎంఈఓ రాతపూర్వకంగా తెలపడంతో సమస్య ఉత్పన్నమైందని వారు సీఈఓకు తెలిపారు. పీఎఫ్ స్లిప్పులు నవీకరణ చేయాలని కోరగా.. రెండు సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మైనార్టీ హక్కుల పరిరక్షణకు కృషి

అనంతపురం విద్య: మైనార్టీ హక్కులు పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. మైనార్టీ హక్కుల దినోత్సవం సందర్భంగా పాతూరులోని షహతాజ్ ఉర్దూ పాఠశాలలో కేక్‌కట్ చేశారు. అల్పసంఖ్యాకవర్గాల హక్కులు, చట్టాలు అమలు చేయాలన్నారు. జాకీర్ హుసేన్, మహబూబ్‌బాషా, శర్మాస్‌వలి, ఇమ్రాన్, జావీద్‌బాషా పాల్గొన్నారు.

పఠన సామగ్రితో పదింతల ప్రయోజనం

అనంత సంక్షేమం, వైద్యం: పఠన సామగ్రితో పేద విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందని ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆర్ఎంఓ డాక్టర్ హేమలత పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా పఠన సామగ్రి అందజేశారు. వసతి గృహంలో నవంబరు 9న ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్ఎంఓ హేమలత విద్యార్థులకు ఉచితంగా పఠనసామగ్రి అందజేస్తానని హామీ ఇచ్చిన మేరకు ముగ్గురు విద్యార్థులకు ఉచితంగా అందజేశారు.

క్రైమ్.. కార్నర్

పోలీసులకు తప్పుడు ఫిర్యాదు.. కేసు నమోదు

అనంత నేరవార్తలు: పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేసి వారిని తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించిన ఓ వ్యక్తిపై కేసు నమోదైన ఘటన అనంతపురం నగరంలో చోటు చేసుకుంది. నగరానికి చెందిన రామకృష్ణారెడ్డికి.. మారుతి నాయుడు అనే వ్యక్తి రూ. 27 లక్షలు ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో రామకృష్ణారెడ్డికి మూడు బ్యాంకు చెక్కులు ఇచ్చాడు. చెక్కులు ఇచ్చినట్లే ఇచ్చి ఖాతా ఉన్న బ్యాంకుకు ఫోన్ చేసి చెక్కులు పోయాయని, ఎలాంటి నగదు బదిలీ చేయవద్దని చెప్పాడు. అనంతపురం గ్రామీణం పోలీస్‌స్టేషన్లో కూడా ఫిర్యాదు చేశాడు. బాధితుడు రామకృష్ణారెడ్డి సమాచారహక్కు చట్టం ద్వారా రూరల్ పోలీసులను కేసు వివరాలను అడిగారు. పోలీసుల దర్యాప్తులో ఎలాంటి చెక్కులు పోలేదని తేలడంతో మారుతీనాయుడపై కేసు నమోదు చేశారు.

పాతనేరస్థులు, రౌడీ షీటర్లపై నిఘా

అనంత నేరవార్తలు: ఎస్పీ జగదీశ్ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లావ్యాప్తంగా గురువారం వేకువజామునే కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు. డీఎస్పీలు, సీఐలు ,ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు పాత నేరస్థులు, ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల, ఇతర రాష్ట్రాల మద్యం, నాటుసారా, గుట్కా నియంత్రణ కోసం పాతకేసుల్లోని నిందితుల ఇళ్లల్లో, పశువుల పాకలు, గడ్డివాముల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానితుల వివరాలను లోతుగా చెక్ చేశారు. ఆయా గ్రామాల్లో నడక పెట్రోలింగ్ నిర్వహించారు. అనంతరం గ్రామ సభలు నిర్వహించి ప్రశాంతంగా జీవించాలని సూచనలు చేశారు.

లంచం అడిగితే ఏసీబీకి సమాచారమివ్వండి

అనంత నేరవార్తలు: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ అధికారులకు సమాచారం ఇవ్వాలని నూతన డీఎస్పీ ప్రసాదరెడ్డి ప్రజలను కోరారు. ఆయన గురువారం నగరంలోని ఏసీబీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగరీత్యా తాము చేయాల్సిన పనులకు కూడా ఉద్యోగులు లంచం అడిగితే ఎలాంటి బెరుకు లేకుండా తమకు సమాచారం ఇవ్వాలన్నారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బాధితులు నేరుగా ఫిర్యాదు చేయడానికి వీలుకాని పక్షంలో టోల్‌నంబరు 1064 కానీ, ఏసీబీ డీఎస్పీ ఫోన్ నంబరు 94404 46181కు సమాచారం ఇవ్వాలన్నారు.

జూద స్థావరంపై దాడి.. ఆరుగురి అరెస్ట్

ఆత్మకూరు: జూద స్థావరంపై దాడి చేసి ఆరుగురిని అరెస్ట్ చేసిన ఘటన మండలంలోని వేపచెర్లలో గురువారం చోటు చేసుకుంది. తోపుదుర్తి గ్రామానికి చెందిన వ్యక్తి వేపచెర్ల అటవీ ప్రాంతంలో జూదం నిర్వహిస్తున్న సమాచారం అందిందన్నారు. దాడులు నిర్వహించి రూ.23 వేలు నగదు, 6 ద్విచక్ర వాహనాలు, 6 చరవాణులను స్వాధీనం చేసుకున్నామన్నారు.

(c) eenadu

సీఎం దృష్టికి సుస్థిరాభివృద్ధి

సీఎం నిర్వహించిన సదస్సులో పాల్గొన్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

రాయచోటి, న్యూస్‌టుడే: అమరావతిలో గురువారం నిర్వహించిన సదస్సుకు కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి హాజరయ్యారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సుస్థిరాభివృద్ధి సేవలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి కలెక్టర్, ఎస్పీలు తీసుకెళ్లారు.

జలంలోకి 9.10 లక్షల పుష్పాలు

నందలూరు, న్యూస్‌టుడే: నందలూరు మండలంలోని కోనాపురం సమీపంలో సోమశిల వెనుక జలాల్లో జిల్లా మత్స్యశాఖ అధికారి సుస్మిత 9.10 లక్షల చేప పిల్లలను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. . మత్స్యకారులు పరిరక్షించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి ఈశ్వర ప్రసాద్, చిత్తూరు, తిరుపతి జిల్లాల మత్స్య అభివృద్ధి అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

శెభాష్ భవదీప్

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: యూపీఎస్సీ ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్ విభాగంలో ఎర్రగుంట్ల సమీపంలోని డాక్టర్ ఎంవీఆర్ ఆర్టీపీపీకి చెందిన కేశంరెడ్డి భవదీప్ మెరిశారు. అఖిల భారత స్థాయిలో 77వ ర్యాంక్ సాధించి శెభాష్ అనిపించుకున్నారు. భవదీప్ తండ్రి నాగిరెడ్డి డీఏవీ పాఠశాలలో ఉపాధ్యాయునిగా, తల్లి భారతి ఆర్టీపీపీలో ఏఈఈగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన గేట్ ఫలితాల్లోనూ అతను 49వ ర్యాంక్ సాధించారు. ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాలో జూనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారిగా పనిచేస్తున్నారు. తాజాగా యూపీఎస్సీ ఇంజినీరింగ్ సర్వీస్‌లో మంచి ర్యాంక్ సాధించారు.

హంతకుల చేతుల్లోనే తుపాకులు

ఈనాడు, కడప: జిల్లాలో మొత్తంగా 854 తుపాకులకు లైసెన్సులున్నాయి. వీటిలో చాలా వరకు వైకాపా హయాంలో అనర్హులకు ఇచ్చేశారు. ఈ విషయాన్ని తెలుపుతూ 'ఈనాడు'లో గత నెల 26న 'అరాచక శక్తుల చేతుల్లో తుపాకులు' శీర్షికన కథనం ప్రచురితమైంది. కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ స్పందించి విచారణకు ఆదేశించారు. మొదటి దశలో మొత్తం 90 మంది నేరస్థులను గుర్తించారు. హంతకుల చేతిలో 11 తుపాకీ లైసెన్సులున్నట్లు తేల్చారు. వీరిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోదు కావడంతో లైసెన్సులు రద్దుతో పాటు స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించారు. వీరే కాకుండా మరో 79 మంది మందిపై వివిధ రకాల కేసులున్నట్లు తేలింది. జమ్మలమడుగుకు చెందిన మలికిరెడ్డి హనుమంతరెడ్డి లైసెన్స్ ఇప్పటికే రద్దు చేశారు. అతనితో పాటు మరి కొందరి లైసెన్సుల రద్దుకు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌కు సిఫార్సు చేస్తూ ప్రతిపాదనలు తయారు చేస్తున్నారు.

భజన మందిరాల నిర్మాణాలకు తితిదే ఆర్థిక సాయం

చాపాడు, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం, దేవాదాయ ధర్మాదాయ శాఖ సంయుక్తంగా భజన మందిర నిర్మాణాలకు ఆర్థిక సాయం అందించనున్నట్లు సహాయ కమిషనర్ శంకర్ బాలాజీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార కాలనీల్లో పంచాయతీకి ఒక భవనం ఆమోదించినట్లు పేర్కొన్నారు. దేవస్థానం పేరుతో తహసీల్దార్ జారీ చేసిన ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం ఐదు సెంట్ల స్థలానికి రూ. 10 లక్షలు, 8 సెంట్లకు రూ. 15 లక్షలు, పది సెంట్లకు రూ. 20 లక్షలు చొప్పున మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు కడప(9581801858), ప్రొద్దుటూరు(9985645430), రాజంపేట(9966961554) డివిజన్ల అధికారులను సంప్రదించాలని వివరించారు.

● రాయచోటి పట్టణం జగదాంబ సెంటర్, కె.రామాపురం, లక్ష్మీపురం, బోస్‌నగర్ ప్రాంతాల్లో కొందరు ముఠాలుగా ఏర్పడి ఇళ్లపై దాడులు చేసి భయాందోళనలకు గురి చేస్తున్నారు. ● కొందరు ముఠాగా ఏర్పడి మదనపల్లె రోడ్డులోని రెండు సెలూన్ కేంద్రాలపై పట్టపగలే దాడులు చేసి ధ్వంసం చేశారు. ● ఎన్జీవో కాలనీలోని ఓ పార్టీ నాయకుడి ఇంటికి వెళ్లి కొందరు భయభ్రాంతులకు గురిచేశారు.

● మదనపల్లె పట్టణంలో ఇంటర్మీడియట్ విద్యార్థిపై సుమారు ఇరవై మంది గుంపుగా దాడికి పాల్పడ్డారు. ● కొందరు జట్టు కట్టి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ● వివేకానంద మున్సిపల్ హైస్కూల్ వద్ద ఇటీవల కొందరు యువకులు బీరు సీసాలతో వీరంగం సృష్టించారు.

● రాజంపేటలోని బీవీఎస్ హాల్ వద్ద రాత్రి వేళ యువకులు బాహాబాహీకి దిగారు. నిలువరించేందుకు వెళ్లిన పోలీసులపై కూడా తిరగబడ్డారు. దీంతో అతికష్టంపై వారిని అదుపులోకి తీసుకోవాల్సి వచ్చింది. ● పట్టణంలో రాత్రి 10 నుంచి 12 గంటల మధ్య కొందరు యువకులు జట్టుగా ద్విచక్ర వాహనాలను వేగంగా నడుపుతూ హల్‌చల్ చేస్తున్నారు.

రౌడీలకు వేస్తారా బేడీలు!

రాయచోటి, మదనపల్లె నేరవార్తలు, రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వంలో రౌడీమూకలు ఆగడాలకు అడ్డుకట్ట వేయలేదు. ఆ సంస్కృతి నేటికీ కొన్ని చోట్ల కొనసాగుతోంది. కొందరు నేతలు వీరికి అండగా నిలుస్తుండటంతో మరింత రెచ్చిపోతున్నారు. భూ వివాదాలు, ఆక్రమణలు, దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ప్రైవేట్ పంచాయితీలు సాగిస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే 850 మందికి పైగా రౌడీషీటర్లు ఉన్నారు. అల్లర్లు, అసాంఘిక కార్యకలాపాల్లో వీరి ప్రమేయం ఉంటోంది. పోలీసు అధికారులు రౌడీషీటర్ల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఒక్కో ప్రాంతానికి ఒక్కో ముఠాగా ఏర్పడి పంచాయితీలు చేస్తున్న వారిపై చర్యలకు ఉపక్రమించాల్సిన అవసరం ఉంది. రౌడీషీటర్ల కదలికలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచి అల్లర్లకు పాల్పడకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

మదనపల్లెలో ఇటీవల బీరు సీసాలతో వీరంగం చేస్తున్న యువకులు

పట్టణాల్లో తరచూ రెచ్చిపోతున్న ముఠాలు

జిల్లాలో రౌడీషీటర్లు ఇలా..

డివిజన్	రౌడీలు	పోలీసు స్టేషన్లు
రాయచోటి	350	14
రాజంపేట	209	08
మదనపల్లె	303	10

కదలికలపై నిరంతరం నిఘా ఉంచుతాం

పట్టణాల్లో తరచూ మద్యంతో అల్లర్లకు పాల్పడే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే రౌడీషీటర్లు నమోదైన వారి కదలికలపై నిఘా ఉంచాం. ముఠాలుగా ఏర్పడి దౌర్జన్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలకు వెనకాడం. దౌర్జన్యకర సంఘటనలకు పాల్పడితే జైలుకు పంపుతాం.

- కృష్ణమోహన్, డీఎస్పీ, రాయచోటి

చిందులేసి సందడి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: కడప నగర శివారు సీకేదిన్నె మండల పరిధిలోని ఫిజియోథెరపీ కళాశాలలో గ్రాడ్యుయేషన్, స్వాగత దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆడిపాడారు. అందుకున్న పట్టాలతో సంతోషం వ్యక్తం చేశారు.

లంచమడిగారా.. 9440446191కు ఫోన్ చేయండి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉమ్మడి కడప జిల్లాలో అవినీతి అధికారులను ఉపేక్షించేది లేదని ఏసీబీ డీఎస్పీ సీతారామారావు అన్నారు. ఉమ్మడి జిల్లా ఏసీబీ డీఎస్పీగా కడపలోని కార్యాలయంలో ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అవినీతి అధికారులతో మా శాఖలోని ఉద్యోగులు లాలూచీ పడినా చర్యలుంటాయని హెచ్చరించారు. చట్టబద్ధమైన పనికి అధికారులు ఎవరైనా లంచం అడిగితే తగిన ఆధారాలతో 9440446191, టోల్‌ఫ్రీ నంబరు 1064కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

ప్రయాణం పాలిట పగమంచు

రాయచోటి, వీరబల్లి, ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: పొగమంచు జాతీయ రహదారులను కప్పేస్తోంది. ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు మంచు తీవ్రత ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా తెల్లవారు జామున వాహనాలు ఒకదానినొకటి ఢీకొంటున్నాయి. రోడ్డు పక్కన వెళ్లే వారు కూడా కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ ఘటనల్లో పదుల సంఖ్యలో ప్రాణాలు గాలిలో కలుస్తుండగా.. అంతే స్థాయిలో క్షతగాత్రులవుతున్నారు.

● ఉమ్మడి కడప జిల్లా మీదుగా ఎన్‌హెచ్ 440, 740, 40 వెళ్తున్నాయి. ● కడప- రాజంపేట- తిరుపతి, కర్నూలు- కడప- చిత్తూరు జాతీయ రహదారి, కడప- బెంగళూరు, రాయచోటి-కోవెలకుంట్ల, రాజంపేట- తుంకూరు జాతీయ రహదారులు సుమారు 480 కిలో మీటర్ల మేర జిల్లాలో విస్తరించి ఉన్నాయి. ● వీటిపై వాహనాలు వేగంగా రాకపోకలు సాగిస్తుంటాయి. పొగమంచు వేళ ఈ మార్గాల్లో ఉన్న గ్రామాలు, పట్టణాల వద్ద రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. ● కూడళ్లు, గ్రామాల వద్ద విద్యుత్తు దీపాలు అమర్చకపోవడమూ ఇందుకు ఓ కారణంగా ఉంది.

● జిల్లాలో జాతీయ రహదారుల నిడివి: 480 కి.మీ ● రెండేళ్లలో చోటుచేసుకున్న ప్రమాదాలు: 68 ● మృతులు: 46 మంది ● క్షతగాత్రులు: 89 మంది

జాగ్రత్తలతోనే సురక్షితం

● డిసెంబరు, జనవరి నెలల్లో పొగమంచు ఎక్కువ. ● వాహనదారులు తెల్లవారుజామున ప్రయాణాలు అత్యవసరమైతే తప్ప చేయకూడదు. ● ముఖ్యంగా హెడ్‌లైట్లు కచ్చితంగా వేసి ఉంచి వాహనం నడపాలి. ● ఎదురుగా వచ్చే వాహనాలను ముందుగా గుర్తించేందుకు డిప్ కొట్టడం మరవకూడదు. ● రోడ్డు సైడు నిలిపినప్పుడు పార్కింగ్ లైట్లు వేసి ఉంచాలి.

21 నుంచి కానిస్టేబుళ్లకు శిక్షణ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈ నెల 21వ తేదీ నుంచి శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పురుషులు పీటీపీ కల్యాణి డ్యామ్ తిరుపతి, మహిళలు పీటీసీ ఒంగోలుకు వెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తొమ్మిది నెలలపాటు శిక్షణ ఉంటుందని.. అన్ని విద్యార్హత పత్రాల నకళ్లతో పాటు, ఎస్‌బీఐ ఖాతాకు సంబంధించిన పాస్‌పుస్తకంతో వెళ్లాల్సి ఉంటుందని వివరించారు. శిక్షణకు వెళ్లే అభ్యర్థుల వెంట బంధువులను అనుమతించరని, ఎలాంటి విలువైన వస్తువులు వెంట తీసుకెళ్లొద్దని సూచించారు.

ఆర్టీసీకి స్త్రీశక్తి

నష్టాల్లో కూరుకుపోయిన ప్రజా రవాణా శాఖకు స్త్రీశక్తి పథకం కొత్త ఊపునిచ్చింది. కూటమి ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేయడంతో ఆదాయం పెరిగి జవసత్వాలు పుంజుకుంది. ఉచిత ప్రయాణం ప్రారంభించినప్పటి నుంచి ప్రయాణించాల్సిన శాతం(ఓఆర్) అనూహ్యంగా 80.69కి పెరిగింది. ఈ విషయమై జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి పి.రాము మాట్లాడుతూ.. స్త్రీశక్తి పథకం సమర్థంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తుండడంతో ప్రయాణికుల నుంచి ఆరోపణలు లేకుండా గమ్యస్థానాలకు చేరుస్తున్నట్లు తెలిపారు.

- న్యూస్‌టుడే, పీలేరు



హాయ్ అంటే ఎఫ్ఐఆర్ కాపీ

వాట్సాప్ గవర్నెన్స్‌లో పోలీసు సేవలు

ములకలచెరువు, రాయచోటి- న్యూస్‌టుడే: ప్రజలకు పారదర్శకంగా, వేగంగా సేవలందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ తెచ్చింది. నమోదైన కేసుకు సంబంధించి ప్రాథమిక సమాచార నివేదిక(ఎఫ్ఐఆర్) కాపీ కోసం గతంలో బాధితులు రోజుల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. ఇకపై వాట్సాప్‌లోనే పొందే వెసులుబాటు కల్పించింది. ఇ-చలానా, కేసు స్థితి తెలుసుకునే అవకాశాన్నీ తెచ్చింది. ఈ విషయమై ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల అధికారులు, సిబ్బందికి వాట్సాప్ సేవలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు సేవలు పొందాలని సూచించారు.

నిబంధనలు వర్తిస్తాయి

ప్రాథమిక సమాచార నివేదిక కాపీ పొందేందుకు కొన్ని నియమాలున్నాయి. ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసిన ఫిర్యాదుదారు, కేసులో పేర్కొన్న బాధితుడు, లేదా చట్టబద్ధ హక్కు ఉన్న వ్యక్తులు మాత్రమే అర్హులు. కేసు దర్యాప్తులో గోప్యత దృష్ట్యా ప్రతి ఒక్కరికీ అన్ని ఎఫ్ఐఆర్‌లు అందుబాటులో ఉండవు.

కొన్ని పరిమితులూ ఉన్నాయి

లైంగిక, పిల్లలపై నేరాలు(పోక్సో కేసులు), జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలు, కోర్టు ఆదేశాల మేరకు గోప్యంగా ఉండాల్సిన కేసులు అందుబాటులో ఉండవు.

ఇలా పొందొచ్చు

ముందుగా 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో హాయ్ అని సందేశం పంపాలి. అనంతరం తెరపై కనిపించే సేవలో పోలీస్ సర్వీసులను ఎంపిక చేసుకోవాలి. ఎఫ్ఐఆర్ నంబర్, జిల్లా, పోలీస్ స్టేషన్ వివరాల నమోదుకు సూచనలు వస్తాయి. వాటి నమోదు పూర్తయ్యాక చరవాణికి ఓటీపీ వస్తుంది. ఓ నంబర్‌ను ధ్రువీకరించిన వెంటనే పీడీఎఫ్ ఫార్మాట్‌లో ఎఫ్ఐఆర్ వాట్సాప్‌కు వస్తుంది.

అక్రమం మునిగింది.. కబ్జా తేలింది

ఓబులవారిపల్లె మండల పరిధిలోని బొమ్మవరం చెరువును కొందరు అక్రమార్కులు చెరబట్టారు. చెరువులోకి చొచ్చుకెళ్లి.. చదును చేసి పంటలు సాగు చేస్తున్నారు. ఇటీవల విస్తారంగా కురిసిన వర్షాలతో చెరువు నీటితో పూర్తిగా నిండింది. దీంతో ఆక్రమణల పర్వం వెలుగు చూసింది. మండలంలోని బోటుమీదపల్లె చెరువు, పెద్దఓరంపాడు, రాళ్లచెరువుపల్లె, జిల్లేలమడ, కొర్లకుంట, వై.కోట చెరువుల్లోనూ ఇదే పరిస్థితి. ఆయా చోట్ల సుమారు వంద ఎకరాలకు పైగా 'భూ'చోళ్లు ఆక్రమించారు. నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి జల వనరులను పరిరక్షించాల్సిన అవసరం ఉంది. - **న్యూస్‌టుడే, ఓబులవారిపల్లె**

మేల్కొనేలోపే మస్కా కొడుతున్నారు

ఆగని సైబర్ నేరాలు

లబోదిబోమంటున్న బాధితులు

విస్తృతంగా ప్రచారం చేస్తున్నప్పటికీ...

సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకుంటే మళ్లీ రాబట్టుకోవడం చాలా కష్టం. బాధితుల ఖాతాల నుంచి కాజేసిన సొమ్మును నిమిషాల వ్యవధిలోనే డ్రా చేయడం లేదా ఇతర ఖాతాలకు మళ్లిస్తుండడంతో రికవరీ శాతం తక్కువగానే ఉంటోంది. సైబర్ పోలీసులు 'గోల్డెన్ అవర్' పేరుతో ప్రచారం చేస్తున్నా.. ఈ తరహా నేరాలకు ఇంకా అడ్డుకట్ట పడటంలేదు. కడప జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబరు వరకు రూ. 22.42 కోట్ల మేర సైబర్ నేరాల్లో బాధితులు నష్టపోయారు. వీటికి సంబంధించి 1,843 కేసులు నమోదయ్యాయి.



ఒక నకిలీ నంబరు నుంచి రూ.35 వేలు జమ అయినట్లు వచ్చిన సంక్షిప్త సందేశం

ఆలస్యమైతే ఇక సొమ్ములు అంతే...

దోచేసిన సొమ్మును సైబర్ నేరగాళ్లు నిమిషాల వ్యవధిలోనే వేర్వేరు ప్రాంతాల్లోని ఖాతాలకు బదిలీ చేస్తున్నారు. కొన్ని గంటల వ్యవధిలోనే ఏటీఎంల నుంచి డ్రా చేసుకుంటున్నారు. ఈ తరహా ఖాతాలు ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్, రాజస్థాన్ వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటున్నాయి. దీంతో గుర్తించి రికవరీ చేయడం పోలీసులకూ కష్టమవుతోంది. నేరం చోటుచేసుకున్న గంటలోపే ఫిర్యాదు చేస్తే పోలీసులు వెంటనే డబ్బులు బదిలీ అయిన ఖాతాలను స్తంభింపజేస్తారు. ఒకవేళ అప్పటికే ఆ ఖాతా నుంచి మళ్లించి ఉంటే బ్యాంకు అధికారుల సాయంతో హోల్డ్‌లో పెడతారు. ● సైబర్ నేరాల కట్టడికి కేంద్రం, ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్‌ను ప్రారంభించింది. ఇందులో దర్యాప్తు సంస్థలు, బ్యాంకులు వివిధ ఆర్థిక సంస్థలను భాగస్వాముల్ని చేసింది. సైబర్ నేరాల బాధితులు ఫిర్యాదు చేసేందుకు 1930 టోల్‌ఫ్రీ నంబరునూ కేటాయించింది. దీంతోపాటు సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో కూడా బాధితులు ఫిర్యాదు నమోదు చేయవచ్చు.

- **న్యూస్‌టుడే, జమ్మలమడుగు**

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు

శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు

ఎవరైనా రిటైర్డ్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు.

ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు

తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

ప్రకటనల కొరకు సంప్రదించండి :

కడప : 99899 97626

మదనపల్లి : 80080 01768

కన్నీటి వీడ్కోలు

కీ॥శే॥ శ్రీ ఓబులు వెంకట్రామి రెడ్డి గారు

మహోన్నత మార్గదర్శకత్వంతో ప్రేమ, ఆప్యాయత, అనురాగాలతో మమ్ములను ఆదరించి,
మా మనస్సులలో చెరగని ముద్రవేసి, మా ఉన్నతికి కారకులైన
మా ఇంటి దైవం శ్రీ ఓబులు వెంకట్రామి రెడ్డి గారు 18-12-2025వ తేది
గురువారం మధ్యాహ్నం స్వర్గస్తులైనారు. తదుపరి వీరి దహనక్రియలు 19-12-2025వ తేది
శుక్రవారం మధ్యాహ్నం 12 గం॥లపైన మా స్వగ్రామం నడింపల్లి, పెద్దమల్లెల గ్రామం, రొంపిచెర్ల
మండలం, చిత్తూరు జిల్లా నందు జరుగునని తెలియజేయడమైనది. శోకతప్త హృదయాలతో ...

కుమారులు - కోడళ్ళు
ఓబులు రెడ్డప్పరెడ్డి - హిమ బిందు
ఓబులు నాగభూషణ రెడ్డి - ప్రేమలత

సోదరులు : రామచంద్రా రెడ్డి, రాజా రెడ్డి
బావమరిది : కంభం రామచంద్రా రెడ్డి
మనుమరాండ్రు : వేద, శ్రేయ, షమిత, వర్షిత

మరియు ఆత్మీయ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

(c) eenadu

మదనపల్లె
•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ రద్దు చేయాలని ఆందోళన

వైద్య కళాశాల ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా మంజూరైన ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వం ఆధ్వర్యంలోనే నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు కోరారు. మండలంలోని ఆరోగ్యవరం సమీపంలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల ఎదుట గురువారం సీపీఐ ఆధ్వర్యంలో పీపీపీ విధానాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. పీపీపీ విధానంతో వైద్యవిద్య కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్తుందన్నారు.

పెండింగ్ కేసులు పరిష్కరించండి

దస్త్రాలను పరిశీలిస్తున్న డీఎస్పీ మహేంద్ర

ములకలచెరువు, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కారించాలని మదనపల్లె డీఎస్పీ మహేంద్ర ఆదేశించారు. గురువారం ములకలచెరువు సర్కిల్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అనంతరం రికార్డులను పరిశీలించి కేసులను పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. ములకలచెరువు సర్కిల్, బి.కొత్తకోట స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గంజాయి, జూదాలపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు.

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లొకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కుల్లో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు.. www.ramojifilmcity.com** లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: **76598 76598**

ప్రతిభకు పురస్కారం

విజేతలతో విజయభారతి ఇంగ్లిషు మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ నిశ్చిత, ప్రధానోపాధ్యాయురాలు రాణి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మదనపల్లె పట్టణంలోని విజయభారతి ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో గురువారం 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో జోషిత్‌యాదవ్ (8వ తరగతి), డి.పునిత్ (8వ తరగతి), సి.ఆర్. సేతుమాధవ్ (9వ తరగతి)లు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ నిశ్చిత, ప్రధానోపాధ్యాయురాలు రాణి, ఉపాధ్యాయులు సరిత, భార్గవిలు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

❄ మదనపల్లె పట్టణంలోని పీపుల్‌ట్రీ ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో సి.నాగచందన్ (8వ తరగతి), ఎం.రుత్విక (9వతరగతి), ఎస్.చెరిష్‌రాయ్ (8వ తరగతి)లు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్స్ మాధవి, పద్మజ, ఉపాధ్యాయులు రాజేశ్వరిబాయ్, సంధ్య, జవహర్‌లు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న పీపుల్‌ట్రీ ఇంగ్లిషు మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్స్ మాధవి, పద్మజ

రహదారి పనుల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న ఈఈ అరవిందా దేవి, డీఈ సురేష్ నాయక్

పీలేరు, న్యూస్‌టుడే: మండలంలోని కడప మార్గం నుంచి కలికిరి మండలం నగరి వరకు రూ.4కోట్లతో చేపట్టిన తారు రోడ్డు అభివృద్ధి పనులను గురువారం మదనపల్లె ఆర్ అండ్ బి ఈఈ అరవిందారెడ్డి పరిశీలించారు. 12.4 కి.మీ పొడవున్న తారు రోడ్డుకు పూర్తి స్థాయి మరమ్మతులు చేయించడంతో పాటు రోడ్డుపక్కన పెరిగిన చెట్లను కూడా తొలగిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు ఏడు కి.మీ రహదారుల పనులు పూర్తి చేశామని మిగిలిన ఐదు కి.మీ పనులను కూడా సత్వరం పూర్తి చేయిస్తామని ఆశాఖ డీఈ సురేష్‌నాయక్ తెలిపారు.

ఆవిష్కరణల సందడి

సైన్సు ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పీటీఎంలో: సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజక వర్గాల్లోని అన్ని మండలాల్లో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవోలు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్‌లను పరిశీలించారు. ఉత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. **-న్యూస్‌టుడే, బృందం**

యూటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట మండలం యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులుగా యు.శ్రీనివాసులు, ఎ.చలపతి, కోశాధికారిగా గిరీష్‌లు ఎంపికయ్యారు. గురువారం స్థానికంగా నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాల తర్వాత 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పింఛను విధానాన్ని తీసుకొచ్చామన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి యూటీఎఫ్ ముందంజలో ఉంటుందని వివరించారు.

రైతులకు లాభాలు చేకూర్చే దిశగా అడుగులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: టమాట మార్కెట్‌లో వచ్చే ఏడాది జనవరి 26 నుంచి 15 కేజీల చిన్న క్రేట్‌లను అమలు చేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జంగాలశివరాం చెప్పారు. గురువారం వ్యవసాయ మార్కెట్ యార్డులో కమిటీ సమావేశం నిర్వహించారు. మార్కెట్‌లో ప్రస్తుతం 30 కేజీల క్రేట్‌లతో టమాటను వేలం వేస్తున్నారని, దీంతో రైతులు నష్టపోతున్నట్లు గుర్తించామన్నారు. రైతులకు లాభాలు చేకూర్చే దిశగా కమిటీ సభ్యులంతా తీర్మానించారన్నారు. ఇందులో భాగంగా 15 కేజీల చిన్నక్రేట్‌లను వినియోగించేలా కీలక నిర్ణయం తీసుకున్నామన్నారు. అదే విధంగా మదనపల్లె సీటీఎం, వాల్మీకిపురం, కురబలకోట, ములకలచెరువు రైల్వేస్టేషన్ల నుంచి గూడ్స్‌రైలు ద్వారా టమాటను రవాణా చేసేందుకు రైల్వేశాఖ అధికారులతో చర్చించి చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ ఆంజనేయులు, మార్కెట్ కార్యదర్శి జగదీష్, సహాయ కార్యదర్శి అభిలాష్, కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఉన్నతాధికారులకు నివేదిక

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మండలంలోని చీకలబైలు పంచాయతీలోని ఎగువ, దిగువ దొనబైలు గ్రామాలకు చెందిన విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు 3.5 కిలోమీటర్ల దూరం అటవీ ప్రాంతంలో నడుచుకుని రావాల్సి వస్తోంది. దీనిపై ఈనెల 6న 'ఈనాడు'లో 'బాటంతా గండాలు.. దాటితేనే పాఠాలు' వార్త ప్రచురితమైంది. దీనిపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. వివరాలు తెలియజేయాలని విద్యాశాఖ అధికారులను కోరారు. దీంతో గురువారం విద్యాశాఖ అధికారులు ఆరా తీసి నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపారు.

జీవనాధారమైన భూములు ఇవ్వలేం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: వ్యవసాయం చేసుకుంటున్న భూములు పారిశ్రామికవాడకు ఇవ్వలేమని తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన రైతులు అన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కుక్కరాజుపల్లె రెవెన్యూ గ్రామానికి చెందిన రైతులు గురువారం సబ్‌కలెక్టరేట్‌ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ... తంబళ్లపల్లె నియోజవర్గం కుక్కరాజుపల్లె రెవెన్యూ గ్రామంలో ప్రభుత్వం ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటుకు 64 ఎకరాల భూమి తీసుకుంటుందోన్నారు. ఆ భూముల్లో ఒకటి, రెండెకరాలున్న సన్నకారు రైతులమే ఉన్నామన్నారు. తమకు ఈ భూములు తప్ప ఏ జీవనాధారం లేదని ఆవేదన చెందారు. ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే మేమంతా రోడ్డు మీదపడాల్సి వస్తోందన్నారు. తమ సమస్యను సబ్‌కలెక్టర్ చల్లాకల్యాణికు విన్నవించామన్నారు. దీనిపై పునరాలోచించి న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆ ఊరి గ్రామస్థులు పాల్గొన్నారు.

దర్గా అభివృద్ధికి కృషి

గుర్రంకొండ, న్యూస్‌టుడే: గుర్రంకొండ- సంగసముద్రం సరిహద్దులో ఉన్న షంషీర్‌ఖాన్ సాహీద్ రోజా దర్గాకు ముతవల్లిగా పి.కాలేషా మస్తాన్‌ను నియమిస్తూ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు నియామక పత్రాలను విజయవాడలో వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో గురవారం అందజేశారు. రెండేళ్లపాటు ఆయన ఈ దర్గాకు ముతవల్లిగా పనిచేస్తారన్నారు. ఈ సందర్భంగా కాలేషా మాట్లాడుతూ దర్గాను, ఆస్తులను పరిరక్షించడంతో పాటు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

మినీ అంగన్‌వాడీలకు మెయిన్ హోదా

నియామక పత్రాలను చూపిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: గర్భిణులు, పిల్లల సంరక్షణలో అంగన్‌వాడీలదే కీలక బాధ్యతని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. మదనపల్లె ప్రాజెక్టు పరిధిలోని 35 మినీ అంగన్‌వాడీ కార్యకర్తలను మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తలుగా అప్‌గ్రేడ్ చూస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ఉద్యోగోన్నతల పత్రాలను సీడీపీవో కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మదనపల్లె ఐసీడీఎస్ సీడీపీవో పరిధిలోని 249 మంది కార్యకర్తలకు మంజూరు చేసిన 5జీ చరవాణులను అందించారు. కార్యక్రమంలో సహాయ సీడీపీవో సునీత, సెక్టార్ సూపర్‌వైజర్లు, బీపీసీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బి.కొత్తకోట: బి.కొత్తకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని 55 మంది మినీలకు అంగన్‌వాడీలుగా ఉద్యోగోన్నతి కల్పించారు. బి.కొత్తకోట, పీటీఎం, ములకలచెరువు మండలాలకు చెందిన వారికి గురువారం నియామక పత్రాలను బి.కొత్తకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి కె.భాగ్యమ్మ పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీలకు కొత్త చరవాణులను అందజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

ఎంపీపీ బాధ్యతల స్వీకరణ

ఎంపీపీగా బాధ్యతలను స్వీకరిస్తున్న ఎన్.రాధ, పక్కన ఎంపీడీవో

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట ఎంపీపీగా ఎన్.రాధ గురువారం బాధ్యతలను స్వీకరించారు. మండల వైకాపా రాజకీయాల్లో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో వైస్‌ఎంపీపీ-1గా ఉన్న రాధను ఎంపీపీగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కొత్త ఎంపీపీగా బాధ్యతలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని హామీ ఇచ్చారు.

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

జంగంపల్లె(పీలేరు గ్రామీణ), న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా డీసీఈబీ కార్యదర్శి తాటిపర్తి గంగాధర్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని జంగంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. వంద రోజుల ప్రణాళికను పాటించడానికి ఈ స్టడీ మెటీరియల్స్ ఉపయోగపడతాయని ఆయన చెప్పారు.

సంఘాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయండి

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: మహిళా సంఘాలు రుణ సౌకర్యం పొంది ఆర్థికాభివృద్ధి సాధనకు కృషి చేయాలని డీఆర్‌డీఏ పీడీ నాగేశ్వరరావు సూచించారు. గురువారం తంబళ్లపల్లె, కురబలకోట, పెద్దమండ్యం మండలాల సంఘమిత్రలతో సమావేశం నిర్వహించారు. మహిళా సంఘాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి పునాదులు మీరేనన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మహిళా సంఘాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎంలు గంగాధర్, డైరీ ఏపిఎం సుజాత, శ్రీనివాసులు, నరసింహులు, సీసీలు ఉన్నారు.

పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్

కలికిరిగ్రామీణ, న్యూస్‌టుడే: పోక్సో కేసులో పరారీలో ఉన్న గడి గ్రామానికి చెందిన నిందితుడు సయ్యద్ జునైద్‌అహ్మద్‌ను కలికిరి- కలకడ మార్గంలోని అయోధ్య బస్టాప్ వద్ద అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు డీఎస్పీ ఎం.ఆర్.కృష్ణమోహన్ గురువారం తెలిపారు. కలికిరలో ఓ గ్రామానికి చెందిన మైనర్‌ను పెళ్లి చేసుకుంటానని అత్యాచారం చేసిన ఘటనలో బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు ఈ ఏడాది జనవరిలో కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న నిందితుడు పోలీసులకు చిక్కకుండా ఇతర రాష్ట్రాల్లో తలదాచు కుంటున్నట్లు వివరించారు.

40 ద్విచక్ర వాహనాల స్వాధీనం

కలకడ (న్యూస్‌టుడే): మండలంలోని ఇందిరమ్మ కాలనీలో గురువారం కలకడ సీఐ లక్ష్మన్న ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులు సక్రమంగా లేని 40 ద్విచక్రవాహనాలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సంబంధిత పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కలకడ, కంభంవారిపల్లె ఎస్ఐలు రామాంజినేయులు, శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలు నిర్వీర్యం చేసేందుకే పేర్ల మార్పు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం పథకాలను నిర్వీర్యం చేసేందుకే పేర్లను మార్పుచేస్తోందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు ఆరోపించారు. గురువారం పట్టణంలో ఆ సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సవరణకు నిరసనగా ఆ బిల్లుకు సంబంధించిన ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి హరిశర్మ, నారాయణ, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు రమేశ్‌బాబు, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం హాయ నిధి చెక్కుల పంపిణీ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మదనపల్లెను జిల్లా కేంద్రం చేయడానికి కృషి చేసిన మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషాను తొగటవీరక్షత్రియ సంఘం నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. స్థానిక చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంఘ అధ్యక్షుడు పురాణం చంద్రశేఖర్ అధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. మదనపల్లె ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన సీఎం చంద్రబాబు, నారా లోకేశ్, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తో పాటు ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు వారు కృతజ్ఞతలు తెలిపారు. తొగటవీరక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసుకునేందుకు మూడు ఎకరాల స్థలం మంజూరు చేయాలని వారు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్ నవీన్‌చౌదరి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు, తొగటవీర క్షత్రియ సంఘం గౌరవాధ్యక్షులు మోడెం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే షాజహాన్‌బాషాను సన్మానిస్తున్న తొగటవీర క్షత్రియ సంఘం నాయకులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. గురువారం రామారావుకాలనీ యూపీహెచ్‌సీ, మెప్మా కార్యాలయంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇలాంటి వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

❖ మదనపల్లె మండలంలోని కాట్లాటపల్లె, అమ్మచెరువు మిట్ట, బీకేపల్లె కాలనీ, చంద్రాకాలని, శివాజీనగర్, చౌడేశ్వరినగర్ ప్రాంతాల్లోని పలువురు బాధితులకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో రూ.15.15లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. శస్త్రచికిత్సలు చేయించుకుని ఇబ్బందులు పడుతున్నవారికి ప్రభుత్వం ఆసరగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో బాధితులతో పాటు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కిడ్నీ రాకెట్ కేసులో శాశ్వతికి ఊరట

ఈ నెల 24 వరకు అరెస్ట్ చేయొద్దని హైకోర్టు ఉత్తర్వులు జారీ



మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: కిడ్నీ రాకెట్‌కేసులో నిందితురాలుగా ఉన్న డాక్టర్ శాశ్వతికి హైకోర్టు మధ్యంతర ఉపశమనం కల్పిస్తూ ఇంటీరిమ్ రిలీఫ్ ఆర్డర్‌ను జారీ చేసినట్లు పోలీసులు గురువారం తెలిపారు. మదనపల్లెలో సంచలనం సృష్టించిన కిడ్నీ మార్పిడి రాకెట్ కేసులో 8ఏ నిందితురాలిగా ఉన్న డాక్టర్ శాశ్వతిని ఈ నెల 24 వరకు అరెస్టు చేయొద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఆమె తరఫు న్యాయవాది బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించగా ఈ తీర్పు ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. మదనపల్లె పట్టణంలోని గ్లోబల్ ఆసుపత్రిలో గతనెల 9వ తేదీన విశాఖపట్నం జిల్లా బొడ్డపాలెం గ్రామానికి చెందిన యమున(29) నుంచి కిడ్నీ తొలగిస్తుండగా ఆమె మృతి చెందిన విషయం విధితమే. ఈ కేసులో పోలీసులు అప్పటి అన్నమయ్య జిల్లా ప్రసుత్తం సస్పెండ్ అయిన డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఆంజనేయులుతో పాటు నిందితులుగా ఉన్న బాలరంగడు, మోహరాజ్, పద్మ, సత్య, సూరిబాబు, ఆపరేషన్ టెక్నీషియన్లు కడపకు చెందిన కొండయ్య, సుమన్‌లను అరెస్టు చేశారు. ఈ కేసులో పరరారీలో ఉన్న వైద్యుడు పార్థసారథిరెడ్డి కోసం గాలిస్తుండగా కోర్టులో లొంగిపోవడంతో ప్రస్తుతం వీరంతా మదనపల్లె సబ్‌జైలులో ఉన్నారు. ఈ కేసులో ఏ8గా ఉన్న శాశ్వతిపై కేసు ఉండటంతో ఆమె మదనపల్లె నుంచి పరారైంది. దీంతో ఆమె కోసం పోలీసులు గాలిస్తుండగా కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఇదిలా ఉండగా ఈ కేసులో శాశ్వతి భర్త, డాక్టర్ ఆంజనేయులు కుమారుడైన డాక్టర్ అవినాష్‌పై కూడా కేసు నమోదైంది. ఆయన కూడా పరారీలో ఉన్నారు. ఈ కేసులో శస్త్రచికిత్సలు చేసిన సమయంలో పనిచేసిన సిబ్బందితో పాటు పలువురు అరెస్టు కావాల్సి ఉంది.

జూదరుల అరెస్టు

పెద్దమండ్యం, న్యూస్‌టుడే: జిల్లావాండ్లపల్లెకు సమీపంలో దాడులు నిర్వహించి జూదం ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు గురువారం పోలీసులు చెప్పారు. వారి నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో నలుగురు పారిపోగా, పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ వెంకటేశ్వర్లు వివరించారు.

జాప్యం వద్దు.. జాగ్రత్త పడదాం

జిల్లాలో స్క్రబ్‌టైఫస్ కలకలం

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: జిల్లాలో స్క్రబ్‌టైఫస్ కేసులు కలకలం సృష్టిస్తున్నాయి. చిన్న పురుగుతో వచ్చే ఈ జబ్బుతో ప్రజలు భయపడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో ఈ లక్షణాలు ఎక్కువగా కన్పిస్తుండటంతో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తం అయ్యారు. ఇదివరకు పక్క జిల్లాలైన చిత్తూరు, తిరుపతిలో ఉండే ఈ కేసులు ఇప్పుడు అన్నమయ్య జిల్లాలో కూడా బయట పడుతుండటంతో వైద్య సిబ్బంది వైద్యసహాయక చర్యలతో పాటు పారిశుద్ధ్య పనులు ఆయా ప్రాంతాల్లో చేయిస్తోంది. ఇదివరకే నమోదైన, అనుమానిత కేసులున్న గ్రామాల్లో వైద్య సేవలందించడం సిబ్బంది ప్రారంభించారు.

46 కేసులు నమోదు...

అన్నమయ్య జిల్లాలో ఇప్పటి వరకు 46 కేసులు నమోదైనట్లు వైద్యశాఖ అధికారులు చెబుతున్నారు. మదనపల్లె మండలం సచివాలయాల పరిధిలోని సీటీఎం, బసినికొండ, ముజిబ్‌నగర్, శివాజీనగర్, రామారావుకాలనీ, ముదివేడులో ఒక్కో కేసు నమోదుకాగా, కొత్తవారిపల్లెలో రెండు కేసులు నమోదయ్యాయి. బి.కొత్తకోట మండలంలో, నిమ్మనపల్లె మండలంలో ఒక్కో స్క్రబ్ టైఫస్ కేసు నమోదైంది. అలాగే రామసముద్రం మండలంలో ఎలుకల మూత్రం ద్వారా వ్యాపించే లెప్టోస్పైరోసిస్ కేసు కూడా ఒకటి బయటపడింది.

✶ స్క్రబ్‌టైఫస్ పశువులు, ఎలుకలపై ఉండే చిగర్ అనే పురుగుల నుంచి వ్యాపిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. 5 రోజుల కంటే ఎక్కువ రోజులు జ్వరం, శరీరంపై నల్లమచ్చలు, తలనొప్పి వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యపరీక్షలు చేసుకోవాలని వైద్యులు సూచించారు.

జాగ్రత్తలు పాటించండిలా..

పొలాలు, గడ్డిప్రాంతాలకు వెళ్లే సమయంలో చేతులు, కాళ్లు పూర్తిగా కప్పుకొని ఉండేలా చూడాలి. మూసి ఉన్న బూట్లు ధరించాలి. చిగర్ కాట్లను నివారించడానికి బెంజాయిల్, బెంజాట్ ఉన్న రిపెలెంట్లు చర్మంపై, దుస్తులపై పూసుకోవాలి. నేలపై కూర్చున్న, పడుకున్న క్లాత్, పరుపులు వినియోగించాలి. సమీపంలో గడ్డి, పిచ్చిమొక్కలు లేకుండా చూసుకోవాలి. ఎలుకలు, కుక్కలు, పందులు దగ్గరకు రాకుండా చూడాలి.

ముందుగా గుర్తించాలి..

స్క్రబ్ టైఫస్ వ్యాధి కేసులు బయటపడుతున్న నేపథ్యంలో ప్రజలు జ్వరం వచ్చిన రెండు మూడు రోజుల తర్వాత రక్త పరీక్షలు చేయించుకోవాలి. జిల్లాలో ఇప్పటి వరకు 46 కేసులు వచ్చాయి. ప్రజలు జాగ్రత్తలు పాటిస్తే వీటి బారిన పడకుండా ఉండొచ్చు. దీర్ఘకాలిక జబ్బులున్న వారు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి. **- డాక్టర్ లక్ష్మీనరసయ్య, డీఎంహెచ్ఓ, అన్నమయ్య.**

EENADU
Classifieds
AUTO
JOBS

VEHICLES FOR SALE

Vehicle For Sale Registration No: AP40BE9007, Toyota Glanza VMT G2 Petrol BSVI Buyers Has Come to Along With ID'S Address Proof Cont: Indusind Bank Ltd, W/14-245 1st Floor, IVR Towers, Beside Saibaba School, ITI Circle, Kadapa-516003, Cont: 9952095789, 7550065615.

E-KART M/F . Q: Inter, Any Degree, Salary: 15,000/-, Online Available. Cell: 9014120139.

శ్రీవెంకటేశ్వర రియల్ ఎస్టేట్ బిల్డర్స్ నందు పనిచేయుటకు వీడియో ఎడిటర్స్, టెలికాలర్స్ కావలెను. శాలరీ 25K - 30K, ఎర్రముక్కపల్లి, R.S.రోడ్డు, కడప. ✆ 9885523043, 9949790325.

కామర్స్, సివిక్స్, ఎకనామిక్స్, తెలుగు లెక్చరర్లు, గణితం టీచర్స్, వార్డన్ క్లర్క్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్, బస్సు డ్రైవర్ కావలెను. ✆ 9966006758.

WE ARE HIRING
• SALES MANAGER 5-10 years experience
• AWM SERVICE 3-5 years experience
• SERVICE ADVISOR 3-5 years experience
• MECHANICS 5 years experience
Candidates can contact
NAVATA AUTOMOTIVES
✆ 9246494959

BUSINESS SERVICES

తాకట్టులో ఉన్న బంగారు విడిపించి అదే రోజు మార్కెట్ ధరకి కొనబడును. బంగారంపై ఋణాలు ఇవ్వబడును, 'గోల్డ్ లోన్ ఫ్రాంఛైజీ' ఇవ్వబడును. 8008195434

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

REAL ESTATE

LEASE/ RENT

జమ్మలమడుగు ప్రాంతంలో రెండు అగ్రికల్చర్ గోడౌన్లు లీజుకు / బాడుగకు ఇవ్వబడును. ఒక్కొక్క గోడౌన్ 30,240 చదరపు అడుగులతో 72 అడుగులు వెడల్పు 420 అడుగులు పొడవు, 18 అడుగులు ఎత్తుతో నీటి వసతి ట్రాన్స్ ఫార్మర్ కలదు. ✆ 9963478103.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చటపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ|| 350/- మాత్రమే
Contact :
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

జన్మదిన శుభాకాంక్షలు
తెలుగుదేశం పార్టీ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ నారాచంద్రబాబు నాయుడు గారి మార్గంలో నడుస్తూ...
తన వంతుగా పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి
చేస్తూ.. సమాజ సేవా తత్పరతను మది నిండా
నింపుకున్న జన హృదయనేత మా ఆత్మీయ నాయకుడు
శ్రీ చల్లా రామచంద్రారెడ్డి (బాబురెడ్డి)గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఇలాంటి
పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని
కోరుకుంటూ..
శ్రీ చల్లా రామచంద్రారెడ్డి గారు
(బాబురెడ్డి)
పుంగనూరు టిడిపి ఇంఛార్జి
తెలుగుదేశం పార్టీ, పులిచెర్ల మండలం

(c) eenadu

ఇంటర్‌లో శతక సాధనకు సంకల్ప్

ఓబులవారిపల్లె, రైల్వేకోడూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యను గాడిన పెట్టాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కార్పొరేట్ విద్యాలయాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని 'సంకల్ప్' అమలు చేస్తోంది. ఈ కార్యక్రమం 50 రోజులు ఉంటుంది. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు ఉత్తీర్ణతా శాతం పెంచడానికి అవసరమైన విద్యా సామగ్రి సమకూర్చడంతో పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోంది.

పరీక్షలు రాస్తున్న ఇంటర్ విద్యార్థులు

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23న ప్రారంభం కానున్నాయి. సంకల్ప్ కార్యక్రమం నవంబరు 24 నుంచి మొదలైంది. ఇది ఫిబ్రవరి 20వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ మేరకు కళాశాల్లో ఉదయం 9.10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రత్యేక బోధన సాగిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. అర్ధ సంవత్సర పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించారు. ఏ-కేటగిరీ విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించేలా తీర్చిదిద్దుతున్నారు. బీ, సీ గ్రేడు విద్యార్థులకు ఇంటర్ బోర్డు అందించిన విద్యా సామగ్రి ముఖ్యమైన ప్రశ్నలు చెప్పడం, చదివించడం, చూడకుండా రాయించడం చేస్తున్నారు. ఈ నెల 15 నుంచి ప్రీఫైనల్ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ నెల 21 నుంచి ఫిబ్రవరి 20వ తేదీ వరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు స్టడీ అవర్స్ నిర్వహించి నూరు శాతం ఫలితాల సాధనకు కృషి చేస్తారు. ఇదే సమయంలో విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడంతో పాటు వారిని చదివించడానికి కేర్ టేకర్లను నియమించారు. విద్యార్థులకు ఐఐటీ, నీట్‌పై రోజుకొక పీరియడ్ కేటాయించి బోధిస్తున్నారు.

రైల్వేకోడూరు నియోజకవర్గంలో..	కళాశాలలు	విద్యార్థులు
ప్రభుత్వ జూనియర్ కళాశాలలు	03	468
జడ్పీ ప్లస్-2 కళాశాలలు	02	125
కేజీబీవీ కళాశాలలు	04	179
మోడల్ స్కూల్స్	02	351
సాంఘిక సంక్షేమ గురుకులం	01	98
ప్రైవేట్ కళాశాలలు	05	1,262
మొత్తం	17	2,483

నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యం

నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా అన్ని కళాశాలల్లో బోధన జరుగుతోంది. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి సందేహాలను నివృత్తి చేస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాం. అందులో భాగంగా ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గుర్తించి ఆ మేరకు సమష్టిగా ముందడుగు వేస్తూ వారంతా ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తున్నాం.

- రవి, డీఐఈవో, అన్నమయ్య జిల్లా

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్ సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్ సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్దా ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్రే గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకునే లొకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్త విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్, డైన్ లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కుల్లో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. మ్యూజికల్ గ్రే గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. బాహుబలి సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివెల్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివెల్ - 2026' వేడుక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. షడ్రసోపేత విందు, అపరిమిత పానీయాలు, వినోదభరిత సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బీటీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, వివిధ ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో ఈ వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. మరిన్ని వివరాలకు.. www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్ 76598 76598

20న జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శన

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటిలోని డైట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 20న నిర్వహించనున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. విజిట్, ఆత్మ నిర్భర్ భారత్ కోసం సైన్స్ అనే ఇతివృత్తం ఆధారంగా పాఠశాల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు విద్యార్థులకు సైన్స్ ఫెయిర్లు నిర్వహించడం జరుగుతోందన్నారు. మండల స్థాయి విజేతలంతా పాల్గొని తమ ప్రాజెక్టులను ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ నుంచి 11 ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

సుండుపల్లి, న్యూస్‌టుడే: వినియోగదారుల హక్కులపై కస్తూర్బా పాఠశాలలో ఏపీ కన్జ్యూమర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. దుకాణాల్లో తినుబండారాలు, వస్తువులు కొనేటప్పుడు గడువు తేదీ పరిశీలించాలని తెలిపారు. వస్తువులు కొనేటప్పుడు రసీదులు తీసుకోవాలని తెలియజేశారు. సమావేశంలో వినియోగదారుల సంఘం రాయలసీమ అధ్యక్షుడు ఎం.ద్వారకానాథ్, జిల్లా అధ్యక్షుడు ఎం.అమ్మాజీరావు, జిల్లా కోశాధికారి సిద్దయ్య, కస్తూర్బా ఎస్‌వో శివశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు

చిన్నమండెం, న్యూస్‌టుడే: చిన్నమండెం దర్గా కాలనీలో బుధవారం సాయంత్రం కుక్కల దాడిలో మహ్మద్ అలీఖాన్ (7) గాయపడ్డాడు. అందిన సమాచారం మేరకు.. దర్గా కాలనీకి చెందిన కాజాఖాన్ కుమారుడైన బాలుడు స్థానిక ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. పాఠశాల ముగిసిన తర్వాత దర్గా కాలనీలోని మదరసాకు వెళ్లాడు. ఇంటికి వెళ్లే సమయంలో వీధిలోని కుక్కలు వెంటపడ్డాయి. ఒక కుక్క ఏకంగా బాలుడి ముఖంపైన దాడి చేసి గాయపరిచింది. గాయపడిన బాలుడిని రాయచోటికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చిన్నమండెంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గాయపడిన మహ్మద్ అలీఖాన్

సర్వే నంబరు 13 వద్ద మళ్లీ ఉద్రిక్తత

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని లక్ష్మీనగర్‌లో ఉన్న సర్వే సంఖ్య 13లో గురువారం మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడి స్థలాలను శుభ్రం చేయడానికి తహసీల్దారు అమర్‌నాథ్ తమ సిబ్బందితో వెళ్లారు. జేసీబీ వాహనాలతో చదును చేయిస్తుండగా అరుంధతీవాడ ప్రజలు అడ్డుపడ్డారు. అక్కడి స్థలాలు ఎన్నో ఏళ్లుగా తమ పెద్దల పేరుతో ఉన్నాయని, తాము గుడిసెలు నిర్మించుకుని సుమారు 40 ఏళ్లకు పైబడి నివాసం ఉంటున్నట్లు చెప్పారు. సదరు స్థలాలను సర్వే చేసి కొనుగోలుదారులకు చూపాల్సింది ఉన్నతాధికారులు ఆదేశించడంతో కొలతలు వేయడానికి అక్కడికి వచ్చినట్లు అధికారులు చెప్పారు. సర్వే సంఖ్యలు 7/1 నుంచి 7/5 వరకు ఉన్న స్థలాలను గత నెల 29న పోలీసులతో భారీ బందోబస్తు మధ్య సర్వే చేయించారు. 13 సర్వే నంబరులో స్థలాలను మరోసారి పోలీసు సహకారంతోనే శుభ్రం చేయించే పనులు చేపట్టడంతో ఉద్రిక్త నెలకొంది. ఈ విషయంపై తహసీల్దారును వివరణ కోరే ప్రయత్నం చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు. ఎస్.ఏ. లక్ష్మీప్రసాదరెడ్డి మాట్లాడుతూ తహసీల్దారు ఆదేశం మేరకు తాము బందోబస్తు కల్పించామన్నారు. ఘర్షణలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు వివరించారు. అధికారులు అక్రమార్కులకే వత్తాసు పలుకుతున్నారని దళితులు తాము సమర్పించే రికార్డులను, ఆధారాలను పట్టించుకోవడంలేదని గ్రామస్థులు రాజేంద్ర, భాస్కర్, రామయ్య, రమణయ్య తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పొక్లెయిన్‌ను అడ్డుకుంటున్న గ్రామస్థులు

నిండు జీవితానికి రెండు చుక్కలు: పీడీ

సుండుపల్లి, న్యూస్‌టుడే: అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి అయిదేళ్లలోపు పిల్లలందరికీ ఆదివారం జరిగే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సుండుపల్లి, రాయవరం వైద్యాధికారులు ప్రశాంత్, శేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సుండుపల్లిలో సుండుపల్లి, బీజీ రాయవరం ఆసుపత్రుల పరిధిలోని వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించగా రాయవరం ఆసుపత్రిలో దాని పరిధిలోని వారికి గురువారం శిక్షణ నిర్వహించారు. పల్స్ పోలియోను శాశ్వతంగా దూరం చేసేందుకు జరిగే కార్యక్రమంలో ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, అధికారులు భాగం కావాలని కోరారు. మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన అవగాహన సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ జిల్లా పథక సంచాలకులు హైమవతి, సీడీపీవో రాజమ్మ, వైద్యాధికారి ప్రశాంత్, తెదేపా మండల అధ్యక్షుడు సి. రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లిలో పల్స్‌పోలియో చుక్కల ప్రచార గోడపత్రాలు ప్రదర్శిస్తున్న స్త్రీ శిశు సంక్షేమశాఖ పీడీ, వైద్య సిబ్బంది

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

రాయచోటి, న్యూస్‌టుడే: దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో గురువారం రాయచోటి డివిజన్‌లోని దివ్యాంగులకు ఉచిత సహాయ జీవన ఉపకరణాలను పంపిణీ చేశారు. సామాన్య జనంలో దివ్యాంగులు కూడా ఒక భాగమన్నారు. సామాజిక ఆధారిత శిబిర కార్యక్రమంలో భాగంగా అలిమ్‌కో సంస్థ, జిల్లా పరిపాలన, ఎంఎస్ఎంఈ సంయుక్తంగా పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల అభివృద్ధి, పునరావాస సేవలతో పాటు సాధికారిత కృషి చేస్తున్నాయన్నారు. అవయవ లోపాలున్న దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, సహాయక ఉపకరణాలను అందించే బృహత్తర కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టిందని ఆయన తెలిపారు. జిల్లాలోని రాయచోటి, మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో ఆరు శిబిరాలు నిర్వహించి 832 మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. వీరికి రూ. 1,21,05,454 విలువైన 2,292 సహాయక పరికరాలు మంజూరు చేయడం జరిగిందని దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణకిశోర్ తెలిపారు. అనంతరం డివిజన్‌లోని 260 మంది దివ్యాంగులకు 659 రకాల ఉచిత సహాయ జీవన ఉపకరణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల కమిటీ ఛైర్మన్ గుడుపూడి నారాయణ స్వామి, సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వినికిడి పరికరాలు అందజేస్తున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

హైకోర్టు ఆదేశాలతో చెరువుల సర్వే

సుండుపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని కృష్ణారెడ్డి చెరువు ఆక్రమణల నిర్ధారణ నిమిత్తం హైకోర్టు ఆదేశాలతో గురువారం సర్వే, నీటి పారుదల శాఖ బృందం సంయుక్త సర్వే నిర్వహించారు. కృష్ణారెడ్డి చెరువు, మురళీరెడ్డి చెరువు వంకల ఆక్రమణల సర్వే నంబరు 1319లో ఆక్రమణలు నిర్ధారించాలని హైకోర్టు ఆదేశం నేపథ్యంలో జిల్లా సర్వే అధికారి భరత్ కుమార్, ఈఈ చెంగల్రాయుడు, ఏఈఈ నాగేంద్ర నాయక్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ గురవయ్య, మండల సర్వేయరు సులోచన పిటిషనర్లు శ్రీనివాసులు, కృష్ణమూర్తి, లక్ష్మీ నారాయణ సమక్షంలో సర్వే నిర్వహించారు. వంకకు ఇరువైపులా ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని గుర్తించి వారికి నోటీసులిచ్చి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొలతల మేరకు హద్దులు గుర్తించి తాత్కాలికంగా రాళ్లు గుర్తుగా పెట్టారు. చెరువుల, వంకల ఎఫ్ఎల్ఏ ఆక్రమణలు గురైతే 8465868128 నంబరు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామని జలవనరుల శాఖ ఏఈఈ నాగేంద్రనాయక్ తెలిపారు.

కృష్ణారెడ్డి చెరువు హద్దుల నిర్ధారణకు సర్వే చేస్తున్న సిబ్బంది

పార్టీ బలోపేతమే లక్ష్యం


తెదేపా జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌బాబును గజమాలతో సత్కరిస్తున్న తెదేపా నాయకులు, కార్యకర్తలు

రాయచోటి, న్యూస్‌టుడే: క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబు తెలిపారు. గురువారం ఆయనను కలిసేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. పార్టీలోని నాయకులు అందరినీ సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుగవాసితో నాయకుల భేటీ

వీరబల్లి: రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడిగా సుగవాసి ప్రసాద్‌బాబుకు పదవి ఇవ్వడం హర్షణీయమని తెదేపా మండల నాయకులు టి.శ్రీధర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, మధుసూదన్‌రెడ్డిలు అన్నారు. గురువారం ఆయన్ను కలిసి గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండలంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను వివరించారు. పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని వారు ప్రసాద్‌బాబును కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రామచంద్ర, సాకే రవికుమార్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

AUTO JOBS

VEHICLES FOR SALE

Vehicle For Sale Registration No: AP40BE9007, Toyota Glanza VMT G2 Petrol BSVI Buyers Has Come to Along With ID'S Address Proof Cont: Indusind Bank Ltd, W/14-245 1st Floor, IVR Towers, Beside Saibaba School, ITI Circle, Kadapa-516003, Cont: 9952095789, 7550065615.

E-KART M/F . Q: Inter, Any Degree, Salary: 15,000/-, Online Available. Cell: 9014120139.

శ్రీవెంకటేశ్వర రియల్ ఎస్టేట్ బిల్డర్స్ నందు పనిచేయుటకు వీడియో ఎడిటర్స్, టెలికాలర్స్ కావలెను. శాలరీ 25K - 30K, ఎర్రముక్కపల్లి, R.S.రోడ్డు, కడప. ✆ 9885523043, 9949790325.

కామర్స్, సివిక్స్, ఎకనామిక్స్, తెలుగు లెక్చరర్లు, గణితం టీచర్స్, వార్డన్ క్లర్క్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్, బస్సు డ్రైవర్ కావలెను. ✆ 9966006758.

BUSINESS SERVICES

తాకట్టులో ఉన్న బంగారు విడిపించి అదే రోజు మార్కెట్ ధరకి కొనబడును. బంగారంపై ఋణాలు ఇవ్వబడును, 'గోల్డ్ లోన్ ఫ్రాంఛైజీ' ఇవ్వబడును. 8008195434

WE ARE HIRING
• SALES MANAGER 5-10 years experience
• AWM SERVICE 3-5 years experience
• SERVICE ADVISOR 3-5 years experience
• MECHANICS 5 years experience
Candidates can contact
NAVATA AUTOMOTIVES ✆ 9246494959

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

REAL ESTATE

LEASE/ RENT

జమ్మలమడుగు ప్రాంతంలో రెండు అగ్రికల్చర్ గోడౌన్లు లీజుకు / బాడుగకు ఇవ్వబడును. ఒక్కొక్క గోడౌన్ 30,240 చదరపు అడుగులతో 72 అడుగులు వెడల్పు 420 అడుగులు పొడవు, 18 అడుగులు ఎత్తుతో సీటి వసతి ట్రాన్స్ ఫార్మర్ కలదు. ✆ 9963478103.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 350/- మాత్రమే
Contact : KDP: 9989997626 8008514248 PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

విద్యుత్తు ఉపకేంద్రాన్ని తనిఖీ చేసిన ఎస్ఈ

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : మండల పరిధిలోని గాదెల 33/11 విద్యుత్తు ఉపకేంద్రాన్ని గురువారం ఆ శాఖ ఎస్ఈ ఎ.సోమశేఖర్‌రెడ్డి తనిఖీ చేశారు. సబ్ స్టేషన్‌లోని 11 కేవీ ఫీడర్ల ట్రిప్పింగ్, డబుల్ ఎర్తింగ్‌కు సంబంధించి సరఫరా పరిస్థితి, విద్యుత్తు బ్రేకర్లను పరిశీలించారు. సంబంధిత రికార్డులను, విద్యుత్తు యూనిట్ల వాడకాన్ని పరిశీలించారు. లో-వోల్టేజీ సమస్య లేకుండా గ్రామాల్లో విద్యుత్తు సరఫరా సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించాలని, విద్యుత్ సంబంధించిన ఫిర్యాదులు వస్తే తక్షణమే పరిష్కరించాలని అధికారులకి సూచించారు. గ్రామాల్లో ప్రజలకు సోలార్‌పై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఈఈ ప్రియదర్శన్‌రెడ్డి, ఏఈ కిరణ్‌కుమార్, లైన్‌మెన్ చిన్న ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గాదెల ఉపకేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఈ సోమశేఖర్‌రెడ్డి, డీఈఈ, ఏఈ

చట్టాలపై అవగాహన తప్పనిసరి

గాలివీడు: పోలీసు చట్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఎగువగొట్టివీడు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పోలీసు చట్టాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, డ్రగ్స్, ర్యాగింగ్, బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మహిళలపై వేధింపులు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలపై శక్తి బృందం సభ్యులు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో గంజాయి విక్రేతలు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను మన్నూరు పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరి నుంచి మరింత సమాచారం రాబడుతున్నామని, త్వరలో పూర్తి సమాచారం తెలియజేస్తామని తెలిపారు.

రాయితీ దాణా పంపిణీ

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని సి.పొలిమేరపల్లె గ్రామంలో ప్రభుత్వం సరఫరా చేసిన రాయితీ దాణాను మండల తెదేపా అధ్యక్షుడు రెడ్డెప్ప ఆధ్వర్యంలో స్థానిక నాయకులు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలను కొనియాడారు. కార్యక్రమంలో చెన్నక్రిష్టారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంజన్నా.. పూజలందుకోవయ్యా!

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన పుల్లంపేట బజారువీధిలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేపట్టారు. తొలుత స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకు పూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

ప్రత్యేక అలంకరణలో అంజనీ సుతుడు

వినూత్న ఆవిష్కరణల వేదిక.. వైజ్ఞానిక ప్రదర్శన

● జిల్లా స్థాయికి ప్రదర్శనల ఎంపిక

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : వినూత్నమైన ఆవిష్కరణలు, పరిశోధనలతో భవిష్యత్తు శాస్త్రవేత్తలను తీర్చిదిద్దే వేదిక విద్యా వైజ్ఞానిక ప్రదర్శన అని మండల విద్యాశాఖ అధికారులు రాజేంద్రప్రసాద్, రెడ్డయ్య పేర్కొన్నారు. బుధవారం ఓబులవారిపల్లె ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు న్యాయ నిర్ణేతలుగా చంద్రశేఖర్, బాబురావు, పల్లవి, శాంతి హాజరయ్యారు.

చిట్వేలి, పుల్లంపేట: సమాజ పురోభివృద్ధికి విజ్ఞానశాస్త్రం కీలకమని చిట్వేలి, పుల్లంపేట ఎంఈవోలు ఖాజామొహిద్దీన్, ఈశ్వరయ్య, చక్రధర్‌రాజు, నాగతిరుమలరావు అన్నారు. చిట్వేలి ఉన్నత పాఠశాల, పుల్లంపేట ఆదర్శ పాఠశాలల్లో మండల స్థాయి సైన్స్ ఫేర్ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల ప్రాజెక్టులను జిల్లాస్థాయికి ఎంపిక చేసినట్లు ఎంఈవోలు తెలిపారు. చిట్వేలి మండలంలో చిట్వేలి, పాఠశాల, పోలోపల్లె, కేజీబీవీ పాఠశాలలు, పుల్లంపేట మండలంలో కొత్తపేట, ఆదర్శ పాఠశాల, అనంతంపల్లె పాఠశాలలు ప్రాజెక్టులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రిన్సిపల్ లీలాశ్రీహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాలివీడు, లక్కిరెడ్డిపల్లె: రోజురోజుకు సైన్సు ఎంతో అభివృద్ధి చెందుతోందని అందరూ గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈవోలు చక్రే నాయక్, వెంకటసుబ్బయ్య తెలిపారు. గురువారం గాలివీడు, లక్కిరెడ్డిపల్లి మండలాల పరిధిలోని ఆదర్శ పాఠశాలలలో మండల స్థాయి సైన్స్ ఫేర్ కార్యక్రమం నిర్వహించారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సూర్యుడు నాయక్, ప్రిన్సిపల్‌లు వర్ల రమేష్, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సుండుపల్లి: ప్రదర్శనలు విద్యార్థుల్లో విజ్ఞానాన్ని, సృజనాత్మకతను, పరిశీలన, ఆసక్తి, జిజ్ఞాసను పెంచి నూతన అన్వేషణలకు ప్రేరణగా నిలుస్తాయని ఎంపీడీవో సుధాకరరెడ్డి, ఎస్సై ఎస్‌కెఎం.హుసేన్, ఎంఈవో-2 రవీంద్ర నాయక్‌లు పేర్కొన్నారు. సుండుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. సుండుపల్లి, పింఛ హెచ్‌ఎంలు షాకిరాబేగం, ఫహీరాభాను, కేజీబీవి ఎస్‌వో శివశృతి, ఏపీ గిరిజన బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు నాయుడు పాల్గొన్నారు.

నందలూరు: విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని డిప్యూటీ డీఈవో నాగయ్య తెలిపారు. గురువారం నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏడు విభాగాల్లో తమ ప్రతిభా పాటవాలను చాటుకున్నారు.

నందలూరు: వైజ్ఞానిక ప్రదర్శనను పరిశీలిస్తున్న డీడీఈవో నాగయ్య

పుల్లంపేట : జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

గాలివీడు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎంఈవో నాగరాజు

అమాత్యా విను.. గాలివీడు బస్టాండు గోడు

గాలివీడు, న్యూస్‌టుడే: రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన రాయచోటి పరిధిలోని గాలివీడు ఆర్టీసీ బస్టాండు నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారింది. రాయచోటి, మదనపల్లె, కదిరి, కడప, వేంపల్లె డిపోల నుంచి బస్సు సర్వీసులు నడుపుతున్నారు. నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికుల సంఖ్య అధికంగా ఉంది. బస్టాండు ఆవరణాన్ని వ్యాపారులు ఆక్రమించారు. మూడు బస్సులు మాత్రమే నిలబడడానికి వీలుంది. మిగిలిన సర్వీసులు రోడ్డుపై నిలిపి ప్రయాణికులను దింపేసి వెళ్తున్నాయి. రాయచోటి-కదిరి మార్గాల్లో నడుస్తున్న సర్వీసులు ఆవరణంలోకి రాకుండా నేరుగా వెళ్తుండటంతో వృద్ధులు, మహిళలు, పిల్లలు అవస్థలు పడుతున్నారు. సర్వీసుల కోసం ఎదురు చూసే ప్రయాణికులు సేద తీర్చు కోవడానికి బస్టాండులో తగిన వసతులు కల్పించలేదు. బల్లలపై కూర్చొని ఉంటే కొన్ని బస్సులు బస్టాండులోకి ప్రవేశించకుండానే వెళ్లిపోతున్నాయి. దీంతో గ్రామీణులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అద్దెలకు గదులు, స్థలాలను గుత్తేదారులకు ఇవ్వడంతో లాభార్జన చూసుకుంటున్నారే తప్ప సదుపాయాలు కల్పించడానికి శ్రద్ధ చూపడం లేదంటున్నారు. మరుగుదొడ్లు నిర్వహించడంతో మహిళలకు ఊరటనిస్తోందది. వర్షపు నీటితో ఆవరణం చిత్తడిగా మారుతోంది. సిమెంటు రోడ్లు వేయాలని పలువురు కోరుతున్నారు.

ఆక్రమణలతో ఇరుకుగా మారిన గాలివీడు ఆర్టీసీ బస్టాండు ఆవరణం

(c) eenadu

క్రికెట్ విజేత సుండుపల్లి

క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన సుండుపల్లి ఉపాధ్యాయుల జట్టు ఇదే

సుండుపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న క్రీడల్లో భాగంగా డివిజన్ స్థాయి క్రికెట్ పోటీల్లో గురువారం సుండుపల్లె జట్టు విజయం సాధించింది. చిట్వేలి జట్టు నిర్ణీత 14 ఓవర్లలో 110 పరుగులు చేయగా సుండుపల్లె జట్టు 11 ఓవర్లలో లక్ష్యాన్ని సాధించి విజయాన్నందుకుంది. ఓపెనర్ అంజి 47 పరుగులు సాధించి విజయంలో కీలక పాత్ర పోషించారు. హెచ్‌ఎం ఎం.అమ్మనాయక్ జట్టు ట్రోఫీ అందుకున్నారు.

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

మీ భవిష్యత్తుకు మీరే సారథులు

పుల్లంపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధనకు సారథులు కావాలని ఎంఈవో-1 చక్రధర్‌రాజు అన్నారు. గురువారం పుల్లంపేట కస్తూర్బాలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు, ఉద్యోగులు తమ ఆసక్తులు, నైపుణ్యాలు, సామర్థ్యాలకు సరిపోయే వృత్తిని ఎంచుకోవాలన్నారు. నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవడం, ఇంటర్వ్యూలకు సిద్ధమవడం, ఉంటాయన్నారు. ప్రిన్సిపల్ రూతేమేరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పిస్తున్న ఎంఈవో చక్రధర్‌రాజు, అధికారులు

నిండు జీవితానికి రెండు చుక్కలు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: నిండు జీవితానికి రెండు చుక్కలు నినాదంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని 21వ తేదీన ప్రారంభించనున్నామని వైద్యులు రాజశేఖర్ అన్నారు. గురువారం ముక్కావారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారిని అంగవైకల్యం నుంచి కాపాడవచ్చు అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకట సుబ్బయ్య, ఉషారాణి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సుండుపల్లి: మండలంలోని రాయవరంలో వైద్యాధికారి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది పల్స్‌పోలియో ర్యాలీ నిర్వహించారు. ఆదివారం జరిగే పల్స్‌పోలియో కార్యక్రమంలో తల్లులు ఐదేళ్లలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని ప్రచారం చేశారు.

సంబేపల్లె: చిన్నారుల జీవితానికి రెండు పోలియో చుక్కలు రక్షణగా నిలుస్తాయని సంబేపల్లె పీహెచ్‌సీ వైద్యులు సూర్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 5 సంవత్సరాలలోపు చిన్నారులందరికి ఈ నెల 21 ఆదివారం పోలియో చుక్కలు వేయించాలని వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లు చేసిందన్నారు. సంబేపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1,701 మంది చిన్నారులుండగా 3 రూట్లకు గాను 23 బూతులు ఏర్పాటు చేశామన్నారు. దేవపట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1,890 మంది చిన్నారులుండగా 2 రూట్లకు గాను, 25 బూతులను ఏర్పాటు చేశామన్నారు. ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఓబులవారిపల్లెలె పల్స్‌పోలియో చుక్కల కార్యక్రమంపై సిబ్బందికి సూచనలిస్తున్న వైద్యుడు రాజశేఖర్

రాయవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారి, సిబ్బంది

ఎన్నాళ్లకెన్నాళ్లకు.. మంచిరోజులొచ్చె రహదారులకు

* టెండర్ల దశలో చిన్నమండెం-సుండుపల్లి
* గాలివీడు-గుర్రంకొండ రోడ్లకూ నిధులు

చిన్నమండెం, న్యూస్‌టుడే: రాయచోటి డివిజన్ పరిధిలో అధ్వానంగా మారిన రహదారులకు త్వరలో మోక్షం రానుంది. వీటిలో చిన్నమండెం-దేవపట్ల ప్రధాన రహదారితో పాటు రాయచోటి-సుండుపల్లి, గాలివీడు-గుర్రంకొండ మార్గాలున్నాయి. స్టేట్ హైవే కింద వీటి పనులకు నిధులు మంజూరయ్యాయి. ఈ మూడు రహదారులకు ప్రభుత్వం రూ.8.75 కోట్లు మంజూరు చేసింది. ప్రస్తుతం పనులకు సంబంధించి టెండర్ల దశలో ఉన్నాయి.

■ చిన్నమండెం-దేవపట్ల ప్రధాన రోడ్డు డబుల్ రోడ్డుగా మార్చేందుకు ఎన్‌డీబీ కింద గత ప్రభుత్వ హయాంలో రూ.16 కోట్లతో పనులు మొదలు పెట్టారు. పనులు మొదలు పెట్టిన గుత్తేదారు కల్వర్టులు వెడల్పు చేశారు. తర్వాత పనులు సాగలేదు. ఈ రోడ్డుకు ప్రస్తుతం రూ.2 కోట్లతో టెండర్లు పిలిచారు. ఈ ప్రక్రియ పూర్తయితే చిన్నమండెం నుంచి రోడ్డు అధ్వానంగా ఉన్నంత వరకు రోడ్డును రెన్యువల్ చేయనున్నారు.

■ ఏళ్ల తరబడి పనులు సాగక ఇబ్బందులు పడుతున్న రాయచోటి-సుండుపల్లి రోడ్డు పనులకు రూ.2.75 కోట్లతో టెండర్లు పిలిచారు. ఈ రోడ్డులో గుత్తేదారు పనులు చేసిన చోట కాకుండా మిగతా చోట్ల పనులు చేయనున్నారు.

■ గాలివీడు-గుర్రంకొండ మార్గానికి రూ.4 కోట్లతో టెండర్లు పిలిచారు. గాలివీడు నుంచి 5.4 కిలోమీటర్ల దూరం రోడ్డు నిర్మించనున్నారు.

గుంతలమయంగా మారిన చిన్నమండెం-దేవపట్ల రోడ్డు

ఇందులో 1.5 కిలోమీటర్ల దూరం డబుల్ రోడ్డుగా మార్చనున్నారు. ఈ రోడ్లలో ఏర్పడిన గుంతల కారణంగా వాహన చోదకులు నానాపాట్లు పడుతున్నారు. పనులు పూర్తయితే చోదకుల కష్టాలు తీరిపోనున్నాయి.

■ ఈ రోడ్లపై రాయచోటి రోడ్లు భవనాలశాఖ డీఈఈ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ మూడు రోడ్లకు ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. ఈ ప్రక్రియ టెండర్ల దశలో ఉందని, పూర్తయితే పనులు మొదలవుతాయని వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)
రాజంపేట : 9441872651
రాయచోటి : 9703622242
రైల్వేకోడూరు : 9703572572

విద్యుత్తు స్తంభాల ఏర్పాటు

స్పందనకు వందనం

రైల్వేకోడూరు: పట్టణంలోని చిట్వేలి రోడ్డులో ఉన్న శ్రీనివాస నగర్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు విద్యుత్తు తీగలు తెగిపడడంతో వరాహం మృతి చెందింది. దీనిపై స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేయడంపై ఈ నెల 8వ తేదీన 'ఈనాడు'లో 'విద్యుత్తు తీగలతో ప్రాణసంకటం' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ విషయంపై స్పందించిన డీఈఈ ప్రియదర్శన్‌రెడ్డి మంగళవారం ఆ ప్రాంతంలోని పాత విద్యుత్తు స్తంభాలను, తీగలను తొలగించి సరికొత్తవి ఏర్పాటు చేయించారు. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.
- న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

?: రాయచోటి పురపాలికలోని పీటీఎం పల్లెలో సీసీ రోడ్లు లేవు. మట్టిదారులే దిక్కు. అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణం చేపట్టాలి? **- బాబు, స్థానికుడు**

✓: పురపాలక పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధులు వెచ్చించి ప్రాధాన్యతా క్రమంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం. త్వరలో ఈ ప్రాంతాల్లో కూడా సీసీ రోడ్ల నిర్మాణం చేపడతాం. **- విశ్వ కిరీటి, పురపాలక ఏఈ**

?: రాయచోటి మండలం ఏపిలవంకపల్లెకు సంచార పశు వైద్య వాహనం రావడం లేదు. ఫోన్ చేసి పశువులకు సమస్య ఉందని తెలిపినా సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు? **- రామచంద్ర, గ్రామస్థుడు**

✓: గ్రామానికి సంచార పశువైద్య వాహనంతో పాటు పశు వైద్యుడిని కూడా పంపిస్తాం. మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటాం. **- గుణశేఖర్ పిళ్లై, జేడీ**

?: మండల పరిధిలోని యండపల్లె గ్రామం బోయపల్లెలో కాలువలు లేకపోవడంతో నివాసాల నుంచి వచ్చే మురుగు మొత్తం ఖాళీ స్థలాల్లో, రోడ్లపై నిల్వ ఉంటోంది. దీంతో దోమలు వృద్ధి చెంది అనారోగ్యం పాలవుతున్నాం? **- వెంకటేశ్వర్లు, గ్రామస్థుడు**

✓: వెంటనే సిబ్బందిని పంపి పల్లెలో పేరుకుపోయిన మురుగు నిల్వలను తొలగిస్తాం. కాలువల నిర్మాణ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం. **- రమాదేవి, పంచాయతీ సెక్రటరీ**

?: పట్టణంలో సీసీ రోడ్లు దెబ్బతిని గుంతలమయంగా మారాయి. అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలి? **- సాన్విక, స్థానికురాలు**

✓: పురపాలక పరిధిలో సీసీ రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించాం. ప్రాధాన్యతా క్రమంలో త్వరితగిన గుంతలను పూడ్చి వేస్తాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. **- విశ్వ కిరీటి, ఏఈ, రాయచోటి పురపాలక సంఘం**

వాడీవేడిగా సర్వసభ్య సమావేశం

వీరబల్లి, న్యూస్‌టుడే: మండలంలో ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం సభ్యులు, అధికారుల మధ్య వాడీవేడిగా జరిగింది. గ్రామాల్లో చిన్నపాటి సమస్యలు పరిష్కరించలేకున్నామని సర్పంచులు సభ దృష్టికి తీసుకెళ్లారు. పలు శాఖల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్లి సర్పంచి సోమారపు నాగార్జునాచారి ఎల్లంపల్లిలో మురుగు రోడ్డుపై నిల్వ చేరి చుట్టుపక్కల వారికి దుర్గంధం వెదజల్లుతోందని పలుమార్లు అధికారులకు తెలిపినా పట్టించుకోలేదన్నారు. ఈ విషయమై స్థానికులకు సమాధానం చెప్పుకోలేకున్నామన్నారు. ఎంపీడీవో గౌస్‌పీర్ సమాధానమిస్తూ తక్షణం నీటి నిల్వ లేకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పదవులు ముగుస్తున్నా నేటికి గ్రామాల్లో అధ్వానంగా ఉన్నాయని వాపోయారు. కాలువలు, వీధిలైట్ల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ లైన్‌లో మురుగు కాలువ పరిస్థితి అధ్వానంగా ఉందని చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకెళ్లారు. సత్వరం చర్యలు తీసుకుని రోడ్డుపై మురుగు ప్రవహించకుండా చూడాలని కోరారు. ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా ప్రజల సమస్యలపై అధికారులు స్పందించాలని కోరారు. గ్రామీణ రోడ్లపై జిల్లా కలెక్టర్‌కు నివేదించినట్లు ఎంపీడీవో సభ్యులకు సూచించారు. ఆయా శాఖలకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు సభలో వివరించారు. ఏఈలు వెంకటేసు, ప్రసాద్, ఏవో స్వాతి ఏపీఎం ఖాదర్‌వలీ, ఏపీవో చంద్రకళ, ఐసీడీఎస్, ట్రాన్స్‌కో తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బడి ముందే చెత్త.. చదువుకునేదెట్టా!

పట్టణంలోని అంకమ్మనగర్‌లో ఉన్నత పాఠశాల ఎదుటే పంచాయతీ చెత్త కుండీ ఏర్పాటు చేశారు. స్థానికులు ఆ ప్రాంగణంలోనే చెత్తాచెదారాలను వేస్తుండడంతో ఇబ్బందికరంగా మారుతోందని విద్యార్థులు, ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఇక్కడ సుమారు 800 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాలకు వెళ్లాలన్నా - బయటకు రావాలన్నా ఇలా చెత్తాచెదారం మధ్య తిరగాల్సిందే. దుర్గంధానికి తరగతి గదుల్లో సైతం ముక్కులు మూసుకుని చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పిల్లలు చెబుతున్నారు. చెత్తను శుభ్రం చేసి స్థానికులకు అవగాహన కల్పించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రైల్వేకోడూరు**

ఆకుపచ్చ తోరణ స్వాగతం



రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు అల్లుకుని పచ్చని పందిరిలా వాహన చోదకులకు స్వాగత తోరణంలా ఆహ్వానిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పంచుతున్నాయి. ఎండ వేళ ఆ చెట్ల నీడ కొచ్చేసరికి కొంత సమయం విశ్రమించడం ద్వారా వేసవి తాపం తీర్చుకుంటున్నారు కొందరు. చక్రంపేట నుంచి చిట్వేలి వైపు వెళ్లే రోడ్డులో పలుచోట్ల ఇలాంటి స్వాగత తోరణాలు దర్శనమిస్తున్నాయి. **- న్యూస్‌టుడే, పుల్లంపేట**

గృహ హింసపై కేసు నమోదు

పొలిమేరపల్లి (సుండుపల్లి): చిన్నగొల్లపల్లి పంచాయతీ కొత్తజంగంపల్లెకు చెందిన ఉత్తరావతి ఫిర్యాదు మేరకు ఆమె భర్త అత్త మామలపై గృహహింస కేసు నమోదు చేశామని ఎస్సై ఎస్‌కెఎం హుస్సేన్ తెలిపారు. కొత్తజంగంపల్లెకు చెందిన తనకు రాయచోటిలోని వెంకటేశుతో 15 సంవత్సరాల క్రితం వివాహమైందని కొంత కాలంగా తనను మానసికంగా, శారీరకంగా హింసిస్తూ అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. భర్త వెంకటేశుతో పాటు అత్త మామలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

హిందూ సమ్మేళనం రేపు

చిన్నమండెం: మండల పరిధిలోని పడమటికోన గ్రామం తొగటపల్లె శ్రీ చౌడేశ్వరీదేవీ ఆలయ ఆవరణలో శనివారం హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో హిందూ ధర్మం, సంస్కృతి, సమాజం తదితర అంశాలపై వక్తలు మాట్లాడతారని వివరించారు. కార్యక్రమానికి హిందువులు కలిసికట్టుగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మత్తు పదార్థాలతో అనర్థాలు

పుల్లంపేట: మత్తు పదార్థాలకు బానిసలైతే బంగారు భవిష్యత్తు పాడవుతుందని భజరంగ్‌దళ్ ప్రముఖ్ పెంచల్‌రెడ్డి అన్నారు. గురువారం కొత్తపేట ఉన్నత పాఠశాలలో యువతకు నశా ముక్త్ యువ వికసిత్ భారత్‌పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువతే మన దేశ సంపదని వారు చెడు మార్గాల బాట పడితే దేశ సంపద తరిగి పోతుందన్నారు. యువత మేల్కొని భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలన్నారు. ప్రముఖులు మణికంఠ, శ్రీనివాసులు, నరేంద్ర, ప్రసాద్, మహేష్, బాలాజీ, సునంద తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో నిందితులు

రాజంపేట గ్రామీణ: రాజంపేట మండలం మందరం గ్రామానికి చెందిన ఓ బాలికను వేధించారని మందరం, హత్యరాల, రాంనగర్‌కి చెందిన ముగ్గురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనిపై మన్నూరు సీఐ ప్రసాద్‌బాబును అడగ్గా బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు యువకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు.

మద్యం దుకాణంలో చోరీ: రాజంపేట మండలం బోయనపల్లిలోని మేఘన మద్యం దుకాణంలో రూ.1.5 లక్షల నగదు చోరీ జరిగినట్లు మన్నూరు పోలీసులు తెలిపారు. ఆ దుకాణం యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నాయకుల చొరవతో తీరిన సమస్య

సుండుపల్లి, న్యూస్‌టుడే: తెదేపా మండల అధ్యక్షుడు సి.రమేష్ నాయుడు చొరవతో సుండుపల్లి - అగ్రహారం ప్రధాన మార్గంలో బీఎస్ఎన్ఎల్ టవర్ సమీపంలో రహదారిపై మురుగు నీరు నిలువ ఉండటంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బంది పడేవారు. దీనిని గమనించిన రమేష్ నాయుడు గురువారం జేసీబీ ద్వారా నీరు నిలువ లేకుండా వెళ్లిపోయేలా కాలువ తీయించడంతో ఇంత కాలం ఉన్న ఇబ్బందులు తొలగిపోయాయని స్థానికులు, పాదచారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

దాతల దాతృత్వం అభినందనీయం

పుల్లంపేట, న్యూస్‌టుడే: దాతల దాతృత్వం అభినందనీయమని ఎంఈవోలు చక్రధర్‌రాజు, నాగతిరుమలరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని రామసముద్రం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ మండల తెదేపా అధ్యక్షుడు వెంకటరమణనాయుడు తండ్రి వెంకటయ్య నాయుడి వర్ధంతిని పురస్కరించుకుని విద్యార్థులకు విద్యాసామగ్రి, చాపలు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులు, గ్రామ పెద్దలు, అతిథులకు తిథి భోజనం అందించారు. వెంకటయ్య దేవరకొండలో వెలసిన కనక రుద్రమ్మ ఆలయానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణమనాయుడు, చంద్రశేఖర్‌నాయుడు, నారాయణనాయుడు, విజయకుమార్ చౌదరి, ఉపాధ్యాయులు, సీఆర్పీలు ఎంఐఎస్ తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రం పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి అందిస్తున్న ఎంఈవోలు, దాత, తెదేపా నాయకులు

తపాలా సేవలు గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించాలి

రైల్వేకోడూరు: తపాలా శాఖలో పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది శాఖ ద్వారా ప్రజలకు అందజేస్తున్న సేవలను విస్తరించాలని సూపరింటెండెంట్ రాజేష్, రాజంపేట సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ వెంకట ప్రసాద్ సూచించారు. గురువారం వారు రైల్వేకోడూరులో పర్యటించారు. ప్రజలకు మంచి సేవలందిస్తున్నందున రెడ్డివారి పల్లె బ్రాంచి పోస్టు మాస్టర్ చెన్నయ్యను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. . గ్రామ ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు అక్కడి బడుగు, బలహీన వర్గాల వారికి చేయూతనివ్వాలన్నారు. ఆయా వర్గాల్లో పదేళ్లలోపు ఆడ పిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని అందజేయాలన్నారు. వారికి మొదటి డిపాజిట్‌గా రూ.250 చెల్లించి మార్గ దర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు.

రెడ్డివారిపల్లె పోస్టు మాస్టర్ చెన్నయ్యకు బహుమతి అందజేస్తున్న సూపరింటెండెంట్

విద్యార్థుల ప్రతిభకు పదును

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని విక్టరీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన అంశాలు (కరెంట్ అఫైర్స్), జనరల్ నాలెడ్జ్ అంశాల్లో పరీక్షలు ఏర్పాటు చేశారు. ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతుల నుంచి మొత్తం 210 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో తొమ్మిదవ తరగతికి చెందిన కే.కీర్తి, ఆర్.లక్ష్మీ స్రవంతి, ఎనిమిదవ తరగతి చదువుతున్న బి.పవన్ విజేతలుగా నిలిచారు. ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి వారికి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షకు హాజరైన విద్యార్థులు

← విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు

అక్రమార్కులపై చర్యలు తప్పవు

వీరబల్లి, న్యూస్‌టుడే: చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా ప్రభుత్వం అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని, వాటి పట్ల మొగ్గు చూపాలని రాయచోటి గ్రామీణ సీఐ రోశన్ అన్నారు. గురువారం మండలంలోని శికారుపాళెంలో ప్రత్యేకంగా గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎలాంటి సమస్య ఉన్నా తనదృష్టికి తీసుకు రావాలన్నారు. పోలీసులు అన్ని వేళల అందుబాటులో ఉంటారన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్సై నరసింహారెడ్డి, పోలీసులు, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్‌రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాజంపేట జిల్లా కోరుతూ నేడు ప్రజాగర్జన

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని కోరుతూ శుక్రవారం ప్రజా గర్జన కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపడుతున్నట్లు ఐకాస నాయకులు తెలిపారు. నెల రోజులుగా వివిధ రూపాల్లో నిరసనలు, ఆందోళనలు, ర్యాలీలు చేపట్టిన ఐకాస 9 రోజులుగా రిలే దీక్షలు చేపడుతోంది. ఈ దీక్షలకు వివిధ సంఘాలు, పార్టీలు, ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభించగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులతో భారీ ర్యాలీలు నిర్వహించాయి. ఈ క్రమంలో శుక్రవారం రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లోని అన్ని మండలాల నుంచి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, విద్యార్థులు, ప్రజలు తరలిరానున్నట్లు ఐకాస తెలిపింది. సుమారు 10 వేల మందితో చేపడుతున్న ప్రజా గర్జనను విజయవంతం చేయాలని, మన ఆవేదన, బాధను, సమస్యను రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా అందరి గొంతుకను వినిపిస్తామని తెలిపారు. 9వ రోజు దీక్షలో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతాప్‌రాజు బృందం, కళాకారుల బృందం భైటాయించారు. ఐకాస నాయకులు పూల భాస్కర్, ప్రభాకర్ నాయుడు, టి.లక్ష్మీనారాయణ, డాక్టర్ సుధాకర్, చల్లా సుధాకర్, సుబ్బనరసయ్య, డాక్టర్ నవీన్‌కుమార్, ఎస్ఎస్ పంత్, మేడుకొండు రవికుమార్‌నాయుడు, సంజీవరావు, ఎంఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరులో నిర్వహించిన ర్యాలీలో భాజపా జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్, నాయకులు, కార్యకర్తలు

రాజంపేటలో జిల్లా సాధనకు ఐకాస రిలే దీక్ష.. మద్దతిస్తున్న వివిధ పార్టీల నాయకులు

రైల్వేకోడూరు: అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలంటూ రైల్వేకోడూరులో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గురువారం ఆటో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు, ఆటోలతో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమాలకు జిల్లా భాజపా అధ్యక్షుడు సాయిలోకేష్ ముఖ్య అతిథిగా హాజరై వారికి సంఘీభావం తెలిపారు. ఇక్కడి ప్రజల మనోభావాలను ప్రభుత్వ పెద్దలు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఐకాస అధ్యక్షుడు ముత్యాల పెంచలయ్య, పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు రాయచోటిలో
IP No : 15/2025

జయలక్ష్మి, భర్త జగదీష్‌బాబు, R/o ఉప్పరపల్లి, H/o మడితాడు, టి.సుండుపల్లె మండలం, అన్నమయ్య జిల్లా. - పిటీషనరు

Vs

1. ఎస్.గోపాల్‌రెడ్డి, తండ్రి Not Known, R/o N.G.O.కాలనీ, Near హరినాథరెడ్డి డిగ్రీ కాలేజ్, రాయచోటి.
2. ఎ.సుబ్బమ్మ, తండ్రి Not Known, R/o కొత్తపేట, రాయచోటి టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా,
3. పంగిమళ్ళ లక్ష్మిరెడ్డి, తండ్రి Not Known, R/o మానస హోటల్, రాయచోటి టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా,
4. ప్రదీప్, తండ్రి Not Known, R/o రాజీవ్ స్వగృహ, కడప రోడ్, రాయచోటి మండలం, అన్నమయ్య జిల్లా,
5. కళ్యాణి, భర్త Not Known, R/o S.N. కాలనీ, రాయచోటి టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా,
6. పి.విష్ణువర్ధన్, తండ్రి Not Known, R/o మోటకట్ల గ్రామం, రాయచోటి టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా,
7. శైలజారెడ్డి, భర్త Not Known, R/o బెంగళూరు, కర్ణాటక,
8. యోగి, తండ్రి Not Known, R/o Near మానస హోటల్, రాయచోటి టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా,
9. జి.సుబ్రమణ్యం, తండ్రి Not Known, R/o తిమ్మసముద్రం గ్రామం, టి.సుండుపల్లె మండలం, అన్నమయ్య జిల్లా,
10. రాధ టేకూర్, భర్త Not Known, R/o గంగనేరు క్రాస్, ఉప్పరపల్లి గ్రామం, రామాపురం మండలం, అన్నమయ్య జిల్లా,
11. పి.సుధాకర్‌రెడ్డి, తండ్రి Not Known, R/o కడపవాండ్లపల్లి, గాలివీడు మండలం, అన్నమయ్య జిల్లా,
12. ఎస్.బీబీలత, భర్త Not Known, R/o Near రాజు బుక్‌స్టాల్, కొత్తపేట, రాయచోటి టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా,
13. లక్ష్మిప్రసన్న, భర్త Not Known, R/o కొత్తపేట, రాయచోటి టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా,
14. జి.లావణ్య, భర్త Not Known, R/o మానస హోటల్, మదనపల్లె రోడ్, రాయచోటి టౌన్ మరియు మండలం, అన్నమయ్య జిల్లా,
15. పంగిమళ్ళ కుమారి, భర్త Not Known, R/o మానస హోటల్, మదనపల్లె రోడ్, రాయచోటి టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా,
16. వై.సురేష్‌బాబు, తండ్రి Not Known, R/o అభిరుచి హోటల్, మదనపల్లె రోడ్, రాయచోటి టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా.

- రెస్పాండెంట్స్ No: 1 to 16

ప్రకటన

పై నెంబరు దావాలో పిటీషనరును ఇన్‌సాల్వెన్స్‌గా తీర్మానించమని రెస్పాండెంట్లు అయిన మీపైన I.P. పిటీషను దాఖలు చేసియున్నది. సదరు పిటీషనులో మీరు **29-12-2025**వ తేదీన ఉదయం 10:30 గంటలకు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా ఖండితముగా తెలియజేయడమైనది.

By Order of the Court
ఇట్లు : శ్రీ యం.ఇలియాస్, B.Sc., LL.B., పిటీషనరు తరఫున వకీలు, రాయచోటి.
Cell No : 9703710303

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

దారి సమస్య పరిష్కరించాలని ఆందోళన

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని పీటీఎం పల్లె నుంచి సుండుపల్లె రోడ్డు మార్గంలోకి వెళ్లే రహదారిని కొందరు ఆక్రమించి స్థానికులకు దారి లేకుండా చేస్తున్నారని.. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు స్థానికులతో కలసి నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ నరసింహ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. దారి సమస్యను పరిష్కరిస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చినట్లు పార్టీ నాయకులు తెలిపారు. నాయకులు మావులూరి విశ్వనాథ్, వెంకట చలపతి, రఘునాథ్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న లిబరేషన్ పార్టీ నాయకులు, స్థానికులు

చట్టం పటిష్ఠంగా అమలు చేయాలి

రాయచోటి, న్యూస్‌టుడే: దళితుల రక్షణ కోసం ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఎస్సీ, ఎస్టీ యాక్టును పటిష్ఠంగా అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రామాంజనేయులు తెలిపారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన గ్రామీణ సీఐ ఎస్.కె.రోషన్‌ను గురువారం కలిసి ఘనంగా సత్కరించారు. దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, కుల వివక్షత చూపుతున్న వారిపై సకాలంలో స్పందించి దళిత వర్గాలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదైన వెంటనే నిందితులపై చర్యలు తీసుకోవాలన్నారు. నెలలో ఒక రోజు దళితవాడల్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టి దళిత వర్గాల్లో మనోధైర్యాన్ని నింపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అబ్బవరం నాగయ్య, రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రామీణ సమస్యలు ప్రస్తావించండి

ఈనాడు మీతోడు

జడ్పీ సీఈవోతో ఫోన్ ఇన్ నేడు

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల నిర్వహణలో సమస్యలను ప్రస్తావించేందుకు 'ఈనాడు' మీకు అవకాశం కల్పిస్తోంది. డయల్ యువర్ జడ్పీ సీఈవో కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇందులో పాల్గొని ప్రజలు ప్రస్తావించే సమస్యలపై స్పందించడానికి జిల్లా పరిషత్తు సీఈవో **వి.జ్యోతిబసు** అంగీకరించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, మండల పరిషత్తు కార్యాలయాలు, గ్రామ సచివాలయాల సిబ్బంది పనితీరు, జడ్పీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, డీడీవో కార్యాలయాల ద్వారా అందే సేవలు, జడ్పీ మంజూరు చేసిన సీపీడబ్ల్యూఎస్, పీడబ్ల్యూఎస్ పథకాల గురించి గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని గ్రామీణ ప్రాంత ప్రజలు మాట్లాడొచ్చు. ఇందుకు మీరు చేయాల్సిందల్లా ఈ కింది నంబరుకు ఫోన్ చేసి విషయాన్ని సూటిగా ప్రస్తావించడమే.

98499 03355 | తేదీ: శుక్రవారం (19.12.2025) | సమయం: ఉదయం 10.30 నుంచి 11.30 వరకు

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు సిద్ధం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి బాలిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలో శుక్రవారం నుంచి అండర్-18 బాలబాలికల 44వ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు నిర్వహించనున్నారు. క్రీడా ప్రాంగణంలో బాలబాలికలకు వేర్వేరుగా కోర్టులు సిద్ధం చేశారు. కోర్టుల నలువైపులా ప్రేక్షకులు వీక్షించేందుకు గ్యాలరీలు ఏర్పాటు చేశారు. ప్రధాన వేదికను తీర్చిదిద్దారు. ❖ బాలబాలికల 26 జట్లు ఒక్కొక్కటిగా పంగులూరు చేరుకుంటున్నాయి. వివిధ జిల్లాల నుంచి 400 మంది క్రీడాకారులు, 52 మంది శిక్షకులు, మేనేజర్లు, 50 మంది సాంకేతిక అధికారులు, 150 మంది వాలంటీర్లు పాల్గొననున్నారు.

పంగులూరు చేరుకున్న క్రీడాకారిణులు

పడవల్లో విహారం.. పర్యాటకానికి మణిహారం

వేసవి నాటికి అందుబాటులోకి..

బాపట్ల, న్యూస్‌టుడే

కేరళ అలెప్పీ తరహాలో సముద్ర వెనుక జలాలు, వాగులు, కాలువల్లో విహారానికి చకచకా అడుగు పడుతోంది. ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో బాపట్ల మండలం ఆదర్శనగర్ నుంచి నిజాంపట్నం హార్బర్ వరకు 3 హౌస్ బోట్లు నడపడానికి పర్యాటక శాఖ అనుమతిచ్చింది. రానున్న వేసవి నాటికి వీటిని అందుబాటులోకి తీసుకురావడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. బాపట్ల, కర్లపాలెం, నిజాంపట్నం తీర మండలాల్లోని పేరలి కాలువ, నల్లమడ వాగు, తూర్పు తుంగభద్ర కాలువ, సముద్ర వెనుక జలాల ఉప్పుటేరు, మడ అడవులు, అటవీ ప్రాంతం ప్రకృతి అందాలకు నెలవు. ఈ మార్గాన పడవల్లో విహారం ప్రాజెక్టు ప్రారంభించాలని రెండు దశాబ్దాలుగా ప్రతిపాదనలు ఉన్నా కార్యరూపం దాల్చలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యాటక రంగాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. పర్యాటకులను ఆకర్షించడానికి హౌస్ బోటింగ్ ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ రంగంలో అనుభవమున్న అలెప్పీకి చెందిన సంస్థతో పాటు మన రాష్ట్రానికి చెందిన సంస్థ కలిసి విలాస బోట్లు నడపడానికి ముందుకు వచ్చాయి. పర్యాటకులు రాత్రి వేళ పడవల్లోనే బస చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

పేరలి కాలువ

మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం

ప్రభుత్వం సూర్యలంకను పర్యాటక క్లస్టర్‌లో చేర్చి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోంది. స్వదేశీ దర్శన్ 2.0 పథకం కింద సముద్ర తీరంలో పర్యాటకులకు మెరుగైన వసతుల కల్పనకు రూ.97.52 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించింది. బీచ్ టూరిజం ప్రాజెక్టుకు 25 ఎకరాలు కేటాయించారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రిసార్టులు, హోటళ్ల నిర్మాణం జరగాలని.. ఇందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

హౌస్ బోటింగ్

పర్యాటకులను ఆకర్షించడానికి హౌస్ బోటింగ్ ప్రవేశపెడుతున్నారు. ఇందుకు ఆదర్శనగర్, పొగరు, తుమ్మలపల్లి, నిజాంపట్నం హార్బర్ సమీపంలో ఐదు జెట్టీలు నిర్మించి పడవలకు విద్యుత్తు సౌకర్యం కల్పించే పనులు చేపట్టనున్నారు. ఒక బోటులో తొమ్మిది, మరో బోటులో మూడు, ఇంకో బోటులో రెండు పడక గదులుంటాయి. వీటి నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. మొత్తం 30 కి.మీ. పైగా పడవల్లో విహారం ఉంటుంది. మార్గ మధ్యలో పర్యాటకులు ప్రకృతి అందాలు తిలకించేలా ప్రణాళికలు రూపొందించారు. బోట్లు నడపనున్న ప్రైవేటు ఆపరేటర్లు కలెక్టర్ వినోద్ కుమార్‌తో సమావేశమై చర్చించారు. అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టును పట్టాలెక్కించడానికి చర్యలు తీసుకుంటున్నారు.

ప్రభుత్వ సేవలు బాగు

67.7 శాతం ప్రజల సంతృప్తి

బాపట్ల, న్యూస్‌టుడే

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అమరావతిలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో బాపట్ల జిల్లాలో ప్రభుత్వ సేవల తీరు, ప్రజల సంతృప్తి స్థాయి వివరాలను వెల్లడించారు. అన్ని రకాల ప్రభుత్వ సేవలపై నిర్వహించిన ఐవీఆర్ సర్వేలో ప్రజల నుంచి 67.7 శాతం సంతృప్తి వ్యక్తమైంది. 32.3 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలపై నేరాల నిరోధంలో రాష్ట్ర స్కోర్ 64.6 కన్నా జిల్లా స్కోర్ 68.5 శాతంతో మెరుగ్గా ఉంది. డ్రగ్స్, గంజాయి విక్రయాలు, అక్రమ రవాణాను అరికట్టడంలో పోలీసు శాఖ పనితీరు బాగుంది. స్టాంపులు, రిజిస్ట్రేషన్లు.. పక్కా గృహాల నిర్మాణ పురోగతికి సంబంధించి ఐదో ర్యాంకు వచ్చింది. అన్న క్యాంటీన్ల నిర్వహణలో రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిచింది. ఆర్టీసీ బస్సులు, స్త్రీ శక్తి పథకం అమల్లో జిల్లా అగ్రస్థానం సాధించింది.

బస్టాండ్లలో వసతులు కరవు.. పట్టణాల్లో పారిశుద్ధ్యం విషయంలో పరిస్థితి కొంత మెరుగైనా.. ఇంకా మెరుగుపడాల్సి ఉంది. ఇందులో జిల్లా 15వ ర్యాంకుకే పరిమితమైంది. రేషన్ పంపిణీలో ఆరు.. వైద్య ఆరోగ్య సేవల్లో పది.. రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీలో తొమ్మిదో స్థానంలో నిలిచింది. ఆర్టీసీ బస్టాండ్లలో మౌలిక వసతులపై ప్రజల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. జిల్లా 23వ స్థానానికి పడిపోయింది. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో మూడు, విద్యుత్తు సేవల్లో తొమ్మిదో స్థానంలో నిలిచింది. డంపింగ్ కేంద్రాల్లో ఇసుక అందుబాటులో లేకపోవడంతో చాలాదూరం నుంచి వాహనాల్లో తీసుకెళ్లాల్సి రావడంతో నిర్మాణదారులపై భారం పడుతోంది. ఈ కారణంగా జిల్లా 16వ స్థానానికి దిగజారింది.

సమావేశానికి హాజరైన కలెక్టర్ వినోద్‌కుమార్

కలెక్టర్‌కు సీఎం ప్రశంస

నిషేధిత జాబితా(22ఏ) భూముల సమస్య పరిష్కారంలో జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచింది. కలెక్టర్ల సదస్సులో గురువారం రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్చ జరిగింది. ప్రజల నుంచి వచ్చిన అర్జీలు పరిశీలించి వేగంగా పరిష్కరిస్తున్నారని కలెక్టర్ వినోద్ కుమార్‌ను సీఎం ప్రశంసించారు. కలెక్టర్ మాట్లాడుతూ 22ఏ భూముల సమస్యపై ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై విచారణకు కలెక్టరేట్లో డీఆర్వో, ఆర్డీవో, తహసీల్దారు, వీఆర్వోలు, సర్వేయర్లతో కలిసి ప్రతి శుక్రవారం మూడు గంటలు ప్రత్యేక కసరత్తు చేస్తున్నామన్నారు. నిబంధనల ప్రకారం ఉన్న దస్త్రాలకు ఆమోదం తెలిపి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్నామన్నారు. సీఎం స్పందిస్తూ రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో ఇదే విధానాన్ని అనుసరించి భూముల సమస్యలు వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు.

గుర్తిద్దాం.. బయటపడదాం

చీరాల అర్బన్, వైకుంఠపురం, వేటపాలెం, న్యూస్‌టుడే

క్యాన్సర్ మహమ్మారి చాపకింద నీరులా విస్తరిస్తోంది. తొలి దశలో గుర్తిస్తే మెరుగైన వైద్యం అందించి నయం చేయవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. చాలామంది అవగాహన లోపంతో ముందస్తు పరీక్షలు చేయించుకోవడానికి ముందుకు రాని పరిస్థితి ఉంది. ఏదైనా ఇబ్బంది వచ్చినప్పుడు వైద్యులను సంప్రదించి, పరీక్షలు చేయించుకుంటున్నారు. ఆ సమయంలో తేడా ఉంటే ప్రధాన నగరాల్లోని ఆసుపత్రులకు వెళ్లి రూ.లక్షలు ఖర్చు చేయాల్సి వస్తోంది. స్థానికంగా పరీక్షలు నిర్వహిస్తున్నారని, సద్వినియోగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మహిళలైతే మూడు పదుల వయసు దాటిన వారు విధిగా ఏడాదికొకసారి ముందస్తు పరీక్షలు చేయించుకుంటే ఈ మహమ్మారి నుంచి రక్షించుకోవడానికి అవకాశం ఉంటుందనే అభిప్రాయాన్ని వైద్యులు వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో పెరుగుతున్న క్యాన్సర్ కేసులు

నోటి క్యాన్సర్ పరీక్ష చేస్తున్న వైద్య సిబ్బంది

బాధితుల్లో మహిళలే ఎక్కువ

ఎస్‌సీడీ సర్వేలో భాగంగా వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పరీక్షలు చేస్తున్నారు. లక్షణాలుంటే సమీపంలోని సీహెచ్‌సీ, ప్రాంతీయ వైద్యశాలల్లో ప్రాథమిక పరీక్షలు చేస్తున్నారు. అనంతరం వారిని గుంటూరు జీజీహెచ్, ఒంగోలు రిమ్స్‌కు వ్యాధి తీవ్రతను బట్టి పంపుతున్నారు. గత ఏడాది నవంబరులో ఎంఎల్‌హెచ్‌పీ (మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్) సిబ్బందితో ఎస్‌సీడీ సర్వే 3.0 చేశారు. ఆ సమయంలో ఎక్కువగా బీపీ, చక్కెర వ్యాధులపైనే దృష్టిసారించడంతో క్యాన్సర్ అనుమానిత లక్షణాలున్న కేసులు తక్కువగా నమోదయ్యాయి. ఎస్‌సీడీ 4.0 సర్వేలో భాగంగా సెప్టెంబరు నుంచి ఇప్పటివరకు 2,80,783 మందికి పరీక్షలు చేశారు. రెండు సార్లు నిర్వహించిన పరీక్షల్లో ఇప్పటి వరకు 217 కేసుల్ని గుర్తించారు. ఇందులో మహిళలు అధికంగా ఉన్నారు.

రెండు సర్వేల్లో ఇలా..

రకం	బాధితులు
నోటి	98
బ్రెస్ట్	77
సర్వైకల్	42

పంచాయతీలకు కాసుల దన్ను

బాపట్ల, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు కేటాయించిన ఆర్థిక సంఘం నిధుల్ని గత వైకాపా ప్రభుత్వం దారిమళ్లించి గ్రామాల్ని నిర్వీర్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామ స్వరాజ్యం సాకారం దిశగా అడుగులు వేస్తోంది. పంచాయతీలకు కేంద్రం నుంచి వచ్చే ప్రతిపైసా సక్రమంగా అందించి గ్రామీణులకు పౌరసేవలు మెరుగ్గా అందేలా చర్యలు తీసుకుంటోంది. ❖ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం తొలి విడత నిధుల్ని పంచాయతీలకు మంజూరు చేసింది. ఏ పంచాయతీకి ఎంత కేటాయించారనే వివరాల్ని తాజాగా తెలియజేశారు. నిధుల్ని పంచాయతీల ఖాతాల్లో జమ చేస్తున్నారు.

❖ నిధుల్ని తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం (స్వచ్ఛత, ఘన వ్యర్థాల సేకరణ, డ్రెయిన్ల నిర్మాణం), వీధి దీపాల నిర్వహణకు వినియోగించుకోవచ్చు. ❖ పల్నాడు జిల్లాలో 519 గ్రామ పంచాయతీలకు రూ.30.77 కోట్లు, బాపట్ల జిల్లాలో 426 పంచాయతీలకు రూ.20.53 కోట్లు మంజూరు చేశారు.

జిల్లాకు రూ.20.53 కోట్లు

ఓ కాలనీలో రోడ్డు, డ్రెయిన్ దుస్థితి

వివరం	పంచాయతీలు	నిధులు (రూ.)
బేసిక్ గ్రాంట్	426	6,63,05,334
టైడ్ గ్రాంట్	426	13,90,81,754

సర్‌ఛార్జీ బకాయిలు కూడా జమ చేస్తే..

'గ్రామ పంచాయతీల ఖాతాల్లో 15వ ఆర్థిక సంఘం తొలి విడత నిధులు జమ చేయడం మంచి పరిణామం. రిజిస్ట్రేషన్ సర్‌ఛార్జీ బకాయిలు కూడా పంచాయతీలకు అందిస్తే పౌరసేవలు మరింత మెరుగయ్యే అవకాశం ఉంటుంది' అని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు జాస్తి వీరాంజనేయులు తెలిపారు.

ఆహార ధాన్యాల కొరత నివారించేలా పరిశోధనలు

గుంటూరు, న్యూస్‌టుడే: ఆహార ధాన్యాల కొరతను నివారించేలా శాస్త్రవేత్తలు పరిశోధనలు చేయాలని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి శారద జయలక్ష్మీదేవి అన్నారు. గుంటూరు సమీప లాంలోని విశ్వవిద్యాలయంలో జాతీయ నూనెగింజల పరిశోధన స్థానం హైదరాబాద్, ఆంగ్రూ సంయుక్త ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌లో గుర్తించిన అంశాలపై పరిశోధన ప్రణాళికను రూపొందించేందుకు గురువారం కార్యశాల జరిగింది. ఐఐఓఆర్ సంచాలకులు, నోడల్ అధికారి ఆర్.కె.మాథుర్ అధ్యక్షత వహించారు. శారద జయలక్ష్మీదేవి మాట్లాడుతూ రైతులు, ప్రజలకు ఉపయోగపడేలా పరిశోధనలు చేయాలన్నారు. గుంటూరు ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో ఎస్సీ ఉప ప్రణాళిక కింద రైతులకు నువ్వు విత్తనాలు పంపిణీ చేశారు.

ఉజ్వల యోజనకు గ్రీన్ సిగ్నల్

ముంతావారి సెంటర్ (చీరాల అర్బన్), న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద నాలుగేళ్ల కిందట ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఇప్పుడు మళ్లీ ఆ పథకాన్ని పునఃప్రారంభించింది. పేద మహిళలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయనుంది. కనెక్షన్‌తోపాటు తొలి సిలిండర్ ఇస్తారు. తరువాత నుంచి లబ్ధిదారు తీసుకునే ప్రతి సిలిండర్‌కు రూ.300 రాయితీ ఇస్తారు. పథకం కనెక్షన్ల మంజూరుకు ఏజెన్సీల నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు.

నిబంధనలు ఇవీ.. ❖ రేషన్ కార్డులో పేర్కొన్న పేరుపై ఎటువంటి గ్యాస్ కనెక్షన్ గతంలో తీసుకుని ఉండకూడదు. ❖ ఆధార్, బ్యాంకు ఖాతాల జిరాక్స్ పత్రాలు అందజేయాలి ❖ నెలకు రూ.10 వేల కంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారు అనర్హులు ❖ ఇందుకు తహసీల్దార్ ఇచ్చిన ఆదాయ ధ్రువపత్రాన్ని అందజేయాలి ❖ అర్హులైన మహిళలు ఏజెన్సీల వద్దకు వెళ్లి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చు.

కష్టాలు దాటుకుని.. విజయశిఖరం చేరుకుని

నూతన ఎస్సైల మనోగతం

అమ్మానాన్నల కష్టాలు చూశారు.. పేదరికంతో పోరాటం చేశారు. పట్టుదలతో చదివి ఎస్సై కొలువులు సాధించారు. ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకుని జిల్లాలో 11 మంది ఎస్సైలుగా కొలువుదీరారు. విజయం వెనుక దాగి ఉన్న శ్రమను 'ఈనాడు'తో పంచుకున్నారు.

భర్త ప్రోత్సాహంతో..

గుంటూరు జిల్లా రెడ్డిపాలెం మా ఊరు. ఇంటర్ చదువుతున్నప్పుడు అమ్మ చనిపోయింది. తర్వాత ఆరేళ్లకు నాన్న కూడా దూరమయ్యారు. పెళ్లయ్యాక భర్త ప్రోత్సాహంతో చదువు పూర్తిచేసి 2019లో సచివాలయంలో మహిళా పోలీస్‌గా ఎంపికయ్యా. ఓ వైపు ఉద్యోగం చేస్తూనే 2023లో ఎస్సై పరీక్ష రాశా. మొదటి ప్రయత్నంలోనే కొలువు సాధించా. ప్రస్తుతం నరసరావుపేట రెండో పట్టణ ఎస్సైగా బాధ్యతలు తీసుకున్నా. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు మాదకద్రవ్యాలు అరికట్టడంలో ప్రత్యేక చొరవ చూపుతా. **– బీఆర్ యశ్నా**

పేదరికాన్ని ఎదురొడ్డి..

మాది కృష్ణా జిల్లా గుడివాడ. నాన్న శ్రీనివాసరావు తాపీమేస్త్రి, అమ్మ పద్మావతి వ్యవసాయ కూలీ. వారిద్దరూ ఎంతో కష్టపడి నన్ను చదివించారు. వారి కష్టాలు చూసి ప్రభుత్వ కొలువు సాధించాలని నిర్ణయించుకున్నా. నూజివీడులో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశా. 2019లో గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ఎస్సై పరీక్షలకు సన్నద్ధమయ్యా. మొదటి ప్రయత్నంలోనే ఎంపికయ్యా. ప్రస్తుతం నాదెండ్ల స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టా. పేదలకు న్యాయం చేయడానికి మొదటి ప్రాధాన్యమిస్తా. **– వెంకటేశ్వరరావు**

అమ్మ కష్టం తీర్చేందుకు..

బాపట్ల జిల్లా జె.పంగులూరు మాది. నాన్న చిన్నరామాంజనేయులు పదేళ్ల కిందట చనిపోయారు. అమ్మ సునీత వ్యవసాయ కూలి పనులు చేస్తూ చదివించారు. డిగ్రీ పూర్తి చేశాను. మా కుటుంబం, బంధువుల్లో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగులు లేరు. అమ్మ కష్టం తీర్చడానికి ఎస్సైనయ్యా. మాచవరం స్టేషన్‌లో బాధ్యతలు తీసుకున్నా. వారం వారం గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, నిరుద్యోగ యువతలో మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తా. **– కె.పవన్‌కుమార్**

కడుపు మాడ్చుకుని చదివా

మాది ప్రకాశం జిల్లా కంభం. అమ్మానాన్నలు చిన్నకిరాణా దుకాణం నడుపుతూ చదివించారు. 2019లో ఎమ్మెసీ పూర్తిచేశా. 2020లో ఎస్సై పరీక్ష రాసినా ఎంపిక కాలేదు. 2023లో ఎంపికయ్యా. కాకినాడలో శిక్షణ తీసుకుంటున్న సమయంలో నెలకు రూ.ఆరు వేలు ఖర్చు అయ్యేది. అమ్మానాన్నలను ప్రతినెల డబ్బులు అడిగి ఇబ్బంది పెట్టలేక ఒక్కోరోజు భోజనం చేసేవాడిని కాదు. ఒక్కపూటతో సరిపెట్టుకుంటూ వచ్చా. ఇటీవల దాచేపల్లి స్టేషన్‌లో బాధ్యతలు తీసుకున్నా. పేదల కష్టం తెలుసు.. వారికి న్యాయం చేసేందుకు మొదటి ప్రాధాన్యమిస్తా. **– ఎస్‌కే ఖాసింవలీ**

– ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, మాచవరం, దాచేపల్లి, చిలకలూరిపేట గ్రామీణ, మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట)

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. అమరావతిలో సీఎం చంద్రబాబు నిర్వహించిన సదస్సులో గురువారం ఎస్పీ మాట్లాడారు. జిల్లాలో ఎన్‌హెచ్ 216ఏ, 16, 167ఏ, నామ్ ఎక్స్‌ప్రెస్ వే, జీబీసీ రోడ్డు, వేమూరు - కొల్లూరు - వెల్లటూరు మార్గాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించి వేగ నియంత్రణ, రేడియం స్టిక్కర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గంజాయి, డ్రగ్స్ విక్రయాలు, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా కళాశాలలు, పాఠశాలల్లో ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. సైబర్ నేరాల దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి సారించి.. 86 కేసుల్లో రూ.1.62 కోట్ల నగదు బ్యాంకుల్లో ఫ్రీజ్ చేశామని వివరించారు. బాధితులకు రూ.1.09 కోట్ల నగదు అందించామని, రాష్ట్రంలో ఇదే అత్యధిక మొత్తమని తెలిపారు.

ఉమామహేశ్వర్, ఎస్పీ

దుబాయ్‌లో ఉద్యోగావకాశాలు

22 వరకు దరఖాస్తుకు ఆహ్వానం

గుంటూరు, న్యూస్‌టుడే: యువతకు ఉపాధే లక్ష్యంగా కూటమి సర్కారు అందివచ్చిన అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తోంది. జిల్లా, రాష్ట్రం, దేశ, విదేశాల్లోనూ ఉద్యోగావకాశాల వివరాలను వారికి తెలియజేస్తూ.. ఆసక్తి, అర్హత ఉన్నవారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. తాజాగా దుబాయ్‌లో ఉద్యోగావకాశాలకు సంబంధించి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ క్రమంలో ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని, ఈ నెల 22 చివరి తేదీగా ప్రకటించినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు గురువారం తెలిపారు.

అర్హతలు ఇవీ.. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్హతతో పురుషులకు దుబాయ్‌లో లాజిస్టిక్స్, ఏవియేషన్ రంగంలో పని చేయడానికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. ఇందుకు 10వ తరగతి విద్యార్హతతో పాటు 21 నుంచి 37 సంవత్సరాల మధ్య వయస్సు వారై ఉండాలి.

సదుపాయాలు ఇలా.. ❖ వసతి, రవాణా, వైద్యం, బీమా, వర్క్‌వీసా, విమాన టికెట్ ఉచితంగా అందిస్తారు. ❖ వ్యక్తిగతంగా, ఆన్‌లైన్‌లో ఇంటర్వ్యూకు హాజరుకావచ్చు. నెలకు వేతనం రూ.24,450. ❖ అభ్యర్థి శారీరకంగా దృఢంగా ఉండాలి. అధిక బరువు ఉండకూడదు. ఎల్‌టూ లెవల్ ఆంగ్లం వచ్చి ఉండాలి. కఠిన పరిస్థితుల్లోనూ పని చేసేందుకు సిద్ధంగా ఉండాలి.

❖ దరఖాస్తులను లింక్ https://naipunyam.ap.gov.in ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వివరాలకు కమాండ్ కంట్రోల్: 99888 53335, 87126 55686, 87901 18349, 87901 17279 నంబర్లను సంప్రదించవచ్చు.

మహాస్తూపం.. ఆధ్యాత్మిక వైభవం

ముప్పాళ్ల (ఈపూరు), న్యూస్‌టుడే: ఈపూరు మండలం ముప్పాళ్లలోని శిర్డీ సాయిబాబా దేవాలయం(సేవాశ్రమం)లో 116 అడుగుల ఎత్తైన సాయికోటి మహాస్తూపానికి అనేక ప్రత్యేకతలున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో శిర్డీసాయి సేవాశ్రమాల్లో మొత్తం 30 సాయికోటి మహాస్తూపాలుండగా ముప్పాళ్ల స్తూపం నిర్మాణంలో మూడోది కాగా.. ఎత్తులో రెండోది. మొదటది శ్రీకాకుళం జిల్లా ఆనందపురం, రెండోది ఏలూరు జిల్లా పెదవేగి, 2002లో ముప్పాళ్లలో నిర్మించారు. పెదవేగిలోని స్తూపం 120 అడుగుల ఎత్తుతో మొదటి స్థానంలో ఉంది. ముప్పాళ్ల సాయికోటి మహాస్తూపాన్ని ఆరోగ్య స్తూపంగా పిలుస్తారు. దీనివద్ద అయిదు అధ్యాయాలు పారాయణం చేసి, పీఠం చుట్టూ 11 సార్లు ప్రదక్షిణలు చేసి కొబ్బరికాయ కొడితే అనారోగ్య సమస్యలు తొలగుతాయని, కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం రోజు 5 కోట్ల సాయి నామాల పుస్తకాలను భక్తులు స్తూపం దిగువన ఉన్న పీఠంలో నిక్షిప్తం చేస్తారు. గత 23 సంవత్సరాల నుంచి ఇలా చేస్తున్నారు.

రైతన్నకు డిజిటల్ సేవలు

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: డిజిటల్ ఇండియాలో భాగంగా ఆధునిక జీవనంలో ఎలాంటి సమాచారం కావాలన్నా అరచేతిలోని చరవాణి వైపు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు డిజిటల్ సేవలందించేందుకు వీలుగా 'ఫార్మర్ చాట్' పేరుతో ప్రభుత్వం ప్రత్యేక యాప్ అందుబాటులోకి తెచ్చింది. డిజిటల్ గ్రీన్, ట్రస్ట్ సహకారంతో రూపొందించిన ఈ యాప్ ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, కోళ్ళ, మేకల పెంపకం, మత్స్య సాగుకు సంబంధించిన మెలకువలు, తెగుళ్ల నివారణ తదితర అంశాలు సంబంధించిన వివరాలను తెలుసుకునే సదుపాయం కల్పించింది.

సలహాలు.. సందేహాల నివృత్తికి ఫార్మర్ చాట్ యాప్

- మనం మొబైల్ ఫోన్‌లో లొకేషన్ ఆధారంగా అదే రోజుతో పాటు రానున్న నాలుగైదు రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉంటాయో చెబుతుంది.
- ఏయే పంటలకు ఎలాంటి ఎరువులు వినియోగించాలి. నీరు ఎప్పుడు పెట్టాలి. కీటకాల నివారణ తదితర అంశాలపై సమగ్ర సలహాలు అందిస్తుంది.
- సాగు చేస్తున్న పంటలకు సంబంధించి ఎలాంటి సలహా కావాలన్నా వాయిస్ రూపంలో సంక్షిప్త సందేశం టైపు చేయడం ద్వారా, పంట ఫొటోలు పంపడం ద్వారా పొందొచ్చు. సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు.

24\7 సేవలు: యాప్ ద్వారా సందేహాలు నివృత్తి చూసుకోవచ్చు. డిజిటల్ సహాయకులు అందుబాటులో ఉండి అవసరమైన సలహాలు అందిస్తారు. ఎంచుకున్న భాషలో పంట సాగవుతున్న ప్రాంతానికి అనుగుణంగా సూచనలు పొందొచ్చు. వివిధ పంటలకు సంబంధించిన తెగుళ్ల నివారణ వీడియోలు కూడా వీక్షించొచ్చు. మార్కెట్ సమాచారమూ తెలుసుకోవచ్చు. యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది.

పంచాయతీరాజ్ కార్యశాలకు అధికారుల ఎంపిక

గుంటూరు, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీలను సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సమీపంలోని కానూరులో ఏపీఎస్ఐఆర్‌డీ-పీఆర్‌లో ఈ నెల 19, 20 తేదీల్లో కార్యశాల జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 50 మంది అధికారులను ఎంపిక చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాపరిషత్తు సీఈవో జ్యోతిబసు, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల డీపీవోలు బి.వి.నాగసాయికుమార్, కె.నాగేశ్వరనాయక్, కె.ఎల్.ప్రభాకరరావు, పెదకాకాని, చీరాల డిప్యూటీ ఎంపీడీవోలు కె.శ్రీనివాసరావు, ఎ.రామకృష్ణ, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ తిరుపతిరావులను కార్యశాలకు పంపాలని ఏపీఎస్ఐఆర్‌డీ-పీఆర్ కమిషనర్ రేవు ముత్యాలరాజు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాశారు.

సాగర్ ఆయకట్టుకు సమృద్ధిగా నీరు

అద్దంకి, మార్టూరు, న్యూస్‌టుడే: సాగర్ కాలువల్లో నీరు అందుబాటులో ఉండటంతో ఆయకట్టు రైతులు ఉత్సాహంగా రెండో పంటలు పండించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవడంతో జలాశయాల నిండుగా నీరుంది. అందుకే ఆగస్టు నుంచే నీటిని విడుదల చేశారు. జిల్లాలోని సంతమాగులూరు, బల్లికురవ, అద్దంకి, మార్టూరు, యద్దనపూడి, కొరిశపాడు, జె.పంగులూరు, ఇంకొల్లు మండలాల్లో సుమారు 1.75 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఎన్నెస్పీ అధికారులు అందించిన సమాచారం మేరకు ఆయకట్టు భూముల్లో వరి 31,700 ఎకరాలు, మొక్కజొన్న 24800, మిరప 20600, పత్తి 2300, పసుపు 45, ఇతర పంటలు 36 వేల ఎకరాల వరకు సాగు చేశారు.



బొల్లాపల్లి వద్ద ఏబీసీలో ప్రవహిస్తున్న సాగర్ జలాలు

సాగర్ ఆయకట్టులో తొలి విడత మాగాణి వరి సాగు చేసిన పొలాలు కోత దశకు చేరుకున్నాయి. అద్దంకి మండలం గోవాడ తదితర ప్రాంతాల రైతులు కోతలు ప్రారంభించి.. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. ఇలాంటి ప్రాంతాల్లో రెండో పంటకు కర్షకులు సమాయత్తమవుతున్నారు. ప్రత్యామ్నాయ నీటి సదుపాయం ఉన్నవారు మాత్రమే మాగాణి సాగు చేస్తున్నారు. గతంలో వరి తరువాత పశుగ్రాసం నిమిత్తం పిల్లి పెసర పండించేవారు. ఈసారి తక్కువ కాలంలో పండే రెండో పంట సాగుకు సిద్ధపడుతున్నారు. ఇదే సమయంలో కాలువపై తగినంత రెగ్యులర్ సిబ్బంది లేకపోయినా తాత్కాలిక సిబ్బందితో సాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ విషయమై ఎన్నెస్పీ ఈఈ సీహెచ్.వి.సతీష్ మాట్లాడుతూ మార్చి నెలాఖరు వరకు ఆయకట్టుకు సాగర్ నీరు విడుదల అవుతుందని తెలిపారు.

వేపకు ఏమైందో!

ఎండుతున్న చెట్లు

పచ్చని ఆకులతో కళకళలాడుతూ ఉండే వేప చెట్ల కొమ్మలు పలు ప్రాంతాల్లో ఎండిపోయి కనిపిస్తున్నాయి. పది కాలాల పాటు నీడను పంచిన చెట్లు నిర్జీవంగా మారుతుండటంతో వాటిని చూసినవారు ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరం కూడా పూత సరిగ్గా రాలేదు, కాయలు కాయలేదు. ఈ ఏడాది ఏకంగా ఆకులు, కొమ్మలు ఎండిపోతున్నాయి. ఈ విషయమై నూజండ్ల మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు నాయక్‌ను సంప్రదించగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నప్పుడు ఇలా జరగడానికి అవకాశం ఉందన్నారు. డైబ్యాక్, వేరుకుళ్లు తెగులు వచ్చినా కొమ్మలు, ఆకులు ఎండిపోవడానికి ఆస్కారం ఉందన్నారు. ట్రైకోడెర్మా విరిడి, బ్లైట్యాక్స్ వంటి మందులు వాడాలని సూచించారు. **- న్యూస్‌టుడే, నరసరావుపేట వ్యవసాయం, నూజండ్ల**

(c) eenadu

సీనియర్ ఉపాధ్యాయులను మినహాయించాలని డిమాండ్

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

బాపట్ల, న్యూస్‌టుడే: టెట్ నుంచి సీనియర్ ఉపాధ్యాయులను మినహాయించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వినయ్‌కుమార్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద గురువారం నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. టెట్ పరీక్షలకు హాజరయ్యే ఉపాధ్యాయులకు ఆన్‌డ్యూటీ ప్రకటించాలని కోరారు. జూన్‌లో బదిలీ అయిన వారిని రిలీవ్ చేయాలని పేర్కొన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు సెలవుల మంజూరులో కలుగుతున్న ఇబ్బందులు తొలగించాలన్నారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్తు బిల్లు చెల్లించే బాధ్యత యజమానిదే

మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ ఇమ్మానియేలు

అద్దంకి, న్యూస్‌టుడే: ఇంటి విద్యుత్తు బిల్లు చెల్లించాల్సిన బాధ్యత యజమానిదేనని విద్యుత్తు వినియోగదారుల ఫోరం ఛైర్‌పర్సన్ విక్టర్ ఇమ్మానియేలు అన్నారు. శింగరకొండ రోడ్డులోని ఆ శాఖ కార్యాలయంలో గురువారం ఉదయం విద్యుత్తు అదాలత్, అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు బాపట్ల ఎస్ఈ జి.ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఇమ్మానియేలు మాట్లాడుతూ ఫోరంలో ఇచ్చిన తీర్పు తిరుగులేనిదన్నారు. అదనపు లోడు, మీటరు రీడింగ్, కిందకు వేలాడుతున్న తీగలు తదితర సమస్యల గురించి వినియోగదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 13 అర్జీలు రాగా వెంటనే నాలుగు అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన తొమ్మిదింటిని సాధ్యమైనంత తొందరలో పరిష్కరిస్తామని ఈఈ నల్లూరి మస్తాన్‌రావు తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంట వరకు అదాలత్ జరిగింది. సాయంత్రం జిల్లా పరిధిలోని విద్యుత్తు సమస్యలపై ఎస్ఈ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. సభ్యులు కృష్ణానాయక్, సునీత, కృష్ణ, ఏడీఈ దామోదరం తదితరులు పాల్గొన్నారు.

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్ సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్ సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లోకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కుల్లో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

విద్యార్థినిని అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

వ్యాసరచన పోటీలో ఉప్పుటూరు బాలిక ప్రథమం

ఉప్పుటూరు(పర్చూరు), న్యూస్‌టుడే: జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాస్థాయిలో గురువారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉప్పుటూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కందుల నిషి ప్రథమ స్థానం సాధించినట్లు జిల్లా సైన్స్ అధికారి సాధిక్ తెలిపారు. జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో బాపట్లలో 'డిజిటల్ న్యాయవ్యవస్థ ద్వారా సమర్థవంతమైన-వేగవంతమైన పరిష్కారం' అనే అంశంపై పోటీలు జరిగినట్లు చెప్పారు. బాలికను ఎంఈవోలు శివకోటేశ్వరరావు, వెంకట్రామయ్యతో పాటు ప్రధానోపాధ్యాయురాలు వసుంధర అభినందించారు.

మణికేశ్వరం నిర్వాసితుల విచారణ

మణికేశ్వరం(అద్దంకి), న్యూస్‌టుడే: గుండ్లకమ్మ జలాశయం నిర్వాసిత గ్రామం మణికేశ్వరంలో గురువారం ప్రాజెక్టు అధికారులు పర్యటించారు. సర్వేయరు కోటంరాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అరుణ కలిసి గ్రామస్థులను విచారించారు. ఇటీవల కొరిశపాడు మండలం యర్రబాలెం వద్ద మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటనలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఈ పర్యటన చేశారు. ఎస్సీలు 400, మైనార్టీలు 70 మంది వరకు ఇళ్ల స్థలాలు అందలేదని నాటి ఫిర్యాదులో పేర్కొన్నారు. పునరావాస కాలనీల్లో నివసిస్తున్న వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. తెదేపా నేత కరీముల్లా, బడావలి, మేకల ఆదినారాయణ, మాథ్యూస్, అబ్రహం, సుధ, ఫకీర్, కాలేషా, ప్రకాష్, వీఆర్వో ధారవి తదితరులు పాల్గొన్నారు.

నిల్వల్లో తేడాలుంటే కేసుల నమోదు

దస్త్రాలు తనిఖీ చేస్తున్న అధికారులు

అద్దంకి, మేదరమెట్ల, జె.పంగులూరు, న్యూస్‌టుడే: ఈ-పోస్ యంత్రాలతో ఎరువుల నిల్వ స్టాకుకు సరిపోకపోతే తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందని, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకుడు కె.ఐ.సుదర్శనరాజు, పర్చూరు ఏడీఏ ప్రవీణ అన్నారు. కొరిశపాడు మండలం మేదరమెట్లలో ఆరు, అద్దంకి పట్టణంలో ఐదింటితో పాటు జె.పంగులూరు మండలం చందలూరు, అలవలపాడులోని ఎరువుల దుకాణాల్లో గురువారం తనిఖీలు చేశారు. ఒక బస్తా అమ్మకం జరగాలన్నా ఈ-పోస్ యంత్రంలో నమోదు చేయాలని చెప్పారు. ఏవోలు కె.వెంకటకృష్ణ, డి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వంద రోజుల పనిదినాలు పూర్తి చేయించాలి

వివరాలు నమోదు చేస్తున్న పీడీ విజయలక్ష్మి

కొరిశపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: గ్రామాల్లో ఉపాధిహామీ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరితో వంద రోజుల పనిదినాలు పూర్తి చేయించాలని ఉపాధిహామీ శాఖ పీడీ విజయలక్ష్మి అన్నారు. కొరిశపాడులో గురువారం నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ మండలంలో ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.7,84,21,463 విలువైన పనులు చేసినట్లు తెలిపారు. అందులో సక్రమంగా పనిచేయని రూ.30 వేల విలువైన పనులను గుర్తించారు. ఆ నగదును రికవరీ చేయాలన్నారు. ఏపీడీ బత్తుల సింగయ్య, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్ఆర్పీ నాగరాజు, డీవీవో చంద్రశేఖర్, క్వాలిటీ కంట్రోల్ అధికారి సలీమ్, ఏపీవో ప్రసాద్, ఎంపీపీ గాయత్రీలక్ష్మి పాల్గొన్నారు.

పలికించడం.. రాయించడం

75 రోజుల ప్రత్యేక పాఠ్య ప్రణాళిక

నూతన విద్యావిధానంలో భాష, అంకెలపై పట్టు కోసం కసరత్తు

అద్దంకి, వలపర్ల (మార్టూరు), బల్లికురవ, న్యూస్‌టుడే

నూతన విద్యావిధానంలో భాగంగా తరగతి గదిలో విద్యార్థి అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడేలా విద్యాశాఖ ప్రణాళికలు రూపొందించింది. అక్షరాలు, అంకెలు, పదాలు నూతన పద్ధతిలో బోధిస్తుండటంతో చిన్నారులు ఆకర్షితులవుతున్నారు. ఈ విధానం ద్వారా పాఠ్యాంశాలపై అవగాహన పెంచుకుంటున్నారు. ఆటపాటలు, బొమ్మలు, ఇతర పరికరాలతో చిన్నారులను తీర్చిదిద్దుతున్న ప్రక్రియ సత్ఫలితాలు ఇస్తున్నట్లు ఎంఈవోలు, ఉపాధ్యాయులు వెల్లడిస్తున్నారు.


విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

మార్చి 24 వరకు శిక్షణ

- అభ్యసన సామర్థ్యాలు తగ్గిన విద్యార్థులకు వచ్చే ఏడాది మార్చి 24 వరకు ప్రాథమిక పాఠశాలల్లో నూతన పాఠ్య ప్రణాళికలు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ ప్రక్రియ ఈనెల 8న ప్రారంభమైంది.
- ఆర్‌జేడీ, జిల్లా విద్యాధికారి, ఉప విద్యాధికారి, ఎంఈవో, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు నిరంతరం పర్యవేక్షిస్తూ సమీక్షలు నిర్వహిస్తున్నారు.
- ప్రతి రోజూ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3.30 గంటల వరకు విద్యార్థులతో తెలుగు, గణితం, ఆంగ్లం సబ్జెక్టులపై సాధన చేయిస్తున్నారు.
- పది నిమిషాలకు ఒక అంశం బోధించేలా చర్యలు తీసుకుంటున్నారు.
- విద్యార్థుల సామర్థ్య స్థాయి ఏ రీతిలో ఉందో గ్రేడింగ్ చేసి, వారికి ప్రత్యేక పద్ధతిలో బోధించేలా చూస్తున్నారు.
- ఫిబ్రవరి నాటికి పిల్లలందరికీ చదవడం, రాయడం, గుర్తించడం, భాగహారం, గుణకారం, కూడిక, తీసివేత వంటి ప్రాథమిక అంశాలు వచ్చేలా కార్యాచరణ రూపొందించారు.

బొమ్మలతో సాధన

- తెలుగు, ఆంగ్ల భాషలపై పట్టు సాధించేలా బొమ్మలతో ప్రణాళికాబద్ధంగా సాధన చేస్తున్నారు.
- చిత్రాలు చూపడం, పిల్లలతో వాటిని పలికించడం, అక్షరాలు గుర్తించేలా చేస్తున్నారు. పదాలు చదవడంలో వేగం గమనిస్తున్నారు.
- చిత్రం ఏ అక్షరంతో జత అవుతుందో చెప్పించడం, పాఠ్యపుస్తకంలో అక్షరాలు గుర్తించడం, నల్లబల్లలపై రాయించడం వంటి ప్రక్రియలతో చిన్నారులకు భాషపై పట్టు సాధించేలా కసరత్తు చేస్తున్నారు. అంకెల్ని గుర్తుంచుకునేలా ప్రత్యేక పద్ధతిలో బోధిస్తున్నారు.
- 1, 2 తరగతులు.. మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులను రెండు విభాగాలుగా వేరు చేశారు.

విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఈ ప్రయత్నం

ప్రభుత్వం తయారు చేసిన ప్రత్యేక విధానం అమలుతో భవిష్యత్తులో మంచి ఫలితాలు రానున్నాయి. ప్రాథమిక దశలో ఉపాధ్యాయులు కష్టపడితే తరువాత మంచి ఫలితాలు రానున్నాయి. విద్యార్థి దశ మారనుంది. ప్రత్యేక కార్యాచరణ ద్వారా ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారు. **- చీరాల ఉప విద్యాధికారి డి.గంగాధర్**

జిల్లా పురుషుల కబడ్డీ జట్టుకు ప్రాబబుల్స్ ఎంపిక

పోటీలో ప్రతిభ చూపుతున్న క్రీడాకారులు

చినగంజాం, న్యూస్‌టుడే: జిల్లా కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో గురువారం చినగంజాం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో బాపట్ల జిల్లా కబడ్డీ పురుషుల జట్టు ప్రాబబుల్స్ ఎంపిక నిర్వహించారు. ఎంపికలకు చినగంజాం, రాజుబంగారుపాలెం, మూలగానివారిపాలెం, చీరాల, బాపట్ల, మరిపూడివారిపాలెం తదితర ప్రాంతాల నుంచి 35 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వీరిలో ప్రతిభ ఆధారంగా 20 మందిని ఎంపిక చేసినట్లు కబడ్డీ సంఘం జిల్లా అధ్యక్షుడు నక్కల అర్జునరావు, కార్యదర్శి మంతెన సుబ్బరాజు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 24 వరకు చినగంజాంలో శిక్షణ ఇచ్చి, తుది జట్టును ఎంపిక చేస్తామని చెప్పారు. కబడ్డీ సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి మరకా సాయికుమార్, ఉపాధ్యాయుడు ఎస్.నరసింహారావు పాల్గొన్నారు.

APSRTC
టెండరు ప్రకటన
పల్లె వెలుగు
నెల్లూరు, జోన్-III పరిధిలో గల 5 జిల్లాల లోని(నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు) 28 ఖాళీ స్థలములను 15 సంవత్సరాల కాల వ్యవధితో వ్యాపార నిమిత్తం అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు టెండర్లు పిలువబడినవి.
(1) Schedule Download : Start Date & Time : 20.12.2025, 10:30 hrs, End Date & Time : 07.01.2026, 17:00 hrs. (2) Tenders submission Date & Time (Off-line) : 08.01.2026, 10:30 hrs(Start) to 14:00 hrs(end), at Executive Director's Office, Nellore. (3) Tenders Opening Date & Time (Off-line) : 08-01-2026, at 15:00 hrs, at Executive Director's Office, Nellore. (4) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ : www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (5) ఎట్టి కారణము ... APSRTC ...
T.No.797(08)/OS-15/NLR(Zone-III)/2025, తేది:19.12.2025 ... నెల్లూరు.

ఉమ్మడి జిల్లా ఖోఖో జట్టు ఇదే

జట్టుతో సీతారామిరెడ్డి, హనుమంతరావు తదితరులు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: పంగులూరులో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనే ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టును ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు మేకల సీతారామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కె.హనుమంతరావు గురువారం ఎంపిక చేశారు. కోచ్, మేనేజర్లుగా డి.లక్ష్మీనారాయణరెడ్డి, ఎన్.అజయ్ వ్యవహరించనున్నట్లు చెప్పారు. ప్రాబబుల్స్ జట్టుకు ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో శిక్షణ ఇవ్వగా ప్రతిభ గల క్రీడాకారులను ఎంపిక చేశామన్నారు. **జట్టు వివరాలు:** డి.వినయ్, సీహెచ్.బాజీబాబు, ఎస్.మహేష్, ఎన్.భరత్‌కుమార్, ఐ.ప్రవీణ్‌రెడ్డి, పి.నరేష్, ఎల్.వీరేంద్ర, ఎస్.లక్ష్మణరావు, ఎం.ఆంజనేయులు, జె.ఎల్లప్ప, ఇ.గణేష్, బి.తిరుమల, సి.శివప్రసాద్, ఎం.కేశవ, వి.నంద కిషోర్.

అనుమతి లేని ఎరువుల విక్రయాలు నిలిపివేత

ఎరువుల నిల్వలు పరిశీలిస్తున్న ఏడీఏ రత్నకుమారి, ఏవో శారద

బాపట్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వెదుళ్లపల్లిలో సాంబశివ ఎరువుల దుకాణంలో అనుమతి లేకుండా నిల్వ చేసిన రూ. ఆరు లక్షల విలువైన ఎరువుల విక్రయాలను నిలిపివేసినట్లు చీరాల ఏడీఏ రత్నకుమారి తెలిపారు. వెదుళ్లపల్లిలో ఎరువుల దుకాణాల్లో వ్యవసాయాధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆమె మాట్లాడుతూ ఎరువులను అక్రమంగా నిల్వ చేసినా, కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాలకు వచ్చిన ఎరువుల నిల్వలను ఫారం 'ఓ'లో నమోదు చేసిన తర్వాతే విక్రయించాలని స్పష్టం చేశారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE

PLOT FOR SALE

VINUKONDA

వినుకొండ దొనకొండ 133 గజాలు (2.75 సెంట్లు) ఇంటి స్థలం కేవలం 99999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767.

GENERAL

గుంటూరు, పేరేచర్ల NRI IT కాలేజి ప్రక్కన ORRకి మధ్య APCRDA ప్లాట్లు కలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

గోరంట్ల, ఆదిత్రి ప్రక్కన 1500, 3000 గ॥, గ॥ 13500 అడివి తక్కెళ్ళపాడు టాప్ కిడ్స్ దగ్గరలో 600, 1600 గ॥ క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్ 87908 94569.

LEASE/ RENT

GENERAL

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +918790945555, +918712345233.

TO LET

COMMERCIAL

పేరేచెర్ల, క్రికెట్ స్టేడియం ఎదురు, 25000 బాయిలర్ కోళ్ల సామర్థ్యం గల పౌల్ట్రీ 5 షెడ్స్ అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. 98662 50965.

JOBS

Wanted Construction site engineer having experience to work at Chirala area. Send resume to Whats app 90320 79294.

Panini Granites Pvt. Ltd. – Vacancies A reputed Granite Export Unit invites applications from fresh graduates (any discipline) for the following departments: Marketing Quality, Raw Material Marking, • Accounts Interested candidates may send their CV to: contact@paninigranites.com Contact: 8008511287.

గుంటూరు అమరావతి రోడ్‌లో గల కోనసీమ కట్స్ కర్రీస్ పాయింట్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన వర్కర్స్ కావలెను. 93902 28899.

గుంటూరు, ఆటోనగర్, HP పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంపు బాయ్స్/ గర్ల్స్ కావలెను. PT/FT. 77996 89889, 80745 46302.

ది సెంట్రల్ పబ్లిక్ స్కూల్ 4/19 బ్రాడీపేట, గుంటూరు నందు వాచ్‌మెన్‌గా పనిచేయుటకు భార్య భర్తలుగా ఉన్న వారు కావలెను. వెంటనే సంప్ర. ✆: 08632233291.

తెనాలి దగ్గర, దుగ్గిరాలలోని ప్రముఖ కాఫీ పరిశ్రమలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, ప్యాకింగ్ బాయ్స్ కావలెను. రూమ్, క్యాంటీన్ సౌకర్యం కలదు. ✆ 92980 11777, 80961 61777.

గుంటూరు మెయిన్‌రోడ్డు లక్ష్మీపురం నందు ట్రాన్స్ మీడియా టెక్నాలజీస్ (A.P) ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు టెక్నీషియన్స్ (M) కావలెను. 90598 12327, 96034 33369.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Senior Construction Site Incharges గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 50000/- నుండి 60000/- వరకు ఇవ్వబడును. విద్యాఅర్హతలు: Civil Diploma మరియు Civil Engineering. వయస్సు:30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించ గలరు. ఫోన్ నెంబర్: 89784 80429.

చిరంజీవ చిట్‌ఫండ్స్ గుంటూరులో పనిచేయుటకు ABM (M/F) కావలెను. శాలరీ 20K+ ఇన్సెంటీవ్ కలదు. సంప్ర: 72888 87749.

గుంటూరులోని ప్రముఖ పిల్లల హాస్పిటల్ నందు పనిచేయుటకు 1) ఫార్మసిస్ట్ 2) నర్సులు 3) ఆయాలు కావలెను. 85199 93945.

గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ అగ్రికంపెనీలో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. అర్హత: 10th ఆపైన. 2వీలర్ తప్పనిసరి. 91216 67272, 93467 45423.

గుంటూరు అరండల్‌పేట ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు HR మరియు రిక్రూటర్ కావలెను. 90308 22899, 97805 59999.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 3 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥లలోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

రేపల్లెలో పిచ్చికుక్క స్వైరవిహారం

ఎనిమిది మందికి గాయాలు

కుక్కకాటుకు గురైన పిల్లలు, పెద్దలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె 8వ వార్డులో ఓ శునకం ఎనిమిది మందిపై దాడి చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. క్షతగాత్రుల కుటుంబీకుల కథనం ప్రకారం.. పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలకు వెళ్లేందుకు ఆటో కోసం చిన్నారులు రహదారి పక్కన వేచి ఉన్నారు. నిలుచున్న ఆరుగురు పిల్లలపై ఆకస్మాత్తుగా ఓ కుక్క దాడి చేసి గాయపర్చింది. ఆ సమయంలో అటుగా వెళ్తున్న ఓ యువకుడితో పాటు మహిళను కరిచింది. గమనించిన కుటుంబీకులు వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. శునకం దాడిలో గాయపడిన మూడేళ్ల నుంచి 15 ఏళ్ల వయసున్న అజిత్‌కుమార్, రోహిత్, హర్ష, రిచిత, పూజితసాయి, చరణ్‌తో పాటు నాగబాబు, ప్రేమకు సూపరింటెండెంట్ పృథ్వీ గణేష్ యాంటీ రేబిస్ ఇంజెక్షన్ చేయించారు. ఎనిమిది మందిని కరచిన కుక్కను స్థానికులు చంపేశారు.

జీడీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటికి నల్లపాడు పోలీసులు

బాపట్ల, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్, వైకాపా నేత పీటా వెంకటేశ్వర్లు ఇంటికి నల్లపాడు పోలీసులు గురువారం రాత్రి వచ్చారు. వైకాపా ప్రభుత్వ పాలనలో జీడీసీసీబీలో రూ. వందల కోట్ల రుణాలు దారి మళ్లించిన వైనంపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించారు. మాజీ ఛైర్మన్ పరారీలో ఉన్నారు. కేసు విషయంలో దర్యాప్తు నిమిత్తం పోలీసులు గురువారం రాత్రి బాపట్లలోని పటేల్ నగర్‌లో వెంకటేశ్వర్లు ఇంటికి రాగా ఆయన స్థానికంగా అందుబాటులో లేనట్లు తెలిసింది. దీంతో పోలీసులు వెనుదిరిగారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి- మరో వ్యక్తికి తీవ్ర గాయాలు

కామేపల్లి (సంతమాగులూరు), న్యూస్‌టుడే: అమరావతి-అనంతపురం జాతీయ రహదారిలో కామేపల్లి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం వేల్పూరుకు చెందిన జె.రామకృష్ణ(32), టి.దావీదు పని నిమిత్తం బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం కూడలికి ద్విచక్ర వాహనంపై వచ్చారు. పనులు ముగించుకుని స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా కామేపల్లి వద్ద ఎదురుగా వస్తున్న కారు అదుపుతప్పి వీరిని ఢీకొట్టింది. ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని 108 వాహనంలో క్షతగాత్రులను నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. వీరిలో రామకృష్ణ చికిత్స పొందుతూ మరణించినట్లు పోలీసులు చెప్పారు. ఇతనికి భార్య, వారం రోజుల క్రితం పుట్టిన బాబు ఉన్నారు.

శనగలు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ఇంకొల్లు, న్యూస్‌టుడే: రైతుల దగ్గర నిల్వఉన్న శనగలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి.రామారావు, ఉపాధ్యక్షుడు కె.రామకోటేశ్వరరావులు డిమాండ్ చేశారు. రైతులు 2024, 2025 సంవత్సరాల్లో పండిన పంటను శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసుకున్నారన్నారు. మరో రెండు నెలల్లో ఈ ఏడాది పంట చేతికి వస్తుందన్నారు. కర్షకులను ఆదుకునేందుకు ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రూ.7 వేలకు తగ్గకుండా కొనాలని డిమాండ్ చేశారు.

కిల్కారీతో తల్లీబిడ్డల సంరక్షణ

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో విజయమ్మ

బాపట్ల, న్యూస్‌టుడే: కిల్కారీ సేవల ద్వారా తల్లీబిడ్డల సంరక్షణ సేవలు మెరుగవుతాయని డీఎంహెచ్‌వో విజయమ్మ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ శిశు సంరక్షణ సేవలు బలోపేతం చేసేందుకు కిల్కారీ పథకాన్ని కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఫోన్ కాల్ ద్వారా తల్లి, బిడ్డల ఆరోగ్య సమాచారాన్ని అందిస్తోందన్నారు. గర్భిణికి నాలుగో నెల నుంచి ప్రసవం జరిగి బిడ్డే పుట్టే ఏడాది వరకు కిల్కారీ వాయిస్ కాల్స్ వస్తాయన్నారు. కేంద్రం నుంచి వచ్చే కిల్కారీ కాల్ నంబరు 911600403660ను గర్భిణులు, బాలింతలు సెల్‌ఫోన్లో సేవ్ చేసుకోవాలన్నారు. ఫోన్ కాల్ ఎత్తి పూర్తిగా సమాచారాన్ని వినాలన్నారు. మరలా సమాచారాన్ని వినాలని ఉంటే 14423 అనే టోల్‌ఫ్రీ నంబర్‌కు చేసి వినవచ్చన్నారు. కిల్కారీ సేవలను గర్భిణులు, బాలింతలు ఉపయోగించుకోవాలన్నారు.

కత్తులతో ఒకరిపై మరొకరి దాడి

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని విజిలీపేటలో మాంసం విక్రయించే విషయంలో దేవరకొండ నాంచారయ్య, వెంకటేశ్వర్లు గురువారం మాటామటా పెరిగింది. ఈసమయంలో ఒకరిపై మరొకరు కత్తులతో దాడి చేసుకోవడంతో గాయాలయ్యాయి. మహిళా ఎస్సై జి.వాణిశ్రీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, రిటైల్ ధర - 155, చికెన్ విత్‌స్కిన్ - 225, చికెన్ స్కిన్‌లెస్ - 256.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -123 రిటైల్ ధర 150 చికెన్ విత్ స్కిన్ - 218, చికెన్ స్కిన్‌లెస్ - 248.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, 144, 155 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

బాపట్ల

•బాపట్ల • రేపల్లె • వేమూరు

యువకులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మాట్లాడుతున్న జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామకృష్ణ

వేమూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న యువకులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామకృష్ణ తెలిపారు. ఈ విషయంపై వేమూరు మండల పరిషత్తు కార్యాలయంలో మహిళా సంఘాలు, ప్రభుత్వ వ్యవసాయం చేస్తున్న యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో సురేంద్ర, ప్రభుత్వ వ్యవసాయ డీపీఎం మోహన్, తహసీల్దార్ సుశీల, ఎంపీడీవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చితీగల తొలగింపు

ఆరుంబాక (చెరుకుపల్లి (గ్రామీణ)), న్యూస్‌టుడే: మండలంలోని ఆరుంబాక ఎస్సీ కాలనీ వద్ద విద్యుత్తు తీగలకు అల్లుకున్న పిచ్చితీగలను ఆ శాఖ అధికారులు తొలగించారు. దీనిపై ఈనెల 18న ఈనాడులో 'నిలువునా నిర్లక్ష్యం' శీర్షిక ప్రచురితమైన కథనానికి స్పందించిన ఏఈ పోతురాజు చర్యలు తీసుకున్నారు. గురువారం సిబ్బందిని పంపిన ఆయన తీగలను తొలగించి స్తంభం చుట్టూ శుభ్రం చేయించారు.

ఈనాడు కథనానికి స్పందన

నూతన వస్త్రాలు అందజేత

వేమూరు, న్యూస్‌టుడే: క్రిస్మస్ సందర్భంగా జంపని పంచాయతీలో పనిచేస్తున్న హరిత రాయబారులు, పారిశుద్ధ్య కార్మికులకు ఉప సర్పంచి వాసుదేవరావు నూతన వస్త్రాలను అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? నగరం రిలయన్స్ రహదారిలో ఇటీవల రెండు విద్యుత్తు స్తంభాలు మార్చారు. కానీ వాటికి బల్బులు ఏర్పాటు చేయలేదు. **-జున్ను సాంబయ్య, నగరం**

✔ కొత్తగా ఏర్పాటు చేసిన స్తంభాలకు వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. **-వెంకటేశ్వరరావు, కార్యదర్శి నగరం -న్యూస్‌టుడే, నగరం**

ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చేస్తాం

రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో రామలక్ష్మి

వేమూరు, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చేస్తామని రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి తెలిపారు. మండలంలోని జంపని ఆర్‌ఎస్‌కేను గురువారం ఆమె సందర్శించారు. రైతులను వివరాలడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ వేమూరు, చుండూరు మండలాల్లో ధాన్యాన్ని కాకినాడ జిల్లాకు తరలిస్తామని చెప్పారు. ఇందుకు సంబంధించి మూడు లక్షల గోతాలు సిద్ధం చేశామని వివరించారు. మిల్లర్లే గోతాలు, వాహనాలు ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుక

కేకు కోస్తున్న అనగాని శివప్రసాద్, ఎంపీడీవో రవిబాబు తదితరులు

రేపల్లె అర్బన్, వేమూరు, న్యూస్‌టుడే: క్రీస్తు బోధనలు అనుసరణీయమని తెదేపా నేత అనగాని శివప్రసాద్ అన్నారు. రేపల్లె వెలుగు కార్యాలయంలో గురువారం జరిగిన సెమీక్రిస్మస్ వేడుకలో పాల్గొని మాట్లాడారు. కేకు కోసి కార్యాలయ ఉద్యోగులు, పొదుపు సంఘ ప్రతినిధులకు పంపిణీ చేశారు. ఎంపీడీవో రవిబాబు, ఏపీఎం గోపి, సీసీలు పూర్ణచంద్రరావు, ఆనంద్, సోమేశ్వరి, నూరిన్నీసా, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. వేమూరు విద్యుత్తు ఉప కేంద్రం ప్రాంగణంలో ఏఈ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది సెమీక్రిస్మస్ వేడుక నిర్వహించారు. కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు.

హేళనకు తలొగ్గలేదు.. సాధన ఆపలేదు

కష్టపడి కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువతులు

రేపల్లె అర్బన్, వేమూరు, న్యూస్‌టుడే

ఆడపిల్లలకు పోలీసు ఉద్యోగం ఏంటని సూటిపోటి మాటలు విని తట్టుకున్నారు. బంధువుల హేళనలు ఓపిగ్గా ఎదుర్కొన్నారు. తమ జీవితాలకు వారే పూలబాట వేసుకోవాలని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి అనుకున్న గమ్యానికి చేరుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈనెల 22 నుంచి విజయనగరంలో నిర్వహించే పోలీసు ట్రైనింగ్ సెంటర్లో శిక్షణకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో రేపల్లె, వేమూరుకు చెందిన పలువురు యువతులు తమ మనోభావాలను న్యూస్‌టుడేతో పంచుకున్నారు.

బిడ్డను ఒంటరిగా కూర్చోబెట్టి..

రేపల్లె 17వ వార్డుకు చెందిన నేను బీఎస్సీ కంప్యూటర్స్ చదివాను. భర్త పూర్ణచంద్రరావు తాపీమేస్త్రీ. స్థానిక ప్రైవేటు పాఠశాలలో పనిచేసే సమయంలో కానిస్టేబుల్ నియామకానికి ప్రకటన వెలువడింది. ఎట్టిపరిస్థితుల్లో ఉద్యోగం సాధించాలన్న లక్ష్యం పెట్టుకున్నా. కానిస్టేబుల్ ఉద్యోగానికి దరఖాస్తు చేసినప్పటి నుంచి కుటుంబసభ్యులు మద్దతు కరవైంది. గ్రౌండ్‌లో బాబును ఒంటరిగా కూర్చోబెట్టి సాధన చేశా. ఐడీలో పనిచేసే స్నూనే పోటీ పరీక్షకు సొంతంగా సిద్ధమయ్యాను. ఈరోజు ట్రీలో అత్యత సాధించి పోటీ పరీక్షలు ప్రతిభ కనబరిచి కొలువుకు ఎంపికయ్యాను. **- నల్లూరి నాగమణి, రేపల్లె**

నాన్న, తమ్ముడు ప్రోత్సాహం

నాన్న అన్వర్ దర్జీ వృత్తి చేస్తూ నన్ను, తమ్ముడిని కష్టపడి చదివించారు. సోదరుడు గఫూర్ ఆర్మీలో చేరి కుటుంబానికి అండగా నిలిచాడు. బీఎస్సీ కంప్యూటర్స్ చదివిన నేను ప్రైవేటు పాఠశాలలో చేరి పిల్లలకు ఆంగ్లం, గణితం బోధన చేశాను. ఈ క్రమంలో నోటిఫికేషన్ రావడంతో దరఖాస్తు చేసి నిత్యం 2 గంటల సాధన చేసి లక్ష్యాన్ని సాధించాను. నాన్న, తమ్ముడి ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైంది. ఎస్సై కావడమే ధ్యేయంగా పెట్టుకున్నా. **- షేక్ హసీనాబాను, 25వ వార్డు, రేపల్లె**

అన్నయ్యే గురువు

మా తల్లిదండ్రులు శేషయ్య, ఆదినారాయణ వ్యవసాయం చేస్తారు. ఇంటిదగ్గరే ఉంటూ దూరవిద్య ద్వారా బీఏ పూర్తి చేశా. ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని అనుకున్నా... ఇంట్లో మా అన్నయ్య రాజశేఖర్ సహకారంతో నిత్యం వేకువ జామునే లేచి, తెనాలిలోని వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాలలో పరుగు, లాంగ్‌జంప్ చేశా. ఈనాడు పత్రిక ప్రతిభ పేజీతో పాటు, పోటీ పరీక్షల పుస్తకాలను చదవా. కానిస్టేబుల్ ఉద్యోగం సాధించా. **- దొప్పలపూడి అనూష, బలిజేపల్లి**

ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని

తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, శివకుమారి సహకారంతో ప్రాథమిక విద్య నుంచి పదోతరగతి వరకు పెరవలి ఉన్నత పాఠశాలలో చదివాను. టీటీసీ చదివాను. దూర విద్య ద్వారా డిగ్రీ పూర్తి చేశా. తదుపరి వివాహమైంది. భర్త అనిల్‌కుమార్ సహకారంతో ఉపాధ్యాయ ఉద్యోగం కోసం శిక్షణ తీసుకున్నా. కొద్ది మార్కుల తేడాతో ఎంపిక కాలేకపోయా. కానిస్టేబుల్ ఉద్యోగం కోసం ప్రయత్నం చేసి సాధించా. **- దాసరి రేవతి, పెరవలి**

రహదారి పనులు వేగవంతం చేయాలి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోని రహదారి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆనందబాబు తెలిపారు. గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఆ శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 20 కిలోమీటర్ల మేర వివిధ రోడ్ల అభివృద్ధికి రూ.10.9కోట్ల నిధులు మంజూరైనట్లు వివరించారు. చుండూరు మండలంలో పెదగాదెలవర్రు- మండూరు, వేమూరు మండలంలో చావలి- కనగాల, కొల్లూరు మండలంలో దోనేపూడి- పోతార్లంక, భట్టిప్రోలు మండలంలో గొరికపూడి- దాసరిపాలెం, పెదలంక- ఓలేరు రోడ్ల అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.

గోడపత్రికల ఆవిష్కరణ

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 31నుంచి జనవరి 4వరకు విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభల గోడపత్రికలను గురువారం భట్టిప్రోలులో ఆవిష్కరించారు. కార్మికులందరూ ఐక్యంగా పోరాడి సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్మికులకు కనీస వేతన చట్టం అమలయ్యేలా పోరాడుతామని పేర్కొన్నారు. సీఐటీయూ నాయకులు మురుగుడు సత్యనారాయణ, మనోజ్, కార్మికులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలు తొలగించిన చోటే ప్రతిష్ఠించాలి

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలో జాతీయ రహదారి విస్తరణ సమయంలో గత ప్రభుత్వంలో అధికారులు తొలగించిన మహనీయుల విగ్రహాలను తిరిగి అదే స్థానాల్లో ప్రతిష్ఠించాలని మాజీ ఎమ్మెల్సీ, భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యుడు అన్నం సతీష్ అన్నారు. పురపాలక కార్యాలయ ఆవరణలోని వాటర్ ట్యాంకు వద్ద ఉన్న ఎన్టీఆర్, కోన ప్రభాకరరావు, గుర్రం జాషువా విగ్రహాలను భాజపా నేతలతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. తొలుత పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ప్రజాభీష్టం మేరకు కమిషనర్ స్పందించి విగ్రహాలను యథా స్థానాల్లో ఉంచాలన్నారు. పడమర బాపట్లలో జాతీయ రహదారి బైపాస్ కూడలిలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ కాంస్య విగ్రహం వద్ద భాజపా ఆధ్వర్యంలో స్మృతి వనాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. భాజపా నేతలు పాల్గొన్నారు.

కమిషనర్ రఘునాథరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అన్నం సతీష్, భాజపా నేతలు

సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.18.99 లక్షల సాయం

బాపట్ల, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద, సామాన్య కుటుంబాలకు చెందిన వారికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి రూ.18.99 లక్షల ఆర్థిక సాయం మంజూరైనట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. తెదేపా కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన 31 మంది లబ్ధిదారులకు ఆయన మంజూరు పత్రాలు అందజేశారు.

స్త్రీ శిశు సంక్షేమానికి కృషి.. అంగన్‌వాడీ కార్యకర్తలు అంకితభావంతో పని చేసి పోషకాహారాన్ని అందించి చిన్నారులు ఆరోగ్యంగా ఎదిగేలా చూడాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. తన కార్యాలయంలో గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం అందజేసిన 5జీ స్మార్ట్‌ఫోన్లు వేగేశన పంపిణీ చేశారు.

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న హెచ్ఎం కృష్ణారావు

ప్రతిభ చూపి.. బహుమతులు పొంది

బాపట్ల: జమ్ములపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు గురువారం నిర్వహించారు. క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు నిఖిల్ ప్రథమ, పుష్పశ్రీ ద్వితీయ, చరణ్ వెంకటేష్ తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు పాఠశాల హెచ్ఎం కృష్ణారావు, ఉపాధ్యాయులు బాలాజీ, కృష్ణంరాజు బహుమతులు ప్రదానం చేశారు.

ఏమరుపాటుగా ఉంటే అంతే!

చందోలు సచివాలయం ముందు మురుగు కాలువపై వేసిన సిమెంటు పలకలు పగిలి పోవటంతో ప్రమాదం భరితంగా మారింది. నిత్యం ప్రజలు వచ్చే సచివాలయం ముందు మురుగు కాలువ ఇలా వదిలి వేయటంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి మురుగు కాలువపై సిమెంటు పలకలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, చందోలు(పిట్టలవానిపాలెం)

పొంచి ఉన్న ప్రమాదం

మండలంలోని ఖాజీపాలెం నుంచి బాపట్ల వెళ్లే ప్రధాన రహదారికి మండేవారిపాలెం వద్ద పంట కాలువపై ఉన్న కల్వర్టు వర్షాలకు కోతకు గురై ప్రమాద భరితంగా ఉంది. అక్కడ ముళ్లపొదలు ఉండటం, ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయక పోవటంతో రాత్రి వేళ్ల దగ్గరకు వచ్చేంత వరకు గుంత కనిపించటం లేదని వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతులు చేసి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు **- న్యూస్‌టుడే ఖాజీపాలెం(పిట్టలవానిపాలెం)**

అందని నీరు.. ఎండుతున్న పైరు

గొర్రెల మేతకు వదిలేసిన వరిపైరు

మండల పరిధిలోని పాండురంగాపురం పరిసర ప్రాంత పొలాల్లో వరి పైర్లు ఎండిపోతున్నాయి. ఏటా ఈ గ్రామ రైతులు సాగునీటికి ఇక్కట్లు తప్పటం లేదు. పొలాలకు సాగునీరు అందించేందుకు పేరలి మురుగు డ్రెయిన్ నుంచి సాగునీటి పథకం నిర్మించినా అది సక్రమంగా పనిచేయటంలేదు. సుమారు 3వేల ఎకరాల్లో వరి, మినుము, రాగులు ఆయా పంటలు సాగులో ఉన్నాయి. ప్రస్తుతం వరి పైర్లు కంకి పాలు పోసుకునే దశలో ఉండటంతో ఈ సమయంలో నీరు పుష్కలంగా ఉండాల్సిన అవసరం ఉంది. సముద్రం వైపు ఉన్న పొలాలు నీరు లేక కంకులు తాలుగా మారుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి కౌలుకు నాటిన పొలానికి నీరు అందకపోవటంతో 3 ఎకరాలు గొర్రెలకు మేతగా వదిలేశారు. **- న్యూస్‌టుడే, పాండురంగాపురం (బాపట్ల టౌన్)**

దమ్ము చక్రాల కింద నలిగిపోతున్నాయ్

బాపట్ల రోడ్డులో దమ్ము చక్రాల ట్రాక్టర్

దమ్ము చక్రాల కింది బీటీ రహదారులు నలిగిపోతున్నాయి. తీరం గ్రామాల్లో కూటమి ప్రభుత్వం రూ.కోట్ల నిధులతో రహదారులతో నిర్మించింది. వాటిపై దమ్ము చక్రాలతో తొక్కేయడంతో అవి ఛిద్రం అవుతున్నాయి. ప్రధాన రహదారులపై దమ్ము చక్రాల ట్రాక్టర్లు తిరిగరాదన్న నిబంధనలను అతిక్రమిస్తున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, నగరం**

వేరుసెనగ సాగుకు వేళాయే

తుమ్మలపాలెం వద్ద సిద్ధం చేస్తున్న పొలం

మండలంలో రబీ సీజన్ మొదలైంది. మాగాణి పొలాల్లో మినుము, పెసర, మాగాణి మెట్ట భూముల్లో జొన్న, మొక్కజొన్నను ఇప్పటికే రైతులు సాగు చేస్తున్నారు. ఇసుక, మెరక నేలల్లో వేరుసెనగ విత్తుకునేందుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. ఆరుంబాక, ఆరేపల్లి, బలుసులపాలెం, తుమ్మలపాలెం, తూర్పుపాలెం, రాంభొట్లపాలెం, కావూరు ప్రాంతాల్లోని ఇసుక నేలలను అన్నదాతలు దుక్కి చేస్తున్నారు. ఈనెల 20 నుంచి మంచి రోజులుండటంతో విత్తుకునేందుకు విత్తనాన్ని ఇప్పటికే సిద్ధం చేశారు. 19న అమావాస్య కావడంతో 21 నుంచి వేరుసెనగ సాగును ప్రారంభిస్తామని రైతులు చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, తుమ్మలపాలెం (చెరుకుపల్లి గ్రామీణ)**

పోలియో మహమ్మారిని తరిమేద్దాం

అమృతలూరు, భట్టిప్రోలు, న్యూస్‌టుడే: అయిదేళ్ల లోపు పిల్లలకు రెండు చుక్కలు వేయించి పోలియో మహమ్మారిని తరిమివేద్దామని అమృతలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి వెంకటలక్ష్మి అన్నారు. 21 జరుగనున్న పోలియో చుక్కల నిర్వహణపై గురువారం వైద్యసిబ్బందికి అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల్లో ప్రదర్శన, సంతబజారు కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. భట్టిప్రోలు మండలం వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక సెంటరులో మానవహారంగా ఏర్పడ్డారు.

మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఖాజీపాలెం ఉన్నత పాఠశాలకు చెందిన కె.సంపత్ చేసిన నమూనాలకు ప్రథమ బహుమతికి ఎంపిక కాగా, అల్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన మణికంఠ రెడ్డి, హర్షిత, పీవీపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన మహంతి, రీతిక చేసిన నమూనాలకు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. ఎంఈవోలు శివబాబు, రాజారత్నం, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభాగ్యుల పెన్నిధి.. సీఎం సహాయనిధి

ఏడాదిన్నరలో రూ.అయిదు కోట్లకుపైగా సాయం

బాపట్ల, న్యూస్‌టుడే

చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

సీఎం సహాయ నిధి పేదలకు ఆరోగ్య భద్రత కల్పిస్తోంది. తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చేరిన వారికి శస్త్ర చికిత్సలు, వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ సిఫార్సుతో ఏడాదిన్నరలో రూ.ఐదు కోట్లకు పైగా సాయం అందింది. పేద, మధ్యతరగతి వర్గాలకు ఉపశమనం లభించింది. రాజకీయాలకు అతీతంగా బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో ఆర్థికంగా మద్దతు లభిస్తోంది.

50 నుంచి 80 శాతం వరకు చెల్లింపు

హఠాత్తుగా ఆరోగ్యం దెబ్బతిని కార్పొరేట్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో చేరిన వారికి శస్త్రచికిత్సలు చేయటానికి, ఆధునిక వైద్యం అందించటానికి సీఎంఆర్ఎఫ్ నుంచి ఎల్‌వోసీలు జారీ చేయిస్తున్నారు. కులమతాలకు అతీతంగా అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి సాయం అందుతోంది. వైద్యశాలల్లో చేరి చికిత్స పొందిన వారు బిల్లులు, పత్రాలను ఎమ్మెల్యే కార్యాలయంలో సమర్పిస్తే వేగేశన నరేంద్రవర్మ సిఫార్సుతో సీఎంఆర్ఎఫ్‌కు కార్యాలయ సిబ్బంది పంపుతున్నారు. ఖర్చు చేసిన బిల్లుల్లో 50 నుంచి 80 శాతం వరకు తిరిగి చెల్లిస్తున్నారు.

ఇప్పటి వరకు చేసిన సాయం వివరాలు

మండలం	మంజూరు చేసినది (రూ.లలో)
బాపట్ల	1,72,85,056
బాపట్ల పట్టణం	1,18,67,594
కర్లపాలెం	1,49,07,493
పిట్టలవానిపాలెం	69,85,675
మొత్తం	5,10,45,818

గరిష్ఠంగా రూ.15 లక్షల వరకు

★ క్యాన్సర్, గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, అరుదైన వ్యాధులతో బాధపడుతున్నవారికి వైద్యం కోసం గరిష్ఠంగా రూ.12 నుంచి 15 లక్షల సాయం అందుతోంది. అర్హులందరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా సీఎం చంద్రబాబు ఉదారంగా సాయం చేస్తున్నారని ఎమ్మెల్యే వేగేశన తెలిపారు. ఏడాదిన్నర వ్యవధిలో రూ.ఐదు కోట్లకు పైగా సాయం చేయటం గొప్ప విషయమన్నారు. నిధులు మంజూరు చేసిన సీఎంకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. పేదలు, సామాన్య వర్గాల ప్రజలకు సాయాన్ని కొనసాగిస్తామన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

చెరుకుపల్లిలో చెన్నకేశవస్వామి

అమృతలూరులో రంగనాయక స్వామి

చెరుకుపల్లి: స్థానిక చెన్నకేశవస్వామి దేవాలయం, రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి, ప్రసన్నాంజనేయస్వామి దేవాలయాల్లో ధనుర్మాసం సందర్భంగా నిర్వహిస్తున్న పూజలు రెండో రోజుకు చేరాయి. మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. భజన సంఘాలు పాల్గొని సంకీర్తనలు ఆలపించాయి.

అమృతలూరు: ధనుర్మాసం సందర్భంగా రెండో రోజు గోదాదేవి, రంగనాయక స్వామికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలురకాల పుష్పాలు, తులసి మాలతో స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఘనంగా గణపతి హోమం

హోమం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి అన్నదాన కమిటీ చెరుకుపల్లి వేణుగోపాలస్వామి ఆలయంలో 41 రోజులుగా నిర్వహిస్తున్న చద్ది వితరణ కార్యక్రమం గురువారం ముగిసింది. కమిటీ అధ్యక్షుడు కందుల వెంకటేశ్వరరావు కర్తగా గణపతి హోమం నిర్వహించారు. 18 సంవత్సరాలుగా ఏటా 41 రోజుల పాటు అన్నదానం చేస్తూ దీక్షాదారులకు అండగా నిలిచిన కమిటీ సభ్యులు కంచి శ్రీనివాసరావు, ఉయ్యూరు రవీంద్రబాబు, నాగుల పున్నారావు, రాచంశెట్టి నాగాంజనేయులు, కట్టా శ్రీనివాసరావు తదితరులను మాలాధారులు అభినందించారు.

గోవాడ శైవక్షేత్రంలో ప్రత్యేక పూజలు

గోవాడ, (అమృతలూరు), న్యూస్‌టుడే: గోవాడ బాలకోటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం మార్గశిర అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగుతాయని అర్చకులు శ్రీనివాసశర్మ, శ్రీధర్‌శర్మ తెలిపారు. ఉదయం కోటి కుంకుమార్చన, సామూహిక లలితా పారాయణ జరుగుతుందన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేస్తామన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పూజల్లో పాల్గొనాలని కోరారు.

అంగన్‌వాడీ కార్యకర్త మృతికి నివాళి

కొల్లూరు, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న స్థానిక అంగన్‌వాడీ కార్యకర్త కె.సునీత (41) బుధవారం మృతి చెందారు. ఆమె మృతదేహానికి స్థానిక బోస్ నగర్‌లోని ఆమె ఇంటి వద్ద నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో సూపర్‌వైజర్లు సునీత, జఫరున్నీసా తదితరులు ఉన్నారు.

గుళ్లపల్లి వద్ద మంచులో ప్రయాణిస్తున్న వాహనాలు

తీరాన్ని కమ్మిన పొగమంచు

కనగాల (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: తీరాన్ని పొగ మంచు కమ్మేసింది. మంచు కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. జాతీయ రహదారిపై వాహనదారులు ఉదయం ఎనిమిది గంటలకు లైట్లు వెలిగించుకుని వెళ్లినా ఎదుటి వాహనాన్ని దగ్గరకు వచ్చే వరకు గుర్తించలేక ఇబ్బంది పడ్డారు. మంచు ప్రభావం ఇప్పుడే ఇలా ఉంటే జనవరి నాటికి ఇంకెలా ఉంటుందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

వైభవంగా గో కల్యాణోత్సవం

గోవులకు కల్యాణం చేస్తున్న కన్వీనర్ బాబూ నాగేంద్ర

బాపట్ల, న్యూస్‌టుడే: గోమాతల ద్వారా పాడిపంటలు సమృద్ధిగా ఉండి ప్రజలు ఆరోగ్యంగా సంతోషంతో జీవిస్తున్నారని సంపత్ గణపతి పరివార్ కన్వీనర్ బాబూ నాగేంద్ర అన్నారు. పడమర బాపట్ల మహర్షి ఆశ్రమ గోశాలలో గో కల్యాణోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఆవులను అందంగా అలంకరించి భక్తులు పూజలు చేశారు. భక్తులకు అన్నప్రసాద సంతర్పణ చేశారు.

భార్యపై భర్త దాడి

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని విజయలక్ష్మీపురంలో భార్య సాయిశ్రీపై భర్త నాదెండ్ల శ్రీనివాసరావు దాడి చేసి గాయపరిచాడు. ఆమె ఫిర్యాదు మేరకు భర్తపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రాంబాబు గురువారం రాత్రి తెలిపారు.

వెంటపడి వేధిస్తున్నాడని ఫిర్యాదు

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని తవ్వకాలువ వద్ద కాగిత సురేష్ అనే వ్యక్తి తన వెంట పడి వేధిస్తున్నాడని మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రాంబాబు తెలిపారు.

నిత్యావసర సరకుల పంపిణీ

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: కుష్ఠు రోగులకు ప్రభుత్వం వారి పింఛను పెంచాల్సిన అవసరం ఉందని మా సినీ దర్శకుడు దిలీప్‌రాజా కోరారు. బేతనీ కాలనీ సమీపంలో గురువారం క్రిస్మస్ సందర్భంగా నూతన వస్త్రాలు, నిత్యావసర సరకులు బాధితులకు అందించారు.

ఆలయానికి ఫ్యాన్లు అందజేత

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని సోమేశ్వర స్వామి ఆలయానికి రోటరీ క్లబ్ కార్యదర్శి కె. ఆంజనేయ వరప్రసాద్ ఆర్థికసాయంతో మూడు ఫ్యాన్లు వితరణ చేసినట్లు క్లబ్ బాపట్ల అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు. కె.సుబ్బారావు, ఉపేంద్రగుప్తా, జేవీ కృష్ణారావు, సుధీర్ కుమార్, ఆలయ పూజారి పాల్గొన్నారు.

నేడు కమలాత్మిక హోమం

బాపట్ల, న్యూస్‌టుడే: లలితా త్రిపురసుందరీ పీఠం ఆధ్వర్యంలో పట్టణంలోని కోన ప్రభాకరరావు కళాక్షేత్రంలో కమలాత్మిక హోమం, పుష్పార్చన కార్యక్రమాలు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు గురువారం తెలిపారు.

తుపాను భవనం ఎదుట ఆక్రమణలు తొలగించరూ

మండల పరిధిలోని పోతురాజు కొత్తపాలెం పంచాయతీ హనుమాన్ నగర్‌లో తుపాను భవనం స్థలం ఆక్రమణకు గురై ఉంది. భవనం ముందు దుకాణాలు నిర్మించారు. భవనం ముందు నిర్మాణాలు తొలగించి, భవనానికి కొద్దిపాటి మరమ్మతులు నిర్వహిస్తే తుపానుల సమయంలో ఉపయోగపడుతుందని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో బాబురావు మాట్లాడుతూ భవనం ముందు నిర్మాణాలు తొలగించి భవనానికి మరమ్మతులు నిర్వహించి ఉపయోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.
-న్యూస్‌టుడే, పోతురాజు కొత్తపాలెం (బాపట్ల టౌన్)

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

తొలగిన చెత్త.. వేటపాలెం: స్థానిక ఓరుగంటిరెడ్డి వీధిలోని నియంత్రిక వద్ద గడిచిన నాలుగు రోజుల నుంచి చెత్తను తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోందని ఆ ప్రాంతవాసులు 17న 'మేమున్నాం...మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి సురేంద్ర గురువారం పారిశుద్ధ్య సిబ్బందిని పంపి అక్కడ చెత్తను తొలగింపజేశారు.

జరుగుతున్న రోడ్డు పనులు

నాయుడువారిపాలేనికి రూ.35 లక్షలతో రహదారి

ఇంకొల్లు, కారంచేడు, న్యూస్‌టుడే: మండలంలోని నాయుడువారిపాలేనికి రూ.35 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. పాతచెన్నై రహదారి నుంచి గ్రామం వరకు 1.10 కిలోమీటర్ల మేర ఇది నిర్మిస్తున్నారు. గతంలో ఉన్న మార్గాన్ని పొక్లెయిన్‌తో పెళ్లగించి, వెట్‌మిక్స్ వేశారు. ప్రస్తుతం బీటీ పనులు ప్రారంభమయ్యాయి. తారు వేయడం పూర్తయ్యాక రెండు వైపులా అంచులకు గ్రావెల్ పరచి పటిష్ఠం చేస్తామని ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీకాంత్ తెలిపారు. ఇది పూర్తయితే పాతచెన్నై రహదారి నుంచి నాయుడువారిపాలెం, జరుబులవారిపాలెం, కేశవరప్పాడు, స్వర్ణ మీదుగా చీరాలకు దగ్గరి మార్గం అవుతుంది.

భవిష్యత్తుపై ప్రణాళిక అవసరం

తిమ్మనపాలెం (మేదరమెట్ల): విద్యార్థి దశ నుంచే భవిష్యత్తుపై ప్రణాళిక అవసరమని జిల్లా కెరీర్ గైడెన్స్, మెంటల్ హెల్త్ కౌన్సిలర్ బి.వేణుగోపాలరావు అన్నారు. కొరిశపాడు మండలం తిమ్మనపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం కెరీర్ ఫెస్ట్ నిర్వహించారు. విద్యార్థులకు వివిధ వృత్తుల గురించి తెలిపి, వేషధారణను ధరింపజేశారు. హెచ్‌ఎం వై.వరలక్ష్మి పాల్గొన్నారు.

అద్దంకి: విద్యార్థి దశలోనే లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగాలని గొరకాయపాలెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గొట్టిపాటి జయసింహ అన్నారు. గొరకాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై గురువారం అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయిని ఎల్.సుజాత పాల్గొన్నారు.

నేడు వైదనలో మంత్రుల పర్యటన

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని వైదనలో శుక్రవారం రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పర్యటించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి.

సృజన వెలికితీతకు దోహదం

మార్టూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ప్రదర్శన దోహదపడుతుందని ఎంఈవో వస్రామ్ నాయక్ తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. పోటీలను ఎంఈవో ప్రారంభించి, పలు ప్రయోగాలు పరిశీలించారు. హెచ్‌ఎం రూత్ మెర్సీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రయోగాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో వస్రామ్‌నాయక్

టిడ్కో గృహాలు ఇచ్చేది ఎప్పుడు?

అద్దంకి, న్యూస్‌టుడే:

పేదలు నివసించేందుకు గత తెదేపా ప్రభుత్వం మంజూరు చేసిన టిడ్కో గృహాల నిర్మాణం పూర్తయినప్పటికీ లబ్ధిదారులకు అందలేదు. 2019 నాటికే నిర్మాణం పూర్తికాగా, నేటికీ అందని ద్రాక్షగానే మిగిలాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత లబ్ధిదారుల్లో కొంతమేర ఆశ కలిగింది. తుదిమెరుగులు దిద్దడంలో ఆలస్యం కారణంగా మరో ఆరు నెలల

ప్రాజెక్టు పేరు	– టిడ్కో గృహ సముదాయం
మంజూరైన ఇళ్లు	– 1536
నిర్మాణం పూర్తయినవి	– 960
మొత్తం అంచనా వ్యయం	– రూ.67.58 కోట్లు
ఖర్చు చేసినది	– రూ.42.95 కోట్లు
మౌలిక సదుపాయాలు కల్పించాలి.	

శింగరకొండ వద్ద నిర్మించిన గృహ సముదాయం

వరకు సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. తక్షణం మరమ్మతులు పూర్తిచేసి, అందించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణం

టిడ్కో గృహ సముదాయానికి సంబంధించి సుమారు 40 సెంట్ల భూమిలో విద్యుత్తు ఉపకేంద్రం నిర్మిస్తున్నారు. అది పూర్తిస్థాయిలో పని చేయడం ప్రారంభించిన తరువాత టిడ్కో గృహాలకు అన్ని రకాల వసతులు సమకూరే అవకాశం ఉంది. విద్యుత్తు సదుపాయం కోసం మిగిలిన అన్ని ప్రాజెక్టులు ఆగినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో మౌలిక సదుపాయాల కోసం 2019లో రూ.8 కోట్లు మంజూరు చేయగా పనులు ప్రారంభించలేదు. ప్రస్తుతం అంచనా వ్యయం పెరిగే అవకాశం లేకపోలేదు. అలాగే నీటి శుద్ధి కేంద్రం నిర్మాణ పనులు ప్రాథమిక దశలోనే ఉన్నాయి. దీనికి రూ.3 కోట్లు మంజూరు చేశారు. అటు మౌలిక వసతులు, ఇటు అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణ పనులు గత గుత్తేదారుతోనే జరిపించేందుకు ప్రభుత్వం చూస్తున్నట్లు టిడ్కో ఏఈ నాగేశ్వరరావు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభిస్తారని, వచ్చే ఏడాది జూన్ నాటికి లబ్ధిదారులకు ఇళ్లు అందిస్తారని వెల్లడించారు.

శిరస్త్రాణం తప్పనిసరి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని ఎస్సై వినోద్‌బాబు అన్నారు. మండలంలోని అలవలపాడు కూడలిలో శిరస్త్రాణం ఆవశ్యకతపై గురువారం అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు కుటుంబ సభ్యుల గురించి ఒక్కసారి ఆలోచించి, నడపాలని సూచించారు. చిన్న పొరపాటుకు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని, జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

గ్రామీణ వైద్యానికి చేయూత

రూ.3.82 కోట్లు మంజూరు

మార్టూరు, పర్చూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషితో నియోజకవర్గంలో రూ.3.82 కోట్ల నిధులు మంజూరు చేయించారు. వైద్య, మౌలిక వసతులు బలోపేతం చేసేందుకు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, హోమియోపతి భవన నిర్మాణాలు జరగనున్నాయి. హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ నిర్మాణానికి ఒక్కో భవనానికి రూ.36 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఇడుపులపాడు, వలపర్లపాడు, గంగవరం, ఇంకొల్లు-6, నూతలపాడు, పూనూరు-3, యద్దనపూడి గ్రామాల్లో వీటిని నిర్మించనున్నారు. ఉప్పుటూరులో రూ.10 లక్షలు, యద్దనపూడిలో రూ.23 లక్షలతో హోమియో భవనాల నిర్మాణాలు జరగనున్నాయి. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందనుండటంతో ఎమ్మెల్యే ఏలూరికి, కూటమి ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

మినీ బైపాస్ నిర్మాణంలో మరో అడుగు

రామ్‌నగర్ (అద్దంకి), న్యూస్‌టుడే:

మినీ బైపాస్ నిర్మాణంతో అద్దంకి పట్టణ రూపురేఖలు మారనున్నాయి. కాకానిపాలెం నుంచి రామ్‌నగర్ వరకు 1.5 కి.మీ పొడవున సాగర్ కాలువ కట్టకు ఇరువైపులా రహదారి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. కాలువ కట్టను ఆక్రమించుకుని ఏళ్ల తరబడి నివసిస్తున్న వారంతా స్వచ్ఛందంగా ఖాళీ చేస్తున్నారు. బుధవారం రాత్రి వరకు తాము ఖాళీ చేయమని భీష్మించిన వారంతా గురువారం స్వచ్ఛందంగా ఇళ్ల సామగ్రిని ప్రత్యేక వాహనాల్లో తరలిస్తున్నారు. ఇదే సమయంలో అద్దంకి కొండ నుంచి గ్రావెల్‌తో కాలువకు ఇరువైపుల మట్టితో చదును చేస్తున్నారు. యంత్రాల సాయంతో భారీ చెట్లను తొలగిస్తున్నారు. దీంతో కాలువకు ఇరువైపులా గల ఖాళీ స్థలం స్పష్టంగా కనిపిస్తోంది. రెండు యంత్రాలతో మట్టిని చదును చేస్తున్నారు.

రామ్‌నగర్ వద్ద రెండు యంత్రాలతో చేపట్టిన పనులు

స్వచ్ఛందంగా ఖాళీ చేసి, సామగ్రి తరలిస్తున్న నిర్వాసితులు

సాగర్ కాలువలో ఇప్పటి వరకు మురుగు నీరు ప్రవహిస్తోంది. అభ్యుదయనగర్ నుంచి రామ్‌నగర్ వరకు ఇదే దర్శనమిస్తోంది. మినీ బైపాస్‌తో మురుగు మాయం కానుంది. ఇదే సమయంలో కాలువ ఇరువైపులా సుందరీకరణ పనులు చేపట్టనున్నారు. పురపాలక అధికారులు నిర్మాణ గడువు నాటికి పూర్తిస్థాయిలో ఆక్రమణలు తొలగే అవకాశం ఉందని ఏఈ జి.లోకేష్ తెలిపారు.

20న విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం

మార్టూరు, న్యూస్‌టుడే: ఏపీ విశ్రాంత ఉద్యోగుల సంఘం మార్టూరు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20న పింఛనర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు గురువారం నిర్వాహకులు తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరిగే కార్యక్రమంలో పింఛనర్లు పాల్గొనాలని కోరారు.

దుద్దుకూరు పాఠశాల తనిఖీ

దుద్దుకూరు (ఇంకొల్లు), న్యూస్‌టుడే: దుద్దుకూరు ఆదర్శ రంగా జడ్పీ ఉన్నత పాఠశాలను తహసీల్దార్ శ్రీనివాస్ గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. 100 రోజుల ప్రణాళిక అమలు గురించి తెలుసుకున్నారు. 12మంది ఉపాధ్యాయులు 36 మంది విద్యార్థులు హాజరయ్యారు.

చెరువు నింపే పనులు చేపట్టారు

కారంచేడు, న్యూస్‌టుడే: గ్రామంలోని జయప్రకాష్ నారాయణ చెరువులో నీటి మట్టం అడుగు మేరకు చేరడంతో ఈనెల 7న 'ఈనాడు'లో 'ఆ చెరువులో నీటిని నింపరా?' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించారు. పాడైన మోటార్లకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించి, రేయింబవళ్లు పనిచేసేలా కొమ్మమూరు కాలువ నుంచి జయప్రకాష్ నారాయణ చెరువులో నీటిని నింపుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సతీష్‌చంద్ర తెలిపారు. గ్రామస్థులకు భవిష్యత్తులో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వ్యర్థాల తొలగింపు

సంతమాగులూరు, న్యూస్‌టుడే: సంతమాగులూరు నుంచి పాతమాగులూరు వెళ్లే మార్గంలో అమరావతి-అనంతపురం జాతీయ రహదారి అంచున వ్యర్థాలను స్థానికులు కొందరు కుప్పలుగా పోశారు. ఇళ్లవద్దున్న వంతెన ప్రాంతంలో వీటి కుప్పలు ప్రమాదకరంగా మారాయి. రోడ్డు పక్కన తాగేసిన కొబ్బరి బొండాలు, పురాతన కట్టడాల శిథిలాల వ్యర్థాలను గుట్టలుగా పోశారు. దీంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు రోడ్డు అంచులోకి వెళ్లే ద్విచక్ర వాహనదారులు, బాటసారులు పక్కకు తొలగే అవకాశం లేకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సమస్యపై 'ప్రమాదకరంగా వ్యర్థాలు' శీర్షికన 'ఈనాడు'లో ఈ నెల 5న కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు గురువారం పొక్లెయిన్‌తో వ్యర్థాలను తొలగించారు.

క్షీరపురి.. పొగమంచుతో ఉక్కిరిబిక్కిరి

చీరాలను పొగమంచు కమ్మేసింది. ఉదయం పది గంటల వరకు మంచు పొరలు తొలగకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు వెళ్లేవారు అవస్థలు పడ్డారు. దట్టంగా మంచు కమ్ముకోవడంతో రహదారిపై దగ్గరకు వచ్చే వరకు ఎదుట వచ్చే వాహనాలు కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ బస్సులతో పాటు పలు రైళ్లు ఆలస్యంగా నడిచాయి. – న్యూస్‌టుడే, పేరాల (చీరాల)

ఉదయం 8 గంటల సమయంలో ఓవర్ బ్రిడ్జిని కమ్మేసిన మంచు

ఆహ్లాదానికి మారుపేరు ఎంజీసీ కాలనీ

పట్టణమంతా ఇరుకుగా ఉంటే దీన్ని ఆనుకుని ఉండే గాంధీనగర్ పంచాయతీలోని ఎంజీసీ కాలనీ మాత్రం పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. 1988లో ప్రారంభమైన ఈ కాలనీలో విశాలమైన రహదారులు పక్కనే పచ్చని చెట్లు ఉండటంతో పచ్చదనం పరిచినట్లుంటుంది. ఆహ్లాదకరమైన ప్రశాంత వాతావరణం ఉండటంతో బయట నుంచి వచ్చే అధికారులు ఇక్కడ నివాసం ఉండేందుకు ఆసక్తి చూపుతారు. గతంలో ఈ పంచాయతీ అనేక అవార్డులు సొంతం చేసుకుంది. – న్యూస్‌టుడే, ఎంజీసీ కాలనీ (చీరాల)

పచ్చదనంతో రహదారి

కొత్త రోడ్డు సరే... పాతది పట్టించుకోరా?

పేరాల (చీరాల అర్బన్), న్యూస్‌టుడే: వాడరేవు-పిడుగురాళ్ల రోడ్డు పట్టణ పరిధిలోని కారంచేడు గేటు దగ్గర నుంచి వాడరేవు వరకు దాదాపు ఐదు కిలోమీటర్ల పొడవున విస్తరించి ఉంది. గడిచిన రెండేళ్ల నుంచి దీన్ని 167ఏ కింద నాలుగు వరుసల బైపాస్‌గా అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం దీని పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటికే చిలకలూరిపేట, పర్చూరు, కారంచేడు ప్రాంతాల్లో పనులు పూర్తయ్యాయి. చీరాల ప్రాంతంలో ఈనెలాఖరుకు పూర్తవుతాయి. దీనిపై వాహనాల రాకపోకలకు అనుమతి ఇవ్వాలనే ఆలోచనలు అధికారులు ఉన్నారు. ఇంత వరకు బాగానే ఉంది. వచ్చిన చిక్కల్లా కొత్త రహదారి పనులు చేయడంతో పాత రోడ్డు గురించి అధికారులు పట్టించుకోకపోవడంతో అధ్వానంగా తయారైందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దెబ్బతిన్నది ఇక్కడే

పేరాల బాలాజీ థియేటరు, కోర్టు భవనాల సముదాయం, కొత్తపేట ప్రసాదునగర్, వాడరేవు ప్రాంతాల పరిధిలో ఉన్న ఈ రోడ్డు దాదాపు కిలోమీటరు వరకు దెబ్బతింది. కొన్నిచోట్ల గుంతలు పడగా, మరికొన్ని చోట్ల తారు లేచిపోయింది. దీంతో దీనిపై రాకపోకలు సాగించేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రహదారి మరమ్మతులకు చర్యలు చేపట్టాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై చీరాల రోడ్లు భవనాల శాఖ డీఈ నళిని వివరణ కోరగా ఈ రోడ్డు ఇంకా జాతీయ రహదారుల పరిధిలోనే ఉందని, కొత్తది పూర్తయితే దీన్ని ఆర్‌అండ్‌బీకి అప్పగిస్తారని చెప్పారు.

దెబ్బతిన్న పాత వాడరేవు -పిడుగురాళ్ల మార్గం

శిథిలావస్థలో దగ్గుబాడు రక్షిత నీటి ట్యాంకు

న్యూస్‌టుడే, ఇంకొల్లు, కారంచేడు

నాణ్యత, నిర్వహణ లోపాలతో కారంచేడు మండలం దగ్గుబాడులోని రక్షిత నీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. మూడు దశాబ్దాల క్రితం ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించారు. నిర్మాణం పూర్తయినప్పటికి కొన్నేళ్లపాటు సేవలు అందలేదు. గ్రామస్థుల ఆందోళనతో రక్షిత పథకం ద్వారా నీటి సరఫరా ప్రారంభించారు. గ్రామంలో 920 కుళాయిలు ఉండగా ఇవికాక మరి కొన్ని వీధి కుళాయిలకు నీటిని సరఫరా చేస్తున్నారు. పథకం కోసం ఏర్పాటు చేసిన ఫిల్టరు బావులు పనిచేయడం లేదు. శుద్ధిచేయని చెరువు నీటినే నేరుగా గృహాలకు రోజుమార్చి రోజు సరఫరా చేస్తున్నారు. మరమ్మతుల పేరిట నెలలో కొన్నిరోజులు నీటి సరఫరా నిలిపివేస్తున్నందున గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం ఓవర్‌హెడ్ ట్యాంకు తొట్టె అడుగు భాగంలో పిల్లర్లు దెబ్బతిని ఇనుప చువ్వలు బయటపడ్డాయి. ప్రమాదం జరగకముందే మరమ్మతులు చేపట్టడం లేదా పూర్తిగా తొలగించి కొత్త ట్యాంకైన నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రూ.1.53 కోట్లతో మరమ్మతులు: రక్షిత నీటిపథకం మరమ్మతులకు రూ.1.53 కోట్లు మంజూరయ్యాయి. ఓవర్‌హెడ్ ట్యాంకు, ఫిల్టరు బావుల మరమ్మతులకు టెండర్లు పూర్తయ్యాయి. త్వరలో పనులు చేపట్టనున్నాం.

-కార్తీక్, గ్రామీణ నీటి సరఫరా అధికారి, కారంచేడు



దెబ్బతిన్న ఓవర్ హెడ్ ట్యాంకు పిల్లర్లు

పల్స్‌పోలియో కరపత్రం ఆవిష్కరణ

జె.పంగులూరు, న్యూస్‌టుడే: పోలియో రహిత సమాజమే లక్ష్యంగా పల్స్‌పోలియో నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు పోపూరి శింగారావు, ఎంపీడీవో కె.స్వరూపరాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వారిద్దరితో పాటు మండల వైద్యాధికారి శివచెన్నయ్య గురువారం స్థానికంగా పల్స్ పోలియో కరపత్రం ఆవిష్కరించారు. అనురాధ, భానుమతి పాల్గొన్నారు.

అద్దంకి కాకానిపాలెం పట్టణ ఆరోగ్యకేంద్రం వద్ద పల్స్ పోలియో శిక్షణ గురువారం నిర్వహించారు. కేంద్రం పరిధిలో మొత్తం 2808 మంది 0-5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని నిర్ణయించినట్లు వైద్యాధికారిణి హేమమాధురి చెప్పారు.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

వింజనంపాడు(యద్దనపూడి), న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఉప సర్పంచి సాదినేని రంగారావు అన్నారు. గురువారం వింజనంపాడులో గ్రామసభ నిర్వహించారు. కార్యదర్శి జ్యోతి, ప్రజలు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవాలి

కారంచేడు, న్యూస్‌టుడే: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎంఈవో-2 ఎం.వెంకటేశ్వర్లు చెప్పారు. స్థానిక వైఎన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జరుగుతున్న కెరీర్‌ఫెస్ట్‌లో భాగంగా గురువారం పలు పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం ఎన్.సామ్రాజ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక క్రమశిక్షణపై అవగాహన

అద్దంకి: పొదుపు మహిళలు ఆర్థిక క్రమశిక్షణపై అవగాహన కలిగి ఉండాలని వెలుగు ఏపీఎం జె.ప్రసాదబాబు అన్నారు. వెలుగు కార్యాలయంలో గురువారం అద్దంకి, జె.పంగులూరు మండలాలకు చెందిన గ్రామ సంఘాల సహాయకులకు రెండో రోజు శిక్షణ నిర్వహించారు. మన డబ్బులు, మన లెక్కలు, లోకోస్, ఎంబీకే 2.0 కార్యక్రమాలపై తర్ఫీదు ఇచ్చారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

వేటపాలెం, న్యూస్‌టుడే: ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకుని విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో గురువారం బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు జ్ఞాపికలను డీఈ పెరుగు శ్రీనివాసరావు అందజేశారు. గ్రామీణ, పట్టణ ఏఈలు వి.భాస్కరరావు, వేదవ్యాస్, ప్రధానోపాధ్యాయిని డి.సరోజిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో విద్యుత్తు ఉద్యోగులు, ఉపాధ్యాయులు

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని స్థానిక విద్యా వనరుల భవనంలో గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. లెవల్-2 విభాగంలో వి.కొప్పెరపాడు, లెవల్-3లో బల్లికురవ జడ్పీ పాఠశాలల విద్యార్థులు ప్రథమ స్థానాల్లో నిలిచారు. వీరు ఈ నెల 22న బాపట్లలో జరగబోయే జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో పాల్గొంటారని ఎంఈవోలు శ్రీనివాసరావు, రమేష్‌బాబు తెలిపారు.

ఎంఈవో-2 రమేష్‌బాబు, ఉపాధ్యాయులు

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుక

బల్లికురవ, న్యూస్‌టుడే: మండల మహిళ సమైక్య కార్యాలయంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుక నిర్వహించారు. మండల సీనియర్ నేతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కొవ్వొత్తులు వెలిగించి, ప్రదర్శించారు. ఏపీఎం రాజారావు, మండల సీనియర్ నేత మల్లినీడి గోవిందరావు, సహకార సంఘం అధ్యక్షుడు గొట్టిపాటి లక్ష్మయ్య, పావులూరి ఏడుకొండలు, సర్పంచి పందిరి అంజిబాబు, వెలుగు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొవ్వొత్తులు ప్రదర్శిస్తున్న అధికారులు, తెదేపా నేతలు, సర్పంచి

వేటపాలెం, న్యూస్‌టుడే: కొణిజేటి చేనేతపురి జడ్పీ పాఠశాలలో గురువారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కేకును కోసి, విద్యార్థులకు మిఠాయిలు పంచారు. బడిలో పనిచేసిన తేళ్ల కాశీ చందు, బుర్రా సాంబశివరావులు సంయుక్తంగా రూ.30 వేల విలువైన బీరువా, మైకుసెట్, బల్లలు, ఫ్యాన్లు అందజేశారు. వీరిని పాఠశాల తరపున సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య, ప్రైమరీ ప్రధానోపాధ్యాయుడు డీవీఆర్ నాగరాజు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

మేదరమెట్ల, న్యూస్‌టుడే: మొక్కలు నాటడంతో పాటు వాటి పరిరక్షణ సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యతని రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అధ్యక్షుడు బాచిన శివధర పూర్ణచంద్రరావు అన్నారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని అన్నారు. కొరిశపాడు మండలం మేదరమెట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో రోటరీ, ఇంట్రాక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో గురువారం మొక్కలు నాటించారు. హెచ్‌ఎం అంజనీదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, క్లబ్ కార్యదర్శి ఎ.హరిప్రసాద్, కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న విద్యార్థులు

సర్వేలో అభ్యంతరాలుంటే తెలపండి

ఇంకొల్లు, న్యూస్‌టుడే: గృహ సర్వేలో అభ్యంతరాలు తెలపవచ్చని ఎంపీడీవో కిరణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం గంగవరంలో స్వామిత్వ గ్రామసభ నిర్వహించారు. గ్రామస్థుడు గణేష్ మాట్లాడుతూ గ్రామకంఠం భూములు, ప్రభుత్వ స్థలాలు, చెరువులు, అలుగులు పూర్తిస్థాయిలో సర్వేచేసి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలో మురుగు కాలువల నిర్మాణం చేపట్టాలని వీరాంజనేయులు సూచించారు. సర్పంచి సుధాకర్, కార్యదర్శి బాలాజి, సహకార సంఘ అధ్యక్షుడు సుబ్బారావు, హరిబాబు, బ్రహ్మయ్య, అప్పారావు, రత్తయ్య పాల్గొన్నారు.

జె.పంగులూరు: మండలంలోని బూదవాడ, చినమల్లవరం గ్రామాల్లో గురువారం స్వామిత్వ సర్వే గ్రామ సభలను ఎంపీడీవో కె.స్వరూపరాణి, డిప్యూటీ ఎంపీడీవో కె.సుమంత్ అధ్యక్షతన నిర్వహించారు. లబ్ధిదారుల ఆస్తికి సంబంధించిన మ్యాప్‌లను అందజేశారు. ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించారు. కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, బాలిన రామసుబ్బారావు, చిలుకూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అధ్యయన సామగ్రి అందజేత

తిమ్మాయపాలెం(అద్దంకి), న్యూస్‌టుడే: తిమ్మాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 140 మంది విద్యార్థులకు గురువారం అధ్యయన సామగ్రి అందజేశారు. బూచేపల్లి వెంకాయమ్మ-సుబ్బారెడ్డి ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, దర్శి ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి దాతృత్వంతో వీటిని సమకూర్చారు. అద్దంకి పట్టణానికి చెందిన బీవీ.కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు పెంట్యాల గంగాధర్ పాల్గొన్నారు.

క్రీడా పరికరాల వితరణ

నాగులపాలెం(పర్చూరు), న్యూస్‌టుడే: నాగులపాలెంలోని బధిరుల పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం గురువారం తోకల మౌనిక తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడా పరికరాలు అందజేశారు. రోటరీక్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ ఆధ్వర్యంలో రూ.17వేల విలువైన క్రీడాసామగ్రి అందించారు. అనంతరం విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించారు. టి.కృష్ణమోహన్, ఏజీఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యథేచ్ఛగా చెట్ల నరికివేత

మార్టూరు, న్యూస్‌టుడే: ప్రజలు సేదతీరేందుకు వినియోగించుకునే పచ్చని చెట్లను కొందరు యథేచ్ఛగా నరికివేయడం చర్చనీయాంశంగా మారింది. మండలంలోని అద్దంకి బ్రాంచి కాలువ (ఏబీసీ) పరిధిలో కాలువ కట్టపై కొన్నేళ్లుగా వేపచెట్లను సంరక్షిస్తున్నారు. వీటిని గుర్తు తెలియని వ్యక్తులు గురువారం నరికి, కట్టెలుగా మార్చి విక్రయిస్తున్నారని అక్కడి ప్రజలు వాపోతున్నారు. కోలలపూడి, బొల్లాపల్లి, ద్రోణాదుల ప్రాంతాల్లో అక్రమంగా చెట్ల నరికివేత పెరిగిందని చెబుతున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కాలువ కట్టపై నరికిన చెట్లు

వైద్య శిబిరంలో పరీక్షలు

కుందుర్రు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: గుంటూరు కాటూరి ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం కుందుర్రులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 452 మందిని పరీక్షించినట్లు స్థానిక ఏఎంసీ ఛైర్మన్ తేలప్రోలు రమేష్ తెలిపారు. 45 మందికి పైగా వైద్యుల బృందం పరీక్షించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

వేటపాలెం, న్యూస్‌టుడే: పోలీసు స్టేషన్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని గురువారం రాత్రి నిర్వహించారు. ఎస్సై జనార్దన్, నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ కాలేషా, విభిన్న ప్రతిభావంతులు సంయుక్తంగా కేకు కోశారు. ఇరుపని వెంకటేశ్వర్లు, సాలెహా, రవిజేత, అనిల్ నాయుడు, కృపారావు, రమేష్, భాస్కర్, అవ్వమ్మ, ఏడుకొండలు పాల్గొన్నారు.

వీధుల్లో చెత్తాచెదారం

కారంచేడు, న్యూస్‌టుడే: గ్రామంలో ప్రధాన వీధుల వెంబడి చెత్త దర్శనమిస్తున్నా పంచాయతీ అధికారులకు పట్టడం లేదు. కంటి వైద్యశాల సమీపంలో, సినిమా థియేటర్ వద్ద రెండ్రోజులుగా చెత్తాచెదారం తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. సేకరించిన చెత్తను రొంపేరు వాగు పక్కన చెత్తసంపద కేంద్రానికి తరలించకుండా కాలువగట్టున పడేసి నిప్పుపెడుతుండటంతో గాలికి పొగ రోడ్డుపైకి వచ్చి కళ్లు మండుతున్నాయని వాహనచోదకులు, ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో కె.నేతాజీని వివరణ కోరగా చెత్త తొలగించకపోవడంపై కార్యదర్శి షోకాజ్ నోటీసులు ఇచ్చామని, రెండ్రోజుల్లో తొలగించే చర్యలు చేపడతామన్నారు.

కంటి వైద్యశాల సమీపంలో ఇలా..

(c) eenadu

విశిష్ట సంఖ్య ఉంటేనే పీఎం కిసాన్

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: పీఎం కిసాన్ పథకం కింద పెట్టుబడి నగదు జమ కావాలంటే రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరిగా కలిగిఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 1,92,872 మంది రైతులకు విశిష్ట సంఖ్యలు జారీ చేశామన్నారు. రైతు వేలి ముద్ర ఆధారంగా విశిష్ట సంఖ్య జారీ అవుతుందన్నారు.

ఈనాడు చిత్తూరు

పంట తీపి.. ప్రతిఫలం చేదు..

నష్టాల్లో చెరకు రైతులు

పుత్తూరు, న్యూస్‌టుడే

రాష్ట్రంలో ఏ జిల్లాలో లేనన్ని చక్కెర కర్మాగారాలు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉండేవి. కానీ తదనంతర కాలంలో చాలా వరకు మూత పడటంతో రైతులు రోడ్డున పడ్డారు. వేరే దిక్కు లేక ఇతర పంటల వైపు మళ్లుతున్నారు.

అప్పులు తెచ్చి సాగు చేస్తున్నా..

అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టినా చెరకు పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. ఏటా పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ప్రభుత్వాలు ధర కల్పించడంలో విఫలమవుతున్నాయి. ఫలితంగా చాలా మంది రైతులు సాగుకు దూరం అవుతున్నారు.

రికవరీ వస్తేనే ధర..

ప్రభుత్వం ప్రకటించిన ధర రైతుల కష్టానికి సరిపోవడం లేదు. గతేడాది టన్ను రూ. 3151 కాగా, ఈ ఏడాది రూ. 3,290గా ప్రకటించారు. ఏడాదికి టన్నుకు రూ. 139 పెంచారు. కానీ కూలీ, ఎరువులు, పెట్టుబడి ఖర్చులు పెరగడంతో రైతులు కుదేలవుతున్నారు. దీనికి తోడు 9.5 శాతం రికవరీ వస్తేనే ఆ ధర చెల్లిస్తున్నారు. లేకపోతే ధరలో వ్యత్యాసం చూపుతున్నారు.

మూతపడిన చిత్తూరు చక్కెర కర్మాగారం

ఉమ్మడి జిల్లా రెండు దశాబ్దాల క్రితం వరకు చెరకు సాగు విస్తీర్ణంలో ముందుండేది. తర్వాత కొత్తరకం విత్తనాలు అందుబాటులోకి రాకపోవడంతో సాగు విస్తీర్ణం తగ్గింది.

మిగిలింది ఒక్కటే..

చిత్తూరు, గాజులమండ్యం వద్ద ఎన్వీ చక్కెర కర్మాగారాలు, బీఎన్‌కండ్రిగ వద్ద మయూరి, నిండ్ర వద్ద నేతమ్స్, పుంగనూరులో వాణి కర్మాగారం మూతపడ్డాయి. ప్రస్తుతం జిల్లా రైతులు పంటను ఎస్‌ఆర్‌పురం మండలం నెలవాయి వద్దనున్న ఎస్‌ఎన్‌జే కర్మాగారానికి తరలిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇది ఒక్కటే దిక్కు. సరిహద్దు ప్రాంతాల్లోని రైతులు పంటను ఏజెంట్ల ద్వారా తమిళనాడు తరలిస్తున్నారు. దీంతో ధరలు రావడం లేదు.

ఉమ్మడి జిల్లా వివరాలు..

సంవత్సరం	విస్తీర్ణం (వేల హెక్టార్లు)	దిగుబడి (లక్షల టన్నులు)
2020-21	9,900	8.19
2021-22	10,200	8.26
2022-23	9670	7.88
2023-24	7430	6.18
2024-25	6500	4.70

ఇంటి నుంచే కొలువు

కౌశలం పథకంతో సాకారం
సచివాలయాల్లో పరీక్షలు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యార్హతలు ఉన్నా పరిస్థితుల ప్రభావంతో ఉద్యోగాలకు బయటకు వెళ్లలేక చాలామంది స్థానికంగానే ఉండిపోతున్నారు. ఇలాంటి వారి కోసం కూటమి ప్రభుత్వం కౌశలం పథకానికి శ్రీకారం చుట్టింది. ఇంటి నుంచే ఉద్యోగం చేసే అవకాశాన్ని కల్పిస్తోంది. వర్క్ ఫ్రం హోంకు ఆసక్తి గల నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది.

సాధన చేస్తున్న యువతులు

మరికొందరు ముందుకు

కౌశలం సర్వే పూర్తయిన తర్వాత మరి కొంత మంది వర్క్ ఫ్రం హోంకు ముందుకు వచ్చారు. తాజాగా మరో 16 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఐటీఐ చదివిన వారు 446, డిప్లొమా 520, డిగ్రీ 8,346, పీజీ 1,922, పీజీ డిప్లొమా అభ్యర్థులు ఏడుగురు ఉన్నారు.

ఇలా చేస్తున్నారు..

- నిరుద్యోగుల అర్హతల నిర్ధారణకు గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగులు సర్వే చేస్తున్నారు.
- విద్యార్హతల ధ్రువపత్రాలను కౌశలం యాప్‌లో అప్‌లోడ్ చేశారు.
- వీరికి సచివాలయాల్లో నైపుణ్య పరీక్ష నిర్వహిస్తున్నారు.
- ఉత్తీర్ణులైన వారికి వర్క్ ఫ్రం హోం అవకాశం కల్పించేలా ప్రణాళికల్ని అమలుచేయనున్నారు.

వివరాలు ఇలా..

గ్రామ/వార్డు సచివాలయాలు: 612

వర్క్ ఫ్రం హోంకు అర్హులు: 71,332 మంది

ఆసక్తి చూపనివారు: 17 వేల మంది

సర్వే పూర్తయిన వారికి పరీక్షలు

సర్వే పూర్తయిన నిరుద్యోగులకు ప్రస్తుతం సచివాలయాల్లో పరీక్షలు జరుగుతున్నాయి. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలో కంప్యూటర్ నైపుణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్ అంశాల్లో ప్రశ్నలు ఉంటున్నాయి.

ప్రపంచ స్థాయి నగరంగా తిరుపతి: సీఎం

సమావేశంలో కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ తుషార్ డూడీ

ఈనాడు- చిత్తూరు: ప్రపంచ స్థాయి నగరంగా తిరుపతిని తీర్చిదిద్దాలన్నది తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తిరుమలలో జీవవైవిధ్యం పెంపునకు కృషిచేస్తామని ఆయన తెలిపారు. కొండపై పచ్చదనం పెంచుతామన్నారు. అమరావతిలో గురువారం చివరిరోజు జరిగిన కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

- కుప్పంలో సంతానోత్పత్తి పెంపునకు నూతనంగా వివాహమైన దంపతులకు కౌన్సెలింగ్ ఇస్తున్నామని సీఎం వెల్లడించారు. ఉగాదికి ఇందుకు సంబంధించి పాలసీ తీసుకొస్తామన్నారు.
- కొన్ని నిబంధనల కారణంగా క్యాన్సర్ బాధితులకు పింఛన్ అవసరమున్నా రావడంలేదని తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్ సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఇన్‌ఛార్జి మంత్రి నేతృత్వంలో కమిటీని వేసి అలాంటివారికి పింఛన్ ఇవ్వాలని కోరగా చంద్రబాబు అంగీకరించారు.

చిత్తూరులో అధికంగా ఎల్‌పీఎంల తిరస్కరణ

రీసర్వే జరిగిన గ్రామాల్లో సంయుక్త ఎల్‌పీఎంలు ఇచ్చారని, వేర్వేరు కారణాలతో ఈ అర్జీలు తిరస్కరిస్తున్నారని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ తెలిపారు. తిరస్కరణలకు సంబంధించి రాష్ట్రవ్యాప్త సగటు 8.72 శాతం ఉండగా చిత్తూరు జిల్లాలో అది 14.51 శాతంగా ఉందన్నారు.

- పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీల్లో చిత్తూరు జిల్లాలో 14.52 శాతం రీఓపెన్ చేస్తున్నారని వివరించారు.
- నిర్ణీత గడువు తర్వాత చిత్తూరు జిల్లాలో 7.27 శాతం, తిరుపతిలో 3.91 శాతం అర్జీలు పరిష్కరించారన్నారు.

జనవరి 11న చిత్రకళా వైభవ సమ్మేళనం

చిత్తూరు (క్రీడలు), న్యూస్‌టుడే: బాలల్లో చిత్రలేఖన నైపుణ్యాలు వెలికి తీసేందుకు 'చిత్రకళా వైభవం' పేరుతో జనవరి 11న చిత్తూరులో జాతీయ చిత్రలేఖన సమ్మేళనం జరగనుంది. ఆసక్తి ఉన్న బాలలు ఏ3 పేపర్‌లో చిత్రాలు గీయాలని నిర్వాహకులు భారతీయ తెలుగు రచయితల సమాఖ్య జాతీయ గౌరవాధ్యక్షుడు దేవేంద్రరావు, ఎంవీ కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి తెలిపారు. చిత్రాలను జనవరి 5వ తేదీలోగా చిత్తూరు నగరం కొంగారెడ్డిపల్లెలోని బ్రెయిన్ బాక్స్ అకాడమీలో అందజేయాలన్నారు. వివరాలకు 78933 06450, 98498 48394, 99451 00777 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

నేటి పాఠం.. అసంపూర్తి

చౌడేపల్లి మండలం ఎ.కొత్తపేట ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 80 మంది విద్యార్థులున్నారు. ఐదు తరగతులకు రెండే గదులున్నాయి. పక్కన అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో మూడో తరగతి విద్యార్థులు 19 మందికి బోధన సాగిస్తున్నారు. గ్రామానికి చెందిన ఈటి సత్యనారాయణ సాయంతో గచ్చు వేయించారు. **- న్యూస్‌టుడే, చౌడేపల్లె**

అధికారులపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశాలు

చిత్తూరు (సంతపేట), న్యూస్‌టుడే: రహదారి విస్తరణ, అభివృద్ధి పనుల్లో అవకతవకల ఆరోపణలపై 11 మంది ర.భ.శాఖ అధికారులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వీరిలో ఒకరు ఉద్యోగ విరమణ చేశారు. జిల్లాలో పుంగనూరు- పులిచెర్ల- చిన్నగొట్టిగల్లు, కల్లుపల్లె- చౌడేపల్లె, కలకడ- కలికిరి- సోమల, పుంగనూరు- శంకరాయలపేట- బైరెడ్డిపల్లె, సదుం- కల్లూరు- చీకలచెరువు, బూరగమంద, కల్లుపల్లె- చౌడేపల్లె, కలికిరి- సదుం మార్గాల్లో హైలెవల్ వంతెనల పనులు చేపట్టారు. వీటిలో అక్రమాలు జరిగినట్లు విజిలెన్స్ శాఖ నివేదిక అందజేసింది. దీని ఆధారంగా అధికారులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఏఈలు, డీఈలు, ఈఈపై ఉద్యోగుల సర్వీసుల ప్రకారం, డీఈగా ఉద్యోగ విరమణ చెందిన మరో అధికారిపై పింఛనర్ల సర్వీసు ఆధారంగా చర్యలు చేపట్టాలని పేర్కొంది.

ఇంటర్ పరీక్షల్లో సంస్కరణలు

మాట్లాడుతున్న డీఐఈవో రఘుపతి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రభుత్వం సంస్కరణలు తీసుకొచ్చిందని, అధికారులు ఆ దిశగా సన్నద్ధం కావాలని ఇంటర్ బోర్డు ఈఆర్‌టీడబ్ల్యు విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ చాణక్యుడు తెలిపారు. కొత్త విధివిధానాలపై అధికారులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు అవగాహన కల్పించేందుకు నగరంలోని విజయం ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సదస్సు నిర్వహించారు. చాణక్యుడు పాల్గొని మాట్లాడుతూ.. పరీక్ష కేంద్రాల వద్ద ప్రామాణిక విధివిధానాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇన్విజిలేటర్లు, పర్యవేక్షక సిబ్బంది, అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. డీఐఈవో రఘుపతి మాట్లాడుతూ.. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా, పారదర్శకంగా పరీక్షలు రాసేలా అధికారులు చొరవ చూపాలన్నారు.

104FM Tirupati

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

పల్లె ఖజానా గలగల

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: పంచాయతీల అభివృద్ధికి కేంద్రం నిధులు విడుదల చేసింది. వాటిని రాష్ట్ర ప్రభుత్వం 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలకు కేటాయించింది.

పంచాయతీలకు నిధుల విడుదల
ఉమ్మడి జిల్లాకు రూ.60.76 కోట్లు

జిల్లా వివరాలు ఇవీ..

పంచాయతీలు: 696

వచ్చిన నిధులు: రూ.28.52 కోట్లు

సాధారణ నిధి (అన్‌టైడ్): రూ. 11.41 కోట్లు

టైడ్ నిధి కింద: రూ. 17.11 కోట్లు

జమైన పంచాయతీలు: 683

మిగిలినవి: 13 (గతంలో ఎన్నికలు జరగనవి)

1427 ఖాతాల్లోకి నగదు

కేంద్రం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు తొలి విడతగా మంజూరు చేసింది. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని 1,470 పంచాయతీలకు గాను 1,427 పంచాయతీల్లో ఖాతాల్లో రూ. 60,76,53,679 జమ చేశారు. వీటిలో అన్ టైడ్ నిధులను విద్యుత్తు ఛార్జీలు, ఎల్‌ఈడీ దీపాల నిర్వహణ, సీసీ రోడ్ల నిర్మాణం, శ్మశాన వాటికల అభివృద్ధితో పాటు ఇతర అవసరాలకు వినియోగించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. టైడ్ నిధులు 50 శాతం పారిశుద్ధ్య కార్యక్రమాలకు, మిగిలిన 50 శాతం తాగునీటి అవసరాలకు వెచ్చించాలని స్పష్టం చేసింది.

శిల్పాన్ని చెక్కి.. జీవితాన్ని మలచి

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: భారతీయ పురాతన కళకు ప్రాణం పోస్తూనే జీవితాన్ని మలచుకునే అవకాశాన్ని యువతకు కల్పిస్తోంది తితిదే శిల్ప కళాశాల. హిందూ ఆలయాల సంస్కృతిని కాపాడుతూ.. సమాజంలో భక్తిభావాన్ని పెంపొందించాలనే సంకల్పంతో తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) 1960లో శ్రీవేంకటేశ్వర సంప్రదాయ ఆలయ శిల్ప శిక్షణ సంస్థ (శిల్ప కళాశాల) పేరుతో దీన్ని ప్రారంభించింది. నాటి నుంచి కళా సంపదకు.. సంప్రదాయ కళలకు ఇది పుట్టినిల్లుగా విరాజిల్లుతోంది. ఎందరో యువ కళాకారులను అక్కున చేర్చుకొని నిపుణులుగా తీర్చిదిద్దుతోంది.

- మొదట నాలుగేళ్ల వ్యవధితో కోర్సు ప్రారంభించారు. 1986 నుంచి రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ సంస్థ పర్యవేక్షణలో ఏటా పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్నారు.



ప్రస్తుత కోర్సులు: ఆలయ నిర్మాణం, సుధా శిల్పం, దారు శిల్పం, లోహ శిల్పం, సంప్రదాయ చిత్రలేఖనం, కలంకారి చిత్రలేఖనంపై కోర్సులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ చేరిన విద్యార్థులకు ఉచిత శిక్షణ, వసతి సదుపాయం ఉంటుంది.

ప్రవేశం పొందగానే ప్రోత్సాహం

ప్రతి విద్యార్థి పేరిట బ్యాంకులో తితిదే ఈవో సంయుక్త ఖాతాతో కలిపి రూ.లక్ష నగదు మొదటి ఏడాదిలో ప్రవేశం పొందిన వెంటనే డిపాజిట్ చేస్తారు. ఈ మొత్తాన్ని నాలుగు సంవత్సరాల కోర్సు పూర్తి అయిన తర్వాత బ్యాంకు వడ్డీతో కలిపి రూ.1.40 లక్షలు విద్యార్థుల ఉపాధి కోసం అందజేస్తారు.

- విద్యార్థులను నాలుగో సంవత్సరంలో దక్షిణ భారతదేశ ఆలయ సందర్శన పేరిట విజ్ఞాన యాత్రలకు తీసుకెళ్తారు. ఆలయాల విశేషాలతో పాటు శిల్పాలు ఎలా చెక్కారు.. నిర్మించారు.. అనే అంశంపై అవగాహన కల్పించే రీతిలో ఆచార్యులు ఉపదేశిస్తారు.

ఉపాధి, ఉద్యోగాలు తథ్యం.. – వెంకటరెడ్డి, శిల్ప కళాశాల ప్రిన్సిపల్

కళాశాలలో ఇప్పటి వరకు వెయ్యి మంది వరకు చదవగా వారందరూ పలు రంగాల్లో స్థిరపడ్డారు. వంద మంది దేవాదాయ శాఖలో, 30 మంది తితిదే ఇంజినీరింగ్ విభాగంలో 50 మంది శ్వేతలో పనిచేస్తున్నారు. 120 మంది దేవాలయ నిర్మాణ గుత్తేదారులుగా, 15 మంది సినీ సెట్టింగ్స్ విభాగంలో ఉన్నారు. విదేశాల్లో 20 మంది ఉద్యోగ అవకాశాలు పొందారు.

విద్యుత్తు సేవల్లో.. 21వ స్థానం

ఐవీఆర్ఎస్ సర్వేలో వెల్లడి

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో ఆ శాఖ వెనుకబడింది. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో ఆ శాఖ సేవలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహించి వినియోగదారులు, రైతులకు నేరుగా ఫోన్లు చేసి అభిప్రాయాలు తెలుసుకుంటోంది.

ఎందులో.. ఏ స్థానం..

మీకు నిరంతర సరఫరా జరుగుతోందా?: 23

సిబ్బంది అందుబాటులో ఉన్నారా?: 21

ఇంటికి నాణ్యమైన విద్యుత్తు అందుతుందా?: 11

ఈ ప్రాంతాల్లో అధ్వానం..

గంగవరం, యాదమరి, పాలసముద్రం, వి.కోట, బంగారుపాళ్యం, సోమల, పెనుమూరు, పెద్దపంజాణి, నగరి గ్రామీణం, కార్వేటినగరం.

ఇక్కడ పర్వాలేదు..

గిరింపేట, సంతపేట, నింద్ర, పుంగనూరు, గంగాధనెల్లూరు, రెడ్డిగుంట, మిట్టూరు, ఐరాల గ్రామీణం, కొంగారెడ్డిపల్లె, కొత్తపల్లి, అరగొండ, ఐరాల ఆపరేషన్, రొంపిచెర్ల, ఆవలకొండ, పైపల్లె, బైరెడ్డిపల్లె, నగరి ఆపరేషన్, పూతలపట్టు, కల్లూరు ఆపరేషన్, చిత్తూరు గ్రామీణం, చౌడేపల్లె, పన్నూరు, వెదురుకుప్పం.

ఇద్దరు నోడల్ అధికారులు..

నవంబరులో చేపట్టిన సర్వేలో 70.5 శాతం మంది మాత్రమే సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో జిల్లా 21వ స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో సంతృప్తి శాతం పెంచేలా ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ ప్రణాళిక రూపొందించారు. జిల్లాకు ఇద్దరు నోడల్ అధికారులను నియమించారు.

కన్నీటి వీడ్కోలు

కీ॥శే॥ శ్రీ ఓబులు వెంకట్రామి రెడ్డి గారు

మహోన్నత మార్గదర్శకత్వంతో ప్రేమ, ఆప్యాయత, అనురాగాలతో మమ్ములను ఆదరించి, మా మనస్సులలో చెరగని ముద్రవేసి, మా ఉన్నతికి కారకులైన మా ఇంటి దైవం శ్రీ ఓబులు వెంకట్రామి రెడ్డి గారు 18-12-2025వ తేది గురువారం మధ్యాహ్నం స్వర్గస్తులైనారు. తదుపరి వీరి దహనక్రియలు 19-12-2025వ తేది శుక్రవారం మధ్యాహ్నం 12 గం॥లపైన మా స్వగ్రామం నడింపల్లి, పెద్దమల్లెల గ్రామం, రొంపిచెర్ల మండలం, చిత్తూరు జిల్లా నందు జరుగునని తెలియజేయడమైనది. శోకతప్త హృదయాలతో ...

కుమారులు - కోడళ్ళు
ఓబులు రెడ్డప్పరెడ్డి - హిమ బిందు
ఓబులు నాగభూషణ రెడ్డి - ప్రేమలత

సోదరులు : రామచంద్రా రెడ్డి, రాజా రెడ్డి
బావమరిది : కంభం రామచంద్రా రెడ్డి
మనుమరాండ్రు : వేద, శ్రేయ, షమిత, వర్షిత

మరియు ఆత్మీయ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

(c) eenadu

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్ సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్ సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లోకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కుల్లో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలవనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు.. www.ramojifilmcity.com** లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

మాట రాకపోయినా.. కలంకారీగా

■ నైపుణ్యంతో కళకు ప్రాణం

ఈ కళలో చిన్న పొర తప్పితే దాని రూపం మారిపోతుంది. అలాంటిది పుట్టకతో మూగ (దివ్యాంగుడు).. సాధించాలన్న తపన ఉంటే ఏ రంగంలోనైనా అద్భుతాలు సాధించవచ్చని నిజం చేసి చూపుతున్నాడు శ్రీకాళహస్తికి చెందిన కలంకారీ కళాకారుడు బాలసుబ్రహ్మణ్యం. చిన్నప్పటి నుంచి బొమ్మలు వేయాలన్న ఆసక్తిని కలంకారీ చిత్రాల వైపు ఆకర్షించింది. మొదట డిజైన్లతో తయారీకి శ్రీకారం చుట్టాడు. ప్రస్తుతం ఎన్నో చిత్రాలకు జీవం పోస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును పొందుతుండటం విశేషం.

కళాకారుడు బాలసుబ్రహ్మణ్యం

దేవతా రూపాలకు జీవం

తీగలు, చిలుకలు, సుందరపు చిత్రాలు వేస్తూ వచ్చిన బాలసుబ్రహ్మణ్యం ప్రస్తుతం దేవతా మూర్తుల రూపాలపై చిత్రాలు వేస్తున్నాడు. వినాయకుడు, సూర్యనారాయణమూర్తి, రాధాకృష్ణులు, భగవద్గీత ఉపదేశం, మహాభారత, రామాయణ సన్నివేశాల ఘట్టాలకు జీవం నింపుతున్నారు. ఆయన కుంచె నుంచి జాలువారుతున్న కలంకారీ చిత్రాలకు చెన్నై, హైదరాబాద్, విజయవాడ హస్తకళా సంస్థల నుంచి డిమాండ్ ఉండటంతో మరిన్ని చిత్రాల తయారీలో నిమగ్నమయ్యారు. హస్తకళలకు కాణాచిగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి కలంకారీ కళాకారుల జాబితాలో స్థానం సంపాదించుకున్నారు. రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రతిభ ప్రదర్శించి పురస్కారం సొంతం చేసుకోవడమే లక్ష్యంగా బాలసుబ్రహ్మణ్యం సాగుతున్నారు.

బాలసుబ్రహ్మణ్యం కుంచె నుంచి జాలువారిన సూర్యనారాయణుడి రూపం

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

నేడు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను నగరంలోని లిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించనున్నట్లు డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. మండల స్థాయి ప్రదర్శనల్లో ప్రతిభ చూపిన వారికి అవకాశం ఉంటుందన్నారు. వ్యక్తిగత విభాగం నుంచి రెండు బృందాలు ఏడు ప్రాజెక్టులు, ఉపాధ్యాయుల నుంచి రెండు ప్రాజెక్టులు పోటీపడి జిల్లా స్థాయిలో ప్రదర్శిస్తారని చెప్పారు.

ఇంటర్ పరీక్షలపై సమీక్ష..

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: మార్చిలో జరగనున్న ఇంటర్ పరీక్షలకు సంబంధించి శుక్రవారం తిరుచానూరు సమీపంలోని ప్రైవేటు పాఠశాలలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, బోధనా సిబ్బంది, పరీక్షా కేంద్రాల బాధ్యులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆర్ఐవో రాజశేఖర్‌రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణ అంశాలపై ఆర్జేడీ పి.సురేష్‌బాబు, బి.బాణ కృష్ణ హాజరై దిశానిర్దేశం చేస్తారన్నారు.

డీడీఈ ఫలితాల వెల్లడి

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ దూరవిద్య విభాగానికి సంబంధించి ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన ఎమ్మెస్సీ జువాలజీ (ప్రీవియస్, ఫైనల్), ఎంఏ పీజీపీ (ఫైనల్) పరీక్ష ఫలితాలను గురువారం విడుదల చేశారు. పూర్తి వివరాలను వర్సిటీ వెబ్‌సైట్ చూడాలని విభాగం అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో నవంబరులో నిర్వహించిన వివిధ కోర్సుల సెమిస్టర్ పరీక్ష ఫలితాలను అధికారులు గురువారం విడుదల చేశారు. బి.ఫార్మసీ 2, 4, 7 సెమిస్టర్లు, మూడు సంవత్సరాల ఎల్ఎల్‌బీ కోర్సుకు సంబంధించిన ఆరో సెమిస్టర్, ఎల్ఎల్ఎం రెండో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేశామని, వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ చూడాలని సూచించారు.

తొమ్మిదో రోజు టెట్

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: జిల్లాలో టెట్ తొమ్మిదో రోజు కొనసాగిందని డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం ఉదయం 280మందికి గాను 242మంది, మధ్యాహ్నం 85మందికి గాను 68మంది హాజరయ్యారని చెప్పారు.

ఛాంపియన్‌గా నిలిచేందుకు శ్రమిస్తూ..

ఏర్పేడు, న్యూస్‌టుడే: తిరుపతి ఐఐటీ వేదికగా జరుగుతున్న స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థులు పోటాపోటీగా తలపడుతున్నారు. గురువారం టెన్నిస్ పోటీలు ప్రారంభం కాగా చదరంగం పోటీలు నాలుగో రౌండ్‌కు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో చదరంగంలో ఐఐటీ ఖరగ్‌పూర్ అగ్రస్థానంలో నిలవగా ఐఐటీ ముంబయి, ఇందౌర్‌లు ద్వితీయ, కాన్పూర్, వారణాసి, గువాహటి, పాట్నా ఐఐటీలు తృతీయస్థానంలో ఉన్నాయి. ఛాంపియన్‌గా నిలిచేందుకు ఐఐటీ క్రీడాకారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

అంతర్జాతీయ కబడ్డీ రెఫరీగా శ్రీదేవి

వెంకటగిరి: ఖేలో ఇండియా కబడ్డీ రెఫరీగా కోమటి శ్రీదేవి ఎంపికయ్యారు. జనవరిలో నిర్వహించే అంతర్జాతీయ కబడ్డీ పోటీలకు ఏపీ నుంచి శ్రీదేవిని అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఇండియా ఎంపిక చేసింది. డమన్ డయ్యూ, దాద్రానగర్ హవేలీలో వచ్చే నెల 5 నుంచి 11 వరకు నిర్వహించే పోటీలకు రెఫరీగా వ్యవహరిస్తారు.

ఫాదర్ల శిక్షణ కేంద్రం.. పలమనేరుకు ప్రత్యేకం

పలమనేరు, న్యూస్‌టుడే: పలమనేరులోని క్రైస్తవ శిక్షణ కేంద్రం ఎన్నో ప్రత్యేకతలతో దశాబ్దాలుగా అలరారుతోంది. దక్షిణ భారతదేశంలో ఇది మొదటిదని చెబుతారు. టీఎస్‌అగ్రహారం రోడ్డు పక్కన ఉన్న బంగ్లాలో ఏటా 50 మందికి 'ఫాదర్' శిక్షణ ఇస్తుంటారు. అనంతరం క్రైస్తవ సంస్థల ప్రతినిధులుగా పంపుతుంటారు. 1949లో సెయింట్ లూయిస్ ప్రైయరీస్ ఫాదర్ బంగ్లా ఏర్పాటైంది. అంతకుమునుపు బ్రిటిష్‌కాలంలో ఇక్కడ చర్చి, కొన్ని బంగ్లాలు ఉండేవి. బ్రిటిష్‌కాలం నాటి కలెక్టర్లు, అధికారులు ఇక్కడ సేద తీరేవారు. తరువాత ఫాదర్లకు శిక్షణ ఇవ్వడానికి గురుకులం ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు వేలాదిమంది శిక్షణ పొంది సేవలు అందిస్తున్నారు. కనీసం పదేళ్ల వయసు ఉన్నవారికి ఇక్కడ మూడేళ్లపాటు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తారు. 2012లో సెయింట్ లూయిస్ జూనియర్ కళాశాలను ఇదే ఆవరణలో స్థాపించారు. తక్కువ ఫీజులతో పేద, అనాథ పిల్లలకు చదువులు చెప్పిస్తున్నారు. ప్రజలకు చేసే సేవను దేవుని సేవగా భావించి ఇక్కడ చేరుతున్నారని, సంస్థ ద్వారా ఎంతోమంది అనాథలు, పేద పిల్లలు చదువుకుంటున్నట్లు ఫాదర్ ప్రేమ్‌రెడ్డి పేర్కొన్నారు.

ఈ ఏడాది శిక్షణ పూర్తిచేసుకున్న బ్యాచ్

ఎక్కడున్నా ఇక్కడే ఖననం

ఇక్కడ ప్రత్యేక ఆచారం ఉంది. శిక్షణ పొందినవారు ప్రపంచంలో ఎక్కడున్నా చనిపోయిన తరువాత తమను ఇక్కడే ఖననం చేయాలని కోరుకుంటారు. దానికోసం ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించారు.

వేధింపుల ఆచార్యుడికి తిరిగి బాధ్యతలు

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ సైకాలజీ విభాగం ప్రొఫెసర్ విశ్వనాథరెడ్డిని తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. ఆ విభాగం విద్యార్థినులు ర్యాగింగ్, తదనంతర వేధింపులపై గతనెల మూడో తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు ఒత్తిళ్ల నేపథ్యంలో టీసీలు తీసుకుని ఇళ్లకు వెళ్లిపోయారు. ప్రభుత్వం తీవ్రంగా పరిగణించడంతో గతనెల ఆరో తేదీన విశ్వనాథరెడ్డిని సస్పెండ్ చేసిన వర్సిటీ పాలకులు తదుపరి ఆదేశానుసారం నడుచుకుంటామంటూ రాష్ట్ర ఉన్నత విద్యామండలికి అప్పట్లో నివేదించారు. ఇంతలో విచారణ కమిటీ వేయడం, ఆయనపై నిషేధాన్ని ఎత్తివేయడం వంటివి చకచకా జరిగిపోయాయి. విశ్వనాథరెడ్డి తాను ఏతప్పూ చేయలేదని విచారణ కమిటీ ఎదుట లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వగా ముగ్గురితో కూడిన కమిటీ ఎంతో సానుభూతితో ఆయనపై నిషేధం ఎత్తివేతకు సిఫార్సు చేసినట్లు వర్సిటీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈనెల 16వ తేదీన ఆయనకు అనుకూలంగా ఉత్తర్వులు జారీచేయగా విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఘటన జరిగినప్పటి నుంచి ఆయన్ను ఓ ఉన్నతాధికారి వెనకేసుకు రావడం, విచారణకు అడ్డుతగలడం వంటివాటిపై అప్పట్లోనే విద్యార్థి సంఘాలు మండిపడ్డాయి. పోలీసు కేసు విచారణ దశలో ఉండగానే ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేయడంతో కేసు నీరుగారినట్లేనన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉత్తర్వులపై వర్సిటీ వీసీ ఆచార్య నరసింగరావును సంప్రదించగా ఈ అంశంలో కమిటీ నివేదిక ప్రకారం నడుచుకున్నామని, రెక్టార్, రిజిస్ట్రార్‌లతో సంప్రదించి విశ్వనాథ్‌రెడ్డిపై నిషేధం ఎత్తివేసినట్లు పేర్కొన్నారు. ఆయనపై ఉన్న ఆరోపణలపై విచారణ యథావిధిగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

సౌరశక్తి.. మత్స్యకారుల యుక్తి

సూళ్లూరుపేట మండలం అటకానితిప్ప వద్ద పులికాట్ సరస్సులో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు బోటులో టార్చిలైట్, రేడియో, చరవాణి రీఛార్జి కోసం సౌర పలకలు ఏర్పాటు చేసుకున్నారు. వేటకు వెళ్లినపుడు విద్యుత్తు సౌకర్యం లేక ఇబ్బంది పడేవారమని.. రూ.3,000 వెచ్చించి ఏర్పాటు చేసుకున్న సౌర పరికరంతో చాలా ఉపయోగాలున్నాయని తడ మండలం వాటంమేడుకు చెందిన మత్స్యకారుడు శివాజీ తెలిపారు. **- ఈనాడు, తిరుపతి**

గ్రావెల్ భూముల్లో గద్దల గాట్లు

కోట మండలంలోని ఊనుగుంటపాలెం గ్రావెల్ అక్రమ తవ్వకాలకు చిరునామాగా మారింది. సాగరమాల పేరుతో అడ్డదారిన తవ్వకాలు జరుగుతున్నాయి. గూడూరు- దుగరాజపట్నం రహదారి నుంచి ఊనుగుంటపాలెం గ్రామం పొలిమేర వరకు ప్రజలు రాకపోకలు సాగించలేని పరిస్థితి. ప్రభుత్వ, అసైన్‌మెంట్ భూములను సైతం కొందరు కొనుగోలు చేసి దర్జాగా తవ్వేస్తున్నారు. చిట్టమూరు మండలం మెట్టు, వాకాడు మండలంలోని కొండాపురం వడ్డిపాలెం వద్దా ఇదే పరిస్థితి నెలకొంది. గూడూరు గ్రామీణ మండలం గాంధీనగర్, చిల్లకూరు మండలంలోని కలవకొండ తదితర ప్రాంతాల్లో భూములు లోయలను తలపిస్తున్నాయి. గనుల శాఖ ఏడీ శ్రీనివాసరావును వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. **- న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం**

క్రీస్తు బోధనలు అనుసరణీయం

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. క్రిస్మస్ ముందస్తు వేడుకలను గురువారం రాత్రి కలెక్టరేట్‌లో నిర్వహించారు. క్రీస్తు బోధనలు అనుసరణీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని మతాల పండగలను సమాన గౌరవంతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాస్టర్లకు గౌరవ వేతనం, చర్చిల నిర్మాణం, మరమ్మతులకు ఆర్థికసాయం అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం కేకు కోసి పంచిపెట్టారు. మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కె.హేమలత, డీఆర్‌వో మోహన్‌కుమార్, రెవరెండ్ జోబ్, రెవరెండ్ రాబర్ట్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి చిన్నారెడ్డి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగన్మోహన్‌కు కేకు తినిపిస్తున్న మేయర్ అముద

సర్వేయర్ ఇంట్లో ఏసీబీ తనిఖీలు

తనకల్లు, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం మల్లిరెడ్డిపల్లిలో సచివాలయ సర్వేయర్ ఎద్దుల శ్రీరాములు ఇంట్లో గురువారం వేకువజామున అన్నమయ్య జిల్లా అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీ చేశారు. శ్రీరాములు పుంగనూరు మండలం మంగళం సచివాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 20 సెంట్ల భూమిని సర్వే చేయడానికి రూ.20వేల లంచం తీసుకుంటూ ఈనెల 10న ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఈ నేపథ్యంలో స్వగ్రామం మల్లిరెడ్డిపల్లిలోని ఆయన ఇంట్లో దాదాపు రెండు గంటల పాటు తనిఖీలు చేసి వెళ్లిపోయారు. ఇంట్లో శ్రీరాములు భార్య, అత్త, తల్లి ఉంటున్నారు. అతడు ఇక్కడి నుంచి కార్యాలయానికి వెళ్లి వస్తున్నట్లు సమాచారం. స్వగ్రామంలో రెండెకరాల భూమిని కౌలుకు తీసుకుని పంటలు సాగు చేస్తున్నట్లు తెలిసింది.

పదిలో వందశాతం ఫలితాలపై దృష్టి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకుంటున్నట్లు డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. తన కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. పదో తరగతి విద్యార్థుల సామర్థ్యం ఆధారంగా ఏ, బీ, సీ, డీ గ్రూపులుగా విభజించి సీ, డీ గ్రూపుల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు 15,239 మంది ఉండగా 1,477 మంది గైర్హాజరు అవుతున్నట్లు చెప్పారు. వీరు ఎందుకు రావడం లేదో అర్థం కావడం లేదని, సంబంధిత హెచ్‌ఎంల నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. తవణంపల్లె, పూతలపట్టు, పలమనేరు మండలాల్లో ఎక్కువగా ఈ పరిస్థితి ఉందన్నారు.

పోలీసుల అదుపులో లాటరీ టికెట్ల విక్రయదారులు

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: చిత్తూరు నగరంలో అక్రమంగా లాటరీ టికెట్లు విక్రయిస్తున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.25,200 నగదు, లాటరీ టికెట్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసు అధికారులకు అందిన సమాచారం మేరకు చిత్తూరు రెండో పట్టణ సీఐ నెట్టికంటయ్య నగరంలో నిఘా పెంచారు. దీనిలో భాగంగా జానకారపల్లి వద్ద కేరళ రాష్ట్రానికి చెందిన ఆన్‌లైన్ లాటరీ టికెట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. పక్కా సమాచారంతో గురువారం దాడులు నిర్వహించి నగరానికి చెందిన నందకుమార్, సెంథిల్‌కుమరన్, అన్సర్, లతీఫ్‌ను అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

నిఫ్ట్ కోర్సులతో ఉన్నత భవిత

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) ద్వారా యువతకు ఉన్నత భవిష్యత్తు అవకాశాలు ఉన్నాయని అసిస్టెంట్ ప్రొఫెసర్లు నరేష్, వెంకటేష్ తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. 2026 అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని, ఫ్యాషన్ డిజైన్, టెక్స్‌టైల్ డిజైన్, యాక్సెసరీ డిజైన్ తదితర అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. అండర్ గ్రాడ్యుయేషన్‌లో పది లేదా ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణులైన వారు, పీజీలో ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన వారు అర్హులన్నారు.

'తితిదేపై అసత్య ఆరోపణలు తగవు'

చిత్తూరు (జిల్లాపంచాయతీ), న్యూస్‌టుడే: తితిదేపై వైకాపా నాయకుడు భూమన కరుణాకరరెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ ఆరోపించారు. గురువారం తెదేపా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తితిదేను అభాసుపాలు చేయడమే వైకాపా అజెండాగా పెట్టుకుందని విమర్శించారు. గత తెదేపా పాలనలో పుణ్యక్షేత్రాల నమూనాల రూపకల్పనలో భాగంగా దేవలోక్ ప్రాజెక్టు చేపట్టేందుకు అజయ్‌కుమార్ అనే వ్యక్తికి తితిదే పదెకరాల భూమి లీజుకు ఇచ్చిందని, వైకాపా అధికారంలోకి వచ్చాక ఆ భూమిపై కన్నేసిందని ఆరోపించారు. ఆ స్థలాన్ని స్టార్ హోటల్ నిర్మాణానికి ఇచ్చేందుకు అజయ్‌కుమార్‌ను బెదిరించి ప్రాజెక్టు నుంచి వైదొలిగేలా చేశారన్నారు. తర్వాత అదే భూమిని ఓ హోటల్ నిర్మాణానికి కేటాయించారన్నారు. వైకాపా పాలనలో తితిదే పరిధిలో అనేక అక్రమాలు జరిగాయని, వాటిని పక్కదారి పట్టించడానికి భూమన తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

ఇంట్లో ఎంత మంది.. ఏం చేస్తారు?

■ పక్కాగా కుటుంబ ఏకీకృత సర్వే

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: గ్రామ, పట్టణాల్లో నివాసం ఉన్న ప్రతి కుటుంబ, ప్రతివ్యక్తి సమాచారాన్ని ఏకీకృత కుటుంబ సర్వే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వివరాలు సేకరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు తమకు నిర్దేశించిన ఇళ్లకు వెళ్లి కుటుంబాల ఆర్థిక, సామాజిక విద్య, ఉద్యోగ వివరాలను యూనిఫైడ్ సర్వే యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఈ సమాచారంతో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను సక్రమంగా అందించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు.

సరి చేసే అవకాశం

వైకాపా ప్రభుత్వంలో జరిగిన కుటుంబ మ్యాపింగ్ విధానం సరిగా లేకపోవడంతో అనేక మంది అర్హులకు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందే అవకాశం లేకుండా పోయింది. దీన్ని పరిశీలించి మ్యాపింగ్ చేయని కుటుంబాలను మళ్లీ చేయనున్నారు. ఇల్లు సొంతందైతే అందుకు సంబంధించిన దస్త్రాలు, ఇంటి పన్ను రసీదులు నమోదు చేస్తారు. కుటుంబంలో ఎంత మంది ఉన్నారు? వారి ఆస్తుల వివరాలు, విద్యార్హతల మార్కుల జాబితాలు, ఇతర దస్త్రాలను సేకరించి అప్‌లోడ్ చేస్తారు. సెల్‌ఫోన్‌కు వచ్చే ఓటీపీ ద్వారా ఈకేవైసీ కూడా చేయనున్నారు. వీటి ఆధారంగా కుటుంబ లబ్ధి కార్డులు జారీ చేయనున్నారు.

సర్వేకు సిద్ధమవుతున్న సచివాలయ సిబ్బంది

జిల్లాలో సర్వే వివరాలు

మండలాలు	31
సచివాలయాలు	612
పట్టణాలు	5
హౌస్‌హోల్డ్స్	6.06 లక్షలు

వచ్చే నెల 12 వరకు

జిల్లాలో గురువారం నుంచి వచ్చే నెల 12వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహించనున్నారు. సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఇప్పటికే ప్రారంభించారు. సర్వే చేసే విధానంపై మండల పరిషత్, పుర కార్యాలయాల్లో ఉద్యోగులకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సర్వే భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

విగ్రహాలు, కట్టడాల తొలగింపు

నగరి, న్యూస్‌టుడే: తిరుపతి- చెన్నై జాతీయ రహదారి విస్తరణలో భాగంగా విగ్రహాలు, ప్రైవేటు కట్టడాలు తొలగించే ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. నగరి ఆర్డీవో అనుపమ ఆధ్వర్యంలో నగరి, కార్వేటినగరం, పాలసముద్రం తహసీల్దార్లు, నింద్ర, విజయపురం డీటీలు బృందాలుగా ఏర్పడి ఎన్‌హెచ్‌ఏఐ సిబ్బందితో కలిసి చర్యలు చేపట్టారు. దేశమ్మ దేవాలయానికి వెళ్లే మార్గంలో ముఖద్వారం, మండపం వద్ద అంబేడ్కర్ విగ్రహం, రోడ్డు పక్కన ప్రైవేటు నిర్మాణాలు తొలగించారు. కీళ్లపట్టు ఆంజనేయ స్వామి ఆలయం శనివారం, వైఎస్సార్ విగ్రహాన్ని 23న తొలగిస్తామని అధికారులు చెప్పారు.

నగరి మండపం వద్ద అంబేడ్కర్ విగ్రహం తొలగింపు

చలి కాచుకుంటూ మంటల్లో పడి వృద్ధుడి మృతి

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: మద్యంమత్తులో చలిమంటలో పడి వృద్ధుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై మధుసూదన్ వివరాల మేరకు.. చిచ్చిలివారిపల్లె పంచాయతీలోని బండమీదపల్లెకు చెందిన మునిశేఖర్ (64) రెండురోజుల కిందట పూటుగా మద్యం తాగి గ్రామంలో చలిమంట కాచుకుంటూ ప్రమాదవశాత్తు అందులో పడిపోయాడు. కుటుంబ సభ్యులు గమనించి తిరుపతిలోని రుయాకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. అతని కుమార్తె రెడ్డిరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

EENADU Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

చంద్రగిరి-తిరుపతిలో అంతర్భాగంగా గ్రేటర్ తిరుపతిలో కలవబోతున్న చంద్రగిరి టౌన్‌లో ఒకవైపు కాలేజ్ మరొకవైపు అమ్మవారి టెంపుల్‌కి దగ్గరలో 100 అడుగుల రోడ్డుకు TUDA అప్రూవల్స్ లేఅవుట్ నందు వెంటనే హౌస్, అపార్ట్‌మెంట్ కట్టుకునే PLOTS అమ్మబడును. 9505502346.

పుత్తూరు - నగరి మునిసిపాలిటీలో తక్షణమే ఇల్లు కట్టుకోవడానికి తక్కువ ధరకే రెసిడెన్షియల్/ కమర్షియల్ ప్లాట్స్ అమ్మబడును. మధ్యవర్తులు లేరు. ✆ 99515 17335.

TO LET

చిత్తూరు టాణాకు సమీపంలో తిరుత్తణి మెయిన్ రోడ్డులో 4 షాపులు 18.5 X 27.5 (2 షాపులు), 20 X 35 (1 షాపు) & 13.5 X 14.5 (1 షాపు) బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 99451 00777, 88808 71111.

JOBS

Wanted Retired Persons, Business Persons, Homemakers for Reputed Company in Tirupati. Qua: Inter to MBA, Age: 30 to 65 ✆ 76750 95860

E-KART M/F . Q: Inter, Any Degree, Salary: 15,000/-, Online Available. Cell: 9014120139.

తిరుపతిలో అగరబత్తి తయారుచేసే కంపెనీ నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన ఆఫీస్ స్టాఫ్ మరియు అనుభవం కలిగిన డ్రైవర్ కావలెను. 90002 62278

వార్డెన్ (మేల్) వాచ్‌మెన్, ఆయాలు వెంటనే కావలెను. మాతృశ్రీ హైస్కూల్, తిరుపతి. రైల్వేకాలనీ. ✆ 94407 29853.

(c) eenadu

చిత్తూరు

•చిత్తూరు •పూతలపట్టు •గంగాధరనెల్లూరు •నగరి

అవగాహన కల్పిస్తున్న సీఐ గోపి

శిరస్త్రాణ ధారణ తప్పనిసరి

పూతలపట్టు, యాదమరి, చిత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు విధిగా శిరస్త్రాణం ధరించాలని సీఐ గోపి సూచించారు. పేటమిట్టలోని అమరరాజ ఫ్యాక్టరీ వద్ద కార్మికులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలు కాపాడుకోవచ్చన్నారు. ● యాదమరిలో ఎస్సై ఈశ్వర్, ఆనగల్లు, బీఎన్ఆర్‌పేటలో ఎస్సై మనీకంఠేశ్వరరెడ్డి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

విద్యార్థుల సామర్థ్యాలకు పరీక్ష

పెనుమూరు, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని డీఈవో రాజేంద్రప్రసాద్ సూచించారు. గురువారం పెనుమూరు, ఉగ్రాణంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులకు ప్రశ్నలు వేశారు. ఎంఈవో 2 భాస్కర్‌నాయుడు, హెచ్‌ఎంలు రమేష్ బాబు, శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ప్రశ్నలు వేస్తున్న డీఈవో రాజేంద్రప్రసాద్

అర్ధగిరి ఆదాయం రూ.7.58 లక్షలు

తవణంపల్లె, న్యూస్‌టుడే: అర్ధగిరి వీరాంజనేయస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.7,58,604 వచ్చినట్లు ఈవో మునిశేఖర్ తెలిపారు. 70 రోజులకు సంబంధించిన నగదు గురువారం లెక్కించారు. దేవాదాయశాఖ జిల్లా అధికారి వెంకట్రాములు, సప్తగిరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రజాదర్బార్

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే మురళీమోహన్ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తారని నాయకులు తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలియజేశారు.

వంతెన నిర్మాణానికి మట్టి పరీక్షలు

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు పురపాలికలో ఆర్డీఎం థియేటర్ సమీపంలోని రైల్వేక్రాసింగ్ వద్ద వంతెన నిర్మాణానికి ఆ శాఖ అధికారులు మట్టి పరీక్షలు చేపట్టారు. ఈ ప్రాంతంలో రైల్వేశాఖ అధికారులు పైవంతెన లేదా కింద వంతెన నిర్మిస్తారా అనేది కొలిక్కి రాలేదు. గేటు సమీపంలో సబ్ కోర్టు, ర.భ.శాఖ కార్యాలయం, ప్రైవేటు పాఠశాల, కళాశాల ఉన్న నేపథ్యంలో పైవంతెన నిర్మించాలని పలువురు కోరుతున్నారు. అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉందని కౌన్సిలర్ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో తనిఖీలు

యాదమరి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకుడు (ఆర్జేడీ) శామ్యూల్ తనిఖీ చేశారు. యాదమరి మండలంలోని కాశిరాళ్ల, గొల్లపల్లి ఉన్నత పాఠశాల, బూమిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల, వరాల మండలం ఎం.పైపల్లె ఉన్నత పాఠశాల, వైఎస్‌గేట్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల వంద రోజుల కార్యక్రమంపై ఆరా తీశారు. ఉపాధ్యాయులతో సమావేశమై బోధనలో అనుసరించాల్సిన అంశాలను వివరించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. ఎంఈవోలు ప్రసాద్, భానుప్రసాదరావు, ఎస్ఎస్ఏ సెక్టోరియల్ అధికారి మధు ఉన్నారు.

విద్యుత్తు శాఖ సిబ్బందికి శిక్షణ

కార్వేటినగరం, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని విద్యుత్తుశాఖ ఎస్ఈ కృష్ణారెడ్డి అన్నారు. కార్వేటినగరంలో సబ్ డివిజన్ పరిధిలోని అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించడంతోపాటు సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ సీజీఎం మురళి, ఎస్ఈ ఇస్మాయిల్‌అహ్మద్, ఏడీ చంద్రబాబు, విద్యుత్తుశాఖ అధికారులు పాల్గొన్నారు.

నగరానికి జలాభిషేకం

✪ రానున్న వేసవి గట్టెక్కినట్లే

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: నగర ప్రజలకు కాసింత ఊరట లభించనుంది. ఇటీవల వర్షాలతో భూగర్భ జలాలు పెరిగాయి. చిత్తూరుకు ప్రధాన నీటి వనరుగా ఉన్న ఎన్టీఆర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో నీటి సమస్య నుంచి ఈ ఏడాది బయట పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నిండుకుండలా జలాశయం..

ఇటీవల వర్షాలతో నగరంలో భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో బోర్ల నుంచి పుష్కలంగా నీరు లభించడంతో ఆయా ప్రాంతాల్లో సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం 110 ఎంసీఎఫ్‌టీ సామర్థ్యమున్న ఎన్టీఆర్ జలాశయం నుంచి రోజుకు 5 నుంచి 10 ఎంఎల్‌డీలు నీటిని అందిస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న 425 బోర్ల నుంచి 11 ఎంఎల్‌డీల వరకు నీరు అందుతోంది. పైప్ లైన్ ద్వారా సరఫరా కాని ప్రాంతాలకు ట్యాంకర్లను పంపిస్తున్నారు.

ఎన్టీఆర్ జలాశయం నుంచి విడుదలవుతున్న నీరు

మరో ఆరు నెలలకు సరిపడా..

ఎన్టీఆర్ జలాశయం నిండిపోవడంతో ఇటీవల గేట్లు ఎత్తి నీటిని దిగువ ప్రాంతాలకు వదిలేశారు. ప్రస్తుతం ఉన్న నీటిని నగరంలో ఆరు నెలల పాటు సరఫరా చేయొచ్చని నగరపాలక అధికారులు భావిస్తున్నారు. దీంతోపాటు నగరం నడిబొడ్డున ఉన్న కట్టమంచి, గంగినేని, దుర్గానగర్‌కాలనీ చెరువుల్లోనూ మట్టాలు పెరిగాయి. దీంతోపాటు అడవిపల్లె ప్రాజెక్టు పూర్తయితే నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

ఇవీ వివరాలు.. నగరం: చిత్తూరు ❖ డివిజన్లు: 50 ❖ జనాభా: 2.20 లక్షలు (సుమారు) ❖ కుళాయి కనెక్షన్లు: 17 వేలు ❖ పైప్‌లైన్ల పొడవు: 54 కిలోమీటర్లు ❖ బోర్లు: 425 ❖ నీటి అవసరం: 28 ఎంఎల్‌డీ (రోజుకు) ❖ ప్రస్తుత సరఫరా: 21 ఎంఎల్‌డీ ❖ ప్రధాన వనరులు: ఎన్టీఆర్ జలాశయం, బోర్లు

15 రోజులు.. 42 కాట్లు

వీధుల్లో కుక్కల స్వైర విహారం

పెనుమూరు, న్యూస్‌టుడే: వీధి కుక్కల ధాటికి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గ్రామాల్లో పిల్లలపై దాడులు చేస్తున్నాయి. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే హడలిపోతున్నారు. రాత్రి వేళల్లో వాహనదారులను వెంబడిస్తుండటంతో ప్రమాదాల బారిన పడుతున్నారు.

పెరుగుతున్న బాధితులు

కుక్కకాటు బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నారు. ప్రతి మండలంలో సంఖ్య ఎక్కువగానే ఉంది. ఈనెల ఒకటి నుంచి 15 వరకు ఒక్క పెనుమూరు సామాజిక కేంద్రం పరిధిలో 42 కుక్క కాటు కేసులు నమోదయ్యాయి. ఆసుపత్రులకు రానివారు ఇంకెందరో ఉన్నారు. నియోజకవర్గంలోని మిగిలిన మండలాల్లోనూ పరిస్థితి ఇలానే ఉంది. ఆయా ప్రాంతాల్లో ప్రతినెలా 20కి పైగా కేసులు వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

పెనుమూరు సాయి నగర్ ప్రాంతంలో సంచరిస్తున్న శునకాలు

నివారణకు చర్యలు..

జనం ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా దాడులకు పాల్పడుతున్నాయి. ఇటీవల పెనుమూరులోని ఓ ప్రాంతంలో ఒకే రోజు 9 మందిని కుక్కలు కరిచేశాయి. విషయం ఎంపీడీవో నీలకంఠేశ్వరరెడ్డి వద్ద ప్రస్తావించగా.. మండలంలో కుక్కల బెడదపై ఫిర్యాదులు వస్తున్నాయని, నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తున్నట్లు చెప్పారు. అన్ని ఆసుపత్రుల్లో వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని సూచించామన్నారు.

ప్రయాణం ప్రమాదకరం

విజయపురం మండలంలోని ఓరూరు వద్ద నాగలాపురం- తిరుత్తణి రోడ్డు వర్షాలకు పాడైంది. కంకర తేలి ప్రమాదాలకు నిలయంగా మారింది. రాత్రి వేళ గుంతలు కనిపించకపోవడంతో అదుపు తప్పి పడిపోతున్నారు. ఆరు నెలల క్రితం ఈ రోడ్డు నిర్మించగా కొన్నిరోజులకే పాడైందని పలువురు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, విజయపురం

మూడేళ్లుగా నిర్మాణంలోనే!

తితిదే ఆధ్వర్యంలో పెనుమూరులో ప్రారంభించిన కల్యాణ మండపం పనులు మూడేళ్లుగా కొనసాగుతున్నాయి. 2022 మేలో శంకుస్థాపన చేశారు. ఈ ఏడాది జనవరికి పూర్తి చేయాల్సి ఉంది. కానీ పూర్తికాలేదు. అధికారులు, గుత్తేదారులు శ్రద్ధ చూపకపోవడంతో జాప్యం జరుగుతోందని పలువురు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, పెనుమూరు

ట్యాంకు తొలగించండి సారూ

పాలసముద్రంలోని రైతుసేవా కేంద్రం, సహకారం బ్యాంకు ఆవరణలో నీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. ఇనుప చువ్వలు కనిపిస్తున్నాయి. పక్కనే దీని ఏపీఎం, ఆర్ఎస్‌కే ఉన్నాయి. ట్యాంకు శిథిలాలు పడతాయేమోనని భయాందోళన చెందుతున్నారు. ప్రమాదాలు జరగకముందే తొలగించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పాలసముద్రం



దారంతా మురుగే

గుడిపాల మండలంలోని బసవాపల్లె ఎస్సీ కాలనీలో వీధి పొడవునా మురుగు పారుతోంది. కాలువ నిర్మించకపోవడంతో సమస్య ఏర్పడింది. ఇక్కడే గ్రామ సచివాలయం ఉంది. సిబ్బంది నిత్యం రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గుడిపాల

వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

చిత్తూరు గ్రామీణం: చెర్లోపల్లె పంచాయతీ కొత్తూరు ప్రాథమిక పాఠశాల ఆవరణలో వ్యర్థాలను గురువారం తొలగించారు. ఇక్కడ చెత్త వేయడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని 'ఈనాడు'లో చిత్ర వార్త ప్రచురితమైంది. పంచాయతీ కార్యదర్శి రమేష్, టౌన్‌బ్యాంకు ఛైర్మన్ కాంద్ర రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బంది శుభ్రత పనులు చేశారు.

విద్యార్థిని అదృశ్యం

పెనుమూరు: మండలంలోని ఓ గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలిక అదృశ్యమైంది. పెనుమూరులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతోంది. ఈనెల 17న ఇంటి నుంచి వెళ్లి రాలేదు. ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటనరసింహం తెలిపారు.

మద్యం స్వాధీనం

శ్రీరంగరాజపురం: కొత్తపల్లిమిట్టలో గొలుసు దుకాణంపై ఎస్.ఆర్.పురం పోలీసులు దాడి చేశారు. 42 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఓ మహిళను అరెస్టు చేసినట్లు ఎస్సై సుమన్ తెలిపారు.

జూదరుల అరెస్టు

పూతలపట్టు: తలుపలపల్లె వడ్డిపల్లె సమీపంలో జూదం ఆడుతున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ గోపి తెలిపారు. సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేశామని, మరో నలుగురు పరారయ్యారని చెప్పారు.

న్యాయవాది హల్‌చల్

చిత్తూరు (నేరవార్తలు): నగరంలోని ఒకటో పట్టణ ఠాణా ముందు గురువారం ఓ మహిళా న్యాయవాది హల్‌చల్ చేశారు. గత ఏడాది ఓ ఆత్మహత్య కేసు నమోదవగా ఆమె ఏ3గా ఉన్నారు. దీనిలో భాగంగా పోలీసు అధికారులతో వాదనలకు దిగారు. ఆవేశానికి గురై పెట్రోలు డబ్బాతో స్టేషన్ ముందు కూర్చున్నారు. పోలీసులు నచ్చ చెప్పారు.

సంతపేట నగర పాలక పాఠశాలలో హెచ్‌ఎం భారతి, ఉపాధ్యాయులతో విజేతలు

లిటిల్‌రోస్ గ్లోబల్ పాఠశాలలో బహుమతులు ఇస్తున్న కరస్పాండెంట్ గోపాలకృష్ణమూర్తి, డైరెక్టర్లు

క్విజ్ పోటీలతో మేధోసంపత్తి

విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొంటే మేధో సంపత్తి పెరుగుతుందని సంతపేట నగర పాలకోన్నత పాఠశాల హెచ్‌ఎం భారతి పేర్కొన్నారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆర్.హారిక, సి.లిఖిత, ఎస్.లక్ష్మీకళ విజేతలుగా నిలవగా హెచ్‌ఎం భారతి బహుమతులు అందజేశారు. ● నగరంలోని లిటిల్‌రోస్ గ్లోబల్ పాఠశాలలో జరిగిన క్విజ్ పోటీలో పి.దీప్తి, ఎం.జానుశ్రీ, సి.లతికశ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి కరస్పాండెంట్ గోపాలకృష్ణమూర్తి, డైరెక్టర్లు రాధిక, లోహిత్‌కుమార్ ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, చిత్తూరు విద్య

ప్రతిభకు పట్టం

పుత్తూరు పట్టణంలోని పిళ్లారిపట్టు, గోపాలకృష్ణపురం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు గురువారం జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పిళ్లారిపట్టులో యశ్వంత్, వినోద్, మనోహర్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలవగా హెచ్‌ఎం టీపీ ఈశ్వర్‌కుమార్ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు అహ్మద్‌షరీఫ్, జయచంద్రన్, గిరిబాబు పాల్గొన్నారు. ● గోపాలకృష్ణాపురం పాఠశాలలో కార్తీక్, శాంతి, ప్రవీణ్ విజేతలుగా నిలవగా ప్రధానోపాధ్యాయుడు వాసు, ఉపాధ్యాయులు వర్మ, శివ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, పుత్తూరు

పిళ్లారిపట్టు జడ్పీ పాఠశాలలో బహుమతులు ప్రదానం చేస్తున్న హెచ్‌ఎం ఈశ్వర్‌కుమార్

గోపాలకృష్ణాపురం జడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం వాసుతో విజేతలు

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

విజయపురం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో రైతులకు లాభాలతో పాటు ఆరోగ్యకర పంటలు పండుతాయని ఏవో రజని పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్తు కార్యాలయంలో మహిళా సమాఖ్య, రైతు సాధికారిత సంస్థ, ఏపీ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్, కేపీపీ రైతులు ప్రకృతి వ్యవసాయంపై సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. తక్కువ ఖర్చుతో అధిక లాభాలు వస్తాయన్నారు. ట్రైనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సేంద్రియ ఉత్పత్తుల వినియోగంతో రోగాలకు దూరంగా ఉండవచ్చని తెలియజేశారు.

అంగన్‌వాడీలకు అండగా ప్రభుత్వం

కార్యకర్తలకు చరవాణులు ఇస్తున్న థామస్

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు సీఎం చంద్రబాబునాయుడు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే థామస్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో కార్యకర్తలకు 5జీ చరవాణులు అందజేశారు. వేతనాల పెంపు, పరికరాల అందజేత, కేంద్రాల మంజూరు, పదోన్నతులు మొదలైనవి కూటమి పాలనలోనే జరిగాయన్నారు. తెదేపా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు వై.వి.రాజేశ్వరి, సహకార సంఘాధ్యక్షుడు మోహన్‌నాయుడు, మండల అధ్యక్షుడు స్వామిదాస్, నాయకులు నియాజ్‌అలీ, హరీష్‌యాదవ్, ఆనందబాబు, శివప్రసాద్ ఉన్నారు.

ఏనుగుల దాడులతో బెంబేలు

యాదమరి, న్యూస్‌టుడే: అటవీ సమీప ప్రాంతాల్లో ఏనుగుల దాడులతో రైతులు బెంబేలెత్తుతున్నారు. 13 గజాల గుంపు కమ్మపల్లి, రాచూరు, బోడబండ్ల పరిధిలో సంచరిస్తున్నాయి. బుధవారం రాత్రి తాళ్లమడుగు సమీపంలో మామిడి, అరటి, పశుగ్రాసం, జొన్న పంటలను నాశనం చేశాయని రైతులు చెబుతున్నారు. మామిడి చెట్ల కొమ్మలు విరిచేశాయని వాపోతున్నారు. ప్రభుత్వం పరిహారం అందించాలని కోరారు. చీకటి పడిన తర్వాత పొలాల వైపు రైతులు వెళ్లొద్దని, పశువులను పొలాల సమీపంలో కట్టొద్దని అధికారులు సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

? వసంతాపురంలో తాగునీటి కోసం ఏర్పాటు చేసిన పైపు పగిలి నీరు రోడ్డుపై పారుతోంది. బాగు చేయాల్సిన అవసరం ఉంది. - **సతీష్** ◆ పైపు బాగు చేసేందుకు చర్యలు చేపడతాం. - **సుందరేష్, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, గుడిపాల

? తవణంపల్లెలో తాగునీటి పైపుల లీకేజీ కారణంగా నీరు వృథా అవుతోంది. నీటి వృథాను అరికట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. - **గ్రామస్థులు** ◆ అధికారులతో మాట్లాడి తాగునీటి వృథాను అరికట్టేలా చర్యలు తీసుకుంటాం. - **హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, తవణంపల్లె

హక్కుల పరిరక్షణపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న న్యాయమూర్తి భారతి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: వినియోగదారులు హక్కుల పరిరక్షణ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి భారతి సూచించారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా గురువారం నగరంలోని ఎన్‌పీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా కళాశాలలో 'డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ, సత్వర, పరిష్కారం అంశంపై ముద్రించిన గోడప్రతులు ఆవిష్కరించారు. ఏదైనా నష్టం జరిగితే వినియోగదారుడు రూ.5లక్షల వరకు ఫీజు లేకుండా వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి పరిహారం పొందవచ్చన్నారు. నాణ్యత ప్రమాణాలు లేని వస్తువుల విక్రయాలపై ప్రశ్నించాలని ఏపీ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షుడు రాజారెడ్డి అన్నారు. మహిళా సంఘం అధ్యక్షురాలు ఉషాదేవి, కళాశాల ప్రిన్సిపల్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా శివపార్వతుల కల్యాణం

పెనుమూరు, న్యూస్‌టుడే: మండలంలోని కావూరివారిపల్లె బస్టాపు వద్దనున్న ఆలయంలో శివపార్వతుల కల్యాణం వేడుకగా నిర్వహించారు. ఉదయం పార్వతీ సమేత రుణ విమోచనేశ్వర స్వామికి అర్చకులు అభిషేకాలు చేపట్టారు. మధ్యాహ్నం ఉత్సవమూర్తులను ఊరేగించి భక్తుల ఆధ్వర్యంలో కల్యాణ క్రతువు పూర్తి చేశారు.

రూ.1.50 లక్షలతో రోడ్డు నిర్మాణం

పుత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని పరమేశ్వరమంగళంలో ఎమ్మెల్యే భానుప్రకాశ్ చొరవతో రూ.1.50 లక్షలతో శ్మశానవాటికకు రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య పేర్కొన్నారు. గురువారం రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామస్థులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి నిధులు మంజూరు చేయించారన్నారు. మండల తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలాజీ, హేమంత్‌కుమార్, మాజీ సర్పంచి జయకర్, నాయకులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతానికి పిలుపు

నగరి, న్యూస్‌టుడే: అయిదు సంవత్సరాలలోపు వయసున్న చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని నగరి మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. విద్య, వైద్య శాఖ అధికారులు సంయుక్తంగా పల్స్ పోలియోను విజయవంతం చేయాలని గురువారం సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వాణి, ఎంఈవో శ్రీదేవి, వైద్యులు బిందు, ఎయిలరసన్, మోహనరూప, ఆరోగ్య కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వేలం ప్రకటన

కార్యాలయపు పాత జీపు 29-12-2025న వేలం వేయబడును. వివరములకు జిల్లా భూగర్భజల అధికారి, చిత్తూరు వారిని సంప్రదించగలరు.

88869 78111

నోటీసు

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం, పులికల్లు పంచాయతీ, శింగంవారిండ్లు గ్రామంలో వెలసివుండు శ్రీ నంది భైరవస్వామి గుడికి గాను, దేవాదాయశాఖ నందు సెక్షన్ 43 కింద రిజిష్టర్ చేయతలచినాము. ఇందుకు సంబంధించి ఎటువంటి అభ్యంతరములు వున్న ఎడల, సహాయక కమిషనర్, దేవాదాయశాఖ చిత్తూరు వారి కార్యాలయం నందు 15 రోజులలోగా తెలియచేయగలరు.

ఇట్లు
శింగంవారిండ్లు గ్రామం, పెనుమూరు మండలం,
శ్రీ నంది భైరవస్వామి గుడి కమిటీ సభ్యులు

వేడుకగా ఐడియాథాన్

కార్యక్రమంలో పాల్గొన్న నిపుణులు

నారాయణవనం, న్యూస్‌టుడే: సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) విభాగం ఆధ్వర్యంలో ఐడియాథాన్ గురువారం నిర్వహించారు. తిరుపతి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సహకారంతో 40 బ్యాచ్‌లకు చెందిన 90 మంది విద్యార్థులు స్టార్టప్ ఐడియాలు, సాంకేతిక పరిష్కారాలు ప్రదర్శించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడమే కార్యక్రమం లక్ష్యమని ప్రిన్సిపాళ్లు మధుసూదన్‌రెడ్డి, జనార్దన్‌రాజు తెలిపారు. ఆర్టీహెచ్ నిపుణులు సిల్వియా, వినోద్ కుమార్, వీరేంద్ర సాయి, శ్రీనివాస్ విద్యార్థుల ఆలోచనలను పరిశీలించి సూచనలు చేశారు.

సైన్స్ మేళా ప్రారంభం

పుత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు సైన్స్‌పై జ్ఞానాన్ని పెంచుకోవాలని డీవైఈవో మహేశ్వరరావు పేర్కొన్నారు. పుత్తూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మండల స్థాయి సైన్సు మేళాను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. ఎంఈవోలు తిరుమలరాజు, బాలసుబ్రహ్మణ్యం, హెచ్‌ఎం భువనేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చేనేత హస్త కళా ప్రదర్శన

వివిధ రకాల వస్త్రాలను పరిశీలిస్తున్న మహిళలు

చిత్తూరు (సంతపేట), న్యూస్‌టుడే: చిత్తూరు తితిదే కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన చేనేత హస్త కళా ప్రదర్శన ఆకట్టుకుంటోందని నిర్వాహకులు సంజయ్ జైన్, వినోద్ తెలిపారు. బాగల్పూర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, ప్రింటెడ్ శారీస్, లెనిన్ శారీస్, కలంకారీ, బెంగాలీ కాటన్, లేడీ ఫ్యాన్సీతో పాటు గోల్డ్ జ్యూయలరీ ఏర్పాటు చేశామన్నారు. ● చేనేత కళాకారులు తమ ఉత్పత్తులను 70కి పైగా ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు.

కాలువలపై ఆక్రమణల తొలగింపు

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు పురపాలిక పరిధిలో మురుగు కాలువలపై అక్రమ నిర్మాణాలు తొలగిస్తామని, ప్రజలే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని పుర కమిషనర్ నాగేశ్వరరావు సూచించారు. కార్వేటినగరం రోడ్డులో కాలువలపై మూతలు తొలగించారు. స్థానికులు అభ్యంతరం తెలపగా కమిషనర్ మాట్లాడారు. మూతల ఏర్పాటుతో శుభ్రత పనులు చేయడం కష్టం అవుతుందన్నారు. జనవరి 20లోపు తొలగించాలని గడువు విధించారు. ఇన్‌స్పెక్టర్ మోహన్‌కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

కార్వేటినగరం రోడ్డులో పనులు చేస్తున్న సిబ్బంది

ప్రభుత్వ ఆస్తుల ప్రైవేటీకరణ తగదు

నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరిస్తే సామాన్య ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం దూరం అవుతాయని సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్ అన్నారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు గురువారం మురకంబట్టు అపోలో వైద్య కళాశాల ఎదుట ఆ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తుల చేతిలో పెట్టడం సరికాదన్నారు. నాయకులు గోపీనాథ్, మణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో ఆరోగ్యానికి మేలు

పుత్తూరు,న్యూస్‌టుడే: శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణలో ధ్యానం ప్రముఖ పాత్ర వహిస్తుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధి విజయలక్ష్మి పేర్కొన్నారు. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ధ్యాన అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు భయాందోళనతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి ఆందోళన వ్యక్తం చేశారు. అధ్యాపకులు, విద్యార్థులు ధ్యానం చేశారు. సంస్థ ప్రతినిధి సాయికిరణ్, వైస్ ప్రిన్సిపల్ కోటేశ్వరయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

విజయలక్ష్మిని సత్కరిస్తున్న సభ్యులు

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం •పుంగనూరు

రాష్ట్ర కార్యదర్శిని కలిసిన నాయకులు

పలమనేరు, న్యూస్‌టుడే: జనసేన రాష్ట్ర జనరల్ కార్యదర్శి రామ్ తాళ్లూరిని పలమనేరు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం పిఠాపురంలో చిత్తూరు జిల్లా జనరల్ కార్యదర్శి పూల చైతన్యమోహన్ ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. జనసేన నాయకులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న పూలచైతన్యమోహన్

రేపు మండల సమావేశం

పుంగనూరు గ్రామీణ: సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అప్పాజీ తెలిపారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండలస్థాయి అధికారులు హాజరుకావాలని కోరారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పల్స్‌పోలియోను విజయవంతం చేయండి

పలమనేరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఇందుకు సంబంధించిన గోడప్రతులను తన కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వైద్యులు డాక్టర్ మల్లికార్జునరెడ్డి, హెల్త్ పర్యవేక్షకుడు జయశంకర్, ఏఎంసీ ఛైర్మన్ రాజన్న, తెదేపా నాయకులు సోమశేఖరగౌడ, రంగనాథ్, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

✦ తెదేపా నాయకులు రామచంద్రరాజు(ఎన్టీఆర్‌రాజు) మృతికి ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సంతాపం తెలిపారు. గురువారం ఆయన పార్థివ దేహానికి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. పూతలపట్టు శాసనసభ్యుడు మురళీ మోహన్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పట్టు గూళ్లతో అభిషేకం చేస్తున్న నేతలు

రామకుప్పం, న్యూస్‌టుడే: రైతుల అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేయం ఉడా వైస్ ఛైర్మన్ డా. సురేష్ బాబు, ఏఎంసీ ఛైర్మన్ రాజు పేర్కొన్నారు. గురువారం మండలంలో పట్టు రైతుల అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్ర పటాలకు పట్టు గూళ్లతో అభిషేకం చేశారు. పట్టు పరిశ్రమ శాఖ ఏడీ మోహన్‌బాబు, రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్, ఏఎంసీ డైరెక్టర్లు పాల్గొన్నారు. ❖ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సులోచన గుర్రప్ప అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్సీ కంచర్ల హాజరయ్యారు. ఎంపీడీవో లక్ష్మీకాంత్, తహసీల్దారు కౌలేశ్, రెస్కో ఉపాధ్యక్షుడు విశ్వనాథ్, 2వ వైస్ ఎంపీపీ వెంకట్రామేగౌడు పాల్గొన్నారు. గుడుపల్లె: చిన్నబందార్లపల్లె గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద సిమెంటు రోడ్డు పనులు ప్రారంభానికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ భూమిపూజ చేశారు.

మంచు కురిసే వేళలో.. పంజా విసిరి

✦ రహదారులపై పెరుగుతున్న ప్రమాదాలు

రోడ్డుపై దట్టంగా కమ్మేసిన పొగమంచు

పలమనేరు, న్యూస్‌టుడే: మంచు కురిసే వేళలో రోడ్డు ప్రమాదాలు పంజా విసురుతున్నాయి. రోడ్డుపై తెల్లటి మంచు పొరల కారణంగా అవతలి వైపు వాహనాలు కనిపించక పోవడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. శీతాకాలంలో పలమనేరు, కుప్పం, పుంగనూరు నియోజకవర్గాల పరిధిలో మంచు ఎక్కువగా కురుస్తోంది. దీంతో దట్టమైన పొగ మంచు రోడ్డుపై పరచుకుంటోంది.

ఘాట్ మలుపుల్లో కనిపించక

నాలుగో నంబరు జాతీయ రహదారిపై పలమనేరు- చెన్నై వెళ్లే మార్గంలో దొరపల్లి, మొగిలి ప్రధాన మలుపుల వద్ద ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. ఇక్కడ మంచు కారణంగా మలుపుల వద్ద అవతలి వాహనాలు కనిపించని పరిస్థితి. పైగా ఇక్కడ కొన్ని వాహనాలను రోడ్డు పక్కన నిలుపుతుండటమూ ప్రమాదాలకు ఒక కారణంగా ఉంటోంది. రోడ్డు పక్కన ఆపిన వాహనాలకు సూచిక దీపాలు వేయకపోవడంతో అవతలి వారికి కనిపించక విషాదం చోటుచేసుకుంటున్నాయి.

వారం రోజుల్లో మూడు

ఇటీవల వి.కోట వద్ద వాహనం రోడ్డు పక్కన ఆపడంతో మరో వాహనం వచ్చి ఢీకొంది. మొగిలి ఘాట్‌లో తరచూ మరమ్మతుకు గురైన లారీలు, వ్యాన్లను రహదారి పక్కన ఆపేసి వెళ్లిపోతున్నారు. గత వారం రోజుల్లో ఇలాంటివి 3 ప్రమాదాలు సంభవించాయి.

సూచనలు చేస్తున్నాం

సాధ్యమైనంత వరకు మంచు కురిసే వేళలో వాహనాలను నడపకుండా ఉండటమే మంచిది. దీపాలు ఉన్నా కొంత మేరకు మాత్రమే ఉపయోగం ఉంటుంది. తెల్లవారుజామున వాహనాలు నడపకుండా తరచూ వాహనదారులకు సూచనలు చేస్తున్నాం.

- మధుసూదన్, మోటారు వాహన తనిఖీ అధికారి, పలమనేరు

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- తెల్లవారుజామున 4 నుంచి 6.30 వరకు వాహనాలు అత్యవసరం అనుకుంటే తప్పా నడపరాదు.
- వాహనాలకు హజార్డు దీపాలు వేసుకుని ముందుకు సాగాలి.
- తెల్లవారుజామున ఎలాంటి పరిస్థితుల్లోనూ రోడ్డు పక్కన వాహనాలు నిలపరాదు. ఫాగ్‌లాంప్స్ వాడాలి.
- 30 కి.మీ.కు మించి వేగంగా వెళ్లరాదు.
- వాహనాలకు రేడియం స్టిక్కర్లు ముందు, వెనుక 3 ఇంచుల మేర అతికించాలి.

వాగ్వాదానికి దిగిన వైస్ ఎంపీపీ జీడీ బాబు, వీరప్పల్లె ఎంపీటీసీ సభ్యుడు సుబ్రహ్మణ్యం

నిధుల వినియోగంపై రసాభాస

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: సభ్యుల తీర్మానం లేకుండా మండల నిధులతో పనులు ఎలా చేస్తారని, నిధుల దుర్వినియోగం అయినట్లు వైస్ ఎంపీపీ జీడీ బాబు, వైకాపా ఎంపీటీసీ సభ్యులు అధికారులను మండల సమావేశంలో నిలదీశారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రెడ్డెప్ప అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. గతేడాది సభ్యుల ఆమోదం లేకుండా చేపట్టిన రూ.1.20 కోట్ల పనులకు సంబంధించి వివరాలు అందించాలని సభ్యులు పట్టుబట్టారు. సమావేశంలో కొంతసేపు ఇరుపార్టీల ఎంపీటీసీ సభ్యుల మధ్య వాగ్వాదం తీవ్రస్థాయికి చేరింది. ఎంపీపీ, ఎంపీడీవో జోక్యం చేసుకొని వారిని శాంతింప చేశారు. జడ్పీటీసీ సభ్యురాలు సుష్మ కీర్తి, తహసీల్దార్ హనుమంతు, సింగిల్ విండో ఛైర్మన్ శ్రీరాములు, మండలస్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఎన్‌టీఏయే ఎన్నిక ఏకగ్రీవం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం మండల నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏయే) అధ్యక్షుడిగా పన్నూరు హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శిగా డేగ మోహన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘ నాయకులు తెలిపారు. కుప్పంలో గురువారం సంఘ ఎన్నికలు నిర్వహించినట్లు చెప్పారు. సంఘ గౌరవ అధ్యక్షుడిగా జగన్నాథ్, డివిజనల్ కన్వీనర్‌గా కావలి శ్రీరాములు, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు జయప్రకాష్ నాయుడు తెలిపారు. భాస్కర్, అనిత, రమేష్‌బాబు, జగదీష్, కిషోర్, అశోక్ కుమార్, హరీష్, కిరణ్ కుమార్ ఉన్నారు.

వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రజల రక్షణ కోసం వీధి కుక్కలను నియంత్రిస్తున్నామని కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి తెలిపారు. గురువారం వీధి కుక్కల ఏబీసీ, ఇంకా ఏఆర్వీ నియంత్రణ చర్యలో భాగంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ వారంలో 2 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని వివరించారు.

వీధి కుక్కను పట్టుకుంటున్న సిబ్బంది

నెలాఖరులోపు బకాయిలు వసూలు చేయండి

మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు, డీపీవో సుధాకర్‌రావు

శాంతిపురం, న్యూస్‌టుడే: ఇంటి పన్ను బకాయిలను డిసెంబరు ఆఖరులోపు వసూలు చేయాల్సిందిగా జడ్పీ సీఈఓ రవికుమార్‌నాయుడు, డీపీవో సుధాకర్‌రావు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం మండల సచివాలయంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. 23 పంచాయతీల్లో రూ.50 లక్షల ఇంటి పన్ను బకాయిలు ఉన్నట్లు తెలిపారు. ఎంపీడీవో ఎ.ప్రేమరాజ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వరన్న, ఏఈలు పాల్గొన్నారు.

వంతెన పనులు అడ్డుకున్న స్థానికులు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో భాగంగా తీర్థం వద్ద నిర్మిస్తున్న వంతెన రోడ్డు పనులను గురువారం స్థానికులు అడ్డుకున్నారు. నిర్వాహకులను నిలదీశారు. ప్రజలకు అసౌకర్యంగా వంతెన రోడ్డు నిర్మిస్తే ఎలాగని ప్రశ్నించారు. రాకపోకలకు అనువుగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకుంటే ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

బహుమతులు అందుకున్న యూనివర్సల్ విద్యార్థులు, కీలపట్ల విద్యార్థులు

పదును పెట్టారు.. బహుమతులు అందుకున్నారు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని యూనివర్సల్, గంగవరం మండలం కీలపట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో గురువారం ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీలో యూనివర్సల్ పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను విద్యార్థులు హాసిని(9వ తరగతి), చంద్రిక(9వ తరగతి) జగదీష్(8వ తరగతి)లు దక్కించుకున్నారు. ప్రధానోపాధ్యాయిని ప్రభావతి బహుమతులు పంపిణీ చేశారు. కీలపట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో హేమశ్రీ (9వ తరగతి), అనుశ్రీ(9వ తరగతి), సంజన (8వ తరగతి) నిలిచి బహుమతులు అందుకున్నారు.

ఘనంగా చల్లా పుట్టినరోజు ఏర్పాట్లు.. రొంపిచెర్ల: చల్లా రామచంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెదేపా నాయకులు నిర్ణయించారు. ఏర్పాట్లు పర్యవేక్షించేందుకు కల్లూరు సీఐ జయరామయ్య, ఎస్సైలు వెంకటేశ్వర్లు, మధుసుదన్‌లతో చర్చించారు.

అధికారులకు సహకరించండి

పుంగనూరు, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలోని నక్కబండ వాసులు మున్సిపల్ అధికారులకు సహకరించాలని ఛైర్మన్ అలీంబాషా అన్నారు. గురువారం నక్కబండలో తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సమస్యలపై స్థానికులు ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. ఇంటి పన్ను, కుళాయి కనెక్షన్ల డిపాజిట్ల చెల్లింపులో మినహాయింపు ఇవ్వాలని స్థానికులు కోరారు. డీఈఈ మహేష్, ఏఈ రూపేష్ , ఆర్ఐ నాగరాజ, సిబ్బంది పాల్గొన్నారు.

VEHICLE FOR SALE
LEYLAND DOST
MODEL: 2022
REG No: AP-39-UK-4770
SUNDARAM FINANCE LIMITED
D.No:17-94, 2nd Floor
TEXMO Building
Opp:RTC Bus Stand
Palamaner-517408
Cell : 94409 09748
79016 79186
As is where is Condition

చేరని నీరు.. రైతు ఎదురుచూపు

హంద్రీ-నీవా కాలువలో పారుతున్న నీరు గుడుపల్లె మండలం బ్రాహ్మణ చెరువు, కాడేపల్లె గ్రామానికి చెందిన అప్పయ్య చెరువులకు చేరడం లేదని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హంద్రీ- కాలువలను గుడుపల్లె మండలం పరిధిలో పలు చెరువుల పైభాగంలో నిర్మించారు. ఈ చెరువులను నీరుతో నింపేందుకు తగిన గేట్ వాల్వుల నిర్మాణ పనులు చేపట్టడంలో చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని వారు వాపోతున్నారు. పాలకులు, సంబంధిత అధికారులు గుర్తించి చెరువులకు నీరు నింపాలని అన్నదాతలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుడుపల్లె

గుంతలకు కూడలి

మండల పరిధిలోని మేకంజామనపల్లె గ్రామానికి వెళ్లే కూడలిలో రోడ్డు గుంతలమయంగా మారింది. చోదకులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో అప్పాజీ మాట్లాడుతూ గ్రామీణ రహదారుల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపామని త్వరలో పనులు చేయిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ

గమ్యం చేరవు.. ప్రత్యామ్నాయం చూపవు

పలమనేరు నుంచి కుప్పం వస్తున్న పలమనేరు డిపో ఆర్టీసీ బస్సు కుప్పం మండలం గణేష్‌పురం క్రాస్ వద్ద గురువారం ఉదయం 10.30 గంటలకు మార్గమధ్యలో ఆగిపోయింది. బస్సు ముందు చక్రం పంక్చర్ కావడంతో రోడ్డు పక్కన ఆపేశారు. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న వారిని కిందకు దింపారు. ప్రత్యామ్నాయ బస్సుల కోసం నిరీక్షించినా ప్రయోజనం లేకపోవడంతో ఆటోల్లో గమ్యస్థానాలు చేరుకోవాల్సిన వచ్చిందని ప్రయాణికులు వాపోయారు. - న్యూస్‌టుడే, కుప్పం గ్రామీణ

తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

మానవతా దృక్పథం అవసరం

పుంగనూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, వారి సిబ్బందికి మానవతా దృక్పథం అవసరమని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు నరసింహులు అన్నారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల నాయకులు, బాధితులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. లక్కుంట, మోదుగులపల్లె, బడిగిరెడ్డిపల్లె గ్రామాల్లో పేదలకు అన్యాయం చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నేతల పరామర్శ

సోమల, న్యూస్‌టుడే: మండలంలోని పొదలకుంటపల్లె పంచాయతీ వడ్డిపల్లెకు చెందిన తెదేపా నాయకుడు వెంకటరమణ బుధవారం రాత్రి మృతి చెందారు. మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, పీఏసీసీ ఛైర్మన్ శివశంకర్, ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులు నాయుడు గురువారం మృతదేహాన్ని సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

జనావాసాల్లోకి కొండచిలువ

గుడుపల్లె, న్యూస్‌టుడే: స్థానిక మసీదు వద్ద గురువారం రాత్రి కొండచిలువ ప్రత్యక్షమైంది. జనావాసాల్లోకి వచ్చిన కొండ చిలువ మసీదు వద్ద మరుగుదొడ్ల పక్కనే పాగా వేసింది. స్థానికులు సమాచారం ఇచ్చినా అటవీ శాఖ సిబ్బంది రాకపోవడం గమనార్హం. ఎట్టకేలకు స్థానిక యువకులు కొండచిలువను గోనె సంచిలో బంధించి గుడివంక అటవీ ప్రాంతంలో వదిలారు.

అవగాహన కల్పిస్తున్న పీఎంకే ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు

శిరస్త్రాణంతో ప్రాణాలకు రక్షణ

శాంతిపురం: ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి బయటపడొచ్చని పీఎంకే ఉడా ఛైర్మన్ డాక్టర్ బి.ఆర్.సురేష్‌బాబు పేర్కొన్నారు. ఎంకేపురంలో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఎస్సై నరేష్, మండల తెదేపా అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ విశ్వనాథ నాయుడు, పీఏసీఎస్ ఛైర్మన్ గోపాల్ రెస్కో డైరెక్టర్ అనసూయ పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు రహదారి సౌకర్యం కల్పించండి

కల్లూరు, న్యూస్‌టుడే: పులిచెర్ల గ్రామ పంచాయతీ ఇస్తరాకులపల్లె, ముల్లంగివారిపల్లె ఎస్సీ గ్రామాల్లోని శ్మశాన వాటికకు రహదారి సౌకర్యం, 106రామిరెడ్డిగారిపల్లె ఎస్సీ గ్రామానికి శ్మశాన వాటికకు ప్రహరీ, రహదారి సౌకర్యం కల్పించాలని మండల అంబేడ్కర్ సేవా సమితి అధ్యక్షుడు గురుస్వామి తహసీల్దారు జయసింహను కోరారు. గురువారం పులిచెర్ల తహసీల్దారు కార్యాలయంలో వారు విన్నవించారు. ఎంపీపీ సురేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీవో రాజశేఖర్‌బాబు, వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి, మండల అధికారులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి ప్రాధాన్యం

శాంతిపురం, న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మండల రైతు సమాఖ్య ప్రతినిధులు విజయ్‌కుమార్, అమృతమ్మ, ఏఎంసీ డైరెక్టర్ హరినాథరెడ్డి పేర్కొన్నారు. మండల సచివాలయంలో గురువారం జరిగిన రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం 7వ వార్షిక మహాజన సభ సమావేశంలో వారు ప్రసంగించారు.

విద్యార్థుల సంక్షేమానికి కృషి

శాంతిపురం: వసతి గృహాల్లోని విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు గురువారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. వసతి గృహాల మరమ్మతులకు రూ.143 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

పంచాయతీల్లో వనరుల పెంపునకు కృషి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో ఆర్థిక వనరులను పెంపొందించి గ్రామాభివృద్ధికి సచివాలయ ఉద్యోగులు కృషి చేయాలని డీపీవో సుధాకర్‌రావు పేర్కొన్నారు. బైరెడ్డిపల్లెలో చెత్త సేకరణను గురువారం ఆయన పర్యవేక్షించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఇంటి పన్నుల వసూలు, స్వామిత్వ సర్వే గురించి చర్చించారు. ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో నాగార్జున పాల్గొన్నారు.

మోత తగ్గించి.. ఒత్తిడి జయించేలా

✦ సెమిస్టర్ విధానంతో తేలికైన పుస్తకం

పుంగనూరు, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయిలో విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గించాలని కూటమి ప్రభుత్వం సెమిస్టర్ విధానం అమల్లోకి తెచ్చింది. 1-10వ తరగతి వరకు ఈ విధానంలోనే పాఠ్యపుస్తకాలను రూపొందించారు. దీంతో విద్యార్థులకు పుస్తకాల మోత తగ్గింది. ముందుగా చెప్పినట్టే పాఠశాలల ప్రారంభం రోజున మొదటి సెమిస్టర్ పుస్తకాలు అందించారు. తాజాగా రెండో సెమిస్టర్ పుస్తకాలు అందించారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తరగతుల వారీగా వివరాలిలా

జిల్లాలో గల 2,408 ప్రభుత్వ పాఠశాలల్లో 1,40,633 మంది విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలు ఇటీవల అందించారు. ఈ విధానంతో విద్యార్థులపై ఒత్తిడి తగ్గి సులభంగా చదువుకుంటున్నారు. పాఠ్యపుస్తకాలతో పాటు వర్క్‌బుక్కులు పంపిణీ చేశారు. 1, 2 తరగతులకు సెమిస్టర్‌కు తెలుగు, గణితం, ఆంగ్లం కలిపి ఒకటి, వర్క్‌బుక్ మరొకటి చొప్పున రెండు పుస్తకాలు మాత్రమే ఉన్నాయి. 3, 4, 5 తరగతులకు ఆంగ్లం, తెలుగు కలిపి ఒకటి, గణితం, పరిసరాల విజ్ఞానం కలిపి మరో పుస్తకంగా ఇచ్చారు. 6- 9 తరగతి వరకు తెలుగు, ఆంగ్లం, హిందీ కలిపి ఒకటి, జీవ, భౌతిక, రసాయన శాస్త్రాలు కలిపి ఒకటి, చరిత్ర, భూగోళం, అర్థ, పౌర శాస్త్రాలు కలిపి మరో పుస్తకంగా ముద్రించారు. గతంలో ఈ పుస్తకాలు నాలుగు ఉండేవి. పదో తరగతి విద్యార్థులకు సెమిస్టర్ విధానాన్నే కొనసాగిస్తున్నారు.

పంపిణీకి సిద్ధమైన రెండో సెమిస్టర్ పుస్తకాలు (పాత చిత్రం)

సర్కార్ తోడ్పాటు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, పేద విద్యార్థులు సైతం ఉన్నత విద్యను పొందేందుకు వీలుగా కూటమి సర్కారు మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, సమదుస్తులు, సంచులు, బూట్లు అందిస్తోంది. ఏటా ఒక్కో విద్యార్థికి రూ.13 వేలను తల్లికి వందనం పేరుతో తల్లుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల మోజులో పడి ఆర్థికంగా పేద కుటుంబాలు చితికిపోరాదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పాఠశాల విద్యలో పలు మార్పులు తీసుకొచ్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు విద్యాసంస్థల కంటే మెరుగైన వసతులు కల్పిస్తోందని సమగ్ర శిక్షా ఏపీసీ వెంకటరమణ తెలిపారు.

రైలు కిందపడి యువకుడి మృతి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం రైల్వేస్టేషన్ సమీపంలోని పల్వామిట్ట వద్ద రైల్వే ట్రాక్‌పై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు వివరాలు చెన్నై - బెంగళూరు ప్రధాన రైల్వే మార్గంలోని కుప్పం రైల్వే సమీపంలో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. యువకుడి వయసు సుమారు 25 సంవత్సరాలు ఉంటుందని చెప్పారు. సంఘటనా స్థలంలో ఎలాంటి ఆనవాలు లభించలేదని వెల్లడించారు. కేసు నమోదు చేసి, మృతదేహాన్ని కుప్పం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.

దాయాదుల ఘర్షణపై ఫిర్యాదు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: దాయాదులు తమ పొలాలకు వెళ్లనీయకుండా రోడ్డుపై అడ్డగించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చంద్రమాకులపల్లె గ్రామానికి చెందిన సోమశేఖర్‌రెడ్డి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై ఎస్వీ రమణ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన సోమశేఖర్‌రెడ్డి పొలాలకు వెళ్లే మార్గంలో దాయాదులు పూజారి రెడ్డెప్పరెడ్డి అతని కుమారులు అడ్డగించి స్థలం వివాదమై ఘర్షణకు దిగుతున్నారని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

క్రైం కార్నర్

మద్యం దుకాణంలో చోరీ

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని లక్కనపల్లె గ్రామ శివారులోని లక్కీ వైన్స్ దుకాణంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. దుకాణం ఎదుట సీసీ కెమెరాలను పక్కకు తిప్పి తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించారు. హార్డ్‌డిస్క్ డ్రైవ్‌ను కత్తిరించి ఎత్తుకెళ్లారు. దుండగులు రూ.40 వేలు విలువ చేసే ఖరీదైన మద్యం సీసాలు, రూ.13 వేల నగదు అపహరించారు. ఉదయం దుకాణానికి వెళ్లిన నిర్వాహకులు మద్యం సీసాలు, నగదు మాయమైనట్లు గుర్తించారు. నిర్వాహకుల ఫిర్యాదు మేరకు ఎస్సై చందనప్రియ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆశ్రమ నిర్వాహకుడిపై కేసు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: పుదిపట్లలోని ఆశ్రమ నిర్వాహకుడిపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు చిత్తూరులోని సంతపేటకు చెందిన ఆదిత్య ఆశ్రమంలో ఉంటూ ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. బాలుడిని ఆశ్రమ నిర్వాహకుడు శ్రావణ కుమార్ కర్రతో కొట్టి గాయపరిచాడు. బాధితుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
కుప్పం శాఖ, ప్యాలెస్ రోడ్డు, కుప్పం. ఫోన్: 90430 53377

బంగారు నగల వేలం ప్రకటన

దిగువ పేర్కొన్న రుణగ్రహీత బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి మా బ్యాంకు శాఖ నుండి రుణం పొందారు. రుణ బకాయిలు తిరిగి చెల్లించాలంటూ పలుమార్లు నోటీసులు పంపినసూ రుణాలు తిరిగి చెల్లించలేదు. మా బ్యాంక్ **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** మార్గదర్శకాల ప్రకారం **తేది: 23-12-2025, మంగళవారం సాయంత్రం 04.00 గంటలకు** బ్రాంచ్ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించాలని నిర్ణయించబడింది. రుణగ్రహీతల బంగారు ఆభరణాలు అమ్మకం తరువాత వేలం ద్వారా స్వీకరించబడిన మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత కూడా బ్యాంకు యొక్క బకాయిలు బాకీ ఉన్నట్లయితే, మిగిలిన బకాయిలను రాబట్టుకొనుటకు రుణగ్రహీతలపై అవసరమైన చట్టపరమైన చర్యలు ప్రారంభించబడతాయి. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలలో ఎవరైనా మరణించినట్లయితే, ఈ వేలం నోటీసు రుణగ్రహీతల చట్టపరమైన వారసులకు వర్తిస్తుంది. రుణగ్రహీతలకు నోటీసు అందకపోయినా లేదా నోటీసు తిరస్కరించిన వారికి ఈ పత్రికాప్రచురణ చివరి నోటీసుగా పరిగణించబడుతుంది.

లోన్ అకౌంట్ నెం.	ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామా	స్థూల బరువు (గ్రాములలో)
337703214006757	జి.తిమ్మప్ప, తండ్రి: వెంకటేష్, డోర్ నెం. 2/273, వేపూరు, మిట్టపల్లె, కుప్పం - 517425	17.30
337703214001182	కె.యుగంధరన్, తండ్రి: కన్నప్పన్, గడ్డమడుగు గ్రామం, అడవి బుగూరు పోస్టు, కుప్పం - 517425	32.50

షరతులు : 1) వేలంలో పాల్గొనే ఆసక్తిగల వ్యక్తులు తేది:23-12-2025, మంగళవారం మధ్యాహ్నం 02.00 గంటలలోపు రూ.5,000/- మొత్తాన్ని E.M.D గా డిపాజిట్ చేయాలి. 2) వేలంలో విజయవంతమైన బిడ్డర్ E.M.D మినహా మిగిలిన బిడ్ మొత్తాన్ని వెంటనే చెల్లించాలి మరియు విజయవంతం కాని బిడ్డర్లు డిపాజిట్ చేసిన E.M.D వారికి తిరిగి చెల్లించబడుతుంది. 3) బిడ్ అంగీకారానికి సంబంధించి బ్యాంక్ నిర్ణయం అంతిమమైనది, దానికి కట్టుబడి ఉండవలెను మరియు ప్రశ్నించడానికి వీలుబడదు. 4) వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలను మార్చే హక్కు బ్యాంకుకు ఉంది. ఏ దశలోనైనా వేలాన్ని రద్దు చేసే హక్కు బ్యాంకుకు ఉంది.

తేది. 18.12.2025 సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ షెడ్యూల్డు బ్యాంకు), పుంగనూరు శాఖ (6516),
(డో.నెం: 23-120, నాగపాల్యం, పుంగనూరు - 517247)
మొబైల్ నెం: 88866 44073

అమ్మకం తెలుపుతూ రుణగ్రస్తులకు ఇచ్చిన ప్రకటన (30 రోజుల నోటీసు)
(2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 6(2)/8(6))
దిగువవార్లకు:

రుణగ్రస్తులు మరియు తనఖాదారులు: శ్రీమతి షేక్ జప్రూన్నిసా, భర్త షేక్ అహమ్మద్ అలీ, డో.నెం.28-102-17-19-1, 28వ బ్లాకు, శాంతినగర్, 3వ క్రాస్, కొత్తపేట, మార్కెట్ యార్డు వెనుక, పుంగనూరు-517247, చిత్తూరు జిల్లా.
సహ-హామీదారుడు/గ్యారంటీదారుడు: శ్రీ షేక్ అహమ్మద్ అలీ, తండ్రి షేక్ అన్వర్ బాషా, డో.నెం. 28-102-17-19-1, 28వ బ్లాకు, శాంతినగర్, 3వ క్రాస్, కొత్తపేట, మార్కెట్ యార్డు వెనుక, పుంగనూరు-517247, చిత్తూరు జిల్లా.
విషయం: 2002 సర్ఫేసి చట్టం క్రింద ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, పుంగనూరు వారికి బకాయి పడిన మొత్తం వసూలుకై శ్రీమతి షేక్ జప్రూన్నిసా, భర్త షేక్ అహమ్మద్ అలీ గారి ఆస్తి అమ్మకం.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, పుంగనూరు శాఖ అధీకృత అధికారులకు 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టంలోని సెక్షను 13(2) క్రింద నిర్దిష్ట సమయంలోగా బకాయిలను మీరు చెల్లించవలసినదిగా కోరుతూ తేది: 09-09-2025న ఒక డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది. మీరు నిర్ణయించిన కాలపరిమితిలోగా సదరు నోటీసు అంశాలు పాటించనందున అధీకృత అధికారివారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 6/8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను తేది: 13-11-2025న స్వాధీనపరుచుకొనిరి.

సెక్యూర్డు ఆస్తులు స్వాధీనం చేసుకొన్నప్పటికీ మీరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, పుంగనూరుశాఖకు బకాయిలు ఉన్న మొత్తాలను చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తులను బహిరంగ ఇ-వేలం నిర్వహించి, ఈ నోటీసు చేరిన తేదీ నుంచి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ ద్వారా అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో ఆస్తి రిజర్వు ధర మరియు ఇ-వేలం నిర్వహించే సర్వీసు ఏర్పాటుదారుని వివరాలు మీకు విడిగా తెలుపబడతాయి. అందువల్ల మీరు బ్యాంకుకు బకాయిపడ్డ మొత్తంతో పాటు ఇటీవల వడ్డీ, ఖర్చులు, చార్జీలు మరియు బ్యాంకుకు అయిన ఖర్చులు మొత్తంను అమ్మకం నోటీసు ప్రచురించిన తేదీకు ముందుగా చెల్లించినచో ఆస్తి అమ్మకం విషయంలో తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షను 13(8)లో వివరించినట్లుగా మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

షెడ్యూల్ ఆస్తి:

ఆస్తి వివరాలు: నివాస గృహస్థలం మరియు భవనం, గ్రౌండు మరియు మొదటి అంతస్తుతో ఉన్న చోటు సర్వే నెం:120/2, డో.నెం.28-102-17-19-1తో.
స్థలం: 28వ బ్లాకు, 3వ క్రాస్, శాంతినగర్, కొత్తపేట, మార్కెట్ యార్డు వెనుక, పుంగనూరు మున్సిపాలిటీ, చిత్తూరు జిల్లా.
సర్వేనెం: 120/2
విస్తీర్ణం: గృహస్థలం: 121.25 చ.గ.లు లేదా 1091.25 చ.అ.లు **తూర్పు-పడమర:** 24.25 అ.లు, ఉత్తర-దక్షిణం: 45.00 అ.లు.
గ్రౌండ్ ఫ్లోరు ప్లింత్ ఏరియా:
ఐటం-1: పైకప్పుతో ఇటుక గోడలపై రాతి ప్లేట్లతో విస్తీర్ణం 172 చ.అ.లు, **తూర్పు-పడమర:** 16.75 అ.లు, ఉత్తర-దక్షిణం: 10.25 అ.లు.
ఐటం-2: పైకప్పుతో ఇటుక గోడలపై రాతి ప్లేట్లతో విస్తీర్ణం 57 చ.అ.లు, తూర్పు-పడమర: 4.75 అ.లు, ఉత్తర-దక్షిణం: 12 అ.లు.
ఐటం-3: ఆర్‌సిసి భవనం, విస్తీర్ణం 509.25 చ.అ.లతో, తూర్పు-పడమర: 24.25 అ.లు, ఉత్తర-దక్షిణం: 21 అ.లు.

మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా.

ఐటం-1: పైకప్పు, ఇటుకల గోడలపై రాతి ప్లేట్లతో విస్తీర్ణం: 57 చ.అ.లు, తూర్పు-పడమర: 4.75 అ.లు, ఉత్తర-దక్షిణం: 12 అ.లు.
ఐటం-2: ఆర్‌సిసి భవనం, విస్తీర్ణం 279 చ.అ.లతో, తూర్పు-పడమర: 24.25 అ.లు, **ఉత్తర-దక్షిణం:** 11.50 అ.లు.
యజమాని పేరు: షేక్ జప్రూన్నిసా.
హద్దులు: తూర్పు: లక్ష్మీకాంతమ్మ మరియు ఇతరుల ఖాళీ స్థలం, **దక్షిణం:** సావిత్రమ్మ గృహం, **పడమర:** జి.గౌసియా గృహం, **ఉత్తరం:** రోడ్.

తేది: 11.12.2025 సం/- చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి
స్థలం: పుంగనూరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు తరఫున

(c) eenadu

అన్నవరంలో ఆన్‌లైన్ సేవలు

ఆధునిక సాంకేతికతతో భక్తులకు మేలు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు సులభతర సేవలు అందించేందుకు ఆన్‌లైన్ సేవలను ప్రారంభిస్తున్నారు. ఆన్‌లైన్ టికెట్లు బుకింగ్ చేసుకునే భక్తులు ఎక్కువ సమయం వేచి ఉండకుండా ప్రత్యేక క్యూలైన్ల ద్వారా దర్శనాలు కల్పించనున్నారు. వసతి గదులు, దర్శనాలు, వ్రతాలు, ఇతర సేవలు, ప్రసాదం టికెట్లు ఆన్‌లైన్లో అందుబాటులో ఉంచారు.

aptemples.org వెబ్‌సైట్, మనమిత్ర వాట్సాప్ నంబరు 95523 00009 ద్వారా భక్తులు సేవలు పొందవచ్చునన్నారు. సేవల రుసుములు, నిత్యాన్నదానం, గో సంరక్షణ పథకాలకు విరాళాలను క్రెడిట్, డెబిట్ కార్డులు, గూగుల్, ఫోన్‌పే, పేటీఎం, యూపీఐ సేవల ద్వారా చెల్లించొచ్చు.

ర్యాంకులు: డిజిటల్ చెల్లింపులను పెంచేందుకు ఆలయాలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఇందులో భాగంగా ప్రధానాలయాలకు ఎప్పటికప్పుడు ర్యాంకులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. అన్నవరం ఆలయంలో కూడా భక్తులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. పలు ప్రదేశాల్లో ఆన్‌లైన్ కౌంటర్లను కూడా ఏర్పాటు చేశారు. డిజిటల్ చెల్లింపులపై విస్తృత ప్రచారం చేస్తున్నారు.

అక్రమాలకు చెక్

వసతి గదులను దళారులు ముందుగానే పలు మార్గాల్లో దక్కించుకుని భక్తులకు అధిక సొమ్ముకు ఇచ్చిన ఘటనలు గతంలో జరిగాయి. దూరప్రాంతాల నుంచి భక్తులకు గదులు దొరక్క ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు ఇంటి నుంచే ఆన్‌లైన్ గదులు రిజర్వ్ చేసుకోవచ్చు. దేవస్థానంలో 70 శాతం (సుమారు 336) గదులు ఆన్‌లైన్లో అందుబాటులో ఉంచారు. ఒక ఆధార్, మొబైల్ నంబరుపై రెండు గదులు బుక్ చేసుకోవచ్చు. 12 గంటల ముందు కూడా బుకింగ్ చేసుకునే అవకాశం ఉంది.

ఉచిత గ్యాస్ @ రూ.70 కోట్లు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ఎన్నికల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తోంది. దీని కోసం దీపం-2 పథకాన్ని గత ఏడాది నవంబరు ఒకటో తేదీ నుంచి అమలులోకి తీసుకువచ్చారు. ఇప్పటి వరకు రూ.70 కోట్లు విలువైన గ్యాస్ సిలిండర్లు లబ్ధిదారులకు అందజేశారు.

11.58 లక్షల సిలిండర్లు..

జిల్లాలో 5.36 లక్షల మంది గ్యాస్ వినియోగదారులు ఉన్నారు. వీరంతా బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్ కంపెనీలకు చెందిన 32 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సిలిండర్లు తీసుకుంటున్నారు. ఏప్రిల్- జులై, ఆగస్టు- నవంబరు, డిసెంబరు- మార్చి మధ్య ఒక్కొక్కటి చొప్పున మూడు సిలిండర్లు పొందే అవకాశం కల్పించారు. గత ఏడాది నవంబరులో ప్రారంభమైన ఈ పథకంలో 2024-25లో ఒక ఉచిత సిలిండరు ఇచ్చారు. ఈ ఏడాది (2025-26) మూడు ఇవ్వనున్నారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో 11.58 లక్షల సిలిండర్లను లబ్ధిదారులకు ఉచితంగా అందించారు.

లబ్ధిదారులు 5,36,573
గ్యాస్ ఏజెన్సీలు 32

ఓటీపీ తప్పనిసరి..

వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టడానికి ఓటీపీ విధానాన్ని అమలు చేస్తున్నారు. గతంలో ఈ విధానం అంతంతమాత్రంగానే అమలయ్యేది. ఇప్పుడు పూర్తి స్థాయిలో అమలుకు కేంద్రం ఆదేశాలతో చర్యలు చేపట్టారు. ఆన్‌లైన్, ఫోన్ నంబర్ల ద్వారా బుక్ చేసుకున్న వారికి తమ చరవాణికి ఓటీపీ వస్తుంది. దానిని డెలివరీ బాయ్‌కు చెప్పాలి. ఓటీపీ విధానం పక్కాగా అమలు చేయాలని గ్యాస్ ఏజెన్సీలకు ఆదేశాలు ఇచ్చామని.. ఇప్పటి వరకు దీపం-2 పథకంలో వినియోగదారులకు రూ. 70.01 కోట్ల లబ్ధి చేకూరిందని డీఎస్‌ఓ అడపా ఉదయభాస్కర్ తెలిపారు.

భద్రత.. ఏదీ బాధ్యత..?

శిరస్త్రాణం తలకెక్కడం లేదు

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

జిల్లాలో ఏటా వందల కొత్త వాహనాలు కొనుగోలు చేస్తున్నారు.. వారందరికీ డీలర్లు శిరస్త్రాణాలు సైతం అందజేస్తున్నారు. ఆర్టీవో కార్యాలయానికి హెల్మెట్లు వేసుకుని వెళ్లి వాహన రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. తర్వాత వాటిని అటకెక్కిస్తున్నారు. నిత్యం రోడ్డుపై ప్రమాదకర పరిస్థితిలో రాకపోకలు సాగిస్తున్నారు. రవాణాశాఖ లెక్కల ప్రకారం ప్రతి నెలా జిల్లాలో 3,000 ద్విచక్ర వాహనాల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. వీరందరూ కొనుగోలు సందర్భంగా హెల్మెట్లు తీసుకుంటున్నా.. తర్వాత ఒకరిద్దరు తప్ప వీటిని ధరించి వాహనాలు నడపడం లేదు.

జరిమానాలు చెల్లించేందుకు సిద్ధం..

రవాణాశాఖ అధికారులు హెల్మెట్లతోపాటు లైసెన్సులు లేని ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు అధికంగానే విధిస్తున్నారు. ద్విచక్ర వాహనంపై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే రూ. 1000 జరిమానాగా విధిస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 2వేల కేసులు నమోదు చేసి రూ. 2లక్షల వరకు జరిమానా వసూలు చేశారు. మార్కెట్‌లో నాణ్యమైన హెల్మెట్లు రూ. 1000 నుంచే దొరుకుతున్నాయి. అంత మొత్తంలో జరిమానా చెల్లించేందుకు సిద్ధపడుతున్న కొందరు వాహనచోదకులు వీటిని ధరించేందుకు ఇష్టపడటం లేదు.

అమలాపురంలో శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడుపుతూ..

డ్రైవింగ్ లైసెన్సులకే పరిమితం..!

రవాణాశాఖతోపాటు పోలీసులు డ్రైవింగ్ లైసెన్సులపై అధికంగా జరిమానా విధిస్తున్నారు. దీంతో గతంతో పోల్చుకుంటే డ్రైవింగ్ లైసెన్సులు తీసుకునేవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. ఈ ఏడాదిలో 4500 నుంచి 5000 మంది వరకు లైసెన్సులు తీసుకున్నట్లు రవాణాశాఖ లెక్కలు చెబుతున్నాయి. ఇందులో చాలా మంది శిరస్త్రాణం ధరించకుండానే రోడ్లపైకి వస్తున్నారు.

మార్పు తీసుకొచ్చేలా..

ద్విచక్ర వాహనదారుల్లో మార్పు తీసుకొచ్చేందుకు జిల్లా రవాణాశాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు. తనిఖీల్లో విద్యార్థులు పట్టుబడితే జరిమానాతోపాటు తల్లిదండ్రులను కార్యాలయానికి తీసుకురావాలనే నిబంధనను కఠినతరం చేశారు. తల్లిదండ్రులను కార్యాలయానికి తీసుకొస్తేనే వాహనాలు ఇస్తామని చెప్పడంతో కౌన్సెలింగ్‌కు హాజరవుతున్నారు. అక్కడ చైతన్యం కల్పిస్తున్నారు.

తప్పకుండా ధరించాలి

శిరస్త్రాణం ధరించడం ప్రతి ద్విచక్ర వాహనదారుడి బాధ్యత. కొందరు పూర్తిగా విస్మరించి ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. కొత్తగా ద్విచక్ర వాహనం కొనప్పుడు శిరస్త్రాణం కచ్చితంగా అందించాలనే నిబంధన ఉంది. వాహనదారుడు మాత్రం దానిని ధరించడం లేదు. తనిఖీల్లో పట్టుబడిన విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చి లైసెన్సు లేనివారితో దరఖాస్తు చేయిస్తున్నాం. -దేవిశెట్టి శ్రీనివాసరావు, జిల్లా రవాణాధికారి, అమలాపురం

ముఖ్యమంత్రి దృష్టికి జిల్లా ప్రగతి

కలెక్టర్ల సదస్సులో ఎస్పీ రాహుల్ మీనా, కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: అమరావతిలో నిర్వహించిన సదస్సులో గురువారం కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ రాహుల్‌మీనా పాల్గొని జిల్లా ప్రగతిని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర ప్రాజెక్టుల వివరాలను కలెక్టరేట్ అధికారులు తెలిపారు. నిర్మాణంలో ఉన్న పలు వంతెనలు, రహదారుల పురోగతిని సీఎం దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు.

జేఎన్‌టీయూకేకు 5స్టార్ క్వాలిటీ రేటింగ్ ధ్రువపత్రం

గాంధీనగర్: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాకినాడ జేఎన్‌టీయూకే 5స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫికేషన్ పొందిన తొలి విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందింది. ఐఎస్‌ఓ, హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ సంస్థ ప్రతినిధి ఆలపాటి శివయ్య గురువారం జేఎన్‌టీయూకే వీసీ సీఎస్‌ఆర్‌కే ప్రసాద్‌కు ధ్రువపత్రం అందజేశారు.

మూడు బస్సుల్లో సాంకేతిక లోపాలు

తనిఖీ చేస్తున్న మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రహదారి భద్రత, ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లాలోని విద్యా సంస్థలకు చెందిన 35 బస్సులను గురువారం తనిఖీ చేసినట్లు జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో మూడు బస్సుల్లో సాంకేతిక లోపాలు గుర్తించి నోటీసులు అందించినట్లు వెల్లడించారు. ఈ నెలాఖరు వరకు తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, జ్యోతిసురేష్, కౌశిక్ పాల్గొన్నారు.

సంస్కరణలకు తగ్గట్టుగా పరీక్షలకు సన్నద్ధత

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

విద్యార్థుల భవితను నిర్ణయించడంలో ఇంటర్మీడియట్‌ది కీలక పాత్ర. పరీక్షలకు సమయం దగ్గర పడుతోంది. వచ్చే నెల చివరిలో ప్రయోగ, ఫిబ్రవరిలో వార్షిక పరీక్షలు జరగనున్నాయి. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పరీక్షా విధానంలో సంస్కరణలు తీసుకువచ్చారు. కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల సన్నద్ధతపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డీఐఈఓ) చంద్రశేఖరబాబు 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో మాట్లాడారు.

కొత్త సిలబస్ ప్రకారం..

గత ఏడాది ఎస్ఎస్‌సీ పరీక్షల్లో మార్పులు చేశారు. ఆ విద్యార్థులు ఇంటర్‌లోనూ మారిన విధానంలో రాయనున్నారు. కొత్త విధానంలో గణితంలో ఎ, బి, జంతు, వృక్ష శాస్త్రాలకు కలిపి ఒకే పేపరు ఉంటుంది. ఒక మార్కు ప్రశ్నలను ఈ ఏడాది నుంచి ప్రవేశ పెట్టారు. పరీక్షలు రాసేందుకు బుక్‌లెట్ ఇస్తారు. ఇక ద్వితీయ సంవత్సర పరీక్షలు పాత విధానంలోనే.

'సంకల్ప్' పక్కాగా అమలు

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ బోర్డు సంకల్ప్ కార్యక్రమాన్ని తీసుకువచ్చింది. రోజూ సబ్జెక్టుల వారీగా పాఠ్యాంశాల బోధన, పరీక్షల నిర్వహణ వంటివి బోర్డు రూపొందించిన చార్టు ప్రకారం పక్కాగా అమలు చేసేలా కళాశాలలకు ఆదేశాలు జారీ చేశాం.

సౌకర్యాలపై దృష్టి..

అన్ని కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఉంటాయి. ఇప్పటికే ఉన్నచోట అవి ఏ మేరకు పని చేస్తున్నాయో పరిశీలిస్తున్నాం. భవనాలు, ల్యాబ్‌లు, బెంచీలు, ప్రహరీ, తాగునీరు, మరుగుదొడ్లు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం. చూచిరాతలకు అవకాశం లేకుండా నిఘా ఉన్న కళాశాలలనే పబ్లిక్, ప్రయోగ పరీక్షలకు ఎంపిక చేశాం.

రెండు సెషన్లలో..

ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి 10 వరకు ద్వితీయ సంవత్సరం, జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు ఒకేషనల్ విద్యార్థులకు(ప్రథమ, ద్వితీయ ఏడాది) ప్రయోగ పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9-12, మధ్యాహ్నం 2-5 మధ్య రెండు సెషన్లలో నిర్వహిస్తారు. 8,503 మంది హాజరు కానున్నారు. జనవరి 21న ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్, 23న ఎన్విరాన్‌మెంటల్ పరీక్షలు జరుగుతాయి. వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు నిర్వహిస్తారు.

● కళాశాలలు: 157 ● ప్రథమ ఏడాది విద్యార్థులు: 13,135 ● ద్వితీయ సంవత్సరం: 12,775 ● పరీక్షా కేంద్రాలు ప్రయోగ పరీక్షలకు..: 51
● వార్షిక పరీక్షలకు: 40 ● సబ్జెక్టుల వారీగా.. ● వృక్షశాస్త్రం: 1,774 ● జంతుశాస్త్రం: 1773 ● రసాయనశాస్త్రం: 8503 ● భౌతికశాస్త్రం: 8502

విలువైన మట్టి.. మాఫియా చెరబట్టి

ఈనాడు, అమలాపురం; న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం, కొత్తపేట: డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని గోదావరి లంక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని మట్టి మాఫియా రెచ్చిపోతోంది. రాత్రి పది దాటితే చాలు వందల సంఖ్యలో లారీలు మట్టి లోడుతో దూసుకుపోతున్నాయి. కొత్తపేట మండలంలో మందపల్లి ఇసుక ర్యాంపు సమీపంలోని గోదావరి చెంతన, లంక ప్రాంతాల్లో వారం రోజులుగా తవ్వకాలు చేస్తున్నారు. నారాయణలంక, కేదార్లంక, రావులపాలెం మండలం కొమరాజులంక, ఊబలంక బట్టీల వద్ద.. ఆలమూరు మండలం చొప్పెల్ల, మూలస్థానం.. ఆత్రేయపురం మండలం అంకంపాలెం, నార్కేడుమిల్లి, రాజవరం, వెలిచేరు, తాడిపూడిలోని లంకల్లోనూ తవ్వేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

నిబంధనలకు తూట్లు..

లంకల్లో రైతులు ఎక్కువ శాతం వ్యవసాయం చేస్తుంటారు. నిబంధనల మేరకు ఇక్కడినుంచి గుప్పెడు మట్టి కూడా తరలించేందుకు వీలు లేదు. కొత్తపేట పరిధిలో దాదాపు 500 ఇటుక బట్టీలుండగా, ఒక్కోదానికి 300 లారీల మట్టి అవసరం. దీనిని అదునుగా చేసుకుని మట్టి మాఫియా లారీ మట్టి రూ. 10 వేల నుంచి రూ. 15 వేలకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ భూముల్లోనూ అడ్డగోలుగా తవ్వకాలు చేస్తున్నారు. ఎక్కడా రెవెన్యూ, భూగర్భ గనులశాఖ అనుమతులు లేవు. ◆ కొందరు రైతులు సైతం అక్రమార్కులు ఇచ్చే డబ్బులు తీసుకొని భూములు అప్పగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. పట్టా, జిరాయితీ భూముల్లో పెద్ద గోతులు కనిపిస్తున్నాయి.

లంకల నుంచి యథేచ్ఛగా తరలింపు

మందపల్లి లంకలో జేసీబీతో మట్టి తవ్వకాలు

చర్యలు చేపడతాం..

ఫిర్యాదులు వచ్చిన వెంటనే తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తున్నాం. లంకల్లో అక్రమ తవ్వకాలు అడ్డుకుంటాం.
-వంశీధర్‌రెడ్డి, జిల్లా గనుల శాఖ అధికారి

చీలిక పెదవి, అంగిలి లోపాలకు శస్త్రచికిత్సలు

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ జీజీహెచ్‌లో ఈనెల 20 నుంచి 23వ తేదీ వరకూ చీలిక పెదవి, చీలిక అంగిలి లోపాల సవరణకు శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సూపరింటెండెంట్ డా. లావణ్యకుమారి గురువారం తెలిపారు. జీజీహెచ్ ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డా. రత్న భూషణ్ ఆధ్వర్యంలో మిషన్ స్మైల్ సంస్థ సహకారంతో దీనిని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అవసరమైన పిల్లలు, బాధితులకు ఉచితంగా నిపుణులైన వైద్యులు చికిత్స అందిస్తారన్నారు. ఈ శిబిరానికి హాజరయ్యే వారు 99541 54017 నంబరుకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని సూచించారు.

అడుగుకో గుంత.. ప్రయాణ అవస్థ

న్యూస్‌టుడే
రావులపాలెం పట్టణం, ఆలమూరు, అంగర

అడుగడుగునా గుంతలు.. ఎదురెదురు వాహనాలు తప్పించుకోలేని దుస్థితి జొన్నాడ-యానాం ఏటిగట్టు రహదారిపై నెలకొంది. సుమారు 47 కిలోమీటర్ల మేర రహదారి ఛిద్రమై వాహన చోదకులకు నరకం చూపుతోంది. అప్రమత్తంగా లేకుంటే వాహనాలు గుంతల్లో పడి అటు కాలువలోకో, ఇటు ఏటిగట్టు కిందకో దూసుకుపోయే ప్రమాదం ఉంది. ఆలమూరు, కపిలేశ్వరపురం, కె.గంగవరం, కాజులూరు, తాళ్లరేవు మండలాల్లోని గ్రామాలకు చెందిన ప్రజలు ఈ రహదారిపైనే రాకపోకలు సాగిస్తుంటారు.

ఇసుక లారీల ప్రభావం..

ఆలమూరు మండలం జొన్నాడలో గౌతమి వంతెన వద్ద జాతీయ రహదారి నుంచి యానాం వరకు గోదావరి వెంబడి ఏటిగట్టు రహదారి ఉంది. 2015లో పుష్కరాల సమయంలో దీనిని ఆధునికీకరించారు. ఆ తరువాత నిర్వహణ పట్టించుకోలేదు. ఈ ప్రాంతంలో ఇసుక ర్యాంపుల నుంచి నిత్యం లారీలు, టిప్పర్లు అధిక లోడుతో తిరుగుతుండటంతో పెద్ద పెద్ద గుంతలు పడి రహదారి ధ్వంసమైంది. గతంలో కపిలేశ్వరపురం ప్రాంతవాసులు భారీ వాహనాలను అడ్డుకుని ధర్నా చేశారు. గుంతలతో వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని యజమానులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి సమయాల్లో ప్రమాదాలకు గురవుతున్నారు. ఇసుక, దుమ్ము, ధూళి కమ్మేస్తోంది. వర్షాల వేళ బురదమయంగా మారి అదుపు తప్పి పడిపోతున్నారు.

కోరుమిల్లి వద్ద గుంతలతో ప్రమాదకరంగా రహదారి

ఉన్నతాధికారులకు నివేదించాం

జొన్నాడ-యానాం రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించి ఉన్నతాధికారులకు నివేదించాం. జొన్నాడ నుంచి కోటిపల్లి వరకు 18 కిలోమీటర్ల మేర రూ. 3.10 కోట్లతో మరమ్మతులు చేసేందుకు అంచనాలు రూపొందించాం. అనుమతులు రాగానే పనులు ప్రారంభించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. -సూర్యనారాయణ, ఏఈ, ఆర్‌అండ్‌బీ

కారుణ్య నియామకానికి లంచం

అనిశాకు చిక్కిన బీసీసంక్షేమ శాఖ డీడీ, సీనియర్ అసిస్టెంట్

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వడానికి లంచం డిమాండ్ చేసిన బీసీ సంక్షేమ శాఖ డీడీ, సీనియర్ అసిస్టెంట్, విశ్రాంత వార్డెన్ కాకినాడలో ఏసీబీ అధికారులకు చిక్కారు. వివరాలను అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ ఎం.కిషోర్‌కుమార్ గురువారం వెల్లడించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం అడవిపేటకు చెందిన గెద్దాడ అంబేడ్కర్ ఐ.పోలవరంలోని బీసీ సంక్షేమ వసతిగృహంలో కమాటీగా పనిచేసేవారు. ఈ ఏడాది జులైలో కామెర్ల వ్యాధితో మృతిచెందారు. ఈ నేపథ్యంలో ఆయన పెద్ద కుమారుడు చక్రవర్తి.. తన తమ్ముడికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం, తన తల్లికి పింఛను మంజూరుకు బీసీ సంక్షేమశాఖ ఉపసంచాలకురాలు ఎం.లల్లీని కలిశారు. ఆమె ఈ బాధ్యతను కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్‌కు అప్పగించారు. అతను ఫ్యామిలీ పెన్షను కోసం రూ. 25 వేలు, కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వడానికి రూ. లక్ష లంచం డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేమని చెప్పగా రూ. 60 వేలు కచ్చితంగా ఇవ్వాలని ఖరారు చేశారు. ఈ నెల 15న బాధితులు ప్రసాద్‌ని కలవగా, డబ్బులు ఇస్తేనే ఫైల్ కదులుతుందని చెప్పారు. సొమ్మును విశ్రాంత వార్డెన్, మధ్యవర్తిగా ఉన్న సత్యనారాయణను కలిసి ఇవ్వాలని సూచించారు. దీంతో చక్రవర్తి.. అనిశా అధికారులకు ఫిర్యాదు చేశారు. కాకినాడలోని కార్యాలయంలో గురువారం సత్యనారాయణ.. బాధితుల వద్ద రూ. 40 వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. ఆయనతో పాటు డిప్యూటీ డైరెక్టర్ ఎం. లల్లీ, సీనియర్ అసిస్టెంట్ కారపు ప్రసాద్‌లను అదుపులోకి తీసుకున్నారు. అనిశాల డీఎస్పీ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ఏదైనా పనినిమిత్తం ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే తమకు సమాచారం అందించాలని, 1064 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

నిందితులు డీడీ లల్లీ, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, సత్యనారాయణ

గోవిందా.. నీ రూపమెంతో రుచిరా..

బిక్కవోలు మండలం బలభద్రపురంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. గురువారం సుప్రభాతం అనంతరం తోమాల సేవ నిర్వహించారు. అనంతరం తిరుప్పావళి (అన్నకుటోత్సవం) చేపట్టారు. గంటసేపు రుత్వికులు సాగించిన కార్యక్రమంలో 58 కిలోల పులిహోర, 20 కిలోల స్వీట్లతో స్వామివారి రూపును తీర్చిదిద్దారు. మూలవిరాట్‌కు ఎదురుగా హాలులో తీర్చిదిద్దారు.
- న్యూస్‌టుడే, బిక్కవోలు

పెద్ద పండగ.. రైళ్లు నిండుగా

న్యూస్‌టుడే, తుని: సంక్రాంతి పండగ నేపథ్యంలో తెలుగు వారు వివిధ ప్రాంతాల నుంచి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. విశాఖ, కాచిగూడ, హైదరాబాద్, సికింద్రాబాద్ పరిసరాల నుంచి రాజమహేంద్రవరం, సామర్లకోట, కాకినాడ, అన్నవరం, తుని మధ్య నడిచే రోజువారీ రైళ్లలో రిజర్వేషన్లు ఇప్పటికే పూర్తయ్యాయి. రోజూ సాధారణ, ప్రత్యేక, వారపు రైళ్లు 120కి పైగా నడుస్తున్నాయి. ఉమ్మడి జిల్లా స్టేషన్ల నుంచి లక్ష మందికి పైగా రాకపోకలు సాగిస్తుంటారు. సంక్రాంతికి మరింత రద్దీ పెరగనుండడంతో 8 ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టగా వీటిలోనూ ముందస్తు రిజర్వేషన్లు పూర్తయ్యాయి.

16 ప్రత్యేక సర్వీసుల్లోనూ నిరీక్షణ జాబితా

ఏసీ మినహా.. తాజాగా సికింద్రాబాద్ నుంచి శ్రీకాకుళం వరకు 16 ప్రత్యేక రైళ్లు వేయగా కొన్నింటి రిజర్వేషన్లు (ఏసీ మినహా) నిరీక్షణ జాబితా 150-200కు చేరింది. కొందరు తత్కాల్ టికెట్ల కోసం వేచి చూస్తుండగా మరికొందరు బస్సులు, కార్లలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో ఉన్నారు. పాఠశాలలకు పండగ సెలవులు ప్రకటించాక జనవరి 9-15 వరకు హైదరాబాద్ నుంచి వచ్చే రైళ్లు, మళ్లీ జనవరి 15-19 వరకు ఇటు నుంచి తిరిగి వెళ్లేవి దాదాపు రిజర్వేషన్లు పూర్తయినట్లు తుని కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్ తెలిపారు.

వీటిపై దృష్టిపెడదాం..

◆ రైల్ వన్‌యాప్ ద్వారా టికెట్లు, రైళ్ల సమాచారం, ఆహారం ఆర్డర్ వంటి సేవలు పొందొచ్చు. ◆ సేవలు, ఫిర్యాదులకు 139 టోల్‌ఫ్రీ నంబరు ఉంది. రైల్ మదద్ యాప్, వాట్సాప్ ద్వారానూ తెలియజేయొచ్చు.
◆ చిన్న పిల్లల అక్రమ రవాణా, అఘాయిత్యాలు వంటి వాటిపై 1098కు ఫోన్ చేయాలి.
◆ ఐఆర్‌సీటీసీ ద్వారా టికెట్లు తీసుకునే సమయంలో ప్రయాణ బీమాకు రూ. 0.45 పైసలు చెల్లిస్తే చాలు. ◆ ఏసీ బోగీల్లో ఒక్కొక్కరు 70 కిలోలు, ఏసీ టూటైర్‌లో 50, త్రిటైర్‌లో 40, జనరల్ బోగీల్లో 30 కిలోల లగేజీ తీసుకెళ్లొచ్చు. ఎక్కువ బరువు ఉంటే అదనపు ఛార్జీలు చెల్లించాలి.
◆ బండి బయలుదేరే వేళకు 10 గంటల ముందుగానే రిజర్వేషన్ చార్టు ప్రకటిస్తారు.
◆ ప్రయాణంలో ఇబ్బందులు, చోరీలు వంటివాటిపై టీటీఈ, ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

నాలుగు రీచ్‌లకు గుత్తేదారుల ఖరారు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో నాలుగు సెమీ మెకనైజ్డ్ ఇసుక రీచ్‌లకు జేసీ నిశాంతి గురువారం గుత్తేదారులను ఖరారు చేశారు. కలెక్టరేట్‌లో అధికారుల సమక్షంలో టెండర్లు తెరిచారు. తక్కువ మొత్తానికి కోట్ చేసిన వారికి ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇచ్చారు. త్వరలో జిల్లాలో మరింతగా ఇసుక నిల్వలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం ఉన్న స్టాక్ పాయింట్లలో ఇసుక అమ్మకాలు నిలుపుదల చేశారు. ఇప్పటికే 12 రీచ్‌లు అందుబాటులో ఉన్నాయి. వినియోగదారుల నుంచి అధిక మొత్తంలో నగదు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో ఇసుక నిల్వలు మరింతగా పెంచేందుకు అధికారులు కొత్త రీచ్‌లు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు.

రీచ్	కంపెనీ	టన్నుకు (రూ.లలో)	తరలించే నిల్వలు (లక్షల టన్నుల్లో)
జొన్నాడ	ఆర్ఎస్ఆర్	72	3.15
కపిలేశ్వరపురం	జీఎస్ఆర్	67	2.25
మెర్లపాలెం	సుధాకర్ ఇన్‌ఫ్రా	69	0.75
ఆలమూరు	సుధాకర్ ఇన్‌ఫ్రా	69	2.75

23 టెండర్లు దాఖలు..

జిల్లాలో జొన్నాడ, కపిలేశ్వరపురం, మెర్లపాలెం, ఆలమూరు గ్రామాల్లోని ఇసుక రీచ్‌ల్లో యంత్రాల సాయంతో ఇసుక తవ్వకాలకు సంబంధించి అధికారులు టెండర్లు ఆహ్వానించారు. ఈ నెల 12న గుత్తేదారుల నుంచి టెండర్లు స్వీకరించారు. 7 కంపెనీలు 23 టెండర్లు దాఖలు చేసినట్లు అధికారులు గుర్తించారు. తక్కువ మొత్తంలో కోట్ చేసిన వారికి అనుమతులు ఇచ్చారు. ఈ నాలుగింట్లో రెండు సుధాకర్ ఇన్‌ఫ్రా, ఒకటి బీఎస్ఆర్, మరొకటి ఆర్ఎస్ఆర్ కంపెనీలు దక్కించుకున్నాయి.

(c) eenadu

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్ సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లొకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కులో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు.. www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598**

విద్యార్థులు పెరిగినా.. ఏకోపాధ్యాయుడే!

మామిడికుదురు మండలం బి.దొడ్డవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గతంలో 13 మంది ఉండే విద్యార్థుల సంఖ్య స్థానిక గ్రామ సేవా సంఘం చొరవతో 23కు పెరిగింది. అభ్యసనా సామర్థ్యాలను పెంచేందుకు స్వచ్ఛందంగా ఒక ఉపాధ్యాయినిని కూడా వారు నియమించారు. ప్రభుత్వ పరంగా ఉన్న ఏకోపాధ్యాయుడి స్థానే అదనంగా మరొకర్ని నియమించాలని జిల్లా విద్యాధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకపోయిందని వారు ఆవేదన చెందుతున్నారు. ఏకోపాధ్యాయుడు కావడంతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోందన్నారు. దీనిని ఎంఈవో-2 మోకా వెంకన్నబాబు దృష్టికి తీసుకువెళ్లగా ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశామని, వచ్చే విద్యా సంవత్సరంలో అదనంగా మరో ఉపాధ్యాయుడ్ని నియమించే అవకాశం ఉందన్నారు. - న్యూస్‌టుడే, మామిడికుదురు

బి.దొడ్డవరం పాఠశాలలో విద్యార్థులు

చెరువు కాదు.. గోదారే

చిత్రంలో కనిపిస్తున్నది చెరువు చుట్టూ వేసిన గట్టు అనుకుంటే పొరపాటే. ఇది వశిష్ఠ గోదావరి నదీపాయ. పి.గన్నవరం మండలం లంకలగన్నవరం, పశ్చిమగోదావరి జిల్లా కోడేరులంకగ్రామాలు కలిసి ఉన్న ప్రాంతానికి ఎగువన ఈ ఏడాది వచ్చిన వరదలకు భారీ ఎత్తున ఇసుకమేటలు వేశాయి. ఈ రెండు గ్రామాలను ఆనుకుని వశిష్ఠ, వైనతేయ గోదావరి నదీపాయలు ప్రవహిస్తున్నాయి. ఇసుక మేటలతో ఈ రెండు నదీపాయలు కుంచించుకుపోయి చెరువులా కనిపిస్తోంది. ఈ రెండు గ్రామాలు వరదల సమయంలో నదీకోత బారిన పడుతున్నాయి. భారీగా ఇసుక మేటలు వేయటం ఈ రెండు గ్రామాలకు రక్షణగా ఉంటుంది. - న్యూస్‌టుడే, పి.గన్నవరం



వలసదారుల సమస్యల పరిష్కారానికి కృషి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానికంగా సరైన ఉపాధి అవకాశాలు లభించక, ఇతర దేశాలకు వలస వెళ్తున్న వారు అక్కడ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు డీఆర్వో కె.మాధవి తెలిపారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో అంతర్జాతీయ వలస కార్మికుల దినోత్సవం నిర్వహించారు. జిల్లా నుంచి గల్ఫ్, ఇతర దేశాలకు వలస వెళ్లే వారికి అక్కడి పరిస్థితులపై పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు కలెక్టరేట్‌లో కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆ దేశాలకు వెళ్లాలనుకునే వారు ముందుగా ఈ కేంద్రాన్ని సంప్రదిస్తే ఏజెంట్ వివరాలు, వీసా, ఇతర వివరాలన్నీ పరిశీలించి మోసాలకు గురికాకుండా చూస్తారన్నారు. కార్యక్రమంలో గోళ్ల రమేష్, సఫియా, తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో డీఆర్వో కె.మాధవి, కేసీఎం సిబ్బంది

నారసింహుని కల్యాణానికి పటిష్ఠ ఏర్పాట్లు

వేదికపై సమీక్ష నిర్వహిస్తున్న జేసీ నిశాంతి, ఆర్డీవోలు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ ఉత్సవాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జేసీ నిశాంతి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. కల్యాణం, రథోత్సవం, ఇతర కార్యక్రమాల నిర్వహణకు కచ్చితమైన ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. సముద్రం వద్ద భక్తులు స్నానాలు చేసేందుకు విద్యుత్తు దీపాలు, ఇతర వసతులు కల్పించాలని, గజ ఈతగాళ్లను ఉంచాలని ఆదేశించారు. దూర ప్రాంత భక్తులకు బస్సు సౌకర్యం, దేవాలయం సమీపంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ముక్కోటి ఏకాదశి, ప్రభల తీర్థం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్డీవోలు కె.మాధవి, శ్రీకర్, అఖిల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మట్టిలో మహమ్మారి.. నియంత్రణకు ఇదీ దారి

ముఖాముఖి

కడియం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో అరటి, జామ, సీతాఫలం, వివిధ రకాల పూలమొక్కల సాగు ఎక్కువగా ఉంది. దాదాపు 75 వేలమంది రైతులు వీటిపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఫూసేరియం ఫంగస్ బెడద ఉంది. దీని ప్రభావంతో దిగుబడి తగ్గుతోందని రైతులు వాపోతున్నారు. దీనిపై కడియం మండలం వేమగిరిలో ఐకార్ ఆధ్వర్యంలోని పూలపరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. దీని నివారణకు చక్కని పరిష్కారాలు కనుగొన్నారు. ఆ విషయాలను కేంద్రంలోని శాస్త్రవేత్త **డాక్టర్ మాధవన్** 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారిలా..

ఏ పంటలపై ప్రభావం..

థైనా జామ, హైబ్రిడ్ సీతాఫలం, టామాటా, అరటిపండ్లు, చామంతి, బంతి, కనకాంబరం వంటి మొక్కల్లో ఎక్కువగా వ్యాపిస్తోంది.

ఫూసేరియం బారిన పడిన కనకాంబరం తోట

ఏం చేయాలి..

మొక్కలపై పూసేరియం ఆక్సిస్పోరం వంటి ఫంగస్ తెగుళ్లను సమర్థంగా నివారించేందుకు ట్రైకోడెర్మాను ఎకరానికి కిలో చొప్పున 50 కిలోల వర్మీకంపోస్టుతో మట్టిలో కలపాలి. లీటరు నీటికి రెండు గ్రాముల ట్రైకోడెర్మాను వినియోగించిన నీటిలో విత్తనాలను శుద్ధి చేయాలి. లీటరు నీటికి కార్బెండజిమ్ గ్రాము చొప్పున లేదా లీటరు నీటికి టెబ్యుకొనజోల్ ఒక ఎం.ఎల్ చొప్పున ఆకులు వాడుతున్న సమయంలో పిచికారీ చేయాలి.

ఈ ప్రాంతాల్లో గుర్తింపు..

తూర్పుగోదావరి, కాకినాడ, డా.బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో గుర్తించారు. ప్రధానంగా కడియం, ప్రత్తిపాడు మండలాలు, ఆలమూరులోని చెముడులంక, మడికి, బడుగువానిలంక, ఆత్రేయపురం మండలంలోని పులిదిండి, వెలిచేరు ప్రాంతాల్లో కనిపించింది.

మట్టి నుంచి వ్యాప్తి..

మొక్కలలో ఈ పూసేరియం ఆక్సిస్పోరం (ఫంగస్ వ్యాధి) ప్రధానంగా మట్టి నుంచి సంక్రమిస్తోంది. కాండంలోని జిలేమ్ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. ఆకులు వాడిపోయి, రంగుమారి చివరకు చనిపోతాయి. ఈ ఫంగస్ మట్టిలో ఎక్కువ కాలం ఉంటుంది.

ఇలా చేయకూడదు..

ఈ వ్యాధితో చనిపోయిన మొక్కల్ని దూరంగా తీసుకెళ్లి కాల్చేయాలి. అలా చేయకుండా వదిలేసినా, ఆ మొక్క లేదా మట్టి అవశేషాలను మిగిలిన మొక్కలకు చల్లినా వేరు చివర్ల మట్టితో లేదా దెబ్బ తిన్న భాగం ద్వారా మిగిలిన మొక్కలకు సంక్రమిస్తోంది. ఇది సోకితే కిరణజన్య సంయోగ క్రియ సక్రమంగా జరగక, పోషకాలు అందక చనిపోతాయి.

సమావేశంలో మాట్లాడుతున్న సీసీఎఫ్ మూర్తి

అంతరించిపోతున్న సముద్ర జీవుల రక్షణపై కార్యశాల

రాజానగరం, న్యూస్‌టుడే: అరుదైన సముద్ర జంతుజాలాల మరణాల తగ్గింపు, వాటి సంరక్షణపై ఏపీ ఫారెస్ట్ అకాడమీ కార్యాలయంలో గురువారం కార్యశాల నిర్వహించారు. రాజమహేంద్రవరం సర్కిల్ సీసీఎఫ్ బీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ఆలివ్ రిడ్లే తాబేళ్ల సంరక్షణ ప్రాముఖ్యం, సముద్ర జీవ వైవిధ్యం, పర్యావరణ ప్రాధాన్యం, రక్షిత సముద్ర జాతుల మరణాలను తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. రాష్ట్ర అదనపు ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారిణి శాంతిప్రియ పాండే ఆన్‌లైన్ ద్వారా పాల్గొని మాట్లాడారు. ఆలివ్ రిడ్లే సంతానోత్పత్తి, గూడు కట్టుకోవడం, వలసల కాలంలో రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. విశాఖపట్నం డీఐజీ గోపీనాథ్ జెట్టి ఆన్‌లైన్‌లో మాట్లాడుతూ వాటి రక్షణలో మెరైన్ పోలీసుల పాత్రను వివరించారు. కాకినాడలోని ఇండియన్ కోస్ట్ గార్డ్స్ అసిస్టెంట్ కమాండెంట్ సూర్యతేజ మాట్లాడుతూ సిబ్బంది విధుల్లో భాగంగా వన్యప్రాణులను సంరక్షించడంలో తమ అనుభవాలు వివరించారు. కాకినాడ జిల్లా మత్స్యశాఖ అధికారి జి.గోపి మాట్లాడుతూ ఫిషింగ్ నెట్‌లకు టెడ్-టర్టల్ ఎక్స్‌క్లూడర్ పరికరాన్ని ఉపయోగించడంతో వాటిని కాపాడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ట్రీ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ సుప్రజా ధరణి, భీమవరం ఇన్‌ఛార్జి జిల్లా అటవీ అధికారులు వి.ప్రభాకరరావు, ఎంవీ ప్రసాదరావు(అమలాపురం), ఎస్.రామచంద్రరావు(కాకినాడ), ఫారెస్ట్ అకాడమీ ఫ్యాకల్టీ శ్రీహరిగోపాల్, టి.శ్రీనివాసరావు, శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల రద్దీకి తగ్గట్లుగా బస్సులు నడపాలి

సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తున్న సిబ్బంది

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీకి తగ్గట్లుగా బస్సు సర్వీసులను పెంచాలని, ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రావులపాలెం బస్టాండ్‌లో గురువారం ఏపీఎస్ ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ సభ్యులు కోరారు. సభ్యులంతా కలిసి సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలిపారు. అనంతరం డిపో మేనేజర్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. స్త్రీ శక్తి పథకం ఎంతో విజయవంతం అయిందన్నారు. బస్సులకు హైడ్రాలిక్ తలుపులు ఏర్పాటు చేయాలని, 70 మంది మించి ఎక్కకుండా నిబంధనలు పెట్టాలని, సమయానికి బస్సులు తిరిగేలా సర్వీసులను రీషెడ్యూల్ చేయాలన్నారు. పనిభారంతో అనారోగ్యానికి గురవుతున్న సిబ్బందికి ఈహెచ్‌సీ బదులు పాత ఆర్టీసీ రిఫరల్ వైద్యాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగులకు భద్రత కల్పించాలని కోరారు.

జనవరి 11 నుంచి గోదావరి ట్రోఫీ పోటీలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. వేదికపై ఆర్డీవో తదితరులు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో జనవరి 11 నుంచి మూడు రోజులపాటు ఆత్రేయపురంలో నిర్వహించనున్న సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలను అధికారులంతా సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో పి.శ్రీకర్ కోరారు. గురువారం ఆత్రేయపురం మండల పరిషత్తు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. గత సంవత్సరంకన్నా భిన్నంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పడవ, ఈత, ముగ్గులు, పతంగుల పోటీల్లో కేరళ, తదితర రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు కూడా పాల్గొంటారని తెలిపారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పడవ పోటీల్లో ప్రథమ బహుమతిగా రూ.2 లక్షలు, ద్వితీయ బహుమతిగా రూ. లక్ష చొప్పున నగదుతోపాటు ట్రోఫీ అందిస్తామన్నారు. లొల్ల లాకుల వద్ద కోనసీమోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రాధాన్యం సంతరించుకున్న పిండి వంటలు, తినుబండారాల ప్రదర్శన నిర్వహించనున్నట్లు చెప్పారు. పర్యాటక శాఖాధికారి అన్వర్, తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావు, ఎంపీడీవో బీకేఎస్ఎస్ వెంకటరామన్, ఆర్అండ్‌బీ డీఈ రాజేంద్ర, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణంరాజు, కూటమి నాయకులు ముళ్లపూడి భాస్కరావు, పీఎస్ రాజు, కాయల జగన్నాథం, జుజ్జవరపు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పెరటితోటల పెంపకానికి విత్తనాల కిట్లు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పెరటితోటల పెంపకంపై ఆసక్తి ఉన్న రైతులకు ప్రభుత్వం విత్తనాల ప్యాకెట్లను రాయితీపై పంపిణీ చేస్తోంది. జాతీయ ఉద్యాన పంటల పరిశోధన, అభివృద్ధి సంస్థ ద్వారా రాష్ట్ర ఉద్యాన శాఖకు ఈ కిట్లను సరఫరా చేశారు. వైకాపా ప్రభుత్వంలో వీటి పంపిణీకి చర్యలు తీసుకోలేదు. కూటమి ప్రభుత్వం ఆరోగ్యకరమైన ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు చొరవ తీసుకోవడంతో కిట్లు అందుబాటులోకి వచ్చాయి. జిల్లాకు రెండు వేల కిట్లు వచ్చాయని, వీటిని రైతు సేవా కేంద్రాలకు కేటాయించామని అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి.వెంకటరమణ తెలిపారు. రూ.110 విలువగల ఒక్కో కిట్ 50 శాతం రాయితీపై ఔత్సాహికులకు పంపిణీ చేస్తున్నారు. ఉల్లి, వంగ, టమాటా, పచ్చిమిర్చి, క్యాబేజి, ముల్లంగి, కొత్తిమీర, పాలకూర, మెంతికూర, బఠాని ఇలా పది రకాల విత్తనాలతో కూడిన నాణ్యమైన కిట్లు అందిస్తున్నారు.

పరిశోధనాసక్తి పెంపొందించడమే లక్ష్యం

విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభిస్తున్న డీఈవో నాగేశ్వరరావు

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: విద్య, వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనాసక్తిని పెంచడానికి ఏటా ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.నాగేశ్వరరావు అన్నారు. ఐ.పోలవరం మండలం జి.వేమవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన మండల స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. మండలంలోని 11 జడ్పీ ఉన్నత, 2 ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రాజెక్టులు ప్రదర్శించారు. అనంతరం డీఈవో జి.మూలపొలం జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అక్కడి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. జిల్లా సైన్సు అధికారి జి.సుబ్రహ్మణ్యం, డీసీఈబీ కార్యదర్శి బి.హనుమంతరావు, మండల విద్యాశాఖాధికారులు నల్లమిల్లి కొండారెడ్డి, వీధి సురేష్‌బాబు, సర్పంచి నల్లా సుదర్శన్, ఎంపీటీసీ సభ్యుడు చోడిశెట్టి జ్యోతినాయుడు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

అయినవిల్లి, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. గురువారం చింతనలంక, వెలువలపల్లి, మడుపల్లి గ్రామాల్లో వాడవాడకు ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. వెలువలపల్లి గ్రామానికి చెందిన తాళ్లూరి అశోక్ అమలాపురంలోని ఒక ఆసుపత్రిలో బ్రెయిన్ సంబంధిత చికిత్స చేయించుకుంటే కంటి చూపు కోల్పోయినట్లు వాపోయారు. తనకు ఇళ్లు లేదని ఆవేదన వ్యక్తం చేయడంతో తహసీల్దార్ స్పందించి సమావేశంలోనే ఇంటి స్థలం మంజూరుచేయగా అతడి తల్లి మరియమ్మకు ఎమ్మెల్యే గిడ్డి మంజూరు పత్రం అందించారు. పలువురు పింఛన్లు, ఇంటిస్థలాలు, రుణాలు ఇప్పించాలని వినతులు అందజేశారు. ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు, సీఐ భీమరాజు, పీఏసీఎస్ ఛైర్మన్ విళ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,500
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

గోదారిలో దూకుతున్న వ్యక్తిని కాపాడిన బస్ కండక్టర్

అల్లవరం: అమలాపురం నుంచి రాజోలు వెళ్తున్న ఆర్టీసీ బస్ కండక్టర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి ఓ వ్యక్తిని రక్షించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో అమలాపురం డిపో నుంచి రాజోలు వెళ్తున్న బస్సు బోడసకుర్రు వైనతేయ వారధిపై ప్రయాణిస్తోంది. అదే సమయంలో వంతెన మధ్యలో అమలాపురానికి చెందిన ఓ వ్యక్తి గోదావరిలోకి దూకి ఆత్మహత్యకు యత్నించాడు. కండక్టర్ గమనించి బస్సు ఆపించి అతడి వద్దకు వెళ్లి కాలర్ పట్టుకుని దూకే ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. వెంటనే మరికొందరు వెళ్లి అతడిని పట్టుకుని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

బాలికపై వేధింపులు.. పోక్సో కేసు నమోదు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఓ గ్రామానికి చెందిన 14 సంవత్సరాల బాలికను యువకుడు వేధించిన ఘటన మండపేట మండలంలో చోటు చేసుకుంది. మండపేట గ్రామీణ ఎస్సై వి.కిషోర్ వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామానికి చెందిన తల్లపు హరి (20) నెలరోజుల క్రితం మండపేట మండలంలోని అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. ఆగ్రామంలో 15వ తేదీన పాఠశాలకు వెళ్తున్న బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించాడు. గురువారం బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

అమలాపురం పట్టణం: యానాం నుంచి మచిలీపట్టణం అక్రమంగా మద్యం తరలిస్తున్న వడ్డి సాయిరామ్ హరీష్‌ను అరెస్ట్ చేసినట్లు అబ్కారీ శాఖ సీఐ వి.సత్యనారాయణ తెలిపారు. అమలాపురం కిమ్స్ ఆసుపత్రి దగ్గరలో 62 మద్యం సీసాలను తరలిస్తున్న కారును గురువారం అధికారులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కాకినాడ ఎన్‌ఫోర్స్‌మెంట్, అమలాపురం, ముమ్మిడివరం అబ్కారీ శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి పట్టుకున్నట్లు చెప్పారు. నిందితుడిని ముమ్మిడివరం కోర్టుకు తరలించగా 15 రోజులు రిమాండ్ విధించినట్లు చెప్పారు. అబ్కారీ శాఖ ఎస్సై వి.సుబ్బారావు, ముమ్మిడివరం ఎస్సై ఎండీ ముకరం, ఎస్సై డి.వీరభద్రరావు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచ్
డోర్ నెం.26-15-150, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, చెంగల్రావు, విశాఖపట్నం-530001
ఫోన్ : 0891-2537792/82, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank.in

స్వాధీనత ప్రకటన రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమలాపురం బ్రాంచ్, అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ ...

తేదీ: 17-12-2025
ప్రదేశం: అమలాపురం
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES
స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్. ✆ 9396999669.

HEALTH & CARE
RHEUMATOLOGY
రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు
MD, DM (Rheumatology, NIMS, HYD)
20-12-2025న (శనివారం) 11 Am to 5 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిసిసి ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద
ఫోన్: 94929 41177
మరియు
21-12-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

TO LET
COMMERCIAL
కాకినాడ, రామారావుపేట 3 లైట్స్ జం॥, బిల్డింగ్ 1300Sft. ఈచ్ ఫ్లోర్ గవర్నమెంట్ ఆఫీస్, కార్పొరేట్ ఫరమ్స్‌కు లిఫ్ట్, జనరేటర్‌తో అద్దెకు. ✆ 9441117819

JOBS
వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పని చేయుటకు 18-35 వయసు యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

రాజమండ్రి, అనకాపల్లిల్లో ప్రా॥కం॥ & ప్రాజెక్టుల్లో సె॥గార్డ్స్, సూపర్‌వైజర్స్, ఆయాలు స్త్రీ/పు, జీ:12to15 వేలు, రూం+భో. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్. RJY. 9392269369.

మా ఆఫీసు నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జీలు, క్యాషియర్స్, Male, Female కావలెను. ✆ 96423 75791

అమలాపురంలో ఎలక్ట్రికల్ టూ వీలర్ (ఏథర్) షోరూం నందు పని చేయుటకు సేల్స్‌మేనేజర్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont. Cell: 800 888 4256.

కాకినాడ నగరంలో ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు 45 సం॥లోపువారు సెక్యూరిటీ గార్డ్స్, లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. PF - ESI సౌకర్యాలతో ఆకర్షణీయమైన జీతం. ✆ 9989530260, 9959685528.

తూ॥గో॥, ప॥గో॥జిల్లాలలో Ready to Cook Frozen Foodsలో పని చేయుటకు మార్కెటింగ్‌ఎగ్జిక్యూటివ్స్ M/Fకావలెను. జీతం + అలవెన్స్. ✆ 79899 86740.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-75 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

ప్రతి ఇంటికి తాగునీరు: ఎమ్మెల్యే దేవ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: రాజోలు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. గురువారం సఖినేటిపల్లిలంక, శృంగవరప్పాడులో తాగునీటి ట్యాంకులకు ఆయన భూమిపూజ చేశారు. రూ.1,650 కోట్లతో సెంట్రల్ డెల్టా వాటర్ గ్రిడ్ పథకం పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

అగ్నికుల క్షత్రియులకు అండగా తెదేపా

రావులపాలెం పట్టణం: అగ్నికుల క్షత్రియులకు తెదేపా అండగా ఉంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెంలోని తెదేపా క్యాంపు కార్యాలయంలో జిల్లా అగ్నికుల క్షత్రియుల సంఘంతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాడపల్లి ఆలయం వద్ద గజేంద్రుడు విగ్రహం ఏర్పాటు, పాలక మండలిలో ప్రత్యేక ఆహ్వానితులుగా గ్రాముర్తులను నియమించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేకు అగ్నికుల క్షత్రియులు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.భీమరాజు, సర్పంచి కొప్పిశెట్టి నర్సింహమూర్తి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు నాగిడి నాగేశ్వరరావు, మాజీ డైరెక్టర్ నల్లిరాజు, అధ్యక్షులు కర్రి సత్తిబాబు, కర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
ఉ.10 - మ.1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

డ్రెయినేజీ శుభ్రం

రావులపాలెం పట్టణం: రావులపాలెం మండలం ఊబలంకలో డ్రెయిన్లు పూడిక పోవడంతో మురుగు ముందుకు పారక ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యను పంచాయతీ కార్యదర్శి రాజు దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

స్పందనకు వందనం

వ్యర్థాల తరలింపు

రావులపాలెం గ్రామీణం: రావులపాడులో ప్రధాన రహదారి వెంబడి వ్యర్థాలు పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ కార్యదర్శి వద్ద ప్రస్తావించగా సిబ్బందిని పంపి తొలగించారు.

వీధి దీపాలకు మరమ్మతులు

ఆత్రేయపురం: ఉచ్చిలి గ్రామంలో వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని సర్పంచి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. విద్యుత్తు తీగలకు మరమ్మతులు చేయించి దీపాలు వెలిగించారు.

రహదారిపై గుంతల పూడ్చివేత

రావులపాలెం గ్రామీణం: రావులపాడు నుంచి రావులపాలెం వెళ్లే కాలువగట్టు రోడ్డుపై గుంతలు ఏర్పడి రోడ్డు అంచు కూడా దెబ్బతినడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతుండడంపై 'అంచు దిగితే కాలువలోకే' శీర్షికన గత నెల 18న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ర.భ.శాఖ అధికారులు స్పందించారు. గుంతలను పూడ్చి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కాలువలో వ్యర్థాల తొలగింపు

రాజోలు: 'సమస్యల వలయంలో రాజోలు' శీర్షికన ఈ నెల 18న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. అక్రమ తాగునీటి కనెక్షన్లు ఉన్నవారికి నోటీసులు జారీ చేసి తొలగిస్తామని కార్యదర్శి రెహ్మాన్ తెలిపారు.

ఆటపాటల బోధన.. అవాంతరాలతో వేదన

అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేయని టీవీలు, ఆర్వో యంత్రాలు

న్యూస్‌టుడే, మామిడికుదురు

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు కథలు, బొమ్మల కార్డులు, ఆటపాటలతో విద్యా బోధన ప్రధానం. పక్షుల గేయాలు, పద్యాలను దృశ్య, శ్రవణ విధానంలో అందించాలి. సమ్మిళిత విద్యా కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన కేంద్రాల్లో టీవీలను అమర్చారు. పిల్లలకు శుద్ధ జలాలు అందించేందుకు మినీ ఆర్వో యంత్రాలను ఏర్పాటు చేశారు. కృత్యాధార బోధనకు వివిధ రకాల ఆట వస్తువులను సిద్ధం చేశారు. పలుచోట్ల టీవీలు ఉన్నా అంతర్జాల సదుపాయం లేకపోవడంతో వినియోగించలేని పరిస్థితి. శుద్ధ జలాలు అందించే ఆర్వో యంత్రాలు ఉపయోగంలోకి రాకపోవడంతో ఆశించిన ప్రయోజనం దూరమవుతోంది.



నిరుపయోగంగా తాగునీటి శుద్ధి యంత్రం

గోడలపై అలంకార ప్రాయంగా..

రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల పరిధిలో 529 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఇందులో 3 నుంచి 6 ఏళ్ల లోపు పిల్లలు దాదాపు 2,300 మంది ఉన్నారు. రాజోలు పరిధిలో 68, పి.గన్నవరం పరిధిలో 43 కేంద్రాల్లో ఆరేడు నెలల క్రితం అమర్చిన టీవీలు పలు చోట్ల అలంకారప్రాయంగా మారాయి. అంతర్జాల సౌకర్యం లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. చరవాణిలను టీవీలకు అనుసంధానం చేసి పాఠాలు చెప్పాల్సి ఉండగా సిగ్నల్ సమస్యలు, ఇతర సాంకేతిక కారణాలతో సాధ్యం కావడం లేదని పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి శుద్ధికి అమర్చిన మినీ ఆర్వో యంత్రాలు కూడా పలుచోట్ల మొరాయించడంతో బయట నుంచి తెచ్చిన నీటినే పిల్లలకు ఇవ్వాల్సి వస్తోంది.

ఓ అంగన్‌వాడీ కేంద్రంలో గోడకే పరిమితమైన టీవీ

అన్నీ పనిచేసేలా కార్యాచరణ

అంగన్‌వాడీ కేంద్రాలకు కేటాయించిన టీవీలు, నీటి శుద్ధి యంత్రాలన్నీ సక్రమంగా పనిచేసేలా చూస్తాం. కొన్నిచోట్ల చరవాణి ద్వారా టీవీల్లో పిల్లలకు ఆటపాటల విద్య అమలవుతోంది. వీటికి సంబంధించిన నిర్వహణ వ్యయం ప్రభుత్వం అందజేస్తోంది. వీటి ద్వారా ఆర్వో విభాగాలను మరమ్మతులు చేయించి ఉపయోగంలోకి తీసుకురావాల్సి ఉంది. అన్ని కేంద్రాల్లో పరిశీలించి ప్రయోజనకరంగా ఉండేలా చూస్తాం.

- వై.విజయశ్రీ, పి.గన్నవరం సీడీపీవో, ఇందిర, రాజోలు సీడీపీవో

70 ప్రభలొస్తాయి.. ఏర్పాట్లు చేయరూ..

తీర్థం నిర్వాహకుల విజ్ఞప్తి

సంక్రాంతి పర్వదినాల్లో కనుమ రోజున చిరతపూడి-పుల్లలవారిపాలెం ప్రాంతంలో ద్యాం కూడలి సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో సుమారు 70 ప్రభలు కొలువుదీరతాయి. అంబాజీపేట, కొత్తపేట, పి.గన్నవరం మండలాల్లోని మొసలపల్లి, అవిడి, కుంచుపల్లి, పుల్లేటికుర్రు, నరేంద్రపురం, చిరతపూడి తదితర గ్రామాల, ఆవాస ప్రాంతాల నుంచి ప్రభలు తరలివస్తాయి. ఈ తీర్థానికి వచ్చే ప్రభలను పంచ రుద్రులు అంటారు. అధిక సంఖ్యలో ప్రభలు వచ్చే తీర్థంలో సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు. భక్తులకు తాగునీటి వసతి కల్పించాలని, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. చిరతపూడి, మొసలపల్లి, అవిడి, కుండలపల్లి, నరేంద్రపురం పంచాయతీల అధికారులు స్పందించి భక్తులకు ఏర్పాట్లు చేయాలని ఆయాగ్రామాల ప్రజలు విన్నవిస్తున్నారు. అంబాజీపేట మండలంలోని తొండవరం, వాకలగరువు, గున్నేపల్లి అగ్రహారం ప్రభలతీర్థంలోనూ ఏర్పాట్లు చేయాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, అంబాజీపేట

పాఠశాలల్లో ఉత్సాహంగా సైన్స్ ప్రదర్శనలు

పి.గన్నవరం, కొత్తపేట, ఆత్రేయపురం, అంబాజీపేట, రాజోలు, ఆలమూరు, న్యూస్‌టుడే: రాజోలు, కొత్తపేట, పి.గన్నవరం నియోజకవర్గాల్లో గురువారం మండలస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ఉత్తమ నమూనాలను ఎంపిక చేసి విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఆయా మండలాల విద్యాశాఖాధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. పి.గన్నవరం మండలం ముంగండలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాలపై పాఠశాల స్థాయి నుంచే అవగాహన పెంపొందించే దిశగా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. ● కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాల, ఆత్రేయపురంలోని మహాత్మాగాంధీ కళాశాల, అంబాజీపేట మండలం తొండవరం జడ్పీ ఉన్నత పాఠశాల, రాజోలు జడ్పీ బాలికోన్నత పాఠశాల, ఆలమూరు బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులు సైన్స్ నమూనాలు ప్రదర్శించారు.

ఆత్రేయపురంలో నమూనాలు తిలకిస్తున్న మాజీ ఎంపీపీ పీఎస్‌రాజు, తదితరులు

రాజోలులో ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

ముంగండలో ప్రదర్శన వీక్షిస్తున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాలలో..

తొండవరం ఉన్నత పాఠశాలలో..

ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త ఉండాలి

రావులపాలెం పట్టణం: ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్త ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెంలోని మండల పరిషత్తు కార్యాలయంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల ఏర్పాటుకు సంబంధించి ఏర్పాటు చేసిన గైడెన్స్ కార్యాలయాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. మండలంలో 50 నుంచి 100 మంది పారిశ్రామికవేత్తలను తయారు చేయగలిగితే వారు మరింత మందికి ఉపాధి కల్పిస్తారని, ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు చిలువూరి సతీష్‌రాజు, నాయకుడు గుత్తుల రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్, భాజపా నాయకుడు పాలూరి సత్యానందం తదితరులు పాల్గొన్నారు. ● రావులపాలెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్ల భవనాన్ని ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు. ప్రిన్సిపల్ సూర్యనారాయణరెడ్డి, కళాశాల ఛైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ● ఎంఎస్ఎంఈ స్థాపనపై కొత్తపేటలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ పరిశ్రమలు ఏర్పాటు చేసే మహిళలకు 35 శాతం, ఎస్సీ వర్గాల మహిళలకు 45 శాతం రాయితీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నాయన్నారు. వచ్చే నెల 11 నుంచి వరకు ఆత్రేయపురంలో డ్రాగన్ పడవ పోటీలు, లొల్ల లాకుల వద్ద ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తామని, స్టాల్స్ ఏర్పాటు చేసుకునేవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సర్పంచి బూసి జయలక్ష్మి, కంఠంశెట్టి శ్రీనివాసరావు, గనిశెట్టి వీరేష్, మండల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు

ఆలయాల అభివృద్ధికి రూ.4.80 కోట్లు

కొత్తపేట: నియోజకవర్గంలోని పలు ఆలయాల అభివృద్ధికి రూ.4.80 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే బండారు తెలిపారు. మందపల్లిలో పార్వతీ సమేత మందేశ్వరస్వామి ఆలయంలో తైలాభిషేక మండపం నిర్మాణానికి రూ.3 కోట్లు, పలివెలలో ఉమాకొప్పేశ్వరస్వామి ఆలయ రాజగోపురం పునర్నిర్మాణానికి రూ.50 లక్షలు, రావులపాలెం మండలం పొడగట్లపల్లిలో ఉప్పలపాటి జానకిరామయ్య అన్నదాన చౌల్ట్రీ అన్నదాన మండపం పునర్నిర్మాణానికి రూ.కోటి, ఆత్రేయపురం మండలం ర్యాలిలో వాగ్దేవి మహాలక్ష్మమ్మ ఆలయ పునర్నిర్మాణానికి రూ.30 లక్షలు చొప్పున నిధులు మంజూరయ్యాయన్నారు.

అనుసంధాన రహదారుల నిర్మాణానికి కృషి

మామిడికుదురు: నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా అనుసంధాన రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఏఎంసీ ఛైర్మన్ పెనుమాల లక్ష్మి అధ్యక్షతన స్థానిక కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచి జాలెం రమణకుమారి, నగరం సొసైటీ ఛైర్మన్ ఈలి శ్రీనివాస్, కార్యదర్శి జి.ప్రదీప్, ఏఎంసీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

సంపద కేంద్రం.. నిరుపయోగం

గ్రామాల్లో చెత్తను సేకరించి సేంద్రియ ఎరువు తయారు చేసి రైతులకు అందించడం ద్వారా పంచాయతీకి ఆదాయం సమకూర్చాలన్న ప్రభుత్వ సంకల్పం నీరుగారుతోంది. పులిదిండిలో రూ.లక్షలు వెచ్చించి చెత్త సంపద కేంద్రం నిర్మించినా వినియోగంలోకి తీసుకురాకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. ఈ విషయాన్ని ఎంపీడీవో వెంకటరామన్ వద్ద ప్రస్తావించగా వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం

రహదారి పక్కన.. వీడని దుర్వాసన

పాశర్లపూడి ఏటిగట్టు దిగువ ప్రధాన రహదారి పక్కన చెత్తకుప్పలు వేయడంతో దుర్వాసన వెలువడుతోంది. ఈ దారిలో రాకపోకలు సాగిస్తున్న మూడు లంక గ్రామాల ప్రజలు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అప్పనపల్లి ఆలయానికి వెళ్లే భక్తులు కూడా ఇక్కడి పరిస్థితిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి జి.వాసు దృష్టికి తీసుకువెళ్లగా అక్కడ చెత్తకుప్పలు లేకుండా దూరంగా తరలించేలా చర్యలు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, మామిడికుదురు

రాకపోకలకు ఇక్కట్లు

తొత్తరమూడి పంచాయతీ పరిధి కొడవటివారిలంక గ్రామంలో రహదారి రాళ్లుతేలి, గుంతలు పడి అధ్వానంగా తయారయింది. రాత్రి సమయంలో పలువురు వాహన చోదకులు అదుపుతప్పి పడిపోతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిలో స్థానికులు, రైతులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డును పరిశీలించి నిర్మాణానికి చర్యలు చేపడతామని ఈవోపీఆర్డీ వాణీబెహర తెలిపారు.

– న్యూస్‌టుడే, అయినవిల్లి

ఆసుపత్రి ప్రాంగణం.. తుప్పలతో అధ్వానం

అంబాజీపేట పశువుల ఆసుపత్రి ఆవరణ తుప్పలతో నిండిపోయింది. ఆసుపత్రి భవనం వద్ద, ప్రాంగణంలో అపరిశుభ్ర పరిస్థితులతో అధ్వానంగా ఉంది. ఇక్కడికి వచ్చే పశుపోషకులకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారు. సమీపంలోని మురుగు కాలువ కారణంగా దుర్వాసన వ్యాపిస్తోంది. సర్పంచి నాగాబత్తుల శాంతకుమారిని వివరణ కోరగా పశువుల ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి పారిశుద్ధ్య చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, అంబాజీపేట

సాగునీరు పారక.. పంటలకు చేరక

చింతలపల్లి ప్రధాన పంట కాలువలో గుర్రపుడెక్క పెరిగిపోయి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి పంటలకు సక్రమంగా సాగునీరు అందడం లేదు. ఈ కాలువ నుంచి గూడపల్లి నెంబర్1, 2, బట్టేలంక నెంబర్1,2, కత్తిమండ నెంబర్1, 2 బ్రాంచి కాలువలు విస్తరించి ఉన్నాయి. సాగునీటి సరఫరాకు ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని రుద్రరాజు గోపాలకృష్ణరాజు తదితర రైతులు సంబంధిత అధికారులను కోరారు. దీనిపై జలవనరుల శాఖ ఏఈ రమేశ్‌కుమార్‌ను వివరణ కోరగా పరిశీలించి గుర్రపుడెక్క తొలగించే చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, మలికిపురం

కంచు విగ్రహాల వితరణ

ఉత్సవమూర్తులు

అంతర్వేది: అంతర్వేది క్షేత్ర పాలకుడు శ్రీపార్వతీనీలకంఠేశ్వరస్వామి వారి ఆలయంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి కంచు విగ్రహాలను (ఉత్సవ మూర్తులు) సఖినేటిపల్లి మండలం టేకిశెట్టిపాలెంకు చెందిన తోట ముత్యాలరావు, సుజాత దంపతులు గురువారం వితరణ చేశారు.

శివాలయంలో పూజలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: మాస శివరాత్రి పురస్కరించుకుని బాలాత్రిపుర సుందరీ సమేత రాజరాజేశ్వరస్వామి వారికి ఆత్రేయపురం మండల గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన జరిపారు. అంతకుముందు సంఘ అధ్యక్షుడు శిష్టా సూర్యకుటుంబరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేయండి

అంబాజీపేట, న్యూస్‌టుడే: ఈ నెల 21 ఆదివారం నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబాజీపేట, ముక్కామల పీహెచ్‌సీల వైద్యులు డాక్టర్ కె.ఎన్.శ్రీనివాస్, డాక్టర్ వి.గౌతమి, డాక్టర్ కె.సుమప్రియ, టి.దివ్యశ్రీ కోరారు. ఆయా పీహెచ్‌సీల వద్ద ఉద్యోగులు, సిబ్బందికి గురువారం శిక్షణ ఇచ్చారు. మండల వ్యాప్తంగా 5,274 మంది చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు.

విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలి

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని విద్యుత్తు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాంబాబు అన్నారు. రావులపాలెంలో విద్యుత్తు శాఖ ఏఈ నరేష్ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక వాగ్దేవి పాఠశాలలో చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చిట్టిరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రమదానంతో వాకింగ్ ట్రాక్ శుభ్రం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురంలో వాకింగ్ ట్రాక్(నడక మార్గం)లో చెత్త పెరిగిపోవడంతో గ్రామస్థులు కొంతమంది బృందంగా ఏర్పడి శ్రమదానం చేసి తొలగించారు. వారిని పలువురు అభినందించారు.

సత్యనారాయణరాజు మృతి తీరని లోటు

మలికిపురం, న్యూస్‌టుడే: నాలుగుసార్లు సర్పంచిగా బాధ్యతలు నిర్వర్తించి మలికిపురం గ్రామాభివృద్ధికి కృషి చేసిన రుద్రరాజు సత్యనారాయణరాజు మృతి తీరని లోటని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. సత్యనారాయణరాజు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే, సర్పంచుల సమాఖ్య సభ్యులు, కూటమి నాయకులు గురువారం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.

ఆంగ్ల భాషోచ్చారణపై పోటీలు

మామిడికుదురు, న్యూస్‌టుడే: మండలంలోని 13 జడ్పీ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలకు చెందిన 60 మంది విద్యార్థులకు మొగలికుదురు హైస్కూల్‌లో గురువారం ఆంగ్ల భాషోచ్చారణ (స్పెల్ బీ) పోటీలు నిర్వహించారు. ఆంగ్లం, ఉచ్చారణ నైపుణ్యాలను పెంచేందుకు వివిధ పదజాలంపై నిర్వహించిన పరీక్షలో జీవీ హర్షిణి, టి.జయశ్రీ, టి.జాష్మి, డి.షహవర్, టి.ఝాన్సీ, ఎం.హుస్సేన్ విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంఈవో-1 ఎస్.లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయుడు కె.ఎం.గాంధీ, రీసోర్స్ పర్సన్‌లు పీవీ మల్లేశ్వరరావు, జి.మురళీకృష్ణ పాల్గొన్నారు.

తెదేపా నేత గుత్తుల సాయికి అభినందన

రాజోలు, న్యూస్‌టుడే: అంబేడ్కర్ కోనసీమ జిల్లా తెదేపా నూతన అధ్యక్షుడిగా ఖరారైన గుత్తుల సాయికి రాజోలు నియోజకవర్గ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. ముమ్మిడివరం మండలం గాడిలంకలో గురువారం ఆయనను కలిసి సత్కరించారు. గోదావరి డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, ఏఎంసీ ఛైర్‌పర్సన్ కేతా వెంకటలక్ష్మి, ఎంపీపీ కడలి శ్రీదుర్గ, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా తెదేపా అధ్యక్షుడు గుత్తుల సాయిని అభినందిస్తున్న రాజోలు నియోజకవర్గ పార్టీ నాయకులు

సాగులో సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించండి

అయినవిల్లి: ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల విద్యార్థులు గురువారం అయినవిల్లిలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు ప్రదర్శనను తిలకించి విద్యార్థులను అభినందించారు. రైతులకు సాంకేతిక పద్ధతులు, యంత్ర పరికరాలపై అవగాహన కల్పించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలన్నారు. వ్యవసాయ కళాశాల డీన్ శ్రీనివాస్, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ నందకిషోర్, సర్పంచి కాకర శ్రీనివాస్, ఏవో శోభ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను పరిశీలిస్తోన్న జిల్లావ్యవసాయ అధికారి బోసుబాబు

ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ

ఆలమూరు: ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై పెదపళ్ల పంచాయతీ కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ గ్రామసభ గురువారం నిర్వహించారు. చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ తనిఖీ బృందం గుర్తించిన అంశాలపై చర్చించి లోపాలను సరిదిద్దాలని కోరారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

మామిడికుదురు, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమంపై అందరికీ అవగాహన కల్పించి ఆ దిశగా చైతన్యవంతుల్ని చేయాలని ఐసీడీఎస్ సీడీపీవో వై.విజయశ్రీ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం జరిగిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు బి.చిరంజీవిరావు, ఐసీడీఎస్ పర్యవేక్షకులు సుబ్బలక్ష్మి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

వెంకన్న సన్నిధిలో ప్రభుత్వ విప్

ఆత్రేయపురం: వాడపల్లి వెంకటేశ్వరస్వామిని ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ గురువారం దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు స్వామి చిత్రపటాన్ని అందజేశారు.

రైతులకు ఎస్‌బీఐ సేవలు

ఆలమూరు, న్యూస్‌టుడే: వ్యవసాయం లాభసాటి కావాలంటే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రైతులకు అందిస్తున్న సేవలను, రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఛీఫ్ మేనేజర్లు బి సత్యనారాయణ, బీవీ రాజు, సత్యవరప్రసాద్, సర్వోత్తమ్ అన్నారు. మడికి, చెముడులంక ఎస్బీఐ శాఖల ఆధ్వర్యంలో చెముడులంక శ్రీకృష్ణదేవరాయ కాపు కల్యాణ మండపంలో గురువారం నిర్వహించిన అన్నదాతల మహోత్సవాల్లో వారు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

మా క్లయింటు మామిడికుదురు మండలం, గోగన్నమఠం గ్రామ వాస్తవ్యులు భూపతిరాజు సూర్యనారాయణ రాజు గారి కుమారుడు సాయిబాబు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఇచ్చు పబ్లిక్ నోటీసు.

మా క్లయింటు మరియు అతని సోదరులు త్రినాథరాజు మరియు గణపతిరాజు లకు గోగన్నమఠం గ్రామంలో రి.స.నెం.133/1 ఉలో య.0-05 సెంట్లు, య.0-07 సెంట్లు, య.0-09 సెంట్లు, రి.స.నెం.133/14 ఉలో య.0-03 సెంట్లు మరియు రి.స.నెం. 144/7 ఉలో య.0-11 సెంట్లు వెరసి మొత్తం య. 0-35 సెంట్లు కుటుంబ ఆస్తి కలదు.

మా క్లయింటు సోదరులు మోసపూరిత తప్పుడు సంగతులతో మా క్లయింటును మభ్యపెట్టి ది.04-12-2020వ తేదీన ఒక రిజిస్టరు పార్టిషన్ దస్తావేజును వ్రాయించడం జరిగినది. తన సోదరులు చేసిన మోసపూరిత విషయములు గ్రహించిన తదుపరి మా క్లయింటు రాజోలు శ్రీ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు నందు సదరు పార్టిషన్ దస్తావేజును రద్దు చేయమని, పైన తెలిపిన ఆస్తులకు కేసు వేస్కు ప్రకారం 3 వాటాలుగా విభజించమని కోరుతూ దావా చేయగా (దావా నెం 91/2021) ప్రస్తుతం పెండింగులో యున్నది. సదరు దావా సంగతులు దాచిపెట్టి మా క్లయింటు యొక్క సోదరులు, ది.04-12-2020 తేదీగల పార్టిషన్ దస్తావేజును చూపించి అమ్మకానికి ప్రయత్నిస్తున్నట్లుగా తెలియవచ్చినది. శ్రీ కోర్టువారి యెదుట దావా నెం. 91/2021ను గల దావా పెండింగులో ఉండగా, మా క్లయింటు సోదరులకు సదరు ఆస్తుల విషయమై ఏవిధమైన లావాదేవీలు జరిపే హక్కు లేదు.

కావున పైన తెలిపిన సదరు ఆస్తుల విషయమై ఎవ్వరూ ఏవిధమైన లావాదేవీలు జరుపవద్దని, మా క్లయింటు సోదరుల నుండి ఏవిధమైన దస్తావేజులు పొందినా, అవి మా క్లయింటును బైండు చేయవని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రాజోలు, **మామిడిశెట్టి శ్రీనివాసరావు**
తేది:17-12-2025. అడ్వకేట్, రాజోలు

భూసారం.. కాపాడాలి రేపటితరం

న్యూస్‌టుడే, అంబాజీపేట, రాజోలు

అంబేడ్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా తొలి విడతలో ఎంపిక చేసిన 8 ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పిస్తున్నారు. తరగతి గదిలో వివరించిన అనంతరం క్షేత్రస్థాయిలో మట్టి నమూనా తీసే విధానాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపుతున్నారు. ఆత్మ సౌజన్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అంబాజీపేటలోని జిల్లా భూసార పరీక్ష కేంద్రం అధికారులు ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివరిస్తున్నారు. భూసారాన్ని కాపాడే చర్యలు పాటించేందుకు రేపటితరానికి అవగాహన కల్పిస్తున్నారు.

60 మంది చొప్పున ఎంపిక

జిల్లాలో అంబాజీపేట, సిరిపల్లి, బట్టేలంక, కడలి, గొల్లవిల్లి, ముమ్మిడివరం, వేమవరం, కాట్రేనికోన ఉన్నత పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులను 60 మంది చొప్పున ఎంపిక చేసి మట్టి నమూనా తీసే పద్ధతిని వివరించారు. కొన్నిచోట్ల పదో తరగతి విద్యార్థులకు మినహాయింపు ఇచ్చారు.

అంబాజీపేట ఉన్నత పాఠశాలలో మట్టి పరీక్షలపై అవగాహన

ఉత్సాహంగా పాల్గొన్నారు..

ఆత్మ సౌజన్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే మట్టి పరీక్షలు చేసే పద్ధతులపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాం. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

– ఎం.శిరీష, భూసార పరీక్ష కేంద్రం అధికారి, అంబాజీపేట

కౌలు హక్కునకు టెండరు-కం-బహిరంగ వేలంపాట ప్రకటన

డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం హక్కుభుక్తములలో గల కొత్తపేట మండలం, కొత్తపేట గ్రామంలోని సర్వే నెం.5/1 లో గల ఎ.1-04 సెంట్లు మెరక భూమికి 2025-26 నుండి 2027-28 వరకు అనగా మూడు సంవత్సరముల కాలపరిమితికి కౌలు హక్కునకు టెండరు-కం-బహిరంగ వేలంపాట ది.05-01-2026 సోమవారం 11 గంటల నుండి శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థానం వద్ద దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున జరుగును.

ఇతర టెండరు-కం-పాట షరతులు, వివరములకు దేవస్థానం పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును. సంప్రదించవలసిన సెల్ నెం. 9491000721 మరియు టెలిఫోన్ నెం. 08855 243208.

మందపల్లి, గౌ॥ శ్రీ పూసపాటి అశోక గజపతిరాజు గారు సహాయ కమిషనరు
ది.19-12-2025 ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ మరియు కార్యనిర్వహణాధికారి

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

వందేమాతర స్మారక నాణెం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని చాటిచెప్పేలా వందేమాతరం గీతం రూపుదిద్దుకుని 150 సంవత్సరాలైన సందర్భంగా కేంద్రప్రభుత్వం ముంబయి టంకశాల ద్వారా రూ.150 ప్రత్యేక స్మారక నాణెం విడుదల చేసింది. అమలాపురానికి చెందిన పుత్సా కామేశ్వరరావు ఈ నాణేన్ని గురువారం సేకరించారు. భారతీయులు 'వందేమాతరం' అని నినదిస్తున్న దృశ్యం ఒక వైపు ముద్రించారు. నికెల్, రాగి, జింక్ మిశ్రమంతో రూపొందించిన 32 గ్రాముల దీనిని రూ.1500కు కొనుగోలు చేసినట్లు ఆయన చెప్పారు.

రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం: టమాటా - 40, వంకాయలు నలుపు - 38, వంకాయలు తెలుపు - 30, బెండకాయలు - 55 పచ్చిమిర్చి - 44, కాకరకాయ - 40, బీరకాయలు - 55, క్యాబేజీ - 32, క్యారెట్ - 58, దొండకాయలు - 44, బంగాళదుంపలు - 24, ఉల్లిపాయలు - 22, 32, గోరుచిక్కుళ్లు - 45, దోసకాయలు - 26, చిక్కుడుకాయలు - 45, చేమదుంపలు - 43, కంద - 45, బీట్‌రూట్ - 48, కీరదోసకాయలు -35, అల్లం - 75, క్యాప్సికం -80, చిలగడదుంపలు - 45, గుమ్మడి -30, ముల్లంగి -45, ఉసిరి -80, నిమ్మకాయలు -30.

ఒక్కొక్కటి చొప్పున

ఆనబకాయ -28, పొట్లకాయ -25, అరటికాయ -6, మునగకాయ -12, ఆకుకూరలు కట్ట - 10, కొత్తిమీర కట్ట -30, కొబ్బరికాయ - 25.

హామీలు నెరవేర్చిన ఘనత కూటమిదే

అంగన్‌వాడీ కార్యకర్తకు స్మార్ట్ ఫోన్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం నూతనంగా సమకూర్చిన 5జీ స్మార్ట్ ఫోన్లను మురమళ్ల క్యాంపు కార్యాలయం వద్ద గురువారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. సాగిరాజు సూరిబాబు రాజు, సీనియర్ అసిస్టెంట్ పి.సుబ్బారాయుడు, పర్యవేక్షకులు సీహెచ్ పల్లవి, కేవీఎస్‌ఎస్‌టీ కుమారి, జీవీఎస్‌ఎన్ దేవి, పి.నాగలక్ష్మి, జె.మీనాక్షి, రమాదేవి, ఎల్‌వీ కుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో తాగునీటికి తిప్పలు

● పనిచేయని ఆర్వో ప్లాంట్లు

న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసినా మూలకు చేరాయి. మరికొన్నిచోట్ల నిరుపయోగంగా వదిలేశారు. మిగతాచోట్ల కొళాయి, స్థానికంగా ట్యాంకుల్లోని నీరే ఆధారంగా మారుతోంది.

ఇదీ పరిస్థితి..

అమలాపురం జడ్పీ బాలుర పాఠశాలలో కొన్ని రోజులుగా ఆర్వోప్లాంటు పనిచేయడం లేదు. దీంతో దీనికి తాళం వేశారు. జడ్పీ బాలికల పాఠశాలలో ఏడాదిగా ఆర్వోప్లాంటు పనిచేయడం లేదు. దానిని గదిలో పెట్టి తాళం వేశారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలోనూ ఇదే పరిస్థితి. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నీరు లీకవుతోందని దానిని వినియోగించడం లేదు. పిల్లలు ఇళ్ల నుంచి తాగునీటి సీసాలు తెచ్చుకుంటున్నారు.



అమలాపురం జడ్పీ బాలుర పాఠశాలలో వినియోగంలో లేని ఆర్వోప్లాంటు

నాడు-నేడులో మంజూరు చేసినా..

అమలాపురం జడ్పీ బాలికల పాఠశాలలో వాటర్‌ట్యాంకు వద్ద నీరు తాగుతున్న బాలిక

గత ప్రభుత్వం నాడు - నేడు పథకంలో విద్యార్థుల సంఖ్యను బట్టి ఆర్వోప్లాంట్లు మంజూరు చేశారు. కొన్ని రోజులకే అవి మూలకు చేరాయి. వీటికి మరమ్మతులు చేయల్సిన నిర్వాహకులు పట్టించుకోవడం లేదు. టెక్నీషియన్లుకు ఫోన్ చేస్తే కొన్నిసార్లు రా. వెయ్యి తీసుకుంటారని చెప్పారు. ఇప్పటికైనా విద్యాశాఖ జిల్లా అధికారులు స్పందించి ఆర్వోప్లాంట్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

మండలాల్లో ఇలా..

జిల్లాలో పలు పాఠశాలలు, కళాశాలల్లో సుమారు 400 ఆర్వో ప్లాంట్లు ఉన్నాయి. మండలాల వారీగా అమలాపురంలో -36, ఉప్పలగుప్తం -12, అల్లవరం -14 ముమ్మిడివరం -17, కాట్రేనికోన -14, ఐ.పోలవరం -17 ఉన్నాయి. వీటిలో కొన్ని తప్ప మిగిలినవి పనిచేయడం లేదు. కొందరు బాటిళ్లు తెచ్చుకుంటుండగా.. మిగతావారు స్థానికంగా అందుబాటులో ఉన్న నీటిని తాగుతున్నారు.

లక్ష తులసి పూజ

ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

యానాం, న్యూస్‌టుడే: స్థానిక విష్ణాలయం వీధిలోని బాలాలయంలో కొలువుదీరిన యానాం మీసాల వెంకన్నకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఉదయం నుంచి శ్రీభూ సమేత వేంకటేశ్వరునికి లక్ష తులసి పూజ, కుంకుమపూజ, పూర్ణాహుతి, రాత్రి ఏడు గంటలకు శాంతి కల్యాణం నిర్వహించారు.

ఐ.పోలవరం: మురమళ్లలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి వారి ఆలయంలో లక్ష పత్రి పూజను గురువారం నిర్వహించారు. మార్గశిర మాసం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ పురోహితులు బ్రహ్మశ్రీ నాగాభట్ల రామకృష్ణమూర్తి, అర్చకులు యనమండ్ర సుబ్బారావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ పర్యవేక్షించారు.

అమలాపురం పట్టణం: అమలాపురం కాలేజీరోడ్డులోని శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో గురువారం లక్ష చామంతి పూజ నిర్వహించారు. స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సేంద్రియ ఉత్పత్తులతో ఎంతోమేలు

మాట్లాడుతున్న డీపీఎం సత్యనారాయణ

అల్లవరం: సేంద్రియ విధానంలో సాగు చేయడం ద్వారా పండించిన ఆహార ఉత్పత్తులతో ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ప్రకృతి వ్యవసాయ అధికారి సత్యనారాయణ తెలిపారు. గురువారం అల్లవరం మహిళా సమాఖ్య కార్యాలయంలో వీవోఏలకు, వ్యవసాయ సిబ్బందికి నేషనల్ మిషన్ ఆఫ్ నేచురల్ ఫార్మింగ్ సిబ్బంది అవగాహన కల్పించారు. సర్పంచి బొమ్మి బాలవేణి, వీరబాబు, పాటి సింహాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంధన పొదుపు పాటించాలి

కరపత్రికలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు, సాయిరామ్

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అనవసర విద్యుత్తు వాడకాన్ని ఆపి ఇంధన పొదుపు పాటించాలని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సూచించారు. అమలాపురం తెదేపా కార్యాలయంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు కరపత్రికలను గురువారం ఆవిష్కరించారు. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాయిరామ్ మాట్లాడుతూ నేటి విద్యుత్తు పొదుపు భవిష్యత్తు తరాలకు అందించే బహుమతి అన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

యానాం, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 'జాతీయ బాల్య వివాహ ముక్త్ భారత్ చైతన్య సభ గురువారం నిర్వహించారు. యానాం స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారి సూరంపూడి రాజేంద్ర ఆధ్వర్యంలో ఛైల్డ్ హెల్ప్ లైన్ గురువారం విద్యార్థులకు చైతన్య సమావేశాన్ని నిర్వహించారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ప్రిన్సిపల్ బాలరాజుస్వామి, ఛైల్డ్ హెల్ప్‌లైన్ సమన్వయకర్త సంసాని రవికుమార్ పాల్గొన్నారు.

ఉమాసూర్యేశ్వరస్వామి ఆలయంలో రుద్రహోమం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరంలోని ఉమాసూర్యేశ్వర స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్గశిర- ధనుర్మాసం మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, రుద్ర హోమం నిర్వహించారు. అనంతరం పండిత సత్కారం, భారీ అన్నసమారాధన నిర్వహించారు.

పిల్లలకు ఉచితంగా గుండె వైద్యపరీక్షలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో 18 ఏళ్లలోపు 35 మంది పిల్లలకు ఉచితంగా గుండె వ్యాధి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ సుమలత తెలిపారు. అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రి డీఈఐసీ సెంటర్‌లో ఇండో బ్రిటిష్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు పిల్లలకు గుండె వైద్యపరీక్షలు చేశారు. 29 మంది పిల్లలు గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు గుర్తించామన్నారు. ముగ్గురు పిల్లలకు శస్త్రచికిత్స చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పద్మశ్రీరాణి, మీనాక్షి, నీలిమ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సుమలత

చివరి దశలో వదిలేశారు..!

చల్లపల్లి-2లోని పర్రపేటలో సచివాలయ భవన నిర్మాణ పనులు చివరి దశకు చేరుకుని ఆగిపోయాయి. మూడేళ్లుగా భవనం పనులు నిలిచిపోవడంతో కిటికీల ఊచలు తుప్పు పడుతున్నాయి. ప్రస్తుతం సిబ్బంది అరకొర వసతులు ఉన్న చిన్న భవనంలో కార్యాకలాపాలు సాగిస్తున్నారు. అధికారులు స్పందించి పనులు పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని పలువురు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

రహదారి అధ్వానం

అమలాపురం మండలం చిందాడగరువు నుంచి కామనగరువు మీదుగా విత్తనాలవారి కాలువ గట్టుకు వెళ్లే మార్గం అధ్వానంగా మారింది. బైపాస్ రహదారికి ముందు సిమెంటు రహదారి ఛిద్రమైంది. రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

పంటకాలువలో వ్యర్థాలు

గేదెల్లంక నుంచి కొమానపల్లి వెళ్లే పంటకాలువ ఇది. కాలువ మధ్యలో తూరల వద్ద చెత్త పేరుకుపోవడంతో నీరు ముందుకు సాగడం లేదు. దిగువ పంట పొలాలకు పూర్తిస్థాయిలో నీరు చేరడం లేదు. కాలువల్లో ఇటువంటి వ్యర్థాలను తొలగించాలని రైతులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే అశోక్

యానాం, న్యూస్‌టుడే: యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్‌బీచ్‌లో గురువారం సాయంత్రం క్రిస్మస్ సందడి నిర్వహించారు. సీపీపీఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ హెచ్‌వీ మూర్తిరాజు క్రిస్మస్ సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో విందు ఏర్పాటు చేశారు.

కార్యక్రమంలో దైవసేవకులు

కాట్రేనికోన: కాట్రేనికోన మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఐక్యక్రిస్మస్ వేడుకను ఆ శాఖ మండల అధ్యక్షుడు అంబటి శామ్యేల్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయవాడ, భీమవరం నుంచి వచ్చిన దైవసేవకులు మోకా దేవదాసు, డేవిడ్ పార్ల మాట్లాడుతూ ఇతరులపట్ల ప్రేమ, కరుణ, దయ చూపినప్పుడే సమాజంలో మానవ సంబంధాలు మెరుగు పడతాయన్నారు. ఎం.సతీష్‌రాజు, సుందర్‌రాజు, కృపానందం, బెంజిమన్, ఎస్.సామ్యుల్‌రాజు, బి.థామ్సన్‌డేవిడ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్తు పొదుపుపై పోటీలు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: విద్యుత్తు పొదుపు వారోత్సవాల్లో భాగంగా మండల విద్యుత్తుశాఖ ఏఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చెయ్యేరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

నిందితుడికి బెయిల్ రద్దు చేయాలి

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మండలంలో బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన కేసులో నిందితుడు రాయపురెడ్డి సత్య వెంకట కృష్ణ (బాబి)కు మంజూరు చేసిన బెయిల్ తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఐ.పోలవరం తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆందోళన చేశారు. నిందితుడికి వారం రోజుల్లో బెయిల్ రద్దు చేసేలా తదుపరి చర్యలు తీసుకోకుంటే అతని ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం, పోలీసు అధికారులు స్పందించి బెయిల్ ఉత్తర్వులపై హైకోర్టులో అప్పీల్ చేయాలన్నారు. నిందితుడు బయట ఉంటే బాధిత కుటుంబానికి హాని తలపెడతాడని, సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశం ఉందని అన్నారు. వివిధ సంఘాల నాయకులు కారెం వెంకటేశ్వరరావు, జిల్లెల మనోహర్, అమలదాసు బాబూరావు, ఏడిద రాజేష్, రవి, దీపాటి శివప్రసాద్, శెట్టిబత్తుల తులసీరావు, రేవు తిరుపతిరావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రాజెక్టులు పరిశీలిస్తున్న ఎంఈవోలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: దైనందిన జీవితంలో సైన్సు ఉపయోగం ఏమిటో విద్యార్థులు ప్రయోగాల ద్వారా చూపించారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం జడ్పీ బాలుర పాఠశాలలో మండల విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మమ్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆనందరావు గురువారం ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ నమూనాలను పరిశీలించారు. ఎంఈవో దుర్గాదేవి, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ నోడల్ హెచ్‌ఎం గణ సత్యనారాయణ, జడ్పీటీసీ పందిరి హరి, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, భీమారావు తదితరులు పాల్గొన్నారు.

కాట్రేనికోన: మండల స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం కాట్రేనికోన జడ్పీఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. 11 పాఠశాలలకు చెందిన విద్యార్థులు తాము తయారుచేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. పి.లక్ష్మీవాడ పాఠశాల నుంచి 3, చెయ్యేరు, కాట్రేనికోన, దొంతికుర్రు, వేట్లపాలెం పాఠశాలల నుంచి ఒక్కొక్కటి చొప్పున ఏడు ప్రాజెక్టులు జిల్లా స్థాయికి ఎంపికయ్యాయన్నారు. సోమవారం అమలాపురంలో నిర్వహించే పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. ఎంఈవోలు కృష్ణమోహన్, ఎం.వెంకటరమణ, ఆర్.అంబ, పేరిశెట్టి, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం జడ్పీ బాలుర పాఠశాలలో మండల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

నేడు చేపల మార్కెట్లకు సెలవు

ముమ్మిడివరం: కోనసీమ సెంట్రల్ డెల్టా ఫిష్ మార్కెట్ గౌరవాధ్యక్షుడు అన్నవరం మృతికి సంతాపంగా కోనసీమలోని చేపల మార్కెట్లకు శుక్రవారం సెలవు ప్రకటిస్తున్నట్లు ముమ్మిడివరం ఫిష్ మార్కెట్ సంఘ అధ్యక్షులు ధర్మాడి ఏడుకొండలు తెలిపారు. అన్నవరం మృతి మత్స్య రంగానికి తీరని లోటని పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

నేడు, రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కాట్రేనికోన, న్యూస్‌టుడే: పల్లంకుర్రులో నిర్మిస్తున్న విద్యుత్తు ఉపకేంద్రంలో పనుల నిమిత్తం కాట్రేనికోన ఉపవిద్యుత్తు కేంద్రం పరిధిలో శుక్ర, శని వారాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ఈఈ రాంబాబు తెలిపారు. కాట్రేనికోనలోని అన్ని గ్రామాలకు సరఫరా ఉండదని తెలిపారు.

అమలాపురం గ్రామీణం: పట్టణంలోని 132 కేవీ విద్యుత్తు ఉపకేంద్రంలో ఆధునికీకరణ పనుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ కె.రాంబాబు తెలిపారు. అమలాపురం పట్టణం, అల్లవరం మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు పేరూరు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలకు సరఫరా ఉండదని వెల్లడించారు.

నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

'వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు'

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయం సరికాదని సీపీఐ నాయకులు అన్నారు. కామనగరువులోని ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణాల వద్ద గురువారం నిరసన తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కె.సత్తిబాబు మాట్లాడుతూ తక్షణమే ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రవికుమార్, సమితి సభ్యులు చిట్టూరి ప్రసాద్, చిట్టూరి సత్యనారాయణ, గుత్తి నాగేశ్వరరావు, ఆనంద్, ప్రేమానందం, తాడి సత్యనారాయణ, భీమరాజు, నాగబాబు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం

అమలాపురం ఆర్డీవో కార్యాలయంలో సిబ్బందితో ఆర్డీవో మాధవి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధి కోసం ఇతర దేశాలకు వలస వెళ్లే వారి హక్కులను రక్షించడం కోసం అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో, నోడల్ అధికారిణి మాధవి తెలిపారు. అమలాపురం ఆర్డీవో కార్యాలయంలో అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాధవి మాట్లాడుతూ కలెక్టర్ మహేష్‌కుమార్ ప్రత్యేక చొరవతో విదేశాలలో ఉన్న వారిని తీసుకువస్తున్నట్లు తెలిపారు. వలసదారుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో గోళ్ల రమేష్, సఫియా దుర్గ, సత్తిబాబు, తేజ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

అల్లవరం, న్యూస్‌టుడే: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బండారు ఫౌండేషన్ ఛైర్ పర్సన్ బండారు శ్రీదేవి అన్నారు. గురువారం అల్లవరం మండలం గోడి గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు ప్రోత్సాహకం అందించారు. పాఠశాలకు ఇన్వర్టర్ బ్యాటరీలు సమకూరుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచి తోట శ్రీదేవి, నరసింహం, ప్రిన్సిపల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నగదు పురస్కారం అందుకున్న విద్యార్థులతో శ్రీదేవి

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

యానాం: పుదుచ్చేరి పాలనా సంస్కరణల విభాగం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి త్వరలో నిర్వహించనున్న ఎల్‌డీసీ, యూడీసీ తదితర పోటీ పరీక్షల నిమిత్తం కార్మిక, ఉపాధి కల్పనశాఖ త్వరలో శిక్షణ తరగతులు నిర్వహించనుందని కార్మికశాఖ డైరెక్టర్ ఆర్.స్మిత ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు కార్మికశాఖ వెబ్‌సైటులోని గూగుల్ ఫారం- 2 ద్వారా దరఖాస్తు చేయాలని, ఇతర వివరాలకు https:/// labour.py.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు. డిసెంబరు 28లోగా దరఖాస్తులు పంపించాలని తెలిపారు.

నివాళి అర్పించిన అధికారులు, అభిమానులు

మాజీ ఎమ్మెల్యేకు నివాళి

యానాం: మాజీ ఎమ్మెల్యే రక్ష హరికృష్ణ 16వ వర్ధంతిని యానాం సమాచారశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. స్థానిక రాజీవ్‌బీచ్ మార్గంలోని హరికృష్ణ విగ్రహానికి పరిపాలనాధికారి అంకిత్‌కుమార్, ఎస్పీ వరదరాజన్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

యానాం: మాజీ ఎమ్మెల్యే రక్ష హరికృష్ణ వర్ధంతిని యానాం అగ్నికుల క్షత్రియ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కృష్ణ, ఎన్నార్ కాంగ్రెస్ అధ్యక్షుడు శామ్యూల్, ఆంజనేయులు నివాళి అర్పించారు.

అగ్నిమాపకశాఖకు కొత్త వాహనం

యానాం, న్యూస్‌టుడే: యానాం అగ్నిమాపకశాఖకు పుదుచ్చేరి హెడ్ క్వార్టర్స్ నుంచి పంపించిన నూతన అగ్నిమాపక వాహనాన్ని యానాం పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఆధునిక వసతులు ఉన్న ఈ వాహనం గ్యాస్ లీకేజీ వంటి ప్రమాదాల సమయంలోనూ సమర్థంగా పని చేయగలదు. వాహన పరిశీలనలో ఫైర్ ఆఫీసర్ గాలి జానకిరామయ్య సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాన్ని పరిశీలిస్తున్న అంకిత్‌కుమార్

శిరస్త్రాణం ధరించాల్సిందే..

కాట్రేనికోన, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని ముమ్మిడివరం సీఐ మోహన్‌కుమార్ పేర్కొన్నారు. కాట్రేనికోన గేటు సెంటరులో గురువారం ఎస్సై అవినాష్‌తో కలిసి వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి ప్రమాద సమయాల్లో ఎందరో ప్రాణాలు కాపాడుకున్నారన్నారు.

అవగాహన కల్పిస్తున్న సీఐ మోహన్‌కుమార్

ఆలయాల అభివృద్ధికి రూ.4.80 కోట్లు

కొత్తపేట: ఆలయాల అభివృద్ధికి రూ.4.80 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. మందపల్లిలో పార్వతీ సమేత మందేశ్వరస్వామి ఆలయంలో తైలాభిషేక మండపం నిర్మాణానికి రూ.3 కోట్లు, పలివెలలో ఉమాకొప్పేశ్వరస్వామి ఆలయ రాజగోపురం పునర్నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరయ్యాయన్నారు.

(c) eenadu

మండపేట

•మండపేట •రామచంద్రపురం

మాసశివరాత్రి పూజలు

రాయవరం, న్యూస్‌టుడే: వెంటూరు పార్వతీ సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో మాసశివరాత్రి పూజలు గురువారం నిర్వహించారు. మాసశివరాత్రి కమిటీ పర్యవేక్షణలో దర్భా వెంకటేశ్వర బ్రహ్మానందం దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. వేకువ జామునే మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు జరిగాయి. రాఘవరాజు, దువ్వూరి రామారావు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

◄ వెంటూరు శివాలయంలో బిల్వార్చన చేస్తున్న వేదపండితులు

55 మినీ గోకులాలకు రూ.కోటి మంజూరు

పామర్రు, న్యూస్‌టుడే: పాడి, పశు సంరక్షణకు కూటమి ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇస్తోందని వాసంశెట్టి సత్యం అన్నారు. కె.గంగవరంలో గురువారం పశుసంవర్ధకశాఖ ఏడీ ఒ.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పశువుల పెంపకానికి వీలుగా 55 మినీ గోకులాలు మంజూరు చేశారు. వీటి కోసం రూ.కోటి నిధులు విడుదల చేశారని సత్యం అన్నారు. మంత్రి సుభాష్ చొరవతో ఈ మండలానికి అధికసంఖ్యలో గోకులాలు మంజూరయ్యాయని ఏడీ రామకృష్ణ వెల్లడించారు. ఎంపీడీవో ఎన్.శ్రీనివాసరావు, ఎంపీపీ పంపన నాగమణి, మండల తెదేపా అధ్యక్షుడు ఎం.రవికుమార్, సలాది రమేష్, నేమాని సత్యనారాయణ, చిర్రా రాజకుమార్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మండపేట గ్రామీణం : మండపేట మండలంలోని ఏడిద విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని రామచంద్రాపురం ఈఈ కె.రత్నాలరావు తెలిపారు. ఏడిద గ్రామంతో పాటు ఏడిదసావరం, ఏడిదకొత్తూరు గ్రామాల్లో అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

విద్యార్థులకు ఉపకార వేతనం

మండపేట గ్రామీణం: మండపేట మండలం ఏడిద మండల ప్రజాపరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాత కొలుపోటి వెంకటేశ్వరరావు రూ.50 వేలు సొంత నిధులతో గురువారం ఉపకార వేతనం అందించారు. దాత సూచనల మేరకు నగదు డిపాజిట్ చేసి ప్రతి సంవత్సరం వచ్చే వడ్డీతో మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతి అందించనున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ముత్యాల వెంకటేశ్వరప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయుడు గెడా శ్రీనివాస్, గ్రామ తెదేపాశాఖ అధ్యక్షుడు పర్వతిని వీర్రాజు, సొసైటీ ఛైర్మన్ ఎర్రబ్బు పాల్గొన్నారు.

బస్ షెల్టర్ నిర్మాణ పనుల పరిశీలన

మండపేట : స్థానిక వేగుళ్ల వీర్రాజు మున్సిపల్ కూరగాయల మార్కెట్ వద్ద దాతల సహకారంతో బస్‌షెల్టర్ నిర్మాణం చేపట్టారు. నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు, డీఈఈ కె.శ్రీనివాస్ పరిశీలించి తగిన సూచనలు చేశారు.

భీమేశ్వరుడికి వాయిద్య పరికరాల బహూకరణ

ద్రాక్షారామ : ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఉపయోగించడానికి వివాయవాద్య వేతనం దాత రూ.50వేల విలువ చేసే వాయిద్య పరికరాలైన రెండు నాదస్వరాలు, రెండు డోళ్లు గురువారం బహూకరించారు. దాతలు కత్తి సాయికృష్ణ, రావుల రాజశేఖర్, తాతా సాంబశివరావు, వీరంకి రాజేశ్వరి, పలివెల వెంకటేశ్వరరావు, వాసా కుమారుడు సురేష్‌బాబు, మేడిశెట్టి భాను కిషోర్, మీసా రామిరెడ్డి, శనగశెట్టి జగదీష్‌లు వీటిని ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ద్రాక్షారామ భీమేశ్వరాలయానికి సమకూర్చిన కొత్త వాయిద్య పరికరాలు

దాతల ఔదార్యం.. పట్టణం అభివృద్ధి పథం

మండపేట, న్యూస్‌టుడే: మండపేట పట్టణానికి చెందిన పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ సొంత నిధులు వెచ్చించి ప్రజలకు అవసరమయ్యే పలు నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటి వరకు సుమారు రూ.50లక్షల వరకు వెచ్చించి పట్టణ అభివృద్ధికి సహకారం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆలమూరు వైపు మండపేట పట్టణ ప్రవేశ ద్వారం వద్ద ఐఎస్‌డీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందమైన మొక్కలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు.

అన్నార్తులకు..

స్థానిక ఏడిద రోడ్డులో గల అన్న క్యాంటీన్ లోపల ఎక్కువ స్థలం లేకపోవడంతో ఆరుబయటకు వచ్చి భోజనాలు చేసేవారు. వర్షాకాలం, వేసవి కాలాల్లో మధ్యాహ్నం భోజన సమయంలో తినడానికి వచ్చిన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారు. దీంతో ఈవిషయాన్ని గమనించిన ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు తన సోదరుని జ్ఞాపకార్థం క్యాంటీన్‌ను ఆనుకుని షెడ్డు నిర్మాణం చేపట్టారు. ఇందుకోసం రూ.7లక్షలకు పైగా వెచ్చించారు.

బస్‌షెల్టర్ల నిర్మాణం..

పట్టణంలో కలువ పువ్వు సెంటరు ప్రధాన కూడలిగా అభివృద్ధి చెందింది. ఇక్కడ బస్సులు ఎక్కే వారికి ఎటువంటి సౌకర్యాలు లేక రోడ్డుపక్కన నిలబడి ఎండకు ఎండి, వానకు తడుస్తున్నారు. దీనిపై పట్టణానికి చెందిన పారిశ్రామిక వేత్త యినపకోళ్ల సత్యనారాయణ స్పందించి ఐఎస్‌డీ ఫౌండేషన్ ద్వారా కమ్మసంఘం వద్ద బస్‌షెల్టర్, సమీపంలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. దీనికోసం రూ.15లక్షలకు పైగా వెచ్చిస్తున్నారు. ● అదే బస్టాండ్‌కు ఎదురుగా పట్టణానికి చెందిన నగల వ్యాపారి కొమ్మురాంబాబు రూ.11లక్షల వ్యయంతో మరో బస్‌షెల్టర్ నిర్మాణం చేపడుతున్నారు. ● చంద్రు శ్రీవరప్రకాష్ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు వేగుళ్ల వీర్రాజు కూరగాయల మార్కెట్ వద్ద రూ.8లక్షల వ్యయంతో బస్‌షెల్టరు పనులు ప్రారంభించారు. ఐటీఐ కళాశాల సమీపంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.5లక్షలతో మరొక బస్‌షెల్టర్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు.

మండపేటలో అన్న క్యాంటీన్‌తో కలిపి నిర్మించిన షెడ్డు

అందరూ భాగస్వాములు కావాలి

పట్టణ సుందరీకరణలో, మౌలిక సదుపాయాల కల్పనలో భాగస్వాములయ్యేందుకు దాతలు ముందుకు రావాలి. బైపాస్ రోడ్డులో వంతెన వద్ద కాటన్ విగ్రహం సమీపంలో వల్లూరి పాపారావు కొంత స్థలాన్ని మున్సిపాలిటీకి బహుమతిగా ఇస్తున్నారు. – టీవీ రంగారావు, మున్సిపల్ కమిషనర్, మండపేట

ఊరికి ఉపకారి..

ద్రాక్షారామ : రామచంద్రపురం మండలం అన్నాయిపేట గ్రామ సర్పంచి పెమ్మిరెడ్డి నాగేశ్వరరావు(దొరబాబు) తనకు ఐదేళ్ల నుంచి ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనంలో ఒక్కరూపాయి కూడా తన సొంతానికి వాడుకోకుండా పనిచేస్తున్నారు. ఆ మొత్తానికి తన సొంత సొమ్ము జతచేసి గ్రామంలో నిర్మాణంలో ఉన్న రెండు సామాజిక భవనాలకు రూ.రెండు లక్షలు విరాళంగా అందించారు. ఈయనను స్ఫూర్తిగా తీసుకొని గ్రామస్థులు రూ.8 లక్షలు వరకు తమవంతుగా విరాళాలు ఇస్తున్నట్టు ప్రకటించారు. తన తల్లిదండ్రులు శేషగిరిరావు దంపతులు, సోదరుడు వెంకటేశ్వరరావుల జ్ఞాపకార్థం అధ్వానంగా ఉన్న శ్మశానవాటికను సుందరీకరించి ప్రహరీ, రూ.1.60 లక్షలతో రెండు షెడ్లు నిర్మించారు. ఈయన ప్రోత్సాహంతో రోటరీక్లబ్ సహకారంతో పాఠశాల ఎదురుగా రూ.10 లక్షలు విలువ చేసే ఆర్వోప్లాంటును ఏర్పాటు చేశారు.

అన్నాయిపేట శ్మశాన వాటికలో నిర్మించిన షెడ్లు (అంతర చిత్రంలో) సర్పంచి పెమ్మిరెడ్డి దొరబాబు

కె.గంగవరం ఎస్సైగా సోమేంద్ర

పామర్రు : కె.గంగవరం మండలం ఎస్సైగా **సోమేంద్ర** నియమితులయ్యారు. ఇప్పటి వరకూ పనిచేసిన షేక్ జానీ బాషా అమలాపురం ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. సోమేంద్రకు ఇదే మొదటి పోస్టింగ్ కావడంతో ట్రైనీ ఎస్సైగా బాధ్యతల స్వీకరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

నేడు ప్రజాసమస్యల పరిష్కార వేదిక

మండపేట, న్యూస్‌టుడే: మండపేట పట్టణ తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకు అందజేయాలని కోరుతున్నారు.

నట్టల నివారణ మందుల పంపిణీ

రాయవరం, న్యూస్‌టుడే: కాలానుగుణంగా పశువులకు సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మాచవరం పశువైద్యాధికారి ఎం.బిందు పశుపోషకులకు సూచించారు. గురువారం లొల్లలో నిర్వహించిన శిబిరంలో చెల్లూరు పశువైద్యాధికారి పి.విజయ్, మాచవరం వైద్యాధికారి ఎం.బిందు ఆధ్వర్యంలో 44 పశువులను పరీక్షించి, పశుపోషకులకు మినరల్ మిక్చర్లు, లివర్ టానిక్, లేగ దూడలకు నట్టల నివారణ మందులను సర్పంచి చాట్ల జానకి రాంబాబు చేతుల మీదుగా అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు వైట్ల సతీష్, సిబ్బంది శ్రీలక్ష్మి, హరిక, నాగదుర్గ, కిరణ్ పాల్గొన్నారు.

వ్యాపార సంస్థల్లో సీసీ కెమెరాలు అమర్చాలి

కాజులూరు, న్యూస్‌టుడే: వ్యాపార సంస్థల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్‌కుమార్ కోరారు. గురువారం గొల్లపాలెంలో లక్ష్మి గణపతి వర్తక సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటుచేశారు. చిల్లర దొపిడీలు జరిగేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్న దుకాణాల్లో ఈకెమెరాలు ఏర్పాటుచేస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. వర్తక సంఘం అధ్యక్షుడు అయిరెడ్డి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తాడిచర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేగ నియంత్రికలు ఏర్పాటుచేయాలి

మండపేట : పట్టణ పరిధిలోని పురపాలక సంఘ పాఠశాలల ఉపాధ్యాయులు గురువారం మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావును కలిశారు. పాఠశాలల వద్ద వాహనాల రద్దీ దృష్ట్యా విద్యార్థులు ప్రమాదాలకు గురవుతున్నారని కమిషనర్‌కు తెలిపారు. పాఠశాలల సమీపంలోని రహదారులపై వేగ నియంత్రికలు ఏర్పాటుచేయాలని కోరారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న కమిషనర్ రంగారావు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు మండపేట: 80085 74183 రామచంద్రపురం: 80085 74191

సమస్య: మండపేట మండలం ఏడిద గ్రామం రథం వీధిలో రహదారి పక్కన వ్యర్థాలు పోస్తున్నారు. దీంతో దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువగా ఉంది. - డి.వీరబాబు, ఏడిద

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాస్‌కు తెలియజేయగా స్పందించారు. సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగింపజేశారు. – న్యూస్‌టుడే, ద్వారపూడి

ముగిసిన వైజ్ఞానిక ప్రదర్శనలు

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం అంగర జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఎంఈవోలు కె.తాతారావు, విజయ్‌కుమార్‌లు కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థుల ప్రయోగాలను పరిశీలించారు. అంగర, నల్లూరు, కాలేరు, టేకి ఉన్నత పాఠశాలల విద్యార్థులు బహుమతులను గెలుచుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పామర్రు: కె.గంగవరం మండలంలోని 12 ఉన్నత పాఠశాలల నుంచి 112 మంది విద్యార్థులు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఆరు విభాగాల్లో ముగ్గురేసి చొప్పున విజేతలను ఎంపీపీ పంపన నాగమణి ఎంపిక చేశారు. పోటీల్లో సత్యవాడ, ఖమ్మపాలెం, కె.గంగవరం, సుందరపల్లి, పామర్రు, అద్దంపల్లి, కోట పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జిల్లా సైన్సు అధికారి జి.వి.సుబ్రహ్మణ్యం, ఎంఈవో ఎన్.శ్రీనివాసరావు, ఎంపీడీవో అబ్బాంగి నాగరాజు, హెచ్ఎం ఆంజనేయులు పాల్గొన్నారు.

మండపేట గ్రామీణం: మండపేట మండలం తాపేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మండపేట మండల విద్యాశాఖ అధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ జరిగింది. మండలంలోని 12 ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రాజెక్టులను ప్రదర్శించారు. మండల విద్యాశాఖాధికారి చింతా సోమిరెడ్డి పాల్గొని విజేతలను ఎంపికచేశారు. హెచ్ఎం వెంకటరమణ పాల్గొన్నారు.

ద్రాక్షారామ: ద్రాక్షారామ రామచంద్రపురం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన గురువారం హసనబాద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డివిజన్ ఉప విద్యాశాఖాధికారి పి.రామలక్ష్మణమూర్తి హాజరై ఉత్తమ ప్రదర్శనలుగా ఎంపికైన వారికి బహుమతులు అందజేశారు. ఎంఈవో 1 టి.వీరభద్రరావు, 2, వి.నాగేశ్వర్, ప్రధానోపాధ్యాయిని పి.సుందరి పాల్గొన్నారు.

అంగరలో ప్రయోగాలను పరిశీలిస్తున్న ఎంఈవోలు

కె.గంగవరంలో ప్రశంసాపత్రాలతో విజేతలు

ఆర్డీవో కార్యాలయం కొనసాగించాలని కౌన్సిల్ తీర్మానం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గం తూర్పుగోదావరి జిల్లాలో కలుపుతున్న నేపథ్యంలో రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ కొనసాగించాలంటూ మెజార్టీ వైకాపా కౌన్సిలర్లు ఆమోదంతో కౌన్సిల్‌లో తీర్మానం చేశారు. రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం గురువారం ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ వాడ్రేవు సాయిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో మండలాలు, జిల్లాల పునర్విభజనలో భాగంగా ఏమైనా అభ్యంతరాలుంటే నెల రోజుల్లోగా వారి హోదాతో తెలపాలని కోనసీమ జిల్లా కలెక్టర్ గెజిట్ నోటిఫికేషన్‌లో తెలిపారన్నారు. ఈ నేపథ్యంలో పట్టణ, నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకు వైకాపాకి చెందిన 15 మంది కౌన్సిలర్లు ముగ్గురు కో ఆప్షన్ సభ్యులు సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో టేబుల్ ఎజెండాగా తీసుకుని రావాలని కోరారు. సంబంధిత ప్రతిని ఛైర్‌పర్సన్ శ్రీదేవి, కమిషనర్ కె.వి.ఆర్.ఆర్.రాజుకు అందజేశారు. మెజార్టీ సభ్యుల అభిప్రాయం మేరకు ఈ అంశాన్ని టేబుల్ ఎజెండాగా తీసుకుని రావడంతో ఆర్డీవో కార్యాలయాన్ని కొనసాగించాలని కౌన్సిల్ తీర్మానించింది. వైస్ ఛైర్మన్ కోలమూరి శివాజి, చింతపల్లి నాగేశ్వరరావు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కౌన్సిలర్ల తీర్మానం సంతకాల ప్రతిని ఛైర్‌పర్సన్‌కు అందజేస్తున్న వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు

రహదారి మధ్యలో గండం

మండపేట పట్టణంలోని కొండపల్లి వారి వీధి ప్రకాశం పాఠశాల సమీపంలో రహదారి మధ్య డ్రెయిన్‌పై ఏర్పాటు చేసిన శ్లాబు మధ్యలో ఖాళీ ఏర్పడి ప్రమాదకరంగా మారింది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ప్రమాదాలు జరుగుతున్నాయని మరమ్మతు చేయాలని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు తెలిపారు. – న్యూస్‌టుడే, మండపేట

ఆరోగ్యానికి సెగ...!

మాసూళ్ల అనంతరం దాదాపుగా అన్ని గ్రామాల్లోనూ వరి మోడులకు నిప్పు పెట్టడం పరిపాటిగా మారింది. దీంతో ఆపొగ రహదారులపై వ్యాపిస్తుండటంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. గురువారం వెంటూరు-కురకాళ్లపల్లి ప్రధాన రహదారిలో పలుచోట్ల ఎండుగడ్డికి నిప్పు పెట్టడంతో మసి, నలకలు కళ్లల్లో పడి ప్రయాణికులు అవస్థలు పడ్డారు. సచివాలయ వ్యవసాయ సహాయకులతో రైతులకు అవగాహన కల్పిస్తామని రాయవరం వ్యవసాయాధికారి కేవీఎన్ రమేష్‌కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, రాయవరం

పంట కాలువలో చెట్ల కొమ్మలు

కపిలేశ్వరపురం మండలం కాలేరు ప్రధాన పంట కాలువ పక్కన ఉన్న కూర్మాపురం నంబరు 2 ఛానల్ పంట కాలువ చెట్ల కొమ్మలతో నిండిపోయి, సాగునీరు ముందుకు సాగడం లేదు. ఇటీవల గ్రామంలో విద్యుత్తు లైన్ల మరమ్మతుల నిమిత్తం తొలగించిన చెట్ల కొమ్మలను పెద్ద ఎత్తున కాలువలో పడేయడంతో మార్గం పూర్తిగా మూసుకుపోయింది. దీంతో సుమారు 30 ఎకరాలల్లో వరి సాగు చేపడుతున్న రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. చెట్ల కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అంగర

40 మంది విశ్రాంత ఉద్యోగులకు సత్కారం

రామచంద్రపురం: రామచంద్రపురం విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం వద్ద 40 మంది విశ్రాంత ఉద్యోగులను సత్కరించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు పట్నాల రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వి.కామేశ్వరరావు ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి.ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి పి.శ్రీరామచంద్ర మూర్తి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎస్.ఆర్.కె.రాజగోపాలరాజు, ఏటీవో సుభాషిణి, ఎస్టీవో రజని తదితరులు పాల్గొన్నారు.

సత్కారం అందుకున్న విశ్రాంత ఉద్యోగులు

ఆలయాల అభివృద్ధికి నిధులు

కొత్తపేట: నియోజకవర్గంలోని పలు ఆలయాల అభివృద్ధికి రూ.4.80 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే బండారు తెలిపారు. మందపల్లిలో పార్వతీ సమేత మందేశ్వర స్వామి ఆలయంలో తైలాభిషేక మండపం నిర్మాణానికి రూ.3 కోట్లు, పలివెలలో ఉమాకొప్పేశ్వరస్వామి ఆలయ రాజగోపురం పునర్నిర్మాణానికి రూ.50 లక్షలు, రావులపాలెం మండలం పొడగట్లపల్లిలో ఉప్పలపాటి జానకి రామయ్య అన్నదాన చౌల్ట్రీ అన్నదాన మండపం పునర్నిర్మాణానికి రూ. కోటి, ఆత్రేయపురం మండలం ర్యాలిలో వాగ్దేవి మహాలక్ష్మమ్మ ఆలయ పునర్నిర్మాణానికి రూ.30 లక్షలు చొప్పున నిధులు మంజూరయ్యాయన్నారు.

23న హిందూ సమ్మేళనం

మండపేట, న్యూస్‌టుడే: ఈనెల 23న ఉదయం 9 గంటలకు మండపేట బస్టాండ్ సమీపంలో గల సూర్యకన్వెషన్ హాలులో హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు కార్యక్రమం అధ్యక్షుడు చంద్రు అగస్త్యరాజు తెలిపారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటుచేశామన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పూర్వానంద సరస్వతి, వాడ్రేవు మాణిక్యాలరావు ఆర్ఎస్ఎస్ గోదావరి విభాగ్ సభ్యులు పాల్గొంటారన్నారు. కోన సత్యనారాయణ, ప్రసాద్, సాయిరాం పాల్గొన్నారు.

రైతులకు యూరియా కొరత రాకుండా కృషి

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రైతులకు పంట సాగులో యూరియా కొరత రాకుండా మంత్రి సుభాష్ ముందస్తు ఆలోచన చేస్తున్నారని వాసంశెట్టి సత్యం తెలిపారు. రామచంద్రపురం పట్టణ కాకినాడ రోడ్డు ప్రసన్న విఘ్నేశ్వర ఫంక్షన్ హాలులో రామచంద్రపురం సబ్-డివిజన్ పరిధిలోని ఎరువుల వ్యాపారులు, సహకార సంఘాల సమన్వయ సమావేశంలో సత్యం పాల్గొని మాట్లాడారు. వ్యవసాయశాఖ అధికారులు ద్వారా పంటకు అవసరమైన యూరియా రైతులకు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రామచంద్రపురం ఏవో మణిదీప్, కంపెనీ ప్రతినిధులు అమృత్, కె.గంగవరం ఏవో సద్గురు మూర్తి, రామచంద్రపురం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకా సురేష్, ప్రసన్న విఘ్నేశ్వర అధినేత సత్తి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KUSUMA SURYA KUMARI** Wife of **KUSUMA EDUKONDALU** Resident of D.No. 5-159, Kulla Village Pamarru Mandal , Dr. B.R. Ambedkar Konaseema District of Andhra Pradesh. I have changed my Name from **THOTA KUMARI** (Before Marriage) to **KUSUMA SURYA KUMARI** (After Marriage) Hence I am being called **KUSUMA SURYA KUMARI** As per Affidavit dated 18.12.2025 for all Purposes D.A.S.B.V. RAMANA KUMAR Advocate - Notary, Mummidivaram.

కోర్టు క్యాలెండర్ ఆవిష్కరణ

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురంలో గురువారం 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.ఆనంది, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జిలు ఎన్.శారద, వి.నాగేశ్వరరావు నాయక్‌ల సమక్షంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు లకాని కమల కుమారి, చింతపల్లి శ్రీనివాస్, కోట కృష్ణ, ఆదిమూలం అబ్బులు నాయుడు, గాలింకి చిట్టిబాబు, డీపీ శాస్త్రి, మురళి, దొమ్మలపాటి సత్యనారాయణ, బినయ్ బాబు, సత్యవాణి పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలో విద్యార్థినుల ప్రతిభ

మండపేట : ముంబైకి చెందిన రంగోత్సవ్ చిత్రకళా సంస్థ ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో మండపేట జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపారు. వివిధ కేటగిరీల్లో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలకు వాళ్లు వేసిన చిత్రాలు పంపించారు. ఈ పోటీలో 36 మంది విద్యార్థినులు విజేతలుగా నిలిచారు. 17మందికి బంగారు, 10 మందికి వెండి, 8 మందికి కాంస్యం పతకాలు సాధించారు. హెచ్ఎం ముంగర వెంకటరాజు అభినందించారు.

బహుమతులతో విద్యార్థులు

సృజన వికాసం.. భవిత ప్రకాశం

రాయవరం, న్యూస్‌టుడే: చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, వైజ్ఞానిక ఆసక్తిని వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలను అన్ని మండలాల్లోని బుధ, గురువారాల్లో 8, 9తరగతి విద్యార్థులకు నిర్వహించారు. అందులో కొన్ని న్యాయనిర్ణేతలను ఆకట్టుకుని ప్రశంసలు పొందాయి. వాటిలో కొందరు విద్యార్థులు తయారు చేసినవి పరిశీలిద్దాం.

సౌరఫలకాలతో శక్తి

సౌర ఫలకాలతో సూర్యకాంతిని ఒడిసిపట్టి నీటి మోటార్‌ను పనిచేయించడం ఒక వనరు. సూర్యకాంతి నుంచి వచ్చే సోలార్ విద్యుత్తుతో పర్యావరణానికి ఎటువంటి నష్టం వాటిల్లదని, గ్రిడ్ నుంచి లేదా బొగ్గు నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్తు వినియోగం కన్నా సోలార్ ఎనర్జీని వ్యవసాయ రంగంలో ప్రోత్సాహించాలనే ఉద్దేశంతో ఈ నమూనాను తయారు చేశా. -జి.ప్రవీణ్, 7వతరగతి, మాచవరం జడ్పీ ఉన్నత పాఠశాల

జలంతో విద్యుత్తు ఉత్పత్తి..

జల విద్యుత్తు అనేది ఒక పునరుత్పాదక శక్తి వనరు. నదుల్లో ప్రవహించే జలంతో విద్యుత్తు ఉత్పత్తి కీలకమైంది. నీటి సహజ ప్రవాహాన్ని ఆనకట్ట లేదా మళ్లింపు నిర్మాణాన్ని ఉపయోగించుకుని జల విద్యుత్తు పొందవచ్చు. ప్రవహించే నీరు కిందకు కదులుతున్నప్పుడు దాని గతి శక్తి ద్వారా శక్తిని మరియు జనరేటర్లను ఉపయోగించే నమూనాను రూపొందించాం. - పి.రేవతి, 9వ తరగతి, జడ్పీ ఉన్నత పాఠశాల, వెంటూరు

వాయు కాలుష్య నివారణ

సాధారణంగా పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్లు వెలిగినప్పుడు వాహనచోదకులు గ్రీన్ సిగ్నల్ కోసం ఇంజిన్ ఆన్‌లో ఉంచే ఎదురు చూస్తుంటారు. ఈలోగా ఆ వాహనం నుంచి వెలువడే పొగతో వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుంది. దీనిని నియంత్రించేలా కాలుష్యాన్ని గుర్తించే సెన్సార్‌ను సిగ్నల్స్ వద్ద ఏర్పాటు చేస్తారు. ఇంజిన్ ఆపని వాహనం నుంచి వెలువడే పొగను గుర్తించి, ఆటోమేటిక్‌గా ఆ వాహనానికి చలానా పడుతుంది. దీంతో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఇందన ఆదా, వాయు కాలుష్యం నివారించవచ్చు.
- ఎస్.వెంకట శివ శ్రీసాయి (9వతరగతి), జి.హర్ష వెంకట సాయి (8వతరగతి), సోమేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాల

మహారాజశ్రీ కొత్తపేట సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S.No.175/2024

Between:

సత్తివరప్రసాద్‌రెడ్డి, S/o సుబ్బారెడ్డి, వయస్సు 32 సం॥లు, D.No.8-994/2, ఆదిలక్ష్మినగర్, రావులపాలెం- 533238, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ...వాది

మరియు

వీధి జీవన్‌జ్యోతి, W/o పెద్ద (లేటు), వయస్సు 42 సం॥లు, D.No.1-20, SC పేట, కొత్తూరు విలేజ్, రామచంద్రపురం (టౌన్ & మండలం), డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ...మొదటి ప్రతివాది

నోటీసు

పై నంబరు దావాలో మొదటి ప్రతివాది అయిన వీధి జీవన్ జ్యోతి అను మీకు ఎన్నిసార్లు దావా సమను పంపించినసూ త్రిప్పివేయుచున్నారు. పై దావా ది.30-12-2025న వాయిదా అయిఉన్నది. కావున మీరు పై కోర్టు నందు పై తేదీన ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గానీ, ప్లీడర్ గారి ద్వారా గానీ హాజరు అయి మీ వాదన తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానము తెలియజేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పి.వెంకటరెడ్డి
టి.వీరరాఘవరెడ్డి
అడ్వకేట్స్, కొత్తపేట

కొత్తపేట,
ది. 19-12-2025. సెల్: 90591 58889

ఈనాడు
తూర్పుగోదావరి

నేడు ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

తెలుగువారి ప్రియ పత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అనగానే మూడు దశాబ్దాలుగా తెలుగుప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు @ 50, ఈటీవీ@ 30 వసంతాల వేడుకలకు రాజమహేంద్రవరం నగరం వేదిక కాబోతోంది. నేడు (శుక్రవారం) హుకుంపేటలోని డీమార్ట్ పక్కన గ్రౌండ్‌లో సాయంత్రం 6 గంటల నుంచి ఈ వేడుకలు జరగనున్నాయి. సినీ గీతాలు, కడుపుబ్బ నవ్వించే హాస్యం, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. వేడుకలకు ప్రముఖ సినీ నేపథ్య గాయనీ గాయకులు విజయ్ జేసుదాస్, ఎస్.పి.చరణ్, రమ్య బెహరా, సాహితీ చాగంటి,ధనుంజయ్, వందేమాతరం శ్రీనివాస్ సహా పలువురు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ప్రముఖ డ్యాన్సర్లు దివి (బిగ్‌బాస్ ఫేం), వసుంధర సీరియల్ యాక్టర్ ఆదర్శ్, ఢీ కంటెస్టెంట్ సుస్మిత అనాల డ్యాన్స్‌లతో అలరిస్తారు. సినీ నటుడు, బుల్లితెర ప్రయోక్త ప్రదీప్ ఈవెంట్ యాంకర్‌గా వ్యవహరిస్తారు.
- న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

● అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తయ్యాయి. కళాప్రియులైన గోదావరి ప్రజలు హాయిగా కూర్చుని వీక్షించేలా సర్వం సిద్ధం చేశారు. శ్రవణానందంగా ఉండేలా అధునాతన ఆడియో సిస్టమ్‌లు అందుబాటులో ఉంచారు. ప్రేక్షకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక గ్యాలరీలు, డిజిటల్ తెరలు సిద్ధమయ్యాయి.

● ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ వేడుకలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి. పాస్‌తో పాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చిన రిస్ట్ బ్యాండ్‌లు ధరించిన వారికే ప్రవేశం ఉంటుంది.

ప్రణాళిక.. ప్రగతే కానుక

రంగాలవారీ ఆదాయం.. భవిష్య అంచనాల ప్రణాళిక (రూ.కోట్లలో)				
రంగం	2025-26	2026-27	2027-28	2028-29
వ్యవసాయం	24,895	27,843	31,170	34,903
సేవా	29,075	33,429	38,443	44,219
పారిశ్రామిక	14,445	17,019	20,060	23,644
జీడీడీపీ	68,415	78,291	89,673	1,02,766
తలసరి ఆదాయం (రూ.లక్షల్లో)	3.50	4.00	4.56	5.21

సదస్సులో కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహకిశోర్

ఈనాడు, రాజమహేంద్రవరం: జిల్లాను అన్ని రంగాల్లో ప్రగతిపథంలో నిలపడంతో పాటు ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడం, వారి ఆదాయాభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన అమరావతిలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో జిల్లా ప్రగతి నివేదికను కలెక్టర్ కీర్తి చేకూరి ప్రభుత్వానికి నివేదించారు. వచ్చే అయిదేళ్లలో ప్రాథమిక, పారిశ్రామిక, సేవా రంగాల్లో అనూహ్య మార్పులతో వృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

నైపుణ్య శిక్షణతో ఉపాధి కల్పన

జిల్లాలో యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూనే ఉద్యోగ మేళాలు నిర్వహించి పెద్దఎత్తున అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశారు. నైపుణ్య కేంద్రాల ద్వారా ప్రస్తుతం 720 మందికి తర్ఫీదు ఇస్తున్నారు. వచ్చే ఏడాది 828, ఆ తరువాత 954. . అలా 2028-29 నాటికి 1350 మందికి శిక్షణ అందిస్తారు. జాబ్ మేళాలతో ఏడాదికి సగటున 3500 మందికి అవకాశాలు కల్పించాలని భావిస్తున్నారు. ప్రాంగణ ఎంపికలతో కళాశాల స్థాయిలో ఏటా సగటున 1,100 మందికి ఉద్యోగాలందిస్తే ఆయా కుటుంబాల్లో వెలుగులు చూడొచ్చని నిర్ణయించారు.

రంగాలవారీ జీడీడీపీని ఓ దఫా పరిశీలిస్తే (శాతాల్లో)

లైవ్‌స్టాక్	తయారీ	నిర్మాణం	పర్యాటకం, సేవ	స్థిరాస్తి	కమ్యూనికేషన్
14	18	28	25	16	15

కొంగొత్త సొబగులు.. భవితకు వెలుగులు

ఆర్ట్స్ కళాశాలలో వివిధ సముదాయాలను ప్రారంభించనున్న మంత్రి లోకేశ్

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, దేవీచౌక్: ఏటా వేలాదిమందికి ఉన్నత విద్య అందిస్తూ వారి భవితను తీర్చిదిద్దుతున్న రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల (అటానమస్) మరిన్ని సొబగులు సంతరించుకుంది. 172 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ కళాశాలకు ప్రభుత్వం, దాతలు, కళాశాల నిధులతో ఆధునిక వసతులు సమకూరాయి. వీటిని రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ప్రారంభించనున్నారు.

● 6,200 మంది చదివే ఈ కళాశాలకు కార్పొరేట్ స్థాయిలో రూ.32 లక్షలతో(రుడా రూ.20లక్షలు, నిర్వహణ నిధులు రూ.12 లక్షలు) ముఖద్వారాన్ని నిర్మించారు. బ్లాకులు, కార్యాలయాల గదికి వెళ్లేందుకు రూ.12 లక్షలతో నిర్మించిన ఇన్నర్ గేట్‌నూ మంత్రి ప్రారంభిస్తారు.

● ఆవిష్కరణల దిశగా ప్రోత్సహించేలా ఇన్నోవేషన్-ఇంక్యుబేషన్ హబ్ ఇక్కడ ఉంది. హన్‌సా సొల్యూషన్స్ సంస్థ(హైదరాబాద్) రూ.1.2 కోట్ల సీఎస్ఆర్ నిధులు కేటాయించింది. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌తో మంత్రి లోకేశ్ సమక్షంలో ఎంవోయూ కుదుర్చుకోనున్నారు.

● సైన్స్, ఆర్ట్స్, కామర్స్ విభాగాలకు వేర్వేరు బ్లాకులు ఏర్పాటుచేశారు. తిరుమల విద్యాసంస్థల అధినేత, కళాశాల పూర్వ విద్యార్థి నున్న తిరుమలరావు రూ.46 లక్షలతో కామర్స్ బ్లాక్ ఏర్పాటుకు సహకరించారు.

● వందేమాతరం ఉద్యమానికి ప్రతీకగా సైన్స్ బ్లాక్ వద్ద వందేమాతరం పార్కు ఆవిష్కరణ, విదేశీ విద్యార్థుల బ్లాక్, గ్రంథాలయాన్ని లోకేశ్ సందర్శిస్తారు. భవానీ చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన 8 ల్యాప్‌టాప్‌లను విద్యార్థులకు అందజేస్తారు.

నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్ట్స్ కళాశాల ముఖద్వారం

విద్యార్థులతో ముఖాముఖి

కళాశాలలో ఏర్పాటుచేసిన బహిరంగ వేదిక వద్ద సుమారు 2500 మంది విద్యార్థులనుద్దేశించి లోకేశ్ ప్రసంగిస్తారు. కొందరితో ముఖాముఖి మాట్లాడతారు.

ఇవి అవసరం...

విదేశీ విద్యార్థులకు వసతి గృహం, బహుళ క్రీడా సముదాయం, కాన్వొకేషన్ హాల్, గ్రంథాలయం ఏర్పాటుకు ప్రత్యేకంగా సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

నన్నయలో నూతన భవనాలు..

ప్రారంభానికి సిద్ధంగా కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ భవనం

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలో కొన్నేళ్లుగా విద్యార్థులు ఎదుర్కొంటున్న తరగతి గదుల సమస్యకు పరిష్కారం లభించనుంది. ఏళ్ల తరబడి అవసరమైన భవనాలు లేక కొన్ని తరగతులు సరిగ్గా జరగలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీసీ ఎస్.ప్రసన్నశ్రీ ఆధ్వర్యంలో భవన నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. నేడు మంత్రి లోకేశ్ ప్రారంభించనున్నారు.

అందుబాటులోకి వచ్చేవి..

● రూ.20.05 కోట్లతో ఇంజినీరింగ్ కళాశాల భవనం నిర్మించారు. ● రూ.8.25 కోట్లతో పరీక్షల విభాగం, రూ.5.50 కోట్లతో కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ కళాశాల భవనాలు పూర్తి చేశారు. 'పలు భవనాలను రూ.34 కోట్లతో పూర్తి చేశాం. ఆ భవనాలకు తెలుగుదనం ఉట్టిపడేలా పేర్లు పెట్టాం.' వీసీ ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు.

భవనాలకు నదుల పేర్లు	
భవనం	పేరు
పరీక్షల విభాగం	మంజీర
ఇంజినీరింగ్	గౌతమి
కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్	ఇంద్రావతి

వాహనాలకు ఎల్‌ఈడీ దీపాలు అమర్చితే చర్యలు

న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం): వాహనాలకు ఎల్‌ఈడీ దీపాలు అమర్చితే చర్యలు తప్పవని జిల్లా రవాణాశాఖ అధికారి ఆర్. సురేష్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం ఉదయం రాజమహేంద్రవరంలోని జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో జరిగిన 'ఈనాడు ఫోన్ ఇన్' కార్యక్రమంలో వాహనదారుల సందేహాలను నివృత్తి చేశారు.

? సమస్య: కొన్ని వాహనాలకు విపరీతమైన కాంతి రావాలని ఎల్‌ఈడీ దీపాలను అమర్చుతున్నారు. అవి ఎక్కువ ఫోకస్(వెలుతురు) వస్తుండటంతో ఎదురుగా వచ్చే మరో వాహనదారుడికి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. - కృష్ణ, దేవరపల్లి

✔ డీటీవో: ప్రత్యేక డ్రైవ్ చేపట్టి అలాంటి వాహనాలపై కేసులు నమోదు చేస్తాం.

డీటీవోతో 'ఈనాడు ఫోన్ ఇన్'కు విశేష స్పందన

? శ్రీకాకుళంలో ద్విచక్రవాహనం కొనుగోలు చేసి, 15 ఏళ్లవుతుంది. ఇప్పుడు రాజమహేంద్రవరం గ్రామీణంలో ఉంటున్నా. రిజిస్ట్రేషన్ రెన్యువల్ ఎలా చేసుకోవాలి? - మోహన్, బొమ్మూరు, - ఎస్.సుబ్రహ్మణ్యం, సీతానగరం

✔ ఆధార్ కార్డు ద్వారా చిరునామా చేయాలి. ఆ వాహనం ముందుగా ఎక్కడైతే కొనుగోలు చేశారో ఆ డీటీవో నుంచి మా పరిధిలోకి వస్తుంది. అనంతరం స్లాట్ బుక్ చేసుకుంటే ఎంవీఐ పరిశీలించి మరో అయిదేళ్ల పాటు అవకాశం కల్పిస్తారు.

? ఇటీవల నా భార్య చనిపోయారు. ఆమె పేరుపై ఉన్న వాహనం నా పేరుకు మార్చడానికి బయట సేవా కేంద్రంలో రూ.8 వేలు తీసుకున్నారు. - సుధాకర్, రాజానగరం

✔ చనిపోయిన వ్యక్తి మరణ ధ్రువపత్రం, కుటుంబ సభ్యుల ధ్రువపత్రంతోపాటు అఫిడవిట్, ఎన్‌వోసీ ఇస్తే ఎంత పెద్ద వాహనమైనా అన్నీ కలిపి రూ.3 వేల కంటే ఎక్కువ తీసుకోకూడదు. దీనిపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు ఇస్తే చర్యలు తీసుకుంటాం.

మరిన్ని ప్రశ్నలు-సమాధానాలు 8లో..

బాల శాస్త్రవేత్తలు.. భళా

కడియం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన చిన్నారుల వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. వ్యవసాయ విభాగంలో కడియం, వ్యర్థాల యాజమాన్యంలో కడియపులంక, గ్రీన్ ఎనర్జీలో చైతన్యనగర్, ఎమర్జింగ్ సాంకేతికతలో పొట్టిలంక, రిక్రియేషనల్ మ్యాథమెటిక్స్ మోడలింగ్, హెల్త్ హైజీన్‌లో దుళ్ల, వాటర్ కన్జర్వేషన్ విభాగాల్లో వీరవరం జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు విజేతలుగా నిలిచి జిల్లాస్థాయికి అర్హత సాధించారు. ప్రదర్శనలు ఆలోచింపజేసేలా ఉన్నాయని ఎంపీపీ సత్యప్రసాద్, ఎంఈవో నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు టి.సత్యనారాయణ, సర్పంచి సత్యవతి పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, కడియం

నీ రూపం.. నామం.. ఎంతో రుచిరా..

బలభద్రపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మూడోరోజైన గురువారం ఉదయం సుప్రభాతం అనంతరం తోమాల సేవ నిర్వహించారు. అనంతరం తిరుప్పావళి (అన్నకుటోత్సవం) చేపట్టారు. దాదాపు గంటసేపు రుత్వికులు సాగించిన కార్యక్రమంలో 58 కిలోల పులిహోర, 20 కిలోల స్వీట్లతో స్వామి వారి రూపును తీర్చిదిద్దారు. మూలవిరాట్టుకు ఎదురుగా హాలులో బల్లపై తీర్చిదిద్దారు. తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. - న్యూస్‌టుడే, బిక్కవోలు

ముంపు ఆపేలా.. ముప్పు తప్పేలా

ఎర్రకాలువ ఇన్‌లెట్ గేట్ల ఏర్పాటుకు కదలిక

నిడదవోలు, న్యూస్‌టుడే: ఎర్రకాలువ ఈ ఏడాది పూర్తిస్థాయిలో ఉద్ధృతి దాల్చకపోవడంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు. ప్రస్తుతం వరి కోతలు పూర్తిచేసి ధాన్యాన్ని విక్రయించుకున్నారు. అయినా వచ్చే ఏడాది మళ్లీ షరా మామూలే అన్న ఆందోళన మాత్రం అన్నదాతలను వీడడం లేదు. ఎర్రకాలువ ఏ మాత్రం పొంగినా ఇటు తూర్పు, అటు పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో 20 వేల ఎకరాల వరకు పంట, పలు గ్రామాలు జలమయమవుతాయి.

ముందస్తు చర్యలతో..

ఈ ముప్పును కొంతమేరకైనా తప్పించేందుకు అధికారులు, పాలకులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందుకు రూ.300 కోట్లు అవసరమని గుర్తించి ప్రభుత్వానికి నివేదించారు. ఈ నిధులు రావడానికి సమయం పట్టే అవకాశం ఉండటంతో నిడదవోలు నియోజకవర్గ పరిధిలో రూ.2 కోట్ల మేర అత్యవసర పనులు గుర్తించి ప్రతిపాదనలు పంపించారు. మంత్రి కందుల దుర్గేష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్(ఎఫ్‌డీఆర్) నిధుల కింద రూ.1.80 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులలో మండలంలోని సింగవరం వద్ద రెండు ప్రాంతాల్లో రూ.35 లక్షలతో 8 ఇన్‌లెట్ గేట్లు ఏర్పాటు చేయనున్నారు. దీనివల్ల సుమారు 1000 నుంచి 2 వేల ఎకరాలకు ముంపు సమస్య తప్పుతుంది. 28వ కి.మీ. వద్ద అయిదు ఖానాలు, 26 నుంచి 27వ కి.మీ.ల మధ్య మూడు ఖానాలకు ఈ గేట్లు ఏర్పాటు చేస్తారు. కంసాలిపాలెం డ్యాం వద్ద కొట్టుకుపోయిన గట్టు కాంక్రీట్ పనులకు రూ.15 లక్షలు, కాలువ ఎర్త్ వర్క్‌కు రూ.1.30 కోట్లు వెచ్చించనున్నారు.

కోతకు గురైన ఎర్రకాలువ గట్టు

టెండర్ల దశలో ఉంది..

సింగవరంలో 8 గేట్లు ఏర్పాటు, కంసాలిపాలెం వద్ద కోతకు గురైన డ్యాం ప్రాంతంలో కాంక్రీట్ పనులు, కాలువ ఎర్త్ పనులకు నిధులు మంజూరయ్యాయి. ఆ పనులు టెండర్ల దశలో ఉన్నాయి. ప్రస్తుతం గట్టు బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో ఇసుక బస్తాలు ఏర్పాటు చేశాం.
-అనిల్‌కుమార్, ఏఈ, తాడేపల్లిగూడెం

గస్తీ.. నాస్తి

నగరంలో రాత్రయితే భయం.. భయం

న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం)

సాంస్కృతిక రాజధానిగా.. చారిత్రక నగరంగా ఖ్యాతినొందిన రాజమహేంద్రవరంలో భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. రాత్రయితే చాలు రౌడీమూకలు మద్యం మత్తులో దాడులకు తెగబడుతున్నాయి. మూడు నెలల కిందట మద్యం మత్తులో కొందరు యువకులు పోలీసుపైనే దాడి చేశారు. ఈ ఘటన మరవకముందే ఎస్పీ, కలెక్టర్, బంగ్లాలు, పక్కనే కేంద్ర కారాగారం ఉన్న ప్రాంతంలోనే ఓ బాలికను మద్యం మత్తులో రౌడీషీటర్ లాక్కెళ్లి అత్యాచారం చేశాడు. మరోవైపు పుష్కరాలకు ముహూర్తం ఖరారైంది. ఈ నేపథ్యంలో భద్రత మరింత కట్టుదిట్టం కావాలి. కానీ ఇలాంటి ఘటనలతో నగరం ఉలికిపడుతోంది.

మందుబాబులపై నిఘా ఏదీ

నగరంలో 80 శాతం నేరాలు మద్యం మత్తులోనే జరుగుతున్నాయి. గతంలో మాదిరి ప్రత్యేక డ్రైవ్ చేపట్టడంతోపాటు రాత్రి సమయాల్లో మద్యం మత్తులో తిరిగే అల్లరిమూకలపై ప్రత్యేక నిఘా ఉంచాలి. బహిరంగంగా మద్యం తాగుతున్న వారిపై ఈ ఏడాది ఇప్పటివరకు 12,500 కేసులు నమోదు చేసినా ఉపయోగం లేకుండా పోవడం గమనార్హం. పాత నేరస్థులు, పీడీ చట్టంలో జైలుకెళ్లి తిరిగొచ్చిన వారి కదలికలపై పోలీసులు దృష్టి సారించాల్సి ఉంది. కొత్తగా 317 మందిపై రౌడీషీట్లు, 19 మందిపై పీడీ చట్టాలు అమలు చేసినా ఇలాంటి ఘటనలు పునరావృతమవుతూనే ఉన్నాయి. బాలిక అత్యాచారం కేసులో రౌడీషీటర్‌పై గతంలో పీడీ యాక్ట్ అమలు చేశారు. అలాంటి వ్యక్తులను రాత్రి సమయాల్లో నియంత్రిస్తే ఇలాంటి ఘటనలకు తావుండేది కాదు. రౌడీషీటర్లు, పాత నేరస్థులకు ప్రతి ఆదివారం జరిగే కౌన్సెలింగ్ మొక్కుబడిగా ఉందన్న ఆరోపణలున్నాయి.

వసతి గృహాలపై కొరవడిన పర్యవేక్షణ

చదువుకునే యువతులు, ఉద్యోగం చేసే మహిళలు ఉంటున్న వసతి గృహాలపై అధికారుల పర్యవేక్షణ లేదని స్పష్టమవుతోంది. ప్రైవేటు వసతి గృహాల్లో మైనర్లకు వసతి కల్పించకూడదనే నిబంధనలున్నాయి. అత్యాచారం కేసులో బాలిక ప్రైవేటు వసతి గృహంలో ఉంటూనే రాత్రి సమయంలో స్నేహితుడితో బయటికెళ్లినట్లు సమాచారం. రాజమహేంద్రవరం నగరంలో ఈ తరహా ప్రైవేటు వసతిగృహాలను అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు.

బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ రౌడీషీటర్‌కు రిమాండ్

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): రాజమహేంద్రవరంలోని జైలు రోడ్డులో పార్కు వద్ద స్నేహితుడితో ఉన్న బాలికను లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడిన రౌడీషీటర్ రేగుళ్ల వినోద్‌ను ఒకటో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. అతనిపై పోక్సో, కిడ్నాప్ కేసులు నమోదు చేసి గురువారం కోర్టులో హాజరుపర్చగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఘటన జరిగిన సమయంలో రౌడీషీటర్‌తోపాటు ఉన్న బాలుడిని జువైనల్ హోంకు తరలించనున్నారు.

అన్నవరంలో ఆన్‌లైన్ సేవలు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు సులభతర సేవలు అందించేందుకు ఆన్‌లైన్ సేవలకు ప్రాధాన్యమిస్తున్నారు. ఆన్‌లైన్లో టికెట్లు బుకింగ్ చేసుకునే భక్తులు ఎక్కువ సమయం వేచి ఉండకుండా ప్రత్యేక క్యూలైన్ల ద్వారా దర్శనాలు కల్పించనున్నారు. aptemples.org వెబ్‌సైట్, మనమిత్ర వాట్సాప్ నంబరు 95523 00009 ద్వారా భక్తులు టికెట్లు బుకింగ్ చేసుకోవచ్చునన్నారు. సేవల రుసుములు, నిత్యాన్నదానం, గో సంరక్షణ పథకాలకు విరాళాలను క్రెడిట్, డెబిట్ కార్డులు, గూగుల్, ఫోన్‌పే, పేటీఎం, యూపీఐ సేవల ద్వారా చెల్లించొచ్చు.

ర్యాంకు: డిజిటల్ చెల్లింపులను పెంచేందుకు ఆలయాలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఇందులో భాగంగా ప్రధానాలయాలకు ఎప్పటికప్పుడు ర్యాంకులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. అన్నవరం ఆలయంలో కూడా భక్తులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. పలు ప్రదేశాల్లో ఆన్‌లైన్ కౌంటర్లను కూడా ఏర్పాటు చేశారు. డిజిటల్ చెల్లింపులపై విస్తృత ప్రచారం చేస్తున్నారు.

అక్రమాలకు చెక్: వసతి గదులను దళారులు ముందుగానే పలు మార్గాల్లో దక్కించుకుని భక్తులకు అధిక సొమ్ముకు ఇచ్చిన ఘటనలు గతంలో జరిగాయి. దూర ప్రాంతాల నుంచి భక్తులకు గదులు దొరక్క ఇబ్బందులు పడేవారు. ఇకపై ఇంటి నుంచే ఆన్‌లైన్లో గదులు రిజర్వ్ చేసుకోవచ్చు. దేవస్థానంలో 70 శాతం (సుమారు 336) గదులు ఆన్‌లైన్లో అందుబాటులో ఉంచారు.

ఇల్లు.. ఎన్నడందేను బిల్లు

'ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్' లబ్ధిదారుల ఎదురుచూపులు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ పథకంలో భాగంగా చేపట్టిన గృహనిర్మాణాల బిల్లులకు లబ్ధిదారులు ఎదురుచూస్తూనే ఉన్నారు. కొంత మంది లబ్ధిదారులు అప్పులు చేసి నిర్మాణాలు పూర్తి చేశారు. ఎక్కువ గృహాలు మాత్రం బిల్లులు మంజూరుకాక వివిధ దశల్లోనే ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం గతేడాది అక్టోబరు, నవంబరు నెలల్లో ప్రత్యేక సర్వే చేయించింది. సిబ్బంది ప్రత్యేక యాప్‌లో వివరాలు నమోదు చేసి ప్రభుత్వానికి పంపించారు. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారికి 2019కు ముందు అప్పటి తెదేపా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసింది. ఒక్కొక్క ఇంటికి రూ.2 లక్షలు చొప్పున నాలుగు దశల్లో బిల్లులు చెల్లించేలా దీనికి రూపకల్పన చేశారు.

నియోజకవర్గాల వారీగా ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులు, పెండింగ్ బిల్లుల వివరాలు

నియోజకవర్గం	లబ్ధిదారులు	పెండింగ్ బిల్లులు (రూ.కోట్లలో)
అనపర్తి	2,530	3.93
రాజానగరం	3,796	9.30
రాజమహేంద్రవరం గ్రామీణం	2,865	3.38
కొవ్వూరు	2,899	5.34
నిడదవోలు	2,821	4.93
గోపాలపురం	4,192	9.18
గోకవరం (మండలం)	1,124	3.94

లబ్ధిదారుల వివరాల నమోదు చేస్తున్న సిబ్బంది

బిల్లుల చెల్లింపును నిలిపేసిన గత వైకాపా సర్కారు

2016-2019 మధ్య 20,227 మంది లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేశారు. 4,187 నిర్మాణాలు పూర్తయ్యాయి. రూ.233.66 కోట్లకు గాను రూ.193.61 కోట్లు అప్పటి తెదేపా ప్రభుత్వం చెల్లించింది. ఇంకా దాదాపు రూ.40 కోట్ల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉంది. వైకాపా అధికారంలోకి రావడంతో ఈ పథకాన్ని అటకెక్కించింది. లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వానికి పంపించామని, త్వరలోనే నిధులు విడుదలయ్యే అవకాశం ఉందని హౌసింగ్ అధికారులు చెబుతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

పెద్ద పండగ.. రైళ్లు నిండుగా

16 ప్రత్యేక సర్వీసుల్లోనూ నిరీక్షణ జాబితా

న్యూస్‌టుడే, తుని: సంక్రాంతి పండగ నేపథ్యంలో తెలుగు వారు వివిధ ప్రాంతాల నుంచి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. విశాఖ, కాచిగూడ, హైదరాబాద్, సికింద్రాబాద్ పరిసరాల నుంచి రాజమహేంద్రవరం, సామర్లకోట, కాకినాడ, అన్నవరం, తుని మధ్య నడిచే రోజువారీ రైళ్లలో రిజర్వేషన్లు ఇప్పటికే పూర్తయ్యాయి. రోజూ సాధారణ, ప్రత్యేక, వారపు రైళ్లు 120కి పైగా నడుస్తున్నాయి. ఉమ్మడి జిల్లా స్టేషన్ల నుంచి లక్ష మందికి పైగా రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రద్దీ సంక్రాంతికి పెరగనుండడంతో ఇప్పటికే 8 ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టగా వీటిలోనూ ముందస్తు రిజర్వేషన్లు పూర్తయ్యాయి.

ప్రయాణంలో వీటిపై దృష్టిపెడదాం...

● రైల్ వన్‌యాప్ ద్వారా టికెట్లు, రైళ్ల సమాచారం, ఆహారం ఆర్డర్ వంటి సేవలు పొందొచ్చు. ● సేవలు, ఫిర్యాదులకు 139 టోల్‌ఫ్రీ నంబరు ఉంది. రైల్ మదద్ యాప్, వాట్సాప్ ద్వారానూ తెలియజేయొచ్చు. ● చిన్న పిల్లల అక్రమ రవాణా, అఘాయిత్యాలు వంటివాటిపై 1098కు ఫోన్ చేయాలి. ● ఐఆర్‌సీటీసీ ద్వారా టికెట్లు తీసుకునే సమయంలో ప్రయాణ బీమాకు రూ.0.45 పైసలు చెల్లిస్తే చాలు. ● ఏసీ బోగీల్లో ఒక్కొక్కరు 70 కిలోలు, ఏసీ టూటైర్‌లో 50, త్రిటైర్‌లో 40, జనరల్ బోగీల్లో 30 కిలోల లగేజీ తీసుకెళ్లొచ్చు. ఎక్కువ బరువు ఉంటే అదనపు ఛార్జీలు చెల్లించాలి. ● బండి బయలుదేరే వేళకు 10 గంటల ముందుగానే కోచ్‌ల ప్రకారం రిజర్వేషన్ చార్టు ప్రకటిస్తారు. ● ప్రయాణంలో ఏ ఇబ్బందులు ఎదురైనా, చోరీ జరిగినా టీటీఈ, ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులకు తెలపొచ్చు.

ఏసీ మినహా.. తాజాగా సికింద్రాబాద్ నుంచి శ్రీకాకుళం వరకు 16 ప్రత్యేక రైళ్లు వేయగా వీటిలో కొన్నింటి రిజర్వేషన్లు (ఏసీ మినహా) నిరీక్షణ జాబితా 150-200కు చేరింది. వాటిలో ప్రయాణానికి కొందరు తత్కాల్ టికెట్ల కోసం వేచి చూస్తుండగా మరికొందరు బస్సులు, కార్లలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పాఠశాలలకు పండగ సెలవులు ప్రకటించాక జనవరి 9-15 వరకు హైదరాబాద్ నుంచి వచ్చే రైళ్లు, మళ్లీ జనవరి 15-19 వరకు ఇటు నుంచి తిరిగి వెళ్లేవి దాదాపుగా రిజర్వేషన్లు పూర్తయినట్లు తుని కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్ తెలిపారు.

(c) eenadu

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ధ్రువపత్రాలతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

బొమ్మూరు, దవళేశ్వరం: భారతీయ విజ్ఞాన మండలి, పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన కౌశల్ రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుంచి పలువురు ఎంపికైనట్లు కౌశల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎం.సుసత్య రేఖ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం బొమ్మూరు సైన్స్ సెంటర్‌లో వారికి బహుమతులు, ధ్రువపత్రాలు ఇచ్చి, అభినందించారు. కౌశల్ కార్యక్రమంలో జిల్లా అన్నివిధాలా మొదటి స్థానంలో ఉందని జ్ఞాన భారతి జాతీయ కార్యదర్శి కొంపెల్లి సుబ్బరాయ శాస్త్రి పేర్కొన్నారు. రాష్ట్రస్థాయికి అర్హత పొందిన విద్యార్థులు ఈనెల 27న తిరుపతిలో జరిగే క్విజ్‌లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో సమన్వయకర్త సత్యనారాయణ, ఉప సమన్వయకర్త రామ్మోహన్, ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

చూడచక్కని ప్రతిబింబాలు..

జీజీయూలోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గురువారం జాతీయ కవలల దినోత్సవాన్ని నిర్వహించారు. జీజీయూ పరిధిలోని వివిధ కళాశాలల్లో చదువుతున్న కవల విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి లేజర్‌తో తయారు చేసిన వారి చిత్రపటాలను బహుమతిగా అందజేశారు. ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్. శర్మ హాజరై మాట్లాడారు. ఒకే రూపం కలిగిన ఇద్దరు వ్యక్తులను చూడటం విశేషమైన అనుభూతిని ఇస్తుందన్నారు. – న్యూస్‌టుడే, రాజానగరం

బీవీఆర్‌కు ఘనస్వాగతం

కోరుకొండ, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడిగా అయిన బొడ్డు వెంకటరమణ చౌదరి ఖరారు అయ్యారనే సమాచారంతో గురువారం ఘనస్వాగతం లభించింది. నియోజకవర్గానికి వచ్చిన బీవీఆర్‌కు పార్టీ శ్రేణులు పెద్దఎత్తున స్వాగతం పలికాయి. హైదరాబాద్ నుంచి ఆయన రాజమహేంద్రవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. గజమాలతో సత్కరించారు. ర్యాలీగా కోరుకొండ చేరుకున్నారు. బూరుగుపూడిలో సాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. కోరుకొండ, కాపవరం కూడళ్ల వద్ద పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకున్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ త్రిసభ్య కమిటీ అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలు తీసుకుని తన పేరును అధ్యక్ష పదవికి సూచించారన్నారు. రెండున్నర ఏళ్లుగా ఇన్‌ఛార్జిగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించానన్నారు.

విమానాశ్రయం వద్ద బీవీఆర్‌కు యాపిల్స్‌తో భారీ గజమాల

వసూళ్లను సహించం.. వెంటనే ఫిర్యాదు చేయండి

'ఈనాడు ఫోన్ ఇన్'లో డీటీవో సురేష్‌కుమార్

ఈనాడు మీ తోడు

న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం): రవాణాశాఖ సేవ కేంద్రాల్లో ఎవరైనా అధిక వసూళ్లకు పాల్పడితే సహించేది లేదని జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్.సురేష్‌కుమార్ స్పష్టం చేశారు. గురువారం రవాణాశాఖ కార్యాలయంలో ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫోన్ ఇన్'కు విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఆయన పాఠకుల సందేహాలు నివృత్తి చేశారు.

? సమస్య: వాహన సామర్థ్య పరీక్షకు రాజానగరం వెళ్లాల్సి వస్తోంది. కొవ్వూరు డివిజన్‌కు సంబంధించి మరో ఏటీఎస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. – వి.మణికంఠ, తాళ్లపూడి, – కె.అనిల్‌కుమార్, గోపాలపురం

✓ డీటీవో: ఇది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశం. ఇప్పటికే దీనిపై ఉన్నతాధికారులకు నివేదించాం. త్వరలోనే జిల్లాకు మరో కేంద్రాన్ని మంజూరు చేసే అవకాశం ఉంది.

? సమస్య: 2022లో డ్రైవింగ్ లైసెన్సు తీసుకున్నా. అప్పట్లో పీవీసీ కార్డు వస్తుందని రూ.200 దరఖాస్తు చేసేటప్పుడే వసూలు చేశారు. నేటికీ కార్డు రాలేదు. – అప్పలరాజు, ఇన్నీసుపేట, – సాయి, సీతంపేట

✓ డీటీవో: గతంలో కార్డుల పంపిణీ నిలిచిపోయింది. ప్రస్తుతం మళ్లీ కార్డులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. మరో అయిదారు నెలల్లో కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

? సమస్య: జాతీయ పర్మిట్ కోసం దరఖాస్తు చేసుకుంటే సాంకేతిక సమస్యలొస్తున్నాయి. – సత్తిబాబు, గోకవరం

✓ డీటీవో: జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో సంప్రదిస్తే వారు చక్కదిద్ది పర్మిట్ మంజూరయ్యేలా చూస్తారు.

? సమస్య: హెవీ వాహన లైసెన్సు రెన్యువల్ కోసం ఆన్‌లైన్‌లో రిఫ్రెష్ కోర్సులు అడుగుతుంది. దీనిని ఎలా అధిగమించాలి? – ప్రకాష్, బొమ్మూరు, – భాస్కర్, కాతేరు

✓ డీటీవో: కార్యాలయంలో సంప్రదిస్తే దాదాపు అన్ని సమస్యలు చక్కదిద్దుతాం.

? సమస్య: నా లైసెన్సు 2022లో గడువు పూర్తయింది. ఇప్పుడు రెన్యువల్ చేసుకోవచ్చా? – బండారు జితేంద్ర, బాలాజీపేట

✓ డీటీవో: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని మూడేళ్లకు అపరాధ రుసుం చెల్లించాలి. మళ్లీ డ్రైవింగ్ పరీక్ష చేసి లైసెన్సు మంజూరు చేస్తాం.

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి



రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందభరితులు చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ అందాలు, ఆకట్టుకొనే లొకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కుల్లో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు అలరించనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్సాహభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆఫ్ డ్రైవర్, జీబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, వివిధ ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

కొవ్వూరులో రెండు ముఖ్య రైళ్లకు హాల్ట్

★ 23 నుంచి మచిలీపట్నం, తిరుమల ఎక్స్‌ప్రెస్‌ల నిలుపుదల

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : కొవ్వూరు స్టేషన్లో రెండు ప్రధాన రైళ్లు నిలుపుదల చేస్తున్నట్లు అందిన ఉత్తర్వులు ఈ ప్రాంత వాసుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. రైల్వే బోర్డు గురువారం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం మచిలీపట్నం - విశాఖపట్నం, విశాఖపట్నం - కడప (తిరుమల) వెళ్లే ఎక్స్‌ప్రెస్‌లు ఈనెల 23 (మంగళవారం) నుంచి కొవ్వూరు స్టేషన్లో ఆగనున్నాయి. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ప్రత్యేక చొరవ తీసుకుని పలుమార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి, ఉన్నతాధికారులను కలిసిన నేపథ్యంలో బోర్డు ప్రకటించిన నిర్ణయం ఇది. ఈ నిర్ణయంతో కరోనా ముందు ఉన్న ముఖ్య రైళ్లన్నీ ఒక్కొక్కటిగా ఆగుతాయన్న ఆశలు చిగురిస్తున్నాయి. కొవ్వూరు నియోజకవర్గ ప్రజలకేకాకుండా గోపాలపురం, పోలవరం పరిధిలోని సుమారు 120 గ్రామాల ప్రయాణికులు గతంలో కొవ్వూరు నుంచి రైలు ప్రయాణాలు సాగించేవారు. మచిలీపట్నం, తిరుమల ఎక్స్‌ప్రెస్‌లు కొవ్వూరులో ఆగేందుకు ఎంపీ చేసిన కృషి, సహకరించిన వారందరికీ భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరిమి రాధాకృష్ణ, కోడూరి లక్ష్మీనారాయణ, పిల్లలమర్రి మురళీకృష్ణ, బీవీ ముత్యాలరావు, డేగల సునీత తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి లోకేశ్ పర్యటన ఇలా

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఉదయం తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 8 గంటలకు విజయవాడ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. విమానంలో బయలుదేరి మధురపూడి విమానాశ్రయానికి ఉదయం 9 గంటలకు వస్తారు. 9.30 గంటలకు రాజమహేంద్రవరం అటానమస్ ఆర్ట్స్ కళాశాల నూతన భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని భవన సముదాయాలను ప్రారంభిస్తారు. అక్కడ నుంచి రాజమహేంద్రవరం చెరుకూరి గార్డెన్స్‌కు చేరుకొంటారు. అక్కడ పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి మధురపూడి విమానాశ్రయం చేరుకుని అనంతరం విజయవాడ బయలుదేరి వెళతారు.

జేసీ ఏర్పాట్ల పరిశీలన..: దేవీచౌక్: రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల పర్యటన ఏర్పాట్లను ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావుతో కలిసి జేసీ మేఘాస్వరూప్ గురువారం పరిశీలించారు. కళాశాలలో నిర్మించిన పలు అభివృద్ధి పనులను శుక్రవారం మంత్రి లోకేశ్ ప్రారంభిస్తారు. భద్రత, ప్రొటోకాల్, విద్యార్థుల సమన్వయంపై అధికారులకు జేసీ పలు సూచనలు చేశారు.

ఏర్పాట్ల వివరాలు తెలుసుకుంటున్న జేసీ మేఘా స్వరూప్

మట్టిలో మహమ్మారి.. నియంత్రణకు ఇదీ దారి

ముఖాముఖి

కడియం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో అరటి, జామ, సీతాఫలం, వివిధ రకాల పూలమొక్కల సాగు ఎక్కువగా ఉంది. దాదాపు 75 వేలమంది రైతులు వీటిపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఫ్యూసేరియం ఫంగస్ బెడద ఉంది. దీని ప్రభావంతో దిగుబడి తగ్గుతోందని రైతులు వాపోతున్నారు. దీనిపై కడియం మండలం వేమగిరిలో ఐకార్ ఆధ్వర్యంలోని పూలపరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. దీని నివారణకు చక్కని పరిష్కారాలు కనుగొన్నారు. ఆ విషయాలను కేంద్రంలోని శాస్త్రవేత్త డాక్టర్ మాధవన్ 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారిలా..

ఫ్యూసేరియం బారిన పడిన కనకాంబరం తోట

ఏ పంటలపై ప్రభావం..

చైనా జామ, హైబ్రిడ్ సీతాఫలం, టమాటా, అరటిపండ్లు, చామంతి, బంతి, కనకాంబరం వంటి మొక్కల్లో ఎక్కువగా వ్యాపిస్తోంది.

ఏం చేయాలి..

మొక్కలపై ఫ్యూసేరియం ఆక్సీస్పోరం వంటి ఫంగస్ తెగుళ్లను సమర్థంగా నివారించేందుకు ట్రైకోడెర్మాను ఎకరానికి కిలో చొప్పున 50 కిలోల వర్మీకంపోస్టుతో మట్టిలో కలపాలి. లీటరు నీటికి రెండు గ్రాముల ట్రైకోడెర్మాను వినియోగించిన నీటిలో విత్తనాలను శుద్ధి చేయాలి. లీటరు నీటికి కార్బెండజిమ్ గ్రాము చొప్పున లేదా లీటరు నీటికి టెబ్యుకొనజోల్ ఒక ఎం.ఎల్ చొప్పున ఆకులు వాడుతున్న సమయంలో పిచికారీ చేయాలి.

ఈ ప్రాంతాల్లో గుర్తింపు..

తూర్పుగోదావరి, కాకినాడ, డా.బీఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో గుర్తించారు. ప్రధానంగా కడియం, ప్రత్తిపాడు మండలాలు, ఆలమూరులోని చెముడులంక, మడికి, బడుగువానిలంక, ఆత్రేయపురం మండలంలోని పులిదిండి, వెలిచేరు ప్రాంతాల్లో కనిపించింది.

మట్టి నుంచి వ్యాప్తి..

మొక్కలలో ఈ ఫ్యూసేరియం ఆక్సీస్పోరం (ఫంగస్ వ్యాధి) ప్రధానంగా మట్టి నుంచి సంక్రమిస్తోంది. కాండంలోని జిలేమ్ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. ఆకులు వాడిపోయి, రంగుమారి చివరకు చనిపోతాయి. ఈ ఫంగస్ మట్టిలో ఎక్కువ కాలం ఉంటుంది.

ఇలా చేయకూడదు..

ఈ వ్యాధితో చనిపోయిన మొక్కల్ని దూరంగా తీసుకెళ్లి కాల్చేయాలి. అలా చేయకుండా వదిలేసినా, ఆ మొక్క లేదా మట్టి అవశేషాలను మిగిలిన మొక్కలకు చల్లినా వేరు చివర్ల మట్టితో లేదా దెబ్బ తిన్న భాగం ద్వారా మిగిలిన మొక్కలకు సంక్రమిస్తోంది. ఇది సోకితే కిరణజన్య సంయోగ క్రియ సక్రమంగా జరగక, పోషకాలు అందక చనిపోతాయి.

రేపు రాజమహేంద్రవరంలో వైద్యుల సదస్సు

హాజరుకానున్న ఎన్టీఆర్ ట్రస్టు ఛైర్‌పర్సన్ భువనేశ్వరి

ఈనాడు, రాజమహేంద్రవరం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ నారా భువనేశ్వరి శనివారం రాజమహేంద్రవరం రానున్నారు. ఆ రోజు సాయంత్రం నగర పరిసర ప్రాంతాల్లోని సుమారు 350 మంది వైద్యులతో హోటల్ షెల్టన్‌లో నిర్వహించనున్న కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సీఎంఈ) సదస్సుకు హాజరవుతారని స్థానిక ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్‌బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం రంపచోడవరంలో నిర్వహించే మెగా వైద్య శిబిరంలోనూ ఆమె పాల్గొంటారు.

పండగ బస్సు.. ప్రణాళిక తుస్సు

వి.ఎల్.పురం: సంక్రాంతి పండగ సీజన్ వస్తుందంటే నెల రోజుల ముందుగానే ఆర్టీసీ సన్నద్ధమయ్యేది. హైదరాబాద్ నుంచి జిల్లాకు వచ్చే ప్రయాణికుల కోసం ప్రత్యేక బస్సులు నడిపేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసేది. ఈ సారి ఆ పరిస్థితి లేదు. ఇప్పటివరకు ప్రత్యేక బస్సుల ఏర్పాటుపై ఎటువంటి కసరత్తు లేదు. ప్రయాణికుల డిమాండ్, ఆన్‌లైన్ టికెట్ బుకింగ్‌కు అనుగుణంగా అప్పటికప్పుడు బస్సులు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. గత ఏడాది జిల్లాలోని నాలుగు ఆర్టీసీ డిపోల నుంచి 88, తిరుగు ప్రయాణికుల కోసం 46 ప్రత్యేక బస్సులు నడిపారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ తదితర దూరప్రాంతాల వారి కోసం అదనపు సర్వీసులు ఏర్పాటు చేశారు. ఈసారి ప్రత్యేకసర్వీసుల ముందస్తు ప్రణాళిక రూపొందించలేదు.

కారణం ఇదేనా..?: స్త్రీశక్తి పథకం నేపథ్యంలో హైదరాబాద్ నుంచి జిల్లాకొచ్చే మహిళా ప్రయాణికులు విజయవాడలో బస్సు దిగి అక్కడ నుంచి ఉచిత బస్సుల్లో ప్రయాణాలు సాగిస్తున్నారు. దీంతో ఈ సారి ఈసారి సంక్రాంతికి హైదరాబాద్ ప్రత్యేక సర్వీసుల ముందుస్తు ప్రణాళిక చేయలేదని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

భౌతిక స్వాధీనత ప్రకటన

(రూల్ 8 (1) ప్రకారం U/s 13(4) of SARFAESI Act స్థిరాస్తి కొరకు)

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్") [illegible] NDVL1TF2210070005 [illegible] రూ.43,71,936/- [illegible] 31-01-2024 [illegible] Crl.M.P.No.670/2025 dt. 11.11.2025 [illegible] 16.12.2025 [illegible]

స్థిరాస్తి షెడ్యూల్ వివరాలు

[illegible]

తేదీ: 16.12.2025
ప్రదేశం: రాజమండ్రి

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

తాగునీటి సమస్య పరిష్కారం దిశగా కీలక అడుగు

ఏర్పాట్లపై చర్చిస్తున్న మంత్రి దుర్గేశ్, ఏపీఎస్ఎస్‌డీసీ ఛైర్మన్ శేషారావు

పెరవలి, న్యూస్‌టుడే: ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాలకు రక్షితనీటిని అందించడానికి కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందని మంత్రి కందుల దుర్గేశ్, రాష్ట నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావులు పేర్కొన్నారు. ఈనెల 20న ఉదయం 9.30లకు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పెరవలికి రానున్న సందర్భంగా సభాప్రాంతాన్ని, హెలిప్యాడ్‌ను పరిశీలించారు. ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాలకు జల జీవన్‌మిషన్‌లో భాగంగా రూ.3,050కోట్ల నిధులతో నిర్మించబోయే వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు భూమి పూజ అనంతరం బహిరంగసభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం కేవలం గ్రామాలలో తాగునీటిని ఇవ్వడానికి పైపు లైన్లు కొంతమేర వేసి ఆ నిధులను మళ్లించేశారన్నారు. విజ్జేశ్వరం, ధవళేశ్వరం నుంచి శుద్ధజలాలను 23 నియోజకవర్గాలలోని 66మండలాలకు తాగునీటిని అందించనున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధునాతన సాంకేతికతతో గోదావరి జలాలు శుద్ధి చేసి ఇంటింటికి తాగునీటిని పంపిణీచేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతుందన్నారు. దీనికి అవసరమైన పూర్తి ఏర్పాట్లు చేశామని కొవ్వూరు ఆర్డీవో రాణిసుస్మిత, డీఎస్పీ దేవకుమార్‌లు మంత్రి దుర్గేశ్ దృష్టికి తీసుకువెళ్లారు. కార్యాక్రమంలో ఎస్ఈలు బి.వెంకటగిరి, జి.త్రినాథ్‌బాబు, డీఈ శ్రీనివాసబాబు, కూటమినాయకులు పిప్పర రవి, అతికాల వెంకటరామకృష్ణమ్మ, సింహాద్రి రామకృష్ణ, కోటిపల్లి మురళీకృష్ణ, నందిప శ్రీనివాసచక్రవర్తి, శ్రీనివాసు, నాగేశ్వరావు ఉన్నారు.

అంతరించిపోతున్న సముద్ర జీవుల రక్షణపై కార్యశాల

సమావేశంలో మాట్లాడుతున్న సీసీఎఫ్ మూర్తి

రాజానగరం, న్యూస్‌టుడే: అంతరించిపోతున్న సముద్ర జంతుజాలాల మరణాల తగ్గింపు, వాటి సంరక్షణపై ఏపీ ఫారెస్ట్ అకాడమీ కార్యాలయంలో గురువారం కార్యశాల నిర్వహించారు. రాజమహేంద్రవరం సర్కిల్ సీసీఎఫ్ బీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ఆలివ్ రిడ్లే తాబేళ్ల సంరక్షణ ప్రాముఖ్యం, సముద్ర జీవ వైవిధ్యం, పర్యావరణ ప్రాధాన్యం, రక్షిత సముద్ర జాతుల మరణాలను తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. రాష్ట్ర అదనపు ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారిణి శాంతిప్రియ పాండే ఆన్‌లైన్ ద్వారా పాల్గొని మాట్లాడారు. ఆలివ్ రిడ్లే సంతానోత్పత్తి, గూడు కట్టుకోవడం, వలసల కాలంలో రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. విశాఖపట్నం డీఐజీ గోపీనాథ్ జెట్టి ఆన్‌లైన్‌లో మాట్లాడుతూ వాటి రక్షణలో మెరైన్ పోలీసుల పాత్రను వివరించారు. కాకినాడలోని ఇండియన్ కోస్ట్ గార్డ్స్ అసిస్టెంట్ కమాండెంట్ సూర్యతేజ మాట్లాడుతూ సిబ్బంది విధుల్లో భాగంగా వన్యప్రాణులను సంరక్షించడంలో తమ అనుభవాలు వివరించారు. కాకినాడ జిల్లా మత్స్యశాఖ అధికారి జి.గోపి మాట్లాడుతూ ఫిషింగ్ నెట్‌లకు టెడ్-టర్టల్ ఎక్స్‌క్లూడర్ పరికరాన్ని ఉపయోగించడంతో వాటిని కాపాడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ట్రీ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ సుప్రజా ధరణి, భీమవరం ఇన్‌ఛార్జి జిల్లా అటవీ అధికారులు వి.ప్రభాకరరావు, ఎంవీ ప్రసాదరావు(అమలాపురం), ఎస్.రామచంద్రరావు(కాకినాడ), ఫారెస్ట్ అకాడమీ ఫ్యాకల్టీ శ్రీహరిగోపాల్, టి.శ్రీనివాసరావు, శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: 2027 పుష్కరాలకు గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ఆలయాల అభివృద్ధికి దేవాదాయ ధర్మాదాయ శాఖ నిధులు విడుదల చేసింది. తొలి విడత రూ.10 కోట్లు మంజూరు చేసింది. పెరవలి మండలంలో అన్నవరప్పాడులో వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించారు. రాజమహేంద్రవరంలో చంద్ర సత్రం భవన మరమ్మతులకు రూ.75 లక్షలు, ఆర్యాపురం రామసత్యనారాయణ ఆలయం పనులకు రూ.కోటి, ధవళేశ్వరం లక్ష్మీజనార్దన స్వామి ఆలయంలో పనులకు రూ 1 కోటి మంజూరు చేశారు. నగరంలో గంటాలమ్మ గుడి వీధిలో అన్నదాన భవన పునఃనిర్మాణానికి రూ 70 లక్షలు, పీఎంకే సత్రంలో హాల్ నిర్మాణానికి రూ 3 కోట్లు, గౌతమీ జీవకారుణ్య సంఘంలో భవనాల నిర్మాణానికి రూ. 2.80 కోట్లు, వెంకటేశ్వర స్వామి ఆలయంలో కల్యాణ మండపం పనులకు రూ. 60 లక్షలు, లక్ష్మీవారపుపేటలో ఆలయం పనులకు రూ. 55 లక్షలు కేటాయించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	17,500
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact:
9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

రాజమండ్రి, అనకాపల్లిల్లో ప్రా॥కం॥ & ప్రాజెక్టుల్లో సె॥గార్డ్స్, సూపర్‌వైజర్స్, ఆయాలు స్త్రీ/పు, జీ:12to15 వేలు, రూం+భో. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్. RJY. 9392269369.

మా ఆఫీసు నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జీలు, క్యాషియర్స్, Male, Female కావలెను. ✆ 96423 75791

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396999669.

ఆమలాపురంలో ఎలక్ట్రికల్ టూ వీలర్ (ఏథర్) షోరూం నందు పని చేయుటకు సేల్స్‌మేనేజర్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont. Cell: 800 888 4256.

HEALTH & CARE

RHEUMATOLOGY

రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు
MD, DM (Rheumatology, NIMS, HYD)
20-12-2025న (శనివారం) 11 Am to 5 PM వరకు
రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిసిసి ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద
ఫోన్: 94929 41177
మరియు
21-12-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

కాకినాడ నగరంలో ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు 45 సం॥లోపువారు సెక్యూరిటీ గార్డ్స్, లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. PF + ESI సౌకర్యాలతో ఆకర్షణీయమైన జీతం. ✆ 9989530260, 9959685528.

తూ॥గో॥, ప॥గో॥జిల్లాలలో Ready to Cook Frozen Foodsలో పని చేయుటకు మార్కెటింగ్‌ఎగ్జిక్యూటివ్స్ M/Fకావలెను. జీతం + అలవెన్స్. ✆ 79899 86740.

TO LET

COMMERCIAL

కాకినాడ, రామారావుపేట 3 లైట్స్ జం॥, బిల్డింగ్ 1300Sft. ఈచ్ ఫ్లోర్ గవర్నమెంట్ ఆఫీస్, కార్పొరేట్ పరమ్స్‌కు లిఫ్ట్, జనరేటర్‌తో అద్దెకు. ✆ 9441117819

JOBS

వైజాగ్ షాపింగ్ మాల్‌లో పని చేయుటకు 18-35 వయసు యువతీ, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 పు, వసతి. 9704637370, 9949904532.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-75 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల నాణ్యతకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు.

రాజమహేంద్రవరం

డైట్ కళాశాలలో అష్టావధానం

బొమ్మూరు: బొమ్మూరులోని డైట్ కళాశాలలో గురువారం గణిత అష్టావధానం నిర్వహించారు. అవధాని ఎం.నాగార్జున, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. వింత చదరంగం, 325తో భాగాహారం, వర్గబేధం, గుణకారం తదితర అంశాలపై ఛాత్రోపాధ్యాయులు సౌందర్య, రమ్యశ్రీ, మాధురి, సర్తాజ్ పృచ్ఛకులుగా వ్యవహరించారు. అప్రస్తుత ప్రసంగం అంశానికి పృచ్ఛకులుగా ప్రిన్సిపల్ కె.వి.సూర్యనారాయణ మాట్లాడారు. గణిత శాస్త్రంలో కష్టమైన అంశాలపై పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు అవధాని అబ్బురపరిచే సమాధానాలు ఇచ్చారు.

కొవ్వూరు డీవైఈవోగా దిలీప్‌కుమార్

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: కొవ్వూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి (ఎఫ్ఏసీ)గా బి.దిలీప్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం అర్బన్ రేంజ్ డీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. డీవైఈవోగా బాధ్యతలు స్వీకరించిన దిలీప్‌కుమార్‌ను డీఎస్ఈవో కె.వాసుదేవరావు, పలు ఉపాధ్యాయ సంఘాలు శుభాకాంక్షలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1
మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
83282 39927, 80089 02897

సమస్య : స్థానిక ఏవీ అప్పారావు రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదు. - సుబ్బారావు

సమస్య : స్థానిక పి అండ్ టి కాలనీలో వీధి దీపాలు సక్రమంగా పని చేయడం లేదు - లక్ష్మీ

సమస్య : మున్సిపల్ కాలనీలో వీధి దీపాల సమస్య ఎక్కువగా ఉంది. - సునీల్

సమాధానం: పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. - విమల, ఎలక్ట్రికల్ విభాగం ఏఈ

– న్యూస్‌టుడే, టి.నగర్

పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

కాలువ నిర్మాణ పనుల పరిశీలన

టి.నగర్, న్యూస్‌టుడే: నగరంలో ముంపు నివారణలో భాగంగా ప్రారంభించిన కాలువల ఆధునికీకరణ పనులు వేగవంతం చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. గురువారం 44వ డివిజన్‌లో జరుగుతున్న కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. రానున్న పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని పనులు సకాలంలో పూర్తి చేయాలని యంత్రాంగానికి సూచించారు. మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఖేల్ మహోత్సవ్

ఫుట్‌బాల్‌లో విజయం సాధించిన బాలుర జట్టు

శ్యామల సెంటర్, న్యూస్‌టుడే: సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. రెండు రోజులపాటు నగరంలోని ఎస్‌కేవీటీ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో కబడ్డీ బాలుర విభాగంలో లాలాచెరువు హైస్కూల్, ఖోఖోలో సిటీ మున్సిపల్ స్కూల్, వాలీబాల్‌లో ఆనందనగర్ మున్సిపల్ స్కూల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్‌లో ఎస్‌కేవీటీ హైస్కూల్ జట్లు విజయం సాధించాయి. ● బాలికల విభాగంలో కబడ్డీ, వాలీబాల్‌లో లాలాచెరువు హైస్కూల్, ఖోఖోలో సిటీ మున్సిపల్ స్కూల్, ఫుట్‌బాల్‌లో నెహ్రూనగర్ మున్సిపల్ స్కూల్, యోగాలో శ్రీనివాస రామానుజన్ మున్సిపల్ స్కూల్ జట్లు విజయం సాధించాయి. విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందించారు. పీడీలు పీపీ కృష్ణకుమార్, బి.కల్యాన్, సింహాద్రి, విజయ్ విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలకు నూతన శోభ..!

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

ఎస్సీ బాలికల వసతి గృహ సముదాయ భవనంపై కొత్తగా నిర్మించిన గది

సాంఘిక, గిరిజన సంక్షేమ గృహాల్లో సమస్యలు తొలగనున్నాయి. మౌలిక సదుపాయాలు మెరుగుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే వసతిగృహ భవన మరమ్మతులు, సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు చేయడంతో పనులు చేపడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వం పేద విద్యార్థులు ఉండే సంక్షేమ వసతి గృహాలను పట్టించుకోకుండా వదిలేసింది. కనీస మరమ్మతులకు కూడా నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసింది. దీంతో అసౌకర్యాల మధ్య ఏళ్ల తరబడి విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం వీటిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేస్తోంది.

దశలవారీగా పనులు

రాజమహేంద్రవరం నగరంలో ఎనిమిది ఎస్సీ వసతి గృహాలకు గాను రెండు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఆరు హాస్టళ్లలో మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.69.56 లక్షల నిధులు విడుదలయ్యాయి. ఇప్పటికే కొన్ని హాస్టళ్లలో దశల వారీగా పనులు పూర్తి చేయగా మరికొన్నింట్లో జరుగుతున్నాయని రాజమహేంద్రవరం సహాయ సాంఘిక సంక్షేమాధికారి సత్యనారాయణ తెలిపారు.

కేటాయింపు ఇలా..

గణేష్‌చౌక్ వద్ద ఎస్సీ బాలికల వసతి గృహానికి రూ.10.87, ఆర్ట్స్ కళాశాల వద్ద మూడు ఎస్సీ బాలికల వసతి గృహసముదాయానికి రూ.14.64, కళాశాల బాలుర వసతి గృహానికి రూ.27.03, పాఠశాల ఎస్సీ బాలుర వసతి గృహానికి 17.02 లక్షల చొప్పున నిధులు విడులయ్యాయి.

మరిన్ని నిధులకు ప్రతిపాదనలు

ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలోని ఎస్సీ కళాశాల బాలికల వసతి గృహంలో పేపరుమిల్లు ఇచ్చిన సీఎస్ఆర్ నిధులు రూ.3 లక్షలతో చేతి పంపు, వంట షెడ్ రూఫ్, ప్రహరీ వెనుక భాగంలో కంచె ఏర్పాటు చేశారు. ఇక్కడ బాలుర వసతి గృహంలో రూ.5.9 లక్షలతో ఎలక్ట్రికల్ పనులు, డైనింగ్ హాల్ ఏర్పాటు చేశారు. ఇంకా కొన్ని పనులు కొనసాగుతున్నాయి. ఈ రెండు హాస్టళ్ల అభివృద్ధికి రూ.66 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సీఎస్ఆర్ నిధులతో మిగిలిన పనులు పూర్తి చేయనున్నట్లు గిరిజన సంక్షేమాధికారిణి జ్యోతి తెలిపారు.

యూటీఎఫ్ నగర శాఖ ఎన్నిక ఏకగ్రీవం

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: నగరంలోని యూటీఎఫ్ హోంలో సంఘ నగర శాఖ నూతన కౌన్సిల్ ఎన్నికలు గురువారం జరిగాయి. గౌరవ అధ్యక్షుడు వి.సుబ్బారెడ్డి, అధ్యక్షుడు జీవీవీ అప్పారావు, సహాధ్యక్షురాలు లక్ష్మి, జనరల్ సెక్రటరీ ఎస్.తేజ విజయకుమార్, కోశాధికారి రాజగోపాల్, కార్యదర్శులు ఎం.శివాజీ, జేవీవీ సుబ్బారావు, సీహెచ్‌వి గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

21న కబడ్డీ జట్టు ఎంపిక

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: జిల్లా కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో పురుషుల కబడ్డీ జట్టు ఎంపికలు ఈ నెల 21న మధ్యాహ్నం 2గంటలకు ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తారని సంఘ కార్యదర్శి బురిడి త్రిమూర్తులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి క్రీడాకారులు హాజరు కావాలని కోరారు.

సొసైటీ సభ్యులకు న్యాయం చేయాలి

దేవీచౌక్, న్యూస్‌టుడే: ఏపీ పేపరుమిల్లు మల్టీపర్పస్ కో ఆపరేటివ్ సొసైటీలో డిపాజిట్ చేసిన డిపాజిట్లకు మిల్లు యాజమాన్యం న్యాయం చేయాలని పేపరుమిల్లు రిటైర్డ్ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరారు. గురువారం రాజమహేంద్రవరంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు మద్దతి సోమరాజు, పి.ఉమామహేశ్వరరావు, కె.బల్చిరాజు తదితరులు మాట్లాడారు. సొసైటీలో తాము డిపాజిట్ చేసిన సొమ్ముకు నెలనెలా వడ్డీ కూడా ఇవ్వడం లేదని వాపోయారు. సొసైటీలో సుమారు రూ.4 కోట్లు డిపాజిట్లు ఉంటే పాలకవర్గం రూ.2.5 కోట్ల వరకు అవకతవకలకు పాల్పడిందని ఆరోపించారు. కె.అంజనేయులు, పి.సురేష్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థుల రక్తదానం

ఏవీఏ రోడ్డు: రాజమహేంద్రవరం ఆదిత్య కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూత్ రెడ్ క్రాస్ విద్యార్థులు గురువారం రక్తదానం చేశారని కళాశాల డైరెక్టర్ గంగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రిపబ్లిక్ డే పెరేడ్‌కు ఎంపికైన హరిప్రియని అభినందించారు. ప్రధానాచార్యులు ఫణికుమార్, రెహమాన్, చంద్రశేఖర్ రామకృష్ణ, రమాదేవి పాల్గొన్నారు.

పోటీ పడ్డారు.. బహుమతులు సాధించారు

● 'ఈనాడు–ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో పాఠశాల యాజమాన్యం

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: హుకుంపేట ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్లో గురువారం ఈనాడు ఈటీవీ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌ఛార్జి టి.మురళీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం, విషయ పరిజ్ఞానం పెంపొందించేందుకు క్విజ్ పోటీలు దోహదపడతాయన్నారు. జి.ఒలివా ఏంజిల్ (9వ తరగతి), పి.షైనీ షారోన్ (7వ తరగతి), కె.అమృత (7వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను మురళీధర్‌రావు, ప్రిన్సిపల్ వి.సత్యవేణి అందించారు. ఎం.సింధు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.

'ఉపాధి' పథకం పేరు మార్పు సరికాదు : హర్ష కుమార్

టి.నగర్: పార్లమెంట్‌లో చేసిన చట్టాలను మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదని మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ విమర్శించారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉపాధి పథకానికి గాంధీ పేరును తొలగించడం దారుణమన్నారు. భాజపా అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటి వరకు ప్రజలకు ఉపయోగపడే ఒక్క చట్టం కూడా తీసుకురాలేకపోయిందన్నారు. అన్ని వర్గాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనేక చట్టాలను తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం కార్పొరేట్‌కు అనుకూలమైన పాలన సాగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నోరు మెదపడం లేదన్నారు. కనీసం ప్రాజెక్టు నిర్మాణాన్ని పరిశీలించేందుకు ఎవరినీ అనుమతించడం లేదన్నారు.

నగరంలో తెలుగుతమ్ముళ్ల సందడి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ రాజమహేంద్రవరం పర్యటన నేపథ్యంలో తెలుగు తమ్ముళ్లలో కొత్త జోష్ మొదలైంది. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా అధికార హోదాలో నగరానికి వస్తున్న ఆయనకు ఘనంగా స్వాగతం పలికేందుకు అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. నగర ముఖద్వారం క్వారీ ఏరియా వద్దకు భారీగా కార్యకర్తలు, అభిమానులు చేరుకొని జెండాలతో నినాదాలు చేస్తారు. అక్కడ నుంచి లాలాచెరువు జంక్షన్ మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి, కేంద్ర కారాగారం మీదుగా అటానమస్ కళాశాలకు చేరుకొంటారు. మధ్యలో జంక్షన్ వద్ద భారీ కటౌటు ఏర్పాటు చేశారు. మంత్రి లోకేశ్ కాన్వాయ్ వచ్చే దారి పొడవునా జెండాలు, భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు.

లాలాచెరువు సెంటర్‌లో భారీ కటౌట్

మార్గం ఇలా.. నడిచేదెలా..?

నగరంలోని రామకృష్ణ మఠం నుంచి కంబాలచెరువు జంక్షన్‌కు వెళ్లే ప్రాంతంలోని కాలినడక మార్గం అధ్వానంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో బాటసారులు ఫుట్‌పాత్‌పై వెళ్లలేక మెయిన్ రోడ్డు పై నడుస్తున్నారు. దీనిపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్నా అధికారులు స్పందించటం లేదని ఆరోపిస్తున్నారు. - న్యూస్‌టుడే, కోటగుమ్మం

దుమ్ము, ధూళితో వెతలు

ఐ.ఎల్.టి.డి పైవంతెన మార్గంలో ప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్న పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి చేరుకునే ప్రధాన రహదారి కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఎక్కువగా ఇసుక లారీలు వెళ్తుండటంతో ఐ.ఎల్.టి.డి కూడలి నుంచి రైల్వే గ్రౌండ్ వరకు సుమారు కిలోమీటరన్నర ప్రాంతమంతా పూర్తిగా ఇసుక, దుమ్ము కమ్మేసింది. -న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మూత లేని మ్యాన్‌హోల్

నగరంలోని నిత్యం రద్దీగా ఉండే సీతంపేట మున్సిపల్ పాఠశాల రోడ్డులో మూతలేని మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా ఉంది. దీని సమీపంలోనే పాఠశాల ఉందని.. సంబంధిత యంత్రాంగం స్పందించి మూత ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ప్రమాదకరంగా ఫ్యూజ్‌పెట్టెలు

రామచంద్రరావు పేటలో విద్యుత్తు ఫ్యూజ్‌పెట్టెలు ప్రమాదకరంగా ఉన్నాయి. చేతికందే ఎత్తులో ఎటువంటి రక్షణ ఏర్పాట్లు లేకుండా దర్శనమిస్తున్నాయి. ఎటువంటి ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి పరిస్థితి చక్కదిద్దాలని నగర ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

లింక్ దస్తావేజులు పోయినవి

నా క్లయింటు తుట్టగుంట కనకదుర్గ, W/o. తుట్టగుంట వి.వి.సత్యనారాయణమూర్తి, డో.నెం. 6-130/2, అరవింద నగర్, పిడింగొయ్య, రాజమండ్రి రూరల్, తూ॥గో॥జిల్లా వారు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు యొక్క ఒరిజినల్ లింక్ దస్తావేజులు 1) 2860/1986, Dt. 3-4-1986, SRO, రాజమండ్రి, 2) 6289/1988, Dt. 1-9-1988, SRO, రాజమండ్రి, 3) 7374/1989, Dt. 16-10-1989, SRO, రాజమండ్రి నెంబర్లు గల లింక్ దస్తావేజులు ది. 05-12-2025వ తేదీన నా క్లయింటు రాజమండ్రి ప్రకాష్‌నగర్ వద్ద కలర్ జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా ప్రకాష్‌నగర్ రౌండ్ పార్కు వద్ద పడిపోయినవి. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక ఎవరికైన దస్తావేజులు దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

బి.ప్రభాకరరావు, అడ్వకేటు
డో.నెం. 17-17/1, అన్నపూర్ణమ్మపేట
రాజమండ్రి, సెల్: 9440916878

అసత్యాలు ప్రచారం చేయడంలో జగన్ దిట్ట : నల్లమిల్లి

మాట్లాడుతున్న అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

దేవీచౌక్, న్యూస్‌టుడే: అసత్యాలు ప్రచారం చేయడంలో జగన్‌మోహన్‌రెడ్డి దిట్ట అని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు. గురువారం రాజమహేంద్రవరంలోని ప్రెస్‌క్లబ్‌లో అనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. యూరియా, ధాన్యం సేకరణ, వైద్య కళాశాలల పీపీపీ విధానంపై జగన్ తప్పుడు ప్రచారం చేస్తూ రైతులు, ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రబీ సీజన్‌లో ఒక్కోరైతుకు ఎకరానికి మూడు బస్తాలు చొప్పున మూడు విడుతలుగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఎరువులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీ ఇస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లిస్తున్నారన్నారు.

స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం సందర్శన

మదర్‌థెరిసా విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నటుడు సుమన్

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమాన్ని గురువారం ప్రముఖ సినీ నటుడు సుమన్ సందర్శించారు. కాకినాడలోని ఓ కార్యక్రమానికి వెళ్తూ మధ్యలో నగరంలోని వృద్ధాశ్రమానికి వచ్చారు. మదర్‌థెరిసా విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 ఏళ్లుగా స్వర్ణాంధ్ర నిర్వాహకులు రాంబాబు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం వృద్ధులతో మాట్లాడారు. రామిరెడ్డి, సింధు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణంరాజు మృతికి సంతాపం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: సీనియర్ ఫొటోగ్రాఫర్, రాజా ఫొటో స్టూడియో అధినేత అల్లూరి కృష్ణంరాజు(86) మృతికి రాజమహేంద్రవరం గోదావరి ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్ రిలేటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంతాపం వ్యక్తం చేసింది. ఆయన 1978లో నగర ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, 1992లో ఉమ్మడి జిల్లా ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా సేవలందించారు. అల్లు బాబి, రావ్‌అండ్‌రావ్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష

సూచనలు చేస్తున్న కమిషనర్ రాహుల్ మీనా

టి.నగర్, న్యూస్‌టుడే: నగరంలో పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. రానున్న పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని శాశ్వత ప్రాతిపదికన తలపెట్టిన పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. రోడ్ల విస్తరణ, కాలువల ఆధునికీకరణ, పార్కుల సుందరీకరణ పనుల వివరాలను నమోదు చేయాల్సి ఉందన్నారు. అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఎస్ఈ ఇన్‌ఛార్జి రీటా, ఈఈ మదర్షా ఆలీ తదితరులు పాల్గొన్నారు.

కనక మహాలక్ష్మికి విశేష పూజలు

దర్శనానికి బారులుదీరిన భక్తులు
(అంతర చిత్రం) కనక మహాలక్ష్మి అమ్మవారు

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: కంబాలచెరువు ప్రాంతంలో ఉన్న కనక మహాలక్ష్మీ అమ్మవారికి మార్గశిర మాసోత్సవాల ముగింపులో భాగంగా అర్చకులు పంచామృతాలతో అభిషేకాలు చేసి, విశేషంగా అలంకరణ చేశారు. గురువారం వేకువ జాము నుంచే భక్తులు ఆలయం వద్ద దర్శనానికి బారులుదీరారు. భక్తులే స్వయంగా అమ్మవారికి పసుపు, కుంకుమలతో, క్షీరాభిషేకం, జలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ అప్పారావు దంపతులు, గన్ని కృష్ణ, జనసేన నాయకుడు అనుశ్రీ సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు ఆరు వేల మందికి అన్నదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఉర్లంకల షణ్ముఖరావు, రవి, లోకేష్, నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఉద్యోగుల నిరసన

నినాదాలు చేస్తున్న ఉద్యోగులు

దేవీచౌక్, న్యూస్‌టుడే : బీమా రంగంలో నూరు శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను వ్యతిరేకిస్తూ ఎల్ఐసీ ఉద్యోగులు రాజమహేంద్రవరం మోరంపూడి సమీపంలోని డివిజనల్ కార్యాలయం వద్ద గురువారం మధ్యాహ్నం భోజన విరామసమయంలో ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం నాయకులు ఎం.కోదండరామ్, మాథ్యూస్, వీరకిషోర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎఫ్‌డీఐ పరిమితిని నూరుశాతానికి పెంచి దేశంలో కార్యకలాపాలు నిర్వహించడానికి విదేశీ మూలధనానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం దారుణమన్నారు. రేఖ, పుష్పకుమారి, శరణ్య, శ్రీదేవి, శిరీష, రామలక్ష్మి, షఫీ, ఈశ్వరరావు, సత్యదేవా, పిఎస్ఎన్ రాజు, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ఆదుకోవాలి

డీఆర్వోకు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: చేనేత కార్మికులను ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి నేత నల్లా రామారావు తదితరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టరేట్‌లో డీఆర్వో సీతారామమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే 593 చేనేత సొసైటీలు మూతపడ్డాయన్నారు. చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం రూ.300 కోట్లు కేటాయించి కార్మికులను ఆదుకోవాలని కోరారు.

అవగాహన కల్పిస్తున్న ప్రశాంత్‌కుమార్

మోసాన్ని గుర్తిస్తే ఫిర్యాదు చేయాలి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: వస్తువులపై తయారీ, వినియోగం తేదీలు, తయారుదారు పేరు, చిరునామా తదితర వివరాలు తప్పనిసరిగా ఉండాలని, ఎక్కడైనా మోసాలు గుర్తిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్‌కుమార్ అన్నారు. గురువారం రాజమహేంద్రవరంలోని పుష్కర్‌ఘాట్ వద్ద రిలయన్స్‌మార్ట్‌లో వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫుడ్ లైసెన్సు, ఐఎస్ఐ మార్క్, హాల్‌మార్క్ ఉన్న వస్తువులనే కొనుగోలు చేయాలని సూచించారు. వినియోగదారుల రక్షణ మండలి సభ్యుడు జి.అనంతరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీ శిల్ప బజార్
అఖిల భారత హస్తకళలు మరియు చేనేత వస్త్రముల ప్రదర్శన - అమ్మకము
15-12-2025 నుండి 21-12-2025 వరకు
10:00 AM To 9:00 PM
వేదిక: శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామివారి కళ్యాణ మండపం, గాంధీ విగ్రహం సమీపంలో జాంపేట, రాజమహేంద్రవరం-533103
లేపాక్షి హేండీక్రాఫ్ట్స్ ఎంపోరియం
ఎ.పి.హేండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (గవర్నమెంట్ ఆఫ్ ఎ.పి. అండర్‌టేకింగ్)
గోకవరం బస్టాండ్ దగ్గర, రాజమహేంద్రవరం
98499 00943, 0883-2475757
DEVELOPMENT COMMISSIONER (HANDICRAFTS)
Ministry of Textiles
Government of India, New Delhi



కీ॥శే॥ గంటా వీరభద్రరావు గారు
మరణం: 19-12-1990

35వ వర్ధంతి

మీరు లేకుండా 35 సం॥లు గడచినా మీరు ఎప్పుడూ మా మనస్సుల్లో ఉన్నారు. మా ఉన్నతికై నిరంతరం శ్రమించి మా బతుకుబాటను తీర్చిదిద్దారు. మీరు లేనిలోటు పూడ్చలేనిది. మీ పవిత్రాత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ...

భార్య: పద్మావతి
కుమారులు : ప్రకాష్, సింహాచలం(బాలి) — కోడళ్లు: రూప, లక్ష్మి శ్రీవల్లి
కుమార్తె : అనూరాధ — అల్లుడు: దాలయ్య
మనుమలు : భద్ర హేమంత్ - సౌజన్య, భద్ర ప్రశాంత్
మనుమరాండ్రు : రుత్తల లక్ష్మిశ్రుతి - సిద్దార్థ శంకర్, గంటా శ్వేత

శ్రీ నారాయణ జ్యూయలరీ మార్ట్
మెయిన్‌రోడ్, రాజమండ్రి, ఫోన్: 2475773
శ్రీ గోల్డెన్ సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ A/C
మోరంపూడి, గణేష్‌నగర్, రాజమండ్రి, Cell: 98495 79567

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

విద్యుత్తు సరఫరాకు అంతరాయం రేపు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి గ్రామంలో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని గురువారం విద్యుత్తు శాఖ ఈఈ నటరాజన్ ఓ ప్రకటనలో తెలిపారు. అనపర్తిలోని అనపోతవరం సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు చేయనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ధరణికోట, తహసీల్దారు కార్యాలయం ఏరియా, పాతవూరు తదితర ప్రాంతాల్లో శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రేపటి నుంచి వివేకామృతం

బిక్కవోలు, న్యూస్‌టుడే: ట్రూత్ వివేకామృతం ఆధ్యాత్మిక సంస్థ వార్షికోత్సవాలు ఈనెల 20 నుంచి 28 వరకు బలభద్రపురం ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. వ్యవస్థాపకులు, ఆధ్యాత్మిక గురువు వివేకానంద తొమ్మిది రోజుల పాటు ఉపనిషత్తులు, భగవద్గీత, బ్రహ్మసూత్రాలు వంటి అమూల్యమైన తత్వ జ్ఞాన రహస్యాలు ప్రవచిస్తారని తెలిపారు.

CHANGE OF NAME

I, **VUPPALA VIJAYA KUMAR** S/o. China Veerabhadra Rao, D.No. 17-24-8/2a, Vangaviti vari Veedhi, Ramalayam, Seetham peta, Rajahmundry Urban-533101. E.G.Dt. I have changed my name from **UPPALA VIJAYA KUMAR** (Old name) to **VUPPALA VIJAYA KUMAR** (New name) hence forth I am being called **VUPPALA VIJAYA KUMAR** S/o. China Veerabhadra Rao for all purposes.

CHANGE OF NAME

I **SATYAVATHI CHEKKAPALLI** W/o Pullarao Chekkapalli, D.No: 6-19, Musalamma Temple Street, Kadiyapulanka, Kadiam Mandal E.G.Dt, A.P.-533126. I have changed my Name from **SATYAVATHI CHAKKAPALLI** (Old Name) to **SATYAVATHI CHEKKAPALLI** (New Name). Henceforth I am being called **SATYAVATHI CHEKKAPALLI** W/o Pullarao Chekkapalli, for all purposes.

CHANGE OF NAME

I **PULLARAO CHEKKAPALLI** S/o Sattiraju Chekkapalli, D.No: 6-19, Musalamma Temple Street, Kadiyapulanka, Kadiam Mandal E.G.Dt, A.P.-533126. I have changed my Name from **PULLARAO CHAKKAPALLI** (Old Name) to **PULLARAO CHEKKAPALLI** (New Name). Henceforth I am being called **PULLARAO CHEKKAPALLI** S/o Sattiraju Chekkapalli, for all purposes.

CHANGE OF NAME

I **PARVATHI CHEKKAPALLI** W/o Pola Raju Chekkapalli, D.No: 6-19, Musalamma Temple Street, Kadiyapulanka, Kadiam Mandal E.G.Dt, A.P.-533126. I have changed my Name from **PARVATHI CHAKKAPALLI** (Old Name) to **PARVATHI CHEKKAPALLI** (New Name). Henceforth I am being called **PARVATHI CHEKKAPALLI** W/o Pola Raju Chekkapalli for all purposes.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 95333 66637

కొత్త స్తంభం ఏర్పాటు

స్పందనకు వందనం

కొంతమూరు: కొంతమూరు భవానీనగర్‌లో విద్యుత్తు స్తంభం ఒకటి ఒరిగింది. తుప్పలు, తీగలు అలుముకుని ఉన్నాయి. దీనిపై 'ఈనాడు'లో మంగళవారం 'ఒరిగిన విద్యుత్తు స్తంభం' శీర్షికతో వార్త ప్రచురితమైంది. అధికారులు స్పందించి కొత్తది ఏర్పాటు చేశారు. తుప్పలు తొలగించారు.

ఆదికవి నన్నయకు అభివృద్ధి హారం

రాజానగరం, సీతానగరం, న్యూస్‌టుడే: కొంత కాలం క్రితం వరకు నన్నయ విశ్వవిద్యాలయంలో అనేక సమస్యలు ఉండేవి. అభివృద్ధి పక్కన పెడితే ఆ సమస్యలకు పరిష్కారం కూడా ఉండేది కాదు. గత వైకాపా ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదు. కూటమి సర్కారు వచ్చిన తర్వాత పరిస్థితి మారింది. పలు అభివృద్ధి పనులు జరిగాయి.

నివాసయోగ్యంగా..

నన్నయ సుందరీకరణ వీసీ బంగ్లాతో ప్రారంభమైంది. ఇప్పటివరకు నివాస యోగ్యంగా లేని బంగ్లాను వీసీ ప్రసన్నశ్రీ పూర్తిగా మరమ్మతులు చేయించారు. ప్రస్తుతం ఆమె అక్కడే నివాసం ఉంటున్నారు.

ఆకర్షణీయంగా ప్రధాన మార్గం..

2 కి.మీ. మేర సెంట్రల్ లైటింగ్

హైవే నుంచి సుమారు రెండు కిలోమీటర్ల పొడవునా ఉండే ప్రధాన రహదారి మధ్యలో డివైడర్, లైటింగ్ ఏర్పాటు చేశారు. దాదాపు రూ. కోటితో సౌరశక్తితో పని చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతానికి సుమారు రూ. 40 లక్షలతో ఈ మార్గాన్ని ఇటీవల ఆకర్షణీయంగా మార్చారు. పెయింటింగ్‌లు, రిఫ్లెక్టివ్ స్టడ్‌లతో అందంగా తీర్చిదిద్దారు. ప్రాంగణంలో చాలాచోట్ల కొత్త మొక్కలు నాటారు.

కొన్ని ప్రధాన వసతులు..

● భూగర్భ జల పునరుజ్జీవనానికి సీపేజ్ పిట్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ● రూ. 36 లక్షలతో వాటర్ హార్వెస్టింగ్ నిర్మిస్తుండగా చురుగ్గా పనులు జరుగుతున్నాయి. ● ప్రాంగణంలో జలాశయాన్ని పునరుద్ధరించి, ప్రకృతి రమణీయతకు నెలవుగా తీర్చిదిద్దారు. ● డిజిటల్ ల్యాండ్ స్కేపింగ్, పర్యావరణ పర్యవేక్షణ చొరవలో భాగంగా క్యాంపస్‌లోని అన్ని మొక్కలను జియోట్యాగ్ చేశారు. ● కన్వెన్షన్ సెంటర్ వెనుక బొటానికల్ గార్డెన్‌ను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణతో భద్రత చర్యలు చేపట్టారు. ● ప్రధాన స్వాగత ద్వారానికి రంగులు వేయించి, దీపాలు పెట్టించారు. ● యూనివర్సిటీలో అవసరమైన చోట చెత్తబుటలు పెట్టించి, విద్యార్థుల కోసం బల్లలు ఏర్పాటు చేశారు.

ఏర్పాట్ల పరిశీలన

నూతనంగా నిర్మించిన మూడు భవనాలను శుక్రవారం మంత్రి లోకేశ్ ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న భవనాలను, ఏర్పాట్లను నన్నయ వీసీ ఎస్. ప్రసన్నశ్రీతో కలిసి జేసీ వై. మేఘస్వరూప్ గురువారం పరిశీలించారు.

డైట్ కళాశాలలో అష్టావధానం

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరులోని డైట్ కళాశాలలో గురువారం గణిత అష్టావధానం నిర్వహించారు. అవధాని ఎం. నాగార్జున, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. వింత చదరంగం, 325తో భాగహారం, వర్గభేదం, గుణకారం తదితర అంశాలపై ఛాత్రోపాధ్యాయులు సౌందర్య, రమ్యశ్రీ, మాధురి, సర్ఫాజ్ పృచ్ఛకులుగా వ్యవహరించారు. అప్రస్తుత ప్రసంగం అంశానికి పృచ్ఛకులుగా ప్రిన్సిపల్ కె.వి. సూర్యనారాయణ మాట్లాడారు. గణిత శాస్త్రంలో కష్టమైన అంశాలపై పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు అవధాని అబ్బురపరిచే సమాధానాలు ఇచ్చారు. గణితం భాగా చేసినవారు మంచి స్థితిలో ఉంటారని సూర్యనారాయణ తెలిపారు. విద్యార్థులకు ఇటువంటి అవధానాలు ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో సత్యప్రకాష్ రెడ్డి, కృష్ణసాయి, దర్శరాజు పాల్గొన్నారు.

బీవీఆర్ చౌదరికి నాయకుల శుభాకాంక్షలు

రాజానగరం, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడిగా బొడ్డు వెంకటరమణ చౌదరి ఐదారు అయ్యారనే సమాచారంతో గురువారం వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.

పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గంగిశెట్టి వంటిబాబు, కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ నీలపాల అరవరాజు, యాదవ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ వి. నాగేశ్వరరావు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ బీవీఆర్ చౌదరిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. మండల నాయకులు మారిశెట్టి శ్రీనివాస్, కస్తూర్ ఇవరి సత్యానందం, తెలుగు యువత ప్రతినిధి కందుల బాబురాయుడు, సోడసాని ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

21న కబడ్డీ సంఘం జట్టు ఎంపికలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: జిల్లా కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో పురుషుల కబడ్డీ జట్టు ఎంపికలు ఈ నెల 21న (ఆదివారం) మధ్యాహ్నం 2గంటలకు ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తారని సంఘ కార్యదర్శి బురిడి త్రిమూర్తులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి క్రీడాకారులు హాజరు కావాలని కోరారు.

బాధితులకు స్థల స్వాధీన పత్రాల పంపిణీ

అనపర్తి గ్రామీణం: ఏళ్లుగా నివాసం ఉంటున్నా హక్కుపత్రం చేతిలో లేక ఆందోళన చెందుతున్న రామవరం ఎస్సీ ప్రాంత వాసుల ఇబ్బందులకు తెరపడింది. భూమి పత్రాలే లేకపోవడంతో సమస్యను ఇటీవల ఎమ్మెల్యే నల్లమిల్లి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో సమగ్ర సర్వే చేయించారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి, బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. గురువారం రామవరంలో ఎమ్మెల్యే నివాసంలో వద్ద 32 మంది బాధిత కుటుంబాలకు రామకృష్ణారెడ్డి చేతులమీదుగా పత్రాలు అందజేశారు. తమ సమస్య పరిష్కరించడంతో ఆ ప్రాంతవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ పత్రాలు బ్యాంకు రుణాలు పొందేందుకు, వారసులకు ఇబ్బందులేవీ లేకుండా ఉపయోగపడతాయని తహసీల్దారు అనిల్‌కుమార్, కూటమి నాయకులు తెలిపారు.

ఇళ్లపట్టాలు అందుకున్న వారితో ఎమ్మెల్యే నల్లమిల్లి

అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జీ చరవాణులు

రాజానగరం: రాజానగరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లకు 5జీ స్మార్ట్‌ఫోన్లను గురువారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అందజేశారు. రాజానగరంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల పాల్గొన్నారు. ప్రాజెక్టు పరిధిలోని 100 మంది కార్యకర్తలకు ఫోన్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అందించిన 4జీ ఫోన్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోరే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయలేకపోతున్నామని, ముఖ ఆధారిత హాజరు నమోదులో ఇబ్బందులు ఉన్నాయని అంగన్‌వాడీలు ఆందోళన చేశారు. క్షేత్రస్థాయిలో వారి సమస్యలను గుర్తించిన కూటమి ప్రభుత్వం అధునాతన ఫోన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుందన్నారు. ఏపీడీపీవీ కనకలక్ష్మి, సూపర్‌వైజర్లు జి. యస్నీమణి, వి. మేరి, ఎన్. భూదేవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

బిక్కవోలు, రాజానగరం, కడియం, అనపర్తి గ్రామీణం: బిక్కవోలు, రాజానగరం, కడియం, అనపర్తిలో మండలస్థాయి సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడలు ముగిశాయి. కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, వాలీబాల్ తదితర క్రీడలతో పాటు యోగా విభాగంలోనూ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ విజేతలుగా నిలిచిన క్రీడాకారులు జిల్లాస్థాయిలో రాజమహేంద్రవరంలో జరిగే పోటీల్లో పాల్గొంటారని అధికారులు, నిర్వాహకులు తెలిపారు.

అనపర్తి: విజేతలుగా నిలిచిన క్రీడాకారులతో అధికారులు, నాయకులు

కడియం: జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులు

పేపర్ ప్లేట్ల వ్యాపారం పేరుతో రూ.18 లక్షల మోసం

విజయవాడ: పేపర్ ప్లేట్ల తయారీలో భాగస్వామ్యం ఇస్తామంటూ మోసం చేసిన దంపతులపై విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనపర్తి గాంధీనగర్‌కు చెందిన రెంటాల విజయలక్ష్మి ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. ఆమె అయోధ్యనగర్‌లోని తల్లిదండ్రుల ఇంటికి అప్పుడప్పుడు వచ్చేవారు. ఈ క్రమంలో వారి పక్కింట్లో ఉండే దంపతులు గట్టిన వరలక్ష్మి, దుర్గాప్రసాద్ పరిచయమయ్యారు. వారు తాము పేపర్ ప్లేట్ల తయారీ చేస్తుంటామని, అందులో వాటా ఇస్తామని నమ్మబలికారు. 2022 నుంచి 2024 మధ్యకాలంలో విడతల వారీగా రూ. 18. 35 లక్షలు ఆమె ఇచ్చారు. ఆ తర్వాత భాగస్వామ్యం ఇవ్వకపోగా డబ్బులు కూడా చెల్లించలేదు. ఈ క్రమంలో ఈనెల 15న విజయలక్ష్మి అయోధ్యనగర్‌లోని వరలక్ష్మి ఇంటికి వచ్చి డబ్బులు తిరిగివ్వమని అడిగారు. వరలక్ష్మి దంపతులు ఆమెతో ఘర్షణ పడి మరోసారి డబ్బులు అడిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. దీనిపై బుధవారం అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకటన

Kanchumarthi Venkata Satyanarayana, S/o Venkat Rao, Age: 45 Years, R/o D.No.2-54, Near Ramalayam, Palacharla Village, Rajanagaram, Rjy Rural, E.G.Dist., Pin: 533102, అను నేను Maddipati Satyanarayana, S/o Venkatagiri, Age: 65 years, R/o D.No. Dosakayalapalli, Korukonda Mandal - 533292. ... Client Rs. 2,00,000/- ... 2 Cheques ... Cheque No."908416" ... "34478" Lalacheruvu SBI branch మరియు రెండు ప్రామిశరీ నోట్లు ఈ పైన తెలపబడిన వ్యక్తికి ఇచ్చినారు. ది. 17-12-2025న నా Client అప్పు తీర్చివేసినారు. కాగా సదరు Cheques మరియు ప్రామిశరీ నోట్లు పోయినవి అని సదరు మద్దిపాటి సత్యనారాయణ గారు మా క్లయింట్‌కు చెప్పడం వలన మా క్లయింట్ ముందస్తు జాగ్రతగా ఈరోజు ఈ ప్రకటన ఇవ్వడం జరిగినది. సదరు Cheques మరియు ప్రామిశరీ నోట్లు మీద ఎవరు ఎటువంటి క్రిమినల్ మరియు సివిల్ కేసులు వేసినను అవి చెల్లుబాటు కాబోవు అని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

S.FATHIMA BATUL, Advocate
28-21-3, Jampeta Market,
Rajamahendravaram, Cell: 99632 57565

పాఠశాలకు రంగులెప్పుడు?

జీపీఆర్ ఉన్నత పాఠశాల 4 ఏళ్లుగా రంగులకు నోచుకోలేదు. వైకాపా హయాంలో నాడు-నేడులో పనులు చేపట్టి పూర్తి చేసినా రంగులు మాత్రం వేయలేదు. గ్రామంలో పలు పాఠశాలల పరిస్థితి ఇలానే ఉంది. దీనిపై సమగ్రశిక్ష ఎడిషనల్ కో-ఆర్డినేటర్ ఎస్. సుభాషిణి స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా నిధులు కేటాయించి పరిష్కరిస్తామన్నారని తెలిపారు. - న్యూస్‌టుడే, బొమ్మూరు

మురుగు ముందుకు కదలక..

శాటిలైట్ సిటీ-సి బ్లాక్ ప్రభుత్వ ప్రాథమిక ఆదర్శ పాఠశాల వెనుక వీధిలో మురుగు కాలువ వ్యర్థాలతో పూడుకుపోయి, ముందుకు సాగడంలేదు. మురుగు రోడ్లపైకి చేరి దుర్వాసన, దోమలు విపరీతంగా పెరిగిపోయాయని స్థానికలు వాపోతున్నారు. పంచాయతీ కార్యదర్శి టి. కృష్ణ స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, మోరంపూడి

సీసీఎల్ జీవోపై ఉపాధ్యాయుల హర్షం

థాంక్యూ.. సీఎం సార్

ఉపాధ్యాయినులకు తమ సర్వీసులో ఎప్పుడైనా చైల్డ్ కేర్ లీవ్స్(సీసీఎల్) ఉపయోగించుకునేలా జీవో ఇవ్వడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినులు జీవో ప్రతులతో హర్షం వ్యక్తం చేస్తూ థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పల్ల రాజారావు, నాయకులు శివన్నారాయణ, రాజు శర్మ, రెడ్డి, సుంకర శ్రీను, ప్రభు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కోరుకొండ

10th క్లాస్ ఒరిజినల్ మార్క్సులిస్ట్ పోయినది

గారపాటి కృష్ణప్రసాద్, S/o ప్రభాకరరావు, D.No.104-8-278, P-2, బాలాజీ రెసిడెన్సీ, సావిత్రినగర్, హుకుంపేట, రాజమండ్రి నందు నివసిస్తున్నారు. వీరి అబ్బాయి గారపాటి గుణ ఆదిత్య పవన్‌కు చెందిన (CBSE) 2024, Roll No: 28130295, 10th క్లాస్ మార్క్సులిస్టును Xerox నిమిత్తం ఇంటి వద్ద నుండి మోరంపూడి సెంటర్‌కి వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు తెచ్చిఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

93488 34999

35వ వర్ధంతి

కీ॥శే॥ గంటా వీరభద్రరావు గారు
మరణం: 19-12-1990

మీరు లేకుండా 35 సం॥లు గడచినా మీరు ఎప్పుడూ మా మనస్సుల్లో ఉన్నారు. మా ఉన్నతికై నిరంతరం శ్రమించి మా బతుకుబాటను తీర్చిదిద్దారు. మీరు లేనిలోటు పూడ్చలేనిది. మీ పవిత్రాత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ...

భార్య: పద్మావతి

కుమారులు : ప్రకాష్, సింహాచలం(బాలి) కోడళ్లు: రూప, లక్ష్మీశ్రీవల్లి
కుమార్తె : అనూరాధ అల్లుడు: దాలయ్య
మనుమలు : భద్ర హేమంత్ - సౌబన్య, భద్ర ప్రశాంత్
మనుమరాండ్రు : రుత్తల లక్ష్మీశ్రుతి - సిద్దార్థ శంకర్, గంటా శ్వేత

శ్రీ నారాయణ జ్యూయలరీ మార్ట్
మెయిన్‌రోడ్, రాజమండ్రి, ఫోన్: 2475773

శ్రీ గోల్డెన్ సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ A/C
మోరంపూడి, గణేష్‌నగర్, రాజమండ్రి, Cell: 98495 79567

ఆహార విక్రయ కేంద్రాల్లో తనిఖీలు

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: గృహావసరాలకు వినియోగించాల్సిన గ్యాస్ సిలిండర్లను హోటళ్లు, రెస్టారెంట్లలో వినియోగిస్తున్నారు. దీనిపై ఈనెల 10న నల్లబజారులో రాయితీ సిలిండర్ వ్యాపారం శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పౌరసరఫరాలశాఖ ఏఎస్‌వో నాగాంజనేయులు సిబ్బందితో రాజమహేంద్రవరం నగరంలో పలు హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో 26 గృహావసరాలకు వినియోగించే సిలిండర్లతో పాటు నిల్వ, అగ్నిమాపక అనుమతులు లేకుండా నిబంధనలు అతిక్రమించి నిల్వచేసిన 31 కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. దాడుల్లో కొవ్వూరు డివిజన్ ఏఎస్‌వో రంగప్రసాద్, సీఎస్‌డీటీలు నాగలక్ష్మి, బాపిరాజు, ప్రభాకర్, అనిల్, దివాకర్ పాల్గొన్నారు.

జాతీయ క్రీడాకారుడికి సత్కారం

బిక్కవోలు: ఇంటర్ విశ్వవిద్యాలయ వాలీబాల్ పోటీల్లో జాతీయస్థాయి విజయం సాధించిన బిక్కవోలుకు చెందిన సత్రపు సుధీర్ కుమార్‌ను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అభినందించారు. ఇటీవల రాజస్థాన్‌లో నిర్వహించిన ఖేలో ఇండియా ఇంటర్ విశ్వవిద్యాలయ పోటీల్లో కాలికట్ (కేరళ) యూనివర్సిటీ తరఫున క్రీడాకారునిగా ఆడి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. బిక్కవోలులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తన చిన్నతనం నుంచి బిక్కవోలు జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ధనరాజ్ మాస్టారు శిక్షణ ఇచ్చారని వెల్లడించారు.

దర్జీల సంఘం రాష్ట్ర నాయకుడు మృతి

సూర్యనారాయణ (పాత చిత్రం)

కడియం: కడియంకు చెందిన రాష్ట్ర దర్జీల సంఘం కోశాధికారి బడిగంటి సూర్యనారాయణ(భూసియ్య)(62) గురువారం ఆకస్మికంగా మృతిచెందారు. పిఠాపురంలోని బంధువుల నివాసానికి పరామర్శ నిమిత్తం వెళ్లిన ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్‌తో అక్కడే మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆయన జిల్లా పద్మశాలీల సంఘం అధ్యక్షుడిగా ఉన్నారు. తెదేపా సీనియర్ నాయకుడిగా పలు పదవుల్లో సేవలు అందించారు. ఆయన మృతిపై గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, మండల తెదేపా అధ్యక్షుడు, సొసైటీ ఛైర్మన్ రఘురామ్ సంతాపం వ్యక్తం చేశారు.

ట్రాక్టరు ఢీ.. కారు నుజ్జునుజ్జు

బిక్కవోలు, న్యూస్‌టుడే: అనపర్తి సమీపంలోని లక్ష్మీనరసాపురం వద్ద ఓ కారును ట్రాక్టరు ఢీకొట్టింది. స్థానికుల వివరాల మేరకు.. విశాఖపట్నం నుంచి ఓ కుటుంబం అద్దె కారులో ద్వారపూడి అయ్యప్ప ఆలయానికి వచ్చారు. దర్శనం అనంతరం తిరుగు పయనమయ్యారు. అదే సమయంలో ఉందూరు నుంచి ద్వారపూడి రైల్వేస్టేషన్‌కు బియ్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అపసవ్య దిశలో వస్తూ కారును ఢీకొంది. రహదారి అంచుకు వెళ్లి ఆగడంతో పెను ప్రమాదం తప్పింది. కారులో ఉన్నవారికి స్వల్పగాయాలు అయ్యాయి. అనపర్తి ఎస్సైను సంప్రదించగా తమకు సమాచారం లేదన్నారు.

వృద్ధులకు దుస్తులు, దుప్పట్ల పంపిణీ

మోరంపూడి, న్యూస్‌టుడే: సత్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాలహరి స్కూల్ మోరంపూడి పాఠశాలలో పిల్లల ఆధ్వర్యంలో జాయ్ ఆఫ్ గివింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ఛైర్మన్ తమ్మా రవి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పిల్లలు తెచ్చిన దుస్తులు, దుప్పట్లను వివిధ ఆశ్రమాల్లోని వృద్ధులకు పంపిణీ చేశారు. బొమ్మూరులోని ఇవాంజెలిన్ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ, వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రం, ధవళేశ్వరంలోని స్ఫూర్తి ట్రస్ట్, బోర్కా వృద్ధాశ్రమంలో అందజేశారు. ట్రస్ట్ కార్యదర్శి శ్రీరామమూర్తి, అసిస్టెంట్ కార్యదర్శి ఎంవీఆర్ఎస్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు అవగాహన

బొమ్మూరు, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని డీఎస్‌టీడబ్ల్యూవో కె. ఎన్. జ్యోతి తెలిపారు. బొమ్మూరులోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయిని ప్రియదర్శిని మాట్లాడుతూ సాధారణ స్థాయి నుంచి దేశం గర్వించే స్థితికి చేరినవారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా భావించాలన్నారు. డా. మల్లి భాస్కరరావు మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజానికి కృషి

రాజానగరం, న్యూస్‌టుడే: పోలియోరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ఈనెల 21న జాతీయ పల్స్‌పోలియో దినోత్సవం సందర్భంగా రాజానగరం పీహెచ్‌సీలో గురువారం సంబంధిత గోడపత్రికను ఆవిష్కరించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి రాంభాస్కర్, సూపర్‌వైజర్లు ఎన్. వి. వి. రమణ, టి. ఎస్. పరిమళాకుమారి, సి. హెచ్. వెంకటలక్ష్మి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కరాటేలో బాలికల ప్రతిభ

ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: తణుకులో జరిగిన కరాటే పోటీల్లో ధవళేశ్వరం పిల్లలు స్వర్ణ, రజిత, కాంస్య పతకాలతో మెరిశారు. ఈ పోటీల్లో బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్ షిప్‌లో శ్రీలక్ష్మీలత మొదటి బహుమతి, లక్ష్మీ భవానీ రెండో బహుమతిని సాధించారని కోచ్ పిల్లి అరుణ్ కుమార్ తెలిపారు. దీక్షిత, ప్రణీత, దుర్గా భవానీ, మోహన్, మౌర్య తదితర చిన్నారులు పాల్గొన్నారు.

అసలే ఇరుకు.. ఆపై టిప్పర్లు

గోకవరం, న్యూస్‌టుడే: రోజురోజుకు పెరుగుతున్న టిప్పర్ల రాకపోకలతో గోకవరంలో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. అధిక లోడుతో ప్రమాదకరంగా వెళుతున్న ఈవాహనాలతో ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతం నుంచి గోకవరం మీదుగా రాజమహేంద్రవరం వైపు క్వారీ రాళ్లను తరలిస్తున్నారు. రోజూ అధిక సంఖ్యలో టిప్పర్లు లోడుతో గోకవరం మీదుగా వెళుతున్నాయి. అసలే ఇరుకుగా మారిన ఈరోడ్డుపై ఈ వాహనాలు అధికమవ్వడంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదు. ఠాణా సెంటర్ ఇరుకువంతెన వద్ద పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వంతెన పైకి టిప్పర్‌లు వస్తే ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోతుంది. ఇటీవల స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ దృష్టికి ఈ ఇబ్బందులను తీసుకువెళ్లారు. ఎస్సై పవన్‌కుమార్‌ను వివరణ కోరగా ఇప్పటికే ఈ సమస్యపై నిర్వాహకులతో మాట్లాడామని త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

ఠాణాసెంటర్‌లో రోజూ ఇదే పరిస్థితి

ద్వితీయ వర్ధంతి

జననం 17-07-1934 మరణం 19-12-2023

కీ॥శే॥ సత్తి వీర్రాఘవరెడ్డి గారు
మాజీ సర్పంచ్, పాలమూరు, అనపర్తి మండలం

మీ దృఢ సంకల్పం, కార్యదక్షత మాకు ఆదర్శనీయం మీ ఆలోచన దృక్పథం మాకు స్ఫూర్తి దాయకం మీరు వేసిన ప్రతీ అడుగు మాకు ఆదర్శం, ఆచరణీయం మీరు భౌతికంగా మా నుండి దూరమై రెండుసంవత్సరాలు గడిచినను మీ మధురస్మృతులు మా మదిలో పదిలం. మీ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ..

మీ.. కుటుంబసభ్యులు

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

చెత్త వేయకుండా... మొక్కలు నాటి...

నిడదవోలు: నిడదవోలు సామాజిక ఆసుపత్రి ఎదురుగా పలువురు చెత్త వేయడంతో స్థానికులతో పాటు, ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. అనేక సందర్భాల్లో ఆసుపత్రి ఎదుట చెత్త వేయరాదంటూ పురపాలక అధికారులు హెచ్చరిక చేసినా ఎవరూ అంతగా పట్టించుకోలేదు. దీంతో పురపాలక అధికారులు ఒక అడుగు ముందుకేసి ఆ ప్రాంతంలో చెత్త వేయకుండా నిలువరించేందుకు గురువారం మొక్కలు నాటారు. పురపాలక అధికారులు చేపట్టిన ఈ చర్యను పలువురు అభినందించారు.

మొక్కలు నాటుతున్న పురపాలక సిబ్బంది

ధనుర్మాసం మాస శివరాత్రి పూజలు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ధనుర్మాసం మాస శివరాత్రి పురస్కరించుకుని ఉండ్రాజవరంలో ప్రసిద్ధి చెందిన బాలత్రిపురసుందరీదేవి సమేత గోకర్ణేశ్వరస్వామి వారికి అభిషేకాలు, పూజలు, ప్రత్యేక అలంకరణ గురువారం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పాలంగి, మోర్త, దమ్మెన్ను శివాలయాల్లో మహిళలు అభిషేకాలు, అర్చనలు చేశారు.

పూజలందుకున్న గోకర్ణేశ్వరస్వామి

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498 ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

సమస్య: ప్రక్కిలంక స్టేట్ బ్యాంకు శాఖ, పంచాయతీ కార్యాలయం సమీపంలోని చెరువు వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వెలువడుతోంది. అటుగా రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - స్థానికుడు

సమాధానం: వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. -సందిరాజు, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, తాళ్లపూడి

సమస్య: దేవరపల్లి మండలం సుబ్బరాయపురం వద్ద ప్రధాన రహదారిపై చెత్తచెదారాలు కుప్పలుగా పేరుకుపోయాయి. రాకపోకలు సాగించే వారికి ఇబ్బందిగా ఉంది. - స్థానికుడు

సమాధానం: పంచాయతీ కార్మికులతో వ్యర్థాలు తీయిస్తాం. - శ్రీనివాస్, కార్యదర్శి, దుమంతునిగూడెం - న్యూస్‌టుడే, దేవరపల్లి

పైపులైను గేట్‌వాల్వ్ ఏర్పాటు

తాళ్లపూడి: మండలంలోని అన్నదేవరపేటలోని ఎస్సీ ఏరియాలో పైపులైన్ గేట్‌వాల్వ్ దెబ్బతినడంతో నీరు వృథాగా పోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి కొత్త గేట్‌వాల్వ్‌ను ఏర్పాటు చేయించారు.

కౌశలంతో కొలువు..

• నిరుద్యోగ యువతకు పరీక్ష, ప్రావీణ్యంతో ఉద్యోగం

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

నిరుద్యోగుల విద్యార్హతలు, నైపుణ్యాలను అంచనా వేసి అర్హత ఆధారంగా ప్రభుత్వం ఆర్థిక భరోసాకు దారి చూపుతోంది. బాగా చదువుకున్నా.. ప్రతిభ ఉన్నా చాలా మంది యువత కుటుంబ పరిస్థితులు, ఇతర ప్రాంతాలకు వెళ్లలేక, ఇతర కారణాలతో నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. అలాంటి వారు ఇంటి దగ్గరే ఉండి ఉద్యోగం చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ప్రభుత్వ ప్రణాళికలో భాగంగా 'కౌశలం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు స్వీకరించింది. డిసెంబరు 2వ తేదీ నుంచి సచివాలయాల్లో ఆన్‌లైన్లో పరీక్ష మొదలుపెట్టారు. అర్హులైన వారికి వర్క్‌ఫ్రం హోం అవకాశం కల్పించనున్నారు.

దరఖాస్తులు ఇలా..

• కొవ్వూరు పట్టణ పరిధిలో 23 వార్డులు ఉండగా సుమారు 43 వేల మంది జనాభా నివసిస్తున్నారు. సత్వర పౌర సేవల కోసం ఆయా ప్రాంతాల్లో పది సచివాలయాలను ఏర్పాటు చేశారు.

• సచివాలయ కార్యదర్శులు చేసిన సర్వేలో ఉద్యోగాల కోసం 1905 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటివరకు 139 మంది ఆన్‌లైన్ ద్వారా పరీక్షకు హాజరయ్యారు.

పరీక్ష సమయాలు..

అర్హత గల అభ్యర్థులకు సచివాలయాల్లో రోజూ ఉదయం 11 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు పరీక్ష పెడుతున్నారు. అభ్యర్థులు కంప్యూటర్‌తో స్కాన్ చేసి ఆన్‌లైన్ విధానంలో ఈ ప్రక్రియ కొనసాగుతోంది.

కొందరు స్థానికంగా లేక..

కౌశలం యాప్‌లో దరఖాస్తు చేసిన కొందరు అభ్యర్థులు స్థానికంగా లేకపోవడం, ఆన్‌లైన్‌లో సమస్యలతో పరీక్షకు గైర్హాజరవుతున్నారు. ఇలాంటి వారి కోసం వారికి ఇచ్చిన లింక్ ఆధారంగా ఆధార్ సంఖ్య ద్వారా పరీక్ష తేదీ రీషెడ్యూల్ చేసుకునే అవకాశం కల్పించారు.

అవకాశాన్ని వినియోగించుకోవాలి..

పట్టణ పరిధిలో ప్రతిభ గల నిరుద్యోగులకు ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పురపాలక కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. పరీక్షలో ప్రతిభ చూపితే కొలువు దక్కే అవకాశం ఉందన్నారు.

కొవ్వూరులోని సచివాలయంలో ఆన్‌లైన్ పరీక్షకు హాజరైన అభ్యర్థిని

ఇష్టపడి చదివితే రాణిస్తారు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ఇష్టపడి చదివి ఏ రంగంలోనైనా రాణించే అవకాశం కలుగుతుందని ఎంపీపీ పీకే రంగారావు అన్నారు. ఆయన భార్య, పంగిడి మాజీ సర్పంచి పొట్రు సుజాత జయంతి సందర్భంగా పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు 90 మందికి పరీక్షలు రాసేందుకు అవసరమైన సామగ్రిని గురువారం అందించారు. ప్రధానోపాధ్యాయుడు మంగెన శ్రీరామారావు, కాకర్ల రామారావు, కమల రత్నాజీ, కోటల పెద్దబ్బులు, బాస్కరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలపై అవగాహన

గోపాలపురం: సహకార సంఘాల ఆర్థిక లావాదేవీలు డిజిటల్ దశకు మారనున్న నేపథ్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవన జ్యోతి, సురక్ష అటల్ పెన్షన్ యోజన పథకాలపై జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఫైనాన్షియల్ కౌన్సెలర్ ఎం.బాలకృష్ణ రైతులకు అవగాహన కల్పించారు. సొసైటీ అధ్యక్షుడు వడ్డమాడి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గోపాలపురం బ్రాంచి మేనేజర్ ఉద్దగిరి శ్రీనివాస్, సూపర్‌వైజర్ కె.రామకృష్ణ, సొసైటీ కార్యదర్శి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ కార్యదర్శిగా సతీష్‌కుమార్

గోపాలపురం, న్యూస్‌టుడే: గోపాలపురం సొసైటీ కార్యదర్శిగా ఆర్.సతీష్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు కార్యదర్శిగా పనిచేసిన శ్రీనివాస్ ఉద్యోగ విరమణ చేశారు. సొసైటీ అధ్యక్షుడు వడ్డమాడి రమేష్‌బాబు, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

వెంకటరమణ చౌదరికి సత్కారం

చాగల్లు, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన బొడ్డు వెంకటరమణ చౌదరిని కూటమి నాయకులు డి.రామకృష్ణ, పి.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, ఎం.నాగరాజు కలిసి రాజమహేంద్రవరంలో గురువారం ఆయనను సత్కరించినట్లు చాగల్లు మండలం సొసైటీ అధ్యక్షుడు బొల్లిన శివనాగేంద్ర తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

తాళ్లపూడి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని తహసీల్దార్ లక్ష్మీరంజని, ఎంపీడీవో వేణుగోపాలరెడ్డి సూచించారు. అన్నదేవరపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు జి.వి.ప్రసాద్, ఎంఈవో నెహ్రూ, నాయకులు కాకర్ల సత్యేంద్ర, గణపతి, రమణ పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వినియోగంతో జీవితం చిత్తు

చాగల్లు: మత్తు పదార్థాల వినియోగం, జీవితాన్ని చిత్తు చేస్తుందని శక్తి బృందం ఏఎస్సై గంగారావు తెలిపారు. మండలంలోని చిక్కాల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం శక్తి బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

క్రీడలతోనే పరిపూర్ణ ఆరోగ్యం..

పెరవలి, న్యూస్‌టుడే: క్రీడలతోనే పరిపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని ప్రత్యేకాధికారి వి.సునీల్ వినయ్ అన్నారు. పెరవలి మండలం ఖండవల్లిలో సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడలను గురువారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు టి.పద్మప్రియ జ్యోతిని వెలిగించి పోటీలు ప్రారంభించారు. పరుగుపందెం, ఖోఖో, వాలీబాల్, లాంగ్‌జంప్, షాట్‌పుట్ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, సర్వోదయ విద్యానికేతన్ కరస్పాండెంట్ సైపురెడ్డి గంగాధర్, పీడీ పుల్లారావు పాల్గొన్నారు.

లాంగ్‌జంప్ చేస్తున్న విద్యార్థి

ప్రతిభ చూపారు.. బహుమతి పట్టారు..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పోటీలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కొవ్వూరు మండలంలోని పంగిడి పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్' అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొని సమాధానాలు రాసి ప్రతిభ చాటారు. మాచవరపు దినేష్‌కుమార్ (10వ తరగతి), చొటుపల్లి సాయిదుర్గ శివశంకర్ (9వ తరగతి), జొర్ల నాగదుర్గ (10వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీరామారావు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు షేక్ రషీద, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

చాగల్లు ఎస్వీఆర్‌కే పబ్లిక్ పాఠశాలలో..

చాగల్లు, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో చాగల్లులోని ఎస్వీఆర్‌కే పబ్లిక్ స్కూల్‌లో గురువారం ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్‌పై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏడు నుంచి పది తరగతుల విద్యార్థులు పాల్గొని ప్రతిభ ప్రదర్శించారు. పదో తరగతి విద్యార్థి ఎం.సత్యనారాయణుడు ప్రథమ, తొమ్మిదో తరగతి విద్యార్థి పి.షణ్ముఖ ప్రియ, నజియా బేగ్ ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ ఎ.వి.రామారావు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలతో పంగిడి పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం రామారావు

గెలుపొందిన విద్యార్థులతో ఎస్వీఆర్‌కే పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు

ధ్యానంపై విద్యార్థులకు శిక్షణ తరగతులు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు వెలగపూడి రామకృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మూడు రోజుల పాటు ధ్యాన తరగతులు నిర్వహించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో యోగా నిపుణుడు ఎన్.శ్రీనివాసరావు విద్యార్థులు, అధ్యాపకులతో ధ్యానం చేయించారు. ధ్యానం చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకోవచ్చన్నారు. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కె.జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ ఐ.నాగేశ్వరరావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ బి.హనుమంతరావు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేటర్ ఎం.పద్మజ, సీహెచ్. సుబ్బారావు పాల్గొన్నారు.

కొవ్వూరు డీవైఈవోగా దిలీప్‌కుమార్

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు డివిజన్ విద్యాశాఖాధికారి (పూర్తి అదనపు బాధ్యతలు) బి.దిలీప్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాజమహేంద్రవరం అర్బన్ ఎంఈవోగా, ఇన్‌ఛార్జి డీవైఈవోగా ఉన్న ఆయనకు కొవ్వూరు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు ఇక్కడ డీవైఈవోగా అదనపు బాధ్యతలు చూసిన జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) కె.వాసుదేవరావు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. దిలీప్‌కుమార్‌ను జిల్లా కార్యాలయ ఏడీ వెంకట్రాజు, కొయ్యలగూడెం డీవైఈవో రామన్నదొర, కొవ్వూరు ఎంఈవోలు పి.శ్రీదేవి, టి.రామకిషోర్, ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

బాధ్యతలు స్వీకరించిన దిలీప్‌కుమార్‌ను అభినందిస్తున్న డీఈవో

నగరంలో తెలుగు తమ్ముళ్ల సందడి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ రాజమహేంద్రవరం పర్యటన నేపథ్యంలో తెలుగు తమ్ముళ్లలో కొత్త జోష్ మొదలైంది. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సారిగా నగరానికి వస్తున్న ఆయనకు ఘనంగా స్వాగతం పలికేందుకు అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. నగర ముఖద్వారం క్వారీ ఏరియా వద్దకు భారీగా కార్యకర్తలు, అభిమానులు చేరుకొని జెండాలతో నినాదాలు చేస్తారు. అక్కడ నుంచి లాలాచెరువు జంక్షన్ మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి, కేంద్ర కారాగారం మీదుగా అటానమస్ కళాశాలకు చేరుకొంటారు. మధ్యలో జంక్షన్ వద్ద భారీ కటౌట్ పెట్టారు. మంత్రి లోకేశ్ కాన్వాయ్ వచ్చే దారి పొడవునా జెండాలు, భారీ పరిమాణంలో ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు.

లాలాచెరువు సెంటర్‌లో భారీ కటౌట్

హిందూ ధర్మం సనాతనమైనది

దేవరపల్లి: యర్నగూడెంలో ఆర్ఎస్ఎస్ హిందూ సమ్మేళనం గద్దే మునేశ్వరరావు ఇంటి వద్ద గురువారం నిర్వహించారు. ఉత్తరాంధ్ర గోరక్ష సమితి ప్రముఖ్, విశ్వహిందూ పరిషత్తు నుంచి పలువురు హాజరయ్యారు. ప్రధాన వక్త ఆచార్య దోర్బల ప్రభాకర శర్మ మాట్లాడుతూ హిందూ ధర్మం సనాతనమైనదన్నారు. మండా జనార్దనరావు, బలుసు సత్యనారాయణ, గన్నిబత్తుల కృష్ణ, కాశీ విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత జీవితానికి మార్గదర్శకం

నల్లజర్ల, న్యూస్‌టుడే: భగవద్గీత గృహస్థ జీవితానికి అద్భుతమైన మార్గదర్శకమని తాడేపల్లిగూడెం ఇస్కాన్ టెంపుల్ గురువు మురళీనాథ్ శ్యాందాస్ పేర్కొన్నారు. నల్లజర్ల వేణుగోపాలస్వామి ఆలయంలో గురువారం రాత్రి గృహస్థ సత్సంగం కార్యక్రమం నిర్వహించారు. గృహస్థ జీవితం ద్వారానే ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించవచ్చని, కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే జ్ఞానాన్ని పొందవచ్చని భగవద్గీత చెబుతుందన్నారు. 35 వారాల పాటు కార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థుల అభ్యున్నతికి మానవత చేయూత

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: పేద విద్యార్థుల అభ్యున్నతికి మానవత సేవా సంస్థ అన్ని విధాలుగా చేయూతనిస్తుందని జిల్లా కమిటీ అధ్యక్షురాలు బోయపాటి రామలక్ష్మి అన్నారు. తాడిపర్రు, వేలివెన్ను ఉన్నత పాఠశాలల్లో ఆ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందజేశారు. స్పోకెన్ ఇంగ్లీషు పుస్తకాలు పంపిణీ చేశారు. మండలశాఖ అధ్యక్షుడు ఉప్పలపాటి శ్రీనివాసు, ప్రధానోపాధ్యాయులు మోర్త విజయలక్ష్మి, జి.శ్రీనివాసరావు, కోట రామప్రసాదు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ పేరు మార్చవద్దంటూ నిరసన

నిడదవోలు, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చకుండా యథావిధిగా కొనసాగించాలని కోరుతూ నిడదవోలు మండలం కంసాలిపాలెంలో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు నిరసన చేపట్టారు. సీపీఎం నాయకుడు జువ్వల రాంబాబు మాట్లాడుతూ చట్టబద్ధ హక్కుగా చేసిన ఈ పథకాన్ని రద్దు చేసేందుకు, గాంధీ పేరును మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కొవ్వూరు గోష్పద క్షేత్రం శివారు రేవులో గోదావరి నదిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు పట్టణ సీఐ పి.విశ్వం తెలిపారు. స్థానికులు గురువారం మధ్యాహ్నం మృతదేహాన్ని గుర్తించి వీఆర్వో మౌనికకు సమాచారం ఇచ్చారని, ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మృతుడి వయస్సు సుమారు 55- 60 ఏళ్ల మధ్యలో ఉంటాయని, శరీరంపై గళ్ల లుంగీ, లేత ఆకుపచ్చ రంగు చొక్కా ఉన్నాయన్నారు.

అధ్వానంగా రహదారి

మండలంలోని డీఎల్‌కె రహదారి పాలంగి నుంచి ఉండ్రాజవరం, జంగంచెరువు మీదుగా తణుకు రహదారి వరకు దెబ్బతింది. ఈ సిమెంటు రోడ్డును సుమారు 5 కిలోమీటర్ల మేర పరిశీలించగా సుమారు 60 చోట్ల పగుళ్లు తీసి, పలుచోట్ల ఇరువైపులా కుంగింది. గాడి ఉన్నచోట్ల ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. పరిశీలించి బాగు చేయిస్తామని ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీనివాసు తెలిపారు. - న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

న్యూటన్‌కు క్రిస్టియన్ ఎక్స్‌లెన్స్ అవార్డు

నిడదవోలు, న్యూస్‌టుడే: క్రిస్మస్‌ను పురస్కరించుకుని గ్లోబల్ పీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యావేత్త, సామాజిక సంస్కర్త, నిడదవోలుకు చెందిన డాక్టర్ విప్పర్తి ఐజక్ న్యూటన్ పండుకు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా క్రిస్టియన్ ఎక్స్‌లెన్స్-2025 అవార్డును గురువారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యూటన్ నేటి సమాజానికి ఆదర్శమని, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ప్రతిఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా పండును పలువురు అభినందించారు.

న్యూటన్ పండుకు అవార్డు అందిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

నిడదవోలు: పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఆర్వోబీ పనుల నిమిత్తం ఈనెల 19న నిడదవోలు పట్టణ 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ ఎన్.నారాయణ అప్పారావు గురువారం తెలిపారు. బసివిరెడ్డిపేట ప్రాంతంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు గృహ, వాణిజ్య వినియోగదారులకు సరఫరా ఉండదన్నారు.

ఉండ్రాజవరం: ఈనెల 19న మరమ్మతు పనుల్లో భాగంగా పాలంగి, ఉండ్రాజవరం ఉపకేంద్రాల పరిధిలోని కె.సావరం, పాలంగి, చివటం, తాడిపర్రు, వెలగదుర్రు, చిలకపాడు, ఉండ్రాజవరం, సత్యవాడ గ్రామాలకు ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు. కాల్దరి ఉపకేంద్రం పరిధిలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పసలపూడి, కాల్దరి, వేలివెన్ను గ్రామాలకు సరఫరా ఉండదని తెలిపారు.

విస్తరణ లేక విభాగినితో ఇక్కట్లు

నల్లజర్ల, న్యూస్‌టుడే: గత పాలనలో నల్లజర్ల చెక్ పోస్టు సెంటర్ నుంచి ప్రధాన కూడలి మీదుగా అంబేడ్కర్ విగ్రహం వరకు 2.కి.మీ. మేర రోడ్డు విస్తరణ చేయకుండా విభాగిని, విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశారు. దీనివల్ల అటుగా వెళ్లే వాహనదారులు ముందు వెళ్లే వాహనాలను అధిగమించలేక ఇబ్బందులు పడుతున్నారు. తాడేపల్లిగూడెం నుంచి కొయ్యలగూడెం వైపుకు వెళ్లే వాహనాలు ప్రధాన కూడలి మలుపు వద్ద నిలిపివేయడంతో ఆ సమయంలో భారీగా ట్రాఫిక్ జాం అవుతోంది. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు ఆలస్యంగా వెళుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ర.భ.శాఖ డీఈ వెంకటరమణను వివరణ కోరగా సమస్యను పరిష్కరిస్తామన్నారు.

200 కుటుంబాల అవస్థలు.. పట్టించుకోరా?

దేవరపల్లి ప్రధాన సెంటర్‌ను ఆనుకుని ఉన్న ఇసుక వాగు చెత్తచెదారాలతో పాటు తుప్పలు పెరిగి అధ్వానంగా మారింది. సుమారు 200 కుటుంబాలు వాగు పక్కన జీవిస్తున్నాయి. దోమలు కుట్టి జ్వరాల బారిన పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీవో సీహెచ్.నాగార్జునరావు స్పందించి పంచాయతీ కార్యదర్శికి ఆదేశించి సమస్య పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, దేవరపల్లి

రైతులకు అవగాహన సదస్సు

దేవరపల్లి, న్యూస్‌టుడే: యర్నగూడెం రైతు సేవా కేంద్రం వద్ద పంటల సాగు, ప్రణాళిక అంశంపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త మానుకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ లాభదాయక పంటల సాగు పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. పంట అవశేషాలు కాల్చడం వల్ల వచ్చే నష్టాలను రైతులకు తెలియజేశారు. సొసైటీ ఛైర్మన్ పెన్మత్స సుబ్బరాజు, డీఆర్‌సీ ఏడీఏ జయలక్ష్మీ, మండల వ్యవసాయశాఖ అధికారి కె.కమల్‌రాజ్, బొల్లిన విజయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

విత్తన శుద్ధితో మేలైన దిగుబడి

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: విత్తన శుద్ధితో మేలైన దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి బి.రాజారావు అన్నారు. చిలకపాడులో పొలంబడి కార్యక్రమంలో భాగంగా విత్తన శుద్ధిపై రైతులకు క్షేత్రస్థాయిలో గురువారం అవగాహన కల్పించారు. కోతలు పూర్తయ్యాక వరి చేల్లను తగలబెట్టడం వల్ల మిత్ర సూక్ష్మజీవులు నశించి నష్టం వాటిల్లుతుందన్నారు. సొసైటీ అధ్యక్షుడు అనపర్తి సత్యనారాయణ, నీటి సంఘం డైరెక్టర్ చట్రాది నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

మోసాన్ని గుర్తిస్తే ఫిర్యాదు చేయాలి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: వస్తువులపై తయారీ, వినియోగం తేదీలు, తయారుదారు పేరు, చిరునామా తదితర వివరాలు తప్పనిసరిగా ఉండాలని, ఎక్కడైనా మోసాలు గుర్తిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్‌కుమార్ అన్నారు. గురువారం రాజమహేంద్రవరంలోని పుష్కర్‌ఘాట్ వద్ద రిలయన్స్‌మార్ట్‌లో వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫుడ్ లైసెన్సు, ఐఎస్ఐ మార్క్, హాల్‌మార్క్ ఉన్న వస్తువులనే కొనుగోలు చేయాలని సూచించారు. వినియోగదారుల రక్షణ మండలి సభ్యుడు జి.అనంతరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రిస్మస్ సందడి

ప్రభు ఏసును పరిశుద్ధాత్మతో ప్రార్థించాలని సంఘకాపరి బి.బౌడన్‌బీర్ ఉద్బోధించారు. పాలంగిలోని దైవదర్శనం చర్చిలో క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల ఆధ్వర్యంలో క్రిస్మస్ కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన సంఘ కాపరులు దైవ సందేశమిచ్చారు. చిన్నారులు ప్రదర్శించిన నాటికలు, గానాలాపనలు ఆకట్టుకున్నాయి. – న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

నిరుపయోగంగా శానిటరీ కాంప్లెక్స్

సచివాలయం-1ను ఆనుకుని 2022లో స్వచ్ఛ భారత్ నిధులు రూ.3 లక్షలతో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ను నిర్మించారు. నిర్మాణం పూర్తయిన అధికారుల నిర్లక్ష్యంతో నేటికి ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. దీంతో సచివాలయానికి వచ్చిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఎంపీడీవో సీహెచ్.నాగార్జునరావును వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, దేవరపల్లి

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
నల్లజర్ల బ్రాంచ్

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది బంగారు ఆభరణములపై ఋణములు పొంది తిరిగి సకాలములో చెల్లించనందున ఈ క్రింద తెలియపరచిన బంగారు ఆభరణములను భారతీయ స్టేట్ బ్యాంక్, నల్లజర్ల బ్రాంచ్ నందు తేది.30.12.2025, మంగళవారం మధ్యాహ్నం 3 గం.లకు వేలం వేయుటకు నిర్ణయించడమైనది.

వ. నెం	ఖాతా నెంబర్లు	ఖాతాదారుల పేర్లు మరియు చిరునామా	బంగారం గ్రా॥లలో	బకాయి రూ.లలో
1)	44285097486	తలమశెట్టి సురేష్ తండ్రి : గోవర్ధన్, చీపురుగూడెం, నల్లజర్ల (మం)	28.3 గ్రా॥	రూ. 10,10,949.37/-

షరతులు-నిబంధనలు: 1)వేలం నందు పాల్గొనదలచినవారు రూ.5,000/-ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2)హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. అట్లు చెల్లించని ఎడల పాటదారులు తమ యొక్క ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. 3) నగల బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏవిధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ, బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 5) ఈ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 6) అప్పు వసూలు నోటీసులు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించిన వారు ఈ ప్రకటనను తుది నోటీసుగా భావించి వేలము తేదీలోగా సొమ్ము చెల్లించవచ్చును.

తేది : 18.12.2025 సం/- బ్రాంచి మేనేజర్, నల్లజర్ల బ్రాంచ్

ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కొవ్వూరు పట్టణంలో "షకీనా ట్రూ లైఫ్ హాస్పిటల్"ను ప్రారంభించి నేటికి సంవత్సరం పూర్తి చేసుకున్న శుభసందర్భంగా బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికీ వార్షికోత్సవ శుభాకాంక్షలు. ఎప్పటిలాగే మీ అందరి ఆదరాభిమానాలు పొందాలని ఆకాంక్షిస్తూ...

24/7 Emergency Services

షకీనా ట్రూలైఫ్ హాస్పిటల్

డా॥ పృథ్వీరాజ్ ఆరుగొలను
MBBS, MD(GEN) FICL
General Physician & Diabetologist
Regd. No.90867

డా॥ ప్రియాంక రమా కటికి
MBBS, MS (OBS & GYN)
OBSTERICS & GYNECOLOGY
Regd. No.98667

బాపూజీనగర్, రైల్వేస్టేషన్ సమీపంలో భాష్యం స్కూల్ వీధి, కొవ్వూరు
ఎమర్జెన్సీ కేసులు అన్ని వేళలా చూడబడును. Cell: 83286 04166

కొడగుసీమలో తుపాకీ నర్తన

ప్రపంచ 16వ అల్పసంఖ్యాకుల హక్కుల సాధన దినోత్సవ నేపథ్యలో 'తుపాకీ వేడుకకు కొడగు జిల్లా వేదికగా నిలిచింది. తుపాకులు చేత బట్టి.. హక్కుల సాధన కోసం నినదిస్తున్న కొడవ జాతీయ మండలి సభ్యులు వీరంతా. జిల్లాలోని మున్నాడులో గురువారం నాటి వేడుకల్లో ఓ ఘట్టమిదీ. కొడగును ప్రత్యేక పాలనా కేంద్రంగా ప్రకటించాలని మండలి సభ్యులు గతంలోనూ గళం విప్పిన విషయం తెలిసిందే. (న్యూస్‌టుడే, మడికెరె)

వేడుకల్లో బాణసంచా నిషేధం

మంగళూరు, న్యూస్‌టుడే : కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు వేడుకలను నిర్వహించే హోటళ్లు, రిసార్టులు, రెస్టారెంట్లు, బార్లు ఈ నెల 23న సాయంత్రం ఐదు గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని నగర పోలీసు కమిషనర్ సుధీర్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. కొత్త ఏడాది సమయంలో అర్ధరాత్రి వేళ బాణసంచా కాల్చకూడదని, వేడుకల్లో పాల్గొనే యువతులు, మహిళల బాధ్యతను నిర్వాహకులే చూసుకోవాలని, రాత్రి 12.30కి కార్యక్రమాలను ముగించాలని ఆదేశించారు. లౌడ్ స్పీకర్లను వినియోగించడంపైనా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను పాటించాలని సూచించారు.

ఈ చర్చలు.. నేటితో సమాప్తం

- ప్రజా చైతన్య చట్టాలకు మోక్షం
- గర్జించిన కరావళి సభ్యుల స్వరం

ఈనాడు, బెళగావి : దీర్ఘకాలిక సామాజిక సమస్యలకు పరిష్కారం చూపే దిశగా బెళగావి సువర్ణసౌధ అడుగులు వేసింది. గురువారం ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టిన సామాజిక బహిష్కార నియంత్రణ, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఈ కోవకు చెందినవే. ద్వేష ప్రసంగాలతో సమాజంలో అలజడి రేపే శక్తులపై ఉక్కుపాదం మోపే బిల్లు సభామోదం పొందినా రాజకీయపరమైన రాగద్వేషాలకు వేదికగా మారింది. వారం రోజులుగా చర్చించిన ఉత్తర కర్ణాటక సమస్యలపై ముఖ్యమంత్రి, శాంతిభద్రతలపై హోంమంత్రి నేడు(శుక్రవారం) సభకు బదులిచ్చేందుకు సిద్ధమవుతున్నారు. బిల్లులపై చర్చల వేళ సభ్యుల ఉద్వేగాలు, వాదోపవాదాలు సభకు అంతరాయం కల్గించగా, చారిత్రక బిల్లులపై చర్చల సందర్భంగా రాజ్యాంగ సవరణలపై పునశ్చేతనలు, గత ప్రభుత్వాల భాగస్వామ్యాలు, పూర్వపు సభల్లో సీనియర్ నేతల వ్యాఖ్యానాలపై చర్చలు కొత్తతరం సభ్యులకు శాసనసభ వ్యవహారాలపై అవగాహన పెంచాయి. శనివారం నాడూ సమావేశాలు కొనసాగించాలన్న విపక్షాల ప్రతిపాదనలను తోసిపుచ్చిన స్పీకర్.. శుక్రవారానికి కీలక బిల్లులు ప్రవేశపెట్టించి, చర్చలన్నీ ముగించాలని నిర్ణయించారు.

దిగువసభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

పార్టీలన్నీ సహకరించగా..

శతాబ్దాలుగా సామాజిక రుగ్మత, దశబ్దాలుగా ప్రభుత్వాల సంసిద్ధతల నడుమ కొట్టుమిట్టాడిన బిల్లులపై పార్టీలకు అతీతమైన మద్దతు లభించింది. సాంఘిక సంక్షేమ మంత్రి హెచ్.సి.మహదేవప్ప ప్రవేశపెట్టిన సామాజిక బహిష్కరణ నియంత్రణ, ఎస్సీ వర్గీకరణ బిల్లులపై చర్చలు సభలో సానుకూల వాతావరణాన్ని నింపాయి. సామాజిక బహిష్కరణ నియంత్రణ చట్టం ఇప్పటికే అమలు చేయాలన్న అభిప్రాయాన్ని దాదాపు అన్ని పార్టీల సభ్యులు వ్యక్తం చేయగా, ఎస్సీ వర్గీకరణ బిల్లులో సవరణలు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ వర్గీకరణ బిల్లును జస్టిస్ నాగమోహన్‌దాస్ సిఫార్సుల ఆధారంగా తయారు చేసినా రెండున్నరేళ్ల సమయం తీసుకోవటంపై విమర్శలు వ్యక్తమయ్యాయి.

వర్గీకరణపై వాగ్వాదం..

ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, విపక్ష నేత ఆర్.అశోక్, విపక్ష ఉపనేత అరవింద్ బెల్లద్ మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఎస్సీలకు 17 శాతం రిజర్వేషన్ అమలు చేసిందే బసవరాజ బొమ్మై ప్రభుత్వమని గుర్తు చేసిన అరవింద్ బెల్లద్.. ఆ సమయంలో సిద్ధరామయ్య అభ్యంతరం తెలిపారన్నారు. ఇందుకు అభ్యంతరం వ్యక్తం చేసిన సిద్ధరామయ్య తాను రిజర్వేషన్ పెంపునకు వ్యతిరేకిని కాను. నా వ్యాఖ్యల రుజువులు చూపాలని సవాలు చేశారు. గత ప్రభుత్వం ప్రతిపాదించిన రిజర్వేషన్ పెంపు (15-17 శాతం) రాజ్యాంగ విరుద్ధమని, ఇందిరా సహాని కేసులో ఈ రిజర్వేషన్ సాధ్యపడదని విపక్ష నేతగా ఉన్న సిద్ధరామయ్య సభలో చేసిన వ్యాఖ్యల దాఖలాలను ఆర్.అశోక్ చదివి వినిపించారు. ఆ రోజున తాను చట్టపరంగా సాధ్యపడదు. రాజ్యాంగ సవరణ ద్వారానే రిజర్వేషన్‌ను పెంచాలని చెప్పినట్లు సిద్ధ గుర్తు చేశారు. ఇదే సమయంలో ఆర్థిక బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్‌పైనా సభ్యుడు బసనగౌడ యత్నాళ్, ముఖ్యమంత్రి మధ్య వాగ్వాదం నెలకొంది.

ఇంకెన్నాళ్లీ నిరీక్షణ? ఆలోచనల్లో.. డీకే శివకుమార్

రాగ ద్వేషం

హోంమంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ ప్రవేశపెట్టిన ద్వేష ప్రసంగ నియంత్రణ బిల్లు సభలో రభస సృష్టించింది. మొదటి నుంచి ఈ బిల్లు కేవలం ప్రత్యర్థి పార్టీలను నియంత్రించేందుకు, మాధ్యమాల భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకునేందుకే తెచ్చినట్లు ఆరోపిస్తున్న భాజపా గురువారం ఇదే వ్యతిరేకతను చాటింది. ఈ బిల్లు కొత్త ప్రభుత్వం రాగానే సవరించే బిల్లుగా ఆర్.అశోక్ అభివర్ణించారు. ఇదే సమయంలో మంత్రి భైరతి సురేశ్ చేసిన వ్యాఖ్యలు సభలో మంటలు రేపాయి. కరావళికి చెందిన భాజపా సభ్యులు ఈ బిల్లుపై అభిప్రాయాలు వ్యక్తం చేస్తుండగా, ఆ జిల్లాలో మంటలు రేపింది చాలక సభలోనూ అదే ప్రయత్నం చేస్తారా అంటూ సురేశ్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం తెలిపిన విపక్ష సభ్యులు వెల్‌లో ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే ప్రాంతానికి చెందిన స్పీకర్ మాకు రక్షణగా ఉండాలని పట్టుబట్టారు. వీరి డిమాండ్లను ఏమాత్రం ఖాతరు చేయని స్పీకర్ బిల్లును ఓటింగ్‌కు పెట్టారు. చర్చలు ముగియకుండానే బిల్లును పూర్తి చేయటం సభా నియమాల ఉల్లంఘన అంటూ విపక్ష సభ్యులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఓసారి వాయిదా పడిన సభ అనంతరం ప్రారంభం కాగా విపక్ష సభ్యులు వాకౌట్ చేస్తూ అంతరాయం కలిగించారు.

మరోసారి.. అనుబంధ పద్దు

ఈనాడు, బెళగావి : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి చివరి వరకు ఖర్చులకు గాను సర్కారు మరో విడత అనుబంధ పద్దులను ప్రతిపాదన చేసింది. మంత్రి కృష్ణభైరేగౌడ రూ.6,279.80 కోట్ల అనుబంధ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో ముంగారు సమయంలో కురిసిన భారీ వర్షాలు, పంట నష్టం, మలెనాడు, కరావళి ప్రాంతంలో పంట నష్ట పరిహారం, పునరావాసం, బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతి నిలయాల కోసం ఈ నిధులు వినియోగించనున్నారు.

● రెవెన్యూ మంత్రి కృష్ణభైరేగౌడ తన సొంత జిల్లా గురుదనపాళ్యంలో ప్రభుత్వ భూమి, చెరువుల ఆక్రమణపై వస్తున్న ఆరోపణలపై చర్చకు అవకాశం కల్పించాలని విపక్ష నేత ఆర్.అశోక్ పట్టుబట్టగా అందుకు నోటీసులు ఇవ్వకున్నా తాను వివరణ ఇచ్చేందుకు సిద్ధమని మంత్రి ప్రకటించారు. ఈ అంశంపై చర్చకు స్పీకర్ అనుమతి ఇవ్వలేదు.

● ఆయుష్ వైద్యుల పదోన్నతులు, సిబ్బంది నియామకాలు, ప్రైవేటు వైద్యాలయాల నిబంధనలపై సవరణ బిల్లును మంత్రి దినేశ్ గుండూరావు, రాబోయే విద్యా సంవత్సరంలో 11 వేల ఉపాధ్యాయుల భర్తీ, 51 వేల అతిథి ఉపాధ్యాయుల నియామకాలు, మధ్యాహ్న భోజనంలో గుడ్ల వితరణ, అన్ని పాఠశాలల్లో ద్విభాషా మాధ్యమ ఉపాధ్యాయుల నియామకంపై మంత్రి మధుబంగారప్ప పలువురు సభ్యుల ప్రశ్నలకు బదులిచ్చారు. కలుషిత నదుల శుద్ధీకరణకు రూ.130 కోట్లు, బీపీఎల్ కార్డు మంజూరులో ఆదాయ పరిమితిని రూ.1.20 లక్షలకు పెంపు, రెండు నెలల్లో కొత్త అర్జీలను పరిశీలించి కొత్త కార్డుల వితరణ చేస్తామని మంత్రి కె.హెచ్.మునియప్ప, రాష్ట్రంలో 7,300 మెగావాట్ల పవన విద్యుదుత్పాదన చర్యలు చేపడతామని మంత్రి కె.జె.జార్జ్ పలువురి ప్రశ్నలకు బదులిస్తూ ప్రకటించారు.

● కల్యాణ కర్ణాటక సమగ్ర అభివృద్ధి, రాయచూరులో ఎయిమ్స్ స్థాపన, కృష్ణా ఎగువ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటన, డీపీఆర్‌కు ఆమోదం, మొక్కజొన్న, చెరకు మద్దతు ధర, ఎథనాల్‌ను ఉత్పాదన, ఇంధన డిమాండ్ల ఆధారంగా సేకరణల్లో కేంద్రం సహకరించాలని కోరుతూ ఏడు తీర్మానాలు చేశారు.

విపక్షాలకు బదులిస్తున్న మంత్రి కృష్ణ భైరేగౌడ

బెళగావి: జార్ఖిహొళి ఇచ్చిన విందులో కాంగ్రెస్ నాయకులు

కుందానగరిలో రాజకీయ విందు!

సతీశ్ జార్ఖిహొళి సృష్టించిన సందడి

ఈనాడు, బెళగావి : బెళగావిలో శీతాకాల సమావేశాలు ముగింపు దశకు చేరుకున్న వేళ రాజకీయ విందులు జోరందుకున్నాయి. ఇప్పటికే ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రుల మద్దతుదారులు వేర్వేరుగా విందు సమావేశాలతో రాజకీయాలు వేడెక్కించిన విషయం తెలిసిందే. సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర తన తండ్రే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని అధిష్ఠానం సూచించిందని వ్యాఖ్యానించి కలకలం రేపగా.. రామనగర ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఏకంగా డీకే శివకుమార్ జనవరి మొదటి వారంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పి సందడి పెంచారు. వీరిద్దరూ సువర్ణసౌధలో రాజకీయ కుమ్ములాటలకు నాయకత్వం వహించేలా కనిపించారు. ఆపై విందుల పేరిట నేతలు వణికించే చలిలోనూ రాజకీయాలను వేడెక్కించారు. శుక్రవారంతో విధానసభ సమావేశాలు ముగియనుండగా 'ఫైనల్' విందుకు ఆయా వర్గాలు సమాయత్తం అవుతున్నాయి.

● బెళగావి జిల్లాకే చెందిన మంత్రి సతీశ్ జార్ఖిహొళి సభ కంటే బయటే రాజకీయ చక్రాన్ని తిప్పారు. ఈ సమావేశాల సమయంలో మొత్తం నాలుగుసార్లు విందు సమావేశాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఓసారి అహింద నేతలకు విందు ఏర్పాటు చేసిన ఆయన మధ్యలో ఓసారి డీకే మద్దతుదారులకూ 'రుచి' చూపారు. చివరిగా గురువారం రాత్రి మొత్తం 36 మంది అహింద నేతలకు భారీస్థాయిలో విందు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య విశిష్ట ఆహ్వానితులుగా, డాక్టర్ జి.పరమేశ్వర్, కె.రాజణ్ణ, హెచ్.సి.మహదేవప్ప, జమీర్ అహ్మద్, భైరతి సురేశ్, శివరాజ్ తంగడిగె, ఎమ్మెల్సీలకు విందు ఏర్పాటు చేశారు. ఓసారి డీకే మద్దతుదారులతో మరోసారి సిద్ధరామయ్య వర్గీయులతో సమావేశమవుతున్న సతీశ్ జార్ఖిహొళి పార్టీలోని కుర్చీ రాజకీయాలను ఎప్పటికప్పుడు ఆసక్తిగా మారుస్తున్నారు. ఇరు శిబిరాల డిమాండ్లు, ఒప్పందాలు, అభిప్రాయాలకు కీలకమైన వినిమయకర్తగా మారిన సతీశ్. . రానున్న రోజుల్లో అధికార పంపిణీ ప్రక్రియలో కీలకంగా వ్యవహరించేలా కనిపిస్తున్నారు. ఈ సమావేశాలు ముగియగానే ఏ క్షణంలోనైనా అధిష్ఠానం నుంచి పిలుపు రానున్న నేపథ్యంలో ఇరు వర్గాల నేతలు తమ అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించేలా సిద్ధమయ్యారు.

ప్రేమపేరిట నయవంచన

రామనగర, న్యూస్‌టుడే : ఒక విద్యార్థిని (19)పై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఆరోపణలపై ముగ్గురు యువకులను మాగడి ఠాణా పోలీసులు గురువారం అరెస్టు చేశారు. నిందితులను వికాస్, ప్రశాంత్, చేతన్‌గా గుర్తించారు. బెంగళూరులో చదువుతున్న విద్యార్థినిని వికాస్ ప్రేమిస్తున్నానని పరిచయం చేసుకున్నాడు. ఆమెతో శారీరక సంబంధాన్ని పెట్టుకున్నాడు. దాన్ని వీడియోలు, ఫొటోలు తీసుకుని, బెదిరించడం మొదలుపెట్టాడు. తాను పిలిచిన చోటుకు రావాలని బెదిరిస్తూ, తన శారీరక వాంఛలు తీర్చుకుంటూ వచ్చాడు. ఈ వారం ప్రారంభంలో తన స్నేహితులతో కలిసి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు మాగడి ఠాణాలో బుధవారం ఫిర్యాదు చేయగా, కార్యాచరణ చేపట్టి నిందితులను గురువారం అరెస్టు చేశారు.

ముడా విచారణ వాయిదా

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : ముడాలో అక్రమాలకు పాల్పడిన ఆరోపణలకు సంబంధించి ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై నమోదైన కేసు విచారణను చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం ఈ నెల 23కు వాయిదా వేసింది. ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులపై వచ్చిన ఆరోపణలపై లోకాయుక్త దర్యాప్తు పూర్తి చేసి బీ-రిపోర్టును దాఖలు చేసింది. దాన్ని ప్రశ్నిస్తూ సహ కార్యకర్త స్నేహమయి కృష్ణ ఆక్షేపణలు వ్యక్తం చేయడంతో మళ్లీ విచారణ ప్రారంభమైంది. లోకాయుక్త తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్ అరబట్టి వాదన వినిపించారు. దర్యాప్తు పూర్తి చేశామని, ఈసారి అభియోగపత్రాన్ని దాఖలు చేసేందుకు ముందస్తుగా ప్రభుత్వం అనుమతి పొందుతామని వెంకటేశ్ తెలిపారు. వాదనలు ఆలకించిన న్యాయమూర్తి తదుపరి విచారణను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

రాహుల్ కేసు తీర్పు రిజర్వు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్పటి అధికార పార్టీ భాజపా అక్రమాలకు పాల్పడిందని, ప్రతి పనికీ ఒక ధరను నిర్ణయించిందని ఆరోపిస్తూ దినపత్రికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటనలు ఇచ్చింది. దాన్ని ప్రశ్నిస్తూ చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానంలో భాజపా కేసు దాఖలు చేసింది. కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీతో పాటు, సిద్ధరామయ్య, డీకే శివకుమార్, ఇతర నాయకులపై కేసు నమోదైంది. తనపై నమోదైన కేసును రద్దు చేయాలని కోరుతూ రాహుల్ వేసుకున్న అర్జీపై జస్టిస్ ఎస్.సునీల్‌దత్ యాదవ్ విచారణను పూర్తి చేసి, తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించారు. గత ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్‌గా రాహుల్ పేరును కాంగ్రెస్ ప్రకటించిందని, ధరల పట్టికకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన ప్రకటనలను ఆయన రీట్వీట్ చేశారని భాజపా తరఫు న్యాయవాది ఎం.వినోద్ కుమార్ వాదనలు వినిపించారు.

దారితప్పిన పాలన

బెళగావి, న్యూస్‌టుడే : అధిష్ఠానం చెప్పేంత వరకు తానే ముఖ్యమంత్రిని అని సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలను భాజపా అధ్యక్షుడు బీవై విజయేంద్ర ఎద్దేవా చేశారు. ఆయన 'ఔట్ గోయింగ్ సీఎం' అని వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి స్థానంలో ఎన్ని రోజులు ఉంటామనేది ముఖ్యం కాదని, రాష్ట్రం కోసం చేసిన పనులేమిటని అందరూ చూస్తారని ధ్వజమెత్తారు. రెండున్నరేళ్లలో ఏమీ సాధన చేయలేని సిద్ధరామయ్య, మరో రెండు వారాల్లో ఏదో చేస్తారని ఆశించి భంగపోవడం అనవసరమన్నారు. ఉత్తర కర్ణాటక సమస్యలను సభలో చర్చించేందుకు ప్రభుత్వం ప్రయత్నించకపోవడం శోచనీయమని బెళగావిలో గురువారం తప్పుబట్టారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలోనూ అధికార పార్టీలో వేర్వేరు వర్గాలకు చెందిన నాయకులు 'డిన్నర్ పార్టీ'లు నిర్వహిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి అంటే కేవలం అధికార పార్టీకి మాత్రమే కాదని, ప్రజలందరికీ ప్రతినిధి అని సిద్ధరామయ్య మర్చిపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి పీఠం కోసం బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ సభలు నిర్వహించడంలో మంత్రులు మునిగి తేలుతున్నారని విమర్శించారు. ఇదే కారణంతో చెరకు రైతుల పోరాటం తీవ్ర స్థాయికి చేరుకుందని తెలిపారు. రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని, కొందరు నేతలు కలెక్షన్ కింగ్‌లుగా మారారని ఆరోపణలు గుప్పించారు.

విజయేంద్ర

ఆయన ఓ కలెక్షన్ కింగ్..

భాజపా రాష్ట్రాధ్యక్షుడు విజయేంద్ర కన్నా రాష్ట్రంలో కలెక్షన్ కింగ్ ఎవరూ లేరని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ధ్వజమెత్తారు. అధికార పార్టీకి చెందిన వారు కలెక్షన్ కింగ్‌లని చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రాజకీయ అనుభవమే లేని విజయేంద్ర తన తండ్రి పేరును పాడు చేశారని, అతని కన్నా కలెక్షన్ కింగ్‌లు ఎవరూ లేరని నిప్పులు చెరిగారు. మొక్కజొన్న, చెరకు సాగుదారుల సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం, ఉత్తర కర్ణాటకలోని సమస్యలను పరిష్కరించే దిశలో నిజాయతీగా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

శివుడి ఏకాంత పూజలు

జగదీశ్వరి ఆలయ సందర్శన

కార్వార, న్యూస్‌టుడే : ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ అంకోల తాలూకా అండ్లె శ్రీజగదీశ్వరి దేవి ఆలయానికి గురువారం ఉదయం వచ్చారు. బెళగావి నుంచి హెలికాప్టర్‌లో గోకర్ణకు వచ్చి అక్కడి నుంచి రహదారి మార్గంలో అండ్లె దేవాలయానికి చేరుకున్నారు. అర్చకుడు గణపతి సహకారంతో ఆలయంలో ఏకాంత పూజలు చేసుకున్నారు. ఆ సమయంలో మద్దతుదారులు, పార్టీ కార్యకర్తలను ఆలయంలోకి అనుమతించలేదు. ఈ ఆలయానికి 2019లో వచ్చిన శివకుమార్ మూడు గంటలు పూజలు చేసుకున్నారు. మొక్కులు తీరడం, కోరినది సిద్ధించేలా అమ్మవారు ఆశీస్సులు అందిస్తారని ప్రతీతి. ముఖ్యమంత్రి పీఠాన్ని కోరుకుంటూ మళ్లీ శివుడు ఇప్పుడు ఒంటరిగా పూజలు చేసుకున్నారని సమాచారం. తనకు దైవ భక్తి ఎక్కువని, తనను ఎవరు విమర్శించినా, దానికి బదులివ్వవలసిన అవసరం లేదని ఇటీవలే శివకుమార్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

మహిళా పోలీస్‌కూ గొలుసు దొంగల కాటు

శివమొగ్గ, న్యూస్‌టుడే : శివమొగ్గలోని భాజపా జిల్లా కార్యాలయాన్ని ముట్టడించేందుకు వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను నియంత్రించేందుకు విధుల్లో నిమగ్నమైన ఏఎస్సై అమృతాబాయికి చేదు పరిస్థితులు ఎదురయ్యాయి. ఆమె ధరించిన ఓ గొలుసును దొంగ మాయం చేశాడు. గురువారం ఉదయం నుంచే కార్యకర్తలను నియంత్రించిన అనంతరం చూసుకుంటే.. గొలుసు కనిపించలేదు. ఇటీవలే కొనుగోలు చేసుకున్న 60 గ్రాముల గొలుసును చోరుడు కొట్టేశాడని తెలుసుకుని ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. నిందితుడిని గుర్తించేందుకు పోలీసులు అక్కడి సీసీ కెమెరా ఫుటేజ్‌ను, తాము తీసిన వీడియోలను పరిశీలించే ప్రక్రియను చేపట్టారు. పోలీసులకే భద్రత లేకపోతే, సామాన్యుల పరిస్థితి ఏమిటని స్థానికులు ప్రశ్నించారు.

గొలుసు దొంగల చర్యతో ఆవేదనకు లోనైన ఏఎస్సై అమృతాబాయి (ఎడమవైపు)

ఆ హత్య.. చెరగని దృశ్యం

విజయపుర, న్యూస్‌టుడే : తన తల్లితో వివాహేతర సంబంధం పెట్టుకున్న మహదేవప్ప అనే వ్యక్తిని హత్య చేసి పరారైన అప్పుగౌడ అనే నిందితుడు ఆరు నెలల అనంతరం దొరికిపోయాడు. సింధగి తాలూకాలో ఓ గ్రామానికి చెందిన భూస్వామి మహదేవప్పతో అప్పుగౌడ తల్లి మల్లమ్మ సన్నిహితంగా ఉండేదట. దీన్ని గుర్తించి ఆగ్రహానికి గురైన అప్పుగౌడ, తన తండ్రి సిద్ధనగౌడతో కలిసి ఆరు నెలల కిందట హత్య చేశాడనేది ఆరోపణ. మృతదేహాన్ని తల్లి, తండ్రితో కలిసి పొలంలోని ముళ్ల కంపల్లో పడేశారు. హత్య కేసు నమోదు చేసుకున్న పోలీసులకు ఆరు నెలలుగా నిందితుల వివరాలు తెలియలేదు. పోలీసులు విచారణకు వస్తే ఎలా వ్యవహరించాలి? ఎలా తప్పించుకోవాలని దృశ్యం సినిమా తరహాలో చర్చించుకున్నారు. తమ ఫోన్లు వినియోగించకూడదని, హత్యకు సంబంధించి ఎవరి వద్దా మాట్లాడకూడదని నిర్ణయించుకున్నారు. దానితో పాటు హత్య ఎవరు చేసి ఉంటారని తమ గ్రామస్థులతో మాట్లాడుతూ వచ్చారు. వీరి తీరును కొందరు అనుమానించగా.. పోలీసులు విచారణ చేశారు. అయినా, వారు ఒకేమాటపై ఉండడంతో నిందితులను అరెస్టు చేయడంలో జాప్యం జరిగింది. న్యాయస్థానం అనుమతి తీసుకుని వారికి బ్రెయిన్ మ్యాపింగ్, పాలిగ్రాఫి పరీక్షలు చేయడంతో వీరి నేరం బయటకు వచ్చిందని ఎస్పీ లక్ష్మణ నింబరగి తెలిపారు.

కమలనాథులపై కాంగ్రెస్ కన్నెర్ర

మండ్యలో ధర్నాకు దిగిన కాంగ్రెస్ కార్యకర్తలు

భాజపా కార్యాలయంలోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం

మండ్య, శివమొగ్గ, చామరాజనగర, న్యూస్‌టుడే : 'నేషనల్ హెరాల్డ్' పత్రికకు సంబంధించిన కేసులో కాంగ్రెస్ కీలక నేతలు సోనియా, రాహుల్‌గాంధీని ఇరికించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ధర్నాలు, ఆందోళనలకు దిగారు. మండ్య, శివమొగ్గ, చామరాజనగర జిల్లాల్లోని భాజపా కార్యాలయాలను గురువారం ముట్టడించేందుకు ప్రయత్నించిన కార్యకర్తలను పోలీసుల బంధించి, ఠాణాలకు తరలించారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. మండ్య, శివమొగ్గ, చామరాజనగరలోని భాజపా కార్యాలయాల వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. బోఫోర్స్, నేషనల్ హెరాల్డ్, 2జీ, బొగ్గుగనుల కుంభకోణాల పేరిట ఆరోపణలు చేస్తూ ప్రజలను దారి తప్పించి, అధికారంలోకి వచ్చిన భాజపా ఇప్పుడు దర్యాప్తు సంస్థలను తన గుప్పిట ఉంచుకుని విపక్షాలను కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆందోళనకారులు నినాదాలు చేశారు.

చికిత్స ఫలించక యువకుడి మృతి

ఉడుపి, న్యూస్‌టుడే : హెబ్రి సమీపంలోని కూడ్లు జలపాతం వద్ద స్నేహితులతో కలిసి వచ్చి, బండపై నుంచి జారి పడి గాయపడిన మన్విత్ (25) అనే యువకుడు చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మరణించాడు. కొంజాడికి చెందిన మన్విత్ బెంగళూరులోని ఒక సంస్థలో ఉద్యోగి. తన స్నేహితులతో కలిసి ఆదివారం ఫాల్స్ వద్దకు వచ్చిన సమయంలో జారి పడడంతో తలకు గాయాలయ్యాయి. చికిత్స పొందుతూ మరణించాడని వైద్యులు తెలిపారు. హెబ్రి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ప్రమాదం చోటుచేసుకున్న జలపాత ప్రాంతం

పట్టాలపై క్రేను బోల్తా

మంగళూరు, న్యూస్‌టుడే : కుక్కె సుబ్రహ్మణ్య రోడ్ రైల్వేస్టేషన్ పరిధిలో మరమ్మతులు చేసేందుకు వచ్చిన ఓ భారీ క్రేన్ గురువారం ట్రాకుపై బోల్తా కొట్టింది. ప్లాట్‌ఫాం పక్కన మరమ్మతులకు తీసుకువచ్చిన క్రేన్ పడిపోవడంతో ఈ మార్గంలో సంచరించే రైళ్ల రాకపోకల్లో జాప్యం జరిగింది. ఒకటో నంబరు ప్లాట్‌ఫాంపై ఆగవలసిన రైళ్లు పక్కన ఉన్న ట్రాకుపై ఆగగా.. ప్రయాణికులు ప్లాట్‌ఫాం నుంచి కిందకు దిగి రైళ్లు ఎక్కారు. మరో క్రేను తీసుకువచ్చి ట్రాకుపై పడిన క్రేన్‌ను తొలగించారు.

కుక్కె సుబ్రహ్మణ్య రోడ్‌లో ట్రాకుపై పడి ఉన్న క్రేను

రాజధానిలో స్వాత్మరామానంద

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : దక్షిణాఫ్రికాలోని రామకృష్ణ మఠాన్ని నిర్వహిస్తున్న స్వామి స్వాత్మరామానంద స్వామి గురువారం బెంగళూరుకు చేరుకున్నారు. బసవనగుడి రామకృష్ణ మఠంలోని ప్రతినిధులతో కలిసి సాహితీవేత్త డాక్టర్ సత్యమూర్తి ఆయనను సత్కరించారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లోని రామకృష్ణ మఠాలను రానున్న రెండు నెలల్లో సందర్శిస్తానని స్వామి తెలిపారు. ఒకటిన్నర దశాబ్దం కిందట తాను ఇక్కడి మఠంలోనే సన్యాసిగా ఉన్నానని ఆయన గుర్తు చేసుకున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

ఎగువ సభలో మాట్లాడుతున్న మంత్రి హెచ్‌కే పాటిల్

పరిషత్‌లో మంత్రి మధు బంగారప్ప

ఓ ప్రశ్నకు బదులిస్తున్న ఈశ్వర ఖండ్రే

దిగువ సభ కలాపాలను వీక్షిస్తున్న విద్యార్థినులు, ఇతరులు

ఉభయ సభల్లో వాగ్యుద్ధాలు

ఆ మధ్యే ముసాయిదాలకు ఆమోదం

దిగువసభలో మాట్లాడుతున్న మంత్రి కేజే జార్జి

మంత్రి ఎంసీ పాటిల్‌కు వంగి నమస్కారం చేస్తున్న జమీర్ అహ్మద్ ఖాన్

దిగువ సభలో మాట్లాడుతున్న విపక్ష నేత అశోక్

బెళగావి, న్యూస్‌టుడే: బెళగావి శీతాకాల శాసన సభ సమావేశాలు ఒక కొలిక్కి వస్తున్నాయి. శుక్రవారంతో సమావేశాలకు తెరపడనుంది. మరో వారం సమావేశాలను నిర్వహించాలని విపక్ష నేత ఆర్.అశోక్ చేసిన విన్నపాన్ని అధికార పార్టీ పరిగణనలోకి తీసుకోలేదు. ఉభయ సభల సమావేశాలను స్థానికులు, విద్యార్థులు వీక్షించేందుకు అవకాశం కల్పించారు. సమావేశాలు పూర్తవ్వాక సొంత ఊళ్లు, నియోజకవర్గాలకు వెళ్లే ఉత్సాహం ఉభయ సభల సభ్యుల్లో కనిపించింది. ఎగువ సభలో సభ్యులు ఒకరి పీఠం వద్దకు మరికొందరు వెళ్లి మాట్లాడుకోవడం కనిపించింది. ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయడం లేదని విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప దిగువ సభలో స్పష్టం చేశారు. నది తీరంలోని బఫర్ జోన్ లలో ఆక్రమణలకు అవకాశం కల్పించిన 11 నగర, పుర సభలపై కేసులు నమోదు చేశామని మంత్రి ఈశ్వర ఖండ్రే వెల్లడించారు. కోడిగుడ్లను తింటే ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి దినేశ్ గుండూరావు స్పష్టం చేశారు.

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: దోపిడీ, దొంగతనాలు, హత్యలు, హత్యాయత్నాలు, మోసాల వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పోలీసులు భాగస్వాములైతే ఉద్యోగం ఊడుతుందని హోంశాఖ మంత్రి డాక్టర్ పరమేశ్వర్ తీవ్రంగా హెచ్చరించారు. బెళగావిలో గురువారం కొనసాగిన విధానపరిషత్ ప్రశ్నోత్తరాల సమయంలో జనతాదళ్ సభ్యుడు టి.ఎ.శరవణ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. పోలీసులే నేరాలకు పాల్పడితే సహించబోమని తేల్చిచెప్పారు. నేరగాళ్లతో కుమ్మక్కైన వారిపై వేటువేసి, తాఖీదులు జారీ చేశామన్నారు. ఈ శాఖలో నిజాయతీపరులు అనేక మంది ఉన్నారని, నేరాల నియంత్రణకు శ్రమిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో 1999 పోలీసు ఠాణాలుండగా.. 1.06 లక్షల మంది పోలీసులు పని చేస్తున్నారని వివరించారు. 2024లో 148 దోపిడీలు, 1926 ఇళ్ల దొంగతనాలు, 20,401 సామాన్య దొంగతనాలు వివరించారు.

పెద్దల సభలో మంత్రి సతీశ్ జార్కిహోళి, సభ్యుడు బీకే హరిప్రసాద్

మాట్లాడుతున్న డాక్టర్ పరమేశ్వర్

జూన్ నాటికి తుంగభద్రం

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయానికి కొత్త క్రస్ట్‌గేట్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించామని, 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు. విధానపరిషత్‌లో సభ్యుడు కాంగ్రెస్ సభ్యుడు బసనగౌడ బాదర్లి గురువారం అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ ఈ జలాశయంలో నీటిమట్టం 1613 అడుగులకు చేరువగా వస్తుందని, కొత్త క్రస్ట్ గేట్ల అమరిక పనుల వేగం పెంచుతామని వివరించారు. జలాశయ 33 గేట్లనూ మార్చే పనులు 'తుంగభద్ర మండలి' చేపట్టిందన్నారు. ఈ పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన ఈ పనులను కేంద్ర ప్రభుత్వ జల వనరుల శాఖ నిపుణులు ఆమోదించారని తెలిపారు. మొత్తం రూ.34.48 కోట్లతో అహ్మదాబాద్ హార్డ్‌వేర్ టూల్స్ అండ్ మిషనరీ ప్రాజెక్ట్స్ సంస్థ గేట్లను సిద్ధం చేసి అమర్చుతుందన్నారు.

పెద్దల సభలో మాట్లాడుతున్న డీకే శివకుమార్

సిబ్బంది నియామకం..

త్వరలో 3600 మంది సిబ్బంది నియామకాలు చేపడతామని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ తెలిపారు. భాజపా సభ్యుడు జగదీశ్ గుత్తేదార్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ పోలీసు శాఖలో ఉన్న ఖాళీ ఉద్యోగాల భర్తీకి ఎస్సీ కులాల వర్గీకరణ అడ్డువచ్చిందని, నియామకాల్లో జాప్యం జరిగిందన్నారు. ఇప్పుడు నియామక కాలకు అడ్డంకులు తొలగినట్లు గుర్తుచేశారు.

శక్తి పథకానికి ఊతం

ప్రభుత్వ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ఉపకరించే 'శక్తి' పథకానికి ఎలాంటి ఆర్థిక సమస్య లేదని రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి స్పష్టం చేశారు. భాజపా సభ్యురాలు భారతిశెట్టి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ శక్తి పథకం కింద ఇప్పటి వరకు 625 కోట్ల సార్లు మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించారని తెలిపారు. పని చేసే ఉద్యోగినుల సంఖ్య పెరిగిందన్నారు. శక్తి పథకానికి సంబంధించి నిధులు మరింత విడుదల కావాలన్నారు. రానున్న బడ్జెట్‌లో ముఖ్యమంత్రి ఆ నిధులు కేటాయిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

బీసీ అభ్యర్థులకు పోటీ పరీక్షలపై శిక్షణ

విలేకరుల సమావేశంలో సంస్థ డైరెక్టర్ శేఖరప్ప, చిత్రంలో సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: కల్యాణ కర్ణాటక విభాగం, రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ప్రగతిపర భీమ్ రామ్ ఐఏఎస్, కేఏఎస్ స్టడీ సర్కిల్ నుంచి ప్రవేశ పరీక్ష నిర్వహించి, అర్హత సాధించిన అభ్యర్థులకు శిక్షణ ఇస్తున్నట్లు సంఘం డైరెక్టర్ శేఖరప్ప తెలిపారు. గురువారం పత్రికాభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో ప్రథమ స్థానానికి రూ.15 వేలు, ద్వితీయ రూ.10వేలు, తృతీయ స్థానానికి రూ.5వేలు, మరో పది మందికి రూ.1000 చొప్పున నగదు బహుమతి, పోటీ పరీక్ష పుస్తకాలు అందజేస్తామని వివరించారు. ద్వితీయ పీయూసీ, డిగ్రీ, స్నాతకోత్తర డిగ్రీలు సాధించిన 35 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. డిసెంబరు 16 నుంచి 26 లోపు ఉచిత రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటుందన్నారు. నగరంలోని వడ్డరబండ ప్రభుత్వ రహదారిలో బ్యాంక్ ఆఫ్ బరోడా భవనంలోని ఉన్న సంస్థ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. పరీక్ష డిసెంబరు 28న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు జిల్లా పాలనాధికారి కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంస్థ సభ్యులు హుసేనప్ప, టి.శేషప్ప, హనుమేశ్, కమల్‌రత్న పాల్గొన్నారు.

వైద్యాధికారిణి వేధింపులతో స్టాఫ్‌నర్సు ఆత్మహత్యాయత్నం

హొసపేటె, న్యూస్‌టుడే: వైద్యాధికారిణి వేధింపులు, తట్టుకోలేక సునితా అనే స్టాఫ్‌నర్సు నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యకు యత్నించిన ఘటన గురువారం హొసపేటె తాలూకా మరియమ్మనహళ్లి ప్రభుత్వాసుపత్రిలో జరిగింది. తన పనితీరును ఎల్లప్పుడూ తప్పుపడుతూ.. తనకు రావాల్సిన పని మూల్యాంకనాన్ని తక్కువ చేసి కించపరుస్తున్నారని తీవ్ర మనస్తాపంతో పనివేళల్లో ఆసుపత్రిలోని నిద్ర, ఇతర మాత్రలు మింగి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీన్ని గుర్తించిన సహోద్యోగులు ఆమెను వెంటనే హొసపేటె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ శంకర్‌నాయక్ తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వైద్యాధికారిణి మంజులను మగిమావినహళ్లి ప్రభుత్వాసుపత్రికి తాత్కాలికంగా బదిలీ చేశామన్నారు. బాధితురాలి తరపున ఈ ఘటనపై ఎవరూ ఫిర్యాదు ఇవ్వలేదని మరియమ్మనహళ్లి ఎస్సై తారాబాయి తెలిపారు.

తీవ్ర అస్వస్థతకు గురైన స్టాఫ్‌నర్సు సునితాను ఆసుపత్రికి తరలిస్తున్న సహోద్యోగులు

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యాజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లోకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కులో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యాజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** www.ramojifilmcity.com లాగిన్ **అవ్వండి.** కాల్ సెంటర్ నంబర్: **76598 76598**

ఇరువర్గాల ఘర్షణలో ఒకరి హత్య

మాబూసాబ్ (పాతచిత్రం)

హొసపేటె, న్యూస్‌టుడే: హొసపేటె పట్టణ పరిధి కారిగనూరులో ఇరువర్గాల నడుమ గురువారం ఉదయం జరిగిన ఘర్షణలో మాబూసాబ్(50) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. ప్రత్యర్థుల గుంపు ఆ వ్యక్తిపై దాడి చేసి తీవ్రంగా కొట్టడంతో ఘటనా స్థలంలోనే చనిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మృతుడి కుమారుడు మౌలాహుసేన్, మరో వర్గం నడుమ చిన్న కారణానికి కొంత కాలంగా వివాదం ఉండేది. ఈ క్రమంలో ప్రత్యర్థి వర్గానికి చెందిన సుమారు 15 మంది ఉదయం మౌలాహుసేన్ ఇంటివద్దకు వచ్చి గొడవకు దిగి అతనిపై దాడికి పాల్పడ్డారు. తన కొడుకును కాపాడుకోవటానికి వెళ్లిన మాబూసాబ్‌పై దాడిచేసి తీవ్రంగా కొట్టడంతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. తన తండ్రిపై అదే ప్రాంతానికి చెందిన హనుమంత, చరణ్, రాఘవేంద్ర దాడిచేసి హత్య చేశారని మౌలాహుసేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రహదారి ప్రమాదంలో ముగ్గురి మృతి

ప్రమాదంలో మృతి చెందిన యువకులు (పాతచిత్రాలు)

గంగావతి,న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి కొప్పళ-గంగావతి మార్గంలో చోటుచేసుకుంది. ఈ ముగ్గురు కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వేగంగా వచ్చిన బొలెరో వాహనం ఢీకొట్టింది. వీరు శ్రీరామనగర్ నుంచి కొప్పళ తాలూకా హొసళ్ళి వెళ్తున్నట్లు తెలిసింది. మృతి చెందినవారిని శ్రీరామ్‌నగర్‌కు చెందిన ఆశిఫ్(18), హొసళ్ళికి చెందిన వాజీద్ (17), రాజా హుసేన్(18)గా గుర్తించారు. ప్రమాదం సంభవించిన వెంటనే బొలెరో చోదకుడు పరారయ్యాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మునిరాబాద్ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదైంది.

జైన సన్యాస స్వీకరణకు యువకుడు సిద్ధం

తల్లిదండ్రులు, సోదరులు, నాన్నమ్మ, తాతయ్యలతో లవేశ్

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరులో మరో యువకుడు జైన్ ధర్మ దీక్ష తీసుకుని సాధువుగా మారిపోతున్నాడు. స్థానిక పాతబజార్‌లోని కిరాణ, జనరల్ వ్యాపారి సంజయ్ సింఘ్వీ, రచన దంపతుల 20 ఏళ్ల తనయుడు లవేశ్ సింఘ్వీ ఈ నిర్ణయం తీసుకుని తన అభిప్రాయాన్ని చెప్పాడు. కుటుంబ సభ్యులు, సమాజం పెద్దలు ధర్మ గురువులతో మాట్లాడి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. దీక్షలో భాగంగా వీడ్కోలు కార్యక్రమాన్ని సింధనూరు జైన్ సమాజం ఈ నెల 21న జరుపుతోంది. 1995 నుంచి నేటి వరకు సింధనూరు తాలూకాలో ఇలా జైన్ ధర్మం దీక్షతో సన్యాసం స్వీకరించే యువతీ యువకుల సంఖ్య 14కు చేరింది. ఇందులో 11 మంది యువతులు కాగా ఇద్దరు యువకులు. లవేశ్‌తో యువకుల సంఖ్య మూడుకు చేరుతుంది. స్థానిక ఆర్జీఎం, ఆనంద్ కాన్వెంట్‌లలో ప్రాథమిక విద్య పూర్తి చేసిన లవేశ్ ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. దీక్ష నేపథ్యంలో చదువుకు స్వస్తి చెబుతున్నట్లు వెల్లడించాడు. సంజయ్, రచన దంపతులకు ముగ్గురు కుమారులు, ఇందులో పెద్దవాళ్లు లవేశ్, లోకేశ్ వీళ్లిద్దరూ కవలలు. కవలల్లో ఒకరు జైన్ ధర్మ సాధు దీక్ష తీసుకుంటున్నాడు. 2023లో లవేశ్ తన తల్లితో కలిసి జైన్ ధర్మ గురువుల సమక్షంలో చాతుర్మాస ఉపవాస దీక్ష చేశాడు. ఆ సమయంలో నాకు ధర్మ గురువుల సందేశం నచ్చింది. సంసార జీవితంలో ఉంటే నాకు ఒకటే కుటుంబం, అదే సన్యాస దీక్ష తీసుకుంటే జగమంతా నా కుటుంబమే అనే భావన కలిగింది. ఇదే నా మనసులో బలంగా నాటుకుని దీక్ష తీసుకోవాలనే మార్గం వైపు నడిపిందని లవేశ్ స్పష్టం చేశాడు. ఇదే సందర్భంలో లవేశ్ తనకున్న సొత్తును దుస్తులు, దినుసుల రూపంలో పేదలకు దానం చేయనున్నారు. జనవరి 25న బెంగళూరు మాగడి రోడ్డులోని ఈటా గార్డెన్స్‌లో జైన్ గురువుల సమక్షంలో లవేశ్ సాధువుగా మారుతున్నారు.

EENADU Classifieds

JOBS

బెంగళూరులో పనిచేయుటకు ప్రముఖ వస్త్ర దుకాణంలో అనుభవం గల సేల్స్‌మెన్స్ కావలెను. ESI+ PF+ జీతం: 17K కలదు. ✆ 7019632854.

DRIVERS

Wanted Drivers, Security Guards, Attenders, Electricians & Plumbers in Bangalore. Contact: 8277193108.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

గ్రామదేవత ఉత్సవానికి శ్రీకారం

గంగావతి,న్యూస్‌టుడే: గంగావతి గ్రామదేవత దుర్గమ్మ ఉత్సవం గురువారం ప్రారంభమైంది. ఈ నెల 21దాకా జరిగే ఈ ఉత్సవానికి కల్మఠం కొట్టూరు మహాస్వామి శ్రీకారం చుట్టారు. దుర్గమ్మ చిత్రపటాన్ని పూర్ణకుంభాలతో ఊరేగించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మల్లికార్జున నాగప్ప, మాజీ ఎమ్మెల్సీ శ్రీనాథ్, ఆనెగుంది రాజ వంశస్థులు లలితారాణి శ్రీరంగదేవరాయలు, కె.కాళప్ప, నారాయణప్ప నాయక్, హనుమంతనాయక్, వీరభద్రప్పనాయక్ పాల్గొన్నారు.

గంగావతి గ్రామదేవత ఉత్సవం ప్రాంంభోత్సవంలో పాల్గొ న్న ప్రముఖులు

మహిళల రక్షణకు ప్రత్యేక పోలీస్ బృందం

హొసపేటె, న్యూస్‌టుడే: ఒంటరి మహిళలు, కళాశాలకు వెళ్లొచ్చే విద్యార్థినుల రక్షణకు విజయనగర జిల్లా పోలీస్ శాఖ రక్షణ బృందాన్ని ఏర్పాటు చేసింది. గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన జాగృతి ర్యాలీని డీసీ కవితా మన్నికేరి, ఎస్పీ జాహ్నవి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని మూడు ఉప విభాగాలకు మూడు బృందాలు, వారికి కావాల్సిన వాహనాన్ని సమకూర్చామని తెలిపారు. ఈ బృందంలో ఓ మహిళా పోలీస్ అధికారి, ముగ్గురు మహిళ కానిస్టేబుళ్లు ఉంటారని తెలిపారు. ఒంటరి మహిళలున్న ప్రాంతాలు, కళాశాలలపై ఈ బృందం నిఘా పెడుతుందన్నారు. ఈ బృందంలో సేవలందించేందుకు మొత్తం 45 మంది మహిళ కానిస్టేబుళ్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ఉదయం 7 నుంచి రాత్రి 8గంటల వరకూ ఈ బృందం విధుల్లో ఉంటుందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ మంజునాథ్, డీఎస్పీ డాక్టర్ మంజునాథ్, సీఐలు పాల్గొన్నారు.

మహిళల రక్షణ బృందం జాగృతి ర్యాలీని ప్రారంభిస్తున్న డీసీ కవితా మన్నికేరి, ఎస్పీ జాహ్నవి

In The Court of the Prl. Junior Civil Judge at Chirala
(Bapatla Dist. A.P.)
O.S. No. 367/2025

Between:
Nerella Chandra Sekhar Rao ...Plaintiff
and
Sakala Hari Krishna ...Defendant

To
Sakala Hari Krishna,
S/o. Hari Prasada Rao, Charted Accountant,
E. 906, Purvi Venu Zia Apartment,
Near: Mother Dairy, Yalahanka Town,
Bangalore-560 064. Karnataka State,
Cell No. 88611 15115.

Where as the Plaintiff filed the above suit against you for recovery of the amount due under Promiserry Note. Inspite of summons issued by the Hon'ble Court you avoid to recieve the said Summons. Hence the Honble Court ordered Substatute Service of Summons by way of Paper Publication. Hence you are hereby directed through this notice to appear before the Hon'ble Court on or before 22-01-2026 at 10.30 Am either in person or through advocate and file your objection is any. If you fail to appear before the above Hon'ble Court the Matter will be Settled against you as per law.

(By order of the Hon'ble Court)
Hearing Date: **22.01.2026**
Place & Time: **Chirala at 10.30 A.M.**

By **T.J. Sai Babu,**
A.Kondamma, Advocates, Chirala,
Cell No. 98487 04919

కిట్ల కొనుగోలులో అక్రమాలు

విచారణకు నేతల డిమాండ్

బళ్లారి, న్యూస్‌టుడే: కార్మికశాఖ రాష్ట్ర వ్యాప్తంగా కట్టడ కార్మికులు, ఇతర కార్మికులకు కొనుగోలు చేసిన కిట్లలో రూ.800 కోట్లకుపైగా అక్రమాలు జరిగాయని, దీనిపై ప్రభుత్వం విచారణ చేయించాలని కోరుతూ జనవరి 14 తర్వాత బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో నిరవధిక సత్యాగ్రహం చేస్తామని రాష్ట్ర కట్టడ నిర్మాణ, అసంఘటిత కార్మిక ఒక్కూట రాష్ట్ర అధ్యక్షుడు దేవరాజు, కార్యదర్శి శ్రీనివాస్ వెల్లడించారు. గురువారం స్థానిక పత్రికాభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కట్టడకార్మికులు, అసంఘటిత కార్మికులకు అందజేసిన కిట్ల ధర రూ.1500 ఉంటే రూ.4,500 వరకు వెచ్చించారు. కొనుగోలు చేసిన ప్రతి కిట్టులో అక్రమాలు జరిగినట్లు ఆర్టీఐ ద్వారా సేకరించి పత్రాలు ద్వారా బయటపడింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పత్రాలతో పాటు ఫిర్యాదు చేశాం. బెళగావి సువర్ణ విధానసభ సమావేశాలు తర్వాత సమావేశం నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు. గతంలో కట్టడ కార్మికుల పిల్లలకు ఇస్తున్న శిష్య వేతనం పూర్తిగా తగ్గించారు. విద్యార్థులకు శిష్య వేతనంతో పాటు, యువత పెళ్లిళ్లకు ఇస్తున్న ప్రోత్సాహధనం, ఆరోగ్య బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. కట్టడకార్మికులకు ఆరోగ్యం పేరుతో 20 పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించి, ఒక్క కార్మికుడికి కూడా పరీక్షలు చేయకుండానే నిధులు కరిగిపోతున్నాయి. బళ్లారిలో అత్యధిక కార్మికులు ఉండగా నేటికి ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించలేదన్నారు. దీనిపై కూడా పోరాటం చేస్తామన్నారు. ప్రతినిధులు తిప్పేస్వామి, శంక్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఒక్కూట రాష్ట్ర అధ్యక్షుడు దేవరాజు, కార్యదర్శి శ్రీనివాస్, చిత్రంలో సభ్యులు

చట్టాల అమలుతోనే మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట

బళ్లారి, న్యూస్‌టుడే: చట్టాలను సమర్థంగా అమలు చేయడం ద్వారా పిల్లలు, మహిళల అక్రమ రవాణా నుంచి రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మహిళ-శిశు అభివృద్ధి శాఖ ఉప నిర్దేశకుడు రామకృష్ణ నాయక్ అన్నారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీ, న్యాయసేవా ప్రాధికార సంస్థ, మహిళ-శిశు అభివృద్ధి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జిల్లా పంచాయతీ నజీర్‌సభాభవనంలో మహిళలు, పిల్లల అక్రమ రవాణా నివారణపై ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలోని నగర, పట్టణ, స్థానిక సంస్థల్లో మహిళలు, పిల్లలను అక్రమంగా రవాణాతో కలిగే దుష్ప్రభావాలను సమాజంలోని ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. వివిధ విభాగాల భాగస్వామ్యంతో అక్రమ రవాణాను నిరోధించవచ్చని వివరించారు. పాఠశాలల్లో మానవ అక్రమ రవాణాపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాశాఖాధికారి ఉమాదేవి తెలిపారు. విద్యార్థులకు పాఠశాల అతి సురక్షితమైన ప్రదేశమన్నారు. ఏడు రోజులకుపైగా పాఠశాల, కళాశాలలకు గైర్హాజరైతే ఇలాంటి పిల్లల తల్లిదండ్రులను సంప్రదించి తిరిగి పాఠశాలకు పంపాలన్నారు. జిల్లా బాలల రక్షణ విభాగం జిల్లా రక్షణాధికారిణి సుభద్రదేవి మాట్లాడుతూ 6 నుంచి 18 ఏళ్ల మధ్య వయస్సు గల పిల్లందరినీ రక్షించడం, మనందరి కర్తవ్యమన్నారు. బాలల హక్కులను కాపాడటం, పోక్సో తదితర చట్టాల గురించి వివరించారు. మానవ అక్రమ రవాణా రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు విలియం క్రిస్టోఫర్ మాట్లాడుతూ ఈ ఇటీవల మానవ అక్రమ రవాణా పరిమితికి మించి జరుగుతున్నట్లు కనిపిస్తోంది. మైనర్లు, కార్మిక వర్గం, మహిళలు, యువకులను కూడా ఇబ్బందుల్లోకి నెడుతోందన్నారు. వారిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అధికారులు మౌనేష్, ఈశ్వర్‌రావు, జిల్లా, తాలూకా స్థాయి అధికారులు, సిద్ధంది, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహిళ-శిశు అభివృద్ధి శాఖ ఉపనిర్దేశకుడు రామకృష్ణ, చిత్రంలో విద్యాశాఖాధికారి ఉమాదేవి, అధికారులు

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

శాంతియుతంగా ఉత్సవాలను ఆచరించండి

గ్రామస్థులతో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్

కారటగి: తాలూకాలోని త్రివేణి గ్రామమైన బూదగుంప, హుల సముద్ర, తిమ్మాపురలో జరగనున్న గ్రామ దేవత మారెమ్మ దేవి ఉత్సవాలను శాంతియుతంగా ఆచరించాలని కారటగి పోలీస్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్ సూచించారు. బూదగుంప ఆలయ ఆవరణలో గురువారం ఆయన గ్రామస్థులతో సమావేశమై మాట్లాడారు. గ్రామాల పెద్దలు, ప్రజా ప్రతినిధులు, రైతులు, యువకులు పాల్గొన్నారు. తాలూకాలోని సిద్ధాపుర, బంగూరు, చళ్లూరు, కొట్నేకల్, తొండిహాళ, జమాపుర గ్రామాల్లోనూ 23 వరకు ఉత్సవాలు జరగనున్న దృష్ట్యా శాంతి సభలు ఏర్పాటు చేశారు.

రైల్వే మంత్రి అశ్వని వైష్ణవ్‌ను కలిసిన ఎంపీలు

మాన్వి: కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్‌ను లోక్‌సభ సభ్యులు జి.కుమార్‌నాయక్, డి.కె.అరుణ గురువారం కలిసి విశాఖపట్నం-మహబూబ్‌నగర్ (12861) రైలును రాయచూరు వరకు పొడిగించాలని మంత్రిని కోరారు. జిల్లాల రాయచూరు తాలూకా కృష్ణారి సంఘం ప్రముఖులు రైల్వే మంత్రిని, ఎంపీలు కుమార్‌నాయక్, డి.కె.అరుణను కలిసి వినతి పత్రాలు అందించిన విషయం విదితమే. ఈ క్రమంలో ఎంపీలు ఇద్దరూ కేంద్ర మంత్రికి వినతిపత్రాలు అందజేశారు.

కేంద్ర మంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఎంపీలు

చేతికందిన ఫలం.. రైతు సంబరం

✦ బళ్లారి ఏపీఎంసీ మార్కెట్‌కు తరలిస్తున్న కందులు

బళ్లారి, న్యూస్‌టుడే: తక్కువ పెట్టుబడి..మంచి దిగుబడి రావడంతో పాటు ధర పలకడంతో కందులు పండించిన రైతు ముఖాల్లో ఆనందం కనిపిస్తోంది.. ప్రభుత్వం కనీస మద్దతు ప్రకటించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే ట్రేడర్స్ మరింత డిమాండ్ పెంచి ధర పెరిగే అవకాశం ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. బళ్లారి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ (ఏపీఎంసీ)కు కంది ఉత్పత్తి భారీగా వస్తోంది. కొనుగోలుదారులు తక్కువ మంది రావడంతో మరో వారం రోజులుగా ధర కొద్దిగా తగ్గినా స్థిరంగా కొనసాగుతూ ఉందని రైతులు, కమీషన్ ఏజెంట్లు తెలియజేస్తున్నారు.

పెరిగిన సాగు విస్తీర్ణం: ఈ ఏడాది కంది సాగు విస్తీర్ణం బాగా పెరిగింది. తక్కువ పెట్టుబడి వ్యయం, కూలీలు కొరత లేకుండా స్వల్ప వర్షానికే మంచి దిగుబడి తీయడానికి రైతులకు అనుకూలమైన పంట కంది. దీంతో ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. బళ్లారి జిల్లాతో పాటు సరిహద్దులోని అనంతపురం, కర్నూలు, చిత్రదుర్గం, విజయనగర, గదగ, రాయచూరు జిల్లాల్లో సాగు చేసిన కందులను ఇక్కడికి తరలిస్తున్నారు.

సాయంత్రానికే నగదు అందుతోంది

బళ్లారి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌కు బళ్లారితో పాటు చుట్టుపక్కల జిల్లాల రైతులు పండించిన కందులను తీసుకుని వస్తున్నారు. మార్కెట్ ప్రతి రోజూ ఉండటం, కమీషన్ ఏజెంట్లు కొనుగోలు చేసిన వెంటనే సాయంత్రానికి రైతులకు నగదు ఇచ్చి పంపుతున్నారు. దీంతో రైతులు ఇక్కడ తమ ఉత్పత్తులను విక్రయించడానికి తరలివస్తున్నారు. నవంబరులో క్వింటాల్ రూ.6,500 నుంచి రూ.7వేలు పలకగా ఈనెల 1 నుంచి క్వింటాల్ ధర రూ.7వేల నుంచి రూ.7,800 వరకు ధర పలికింది. వారం రోజుల నుంచి కొనుగోలుదారుల సంఖ్య తగ్గడం.. పెద్ద మొత్తంలో సరకు రావడంతో క్వింటాల్‌పై రూ.500 వరకు తగ్గింది. మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి కొనుగోలుదారులు వస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే బాగుంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

35 ఎకరాల్లో సాగు చేశా



మాది అనంతపురం జిల్లా కణేకల్లు మండలం ఎర్రగుంట గ్రామం..ఏటా వేరుసెనగ సాగు చేసి పెట్టుబడి చేతికి అందక నష్టపోయాను. రెండేళ్లుగా కంది పంట సాగు చేస్తున్నా.. తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడి వస్తోంది. ఈ ఏడాది 35 ఎకరాల్లో కంది పంట సాగు చేయడంతో ఎకరాకు 4 నుంచి 5 బస్తాలు దిగుబడి వచ్చింది. - **రామాంజినేయులు, రైతు**

రైతులకు ఉపయోగకరంగా ఉంది

ఎకరాకు విత్తనాలు, సేద్యం, ఎరువులు, ఔషధాలు, కోతలు కలిపితే రూ.10వేల నుంచి రూ.12,500 వరకు వచ్చింది. దిగుబడి ఎకరాలకు 5 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటాల్ రూ.7 వేల ధర పలికినా ఎకరాకు రూ.35,000 వరకు వస్తోంది. రూ.10 వేలు పెట్టుబడి పోయినా ఎకరాకు రూ.20వేల నుంచి రూ.25,000 వరకు మిగులుతుంది. - **హనుమంతరెడ్డి, రైతు**

బళ్లారి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌లో కందుల రాసులు

కొనుగోలు కేంద్రాలు తెరిస్తే మేలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కందుల కనీస మద్దతు ధరలతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే డిమాండ్ పెరిగి ధర కూడా అనుకూలంగా ఉంటుంది. 10 ఎకరాల్లో సాగు చేయడంతో 60 కిలోల వంతున 80 బస్తాలు దిగుబడి వచ్చింది. తూకాలు వేసిన 45 క్వింటాళ్లు అవుతుంది. ధర రూ.7,120 వరకు పలికినా.. రూ.8 వేల వరకు ఉంటే రైతులకు అనుకూలంగా ఉంటుంది. - **రమేష్, రైతు**

ప్రభుత్వం ప్రారంభించలేదు

ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో కనీస మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదు. బళ్లారి వ్యవసాయ ఉత్పత్తి మార్కెట్‌కు ఆంధ్రప్రదేశ్ నుంచి రైతులు నిత్యం కందులు తీసుకొస్తున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచి ధరతోనే కొనుగోలు చేస్తున్నాం. కొనుగోలుదారులు కూడా వస్తున్నారు. - **జయకుమార్, కార్యదర్శి**

పోలియో ముక్త సమాజానికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మంజు నాయక్

కంప్లి, న్యూస్‌టుడే: పోలియో ముక్త సమాజానికి అందరి సహకారం అవసరమని కంప్లి తహసీల్దార్ మంజు నాయక్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో గురువారం జరిగిన పల్స్ పోలియో పూర్వ సిద్ధతా సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమ విజయానికి ఆరోగ్య శాఖకు అన్ని శాఖల అధికారులు సహకరించాలన్నారు. వైద్యాధికారి అరుణ్ మాట్లాడారు. వీధి కుక్కల నియంత్రణ విషయమై పురసభ ముఖ్యాధికారి మల్లికార్జున, పశు వైద్యాధికారి కె.యు.బసవరాజ్ మాట్లాడారు. తాలూకాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నలుగురు గంజాయి స్మగ్లర్ల అరెస్టు

అరెస్టు అయిన నిందితులు సాదత్, ప్రజ్వల్, మౌసిన్, రెహమాన్

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: గంజాయిని దగ్గర ఉంచుకొని కొనుగోలుదారుల కోసం చూస్తున్న సమయంలో దాడి చేసిన పోలీసులు నలుగురు గంజాయి సరఫరాదారులను అదుపులోకి తీసుకున్నారు. వారిని సాదత్, ప్రజ్వల్, మౌసిన్, రెహమాన్‌గా గుర్తించామని డీవైఎస్పీ దినకర్ తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. నగరఠాణా పరిధిలోని విద్యానగర్‌లో పార్కు వద్ద ఉదయం నిందితులను అరెస్టు చేసి వారి వద్ద 1.250 కిలోల గంజాయి, ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలు, చరవాణులను స్వాధీనం చేసుకొన్నారని తెలిపారు.

జ్ఞానవికాస్‌తో విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: జ్ఞానవికాస్ కార్యక్రమాలతో విద్యార్థుల్లో నైపుణ్యం పెంపునకు కృషి చేస్తున్నామని ధర్మస్థల గ్రామీణ అభివృద్ధి సంస్థ కల్యాణ కర్ణాటక యోజనాధికారిణి సుధాగాంవ్‌కర్ పేర్కొన్నారు. పట్టణంలోని వివేకానంద వసతి పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మూడు నెలలపాటు నిర్వహించే జ్ఞానవికాస్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులతో కలిసి గురువారం ప్రారంభించి ఆమె మాట్లాడారు. విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంచడం, వారిలో జ్ఞానం వృద్ధి చెందేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహించి విద్యార్థుల్లో మనోస్థైర్యం పెంచేందుకు శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. మూడు నెలలపాటు నిర్వహించే జ్ఞాన వికాస్ తరగతులకు రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడిన గ్రామాలు, పాఠశాలలను గుర్తించి 1,028 పాఠశాలల్లో బోధించేందుకు 10,234 మంది గురు గౌరవ ఉపాధ్యాయులను నియమించామన్నారు. తాలూకా యోజనాధికారి సుధీర్ హంగళూరు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక పథకాలను సద్వినియోగం చేసుకోండి

కారటగి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా, సురక్షా బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కారటగి తాలూకా బేవినాళ గ్రామ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ వై.నీలప్ప సూచించారు. గ్రామంలోని ఈడిగేర లక్ష్మి అనే మహిళ మృతి చెందడంతో ఆమె భర్త రమేశ్‌కు రూ.2 లక్షల బీమా పరిహార చెక్కును గురువారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. బ్యాంకు ఖాతాదారులు ఈ పథకాలకు తక్కువ మొత్తం డబ్బు చెల్లించి మృతి చెందితే రూ.2 లక్షల బీమా అందుతుందన్నారు.

పరిహార చెక్కు అందిస్తున్న బ్యాంకు మేనేజర్

తుంగభద్ర స్వచ్ఛతను కాపాడుదాం

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి చేతన విద్యా నికేతన్ పాఠశాలలో గురువారం తుంగభద్ర స్వచ్ఛత అభియాన జరిగింది. విద్యా సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తుంగభద్ర స్వచ్ఛతను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ విషయమై విద్యార్థులు గ్రామాల్లో రైతులు, ప్రజల్లో జాగృతి కలిగించాలన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంప్లి పాఠశాలలో నిర్మల తుంగభద్ర అభియాన జాగృతి

పాత్రికేయ సంఘ ప్రతినిధులకు సత్కారం

సింధనూరు, న్యూస్‌టుడే: సమాజంలో కుళ్లను ఏరిపారేస్తూ..ప్రజలకు మేలు చేసే దిశలో పత్రికలు, పాత్రికేయులు సదా ముందుండాలని సింధనూరు నడక వ్యాయామ సంఘం (వాకర్స్ అసోసియేషన్) సభ్యులు హితవు పలికారు. సింధనూరు తాలూకా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఎన్నికలు రెండు రోజుల క్రితం జరగ్గా అధ్యక్షుడిగా శరణప్ప గోనాళ, ఉపాధ్యక్షులుగా యమనప్ప పవార్, దురుగేష్, ప్రధాన కార్యదర్శిగా అమరేశ్ అలబనూరు, కార్యదర్శిగా రాఘవేంద్ర, కోశాధికారిగా చంద్రశేఖర్ బెన్నూరు ఎన్నికయ్యారు. గురువారం ఉదయం వీరిని స్టేడియంలో నడక వ్యాయామ సంఘం సభ్యులు ఆత్మీయంగా సన్మానించారు.

స్టేడియంలో సన్మానం స్వీకరిస్తున్న సింధనూరు విలేకర్లు

వేరుసెనగ, కంది రైతులను ఆదుకోండి

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: చెళ్లకెర తాలూకాలో వర్షాభావంతో వేరుసెనగ, కంది పంటలను నష్టపోయిన రైతులకు బీమా కంపెనీలు నష్టపరిహారం చెల్లించడానికి జిల్లా పాలనాధికారి జోక్యం చేసుకోవాలని రైతు సంఘం నాయకుడు శివలింగప్ప డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాలూకాలో వేరుసెనగ, కంది విత్తనం సాగు చేసిన తర్వాత రెండు నెలల పాటు వర్షాభావంతో పంటలు పూర్తిగా నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

18-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1616.13	1629.89
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	102	2,310
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	17,219	6,635
నీటి నిల్వ (టి.ఎం.సి)	51.145	89.948

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

బీమా ఉద్యోగుల ఆందోళన

జీవిత బీమా సంస్థ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న సంఘాలు సభ్యులు

బళ్లారి: బీమా రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించాలనే కేంద్రప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా బీమా సంఘాలు గురువారం సాయంత్రం నిరసన తెలియజేశాయి. సంఘం కన్వీనర్ డి.వి.సూర్యనారాయణ నేతృత్వంలో జీవిత బీమా సంస్థ బ్రాంచ్-2 కార్యాలయం వరకు ఏఐఐఈఏ, ఏఐబీఈఏ, బీఈఎఫ్ఐ, ఏఐబీవోసీ, ఎన్‌సీబీఈ సంఘాల సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు దేశ సార్వభౌమత్వాన్ని ప్రభావితం చేయడమే కాకుండా ప్రజల చిన్న పొదుపులు విదేశీయులకు వెళ్తాయన్నారు. ఎల్ఐసీపై ఖాతాదారులకు నమ్మకం లేకుండా పోతుందన్నారు.

రెండో పంటకు సన్నద్ధం

ధణాపుర వద్ద సిద్ధం చేసిన వరినారు మడి

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయ క్రస్ట్ గేట్ల మరమ్మతులతో ఆయకట్టు కింద రెండో (రబీ) పంట లేదు. వ్యవసాయ మోటార్లు, నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో రైతులు రెండో పంటకు సన్నద్ధమవుతున్నారు. నదీ పరివాహక ప్రాంతంలోని ముష్టూరు, కుంటోజి, ఉళేనూరు, ఈళిగనూరు, నందిహళ్లి, బెన్నూరు, సణాపుర, బెళగోడు, ఇటిగి తదితర గ్రామాల శివార్లలో రైతులు నారుమళ్లు పోసి నాటుకు సిద్ధమవుతున్నారు.

రాజకాలువ.. వ్యర్థాల వెల్లువ

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె 32వ వార్డు హొసపేటె రహదారిలోని ఓ హోటల్ వెనుక భాగంలో రాజ కాలువ వ్యర్థాలతో పూర్తిగా నిండిపోయింది. మురుగు ముందుకు వెళ్లకుండా స్తంభించింది. ఈ కాలువ పందులకు నిలయంగా మారింది. వ్యర్థాల నుంచి వచ్చే దుర్వాసనతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నగర పాలికె అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానిక వాసులు 'న్యూస్‌టుడే'కి తెలిపారు.

మురుగు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు

హోటళ్లు డాబాలపై అధికారుల దాడులు

గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న అధికారులు

మాన్వి: పట్టణంలోని వివిధ హోటళ్లు, డాబాలపై రాయచూరు సహాయక అధికారి గజానన బాళే ఆధ్వర్యంలో జిల్లా ఆహార పౌరసరఫరాలశాఖ అధికారులు, పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. నిసర్గా, సాధిక్, లక్ష్మీవిలాస్, గగన్‌బార్, వి.ఎ.బార్, జనతా హోటళ్లు, డాన్ డాబాలపై దాడులు చేశారు. గృహోపయోగ గ్యాస్ సిలిండర్ల వినియోగం, అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోకపోవటం, వంట గదుల్లో పొగ బయటికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేయకపోవటం, వంట పనివాళ్లు పరిశుభ్రత పాటించకపోవటం, ప్లాస్టిక్ వినియోగించటం, డాబాల్లో మద్యాన్ని విక్రయిస్తున్నట్లు గజాననబాళే తెలిపారు. సాధిక్, డాన్ డాబాల నుంచి సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. తహసీల్దార్ అబ్దుల్ వాహిద్, జిల్లా పౌరసరఫరాల శాఖ ఉప డైరెక్టర్ నజీర్ అహ్మద్, పురపాలక సంఘం ముఖ్యాధికారి పరశురామ్ దేవమానే, తాలూకా వైద్యాధికారి డాక్టర్ శరణబసవ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉపన్యాసకుల సంఘం అధ్యక్షుడు సిద్ధణ్ణ పరమేశ్వర్

క్రమశిక్షణ జీవనం అలవర్చుకోవాలి

కంప్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణ జీవనం అలవర్చుకుని లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే ఏదైనా సాధ్యమని ప్రభుత్వ పీయూ కళాశాలల ఉపన్యాసకుల సంఘం అధ్యక్షుడు సిద్ధణ్ణ పరమేశ్వర్ సూచించారు. కంప్లి ప్రభుత్వ షామియాచంద్ పీయూ కళాశాలలో గురువారం జరిగిన పరీక్షల ఫలితాల సుధారణ అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై ఉపన్యాసకుల పాఠాలను శ్రద్ధగా విని అర్థం చేసుకుంటే పరీక్షలకు మార్గం సుగమమవుతుందన్నారు. వివిధ కళాశాలల ఉపన్యాసకులు మాట్లాడారు. ప్రిన్సిపాళ్లు మహ్మద్ రఫీ, డి.కె.అజీజ్ ఉల్ హక్, బసవరాజ స్వామి, సుజాత, బసవరాజ నాయక్, ధర్మప్ప పాల్గొన్నారు.

అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడి ఎన్నిక

ఎం.వి.ఎరుకులస్వామి హెచ్.తిప్పేస్వామి

బళ్లారి: బళ్లారి జిల్లా డా.బి.ఆర్. అంబేడ్కర్ సంఘం పరిపాలన మండలి నూతన అధ్యక్షుడిగా హెచ్.తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఎం.వి.ఎరుకలస్వామి ఎన్నికయ్యారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ సంఘం పదవి కాలం ముగియడంతో బి.కె.అనంతకుమార్, గిరిమల్లప్ప, ఎల్.మారెణ్ణ సమక్షంలో నిర్వహించిన సమావేశంలో 40 మంది కార్యవర్గ సభ్యులు ఏకాభిప్రాయం మేరకు సభ్యులను ఎంపిక చేశారు. నూతన అధ్యక్షుడిగా హెచ్.తిప్పేస్వామి, కార్యాధ్యక్షుడిగా ఇ.రామప్ప, ప్రధాన కార్యదర్శి ఎం.వి.ఎరుకులస్వామి, గౌరవ అధ్యక్షులుగా కె.గిరిమల్లప్ప, ఎల్.మారెణ్ణ, ఉపాధ్యక్షులుగా కె.వీరబసప్ప, ఎస్.కల్లప్ప, ఎన్.డి.వెంకటమ్మ, ఎ.నాగప్పలను ఎంపిక చేశారు. సహకార్యదర్శిగా ఎస్.ప్రసాద్, కోశాధికారిగా హెచ్.గోవిందరాజు, సంఘటన కార్యదర్శిగా హెచ్.మల్లేశ్వప్ప, ఆర్థిక వ్యవహారాల సభ్యులుగా కె.గిరిమల్లప్ప, ఎల్.మారెణ్ణ, ఎస్.చిదానందప్ప, ఎం.ఎరణ్ణ, ఇ.రామప్ప ఎంపికయ్యారు.

పక్కాగృహాల నిర్మాణానికి భూమిపూజ

పక్కా గృహం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న పురసభ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, అధికారులు

కురుగోడు (బళ్లారి), న్యూస్‌టుడే: శ్రీ క్షేత్ర ధర్మస్థలం గ్రామాభివృద్ధి పథకం కింద వాత్సల్య పేరుతో 796 మంది మహిళలకు పక్కా గృహాలు నిర్మిస్తున్నట్లు జిల్లా యోజన నిర్దేశకులు రోహితాక్ష తెలిపారు. పట్టణంలో 5వ వార్డులో లబ్ధిదారు రాజమ్మకు పక్కా గృహం నిర్మాణానికి గురువారం భూమి పూజ చేసి మాట్లాడారు. అర్హులైన మహిళలను గుర్తించి తమ సంస్థ నుంచి స్వసహాయ గ్రూపు సభ్యులకు పక్కా గృహాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలా విద్యార్థులకు శిష్యవేతనం కూడా అందజేస్తున్నట్లు వివరించారు. పురసభ అధ్యక్షుడు టి.శేఖణ్ణ, ఉపాధ్యక్షుడు చెన్నపట్టణ మల్లికార్జున మాట్లాడుతూ సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాల మహిళలను గుర్తించి పక్కా గృహాలు నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. శ్రీక్షేత్ర ధర్మస్థలం గ్రామాభివృద్ధి చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు. సభ్యులు హులుగప్ప, వాగీశ్, షణ్ముఖ, రాఘవేంద్ర, మాధవి, ప్రభు, మహంతేశ్, రేఖ, స్వాతి, అనుషా, బసవరాజు పాల్గొన్నారు.

స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రండి

బళ్లారి, న్యూస్‌టుడే: సమాజంలో రక్తం కొరత ఉంది. రక్తదాన శిబిరాలను మరిన్ని పెంచాలని ప్రధాన ఆచార్యులు శాంతల పేర్కొన్నారు. బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రం, రెడ్ క్రాస్ సంస్థ సంయుక్తంగా గురువారం కురుగోడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్వయం పేరిత రక్తదాన శిబిరాన్ని ప్రధాన ఆచార్యులు ప్రారంభించి మాట్లాడారు. ఒక యూనిట్ అనేక రోగుల ప్రాణాలు కాపాడే శక్తి ఉంది. యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని సలహా ఇచ్చారు. డా.హనుమేశ్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన వ్యక్తి ప్రతి మూడు నెలలకు ఓ సారి రక్తదానం చేయవచ్చు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. డా.అశిత మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల దేహంలో కొత్త రక్తం ఉత్పత్తి కావడంతో ఉత్సాహంగా ఉండటంతో పాటు హృదయ సంబంధ వ్యాధులు రావన్నారు. అనంతరం యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. అధ్యాపకులు మురళీశంకరగౌడ, శశికాంత్, మంజునాథస్వామి, పంపనగౌడ, వీరలింగప్ప, మధుసూదన, రుద్రమునిశాస్త్రి, చెన్నబసయ్యస్వామి పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న యువకులు

పోటీలతో విద్యార్థులకు మానసిక వికాసం

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: విద్యార్థులంతా పోటీల్లో పాల్గొనడానికి ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని.. ఫలితంగా వారిలో మానసిక వికాసం చెందుతుందని కాశీపుర కేపీఎస్ పాఠశాల అభివృద్ధి సమితి అధ్యక్షుడు కృష్ణమూర్తి పేర్కొన్నారు. గురువారం ఆయన పాఠశాలలో రాష్ట్ర బాలభవన్ సొసైటీ నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు తరగతి గదుల్లో పాఠ్యాంశాలకే పరిమితం కారాదని, వివిధ పోటీల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశస్తి పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అజ్జప్ప, ఉపాధ్యాయులు గిరీశ్, నాగరాజ్, జ్యోతి, చంద్రకళ పాల్గొన్నారు.

గోడ పత్రికలను చూపుతున్న అధికారులు

వందశాతం పల్స్‌పోలియో లక్ష్యం

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తాలూకా వైద్యాధికారి డాక్టర్ శరణబసవరాజ్ కోరారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో టాస్క్‌ఫోర్స్ సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. తాలూకాలో 47920 మంది చిన్నారులకు చుక్కలు వేయాల్సి ఉందన్నారు. తహసీల్దార్ అబ్దుల్ వాహిద్ మాట్లాడుతూ పల్స్‌పోలియో అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాల్సి ఉందన్నారు. జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్‌స్వామి, బీఈఓ చంద్రశేఖర్, పురపాలక సంఘం ముఖ్యాధికారి పరశురామ్, తాలూకా పంచాయతీ ఉప సహాయక డైరెక్టర్ దీపా తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

కారటగి, న్యూస్‌టుడే: కారటగి పట్టణంలోని 14వ వార్డు రామనగర్‌లో రోడ్డు కిరువైపులా ఆక్రమణలను పురసభ అధికారులు బుధవారం తొలగించారు. రోడ్డుపై, మురుగు కాలువలపై ఉన్న అక్రమ నిర్మాణాలను జేసీబీతో తొలగించి రాకపోకలకు మార్గం సుగమం చేశారు. పురసభ ఇంజినీర్ మంజునాథ నాయక్ మాట్లాడుతూ రోడ్డు ఆక్రమణలతో సంచారానికి ఇబ్బందిగా మారింది. ఈ విషయమై ప్రజలు ఫిర్యాదు చేశారు. ఆక్రమణలను తొలగించాల్సిందిగా అక్కడి నివాసాల వారికి మూడుసార్లు నోటీసులు ఇచ్చాం. అయినా వారు స్పందించకపోవడంతో ఈ రోజు ఆక్రమణలు తొలగించామన్నారు. మురుగు కాలువలు పూడుకుపోయి నీరు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. త్వరలో మురుగు కాలువల నిర్మిస్తామని తెలిపారు.

జేసీబీతో అక్రమణలు తొలగించిన పురసభ అధికారులు

సోనియా, రాహుల్‌కు వేధింపులపై నిరసన

గంగావతి,న్యూస్‌టుడే: నేషనల్ హెరాల్డ్ కేసులో లోక్‌సభ విపక్షనేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ నేత సోనియాయాగాంధీలను వేధిస్తున్నారని ఆ పార్టీ కార్యకర్తలు గురువారం కొప్పళ భాజపా కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. వారిని తప్పుడు కేసులో ఇరికించి దర్యాప్తు సంస్థలతో కేంద్ర ప్రభుత్వం వేధిస్తోందన్నారు. వారు భాజపా కార్యాలయంలోని చొచ్చుకుపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వాగ్వాదం చోటుచేసుకుంది. కాంగ్రెస్ కార్యకర్తలు మోదీ, అమిత్‌శాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన ప్రదర్శనలో కాంగ్రెస్ నేతలు యంకణ్ణ యరాసి, కృష్ణా ఇట్టంగి, శైలజా హిరేమఠ, జ్యోగి గొండబాళ, ప్రసన్నా గడాద్, ముత్తరాజ పాల్గొన్నారు.

కొప్పళలో భాజపా కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

(c) eenadu

ఎగువ సభలో మాట్లాడుతున్న మంత్రి హెచ్‌కే పాటిల్

పరిషత్‌లో మంత్రి మధు బంగారప్ప

ఓ ప్రశ్నకు బదులిస్తున్న ఈశ్వర్ ఖండ్రే

దిగువ సభ కలాపాలను వీక్షిస్తున్న విద్యార్థినులు, ఇతరులు

దిగువసభలో మాట్లాడుతున్న మంత్రి కేజే జార్జి

మంత్రి ఎంబీ పాటిల్‌కు వంగి నమస్కారం చేస్తున్న జమీర్ అహ్మద్ ఖాన్

దిగువ సభలో మాట్లాడుతున్న విపక్ష నేత అశోక్

ఉభయ సభల్లో వాగ్యుద్ధాలు

➡ ఆ మధ్యే ముసాయిదాలకు ఆమోదం

బెళగావి, న్యూస్‌టుడే : బెళగావి శీతాకాల శాసన సభ సమావేశాలు ఒక కొలిక్కి వస్తున్నాయి. శుక్రవారంతో సమావేశాలకు తెరపడనుంది. మరో వారం సమావేశాలను నిర్వహించాలని విపక్ష నేత ఆర్. అశోక్ చేసిన విన్నపాన్ని అధికార పార్టీ పరిగణనలోకి తీసుకోలేదు. ఉభయ సభల సమావేశాలను స్థానికులు, విద్యార్థులు వీక్షించేందుకు అవకాశం కల్పించారు. సమావేశాలు పూర్తయ్యాక సొంత ఊళ్లు, నియోజకవర్గాలకు వెళ్లే ఉత్సాహం ఉభయ సభల సభ్యుల్లో కనిపించింది. ఎగువ సభలో సభ్యులు ఒకరి పీఠం వద్దకు మరికొందరు వెళ్లి మాట్లాడుకోవడం కనిపించింది. ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయడం లేదని విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప దిగువ సభలో స్పష్టం చేశారు. నదీ తీరంలోని బఫర్ జోన్ లలో ఆక్రమణలకు అవకాశం కల్పించిన 11 నగర, పుర సభలపై కేసులు నమోదు చేశామని మంత్రి ఈశ్వర్ ఖండ్రే వెల్లడించారు. కోడిగుడ్లు తింటే ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి దినేశ్ గుండూరావు స్పష్టం చేశారు.

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : దోపిడీ, దొంగతనాలు, హత్యలు, హత్యాయత్నాలు, మోసాల వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పోలీసులు భాగస్వాములైతే ఉద్యోగం ఊడుతుందని హోంశాఖ మంత్రి డాక్టర్ పరమేశ్వర్ హెచ్చరించారు. బెళగావిలో గురువారం కొనసాగిన విధానపరిషత్ ప్రశ్నోత్తరాల సమయంలో జనతాదళ్ సభ్యుడు టి.ఎ.శరవణ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. పోలీసులు నేరాలకు పాల్పడితే సహించబోమని తేల్చిచెప్పారు. నేరాలతో కుమ్మక్కైన వారిపై వేటువేసి, తాఖీదులు జారీ చేస్తున్నారు. ఈ శాఖలో నిజాయతీపరులు అనేక మంది ఉన్నారని, నేరాల నియంత్రణకు శ్రమిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో 1999 పోలీసు ఠాణాలుండగా.. 1.06 లక్షల మంది పోలీసులు పని చేస్తున్నారని వివరించారు. 2024లో 148 దోపిడీలు, 1926 ఇళ్ల దొంగతనాలు, 20,401 సామాన్య దొంగతనాలు జరిగినట్లు వివరించారు.

పెద్దల సభలో మంత్రి సతీశ్ జార్ఖిహొళి, సభ్యుడు బీకే హరిప్రసాద్

మాట్లాడుతున్న డాక్టర్ పరమేశ్వర్

జూన్ నాటికి తుంగభద్రం

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : తుంగభద్ర జలాశయానికి కొత్త క్రస్ట్‌గేట్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించామని, 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు. విధానపరిషత్‌లో సభ్యుడు కాంగ్రెస్ సభ్యుడు బసనగౌడ బాదర్లి గురువారం అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ, ఈనెలాఖరుకే జలాశయంలో నీటిమట్టం 1613 అడుగులకు చేరువగా వస్తుందని, కొత్త క్రస్ట్ గేట్ల అమరిక పనుల వేగం పెంచుతామని వివరించారు. జలాశయ 33 గేట్లనూ మార్చే పనులు 'తుంగభద్ర మండలి' చేపట్టిందన్నారు. ఈ పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన ఈ పనులను కేంద్ర ప్రభుత్వ జల వనరుల శాఖ నిపుణులు ఆమోదించారని తెలిపారు. మొత్తం రూ. 34.48 కోట్లతో అహ్మదాబాద్ హార్డ్‌వేర్ టూల్స్ అండ్ మిషనరీ ప్రాజెక్ట్స్ సంస్థ గేట్లను సిద్ధం చేసి అమర్చుతుందన్నారు.

పెద్దల సభలో మాట్లాడుతున్న డీకే శివకుమార్

సిబ్బంది నియామకం..

త్వరలో 3600 మంది సిబ్బంది నియామకాలు చేపడతామని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ తెలిపారు. భాజపా సభ్యుడు జగదీశ్ గట్టేదార్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ పోలీసు శాఖలో ఉన్న ఖాళీ ఉద్యోగాల భర్తీకి ఎస్‌సీ కులాల వర్గీకరణ అడ్డువచ్చిందని, నియామకాల్లో జాప్యం జరిగిందన్నారు. ఇప్పుడు నియామకాలకు ఆర్థిక శాఖ కూడా అనుమతులు ఇచ్చినట్లు గుర్తుచేశారు.

శక్తి పథకానికి ఊతం

ప్రభుత్వ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ఉపకరించే 'శక్తి' పథకానికి ఎలాంటి ఆర్థిక సమస్య లేదని రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి స్పష్టం చేశారు. భాజపా సభ్యురాలు భారతిశెట్టి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ శక్తి పథకం కింద ఇప్పటి వరకు 625 కోట్ల సార్లు మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించారని తెలిపారు. పని చేసే ఉద్యోగినుల సంఖ్య పెరిగిందన్నారు. శక్తి పథకానికి సంబంధించి నిధులు మరింత విడుదల కావాలన్నారు. రానున్న బడ్జెట్‌లో ముఖ్యమంత్రి ఆ నిధులు కేటాయిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	70
క్యారెట్-	60
బీరకాయలు-	55
క్యాబేజి-	50
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	75
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	50
టమాటా(సాధారణ)-	35
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	45
ఉల్లి(మేలురకం)-	35
ఉల్లి(సాధారణ)-	25
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	265
గ్రీన్ ఆపిల్-	325
అరటి కాయలు-	35
సపోటా-	65
ఫైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

తపాలా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

గోడలపై తపాలా శాఖ చరిత్ర తెలిపే చిత్రాలు, గ్రాఫిటీలు

కెఫేలా.. తపాలా భళా!

● యువతకు ప్రత్యేక ఆకర్షణ

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : యువతను ఆకర్షించేందుకు తపాలా శాఖ 'జెన్ జీ' తపాలా కార్యాలయాన్ని ఆచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఆవరణలో ప్రారంభించింది. జెన్ జీ తపాలా కార్యాలయం, అచిత్ నగర, బెంగళూరు-560 017 చిరునామాలో ప్రారంభించిన తపాలా శాఖను విద్యార్థులే ప్రత్యేకంగా లేఖలు, రాతలతో అలంకరించారు. ఈ-మెయిల్ ప్రపంచంలో ఉన్న విద్యార్థులు, యువతను ఆకట్టుకునేందుకు ఈ శాఖను ప్రారంభించామని బెంగళూరు పశ్చిమ విభాగం తపాలా శాఖ అధికారి ఎంఆర్ హర్ష తెలిపారు. ఈ తపాలా శాఖను కెఫే శైలిలో డిజైన్ చేశారు. ఉచిత వై-ఫై, ఆరామదాయకంగా కూర్చునే సీట్లు, చరవాణులు, ల్యాప్‌టాప్‌ల ఛార్జింగ్ పాయింట్లు, కాఫీ వెండింగ్ యంత్రం, వేచి ఉండే సమయంలో చదువుకునేందుకు పుస్తకాలు ఉన్నాయని కర్ణాటక పోస్టల్ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ కె.ప్రకాశ్ తెలిపారు. భారతీయ తపాలా శాఖకు 170 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉంది. నేటి యువత ఈ-మెయిల్, కొరియర్ సేవల మధ్య తపాలా సేవలకు దూరం కాకూడదని ఈ జెన్‌జీ తపాలా కార్యాలయాన్ని ప్రారంభించామని ఆయన వివరించారు.

సబర్బన్ రైల్వే పనుల తనిఖీ

కనకనగరలో పనులు పరిశీలిస్తున్న లక్ష్మణ్‌సింగ్ తదితరులు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : రాజధాని నగరంలో వివిధ ప్రాంతాల్లో ప్రారంభమైన సబర్బన్ రైలు వ్యవస్థ పనులను కె.రైడ్ సంస్థ ఎండీ లక్ష్మణ్‌సింగ్ గురువారం విస్తృతంగా పరిశీలించారు. హెబ్బాళ్- కనకనగర మధ్య మల్లిగె మార్గంలో నిర్మాణాలను తనిఖీ చేసి నిపుణులకు పలు సూచనలు చేశారు. చిన్నసంద్ర- చిక్కబాణవార మధ్య 42 కిలోమీటర్ల మల్లిగె మార్గం నగర అవసరాలను తీరుస్తుందని ఆయన వివరించారు. నిజానికి 2024 నాటికే పనులు ముగించాల్సి ఉండగా.. వివిధ కారణాలతో ఇంకా కొనసా...గుతున్నాయి.

ఏనుగుదాడిలో కార్మికుడి మృతి

చామరాజనగర, న్యూస్‌టుడే : హనూరు తాలూకా జల్లిపాళ్య వద్ద బైకులో వెళుతున్న శివమూర్తి (51) అనే వ్యక్తిపై అడవి ఏనుగు దాడి చేసింది. బాధితుడు జల్లిపాళ్య నుంచి మూకనపాళ్యకు వెళుతున్న సమయంలో పక్క నుంచి వచ్చిన ఏనుగు తొండంతో కొట్టడంతో ఆయన తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించాడు. బాధితుడు అరటి తోటలో కార్మికుడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో హనూరు గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఏనుగును బంధించేందుకు మలె మహదేశ్వర విభాగం అటవీశాఖ సిబ్బంది గాలింపు చేపట్టారు.

యూబీ సంస్థకు ఊరట

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్): యునైటెడ్ బ్రూవరీస్ (యూబీ)కి ఎక్సైజ్ శాఖ జారీ చేసిన తాఖీదులను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. నిబంధనల ప్రకారం అధికారం లేకపోయినా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఈ నోటీసులను జారీ చేశారని జస్టిస్ హేమలత గుర్తించారు. యూబీ లిమిటెడ్‌కు రూ. 29 కోట్ల జరిమానా చెల్లించాలని ఇచ్చిన నోటీసుల్లో చట్టబద్ధత లేదని ప్రకటించి, వాటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

సహకార సంఘంలో చోరీ

చామరాజనగర, న్యూస్‌టుడే : గుండ్లుపేట తాలూకా మూడుగూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం రాత్రి దొంగతనం జరిగింది. కార్యాలయం తాళాలు పగలగొట్టిన నిందితులు నగదు పెట్టెలో ఉంచిన రూ. 14.12 లక్షలతో పరాయ్యారు. దొంగతనం జరిగిన విషయాన్ని బుధవారం ఉదయం గుర్తించారు. ఎస్పీ కవిత సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. తెరకణాంబి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

బియ్యం విక్రయిస్తే కార్డు రద్దు

బాగలకోటె, న్యూస్‌టుడే : జమఖండి తాలూకాలో రేషన్ కార్డుపై బియ్యం తీసుకుంటున్న వారిలో ఎక్కువ మంది వాటిని వ్యాపారులకు విక్రయించుకుంటున్నారని అధికారులు గుర్తించారు. అన్నభాగ్య పథకం కింద ఇస్తున్న బియ్యాన్ని ఎవరైనా విక్రయించుకుంటున్నట్లు గుర్తిస్తే రేషన్ కార్డులను రద్దు చేస్తామంటూ తాలూకాలో పలు గ్రామాల్లో ఆహార, పౌర సరఫరాల శాఖ అధికారులు చాటింపు వేయించారు.

'పెరోల్' నిబంధనల చట్టానికి రూపునివ్వండి

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : పెరోల్‌కు సంబంధించి హోం శాఖ సరైన నిబంధనలు రూపొందించి, చట్టం చేస్తే న్యాయస్థానాలకు వచ్చే అర్జీల సంఖ్య తగ్గుముఖం పడుతుందని జస్టిస్ సూరజ్ గోవిందరాజు పేర్కొన్నారు. పెరోల్ కోసం ఒకే రోజు తన ముందుకు 60 అర్జీలు రావడాన్ని ఆయన గుర్తించారు. తనకు పెరోల్ ఇవ్వడం లేదని, పదకొండేళ్లుగా కారాగారంలో ఉన్నానంటూ ఒక ఖైదీ వేసుకున్న అర్జీని న్యాయమూర్తి తోసిపుచ్చారు. పెరోల్‌కు నిబంధనలు, కారాగారంలో ఉన్నతాధికారుల సిఫార్సును తప్పనిసరి చేసేలా నిబంధనలు రూపొందించాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు.

గుట్కా వ్యాపారి దోపిడీ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కారులో వెళుతున్న గుట్కా వ్యాపారిని దుండగులు అపహరించి, రూ. 2 లక్షల నగదు దోచుకుని పరారయ్యారు. ఈ సంఘటన మంగళవారం రాత్రి బ్యాడరహళ్లి పోలీసుఠాణా పరిధిలో కలకలం రేపింది. బాధితుడు ముఖేశ్ భాయ్ స్థానిక పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. ప్రియదర్శిని లేఔట్‌లో ఉంటున్న ముఖేశ్.. గుట్కా, పాన్ మసాల వ్యాపారం చేస్తున్నారు. రాత్రి 11.30 గంటలకు ఆయన స్నేహితుడు జమాభయ్‌తో కలిసి కారులో రూ. 3.65 లక్షల విలువ చేసే సరకు తరలిస్తుండగా విజయనగర పైపులైన్ రహదారిలో నిందితులు అడ్డం వచ్చారు. కారుపై రాళ్లు వేసి, ముఖేశ్‌ను మరో కారులో కిడ్నాప్ చేశారు. ఆయనను మాగడిరోడ్డు బీఈఎల్ లేఔట్‌కు తీసుకువెళ్లి దాడి చేశారు. తక్షణమే రూ. 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంత నగదు లేకపోవడంతో రూ. 2లక్షలను తీసుకుని విడిచిపెట్టారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

ఊపిరి పీల్చుకున్న చిన్నయ్య

మంగళూరు: ధర్మస్థలలో వందలాది మృతదేహాలను ఖననం చేశానని ప్రకటించుకుని, అరెస్టయిన ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు చిన్నయ్య కారాగారం నుంచి బుధవారం విడుదలయ్యాడు. చిన్నయ్యకు నెల కిందటే బెయిలు మంజూరైనా, వ్యక్తిగత పూచీకత్తు ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో కారాగారానికే పరిమితయ్యాడు. అతని భార్య మల్లిక, సోదరి రత్న వ్యక్తిగత పూచీకత్తు ఇవ్వడంతో శివమొగ్గ కారాగారం నుంచి చిన్నయ్య విడుదలయ్యాడు.

విధుశేఖర విజయయాత్ర

చిక్కమగళూరు : శృంగేరి శంకరపీఠం నుంచి వివిధ ప్రాంతాలకు జూనియర్ స్వామీజీ విధుశేఖర భారతీ విజయయాత్రను బుధవారం ప్రారంభించారు. తల్లూరు, బడాకెరె, మైసూరు, మండ్య, కడూరు మార్గాల్లో కొనసాగే ఈ యాత్ర 24వ తేదీకి కడూరు చేరుకోవడంతో ముగుస్తుందని శారదా పీఠం ప్రతినిధులు తెలిపారు.

'రక్షకులకూ సెలవు ఇవ్వండి'

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : కానిస్టేబుల్ నుంచి ఏఎస్సై వరకు పోలీసు శాఖలో సేవలు అందిస్తున్న సిబ్బందికి వారి పుట్టిన రోజు, వివాహ వార్షికోత్సవం రోజున తప్పనిసరి సెలవు మంజూరు చేయాలని రాష్ట్ర పోలీసు ఫిర్యాదుల ప్రాధికార సభ్యుడు దానప్ప డిమాండ్ చేశారు. శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసు సిబ్బంది అహర్నిశలు పని చేస్తుంటారని, నెలలో రెండు రోజులు కూడా సెలవు తీసుకోకుండా పని చేసేవారికి కనీసం పుట్టిన రోజు, వివాహ వార్షికోత్సవాలకు సెలవు ఇవ్వవలసిన అవసరం ఉందని పోలీసు డైరెక్టర్ జనరల్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. దిల్లీ పోలీసులు 2021లో ఈ తరహా సెలవులను జారీ చేయగా, కోయంబత్తూరు, కొచ్చి నగర ఠాణాలు, బెంగళూరు నగర పోలీసు కమిషనర్ కార్యాలయం, హెచ్‌ఎస్‌ఆర్ లేఅవుట్ ఠాణాలో మాత్రమే ఈ తరహా సెలవులు ఇస్తున్నారని ఆయన గుర్తు చేశారు.

విదేశీ విద్యకు 'ఉపకారం'

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : బ్రిటన్‌లోని విశ్వవిద్యాలయాల్లో 2026-27వ ఏడాదికి 12 స్నాతకోత్తర విద్య (పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు)కు దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నామని బ్రిటిష్ కౌన్సిల్ ప్రకటించింది. కర్ణాటకకు చెందిన విద్యార్థులు నగరంలోని బ్రిటిష్ కౌన్సిల్ కార్యాలయానికి దరఖాస్తులు పంపుకోవలసి ఉంటుంది. అర్హత సాధించిన విద్యార్థులకు కనీస స్కాలర్‌షిప్ ఏడాదికి పది వేల పౌండ్లు ఉంటుంది. ఫైనాన్స్, మార్కెటింగ్, బిజినెస్, సైకాలజీ, డిజైన్, హ్యూమానిటీస్‌తో పాటు స్టెమ్ (సైన్సు, గణితం) విభాగంలో పీజీకి దరఖాస్తు చేసుకునే విద్యార్థులు, బ్రిటిష్ కౌన్సిల్‌లోనూ దరఖాస్తు చేసుకోవచ్చని భారత్‌లోని బ్రిటిష్ కౌన్సిల్ విద్యా విభాగం ప్రతినిధి రితికా చందా తెలిపారు.

EENADU Classifieds

JOBS

బెంగళూరులో పనిచేయుటకు ప్రముఖ వస్త్ర దుకాణంలో అనుభవం గల సేల్స్‌మెన్స్ కావలెను. ESI+ PF+ జీతం: 17K కలదు. ✆ 7019632854.

DRIVERS

Wanted Drivers, Security Guards, Attenders, Electricians & Plumbers in Bangalore. Contact: 8277193108.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

In The Court of the Prl. Junior Civil Judge at Chirala
(Bapatla Dist. A.P.)
O.S. No. 367/2025

Between:
Nerella Chandra Sekhar Rao ...Plaintiff
and
Sakala Hari Krishna ...Defendant

To
Sakala Hari Krishna,
S/o. Hari Prasada Rao, Charted Accountant,
E. 906, Purvi Venu Zia Apartment,
Near: Mother Dairy, Yalahanka Town,
Bangalore-560 064. Karnataka State,
Cell No. 88611 15115.

Where as the Plaintiff filed the above suit against you for recovery of the amount due under Promiserry Note. Inspite of summons issued by the Hon'ble Court you avoid to recieve the said Summons. Hence the Honble Court ordered Substatute Service of Summons by way of Paper Publication. Hence you are hereby directed through this notice to appear before the Hon'ble Court on or before 22-01-2026 at 10.30 Am either in person or through advocate and file your objection is any. If you fail to appear before the above Hon'ble Court the Matter will be Settled against you as per law.

(By order of the Hon'ble Court)
Hearing Date: **22.01.2026**
Place & Time: **Chirala at 10.30 A.M.**

By **T.J. Sai Babu,**
A.Kondamma, Advocates, Chirala,
Cell No. 98487 04919

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లొకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కులో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు.. www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598**

రహదారి ప్రమాదంలో ముగ్గురి మృతి

గంగావతి,న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి కొప్పళ-గంగావతి మార్గంలో చోటుచేసుకుంది. ఈ ముగ్గురు కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వేగంగా వచ్చిన బొలెరో వాహనం ఢీకొట్టింది. వీరు శ్రీరామనగర్ నుంచి కొప్పళ తాలూకా హొసళ్ళి వెళ్తున్నట్లు తెలిసింది. మృతి చెందినవారిని శ్రీరామ్‌నగర్‌కు చెందిన ఆశిఫ్(18), హొసళ్ళికి చెందిన వాజీద్ (17), రాజాహుసేన్(18)గా గుర్తించారు. ప్రమాదం సంభవించిన వెంటనే బొలెరో చోదకుడు పరారయ్యాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మునిరాబాద్ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదైంది.

రహదారి ప్రమాదంలో మృతి చెందిన యువకులు

మళ్లీ సరిహద్దు బహిష్కరణ శిక్ష

మంగళూరు: దక్షిణ కన్నడ జిల్లా నుంచి ఏడాది పాటు సహ కార్యకర్త మహేశ్ శెట్టి తిమరోడిని బహిష్కరిస్తూ పుత్తూరు తహసీల్దారు స్టెల్లా వర్గీస్ ఆదేశాలు జారీ చేశారు. వచ్చే ఏడాది డిసెంబరు 17 వరకు రాయచూరులో ఆయన ఉండాలని ఆమె తన ఆదేశాల్లో ఆదేశించారు. రాయచూరు జిల్లా మాన్విలో ఏడాది పాటు ఉండి రావాలని గతంలో జిల్లాధికారి ఇదే తరహా ఆదేశాలు ఇవ్వగా, ఉన్నత న్యాయస్థానంలో అర్జీ వేసుకుని తిమరోడి.. ఆ ఆదేశాలను రద్దు చేయించుకున్నారు. తాజాగా తహసీల్దారు ఇచ్చిన ఆదేశాలపై న్యాయపోరాటం చేస్తానని ఆయన తెలిపారు.

ఇద్దరి అరెస్టు

సామాజిక మాధ్యమాల ద్వారా పోస్టులు పెడుతూ, విద్వేషాలు రెచ్చగొడుతున్న ఆరోపణలపై అమీర్ సుహేల్, సురేశ్‌ల అనే యువకులను కావూరు ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. తమ ఫేస్ బుక్‌ఖాతా ద్వారా వీరు మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్నారని అరెస్టు చేశారు. వీరిద్దరూ కొద్ది రోజుల కిందట తల్వార్లు పట్టుకుని రీల్స్ చేశారని పోలీసులు తెలిపారు.

అనంతి తటాకంలో సంబరాలు

హాసన, న్యూస్‌టుడే : హాసన జిల్లా అనంతి గ్రామంలో జల సంబరాలు జోరుగా సాగుతున్నాయి. చరిత్రలోకి తొంగి చూస్తే.. స్థానికులు తాగు, సాగు నీటికి ఇబ్బంది పడుతున్నారని గుర్తించిన అనంతి అనే ఒక మహిళ తన వద్ద ఉన్న సొత్తును మొత్తం వినియోగించి చెరువు తవ్వించిందట. ఆమె జ్ఞానకార్థంగా ఆ చెరువు సమీపంలోని ఊరికి 'అనంతి' అని పేరు పెట్టారు. శ్రీకృష్ణ దేవరాయల కాలంలో రాజగురువు వ్యాసరాయరు 1525-1530 మధ్యలో మారుతి దేవాలయాన్ని ఇక్కడే నిర్మించారు. ఆ చెరువు ఏడూళ్లకు తాగు, సాగు నీటి అవసరాలను తీరుస్తుంది. సుమారు 13 ఏళ్ల అనంతరం ఈ చెరువు నీటితో ఈసారి పూర్తిగా నిండింది. చెన్నరాయపట్టణ తాలూకా వళగేరహళ్లి- అణతి గ్రామాల మధ్య 'అనంతి' చెరువు చూడొచ్చు. ప్రభుత్వ నిధులు సాధించిన ఎమ్మెల్యే సీఎన్ బాలకృష్ణ.. ఈ చెరువు నింపడానికి శ్రమించారు. మారుతి ఆలయంలో 48 రోజుల పాటు మండల పూజను చేసి.. తాజాగా తెప్పోత్సవాన్ని నిర్వహించారు. జిల్లాలో రెండో అతి పెద్ద చెరువుగా దీనికి గుర్తింపు ఉంది. ఇది 998 ఎకరాల్లో విస్తరించింది. చెరువులో నీరు ఎక్కువగా ఉన్నప్పుడు చుట్టుపక్కల భూగర్భ జలాల స్థాయి పెరుగుతూ వస్తోంది. యడియూరు సిద్ధలింగేశ్వర స్వామి తమ ముగ్గురు శిష్యులతో ఈ గ్రామానికి వచ్చి, ఇక్కడే సజీవ సమాధి కావడం మరో చరిత్ర. ఫలితంగా అనంతి ఓ పుణ్యక్షేత్రంగా మారిందని స్థానికులు తెలిపారు.

చెరువులో తెప్పోత్సవం

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

పోలీసు ఠాణా ఆవరణలో చిరుత

చిరుతపులి పిల్ల

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : గుడిబండె పోలీసు ఠాణా ఆవరణలోకి ఆవరణలోకి చిరుతపులి పిల్ల వచ్చింది. తల్లి నుంచి వేరుపడి ఇది ఇక్కడకు వచ్చిందని గుర్తించారు. సమాచారం అందుకుని అక్కడకు వచ్చిన అటవీశాఖ సిబ్బంది వల పన్నారు. ఒక కారు కింద దాగి ఉన్న దానికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి బంధించారు. చిరుత పిల్లను బన్నేరుఘట్ట జాతీయ ఉద్యానవనానికి తరలించారు.

మంగళాదేవి, కద్రి క్షేత్రాల్లో ధనుర్మాస పూజలు

మంగళాదేవి

మంజునాథస్వామి

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : మంగళూరు మంగళాదేవి క్షేత్రంలో ధనుర్మాసం విశేష పూజాలు ప్రారంభమయ్యాయి. బ్రాహ్మ మూహర్తంలో తెల్లవారుజామున మహాగణపతి, మంగళాదేవికి పూజలు చేశారు. కద్రి మంజునాథ క్షేత్రంలో ప్రాతఃకాల ముహూర్తంలో ధనుర్మాస పూజలు కొనసాగించారు. ధనుర్మాసం నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. మకర సంక్రాంతి వరకు జరిగే ఈ పూజలకు నిత్యం భక్తులకు అనువుగా ఏర్పాట్లను ఆలయం వ్యవస్థాపక సమితి కల్పించింది.

హోసూరు కబుర్లు

సమస్యలు ఏకరవు పెట్టిన స్థానికులు

కాలువను పరిశీలిస్తున్న మేయరు సత్య

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు కార్పొరేషన్ పరిధిలోని 45 వార్డుల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి మేయర్ ఎస్.ఎ. సత్య వార్డుల్లో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం 15వ వార్డు ద్వారకానగర్‌లో పర్యటించి ప్రజలతో సమస్యలపై చర్చించారు. వార్డులో సమస్యలు రాజ్యమేలుతున్నాయని, సమస్యలను పరిష్కరించాలని మహిళలు వినతి పత్రాలు అందజేశారు. అధికారులతో చర్చించి త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని మేయర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు డి.ఎం.కె. ప్రముఖులు పాల్గొన్నారు.

హక్కుల సంరక్షణకు పాటుపడాలి

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్, తదితరులు

హోసూరు, న్యూస్‌టుడే : మైనార్టీలు, వెనుకబడిన తరగతుల హక్కుల సంరక్షణ దినోత్సవం సందర్భంగా కృష్ణగిరి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ దినేష్‌కుమార్ నేతృత్వంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మైనార్టీలు, బీసీ వర్గాలు హక్కులను ఎలా సంరక్షించుకోవాలనే విషయాలను కలెక్టర్ వెల్లడించారు. హక్కుల సంరక్షణకు సమష్టిగా పాటుపడాలని, సూచించారు. కార్యక్రమం ప్రతినిధులు మైజాఅక్బర్, నీలకంఠన్, ఆదిల్, మహబూబ్‌బాష, మౌలాన, ఏజాస్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

భాజపా కూటమి అభ్యర్థులను గెలిపించాలి

మాట్లాడుతున్న మునిరాజు, తదితరులు

కెలమంగలం (డెంకణీకోట), న్యూస్‌టుడే : దేశంలో భాజపా ప్రభుత్వం జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రచారం చేస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా కూటమి అభ్యర్థులను గెలిపించాలని భాజపా శక్తి కేంద్ర మండల బాధ్యుడు మునిరాజు పిలుపునిచ్చారు. గురువారం కెలమంగలంలో జరిగిన శక్తికేంద్ర ఆలోచనా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. యూనియన్ అధ్యక్షుడు రాజేశ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు బాలకృష్ణ, రాజ, మునిరాజు, భరత్‌కుమార్, రామన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

రాస్తారోకో చేస్తున్న రైతులు

డెంకణీకోట న్యూస్‌టుడే : ప్రభుత్వం రైతులకు వ్యవసాయం కోసం ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తామని, మోటార్ల కోసం డబ్బులు కట్టడానికి వెళ్లగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆందోళన చేశారు. గురువారం కార్యాలయం ఎదుట వందలాది మంది రైతులు రాస్తారోకో చేశారు. విషయం తెలిసిన వెంటనే విద్యుత్తు శాఖ మండల ఇంజినీరు పళని, ఉప ఇంజినీరు మణిబణ్ణన్, పోలీసు ఇన్‌స్పెక్టర్ శంకర్ వచ్చి రైతులకు నచ్చజెప్పారు. సాధ్యమైనంత త్వరగా రైతుల సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

ఆసక్తిగా భగవద్గీత కంఠస్థ పఠనం

విశ్వహిందూ పరిషత్ మహిళ విభాగం, భారతీ సత్సంగం నగరంలోని మున్నేకోలాలలోని లక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో భగవద్గీత కంఠస్థ పఠనం, రంగవల్లీ కళా ప్రదర్శన నిర్వహించారు. ఒకటి నుంచి 12వ తరగతి విద్యార్థులు మూడు శ్లోకాలు నుంచి 15 శ్లోకాలు పఠనం చేశారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. **- న్యూస్‌టుడే, బెంగళూరు (యశ్వంతపుర)**

భాజపాకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆందోళన

నిరసన ప్రదర్శనలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఆంజనేయ, నాయకులు

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తదితరులపై అక్రమంగా దర్యాప్తు చేయించి కోర్టుకు దాఖలు చేసిన అభియోగ పత్రాన్ని కోర్టు తిరస్కరించడంతో కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను పాల్పడుతున్నట్లు మాజీ మంత్రి హెచ్.ఆంజనేయ విమర్శించారు. గురువారం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసన ప్రదర్శనలకు నేతృత్వం వహించి మాట్లాడారు. భాజపా ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలు ఈడీ, ఎన్నికల కమిషన్ తదితరాలను దుర్వినియోగం చేసుకొని ప్రతిపక్ష నేతలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. వందలాది మంది కార్యకర్తలు ఊరేగింపుగా జిల్లా భాజపా కార్యాలయం వద్దకు చేరుకొని ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు అడ్డగించారు. కార్యకర్తలు మోదీ, అమిత్‌షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

రాజకాలువల పక్కనే రహదారులు

ఈజిపుర వద్ద సాగుతున్న రహదారి పనులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నగర సంచార రద్దీ నియంత్రించేందుకు రాజకాలువ పక్కనే ఖాళీ ప్రదేశాన్ని రహదారిగా మార్చే పథకాన్ని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) చేపట్టింది. అందు కోసం ప్రత్యేక కార్యాచరణ పథకాన్ని సిద్ధం చేశారు. బఫర్‌జోన్‌ను రహదారిగా మార్చేందుకు పథకాన్ని అమలు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. మూడు కిలోమీటర్ల బఫర్ జోన్ ప్రదేశాన్ని రహదారిగా మార్చనున్నారు. తొలి దశలో 47 కిలోమీటర్ల రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. ప్రస్తుతం ఈజిపుర నుంచి సర్జాపుర వరకు 2.7 కిలోమీటర్ల ఈ రహదారి పనులు ప్రారంభించారు. ఈజిపుర నుంచి సర్జాపుర వరకు రాజకాలువ ఉంది. దాని పక్కన రహదారి నిర్మిస్తున్నారు. ప్రధాన రహదారుల్లో పాటు బఫర్ జోన్ రహదారుల్లో వాహన సంచారానికి అనుమతిస్తారు. దీని వల్ల సంచార రద్దీ అదుపులోకి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రహదారి నిర్మాణం వల్ల రాజకాలువ ఆక్రమణలకు గురి కాదు. కాలువ పక్కల సంరక్షణ గోడ నిర్మిస్తే నీరు పొంగి ప్రవహించదు. తద్వారా నివాస ప్రదేశాలు ముంపునకు గురికావన్న అంచనాకు వచ్చారు. రాజకాలువ పొడవు రహదారి నిర్మాణ పనులు చేపడతామని ప్రాధికార అధికారులు తెలిపారు.

రసూల్ మార్కెట్, చెరువు అభివృద్ధి

మార్కెట్‌ను పరిశీలిస్తున్న చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు, ఎమ్మెల్యే రిజ్వాన్‌హర్షద్ తదితరులు

బెంగళూరు (యశ్వంతపుర): శివాజీనగర రసూల్ మార్కెట్ అభివృద్ధి, హలసూరు చెరువులో పడవ విహారం తదితర అభివృద్ధి పనులు చేపడుతామని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు తెలిపారు. గురువారం ఇక్కడ శివాజీ నగర, హలసూరు చెరువు తదితర ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యే రిజ్వాన్ హర్షద్‌తో కలిసి పర్యటించారు. రసూల్ మార్కెట్ పురోభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశామని, త్వరగా అమలులోకి తెస్తామన్నారు. రసూల్ మార్కెట్ ప్రాచీన కట్టడమని, అది నాశనం కాకుండా మరమ్మతులు చేస్తామన్నారు. మార్కెట్‌ను పరిసర స్నేహిగా మార్చుతామన్నారు. వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. వ్యాపారులకు తాత్కాలిక వ్యవస్థ కల్పించి భవనాన్ని మరమ్మతులు చేస్తామని తెలిపారు. మార్కెట్ చుట్టుపక్కల ఆస్తి పన్ను వసూలు అభియాన్ నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. హలసూరు చెరువుకు వచ్చే మూడు కాలువలు పరిశీలించి జలమార్గం నిర్మాణ పథకాన్ని చేపడుతామని తెలిపారు. చెరువు వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వాయువిహార మార్గం, ఆర్‌సీసీ గోడ నిర్మాణ పనులతో పాటు కల్యాణ కట్టను పునర్నిర్మించాలని, ఐల్యాండ్ అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. చీఫ్ కమిషనర్ వెంట కేంద్ర నగర పాలికె కమిషనర్ దల్జిత్ కుమార్, సంయుక్త కమిషనర్ హేమంత్ శరణ్ తదితరులు పాల్గొన్నారు.

'పరమేశ్వర్‌ను ముఖ్యమంత్రి చేయాలి'

విలేకర్లతో మాట్లాడుతున్న మఠాధీశులు

తుమకూరు, న్యూస్‌టుడే : విద్యావంతుడు, దళిత నాయకుడు, హోంమంత్రి జి.పరమేశ్వర్‌ను ముఖ్యమంత్రిగా నియమించాలని కాంగ్రెస్ అగ్ర నాయకులు, పార్టీ హైకమాండ్‌ను జిల్లాలోని మఠాధీశులు సామూహికంగా డిమాండ్ చేశారు. తుమకూరు హనుమంతపురం ప్రాంతంలోని కొల్లాపురమ్మ దేవాలయంలోని సముదాయ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మఠాధీశులు సిద్ధరబెట్ట వీరభద్ర శివాచార్య స్వామీజీ, ఎలేరాంపుర కుంచిటిగ సంస్థానం హనుమంతనాథ స్వామీజీ, బెళ్లావి కారదమఠం వీరబసవ స్వామీజీ, తిపటూరు షడాక్షర మఠం సడక్షరముని స్వామీజీ, అరెశంకర మఠం సిద్ధరామ చైతన్యస్వామీజీ, విశ్వకర్మమఠం నీలకంఠస్వామీజీ, రుద్రముని స్వామీజీ, బిందుశేఖర్ ఒడియార్, విద్యావీరభద్ర స్వామీజీ తదితరులు మాట్లాడారు. రెండు సార్లు కేపీసీసీ అధ్యక్షుడిగా ఎనిమిదేళ్లు పార్టీని నడిపించారని, ఒకసారి సంపూర్ణ మెజార్టీతో అధికార పగ్గాలు చేపట్టడానికి, మరోసారి కాంగ్రెస్, జేడీఎస్ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మంత్రి పరమేశ్వర్ కారణమని గుర్తు చేశారు. అవసరమైతే జిల్లాలోని మఠాధీశులందరూ ఏఐసీసీ అగ్రనేతలను కలిసి పరమేశ్వర్‌ను ముఖ్యమంత్రిగా ప్రకటించాలని విన్నమిస్తామని మఠాధీశులు వివరించారు.

పోలీసుల ఆరోగ్యం కోసం ప్రాజెక్టు ఖుషి

కార్యక్రమానికి హాజరైన నగర పోలీసు కమిషనర్, తదితరులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : నిత్యం శాంతి భద్రతల సంరక్షణ కోసం శ్రమిస్తున్న పోలీసుల ఉత్తమ ఆరోగ్యం కోసం ప్రాజెక్టు ఖుషి అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ తెలిపారు. గురువారం ఇక్కడి పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు ఖుషి పథకం ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. పోలీసులు నిత్యం అనేక ఒత్తిళ్ల మధ్య విధులు నిర్వహిస్తున్నారని, వారికి వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉందన్నారు. వ్యాపియస్ హెల్త్ బృందంతో కలిసి పథకాన్ని అమలులోకి తెస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వ్యాయామం, యోగా చేయాలన్నారు. ఆరోగ్యంగా ఉంటే విధులు బాగా నిర్వహించవచ్చునని తెలిపారు. అందు కోసం ఆసంస్థతో కలిసి పథకాన్ని అమలులోకి తెచ్చినట్లు వెల్లడించారు.

రైతుల పొలాలకు దారి వదలండి

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని నాగలమడక హోబళి తిమ్మనహళ్లి గ్రామంలో సుబ్బరాయప్ప అనే రైతు పక్క పొలాల రైతులకు నకాశిలో ఉన్న రహదారిని వదలడం లేదని గురువారం రాష్ట్ర రైతు సంఘం, హసిరు సేన జిల్లా అధ్యక్షుడు పూజారప్ప రైతులతో కలిసి గ్రామంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో దాదాపు 100 మంది రైతులకు కొన్నేళ్ళుగా పొలాలకు వెళ్లడానికి నకాశిలో ఉన్న రోడ్డును వదలడం లేదని ఆరోపించారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా కలుగచేసుకొని సర్వే చేపట్టి రైతులకు పొలాలకు వెళ్లడానికి రోడ్డును వదిలేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గోపాల్ గుడిపల్లప్ప, నాగరాజు, రామన్న లక్ష్మిదేవి, హనుమంతరాయ, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

2026 జూన్ నాటికి జిల్లాకు ఎత్తినహొళె నీళ్లు

తుమకూరులో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

తుమకూరు, న్యూస్‌టుడే : ఎత్తినహొళె నీటి ప్రాజెక్టు కింద 252 కిలోమీటర్ల కాలువ నిర్మాణ పనుల్లో 235 కిలోమీటర్లు పూర్తి అయిందని, హాసన్ జిల్లాలోని బేలూరు తాలూకాలో ఆరు కిలోమీటర్ల అటవీ ప్రాంతంలో పనులు పూర్తయితే 2026 జూన్ నాటికి జిల్లాకు ఎత్తినహొళె నీరు ప్రవహిస్తుందని విశ్వేశ్వరయ్య జలనిగమం ఎత్తినహొళె పథకం ముఖ్య ఇంజినీర్ ఆనంద్ స్పష్టం చేశారు. 'ఎత్తినహొళె ప్రాజెక్ట్ మనది కావాలి' అనే నినాదంతో కేపీసీసీ ఉపాధ్యక్షుడు మురళీధర్ హాలప్ప ఆధ్వర్యంలో గురువారం తుమకూరు అమానికెరె నగరంలోని విశ్వేశ్వరయ్య జలనిగమం కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆక్కడికి చేరుకున్న ముఖ్య ఇంజనీరు పై విధంగా సమాధానమిచ్చారు. పశ్చిమ కనుమల్లో అరేబియా సముద్రంలో కలిసే వర్షం నీటిని తూర్పు దిక్కులోని బయలు సీమ ప్రాంతాల్లోని 7 జిల్లాలకు తాగు నీటి కోసం ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు ఆయన గుర్తు చేశారు. మురళీధర్ హాలప్ప మాట్లాడుతూ ఇప్పటికే 90 శాతం పనులు ముగినిసప్పటికీ కేంద్ర ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేయడం తగదన్నారు. మేకేదాటు, కళసా-బండూరి పథకాలు సైతం పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షఫీ అహ్మద్, చంద్రశేఖర్ గౌడ, పుట్టరాజు, కాంత రాజు, దేవరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరు విశ్వవిద్యాలయం డీన్‌గా సతీశ్

బెంగళూరు: తుమకూరు విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల అధ్యాపకుడు, తుమకూరు విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సతీశ్ గౌడ బెంగళూరు విశ్వవిద్యాలయం న్యాయ విభాగం డీన్‌గా అధికార బాధ్యతలు చేపట్టారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ఎం.జయకర.. సతీశ్‌గౌడను స్వాగతించి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. – న్యూస్‌టుడే, బెంగళూరు (కెంగేరి)

జాతీయ సీనియర్ ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

కుమార్, మునిరాజు తదితరులతో కర్ణాటక జట్టు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : బెంగళూరులో ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్న జాతీయ సీనియర్ సంతోష్‌ట్రోఫీ పురుషుల ఫుట్‌బాల్ పోటీలో పాల్గొంటున్న కర్ణాటక జట్టుకు నిఖిల్‌రాజ్ మురుగేశ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. గురువారం కర్ణాటక ఫుట్‌బాల్ కార్యదర్శి ఎం.కుమార్, ఉపాధ్యక్షుడు బి.కమల్, కోచ్ జి.కే.రాజన్, సహాయ కోచ్‌లు చింతచంద్రశేఖర్‌రావు, రవిబాబు అభినందించారు. గోవా, లక్షద్వీప్, సర్వీసెస్ జట్లు పాల్గొంటాయి. జట్టు వివరాలు : ఎస్.సుజయ్, సహీల్, సుబ్రమణియన్, కిరణ్‌శరవణన్, రజిల్‌సాజీ, అజిత్‌అరసు, డి.అరుణ్‌కుమార్, ఎం.సింగ్‌సిట్, గాడ్విన్‌జాన్సన్, ఎస్.అబే, కార్తిక్‌గోవిందస్వామి, ఆర్.ధనుశ్, సి.రెహన్‌సింగ్, ఎం.లూయిస్ నిక్సన్, సి.అరవింద్ బాబు, ఆర్.విశాల్, శ్రేయస్‌కేట్‌కర్, క్రిస్పిన్ సి.క్లిటస్ పాల్గొంటారు.

వీధి కుక్కల నివారణ చర్యలు

ముళబాగిలు, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా 79,281 వీధి కుక్కలు ఉన్నాయని, వీటన్నింటినీ పట్టుకుని స్టెరిలైజేషన్ చేస్తామని కోలారు జిల్లాధికారి ఎం.ఆర్.రవి తెలిపారు. నగరం, సరిహద్దులు, ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థలు, ఆసుపత్రులు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో వీధి కుక్కల నివారణకు చర్యలు చేపట్టామన్నారు.

విజయ్‌హజారే ట్రోఫీ పోటీలకు రాహుల్, ప్రసిద్ధకృష్ణ

మాయాంక్ అగర్వాల్ | కరుణ్‌నాయర్ | రాహుల్ | ప్రసిద్ధకృష్ణ

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : అహమ్మదాబాద్‌లో ఈనెల 24 నుంచి ప్రారంభం కానున్న విజయ్‌హజారే ట్రోఫీ క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న కర్ణాటక జట్టులో కె.ఎల్.రాహుల్, ప్రసిద్ధకృష్ణకు కర్ణాటక క్రికెట్ సంఘం చోటు కల్పించింది. కర్ణాటక జట్టు కెప్టెన్‌గా మాయాంక్ అగర్వాల్ బాధ్యతలు నిర్వహిస్తారు. జట్టును రాష్ట్ర క్రికెట్ సంఘం ప్రకటించింది. కరుణ్‌నాయర్-వైస్‌కెప్టెన్, కేఎల్ రాహుల్, ప్రసిద్ధ ఎం.కృష్ణ, దేవదత్ పడికల్, ఆర్.స్మరణ్, కె.ఎల్.శ్రీజిత్-వికెట్ కీపర్, అభినవ్ మనోహర్, శ్రేయస్ గోపాల్, వైశాఖ విజయకుమార్, ఎల్.మన్వతకుమార్, శ్రీశా ఎస్.ఆచార్, అభిలాశ్‌శెట్టి, బి.ఆర్.సతీశ్-వికెట్‌కీపర్, హర్షిల్ ధమానీ, ధ్రువ ప్రభాకర్ పాల్గొంటారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: HINDUPURAMU
E.P.13/2018 in O.S. 41/2020

Between:
Y.T.Sudhakar Reddy ...Dhr/Petitioner/Plaintiff
V/s
Smt. Munirathna ...Jdr/Respondent/Defendant

To:
Smt. Munirathna, W/o Devaraj, R/o D.No. 1793-C, Kamakshamma Layout, Yalahanka, Bangalore - 560064.

Please take Notice that the Dhr/petitioner filed petition against you for attachment E.P. schedule property, you may attend the court on 22-12-2025 at 10.30 AM either in person or through an advocate if you failed to do so the matter will be decided an Ex-parte.

(By order of the Court)

K.C.KRISHNA REDDY, Advocate for Petitioner, Hindupuramu.

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: HINDUPUR
I.A.No. /2024 in O.S. 14/2021

Bet:
1. Smt. Sathyanarayanamma and Others ...Petitioners/Plaintiffs
V/s
1. Chandrasekhar Reddy and 2 others ...Respondents/Defendants

To:
1. Chandrasekhar Reddy, S/o Late Narayana Reddy, aged about 67 years,
2. Smt. Nagamma, W/o Chandrasekhar Reddy, aged about 57 years,
3. Srihari, S/o Chandrasekhar Reddy, aged about 36 years,

All Respondents are R/o Adyar Ananda Bhavan, #182/2, Thambu Chetty Palya main Road, Sir M.V.Nagar, Ramamurthy Nagar Extention, Bangalore - 560016. Cell: 07550004810.

Please take Notice that the petitioner filed petition against you and others for partition, you may attend the court on 29-12-2025 at 10.30 AM either in person or through an advocate if you failed to do so the matter will be decided an Ex-parte.

(By order of the Court)

K.C.KRISHNA REDDY, Advocate for Petitioner. Hindupuramu.

అమరావతిలో స్మృతివనం హర్షణీయం

వెంకట్రామిరెడ్డి

బెంగళూరు (జాలహళ్లి), న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహం, స్మృతివనాన్ని ప్రభుత్వం ఏర్పటు చేయాలని సంకల్పించడం హర్షణీయమని పొట్టి శ్రీరాములు తెలుగు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రామిరెడ్డి తెలిపారు. గురువారం ఇక్కడ ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావాలని 1952 అక్టోబరు 9న బులుసు సాంబమూర్తి ఇంట్లో 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరుడయ్యారన్నారు. ఆయన మరణంతో 1953 అక్టోబర్ 1వ తేదీ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆయన జ్ఞాపకార్థం నెల్లూరు జిల్లాకు శ్రీపొట్టి శ్రీరాములు జిల్లాగా నామకరణం చేశారన్నారు.

పినాకిని ఇసుక యథేచ్ఛగా తరలింపు

వెళ్లడానికి సిద్ధంగా ట్రాక్టర్

పావగడ, న్యూస్‌టుడే : ఉత్తర పినాకిని నదిలోని ఇసుకను కొందరు రాత్రి వేళల్లో ట్రాక్టర్లతో పావగడ పట్టణానికి తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. సంబంధిత అధికారులు లోపాయికారి ఒప్పందాలతో ఇసుక తరలిస్తున్న విషయం తెలిసి కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మొదట రొద్దం మండలంలో పినాకిని నది ఒడ్డున కొన్ని గ్రామాల నుంచి కర్ణాటకలోని పావగడ పట్టణానికి సమీపంలోని గ్రామాల పొలాలకు కొడమడుగు మీదుగా ఇసుకను తరలించి నిలువ ఉంచుతారు. తర్వాతా అవసరాలను బట్టి పావగడ, సమీప గ్రామాలకు వెళ్లి విక్రయిస్తున్నారు. ఇసుక తరలింపును అడ్డుకోవాలని పరిసర ప్రేమికులు, ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : పీణ్యా సంచార పోలీసుఠాణా పరిధిలో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో చిక్కబిదరకల్లు నివాసి మంజునాథ్(38) మృతి చెందారు. తెల్లవారు జామున 1.30 గంటలకు నాగసంద్ర మెట్రోస్టేషన్ సర్వీసు రహదారిలో వేగంగా వచ్చిన లారీ, ముందు సంచరిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్రవాహనదారుడు తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

పల్స్‌పోలియోపై జనజాగృతి

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : గ్రేటర్ బెంగళూరు పరిధిలోని అన్ని వార్డుల్లో ఈ నెల 21న పల్స్ పోలియోను నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్యశాఖ సిబ్బంది సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రులు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్ల వద్ద జనజాగృతి కార్యక్రమాలను చేపట్టామని అధికారులు తెలిపారు. నగర వ్యాప్తంగా పల్స్ పోలియోను పూర్తి చేసి, 22న ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల లోపు బాలలు ఎవరైనా మిగిలి ఉంటే వారికి పోలియో చుక్కల్ని వేస్తామని అధికారులు తెలిపారు.

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

వందశాతం పల్స్‌పోలియో లక్ష్యం

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తాలూకా వైద్యాధికారి డాక్టర్ శరణబసవరాజ్ కోరారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో టాస్క్‌ఫోర్స్ సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. తాలూకాలో 47920 మంది చిన్నారులకు చుక్కలు వేయాల్సి ఉందన్నారు. తహసీల్దార్ అబ్దుల్ వాహిద్ మాట్లాడుతూ పల్స్ పోలియో అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాల్సి ఉందన్నారు. జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్‌స్వామి, బీఈఓ చంద్రశేఖర్, పురపాలక సంఘం ముఖ్యాధికారి పరశురామ్, తాలూకా పంచాయతీ ఉప సహాయక డైరెక్టర్ దీపా తదితరులు పాల్గొన్నారు.

కలబురగిలో రైతు పండగ

రాయచూరు, న్యూస్‌టుడే : ప్రపంచ రైతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 23న కలబురగి రంగమందిరంలో రైతుల పండగను నిర్వహిస్తామని రాష్ట్ర వ్యవసాయ సంరక్షణా సమితి అధ్యక్షుడు మస్తాన్ నాయక్ వెల్లడించారు. ఆయన గురువారం ఇక్కడి పత్రికాభవన్‌లో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు సంగమేశ్ నాయక్‌తో కలసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. కర్ణాటక రైతు సంఘటనల ఒక్కూట ఆధ్వర్యంలో నిర్వహించే పండగకు ఒక్కూట రాజ్యాధ్యక్షుడు కురుబూర్ శాంతకుమార్ నేతృత్వం వహిస్తారన్నారు. వ్యవసాయ రుణాల విధానంలో మార్పులు తేవాలని, నకిలీ విత్తనాలు, క్రిమి సంహారక మందులు విక్రయించిన వారికి జైలు శిక్ష విధించాలని, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ నిబంధనలను సవరించాలని ఒత్తిడి తెస్తామన్నారు.

‘కక్షపూరిత రాజకీయాలు మానుకోండి’

ప్రదర్శనలో నాయకులు, కార్యకర్తలు

రాయచూరు, న్యూస్‌టుడే : ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తోందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. గురువారం జిల్లా భాజపా కార్యాలయాన్ని ముట్టడించాలని ప్రయత్నించి విఫలమయ్యారు. ఆందోళనకారులు ముందుకు వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు పెట్టి అడ్డుకున్నారు. కార్యాలయం ఎదురుగా నిరసన ప్రదర్శన చేపట్టారు. కేంద్ర సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బసవరాజ పాటిల్ ఇటగి ప్రసంగిస్తూ మోదీ ప్రధాని అయిన 11.5 ఏళ్లలో ఐడీ, సీబీఐ, ఇన్‌కమ్ ట్యాక్స్ సంస్థలతో ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించి సోనియా, రాహుల్‌పై మోపిన అభియోగం పత్రాన్ని న్యాయస్థానం తిరస్కరించిందని, దీన్ని బట్టి చూస్తే వేధింపులకు పాల్పడేందుకు కేసులు నమోదు చేశారని స్పష్టమైందన్నారు. ఇప్పటికైనా కక్ష సాధింపులు మానుకోవాలని, రాజకీయంగానే ఎదుర్కోవాలని హితవు పలికారు. కేపీసీసీ ప్రధాన కార్యదర్శి కె.శాంతప్ప మాట్లాడుతూ న్యాయస్థానం కేంద్రానికి మొటిక్కాయలు వేసినందున కాంగ్రెస్ నేతల సచ్ఛీలత రుజువైందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం మనుగడ సాధించాలంటే అధికార, ప్రతిపక్షం కలసికట్టుగా పనిచేయాలని, అయితే మోదీ సర్కారు విపక్షాన్ని నిర్వీర్యం చేయటానికి కుట్ర పన్నిందని దుయ్యబట్టారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించిన గాంధీ పేరుతో ఉన్న ఉపాధి పథకం పేరును మార్చవద్దని ఒత్తిడి తెచ్చారు. ఆందోళనలో నాయకులు రజాక్, శ్రీనివాసరెడ్డి, ఆంజనేయ కురుబదొడ్డి, శశికళ, బషీరుద్దీన్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో ఊపందుకున్న ఉల్లి ధర

ఏపీఎంసీలో అమ్మకానికి ఉంచిన ఉల్లి

రాయచూరు, న్యూస్‌టుడే : రాయచూరు వ్యవసాయ ఉత్పత్తుల విపణి సమితి (ఏపీఎంసీ)లో ఉల్లిపాయల ధర ఊపందుకుంది. వారం రోజుల నుంచి మెరుగుపడుతోంది. గురువారం మార్కెట్‌లో 297 క్వింటాళ్ల విక్రయాలు జరిగాయి. వంద కిలోలకు కనిష్ఠంగా రూ.1100, మాదిరి రూ.1660, గరిష్ఠంగా రూ.2780కు అమ్ముకున్నారు. ఈ ఏడాది సీజన్ ఆరంభం నుంచి కనీస ధర పలకనందున రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు. నవంబరు ప్రారంభంలో క్వింటాల్ రూ.350కు ఇచ్చారు. అంటే కిలోకు రూ.3.50. ఇంత తక్కువకు అమ్మడం ఇష్టం లేని అన్నదాతలు మార్కెట్‌లోనే పారబోశారు. ఉల్లి సేకరణ కేంద్రాలు తెరచి ఆదుకోవాలని రైతు సంఘాలు ఆందోళనలను ప్రభుత్వం గంభీరంగా తీసుకోలేదు. దీంతో నిండా మునిగిపోయారు. గతేడాది క్వింటాల్ రూ.2 వేల వరకు విక్రయించుకున్నారు. అతివృష్టి, తుపాను ప్రభావంతో దిగుబడులను కోల్పోవడం, ప్రతి సీజన్‌లో గిట్టుబాటు ధర లేక రాయచూరు తాలూకాలో అత్యధిక మంది కర్షకులు ఉల్లిని సాగు చేయడం లేదు. జిల్లాలోని దేవదుర్గ, లింగసూగూరు, పొరుగున ఉన్న యాదగిరి జిల్లాలోపండించిన కొంత పంట మాత్రమే మార్కెట్‌కు తెస్తున్నారు. మహారాష్ట్ర నుంచి దిగుమతి తగ్గింది. డిమాండ్, సరఫరాలో వ్యత్యాసం ఏర్పడినందునే వర్తకులు అధిక ధరను చెల్లిస్తున్నారు. గత కొన్ని మాసాలుగా వ్యాపారులు కొనేందుకు ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం ఎగుబడుతున్నారు.

ఉస్మానియాలో పెరిగిన రేటు..

రాయచూరు ఉస్మానియా కూరగాయల మార్కెట్‌లో డిసెంబరు తొలి వారం వరకు కిలో రూ.20కే అమ్మారు. వాహనాల్లో పంటను తెచ్చిన రైతు ఇంతే రేటుకు విక్రయించారు. ప్రస్తుతం మార్కెట్‌లో రూ.30 పలుకుతోంది. కిరాణా అంగళ్లలో రూ.40 చెబుతున్నారు. ఇంకా ధర పెగుతుందని భావించిన వినియోగదారులు ఎక్కువ మొత్తంలో ఖరీదు చేస్తున్నారు.

విస్తీర్ణం తగ్గుతోంది

ధర స్థిరంగా ఉండకపోవడం, అతివృష్టి, అనావృష్టితో దిగుబడులు పడిపోతున్నందున ఉల్లి వైపు రైతులు మొగ్గు చూపడం లేదు. ప్రస్తుతం పంట లేనందునే ధరలు పెరిగాయి. నాసిక్ (మహారాష్ట్ర) నుంచి ఉల్లి దిగుమతులు పెరిగితే ధర పతనమవుతుంది. మార్కెట్‌లో ఏర్పడబోయే డిమాండ్‌కు అనుగుణంగా అంచనా వేసి రైతులు పంటలు పండించాలి.

- లక్ష్మణగౌడ (జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు)

రైలు పొడిగించాలని ఎంపీల విజ్ఞప్తి

కేంద్రమంత్రి వైష్ణవ్‌కు వినతిపత్రాలు ఇస్తున్న ఎంపీలు

రాయచూరు, న్యూస్‌టుడే : విశాఖ-మహబూబ్‌నగర్ మధ్య ప్రతి రోజు రాకపోకలు సాగిస్తున్న (12861, 12862) రైళ్లను రాయచూరు వరకు పొడగించాలన్న ఎంపీల విజ్ఞప్తికి రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. రాయచూరు, మహబూబ్‌నగర్ లోక్‌సభ సభ్యులు కుమారనాయక్, డి.కె.అరుణ గురువారం పార్లమెంట్‌లో మంత్రిని కలిసి వేర్వేరుగా లేఖలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత శుక్రవారం ఎంపీ కుమారనాయక్, రాయచూరు తాలూకా కమ్మవారి సంఘం అధ్యక్షుడు బూరుగుపల్లి ప్రసాద్, మాజీ అధ్యక్షుడు పి.టి.ఆనందరావు, ప్రతినిధులు మద్దిపాటి రమేష్, బి.కొండయ్య మంత్రులు అశ్వినీ వైష్ణవ్, భూపతిరాజు శ్రీనివాస వర్మను కలసి మనవి పత్రాలు ఇచ్చిన విషయం తెలిసిందే. మహబూబ్‌నగర్ ఎంపీ లేఖ కావాలని రైల్వే మంత్రి అడిగిన విషయాన్ని కమ్మ సంఘం నాయకులు ఎంపీ అరుణ దృష్టికి తీసుకెళ్లారు. ఆమె తాను కుమారనాయక్‌తో కలసి అశ్వినికి లేఖ ఇస్తానన్న హామీని నిలబెట్టుకున్నారు. రైల్వే బడ్జెట్ లోపు రైలు పొడిగింపు తీర్మానం చేయాలని ప్రవాసాంధ్ర ప్రముఖుడు సూర్యదేవర నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

జనవరి 3న జక్కణాచారి సంస్మరణ దినోత్సవం

సమావేశంలో మాట్లాడుతున్న శివానంద, అధికారులు

రాయచూరు, న్యూస్‌టుడే : విశ్వకర్మ అమరశిల్పి జక్కణాచారి సంస్మరణ దినోత్సవాన్ని జనవరి 3న ఘనంగా ఆచరించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు పాలనాధికారి శివానంద అధికారులకు సూచించారు. నిర్వహణపై చర్చించేందుకు జిల్లా పాలనాధికారి సభా భవనంలో సన్నాహక సమావేశం జరిగింది. అధ్యక్షత వహించిన శివానంద మాట్లాడుతూ ఆ రోజు ఉదయం 9 గంటలకు బేరూన్ ఖిల్లాలోని కాశీవిశ్వేశ్వర దేవస్థానం వద్ద జక్కణాచారి చిత్రపటంతో ఊరేగింపు ప్రారంభించి.. ఆర్టీసీ బస్టాండ్, అంబేడ్కర్ కూడలి మీదుగా రంగమందిరానికి 11.30 గంటలకు చేరుకోవాలన్నారు. మట్టి పాత్రల స్వచ్ఛత పనులు చేయాలని, తాగునీటి వ్యవస్థ కల్పించాలని నగరపాలక సంస్థ అధికారులను కోరారు. సమావేశంలో కన్నడ, సాంస్కృతిక శాఖ సహాయక నిర్దేశకురాలు ఉత్తరాదేవి, విశ్వకర్మ సామాజిక వర్గం ప్రముఖులు జిల్లా బడిగేర, బ్రహ్మ గణేశ్, రాము, గిరీశ్ ఆచారి, వెంకటేష్, మారుతి బడిగేర, నాగరాజ పత్తార్, నరసప్ప, రాములు, సురేష్ పాల్గొన్నారు.

చక్కెర వ్యాధిపై ప్రత్యేక సదస్సు

పాత్రికేయులకు వివరిస్తున్న పాటిల్, తదితరులు

రాయచూరు, న్యూస్‌టుడే : కర్ణాటక మధుమేహ పరిశోధనా సంస్థ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 19 నుంచి 21 వరకు స్థానిక నవోదయ వైద్య కళాశాలలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తామని రాష్ట్రాధ్యక్షుడు డాక్టర్ బసవరాజ పాటిల్ వెల్లడించారు. ఆయన గురువారం పత్రికేయులతో మాట్లాడారు. తొలి రోజు ‘చక్కెర వ్యాధి దూరం-సుఖజీవనం వైపు’ అనే నినాదంతో సదస్సు జరుగుతుందని, మధుమేహం నూతన సంశోధనలను వైద్య నిపుణులు తెలియజేస్తారని, టైప్ 1 డయాబెటిస్‌పై పిల్లలు, తల్లిదండ్రులతో చర్చావేదిక ఏర్పాటు చేస్తామన్నారు. రెండో రోజు శాస్త్రీయ పరిశోధనలకు సంబంధించిన ప్రజెంటేషన్లు, పీజీ వైద్య విద్యార్థులకు క్విజ్, సాయంత్రం జనరల్ ఫిజీషియన్లతో.. హోసపేట గ్రామాల దత్తతపై చర్చ జరుగుతుందని వివరించారు. చివరి రోజు షుగర్‌వ్యాధిపై చర్చలు, జాతీయ, రాష్ట్ర వైద్య నిపుణుల ఉపన్యాసాలు, సమాలోచనలు ఉంటాయని వెల్లడించారు. సమావేశంలో వైద్యులు సురేష్, రామకృష్ణ, ఎస్.ఎస్.రెడ్డి, హరిప్రసాద్ పాల్గొన్నారు.

జైన సన్యాస స్వీకరణకు యువకుడు సిద్ధం

జైన్ సమాజం ప్రతినిధులతో కలిసి తన అభిప్రాయాన్ని వెల్లడిస్తున్న యువకుడు లవేశ్ సింఘ్వి (మాస్క్ ధరించిన వ్యక్తి)

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరులో మరో యువకుడు జైన్ దర్మ దీక్ష తీసుకుని సన్యాసం స్వీకరించేందుకు సిద్ధమవుతున్నారు. స్థానిక పాతబజార్‌లోని కిరాణ, జనరల్ వ్యాపారి సంజయ్ సింఘ్వి, రచన దంపతుల 20 ఏళ్ల తనయుడు లవేశ్ సింఘ్వి ఈ నిర్ణయం తీసుకుని తన అభిప్రాయాన్ని చెప్పారు. కుటుంబ సభ్యులు, సమాజం పెద్దలు దర్మ గురువుతో మాట్లాడి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ తతంగం గడచిన రెండేళ్లుగా సాగుతోంది. దీక్ష కార్యక్రమాన్ని సింధనూరు జైన్ సమాజం ఈ నెల 21న జరుపుతోంది. 1995 నుంచి నేటి వరకు సింధనూరు తాలూకాలో జైన దర్మం దీక్షతో సన్యాసం స్వీకరించే యువతీ యువకుల సంఖ్య 14కు చేరింది. ఇందులో 11 మంది యువతులు కాగా ఇద్దరు యువకులు. లవేశ్‌తో యువకుల సంఖ్య మూడుకు చేరుతుంది. స్థానిక ఆర్జీఎం, ఆనంద్ కాన్వెంట్‌లో ప్రాథమిక విద్య చేసిన లవేశ్ ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. దీక్ష తీసుకుంటున్నందున చదువును ఇక్కడికే స్వస్తి చెబుతున్నట్లు వెల్లడించాడు. సంజయ్, రచన దంపతులకు మొత్తం ముగ్గురు కుమారులు, ఇందులో పెద్దవాళ్లు లవేశ్, లోకేశ్ వీళ్లిద్దరూ కవలలు. కవలల్లో ఒకరు జైన్ దర్మ దీక్ష తీసుకుంటున్నారు. 2023లో లవేశ్ తన తల్లితో కలసి జైన్ దర్మ గురువుల సమక్షంలో చాతుర్మాస ఉపవాస దీక్ష చేశారు. ఈ సమయంలో నాకు దర్మ గురువుల సంకేతం వచ్చింది. సంసార జీవితంలో ఉంటే నాకు ఒకటే కుటుంబం, అదే సన్యాస దీక్ష తీసుకుంటే జగమంతా నా కుటుంబమే అనే భావన కలిగింది. ఇదే నా మనసులో బలంగా నాటుకుని దీక్ష తీసుకోవాలనే మార్గం వైపు నడిపిందని లవేశ్ స్పష్టం చేశాడు. సుఖభోగాలు త్యజించి అహింసా మార్గం వైపు నడవబోతున్న లవేశ్‌కు 21న సమాజం ఘనంగా వీడ్కోలు పలుకుతుందని, అదే సందర్భంలో లవేశ్ తనకున్న సొత్తును దుస్తులు, దినసరి రూపంలో పేదలకు దానం చేయనున్నారు. జనవరి 25న బెంగళూరు మాగడి రోడ్డులోని ఈటా గార్డెన్స్‌లో జైన్ గురువుల సమక్షంలో లవేశ్ సాధువుగా మారుతున్నారు.

మహిళా పోలీస్‌కూ గొలుసు దొంగల కాటు

ఆవేదనకు లోనైన ఏఎస్సై అమృతాబాయి

శివమొగ్గ, న్యూస్‌టుడే : శివమొగ్గలోని భాజపా జిల్లా కార్యాలయాన్ని ముట్టడించేందుకు వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను నియంత్రించేందుకు విధుల్లో నిమగ్నమైన ఏఎస్సై అమృతాబాయికి చేదు పరిస్థితులు ఎదురయ్యాయి. ఆమె ధరించిన బంగారు గొలుసును దొంగ మాయం చేశాడు. గురువారం ఉదయం నుంచే కార్యకర్తలను నియంత్రించి అనంతరం చూసుకుంటే.. గొలుసు కనిపించలేదు. ఇటీవలే కొనుగోలు చేసుకున్న 60 గ్రాముల గొలుసును చోరుడు కొట్టేశాడని తెలుసుకుని ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. నిందితుడిని గుర్తించేందుకు పోలీసులు అక్కడి సీసీ కెమెరా ఫుటేజ్‌ను, తాము తీసిన వీడియోలను పరిశీలించే ప్రక్రియను చేపట్టారు. పోలీసులకే భద్రత లేకపోతే, సామాన్యుల పరిస్థితి ఏమిటని స్థానికులు ప్రశ్నించారు.

తూటా.. హక్కుల బాట

ప్రపంచ 16వ అల్పసంఖ్యాకుల హక్కుల సాధన దినోత్సవ నేపథ్యంలో ‘తుపాకీ వేడుక’కు కొడగు జిల్లా వేదికగా నిలిచింది. తుపాకులు చేతబట్టి.. హక్కుల సాధన కోసం నినదిస్తున్న కొడవ జాతీయ మండలి సభ్యులు వీరే. జిల్లాలోని మున్నాండలో గురువారం నాటి వేడుకల్లో ఓ మచ్చుతునక. కొడగును ప్రత్యేక పాలనా కేంద్రంగా ప్రకటించాలని మండలి సభ్యులు గళం విప్పిన విషయం తెలిసిందే. (న్యూస్‌టుడే, మడికెరె)

రాజధానిలో స్వాత్మరామానంద

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : దక్షిణాఫ్రికాలోని రామకృష్ణ మఠాన్ని నిర్వహిస్తున్న స్వామి స్వాత్మారామానంద స్వామి గురువారం బెంగళూరుకు చేరుకున్నారు. బసవనగుడి రామకృష్ణ మఠంలో ప్రతినిధులతో కలిసి సాహిత్యవేత్త డాక్టర్ సత్యమూర్తి ఆయనను సత్కరించారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో రామకృష్ణ మఠాలనూ రానున్న రెండు నెలల్లో సందర్శిస్తానని స్వామి తెలిపారు. ఒకటిన్నర దశాబ్దం కిందట తాను ఇక్కడి మఠంలోనే సన్యాసిగా ఉన్నానని ఆయన గుర్తు చేసుకున్నారు.

జూన్ నాటికి తుంగ‘భద్రం’

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : తుంగభద్రజలాశ్రయానికి కొత్త క్రస్ట్‌గేట్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించామని, 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు. విధాన పరిషత్‌లో సభ్యుడు కాంగ్రెస్ సభ్యుడు బసనగౌడ బాదర్లి గురువారం అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ ఈనెలాఖరుకే జలాశయంలో నీటి మట్టం 1613 అడుగులకు చేరువగా వస్తుందని, కొత్త క్రస్ట్ గేట్ల అమరిక పనుల వేగం పెంచుతామని వివరించారు. జలాశయ 33 గేట్లనూ మార్చే పనులు ‘తుంగభద్రమండలి’ చేపట్టిందన్నారు. ఈ పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన ఈ పనులను కేంద్ర ప్రభుత్వ జలవనరుల శాఖ నిపుణులు ఆమోదించారని తెలిపారు. మొత్తం రూ.34.48 కోట్లతో అహ్మదాబాద్ హర్డ్‌వేర్ టూల్స్ అండ్ మిషనరీ ప్రాజెక్టు సంస్థ గేట్లను సిద్ధం చేసి అమర్చుతుందన్నారు.

పెద్దల సభలో మాట్లాడుతున్న డీకే శివకుమార్

సిబ్బంది నియామకం..

త్వరలో 3600 మంది సిబ్బంది నియామకాలు చేపడతామని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ తెలిపారు. భాజపా సభ్యుడు జగదేవ్ గత్తేదార్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ పోలీసు శాఖలో ఉన్న ఖాళీ ఉద్యోగాలు భర్తీకి ఎస్సీ కులాల వర్గీకరణ అడ్డువచ్చిందని, నియామకాల్లో జాప్యం జరిగిందన్నారు. ఇప్పుడు నియామకాలకు ఆర్థిక శాఖ కూడా అనుమతులు ఇచ్చినట్లు గుర్తుచేశారు.

శక్తి పథకానికి ఊతం

ప్రభుత్వ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ఉపకరించే ‘శక్తి’ పథకానికి ఎలాంటి ఆర్థిక సమస్య లేదని రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి స్పష్టం చేశారు. భాజపా సభ్యురాలు భారతిశెట్టి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ శక్తి పథకం కింద ఇప్పటి వరకు 625 కోట్ల సార్లు మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించారని తెలిపారు. పని చేసే ఉద్యోగినుల సంఖ్య పెరిగిందన్నారు. శక్తి పథకానికి సంబంధించి నిధులు మరింత విడుదల కావాలన్నారు. రానున్న బడ్జెట్‌లో ముఖ్యమంత్రి ఆ నిధులు కేటాయిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

◆ దోపిడీ, దొంగతనాలు, హత్యలు, హత్యాయత్నాలు, మోసాల వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పోలీసులు భాగస్వాములైతే ఉద్యోగం ఊడుతుందని హోంశాఖ మంత్రి డాక్టర్ పరమేశ్వర్ తీవ్రంగా హెచ్చరించారు. బెళగావిలో గురువారం కొనసాగిన విధానపరిషత్ ప్రశ్నోత్తరాల సమయంలో జనతాదళ్ సభ్యుడు టి.ఎ.శరవణ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. పోలీసులే నేరాలకు పాల్పడితే సహించబోమని తేల్చిచెప్పారు. నేరగాళ్లతో కుమ్మక్కైన వారిపై వేటు వేసి, తాఖీదులు జారీ చేశామన్నారు. ఈ శాఖలో నిజాయితీపరులు అనేక మంది ఉన్నారని, నేరాల నియంత్రణకు శ్రమిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో 1999 పోలీసు ఠాణాలుండగా.. 1.06 లక్షల మంది పోలీసులు పని చేస్తున్నారని వివరించారు. 2024లో 148 దోపిడీలు, 1926 ఇళ్ల దొంగతనాలు, 20,401 సామాన్య దొంగతనాలు వివరించారు.

మౌలిక వసతుల సాధనకు ఆందోళన

హాస్టల్ వద్ద బైఠాయించిన విద్యార్థులు

రాయచూరు, న్యూస్‌టుడే : లింగసూగూరు తాలూకా హట్టిలోని కళాశాల విద్యార్థుల అంబేడ్కర్ వసతి నిలయంలో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు డిమాండ్ చేశారు. గురువారం విద్యార్థులతో కలసి వసతి నిలయం వద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రమేష్ వీరాపూరు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలోని హాస్టళ్లలో కనీస సదుపాయాలు కరవయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలన్న విజ్ఞప్తులను తాలూకా అధికారులు పెడచెవిన పెడుతున్నారని వాపోయారు. హట్టి వసతి వార్డెన్ విద్యార్థులకు అందుబాటులో ఉండటం లేదని, ఫోన్ చేస్తే స్వీకరించడం లేదని, కన్పించినప్పుడు అడిగితే బెదిరిస్తున్నారన్నారు. మానప్ప వజ్జల్ (లింగసూగూరు నియోజకవర్గం) మూడు సార్లు ఎమ్మెల్యే అయినా తాలూకాలోని వసతి నిలయాలను అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. హట్టి వసతి భవనాలు శిథిలమైనందున కొత్త భవనాలను మంజూరు చేయాలని, 10 చొప్పున స్నానగృహాలు, మరుగుదొడ్లు కట్టించాలన్నారు. అధికారులు హామీ ఇచ్చే వరకు కదలబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు గోవింద, డీవైఎఫ్ఐ జిల్లా సంచాలకుడు అల్లాభకాస్ తదితరులు పాల్గొన్నారు.

రాయచూరు : కర్ణాటక పబ్లిక్ పాఠశాలల స్థాపనను సాకుగా చూపి రాయచూరు తాలూకా గోనవార, కొత్త గోనవారలోని ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయవద్దని జిల్లా ఏఐడీఎస్‌వో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది. ఈ మేరకు గురువారం జిల్లా అధ్యక్షుడు హయ్యాళప్ప, కార్యదర్శి బసవరాజ నాయకత్వంలో గ్రామ ప్రముఖులు జిల్లా పాలనాధికారి కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. అనంతరం సంబంధిత అధికారికి మనవిపత్రాన్ని అందజేశారు. ఈ రెండు గ్రామాల్లోని మాధ్యమిక పాఠశాలల్లో పేద రైతుల, కార్మికులు, కూలీల పిల్లలు ఉన్నారని, కిలోమీటర్ల దూరంలో ఉన్న పబ్లిక్ పాఠశాలల్లో వీటిని విలీనం చేస్తే విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశముందని వివరించారు. ఈ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయాలని, ప్రహరీ, మరుగుదొడ్డిని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

ఆందోళనలో విద్యార్థి నాయకులు, గ్రామస్థులు

హోటళ్లు, డాబాలపై అధికారుల దాడులు

గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న అధికారులు

మాన్వి, న్యూస్‌టుడే : పట్టణంలోని వివిధ హోటళ్లు, డాబాలపై రాయచూరు సహాయక అధికారి గజానన బాళే ఆధ్వర్యంలో జిల్లా ఆహార పౌరసరఫరాలశాఖ అధికారులు, పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. నిసర్గా, సాధిక్, లక్ష్మీ విలాస్, గగన్‌బార్, వి.ఎ.బార్, జనతా హోటళ్లు, డాన్ డాబాలపై దాడులు చేశారు. గృహోపయోగానికి వినియోగించే గ్యాస్ సిలిండర్ల వినియోగం, అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోకపోవటం, వంట గదుల్లో పొగ బయటికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేయకపోవటం, వంట పనివాళ్ల పరిశుభ్రత పాటించకపోవటం, ప్లాస్టిక్ వినియోగించటం, డాబాల్లో మద్యాన్ని విక్రయిస్తున్నట్లు గజాననబాళే తెలిపారు. సాధిక్, డాన్ డాబాల నుంచి సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. తహసీల్దార్ అబ్దుల్ వాహిద్, జిల్లా పౌరసరఫరాల శాఖ ఉప డైరెక్టర్ నజీర్ అహ్మద్, పురపాలక సంఘం ముఖ్యాధికారి పరశురామ్ దేవమానే, తాలూకా వైద్యాధికారి డాక్టర్ శరణబసవ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కెఫేలా.. తపాలా భళా!

● *యువతకు ప్రత్యేక ఆకర్షణ*

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : యువతను ఆకర్షించేందుకు తపాలా శాఖ ‘జెన్ జీ’ తపాలా కార్యాలయాన్ని ఆచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఆవరణలో ప్రారంభించింది. జెన్ జీ తపాలా కార్యాలయం, అచిత్ నగర, బెంగళూరు-560 017 చిరునామాలో ప్రారంభించిన తపాలా శాఖను విద్యార్థులే ప్రత్యేకంగా లేఖలు, రాతలతో అలంకరించారు. ఈ-మెయిల్ ప్రపంచంలో ఉన్న విద్యార్థులు, యువతను ఆకట్టుకునేందుకు ఈ శాఖను ప్రారంభించామని బెంగళూరు పశ్చిమ విభాగం తపాలా శాఖ అధికారి ఎంఆర్ హర్ష తెలిపారు. ఈ తపాలా శాఖను కెఫే శైలిలో డిజైన్ చేశారు. ఉచిత వై-ఫై, ఆరామదాయకంగా కూర్చునే సీట్లు, చరవాణులు, ల్యాప్‌టాప్‌ల ఛార్జింగ్ పాయింట్లు, కాఫీ వెండింగ్ యంత్రం, వేచి ఉండే సమయంలో చదువుకునేందుకు పుస్తకాలు ఉన్నాయని కర్ణాటక పోస్టల్ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ కె.ప్రకాశ్ తెలిపారు. భారతీయ తపాలా శాఖకు 170 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉంది. నేటి యువత ఈ-మెయిల్, కొరియర్ సేవల మధ్య తపాలా సేవలకు దూరం కాకూడదని ఈ జెన్‌జీ తపాలా కార్యాలయాన్ని ప్రారంభించామని ఆయన వివరించారు.

తపాలా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

పాత్రికేయ సంఘం ప్రతినిధులకు సత్కారం

స్టేడియంలో సన్మానం స్వీకరిస్తున్న విలేకర్లు

సింధనూరు, న్యూస్‌టుడే: సమాజంలో కుళ్లును ఏరిపారేస్తూ.. ప్రజలకు మేలు చేసే దిశలో పత్రికలు, పాత్రికేయులు సదా ముందుండాలని సింధనూరు నడక వ్యాయామ సంఘం (వాకర్స్ అసోసియేషన్) సభ్యులు హితవు పలికారు. సింధనూరు తాలూకా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఎన్నికలు రెండు రోజుల క్రితం జరగ్గా అధ్యక్షుడిగా శరణప్ప గోనాళ, ఉపాధ్యక్షులుగా యమనప్ప పవార్, దురుగేశ్, ప్రధాన కార్యదర్శిగా అమరేశ్ అలబనూరు, కార్యదర్శిగా రాఘవేంద్ర, కోశాధికారిగా చంద్రశేఖర్ బెన్నూరు ఎన్నికయ్యారు. గురువారం ఉదయం వీరిని స్టేడియంలో నడక వ్యాయామ సంఘం సభ్యులు ఆత్మీయంగా సన్మానించారు.

(c) eenadu

గ్రామాలకు వెళ్లి సమస్యలు తెలుసుకోండి

ఎమ్మెల్యేలు బాధ్యతగా పనులు చేయాలన్న సీఎం

ప్రసంగిస్తున్న సీఎం మోహన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: 'మనం అధికారంలోకి వచ్చి 18 నెలలైంది. ఈ వ్యవధిలో ఏం చేశాం. భవిష్యత్తులో ఏం చేయాల్సి ఉంది' అన్న దానిపై సమీక్షించుకోవాలని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి అన్నారు. గురువారం భువనేశ్వర్‌లోని భాజపా కార్యాలయంలో ఆయన మంత్రివర్గ సహచరులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్రశాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గోప్యంగా జరిగింది.

పాల్గొన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

ప్రజలు దేవుళ్లు

ప్రజలు దేవుళ్లని, ప్రజాప్రతినిధులంతా వారి సేవకులన్న సంగతి విస్మరించకూడదని, వారి ఆశలు, ఆకాంక్షలు నేరవేర్చడం అందరి కర్తవ్యం కావాలని సీఎం ఉద్బోధించారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అధ్యయనం చేయాలని, తరచూ గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు పరిశీలించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలన్నారు.

సమృద్ధ ఒడిశా మన ధ్యేయం

సమృద్ధ ఒడిశా ధ్యేయమని అందరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. 2036 నాటికి స్వతంత్ర రాష్ట్ర శతాబ్ది ఉత్సవాలు జరుపుకోనుండగా, ఈ వ్యవధిలో ఆర్థిక రంగం పటిష్ఠం కావాలని, వ్యవసాయం, పరిశ్రమలు ముందంజవేయాలని, మన ప్రభుత్వంపై నమ్మకం పెంచుకున్న యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు.

ప్రజలకు వివరించాలి

ఎస్ఐఆర్‌పై విపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తూ ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలని, అపోహలు తొలగించడం మనందరి బాధ్యతని తెలిపారు. ఒడిశాలో త్వరలో ఎస్ఐఆర్ సర్వే జరుగుతుందని, విజయవంతం చేయాల్సి ఉందని సీఎం పిలుపునిచ్చారు.

ఖండగిరి నుంచి ఎయిమ్స్‌కు గ్రీన్ కారిడార్

అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి హరిచందన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని ఖండగిరి నుంచి ఎయిమ్స్ ఆసుపత్రి వరకు గ్రీన్ కారిడార్ నిర్మించనున్నారు. గురువారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో ప్రజాపనులు, ఐటీ శాఖల మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ప్రజాపనులు, రహదారుల శాఖల అథారిటీ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ... ఖండగిరి ఎయిమ్స్ రహదారి పరిధిలో మూడు వరుసల సర్వీసు రోడ్డు నిర్మాణమవుతుందన్నారు. ఒక లైను కేవలం అంబులెన్స్ రహదారి ఉంటుందని, దీనిపై ఎన్‌హెచ్‌ఏఐ యంత్రాంగానికి వివరించామని, దాని అనుమతితో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

ఉత్తమ రచనలను అనువదించాలి: సభాపతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఉత్తమ రచనలు ఇతర భాషల్లోకి అనువదించాలని, దీనివల్ల అందరూ చదవగలుగుతారని, ఈ దిశగా భాషా విజ్ఞాన, సాంస్కృతిక శాఖ దృష్టి సారించాలని శాసనసభాపతి సురమాపాఢి కోరారు. భువనేశ్వర్‌లోని ప్రదర్శన మైదానంలో ఏర్పాటైన పుస్తక ప్రదర్శనకు అనూహ్య స్పందన కనిపించింది. దీంతో నిర్వాహకులు మరో రెండు రోజులు పొడిగించారు. బుధవారం రాత్రి ముగింపు కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సభాపతి మాట్లాడుతూ రూ.8 కోట్ల విలువైన పుస్తకాలు అమ్మకం కావడం హర్షణీయమని, మంచి పుస్తకాలను పాఠకులు ఆదరిస్తారన్నది రుజువైందన్నారు. కార్యక్రమంలో అధికారులు, రచయితలు, పబ్లిషర్లు పాల్గొన్నారు.

వేదికపై సంచిక ఆవిష్కరిస్తున్న సభాపతి సురమాపాఢి తదితరులు

సెమీకండక్టర్ల తయారీ హబ్‌గా ఒడిశా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సెమీకండక్టర్ల తయారీ రంగంలో ఒడిశాను అగ్రగామిగా చేయడానికి చిత్తశుద్ధితో శ్రమిస్తున్నామని, ప్రస్తుతం రాష్ట్రంలో రెండు నిర్మాణాలు ప్రారంభమయ్యాయని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని ఐఐటీలో ఏర్పాటైన మూడురోజుల 'ఇండోక్రిప్ట్-2025' ముగింపు సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం మాట్లాడుతూ... భువనేశ్వర్‌లో ఎక్స్‌లెన్సీ సెంటర్ ఆఫ్ సెమీ కండక్టర్ డివైస్ కేంద్రం ఏర్పాటుకు రూ.400 కోట్లు కేటాయించామన్నారు. ఇక్కడ పరిశోధనలు, శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి ముఖేష్ మహాలింగ, అధికారులు, ఐటీ రంగ నిపుణులు పాల్గొన్నారు.

సీఎం మోహన్‌కు జ్ఞాపిక అందజేస్తున్న నిర్వాహకులు. చిత్రంలో మంత్రి ముఖేష్

ఓయూఐడీఎఫ్ రుణంతో గిరిమార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం

మాట్లాడుతున్న కమిషనర్ రాజెషిర్కె. చిత్రంలో మేయరు దొళాయి, ఉపకమిషనరు కల్యాణి తదితరులు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలో ఉన్న గిరిమార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణానికి సన్నాహాలు కొనసాగుతున్నాయి. ఈమేరకు బీఈఎంసీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం మండలి సమావేశం ఏర్పాటైంది. మేయరు సంఘమిత్ర దొళాయి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రథమేష్ అరవింద్ రాజెషిర్కె, ఉపకమిషనర్లు కల్యాణి సంఘమిత్ర, ఆశీర్వాద్ పరిడా, సిటీ ఇంజినీరు మనోజ్‌కుమార్ పండా, సహ కమిషనర్లు పాల్గొన్నారు. కమిషనర్ అరవింద్ రాజెషిర్కె మాట్లాడుతూ అతి పురాతనమైన గిరిమార్కెట్ కాంప్లెక్స్ పాత భవనాన్ని తొలగించారని, దాని స్థానంలో కొత్త కాంప్లెక్స్ నిర్మాణానికి సమగ్ర నివేదిక (డీపీఆర్) రూపొందించినట్లు ఆయన చెప్పారు. దాని నిర్మాణానికి ఒడిశా అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఓయూఐడీఎఫ్) ద్వారా మంజూరు కానున్న రూ.40 కోట్ల వ్యయ అంచనాతో నిర్మాణం పనులు చేపట్టనున్నట్లు కమిషనర్ చెప్పారు. ఇందుకోసం సంబంధిత పత్రాలు సిద్ధమయ్యాయని, దరఖాస్తు చేసిన తరువాత నిధులు సమకూరిన వెంటనే విడతలవారీగా కాంప్లెక్స్ నిర్మాణం పనులు చేపడతామని కమిషనర్ రాజెషిర్కె పేర్కొన్నారు. దీనికోసం మండలిలో కార్పొరేటర్లు ఆమోదం తెలిపారు. సమావేశంలో వివిధ వార్డుల కార్పొరేటర్లు, బీఈఎంసీ వివిధ శాఖల అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

పెండింగ్‌లో వెండింగ్ జోన్

రూ.లక్షల విలువ చేసే భవనాలు శిథిలం

దుకాణ సముదాయం

– న్యూస్‌టుడే, గుణుపురం

రాయగడ జిల్లా గుడారి ఎన్ఏసీ పరిధిలో చిరు వ్యాపారుల జీవనాధారం కోసం గుడారిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం, రహదారి పక్కన దుకాణాలు ఏర్పాటు చేసుకునేవారి కోసం గత ప్రభుత్వం ముఖ్యమంత్రి ఉపాధి ప్రణాళిక నిధులు ఖర్చు చేసి గుడారి ఎనఏసీ పరిధిలో దుకాణాలు, పార్కింగ్ ఇతర వసతులతో వెండింగ్ జోన్ పనులకు శ్రీకారం చుట్టారు. పనులు పూర్తయి రెండు సంవత్సరాలు గడిచినా వాటికి మోక్షం లభించలేదు. ప్రస్తుతం వెండింగ్ జోన్ తాగుబోతులకు అడ్డాగా మారింది.

జోన్ ఆవరణలో పెరిగిపోయిన పనికిరాని మొక్కలు

వినియోగించేలా చూస్తాం..

ఈ విషయమై కార్యనిర్వహణాధికారి ప్రదీప్‌కుమార్ పాఢి మాట్లాడుతూ.. గుడారి గ్రామానికి దూరంలో ఈ జోన్ ఏర్పాటు చేసిన మాట వాస్తవమేనని, ప్రస్తుతం వాటిని వినియోగించేలా చూస్తామని చెప్పారు.

ఇదీ పరిస్థితి..

2021-22 లో రాష్ట్ర ప్రభుత్వం గుడారిలో వెండింగ్ జోన్ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి ఉపాధి నిధులు రూ.64 లక్షలు విడుదల చేశారు. గుడారికి కిలోమీటరు దూరంలో రెవెన్యూ అధికారులు ఈ స్థలం ఎంపిక చేశారు. అనంతరం జోన్ పనులు ప్రారంభించి 18 నెలల్లో పనులు పూర్తి చేశారు. మొత్తం 30 షాపులు, ఈ జోన్ లోపల అన్ని సదుపాయాలు సమకూర్చారు. కానీ దాన్ని నేటికీ ప్రారంభించలేదు. దీంతో అక్కడ ప్రస్తుతం పనికిరాని మొక్కలు పెరిగి అధ్వానంగా ఉంది. దీనికి తోడు పాముల బెడద ఉందని పలువురు పేర్కొన్నారు. రెవెన్యూ సిబ్బంది స్థలం సర్వే చేస్తున్నప్పుడు స్థానికులు గుడారికి ఈ వెండింగ్ జోన్ దూరంగా ఉందని, ఇబ్బందులు పడతామని చెప్పినా పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు ఆ దుకాణాలు తెరిచినా వ్యాపారాలకు అనువుగా ఉండదని గుడారి వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న పిస్తోళ్లు

ఆపరేషన్ ధర్పాగఢ్ కింద 27 మంది అరెస్టు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా అక్రమ ఆయుధాలపై ఉక్కుపాదం మోపేందుకు చేపట్టిన ఆపరేషన్ ధర్పాగఢ్ అనే ప్రత్యేక డ్రైవ్ కింద పోలీసులు 27 మందిని అరెస్టు చేశారు. పోలీసు యంత్రాంగం ప్రకటించిన వివరాల మేరకు.. గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ ద్వారా 27 కేసులు నమోదు చేసి, 27 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి 36 అక్రమ ఆయుధాలు, 71 రౌండ్ల బుల్లెట్లు, 62 మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం, ఇతర మత్తు పదార్థాలు వినియోగించి వాహనాలు నడపడంపైనా ఈ ప్రత్యేక డ్రైవ్ లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా 519 కేసులు నమోదు చేసిన పోలీసులు, 211 వాహనాలను సీజ్ చేశారు. డీజీపీ వై.బి.ఖురానియా దిశానిర్దేశం మేరకు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు.

బిజద ఛాత్ర, యువ నేతల ఆందోళన

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని టాటా విద్యుత్తు నిర్వహణ సంస్థ (టీపీసీ ఓడీఎల్) కార్యాలయం వద్ద గురువారం ఛాత్ర, యువ బిజద నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేశారు. వినియోగదారులపై అడ్డగోలుగా ఛార్జీలు విధించడాన్ని టీపీసీ ఓడీఎల్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తోందని వారంతా నినాదాలు చేశారు. పేదలకు ఉచితంగా విద్యుత్తు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన భాజపా పెద్దలు అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించారన్నారు. ఛార్జీల పెరుగుదలకు ప్రైవేటు కంపెనీతో కుమ్మక్కయ్యారని ఆరోపించిన నేతలు స్మార్ట్ మీటర్లు తొలగించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

స్మార్ట్ మీటర్లు ప్రదర్శిస్తూ బిజద నేతల నినాదాలు

నేటి నుంచి ఏఐ-2025 సదస్సు: మంత్రి ముఖేష్

సమావేశానంతరం విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి ముఖేష్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఐటీ రంగానికి పెద్దపీట వేసిన రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నుంచి రెండు రోజులపాటు 'ఏఐ-2025' సదస్సు కేంద్రం సహకారంతో చేపడుతోందని ఐటీశాఖ మంత్రి ముఖేష్ మహాలింగ చెప్పారు. బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో మంత్రి అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఐటీ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి విశాల్‌దేవ్, కార్యదర్శి రంజన్ పాండే, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ముఖేష్ విలేకరులతో మాట్లాడుతూ... ఏఐ సేవలు కీలకమవుతుండగా, ఈ దిశగా సమగ్ర అవగాహనకు భారత్ ఇంపాక్ట్ సంస్థ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సీఎంను కలిసిన యూపీ మంత్రి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్ (యూపీ) వృత్తి విద్యా శాఖ మంత్రి కపిల్‌దేవ్ అగర్వాల్ బుధవారం రాత్రి భువనేశ్వర్ వచ్చారు. లోక్‌సేవాభవన్‌లో ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝిని మర్యాదపూర్వకంగా కలిశారు.

రాయగడలో రింగు రోడ్డుకు మోక్షం

రూ.కోట్లతో పనులు కొనసాగింపునకు డీపీఆర్ సిద్ధం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ వాసులను ఎప్పటినుంచో ఊరిస్తోన్న రింగు రోడ్డు కల నెరవేరనుంది. గతంలో కొంతమేర పూర్తి చేసుకొని అర్ధాంతరంగా ముగిసిన దీని నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. రూ.6 కోట్ల వ్యయంతో పనుల కొనసాగింపునకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధమైంది. జిల్లా కేంద్రంలోని ప్రధాన మార్గంలో వాహనాల రద్దీ నియంత్రణకు గతంలో రింగు రోడ్డు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయగా, కొంతమేర నిర్మించి వదిలేసిన విషయం తెలిసిందే. మజ్జిగౌరి మందిరానికి వెళ్లే రహదారిని అనుసంధానిస్తూ రాణిగూఢా ఫారం, డీవీసీ కూడలి మీదుగా చేపట్టిన నిర్మాణం కొన్ని కారణాల వల్ల అర్ధాంతరంగా ముగిసింది. స్థానిక కొత్తూరు సమీపాన మహర్షి విద్యామందిర్ కూడలి వరకు రహదారిని నిర్మించి వదిలేశారు. దీంతో అప్పటి నుంచి దీని నిర్మాణంపై సందిగ్ధత నెలకొంది. మళ్లీ ఇన్నాళ్లకు నిర్మాణం పనులకు డీపీఆర్ ఆమోదించడంతో ఆశలు చిగురించాయి. దీంతో పట్టణం మీదుగా ఉన్న ఎన్‌హెచ్-326పై వాహనాల రద్దీ తగ్గి రోడ్డు ప్రమాదాలు తగ్గేందుకు అవకాశాలు ఉన్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మహర్షి విద్యామందిర్ కూడలి వద్ద అర్ధాంతరంగా ముగిసిన రోడ్డు

7 మీటర్ల వెడల్పుతో

మహర్షి విద్యామందిర్ కూడలి నుంచి కస్తూరీనగర్‌లోని దధిబామన్ మందిరం మీదుగా సాయి ఇంటర్నేషనల్ కూడలి వరకు దీనిని నిర్మించనున్నారు. 7 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్న రహదారికి ఇరువైపులా మురుగునీటి కాలువ (డ్రైనేజీ) వ్యవస్థ నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకోసం రూ.6 కోట్లు అంచనా వ్యయాన్ని నిర్ణయించినట్లు పనుల శాఖ వర్గాలు తెలిపాయి. ఈ విషయమై ఆ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ అంబికేష్ మిశ్ర మాట్లాడుతూ పనుల విస్తరణకు ఆమోదం లభించిందన్నారు. విస్తరణ పనులు మొదలయ్యాక ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం.

జీతభత్యాలపై పునరాలోచించండి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పెంచిన జీతభత్యాలపై పునరాలోచించాలని, భాజపా ఎమ్మెల్యేలంతా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝిని గురువారం లిఖిత పూర్వకంగా కోరినట్లు శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి **ముఖేష్ మహాలింగ** చెప్పారు. భువనేశ్వర్‌లో మంత్రి విలేకరులతో మాట్లాడుతూ... భాజపా ఎమ్మెల్యేల సమావేశం నేపథ్యంలో వారంతా పెంచిన జీతాభత్యాలపై ప్రజలు వివిధ రకాలుగా వ్యాఖ్యానిస్తున్నందున పునః సమీక్షించాలని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారన్నారు. ఇటీవల ముగిసిన శాసనసభ శీతాకాల సమావేశాల్లో ఎమ్మెల్యేల నెల జీతం రూ.మూడున్నర లక్షలకు పెంచిన తీర్మానం ఆమోదం పొందిన సంగతి తెలిసిందే. ఈ విషయం ఉద్యోగ సంఘాలు, ప్రజల్లో చర్చనీయాంశమైంది.

పట్టుబడిన ప్రధాన నిందితుడు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్ బాలికపై సామూహిక అత్యాచారం ఘటనలో ప్రధాన నిందితుడు నిత్య ప్రకాష్ హత్తిని క్రైంబ్రాంచ్ అధికారులు గురువారం గంజాంలో అరెస్ట్ చేశారు. దీంతో అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు నిందితులు పట్టుబడగా, సహకరించిన మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు.. ఈ నెల 10న భువనేశ్వర్ దయనది పరిధిలోని శిశుపాలగడ వద్ద బాలికపై అత్యాచారం జరిగిన విషయం తెలిసిందే.

గదులు సరిపడక.. తరగతి గదిలోనే పడక

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: రాష్ట్రమంతటా చలి వణికిస్తోంది. సాయంత్రం 4 నుంచి ఉదయం 8 గంటల వరకు ఇంటి నుంచి బయటకు రావడం చాలా కష్టంగా మారుతోంది. ఇలాంటి పరిస్థితిలో ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులు నేలపై పడుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం మంచాలు, పరుపులు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని ఉంచడానికి గదుల్లేక విద్యార్థులు తరగతి గదిలో నేలపైనే నిద్రపోతున్నారు. ఈ సంఘటన గజపతి జిల్లా గుమ్మ సమితి పరిధిలోని కుజాసింగ్ ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో నెలకొంది.

తరగతి గదిలో నేలపై పడుకున్న విద్యార్థులు

గజపతి జిల్లాలోని గిరిజన ప్రాబల్య ప్రాంతమైన గుమ్మ సమితిలో కుజాసింగ్ ఉన్నత ప్రాథమిక పాఠశాల ఉంది. ఇక్కడ ఒకటి నుంచి అయిదో తరగతి వరకు 120 మంది విద్యార్థులు చదువుతున్నారు. వారిలో 40 మంది విద్యార్థులు వసతి గృహంలో ఉంటున్నారు. ప్రభుత్వం వాషింగ్ మెషీన్లు, మంచాలు, పడకలు ఇతర సామగ్రి అందించింది. కానీ వాటిని పెట్టడానికి గదులు లేక నిరుపయోగంగా మిగిలాయి.

చలితో వణికిపోతున్నాం...

మా పాఠశాలలో అనేక రకాల వస్తువులు ఉన్నప్పటికీ మేము ఉపయోగించలేకపోతున్నాం. దానికి ముఖ్య కారణం వసతి భవనం లేకపోవడమే. రాత్రిపూట, ఎంత చలిగా ఉన్నా ఒకే గదిలో నేలపైనే పడుకోవాల్సి వస్తోంది. వసతి భవనం నిర్మిస్తే మేలు జరుగుతుంది.

– జగబంధు, విద్యార్థి

పలుమార్లు ఉన్నతాధికారుల వద్ద ప్రస్తావించా...

నేను ఇక్కడ సంవత్సరం నుంచి బాధ్యతలు నిర్వహిస్తున్నాను. నేను రాకముందే ఆ వస్తువులన్నీ పాఠశాలకు వచ్చాయి. అప్పటి నుంచే అవి నిరుపయోగంగా ఉన్నాయి. ఈ విషయమై పదేపదే ఉన్నతాధికారుల వద్ద ప్రస్తావించినా ఫలితం లేదు.

– లక్ష్మీకాంత్ రౌత్, వసతి గృహ ఇన్‌ఛార్జి

ప్రభుత్వానికి ప్రతిపాదన చేశాం..

వసతి గృహ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించాం. భవనం మంజూరైతే తక్షణ నిర్మాణానికి చర్యలు తీసుకొని సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరిస్తాను.

-సోల్మాన్ రైకా, జిల్లా సంక్షేమ అధికారి

శ్రీక్షేత్ర కాలమానిని ఆవిష్కరణ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి గురువారం భువనేశ్వర్ లోక్‌సేవాభవన్‌లోని తన కార్యాలయంలో 'పూరీ శ్రీక్షేత్ర కాలమానిని -2026' (నూతన సంవత్సరం క్యాలెండర్) ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయపాలనాధికారి అరవింద పాఢి, పూరీ పాలనాధికారి దివ్యజ్యోతి పరిడ, ఎస్పీ ప్రతీక్ సింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరిస్తున్న సీఎం మోహన్, అధికారులు

నీటి కోసం మహిళల రాస్తారోకో

నవరంగపూర్, న్యూస్‌టుడే: ఆరు నెలలుగా తమ గ్రామానికి తాగునీటి సదుపాయం లేక అవస్థలు పడుతున్నామని గురువారం ఖాళీ బిందెలు, బకెట్లతో మహిళలు రాస్తారోకో చేసిన ఘటన నవరంగపూర్ జిల్లా జోరిగావ్‌లో జరిగింది. గురుసింగా పంచాయతీ కుసుమి గ్రామానికి వసుధ యోజనలో భాగంగా పైపుల ద్వారా తాగునీరు సరఫరా జరిగేది. ఆరు నెలల కిందట రహదారి నిర్మాణంలో భాగంగా పైపులను తొలగించడంతో నీటి సరఫరా ఆగిపోయిందన్నారు. నీటి కోసం కిలోమీటరు దూరం వెళ్లాల్సి వస్తోందని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవటంతో ఈ దిశగా రాస్తారోకో చేసినట్లు తెలిపారు. బీడీవో మధుసూదన్ మాఝి, తహసీల్దారు సుమంత్ పాత్ర, ఐఐసీ ప్రదీప్‌కుమార్ శబర్ ఘటనా స్థలానికి చేరుకొని నచ్చజెప్పడంతో నిరసనకారులు శాంతించి వెనుతిరిగారు.

బిందెలు, బకెట్లు పట్టుకొని రాస్తారోకో చేస్తున్న మహిళలు



హరిద్ర లేపనం అవతారంలో దేవతామూర్తులు

ధనుర్మాసం సందర్భంగా పర్లాఖెముండి పట్టణంలోని కేవిటి వీధిలో ఉన్న ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో దేవతామూర్తులకు పురోహితులు రాజగోపాలాచారి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం శ్రీ వ్రతంలో మూడో రోజు స్వామి దేవేరులతో హరిద్ర లేపనం అనుగ్రహించి భక్తులకు దర్శనమిచ్చారు.

– న్యూస్‌టుడే, పర్లాఖెముండి

(c) eenadu

విగ్రహం ఏర్పాటుపై నెలకొన్న వివాదం

● కాంగ్రెస్ తీరును తప్పుపడుతున్న భాజపా

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గోపి, పక్కన కాశీరాం తదితరులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే రామచంద్ర ఉలక (ప్రస్తుత ఎంపీ సంప్తగిరి తండ్రి) విగ్రహం ఏర్పాటుపై రెండు రాజకీయ పార్టీల మధ్య వివాదం నెలకొంది. దీనిపై భాజపా జిల్లా అధ్యక్షుడు గోపి ఆనంద్ అధ్యక్షతన సెరిగూడలోని పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. గజపతి కూడలిలో ఉలక విగ్రహం ఏర్పాటు చేయాలన్న ఆలోచన కృష్ణచంద్ర గజపతి వంటి మహానుభావులను అవమానపరచడమేనని భాజపా నేతలు అన్నారు. దీనికి తోడు పాదచారుల రహదారి (ఫుట్‌పాత్)పై ఉలక విగ్రహాన్ని నిర్మించడాన్ని వీరు తప్పుబట్టారు. ఇందుకు పురపాలక అధికారులు ఎలా అనుమతిచ్చారని ప్రశ్నించారు. ఇదంతా పరిశీలిస్తుంటే కాంగ్రెస్, బిజద దొందూదొందే అన్న సందేహాలు కలుగుతున్నాయని ఎద్దేవా చేశారు. అవసరమనుకుంటే విగ్రహాన్ని వేరేచోట ఏర్పాటు చేయాలని సూచించారు. కృష్ణచంద్ర గజపతి విగ్రహం ఇక్కడున్న కారణంగా దీనికి గజపతి కూడలి అనే పేరు వచ్చిందని గుర్తు చేశారు. అలాంటి ఇక్కడ ఉలక విగ్రహం ఏర్పాటును తామంతా వ్యతిరేకిస్తున్నామని భాజపా నేతలు పేర్కొన్నారు. సమావేశంలో భాజపా ఎస్టీ మోర్చా జాతీయ కార్యదర్శి కాశీరాం మాఝి, నేతలు బసంత్ ఉలక, కౌన్సిలర్ మంజుల మినియక తదితరులు పాల్గొన్నారు. మరోవైపు కాంగ్రెస్ నేతలు దీనిపై స్పందిస్తూ భాజపా రాజకీయం చేస్తోందని, ఎన్ని అడ్డంకులు ఎదురొచ్చినా డిసెంబర్ 24న విగ్రహావిష్కరణ ఖాయమని వెల్లడిస్తుండటం గమనార్హం.

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఉలక విగ్రహం

ప్రారంభానికి నోచుకోని దుకాణాలు

జయపురం, న్యూస్‌టుడే: ఏళ్లు గడుస్తున్నా పురపాలిక తరఫున జయపురం సమితి బాలియా పంచాయతీ బామునిపుట్ ప్రాంతంలో నిర్మించిన దుకాణాలు ప్రారంభానికి నోచుకోలేదు. మూడేళ్ల కిందట నిర్మించిన దుకాణాలు నేటికీ పంచాయతీ అధికారులకు అప్పగించలేదని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలో ఆ దుకాణాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయని, త్వరగా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' బీడీవో శక్తి మహాపాత్రను అడగ్గా, ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని, త్వరలో దుకాణాలు వ్యాపారులకు అందజేస్తామని తెలిపారు.

బహుభాషా నాటికోత్సవాలు

మేజర్ రమారమణ పాఢిను సత్కరిస్తున్న బీఈఎంసీ మేయరు దొలాయి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చ్యవుపట్నాయక్, నిర్వాహకులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక 'శాశ్వతి' నాటక సంస్థ 35వ వార్షికోత్సవాలు, అయిదో జాతీయ బహుభాషా నాటికోత్సవాలు బుధవారం రాత్రి ప్రారంభమయ్యాయి. స్థానిక కవి సూర్య రంగమంచ్‌లో జరిగిన ప్రారంభ సమావేశానికి నిర్వాహక సంస్థ అధ్యక్షుడు రామచంద్ర సాస్మల్ అధ్యక్షత వహించారు. బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) మేయరు సంఘమిత్ర దొలాయి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బ్రహ్మపుర మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రమేష్ చంద్ర చ్యవుపట్నాయక్, ఇతర ప్రముఖులు అశోక్ కర్, జామినికాంత్ దాస్ తదితరులు పాల్గొన్నారు. రంగస్థల ప్రముఖుడు మేజర్ రమారమణ పాడిని సత్కరించారు.

మొక్కలు నాటి పర్యావరణం పరిరక్షించండి

సమావేశంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ మునీంద్రా, నాగరాజు తదితరులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అటవీశాఖ అధికారి నాగరాజు అన్నారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ మునీంద్రా హన్నాగ, జిల్లా ముఖ్య వైద్యాధికారి ఎం.ఎం. అలీ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో అడవులకు నిప్పు ఘటనల నివారణకు తీసుకునే చర్యలపై సిబ్బందితో చర్చించారు. నాగరాజు మాట్లాడుతూ గతేడాది జిల్లాలోని 1,213 ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరిగాయని తెలిపారు. అగ్నిప్రమాద నివారణ, నిర్వహణ కోసం ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్లు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర పాఠశాలల నెట్‌బాల్ పోటీల్లో రన్నర్ గంజాం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: నయాగఢ్ జిల్లాలోని రణపూర్‌లో ఈ నెల 16 నుంచి 18 వరకు జరిగిన రాష్ట్ర పాఠశాలల నెట్‌బాల్ పోటీల్లో గంజాం బాలికల జట్టు ద్వితీయ స్థానం దక్కించుకుంది. గురువారం సాయంత్రం నిర్వహించిన బాలికల విభాగంలో గంజాం బాలికల జట్టు తుదిపోరులో కటక్ జిల్లా జట్టు చేతిలో ఓడిపోయి రన్నర్‌గా నిలిచింది. గంజాం జిల్లా వ్యాయామ విద్యాధికారి భగీరథ స్వయిన్ ఆయా వివరాలను గురువారం సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. గంజాం బాలికలు క్వార్టర్, సెమీఫైనల్, ఫైనల్ మ్యాచులలో ఉత్తమ ఆట ఆడారని, పోటీల్లో రెండోస్థానం పొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. జట్టుతో కోచ్, మేనేజర్లుగా పింటు బెహరా, రశ్మిత నాయక్ రణపూర్‌కు వెళ్లినట్లు ఆయన తెలిపారు.

ట్రోఫీతో గంజాం బాలికలు. చిత్రంలో కోచ్, మేనేజరు తదితరులు

మండీలు ప్రారంభించండి

సరఫరా అధికారికి వినతి పత్రాన్ని అందజేస్తున్న అన్నదాతలు

జయపురం, నవరంగపూర్, న్యూస్‌టుడే: ఖరీఫ్ సాగుకు సంబంధించిన మండీలు త్వరగా ప్రారంభించాలని కోరుతూ గురువారం జయపురం సబ్‌డివిజనల్ రైతు సంఘం ఎడిటర్ నరేంద్రకుమార్ ప్రధాన్ నేతృత్వంలో జిల్లా సరఫరా అధికారి మానస్ మహాపాత్రకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నెల 11న మండీ ప్రారంభం అవ్వాలి కానీ నేటికీ ప్రారంభం కాకపోవటంతో ధాన్యం కొనుగోలు జరగడం లేదు. జనవరి 9 వరకు మండీ జరుగుతుందని టోకెన్లు అందజేశారు. టోకెన్ సమయం పొడిగించాలని కోరారు.

● నవరంగపూర్‌లో ప్రారంభం

నవరంగపూర్ జిల్లాలో గురువారం ఖరీఫ్ మండీ ప్రారంభమైంది. విద్యాశాఖ మంత్రి నిత్యానందగండ్ దీనిని ప్రారంభించారు. డాబుగావ్ ఎమ్మెల్యే మనోహర్ రంధారి పాలనాధికారి డా.మహేశ్వర్ స్వయి, అదనపు కలెక్టర్ తపన్‌కుమార్ ఖుంటియా తదితరులు పాల్గొన్నారు.

'సారొగొ పుల్లో-2025' ప్రారంభం

సంచిక ఆవిష్కరిస్తున్న మంత్రి నిత్యానంద, అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని ప్రదర్శనా మైదానంలో 'సారొగొపుల్లో-2025' (స్వర్ణ పుష్పాలు) బాలల మూడు రోజుల వేడుకలు గురువారం సాయంత్రం విద్య, మైనార్టీ, ఆదివాసీ సంక్షేమశాఖ మంత్రి నిత్యానంద గొండ్ ప్రారంభించారు. శాఖ అధికారులతో కలిసి సంచికను ఆవిష్కరించారు.

ఐఐటీ ఖరగ్‌పూర్-స్టాన్ ఫర్డ్ సహకారంతో బలోపేతం

ఇరు పక్షాల ప్రతినిధులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఐఐటీ ఖరగ్‌పూర్ డైరెక్టర్ ఆచార్య సుమన్ చక్రవర్తి స్టాన్ ఫర్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, పూర్వ స్మృతులతో పాటు భవిష్యత్తు గ్లోబల్ సహకారానికి కొత్త దిశను సూచించారు. 2026లో ప్లాటినం జూబ్లీ సందర్భంగా స్టాన్ ఫర్డ్ విశ్వవిద్యాలయ ప్రతినిధి బృందం ఐఐటీ ఖరగ్‌పూర్ సందర్శించనుంది.

జ్ఞాన మందిరం ప్రారంభోత్సవం

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: సద్గురు శ్రీ అర్జున్ మహారాజ్ స్థాపించిన దివ్య దర్శన్ సంఘం జ్ఞాన మందిరం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. బుధవారం గుణుపురం సమితి శిరిజలి పంచాయతీ పరిధి విజయాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ మందిరాన్ని కేంద్ర కమిటీ సభ్యులు రవీంద్రనాథ్ మహంతి, కేశవ సెరి ప్రారంభించారు. అర్జున్ మహారాజ్ భారీ చిత్రపటాన్ని ప్రత్యేక రథంపై ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

ఊరేగింపులో భక్తులు

కేంద్ర మాజీ మంత్రి టుడుకు ఘన స్వాగతం

పలాస రైల్వే స్టేషన్‌లో టుడుకు స్వాగతం పలుకుతున్న నబ కిశోర్ సబర్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా భాజపా పరిశీలకుడిగా నియమితులైన నేపథ్యంలో కేంద్ర మాజీ మంత్రి బిశ్వేశ్వర టుడుకి ఘనంగా స్వాగతం పలికారు. గజపతి జిల్లాలో మూడు రోజుల పర్యటన భాగంగా పర్లాఖెముండి పట్టణంలోని సర్క్యూట్ భవనానికి గురువారం చేరుకున్నారు. అనంతరం నాయకులతో సమావేశమై పార్టీ అభివృద్ధిపై చర్చించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు నబ కిశోర్ సబర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుకాణాలు తొలగించాలంటూ నోటీసులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణం పంచానన్ మందిర్ - క్రిస్టియన్ సాహి చౌక్ ప్రాంతంలో పురపాలిక స్టాల్స్ అక్రమంగా నిర్మించారని వెంటనే ఖాళీ చేయాలని పురపాలిక నోటీసులు జారీ చేసింది. దాదాపు 20 ఏళ్లుగా ఆ దుకాణాలపై ఆధారపడి ఉన్నామని, అకస్మాత్తుగా ఖాళీ చేయమనటం న్యాయం కాదని, తమ కుటుంబాలు రోడ్డున పడతామని గురువారం వ్యాపారులు సబ్‌కలెక్టర్ సస్యరెడ్డిని కలిసి వాపోయారు. దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని అధికారి హామీ ఇవ్వటంతో వ్యాపారులు వెనుతిరిగారు.

ముగిసిన రెడ్ క్రాస్ శిక్షణ శిబిరం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా రాయగడ సమితిలోని గంజాపాలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గత మూడు రోజులుగా నిర్వహించిన జూనియర్ రెడ్ క్రాస్ విద్య, శిక్షణ శిబిరం గురువారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోహన ఎమ్మెల్యే దాశరథి గమాంగ్ పాల్గొన్నారు. జిల్లా విద్యాధికారి ఎస్. గిరిహరి, మనోజ్ కుమార్ బెహరా పాల్గొన్నారు.

సుందరం గురుస్వామికి నివాళులు

పీఠంలో పూజలు చేయిస్తున్న రాజేష్ శర్మ. చిత్రంలో గోపాలకృష్ణ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర, ఖుర్దారోడ్, అస్కా, శ్రీకాకుళం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ముంబయి గురుస్వామిగా పేరొందిన దివంగత ఎ.ఆర్.సుందరం గురుస్వామి వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో ఆయన శిష్య బృందం గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక మంగళవారం పేటలో సేవాసంఘం ఆశ్రమంలోని పీఠంలో ఉదయం మణికంఠ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం బ్రాహ్మణ సమారాధన జరిగింది. ఆయా కార్యక్రమాలను వేద పండితుడు వనమాలి రాజేష్ శర్మ నిర్వహించారు. అనంతరం వందలాది మంది అయ్యప్ప స్వామి దీక్షాధారులకు ప్రసాద సేవనం ఏర్పాటు చేశారు. సుందరం గురుస్వామి శిష్య బృందం ఆర్.సూర్యనారాయణ గురుస్వామి, కె.రామ కృష్ణ ఆచారి గురుస్వామి, ఎస్.హేమచంద్ర గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం

కార్యక్రమంలో పాల్గొన్న ఝూన్సీ, దేవ్‌రాజ్, దేవాసిస్

సిమిలిగుడ, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ప్రిన్సిపల్ ఝూన్సీ సింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థుల్లో అధ్యాపకులు దేవరాజ్ నాయక్, దేవసేస్ పట్నాయక్, గీత పట్నాయక్ పాల్గొన్నారు.

మీడియా ప్రతినిధులు ప్రజాస్వామ్యానికి వెన్నెముక

నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రారంభించిన అతిథులు, పాత్రికేయులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: మీడియా ప్రతినిధులు ప్రజాస్వామ్యానికి వెన్నెముక లాంటి వారని నవరంగపూర్ జిల్లా రాయ్‌కార్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ తరఫున గురువారం జరిగిన రెండో వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన విద్యాశాఖ మంత్రి నిత్యానంద్‌గండ్ అన్నారు. జిల్లా అధ్యక్షుడు పి.ప్రకాష్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ... నిష్పాక్షిక వార్తలను అందించడంలో జర్నలిస్టులు కీలక పాత్రను పోషిస్తారన్నారు. పట్టణంలో యూనియన్ భవనం నిర్మాణం కోసం ఎమ్మెల్యే ఫండ్స్ నుంచి రూ.5 లక్షలు అందజేసినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రారంభించారు.

ఫైనల్‌కు చేరిన రైజింగ్ స్టార్స్

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: గుణుపురం సబ్ డివిజన్ స్థాయి చౌధరి, ఇడితాల్ క్రికెట్ పోటీల్లో గుణుపురానికి చెందిన రైజింగ్ స్టార్ క్రీడాకారుల జట్టు ఫైనల్‌కు చేరుకుంది. బుధవారం సాయంత్రం జరిగిన పోటీలో జగన్నాథ్‌పూర్ జట్టుపై విజయం సాధించినట్లు బీడీవో స్వస్థిక్ జమాదార్ తెలిపారు.

కార్యాలయానికి సైకిల్‌పై వెళ్లిన పాలనాధికారి

కలెక్టర్ దిలీప్

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: భద్రక్ కలెక్టర్ దిలీప్ రౌత్రాయ్ సైకిల్‌పై కార్యాలయానికి వెళ్లి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. ఎలాంటి ఆర్భాటాలకు పోకుండా కలెక్టర్ ఇలా వెళ్లడాన్ని అందరూ ప్రశంసిస్తున్నారు. దీనిపై దిలీప్ స్పందిస్తూ అధికారిక పర్యటనలు లేకపోవడం, ఇంటి నుంచి కార్యాలయానికి తక్కువ దూరం కావడంతో ఇలా వచ్చానని, దీనివల్ల ఆరోగ్యంతో పాటు పెట్రోల్ వినియోగం తగ్గి పర్యావరణానికి మేలు చేస్తుందని పేర్కొన్నారు.

జనవరి 23 నుంచి వంశధార వసంతోత్సవాలు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురం పట్టణంలో జనవరి 23 నుంచి 28 వరకూ వంశధార వసంతోత్సవాలు నిర్వహించేందుకు తీర్మానించారు. ఈ మేరకు బుధవారం గుణుపురం కన్యకాపరమేశ్వరి ఆలయంలో సమావేశం నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అక్షయ్ కుమార్ దాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వైభవంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యదర్శి రంజిత్ పాఢి, మాజీ ఎమ్మెల్యేలు రఘునాథ్ గొమాంగో, త్రినాథ్ గొమాంగో, పురాధ్యక్షురాలు మమత గౌడ తదితరులు పాల్గొన్నారు.

వేదికపై అక్షయ్ దాస్, రంజిత్, రఘునాథ్, త్రినాథ్ తదితరులు

గజపతి ఉత్సవాలకు సన్నాహక సమావేశం....

వేదికపై ఏడీఎం మునీంద్రా, ఇతరులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణం గజపతి ఉత్సవాల కోసం రెండో సన్నాహక సమావేశం రెవెన్యూ ఏడీఎం మునీంద్రా అధ్యక్షతన గురువారం సాయంత్రం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి, జడ్పీ అధ్యక్షుడు గవర తిరుపతిరావు, అదనపు కలెక్టర్ ఫాల్గుణ మాఝి, సబ్ కలెక్టర్ అనూప్ పండా, పురపాలక అధ్యక్షురాలు నిర్మల శెరి తదితరులు పాల్గొని జనవరి 18 నుంచి 20 వరకు గజపతి ఉత్సవాలు, 21, 22 తేదీలలో పల్లిశ్రీ మేళ నిర్వహిస్తారని తెలిపారు.

జాతీయ రహదారి అభివృద్ధికి కృషి

విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కడం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సిమిలిగుడ పట్టణంలో ట్రాఫిక్ సమస్య దృష్ట్యా జాతీయ రహదారి అభివృద్ధికి కృషి చేస్తానని పొట్టంగి ఎమ్మెల్యే రామచంద్ర కడం అన్నారు. దమన్‌జోడి కూడలి నుంచి సునాబెడ వరకు జాతీయ రహదారి డబల్ రోడ్డు పనులు కోసం కడం గురువారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ పనులు మళ్లీ ప్రారంభమవుతాయన్నారు. జిల్లా పరిషత్ సభ్యులు మోహన్ జానీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సోనియా మజ్జి, ఎంపీ ప్రతినిధి జగత్ రాయ్ కిన్ బుడి, ఎమ్మెల్యే ప్రతినిధి మహేశ్వర్ కిలో పాల్గొన్నారు.

అథ్లెటిక్స్, హాకీ మైదానాల పరిశీలన

అథ్లెటిక్స్ మైదానంలో ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రవుర్కెలాలోని బిర్సా ముండా హాకీ మైదానం, అథ్లెటిక్స్ మైదానాలను ఉన్నతాధికారులు పరిశీలించారు. రాష్ట్ర అభివృద్ధి కమిషనర్ అనూగార్గ్, గృహ, పట్టణాభివృద్ధి శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శి ఉషా పాడిలు బుధవారం ఆయా మైదానాలను సందర్శించి వాటి అభివృద్ధిపై చర్చించారు. జిల్లా అధికారులు, క్రీడాశిక్షకులు, క్రీడాకారులతో కలిసి మాట్లాడారు. మైదానాల్లో సౌకర్యాలు, కేంద్రాల్లో శిక్షణ, క్రీడా వసతి గృహాలపై సమీక్షించారు.

బంద్‌కు కృషక్ సంఘటన పిలుపు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మండీల్లో అంతా సవ్యంగా లేదు. సకాలంలో ధాన్యం కొనుగోలు జరగడం లేదు. అన్నదాతలకు టోకెన్ల సమస్య ఇబ్బందులకు గురి చేస్తోందన్న కారణాలతో కృషక్ సురక్షా సంఘటన శుక్రవారం (19న) సంబల్‌పూర్ జిల్లా బంద్‌కు పిలుపునిచ్చింది. సంఘటన అధికార ప్రతినిధి సరోజ్ మహంతి గురువారం సంబల్‌పూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ... అత్యవసర సేవలు, రాకపోకలు మినహా మిగతావన్నీ అడ్డుకుంటామని ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు రైతు సంఘాలు ఆయాచోట్ల ప్రదర్శనలు, పికెటింగ్ చేస్తాయన్నారు.

ఉత్సవాలు సజావుగా సాగేలా చూడు తల్లీ

అమ్మవారి మందిరంలో పరబ్ నిర్వాహక కమిటీ సభ్యులు

కొరాపుట్, న్యూస్‌టుడే: లోకోత్సవంగా ప్రారంభమై జాతీయ హోదా పొందిన పరబ్ ఉత్సవాలు 22 వరకు ప్రత్యేక పరబ్ మైదానంలో జరిపేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వేడుకలు సజావుగా సాగాలని గురువారం ఉదయం గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ఉత్సవ నిర్వాహక కమిటీ, కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అన్ని గ్రామాలకు పక్కా రహదారులు

శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పవిత్ర, సస్మిత తదితరులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: బందుగాం సమితిలో కుమాగుండ నుంచి తురుకూ గ్రామం వరకు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రహదారి నిర్మాణం కోసం ఎమ్మెల్యే పవిత్ర గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రవాణా సదుపాయాలు మెరుగుకు అధిక ప్రాధాన్యతం ఇస్తామన్నారు. జిల్లా పరిషత్ అధ్యక్షురాలు సస్మిత, సర్పంచి ఇరామా కద్రక, సమితి అధ్యక్షురాలు లక్ష్మీ మాణిక్య, సమితి సభ్యులు మిందు కద్రక తదితరులు పాల్గొన్నారు.

తెలుగు పాఠశాలలకు పుస్తకాలు అందజేత



ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ బెంగాల్‌లోని 20 ప్రాథమిక, ఏడు ఉన్నత తెలుగు పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు అందించామని ఆంధ్రా ఉన్నత మాధ్యమిక పాఠశాల టీచర్ ఇంచార్జ్ డా.కర్రి తారకేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలో జనవరి నుంచి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంది. దీంతో తెలుగు పాఠశాలలకు జనవరి 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే బుక్ డే రోజునే పాఠ్యపుస్తకాలు అందజేసే పని నిరాటంకంగా సాగుతుందని తెలిపారు.

మూడు నెలల్లో 9 మంది మృతి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లాలో కొట్పాడ్ సమీపంలోని ఆశ్రమ పాఠశాలలో ఘోరమైన ప్రమాదం చోటు చేసుకుని విద్యార్థి మృతిచెందిన విషయం విదితమే. సంఘటన జరిగిన వెంటనే బిజద మాజీ ఎంపీ ప్రదీప్ మాఝి అక్కడికి చేరుకున్నారు. ఆశ్రమ పాఠశాల సిబ్బంది తలుపులు తెరవకపోవడంతో కొట్పాడ్ జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. గత 3 నెలల్లో 9 మంది గిరిజన విద్యార్థులు ఆశ్రమాల్లో మృతిచెందారని నేతలు అధికారులపై విరుచుకుపడ్డారు. ఈ ఘటనలకు బాధ్యత వహించి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నిత్యానంద గొండ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులపై ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ మంత్రి పద్మిని దియాన్, మాజీ ఎమ్మెల్యే చంద్ర శేఖర్ మజ్జి, పార్టీ నేతలు రాస్తారోకోలో పాల్గొన్నారు. జయపురం సబ్ కలెక్టర్ సస్యరెడ్డి, కొట్పాడ్ తహసీల్దారు ట్వింకిల్ శెట్టి, సమితి అభివృద్ధి అధికారి మనోజ్ నాయక్, సంక్షేమ అధికారి ఆకాష్ జెనా తదితరులు చేరుకొని ఆందోళనకారులతో చర్చించారు.

డుడుమా జలపాతం రహదారి మరమ్మతులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్‌లో ప్రముఖ పర్యాటక కేంద్రమైన రాణి డుడుమా జలపాతం రహదారి మరమ్మతులు ప్రారంభమయ్యాయి. ఇటీవల కాలంలో ఈ జలపాతం అందాలు చూసేందుకు భారీ ఎత్తున పర్యాటకులు తరలి వస్తున్నారు. ఒకపక్క అధ్వానమైన రోడ్డు, మరో పక్క పార్కింగ్ సదుపాయం లేక వచ్చిన వారంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వచ్చే వారం నుంచి క్రిస్మస్ సెలవులతోపాటు, కొత్త సంవత్సరం వస్తుండటంతో రద్దీ పెరుగుతుందని సమితి కేంద్రం ద్వారా రోడ్డు మరమ్మతుల పనులు గురువారం ప్రారంభమయ్యాయి.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

నాలుగు రోజుల తరువాత మృతదేహం లభ్యం

గాలింపు చర్యలు చేపడుతున్న అగ్నిమాపక సిబ్బంది

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: నాలుగు రోజుల కిందట గల్లంతైన పీహెచ్‌డీ విద్యార్థి మృతదేహం బుధవారం సాయంత్రం లభ్యమైన ఘటన సుందర్‌గఢ్‌లో చోటు చేసుకుంది. పోలీసులు, అగ్నిమాపక అధికారులు తెలిపిన వివరాల మేరకు.. రవుర్కెలా ఎన్ఐటీ గణితశాస్త్ర విభాగం విద్యార్థి దీపేశ్‌ప్రధాన్ ఐబీ నదిలో గల్లంతయ్యాడు. కొనాకుండ ప్రాంతం వద్ద గల్లంతైన ఆయన మృతదేహం సుబ్దేగ సమితి యమున పంచాయతీ బైష్ణబాహల్ గ్రామం సమీపంలో బాలిఘాట్ వద్ద లభ్యమైంది. ఆదివారం నుంచి గాలింపు చర్యలు చేపడుతున్న అగ్నిమాపక సిబ్బంది ఎట్టకేలకు మృతదేహాన్ని గుర్తించారు. తొలసార పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని సుందర్‌గఢ్ జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు.

చెరువులో మునిగి బాలుడి మృతి


రాహుల్ (పాత చిత్రం)

పర్లాఖెముండి: చెరువులో మునిగి బాలుడు మృతి చెందిన ఘటన ఆదర్శ ఠాణా పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఠాణా అధికారి ప్రశాంత్ భూపతి తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్మ సమితి జీబ పంచాయతీకి చెందిన రాహుల్ ప్రధాన్(5) సాయంత్రం నుంచి కనిపించలేదు. రాత్రి 10 గంటల సమయంలో బాలుడు మృతదేహం చెరువులో తేలి ఉండగా స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పరీక్ష నిమిత్తం జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు.

ప్రమాదంలో వ్యక్తి మృత్యువాత

జయపురం, న్యూస్‌టుడే: వంతెనపై నుంచి కింద పడి వ్యక్తి మృతి చెందిన ఘటన జయపురం పట్టణంలో జరిగింది. ఐఐసీ సచ్చీంద్ర ప్రధాన్ తెలిపిన వివరాల ప్రకారం.. అంతదా పంచాయతీకి చెందిన లచ్మన్ బాగ్(48) బుధవారం రాత్రి బామగూడ - అంతా రహదారి మీద ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వాహనం అదుపుతప్పి వంతెన పైనుంచి పడిపోయాడు. ఉదయం స్థానికులు గుర్తించి ఆయన్ను ఆసుపత్రిలో చేర్చగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు.

విద్యార్థి హత్యకేసులో 8 మంది అరెస్టు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని కిస్ విద్యాసంస్థ 9వ తరగతి విద్యార్థి శిబి ముండ హత్యకేసులో పోలీసులు 8 మందిని అరెస్ట్ చేసి గురువారం కోర్టులో హాజరుపరిచారు. ఇటీవల శిబిముండ కిస్ వసతి గృహంలోని తన గది బాత్‌రూం (స్నానాలగది)లో మృతి చెంది కనిపించాడు. తమ కుమారుడ్ని హత్య చేశారని కేంఝర్‌కు చెందిన బాలుని తల్లిదండ్రులు కమిషనరేట్ పోలీసులకు లిఖిత ఫిర్యాదు చేశారు. తర్వాత జరిగిన దర్యాప్తులో ఇది హత్యేనని ప్రాథమికంగా తెలిసింది. మరోవైపు ఈ ఘటనకు సంబంధించి నివేదిక 3 రోజుల్లోగా సమర్పించాలని కేంద్రశిశు సురక్షా కమిషన్ ఖుర్దా జిల్లా పాలనాధికారి, పోలీసు అధికారులకు ఆదేశించింది.

విజిలెన్స్ వలలో ఠాణా అధికారిని

సుకుమా హాంసద

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా దశమంత్‌పూర్ ఠాణా అధికారిని సుకుమా హాంసద విజిలెన్స్ వలలో చిక్కుకున్నారు. అధికారులు అందించిన వివరాల ప్రకారం.. ఒక కేసుకు సంబంధించి కేసు డైరీ కోసం రూ.20 వేలు డిమాండ్ చేయగా బాధితులు జయపురం విజిలెన్స్ అధికారులను ఆశ్రయించారు. దీంతో విజిలెన్స్ అధికారులు డీఎస్పీ నేతృత్వంలో ఒక బృందం గురువారం ఉదయం రూ. 20 వేలు తీసుకుంటుండగా ఠాణా అధికారిని సుకుమాను పట్టుకున్నారు. అనంతరం రెండు చోట్ల తనిఖీలు చేపట్టారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని విజిలెన్స్ అధికారులు తెలిపారు.

ఏటీఎం కేంద్రంలో చోరీ యత్నం: ఒకరి అరెస్టు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఝార్సుగుడ జిల్లా బెల్‌పహార్ పోలీసు స్టేషన్ పరిధిలో సన్ సిటీ హోటల్ సమీపంలోని ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రంలో ఈ నెల 13న అర్ధరాత్రి చోరీ యత్నం జరిగింది. పోలీసులు సకాలంలో స్పందించడంతో చోరీ యత్నానికి పాల్పడిన నిందితులు సిలిండరు, గ్యాస్ కట్టర్ తదితరాలు అక్కడే వదిలి కారులో పరారయ్యారు. రెంగాలీ ఠాణా పరిధిలో తర్వాత పోలీసులు కారును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని, వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టి అనుగుల్ జిల్లా జార్పడ ఠాణా పరిధిలోని దుర్గాపూర్‌కు చెందిన కృష్ణచంద్ర సాహు(38)ను అరెస్టు చేసి బుధవారం న్యాయస్థానానికి తరలించారు. ఓ కారు, గ్యాస్ సిలిండరు, గ్యాస్ కట్టర్ యంత్రం, చేతి తొడుగులు తదితరాలు స్వాధీనం చేసుకున్నామని ఝార్సుగుడ ఎస్పీ రెడ్డి రాఘవేంద్ర గుండాల రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో మిగిలిన నిందితుల్ని అరెస్టు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

దుంగలు స్వాధీనం చేసుకున్న అధికారులు

రాయగడ పట్టణం: ఒడిశా విజిలెన్స్ అటవీ విభాగానికి చెందిన అధికారులు జగత్సింగ్‌పూర్‌లో భారీగా కలప దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అటవీ శాఖ వర్గాల సమాచారం మేరకు బ్లిరిడ్జ్ పోలీస్ స్టేషన్ పరిధి తెంతులియ గ్రామంలో మూడు చోట్ల అక్రమంగా నిల్వ చేసిన దుంగలను సీజ్ చేశారు. వీటి విలువ రూ. 7.70 లక్షలకు పైగా ఉంటుందని అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న కలప 276.52 క్యూబిక్ అడుగులు ఉందని, వీటిని ఎవరు నిల్వ చేశారన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

(c) eenadu

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లొకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కులో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

దార్శనికుడు కొత్త సచ్చిదానందమూర్తి

కొత్త సచ్చితానందమూర్తి సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న హరిబాబు, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, వీసీ రజని తదితరులు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: విజ్ఞాన దార్శనికుడు, తాత్విక విశ్లేషకుడు ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి నేటి తరానికి స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తారని ఒడిశా గవర్నర్ డా. కంభంపాటి హరిబాబు అన్నారు. ఎచ్చెర్ల మండలంలోని డా. బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో 'ద రోల్ ఆఫ్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ ఇన్ ఇండియా కల్చర్ అండ్ రెలిజియన్: పెర్స్‌పెక్టివ్ ఆఫ్ కె.ఎస్.మూర్తి' అనే అంశంపై రెండు రోజులపాటు కొనసాగే జాతీయ సదస్సును గురువారం ప్రారంభించారు. విశ్వహిందూ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ.. ప్రస్తుతం క్షీణిస్తున్న మానవీయ విలువలు, దిగజారుతున్న నైతికతకు చక్కని చికిత్స సచ్చిదానందమూర్తి సైద్ధాంతిక ఆలోచనలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం (ఎన్ఈపీ) గురించి దశాబ్దాల కిందటే ఆయన ప్రస్తావించారన్నారు. అధ్యాపకుడు, విద్యార్థి మధ్య సత్యాన్వేషణ బంధం ఉండాలని అప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందని చెప్పేవారని యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గుర్తు చేశారు. ఇండియన్ ఫిలాసఫికల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆచార్య ఎస్.పన్నీర్ సెల్వం, బ్రహ్మపుర వర్సిటీ వీసీ ఆచార్య గీతాంజలి దాస్ మాట్లాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బీఆర్ఏయూ వీసీ ఆచార్య కె.ఆర్.రజని, రిజిస్ట్రార్ బిడ్డికి అడ్డయ్య, వర్సిటీ ఆచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సచ్చిదానందమూర్తిపై ప్రచురించిన సావనీర్‌ను అతిథులు ఆవిష్కరించారు.

స్మారక టెన్నికాయిట్ ఓపెన్ టోర్నమెంట్

పలాస క్రీడామైదానం వేదికగా క్రీడాప్రోత్సాహకుడు సురేష్‌రెడ్డి స్మారక టెన్నికాయిట్ ఓపెన్ టోర్నమెంట్ గురువారం నిర్వహించారు.

డబుల్స్‌లో బాలుర విభాగంలో విజేతలుగా సీహెచ్. తారకేశ్వరరావు, కె.ప్రవీణ్‌కుమార్, ద్వితీయ స్థానంలో ఎల్.దిలీప్, బి.సిద్ధార్థ, తృతీయస్థానంలో ఎం.దామోదర, ఎం.మణికంఠ, బాలికల విభాగంలో విజేతలుగా కె.ఇందు, టి.లావణ్య, ద్వితీయ స్థానంలో ఎం.ప్రియదర్శిని, కె.కావ్య, తృతీయస్థానంలో కె.జ్యోతిక, వై.మాధవి నిలిచారు. వీరికి జ్ఞాపికలు అందించారు. ప్రధానోపాధ్యాయుడు పి.రవికుమార్, క్రీడాప్రోత్సాహకుడు భద్రయ్య, రాష్ట్ర టెన్నికాయిట్ సంఘ ఉపాధ్యక్షుడు పి.తవిటయ్య, జిల్లా సంఘ అధ్యక్షుడు సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా సునీత, రామారావు, షేక్‌మహమ్మద్ వ్యవహరించారు. – న్యూస్‌టుడే, పలాస క్రీడలు

గడ్డి కాల్చొద్దు.. భూసారం తగ్గించొద్దు

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం, వజ్రపుకొత్తూరు

గ్రామాల్లో వరి గడ్డి దహనం చేస్తుండటంతో ప్రాణవాయువు నాణ్యత తగ్గుతోంది. భూసారానికి ముప్పు వాటిల్లుతోంది. వరి మోడులు కాల్చడంతో భూమి వేడెక్కి, పంట దిగుబడికి అవసరమైన భాస్వరం, పొటాష్, జింకు, నత్రజని తదితర మూలకాలు నశించిపోతాయి. నేలలో ఉండే శిలీంద్రాలు చనిపోతాయి. భూమికి అందాల్సిన సేంద్రియ కార్బన్ అందకుండా పోతుంది. కార్బన్ డయాక్సైడ్ విడుదలై వాయు కాలుష్యంతో పర్యావరణానికి నష్టం వాటిల్లుతుంది. భూమికి మేలు చేసే వానపాములు, నత్తలు, పీతలు ఇతర మిత్ర పురుగులు ఆ వేడికి చనిపోతాయి. దీంతో నేల సారం కోల్పోతుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

వజ్రపుకొత్తూరు రిట్టపాడు వద్ద పొలంలో..

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో సుమారు 62 వేల ఎకరాల్లో వరి సాగవుతోంది. గతంలో కూలీలతో కోతలు సాగేవి. దాదాపు భూమికి 3 నుంచి 4 అంగుళాల ఎత్తులో కోసేవారు. ప్రస్తుతం యంత్రాలతో పంటను కోస్తుండటంతో అడుగుకు పైగా ఎత్తులో వరి మోడులు ఉండిపోతున్నాయి. కోసిన గడ్డిని కూడా అలాగే ఉంచేస్తున్నారు. పొలంలో నీరు పెడితే గడ్డి కుళ్లేందుకు నెల సమయం పడుతుండటంతో నిప్పు పెట్టేందుకే మొగ్గు చూపుతున్నారు. దీని వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉంది. గతంలో వరి కుప్పలు, పక్క పొలాల్లో భద్రపరిచిన ధాన్యం బస్తాలు దగ్ధమైన ఘటనలున్నాయి.

ఇలా చేస్తే మేలు

ఎండుగడ్డి కాల్చడం మంచిది కాదు. దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. కోతలయ్యాక వారం రోజుల పాటు నీరు పెట్టాలి. దీంతో భూమిలోని వేడి బయటకు వస్తుంది. అనంతరం సూపర్ ఫాస్ఫేట్, 20 కిలోల యూరియా జల్లుకోవాలి. దీంతో కొద్ది రోజులకు గడ్డి కుళ్లిపోతుంది. అనంతరం దుక్కులు చేయాలి. అప్పుడే భూసారం పెరిగి, దిగుబడులు పెరుగుతాయి.

– భవానీ శంకర్, ఏడీఏ, సోంపేట

పోరాట యోధుల సంస్మరణ సభ

నివాళులర్పిస్తున్న నాయకులు

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన అష్ఫాఖుల్లాఖాన్, రాంప్రసాద్ బిస్మిల్, రోషన్ సింగ్, రాజేంద్రనాథ్ లహరిలను స్మరించుకుంటూ మాకన్నపల్లిలో దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం(డీపీఎం) ఆధ్వర్యంలో గురువారం వారి 98వ సంస్మరణ సభ నిర్వహించారు. తొలుత వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం నాయకులు, పౌరహక్కుల సంఘం, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ, ఇతర ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ వీరుల స్ఫూర్తితో ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు మద్దతు తెలిపి నిజమైన స్వాతంత్ర్యం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. పీడీఎం రాష్ట్ర బాధ్యులు వై.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు వెంకటరావు, జిల్లా కార్యదర్శి వీరాస్వామి, పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు దానేష్, కులనిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ప్రభాకరరావు, అమరుల బంధుమిత్రుల సంఘం జిల్లా బాధ్యులు కోదండరావ్, మాధవరావు, కృష్ణారావు, ధర్మారావు, ధర్మారావు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి..!

బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వరి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: ఏజెన్సీలో గిరిజన ప్రాంతాలాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం మండలంలోని టొంపలపాడు బీటీ రోడ్డు నుంచి తులసి గ్రామం వరకు రూ.4.46 కోట్ల వ్యయంతో మంజూరైన 6.50 కి.మీటర్ల మేర బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గిరిజన గ్రామాల్లో పక్కా రహదారుల రూపకల్పనే ప్రభుత్వ ధ్యేయమని, డోలీ మోతలకు పూర్తిగా స్వస్తి పలకడమే లక్ష్యమన్నారు. తిత్తిరి గ్రామంలో ప్రజాదర్బార్ ఏర్పాటుచేసి ప్రజల సమస్యలపై వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కడ్రక కళావతి, రాష్ట్ర ఎస్టీ కమిషన్, బ్రాహ్మణ కమిషన్ డైరెక్టర్లు మల్లేశ్వరరావు, రంజిత్‌కుమార్ నాయక్, కన్వీనర్ కొండయ్య, పంచాయతీరాజ్ డీఈ లోకనాథం, ఎంపీడీవో ఉమామహేశ్వరి, తహసీల్దార్ జయ తదితరులు పాల్గొన్నారు.

బతుకులేక ఇక్కడ.. బతకలేక అక్కడ..!

విదేశాల్లో వలస కార్మికులకు తప్పని ఇక్కట్లు

– న్యూస్‌టుడే, కంచిలి, ఇచ్ఛాపురం గ్రామీణం

కన్నవారిని.. ఉన్న ఊరిని వదిలి ఉపాధి నిమిత్తం జిల్లా నుంచి ఏటా వందల మంది విదేశీ బాట పడుతున్నారు. పెద్దగా చదువులేకపోవడంతో మధ్యవర్తుల్ని ఆశ్రయిస్తూ మోసాల వలలో చిక్కుకుంటున్నారు. అక్కడికి వెళ్లాక కడుపు నిండా తిండి లేక.. వేతనాలందక ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. **నేడు అంతర్జాతీయ వలస దారుల దినోత్సవం** సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

కొన్ని నెలల కిందట మస్కట్‌లో చిక్కుకున్న జిల్లాతో పాటు వేర్వేరు ప్రాంతాలకు చెందిన వలస కూలీలు

జిల్లా నుంచి ఏటా వేల మంది పాస్‌పోర్టులు దరఖాస్తు చేసుకుంటున్నారు. కొందరు ఉన్నత చదువులు, విదేశాల్లో ఉద్యోగాల నిమిత్తం వెళ్తున్నారు. మరికొందరు నాన్ స్కిల్డ్ లేబర్‌గా వెళ్లి హోటళ్లు, భవన నిర్మాణ కార్మికులు, ఇతర కూలి పనులు చేసుకుంటున్నారు. ఇచ్ఛాపురం, కంచిలి, సోంపేట, వజ్రపుకొత్తూరు, పలాస, టెక్కలి మండలాల నుంచి ఎక్కువగా సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, కువైట్, ఒమన్ వంటి దేశాలకు వెళ్తున్నారు.

ఇబ్బందులు ఇవే..

★ విదేశాల్లో 14 గంటలు పని చేయించడం ★ చెప్పినంత జీతం ఇవ్వకపోవడం ★ వేతనాలు నిలిపేయడం ★ పాస్‌పోర్టులు యాజమానుల వద్దే ఉంచుకోవడం ★ చిన్న గదుల్లో గుంపులుగా నివసించడం ★ ప్రమాదకర పనులు చేయించడం.

మోసం చేస్తున్నారిలా..

విదేశాలకు పంపిస్తామని దళారులు అమాయకులను మోసం చేస్తున్నారు. తొలుత వైద్యం శిక్షణ కేంద్రాల్లో నిర్వహించి విజిట్ వీసాపై పంపుతున్నారు. అక్కడికి వెళ్లాక వర్క్ వీసాలుగా మారుస్తామని నమ్మించి ఒక్కొక్కరి నుంచి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. అప్పులు చేసి వెళ్లాక అక్కడ ఆర్థిక, మానసిక సమస్యలతో కొందరు ప్రాణాలు సైతం కోల్పోతున్న పరిస్థితి నెలకొంటోంది.

పరిష్కార మార్గం ఏంటంటే..

★ శిక్షణ కేంద్రాలపై ప్రభుత్వ పర్యవేక్షణ పెరగాలి. ★ మోసగిస్తున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ★ జిల్లాలో వలస కూలీల సహాయ కేంద్రం ఏర్పాటు చేయాలి. ★ వలస వెళ్లేవారికి అవగాహన కల్పించాలి. ★ ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే తక్షణమే సమాచారం తెలిసేలా వ్యవస్థను తయారుచేయాలి.



ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: స్థానిక వర్తక సంఘ భవనంలో గురువారం జాతీయ వినియోగదారుల వారోత్సవాలను వినియోగదారుల సమాచార కేంద్ర జిల్లా ఇన్‌ఛార్జి నాగమణి నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకుని ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. వస్తువులు కొనేటప్పుడు ధర, తయారీ తేదీ వంటివి తప్పకుండా పరిశీలించాలన్నారు. ఎవరైనా మోసాలకు పాల్పడితే కఠిన చట్టాలు అమల్లో ఉన్నాయన్నారు. డీఈవో బ్రహ్మాజీరావు, జీవీఎస్ సహాయ అధికారి ప్రసూన, తహసీల్దారు శేఖర్, సర్పంచి గౌరీశంకరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు హరిప్రసాద్, రతో తదితరులు ఉన్నారు.

పేదల గూడు.. ప్రభుత్వం తోడు

పీఎంఏవై 2.0కు 9,172 దరఖాస్తులు

– న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

సుమంతాపురం గ్రామంలో సర్వే చేస్తున్న అధికారులు

పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) 2.0 కింద ప్రభుత్వం రాష్ట్రంలో 3 లక్షలకు పైగా గృహ ప్రవేశాలు చేపట్టింది. కొత్తగా దరఖాస్తులు స్వీకరించేందుకు ఈనెల 15 వరకు అవకాశం ఇచ్చింది. పాతపట్నం నియోజకవర్గంలో ఇప్పటి వరకు 160 పంచాయతీల్లో 9,172 మంది అర్జీలు అందించారు. వాటిని మండలాల వారీగా గృహనిర్మాణ సంస్థ అధికారులు ఎప్పటికప్పుడు సర్వే నిర్వహించి, అర్హులైన వారిని ఎంపిక చేస్తున్నారు. అనంతరం వీటి గురించి జిల్లా అధికారులకు నివేదిక ఇస్తారు. నియోజకవర్గంలో 4,446 అర్జీల వరకు సర్వే పూర్తి చేశారు.

సర్వే చేస్తున్నాం.. గ్రామాల్లో వచ్చిన దరఖాస్తులపై సర్వే చేస్తున్నాం. అర్హులను ఇప్పటికే గుర్తించాం. దీనిపై జిల్లా అధికారులకు నివేదిక అందజేస్తాం. అనంతరం ప్రభుత్వం ధ్రువీకరణ పత్రాలు అందజేస్తుంది.
– మోహనరావు, గృహనిర్మాణ సంస్థ డీఈఈ, పాతపట్నం

అర్హుల గుర్తింపు ఇలా..

స్థలం ఉండి తెల్లరేషన్ కార్డు కలిగి పక్కా ఇల్లు లేని వారు దీనికి అర్హులు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 ద్వారా గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకున్న వారి స్థల ధ్రువపత్రం, ఆధార్, రేషన్, కుల, ఆదాయ ధ్రువీకరణ, ఉపాధి హామీ పథకం పుస్తకం, బ్యాంకు ఖాతా, లబ్ధిదారుల ఫొటోలు, ఇతర వివరాలను సర్వేలో పరిశీలిస్తున్నారు. అనంతరం అర్హులకు ఇళ్ల మంజూరు పత్రాలు అందిస్తారు.

పాతపట్నం నియోజకవర్గ వివరాలు

మండలం	పంచాయతీలు	దరఖాస్తులు	సర్వే పూర్తి
పాతపట్నం	34	2,231	1,184
మెళియాపుట్టి	37	1,703	1,039
కొత్తూరు	44	2,869	924
ఎల్ఎన్‌పేట	22	1,209	673
హిరమండలం	23	1,160	626

ఇలాగైతే రావా రోగాలు

తిప్పనపుట్టుగలో దశాబ్దాల నాటి తాగునీటి బావి మురుగు మధ్య దర్శనమిస్తోంది. దీంతో అక్కడ అడుగుపెట్టలేని పరిస్థితి ఏర్పడిందని రెండు వీధుల మహిళలు వాపోతున్నారు. సమీప నివాసితులు దుర్వాసన భరించలేకపోతున్నారు. బావి వద్ద వాడుక నీరు బయటకు వెళ్లే పైపు మరమ్మతులకు గురికావడంతో ఈ పరిస్థితి నెలకొంది. పంచాయతీ కార్యదర్శి విజయను వివరణ కోరగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

శిథిలం.. ఇబ్బందికరం

ఇచ్ఛాపురం పుర దినవారీ బజారు తూర్పు ముఖం వద్ద కల్వర్టు శిథిలమైంది. మూడు సిమెంటు పలకల్లో ఒకటి విరిగిపోగా, మరొకటి పూర్తిగా ధ్వంసమైంది. ఉన్న ఒక్క దానిపైనే రాకపోకలు సాగించాల్సిన దుస్థితి. అక్కడ కూడా ఆక్రమణ ఉండటంతో మరింత ఇబ్బందికరంగా ఉంది. సమస్యను పరిష్కరించాలని వినియోగదారులు కోరుతున్నారు. కమిషనర్ నల్లి రమేష్ స్పందిస్తూ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

సీసీ రహదారి నిర్మించరూ..

మండల కేంద్రం, మేజరు పంచాయతీ మందస కరణవీధి దుస్థితి ఇది. దశాబ్దం కిందట సిమెంటు రహదారి నిర్మించారు. నాణ్యత కొరవడి పూర్తిగా పాడై రూపు మారింది. దీంతో రాకపోకలకు అవస్థలు పడుతున్నామని, వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఆర్థిక సంఘం నిధులతో సీసీ రహదారి నిర్మిస్తామని సర్పంచి ఎల్లమ్మ తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

ప్రారంభానికి ముందే బీటలు

ఆర్.బెలగాంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని అద్దె గదిలో నిర్వహిస్తున్నారు. 2018లో గత తెదేపా ప్రభుత్వం రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం పూర్తయినా ప్రారంభానికి నోచుకోలేదు. వైకాపా ప్రభుత్వం దీన్ని పట్టించుకోకపోవడంతో బీటలు వారి శిథిలావస్థకు చేరుకుంది. ప్రహరీ లేకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారింది. పరిశీలించి చర్యలు తీసుకుంటామని పీఆర్ ఏఈ బి.హిమసాగర్ అన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

నమో లక్ష్మీనరసింహా..

ప్రత్యేకాలంకరణలో లక్ష్మీనరసింహుడు

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీనరసింహుడికి గురువారం ముడుపుల పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యుల ఆధ్వర్యంలో మూల విరాట్‌ను పూలతో అలంకరించారు. అనంతరం గోదా దేవికి పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు స్వామివారిని తిలకించారు.

జాతీయస్థాయిలో గిరిజన విద్యార్థి ప్రతిభ

సాగర్ కుమార్‌తో పీడీ కేశవరావు

పాచిపెంట, న్యూస్‌టుడే: మండలంలోని వేటగానివలస గిరిజన బాలుర సంక్షేమ ఆశ్రమపాఠశాల విద్యార్థి సాగర్ కుమార్ జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. బాపట్ల జిల్లా వినుకొండలో గత నెల 25న నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ అండర్ 17 విభాగం 400 మీటర్ల పరుగులో పాల్గొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఉత్తరప్రదేశ్ లఖన్‌వూలో ఈ నెల 14 నుంచి 17 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన సాగర్ కుమార్‌ను హెచ్ఎం రమేశ్, పీడీ కేశవరావు అభినందించారు.

జనవరి 15లోగా పనులు పూర్తి చేయాలి

రైల్వే స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఏడీఆర్ఎం శాంతారాం

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: అమృత భారత్ పథకంలో భాగంగా చేపట్టిన రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులను జనవరి 15లోగా పూర్తి చేయాలని వాల్తేరు అదనపు డివిజన్ రైల్వే మేనేజర్ (ఏడీఆర్ఎం) శాంతారాం ఆదేశించారు. గురువారం బెలగాం(పార్వతీపురం) రైల్వే స్టేషన్‌ను పరిశీలించి, ఇంజినీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. రూ.14 కోట్లతో స్టేషన్‌ను ఆధునికీకరిస్తున్నట్లు చెప్పారు. దివ్యాంగులకు ప్రత్యేక గదులు, మరుగుదొడ్లు, టికెట్ బుకింగ్ గది, నడక వంతెన, 4 లిఫ్టులు, వీఐపీ, సాధారణ విశ్రాంతి గదుల నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. సీనియర్ డీఎన్ రమణ, స్టేషన్ సూపరింటెండెంటు పి.శ్రీనివాసురావు తదితరులు ఉన్నారు. ★ సంక్రాంతి నేపథ్యంలో హైదరాబాద్, విశాఖ నుంచి పార్వతీపురానికి ప్రత్యేక రైళ్లు నడపాలని డీఆర్‌సీసీ సభ్యుడు శ్రీహరి, సాలూరు రైలు బస్‌ను పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు వి.దాలినాయుడు, కొత్తవలస వద్ద అండర్ పాస్ వంతెన నిర్మించాలని ప్రజలు ఏడీఆర్ఎంను కోరారు.

పోషకాహారంపై ప్రజలకు అవగాహన..!

అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: పోషకాహారంపై సరైన అవగాహన లేక ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని కేవీకే శాస్త్రవేత్తలు డా.అనూజి, ఉమాజ్యోతి అన్నారు. మండలంలోని చినఅంటిజోల, రాముడుగూడ గ్రామాల్లో గురువారం గిరిజనులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. మహిళలకు అరటికాయ పిండితో చిన్నపిల్లలకు పోషకమైన ఫీడింగ్ ఫుడ్ తయారీ విధానాన్ని వివరించారు. అనంతరం మూగజీవాల పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.మిన్నారావు, పశువైద్యురాలు కె.శైలజ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

ఇద్దివానిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో ప్రథమ స్థానం సాధించి శుక్రవారం జిల్లా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మురళీ ప్రకాష్ తెలిపారు. పాఠశాల వద్ద గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు, సైన్స్ ఉపాధ్యాయులు కె.లింగరాజు, ఎస్.మురళీధర్‌ను అభినందించారు. ఎస్ఎంసీ ఛైర్మన్ ఢిల్లేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఈనాడు తమిళనాడు
శుక్రవారం డిసెంబరు 19, 2025

దుష్టశక్తి డీఎంకే వణుకుతోంది

ఈరోడ్ బహిరంగ సభలో విజయ్ విమర్శ

కార్యకర్తలకు అభివాదం చేస్తున్న విజయ్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: టీవీకేను చూసి దుష్టశక్తి డీఎంకే వణుకుతోందని ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ విమర్శించారు. విజయ్ గత కొన్ని నెలలుగా 'మక్కల్ సందిప్పు' పేరుతో ఎన్నికల ప్రచారం చేపడుతున్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాలలో పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఈరోడ్ జిల్లా విజయమంగళంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న విజయ్ ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలతో తన బంధం ఈనాటిది కాదన్నారు. ప్రజల మనసులో తనకు చోటుందని, తనను ఎన్నటికీ విడువరని ధీమా వ్యక్తం చేశారు. అందుకే నేడు వారి చెంతకు వచ్చినట్టు వివరించారు. తన జీవితాంతం కృతజ్ఞుడిగా ఉంటానని పేర్కొన్నారు. పెరియార్ నుంచి లక్ష్యాలు, అన్నా, ఎంజీఆర్ నుంచి ఎన్నికల అనుసరణ గురించి నేర్చుకున్నానని తెలిపారు. వారు రాష్ట్ర ఆస్తి అని, వారు ఎవరికీ సొంతం కాదన్నారు. ఎంజీఆర్, జయలలిత డీకేంను తీవ్రంగా విమర్శించారని, వారు ఎందుకు అంతగా విమర్శించారో అప్పట్లో తనకు తెలియలేదన్నారు. వారు చెప్పిందే తానిప్పుడు చెబుతున్నానని.. డీఎంకే దుష్టశక్తి, టీవీకే స్వచ్ఛమైన శక్తి అని పేర్కొన్నారు. టీవీకే అంటే డీఎంకేకు భయం పట్టుకోవడంతో తన గురించి 24 గంటలూ ఆలోచిస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, కానీ డీఎంకే ప్రభుత్వం దానిని మూసి పెడుతోందని అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికలు ముగిసిన తర్వాత తానేంటో తెలుస్తుందన్నారు. సెంగోట్టైయ్యన్ మనతో కలిసిపోవడం గొప్ప బలమని చెప్పారు.

కోవై విమానాశ్రయంలో ఘన స్వాగతం..

కోయంబత్తూరు: చెన్నై నుంచి ప్రైవేటు విమానంలో విజయ్ కోయంబత్తూరు చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో భద్రత కట్టుదిట్టం చేశారు. భద్రతా కారణాల దృష్ట్యా టీవీకే కార్యకర్తలు విమానాశ్రయానికి సమీపంలోని పై-జంక్షన్ వరకు మాత్రమే అనుమతించారు. పెద్ద సంఖ్యలో గుమిగూడిన కార్యకర్తలు విజయ్‌కు ఉత్సాహంగా స్వాగతం పలికారు.

విజయ్‌కు పూలబుట్ట అందించి స్వాగతం పలుకుతున్న సెంగోట్టైయన్

సభకు హాజరైన అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు

అరుణాచలేశ్వరాలయంలో దోష పరిహార పూజలు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరాలయంలో జరిగిన కార్తిక దీపోత్సవాలు పది రోజులపాటు జరిగి ఘనంగా ముగిశాయి. పదో రోజు గిరిపై మహాదీపం వెలిగించారు. ఇక్కడ శివుడు అగ్ని రూపంలో ఉండటం వల్ల గిరినే దేవునిగా భావించి పూజిస్తారు. మహాదీపం సందర్భంగా గిరిపైకి భక్తులు నడిచి వెళ్లి దీపాన్ని దర్శించుకున్నారు. ఈ క్రమంలో భక్తులు కొండను తొక్కడం దోషంగా భావిస్తారు. ఈ నేపథ్యంలో ఆలయంలో గురువారం దోష పరిహార పూజలు నిర్వహించారు. తర్వాత పవిత్ర జలాన్ని స్వామివారి సన్నిధి నుంచి చల్లుకుంటూ కొండపైకి ఎక్కి అక్కడ స్వామివారి పాద ముద్ర ఉన్న చోట ప్రత్యేక పూజలు నిర్వహించి పవిత్ర జలాన్ని అక్కడ చల్లి వచ్చారు.

పవిత్ర జలమున్న కలశాన్ని గిరిపైకి తీసుకెళ్తున్న దృశ్యం

అక్రమ డ్రోన్ల అంతు చూసేలా..

■ రాష్ట్ర పోలీసుల చేతికి అధునాతన యాంటీ డ్రోన్ గన్‌లు ■ సమకూర్చుకునేందుకు కసరత్తు

- ఈనాడు-చెన్నై

మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. పలు రాజకీయ పార్టీలు ప్రచారాన్ని మొదలుపెట్టాయి. రాష్ట్రంలో వీవీఐపీలు, వీఐపీల సందడి పెరుగుతోంది. వీరికి భద్రత కల్పించడాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాష్ట్ర పోలీసు విభాగం.. తాజాగా సరికొత్త వ్యూహంతో ముందుకెళ్తోంది. అనుమతి లేకుండా గాల్లో ఎగిరే, దూసుకొచ్చే డ్రోన్లు, ఇతర మానవరహిత వైమానిక వ్యవస్థల్ని నిర్వీర్యం చేసేందుకు 'యాంటీ డ్రోన్ గన్‌'లను సమకూర్చుకుంటోంది. వాటి నుంచి ప్రముఖులకు ముప్పు రాకుండా ఈ తరహా ప్రణాళికలు చేసింది.

పనితీరు సూచించే ఊహాచిత్రం

సవాలుగా నియంత్రణ

చెన్నై నగరంతో పాటు రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో, నెట్‌వర్క్ బాగా ఉన్న ప్రాంతాల్లో డ్రోన్ల వినియోగం పెరిగింది. ప్రత్యేక వేడుకలకు, ప్రముఖుల పర్యటనల్లోనూ ఇవి కనిపిస్తున్నాయి. ఎవరైనా డ్రోన్ ఎగురవేయాలంటే పోలీసుల అనుమతి తీసుకోవాలి. కానీ పలు చోట్ల దీన్ని అతిక్రమించి ఎగురవేసిన ఘటనలు పోలీసుల దృష్టికి వచ్చాయి. మరోవైపు మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధాని, రాష్ట్రపతి, ఇతరత్రా ప్రముఖుల పర్యటనల సమయంలో రెండ్రోజుల ముందు నుంచి ఆయా ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడంతో పాటు డ్రోన్లను ఎగురవేయకుండా నిషేధం విధిస్తున్నారు. ఈ నేపథ్యంలో అనధికారికంగా ఎగిరే డ్రోన్లను నిరోధించడం, వాటి గుట్టు విప్పడం పోలీసులకు సవాలుగా మారుతోంది.

కంపెనీలతో సంప్రదింపులు

రిమోట్ కంట్రోల్ సాయంతో పనిచేసే డ్రోన్లు, ఇతర ఎగిరే వాహనాలను నియంత్రించేందుకు రాష్ట్ర పోలీసులు 'యాంటీ డ్రోన్ గన్'లను సమకూర్చుకుంటున్నారు. భద్రతా బలగాలు ఆమోదించిన సర్టిఫైడ్ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతున్నారు. అన్నీ కుదిరితే నెలరోజుల్లో చేతికందే అవకాశముంది.

పనితీరు ఇలా..

● పోలీసులు వాడే ఇతర గన్‌ల తరహాలోనే ఇవి కూడా ఉంటాయి. అయితే ఇది బుల్లెట్లను వదలదుగానీ.. లక్ష్యాన్ని గురిపెట్టి రేడియో ఫ్రీక్వెన్సీ సిగ్నల్స్ (జామర్స్ వ్యవస్థ)ను పంపుతుంది.

● కిలోమీటర్ నుంచి 5కి.మీ పరిధిలో ఎగురుతున్న డ్రోన్లను లక్ష్యంగా చేసి గురిపెట్టి ఈ గన్‌తో జామర్ వ్యవస్థను పంపుతారు. ఈ వ్యవస్థ అటువైపు డ్రోన్‌ను నడుపుతున్న రిమోట్ కంట్రోల్ వ్యవస్థను పనిచేయకుండా చేస్తుంది. దీంతో పాటు ఉపగ్రహాల ద్వారా కంట్రోల్ అయ్యే వ్యవస్థనూ నిర్దిష్ట పరిమితిలో ఆపేస్తుంది. జామర్‌ను పంపిన 10సెకన్లలోపే ఇది రిమోట్ వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తుంది.

● రిమోట్ వ్యవస్థల్ని నియంత్రించగానే.. డ్రోన్ రికార్డు చేసే వీడియోలు, ఫొటోలను వాటిని ఆపరేట్ చేసే వ్యక్తులకు చేరవేయకుండా ఇలా చేస్తారు. పైగా పేలుడు పదార్థాలను డ్రోన్‌ల ద్వారా పంపే కుట్రలను అడ్డుకునేందుకు ఉపయోగిస్తారు.

● ఫలితంగా డ్రోన్ గాల్లో నుంచి తన శక్తిని కోల్పోయి నేలపైకి పడిపోతుంది. దాన్ని స్వాధీనం చేసుకోవడం, విచారణ చేపట్టం లాంటివి ఆ తర్వాత చేస్తారు. అత్యవసరంగా ముప్పును నివారించేందుకు ఈ గన్‌లను వినియోగిస్తారు.

● ఈ జామర్ వ్యవస్థను పగలు, రాత్రుల్లో ఎప్పుడైనా వినియోగించేలా చేయాలనుకుంటున్నారు. ఏకకాలంలో ఒకేపైపున్న సుమారు 10 డ్రోన్లను నియంత్రించే శక్తి ఈ గన్‌కు ఉంటుంది.

యాంటీ డ్రోన్ గన్ నమూనా

విపరీతమైన చలిలోనూ విధి

ఈ గన్ 5.5 నుంచి 6 కిలోల బరువుంటుంది. 50డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతల నుంచి మైనస్ 20డిగ్రీల విపరీతమైన చలి వాతావరణంలోనూ పనిచేస్తుంది. ఒకసారి ఛార్జింగ్ పెడితే గంటపాటూ నిరవధికంగా వాడొచ్చు. ఇందులో రీఛార్జబుల్ లిథియం అయాన్ బ్యాటరీలుంటాయి.

నా విజయం వెనుక నా సతీమణి ఉంది

ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: తన విజయం వెనుక తన సతీమణి ఉందని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. చెన్నై మహానగర పాలకసంస్థ తరపున కొళత్తూర్ శాసనసభ నియోజకవర్గంలోని జంబులింగం రోడ్డులో రూ.25.72 కోట్ల వ్యయంతో పేరరిజ్ఞర్ అన్నా కల్యాణ మండపాన్ని నిర్మించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో దానిని ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించి 15 జంటలకు వివాహం జరిపించారు. వధూవరులకు సారె అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... బాలికలను చదివిస్తే, వారు అభివృద్ధి సాధిస్తే ఆ కుటుంబం చక్కగా ఉంటుందన్నారు. మహిళలు తలచుకుంటే ఏదైనా సాధిస్తారని, అందుకే వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఓ మగవాడి విజయం వెనుక మహిళ ఉందని చెప్పడానికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయన్నారు. తన విజయం వెనుక తన సతీమణి ఉందని, ఏడాదిపాటు తాను 'మిసా' చట్టం కింద అరెస్టైనప్పుడు తన భార్య సహించి, సంయమనంతో ఉన్నారని తెలిపారు. తనకు ఎన్నో ఇబ్బందులు వచ్చినా తనను ప్రోత్సహించి, ఉత్సాహపరచడం వల్లే నేడు ఈ స్థాయికి వచ్చానన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలోనూ అంతేనని, భార్య చెబితే వినాలని, ఆ మేరకు జీవితాన్ని ఏర్పరచుకోవాలని వరులకు సూచించారు. గతంలో మనం ఇద్దరు మనకు ముగ్గురు అని ఉండగా తర్వాత మనం ఇద్దరం మనకు ఇద్దరు అని, ఆ తర్వాత మనం ఇద్దరం మనకు ఒకరు అని మారిందని తెలిపారు. భవిష్యత్తులో ఇది మనం ఇద్దరు మనకెందుకు మరొకరు అని మారినా ఆశ్చర్యం లేదన్నారు. పిల్లలకు అందమైన పేర్లు పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో మంత్రులు నెహ్రూ, శేఖర్‌బాబు, అన్బిల్ మహేశ్ పొయ్యామొళి, ఎమ్మెల్యేలు తాయగం కవి, జోసెఫ్ సామువేల్, వెట్రియళగన్, డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్, జీసీసీ కమిషనరు కుమరగురుభరన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులతో సీఎం స్టాలిన్

ప్రారంభించిన కల్యాణ మండపం

చెన్నైలో మతి సంతై ప్రారంభం

సైదాపేట, న్యూస్‌టుడే: చెన్నై నుంగంబాక్కంలోని మదర్ థెరిసా ప్రాంగణంలో 'మతి సంతై' పేరుతో తమిళనాడు మహిళాభివృద్ధి సంస్థ తరపున ఏర్పాటైన మహిళా స్వయం సహాయక బృందాల ఉత్పత్తుల విక్రయాలను ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్పత్తులను కొనేందుకు వినియోగదారులను ప్రోత్సహించేలా వినియోగదారుల కార్డులను పరిచయం చేశారు. ఈ కార్డుల ద్వారా మతి అంగళ్లలో కొనుగోలు చేసే వినియోగదారుల ఖాతాలో వారు కొనే వస్తువులకు తగ్గట్లు పాయింట్లు తోడవుతాయి. 500 పాయింట్లు అయిన వెంటనే రూ.500 విలువైన వస్తువులు కొనుగోలు చేయవచ్చు. గత నెలలో మదురైలో ఫుడ్ ఫెస్టివల్‌ను విజయవంతంగా జరిపినందుకు స్వయం సహాయక బృందాలు, అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు, షీల్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎళిలన్, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వినియోగదారుల కార్డులు పరిచయం చేస్తున్న ఉదయనిధి

నినాదాలు చేస్తున్న నర్సులు, వైద్య సిబ్బంది

డీఎంకే ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

☛ చెన్నైలో నర్సుల నిరాహారదీక్ష

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో డీఎంకే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ చెన్నై స్వామి శివానంద రోడ్డులో గురువారం తమిళనాడు నర్సుల అభివృద్ధి సంఘం తరపున నిరాహారదీక్ష జరిగింది. ఇందులో వెయ్యి మందికి పైగా నర్సులు పాల్గొన్నారు. మద్రాసు హైకోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకంగా దాఖలు చేసిన అప్పీలును ఉపసంహరించుకుని తమకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కరోనా కాలంలో పనిచేసిన తర్వాత తొలగించిన నర్సులందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ఆందోళనలో పాల్గొన్నవారిని పోలీసులు అరెస్టు చేశారు.

అందుకే అన్నాడీఎంకేతో పొత్తు: నయినార్

వేలూరు, న్యూస్‌టుడే: తమిళనాడులో ఆధ్యాత్మికత అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతోనే అన్నాడీఎంకే పొత్తు పెట్టుకున్నట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నాయినార్ నాగేంద్రన్ తెలిపారు. భాజపా తరఫున వేలూరులో బుధవారం రాత్రి జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ... కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు ఏం చేసిందని ప్రశ్నించేవారు నిజాన్ని దాచిపెడుతున్నారని విమర్శించారు. తమిళనాడు ప్రభుత్వం రూ.8లక్షల కోట్లకు పైగా అప్పుల్లో ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మాదకద్రవ్యాల వాడకం రోజురోజుకీ పెరుగుతోందన్నారు. తద్వారా నేరాల సంఖ్య అధికమవుతోందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీయే 200కు పైగా స్థానాల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న నయినార్ నాగేంద్రన్

33,975 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు అనుమతి

సైదాపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కనెక్షన్ల కోసం రైతులు వేచి చూస్తున్నారు. ఈ క్రమంలో 33,975 మందికి కనెక్షన్లు ఇవ్వాలని విద్యుత్ బోర్డు ఆదేశించింది. రాష్ట్రంలో 23.60 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లున్నాయి. ఇందుకోసం చేసుకున్న దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఒకానొక సమయంలో వీటి సంఖ్య 4.5 లక్షలకు పెరిగింది. ఈ నేపథ్యంలో 33,975 మందికి కనెక్షన్లు ఇవ్వాలని విద్యుత్ బోర్డు సంబంధిత అధికారులను ఆదేశించింది.

తిరుప్పూర్‌లో అన్నామలై అరెస్ట్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుప్పూర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సేకరించే చెత్తను చిన్న కాళిపాళ్యం ప్రాంతంలో పారబోయడాన్ని వ్యతిరేకిస్తూ స్థానికులు నెల రోజుల నుంచి పోరాటం చేస్తున్నారు. మంగళవారం చెత్త లారీలను అడ్డుకున్నవారిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ చర్యలను ఖండిస్తూ భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై గురువారం తిరుప్పూర్ కుమరన్ విగ్రహం వద్ద ఆందోళనకు యత్నించారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో కారులోంచే మాట్లాడారు. అనంతరం అనుమతి లేకుండా ఆందోళనకు యత్నించడంతో అన్నామలైని పోలీసులు అరెస్ట్ చేసి సమీపంలోని కల్యాణ మండపానికి తరలించారు. అన్నామలై అరెస్ట్‌కు నిరసనగా భాజపా కార్యకర్తలు పోలీసుశాఖకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

అన్నామలైని అరెస్టు చేసి వ్యానులో తీసుకెళ్తున్న పోలీసులు

తిరుచ్చెందూర్‌లో కోతకు గురైన సముద్ర తీరం

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుచ్చెందూర్ వద్ద సముద్ర తీరం కోతకు గురైన కారణంగా అక్కడ స్నానం చేసే భక్తులకు సుబ్రహ్మణ్యస్వామి ఆలయం తరపున ఆంక్షలు విధించారు. ఇక్కడ సముద్రం గత కొన్ని నెలలుగా వెనక్కి వెళ్లడం తర్వాత యథావిధిగా మారడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం తీరం భారీగా కోతకు గురవడంతో ముందు జాగ్రత్తగా ఆలయం ముందున్న మెట్ల ప్రాంగణంలో 200 అడుగుల పొడవున కంచె ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆ ప్రాంతంలో భక్తులు దిగకూడదని, రాత్రి 10 నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు తీరంలో ఎవరూ ఉండకూడదని, భక్తులు సురక్షితంగా స్నానం చేయాలని ఆలయ అధికారులు సూచించారు.

భక్తులు వెళ్లకుండా ఏర్పాటు చేసిన బారికేడ్లు

ఎన్నికల సంఘంలో 'ద్రావిడ వెట్రి కళగం' నమోదు

చెన్నై, న్యూస్‌టుడే: ఎండీఎంకే బహిష్కృత నేత మల్లై సత్య ప్రారంభించిన రాజకీయ పార్టీ 'ద్రావిడ వెట్రి కళగం' పేరును ఎన్నికల సంఘంలో నమోదు చేశారు. ఎండీఎంకే అధిష్ఠానంతో విభేదించి బహిష్కరణకు గురైన ఆ పార్టీ ఉప ప్రధానకార్యదర్శి మల్లై సత్య నవంబరు 20న 'ద్రావిడ వెట్రి కళగం' పేరిట రాజకీయ పార్టీని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో పార్టీ పేరును ఎన్నికల సంఘంలో నమోదు చేశారు. తన న్యాయవాది మయిల్‌సామి ద్వారా సంబంధిత పత్రాలను ఎన్నికల సంఘంలో సమర్పించారు.

నేడు మరో 135 ఎలక్ట్రిక్ బస్సుల సేవలు ప్రారంభం

సైదాపేట, న్యూస్‌టుడే: డీజిల్ బస్సులకు ప్రత్యామ్నాయంగా పర్యావరణానికి హానీ కలిగించని ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆ ప్రకారం చెన్నైలోని ఐదు డిపోల నుంచి 626 ఎలక్ట్రిక్ బస్సులను ఒప్పంద ప్రాతిపదికన నడిపేందుకు నిర్ణయించింది. మొదటి విడతగా వ్యాసార్‌పాడి డిపో నుంచి 120, రెండో విడతగా పెరుంబాక్కం డిపో నుంచి 135 బస్సులు సేవలందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మూడో విడతగా పూందమల్లి బస్సు డిపో నుంచి రూ.214.50 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన 125 బస్సులు అందుబాటులోకి రానున్నాయి. శుక్రవారం ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ఈ బస్సుల సర్వీసులను ప్రారంభించనున్నారు.

పొగమంచుతో మూడు విమానాలు రద్దు

సైదాపేట, న్యూస్‌టుడే: తీవ్ర పొగ మంచు కారణంగా చెన్నై విమానాశ్రయంలో మూడు విమాన సర్వీసులు రద్దయ్యాయి. గత కొన్ని రోజులుగా దిల్లీ సహా దేశంలోని పలు నగరాల్లో మంచు ప్రభావం ఎక్కువగా ఉంది. దీంతో విమానాశ్రయాల్లో వేకువజామున ల్యాండ్ కావడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం 12 గంటలకు కోల్‌కతా వెళ్లాల్సిన, సాయంత్రం 5.20కి వారణాసి వెళ్లాల్సిన ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానాలు రద్దయ్యాయి. అలాగే గురువారం రాత్రి 11.15కు వారణాసి నుంచి చెన్నైకి రావల్సిన ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానం కూడా రద్దయింది. చాలా విమానాలు ఆలస్యంగా బయలుదేరాయి.

ఎల్‌జేకేలో చేరిన నటుడు దాడి బాలాజీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్‌కు మద్దతుగా ఉన్న నటుడు దాడి బాలాజీ టీవీకే నుంచి వైదొలిగారు. గురువారం ఉదయం పుదుచ్చేరిలో కొత్తగా స్థాపించిన లక్ష్య జననాయగ కట్చిలో ఆ పార్టీ అధ్యక్షుడు జోస్ చార్లెస్ మార్టిన్ సమక్షంలో చేరారు. ఆయనతో పాటు పుదుచ్చేరికి చెందిన వ్యాపారవేత్తలు లియోకుమార్, సునీల్‌కుమార్, కుమరన్, శివరామన్ కూడా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

జోస్ చార్లెస్ మార్టిన్‌ను సన్మానిస్తున్న దాడి బాలాజీ తదితరులు

కమ్యూనిటీ స్పోర్ట్స్ హబ్‌గా వేలచ్చేరి రైల్వే స్టేషన్

స్టేషన్ ప్రాంగణంలో జరుగుతున్న పనులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: చెన్నై రైల్వే డివిజన్‌లోని వేలచ్చేరి రైల్వే స్టేషన్‌లో మొదటిసారిగా ప్రత్యేక క్రీడా సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. ఈ ప్రయోగాత్మక ప్రాజెక్టుకు మాస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టం (ఎంఆర్‌టీఎస్) స్టేషన్ ప్రాంగణాన్ని కమ్యూనిటీ స్పోర్ట్స్ హబ్‌గా పునర్నిర్మిస్తున్నారు. ఇందులో అవుట్‌డోర్, ఇండోర్ రెండు విభాగాలు ఉంటాయి. 1,800 చదరపు మీటర్ల విశాలమైన బహిరంగ ప్రదేశంలో ఫుట్‌బాల్, క్రికెట్ నెట్‌లు ఉంటాయి. 520 చదరపు మీటర్ల ఇండోర్ ప్రదేశంలో వేగంగా బాస్కెట్‌బాల్, పికిల్‌బాల్ ఆడే అవకాశం కల్పిస్తారు. సంబంధిత విభాగ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశానికి సంబంధించిన ప్రాథమిక పనులు పూర్తయినట్టు తెలిపారు. గుమ్మిడిపూండిలో ఇలాంటి సౌకర్యం కల్పించడానికి టెండర్లు ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. దీనిని గూడువాంజేరి, చెంగల్పట్టు, తరమణి తదితర స్టేషన్‌లకు విస్తరించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు వివరించారు. ఈ సౌకర్యం ద్వారా ఏటా రూ.12 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు ఆదాయం అందుతుందని అభిప్రాయపడ్డారు. దీనిని ప్రైవేట్ కాంట్రాక్టర్ నిర్వహిస్తారని, ఛార్జీలు పరిమితంగా ఉంటాయని తెలిపారు. ఈ నెలలోనే ప్రారంభించడానికి చర్యలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు.

మదురై రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులు ముమ్మరం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: మదురై రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న పునరుద్ధరణ పనులు వచ్చే ఏడాదిలోగా పూర్తి చేయాలని లక్ష్యం నిర్ణయించారు. ఇక్కడ రూ.347.47 కోట్లతో చేపడుతున్న పనులలో కొత్త ఈస్ట్, వెస్ట్ టెర్మినల్ భవనాలు, అన్ని ప్లాట్‌ఫారాలను అనుసంధానించే విధంగా 'ఎయిర్ కాన్‌కోర్స్' అనే ఏసీ సౌకర్యంతో కూడిన 42 సెం.మీ వెడల్పు వంతెన, కాలినడక పైవంతెనల పునరుద్ధరణ, పార్శిల్ రవాణాకు ప్రత్యేక వంతెన, పాదచారులకు పైకప్పుతో కూడిన నడకబాట, పెరియార్ బస్టాండ్‌తో కలిపే సబ్‌వే తదితరాలున్నాయి. తూర్పు టెర్మినల్ ప్రాంతంలో బహుళ అంతస్తుల టూ వీలర్ పార్కింగ్, పశ్చిమ ప్రాంతంలో బహుళ అంతస్తుల కారు పార్కింగ్ నిర్మాణ పనులు పూర్తికాగా ప్రస్తుతం ఉపయోగంలో ఉన్నాయి. తూర్పు, పశ్చిమ టెర్మినల్‌లను కలిపే విధంగా నిర్మిస్తున్న 'ఎయిర్ కాన్‌కోర్స్'లో ప్రయాణికుల వెయిటింగ్ లాంజ్, టికెట్ రిజర్వేషన్ కౌంటర్, విశ్రాంతి గదులు, హోటళ్లు ఏర్పాటు కానున్నాయి. అందుకుగాను ప్లాట్‌ఫారాలపై ఫౌండేషన్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు. తాగునీటి కోసం భూగర్భ ట్యాంకులను నిర్మిస్తున్నారు. పశ్చిమ కొత్త టెర్మినల్ భవనానికి 203 అడుగుల ఫౌండేషన్ స్తంభాలలో 75 నిర్మించారు. పార్శిల్ రవాణాకు లిఫ్టులు నిర్మిస్తున్నారు. పనుల గురించి అధికారులు మాట్లాడుతూ.. ప్రయాణికుల కోసం ఏసీ వెయిటింగ్ రూముని 773.12 చదరపు మీటర్లకు పెంచినట్టు చెప్పారు. నాన్ ఏసీ వెయిటింగ్ హాలు 3,855 చదరపు మీటర్లకు విస్తరిస్తున్నట్లు తెలిపారు. 2,372.31 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న విశ్రాంతి గదుల్లో పురుషులకు 47 పడకలు, మహిళలకు 21 పడకలు ఉంటాయి. తూర్పు టెర్మినల్ వచ్చే ఏడాది మేలో అందుబాటులోకి వస్తుందని, మిగిలిన పనులన్నీ నవంబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యం నిర్ణయించినట్టు పేర్కొన్నారు.

స్టేషన్‌లో జరుగుతున్న పనులు

(c) eenadu

భవనాల నమూనాలను ఆవిష్కరిస్తున్న స్టాలిన్

సీఎండీఏ భవన నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన

చెన్నై, న్యూస్‌టుడే: సీఎండీఏ తరపున ఉత్తర చెన్నై అభివృద్ధి పథకం కింద కొళత్తూర్ శాసనసభ నియోజకవర్గంలో రూ.17.47 కోట్ల వ్యయంతో జీకేఎం కాలనీ ప్రభుత్వ మోడల్ మహోన్నత పాఠశాల భవనం, పెరియార్ నగర్‌లో అముదం రేషన్ దుకాణం నిర్మించనున్నారు. గురువారం జరిగిన కార్యక్రమంలో వాటి నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు

చెన్నై: చెన్నై, కోయంబత్తూర్ తదితర ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ముఖ్యమంత్రి సమక్షంలో అవగాహన ఒప్పందాలు జరిగాయి. ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.718 కోట్ల వ్యయంతో 663 మందికి ఉద్యోగావకాశాలు కల్పించేలా చెన్నై, కోయంబత్తూర్‌లలోని తమ ప్లాంట్‌లను విస్తరించనుంది. హోసూర్‌లో ష్నైడర్ ఎలక్ట్రిక్ ఐటీ బిజినెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరపున బ్యాటరీలు, కూలింగ్ సొల్యూషన్స్ ప్లాంట్‌ను నిర్మించనుంది. వాటికి సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి సమక్షంలో పరిశ్రమలశాఖ తరపున అవగాహన ఒప్పందం జరిగింది.

'జన శతాబ్ది' రైలును చిదంబరం వరకు పొడిగించాలి

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కి వినతిపత్రం అందిస్తున్న తిరుమావళవన్

సైదాపేట, న్యూస్‌టుడే: జన్ శతాబ్ది సూపర్ ఫాస్ట్ రైలు సేవలను చిదంబరం వరకు పొడిగించాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రిని వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ కోరారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను బుధవారం కలిసిన తిరుమావళవన్ వినతి పత్రం సమర్పించారు. అనంతరం తిరుమా విడుదల చేసిన ప్రకటలో... కోయంబత్తూర్ నుంచి మయిలాడుదురై వరకు నడిచే జన్ శతాబ్ది సూపర్ ఫాస్ట్ రైలు చిదంబరం వరకు నడపాలని, 16103/16104, 20605/20606 రైళ్లు పరంగిపేట్టై రైల్వేస్టేషన్‌లో ఆగేందుకు చర్యలు తీసుకోవాలని రైల్వేశాఖ మంత్రిని కోరినట్లు తెలిపారు.

జైలు శిక్షను సవాలు చేస్తూ పీఆర్ పాండియన్ అప్పీల్

ప్యారిస్, న్యూస్‌టుడే: తనకు విధించిన 13 ఏళ్ల జైలు శిక్షను సవాలు చేస్తూ పీఆర్ పాండియన్, సెల్వరాజ్ దాఖలు చేసిన అప్పీల్‌పై పోలీసులు సమాధానం ఇవ్వాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఆందోళన సందర్భంగా ఓఎన్‌జీసీ ఆస్తుల ధ్వంసం చేసిన వ్యవహారంలో రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ కమిటీ అధ్యక్షుడు పీఆర్ పాండియన్, సెల్వరాజ్ మొదలైన 24 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారించిన తిరువారూరు కోర్టు... పీఆర్ పాండియన్, సెల్వరాజ్‌కు తలా 13 ఏళ్ల జైలు శిక్ష విధించింది. మిగిలిన వారిని విడుదల చేసింది. ఈ శిక్షను సవాలు చేస్తూ మద్రాసు హైకోర్టులో ఇద్దరు అప్పీల్ చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సుందర్ మోహన్.. పోలీసులు సమాధానం ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసి విచారణను వాయిదా వేశారు.

ఊటీలో చిరుత సంచారం

బైకమండ్ ప్రాంతంలో తిరుగుతున్న చిరుత

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ఊటీ సమీపంలోని బైకమండ్ జనావాసంలోని రోడ్డుపై బుధవారం చిరుత సంచరిస్తున్న దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాలలో నమోదయ్యాయి. దీంతో స్థానికులు భయాందోళన చెందారు. చిరుతను పట్టుకొని దట్టమైన అడవిలో వదలాలని అటవీ శాఖవారిని కోరుతున్నారు.

విమానాశ్రయంలో కొత్త కార్గో టెర్మినల్

- న్యూస్‌టుడే, వడపళని

రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక వృద్ధిని బలపరిచే విధంగా చెన్నై విమానాశ్రయంలో కొత్త కార్గో టెర్మినల్‌కు ప్రణాళికలు జరుగుతున్నాయి. ఇక్కడ సరైన స్థల వసతి లేకపోవడంతో రాష్ట్ర పారిశ్రామికవర్గాలు కొచ్చి, బెంగళూరు విమానాశ్రయాలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఏటా కార్గో సేవలు పెరుగుతున్నా ఆర్థిక, పారిశ్రామిక వృద్ధికి సరిపోవడం లేదు. కార్గో సేవల కోసం ప్రత్యేక టెర్మినల్ నిర్మాణం తర్వాత ఇటు ప్రభుత్వానికి, అటు పారిశ్రామికవేత్తలకు ఉపయోగకరంగా మారనుంది.

ఎగుమతి, దిగుమతులు అధికం

విమానాశ్రయంలో రెండో దశ విస్తరణ పనులు జరుగుతున్నాయి. అవి పూర్తయిన తర్వాత కార్గో సేవల కోసం ఐదో టెర్మినల్ అందుబాటులోకి రానుంది. చెన్నై విమానాశ్రయంలో ప్రయాణికుల కన్నా కార్గో సేవలు ఎక్కువగా ఉన్నాయి. సింగపూర్, మలేసియా, హాంకాంగ్, చైనా, దుబాయ్, థాయిలాండ్, ఖతార్, అబుదాబి, కువైట్, యురోపియన్ దేశాలకు కార్లు ఇక్కడి నుంచి ఎగుమతి అవుతున్నాయి. రెడీమేడ్ దుస్తులు, తోలు వస్తువులు, పువ్వులు, కూరగాయలు, యంత్రాల విడిభాగాలు తదితర పలురకాల వస్తువుల ఎగుమతి కూడా అధికంగా జరుగుతోంది. కంప్యూటర్లు, వాటి విడిభాగాలు, ఇంజినీరింగు యంత్రాలు, వైద్య పరి

నిర్మాణానికి 'ఏఏఐ' సన్నాహాలు

విమానాశ్రయంలోని కార్గో విభాగం

కరాలు, ఔషధాలు, ప్రింటింగ్ ఇంకులు దిగుమతి అవుతున్నాయి. రాష్ట్రానికి అవసరమైన వస్తువులతో పాటు ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరికి కావాల్సిన వస్తువులు కూడా ఇక్కడికే వస్తుంటాయి.

అదనపు స్థలం కోసం చర్చలు

పరిశ్రమదారులు కొచ్చి, బెంగళూరు వెళ్లకుండా భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ(ఏఏఐ) కార్గో కోసం ప్రత్యేక టెర్మినల్‌ను ఏర్పాటు చేసేందుకు ఆలోచనలు చేస్తోంది. ఈ టెర్మినల్ కార్యరూపం దాల్చగానే ఐదో టెర్మినల్‌గా మారుతుంది. ఐదో టెర్మినల్ నిర్మాణానికి తగిన స్థలం ఉంది. రెండో దశ పనులు పూర్తి కాగానే ఇక్కడ పనులు ప్రారంభించనున్నారు. ఐదు టెర్మినళ్లకు ప్రహరీ నిర్మించడానికి అదనపు స్థలం కావాల్సి ఉండటంతో ఏఏఐ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరపనుంది.

కరోనా కాలంలోనూ బాగానే..

కరోనా కారణంగా వ్యవస్థ బాగా దెబ్బతిన్న సమయంలోనూ ప్రయాణికుల రాకపోకలు లేకపోయినా కార్గో విభాగం 24 గంటలు పని చేసింది. 2021లో కొవిడ్-19 రెండో దశలో ఉండగా 1,67,420 మెట్రిక్ టన్నుల వస్తువులు ఎగుమతి అయ్యాయి. ఔషధాల దిగుమతి, ఎగుమతులు కూడా బాగానే కనిపించి, ఇతర విమానాశ్రయాల కన్నా చెన్నై ప్రత్యేకత సంతరించుకుంది. 2025 జనవరిలో 2,35,93,000 కిలోల సరకు రవాణా కాగా 2024 జనవరిలో 2,57,78,000 కిలోలు రవాణా అయింది. భారీ సంఖ్యలో రెడీమేడ్ దుస్తులు, తోలు ఉత్పత్తులు ఎగుమతికి కొచ్చి, బెంగళూరు విమానాశ్రయాలను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో పరిశ్రమల వృద్ధి పరిగణనలోకి తీసుకుని, కార్గో స్థాయిని కూడా పెంచాల్సిన అవసరం ఉంది. కార్గో నిర్వహణకు సరిపడా స్థలం లేకపోవడం, కార్యకలాపాలలో జాప్యం జరుగుతుండటంతో పలువురు ఇతర ప్రాంతాల వైపునకు దృష్టి సారిస్తున్నారు.

నవోదయ పాఠశాలల ఏర్పాటుకు ఈపీఎస్ మద్దతివ్వాలి

సైదాపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో నవోదయ పాఠశాలల స్థాపనకు అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి మద్దతు తెలపాలని భాజపా తమిళనాడు విభాగం డిమాండ్ చేసింది. భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏఎన్ఎస్ ప్రసాద్ విడుదల చేసిన ప్రకటనలో... ద్విభాషా విధానంలో డీఎంకే ద్వంద్వ వైఖరిని తమిళనాడు ప్రజలు అర్థం చేసుకుంటారని ఈపీఎస్ తెలిపారన్నారు. నవోదయ పాఠశాలల ఏర్పాటుతో ఏర్పడే ప్రయోజనాల గురించి అధ్యయనం చేసేందుకు అన్నాడీఎంకే తరపున కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. 45ఏళ్ల క్రితం కేంద్రంలో ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పాలనపై నమ్మకం లేక ఎంజీఆర్ ద్విభాషా విధానం అమలు చేశారని పేర్కొన్నారు. నేటి మోదీ ప్రభుత్వం హిందీని రుద్దే ప్రభుత్వం కాదని, తమిళాన్ని అభివృద్ధి చేసే ప్రభుత్వమని తెలిపారు. రాష్ట్రంలో నవోదయ పాఠశాలల ఏర్పాటుకు, సామాజిక న్యాయ పరిరక్షణకు తమిళనాడులోని అన్ని పార్టీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని తెలిపారు.

అలరించిన వసుధ గాత్ర కచేరి

గానం చేస్తున్న వసుధా కేశవ్

ప్యారిస్, న్యూస్‌టుడే: సంగీత విద్వాంసురాలు వసుధా కేశవ్ గాన విన్యాసం వీనులవిందుగా ఉందని సంగీత అభిమానులు ప్రశంసించారు. ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ సొసైటీ ఆళ్వారుపేటలోని యతిరాజ కల్యాణ నిలయంలో నిర్వహిస్తున్న 93వ వార్షిక సంగీత ఉత్సవాలలో భాగంగా గురువారం వసుధా కేశవ్ గాత్ర కచేరి ఏర్పాటైంది. సుప్రసిద్ధ వాగ్గేయకారుల కృతులను ఎంపిక చేసి శ్రావ్యమైన గానంతో శ్రోతలను రంజింప చేశారు. వయొలిన్‌పై ఆర్.రాహుల్, మృదంగంపై సాయి రాఘవన్, కంజీరపై పి.గిరిధర ప్రసాద్ వాద్య సహకారం అందించారు.

అన్నాడీఎంకే-భాజపా కూటమికి పరాజయం తప్పదు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రానున్న ఎన్నికల్లో అన్నాడీఎంకే-భాజపా కూటమి ఘోర పరాజయం చెందడం ఖాయమని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బాలకృష్ణన్ విమర్శించారు. గురువారం ఆయన పుదుచ్చేరిలో విలేకరులతో మాట్లాడుతూ... పార్లమెంట్‌లో ఒక్కోరోజు ఒక్కో కొత్త బిల్లు ప్రవేశపెట్టి ప్రజలపై అనేక దాడులు జరుపుతున్నారని ఆగ్రహించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరుని తొలగించారన్నారు. ఈ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారాన్ని 60శాతానికి, రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని 40శాతానికి మార్చారన్నారు. దీనితో దేశవ్యాప్తంగా అశాంతి నెలకొందన్నారు. ఇందుకు నిరసనగా డిసెంబరు 23న తమిళనాడులో ఆందోళనలు చేపట్టడానికి వామపక్షాలు నిర్ణయించాయన్నారు. పుదుచ్చేరిలో ఎన్నార్‌కాంగ్రెస్-భాజపా కూటమి ప్రభుత్వం అవినీతిమయంగా మారిందన్నారు. నకిలీ మందులు తయారుచేసి పలు రాష్ట్రాలకు విక్రయించారన్నారు. ఇందుకు బాధ్యత వహిస్తూ సీఎం రంగసామి తన పదవికి రాజీనామా చేయాలన్నారు. తమిళనాడులో డీఎంకే కూటమి బలంగా ఉందన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న బాలకృష్ణన్

ఈపీఎస్‌తో శ్రీలంక మంత్రి భేటీ

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిసామితో శ్రీలంక సహాయ మంత్రి సుందరలింగం ప్రదీప్, చెన్నైలోని శ్రీలంక రాయబార కార్యాలయ అధికారి గణేశనాథన్ కేదీశ్వరన్ గురువారం భేటీ అయ్యారు.

పళనిసామితో మాట్లాడుతున్న సుందరలింగం ప్రదీప్, దౌత్యాధికారి

అన్నాడీఎంకేలో చేరిక

సైదాపేట: ఉళవర్ ఉళైప్పాలర్ కట్చి, తమిళనాడు రైతుల సంఘ ఈరోడు జిల్లా అధ్యక్షుడు మగుటేశ్వరన్ నేతృత్వంలో గోబిశెట్టిపాళెయం నియోజకవర్గం, ఈరోడు జిల్లా నుంచి ఆ పార్టీకి చెందిన 75 మందికి పైగా గురువారం అన్నాడీఎంకేలో చేరారు. చెన్నై గ్రీన్‌వేస్ రోడ్డులోని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామిని నివాసంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ సంస్థాగత కార్యదర్శి, ఏకే సెల్వరాజ్, మాజీ మంత్రి కేసీ కరుప్పణన్ తదితరులు పాల్గొన్నారు.

జయలలిత చెల్లించాల్సిన పన్ను బకాయిలు ఎంత?

ఆదాయపన్ను శాఖను ప్రశ్నించిన హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: దివంగత ముఖ్యమంత్రి జయలలిత చెల్లించాల్సిన పన్ను బకాయిలపై ఆదాయపన్ను శాఖ వివరణాత్మక సమాధానం ఇవ్వాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. జయలలిత చెల్లించాల్సిన రూ.36.56 కోట్ల పన్ను బకాయిలను ఏడు రోజుల్లోగా చెల్లించాలని ఆమె చట్టపరమైన వారసులైన జె.దీప, జె.దీపక్‌లకు ఆదాయపన్ను శాఖ గత జులై 23న నోటీసులు పంపింది. ఈ నోటీసులను వ్యతిరేకిస్తూ దీప దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన మద్రాసు హైకోర్టు.. నోటీసుకి స్టే విధించింది. అనంతరం ఆ నోటీసుని వెనక్కి తీసుకున్న ఆదాయపన్ను శాఖ రూ.13.69 కోట్లు చెల్లించాలని కొత్త నోటీసు జారీచేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసులో జె.దీపక్ చేరారు. గత విచారణ సమయంలో తన వాటాను వాయిదాల పద్ధతిలో చెల్లిస్తున్నట్లు జె.దీపక్ తరపున తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్ బుధవారం మళ్లీ విచారణకు రాగా జె.దీప తరపున... ఇదివరకే జయలలిత ఆదాయపన్ను బకాయిలకు సంబంధించిన పిటిషన్ పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. మొదట రూ.46 కోట్ల పన్ను బకాయిలు ఉన్నట్లు తెలిపిన ఆదాయపన్ను శాఖ ఆ తర్వాత రూ.36 కోట్లు చెల్లించాలని చెప్పిందన్నారు. ప్రస్తుతం రూ.13.69 కోట్లుగా చెబుతోందన్నారు. ఈ లెక్క సరిగా లేదనేది తమ వాదన అని, పన్ను బకాయిల గురించి స్పష్టమైన వివరణను ఆదాయపన్ను శాఖ తెలపలేదన్నారు. అనంతరం జె.దీపక్ తరపున... తమ వాటాను వాయిదాల పద్ధతిలో చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఆదాయపన్ను శాఖ తరపున... ప్రస్తుతం పన్ను బకాయిలు రూ.13.69 కోట్లు అని, అందులో దీపక్ తన వాటా చెల్లిస్తుండటంతో దీప చెల్లించనని చెప్పడం కుదరదని చెప్పారు. అన్ని తరపు వాదనలు విన్న న్యాయమూర్తి... జయలలిత చెల్లించాల్సిన పన్ను బకాయిలు ఎంతో వివరణాత్మక జవాబు పిటిషన్‌ను ఆదాయపన్ను శాఖ దాఖలు చేయాలని ఆదేశించి విచారణను జనవరి 12కి వాయిదా వేశారు.

టీవీకే సభలకే పోలీసుల ఆంక్షలు ఎందుకు?

విలేకరులతో మాట్లాడుతున్న అరుణ్‌రాజ్

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: ఈరోడ్ బహిరంగ సభకు పోలీసుల ఆంక్షలను టీవీకే ప్రచార ప్రధాన కార్యదర్శి అరుణ్‌రాజ్ ఖండించారు. కోయంబత్తూరు విమానాశ్రయంలో బుధవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. టీవీకే సభలపై పోలీసులు మితిమీరిన ఆంక్షలు విధిస్తున్నారని ఆరోపించారు. అయితే డీఎంకే యువజన విభాగ మహానాడుకు ఎలాంటి ఆంక్షలు లేవన్నారు. ఈరోడ్ బహిరంగ సభకు 50కి పైగా ఆంక్షలు విధించారని, వీలైనంత వరకు పోలీసులు సభ జరగకుండా అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

పన్ను సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వండి

ప్రధానికి స్టాలిన్ లేఖ

చెన్నై, న్యూస్‌టుడే: భారతీయ వస్తువులపై పన్ను విధింపుతో తమిళనాడు ఎగుమతి రంగాల్లో ఏర్పడిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని పన్ను సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధాని మోదీని ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం రాసిన లేఖలో... భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి చేసే భారతీయ వస్తువులకు 50 శాతం పన్ను విధించిన నేపథ్యంలో రాష్ట్ర ఎగుమతి రంగాల్లో పెరుగుతున్న ఇబ్బందుల గురించి ఈ లేఖను రాస్తున్నట్లు తెలిపారు. దేశ జౌళి ఎగుమతిలో తమిళనాడు 28శాతం భాగస్వామ్యాన్ని అందించడంతో పాటు సుమారు 75లక్షల మంది కార్మికులకు ఉద్యోగావకాశాలను అందిస్తుందన్నారు. భారతదేశ వస్తువులు, పాదరక్షల ఎగుమతిలో 40శాతం మేరకు ముఖ్య భాగస్వామ్యాన్ని, 10 లక్షల మందికిపైగా ఉద్యోగావకాశాలు అందిస్తున్నట్లు తెలిపారు. అమెరికా పన్ను విధింపు కారణంగా తిరుప్పూర్‌లో సుమారు 15వేల కోట్ల మేరకు ఆర్డర్ల నష్టం, 30శాతం వరకు ఉత్పత్తి తగ్గింపు ఏర్పడిందని పేర్కొన్నారు. తిరుప్పూర్, కోయంబత్తూర్, ఈరోడు, కరూర్ జిల్లాల్లోని ఎగుమతిదారులకు ప్రతిరోజు రూ.60 కోట్ల మేరకు రెవెన్యూ నష్టం ఏర్పడుతోందన్నారు. ఫలితంగా పలు సూక్ష్మ, మధ్యతరహా సంస్థలు పతనమయ్యే స్థితికి చేరాయని, వేలూర్, రాణిపేట, తిరుపత్తూర్ జిల్లాల్లోని పాదరక్షల ఉత్పత్తి సంస్థల్లో ఇలాంటి దారుణ పరిస్థితే కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇండియా-అమెరికా ఒప్పందం ద్వారా పన్ను చిక్కులను త్వరగా పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

విజయ్‌ని మీడియాతో మాట్లాడించి చూడండి

ఉదయనిధి స్టాలిన్

సైదాపేట, న్యూస్‌టుడే: విజయ్‌ని మీడియాతో మాట్లాడించి చూడాలని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. గురువారం ఈరోడులో జరిగిన టీవీకే బహిరంగ సభలో టీవీకే అధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ.. డీఎంకే ఓ దుష్ట శక్తి అని, టీవీకే స్వచ్ఛమైన శక్తి అని వ్యాఖ్యానించారు. 2026 ఎన్నికల్లో ఈ రెండింటి మధ్యే పోటీ అన్నారు. ఈ నేపథ్యంలో చెన్నై విమానాశ్రయంలో విజయ్ వ్యాఖ్యల గురించి ఉదయనిధిని విలేకర్లు ప్రశ్నించగా.. విజయ్‌ని ఎప్పుడైనా ఇలా వెళ్లి అడిగారా? అని ప్రశ్నించారు. ముందు విజయ్‌ని ఒక్కసారైనా మీడియాతో మాట్లాడనివ్వండని బదులిచ్చారు.

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ ఎవరూ అడ్డుకోలేరు

సైదాపేట: ఎడప్పాడి పళనిసామే కాదు ఆయన ఢిల్లీ యజమాని అనుకున్నా విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ అడ్డుకోలేరని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నందున ప్రభుత్వం ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేస్తోందని ఈపీఎస్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి గురువారం ఉదయనిధి స్టాలిన్ విడుదల చేసిన ప్రకటనలో... విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ పథకాన్ని ఎలాగైనా అడ్డుకోవాలని ఈపీఎస్ యత్నిస్తున్నారని తెలిపారు. కొన్ని వారాల్లో పంపిణీ చేయనున్న నేపథ్యంలో ఆయన వ్యాఖ్యల అర్థం అందరికీ తెలిసిందేనన్నారు. ద్రావిడ మోడల్ ప్రభుత్వం తప్పకుండా అందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు లబ్ధి పొందే పథకంపై కూడా ఈపీఎస్ విమర్శలు చేయడం దారుణమన్నారు.

సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ) జాతీయ కార్యనిర్వాహక కమిటీ సమావేశం 17, 18 తేదీలలో కోయంబత్తూరులో జరిగింది. పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు ముహమ్మద్ షఫీ సమావేశాల్లో చర్చించిన అంశాలను మీడియాకు వెల్లడించారు. – ట్రిప్లికేన్, న్యూస్‌టుడే

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అలమత్తి, రెడ్‌హిల్స్ ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలగనుందని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

తాంబరం-తిరునెల్వేలి ప్రత్యేక రైళ్లు

వడపళని, న్యూస్‌టుడే: క్రిస్మస్, నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం తిరునెల్వేలి-తాంబరం-తిరునెల్వేలి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ రైల్వే బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

- **06166** తిరునెల్వేలిలో 28, జనవరి 4 తేదీలు (ఆది) 23.30కి బయలుదేరి మరుసటి రోజు 10.55కు తాంబరానికి వస్తుంది.
- **06165** తాంబరంలో 29, జనవరి 5 తేదీలు (సోమ) 15.30కి బయలుదేరి మరుసటి రోజు 04.00కి తిరునెల్వేలి చేరుకుంటుంది.

గురువారం నుంచి రిజర్వేషన్లు ప్రారంభమవుతాయి.

24న ఎంజీఆర్‌కు ఓపీఎస్ నివాళి

సైదాపేట, న్యూస్‌టుడే: దివంగత ముఖ్యమంత్రి ఎంజీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ఈనెల 24వ తేదీ చెన్నై మెరినా తీరంలోని ఆయన స్మారక మందిరంలో మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం నివాళులర్పించనున్నారు. గురువారం అన్నాడీఎంకే కార్యకర్తల హక్కుల పరిరక్షణ కళగం తరపున విడుదల చేసిన ప్రకటనలో... ఇదయ దైవం ఎంజీఆర్ 38వ వర్ధంతిని పురస్కరించుకుని మెరినాలోని ఆయన స్మారక మందిరంలో ఓపీఎస్, మాజీ మంత్రి బన్రూట్టి రామచంద్రన్ నివాళులర్పిస్తారని పేర్కొంది.

జనవరి 5న ఏఎంఎంకే సర్వసభ్య సమావేశం

సైదాపేట, న్యూస్‌టుడే: ఏఎంఎంకే సర్వసభ్య, కార్యవర్గ సమావేశం వచ్చే ఏడాది జనవరి 5వ తేదీ జరగనుంది. దీని గురించి ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో... పార్టీ కార్యవర్గ, సర్వసభ్య సమావేశం తంజావూరులో జనవరి 5న జరుగుతాయని, పార్టీ అధ్యక్షుడు గోపాల్ నేతృత్వం వహిస్తారని తెలిపారు. సర్వసభ్య, కార్యవర్గ సభ్యులంతా తమతమ ఆహ్వానపత్రికలతో తప్పకుండా పాల్గొనాలని సూచించారు.

వడలు తయారు చేస్తున్న దృశ్యం

లడ్డూల తయారీలో భక్తులు

ఆంజనేయస్వామికి 1,00,008 వడలతో మాల

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నామక్కల్‌లోని ప్రసిద్ధ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం హనుమజ్జయంతి సందర్భంగా స్వామివారికి వడ మాల వేయడానికి 1,00,008 లక్షల వడలు సిద్ధం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం 5 నుంచి 11 గంటలలోగా 1,00,008 లక్షల వడలతో తయారు చేసిన మాలను స్వామికి అలంకరించనున్నారు.

ఈరోడ్‌లో 75 వేల లడ్డూల తయారీ

విల్లివాక్కం: ఈరోడ్ వీవోసీ పార్కులోని మహవీర్ ఆంజనేయస్వామి ఆలయానికి విచ్చేసే భక్తులకు ప్రసాదంగా అందజేయడానికి ఆలయ కమిటీ తరపున 75 వేల లడ్డూలు తయారు చేస్తున్నారు. శుక్రవారం వేకువజామున 4.30 గంటల నుంచి రాత్రి ఆలయ తలుపులు మూసేంత వరకు భక్తులకు పంపిణీ చేయనున్నట్లు కమిటీ తెలిపింది. శుక్రవారం ఉదయం నుంచి అన్నదానం ఉంటుంది.

త్వరలో తీర గస్తీ దళంలో ఖాళీల భర్తీ

పుదువై మంత్రి నమశ్శివాయం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: త్వరలో తీర గస్తీ దళంలో ఖాళీలను భర్తీ చేస్తామని పుదుచ్చేరి హోంశాఖ మంత్రి నమశ్శివాయం తెలిపారు. పుదుచ్చేరి పోలీసుశాఖ తరపున రాష్ట్ర సదస్సు హోంశాఖ మంత్రి నమశ్శివాయం నేతృత్వంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మార్గదర్శకాల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడానికి పోలీస్‌స్టేషన్‌లలో నెలవారీ సంప్రదింపుల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వారం నిర్వహించే మక్కళ్ మంద్రం ద్వారా ఇప్పటివరకు 10,886 వినతులకు పరిష్కారం చూపామన్నారు. ఈ ప్రయత్నాన్ని ప్రధాని మోదీ అభినందించారని, ఇతర రాష్ట్రాల్లో అమలుచేయాలని సూచించారన్నారు. ఆపరేషన్ త్రిశూలం, ఆపరేషన్ విడియల్ ద్వారా పుదుచ్చేరిలో నేరాలు, మత్తుపదార్థాల చెలామణి 5.18శాతం నుంచి 2శాతానికి తగ్గిందన్నారు. నేరాలు జరిగిన 60రోజుల్లోపు 89శాతం కేసులలో అభియోగపత్రాలు దాఖలు చేస్తున్నామని చెప్పారు. ఇందులో పుదుచ్చేరి, కేరళ దేశంలో మొదటి స్థానాల్లో ఉన్నాయన్నారు. త్వరలో 70 సబ్ ఇన్‌స్పెక్టర్ల పోస్టులు భర్తీ చేస్తామన్నారు. 200 కోస్ట్‌గార్డ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ త్వరలో విడుదల చేస్తామన్నారు.

ఘనంగా హిందూ కళాశాల వ్యవస్థాపక దినోత్సవం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నై పట్టాభిరామ్‌లోని ధర్మమూర్తి రావు బహదూర్ కలవల కన్నన్ చెట్టి హిందూ కళాశాల వ్యవస్థాపక దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా కళాశాల కార్యదర్శి ఎం.వెంకటేశ పెరుమాల్, కళాశాల ప్రధాన అధ్యాపకులు డా.జి.కల్విక్కరసి, సంచాలకుడు డా.ఎన్.రాజేంద్రనాయుడు పాల్గొని ప్రసంగించారు. కళాశాల కార్యవర్గ సభ్యులు గౌతమ్, పరంకుశం, ఆకాశ్‌రాజ్ వ్యవస్థాపకుల చిత్రపటానికి నివాళి అర్పించారు. తెలుగు, తమిళం, హిందీ, ఆంగ్ల మాధ్యమ విద్యార్థులకు వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు ప్రదానం చేశారు. సీతమ్మ ఫైనార్ట్స్ క్లబ్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం ఆకట్టుకుంది.

బీఏ తెలుగు విద్యార్థికి నగదు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

వెయ్యేళ్ల నాటి నాణెం లభ్యం

ప్యారిస్, న్యూస్‌టుడే: రామనాథపురం జిల్లా ముదుగుళత్తూర్ వద్ద ఉన్న ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాలలో ప్రసిద్ బాలన్ అనే విద్యార్థి పదో తరగతి చదువుతున్నాడు. బాలుడు పాఠశాల క్రీడా మైదానంలో ఆడుకుంటుండగా మొదటి రాజరాజ చోళన్ (క్రీ.పూ 985-1012) పేరున్న వెయ్యేళ్ల నాటి నాణెం లభించింది. దానిని ప్రధానోపాధ్యాయుడికి అప్పగించగా పురావస్తు శాఖకు అందజేశారు.

అన్ని రంగాల్లో తమిళనాడు ముందంజ

సైదాపేట, న్యూస్‌టుడే: అన్ని రంగాల్లో తమిళనాడు ముందంజలో ఉందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తంగం తెన్నరసు తెలిపారు. బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... తమిళనాడు మొత్తం జీడీపీ వృద్ధి 16 శాతానికి పెరిగిందని తెలిపారు. తయారీ రంగంలో మహారాష్ట్రను వెనక్కు నెట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ విధానాలకు దక్కిన విజయంగా పేర్కొన్నారు. ఉత్పత్తి, భవన నిర్మాణం, ఎలక్ట్రానిక్స్ వంటి అన్ని రంగాల్లో రాష్ట్రం అగ్రగామిగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి లక్ష్యమైన ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థను 2030లోగా చేరుకుంటామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు. పెట్టుబడిదారుల సమావేశాల ద్వారా రూ.11.40 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించినట్లు పేర్కొన్నారు. ఉన్నత విద్యలో విద్యార్థుల చేరిక 47 శాతం పెరిగిందని వెల్లడించారు.

భిక్షాటన చేసే పిల్లలను 24 గంటల్లో సంరక్షణ కేంద్రాల్లో చేర్చాలి

మద్రాసు హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: రోడ్లపై పిల్లలు భిక్షాటన చేస్తున్నట్లు తెలిస్తే వారిని 24 గంటల్లోగా సంరక్షణ కేంద్రాల్లో చేర్చాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. చెన్నైలో చాలా చోట్ల రోడ్లపై పిల్లలతో భిక్షాటన చేసే మహిళలను చూస్తుంటాం. అయితే వారు నిజంగా వారి పిల్లలేనా? అనే దానిని గుర్తించేందుకు తగిన విచారణ జరిపేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ చెన్నైకి చెందిన న్యాయవాది తమిళ్‌వేందన్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను గురువారం విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనం... రోడ్లపై పిల్లలు భిక్షాటన చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే వారిని కాపాడి 24 గంటల్లోగా భద్రతా కేంద్రాల్లో చేర్చాలని, ఆ తర్వాత వారి తల్లిదండ్రుల గురించి విచారించవచ్చని పేర్కొన్నారు. పిల్లలను రక్షించేందుకు అన్ని జిల్లాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయొచ్చని తెలిపారు. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలతో డబ్బులు సంపాదిస్తున్నారని, వారి ద్వారా మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు దేశవ్యాప్తంగా కేసులు నమోదవుతున్నాయని చెప్పారు. 90 శాతం కేసుల్లో కోర్టు ఆదేశాల అనంతరం చర్యలు చేపడుతున్నారని, చట్టాన్ని ప్రభుత్వం పూర్తిగా అమలు చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లల తల్లిదండ్రులు ఎవరనేది జనన ధ్రువీకరణపత్రం ద్వారా ప్రభుత్వం నిర్ధారించవచ్చని తెలిపారు. ఈ కేసులో సామాజిక సంక్షేమ శాఖను చేర్చుతూ విచారణను వాయిదా వేశారు.

(c) eenadu

దివ్యాంగులకు గుర్తింపు కార్డుల అందజేత

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి, కవరపేట్ట, పుదువాయల్, పెరువాయల్, ఆరణి, కారణి తదితర ప్రాంతాలకు చెందిన దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే గోవిందరాజన్ అధ్యక్షత వహించి 48 మందికి గుర్తింపు కార్డులు, దివ్యాంగ శాతం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే గోవిందరాజన్

కొంబుసీవి మూడో సింగిల్ విడుదల

చిత్రంలోని ఓ సన్నివేశ దృశ్యం

చెన్నై, న్యూస్‌టుడే: పొన్‌రామ్ దర్శకత్వంలో షణ్ముగ పాండియన్, శరత్‌కుమార్ ప్రధానపాత్రల్లో నటించిన ‘కొంబుసీవి’ శుక్రవారం విడుదల కానుంది. చిత్రం తొలి, రెండో సింగిల్‌లు విడుదలైన నేపథ్యంలో మూడో సింగిల్ ‘కరుప్పన్’ను చిత్రబృందం విడుదల చేసింది. బాలా శివ సామి రాసిన ఈ పాటకు యువన్ శంకర్‌రాజా సంగీతం అందించగా మహాలింగం పాడారు.

‘జననాయగన్’ రెండో సింగిల్...

చెన్నై: హెచ్.వినోద్ దర్శకత్వంలో విజయ్ ప్రధానపాత్రలో నటించిన ‘జననాయగన్’ వచ్చే ఏడాది పొంగల్‌కు విడుదల కానుంది. పూజా హెగ్డే, మమితా బైజు, ప్రియమణి, బాబి డేవోల్, గౌతమ్ వాసుదేవ్ మేనన్, నరేన్ తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. చిత్రంలోని తొలి సింగిల్ ‘దళపతి కచ్చేరి’ విడుదలైన నేపథ్యంలో రెండో సింగిల్ ‘ఒరే పేరే వరలారు’ను గురువారం చిత్రబృందం విడుదల చేసింది.

‘అరసన్’లో ‘చంద్ర’గా ఆండ్రియా

చెన్నై, న్యూస్‌టుడే: వెట్రిమారన్ దర్శకత్వంలో శింబు ప్రధానపాత్రలో నటిస్తున్న ‘అరసన్’ చిత్రంలో సముద్రకని, కిశోర్, దర్శకుడు నెల్సన్ తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. కలైపులి ఎస్.థాణు నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ప్రోమో వీడియో విడుదలై చిత్రంపై అభిమానుల అంచనాలను పెంచింది. ఈ నేపథ్యంలో చిత్రంలోని ‘చంద్ర’ కథాపాత్రలో నటించిన ఫొటోను నటి ఆండ్రియా తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. దీని ద్వారా చిత్రంలో ఆమె నటిస్తున్నట్లు నిర్ధారణైంది.

ఆండ్రియా పంచుకున్న ఫొటో

పునాది రాయి అందిస్తున్న ఎమ్మెల్యే దురైచంద్రశేఖర్

ఇండోర్ స్టేడియం నిర్మాణానికి భూమిపూజ

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా మీంజూరులో మినీ ఇండోర్ స్టేడియం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లను కేటాయించింది. ఈ క్రమంలో నిర్మాణానికి భూమిపూజ గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే దురైచంద్రశేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించి పునాది రాయి అందజేశారు. డీఎంకే జిల్లా కార్యదర్శి రమేష్‌రాజ్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ పరిమళం, పట్టణ పంచాయతీ అధ్యక్షురాలు రుక్మిణి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సిల్వర్ జూబ్లీ ఫలకం ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

‘శ్రీ రామచంద్ర’లో ప్రత్యేక వేడుకలు

సైదాపేట, న్యూస్‌టుడే: శ్రీ రామచంద్ర హయ్యర్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లోని మేనేజ్‌మెంట్ సైన్సు విభాగ రజతోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ప్రముఖ విద్యావేత్తలు, నిపుణులు, పారిశ్రామికవేత్తలు, పూర్వ విద్యార్థులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు. శ్రీ రామచంద్ర విద్య, వైద్య ట్రస్ట్ ట్రస్టీ సంయుక్త వెంకటాచలం, రాధా వెంకటాచలం రజతోత్సవ ఫలకం, పుస్తకాన్ని విడుదల చేశారు. మేనేజ్‌మెంట్ సైన్స్ విభాగ ప్రొఫెసర్లు, పూర్వ విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా సీనియర్ ఆర్థిక నిపుణులు డాక్టర్ జవమలై పాల్గొన్నారు.

తప్పుడు చికిత్సతో చేయి కోల్పోయిన రోగి

✷ 34ఏళ్ల తర్వాత నష్టపరిహారం ✷ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అభ్యర్థన

సైదాపేట, న్యూస్‌టుడే: తప్పుడు చికిత్స చేయడం ద్వారా చెయ్యి కోల్పోయిన రోగికి 34ఏళ్ల తర్వాత నష్టపరిహారం లభించింది. పరిహారం బదులు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని సదరు వ్యక్తి ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. వివరాల్లోకి వెళితే.. కాంచీపురం జిల్లా ఏనాత్తూరు ప్రాంతానికి చెందిన నగల తయారీ కార్మికుడు జగన్నాథన్-శాంతి దంపతులకు 1991లో ప్రసూతి ఆస్పత్రిలో కుమారుడు జన్మించాడు. పుట్టిన మూడో రోజు ఏడుస్తూ ఉండటంతో కాంచీపురంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స అందించిన వైద్యులు కామెర్లు ఉన్నాయని చెప్పి గ్లూకోజ్ ఎక్కించారు. అయినా బిడ్డ ఆరోగ్యం మెరుగు కాక పోవడంతో ప్రైవేటు ఆస్పత్రి వైద్యుడిని కలిసి సలహా పొందారు. ఆ తర్వాత చెన్నై ఎగ్మూర్ పిల్లల ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యులు పరిశీలించి బిడ్డ చేతికి వేసిన ఇంజక్షన్ కారణంగా ఇన్ఫెక్షన్ ఏర్పడి కుడి చేయి తొలగించే పరిస్థితి ఉందని తెలిపారు. తల్లిదండ్రుల అంగీకారంతో మోచేతి వరకు తొలగించారు. తప్పుడు చికిత్స అని ఎగ్మూర్ ఆస్పత్రి డాక్టర్లు చెప్పడంతో మొదట వినియోగదారుల కోర్టులో కేసు దాఖలు చేశారు. గత 34ఏళ్లుగా వివిధ కోర్టుల్లో కేసు విచారణ జరుగుతూ వచ్చింది. చివరిగా కాంచీపురం జిల్లా ప్రిన్సిపల్, సెషన్స్ కోర్టులో విచారణకు వచ్చింది. విచారించిన న్యాయమూర్తి.. కేసులో బాధితుడు దినేష్‌కు రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, దీన్ని ఎగ్మూర్ పిల్లల ఆస్పత్రి పర్యవేక్షకులు, కాంచీపురం ప్రభుత్వాస్పత్రి వైద్య అధికారి, తమిళనాడు వైద్య, ప్రజారోగ్యశాఖ కార్యదర్శి కలిసి వేసిన రోజు నుంచి 6 శాతం వడ్డీతో కలిపి చెల్లించాలని తీర్పునిచ్చారు. గత 34ఏళ్లుగా న్యాయ పోరాటం చేసేందుకు సాయపడిన ఉచిత న్యాయ సహాయ కేంద్రానికి దినేష్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా నష్టపరిహారం బదులు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, అప్పుడే చివరి కాలంలో తన తల్లిదండ్రులను చూసుకోవటం కుదురుతుందని దినేష్ అభ్యర్థించారు.

వాగ్వాదానికి దిగిన డీఎంకే కార్పొరేటర్లు

వేలూరు కార్పొరేషన్ సమావేశం రసాభాస

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సమావేశం గురువారం మేయర్ సుజాత అధ్యక్షతన జరిగింది. డిప్యూటీ మేయర్ సునీల్ కుమార్, కమిషనర్ లక్ష్మణన్ పలు పార్టీల కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటి జోన్‌లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని డిప్యూటీ మేయర్ సునీల్‌కుమార్ సమస్య లేవనెత్తారు. అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని డీఎంకే కార్పొరేటర్ ఏలుమలై లేచి నిలబడి ఆరోపించారు. దీంతో సునీల్‌కుమార్.. తాను మాట్లాడుతున్నప్పుడు ఎలా అడ్డుకుంటారని, కూర్చోవాలని ఏలుమలైకి సూచించారు. దీంతో తనను కూర్చోమని చెప్పడానికి నీవు ఎవరివంటూ ఏలుమలై అనడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఒకటో జోన్‌లోని 13మంది డీఎంకే కార్పొరేటర్లు సునీల్ కుమార్‌కు మద్దతుగా మాట్లాడటంతో సమావేశంలో గందరగోళం నెలకొంది. డిప్యూటీ మేయర్ తన మద్దతుదారులతో అక్కడే నిరసన చేపట్టారు. తర్వాత అన్నా డీఎంకే కార్పొరేటర్లు కూడా వాగ్వాదానికి దిగి వాకౌట్ చేశారు.

శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటలు, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటలు పట్టనుంది. బుధవారం స్వామివారిని 66,389 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.3.81 కోట్లు హుండీ కానుకలు లభించాయి.

నిర్మాణంలో ఉన్న వంతెన

కళాశాల విద్యార్థులు రోడ్డు దాటేందుకు పైవంతెన నిర్మాణం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ధర్మపురి ప్రభుత్వ న్యాయ కళాశాల విద్యార్థులు జాతీయ రహదారిని సురక్షితంగా దాటేందుకు కాలినకడ పైవంతెన నిర్మిస్తున్నారు. ధర్మపురి-కృష్ణగిరి జాతీయ రహదారిలో మాట్లాంపట్టి వద్ద ఉన్న ప్రభుత్వ న్యాయ కళాశాలలో 200 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరితోపాటు ప్రొఫెసర్లు, ఇతర సిబ్బంది కళాశాలకు వచ్చి, వెళ్లడానికి జాతీయ రహదారిని దాటాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రోడ్డుని సురక్షితంగా దాటడానికి వీలుగా కాలినకడ పైవంతెన నిర్మిస్తున్నారు.

1.50 మెట్రిక్ టన్నుల వ్యవసాయ ఉత్పత్తుల విక్రయం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన తిరువళ్లూరులోని రైతు బజారుకు పరిసరాల్లోని 120 గ్రామాలకు చెందిన రైతులు తమ ఉత్పత్తులను తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. నవంబరు 15 నుంచి ఈనెల 15వ తేదీ వరకు అన్నదాతలు 1.50 మెట్రిక్ టన్నుల ఉత్పత్తులను విక్రయించారని వ్యవసాయ శాఖాధికారులు గురువారం వెల్లడించారు.

సీఎంను కలిసిన వివిధ పార్టీల ప్రతినిధులు

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి స్టాలిన్‌ను తమిళ్ దేశియ మక్కళ్ మున్నణి పార్టీ అధ్యక్షుడు గజేంద్రకుమార్ పొన్నంబలం, ప్రధాన కార్యదర్శి సెల్వరాజ గజేంద్రన్, తమిళ్ దేశియ కట్చి అధ్యక్షుడు నల్లతంబి శ్రీకాంత, జననాయగ ఇలంగై తమిళ్ అరసు కట్చి అధ్యక్షుడు తవరాసా, తమిళ్ దేశియ పసుమై ఇయక్కం అధ్యక్షుడు పొన్నుదురై ఐంగరనేసన్ కలిసి మాట్లాడారు. వెంట వీసీకే అధ్యక్షుడు, ఎంపీ తిరుమావళవన్, తమిళ్ దేశియ మక్కళ్ మున్నణి అధికార ప్రతినిధి కనకరత్నం, జాతీయ ఆర్గనైజరు ధరుమలింగం సురేశ్, ప్రచారకార్యదర్శి నటరాజన్ గాండీబన్ తదితరులు ఉన్నారు.

పార్టీల ప్రతినిధులతో చర్చిస్తున్న స్టాలిన్

దక్షిణామూర్తికి ప్రత్యేక అభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీమేధా దక్షిణామూర్తికి ప్రత్యేకాభిషేకాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు కరుణాగురుకుల్ నేతృత్వంలో సంకల్ప పూజలు నిర్వహించారు. అనంతరం గోక్షీరంతో పాటు వివిధ పూజా ద్రవ్యాలతో అభిషేకాలు జరిపారు. అలంకరణలు పూర్తయ్యాక ధూప, దీప, నివేదనలు సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

చందనరూపంతో శ్రీమేధా దక్షిణామూర్తి →

మైనారిటీల హక్కులపై చర్చా వేదిక

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా రెవెన్యూశాఖ అధికారి ధనలింగం నేతృత్వంలో మైనారిటీల హక్కుల దినోత్సవం సందర్భంగా సమావేశం ఏర్పాటైంది. జిల్లా వెనుకబడిన తరగతులు, మైనారిటీల సంక్షేమశాఖ అధికారిణి మీనా, సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రార్ ప్రభాకరన్, క్రిస్టియన్ మహిళల సహాయ సంఘ కార్యదర్శి భక్తకుమార్, ముస్లిం మహిళల సహాయ సంఘం అధ్యక్షురాలు ఖాజీ తిరుగారం, కార్యదర్శి శ్రీ జైశంకర్, అబ్దుల్లా పద్మా జైన్ సంఘం అధ్యక్షురాలు పాల్గొని మైనారిటీల హక్కులపై చర్చలు జరిపారు.

సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా కడంబత్తూరు సమీపం సెంజి పంచాయతీ పరిధిలోని పనపాక్కంలో గ్రామీణాభివృద్ధి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.12.18 కోట్ల వ్యయంతో 143 గృహాలు నిర్మిస్తోంది. పనులు నత్తనడకన సాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ ప్రతాప్ నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. పనులు ఆలస్యం గురించి గుత్తేదారుడిని నిలదీశారు. వచ్చే ఏడాది జనవరికల్లా పూర్తి చేయాలని ఆదేశించారు.

నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతాప్

తిరుప్పరంకుండ్రం కేసులో సింగిల్ జడ్జి అధికార పరిధి దాటారు

• హైకోర్టులో ప్రభుత్వ వాదన

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రం కొండపై కార్తిక దీపం వెలిగించే వ్యవహారంలో సింగిల్ జడ్జి అధికార పరిధిని దాటినట్లు ప్రభుత్వం తరఫున తుది వాదనలు వినిపించారు. తిరుప్పరంకుండ్రం కొండపై ఉన్న దీప స్తంభంపై కార్తిక దీపం వెలిగించాలన్న సింగిల్ జడ్జి ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన 26 అప్పీళ్లపై మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనంలో న్యాయమూర్తులు జస్టిస్ జయచంద్రన్, జస్టిస్ కేకే రామకృష్ణన్ ఐదు రోజులుగా విచారిస్తున్నారు. గురువారం విచారణ సమయంలో ప్రభుత్వ ఏజీ పీఎస్ రామన్ వాదనలు వినిపిస్తూ... స్పష్టమైన, ధృడమైన పత్రాలు, ఆధారాలు లేకుండా దాఖలైన పిటిషన్ ఆధారంగా సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చారన్నారు. ఆలయంలో కొన్నేళ్లుగా పాటిస్తున్న ఆచారాన్ని మార్చాలని సింగిల్ జడ్జి ఉత్తర్వులు ఇవ్వడం చట్ట ప్రకారం చెల్లుతుందా? అనేది ఈ కేసులో ప్రధాన ప్రశ్న అని అన్నారు. ఆలయ సంస్కృతి, ఆగమ నియమాలు, పూజా నిబంధనలు, అర్చన విధానాలు, ఆరాధన హక్కు చట్టం మొదలైన వాటిని సక్రమంగా, చట్టపరంగా ఉన్న నేపథ్యంలో వాటిని మార్చేలా సింగిల్ జడ్జి ఉత్తర్వులు ఇవ్వడం సరికాదన్నారు. ఓ వ్యక్తి కొత్తగా చెప్పే సంస్కృతిని ఆచరించాలని ఆలయ యాజమాన్యానికి కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం కుదరదని చెప్పారు. తిరుప్పరంకుండ్రం ఆలయం, దేవాదాయశాఖ, దేవస్థానం, ధర్మకర్తల మండలి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుని ఉచ్చి పిళ్లైయార్ మండపంలో కార్తిక దీపం వెలిగిస్తున్నారన్నారు. అందుకు ఆధారాలు ఆలయ యాజమాన్యం వద్ద ఉన్నాయన్నారు. ఇది మార్చాలన్న పిటిషనరు పిటిషన్‌ను కొట్టివేయాల్సి ఉందన్నారు. కొండపై ఉన్నది దీప స్తంభం అనేందుకు ఎలాంటి ఆధారాలు, చారిత్రాత్మక ఆధారాలు లేవన్నారు. 1920లో జిల్లా న్యాయమూర్తి పూర్తి కొండను పరిశీలించినప్పుడు కొండపై దర్గా మాత్రమే ఉందని చెప్పారని, అప్పుడు స్తంభం ఉంటే తీర్పులో కచ్చితంగా చెప్పి ఉంటారన్నారు. కొండపై దర్గా ఉన్న నేపథ్యంలో ఆ స్తంభం ఎప్పుడు ఏర్పాటు చేశారన్నదే ప్రశ్నార్థకంగా ఉందన్నారు. ఇలాంటి కేసులను సివిల్ కోర్టులే విచారించాలని, మద్రాసు హైకోర్టులో సింగిల్ జడ్జి ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడం కుదరదన్నారు. ఎక్కడ దీపం వెలిగించాలో తీర్మానించే తుది అధికారం దేవాదాయశాఖకే ఉందన్నారు. ఒక ఆలయంలో కొన్నేళ్లగా ఆచరిస్తున్న విధానాన్ని అకస్మాత్తుగా మార్చడం కుదరదని, సింగిల్ జడ్జి తన అధికార పరిధిని దాటి అత్యవసరంగా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. అనంతరం అన్ని తరఫు వాదనలు విన్న న్యాయమూర్తులు తీర్పుని తేదీ తెలపకుండా వాయిదా వేశారు. అదేవిధంగా కోర్టు ధిక్కరణ చర్యలకు వ్యతిరేకంగా దాఖలైన అప్పీల్ పిటిషన్లపై విచారణను జనవరి 7కి వాయిదా వేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

ఎల్ఐసీ కార్యాలయంలో అగ్నిప్రమాదం

• మహిళా మేనేజరు మృతి

ప్యారిస్, న్యూస్‌టుడే: ఎల్ఐసీ కార్యాలయంలో సంభవించిన అగ్నిప్రమాదంలో మహిళా మేనేజరు మృతిచెందిన ఘటన మదురైలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... మదురై రైల్వేస్టేషన్ వద్ద ఉన్న ఎల్ఐసీ కార్యాలయంలో 30 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి 8 గంటల సమయంలో కార్యాలయంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. భవనంలోంచి నల్లని పొగ బయటకు రావడాన్ని చూసిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపుచేశారు. ప్రమాదంలో సీనియర్ మేనేజరుగా పనిచేస్తున్న కల్యాణి నంబి (55) మృతి చెందగా రాము అనే అధికారి తీవ్రంగా గాయపడ్డారు. రాత్రి కావడంతో ఉద్యోగులంతా ఇళ్లకు వెళ్లిన నేపథ్యంలో ఇద్దరు మాత్రమే కార్యాలయంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవనంలోంచి బయటకు వస్తున్న పొగ

బస్సులో విద్యార్థినికి లైంగిక వేధింపులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ బస్సులో పాఠశాల విద్యార్థినిని లైంగిక వేధింపులకు గురిచేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. తిరువారూర్ సమీపంలోని ఓ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 13ఏళ్ల బాలిక గురువారం ప్రభుత్వ బస్సులో వెళ్తుండగా మైలాడుదురై జిల్లా మనక్కుడి ప్రాంతానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు శ్రీధర్(44) లైంగిక వేధింపులకు గురిచేశాడు. బాలిక తోటి ప్రయాణికులకు చెప్పడంతో అతన్ని పోలీసులకు అప్పగించారు. పోలీసులు పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోక్సో కేసులో ఉపాధ్యాయుడి అరెస్ట్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ధర్మపురి జిల్లా నల్లంపల్లి సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మణివణ్ణన్(55) విద్యార్థినులను లైంగికంగా వేధిస్తున్నట్టు ధర్మపురి మహిళా పోలీసు స్టేషన్‌కి ఫిర్యాదు అందింది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు పోక్సో చట్టం కింద బుధవారం మణివణ్ణన్‌ని అరెస్ట్ చేశారు.

పోక్సో కేసులో దోషికి ఏడేళ్ల జైలు శిక్ష

ప్యారిస్, న్యూస్‌టుడే: ఇద్దరు బాలికలపై లైంగిక వేధింపులకి పాల్పడిన కేసులో దోషికి న్యాయస్థానం ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. తూత్తుకుడి ఆల్ ఉమెన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఏడాది 10, 11 ఏళ్ల వయసున్న ఇద్దరు బాలికలపై లైంగిక వేధింపులకి పాల్పడిన కెవిన్ అనే వ్యక్తిని పోలీసులు పోక్సో చట్టం కింద అరెస్టు చేశారు. ఈ కేసును విచారించిన పోక్సో కోర్టు.. నేరం రుజువు కావడంతో కెవిన్‌కు ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. బాధితురాళ్లకు ప్రభుత్వం తరఫున తలా రూ.2 లక్షల పరిహారం ఇవ్వాలని తీర్పునిచ్చింది.

బాంబు బెదిరింపులకు పాల్పడిన నిందితుడు...

ప్యారిస్: కన్నియాకుమరి జిల్లా నాగర్‌కోవిల్‌లోని ఆర్టీవో కార్యాలయానికి మంగళవారం ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. పోలీసుల దర్యాప్తులో అబద్ధమని తేలింది. అదే విధంగా ఆ రోజు రాత్రి చెన్నైలోని డీజీపీ కార్యాలయానికి ఫోన్ చేసిన ఓ వ్యక్తి.. తమిళనాడు ముఖ్యమంత్రి, ప్రధాని ఇళ్లు, కన్నియాకుమరిలో పలు చోట్ల కాసేపట్లో బాంబులు పేలుతాయని చెప్పి ఫోన్ కట్ చేశాడు. అనంతరం సైబర్ క్రైం పోలీసులు దర్యాప్తు చేసి కన్నియాకుమరి నుంచి ఫోన్ వచ్చినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో బెదిరింపులకి పాల్పడిన ఇసక్కిముత్తు అనే వ్యక్తిని బుధవారం అరెస్టు చేశారు. అతను మద్యం మత్తులో బెదిరింపులకు పాల్పడినట్లు తెలిసింది. 2013లోనూ ఇదేవిధంగా బాంబు బెదిరింపులకి పాల్పడిన కేసులో అతను అరెస్టు కావడం గమనార్హం.

యువకుడిపై దాడిచేసి నగదు దోచుకున్న ఇద్దరు...

ప్యారిస్: తిరునెల్వేలికి చెందిన మనో అనే వ్యక్తి చెన్నై పెరుంగుడిలో కుటుంబంతో నివాసం ఉంటున్నారు. ఓ ప్రైవేటు సంస్థలో వస్తువులు డెలివరీ చేసే పనిచేస్తున్న మనో ఈ నెల 16వ తేదీ మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై డెలివరీ చేసేందుకు వెళ్లారు. దురైప్పాక్కం వద్ద ఇద్దరు వ్యక్తులు మనోని అడ్డగించి దాడిచేసి నగదు దోచుకొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి మోహన కృష్ణన్, దినేష్‌బాబును అరెస్టు చేశారు. బుధవారం నిందితులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కి తరలించారు.

మోహన కృష్ణన్, దినేష్‌బాబు

మత్తుపదార్థాలు స్వాధీనం

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి రైల్వేస్టేషన్ వద్ద పోలీసులు గురువారం ఉదయం వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న కేరళ రాష్ట్రానికి చెందిన ఫయాజ్ వద్ద సోదా చేసి మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేశారు.

రూ.కోటి విలువైన గంజాయి..

ప్యారిస్, న్యూస్‌టుడే: తూత్తుకుడి జిల్లా పుదియంపుత్తూర్ సిప్కాట్, తూత్తుకుడి హార్బర్ నుంచి మదురై వెళ్లే హైవే వద్ద తూత్తుకుడి జిల్లా క్యూ బ్రాంచ్ పోలీసులు గస్తీ చేపట్టారు. సుదర్శన్, సురేష్ మొదలైన నలుగురు వ్యక్తులు 100 కిలోల గంజాయి తీసుకొచ్చారు. వారు పోలీసులను చూడగానే పారిపోవడానికి యత్నించారు. అందులో సుదర్శన్‌ని పోలీసులు పట్టుకున్నారు. గంజాయి శ్రీలంకకు తరలించేందుకు యత్నించినట్లు తెలిసింది. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.కోటి ఉంటుందని, పరారీ నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అరెస్టయిన నిందితుడు, స్వాధీనం చేసుకున్న గంజాయి

వసతిగృహ విద్యార్థి అదృశ్యం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ధర్మపురి జిల్లా పెన్నాగరం సమీపం పోడూర్‌లో ఓ ప్రైవేట్ పాఠశాల నడుస్తోంది. ఇందులో చదువుతున్న ఏరియూర్ సమీపం నగమరై ప్రాంతానికి చెందిన మహేంద్రన్ కుమారుడు ధరణీష్(17) పాఠశాల వసతి గృహంలో ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో బాలుడు బుధవారం అదృశ్యమయ్యాడు. తల్లిదండ్రులు పాఠశాల నిర్వాహకులను సంప్రదించగా.. మంగళవారం సాయంత్రం ఇంటికి వెళ్లినట్టు తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు పెన్నాగరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో ఇంజినీరింగ్ విద్యార్థి మృతి

జనార్దన్ (పాతచిత్రం)

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీపం ఆలాడు పంచాయతీ బీఎన్ కండ్రిగకు చెందిన జనార్దన్(19) ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో మూడో ఏడాది చదువుతున్నాడు. ఈయన గురువారం తన పొలానికి వెళ్లాడు. అక్కడ తెగి పడి ఉన్న ఉన్న విద్యుత్తు తీగను గమనించకుండా తొక్కడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పొన్నేరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని వృద్ధుడు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు సమీపం తిరుముల్లైవాయల్‌లో సుమారు 60 ఏళ్ల వృద్ధుడు గురువారం పట్టాలు దాటుతుండగా చెన్నై వైపు వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆవడి రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. మృతుడి వివరాలు తెలియలేదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు ఢీకొని మహిళ...

శాంతి (పాతచిత్రం)

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు సమీపం చిత్తంబాక్కానికి చెందిన ఏకాంబరం భార్య శాంతి(50) వస్త్ర దుకాణంలో పని చేస్తోంది. ఈమె తిరువళ్లూరు వెళ్లేందుకు గురువారం బస్ కోసం వేచి ఉండగా కీళానూరుకు చెందిన మారియప్పన్ ద్విచక్ర వాహనంపై అటుగా వచ్చాడు. లిఫ్ట్ అడగడంతో ఆమెను ఎక్కించుకున్నాడు. ఈక్కాడు వద్ద ఎంటీసీ బస్సు ఢీకొనడంతో శాంతి అక్కడికక్కడే మృతి చెందింది. మారియప్పన్ గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పుల్లరంబాక్కం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వివాహిత...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా కడంబత్తూరు సమీపం కసవనల్లూరుకు చెందిన ఎస్తర్‌రాణి (45) కుటుంబ కలహాలతో భర్తతో విడిపోయి వేరుగా జీవిస్తోంది. ఈమె ఈనెల 14వ తేదీ ఇంట్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకోవడంతో తీవ్రంగా గాయపడింది. తిరువళ్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. కడంబత్తూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యవసాయ కూలీ...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం మానెల్లూరుకు చెందిన రామచంద్రన్(67) వ్యవసాయ కూలీ. ఈయన ద్విచక్ర వాహనంపై గురువారం మాదరపాక్కానికి బయలు దేరాడు. పాదిరివేడులో లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పాదిరివేడు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రామచంద్రన్ (పాతచిత్రం)

పాఠశాల వ్యాన్లు ఢీకొని విద్యార్థులకు గాయాలు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: మయిలాడుతురై జిల్లా నల్లత్తుక్కుడిలోని ప్రైవేటు సీబీఎస్ఈ పాఠశాల వ్యాను గురువారం ఉదయం నీడూరు నుంచి 31మంది విద్యార్థులను ఎక్కించుకుని పాఠశాలకు బయల్దేరింది. మయిలాడుతురై బస్టాండు వద్ద వెళ్తుండగా వెనుక వస్తున్న మరో పాఠశాల వ్యాను ఢీకొంది. ప్రమాదంలో నల్లత్తుక్కుడి పాఠశాల వ్యానులోని 27మంది విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు. వారిని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. ప్రమాదానికి కారణమైన వ్యానులోని విద్యార్థులకు ఎలాంటి గాయాలు కాలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు వ్యాను డ్రైవర్ ప్రభును అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

ఈనాడు ఏలూరు

21న ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

తెలుగువారి ప్రియపత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అనగానే మూడు దశాబ్దాలుగా తెలుగుప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు @50, ఈటీవీ@30 వసంతాల వేడుకలకు ఏలూరు నగరం వేదిక కాబోతోంది. ఈనెల 21న నరసింహారావు పేటలోని ఇండోర్ స్టేడియంలో సాయంత్రం 6 గంటల నుంచి ఈ వేడుకలు జరగనున్నాయి. సినీ గీతాలు, కడుపుబ్బ నవ్వించే హాస్యం, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. వేడుకలకు ప్రముఖ సినీ నేపథ్య గాయనీ గాయకులు గీతామాధురి, సునీత, సాకేత్, ఇండియన్ ఐడల్ వాగ్దేవి, ఆర్.పి.పట్నాయక్, రేవంత్ సహా పలువురు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ప్రముఖ డ్యాన్సర్లు మానస్, కావ్య, శిల్పా చక్రవర్తి తదితరుల డ్యాన్స్‌లతో అలరిస్తారు. బుల్లితెర ప్రయోక్తలు రవి, అను ఈవెంట్ యాంకర్లుగా వ్యవహరిస్తారు. ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి. - న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం

రేపు పాస్‌ల పంపిణీ

- డిసెంబరు 20న ఉదయం 10గం. నుంచి మ.2.00 గంటల వరకు నరసింహారావుపేటలోని కలెక్టరేట్ ఎదుట ఇండోర్ స్టేడియం వద్ద పాస్‌లు పంపిణీ చేస్తారు.
- పాస్‌తో పాటు ప్రత్యేక ఆకర్షణగా రిస్ట్‌బ్యాండ్‌లు ఇస్తారు. అవి ధరించిన వారికే ప్రవేశం ఉంటుంది.

పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల్లో పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. సీట్లు పొందిన వారికి ఉపకులపతి కె.ధనుంజయరావు ప్రవేశపత్రాలు అందజేశారు. 27 సీట్లకు కౌన్సెలింగ్‌లో 20 సీట్లు భర్తీ చేశామని రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు తెలిపారు. పరీక్షల నియంత్రణాధికారి ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉండాల్సినవేవి.. ఉన్నవేవి?

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పాఠశాల బస్సులకు ఎఫ్‌సీ చేయించుకొని రోడ్డెక్కాలి. గతంలో రవాణా శాఖాధికారులు ఎఫ్‌సీలు, తనిఖీలు చేసేవారు. తర్వాత ఆ బాధ్యతను ప్రైవేటుకు అప్పగించారు. ఈ విధానంలో జరిగే అనర్థాలు, విద్యార్థుల భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో.. ప్రభుత్వం మరింత దృష్టి సారించింది. ఈ ఏడాది మరోసారి విద్యా సంస్థల బస్సుల్లోని భద్రత లోపాలపై స్నేహపూర్వక తనిఖీలకు ఆదేశించింది. జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖాధికారులు బడి బస్సుల సామర్థ్యంపై పరిశీలించే కార్యక్రమాన్ని చేపట్టారు.

జిల్లా సమాచారమిలా..

బడి బస్సులు	971
తనిఖీ చేసినవి	620
లోపాలున్నవి	27
జప్తు చేసినవి	2

రెండో విడత ప్రారంభం..

జిల్లాలో రెండో విడత స్నేహపూర్వక తనిఖీలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఇందులో వాహన సామర్థ్యం, పన్నులు, పర్మిట్, బీమా, డ్రైవింగ్ లైసెన్సు తదితరాలపై దృష్టి సారించారు. ఈ తనిఖీల్లో అనేక లోపాలు బయట పడుతున్నాయి. సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు ఇస్తున్నారు. 'బడి బస్సుల భద్రత విషయంలో ఒక్క నిబంధన తప్పినా అనుమతులు నిరాకరిస్తున్నాం. అంతా సవ్యంగా ఉంటేనే ప్రయాణం ఇస్తున్నాం' అని ఇన్‌ఛార్జి ఆర్టీవో శేఖర్ తెలిపారు.

ప్రథమ చికిత్స పెట్టె పరిశీలిస్తున్న అధికారి

గుర్తించిన లోపాలివీ..

- కొన్ని బస్సులకు అత్యవసర ద్వారాలు సరిగా లేవు.
- స్పీడ్ గవర్నర్స్ ఏర్పాటు చేయలేదు.
- ప్రయాణికుల పత్రాలు సక్రమంగా లేవు.
- అగ్ని నిరోధక పరికరాలున్నా.. కొన్ని పని చేయడం లేదు.
- ప్రథమ చికిత్స పెట్టెల్లో సరైన మందుల్లేవు.
- కొన్నింటికి కిటికీల్లేవు.

ఆటలంటే.. పిల్లలమైపోయాం

ఏలూరు ఏఎస్ఆర్ క్రీడా మైదానంలో ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డివిజన్ల ఉపాధ్యాయులకు గురువారం క్రీడా పోటీలు నిర్వహించారు. డీఈవో వెంకట లక్ష్మమ్మ, రాష్ట్ర శాప్ డైరెక్టర్ జగదీశ్వరి ప్రారంభించారు. క్రీడాకారులను తలపించేలా ఉపాధ్యాయినులు త్రోబాల్, ఉపాధ్యాయులు క్రికెట్‌లో హోరాహోరీగా తలపడ్డారు. - న్యూస్‌టుడే, ఏలూరు నగరం

తేమంటూ కోత.. నూకంటూ మేత..!

మిల్లర్ల దోపిడీకి గురవుతున్న అన్నదాత

నిబంధనలు బేఖాతర్

ఆగిరిపల్లి, ముసునూరు, ముదినేపల్లి - న్యూస్‌టుడే: తేమ, నూకల పేరుతో మిల్లర్లు, దళారులు దోపిడీకి పాల్పడుతున్నారు. వారికి కొందరు సిబ్బంది సహకరిస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోందని అన్నదాతలు వాపోతున్నారు. ఖరీఫ్‌లో ఓ వైపు ప్రకృతి సహకరించక అధిక వర్షాలు, ఆపై మొంథా తుపాను ప్రభావంతో దిగుబడులు తగ్గాయి. మరో పక్క, తేమ శాతం ఎక్కువగా ఉందని మిల్లర్లు దోచుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో అండగా ఉండాల్సిన యంత్రాంగం కొర్రీలతో రైతులను ఇబ్బందులు పెడుతోంది.

క్షేత్రంలో ఇదీ పరిస్థితి..

- ఆగిరిపల్లి మండలం చొప్పరమెట్లలో ఓ రైతుకు చెందిన ధాన్యం తేమ శాతం 22-23 మధ్య ఉంది. నిబంధన ప్రకారం 17 శాతం ఉండాలి. అంతకన్నా ఎక్కువ ఉంటే ఆరబెట్టాలి. కానీ ఆదరాబాదరాగా ఉన్న శాతానికి పాయింట్ రిజిస్ట్రేషన్ కిలో చొప్పున ధాన్యాన్ని మిల్లర్లు తీసుకుంటున్నారు.
- ముసునూరుకు చెందిన రైతులు గన్నీ సంచులు కోసం దళారులకు నగదు చెల్లించాల్సిన పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నూకలున్నాయని తూకంలో కోత పెడుతున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు.
- ముదినేపల్లికి చెందిన రైతు ధాన్యాన్ని మిల్లుకు తరలిస్తే గడ్డిపరకలు ఉన్నాయని.. బస్తాకు 3 కేజీలు తరుగు తీశారు. ధాన్యాన్ని తీసుకువెళ్లేందుకు వాహనం పంపక పోవడంతో రూ.3 వేలు సొంత కిరాయి చెల్లించుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

తేమ శాతం కల్లం వద్ద చూసి ఇంకా ఆరబెట్టాలని చెబితే ఆరబెట్టుకుంటారు. మిల్లుకు చేరే లోపు ఆరతాయని తెలిపి బస్తాల్లో నింపేస్తున్నారు. తీరా మిల్లు వద్దకు వెళ్లాక ఇంకా ఆరలేదని చెప్పడంతో వాటిని వెనక్కు తీసుకెళ్లలేక నష్టపోతున్నారు. ఇప్పటికే పలు స్థితుల్లో అమ్మేసుకుంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'రైతులను ఇబ్బందులు పెట్టే మిల్లర్లపై చర్యలు తీసుకుంటాం. వారికి సిబ్బంది సహకరిస్తే.. వారిపైనా శాఖాపరమైన చర్యలు తప్పవు' అని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా తెలిపారు.

భళారే బాల

ఏలూరు ఆర్ఆర్ పేట, ఉంగుటూరు- న్యూస్‌టుడే: బాలలను బాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడం.. వారిలోని సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యంగా ఏటా రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎస్‌సీఈఆర్‌టీ) ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు నిర్వహిస్తోంది. ఇప్పటికే పాఠశాల, మండల స్థాయి పోటీలు పూర్తయ్యాయి. శుక్రవారం ఏలూరులో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించాల్సి ఉండగా.. అనివార్య కారణాలతో వాయిదా పడ్డాయి. శని లేదా సోమవారాల్లో నిర్వహిస్తామని జిల్లా సైన్సు అధికారి సోమయాజులు తెలిపారు.

భీమడోలు మండలం గుండుగొలనుకు చెందిన విద్యార్థులు వీరు. బస్సుల్లో దివ్యాంగులు, వృద్ధులు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో.. సౌకర్యవంతమైన సీటు అమరిక(అభివృద్ధి చేయడంతో) ప్రాజెక్టు రూపొందించారు. ప్రదర్శన నిర్ణేతల మనసు గెలిచి.. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది.

మూడు విభాగాల్లో..

జిల్లాలోని 164 ప్రాథమికోన్నత, 205 ఉన్నత పాఠశాలల విద్యార్థులు అర్హులు. 6వ తరగతి విద్యార్థులను మినహాయించి ఇవ్వనున్నారు. పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు ప్రాజెక్టులు ఎంపిక చేసి మండల స్థాయికి.. అక్కడ ఎంఈవో-1, 2లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి 11 ప్రాజెక్టులు జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. వాటిలో 7 బృందం, రెండేసి చొప్పున వ్యక్తిగత, టీచర్ ప్రాజెక్టులున్నాయి. జిల్లా స్థాయిలో 11 ఉత్తమ ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయికి, అక్కణ్నుంచి దక్షిణ భారత సైన్సు ఫెయిర్(ఎస్ఐఎస్ఎఫ్)కి ఎంపిక చేస్తారు.

పట్టుదలతో చదివి.. కొలువు వరించి!

ఐఈఎస్‌లో లంకలకోడేరు యువతికి 48వ ర్యాంకు

పాలకొల్లు మార్కెట్, గ్రామీణ, న్యూస్‌టుడే: తొలిప్రయత్నంలో విఫలమైనా.. పట్టుదలతో చదివి అనుకున్నది సాధించారు పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామానికి చెందిన గోపిశెట్టి కవిత బేబీ. బుధవారం రాత్రి విడుదలైన యూపీఎస్సీ(ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్-ఐఈఎస్) పరీక్ష ఫలితాల్లో ఆమె జాతీయ స్థాయిలో 48వ ర్యాంక్ సాధించారు. కవిత తండ్రి సత్యనారాయణ విశ్రాంత పంచాయతీ కార్యదర్శి కాగా, తల్లి హైమావతి గృహిణి. ఆమె ఎన్ఐటీ సూరత్కల్ నుంచి బీటెక్, ఐఐటీ ఖరగ్‌పుర్‌లో ఎంటెక్ పూర్తి చేశారు. అనంతరం హైదరాబాద్‌లో ఏడాది పాటు కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో ఉద్యోగం చేశారు. తొలిసారి 2024లో యూపీఎస్సీ పరీక్షకు హాజరైనా మంచి ర్యాంకు సాధించలేకపోయారు. వెంటనే ఉద్యోగం వదిలి పూర్తిస్థాయిలో పరీక్షకు సన్నద్ధమయ్యారు. పలు రకాల పుస్తకాలు చదువుతూ ఆన్‌లైన్‌లో మాక్‌టెస్టులకు హాజరయ్యేవారు. ఆమెకు కృషికి ఫలితంగా ఈ ఏడాది నిర్వహించిన యూపీఎస్సీ పరీక్షలో జాతీయ స్థాయిలో ర్యాంకు దక్కింది. దీంతో స్వగ్రామం లంకలకోడేరులో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మినిస్ట్రీ ఆఫ్ టెలీ కమ్యూనికేషన్స్ శాఖలో తనకు ఉద్యోగం వస్తుందని కవిత 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

హేలాపురి సిరి.. ఏడేళ్లకోసారి!

ఏలూరు నగరంలో ఆధ్యాత్మికత శోభ సంతరించుకుంది. ఏడేళ్లకోసారి నిర్వహించే గంగానమ్మ జాతరతో.. హేలాపురి నలువైపులా సందడి నెలకొంది. కొర్లపాటి అంకమ్మ, గంగానమ్మ, మహాలక్ష్మమ్మ, వినుకొండ అంకమ్మ, పోతురాజుబాబును విశేషంగా అలంకరించి.. మేడల్లో కొలువుదీర్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తున్నారు. మహిళలు సారె సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం

పరుగుల సాహిల్!



ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఆ యువకుడు పేద కుటుంబంలో జన్మించారు. కష్టాలకు ఎదురీదుతూ.. కన్నీటిని దిగమింగుతూ.. అథ్లెటిక్స్‌లో ముందుకు సాగుతున్నారు. అతడే ఏలూరు ఒకటో పట్టణం వంగాయగూడేనికి చెందిన సాహిల్‌బాబు. ఈయన తండ్రి మణిబాబు, అమ్మ సులోచన రోజువారి కూలీలు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. పేదరికం అడ్డొచ్చినా.. చదువు కొనసాగిస్తూ.. క్రీడల్లో పతకాలు సాధిస్తున్నారు.

రికార్డు సాధించి..

పాఠశాల స్థాయిలో సాహిల్‌బాబు ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా మైదానంలోకి అడుగెట్టారు. పరుగులో అతడి ప్రతిభను గుర్తించిన.. 'ఈనాడు' లక్ష్య శిక్షకుడు దేవరపల్లి ప్రసాద్ అథ్లెట్‌గా మార్చారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు వేదికగా నిర్వహించిన అఖిల భారత జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో స్వర్ణం సాధించారు. ఆ పోటీల్లో 10.55 సెకన్లలో పరుగు పూర్తి చేసి.. రికార్డు సాధించారు.

అయిదేళ్లుగా అవార్డులు..

ఇప్పటి వరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయుల్లో 50కి పైగా పతకాలు సాధించారు. అయిదేళ్లుగా రాష్ట్ర ఉత్తమ అథ్లెట్‌గా అవార్డులు కైవసం చేసుకుంటున్నారు. ఒలింపిక్స్‌లో పతకమే లక్ష్యంగా కఠోర సాధన చేస్తున్నారు. 'అమ్మానాన్నలు, శిక్షకుడు ప్రసాద్, సహచరుల ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్నా. శ్రమిస్తే క్రీడల్లో ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. మరింత వెన్నుతట్టితే ఒలంపిక్స్‌లోనూ పతకం సాధిస్తా' అని సాహిల్‌బాబు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

కన్నోళ్లే.. కానోళ్లై

ఆస్తులు రాయించుకొని గెంటేస్తున్న పిల్లలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే

కని పెంచి.. పెద్దవారిని చేసి.. ప్రయోజకులుగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులపై కొందరు పిల్లలు కన్నెర్రజేస్తున్నారు. వారిని వేధింపులకు గురిచేస్తూ.. ఆస్తులాక్కుంటున్నారు. ఆపై ఇంటి నుంచి గెంటేస్తూ.. వారిని రోడ్డున పడేస్తున్నారు. ఈ తరహా ఘటనలు ఇటీవల జిల్లాలో ఎక్కువవుతున్నాయి.

- భీమడోలు మండలానికి చెందిన వృద్ధ దంపతులను కోడలు ఇంటి నుంచి బయటకు గెంటేశారు. కొడుకు సైతం పట్టించుకోలేదు. ఆ వృద్ధులకు నిలువ నీడ లేకపోవడంతో.. న్యాయం చేయాలంటూ ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించారు. కొడుకు, కోడల్ని పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి సమస్య పరిష్కరించారు.
- గణపవరం మండలానికి చెందిన వృద్ధ దంపతులను కుమారులు ఇంటి నుంచి వెళ్లగొట్టి.. ముందుగానే ఆస్తి కాజేశారు. ఇటీవల బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికొచ్చి మొరపెట్టుకున్నారు. వృద్ధుల పిల్లలను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. వారు సొంతింట్లో ఉండేలా ఏర్పాట్లు చేశారు.

'మీ కోసం'లో వేడుకోలు..

వృద్ధాప్యంలోని తల్లిదండ్రులను కొందరు కుమారులు పట్టించుకోవడం లేదు. ఇళ్లు, ఆస్తులు రాయించుకుని.. వారిని అనాథాశ్రమాలకు పంపుతున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తున్న 'మీ కోసం'లో ఈ తరహా కేసులు ఎక్కువగా వస్తున్నాయి. బాధితుల సమస్యలు వింటున్న పోలీసులు.. వారికి అండగా నిలుస్తున్నారు. వృద్ధ దంపతుల పిల్లలను పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నారు. ఆపై వారితో తల్లిదండ్రులను పంపుతున్నారు.

న్యాయస్థానం తీర్పుతో..

దెందులూరు మండలంలోని ఓ వృద్ధ దంపతులను ఆస్తి కోసం కుమారులు వేధిస్తుండగా.. విషయం ఎస్పీ ప్రతాప్ శివకిశోర్‌కు తెలిసింది. ఆయన స్పందించి ఆర్డీవో న్యాయస్థానం ద్వారా సమస్య పరిష్కరించారు. ఆస్తిని వృద్ధులకే దక్కేలా చర్యలు తీసుకున్నారు. 'వృద్ధులను వేధించినా, వారిని నిరాశ్రయుల్ని చేసినా చర్యలు తీసుకుంటాం. ఈ తరహా కేసులు మా దృష్టికి వస్తున్నాయి. వాటిని పరిష్కరించి వృద్ధులకు న్యాయం చేస్తున్నాం' అని ఎస్పీ పేర్కొన్నారు. 'రాజ్యాంగంలో వృద్ధులకు ప్రత్యేక చట్టాలున్నాయి. వాటిని ఎవరు ఉల్లంఘించినా శిక్షార్హులే. వృద్ధాప్యంలోని తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలదే' అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్ తెలిపారు.

సర్పంచ్ శక్తి.. మహిళా యుక్తి!

ఉభయ జిల్లాల నుంచి ముగ్గురి ఎంపిక

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఉభయ జిల్లాల నుంచి ముగ్గురు మహిళా సర్పంచులకు అరుదైన గౌరవం లభించింది. దిల్లీలోని పార్లమెంటు, గతిశక్తి మ్యూజియం తిలకించడంతో పాటు మంత్రులతో చర్చలో పాల్గొనేందుకు వీరు దిల్లీ వెళ్లారు. భారత నాణ్యత మండలి ఆధ్వర్యాన నిర్వహిస్తున్న సర్పంచ్ సంవాద్ మొబైల్ అప్లికేషన్ ద్వారా 'సర్పంచ్ శక్తి' పేరుతో. . ఈ నెల 16 నుంచి 19 వరకు శిక్షణకు శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా 50 మంది మహిళా సర్పంచులు ఎంపికయ్యారు. వీరిలో ఉంగుటూరు మండలం చేబ్రోలు సర్పంచి రాంధే లక్ష్మీసునీత, ఉంగుటూరు సర్పంచి బండారు సింధు, పెంటపాడు మండలం ముదునూరు సర్పంచి భావన ధాన్యలక్ష్మి ఉండటం విశేషం.

1,600 దరఖాస్తులకు..

సర్పంచ్ సంవాద్ మొబైల్ అప్లికేషన్ లింక్‌లో.. సమగ్ర వివరాలు నమోదు చేయాలి. డిజిటల్ సాధనాలు, ఇ-గవర్నెన్స్, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక(జీపీడీపీ)-అమలు, తొమ్మిది సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక నిర్వహణ- వనరుల సమీకరణ, ప్రభుత్వ పథకాలు- అవగాహన- అమలు తదితరాలను ఆన్‌లైన్‌లో నింపి సబ్మిట్ చేయాలి. దేశ వ్యాప్తంగా 1,600 దరఖాస్తులందగా.. 50 మందికి మాత్రమే అవకాశం దక్కింది.

బాగుంది.. అందరూ చేయండి!

- ఇన్‌ఛార్జి మంత్రి, కలెక్టర్‌కు సీఎం ప్రశంసలు

హాజరైన వెట్రిసెల్వి, ప్రతాప్ శివకిశోర్

ఈనాడు-ఏలూరు: జిల్లాలో 22ఎ జాబితాలో పెట్టిన భూముల తొలగింపునకు స్థానిక యంత్రాంగం తీసుకున్న చొరవ, చర్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ఇక్కడి కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకుని మిగతా జిల్లాల్లో అమలు కలెక్టర్లను ఆదేశించారు. సచివాలయంలో కలెక్టర్ల సదస్సులో గురువారం ముగింపు సందర్భంగా.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ నెల 16న ఏలూరులో మెగా గ్రీవెన్స్ నిర్వహించి ఒకే రోజు 1147 సమస్యలను పరిష్కరించినట్లు సీఎం దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన మంత్రి, కలెక్టర్ వెట్రిసెల్విని అభినందించారు.

జీఎస్‌డీపీలో 5వ ర్యాంకు : సేవారంగం, పరిశ్రమలు, వ్యవసాయ అనుబంధ రంగాల నుంచి జిల్లాలో గడిచిన ఆర్నెల్లలో పురోభివృద్ధి సాధించింది. స్థూల జాతీయోత్పత్తి(జీఎస్‌డీపీ)లో జిల్లాకు 5వ స్థానం దక్కింది. ఉద్యాన పంటలైన కోకో, ఆయిల్‌పామ్, కొబ్బరి నుంచి గణనీయమైన ఆదాయం రాగా తర్వాత పశు సంపద, పరిశ్రమలు, సేవా రంగాలున్నాయని అధికారులు తెలిపారు. అటవీ ఉత్పత్తులు స్థూల జాతీయోత్పత్తిని పెంచటంలో కీలకంగా ఉన్నాయని చెప్పారు. భూ సమస్యలపై అందిన ప్రతి అర్జీని పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని కలెక్టర్ వెట్రిసెల్వి 'ఈనాడు'కు వెల్లడించారు. భూ సమస్యలు, సంక్షేమం, పది సూత్రాల అమల్లో జిల్లాను మెరుగైన స్థానంలో నిలబెట్టడానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రెండో రోజు సదస్సులో శాంతి భద్రతలపై సమీక్ష ఉండటంతో ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ నివేదికలు, పీపీటీలు సిద్ధమైనా సమయాభావంతో అవకాశం రాలేదు.

సమీకృతం.. విజయ పథం!

సీఎం మన్ననలు పొందిన రైతు

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: 'ధైర్యే సాహసే లక్ష్మి' అన్నారు పెద్దలు. ఆ మాటను నిజం చేస్తూ.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వీడి.. పొలంబాట పట్టాడో యువకుడు. సమీకృత వ్యవసాయంతో.. ఆదాయం గడిస్తూ ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మన్ననలు అందుకున్నారు. ఉంగుటూరు మండలం వెల్లమిల్లికి చెందిన పరిమి రాజేంద్ర ప్రసాద్ ఇంజినీరింగ్ చదివారు. హైదరాబాదులోని కొన్నాళ్లు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశారు. అయిదేళ్లలో రెండు కంపెనీలు మారినా.. జీతం మాత్రం రూ.30 వేలు మించలేదు. ఈ రంగంలో ఎదుగుదల ఉండటం లేదని భావించి.. కొలువు వీడి సాగు బాట పట్టారు.

తండ్రి సూచనలతో..

మూస పద్ధతుల్లో కాకుండా వినూత్నంగా వ్యవసాయం చేయాలని తండ్రి సత్యనారాయణ చెప్పడంతో. . ప్రకృతి సాగుపై రాజేంద్ర ప్రసాద్ దృష్టి సారించారు. 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం సమీకృత వ్యవసాయాన్ని ప్రవేశపెట్టి.. కర్షకులను ప్రోత్సహించేందుకు రైతు సాధికారిక సంస్థ(ఆర్‌వైఎస్ఎస్) ద్వారా రూ.57,500 సాయం అందించింది. ఈ నగదుతో ఎకరా పొలాన్ని సమీకృత సాగుకు అనువుగా తవ్వించారు. 50 సెంట్లలో వరి, 25 సెంట్లలో చేపల చెరువు, మిగతా 25 సెంట్లలో గట్టు వేశారు.

ఏమయ్యా.. ఎకరా విస్తీర్ణంలో వరి, మత్స్య, కూరగాయల సాగు చేస్తున్నావు.. బాగుంది! ఇదే సాగును పదెకరాల్లో చేస్తావా? ఇలాగే కష్టపడి లాభాలు సాధిస్తావా? అంటూ ఈ నెల 1న ఉంగుటూరు మండలం నల్లమాడులో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. రైతు రాజేంద్రప్రసాద్‌ను ఆరా తీశారు.

దేశీయ సాగుకు ప్రాధాన్యం..

50 సెంట్లలో దేశవాళీ రకం కూజీ పటాలియా సాగుకు శ్రీకారం చుట్టారు. ఏడాదికి 30 బస్తాల(75 కిలోలు) దిగుబడి సాధించారు. ప్రైవేటు హేచరీస్‌లో శీలావతి, రూప్‌చంద్, బొచ్చు, దడ్డువాయి చేపల నారు కొనుగోలు చేసి పెంచుతున్నారు. నాలుగు వైపులా గట్ల మీద కూరగాయలు, ఆకుకూరలు, వివిధ రకాల పండ్ల మొక్కలు వేసి ఫలసాయం పొందుతున్నారు. సాగు ఆరంభంలో ఏటా రూ.70 వేలు లాభం వచ్చేదని.. ప్రస్తుతం రూ.2.30 లక్షలకు పైగా ఆదాయం వస్తోందని రాజేంద్ర ప్రసాద్ చెబుతున్నారు.

ఇదిగో.. క్రీస్తు సందేశం

ఏలూరులోని సెయింట్ థెరిసా డిగ్రీ కళాశాలలో గురువారం సెమీ క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. - న్యూస్‌టుడే, ఏలూరు విద్యావిభాగం

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ
ఐఐటీలకు దీటుగా ట్రిపుల్ ఐటీలు
8లో

వలసొచ్చి.. వసతులొచ్చి!

ఏలూరు గ్రామీణ మండలం మాధవపురంలోని కొల్లేరు వలస పక్షుల కేంద్రంలో సదుపాయాలు ఒనగూరుతున్నాయి. కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) నిధులతో. . పక్షులు సేదదీరేందుకు వీలుగా ఎత్తైన స్టాండ్లు ఏర్పాటు చేశారు. వాటిపై విహంగాలు వాలి.. సేదదీరుతున్నాయి. మాధవపురానికి 50, ఆటపాకకు 50 చొప్పున పక్షుల స్టాండులు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డీఆర్వో సోమరాజు తెలిపారు. - ఈనాడు, ఏలూరు

భక్తవత్సలా.. బస్టాండ్లలో ఇన్ని బాధలా!

భీమడోలు బస్టాండ్ ఆవరణలో సీసీ రోడ్డు కంకర తేలిన దృశ్యమిది. ఇక్కణ్నుంచి నిత్యం 250 బస్సు సర్వీసులు, 2 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. బస్సులెక్కేటప్పుడు, దిగేటప్పుడు ప్రయాణికుల కాళ్లకు రాళ్లు తగిలి గాయపడుతున్నారు. మరుగుదొడ్లు దెబ్బతిని.. దుర్వాసన వస్తోంది. బస్టాండ్ దేవస్థానం పరిధిలో ఉన్నప్పటికీ.. ఆర్టీసీ బస్సులు తిరుగుతుండటంతో.. వారే సీసీ రోడ్డు వేసుకోవాలని దేవస్థానం అధికారులు చెబుతున్నారు.

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల చిన తిరుపతిగా ఖ్యాతిగడించింది. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం నిత్యం వేలాది మంది తరలివెళ్తుంటారు. ఆర్టీసీ బస్సుల్లో వచ్చే భక్తులు ఎక్కువ శాతం మంది భీమడోలు బస్టాండ్‌కు చేరుకుంటారు. అక్కణ్నుంచి ద్వారకాతిరుమల వస్తుంటారు. ఇంతటి కీలకమైన ప్రయాణ ప్రాంగణాల్లో అసౌకర్యాలు రాజ్యమేలుతున్నాయి. ఏళ్లుగా సమస్యలు పేరుకుపోవడంతో ప్రయాణికులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్లలో సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని ఈఈ భాస్కర్ తెలిపారు.

ద్వారకాతిరుమల బస్టాండులో ప్రయాణికులు కూర్చొనేందుకు ఏర్పాటు చేసిన ఇనుప కుర్చీలు దెబ్బతిన్న చిత్రమిది. బస్టాండ్ ప్రాంగణంలో సీసీ రోడ్డు పక్కనే పిచ్చిమొక్కలు, తుప్పలు పెరిగిపోయాయి. రాత్రివేళ పాములు బస్టాండ్‌లోకి వచ్చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ప్రవేశ ద్వారం వద్ద వేగ నిరోధకాలు లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జి.ఎస్.టి. 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

(c) eenadu

బీటెక్ చదివినా ప్రైవేటు కొలువు దక్కలేదు. అమ్మానాన్నలు కూలి పనులు చేస్తూ నన్ను చదివించారు. వారి కష్టం ఎంతో కదిలించింది. ఏదో ఒక ఉద్యోగం చేసి వారికి అండగా నిలవాలనుకున్నా. అదే సమయంలో కానిస్టేబుల్ నోటిఫికేషన్ వచ్చింది. కోచింగ్‌కు వెళ్లి చదువుకునే ఆర్థిక స్థోమత లేదు. పరీక్ష రాసి అంబేడ్కర్ స్టడీ సర్కిల్‌లో సీటు సాధించా. కానిస్టేబుల్ కొలువే లక్ష్యంగా చదివి ఉద్యోగ కలను సాకారం చేసుకోవటం ఆనందంగా ఉంది. - చింతల సుధీర్‌బాబు, నాగేశ్వరపురం

నాన్న తాపీ పనిచేసేవారు. అకాల మరణం చెందారు. కుటుంబ పోషణ భారం అమ్మపై పడింది. మా సొంతూరు టి.నరసాపురం మండలం అల్లంచెర్లరాజుపాలెం. అక్కడి నుంచి భీమవరం వెళ్లి డిగ్రీ చదువుకోవాలి. బస్‌పాస్‌కు అమ్మ మీదే ఆధారపడాల్సి వచ్చేది. 2018లో డిగ్రీ పూర్తి కాగానే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తుండగా కానిస్టేబుల్ నోటిఫికేషన్ పడింది. అమ్మ రెక్కల కష్టంతో కాకినాడలో కోచింగ్ తీసుకుని విజేతనయ్యా. కోర్టు వివాదాలు పరిష్కరించి పరీక్షలు పెట్టి ఉద్యోగమిచ్చిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఉంటా. - చీకటి అజయ్‌బాబు

పేదరికమే నేపథ్యం పట్టుదలే సామర్థ్యం

ఈనాడు-ఏలూరు

ఏరంతా రెక్కాడితే కానీ డొక్కాడని బడుగు జీవుల పిల్లలు. ఎట్టకేలకు వారి శ్రమకు ఫలితం దక్కింది. కఠోర సాధనకు కొలువు వరించింది. జిల్లాలో కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన పలువురి కుటుంబ నేపథ్యాలు, వారి ప్రయత్నం స్ఫూర్తిదాయకం

నాన్న లేరు. సొంతిల్లు లేదు. అమ్మే అన్నీతానై చదివించింది. బీటెక్ సీటు భీమవరం కళాశాలలో వచ్చింది. అక్కడ వసతిగృహంలో ఉండి చదువుకునే స్థోమత లేక ఆర్టీసీ బస్సుల్లో వెళ్లేవాణ్ని. అమ్మకు వచ్చే కూలి డబ్బులతో కుటుంబ పోషణే కష్టంగా ఉంది. 2022లో ఎంటెక్ పూర్తికాగానే పార్టుటైం ఉద్యోగం చేస్తుండగా కానిస్టేబుల్ నోటిఫికేషన్ వచ్చింది. అది రాసి ఎంపికైనందుకు ఆనందంగా ఉంది. - మహబూబ్ బాషా, వంగాయగూడెం

నాన్న పోలీసు శాఖలో చిరుద్యోగి. అమ్మ గృహిణి. 2022లో డిగ్రీ పూర్తి పూర్తికాగానే ఎస్సై నోటిఫికేషన్ పడింది. ఇంటర్వ్యూ దాకా వచ్చి వైఫల్యం చెందినా ఏమాత్రం నిరాశ చెందలేదు. కానిస్టేబుల్ నోటిఫికేషన్ రాగా అది రాసి ఎంపికయ్యా. ఎస్సై కావాలనేది లక్ష్యం. - భూక్యా ప్రవీణ్, ఏలూరు

కొల్లేరు అభయారణ్య హద్దులు నిర్ణయించాలి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కొల్లేరు అభయారణ్య హద్దులు నిర్ణయించాలని జేసీ అభిషేక్ గౌడ అన్నారు. ఈ హద్దుల నిర్ధారణపై సంబంధిత శాఖల అధికారులతో గురువారం కలెక్టరేట్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ కొల్లేరు అభయారణ్య పరిధిలోని మొత్తం 55 గ్రామాల్లో 77 వేల ఎకరాల భూమి ఉందని తెలిపారు. ఆయా గ్రామాల్లో హద్దులు నిర్ధారించాల్సి ఉండగా 44 గ్రామాల్లో పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన 11 గ్రామాల్లో హద్దుల నిర్ధారణ ప్రక్రియను 20 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. డీఆర్వో విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీశ్, నీటిపారుదల శాఖ ఎస్ఈ దేవప్రకాశ్ పాల్గొన్నారు.

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మొదలైంది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించారు. వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ అందాలు, ఆకట్టుకునే లోకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రీకరణలు కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్త విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కులో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారణలు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివాల్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివాల్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలవనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఎ డ్రైవర్, జీబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించేందుకు వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

క్రికెట్ పోటీలు

ఉత్సాహంగా ఉపాధ్యాయుల పోటీలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: పాఠశాలను వీడి మైదానంలో అడుగు పెట్టారు. లెక్కల మాస్టారు బ్యాటు పట్టారు. ప్రధానోపాధ్యాయులు త్రోబాల్ విసిరారు. ఉపాధ్యాయుల క్రీడాపోటీల్లో ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డివిజన్లకు చెందిన ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొని సందడి చేశారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏలూరు అల్లూరి సీతారామరాజు క్రీడా మైదానంలో గురువారం జిల్లాస్థాయిలో ఉపాధ్యాయుల త్రోబాల్, క్రికెట్ పోటీలు ఉత్సాహాన్ని నింపాయి. తొలుత జరిగిన సభలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. పోటీలను ప్రారంభించారు. రాష్ట్ర స్కూల్ గేమ్స్ డైరెక్టర్ కె.జగదీశ్వర్ త్రోబాల్ విసిరి..క్రికెట్ బ్యాట్ చేతబట్టి మైదానంలో సందడి చేశారు. క్రీడా పోటీల పరిశీలకులుగా ఉపవిద్యాధికారి సుదర్శన్, నిర్వహణాధికారిగా ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణ అలివేలు మంగమ్మ వ్యవహరించారు. డీవైఈవో అజీజ్, పలువురు వ్యాయామోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మహిళల త్రోబాల్ విజేతలుగా కొయ్యలగూడెం, ఏలూరు, నూజివీడు జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి.

నేత్రపర్వంగా శ్రీవారి గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి గ్రామోత్సవం గురువారం నేత్రపర్వంగా జరిగింది. ధనుర్మాసం సందర్భంగా తొలుత స్వామి, అమ్మవార్లను తొళక్కం వాహనంపై ఉంచి ప్రత్యేకంగా అలంకరించారు.

ఐఐటీలకు దీటుగా ట్రిపుల్ ఐటీలు

'న్యూస్‌టుడే'తో ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే

ఆర్జీయూకేటీ పరిధిలో ట్రిపుల్ ఐటీల్లో చదువుతున్న విద్యార్థులకు ఏకరూప దుస్తులు డిసెంబరు 25 నాటికి అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్, నూజివీడు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ సండ్ర అమరేంద్ర కుమార్ తెలిపారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ ద్వారా నాణ్యమైన ఆహారం అందించేందుకు ఏడాదికి రూ.88.9 కోట్లు, లినెన్, గుడ్లు కోసం రూ.4.5 కోట్లు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. మంచి ఆహారంతో పాటు విలువలతో కూడిన విద్యా బోధన ఉంటుందని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. సమిష్టి కృషితో ఇక్కడ విద్యార్థులు దేశ విదేశాల్లో అత్యున్నతమైన సంస్థల్లో కొలువులు దక్కించుకుని ఐఐటీలకు దీటుగా ఐఐఐటీ విద్యార్థులు ఘనతను చాటుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయను 'న్యూస్‌టుడే'తో పలు విషయాలు తెలియజేశారు.

☛ నూజివీడు క్యాంపస్ పరిధిలో పని చేయని లిఫ్ట్‌లు, ఆర్వో ప్లాంటు మెయింటెనెన్స్‌కు రూ.55 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. నవంబరు 4న జరిగిన గవర్నింగ్ కౌన్సిల్ లో పరిపాలన పరమైన పలు అంశాలకు డిసెంబరు 1వ తేదీన ఆమోదం లభించిందన్నారు.

☛ విద్యార్థుల పరుపులు సగం పైగా వచ్చాయని, ఇంకా రెండువేల పరుపులు రావాల్సి ఉందన్నారు.

☛ గృహాలు ఉన్న ప్రాంతంలో దొంగతనాల అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

☛ అన్ని క్యాంపస్‌లలో ఎగ్జామినేషన్ బుక్‌లెట్లు, మార్క్స్ మెమో తదితరాలను సిద్ధం చేసేందుకు రూ.65 లక్షలు అనుమతి లభించిందని చెప్పారు.

☛ నూజివీడు క్యాంపస్‌లోని ఎస్.ఓ.పి బ్లాక్‌లలో చెదలు తినేస్తున్న డోర్ల స్థానంలో కొత్తవాటి కోసం రూ.32 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.

☛ ప్లంబింగ్, ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ పనులకు రూ.25 లక్షలు కేటాయించామని చెప్పారు.

☛ ల్యాబ్ అసిస్టెంట్లు 59 మందికి మినిమమ్ టైమ్ స్కేల్ అమలుకు నిర్ణయం తీసుకున్నారు. గతంలో రూ.30 వేలు ఉన్న జీతం ఈ నెల నుంచి 37,500 అవుతుందన్నారు. అదేవిధంగా టెక్నీషియన్‌లకు గతంలో రూ.25 వేలు ఉంటే ప్రస్తుతం రూ. 32,500గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

అనిశా డీఎస్పీ బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరించిన కృష్ణారావు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అవినీతి నిరోధక శాఖ(అనిశా) ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా డీఎస్పీగా జీవీ కృష్ణారావు బాధ్యతలు స్వీకరించారు. 1991 బ్యాచ్‌కి చెందిన ఆయన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎస్సైగా పనిచేశారు. తర్వాత చింతలపూడి, పెరవలి పోలీస్ స్టేషన్లలో పనిచేసి ఉద్యోగోన్నతిపై పాలకొల్లు, ఏలూరు ఇంటెలిజెన్స్ కార్యాలయంలో, జిల్లా క్రైమ్ రికార్డ్ బ్యూరోలో పనిచేశారు. 2020లో డీఎస్పీగా ఉద్యోగోన్నతి పొంది ఏలూరు ఇంటెలిజెన్స్ కార్యాలయంలో పని చేశారు. ఏలూరు నుంచి పాలకొండ ఎస్‌డీపీవోగా, ఏపీఎస్‌పీ 8వ బెటాలియన్‌లో డీఎస్పీగా పనిచేశారు. అక్కడి నుంచి ఏలూరుకు అనిశా డీఎస్పీగా బదిలీపై వచ్చారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నినాదాలిస్తున్న యూటీఎఫ్ నాయకులు తదితరులు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షులు బి.సుభాషిణి మాట్లాడుతూ 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని, ఈ మేరకు విద్యాహక్కు చట్టాన్ని సవరించాలని కోరారు. పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల కార్యాచరణలో భాగంగా సెలవు రోజుల్లో నిర్వహిస్తున్న తరగతులకు హాజరయ్యే ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేయాలన్నారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రవికుమార్ మాట్లాడుతూ ఏకోపాధ్యాయులకు ఓహెచ్‌ల వినియోగంలో ఎదురవుతున్న ఇబ్బందులు నివారించాలని, గురుకుల సంక్షేమ బడుల్లో పనిచేసే గురువులపై అధికారుల పెత్తనం నిలువరించాలన్నారు. ధర్నా అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు శ్యాంబాబు, సహాధ్యక్షులు ఎస్.సుధారాణి, కోశాధికారి జీవీ రంగమోహన్, రాష్ట్ర కౌన్సిలర్ షేక్ ముస్తఫా అలీ తదితరులు పాల్గొన్నారు.

భీమడోలు ఠాణా రైటర్‌పై సస్పెన్షన్ వేటు

భీమడోలు, న్యూస్‌టుడే: క్రమశిక్షణ చర్యల్లో భాగంగా భీమడోలు పోలీసు ఠాణాలో రైటర్‌గా పని చేస్తున్న డి.శ్రీనివాసరావుపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు ఎస్పీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చాయని ఎస్.ఐ. మదీనా బాషా తెలిపారు. కురెళ్లగూడెం గ్రామానికి చెందిన భార్యాభర్తల కేసులో శ్రీనివాసరావు దురుసుగా వ్యవహరించగా భర్త ఆత్మహత్య యత్నానికి దారితీసినట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో పాటు ఆయన అవినీతికి పాల్పడినట్లు పోలీసు ఉన్నతాధికారులకు కొందరు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావును తొలుత వీఆర్‌లో ఉంచారు. తాజాగా ఆయనపై సస్పెన్షన్ వేటు పడింది.

సెలవు మంజూరు చేయాలని వినతి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు పాఠశాల సముదాయాల నిర్వహణ రోజు సెలవు మంజూరు చేయాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాధ్యక్షుడు భూక్యా రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రాంబాబు తదితరులు కోరారు. ఈ మేరకు డీఈవో వెంకటలక్ష్మమ్మకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం హైస్కూల్ ప్లస్‌లలో ఇంటర్ విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతున్నందున పీజీటీలను పాఠశాల సముదాయాల నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేశారు.

మామిడి కాయల్లో పిండి నల్లి

తెగులు సోకిన మామిడి కాయలు, కొమ్మలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మామిడి కాయలు, కాడలపై తెల్లటి పిండి పదార్థంలా ఉండే నల్లి రసాన్ని పీల్చి తీవ్ర నష్టాన్ని కలగ చేస్తాయని నూజివీడు మామిడి పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.బి.కనమహాలక్ష్మి తెలిపారు. ప్రస్తుత సీజన్‌లో మామిడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆమె 'న్యూస్‌టుడే'కు వివరించారు. పిండి నల్లి లేదా పిండి పురుగుల వల్ల కాయ పెరుగుదల తగ్గుతాయని, కాయలు రాలిపోతాయన్నారు. ఈ పురుగు విసర్జించే తేనె వంటి జిగురు పదార్థం వల్ల పిందెలు, కాయలపై మసి తెగులు అభివృద్ధి చెందుతోందని చెప్పారు.

నివారణ.. కలుపు లేకుండా తోటలను శుభ్రంగా ఉంచుకోవాలి. తొలకరిలోనే చెట్టు మొదలు దున్ని, పాదులు తవ్వి, తోటలో సాయంత్రం వేళ మంటను ఏర్పాటు చేయాలి. మామిడి కాయలు 80 నుంచి 100 గ్రాములు ఉన్నపుడు పండ్ల సంచులు వినియోగించాలని సూచించారు.

☛ పూత దశ నుంచే వేప సంబధిత మందులు వేప గింజలు కషాయం 5 శాతం లేదా అజాడిరక్టిన్ (10,000పీపీఎం) 3 మి.లీ లీటరు నీటికి కలిపి పది రోజుల వ్యవధితో రెండు మాసాల వరకు పిచికారీ చేయాలన్నారు.

☛ కాయలు శనగ గింజ సైజులో ఉన్నప్పుడు వేప నూనె 1500 పీపీఎం, 3మి.లీ, క్లోరిపైరిఫాస్ 50ఈసీ 1మి.లీ.ను లీటరు నీటికి కలిపి సాయంత్రం వేళల్లో పిచికారీ చేయాలని తెలిపారు.

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

నిందితులను చూపుతూ వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: అంతర్ జిల్లా దొంగల ముఠాను తడికలపూడి పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ మేరకు జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏఎస్పీ సుస్మిత వివరాలు వెల్లడించారు. కొయ్యలగూడెం మండలం మంగపతిదేవి గ్రామం, యర్రంపేట గ్రామాలకు చెందిన జువ్వ సురేశ్, నేకూరి ప్రదీప్‌కుమార్, పోలుపాము కల్యాణ్‌లతోపాటు కడియం మండలం జేగూరుపాడు గ్రామానికి చెందిన మంగళగిరి శ్రీనులు కలిసి ముఠాగా ఏర్పడి గత కొంత కాలంగా జిల్లాలో నేరాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే ఈ నెల 14న రాత్రి కామవరపుకోట మండలం వీరిశెట్టిగూడేనికి చెందిన సూరం జయరాజు ద్విచక్ర వాహనంపై ఏలూరు వెళ్లి తిరిగి వస్తుండగా..తడికలపూడి గ్రామ శివారు వద్దకు వచ్చేసరికి అతడి ద్విచక్ర వాహనాన్ని నలుగురు వ్యక్తులు అడ్డగించడంతోపాటు చాకుతో బెదిరించి రూ.20 వేలు దోచుకుని అక్కడి నుంచి పరారయ్యారు. దీనిపై జయరాజు 16 తేదీన తడికలపూడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా..దర్యాప్తులో భాగంగా ఎస్సై చెన్నారావు తన సిబ్బందితో జంగారెడ్డిగూడెం పట్టణం శివారులోని చెక్‌పోస్టు వద్ద బుధవారం వాహన తనిఖీలు చేపట్టారు. అదే సమయంలో 3 ద్విచక్ర వాహనాలపై వస్తున్న నలుగురు అనుమానితులను అదుపులోనికి తీసుకున్నారు. కాగా నిందితులు దారికాచి నగదు దోచుకున్న కేసుతో పాటు అనంతపల్లి, తడికలపూడి, ద్వారకాతిరుమల పోలీస్‌స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని చెప్పారు. దీంతో నిందితుల వద్ద నుంచి రూ.16 వేలు నగదు, 3 ద్విచక్ర వాహనాలు, ఓ ట్రాక్టర్, ఓ ట్రాలీతోపాటు ఓ చాకును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సీఐ సుభాష్, జంగారెడ్డిగూడెం, తడికలపూడి ఎస్సైలు వీరప్రసాద్, చెన్నారావు, ఏఎస్సై సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాన్నా.. మేము గుర్తురాలేదా..

యువకుడి ఆత్మహత్య

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే

రాజేశ్ (పాత చిత్రం)

అక్క, నేను పుట్టినప్పుడు ఎంతో మురిసిపోయావు కద నాన్న. ఉన్నంతలో మమ్మల్ని బాగా చూసుకునే నువ్వు నా పుట్టిన రోజు నాటికి బోలెడు చాక్లెట్లు, కొత్త వస్త్రాలు తెస్తావని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న నాకు, అక్కకు నువ్వు లేవన్న నిజం అబద్ధమైతే బాగుండు నాన్న.. చనిపోయే ముందు నేను.. అక్క గుర్తురాలేదా నాన్న.. నీవులేని లోటు ఎలాతీరుతుంది నాన్న..

దంపతుల మధ్య జరిగిన గొడవ నేపథ్యంలో భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జంగారెడ్డిగూడెం మండలంలో చోటుచేసుకుంది. లక్కవరం ఎస్సై జబీర్ కథనం మేరకు...ఉంగుటూరు మండలం కైకరం గ్రామానికి చెందిన జంగం రాజేశ్ (23)..చిన్ననాటి నుంచి జంగారెడ్డిగూడెం మండలం లక్కవరంలోని అమ్మమ్మ తాతయ్యల ఇంటి వద్ద పెరిగాడు. నిమ్మలగూడేనికి చెందిన ఐశ్వర్యను 2022 సంవత్సరంలో రాజేశ్ వివాహం చేసుకొని అదే గ్రామంలో నివాసముంటున్నాడు. వీరికి ఏడాది, రెండేళ్ల వయసున్న ఇద్దరు కుమార్తెలున్నారు. గురువారం చిన్న కుమార్తె పుట్టినరోజు కావడంతో కేకు విషయమై భార్యా భర్తల మధ్య బుధవారం రాత్రి గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన రాజేశ్ ఇంట్లోని పడకగదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే అతడిని లక్కవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అక్కడ నుంచి జంగారెడ్డిగూడెం ప్రాంతీయాసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే రాజేశ్ మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. దీనిపై మృతుడు రాజేశ్ తండ్రి ఏసు ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
18న రాత్రి 10గంటల సమయానికి	19న	20న
ధర్మప్పారాయ నిలయం	114	118
తితిదే సత్రం	13	16
రాణి చిన్నమ్మారావు సత్రం	28	31
కాటేజీలు	28	28
బాలాజీ	07	07

సంప్రదించాల్సిన నంబర్లు: **90375 69891, 90375 67892**

ఆన్‌లైన్ బుకింగ్ కోసం:www.aptemples.ap.gov.in

రాష్ట్ర మహాసభల విజయవంతానికి పిలుపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏపీ ఐకాస అమరావతి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక రెవెన్యూ భవన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ ఐకాస అమరావతి రాష్ట్ర మహాసభను వచ్చే ఏడాది ఫిబ్రవరి 5న విజయవాడలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -123 రిటైల్ ధర 150 చికెన్ విత్ స్కిన్ - 218, చికెన్ స్కిన్‌లెస్ - 248. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, 149, 160 చికెన్ విత్ స్కిన్ - 266 చికెన్ స్కిన్‌లెస్ - 276.

కాంక్రీట్ గట్టితనంపై పరీక్షలు

దయాఫ్రంవాల్ నిర్మాణంలో వినియోగిస్తున్న కాంక్రీట్‌కు పరీక్షలు చేస్తున్న శాస్త్రవేత్తలు

పోలవరం, న్యూస్‌టుడే: కేంద్ర జలసంఘంలోని మట్టి, రాయి పరిశోధన కేంద్రం నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు రవి అగర్వాల్, లలితకుమార్ సోలంకిలు గురువారం పోలవరం ప్రాజెక్టులో పనులను పరిశీలించారు. ప్రాజెక్టులో ప్రధానమైన డయాఫ్రంవాల్ నిర్మాణంలో వినియోగిస్తున్న కాంక్రీట్‌లోని గట్టితనంపై పరీక్షలు నిర్వహించారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా వచ్చిన శాస్త్రవేత్తలు తొలుత డీవాల్ నిర్మాణ ప్రాంతానికి వెళ్లి అక్కడ జరుగుతున్న కాంక్రీట్ పనులు పరిశీలించారు. అనంతరం కాంక్రీట్ నమూనాలు సేకరించి ప్రాజెక్టులోని ప్రయోగశాలకు తీసుకెళ్లి గట్టితనంపై పరీక్షలు నిర్వహించారు. వారి వెంట ఈఈ డి.శ్రీనివాసరావు, డీఈ నిర్మలకుమారి, మేఘా ఇంజినీరింగ్ సంస్థ పీఎం పి.మురళీ తదితరులున్నారు.

18 కిలోల గంజాయి స్వాధీనం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రైళ్లలో తనిఖీల్లో భాగంగా 18 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈగల్ ఐజీపీ ఆర్.కె.రవికృష్ణ, ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ ఆదేశాల మేరకు ఈగల్ పోలీసులు, జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా గురువారం ఒడిశా నుంచి వచ్చిన రైలును ఏలూరు స్టేషన్‌లో తనిఖీ చేశారు. ఈ తనిఖీలో 18 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని జీఆర్‌పీ అధికారులకు అప్పగించారు. ఈ తనిఖీలో ఈగల్ ఆర్ఎస్సై బి.ఉదయభాస్కర్, వన్‌టౌన్ ఎస్సై సీహెచ్‌కే.దుర్గాప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలి

ఏకలవ్య విద్యాలయంలో విద్యార్థి ప్రతిభను పరిశీలిస్తున్న బొజ్జిరెడ్డి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి ఆదేశించారు. బుట్టాయగూడెం మండలం బూసరాజుపల్లి గురుకుల బాలికలు, బుట్టాయగూడెం ఏకలవ్య విద్యాలయం, దొరమామిడి బాలురు, కామయ్యకుంట బాలికల ఆశ్రమ పాఠశాలలను గురువారం ఆయన సందర్శించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. మెనూ అమలు, సరకుల నాణ్యత, పోషకాహార తయారీ, సదుపాయాలు పరిశీలించారు. దొరమామిడి పీహెచ్‌సీని సందర్శించి వైద్య సేవల తీరును పరిశీలించారు. అనంతరం రెడ్డిగూడేన్ని సందర్శించి స్థానికులతో మాట్లాడారు. శిథిలస్థితిలో ఉన్న పాఠశాల భవనాన్ని చూశారు. గత నెల విద్యుదాఘాతానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన ప్రశాంతి అనే యువతి తల్లిదండ్రులు చిన్నమ్మి, ప్రసాద్‌రెడ్డిలను పరామర్శించారు. ఎస్టీ కమిషన్ రాష్ట్ర డైరెక్టర్ కాకి లక్ష్మి, గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ మడకం కన్నపరాజు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు జగన్నాధరావు, డీవైఈవో రవిప్రసన్నకుమార్, ఈఈ లత తదితరులు పాల్గొన్నారు.

ట్రోఫీ అందుకుంటున్న నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాల జట్టు

క్రికెట్ విజేత నూజివీడు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా సంతనూతలపాడులోని ట్రిపుల్ ఐటీ కళాశాలలో ట్రిపుల్ ఐటీ అంతర్ కళాశాలల ఫుట్‌బాల్, క్రికెట్ పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ నెల 15 నుంచి ప్రారంభం కాగా.. ఒంగోలు, శ్రీకాకుళం, నూజివీడు, ఆర్కే వ్యాలీ క్యాంపస్‌ల జట్లు తలపడ్డాయి. తొలుత ఫుట్‌బాల్ ఫైనల్ మ్యాచ్ ఒంగోలు-ఆర్కే వ్యాలీ జట్ల మధ్య జరగగా ఒంగోలు గెలుపొందింది. క్రికెట్లో ఒంగోలు-నూజివీడు జట్ల మధ్య పోటీ నెలకొనగా.. నూజివీడు విజేతగా నిలిచింది. ట్రిపుల్ ఐటీ రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ బహుమతులు అందజేసి అభినందించారు

21న జిల్లా నెట్‌బాల్ ఎంపిక పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నెట్‌బాల్ పురుషులు, మహిళల జట్ల ఎంపికలను ఈ నెల 21న భీమవరంలో నిర్వహిస్తామని నెట్‌బాల్ సంఘ జిల్లా కార్యదర్శి ఎన్.విజయలక్ష్మి తెలిపారు. బ్రౌనింగ్ జూనియర్ కళాశాల ఆవరణలో మధ్యాహ్నం 2 గంటలకు ఎంపికలు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 27, 28 తేదీల్లో రావులపాలెంలో జరిగే సీనియర్ రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BEAUTY & PERSONAL CARE

సౌత్‌కొరియాయొక్క హెల్త్&బ్యూటీకు సంబంధించిన ట్రైనింగ్ ఇప్పించబడును. ఏమీ పెట్టుబడి కాకుండా బిజినెస్‌కు సపోర్ట్ చేయబడును 10AM to 6 PM. 77804 56812.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, Kanakam Sai mounika w/o kanakam chiranjeevi have changed my name from Dadige sai mounika to Kanakam sai mounika vide affidavit.

JOBS

WANTED Accountant with Multimedia Knowledge Hiring Male Accountant with Tally & Multimedia Knowledge. B.Com./M.Com. for Saraswathi Vidyalai, Prathipadu, Pentapadu Mandal. Cont: 96036 45678.

దక్షిణ భారతదేశంలో ప్రముఖ చేపల రొయ్యల మందుల తయారీ ISO సర్టిఫైడ్ కంపెనీకి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, కైకలూరు, అమలాపురం, ఆకివీడు, గణపవరం హెడ్‌క్వార్టర్స్‌గా మా ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుటకు అనుభవంగల పురుష అభ్యర్థులు కావలెను. లోకల్‌వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం&అలవెన్సులు కలవు. 2వీలర్ తప్పనిసరి. సంప్ర|| అల్ట్రాటెక్ మినరల్స్, గుంటూరు. మెయిల్: ultratechminerals@gmail.com. Ph: 95733 08158. గమనిక: ఆక్వా రంగంలో అనుభవం కల్గిన అభ్యర్థులు మాత్రమే సంప్ర.

మదర్ హోంకేర్ సర్వీస్: Hyd. లేడీ టెలికాలర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, 2వీలర్ లైసెన్స్ కల్గి తెలుగు, హిందీ, ఇంగ్లీష్ తెలిసిన 40సం|| వారు కావలెను. జీ: 18-20K. భో+వసతి. ✆ 9618300688, 9666314488

తణుకులో వర్క్‌చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, ఆటోక్యాడ్ సివిల్ ఇంజినీర్స్ కావలెను. సెల్: 91601 52999, 88867 81226.

MARKETING/ SALES

కైకలూరులో చేపల మేత తయారీ మిషన్స్ సేల్స్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర. Cell No: 99899 88993.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.75 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

(c) eenadu

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

చట్టాలపై అవగాహన అవసరం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. స్థానిక అగ్రహారంలోని ప్రభుత్వ బాలికోన్నత హైస్కూల్ ప్లస్‌లో గురువారం డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నప్రసాద్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట విరుద్ధమన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. న్యాయవాది రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

భోజనం నాణ్యత పరిశీలిస్తున్న రత్నప్రసాద్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ? హనుమాన్‌నగర్ వంతెన నుంచి కొత్తూరు జూట్ మిల్లు వైపు వెళ్లే రహదారిని ఆక్రమించి దుకాణాలు నిర్వహిస్తున్నారు. వాటివల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. - శ్యామ్‌కుమార్

✔ ఆక్రమణలు తొలగిస్తాం.- భానుప్రతాప్, నగరపాలక కమిషనరు

అలంకరణలో స్వామి, అమ్మవార్లు

శాస్త్రోక్తంగా ధనుర్మాస పూజలు

ఏలూరు పవరుపేట, న్యూస్‌టుడే: పవరుపేటలోని దేవాలయంలో ధనుర్మాసోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. గురువారం ఆలయంలో అమ్మవార్లను, స్వామిని వివిధ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు దేవతామూర్తులను దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

విశ్వేశ్వరస్వామికి విశేష అర్చన

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మాస శివరాత్రి సందర్భంగా దొండపాడులోని దత్తపాదక్షేత్రంలో సర్వ దోష పరిహార విశ్వేశ్వరస్వామికి గురువారం రుద్రాభిషేకం, బిల్వార్చనలు చేశారు. వివిధ రకాల పుష్పాలతో విశేష అలంకరణ చేశారు. భక్తులు [illegible].

ఆలయ నిర్మాణానికి విరాళం

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు ఆదివారంపేటలోని శ్రీ సాయి ప్రేమమందిర్ ఆవరణలో నిర్మిస్తున్న సాయి ప్రసాదాలయానికి పిల్లల లక్ష్మి కుమారుడు వెంకటేశ్ రూ.55,555, గవ్వా నారాయణరావు, కుటుంబ సభ్యులు రూ.51,016 గురువారం మందిర నిర్వాహకులకు అందజేశారు. అనంతరం ఆలయ అధ్యక్షుడు ఇనుకొల్లి తాతారావు, సభ్యులు దాతలను సత్కరించారు.

నగదు అందజేస్తున్న దాతలు

22 నుంచి అతిరుద్ర మహా యజ్ఞం

నిడమర్రు, న్యూస్‌టుడే: మండలపర్రులో ఉమా నీలకంఠేశ్వరస్వామి పంచాయతన క్షేత్రంలో అఖిల ప్రపంచ రామచంద్ర శర్మ దంపతులు (బంగారం) ఆర్థిక సహకారంతో ఈ నెల 22 నుంచి 29 వరకు నిర్వహించే అతి రుద్ర మహా యజ్ఞానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ యజ్ఞంలో 66 మంది రుత్విక్కులు పాల్గొంటారు. 800 కిలోల ఆవు నెయ్యి, 35 టన్నుల రావి సమిధలు, 110 రకాలతో కూడిన 400 కిలోల సుగంధ ద్రవ్యాలు, 15 క్వింటాళ్ల బియ్యంతో తయారు చేసిన అవిసు వినియోగిస్తారు. యజ్ఞానికి సంబంధించి యాగశాల, హోమగుండాలు, సమిధలు సిద్ధం చేశారు. ఈ నెల 22 నుంచి రోజూ మధ్యాహ్నం 2 గంటలకు అన్న ప్రసాద వితరణ ఉంటుందన్నారు.

నిర్మించిన యాగశాల

హోమ్ గార్డుల డ్రిల్ తనిఖీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరులోని పోలీసు పరేడ్ మైదానంలో గురువారం హోమ్ గార్డుల డ్రిల్‌ను అదనపు ఎస్పీ జి.మనిరాజా, హోమ్ గార్డుల డీఎస్పీ కిరణ్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోమ్ గార్డులు ప్రజలతో మర్యాదగా మెలగాలని సూచించారు. విధి నిర్వహణలో సహనంతో వ్యవహరించాలన్నారు.

నేడు, రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెదవేగి (పెదపాడు), న్యూస్‌టుడే: పెదవేగి సెక్షన్ పరిధిలోని వేగివాడ విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో ఆర్డీఎస్ఎస్ పథకం పనుల కోసం శుక్ర, శనివారాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్తుశాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ కేఎం అంబేడ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు ఉప కేంద్రం పరిధి గ్రామాల్లోని వ్యవసాయ ఫీడర్లకు రెండు విడతలుగా తెల్లవారుజామున 3 నుంచి ఉదయం 10 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సరఫరా ఉంటుందన్నారు.

మహిళల భద్రతపై సదస్సు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరులోని ప్రభుత్వ, ప్రైవేటు మహిళా వసతి గృహాల్లో గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. మహిళల భద్రతకు తీసుకోవాల్సిన చర్యల గురించి మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ రవి చంద్ర అవగాహన కల్పించారు. వసతి గృహాల్లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాటి రికార్డింగ్ కనీసం 30 రోజులపాటు భద్రంగా ఉండేలా చూడాలని సూచించారు. అపరిచితులు, అనుమానితులను విధుల్లోకి తీసుకోవద్దని చెప్పారు. మహిళా పోలీసు స్టేషన్ ఎస్ఐ ఎం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సత్రం భూమి.. అధికారులకు పట్టదేమీ?

ఆక్రమార్కుల చెరలో దేవాదాయశాఖ ఆస్తులు

న్యూస్‌టుడే, ఏలూరు (గ్రామీణ): దాతలు సత్రాలకు విరాళంగా ఇచ్చిన భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి. భూముల విలువ రోజురోజుకూ పెరుగుతుండడంతో ఆక్రమార్కుల కన్ను వాటిపై పడింది. భూములు ఖాళీగా కనిపిస్తే రెక్కలు కట్టుకుని వాలిపోతున్నారు. వారికి రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో దర్జాగా కబ్జాలు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో రూ.కోట్లు విలువ చేసే భూములు అన్యాక్రాంతం అవుతున్నా సంబంధిత అధికారులు పట్టడం లేదు. ఏలూరు నగరంలో విలీనమైన గ్రామాల్లో భూముల ధరలు ఆకాశాన్నంటుతుండడంతో ఆక్రమార్కుల కళ్లు ప్రభుత్వ, దేవాదాయశాఖ భూములపై పడ్డాయి. శనివారపుపేట ప్రాంతంలోని 1.50 ఎకరాల్లో నార్ల వీరేశలింగం సత్రం భూమి ఉంది. ఆక్రమార్కుల కన్ను దీనిపై పడింది. కొద్ది రోజులుగా ఈ భూమిని ఆక్రమిస్తున్నా అధికార యంత్రాంగం కన్నెత్తి చూడడం లేదు. దేవాదాయశాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. శనివారపుపేట, దొండపాడు ప్రధాన రహదారి పక్కన ఉన్న ఈ భూమి రూ.కోట్లు విలువ చేస్తుంది. ఇక్కడ గజం స్థలం రూ.25 వేలకుపైగా ధర పలుకుతోంది. ఈ భూమిలో దుకాణాలు, వ్యాపార సముదాయాలు నిర్మించాలని యోచిస్తున్నారు. దీనిపై దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కూచిపూడి శ్రీనివాస్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్‌ను పంపించి పరిశీలన చేయిస్తామని చెప్పారు.

ఆక్రమణకు గురవుతున్న స్థలం

అభివృద్ధికి ప్రాధాన్యం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు నియోజకవర్గ అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక బీడీ కాలనీ గట్టు నుంచి జంగారెడ్డిగూడెం వైపు వెళ్లే రహదారి పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.1.60 కోట్ల నాబార్డు నిధులతో రహదారి నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణంలో నాణ్యత లోపించకూడదని గుత్తేదారును ఆదేశించారు. ఉడా వైస్ చైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక దక్షిణపువీధికి చెందిన ఎం.నాగమహాలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆమెకు వైద్యం కోసం మంజూరైన రూ.91 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే బడేటి చంటి గురువారం బాధితురాలికి అందజేశారు.

పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బడేటి చంటి

సుపరిపాలన యాత్ర విజయవంతానికి పిలుపు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరులో ఈ నెల 22న నిర్వహించనున్న అటల్ మోదీ సుపరిపాలన యాత్రకు సంబంధించి గోడపత్రికలు, కరపత్రాలను భాజపా జిల్లా కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ కిషోర్ మాట్లాడుతూ యాత్రలో భాగంగా ఏలూరులోని ఆశ్రం కూడలిలో మాజీ ప్రధాని దివంగత వాజ్‌పేయీ విగ్రహావిష్కరణతోపాటు బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శరణాల మాలతీరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నగరపాటి సత్యనారాయణ, గాది రాంబాబు, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న భాజపా నాయకులు

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

దుగ్గిరాల(పెదవేగి), న్యూస్‌టుడే : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాల విడిది కార్యాలయంలో గురువారం ఉదయం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను పలు గ్రామాల నుంచి వచ్చిన అధికారులు, కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికలు, పుష్ప గుచ్ఛాలు అందించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటిని సత్వరమే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కూచింపూడికి చెందిన వీర్ల రాటమ్మ అనే మహిళ ఇటీవల పొలం పనులకు వెళ్లి పాముకాటుకు గురై మృతి చెందగా, కార్యకర్తల సంక్షేమం నుంచి మంజూరైన రూ.5 లక్షలను ఎమ్మెల్యే ప్రభాకర్ ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.

వీరమ్మ కుటుంబానికి నగదు అందిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

నైతిక విలువలు అలవర్చుకోండి

ముండూరు, వేగివాడ(పెదవేగి), న్యూస్‌టుడే : ముండూరు, వేగివాడ గ్రామాల జడ్పీహెచ్ స్కూల్స్‌లో మానవతా జిల్లా కెరీర్ గైడెన్స్ సభ్యులతో పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, నైతిక విలువలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు, పెద్దల పట్ల గౌరవం, ఇష్టమైన కోర్సులు ఎంచుకొని విద్యార్థులు కెరీర్‌లో ముందుకు సాగాలన్నారు. మానవతా జిల్లా కార్యవర్గ సభ్యులు, సర్పంచి, హైస్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

కార్గో మాసోత్సవం ప్రారంభం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాన్ని గురువారం ఏలూరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా డీపీటీవో షేక్ షబ్నం మాట్లాడుతూ కార్గో విధానంలో వస్తువులను డోర్ డెలివరీ చేసే విధానం 2021లో ప్రారంభమైందని తెలిపారు. ఏలూరు డీఎం బి.వాణి తదితరులు పాల్గొన్నారు.

రూ. కోటితో గురుకులానికి నూతన భవనం

భీమడోలు, న్యూస్‌టుడే: భీమడోలు మండలం పోలసానిపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో డిస్ట్రిక్ట్ మైనింగ్ ఫండ్(డీఎంఎఫ్) నుంచి మంజూరైన రూ. కోటితో నూతన తరగతి గదుల భవనం నిర్మిస్తున్నట్లు ఉంగుటూరు శాసనసభ్యుడు పత్సమట్ల ధర్మరాజు తెలిపారు. గురుకుల పాఠశాలను ఆయన స్థానిక కూటమి నాయకులతో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో తరగతి గదుల కొరత మేర కాలిపోవడంతో నూతన భవన నిర్మాణానికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఏపీఈడబ్ల్యూఐడీసీ డీఈ కోటేశ్వరరావు, ఏఈ భవానీప్రసాద్‌తో భవన నిర్మాణాలపై చర్చించారు. రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన గురుకుల పాఠశాల విద్యార్థులను ఆయన అభినందించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.భారతి, తహసీల్దారు బి.రమాదేవి, ఎంపీడీవో సీహెచ్.పద్మావతిదేవి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ధర్మరాజుకు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు, అధికారులు

సస్పెన్షన్ రద్దు చేయాలని నిరసన

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏలూరులో నిర్వహించే పెట్రోల్ బంకులో జరిగిన అవినీతికి సంబంధించి సీహెచ్ సుందరయ్యపై విధించిన అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలని సిబ్బంది, కార్మికుల సమాఖ్య(ఎస్‌డబ్ల్యూఎఫ్) నాయకులు కోరారు. సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకుడు డీపీఆర్ దొర మాట్లాడుతూ పెట్రోల్ బంకులో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేసి అసలైన దోషులపై చర్యలు తీసుకోవాలన్నారు.

ధర్నా చేస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు

బండెనక బండి.. లాక్కెళ్తుందండి!

భూసారం కోసం పొలాల్లో గొర్రెల మందలను ఉంచడం మనకు తెలిసిందే. ఒక చోట నుంచి మరో చోటకు ఈ మందను తీసుకెళ్లే క్రమంలో పాలు తాగే పిల్లలను కాపరులు మోసుకుంటూ వెళ్లేవారు. అలా శ్రమలేకుండా ఇనుప ఊచలతో బోనును తయారుచేసి వాటికి తలుపులను అమర్చారు. ఈ తొట్టెను ద్విచక్రవాహనం వెనుక భాగంలో అమర్చుకొని ఎంతదూరమైనా అవలీలగా తీసుకెళ్తున్నారు. భీమడోలు సమీపంలోని జాతీయ రహదారిపై కనిపించిన దృశ్యమిది. **-ఈనాడు, భీమడోలు.**

సచివాలయం.. సగానికే పరిమితం

పెదపాడు మండలం గుడిపాడులో నిర్మిస్తున్న సచివాలయ భవనం అసంపూర్తిగా మిగిలింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఒక్కో భవన నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరైనా గుత్తేదారు పనులు పూర్తి చేయకుండా వదిలేశారు. అప్పటి ప్రజా ప్రతినిధులు విన్నవించినా పట్టించుకోలేదని.. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గుడిపాడు (పెదపాడు)**

విద్యుత్తు పరివర్తకం.. ప్రమాదకరం

తాడేపల్లిగూడెం-భీమవరం రాష్ట్రీయ రహదారిలో మల్లపురాజుపేట శివారులోని విద్యుత్తు పరివర్తకం ప్రమాదకరంగా మారింది. చుట్టూ పిచ్చి మొక్కలు, పొదులు ఏపుగా పెరిగి విద్యుత్తు తీగలకు అల్లుకోవడంతో నిప్పురవ్వలు ఎగసిపడుతున్నాయి. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు తరచూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు. దీనిపై గణపవరం విద్యుత్తుశాఖ ఏఈ పరమేశ్వరరావు మాట్లాడుతూ సత్వరమే సమస్య పరిష్కరిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, గణపవరం**

కల్వర్టుపై గొయ్యి.. జాగ్రత్తోయి

పెదవేగి మండలం నాగన్నగూడెం చెరువు వద్ద మలుపులో ఉన్న కాలువపై కల్వర్టు కాంక్రీట్ అప్రోచ్ ఇటీవల వరదలకు శిథిలమై భారీ గుంత ఏర్పడింది. వాహనదారులు ఏమాత్రం అజాగ్రత్తగా వెళ్లినా ప్రమాదానికి గురయ్యే ఆస్కారం ఉంది. స్థానికులు కల్వర్టుపై పడిన గుంతను ముళ్లకంచెతో కప్పి వాహనదారులను అప్రమత్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి గుంతను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నాగన్నగూడెం(పెదవేగి)**

గుణదల సీఐ, సబ్ రిజిస్ట్రార్లపై కేసు

స్థలం తనఖా వ్యవహారంలో కోర్టు ఆదేశాలు అమలు

విజయవాడ, న్యూస్‌టుడే: ఒక యువతికి చెందిన స్థలాన్ని ఆమెకు తెలియకుండా తనఖా పెట్టిన కేసులో న్యాయస్థానం ఆదేశాల మేరకు విజయవాడలోని గుణదల సీఐ, గుణదల సబ్ రిజిస్ట్రార్‌తోపాటు ఏలూరుకు చెందిన శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, మరికొందరిపై గుణదల పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేశారు. గంగిరెడ్డుల దిబ్బకు చెందిన శీలం లాలిత్యకు గుణదల విజయ మేరీ స్కూలు సమీపంలో కొంత స్థలం ఉంది. ఈ స్థలాన్ని లాలిత్య భర్త రాజు తదితరులు ఆమెకు తెలియకుండా ఏలూరుకు చెందిన శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో రూ.50 లక్షలకు తనఖా పెట్టారు. ఆ తరువాత మరో వ్యక్తి పేర రిజిస్టర్ చేశారు. దీనిపై లాలిత్య న్యాయస్థానంలో కేసు వేశారు. విచారణ అనంతరం దీనిపై గుణదల సబ్ రిజిస్ట్రార్, సీఐ, శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌తోపాటు లాలిత్య భర్త రాజు, ఛాయాదేవి, నల్లి శేషుకుమార్, పెద్ద సుబ్బారావు తుల్లిమిల్లి, సురేష్‌కుమార్ తుల్లిమిల్లి, ఏడుకొండలు కూరాకుల, శోభన్‌బాబు మన్మథలపై కేసు నమోదు చేయాలని 1వ అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలతో గుణదల పోలీసులు కేసు నమోదు చేశారు.

శుభదిన్ భోజనం

దెందులూరు, న్యూస్‌టుడే: దెందులూరు గ్రామానికి చెందిన వీరమాచనేని శివాజీ స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాల, మండల పరిషత్తు పాఠశాలలో విద్యార్థులకు శుభదిన్ భోజనం అందించారు. భోజనంలో కూరగాయల పలావ్, పెరుగు అన్నం వడ్డించారు.

మానవ అక్రమ రవాణా అరికట్టాలి

గణపవరం, న్యూస్‌టుడే: మానవ అక్రమ రవాణా నిరోధించడం మనందరి బాధ్యత అని ఎంపీడీవో బేబి శ్రీలక్ష్మి అన్నారు. మానవుల అక్రమ రవాణాపై ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సుని స్థానిక మండల పరిషత్తు సమావేశ ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో శివాజీ, రంగనాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సహాయకులకు నియామక పత్రాలు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల సంరక్షణ పట్ల చిత్తశుద్ధితో పని చేయాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సూచించారు. స్థానిక విడిది కార్యాలయంలో గణపవరం మండలంలో 13 అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకులుగా ఎంపికైన వారికి గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

నేడు రెవెన్యూ సమస్యల పరిష్కార వేదిక

ఉంగుటూరు, న్యూస్‌టుడే: స్థానిక విడిది కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు తెలిపారు. నియోజకవర్గస్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గురువారం ఒక ప్రకటనలో కోరారు.

ప్రజాధనానికి తుప్పు... ఎవరిది తప్పు?

అధికారుల నిర్లక్ష్యంతో విలువైన ప్రజాధనం వృథా అవుతోంది. రూ.కోట్లు ఖర్చు చేసి కొనుగోలు చేసిన ఆటోలు, జనరేటర్లు, స్వచ్ఛ సంకల్ప వాహనాలు నేడు మూలకు చేరాయి. చిన్నపాటి ఖర్చుతో మరమ్మతులు చేసి వాడుకలోకి తీసుకురావాల్సిన అధికారులు వాటిని పట్టించుకోకపోవడంతో అవి తుప్పు పట్టిపోతున్నాయి. గత తెదేపా ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో సేకరించిన చెత్తను తరలించడానికి ఎస్సీ కార్పొరేషన్ నిధులతో బ్యాటరీతో నడిచే ఆటోలు కొనుగోలు చేశారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి తరలించే ఈ వాహనాలను ఒక్కొక్కటి రూ.1.75 లక్షలు వెచ్చించి కొనుగోలు చేశారు. తరువాత గత వైకాపా ప్రభుత్వం వాటి నిర్వహణ గాలికొదిలేయడంతో పంచాయతీ కార్యాలయాల వద్ద వృథాగా పడి ఉన్నాయి. బ్యాటరీలు తుప్పుపట్టిపోతున్నాయి. దీనిపై ఈవోపీఆర్‌డీ వసంతకుమారి మాట్లాడుతూ వాటి నిర్వహణ, మరమ్మతులపై ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, పెదపాడు**

స్వచ్ఛ సంకల్పం కోసం ఇచ్చిన రిక్షా వసంతవాడలో వదిలేశారిలా..

24 కాసుల బంగారు ఆభరణాల చోరీ

దెందులూరు, న్యూస్‌టుడే: దెందులూరులోని ఓ ఇంట్లో జరిగిన చోరీలో 24 కాసుల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దెందులూరుకు చెందిన ఆవర్తుల మాధవి తన సోదరికి చెందిన రెస్టారెంట్‌లో పని చేస్తోంది. తన సోదరి వద్ద అనారోగ్యంతో ఉంటున్న తండ్రిని చూసేందుకు ఈ నెల 13న వెళ్లింది. మరుసటి రోజు రెస్టారెంట్‌లో పని ముగించుకొని ఇంటికి వెళ్లే సరికి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లో బీరువా తాళాలు పగలగొట్టి 24 కాసుల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. మాధవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విద్యార్థినిని వేధిస్తున్న యువకుడిపై కేసు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థినిని ప్రేమిస్తున్నానని వేధిస్తున్న ఓ యువకుడిపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. . పెదపాడు మండలం పాతముప్పరుకు చెందిన ఎర్రపాటి వెంకటరమణ (22) చాటపర్రులోని చేపల చెరువుపై ఉంటున్నాడు. చాటపర్రు గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని వెంట పడుతున్నాడు. ప్రేమిస్తున్నానని.. పెళ్లి చేసుకుంటానని వేధిస్తున్నాడు. దీంతో ఆ విద్యార్థిని కుటుంబ సభ్యుల దృష్టికి తీసుకెళ్లగా వారు గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భాజపా కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా బాదర్వాడ

భీమడోలు, న్యూస్‌టుడే: భాజపా కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడిగా భీమడోలుకు చెందిన ఆ పార్టీ నాయకుడు బాదర్వాడ అనిల్‌రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా భీమడోలులోని అనిల్‌రాజు నివాసం వద్ద ఆయన్ను భాజపా నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. పార్టీ నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీరాణి, ప్రవీణ్‌పటేల్‌కుమార్, వర్ధినేడి కపిరాజు తదితరులు పాల్గొన్నారు.

అనిల్‌రాజును అభినందిస్తున్న నాయకులు

తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఇళ్ల నుంచి హరిత రాయబారులు చెత్త సేకరించేటప్పుడు ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలని ఎంపీడీవో రాజ్‌మనోజ్ సూచించారు. ఉంగుటూరులో గురువారం ఆయన పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అన్నారు. తొలుత స్థానిక సంపద సృష్టి కేంద్రంలో సీఆర్పీలకు జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం (డీపీఆర్సీ) సమన్వయకర్త ప్రసంగిరాజు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి రవి చంద్రకుమార్, డీపీఆర్సీ సీఆర్పీ సూర్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో రాజ్‌మనోజ్

జిల్లాస్థాయి ప్రదర్శనకు దెందులూరు విద్యార్థులు

దెందులూరు, న్యూస్‌టుడే: దెందులూరులోని గారపాటి హైమావతిదేవి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండలస్థాయి సైన్స్ ఫెయిర్ నుంచి జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యారు. ఉపాధ్యాయ విభాగం నుంచి గణితం ఉపాధ్యాయిని ఎం.డి. హసీనాబేగం రూపొందించిన మేథ్స్ మేడ్ ఈజీ ప్రదర్శన, వ్యక్తిగత విభాగం గణితంలో ఎల్.లాస్య రూపొందించిన మల్టీపర్పస్ ట్రైయాంగిల్స్ (గైడ్ టీచర్ హసీనాబేగం), సైన్స్‌లో ఎల్.మౌళ్యా రూపొందించిన మెన్‌స్ట్రువల్ సైకిల్ (గైడ్ టీచర్ ఎస్.ఎన్.కె. కల్యాణి), గ్రూప్ విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎస్.భార్గవి తయారు చేసిన బయో డీగ్రేడబుల్ ఎడిబుల్ కట్లర్ (గైడ్ టీచర్ జీవీవీ నారాయణ), ఆర్.హశ్వంత్ తయారు చేసిన ఆటోమేటిక్ ఆన్ ఆఫ్ వాటర్ టేప్ (గైడ్ టీచర్ ఎన్.భాస్కర్ ప్రసాద్) ఎంపికయ్యారు. 19న నిర్వహించే జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోవాలి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: పీపీపీ విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోవాలని, 590, 107,108 జీవోలు రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డేగా ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయ ప్రాంగణంలో ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోవాలన్నారు. నగర కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు డి.శివకుమార్, నాయకులు కురెళ్ల వరప్రసాద్, లక్ష్మి ఇందిరా, బేబి, విజయ, సుధారాణి, రాంబాబు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

ప్రైవేటు పాఠశాలలకు వెసులుబాటు అభినందనీయం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలలకు అగ్నిమాపక నిరభ్యంతర పత్రాన్ని పొందే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించడం అభినందనీయమని ఏపీ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (అపుస్మా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబీఎస్ శర్మ అన్నారు. స్థానిక శ్రీశ్రీ పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన అపుస్మా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15 మీటర్ల ఎత్తు వరకు ఉన్న భవనాలను 30 మీటర్ల ఎత్తు వరకు పెంచి ఐదేళ్లకోసారి నవీకరణ చేసుకునేలా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో జీవో జారీ అయిందని తెలిపారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఆర్‌కేపీ ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రైవేటు విద్యాసంస్థలు అనేక ఇబ్బందులకు గురయ్యాయన్నారు. అపుస్మా జిల్లా అధ్యక్షుడు ఎం.శివకుమార్, కోశాధికారి కె.రామకృష్ణ, ఏలూరు, దెందులూరు జోన్‌ల అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, ఎస్.రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో 'అపుస్మా' నాయకులు

స.హ. చట్టంపై విస్తృత ప్రచారం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: సమాచార హక్కు(స.హ.) చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని సీపీవో వాసుదేవరావు అన్నారు. ఈ చట్టం అమల్లోకి వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా స్థానిక సీపీవో కార్యాలయంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, ఉద్యోగుల్లో జవాబుదారీతనం పెంపొందించడానికి ఈ చట్టం దోహదపడుతుందన్నారు. అనంతరం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఉప గణాంకాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, అప్పనవీడు గ్రామం, డోర్ నెంబర్: 3-53 గ్రామ నివాసులైన నేను శ్రీమతి నడిమింటి ధనలక్ష్మి W/o. నడిమింటి సత్యనారాయణ, 8053/1999, 4659/1996, 6634/1997 నా స్వంతానికి సంబంధించిన భూమి విషయమై ఉన్న భూ ఒరిజినల్స్ దస్తావేజులు నడిమింటి సత్యనారాయణ, తండ్రి నడిమింటి ఎరకయ్య (లేటు), వెంపాడు గ్రామంలో ఉన్న భూమి యొక్క 2097/2001 రిజిస్ట్రేషన్ ఒరిజినల్ దస్తావేజులు కూడా తీసుకొని జిరాక్స్ తీసుకొనుటకు షాపుకు వెళ్లగా నా దస్తావేజులు ఉన్న కవరు పోయినట్లు గమనించుకున్నాను. దారిలో ఎంత వెతికిననూ కనిపించలేదు. నా యందు దయతలచి పై దస్తావేజులు దొరికిన వారు పెదపాడు పోలీస్ స్టేషన్‌లో గాని, ఈ క్రింది అడ్రసుకు తెలియచేయగలరు ప్రార్థన.

ఇట్లు: నడిమింటి ధనలక్ష్మి
భర్త: నడిమింటి సత్యనారాయణ,
డోర్ నెంబర్: 3-53, అప్పనవీడు గ్రామం,
పెదపాడు మండలం, ఏలూరు జిల్లా..
Contact No: 76767 16868

(c) eenadu

పోలవరం

•పోలవరం •చింతలపూడి

నేడు విద్యుత్తు సరఫరా నిలుపుదల

కామవరపుకోట, న్యూస్‌టుడే: అంకాలంపాడు విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో నూతన బ్రేకర్ నిర్మాణం పనుల కారణంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు జంగారెడ్డిగూడెం ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు.

టి.నరసాపురం, న్యూస్‌టుడే: బొర్రంపాలెం విద్యుత్తు ఉపకేంద్రంలో నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తు ఏఈ పీర్ అహ్మద్ ఖాన్ ఓ ప్రకటనలో తెలిపారు.

బిల్లిమిల్లిలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డిని సన్మానిస్తున్న స్థానికులు

గిరిజనుల హక్కులు కాపాడటమే ధ్యేయం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: గిరిజనుల హక్కులను కాపాడటమే ధ్యేయంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ పనిచేస్తుందని కమిషన్ ఛైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి తెలిపారు. బిల్లిమిల్లి వచ్చిన ఆయనను కమిషన్ సభ్యురాలు కాళీ లక్ష్మి ఇంటి వద్ద స్థానిక గ్రామస్థులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు గిరిజనులను కలిసి సమస్యలపై ఆరా తీశారు.

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గిరిజన ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, వసతిగృహాలకు నాణ్యమైన సరుకులను సరఫరా చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.భూషణం కోరారు. మన్యంలో పర్యటించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డికి బూసరాజుపల్లిలో వినతిపత్రం అందజేశారు. ప్రతి ఆశ్రమ పాఠశాలలో రెసిడెన్షియల్ ఏఎన్ఎంలను నియమించాలని కోరారు. ఏపీవీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిరాం, జిల్లా కౌన్సిలర్ కర్ర సతీశ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఐటీడీఏ ఏపీవో అధికారిని నియమించాలని ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ నాయకులు వినతిపత్రం అందజేశారు.

న్యాయవాదుల నిరసన

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: హిందూపురంలో ఓ న్యాయవాదిపై జరిగిన దాడిని నిరసిస్తూ జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని వీరు డిమాండ్ చేశారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఈవోలు రామమూర్తి, కల్యాణి అన్నారు. టి.నరసాపురం ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో వారు మాట్లాడారు.

ఏలూరు ఎంపీని కలిసిన ఎమ్మెల్యే మద్దిపాటి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేశ్ కుమార్ యాదవ్‌ను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. న్యూదిల్లీలో ఆయన్ని కలిసి ద్వారకాతిరుమల మండలంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులపై చర్చించినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

అవసరాల మేరకే యూరియా వినియోగించండి

పోలవరం, న్యూస్‌టుడే: జిల్లాలో ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని రైతులు వారి అవసరాలకు మించి వాడటం, నిల్వ చేసుకోవడం చేయవద్దని జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్‌బాషా అన్నారు. పోలవరంలోని పురుగుమందుల దుకాణాలను గురువారం సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం పోలవరం-1 సచివాలయం సందర్శించి సహకార సంఘాల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన వెంట ఏడీఏ బుజ్జి, సిబ్బంది ఉన్నారు.

ఖో అంటే ఖో! రాష్ట్రస్థాయి పోటీలకు రాజవరం బాలలు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: భారతీయ సంప్రదాయ క్రీడ ఖోఖో ఆటలో కొయ్యలగూడెం మండలం రాజవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాణిస్తున్నారు. జోనల్, జిల్లాస్థాయిలు దాటి జూనియర్, సీనియర్ విభాగాల్లో రాష్ట్ర స్థాయిలో పోటీ పడటానికి సిద్ధమయ్యారు. తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ చిన్నారి క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు పలువురు ఎంపిక కాగా తాజాగా జూనియర్ బాలురు, బాలికల విభాగాల్లో ఎంపికవ్వడం విశేషం. 19న ప్రకాశం జిల్లా జె.పంగులూరులో జరగనున్న పోటీలకు హాజరు కానున్న క్రీడాకారులతో 'న్యూస్‌టుడే' ముచ్చటించింది. అభిప్రాయాలు వారి మాటల్లోనే..

అమ్మానాన్నకు అండగా ఉంటా..

'నాన్న ఆటో నడుపుతూ, అమ్మ కూలి పనులకు వెళ్తూ నాతోపాటు చెల్లిని, తమ్ముడిని చదివిస్తున్నారు. రాజవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో మూడేళ్లుగా చదువుతున్నా. ఖోఖో చాలా ఇష్టం. జోనల్, జిల్లా పోటీల్లో ఆడా. ఇప్పుడు జూనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం ఆనందంగా ఉంది. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించి అమ్మానాన్నకు అండగా ఉండాలన్నదే కోరిక.' - ఆర్.వి.కృష్ణ, 9వ తరగతి

వ్యాయామ ఉపాధ్యాయుడినవుతా..

'తల్లిదండ్రులు కుటుంబపోషణ కోసం కూలి పనులకు వెళ్తుంటారు. మూడేళ్లుగా ఖోఖో ఆడుతున్నా. గతేడాది జిల్లా స్థాయి వరకు వెళ్లా. ఇప్పుడు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవ్వడం నాలో ఉత్సాహాన్ని కలిగిస్తోంది. చదువుతూనే ఆడుతూనే ఉంటా. భవిష్యత్తులో వ్యాయామ ఉపాధ్యాయుడిగా స్థిరపడాలన్నదే నా ఆకాంక్ష.' - పి.ముత్యాలు

టీచరనవుతా..

అమ్మానాన్న వ్యవసాయ పనులు చేస్తుంటారు. ఖోఖో అంటే ఇష్టం. ఇంతకు ముందు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఇప్పుడు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం నాలో నమ్మకాన్ని పెంచింది. స్కూల్లో తోటి వాళ్లతో కలిసి రోజూ సాధన చేస్తుంటాం. ఖోఖోలో దేశం తరఫున ఆడాలన్నదే నా కోరిక. భవిష్యత్తులో టీచరు ఉద్యోగం చేస్తా.' - బి.జె.ఎన్.శ్రీలక్ష్మి, 9వ తరగతి

అయిదేళ్లుగా ఆడుతున్నా..

రాజవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతూ అయిదేళ్లుగా ఖోఖో ఆడా. జోనల్, జిల్లా స్థాయి పోటీల్లో ఆడా. ప్రస్తుతం ఇంటర్ చదువుతున్నా. ఇటీవల జరిగిన పోటీల్లో సీనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యా. జాతీయ స్థాయిలో ఆడాలన్నది లక్ష్యం. స్పోర్ట్స్ కోటాలో మంచి ఉద్యోగం సాధించి కుటుంబానికి అండగా ఉంటా.' - అంజలి

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..	
జంగారెడ్డిగూడెం:	80085 74478
కొయ్యలగూడెం:	80085 74947
చింతలపూడి:	76759 19086

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? తాడువాయి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. సరైన మురుగు కాలువలు లేకపోవడంతో నీరు రోడ్లపైనే పారుతోంది. - శ్రీను, తాడువాయి

✔ రహదారి వెంబడి కాలువలు తవ్వించి మురుగు పారేలా చర్యలు తీసుకుంటాం. - కేఆర్ఎస్కే ప్రసాద్, ఎంపీడీవో

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి పట్టణం బీసీ బాలికల వసతి గృహం సమీపంలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. - కాంతయ్య, స్థానికుడు.

✔ వెలగని వీధి దీపాలు గుర్తించి మరమ్మతులు చేయిస్తాం. - రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్.

? చింతలపూడి విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలో మురుగు నీరు ప్రధాన రహదారి వెంబడి నిలిచిపోతోంది. దీనివల్ల దోమలు విజృంభిస్తున్నాయి. - నాగేశ్వరరావు, స్థానికుడు

✔ మురుగు నిల్వకుండా చర్యలు తీసుకుంటాం. దోమల నివారణకు పిచికారీ చేస్తాం. - రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? కొయ్యలగూడెంలో జాతీయ రహదారి కాలువలను పూర్తిగా ఆక్రమించారు. పాదచారులు నడిచి వెళ్లడానికి లేదు. - కృష్ణ

✔ ర.భ.శా.(ఎన్‌హెచ్) అధికారులతో కలిసి ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. - వి.చంద్రశేఖర్, ఎస్సై

యర్రంపేటలో రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

రహదారి పనులు ప్రారంభం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: యర్రంపేటలో పోలవరం వెళ్లే పంట రహదారి నిర్మాణ పనులను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గురువారం ప్రారంభించారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఐఎస్ జగన్నాథపురం వెళ్తుండగా మార్గమధ్యలో యర్రంపేట రైతులు ఈ పంట రహదారి నిర్మాణం చేపట్టాలని విన్నవించగా దీంతో రహదారికి రూ.60లక్షలు మంజూరు చేశారని ఎమ్మెల్యే వెల్లడించారు.

నంది వాహనంపై స్వామి గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల క్షేత్రపాలకుడు శ్రీభ్రమరాంబమల్లేశ్వర స్వామి గ్రామోత్సవం నేత్రపర్వంగా జరిగింది. మాస శివరాత్రి సందర్భంగా నంది వాహనంపై ఊరేగిన స్వామివారిని భక్తులు దర్శించారు. ముందుగా స్వామి, అమ్మవార్లను నంది వాహనంపై కొలువుతీర్చి విశేషంగా అలంకరించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.

చెప్పారు.. గెలిచారు

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా నారాయణ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులకు గురువారం క్విజ్ పోటీలు జరిగాయి. ఏడు నుంచి 10 తరగతుల విద్యార్థులకు కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జిలో క్విజ్ నిర్వహించారు. పి.మనస్విత్, ఎం.ప్రజ్వల్, జె.అవినీష్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ వి.లక్ష్మీనారాయణ రెడ్డి బహుమతులు అందజేశారు. ఏవో ఎన్.పవన్, ఉపాధ్యాయుడు దినేష్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యావికాస్ జూనియర్ కళాశాలలో.. స్థానిక విద్యా వికాస్ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా గురువారం క్విజ్ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జిలో జరిగిన ఈ పోటీల్లో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు. పోల్నాటి వర్షిణి, తాండ్ర పూర్ణసాయి శ్రీలక్ష్మి, ఎం.ఎల్.ఎన్.ఎస్.చందన వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి విద్యావికాస్ పాఠశాల ప్రిన్సిపల్ వి.ప్రసన్నలక్ష్మి, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావులు బహుమతులు అందజేశారు.

పండగలను సంతోషంగా చేసుకోవాలి : ఎమ్మెల్యే

చింతలపూడి, న్యూస్‌టుడే: రాబోయే క్రిస్మస్, జనవరి, సంక్రాంతి వేడుకలను ప్రజలంతా సంతోషంగా చేసుకోవాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో గురువారం జరిగిన సెమీక్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే రోషన్ కుమార్, విజయ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పండగలు ప్రజల్లో ఐక్యతను పెంచుతాయన్నారు. క్రిస్మస్ కేక్ కోసి అందరికీ పంచారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న రోషన్ కుమార్

21న హిందూ సమ్మేళనం

చింతలపూడి, న్యూస్‌టుడే: స్థానిక తిరుమల కళ్యాణ మండపంలో ఈ నెల 21వ తేదీన జరిగే 'హిందూ సమ్మేళనం' బహిరంగ సభను విజయవంతం చేయాలని సభ ప్రచారకర్తలు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో వీరు దుకాణాలు, ఇళ్లకు వెళ్లి సభ గురించి ప్రచారం నిర్వహించారు.

ప్రచారం నిర్వహిస్తున్న ప్రచారకర్తలు

కాయలను పరిశీలిస్తున్న అధికారులు, రైతులు

నాణ్యమైన కోకో దిగుబడులు సాధిద్దాం

కామవరపుకోట, న్యూస్‌టుడే: నాణ్యమైన కోకో పంట దిగుబడులు సాధించేందుకు ప్రభుత్వం అందించే ప్రోసెసింగ్ యూనిట్స్ పథకం సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన సహాయ సంచాలకులు కె.సంతోష్ తెలిపారు. గురువారం కళ్లచెరువు గ్రామంలో కోకో రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

గొడ్డలి వేటు.. ప్రకృతికి చేటు..!

మన్యంలో యథేచ్ఛగా మొద్దుల దందా

రెడ్డిగూడెం వద్ద వెళ్తున్న ట్రాక్టర్

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: తాటిచెట్లు సంరక్షిస్తే.. అవి మనల్ని రక్షిస్తాయి. ఈ విషయాన్ని పొరుగు రాష్ట్రాలు గట్టిగా విశ్వసిస్తున్నాయి. ప్రకృతి విపత్తుల నుంచి ప్రజలకు రక్షణగా ఉంటుందని భావించి వాటి పరిరక్షణకు చట్టాలు రూపొందించి, అమలు చేస్తున్నాయి. మన్యంలో ఒకప్పుడు విస్తారంగా పొలం గట్లపై పెరిగిన చెట్లు ఇప్పుడు గొడ్డలి వేటుకు నేలకొరిగి అక్రమంగా తరలిపోతున్నాయి. జీలుగుమిల్లి, బుట్టాయగూడెం మండలాల్లోని పొగాకు బ్యారన్‌లకు అక్రమార్కులు తరలిస్తున్నారు.

రోజుకు 100 చెట్లు.. వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా తాటిచెట్లను ఇష్టానుసారంగా నరుకుతున్నారు. రోజుకు సుమారు వంద చెట్లు నేలకొరుగుతున్నాయి. రైతుల వద్ద ఒక్కో చెట్టు రూ.100కు కొనుగోలు చేసి.. ట్రాక్టర్ లోడును రూ.6 వేలు చొప్పున విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులే వీరికి పచ్చ జెండా ఊపుతుండటంతో వీరికి అడ్డూ అదుపు లేకుండా పోయిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కఠిన చర్యలు తీసుకుంటాం.. అనుమతులు లేకుండా ఏ వృక్షాన్ని నరికినా.. రవాణా చేసినా నేరమే. తాటిచెట్ల నరికివేత విషయం మా దృష్టికి వచ్చింది. అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం. - భుజంగరావు, ఆర్ఐ

పచ్చని మైదానం అనుకోనేరు..

దిప్పకాయలపాడులోని కోనేరుగా పిలిచే చెరువు నిండా గుర్రపు డెక్క పర్చుకుని చూపరులకు మైదానాన్ని తలపిస్తోంది. గతంలో చెరువు నిర్వహణను పరిశీలించే వ్యక్తులు గుర్రపు డెక్క తొలగించి శుభ్రం చేసేవారని, ప్రస్తుతం ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారు. గుర్రపు డెక్క తొలగించాలని కోరుతున్నారు. - కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:

రోడ్డు ఇలా.. రాకపోకలు ఎలా..?

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : పట్టణంలోని మూడో వార్డు గాంధీ విగ్రహం వీధిలోని గంగిరెడ్డి కళింగ రోడ్డు కోతకు గురై పాడైంది. కళింగ నుంచి కొవ్వూరు రోడ్డులోని రామయ్య చెరువుకు పారే మురుగు ఇక్కడి సీసీ రోడ్డును కోసేసింది. దీంతో రోడ్డు అడుగు నుంచి గుల్లగా మారింది. కొంత పెచ్చులూడింది. పూర్తిగా కుంగిపోయేలా ఉండటంతో స్థానికులు భయపడుతున్నారు. కుంగిన ఈ మార్గంలో రాకపోకలు ఆగిపోతాయని భయపడుతున్నారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని పురపాలక కమిషనర్ రమణ తెలిపారు.

మురుగు.. పరుగు

కామవరపుకోట, న్యూస్‌టుడే: కళ్లచెరువు పంచాయతీ పాత గండిగూడెంలో మురుగు కాలువలు లేకపోవటంతో ఇళ్లలోని వాడకం నీరు రహదారిపై నిలుస్తోంది. ప్రధానంగా నిమ్మవారిబజారుకు నిర్మించిన సిమెంటు రోడ్డుపై మురుగు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దుర్వాసనతోపాటు దోమలు విజృంభిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యపై పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య మాట్లాడుతూ కచ్చా డ్రెయిన్ నిర్మించి మురుగు నిలువకుండా చర్యలు చేపడతామని చెప్పారు.

పెసా చట్టంపై శిక్షణ

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యం గ్రామాల్లోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పెసా చట్టంపై మరింత అవగాహన పెంచుకోవాలని జంగారెడ్డిగూడెం డీఎల్‌పీవో సుబ్బరాయన్ సూచించారు. బుట్టాయగూడెం ఎంపీడీవో కార్యాలయం వద్ద పెసా చట్టంపై గురువారం ప్రారంభమైన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూడు రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జ్యోతి తెలిపారు.

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులకు పెసా చట్టంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎస్.వెంకటరెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో సీహెచ్.శ్రీనివాస్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ మృతికి నివాళి

చింతలపూడి, న్యూస్‌టుడే: ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన రాజకీయ కురువృద్ధుడు, చింతలపూడి సమితి మాజీ అధ్యక్షులు మందలపు సత్యనారాయణ సంతాప సభ లింగపాలెం మండలంలోని ఆయన స్వగ్రామమైన మఠంగూడెంలో గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెదేపా, కాంగ్రెస్, వైకాపా తదితర పార్టీలకు చెందిన నాయకులు, వివిధ సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంతాప సభకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు నాయకులు కొనియాడారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి : ఏఎస్పీ

వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఏఎస్పీ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని పలు ప్రాంతాల్లో నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న ద్విచక్ర వాహనాలను గుర్తించి గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వాహన చోదకులకు ఆమె కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నంబర్ ప్లేట్లు లేని వాహనాలకు తక్షణం వాటిని బిగించేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా ఉదయం 8 నుంచి 12 గంటల వరకు.. సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల మధ్య భారీ వాహనాలను పట్టణంలోకి అనుమతించడం జరగదని చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు కేసులు నమోదు చేస్తామని ఏఎస్పీ హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ సుభాష్, ఎస్సై వీరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన ఆక్రమణల తొలగింపు

ఏలూరు రోడ్డులో ఆక్రమణలు తొలగించడం వల్ల విశాలమైన రహదారి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం పట్టణంలో ట్రాఫిక్‌కు అవరోధంగా అడ్డదిడ్డంగా ఉన్న ఆక్రమణలను పురపాలక, పోలీసు అధికారులు రెండో రోజైన గురువారం కూడా తొలగించారు. ఏలూరు రోడ్డులో బస్టాండ్ నుంచి ఊరచెరువు వరకు రహదారి అంచులను మట్టి, కంకరతో ఎత్తు పెంచి పలువురు దుకాణదారులు ఆక్రమించారు. ఈ మట్టిని పొక్లెయిన్‌తో తొలగించారు. దీంతో ఏలూరు రోడ్డు బాగా విశాలమైంది. వాహనాల పార్కింగ్‌కు కూడా ఈ రహదారి అనువుగా మారింది.

శ్రీనివాసపురం రోడ్డులో.. శ్రీనివాసపురం రోడ్డు, జేపీ కూడలిలో డ్రెయిన్లపై ఏర్పాటు చేస్తున్న దుకాణాలు, డ్రెయిన్లు ఆక్రమించి వేసిన పందిళ్లను గురువారం సాయంత్రం తొలగించారు. పురపాలక కమిషనర్ కేవీ రమణ, సీఐ సుభాశ్, ఎస్ఐలు వీరప్రసాద్, కుటుంబరావు, పురపాలక సిబ్బంది ఈ తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. బుట్టాయగూడెం రోడ్డులోని ఎంపీపీ పాఠశాల, పాత పురపాలక కార్యాలయం వద్ద వాహనాలు పార్కు చేసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.వి.రమణ చెప్పారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

చింతలపూడి, న్యూస్‌టుడే: గ్రామాల్లో మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలని సీఐ క్రాంతికుమార్ అన్నారు. యర్రగుంటపల్లి గ్రామంలో బుధవారం రాత్రి 'పల్లె నిద్ర' కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలకు వివిధ అంశాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చెడు వ్యసనాలకు బానిసలు కావద్దన్నారు. ఎటువంటి వివాదాల జోలికి వెళ్లకుండా ప్రశాంత జీవనాన్ని గడపాలన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినట్లు తెలిస్తే 1972 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా సీఐ క్రాంతికుమార్, ఎస్సై సతీశ్‌లు ప్రజలతో కలిసి గ్రామంలో బస చేశారు.

యర్రగుంటపల్లిలో నిద్రిస్తున్న సీఐ, ఎస్సై

కోళ్ల వ్యర్థాల వాహనం స్వాధీనం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న వాహనాన్ని జంగారెడ్డిగూడెం పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఎస్సై వీరప్రసాద్ కథనం ప్రకారం.. హైదరాబాదు నుంచి ఏలూరు మండలం ప్రత్తికోళ్లలంక గ్రామానికి అక్రమంగా మినీ లారీలో తరలిస్తున్న కోళ్ల వ్యర్థాలను జంగారెడ్డిగూడెం మండలం వేగవరం శివారులో పోలీసులు పట్టుకున్నారు. వాహన యజమాని నెర్సు నర్సింహారావు, చోదకుడు జంజావుల హరికృష్ణ, సహాయకుడు వడ్డిమిల్లి నవీన్‌తోపాటు వ్యర్థాలు కొనుగోలు చేసిన జయమంగళం పవన్ ఏడుకొండలుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

శాంతి, సమసమాజ స్థాపనకు కృషి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ హిందుత్వాన్ని పెంపొందించుకుని ఆధ్యాత్మిక భావంతో శాంతి, సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని పేరారంలోని గీతా ఆశ్రమం స్వామీజీ సత్యానందగిరి అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుట్టాయగూడెం మండలం కండ్రికగూడెంలో శిర్డీ సాయిబాబా ఆలయం వద్ద హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. దొరసానిపాడు ఆశ్రమం స్వామీజీ అనగానంద మాట్లాడారు. ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా ప్రచారక్ విశ్వనాథ్, భాజపా నియోజకవర్గం కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ, ఎస్టీమోర్చా జిల్లా అధ్యక్షురాలు వంకా కాంచనమాల తదితరులు పాల్గొన్నారు.

ఒదిగే గుణం.. ఎదిగే నైపుణ్యం అలవర్చుకోండి.

కామవరపుకోట, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు సాధించాలంటే ప్రభుత్వం అమలు చేస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక శ్రద్ధగా ఆచరించాలని మానవత సంస్థ జిల్లా కెరియర్ గైడెన్స్ సభ్యులు డాక్టర్ దుర్గ తెలిపారు. తడికలపూడి ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు మానవత సంస్థ ఆధ్వర్యంలో గురువారం కెరియర్ గైడెన్స్, నైతిక విలువలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య కోరారు. ఈ మేరకు సీపీఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేసి కార్యాలయ ఏవో శేఖర్‌బాబుకు వినతి పత్రం అందజేశారు.

ఆయుధ కర్మాగారం వద్దంటూ నిరసన

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ఆయుధ కర్మాగారం తమ ప్రాంతంలో ఏర్పాటు చేయవద్దంటూ బోడిగూడెంలో స్థానిక రైతులు గురువారం నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఏకుల శ్రీను, జక్కు పెదవెంకన్నలు మాట్లాడారు.

పుంతదారిని అభివృద్ధి చేయరూ!

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఇళ్ల పథకంలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో కొయ్యలగూడెం చేపలపేట సమీపంలో నిర్మించిన కాలనీలోని లబ్ధిదారులను దారి సమస్య వేధిస్తోంది. గ్రామం నుంచి చేపలపేట మీదుగా కాలనీ చేరాలంటే రహదారి సక్రమంగా లేక ముఖ్యంగా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి అభివృద్ధికి అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ప్రతిపాదనలకే పరిమితం అయ్యాయి. ఇప్పటికే పుంతదారి ఆక్రమణలకు గురైందని సీపీఐ మండల కార్యదర్శి టి.ఆంజనేయరాజు ఆరోపించారు. సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించాలని అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. పుంతదారి అందుబాటులోకి వస్తే కాలనీ లబ్ధిదారులకు దారి సమస్య తీరుతుందన్నారు.

(c) eenadu

నూజివీడు

•నూజివీడు •కైకలూరు

లక్ష్మీనరసింహుడికి విశేష పూజలు

కైకలూరు, న్యూస్‌టుడే: ధనుర్మాస మహోత్సవాలను పురస్కరించుకుని వరహాపట్నంలోని భూసమేత లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకుల ఆధ్వర్యంలో సహస్ర నామార్చన, శతనామావళి, తిరుప్పావై సేవ, పలు రకాల అభిషేకాలు, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు వైభవోపేతంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని వైష్ణవాలయాల్లో ధనుర్మాస పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. చిన్న పురీగా ప్రసిద్ధి చెందిన వడాలి జగన్నాథస్వామి ఆలయంలో మహిళలు సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. సింగరాయపాలెం బావాజీ మఠంలో ఆలయ అర్చకులు అమిరె రంగనాథాచార్యులు ధనుర్మాస ప్రవచనంలో గోదాదేవి తెలిపిన మూడో పాశురం గురించి వివరించారు. అనంతరం మండలంలో సామవేదం షణ్ముఖ శర్మ ప్రవచనాలను ఎల్‌ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించారు.

మత సామరస్యం చాటిన ముస్లిం సోదరులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లిలో గురువారం అయ్యప్ప మాలధారులకు ముస్లిం సోదరులు భోజనాలు ఏర్పాటు చేశారు. షేక్ ఇబ్రహీం, షేక్ అలీ సోదరులు అయ్యప్ప మాలధారులకు విందు ఏర్పాటు చేసి మత సామరస్యాన్ని చాటారు. అనంతరం గురు స్వాములు కాపరి శ్రీను, యందూరు నరసింహారావు, నంజం రాముడ్లను సత్కరించారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు గ్రామ పెద్దలు ఆ సోదరులను అభినందించారు.

రమణక్కపేట విద్యార్థుల ప్రతిభ

బహుమతులు గెలుచుకున్నవారితో ఉపాధ్యాయులు

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌లో తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పసుమర్తి రామకృష్ణారావు గురువారం తెలిపారు. ఉపాధ్యాయ విభాగంలో 'వాటరింగ్ టు ద ప్లాంట్' అనే అంశంపై నరేశ్‌కుమార్ మండల ప్రథమ స్థానం సాధించారన్నారు. డిజిటల్ సేఫ్టీ టెలివిజన్ వాచ్ అనే అంశంపై తొమ్మిదో తరగతి విద్యార్థి సయ్యద్ సహనవాజ్ మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు.

కార్డుదారులకు మెరుగ్గా సేవలందించాలి

డీలర్లతో మాట్లాడుతున్న డీఎస్‌వో విలియమ్స్

ముదినేపల్లి, న్యూస్‌టుడే: రేషన్ కార్డుదారులకు మరింత మెరుగ్గా సేవలందించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్ అన్నారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం ముదినేపల్లి, మండవల్లి రేషన్ డీలర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. రేషన్ ద్వారా నాణ్యమైన సరుకులు అందించాలని, అందులో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వృద్ధుల ఇంటివద్దకే వెళ్లి సరుకులు అందించాలని, అందులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇన్‌ఛార్జి ఏడీఏగా భవాని

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు సబ్ డివిజన్ ఇన్‌ఛార్జి ఏడీఏగా ఆగిరిపల్లి మండల ఏవో జె.భవానీని జిల్లా ఉన్నతాధికారులు నియమించారు. గురువారం సాయంత్రం నూజివీడు కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు.

సదా మీ సేవలో..!

- బాధితుల ఇళ్లకు వెళ్లి చరవాణులు అందజేత
- ప్రజలతో మమేకమవుతోన్న రక్షకభటులు

కలిదిండి, న్యూస్‌టుడే: 'ప్రభుత్వ అధికారులతో ఏ పని వచ్చినా.. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే' అన్న భావన అందరిలోనూ పేరుకుపోయింది. దీనిలో అవాస్తవం కూడా ఏమీ లేదనే చెప్పాలి. ఇకపై దీనికి మేము మినహాయింపు అంటూ నిరూపించుకుంటున్నారు పోలీసులు. ఆరు నెలలుగా జిల్లా వ్యాప్తంగా చరవాణుల రికవరీలో భళా అనిపించుకుంటున్న పోలీసులు.. రికవరీ చేసిన చరవాణులను స్వయంగా బాధితుల ఇళ్లకు వెళ్లి అందిస్తున్నారు. ఈ తీరు ప్రజల్లో పోలీసుల పట్ల సానుకూల దృక్పథం కలిగిస్తోంది.

చరవాణి పోతే ఆశలు వదులుకోవాల్సి వచ్చేది. ఫిర్యాదులు చెత్తబుట్టలోకి వెళ్లిపోయేవి. ఇది గతం మాట. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో చరవాణుల రికవరీకి ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యవస్థ సత్ఫలితాలనిస్తోంది. జిల్లాలో కైకలూరు నియోజకవర్గం రికవరీలో ముందంజలో ఉంటోంది. మూడు నెలల వ్యవధిలో ఐదు పోలీస్‌స్టేషన్ల పరిధిలో వచ్చిన 114 ఫిర్యాదులకు గాను 76 చరవాణులు రికవరీ చేశారు. వాటిని రెండ్రోజులుగా పోలీసులు స్వయంగా బాధితుల ఇళ్లకు వెళ్లి అందిస్తున్నారు.

నియోజకవర్గంలో రికవరీలు ఇలా..

మండలం	ఫిర్యాదులు	రికవరీలు	శాతం
కలిదిండి	38	31	82
మండవల్లి	21	16	76
కైకలూరు	39	17	44
ముదినేపల్లి	16	12	75
మొత్తం	114	76	67

ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు బాటలు

పోలీసు విధులకు ప్రజా సహకారం చాలా అవసరం. వాళ్లతో మమేకమవడానికి.. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు బలమైన బాటలు పడడానికి ఈ విధమైన సేవలకు శ్రీకారం చుట్టాం అని కైకలూరు గ్రామీణ సీఐ రవికుమార్ పేర్కొన్నారు.

సాయిబాబా ఆలయానికి భక్తుల తాకిడి

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల తాకిడి పెరిగింది. స్వామి వారికి ప్రత్యేక పూజలు, హారతులు, అభిషేకాలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో బాబాను అలంకరించారు. ధూప నైవేద్యం సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు, అభిషేకాలు చేశారు. ఛైర్మన్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

మేధస్సు పెరిగేందుకు పోటీలు దోహదం

విజేతలతో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో మేధస్సు పెరిగేందుకు ప్రతిభా పాటవ పోటీలు ఉపయోగపడతాయని డా.బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల ప్రిన్సిపల్ ఆర్.శ్రీలక్ష్మి తెలిపారు. గురువారం ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఝాన్సీ రాణి, ఉపాధ్యాయురాలు భవాని ఈ పోటీలను పర్యవేక్షించారు. ప్రథమ స్థానం పి.మధులత(8వ తరగతి), ద్వితీయ - ఎస్.రిషిత(ఏడో తరగతి), తృతీయ స్థానాన్ని ఎ.శ్రీవర్షిణి గెలుచుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు అందించారు.

నాణ్యతలో తేడాలొస్తే చర్యలు

నూజివీడు: ఆహారాన్ని తనిఖీ చేస్తున్న వినూత్న

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న గురువారం పరిశీలించారు. మెనూ ప్రకారం కోడిగుడ్లు అందిస్తున్నారా, ఆహార నాణ్యత ఏ విధంగా ఉంటోంది అంటూ ఆరా తీశారు. ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత విషయంలో తేడాలొస్తే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

మండవల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని నాణ్యత పాటించి అందించాలని ఎంఈవో సురేశ్‌కుమార్ తెలిపారు. మండలంలోని పసలపూడి పాఠశాలలో గురువారం తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల ఆకలి తీర్చే భోజనం రుచి, శుచిగా వడ్డించాలని కోరారు. ఎటువంటి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు గుణాత్మక విద్యనందించి రాణించేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఇందులో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉప్పరగూడెంలో కేంద్రమంత్రి పుట్టిన రోజు వేడుక

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పెదగొన్నూరు శివారు ఉప్పరగూడెం తాండ్ర పాపారాయుడు విగ్రహం వద్ద గురువారం రాత్రి కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడి పుట్టిన రోజు వేడుకను గ్రామస్థులు నిర్వహించారు. కేకు కోసి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కొప్పుల వెలమ నాయకులు మరడాని వెంకట అప్పారావు, రెడ్డి నాగరాజు, గునుపూడి నాగరాజు, నచ్చిరెడ్డి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, వంగపండు కుమార్ తదితరులు పాల్గొన్నారు. కేకు గ్రామస్థులకు పంచారు.

సీఎస్ఐ పునరుత్థాన దేవాలయం ప్రారంభం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: చిగురుకోటలో నూతనంగా నిర్మించిన సీఎస్ఐ పునరుత్థాన దేవాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఆ సంస్థ కృష్ణా గోదావరి అధ్యక్ష ఖండ పీఠాధిపతులు రెవ.డాక్టర్ తంటేపూడి జార్జికొర్నేలియస్, ఉమెన్స్ ఫెలోషిప్ అధ్యక్షురాలు దాసరి జాషువా కుమారిలు ప్రారంభించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దైవ సందేశాలను అందించారు. ఆనందరావుపేట ప్యారిస్ గురువులు రెవ.నల్లగంగుల డేవిడ్ నిరీక్షణ్, సంఘ బోధకులు అంబటి కృపాకర్, ట్రెజరర్ మాసిపోగు జాన్, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, ముదిరాజ్ సంఘ నాయకులు కోమటి విష్ణువర్ధన్, వర్రే పాండురంగారావు, సంఘ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన కమిషనర్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ కె.పేరయ్య గురువారం పరిశీలించారు. ఇంజినీరింగ్ సిబ్బందితో మాట్లాడి పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రహదార్లు, డ్రెయిన్ల నిర్మాణంపై పలు సూచనలు చేశారు.

స్వదేశీ వస్తువులనే వినియోగించాలి: భాజపా

కైకలూరు, న్యూస్‌టుడే: స్వదేశీ వస్తువుల వినియోగంతో దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠ పరిచి దేశాన్ని బలమైన శక్తిగా మార్చేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని భాజపా మండలాధ్యక్షుడు బి.జగదీశ్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం కైకలూరు పట్టణంలో స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. వస్త్రాలు, అలంకరణ వస్తువులు, ఇతర సామగ్రి.. ఏదైనా దేశంలో తయారు చేసిన వాటికే ప్రాధాన్యమివ్వాలని సూచించారు. స్వదేశీ నినాదంతో ముందుకు సాగితే వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరడంతో పాటు యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు సృష్టించే అవకాశం ఉంటుందన్నారు. ఇందులో భాజపా నేతలు సమయం ఏసుబాబు, శ్యామలరాజు గౌడ్, జి.రాంబాబు, కల్యాణి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మహిళకు కరపత్రం అందిస్తున్న నాయకులు

స్వామిత్వ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: స్వామిత్వ సర్వేలో సమస్యలు అధిగమించి త్వరితగతిన పూర్తి చేయాలని డీఎల్పీవో అమ్మాజీ సూచించారు. ముదినేపల్లి పంచాయతీ కార్యాలయంలో గురువారం మండలంలోని కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో వివాదాలకు తావులేకుండా వ్యవహరించాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో అశోక్, కార్యదర్శులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ కార్యదర్శులతో సమీక్ష

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడులోని అమర్ భవన్‌లో డివిజన్ పరిధిలోని పీఏసీఎస్ కార్యదర్శులతో గురువారం డివిజన్ విభాగ సహకార అధికారి ఎం.రవికుమార్ సమీక్ష నిర్వహించారు. డివిజన్ పరిధిలో డిజిటల్ లావాదేవీలను వేగవంతం చేయడం రుణాల లక్ష్యాలు, రుణాల రికవరీ తదితరాలపై సమీక్షించారు.

బహిరంగ వేలం నోటీసు

మహారాజశ్రీ నూజివీడు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
OS 51/2021 E.P. 98/2023

బిట్వీన్:
బుర్రముక్కల మల్లికార్జునరెడ్డి - DHr
మరియు
బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి S/o గోవిందరెడ్డి, కోడూరు, G.కొండూరు మండలం, Now NTR జిల్లా - JDr

పై నెంబరు EP లో పై కోర్టు వారి ఆర్డర్స్ ప్రకారం ఈ దిగువ తెల్పిన పై నెంబరు EP దాఖలా షెడ్యూల్ ఆస్తిని ది. 08-01-2026వ తేదీన ఉదయం గం. 10.30 ని.లు లగాయితూ పై కోర్టు వారిచే బహిరంగ వేలం వేయబడును. సదరు వేలం పాటలో పాల్గొనదలచిన పాటదారులు (కోర్టులో) పై కోర్టు వారి షరతులకు లోబడి పాటదారులు వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చును. వివరాలు కావలసిన వారు పై కోర్టు పనిదినములలో విచారించి తెలుసుకొనగలరు.

షెడ్యూల్: కృష్ణాజిల్లా ప్రస్తుతం ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, నూజివీడు సబ్ రిజిస్ట్రారు యిలాకాలోని బొద్దనపల్లి గ్రామ పరిధిలోని RS. No. 726/1 దాఖలా Ac. 1-61 సెంట్లు మెరక భూమికి హద్దులు: **తూర్పు:** గూటక భాస్కరరెడ్డి గారి భూమి, **దక్షిణం:** మచ్చ శ్రీనివాసరావు వగైరాలగార్ల భూమి, **పడమర:** దేరంగుల చెన్నారావు గారి భూమి, **ఉత్తరం:** బొర్రా నాగజ్యోతిగారి భూమి

DHR విలువ: రూ. 6,00,000/– per acre
Amin విలువ: రూ. 12,00,000/– ఎకరా
(By order of the Court)

సం/- **బోగోలు చంద్రశేఖరరావు**
అడ్వకేట్, నూజివీడు,
సెల్ నెం: 91822 38726
నూజివీడు
ది. 18-12-2025

ఆక్వా రంగానికి ప్రభుత్వాలు అండగా ఉండాలి

మాట్లాడుతున్న ఆక్వా రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ బలరామ్

కలిదిండి, న్యూస్‌టుడే: ఒడుదొడుకులతో అష్టకష్టాలు ఎదుర్కొంటున్న ఆక్వా రంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉండాల్సిన అవసరం ఉందని ఆక్వా రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్, సీపీఎం నేత బి.బలరామ్, రాష్ట్ర చేపల రైతు సంఘం అధ్యక్షుడు నంబూరి వెంకట రామరాజు అన్నారు. సీపీఎం నేత మహంకాళీరావు అధ్యక్షతన గురువారం కలిదిండిలో ఓ కల్యాణ మండపంలో ట్రంప్ సుంకాలు - ఆక్వా రంగంలో సంక్షోభం-పరిష్కార మార్గాలు అంశాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలు ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ఫీడ్, సీడ్ నాణ్యత లేకపోవడం ప్రభుత్వాల పరంగా ధరల స్థిరీకరణ లేక రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని చెప్పారు. విద్యుత్తు నియంత్రికల ధరలను తగ్గించి రాయితీ విద్యుత్తు సాగుదారులందరికీ అందించాలని డిమాండ్ చేశారు. ఇక కొల్లేరు 5 నుంచి 3వ కాంటూరుకు కుదించి ఎకో సెన్సిటివ్ జోన్ రద్దు చేయాలని కోరారు. రైతులకు ఇబ్బందులు లేకుండా రోడ్లు మెరుగు పరిచి ప్రభుత్వమే చెరువుల చెంత కాలువలను బాగు చేయించాలని పేర్కొన్నారు. ఇందులో సీపీఎం, రైతు సంఘం జిల్లా కార్యదర్శులు ఎ.రవి, కె.శ్రీనివాస్, ఆదర్శ చేపల రైతు కె.శ్రీనివాస్, సీపీఎం, రైతు సంఘం నాయకులు, ఆక్వా రైతులు పాల్గొన్నారు.

నేడు సెమీ క్రిస్మస్‌లో పార్థసారథి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు తెదేపా కార్యాలయంలో నిర్వహించనున్న సెమీ క్రిస్మస్ వేడుకలకు మంత్రి కొలుసు పార్థసారథి హాజరు కానున్నట్లు పార్టీ కార్యాలయం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. 11 గంటలకు ప్రార్థనా మందిరంలో జరిగే వేడుకకు హాజరవుతారు. అనంతరం తెదేపా కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేస్తారు. ప్రజా దర్బార్‌లో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని తెలిపారు.

ప్రణాళిక ఉంటే లక్ష్య సాధన సులభం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి జీవితంలో ఏమి సాధించాలో లక్ష్యం ఉంటే అందుకు తగ్గ ప్రణాళిక ద్వారా ఉన్నత లక్ష్యం సాధించడం సాధ్యమవుతుందని నూజివీడు మండలంలోని మద్దాయికుంట జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దారపురెడ్డి భాస్కరరావు తెలిపారు. గురువారం పాఠశాలలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు నాగేంద్రరావు, హిందీ ఉపాధ్యాయులు జి.పద్మ పలు అంశాలను విద్యార్థులకు తెలిపారు.

కెరీర్ గైడెన్స్‌తో ఉజ్వల భవిత

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులకు మంచి కెరీర్ గైడెన్స్‌తో ఉజ్వల భవిత లభిస్తుందని ఎంఈవోలు ఎస్.హేబేలు, కె.ఆనంద్ కుమార్‌లు తెలిపారు. సమగ్ర శిక్షా ఉత్తర్వుల మేరకు మండల స్థాయి 'కెరీర్ ఫెస్ట్'ను గురువారం ఈదులగూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8, 9 తరగతుల విద్యార్థులకు భవిష్యత్తు కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న వృత్తులను ప్రతిబింబించేలా వేష ధారణలతో స్టాళ్లను ఏర్పాటు చేసి ఆకట్టుకున్నారు. పోటీల్లో ఈదర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం, ఈదులగూడెం(ద్వితీయ), శోభనాపురం(తృతీయ) స్థానాలను కైవసం చేసుకున్నారు. న్యాయనిర్ణేతలుగా తాడి ప్రసాద్, యామిని కృష్ణప్రియ వ్యవహరించారు.

సేవాభావాన్ని అలవర్చుకోవాలి

మాట్లాడుతున్న వైద్యురాలు రమాదేవి

కైకలూరు, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని అలవర్చుకోవాలని కైకలూరు సీహెచ్‌సీ వైద్యురాలు రమాదేవి, వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై.శ్రీలత అన్నారు. యూత్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో స్థానిక కళాశాలలో గురువారం ప్రథమ చికిత్సపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ ఎయిర్, బ్రీతింగ్, సర్క్యులేషన్ ప్రథమ చికిత్సలో ముఖ్యమైనవన్నారు. వీటిపై పూర్తి అవగాహన ఉంటే అత్యవసర పరిస్థితుల్లో మనిషి ప్రాణాలను నిలపవచ్చని తెలిపారు. విష సర్పాలు కాటు వేసిన సమయంలో మూఢ నమ్మకాలతో నాటు వైద్యం చేయడం ప్రమాదకరమని, సరైన సమయంలో ఆసుపత్రికి వస్తే ప్రాణ రక్షణ సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. అధ్యాపకుడు జలబాబు, రెడ్‌క్రాస్ కో ఆర్డినేటర్ హరిప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పోరాట యోధుడు వినోద్ మిశ్రా

నివాళులర్పిస్తున్న నాయకులు

ముసునూరు, న్యూస్‌టుడే: వినోద్ మిశ్రా పోరాట యోధుడని సీపీఐఎంఎల్(లిబరేషన్) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేముల బక్కయ్య అన్నారు. గురువారం వినోద్ మిశ్రా 27వ వర్ధంతి సందర్భంగా ముసునూరు మండలం రమణక్కపేటలో ఆ పార్టీ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన చిత్ర పటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బక్కయ్య మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో బలమైన విప్లవ వామపక్ష పార్టీగా తీర్చిదిద్దడంలో వినోద్ మిశ్రా ఘనమైన పాత్ర పోషించారన్నారు. రాణి, చిన్నబాబు, చంటి, భవాని పాల్గొన్నారు.

రైతులకు సూచనలిస్తున్న కనకమహాలక్ష్మి, హేమ తదితరులు

మామిడి తోటల్లో కలుపు లేకుండా చూసుకోవాలి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మామిడి తోటల్లో పూత మొదలవుతున్న నేపథ్యంలో చెట్లు వద్ద కలుపు లేకుండా చూడాలని మామిడి పరిశోధన స్థానం శాస్త్రవేత్త బి.కనకమహాలక్ష్మి తెలిపారు. గురువారం నూజివీడు మండలంలోని రావిచర్ల, బొర్వంచ గ్రామాల్లో మామిడి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పొటాష్ 5 గ్రాములు, జింక్, బోరాన్2 గ్రాములు ఒక లీటరు నీటికి, నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. రసం పీల్చే పురుగులు, తేనె మంచు పురుగు ఉంటే ఇమిడాక్లోప్రిడ్ 3మి.లీ, ప్రిపోనిల్ 2మి.లీ, సాఫ్, క్లోరోథరోనిల్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఉద్యానాధికారిణి ఆర్.హేమ మాట్లాడుతూ తోటల్లో పండు ఈగ నివారణకు ఎర్రలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాయలకు కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రావిచర్ల సర్పంచి కాపా శ్రీనివాసరావు, బొర్వంచ సర్పంచి కె.ఉదయరాజు గ్రామ రైతులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

బహుమతులు అందుకున్న చిన్నారులు

ముసునూరు, న్యూస్‌టుడే: విద్యార్థినులు తమ జీవితానికి సంబంధించినంత వరకూ అవధులు లేని కలలు కనాలని, తాము కనే ఆ గొప్ప కలల సాకారానికి కృషి చేయాలని నూజివీడు మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఓగిరాల రామలింగేశ్వరరావు అన్నారు. గురువారం ముసునూరు బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ లక్ష్మీకుమారి సమక్షంలో విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థినులు కృషి పట్టుదలతో ఉన్నత లక్ష్యాలు సాధించి, మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. గత సంవత్సరంలో 7,8,9 తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థినులకు బహుమతులు అందించారు. కొప్పోలు రంగారావు, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి చెరువులో పశువుల తిష్ఠ

మండవల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పెనుమాకలంక పంచాయతీ తాగునీటి చెరువులో నిత్యం పశువులు తిష్ఠ వేస్తున్నాయి. చెరువులో గంటల తరబడి ఉండటంతో నీరంతా బురదగా మారుతున్నాయి. కొన్నిసార్లు శుద్ధి చేయకుండా ఈ నీటినే నేరుగా కుళాయిల్లో విడుదల చేయడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పశువులను కట్టడి చేసేందుకు పంచాయతీ అధికారులు, పాలక వర్గం చర్యలు తీసుకోవాలని.. చెరువు చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దీనిపై ఈవోపీఆర్డీ లక్ష్మీనారాయణను సంప్రదించగా పంచాయతీ కార్యదర్శితో చర్చించి పశువులను రాకుండా చర్యలు చేపడతామన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము – దేవదాయ ధర్మదాయ శాఖ.
శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము,
బలివే గ్రామము, ముసునూరు మండలం, ఏలూరు జిల్లా .

టెండర్-కం- బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా, ముసునూరు మండలము, బలివే గ్రామములో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము నందు 13/02/2026 నుండి 17/02/2026 వరకు నిర్వహించబడు "మహా శివరాత్రి" మహోత్సవముల సందర్భముగా ఈ క్రింది షెడ్యూల్-1 నందు పేర్కొన్న ఐటములకు టెండర్-కం-బహిరంగ వేలం పాట మరియు షెడ్యూల్-2 నందు పేర్కొన్న ఐటములకు సీల్డ్ టెండర్స్ కోరబడుచున్నవి. ది.29-12-2025 మధ్యాహ్నము గం.2-00 లకు దేవస్థానం ప్రాంగణము నందు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో బహిరంగ వేలం నిర్వహించిన తదుపరి దాఖలు కాబడిన సీల్డ్ టెండర్స్ తెరువబడును.

షెడ్యూలు–1 :–

వ. సం.	ఐటము వివరములు	టెండర్ షెడ్యూల్ ధర	కాలపరిమితి	చెల్లించవలసిన ధరావతు
1	శ్రీ స్వామి వారి దేవస్థానమునకు చెందిన బలివే గ్రామములోని RS No 104/11 నందు గల య.03.03 సెంట్లు ఖాళీ భూమి అద్దె హక్కునకు	200/-	14-02-2026 నుండి 16-02-2026 వరకు (3 రోజులు మాత్రమే)	50,000/-
2	శ్రీ స్వామి వారికి, అమ్మవారికి భక్తులు సమర్పించిన కొబ్బరి చెక్కలు సొంత ఖర్చులతో సేకరించుకొను హక్కునకు	200/-	14-02-2026 నుండి 17-02-2026 (4 రోజులు మాత్రమే)	20,000/-

షెడ్యూలు–2 :–

వ. సం.	ఐటము వివరములు	టెండర్ షెడ్యూల్ ధర	కాలపరిమితి	చెల్లించవలసిన ధరావతు
1	విద్యుత్ దీపాలంకరణ మరియు మైక్ సెట్స్ సప్లయ్	200/-	13-02-2026 నుండి 17-02-2026 (5 రోజులు మాత్రమే)	10,000/-
2	షామియానా సామగ్రి సప్లయ్	200/-	do	10,000/-
3	భోజన ఫలహారములు ఒక్కింటికి సప్లయ్	200/-	do	10,000/-
4	క్యూలైను కొరకు సరుగు బాదులు సప్లయ్	200/-	do	10,000/-
5	బ్రాహ్మణ వంట వారిచే లడ్డు ప్రసాదం తయారు చేసి ఇచ్చే హక్కునకు. (కళాయి ఒక్కింటికి)	200/-		5,000/-
6	ప్రసాద పచారి సరుకుల సప్లయ్	200/-		10,000/-
7	మహా శివరాత్రి పర్వదినములలో వివిధ పనుల నిమిత్తము కూలీలను సప్లయి చేయుట కొరకు	200/-	01/02/2026 నుండి 20/02/2026 వరకు (20 రోజులు)	5,000/-

షరతులు: ● ఈ యొక్క టెండర్ కం బహిరంగ వేలము హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల ఆమోదపు ఉత్తర్వులకు లోబడి సంస్థ కార్యనిర్వహణాధికారి వారిచే జరుపబడుచున్నది. దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారుల ఆమోదమునకు లోబడి హెచ్చుపాటదారుని / టెండరుదారుని నిర్ణయం జరుగును, మరియు షెడ్యూలు-2 నందు గల ఐటములకు తక్కువ మొత్తము దాఖలు పరచిన వారి టెండర్లను ఆమోదపు ఉత్తర్వుల కొరకు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించబడును. ● దేవస్థానమునకు ఏ విధమైన బకాయిలు, కోర్టు లావాదేవీలు ఉన్నవారు టెండర్ కం బహిరంగ వేలము పాటలో పాల్గొనరాదు. ● షెడ్యూలు-1 నందలి హెచ్చుపాటదారులు పాట కొట్టివేసిన వెంటనే పాట మొత్తములో ½ వంతు సొమ్మును చెల్లించి తగు రశీదు పొందవలెను. మిగిలిన మొత్తమును మహాశివరాత్రికి ఏడు రోజుల ముందుగా చెల్లించు నిర్ణయము అట్లు చెల్లించని యెడల అతని పాటను రద్దు పరచి హెచ్చు పాటదారు చెల్లించిన మొత్తమును అపరాధ రుసుముగా దేవస్థానమునకు జమ చేయబడును ● షెడ్యూలు-2 నందలి పేర్కొన్న ఐటములకు దేవస్థానము వారిచే జారీ చేయబడిన టెండర్ ఫారములను దేవస్థానము కార్యాలయము నందు పని వేళలో ది 25-12-2025 తేది నుండి ది.29-12-2025 మధ్యాహ్నము గం 1-00లోపు రూ.200/-(ఐటము ఒక్కింటికి) చెల్లించి పొంది వివరములు తప్పులు లేకుండా నింపి సంబంధిత ఐటముల ధరవత్తుల డి.డి. లను కార్యనిర్వహణాధికారి శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము, బలివే వారి పేరున కెనరా బ్యాంక్, వేల్పుచెర్ల శాఖ నందు చెల్లబడు విధముగా టెండరు ఫారముతో జతపరచి విడి విడిగా ది.29-12-2025 తేది మధ్యాహ్నము గం 1-00 నుండి గం 2-00ల లోపు దేవదాయ శాఖ ఉన్నతాధికారుల సమక్షములో దేవస్థానము వద్ద ఏర్పాటు చేసిన టెండరు బాక్సు లో వేయవలెను. ● ముందుగా షెడ్యూలు-1 నందు గల ఐటములకు ది.29-01-2025 న మధ్యాహ్నము గం.2-00 లకు దేవదాయ శాఖ అధికారుల సమక్షములో బహిరంగ వేలము నిర్వహించిన తదుపరి మాత్రమే దాఖలు కాబడిన సీల్డ్ టెండర్స్ తెరవబడును. ఆ తదుపరి షెడ్యూలు-2 నందు దాఖలు కాబడిన సీల్డ్ టెండర్లును అప్పటి వరకు హాజరు కాబడిన టెండరు దారుల సమక్షములో పరోక్షములో దాఖలు కాబడిన సీల్డ్ టెండర్లు తెరువబడును. ● టెండరు దారు టెండరు ఫారము నందు ఎటువంటి కొట్టివేతలు గాని దిద్దుబాట్లు లేకుండా టెండరు ఫారమును నింపవలయును.. కొట్టి వేతలు గాని దిద్దుబాట్లు ఉన్న టెండర్లను తిరస్కరించ బడును. ● ప్రతి టెండర్ దారు దేవస్థానము వారు నిర్ణయించిన పాట షరతులు అన్నిటికి లోబడి పాటలో/ టెండరు లలో పాల్గొనవలనే కాని తదుపరి ఎట్టి సవరణలు పేచీలు అభ్యంతరములు చెప్పరాదు. ● ఈ టెండర్ కం బహిరంగ వేలం పాటను ఏ కారణము తెలుపకనే పాటను రద్దు చేయుటకు, నిలిపివేయుటకు లేక వాయిదా వేయుటకు గాని కార్యనిర్వహణాధికారి వారికి పూర్తి అధికారం కలదు. ● మిగిలిన పాట షరతులు పాట కాలమునందు తెలియజేయబడును.

బలివే గ్రామము.
తేదీ. 18-12-2025
బొమ్మకంటి శ్యామలరావు, ఛైర్మన్ మరియు **ధర్మకర్తల మండలి సభ్యులు**
సం/- **పామర్తి సీతారామయ్య** కార్యనిర్వహణాధికారి

ప్రేమతత్వమే క్రీస్తు మార్గం


ప్రార్థనలు నిర్వహిస్తున్న పాస్టర్లు, పక్కన తహసీల్దారు, ఎస్సై, ఎంఈవో

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రేమతత్వమే క్రీస్తు మార్గమని, ప్రతి ఒక్కరు తోటివారితో ప్రేమానురాగాలతో జీవనం సాగిస్తే సమాజానికి మేలు జరుగుతుందని సీఎస్సై అధ్యక్ష ఖండ విశ్రాంత సీనియర్ గురువు రెవ.పాకలపాటి ప్రభాకరరావు తెలిపారు. కనసానపల్లిలోని పరిశుద్ధ పౌలు సీఎస్సై చర్చి ప్రాంగణంలో గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ప్రత్యేక క్రిస్మస్ సందేశంలో.. మానవుల పాప పరిహారార్థం క్రీస్తు ఈ లోకంలో జన్మించారన్నారు. క్రిస్మస్ అంటేనే సంతోషం, సమాధానం అని చెప్పారు. తహసీల్దారు పీఎన్వీ ప్రసాద్, ఎస్సై కె.శుభశేఖర్, ఎంఈవో కె.ఆనంద్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. క్రిస్మస్ కేకు కోసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. క్రిస్మస్ కేక్, కొవ్వొత్తుల ప్రదర్శన, చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాస్టర్లు రెవ.జె.ఆనందరావు, బి.భగవాన్‌దాస్, ఆమోసు, విజయ్ డానియేల్, విశ్వాసులు, సంఘస్థులు పాల్గొన్నారు.

బాలిక చికిత్సకు ఎస్టీయూ వితరణ

నగదు అందజేస్తున్న తహసీల్దారు, ఎస్టీయూ నాయకులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆపదలోని బాలికకు చికిత్స నిమిత్తం ఎస్టీయూ సాయం అభినందనీయమని తహసీల్దారు పీఎన్వీ ప్రసాద్ తెలిపారు. ఆగిరిపల్లి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సీఆర్పీగా పనిచేస్తున్న షేక్ బాజీ కుమార్తె అరుదైన వ్యాధితో బాధపడుతూ గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎస్టీయూ నాయకులు రూ.1,09,901 సేకరించి తహసీల్దారు పీఎన్వీ ప్రసాద్ చేతుల మీదుగా బాలిక తండ్రి బాజీకి అందజేశారు. తహసీల్దారు తన వంతుగా మరో రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఉప తహసీల్దారు పవన్‌కుమార్, ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు తాడి నరసింహారావు, ఎ.వెంకటేశ్వరరావు, ఆర్.సాంబశివరావు, సీహెచ్ సురేశ్, అబ్దుల్ హక్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

టిడ్కో గూడు.. సంక్రాంతికి తోడు..

ఇళ్లకు టైల్స్ వేస్తున్న సిబ్బంది..

టిడ్కో గృహాల్లో 90 శాతం పనులు పూర్తయినా గత వైకాపా సర్కారు లబ్ధిదారులకు అందించకుండా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తయిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగిస్తోంది. మిగిలిన వాటిని పూర్తిచేసేందుకు చర్యలు చేపడుతోంది. కాకినాడ నగరంలోని పర్లోవపేటలో 28 బ్లాకుల్లో 904 ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఇంకా మిగిలిన పనులను వేగవంతం చేశారు. ఈ సంక్రాంతికి లబ్ధిదారులకు అందించే విధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని టిడ్కో ఏఈ మోహన్ తెలిపారు.
- ఈనాడు, కాకినాడ

జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన రేపు

కాకినాడ నగరం: పాఠశాల విద్యార్థులకు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన-2025 శనివారం కాకినాడలో జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ తెలిపారు. సాలిపేట మైదాన పర్రిరాజు నగరపాలక సంస్థ బాలికోన్నత పాఠశాలలో జరిగే కార్యక్రమానికి మండల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు తమ ప్రాజెక్టులతో హాజరుకావాలని సూచించారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారు ఈ నెల 23, 24 తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రదర్శన నిర్వహణ, ఏర్పాట్లను జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ వినీల్ పర్యవేక్షించారు.

అన్నవరంలో ఆన్‌లైన్ సేవలు

ఆధునిక సాంకేతికతతో భక్తులకు మేలు

అన్నవరం ఆలయం

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు సులభతర సేవలు అందించేందుకు ఆన్‌లైన్ సేవలను ప్రోత్సహిస్తున్నారు. ఆన్‌లైన్‌లో టికెట్లు బుకింగ్ చేసుకునే భక్తులు ఎక్కువ సమయం వేచి ఉండకుండా ప్రత్యేక క్యూలైన్ల ద్వారా దర్శనాలు కల్పించనున్నారు. వసతి గదులు, దర్శనాలు, వ్రతాలు, ఇతర సేవలు, ప్రసాదం టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారు. aptemples.org వెబ్‌సైట్, మనమిత్ర వాట్సాప్ నంబరు 95523 00009 ద్వారా భక్తులు టికెట్లు బుకింగ్ చేసుకోవచ్చునన్నారు. సేవల రుసుములు, నిత్యాన్నదానం, గో సంరక్షణ పథకాలకు విరాళాలను క్రెడిట్, డెబిట్ కార్డులు, గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం, యూపీఐ సేవల ద్వారా చెల్లించవచ్చు.

డిజిటల్ చెల్లింపులను పెంచేందుకు ఆలయాలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఇందులో భాగంగా ప్రధానాలయాల్లో ఒకటైన అన్నవరం ర్యాంకు ఎప్పటికప్పుడు ర్యాంకులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. అన్నవరం ఆలయంలో కూడా భక్తులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. పలు ప్రదేశాల్లో ఆన్‌లైన్ కౌంటర్లను కూడా ఏర్పాటు చేశారు. డిజిటల్ చెల్లింపులపై విస్తృత ప్రచారం చేస్తున్నారు.

అక్రమాలకు చెక్

వసతి గదులను దళారులు ముందుగానే పలు మార్గాల్లో దక్కించుకుని భక్తులకు అధిక సొమ్ముకు ఇచ్చిన ఘటనలు గతంలో జరిగాయి. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు గదులు దొరక్క ఇబ్బందులు పడేవారు. ఇకపై ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో గదులు రిజర్వ్ చేసుకోవచ్చు. దేవస్థానంలో 70 శాతం (సుమారు 336) గదులు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారు. ఒక ఆధార్, మొబైల్ నంబరుపై రెండు గదులు బుక్ చేసుకోవచ్చు. 12 గంటల ముందు కూడా బుకింగ్ చేసుకునే అవకాశం ఉంది.

ప్రాథమిక వైద్యం.. ప్చ్

సేవల్లో జిల్లాకు 21వ స్థానం

ఈనాడు, కాకినాడ: గ్రామీణ, పట్టణ వాసులకు సమీపంలో వైద్యసేవలు అందించే ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల పనితీరు అంతంతమాత్రంగానే ఉంది. వాటి నిర్వహణ నుంచి వైద్య సేవల వరకు వివిధ లోపాలు వెలుగు చూస్తున్నాయి. చికిత్సకు వెళ్లే రోగుల నుంచి ప్రభుత్వం సేకరించిన అభిప్రాయ సేకరణలో మిశ్రమ స్పందన వ్యక్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో 21వ స్థానంలో కాకినాడ జిల్లా నిలిచింది.

సకాలంలో రాకుండా..

కాకినాడ జిల్లాలో 37 పీహెచ్‌సీలు, నగరపాలిక, పురపాలిక, నగర పంచాయతీల్లో 27 పట్టణ ఆరోగ్య కేంద్రాలున్నాయి. ఒక్కోచోట నిత్యం 40 నుంచి 100కు పైగా ఓపీ (అవుట్ పేషెంట్) నమోదవుతుంది. కొన్ని ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది సకాలంలో రావడం లేదు. ముఖ హాజరు వేసుకుని సర్వేలు, క్షేత్ర తనిఖీల పేరుతో బయటకు వెళ్తున్నారు. వచ్చిన రోగులను స్టాఫ్‌నర్సు లేదా ఫార్మసిస్ట్ పరిశీలించి మందులిచ్చి పంపించిన దాఖలాలు ఉన్నాయి. ఇటీవల గొల్లప్రోలు మండలం చేబ్రోలు పీహెచ్‌సీలో రాత్రి విధుల్లో ఎవరూ లేకుండా ఆసుపత్రికి తాళం వేసి వెళ్లిపోవడంతో గుండెపోటుతో వచ్చిన వ్యక్తికి వైద్యం అందక చనిపోయాడు. తాజాగా సామర్లకోట మండలం వేట్లపాలెం పీహెచ్‌సీలో సేవలు సక్రమంగా అందక యువకుడు చనిపోయాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు.

చేబ్రోలు పీహెచ్‌సీ.. ఇటీవల వైద్యం అందక వ్యక్తి చనిపోయింది ఇక్కడే

స్పందన ఇలా (శాతాల్లో)

రోగులను అడిగిన ప్రశ్న	అవును	లేదు
వైద్యుడు అందుబాటులో ఉన్నారా..?	67.7	32.3
మందులు ఉచితంగా ఇచ్చారా	61.2	38.8
ఎవరైన డబ్బులు అడిగారా?	38.4	61.6
పీహెచ్‌సీలో పరిశుభ్రత బాగుందా	55.1	44.9

అర్బన్ పీహెచ్‌సీలో అధ్వానం..

కాకినాడ ఎన్టీఆర్‌నగర్ ఉత్తరం పట్టణ ఆరోగ్య కేంద్రంలో సేవలు పొందిన వారిలో 47 మంది అభిప్రాయాలు తీసుకున్నారు. వైద్యుడు అందుబాటులో లేరని 66 శాతం, వైద్య సేవలకు డబ్బులు వసూలుచేస్తున్నారని 70 శాతం, ఆసుపత్రి పనితీరు బాగోలేదని 55.60 శాతం మంది పెదవి విరిచారు.

పెద్దాడలో ఫర్వాలేదు

పెద్దాడ పీహెచ్‌సీలో సేవలు పొందిన వారిలో 58 మంది అభిప్రాయాలు తీసుకున్నారు. వైద్యుడు అందుబాటులో ఉన్నారని 85 శాతం, మందులు ఉచితంగానే ఇస్తున్నారని 90 శాతం.. డబ్బులేవీ తీసుకోవడంలేదని 75 శాతం మంది చెప్పారు. మొత్తంగా 82 శాతం మంది సేవలు బాగున్నాయన్నారు.

ఆరోగ్య కేంద్రాల సేవల్లో ఇలా..
సంతృప్తి : 62 శాతం
అసంతృప్తి : 38 శాతం

చీలిక పెదవి, అంగిలి లోపాలకు ఉచిత శస్త్రచికిత్సలు

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ జీజీహెచ్‌లో ఈనెల 20 నుంచి 23వ తేదీ వరకు చీలిక పెదవి, చీలిక అంగిలి లోపాలు సవరణకు శస్త్రచికిత్సలు శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారి గురువారం తెలిపారు. జీజీహెచ్ ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డా.రత్నభూషణ్ ఆధ్వర్యంలో మిషన్ స్మైల్ సంస్థ సహకారంతో దీనిని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అవసరమైన పిల్లలు, బాధితులకు ఉచితంగా నిపుణులైన వైద్యులు చికిత్స అందిస్తారన్నారు. ఈ శిబిరానికి హాజరయ్యే వారు 99541 54017 నంబరుకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర 20న

సాంబమూర్తినగర్(కాకినాడ): ఈ నెల 20వ తేదీన జిల్లాలో ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ షాన్ మోహన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపై ప్రజలందరికీ తెలిసేలా టాంటాం, మైక్ ద్వారా ప్రచారం చేయించాలని అధికారులను ఆదేశించారు. ఆ గాలన ర్యాలీలతోపాటు మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

మహత్తర ధ్యాన కార్యక్రమం 21న

గాంధీనగర్: ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ ఆదివారం సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 8గంటల వరకు 5వేల మందితో మహత్తర ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి రజని దీదీ తెలిపారు. గురువారం రాజాజీ వీధిలోని బ్రహ్మకుమారీ శాంతి ఆశ్రమంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వివేకానంద పార్కు, ఆవరణలోని ఇండోర్ స్కేటింగ్ స్టేడియంలో జరిగే కార్యక్రమానికి హైదరాబాద్ నుంచి రాజయోగ శిక్షకులు వస్తారని చెప్పారు. ప్రతిఒక్కరూ పాల్గొని రాజయోగ, ధ్యాన ప్రక్రియలను తెలుసుకోవాలన్నారు. బ్రహ్మకుమారీలు లక్ష్మీ దీదీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నృత్యం.. అభినయం..

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో గురువారం థండర్ థర్స్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల పాటలు, నృత్యాలు, కామెడీ, యాంకరింగ్, మిమిక్రీతో అలరించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను పెంపొందించేందుకు ప్రతి వారం అభినయ క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డిప్యూటీ ప్రో ఛాన్సలర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. విభాగాధిపతి (డీన్) కిషోర్, డైరెక్టర్ పరంజిత్ సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, గండేపల్లి

నీలకంఠం.. అలంకారప్రియం

గొల్లప్రోలు మండలంలోని దుర్గాడ శివాలయంలో ఉమారామలింగేశ్వరస్వామికి ఏకాదశ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. మాస శివరాత్రి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వీరబాబు, దత్తు ఆలయంలోని స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

మొక్కలకు వెదురు కవచం

సుందరీకరణలో భాగంగా గతంలో కాకినాడ నగరంలో పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. వాటి సంరక్షణకు చర్యలు తీసుకోకపోవడం, ట్రీ గార్డులు లేకపోవడంతో కొన్నాళ్లకే అవి ఎండిపోయి కళావిహీనంగా మారాయి. ప్రస్తుతం నగరపాలక అధికారులు 'హరిత ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా మొక్కల పెంపకానికి చర్యలు చేపట్టారు. వాటి సంరక్షణకు స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు ప్రత్యేక దృష్టిపెట్టారు. డీఈ ప్రవీణ్‌చంద్ర సహకారంతో వెదురు కర్రలతో పొడవుగా ట్రీ గార్డులు తయారుచేయించారు. నగరంలో వివిధ ప్రాంతాల్లో ఇప్పటివరకు 150కు పైగా ఏర్పాటు చేశారు. ఇవి ఆకర్షణీయంగా ఉన్నాయి. అన్ని ప్రాంతాల్లో మొక్కల పెంపకంతోపాటు ట్రీ గార్డులు ఏర్పాటు చేస్తామని ఎస్ఈ తెలిపారు.
- న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

ముఖ్యమంత్రి దృష్టికి జిల్లా ప్రగతి

కలెక్టర్ల సదస్సులో ఎస్పీ బిందుమాధవ్, కలెక్టర్ షాన్‌మోహన్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అమరావతిలో నిర్వహించిన సదస్సులో గురువారం కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్ పాల్గొని జిల్లా ప్రగతిని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర ప్రాజెక్టులను వివరించినట్లు కలెక్టరేట్ అధికారులు తెలిపారు. నిర్మాణంలో ఉన్న పలు వంతెనలు, రహదారుల పురోగతిని సీఎం దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు.

పెద్ద పండగ.. రైళ్లు నిండుగా

16 ప్రత్యేక సర్వీసుల్లోనూ నిరీక్షణ జాబితా

న్యూస్‌టుడే, తుని

సంక్రాంతి పండగ నేపథ్యంలో తెలుగు వారు వివిధ ప్రాంతాల నుంచి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. విశాఖ, కాచిగూడ, హైదరాబాద్, సికింద్రాబాద్ పరిసరాల నుంచి రాజమహేంద్రవరం, సామర్లకోట, కాకినాడ, అన్నవరం, తుని మధ్య నడిచే రోజువారీ రైళ్లలో రిజర్వేషన్లు ఇప్పటికే పూర్తయ్యాయి. రోజూ సాధారణ, ప్రత్యేక, వారపు రైళ్లు 120కి పైగా నడుస్తున్నాయి. ఉమ్మడి జిల్లా స్టేషన్ల నుంచి లక్ష మందికి పైగా రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రద్దీ సంక్రాంతికి పెరగనుండడంతో ఇప్పటికే 8 ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టగా వీటిలోనూ ముందస్తు రిజర్వేషన్లు పూర్తయ్యాయి.

తాజాగా సికింద్రాబాద్ నుంచి శ్రీకాకుళం వరకు 16 ప్రత్యేక రైళ్లు వేయగా వీటిలో కొన్నింటి రిజర్వేషన్లు (ఏసీ మినహా) నిరీక్షణ జాబితా 150-200కు చేరింది. వాటిలో ప్రయాణానికి కొందరు తత్కాల్ టికెట్ల కోసం వేచి చూస్తుండగా మరికొందరు బస్సులు, కార్లలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పాఠశాలలకు పండగ సెలవులు ప్రకటించాక జనవరి 9-15 వరకు హైదరాబాద్ నుంచి వచ్చే రైళ్లు, మళ్లీ జనవరి 15-19 వరకు ఇటు నుంచి తిరిగి వెళ్లేవి దాదాపుగా రిజర్వేషన్లు పూర్తయినట్లు తుని కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్ తెలిపారు.

ప్రయాణంలో వీటిపై దృష్టిపెడదాం...

- రైల్ వన్‌యాప్ ద్వారా టికెట్లు, రైళ్ల సమాచారం, ఆహారం ఆర్డర్ వంటి సేవలు పొందొచ్చు.
- సేవలు, ఫిర్యాదులకు 139 టోల్‌ఫ్రీ నంబరు ఉంది. రైల్ మదద్ యాప్, వాట్సాప్ ద్వారానూ తెలియజేయొచ్చు.
- చిన్న పిల్లల అక్రమ రవాణా, అఘాయిత్యాలు వంటి వాటిపై 1098కు ఫోన్ చేయాలి.
- ఐఆర్‌సీటీసీ ద్వారా టికెట్లు తీసుకునే సమయంలో ప్రయాణ బీమాకు రూ.0.45 పైసలు చెల్లిస్తే చాలు.
- ఏసీ బోగీల్లో ఒక్కొక్కరు 70 కిలోలు, ఏసీ టూటైర్‌లో 50, త్రిటైర్‌లో 40, జనరల్ బోగీల్లో 30 కిలోల లగేజీ తీసుకెళ్లొచ్చు. ఎక్కువ బరువు ఉంటే అదనపు ఛార్జీలు చెల్లించాలి.
- బండి బయలుదేరే వేళకు 10గంటల ముందే కోచ్‌ల ప్రకారం రిజర్వేషన్ చార్టు ప్రకటిస్తారు.
- ప్రయాణంలో ఏ ఇబ్బందులు ఎదురైనా, చోరీ జరిగినా టీటీఈ, ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులకు తెలపవచ్చు.

నారసింహుని కల్యాణోత్సవానికి ఏర్పాట్లు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ ఉత్సవాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని కోనసీమ జిల్లా జేసీ నిశాంతి అధికారులను ఆదేశించారు. గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. కల్యాణం, రథోత్సవం, ఇతర కార్యక్రమాల నిర్వహణకు కచ్చితమైన ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. సముద్రం వద్ద భక్తులు స్నానాలు చేసేందుకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our *SAMALKOT* BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT P	50	4,000	2,00,000
FT V	40	1,00,000	40,00,000
TT C	30	30,000	9,00,000

Please Contact Branch Manager **Mr. L.BHASKARA RAO,** for further details. **Mobile No. 8008001668, Landline: 0884-2329558.**

జేఎన్‌టీయూకేకు 5స్టార్ క్వాలిటీ రేటింగ్ ధ్రువపత్రం

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాకినాడ జేఎన్‌టీయూకే 5స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫికేషన్ పొందిన తొలి విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందింది. ఐఎస్ఓ, హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ సంస్థ ప్రతినిధి ఆలపాటి శివయ్య గురువారం జేఎన్‌టీయూకే వీసీ సీఎస్ఆర్‌కే ప్రసాద్‌కు ధ్రువపత్రం అందజేశారు. వీసీ మాట్లాడుతూ ఈ సర్టిఫికేషన్ పొందడం తమ విశ్వవిద్యాలయానికి గర్వకారణమన్నారు. ఐఎస్ఓ 9001, ఐఎస్ఓ 14001, ఐఎస్ఓ 50001, ఏఏఏ రేటింగ్, జెండర్ సెన్సిటైజేషన్ సర్టిఫికేషన్లు విద్యా ప్రమాణాలను నిరంతరం మెరుగుపరచడంలో, పారదర్శకమైన పరిపాలనను అమలు చేయడం, పర్యావరణ పరిరక్షణ, విద్యుత్తు శక్తి సంరక్షణ చర్యలను బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని చెప్పారు. ఈ గుర్తింపు ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య, పరిశోధనలో మెరుగైన అవకాశాలు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ పెరుగుతుందన్నారు. ఇందుకు సహకరించిన సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. జేఎన్‌టీయూకే రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు, యూసీఈకే ప్రిన్సిపల్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూకే వీసీ ప్రసాద్‌కు ధ్రువపత్రం అందజేస్తున్న ప్రతినిధి ఆలపాటి శివయ్య

నన్నయకు నూతన శోభ

ప్రారంభానికి సిద్ధంగా కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ భవనం

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలో కొన్నేళ్లుగా విద్యార్థులు ఎదుర్కొంటున్న తరగతి గదుల సమస్యకు పరిష్కారం లభించనుంది. ఏళ్ల తరబడి అవసరమైన భవనాలు లేక కొన్ని తరగతులు సరిగ్గా జరగలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీసీ ఎస్.ప్రసన్నశ్రీ ఆధ్వర్యంలో భవన నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. నేడు మంత్రి లోకేశ్ ప్రారంభించనున్నారు. హైవే నుంచి సుమారు రెండు కిలోమీటర్ల పొడవునా ఉండే ప్రధాన రహదారి మధ్యలో డివైడర్, లైటింగ్ ఏర్పాటు చేశారు. దాదాపు రూ.కోటితో సౌరశక్తితో పనిచేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

భవనాలకు నదుల పేర్లు

విభాగం	పేరు
పరీక్షల విభాగం	మంజీర
ఇంజినీరింగ్	గౌతమి
కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్	ఇంద్రావతి

అందుబాటులోకి వచ్చేవి..

- రూ.20.05 కోట్లతో ఇంజినీరింగ్ కళాశాల భవనం నిర్మించారు. ● రూ.8.25 కోట్లతో పరీక్షల విభాగం, రూ.5.50 కోట్లతో కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ కళాశాల భవనాలు పూర్తి చేశారు.

'పలు భవనాలను రూ.34 కోట్లతో పూర్తి చేశాం. ఆ భవనాలకు తెలుగుదనం ఉట్టిపడేలా పేర్లు పెట్టాం.' వీసీ ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు.

కారుణ్య నియామకానికి లంచం

అనిశాకు చిక్కిన బీసీసంక్షేమశాఖ డీడీ, సీనియర్ అసిస్టెంట్

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వడానికి లంచం డిమాండ్ చేసిన బీసీ సంక్షేమ శాఖ డీడీ, సీనియర్ అసిస్టెంట్, విశ్రాంత వార్డెన్ కాకినాడలో ఏసీబీ అధికారులకు చిక్కారు. వివరాలను అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ ఎం.కిషోర్ కుమార్ గురువారం వెల్లడించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం అడవిపేటకు చెందిన గెద్దాడ అంబేడ్కర్ ఐ.పోలవరంలోని బీసీ సంక్షేమ వసతిగృహంలో కమాటీగా పనిచేసేవారు. ఈ ఏడాది జులైలో కామెర్ల వ్యాధితో మృతిచెందారు. ఈ నేపథ్యంలో ఆయన పెద్ద కుమారుడు చక్రవర్తి.. తన తమ్ముడికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం, తన తల్లికి పింఛను మంజూరుకు బీసీ సంక్షేమశాఖ ఉపసంచాలకురాలు ఎం.లల్లీని కలిశారు. ఆమె ఈ బాధ్యతను కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్‌కు అప్పగించారు. అతను ఫ్యామిలీ పెన్షను కోసం రూ.25 వేలు, కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వడానికి రూ.లక్ష లంచం డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేమని చెప్పగా రూ.60 వేలు కచ్చితంగా ఇవ్వాలని ఖరారు చేశారు. ఈ నెల 15న బాధితులు ప్రసాద్‌ని కలవగా, డబ్బులు ఇస్తేనే ఫైల్ కదులుతుందని చెప్పారు. సొమ్మును విశ్రాంత వార్డెన్, మధ్యవర్తిగా ఉన్న సత్యనారాయణను కలిసి ఇవ్వాలని సూచించారు. దీంతో చక్రవర్తి.. అనిశా అధికారులకు ఫిర్యాదు చేశారు. కాకినాడలోని కార్యాలయంలో గురువారం సత్యనారాయణ.. బాధితుల వద్ద రూ.40వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. ఆయనతో పాటు డిప్యూటీ డైరెక్టర్ ఎం.లల్లీ, సీనియర్ అసిస్టెంట్ కారపు ప్రసాద్‌లను అదుపులోకి తీసుకున్నారు. అనిశాల డీఎస్పీ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ఏదైనా పనినిమిత్తం ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే తమకు సమాచారం అందించాలని, 1064 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

నిందితులు డీడీ లల్లీ, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, సత్యనారాయణ

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

STATE BANK OF INDIA
Centralised Retail Asset Management Cell (CRAMC)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.
నెం. 157, 3వ అంతస్తు, SB అనెక్స్ బిల్డింగ్, అణ్ణా సాలై, చెన్నై - 600 002.
ఫోన్: 044-2854 0016, 044-2854 0017.
ఇ-మెయిల్: rwcramc.lhoche@sbi.co.in

స్వాధీన ప్రకటన నిబంధన - 8(1) కింద (చరాస్తుల కోసం)

ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 (2002లో 54) కింద, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (అమలు) నిబంధనలు, 2002లోని నిబంధన 9తో సెక్షన్ 13 (12) కింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ప్రతి ఖాతాకు ఎదురుగా పేర్కొన్న తేదీలలో ఒక డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా తద్వారా కోరడం జరిగింది.

రుణగ్రహీత తాను చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, ఇందుమూలంగా రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేస్తున్నది ఏమనగా, పైన పేర్కొన్న ఆ చట్టంలోని నిబంధన 9తో కలిపి చదవబడే చట్టంలోని సెక్షన్ 13 (4) ప్రకారం తనకు సంక్రమించిన అధికారాన్ని ఉపయోగించి, ఈ దిగువన వివరించిన ఆస్తిని ప్రతి ఖాతాకు ఎదురుగా పేర్కొన్న తేదీలలో ఈ దిగువ సంతకం చేసినవారు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ప్రత్యేకించి రుణగ్రహీతనూ, సాధారణంగా ప్రజానీకాన్నీ హెచ్చరించేది సదరు ఆస్తులతో ఎలాంటి లావాదేవీలూ జరపకూడదు, ఆ ఆస్తులతో జరిపే ఎలాంటి లావాదేవీలు అయినా సంబంధిత మొత్తం మరియు దానిపై వడ్డీల వసూలు నిమిత్తం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధీనానికి లోబడి ఉంటాయి.

చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) పరిధిలోని నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న సమయానికి లోబడి, పూచీకత్తుగా ఉంచిన ఆస్తులను విడిపించుకోవాలని రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

క్ర.సం.1: నివాస చిరునామా (రుణగ్రహీత): శ్రీమతి దీప్తి శ్రీవాత్సవ, శ్రీ హరి హర్ లాల్ శ్రీవాత్సవ కుమార్తె, నెం.3బి6, భాష్యం పినాకిల్, క్రెస్ట్ అపార్ట్‌మెంట్, షోలింగనల్లూర్, చెన్నై- 600097. సిబిఎస్/కెవైసి చిరునామా (రుణగ్రహీత): కె56/31, ఔసన్‌గంజ్, వారణాసి, ఉత్తరప్రదేశ్- 221 001. కార్యాలయ చిరునామా (రుణగ్రహీత): ఉద్యోగి ఐడి: 367, మార్కెట్ సింప్లిఫైడ్ ఇండియా లిమిటెడ్, 13వ అంతస్తు, జెనిత్ బిల్డింగ్, అస్కెండాస్ ఇంటర్నేషనల్ టెక్ పార్క్, సిపిఐఆర్ రోడ్డు, తరమణి, చెన్నై 600113. **ఆస్తి చిరునామా (రుణగ్రహీత):** ఫ్లాట్ నెం. ఎఫ్105, కాసా గ్రాండ్ సెరెనో, ఒట్టియంబాక్కమ్ గ్రామం, షోలింగనల్లూర్ తాలూకా, కాంచీపురం 600 125.

మా సెయింట్ థామస్ మౌంట్ శాఖ (40250)లో హెచ్‌ఎల్‌సి ఓఎంఆర్ (15441)తో అనుబంధమై ఉన్న ఎస్‌బిఐ గృహ రుణం ఖాతా సంఖ్య 39668292723 శ్రీమతి దీప్తి శ్రీవాత్సవ పేరిట ఉంది. డిమాండ్ నోటీసు తేదీ: 18.09.2025 ప్రకారం డిమాండ్ నోటీసు మొత్తం 18.09.2025 నాటికి డిమాండ్ నోటీసు మొత్తం రూ.28,14,837/-, స్వాధీనపు తేదీ: 16.12.2025. పూర్తి బకాయి మొత్తం: 16.12.2025 తేదీ నాటికి రూ.29,44,568/- (ఇరవై తొమ్మిది లక్షల నలభై నాలుగు వేల అయిదువందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే). 17.12.2025 నాటి నుంచి తదుపరి వడ్డీ మరియు ఖర్చులు చెల్లించాల్సి ఉంటుంది.

చరాస్తి వివరాలు: శ్రీమతి దీప్తి శ్రీవాత్సవ యాజమాన్యంలో ఉన్న ఆస్తి
ఆస్తి షెడ్యూలు: షెడ్యూలు- ఎ: కాంచీపురం జిల్లా షోలింగనల్లూర్ తాలూకా ఒట్టియంబాక్కమ్ గ్రామంలో ఈ క్రింది సర్వే నెంబర్లలో ఉన్న మొత్తం కొలత దాదాపు 4 ఎకరాల 56 సెంట్ల (అనగా 1,98,634 చదరపు అడుగులు లేదా దాదాపు సమానంగా) భూమి ఆవశ్యకంగా విడిగాను మరియు సమగ్రంగాను/విడిగా లేదా మొత్తంగా కలిపి.

క్ర.సం.	సర్వే నెం.	సెంట్లలో విస్తీర్ణం:	క్ర.సం.	సర్వే నెం.	సెంట్లలో విస్తీర్ణం:	క్ర.సం.	సర్వే నెం.	సెంట్లలో విస్తీర్ణం:
1.	153/1	55	6.	172/1B2	30	10.	172/2B	50
2.	153/2	30	7.	172/1C1	35	11.	172/2C	27
3.	171/1	32	8.	172/1C2	35	12.	180/1	25
4.	171/2A	67	9.	172/2A	40		మొత్తం	456 సెంట్లు
5.	172/1B1	30						

అది సెల్లైయూర్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సౌత్ చెన్నై రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉంది.
షెడ్యూల్ - బి: షెడ్యూల్ 'ఎ' ఆస్తి తాలూకు మొత్తం విస్తీర్ణంలో, ఓపెన్ స్పేస్ రిజర్వేషన్ ఏరియా వైపు 1650.78 చదరపు మీటర్లు మరియు లింక్ రోడ్ ఏరియా వైపు 2015.60 చదరపు మీటర్లు, మొత్తం సుమారుగా 3666.38 చదరపు మీటర్ల (అనగా 39,465 చదరపు అడుగులు లేదా దాదాపుగా సమానంగా) విస్తీర్ణంలో ఉన్న భూమి మొత్తం భాగం విడివిడిగాను మరియు మొత్తంగా కలిపి.
షెడ్యూల్-సి: (అపార్ట్‌మెంట్ వివరాలు): "కాసా గ్రాండ్ సెరెనో" అనే నివాస ప్రాజెక్టులో ఉన్న అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ మొదటి అంతస్తులో సుమారు 637 చదరపు అడుగుల కార్పెట్ ఏరియా (965 చదరపు అడుగుల సూపర్ బిల్ట్-అప్ ఏరియాతో కూడినది)తో, కారు పార్కింగ్ సౌకర్యం కలిగి ఉన్న ఎఫ్105 నెంబర్ అపార్ట్‌మెంట్ యూనిట్.

తేదీ : 16.12.2025
స్థలం: చెన్నై
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, CRAMC, చెన్నై

(c) eenadu

అలివి వల.. టేకు చిక్కెనిలా..!

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండల పరిధిలోని ఉప్పాడ తీరంలో మత్స్యకారులు సముద్రంలో వేసిన అలివి వలకు గురువారం భారీ టేకు చేపలు చిక్కాయి. సుమారు వంద కిలోలపైనే బరువున్న నాలుగు చేపలు లభ్యమయ్యాయి. వీటిని చేపలరేవుకు తీసుకొచ్చి విక్రయించగా కిలో రూ.200 చొప్పున ధర పలికాయి. ఈ జాతికి చెందిన చేపలు అరుదుగా లభిస్తాయని మత్స్యకారులు చెబుతున్నారు. వీటిని కోల్‌కతాకు పంపుతున్నామని కొనుగోలు చేసిన వ్యాపారి తెలిపారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

ధర్నాలో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలి

సాంబమూర్తినగర్(కాకినాడ): ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.సూరిబాబు అధ్యక్షతన ఏర్పాటుచేసి శిబిరాన్ని పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర్‌వర్మ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులు అందరూ టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలనడం ఆందోళన కలిగిస్తుందన్నారు. విద్యాశాఖ మంత్రి.. సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేస్తామని చెప్పినా ఆచరణలో అమలు కాలేదన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.రవిచక్రవర్తి మాట్లాడుతూ పదోతరగతి 100 రోజుల ప్రణాళికలో రెండో శనివారం, ఆదివారం, పండగ సెలవులు మినహాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం జేసీ అపూర్వ భరత్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీవీ నగేష్, గౌరవాధ్యక్షులు ఎంవీ సాయిరాం, ఎన్.గోవిందరాజులు, పి.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

కరప: రబీ సీజన్‌లో రైతులకు సాగునీరందించేందుకు చర్యలు తీసుకుంటామని జేడీఏ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. అరట్లకట్ట, గొడ్డటిపాలెం, జడ్.భావారం గ్రామాల్లో సాగునీరందక ఇబ్బందిపడుతున్న రైతులు, కరప డీసీ ఛైర్మన్ గంగసత్యనారాయణతో కలిసి గురువారం శహపురం అక్కిరేవు పంట కాలువను పరిశీలించారు. నేటికీ నారుమళ్లు వేసుకోలేదని రైతులు వాపోయారు. జేడీఏ మాట్లాడుతూ అధికారులు, నీటి సంఘాల నాయకులు సమష్టిగా సాగునీటి ఎద్దడి రాకుండా చేద్దామన్నారు.

రైతులతో మాట్లాడుతున్న జేడీఏ విజయ్‌కుమార్

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లొకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్క్‌లో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ అన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

క్యాన్సర్ ఆసుపత్రుల విస్తరణకు కేంద్రం చర్యలు

సర్పవరం: దేశంలో రోజురోజుకూ పెరిగిపోతున్న క్యాన్సర్ మహమ్మారిని అరికట్టడానికి, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యంతో దశల వారీగా క్యాన్సర్ ఆసుపత్రుల విస్తరణ చర్యలు తీసుకుంటోందని కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. గురువారం పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఉదయ్‌శ్రీనివాస్ రాష్ట్రంలో క్యాన్సర్ ఆసుపత్రుల నిర్వహణ, రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై అడిగిన ప్రశ్నకు కేంద్ర పబ్లిక్ గ్రీవెన్స్, ప్రధాని కార్యాలయశాఖ మంత్రి డా.జితేంద్రసింగ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. టాటా మెమోరియల్ సెంటర్ భాగస్వామ్యంతో దేశంలోని పలు ప్రాంతాల్లో ఆసుపత్రుల నిర్మాణానికి ప్రతిపాదనలున్నాయని పేర్కొన్నారు. విశాఖలో హోమీబాబా క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ ఇప్పటికే సమగ్ర సేవలు అందిస్తోందని, రాష్ట్రంలో కాకినాడ రంగరాయ వైద్యకళాశాలతో పాటు మరో 18 ప్రభుత్వ, ప్రైవేటు క్యాన్సర్ ఆసుపత్రులు నేషనల్ క్యాన్సర్ గ్రిడ్ కింద సమన్వయంగా పనిచేస్తున్నాయని మంత్రి వివరించారని ఎంపీ తెలిపారు.

మాట్లాడుతున్న ఎంపీ ఉదయశ్రీనివాస్

మిషన్ మౌసమ్ అమల్లో ఏపీకి ప్రాధాన్యం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: తుపానులపై అప్రమత్తంగా వ్యవహరించడానికి అమలు చేస్తోన్న మిషన్ మౌసమ్ కార్యకలాపాల్లో ఏపీకి తగిన ప్రాధాన్యం ఇచ్చినట్లు కేంద్ర భూవిజ్ఞాన శాస్త్రాల సహాయ మంత్రి డా.జితేంద్ర సింగ్ తెలిపారు. రాజ్యసభలో గురువారం ఎంపీ సానా సతీష్‌బాబు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానమిచ్చారు. తుపానులు, భారీ వర్షాలకు సంబంధించి వాతావరణ పరిస్థితులను ముందుగా గుర్తించి ప్రజలను అప్రమత్తం చేసేందుకు దేశంలో గల తీర ప్రాంత రాష్ట్రాల్లో 47 డాప్లర్ వాతావరణ రాడార్లు పనిచేస్తున్నాయన్నారు. వీటిలో మూడు ఏపీలోనే ఉన్నాయని కేంద్ర మంత్రి వివరించారు. తీర ప్రాంతం ఎక్కువగా ఉన్న ఏపీలో రానున్న రోజుల్లో మరి కొన్ని రాడార్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముందస్తు చర్యలతో సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులను అప్రమత్తం చేసి, ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ సమాధానమిచ్చారు.

రాజ్యసభలో మాట్లాడుతున్న ఎంపీ సతీష్‌బాబు

జైలుకు జీవిత ఖైదీ తరలింపు

తాళ్లరేవు: హత్యకేసులో జీవితఖైదు పడిన జార్జిపేటకు చెందిన కలికి హనుమంతరావును గురువారం రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి తరలించారు. కోరంగి ఎస్సై పి.సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. జార్జిపేటకు చెందిన మెట్లపాటి వీర వెంకట సత్యనారాయణ, కలికి హనుమంతరావు మధ్య గతంలో గొడవలు జరిగాయి. 2010లో వీర వెంకట సత్యనారాయణను హనుమంతరావు హత్య చేశారు. 2018లో కాకినాడ అదనపు సెషన్ కోర్టు హనుమంతరావుకు జీవిత ఖైదు విధించింది. హనుమంతరావు హైకోర్టులో అప్పీల్ చేసుకుని బెయిల్‌పై బయటకు వచ్చారు. ఫిబ్రవరి 2025లో హైకోర్టు జీవిత ఖైదును ధ్రువీకరించింది. అప్పటి నుంచి హనుమంతరావు పరారీలో ఉన్నారు. గురువారం జార్జిపేటలో అతడిని కోరంగి పోలీసులు అరెస్టు చేసి కోర్టు ఆదేశాల ప్రకారం.. జైలుకు తరలించారు.

బీసీకి ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి

✦ కాకినాడ 'సంకల్ప సభ'లో సినీ నటుడు సుమన్

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: బీసీలకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని ప్రముఖ సినీ నటుడు సుమన్ అన్నారు. కాకినాడ కరణంగారి జంక్షన్‌లోని వీకే కళ్యాణ మండపంలో గురువారం రాష్ట్ర బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంకల్ప సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సుమన్ మాట్లాడుతూ బీసీల తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు, వారి సమస్యలు పరిష్కరించేందుకు డిప్యూటీ సీఎం పదవి అవసరమన్నారు. తెలంగాణలో మాదిరిగా ఏపీలోనూ బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని సూచించారు. రానున్న అన్ని ఎన్నికల్లోనూ ప్రతిపక్షం, పాలక పక్షం తేడాలేకుండా బీసీలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సంఘం జాతీయ అధ్యక్షుడు శంకర్ నాగరాజు మాట్లాడుతూ రక్షణ చట్టాన్ని త్వరగా తేవాలన్నారు. ఈ సందర్భంగా సుమన్‌కు బీసీ రత్న అవార్డు అందజేశారు. సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు యనమదల రవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 93 బీసీ కులాల సంఘ రాష్ట్ర అధ్యక్షులు మారిశెట్టి భాస్కర గణేశ్వరావు, రాష్ట్ర కార్యదర్శి బంగారు నాగేశ్వరరావు, బీసీ సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షుడు కొప్పిశెట్టి చంద్రమౌళి, బీసీ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు శ్రీ శ్రీను, పెంకే రాజా, శ్రీ గోపాలకృష్ణ, దంగేటి సత్తిబాబు, అసపాని సతీష్, వాసంశెట్టి త్రిమూర్తులు, మేడిశెట్టి చిన్న, కడియాల మూర్తి, పెంకే వెంకటలక్ష్మి, రాయుడు దుర్గ తదితరులు పాల్గొన్నారు.

సుమన్‌కు బీసీ రత్న అవార్డు అందజేస్తున్న నేతలు నాగరాజు, రవి

రెడ్‌క్రాస్ క్యాన్సర్ బ్లాక్ నిర్మాణానికి రూ.కోటి విరాళాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ద్వారా క్యాన్సర్ వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వ ఐటీఐ వెనక రూ.7.08 కోట్లతో నిర్మాణం చేపడుతున్న రెడ్‌క్రాస్ క్యాన్సర్ బ్లాక్‌కు ఇప్పటి వరకూ కోటి రూపాయలు విరాళాలు లభించినట్లు రెడ్‌క్రాస్ జిల్లా, రాష్ట్ర చైర్మన్ వై.డి.రామారావు తెలిపారు. కాకినాడలో గురువారం జరిగిన కార్యక్రమంలో నగరానికి చెందిన ముప్పన పురుషోత్తం రూ.10 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇప్పటివరకు అమెరికాలో స్థిర పడిన జిల్లాకు చెందిన ముత్యాల భాస్కరరావు సతీమణి సీత రూ.50 లక్షలు, పాలడుగు సుబ్రహ్మణ్యం రూ.10 లక్షలు, కాశిన వెంకటేశ్వరరావు రూ.10 లక్షలు, చలసాని నరసింహారావు రూ.10 లక్షలు, ఇన కుటుంబ సభ్యులు రూ.10 లక్షలు అందించారని చెప్పారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ నల్లమిల్లి సుగుణ తదితరులు పాల్గొన్నారు.

రామారావుకు రూ.10లక్షల విరాళం అందజేస్తున్న పురుషోత్తం

పోలవరం.. రాష్ట్ర జీవనాడి

రూ.14 కోట్లతో నూతన కాలనీలో వసతులు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర జీవనాడిగా పేరుగాంచిన పోలవరం కాలువ నిర్మాణం కోసం భూములు, ఇళ్లు త్యాగం చేసిన నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. మండలంలోని కుమ్మరిలోవ సమీపంలోని దుద్దుగ లోవ వద్ద నిర్వాసితులకు కేటాయించిన లేఅవుట్‌లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.14 కోట్ల అభివృద్ధి పనులకు ఆమె గురువారం శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఇప్పటివరకు లబ్ధి అందని నిర్వాసితులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. నాయకులు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, జక్కాన రామునాయుడు, పోతల రాంబాబు, పరవాడ తాతబాబు, ర.భ. శాఖ అధికారులు పాల్గొన్నారు.

కుమ్మరిలోవ కాలనీ పనుల శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దివ్య

అంతరించిపోతున్న సముద్ర జీవుల రక్షణపై కార్యశాల

రాజానగరం: అంతరించిపోతున్న సముద్ర జంతుజాలాల మరణాల తగ్గింపు, వాటి సంరక్షణపై ఏపీ ఫారెస్ట్ అకాడమీ కార్యాలయంలో గురువారం కార్యశాల నిర్వహించారు. రాజమహేంద్రవరం సర్కిల్ సీసీఎఫ్ బీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ఆలివ్ రిడ్లే తాబేళ్ల సంరక్షణ ప్రాముఖ్యం, సముద్ర జీవ వైవిధ్యం, పర్యావరణ ప్రాధాన్యం, రక్షిత సముద్ర జాతుల మరణాలను తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. రాష్ట్ర అదనపు ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారిణి శాంతిప్రియ పాండే ఆన్‌లైన్ ద్వారా పాల్గొని మాట్లాడారు. ఆలివ్ రిడ్లే సంతానోత్పత్తి, గూడు కట్టుకోవడం, వలసల కాలంలో రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. విశాఖపట్నం డీఐజీ గోపీనాథ్ జెట్టి ఆన్‌లైన్‌లో మాట్లాడుతూ వాటి రక్షణలో మెరైన్ పోలీసుల పాత్రను వివరించారు. కాకినాడలోని ఇండియన్ కోస్ట్ గార్డ్స్ అసిస్టెంట్ కమాండెంట్ సూర్యతేజ మాట్లాడుతూ తమ సిబ్బంది విధుల్లో భాగంగా వన్యప్రాణులను సంరక్షించడంలో అనుభవాలు వివరించారు. కాకినాడ జిల్లా మత్స్య శాఖ అధికారి జి.గోపి మాట్లాడుతూ ఫిషింగ్ నెట్‌లకు టెడ్-టర్టల్ ఎక్స్‌క్లూడర్ పరికరాన్ని ఉపయోగించడంతో వాటిని కాపాడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ట్రీ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ సుప్రజా ధరణి, కాకినాడ జిల్లా అటవీ అధికారి ఎస్.రామచంద్రరావు, ఫారెస్ట్ అకాడమీ ఫ్యాకల్టీ శ్రీహరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీసీఎఫ్ మూర్తి

ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

మసీదు సెంటర్ (కాకినాడ): అప్పుడే పుట్టిన శిశువు నుంచి 5 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహనాయక్ అన్నారు. ఈ నెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంపై స్థానిక రామారావుపేట యూపీహెచ్‌సీలో వైద్యాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వాలంటీర్లతో అవగాహన ర్యాలీ నిర్వహించాలని, మొదటి రోజే నూరుశాతం మందికి పోలియో చుక్కలు వేయడానికి కృషి చేయాలన్నారు. డీఐవో డా.సుబ్బరాజు, డీఎంవో డా.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాలికపై వేధింపులు.. పోక్సో కేసు నమోదు

మండపేట గ్రామీణం: ఓ గ్రామానికి చెందిన 14 సంవత్సరాల బాలికను యువకుడు వేధించిన ఘటన మండపేట మండలంలో చోటుచేసుకుంది. మండపేట గ్రామీణ ఎస్సై వి.కిషోర్ వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామానికి చెందిన తల్లపు హరి (20) నెల రోజుల క్రితం మండపేట మండలంలోని అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. ఆగ్రామంలో 15వ తేదీన పాఠశాలకు వెళ్తున్న మైనర్ బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించాడు. గురువారం బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

గొల్లప్రోలులో హిందూ సంఘాల ఆందోళన

✦ తహసీల్దార్ కార్యాలయ ముట్టడి, ఉద్రిక్తత

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు కొత్తపేట వీధిలోని ఇళ్లలో నిర్వహిస్తున్న రెండు ప్రార్థనాలయాల్లో కార్యకలాపాలు నిలిపివేయాలని కోరుతూ హిందూ సంఘాల సభ్యులు గురువారం ఆందోళన నిర్వహించారు. గొల్లప్రోలు శివారు వైజంక్షన్ నుంచి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం చేరుకుని ఆందోళన ప్రారంభించారు. అక్కడే వంటావార్పు చేశారు. స్థానిక కొత్తపేట వీధిలోని రెండు ప్రార్థనాలయాల్లో కార్యకలాపాలు నిలిపివేస్తూ ఈ నెల 7న కాకినాడ ఆర్డీవో ఉత్తర్వులు జారీ చేసి, రెండు రోజులకే తిరిగి కొనసాగింపునకు ఉత్తర్వులివ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఉత్తర్వులు రద్దు చేస్తూ ప్రార్థనాలయాలను మూసివేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. తహసీల్దార్ రామ్‌కుమార్, పోలీస్ అధికారులు వారితో చర్చించినా ఫలితం లేకపోయింది. తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించడంతో రాత్రైనా సిబ్బంది బయటకు వెళ్లేమార్గం లేక ఇబ్బందులుపడ్డారు. హిందూ ధర్మరక్ష సేవా సమితి అధ్యక్షుడు చేదులూరి గవరయ్య, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు. ఎస్‌బీ డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు శ్రీనివాస్, చైతన్య కృష్ణ, పలువురు ఎస్సైలు భారీ సంఖ్యలో పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

నినాదాలు చేస్తూ ర్యాలీలో నడుస్తున్న సభ్యులు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	17,500
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

రిజిస్టర్డ్ పోస్ట్ ఎకనాలెడ్జ్‌మెంట్‌తో సహా తేది : 13.12.2025

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

వ.నెం.	ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు
1.	గొర్లె రమణ S/O చిన్న అప్పారావు, డో.నెం: 4-35 గొల్లపేట, కొత్తపల్లి గ్రామం, తొండంగి మండలం, తూర్పు గోదావరి జిల్లా. ఫోన్ : 9912263674.
2.	వీర లక్ష్మి గొర్లె C/O గొర్ల రమణ, డో.నెం.: 4-35 గొల్లపేట ఏ.కొత్తపల్లి గ్రామం, తొండంగి మండలం, తూర్పు గోదావరి జిల్లా. ఫోన్ : 9392077574.
3.	వీరబాబు నంబారు S/O అప్పారావు, డో.నెం:3-242, అన్నవరం గ్రామం, శంఖవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా. ఫోన్ : 7569879818.

సర్/మేడమ్,
విషయం : 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయి పడిన మొత్తాలను వసూలు చేయుటకు **గొర్లె రమణ** (ఋణగ్రహీత) గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.
సూచిక : ఋణ ఒప్పందం నెం. BOBLITF2303290005
*****

1. మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది), ఎన్.సి.ఎల్.టి, చెన్నై, తేది: 09-11-2022, సి.పి. నెం. 69-76 ఆఫ్ 2002 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తరువాత (30.11.2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం క్రింద తదనంతరం, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన **"పేరు మార్పుకు అనుగుణంగా ఇన్ కార్పొరేషన్ సర్టిఫికేట్"** ప్రకారం అమలులోకి వచ్చేలా మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది. మా రిజిస్టర్డ్ కార్యాలయం శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్ 2), భవనం నెం.క్యూ2, ఆరం క్యూ పార్క్ జనరల్ 4/1, టి.టి.సి, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై-400710, మరియు బ్రాంచి ఆఫీస్: **ఇంటినెం.8-595, రెండవ అంతస్తు, చీపురుపల్లి వీధి, బొబ్బిలి, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్** క్రింది నోటీసును జారీ చేస్తున్నారు.
2. సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద తేది.28.05.2024 న జారీ చేసిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేది. 28.05.2024 నాటికి బకాయి **రూ. 44,14,869/- ((రూపాయిలు నలభై నాలుగు లక్షల పద్నాలుగు వేల ఎనిమిది వందల అరవై తొమ్మిది మాత్రమే)** తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను తేది 09-11-2024న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొనిరి. మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో తేది. 08-10-2025న భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి.
3. సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఈ-వేలం ద్వారా. ఈ నోటీసు ప్రచురించిన తేది, ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఈ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఈ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఈ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.
4. అందువల్ల అమ్మకం ప్రకటన ప్రచురణ తేది లోగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ భరించిన తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి ఉన్న బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో, చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి తదుపరి చర్య చేపట్టబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకోనవచ్చును.

నోటీసు తేదీ నుండి 30 (ముప్పై) రోజులలో పైన పేర్కొన్న చట్టబద్ధమైన వ్యవధిలోపు మీరు మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైతే లేదా నిర్లక్ష్యం చేస్తే, పైన పేర్కొన్న ఋణసౌకర్యానికి సంబంధించి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ చెల్లించాల్సిన బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని కింద సంతకం చేసిన వ్యక్తికీ విక్రయించడం తప్ప వేరే మార్గం ఉండదని దయచేసి గమనించండి.

ఈ ఉద్దేశిత అమ్మకపు నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్),2002లోని రూల్ 8(6)కి అనుగుణంగా జారీ చేస్తున్నారు. మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు పరిష్కారాలకు భంగం కలగకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది.

తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు
డాక్యుమెంట్ నెంబర్:627/2015 ప్రకారం గల స్థిరాస్తి.

కాకినాడ జిల్లా, తుని ఉపజిల్లా, తొండంగి మండలం, తేటగుంట గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలోగల జిరాయితీ మెట్టు భూమికి గల సర్వే నెం.498/2F1 లో గల విస్తీర్ణం య.0.30 సెంట్లు లేదా 0.121 చ॥ మీ॥లేదా 1452 చ॥గ॥ గల స్థలంలో నిర్మించిబడియున్న RCC ఇల్లు మరియు ACC షీటు షెడ్‌కుగల ఆస్తికి గల హద్దులు : **తూర్పు:** పుంత, **దక్షిణం:** పుష్కర కెనాల్ ఒడ్డు, **పడమర:** దాసరి ప్రసాద్ గారికి చెందిన భూమి, **ఉత్తరం:** పోలవరం కెనాల్ ఒడ్డు.

స్థలం : శ్రీకాకుళం. తేది : 13-12-2025 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

రిజిస్టర్డ్ పోస్ట్ ఎకనాలెడ్జ్‌మెంట్‌తో సహా తేది : 13.12.2025

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

వ.నెం.	ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు
1.	షేక్ ఖురాన్ సాహెబ్ S/o షేక్ మీరా సాహెబ్, H.NO:1-138, గ్రామపంచాయతి, దుర్గాడ గ్రామం, గొల్లపురోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా. ఫోన్ : 9390821183.
2.	షేక్ మెహర్ W/O షేక్ ఖురాన్ సాహెబ్, H.NO:1-138, గ్రామపంచాయతి, దుర్గాడ గ్రామం, గొల్లపురోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా. ఫోన్ : 9603357865.
3.	షేక్ మీరా సాహెబ్ S/O షేక్ కోడన్ సాహెబ్, H.NO: 5-47, గ్రామపంచాయతి దుర్గాడ గ్రామం, గొల్లపురోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా. ఫోన్ : 6281583139.
4.	మహ్మద్ అరాఫత్ S/O మైనుద్దీన్ మహ్మద్, D.NO:15-2-14, గోరుసు వారి వీధి రామకృష్ణ రావు పేట, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా. ఫోన్ : 6301248948.

సర్/మేడమ్,
విషయం : 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయి పడిన మొత్తాలను వసూలు చేయుటకు **షేక్ మీరా సాహెబ్,** (ఋణగ్రహీత) గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.
సూచిక : ఋణ ఒప్పందం నెం. BOBLITF2211300004
*****

1. మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది), ఎన్.సి.ఎల్.టి, చెన్నై, తేది: 09-11-2022, సి.పి. నెం. 69-76 ఆఫ్ 2002 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తరువాత (30.11.2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం క్రింద తదనంతరం, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన **"పేరు మార్పుకు అనుగుణంగా ఇన్ కార్పొరేషన్ సర్టిఫికేట్"** ప్రకారం అమలులోకి వచ్చేలా మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది. మా రిజిస్టర్డ్ కార్యాలయం శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్ 2), భవనం నెం.క్యూ2, ఆరం క్యూ పార్క్ జనరల్ 4/1, టి.టి.సి, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై-400710, మరియు బ్రాంచి ఆఫీస్: **ఇంటినెం.8-595, రెండవ అంతస్తు, చీపురుపల్లి వీధి, బొబ్బిలి, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్** క్రింది నోటీసును జారీ చేస్తున్నారు.
2. సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద తేది.24-06-2023 న జారీ చేసిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేది. 28-05-2024 నాటికి బకాయి **రూ. 70,53,016/- (రూపాయిలు డెబ్బై లక్షల యాభై మూడు వేల పదహారు రూపాయిలు మాత్రమే)** తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను తేది. 09-11-2024న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొనిరి. మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో తేది. 08-10-2025న భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి.
3. సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఈ-వేలం ద్వారా. ఈ నోటీసు ప్రచురించిన తేది, ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఈ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఈ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఈ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.
4. అందువల్ల అమ్మకం ప్రకటన ప్రచురణ తేది లోగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ భరించిన తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి ఉన్న బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో, చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి తదుపరి చర్య చేపట్టబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకోనవచ్చును.

నోటీసు తేదీ నుండి 30 (ముప్పై) రోజులలో పైన పేర్కొన్న చట్టబద్ధమైన వ్యవధిలోపు మీరు మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైతే లేదా నిర్లక్ష్యం చేస్తే, పైన పేర్కొన్న ఋణసౌకర్యానికి సంబంధించి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ చెల్లించాల్సిన బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని కింద సంతకం చేసిన వ్యక్తికీ విక్రయించడం తప్ప వేరే మార్గం ఉండదని దయచేసి గమనించండి.

ఈ ఉద్దేశిత అమ్మకపు నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్),2002లోని రూల్ 8(6)కి అనుగుణంగా జారీ చేస్తున్నారు. మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు పరిష్కారాలకు భంగం కలగకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది.

తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు
డాక్యుమెంట్ నెంబర్:962/1985 ప్రకారం గల స్థిరాస్తి.

కాకినాడ జిల్లా, తుని ఉపజిల్లా, తొండంగి మండలం, కొమ్మనపల్లి గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలోగల జిరాయితీ మెట్టు భూమికి గల ఖాతా నెం.335, సర్వే నెం.387/5 లో య.0.82 సెంట్లు విస్తీర్ణంలో పడమర శ్రేణి వైపు గల విస్తీర్ణం య.0.69 సెంట్లకు గల ఖాళీ భూమికి సరిహద్దులు : **తూర్పు:** ఎస్.కె.వరలక్ష్మి బీబీ గారిచే పాఠశాలకు బహుమతిగా ఇచ్చిన స్థలం మరియు ఆస్తి. **దక్షిణం:** రామిశెట్టి రమణమూర్తిగారి భూమి, **పడమర:** ఈరంకి సూర్యనారాయణ మూర్తి గారి భూమి, **ఉత్తరం:** హరిజనపేట.

స్థలం : శ్రీకాకుళం. తేది : 13-12-2025 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396999669.

HEALTH & CARE

RHEUMATOLOGY
రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు
MD, DM (Rheumatology, NIMS, HYD)
20-12-2025న (శనివారం) 11 Am to 5 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సీసీసీ ఛానెల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద
ఫోన్: 94929 41177
మరియు
21-12-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

TO LET

COMMERCIAL

కాకినాడ, రామారావుపేట 3 లైట్స్ జం॥, బిల్డింగ్ 1300Sft. ఈచ్ ఫ్లోర్ గవర్నమెంట్ ఆఫీస్, కార్పొరేట్ ఫరమ్స్‌కు లిఫ్ట్, జనరేటర్‌తో అద్దెకు. ✆ 9441117819

JOBS

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పని చేయుటకు 18-35 వయసు యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

రాజమండ్రి, అనకాపల్లిల్లో ప్రా॥కం॥ & ప్రాజెక్టుల్లో సె॥గార్డ్స్, సూపర్‌వైజర్స్, ఆయాలు స్త్రీ/పు, జీ.12to15 వేలు, రూం+భో. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్. RJY. 9392269369.

మా ఆఫీసు నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జీలు, క్యాషియర్స్, Male, Female కావలెను. ✆ 96423 75791

అమలాపురంలో ఎలక్ట్రికల్ టూ వీలర్ (ఏథర్) షోరూం నందు పని చేయుటకు సేల్స్‌మేనేజర్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont. Cell: 800 888 4256.

కాకినాడ నగరంలో ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు 45 సం॥లోపువారు సెక్యూరిటీ గార్డ్స్, లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. PF + ESI సౌకర్యాలతో ఆకర్షణీయమైన జీతం. ✆ 9989530260, 9959685528.

తూ॥గో॥, ప॥గో॥జిల్లాలలో Ready to Cook Frozen Foodsలో పని చేయుటకు మార్కెటింగ్‌ఎగ్జిక్యూటివ్స్ M/Fకావలెను. జీతం + అలవెన్స్. ✆ 79899 86740.

నెక్ సూచించిన కోడిగుడ్డ ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-75 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కాకినాడ

నగరంలో సినిమాలు

ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్– అవతార్ ఫైర్ అండ్ యాష్, అఖండ 2, దురంధర్, గుర్రం పాపిరెడ్డి, **దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్**– అఖండ 2, ఫెయిల్యూర్ బాయ్స్, అవతార్ ఫైర్ అండ్ యాష్, **లక్ష్మి**– అఖండ 2, **సత్యగౌరి** – అవతార్ ఫైర్ అండ్ యాష్, **తిరుమల**– అఖండ 2, **సీఅండ్‌సీ 1**– అవతార్ ఫైర్ అండ్ యాష్, **సీఅండ్‌సీ 2**– అఖండ 2, **శ్రీప్రియ** – అవతార్ ఫైర్ అండ్ యాష్, **పద్మప్రియ**– అఖండ 2, **సూర్య1(వాకలపూడి)** – అఖండ 2, **సూర్య 2.**– అవతార్ ఫైర్ అండ్ యాష్. –న్యూస్‌టుడే, గాంధీనగర్

అన్న క్యాంటీన్ల తనిఖీ

కాకినాడ నగరం: నగరంలోని అన్న క్యాంటీన్లను గురువారం నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ, అదనపు కమిషనర్ కేటీ సుధాకర్‌తో కలిసి తనిఖీ చేశారు. అక్కడ భోజనం చేస్తున్న వారితో మాట్లాడారు. కమిషనర్ కూడా ఆహారపదార్థాలు రుచి చూశారు. త్వరలోనే క్యాంటీన్ల పర్యవేక్షణకు సలహా కమిటీలు వేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం పీఆర్ కళాశాల వీధిలో గల ఈట్‌స్ట్రీట్‌ను సందర్శించారు. ఎంహెచ్‌వో డాక్టర్ పృథ్వీచరణ్ ఉన్నారు.

సినీ నటుడు సుమన్‌ను సత్కరిస్తున్న నల్లమిల్లి శేషారెడ్డి, సుగుణ తదితరులు

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ లక్ష్యాన్ని సాధించే క్రమంలో అలుపెరగక కృషి చేయాలని, అదే సమయంలో తల్లిదండ్రులు, గురువులు, పెద్దల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని సినీ నటుడు సుమన్ అన్నారు. లక్ష్మీనారాయణ నగర్‌లోని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. తనను ఈస్థాయికి నడిపించిన తల్లిదండ్రులు, గురువులకు ధన్యవాదాలు తెలిపారు. తన జీవితంలో సాధించిన విజయాలు, అపజయాలపై వివరించారు. అనంతరం సుమన్‌ను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ, పీజీ కళాశాలల కార్యదర్శి నల్లమిల్లి సుగుణరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ బీఈవీఎల్ నాయుడు సత్కరించారు.

జాతీయ విద్యా సమ్మేళనానికి ఎంపిక

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి తిరుపతిలో జరిగే జాతీయ విద్యా సమ్మేళనానికి కాకినాడ రాజీవ్‌గాంధీ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు కేతిరెడ్డి చంద్రారెడ్డి ఎంపికయ్యారు. కాకినాడ తీరంలో చిత్తడి నేలల్లో వస్తోన్న మార్పులు, జిల్లాలోని గిరిజన, గ్రామీణ రైతుల పంటల తీరుపై చంద్రారెడ్డి రూపొందించిన రెండు పరిశోధనలు సమ్మేళనానికి ఎంపికయ్యాయి. నగరపాలక సంస్థ కమిషనర్ కేవీవీ సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుబ్బలక్ష్మి, తదితరులు అభినందించారు.

బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో పాము కలకలం

సాంబమూర్తినగర్: కాకినాడ మెయిన్ రోడ్డులోని ప్రధాన తపాలా కార్యాలయం వెనుక వైపు ఉన్న బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలోకి గురువారం మధ్యాహ్నం పాము రావడంతో సిబ్బంది ఒక్కసారిగా భయంతో బయటకు పరుగులు తీశారు. అయితే అక్కడే ఉన్న ఓ ఉద్యోగి కర్రతో దానిని కొట్టి చంపేశారు.

కుళాయి పన్ను బకాయిలపై కొరడా

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

నగర పాలక సంస్థకు తాగు నీటి కుళాయి కనెక్షన్ల బకాయిలు గుదిబండగా మారాయి. వీటిని వసూలు చేయడం అధికారులకు తలకు మించిన భారంగా మారింది. నోటీసులు జారీ చేసినా కొందరు స్పందించకపోవడంతో కఠిన చర్యలకు దిగక తప్పటం లేదు. నగర పాలక సంస్థ పరిధిలో 50 డివిజన్లలో కలిపి 40వేలకు పైగా కుళాయి కనెక్షన్లున్నాయి. వీటి ద్వారా ఏటా రూ.కోటి మేర ఆదాయం రావాల్సి ఉంది. పన్ను సక్రమంగా వసూలు కాకపోవడంతో ప్రస్తుతం రూ.8 కోట్ల వరకు బకాయిలు పేరుకుపోయాయి. వీటిలో ఏడాది నుంచి అయిదేళ్లకు పైబడి కట్టని వారు ఉన్నారు. చాలా మంది నోటీసులు అందుకున్నా స్పందించడం లేదు.

కుళాయి కనెక్షన్ తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

ఇళ్లకు సంబంధించి కుళాయి పన్ను నెలకు రూ.100 చొప్పున ప్రతి ఆరు నెలలకు రూ.600 చెల్లిం చాలి. వ్యాపార సంస్థలకు నీటి మీటర్ల ఆధారంగా పన్ను విధిస్తున్నారు. నీటి శుద్ధి, సరఫరా, ఇతర నిర్వహణ పనుల కు ఏటా నగరపాలక సంస్థ రూ.3.80 కోట్లు వరకు వెచ్చిస్తోంది. ఆదాయం మాత్రం రూ.2 కోట్లు దాటడం లేదు. అందులో ఏటా రూ.కోటి మేర బకాయిలు పేరుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలో తాగునీటి నిర్వహణ సైతం నగరపాలక సంస్థకు భారంగా మారింది. మరో వైపు కార్పొరేషన్‌కు ఆదాయ వనరులు సన్నగిల్లడం, ఆస్తి, నీటి, ఖాళీ స్థలాల పన్ను బకాయిలు పేరుకుపోవడంతో వివిధ అభివృద్ధి పనులకు బిల్లులు సైతం చెల్లించలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రత్యేకాధికారి, కలెక్టర్ షాన్ మోహన్ నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చారు. వివిధ విభాగాల అధికారులతో సమీక్షించారు. పన్ను బకాయిలపైనా ఆరా తీశారు. వెంటనే వసూలు చేయాలని కచ్చితమైన ఆదేశాలిచ్చారు. దీంతో ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ తాగునీటి బకాయిలపై దృష్టి సారించారు. ఉప కమిషనర్ కె.శ్రీనివాస్ నేతృత్వంలో పన్ను వసూళ్లపై దృష్టి పెట్టారు. నోటీసులు అందుకుని దీర్ఘకాల బకాయిలున్న యాజమానుల కుళాయి కనెక్షన్లను తొలగించేందుకు రంగంలోకి దిగారు. ఇటీవల వివిధ వార్డుల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. పలుచోట్ల కుళాయి కనెక్షన్లను కట్ చేశారు.

ఈ నెల 25 లోపు చెల్లించాల్సిందే

నగర పరిధిలో గల అందరూ నీటి పన్ను బకాయిలు చెల్లించాలి. ఈ నెల 25 లోపు బకాయిలను చెల్లించి సహకరించాలి. లేకుంటే గృహ, వ్యాపార సంస్థల కుళాయిల కనెక్షన్లను తొలగిస్తున్నాం. ఒకసారి తొలగించిన వాటిని పునరిద్ధరించబోం.

- ఎన్‌వీవీ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి కమిషనర్, నగరపాలక సంస్థ, కాకినాడ

మత్స్యావతారంలో సీతారామస్వామి ● వరాహావతారంలో వేణుగోపాలస్వామి

ఆలయాల్లో ప్రత్యేకపూజలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా నగరంలోని వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా గురువారం నుంచి మెయిన్‌రోడ్డు రామాలయంలో రజత దశావతార అలంకార మహోత్సవాలను ప్రారంభించారు. సాయంత్రం సీతారామస్వామివారిని మత్స్యావతారంలో అలంకరించారు. దేవాలయం వీధిలోని వేణుగోపాలస్వామి వరాహావతారంలో పూజలందుకున్నారు. వివిధ ఆలయాల్లో గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, సామూహిక తిరుప్పావై పారాయణలు జరిగాయి.

జిల్లాలో సజావుగా టెట్

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) గురువారం సజావుగా సాగింది. రెండు కేంద్రాలలో ఉదయం పూట నిర్వహించిన పరీక్షకు 451 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 49 మంది గైర్హాజరయ్యారని డీఈవో పిల్లి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

జగన్నాథపురంలో పోటీలో పాల్గొన్న విద్యార్థులు ● విజేతలతో సీఈవో ఎం.భానుప్రియాంక

ప్రతిభ చాటారు.. బహుమతులు పట్టారు

సాంబమూర్తినగర్(కాకినాడ): కాకినాడ జగన్నాథపురంలోని దుర్గాప్రసాద్ స్కూల్లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం పాఠశాల స్థాయి ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, నియామకాలు-రాజీనామాలు తదితర అంశాలపై నిర్వహించిన క్విజ్, జనరల్ నాలెడ్జ్ పోటీలో పి.కల్యాణ్(7వ తరగతి) ప్రథమ, ఎండీ షిరిన్ ఫాతిమా(9వ తరగతి) ద్వితీయ, ఏ.హర్ష వెంకట(8వ తరగతి) తృతీయ బహుమతి సాధించారు. ఈసీవో ఎం.భానుప్రియాంక, ఎల్‌ఎం సంతోష్, అకడమిక్ హెడ్ వి.శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణనగర్‌లో నారాయణ పాఠశాలలో..: కాకినాడ లక్ష్మీనారాయణనగర్‌లోని నారాయణ ఈ-టెక్నో పాఠశాలలో గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్, జనరల్ నాలెడ్జ్ పోటీలో పి.తేజస్విని(8వ తరగతి) ప్రథమ, ఆర్.లలిత(9వ తరగతి) ద్వితీయ, సి.హెచ్.రుత్విక(8వ తరగతి) తృతీయ బహుమతి సాధించారు. ఏజీఎం రాఘవేంద్రరావు, ప్రిన్సిపల్ కవిత, అకడమిక్ డీన్ వి.హరిక, ఒలింపియాడ్ ఇన్‌ఛార్జి బి.సందీప్, ఉపాధ్యాయులు రంగారావు, అన్నపూర్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణనగర్‌లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు ● విజేతలతో ఏజీఎం రాఘవేంద్రరావు, ప్రిన్సిపల్ కవిత

క్రీడాకారుడికి అభినందన

ఈ నెల 13, 14 తేదీల్లో గుంటూరు జిల్లాలో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సామర్లకోటకు చెందిన యాతం నాగబాబు పరుగు పందెంలో బంగారు, వెండి పతకాలు సాధించారు. ఈ ప్రతిభతో జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. నాగబాబు గురువారం జేసీ అపూర్వ భరత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను జేసీ అభినందించారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు

వస్తువు కొనే ముందు పరిశీలించండి

సాంబమూర్తినగర్(కాకినాడ): దుకాణంలో ఒక వస్తువు కొనే ముందు, దానిని పూర్తిగా పరిశీలించాలని జిల్లా సహాయ ఆహార నియంత్రణాధికారి జీవీ నందాజీ సూచించారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాలను పురస్కరించుకుని తూరంగి డీ మార్టు వద్ద వినియోగదారులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తూనికలు, కొలతల్లో జరిగే అవకతవకలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేసి, గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఫుడ్ సేఫ్టీ అధికారి కేవీ సుబ్బారావు, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ జనార్దన్, అసిస్టెంట్ కంట్రోలర్ సలీం, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు కె.శ్రీనివాసరావు, భమిడి శివ, ఎస్‌ఎస్‌ఎన్ మూర్తి పాల్గొన్నారు.

since 1879 bd బోంబేడయింగ్
స్టాకిస్టు విశ్వ ఫ్యాషన్స్, కాకినాడ 3వ వార్షికోత్సవ సేల్
15% సంపూర్ణ వస్త్రశ్రేణిపై డిస్కౌంట్ స్పెషల్ ఆఫర్
19, 20 & 21 డిసెంబర్ 3 రోజులు మాత్రమే
కింగ్‌సైజ్ డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 2999 / క్వీన్‌సైజ్ డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 2699
1 కొనండి 2 ఉచితం
మీడియం డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ 2 కొనండి 60% డిస్కౌంట్ పొందండి.
రూ.799కు సింగిల్ బెడ్‌షీట్స్ 3 కొనండి కేవలం రూ.1000లు మాత్రమే
ప్యాంట్ బిట్స్ 3 కొనండి కేవలం రూ.1000లు మాత్రమే
పిల్లో 1 కొనండి 1 ఉచితం
ఫ్లోర్‌మ్యాట్స్ 1 కొనండి 1 ఉచితం
రూ.799కు టర్కిష్‌టవల్ రూ.299లు మాత్రమే
రూ.300లు పిల్లో కవర్సు పెయిర్ 1 కొనండి 1 ఉచితం
సుందరం / శ్రీమాన్ లుంగీ 1 కొనండి 1 ఉచితం
గమనిక: ప్రత్యేక స్కీములున్న వాటికి 15% డిస్కౌంట్ వర్తించదు.
విశ్వ ఫ్యాషన్స్ SRMT ఎదురుగా, మెయిన్‌రోడ్, కాకినాడ. ఫోన్: 9948529399

పొంచి ఉన్న ప్రమాదం

కాకినాడ శశికాంత్‌నగర్ ప్రధాన రహదారిలో మూడు రోడ్ల కూడలి వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌కు ఉన్న విద్యుత్తు ఫ్యూజు బాక్సు ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. బాక్సు కింద భాగాన తుప్పు పట్టింది. రక్షణగా ఎలాంటి మూత ఏర్పాటు చేయలేదు. తక్కువ ఎత్తులో ఉండడంతో చిన్నారుల తల్లిదండ్రుల భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, భానుగుడిసెంటర్

అధ్వాన పారిశుద్ధ్యంతో అవస్థలు

కాకినాడ గొడారిగుంట మూడుగుళ్ల సమీపంలోని బైపాస్ రహదారిలో వ్యర్థాలు వేసేందుకు ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్‌కు నలువైపులా పెద్ద పెద్ద రంధ్రాలు ఏర్పడ్డాయి. దీంతో చెత్తంతా రోడ్డుపై చెల్లాచెదురుగా పడింది. పశువులు, కుక్కలు వాటిని లాగేయంతో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వస్తోందని, నగరపాలక అధికారులు స్పందించి శిథిలమైన డస్ట్‌బిన్‌ను తొలగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

-న్యూస్‌టుడే, భానుగుడిసెంటర్

నీటి వృథా.. తప్పని వ్యథ

నగరంలో తరచూ పలు రహదారులపై ఉన్న మంచినీటి పైపు లైన్లు పగిలిపోతూ దర్శనమిస్తున్నాయి. కాకినాడ, భాస్కర్‌నగర్ ప్రధాన రహదారిపై లీకుతో మంచినీరు వృథాగా పోతుంది. గతకొంత కాలంగా ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. మరమ్మతులు చేపట్టి వృథాను అరికట్టాలని నగరవాసులు విజ్ఞప్తిచేస్తున్నారు.

- న్యూస్‌టుడే, మసీదుసెంటర్

పీఆర్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయాలి

కాకినాడ నగరం: కాకినాడలోని పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయాలని కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం డిమాండ్ చేసింది. స్థానిక కళాశాల ఆవరణలో గురువారం పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. సంఘ గౌరవాధ్యక్షుడు కె.భామిరెడ్డి, కార్యదర్శి ఎ.సత్యస్వరూప్ మాట్లాడుతూ కళాశాలకు విశ్వవిద్యాలయానికి కావాల్సిన అర్హతలున్నందున, ఆ దిశగా తమ సంఘం తరపున కృషిచేస్తామని తెలిపారు. 2003 - 2025 మధ్య పూర్వ విద్యార్థుల సంఘ సహకారంతో రూ.2 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు డిగ్రీ జూనియర్ కళాశాలల్లో చేపట్టినట్లు వెల్లడించారు. ఈనెల 21న కళాశాలలో పూర్వ విద్యార్థుల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఇక్కడ చదువుకుని దేశ, విదేశాలలో స్థిరపడిన 300 మంది వరకు పూర్వ విద్యార్థులు హాజరు కానున్నట్లు వివరించారు. కళాశాల అభివృద్ధిపై సమీక్షించడంతో పాటు నూతన కార్యవర్గ ఎన్నిక, ప్రక్రియ ఉంటుందని వారు వెల్లడించారు. ఎస్‌వీ గోపాలనరసరాజు, నల్లా సత్యనారాయణమూర్తి, మల్లిపూడి శ్రీనివాస్, పీడీవీపీఎస్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న భామిరెడ్డి, చిత్రంలో సంఘ కార్యవర్గ సభ్యులు

ధాన్యం కొనుగోలు సజావుగా చేపట్టండి

కరప: ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా సజావుగా విక్రయాలు జరిపేలా చర్యలు తీసుకోవాలని జేసీ అపూర్వభరత్ సూచించారు. పాతర్లగడ్డలోని రైతుసేవా కేంద్రంలో గురువారం ఆయన ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఆరా తీశారు. రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కోళ్ల వ్యర్థాల ఆటో స్వాధీనం

సర్పవరం: సర్పవరం శివారులో చికెన్ షాపుల నుంచి సేకరించిన కోళ్ల వ్యర్థాలను సామర్లకోటకు చెందిన బాలకృష్ణ ఆటోలో తరలిస్తుండగా మత్స్యశాఖ అధికారి మధుబాబు పట్టుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

రోటరాక్ట్ యువతి క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

గాంధీనగర్, న్యూస్‌టుడే: రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలోని రోటరాక్ట్ యువతి క్లబ్ సభ్యుల తొలి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం వి.ఎస్.లక్ష్మీ మహిళా డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని కళాశాల కార్యదర్శి పి.కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్ వి.శ్రావ్యలు ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ వి.సంధ్య, విద్యార్థినులు అధిక సంఖ్యలో రక్తదానం చేశారు. రోటరీ బ్లడ్‌బ్యాంకు కార్యదర్శి నల్లమిల్లి మాచారెడ్డి, బ్లడ్‌బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ ముత్తా నవీన్, రోటరీ ఆర్ఐసీ ఛైర్మన్ చిరంజీవిరెడ్డి, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి, గోల్డెన్ జూబ్లీ అధ్యక్షుడు డాక్టర్ గోపీనాథ్, కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్, ఉదయ్ చక్రవర్తి తదితరులున్నారు.

గ్రంథాలయ సిబ్బంది సంక్షేమానికి కృషి

గాంధీనగర్, న్యూస్‌టుడే: గ్రంథాలయాల సిబ్బంది సంక్షేమం, పాఠకులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ పేర్కొన్నారు. ఆయనను సంస్థ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు జీవీఆర్ఎస్ హెచ్‌కే వర్మ ఆధ్వర్యంలో సభ్యులు గురువారం మామిడికుదురు మండలం గోగన్నమఠంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ గౌరవాధ్యక్షుడు ఎస్.ఎస్.సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు ఆర్.వెంకటరాము, కోశాధికారి త్రినాద్, ప్రచార కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బాలల కలలను సాకారం చేద్దాం

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: బాలల అభివృద్ధికి కలసికట్టుగా కృషిచేయడంతో పాటు వారి కలలను సాకారం చేద్దామని జిల్లా బాలల సంరక్షణ అధికారి జె.విజయ అన్నారు. కాకినాడ సాలిపేట నగరపాలక బాలికోన్నత పాఠశాలలో జిల్లాల బాలల పరిరక్షణ అధికారి సిహెచ్.వెంకట్రావు ఆధ్వర్యంలో బాలికలకు 'బాల్య వివాహ ముక్త్ భారత్'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విజయ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారమని, దీని నుంచి కాపాడాల్సిన బాధ్యతపై ప్రతి పౌరుడిపై ఉందన్నారు. కౌన్సిలర్ బి.దుర్గారాణి మాట్లాడుతూ బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఎస్.చినబాబు, ఆర్.దుర్గాభవాని, ప్రధానోపాధ్యాయురాలు ఎ.పుష్పగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

అంబులెన్స్ డ్రైవర్లకు ట్రాఫిక్‌పై అవగాహన

మసీదుసెంటర్: అధిక వేగమే రోడ్డుప్రమాదాలకు కారమణమని, అంబులెన్సు డ్రైవర్లు రోగి భద్రతను దృష్టిలో ఉంచుకుని, నియంత్రిత వేగంతో నడపాలని కాకినాడ ట్రాఫిక్-1 సీఐ ఎన్.రమేష్ అన్నారు. గురువారం కాకినాడ జీజీహెచ్ వద్ద డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ అత్యవసర సమయంలో మాత్రమే సైరన్, రెడ్‌లైట్స్ ఉపయోగించాలన్నారు. వాహనాలు పూర్తి కండిషన్‌లో ఉండేటట్లు చూసుకోవాలన్నారు. అత్యవసర సమయంలో 0884-2369150 నంబర్‌కు ఫోన్‌చేస్తే ఆ మార్గంలో ట్రాఫిక్‌కు ఎటువంటి అడ్డంకులు లేకుండా చేస్తారని తెలిపారు. ఎస్సై కిషోర్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

పీపీపీ విధానం రద్దు చేయాలి

మసీదుసెంటర్: వైద్య కళాశాలల నిర్వహణలో పీపీపీ విధానాన్ని రద్దు చేసే వరకూ సీపీఐ ఉద్యమం ఆగదని సీపీఐ రాష్ట్ర నాయకుడు తాటిపాక మధు అన్నారు. గురువారం కాకినాడ జీజీహెచ్ వద్ద జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో పేద, సామాన్య, మధ్యతరగతి విద్యార్థులు వైద్యవిద్యకు పూర్తిగా దూరమవుతారన్నారు. వైద్యకళాశాలలను పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. బోడకొండ, తోకల ప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

నవోదయలో పుస్తకావిష్కరణ

పెద్దాపురం: పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయ హిందీ అధ్యాపకుడు సత్యప్రకాష్‌సింగ్ రాసిన అధజల్ గగరీ(సగం నీటి కొండ) పుస్తకాన్ని గురువారం విజయనగరం జిల్లా నవోదయ విశ్రాంత ప్రిన్సిపల్ సుబ్బారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెద్దాపురం ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, రామారావు, సత్యనారాయణ, సనపల సత్యనారాయణ, చక్రవర్తి పాల్గొన్నారు.

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

పన్ను బకాయిలపై కొరడా

పిఠాపురం: పిఠాపురం పురపాలిక పరిధిలో పన్ను బకాయిదారులపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. గురువారం నాటికి పన్నుల వసూలులో రాష్ట్రంలో 19వ స్థానంలో ఉన్నామని, ఒకటో స్థానంలోకి వచ్చేందుకు కృషి చేస్తున్నామని రెవెన్యూ అధికారి మోహన్‌రంగా తెలిపారు. పలుమార్లు పన్నులు చెల్లించాలని కోరినా కొందరు స్పందించకపోవడంతో కమిషనర్ రాజు సూచనలతో ఇంటి కుళాయిల కనెక్షన్‌లు తొలగిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో ఓ ప్రైవేటు ఆసుపత్రి రూ. 3.5 కోట్లు, సుగర్ ఫ్యాక్టరీ స్థలానికి సంబంధించి రూ. 2.14 కోట్ల బకాయిలున్న నేపథ్యంలో ఆక్యుపెన్సీ నోటీసులు జారీ చేశామన్నారు. ఆర్ఐ తిరుమల, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

పెదపూడి: పెదపూడిలో నిర్వహిస్తున్న సంసాద్ ఖేల్ మహోత్సవ పోటీల్లో విజేతలను గురువారం ప్రకటించారు. కబడ్డీలో పెదపూడి, జి.మామిడాడ, కాండ్రేగుల, ఖోఖోలో పెదపూడి, కాండ్రేగుల, ఎల్.ఎన్.పురం, పెద్దాడ, వాలీబాల్‌లో రామేశ్వరం, జి.మామిడాడ, శహపురం, బాస్కెట్‌బాల్‌లో జి.మామిడాడ, మామిడాడ, పెద్దాడ పాఠశాలల జట్లు గెలుపొందాయి. యోగాలో పెద్దాడ జడ్పీ ఉన్నత పాఠశాల గెలుపొందింది. గంగాధరచౌదరి విజేతలకు బహుమతులు అందించారు.

‘హామీ’ తొలగించారెందుకో..?

గొల్లప్రోలు: కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తెచ్చి.. ఉపాధి పథకంలో హామీ అనే పదాన్ని తొలగించడం ద్వారా చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య నేత కుంచె అంజిబాబు ఆరోపించారు. ఎ.కె.మల్లవరంలో ఉపాధి కూలీలతో కలిసి గురువారం నిరసన తెలిపారు. నారాయణమూర్తి, సీతారామయ్య, అచ్చయ్యదొర, వీరప్రభాకరరావు పాల్గొన్నారు.

ప్రైవేటు టీచర్లను ఆదుకోవాలి

పిఠాపురం: ప్రైవేటు టీచర్లను ప్రభుత్వం ఆదుకోవాలని పీటీఎల్‌యూ గౌరవ సలహాదారు కృష్ణారావు, రాష్ట్ర కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్ కోరారు. గురువారం పిఠాపురంలో గుండెపోటుకు గురైన అధ్యాపకుడు ఏసురత్నంను పరామర్శించారు. రూ.50 వేల సాయం అందించారు. వెంకటేశ్వరరావు, నరసింహారావు, శ్రీనుబాబు, వీరబాబు, లక్ష్మణ్, సురేష్, అమృత్ పాల్గొన్నారు.

పేదలతో పాకలేయిస్తాం

పిఠాపురం: పట్టణంలోని ప్రభుత్వ స్థలాలను నాయకులు ఆక్రమించుకుంటున్నారని, అడ్డుకోకుంటే పేదలతో అక్కడ పాకలేయిస్తామని సీపీఐ నేత రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం పిఠాపురంలోని కాకినాడ రోడ్డు, జగ్గయ్యచెరువులో ఆక్రమణలను అడ్డుకోవాలని తహసీల్దార్ గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు.

అధ్యాపకులకు అండగా ఉంటా..

పిఠాపురం: జిల్లాలోని అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేసి, వారికి అండగా ఉంటానని ఆ సంఘ జిల్లా కోశాధికారిగా ఎన్నికైన లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం పిఠాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కేశవరావు, అధ్యాపకులు ఆయన్ను సత్కరించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థిలోకానికి లక్ష్మీనారాయణ స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని చెప్పారు.

ఇక చెరువు.. ఆహ్లాదానికి ఆదరువు!

● రూ.6 కోట్లలో ఆధునికీకరణ పనులు

న్యూస్‌టుడే, పిఠాపురం, కొత్తపల్లి

పిఠాపురం నియోజకవర్గంలో చెరువుల సంరక్షణకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆహ్లాదం, ఆరోగ్య సంరక్షణ కోసం వీటిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ప్రత్యేకంగా చెరువులను గుర్తించారు. కొన్నేళ్లుగా చెరువులు నిర్వహణలేక కబ్జాకు గురవుతున్నాయి. పూడికతో నిండి పొలాలకు నీరందించేందుకు, పశువుల దాహార్తి తీర్చేందుకు కూడా ఉపయోగపడడం లేదు. దాంతో పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాల్లోని చెరువుల బాగుకు డబ్ల్యూసీ-పీఎంకేఎస్‌వై 2.0, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నుంచి నిధులు కేటాయించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఒక్కో చెరువుకు రూ.60 లక్షలు కేటాయించనున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఉపాధి హామీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గుర్తించిన చెరువుల పరిస్థితిని తెలుసుకునేందుకు బుధవారం రాష్ట్ర నాణ్యతాప్రమాణాల శాఖ అధికారులు గోపీచంద్, సురేష్ తదితరులు స్థానికంగా పర్యటించారు.

తొలివిడతగా 10 ఎంపిక..

పిఠాపురం మండలంలోని రాపర్తి, బి.ప్రత్తిపాడు, ఎఫ్‌కేపాలెం, గొల్లప్రోలులో చేబ్రోలు, దుర్గాడ, ఏకే మల్లవరం, వన్నెపూడి, కొత్తపల్లిలో వాకతిప్ప, కొమరగిరి, యండపల్లి గ్రామాల్లో పది చెరువులను తొలివిడతగా ఎంపిక చేశారు. ఒక్కో చెరువుకు వాటర్ షెడ్ డెవలప్‌మెంట్(డబ్ల్యూడీసీ), పీఎంకేఎస్‌వై పథకం కింద రూ.50 లక్షలు, ఉపాధి హామీ పథకం నుంచి రూ.10 లక్షలు వెచ్చిస్తున్నారు. ఇలా 10 చెరువులకు రూ.6 కోట్లు కేటాయించారు. ఈ చెరువుల చుట్టూ గట్టు జారిపోకుండా రాళ్లగోడ కట్టి వాకింగ్ ట్రాక్(నడకదారి)గా అభివృద్ధి చేస్తారు. మొక్కలు నాటి, వ్యాయామ పరికరాలు పెట్టిస్తారు.

యండపల్లిలో చెరువును పరిశీలిస్తున్న అధికారులు

అధికారుల సంతృప్తి

చెరువుల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపించాం. వాటిని క్వాలిటీ అధికారులు వచ్చి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే నిధులు మంజూరుతోపాటు పనులు మొదలవుతాయి. వృద్ధులకు వాకింగ్ ట్రాక్, యువతకు వ్యాయామ పరికరాలు అందుబాటులోకి వస్తాయి. - **ఏవీబీ నాయుడు, ఏపీవో, పిఠాపురం**

మహిళలకు గ్యాస్ కనెక్షన్‌ల అందజేత

పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప, డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి

పెద్దాపురం: పెద్దాపురం పట్టణం రాజుగారివీధిలోని మట్టే ఆదినారాయణ, నాగమణి ఆర్య వైశ్య సేవాసంఘ భవనంలో గురువారం ప్రధాన మంత్రి ఉజ్వల్ యోజన కింద మహిళలకు ఎమ్మెల్యే చినరాజప్ప, డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి చేతుల మీదుగా గ్యాస్ కనెక్షన్‌లు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటలక్ష్మి, నాయకులు రాజాసూరిబాబురాజు, కుమారస్వామి, శ్రీనివాస్, పెదకాపు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి నిధులతో గ్రామాల అభివృద్ధి

జనచైతన్యకాలనీలో సమస్యలు వింటున్న ఎమ్మెల్యే నానాజీ

సర్పవరం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో రహదారులు, మురుగు కాలువలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే నానాజీ తెలిపారు. వాకలపూడి, రమణయ్యపేటల్లో రూ.1.5 కోట్లతో రహదారులు నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. రమణయ్యపేట జనచైతన్యకాలనీలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ అనంతలక్ష్మి, ఎంపీడీవో సతీష్, ఏఈలు మారుతీరావు, గోవిందకృష్ణ, కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీనివాసరావు, ఈశ్వరి, మాజీ మంత్రి రామచంద్రరావు, శ్రీనివాసబాబా తదితరులు పాల్గొన్నారు.

హమ్మయ్య.. బోరు వేస్తారట

గొల్లప్రోలు: సూరంపేట ప్రజలకు తాగునీరందించే పనులు చేపట్టేందుకు ప్రజారోగ్యశాఖ డీఈఈ బ్రహ్మతేజ గురువారం రెండు స్థలాలు పరిశీలించారు. నగర పంచాయతీ అధికారులతో కలిసి సూరంపేటలో పర్యటించారు. బోర్లు, ట్యాంకులకు ప్రతిపాదిస్తామన్నారు. అనంతరం గొల్లప్రోలులో రూ.కోటి అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ఏఈ అలీషా పాల్గొన్నారు.

సిమెంటు తూర.. ఛిద్రం

పెద్దాపురం పట్టణం పద్మనాభకాలనీలో రహదారి కింద సిమెంటు తూర ఛిద్రమైంది. రాత్రుళ్లు చీకట్లో కనిపించక వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. తూర ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు. కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డికి చెప్పగా ఇంజినీరింగ్ సిబ్బందిని పంపి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పెద్దాపురం

భక్తిశ్రద్ధలతో గోపూజ

మరిడమ్మ సన్నిధిలో గోమాతకు బొట్టు పెడుతున్న భక్తులు

పెద్దాపురం: పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం గణపతి హోమం, గోపూజ నిర్వహించారు. వేదపండితులు నాగదేవర వేంకటశాస్త్రి, ఇంద్రగంటి ప్రసాదశర్మ, ఆసాదులు విజయ్, నాని ఆధ్వర్యం వహించారు. ఎమ్మెల్యే చినరాజప్ప, తుమ్మల రామస్వామి, రాజాసూరిబాబురాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో అలంకరణలు.. పూజలు

సామర్లకోట: సామర్లకోట బళ్లమార్కెట్ సెంటర్‌లోని కనకమహాలక్ష్మి అమ్మవారికి గురువారం పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. * **పెదపూడి:** పుట్టకొండలో శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ధనుర్మాస వ్రతం వేడుకగా జరిగింది. * తాళ్లరేవు: పాతకోరింగ కురంగేశ్వరస్వామికి గురువారం అర్చకులు సాయిప్రసాద్ లక్షరుద్రాక్షలతో అలంకరణ చేశారు.

యానాంకు విజ్ఞాన విహార యాత్ర

తాళ్లరేవు: స్థానిక నామన వెంకాయమ్మ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం విజ్ఞాన విహారయాత్రకు వెళ్లారు. ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు ఆధ్వర్యంలో యానాంలోని ఈఫిల్‌టవర్, పార్కును సందర్శించారు.

విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం పెంపొందిద్దాం

సామర్లకోట: విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మండల విద్యాశాఖాధికారి-2 పుల్లయ్య అన్నారు. గురువారం ఎమ్మార్సీ భవనంలో క్రీడా కిట్లు అందించే కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఆరు పాఠశాలల హెచ్‌ఎంలకు ఆట వస్తువులు అందించారు.

చదువులకు చేయూత.. పాఠశాలల్లో సందడి

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: తాటిపర్తి, వన్నెపూడి ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 140 మంది విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీ మోడల్ పేపర్లున్న పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. పిఠాపురానికి చెందిన కార్తికేయ ఆసుపత్రి అధినేత డాక్టర్ మొగలి కాశీవిశ్వనాథం, అపర్ణ సేవాట్రస్ట్ సభ్యులు సంయుక్తంగా పుస్తకాలు కొనుగోలుచేసి అందజేశారు. హెచ్‌ఎంలు నాగమణి, రాజేంద్రప్రసాద్, డాక్టర్ కాశీవిశ్వనాథం, సాంబశివరావు, వెంకటేశ్వరశర్మ, శ్రీరామారావు, ప్రభాకరశాస్త్రి, రమేష్, మూర్తి, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు. ● **కరప:** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను పెంపొందించేందుకు సైన్స్ ప్రదర్శనలు ఉపయోగపడతాయని ఎంఈవోలు బులికృష్ణవేణి, సత్యనారాయణ అన్నారు. అరట్లకట్ట జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాసకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను వారు ప్రారంభించారు.

ధాన్యం కొనుగోలు సజావుగా చేపట్టండి

పాతర్లగడ్డలో వివరాలు తెలుసుకుంటున్న జేసీ అపూర్వభరత్

కరప: ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా సజావుగా విక్రయాలు జరిపేలా చర్యలు తీసుకోవాలని జేసీ అపూర్వభరత్ సూచించారు. పాతర్లగడ్డలోని రైతుసేవా కేంద్రంలో గురువారం ఆయన ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఆరా తీశారు. రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్పంచి ఏసుదాసు, ఏవో సత్య, వీఆర్వో కిశోర్ పాల్గొన్నారు.

దారి ఛిద్రం.. జర భద్రం

కరప మండలం గురజనాపల్లి నుంచి గొర్రిపూడికి వెళ్లే దారి గుంతలమయంగా మారడంతో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రిళ్లు గుంతలు కనిపించకపోవడంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఏఈ సాయిబాబారెడ్డిని అడగ్గా ఉన్నతాధికారులకు తెలిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కరప

సాగునీరు.. అందని తీరు

చేబ్రోలు శివారు లక్ష్మీపురం, మల్లవరం పరిధిలో దాళ్వా సాగుకు వరి నారుమళ్లు వేసేందుకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్తకాలువ అడుగంటిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ఏలేరు నీటిని విడుదల చేశారని, కాలువలకు నీరు చేరుతుందని గోదావరి డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ సునీల్‌కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

ఈ ప్రయాణం.. అపాయకరం

పిఠాపురంలో పుల్లయ్యకాలువ వీధి నుంచి సినిమా సెంటర్ వరకు గురువారం ట్రాక్టర్ ఇంజిన్‌పై డ్రైవర్‌తో కలిపి అయిదుగురు వ్యక్తులు ఇలా ప్రమాదకరంగా వెళ్తూ కనిపించారు. ట్రాక్టర్ టైర్‌ను వెనక పెట్టి ఓ వ్యక్తి రక్షణ లేకుండా నిలుచున్నాడు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాపాయం తప్పదని చూసిన వారంతా అనుకున్నారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

మంచినీరు వృథా

పిఠాపురంలోని శివారు ప్రాంతాలకు ట్యాంకర్‌తో పురపాలక సంఘ అధికారులు తాగునీరు సరఫరా చేస్తుంటారు. ట్యాంకరుకు చిల్లులు పడడంతో నీరంతా రోడ్లపై కారుతోంది. వృథా చేయకూడదని చెప్పే యంత్రాంగమే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. మంచినీటి పర్యవేక్షణాధికారి జనార్దన్‌కు సమస్య చెప్పగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

జనసేన పార్టీ గ్రామీణ కమిటీల ఎన్నిక

కొత్తపల్లి: యండపల్లి గ్రామం జనసేన పార్టీకి కంచుకోటగా పేరుగాంచింది. ఇక్కడ అధ్యక్ష పదవికి రెండు వర్గాలు పోటీపడతున్నాయి. దాంతో అధ్యక్ష ఎన్నిక ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్‌కు తలనొప్పిగా మారింది. చేసేదిలేక ఇరువర్గాల అభ్యర్థులకు సభ్యత్వం ఉన్న జనసైనికులతో బ్యాలెట్ ఎన్నిక నిర్వహించారు. గుండ్ర కిషోర్ వర్గం మెజార్టీ సాధించడంతో ఆయన అధ్యక్షుడిగా 14 మందితో కమిటీ ఏర్పాటు చేశారు. ● **గొల్లప్రోలు:** చేబ్రోలులోని పవన్‌కల్యాణ్ నివాసంలో గురువారం మూడో రోజు యండపల్లి, విరవ, విరవాడ, మంగుతుర్తి, ఎఫ్‌కే పాలెం, వన్నెపూడి, కొడవలి, ఎల్ఎన్‌పురం గ్రామాల కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేసి వార్డు, బూత్, గ్రామ కమిటీల ఎన్నిక నిర్వహించారు. 94 వార్డులకు, 25 బూత్‌లకు, 8 గ్రామాలకు ఇన్‌ఛార్జిలను ఎన్నుకున్నారు. రామ్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: నడకుదురులో పందులను గ్రామంలోకి వదిలేస్తుండటంతో ఇళ్ల పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నాయి. - **కృష్ణమూర్తి**

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి వారిజకు చెప్పగా పందుల యజమానులకు అవగాహన కల్పించారు. – న్యూస్‌టుడే, కరప

సమస్య: గొల్లప్రోలు దేవీనగరంలో కాలువ పూడుకుపోయి మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. - **స్థానికులు**

పరిష్కారం: పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో పూడిక తీయించారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: పిఠాపురంలోని మిరపకాయల వీధి మురుగు కాలువల్లో పూడిక పెరిగిపోయి, అధ్వానంగా ఉన్నాయి. - **రమేష్**

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా కార్మికులతో కాలువలు శుభ్రం చేయించారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: స్థానిక గౌరీకోనేరుకాలనీ రహదారిపై చెత్తకుప్పలు తొలగించక దుర్వాసన వస్తోంది. చర్యలు తీసుకోవాలి. - **రాజు**

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు చెప్పగా చెత్త తొలగింపునకు చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: రమణయ్యపేట పంచాయతీ గైగోలుపాడులోని మురుగు కాలువల్లో పూడిక తీయడం లేదు. - **సూర్యప్రకాశరావు**

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి పాండురంగారావుకు చెప్పగా శుభ్రం చేయించారు. – న్యూస్‌టుడే, రమణయ్యపేట

సమస్య: ఉప్పాడ గ్రామం పాతమార్కెట్ వీధిలో తాగునీటి ట్యాంకు వద్ద తుప్పలు పెరిగిపోయాయి. - **స్థానికులు**

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి నాగన్నదొర సిబ్బందితో తుప్పలను తొలగింపజేశారు. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

సన్నద్ధ పరీక్షలు నిర్వహించండి

సామర్లకోట: పదో తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజూ స్లిప్ టెస్టులు నిర్వహించాలని ఎంఈవో శివరామకృష్ణయ్య ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం వేట్లపాలెం ఉన్నత పాఠశాలలో విద్యాప్రమాణాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. హెచ్‌ఎం అనురాధ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు పురస్కారంపై వర్మ హర్షం

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రతిష్ఠాత్మక ‘బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్’ అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణమని మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు. గొల్లప్రోలులో గురువారం ఆయన మాట్లాడుతూ ‘ది ఎకనామిక్ టైమ్స్’ అందించే అవార్డు ఈ సారి చంద్రబాబుకు రావడం హర్షణీయమన్నారు. నాయకులు సుబ్బారావు, సన్యాసిరావు, మాణిక్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాలుడి వైద్యానికి విద్యార్థుల సాయం

బాలుడి తల్లికి నగదు అందిస్తున్న ప్రకాష్ తదితరులు

సామర్లకోట: కిడ్నీల వ్యాధితో బాధపడుతున్న నాలుగేళ్ల బాలుడు సాయికుమార్‌కు వైద్యం నిమిత్తం సామర్లకోట ప్రతిభ విద్యానికేతన్ విద్యార్థులు గురువారం రూ.50 వేల ఆర్థిక సాయం గురువారం అందజేశారు. తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులు కూడబెట్టి పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ చేతుల మీదుగా అందించారు.

ఆలయ మార్గంలో అపాయకరంగా తీగ

పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయ కూడలి నుంచి చంద్రశేఖరస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో సీసీ కెమెరాలకు సంబంధించిన నెట్‌వర్క్ తీగ రోడ్డుకు అడ్డంగా వేలాడుతోంది. అది తగిలి పలువురు ద్విచక్ర వాహనదారులు కింద పడి గాయాలపాలయ్యారు. పురపాలిక కమిషనర్ శ్రీవిద్య చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సామర్లకోట

20న విద్యుత్తు సరఫరాకు అంతరాయం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: తాళ్లరేవు ఉపకేంద్రం పరిధిలో ఈ నెల 20న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు ఉండదని ఈఈ ఉదయ్ భాస్కర్ తెలిపారు. పి.మల్లవరం, పత్తిగొంది, జార్జిపేట, ఎంఎల్‌కే నగర్, నీలపల్లి, పోలేకుర్రు, భైరవపాలెం, కోరింగ, తాళ్లరేవు గ్రామాల ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

కోళ్ల వ్యర్థాల ఆటో స్వాధీనం

సర్పవరం: సర్పవరం శివారులో చికెన్ షాపుల నుంచి సేకరించిన కోళ్ల వ్యర్థాలను సామర్లకోటకు చెందిన బాలకృష్ణ ఆటోలో చేపల చెరువులకు మేతకు తరలిస్తుండగా మత్స్యశాఖ అధికారి మధుబాబు పట్టుకున్నారు. కేసు నమోదు చేశామని ఏఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

వ్యాపార సంస్థల్లో సీసీ కెమెరాలు పెట్టాలి

కాజులూరు: వ్యాపార సంస్థల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్‌కుమార్ కోరారు. గురువారం గొల్లపాలెంలో లక్ష్మీ గణపతి వర్తక సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు.

చోరీ కేసులో ఏడాది జైలు

పెద్దాపురం: ద్విచక్ర వాహనాల చోరీ కేసులో అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం వణకరాయి ప్రాంతానికి చెందిన అప్పారావుకు ఏడాది సాధారణ జైలుశిక్ష, రూ.1,000 జరిమానా విధించారు. ఈ కేసుకు సంబంధించి పెద్దాపురం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎల్.దేవీరత్నకుమారి గురువారం తీర్పునిచ్చినట్లు ఎస్సై మౌనిక తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కరప: తాళ్లరేవు మండలం చొల్లంగిపేటకు చెందిన లోవరాజు(39) ఈ నెల 2న కరప మండలంలోని కొంగోడులో పని వెళ్లాడు. ఆటోలో ఇంటికి వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో ఎడమ కాలుకు తీవ్ర గాయమైంది. ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సకు చేరాడు. అక్కడ ఖర్చులు భరించలేక కుటుంబ సభ్యులు 17న కాకినాడ జీజీహెచ్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతిచెందాడు. అతని సోదరుడు గోవిందు ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని ఎస్సై సునీత తెలిపారు.

పర్యటక కేంద్రానికి పరికరం

తాళ్లరేవు: చొల్లంగి పర్యాటక కేంద్రానికి రెండు సురక్షిత తాగునీటి ఫిల్టర్లను చొల్లంగి యూనియన్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ గురువారం అందించారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

తాళ్లరేవు: కార్యకర్తలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని భాజపా జిల్లా నేత అడబాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. కేశవపురంలో విజయకుమార్ నివాసంలో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు.

since 1879 bd బోంబేడయింగ్

స్టాకిస్టు విశ్వ ఫ్యాషన్స్, కాకినాడ 3వ వార్షికోత్సవ సేల్

19, 20 & 21 డిసెంబర్ 3 రోజులు మాత్రమే

కింగ్‌సైజ్ డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 2999 | క్వీన్‌సైజ్ డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 2699

1 కొనండి 2 ఉచితం

మీడియం డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ 2కొనండి 60% డిస్కౌంట్ పొందండి. | రూ.799కు సింగిల్ బెడ్‌షీట్స్ 3కొనండి కేవలం రూ.1000లు మాత్రమే

ప్యాంట్ బిట్స్ 3 కొనండి కేవలం రూ.1000లు మాత్రమే | పిల్లో 1కొనండి 1ఉచితం

ఫ్లోర్‌మాట్స్ 1కొనండి 1ఉచితం | రూ.799కు టర్కిష్‌టవల్ రూ.299కు మాత్రమే

రూ.300ల పిల్లో కవర్సు పెయిర్ 1కొనండి 1ఉచితం | సుందరం / శ్రీమాన్ లుంగి 1కొనండి 1ఉచితం

గమనిక: ప్రత్యేక స్కీములున్న వాటికి 15% డిస్కౌంట్ వర్తించదు.

విశ్వ ఫ్యాషన్స్ SRMTఎదురుగా, మెయిన్‌రోడ్, కాకినాడ. ఫోన్: 9948529399

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD | సర్పవరం రోడ్ శాఖ కాకినాడ

APPENDIX - IV {RULE-8(1)}

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ... [illegible] ... రూ. 15,49,038/- ... 22.09.2025 ... తేదీ.12-12-2025 ... తా. 11.12.2025 నాటికి రూ.15,70,877/- ... 12.12.2025 ... [illegible]

“మేము SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8) ... [illegible]

స్థిరాస్తి వివరములు

కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, ... సర్వే నెం. 250-1, ... 1063006523 ... 54 చ.గ.ల ... డోర్ నెం. 6-1-43/1 ... తూర్పు: రోడ్ - 17'8" ... 27'4" ... [illegible]

ప్రదేశం: కాకినాడ | సం/- అధీకృత అధికారి,

తేదీ: 12.12.2025 | ఇండియన్ బ్యాంక్, కాకినాడ శాఖ, కాకినాడ జిల్లా.

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

నేడు జగ్గంపేటలో ప్రజాదర్బార్

జగ్గంపేట గ్రామీణం: జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఏవియస్ చంద్రశేఖర్ తెలిపారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారన్నారు.

జేపీయల్-6 క్రికెట్ పోటీలు ప్రారంభం

జగ్గంపేట గ్రామీణం: గుర్రంపాలెం రోడ్డులో ఉన్న గ్రౌండ్‌లో జగ్గంపేట ప్రీమియర్ లీగ్(జేపీయల్) సీజన్-6 క్రికెట్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు జీను మణిబాబు క్రీడలను ప్రారంభించారు. జగ్గంపేట టౌన్ నుంచి ఆరు జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. మొదటి బహుమతి రూ.10 వేలు, ద్వితీయ 8వేలు, తృతీయ రూ.7 వేలు, షీల్డు అందించనున్నారు. మూర్తి, నాగేంద్ర, ఆశీర్వాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు

సూచనలు చేస్తున్న ప్రిన్సిపల్ సునీత

ఏలేశ్వరం: నూతన సాంకేతికతను అధ్యాపకులు అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.సునీత కోరారు. ఏఐపై అధ్యాపకుల్లో అవగాహన కల్పించేందుకు మూడ్రోజుల శిక్షణ శిబిరాన్ని ఆమె గురువారం ప్రారంభించారు. రాష్ట్ర సంయుక్త సంచాలకులు సీహెచ్ కృష్ణ దూరదృశ్య విధానంలో నూతన ఆవిష్కరణలపై ముందుగా గురువులే పట్టు సాధించాలన్నారు. కన్వీనర్లుగా ప్రగడ ప్రయోగమూర్తి, కె.సురేశ్ వ్యవహరిస్తున్నారు. జగ్గంపేట ప్రిన్సిపల్ చెన్నారావు, తదితరులు హాజరయ్యారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

మరమ్మతులు అవసరం

సమస్య: మండలంలోని తిరుమాలి గ్రామం వెళ్లే రహదారి గోతులు పడింది. రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. మరమ్మతులు చేయించాలి. **- హరిశంకర్, తిరుమాలి**

సమాధానం : సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తాను. రహదారికి మరమ్మత పనులు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం. **- సూతి కృష్ణ ప్రసాద్, సర్పంచి, తిరుమాలి**

– న్యూస్‌టుడే, ఏలేశ్వరం

పంపు బాగు చేయరూ..!

సమస్య: శృంగవృక్షం నుంచి కోడాడ వెళ్లే దారిలో చేతిపంపు మరమ్మతులకు గురైంది. దీంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. **- నాగు, గ్రామస్థుడు**

సమాధానం: పంచాయతీ సిబ్బందిని పంపి చేతిపంపునకు మరమ్మతులు చేయిస్తాం. **- ప్రేమ్, పంచాయతీ కార్యదర్శి**

– న్యూస్‌టుడే, తొండంగి

రూ.కోట్లలో పన్ను బకాయిలు

• ఇప్పటికి సగమే వసూళ్లు.. అభివృద్ధిపై ప్రభావం

న్యూస్‌టుడే – తుని, ఏలేశ్వరం

తుని పురపాలక సంఘం బకాయిల బండ మోయలేకుంది. ఏళ్లుగా దుకాణాల అద్దెలు, ఇంటి, ఖాళీ స్థల పన్నులు (వీఎల్‌టీ) సక్రమంగా వసూలు కాకపోవడంతో ఖజానా జవసత్వాలు కోల్పోతోంది. ఈ ఆర్థిక సంవత్సరం (మార్చి 2026) ముగిసేనాటికి రూ.12 కోట్ల వరకు రాబట్టాల్సి ఉంది. దీనిలో రూ.6 కోట్లకు పైగా మొండి బకాయిలే ఉండడం గమనార్హం. ఏలేశ్వరం నగర పంచాయతీది ఇదే తీరు.. పట్టణంలోని 20 వార్డుల నుంచి ఆస్తి, తాగునీటి సరఫరా తదితర విభాగాల నుంచి రూ.2.60 కోట్ల ఆదాయం రావాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం ఇందులో సగం మాత్రమే వసూళ్లయ్యాయి. ఏనాడూ పూర్తిగా వసూళ్లయిన దాఖలాల్లేవు. దీంతో అభివృద్ధికి అవరోధం ఏర్పడుతోంది. నగర పంచాయతీకి దుకాణ సముదాయాల్లేవు. కేవలం పన్నులతోనే ఆదాయం.

వడ్డీలతో తడిసిమోపెడు...

ఏటా పురపాలక సంఘానికి చెల్లించాల్సిన పన్నులు, అద్దెలు సకాలంలో చెల్లించకుంటే ఆన్‌లైన్లో రూ.100కు రూ.2 చొప్పున వడ్డీ వేస్తారు. అనేక మంది స్పందించకపోవడంతోనే అసలు, వడ్డీ కలిసి ఎక్కువైంది. ● పట్టణంలో పురపాలక సంఘం దుకాణాలు 615 ఉండగా ఈ ఏడాది పన్ను కట్టాల్సినవి రూ.2.28 కోట్లు, పాత బకాయిలు రూ.2.30 కోట్లు వసూలు కావాల్సి ఉంది. ● ఆస్తిపన్నుకు సంబంధించి 13,122 అసెస్‌మెంట్ల నుంచి రూ.4.02 కోట్లు రాబట్టాల్సి ఉంది. దీనిలో పాత బకాయిలు రూ.1.93 కోట్లు ఉంది. అందులో ప్రభుత్వ కార్యాలయాల నుంచి రాబట్టాల్సినది భారీగా ఉంది. ● ఖాళీ స్థలాలు 1,765 ఉండగా ఏటా రూ.49 లక్షలు పన్ను వసూలు కావాల్సి ఉంది. అయితే పాత బకాయిలతో కలిపి రూ.1.03 కోట్లు రాబట్టాల్సి ఉంది. ● నీటి ఛార్జీలు 5,562 ఇంటి కొళాయిల నుంచి ఏటా రూ.66.42 లక్షలు వసూలు చేయాల్సి ఉంది. అయితే దీనికి వడ్డీ మినహాయింపు ఉండటంతో అనేక మంది ఆస్తి పన్ను చెల్లించి దీన్ని వదిలేస్తున్నారు. దీంతో రూ.1.25 కోట్ల వరకూ బకాయిలు పేరుకుపోయాయి.

ఏలేశ్వరంలో ఖాళీ స్థలం

బకాయిదార్లకు నోటీసులు ఇచ్చాం

ఎన్నో ఏళ్ల పన్నులు, అద్దెలు, నీటి ఛార్జీలు బకాయిలున్న వారికి నోటీసులు జారీ చేశాం. సకాలంలో చెల్లించి సహకరించాలి. లేకుంటే శాఖాపరంగా చర్యలు తీసుకుంటాం. ఏలేశ్వరంలో ఈ దఫా అన్ని రకాల పన్నులను పూర్తి స్థాయిలో రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నాం **- వలీ, పురపాలక ఆర్వో, తుని. సూర్యప్రకాశరావు, కమిషనర్, ఏలేశ్వరం**

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఏలేశ్వరం: యర్రవరం విద్యుత్తు ఉపకేంద్రంలో 20న నిర్వహణ పనులు జరుగుతాయని ఈఈ బి.వీరభద్రరావు చెప్పారు. తిరుమాలి, యర్రవరం, పేరవరం, సిరిపురం, చిన్నింపేట గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామన్నారు.

20న విశ్వశాంతి హోమం

తుని పట్టణం: పాతబజార్‌లో ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో 20న విశ్వ గోశాంతి హోమం నిర్వహిస్తున్నట్లు ఛైర్మన్ కుక్కడపు బాలాజీ తెలిపారు. శనివారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 వరకు జరిగే ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు.

21న వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ

ఏలేశ్వరం: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం కాకినాడ రామారావు పేటలో జరుగుతుందని భాజపా జిల్లా పూర్వ కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఏలేశ్వరంలో గురువారం ప్రకటన విడుదల చేస్తూ కత్తిపూడి నుంచి కాకినాడకు ద్విచక్ర వాహన ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు.

మల్లిసాలలో నూతన ప్రార్థన మందిరం

నవీన్‌ను గజమాలతో సత్కరిస్తున్న పార్టీ శ్రేణులు

జగ్గంపేట గ్రామీణం: మల్లిసాలలో నూతనంగా నిర్మించిన ప్రార్థన మందిరాన్ని తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ గురువారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన ఆకుమర్తి గణేష్ రూ.20 లక్షలతో మందిరం నిర్మించగా దైవజనులు ప్రార్థనచేసి ప్రారంభించారు. యస్‌వియస్ అప్పలరాజు, జీను మణిబాబు, పైడిపాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నవీన్‌కు సత్కారం..: తెదేపా జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్‌కుమార్‌ను రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు ఘనంగా సత్కరించారు. జగ్గంపేట పార్టీ కార్యాలయానికి చేరుకుని నవీన్‌ను గజమాలతో సత్కరించి మిఠాయిలు పంచారు.

మెగా క్రిస్మస్ వేడుకలు

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడిలో మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మెగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.సామ్యేల్, ఉపాధ్యక్షులు కేపీసామ్యేల్, కార్యదర్శి జ్యోతిబాబు, కన్వీనర్ గంటా భాస్కర్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాస్టర్స్ కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా చర్చీస్ ఆఫ్ క్రైస్ట్, లెనోరా విద్యాసంస్థల డైరెక్టర్ జాన్‌రత్నం పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు.

యూరియా అందజేత

ప్రత్తిపాడు: టి.రాయవరంలో ఈ-క్రాప్‌లో నమోదైన రైతులకు ఎమ్మెల్యే సత్యప్రభ 3.5 క్వింటాళ్ల యూరియాను గురువారం పంపిణీ చేశారు. సర్పంచి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ బోర్డు వైస్ ఛైర్మన్ కొమ్ముల కన్నబాబు, సొసైటీ అధ్యక్షుడు వరుపుల రామకృష్ణ, ఏడిఈ ప్రసాద్ పాల్గొన్నారు.

బాధితులకు సాయం

పెద్దిపాలెంలో అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే సత్యప్రభ గురువారం వంటపాత్రలు, దుస్తులు, నిత్యావసరాలను అందజేశారు.

ఫొటోగ్రాఫర్లు వృత్తి నైపుణ్యం పెంచుకోవాలి

తుని పట్టణం, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా ఫొటోగ్రాఫర్లు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని పురపాలక చైర్‌పర్సన్ నార్ల భువనసుందరి అన్నారు. పట్టణంలోని విరాజ్ ఫంక్షన్ హాల్లో ఫ్యూజీ ఫిలిం కెమెరా కార్యశాలను ఆమె గురువారం ప్రారంభించారు. ఏపీవీడియోగ్రాఫర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పోసిన వీరేంద్ర కుమార్, ఎండీ ముజీర్, వీరవెంకట సత్యనారాయణ చిన్ని, బెక్కం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై పోరాటం

సమావేశంలో మాట్లాడుతున్న చిట్టిబాబు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: రైతుల సమస్యల పరిష్కారానికి సమష్టిగా పోరాడతామని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా సమావేశం స్పష్టం చేసింది. సంఘ్ అధ్యక్షుడు రామిశెట్టి రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా నేతలు యల్లపు సూర్యనారాయణ, నీలగిరి చిట్టిబాబు, కంపర్ల నాగేశ్వరరావు కాకిరెడ్డి వీర్రాజు, కేబీవీ సత్యనారాయణ, భాజపా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు సింగిరెడ్డి సత్తిరాజు తదితరులు ప్రసంగించారు. పొలాల్లో విద్యుత్తు స్తంభాలు, తీగలు ప్రమాదకరంగా ఉన్నా చర్యలు లేవని అన్నారు. అధికారులు రైతులతో కలిసి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి సమస్యలను గుర్తించాలన్నారు. కిసాన్ సంఘ్ రాష్ట్రస్థాయి ఆందోళనలో భాగంగా జనవరి 5న కలెక్టరేట్ ముందు జరిగే నిరసనలో ప్రతిరైతు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏడీఈ కార్యాలయంలో సంఘ్ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: దివ్య

కాకరాపల్లిలో అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే దివ్య

కోటనందూరు, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. కాకరాపల్లిలో గురువారం ఆమె ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి 76 వినతులు స్వీకరించారు. రూ.17 లక్షల ఉపాధి నిధులతో గ్రామాభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నాయకులు యనమల రాజేష్, బంటుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆటలపైనా దృష్టి సారించాలి: ఎమ్మెల్యే

నృత్యం చేసిన చిన్నారులతో ఎమ్మెల్యే సత్యప్రభ

శంఖవరం: విద్యార్థులు ర్యాంకులు, మార్కులతో పాటు ఆటలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. కత్తిపూడి భాష్యం పాఠశాల వద్ద గురువారం ఆమె జోనల్ స్థాయి ఆటల పోటీలను ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు, నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్, బద్ది రామారావు, పర్వత సురేష్, గాబు సుభాష్, గోవిందరాజులు, ప్రిన్సిపల్ దనార్జున్, వేణు, పాల్గొన్నారు. విజేతలకు ఎంఈవో రమణ బహుమతులు అందజేశారు.

ప్రతిభ చూపి.. బహుమతులు సాధించి..

• 'ఈనాడు -ఈటీవీ' ఆధ్వర్యంలో పోటీలు

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్లో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు గురువారం జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాల్లో ఉన్న ప్రశ్నలకు విద్యార్థులు తమ మెదడుకు పదును పెట్టి మంచిగా సమాధానాలు రాశారు. స్కూలు ఉపాధ్యాయులే న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈపోటీల్లో కె.దార చంద్ర, కె.రిషిక్, డి.నిఖిల్ వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ కెవి దుర్గాదాస్, కరస్పాండెంట్ కెఎస్‌వి రంగారావు, ఏవో ఎ.నారాయణమూర్తి, ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు.

బహుమతులతో విజేతలు

సిద్ధార్థ పాఠశాలలో సమాధానాలు రాస్తున్న విద్యార్థులు

'మంచు కొండల్లో చలచల్లగా'...

కేరింతలు కొడుతున్న చిన్నారులు

తుని: చల్లటి వాతావరణంలో చిన్నారులు ఆనందంగా గడిపారు. శ్రీప్రకాష్ విద్యానికేతన్ స్కూల్ ఎలిమెంటరీ విభాగాల్లో ప్రస్తుత చలి కాలం ప్రాధాన్యత వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మంచుకొండల మాదిరిగా సెట్ వేసి అక్కడుండే జంతువులు, ఈ కాలంలో దొరికే వివిధ రకాల పండ్లు, ఉన్ని దుస్తులతో చలి నుంచి రక్షణ, చలి మంటతో వెచ్చదనాన్ని ఆస్వాదించడం బొమ్మల రూపంలో వివరించారు.

ప్రజా పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

తునిలో ప్రదర్శన నిర్వహించిన నాయకులు

తుని, రౌతులపూడి, ప్రత్తిపాడు, జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా పోరాటాలతోనే సమస్యల పరిష్కారమవుతాయని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి కె.ఆనార్జన్ అన్నారు. వినోద్ మిశ్రా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గురువారం సెంటర్‌లో నివాళి అర్పించారు. ● రౌతులపూడి సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ కార్యాలయంలో వినోద్‌మిశ్రా చిత్రపటానికి పార్టీ నేతలు సామిరెడ్డి నారాయణమూర్తి, తిపరల రత్నం, సందిరి కుమారి నివాళి అర్పించారు. ● మిశ్రా ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడతామని లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మానుకొండ లక్ష్మీబాబు, జిల్లా కమిటీ సభ్యుడు తాడి నాగేశ్వరరావు తదితరుల అన్నారు. పాండవులపాలెం, పొదురుపాక, కిత్తమూరిపేట తదితర గ్రామాల్లో లిబరేషన్ శ్రేణులు మిశ్రాకు నివాళులర్పించారు. ● బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి శ్రమించిన కామ్రేడ్ వినోద్‌మిశ్రా ఆశయాలు కొనసాగించాలని సీపీఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు ఏగుపాటి అర్జునరావు పిలుపునిచ్చారు. గోవిందపురం గిరిజన కాలనీలో గురువారం వినోద్ మిశ్రా వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ప్రమాదం జరగక ముందే సరిచేయరూ..!

తాళ్లూరు, నీలాద్రిరావుపేట గ్రామాల్లో రహదారి మధ్యలో ఉన్న స్తంభాలు మరమ్మతులకు గురవుతున్నాయి. వీటిని సరిచేయడంలో ఎన్‌హెచ్ సిబ్బంది అలసత్వం వహించడంతో ప్రమాదాలకు అస్కారం ఉందని వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. – న్యూస్‌టుడే, గండేపల్లి

అడ్డదిడ్డంగా వెళ్తే ప్రమాదాలు జరగవా ?

రోజూ వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే హైవే కూడలి వద్ద అడ్డదిడ్డంగా తిరిగితే ప్రమాదాలు జరగవా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. బెండపూడి ప్రధాన కూడలి వద్ద గురువారం ఓ లారీ అడ్డంగా వెళ్తూ తోటి వాహనదారులను ఆందోళనకు గురి చేసింది. సంబంధిత అధికారులు వీటిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తొండంగి

వలతో పంటకు రక్షణ..

గ్రామీణ ప్రాంతాల్లో పంటలను కాపాడుకునేందుకు రైతులు వివిధ రకాలుగా ప్రయత్నిస్తున్నారు. కోతుల బెడద ఎక్కువై పంటలకు నష్టం వాటిల్లుతుండటంతో చామవరం సమీపంలో పొలం చుట్టూ వలవేసి కాపాడుకుంటున్నారు. – న్యూస్‌టుడే, తుని గ్రామీణం

విద్యార్థులకు గుర్తింపు కార్డుల అందజేత

కోటనందూరు: కోటనందూరు పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం అప్పారావు ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు గుర్తింపుకార్డుల పంపిణీ జరిగింది. మాజీ ఎంపీపీ చిరంజీవిరాజు, ఉపసర్పంచి కోమలి, ఏఎంసీ వైస్ చైర్మన్ వెలగా కృష్ణారావు, విద్యాకమిటీ చైర్మన్ వందల శ్రీను, తదితరులు విద్యార్థులకు ఐడీ కార్డులను అందజేశారు.

మట్టి నమూనా సేకరణ

కిర్లంపూడి: జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షలపై తామరాడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సామర్లకోట భూసార పరీక్షాకేంద్రం అధికారి ఎన్.విజయకుమార్ పరీక్షా విధానాలపై అవగాహన కల్పించారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొని ఒకరికి గాయాలు

తొండంగి, న్యూస్‌టుడే: హైవేపై ఓ ద్విచక్ర వాహనాన్ని మరో ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో ఓ యువకుడికి గాయాలయ్యాయి. వివరాలివీ.. ఒన్నిపూడి గ్రామానికి చెందిన దత్తస్వామి సొంత పనులపై విశాఖపట్టణం వెళ్లి తిరుగు ప్రయాణంలో స్వగ్రామం వస్తుండగా గురువారం బెండపూడి ఆర్చి సమీపంలో ముందు వెళ్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో అతనికి గాయాలయ్యాయి. స్థానికులు 108లో వైద్యం నిమిత్తం తుని పంపారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

తుని పట్టణం: ఎమ్మార్‌పేటకు చెందిన గృహిణి తన భర్త అదనపు కట్నం కోసం వేధిస్తున్నట్లు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై పాపారావు తెలిపారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేటకు చెందిన సురేష్‌తో 2021లో ఆమెకు వివాహం కాగా ఓ బాబు కూడా ఉన్నాడన్నారు. అయితే తరచూ వేధిస్తుండటంతో ఆమె ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామన్నారు.

మోసం చేశారని ఫిర్యాదు

తుని, న్యూస్‌టుడే: ఇద్దరు వ్యక్తులు రూ.6.70 లక్షలు తీసుకుని మోసం చేశారని మండలంలోని ఎస్.అన్నవరానికి చెందిన ఎస్.శివప్రసాద్ ఫిర్యాదు చేశారని ఎస్సై పాపారావు తెలిపారు. పెంటకోట రోడ్డులోని ఓ బంగారు దుకాణానికి చెందిన వారమని చెప్పి పి.వెంకట గోవిందు, ఎల్.శ్రీను 2022 నుంచి పలు దఫాలుగా డబ్బులు తీసుకున్నారన్నారు. డబ్బులు ఇవ్వాలని నిలదీయగా నకిలీ బ్రాస్‌లెట్, గొలుసు, ఉంగరం ఇచ్చి మోసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బాల్య వివాహాలకు సహకరిస్తే నేరం

గండేపల్లి: బాల్య వివాహాలకు సహకరించినా, చేసుకున్నా చట్టరీత్యా నేరమని సీడీపీవో పూర్ణిమ తెలియజేశారు. మురారి పాఠశాలలో గురువారం బాల్యవివాహ ముక్తభారత్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో యూనిఫైడ్ కుటుంబ సర్వే

గండేపల్లి: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను 18 గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు చేస్తున్నారని ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఈ సర్వేలో గ్రామంలో ఉన్న కుటుంబాల వివరాలు, వారి ఆస్తుల తదితరాలను యాప్‌లో నమోదు చేస్తున్నారు.

ఇంధన పొదుపుపై వ్యాసరచన

రౌతులపూడి, న్యూస్‌టుడే: జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఎ.మల్లవరం గురుకుల పాఠశాలలో ఏఈ చిన్నబాబు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ నిర్మల సాయి బహుమతులు అందజేశారు.

ప్రకటన

నా క్లయింటు అయినటువంటి అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలం, పాయకరావుపేట గ్రామ కాపురస్తులు **చిక్కాల లోవరాజు** గారి కుమారుడు **శ్రీనివాసరావు** గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

కాకినాడ జిల్లా, తుని మండలం, మరువాడ గ్రామ కాపురస్తులైన కొప్పిసీడి సూర్యనారాయణ, S/o తిరుపతిస్వామి, కొప్పిసీడి చక్ర ప్రసాద్, S/o నరసింహమూర్తి, కొప్పిసీడి సత్యనారాయణ, S/o అప్పారావు, కొప్పిసీడి నాగేశ్వరరావు, S/o లేటు కృష్ణస్వామి, కొప్పిసీడి శ్రీను, S/o వెంకటరమణ, కొప్పిసీడి మహేశ్వరరావు, S/o అప్పారావు అను వార్లు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని మా క్లయింటుకు అమ్మజూపగా మా క్లయింటు ది.12.12.2024న రూ.16,00,000లు చెల్లించి వారి వద్ద నుండి క్రియ అగ్రిమెంటు వ్రాయించుకొనియున్నారు. పై ఆసామీలకు మా క్లయింటు మిగతా కొదువ సొమ్ము చెల్లించడానికి సిద్ధపడినప్పటికి పై ఆసామీలు రిజిస్ట్రేషను చేయుటకు నిరాకరించినందున వారిపై మా క్లయింటు మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఓ.ఎస్ నెం.51/2025రుగా దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా పెండింగులో వున్నది. సదరు పై విషయాలను మరుగుపరచి పై ఆసామీలు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై క్రయ విక్రయములు జరుపుచున్నట్లుగా మా క్లయింటుకు తెలియవచ్చినది. ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరైనసూ ఎటువంటి క్రయవిక్రయాలు జరిపినసూ చట్ట ప్రకారం చెల్లనేరదని యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు:

కాకినాడ జిల్లా, తుని స.రి.లో చేరిన, తుని మండలం, రేఖవానిపాలెం గ్రామ పంచాయితీ, మరువాడ గ్రామం తాలూకు సర్వే నెం. 103-2ఏరు దాఖలా పూరా య. 0.55ట్లులో య.0.39ట్లు జిరాయితీ భూమికి హద్దులు: **తూర్పు :** గెడ్డ మరియు దారి మార్గం; **దక్షిణం :** దొడ్డా నూకరత్నం గారి భూమి; **పడమర :** తుని నుండి నర్సీపట్నం పోవు రోడ్డు; **ఉత్తరం :** దారి మార్గం ఆవల కొండ

సలుగు కృష్ణ శేఖర్, అడ్వకేట్
లింగాలతోట కాలనీ, పాయకరావుపేట - 531126,
అనకాపల్లి జిల్లా, సెల్: 98483 54568, 92912 31914

మహిళల భద్రత, అగ్ని ప్రమాదాలపై చైతన్యం

జగ్గంపేట గ్రామీణం: అక్షర కళాశాలలో మహిళల హక్కులు, భద్రతపై పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమస్య ఎదురైనపుడు మహిళలు అందుబాటులో ఉన్న పోలీసు సేవలను ఉపయోగించుకోవాలన్నారు. సీఐ వైఆర్‌కె శ్రీనివాస్, ఎస్సై రఘునాథరావు, తదితరులు పాల్గొన్నారు. ● అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాహితి స్కూల్ ఆవరణలో గురువారం వారోత్సవాల్లో భాగంగా పలు సూచనలు చేశారు.

5,079 మంది లబ్ధిదారులెక్కడ..!

• స్మార్ట్ కార్డులు తీసుకోని వైనం

కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ రేషన్‌కార్డు

న్యూస్‌టుడే, తుని గ్రామీణం: రేషన్ దుకాణాల ద్వారా సరకులు పొందేందుకు, ప్రభుత్వ పథకాల అర్హతకు కీలకమైన రేషన్ కార్డులను మరింత స్మార్ట్‌గా అందించేందుకు కూటమి ప్రభుత్వం చొరవచూపింది. వీటిని గత రెండు నెలల కిందట మంజూరు చేసింది. అయితే వాటిని పలువురు లబ్ధిదారులు తీసుకోకపోవడం గమనార్హం. వారి చిరునామాల కోసం అధికారులు ఆరా తీస్తున్నా సమాచారం తెలియక గందరగోళ పరిస్థితి నెలకొంది. మరో రెండు వారాలులోగా వీటిని తీసుకోకుంటే వెనక్కి పంపే పరిస్థితి ఉందని ఎంఎస్‌వో రాజు తెలిపారు.

నియోజకవర్గంలో స్మార్ట్‌కార్డుల తీరు ఇలా...

మండలం	మంజూరు	పంపిణీ	మిగిలినవి
తుని	40,036	37,305	2,731
తొండంగి	28,374	26,669	1,705
కోటనందూరు	15,595	14,952	643
మొత్తం	84,005	78,926	5,079

ఉద్యాన రైతులకు మేలు

తొండంగి: ఉద్యాన రైతులకు కూటమి ప్రభుత్వంలో అన్ని విధాలుగా మేలు జరుగుతుందని తుని డివిజన్ ఆత్మ కమిటీ ఛైర్మన్ నరహరశెట్టి సూర్యప్రకాష్ అన్నారు. మామిడి, పామాయిల్ రైతులతో ఉద్యానశాఖాధికారి సుజాత ఆధ్వర్యంలో పీఈచిన్నాయిపాలెంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

విత్తన శుద్ధితో తెగుళ్లు దూరం

శంఖవరం: విత్తన శుద్ధితో తెగుళ్లను దూరం చేయవచ్చని వ్యవసాయాధికారి గాంధీ అన్నారు. శృంగధార జాతీయ ఆహార భద్రత, పోషక మిషన్‌లో భాగంగా గురువారం సామూహిక ప్రదర్శన క్షేత్రంలో విత్తనశుద్ధి ప్రాధాన్యతను వివరించారు.

నూతన వంగడాల సాగుపై దృష్టి

తుని గ్రామీణం: తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి ఇచ్చే వరిలోని నూతన వంగడాల వినియోగంపై రైతులు దృష్టిసారించాలని ఎరువాక కేంద్ర శాస్త్రవేత డా.శర్మ సూచించారు. చామవరం గ్రామంలో సాగుచేసిన ఆర్జీఎల్ 7034 రకం వరిసాగులో బుధవారం పంటకోత ప్రయోగం నిర్వహించారు.

శ్రద్ధాంజలి

ప్రేమ, ఆప్యాయత, మంచితనం, దయాగుణం మూర్తీభవించిన మమతల పెన్నిధి, మా ఇంటి దీపం
శ్రీమతి మేకా వరలక్ష్మి గారు
ది.09-12-2025 మంగళవారం స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రీమతి మేకా వరలక్ష్మి గారు
W/o మేకా సత్యారావు గారు

కుమారులు : మేకా రవికుమార్, మేకా శ్రీనివాస్ | కోడళ్లు : శ్రీలత - అన్నపూర్ణ
కుమార్తె : కొడవటి గంగాభవాని | అల్లుడు : వీరభద్రరావు (లేటు)
మనుమలు, మనుమరాండ్రు: మేకా లిఖిత్‌కుమార్, మేకా వినేష్‌కుమార్, మేకా వంశిత, కంటిపూడి శ్రీవల్లి, విశ్వనాథ్ (హైదరాబాద్), చుండ్రు శ్రావ్య, సతీష్ (లండన్)
మునిమనుమడు : కంటిపూడి కార్తికేయ మరియు బంధుమిత్రులు

పెద్దకార్యం: ది.20-12-2025 శనివారం, గండేపల్లి మండలం, మురారి గ్రామంలో మా స్వగృహం నందు జరుగును.

నిధులు మూట కట్టుకుంటున్నారు

■ నేతలకు కల్పతరువుగా బసాపురం ట్యాంకు
■ మట్టి పనులకు రూ.4 కోట్లు

బసాపురం కుంట లోపలి భాగంలో ఇసుక బస్తాలతో అడ్డుకట్ట పనులు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ ప్రజలకు నీళ్లు అందించాల్సిన నీటి కుంట.. నేతలకు కాసుల పంట పండిస్తోంది. పట్టణ ప్రజలకు మౌలిక వసతులు కల్పించాల్సిన సాధారణ నిధులు 'కుంట'లోకి మళ్లించారు. తాత్కాలిక మరమ్మతుల పేరుతో ఇప్పటి వరకు రూ.4 కోట్ల వరకు ఖర్చు పెట్టారు. ఈ నిధులన్నీ కేవలం మట్టి పనులు, ఇసుక సంచులకు వినియోగించడం గమనార్హం. తాజాగా మళ్లీ అవే పనులకు నిధులు వినియోగిస్తున్నారు. పని విలువ రూ.40 లక్షలు దాటితే.. ప్రజారోగ్య (పబ్లిక్ హెల్త్) విభాగం చేతిల్లోకి వెళ్తుంది. ఈ నేపథ్యంలో రూ.కోటి విలువైన పనిని మూడు పార్ట్‌లుగా విభజించి.. టెండర్లు పిలుస్తున్నారు. 'స్థానిక' నేతలు దక్కించుకొని నిధులు పంచుకుంటున్నారు.

ఇప్పటికే భారీగా ఖర్చు

● పట్టణ ప్రజలకు మంచినీరు అందించేందుకు బసాపురంలో నీటి కుంట నిర్మించారు. రూ.30 కోట్లు వెచ్చించి 150 ఎకరాల్లో నిర్మించిన దీనిని 2007లో వినియోగంలోకి తీసుకొచ్చారు. తుంగభద్ర దిగువ కాల్వ నుంచి నీటిని ఇందులోకి ఎత్తి పోస్తారు. 3,110 మిలియన్ లీటర్ల నీరు నిల్వ చేసి శుద్ధి చేసి పట్టణ ప్రజలకు అందిస్తుంటారు.

● 2019 ప్రాంతంలో కుంటలో రెండు చోట్ల సీసీ పలకలు చెదిరిపోయాయి. వీటిని సరి చేసేందుకు రూ.25 లక్షల వరకు వెచ్చించారు. 2021లో కుంట లోపలి భాగంలో ఓ చోట మట్టి కట్ట జారిపోయింది. శాశ్వత పనులు చేయకుండా రూ.60 లక్షలు వెచ్చించి తాత్కాలిక పనులతో సరిపెట్టారు. 2022లో రూ.1.80 కోట్ల సాధారణ నిధులతో రివిట్‌మెంట్ పనులు చేపట్టారు. 2022-23 ప్రాంతంలో మట్టి కట్టకు ఇసుక సంచులతో అడ్డుకట్ట వేసేందుకు రూ.50 లక్షలు వెచ్చించారు.

తాజాగా అవే చేస్తూ..

● కుంట లోపలి భాగంలో 110 మీటర్ల పొడవున మూడు చోట్ల మట్టి జారిపోయింది. నీటి నిల్వ ప్రశ్నార్థకంగా మారింది. తుంగభద్ర జలాశయం గేట్ల మరమ్మతుల కారణంగా వచ్చే నెల నుంచి కొంత కాలం పాటు ఎల్లెల్సీకి నీటి సరఫరా ఆపేస్తున్నారు. కుంటలో 75 శాతం నీటితో నింపుకోవాలనే ఆలోచనతో రూ.1.15 కోట్ల వ్యయంతో మూడు చోట్ల మట్టి కట్ట పటిష్ఠత, ఇసుక బస్తాల అడ్డుకట్ట పనులు చేపడుతున్నారు. కుంటకు శాశ్వత పరిష్కారం లభించాలంటే.. లోపలి భాగంలో సీసీ పలకలు తొలగించాలి. రివిట్‌మెంట్ పనులు చేపట్టాలని నిపుణులు సూచించారు.

బంగారు కుటుంబాలు

ఆదోని మండలం గణేకల్‌లో 'బంగారు' కుటుంబాలున్నాయి.. అవును మీరు చదివింది నిజమే. గ్రామంలో ఆరు వందల నివాసాలున్నాయి.. 3,500 మంది ఉంటున్నారు. ఇక్కడ 90 శాతం మంది పేర్లు బంగారయ్య, బంగారమ్మలే. గ్రామంలోని కోవెలలో 'బంగారమ్మవ్వ' కొలువుదీరింది. అమ్మవారిని గ్రామస్థులు ఇంటి దేవతగా భావిస్తారు. మూడు రోజుల పాటు 'దేవర'ను కనుల పండువగా నిర్వహించారు. బతుకుదెరువుకు గుంటూరు, రాయచూరు, హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాలకు వెళ్లిన కుటుంబాలు గ్రామానికొచ్చారు. ఈ సందర్భంగా ఊళ్లో సందడి నెలకొంది.

– న్యూస్‌టుడే, ఆదోని గ్రామీణం

కంబదహాల్ కుర్రాడు..
ఫుట్‌బాల్‌లో దూకుడు
■ సంతోష్ ట్రోఫీకి ఎంపిక

తుంగభద్ర తీర ప్రాంతానికి చెందిన కుర్రాడు ఫుట్‌బాల్ క్రీడలో సత్తా చాటుతున్నారు. రైట్‌వింగ్ మిడ్ ఫీల్డర్ పొజిషన్‌లో దూకుడుగా ఆడుతూ.. గోల్స్ చేస్తూ జట్టు విజయంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో జిల్లా జట్టును నాలుగుసార్లు విజేతగా, ఒకసారి రన్నర్స్‌గా నిలిపారు. అంచెలంచెలుగా ఎదిగి తాజాగా సంతోష్ ట్రోఫీలో తలపడే ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికయ్యారు.

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే

పేదింట పుట్టి

- సి.బెళగల్ మండలం కంబదహాల్‌కు చెందిన నరసింహుడు ప్రస్తుతం తిరుపతిలో ఎస్వీ విశ్వవిద్యాలయంలో బీపీఈడీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఇతనికి ఊహ తెలియకముందే తండ్రి మృతి చెందారు. తల్లి వ్యవసాయ కూలి పనులు చేస్తూ కుమారుడిని చదివిస్తున్నారు.
- పాఠశాల స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు తీర్చిదిద్దారు. ఆయనే ఆర్థిక సాయం అందించి ప్రోత్సహించారు. మెరుగైన శిక్షణ కోసం తిరుపతికి వెళ్లి అక్కడ డీఎస్ఏ శిక్షకుడు వినోద్ పర్యవేక్షణలో మెలకువలు నేర్చుకుంటున్నారు.
- 2017 నుంచి 2024 వరకు పది రాష్ట్ర స్థాయి టోర్నీల్లో కర్నూలు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. 2023లో లెవెల్-8 ఫుట్‌బాల్ రెఫరీ కోర్సు పూర్తి చేశారు.

ఆటంకాలు దాటుకొని

- సంతోష్ ట్రోఫీలో పాల్గొనే రాష్ట్ర జట్టు ఎంపిక కోసం సెప్టెంబరు 9న గుంతకల్లులో, నవంబరు 3న విశాఖపట్నంలో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈనెల 4 నుంచి 15వ తేదీ వరకు విజయవాడలో జరిగిన శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు.
- అనంతపురంలో ఈనెల 17 నుంచి జరుగుతున్న సంతోష్ ట్రోఫీ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ఆడుతున్నారు.
- ఈనెల 22 నుంచి 27వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలో జరగనున్న సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో ఎస్వీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు.

65 ఏళ్ల వయస్సు..
ఆధ్యాత్మిక యాత్ర

దిల్లీకి చెందిన 65 ఏళ్ల మనోజ్‌కుమార్ దీక్షిత్ సంపూర్ణ భారత్ సైకిల్ యాత్రలో భాగంగా గురువారం జొన్నగిరికి చేరుకొన్నారు. వ్యవసాయం, వ్యాపారాలు చేసిన ఆయన దేశ ప్రజలకు ఏదో ఓ సందేశం ఇవ్వాలనే ఉద్దేశంతో సైకిల్‌పై బయలుదేరారు. హరిద్వార్ నుంచి చేపట్టిన యాత్ర ఆరంభించి ఇప్పటికి 21 నెలలు కావొస్తోంది. దేశ వ్యాప్తంగా 11 జ్యోతిర్లింగాలను ఆయన దర్శించుకొన్నారు. చివరగా శ్రీశైలంలోని మల్లికార్జున స్వామి దర్శనానికి వెళ్తున్నారు.

–ఈనాడు కర్నూలు, న్యూస్‌టుడే, తుగ్గలి

ఇంటి వద్దకే ఆర్టీసీ పార్సిల్ సేవలు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ఆర్టీసీ డోర్ డెలివరీ మహోత్సవాలను ఈనెల 12 నుంచి 19వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులు గురువారం తెలిపారు. కౌంటర్‌కు పది కిలోమీటర్ల పరిధిలో 50 కిలోల వరకు పార్సిళ్లను చేర్చుతామన్నారు.

బస్టాండ్లలో బాధలు చెప్పండి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ప్రజా సమస్యలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. వాటిని సత్వరం పరిష్కరించేలా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బస్టాండ్లలో ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీస్తోంది. విజయవాడలో ప్రత్యేకంగా 'సెంట్రల్ కంప్లెయింట్ సెల్' ఏర్పాటు చేసింది. డిప్యూటీ సీటీఎం ర్యాంకు కలిగిన అధికారి పర్యవేక్షణలో ఈ సెల్ పనిచేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సెల్‌కు నిమిషానికి 50 కాల్స్ వస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించి ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబరు 5వ తేదీ వరకు 640 ఫిర్యాదులు అందాయి. వీటిని ఆయా జిల్లాల అధికారులకు ఎప్పటికప్పుడు పంపుతున్నారు.

	బాగుంది	బాగలేదు
డ్రైవర్, కండక్టర్ ప్రవర్తన ఎలా ఉంది..	80	20
బస్టాండు నిర్వహణపై సంతృప్తి చెందారా..	65	35
ఆర్టీసీ సురక్షితమని భావిస్తున్నారా..	90	10
తాగునీటి సౌకర్యం ఉందా..	95	5
మరుగుదొడ్ల సౌకర్యం అందుబాటులో ఉందా?	80	20

ఫోన్ చేసి చెప్పొచ్చు

● బస్టాండ్లలో మరుగుదొడ్లు అధ్వానంగా ఉండటం.. సకాలంలో బస్సులు రాకపోవడం, అధిక ధరలకు విక్రయాలు, శుభ్రత వంటి విషయాల్లో ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. సెంట్రల్ కంప్లెయింట్ సెల్ అధికారులు వీటిని కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ సిబ్బందికి పంపి పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

● ఏమైనా ఫిర్యాదులుంటే 0866 257005/149 నంబరుకు ఫోన్ చేయాలని కర్నూలు ప్రజా రవాణాధికారి శ్రీనివాసులు తెలిపారు. శీతల పానీయాలను అధిక ధరలకు అమ్ముతున్న దుకాణాలపై జరిమానా విధించినట్లు చెప్పారు. శుభ్రత విషయంలో సంబంధిత గుత్తేదారులకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తున్నామని వెల్లడించారు.

కేంద్ర పద్దు.. నిర్లక్ష్యమొద్దు

■ నిధుల ఖర్చులో వెనుకబాటు

ఈనాడు, కర్నూలు : కేంద్రం నిధులు ఇస్తోంది.. సకాలంలో ఖర్చు చేయడం లేదు.. జనవరి 15 నాటికి పూర్తిగా పనులు చేపట్టాలని కలెక్టర్ల సదస్సుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.. ఉమ్మడి కర్నూలు జిల్లాకు కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు విడుదల చేస్తోంది. వీటిని ప్రణాళికాబద్ధంగా.. సకాలంలో ఖర్చు చేయాల్సి ఉంది. గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. నిధులను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమవడంతో తదుపరి సొమ్ము విడుదల కావడం లేదు. ఫలితంగా చాలా పనులు మధ్యలోనే ఆగిపోయాయి.

గిడ్డంగి.. అడ్డంకి

కర్నూలు మార్కెట్ యార్డులో రూ.5 కోట్ల ఆర్టీఎఫ్ నిధులతో 4 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో శీతల గిడ్డంగి నిర్మించాలని నిర్ణయించారు. 40 శాతం పనులు పూర్తయ్యేసరికి పథకం గడువు ముగిసింది. ఫలితంగా నిర్మాణం ఆగిపోయింది. మిగిలిన పనులు పూర్తి చేయాలంటే మరో రూ.4.50 కోట్ల వరకు వెచ్చించాల్సిన పరిస్థితి.

దిశచూపని సమావేశాలు

'దిశ' పేరుతో ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష సమావేశాలు జరపాల్సి ఉంది. వీటిని మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు.

మైనార్టీ విద్యపై చిన్నచూపు

- పీఎంజేకేవీఎస్ యోజన కింద మైనారిటీ విద్యార్థుల సంక్షేమం కోసం కేంద్రం రూ.250 కోట్లు విడుదల చేసింది. ఆయా నిధులను సరిగా వినియోగించుకోవడంలేదు.
- ఆదోని మండలం ఆరేకల్లులో మైనారిటీ వృత్తివిద్యా కళాశాల, వసతిగృహాన్ని 2018లో చాలావరకు నిర్మించారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత భవనాన్ని ప్రారంభించకుండా వదిలేసింది.
- ఆదోనిలో మైనారిటీ బాలికల జూనియర్ కళాశాల (ఉర్దూ)ను రూ.1.60 కోట్లతో నిర్మించారు. పనులు పూర్తైనా ప్రారంభించలేదు.

అందని అమృత్ ఫలాలు

కర్నూలు నగరవాసులకు 1.7 టీఎంసీల నీరు కావాల్సి ఉండగా ప్రస్తుతమున్న ఎస్.ఎస్. ట్యాంకు సామర్థ్యం 0.15 టీఎంసీ మాత్రమే. నగరంలో 33 ఓ.హెచ్.ఎస్.ఆర్. ట్యాంకులుండగా.. ప్రస్తుత అవసరాలకు అవి సరిపోవడం లేదు. దీంతో అమృత్ 2.0 కింద రూ.133 కోట్లతో జగన్నాథగట్టుపై వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రణాళికలు రూపొందించారు. 25 ఓ.హెచ్.ఎస్.ఆర్. ట్యాంకులు నిర్మించాలని నిర్ణయించారు. పథకం ముందుకు కదలడం లేదు.

మరికొన్ని ఇలా..

- 2025-26 సంవత్సరానికి జిల్లాలో 4,276 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉండగా.. ఇప్పటివరకు 825 నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో 722 వరకు వివిధ దశల్లో ఉన్నాయి. ఆర్థిక సంవత్సరం గడువు సమీపిస్తున్నా నేటికీ 2,729 శౌచాలయాల పనులు ఇప్పటికీ ప్రారంభించలేదు.
- సుంకేసుల నుంచి మునగాలపాడు పంపుహౌస్ వరకు 22 కి.మీ.ల మేర రూ.77 కోట్లతో పైపులైను పనులు చేపట్టారు. నాలుగేళ్లుగా సాగుతూనే ఉన్నాయి.
- కర్నూలు జిల్లాలో 912 అంగన్‌వాడీ కేంద్రాలను నేటికీ అద్దె భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. 142 భవన నిర్మాణాలు మొదలుపెట్టినా పనులు పూర్తి కాలేదు.
- ఏబీబీ పథకం కింద 250కి మించి జనాభా ఉన్న గ్రామాలకు రూ.132.38 కోట్లతో రహదారులను నిర్మించాలని నిర్ణయించారు. అందులో భాగంగా 85 పనులు చేపట్టాలని నిర్ణయించారు. నేటికీ 20 పనులు ప్రారంభించనేలేదు.

బడిలో చాక్లెట్ల కలకలం

నందికొట్కూరు, న్యూస్‌టుడే : నందికొట్కూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురవడం కలకలం రేపింది. ఓ విద్యార్థిని ఇటీవల పంపిణీ చేసిన చాక్లెట్లు తినగా వాంతులు, కడుపులో తిప్పటం, కళ్లు తిరిగి ఇబ్బందులు పడ్డారు. 11 మంది బాలికలతోపాటు ఓ ఉపాధ్యాయురాలు అనారోగ్యానికి గురైనట్లు తెలిసింది. నందికొట్కూరు పట్టణంలో నిషేధిత మత్తు పదార్థాల తయారీ కేంద్రంపై తెలంగాణకు చెందిన నార్కోటిక్స్ బృందం ఇటీవల దాడి చేసి నిందితులను పట్టుకున్న విషయం తెలిసిందే. చాక్లెట్లలో ఆ మత్తు మందు ఏమైనా కలిసిందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నేతలు గురువారం పాఠశాలకు చేరుకుని విచారించారు. విషయాన్ని ఎంఈవో రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంఈవో, పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం ఖాజాహుస్సేన్, ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులను సమాచారం ఇచ్చారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని స్థానిక సీహెచ్‌సీకి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంగా ఉండటంతో ఇళ్లకు పంపేశారు.

ప్రగతి సమీక్ష

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ డా.సిరి, ఎస్పీ విక్రాంత్‌పాటిల్
– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం



చెరగని చరితకు రక్షణ ఛత్రం

తుగ్గలి మండలం జొన్నగిరి సమీపంలోని నల్లఏనుగు కొండపై మౌర్య సామ్రాజ్య చక్రవర్తి అశోకుడు శిలా శాసనాలు ఉన్నాయి. క్రీస్తుపూర్వం మూడో శతాబ్దంలో వీటిని ప్రాకృత భాష అయిన బ్రహ్మీ లిపిలో తొమ్మిది బండరాళ్లపై చెక్కారు. తల్లిదండ్రులను, పెద్దలను ప్రేమించాలని, గౌరవించాలని, ఇతర ప్రాణుల పట్ల దయకలిగి ఉండాలని, సత్యాన్నే పలకాలని దేశప్రజలకు సూచనలు చేశారు. ఈ శాసనాలను భావితరాలకు అందించేలా పురావస్తు శాఖ రక్షణ చర్యలు చేపట్టింది. కొండచుట్టూ కొత్తగా ఇనుప చువ్వలతో రక్షణ ఛత్రం ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. ప్రధాన రహదారి నుంచి కొండ వరకు ఇటీవల సిమెంట్ రహదారి నిర్మించారు. – ఈనాడు, కర్నూలు, న్యూస్‌టుడే, తుగ్గలి



శ్రీచక్ర ఆకారం..
మద్దిలేటయ్య ప్రాకారం

బేతంచెర్ల మండలంలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి కోవెల కొత్త రూపుదిద్దుకుంటోంది..రూ.12 కోట్లు వెచ్చించి మహాప్రాకార నిర్మాణ పనులు చేపడుతున్నారు. మహాప్రాకారంతో పాటు రెండు రాజ గోపురాలు కలిపి శ్రీచక్ర ఆకారంలో నిర్మిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం రూ.22 లక్షలతో ఐదు చోట్ల శౌచాలయాలు నిర్మిస్తున్నారు. ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల స్నానాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దాతల సహకారంతో రెండు శుద్ధజల కేంద్రాలు, రూ.1.50 కోట్లతో టేకు రథాన్ని అందుబాటులో తీసుకొచ్చే పనులు కొనసాగుతున్నాయి. – న్యూస్‌టుడే, బేతంచెర్ల

పెరుమాళ్లకు పరమాన్నం

నంద్యాల పట్టణంలో 'తిరుప్పావడ సేవ'ను గురువారం వైభవంగా నిర్వహించారు. పులిహోరతో స్వామి రూపాన్ని తీర్చిదిద్దారు. మినప వడ, అప్పం, జిలేబీ, ఎండు ఫలాలు, కూరగాయలతో అలంకరించారు.
– న్యూస్‌టుడే, నంద్యాల గాంధీచౌక్

పేదింట.. కొలువు పంట

శాంతిభద్రతలు కాపాడుతూ.. ప్రజాసేవకు అంకితమయ్యే పోలీసు ఉద్యోగమంటే వారికి ఎంతో ఇష్టం. ఖాకీ యూనిఫాం ధరించాలని కలలు కన్నారు. ఏళ్ల తరబడి కష్టపడి సన్నద్ధమయ్యారు. పరీక్షలన్నీ పాసై కానిస్టేబుల్ కొలువు సాధించారు. ఈనెల 16న విజయవాడలో జరిగిన 'యువగళం' వేడుకకు తల్లిదండ్రులతో కలిసి వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా నియామకపత్రాలు అందుకుని మురిసిపోయారు. ఏళ్ల కల నెరవేరిన వేళ కానిస్టేబుల్ అభ్యర్థుల ఇళ్లలో ఆనందం వెల్లివిరుస్తోంది. రేంజి పరిధిలో ప్రతిభ చాటిన అభ్యర్థులు తమ విజయ పథాన్ని 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

న్యూస్‌టుడే, కర్నూలు, నంద్యాల నేరవిభాగం

మూడో ప్రయత్నంలో విజయం

మాది పెద్దకడబూరు మండలం చిన్నతుంబళం గ్రామం. అమ్మానాన్నలు బుజ్జమ్మ, మంగలి రామకృష్ణ. మేం నలుగురం సంతానం. నాన్న కూలీ పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం సాధించాలని నన్ను కష్టపడి చదివించారు. నాన్న కల నెరవేర్చే ఉద్దేశంతో పట్టుదలతో చదివా. డిగ్రీ తర్వాత 2012 నుంచి పోలీసు శాఖ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తూనే స్వతహాగా సన్నద్ధమయ్యా. మరోవైపు హమాలీగా, కూలీగా, కుల వృత్తి చేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలిచా. 2016, 2018లో కానిస్టేబుల్ ప్రకటనలు వెలువడగా.. ప్రయత్నించి విఫలమయ్యా. నిరాశ చెందక కర్నూలులో ఉంటూ చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూనే సన్నద్ధమయ్యా. 2022లో మరోసారి ప్రకటన వచ్చింది. ఈసారి అవకాశాన్ని వదులుకోకూడదని గట్టి ప్రయత్నం చేసి ఏపీఎస్పీ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా. సీఎం సమక్షంలో నియామక పత్రం అందుకోవడం మరిచిపోలేని అనుభూతినిచ్చింది. ముఖ్యమంత్రి ప్రసంగం మాలో స్ఫూర్తి నింపింది. - ఎం.రమేష్

ఆరు నెలలు శ్రమించా -మధునాయక్



మాది బేతంచెర్ల మండలం బుగ్గానిపల్లితండా. అమ్మానాన్నలు దేశావత్ జానకిబాయి, నందనాయక్. ఏడేళ్ల వయసులోనే తల్లి చనిపోయారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నా. ఎంఏ ఎకనామిక్స్ చదువుతూనే 2022లో కానిస్టేబుల్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నా. ఎస్వీ విశ్వవిద్యాలయంలో పీజీ చేస్తూ గ్రంథాలయాల్లో లభించే పుస్తకాలతో రోజుకు 6 గంటలకు పైగా చదివా. ఆరు నెలలపాటు ప్రతిరోజు ఉదయం 4 గంటలకే నిద్ర లేచి మైదానానికి వెళ్లి 6 గంటలకు వచ్చి కొద్దిసేపు పుస్తకాలు చదివేవాడిని. కానిస్టేబుల్ పోటీ పరీక్షల్లో ఎలాంటి శిక్షణ లేకుండానే 200కు 120 మార్కులు సాధించా. మొదటి ప్రయత్నంలోనే ఏపీఎస్పీ కానిస్టేబుల్‌గా ఎంపికవడం ఆనందంగా ఉంది.

డెలివరీ బాయ్‌గా పనిచేశా -సుమంత్‌కుమార్

మాది మహానంది మండలం సీతారామపురం. అమ్మానాన్నలు పి.ఓబులేసు, లక్ష్మీదేవి. వారిద్దరూ కూలీ పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నారు. డిగ్రీ చదవాలని భావించినా ఆర్థిక ఇబ్బందులతో మధ్యలోనే మానేశా. నంద్యాలలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ చదువుకున్నా. 2018లో కానిస్టేబుల్ పరీక్ష రాయగా అనుకున్న మార్కులు రాలేదు. 2022 మరోసారి ప్రకటన వెలువడగా దరఖాస్తు చేసుకుని డెలివరీ బాయ్‌గా పనిచేస్తూనే రోజుకు 8 గంటల పాటు కష్టపడి చదివా. 200 మార్కులకుగాను 131 సాధించి సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా. పోలీసు కావాలన్న కల నిజమైనందుకు సంతోషంగా ఉంది.

తొలగనున్న సిగ్నల్ కష్టాలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాకు 20 బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు మంజూరయ్యాయి. సెల్‌ఫోన్ సిగ్నల్ వ్యవస్థను మెరుగుపరచాలని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి లోక్‌సభలో కోరారు. స్పందించిన ఆయన ఈమేరకు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. బనగానపల్లి, కల్లూరు, కొత్తపల్లి, మిడుతూరు, ఓర్వకల్లు, అవుకు, సంజామల, ఉయ్యాలవాడ, వెలుగోడు మండలాల పరిధిలో 4జీ కొత్త టవర్లు మంజూరయ్యాయి.

20 నుంచి జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణంలో ఈ నెల 20 నుంచి మూడు రోజుల పాటు ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి గురువారం తెలిపారు. ఆసక్తి ఉన్నవారు పాల్గొనాలని చెప్పారు. పూర్తి వివరాలకు 8688008010, 9885477669 నంబర్లకు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

రైతు నేస్తం.. నిస్తేజం

■ దృష్టి సారించని మార్కెట్ కమిటీలు ■ అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఆగిన నిధులు

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : రైతులు పండించిన పంట దిగుబడుల క్రయ, విక్రయాల నిర్వహణ ద్వారా.. వ్యవసాయ విపణులు ఏటా రూ.కోట్లలో ఆదాయం ఆర్జిస్తున్నాయి. రూ.కోట్లు ఆర్జిస్తున్నా కర్షకులను విస్మరిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 15 వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)లు ఉన్నాయి. వీటిలో కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు మార్కెట్‌యార్డుల్లో క్రయ, విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మిగతాచోట్ల సీజన్‌లో నామమాత్రపు విక్రయాలు జరుగుతున్నాయి. 2019 నుంచి ఇప్పటి వరకు జిల్లాలోని 7 వ్యవసాయ మార్కెట్ల పరిధిలో రూ.150 కోట్లకు పైగా ఆదాయం వచ్చింది.

కర్నూలు: మూతపడిన రైతు సంజీవని వైద్యశాల

వసతుల్లేక వేదన

ఉమ్మడి జిల్లాలోని వ్యవసాయ విపణుల్లో రైతులకు కనీస వసతులు కల్పించలేదు. కొన్నిచోట్ల రైతు విశ్రాంతి భవనాలు ఉన్నా.. నిర్వహణ లేక నిరుపయోగంగానే మారాయి. కర్షకులకు ప్రథమ చికిత్సలు అందించాల్సి ఉన్నా వాటి ఊసేలేదు. కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన రైతు సంజీవని వైద్యశాల ఏడేళ్లుగా మూతపడి ఉంది. పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకొచ్చిన రైతులు అనారోగ్యం బారినపడితే ప్రథమ చికిత్సలు కూడా అందించలేని పరిస్థితి నెలకొంది.

మార్కెట్ కమిటీలు: కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు, పత్తికొండ, కోడుమూరు, మంత్రాలయం

ఏడాది	ఆదాయం (రూ.కోట్లు)
2019-2020	23.88
2020-2021	15.27
2021-2022	28.16
2022-2023	25.52
2023-2024	32.72
2024-2025	39.53
2025-2026	16.80

★ 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.40.40 కోట్ల లక్ష్యం నిర్దేశించారు..ఇప్పటి వరకు రూ.16.80 కోట్లు సమకూరింది. మార్చి నాటికి రూ.23.60 కోట్లు వసూలు చేయాల్సి ఉంది.

పశువైద్య శిబిరాలకు మంగళం

- ప్రతి మార్కెట్ కమిటీ పరిధిలోని గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహించాల్సి ఉంది. పశు సంవర్ధకశాఖ సహకారంతో ఏడాది కాలంలో ఐదు శిబిరాలు నిర్వహించాలి. ఇందు కోసం రూ.లక్ష వరకు ఖర్చు చేయాల్సి ఉంది.
- గత ప్రభుత్వ హయాం నుంచి మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ మార్కెట్ కమిటీలు పశువైద్య శిబిరాలకు మంగళం పాడాయి. 2019 నుంచి ఈ పశువైద్య శిబిరాలను పూర్తిగా అటకెక్కించారు. మార్కెట్ కమిటీల నుంచి రూ.వందల కోట్లలో ఆదాయం వస్తున్నా రైతుల సంక్షేమం కోసం పైసా ఖర్చు చేయడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రహదారుల బాగును పట్టించుకోక..

వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా మారాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీలకు వచ్చే ఆదాయం నుంచి పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామీణ రహదారులను అభివృద్ధి చేయాల్సి ఉంది. గత ప్రభుత్వంలో 2022లో ఒక్కసారి మాత్రమే మార్కెటింగ్ శాఖ ద్వారా గ్రామీణ రహదారులకు నిధులు మంజూరు చేశారు. తర్వాత నిధుల మంజూరు పూర్తిగా నిలిచిపోయింది.

(c) eenadu

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందం పంచేలా సరికొత్త ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో ఫిల్మ్‌సిటీ అందాలు, ఆకట్టుకొనే లోకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్ సరికొత్త విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్ లైవ్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్క్‌లో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైల్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైల్ - 2026' వేడుక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలవనున్నాయి. అలరించే ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, జీబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విభిన్న ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. మరిన్ని వివరాలకు.. www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

పూర్వవైభవానికి సంజీవని

దామోదరం సంజీవయ్యసాగర్ జలాశయం నీటి సామర్థ్యం పెంచటానికి గత ప్రభుత్వం రూ.57 కోట్లతో మొదలు పెట్టిన పనులు ఎత్తు పనులు చేపట్టింది. ఆనకట్ట బండింగ్, క్రస్టుగేట్ల ఆధునీకరణ పనులు చేపట్టారు. ఆ పనుల వల్ల క్రస్టుగేట్ల వంతెన దాకా భోట్ల దెబ్బతింది. జలాశయానికి పర్యాటకుల తాకిడి అధికంగా ఉంది. శిథిలమైన రక్షణ గోడలతో ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికీ ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. బిల్లులు మంజూరు కాక పనులు నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జలాశయ అభ్యున్నతికి నిధులు రూ.92కోట్లు మంజూరు చేసింది. త్వరగా పనులు చేపట్టి జలాశయానికి పూర్వ వైభవం తీసుకురావాలని ఆయకట్టు రైతులు, పర్యాటకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గోనెగండ్ల

శ్రీమఠంలో భక్తుల సందడి

మంత్రాలయం, న్యూస్‌టుడే: మంత్రాలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో రావడంతో శ్రీమఠం మధ్వకారిడార్, మఠం ప్రాకారాలు కిక్కిరిసిపోయాయి. ముందుగా భక్తులు గ్రామ దేవత మంచాలమ్మను, స్వామి బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవ మూర్తి ప్రహ్లాదరాయల రథోత్సవంలో పాల్గొన్నారు. పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు భక్తులకు ఫలమంత్రాక్షతలు ఇచ్చి ఆశీర్వదించారు.

వంద శాతం విదేశీ పెట్టుబడులను వ్యతిరేకించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న వివిధ బీమా సంఘాల నాయకులు, ఉద్యోగులు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 74 నుంచి వంద శాతానికి పెంచడాన్ని వ్యతిరేకించాలని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి సుధీర్‌కుమార్ పిలుపునిచ్చారు. కర్నూలులోని ఎల్ఐసీ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో గురువారం మధ్యాహ్నం భోజన సమయంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతిస్తూ కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లును వ్యతిరేకిస్తూ వివిధ బీమా, బ్యాంకింగ్ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ.. భారతదేశంలోని ప్రైవేటు బీమా సంస్థల్లో వందశాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్‌బీఐ సంఘం నాయకులు సాగర్, యూనియన్ బ్యాంకు అధికారుల సంఘం నాయకుడు అనిల్‌కుమార్, ఎల్ఐసీ క్లాస్‌వన్ ఆఫీసర్స్ సంఘం నాయకులు రాజశేఖర్‌శర్మ, ఎల్ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ సంఘం నాయకులు రమేష్, గజేంద్రరెడ్డి, మక్బుల్‌అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో పల్లె బాలికల జోష్

◆ జాతీయ, రాష్ట్ర స్థాయిలో కస్తూర్బా విద్యార్థుల సత్తా

దేవనకొండ, న్యూస్‌టుడే: దేవనకొండలోని కస్తూర్బా గాంధీ విద్యాలయ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్నారు. పోటీ ఏదైనా పతకం సాధించే వరకు పట్టు వీడటం లేదు. నిత్య సాధన, వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణతో మెలకువలు నేర్చుకుంటూ ముందుకు సాగుతున్నారు. తాజాగా గుంటూరులో డిసెంబర్ 8, 9 తేదీలతో రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా ఉషు పోటీల్లో దేవనకొండ విద్యార్థులు స్వర్ణ, మాదిరి బంగారు పతకాలను సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. మల్లేశ్వరి, అఖిల సిల్వర్ పతకాలు సాధించారు. గాయత్రి, మహాలక్ష్మి, కావ్య పతకాలు సాధించడంతో ప్రిన్సిపల్ సునీత, పీఈటీ లీలావతి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

పతకాలు, ప్రశంసా పత్రాలతో కస్తూర్బా విద్యార్థులు

నెరవేరిన స్వప్నం

స్వప్న బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్‌లో రాణిస్తోంది. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో తొమ్మిదో తరగతి చదువుతోంది. స్వగ్రామం పల్లెదొడ్డి.

పవర్ లిఫ్టింగ్‌లో స్వప్న

రాష్ట్రస్థాయి బాక్సింగ్ విభాగంలో ప్రతిభ కనబరిచి బంగారు పతకం అందుకుంది. ఆటల్లో ఆసక్తి గమనించిన ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. పల్లె బాలికలు ఆటల్లో ప్రత్యేకత చాటుతున్నారు. 2024లో జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ లో రాణించింది. బాక్సింగ్‌తో పాటు, పవర్ లిఫ్టింగ్‌లో సైతం రాణిస్తోంది. సాధన చేసి మంచి క్రీడాకారిణిగా గుర్తింపు పొందడమే తన లక్ష్యమని చెబుతోంది స్వప్న.

విజయాల వైష్ణవి

వీరేంద్ర, పరలక్ష్మి దంపతుల కుమార్తె వైష్ణవి. స్వగ్రామం హోసూరు. బేల్దార్ పని, వ్యవసాయ కూలి పనులకు వెళ్తూ జీవనం సాగిస్తున్నారు. తొమ్మిదో చదువుతున్న విద్యార్థిని అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తోంది. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా ఉషు పోటీల్లో బంగారు పతకం సాధించింది. బాక్సింగ్ విభాగంలో జాతీయ పోటీలకు అర్హత సాధించింది. వ్యాయామ ఉపాధ్యాయుల సూచనలు, మెలకువలు గెలుపు బాటలు వేస్తున్నాయి. భవిష్యత్తులో క్రీడల్లో ప్రత్యేకంగా నిలవడమే తన లక్ష్యమని చెబుతోంది వైష్ణవి.

వైష్ణవి

టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలి

కలెక్టరేట్ వద్ద యూటీఎఫ్ నాయకుల ధర్నా

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: టెట్ పరీక్ష నుంచి సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు సురేష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్ ప్రధాన గేట్ ముందు గురువారం ధర్నా చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ గౌరవాధ్యక్షుడు దావీదు, జిల్లా అధ్యక్షుడు రవికుమార్, సహాధ్యక్షుడు హేమంత్, కోశాధికారి యేసేపు, తిమ్మప్పబాబు, కృష్ణన్న, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి అవార్డు రాష్ట్రానికి గర్వకారణం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు రావడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సీఎంకు అవార్డు రావడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి దార్శనికత పెట్టుబడులను ఆకర్షించి ఉద్యోగాలను సృష్టిస్తోందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకెళ్తోందన్నారు.

శ్రీశైలం ఆనకట్టపై సమగ్ర నివేదిక

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : శ్రీశైలం ఆనకట్టకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక తయారు చేయాలని నీటి పారుదల శాఖ కర్నూలు సీఈ కబీర్‌బాషా కోరారు. శ్రీశైలం జలాశయం ఈఈ వేణుగోపాల్‌రెడ్డి గురువారం కర్నూలులో సీఈని కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఉత్తరాఖండ్‌లోని రూర్కి ఐఐటీని సందర్శించినపుడు అక్కడి నిపుణులతో చర్చించిన అంశాలను సీఈతో పంచుకున్నారు. ప్లంజ్‌పూల్, స్పిల్‌వే గేట్లపై అధ్యయనం చేసి నివేదిక ఇస్తామని ఐఐటీ నిపుణులు చెప్పారని ఈఈ వివరించారు. ఐఐటీ నిపుణులు కోరిన సమాచారం ఇవ్వాలని, తదుపరి అధ్యయనంపై జాగ్రత్తలు తీసుకోవాలని సీఈ కోరారు.

వైద్యకళాశాలను ప్రభుత్వమే నిర్వహించాలి

ఆదోని వైద్యకళాశాల ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని మండలం అరేకల సమీపంలో నిర్మిస్తున్న ఆదోని ప్రభుత్వ వైద్య కళాశాల విషయంలో ప్రవేశపెట్టిన పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండు చేస్తూ.. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో నాయకులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. కళాశాల ఎదుట జాతీయ రహదారిపై నాయకులు బైఠాయించి పెద్దఎత్తున ధర్నా చేపట్టారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ.. వైద్య కళాశాలల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని, వైద్య విద్యను పేదలకు దూరం చేస్తున్న జీవోలను రద్దు చేయాలని డిమాండు చేశారు. రహదారిపై బైఠాయించిన నాయకులను పోలీసులు పక్కకు నెట్టారు. గంటకు పైగా ఆందోళన కొనసాగడంతో ఎక్కడి వాహనాలు అక్కడే స్తంభించాయి. అనంతరం ఆ రహదారి మీదుగా కర్నూలుకు వెళ్తున్న ఆదోని ఎమ్మెల్యే డాక్టరు పార్థసారథిని నాయకులు అడ్డగించి సమస్యను విన్నవించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరేశ్, సాబీర్‌బాషా, బసాపురం గోపాల్, రమేశ్, విజయ్, సుదర్శన్, విరుపాక్షి, పంపన్నగౌడు, భాస్కర్‌యాదవ్, తిమ్మయ్య పాల్గొన్నారు.

ఆదోని జిల్లా సాధనకు ప్రతిఒక్కరు కదలాలి

దీక్షలో ఆదోని మూవీ ఆర్టిస్ట్ యూనియన్ నాయకులు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: వెనుకబడిన ప్రాంతమైన ఆదోని అభివృద్ధి సాధించాలంటే జిల్లాగా ప్రకటించాలని ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, నూర్‌అహ్మద్, టి.వీరేశ్, కుంకునూరు వీరేశ్ తదితరులు డిమాండు చేశారు. ఆదోని పట్టణంలోని కోట్ల కూడలి వద్ద ఆదోని జిల్లా సాధన కోసం ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు గురువారం 33వ రోజుకు చేరాయి.

◆ ఆదోని మూవీ ఆర్టిస్ట్ యూనియన్ నాయకులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఆదోని జిల్లా సాధన కోసం తాము సైతం మద్దతుగా నిలుస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు కీరా, మన్సూర్ ఆలీ, డ్రాగన్ రంగా, సుళేకేరి సాయికుమార్, రాజు గోల్డ్, శ్రీనివాస్ బండ, మర్రిస్వామి, విజయ్, వీరేశ్, వసూల్ కుమార్, వెంకటేశు, శివరాజ్, ఉసేనీ, శంకరయ్య యాదవ్, సుజాత, కారమ్మ, శశికళ దీక్షలో కూర్చొని మద్దతు తెలిపారు.

ఎన్జీజీవో సంఘం తాత్కాలిక కార్యవర్గం నియామకం

తాత్కాలిక కార్యవర్గంతో జిల్లా, తాలూకాల సంఘాల నాయకులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఏపీ ఎన్జీజీవో సంఘం అడ్‌హక్ (తాత్కాలిక) కమిటీని నియమించారు. నగరంలోని ఏపీ ఎన్జీజీవో హోమ్‌లో రాష్ట్ర పరిశీలకులు, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.దస్తగిరిరెడ్డి, కడప జిల్లా అధ్యక్షుడు బి. శ్రీనివాసులు గురువారం జిల్లాలోని అన్ని తాలూకాల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం తాత్కాలిక అధ్యక్షుడిగా నాగరాజు (వాణిజ్య పన్నులశాఖ), కన్వీనర్‌గా నాగేశ్వరరెడ్డి (వ్యవసాయశాఖ), కోశాధికారిగా లక్ష్మీనారాయణ (ఆర్‌డబ్ల్యూఎస్), సభ్యులుగా చంద్రయ్య (సచివాలయ ఉద్యోగుల సంఘం), కోదండరామయ్య (ఐటీఐ), నాగేంద్ర (ఎన్‌సీసీ), భాస్కర్‌నాయుడు (మాజీ కోశాధికారి), ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షుడిగా మద్దిలేటి, పత్తికొండ తాలూకా అధ్యక్షుడిగా సాయిబాబాలను నియమించారు. ఉమ్మడి జిల్లాలోని తాలూకాల్లో శుక్రవారం నుంచి జరగనున్న ఎన్జీజీవో సంఘం ఎన్నికలపై చర్చించారు. సమావేశంలో ఏపీ ఎన్జీజీవో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జవహర్‌లాల్, జిల్లా నాయకులు సాంబశివారెడ్డి, రామకృష్ణారెడ్డి, నగర అధ్యక్షుడు కాశన్న తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఆపి.. విద్యార్థులపై దాడి

◆ మూడు రోజులుగా కొనసాగుతున్న వివాదం

సంతేకూడ్లూరు వద్ద ఆర్టీసీ బస్సు ఆపి విద్యార్థులను దింపుతున్న గ్రామస్థులు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని మండలం పెద్దహరివాణం, సంతేకూడ్లూరు గ్రామాలకు చెందిన ఇంటర్, డిగ్రీ విద్యార్థుల మధ్య మూడు రోజులుగా వివాదం కొనసాగుతోంది. గురువారం ఉదయం సైతం ఉద్రిక్తతకు దారితీసింది. ఆదోని మండలం సంతేకూడ్లూరు గ్రామ బస్టాప్ వద్ద పెద్దహరివాణం నుంచి ఆదోనికి వెళ్తున్న బస్సును సంతేకూడ్లూరు గ్రామం వద్ద అడ్డుకొని విద్యార్థులను కిందికి దింపే క్రమంలో ఇరుగ్రామాల ప్రజల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఉద్రిక్తతకు దారి తీసి ఘర్షణ వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న ఇస్వీ ఎస్సై మహేశ్‌కుమార్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టడంతో సమస్య సద్దుమణిగింది. గ్రామస్థులు వివరాల మేరకు.. ఆదోని మండలం సంతేకూడ్లూరు, పెద్దహరివాణం గ్రామాల విద్యార్థులు కొందరు ఆదోని పట్టణంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్నారు. రెండు రోజుల కిందట కళాశాలల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో బస్సులో లైట్లు ఆర్పిన సమయంలో కొందరు యువకులు అతిగా ప్రవర్తించారని, దీంతో రెండు గ్రామాల విద్యార్థుల మధ్య వివాదం తలెత్తింది. దీంతో గత మూడు రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయమై ఎస్సై మహేశ్‌కుమార్‌తో ప్రస్తావించగా.. ఇరు గ్రామాల విద్యార్థులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు.

హక్కులు, బాధ్యతలపై అవగాహన అవసరం

ర్యాలీ ప్రారంభిస్తున్న జేసీ నూరుల్ ఖమర్

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : వినియోగదారులు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగుండాలని జేసీ నూరుల్ ఖమర్ సూచించారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా గురువారం గాయత్రీ ఎస్టేట్‌లోని గాయత్రి జూనియర్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈనెల 24వ తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలను చైతన్యపరిచేందుకు జిల్లాలోని పలు కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల ఫోరం ఛైర్మన్ కిషోర్‌కుమార్, సభ్యులు నారాయణరెడ్డి, కౌసర్‌బేగం, డీఎస్‌వో రాజారాఘువీర్, వినియోగదారుల రక్షణ మండలి కార్యదర్శి శివమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

న్యాక్ ర్యాంక్ సాధనకు కార్యాచరణ

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయానికి న్యాక్ ర్యాంక్ సాధనకు ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు వీసీ వెంకటబసవరావు పేర్కొన్నారు. ఆర్‌యూలోని కాన్ఫరెన్సు హాల్‌లో ఐక్యూ విభాగం ఆధ్వర్యంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధనతో పాటు పరిశోధన, కో-కరిక్యులమ్, క్రీడలు, ఎన్ఎస్ఎస్ మొదలైన విభాగాల్లో వర్సిటీ అభివృద్ధికి అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. న్యాక్ ర్యాంకింగ్‌పై ప్రొఫెసర్లు పాల్, రవిచంద్ కంచర్లతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ విజయ్‌కుమార్‌నాయుడు, ప్రిన్సిపల్ విశ్వనాథరెడ్డి, ఐక్యూ కోఆర్డినేటర్ భరత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో రీల్స్ చేయడం నిషేధం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్ర పవిత్రత, భద్రత దృష్ట్యా ముందస్తుగా అనుమతి లేకుండా వీడియోలు తీయడం, డ్రోన్లు ఎగుర వేయడం, సోషల్ మీడియా కోసం వ్యక్తిగత రీల్స్ చేయడం వంటి చర్యలను నిషేధిస్తున్నట్లు దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ చట్టం 1987 ప్రకారం క్షేత్ర పరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్యమత ప్రార్థనలు, ప్రచారాలు, బోధనలు, కరపత్రాల పంపిణీ, అన్యమత కార్యకలాపాలన్నింటినీ పూర్తిగా నిషేధించిన విషయాన్ని గుర్తు చేశారు. ధూమపానం, మద్యపానం, జూదం, మాంసాహారం భుజించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం చట్టరీత్యా నేరమన్నారు. దేవాదాయ చట్టాన్ని ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అక్రమంగా నిల్వ చేసిన ఎరువుల పట్టివేత

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలో అక్రమంగా నిల్వ చేసిన ఎరువులను గురువారం పట్టుకున్నారు. మండల వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. రూ.35,445 విలువ చేసే యూరియా, రూ.1,85,400 విలువైన పొటాష్ ఎరువులు గుర్తించి సీజ్ చేశారు.

ఎనిమిదో తరగతి బాలిక ప్రసవం

వేంపల్లె, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా వేంపల్లె మండల పరిధికి చెందిన 8వ తరగతి బాలిక గురువారం ఓ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాలు.. నంద్యాల జిల్లాలోని ఓ ప్రాంతానికి చెందిన ఓ బాలిక తల్లిదండ్రులు విభేదాలతో కలిసిఉండటం లేదు. ఈ క్రమంలో వేంపల్లె మండలపరిధిలోని అమ్మమ్మ వద్ద ఉంటూ చదువుతోంది. ఈ నేపథ్యంలో గడిచిన మూడు నెలలుగా ఆమె పాఠశాలకు వెళ్లలేదు. గుర్తించిన పాఠశాల హెచ్ఎం విద్యార్థిని ఎందుకు పాఠశాలకు రావడం లేదని ఆరా తీశారు. ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని పేరును తరగతి హాజరు పట్టిక నుంచి తొలగించి డ్రాప్ఔట్ బాక్సులో వేశారు. ఈ క్రమంలో బాలికకు పురిటినొప్పులు రావడంతో ఆ విద్యార్థిని అమ్మమ్మ, మరో మహిళ పులివెందులలోని ఓ ఆసుపత్రికి తరలించగా అక్కడే బాలిక ఆడబిడ్డకు జన్మనిచ్చింది. విషయం తెలుసుకున్న పులివెందుల పట్టణ సీఐ సీతారామిరెడ్డి, వేంపల్లె ఎస్ఐ తిరుపాల్‌నాయక్, ఐసీడీఎస్ అధికారులు సదరు ఆసుపత్రికి వెళ్లి ఈ ఘటనపై ఆరా తీశారు. ఇందుకు కారణం ఎవరని సదరు బాలికను పోలీసులు అడిగినా సమాధానం ఇవ్వలేదు.

మహిళ ఆత్మహత్య

అయ్యలూరు (నంద్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని అయ్యలూరు గ్రామానికి చెందిన లక్ష్మీదేవి (37) గురువారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామీణ పోలీసులు తెలిపారు. ఆమె గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతోందని, నొప్పి ఎక్కువ కావడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పంకాకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతురాలికి భర్త, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు

వ్యాపారుల సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ ఆర్డీ నాగరాజు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ నాగరాజు అన్నారు. పట్టణంలో గురువారం అన్నక్యాంటీన్, కంపోస్ట్ యార్డు, మార్కెట్‌లో వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. కూరగాయల మార్కెట్‌లోని వ్యాపారులకు ఇబ్బందులు రాకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. కంపోస్టు యార్డులో చెత్త శుద్ధి త్వరగా పూర్తి చేయాలన్నారు. యార్డులో మొక్కల పెంపకం చేపట్టే విధంగా ఉండాలన్నారు. పట్టణంలో 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ.11 కోట్లు పనులకు టెండర్లు పిలిచి గుత్తేదారులతో ఫిబ్రవరిలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్టీఆర్ క్యాంటీన్‌లో భోజనాల వడ్డించే విషయంలో పరిశుభ్రత పాటించాలన్నారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఆయన వెంట పురపాలక కమిషనర్ గంగిరెడ్డి, డీఈలు రాజునాయక్, నీరజా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పర్యవేక్షణతో మాతృ మరణాల నివారణ

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌రాజు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : క్షేత్రస్థాయిలో సిబ్బంది గర్భిణుల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించడం ద్వారా మాతృ మరణాలను నివారించవచ్చని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌రాజు పేర్కొన్నారు. నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో గురువారం మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మద్దికెర, పెద్దహరివాణం, గోనెగండ్ల, గూడూరు, నందవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో జులై నుంచి నవంబరు వరకు జరిగిన మాతృ మరణాలకు కారణాలపై పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందిని విచారించారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఉమ, డీపీఎంవో డాక్టర్ శైలేష్‌కుమార్, ఆదోని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సత్యవతి, గైనిక్ హెచ్‌వోడీ డాక్టర్ సావిత్రి వైద్యులు హాజరయ్యారు.

గంజాయి విక్రేతల అరెస్టు

◆ 2.5 కిలోలు స్వాధీనం

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం ప్రథమనంది సమీపంలో గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఏఎస్పీ మందజావళి తెలిపారు. గురువారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. మహానంది మండలం బసాపురానికి చెందిన షేక్ మునీర్ బాషా, షేక్ మహబూబ్‌బాషా అరకుకు చెందిన ఓ వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసి కారులో నంద్యాలకు తెచ్చి అమ్ముతున్నారు. దీనిపై పోలీసులకు సమాచారం అందడంతో దాడులు చేసినట్లు తెలిపారు. స్థానిక ప్రథమనంది ఆర్చి సమీపంలో నిందితులు గంజాయి అమ్ముతుండగా.. బుధవారం మధ్యాహ్నం మూడో పట్టణ సీఐ ఈ కంబగిరి రాముడు, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, ఎక్సైజ్ ఎస్సై వరప్రసాద్ వెళ్లి తనిఖీ చేశారు. వారి వద్ద ఉన్న 2.5 కిలోల గంజాయి, కారు, చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

WE ARE HIRING
• SALES MANAGER 5-10 years experience
• AWM SERVICE 3-5 years experience
• SERVICE ADVISOR 3-5 years experience
• MECHANICS 5 years experience
Candidates can contact
NAVATA AUTOMOTIVES
✆ 9246494959

JOBS

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్ /ముత్తూట్ /మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్, క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆ 76599 88728.

హైదరాబాద్‌లో ప్రముఖ వస్త్ర దుకాణంలో పనిచేయుటకు అనుభవం గల సేల్స్‌మెన్స్ కావలెను. మంచి జీతం: 16K, ESI + PF కలదు. ✆ 90002 25586.

గ్లోబల్ సర్టిఫైడ్ కంపెనీలో గొప్ప అవకాశం. ఇంటివద్ద చేస్తూ నెలకు 20 వేలు పైన సంపాదన. నిరుద్యోగులు, గృహిణులు, 18 + అందరూ అర్హులే ✆ 89787 74595.

ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు లేడీ టెలికాలర్స్ (F) & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. నో టార్గెట్ ఫిక్స్‌డ్ జీతం: 10,000/- నుండి 15,000/- మరియు ఇన్సెంటివ్స్. ✆ 93986 16991.

EENADU THE Ee WAY CLASSIFIEDS
అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని
• ఆదోని • ఆలూరు • పత్తికొండ

పిల్లలను పనుల్లో పెట్టుకోవద్దు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: బాల కార్మికులతో హోటల్ నిర్వాహకులు, ఇతర వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని కార్మికశాఖ అధికారులు ప్రతాపరెడ్డి, లక్ష్మి అన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పత్తికొండలో గురువారం అధికారులు పర్యటించి పలు వ్యాపార దుకాణాలు, హోటళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో కార్మికశాఖ, సాంఘిక సంక్షేమశాఖ అధికారులు రంగారెడ్డి, రాజశేఖర్, నాగేశ్వరరావు, రమేశ్, భవాని, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇస్వీ పోలీసు స్టేషన్ తనిఖీ

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని డీఎస్పీ మద్రిపాటి హేమలత ఇస్వీ పోలీసు స్టేషన్‌ను గురువారం తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాటుసారా, మద్యం అక్రమ రవాణా, మట్కా, పేకాటకు అడ్డుకట్ట వేయాలన్నారు. కార్యక్రమంలో తాలుకా సీఐ నల్లప్ప, ఎస్సై మహేశ్‌కుమార్ ఉన్నారు.

మైనింగ్‌కు అనుమతులివ్వొద్దు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: హత్తిబెళగల్ గ్రామంలో సర్వే నంబరు 969సి లో క్వార్జ్ మైనింగ్ పనులు చేస్తున్నారని, వాటి అనుమతులు రద్దు చేయాలని వార్డు సభ్యుడు కమలాకర్‌నాయుడు, గ్రామస్థులు మౌలాలి, శేక్షావలి, రాజశేఖర్, ఈరన్న, యమునప్ప, రామాంజినేయులు కోరారు. తహసీల్దారుకు గురువారం వినతి పత్రం అందజేశారు.

ఆసుపత్రిలో ఖాళీలు భర్తీ చేయిస్తాం

ఆదోని వైద్యం, న్యూస్‌టుడే: ఆదోని ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో వైద్య ఖాళీలు భర్తీ చేయించి, ఇక్కడి ఆస్పత్రిలో సేవలు మరింత విస్తృతం చేస్తామని ఎమ్మెల్యే పార్థసారథి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి

అన్నారు. కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు ఆస్పత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన లిఫ్ట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ కృష్ణ, వైద్యాధికారి బాలాజీ, సభ్యులు దేశాయి చంద్రన్న, రేణువర్మ, వైద్యులు పాల్గొన్నారు.

ఘనంగా సపోజ్ క్రిస్మస్ వేడుకలు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని మిల్టన్ ఉన్నత పాఠశాలలో గురువారం సపోజ్ క్రిస్మస్ వేడుకలు

నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఏసుక్రీస్తు చిత్రపటం వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విద్యార్థుల నృత్యప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో అతిథి విలిం సుజిత్, కరస్పాండెంట్ రమేశ్‌బాబు, ప్రిన్సిపల్ నాగరాజు, సీఈవో వెంకటేశు, ఇన్‌ఛార్జి సుశీల, ఉపాధ్యాయులు లావణ్య, సునీత, అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మొలగవల్లి పాఠశాలలో విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ కోసం ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆలూరు సహకార సంఘం ఛైర్మన్ కురవ ఈరన్న, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కటారుకొండ శ్రీనివాసులు కోరారు. ఎంపీడీఓ మద్దిలేటిస్వామిని కలిసి గురువారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ షేక్షావలి, తెదేపా నాయకులు డీలర్ వెంకటేశ్వర్లు, మణేకుర్తి దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ, న్యూస్‌టుడే: హైందవ కుటుంబ వ్యవస్థలో నైతిక విలువలు కచ్చితంగా ఉండాలని లలితా పీఠం మేడ సుబ్రహ్మణ్యం స్వామి అన్నారు. తిక్కతాత దర్గా కల్యాణ మండపంలో గురువారం హిందూ ధర్మ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా ప్రచారక్ వెంకటశేషు, రామాంజనేయస్వామి, లక్ష్మీరెడ్డిస్వామి, మల్లికార్జునరెడ్డి, భీమేశ్, వీరేశ్, కౌలుట్ల, రంగాచారి, రఘునాథ్ పాల్గొన్నారు.

చిప్పగిరి, న్యూస్‌టుడే: చిప్పగిరిలోని స్త్రీ శక్తి భవనంలో మండల మహిళ సమాఖ్య సభ్యులకు సహజ పంటల సాగు లాభాలపై గురువారం అవగాహన కల్పించారు. సమావేశంలో ఏడీఏ చంగల్‌రాయుడు, ఏఓ శ్రీరాం ప్రవీణ్, తహసీల్దారు ఇజాజ్ అహమ్మద్, ఎంపీడీవో అల్లాబకాశ్, కెనరాబ్యాంకు మేనేజరు గోవిందరావు, డాక్టరు దివాకర్‌బాబు, ఐకేపీ సిబ్బంది, ఎంఎంఎస్ మహిళలు పాల్గొన్నారు.

అన్నదాతకు ఎలాంటి సమస్య రానివ్వం

☛ రూ.25 లక్షలతో మురుగు కాల్వల నిర్మాణం

☛ ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో వాక్‌విత్ యార్డు ఛైర్‌పర్సన్ జిందే శారద

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే రెండో అతి పెద్ద మార్కెట్ యార్డుగా పేరున్న ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. ఇక్కడికి పంట దిగుబడులను అమ్మకానికి వచ్చే రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని మార్కెట్ యార్డు

మురుగు కాల్వల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఛైర్‌పర్సన్, అధికారులు

ఛైర్‌పర్సన్ జిందే శారద అన్నారు. ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ఛైర్‌పర్సన్ జిందే శారద గురువారం మార్కెటింగ్ శాఖాధికారులతో కలిసి యార్డులో పర్యటించి, సమస్యలు పరిశీలించారు. రైతులతో స్వయంగా మాట్లాడి ఇబ్బందులు తెలుసుకున్నారు. యార్డులో అపరిశుభ్రత ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన గుత్తేదారు బిల్లుల్లో కోత విధించాలన్నారు. కూటమి ప్రభుత్వ సహకారంతో యార్డులో మరింత సౌకర్యాలను అందుబాటులోకి తెస్తామన్నారు. రైతులు ప్రస్తావించిన సమస్యలకు ఆమె సమాధానాలిచ్చారు. ఆమె వెంట యార్డు కార్యదర్శి గోవిందు, సహాయ కార్యదర్శి శాంతకుమార్, జిందే శంకర్, సిబ్బంది ఉన్నారు.

పత్తి రైతులతో మాట్లాడుతున్న యార్డు ఛైర్‌పర్సన్ శారద

?: వేరుసెనగకు సరైన గిట్టుబాటు ధరలు అందడం లేదు. పెట్టిన పెట్టుబడులకు, వచ్చే ఆదాయానికి పొంతన లేదు.
– మునిస్వామి, రైతు, బలేకల్లు
✔: ఇంటి వద్దనే గ్రేడింగ్ చేసుకుని వస్తే. మంచి ధర లభిస్తుంది. దీంతో పాటు యార్డులో పాసింగ్ విధానం తొలగించాం. ఎక్కడైనా ఇబ్బందులుంటే, మా దృష్టికి తెస్తే. పరిష్కరిస్తాం.

?: మార్కెట్ యార్డులో బసాపురం ప్రాంతం వైపు సీసీ రహదారి నిర్మాణం వల్ల యార్డు రహదారి లోతట్టుగా మారాయి. ఎడ్ల బండల్ల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. – ఎడ్ల బండ్ల కార్మికులు
✔: నిర్మాణంలో జారుడు విధానం అవలంబిస్తాం. ఎత్తు తగ్గించి, నిర్మాణం చేయాలని మార్కెటింగ్ శాఖ ఇంజినీరింగ్ విభాగానికి సూచించారు.

?: పత్తి మార్కెట్ యార్డులో 23వ దుకాణం ప్రాంతంలో పైకప్పు పనులు చేపట్టాలి. వర్షం వస్తే నీరంతా దిగుబడుల వైపు వచ్చి, పత్తి నాని రైతులకు నష్టం కలుగుతోంది.
– మహమ్మద్ ఫారుక్, కమీషన్ ఏజెంటు
✔: షెడ్డు పనులు చేపట్టి, సమస్య పరిష్కరిస్తాం.

?: మార్కెట్ యార్డులో పత్తి ధరలు తక్కువగా పలుకుతున్నాయి. ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు. సరైన ధరలందించేలా చేయాలి.
– దేవదాసు, సుంకేసుల
✔: సీసీఐ ద్వారా పత్తి రైతులకు గిట్టుబాటు ధర అందిస్తున్నాం. అక్కడ అమ్మితే పత్తికి మద్దతు ధరలు పొందేలా చేస్తాం.

?: మార్కెట్ యార్డులో పాత ఉల్లిగడ్డల గోదాం ప్రాంతంలో పక్కనే ఉండే పత్తి పరిశ్రమల నుంచి దుమ్ము, దూళి వచ్చి పడుతోంది. దీని వల్ల యార్డులో వ్యాపారాలు చేయలేకపోతున్నాం.
– చంద్రశేఖర్, కమీషన్ ఏజెంటు.
✔: పరిశ్రమల ద్వారా దుమ్ము యార్డు వైపు రాకుండా చర్యలు తీసుకుంటాం.

?: మార్కెట్ యార్డులో తాగునీటి ట్యాంకులు శుభ్రం చేయాలి. చాలా రోజులుగా శుభ్రం చేయడం లేదు.
– నిర్మల, కార్మికురాలు
✔: ప్రతి వారం ట్యాంకులు శుభ్రం చేయించి, శుద్ధజలం అందిస్తాం.

?: సీసీఐ ద్వారా పత్తి అమ్ముకుందామని తెస్తే. తేమ, నాణ్యత ప్రమాణాల పేరుచెప్పి, రైతులు మార్కెట్లో తక్కువ ధరకే పత్తి అమ్ముకుని నష్టపోతున్నారు. – లింగన్న, బల్లేకల్లు గ్రామం.
✔: సీసీఐ నిబంధనలకు అనుగుణంగా పత్తి అమ్ముకోవచ్చు. పత్తి నాణ్యత ఉండి.. పేచి పెడితే, మా దృష్టికి తెస్తే కొనుగోలు అయ్యేలా చేస్తాం.

ఆగిన పనులు.. వృథా నిధులు

హాలహర్వి మండలం కొక్కరచేడు గ్రామ సచివాలయ నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. సకాలంలో బిల్లులు మంజూరు కాకపోవడంతో గుత్తేదారు పనులు కొనసాగించలేదు. ప్రభుత్వం సరఫరా చేసిన సిమెంట్ వినియోగించకపోవడంతో సంచుల్లోనే గడ్డకట్టి వృథాగా మారింది. ప్రజాధనంతో చేపట్టిన పనులపై ఇంతటి నిర్లక్ష్యం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

తడబడితే.. దిగబడిపోవాల్సిందే

ఆదోని పట్టణంలోని పాత ఆకాశవంతెన మలుపు ప్రాంతంలో ప్రమాదం పొంచి ఉంది. అసలే ఇరుకు దారి.. మలుపులో పెద్ద మురుగు కాల్వపై ఎలాంటి మైకపు లేదు. ఏమాత్రం అదుపు తడబడినా.. వాహనం అదుపుతప్పినా.. ఐదడుగుల లోతులో ఉన్న మురుగు కాల్వలో పడిపోవాల్సిందే. వర్షం నీరు పారే సమయంలో దారి కనిపించక ప్రమాదం తప్పదు. అధికారులు స్పందించి.. కాల్వకు రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

కల్వర్టుపై కనిపించని ముప్పు

నిత్యం వందలాది వాహనాల రాకపోకలు సాగించే ప్రధాన రహదారిలోని కల్వర్టు శిథిలమైంది. రంధ్రం పడి ప్రమాదంగా మారింది. మద్దికెర బస్టాండు నుంచి యడవలికి వెళ్లే ప్రధాన రహదారిలో స్థానిక శ్మశాన వాటిక సమీపంలోని ఉన్న కల్వర్టుపై రంధ్రం పడింది. పైన మట్టి ఉండటంతో అక్కడ రంధ్రం ఉన్నట్లు తెలియడం లేదు. వాహనాలు దానిపై వెళ్తే అందులో ఇరుక్కొనే ప్రమాదం ఉంది. నెలలు గడుస్తున్నా.. పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, మద్దికెర

భావితరం.. ప్రమాద ప్రయాణం

ఆదోని పట్టణంలో ఆటోవాలాలు నిబంధనలకు నీళ్లొదిలారు. నలుగురు, ఐదుగురు ప్రయాణించాల్సిన చిన్న వాహనంలో పది మందికి

పైగా విద్యార్థులను ఎక్కించుకొని ప్రయాణాలు సాగిస్తున్నారు. స్థలం సరిపోక విద్యార్థులు ఆటోల వెనుక వైపు వేలాడుతూ వెళ్తున్నారు. పాఠశాలలకు రాకపోకల సమయంలో ఇలాంటి కిక్కిరిసిన ఆటోలు రహదారులపై వేగంగా పరుగులు పెడుతున్నాయి. ఏమాత్రం అజాగ్రత్త వహించినా అంతే సంగతులు. ఇప్పటికైనా ఇలాంటి ప్రయాణాలకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, ఆదోని పాతపట్టణం

గాదిలింగేశ్వర స్వామి మాస పూజలు

గూళ్యం (హాలహర్వి), న్యూస్‌టుడే: గూళ్యం గ్రామంలో వెలసిన గాదిలింగేశ్వరస్వామి మాస పూజలు గురువారం వైభవంగా జరిగాయి. ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు, దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

దేవనకొండ సీఐగా వేణుగోపాల్

దేవనకొండ, న్యూస్‌టుడే: దేవనకొండ పట్టణ సీఐగా వేణుగోపాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రొద్దుటూరు సీఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. వాహనదారులు రహదారి నిబంధనలు పాటించాలన్నారు.

వైకాపా నాయకుల ఘర్షణ.. కేసు నమోదు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆలసంద గుత్తి గ్రామంలో వైకాపాకు చెందిన ఇరువర్గాల మధ్య ఇసుక తరలింపు విషయంలో ఘర్షణ జరిగింది. వైకాపా నాయకులు పూజారి నాగేంద్ర, పూజారి గోవిందరాజులపై కేసు నమోదు చేసినట్లు తాలుకా ఎస్సై రామాంజనేయులు తెలిపారు. బైరిగేరి గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు బళ్లారి రాముడు ఆలసందగుత్తి గ్రామానికి ఇసుక తరలిస్తుండగా.. నీవు తెదేపా నాయకులకు ఇసుక ఎలా తరలిస్తావని రాముడుపై నాగేంద్ర, గోవిందరాజులు గొడవకు దిగి, దాడి చేశారని బాధితుడు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణానికి చెందిన చాంద్(33) మేడపై నుంచి కింద పడి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ కోలుకోలేక గురువారం మృతి చెందినట్లు మూడో పట్టణ ఎస్సై రామస్వామి తెలిపారు. చాంద్ సెంట్రింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయనకు భార్య గౌసియాబాను ఉన్నారు. ఈ నెల 12న కౌడల్‌పేటలోని ఓ భవనంపై సెంట్రింగ్ పనులు చేస్తుండగా.. ప్రమాదవశాత్తు మేడపై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. గుర్తించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మృతిచెందాడన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఆలోచనా శక్తితో మెదడుకు పదును

☛ ఈనాడు-ఈటీవీ ప్రతిభా పాటవ పోటీలు

క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ రమేశ్‌బాబు, తదితరులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్విజ్ పోటీల్లో రాణించాలని పాఠశాల కరస్పాండెంట్ రమేశ్‌బాబు అన్నారు. ఆదోని పట్టణంలోని మిల్టన్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా విద్యార్థులకు గురువారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన బి.తరుణ్‌తేజ, జె.మమత, కె.జుహాకు పాఠశాల కరస్పాండెంట్ బహుమతులు, ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సీఈవో వెంకటేశు, ప్రిన్సిపల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆదోని జిల్లాతోనే ఆలూరు అభివృద్ధి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోనిని జిల్లా చేయాల్సిందేనని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడు, సీనియర్ నాయకుడు చిదానంద అన్నారు. ఆలూరులో ఆదోని జిల్లా సాధన కోసం ఆలూరు ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు గురువారానికి ఏడో రోజుకు చేరాయి. వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఆర్‌ఓ వంటి ఉన్నతాధికారులను కలవాలంటే వంద కి.మీ. దూరం ప్రయాణించాల్సి వస్తోందని, ఒకరోజు గడిచిపోతుందన్నారు. దీక్షలో భాజపా నాయకులు రవీంద్రరావు, తిమ్మప్ప, ప్రకాశ్‌రావు, నరసింహులు, రాజగోపాల్, సోమలనాయుడు పాల్గొన్నారు. ఆలూరు ఐకాస నాయకులు భూపేశ్, కత్తి రామాంజినేయులు, చంద్రకాంత్ రెడ్డి, రామాంజినేయులు, చాపలగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలు చేస్తున్న భాజపా నాయకులు

దూసుకెళ్లిన ట్రాక్టర్

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద గ్రామ శివారు శ్రీరామ్ నగర్ క్యాంపులో ట్రాక్టరు అదుపు తప్పి, దూసుకెళ్లిన ఘటన గురువారం రాత్రి జరిగింది. మార్లమడికి రహదారిలోని స్థానిక రైస్‌మిల్‌లో బియ్యం బస్తాలు తీసుకెళ్తున్న అరికెర గ్రామానికి చెందిన ట్రాక్టరు శ్రీరామ్ నగర్ క్యాంపులో అదుపు తప్పి, ఇంటి ప్రహరీని ఢీ కొట్టింది. అక్కడున్న వారు భయభ్రాంతులకు గురయ్యారు. ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

నీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పత్తికొండ నియోజకవర్గంలో పలు తాగునీటి పథకాలు ప్రారంభించామని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. పత్తికొండ మండలంలోని కొత్తపల్లి హంద్రీనీవా జలాశయం సమీపం నుంచి పత్తికొండ పట్టణానికి సరఫరా చేపట్టే జల్‌జీవన్ మిషన్ పథకాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి కొమ్ము దీపిక, ఆర్డీవో ఎస్.భరత్‌నాయక్, తహసీల్దారు హుసేన్‌సాహెబ్, ఎంపీడీవో కవిత, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, ఏఈ మహబూబ్‌ఖాన్, విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామ పంచాయతీ ఈవో నరసింహులు తెదేపా నాయకులు కె.సాంబశివారెడ్డి, వెంకటపతి, రామానాయుడు, తిమ్మయ్యచౌదరి, లోక్‌నాథ్, ప్రమోద్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, సుధాకర్, ఈశ్వరప్ప, తిప్పన్న, సోమ్లానాయక్, అల్లెప్ప, ప్రకాశ్, రవితేజ పాల్గొన్నారు.

● అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు చరవాణులు అందజేశారు. సీడీపీవో లలిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు త్రివేణి, అంబిక, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విజ్ఞానం పెంచే ఆవిష్కరణలు

ఆదోని నెహ్రూ మెమోరియల్ పాఠశాలలో నమూనాలను పరిశీలిస్తున్న అతిథులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు విజ్ఞానం పెంచుకోవాలంటే.. ఇలాంటి ప్రయోగాలు ఎంతో దోహదపడతాయని ఆదోని పురపాలక సంఘం కమిషనరు కృష్ణ, ఆదోని డివిజన్ ఇన్‌ఛార్జి ఉప విద్యాధికారి రాజేంద్రప్రసాద్, మండల విద్యాధికారి భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఫయాజుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో పలు పాఠశాలల విద్యార్థులు 42 రకాల నమూనాలను ప్రదర్శించారు. ఇక్కడ ఎంపికైన వారు ఈ నెల 20న జిల్లా స్థాయి ప్రదర్శనలో పాల్గొంటారని మండల విద్యాధికారులు సుధారాణి, కబీర్ సాబ్ తెలిపారు.

కృష్ణగిరి, న్యూస్‌టుడే: కృష్ణగిరి కేజీబీవీ పాఠశాలలో

కృష్ణగిరిలో ప్రదర్శన తిలకిస్తున్న ఎంఈవో2 మైఖేల్, తదితరులు

మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను మండల విద్యాధికారి2 మైఖేల్ ప్రారంభించారు. ఆయన వెంట ప్రిన్సిపల్ చైతన్యస్రవంతి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నిర్మలాకుమారి ఉన్నారు.

కంటి చూపు దేవుడిచ్చిన వరం

చిప్పగిరి, న్యూస్‌టుడే: చూపు దేవుడిచ్చిన వరమని, కళ్ల విషయం నిర్లక్ష్యంగా ఉండొద్దని బెల్డోణ సహకార సంఘం సీఈవో హరికృష్ణ, తెదేపా నాయకురాలు జె.లక్ష్మీప్రసన్న అన్నారు. ఏరూరులో బళ్లారి ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్యశాల సౌజన్యంతో గురువారం 124 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, మందులు అందించారు. ఇందులో 33 మందికి కంటి శస్త్రచికిత్సలు చేయిస్తామని ఎల్‌వీ ప్రసాద్ ఆసుపత్రి మేనేజరు

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

వాసు, వైద్యులు మల్లికార్జున, మారన్న తెలిపారు.

ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాల్లో ప్రజలు అందించే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఆదోని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్ అన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఆదోని డివిజన్ పరిధిలోని తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి తుది ఉత్తర్వులు జారీ చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే వేణుసూర్య, శ్రీనివాసరాజు, డివిజన్ స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ల సమీక్ష సమావేశంలో ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్

చేతులు చురకత్తులు

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ కరాటేలో రాణిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఆదోని పట్టణంలోని భాష్యం ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు హిమంత్, మల్లికార్జున బంగారు, వెండి పతకాలు సాధించి శభాష్ అనిపించుకున్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

మల్లికార్జున.. రెండేళ్ల సాధన

ఆదోని పట్టణం మహాత్మాగాంధీ నగర్‌లో నివాసం ఉంటున్న కె.వీరేశ్, పార్వతి దంపతుల కుమారుడు కె.మల్లికార్జున ఆరో తరగతి చదువుతున్నాడు. కరాటే క్రీడపై ఆసక్తితో రెండేళ్లుగా సాధన చేస్తున్నాడు. కోచ్ మాస్టర్ కేశవ్ వద్ద శిక్షణ తీసుకుంటూ సాధన చేస్తున్నాడు. ఈ క్రీడలో మల్లికార్జున లెగ్ కిక్ కొట్టడంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. గత వారం కర్నూలు నగరంలో జరిగిన అండర్-14 రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో రన్నరప్‌గా నిలిచి వెండి పతకం సొంతం చేసుకున్నాడు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.

హిమంత్.. శభాష్

ఆదోని పట్టణానికి చెందిన వై.జి.చిరంజీవి, హారతి దంపతుల కుమారుడు వై.జి.హిమంత్ ఆరో తరగతి చదువుతున్నాడు. చదువుతో పాటు కరాటే క్రీడపై ఆసక్తితో పాఠశాల కోచ్ మాస్టర్ కేశవ్ వద్ద కరాటేలో సాధన చేస్తున్నాడు. బరిలో దిగితే తన ప్రత్యర్థులపై పంచ్.. లెగ్ కిక్.. బ్యాక్ లెగ్ కిక్‌ల వర్షం కురిపిస్తూ.. పైచేయి సాధిస్తూ విజయం సాధిస్తున్నాడు. కర్నూలు నగరంలో గత వారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో అండర్-14 విభాగంలో హిమంత్ పాల్గొని, బంగారు పతకం సొంతం చేసుకొని, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.

హమాలీలకు ప్రమాద బీమా కల్పించాలి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పౌరసరఫరా విభాగం గోదాంలో పని చేస్తున్న హమాలీలకు ఉచిత ప్రమాద బీమా కల్పించాలని సీపీఎం, సీఐటీయూ మండల కార్యదర్శులు వెంకటేశ్వరరెడ్డి, యం.రవిచంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హమాలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఉప తహసీల్దారుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గోపాల్, చిన్నహుసేన్, ఉరుకుందు, చంద్ర, అల్లీపీరా, బుజ్జులు తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

మున్సిపాలిటీ ఆదాయం పెంచండి

సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఇంటి, కుళాయి, ఇతర పన్నులను త్వరగా వసూళ్లు చేసి మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచాలని మున్సిపల్ ఆర్డీ నాగరాజు సూచించారు. సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పన్నుల్లో దాదాపు రూ.7 కోట్లు వసూళ్లు రావాల్సి ఉందన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాత బకాయిదారులకు అవసరమైతే నోటీసులు జారీ చేయాలన్నారు. పురపాలక కమిషనర్ గంగిరెడ్డి, ఆర్వో అస్లాంబాషా పాల్గొన్నారు.

వేరుసెనగ క్వింటా రూ.8,590

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్‌కు గురువారం వివిధ రకాల పంట దిగుబడులు వచ్చాయి. వేరుసెనగ ధర క్వింటా గరిష్ఠ ధర రూ.8,590, మధ్యస్థ రూ.8,480 కనిష్ఠ రూ.4,880 వ్యాపారులు కొన్నారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ, మధ్యస్థ ధర రూ.6,023, కనిష్ఠ ధర రూ.6,020 పలికింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

మంత్రాలయం, న్యూస్‌టుడే: ?: మండలంలోని సౌళహళ్లి గ్రామ ప్రధాన దారి అధ్వానంగా మారింది. మరమ్మతులు చేయాలి. - **శివరాముడు, గ్రామస్థుడు**

✔: రహదారికి మరమ్మతులు చేయిస్తాం.- డి.గౌతమి, పంచాయతీ కార్యదర్శి, సౌళహళ్లి

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండల పరిధిలోని బసలదొడ్డిలో చాలా రోజుల నుంచి మురుగు కాలువలు శుభ్రం చేయడంలేదు. రాత్రిళ్లు దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. - **అంజినయ్య, గ్రామస్థుడు**

✔: సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. -**ప్రభావతిదేవి, ఎంపీడీవో పెద్దకడబూరు**

నందవరం, న్యూస్‌టుడే: ?: మండల పరిధిలోని గురజాల గ్రామంలో తాగునీరు సమస్య ఉంది.

- శ్రీనివాసులు, గ్రామస్థుడు

✔: సమస్యను పరిష్కరిస్తాం.

- ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాలకృష్ణ, నందవరం

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: ?: పట్టణంలోని మారెమ్మ దేవాలయం దగ్గర కాల్వలో మురుగు నిండిపోయింది. - **మధు**

?: పట్టణంలోని తూర్పు బీసీ కాలనీకి వెళ్లే ప్రధాన మార్గంలో కాల్వలు శుభ్రం చేయడం లేదు. -**మల్లికార్జున**

✔:కార్మికులను పంపించి కాల్వలు శుభ్రం చేయిస్తాం.

రాఘవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్

గ్రామాల్లో పారిశుద్ధ్యంపై శ్రద్ధ పెట్టండి

కౌతాళం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు తదితర సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జడ్పీ సీఈవో నాసరరెడ్డి సూచించారు. మండలంలోని కుంబళనూరు, మేళిగనూరు గ్రామాల్లో గురువారం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ..హరిత రాయబారుల ద్వారా ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాన్ని నిర్వహించాలన్నారు. గ్రామాల్లోని పలు సమస్యలపై ఐవీఆర్ఎస్ కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో అదనపు ఎంపీడీవో రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి మహదేవ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్ల రద్దుకు పోరాటం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు పోరాటాలు ఆపబోమని ఐఎఫ్‌టీయూ నాయకులు ప్రసాద్ డిమాండు చేశారు. ఎమ్మిగనూరులో గురువారం మున్సిపల్ కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనాలు పంపిణీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు.

గ్రామ పింఛనుదారులకు అవగాహన

కొత్తకోట (సి.బెళగల్), న్యూస్‌టుడే: పెన్షన్ దారులకు ప్రభుత్వ నుంచి వచ్చే ఐవీఆర్ఎస్ కాల్స్‌పై స్పందించి సరైన సమాధానం చెప్పాలని ఎంపీడీవో రాణెమ్మ పేర్కొన్నారు. మండలంలోని కొత్తకోట గ్రామంలో గురువారం సచివాలయం కేంద్రంలో పెన్షన్‌దారులకు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో సచివాలయం సిబ్బంది ఇంటింటికి వెళ్లి పింఛను అందించడంలో వారి ప్రవర్తనపై ఆరా తీశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి సైపుల్లా బేగ్, వెలుగు సీసీలు సర్పంచి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీమఠం అన్నదానానికి విరాళం

మంత్రాలయం, న్యూస్‌టుడే: శ్రీమఠం అన్నదానానికి భక్తులు రూ.3 లక్షలు విరాళంగా అందజేసినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు తెలిపారు. బెంగళూరుకు చెందిన జగదీశ రూ.3 లక్షలు, చెన్నైకి చెందిన రవీంద్ర రూ.లక్ష విరాళంగా అందజేశారన్నారు. గురువారం మంత్రాలయం చెరుకున్న వారు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. దాతల కుటుంబ సభ్యులను పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు ఆశీర్వదించారు.

మట్టిదారులు.. తప్పని పాట్లు

■ కాలనీ ప్రజలకు అవస్థలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు శివారు కాలనీలో మట్టిదారులే దిక్కయ్యాయి. ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. గుంతల దారులతో రోజూ ప్రమాదాలకు గురవుతున్నారు. వర్షం వస్తే కొన్ని కాలనీల్లో మురుగు నీటిలో నడవాల్సిన పరిస్థితి. గత వైకాపా ప్రభుత్వం శివారు కాలనీల అభివృద్ధిని విస్మరించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పాలన పరంగా మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు చేపట్టలేదు. ఫలితంగా కాలనీల్లో రోడ్లు అధ్వానంగా మారాయి.

అధ్వానంగా రహదారులు

అధ్వానంగా ఉన్న రహదారి

పట్టణంలో నూతనంగా ఏర్పడిన కాలనీలో ప్రజలు పట్టణ ప్రణాళిక అనుమతులకు ప్రతి ఇంటికి కనీసం రూ.2లక్షల నుంచి రూ.3లక్షలు చెల్లించారు. రోడ్లు, గ్రంథాలయం ఫీజు, ఇంటి పన్నుల పేరట ఇంటికి రూ.4వేల నుంచి రూ.20 వేలు వరకు మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుతోంది. పట్టణంలోని శివారు ప్రాంతాల నుంచి దాదాపు రూ.కోట్ల పైగానే వసూళ్లు అవుతున్నాయి. ఇంటింటికి రూ.5వేల నుంచి రూ.20వేల వరకు పన్ను వసూలు చేస్తున్నారు. కానీ రహదారులు లేని పరిస్థితి. రాజకీయ నేతలు, కౌన్సిలర్లు, చెప్పిన చోట రోడ్లు, ఇతర వాటిని మంజూరు చేశారు. శివారు ప్రాంతాలను విస్మరించారు.

శివారు ప్రాంతాలు: 22
పట్టణ విస్తీర్ణం: 14.50 చదరపు కిలోమీటర్లు
జనాభా: 1.35లక్షలు
వార్డులు : 34
మొత్తం ఇళ్లు: 25,529
ఇంటి పన్నుల వసూళ్లు: రూ. 8.90 కోట్లు
రోడ్లు లేని కాలనీలు : 17

అభివృద్ధి చేస్తాం. – గంగిరెడ్డి, పురపాలక కమిషనర్

ఇటీవల శివారు ప్రాంతాల్లో పర్యటించి గుంతలు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలపై చర్చించాం. త్వరలో రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. అన్నీ కాలనీల్లో రోడ్లు, కాల్వలు నిర్మిస్తాం.

సమస్యలు ఇవీ

- ★ శిల్పా కాలనీలో ప్రధాన రహదారి అధ్వానంగా ఉంది. ప్రజలకు హామీలు ఇచ్చారే తప్ప పట్టించుకోవడం లేదు.
- ★ సాయినగర్ కాలనీలో దాదాపు 300 పైగానే ఇళ్లు ఉన్నాయి. కనీసం రూ.4వేల నుంచి రూ.12వేల వరకు ఇంటి పన్ను చెల్లిస్తున్నారు. రోడ్లు లేక నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.
- ★ క్లబ్ ఏరియా ప్రాంతంలో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటికి అవస్థలు పడుతున్నారు.
- ★ సాయిగణేష్ కాలనీలో 230కిపైగానే ఇళ్లు ఉన్నాయి. క్రమం తప్పకుండా పన్ను చెల్లించినా ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదు.
- ★ మైనార్టీ కాలనీ, సోగనూరు రోడ్డు, శివన్ననగర్, మునెప్పనగర్, పంపన్నగౌడ్, రామయ్యకొట్టాల, సోమప్పనగర్, తిలక్‌నగర్, వెంకటాపురం, మిలటరీ కాలనీల్లో రహదారులు అధ్వానంగా మారాయి.
- ★ మిలటరీ కాలనీ నుంచి వెంకటాపురం రహదారి గుంతలమయంగా మారింది.
- ★ మహబూబ్‌నగర్ కాలనీలో డ్రైనేజీ వేసి రోడ్లు వదిలేశారు.
- ★ జీఎం పెట్రోల్ బంకు వెనుక కాలనీలో స్థానికులు సొంతంగా రూ.20వేలతో రహదారులపై గుంతల్లో మట్టిని వేసుకున్నారు.
- ★ లక్ష్మణ్‌టాకీస్ వెనుక కాలనీలో రోడ్లలన్నీ మట్టిదారులే.

సంచార వైద్యశిబిరం తనిఖీ

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న రఘు తదితరులు

పోలకల్ (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని పోలకల్ గ్రామంలో కొనసాగుతున్న సంచార వైద్యశిబిరాన్ని జిల్లా నోడల్ అధికారి డా. రఘు గురువారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. పోలియో వ్యాధి ఒకరి నుంచి ఒకరికి సంక్రమించే వ్యాధి. ముఖ్యంగా చిన్న పిల్లల్లో వస్తుందన్నారు. ఐదేళ్లలోపు ఉన్న పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలన్నారు. అనంతరం వైద్యులు డా. అనీస్ నాయక్ సిబ్బందితో కలిసి పల్స్‌పోలియో పోస్టర్లు ఆవిష్కరించారు. సామాజిక ఆరోగ్య అధికారి సురేశ్, బసిరా, సచివాలయం ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మీకాంతమ్మ, షిఫాన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఈనెల 21న ఐదేళ్ల లోపు ఉన్న పిల్లలకు తప్పనిసరిగా చుక్కల మందు వేయించాలని జిల్లా సంచార చికిత్స నోడల్ అధికారి డా. రఘు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం తనిఖీ చేశారు. అనంతరం పోలియో పోస్టర్లు ఆవిష్కరించారు. వైద్యాధికారిణి ప్రత్యూష మాట్లాడుతూ.. పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో శాంతకుమారి, డీహెచ్ఏవో కృష్ణారెడ్డి, హెచ్ఈవో రామకృష్ణ, పర్యవేక్షకులు రామయ్య, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

సూచిక బోర్డు.. శిథిలమైంది

మండలంలోని చిలకలదోణ వద్ద జాతీయ రహదారి పక్కన గ్రామాలకు వెళ్లే రూటారిని సూచిస్తూ బోర్డు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ బోర్డు శిథిలమైంది. బోర్డుపై రాసిన ఊళ్ల పేర్లు కనిపించడం లేదు. దీంతో కొత్తగా ఆయా గ్రామాలకు వెళ్లే వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బోర్డుకు మరమ్మతులు చేయించేందుకు చర్యలు చేపట్టాలని వాహనచోదకులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, మంత్రాలయం(ఎమ్మిగనూరు గ్రామీణం)

నాసిరకం నిర్మాణాలు.. నాణ్యతకు తిలోదకాలు

అభివృద్ధి పనులు నాసిరకంగా ఉండడంతో శిథిల వ్యవస్థకు చేరుకుంటున్నాయి. ఎమ్మిగనూరు పట్టణంలో 17 వార్డులో గతంలో రూ.2లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు శిథిలమయ్యాయి. నాణ్యత పాటించకపోవడంతో మురుగు కాల్వలు కొట్టుకుపోయాయి. దాంతో మురుగు నిరంతరం బయటకు ప్రవహిస్తోంది. అధికారులు చొరవ తీసుకొని నాసిరకం పనుల చేపట్టి గుత్తేదారులపై చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

చేతిపంపు.. ఎదురుచూపు

పెద్దకడబూరు మండలంలోని కంబళదిన్నె ఎస్సీ ప్రాథమిక పాఠశాల వద్ద చేతిపంపు మరమ్మతులకు గురైంది. పాఠశాలలో 116 మంది విద్యార్థులు ఉన్నారు. తాగునీటి ఎద్దడి వల్ల మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి నుంచి తెచ్చుకునే నీరు సరిపోవడం లేదు. వంట సిబ్బంది ఇంటి నుంచి తెచ్చిన నీటితో వంట చేస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదని పాఠశాల సిబ్బంది వాపోతున్నారు. - న్యూస్‌టుడే, పెద్దకడబూరు

అధ్వాన రోడ్డులో అవస్థలు

మండలంలోని లింగందిన్నె గ్రామ ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. అడుగడుగునా గుంతలు ఉండటంతో రాకపోకలు సాగించడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గోనెగండ్ల

ఆకట్టుకున్న మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

నమూనాలను పరిశీలిస్తున్న ఉపాధ్యాయ బృందం

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి శాస్త్ర సాంకేతిక, వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయని ఎంఈవో-1, 2లు జె.రామచంద్రుడు, హజరయ్యబాబు అన్నారు. పట్టణంలోని జీబీఆర్ ఉన్నత పాఠశాలలో మండలంలోని విద్యార్థులకు మండల స్థాయి ప్రదర్శనలు గురువారం నిర్వహించారు. కోడుమూరులోని జీబీఆర్ బాలుర, బాలికల, లద్దగిరి, అమడగుంట్ల విద్యార్థులు వివిధ అంశాల్లో నమూనాలు ఆవిష్కరించి ప్రదర్శించారు.

నందవరం, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులకు మేలు చేస్తాయని ఎంపీడీవో ఫణ్యయ్య అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలను మండల విద్యాధికారి-2 రఘునాథ్‌తో కలిసి వీక్షించారు. ప్రదర్శనలతో చిన్నారుల్లోని ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చన్నారు.

విద్యార్థినులకు నగదు ప్రోత్సాహం

విద్యార్థినులకు నగదు అందజేస్తున్న సీఐ రామానుజులు

మంత్రాలయం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి ఫట్కా, సెపక్ తక్రా పోటీలకు మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ధనశ్రీ, అఖిల ఎంపికయ్యారు. వారికి సీఐ రామానుజులు రూ.5000 నగదు ప్రోత్సాహం అందించారు. సీఐ మాట్లాడుతూ..ఈనెల చివరిలో రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు రవీంద్ర తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై మల్లికార్జున పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ డిపో ప్రాంతీయ కార్యదర్శి సురేష్‌బాబు డిమాండు చేశారు. ఆర్టీసీ డిపో ఎదుట గురువారం వారు ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. రెండున్నర ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న జాబ్‌చార్ట్‌ను వెంటనే కౌన్సెలింగ్ జరపాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు సొహైల్, శేఖర్, బజార్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సాధనకు ఉద్యమిద్దాం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేయాలని సీపీఐ ఎంఎల్ నాయకుడు ఏసేపు పిలుపునిచ్చారు. వైఎస్సార్ కూడలిలో గురువారం ఆదోని

నినాదాలు చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

జిల్లా సాధన సమితి ఐకాస ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఏసేపు మాట్లాడుతూ.. ఆదోనికి అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు అనీఫ్, జయరాజు, షడ్రక్, రవి, జేఏసీ నాయకులు గణేష్, బతకన్న, సత్యనారాయణరెడ్డి, సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలని జేఏసీ నాయకులు రంగయ్య డిమాండు చేశారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు గురువారం ధర్నా చేపట్టారు. రంగయ్య మాట్లాడుతూ.. ఆదోని ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నారు. ఆదోని కంటే ఎమ్మిగనూరు చేయడంతో ప్రజలు అన్నీ వసతులు అందుబాటులో ఉంటాయన్నారు.

పన్ను వసూలు లక్ష్యాన్ని సాధించాలి

సి.బెళగల్, న్యూస్‌టుడే: ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధికి అధికారులు కచ్చితంగా ఇంటి పన్ను వసూలు లక్ష్యాన్ని సాధించాలని మండల ప్రత్యేకాధికారి జి.రమణారెడ్డి సూచించారు. సి.బెళగల్‌లో గురువారం ఎంపీడీవో రాణెమ్మ అధ్యక్షతన పంచాయతీ అభివృద్ధి అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. పీఆర్-1 యాప్, జీఎస్‌డబ్ల్యూఎస్ అంశాలపై చర్చించారు. మండలంలోని కంబదహాల్, గొల్లదొడ్డి గ్రామ పంచాయతీలకు మంజూరైన చెత్త తొట్ల బంద్‌ను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ డివిజినల్ అధికారి టి.లక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో షాహెబ్, ఐసీడీఎస్ డిప్యూటీ ఎంపీడీవో సైపుల్లాబేగ్, పంచాయతీల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

ఆలయానికి వంట సామగ్రి అందజేత

మంత్రాలయం, న్యూస్‌టుడే: మంత్రాలయంలోని ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.1.50 లక్షల విలువచేసే వంట సామగ్రిని దాత విరాళంగా అందజేశారు. శ్రీశైలం మాజీ పాలక మండలి సభ్యులు సుజాత, శంకర్ దంపతుల తల్లిదండ్రుల ఈరన్న స్వామి, పార్వతమ్మ జ్ఞాపకార్థం తితిదే పాలక మండలి మాజీ సభ్యులు సీతారామిరెడ్డి చేతుల మీదుగా ఆలయ అర్చకులకు వంట సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర వాలీబాల్ విజేత తమిళనాడు జట్టు

మంత్రాలయం, న్యూస్‌టుడే: మంచాలమ్మ గ్రామ దేవర సందర్భంగా స్థానిక సంత మార్కెట్‌లో బుధవారం అంతర్రాష్ట్ర వాలీబాల్ టోర్నమెంటు నిర్వహించారు. తుది పోరులో కర్ణాటక రాష్ట్రం గిల్లే సూగూరు నిసార్ జట్టుపై తమిళనాడు రాష్ట్రం కుశ ఫ్రెండ్స్ జట్టు విజయం సాధించింది. ఆ జట్టుకు తెదేపా పట్టణ అధ్యక్షుడు వరదరాజులు రూ.20 వేలు, కర్ణాటక జట్టుకు తెదేపా ఎంపీటీసీ సభ్యుడు మేకల వెంకటేశ్‌లు రూ.10 వేలు నగదు పురస్కారం అందజేశారు. బీఆర్ కంపెనీ నిర్వాహకులు పేగుల రాము తుది పోరులో ఇరు జట్లకు రూ.10 వేలు విలువ చేసే ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో తెదేపా మండల కార్యదర్శి కమ్మరి నరసింహ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న వరదరాజులు, వెంకటేశ్, తెదేపా నాయకులు

తీరని సమస్యలు.. గర్భిణుల వెతలు

కోసిగి, న్యూస్‌టుడే: మండలంలోని నేలకోసిగి గ్రామంలో దాదాపు 3 ఏళ్లుగా ఆశా కార్యకర్త లేక గర్భిణులు ఇబ్బందులకు గురవుతున్నారు. అక్కడ దాదాపు 30 మంది గర్భిణులు ఉన్నారు. గ్రామం నుంచి ఆశా మహాలక్ష్మి విధులు నిర్వర్తిస్తూ ఉండేది. అనారోగ్య కారణాల వల్ల ఉద్యోగానికి రాజీనామా చేసింది. ఆ విషయాన్ని జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గర్భిణులు, బాలింతలు వాపోతున్నారు.

నేలకోసిగి గ్రామానికి చెందిన గర్భిణులు

కోసం స్థానిక ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎంలు కూడా చెప్పలేదు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ఆ గ్రామానికి ఆశా కార్యకర్తను నియమించాలన్నారు.

వైద్య పరీక్షల్లో నిర్లక్ష్యం – చింతకుంట రామాంజనమ్మ, అంజినమ్మ

మాది నేలకోసిగి గ్రామం. ప్రతి నెల గర్భిణులకు ఉపకేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని ఎవరు సమాచారం ఇవ్వరు. మేమే సమాచారం తెలుసుకొని వైద్య పరీక్షలకు హాజరవుతాం. కానీ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఉన్న గ్రామానికి చెందిన గర్భిణులకు మాత్రమే పరీక్షలు చేస్తారు. లేనివారికి పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. వందగల్లు గ్రామానికి చెందిన ఆశాకు పనులు అప్పచెప్పారు. ఆమె పట్టించుకోవడం లేదు. ప్రసవం కోసం తేదీలు నిర్ణయించే పుస్తకం అందజేయడం లేదు. దాంతో స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవడం లేదు. ప్రతి సారి ఇతర గ్రామానికి చెందిన గర్భిణులకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకొని వైద్య పరీక్షలకు వెళ్తున్నాం.

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పులకుర్తి రోడ్డులో శ్రీలక్ష్మీ వేంకటేశ్వర అయప్ప స్వామి దేవాలయంలో గురువారం పడి పూజను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామికి పంచామృతాభిషేకం, విశేష పూజలు, పుష్పాలంకరణ చేశారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కంబదహల్(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కంబదహల్ గ్రామంలో వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవా నిర్వహించారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. పోలకల్‌లో సద్దురు శింగరయ్య ఆలయంలో నాగదోషనివారణ పూజలు జరిపారు. కొత్తకోటలో రాఘవేంద్రస్వామి మఠంలో అభిషేక పూజలు చేశారు. గుండ్రేవులలో సుబేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు.

చెరకు పంట దగ్ధం

కౌతాళం, న్యూస్‌టుడే: కౌతాళం మండలంలోని ఉరుకుంద గ్రామంలో గురువారం చెరకు పంట దగ్ధమయింది. గ్రామానికి చెందిన రవి ఐదెకరాల్లో చెరకు సాగు చేశారు. సుమారు 1.5 ఎకరాల్లో పంట కాలిపోయింది. రైతులు ఆదోని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్నా అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. దాదాపు రూ.2 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

క్రైం కార్నర్

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ముగతి(నందవరం), న్యూస్‌టుడే: మండలంలోని ముగతి గ్రామంలో ఎస్ఆర్ఐ ఇటుకల బట్టీలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందారు. స్థానిక కూలీలు తెలిపిన వివరాల మేరకు.. ఒడిశాలోని నువపాడ జిల్లా ఖరిమార్ మండలం కిటీక గ్రామానికి చెందిన అనూర్ మాఝి(30)తో పాటు ఐదు మంది కర్నూలు జిల్లా నందవరం మండలం ముగతి గ్రామానికి ఇటుకల బట్టీలో పని కోసం వచ్చారు. పని చేస్తుండగా.. గురువారం ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందారు. గమనించి స్థానికులు చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు అక్కడి వైద్యులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుడు భువన ధరువ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం.. కేసు నమోదు

మంత్రాలయం, న్యూస్‌టుడే: అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్న ఓ మహిళను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఎస్సై మల్లికార్జున తెలిపిన వివరాల మేరకు..మండలంలో ఓ మహిళా మద్యం విక్రయిస్తూ కాలనీవాసులను ఇబ్బందులు గురిచేసింది. దాదాపు 40 మంది మహిళలు ఫిర్యాదు చేయగా.. ఆమె ఇంటికి వెళ్లి తనిఖీలు చేపట్టి 16 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న ఆమె భర్త కాలనీలోని మహిళలను బెదిరిస్తుండటంతో అతణ్ని కూడా అదుపులోకి తీసుకున్నామని ఎస్సై తెలిపారు.

వ్యక్తిపై దాడి..

మంత్రాలయం, న్యూస్‌టుడే: మంత్రాలయానికి చెందిన భీమేశ్‌పై దాడికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీనారయణ వివరాల మేరకు..బాధితుడిని, వారి కుటుంబ సభ్యులను చిలకలదోణ గ్రామానికి చెందిన దేవేంద్ర, శివకుమార్, వెంకటేశ్ దూషిస్తూ దాడికి పాల్పడ్డారు. దీంతో బాధితుడు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అతడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డెక్కిన పత్తి రైతు

■ కొర్రీలు వేసి తిరస్కరించడంపై మండిపాటు

నందవరం, ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: బయట మార్కెట్లో పత్తి ధర అంతంతే ఉండడంతో సీసీఐ కేంద్రానికి అమ్మకానికి తెస్తే కొర్రీలు వేసి వెనక్కి పంపుతున్నారని అన్నదాతలు ఆగ్రహించారు. ముగతి సీసీఐ కొనుగోలు కేంద్రం జిన్నింగ్ మిల్లు వద్ద గురువారం సాయంత్రం జాతీయ రహదారిపై దాదాపు గంట సేపు బైఠాయించి ఆందోళన చేశారు. ఫలితంగా ఎమ్మిగనూరు-మంత్రాలయం జాతీయ రహదారిపై ఇరువైపులా రెండు కి.మీ మేర ట్రాఫిక్ స్తంభించింది. వాహనాలు బారులు తీరాయి. సమాచారం తెలుసుకున్న గ్రామీణ ఎస్సై శ్రీనివాసులు సిబ్బందితో కలిసి రైతులకు నచ్చజెప్పి ఆందోళనను విరమింపజేశారు. రెండు రోజులుగా సీసీఐ కేంద్రం వద్ద పడిగాపులు కాస్తే కొర్రీలు వేసి తిరిగి పంపుతున్నారని

ఆందోళన చేస్తున్న రైతులు

రైతులు మండిపడ్డారు. రైతులతో గ్రామీణ ఎస్సై, సీసీఐ ప్రతినిధి శివరామ్ చర్చలు జరిపారు. సీసీఐ నిబంధనలు మేరకు కొనుగోలు చేస్తామని నాణ్యంగా లేని పత్తిని కొంటే తమకు ఇబ్బందిగా మారుతుందని సీసీఐ ప్రతినిధి పేర్కొన్నారు. తిరస్కరించిన పత్తిని మళ్లీ పునఃపరిశీలించి ముగ్గురు రైతులతో కొనుగోలు చేశారు. మిగతా పత్తిని ప్రమాణాల మేరకు లేవని తిప్పి పంపారు.

రాత్రి నుంచి పడిగాపులు – మల్లికార్జునరెడ్డి, మాచాపురం

ఆరు ఎకరాల్లో పత్తి సాగు చేయగా.. దిగుబడి అంతంతే వచ్చింది. ధర లేక సీసీఐ కేంద్రంలో మద్దతు ధర లభిస్తుందని స్లాట్ బుకింగ్‌కు అవస్థలు పడ్డాను. బుధవారం రాత్రి సీసీఐ కేంద్రానికి అమ్మకానికి తెచ్చాను. ప్రమాణాల మేరకు లేదని గురువారం తిరస్కరించారు. రోజంతా పడిగాపులు కాస్తే నాణ్యత పేరిట కొనుగోలు చేయకుండా తిప్పి పంపడం సరికాదని వాపోతున్నారు.

సంక్షిప్త సమాచారం

పెద్దకడబూరు: పెద్దకడబూరు, ఆదోని రహదారి పనులు తక్షణమే ప్రారంభించాలని రైతు సంఘం నాయకులు డిమాండు చేశారు. మండలంలో గురువారం రాస్తారోకో నిర్వహించారు.

పెద్దకడబూరు: మండలంలోని బసలదొడ్డిలో వెలసిన పైరాయాంజనేయస్వామి ముఖ ద్వారా నిర్మాణానికి గ్రామానికి చెందిన ఆలూరు ఈరన్న మనవడు ఆంజనేయులు రూ.50 వేల విరాళాన్ని ఆలయ పెద్దలకు అందజేశారు.

పెద్దకడబూరు: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి బిజినెస్ రిఫార్మర్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు దక్కడం అభినందనీయమని తెదేపా రైతు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రమాకాంతరెడ్డి హర్షంవ్యక్తం చేశారు.

ఎమ్మిగనూరు గ్రామీణం: కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై నేషనల్ హెరాల్డ్‌పై అక్రమ కేసులు బనాయించడం తగదని ఆ పార్టీ సమన్వయకర్త కాశీంవలి అన్నారు. తపాలా కార్యాలయం ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను ధర్మాసనం తిరస్కరించడంపై న్యాయం గెలుస్తుందన్నారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

సి.బెళగల్: వీఆర్వోలు మండల పరిధిలోని 10రెవెన్యూగ్రామాల్లో ఈపిటిఎస్‌ల్లో రెవెన్యూ రికార్డుల అన్నింటిని అప్‌లోడు చేసే కార్యక్రమం వేగవంతం చేయాలని తహసీల్దారు వెంకటలక్ష్మీ పేర్కొన్నారు. సి.బెళగల్‌లో వీఆర్వోల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పొలాల విస్తీర్ణం వివరాలు ఆర్‌వోఆర్‌లు, అడంగల్, 1బి పత్రాలు స్కాన్ చేసి గ్రామసచివాలయాల సర్వేయర్లుకు అందజేయాలన్నారు. మండల సర్వేయరు నాగభూషణం వివిధగ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

(c) eenadu

కర్నూలు
• కర్నూలు • పాణ్యం

సైనిక ఉద్యోగాలకు ఎన్‌సీసీ విద్యార్థుల ఎంపిక

ఉద్యోగం సాధించిన ఎన్‌సీసీ విద్యార్థులతో కమాండెంట్ శశికుమార్, ప్రిన్సిపల్

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : కర్నూలు డిగ్రీ కళాశాలలో చదివిన ఎన్‌సీసీ విద్యార్థులు సైన్యంలో ఉద్యోగాలు సాధించారు. ఎన్‌సీసీ విద్యార్థులు షాషావలి, మధు 2025 సైనిక ఎంపికల్లో సత్తాచాటి శిక్షణ పూర్తిచేసి ఉద్యోగాల్లో చేరారు. వీరిని 28వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ శశికుమార్, కళాశాల కరెస్పాండెంట్ మధుసూదన్‌రావు, ప్రిన్సిపల్ అనిత గురువారం అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారి మల్లేష్, సీటీవో జయరాముడు పాల్గొన్నారు.

కష్టపడితేనే ఉజ్వల భవిష్యత్తు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : విద్యార్థులు కష్టపడి చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈవో జీఎస్ఎస్ రెడ్డి తెలిపారు. శరీన్‌నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి విద్య వైజ్ఞానిక సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణ : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ?: శ్రీరామ్‌నగర్, లక్ష్మీనగర్‌లలో మురుగునీటి కాల్వలను శుభ్రం చేయాలి. - **రామకృష్ణ, స్థానికుడు**

?: పందిపాడు, లక్ష్మీపురం, దూపాడులలో రాత్రి వేళల్లో వీధిదీపాలు సరిగా వెలగడం లేదు. - **స్థానికులు**

✔: కాలువలు శుభ్రం చేయిస్తాం. వీధిదీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - **నగరపాలక అధికారులు**

సరకుల నిల్వపై నిరంతర పర్యవేక్షణ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులకు సరఫరా చేసే నిత్యావసర సరకుల నిల్వలో లోపాల్లేకుండా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేయాలని జేసీ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. కర్నూలు నగరం చాణక్యపురి కాలనీలోని పౌర సరఫరాల గోదామును గురువారం జేసీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు, నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాము ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మరమ్మతులు చేయించాలని చెప్పారు. సరకుల నిల్వ, పంపిణీ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని సూచించారు. పౌర సరఫరాల సంస్థ ఏఎం షకీల, గోదాము ఇన్‌ఛార్జి నాగమణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గోదాములో రిజిస్టరును పరిశీలిస్తున్న జేసీ నూరుల్ ఖమర్

గాడితప్పిన పాలన.. అభివృద్ధి కలేనా

◆ నేడు నగరపాలక సర్వసభ్య సమావేశం

కర్నూలు నగరపాలక సంస్థ, కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ఏళ్లుగా ముందుకు సాగడం లేదు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులకు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడికక్కడ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో.. ప్రజలు అవస్థలు పడుతున్నారు. నగరంలో పారిశుద్ధ్య లోపం తీవ్రంగా ఉంది. కల్లూరు కాలనీలకు రెండు మూడు రోజులకు ఒకసారే తాగునీరు సరఫరా అవుతోంది. ప్రతి కౌన్సిల్ సమావేశంలో ఈ సమస్యలు చెబుతున్నా.. పరిష్కారం కావడం లేదని పలువురు కార్పొరేటర్లు అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎస్బీఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో సర్వసభ్య సమావేశం జరుగనుంది. పలువురు సభ్యులు సమావేశాన్ని బహిష్కరించాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

వడ్డెగేరిలో మురుగు కాలువ నిర్మాణం కోసం ఇరవై రోజుల కిందట ఇళ్ల ముందు గుంతలు తీశారు. ఇంతవరకు నిర్మాణాలు చేపట్టలేదు. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

తీర్మానాలు నిరాకరించే యోచన..

కర్నూలు నగరపాలక కమిషనర్ సెలవుపై వెళ్లారు. అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. సర్వసభ్య సమావేశంలో కమిషనర్ ఉండకపోవడం పట్ల పలువురు సభ్యులు అసహనంతో ఉన్నట్లు తెలిసింది. తమ వార్డుల్లో సమస్యలను విన్నవిద్దామనుకుంటే కమిషనర్ సెలవు పెడితే ఎలాగని ప్రశ్నిస్తున్నారు.

◆ అజెండాలో 12 తీర్మానాలే ఉన్నాయని.. సమావేశం నిర్వహించే సమయంలో సప్లిమెంటరీ కింద మరో 20 తీర్మానాలను ఉంచి ఆమోదం పొందాలని చూస్తున్నట్లు సమాచారం. దీనికి పలువురు సభ్యులు వ్యతిరేకంగా ఉన్నట్లు తెలిసింది. ఇష్టానుసారంగా చేస్తే సహించేది లేదని, తమకు ముందస్తు సమాచారం ఇవ్వాలని అంటున్నారు.

◆ ఇదే సమావేశంలో నగరపాలక బడ్జెట్‌కు సైతం ఆమోదం పొందాలని చూస్తున్నారు. తమకు సమాచారం తెలపకుండా.. బడ్జెట్ పత్రాలు ఇవ్వకుండా ఆమోదం కోసం ఎలా పెడతారని కార్పొరేటర్లు వాపోతున్నారు.

◆ కర్నూలు నగరంలో దాదాపు రూ. 30 కోట్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. పలు సమస్యల కారణంగా కొంతమంది గుత్తేదారులు నిర్మాణాలు ప్రారంభించడం లేదు. దీనికితోడు బిల్లులు సైతం రాకపోవడంతో వారు పనులు చేయడం లేదని తెలిసింది.

◆ పలు కాలనీల్లో పారిశుద్ధ్యం అధ్వా

సమస్యలు పట్టించుకోరు

నంగా మారింది. ఇంటింటి చెత్త సేకరణ చేసే క్రమంలో తడి, పొడి చెత్తను వేరు చేయడం లేదు. దీనికితోడు నగరంలో రహదారులపై ఎటుచూసినా వ్యర్థాలు పేరుకుపోయాయి.

◆ వీధికుక్కల బెడద తీవ్రంగా ఉంది. తరచూ ప్రజలపై దాడిచేసి గాయపరుస్తున్నాయి. వాటిని పట్టించి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయించాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు కరవయ్యాయి.

◆ నగరంలోని ప్రధాన రహదారులతో పాటు పలు కాలనీల్లో వీధిదీపాలు సరిగా వెలగడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

విమానాశ్రయం డీఈఈ డిప్యుటేషన్ పొడిగింపు

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : కర్నూలు విమానాశ్రయం డీఈఈగా విధులు నిర్వర్తిస్తున్న అమర్ అమృతకుమార్ డిప్యుటేషన్‌ను పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఏపీఏడీసీఎల్ వారి పరిధిలో ఆయన బాధ్యతలు నిర్వహించనున్నట్లు తెలిసింది. ఈయన 2026 నవంబరు 2 వరకు డీఈఈగా కొనసాగనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా డ్వామా పీడీ

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కర్నూలు డ్వామా పీడీగా పనిచేస్తున్న పి.వెంకట రమణయ్యను శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మున్సిపాలిటీ కమిషనర్‌గా నియమించారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

బాక్సింగ్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తాం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : జిల్లాలో బాక్సింగ్‌లో క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు సురేష్‌గౌడ్ పేర్కొన్నారు. స్థానిక డీఎస్‌ఏ స్టేడియంలో గురువారం బాక్సింగ్ క్రీడాకారులకు అభినందన సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులకు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు రామాంజనేయులు, రగ్బీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుడిపల్లి సురేందర్, బాక్సింగ్ సంఘం కార్యదర్శి తేజ, వ్యాయామ ఉపాధ్యాయల సంఘం అధ్యక్షుడు కొండేపోగు చిన్న సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

బండిమెట్ల.. దుర్గంధం తొలగేదెట్టా

నగరంలోని బండిమెట్టలో మురుగు కాలువలు అస్తవ్యస్తంగా మారాయి. మట్టి, చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలతో పూడిపోయాయి. మురుగునీరు ముందుకెళ్లే పరిస్థితి లేకపోవడంతో ఎక్కడికక్కడే నిల్వచేరింది. దీంతో వీధుల్లో తీవ్ర అపరిశుభ్రత నెలకొంది. దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

రద్దీ కూడలి.. రాకపోకలు చక్కదిద్దాలి

కల్లూరు చెన్నమ్మ కూడలిలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. కూడలిలో వంతెన కింద రాకపోకలు సాగుతున్నాయి. కొందరు వాహనదారులు ఇష్టానుసారం దూసుకెళ్తుండటంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దీంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. సాయంత్రం వేళల్లో మరింత ఇబ్బందికరంగా మారుతోంది. గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. సమస్య పరిష్కారానికి ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కల్లూరు గ్రామీణ

యుద్ధక్రీడలో తిరుగులేని.. దామిని

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : యుద్ధ క్రీడ ఉషూలో కర్నూలుకు చెందిన సాయిదామిని సత్తా చాటుతోంది. పట్టుదలతో నేర్చుకుని.. కఠోర సాధనతో ఆటపై పట్టు సాధించింది. ఖేలో ఇండియా జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపింది. జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరఫున పోటీపడి పతకం సాధించాలన్న లక్ష్యంతో నగరంలోని పెద్ద మార్కెట్ సమీపంలో ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ఆవరణలో నిత్యం సాధన చేస్తోంది.

◆ కల్లూరు ఎస్టేట్‌కు చెందిన లక్ష్మీదేవి, గాంధీ దంపతుల కుమార్తె సాయిదామిని ఏడో తరగతి చదువుతోంది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఆత్మరక్షణ కోసం 2022 నుంచి ఉషూ క్రీడ నేర్చుకుంటోంది. ◆ 2025 ఫిబ్రవరి 15వ తేదీన రాజమహేంద్రవరంలో జరిగిన ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ ఉషూ పోటీల్లో తైజిక్వాన్ (కత్తి లేకుండా) ఈవెంట్‌లో బంగారు పతకం అందుకుంది. ◆ 2025 మే 10, 11 తేదీల్లో చెన్నైలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించింది. ◆ 2025 మే 19న కర్నూలు నగరంలోని కిడ్స్ వరల్డ్‌లో జరిగిన 12వ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ ఉషూ ఛాంపియన్ షిప్‌లో తైజిక్వాన్ ఈవెంట్‌లో స్వర్ణం సాధించింది. ◆ 2025 ఆగస్టు 1న కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో స్వర్ణం గెలుచుకుంది. ◆ ఈనెల 25వ తేదీన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. అక్కడ ప్రతిభ చూపి ఆంధ్రప్రదేశ్‌కు పతకం అందించడమే తన లక్ష్యమని చెబుతోంది దామిని.

వైకాపా వారికి మాత్రమే ఉద్యోగాలిస్తారా?

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : సర్వజన వైద్యశాలలో సెక్యూరిటీ ఉద్యోగాలు తెదేపా కార్యకర్తలకు ఇవ్వకుండా వైకాపా వారికి మాత్రమే ఇస్తారా అని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. ఏజెన్సీ వారి తీరుకు నిరసనగా ఆసుపత్రిలోని సెక్యూరిటీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తెదేపా కార్యకర్తలు గురువారం ముట్టడించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నా మా కార్యకర్తలకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతమందిని ఉద్యోగాల్లోకి తీసుకున్నారని ప్రశ్నించారు. ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు వివరణ ఇస్తూ.. 236 మంది ఉద్యోగులను తీసుకోవాల్సి ఉండగా.. ఇప్పటివరకు 165 మందిని తీసుకున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే స్పందిస్తూ.. కోడుమూరు నియోజకవర్గానికి చెందిన వారికి సెక్యూరిటీ ఉద్యోగాలు ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. హెచ్‌డీఎస్ సభ్యుడు రామాంజనేయులు, కార్యకర్తలు ఉన్నారు.

సెక్యూరిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, తెదేపా కార్యకర్తలు

ఉర్దూ భాషాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ఉర్దూ భాషాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఏపీ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫారూక్ షుబ్లీ పేర్కొన్నారు. నగరంలోని ఉర్దూ అకాడమీలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉర్దూ మహోత్సవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో ఎక్కువ సంఖ్యలో మైనారిటీ అభ్యర్థులు ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించారని చెప్పారు. భవిష్యత్తులో ఉర్దూ పాఠశాలల పటిష్ఠతకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ కార్యదర్శి గౌస్‌పీర్, హజ్ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ నూరీ మన్సూర్ అలీఖాన్, ఆలిండియా ముస్లిం మైనారిటీస్ కౌన్సిల్ ఛైర్మన్ మహమ్మద్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ అకాడమీ ఛైర్మన్‌ను సత్కరిస్తున్న అధికారులు

సూర్యనారాయణస్వామి సేవలో దత్తపీఠం ఉత్తరాధిపతి

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : కర్నూలులోని సూర్యనారాయణస్వామి ఆలయాన్ని దత్తపీఠం ఉత్తరాధిపతి దత్త విజయానంద తీర్థస్వామి గురువారం సందర్శించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ శివరామకృష్ణ, కమిటీ సభ్యులు, అర్చకులు స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మూలవిరాట్టు సూర్యనారాయణస్వామిని దర్శించుకున్నారు. అనంతరం గోమాత సేవలో పాల్గొన్నారు. వచ్చే నెలలో నిర్వహించే రథసప్తమి వేడుకలపై నిర్వాహకులతో చర్చించారు.

భక్తులను ఆశీర్వదిస్తున్న దత్తవిజయానంద తీర్థస్వామి

మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : గోనెగండ్ల మండలంలో నకిలీ మొక్కజొన్న విత్తనాలు సాగుచేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని భారతీయ కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఆవరణలో గురువారం వారు రైతులతో కలిసి నిరసన తెలిపారు. విత్తన కంపెనీపై చర్యలు చేపట్టాలని, బాధిత రైతులకు ఎకరాకు రూ.లక్ష పరిహారం చెల్లించాలని కోరారు. జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మిని కలిసి వినతిపత్రం సమర్పించారు. భారతీయ కిసాన్ మోర్చా నాయకులు బీఎన్ ఈరన్న, గీత, వెంకటేశ్వర్లు, సాయిప్రదీప్, ఉమామహేశ్వరప్ప, మాలతి, మురళీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రైతులతో కలిసి ఆందోళన చేస్తున్న కిసాన్ మోర్చా నాయకులు

ఇంధన పొదుపుపై అవగాహన పెంచుకోండి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : యువత ఇంధన పొదుపుపై అవగాహన పెంచుకోవాలని కర్నూలు విద్యుత్తు డివిజన్ డీ1 సెక్షన్ డీఈఈ నాగప్రసాద్ సూచించారు. స్థానిక కేవీఆర్ కళాశాలలో ఇంధన పొదుపుపై గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఇంధన పొదుపు ప్రతిఒక్కరి బాధ్యతనానరు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్ పోలియోను జయప్రదం చేయాలి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి పల్స్ పోలియోను విజయవంతం చేయాలని హుసేనాపురం పీహెచ్‌సీ వైద్యురాలు రేఖ పేర్కొన్నారు. పీహెచ్‌సీలో ఆరోగ్య సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించి పల్స్‌పోలియోకు చెందిన గోడపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : నగరంలోని రాక్‌వుడ్ చర్చిలో గురువారం క్రిస్మస్ క్యాండిల్ లైటింగ్ సర్వీసు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్వయర్ బృందం క్రీస్తు స్తుతి గీతాలను ఆలపించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా హాజరైన డా.శాంతిరాజు క్రీస్తు సందేశాన్ని బోధించారు. క్రీస్తుమార్గం అనుసరణీయమని తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్లు, చర్చి ప్రతినిధులు పాల్గొన్నారు.

ముందస్తు వైద్య పరీక్షలు అవసరం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ప్రతి ఉద్యోగి ఆరోగ్యంపై జాగ్రత్తలు వహించాలని.. ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఏపీఈఆర్‌సీ ఛైర్మన్ పి.వి.ఆర్.రెడ్డి సూచించారు. నగర శివారులోని ఏపీఈఆర్‌సీ ప్రధాన కార్యాలయంలో గురువారం మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో నిర్వహించారు. ఏపీఈఆర్‌సీ ఛైర్మన్‌తో పాటు కమిషన్ కార్యదర్శి కృష్ణ, ఇతర అధికారులు పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఉద్యోగులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యం పరిస్థితిపై అవగాహన పెంచుకోవాలన్నారు. డా.సువర్ణలక్ష్మి, డా.శశికిరణ్ ఆధ్వర్యంలో సిబ్బందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. కార్యక్రమంలో ఏపీఈఆర్‌సీ అసిస్టెంట్ డైరెక్టర్ దీపక్, జూనియర్ అసిస్టెంట్ సుదర్శన్, మెడికవర్ ఆసుపత్రి క్లస్టర్ హెడ్ మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు చేయించుకుంటున్న ఏపీఈఆర్‌సీ ఛైర్మన్ పి.వి.ఆర్.రెడ్డి

యువజన మాసపత్రిక ఆవిష్కరణ

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన మాసపత్రికను స్థానిక మూడో పట్టణ పోలీసుస్టేషన్‌లో సీఐ శేషయ్య గురువారం ఆవిష్కరించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు ఉపయోగపడే సమాచారాన్ని మాసపత్రిక ద్వారా అందించడం అభినందనీయమని సీఐ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు శ్రీరాములుగౌడ్, శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న, నాయకులు భరత్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

అరబిక్ శాఖ ఏర్పాటుకు కృషి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాష్ట్రంలో అన్ని శాఖలతో పాటు అరబిక్ శాఖ ఏర్పాటుకు కృషి చేస్తానని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. నగరంలోని ఉస్మానియా కళాశాలలో ఆలిండియా ముస్లిం మైనారిటీస్ కౌన్సిల్ ఛైర్మన్ సయ్యద్ మహమ్మద్ పీర్ ఆధ్వర్యంలో గురువారం అరబిక్ దినోత్సవం, జాతీయ మైనారిటీల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీ మాట్లాడుతూ అరబిక్ నేర్చుకోవడంతో అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. అరబిక్ చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలన్న అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అరబిక్‌లో నిర్వహించిన పోటీ పరీక్షల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఏపీ ఉర్దూ అకాడమీ 50 వసంతాల పోస్టర్‌ను ఛైర్మన్ ఫారూక్ షుబ్లీ సమక్షంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీ నూరుల్ ఖమర్, ఏపీ వక్ఫ్ బోర్డ్ సభ్యులు జాకీర్ అహ్మద్, డీఎండబ్ల్యూవో సబిహా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

క్రీడాకారులను అభినందిస్తున్న పాఠశాల సీఈవో గోపినాథ్, ప్రిన్సిపల్ తదితరులు

ఖేలో ఇండియా ఫుట్‌బాల్ జట్టుకు ఎంపిక

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ఈనెల 20 నుంచి బెంగళూరులో జరిగే ఖేలో ఇండియా దక్షిణ మండలం ఫుట్‌బాల్ పోటీలకు రిడ్జి పాఠశాల విద్యార్థులు అఫన్, జ్యోతి స్వరూప్ ఎంపికయ్యారు. వీరిని పాఠశాల సీఈవో గోపినాథ్ గురువారం అభినందించారు. దక్షిణ భారతస్థాయి పోటీల్లో జట్టు విజయానికి కృషిచేసి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపల్ రాజ్‌కమల్, హెచ్‌వోడీ నాగేంద్ర, శ్రీనివాస్, ఫుట్‌బాల్ శిక్షకుడు బ్రహ్మకుమార్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి హాకీ పోటీలకు మమత

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 బాలికల హాకీ పోటీల్లో కర్నూలు మండలం గార్గేయపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని మమత ప్రతిభ చూపింది. ఈమె 2026 జనవరి మొదటి వారంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరాముడు తెలిపారు. పాఠశాలలో గురువారం మమతను అభినందించారు. జాతీయస్థాయిలో ఉత్తమ క్రీడాకారిణిగా గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పాల్‌విజయ్‌కుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మమతను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు వెంకటరాముడు

గోతులు తీస్తారు.. గండాల్లో తోస్తారు

◆ నగర దారులకు నెలలుగా మరమ్మతులు కరవు

◆ కలెక్టర్ ఆదేశాలను లెక్కచేయని నగరపాలక యంత్రాంగం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : నగరంలో ప్రధాన రహదారులు గుంతలమయంగా మారాయి. పైపులైన్ల మరమ్మతుల పేరుతో పలు మార్గాల్లో నగరపాలక సిబ్బంది గోతులు తీశారు. మరికొన్ని చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి. నిత్యం రద్దీగా ఉండే మార్గాల్లో గోతులను తప్పించబోయి వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. నగర రోడ్లపై గుంతల్లేకుండా చూడాలని కొన్నిరోజుల కిందట కలెక్టర్ నగరపాలక అధికారులను ఆదేశించారు. ఇప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పులేదు. కలెక్టర్ ఆదేశాలనూ నగరపాలక అధికారులు బేఖాతరు చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. నెలల తరబడి మరమ్మతులు చేయని కారణంగా చిన్నపాటి గుంతలు భారీ గోతులుగా విస్తరించాయి. వీటిపై రాకపోకలు సాగించేందుకు వాహనదారులు అష్టకష్టాలు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని నగర వాసులు కోరుతున్నారు.

జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా జ్యోతిమాల్ సమీపంలో ప్రధాన రహదారిపై పెద్ద గుంత ఏర్పడింది. ఇక్కడ తాగునీటి పైపులైన్ మరమ్మతుల కోసం ఏడు నెలల కిందట తవ్విన గుంతను సరిగా పూడ్చకపోవడంతో అది విస్తరించి ప్రమాదకరంగా మారింది. ఏడు నెలలుగా చిన్న గుంతను కూడా పూడ్చలేని దుస్థితిలో నగరపాలక యంత్రాంగం ఉందని వాహనదారులు విమర్శిస్తున్నారు.

నిత్యం రద్దీగా ఉండే రాజ్‌విహార్ కూడలిలో తాగునీటి పైపులైన్ల మరమ్మతుల పేరుతో నెలరోజుల కిందట గుంతలు తీశారు. పనులు పూర్తయ్యాక గుంతలను మట్టితో కప్పేసి వెళ్లారు. వాహనాల రాకపోకలతో చిన్నపాటి గుంతలు పెద్దవిగా మారాయి. వేగంగా వచ్చే ద్విచక్ర వాహనదారులు వీటి కారణంగా అదుపుతప్పి కింద పడిపోతున్నారు.

◆ నగరంలోని బళ్లారి రోడ్డు వైజంక్షన్ ప్రధాన రహదారిలో గత వర్షాకాలంలో నడిరోడ్డుపై గుంత ఏర్పడింది. క్రమంగా ఇది పెద్దదైంది. నిత్యం నగరపాలక అధికారులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నా దీన్ని పట్టించుకోకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పరిశీలన

బళ్లారి రోడ్డులోని రేడియో స్టేషన్ సమీపంలో ప్రధాన రహదారిపై పెద్ద గుంత ఏర్పడింది. వర్షాకాలంలో నడిరోడ్డుపై వర్షంనీరు నిలవడంతో రహదారి ఛిద్రమైంది.



చికిత్స పొందుతూ వివాహిత మృతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని బిర్లాగడ్డకాలనీకి చెందిన రామకృష్ణ భార్య నల్లబోతుల సునీత (37) చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమె ఈనెల 14వ తేదీన అధిక మోతాదులో మాత్రలు మింగడంతో కుటుంబ సభ్యులు గుర్తించి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. అనారోగ్యం కారణంగా తన కుమార్తె ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి తల్లి మద్దమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కర్నూలు మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దంపతుల ఆత్మహత్యాయత్నం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు మండలం రుద్రవరం గ్రామానికి చెందిన దంపతులు ఆత్మహత్యా యత్నం చేశారని పోలీసులు తెలిపారు. బుధవారం రాత్రి వారు ఆర్థిక ఇబ్బందుల విషయంలో గొడవపడ్డారు. మొదట భర్త క్రిమి సంహారక మందు తాగగా తర్వాత భార్య తాగింది. కుటుంబ సభ్యులు వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. చికిత్స అనంతరం దంపతులు ఇంటికి వెళ్లిపోయారు. పోలీసులు కేసు విచారిస్తున్నారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KURNOOL
E.P. No. 32/2025 in O.S. No. 32/2019
Konda Srilatha **D.Hr/Plaintiff**
Versus
Valasingam Ananda Rao **J.Dr/Defendent**
వేలం ప్రకటన
ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై కోర్టు నందు 05-01-2026వ తేదీన గం॥ 10.30 ని॥లకు వేలం వేయబడును. కావున పై కోర్టు నందు 05-01-2026వ తేదీన గం॥ 10.30 ని॥లకు హాజరు అయి ఎవరైనా వేలం నందు పాల్గొనవచ్చును.
SCHEDULE
The Plot No. 25 situated in ward No. 86 within the Kurnool Municipal Corporation area in survey numbers 629/A, 629/B paiki and approved by the director of Town Planning, Hyderabad. L.P. No. 2020/83ru within the limits of Kallur Village and Mandal, Kurnool district, with the following Boundaries and Measurements Plot No.25. **Boundaries: East:** Plot No. 32, **West:** 30 Feet Road, **North:** Plot No. 24, **South:** Plot No. 26.
Measurements: East to West: 60 Feets
North to South: 41.06 Feets
Total Extent: 276.66 Square yards
D.Hr. Value: Rs. 35,00,000-00
SYED SHAHABUDDIN, Advocate
Kurnool, Cell: 94409 84959

(c) eenadu

ఈనాడు
నంద్యాల
శుక్రవారం డిసెంబరు 19, 2025

నిధులు బుక్కేశారు

☛ బనగానపల్లి పంచాయతీలో దందా
☛ 2023-24లో ఇష్టారాజ్యంగా పనులు
☛ వెల్లువలా ఆడిట్ అభ్యంతరాలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : గత ప్రభుత్వ హయాంలో బనగానపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయి. పంచాయతీ అధికారులు, సిబ్బంది తమకు నచ్చినట్లు నిధులు నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వివిధ పనులను ఇష్టారాజ్యంగా చేశారు. చేయని వాటికి బోగస్ బిల్లులు సమర్పించారు. ప్రభుత్వ ఖాతాలకు నిధులను జమ చేయకుండా పక్కదారి పట్టించారు. వీటన్నింటినీ పరిశీలించిన ఆడిట్ అధికారులు తప్పు పట్టారు.

పక్కదారి పట్టి..

■ గ్రామ పంచాయతీలో నిర్ణీత పరిధి దాటిన లేఅవుట్ల అప్రూవల్ రుసుమును కూడా (కర్నూలు డెవలప్‌మెంట్ అథారిటీ) ఖాతాల్లో జమ చేయలేదు. ఇదంతా కూడా ఖాతాల్లోకే జమవుతుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బనగానపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది నిబంధనలను పక్కనపెట్టి రూ.20 లక్షల పనులు చేశారు. ఈ మొత్తం.. ఏ ఖాతాల్లో జమ కాలేదు. ఇందులో ఓ అధికారి, గ్రామ కార్యదర్శి కీలకంగా వ్యవహరించారు.

■ గుత్తేదారులు చేసిన పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపు సమయంలో ఒక శాతం టీడీఎస్ మినహాయించాల్సి ఉంది. పంచాయతీలో ఈ మొత్తం పట్టుకోకుండా మంజూరు చేశారు. మరోవైపు రూ.20 వేల మొత్తం దాటిన బిల్లులకు ఐటీ మాపిలి, చాలా బిల్లుల్లో జీఎస్టీ వివరాలు లేవు. జీఎస్టీ వసూలు చేయని పనులు కూడా ఉన్నాయి. గుత్తేదారుల నుంచి సీనరేజ్, క్వాలిటీ, ఎన్ఏసీ మినహాయింపులు ఉండాలి. కొన్నింటికి లేవు. ఇలాంటి బిల్లులు రూ.లక్షల్లో ఉన్నాయి.

ఎం.బుక్కులు ఎక్కడ

■ బనగానపల్లి గ్రామ పంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన రూ.31 లక్షల విలువైన పనులకు ఎం.బుక్కులు (మెజర్‌మెంట్ బుక్స్) లేవు. ఇవి ఇవ్వకుండానే బిల్లులు చేశారు. సాధారణ నిధులకు సంబంధించిన మరో రూ.9 లక్షల పనులకు సైతం ఇవ్వలేదు.

■ నాబార్డు కింద పనులకు సంబంధించి చూపిన లెక్కల్లో తేడాలున్నట్లు అధికారులు గుర్తించారు. రూ.7 లక్షల వరకు బోగస్ బిల్లులు పెట్టినట్లు ఆడిట్ శాఖ నిర్ధారించింది. గ్రామ పంచాయతీలో జరిగిన వివిధ పనులపై ఆడిట్ అభ్యంతరాలు తెలిపింది. అప్పట్లో ఈ పనులన్నీ ఓ అధికారి కనుసన్నల్లోనే సాగాయి. ఇప్పటికే సదరు అధికారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. మరో ఇద్దరు సిబ్బందిపైనా చర్యలు చేపట్టారు.

దాటాలంటే దడ!

పట్టణంలోని పొగాకు కంపెనీ ఎదురుగా జ్ఞానాపురంలో రెండు రోజుల కిందట ప్రధాన రహదారికి పక్కనే కాలువ నిర్మాణానికి గుంత తవ్వారు. ఇందులో భాగంగా ఇళ్ల ముందు, ఆసుపత్రి వద్ద మెట్లను తొలగించారు. ఫలితంగా ఇళ్లలోకి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాల్వపైన ఇనుప నిచ్చెనలు ఏర్పాటు చేసుకుని రాకపోకలు సాగిస్తున్నారు. ఏ మాత్రం పట్టుతప్పినా కాల్వలో పడిపోయే పరిస్థితి. పనులు త్వరగా పూర్తి చేయాలని జనం కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

కుంబదహాల్ కుర్రాడు..
ఫుట్‌బాల్‌లో దూకుడు

■ సంతోష్ ట్రోఫీకి ఎంపిక

తుంగభద్ర తీర ప్రాంతానికి చెందిన కుర్రాడు ఫుట్‌బాల్ క్రీడలో సత్తా చాటుతున్నారు. రైట్‌వింగ్ మిడ్ ఫీల్డర్ పొజిషన్‌లో దూకుడుగా ఆడుతూ.. గోల్స్ చేస్తూ జట్టు విజయంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో జిల్లా జట్టును నాలుగుసార్లు విజేతగా, ఒకసారి రన్నరప్‌గా నిలిపారు. అంచెలంచెలుగా ఎదిగి తాజాగా సంతోష్ ట్రోఫీలో తలపడే ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికయ్యారు. – కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే

పేదింట పుట్టి..

▸ సి.బెళగల్ మండలం కుంబదహాల్‌కు చెందిన నరసింహుడు ప్రస్తుతం తిరుపతిలోని ఎస్వీ విశ్వవిద్యాలయంలో బీపీఈడీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఇతనికి ఊహ తెలియకముందే తండ్రి మృతి చెందారు. తల్లి వ్యవసాయ కూలి పనులు చేస్తూ కుమారుడిని చదివిస్తున్నారు.

▸ పాఠశాల స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు ఆయనకు క్రీడల్లో శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దారు. ఆయనే కొంత ఆర్థిక సాయం అందించి ప్రోత్సహించారు. మెరుగైన శిక్షణ కోసం తిరుపతి వెళ్లి అక్కడి డీఎస్ఏ శిక్షకుడు వినోద్ పర్యవేక్షణలో మెలకువలు నేర్చుకుంటున్నారు.

▸ 2017 నుంచి 2024 వరకు పది రాష్ట్ర స్థాయి టోర్నీల్లో కర్నూలు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. 2023లో లెవెల్-8 ఫుట్‌బాల్ రెఫరీ కోర్సు పూర్తి చేశారు.

ఆటంకాలు దాటుకొని

▸ సంతోష్ ట్రోఫీలో పాల్గొనే రాష్ట్ర జట్టు ఎంపిక కోసం సెప్టెంబరు 9న గుంటూరులో, నవంబరు 9న విశాఖపట్నంలో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈనెల 4 నుంచి 15వ తేదీ వరకు విజయవాడలో జరిగిన శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు.

▸ అనంతపురంలో ఈనెల 17 నుంచి జరుగుతున్న సంతోష్ ట్రోఫీ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ఆడుతున్నారు.

▸ ఈనెల 22 నుంచి 27వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలో జరగనున్న సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో ఎస్వీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు.

శ్రీచక్ర ఆకారం..
మద్దిలేటయ్య ప్రాకారం

బేతంచెర్ల మండలంలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి కోవెల కొత్త రూపుదిద్దుకుంటోంది. రూ.12 కోట్లు వెచ్చించి మహాప్రాకార నిర్మాణ పనులు చేపడుతున్నారు. మహాప్రాకారంతో పాటు రెండు రాజగోపురాలు కలిపి శ్రీచక్ర ఆకారంలో నిర్మిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం రూ.22 లక్షలతో ఐదు చోట్ల శౌచాలయాలు నిర్మిస్తున్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాల సందర్భంగా భక్తుల స్నానాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దాతల సహకారంతో రెండు షవర్లు, కేంద్రాలు, రూ.1.50 కోట్లతో టికెట్ రద్దీ అందుబాటులో ఉంచేందుకు పనులు కొనసాగుతున్నాయి. – న్యూస్‌టుడే, బేతంచెర్ల

20 నుంచి జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణంలో ఈ నెల 20 నుంచి మూడు రోజుల పాటు ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి గురువారం తెలిపారు. దివంగత నేత బీసీ బాలతిమ్మారెడ్డి జ్ఞాపకార్థం స్థానిక పెండేకంటి వెంకటసుబ్బయ్య ఇండోర్ స్టేడియంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లాలో ఆసక్తి గల క్రీడాకారులు పేరు నమోదు చేసుకోవాలని చెప్పారు. పూర్తి వివరాలకు 8688008010, 9885477669 నంబర్లకు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

తొలగనున్న సిగ్నల్ కష్టాలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాకు 20 బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు మంజూరయ్యాయి. సెల్‌ఫోన్ సిగ్నల్ వ్యవస్థను మెరుగు పరచాలని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి లోక్‌సభలో కోరారు. స్పందించిన ఆయన ఈమేరకు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. బనగానపల్లి, కల్లూరు, కొత్తపల్లి, మిడుతూరు, ఓర్వకల్లు, అవుకు, సంజామల, ఉయ్యాలవాడ, వెలుగోడు మండలాల పరిధిలో 4జీ కొత్త టవర్లు మంజూరయ్యాయి.

కర్షక హితం పట్టని వ్యవసాయ విపణి

☛ దృష్టి సారించని మార్కెట్ కమిటీలు ☛ అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఆగిన నిధులు

నంద్యాల వ్యవసాయం, నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : రైతులు పండించిన పంట దిగుబడుల క్రయ, విక్రయాల నిర్వహణ ద్వారా.. వ్యవసాయ విపణులు ఏటా రూ.కోట్లలో ఆదాయం ఆర్జిస్తున్నాయి. ఈ ఆదాయంలో కొంత మొత్తాన్ని రైతుల సేవకు వినియోగించాలి. రూ.కోట్లు ఆర్జిస్తున్నా కర్షకులను విస్మరిస్తున్నారు.

పశువైద్య శిబిరాలకు మంగళం

● ప్రతి మార్కెట్ కమిటీ పరిధిలోని గ్రామాల్లో ఏడాదిలో ఐదు పశువైద్య శిబిరాలు నిర్వహించాల్సి ఉంది. రూ.లక్ష వరకు ఖర్చు చేయాల్సి ఉంది. మందులు కొనుగోలు చేయడానికి పశు సంవర్ధక శాఖకు మార్కెటింగ్ శాఖ నిధులు మంజూరు చేయాలి. లేదా పశు సంవర్ధకశాఖ అధికారుల సలహా మేరకు మార్కెటింగ్ శాఖనే మందులను కొనుగోలు చేయాలి.

● గత ప్రభుత్వ హయాం నుంచి మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ మార్కెట్ కమిటీలు పశువైద్య శిబిరాలకు మంగళం పాడాయి. 2019 నుంచి ఈ పశువైద్య శిబిరాలను పూర్తిగా అటకెక్కించారు.

కల్లూరు మండలం లక్ష్మీపురం, పెద్దపాడు గ్రామాల మధ్య పంట పొలాలకు వెళ్లే దారి దుస్థితి

ఏటా రూ.కోట్ల ఆదాయం

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 15 వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)లు ఉన్నాయి. 2019 నుంచి ఇప్పటి వరకు కర్నూలు జిల్లాలోని 7 వ్యవసాయ మార్కెట్ల పరిధిలో రూ.150 కోట్లకు పైగా ఆదాయం వచ్చింది. నంద్యాల జిల్లాలోని 8 వ్యవసాయ మార్కెట్ల ద్వారా రూ.వంద కోట్లకు పైగా ఆదాయం సమకూరింది.

మార్కెట్ యార్డులు: నంద్యాల, ఆళ్లగడ్డ, డోన్, నందికొట్కూరు, ఆత్మకూరు, బనగానపల్లె, కోవెలకుంట్ల, పాణ్యం



2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.26.60 కోట్ల ఆదాయం లక్ష్యంగా నిర్దేశించుకొన్నారు. ఇప్పటి వరకు రూ.18.68 కోట్లు సమకూరింది.

రహదారుల బాగును పట్టించుకోక..

● వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా మారాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీలకు వచ్చే ఆదాయం నుంచి పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామీణ రహదారులను అభివృద్ధి చేయాల్సి ఉంది.

● గత ప్రభుత్వంలో 2022లో ఒక్కసారి మాత్రమే మార్కెటింగ్ శాఖ ద్వారా గ్రామీణ రహదారులకు నిధులు మంజూరు చేశారు. తర్వాత నిధుల మంజూరు పూర్తిగా నిలిచిపోయింది. ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోక పంట పొలాలకు వెళ్లే దారులు దారుణంగా దెబ్బతిన్నాయి. వర్షాకాలంలో బురదమయం అవుతున్నాయి. ఈ అధ్వాన దారుల్లో పంట ఉత్పత్తులను తరలించేందుకు రైతులు నరకయాతన అనుభవిస్తున్నారు.

65 ఏళ్ల వయస్సు..
ఆధ్యాత్మిక యాత్ర

దిల్లీకి చెందిన 65 ఏళ్ల మనోజ్‌కుమార్ దీక్షిత్ సంపూర్ణ భారత్ సైకిల్ యాత్రలో భాగంగా గురువారం జొన్నగిరికి చేరుకొన్నారు. వ్యవసాయం, వ్యాపారాలు చేసిన ఆయన దేశ ప్రజలకు ఏదో ఓ సందేశం ఇవ్వాలనే ఉద్దేశంతో సైకిల్‌పై బయలుదేరారు. హరిద్వార్ నుంచి చేపట్టిన యాత్ర ఆరంభించి ఇప్పటికి 21 నెలలు కావొస్తోంది. దేశ వ్యాప్తంగా 11 జ్యోతిర్లింగాలను ఆయన దర్శించుకొన్నారు. చివరగా శ్రీశైలంలోని మల్లికార్జున స్వామి దర్శనానికి వెళ్తున్నారు. – ఈనాడు కర్నూలు, న్యూస్‌టుడే, తుగ్గలి

చెరగని చరితకు
రక్షణ ఛత్రం

తుగ్గలి మండలం జొన్నగిరి సమీపంలోని నల్లఏనుగు కొండపై మౌర్య సామ్రాజ్య చక్రవర్తి అశోకుడు శిలా శాసనాలు ఉన్నాయి. క్రీస్తుపూర్వం మూడో శతాబ్దంలో వీటిని ప్రాకృత భాష అయిన బ్రహ్మీలిపిలో తొమ్మిది బండరాళ్లపై చెక్కారు. తల్లిదండ్రులను, పెద్దలను ప్రేమించాలని, గౌరవించాలని, ఇతర ప్రాణుల పట్ల దయకలిగి ఉండాలని, సత్యాన్నే పలకాలని దేశప్రజలకు సూచనలు చేశారు. ఈ శాసనాలను భావితరాలకు అందించేలా పురావస్తు శాఖ రక్షణ చర్యలు చేపట్టింది. కొండచుట్టూ కొత్తగా ఇనుప చువ్వలతో రక్షణ ఛత్రం ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. ప్రధాన రహదారి నుంచి కొండ వరకు ఇటీవల సిమెంట్ రహదారి నిర్మించారు. – ఈనాడు, కర్నూలు, న్యూస్‌టుడే, తుగ్గలి

అశోకుని శిలాశాసనాలు ఉన్న నల్లఏనుగు కొండ
అంతర చిత్రంలో.. కొండపై బ్రహ్మీలిపిలో చెక్కిన శాసనాలు

బస్టాండ్లలో బాధలు చెప్పండి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ప్రజా సమస్యలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. వాటిని సత్వరం పరిష్కరించేలా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బస్టాండ్లలో ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీస్తోంది. విజయవాడలో ప్రత్యేకంగా 'సెంట్రల్ కంప్లెయింట్ సెల్' ఏర్పాటు చేసింది. డిప్యూటీ సీటీఎం ర్యాంకు కలిగిన అధికారి పర్యవేక్షణలో ఈ సెల్ పనిచేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సెల్‌కు నిమిషానికి 50 కాల్స్ వస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించి ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబరు 5వ తేదీ వరకు 640 ఫిర్యాదులు అందాయి. వీటిని ఆయా జిల్లాల అధికారులకు ఎప్పటికప్పుడు పంపుతున్నారు.

0866 257005/149 నంబరుకు చేయండి

■ బస్టాండ్లలో మరుగుదొడ్లు అధ్వానంగా ఉండటం.. సకాలంలో బస్సులు రాకపోవడం, అధిక ధరలకు విక్రయాలు, శుభ్రత వంటి విషయాల్లో ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. సెంట్రల్ కంప్లెయింట్ సెల్ అధికారులు వీటిని కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ సిబ్బందికి పంపి పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

■ ఏమైనా ఫిర్యాదులుంటే 0866 257005/149 నంబరుకు ఫోన్ చేయాలని కర్నూలు ప్రజా రవాణాధికారి శ్రీనివాసులు తెలిపారు. శీతల పానీయాలను అధిక ధరలకు అమ్ముతున్న దుకాణాలపై జరిమానా విధించినట్లు చెప్పారు. శుభ్రత విషయంలో సంబంధిత గుత్తేదారులకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తున్నామని వెల్లడించారు.

ప్రశ్న	బాగుంది	బాగలేదు
ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ ప్రవర్తన ఎలా ఉంది	76	24
బస్‌స్టేషన్ శుభ్రత, సీటింగ్/నిరీక్షణ ప్రాంతాల నిర్వహణపై మీరు సంతృప్తి చెందారా?	57	43
ఆర్టీసీలో ప్రయాణం మీరు సురక్షితమని భావిస్తున్నారా?	77	23
తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉందా..?	55	45
మరుగుదొడ్ల సౌకర్యం బాగానే ఉందా?	61	39

కుందూ ఉరిమింది..
వంతెన రూపు మారింది!

కుందూ వరద ఉద్ధృతికి దెబ్బతిన్న వంతెనలకు మరమ్మతులు చేయడంలో అధికారులు విఫలమయ్యారు. ఉయ్యాలవాడ మండలంలో అక్టోబరులో కురిసిన భారీ వర్షాలకు కుందూ ఉగ్రరూపం దాల్చింది. ఫలితంగా హరివరం-గుళ్లదుర్తి గ్రామాల మధ్య ఉన్న వంతెన పైభాగం దెబ్బతింది. సిమెంటు, కంకర పూర్తిగా కొట్టుకుపోయింది. హరివరం, నర్సిపల్లె, పడిగపాడు గ్రామాల ప్రజలు అవస్థలు పడుతూనే గుళ్లదుర్తి మీదుగా కోవెలకుంట్లకు వెళ్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఉయ్యాలవాడ

బడిలో చాక్లెట్ల కలకలం

☛ పలువురు బాలికలకు అస్వస్థత

నందికొట్కూరు, న్యూస్‌టుడే : నందికొట్కూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురవడం కలకలం రేపింది. ఓ విద్యార్థిని ఇటీవల పంపిణీ చేసిన చాక్లెట్లు తినగా వాంతులు, కడుపులో తిప్పటం, కళ్లు తిరిగి ఇబ్బందులు పడ్డారు. 11 మంది బాలికలతోపాటు ఓ ఉపాధ్యాయురాలు అనారోగ్యానికి గురైనట్లు తెలిసింది. నందికొట్కూరు పట్టణంలో నిషేధిత మత్తు పదార్థాల తయారీ కేంద్రంపై తెలంగాణకు చెందిన నార్కోటిక్స్ బృందం ఇటీవల దాడి చేసి నిందితులను పట్టుకున్న విషయం తెలిసిందే. చాక్లెట్లలో ఆ మత్తు మందు ఏమైనా కలిసిందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నేతలు గురువారం పాఠశాలకు చేరుకుని విచారించారు. విషయాన్ని ఎంఈవో రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంఈవో, పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం ఖాజాహుస్సేన్, ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులను సమాచారం ఇచ్చారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని స్థానిక సీహెచ్‌సీకి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంగా ఉండటంతో ఇళ్లకు పంపేశారు.

వృద్ధించిన ఉత్సాహం

▸▸ తలసరి ఆదాయం 38.44 శాతం పెరుగుదల
▸▸ పరిశ్రమల రంగంలో మెరుగైన ఫలితాలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : జిల్లాలో పరిశ్రమల రంగం విస్తరిస్తోంది. సేవా రంగంలో వృద్ధి బాగా కనిపిస్తోంది. ప్రజలకు ఉపాధితో పాటు ఆదాయం పెరుగుతోంది. జిల్లాలో పెద్దఎత్తున ఆసుపత్రులు, విద్యా సంస్థలు, హోటళ్లు ఉండడంతో వీటికి అనుబంధంగా వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతున్నాయి. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో జిల్లా కలెక్టర్ రాజకుమారి పాల్గొన్నారు. ఆయా రంగాల వారీగా నివేదికలను ప్రభుత్వానికి అందజేశారు.

సాగు బలం

■ జిల్లాలో వ్యవసాయం రంగం ఆశాజనకంగా ఉంది. గత రెండేళ్లుగా ఖరీఫ్, రబీ పంటలకు సమృద్ధిగా నీళ్లు అందుతుండటంతో వ్యవసాయ రంగంలో స్పష్టమైన వృద్ధి రేటు కనిపిస్తుండటం విశేషం. దిగుబడులు ఆశాజనకంగా ఉండడంతో ఆదాయం పెరిగింది. కూలీలకు ఉపాధి లభిస్తోంది. వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యానవన పంటల సాగు పెరిగింది.

అమరావతిలో జరిగిన సదస్సులో పాల్గొన్న కలెక్టర్

2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు (రూ.కోట్లలో)

విభాగం	లక్ష్యం	ఏప్రిల్- సెప్టెంబరు		అక్టోబరు- మార్చి	
		తలసరి ఆదాయం	శాతం	తలసరి ఆదాయం	శాతం
స్థూల ఉత్పత్తి	50,702	19,490	38.44	31,212	61.56
వ్యవసాయఅనుబంధ	20,395	5,996	29.40	14,399	70.60
పరిశ్రమలు	7,886	3,914	49.63	3,972	50.37
సేవా రంగం	18,266	8,181	44.79	10,085	55.21
వృద్ధిరేటు	46,547	18,091	38.87	28,456	61.13

గతంతో పోలిస్తే రైసు మిల్లులు, శీతల గోదాముల నిర్మాణాలు పెరిగాయి.

■ పరిశ్రమల పరంగా సోలార్ ప్లాంట్లు, పవన విద్యుత్, మైనింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు పుంజుకున్నాయి. విద్యా పరంగా గణనీయమైన అభివృద్ధి ఉంది.

పెరుమాళ్లకు పరమాన్నం

పట్టణంలోని సంజీవనగర్ రామాలయంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో 'తిరుప్పావడ సేవ'ను గురువారం ఘనంగా నిర్వహించారు. భగవత్ సేవాసమాజ్ ఆధ్వర్యంలో అర్చకులు శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని వైభవంగా జరిపించారు. ప్రవచనకర్త డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు ధనుర్మాసం విశిష్టతను వివరించారు. పులిహోరతో స్వామి రూపాన్ని తీర్చిదిద్దారు. మినప వడ, అప్పం, జిలేబీ, ఎండు ఫలాలు, కూరగాయలతో అలంకరించారు. – న్యూస్‌టుడే, నంద్యాల గాంధీచౌక్

కూలీల పిల్లలు..
ఖాకీ కొలువు

కర్నూలు, నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : శాంతిభద్రతలు కాపాడుతూ.. ప్రజాసేవకు అంకితమయ్యే పోలీసు ఉద్యోగమంటే వారికి ఎంతో ఇష్టం. ఖాకీ యూనిఫాం ధరించాలని కలలు కన్నారు. ఏళ్ల తరబడి కష్టపడి సన్నద్ధమయ్యారు. పరీక్షలన్నీ పాసై కానిస్టేబుల్ కొలువు సాధించారు. ఈనెల 16న విజయవాడలో జరిగిన 'యువగళం' వేడుకకు తల్లిదండ్రులతో కలిసి వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా నియామకపత్రాలు అందుకుని మురిసిపోయారు. ఏళ్ల కల నెరవేరిన వేళ కానిస్టేబుల్ అభ్యర్థుల ఇళ్లలో ఆనందం వెల్లివిరుస్తోంది. రేంజి పరిధిలో ప్రతిభ చాటిన అభ్యర్థులు తమ విజయపథాన్ని 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

మూడో ప్రయత్నంలో విజయం

- ఎం.రమేష్

మాది పెద్దకడబూరు మండలం చిన్నతుంబళం గ్రామం. అమ్మానాన్నలు బుజ్జమ్మ, మంగలి రామకృష్ణ. మేం నలుగురం సంతానం. నాన్న కూలీ పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం సాధించాలని నన్ను కష్టపడి చదివించారు. నాన్న కల నెరవేర్చే ఉద్దేశంతో పట్టుదలతో చదివా. డిగ్రీ తర్వాత 2012 నుంచి పోలీసు శాఖ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తూనే స్వతహాగా సన్నద్ధమయ్యా. మరోవైపు హమాలీగా, కూలీగా, కుల వృత్తి చేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలిచా. 2016, 2018లో కానిస్టేబుల్ ప్రకటనలు వెలువడగా.. ప్రయత్నించి విఫలమయ్యా. నిరాశ చెందక కర్నూలులో ఉంటూ చిన్నచిన్న ఉద్యోగాలు చేస్తూనే సన్నద్ధమయ్యా. 2022లో మరోసారి ప్రకటన వచ్చింది. ఈసారి అవకాశాన్ని వదులుకోకూడదని గట్టి ప్రయత్నం చేసి ఏపీఎస్పీ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా. సీఎం సమక్షంలో నియామకపత్రం అందుకోవడం మరిచిపోలేని అనుభూతినిచ్చింది. ముఖ్యమంత్రి ప్రసంగం మాలో స్ఫూర్తి నింపింది.

ఆరు నెలలు శ్రమించా

- మధునాయక్

మాది బేతంచెర్ల మండలం బుగ్గానపల్లి తండా. అమ్మానాన్నలు దేశావత్ జానకిబాయి, నందనాయక్. ఏడేళ్ల వయసులోనే తల్లి చనిపోయారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నా. ఎంఏ ఎకనామిక్స్ చదువుతూనే 2022లో కానిస్టేబుల్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నా. ఎస్వీ విశ్వవిద్యాలయంలో పీజీ చేస్తూ గ్రంథాలయాల్లో లభించే పుస్తకాలతో రోజుకు 6 గంటలకు పైగా చదివా. ఆరు నెలలపాటు ప్రతిరోజు ఉదయం 4 గంటలకే నిద్ర లేచి మైదానానికి వెళ్లి 6 గంటలకు వచ్చి కొద్దిసేపు పుస్తకాలు చదివేవాడిని.

కానిస్టేబుల్ పోటీ పరీక్షల్లో ఎలాంటి శిక్షణ లేకుండానే 200కు 120 మార్కులు సాధించా. మొదటి ప్రయత్నంలోనే ఏపీఎస్పీ కానిస్టేబుల్‌గా ఎంపికవడం ఆనందంగా ఉంది.

డెలివరీ బాయ్‌గా పనిచేశా

- సుమంత్‌కుమార్

మాది మహానంది మండలం సీతారామపురం. అమ్మానాన్నలు పి.ఓబులేసు, లక్ష్మీదేవి. వారిద్దరూ కూలీ పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నారు. డిగ్రీ చదవాలని భావించినా ఆర్థిక ఇబ్బందులతో మధ్యలోనే మానేశా. నంద్యాలలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ చదువుకున్నా. 2018లో కానిస్టేబుల్ పరీక్ష రాయగా అనుకున్న మార్కులు రాలేదు. 2022 మరోసారి ప్రకటన వెలువడగా దరఖాస్తు చేసుకుని డెలివరీ బాయ్‌గా పని చేస్తూనే రోజుకు 8 గంటల పాటు కష్టపడి చదివా. 200 మార్కులకుగాను 131 సాధించి సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా. పోలీసు కావాలన్న కల నిజమైనందుకు సంతోషంగా ఉంది.

(c) eenadu

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గ ధామం రామోజీ ఫిల్మ్ సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్ సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనం దతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకు న్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందిం చారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లోకేషన్లలో సకు టుంబ సమేతంగా, బంధుమి త్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరి కొత్తగా విహార అనుభూతిని

సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కుల్లో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటు న్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరం లోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేం దుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధ మైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలు వనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేం దుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీ తంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రు లతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

గోడలు శిథిలం.. ప్రయాణం కష్టం

బనగానపల్లి మండలం బత్తులూరుపాడు గ్రామ సమీపంలో బనగానపల్లి-బేతంచెర్ల రహదారిలో ఎస్‌ఆర్‌బీసీ కాల్వ వంతెన ప్రమాదకరంగా మారింది. కాల్వ రక్షణ గోడలు శిథిలమయ్యాయి. ఇదే దారిలో పెద్దసంఖ్యలో వాహనాలు కర్నూలుకు రాకపోకలు సాగిస్తుంటాయి. ఏమాత్రం వాహనదారులు అదుపుతప్పిన కాల్వలో పడే ప్రమాదముంది. రక్షణ గోడలు నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

ఇంటర్ పరీక్షల్లో సంస్కరణలపై అవగాహన

కార్యక్రమంలో పాల్గొన్న సైమన్ విక్టర్, వెంకటరామిరెడ్డి, దినేష్‌రెడ్డి తదితరులు

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని అయ్యలూరుమెట్ట ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు-2026 నిర్వహణలో నూతన సంస్కరణలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీఐఈ నియంత్రణాధికారి సైమన్ విక్టర్ పరీక్షల నిర్వహణలో తీసుకువచ్చిన నూతన మార్పులు, పారదర్శకత, క్రమశిక్షణ గురించి తెలిపారు. ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ ఎన్.వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పరీక్షల నిర్వహణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఎండీ దినేష్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగంలో నాణ్యత పెంచేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు అవసరమన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీబీఐఈ సహాయ ఆచార్యులు జి.జయ సుబ్బారెడ్డి పరీక్షల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు వివరించారు. ప్రిన్సిపల్ వై.హరిప్రసాదరెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో పల్లె బాలికల జోష్

◆ జాతీయ, రాష్ట్ర స్థాయిలో కస్తూర్బా విద్యార్థుల సత్తా

దేవనకొండ, న్యూస్‌టుడే: దేవనకొండలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటుతు న్నారు. పోటీ ఏదైనా పతకం సాధించే వరకు పట్టు వీడటం లేదు. నిత్య సాధన, వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణతో మెలకువలు నేర్చుకుంటూ ముందుకు సాగుతున్నారు. తాజాగా రాజమహేంద్రవరంలో డిసెంబర్ 8, 9 తేదీలతో రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా ఉషా పోటీల్లో దేవనకొండ విద్యార్థులు స్వప్న, మాధురి బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. మల్లేశ్వరి, అఖిల వెండి పతకాలు సాధించారు. గాయత్రి, మహాలక్ష్మి కాంస్య పతకాలు సాధించడంతో ప్రిన్సిపల్ సునిత, పీఈటీ లీలావతి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

పతకాలు, ప్రశంసాపత్రాలతో కస్తూర్బా విద్యార్థులు

నెరవేరిన స్వప్నం

స్వప్న బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్‌లో రాణిస్తోంది. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో తొమ్మిదో తరగతి చదువుతోంది. స్వగ్రామం పల్లెదొడ్డి.

పవర్ లిఫ్టింగ్‌లో స్వప్న

రాష్ట్రస్థాయి బాక్సింగ్ విభాగంలో ప్రతిభ కనబరిచి బంగారు పతకం అందుకుంది. ఆటల్లో ఆసక్తి గమనించిన ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. పల్లె బాలికలు ఆటల్లో ప్రత్యేకత చాటుతున్నారు. 2024లో జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ లో రాణించింది. బాక్సింగ్‌తో పాటు, పవర్ లిఫ్టింగ్‌లో సైతం రాణిస్తోంది. సాధన చేసి మంచి క్రీడాకారిణిగా గుర్తింపు పొందడమే తన లక్ష్యమని చెబుతోంది స్వప్న.

విజయాల వైష్ణవి

వీరేంద్ర, వరలక్ష్మి దంపతుల కుమార్తె వైష్ణవి. స్వగ్రామం హోసూరు. బేల్దార్ పని, వ్యవసాయ కూలి పనులకు వెళ్తూ జీవనం సాగిస్తు న్నారు. తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తోంది. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా ఉషా పోటీల్లో బంగారు పతకం సాధించింది. బాక్సింగ్ విభాగంలో జాతీయ పోటీలకు అర్హత సాధించింది. వ్యాయామ ఉపాధ్యాయుల సూచనలు, మెలకువలు గెలుపు బాటలు వేస్తున్నాయి. భవిష్యత్తులో క్రీడల్లో ప్రత్యేకంగా నిలవడమే తన లక్ష్యమని చెబుతోంది వైష్ణవి.

వైష్ణవి

విద్యాభివృద్ధికి కలిసి పనిచేద్దాం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి కలిసి పనిచేద్దామని డీఈవో జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల నూతనంగా ఏర్పాటైన ఎస్టీయూ జిల్లా నూతన కార్యవర్గం సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.చంద్రశేఖర్, అజాం బేగ్, ఆర్థిక కార్యదర్శి నూరుల్లా, అదనపు కార్యదర్శి వెంకటరామిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివశంకర్ ఆధ్వర్యంలో గురువారం డీఈవోను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఉపాధ్యాయ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. పాణ్యం సిమెంట్స్ పాఠశాలలో పనిచేస్తున్న రఘునాథరెడ్డికి జీతాల చెల్లింపులో జాప్యం జరుగకుండా చూడాలన్నారు. భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులకు పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. నాయకులు రామకృష్ణారెడ్డి, గోపాలకృష్ణ, నాగేంద్రకుమార్, శ్రీనివాసులు, నరసింహారావు, సుబ్బయ్య, రంగస్వామి, నాగేంద్ర, వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీఈవోకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్టీయూ నూతన కార్యవర్గం

దస్త్రాలు పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్థి

ఖైదీలు హక్కుల గురించి తెలుసుకోవాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల స్పెషల్ సబ్ జైలును జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు జి.కబర్థి తనిఖీ చేశారు. గురువారం ఆయన ఈ మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రితో కలిసి తనిఖీ చేపట్టారు. కారాగారంలో ఏర్పాటు చేసిన ప్రిజనర్స్ లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్, క్లినిక్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖైదీలు తమకున్న హక్కుల గురించి తెలుసుకోవాలని సూచించారు. 70 ఏళ్లు పైబడిన వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. ఖైదీలకు అందించే ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నంద్యాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులు, జైలు అధికారులు తదితరులు ఉన్నారు. అనంతరం ఆయన నంద్యాల న్యాయస్థానాల భవనాలను పరిశీలించారు. ప్రధాన భవనాలను పరిశీలించి న్యాయమూర్తులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి అమ్మన్నరాజు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి తంగమని, రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి కిరణ్, స్పెషల్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏసురత్నం, ఆర్డీవో విశ్వనాథ్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు హుస్సేన్‌బాషా, సుబ్బరాయుడు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

చింతలచెరువు(చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలోని చింతలచెరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థిని అనుమోక్షిత జాతీయస్థాయి స్కూల్‌గేమ్స్ అండర్-17 బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు జీవీ సుబ్బరాయుడు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ గతనెలలో అహోబిలంలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిందన్నారు. జనవరిలో దిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థిని ఏపీ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. అక్కడ కూడా ప్రతిభ చాటాలన్నారు. వీడీ దాదాపీర్, ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, షాకీర్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అనుమోక్షితను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కనులపండువగా శివయ్య కల్యాణం

యాగంటి(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయంలో గురువారం మాసశివరాత్రిని పురస్కరించుకుని స్వామివారి కల్యాణం నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి అనంతరం కల్యాణ క్రతువు జరిపారు. ఈ కార్యక్రమంలో పాతపాడు సర్పంచి మహేశ్వరరెడ్డి, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఉత్సవంలో పాల్గొన్న అర్చకులు, భక్తులు

భక్తిశ్రద్ధలతో ముగిసిన చండీయాగం

నందవరం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో మూడు రోజులు పాటు చండీయాగం నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంతో యాగం ముగిసింది. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ పీవీ నాగార్జునరెడ్డి, తెదేపా నేత బీసీ ఇందిరమ్మ పూర్ణాహుతిలో పాల్గొని పూజలు చేశారు. అంతకుముందు చౌడేశ్వరి అమ్మవారి మాలధారులు చెన్నకేశవస్వామి ఆలయంలో ఇరుముడులు సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

పూర్ణాహుతిలో పాల్గొన్న ఆలయ ఛైర్మన్ నాగార్జునరెడ్డి, తెదేపా నేత ఇందిరమ్మ తదితరులు

ముక్కోటి ఉత్సవాలు జయప్రదం చేయండి

ఆర్.రంగాపురం(బేతంచెర్ల), న్యూస్‌టుడే: ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఈనెల 28 నుంచి 31 వరకు జరిగే ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాలను అందరి సమన్వయంతో జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం స్వామి, అమ్మవార్లను డోన్ ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈవో, ఆలయ ఉప కమిషనర్ రామాంజనేయులు, డోన్ ఆర్డీవో నరసింహులు ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలను పక్కా ప్రణాళికలతో ఉత్సవాలను జయప్రదం చేయాలని సూచించారు. భక్తులకు తాగునీరు, విద్యుత్తు, భద్రత, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తెదేపా మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య, సీఐ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఫజుల్‌రహిమాన్, ప్రధాన అర్చకులు మద్దిలేటిస్వామి పాల్గొన్నారు.

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు

గోదాదేవికి ప్రత్యేక పూజలు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో ధనుర్మాస పూజల్లో భాగంగా గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున తిరుప్పావైలోని మూడో పాశురాన్ని వేదపండితులు స్వామికి విన్నవించారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు.

అలంకరణలో అమ్మవారు

విద్యుత్తు సమస్యలు పరిష్కరిస్తాం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రత్యేక విద్యుత్తు అదాలత్ ఛైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి శ్రీనివాస ఆంజనేయమూర్తి అన్నారు. కోవెలకుంట్లలోని విద్యుత్తు కార్యాలయ ఆవరణలో నంద్యాల డివిజన్

వినియోగదారుడి సమస్య వింటున్న అధికారులు

విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక విద్యుత్తు అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో వినియోగదారుల నుంచి వచ్చే ప్రతి సమస్యను వేగవంతంగా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్థిక సభ్యులు మధుకుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాసబాబు, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి, డీఈఈ సతీష్‌కుమార్‌రెడ్డి, ఏఈ రామ్మోహన్ పాల్గొన్నారు.

వన్యజీవుల సంరక్షణ అందరి బాధ్యత

డోన్, న్యూస్‌టుడే: డోన్ డివిజన్ అటవీ ప్రాంతంలో చిరుతపులులు ఉన్నాయని, వీటి సంచారంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా.నాగరాజు పేర్కొన్నారు. స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాల సమావేశ మందిరంలో గురువారం డోన్, ప్యాపిలి మండలాల పశువైద్యులు, పారా సిబ్బంది, వైద్య సహాయకులకు వన్యప్రాణుల సంరక్షణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శ్రీధర్, శంకర్‌లు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వన్యప్రాణులను సంరక్షించాల్సిందిపోయి వేటాడటం మంచిదికాదన్నారు. వన్యప్రాణులకు హాని తలపెడితే శిక్షార్హులవుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో పశు వైద్యులు విక్టర్, పద్మావతిదేవి, గౌసియాబేగం, భాను పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డా.నాగరాజు

ఆళ్లగడ్డ శిల్పులకు అండగా ప్రభుత్వం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ శిల్పులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డా.పి.హరిప్రసాదు అన్నారు. గురువారం పట్టణంలోని ఎంవీనగర్‌లో జరిగిన కార్యక్రమంలో 50 మంది శిల్పులకు ఒక్కొక్కరికి రూ.10వేల విలువైన పరికరాల కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ మాట్లాడుతూ ఆళ్లగడ్డను హస్తకళల గ్రామంగా మారుస్తామన్నారు. శిల్పులకు శిక్షణ, మార్కెటింగ్ అవకాశాలను కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ. . ప్రపంచ స్థాయిలో ఆళ్లగడ్డ శిల్పులకు మంచి పేరుందన్నారు. వీరికి ఆరోగ్య కార్డులు అందిచేందుకు కృషి చేస్తానన్నారు. శిల్పుల కోసం ప్రత్యేకంగా 100 ఎకరాల స్థలాన్ని అందుబాటులో ఉంచామని, అన్ని వసతులతో కూడిన ఏర్పాట్లు అక్కడ చేస్తామన్నారు. హస్తకళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

శిల్పికి పరికరాల కిట్‌ను అందిస్తున్న డా.పి.హరిప్రసాదు, అఖిలప్రియ

శ్రీశైలంలో రీల్స్ చేయడం నిషేధం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్ర పవిత్రత, భద్రత దృష్ట్యా ముందస్తుగా అనుమతి లేకుండా వీడియోలు తీయడం, డ్రోన్లు ఎగుర వేయడం, సోషల్ మీడియా కోసం వ్యక్తిగత రీల్స్ చేయడం వంటి చర్యలను నిషేధిస్తున్నట్లు దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ చట్టం 1987 ప్రకారం క్షేత్ర పరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్యమత ప్రార్థనలు, ప్రచారాలు, బోధనలు, కరపత్రాల పంపిణీ, అన్యమత కార్యకలాపాలన్నింటినీ పూర్తిగా నిషేధించిన విషయాన్ని గుర్తు చేశారు. ధూమపానం, మద్యపానం, జూదం, మాంసాహారం భుజించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం చట్టరీత్యా నేరమన్నారు. దేవాదాయ చట్టాన్ని ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అక్రమంగా నిల్వ చేసిన ఎరువుల పట్టివేత

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలో అక్రమంగా నిల్వ చేసిన ఎరువులను గురువారం పట్టుకున్నారు. మండల వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. రూ.35,445 విలువ చేసే యూరియా, రూ.1,85,400 విలువైన పొటాష్ ఎరువులు గుర్తించి సీజ్ చేశారు.

భర్తను చంపిన భార్య

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: గత కొన్ని నెలలుగా అత్త అల్లునితో అక్రమ సంబంధం పెట్టుకుంది. ఇది తెలిసిన భర్త.. భార్యను మందలించాడు. భర్త అడ్డు తొలగించుకుంటే తనకు సమస్య ఉండదని భావించిన ఆమె, అల్లుడితో కలిసి భర్త హత్యకు పథకం పన్నింది. రాత్రి మద్యం మత్తులో నిద్రిస్తున్న భర్త చేతులు, కాళ్లు తాడుతో కట్టేసి నోట్లో గుడ్డకుక్కి మెడకు ప్లాస్టిక్ తీగ బిగించి హత్య చేసింది. ఈ ఘటన బుధవారం రాత్రి నంద్యాల పట్టణం నందమూరినగర్‌లో చోటు చేసుకుంది. గ్రామీణ సీఐ ఈశ్వరయ్య తెలిపిన వివరాల మేరకు.పట్టణ శివారులోని నందమూరినగర్‌కు చెందిన గుర్రప్ప(38), సుభద్ర దంపతులకు ముగ్గురు కుమార్తెలు. పెద్దకుమార్తె పౌర్ణమికి 6 నెలల క్రితం రుద్రవరం మండలం తువ్వపల్లె గ్రామానికి చెందిన లింగమయ్యకు ఇచ్చి వివాహం చేశారు. ఆ వివాహం జరిగిన కొద్ది రోజుల నుంచి గుర్రప్పకు భార్యపై అనుమానం మొదలైంది. తరచూ భార్యా భర్తలు గొడవ పడేవారు. బుధవారం కూడా గొడవపడ్డారు. రాత్రి మద్యం తాగి ఇంట్లో నిద్రిస్తున్న సమయం చూసి అల్లుడు లింగమయ్య సహాయంతో సుభద్ర ఈ ఘాతుకానికి పాల్పడినట్లు సీఐ వెల్లడించారు. మృతునికి కావ్య, దివ్య కూతుర్లు ఉన్నారు. వీరు 8, 5 తరగతులు చదువుకుంటున్నారు. గురువారం ఉదయం మృతుని తల్లి సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు వివరించారు.

ఎనిమిదో తరగతి బాలిక ప్రసవం

వేంపల్లె, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా వేంపల్లె మండల పరిధికి చెందిన 8వ తరగతి బాలిక గురువారం ఓ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాలు. . నంద్యాల జిల్లాలోని ఓ ప్రాంతానికి చెందిన ఓ బాలిక తల్లిదండ్రులు విభేదాలతో కలిసిఉండటం లేదు. ఈ క్రమంలో వేంపల్లె మండలపరిధిలోని అమ్మమ్మ వద్ద ఉంటూ చదువుతోంది. ఈ నేపథ్యంలో గడిచిన మూడు నెలలుగా ఆమె పాఠశాలకు వెళ్లలేదు. గుర్తించిన పాఠశాల హెచ్‌ఎం విద్యార్థిని ఎందుకు పాఠశాలకు రావడం లేదని ఆరా తీశారు. ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని పేరును తరగతి హాజరు పట్టిక నుంచి తొలగించి డ్రాప్‌ఔట్ బాక్సులో వేశారు. ఈ క్రమంలో బాలికకు పురిటినొప్పులు రావడంతో ఆ విద్యార్థిని అమ్మమ్మ, మరో మహిళ పులివెందులలోని ఓ ఆసుపత్రికి తరలించగా అక్కడే బాలిక ఆడబిడ్డకు జన్మనిచ్చింది. విషయం తెలుసుకున్న పులివెందుల పట్టణ సీఐ సీతారామిరెడ్డి, వేంపల్లె ఎస్ఐ తిరుపాల్‌నాయక్, ఐసీడీఎస్ అధికారులు సదరు ఆసుపత్రికి వెళ్లి ఈ ఘటనపై ఆరా తీశారు. ఇందుకు కారణం ఎవరని సదరు బాలికను పోలీసులు అడిగినా సమాధానం ఇవ్వలేదు.

మహిళ ఆత్మహత్య

అయ్యలూరు (నంద్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని అయ్యలూరు గ్రామానికి చెందిన లక్ష్మీదేవి (37) గురువారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామీణ పోలీసులు తెలిపారు. ఆమె గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతోందని, నొప్పి ఎక్కువ కావడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పంకాకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతురాలికి భర్త, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు

◆ 2.5 కిలోలు స్వాధీనం

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం ప్రథమ నంది సమీపంలో గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఏఎస్పీ మందజావళి తెలిపారు. గురువారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. మహానంది మండలం బసాపురానికి చెందిన షేక్ మునీర్‌బాషా, షేక్ మహబూబ్‌బాషా అరకుకు చెందిన ఓ వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసి కారులో నంద్యాలకు తెచ్చి అమ్ముతున్నారు. దీనిపై పోలీసులకు సమాచారం అందడంతో దాడులు చేసినట్లు తెలిపారు. స్థానిక ప్రథమనంది ఆర్చి సమీపంలో నిందితులు గంజాయి అమ్ముతుండగా.. బుధవారం మధ్యాహ్నం మూడో పట్టణ సీఐ ఈ కంబగిరి రాముడు, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, ఎక్సైజ్ ఎస్సై వరప్రసాద్ వెళ్లి తనిఖీ చేశారు. వారి వద్ద ఉన్న 2.5 కిలోల గంజాయి, కారు, చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

WE ARE HIRING
• SALES MANAGER 5-10 years experience
• AWM SERVICE 3-5 years experience
• SERVICE ADVISOR 3-5 years experience
• MECHANICS 5 years experience
Candidates can contact
NAVATA AUTOMOTIVES
✆ 9246494959

JOBS

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్ /ముత్తూట్ /మణప్పురం స్టాఫ్. HDFC/AXIS బ్యాంక్, క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆ 76599 88728.

హైదరాబాద్‌లో ప్రముఖ వస్త్ర దుకాణంలో పనిచేయుటకు అనుభవం గల సేల్స్‌మెన్స్ కావలెను. మంచి జీతం: 16K, ESI + PF కలదు. ✆ 90002 25586.

గ్లోబల్ సర్టిఫైడ్ కంపెనీలో గొప్ప అవకాశం. ఇంటివద్ద చేస్తూ నెలకు 20 వేలు పైన సంపాదన. నిరుద్యోగులు, గృహిణులు, 18 + అందరూ అర్హులే ✆ 89787 74595.

ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు లేడీ టెలీకాలర్స్ (F) & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. నో టార్గెట్ ఫిక్స్‌డ్ జీతం: 10,000/- నుండి 15,000/- మరియు ఇన్సెంటివ్స్. ✆ 93986 16991.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మీ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లండి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు పురపాలక పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై ఈనాడు దృష్టి సారించింది. ఇందులో భాగంగా శుక్రవారం పురపాలక కమిషనర్ బేబితో 'ఫోన్ ఇన్' కార్యక్రమం నిర్వహిస్తోంది. మీరు మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను కమిషనర్‌కు ఫోన్ ద్వారా తెలియజేయవచ్చు. మీరు తెలిపిన సమస్యలను కమిషనర్ పరిష్కరించనున్నారు. మరెందుకు ఆలస్యం ఫోన్ చేసి సమస్యలను వివరించండి.

తేది: 19-12-2025
సమయం: ఉదయం 11 గంటలు నుంచి 12 గంటలు వరకు అందుబాటులో ఉంటారు
ఫోన్ నంబరు: 83339 03567

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

28న గిరిజనుల ఆత్మీయ సమావేశం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: గుంటూరులో ఈ నెల 28న గిరిజనుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్ తెలిపారు. పట్టణంలోని జీపీఎస్ కార్యాలయంలో గురువారం జీపీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. గుంటూరులో నిర్వహించే ప్రజా చైతన్య యాత్రలో గిరిజన మేధావులు, ఉద్యోగులు, ఉద్యమకారులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: వెంకటేశ్వర స్వామి దేవాలయం వెనకవైపున చేతిపంపు చుట్టూ అపరిశుభ్ర నెలకొంది. బిందెలతో నీరు పట్టుకునే సమయంలో ఇబ్బంది పడుతున్నారు. **- రియాజ్, స్థానికుడు**

✔: ఆ ప్రాంతంలో వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగిస్తాం. **- జీవన్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టరు**

?: పాత బస్టాండులో చేతిపంపు పని చేయటం లేదు. దుకాణదారులు, వ్యాపారులకు ఇబ్బందిగా ఉంది. **-సుధాకర్**

✔: చేతిపంపునకు మరమ్మతులు చేయిస్తాం. **- షాహీర్‌బాషా, పురపాలక ఏఈ**

మిడుతూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని భైరాపురం జగనన్న కాలనీలో విద్యుద్దీపాలు పగటి పూట కూడా వెలుగుతున్నాయి. **- ఖాజా, గ్రామస్థుడు**

✔: కాలనీలో స్తంభాలకు ఆన్, ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేస్తాం. రాత్రిళ్లు మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకుంటాం.

?: మిడుతూరులోని కురువపేటలో కాలువలు మురుగుతో నిండి దుర్గంధం వ్యాపిస్తున్నాయి. **- వెంకటేశ్వర్లు, కాలనీవాసి, మిడుతూరు**

✔: ఇటీవలే కాలువలను శుభ్రం చేయించాం. కాలువలు దుర్గంధం రాకుండా మరోమారు మురుగు తీయించి బ్లీచింగ్ చల్లిస్తాం. **- కల్యాణ్ సింగ్, తాత్కాలిక కార్యదర్శి, మిడుతూరు**

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని బైటిపేట, సరస్వతినగర్‌లలో కాల్వలు శుభ్రం చేయడం లేదు. **- శీను, రాము, స్థానికులు**

?: పట్టణంలోని నందమూరినగర్, కోటవీధి ప్రాంతాల్లో వీధికుక్కల బెడద అధికమైంది. **-భరత్, మోహన్, స్థానికులు**

✔: కాల్వలు శుభ్రం చేయిస్తాం. త్వరలోనే కుక్కలను పట్టించి సమస్య పరిష్కరిస్తాం. **- లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: ?: నంద్యాలలో డంపింగ్‌యార్డు నుంచి చెత్తను తీసుకెళ్తున్న లారీల నుంచి రహదారిపై చెత్త పడటంతో దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. **- హరి, సంజీవనగర్**

?: పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. చిన్న పిల్లలపై దాడులు చేస్తున్నాయి. **- శ్రీనివాసులు, బాలాజీ కాంప్లెక్స్**

?: పట్టణంలో దోమలు ఎక్కువగా ఉన్నాయి. అధికారులు ఫాగింగ్ చేయించాలి. **- వలి, నడిగడ్డ**

✔: కుక్కలను తరలించడానికి చర్యలు తీసుకుంటాం, దోమల నివారణకు ఫాగింగ్ చేస్తాం. లారీ నుంచి చెత్త పడకుండా చర్యలు తీసుకుంటాం. **-లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్, నంద్యాల**

ముఖ్యమంత్రి సహాయనిధితో పేదలకు భరోసా



వడ్డె లోకేశ్వరికి చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జయసూర్య, శివానందరెడ్డి

మిడుతూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రంలోని నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరుతోందని ఎమ్మెల్యే జయసూర్య, తెదేపా నంద్యాల పార్లమెంట్ బాధ్యుడు మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని చౌట్కూరు, సుంకేసుల గ్రామాలకు చెందిన వడ్డె లోకేశ్వరి, మద్దిలేటిలకు రూ. 23,920, రూ. 52,768 విలువజేసే చెక్కులను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కాతా రమేష్ రెడ్డి, నాయకులు శివారామిరెడ్డి, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోకులం షెడ్లతో రైతులకు లబ్ధి

మిడుతూరు, న్యూస్‌టుడే: గోకులం షెడ్ల వల్ల పాడి రైతులకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, తెదేపా నంద్యాల పార్లమెంట్ బాధ్యుడు మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని చౌట్కూరులో రైతు కుమార్ నిర్మించుకున్న మినీ గోకులం షెడ్డును గురువారం వారు ప్రారంభించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం రాయితీపై నిర్మిస్తున్న గోకులం షెడ్ల నిర్మాణాలను పాడి రైతులు అందిపుచ్చుకోవాలన్నారు. ఒక్కో షెడ్డు నిర్మాణానికి రూ. 2.30 లక్షల వ్యయమైనట్లు ఎంపీడీవో దశరథరామయ్య తెలిపారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు కాతా రమేష్ రెడ్డి, గోకారి, మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, స్వామిరెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రసాదరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

లెక్కచేయరు.. చెవికెక్కించుకోరు

■ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ వెంచర్లు ■ నోటీసులిస్తున్నా లక్ష్యపెట్టని యజమానులు

నంద్యాల మార్గంలో అనుమతుల్లేకుండా వెలసిన వెంచరు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలికలో పురపాలక సంఘం అనుమతులు, భూ బదలాయింపు లేకుండానే అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వాటిలో ప్రభుత్వ స్థలం, అంతర్గత రహదారుల నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా జరగటం లేదు. అక్రమ వెంచర్లపై అధికారులు నోటీసులు జారీ చేస్తున్నా యజమానుల్లో మార్పు రావటం లేదు. వీటి వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడటంతో పాటు ప్లాట్ల కొనుగోలుదారులు మోసపోతున్నారు.

నిబంధనలు పట్టవు

★ నిబంధనల ప్రకారం ఒక వ్యవసాయ భూమిని వెంచరుగా ఏర్పాటు చేయాలంటే ప్రజా ప్రయోజనార్థం ఎకరాకు పది సెంట్ల స్థలం మినహాయించాలి. ఈ స్థలంలో నీళ్ల ట్యాంకు, పాఠశాల, సమావేశ మందిరం, వ్యాయామశాలలు నిర్మించుకోవచ్చు. అక్రమ వెంచర్లలో ప్రజాప్రయోజనార్థం స్థలం వదలటం లేదు. కొన్ని వెంచర్లలో స్థలం వదిలినా కొద్ది రోజుల తర్వాత ప్లాట్లుగా విభజించి అమ్ముతున్నారు.

★ వ్యవసాయ భూమిని కమర్షియల్ ప్లాట్లుగా విభజించటానికి ప్రభుత్వానికి ఎకరాకు రూ. పది లక్షల చలానా చెల్లించాల్సి ఉండగా ఒక్క రూపాయి చెల్లించకుండా యథేచ్ఛగా ప్లాట్లు వేస్తున్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో పంట పొలాలుగానే చూపిస్తున్నారు. దీంతో నామమాత్రంగా చలానా చెల్లించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన సొమ్మును కొల్లగొడుతున్నారు.

★ వెంచరులో 30X40 చదరపు అడుగుల స్థలంలో అంతర్గత దారులను నిర్మించాలి. కొన్ని వెంచర్లలో 25 అడుగుల మేర మాత్రమే దారులు వేస్తున్నారు.

నామమాత్రపు చర్యలతో సరి

పట్టణంలో అనుమతుల్లేని వెంచర్లను పట్టణ ప్రణాళిక, కుడా అధికారులు పరిశీలించి రాళ్లు తొలగిస్తున్నారు. అయితే వెంచరు యజమానులు ఇవేమీ పట్టించుకోకుండా తొలగించిన రాళ్ల స్థానంలో కొత్త రాళ్లు పాతుకుంటున్నారు. రెండోసారి అటువైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదు. వెంచర్ల యజమానులతో అవగాహన సమావేశాలు నిర్వహించినా స్పందించటం లేదు. మూడు సార్లు నోటీసులు జారీ చేసినా ఖాతరు చేయడం లేదు. అక్రమ వెంచర్ల క్రమబద్ధీకరణకు ఎల్ఆర్ఎస్ పథకం అమలు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. గట్టి చర్యలు తీసుకుంటేనే అక్రమ వెంచర్లకు అడ్డుకట్ట పడి ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది.

అక్రమ వెంచర్ల వివరాలు:
పురపాలక సంఘం: ఆత్మకూరు
అక్రమ వెంచర్లు: 52
వెంచర్ల విస్తీర్ణం: 74 ఎకరాలు
ప్రభుత్వ ఆదాయానికి గండి: రూ.40 లక్షలు

ప్రతిభ చాటి.. విజేతగా నిలిచి

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

పోటీల్లో పాల్గొన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు

నంద్యాల విద్య, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 7 నుంచి 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి బహుమతి మేఘన, రెండో బహుమతి ఆసియా, మూడో బహుమతి తాహిరసుల్తానా సాధించారు. వారికి ఉపాధ్యాయులు ప్రసాద్‌రావు, లలితవాణిశ్వరి, రామలింగం, కామేశ్వరి, శ్రీవాణి బహుమతులు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న కేవీఎసం పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీలు విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంచుతాయని కేవీఎసం పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అసదుల్లా హుస్సేన్ అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాలలో గురువారం క్విజ్ పోటీలను నిర్వహించారు. గణేష్, అబూబకర్‌సిద్దిక్, లక్ష్మీనరసింహులు వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, సర్దార్‌జలు వారికి ప్రధానోపాధ్యాయుడితో పాటు బహుమతులు అందజేశారు.

ఏకగ్రీవంగా ఎన్నిక

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గం నూతన శాలివాన కమిటీ సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. స్థానిక సుంకులాపరమేశ్వరి ఆలయంలో జిల్లా అధ్యక్షుడు మద్దయ్య, ప్రధాన కార్యదర్శి బలరాం ఆధ్వర్యంలో గురువారం ఎన్నికలు నిర్వహించారు. నియోజకవర్గ శాలివాహన సంఘం అధ్యక్షుడిగా పక్కీరయ్య, గౌరవాధ్యక్షుడిగా సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శిగా కృష్ణయ్య, కోశాధికారిగా శివన్న, ఉపాధ్యక్షులుగా శివుడు, హుస్సేనయ్య, శ్రీనివాసులు, రాము, ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

నూతనంగా ఎన్నికైన శాలివాహన సంఘం కమిటీ సభ్యులు

మార్కాపురం జిల్లాలో కలపాలి

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: సున్నిపెంటను మార్కాపురం జిల్లాలో కలపాలని స్థానిక బస్టాండ్ నుంచి అంబేడ్కర్ సర్కిల్ వెళ్లే రహదారిపై సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో నిర్వహించారు. నూతనంగా ఏర్పడబోయే మార్కాపురం జిల్లాలో శ్రీశైలం మండలాన్ని విలీనం చేయాలన్న డిమాండ్‌తో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పులిరాజు, ఏఐటీయూసీ కార్యదర్శి నాగిరెడ్డి మాట్లాడుతూ.. .శ్రీశైలం మండలానికి మార్కాపురం అత్యంత సమీపంలో ఉందన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం మార్కాపురంలో కలపడమే సరైన నిర్ణయమన్నారు.

కార్మికులపై రాజకీయ కక్షలు విడనాడాలి

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: విజయ పాల డెయిరీలో కార్మికులపై రాజకీయ కక్ష సాధింపులు మానుకోవాలని తెలుగునాడు విజయ పాల డైరీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. నంద్యాలలోని విజయ పాల డెయిరీ వద్ద గురువారం కార్మికులు రసన చేపట్టారు. డెయిరీలో ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులకు చట్ట ప్రకారం వేతనాలు చెల్లించడంతో పాటు పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఛైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి చట్ట విరుద్ధంగా కార్మికులను విధుల నుంచి తొలగించడం, అక్రమ బదిలీలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు నాగరాజు, చిన్న వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగసతీష్, సహాయ కార్యదర్శి లింగన్న పాల్గొన్నారు.

కాల్వలు పొంగి.. రోగాలు ప్రబలి

నంద్యాల పట్టణం జ్ఞానాపురం నేషనల్ బీటీ పక్క కాలనీ వీధిలో కాల్వలు పొంగి మురుగు రహదారిపై పారుతోంది. దీంతో దుర్వాసన, దోమలతో స్థానికులు రోగాలబారిన పడుతున్నారు. కొన్ని నెలలుగా కాల్వలు శుభ్రం చేయడం లేదని స్థానికులు చెబుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టి కాల్వలు శుభ్రం చేయించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

కార్మికులకు సౌకర్యాలు కల్పిస్తాం

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని నంద్యాల పురపాలక కమిషనర్ శేషన్న, ఛైర్‌పర్సన్ మాబున్నిసా అన్నారు. గురువారం పురపాలక కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బందికి చీరలు, దుస్తులు, సబ్బులు, కొబ్బరినూనె, చెప్పులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ శ్రీధర్, కౌన్సిలర్లు శ్యాంసుందర్‌లాల్, మహబూబ్‌బీబీ, కలాం, శానిటరీ సూపర్‌వైజర్ మురళీధర్, లక్ష్మీనారాయణశర్మ పాల్గొన్నారు.

వస్తువులను పంపిణీ చేస్తున్న పురపాలక కమిషనర్, ఛైర్‌పర్సన్

పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలి

పోటీలను పరిశీలిస్తున్న ఆర్డీవో విశ్వనాథ్

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు పిల్లలను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని ఆర్డీవో విశ్వనాథ్ పేర్కొన్నారు. పట్టణంలోని శారదా విద్యాపీఠంలో శ్రీ మహంకాళి హనుమాన్ చరక్ వ్యాయామ సంఘం ఆధ్వర్యంలో చెస్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షాట్‌పుట్, త్రోబాల్ పోటీలు నిర్వహించారు. చెస్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆర్డీవోతో పాటు డాక్టర్ నెరవాటి వినోద్‌కుమార్, పడకండ్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని మాట్లాడారు. నిర్వాహకుడు పుల్లయ్య ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ

మణికంఠ

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: బ్రాహ్మణకొట్కూరు నూతన ఎస్సైగా మణికంఠ గురువారం బాధ్యతలు స్వీకరించారు. శిక్షణ పూర్తి చేసుకుని, నంద్యాల వీఆర్ నుంచి బ్రాహ్మణకొట్కూరు పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై తిరుపాలు ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

ట్రాఫిక్ సీఐగా చాన్‌బాషా

చాన్‌బాషా

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల ట్రాఫిక్ సీఐగా చాన్‌బాషా గురువారం బాధ్యతలు చేపట్టారు. ట్రాఫిక్ సీఐగా పనిచేస్తున్న మల్లికార్జున గుప్తా ఎస్‌బీ సీఐగా బదిలీ కావడంతో ఆయన స్థానంలోకి డీపీటీసీ సీఐగా పని చేస్తున్న చాన్‌బాషా బదిలీపై వచ్చారు. ఈ మేరకు ఏఎస్పీలను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ దుకాణంలో గురువారం మినీ క్రిస్మస్ వేడుకలను దుకాణ నిర్వాహకుడు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, తెదేపా నంద్యాల పార్లమెంట్ బాధ్యుడు మాండ్ర శివానందరెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

ఆత్మకూరు, న్యూస్‌టుడే: వృద్ధులు క్రిస్మస్ పండగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కానిస్టేబుల్ విద్యాసాగర్, చిట్యాల వెంకటరమణారెడ్డి మిత్ర బృందం అన్నారు. కరివేన మానవతా నిలయం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు క్రిస్మస్ సందర్భంగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వాహకులు యుగంధర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న విద్యాసాగర్ మిత్రబృందం

ఆత్మకూరు: మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో హెల్త్ డిపార్ట్‌మెంట్ నాయకురాలు శీలం శాంతి, మురహరి శాంతమ్మ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సింగిల్ విండో ఛైర్మన్ షాబుద్దీన్ మాట్లాడారు. రాజేశ్వరమ్మ క్రీస్తు సందేశం వినిపించి కీర్తనలు ఆలపించారు.

తైక్వాండోలో యువతుల తడాఖా

● జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారిణులు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆత్మరక్షణ కళలో నంద్యాల యువ క్రీడాకారిణులు అద్భుతంగా రాణిస్తున్నారు. కష్టతరమైన శిక్షణను క్రమశిక్షణ, అంకితభావంతో నేర్చుకుని పతకాలతో ముందుకు సాగుతున్నారు. తమ ప్రతిభతో జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటునారు. జాతీయస్థాయిలో పతకాలు సాధిండమే లక్ష్యంగా సాధన చేస్తున్నారు.

స్వర్ణాల సనాఖాన్



నంద్యాల పట్టణం దేవనగర్‌కు చెందిన షేక్. సబీరా, మహమ్మద్ ఆయూబ్‌ఖాన్ దంపతుల కుమార్తె పఠాన్ సనాఖాన్. ప్రస్తుతం మహానంది మండలంలోని కేజీబీవీలో ఆంగ్ల అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు. మహమ్మద్ ఆయూబ్‌ఖాన్‌కు నలుగురు కూమార్తెలు కావడంతో వారిని క్రీడల వైపు ప్రోత్సహించారు. దీంతో సనాఖాన్ ఇంటర్ నుంచే తైక్వాండోలో శిక్షణ తీసుకున్నారు. ఖాళీ సమయాల్లో రెండు గంటల పాటు సాధన చేశారు. 2016లో రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించారు. ఆ తర్వాత చదువుపై దృష్టి పెట్టారు. మళ్లీ ఇటీవల శిక్షణ తీసుకుంటూ ఈ నెలలో కర్నూలులో జరిగిన జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించారు. హైదరాబాద్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసా పత్రం అందుకున్నారు.

మేఘన మెరుపులు



నంద్యాల పట్టణం సంఘపేటకు చెందిన జగడం గీత, జగడం వెంకట ప్రసాద్ దంపతుల కుమార్తె జగడం మేఘన. క్రీడలపై ఆసక్తి ఉండటంతో 2018 నుంచి తైక్వాండో పాటు కరాటేలో శిక్షణ తీసుకున్నారు. ఈ నెల 7వ తేదీన జిల్లాస్థాయిలో నంద్యాలలో జరిగిన తైక్వాండో పోటీల్లో బంగారు పతకం సాధించారు. ఈ నెల 10న నంది పైపుల స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సాధించారు. ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసా పత్రం అందుకున్నారు. తైక్వాండో, కరాటే ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని.. ఈ క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నట్లు మేఘన తెలిపారు.

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం



విద్యార్థులకు సూచనలిస్తున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

సంతజూటూరు(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: విద్యార్థులు ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా చదివి, వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోని సంతజూటూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్న స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలలతో పని చేయిస్తే కేసులు

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకే ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు సహాయ కార్మిక అధికారి సారా మార్గరెట్, సహాయ అధికారిణి విద్యావతి అన్నారు. కార్మిక శాఖ, జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ, హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం వెలుగోడులో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ బాలలను వ్యాపార సంస్థలు, కార్మిక సముదాయాల్లో పనిలో పెట్టుకోరాదన్నారు. దుకాణాలు, వ్యాపార సంస్థల్లో తనిఖీలు చేశారు. అనంతరం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వెలుగోడులో అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరులో ఆత్మకూరు సహాయ కార్మికశాఖ అధికారిణి సారా మార్గరెట్ గురువారం పర్యటించారు. దుకాణాలు, మెకానిక్ షెడ్ల వద్దకు వెళ్లి బాలకార్మికుల వివరాలు సేకరించారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సర్కిల్-1 సహాయ అధికారిణి విద్యావతి, ఐసీడీఎస్ అధికారిణి సునంద కుమారి, బర్డ్ సొసైటీ ప్రతినిధి సంపత్, భాస్కర్, రాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాబోయే కాలంలో ఏఐ విప్లవం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: రాబోయే కాలంలో ఏఐ విప్లవం ఎలా ఉంటుందో తెలుసుకోవాలని ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలలో ఒక రోజు సెమినార్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌టెల్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఉమాదేసు పాల్గొని విద్యార్థులకు పలు విషయాలను వివరించారు. కార్యక్రమంలో విభాగాధిపతి డేవిడ్ సుకీర్తి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

లోకాయుక్త కొనసాగింపుపై హర్షం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: కర్నూలు కేంద్రంగా ఏర్పాటు చేసిన లోకాయుక్త, మానవ హక్కుల సంఘం కార్యాలయాలను స్థానికంగానే కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి స్వాగతించారు. ఈ సందర్భంగా గురువారం ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. కర్నూలు కేంద్రంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ కార్యాలయం, లా విశ్వవిద్యాలయాలను కూడా ఇక్కడే కొనసాగించాలన్నారు.

జాతీయ బ్యాడ్మింటన్ జట్టుకు శాంతిరాం విద్యార్థి

విద్యార్థి సందీప్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: సౌత్‌జోన్ జాతీయ బ్యాడ్మింటన్ జట్టుకు శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. కళాశాలలో విద్యార్థి సందీప్‌ను గురువారం సిబ్బంది అభినందించారు. ఈ నెల 16వ తేదీన కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జేఎన్‌టీయూ-ఏ బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక పోటీల్లో సందీప్ పాల్గొని ప్రతిభ కనబరిచారన్నారు. జనవరి 3 నుంచి 7వ తేదీ వరకు విజయవాడలో నిర్వహించే సౌత్‌జోన్ జాతీయ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో పీడీ చంద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకృష్ణుడి ప్రేమ అందరికీ సమానమే

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: శ్రీకృష్ణ భగవానుడి ప్రేమ అందరిపై సమానంగా ఉంటుందని తితిదే బ్రహ్మోత్సవ వ్యాఖ్యాత, ప్రవచనకర్త డాక్టర్ దివి హయగ్రీవాచార్యులు పేర్కొన్నారు. నంద్యాల పట్టణం సంజీవనగర్ రామాలయంలో గురువారం తితిదే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు, నంది రైతు సమాఖ్య సహకారంతో భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో తిరుప్పావై పాశురాలను, ఆధ్యాత్మిక, ప్రవచనాలను భక్తులకు వివరించారు.

ప్రసంగిస్తున్న డా.దివి హయగ్రీవాచార్యులు

సంక్షిప్త సమాచారం

కొత్తపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులకు రుచితో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో మేరి అన్నారు. స్థానిక జడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.

నంద్యాల పట్టణం: పట్టణంలోని భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహించారు. గురువారం నిర్వహించిన శిబిరంలో చిన్నారులకు వివిధ రకాల సేవలు అందించారు.

ఆత్మకూరు: రాష్ట్ర ప్రభుత్వం వైద్యకళాశాలల ప్రైవేటీకరణను వెనక్కి తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు, తాలూకా కార్యదర్శి ప్రతాప్ అన్నారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద గురువారం ఆర్డీఓ నాగజ్యోతికి వినతి పత్రం అందజేశారు.

వెలుగోడు, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వారి భవిష్యత్‌ను సంపూర్ణ ఆరోగ్యవంతంగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తున్నట్లు ప్రోగ్రాం అధికారి డాక్టరు. కాంతారావు నాయక్ అన్నారు. రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమంలో భాగంగా గురువారం వెలుగోడు మండలంలోని అన్ని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

నందికొట్కూరు, న్యూస్‌టుడే : మూడు చుక్కలు వేయించడం వల్ల చిన్నారుల జీవితం బాగుంటుందని పురపాలక కమిషనర్ బేబి తెలిపారు. పట్టణంలోని జైకిసాన్ పార్కులో పోలియో చుక్కలపై గురువారం సచివాలయం, ఆరోగ్య వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు.

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా సర్వజన ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికుల తొలగింపు దుర్మార్గమని ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుశీలమ్మ, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు అన్నారు. జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ బషీరున్నిసా బేగంను గురువారం ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు కలిసి వినతి పత్రం అందజేశారు.

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అయ్యలూరిమెట్టలో ఉన్న ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు హిమబిందు, యక్షసాయి రెడ్డి, ఓబుళపతిలు 2025-26వ సంవత్సరానికి అఖిల భారత ఇంటర్ యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంటుకు జేఎన్టీయూ తరపున ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ హరినాథరెడ్డి, అధ్యాపకులు, పీడీ విల్సన్‌బాబులు హర్షం వ్యక్తం చేశారు.

సున్నిపెంట సర్కిల్: సున్నిపెంటలోని బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపల్ బి. జవహర్ తెలిపారు. కెరీర్ ఫెస్ట్‌పై 21వ శతాబ్దం నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు.

సున్నిపెంట సర్కిల్: స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని టీయూసీఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆశీర్వాదం అన్నారు. కళాశాలలో తాత్కాలిక కార్మికులకు ఈపీఎఫ్, పీఎఫ్, ఆరోగ్య భద్రత కల్పించేలా చూడాలని ప్రిన్సిపల్ వాలియాకు వినతిపత్రం అందజేశారు.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న మేధాశక్తిని వెలికి తీసేందుకు 'ఈనాడు' నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ప్రిన్సిపల్ సిస్టర్ సిసిలీ పేర్కొన్నారు. పట్టణంలోని సెంట్ యాన్స్ ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో బి.చందన (ఏడో తరగతి), ఎస్.సానియా(తొమ్మిదో తరగతి), వి.అజయ్ డానియేల్ (తొమ్మిదో తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్‌తోపాటు ఉపాధ్యాయుడు శ్రీధర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవుడు, కిరణ్‌కుమార్, శ్రీదేవి, తేజస్వి, హసీనా, రహమాన్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ సిస్టర్ సిసిలీ

పోటీలతో విద్యార్థుల మేధస్సుకు పదును

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు క్విజ్ పోటీలు దోహదపడతాయని పాఠశాల డీన్ మహమ్మద్‌రఫి పేర్కొన్నారు. ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా గురువారం స్థానిక నారాయణ పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో జె.బాలాదిత్య(ఎనిమిదో తరగతి), సనా పర్వీన్(ఏడో తరగతి), బి.శివాని(పదో తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల డీన్‌తో పాటు ఉపాధ్యాయులు ఈరన్న, రాజేష్, గోపాల్‌రెడ్డి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

ప్యాపిలి, న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగ పురస్కరించుకొని ఊటకొండ గ్రామంలో ఈనెల 26వ తేదీన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు గురువారం తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు రూ.500 రుసుము చెల్లించి వివరాలు నమోదు చేసుకోవాలని, విజేతలకు వరుసగా రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేల నగదును అందజేస్తామని తెలిపారు.

ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతాం

బనగానపల్లి ఈవో సతీష్‌కుమార్‌రెడ్డి

రంగరాజుపేటలో సమస్యలు తెలుసుకుంటున్న ఈవో

బనగానపల్లి, న్యూస్‌టుడే: ప్రజల సహకారంతో బనగానపల్లి మేజర్ పంచాయతీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఈవో సతీష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం 'వాక్-విత్ ఈవో' కార్యక్రమం నిర్వహించారు. బనగానపల్లిలోని మంగళవారంపేట, తెలుగుపేట, రంగరాజుపేట, చెంచుతోట కాలనీల్లో ఆయన పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కాలనీవాసులతో మాట్లాడి తెలుసుకున్నారు. మురుగు కాల్వలు, సీసీ రహదారులు కావాలని ప్రజలు ఆయనకు విన్నవించారు. ఆయన పర్యటించిన కాలనీల్లో కొన్ని సమస్యలు ఇవే..

?: మంగళవారంపేట నుంచి చెంచుతోటలోకి వెళ్లే దారిలో గుంతలు పడ్డాయి. దీంతో వాహనదారులు రాత్రి వేళల్లో ప్రమాదాలకు గురవుతున్నారు. - పవన్‌కుమార్, కాలనీవాసి.

?: రంగరాజుపేటలో కాల్వల్లో మురుగు నిలిచి పోవడంతో దోమల ఉద్ధృతి పెరిగింది. కాల్వలు శుభ్రం చేయాలి. - నాగరాజు, రంగరాజుపేట.

?: తెలుగుపేట శివారులో కొత్తగా నిర్మించుకున్న కాలనీలో సీసీ రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నాం. ఇళ్ల ముందు మురుగు చేరి బురదగా మారిపోతోంది. - లక్ష్మమ్మ, తెలుగుపేట.

?: చెంచుతోట కాలనీలో సీసీ రోడ్లు లేక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. - వెంకటేశ్వర్లు, కాలనీవాసి.

?: పదో వార్డులో కాల్వల నిర్మాణం లేక మురుగు నిలిచి పోతోంది. ఉన్న కాల్వలు లోతుగా ఉన్నాయి. - హుసేన్‌బాషా, పదోవార్డు.

మంత్రి సహకారంతో అభివృద్ధి పనులు - సతీష్‌కుమార్‌రెడ్డి, ఈవో

బనగానపల్లిని ఆదర్శంగా పంచాయతీగా తీర్చిదిద్దేందుకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కృషిచేస్తున్నారు. మంత్రి చొరవతో పట్టణంలో రూ.30 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టారు. ఇటీవల పెట్రోల్ బంకు సెంటర్ నుంచి పొట్టిశ్రీరాములు సెంటర్ వరకు రూ.2.50 కోట్లతో సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయి. మొదటి దశలో భూగర్భ డ్రైనేజీ పనులు 90 శాతం పనులు పూర్తయ్యాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి వంద శాతం పనులు పూర్తిచేస్తాం. ఇప్పటికే ఖాజీవాడ, పాతబస్టాండు సమీపంలోని డ్రేనేజీ పనులు, చెంచుతోట దారి, కరణం మొహియుద్దీన్ కాలనీ, ఆర్టీసీ బస్టాండు తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు సాగుతున్నాయి. త్వరలోనే రంగరాజుపేటలో భూగర్భ డ్రైనేజీ పనులు చేపడతాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916 డోన్ పట్టణం: 94408 57790 బనగానపల్లె: 80085 73763

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ?: సంత మార్కెట్‌లో చుట్టు పక్కల వారు చెత్తను వేస్తున్నారు. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. - సుబ్బరాయుడు, పద్మనాభరావు వీధి.

✔: సంత మార్కెట్‌లో చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. - బాలస్వామి, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు.

రుద్రవరం, న్యూస్‌టుడే: ?: రుద్రవరంలోని వారపు సంతలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. - రాజేష్, రుద్రవరం.

✔: సౌకర్యాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. - రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ?: కోవెలకుంట్లలో ప్రతి శుక్రవారం జరిగే సంతలో పశువుల సంచారం భయాందోళన కలిగిస్తోంది. - సుధాకర్.

✔: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: బిజనవేముల దారిలో జుర్రేరు వంతెన వద్ద వ్యర్థాలు పోగయ్యాయి. - రమేష్, ప్రయాణికుడు.

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని డ్రైవర్సు కాలనీలో రోడ్డు వెంట ముళ్లపొదలు పెరిగిపోయాయి. - కాలనీవాసులు.

✔: సిబ్బందితో ముళ్లపొదలను తొలగిస్తాం. - మధుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

?: పట్టణంలోని పెద్దకబేళా వెళ్లే దారిలో మురుగు కాల్వ వ్యర్థాలతో నిండిపోయింది. - కాలనీవాసులు.

✔: త్వరలో పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - మధుతేజరెడ్డి, మున్సిపల్ ఏఈ.

వైకాపా హయాంలో రాష్ట్రం తిరోగమనం

సమావేశంలో మాట్లాడుతున్న డా.పి.హరిప్రసాదు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో రాష్ట్రం అన్ని విధాలుగా వెనుకబడిందని రాష్ట్ర హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్ డా.పి.హరిప్రసాదు అన్నారు. గురువారం పట్టణంలోని జనసేన నాయకుడు ఇరిగెల రాంపుల్లారెడ్డి నివాసంలో ఆయన మాట్లాడారు. మూడు రాజధానుల పేరిట రాష్ట్రాన్ని ముక్కలు చేశారన్నారు. పోలవరం ప్రాజెక్టు అసంపూర్తిగా ఉందన్నారు. ఖజానాను ఖాళీ చేశారని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో ఇరిగెల ప్రతాపరెడ్డి, ఇరిగెల సూర్యనారాయణరెడ్డి, ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ధ్వంసం.. రాకపోకలకు కష్టం

డోన్ పట్టణంలోని కొండపేటలోని కట్టెలడిపో వీధిలో సీసీ రహదారి ధ్వంసమైంది. దీంతో పాదచారులు, ద్విచక్రవాహనదారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. గతంలో పలు ప్రమాదాలు చోటుచేసుకున్న పలువురు గాయపడ్డారు. దెబ్బతిన్న రహదారిని గుర్తించి మరమ్మతులు పనులు చేపట్టాల్సి ఉంది. ఆ దిశగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. తక్షణం చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

మామిళ్లపల్లెలో తాగునీటి ఎద్దడి

ప్యాపిలి మండలంలోని మామిళ్లపల్లె గ్రామంలో నాలుగు రోజులుగా నీటి ఎద్దడి నెలకొంది. జల్ జీవన్ మిషన్ కింద మోటారుకు విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతో గ్రామంలోని మినీ ట్యాంకులకు నీటిని సరఫరా చేయలేని పరిస్థితి నెలకొంది. సింగిల్ ఫేజ్ మోటారు పనిచేస్తుండటంతో రెండు, మూడు ట్యాంకులకు వస్తున్న నీటిని పట్టుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు. – న్యూస్‌టుడే, ప్యాపిలి

రహదారిపై గుంత.. ఎన్నాళ్లీ తంటా

ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లె గ్రామంలో నీటి ట్యాంకు సమీపంలో ప్రధాన రహదారిపై గుంత ప్రమాదకరంగా మారింది. రోడ్డు ధ్వంసమై గుంత ఏర్పడింది. స్థానికంగా ఉన్న బోరు నుంచి వృథా నీరు రోడ్డుపై పారుతుండటంతో గుంత నీటితో నిండుతోంది. ఫలితంగా వాహనదారులు గుంత గమనించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి సమయాల్లో గుంత కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకునే వీలుంది. – న్యూస్‌టుడే, బాచేపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం)

విద్యుత్తు సమస్యలకు సత్వర పరిష్కారం

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

డోన్, న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డోన్ ఈఈ కమలాకర్‌రావు, లోక్ అదాలత్ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి శ్రీనివాసమూర్తి అన్నారు. గురువారం డోన్ విద్యుత్తు కార్యాలయంలో ప్రత్యేక విద్యుత్తు లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదు సమస్యలు అధికారుల ముందుకు తీసుకురాగా.. స్పందించిన చైర్మన్ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో అదాలత్ ఆర్థిక సభ్యులు శ్రీనివాసబాబు, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి, డీఈలు నాగేంద్ర, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లైఫ్ యువనేత్ర సేవలు అభినందనీయం

లైఫ్ సభ్యులను అభినందిస్తున్న డీఎస్పీ మహబూబ్‌బాషా, శ్రీనివాసులు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: సమాజానికి బేతంచెర్ల లైఫ్ యువనేత్ర సభ్యులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కర్నూలు స్పెషల్ డీఎస్పీ మహబూబ్‌బాషా, డోన్ డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థ సేవలకు గుర్తించి సన్మాన కార్యక్రమం స్థానిక అమ్మవారిశాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డా.సాగరిక, గౌరి ఉస్సేన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్యాపిలి, న్యూస్‌టుడే: ప్యాపిలి పోలీస్ స్టేషన్ ఎస్సైగా నాగార్జున గురువారం బాధ్యతలు చేపట్టారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరుగనున్న ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొంటారని ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప తెలిపారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు దేశ ఆర్థిక ప్రయోజనాలకు విరుద్ధమని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం బ్రాంచి అధ్యక్షుడు రహంతుల్లా పేర్కొన్నారు. ఎల్ఐసీ డోన్ బ్రాంచి కార్యాలయం ఎదుట ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం నాయకులు గురువారం నిరసన చేపట్టారు.

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: కోటకందుకూరు గ్రామానికి చెందిన ఎస్‌డీపీఐ పార్టీ నాయకుడు యూసుఫ్ అనారోగ్యంతో మృతి చెందారు. జేఏసీ కన్వీనర్ బీరువాల బాషా నివాళి అర్పించారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: కేజీబీవీ విద్యార్థినులు రూపకల్పన చేసిన వైజ్ఞానిక ప్రదర్శన జిల్లాస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ఎస్ఓ లక్ష్మీసరోజ తెలిపారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: స్థానిక జగనన్న కాలనీలో గత శనివారం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని గాయపడిన శిరీష (30) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: అంకిరెడ్డిపల్లె సమీపంలో అక్రమంగా ఇనుప సామగ్రిని తరలిస్తున్న వాహనాన్ని గురువారం స్వాధీనం చేసుకొన్నట్లు సీఐ రమేష్‌బాబు చెప్పారు. మేకల కంబగిరి, నాగబ్రహ్మయ్య, షేక్‌హాజీవలితో సహా మరికొందరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: బందార్లపల్లె చెక్‌పోస్టు సమీపంలో గురువారం లారీ లోయలో పడిపోయింది. లారీ డ్రైవరు స్వల్పంగా గాయపడ్డాడు.

దొర్నిపాడు, న్యూస్‌టుడే: దొర్నిపాడులోని వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ శాఖ- రైతు సాధికారత సంస్థ ఆధ్వర్యంలో రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: గుడిపాడులో మౌలాలి స్వామి ఉరుసు ఉత్సవాలు మూడు రోజుల పాటు వైభవంగా గ్రామస్థులు నిర్వహించారు. ముగింపు సందర్భంగా దర్గాలో గ్రామస్థులు ప్రార్థనలు నిర్వహించారు.

డోన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆపకపోతే ఉద్యమం తప్పదని సీపీఐ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, రాధాకృష్ణ, భార్గవ్ హెచ్చరించారు. గురువారం డోన్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.ఇంద్రావతి అధ్యక్షతన జీఎస్టీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

కొనసాగుతున్న సర్వే ప్రక్రియ

అవుకు, న్యూస్‌టుడే: అవుకు జలాశయం పరిధిలోని తిమ్మరాజు చెరువు కట్ట వద్ద ఏర్పడిన నీటి లీకేజీ సమస్యను గుర్తించేందుకు చేపట్టిన సర్వే పనులు కొనసాగుతున్నట్లు డీఈ సాయికిరణ్ గురువారం తెలిపారు. మద్రాసు ఐఐటీకి చెందిన నిపుణుల సూచనల మేరకు వారం రోజులుగా పనులు జరుగుతున్నాయి. మరో మూడు రోజులు ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరి

బేతంచెర్ల: గోడపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, అధికారులు

ఆర్ఎస్ రంగాపురం(బేతంచెర్ల),న్యూస్‌టుడే: ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మద్దిలేటి స్వామి ఆలయ సదన్‌లో ఆర్డీవో నరసింహులు, ఎంపీడీవో ఫజుల్ రహిమాన్, సీఐ వెంకటేశ్వరరావు, డాక్టర్ అబ్దుల్ అలీమ్ తదితరులతో కలిసి పల్స్ పోలియో కార్యక్రమ గోడపత్రాలను విడుదల చేశారు.

చాగలమర్రి, బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా ఈనెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని అందరు కలిసి విజయవంతం చేయాలని సంచార చికిత్స జిల్లా నోడల్ అధికారి డా.జగదీష్‌చంద్రారెడ్డి తెలియజేశారు. పీహెచ్‌సీలో పల్స్ పోలియో సిబ్బందికి గురువారం ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. బనగానపల్లిలోని పొదుపు భవనంలో టంగుటూరు పీహెచ్‌సీ వైద్యులు సొహైల్‌బాబు ఆధ్వర్యంలో పల్స్‌పోలియో కార్యక్రమంపై వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఆళ్లగడ్డ గ్రామీణం, శిరివెళ్ల, న్యూస్‌టుడే: ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలని అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.స్వాతి పేర్కొన్నారు. ఈ నెల 21న నిర్వహించే పోలియో కార్యక్రమంపై అహోబిలం ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శిరివెళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు ముఖేష్‌కుమార్, అంజనేయులు నాయక్ పేర్కొన్నారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆరేళ్లలోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయాలని పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.నరసింహ అన్నారు. పల్స్ పోలియోపై ప్రచార కార్యక్రమాన్ని ఆళ్లగడ్డలో ఆయన ప్రారంభించారు.

చాగలమర్రి: అవగాహన కల్పిస్తున్న డా.జగదీష్‌చంద్రారెడ్డి

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

డోన్ పట్టణం: కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈవో ప్రభాకర్

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో పరిజ్ఞానాన్ని సంపాదించి సమాజ ప్రగతికి తోడ్పడాలని ఎంఈవో ప్రభాకర్ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను గురువారం నిర్వహించారు. ఎంఈవో రఘునాయక్, హెచ్ఎంలు డా.టి.సురేష్‌బాబు, రామనర్సప్ప, మైమున్నీసాబేగం పాల్గొన్నారు.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ప్రసాదరావు ఆధ్వర్యంలో మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన గురువారం నిర్వహించారు. ఎంఈవో స్వరూప హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన సాగు విధానంపై అవగాహన

డోన్, న్యూస్‌టుడే: రైతులు సాంకేతికతను వినియోగించుకుని మేలైన దిగుబడులు సాధించవచ్చని ఏడీఏ సునీత తెలిపారు. గురువారం డోన్ వ్యవసాయ కార్యాలయంలో సబ్ డివిజన్ స్థాయి రైతులు, శాస్త్రవేత్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాతావరణ పరిస్థితులు, మార్కెట్ ధరలు తదితరాలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ సుధాకర్, ఆదినారాయణ, శ్రీనివాసరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిబంధనలు పాటిస్తేనే సురక్షితం

శిరివెళ్ల, న్యూస్‌టుడే: రహదారి నిబంధనలు పాటిస్తూ ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించడం ద్వారా ఏవైనా అనుకోని ప్రమాదాలు జరిగితే ప్రాణాలు కాపాడుకునే వీలుంటుందని శిరివెళ్ల సీఐ దస్తగిరిబాబు పేర్కొన్నారు. స్థానిక సీఐ కార్యాలయ ఆవరణలో వాహనదారులకు సీఐ గురువారం రహదారి ప్రమాదాలు, శిరస్త్రాణం అవసరంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

సమాజాభివృద్ధికి కృషి చేయాలి

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: సమాజాభివృద్ధికి ప్రతి పౌరుడు కృషి చేయాలని ఉయ్యాలవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్ అన్నారు. ఉయ్యాలవాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన ఖోఖో క్రీడాకారుల శిక్షణ ముగింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. గ్రామానికి చెందిన బుడ్డా రాజశేఖరరెడ్డి అందించిన క్రీడా దుస్తులను ఆయన తండ్రి బుడ్డా నల్లపురెడ్డి 20 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్, వసతి గృహ సంక్షేమాధికారి శంకర్, శిక్షకుడు షేక్ మహబూబ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు అందిస్తున్న నల్లపురెడ్డి

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం

సమావేశంలో మాట్లాడుతున్న వైవీ రమణయ్య

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటానికి పీఆర్‌టీయూ సిద్ధంగా ఉందని ఆ శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపికైన వైవీ రమణయ్య అన్నారు. ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన వైవీ రమణయ్య ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయనను పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులపై ఒత్తిడిని పెంచే పరీక్ష విధానంలో మార్పు చేయాలన్నారు. యాప్‌లను తగ్గించి ఉపాధ్యాయులు బోధనపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాగరాజు, నరసింహ, సుబ్బరాయుడు, రవీంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జా చేశారని ఫిర్యాదు

డోన్, న్యూస్‌టుడే: మండలంలోని ధర్మవరం గ్రామ పంచాయతీలోని కోట్లవారి పల్లెలో సర్వేనంబరు 563లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేశారని గ్రామస్థులు తహసీల్దారుకు గురువారం ఫిర్యాదు చేశారు. ధర్మవరం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిలో ఈనెల 17న చెట్లను తొలగించి, భూమిని చదును చేశారని పేర్కొన్నారు. భూఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

రహదారి బాగాయె.. బస్సులు రాకపాయె!

ఆళ్లగడ్డ మండలంలో ప్రమాదకరంగా ఆటోలో వెళ్తున్న ప్రయాణికులు

చాగలమర్రి, ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలకు సురక్షిత రవాణా అంటేనే ఆర్టీసీపై అపారమైన నమ్మకం ఉంది. అలాంటి ఆర్టీసీ బస్సులు గ్రామీణ ప్రాంతాల్లో సర్వీసులు నడిపేందుకు అవకాశమున్నా తిప్పకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆటోల్లో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. ప్రమాదాలకు గురవుతున్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వంద దాకా గ్రామ పంచాయతీలు, 3 లక్షల దాకా జనాభా ఉంది. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ప్రైవేటు వాహనాలే శరణ్యం

◆ చాగలమర్రి మండలం చాగలమర్రి నుంచి శెట్టివీడు, గొడిగనూరు, ముత్యాలపాడు మీదుగా ఆళ్లగడ్డకు, రుద్రవరం మండలాలకు గతంలో ఆర్టీసీ పల్లె వెలుగు సర్వీసు ఉండేది. ప్రస్తుతం బస్సు సర్వీసు లేకపోవడంతో ఆటోలను ఆశ్రయిస్తున్నారు. చాగలమర్రి పట్టణం నుంచి రామతీర్థం, అహోబిలం వెళ్లాలంటే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్తపల్లె, డి.వనిపెంట గ్రామాలకు బస్సు సర్వీసులు అవసరం. రాంపల్లె, నేలంపాడు, గొట్లూరు మీదుగా గతంలో బస్సు సర్వీసు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

◆ ఆళ్లగడ్డ డిపో నుంచి మాయలూరు, పెద్దయమ్మనూరు, బొడెమ్మనూరు, ఆర్.జంబులదిన్నె, తుడుములదిన్నె, గోవిందపల్లె గ్రామాలకు బస్సు సర్వీసు అవసరం ఉంది.

రహదారి సౌకర్యం ఉన్నా..

◆ రుద్రవరంలో చాలా పల్లెలకు బస్సు సౌకర్యంలేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. చందలూరు, మందలూరు, యర్రగుడిదిన్నె, పేరూరు, చిలకలూరు, మాచినేనిపల్లె, బి.నాగిరెడ్డిపల్లె గ్రామాలకు బస్సు సౌకర్యం అవసరం ఉంది. పందిర్లపల్లె, అప్పనపల్లెకు బస్సు సౌకర్యం లేదు.

◆ రుద్రవరం మండలం ఆలమూరు, చిత్తరేణిపల్లె, ముకుందాపురం గ్రామాలకు రహదారులు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు.

◆ దొర్నిపాడు మండలంలో అర్జునాపురం, అమ్మిరెడ్డినగరం, రామచంద్రాపురం గ్రామాలకు బస్సు సదుపాయం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

◆ శిరివెళ్ల మండలం వనికెందిన్నె, జీనపల్లె మీదుగా కోవెలకుంట్లకు బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

◆ శిరివెళ్ల మండలం వీరారెడ్డిపల్లె, కోటపాడు, యాలూరు మీదుగా శిరివెళ్లకు తిరిగి కోవెలకుంట్లకు వెళ్లే బస్సు సర్వీసు గతంలో నడిచేది.

◆ ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరు, కృష్ణాపురం, ఓబులంపల్లె, యాదవాడ, మర్రిపల్లె గ్రామాలకు బస్సు సర్వీసు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

చిత్రాలు మార్ఫింగ్ చేసిన నిందితుల అరెస్టు

కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ రమేష్‌బాబు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: పోలీసు అధికారుల చిత్రాలను మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్న తల్లీకూతుళ్లను అరెస్టు చేసినట్లు కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు తెలిపారు. కోవెలకుంట్లలోని సర్కిల్ కార్యాలయంలో గురువారం నిందితులను అరెస్టు చేసి కేసు వివరాలను వెల్లడించారు. సీఐ వివరాల మేరకు.. ఉయ్యాలవాడ మండలంలోని మాయలూరు గ్రామానికి చెందిన బందెల మార్తమ్మ, స్పందనలు తల్లీకుమార్తెలు. వీరు కొంతకాలంగా కోవెలకుంట్లలోని గాంధీనగర్‌లో నివసిస్తున్నారు. వీరు కొన్నిరోజుల నుంచి పోలీసు అధికారుల చిత్రాలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో తరచూ పోస్టులు పెట్టేవారని తెలిపారు. దీనిపై విచారణ చేసి కేసు నమోదు చేశామన్నారు. ఇరువురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రెండు చరవాణులు స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించామన్నారు.

దాడి ఘటనపై కేసు నమోదు

రుద్రవరం, న్యూస్‌టుడే: మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో బుధవారం కొందరు రెండు వర్గాలు విడిపోయి ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. చిన్నవెంకటరెడ్డికి అదే గ్రామానికి చెందిన సాయిరెడ్డి మధ్య భూసర్వే విషయంలో కొంతకాలంగా గొడవలు ఉన్నాయి. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

శ్రీ వేణుగోపాల్ గారు కరస్పాండెంట్

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు

ET-TECH ఎడ్యుకేషన్ అండ్ టెక్ ఎక్స్‌పో 2025 అత్యుత్తమ స్కూల్ ఎక్సలెన్సీ నేషనల్ అవార్డు పొందిన శ్రీ వేణుగోపాల్ గారికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

శ్రీ సాయి విద్యామందిర్ స్కూల్

చెరువుపల్లె గ్రామం, బనగానపల్లె మం॥

(c) eenadu

'వెలుగు'లోకి వైకాపా అక్రమాలు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, అమరావతి, ఈపూరు: వైకాపా ప్రభుత్వ హయాంలో ద్వాక్రా, మెప్మాల్లో భారీగా అవినీతి జరిగినట్లు ఎప్పటికప్పుడు 'ఈనాడు' వెలుగులోకి తీసుకొచ్చింది. అమరావతి, అచ్చంపేట, క్రోసూరు, ఈపూరు, నరసరావుపేట, యడ్లపాడు తదితర మండలాల్లో స్త్రీనిధి సొమ్ము పక్కదారి పట్టిన వైనంపై వరుస కథనాలను ప్రచురించింది. అక్రమాలు నిజమేనని తేలడంతో రెండు నెలల కిందట కలెక్టర్ అమరావతిలో వెలుగు సిబ్బందిని సస్పెండ్ చేశారు. మరోవైపు ప్రతి సోమవారం జరిగే ప్రజాసమస్యల పరిష్కార వేదికలోనూ మహిళలు ఫిర్యాదులు చేశారు. వీటన్నింటిని గమనించి కలెక్టర్ కృతికా శుక్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో రూ.10 కోట్ల మేర ద్వాక్రా, మెప్మా సభ్యుల సొమ్ము స్వాహా చేశారని, రికవరీ కష్టంగా ఉందని, నిందితుల ఆస్తుల్ని స్వాధీనం చేసుకునేలా ఆదేశాలివ్వాలని కోరారు. ఆస్తుల్ని స్వాధీనం చేసుకునేలా ఆదేశాలు సీఎం నుంచి రావడంతో స్త్రీనిధి రికవరీపై ఆశలు చిగురించాయి. వైకాపా నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

గ్రామీణ సమస్యలు ప్రస్తావించండి

ఈనాడు మీతోడు

జడ్పీ సీఈవోతో ఫోన్ ఇన్ నేడు

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల నిర్వహణలో సమస్యలను ప్రస్తావించేందుకు 'ఈనాడు' మీకు అవకాశం కల్పిస్తోంది. డయల్ యువర్ జడ్పీ సీఈవో కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇందులో పాల్గొని ప్రజలు ప్రస్తావించే సమస్యలపై స్పందించడానికి జిల్లా పరిషత్తు సీఈవో **వి.జ్యోతిబసు** అంగీకరించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, మండల పరిషత్తు కార్యాలయాలు, గ్రామ సచివాలయాల్లో సిబ్బంది పనితీరు, జడ్పీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, డీడీవో కార్యాలయాల ద్వారా అందే సేవలు, జడ్పీ మంజూరు చేసిన సీపీడబ్ల్యూఎస్, పీడబ్ల్యూఎస్ పథకాల గురించి గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని గ్రామీణ ప్రాంత ప్రజలు మాట్లాడొచ్చు. ఇందుకు మీరు చేయాల్సిందల్లా ఈ కింది నంబరుకు ఫోన్ చేసి విషయాన్ని సూటిగా ప్రస్తావించడమే.

98499 03355 | తేదీ: శుక్రవారం (19.12.2025) | సమయం: ఉదయం 10.30 నుంచి 11.30 వరకు

శాంతిభద్రతల్లో జిల్లాకు 11వ స్థానం

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: శాంతిభద్రతల విషయంలో జిల్లా 11వ స్థానంలో ఉంది. గురువారం కలెక్టర్ల సమావేశంలో శాంతిభద్రతలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు జిల్లాల ర్యాంకులు వెల్లడించారు. సీఎం సూచించిన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లా ప్రగతి విషయంలో రాజీపడబోమని కలెక్టర్ కృతికా శుక్లా, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కృషి చేస్తామని ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు.

సమావేశంలో ఎస్పీ కృష్ణారావు, కలెక్టర్ కృతికా శుక్లా

లెక్కల్లో మాయ.. లెక్క ఏమాయె

గురజాల పశువుల సంతలో అక్రమాలు

గురజాల, నారాయణపురం (దాచేపల్లి), న్యూస్‌టుడే: గురజాల పశువుల సంతకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఇక్కడికి జిల్లా రైతులు, వ్యాపారులే కాకుండా ప్రకాశం జిల్లా, తెలంగాణ ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో వస్తుంటారు. ప్రతి గురువారం గేదెలు, ఎద్దులు, ఆవులు, కోడెలు, దున్నల వంటి పశువుల అమ్మకాలు, కొనుగోళ్లు చేపడుతున్నారు. రూ.లక్షల్లో లావాదేవీలు సాగుతుంటాయి. దాచేపల్లి యార్డు కార్యాలయం ద్వారా పర్యవేక్షణ సాగుతోంది. ఇంతవరకు బాగానే ఉన్నా.. పన్నుల రూపంలో రావాల్సిన ఆదాయం కనిపించకుండాపోతోంది. అధికారులు, సూపర్‌వైజర్లు, గేటు కీపర్లు, మధ్యవర్తులు, నాయకులు కుమ్మక్కై సొమ్మును పక్కదారి పట్టిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. అమ్మకం, కొనుగోళ్లలో ఒక శాతం మార్కెట్ యార్డుకు పన్ను రూపంలో చెల్లించాలి. దాచేపల్లి నుంచి సూపర్‌వైజర్ వచ్చి వసూలు చేయాలి. ప్రతివారం సుమారు రూ.2 కోట్ల వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ లెక్కన రూ.2 లక్షల వరకు పన్నులు రావాల్సి ఉండగా.. రూ.వేలల్లోనే చూపుతున్నారు.

సంతలో ఎద్దులు

మధ్యవర్తుల హవా.. సంతలో అమ్మకాలు, కొనుగోళ్లు బాయిబారులు (మధ్యవర్తులు) పర్యవేక్షిస్తుంటారు. అంతా వీరి కనుసన్నల్లోనే సాగుతోంది. సంత లోపల బేరం జరిగినా పన్నులు చెల్లించకుండా కొనుగోలుదారుల్ని నెట్టుకుని వెళ్లిపోవడం పరిపాటిగా మారింది. దీనికితోడు మూగజీవాల్ని దూరప్రాంతాలకు తరలించే వారికి పన్ను పత్రం అవసరం. అందులోనూ ధరలు గణనీయంగా తగ్గించి ఇస్తున్నారు. ఇలా యార్డు ఆదాయానికి గండి కొడుతున్నారు. రూ.లక్ష బేరం జరిగినా రూ.400 లేదా రూ.500 చేతుల్లో పెట్టి వెళ్లిపోతున్నారు.

వారమంతా లావాదేవీలు.. గురజాల పశువుల సంతలో ఉద్యోగులతోపాటు అనధికారికంగా కొందరు రాజ్యమేలుతున్నారు. గురువారం మాత్రమే సంత నిర్వహించాల్సి ఉండగా.. నిత్యం కొనుగోళ్లు, అమ్మకాలు చేస్తూనే ఉన్నారు. తెలంగాణ నుంచి కొనుగోలుదారులు వచ్చి ఉంటున్నారు. పశువులను ఇక్కడే తక్కువ (కోతకు తీసుకెళ్లేవి) సోమవారం నుంచే సంతలో ఉంచుతున్నారు. గురువారం వాటిని ఎగుమతి చేస్తున్నారు. పన్నులు ఇక్కడ ఉండగానే దండుకుని దిగుమతి చేస్తున్నారు. ఈ సొమ్ము ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళుతోంది.

● ప్రతి వారం రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు పన్నుల రూపంలో వసూలు చేస్తున్నాం. అనధికారిక వసూళ్లు లేవు. యార్డు ఉద్యోగులు మాత్రమే పన్నులు రాబడుతున్నారు. గతంలో కంటే వసూళ్లు పెరిగాయి. అక్రమాలు, నిబంధనలపై పర్యవేక్షిస్తాం. తగిన చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసరావు, యార్డు కార్యదర్శి, శ్రీకాంత్, సంత సూపర్‌వైజర్**

కష్టాలు దాటుకుని.. విజయశిఖరం చేరుకుని

నూతన ఎస్సైల మనోగతం

అమ్మానాన్నల కష్టాలు చూశారు.. పేదరికంతో పోరాటం చేశారు. పట్టుదలతో చదివి ఎస్సై కొలువులు సాధించారు. ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకుని జిల్లాలో 11 మంది ఎస్సైలుగా కొలువుదీరారు. విజయం వెనుక దాగి ఉన్న శ్రమను 'ఈనాడు'తో పంచుకున్నారు.

భర్త ప్రోత్సాహంతో..



గుంటూరు జిల్లా రెడ్డిపాలెం మా ఊరు. ఇంటర్ చదువుతున్నప్పుడు అమ్మ చనిపోయింది. తర్వాత ఆరేళ్లకు నాన్న కూడా దూరమయ్యారు. పెళ్లయ్యాక భర్త ప్రోత్సాహంతో చదువు పూర్తిచేసి 2019లో సచివాలయంలో మహిళా పోలీస్‌గా ఎంపికయ్యా. ఓ వైపు ఉద్యోగం చేస్తూనే 2023లో ఎస్సై పరీక్ష రాశా. మొదటి ప్రయత్నంలోనే కొలువు సాధించా. ప్రస్తుతం నరసరావుపేట రెండో పట్టణ ఎస్సైగా బాధ్యతలు తీసుకున్నా. శాంతి భద్రతల పరిరక్షణతోపాటు మాదకద్రవ్యాలు అరికట్టడంలో ప్రత్యేక చొరవ చూపుతా. **– బీఆర్ యశ్నా**

పేదరికాన్ని ఎదురొడ్డి..

మాది కృష్ణా జిల్లా గుడివాడ. నాన్న శ్రీనివాసరావు తాపీమేస్త్రి, అమ్మ పద్మావతి వ్యవసాయ కూలీ. వారిద్దరూ ఎంతో కష్టపడి నన్ను చదివించారు. వారి కష్టాలు చూసి ప్రభుత్వ కొలువు సాధించాలని నిర్ణయించుకున్నా. నూజివీడులో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశా. 2019లో గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ఎస్సై పరీక్షలకు సన్నద్ధమయ్యా. మొదటి ప్రయత్నంలోనే ఎంపికయ్యా. ప్రస్తుతం నాదెండ్ల స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టా. పేదలకు న్యాయం చేయడానికి మొదటి ప్రాధాన్యమిస్తా. **– వెంకటేశ్వరరావు**

అమ్మ కష్టం తీర్చేందుకు..

బాపట్ల జిల్లా జె.పంగులూరు మాది. నాన్న చిన్నరామాంజనేయులు పదేళ్ల కిందట చనిపోయారు. అమ్మ సునీత వ్యవసాయ కూలి పనులు చేస్తూ చదివించారు. డిగ్రీ పూర్తి చేశాను. మా కుటుంబం, బంధువుల్లో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగులు లేరు. అమ్మ కష్టం తీర్చడానికి ఎస్సైనయ్యా. మాచవరం స్టేషన్‌లో బాధ్యతలు తీసుకున్నా. వారం వారం గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, నిరుద్యోగ యువతలో మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తా. **– కె.పవన్‌కుమార్**

కడుపు మాడ్చుకుని చదివా

మాది ప్రకాశం జిల్లా కంభం. అమ్మానాన్నలు చిన్నకిరాణా దుకాణం నడుపుతూ చదివించారు. 2019లో ఎమ్మెస్సీ పూర్తిచేశా. 2020లో ఎస్సై పరీక్ష రాసినా ఎంపిక కాలేదు. 2023లో ఎంపికయ్యా. కాకినాడలో శిక్షణ తీసుకుంటున్న సమయంలో నెలకు రూ.ఆరు వేలు ఖర్చు అయ్యేది. అమ్మానాన్నలను ప్రతినెల డబ్బులు అడిగి ఇబ్బంది పెట్టలేక ఒక్కోరోజు భోజనం చేసేవాడిని కాదు. ఒక్కపూటతో సరిపెట్టుకుంటూ వచ్చా. ఇటీవల దాచేపల్లి స్టేషన్‌లో బాధ్యతలు తీసుకున్నా. పేదల కష్టం తెలుసు.. వారికి న్యాయం చేసేందుకు మొదటి ప్రాధాన్యమిస్తా. **– ఎస్‌కే ఖాసింవలీ**

– ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, మాచవరం, దాచేపల్లి, చిలకలూరిపేట గ్రామీణ, మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట)

దూరదృష్టి.. మహిళకు శక్తి

సత్తెనపల్లి, రాజుపాలెం, న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటోంది. పొదుపు, రుణాల వరకే స్వయం సహాయక సంఘాల సభ్యులు పరిమితం కాకుండా ఇష్టమైన వృత్తులు, వ్యాపారాల్లో రాణించేలా ప్రోత్సహిస్తోంది. జిల్లాలో సక్రమంగా ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న 17 మండల సమాఖ్యలను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సాహక నిధులు మంజూరు చేసింది. ✦ విజన్ బిల్డింగ్ పేరుతో ఒక్కో మండల సమాఖ్యకు రూ.5 లక్షల నిధులు ప్రోత్సాహకంగా అందజేశారు. రాబోయే అయిదేళ్లలో పొదుపు మహిళల్ని వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రణాళికతో నైపుణ్య శిక్షణ ఇచ్చి, రుణ సౌకర్యం, వ్యాపారాలకు మార్కెటింగ్, బ్రాండింగ్ చేయనుంది.

శిక్షణలో మండల సమాఖ్య బాధ్యులు

✦ జిల్లాలో 28 మండలాలకుగాను మూడు విడతల్లో 17 మండల సమాఖ్యలను ప్రభుత్వం ఎంపిక చేసింది. అమరావతి, పెదకూరపాడు, దాచేపల్లి, గురజాల, మాచర్ల, రెంటచింతల, వినుకొండ, శావల్యాపురం, నాదెండ్ల, యడ్లపాడు, రొంపిచర్ల, నరసరావుపేట, సత్తెనపల్లి, ముప్పాళ్ల, నకరికల్లు, బెల్లంకొండ, చిలకలూరిపేట మండల సమాఖ్యలకు రూ.5 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేశారు. ఇప్పటికే ఆరు సమాఖ్యలకు నిధులు మంజూరై కార్యాచరణ ప్రణాళిక కూడా అమల్లోకి వచ్చింది. ✦ వెనుకబడిన సమాఖ్యలను ముందుకు తీసుకెళ్లడం, మంచిగా నడుస్తున్న సమాఖ్యలను ప్రోత్సహించడం చేస్తున్నారు. ప్రభుత్వ దూరదృష్టి.. మహిళకు శక్తిగా మారనుంది.

ఉజ్వల యోజనకు గ్రీన్ సిగ్నల్

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద నాలుగేళ్ల కిందట ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఇప్పుడు మళ్లీ ఆ పథకాన్ని పునఃప్రారంభించింది. పేద మహిళలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయనుంది. కనెక్షన్‌తోపాటు తొలి సిలిండర్ ఇస్తారు. తరువాత నుంచి లబ్ధిదారు తీసుకునే ప్రతి సిలిండర్‌కు రూ.300 రాయితీ ఇస్తారు. పథకం కనెక్షన్ల మంజూరుకు ఏజెన్సీల నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు.

నిబంధనలు ఇవీ.. ✦ రేషన్ కార్డులో పేర్కొన్న పేరుపై ఎటువంటి గ్యాస్ కనెక్షన్ గతంలో తీసుకుని ఉండకూడదు. ✦ ఆధార్, బ్యాంకు ఖాతాల జిరాక్స్ పత్రాలు అందజేయాలి ✦ నెలకు రూ.10 వేల కంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారు అనర్హులు ✦ ఇందుకు తహసీల్దార్ ఇచ్చిన ఆదాయ ధ్రువపత్రాన్ని అందజేయాలి ✦ అర్హులైన మహిళలు ఏజెన్సీల వద్దకు వెళ్లి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చు.

మహాస్తూపం.. ఆధ్యాత్మిక వైభవం

ఈపూరు మండలం ముప్పాళ్లలోని శిర్డీ సాయిబాబా దేవాలయం(సేవాశ్రమం)లో 116 అడుగుల ఎత్తైన సాయికోటి మహాస్తూపానికి అనేక ప్రత్యేకతలున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో శిర్డీ సాయి సేవాశ్రమాల్లో మొత్తం 30 సాయికోటి మహాస్తూపాలుండగా ముప్పాళ్ల స్తూపం నిర్మాణంలో మూడోది కాగా ఎత్తులో రెండోది. మొదటది శ్రీకాకుళం జిల్లా ఆనందపురంలో, రెండోది ఏలూరు సమీపంలోని పెదవేగిలో, 2002లో ముప్పాళ్లలో నిర్మించారు. పెదవేగిలోని స్తూపం 120 అడుగుల ఎత్తుతో మొదటి స్థానంలో ఉంది. ముప్పాళ్ల సాయికోటి మహా స్తూపాన్ని ఆరోగ్య స్తూపంగా పిలుస్తారు. దీని వద్ద అయిదు అధ్యాయాలు పారాయణం చేసి, పీఠం చుట్టూ ప్రదక్షిణలు చేస్తే అనారోగ్య సమస్యలు తొలగుతాయని, కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం రోజు 5 కోట్ల సాయి నామాల పుస్తకాలను భక్తులు స్తూపం దిగువన ఉన్న పీఠంలో నిక్షిప్తం చేస్తారు. గత 23 సంవత్సరాల నుంచి ఇలా చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, ముప్పాళ్ల (ఈపూరు)

ధాన్యం రైతులకు అండగా ఉంటాం

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, నరసరావుపేట వ్యవసాయం: తేమ 17 శాతంతోపాటు నాణ్యత ఉన్న ధాన్యానికి మద్దతు ధర ఉంటుందని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ నారదముని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతుల సమస్యల్ని పరిష్కరించేందుకు జిల్లాలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. 88977 98430 నంబరుకు ఉదయం 8 నుంచి రాత్రి 7 గంటల మధ్య ఫోన్‌చేసి సమస్యలు చెబితే పరిష్కరిస్తామన్నారు. రైతులకు ఆధార్ అనుసంధాన ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం మిల్లరుకు చేరిన తర్వాత అక్కడ ఆన్‌లైన్ చేసిన తేదీ నుంచి 24 గంటలు లెక్కవేసి, ఆపై నగదు జమ చేస్తారన్న విషయం గమనించాలన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. సంస్థ మేనేజరు రైతుల ప్రశ్నలకు సమాధానమివ్వడమే కాకుండా పరిష్కారం చూపారు. అన్నదాతలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఫోన్‌ఇన్ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ నారదముని, సాంకేతిక సిబ్బంది

ఈనాడు మీతోడు

తేమ శాతం ఆధారంగా మద్దతు ధర

88977 98430 నంబరుకు ఫిర్యాదు చేయొచ్చు

? మా గ్రామానికి మిల్లర్లు రావడం లేదు. ప్రైవేటు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడ్డారు. తక్కువ ధరకు కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. **- మరియ బాబు, మాడుగుల, గురజాల మండలం**

✔ మాడుగులలోనే రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. సిబ్బందిని పంపించి ధాన్యం కొనుగోలు అయ్యేలా చూస్తాం.

? రైతుసేవా కేంద్రాల్లో ఒకలా.. మిల్లర్ల వద్ద మరోలా తేమ శాతంలో తేడాలు వస్తున్నాయి. రవాణా, గోతాల నగదు ఖాతాల్లో పడటం లేదు. **- సురేశ్, రైతు సంఘం నేత, వినుకొండ**

✔ తేమ శాతం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు. 17కు అటు ఇటున్నా కొనుగోలు చేస్తాం. నగదు జమ అవుతుంది.

? పంట వివరాలు ఈ-క్రాప్‌లో నమోదు కాలేదు. ధాన్యం అమ్ముకోవడం వీలుకావడం లేదు. **- నాగభూషణం, మాడుగుల, ప్రకాశ్‌రావు, పమిడిపాడు**

✔ నిబంధనల ప్రకారం ఈ-క్రాప్ అయిన వారి పంటనే కొనుగోలు చేస్తున్నాం. ఆధార్ ద్వారా చెల్లింపులు ఉంటాయి. రబీలోనైనా ఈక్రాప్ చేసుకోండి.

? తేమశాతం 17 శాతం వచ్చింది. ధాన్యంలో నల్లగింజ ఉందని కొనుగోలు చేయడం లేదు. **- బ్రహ్మాజీరావు, నడిగడ్డ, వినుకొండ మండలం**

✔ పీపీసీ ఇన్‌ఛార్జికి సమాచారం ఇచ్చాం. మా సిబ్బంది వచ్చి కొనుగోలు జరిగేలా చూస్తారు.

? పిడుగురాళ్లలోని కొన్ని ధర్మకాటాల్లో కొలతల్లో తేడాలు వస్తున్నాయి. టన్నుకు 70 నుంచి 140 కిలోల తేడా కనిపిస్తోంది. రైతుల్ని మోసం చేస్తున్నారు. **- శ్రీనివాసరావు, మాచవరం**

✔ సీజన్ ముందే లీగల్ మెట్రాలజీ వాళ్లతో 69 ధర్మకాటాలను తనిఖీలు చేయించాం. మరోసారి పరిశీలించి, లోపాలు ఉంటే చర్యలకు ఆదేశిస్తాం.

పంచాయతీలకు కాసుల దన్ను

జిల్లాకు రూ.30.77 కోట్లు

వీరభద్ర కాలనీలో డ్రెయిన్, రోడ్డు దుస్థితి

సత్తెనపల్లి, అచ్చంపేట, న్యూస్‌టుడే

కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు కేటాయించిన ఆర్థిక సంఘం నిధుల్ని గత వైకాపా ప్రభుత్వం దారిమళ్లించి గ్రామాల్ని నిర్వీర్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామ స్వరాజ్యం సాకారం దిశగా అడుగులు వేస్తోంది. కేంద్రం నుంచి వచ్చే ప్రతిపైసా అందించి గ్రామీణులకు సేవలు మెరుగ్గా అందేలా చర్యలు తీసుకుంటోంది.

వివరం	పంచాయతీలు	నిధులు (రూ.)
బేసిక్ గ్రాంట్	519	12,31,17,732
టైడ్ గ్రాంట్	519	18,46,76,592

☛ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం తొలి విడత నిధుల్ని పంచాయతీలకు మంజూరు చేసింది. ఏ పంచాయతీకి ఎంత కేటాయించారనే వివరాల్ని తాజాగా తెలియజేశారు. నిధుల్ని పంచాయతీల ఖాతాల్లో జమ చేస్తున్నారు.

☛ నిధుల్ని తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం (స్వచ్ఛత, ఘన వ్యర్థాల సేకరణ, డ్రెయిన్ల నిర్మాణం), వీధి దీపాల నిర్వహణకు వినియోగించుకోవచ్చు.

☛ పల్నాడు జిల్లాలో 519 గ్రామ పంచాయతీలకు రూ.30.77 కోట్లు, బాపట్ల జిల్లాలో 426 పంచాయతీలకు రూ.20.53 కోట్లు మంజూరు చేశారు.

సర్‌ఛార్జీ బకాయిలు కూడా జమ చేస్తే.. 'గ్రామ పంచాయతీల ఖాతాల్లో 15వ ఆర్థిక సంఘం తొలి విడత నిధులు జమ చేయడం మంచి పరిణామం. రిజిస్ట్రేషన్ సర్‌ఛార్జీ బకాయిలు కూడా పంచాయతీలకు అందిస్తే పౌరసేవలు మరింత మెరుగయ్యే అవకాశం ఉంటుంది' అని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు జాస్తి వీరాంజనేయులు తెలిపారు.

వేపకు ఏమైందో!

ఎండుతున్న చెట్లు

పచ్చని ఆకులతో కళకళలాడుతూ ఉండే వేప చెట్ల కొమ్మలు పలు ప్రాంతాల్లో ఎండిపోయి కనిపిస్తున్నాయి. పది కాలాల పాటు నీడను పంచిన చెట్లు నిర్జీవంగా మారుతుండటంతో వాటిని చూసినవారు ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరం కూడా పూత సరిగ్గా రాలేదు, కాయలు కాయలేదు. ఈ ఏడాది ఏకంగా ఆకులు, కొమ్మలు ఎండిపోతున్నాయి. గతంలో కరోనా ప్రభావం ఎక్కువగా ఉన్నప్పుడు వేప చెట్లు ఎండిపోయి తర్వాత తేరుకున్నాయని.. మళ్లీ నాలుగేళ్ల తర్వాత అదే తరహాలో చెట్లు ఎండిపోతుండటంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై నూజండ్ల మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు నాయక్‌ను సంప్రదించగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నప్పుడు ఇలా జరగడానికి అవకాశం ఉందన్నారు. డైబ్యాక్, వేరుకుళ్లు తెగులు వచ్చినా కొమ్మలు, ఆకులు ఎండిపోవడానికి ఆస్కారం ఉందన్నారు. పొడి వాతావరణం ఎక్కువగా ఉన్నచోట ఇది ఎక్కువగా రావడానికి అవకాశం ఉందన్నారు. తెల్లచీమలు ఉన్నా ఇలాగే జరుగుతుందన్నారు. ట్రైకోడెర్మావిరిడి, బ్లైటాక్స్ వంటి మందులు వాడాలని సూచించారు.

- న్యూస్‌టుడే, నరసరావుపేట వ్యవసాయం, నూజండ్ల

ట్రాఫిక్ పోలీసులపై కారుకూతలు

వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతోంది.. ట్రాఫిక్ ఆగుతోంది.. కారును పక్కకు తీయాలని చెప్పిన పోలీసులకే ఎదురు తిరిగారు. నో పార్కింగ్ బోర్డు పెట్టుకోవాలని ఎదురు సమాధానమిచ్చి వాగ్వాదానికి దిగారు. నరసరావుపేట పట్టణం అరండల్‌పేటలోని మోర్ సెంటర్‌లో గురువారం ట్రాఫిక్ పోలీసులు రోడ్డుపై అడ్డదిడ్డంగా నిలిపిన వాహనాలను ఖాళీ చేయిస్తున్నారు. ఆ సమయంలో రోడ్డుపై ఉన్న కారును తీయాలని కారు యజమానికి చెబితే ఇక్కడ నోపార్కింగ్ బోర్డు పెట్టుకోవాలని, రోడ్డు మధ్యలో ఆపలేదు కదా అంటూ సమాధానమిచ్చారు. 'మీరు చేయాల్సింది చేయండి.. మేం చేయాల్సింది చేస్తామంటూ' అక్కడ నుంచి కారుతో వెళ్లిపోయారు. ఈ విషయమై ట్రాఫిక్ సీఐ లోకనాథంను సంప్రదించగా రహదారి భద్రత నిబంధనల మేరకు కారుకు జరిమానా విధిస్తూ ఆన్‌లైన్‌లో చలానా ఉంచామని చెప్పారు. **- న్యూస్‌టుడే, నరసరావుపేట టౌన్ (అరండల్‌పేట)**

గోకులం.. శరవేగం

సంక్రాంతికి ప్రారంభించేలా సన్నాహాలు

రఘురామ్‌నగర్(సత్తెనపల్లి), న్యూస్‌టుడే : పాడి పోషణకు వెన్నుదన్నుగా కూటమి ప్రభుత్వం గోకులం షెడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యమిస్తోంది. జిల్లాలో వ్యవసాయం తర్వాత ఎక్కువ కుటుంబాలకు ఉపాధినిస్తున్న గేదెలు, గొర్రెలు, మేకలు, పౌల్ట్రీఫారాలకు చేయూత ఇస్తోంది. పల్లె పండగ 2.0. పనులు వేగవంతం చేస్తోంది. వచ్చే సంక్రాంతి నాటికి గోకులం షెడ్లు ప్రారంభించాలనే ఆలోచన చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 912 షెడ్ల నిర్మాణం లక్ష్యం కాగా ఇప్పటికే 268 పూర్తవగా.. 190 తుదిదశలో ఉన్నాయి. మిగిలిన వాటి పనులు త్వరితగతిన చేపడుతున్నారు.

కూటమి అధికారంలోకి రాగానే పాడి పరిశ్రమపై దృష్టి సారించింది. పల్లె పండగ 1.0లో నిర్మించిన గోకులం షెడ్లు పాడి పోషకులకు ఎంతో మేలు చేకూర్చడంతో రెండో విడత పనులు చేపడుతున్నారు. రెండు గేదెల గోకులం షెడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద రూ.1.15 లక్షలు వెచ్చిస్తున్నారు. ఇందులో పోషకుడి వాటా రూ.11,500 (10 శాతం). ఆరు గేదెలకు రూ.2.30 లక్షలు వెచ్చిస్తుండగా.. రూ.23 వేలు లబ్ధిదారుడి వాటాగా ఉంది. గొర్రెలు, మేకల షెడ్ల నిర్మాణానికి రూ.1.30 లక్షలు, రూ.2.30 లక్షల యూనిట్లకు 70 శాతం చొప్పున రాయితీ ఇస్తున్నారు. ఈకారణంగా షెడ్ల నిర్మాణానికి పశు పోషకులు ఉత్సాహంగా ముందుకొస్తున్నారు. నిర్దేశిత గడువులోపు గోకులం షెడ్ల నిర్మాణాల పూర్తికి చర్యలు తీసుకుంటున్నామని డ్వామా అధికారులు తెలిపారు.

పదిలో మెరవాలని..

లక్ష్యం నిరంతరం గుర్తుండేలా పోస్టర్

హెచ్‌ఎం, ఆంగ్ల ఉపాధ్యాయుడితో విద్యార్థులు

చిలకలూరిపేట మండలం పసుమర్రు శ్రీమద్దికామయ్య జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఆంగ్ల ఉపాధ్యాయుడు షేక్ మహ్మద్ యాసిన్ ఓ వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఇప్పటి వరకు పాఠశాలలో పదోతరగతి ఫలితాల్లో నమోదైన రికార్డుల కంటే మెరుగైన మార్కులు సాధించాలని విద్యార్థులకు లక్ష్యం విధించారు. దీన్ని అందుకుంటామంటూ ఈ ఏడాది 'పది' చదువుతున్న 11 మంది విద్యార్థులు ముందుకు రావడంతో వారి ఫొటోలతో ప్రత్యేక పోస్టర్లు ముద్రించి ఇచ్చారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిరంతరం గుర్తుంచుకోవడానికి ఈ పోస్టర్లను తరగతి గదిలో, వారి ఇళ్లలో గోడలకు అతికించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుడు చేసిన ఈ వినూత్న ఆలోచనను పాఠశాల హెచ్‌ఎం వై.హనుమంతరావు అభినందించారు. విద్యార్థులు పరీక్షల సమయంలో చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి లక్ష్యాన్ని చేరుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. పోస్టర్ల రూపకల్పనకు వ్యాయామోపాధ్యాయుడు కె.నాగరాజు సహకారం అందించారు.

- న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ

బాల్యం.. బలవర్ధకం

పోషకాహార లోపం.. క్రమంగా దూరం

సత్తెనపల్లి, జానపాడు రోడ్డు (పిడుగురాళ్ల), న్యూస్‌టుడే

సమతుల ఆహారంతో బాల్యాన్ని పట్టిపీడిస్తున్న పోషకాహార లోపం క్రమంగా దూరమవుతోంది. పిల్లల ఆరోగ్యం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపిస్తున్న శ్రద్ధతో గణనీయమైన మార్పు కనిపిస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించేలా పర్యవేక్షణ పెంచడం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో బాల్యం బలవర్ధకమవుతోంది.

పోషకాహార లోపాల్లో తేడా (శాతాల్లో)

నెల	చిన్నారుల సంఖ్య	పరీక్షలు చేసింది	వయసుకు తగ్గ ఎత్తు	వయసుకు తగ్గ బరువు	ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం
ఆగస్టు	90,591	89,945	19.78	7.49	5.81
నవంబరు	86,642	85,818	10.53	5.53	4.28

చిన్నారి ఎత్తు కొలతల సేకరణ

☛ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరేళ్లలోపు చిన్నారులకు పోషకాహారం వడ్డిస్తున్నారు. టేక్ హోం రేషన్ ద్వారా సరకులు తీసుకెళ్లేవారు పిల్లలకు సరిగ్గా ఆహారం అందిస్తున్నారా లేదా అనే అనుశీలన కూడా చేస్తున్నారు. గతంలో మెనూ సక్రమంగా అమలయ్యేది కాదు. పర్యవేక్షణ నామమాత్రంగా ఉండేది. ముఖ ఆధారిత హాజరు తీసుకొచ్చిన తర్వాత ఎంతో మార్పు వచ్చింది.

☛ కేంద్రాల్లో పిల్లలకు రోజూ ఉదయం 9.30 గంటలకు కోడిగుడ్డు ఇస్తున్నారు. 11 గంటలకు 100 మిల్లీ లీటర్ల పాలు తాగిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు నిర్దేశిత మెనూ ప్రకారం.. పులిహోర, ఆకు కూర పప్పు, కూరగాయలతో సాంబారు, కూరగాయలతో బిరియానీ, పప్పు.. ఇలా ఏదో ఒక ఆహారం అందిస్తున్నారు. ఆటపాటల బోధనతోపాటు పిల్లలకు పౌష్టికాహారం అందజేస్తున్నారు.

☛ అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఊబకాయం సమస్యల్ని తొలగించేందుకు ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటున్నట్లు ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి చెప్పారు. పిల్లల్లో ఎప్పటికప్పుడు ఎత్తు, బరువుల లోపాలను గుర్తించి సమస్య తీవ్రత ఎక్కువగా ఉన్న కేంద్రాల్లో సేవలపై పర్యవేక్షణ పెంచడంతో మార్పులు వస్తున్నాయన్నారు.

WANTED
International
DELHI PUBLIC SCHOOL(IDPS),VINUKONDA
DAY & RESIDENTAIL
❖ RECEPTION, FRONT OFFICE INCHARGE, TELE CALLERS
❖ A.O'S, PRO'S AND BUSINESS MANAGERS
❖ P.E.T'S (ALL GAMES), ACTIVITY TEACHERS
❖ EX ARMY, NAVY, AIR FORCE STAFF TUTORS / WARDON / COUNSELLOR
❖ VICE PRINCIPAL / COORDINATOR COMPUTER OPERATOR / ACCOUNTANT
INTERVIEW DATE :
21-12-2025 (Sunday)
(9 A.M TO 5 P.M)
VENUE: ADMINISTRATIVE OFFICE
International
DELHI PUBLIC SCHOOL(IDPS),
Markapur Road, Near Chandamama Cafe,
Dollars City, Vinukonda, Palnadu (Dist)
Contact:7095566881,7095566882
idpsvnkjobs@gmail.com

(c) eenadu

రైతులూ.. దళారులను ఆశ్రయించొద్దు

ఎమ్మెల్యే అరవిందబాబుకు ఆహ్వానపత్రిక అందిస్తున్న జీడీసీఎంఎస్ ఛైర్మన్ హరిబాబు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో రైతులు తాము పండించిన పంటను అమ్ముకునేందుకు దళారులు, ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించవద్దని జీడీసీఎంఎస్ ఛైర్మన్ పఠాన్ హరిబాబు అన్నారు. జిల్లా కేంద్రం నరసరావుపేటలో సత్తెనపల్లి రోడ్డులోని కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే ధాన్యం కొనుగోళ్లు చేపట్టామని, గంటల వ్యవధిలోనే సొమ్ము రైతుల ఖాతాలకు జమ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పారదర్శకంగా, వసతిగృహాలకు అవసరమైన నాణ్యమైన బియ్యం నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసి మిల్లింగ్ చేసి అందించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. క్వింటాకు రూ.2389, 75 కిలోల బస్తాకు రూ.1792 చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 21న 2600 టన్నుల సామర్థ్యంతో నిర్మాణం చేసిన సంస్థకు చెందిన గోదాములు, ధాన్యం సముదాయాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. పరిసర ప్రాంత రైతులు, సహకార సంఘం నేతలు హాజరు కావాలన్నారు. ఎమ్మెల్యే అరవిందబాబు చేతులమీదుగా కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. రబీలో ఎరువులు అందుబాటులో ఉంటాయన్నారు. బిజినెస్ మేనేజర్ హరిగోపాలం, పాటిబండ్ల నాగేశ్వరరావు, ఉద్యోగులు ఉన్నారు.

APS RTC
టెండరు ప్రకటన
పల్లె వెలుగు

నెల్లూరు, జోన్-III పరిధిలో గల 5 జిల్లాల లోని (నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు) 28 ఖాళీ స్థలములను 15 సంవత్సరాల కాల వ్యవధితో వ్యాపార నిమిత్తం అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు టెండర్లు పిలవబడినవి. (1) Schedule Download : Start Date & Time : 20.12.2025, 10:30 hrs, End Date & Time : 07.01.2026, 17:00 hrs. (2) Tenders submission Date & Time (Off-line) : 08.01.2026, 10:30 hrs(Start) to 14:00 hrs(end), at Executive Director's Office, Nellore. (3) Tenders Opening Date & Time (Off-line) : 08-01-2026, at 15:00 hrs, at Executive Director's Office, Nellore. (4) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ : www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (5) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

T.No.:797(08)/OS-15/NLR(Zone-III)/2025, తేది:19.12.2025 — సం/- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జోన్-III, నెల్లూరు.

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
KVB Karur Vysya Bank — Smart way to bank

హెచ్.నెం.9-10-5, బ్యాంక్ స్ట్రీట్, అరండల్‌పేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)లకు నిబంధనతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తి అమ్మకం ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు నోటీసు ఇవ్వడమేమనగా దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారికి తాకట్టు పెట్టబడినది / చార్జ్ చేయబడినది. ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే లాంఛనముగా స్వాధీనంలోకి తీసుకున్నారు. ఋణగ్రహీత కమ్ టైటిల్ హోల్డర్ (01): M/s. అఖిల్ సాయి మెడికల్ ఏజెన్సీస్ తరపున సోల్ ప్రొప్రయిటర్: శ్రీ నూరె అశోక్‌కుమార్, హెచ్.నెం.2-4-80/B, మెడికల్ కాంప్లెక్స్, పాత వార్డు నెం.1, న్యూ వార్డు నెం.2, బ్లాక్ నెం.1/3, రాజాగారి కోట, నరసరావుపేట, నరసరావుపేట మునిసిపాలిటీ, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601. హామీదారు (02): శ్రీమతి నూరె లీలారాణి, భర్త: నూరె అశోక్‌కుమార్, హెచ్.నెం.2-4-80/B, మెడికల్ కాంప్లెక్స్, పాత వార్డు నెం.1, న్యూ వార్డు నెం.2, బ్లాక్ నెం.1/3, రాజాగారి కోట, నరసరావుపేట, నరసరావుపేట మునిసిపాలిటీ, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601 వార్లు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించవలసిన బకాయి

వ.నెం.	సదుపాయం యొక్క స్వభావం	అకౌంట్ నెంబరు	బకాయిసొమ్ము (రూ.)
01	SOD - KVB PHARMA PLUS	1477299000000383	30.11.2025 తేదీనాటికి రూ.1,14,72,188.65
02	GECL	1477808000000170	05.12.2025 తేదీనాటికి రూ.5,66,608.28
		మొత్తం బకాయి	రూ.1,20,38,796.93

రూ.1,20,38,796.93 (అక్షరాల ఒక కోటి ఇరవై లక్షల ముప్పై ఎనిమిది వేల ఏడు వందల తొంభై ఆరు రూపాయలు మరియు తొంభై మూడు పైసలు మాత్రమే), వడ్డీ మరియు ఖర్చులతో సహా మొత్తం రికవరీ కొరకు "ఎలా ఎక్కడ ఉన్నది అలాగే, ఏది ఉంటే అది అలాగే, ఏది ఉన్నా సరే" అను ప్రాతిపదిక మీద తేది.28.01.2026 న ఇ-వేలం ద్వారా విక్రయించడం నిర్ణయించడమైనది.

స్థిరాస్తుల యొక్క వివరములు

షెడ్యూలు-ఎ

(శ్రీ నూరె అశోక్‌కుమార్ పేరునగల తనఖావుంచిన ఆస్తి)

రిజర్వుధర: రూ.1,37,00,000/-; బయానా: రూ.13,70,000/-; బిడ్‌పెంపుదల: రూ.1,00,000/-

ఆంధ్రప్రదేశ్, పల్నాడు జిల్లా, రాజాగారికోట, కోట సెంటర్ దగ్గర, బ్లాక్ నెం.1/3, న్యూ వార్డు నెం.2, పాత వార్డు నెం.1, అసెస్‌మెంట్ నెం.1024002189, హెచ్.నెం.2-4-80/బి, సమీప హెచ్.నెం.2-15-56/4, టి.యస్.నెం.300 నందు 151.67 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ స్థలము మరియు భవనమునకు సంబంధించిన యావదాస్తి ఈ దిగువ హద్దులలో: తూర్పు: 23' వెడల్పుగల రోడ్డు; దక్షిణం: యస్.ఆనంద్ కుమార్ ఫుర్ఫ్ అప్పారావు; పడమర: 10' వెడల్పుగల ఉమ్మడి గల్లీ బజారు; ఉత్తరం: డి.సత్యనారాయణ యొక్క ఆస్తి.

గమనిక: పైన పేర్కొన్న ఆస్తి శ్రీ నూరే అశోక్ కుమార్ గారి పేరున ఉన్న హౌసింగ్ లోన్ (ఖాతా సంఖ్య: 1477753000000923) కు కూడా ఛార్జ్ చేయబడి ఉన్నది.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు, దయచేసి మా బ్యాంక్ / సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ అనగా www.kvb.co.in/Property Under Auction వెబ్ పోర్టల్ : https://www.bankauctions.in వద్దగల వేలం క్రింది ఆస్తిని దర్శించండి. సర్వీస్ ప్రొవైడర్ M/s.4 క్లోజర్ (bankauctions.in) హైదరాబాద్.

SARFAESI Act, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం చట్టబద్ధమైన 30 రోజుల ప్రకటన

ఋణగ్రహీతలు / హామీదారులకు తెలియజేయునది ఏమనగా మీరు బ్యాంక్‌కు బకాయిపడ్డ ఋణమొత్తము, వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా ఇ-వేలం తేదీకి ముందుగా చెల్లించవలెను. కానిపక్షములో సదరు షెడ్యూలు ఆస్తిని వేలం/అమ్మకం జరుపబడును మరియు ఏదేని మిగిలిన బకాయిలు వడ్డీతో సహా మీ నుండి రాబట్టుకొనబడునని తెలియజేయడమైనది.

తేది : 17.12.2025 — సం/- అధీకృత అధికారి

ప్రదేశం: నరసరావుపేట — ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
KVB Karur Vysya Bank — Smart way to bank

హెచ్.నెం.9-10-5, బ్యాంక్ స్ట్రీట్, అరండల్‌పేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)లకు నిబంధనతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తి అమ్మకం ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు నోటీసు ఇవ్వడమేమనగా దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారికి తాకట్టు పెట్టబడినది / చార్జ్ చేయబడినది. ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే లాంఛనముగా స్వాధీనంలోకి తీసుకున్నారు. ఋణగ్రహీత (01): మెస్సర్స్ మహేశ్వరి మెడికల్ కార్పొరేషన్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక ప్రొప్రయిటర్ శ్రీ సిహెచ్.వి.ఆర్.ఆర్.కృష్ణమూర్తి, హెచ్.నెం.2-4-80/5, మెడికల్ కాంప్లెక్స్, రాజాగారి కోట, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్-522601. మరొక చిరునామా: మెస్సర్స్ మహేశ్వరి మెడికల్ కార్పొరేషన్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక ప్రొప్రయిటర్ శ్రీ సిహెచ్.వి.ఆర్.ఆర్.కృష్ణమూర్తి, హెచ్.నెం.3-7-23/101, శ్రీనివాస థియేటర్ వెనుకవైపు, 2వ లైను, పాతూరు, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్-522601. హామీదారు (02): శ్రీ సిహెచ్.వెంకట మణికృష్ణ, తండ్రి: శ్రీ సిహెచ్.వెంకట రామ నరసింహారావు, హెచ్.నెం.3-7-23/101, శ్రీనివాస థియేటర్ వెనుకవైపు, 2వ లైను, పాతూరు, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్-522601. హామీదారు కమ్ టైటిల్ హోల్డర్ (03): శ్రీ చందోలు వెంకట రామ నరసింహారావు, తండ్రి: శ్రీ చందోలు కృష్ణమూర్తి, హెచ్.నెం.3-7-23/101, శ్రీనివాస థియేటర్ వెనుకవైపు, 2వ లైను, పాతూరు, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్-522601. హామీదారు (04): శ్రీమతి గాదె వరలక్ష్మి, భర్త: శ్రీ గాదె రామకోటిరెడ్డి, హెచ్.నెం.1-1-1/25, త్రీ వెల్ సెంటర్, శిశుమందిర్ రోడ్డు, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601. హామీదారు కమ్ టైటిల్ హోల్డర్ (05): శ్రీ గాదె ఆనంద శ్రీనివాసరెడ్డి, తండ్రి: శ్రీ గాదె రామకోటిరెడ్డి, హెచ్.నెం.1-1-1/25, త్రీ వెల్ సెంటర్, శిశుమందిర్ రోడ్డు, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522601. హామీదారు కమ్ టైటిల్ హోల్డర్ (06): శ్రీమతి చందోలు సత్యవతి, భర్త: శ్రీ చందోలు వెంకట రామ నరసింహారావు, హెచ్.నెం.3-7-23/101, శ్రీనివాస థియేటర్ వెనుకవైపు, 2వ లైను, పాతూరు, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్-522601. హామీదారు కమ్ టైటిల్ హోల్డర్ (07): శ్రీ గాదె రామకోటిరెడ్డి, తండ్రి: శ్రీ గాదె లింగారెడ్డి, హెచ్.నెం.1-1-1/25, త్రీ వెల్ సెంటర్, శిశుమందిర్ రోడ్డు, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601 వార్లు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించవలసిన బకాయి

వ.నెం.	సదుపాయం యొక్క స్వభావం	అకౌంట్ నెంబరు	బకాయిసొమ్ము (రూ.)
01	ఓపెన్ క్యాష్ క్రెడిట్	1477298000000036	30.11.2025 తేదీనాటికి రూ.3,02,73,759.36

30.11.2025 తేదీనాటికి రూ.3,02,73,759.36 (అక్షరాల మూడు కోట్ల రెండు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల యాభై తొమ్మిది రూపాయలు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే), వడ్డీ మరియు ఖర్చులతో సహా మొత్తం రికవరీ కొరకు "ఎలా ఎక్కడ ఉన్నది అలాగే, ఏది ఉంటే అది అలాగే, ఏది ఉన్నా సరే" అను ప్రాతిపదిక మీద తేది.28.01.2026 న ఇ-వేలం ద్వారా విక్రయించడం నిర్ణయించడమైనది.

స్థిరాస్తుల యొక్క వివరములు

షెడ్యూలు-ఎ

(తనఖావుంచిన 1) శ్రీ చందోలు వెంకట రామ నరసింహారావు, 2) శ్రీమతి చందోలు సత్యవతి పేరునగల ఆస్తి)

రిజర్వుధర: రూ.1,04,00,000/-; బయానా: రూ.10,40,000/-; బిడ్‌పెంపుదల: రూ.50,000/-

ఆంధ్రప్రదేశ్, పల్నాడు జిల్లా, నరసరావుపేట, పాతూరు, న్యూ వార్డు నెం.3, పాత వార్డు నెం.1, టి.యస్.నెం.193/4ఎ, హెచ్.నెం.3-7-23/101 నందు 130.96 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ స్థలము మరియు భవనమునకు సంబంధించిన యావదాస్తి. ఈ దిగువ హద్దులలో: తూర్పు: నటరాజ రైస్ అండ్ దాల్ మిల్; దక్షిణం: వై.ధనలక్ష్మి; పడమర: మునిసిపల్ బజారు; ఉత్తరం: యన్.రామకృష్ణ.

షెడ్యూలు-బి

(తనఖావుంచిన 1) శ్రీ గాదె రామ కోటిరెడ్డి, 2) శ్రీ గాదె ఆనంద శ్రీనివాసరెడ్డి పేరునగల ఆస్తి)

రిజర్వుధర: రూ.55,00,000/-; బయానా: రూ.5,50,000/-; బిడ్‌పెంపుదల: రూ.50,000/-

ఆంధ్రప్రదేశ్, పల్నాడు జిల్లా, నరసరావుపేట, శిశుమందిర్ రోడ్డు, త్రీ వాల్ సెంటర్, హెచ్.నెం.115 నందు 121 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ స్థలము మరియు భవనమునకు సంబంధించిన యావదాస్తి. ఈ దిగువ హద్దులలో: తూర్పు: 20'అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: యమ్.రామారావుకు చెందిన స్థలము; పడమర: షేక్ సైదా మొ॥; ఉత్తరం: షేక్ దరియాబీ.

షెడ్యూలు-సి

(తనఖావుంచిన శ్రీ చందోలు వెంకట రామ నరసింహారావు పేరునగల ఆస్తి)

రిజర్వుధర: రూ.51,00,000/-; బయానా: రూ.5,10,000/-; బిడ్‌పెంపుదల: రూ.50,000/-

ఆంధ్రప్రదేశ్, పల్నాడు జిల్లా, నరసరావుపేట, పాతూరు, శివాలయం స్ట్రీట్, న్యూ వార్డు నెం.3, బ్లాక్ నెం.1/1, న్యూ అసెస్‌మెంట్ నెం.1024002273, పాత అసెస్‌మెంట్ నెం.776, టి.యస్.నెం.207/2, సర్వే నెం.408/బి, సమీప హెచ్.నెం.3-6-58 నందు 117 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. ఈ దిగువ హద్దులలో: తూర్పు: అల్లూరి కోటయ్య యొక్క ఇల్లు; దక్షిణం: నూలి వెంకటయ్య యొక్క ఇల్లు; పడమర: మునిసిపల్ బజారు; ఉత్తరం: మేళ్ళచెరువు సాంబశివశాస్త్రి యొక్క ఇల్లు.

షెడ్యూలు-డి

(తనఖావుంచిన శ్రీ చందోలు వెంకట రామ నరసింహారావు పేరునగల ఆస్తి)

రిజర్వుధర: రూ.55,00,000/-; బయానా: రూ.5,50,000/-; బిడ్‌పెంపుదల: రూ.50,000/-

గుంటూరు జిల్లా, నరసరావుపేట మునిసిపాలిటీ, సత్తెనపల్లి రోడ్డు, ఇస్సపాలెం డొంక, సాయిబాబా టెంపుల్ దగ్గర, శ్రీ సాయి చరణ్ నగర్, హెచ్.నెం.40/ఎ1, 40/బి-బి నందు 196.33 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.31 రెసిడెన్షియల్ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. ఈ దిగువ హద్దులలో: తూర్పు: నారాయణం అనూరాధ; దక్షిణం: 30'అ॥ వెడల్పుగల రోడ్డు; పడమర: 20'అ॥ వెడల్పుగల రోడ్డు; ఉత్తరం: ప్లాట్ నెం.30.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు, దయచేసి మా బ్యాంక్ / సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ అనగా www.kvb.co.in/Property Under Auction వెబ్ పోర్టల్ : https://www.bankauctions.in వద్దగల వేలం క్రింది ఆస్తిని దర్శించండి. సర్వీస్ ప్రొవైడర్ M/s.4 క్లోజర్ (bankauctions.in) హైదరాబాద్.

SARFAESI Act, 2002 యొక్క రూల్ 9(1) ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల ప్రకటన

ఋణగ్రహీతలు / హామీదారులకు తెలియజేయునది ఏమనగా మీరు బ్యాంక్‌కు బకాయిపడ్డ ఋణమొత్తము, వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా ఇ-వేలం తేదీకి ముందుగా చెల్లించవలెను. కానిపక్షములో సదరు షెడ్యూలు ఆస్తిని వేలం/అమ్మకం జరుపబడును మరియు ఏదేని మిగిలిన బకాయిలు వడ్డీతో సహా మీ నుండి రాబట్టుకొనబడునని తెలియజేయడమైనది.

తేది : 17.12.2025 — సం/- అధీకృత అధికారి

ప్రదేశం: నరసరావుపేట — ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించారు. వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్దా ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గార్డెన్, మాయాబజార్ సందర్శనలో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ అందాలు, ఆకట్టుకునే లొకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌లో సరికొత్త విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్ షో, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కుల్లో విహరించిన మధుర జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. కళతాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారణలు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. బాహుబలి సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైట్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైట్ - 2026' వేడుక సిద్ధమైంది. ఇక్కడ వార్ అఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలవనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపే అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ అండ్ డ్రైవర్, బీబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకునే వారి కోసం ప్రత్యేక, వివిధ ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

3070 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ఈ ఏడాది (2025-26) ఖరీఫ్ సీజన్‌లో మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ద్వారా జిల్లాలో గురువారం నాటికి 351 మంది రైతుల నుంచి రూ.6.11కోట్ల విలువ గల 3070.730 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని సంస్థ జిల్లా మేనేజర్ నారదముని తెలిపారు. ఇప్పటి వరకు రైతులకు 5.94 కోట్లు చెల్లించామన్నారు. రైతులకు మద్దతు ధర అందించటానికి ఎంతో నిబద్ధతతో కూడిన ఏర్పాట్లు చేశామని, గోనె సంచులు, రవాణా వాహనాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచామన్నారు. జిల్లా వ్యాప్తంగా 100 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 53 చోట్ల కొనుగోళ్లు ప్రారంభించామని ఆయన వివరించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులను ఆశ్రయించి మద్దతు ధర కన్నా తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించి నష్టపోవద్దన్నారు. మద్దతు ధరకు ధాన్యం విక్రయించటంలో ఏదైనా ఇబ్బందులు ఉంటే జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూమ్ నంబరు 8897798430లో సంప్రదించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల మేరకు 24 గంటల్లోపు నాణ్యతకు తగ్గ మద్దతు ధర పొందాలన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

వినుకొండ బ్రాంచ్, పల్నాడు జిల్లా

బంగారు నగల వేలం ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారు మా బ్యాంకు శాఖనందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరిననూ, నోటీసులు పంపిననూ, వారు తమ బాకీలు చెల్లించలేదు. కావున ఈ పత్రికాప్రకటన ద్వారా దిగువ ఖాతాదారులకి తెలియజేయునది ఏమనగా తేది.23.12.2025 లోగా బకాయి సొమ్ము, వడ్డీ & ఇతర ఖర్చులను కలిపి మొత్తంను బ్యాంక్‌కు చెల్లించి మీరు తాకట్టుగా ఉంచిన బంగారపు వస్తువులను విడిపించుకొనవచ్చును లేని యెడల సదరు బంగారు నగలను మా బ్యాంకు శాఖ ఆవరణలో తేది.24.12.2025 ఉ. 10.00 గం॥లకు లేదా ఆ తర్వాత బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీన, తదుపరి నోటీసు లేకుండా బహిరంగ వేలంలో విక్రయించబడతాయని తెలియజేయడమైనది.

క్ర సం.	లోన్ తేది	లోన్ నెంబర్లు	ఋణగ్రహీతల పేర్లు
1.	07-12-2021	82200600006345	శ్రీ టి. వెంకటేశ్వర రావు, తండ్రి : మూర్తయ్య, తలార్లపల్లి గ్రామం, నూజెండ్ల మండలం, పల్నాడు జిల్లా-522660.
2.	16-07-2019	82200500003468	శ్రీ మంజు మాధవన్ సుబ్రహ్మణ్యన్, C/o వాసవి కాన్సెప్ట్ స్కూల్, విష్ణుకుండి నగర్, వినుకొండ, పల్నాడు జిల్లా-522647.
3.	17-07-2023	82200600011296	శ్రీ జంగం బాల నరసింహం, తండ్రి : పెద్ద నరసింహ, హెచ్.నెం.3-17, గుమ్మనంపాడు (గ్రా), బొల్లాపల్లి (మం), పల్నాడు జిల్లా-522614.

తేది : 18.12.2025, స్థలం : వినుకొండ — సం/- బ్రాంచ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
KVB Karur Vysya Bank — Smart way to bank

హెచ్.నెం.9-10-5, బ్యాంక్ స్ట్రీట్, అరండల్‌పేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)లకు నిబంధనతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తి అమ్మకం ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు నోటీసు ఇవ్వడమేమనగా దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారికి తాకట్టు పెట్టబడినది / చార్జ్ చేయబడినది. ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే లాంఛనముగా స్వాధీనంలోకి తీసుకున్నారు. ఋణగ్రహీత కమ్ టైటిల్ హోల్డర్ (01): శ్రీ రాజుపాలెపు సుబ్బరాజు, తండ్రి: శ్రీ రామయ్య, హెచ్.నెం.11-7-6/10, నవోదయ నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601. ప్రత్యామ్నాయ చిరునామా: శ్రీ రాజుపాలెపు సుబ్బరాజు, తండ్రి: శ్రీ రామయ్య, హెచ్.నెం.11-28-3/139, పాత వార్డు నెం.4, కొత్త వార్డు నెం.8, పాత సర్వే నెం.464, టి.యస్.నెం.742, 743, రామిరెడ్డిపేట చివర, పల్నాడు జిల్లా, నరసరావుపేట- 522601. హామీదారు (02): శ్రీమతి రాజుపాలెపు చంద్రకళ, భర్త: శ్రీ రాజుపాలెపు సుబ్బరాజు, హెచ్.నెం. 11-7-6/10, నవోదయ నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601. ప్రత్యామ్నాయ చిరునామా: శ్రీమతి రాజుపాలెపు చంద్రకళ, భర్త: శ్రీ రాజుపాలెపు సుబ్బరాజు, హెచ్.నెం.11-28-3/139, పాత వార్డు నెం.4, కొత్త వార్డు నెం.8, పాత సర్వే నెం.464, టి.యస్.నెం.742, 743, రామిరెడ్డిపేట చివర, పల్నాడు జిల్లా, నరసరావుపేట-522601 వార్లు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించవలసిన బకాయి

వ.నెం.	సదుపాయం యొక్క స్వభావం	అకౌంట్ నెంబరు	బకాయిసొమ్ము (రూ.)
01	Digital Home Loan	1477777000000131	05.12.2025 తేదీనాటికి రూ.16,12,494.20

రూ.16,12,494.20 (అక్షరాల పదహారు లక్షల పన్నెండు వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయలు మరియు ఇరవై పైసలు మాత్రమే), వడ్డీ మరియు ఖర్చులతో సహా మొత్తం రికవరీ కొరకు "ఎలా ఎక్కడ ఉన్నది అలాగే, ఏది ఉంటే అది అలాగే, ఏది ఉన్నా సరే" అను ప్రాతిపదిక మీద తేది.28.01.2026 న ఇ-వేలం ద్వారా విక్రయించడం నిర్ణయించడమైనది.

స్థిరాస్తుల యొక్క వివరములు

షెడ్యూలు-ఎ

(శ్రీ రాజుపాలెపు సుబ్బరాజు పేరునగల తనఖావుంచిన ఆస్తి)

రిజర్వుధర: రూ.35,00,000/-; బయానా: రూ.3,50,000/-; బిడ్‌పెంపుదల: రూ.50,000/-

పల్నాడు జిల్లా, నరసరావుపేట, పల్నాడు రోడ్డు, రామిరెడ్డిపేట ఎక్స్‌టెన్షన్, టి.యస్.నెం.742, 743, న్యూ వార్డు నెం.8, పాత సర్వే నెం.464, పాత వార్డు నెం.4, బాలయ్య నగర్, 5వ లైను, లక్ష్మీనారాయణపురం, హెచ్.నెం.11-28-3/139 నందు 111.37 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ స్థలము మరియు సెమీ కన్‌స్ట్రక్షన్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. ఈ దిగువ హద్దులలో: తూర్పు: మేదరమెట్ల సుబ్బారావు యొక్క ఆస్తి; దక్షిణం: కొండ్రగుంట రంగారావు ఆస్తి; పడమర: యర్రమనేని వెంకటరావు ఆస్తి; ఉత్తరం: 14 అ॥ వెడల్పుగల రోడ్డు.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు, దయచేసి మా బ్యాంక్ / సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ అనగా www.kvb.co.in/Property Under Auction వెబ్ పోర్టల్ : https://www.bankauctions.in వద్దగల వేలం క్రింది ఆస్తిని దర్శించండి. సర్వీస్ ప్రొవైడర్ M/s.4 క్లోజర్ (bankauctions.in) హైదరాబాద్.

SARFAESI Act, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం చట్టబద్ధమైన 30 రోజుల ప్రకటన

ఋణగ్రహీతలు / హామీదారులకు తెలియజేయునది ఏమనగా మీరు బ్యాంక్‌కు బకాయిపడ్డ ఋణమొత్తము, వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా ఇ-వేలం తేదీకి ముందుగా చెల్లించవలెను. కానిపక్షములో సదరు షెడ్యూలు ఆస్తిని వేలం/అమ్మకం జరుపబడును మరియు ఏదేని మిగిలిన బకాయిలు వడ్డీతో సహా మీ నుండి రాబట్టుకొనబడునని తెలియజేయడమైనది.

తేది : 17.12.2025 — సం/- అధీకృత అధికారి

ప్రదేశం: నరసరావుపేట — ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

మట్టి కుస్తీలో మల్లికార్జున ప్రతిభ

యడ్లపాడు, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా కొత్త పట్నంలో ఈ నెల 13, 14 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మట్టి కుస్తీ పోటీల్లో (అండర్-17) యడ్లపాడు మండలం వంకాయలపాడులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి రెంటాల శివ మల్లికార్జున (9వ తరగతి) విజేతగా నిలిచి బంగారు పతకం సాధించాడు. వచ్చే నెల తొలి వారంలో విశాఖపట్నంలో నిర్వహించే జాతీయ స్థాయి మట్టి కుస్తీ పోటీల్లో రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా అతన్ని ప్రిన్సిపల్ డి.ప్రభాకర్, వ్యాయామ ఉపాధ్యాయుడు డి.వీరయ్య, పి.నీమాని, పాఠశాల సిబ్బంది గురువారం అభినందించారు.

అమరేశ్వర ఘాట్‌లో అపరిశుభ్రత



ఘాట్ వద్ద నదిలో వ్యర్థాలు

అమరావతి, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రం అమరేశ్వరాలయం అపరిశుభ్రత నిలయంగా మారింది. దీనిపై భక్తులు ఫిర్యాదు చేసినా ఆలయ అధికారులు చీమ కుట్టినట్లయినా ఉండటం లేదు. ఆలయానికి వచ్చే భక్తులు కృష్ణానదిలో స్నానాలు చేసి పరమశివుణ్ని దర్శించుకుంటారు. అమరేశ్వరాలయ పరిసరాలు చూస్తే జుగుప్స కలిగించేలా తయారయ్యాయి. ఘాట్ పరిసరాల్లో వ్యర్థాలు నిండిపోవడంతో వాటిని తొలగించేవారు కరువయ్యారు. ఆలయ పారిశుద్ధ్యం కోసం సిబ్బంది ఉన్నా వారి చేత పనులు చేయించుకోవడంలో పర్యవేక్షణ కొరవడింది. స్వామి దర్శనానికి వచ్చే పీఠాధిపతులు ఘాట్ పరిసరాలు చూసి అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పల్స్ పోలియోను సమర్థవంతంగా నిర్వహించాలి

పల్స్‌పోలియోపై సూచనలు ఇస్తున్న జిల్లా వైద్యాధికారి రవి

అమరావతి, న్యూస్‌టుడే: ఈ నెల 21న నిర్వహించే పల్స్‌పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి రవి సూచించారు. అత్తలూరు పీహెచ్‌సీలో వైద్య ఆరోగ్య సిబ్బందితో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని సూచనలు ఇచ్చారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయాలని, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రయాణాలు చేసే వారిని గుర్తించి వారికి అందుబాటులో ఉండేలా సిబ్బందిని కేటాయించాలన్నారు. అనంతరం అత్తలూరు పీహెచ్‌సీని ఆయన పరిశీలించారు. పిల్లలకు అందించే వ్యాధినిరోధక టీకాల నిల్వను పరిశీలించి సూచనలు చేశారు. పీహెచ్‌సీ వైద్యులు శివరత్నకుమార్, ఎస్‌డీవో హనుమకుమార్, వైద్య సిబ్బంది లక్ష్మీనారాయణ, స్వర్ణలత, వరలక్ష్మి ఉన్నారు.

థీమ్‌పార్కు పునరుద్ధరణకు చర్యలు

ఈనాడు స్పందన

అమరావతి, న్యూస్‌టుడే: అమరావతిలో ధ్యాన బుద్ధ ప్రాజెక్టు ఎదురుగా ఉన్న థీమ్‌పార్కు పునరుద్ధరణ కార్యాచరణ చేపడుతున్నట్లు పర్యాటకశాఖ అధికారులు తెలిపారు. రూ.15కోట్ల నిధులతో నిర్మించిన థీమ్‌పార్కు నిరుపయోగంగా మారడంతో ఈ నెల 18న ఈనాడులో 'కట్టేశారు వదిలేశారు' శీర్షికతో వచ్చిన కథనానికి పర్యాటకశాఖ అధికారులు స్పందించారు. ఏపీటీడీసీ మాజీ ఛైర్మన్ అంగినేయరెడ్డి, ధ్యానబుద్ధ ప్రాజెక్టు రూపకర్త, సాంస్కృతిక శాఖ సీఈవో ఆర్.మల్లికార్జునరావు, ఎన్ఈ ఈశ్వరయ్య బృందం గురువారం థీమ్‌పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ థీమ్‌పార్కును పునరుద్ధరించి బుద్ధిజంలో అభివృద్ధి చేయాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా సాంస్కృతిక, పర్యాటక, ఆధ్యాత్మికంగా ప్రాధాన్యం పెరుగుతుందన్నారు. వారి వెంట యూనిట్ మేనేజర్ మణికుమార్ ఉన్నారు.

పోలీసుల కస్టడీకి కారు ప్రమాదం నిందితులు

చిలకలూరిపేట (గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట బైపాస్‌లో నాదెండ్ల మండలం గణపవరం వద్ద రోడ్డు ప్రమాదంలో ఆయిదుగురు ఇంజినీరింగ్ విద్యార్థుల మృతికి కారణమైన కేసులో నరసరావుపేట సబ్ జైలులో ఉన్న వెంకటనాయుడుతో సహా ఆయిదు గురు నిందితులను కస్టడీకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. చిలకలూరిపేట గ్రామీణ సర్కిల్ కార్యాలయం వద్దకు కారులో తీసుకు వచ్చారు. వారితో పాటు కార్లు ఫైనాన్స్ కేసులో ఉన్న మరో ఇద్దరిని కూడా తీసుకొచ్చారు. నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు, చిలకలూరిపేట, నరసరావుపేట గ్రామీణ సీఐలు సుబ్బనాయుడు, ఎం.వి.సుబ్బారావు విచారించినట్లు సమాచారం. ఈనెల 22 వరకు జరుగున్న విచారణలో కార్ల గుట్టు ఎంతవరకు బయటకు తీస్తారో అనే విషయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఎక్కువగా ఈ ముఠా వద్ద కార్లు కొనుగోలు చేసిన వారిలో పల్నాడు జిల్లాలో పలు పోలీసుస్టేషన్లలో పనిచేస్తున్న కొంతమంది పోలీసులు, రాజకీయ నాయకుల వద్ద ఉండే యువకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

బ్రాయిలర్ ధరలు
(కిలో రూ.లలో)



నెకాఫ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, లిఫ్టింగ్ ధర - 155, చికెన్ విత్‌స్కిన్ - 225, చికెన్ స్కిన్‌లెస్ - 256. **బ్రాయిలర్ ఎగ్ ఎక్స్‌ప్రెస్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -128 లిఫ్టింగ్ ధర 150 చికెన్ విత్ స్కిన్ - 218, చికెన్ స్కిన్‌లెస్ - 248. **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, 144, 155 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

బాలింత మృతిపై విచారణకు కమిటీ

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం నరసరావుపేటలోని ప్రభుత్వ వైద్యశాలలో బాలింత మృతి చెందిన అంశంలో విచారణ కమిటీని ఏర్పాటు చేశామని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ప్రసూన తెలిపారు. పల్నాడు జిల్లాకు చెందిన మహిళను కాన్పు కోసం బుధవారం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకురాగా ఆమెకు పరీక్షలు చేసి సిజేరియన్ చేసి శిశువును బయటకు తీశారు. బాలింతకు రక్తం అవసరమని కుటుంబసభ్యులకు వైద్యులు సూచించారు. రక్తం ఇచ్చిన కాసేపటికే ఆమె మృతి చెందింది. దీనిపై వైద్యాధికారులు బాలింతకు ఇచ్చిన రక్తం వివరాలను సేకరించి ఆమె మృతి చెందిన తీరుపై నివేదికను అధికారులకు అందించారు. దీనిపై సమగ్ర విచారణ చేసి బాధ్యులు ఎవరన్నది తేల్చాలని ఆదేశించారు. దీనిపై విచారణ నివేదికను సెకండరీ హెల్త్ డైరెక్టరుకు పంపుతామని డీసీహెచ్ఎస్ తెలిపారు.

రక్తం గ్రూప్ మారిందా?

బాలింత మృతి అంశంలో ఆమెకు ఇచ్చిన రక్తం మారిందనే విమర్శలు ఉన్నాయి. బాలింతకు 'ఓ' పాజిటివ్ రక్తం అవసరం కాగా రక్తనిధి కేంద్రంలో 'ఎ' పాజిటివ్ ఇవ్వడం దాని కారణంగా మృతి చెందినట్లు తెలుస్తోంది. అత్యవసరం కావడంతో సిబ్బంది క్రాస్ మ్యాచింగ్ చేయకుండా రక్తం ఇచ్చినట్లు తెలిసింది. అయితే ప్రసవానంతర మరణాలకు అనేక అంశాలు కారణమవుతాయని వైద్యులు చెబుతున్నారు. ఏదిఏమైనా బాలింత మృతికి అసలు కారణం తేలాల్సి ఉంది.

ఒకరు మినహా అందరికీ గణపవరం పీహెచ్‌సీలోనే బాధ్యతలు

గణపవరం (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: నాదెండ్ల మండలం గణపవరం పీహెచ్‌సీలో సస్పెండైన 12 మందిలో డీడీవోగా ఉన్న వైద్యురాలు మినహా మిగిలిన 11 మందికి అదే స్థానంలో బాధ్యతలు అప్పగిస్తూ పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ కె.పద్మావతి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 3న ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆకస్మిక తనిఖీలో సాయంత్రం 5.30 సమయంలో పీహెచ్‌సీ తాళాలు వేసి ఉండటాన్ని తీవ్రంగా పరిగణించి సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఆ మేరకు విచారణ నిర్వహించిన డీఎంహెచ్‌వో డాక్టర్ రవి ఇద్దరు వైద్యులతో పాటు పది మంది సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ అనంతరం పీహెచ్‌సీ డీడీవోగా ఉన్న డాక్టర్ కవిత అనారోగ్యం దృష్ట్యా డ్యూటీ రోస్టర్ వేయడంలో తప్పు జరిగినట్లు గుర్తించారు. ఆమె సస్పెన్షన్ కొనసాగించారు. మిగిలిన 11 మందిలో మరో వైద్యుడు ప్రసాద్‌నాయక్, ఎంపీహెచ్‌వో శ్రీనివాసరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ అంజమ్మ, సీనియర్ అసిస్టెంట్ హనుమంతరావు, స్టాఫ్ నర్సులు విజయ, మస్తాన్‌బీ, అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ అరుణకుమార్, ఎంఎల్‌హెచ్‌పీ రెహమాన్ బాషా, జానకీదేవి, ఎఎన్ఎం పుట్టమ్మను యథాస్థానంలో నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణకు 10 కమిటీలు



మాట్లాడుతున్న డీఈవో రామారావు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19న నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలని డీఈవో పీవీజే రామారావు ఆదేశించారు. పీఎన్‌సీ కేఆర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించనున్న ప్రదర్శనకు సంబంధించిన కార్యాచరణ సమావేశం ఏర్పాటు చేశారు. డీఈవో మాట్లాడుతూ జిల్లాలోని మండలాల నుంచి 56 బృందాలు, 56 వ్యక్తిగత విభాగం, 28 ఉపాధ్యాయుల నమూనాలు ప్రదర్శిస్తారన్నారు. వాటిలో ఉత్తమమైన వాటిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని వెల్లడించారు. నిర్వహణకు 10 కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డీవైఈవో రాజశేఖర్, ప్రధానోపాధ్యాయుల గోవిందరాజులు, బీఎం సుబ్బారావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉదయరాగం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - ఉ. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE
PLOT FOR SALE
VINUKONDA

వినుకొండ దొనకొండ 133 గజాలు (2.75 సెంట్లు) ఇంటి స్థలం కేవలం 99999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767.

GENERAL

గుంటూరు, పేరేచర్ల NRI IT కాలేజి ప్రక్కన ORRకి మధ్య APCRDA ప్లాట్లు కలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

గోరంట్ల, ఆదిత్రి ప్రక్కన 1500, 3000 గ॥, గ॥ 13500 అడివి తక్కెళ్ళపాడు టావ్ కిడ్స్ దగ్గరలో 600, 1600 గ॥ క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్ 87908 94569.

LEASE/ RENT
GENERAL

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +918790945555, +918712345233.

TO LET
COMMERCIAL

పేరేచర్ల, క్రికెట్ స్టేడియం ఎదురు, 25000 బాయిలర్ కోళ్ల సామర్థ్యం గల పౌల్ట్రీ 5 షెడ్స్ అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. 98662 50965.

JOBS

Wanted Construction site engineer having experience to work at Chirala area. Send resume to Whats app 90320 79294.

Panini Granites Pvt. Ltd. – Vacancies A reputed Granite Export Unit invites applications from fresh graduates (any discipline) for the following departments: Marketing Quality, Raw Material Marking, • Accounts Interested candidates may send their CV to: contact@paninigranites.com Contact: 8008511287.

గుంటూరు అమరావతి రోడ్‌లో గల కోనసీమ కట్స్ కర్రీస్ పాయింట్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన వర్కర్స్ కావలెను. 93902 28899.

గుంటూరు, ఆటోనగర్, HP పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంపు బాయ్స్/ గర్ల్స్ కావలెను. PT/FT. 77996 89889, 80745 46302.

ది సెంట్రల్ పబ్లిక్ స్కూల్ 4/19 బ్రాడీపేట, గుంటూరు నందు వాచ్‌మెన్‌గా పనిచేయుటకు భార్య భర్తలుగా ఉన్న వారు కావలెను. వెంటనే సంప్ర. ✆: 08632233291.

తెనాలి దగ్గర, దుగ్గిరాలలోని ప్రముఖ కాఫీ పరిశ్రమలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, ప్యాకింగ్ బాయ్స్ కావలెను. రూమ్, క్యాంటీన్ సౌకర్యం కలదు. ✆ 92980 11777, 80961 61777.

గుంటూరు మెయిన్‌రోడ్డు లక్ష్మీపురం నందు ట్రాన్స్ మీడియా టెక్నాలజీస్ (A.P) ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు టెక్నీషియన్స్ (M) కావలెను. 90598 12327, 96034 33369.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Senior Construction Site Incharges గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 50000/- నుండి 60000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: Civil Diploma మరియు Civil Engineering. వయస్సు:30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించ గలరు. ఫోన్ నెంబర్: 89784 80429.

చిరంజీవ చిట్‌ఫండ్స్ గుంటూరులో పనిచేయుటకు ABM (M/F) కావలెను. శాలరీ 20K+ ఇన్సెంటీవ్ కలదు. సంప్ర: 72888 87749.

గుంటూరులోని ప్రముఖ పిల్లల హాస్పిటల్ నందు పనిచేయుటకు 1) ఫార్మసిస్ట్ 2) నర్సులు 3) ఆయాలు కావలెను. 85199 93945.

గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ అగ్రికంపెనీలో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. అర్హత: 10th ఆపైన. 2వీలర్ తప్పనిసరి. 91216 67272, 93467 45423.

గుంటూరు అరండల్‌పేట ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు HR మరియు రిక్రూటర్ కావలెను. 90308 22899, 97805 59999.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 3 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥లలోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- | 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- | 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

క్రీడల్లో రాణించిన విద్యార్థులకు అభినందన

విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

క్రోసూరు(అచ్చంపేట) న్యూస్‌టుడే: సత్తెనపల్లిలో జరిగిన జోనల్ స్థాయి ఆటల పోటీల్లో క్రోసూరు జడ్పీపాఠశాల విద్యార్థులు మహేష్, ప్రవల్లికలు షాట్‌పుట్‌లో ప్రతిభ చాటారు. విద్యార్థులు, పీడీ నరసింహారావును గురువారం స్థానిక జడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.బాబూరావు, ఉపాధ్యాయులు అభినందించారు. ★ క్రోసూరు ఆదర్శ పాఠశాలలో సమగ్రశిక్షా ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకొంది. జీసీడీవో, ప్రిన్సిపల్ పర్యవేక్షించారు. ★ సత్తెనపల్లిలో డివిజన్ స్థాయి చదరంగం పోటీలో సత్తాచాటిన వెల్వూరు జడ్పీపాఠశాల విద్యార్థి పి.భార్గవ్ తరుణ్‌తేజను ప్రధానోపాధ్యాయుడు అగస్టీన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, హెచ్‌ఎం అభినందించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

అచ్చంపేట: అబ్బూరులోని 132కేవీ విద్యుత్తు స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా శుక్రవారం మధ్యాహ్నం 2.30 నుంచి 5.30వరకు అచ్చంపేట మండలంలో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

శ్రీవారికి ప్రత్యేక పూజలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారు మత్స్యావతారంలో గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? వైకుంఠపురంలోని ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు పూడిపోయి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. **-కాలనీ వాసులు**

✔ సిబ్బందిని పంపి కాలువలు శుభ్రం చేయిస్తాం. **- సుధాకర్, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, అమరావతి

? పట్టణంలోని చెక్కవంతెన సమీపంలోని పశువుల ఆసుపత్రి సమీపంలో రెండుచోట్ల రోడ్డుపై పడేస్తున్న చెత్త, వ్యర్థాల కుప్పలు తొలగించాలి. చెత్త, వ్యర్థాలు, దోమలతో వ్యాధులు ప్రబలుతున్నాయి. పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలి. **- స్థానికులు, 13, 14 వార్డులు**

✔ చెక్కవంతెన సమీపంలో రోడ్లపై పడేసిన చెత్త, వ్యర్థాలను అక్కడి నుంచి తరలిస్తాం. వీధులను పరిశుభ్రంగా మారుస్తాం. రోడ్లపై చెత్త పడేస్తే జరిమానాలు విధిస్తాం.**- విజయసారథి, శానిటరి ఇన్‌స్పెక్టర్** – న్యూస్‌టుడే, సత్తెనపల్లి

పేదింటి బిడ్డలు.. ఆటల్లో వీరులు

మాడుగుల (గురజాల (గ్రామీణ), న్యూస్‌టుడే

వారంతా పేదింటి బిడ్డలు.. స్థానిక గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. చదువుతో పాటు ఆటల్లోనూ సత్తా చూపుతున్నారు. పట్టుదలతో నిత్యం సాధన చేస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణతో మెలకువలు నేర్చుకుంటున్నారు. ఇటీవల రెంటచింతలలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్, పరుగు పోటీల్లో పతకాలు దక్కించుకున్నారు.

వాలీబాల్ అంటే ఇష్టం: తల్లిదండ్రులు మార్తమ్మ, జీవరత్నం కూలీ పనులు చేస్తారు. నాకు చిన్నతనం నుంచి వాలీబాల్ ఆట అంటే చాలా ఇష్టం. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఆటలో మెలకువలు నేర్చుకుంటున్నా. ఇటీవల రెంటచింతలలో జరిగిన జిల్లా పోటీల్లో మా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. గతంలోనూ పలు పోటీల్లో పాల్గొని సత్తా చాటాను. **- రాజశేఖర్, పదోతరగతి**

మంచి క్రీడాకారుడిగా రాణిస్తా: అమ్మానాన్న మరియమ్మ, శోభన్ బాబు.. కూలీ పనులతో కుటుంబాన్ని పోషిస్తున్నారు. వాలీబాల్ క్రీడలో తర్ఫీదు పొందుతున్నా. నిత్యం పాఠశాలలో సాధన చేస్తున్నా. జాతీయ స్థాయిలో పాల్గొని మంచి క్రీడాకారుడిగా గుర్తింపు తెచ్చుకోవాలన్నదే కోరిక. **- గురవయ్య, పదోతరగతి**

ఉన్నతస్థాయికి చేరాలన్నదే లక్ష్యం: అమ్మానాన్న నాగలక్ష్మి, రమేష్ కూలీ పనులు చేస్తున్నారు. పరుగు పందెం పోటీలో ఉన్నత స్థాయికి చేరాలన్నదే లక్ష్యం. వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్తేర్‌బాబు తనను ప్రోత్సహించి పరుగు పోటీని ఎంచుకునేలా చేశారు. పాఠశాలలో శిక్షణ ఇస్తున్నారు. ఇటీవల రెంటచింతలలో జరిగిన పరుగు పోటీలో ద్వితీయ స్థానంలో నిలిచా. **- కార్తిక్, ఏడోతరగతి**



నిత్యం సాధన చేస్తున్నా: అమ్మానాన్న ఎస్తేర్, నరసయ్య. మాది పేద కుటుంబం. గురుకుల పాఠశాలలో చేరినప్పట్నుంచి పరుగు పోటీకి శిక్షణ తీసుకుంటున్నా. చదువుకు ఇబ్బంది లేకుండా నిత్యం కఠోర సాధన చేస్తున్నా. ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ఎంతో ప్రోత్సాహం అందించారు. రాష్ట్ర, జాతీయ పోటీలో రాణిస్తా. **- రాహుల్, తొమ్మిదో తరగతి**

కార్యకర్తలకు అండగా తెదేపా

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: కార్యకర్తలకు అన్నివిధాలా అండగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం రాజుపాలెం మండలంలోని నెమలిపురికి చెందిన దూదేకుల హర్షదుల్లా కుటుంబానికి పార్టీ సంక్షేమ నిధి నుంచి మంజూరైన రూ.5 లక్షల చెక్కును అందజేశారు. కార్యకర్తల సంక్షేమానికి రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని వర్తింపజేస్తున్న ఏకైక పార్టీ తెదేపా అన్నారు. చంద్రబాబు, లోకేశ్‌లు కార్యకర్తల అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతున్నట్లు చెప్పారు. అలానే ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గడువులోపు సమస్యల్ని పరిష్కరిస్తామని కన్నా చెప్పారు. పట్టణంలోని ఐఎంఏ హాలులో ఏర్పాటుచేసిన సెమీక్రిస్మస్ వేడుకల్లో కేకు కోశారు. ఒకటో వార్డులో పార్టీ శ్రేణులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధతపై మాట్లాడారు. పార్టీ నాయకులు నాగేశ్వరరావు, మస్తాన్‌వలి, జానిబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యం కల్పించాలని మంత్రికి వినతి

మంత్రి నారా లోకేశ్‌తో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రామస్వామి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : పార్టీ కోసం శక్తివంచన లేకుండా కష్టపడ్డా. అధిష్ఠానం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించా. పార్టీ, ప్రభుత్వపరంగా సముచిత ప్రాధాన్యత కల్పించాలి. అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను మున్సిపల్ మాజీ ఛైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యెల్లినేడి రామస్వామి కోరారు. ఉండవల్లిలోని నివాసంలో లోకేశ్‌ను గురువారం రామస్వామి కలిసి వివిధ పదవుల్లో గత రెండున్నర దశాబ్దాలుగా పార్టీ బలోపేతం కోసం చేసిన కృషిని వివరించారు. సముచిత గౌరవం కల్పిస్తామని లోకేశ్ భరోసా ఇచ్చినట్లు రామస్వామి తెలిపారు. తెలుగు యువత అధికార ప్రతినిధి వక్కింటి అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవకు వెలకట్టలేం

కార్మికులకు రగ్గులు అందిస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి కడియాల శివప్రసాద్ అన్నారు. గురువారం పెదకూరపాడులో పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉయ్యూరి శ్రీవ్యాల్ సమకూర్చిన రగ్గులను పంచాయతీ సర్పంచ్ గుడిపూడి రాజుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ 75త్యాళ్లూరులో తండ్రిని కోల్పోయిన సరస్వతి పుత్రికలు చిలుకూరి పరమేశ్వరి, శ్రీలక్ష్మిని దత్తత తీసుకుని చదివించటం, సిరిపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.35లక్షలు వెచ్చించి మౌలిక వసతులు కల్పించడం స్ఫూర్తిదాయకమన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

అర్జీ స్వీకరించి సమస్య వింటున్న ఎమ్మెల్యే ప్రవీణ్

రుద్రవరం (అచ్చంపేట) న్యూస్‌టుడే: నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని, సత్వర పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. గురువారం ఆయన అచ్చంపేట మండలం రుద్రవరంలో ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమంలో మాట్లాడారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వృద్ధురాలు గడ్డం నాగరత్తమ్మ భూ సమస్యను విని వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామసచివాలయం సిబ్బందితో మాట్లాడారు. గ్రామంలో ఇప్పటి వరకు రూ.3.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరిగాయన్నారు. వివిధ సమస్యలపై గ్రామస్థులు 40 అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, డీటీ జానీ బాషా, ఎంపీపీ స్వర్ణమ్మబాయి, తెదేపా నేతలు ఆశీర్వాదం, చల్లారమేష్, సర్పంచి ఘంటా ఉషారాణి, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు. ❖ అచ్చంపేట రైతుసేవా కేంద్రం వద్ద మండల రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. డీఆర్‌డీఏ ఏపీడీ రాజాప్రతాప్, ఏవో వెంకటేశ్వర్లు, తెదేపా నేతలు బాపిరాజు, కోటయ్య, ఆశీర్వాదం, సొసైటీ అధ్యక్షుడు కోటేశ్వరరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు పరిష్కరించండి

దెబ్బతిన్న వాహనాలను పరిశీలిస్తున్న డీఎస్పీ జగదీష్

దుర్గి, న్యూస్‌టుడే : పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని గురజాల డీఎస్పీ జగదీష్ సూచించారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించారు. మండల పరిధిలో జరిగిన యాక్సిడెంటు కేసుల్లో స్టేషన్‌లో ఉన్న పలు వాహనాలను పరిశీలించి వివరాలు సేకరించారు. రికార్డులు పరిశీలించి సంబంధిత కేసుల వివరాలను ఎస్సైని అడిగి తెలుసుకుని సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కారంపూడి సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సుధీర్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రామకృష్ణాపురం: సత్తెనపల్లి మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపడుతున్న గ్రామీణ సీఐ ఎం హైమారావు తెలిపారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను పిడుగురాళ్ల ఎంవీఐ సీహెచ్‌రాంబాబు, ఆర్అండ్‌బీ జేఈ జగదీష్, జాతీయ రహదారుల అధికారులతో కలిసి పరిశీలించారు.

జిల్లాస్థాయి సైన్సు పోటీలకు ఎంపిక

ప్రాజెక్టుతో విద్యార్థులు, ఉపాధ్యాయినులు

ముప్పాళ్ల, న్యూస్‌టుడే : మండలంలోని మాదల జ్యోతిబా పూలె బీసీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు డివిజన్‌స్థాయి సైన్సు ఫెయిర్‌లో ప్రతిభ కనబర్చారు. సత్తెనపల్లి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన సైన్సు పోటీల్లో పర్యావరణ ప్రాధాన్యంపై రూపకల్పన చేసిన ప్రాజెక్టు పరిశీలకుల్ని ఆకట్టుకుంది. శుక్రవారం నరసరావుపేటలో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో మాదల విద్యార్థినులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా వారిని గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయిని లక్ష్మీసునీత, ఉపాధ్యాయినులు అభినందించారు.

ఖోఖో జట్టులో నకరికల్లు విద్యార్థులు

నకరికల్లు, న్యూస్‌టుడే: ఈ నెల 19నుంచి జె.పంగులూరులో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ ఖోఖో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు నకరికల్లు వంగ వెంకట రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8మంది విద్యార్థులు ఉన్నారని ప్రధానోపాధ్యాయుడు జాలాది శ్రీనువాసరావు తెలిపారు. నకరికల్లు, బొగ్గరంలో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి చింతా పుల్లయ్య అభినందించారు.

శ్రీనివాస కల్యాణానికి ముమ్మర ఏర్పాట్లు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ఈనెల 20న తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే శ్రీనివాస కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు గురువారం ప్రారంభించారు. పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఎదుట కల్యాణం నిర్వహించటానికి భారీ వేదికను ఏర్పాటు చేస్తున్నారు. వేదిక మీద ఆలయాల గోపురాల నమూనాలు, జానపాడురోడ్డు మొదట్లో స్వాగత ద్వారాన్ని సిద్ధం చేస్తున్నారు. జానపాడురోడ్డును శుభ్రంగా చేసి రోడ్డు పక్కల బేబీ చిప్స్‌తో నింపారు. మాచర్లరోడ్డులో మరో స్వాగత ద్వారాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, యరపతినేని నిఖిల్ పరిశీలించారు. వేదిక ఏర్పాటును, స్వాగత ద్వారం ఏర్పాటును పరిశీలించారు. ఏర్పాట్లు దగ్గర పార్టీ నేతలు, పోలీసులు, మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు.

ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదువుకోవాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు. తుమ్మలచెరువులోని కొత్త హనుమయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేశ్‌లు పనిచేస్తున్నారని చెప్పారు. పాఠశాలల అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇస్తామని చెప్పారు. సమాజంలో ఉపాధ్యాయులకు గౌరవం ఉందని చెప్పారు.

ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : ఐక్యంగా ఉంటూ సమస్యల్ని పరిష్కరించుకోవడమే కాకుండా హక్కులు సాధించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు మానం సుబ్బారావు, సీసీ ఆదెయ్య, ఎంఎస్‌ఆర్‌కే ప్రసాద్ పెన్షనర్లకు సూచించారు. పట్టణంలోని ఎన్జీవోస్ హోమ్‌లో గురువారం ఏర్పాటుచేసిన జాతీయ పెన్షనర్స్‌డే వేడుకల్లో ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలపట్ల పెన్షనర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆరోగ్యంపట్ల శ్రద్ధ చూపించాలన్నారు. ఉద్యోగులు పెన్షన్ పొందడానికి మూలకారకుడు నకారా అని, ఆయన సేవల్ని మరువకూడదన్నారు. 75 ఏళ్లు పైబడిన ఏడుగురు పెన్షనర్స్ దంపతుల్ని సత్కరించారు. సత్తెనపల్లి పాత తాలుకాలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్‌కు స్థానిక కార్యాలయంలో అన్నిరకాల సేవలు ఉచితంగా అందుబాటులో ఉంటాయని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జె.లక్ష్మీనారాయణ, కేబీఆర్‌జే ప్రసాద్ అన్నారు. సంఘ నాయకులు మురహరిరావు, రంగారెడ్డి, వెంకట్రావు, వెంకటాద్రి, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై అత్యాచారం కేసు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: విజయనగరం జిల్లా బొబ్బిలికి చెందిన యువతికి, సత్తెనపల్లి మండలం భ్రుగుబండకు చెందిన రాజ్‌కుమార్‌తో ఏడాది క్రితం ఫేస్‌బుక్‌లో పరిచయం ఏర్పడింది. అది కాస్తా ప్రేమగా మారింది. రాజ్‌కుమార్ ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఇద్దరూ కలిసి నరసరావుపేట రామిరెడ్డిపేటలోని ఓ గది తీసుకుని నాలుగు నెలలుగా సహ జీవనం చేస్తున్నారు. గత కొద్ది నెలలుగా వివాహం చేసుకుంటానని మాయమాటలు చెబుతూ సన్నిహితంగా మెలిగాడని బాధితురాలు ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో నిందితుడిపై అత్యాచారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

శరవేగంగా విస్తరణ పనులు

పల్నాడుకు మణిహారమైన కొండమోడు-పేరేచర్ల రహదారి విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కొండమోడు నుంచి ధూళిపాళ్ల వరకు ఇరువైపులా మట్టిని తొలగించి గ్రావెల్‌తో పూడుస్తున్నారు. చిన్న చప్టాలు నిర్మిస్తూ, చౌటపాపాయపాలెం నుంచి రాజుపాలెం వరకు ఒకవైపు వెట్‌మిక్స్ నింపి చదును చేయడంతో నూతన రహదారి రూపు ఏర్పడింది. **- న్యూస్‌టుడే, రాజుపాలెం**

మూగజీవాల దాహార్తి తీర్చని తొట్టెలు



రచ్చమల్లపాడులో వృథాగా తొట్టె

మూగజీవాల దాహార్తి తీర్చేందుకు కూటమి ప్రభుత్వం ఉపాధి పథకం ద్వారా పల్లెల్లో ఏర్పాటు చేసిన నీటి తొట్టెలు నీరులేక వృథాగా మారాయి. మండలంలో 30 తొట్టెలు నిర్మించారు. వాటిల్లో మూగజీవాలకు నీరందించేవి వేళ్లమీద లెక్కపెట్టుకోవచ్చు. సగంపైగా నీటి సదుపాయం లేక నిరుపయోగంగా మారాయి. పదిరోజుల కిందట మండల సమావేశంలోనూ వీటి ప్రస్తావన వచ్చింది. రచ్చమల్లపాడులో తొట్టె చుట్టూ ముళ్లపొదలు పెరిగాయంటూ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. సంబంధిత అధికారులు స్పందించి వాటిని అందుబాటులోకి తేవాలని గ్రామీణులు కోరుతున్నారు. **- వెల్దుర్తి, న్యూస్‌టుడే**

భూసమీకరణ గ్రామాల అర్జీలు వేగంగా పరిష్కరించాలి



అర్జీలను పరిశీలిస్తున్న ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి

అమరావతి, న్యూస్‌టుడే : రాజధాని అమరావతి రెండో దశ భూసమీకరణ గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ మేళాలో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి సూచించారు. అమరావతి తహసీల్దార్ కార్యాలయంలో భూసమీకరణ గ్రామాల రెవెన్యూ బృందాలతో ఆయన సమీక్ష నిర్వహించారు. వైకుంఠపురం, కర్లపూడి, యండ్రాయి, పెదమద్దూరు గ్రామాలలో మొత్తం 107 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు. త్వరలోనే సీఆర్డీఏ సిబ్బంది ఆయా గ్రామాలకు వస్తారని, వారు వచ్చే లోపే భూరికార్డులు సిద్ధం చేసి ఉంచాలని సూచించారు. గ్రామంలో భూసర్వే ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే రికార్డులు దగ్గర పెట్టుకొని సీఆర్డీఏ అధికారులు వచ్చిన సమయంలో అందుబాటులో ఉంచాలన్నారు. తహసీల్దార్ డానియేలు, డీఏఏ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు ఆచరణీయం

న్యూస్‌టుడే, బృందం: క్రీస్తు బోధనలు ఆచరణీయమని, ఆయన చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని కోనూరు గ్రామంలో తెదేపా ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. ❖ ధరణికోట జైల్‌సింగ్ కాలనీలో వడ్లమూడి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్‌మస్‌లోనూ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ❖ సత్తెనపల్లి మండలంలోని కంకణాలపల్లి ఎస్సీకాలనీలోని మండల పరిషత్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. స్థానిక లూథరన్ సంఘకాపరి రెవ.కె. భాస్కరరావు పాల్గొన్నారు. ❖ పణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ❖ వెంగలరెడ్డినగర్‌లోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో సెమీక్రిస్మస్ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. కేకు కోశారు. క్రిస్మస్ సందేశాన్ని స్థానిక పాస్టర్ వినిపించారు. ఆధ్యాత్మిక గీతాలాపన చేశారు. ❖ లోక్ జనశక్తి పార్టీ(రామ్‌విలాస్) జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పరివర్తన ఆశ్రమ పాఠశాలలో సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ❖ మాచవరం మండల సమాఖ్య కార్యాలయంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కోయ రజనీకుమారి కేకు కోసి పంచారు. ❖ 75త్యాళ్లూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బలుసుపాడు ఇమ్మానియేల్ ఇంటర్‌నేషనల్ మినిస్టర్ చర్చి పాస్టర్ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

బాలికలు దేశానికి వెలుగు రేఖలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : బాలికలు దేశానికి వెలుగు రేఖలని 75 త్యాళ్లూరు పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణాధికారి దుర్గ అన్నారు. పట్టణంలోని బీసీ సంక్షేమ బాలికల వసతిగృహంలో చదువుకుటున్న తల్లిదండ్రులులేని విద్యార్థినులకు స్థానిక హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలికోట్లు అందజేశారు. సేవా సంస్థ బాధ్యుడు బుల్లిబాబు, విశ్రాంత ఉద్యోగి ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

సీఐ వెంకటరమణకు సత్కారం

మాచర్ల : అభ్యర్థులకు ఉచిత శిక్షణతో ఉద్యోగాలు సాధించేలా చేసి, వారి జీవితాల్లో మాచర్ల సీఐ వెంకటరమణ వెలుగులు నింపారని నెల్లూరు ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పెంచలయ్య అన్నారు. గురువారం సీఐను పోలీసు ఉద్యోగాలు సాధించిన 12 మంది, సీఆర్‌పీఎఫ్, సీఐఎస్‌ఎఫ్, రైల్వేలో ఉద్యోగాలు సాధించిన వారు ఘనంగా సన్మానించారు.

విద్యార్థులకు టీకాలు

కారంపూడి: మాచర్ల పట్టణంలోని కిడ్స్ పాఠశాలలో టైఫాయిడ్ టీకాల కార్యక్రమాన్ని గురువారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల, రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు టీకాలు వేశారు. డాక్టర్ రామకోటయ్య, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణశాస్త్రి, రాజశేఖరరెడ్డి, పుల్లారావు, సత్యప్రసాద్, రాజశేఖర్ పాల్గొన్నారు.

వాహనం ఆగిందా.. బ్యాటరీ గోవిందా

ఆటోలో బ్యాటరీ మాయం చేసిన దొంగలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : రోడ్ల వెంట నిలుపుదల చేసిన వాహనాల్లో బ్యాటరీలు మాయంచేసే ముఠాతో పట్టణంలో ఆటోవాలాలు ఆందోళన చెందుతున్నారు. రాత్రివేళల్లో ఆపి ఉన్న ఆటోల్లోని బ్యాటరీలు చోరీకి గురవుతున్నాయి. మున్సిపల్ కార్యాలయం సమీపంలో నిలుపుదల చేసిన ఆటోలోని బ్యాటరీని గురువారం దొంగలు ఎత్తుకెళ్లారు. ఆటోలు, బైకులు, క్రేన్లలో బ్యాటరీలను దొంగలు అపహరిస్తుండటంపై పోలీసులు నిఘా పెట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : సమష్టి కృషితో విద్యాపరంగా జిల్లాను ఆదర్శంగా నిలుపుదామని డీఈవో పీవీజే రామారావు అన్నారు. పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం సత్తెనపల్లి విద్యా డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉపాధ్యాయులు పనిచేయాలని, బోధనా నైపుణ్యాల్ని ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకోవాలన్నారు. పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు వంద రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ప్రతి విద్యార్థి అభ్యసనా సామర్థ్యాల్ని గుర్తించి సులువుగా అర్థమయ్యేలా బోధనచేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. వృత్తి బాధ్యతల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని డీఈవో హెచ్చరించారు.

అవీ ఇవీ

హత్యలు చేసినవారికి ఏమి ఆశ చూపారు?

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే : జంట హత్యల కేసులో ఏ8గా ఉన్న కండ్లకుంట సర్పంచి పిన్నెల్లి వెంకటరెడ్డిని పోలీసులు ప్రశ్నించారు. మాచర్ల కోర్టు ఆదేశాల మేరకు గురువారం గుంటూరు జిల్లా జైలు నుంచి పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. అక్కడి నుంచి అచ్చంపేట ఠాణాకు తరలించి ఉదయం నుంచి సాయంత్రం 7 గంటల వరకు వెంకటరెడ్డిని ప్రశ్నించారు. హత్యలు చేసిన వారికి ఏమి ఆశ చూపించారు. ఎంత నగదును అందించారు, ఎవరెవరూ ఇందులో భాగస్వాములుగా ఉన్నారు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డిల పాత్ర ఏమిటి, హత్యలు జరిగిన నాటి నుంచి ఆశ్రయం ఇచ్చిన వారెవరూ, ఎక్కడున్నావు వంటి ప్రశ్నల వర్షం కురిపించారు. శుక్రవారం సైతం విచారణ కొనసాగనుంది.

సీపీఐ, రైతుసంఘం నాయకుల ఆందోళన

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: మండలంలోని బ్రాహ్మణపల్లి మెడికల్ కళాశాల వద్ద సీపీఐ, ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్, రైతుసంఘం ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేశారు. పీపీపీ విధానం రద్దు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలని, మెడికల్ కళాశాల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు.

రాజకీయ పార్టీలతో సమావేశం

మాచర్ల : 2026లో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో గురువారం మాచర్ల తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీలు, ఎన్నికల అధికారుల సమావేశాన్ని నిర్వహించారు. తహసీల్దార్ కిరణ్‌కుమార్ చర్చించారు. ❖ మాచర్ల మండల పరిధిలోని చౌకధరల దుకాణ డీలర్ల సమావేశంలో నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని, స్మార్ట్ కార్డులు పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలని తహసీల్దార్ సూచించారు. ❖ శుక్రవారం మాచర్ల నెహ్రూనగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

మొక్కజొన్న పంట ప్రభుత్వమే కొనాలి

రెంటచింతల, న్యూస్‌టుడే : అన్నదాతలు పండించే వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలంటే డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని రైతు కూలీ సంఘం డివిజన్ కమిటీ కార్యదర్శి నాగేశ్వరరావు కోరారు. గురువారం రెంటచింతలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మొక్కజొన్న పంట క్వింటా రూ.2400ల చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. సదస్సులో నీలమణి, గాలయ్య, రామయ్య, ఆనందరావు పాల్గొన్నారు.

'గాంధీజీ పిల్లల కోసం' పుస్తకావిష్కరణ

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని స్కాలర్స్ డిగ్రీ కళాశాలలో 'గాంధీజీ పిల్లలకోసం' అనే పుస్తకాన్ని నరసరావుపేటకు చెందిన గాంధీవనం నిర్వాహకులు ఈదర గోపీచంద్ గురువారం ఆవిష్కరించారు.

మాచర్ల : అబ్దుల్ కలాం సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం అల్లూరి సీతారామరాజు స్వతంత్ర పోరాటంలో సహకరించిన ఫజులుల్లా ఖాన్, షేక్ మదీనాల పాత్రపై నసీర్ అహ్మద్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ❖ మాచర్లలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు హ్యాపీ క్లబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పిల్లల విక్రయ ముఠా అరెస్టు

ఈనాడు – అమరావతి

ఉత్తరాది రాష్ట్రాల నుంచి పిల్లలను తెప్పించి.. విజయవాడ కేంద్రంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో విక్రయిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. మొత్తం 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వెలుగుచూసిన అంశాల ఆధారంగా రాత్రి వరకు విజయవాడలోని పలు ప్రాంతాలు, పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో పోలీసులు బృందాలుగా ఏర్పడి దాడులు చేశారు. మొత్తం ఐదుగురు చిన్నారులను రక్షించారు. వీరిలో అప్పటికే ఇద్దరిని విక్రయించారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను విజయవాడ నగర పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు.. గురువారం మీడియా సమావేశంలో వెల్లడించారు.

జైలు నుంచి విడుదలైన తర్వాత సరోజిని మళ్లీ ముఠా కట్టింది. దిల్లీ, ముంబయికి చెందిన సరఫరా దారులతో సంబంధాలను పునరుద్ధరించుకుంది. వారి నుంచి ఒక్కొక్కరిని రూ.లక్ష నుంచి రూ.2 లక్షలకు మాట్లాడుకుంది. ఉత్తరాది రాష్ట్రాల్లో పిల్లల్ని పోషించలేని నిరుపేదల నుంచి తీసుకుని.. విజయవాడకు తెచ్చి సరోజినికి అందజేస్తారు. శిశువును తీసుకున్న సరోజిని.. బ్లెస్సీ ఇంట్లో ఉంచింది. ఆతర్వాత పిల్లలు లేని కొత్తపేటకు చెందిన ఓ దంపతులకు రూ.3.70 లక్షలకు విక్రయించింది. 15 రోజుల క్రితం ముంబయి ముఠా ఒక శిశువును తెచ్చి సరోజినికి అందించగా.. సత్తెనపల్లిలో షేక్ బాబావలి, నందిని ఇంట్లో ఉంచింది. మూడు రోజుల క్రితం ముంబయి నుంచి మరో శిశువు రాగా.. సరోజిని సత్తెనపల్లిలో ఉంచింది. ఒక శిశువును పాయకాపురంలోని వుడా కాలనీకి చెందిన దంపతులకు రూ.3.50 లక్షలకు విక్రయించారు. అదే సమయంలో పోలీసులు బ్లెస్సీ ఇంటిపై దాడి చేశారు. ఒక శిశువును విక్రయించగా.. మిగిలిన ఒక చిన్నారిని పోలీసులు రక్షించారు. ఈ ముగ్గురిని అరెస్టు చేసి విచారించారు. వీరిచ్చిన సమాచారం ఆధారంగా సత్తెనపల్లిలోని బాబావలి ఇంటిపై దాడి చేసి.. అక్కడ ఉన్న ఇద్దరిని రక్షించారు. అమ్మిన ఇద్దరు పిల్లలను కూడా రక్షించారు. మొత్తం ఐదుగురిని శిశు సంరక్షణ కేంద్రానికి తరలించారు.

వ్యాక్సిన్ నాణ్యత లోపించకూడదు

అచ్చంపేట, పణిదం, న్యూస్‌టుడే: పల్స్‌పోలియో వ్యాక్సిన్ నాణ్యత లోపించకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.రవి ఆదేశించారు. గురువారం ఆయన అచ్చంపేట పీహెచ్‌సీలో ఈనెల 21న జరిగే పల్స్‌పోలియో కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. మండలంలో 36 కేంద్రాల ద్వారా 4,872 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి స్రవంతి పేర్కొన్నారు. పర్యవేక్షకురాలు పార్వతి, సిబ్బంది ఉన్నారు. ❖ సత్తెనపల్లి మండలంలో 6,896 మంది చిన్నారులకు ఈ నెల 21న పోలియో చుక్కలు వేయనున్నట్లు డాక్టర్ కె.శివలీల తెలిపారు. పణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంపై గురువారం సమావేశం జరిగింది.

విద్యారంగంలో సేవకు నాట్స్ సత్కారం



శివకుమార్‌రెడ్డి దంపతులను సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, నాట్స్ బాధ్యులు

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: నార్నెపాడులోని జీఎంఆర్ మెమోరియల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ జి.శివకుమార్‌రెడ్డిని నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్(నాట్స్) ఉత్తమ ప్రతిభా పురస్కార అవార్డుతో సత్కరించింది. విద్యారంగానికి చేస్తున్న విశేష సేవకుగాను గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో బుధవారం మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, జనచైతన్య వేదిక అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి, నాట్స్ ఛైర్మన్ ప్రశాంత్, అధ్యక్షుడు శ్రీహరి తదితరులు శివకుమార్ రెడ్డి వెంకటలక్ష్మి దంపతులను సత్కరించారు.

(c) eenadu

వల్లభేశ్వరుడికి పంచామృతాభిషేకం

మాస శివరాత్రి పురస్కరించుకొని విశ్వర్ల వల్లభేశ్వరుడికి గురువారం పంచామృతాలతో అభిషేకం నిర్వహించి కుంకుమతో విశేష అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. - న్యూస్‌టుడే, రొంపిచర్ల

సైబర్ మోసాలపై అవగాహన అవసరం

బొల్లాపల్లి: సైబర్ మోసాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని రూరల్ సీఐ బ్రహ్మయ్య అన్నారు. వెల్లటూరులో గురువారం ఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమన్నారు. తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. పోక్సో చట్టం గురించి వివరించారు. ఎస్సై సమీర్‌బాషా పాల్గొన్నారు.

నరసరావుపేట

• నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలోని చౌత్రా సెంటర్‌లో ఆంజనేయస్వామి గుడి వెనుక బజారులో స్పీడ్‌బ్రేకర్లు ఎక్కువగా ఉన్నాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - **రాంబాబు**
✓ ఆ ప్రాంతాన్ని పరిశీలించి అనవసరంగా ఉన్న స్పీడ్ బ్రేకర్లు తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తాం. - **అన్వర్, పురపాలక సంఘ ఏఈ** - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

? మండలంలోని కమ్మవారిపాలెం నుంచి ఎస్సీ కాలనీకి వస్తున్న విద్యుత్తు లైన్‌లో తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. గాలి వీచినప్పుడు ఒకదానికొకటి తగిలి మంటలు వస్తున్నాయి. - **కృష్ణమూర్తి, కమ్మవారిపాలెం**
✓ వేలాడుతున్న తీగలను సరి చేసి ప్రమాదాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటాం. ఒరిగిన విద్యుత్తు స్తంభాలు సరి చేస్తాం. - **సుధాకర్, ఏఈ, విద్యుత్తు శాఖ** - న్యూస్‌టుడే, నూజండ్ల

ఆటకు చోటేది.. ఆడించే నాథులేరి?

ఆట స్థలం లేని సుగాలీకాలనీ ఉన్నత పాఠశాల

పండరీపురం(చిలకలూరిపేట పట్టణం), న్యూస్‌టుడే : పేద కుటుంబాలకు చెందిన పిల్లలు ఎక్కువగా చదువుకునే పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం ఉన్నా అది మరుగున పడిపోతుంది. చిలకలూరిపేట పట్టణం పండరీపురంలోని బీఆర్‌ఎస్ ఉన్నత పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఎక్కువ మంది విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలలో 368 మంది విద్యార్థులు ఉండగా ఆటలాడుకునేందుకు పాఠశాలలో క్రీడా మైదానం లేదు. పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఎస్ఏ- పీఈ) పోస్టు ఉన్నా ఖాళీగా ఉండిపోయింది. స్థానికంగా సుగాలీకాలనీలోని పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో 260 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఆ పాఠశాలకు పీడీ ఉన్నా ఆటస్థలం లేక విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ఆటలపై ఆసక్తి ఉన్నా అవకాశాలు లేక విద్యార్థులు మిన్నకుండిపోతున్నారు.

అవకాశాలు దూరం..

మండలంలో దాదాపు అన్ని ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు క్రీడా పోటీలకు వెళ్తుంటే బీఆర్‌ఎస్ పాఠశాలలో మాత్రం ఆటలాడించే ఉపాధ్యాయుడే లేకపోవడంతో ఈ విద్యా సంవత్సరంలో జరిగిన క్రీడా పోటీల్లో ఒక్క విద్యార్థి కూడా పాల్గొనలేదు. ప్రస్తుతం పదో తరగతి విద్యార్థులకు 100 రోజుల క్రియాశీలక ప్రణాళికలో భాగంగా ఒత్తిడిని తగ్గించేందుకు సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఆటలు ఆడించాల్సి ఉంది. ఇది కూడా విద్యార్థులకు దూరమవుతుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న ఆటలాడిస్తూ మమ అనిపిస్తున్నారు. ఆటలకు దూరంగా ఉండటం వల్ల విద్యార్థులు ఎన్నో క్రీడా అవకాశాలు కోల్పోవాల్సి వస్తోంది. క్రీడా మైదానంతో పాటు బీఆర్‌ఎస్ పాఠశాలకు అవసరమైన స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టును భర్తీ చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉన్నత పాఠశాలల్లో అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టు ఖాళీగా ఉండటం, క్రీడా మైదానం లేకపోవడంపై ఉన్నత స్థాయి అధికారులకు నివేదిక ఇచ్చామని బీఆర్‌ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు తెలిపారు.

★ పట్టణంలో పురపాలక సంఘ పాఠశాలలు	: 28
★ ప్రాథమిక పాఠశాలలు	: 26
★ ఉన్నత పాఠశాలలు (రెండు పాఠశాలలకు క్రీడా మైదానాలు లేవు)	: 2
★ రెండు మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య	: 628

వైకాపావి 'ఓటి' సంతకాలే!

నరసరావుపేట అర్బన్, చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం వైద్యశాలల అభివృద్ధికి అమలు చేస్తున్న పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ కోటి మంది సంతకాలు చేసినట్లు వైకాపా చేస్తున్న హడావిడిలో నిజాలు త్వరలోనే తేలుతాయని తెదేపా జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గురువారం వేర్వేరు ప్రకటనల్లో విమర్శించారు. అన్నారు. స్వచ్ఛందంగా ప్రజలు చేసిన సంతకాలు ఎన్ని, వైకాపా నేతలు సృష్టించినవెన్నో నిర్ధారణ అవుతాయన్నారు. ప్రజల్లో ఉనికి కోసం వైకాపా నాటకాలాడుతోందని విమర్శించారు. జగన్ ఒంటెత్తు పోకడలతో వైకాపా నేతలు తలలు బాదుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రపంచం అంతటా అమలు చేస్తున్న పీపీపీ నమూనా సామాన్యులకు అర్థమైనా జగన్ గుడ్డిగా తప్పు పట్టడం అవకాశవాదం తప్ప మరోటి కాదన్నారు. పార్లమెంట్ స్థాయి సంఘం ఆమోదించిన అంశంపై పార్లమెంట్‌లో వైకాపా ఎంపీలతో నిరసన చేయించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు.

నైతిక విలువలు అలవర్చుకోవాలి

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వేదికపై ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి నైతిక విలువలు అలవర్చుకుని దేశ భక్తితో ముందుకు సాగాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయోలా పాఠశాలలో నిర్వహించిన రైజ్ ఇండియా విజన్-2047 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశం కోసం పోరాడిన అల్లూరి సీతారామరాజు, ప్రకాశం పంతులు లాంటి మహనీయులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ 2047ను ప్రతి విద్యార్థి అర్థం చేసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో జఫ్రుల్లా, హెచ్ఎం పాదర్ అనిస్, కౌన్సిలర్ పీటర్, పత్తి పూర్ణ, భాగవతుల రవికుమార్, బొంకూరి రోశయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినుకొండ పట్టణ ఎస్సైగా రాంబాబు

వినుకొండ రూరల్: వినుకొండ పట్టణ ఎస్సైగా రాంబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈ స్థానంలో ఉన్న సత్యనారాయణ వెల్దుర్తి మండలానికి బదిలీ అయ్యారు.

క్రీస్తు జీవితం ఆదర్శం

క్రీస్తు జననం రూపకం ప్రదర్శించిన చిన్నారులు

శావల్యాపురం, న్యూస్‌టుడే : శాంతి, సహనానికి ప్రతిరూపమైన ఏసుక్రీస్తు జీవితం ఆదర్శనీయమని శ్రీరామ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కె.వి.ఆర్. మోహన్‌చంద్ అన్నారు. స్థానిక పాఠశాల ఆవరణలో సెమీ క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పండుగల ప్రాధాన్యాన్ని విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కేక్ కోశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.రత్న కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారదర్శక ఓటరు జాబితాకు సహకరించండి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : ఓటర్ల జాబితాను పారదర్శకంగా నవీకరించడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకారం అందించాలని తహసీల్దార్ మహ్మద్ హుస్సేన్ కోరారు. ఓటర్ల జాబితా నవీకరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చిలకలూరిపేట తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. 1200 ఓటర్లకు పైబడిన పోలింగ్ బూత్‌లను విభజించే ప్రక్రియ పూర్తయిందని, 2002 ఓటర్ల జాబితాతో ప్రస్తుత జాబితా మ్యాపింగ్ చేసే కార్యక్రమం దాదాపు పూర్తయిందన్నారు. సమావేశంలో తెదేపా, జనసేన, భాజపా, వైకాపా, కాంగ్రెస్ తదితర పార్టీల ప్రతినిధులు మురకొండ మల్లిబాబు, షేక్ అజారుద్దీన్, కె.సాంబశివరావు, మల్లెల శివనాగేశ్వరరావు, విడదల శ్రీనివాసరావు, ఎం.రాధాకృష్ణ, రావు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

హాజరు పట్టీలో దిద్దుబాట్లు

సామాజిక తనిఖీల్లో బయటపడ్డ అవకతవకలు

ఉపాధి సిబ్బంది వివరాల నమోదు చేస్తున్న పీడీ సిద్ధలింగమూర్తి

ఈపూరు, న్యూస్‌టుడే: మండలంలో వివిధ గ్రామాల్లో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 మధ్య రూ.8.38కోట్లతో చేసిన 505 ఉపాధి పనులపై గురువారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ తనిఖీలో గుర్తించిన వివరాలను డీఆర్‌డీఏ ప్రజావేదికలో వెల్లడించారు. మండలంలో 18 గ్రామ పంచాయతీలుండగా అన్ని గ్రామాల్లో నిబంధనలు పాటించలేదని గుర్తించారు.

కొన్ని ఉదాహరణలివే.. ★ బొమ్మరాజుపల్లిలో మృతులకు హాజరు నమోదు చేశారు. ★ ఒక్క గ్రామంలో కూడా జాబ్‌కార్డులను పూర్తిస్థాయిలో నవీకరించలేదు. ★ చాలా తక్కువ మందికి మాత్రమే వందరోజులు పని కల్పించారు. ★ అనేక చోట్ల హాజరు పట్టీలో కూలీల సంతకాలు వేలిముద్రలు లేకుండానే చెల్లింపులు జరిపారు. ★ కొన్ని చోట్ల మస్తరులో హాజరు లేకుండానే చెల్లింపులు జరిపారు. ★ కొన్ని గ్రామాల్లో మస్తరు షీట్లు దిద్ది చెల్లింపులు చేశారు. ★ అనేక గ్రామాల్లో పంట కాలువలు, చెరువులు, చెక్‌డ్యాంలలో పూడిక తీత పనులు జరగని పనులు జరిగినట్లు రూ.లక్షల్లో ఖర్చు చూపారు. ★ఈపూరు తదితర గ్రామాల్లో పనులు జరిగినప్పటికీ ఆన వాళ్లు లేవని తనిఖీ సిబ్బంది గుర్తించారు. బోడెపూడివారిపాలెంలో ఒకరికి బత్తాయి తోట సాగుకు ఉపాధి డబ్బులు చెల్లించగా అక్కడ పండ్ల మొక్కలు బదులుగా పొగాకు పైరు ఉన్నట్లు గుర్తించారు.

చర్యలు తీసుకుంటాం..

ఉపాధి పనుల్లో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ సిద్దలింగమూర్తి అన్నారు. సామాజిక తనిఖీలో గుర్తించిన అవకతవకలకు సంబంధించి రూ.58767 నగదు రికవరీకి ఆదేశించినట్లు తెలిపారు. ఇంకా సరైన ఆధారాలు చూపని రూ.98487 ఖర్చుపై విచారణకు ఆదేశించామని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి హీరాలాల్‌నాయక్, ఏపీడీ బూసిరెడ్డి, ఎంపీపీ ఈదర రాధిక, ఎంపీడీవో ఉమాదేవి, ఎస్సార్పీ ఆవులయ్య పాల్గొన్నారు.

నిర్లక్ష్యపు చీకట్లు తొలగేదెన్నడు?

వినుకొండ మండలం గోకనకొండలో రోడ్డు పక్కన రెండు విద్యుత్తు స్తంభాలపై పిచ్చి మొక్కలు అల్లుకున్నాయి. రెండు స్తంభాల మధ్యలో విద్యుత్తు తీగలు కనిపించనంతగా అల్లుకోవడంతో అసలు అక్కడ విద్యుత్తు తీగలు ఉన్నాయా అనే అనుమానం కలగక మానదు. స్తంభానికి ఉన్న బల్బు వెలుగుతున్నా కనిపించడం లేదు. పొదల మాదిరిగా తీగలు దట్టంగా పెరిగాయి. దీని కారణంగా అప్పుడప్పుడు మంటలు వస్తున్నాయని తీగలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై రూరల్ ఏఈ శ్రీనివాసరావును సంప్రదించగా స్తంభాలను పరిశీలించి పిచ్చిమొక్కలు తొలగింపునకు చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడిగా రామకోటేశ్వరరావు

శావల్యాపురం, న్యూస్‌టుడే : శావల్యాపురం మండలం యూటీఎఫ్ శాఖ సర్వసభ్య సమావేశం స్థానిక మండల వనరుల కేంద్రం ఆవరణలో నిర్వహించారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గ ఎన్నిక చేపట్టారు. మండల శాఖ గౌరవ అధ్యక్షుడిగా పి.సురేష్‌బాబు (శావల్యాపురం జడ్పీపాఠశాల), మండల అధ్యక్షుడిగా మాదాల రామకోటేశ్వరరావు (వినుకొండ), ప్రధాన కార్యదర్శిగా జి.ప్రసాదబాబు (ఎంపీపీఎస్ శానంపూడి), మండల ఉపాధ్యక్షుడిగా టి.శ్రీనివాసరావు (ఎంపీపీఎస్ కనమర్లపూడి), మండల కోశాధికారిగా బి.రవి (డిపెప్ శావల్యాపురం), మండల మహిళా సహ అధ్యక్షురాలిగా ఎస్.కె.హలీమా (జడ్పీ పాఠశాల శావల్యాపురం)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన రామకోటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తాన్నాని పేర్కొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి డిమాండ్

డీఈవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న యూటీఎఫ్ నేతలు, సభ్యులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో యూటీఎఫ్ ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేశారు. 2011లోపు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు పొందిన వారికి టెట్ నుంచి మినహాయింపు ఇచ్చేలా చట్టసవరణ చేయాలని, ఉపాధ్యాయులను బోధనేతర విధుల నుంచి మినహాయించాలని, ఏకోపాధ్యాయులు ఉన్న పాఠశాలల్లో సెలవుల మంజూరు అంశంలో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అలాగే పదోతరగతి వంద రోజుల ప్రణాళిక అమలులో శని, ఆదివారాలు మినహాయించాలని, ప్రతి రోజు పరీక్ష విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణ పేరుతో ఇతర శాఖల అధికారులు తనిఖీలు, అజమాయిషీ చేయడాన్ని నిలిపివేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, నేతలు ఖాసింపీరా, జేవీడీ నాయక్, సుందరరావు, ప్రేమ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఉద్యోగులకు భత్యాలు ఇవ్వరూ?

డీఎంహెచ్‌వోకు సమస్య వివరిస్తున్న ఉద్యోగులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా ఆరోగ్యశాఖ పరిధిలో జాతీయ క్షయ నివారణ విభాగం కింద క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు గురువారం డీఎంహెచ్‌వో డాక్టర్ రవికి వినతిపత్రం అందజేశారు. ఆరు నెలలుగా డాట్ అలవెన్స్, బాధితులకు అందించే పౌష్టికాహార పంపిణీకి రవాణా బిల్లులు, టీఏ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని డీఎంహెచ్‌వో దృష్టికి తెచ్చారు. దీంతో ఒప్పంద ఉద్యోగులు సొంత ఖర్చుతో విధులు నిర్వహించాల్సి వస్తుందని వాపోయారు. చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ కష్టమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఇప్పించాలని కోరారు.

ముగిసిన ఖోఖో శిక్షణ

రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్న జట్టు

ఈపూరు, న్యూస్‌టుడే: మండలంలోని బొగ్గరంలో మూడ్రోజులుగా జరుగుతున్న ఉమ్మడి గుంటూరు జిల్లా జూనియర్ ఖోఖో పురుషుల జట్టు శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. నేటి నుంచి 21వ తేదీ వరకు బాపట్ల జిల్లా జె.పంగులూరులో జరిగే అండర్- 18 జూనియర్ పురుషుల రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ఈ జట్టు జిల్లాకు ప్రాతినిధ్యం వహించనుంది. కోచ్ మద్దం వెంకటేశ్వర్లు జట్టు సభ్యులకు ఆటలో మెలకువలు నేర్పించారు. ముగింపు కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు వీరభద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకయ్య, హెచ్ఎం మీనగ రామారావు, విద్యా కమిటీ ఛైర్మన్ ఎం.వెంకటరామయ్య, దాతలు నందూరి అంజమరాజు, పుల్లారం శ్రీహరి అనిల పాల్గొన్నారు.

కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో రాణించి ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. బీకాం, బీబీఏ విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ సంస్థ ప్రాంగణ ఎంపికలు చేపట్టిందన్నారు. ఎంపికలకు హాజరైన 150 మంది విద్యార్థులకు రాత, మౌఖిక పరీక్షలు నిర్వహించారన్నారు. సంస్థ ప్రతినిధులు 44 మందిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో కళాశాల డైరెక్టర్ నాసరయ్య, టీపీవో బాలకోటేశ్వరరావు అభినందించారు.

టీఈసీ విద్యార్థులకు ఉద్యోగాలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే : తిరుమల ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు రెనాల్ట్ నిస్సాన్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో రాణించి ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ వైవీ నారాయణ తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు 70 మంది హాజరు కాగా వారికి రాత, మౌఖిక పరీక్షలు నిర్వహించారన్నారు. అంతిమంగా 21 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారన్నారు. వారికి వార్షిక వేతనం రూ.3 లక్షలు ఉంటుందన్నారు. కళాశాలలో విద్యార్థులను కళాశాల అధ్యక్షుడు బొల్లా బ్రహ్మనాయుడు, కార్యదర్శి రావెల సత్యనారాయణ అభినందించారు.

21న పల్స్‌పోలియో విజయవంతం చేయాలి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : మండలంలో ఈ నెల 21న జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు కోరారు. 0 నుంచి 5 సంవత్సరాల చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. అనంతరం అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. తహసీల్దార్ వై.వి.బి.కుటుంబ రావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, వైద్యులు డాక్టర్ జ్ఞానేశ్వరి, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు నిర్మల కృష్ణమాల తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య అధికారి మృతికి నివాళి

నాగ వెంకట రమణా రావు (పాత చిత్రం)

చిలకలూరిపేట పట్టణం: చిలకలూరిపేట పురపాలక సంఘం పారిశుద్ధ్య అధికారిగా పనిచేస్తున్న చేరెడ్డి నాగ వెంకట రమణారావు (58) హఠాన్మరణం చెందారు. గురువారం ఉదయం విధి నిర్వహణలో ఉన్న ఆయనకు గుండెపోటు రావడంతో చికిత్స కోసం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా మృతిచెందారు. 11 ఏళ్లుగా ఆయన చిలకలూరిపేట పురపాలక సంఘంలో పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. ఆయనకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. పురపాలక సంఘ కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

బస్సును దాటబోయి ఢీకొన్న లారీ

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును లారీ దాటి వెళ్లే క్రమంలో బస్సు వెనుక భాగంలో ఢీకొంది. దీంతో బస్సు అద్దాలు పగిలి ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. బస్సులో ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా పొదిలి డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు వినుకొండ వచ్చి తిరిగి వెళ్తుండగా మార్కాపురం రోడ్డులో చెక్‌పోస్టు సెంటర్ దాటి వెళ్లగానే వెనుకగా వచ్చిన లారీ దాటి ముందుకు వెళ్తూ బస్సు వెనుక భాగంలో ఢీకొంది. రెండు అద్దాలు పగలడంతో పాటు ఇనుపరాడ్డు, రేకులు విరిగిపోయాయి. దీంతో కొద్ది సమయం బస్సు నిలిచింది.

రక్తమోడిన జాతీయ రహదారులు

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు యువకుల దుర్మరణం

సాతులూరు(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం సాతులూరు వద్ద గుంటూరు-కర్నూలు జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందాడు. నాదెండ్ల ఎస్సై ఆర్.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు పత్తిపాడు మండలం తుమ్మలపాలెం గ్రామానికి చెందిన బాలాజీ (31) సోదరుడికి కుమారుడు పుట్టడంతో నరసరావుపేట ఆసుపత్రిలో ఉన్న వారిని చూసి వచ్చేందుకు ద్విచక్రవాహనంపై బయల్దేరాడు. ఈ క్రమంలో సాతులూరు పెట్రోల్‌బంకు ఎదురుగా బాలాజీ నడుపుతున్న ద్విచక్రవాహనాన్ని ఎదురుగా నరసరావుపేట వైపు నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్ర గాయాలైన బాలాజీ అక్కడికక్కడే మృతి చెందాడు. ముఠా కూలి పనులకు వెళ్తూ కుటుంబానికి అండగా ఉన్న కుమారుడి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కామేపల్లి (సంతమాగులూరు): అమరావతి-అనంతపురం జాతీయ రహదారిలో కామేపల్లి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శావల్యాపురం మండలం వేల్పూరుకు చెందిన జె.రామకృష్ణ (32), టి.దావీదు పని నిమిత్తం బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం కూడలికి ద్విచక్ర వాహనంపై వచ్చారు. పనులు ముగించుకుని స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా కామేపల్లి వద్ద ఎదురుగా వస్తున్న కారు అదుపు తప్పి వీరిని ఢీకొట్టింది. ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని 108 వాహనంలో క్షతగాత్రులను నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. వీరిలో రామకృష్ణ చికిత్స పొందుతూ మరణించినట్లు పోలీసులు చెప్పారు. ఇతనికి భార్య, వారం రోజుల క్రితం పుట్టిన బాబు ఉన్నారు.

కనమర్లపూడి(శావల్యాపురం): కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిలో కనమర్లపూడి కోల్డ్‌స్టోరేజీ సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతిచెందారు. ఎస్సై ఎం.వెంకటేష్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం కనమర్లపూడి గ్రామానికి చెందిన బత్తుల వెంకటేశ్వర్లు (32) తన ద్విచక్రవాహనంపై వినుకొండ వైపు వెళ్తుండగా విజయవాడ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. దీనిపై కేసు నమోదు చేశారు.

అథ్లెటిక్స్‌లో సత్తా చాటారు

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల అథ్లెటిక్స్‌లో స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభ చూపి 8 పతకాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్.సుధీర్ గురువారం తెలిపారు. ఇటీవల ఖాజీపాలెం కేవీఆర్, కేవీఆర్ అండ్ ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో కె.ప్రసన్నకుమార్ 100 మీటర్ల స్ప్రింట్‌లో బంగారు పతకం, 110 మీటర్ల హర్డిల్స్‌లో రజతం, 4×100 మీటర్ల రిలే పరుగు పందెంలో కాంస్య పతకం సాధించాడని, సీహెచ్.వి.ఎం.గురుశంకర్ 800 మీటర్ల పరుగులో బంగారు పతకం, 200 మీటర్ల పరుగులో రజతం, 4×100 మీటర్ల రిలే పరుగులో కాంస్య పతకాలు సొంతం చేసుకున్నాడు. పి.వంశీ 4×100 మీటర్ల రిలే పరుగులో కాంస్య పతకం, ఎం.వి.రవి తేజ 4×100 మీటర్ల రిలే పరుగులో కాంస్య పతకం సాధించారని ప్రిన్సిపల్ వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీనివాససాయి, వ్యాయామ అధ్యాపకుడు డాక్టర్ మధుసూదనరావు తదితరులు అభినందించారు.

ప్రజలకు అందుబాటులో ఉండండి

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పలు సమస్యలపై అర్జీలు ఇచ్చేందుకు వచ్చే ప్రజలకు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే అరవిందబాబు సూచించారు. మండలంలో జొన్నలగడ్డ సచివాలయాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలో సిబ్బంది హాజరును పరిశీలించి అందరూ సమయానికి వస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని సూచించారు. సచివాలయానికి వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని తెలిపారు.

యువకుడిపై అత్యాచారం కేసు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: విజయనగరం జిల్లా బొబ్బిలికి చెందిన యువతికి, సత్తెనపల్లి మండలం భ్రుగుబండకు చెందిన రాజ్‌కుమార్‌తో ఏడాది క్రితం ఫేస్‌బుక్‌లో పరిచయం ఏర్పడింది. అది కాస్తా ప్రేమగా మారింది. రాజ్‌కుమార్ ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఇద్దరూ కలిసి నరసరావుపేట రామిరెడ్డిపేటలోని ఓ గది తీసుకుని నాలుగు నెలలుగా సహజీవనం చేస్తున్నారు. గత కొద్ది నెలలుగా వివాహం చేసుకుంటానని మాయమాటలు చెబుతూ సన్నిహితంగా మెలిగాడని బాధితురాలు ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో నిందితుడిపై అత్యాచారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ ఛైర్మన్‌కు సత్కారం

స్వప్నను సన్మానిస్తున్న మహిళా సభ్యులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలోని వీరభద్ర స్వామి దేవాలయంలో వీరశైవ లింగాయత్‌ల ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ ఛైర్మన్ తుల్జాపూర్ స్వప్నను లింగాయత్ మహిళా సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు గంతా నాగలింగం, కోయిల గుంట చంద్రశేఖర్, శీలం విశ్వనాథ్, గంతా ఉమామహేశ్వరరావు, సంగిశెట్టి బాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జ్యువెలరీ అసోసియేషన్‌కు అండగా నిలుస్తాం

కపలవాయిని సత్కరిస్తున్న నేతలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: దేశంలో బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ల పరస్పర సహకారంతో సమస్యలు పరిష్కారమవుతాయని బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపలవాయి విజయ్‌కుమార్ అన్నారు. చెన్నైలో హోల్‌సేల్ జ్యువెలరీ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెన్నై సంఘానికి సహకరిస్తామన్నారు. అలాగే నూతన ఆభరణాల రూపకల్పన తదితర అంశాలపై సహకరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కపలవాయిని చెన్నై సంఘం నేతలు సత్కరించారు.

ఉపాధ్యాయుడికి ప్రతిభా పురస్కారం

వేల్పూరు(శావల్యాపురం), న్యూస్‌టుడే : విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు మండలంలోని వేల్పూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు జ్యోతి శ్రీనివాసరావుకు నాట్స్ ప్రతిభా పురస్కారం లభించినట్లు వివేకానంద పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు సంద్రపాటి చలపతిరావు గురువారం తెలిపారు. గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) నిర్వహించిన వార్షిక సదస్సులో నాట్స్ ఛైర్మన్ పిన్నమనేని శ్రీకాంత్, అధ్యక్షుడు మందాడి శ్రీహరి, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ఆయనను శాలువాతో సన్మానించి, ప్రత్యేక జ్ఞాపిక అందచేశారన్నారు. పురస్కార గ్రహీతను పలువురు అభినందించారు.

దస్తావేజులు పోయినవి
పల్నాడు జిల్లా, నాదెండ్ల (మం), ఇర్లపాడు గ్రామానికి చెందిన వంగూరి తిరపతయ్య, S/o. వెంకట నారాయణ గారికి సంబధించిన ఒరిజినల్ పొలం దస్తావేజు నెం. 1789/1985 ఇంటి దగ్గర నుండి నరసరావుపేట టూ వీలర్ మీద వెళుతుండగా దారిలో పోయినవి. దొరికినవారు ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియపరచగలరు.
99662 29291

(c) eenadu

ఈనాడు
పార్వతీపురం మన్యం

శుక్రవారం డిసెంబరు 19, 2025

అద్దె భవనంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఐటీఐ

రూ.40 కోట్లున్నాయి.. 16 ఏళ్లుగా స్థలమే లేదు..

అద్దె భవనంలోనే సాలూరు ఐటీఐ

న్యూస్‌టుడే, సాలూరు

ప్రభుత్వాలు మారుతున్నా పట్టణంలోని పారిశ్రామిక శిక్షణ సంస్థకు సొంత గూడు సమకూరడం లేదు. అయిదేళ్లలో ఇళ్ల స్థలాలు, స్మార్ట్ టౌన్‌షిప్‌లకు సుమారు వంద ఎకరాల వరకు కేటాయించారు. ఏటా వందల్లో విద్యార్థులకు సాంకేతిక విద్య అందించే ఐటీఐకి మాత్రం కనీసం రెండు ఎకరాల స్థలాన్ని సైతం కేటాయించలేదు.

పట్టణానికి ఐటీఐ మంజూరై 16 ఏళ్లు గడిచినా ఇప్పటికీ స్థలం కేటాయించక పోవడంతో వెంగళరాయ కాలనీలో ఉన్న ఓ అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ప్రాక్టికల్స్ చేసేందుకు సొంత నిధులతో షెడ్ నిర్మించి, యంత్ర పరికరాలు ఏర్పాటు చేసి శిక్షణ కొనసాగిస్తున్నారు. అయినప్పటికీ ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో దీన్ని బొబ్బిలి తరలించేందుకు ఉన్నతాధికారులు యోచిస్తున్నారు.

నిధులు వెనక్కు..

ఐటీఐ మంజూరైన తర్వాత భవన నిర్మాణానికి కేంద్రం రూ.5 కోట్ల నిధులు ఏడేళ్ల కిందట మంజూరు చేసింది. స్థలం కేటాయించక పోవడంతో నిధులు వెనక్కి పోయాయి. పారిశ్రామిక శిక్షణ సంస్థ ఉన్నతీకరణకు కేంద్రం ఈ ఏడాది రూ.40 కోట్లు కేటాయించింది. భవనం నిర్మాణం చేపట్టి, సాంకేతిక విద్యకు అవసరమైన సౌకర్యాలు, యంత్ర పరికరాలు, విద్యార్థులకు వసతి గృహం తదితరాలను ఏర్పాటు చేసుకోవచ్చు. ఇవన్నీ జరగాలంటే ముందు స్థలం కేటాయించాలి. లేదంటే ఉన్నతీకరణకు కేటాయించిన నిధులు సైతం వెనక్కిపోక తప్పదు.

కేటాయించాలని కోరాం.. ఐటీఐకి లెప్రసీ, వీఆర్ఎస్ కాలనీల్లో స్థలాలు కేటాయించాలని మంత్రి సంధ్యారాణి, రెవెన్యూ అధికారులను కోరాం. ఉన్నతీకరణకు నిధులు రూ.40 కోట్లు వచ్చాయి. స్థలం కేటాయిస్తే ఐటీఐ, హాస్టల్ నిర్మిస్తాం. నిర్వహణకు ప్రతి సంవత్సరం నిధులు మంజూరవుతాయి. విద్యార్థులకు పారిశ్రామిక శిక్షణతో పాటు నైపుణ్య, విశ్వకర్మ శిక్షణలు, డిప్లొమా కోర్సులు కూడా అందుబాటులోకి వస్తాయి.
– శ్రీనివాసాచారి, కన్వీనర్ ప్రిన్సిపల్, ప్రభుత్వ ఐటీఐ సాలూరు

అన్వేషణ సాగేలా ఆలోచించండి

23, 24 తేదీల్లో సైన్స్ ఫెస్ట్

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి, సృజనాత్మక ఆలోచనలు పెంపొందించేందుకు సీతంపేట బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఈ నెల 23, 24 తేదీల్లో అన్వేష-సైన్స్ ఫెస్ట్ నిర్వహించనున్నట్లు పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ చెప్పారు.

ఏడు థీమ్‌లు.. గ్రామ సమస్యలు-నా ఆవిష్కరణలు, స్థిరమైన భవిష్యత్తు కోసం ప్రకృతి ప్లస్ టెక్నాలజీ, ఆరోగ్యం-గ్రామీణ వైద్య ఆవిష్కరణ, భవిష్యత్తు పాఠశాలలు-అందరికీ సాంకేతికత, చిన్న రైతుల కోసం వ్యవసాయ సాంకేతికత, స్టార్ హిల్ ట్రాన్స్‌పోర్ట్, వ్యర్థాల నుంచి సంపద-పర్యావరణం, ఆవిష్కరణ వంటి ఏడు థీమ్స్‌తో ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నామన్నారు.

పోటీలు వీరికి.. జూనియర్ విభాగంలో 6, 7, 8 తరగతులు, సీనియర్ విభాగంలో 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొంటారన్నారు. ప్రతి పాఠశాల నుంచి కనీసం ఆరు ప్రాజెక్టులు రావాలన్నారు. దీనిలో పాల్గొనే విద్యార్థులు, గైడ్ ఉపాధ్యాయులు ముందు రోజే వేదిక వద్దకు చేరుకొని, పేర్లు నమోదు చేసుకొని, వారికి కేటాయించిన స్థలాలలో వారి ప్రాజెక్టును ప్రదర్శించాలన్నారు. దీనికి తొమ్మిది కమిటీలు వేసినట్లు తెలిపారు. డిప్యూటీ డీఈవో జి.రామ్మోహనరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పూల వాకిళ్లు.. అందాల లోగిళ్లు

ఆ మార్గంలో వెళ్లేవారికి ముద్దబంతులు ముచ్చటగొల్పుతాయి.. గులాబీలు గుబాళింపుతో మనసుకు ఆహ్లాదం పంచుతాయి.. చామంతులు చారడేసి కళ్లు చేసుకుని చూస్తుంటాయి.. వాకిళ్లన్నీ విరుల అందాలతో రంగుల ప్రపంచంలోకి ఆహ్వానం పలుకుతాయి. సాలూరు మండలంలోని కందులపదం-మావుడి గ్రామాలకు వెళ్లే రహదారిలో పలు ఇళ్ల వద్ద కనిపించే చిత్రాలు ఇవి. ఇతర జిల్లాల నుంచి వలస వచ్చి ఇక్కడ వ్యవసాయం చేస్తూ ఆ పొలాల మధ్యనే పలువురు ఇళ్లు కట్టుకుని ఉంటున్నారు. నివాస ప్రాంగణాలను పూల మొక్కలతో తీర్చిదిద్దుతున్నారు. ఇదేదో ఆదాయం కోసమో.. దేవుడి పూజ కోసమే కాదు. కేవలం అందం, అభిరుచి కోసం ఎంతో శ్రద్ధగా పెంచుతున్నారు. ఎటువంటి రసాయనాలు వాడకపోవడంతో పుష్పాలు సుమారు 15 రోజులపాటు వికసిస్తూ ఆ దారిన వెళ్లేవారిని ఆకట్టుకుంటున్నాయి.
– న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

మాజీ ఉప రాష్ట్రపతి రాక నేడు

విజయనగరం కంటోన్మెంట్: మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ శుక్రవారం విజయనగరం రానున్నారు. వాజ్‌పేయీ శతజయంతిని పురస్కరించుకుని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ తలపెట్టిన బస్సు యాత్రలో పాల్గొంటారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్‌వర్మ తెలిపారు. నగరంలోని గురువారం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం 3 గంటలకు వై కూడలి వద్ద వాజ్‌పేయీ కాంస్య విగ్రహావిష్కరణ అనంతరం ఎగ్జిబిషన్ మైదానంలో బహిరంగ సభ ఉంటుందన్నారు.

మేల్కొకపోతే.. కనుపాపకు ముప్పే..!

డిజిటల్ స్క్రీన్‌తో విద్యార్థుల్లో నేత్ర సమస్యలు

బాల్యం మసకబారుతోంది. తరగతి గదిలో బోర్డుపై, పుస్తకాల్లో అక్షరాలు కనపడక చిన్న వయసులోనే కళ్లజోళ్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కంటిపాపలపై డిజిటల్ స్క్రీన్ తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో దృష్టి లోపాలు పెరుగుతున్నాయి. జిల్లా అంధత్వ నివారణ సంస్థ చేపడుతున్న నేత్ర పరీక్ష శిబిరాల్లో ఆందోళన కలిగించే గణాంకాలు వెలుగు చూస్తున్నాయి. తల్లిదండ్రులు అప్రమత్తం కావాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

★ పార్వతీపురంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థి పుస్తకం చదివేందుకు ఇబ్బంది పడుతున్నాడు. తల్లిదండ్రులు వైద్యులను సంప్రదిస్తే కంటి చూపు మందగిస్తోందని అద్దాలు ఇచ్చారు.

★ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి వెనక బెంచీలో కూర్చున్నాడు. బోర్డుపై అక్షరాలు కనిపించక మాటిమాటికీ నిలబడి, ముందుకు వాలి చూడటం గమనించిన ఉపాధ్యాయుడు నేత్ర పరీక్షలు చేయించి అద్దాలు అవసరమని ఇప్పించారు.

ఎక్కువమందిపిల్లలను హైపర్ మెట్రోపియా, మయోపియా అనే రెండు రకాల దృష్టి లోపాలు వేధిస్తున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. వీడియో గేమ్స్, సెల్‌ఫోన్లు ఎక్కువ సమయం చూడటం తదితర కారణాలతో మయోపియాకు గురవుతారని, హైపర్ మెట్రోపియా వంశ పారంపర్యంగా వస్తుందని వైద్యులు చెబుతున్నారు.

జిల్లాలో..

✪ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు: 1,705
✪ విద్యార్థులు: 1.30 లక్షలు
✪ అద్దాలు అందజేత: 2,127 మందికి

✪ 2025లో నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించిన పాఠశాలల సంఖ్య: 1,015
✪ కంటి పరీక్షలు చేసింది: 85 వేల మంది విద్యార్థులకు..

✪ 2024లో జిల్లా అంధత్వ సంస్థ 675 స్కూళ్లలో శిబిరాలు నిర్వహించి 67,890 మంది విద్యార్థులను పరీక్షించింది. వీరిలో 1,880 మందికి అద్దాలు అందజేసింది.

జాగ్రత్తలు పాటిద్దాం?

★ పిల్లలకు తప్పనిసరి పరిస్థితుల్లో చరవాణులు ఇచ్చినా 15-20 నిమిషాల్లో వారి దృష్టి మార్చే ప్రయత్నం చేయాలి.

★ కంటి ఇబ్బందులు ఉన్నట్లు తెలిస్తే.. రోజూ ఆరుబయట 20 మీటర్ల దూరంలో ఉండే వస్తువులను 20 సెకన్ల పాటు చూపడం, మరో 20 సెకన్లు రెప్పలార్పేలా చూడటం మంచిది.

★ ఏ విటమిన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు ఇవ్వాలి. మసక వెలుతురులో చదవకుండా చూడాలి.

తరచూ తలనొప్పి వస్తోందంటే..

పిల్లలు చదివేటప్పుడు సరైన వెలుతురు ఉండేలా చూసుకోవాలి. డిజిటల్ బోర్డు దగ్గరగా ఉండకూడదు. టీవీని దగ్గర నుంచి చూడకూడదు. ఆరుబయట ఆడుకునేలా చేయాలి. పచ్చని వాతావరణంలో తిప్పాలి. మంచి పోషకాహారం ఇవ్వాలి. తరచూ తలనొప్పి వస్తుంటే వైద్యులను సంప్రదించాలి.
– నగేష్‌రెడ్డి, వైద్యాధికారి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ

108 రోజులు 113 లక్షలు

ఆర్టీసీ బస్సుల్లో మహిళల ప్రయాణం

స్త్రీశక్తి పథకం మహిళలకు బాసటగా నిలుస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అన్ని వర్గాల అతివలు వినియోగించుకుంటున్నారు. జిల్లా పరిధిలోని పార్వతీపురం, పాలకొండ, సాలూరు డిపోల్లో ఈ పథకం కింద రోజుకు రూ.25 లక్షల భారం ప్రభుత్వం భరిస్తోంది. అంటే నెలకు సుమారు రూ.7.5 కోట్లన్న మాట. – న్యూస్‌టుడే, కలెక్టరేట్ ప్రాంగణం

కూటమి ప్రభుత్వం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అతివలకు ఉచిత ప్రయాణం అందిస్తోంది. స్త్రీశక్తి పథకం అమలైన తర్వాత దసరా, దీపావళి పండగలు వచ్చాయి. ఆపై కార్తికమాసం రావడంతో ఆలయాలకు వెళ్లేందుకు వనితలు బస్సులనే వినియోగించారు.

64 శాతం వనితలే..

● పార్వతీపురం, పాలకొండ, సాలూరు డిపోల పరిధిలో 238 బస్సులున్నాయి. వీటిలో 188 స్త్రీశక్తి పథకానికి వినియోగిస్తున్నారు.
● ఆగస్టు 15 నుంచి నవంబరు 30 వరకు పరిశీలిస్తే.. 113 లక్షల మంది జిల్లాలో ప్రయాణించారు. అందులో 64 శాతం అంటే.. 71 లక్షల వరకు మహిళలే ఉన్నారు.
● 2025 జనవరి నుంచి ఆగస్టు వరకు ఓఆర్ 66 నుంచి 68 వరకు ఉండేది. ప్రస్తుతం 84 నుంచి 94 వరకు చేరుకుంది.
● గతంలో రోజుకు రూ.36 లక్షల నుంచి రూ.38 లక్షలు ఆర్టీసీకి ఆదాయం వచ్చేది. ఇప్పుడు రూ.40 లక్షల వరకు వస్తోంది. ఇందులో మహిళల వాటా సుమారు రూ.25 లక్షలు. దీన్ని ప్రభుత్వం భరిస్తోంది.
● బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య గతం కంటే పెరిగిందని, సాంకేతిక లోపాలు తలెత్తకుండా నడిపిస్తున్నామని జిల్లా ప్రజా రవాణా అధికారి వెంకటేశ్వరరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

డిపో	బస్సులు	స్త్రీశక్తికి కేటాయింపు
పార్వతీపురం	89	69
సాలూరు	69	58
పాలకొండ	80	61

పార్వతీపురం కాంప్లెక్స్‌లో ప్రయాణికుల రద్దీ

15లోగా అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి

రైల్వే స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఏడీఆర్ఎం శాంతారాం

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: అమృత్ భారత్ పథకంలో భాగంగా చేపట్టిన రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులను జనవరి 15లోగా పూర్తి చేయాలని వాల్తేరు అదనపు డివిజన్ రైల్వే మేనేజర్ (ఏడీఆర్ఎం) శాంతారాం ఆదేశించారు. గురువారం బెలగాం(పార్వతీపురం) రైల్వే స్టేషన్‌ను పరిశీలించి, ఇంజినీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. రూ.14 కోట్లతో స్టేషన్‌ను ఆధునికీకరిస్తున్నట్లు చెప్పారు. దివ్యాంగులకు ప్రత్యేక గదులు, మరుగుదొడ్లు, టికెట్ బుకింగ్ గది, నడక వంతెన, 4 లిఫ్టులు, వీఐపీ, సాధారణ విశ్రాంతి గదుల నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. సీనియర్ డీఎన్ రమణ, స్టేషన్ సూపరింటెండెంటు పి.శ్రీనివాసురావు తదితరులు ఉన్నారు.

● సంక్రాంతి నేపథ్యంలో హైదరాబాద్, విశాఖ నుంచి పార్వతీపురానికి ప్రత్యేక రైళ్లు నడపాలని డీఆర్‌సీసీ సభ్యుడు శ్రీహరి, సాలూరు రైలు బస్‌ను పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు వి.దాలినాయుడు, కొత్తవలస వద్ద అండర్ పాస్ వంతెన నిర్మించాలని ప్రజలు ఏడీఆర్ఎంను కోరారు.

నిధుల్లేకుండానే ముస్తాబులా చేయొచ్చు

మనసుంటే ప్రగతికి మార్గాలెన్నో: సీఎం

సమావేశంలో కలెక్టరు ప్రభాకరరెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి

పార్వతీపురం, న్యూస్‌టుడే: మన్యం జిల్లా కలెక్టర్ వినూత్నంగా రూపొందించిన 'ముస్తాబు' కార్యక్రమం తనను ఎంతగానో ఆకర్షించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన సమావేశంలో రెండో రోజు గురువారం.. వినూత్న కార్యక్రమాలతో ముందుకెళ్తున్న కలెక్టర్లను సీఎం ప్రశంసించారు. 'ముస్తాబు' కార్యక్రమం రూపకర్త, కలెక్టర్ ప్రభాకరరెడ్డిని అభినందించారు. ఏదైనా పని చేయాలంటే డబ్బుల ప్రస్తావన వస్తుందని, మనసుంటే ప్రగతికి ఎన్నో మార్గాలున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అని విద్యాలయాల్లో 'ముస్తాబు' అమలు చేయాలని ఆదేశించారు. పరిశుభ్రత అలవాటుగా మారితే రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల కుటుంబాల్లో సామాజిక మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పొగమంచు ప్రాణాలు ముంచు

న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం, పాచిపెంట

మునుపెన్నడూ లేనివిధంగా ఈ ఏడాది కనిష్ఠ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చల్లటి గాలులు వీస్తున్నాయి. వీటికితోడు పొగమంచు దట్టంగా కురుస్తోంది. దీంతో రహదారులు కనిపించని పరిస్థితి. మన్యం అటవీ, గాటీ ప్రాంతాలతో కూడుకున్నది కావడంతో ప్రమాదాలకు ఆస్కారం ఉంది. అందువల్ల వాహన చోదకులు జాగ్రత్తలు వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రమాదకర మలుపులు..

వేకువజామున పొగమంచు తీవ్రత అధికంగా ఉంటోంది. ఉదయం ఏడెనిమిది గంటల వరకు ఇదే పరిస్థితి. దీంతో వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలో సీతంపేట, పాచిపెంట, గుమ్మలక్ష్మీపురం తదితర ప్రాంతాల్లో మలుపులు అధికంగా ఉన్నాయి. మలుపులు వద్ద వాహనాలు సమీపానికి వస్తే గాని కనిపించడం లేదు. పాలకొండ, వీరఘట్టంలోనూ ఇంతే.

ఆంధ్ర-ఒడిశా ఘాట్ రోడ్డులో కురుస్తున్న పొగమంచు

చోదకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవీ

★ అత్యవసరమైతే తప్ప తెల్లవారుజాము ప్రయాణాలు చేయకపోవడం మంచిది. ★ ప్రయాణ సమయంలో తప్పనిసరిగా వాహనం లైట్లు వేయాలి. ★ పరిమిత వేగంతోనే ముందుకు సాగాలి. ★ అద్దాలు తరచూ శుభ్రం చేస్తుండాలి. ★ ఎదురుగా ఏమైనా వస్తున్నాయా అన్నది గమనిస్తూ ఉండాలి. ★ రహదారులకు ఆనుకుని వాహనాలు నిలిపి ఉంచుతారు. వాటి విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ★ రోజూ ప్రయాణించే ఆర్టీసీ డ్రైవర్లు మరింత జాగ్రత్తలు వహించాలి.

అప్రమత్తత అవసరం

శీతాకాలం కావడంతో పొగమంచు కురుస్తోంది. ఈ సమయాల్లో వాహనాల్లో ప్రయాణించేవారంతా కనీస జాగ్రత్తలు పాటించాలి. హెల్మెట్లు ధరించడం తప్పనిసరి. – ఎం.రాంబాబు, డీఎస్పీ

వెలుగులోకి వచ్చిన ఆరోపణలపై విచారణ

పార్వతీపురం: పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని వెలుగు 'గిరి యాజమాన్య ప్రాజెక్టు'లో 2016-18 మధ్య జరిగిన అవకతవకలకు సంబంధించిన విచారణ తుదిదశకు చేరింది. అప్పట్లో టీపీఎంయూ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద మొక్కల పెంపకాన్ని చేపట్టారు. ఇందులో నిధులు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణలొచ్చాయి. 'ఈనాడు' కథనాలు ప్రచురించింది. ఈ ఆరోపణలపై శాఖాపరమైన దర్యాప్తును పూర్తిచేసి, సంబంధిత ఏపీడీపై అభియోగాలు నమోదు చేశారు. విచారణాధికారిగా పార్వతీపురం డీఆర్‌డీఏ పీడీ సుధారాణిని నియమించారు. గురువారం ఈ మేరకు డీఆర్‌డీఏ పీడీ ఎదుట పూర్వ ఏపీడీ హాజరై, తాను ఎదుర్కొంటున్న ఆరోపణలకు సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని సుధారాణి ధ్రువీకరించారు.

32 మంది వ్యాయామ ఉపాధ్యాయులకు మెమోలు

సీతంపేట: సీతంపేట ఐటీడీఏ పరిధిలోని 32 గిరిజన సంక్షేమ ఆశ్రమ, గురుకులాల్లో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయు(పీడీ/పీఈటీలు)లకు జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి మెమోలు జారీ చేశారు. రోజువారీ శారీరక కార్యకలాపాలు(డైలీ ఫిజికల్ యాక్టివిటీస్) నిర్వహించడం లేదంటూ వివరణ కోరుతూ మెమోలు ఇచ్చారు. క్షేత్ర స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారా, లేదా.. అన్నది తెలుసుకోకుండా మెమోలు సరికాదని వ్యాయామ ఉపాధ్యాయులు, సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

905 కేంద్రాల్లో చుక్కల మందు

గోడపత్రికలు విడుదల చేస్తున్న డీఎంహెచ్‌వో, అధికారులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల 21న 905 కేంద్రాల్లో 0-5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కల మందు వేయనున్నట్లు డీఎంహెచ్‌వో భాస్కరరావు చెప్పారు. గురువారం అధికారులతో కలిసి అవగాహన గోడపత్రికలను ఆవిష్కరించారు. 99,507 మందికి చుక్కల మందు వేయాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ప్రయాణాల్లో ఉన్న పిల్లల కోసం బస్సు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్ల వద్ద కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. మారుమూల ప్రాంతాల వారి కోసం 42 మొబైల్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఇమ్యునైజేషన్ అధికారి విజయ మోహన్, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు,
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
9000866020
8008597609

రారండోయ్.. రోగులకు సేవ చేద్దాం!

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే.. మందులు, వైద్యులు, విభాగాలు ఇలా పలు విషయాలు తెలియక వచ్చేవారు తికమక పడుతుంటారు. పదుల సంఖ్యలో గదులు, విభాగాలు ఉండడంతో కొన్ని సందర్భాల్లో చదువుకునేవారే తడబడుతుంటారు.. ఇక నిరక్షరాస్యుల పరిస్థితి అగమ్యగోచరమే. ఇటువంటి వారికి సేవలు అందించేందుకు

హెల్పింగ్ హ్యాండ్స్ పేరిట.. పార్వతీపురం, సాలూరు, పాలకొండ, సీతంపేటతోపాటు పలు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు పూర్తి సహాయం అందించేందుకు .. ప్రతి రోగికి ఒక వాలంటీర్ ఉండేలా హెల్పింగ్ హ్యాండ్స్ పేరిట అధికారులు కార్యక్రమం రూపొందించారు. ఓపీ విభాగం నుంచి మందులు ఇచ్చేంత వరకు వాలంటీర్లు దగ్గరుండి సాయం చేస్తారు.

వీరికి ప్రాధాన్యం

★ సేవాభావం ఉన్న యువత ★ విద్యార్థులు ★ విశ్రాంత ఉద్యోగులు ★ స్వచ్ఛంద సేవకులు ★ రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు

వాలంటీర్లకు శిక్షణ

సేవ చేసేందుకు ఆసక్తి ఉన్నవారికి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ ఇస్తారు. సీపీఆర్, ప్రథమ చికిత్స చేయడంపై శిక్షణ ఉంటుంది.

వీరిని సంప్రదించాలి..: ఆసక్తి ఉన్నవారు సేవలు అందించేందుకు ముందుగా పేర్లను నమోదు చేసుకోవాలి. వీరంతా 94407 90117, 90081 08338, 81254 27469, 87903 83792 ఫోన్ నంబర్లలో సంప్రదించాలి.

ముందుకు రావాలి.. కార్యక్రమానికి స్వచ్ఛంద సేవకులు ముందుకు రావాలి. ఇది చాలామందికి ఉపయోగపడుతుంది. – కడియం చిరంజీవి, సూపరింటెండెంట్, పాలకొండ

అయిదు తరగతులకు ఒకటే గది(తి)!

సాలూరు మండలం తుండ పంచాయతీ చిన ఊటగెడ్డ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఇది. ఒకటే తరగతి గదిలో ముగ్గురు ఉపాధ్యాయులు, 40 మంది విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు. ఉన్న ఆ గది కూడా శిథిలావస్థకు చేరడంతో వీటిల్లో ఒక తరగతి అప్పుడప్పుడు వరండాలో నిర్వహిస్తున్నారు. ఆరు నెలల క్రితం రూ.13 లక్షలు తరగతి గది నిర్మాణానికి మంజూరు కాగా ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. గది త్వరితగతిన అందుబాటులోకి తీసుకువస్తామని ఎస్ఎస్ఏ ఏఈ కొల్లి త్రినాథ తెలిపారు.
– న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

VIGNAN's INSTITUTE OF INFORMATION TECHNOLOGY (AUTONOMOUS)
Accredited by NAAC with 'A+' Grade (CGPA of 3.40/4.00)
DUVVADA, VISAKHAPATNAM
website: vignaniit.edu.in

WALK-IN - INTERVIEW

Head - HR, 01 No. Annual Package: ₹8.0 LPA - 12.0 LPA
Essential : MBA / PGDM in HR; 8-12 years HR experience; Strong knowledge of recruitment, payroll & labour laws; Good leadership and communication skills.

HR Executives, 04 Nos. Annual Package: ₹3.6 LPA - 6.0 LPA
Essential : MBA / PGDM in HR, 2-4 years experience, Good in Documentation, MS Office & Recruitment

Head - Marketing, 01 No. Annual Package: ₹8.0 LPA - 12.0 LPA
Essential : MBA / PGDM in Marketing, 5-8 years experience in Marketing or Admissions, Strong communication & Presentation skills

Marketing Executives, 04 Nos. Annual Package: ₹2.4 LPA - 4.8 LPA
Essential : Any Degree (MBA Marketing Preferred), 1-3 years Experience in Marketing, Good Communication & Field-Work skills

Venue:
On 20-12-2025 (Saturday) SVN Lake Palace in Vizianagaram, Balaji Nagar, Vizianagaram.
On 21-12-2025 (Sunday) Varam Residency: Day & Night Junction, Srikakulam.

Timings: 10AM to 4PM
Principal

For further contact details: 90006 43259

(c) eenadu

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లోకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కులో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు.. www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి.** కాల్ సెంటర్ నంబర్: 76598 76598

విజయనగరంలోని ఎస్ఎంబీ చర్చిలో గురువారం రాత్రి క్రిస్మస్ ముందస్తు వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువతులు నృత్యాలతో అలరించారు. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

టెట్ మినహాయించాలని నిరసన

విజయనగరంలోని కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయవృత్తిలోకి 2010 ముందు వచ్చినవారిని టెట్ నుంచి మినహాయించాలని, పదో తరగతి వంద రోజుల ప్రణాళికలో ఉన్న అసంబద్ధ విధానాలను రద్దు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏవీఆర్‌కే. ఈశ్వరరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు రమేష్ పట్నాయక్, రాష్ట్ర నాయకురాలు కె. విజయగౌరి డిమాండు చేశారు. గురువారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆదివారాలు, సెలవు రోజుల్లో తరగతులను రద్దు చేయాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కె. శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

కొత్త కానిస్టేబుళ్లకు శిక్షణ

మహిళలకు ఒంగోలు.. పురుషులకు చిత్తూరు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: కొత్త కానిస్టేబుళ్లకు ఈనెల 22 నుంచి శిక్షణ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి విజయనగరం జిల్లాకు ఎంపికైన 133 మంది పురుష, మహిళా అభ్యర్థులు ఈనెల 20న నగరంలోని పోలీసు కార్యాలయానికి ఉదయం 8 గంటలకు రావాలని ఎస్పీ దామోదర్ సూచించారు. విలువైన వస్తువులను తీసుకు రావొద్దన్నారు. అయిదు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, రెండు స్టాంప్ సైజ్ కలర్ ఫొటోలు, ఒరిజినల్ ధ్రువపత్రాలు, నాన్ జ్యుడీషియల్ బాండు, రెండు దుప్పట్లు, రూ.10 వేలు(తిరిగి జమ చేసే నగదు) తీసుకురావాలన్నారు. పురుషులను చిత్తూరుకు, మహిళలను ఒంగోలు పీటీసీకి పంపుతామన్నారు. జిల్లా పరిధిలోని మిగిలిన అభ్యర్థులు ఎంపికైన ఇతర జిల్లాలకు వెళ్లాలని సూచించారు.

పోలింగ్ బూత్ స్థాయిలో ప్రతినిధులను నియమించాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి పోలింగ్ బూత్‌కు పార్టీ తరఫున ఒక ప్రతినిధి(ఏజెంట్/బీఎల్వో)ని నియమించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి మురళి సూచించారు. నగరంలోని తన ఛాంబర్లో గురువారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. నియోజకవర్గానికి చెందిన వారిని ఆ నియోజకవర్గం పరిధిలో ఎక్కడైనా నియమించుకునే అవకాశం ఉందన్నారు. ఓటర్ల మార్పులు, చేర్పులు, తొలగింపులకు ఎప్పుడైనా దరఖాస్తు చేయవచ్చన్నారు.

అటకెక్కిన 'ప్రయోగం'

ఓ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు

- తనిఖీలకు సిద్ధమైన ఇంటర్‌బోర్డు
- 21 నుంచి కార్యాచరణ

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

ఇంటర్ పరీక్షలకు ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. ముందుగా ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నారు. జనవరి 27 నుంచి వృత్తివిద్యాకోర్సుల వారికి, ఫిబ్రవరి ఒకటి నుంచి జనరల్ విద్యార్థులకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కార్పొరేట్, ప్రైవేటు కళాశాలల్లో ఏర్పాట్లు పరిశీలించేందుకు ఇంటర్‌బోర్డు తనిఖీలకు సిద్ధమవుతోంది. ఈనెల 21 నుంచి ల్యాబ్‌లను పరిశీలించనుంది. పరికరాలు ఉన్నాయా లేవా.. ఎంత మేర చేయగలుగుతున్నారు.. తరగతుల నిర్వహణ తదితర అంశాలపై ఆరా తీయనున్నారు.

ప్రధాన సమస్యలివీ..

❖ ఒక సబ్జెక్టుకు వారంలో రెండు పీరియడ్లు కేటాయించాలి. కార్పొరేట్, ప్రైవేటు కళాశాలలు పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి ❖ జేఈఈ, నీట్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు సమయం చాలదన్న భావన నెలకొంది. అందుకే విద్యాసంవత్సరంలో పది నెలలు సమయం కేటాయిస్తున్నారు. అయినా మార్పు లేదు. ❖ కొన్నిచోట్ల ప్రయోగశాలలున్నా, ల్యాబ్‌ల్లోకి తీసుకెళ్లడమే అరుదు. పరీక్షల సమయంలో యాజమాన్యాలే చూసుకుంటాయన్న ధీమాతో అధ్యాపకులు సైతం పట్టించుకోవడం లేదు.

ముట్టజెప్పాల్సిందే..

జిల్లాలో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులతో ప్రయోగాలు నిర్వహించే విషయంలో ప్రభుత్వ, ప్రైవేటులో వ్యత్యాసం కనిపిస్తోంది. కార్పొరేట్‌లో ఈ వ్యవహారమంతా డబ్బుతో ముడిపడి ఉంటోంది. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. మరోవైపు ఈ ఏడాది ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రయోగాలకు సంబంధించిన కరదీపికలను తొలిసారిగా అందజేశారు. పరికరాలు, వినియోగించడం, ఉపయోగం తదితర అంశాలను అందులో పేర్కొన్నారు.

జిల్లాలో ఇలా..

- ప్రయోగ పరీక్షల కేంద్రాలు: 98
- రాయనున్న విద్యార్థులు 15,158
- బైపీసీ: 4,027
- ఎంపీసీ: 11,131

'ప్రైవేటు విద్యార్థులకు నష్టం జరగకుండా ఉండాలన్నదే మా ఆలోచన. తనిఖీల నివేదిక ఆధారంగానే తదుపరి విద్యాసంవత్సరంలో అనుమతులు మంజూరు చేస్తాం' అని **ఇంటర్మీడియట్ అధికారి తవిటి నాయుడు** తెలిపారు.

ఎట్ హోమ్‌లో ఎట్టా ఉండేది?

కళాశాల వసతి గృహంలో సమస్యలు

విద్యార్థినులకు ఆహారం కరవు

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల వారు తమ పిల్లలను చదివించుకోలేరు. ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించే అవకాశం ఉన్నా రాకపోకలు, ఆహారం తదితర విషయాల్లో ఇబ్బంది పడుతుంటారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు గతంలో ప్రభుత్వం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లో **కాలేజీ ఎట్ హోమ్** పేరుతో వసతిగృహాలను ఏర్పాటు చేసింది. విజయనగరంలోని ఎంఆర్ కళాశాల సమీపంలో కొన్నేళ్లుగా నడుస్తోంది. నిర్వహణ లేకపోవడంతో విద్యార్థినులు సమస్యల నడుమ చిక్కుకున్నారు.

30 మంది వరకు..

ఇక్కడ 30 మంది వరకు ఉండేందుకు అవకాశముంది. ప్రస్తుతం 17 మంది కొనసాగుతున్నారు. కళాశాలలయ్యాక ఇక్కడకు వచ్చి ఉండొచ్చు. ఈ హోమ్‌లో మ్యాట్రిన్, ఆయా ఉన్నారు. సకాలంలో భోజనం అందడం లేదని విద్యార్థినులు చెబుతున్నారు. తాగునీరు సైతం సక్రమంగా చేరడం లేదు. గతంలో కేటాయించిన అద్దె భవనం శిథిలస్థితికి చేరింది. నిర్వహణ లేకపోవడంతో గోడలన్నీ దెబ్బతిన్నాయి. స్లాబు పెచ్చు లూడుతోంది. కిటికీలు, తలుపులదీ అదే దుస్థితి. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

శిథిలావస్థకు చేరిన భవనం

అందని భోజనం..

గతంలో ఉన్న హోమ్ సూపరింటెండెంట్ ఈ ఏడాది సెప్టెంబరులో పదవీ విరమణ పొందారు. అప్పటి నుంచి జీతాలు లేక సొంత నిధులను ఖర్చు చేస్తున్నామని సిబ్బంది చెబుతున్నారు. జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం దక్కలేదని వాపోతున్నారు. దీంతో మెనూ ప్రకారం ఆహారం అందించలేక పోతున్నామన్నారు.

ఆకలితో కళాశాలలకు..

15 రోజుల ముందు వరకు ఆయానే వండే వారు. సమస్యను మ్యాట్రిన్ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో తాజాగా వంట మహిళను నియమించారు. ఉదయం 8 గంటలకు అల్పాహారం పెడతారు. కొన్నిసార్లు ఆలస్యమవుతుండడంతో కళాశాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నాం. మధ్యాహ్నం, రాత్రి వేళా ఇదే పరిస్థితి. **- అశ్విని, విద్యార్థిని**

కాపలాదారు లేరు..

నేను డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాను. మూడేళ్ల నుంచి ఇక్కడ కాపలాదారును నియమించలేదు. రాత్రి వేళల్లో భయం వేస్తోంది. రక్షణ లేకపోవడంతో గేట్లకు తాళాలు వేస్తున్నాం. అత్యవసర పరిస్థితుల్లో మ్యాట్రిన్‌ను సంప్రదిస్తున్నాం. **- రమ్య, విద్యార్థిని**

కొత్త భవనంలోకి..

భవనం శిథిలావస్థకు చేరినట్లు గుర్తించాం. ఎంఆర్ కళాశాల దగ్గర్లో కొత్త భవనాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం అక్కడ రెగ్యులర్ సిబ్బంది లేరు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం. సూపరింటెండెంట్ స్థానంలో కొత్తగా అధికారిని నియమించినా ఆమె సెలవులో ఉన్నారు. విద్యార్థినులకు ఇబ్బంది లేకుండా చూస్తాం.

– టి.విమలారాణి, ఐసీడీఎస్ పీడీ

జాతీయస్థాయికి మన అశ్విని

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడిలోని గోదావరి దేవి సరాఫ్ సీనియర్ సెకండరీ పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని ఎం.అశ్విని అండర్-14 బాలికల విభాగంలో జాతీయస్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ బి.రవి తెలిపారు. కడపలో 2026 జనవరిలో జరగనున్న పోటీల్లో రాష్ట్రం తరఫున పాల్గొంటుందన్నారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి టోర్నమెంటులో జిల్లా జట్టుకు సారథ్యం వహించి ప్రతిభ చూపడంతో ఈ అవకాశం దక్కిందన్నారు.

పారా పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఇద్దరి ఎంపిక

విజయనగరం బాబామెట్ట న్యూస్‌టుడే: ఉత్తరాఖండ్‌లో జనవరి 16 నుంచి 18 వరకు జరిగే పారా(దివ్యాంగుల)పవర్ లిఫ్టింగ్ జాతీయస్థాయి పోటీలకు రాష్ట్రం నుంచి అయిదుగురు క్రీడాకారులు అర్హత సాధించారని పారా క్రీడల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వి.రామస్వామి తెలిపారు. వారిలో ఇద్దరు వి.సతీష్ కుమార్ సాహూ(పార్వతీపురం), టి.గౌతమి(అయ్యన్నపేట, విజయనగరం) ఉమ్మడి జిల్లాకు చెందిన వారున్నారన్నారు. ఇటీవల విజయనగరం వేదికగా జరిగిన రాష్ట్రస్థాయి టోర్నమెంటులో స్వర్ణ పతకాలు సాధించడంతో ఈ అవకాశం దక్కిందన్నారు. క్రీడాకారులను జిల్లా గౌరవాధ్యక్షుడు కె.దయానంద్ తదితరులు అభినందించారు.

క్రీడాకారులతో నిర్వాహకులు

బస్తా కోసం బారులు

జిల్లాలో యూరియా కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. ఖరీఫ్‌లో ఎరువు సరిపోక రైతులు ఇబ్బంది పడ్డారు. తాజాగా మరోసారి కార్యాలయాల ముందు బారులుదీరుతున్నారు. గరివిడి మండలానికి వచ్చిన 120 మెట్రిక్ టన్నుల సరకును 16 రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తామని వ్యవసాయాధికారులు ప్రకటించడంతో గురువారం ఉదయం నుంచే పడిగాపులు కాశారు. గెడ్డపువలసలో ఇలా పెద్దఎత్తున కనిపించారు. – న్యూస్‌టుడే, గరివిడి

20న నగరంలో ధ్యాన దినోత్సవం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఈనెల 20న బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సేవా కేంద్రాల ఇన్‌ఛార్జి, రాజయోగిని బీకే.అన్నపూర్ణ తెలిపారు. గురువారం నగరంలోని శాఖ కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రపంచ శాంతి, ఐక్యత, స్నేహం, వ్యక్తిత్వ వికాసం, మానసిక పరివర్తన లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన యువత, విద్యార్థులు, సేవాకేంద్రాల అభ్యాసకులు పెద్దఎత్తున పాల్గొంటారని చెప్పారు. సాధారణ ప్రజలు ఆరోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 4.30 మధ్యలో హాజరవ్వాలని సూచించారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	132	234	244

APS RTC
టెండరు ప్రకటన
పల్లె వెలుగు
పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని వివిధ డిపోలకు సంబంధించిన బస్ స్టేషన్‌లలో స్టాల్స్/ షాపులు, ఖాళీ స్థలములలో వ్యాపారములు చేసుకొనుటకు అనుభవము, ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు, సంస్థలు, కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో తేది.20-12-2025 నుండి తేది.05-01-2026 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.06-01-2026న ఉ॥10.30 గం॥ల నుండి మ॥2.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, పార్వతీపురం నందు ఏర్పాటు చేసిన టెండరు డాక్సులో వేయవలెను. ఆదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.
నెం.M1/437(5)/2025-DPTO/PPM, తేది:17-12-2025 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, పార్వతీపురం, పార్వతీపురం మన్యం జిల్లా.

వినతం.. పార్వతీపురం: ఎమ్మెల్యే విజయచంద్ర అమరావతిలో మంత్రి నారాయణను మర్యాద పూర్వకంగా కలిసి, నిధులు కోరారు.

EENADU Classifieds

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ గాయత్రీ జోతిష్యం. 25 సం VZMలో స్థిరపడి ఉన్నారు. విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం, మీకు ఎటువంటి సమస్యలున్నా ✆ 9701778711.

REAL ESTATE

PLOT FOR SALE

విజయనగరం నుండి వైజాగ్ వెళ్ళు NH-26 కు ప్రక్కన, రాయపూర్ హైవేకు దగ్గర్లో, ఎయిర్ పోర్టుకు వెళ్ళు 80ft రోడ్డుకు ఆనుకొని VMRDA & RERA అనుమతులు కలిగిన లేఅవుట్‌లో 24 గం॥ సెక్యూరిటీతో అన్ని సౌకర్యాలు కలిగిన ఇండ్ల స్థలములు డైరెక్ట్ కంపెనీ ధరకు అమ్మబడును. ఈ ఆఫర్ సేల్స్ సంక్రాంతి వరకు మాత్రమే. సంప్ర: 9502911068/ 8883375999.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

రామభద్రాపురం (కాంప్లెక్స్‌కు 2km) - బొబ్బిలి రోడ్డులో ఎర్రచందనం మొక్కలతో ఫామ్ ల్యాండ్ సైట్స్ అమ్మకం. భవిష్యత్తుకు మెరుగైన పెట్టుబడి. డైరెక్ట్ ఓనర్. 9989773031

KVR Estates విజయనగరం టౌన్ రామనారాయణం టెంపుల్ వద్ద KVR Lake Viewలో ఈస్ట్ ఫేసింగ్ విల్లా ప్లాట్స్ అమ్మకం. ✆ 9493707594.

LEASE

విజయనగరం టౌన్, RKటౌన్‌షిప్ నందు 980 S.Yd., 880 S.Yd. లీజుకు ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్రదించగలరు ✆ 7382941809.

JOBS

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు యువతీ, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

ప్రైవేట్ బ్యాంక్స్, హాస్పిటల్స్, రైల్వే, ఎయిర్‌పోర్ట్ కాంట్రాక్టర్స్ వద్దకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, టెల్లర్స్, క్యాషియర్స్, హెల్పర్స్, సెక్యూరిటీ సేఫ్టీ & ఫైర్. జీ: 20K to 40K. 9573635594, 9121044796.

ప్రముఖ సంస్థ నందు OMS కేటగిరిలో వర్క్ చేయుటకు 25సం॥లోపు యువతీ, యువకులు కావలెను. Q:7th - డిగ్రీ (PF) స్టైఫండ్ 10Kto35K ఫ్రీ రూం, ఫీజు లేదు. ✆ 9398756906.

VZM 90 రోజులు ఉచితంగా ఎలక్ట్రానిక్స్ & హార్డ్‌వేర్ సెక్టార్‌లో ట్రైనింగ్‌తోపాటు ఉద్యోగం కల్పించబడును. SSC (Pass), Inter, డిగ్రీ, ITI (Pass/Fail) Age: 18 to 35 ✆ 7036406699, 9493359472.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం|| డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కుటుంబాల లెక్క పక్కా!

ఏకీకృత సర్వేకు శ్రీకారం

న్యూస్‌టుడే- రాజాం

పదే పదే సర్వేలతో పనిలేకుండా సమగ్రంగా వివరాలు సేకరించేందుకు ఏకీకృత సర్వేకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్రామ, వార్డు సచివాలయాలకు బాధ్యత అప్పగించింది. జనవరి 12వ తేదీ నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ ప్రకటించింది. ప్రతి కుటుంబంలోని సభ్యులందరి వివరాలు సేకరించి, తగిన ఆధారాలను అప్‌లోడ్ చేయనున్నారు. ఉదాహరణకు సొంత ఇల్లు అని నమోదు చేస్తే.. దానికి సంబంధించిన దస్తావేజులు, ఇంటి పన్ను, ఇతర ఆధారాలు జతచేయాలి. వివరాలన్నీ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే యాప్(యూఎఫ్ఎస్)లో నమోదు చేయాలి. కుటుంబంలోని సభ్యులందరి ధ్రువీకరణ తీసుకుంటారు. ముఖచిత్రం లేదంటే ఓటీపీ ద్వారా ధ్రువీకరిస్తారు.

జిల్లాలో సచివాలయాలు: 626
గ్రామీణం: 530, పట్టణం: 96
కుటుంబాలు: 6,24,205

ఒకొక్కరికీ 200 కుటుంబాలు..

సచివాలయాల ఉద్యోగుల్లో ఒక్కొక్కరూ 200 నుంచి 250 కుటుంబాల వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. సర్వే బాధ్యత మొత్తాన్ని ప్రభుత్వం వారిపైనే పెట్టింది. ఎంపీడీవో, ఉప ఎంపీడీవో, పురపాలిక కమిషనర్లు పర్యవేక్షిస్తారు. ఏఎన్ఎంలను భాగస్వామ్యం చేయాల్సి ఉన్నా.. ఈనెల 21న పల్స్‌పోలియో కార్యక్రమం ఉండడంతో మినహాయించారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డును అందిస్తారు. భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలకు ఈ కార్డు కీలకం కానుంది.

ప్రజా మద్దతు కీలకం..

సర్వే సజావుగా సాగాలంటే ప్రజా మద్దతు కీలకం. ఏం వివరాలు చెబితే ఏం జరుగుతుందోనని చాలామంది భయపడుతుంటారు. దస్తావేజులు, ధ్రువీకరణ పత్రాలు వంటి ఆధారాలు చూపాల్సి ఉండడంతో మరిన్ని అనుమానాలు లేవనెత్తే అవకాశాలు లేకపోలేదు. ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించాలని అధికారులు ఇప్పటికే సచివాలయ ఉద్యోగులకు సూచించారు. పక్కాగా ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేకాధికారిణి రోజారాణి తెలిపారు.

7 గ్రామాలు.. 537.54 ఎకరాలు

పోలవరం కాలువ నిర్మాణానికి భూసేకరణలో కదలిక

న్యూస్‌టుడే, కొత్తవలస

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకంలోని కాలువ (పోలవరం ఎడమ కాలువ) నిర్మాణానికి ప్రతిపాదిత భూముల సేకరణ ప్రక్రియ మళ్లీ తెరపైకి వచ్చింది. జిల్లాలోని కొత్తవలస మండలంలో సర్వేపై భూసేకరణ అధికారులు స్థానిక తహసీల్దారు(ఎఫ్ఏసీ) సునీతతో చర్చించారు. ఈ కాలువ కోసం గతంలోనే భూములను గుర్తించారు. సర్వే చేసి మార్కింగ్ కూడా చేశారు. కొన్ని గ్రామాల్లో రైతులతో అధికారులు సమావేశాలు నిర్వహించారు. బహిరంగ మార్కెట్ ధర మేరకు పరిహారం చెల్లించాలని అప్పట్లో అన్నదాతలు డిమాండు చేశారు. ప్రభుత్వ ధరకు మూడురెట్లు అదనంగా చెల్లిస్తామని అధికారులు చెప్పినా, సమ్మతించకపోగా భూమికి భూమి ఇవ్వాలని డిమాండు చేశారు. వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో రామలింగపురం, దేవాడ రెవెన్యూలో జగనన్న కాలనీలకు కేటాయించిన స్థలాల్లో ఈ కాలువపై సర్వే జరగడంతో కాలనీల నిర్మాణాలు ఆపేశారు. అప్పటికే కొందరు పునాదులు తీశారు. సుజల స్రవంతి కాలువ నిర్మాణం విషయంలో వైకాపా ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించడంతో భూసేకరణ నిలిచిపోయింది.

గ్రామసభలతో ప్రక్రియ ప్రారంభం

భూసేకరణకు సంబంధించి సబ్‌డివిజన్ పనులు ప్రారంభమయ్యాయి. ముందుగా ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ సాగనుంది. భూసేకరణ అధికారులు గ్రామసభలు నిర్వహించి ప్రక్రియ మొదలుపెడతారు. కొత్తవలస మండలంలో ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇప్పటికే సంబంధిత అధికారులు మమ్మల్ని సంప్రదించారు' అని కొత్తవలస తహసీల్దారు సునీత 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

ప్రతిపాదనలు ఇలా..

కాలువ నిర్మాణం కోసం కొత్తవలస మండలంలోని ఏడు రెవెన్యూ గ్రామాల పరిధిలో మొత్తం 537.54 ఎకరాల భూసేకరణకు ప్రతిపాదించారు. ఇందులో కొంత ప్రభుత్వ భూమి ఉంది. దేవాడలో 144.81 ఎకరాలు, చీడివలస- 130.42 ఎకరాలు, చీపురువలస - 95.97 ఎకరాలు, రామలింగపురం- 84.25 ఎకరాలు, గులివిందాడ- 41.69 ఎకరాలు, దెందేరు- 26.35 ఎకరాలు, సంతపాలెం రెవెన్యూలో 14.05 ఎకరాలు సేకరించనున్నారు.

కడుపునొప్పి తాళలేక మహిళ ఆత్మహత్య

గేదెల లక్ష్మి (పాతచిత్రం)

సీతంపేట, న్యూస్‌టుడే: కడుపునొప్పి తాళలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన సీతంపేట మండలంలో జరిగింది. ఎస్సై మస్తాన్ వివరాల ప్రకారం.. అంబలగండికి చెందిన జి.లక్ష్మి(40) గైనిక్ సమస్య కారణంగా కొన్నేళ్లుగా కడుపు నొప్పితో బాధ పడేవారు. ఆసుపత్రులకు వెళ్లినా తగ్గకపోవడంతో ఈ నెల 15న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు వెంటనే సీతంపేటలోని ప్రాంతీయాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. ఆమెకు భర్త శోభన్‌బాబు, ముగ్గురు పిల్లలున్నారు. మృతితో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ఐటీడీఏ అంబులెన్స్‌లో స్వగ్రామానికి తరలించామని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: దత్తిరాజేరు మండలంలోని ఎం.లింగాలవలసలో ఈ నెల 12న ట్రాక్టరు ఢీకొన్న ఘటనలో గాయపడిన అలజంగి సన్యాసప్పుడు(55) విశాఖలోని కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని పెదమానాపురం ఎస్సై జయంతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన ఇనుముల సత్యనారాయణ నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడపడం వల్ల తన తండ్రి మృతిచెందినట్లు కుమారుడు అలజంగి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

15 ఎకరాల్లో చెరకు పంట దగ్ధం

రేగిడి, న్యూస్‌టుడే: పక్క పొలాల్లోని రైతులు పంట వ్యర్థాలకు పెట్టిన నిప్పు వ్యాపించి, 15 ఎకరాల్లో చెరకు పంట దగ్ధమైన ఘటన గురువారం రేగిడి మండలంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో లావేటి విష్ణుమూర్తి, ఎం.సన్యాసినాయుడు, జె.సాయిరాం, జె.సింహాద్రి, కె.గోవింద, ఎం.వెంకటప్పలనాయుడు తదితర 15 మంది అన్నదాతలకు చెందిన తోటలు కాలిపోయాయి. బాధితులు పాలకొండ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఆర్ఐ గిరి సిబ్బందితో కలిసి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఆస్తి నష్టం రూ.6 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.

రైల్వేస్టేషన్ కూడలిలో గంజాయి పట్టివేత

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని రైల్వేస్టేషన్ కూడలిలో రెండు కిలోల గంజాయితో కర్ణాటకకు చెందిన పవన్‌కుమార్, మోహన్ సాయిను గురువారం అరెస్టు చేసినట్లు సీఐ సతీష్‌కుమార్ తెలిపారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అదుపులోకి తీసుకుని విచారించగా సరకు దొరికిందన్నారు. అరెస్టు చేశామని, బయట రాష్ట్రానికి చెందిన వ్యక్తులు కావడంతో అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు.

(c) eenadu

టైర్లు దిగిపోతాయి.. కాళ్లు కదలనంటాయి

పుట్టూరు సచివాలయం పక్కనే ఉన్న రోడ్డును బురద వీడడం లేదు. ఈ మార్గంలోనే కాలనీ ఇళ్లు, సచివాలయ గోదాము, పంట పొలాలు, కల్లాలకు నిత్యం ప్రజలు వెళ్తుంటారు. బురదగా ఉండటంతో వాహనాల టైర్లు దిగిపోతున్నాయని చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని ఉప ఎంపీడీవో పాపారావు 'న్యూస్‌టుడే'తో అన్నారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

వ్యర్థాలతో నిండి.. అధ్వానంగా మారి

జియ్యమ్మవలస మండలంలోని చినమేరంగి బస్టాండు సమీప అల్లువాడ గ్రామానికి వెళ్లే మార్గంలో చినచెరువు వద్ద నిత్యం కోళ్ల వ్యర్థాలు, చెత్త వేస్తున్నారు. నెలల తరబడి అలా ఉండిపోవడంతో దుర్గంధం వ్యాపిస్తోంది. వ్యర్థాలు చెరువులో చేరి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కె.ధర్మారావు పేర్కొన్నారు.
– న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

సార్.. అనుసంధానం మరిచారా?

కురుపాం మండలం ఒబ్బంగి పంచాయతీ లిక్కిడి గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మించి, అనుసంధానం చేయలేదు. దీంతో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులు

పడుతున్నారు. రాత్రి సమయంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎంపీడీవో జె.ఉమామహేశ్వరిని వివరణ కోరగా.. వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

రహదారికి మోక్షం ఎప్పుడో?

మండలంలోని సీపీస్సీ రహదారి నుంచి జంపరకోటకు వెళ్లే రహదారికి ఏళ్లు గడుస్తున్నా మోక్షం కలగడం లేదు. ఏడు కిలోమీటర్ల ఉన్న ఈ రోడ్డుకు మూడేళ్ల కిందట రూ.3.50 కోట్లు మంజూరు చేశారు. ఈ మేరకు గుత్తేదారు పనులు ప్రారంభించారు. కొన్నిరోజుల తర్వాత మధ్యలోనే నిలిపేశారు. దీంతో రోడ్డు రాళ్లు తేలి ప్రమాదకరంగా మారింది. మరో పది రోజుల్లో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్‌అండ్‌బీ జేఈ కిరణ్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి

సీతంపేట, న్యూస్‌టుడే: పర్యాటకులను ఆకర్షించేలా ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. జగతిపల్లి వ్యూ పాయింట్, దోనుబాయి దరి సున్నపుగెడ్డ జలపాతం, చంద్రమ్మతల్లి ఆలయం, పొల్ల వ్యూ పాయింట్‌ను గురువారం ఆయన సందర్శించారు. జగతిపల్లి వ్యూ పాయింట్ పనులు పునఃప్రారంభించేందుకు, సున్నపుగెడ్డ జలపాతం వద్ద అభివృద్ధి పనులు జరిపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ★ జగతిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, సచివాలయాన్ని కూడా ఆయన తనిఖీ చేశారు.

జగతిపల్లి వ్యూ పాయింట్ వద్ద పీవో

భామినిలో సమస్యలా.. ఫోన్ చేయండి

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

భామిని మండలం పరిధిలో ఉన్న మీ గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు వేధిస్తున్నాయా?, తాగునీరు సక్రమంగా అందడం లేదా, వీధి దీపాలు వెలగడం లేదా, రహదారి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారా? గ్రామ సచివాలయాల్లో సేవలు సక్రమంగా అందడం లేదా తదితర సమస్యలు ఉంటే నేరుగా ఎంపీడీవో ఎస్.వసంతకుమారి దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' మీకు కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా నిర్దేశించిన సమయంలో ఫోన్ చేయడమే.

తేదీ: 20.12.2025 (శనివారం), సమయం ఉదయం 10.30 నుంచి 11.30 గంటల మధ్య
సంప్రదించాల్సిన నంబరు: 87900 07124
– న్యూస్‌టుడే, భామిని

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? సీతానగరం గూడెం వీధిలోని కాలువలు పూడికతో నిండిపోయి దుర్వాసన వస్తున్నాయి. – **రామారావు, స్థానికుడు** ★ పూడికతీత పనులు చేపడతాం. – **సురేష్, ఈవో** – న్యూస్‌టుడే, సీతానగరం

? వలసబల్లేరు పంచాయతీ కేంద్రంలో వీధి కాలువలు లేకపోవడంతో ఇళ్ల వాడుక నీరు, మురుగు పేరుకుపోయింది. – **రాజు, స్థానికుడు** ★ కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. దోమల మందు పిచికారీ చేయిస్తాం. – **ఉమామహేశ్వరి, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

? తుమరాడ-వెంగాపురం రోడ్డు గోతులతో నిండి ఉంది. – **తిరుపతిరావు** ★ అధికారుల దృష్టికి తీసుకెళ్తాను. –**వెంకటినాయుడు, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, బలిజిపేట

హలో.. వినపడట్లేదు!

సంకేతాలందక గిరిజనులు సతమతం

ముందుకు కదలని సెల్ టవర్ల నిర్మాణం

వలసబల్లేరులో సంకేతాలు అందక అలంకారప్రాయంగా టవర్

ఏజెన్సీలో మారుమూల ప్రాంతాలకు సమాచార, అంతర్జాల సౌకర్యాలను కల్పించేందుకు కేంద్రం సెల్ టవర్లను మంజూరు చేసింది. పార్వతీపురం మన్యం ఏర్పడిన తర్వాత జిల్లాలోని అన్ని గిరిజన ప్రాంతాల్లో 190 టవర్ల ఏర్పాటుకు అనుమతులొచ్చాయి. 2022 నుంచి ప్రక్రియ ప్రారంభించారు. ఇప్పటికీ కొన్నిచోట్ల పనులు పూర్తికాలేదు. అభ్యంతరాలు, అడ్డంకుల మధ్య గిరిజనులకు సమాచార వ్యవస్థ చేరువ కావడంలేదు. ఇక్కడ పనిచేసే అధికారులు, సిబ్బంది విధి నిర్వహణకు సైతం అడ్డంకులు ఎదుర్కొంటున్నారు. మరికొన్ని చోట్ల టవర్లు ఉన్నా. సిగ్నల్స్ అందక దిష్టి బొమ్మల్లా మారాయి.
– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

సాలూరు మండలం గంజాయి భద్రలో టవర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇక్కడ కొరియా గ్రామాల వివాదం అడ్డపడుతుండటంతో ఒడిశా యంత్రాంగం అభ్యంతరం చెబుతోంది.

సిరివర, చోర గ్రామాల్లో ఇంకా టవర్ పనులు చేపట్టలేదు.

సాలూరు, కొమరాడ, గుమ్మలక్ష్మీపురం మండలాల్లోని ఐదు గ్రామాలకు రోడ్డు లేదనే కారణంతో పనులు ప్రారంభించలేదు. రహదారుల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేశారు. గుమ్మలక్ష్మీపురం బయ్యాడ గ్రామ రహదారికి రూ.4.20 కోట్లు, సాలూరు మండలం లోలింగభద్రకు రూ.కోటి, కొమరాడ మండలం ఊట కోసు-బొద్దిడి మార్గానికి రూ.3.50 కోట్లు, బొద్దిడి-టినుకు వరకు రూ.3.10 కోట్లు, జాకూరు-ఉలిగేసు మార్గానికి రూ.1.80 కోట్లు కేటాయించారు. పనులు మాత్రం నత్తనడకన జరుగుతున్నాయి.

కొన్ని ప్రాంతాల్లో టవర్లు ఏర్పాటు చేయడానికి అవసరమైన స్థలాలు కుదరలేదు. మంజూరు చేసిన గ్రామాలకు బదులు మరోచోట పెట్టాలని మార్పులకు సూచించారు. ఇవి ముందుకు కదల్లేదు.

కురుపాం మండలంలోని వలసబల్లేరు, ఒబ్బంగి, తిత్తిరి పంచాయతీల పరిధి లంకాజోడు, టొంపలపాడు, సీడీగూడ, కమలగూడ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన టవర్లు అలంకారప్రాయంగా మారాయి. సంకేతాలు అందకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.

జిల్లాలో వివరాలు ఇలా..

★ మంజూరైన టవర్లు:	190
★ ఏర్పాటు:	134
★ ప్రగతిలో ఉన్నవి:	22
★ ప్రారంభం కానివి:	34

కురుకుట్టి గ్రామంలో సిగ్నల్ లేక మరో ప్రాంతానికి వచ్చి చరవాణి ఉపయోగిస్తున్న ప్రజలు

ఫిర్యాదులు వచ్చాయి.. పరిష్కరిస్తాం

ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి టవర్లు లేని గ్రామాలకు రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయిస్తాం. ఆపై టవర్ల నిర్మాణం సాధ్యం అవుతుంది. ఇప్పటికే ఉన్న వాటికి సంకేతాలు అందక వినియోగదాలు ఇబ్బందులు పడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. అధికారులతో చర్చించి, వెంటనే బాగు చేయిస్తాం. గిరిజనులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. – టి.జగదీశ్వరి, ప్రభుత్వ విప్

ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తాం

మాట్లాడుతున్న జేసీ యశ్వంత్‌కుమార్

పాచిపెంట, న్యూస్‌టుడే: పనసపెద్ది కోనవలస రెవెన్యూలో క్వారీ ఏర్పాటుపై జేసీ యశ్వంత్‌కుమార్, పర్యావరణశాఖ ఈఈ కరుణశ్రీ, ప్యానల్ కమిటీ గురువారం మంచాడవలస సమీప పొలాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. క్వారీ ఏర్పాటుకు మెజారిటీ గ్రామస్థులు ఆమోదం తెలిపారు. ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామని జేసీ చెప్పారు. ప్రాజెక్టు సలహాదారు వంశీకృష్ణ, తహసీల్దారు రవి, ఎంపీడీవో పాత్రో ఉన్నారు. ★ పద్మాపురం ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాలను జేసీ పరిశీలించారు. షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. మినీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. పాచిపెంట ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలలో అదనపు విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు చేయాలని హెచ్‌ఎం కోరారు. బడ్నాయకవలస బాలుర ఆశ్రమ పాఠశాలనూ సందర్శించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

పాప ఎత్తును పరిశీలిస్తున్న పీడీ కనకదుర్గ

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలు, వాటి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఐసీడీఎస్ పీవో కనకదుర్గ ఆదేశించారు. గురువారం కృష్ణపల్లి-1, 2 అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. శుభ్రతలేని కేంద్రాల్లో సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేంద్రాల్లోని పిల్లల బరువు, ఎత్తు పరిశీలించారు. సీడీపీవో రేఖారాణి తదితరులు పాల్గొన్నారు.

పోటీ పడ్డారు.. ప్రశంసలు పొందారు

పాలకొండలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

బహుమతులు అందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

పాలకొండ ప్రభుత్వ ఉన్నత, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు జరిగాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థులు సీహెచ్ కోదండరాం, బి.హేమంత్, పి.రామ్‌సాయి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి హెచ్‌ఎం దాసరి నాగభూషణరావుతోపాటు ఉపాధ్యాయులు బౌరౌతు శంకరరావు, దన్నాన నారాయణరావు, అడ్డాకుల బాబూరావు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. ★ పాలకొండ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన కె.లాస్య (7వ తరగతి), యు.చరిష్మా (8వ తరగతి), పి.ధరణి (7వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. హెచ్‌ఎం సువ్వారి నిర్మల బహుమతులు అందించారు. ★ సాలూరు పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జరిగిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వి.దామేష్‌నాయుడు (8వ తరగతి), ఆర్.మేఘన (9వ తరగతి), బి.మేఘన (8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ప్రిన్సిపల్ శివకుమార్, ఉపాధ్యాయులు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించి.. అభినందనలు తెలిపారు.
– న్యూస్‌టుడే, పాలకొండ, సాలూరు

విజేతలతో పాలకొండ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, గురువులు

సాలూరులో విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

మహిళ మెడలో పుస్తెలతాడు చోరీ

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తులు మహిళ మెడలో పుస్తెలతాడు చోరీ చేసిన ఘటన పట్టణ పరిధిలోని వెంకటరాయుడు కోనేరు గట్టుపై గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సత్యసాయి మందిరం నుంచి కె.లక్ష్మి కలివరపు వీధిలోని తన ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా దుండగులు మెడలోని మూడు తులాల బంగారు తాడును లాక్కెళ్లారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రయోగమూర్తి తెలిపారు.

ప్రమాదంలో తీవ్ర గాయాలు

పార్వతీపురం పట్టణం, గ్రామీణం: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన పార్వతీపురం మండలంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పుట్టూరుకు చెందిన జి.వినోద్ పట్టణం నుంచి ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం వెంకంపేట వద్ద ఢీకొట్టింది. కాలు, తలకు గాయాలు కావడంతో స్థానికులు జిల్లా ఆసుపత్రికి తరలించారు.

పూరిల్లు దగ్ధం

భామిని: పోలవరం గ్రామానికి చెందిన కె.అక్కమ్మ పూరిల్లు దగ్ధమైంది. గురువారం ఉదయం దేవుడి వద్ద దీపం పెట్టి పనికోసం బయటకు వెళ్లిపోయింది. దీపం అంటుకోవడంతో మంటలు చెలరేగి పూరిల్లు పూర్తిగా కాలిపోయింది. వీఆర్వో జగజ్జీవనరావు పరిశీలించారు.

రోడ్లు ప్రారంభం

వీరఘట్టం, గ్రామీణం: మండలంలో సుమారు రూ.3 కోట్లతో నిర్మించిన తూడి నుంచి పీవీఆర్‌పురం, బిటివాడ-చేబియ్యంవలస, అడారు-డెప్పివలస రహదారులను ఎమ్మెల్యే జయకృష్ణ ప్రారంభించారు. నాయకులు ఉన్నారు.

రిబ్బను కత్తిరిస్తున్న ఎమ్మెల్యే జయకృష్ణ

21న రండి.. చుక్కల మందు వేయించండి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో తల్లులు ఈనెల 21న తమ పిల్లలకు పోలియో చుక్కల మందు వేయించి, వారి ఆరోగ్యాన్ని కాపాడాలని బందలుప్పి పీహెచ్‌సీ వైద్యాధికారి శంకరరావు కోరారు. గురువారం గ్రామంలో మానవహారం, ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు. ★ **బలిజిపేట:** బలిజిపేట పీహెచ్‌సీ పరిధిలోని వైద్య సిబ్బంది, మండలస్థాయి అధికారులు వైద్యాధికారిణి క్రాంతి కిరణ్మయి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ★ **జియ్యమ్మవలస:** జియ్యమ్మవలస పీహెచ్‌సీ వైద్యాధికారులు జగదీష్, సాయి ప్రసన్న.. ఆసుపత్రిలో పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈవో శ్రీనివాసరావు, సీహెచ్‌వో హైమావతి తదితరులు ఉన్నారు.

బందలుప్పిలో వైద్య సిబ్బంది మానవహారం

జాతీయస్థాయిలో సాగర్ ప్రతిభ

పాచిపెంట, న్యూస్‌టుడే: వేటగానివలస గ్రామంలోని గిరిజన బాలుర సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థి సాగర్ కుమార్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఈనెల 14 నుంచి 17వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పరుగు పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు హెచ్‌ఎం రమేశ్, పీడీ కేశవరావు గురువారం తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ అండర్-14 విభాగంలో ఉమ్మడి జిల్లా బాలికల జట్టు మూడో స్థానంలో నిలిచింది. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు జరిగిన పోటీల్లో క్రీడాకారులు పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన జట్టుపై గెలిచినట్లు కోచ్ చిట్టిబాబు, మేనేజరు ఎం.వాసుదేవరావునాయుడు గురువారం తెలిపారు.

టెట్ నుంచి మినహాయించాలని డిమాండు

కలెక్టరేట్ వద్ద యూటీఎఫ్ నాయకుల నిరసన

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని, ఆశ్రమ పాఠశాల టీచర్లు బడిలో రాత్రి బస చేయాలనే ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహనరావు డిమాండు చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. 100 రోజల ప్రణాళిక నుంచి సెలవు రోజులను మినహాయించేలా ఉత్తర్వులు ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు భాస్కరరావు, కృష్ణారావు, సభ్యులు పాల్గొన్నారు.

తండ్రి మరణంపై అనుమానాలు

పాచిపెంట, న్యూస్‌టుడే: తన తండ్రి మృతిలో అన్నపై అనుమానం వ్యక్తం చేస్తూ తమ్ముడు ఫిర్యాదు చేసిన ఘటన తుమరావల్లి పంచాయతీ నేరళ్లవలసలో చోటుచేసుకుంది. హెచ్‌సీ కృపారావు వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పొయిరి సోమయ్య(50) పెద్ద కుమారుడు సింహాచలం వద్ద ఉంటున్నారు. రెండో కుమారుడు ఎరకయ్య పక్క గ్రామం(సతాబి)లో నివసిస్తున్నారు. బుధవారం తమ తండ్రి ఇంట్లో కింద పడిపోయి మృతిచెందారని చెప్పడంతో వచ్చి చూడగా.. ఎడమ చెవి తదితర భాగాలపై రక్తం కనిపించడంతో అన్నపై అనుమానం వ్యక్తం చేశారు. గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ తెలిపారు.

విద్యార్థి మృతిపై విచారణ చేపట్టాలి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: దొరజమ్ము గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న అవీష్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్‌కుమార్, సాయిబాబు డిమాండు చేశారు. ఇంటికి వెళ్లిన ఒక్కరోజులోనే మృతి చెందడం విచారకరమని, అందుకు కారణాలు ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
పనుల అడ్డగింత.. సీతంపేట, న్యూస్‌టుడే: అడ్డాకులగూడ వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న నగర వనం పనులకు సంబంధించి జరుపుతున్న కంచె పనులను గిరిజన సంఘం నాయకులు, గిరిజనులు గురువారం అడ్డుకున్నారు. గతంలో వీఎస్‌ఎస్ పేరిట ఉమ్మడి పట్టాలు ఇచ్చారని, పర్యాటక పనుల పేరిట ఈ భూమి తీసుకుంటే తమ పరిస్థితి ఏంటని, గ్రామ సభ తీర్మానం లేకుండా పనులు ఎలా చేస్తారంటూ పనులను అడ్డుకున్నారు. ఇది రిజర్వు ఫారెస్టు ప్రాంతమని రేంజ్ అధికారి రామారావు వారికి తెలిపారు. నాయకులు లక్ష్మణరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణ స్థలాల చుట్టూ కంచె

పార్వతీపురం, గ్రామీణం: పట్టణం, శివారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు, జలవనరుల ఆక్రమణలపై సబ్‌కలెక్టరు వైశాలి దృష్టి పెట్టారు. గురువారం వరహాలగెడ్డ, బాలగుడబలోని లంకెల చెరువు, వెంకంపేట తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. లంకెల చెరువు ఆక్రమణలను గుర్తించి, చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని తహసీల్దారు సురేష్‌ను ఆదేశించారు. పోలీసు, పశుసంవర్ధక, బీసీ సంక్షేమ శాఖకు అప్పగించిన భూములను, చాకలి బెలగాంలో కాలనీ ఇళ్ల స్థలాలను ఆమె పరిశీలించారు.

క్రీడాకారులకు దుస్తుల వితరణ

సీతానగరం, న్యూస్‌టుడే: జోగింపేట సాంఘిక సంక్షేమ అంబేడ్కర్ గురుకులంలోని 40 మంది క్రీడాకారులకు ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షుడు ఎం.విశ్వేశ్వరరావు, సామాజిక సేవా కార్యకర్త పి.సతీష్‌కుమార్ దుస్తులు వితరణగా అందజేశారు. ప్రిన్సిపల్ రాజారావు, పీఈటీ పుల్లారావు తదితరులు ఉన్నారు.

50 మందికి ఉపకరణాలు

సాలూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల పరిధిలోని 50 మంది దివ్యాంగ చిన్నారులు ఉపకరణాలకు ఎంపికయ్యారని డిప్యూటీ డీఈవో రాజ్‌కుమార్ అన్నారు. గురువారం ఎంఆర్‌సీ భవనం వద్ద ఉపకరణాల ఎంపిక శిబిరం నిర్వహించారు. ఎంఈవో వెంకటరావు ఉన్నారు.

అక్రమ ధాన్యం నిల్వల గుర్తింపు

వీరఘట్టం గ్రామీణం, పాలకొండ: తెట్టంగి గ్రామ పరిధిలోని అక్రమ ధాన్యం నిల్వలను సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తనిఖీ చేశారు. సుమారు 800 బస్తాల నిల్వలను గుర్తించారు. సంబంధిత రైతులు, వారి పొలం పత్రాల విషయంలో పక్కా ఆధారాలు సేకరించాలని తహసీల్దారు సాయిసోమేశ్వరరావును ఆదేశించారు. సిబ్బంది ఉన్నారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి చర్యలు

వినతులు స్వీకరిస్తున్న జగదీశ్వరి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ జగదీశ్వరి అన్నారు. టొంపలపాడు-తులసి రహదారి నిర్మాణానికి రూ.4.46 కోట్లు మంజూరు కాగా గురువారం శంకుస్థాపన చేశారు. తిత్తిరి గ్రామంలో ప్రజాదర్బర్ ఏర్పాటుచేసి వినతులు స్వీకరించారు. ఏఎంసీ ఛైర్మన్ కె.కళావతి, రాష్ట్ర ఎస్టీ కమిషన్, బ్రాహ్మణ కమిషన్ డైరెక్టర్లు మల్లీశ్వరరావు, డీఈ లోకనాథం, ఎంపీడీవో ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.
తెదేపాలో చేరికలు: కురుపాం గ్రామీణం: తిత్తిరి పంచాయతీకి చెందిన తిత్తిరి, గుమ్మిడిగూడ, పులిపుట్టి, చిన తులసి, గుండం, దిగువ గుండం గ్రామాల వైకాపా పార్టీకి చెందిన 100 కుటుంబాలు ప్రభుత్వ విప్ జగదీశ్వరి ఆధ్వర్యంలో తెదేపాలోకి చేరారు. వీరికి ఆమె కండువాలు వేసి, ఆహ్వానించారు. తెదేపా మండల కన్వీనర్ కొండయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోండి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: వినియోగదారులు ప్రశ్నించేతత్వాన్ని అలవాటు చేసుకోవాలని వినియోగదారుల సమాచార కేంద్ర జిల్లా ఇన్‌ఛార్జి నాగమణి అన్నారు. స్థానిక వర్తక సంఘ భవనంలో గురువారం జాతీయ వినియోగదారుల వారోత్సవాలను నిర్వహించారు. వస్తువులు కొనేటప్పుడు ధర, తయారీ తేదీ లాంటివి తప్పకుండా పరిశీలించాలన్నారు. డీఈవో బ్రహ్మాజీరావు, జీఎస్టీ సహాయ అధికారి ప్రసూన, తహసీల్దారు శేఖర్ తదితరులు ఉన్నారు.

పంథా మార్చినా.. పట్టేస్తాం

రికార్డులు పరిశీలిస్తున్న రవికుమార్

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: గంజాయి అక్రమ రవాణాదారులు పంథా మార్చి వివిధ దారుల్లో సరకు రవాణా చేసినా.. పట్టేస్తామని రైల్వే సీఐ రవికుమార్ అన్నారు. గురువారం పార్వతీపురం జీఆర్పీ పోలీసు స్టేషన్‌ను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఆపై సిబ్బంది పనితీరుపై సమీక్షించారు. మాదక ద్రవ్యాల నియంత్రణపై రైల్వే పోలీసు శాఖ ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిత్యం పార్వతీపురం నుంచి విజయనగరం, శ్రీకాకుళం రోడ్డు నుంచి విజయనగరం వరకు తనిఖీలు చేపడుతున్నామన్నారు. హెచ్‌సీ రత్నకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మరుభూమి ఆక్రమణపై ఫిర్యాదు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: కుట్టపల్లి పంచాయతీ కొండపల్లి గ్రామానికి సంబంధించిన శ్మశానవాటిక భూమి ఆక్రమణకు గురైందని గ్రామస్థులు ఆరోపించారు. గురువారం కలెక్టరేట్ వద్దకు వారంతా వచ్చి అధికారులకు ఫిర్యాదు చేశారు. 40 ఏళ్లుగా ఆ కొండ పోడు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. వాటికి ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలను మంజూరు చేశారన్నారు. అక్కడే శ్మశానవాటికకు కూడా స్థలాన్ని కేటాయించారు. అయితే పక్క గ్రామానికి చెందిన వ్యక్తి ఆ భూమిని చదును చేస్తున్నారని, అడ్డుపడితే దాడులకు పాల్పడుతున్నాడని వాపోయారు.

కలెక్టరేట్ వద్ద కొండపల్లి గ్రామస్థులు

కేంద్ర మంత్రి పుట్టినరోజు వేడుక

రోగులకు పండ్లు అందిస్తున్న భూదేవి

పాలకొండ, న్యూస్‌టుడే: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు వేడుకలు గురువారం పాలకొండలో నిర్వహించారు. తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గండి రామినాయుడు ఆధ్వర్యంలో కేకు కోసి, ప్రాంతీయ ఆసుపత్రిలో వంద మంది రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి పడాల భూదేవి, సీఎల్‌నాయుడు కల్యాణ మండపంలో సీఎల్ నాయుడు, నక్కలపేట షిర్డీసాయి కల్యాణ మండపంలో రామసేన ఆధ్వర్యంలో అధ్యక్షుడు సంతోష్ ఆధ్వర్యంలో కేకులు కోసి, మిఠాయిలు పంచారు. నాయకులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపుపై అవగాహన

పాలకొండ గ్రామీణం: ఇంధన పొదుపుపై విద్యార్థులకు అవగాహన కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ట్రాన్స్‌కో-ఆపరేషన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ మల్లికార్జునరావు తెలిపారు. గురువారం పాలకొండ, వీరఘట్టం, భామిని, జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం, సీతంపేట మండలాల్లోని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ★ **సాలూరు:** పట్టణంలో కళాజాత బృందం బోసు బొమ్మ కూడలిలో విద్యుత్తు పొదుపుపై అవగాహన కల్పించారు.

వ్యాస రచన పోటీల్లో విద్యార్థులు

మానసిక సమస్యలను గుర్తించాలి

సీతంపేట, కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో మానసిక ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించాలని పీఆర్‌సీ బృందం సభ్యులు రమణ యడ్ల, సి.పాదాలు సిబ్బందికి సూచించారు. గురువారం సీతంపేట ప్రాంతీయాసుపత్రి, కేజీబీవీతోపాటు కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి టి.జగన్మోహనరావు, బి.శ్రీనివాసరావు, సునీల్‌కుమార్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఇక్కడ సమస్యలే పాఠాలు

చిత్రంలో కనిపిస్తోంది శిథిలావస్థకు చేరుకున్న పొన్నలూరులో ఆశ్రమ పాఠశాల భవనం. ఇక్కడ మొత్తం 140 మంది విద్యార్థులుండగా, వసతి సమస్యతో వరండాలు, చెట్ల కింద తరగతులు నిర్వహించాల్సి వస్తోంది. భవనం పైకప్పు పెచ్చులూడుతోందని, వర్షం కురిస్తే కారుతోందని, కనీస మౌలిక వసతుల్లేవని, నీటి శుద్ధి ప్లాంటు మూలకు చేరిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పాఠశాల ప్రత్యేకాధికారి, తహసీల్దారు పుల్లారావు మాట్లాడుతూ ఇక్కడ సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించామని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

-న్యూస్టుడే, కొండపి గ్రామీణం, పొన్నలూరు

బియ్యంతో అక్రమాల వడ్డన!

- సరకు తీసుకోలేదని ఐవీఆర్ఎస్ సర్వేలో వెల్లడి
- తీసుకున్నట్లు చూపుతున్న ఈ-పోస్ యంత్రాలు

చౌక ధరల దుకాణాల (రేషన్ డిపోలు) నుంచి బియ్యం పక్కదారి పడుతున్నట్లు ఐవీఆర్ఎస్ సర్వేతో తేటతెల్లమైంది. జిల్లా కేంద్రం నుంచి కార్డుదారులకు ఫోన్ చేసి మీరు సరకులు తీసుకున్నారా అని అడిగితే చాలాచోట్ల నుంచి తీసుకోలేదనే సమాధానం వినిపిస్తోంది. మరోవైపు తాము బియ్యం ఇచ్చేసినట్లు ఈ-పోస్ యంత్రాల్లో రేషన్డిపో డీలర్లు చూపిస్తున్నారు. రేషన్ బియ్యం దొడ్డిదారిన తరలిపోకుండా జిల్లా అధికార యంత్రాంగం కట్టడి చేయడం లేదనే విషయం స్పష్టమవుతోంది. **- ఈనాడు, ఒంగోలు**

కార్డుదారులకు నెలలో మొదటి నాలుగు రోజులు రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారు. అనంతరం వచ్చినవారికి బియ్యం అయిపోయాయి.. డబ్బులు తీసుకెళ్లండంటూ కిలోకు రూ.10 చొప్పున డీలర్లు ఇస్తున్నారు. కొంతమంది డీలర్లు అయిదు కిలోల బియ్యం ఇచ్చి మిగిలిన వాటికి డబ్బులిస్తామని బేరం పెడుతున్నారు. తమకు డబ్బులే కావాలని కోరుకునే కార్డుదారులు 10 శాతం వరకు ఉండగా, రేషన్ బియ్యం అవసరమైన నిజమైన పేదలకు కూడా లేవని చెబుతూ అడ్డగోలుగా మేసేస్తున్నారు. దీనిపై ఫిర్యాదు చేస్తామంటే చేసుకోండి మాకేం భయలేదని డీలర్లు బాహాటంగానే బెదిరిస్తున్నారు. రేషన్ బియ్యం కొనుగోలుపై ఎవరైనా సామాజిక మాధ్యమాల్లో పెడితే అలాంటిదేమీ లేదని అడ్డగోలుగా ఖండించడం పౌరసరఫరాలశాఖ అధికారులకు పరిపాటిగా మారింది.

లెక్కల్లో ఎంత తేడా

రేషన్ సరకుల పంపిణీ విషయమై కార్డుదారులకు ఫోన్ చేసి విచారిస్తే 79 శాతం మంది సరకులు తీసుకున్నట్లు చెబుతున్నారు. డబ్బులు తీసుకున్న కొందరు నానుస్తూ తాము సరకులు తీసుకున్నట్లు ఫోన్లో సమాధానం చెప్పారు. అవగాహన లేని కొందరు నిజాయతీగా సరకులు తీసుకోలేదన్నారు. మరోవైపు ఈ-పోస్లో చూస్తే మాత్రం 88 శాతం మందికి బియ్యం పంపిణీ చేసినట్లు డీలర్లు చూపిస్తున్నారు. అధికారికంగా నిర్వహించిన సర్వేల్లోనూ రేషన్ పంపిణీ ఎంత లోపభూయిష్టంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

నాణ్యత 75 శాతమే

సరకుల నాణ్యత విషయమై ఐవీఆర్ఎస్ సర్వేలో 75 శాతం బాగున్నాయని, 25 శాతం మంది బాగా లేదని చెప్పారు. ప్రధానంగా బియ్యం బస్తాలు నిల్వ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో బియ్యం రంగు మారుతున్నాయి. కొన్నిచోట్ల డీలర్లు ఇష్టమొచ్చినట్లు కిందపోయడంతో చెత్తచెదారం కలుస్తున్నాయి. రేషన్ దుకాణాల్లో సరకు నిల్వ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు చెబుతున్నా వీరి చెవికెక్కడం లేదు.

చర్యలు తీసుకుంటాం

బియ్యం కార్డుదారులకు పంపిణీ చేయకుండా బయట ఎవరైనా విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే డీలర్లతో సమావేశాలు నిర్వహించాం. రేషన్ సరఫరా సజావుగా సాగేలా మండల, డివిజన్ స్థాయిలో అధికారులతో డీలర్లకు సమావేశాలు నిర్వహించి అక్రమాలు అరికడతాం.

- రోణంకి గోపాలకృష్ణ, సంయుక్త కలెక్టర్

ట్రిపుల్ఐటీలో ముగిసిన క్రీడాసందడి

ఒంగోలు ట్రిపుల్ఐటీలో జరుగుతున్న అంతర్ కళాశాలల ఫుట్బాల్, క్రికెట్ పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ పోటీల్లో ఒంగోలు, శ్రీకాకుళం, నూజివీడు, ఇడుపులపాయ క్యాంపస్ల జట్లు తలపడ్డాయి. ఫుట్బాల్లో ఒంగోలు, క్రికెట్లో నూజివీడు జట్లు విజేతలుగా నిలిచాయి. ఈ జట్ల క్రీడాకారులకు ట్రిపుల్ఐటీ రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ బహుమతులు ప్రదానం చేశారు. ఫుట్బాల్ తుది పోరులో తలపడుతున్న ఒంగోలు-ఇడుపులపాయ జట్లను చిత్రంలో చూడొచ్చు.

- న్యూస్టుడే, సంతనూతలపాడు

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్రాజు

డీఎంఎఫ్ నిధులు విడుదల చేయాలని వినతి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్టుడే: డీఎంఎఫ్ నిధులతో జిల్లాలోని ప్రభుత్వ వసతిగృహాల ఆధునికీకరణ పనులు చేయడం జరిగింది. పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని కలెక్టర్ పి.రాజాబాబు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. అమరావతిలోని సచివాలయంలో రెండో రోజు గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ వి.హర్షవర్ధన్రాజులు పాల్గొన్నారు. ఈ క్రమంలో జిల్లాలోని పలు అంశాలను కలెక్టర్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలకు పర్యవేక్షణ నిమిత్తం ఒక్కో అధికారిని నియమించినట్లు వివరించారు. డీఎంఎఫ్ నిధులు విడుదల విషయమై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు కలెక్టర్ తెలిపారు.

జాతీయ రహదారిపై

యుద్ధ విమానాలు దిగుతాయ్!

అత్యవసర సమయంలో యుద్ధ విమానాలు దిగేందుకు చెన్నై-కోల్కతా జాతీయ రహదారినే రన్వేగా వినియోగించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేసింది. రాష్ట్రంలో రెండు చోట్ల అవకాశం రాగా, బాపట్ల జిల్లాలో ఒకటి కాగా, మరొకటి జిల్లాలోని సింగరాయకొండ మండలంలో జాతీయ రహదారిని రన్వేగా విస్తరించారు. జిల్లాలో నిర్మించింది పనికి రాకపోతే మరొకటి నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నారు.

-ఈనాడు, ఒంగోలు, న్యూస్టుడే, సింగరాయకొండ

కొరిశపాడు-రేణంగివరం మధ్య ట్రయల్రన్

విమానాశ్రయాలు అందుబాటులో లేకపోవడం, సైనిక స్థావరాలైన ప్రాంతాల్లో వైమానిక దళం అత్యవసరంగా విమానాల ల్యాండింగ్ చేసేందుకు సింగరాయ కొండ బైపాస్ మార్గంలో 4 కిలోమీటర్ల మేర జాతీయ రహదారిని రన్వేగా విస్తరించారు. 2021లో రన్వేగా విస్తరించిన జాతీయ రహదారిని పరిశీలిస్తే పలుచోట్ల కుంగిపోవడం, నాణ్యత లేమి కారణాలతో రన్వే పగుళ్లిచ్చి గుంతలమయమైంది. దీనిని పరిశీలించిన వైమానిక దళం అధికారులు విమానాలు దిగేందుకు ఏమాత్రం ఉపయోగపడదని తేల్చి చెప్పారు.

దీనికి సమీపంలోనే బాపట్ల జిల్లా కొరిశపాడు-రేణంగివరం మధ్య నిర్మించిన రన్వే ఎటువంటి ఒంపుల్లేకుండా నేరుగా ఉండడం, విమానాలు దిగేందుకు అనుకూలంగా ఉండడంతో ఇప్పటికే రెండుసార్లు ట్రయిల్ రన్ సైతం నిర్వహించారు. 2023లో ఏకంగా విమానం జాతీయ రహదారి సమీపంలోకి వచ్చి వెళ్లింది. రెండు వైపులా ట్రాఫిక్ నిలిపివేసి ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూశారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో ఆమోద ముద్ర వేశారు.

- సింగరాయకొండలో రన్వేకు భూసేకరణ
- సర్వే చేస్తున్న రెవెన్యూ యంత్రాంగం

సింగరాయకొండ మండలంలో కొత్తగా బైపాస్ రహదారిలోనే మూలగుంటపాడు, కనుమళ్ల మధ్య జాతీయ రహదారిని రన్వేగా విస్తరించేందుకు కసరత్తు చేస్తున్నారు. సుమారు 4 కిలోమీటర్ల మేర కాంక్రీట్ రహదారిని ఎలాంటి డివైడర్లు లేకుండా నిర్మించనున్నారు. ఇందుకోసం రెండు గ్రామాల పరిధిలో దాదాపు 15 హెక్టార్ల మేర భూసేకరణ చేపట్టనున్నారు. దీనిపై రెండు గ్రామాల పరిధిలో సర్వే నంబర్ల వారీగా ఎంత భూమిని సేకరించాలనే దానిపై కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల సంస్థ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటికే రెవెన్యూశాఖ అధికారులు జాతీయ రహదారిని అనుకుని ఉన్న భూముల్లో సర్వే చేపట్టారు. జాతీయ రహదారిని సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ పరిశీలించి రెవెన్యూశాఖాధికారులతో సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినందున రన్వే విస్తరణకు అవసరమైన భూమిని సేకరించి అప్పగిస్తామని సింగరాయకొండ తహసీల్దారు రాజేష్ తెలిపారు.

సింగరాయకొండలో విస్తరించిన రహదారి

ఒంగోలు రైల్వేస్టేషన్పై డేగ కన్ను

ఒంగోలు నేరవిభాగం: ఒంగోలు రైల్వేస్టేషన్ పరిసరాల్లో నిఘా కోసం పోలీసులు డ్రోన్ కెమెరాలు వినియోగిస్తున్నారు. స్టేషన్ పరిధిలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్షుణ్నంగా పరిశీలిస్తున్నారు. పండగల నేపథ్యంలో ప్రయాణికులకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు జీఆర్పీ ఎస్సై కె.మధుసూదన్రావు తెలిపారు.

నేటి నుంచి ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు

ఒంగోలు, న్యూస్టుడే: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర 44వ మహాసభలు ఒంగోలులో శుక్రవారం నుంచి మూడు రోజులపాటు జరగనున్నాయి. తొలిరోజు ప్రారంభ సభకు ఒడిశా గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు, మాజీ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ హీరాలాల్ సమారియా, ఆర్ఎస్ఎస్ సహ ప్రాంత్ ప్రచారక్ జనార్దన్, ఏబీవీపీ అఖిల భారత సహ సంఘటన కార్యదర్శి బాలకృష్ణతో పాటు పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని మహాసభల మీడియా కన్వీనర్ రావులపల్లి నాగేంద్రయాదవ్ తెలిపారు.

తీగలాగితే డొంక కదిలినట్లు మెప్మాలో తవ్వేకొద్దీ బోగస్ సంఘాలు వెలుగుచూస్తున్నాయి. ఇలా కార్యాలయం ఆన్లైన్లో నమోదు కాని సంఘాలు 120 వరకు ఉన్నట్లు గుర్తించారు. ఆయా ప్రాంతాల రిసోర్సుపర్సన్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సంఘాల నాయకుల సహకారంతో సభ్యుల సంతకాలను పోర్జరీ చేసి బ్యాంకుల్లో రూ.లక్షల్లో రుణాలు పొందారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అక్రమాలు అరికట్టి పారదర్శకంగా రుణాలిచ్చేందుకు ప్రతి సభ్యురాలి ఆధార్ నంబర్లను సేకరించి సంఘాల పేర్లను పేర్లు ఆన్లైన్లో నిక్షిప్తం చేశారు. ఆ జాబితాను బ్యాంకర్లకు పంపించారు. ఆన్లైన్ జాబితాలో పేరున్న సంఘాలకే రుణాలివ్వాలని బ్యాంకర్లకు సూచించారు. రుణాలిచ్చే ముందు సంఘంలోని పది మంది సభ్యులను బ్యాంకుకు పిలిపించి మేనేజర్ ఎదుట హాజరుపరచాకే రుణం మంజూరు చేసే విధంగా నిబంధనలు మార్చారు. **- న్యూస్టుడే, ఒంగోలు నగరం**

మెప్మాలో అక్రమాలపై విజిలెన్స్ విచారణకు అవకాశం

దారుణంగా మేసేశారు!

ఒంగోలు నగరంలోని కేశవస్వామి పేట ఎస్టీ సంఘాలను విచారిస్తున్న అధికారులు

వైకాపా పాలనలో ఇష్టారాజ్యం

2021 నుంచి 2024 వరకు ఒంగోలు నగరంలో బోగస్ సంఘాలు విచ్చలవిడిగా ఏర్పడ్డాయి. బ్యాంకులు ఒక్కో సంఘానికి రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు రుణాలిస్తాయి. వీటిని పది మంది సభ్యులు సమానంగా పంచుకుని స్వయం ఉపాధి యూనిట్లు పెట్టుకోవాలనేది ప్రభుత్వ ఉద్దేశం. క్షేత్రస్థాయిలో పనిచేసే ఆర్పీలు, సీవో, ఆపై అధికారుల సహకారంతో అమాయక మహిళల వద్ద ఆధార్ కార్డులు సేకరించి వారి సంతకాలు పోర్జరీ చేసి రుణాలు పొందారు. మరికొన్ని చోట్ల సంఘాల నాయకుల సహకారంతో సభ్యులకు వివరాలు చెప్పకుండా సంతకాలు సేకరించి బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నారు. ఓ ఆర్పీ తీసుకున్న రుణంతో మూడంతస్తుల భవనం నిర్మించుకున్నట్లు సమాచారం. మరో ఇద్దరు వడ్డీలకు ఇవ్వగా, మరొకరు బంగారు కొనుగోలు చేసినట్లు విచారణ అధికారుల దృష్టికొచ్చింది. ఇందులో కొంతమంది బ్యాంకు సిబ్బంది హస్తం కూడా ఉంది.

వెలుగులోకి అభియోగాలు

రుణం కిస్తీలు మూడు నెలలు వరుసగా చెల్లించకుంటే సభ్యురాలికి నోటీసు ఇస్తారు. ఆ విధంగా నోటీసులందుకున్న మహిళలు తాము రుణం తీసుకోకుండా నోటీసులు రావడంపై బ్యాంకులు, మెప్మా కార్యాలయాన్ని సంప్రదించారు. దీనిపై జరిపిన తొలి దశ విచారణలో 15 మందిపై అభియోగాలొచ్చాయి. నగరంలో 64 మంది ఆర్పీలు, 11 మంది సీవోలుండగా, ఇద్దరు సీవోలు, 12 మంది ఆర్పీలు బోగస్ సంఘాల పేరిట చక్రం తిప్పినట్లు సమాచారం. మొత్తం 15 బ్యాంకుల్లో బోగస్ రుణాలు పొందగా, వాటిలో అత్యధికంగా రెండు బ్యాంకుల్లో ఉన్నాయి. ప్రస్తుతం జేసీ అధ్యక్షతన త్రిసభ్య కమిటీ విచారణ కొనసాగుతోంది. తీవ్రతను బట్టి త్వరలో విజిలెన్స్ విచారణ జరిగే అవకాశం ఉంది. జిల్లాలోని ఇతర పట్టణాల్లో కూడా బోగస్ సంఘాలపై బ్యాంకుల ద్వారా ఆరా తీస్తున్నారు.

నిర్విరామ కృషి..

ఐఈఎస్లో మెరిసి

- 11వ ర్యాంకు సాధించిన బూరేపల్లి వాసి ప్రవీణ్సాయి

తన లక్ష్యాన్ని చేరుకోవడానికి నిర్విరామంగా కృషి చేశారాయన. ఓటములు ఎదురైనా చివరికి విజయం సాధించారు. యూపీఎస్సీ బుధవారం విడుదల చేసిన ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్ (ఐఈఎస్) ఫలితాల్లో మద్దిపాడు మండలం బూరేపల్లికి చెందిన నక్కల ప్రవీణ్సాయి జాతీయస్థాయిలో 11వ ర్యాంకు సాధించారు. మద్దిపాడులో ప్రాథమిక విద్య పూర్తిచేసిన ప్రవీణ్సాయి విజయవాడలో ఇంటర్మీడియట్, బొంబాయి ఐఐటీలో సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ఆల్ ఇండియా గేట్-2023లో 14వ ర్యాంకు సాధించి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్లో ఏడాదిపాటు విధులు నిర్వర్తించిన ఆయన ప్రస్తుతం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్)లో ఉద్యోగం చేస్తున్నారు. తన లక్ష్యమైన ఐఈఎస్ రెండు సార్లు చేజారినా కుంగిపోకుండా మూడో ప్రయత్నంలో 11వ ర్యాంకు కైవసం చేసుకున్నారు. ఈయన తండ్రి సుబ్బారావు, తల్లి రాధ. సోదరుడు నాగార్జున సైతం ఐఈఎస్కు సన్నద్ధమవుతున్నారు. తమ కుమారుడు అనుకున్న లక్ష్యం చేరుకున్నందుకు తల్లి దండ్రులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్టుడే, మద్దిపాడు

పల్లె పండగ.. బకాయిలు దండిగా!

- చెల్లించాల్సిన బిల్లులు రూ.70 కోట్లు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లె ప్రగతిపై దృష్టి సారించింది. గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా విస్మరించిన సీసీ రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గతేడాది ఆగస్టు 23న రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు నిర్వహించిన గ్రామసభల ద్వారా గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు ఆమోదం ఇచ్చింది. అదే ఏడాది అక్టోబరు 14 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించిన పల్లె పండగ వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో మంజూరైన పనులకు శంకుస్థాపన చేసింది. ఈ క్రమంలో ఉపాధిహామీ పథకం అనుసంధాన నిధులతో పల్లెల్లో సిమెంటు రహదారులు, ఇతర రోడ్ల నిర్మాణం చేపట్టారు. పనులు పూర్తయినా గత పది నెలలుగా బిల్లుల చెల్లింపులకు నిరీక్షిస్తున్నారు.

- న్యూస్టుడే, కలెక్టరేట్

మార్కాపురం మండలం రాయవరంలో నిర్మించిన సిమెంటు రహదారి

1,362 పనులు... రూ.177.04 కోట్లు

2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని 8 నియోజకవర్గాల్లోనూ సీసీ, బీటీ రహదారులతోపాటు మెటల్ రోడ్ల నిర్మాణ నిమిత్తం 1,362 పనులకు రూ.177.04 కోట్ల నిధులతో అంచనాలు రూపొందించారు. ఇప్పటివరకు రూ.170 కోట్లతో పనులు పూర్తికాగా, బిల్లుల చెల్లింపు నిమిత్తం అప్లోడ్ చేశారు. ఇప్పటివరకు రూ.100 కోట్ల మేర చెల్లింపులు జరగ్గా, మరో రూ.70 కోట్ల మేర బిల్లుల బకాయిలున్నాయి. బిల్లుల చెల్లింపులకు పనులు చేపట్టిన నాయకులు ఎదురు చూస్తున్నారు. వీటితోపాటు మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో గ్రామాల్లో చేపట్టిన మినీ గోకులాలు, ఇంకుడు గుంతలు, పశువుల నీటి తొట్టెల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు పెండింగ్ ఉన్నాయి.

పంచ ప్రాధాన్యాలపై ప్రభావం

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం కింద పంచ ప్రాధాన్యాలైన పశువుల నీటి తొట్టెలు, పంట కుంటలు, పంట కాలువల అభివృద్ధి, సూక్ష్మ నీటిపారుదల చెరువుల అభివృద్ధితోపాటు కూలీల సరాసరి వేతనానికి ప్రాధాన్యమిస్తున్నారు. ఇందుకు చేపట్టాల్సిన లక్ష్యాలను నిర్దేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన కోట్లాది రూపాయల బిల్లులు పెండింగ్ ఉండడంతో కొత్తగా పనులు చేపట్టేందుకు నాయకులు అనాసక్తి చూపుతున్నారు. కూలీలకు రోజువారీ వేతనం రూ.307 చొప్పున ఉండగా ప్రస్తుతం రూ.252.59 చొప్పున లభిస్తోంది. వేతనాలు కూడా సకాలంలో చెల్లించకపోవడంతో ఉపాధి హామీ పనుల పురోగతిపైనా తీవ్ర ప్రభావం పడుతోంది.

2024-25లో చేపట్టిన పనులు

రహదారి	మంజూరు	పూర్తి
సీసీ	1,302	1,132
బీటీ	58	48
డబ్ల్యూబీఎం	02	02

వైకాపా నేతల చెర నుంచి

నా భూములను కాపాడండి

- అధికారులకు బాధిత రైతు వేడుకోలు

నాకున్న 14.82 ఎకరాలను చౌటపాచర్లకు చెందిన వైకాపా నాయకులు ఆక్రమించుకున్నారు. అక్కడికి వెళ్లకుండా అడ్డుకోవడమే కాకుండా దాడులకు పాల్పడుతున్నారు. రికార్డులు మొత్తం నా పేరిటే ఉన్నా అధికారులు న్యాయం చేయడం లేదు. దీంతో ముఖ్యమంత్రిని ఆశ్రయించాం.' అని బాధితుడైన రైతు, తెదేపా నాయకుడు నంబూరి లక్ష్మణ్కుమార్ కన్నీటి పర్యంతమవుతున్నారు. పుల్లలచెరువు మండలం మానేపల్లెకు చెందిన లక్ష్మణ్కుమార్కు చౌట పాచర్లలో సర్వే నంబర్లు 47-2ఏ, 47-2బీలలో 14.82 ఎకరాలుంది. వీటికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు, వన్బీ. అడంగల్, పత్రాలు లక్ష్మణ్ కుమార్ పేరిటే ఉన్నాయి. మొత్తం నలుగురు వైకాపా నాయకులు దౌర్జన్యంగా ఆక్రమించుకుని పంటలు సాగు చేసుకుంటున్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు గత అక్టోబరులో జిల్లా అధికారులు ఆదేశాల మేరకు రెవెన్యూశాఖాధికారులు పోలీసుల సాయంతో ఆక్రమిత భూముల స్వాధీనానికి ప్రయత్నించి నేతల ఒత్తిళ్లతో విఫలమయ్యారు. ఈ నేపథ్యంలో తనకు జరిగిన అన్యాయంపై ఈ నెల 6న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి లక్ష్మణ్కుమార్ అర్జీ ఇచ్చారు. ఈ విషయమై తహసీల్దారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విచారణ జరిపేందుకు రెండు వర్గాలకు నోటీసులు ఇచ్చినట్లు వివరించారు. **-న్యూస్టుడే, వైపాలెం పట్టణం**

నల్లమలలో

నిబంధనలకు పాతర

- లోపభూయిష్టంగా డబుల్ ట్రాక్ పనులు
- కానరాని అటవీశాఖాధికారుల పర్యవేక్షణ

కంచె లేకుండా జరుగుతున్న సొరంగం నిర్మాణపనులు

నల్లమల అభయారణ్యంలోని గిద్దలూరు అటవీశాఖ డివిజన్ గుండ్లకమ్మ అటవీ క్షేత్రం పరిధిలో కొన్ని నెలలుగా రైల్వే డబుల్ ట్రాక్ పనుల్లో భాగంగా సొరంగం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అటవీ ప్రాంతంలో పనులు చేపడుతున్న గుత్తేదారు కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల అనుగుణంగా పనులు చేపట్టాల్సి ఉండగా నిబంధనలకు పాతరేశారు.

- న్యూస్టుడే, గిద్దలూరు పట్టణం

అడుగడుగునా ఉల్లంఘనలు

- అటవీశాఖ అధికారులు రైల్వేశాఖకు కేటాయించిన స్థలానికి వేసిన హద్దురాళ్ల లోబడి మాత్రమే పనులను చేపట్టాల్సి ఉండగా, హద్దురాళ్ల అవతలి వైపు కాంక్రీట్ వేసి గుడిసె నిర్మాణం చేపట్టారు.
- ఆభయారణ్యంలో కార్మికులకు ఎటువంటి శిబిరాలు ఏర్పాటు చేయరాదని నిబంధనల్లో ఉన్నా ఆ ప్రాంతంలో కంటైనర్తో కార్యాలయం ఏర్పాటు చేశారు.
- సొరంగం నిర్మాణ ప్రదేశంలో వన్యప్రాణులు ప్రవేశించకుండా 50 మీటర్ల పొడవునా కంచె వేయడంతో పాటు వన్యప్రాణులు అవతలివైపుకు వెళ్లేలా అండర్పాస్లు, సైడు ర్యాంపుల నిర్మాణం చేపట్టాల్సి ఉండగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.
- సొరంగంలో తవ్విన మట్టిని ఒకేచోట కుప్పగా వేయడంతో ట్రాక్ నిర్మాణానికి మట్టిని తొలగించిన ప్రదేశంలో గుంతలున్నప్పటికీ భద్రతా చర్యల్లేవు.
- సొరంగం నిర్మాణపనులను ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే చేపట్టాల్సి ఉండగా ఇష్టానుసారంగా చేపడుతున్నారు.

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం

నల్లమల అభయారణ్యంలో జరుగుతున్న సొరంగ నిర్మాణపనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం. గుత్తేదారుడు హద్దురాళ్ల బయట వైపు అటవీ ప్రాంతంలో నిర్మాణపనులు చేపట్టినట్లయితే తొలగిస్తాం. పనుల నిర్వహణ సమయంలో వన్యప్రాణులకు ఎలాంటి ఆటకం లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణ చర్యలు చేపట్టేవిధంగా చర్యలు తీసుకుంటాం.

- నరసింహారావు, గుండ్లకమ్మ అటవీక్షేత్రాధికారి

నేడు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

ఒంగోలు నగరం, న్యూస్టుడే: ఒంగోలు నగరంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన జరగనుంది. పెళ్లూరులోని సాయిబాబా సెంట్రల్ స్కూలులో జరగనున్న ప్రదర్శన ఏర్పాట్లను గురువారం డీఈవో సీవీ రేణుక పరిశీలించారు. మొత్తం 266 మంది విద్యార్థుల ప్రదర్శనలతోపాటు 38 మంది ఉపాధ్యాయుల ప్రదర్శనలుంటాయని అధికారులు తెలిపారు.

అందుబాటులోకి సిఫా స్కానింగ్ సేవలు

ఒంగోలు నగరం, న్యూస్టుడే: ఒంగోలు ప్రభుత్వ మాతాశిశు వైద్యశాలలో గర్భిణులకు అధునాతన సిఫా స్కానింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్ర వైద్యశాఖ ఏపీఎంఎస్ఐడీసీ ద్వారా సరఫరా చేసిన రూ.30.50 లక్షల విలువైన ఈ యంత్రాన్ని గురువారం ప్రారంభించారు. ఇప్పటివరకు సిఫా స్కాన్ లేనందున బయట పరీక్షలు చేయించుకోవాల్సి వచ్చేదని, దీనికి రూ.3 వేలు నుంచి రూ.4 వేలు వరకు ఖర్చుయ్యేదని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రావు తెలిపారు. యంత్రం అందుబాటులోకి రావడంతో రోజుకు 20 నుంచి 30 స్కానింగ్లు జరుగుతాయని ఆయన వివరించారు.

WANTED

International

DELHI PUBLIC SCHOOL(IDPS),VINUKONDA

DAY & RESIDENTAIL

- RECEPTION, FRONT OFFICE INCHARGE, TELE CALLERS
- A.O'S, PRO'S AND BUSINESS MANAGERS
- P.E.T'S (ALL GAMES), ACTIVITY TEACHERS
- EX ARMY, NAVY, AIR FORCE STAFF TUTORS / WARDON / COUNSELLOR
- VICE PRINCIPAL / COORDINATOR COMPUTER OPERATOR / ACCOUNTANT

INTERVIEW DATE : 21-12-2025 (Sunday) (9 A.M TO 5 P.M)

VENUE: ADMINISTRATIVE OFFICE International DELHI PUBLIC SCHOOL(IDPS), Markapur Road, Near Chandamama Cafe, Dollars City, Vinukonda, Palnadu (Dist)

Contact:7095566881,7095566882

idpsvnkjobs@gmail.com

(c) eenadu

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

'పేదలకు వైద్యవిద్య దూరం'

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ తీరుతో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ఆవేదన వ్యక్తంచేశారు. వైద్య విద్యను ప్రైవేటుపరం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని ఆయనన్నారు. రాయవరంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు వైద్య విద్య అందుబాటులో ఉండగా ప్రైవేటీకరణ వల్ల రూ.లక్షల ఫీజు భారాన్ని భరించడం సామాన్యులకు అసాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎ.నారాయణ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి.కృష్ణాగౌడ్, ఎస్కే. యాసిన్, అందె నాసరయ్య, ఎస్కే. ఖాశిం, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్థితిగతులపై అధ్యయనం

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అమలుచేస్తున్న పలు పథకాలను కేంద్ర ప్రభారి అధికారి వి.శ్రీనివాసరావు గురువారం క్షుణ్నంగా పరిశీలించారు. వెంకటాద్రిపాలెం, వీరభద్రాపురం, గిరిజనగూడెం, కొత్తపల్లి, బోయలపల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు. అంగన్‌వాడీలు, పాఠశాలల నిర్వహణ, గిరిజనులు, రైతుల జీవన స్థితిగతులను ఆయన అధ్యయనం చేశారు. కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న 'ఆస్పిరేషన్' కార్యక్రమంలో వై.పాలెం ఉండడంతో ఇక్కడి వసతులు, పథకాల అమలు తీరును అంచనా వేశారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో ఆంజనేయులు, సీడీపీవో హేమలత తదితరులు ఉన్నారు.

గిరిజనులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు

టెట్ నుంచి మినహాయించాలని ఆందోళన

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: టెట్ నుంచి సీనియర్ ఉపాధ్యాయులను మినహాయించాలని కోరుతూ సుప్రీంకోర్టులో తక్షణమే రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద గురువారం రాత్రి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. టెట్ పరీక్షకు హాజరయ్యే ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ ప్రకటించాలని కోరారు. 2025 జూన్‌లో బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు సెలవుల మంజూరులో కలుగుతున్న ఇబ్బందులను తొలగించాలన్నారు. 100 రోజుల ప్రణాళిక నుంచి ఆదివారం, రెండో శనివారం, పండగ దినాలను మినహాయించాలని కోరారు. ప్రతి రోజూ 10వ తరగతి విద్యార్థుల పరీక్ష నిర్వహణలో నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్, ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు, సంఘం నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, కె.వెంకయ్య, సంధ్యారాణి, సీహెచ్. ప్రభాకర్‌రెడ్డి, కిలారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టిన ఉపాధ్యాయులు

అదనపు వసూళ్లకు పాల్పడితే లైసెన్స్ రద్దు

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం డివిజన్ పరిధిలోని గ్యాస్ కంపెనీల ఏజెన్సీల డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అదనంగా వసూలుచేస్తే లైసెన్స్ రద్దు చేస్తామని ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి హెచ్చరించారు. గురువారం స్థానిక ఉప కలెక్టర్ కార్యాలయంలో మార్కాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని 13 మండలాల్లో ఉన్న వివిధ గ్యాస్ కంపెనీల ఏజెన్సీల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ డీలర్లు వినియోగదారుల నుంచి గ్యాస్ బండకు రూ.898 కంటే ఎక్కువగా తీసుకోకూడదన్నారు. ఇటీవల వారి నుంచి ఎక్కువగా ఫిర్యాదులొస్తున్నాయని చెప్పారు. పేదలకు పంపిణీ చేస్తున్న ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్లు త్వరగా మంజూరు చేసి పంపిణీ చేయాలన్నారు. వినియోగదారులతో మర్యాదగా మెలిగి, విధానం మంచిగా ఉండాలన్నారు. ఉప కలెక్టర్ కార్యాలయ అధికారి రవీంద్రారెడ్డి, డివిజన్‌లోని గ్యాస్ కంపెనీల డీలర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి

కోతి దాడిలో బాలుడికి గాయాలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: కోతి దాడిలో ఓ బాలుడికి గాయాలయ్యాయి. బాధితుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని స్టేట్ బ్యాంక్ వద్ద గురువారం ఉదయం మల్లేష్ అనే బాలుడిపై కోతి దాడి చేయడంతో కాలుపై గాయమైంది. స్థానికులు గమనించి కేకలు వేయడంతో వానరం అక్కడి నుంచి పారిపోయింది. క్షతగాత్రుడిని వైద్యశాలకు తీసుకెళ్లి చికిత్స అందించారు.

APSRTC టెండరు ప్రకటన

(1) Schedule Download : Start Date & Time : 20.12.2025, 10:30 hrs, End Date & Time : 07.01.2026, 17:00 hrs. (2) Tenders submission Date & Time (Off-line) : 08.01.2026, 10:30 hrs(Start) to 14:00 hrs(end), at Executive Director's Office, Nellore. (3) Tenders Opening Date & Time (Off-line) : 08-01-2026, at 15:00 hrs, at Executive Director's Office, Nellore. www.apsrtc.ap.gov.in

T.No.:797(08)/OS-15/NLR(Zone-III)/2025, తేది:19.12.2025

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9701112824
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008535779

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లోకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని

సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కులో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

వాలీబాల్ పోటీల విజేత సెయింట్‌ఆన్స్ జట్టు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు జరిగాయి. మొత్తం 14 కళాశాలల నుంచి జట్లు పాల్గొన్నాయి. హోరాహోరీగా సాగిన మ్యాచ్‌ల్లో చీరాల సెయింట్‌ఆన్స్ కళాశాల ప్రథమ, క్విస్ ఇంజినీరింగ్ కళాశాల ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. జిల్లా వ్యాప్తంగా ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నట్లు కళాశాల ఛైర్మన్ నిడమానూరి సూర్య కళ్యాణ చక్రవర్తి తెలిపారు. ఆటలను ప్రోత్సహించేందుకు ఈ పోటీలను నిర్వహించామన్నారు. తుదిపోరులో సెంట్‌ఆన్స్, క్విస్ జట్లు తలపడ్డాయి. పేస్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు మూడో బహుమతి గెలుచుకుంది. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, డీన్ సత్యమెహర్, క్రీడా విభాగాధిపతి కోటేశ్వరరావుల చేతుల మీదుగా ట్రోఫీ, నగదు బహుమతి అందజేశారు.

ప్రథమ స్థానం సాధించిన క్రీడాకారులకు ట్రోఫీ అందజేస్తున్న నిర్వాహకులు

బస్సు ప్రయాణం... జాగ్రత్తలు పాటిద్దాం

రహదారి భద్రతపై విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు జిల్లా ప్రజా రవాణా అధికారి సత్యనారాయణ... గురువారం వారితో కలిసి బస్సులో ప్రయాణించారు. ఇర్లపాడు, లక్ష్మక్కపల్లి, లింగన్నపాలెం వెళ్లి... తిరుగు ప్రయాణంలో బొట్లగూడూరు, బోడవాడ వరకు వచ్చారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు, బస్సు ఎక్కి, దిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. క్రమశిక్షణ పాటించాలని సూచించారు. కనిగిరి డిపో మేనేజర్ సయనా బేగం, సిబ్బంది పాల్గొన్నారు. **– న్యూస్‌టుడే, పామూరు, పి.సి.పల్లి**

బీమా రంగంలోకి విదేశీ పెట్టుబడులపై నిరసన

నినాదాలు చేస్తున్న యూనియన్ నాయకులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: బీమా రంగంలో వంద శాతం ఎఫ్‌డీఐ ప్రవేశానికి అనుమతిస్తూ పార్లమెంటులో బిల్లు ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక నెల్లూరు బస్టాండ్‌లోని ఎల్ఐసీ కార్యాలయం వద్ద గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రజలకు నష్టం కలిగించే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను బీమా రంగంలోకి వంద శాతం అనుమతించడాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న చట్టాలు బీమా కంపెనీల్లో పెట్టే ప్రజల డబ్బులకు గ్యారెంటీ ఉంటుందన్నారు. కొత్త బీమా బిల్లు అమల్లోకి వస్తే ప్రజల డబ్బులకు భరోసా ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, ఎల్ఐసీ, బ్యాంకర్ల సంఘం నాయకులు కె.నాగేశ్వరరావు, రాజీవ్ రతన్‌దేవ్, పి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్‌పై అప్రమత్తత అవసరం

గురుకుల పాఠశాలలో అవగాహన కల్పించిన అధికారులు

కనిగిరి, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి ఎస్.మధుసూదనరావు పేర్కొన్నారు. కనిగిరిలోని మహాత్మా జ్యోతిరావ్ పులె బాలికల గురుకుల విద్యాలయంలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. పొలాలు, గడ్డి ఎక్కువగా ఉన్న చోట తిరిగే ఓ కీటకం కుట్టడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందన్నారు. అది కుట్టిన చోట నల్లని మచ్చ రావడంతో పాటు... తీవ్రమైన జ్వరం, ఒంటి నొప్పులు వంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. ఈ లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు అందరూ ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. దైనందిన జీవితంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు తెలియజేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో ఎ.సుజన, ప్రిన్సిపల్ శాంతి, గురుకులం సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా మలేరియా అధికారి మధుసూదనరావు

పులి దాడిలో గాయపడిన ఆవు మృతి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పులి దాడిలో గాయపడ్డ ఆవు బుధవారం రాత్రి మృతి చెందింది. దోర్నాల అటవీ రేంజ్ పరిధిలోని పెద్దబొమ్మలాపురంలోని యేరువ చెన్నారెడ్డికి చెందిన ఆవును ఈ నెల 15న మేత కోసం అటవీ ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ పులి దాడిలో తీవ్రంగా గాయపడింది. యజమాని వైద్యం చేయిస్తుండగా, బుధవారం మృతి చెందింది.

ముగిసిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు

బుచ్చిరెడ్డిపాళెం: చదువుతో పాటు క్రీడల్లో సత్తాచాటాలని వక్తలు పేర్కొన్నారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిలోని డీఎల్ఎన్నార్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మూడురోజుల పాటు జరిగిన రాష్ట్రస్థాయి 69వ ఎస్‌జీఎఫ్ వాలీబాల్ విజేతగా చిత్తూరు బాలుర జట్టు నిలిచింది. గురువారం శ్రీకాకుళంతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఇరుజట్లు హోరాహోరీగా తలపడ్డాయి. దీంతో పాటు బాలికల విభాగంలో గుంటూరు జట్టు సత్తాచాటింది. ప్రకాశం జట్టుపై ఫైనల్‌లో విజయం సాధించింది. విజేతలకు ఛైర్‌పర్సన్ సుప్రజ, పీడీలు, ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.

సెక్యూరిటీ గార్డు దారుణ హత్య

❖ టంగుటూరులో దారుణం

టంగుటూరు, న్యూస్‌టుడే: టంగుటూరులోని పాత వడ్డెపాలెంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యారు. మంగళవారం రాత్రే ఈ ఘోరం చోటుచేసుకున్నా బుధవారం రాత్రి వరకు విషయం వెలుగులోకి రాలేదు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మద్రిపూడి మండలం కూచిపూడి గ్రామానికి చెందిన యనమనమంద రమణయ్య (55) గత ఇరవై ఏళ్లుగా టంగుటూరులో ఉంటున్నారు. భార్య 2016లో మృతి చెందగా... కుమార్తె, కుమారుడు హైదరాబాద్‌లో ఉంటున్నారు. రమణయ్య గత రెండేళ్లుగా హెడీఎఫ్‌సీ బ్యాంకులో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నారు. ఆరు నెలల క్రితమే పాత వడ్డెపాలెంలోని ఓ ఇంట్లో అద్దెకు దిగారు. బుధవారం విధులకు హాజరుకాకపోవడంతో బ్యాంకు సిబ్బంది ఫోన్ చేసినా స్పందించలేదు. కుమారుడు మధు సైతం సంప్రదించేందుకు ప్రయత్నించినా స్పందన లేదు. ఈ నేపథ్యంలో అనుమానం కొద్దీ రాత్రి తొమ్మిది గంటల సమయంలో సమీప బంధువులను ఇంటికి పంపగా... రక్తపుమడుగులో విగతజీవిగా కనిపించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. గురువారం ఉదయం.. క్లూస్ టీం, పోలీసు జాగిలంతో తనిఖీలు చేయించారు. జాగిలం రైల్వే స్టేషన్ సమీపంలోకి వెళ్లి ఆగిపోయింది. విజయవాడ నుంచి వచ్చిన ఫోరెన్సిక్ బృందం ఆధారాలు సేకరించింది. డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, సీఐ హజరత్తయ్య, ఎస్సై నాగమల్లేశ్వరరావు మృతదేహాన్ని పరిశీలించారు. తల ఎడమ భాగంలో బలమైన ఆయుధంతో మూడు సార్లు దాడి చేసిన ఆనవాళ్లు ఉన్నాయి. ఇంట్లోని వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. మంగళవారం రాత్రే హత్యోదంతం చోటుచేసుకుందని.. బుధవారం ఎవరూ చూడకపోవడంతో రోజంతా రక్తపుమడుగులోనే మృతదేహం ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. మృతుడు రమణయ్యకు ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉన్నట్లు సమాచారం. ఈ విషయమై గతంలో ఇరు కుటుంబాల మధ్య గొడవలు చోటుచేసుకున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అన్ని కోణాల్లోనూ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

రమణయ్య

పంట పోయింది... గడ్డి ఆదుకుంది!

❖ ట్రాక్టరు లోడు ధర రూ.12 వేలు పైనే...

న్యూస్‌టుడే – తాళ్లూరు, దొనకొండ

వరి గడ్డికి ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో ధర అమాంతం ఎగబాకింది. గతేడాది ఇదే సమయానికి ట్రాక్టర్ గడ్డి ధర రూ.ఏడు వేలు ఉండగా... ప్రస్తుతం రూ.12 వేలకు పైగా పలుకుతోంది. ఇది పశు పోషకులకు భారంగా మారినా... రైతులు మాత్రం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మొంథా తుపాను కారణంగా చోటు చేసుకున్న నష్టం... ఇలా కొంతమేర తీరుతోందని చెబుతున్నారు.

పెరిగిన డిమాండ్...: జిల్లా వరకు తాళ్లూరు, దర్శి, ముండ్లమూరు, చీమకుర్తి, త్రిపురాంతకంలో వరి సాగు ఎక్కువ. కురిచేడు, దొనకొండలోని సాగర్ ఆయకట్టులోనూ కొందరు వరి వేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా పంట కోతకు వచ్చే సమయంలో మొంథా తుపాను ప్రభావంతో పైరు నేల వాలి గింజల నాణ్యత దెబ్బతింది. దర్శి నియోజకవర్గంలోనే దాదాపు పాతిక వేల ఎకరాల్లో ఇలా నష్టం వాటిల్లింది. ఒక్కో రైతు ఎకరాకు దాదాపు రూ.పది వేల మేర నష్టపోయారు. ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లోనూ పంట నష్టం వాటిల్లడంతో వరి గడ్డి లభ్యత తగ్గి... కొద్ది రోజులుగా డిమాండ్ పెరుగుతోంది. గత ఏడాదితో పోలిస్తే ట్రాక్టర్ లోడుకు రూ.అయిదు వేల మేర అదనంగా లభిస్తుండడంతో కర్షకులకు కలిసి వస్తోంది. ప్రస్తుతం దర్శి నియోజకవర్గం నుంచి రోజుకు దాదాపు ముప్పై ట్రాక్టర్ల గడ్డి... పశ్చిమ ప్రకాశంతో పాటు బాపట్ల, పల్నాడు జిల్లాలకు తరలుతోంది.

తాళ్లూరు మండలం మాధవరంలో రవాణాకు సిద్ధంగా గడ్డి ట్రాక్టర్

పురుగుమందు తాగి బలవన్మరణం

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: పురుగు మందు తాగిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన సంఘటన త్రిపురాంతకం మండలంలోని గొల్లపల్లిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గొల్లపల్లికి చెందిన ఎనిబెర కోటయ్య (40) గుంటూరు మిర్చి యార్డులో పనిచేస్తూ కుటుంబంతో కలిసి అక్కడే నివసిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం గ్రామానికి వచ్చిన కోటయ్య ఇంటి వద్ద పురుగు మందు తాగారు. గమనించిన స్థానికులు యర్రగొండపాలెం ఆసుపత్రికి తరలించారు. అయితే ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం అతన్ని గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానిక పోలీసులకు సమాచారం అందించగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ బసవరాజు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

అనధికార స్వచ్ఛంద సంస్థలను గుర్తించండి

మాట్లాడుతున్న జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో అనధికారికంగా నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థలను గుర్తించి చర్యలు తీసుకోవాలని జేసీ రోణంకి గోపాలకృష్ణ ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో గురువారం ఐసీడీఎస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అనాథ పిల్లలకు సంబంధించి జనన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ సమకూర్చాలని డీసీపీవో దినేష్‌కుమార్‌ను ఆదేశించారు. 18 సంవత్సరాలు దాటిన పిల్లలకు వారి కాళ్లపై నిలబడేలా ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా శిక్షణ అందించాలన్నారు. సమావేశంలో జిల్లా మహిళా, శిశు సంరక్షణ అధికారిణి ఎస్.సువర్ణ, సీడీపీవో ఇవాంజలి పాల్గొన్నారు.

రహదారుల మరమ్మతులపై తనిఖీలు

తాళ్లూరు: దర్శి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో చేపడుతున్న రహదారుల మరమ్మతులను ఉన్నతాధికారులు గురువారం పరిశీలించారు. మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న ర.భ. రహదారుల బాగుకు నిధులు మంజూరు కావడంతో ఇటీవల పనులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో దర్శి - అద్దంకి, దొనకొండ - కురిచేడు మార్గాల్లో చేపడుతున్న పనులను కనిగిరి ఈఈ సమర్పణరావు, పొదిలి డీఈ గోపీకృష్ణ పరిశీలించారు. నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఏఈలు రఫీ, స్రవంతి పాల్గొన్నారు.

వాలిన ప్రమాదం.. రైతులకు కష్టం!

ఒంగోలు నగర సమీపంలోని కొప్పోలు-ఆలూరు- బీరంగుంట మధ్యలోని పంట పొలాల్లో విద్యుత్తు స్తంభాలు వాలిపోయి ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. ఇటీవల సంభవించిన మొంథా తుపాను ప్రభావంతో వీచిన ఈదురు గాలులకు ఇలా ఒరిగిపోయాయి. స్తంభాలు వాలిపోయిన పొలాల్లోనే పొగానారు నాటుకోవాల్సి వస్తోందని, తక్షణమే విద్యుత్తుశాఖాధికారులు స్పందించి సరిచేయాలని రైతులు కోరుతున్నారు.

–ఈనాడు, ఒంగోలు

ముప్పు వాటిల్లినా.. ఉప్పునే నమ్ముకుని..

వరుస తుపాన్లతో కొత్తపట్నం మండలంలోని ఉప్పు రైతులు తీవ్రంగా నష్టపోయారు. భారీగా వరదనీరు చేరడంతో ఉప్పు కుప్పలు నీటిలో మునిగి కరిగిపోయాయి. ప్రస్తుతం వరదనీరు తగ్గుముఖం పట్టడంతో ఉప్పుసాగుకు రైతులు సమాయత్తమవుతున్నారు. చదునైన పొలాల్లో ఇలా కయ్యలను ఏర్పాటు చేసుకుంటూ కనిపించారు.

–ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, కొత్తపట్నం

వలస కార్మికులకు తప్పిన ప్రమాదం

టంగుటూరు: పూరి పాకలు దగ్ధమైన ఘటన టంగుటూరులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. స్థానిక రొయ్యల పరిశ్రమల్లో పని చేసేందుకు వచ్చిన ఒడిశా కార్మికుల కోసం జాతీయ రహదారి సమీపంలో పాకలు ఏర్పాటు చేశారు. గురువారం రాత్రి... వీటిలో మంటలు రేగి అగ్నికి ఆహుతయ్యాయి. అటుగా వెళ్తున్న యువకులు విషయం గమనించి మంటలను అదుపు చేశారు. వాటిలో నివాసం ఉంటున్న వారు నైట్ షిఫ్ట్ విధులకు వెళ్లడంతో ప్రమాదం తప్పింది.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 128, రిటైల్ లైవ్ - 155, చికెన్ విత్ స్కిన్ - 225, చికెన్ స్కిన్‌లెస్- 256

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

Wanted Tally Accountant (Male) for Computer billing cum Office Incharge. Age: 35 to 50 Years. Contact: 9703402722.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్ /ముత్తూట్ /మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్, క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆ 97039 71968.

REAL ESTATE

HOUSE FOR SALE

ఒంగోలుటౌను లాయరుపేటలో నూతన నిర్మాణం జరుగుచున్న ఇండిపెండెంట్ ఇల్లులు-3 + 20 గదుల ఖాళీ స్థలాలు -3 అమ్మబడును. ✆ 96525 29369.

JOHN DEERE ట్రాక్టర్ షోరూమ్, ఒంగోలు, అద్దంకి, కందుకూరు, ఇంకొల్లు డివిజన్‌లో మండలాల వారీగా పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9177904555, 8712019197

PLOT FOR SALE

వినుకొండ దొనకొండ 133 గజాలు (2.75 సెంట్లు) ఇంటి స్థలం కేవలం 99999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 93986 21767.

ఒంగోలు పట్టణంలో ప్రముఖ పాఠశాల, హాస్టల్ అడ్మిషన్ల కొరకు PROలు కావలెను. ఆసక్తి కలిగిన వారు తమ బయోడేటాను ఈ క్రింది మెయిల్ అడ్రసుకు 25/12/2025లోపు పంపవలెను. nrsadmnong@gmail.com ✆ 9985999501.

రోజూ 20 మందికి రెపూటలా వంటచేసే వంటమనిషికి సహాయంగా ఉండేందుకు ఒక పనిమనిషి కావలెను. జీతం: 10,000. ✆ 98494 49012.

LEASE/ RENT

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +918790945555, +918712345233

JOBS

Panini Granites Pvt. Ltd. – Vacancies A reputed Granite Export Unit invites applications from fresh graduates (any discipline) for the following departments: Marketing Quality, Raw Material Marking, • Accounts Interested candidates may send their CV to: contact@paninigranites.com Contact: 8008511287

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మార్కాపురం

• మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

చంద్రబాబుతో కొత్త జిల్లా కల సాకారం

పొదిలి : సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

పొదిలి, న్యూస్‌టుడే: కూటమి పాలనలో పశ్చిమ ప్రాంత ప్రజల కొత్త జిల్లా కల సాకారమైందని తెదేపా నాయకులు అన్నారు. గురువారం ఓబులక్కపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే నారాయణరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షుడు డి.అంజిరెడ్డి, నాయకులు ఖుద్దూస్, యల్లమంద, వెంకట్రావు, గౌస్, రసూల్, నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు: కూటమి ప్రభుత్వం పశ్చిమప్రాంత వాసుల మనోభావాలను గౌరవించి కొత్త జిల్లా ఏర్పాటు చేస్తోందని నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ క్లస్టర్ ఇన్‌ఛార్జి కందుల రామిరెడ్డి అన్నారు. బుడ్డపల్లెలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామస్థులు చంద్రబాబు పవన్, లోకేశ్, ఎమ్మెల్యే కందుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

మార్కాపురం, న్యూస్‌టుడే: ఈ నెల 20న మార్కాపురం రీడింగ్ రూంలో గుంటూరు ఒమెగా హాస్పిటల్ - రీడింగ్ రూం సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు బాలసుబ్బారావు, గుంటక సుబ్బారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో మహిళలకు గర్భాశయ ముఖద్వార పరీక్ష, బ్రెస్ట్ స్క్రీనింగ్, మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురంలో ఈ నెల 19న డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజరు నరసింహులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు కొనసాగుతుందన్నారు. మార్కాపురం డిపో పరిధిలోని మండలాల వారు తమ సమస్యలు నివేదించాలన్నారు.

విజేతగా నిలిచిన క్రికెట్ జట్టు సభ్యులు

క్రికెట్ పోటీల్లో విజేత రాచర్ల జట్టు

రాచర్ల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల ఆటల పోటీల్లో డివిజన్ స్థాయిలో విజేతగా నిలిచిన రాచర్ల మండల క్రికెట్టు జట్టుకు పలువురు అభినందనలు తెలిపారు. మార్కాపురం ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి చేతుల మీదుగా కప్పు అందుకున్నారు. విజేత జట్టు సభ్యులను ఎంఈవో గిరిధరశర్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

వెంకటాద్రిపాలెంలో భూముల పరిశీలన

యర్రగొండపాలెం: వెంకటాద్రిపాలెం రెవెన్యూలోని సర్వే నెం.654లోని భూములను మార్కాపురం ఇన్‌ఛార్జి సబ్-కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి గురువారం పరిశీలించారు. గతంలో వాటిని అటవీ శాఖకు బదలాయించడంతో నిషేధిత జాబితాలో చేర్చేందుకు క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం అంకమ్మ గూడెం పాఠశాలలో వసతులు తనిఖీ చేశారు. ఈయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పంట నమోదు తప్పనిసరి

కంభం: జంగంగుంట్ల, కంభంలో సాగులో ఉన్న శనగ పంటను గురువారం వ్యవసాయాధికారి షేక్ మహమ్మద్ పరిశీలించారు. రైతులు పంట నమోదు చేయించుకోవాలని ఏవో సూచించారు. వీఏఏలు బాషా, లక్ష్మి పాల్గొన్నారు.

గీతా పఠనం.. నవజీవన పయనం

• ఉత్సాహంగా నేర్చుకుంటున్న ముస్లిం, క్రైస్తవ చిన్నారులు

భారతీయుల జీవన విధానానికి దిక్సూచిగా భావించే గ్రంథం భగవద్గీత. అందులోని జీవన సారాన్ని ఉచితంగా నేర్పిస్తూ చిన్నారులను తీర్చిదిద్దుతున్నారు కొమరోలుకు చెందిన పొట్టి రమాదేవి. ఆమె అన్ని మతాల చిన్నారులకు శిక్షణ కొనసాగిస్తున్నారు.
- న్యూస్‌టుడే, కొమరోలు గ్రామీణం

కొమరోలుకు చెందిన పొట్టి రమాదేవి బొడ్డువానిపల్లె పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. ఆమె భర్త సుబ్బారావు ప్రోత్సాహంతో భగవద్గీతను పూర్తిగా అధ్యయనం చేసి సారాంశం గ్రహించారు. ఇది కేవలం హిందువులకే పరిమితమైన గ్రంథం కాదని, పదుగురికీ అందులోని సారాన్ని చేరువ చేసేందుకు సంకల్పించారు. దాదాపు ఎనిమిదేళ్లుగా అందులోని అంశాలను చిన్నారులకు బోధిస్తున్నారు.

శ్లోకాలు ఉచితంగా నేర్పిస్తున్న రమాదేవి

తెలుగులో బోధిస్తూ..

రమాదేవి కొమరోలులోని తన ఇంటి ఆవరణలో విద్యార్థులు, చిన్నారులకు ప్రతి నిత్యం భగవద్గీతలోని శ్లోకాల సారాంశాన్ని తెలుగులో బోధిస్తున్నారు. వారు నిత్యం పఠించేలా ప్రోత్సహిస్తున్నారు. కులమతాలకతీతంగా ముస్లిం, క్రైస్తవ చిన్నారులు శ్లోకాలు నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఆమె వద్ద సాధన చేసిన విద్యార్థులు ప్రతి ఏటా గీతా జయంతి రోజున నిర్వహించే శ్లోకాల పోటీల్లో విజేతలుగా నిలుస్తున్నారు.

ఒత్తిడి దూరం

నిత్యం భగవద్గీత శ్లోకాలు పఠిస్తున్నాను. దీనివల్ల జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను తట్టుకునే శక్తి వస్తోంది. ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలను చాలా సులభంగా రాయగలుగుతున్నా. ఇసుకల డేవిడ్ రాజు

ఇదో జీవన విధానం

భగవద్గీత అనేది కేవలం హిందువులకు మాత్రమే పరిమితమైన గ్రంథం కాదు. ఇదో జీవన విధానం. జీవితాల్లో ఎదురయ్యే సవాళ్లకు పరిష్కారమార్గాలు ఇందులో ఉన్నాయి.
సాయి నికిత, 9 వతరగతి

తల్లిదండ్రుల ప్రోత్సాహం

తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి ఇంటి వద్ద భగవద్గీతలోని శ్లోకాలను నిత్యం సాధన చేస్తుంటాం. తద్వారా ఆత్మ విశ్వాసం పెరుగుతోంది. తల్లిదండ్రులు కూడా ప్రోత్సహిస్తున్నారు. షేక్ ఖాశిం, 9 వ తరగతి

నెమలిగుండ్ల ఆలయ పాలకవర్గం నియామకం

రాచర్ల, న్యూస్‌టుడే : జేపీ చెరువు గ్రామ సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో కొలువైన ప్రసిద్ధ నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయ పాలకవర్గాన్ని నియమిస్తూ గురువారం దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయ ట్రస్టు సభ్యులుగా సిద్ధం నరసింహులు, పామూరి వెంకటేశ్వర్లు, తురిమెళ్ల చెన్నమ్మ, నక్కా లక్ష్మి, కావలి వెంకటమ్మ, పెరుమళ్ల చిన్న సుందరయ్య, కరిపిరెడ్డి మల్లేశ్వరి దేవి, గౌరిపెద్ది హరిహర కుమార శర్మ, వేల్పుల నారాయణమ్మ, కొప్పుల నరసింహులు, తొండమల్ల బ్రహ్మయ్యలను నియమించారు. ఎక్స్ అఫీషియో సభ్యునిగా అన్నవరపు పాండురంగాచార్యులను నియమించారు. రెండేళ్లు వారు పదవిలో ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అంగన్‌వాడీలకు చరవాణుల పంపిణీ

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని 149 అంగన్‌వాడీ కేంద్రాలకు గురువారం చరవాణులు అందజేశారు. ప్రభుత్వం 5జీ నెట్‌వర్క్‌తో కూడిన చరవాణులు మంజూరు చేసినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుభాషిణి తెలిపారు. అన్ని ప్రాంతాల నుంచి ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు వాటిని వినియోగించాలన్నారు.

కంభం : ప్రభుత్వ పాఠశాలలో ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు ప్రాజెక్టుల పరిశీలన

రాచర్ల : సైన్సు ప్రాజెక్టులు పరిశీలిస్తున్న ఎంఈవో గిరిధరశర్మ

ఆవిష్కరణలు భళా..

పశ్చిమ ప్రాంతంలోని వివిధ పాఠశాలల్లో గురువారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన ఆవిష్కరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భౌతిక, గణిత, రసాయన శాస్త్ర నమూనాలు ఆలోచింపజేశాయి. -న్యూస్‌టుడే బృందం

పెద్దదోర్నాల : వివరాలు తెలుపుతున్న విద్యార్థిని

బేస్తవారపేట : ప్రదర్శన తిలకిస్తున్న ఎంఈవోలు మధుసూదన్‌రెడ్డి, రమణారెడ్డి

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న భాజపా నాయకులు

స్వదేశీ వస్తు వినియోగంతో మేలు

మార్కాపురం పట్టణం: దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే స్వదేశీ వస్తువులే వాడాలని నియోజకవర్గ భాజపా ఇన్‌ఛార్జి పీవీ.కృష్ణారావు అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో గురువారం 'ఇంటింట స్వదేశీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి స్టిక్కర్లు అతికించి పట్టణవాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే దేశంలో తయారైన వస్తువులనే వాడాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు ఎస్.సరోజిని, ఎం.లక్ష్మి, ఎం.చిన్నయ్య, ఎస్.ప్రవీణ్, పి.ఆంజనేయులు జి.సతీష్, నాగరాజు పాల్గొన్నారు.

చైతన్యంతోనే హక్కుల సాధన

కంభం: ఆన్‌లైన్ కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలని వినియోగదారుల సంఘం అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి చిన్న నరసింహులు అన్నారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాలను పురస్కరించుకొని హజరత్‌గూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ షబ్బీర్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వినియోగదారులు మోసపోకుండా కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పక తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శి జలీల్, కోశాధికారి సుబ్బారావు, ఉపాధ్యక్షుడు మురళీకృష్ణ, నాగేంద్రుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

▸ **పొదిలి:** వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన పెంచుకోవాలని పొదిలి తూ.కొ.శా ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ కరీముల్లా అన్నారు. పొదిలిలోని వివిధ వాణిజ్య కేంద్రాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తూ.కొ.శా సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.

▸ **గిద్దలూరు పట్టణం:** ఈ నెల 28న జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో విద్యార్థులతో అవగాహన కల్పించారు. దుకాణాల్లో కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలని గిద్దలూరు వినియోగదారుల సంఘం అధ్యక్షుడు వీరారెడ్డి సూచించారు. నిత్య చైతన్యంతోనే హక్కులు సాధించుకోగలమన్నారు. అనంతరం వినియోగదారుల హక్కులను ప్లకార్డులతో ప్రదర్శించారు. కార్యక్రమంలో సంఘం నాయకుడు తోట వెంకటేశ్వర్లు, అబ్దుల్లా, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీలో విద్యార్థులు, సంఘం నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

న్యూస్‌టుడే, కంభం, త్రిపురాంతకం,

?: పట్టణంలోని స్మార్ట్ బజార్ వెనుక వైపు ఉన్న ఎదురు మడవ కాలువ తూము షెట్టర్ పాడైపోయి ఏళ్లు గడుస్తోంది. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. దాన్ని బాగు చేయించాలి. – శ్రీనివాసులు, రైతు

✓: తూముల బాగు చేసేందుకు నిధులు మంజూరయ్యాయి. త్వరలో దెబ్బతిన్న తూములను బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం. – శ్రీనునాయక్, నీటి పారుదల శాఖ జేఈ, కంభం

?: కంకణాలపల్లిలోని పలు వీధుల్లో మురుగు నీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - స్థానికులు, కంకణాలపల్లి

✓: మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటాం. - నాయక్, పంచాయతీ అభివృద్ధి అధికారి, త్రిపురాంతకం.

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే:

?: తిప్పాయపాలెం గ్రామంలో పలు వీధుల్లో విద్యుత్తు దీపాలు వెలగక రాత్రి సమయాల్లో చీకట్లు అలముకుంటున్నాయి. - స్థానికులు

✓: క్షేత్ర స్థాయిలో పరిశీలించి విద్యుత్తు దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. కుమారి, పీడీవో, తిప్పాయపాలెం

పనులు తూతూమంత్రం

పుల్లలచెరువు-కవలకుంట్ల మధ్య వై.పాలెం ఆర్‌అండ్‌బీ రోడ్డు ప్యాచ్ వర్కులకే పరిమితమవుతోంది. వైకాపా హయాంలో దాదాపు రూ.కోటితో రోడ్డు బాగుచేయగా.. నెలలు గడవకముందే గుంతలు పడ్డాయి. కవలకుంట్ల నుంచి పుల్లలచెరువు మధ్యలో పదుల సంఖ్యలో గోతులున్నాయి. ప్రస్తుతం అధికారులు ప్యాచ్ వర్కులను తూతూ మంత్రంగా చేస్తున్నారు. నిధులు మంజూరైతే కొత్త రోడ్డు వేస్తామని ఏఈ షబ్బీర్ తెలిపారు.
యర్రగొండపాలెం, న్యూస్‌టుడే

మైదానం ఇలా.. ఆటలాడేదెలా !

పీఎంశ్రీ పథకంలో భాగంగా స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో కొంతకాలం క్రితం పలు అభివృద్ధి పనులు చేశారు. రూ. 15.58 లక్షలతో ల్యాబ్ కోసం గది, మరో రూ.5 లక్షలతో తూతూమంత్రంగా అయిదు క్రీడా కోర్టులు నిర్మించారు. వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితర క్రీడా మైదానాల్లో గడ్డి ఏపుగా పెరిగింది. ప్రభుత్వం రూ.లక్షలు ఖర్చు చేసినా ప్రయోజనం కనిపించడం లేదు. కంభం, న్యూస్‌టుడే

నీళ్లు తాగితే జబ్బు ఖాయం

కొనకనమిట్ల మండలంలోని మునగపాడులో తాగునీటి ట్యాంకు పాచిపట్టి అపరిశుభ్రంగా ఉంది. కుళాయిల నుంచి నీరు లీకై ట్యాంక్ చుట్టూ చేరి నిల్వ ఉంటోంది. దీంతో దుర్వాసన వస్తోంది. అక్కడి కలుషిత జలాన్నే తాగాల్సి వస్తోందన్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జ్యోతిని వివరణ కోరగా, పరిశీలించి శుభ్రం చేయిస్తానన్నారు.
– కొనకనమిట్ల, న్యూస్‌టుడే

క్రికెట్, వాలీబాల్ పోటీల్లో సత్తా

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: అంతర్ జిల్లాల క్రికెట్, వాలీబాల్ పోటీల్లో పట్టణంలోని జార్జి ఫార్మసీ కళాశాల విద్యార్థులు సత్తాచాటినట్లు ప్రిన్సిపల్ డి.ప్రసన్నకుమార్ తెలిపారు. ఇటీవల కర్నూలులో జరిగిన ఈ పోటీల్లో తమ కళాశాల జట్లు రన్నరప్‌గా నిలిచినట్లు వివరించారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. తద్వారా నాయకత్వ ప్రతిభ సొంతమవుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఏ.సతీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల సిబ్బంది

అసంపూర్తి భవనాల పరిశీలన

పాఠశాల భవనం పరిశీలిస్తున్న ఎరిక్షన్‌బాబు

పుల్లలచెరువు(యర్రగొండపాలెం): మండలంలోని అసంపూర్తిగా ఉన్న పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాల పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలి అని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్ బాబు అధికారులకు సూచించారు. గురువారం పట్టణంలోని కస్తూర్బా కళాశాల, జడ్పీ ఉన్నత పాఠశాల, వసతిగృహాలు, స్త్రీశక్తి భవనాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈయన వెంట నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

దస్త్రాలను పరిశీలిస్తున్న ఇంటర్నల్ స్క్వాడ్ అధికారిణి రాజశ్రీ

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దదోర్నాలలోని పలు ఎరువుల దుకాణాలను ఇంటర్నల్ స్క్వాడ్ అధికారిణి కె.రాజశ్రీ గురువారం తనిఖీ చేశారు. శ్రీశ్రీ గురు సాయి ట్రేడర్స్, శ్రీశ్రీనివాస ట్రేడర్స్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ దుకాణాల్లోని పలు దస్త్రాలను ఆమె పరిశీలించారు. అనంతరం ఆ దుకాణాల్లో లైసెన్స్ 'ఓ' ఫారం పొందుపరచని రూ.9,20,778 విలువ గల 38,950 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని ఆమె దుకాణాదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల, గిద్దలూరు ఏవోలు జవహర్‌లాల్‌నాయక్, విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

21న చిన్నారులకు పోలియో చుక్కలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : ఈనెల 21న అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆరోగ్య సిబ్బంది విజయవంతం చేయాలని కృష్ణంశెట్టిపల్లె వైద్యాధికారులు డా.మానస, డా.శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్యసిబ్బంది, ఆశాలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు మల్లికార్జునరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. ▸ **బేస్తవారపేట:** చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వైద్యాధికారి టి.కావ్య సూచించారు. గురువారం బేస్తవారపేటలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎం, వాలంటీర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీహెచ్‌వో తులసీప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పొదిలి: విజేతలతో ఆల్ఫా పాఠశాల ప్రిన్సిపల్ వెంకట్, ఉపాధ్యాయులు

మార్కాపురం పట్టణం: బహుమతులు అందుకున్న జడ్పీ బాలుర పాఠశాల విద్యార్థులు

మార్కాపురం పట్టణం: బహుమతులు అందజేస్తున్న జీఎంఆర్ పాఠశాల సిబ్బంది

విద్యార్థుల ప్రతిభ అదరహో !

విజేతలతో పెద్దనాగులవరం జడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పెద్దనాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. జి.వెంకటవరలక్ష్మి(10వ తరగతి) ప్రథమ, బి.లక్ష్మీనారాయణ(9వ తరగతి) ద్వితీయ, పి.ప్రభుదాసు(10వ తరగతి) తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు గోపాలుని వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ప్రసాద్, బాదుల్లా, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, సుధాకర్ బహుమతులు అందజేసి అభినందించారు.

▸ **మార్కాపురం పట్టణం:** పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం 'ఈనాడు' క్విజ్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఎన్‌వి.లోహిత్, వై.భువన చంద్రారెడ్డి, జి.హరీష్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

▸ పట్టణంలోని జీఎంఆర్ పాఠశాలలోనూ పోటీలు నిర్వహించారు. పి.అరవింద్‌కుమార్, ఏ.గోపిక సాయిచందన, ఐ.యశ్వంత్‌కుమార్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. వారికి పాఠశాల ప్రిన్సిపల్ జి.మల్లికార్జునరెడ్డి, ఇతర సిబ్బంది బహుమతులు అందజేశారు.

▸ **పొదిలి:** పొదిలిలోని ఆల్ఫా ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు గురువారం నిర్వహించారు. ప్రథమ బహుమతి సీహెచ్.నిహారిక(9వ తరగతి) ద్వితీయ బహుమతి జి.హర్ష(9వ తరగతి) తృతీయ బహుమతి పి.సత్య(9వ తరగతి) గెలుచుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ వేల్పుల వెంకట్ బహుమతులు అందజేశారు.

▸ **పొదిలి:** పొదిలిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు గురువారం నిర్వహించారు. ప్రథమ బహుమతి కె.శివదీపిక(9వ తరగతి) ద్వితీయ బహుమతి బి.గురుసందీప్(10వ తరగతి) తృతీయ బహుమతి ఎస్.రూపేష్(10వ తరగతి) గెలుచుకున్నారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని కరీమూన్‌బీబీ, పాఠశాల స్టాఫ్ కార్యదర్శి బి.వి.రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొగాకు తగ్గించి.. కంది పెంచి..

పొదిలిలో పూత దశలో ఉన్న కంది పంట

పశ్చిమ ప్రాంతంలో ఈ ఏడాది కంది సాగు పెరిగింది. పొగాకు పండించే రైతులు కొంత మేరకు విస్తీర్ణం తగ్గించి కంది సాగు వైపు మొగ్గుచూపారు. పొదిలి ప్రాంతంలో కంది సాధారణ సాగు విస్తీర్ణం 6500 హెక్టార్లు కాగా, ఈ ఏడాది 10,812 హెక్టార్లలో పంట వేశారు. గతేడాది 7 వేల హెక్టార్లలోపే సాగు చేశారు. పొగాకు పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం, అధిక మొత్తంలో పండిస్తే పెనాల్టీల రూపంలో రైతులు నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కువమంది కంది వైపు ఆసక్తిచూపారు. పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు, మర్రిపూడి మండలాల్లోనూ కంది సాగు విస్తీర్ణం పెరిగింది. ఖరీఫ్‌లో వేసిన కంది పంట ఏపుగా పెరిగి ఆశాజనకంగా ఉంది. ధనుర్మాసం ప్రారంభం కావడంతో కంది పంట పూతకొచ్చింది. పొదిలి నుంచి మార్కాపురం వెళ్లే మార్గంలో పలుచోట్ల ఇరువైపులా కందిపంట పచ్చని పువ్వులతో కళకళలాడుతోంది. పూత ఆశాజనకంగా ఉండటంతో మంచి దిగుబడి వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. -పొదిలి, న్యూస్‌టుడే

మహాజనసభ సమావేశపు ప్రకటన

ది మార్కాపురం పబ్లిక్ సర్వెంట్స్ సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్,మార్కాపురం.

ఇందుమూలముగా ది మార్కాపురం పబ్లిక్ సర్వెంట్స్ సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్, మార్కాపురం, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా సంఘ సభ్యులకు తెలియజేయునది ఏమనగా, మన సంఘమునకు చెందిన ఈ క్రింద పేర్కొన్న అజెండాలోని వివిధ అంశములు మీద చర్చించుటకు తేది: 05-01-2026 సోమవారం ఉదయం 11.00 గంటలకు నెహ్రూబజారు నందు గల ది మార్కాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, మార్కాపురం సంఘ ఆవరణలో జరగబోవు మహాజన సభ సమావేశమునకు సంఘ సభ్యులందరూ తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనది.

ఎజండా : 1. సంఘ సభ్యుల సభ్యత్వ ధృవీకరణ పరిశీలించుట గురించి, ప్లాట్ల ధృవీకరణ గురించి మరియు ప్లాట్ల బౌండరీస్ ఏర్పాటు మొదలగు విషయాలు చర్చించుట గురించి. మరియు
2. సంఘ స్పెషల్ ఆఫీసర్ గారి అనుమతితో ఇతర అంశముల గురించి చర్చించుట గురించి.

ఇట్లు/- యం.రమాదేవి, జూనియర్ ఇన్స్పెక్టర్ / స్పెషల్ ఆఫీసర్
మార్కాపురం పబ్లిక్ సర్వెంట్స్
కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, ఓ.నెం.185 మార్కాపురం

(c) eenadu

కనిగిరి

•కనిగిరి • దర్శి • కొండపి

'డిజిటల్ అరెస్ట్' అన్న మాటే లేదు

❖ 'ఈనాడు-ఈటీవీ' అవగాహన సదస్సులో డీఎస్పీ సాయి ఈశ్వర్

సదస్సుకు హాజరైన డిగ్రీ విద్యార్థులు... మాట్లాడుతున్న డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, పక్కన ఎస్.ఐ. శ్రీరామ్

కనిగిరి, న్యూస్‌టుడే: అనుక్షణం అప్రమత్తంగా ఉండడం ద్వారా సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయొచ్చని కనిగిరి డీఎస్పీ సైడిబిల్లా సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో పట్టణంలోని జేబీ అండ్ వైఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో... సైబర్ నేరాల నియంత్రణపై గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త మార్గాలను ఎంచుకుంటూ మోసాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. చరవాణులకు వచ్చే ప్రతి లింకును క్లిక్ చేయరాదన్నారు. ఇటీవల కనిగిరి ప్రాంతానికి చెందిన పలువురు ఉద్యోగులు, వ్యాపారులు మాయగాళ్ల చేతికి చిక్కి రూ.లక్షల రూపాయలు కోల్పోయిన విషయం గుర్తు చేశారు. ఎవరైనా మోసపోతే వెంటనే 1930 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. లేదంటే స్థానిక పోలీసులను సంప్రదించాలన్నారు. డిజిటల్ అరెస్టులు అన్నవి లేవన్నారు. వ్యక్తిగత ఫొటోలు, వీడియోలను అపరిచిత వ్యక్తులకు షేర్ చేయరాదన్నారు. అజ్ఞాత వ్యక్తుల నుంచి పలు రకాల మెసేజ్‌లు వస్తుంటాయని వాటి లింకులను ఓపెన్ చేస్తే మన బ్యాంకులోని మొత్తం మాయమైపోతుందన్నారు. ఆధార్, ఫోన్ నంబరు, బ్యాంకు ఖాతా, డెబిట్, క్రెడిట్ కార్డు వివరాలు, ఓటీపీ వంటివి ఎవరికీ చెప్పరాదన్నారు. ఈవ్‌టీజింగ్, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. మంచి ప్రణాళికతో ఉన్నత భవిష్యత్తు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. సైబర్ నేరాలపై తల్లిదండ్రులు, స్నేహితులు, బంధువుల్లో అవగాహన పెంచాలని ఎస్సై టి.శ్రీరామ్ తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ ఏలూరి సుబ్బారావు, ప్రిన్సిపల్ మస్తాన్‌వలి, అధ్యాపకులు వేమారావు, ప్రకాష్, నరసింహారావు, ముజిబ్ పాల్గొన్నారు.

దిరిశవంచలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో కిజిజ పాఠశాల ప్రతినిధులు

క్విజ్‌లో సత్తా చాటారు

కనిగిరి మండలం దిరిశవంచ జడ్పీ ఉన్నత, దర్శిలోని కిజిజ పాఠశాలల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్విజ్ పోటీలు సందడిగా సాగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొని వర్తమాన అంశాలపై ఇచ్చిన ప్రశ్నావళికి చక్కగా సమాధానాలిచ్చారు. దిరిశవంచలో కోలా కార్తిక్, అల్లు మనోజ్‌కుమార్, వట్టివేళ్ల రంగసుబ్రహ్మణ్యం... వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ప్రధానోపాధ్యాయుడు కొండూరు మాధవశర్మ చేతులమీదుగా వీరికి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు శ్రీరామ్ మురళి, పి.రాజ్‌కుమార్, ముద్దాబత్తిని, షేక్ వీరనారాయణ, చిరంజీవి, నజీర్ పాల్గొన్నారు. ❖ కిజిజిలో కె.చేతన్, కె.వర్షిణి, ఎ.సుధాకర్... ప్రతిభ చాటి వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. డైరెక్టర్ రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఆంథోని వీరికి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు మీరావలి, అరుణ, కమలాదేవి, కోటేశ్వరరావు, సురేంద్ర పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, కనిగిరి, దర్శి

కనిగిరి - పామూరు అడ్డరోడ్డులోని ఫ్రీహోల్డ్ భూములివి. పట్టణానికి చెందిన ఓ నాయకుడు పదెకరాల్లో పాగా వేసి విద్యుత్తు స్తంభాలు సైతం ఏర్పాటు చేశారు. ఇదంతా గత వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన తంతు.

కనిగిరి - కందుకూరు రోడ్డులోని ఏడెకరాల ఫ్రీహోల్డ్ భూముల్లో పాగా వేసిన మరో నేత... రెవెన్యూ అధికారుల సాయంతో వెంచరు వేసి ప్లాట్లుగా విక్రయించారు. ఇప్పటికీ చాలా స్థలం ఆయన చేతుల్లోనే ఉంది.

ఫ్రీహోల్డు... అక్రమాలు బోలెడు!

న్యూస్‌టుడే – కనిగిరి

కనిగిరి ప్రాంతంలో ఫ్రీహోల్డ్ భూముల అక్రమాలను అధికారులు గుర్తించినా... బాధ్యులపై నేటికీ చర్యలు లేవు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా వేలాది ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించి పలువురు నాయకులు అవకతవకలకు పాల్పడ్డారు. పేదల మాటున బినామీ పేర్లతో భూములు కొట్టేశారు. కొందరు వాటిని అమ్మేసి రూ.కోట్లు నొక్కేశారు. రెవెన్యూ అధికారులు సైతం వారికి కొమ్ముకాశారు. నేటికీ చాలా వరకు భూములు వారి చేతుల్లోనే ఉన్నాయి.

❖ క్షేత్రస్థాయిలో గుర్తించినా మీనమేషాలు

13,358 ఎకరాల్లో అవకతవకలు...

కనిగిరి, పామూరు, సి.ఎస్.పురం రహదారులను ఆనుకుని ఉన్న తుమ్మగుంట, బాల వెంకటాపురం, శంఖవరం, పేరంగుడిపల్లి, చిన ఇర్లపాడు, చాకిరాల, కంభం రోడ్డు, అర్బన్‌కాలనీ తదితర ప్రాంతాల్లోని దాదాపు 20 సర్వే నంబర్లలో అవకతవకలు ఎక్కువగా చోటుచేసుకున్నాయి. ఉత్తర్వులు రాకముందే అప్పటి నాయకులు రెవెన్యూ అధికారుల సాయంతో తమ పేరిట భూములు మార్చుకున్నారు. ఫ్రీహోల్డ్ చేసిన భూములు మొత్తం 90,087 ఎకరాలు కాగా... ఇందులో అక్రమంగా చేర్చినవి 13,358 ఎకరాలని అధికారులే విచారణలో తేల్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమాల నివేదిక అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ తరహా అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్థాయిలో ఆదేశించినా చర్యలు లేవు. దీనికితోడు గత ఏడాది ఆగస్టు నుంచి ఆయా స్థలాల రిజిస్ట్రేషన్లు నిలిపేయడంతో నిజంగా లబ్ధి పొందిన చిన్న, సన్నకారు రైతులు క్రయవిక్రయాలకు వీల్లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై ఆర్డీవో జి.కేశవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ఫ్రీహోల్డ్ అక్రమాలపై ఇప్పటికే నివేదిక అందజేశారని, ప్రభుత్వమే తగిన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని తెలిపారు.

సమయపాలన పాటించాలి

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపీడీవో రంగసుబ్బరాయుడు తెలిపారు. హాజీపురం సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, దస్త్రాలను పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆరా తీశారు. సత్వరం తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

కొత్త బీమా బిల్లుపై నిరసన

దర్శి, న్యూస్‌టుడే: బీమా రంగంలోకి వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతిస్తూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 'సబ్‌కా బీమా సబ్‌కా రక్ష' బిల్లుతో అన్ని విధాలా నష్టం తప్పదని ఎల్ఐసీ ఏవోఐ సంఘం నెల్లూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటరావు పేర్కొన్నారు. బిల్లుకు వ్యతిరేకంగా దర్శిలోని జీవిత బీమా కార్యాలయం వద్ద గురువారం చేపట్టిన నిరసనలో మాట్లాడారు. వెంటనే ఉపసంహరించుకోకపోతే అన్ని వర్గాలను సమన్వయం చేసుకుని పోరు సాగిస్తామని హెచ్చరించారు. డి.వి.రెడ్డి, ఏడుకొండలు, గురుస్వామి, రామకోటిరెడ్డి, కాలేబాషా, పిచ్చయ్య, నారాయణ పాల్గొన్నారు.

తప్పులకు తావులేకుండా కుటుంబ సర్వే

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలో గురువారం నుంచి కుటుంబ సర్వే (యూఎఫ్ఐ) ప్రారంభమైంది. ఆయా గ్రామాల్లో కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నిర్దేశిత నమూనా ప్రకారం వివరాలు సేకరించారు. విఠలాపురంలో సర్వే తీరును ఎంపీడీవో పి.అజిత పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. పొరపాట్లకు తావు లేకుండా అన్ని వివరాలు నమోదు చేయాలన్నారు.

భవిత కేంద్రం పిల్లలకు వితరణ

జరుగుమల్లి, న్యూస్‌టుడే: జరుగుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రం పిల్లలకు... రెడ్డిపాలేనికి చెందిన దాత ముప్పూరి విజయలక్ష్మి నూతన దుస్తులు అందజేశారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సీఆర్పీ రజని, భవిత రిసోర్స్ పర్సన్ సంజీవరావు, పాఠశాల ఉపాధ్యాయిని సుజాత పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన తప్పనిసరి

తాళ్లూరు బస్టాండ్ కూడలిలో విద్యార్థుల మానవహారం

తాళ్లూరు, న్యూస్‌టుడే: జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వీకే ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ విద్యార్థులు తాళ్లూరులో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. జూనియర్ కళాశాల నుంచి బస్టాండు కూడలి వరకు ఇది సాగింది. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. ఇన్‌ఛార్జి ప్రధానాచార్యుడు వేణుగోపాల్ మాట్లాడుతూ నాణ్యమైన వస్తువులే కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని తెలిపారు. వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు.

మద్దిపూడి: ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో అధ్యాపకుడు రంగయ్య మాట్లాడారు. అమ్మకాల్లో జరిగే మోసాలు, కల్తీ తదితర విషయాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం అవగాహన ప్రదర్శన చేపట్టారు.

పాస్టర్లకు దుస్తులు అందజేస్తున్న ఎంపీపీ ప్రకాశం, సంఘ పెద్దలు

సంఘ కాపరులకు దుస్తుల పంపిణీ

కనిగిరి, న్యూస్‌టుడే: క్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమని ఎంపీపీ దంతులూరి ప్రకాశం పేర్కొన్నారు. క్రిస్మస్ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలోని వంద మంది పాస్టర్లు, 50 మంది పేద మహిళలకు గురువారం దుస్తులు పంపిణీ చేశారు. దుర్గం బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పండగను అందరూ సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. సంఘ కాపరి రెవరెండ్ జాకబ్ కుమార్, పెద్దలు టి.ఐ.ప్రతాప్, కుంచం జక్రయ్య, గోనా శ్యాంసన్, జోసెఫ్ సిద్ధార్థ, వెంకటయ్య, ప్రసాద్, ఎలీషా, బ్రదర్ డగ్లస్ తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల ప్రణాళిక పరిశీలన

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: జడ్పీ ఉన్నత పాఠశాలలో అమలు చేస్తున్న పదో తరగతి విద్యార్థుల వంద రోజుల విద్యా ప్రణాళికను ఎంఈవో కొండారెడ్డి గురువారం పరిశీలించారు. స్టడీ అవర్స్‌కు విద్యార్థుల హాజరు తక్కువగా ఉందని... అందరూ వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయిని షేక్ ఖాదరున్నీసా బేగంకు సూచించారు. ప్రతి రోజు స్లిప్ టెస్టులు నిర్వహించి... మార్కులను అదేరోజు లీప్ యాప్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి అధికారులతో గురువారం నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి బావులు, ట్యాంకులను క్లోరినేషన్ చేయించాలన్నారు. స్వామిత్వ మ్యాపింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. ఆనికాలపల్లి గ్రామాన్ని సందర్శించి స్థానికులతో మాట్లాడారు. ఎంపీడీవో వి.ప్రతాప్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు వి.బ్రహ్మానందరెడ్డి, ఎంవీ రమణయ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి కుట్ర

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు భాజపా ప్రయత్నిస్తోందని రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎం.రత్నారెడ్డి విమర్శించారు. ఈ మేరకు అరివేములలో గురువారం... జీవో ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. కొత్త చట్టం పథకానికి నిధులు తగ్గిపోతాయన్నారు.

ఉప తహసీల్దారు బాధ్యతల స్వీకరణ

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: సి.ఎస్.పురం ఉప తహసీల్దారుగా కె.వి.ప్రసాద్... గురువారం బాధ్యతలు స్వీకరించారు. కనిగిరి రీసర్వే ఉప తహసీల్దారుగా ఉన్న ఆయనకు రెగ్యులర్ డీటీగా ఉద్యోగోన్నతి కల్పించి ఇక్కడ నియమించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

యువకుడి బలవన్మరణం

కనిగిరి, న్యూస్‌టుడే: ఉరి వేసుకుని ఓ యువకుడు (26) మృతి చెందాడు. కనిగిరి పట్టణం కొత్తపేట సమీపంలో గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది బలవన్మరణానికి పాల్పడినట్లు సమాచారం. ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

వ్యర్థాల పారబోతపై డీపీవోకు ఫిర్యాదు

పామూరు, న్యూస్‌టుడే: కోడిగుంపల పంచాయతీని డీపీవో ఎం.వెంకటేశ్వరరావు గురువారం సందర్శించారు. తాగునీటి సరఫరా, ఇంటి పన్ను వసూలు, పారిశుద్ధ్య పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పామూరులో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. మీసాల కుంట, సమీప పట్టా భూముల్లో చెత్త పారబోయడంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని... అక్కడి భూ యజమానులు వినతిపత్రం అందజేశారు. ఎంపీడీవో బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న డీపీవో వెంకటేశ్వరరావు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114, దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: ముండ్లమూరు: శింగన్నపాలెంలో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇచ్చినా నీటి సరఫరా చేపట్టక... గ్రామంలోని ట్యాంకు వద్ద పట్టుకోవాల్సి వస్తోంది. – కొండయ్య

✓: అన్ని నివాసాలకు కుళాయిల ఏర్పాటు పూర్తి కాలేదు. ఇది అయిన వెంటనే సరఫరా చేపడతాం. అప్పటి వరకు ఇబ్బంది లేకుండా ట్యాంకు వద్ద కుళాయిలు ఏర్పాటు చేసి నీళ్లిస్తున్నాం.
– హనుమాన్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

?: మద్దిపూడి: కెల్లంపల్లి బీసీకాలనీలో బోరు పాడవడంతో నీటికి ఇబ్బంది పడుతున్నాం.
– కోటయ్య

✓: సిబ్బందిని పంపి వెంటనే మరమ్మతు చేయిస్తాం.– నాగూర్‌వలి, ఎంపీడీవో

?: సింగరాయకొండ గ్రామీణం: హనుమాన్ నగర్‌లో కుళాయిల ఏర్పాటుకు సీసీ రోడ్డు ధ్వంసం చేయడంతో... రాత్రి వేళ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.
– కోటేశ్వరరావు

✓: అనుమతి లేకుండా కుళాయిల ఏర్పాటుకు రోడ్లు తవ్వేశారు. బాధ్యులపై చర్యలు తీసుకుని... గుంతలు పూడ్చిస్తాం.
– రమేష్, ఈవోపీఆర్డీ

?: సింగరాయకొండ గ్రామీణం: రైల్వే రోడ్డు, రామాలయం వీధిలో వారం రోజులుగా పారిశుద్ధ్య పనులు చేపట్టక కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి.– శ్రీనివాసరావు

✓: జీతాల సమస్యతో పారిశుద్ధ్య కార్మికులు విధులకు రాకపోవడంతో సమస్య నెలకొంది. ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం.
– సతీష్, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు

కేసుల పరిష్కారంపై దృష్టి

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: పెండింగ్ కేసుల పరిష్కారంపై దృష్టి సారించాలని సీఐ యు.శ్రీనివాసరావు పేర్కొన్నారు. హెచ్.ఎం.పాడు స్టేషన్‌ను గురువారం తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. కేసుల విచారణపై పలు సూచనలు చేశారు. ఎస్సై మాధవరావు, సిబ్బంది పాల్గొన్నారు. ❖ హెచ్ఎంపాడు - కనిగిరి రహదారిలో ఎస్సై మాధవరావు ఆధ్వర్యంలో రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించారు. వారితో ప్రతిజ్ఞ చేయించారు.

ఆవిష్కరణలు భళా!

కనిగిరి, దర్శి, కొండపి నియోజకవర్గాల్లో మండలాల స్థాయిలో గురువారం నిర్వహించిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు ఉత్సాహంగా సాగాయి. ఆయా పాఠశాలల విద్యార్థులు వివిధ సమస్యలకు పరిష్కారం చూపుతూ రూపొందించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. మొత్తం ఏడు విభాగాల్లో ప్రాజెక్టులు రూపొందించారు. మండల అభివృద్ధి, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పరిశీలించి ఉత్తమంగా నిలిచిన వాటిని... ఒంగోలులో శుక్రవారం నిర్వహించనున్న జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

– న్యూస్‌టుడే బృందం

సెమీ క్రిస్మస్ సంబరం

సెమీ క్రిస్మస్ వేడుకను వివిధ ప్రాంతాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రార్థనా మందిరాల్లో విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హనుమంతునిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి సందీప్ ఆధ్వర్యంలో కేకు కోసి మిఠాయిలు పంచి పెట్టారు. పండగను అందరూ సంతోషంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. సూపర్‌వైజర్లు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, హనుమంతునిపాడు

అధిక ధరకు ఎరువులు అమ్మితే కేసులు

ముండ్లమూరులో రికార్డులు పరిశీలిస్తున్న తనిఖీ అధికారి బాలాజీనాయక్

దర్శి, ముండ్లమూరు – న్యూస్‌టుడే: రాజంపల్లి, ముండ్లమూరులోని ఎరువుల దుకాణాలను స్క్వాడ్ అధికారి, మార్కాపురం ఏడీఏ బాలాజీనాయక్ ఆధ్వర్యంలో గురువారం తనిఖీ చేశారు. లైసెన్స్, నిల్వ లెక్కలు పరిశీలించారు. రాజంపల్లిలో ఓ ఫారం ఉండి కాలం చెల్లిన రూ.6,12,250 విలువైన 17.3 మెట్రిక్ టన్నుల ఎరువులు, ముండ్లమూరులో రూ.3,40,520 విలువైన 12.4 టన్నుల ఎరువుల అమ్మకాలను నిలిపివేశారు. ఎరువుల వివరాలు స్టాక్ రిజిస్టరులో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏవోలు రాధ, తిరుమలరావు పాల్గొన్నారు.

ప్రధాన దారి... రాళ్లు తేలి!

దర్శి - తూర్పుగంగవరం రహదారిలో దోసకాయలపాడు నుంచి లక్కవరం మధ్య మార్గం కంకర లేచి నిండా గోతులతో అధ్వానంగా తయారైంది. దాదాపు మూడు కిలోమీటర్ల మేర ఇదే పరిస్థితి ఉండడంతో ఇటుగా రాకపోకలు సాగించేవారు నానా అవస్థలు పడుతున్నారు. కనీస మరమ్మతులైనా చేపట్టాలని వారు కోరుతున్నారు. విషయాన్ని తాళ్లూరు పీఐయూ సబ్ డివిజన్ ఏఈ శంకరరావు దృష్టికి తీసుకువెళ్లగా... రహదారి అభివృద్ధికి రూ.కోటి అవసరమని ప్రతిపాదించామని... అనుమతులు రాగానే పనులు చేపడతామని తెలిపారు.

– న్యూస్‌టుడే, తాళ్లూరు

బడిలో సృజన వికాసం

❖ ఆర్ట్స్, కుట్లు, డిజైనింగ్‌లో బాలికలకు శిక్షణ

న్యూస్‌టుడే – కనిగిరి

మ్యాట్లపై నూలుతో తీర్చిదిద్దిన బొమ్మలు చూపుతున్న బాలికలు

బాలికలకు విద్యతో పాటు వారి మానసిక వికాసం దిశగా వివిధ కళల్లోనూ ప్రోత్సహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అందులో భాగంగా 6, 7, 8 తరగతుల వారికి ప్రత్యేకంగా ఆర్ట్, వర్క్, మ్యూజిక్, ఎంబ్రాయిడింగ్ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తోంది. విద్యార్థినులూ ఆయా అంశాల్లో ఉత్సాహంగా పాల్గొని తమ సృజనకు పదును పెడుతూ వివిధ రకాల కళాకృతులను తయారు చేస్తున్నారు.

ప్రత్యేకంగా శిక్షకుల నియామకం...

జిల్లా వ్యాప్తంగా మొత్తం 72 జడ్పీ, ప్రభుత్వ, మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో ఈ శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. నాలుగు వేల మందికి పైగా బాలికలు ఇందులో భాగస్వాములవుతున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లను నియమించారు. ప్రధానంగా కుట్లు, అల్లికలు, ఎంబ్రాయిడరీ, దుస్తుల డిజైనింగ్ తదితర అంశాల్లో తర్ఫీదు ఇస్తున్నారు. కనిగిరి పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో సుమారు 300 మంది శిక్షణలో పాల్గొంటున్నారు. ఇక్కడ నేర్పుతున్న అంశాలు, చేస్తున్న కృత్యాలు విద్యార్థుల్లోని సృజనను వెలికితీయడంతో పాటు... భవిష్యత్తులో వారు స్వశక్తితో ఎదిగేందుకూ దోహదపడతాయని ప్రధానోపాధ్యాయిని కలవ విజయలక్ష్మి తెలిపారు.

మేమే డిజైన్ చేయగలం...

వృత్తి విద్య కోర్సులో భాగంగా కుట్లు, అల్లికలు, ఎంబ్రాయిడరీ నేర్చుకున్నాం. మరి కొంత సాధన చేస్తే మా దుస్తులను మేమే డిజైన్ చేసి కుట్టుకోగలమన్న నమ్మకం ఏర్పడింది. మాతో పాటు మా స్నేహితులూ ఉత్సాహంగా శిక్షణలో పాల్గొంటున్నారు. – ఆషియా, నజ్మా, ఆషిబా, ఎనిమిదో తరగతి

అన్ని అంశాల్లో పట్టు సాధించాం...

రోజులో ఓ పీరియడ్ ప్రత్యేకంగా ఆర్ట్స్, ఎంబ్రాయిడరీ తదితరాలు నేర్పేందుకు కేటాయించారు. ఇప్పటికే ఆయా అంశాల్లో పట్టు సాధించాం. దుస్తులపై డిజైన్ వేయడం నేర్చుకుంటున్నాం. భవిష్యత్తులో ఉద్యోగం రాకున్నా.. మా కాళ్లపై మేం నిలబడేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని భావిస్తున్నాం.
– రూప, చంద్రిక, భాను

ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగరాజు, కె.వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు ఎన్.వెంకటరామయ్య డిమాండ్ చేశారు. మండలంలోని ఏకునాంపురం జనరల్, చిన్న కొటాలపల్లి, నలజనంపాడు, బోయమడుగుల, పుల్లగూరపల్లి, శీలంవారిపల్లి, రెడ్డిగారిపల్లి ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న వారు బదిలీ కోరుకుని రిలీవర్ లేక అక్కడే ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించి వారిని రిలీవ్ చేయాలని కోరారు.

పల్స్ పోలియో విజయవంతానికి కృషి

పొన్నలూరులో సిబ్బందికి సూచనలు చేస్తున్న డాక్టర్ కృష్ణచైతన్య

పొన్నలూరు: ఈ నెల 21, 21, 23 తేదీల్లో జరిగే పల్స్ పోలియోను విజయవంతం చేయాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ యు.కృష్ణచైతన్య తెలిపారు. కార్యక్రమం నిర్వహణపై వైద్య సిబ్బందికి గురువారం నిర్వహించిన శిక్షణలో మాట్లాడారు. మండలంలో 3,006 మంది చిన్నారులకు చుక్కల మందు వేయాలన్నది లక్ష్యమని... ఇందుకోసం 25 కేంద్రాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది సహకారం తీసుకోవాలన్నారు. వైద్యులు శ్రీకాంత్, మల్లికార్జున్, రవికిరణ్, సీహెచ్‌వో భాస్కర్, హెచ్‌ఈవో సురేష్, పీహెచ్ఎన్ గిరిజ, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తాళ్లూరు, న్యూస్‌టుడే: ఆదివారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తూర్పుగంగవరం పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ కె.మౌనిక తెలిపారు. తొలిరోజున ఎంపిక చేసిన 19 కేంద్రాల్లో అయిదేళ్లలోపు చిన్నారులకు చుక్కల మందు వేస్తామన్నారు. మిగిలిన వారికి సోమ, మంగళవారాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు అందిస్తామన్నారు.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

ఉత్సాహంగా 'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు చేపట్టిన ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా గురువారం స్థానిక మంగమూరురోడ్డులోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలు, జనరల్ నాలెడ్జిపై జరిగిన పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రిషికేశ్వర్ ప్రథమ, లోకేష్‌సాయి ద్వితీయ, శ్రీలత తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ఆర్ఐ అనిల్, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ శేషయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ సాయిరాం, వైస్ ప్రిన్సిపల్ నాగమణి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపల్ శేషయ్య, సిబ్బంది

యునైటెడ్ ఫ్యామిలీ సర్వేపై శిక్షణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరంలో యునైటెడ్ ఫ్యామిలీ సర్వే చేపడుతున్నట్లు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. దీనికి సంబంధించి సచివాలయ కార్యదర్శులకు గురువారం ఎన్టీఆర్ కళాక్షేత్రంలో శిక్షణ ఇచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ.. యూనిఫైడ్ సర్వే ప్రతి ఇంటా జరుగుతుందన్నారు. దీనివల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించవచ్చన్నారు. డేటా సేకరణ విధానం, సాంకేతిక అంశాలపై శిక్షణ ఇచ్చారు. సచివాలయ సిబ్బంది వెంటనే సర్వే చేపట్టాలని, ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించాలన్నారు. హడావుడిగా చేయకుండా ప్రతి ఇంటివద్ద కనీసం అరగంట సమయం కేటాయించాలన్నారు. యూఎఫ్ఎస్ యాప్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. మేయర్ సుజాత, రిసోర్‌సపర్సన్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ఉపాధిహామీ చట్టాన్ని కాపాడుకునేందుకు ఉద్యమం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని కాపాడుకునేందుకు ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో గురువారం రైతు, ప్రజా సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వలసల నివారణతోపాటు, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ఉపాధిహామీ పథకం కీలకంగా మారిందన్నారు. మహాత్ముని పేరుతో ఉన్న చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు భాజపా ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శించారు. చట్టంలో పేదలకు వ్యతిరేకంగా మార్చిన అంశాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు 20వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు ఎం.రమేష్, పెండ్యాల హనుమంతరావు, వి.బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

అర్హులకు ఇళ్ల పట్టాలివ్వాలని నిరసన

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఎం నాయకుడు జయంతిబాబు డిమాండు చేశారు. గురువారం అమ్మనబ్రోలులో వైకాపా ప్రభుత్వంలో ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన భూముల వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు రూ.కోటితో 7 ఎకరాల భూమిని నాటి ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. అర్హుల జాబితాలో అవకతవకలు జరిగాయని అప్పట్లో కొందరు కోర్టును ఆశ్రయించడంతో పట్టాల పంపిణీ నిలిచిపోయిందన్నారు. అప్పటి నుంచి ఆ సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇళ్ల పట్టాల పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి టి.శ్రీకాంత్, నాయకులు స్టాలిన్, సుందరయ్య, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మనబ్రోలులో ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం

ఒంగోలు సాంస్కృతికం: నగరంలోని రంగారాయుడు చెరువు వద్ద గల శ్రీభువనేశ్వరీ సమేత పశుపతీశ్వర స్వామి ఆలయ గాలి గోపుర నిర్మాణానికి ఒంగోలుకు చెందిన పద్య సారస్వత పరిషత్తు జాతీయ అధ్యక్షుడు చదలవాడ లక్ష్మీనరసింహారావు గురువారం రూ.5 లక్షల విరాళం అందజేశారు. ఈ ఆలయం బ్రాహ్మణ సేవా సమితి నిర్వహణలో ఉంది. దీంతో ఆ చెక్కును సమితి అధ్యక్షుడు సివిల్ సుబ్రహ్మణ్యం, జాయింట్ సెక్రెటరీ భీమ శంకరశాస్త్రి, కోశాధికారి పూర్ణచంద్రరావు, అకౌంటెంట్ నరసింహారావుకు అందజేశారు.

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పర్యటన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ శుక్రవారం ఒంగోలులో పర్యటించనున్నట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారిణి సువర్ణ తెలిపారు. ఉదయం 11 గంటలకు సఖి వన్‌స్టాప్ కేంద్రాన్ని పరిశీలించనున్నారు. అనంతరం రామనగర్‌లోని బాల సదన్, శిశుగృహాలను పరిశీలించడం తోపాటు, సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు. డీఆర్డీఏ ఆధ్వర్యంలో మహిళా పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. జేడీ శీలం భవన్‌లో కళాశాల వసతిగృహ బాలికలతో సమావేశం అవుతారని ఆమె పేర్కొన్నారు.

నేడు

సీపీఎం నిరసన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్ని వ్యతిరేకిస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బాపూజీ మార్కెట్ సముదాయం వద్ద ఉన్న గాంధీ బొమ్మ వద్ద శుక్రవారం ఉదయం 10.30 గంటలకు నిరసన చేపట్టనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ మాబు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.

అనాలోచిత పనులు.. అసంపూర్తి భవనాలు

న్యూస్‌టుడే, కొత్తపట్నం

ఏ ప్రభుత్వమైనా కొత్తగా భవనాలు నిర్మించినప్పుడు వాటికి భవిష్యత్తులో ఎలాంటి చిక్కులు రాకుండా చూసుకోవాలి. ఒక శాఖ స్థలం మరో శాఖకు కేటాయించాల్సి వస్తే రెండింటి మధ్య సమన్వయం చేయాల్సిన బాధ్యత తీసుకోవాలి. అప్పుడే ఇబ్బందులు లేకుండా ఉంటాయి. లేదంటే అసంపూర్తి నిర్మాణాలతో అవస్థలే మిగులుతాయి. అందుకు నిదర్శనమే ఇది.

ఖాళీగా ఉందని కట్టేశారు..

మండల కేంద్రం కొత్తపట్నంలోని శ్రీగంగా పార్వతీ సమేత నాగేశ్వర స్వామివారి దేవస్థానానికి చెందిన స్థలంలో వైకాపా ప్రభుత్వం గ్రామ సచివాలయం, ఆర్బీకేల కోసం రెండు భవనాల నిర్మాణాలను చేపట్టింది. సర్వే నంబర్ 1429/బిలో 75 సెంట్లు ఆలయానికి చెందిన భూమి ఉండేది. ఇది గుడి ఎదురుగానే ఉన్నందున అప్పట్లో భక్తుల పుణ్యస్నానాల కోసం అందులో కోనేరు తవ్వారు. అనంతర కాలంలో కోనేరు పూర్తిగా పుడిపోయింది. ఆ స్థలం ఖాళీగా ఉండడంతో స్థానికులు ఉపయోగించుకునేవారు. భూమి ఖాళీగా ఉండడంతో నాటి వైకాపా ప్రభుత్వ పాలకులు సచివాలయం, ఆర్బీకే భవనాల కోసం కేటాయించేశారు. దేవాదాయ శాఖ అధికారులకు తెలియజేయకుండానే నిర్మాణాలు ప్రారంభించారు.

ఆలయ స్థలంలో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం

అనుమతులు తీసుకోలేదని అర్జీలు..

అప్పట్లో ఉన్న ఆలయ ఈవో పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్తగా వచ్చిన ఈవో నాగేశ్వరస్వామి ఆలయానికి ఎంత భూమి ఉందో నని ఆరా తీయగా.. ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో దేవాదాయ శాఖ అధికారులు తమ అనుమతులు తీసుకోకుండా భవనాల నిర్మాణం చేపట్టారని తహసీల్దార్, ఎంపీడీవోలకు అర్జీలు సమర్పించారు. దీంతో ఆ నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలాయి. దీనిపై తహసీల్దార్ శాంతిని వివరణ కోరగా.. సర్వే నంబర్ 1429/బిలో గ్రామ కంఠం అని రెవెన్యూ రికార్డుల్లో ఉందని, ఇంకా పూర్తి స్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రేపు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 20న స్థానిక బండ్లమిట్టలోగల ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు డీఈవో సీవీ రేణుక తెలిపారు. తెలుగు, ఆంగ్లం భాషల్లో వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తామన్నారు. ఉదయం 9.30గంటలకు ప్రారంభమయ్యే పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.5 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.3 వేలు, తృతీయ బహుమతిగా రూ.2 వేలు నగదును రెండు విభాగాల్లోనూ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రథమ స్థానంలో గెలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామన్నారు. డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ, సత్వర పరిష్కారం అనే అంశంపై పోటీలు జరుగుతాయన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు.

ఆచరించి చూపుదాం!

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒకసారి వినియోగించి పడేసే ప్లాస్టిక్‌ను అరికట్టడానికి చేపట్టిన కార్యక్రమం ముందుగా కార్పొరేషన్ కార్యాలయం నుంచే అమలు కావాలని మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం కార్యాలయంలో పనిచేసే సిబ్బంది మొత్తానికి స్టీల్ వాటర్ బాటిళ్లు అందజేశారు. ఇకపై ఉద్యోగులు ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, క్యారీ బ్యాగులు తీసుకురాకూడదని స్పష్టం చేశారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘన వ్యర్థాల నిర్వహణపై వార్డు సచివాలయ కార్యదర్శులకు చేపట్టిన శిక్షణా కార్యక్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

సృజనకు పదును.. ప్రాజెక్టులకు రూపం

మద్దిపాడు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను మద్దిపాడు ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. సస్టెయినబుల్ అగ్రికల్చర్, వేస్ట్ మేనేజ్‌మెంట్, గ్రీన్ ఎనర్జీ, ఎమర్జింగ్ టెక్నాలజీ తదితర థీమ్‌లలో మండలంలో 7 ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. 6 థీమ్‌లలో గుండ్లాపల్లి పాఠశాల విద్యార్థులు, మిగిలిన ఒక్క థీమ్‌లో లింగంగుంట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం కైవసం చేసుకుని జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యారు. ఉపాధ్యాయ విభాగంలో బసవన్నపాలెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఉషారాణి ప్రథమ స్థానం పొందారు. ఎంఈవో ఆంజనేయులు, హెచ్ఎం మాల్యాద్రిలు పర్యవేక్షించారు. ● సంతనూతలపాడు: స్థానిక ఏపీ గురుకుల పాఠశాలలో మండల స్థాయిలో సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. 9 పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రాజెక్టులతో హాజరయ్యారు. ఎంఈవో వెంకారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ అనంతయ్యలు పరిశీలించారు. సస్టెయినబుల్ అగ్రికల్చర్ థీమ్‌లో గురుకుల పాఠశాల, వేస్ట్ మేనేజ్‌మెంట్, రిక్రియేషనల్ మ్యాథ్‌మెటికల్ మోడలింగ్‌లో జడ్పీహెచ్ఎస్ సంతనూతలపాడు, గ్రీన్ ఎనర్జీలో ఎంపీయూపీఎస్ బొమ్మినేనివారిపాలెం, ఎనర్జీ టెక్నాలజీలో జీహెచ్ఎస్ మైనంపాడు, హెల్త్ అండ్ హైజీన్‌లో జడ్పీహెచ్ఎస్ మంగమూరు, వాటర్ కన్జర్వేషన్ అండ్ మేనేజ్‌మెంట్‌లో జడ్పీహెచ్ఎస్ మద్దులూరు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ● చీమకుర్తి: చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనను ఎంఈవో డి.వి.నరసింహారావు ప్రారంభించారు. 13 పాఠశాలల నుంచి 90 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించి వాటి గురించి వివరించారు. ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

ఎస్ఎన్‌పాడు గురుకుల పాఠశాలలో ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

వేస్ట్ మేనేజ్‌మెంట్ ఆల్టర్నేటివ్ ప్లాస్టిక్ థీమ్‌లో ఎంపికైన గుండ్లాపల్లి విద్యార్థులు, ఉపాధ్యాయులు

చీమకుర్తి: తాము తయారు చేసిన నమూనాల గురించి వివరిస్తున్న విద్యార్థులు

రోడ్డుపైకి వ్యర్థం.. చూడకుంటే అనర్థం

ఇది ఒంగోలు నగరం నుంచి వెంగముక్కలపాలెం వెళ్లే రోడ్డు. నగరపాలక సంస్థ వారు భవన శిథిలాలను వేసేందుకు రహదారి పక్కనే స్థలం కేటాయించారు. ఇదే అదనుగా ఇష్టమొచ్చిన వ్యర్థాలను లోపలికి తరలించకుండా సిబ్బంది రోడ్డుకు ఇరువైపులా వేయడంతో అవి రహదారిపైకి జారుతున్నాయి. దీనివల్ల వాహనాల రాకపోకల సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి భవన శిథిలాలను లోపలికి వేసేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. నగరపాలక అధికారులు మాట్లాడుతూ.. పరిశీలించి, ప్రయాణికులకు, వాహనచోదకులకు ఇబ్బందులు లేకుండా చేస్తామని తెలిపారు. -న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

పట్టు జారితే.. ప్రమాదమే

మహిళా కూలీలు ట్రాక్టర్ నాగలి సెట్టుపై కూర్చుని ప్రమాదకరంగా ప్రయాణం సాగిస్తున్న ఈ చిత్రం 16వ జాతీయ రహదారి నుంచి గుండ్లాపల్లి వైపు వెళుతుండగా కనిపించింది. రోజంతా పొలంలో పనిచేసిన కూలీలు గురువారం సాయంత్రం ఇళ్లకు చేరుకునే క్రమంలో ఇలా ట్రాక్టర్‌పై వెళ్లారు. పోలీసులు ఎన్నిసార్లు అవగాహన కల్పిస్తున్నా ఇలాంటి నిర్లక్ష్య ప్రయాణాలు తప్పడం లేదు. పట్టు జారితే ప్రమాదం తప్పదని చూసిన వారంతా అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రయాణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ చేయొద్దని సూచించారు. -న్యూస్‌టుడే, మద్దిపాడు

ఆటలతో ఆరోగ్యం

విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలని చీమకుర్తి మండల విద్యాశాఖాధికారి డి.వి.నరసింహారావు సూచించారు. మండలంలోని ఆర్ఎల్‌పురం జడ్పీ ఉన్నత పాఠశాల సముదాయం స్థాయిలో గురువారం ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. పరుగుపందెం, లాంగ్‌జంప్, కుర్చీలాట తదితర పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడలు ఆరోగ్యానికి దోహద పడతాయని వివరించారు. ముందుగా పరుగు పోటీలను ప్రారంభించిన ఎంఈవో, ఉపాధ్యాయులతో కలిసి ఉత్సాహంగా పరుగు పెడుతున్న చిత్రమిది. -న్యూస్‌టుడే, చీమకుర్తి

సెమీ క్రిస్మస్ సందడి

మద్దిపాడు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధిహామీ సిబ్బంది ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం నిర్వహించారు. ఇనమనమెళ్లూరు చర్చి పాస్టర్ క్రీస్తు బోధనలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో రఘుబాబు, ఏపీవో వర్మతో కలిసి మండల తెదేపా అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు కేకు కోశారు. అందరూ ఒకరికొకరు ముందుస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. జీఎస్‌డబ్ల్యూఎస్ మండల అధికారి హరిప్రసాద్, ఇంజినీర్ కిషోర్‌తో పాటు సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, మద్దిపాడు

అందంగా.. ఆహ్లాదంగా..!

ఒంగోలు నగరంలో కూడలి ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దడానికి నగరపాలక సంస్థ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కర్నూలురోడ్డు పై వంతెన కింద అందమైన పూలమొక్కలతో వివిధ ఆకృతులను తీర్చిదిద్దారు. వంతెన గోడలకు మహనీయులు, చరిత్రకారుల బొమ్మలను చిత్రీకరించి రంగులు వేసే పనులు కొనసాగుతున్నాయి. త్వరలో కూడలిలో వాటర్ ఫౌంటెన్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ట్రాఫిక్‌లో నిలిచిన వాహనచోదకులకు కనువిందు కలుగుతుంది. -న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

?:ఒంగోలు నగరంలోని ఒడ్డుపాలెం మస్తాన్ దర్గా రహదారిలో కాలవ నుంచి వ్యర్థాలను తొలగించి అలాగే వదిలేశారు. -వంశీ, స్థానికుడు
✓: వ్యర్థాలను తొలగించి సమస్య లేకుండా చేస్తాం. -పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్

?: నాగులుప్పలపాడు బస్టాండ్ సమీపంలో రహదారి వెంబడి వ్యర్థాలు పారబోస్తున్నారు. దుర్వాసన వస్తుంది. -శ్రీనివాసరావు, గ్రామస్థుడు
✓: పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. -శరత్, పంచాయతీ కార్యదర్శి

?:కొత్తపట్నం మండలం ఆలూరు గ్రామంలో మంచి నీరు ఎర్ర రంగులో వస్తుంది. దీంతో బయట ప్లాంట్ల వద్ద కొనుగోలు చేయాల్సి వస్తోంది. అధికారులు స్పందించి ట్యాంకు శుభ్రం చేయించాలి. -వినోద్ కుమార్, గ్రామస్థుడు
✓:ఎక్కడ సమస్య ఉందో గుర్తించి వెంటనే తగు చర్యలు తీసుకుంటాం. -జజీనా, పంచాయతీ కార్యదర్శి

- న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు, నాగులుప్పలపాడు, కొత్తపట్నం

20న మాలల ఆత్మగౌరవ సభ

చీమకుర్తి: మాల యువసేన ఆధ్వర్యంలో పొన్నూరులో ఈ నెల 20న జరిగే మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని జేఏసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు కోరారు. చీమకుర్తి అంబేడ్కర్ విగ్రహం వద్ద వేమా బాలకోటి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గోడప్రతులు గురువారం ఆవిష్కరించారు.

వృత్తిపరమైన గుర్తింపు కార్డులతో లబ్ధి

చీమకుర్తి, న్యూస్‌టుడే: పట్టణాల్లో చెత్త, ప్లాస్టిక్ డబ్బాలు, వెంట్రుకలు ఏరుకుంటూ జీవనం సాగించే వారికి వృత్తిపరమైన గుర్తింపు కార్డులు జారీ చేసి వారి జీవన ప్రమాణాలు పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజర్ అనిల్ కుమార్, చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్యలు పేర్కొన్నారు. దళిత బహుజన రిసోర్స్ కేంద్రం భాగస్వామ్యంతో స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం కార్మికుల నమోదు చేపట్టారు. నమస్తే పథకం ద్వారా పీపీఈ కిట్లను అందజేయనున్నట్లు చెప్పారు. రిసోర్స్ కేంద్రం ప్రతినిధులు ఎం.హేమలత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

24 మందికి సీఎం సహాయ నిధి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ ఒంగోలులోని తన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం అందజేశారు. మొత్తం 24 మంది లబ్ధిదారులకు రూ.19,19,085 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులు, తెదేపా నాయకులతో ఎమ్మెల్యే విజయ్‌కుమార్

నాణ్యమైన భోజనం అందించాలని వినతి

చీమకుర్తి: చీమకుర్తిలోని ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందజేసేలా చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దారు ఆర్.బ్రహ్మయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. వసతి గృహం నూతన భవన నిర్మాణం నేపథ్యంలో విద్యార్థినులకు ఓ ప్రైవేటు పాఠశాలలో తాత్కాలిక వసతి ఏర్పాటు చేశారు. భోజనంలో అప్పుడప్పుడూ నాణ్యతా లోపాలు ఉంటున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు వారు తెలియజేశారు.

పల్స్‌పోలియో విజయవంతానికి పిలుపు

మద్దిపాడు, న్యూస్‌టుడే: రెండు చుక్కలతో పోలియో రహిత సమాజం సాధ్యమని 104 జిల్లా నోడల్ అధికారి డాక్టర్ శ్రవణ్‌కుమార్ తెలిపారు. గురువారం మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో నిర్వహణపై అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21 నుంచి తలపెట్టిన పల్స్ పోలియోను జయప్రదం చేసి పోలియోను సమాజం నుంచి తరిమి కొడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమంలో మొదటి రోజు నవజాత శిశువు నుంచి 5 సంవత్సరాల వారికి, 22, 23 తేదీల్లో ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఇంకా మిగిలిపోయిన పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. పోలియో చుక్కలు వేసిన ఇంటికి మార్కింగ్ వేయడం జరుగుతుందన్నారు. మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 37 బూత్‌లు, 3 రూట్లు, 2 మొబైల్ టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇటుక బట్టీలు, సంచార జాతులు, వలస వచ్చిన వారి పిల్లలకు సైతం రూట్ సూపర్‌వైజర్లు పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అన్వేష్, వినీలా చౌదరి, సీహెచ్‌వో రజితకుమారి, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మద్దిపాడులో అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

పేదలకు చీరల పంపిణీ

ఒంగోలు గ్రామీణం: సెమీ క్రిస్మస్‌ను పురస్కరించుకుని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సంతపేటలోని శివం శరణాలయంలో గురువారం 50 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు నారాయణస్వామి, రాజ్యలక్ష్మి, నాగేంద్రమ్మ, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మ్యాజిక్ అన్నారు.. పూర్తిగా మరిచారు!

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచే దిశగా కూటమి ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. మ్యాజిక్ డ్రెయిన్ విధానం కింద ఇళ్లల్లో నుంచి వచ్చే వాడకపు నీరు నేరుగా భూమిలోకి ఇంకేలా నిర్మాణాలు చేసేందుకు ప్రణాళిక రూపొందించింది. క్షేత్ర స్థాయిలో సరిగా అమలుకాక లక్ష్యం నెరవేరడం లేదు.

నిధులు మంజూరైనా నాన్చుడేనా..?

మ్యాజిక్ డ్రెయిన్ కింద చేపట్టే నిర్మాణ పనులకు ఉపాధిహామీ మెటీరియల్ కాంపొనెంట్ నిధులను కేటాయిస్తారు. జిల్లాలో తొలివిడతగా పైలెట్ ప్రాజెక్ట్ కింద ఆరు గ్రామాలను గుర్తించగా, అందులో కొత్తపట్నం మండలం పాదర్తిని ఎంపిక చేశారు. అక్కడ నేల స్వభావం మ్యాజిక్ డ్రెయిన్లకు అనుకూలంగా లేదు. దీంతో ఒంగోలు మండలం బొద్దులూరివారిపాలెం గ్రామాన్ని ఎంపిక చేశారు. అక్కడ మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. 150 మీటర్ల పొడవు, 0.55 మీటర్ల వెడల్పు, 0.50 మీటర్ల లోతు ఉండేలా గుంత తీసి, వివిధ పరిమాణాల్లోని రాళ్లను నింపాలి. ప్రతి 50 మీటర్లకు ఒక ఇంకుడు గుంతను ఏర్పాటు చేస్తూ పక్కన నాపరాయితో నిర్మించేలా ప్రతిపాదించారు. అందుకు ఉపాధి హామీ పథకం కింద ప్రతి వంద మీటర్లకు రూ.75 వేలు వ్యయం కానున్నట్లు అంచనా వేశారు. గ్రామంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా మొత్తం 810 మీటర్ల పొడవున మ్యాజిక్ డ్రెయిన్ విధానం కింద మురుగు కాలువ నిర్మించనున్నారు. అందుకు ఈ ఏడాది ఆగస్టులో నిధులు మంజూరయ్యాయి. అది విజయవంతమైతే మండలంలోని మిగతా గ్రామాల్లోనూ పనులు చేపట్టాలని నిర్ణయించారు. కానీ నిధులు మంజూరై నాలుగు నెలలు కావస్తున్నా ఇంతవరకు పనులు ప్రారంభానికి నోచుకోలేదు. దీనిపై ఎంపీడీవో రాజశేఖర్‌ను వివరణ కోరగా... త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

బొద్దులూరివారిపాలెంలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న పంచాయతీ కార్మికులు

ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కొత్తపట్నం, న్యూస్‌టుడే: ఈతముక్కల పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ముత్తుకుమల్లి సురేష్‌బాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం కింద రూ.రెండు లక్షలు అందజేసినట్లు యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై తెలిపారు. ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఈతముక్కల పాఠశాలలో సురేష్‌బాబు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు అబ్దుల్‌హైతోపాటు, ఆ సంఘం ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చెంచు పున్నయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సురేష్‌బాబు కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

(c) eenadu

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం డిసెంబరు 19, 2025 7

అవస్థల పాఠం.. ఆరు బయటే అక్షరం

కావలి మండలం చలంచర్ల పంచాయతీ పరిధిలోని పేపలవారిపాలెంలో దశాబ్దాల కిందట నిర్మించిన భవనంలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల నిర్వహించేవారు. అది కాస్త కూలితే ప్రమాదమని భావించిన అంగన్‌వాడీ కార్యకర్త, ఉపాధ్యాయురాలు దాతల నుంచి విరాళాలు సేకరించారు. ఆ సొమ్ముతో ఓ గది నిర్మించారు. లోపల అంగన్‌వాడీ కేంద్రం, ఆరు బయట పాఠశాల తరగతులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ 13 మంది విద్యార్థులు ఉండగా.. వర్షం వస్తే వీరు పడే అగచాట్లు అన్నీఇన్నీ కావు. విద్యాభివృద్ధికి రూ. కోట్లు ఖర్చుపెడుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులకు ఈ దుస్థితి కనిపించకపోవడం శోచనీయం. - ఈనాడు, నెల్లూరు

తీరంలో ప్రగతి సౌధం

ఫిబ్రవరిలో ‘బీపీసీఎల్’ శంకుస్థాపనకు ఏర్పాట్లు

ఇప్పటికే 2,300 ఎకరాలు సంస్థకు అప్పగింత

ఈనాడు, నెల్లూరు: రామాయపట్నం తీర ప్రాంతంలో బీపీసీఎల్ గ్రీన్‌ఫీల్డ్ చమురు శుద్ధి కర్మాగారం ఏర్పాటుకు సమయం ఆసన్నమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి చివరిలో శంకుస్థాపనకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రూ. 96,862 కోట్లు పెట్టుబడి పెట్టనుండగా.. ఏడాదికి 9 నుంచి 12 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో పరిశ్రమను స్థాపించనున్నారు. ఇందుకు సుమారు ఆరు వేల ఎకరాలు అవసరం కాగా- ఇప్పటికే 3,200 ఎకరాలను సంస్థకు అప్పగించారు. మిగిలింది సేకరించేందుకు కసరత్తు చేస్తున్నారు. 2029 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

● దీనిపై కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ.. ‘పోర్టుకు అనుసంధానంగా పరిశ్రమలు వస్తే.. ఆ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటున్నాం. అంతా సహకరించాలి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో బీపీసీఎల్ పనులు ప్రారంభించే అవకాశం ఉందని అన్నారు.

కార్గోకు.. పోర్టులో రెండు బెర్త్‌లు

పోర్టుకు సమీపంలో జాతీయ రహదారి, రైల్వేలైను. దగదర్తి దగ్గర్లో విమానాశ్రయం నిర్మిస్తుండటంతో ఈ ప్రాంతం పారిశ్రామికాభివృద్ధికి కలిసి వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఆ క్రమంలోనే చేవూరు, రావూరు, సాలిపేట, చెన్నాయపాళెం, రుద్రకోట, మొండివారిపాళెం, కర్లపాళెం గ్రామాల్లో భూసేకరణ చేపట్టింది. మరో పది వేల ఎకరాలు సేకరించాలని భావిస్తోంది. పోర్టుకు అనుసంధానంగా బీపీసీఎల్‌తో పాటు ఇండోసోల్ సోలార్ పరిశ్రమ ఏర్పాటవుతుండగా.. మరికొన్ని ఆసక్తి చూపిస్తున్నాయి. పోర్టులో కంటెయినర్ టెర్మినల్‌కు రెండు బెర్త్‌లు కేటాయించేలా ప్రతిపాదించడమూ కలిసొచ్చే అంశం. స్థానికుల ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. అదే సమయంలో రైతుల అభ్యంతరాలు.. డిమాండ్లనూ పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది.

భూసేకరణ ఇలా.. పరిశ్రమ	కావాల్సింది (ఎకరాల్లో)
రామాయపట్నం పోర్టు	800 (మొదటి విడత)
బీపీసీఎల్ రిఫైనరీ	6,000
కావలి మెగా ఇండస్ట్రియల్ హబ్	2,001.78
ఇండోసోల్ సోలార్ కార్పొరేషన్	8,348

తెరపైకి నాలుగో రైల్వే లైన్

బిట్రగుంట, న్యూస్‌టుడే: రైల్వేశాఖ ప్రగతి కూత పెడుతోంది. వందే భారత్ విజయవంతం కావడంతో బుల్లెట్ రైళ్లను పరుగులు పెట్టించడంపై దృష్టి సారించింది. విజయవాడ డివిజన్ సరకు రవాణాలో భారీ లాభాలు తెచ్చిపెడుతున్న క్రమంలో మూడో లైన్ త్వరలో ప్రారంభం కానుండగా.. ఆ వెంటనే నాలుగో లైన్ నిర్మించేలా సన్నాహాలు జరుగుతున్నాయి.

నాలుగో లైను కోసం నిర్మించిన పిల్లర్లు

త్వరలో మూడోది ప్రారంభం

విజయవాడ- గూడూరు మధ్య

విజయవాడ- గూడూరు మధ్య 292 కి.మీ. పరిధిలో రైలు మార్గాలు ఉండగా- ఉత్తర, దక్షిణ భారత రైల్వేలో విజయవాడ డివిజన్ గూడ్స్ రవాణాలో ఎంతో కీలకం. గూడ్స్, ప్రయాణికులను చేరవేసే రైళ్లు రోజుకు సగటున 175 వరకు రాకపోకలు సాగిస్తున్నాయి. రద్దీ నేపథ్యంలో సకాలంలో రైళ్లు నడపలేకపోతున్నామని 2015-16లో 288 కి.మీ. పరిధిలో మూడో మార్గం చేపట్టేందుకు రూ. 3246 కోట్లు కేటాయించారు. కొవిడ్ కారణంగా కొంత ఆలస్యమైనా.. ఇటీవల వడివడిగా పనులు జరిగాయి. ఎట్టకేలకు పూర్తి కావచ్చాయి. గంటకు 130 కి.మీ. వేగంతో రైళ్లు పరుగులు తీసినా.. నాలుగో లైన్ ఆవశ్యకత ఉందని రైల్వే అధికారులు భావిస్తున్నారు.

నిర్మాణం సులువు

నాలుగో లైను నిర్మాణం.. మూడో లైను సమయం కంటే త్వరగా చేయవచ్చని రైల్వే వర్గాలు భావిస్తున్నాయి. కారణం.. మూడో లైను వంతెనల నిర్మాణ సమయంలోనే.. నాలుగో దాని కోసం పిల్లర్ల విస్తరణ దాదాపు పూర్తి చేయడమే. మూడో లైను ప్రారంభమైన వెంటనే డీపీఆర్ సిద్ధం చేసి.. బడ్జెట్ కేటాయింపులు పొందే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇది పూర్తయితే ఉత్తర భారతదేశంతో పాటు దక్షిణ ప్రాంతంలో సరకు రవాణాలో మరింత కీలకమవుతుంది. ప్రయాణికులను చేరవేసే రైళ్ల సంఖ్య భారీగా పెరిగినా.. సకాలంలో గమ్యానికి చేర్చవచ్చు.

‘ఛాంపియన్ ఫార్మర్’ మంచి ప్రయోగం

కలెక్టర్‌కు ముఖ్యమంత్రి అభినందన

ఈనాడు, నెల్లూరు: ‘నెల్లూరు జిల్లాలో ఎక్కువ మంది రైతులు వరిసాగుపై ఆధారపడ్డారు. వ్యవసాయ కూలీల కొరత, ఎరువులు, క్రిమిసంహారక మందుల అధిక వినియోగం, గిట్టుబాటు ధర లేకపోవడం వంటి కారణాలతో ఏటా నష్టపోతున్నారు. వారిని ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించడంతో పాటు.. మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే లక్ష్యంగా ఛాంపియన్ ఫార్మర్ కార్యక్రమాన్ని ప్రారంభించా’మని కలెక్టర్ హిమాన్షుశుక్లా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో రెండో రోజు గురువారం ఆయన మాట్లాడారు. ఫార్మర్ ఛాంపియన్ కార్యక్రమంతో పాటు జిల్లాలో నీటి నిల్వల పరిస్థితి, పంటల మార్పు, రైతుల ఆదాయం పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. అందుకు స్పందించిన ముఖ్యమంత్రి కలెక్టర్‌ను అభినందించారు. శాఖలన్నింటినీ సమగ్రంగా అనుసంధానం చేసి రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారని.. ఛాంపియన్ ఫార్మర్ కాన్సెప్ట్ ఓ మంచి ప్రయోగమని కొనియాడారు.

సదస్సులో ఎస్పీ అజిత, కలెక్టర్ హిమాన్షు శుక్లా

రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించడమే ఈ ఛాంపియన్ ఫార్మర్ కాన్సెప్ట్ ప్రధాన ఉద్దేశం. తొలుత జిల్లాలోని 727 పంచాయతీల్లో. ప్రతి గ్రామానికి ఒక ఛాంపియన్ ఫార్మర్‌ను గుర్తిస్తారు. ఈయనే ఆ గ్రామానికి రోల్ మోడల్‌గా, అంబాసిడర్‌గా వ్యవహరిస్తారు. గ్రామ వ్యవసాయ సహాయకులు వీరికి నిత్యం మార్గదర్శనం చేస్తారు. జిల్లాలో నాలుగు ఇథనాల్ ప్లాంట్లు ఏర్పాటవుతున్న సందర్భంగా మొక్కజొన్నకు రానున్న రోజుల్లో గిరాకీ పెరగనుంది. దీంతో మధ్య నెల్లూరులో ఈ పంటను ప్రోత్సహిస్తున్నారు. పశ్చిమ నెల్లూరులో నిమ్మ, వేరుసెనగ పంటలతో పాటు విలువ జోడింపు పరిశ్రమలను, డెల్టా ప్రాంతాల్లో విత్తన ఉత్పత్తి, ఆక్వా, క్రాబ్ కల్చర్, అరటి, ఆయిల్ పామ్ వంటి పంటలను ప్రోత్సహిస్తున్నట్లు కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఇప్పటికే గ్రామస్థాయిలో ప్రదర్శనలు ఏర్పాటు చేశామని.. మొక్కజొన్న, ఎథనాల్ లింకేజ్ సమావేశాలు జరుగుతున్నాయని తెలిపారు.

మధ్య, పశ్చిమ నెల్లూరు, డెల్టాగా..

అపురూపం.. జైన మందిరం

వెంకటాచలం మండలం కాకుటూరు పంచాయతీ పరిధిలో.. జాతీయ రహదారి పక్కన.. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి ఎదురుగా ఉన్న జైన మందిరం అద్వితీయ ఆధ్యాత్మికతకు.. అపురూప నిర్మాణ శైలికి.. ఆహ్లాదకర వాతావరణానికి ప్రతిబింబంగా నిలుస్తూ.. అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ ఆలయానికి 1987లో భూమి పూజ చేయగా.. 1996లో ప్రారంభించారు. ఏటా కార్తిక పౌర్ణమి నాడు ఇక్కడ భారీ స్థాయిలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. తరచూ విద్యార్థులు, పర్యాటకులు ఆలయాన్ని సందర్శించి చక్కటి అనుభూతిని, ఆహ్లాదాన్ని పొందుతూ ఉంటారు. ఇక్కడి ఉద్యోగులే స్వయంగా లోపలికి తీసుకువెళ్లి.. ఆలయంతో పాటు అన్ని ప్రదేశాలను చూపించి.. విశిష్టతనూ వివరిస్తారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరచూ జైనులు ఇక్కడికి వచ్చి ప్రత్యేక పూజలు చేస్తుంటారు. ఇలా వచ్చే వారి కోసం లోపల ఏకంగా వందకుపైగా గదులు అందుబాటులో ఉండటం మరో విశేషం. - న్యూస్‌టుడే, వెంకటాచలం

మహిళ.. ఉజ్వల యోజన

ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఉజ్వల యోజన(పీఎంయూవై).. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతూ నాలుగేళ్లుగా ఆగిపోయిన ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని తిరిగి ప్రారంభించారు. దాంతో దారిద్ర్యరేఖకు దిగువనున్న పేద మహిళలకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరయ్యాయి.

అమలుకు ప్రత్యేక కమిటీ

సిలిండర్‌కు రూ. 1700, రెగ్యులేటర్‌కు రూ. 150, ఒక మీటరు పైపు రూ. 100, గ్యాస్ పుస్తకం రూ. 25, ఇంట్లో బిగించేందుకు రూ. 75 కలిపి.. రూ.2,050 మొత్తాన్ని ఆయిల్ కంపెనీలే భరిస్తాయి. మొదటి సిలిండర్ ఉచితం. తర్వాత తీసుకునే దానిపై కేంద్రం రూ. 300 రాయితీ ఇస్తుంది. పథకం అమలుకు జిల్లా ఉజ్వల కమిటీని నియమించారు. కలెక్టర్ ఛైర్మన్‌గా, ఆయిల్ మార్కెటింగ్ కమిటీ ప్రతినిధి జిల్లా సమన్వయకర్తగా, జిల్లా పౌరసరఫరాశాఖ అధికారి సభ్యుడిగా ఉంటారు.

అవసరమైన ధ్రువపత్రాలివే..

- రేషన్ కార్డులో పేర్కొన్న పేర్లపై ఎలాంటి గ్యాస్ కనెక్షన్ ఉండకూడదు. ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలు సమర్పించాలి.
- రేషన్‌కార్డు ఉన్న వలస కార్మికులు.. సంబంధిత పత్రాలు జతపరిచి కనెక్షన్ పొందొచ్చు.
- నెలకు రూ. పదివేల కంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారు అనర్హులు. ఆదాయ ధ్రువీకరణ పత్రం జతపరచాలి.
- అర్హులైన పేద మహిళలు ఏజెన్సీల వద్దకు వెళ్లి.. సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి.
- 14.2 కిలోల సింగిల్ సిలిండర్, అయిదు కిలోల రెండు సిలిండర్లు పొందొచ్చు.
- అర్హులైన ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పౌరసరఫరాలశాఖ అధికారిణి లీలారాణి తెలిపారు.

పీఠం.. కూటమి కైవసం

ఇన్‌ఛార్జి మేయర్‌గా రూప్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ పీఠం కూటమి నాయకుల వశమైంది. గురువారం జరిగిన పాలకవర్గ అత్యవసర సమావేశానికి మాజీ మేయర్ పొట్లూరి స్రవంతి, వైకాపా కార్పొరేటర్లు గైర్హాజరు కాగా- ఇన్‌ఛార్జి మేయర్‌గా రూప్‌కుమార్ యాదవ్ బాధ్యతలు స్వీకరించి.. మేయర్ పీఠంపై ఆశీనులయ్యారు. అంతకు ముందు స్రవంతి రాజీనామాను 42 మంది కార్పొరేటర్లు ముక్తకంఠంతో ఆమోదించారు. ఎక్స్ అఫిషియో సభ్యుడిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొనగా.. కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ తహసీన్, అధికారులు, కార్పొరేటర్లు హాజరయ్యారు.

కిక్కుండాలంటూ.. నవ్వులపాలు

చట్ట ప్రకారం తాము అవిశ్వాస తీర్మానానికి నోటీసు జారీ చేసి ముందుకు వెళితే.. తెలుగుదేశం పార్టీకి షాక్ అనే విధంగా కొందరు వ్యవహరించారని, 53 మంది కార్పొరేటర్లలో 42 మంది హాజరయ్యారని.. దీన్ని చూస్తుంటేనే ఎవరికి షాకో అర్థమవుతోందని ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ ఎద్దేవా చేశారు. మేయర్ ఛాంబర్‌లో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. సీరియస్ సినిమాలో కామెడీ విలన్‌లా ఒకాయన వచ్చి తనకంటే మించినోడు లేరని చెప్పి నవ్వులపాలయ్యాడని విమర్శించారు. కిక్కుండాలబ్బా అని ఎక్కడికి వెళ్లారో తెలియడం లేదన్నారు. 11 నెలల కాలంలో నగరాన్ని అభివృద్ధి చేసి కార్పొరేషన్‌కు మంచిపేరు తీసుకువస్తామన్నారు. మేయర్ పదవి ఎస్టీ జనరల్‌కు రిజర్వు అయిందని, తిరిగి ఎస్టీనే మేయర్ అవుతారన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఎన్నికలు మరో ఏడాదిలో జరుగుతాయని, నగరంలోని డివిజన్లు 73 కాబోతున్నాయని.. వందశాతం తెదేపా అభ్యర్థులే విజయం సాధించేలా పనిచేస్తామన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాతే అభివృద్ధి ఊపందుకుందన్నారు.

రూప్‌కుమార్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

గణతంత్ర కవాతుకు సింహపురి పతాక

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలోని జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) వాలంటీర్లు వరుసగా దిల్లీలోని ఎర్రకోటలో జరిగే గణతంత్ర దినోత్సవ కవాతుకు ఎంపికై సత్తా చాటుతున్నారు. వరుసగా రెండేళ్లు ముగ్గురు విద్యార్థినులు పాల్గొనగా- ఈ ఏడాది కూడా డీకేడబ్ల్యూ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న కె.స్నేహభవాని ఆ ఘనత దక్కించుకున్నారు. గుజరాత్‌లో పది రోజుల పాటు జరిగిన ముందస్తు గణతంత్ర కవాతు శిక్షణ శిబిరానికి వివిధ రాష్ట్రాల నుంచి 400 మందికి పైగా వాలంటీర్లు హాజరుకాగా- ఇందులో వీఎస్‌యూ పరిధిలోని ఇద్దరు వాలంటీర్లు చోటు దక్కించుకున్నారు. స్నేహభవాని చక్కటి ప్రదర్శనతో జనవరి 26వతేదీ జరగనున్న తుది కవాతుకు ఎంపికయ్యారు. విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా.. అన్ని అంశాల్లో రాణించేందుకు, సమాజ తీరుతెన్నులు తెలుసుకునేందుకు ఎన్ఎస్ఎస్ చక్కటి వేదిక. రెండేళ్లకిందటే ఇందులో చేరా అంటున్న ఈ విద్యార్థిని.. దేశ రాజధానిలో జరిగే గణతంత్ర దినోత్సవ కవాతులో పాల్గొననుండటంపై సంతోషం వ్యక్తం చేసింది. - న్యూస్‌టుడే, వెంకటాచలం

ఐఐఐటీడీఎంతో త్వరలో ఒప్పందం

వెంకటాచలం : విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల మెరుగుదలకు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వీసీ శ్రీనివాసరావు తెలిపారు. వీఎస్‌యూలో డ్రోన్ టెక్నాలజీ ల్యాబ్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. కర్నూలులోని కేంద్ర ప్రభుత్వ సంస్థ ఐఐఐటీడీఎంతో వీఎస్‌యూ త్వరలో అవగాహన ఒప్పందం కుదుర్చుకోనుందన్నారు. సమాజంలోగిరాకీ ఉన్న రంగాలను గుర్తించి. . ఆయా విభాగాల విద్యార్థులకు నిపుణులతో శిక్షణ ఇప్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. రిజిస్ట్రార్ సునీత, ప్రిన్సిపల్ విజయ, సమన్వయకర్త అందె ప్రసాద్, ఉస్సేనయ్య, విజయానందకుమార్ బాబు పాల్గొన్నారు.

గాడి తప్పిన ప్రణాళిక.. కట్టడికి యోచన!

అనిశా నివేదిక ఆధారంగా చర్యలకు ఆదేశం

ఈనాడు, నెల్లూరు: కార్పొరేషన్, న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగంలో అక్రమాలకు అడ్డుకట్ట పడటంలేదు. గత కొన్నేళ్లుగా అనధికార నిర్మాణాలు, పన్ను వసూళ్లు తగ్గడం, ఫైళ్ల పెండింగ్, ప్లానింగ్ అమలులో నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు వస్తున్నా పరిస్థితిలో మార్పు రావడం లేదు. పెద్దఎత్తున ఫిర్యాదుల నేపథ్యంలో ఇటీవల అనిశా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు లోపాలను గుర్తించి.. ప్రభుత్వానికి నివేదిక అందించారు. దానిపై స్పందించిన ప్రభుత్వం.. తాజాగా బాధ్యులపై చర్యలకు సిద్ధమైంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిలో క్షేత్రస్థాయి అధికారి మొదలు డిప్యూటీ సిటీ ప్లానర్ వరకు 14 మంది ఉన్నారు. వీరిలో ఒక సీనియర్ అసిస్టెంట్ సరైన వివరణ చెప్పకుండా రూ. 4,970 నగదు ఉంచుకున్నట్లు, 2309 ఈ-ఫైళ్ల పెండింగ్‌లో విశ్రాంత సూపరింటెండెంట్ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు గుర్తించారు. వీరంతా 15 రోజుల్లో రాతపూర్వక వివరణ ఇవ్వాలని, లేదంటే విచారణ కొనసాగుతుందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్పందించకపోతే అందుబాటులో ఉన్న సాక్ష్యాలే నిర్ణయానికి ఆధారంగా పరిగణనలోకి తీసుకుంటామని ప్రస్తావించింది. ప్రజాప్రతినిధుల ద్వారా ఒత్తిడి, సిఫార్సులు చేయవద్దన్న స్పష్టమైన హెచ్చరికను నివేదికలో పొందుపరిచారు. విచారణలో ఏసీబీ గుర్తించిన అక్రమాలు నిజమని తేలితే.. సదరు అధికారులకు స్థాయి తగ్గింపు, వేతనం ఆపడం, సస్పెన్షన్, ఉద్యోగ విరమణ ప్రోత్సాహకాల నిలిపివేత వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు పరిపాలనా వర్గాలు చెబుతున్నాయి.

గుర్తించిన లోపాలు

● అనధికార కట్టడాలను గుర్తించకపోవడం ● అనుమతి లేని భవనాలు పూర్తి కావడంపై నిర్లక్ష్యం ● యూసీ రిజిస్టర్ నిర్వహణలో లోపాలు ● ఈ-ఆఫీసులో వేలాది పిటిషన్లు పెండింగ్ ● అకౌంటింగ్/నగదు హ్యాండ్లింగ్‌పై వివరణ లేని మొత్తం ● ప్రైవేటు వ్యక్తులను కార్యాలయంలో పని చేయనివ్వడం

యూరియా.. అధిక ధరయ్యా!

ఎమ్మార్పీ రూ. 266.. విక్రయం రూ.300పై మాటే

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా రబీ వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ సీజన్‌లో 4.50 లక్షలకుపైగా ఎకరాల్లో సాగు జరగనుండగా- ఇందులో వరి పంటే 3.50 లక్షల ఎకరాల్లో వేస్తారని వ్యవసాయశాఖ లెక్కలు వేస్తోంది. రబీ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు జిల్లాలో 1,94,372 ఎకరాల్లో నాట్లు వేయగా.. మరో 125 ఎకరాల్లో వరి నారుమడులు ఉన్నాయి. ఈ నెలాఖరుకు సాధారణ విస్తీర్ణం అధిగమించవచ్చని చెబుతున్నారు. అదే సమయంలో ఎరువుల వినియోగం ఎక్కువే. అందులోనూ అధిక భాగం యూరియాదే. మార్క్‌ఫెడ్ ద్వారా రైతు సేవా కేంద్రాలు, సొసైటీలకు, ఎరువుల కంపెనీల నుంచి హోల్‌సేల్ డీలర్లకు సరఫరా చేస్తూ.. రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపడుతోంది.

95782.99 మెట్రిక్ టన్నుల అంచనా

జిల్లా వ్యాప్తంగా 60 పీఏసీఎస్‌లు, 390 ఆర్ఎస్‌కేలు, 20 మంది వరకు హోల్‌సేల్ డీలర్లు, 350కిపైగా రిటైల్ డీలర్ల ద్వారా ఎరువుల అమ్మకాలు జరుగుతున్నాయి. ఈ సీజన్‌లో 95782.99 మెట్రిక్ టన్నులు అవసరమని అధికారులు అంచనా వేశారు. భారీ వర్షాల కారణంగా సీజన్ మొదట్లో వేసిన వేల ఎకరాల్లోని నారుమడులు, నాట్లు దెబ్బతిన్నాయి. దాంతో అంచనా కంటే కొంత వినియోగం పెరగనుంది. ఇప్పటి వరకు 52173 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందజేశారు. ఇందులో 20వేల మెట్రిక్ టన్నులను సొసైటీలు, ఆర్ఎస్‌కేల ద్వారా పంపిణీ చేశారు. 45 కిలోల బస్తా ఎమ్మార్పీ ధర రూ. 266.50గా ఉండగా.. అధికారుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ కొందరు దుకాణం దారులు లోడింగ్, అన్‌లోడింగ్, రవాణా ఛార్జీల పేరుతో రూ. 300కుపైగానే అమ్మకాలు సాగిస్తున్నారు. మరికొందరు యూరియా కావాలంటే ఇతర ఎరువులు కొనుగోలు చేయాలని మెలిక పెడుతున్నారు. దీంతో రైతులు ఇబ్బంది పెడుతున్నారు. దూరం పేరుతో రవాణా ఖర్చుల కింద ఆర్ఎస్‌కేల్లోనూ రూ. 270 చొప్పున అమ్మకాలు సాగిస్తుండటంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది.

● దీనిపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి సత్యవాణి మాట్లాడుతూ.. యూరియాకు కొరత లేదని, ఇప్పటి వరకు రైతులకు అవసరమైన మేర పంపిణీ జరిగిందన్నారు. ఫిర్యాదుల ఆధారంగా ఎక్కువ ధరకు అమ్మే ప్రైవేటు దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రయాణికుల సౌకర్యార్థం డోర్ డెలివరీ సేవలు

నెల్లూరు (మార్కెట్ సెంటర్): ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంతో కొరియర్ సర్వీసు చేస్తున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం షమీమ్ తెలిపారు. డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవం సందర్భంగా నెల్లూరు ప్రధాన బస్టాండ్‌లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రీజియన్‌లో నెల్లూరు, కావలి, కందుకూరు డిపోల పరిధిలో 10 కిలోమీటర్ల లోపు, 50 కిలోల బరువు వరకే ఈ సౌకర్యం ఉందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కమర్షియల్ ఏటీఎం దివ్యకామాక్షి, నెల్లూరు-1 డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ మేనేజర్ రమణ, ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ సునీత, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

స్కేటింగ్‌లో చిచ్చర పిడుగు

జాతీయ స్థాయిలో ఏడో ర్యాంకు

నిధిష్ రెడ్డి

స్కేటింగ్ అంటేనే ఏకాగ్రతకు పేరు. ఎంతో కష్టమైన ఈ క్రీడలో రాణించాలంటే కఠోర శిక్షణ అవసరం. ఇంతటి ఆటలో నెల్లూరు నగరానికి చెందిన నిధిష్ రెడ్డి అలవోకగా రాణిస్తూ చిచ్చరపిడుగు అనిపించుకుంటున్నాడు. ఆరో తరగతి చదువుతున్న ఈ బాలుడు.. ఇటీవల విశాఖపట్టణంలో జరిగిన జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల్లో అఖిల భారత ఏడో ర్యాంకు సాధించి అబ్బురపరిచాడు. ఇప్పటి వరకు జిల్లా స్థాయిలో పది బంగారు, మూడు వెండి పతకాలు, కాకినాడలో జరిగిన అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ పోటీల్లో రెండు బంగారు, ఒక కాంస్య పతకం గెలుచుకున్నాడు. సీబీఎస్ఈ సౌత్ జోనల్(కోయంబత్తూరు, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి)లో ఆరో ర్యాంకు సాధించి మన్ననలు పొందాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల శిక్షణలో స్కేటింగ్‌లో మరింత రాటుతేలతానని చెబుతున్నాడు. - న్యూస్‌టుడే, నెల్లూరు (క్రీడా విభాగం)

నగరపాలక సంస్థ కార్మికుల ఆందోళన ఉద్రిక్తం

నెల్లూరు (నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ కార్మికుల ఆందోళన ఉద్రిక్తతకు దారి తీసింది. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 45 రోజులుగా నిరసన బాట పట్టిన కారిక్మికులు.. మూడు రోజులుగా విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్నారు. ఆ క్రమంలోనే గురువారం కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం వద్దకు పెద్దఎత్తున చేరుకోగా- లోపలకు వెళ్లకుండా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దాంతో తోపులాట చోటు చేసుకుని.. ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పలువురు మహిళా కార్మికులకు స్వల్ప గాయాలయ్యాయి. అనంతరం 63 మందిని అదుపులోకి తీసుకుని ముత్తుకూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. మిగిలిన వారు కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కమిషనర్ నందన్ వచ్చి.. కార్మికులతో చర్చించారు. పోలీసుల అదుపులో ఉన్న వారిని విడిచిపెడతామని.. సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడతామని చెప్పారు. అందుకు ఒప్పుకోని కార్మికులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు కె. పెంచలనరసయ్య, కత్తి శ్రీనివాసులు, కొండా ప్రసాద్, జి. నాగేశ్వరరావు, పి. సూర్యనారాయణ, దేశమూర్తి, సుజాతమ్మ, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు వాహనాన్ని అడ్డుకుంటున్న కార్మికులు

(c) eenadu

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లోకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కుల్లో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు.. www.ramojifilmcity.com** లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: **76598 76598**

APS RTC
టెండరు ప్రకటన
పల్లె వెలుగు
నెల్లూరు, జోన్-III పరిధిలో గల 6 జిల్లాల జోన్(నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు) 28 ఖాళీ స్థలములను 15 సంవత్సరాల కాల వ్యవధితో వ్యాపార నిమిత్తం అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు టెండర్లు పిలువబడినవి.
(1) Schedule Download : Start Date & Time : 20.12.2025, 10:30 hrs, End Date & Time : 07.01.2026, 17:00 hrs. (2) Tenders submission Date & Time (Off-line) : 08.01.2026, 10:30 hrs(Start) to 14:00 hrs(end), at Executive Director's Office, Nellore. (3) Tenders Opening Date & Time (Off-line): 08-01-2026, at 15:00 hrs, at Executive Director's Office, Nellore. (4) [illegible] www.apsrtc.ap.gov.in [illegible] Tenders [illegible] APSRTC [illegible]
T.No:797(08)/OS-15/NLR(Zone-III)/2025, తేది:19.12.2025 సం/- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జోన్-III, నెల్లూరు.

అభివృద్ధి బాటలో నుడా: జేసీ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ఎంతో అనుభవమున్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుడా అభివృద్ధి చెందిందని వైస్‌ఛైర్మన్, జేసీ మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు. బాధ్యతలు చేపట్టి ఏడాదైన సందర్భంగా గురువారం నుడా కార్యాలయంలో సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ పెంచలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల మార్కెటింగ్

ఇది కావలి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ఉన్న యార్డు ప్రదేశం. పంట కోతల సీజన్‌లో ఇక్కడ రైతులు ధాన్యం ఆరబోస్తారు. సౌకర్యాలు లేక వీరికి ఇబ్బందులు తప్పడం లేదు.

న్యూస్‌టుడే, కావలి

కర్షకుల సేవలో ఉపయోగపడాల్సిన మార్కెట్ యార్డులు అందుకు దూరంగా నిలుస్తున్నాయి. మార్కెట్ కమిటీల పరిధిలో వ్యవసాయ ఉత్పత్తులపై సెస్ వసూలు చేస్తున్నా వసతుల కల్పనపై దృష్టి పెట్టడం లేదు. దీంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. వీరి అవసరాలను తీర్చలేకున్నాయి. వీటి పరిధిలో ఉన్న యార్డులు ఎందుకూ కొరగాకుండా ఉన్నాయి.

కందుకూరు మార్కెట్ కమిటీలో జిల్లాలో ఎక్కడా లేనంత విస్తీర్ణంలో యార్డు ఉంది. 28 ఎకరాల్లో ఉండగా, పంట క్షేత్రాలకు దూరం కావడంతో అక్కరకు రావడం లేదు. అల్లూరు యార్డు గుంతలమయమై ధాన్యం ఆరబోతకు రైతులు నానాఇబ్బందులు పడుతున్నారు. నెల్లూరు కమిటీకి అనుబంధంగా ఉన్న పండ్ల మార్కెట్‌కు వచ్చే రైతులు అవసరాల దృష్ట్యా రెస్ట్ గదులు కావాలని కోరుతున్నారు.

తాగునీరూ కరవే!

యార్డుల వద్ద దప్పికైతే చుక్కనీరు దొరకదు. సమీపంలో ఉన్న దుకాణాలకు వెళ్లి కొని తాగాల్సిందే. ఇవి నివాస ప్రాంతాలకు దూరంగా ఉండడంతో రైతులు పడే అవస్థలు అన్నీఇన్నీ కావు. కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరుగుదొడ్లు కానరావు. అత్యవసర పరిస్థితుల్లో పడే అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి.

రూ.కోట్లలో ఆదాయం

సెస్ రూపంలో జిల్లాలోని మార్కెట్ యార్డుల నుంచి ప్రభుత్వానికి ఏటా సగటున రూ.30 కోట్లకు పైగా ఆదాయం వస్తోంది. ఇంత వస్తున్నా కమిటీల కార్యాలయాలు, గోదాముల్లో కనీస వసతుల కల్పన లేకపోవడంపై రైతులు మండిపడుతున్నారు. నిత్యావసరాలైన తాగునీరు, మరుగుదొడ్లు తదితర వాటిని కూడా ఏర్పాటుచేయకపోవడం గమనార్హం.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం

అనిత, ఏడీ, మార్కెటింగ్ శాఖ, నెల్లూరు

సమస్యలన్నీ పరిష్కరిస్తాం. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. అనుమతి రాగానే పనులు చేస్తాం. రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

అక్కరకు రాని గోదాములు

మార్కెట్ కమిటీలు.. అనుబంధ యార్డులు

సెలక్షన్ గ్రేడ్– నెల్లూరు, కావలి, కోవూరు (కావలికి అల్లూరు)

ప్రత్యేక గ్రేడ్– కందుకూరు, సర్వేపల్లి (కందుకూరుకు వీరేపల్లి, సర్వేపల్లికి పొదలకూరు నిమ్మ యార్డు)

ద్వితీయ గ్రేడ్– రాపూరు, ఆత్మకూరు, ఉదయగిరి (ఉదయగిరికి కలిగిరి, ఆత్మకూరుకు అనంతసాగరం)

దశాబ్దాలుగా నిరుపయోగం

ఉదయగిరి : ఉదయగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో దశాబ్దాలుగా గోదాములు నిరుపయోగంగా ఉన్నాయి. వెయ్యి టన్నుల నిల్వ సామర్థ్యంతో రెండు, 600 టన్నుల సామర్థ్యంతో ఒకటి చొప్పున గోదాములు నిర్మించారు. వెయ్యి టన్నుల ఒక గోదామును పౌరసరఫరాల శాఖ వారు వినియోగిస్తున్నారు. మరో దాన్ని కొన్నేళ్ల క్రితం పసుపు కొనుగోలు కేంద్రానికి ఇచ్చారు. అప్పట్లోనే లోపల భాగంలో ఫ్లోరింగ్ దెబ్బతింది. పైకప్పు రేకులు ఉరుస్తున్నాయి. పసుపు కొనుగోలు అయిన తరువాత వినియోగంలో లేదు. 600 టన్నుల దాన్ని గృహ నిర్మాణ శాఖకు అద్దెకిచ్చారు. వీటికి విద్యుత్తు సరఫరా లేదు.

గత ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం, వసూళ్లు (రూ.లక్షల్లో)	కమిటీ	నెల్లూరు	కోవూరు	కావలి	కందుకూరు	రాపూరు	ఆత్మకూరు	ఉదయగిరి	సర్వేపల్లి	మొత్తం
	వసూళ్లు	514	967.65	584	378	125	365	280	230	3443.65
	లక్ష్యం	539.9	896.83	600.82	191.89	100.69	365.37	241.81	230.02	3167.33

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, [illegible], విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు: 9866027578.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

రుణగ్రహీత(లు): [illegible]
డిమాండ్ నోటీసు తేది: 05-09-2022
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.28.08.2022 నాటికి రూ.2,78,35,568.74 పై + తేది.29.08.2022 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.15-12-2025 నాటికి రూ.4.10 కోట్లు + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తుల వివరములు:
1) రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.976/2000, తేది.06.07.2000 ప్రకారం, నాయుడుపేట యస్ఆర్ఓ, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
2) రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.1606/2004, తేది.08.10.2004 ప్రకారం, నాయుడుపేట యస్ఆర్ఓ, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
3) జాయింట్ ఎస్ఆర్ఓ ఏలూరు, రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.11941/2016 ఆఫ్ 24.12.2016, రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.373/2021, తేది.11.01.2021 తో కలిపి చదువబడే రిజిష్టర్డ్ సప్లిమెంటరీ అగ్రిమెంట్ నెం.11941/2016, తేది.24.12.2016 ప్రకారం, యస్ఆర్ఓ ఏలూరు.
4) రిజిష్టర్డ్ మెమోరాండం ఆఫ్ డిపాజిట్ టైటిల్ డీడ్స్ నెం.1214/2019, తేది.27.05.2019 ప్రకారం, యస్ఆర్ఓ నాయుడుపేట, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా (ఒరిజినల్)
షెడ్యూలు-ఏ: తిరుపతి జిల్లా, యస్ఆర్ఓ నాయుడుపేట, ఓజిలి మండలం, వెంకటాద్రిపాలెం గ్రామ పంచాయితీ, రాజుపాలెం గ్రామం, సర్వే నెంలు.13-1, 15-1, 1-1పి, 14-1, 14-2, 14-2బి, 19-1, 19-2, 19-3, 21-1 మరియు 21-2లోని 7,42,625.4 చ॥గ॥లకు సమానమైన ఎ.153.43.1/2 సెంట్లు విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: నేషనల్ హైవే 5 (ప్రస్తుతం ఎన్‌హెచ్-16), దక్షిణం: గవర్నమెంట్ డొంక మరియు ఇతరుల భూమి, పడమర: పెదపరియ గ్రామం, ఉత్తరం: టి.వి.రామ్మూర్తి నాయుడు మరియు ఇతరుల భూమి.
షెడ్యూలు-బి: శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున గల సర్వే నెం.13-1, 15-1, 1-1పి, 14-1, 14-2, 14-2బి, 19-1, 19-2, 19-3, 21-1 మరియు 21-2 లోని మొత్తం 20,388.75 చ॥గ॥లను 69 ప్లాట్లుగా (1188, 1189, 1190, 1200, 1201, 1202, 1203, 1204,1049, 1048,1047,1046,1045,1044,1043, 1042, 1050, 1051, 1052, 1053, 1037,1036, 1035, 1034,1033, 1032, 1031, 1030, 230, 231,232, 233, 234, 235, 236, 237, 238, 239, 240, 101, 100, 96, 97, 98, 99, 79, 1377, 1378, 1376, 1379, 77, 78, 80, 81, 82, 83, 84, 85, 86, 87, 88, 89, 90, 91, 92, 93, 94, 95, 10) విభజించబడినది వాటిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నకు తనఖా చేయబడిన సమాన తనఖాలో వున్న 22 ప్లాట్లు 6328.02 చ॥గ॥ల కొలతలతో గల ఐటెమ్ నెం.1 నుండి 20 వరకు గల ప్లాట్లు శ్రీ తుంపటి అధికారి, తండ్రి : లేటు టి.తాతయ్య గారి పేరున కలదు.
గమనిక : ప్లాట్ నెం.1033 మరియు 1034 లు చివరిగా తేది.14.12.2023న జరిగిన వేలంలో అమ్ముడయ్యాయి, వీటిని మినహాయించి.

ఐటెమ్ నెం.1(ఆస్తి ఐడి:SBIN00000PLOT230): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.230లోని 377.77 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.231, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.229, ఉత్తరం: ప్లాటు నెం.241.
రిజర్వు ధర : రూ.12,24,000/- ధరావత్తు : రూ.1,22,400/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.2 (ఆస్తి ఐడి:SBIN00000PLOT232): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.232లోని 336.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.233, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.231, ఉత్తరం: ప్లాటు నెం.239.
రిజర్వు ధర : రూ.12,24,000/- ధరావత్తు : రూ.1,22,400/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.3 (ఆస్తి ఐడి:SBIN00000PLOT233): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.233లోని 377.77 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.234, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.232, ఉత్తరం: ప్లాటు నెం.238.
రిజర్వు ధర : రూ.9,18,000/- ధరావత్తు : రూ.91,800/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.4 (ఆస్తి ఐడి:SBIN00000PLOT234): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.234లోని 377.77 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.235, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.233, ఉత్తరం: ప్లాటు నెం.237.
రిజర్వు ధర : రూ.12,96,000/- ధరావత్తు : రూ.1,29,600/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.5 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1030): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1030లోని 241.44 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1029, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1031.
రిజర్వు ధర : రూ.7,38,000/- ధరావత్తు : రూ.73,800/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.6 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1031): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1031లోని 200.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1028, దక్షిణం: ప్లాటు నెం.1030, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1032.
రిజర్వు ధర : రూ.6,12,000/- ధరావత్తు : రూ.61,200/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.7 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1032): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1032లోని 200.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1027, దక్షిణం: ప్లాటు నెం.1031, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1033.
రిజర్వు ధర : రూ.6,12,000/- ధరావత్తు : రూ.61,200/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.8 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1035): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1035లోని 200.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1024, దక్షిణం: ప్లాటు నెం.1034, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1036.
రిజర్వు ధర : రూ.6,12,000/- ధరావత్తు : రూ.61,200/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.9 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1036): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1036లోని 200.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1023, దక్షిణం: ప్లాటు నెం.1035, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1037.
రిజర్వు ధర : రూ.6,12,000/- ధరావత్తు : రూ.61,200/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.10 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1037): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1037లోని 200.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1022, దక్షిణం: ప్లాటు నెం.1036, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1038.
రిజర్వు ధర : రూ.6,12,000/- ధరావత్తు : రూ.61,200/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.11 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1188): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1188లోని 275.61 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1201, దక్షిణం: ప్లాటు నెం.1189, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 33 అ॥ల వెడల్పు రోడ్డు.
రిజర్వు ధర : రూ.8,37,000/- ధరావత్తు : రూ.83,700/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.12 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1189): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1189లోని 234.08 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1201, దక్షిణం: ప్లాటు నెం.1190, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1188.
రిజర్వు ధర : రూ.7,11,000/- ధరావత్తు : రూ.71,100/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.13 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1190): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1190లోని 268.88 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1200, దక్షిణం: ప్లాటు నెం.1191, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1189.
రిజర్వు ధర : రూ.8,19,000/- ధరావత్తు : రూ.81,900/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.14 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1202): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1202లోని 654.13 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: 60 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్రహరీగోడ, ఉత్తరం: ప్లాటు నెం.1203.
రిజర్వు ధర : రూ.18,00,000/- ధరావత్తు : రూ.1,80,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.15 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1203): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1203లోని 577.55 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: 60 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.1202, పడమర: ప్రహరీగోడ, ఉత్తరం: ప్లాటు నెం.1204.
రిజర్వు ధర : రూ.15,84,000/- ధరావత్తు : రూ.1,58,400/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.16 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1204): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1204లోని 515.67 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: 60 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.1203, పడమర: ప్రహరీగోడ, ఉత్తరం: ప్లాటు నెం.1205.
రిజర్వు ధర : రూ.14,13,000/- ధరావత్తు : రూ.1,41,300/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.17 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1376): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1376లోని 272.51 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1379, దక్షిణం: ప్లాటు నెం.1377, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్రహరీగోడ.
రిజర్వు ధర : రూ.5,74,000/- ధరావత్తు : రూ.57,400/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.18 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1377): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1377లోని 211.55 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1378, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1376.
రిజర్వు ధర : రూ.4,46,000/- ధరావత్తు : రూ.44,600/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.19 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1378): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1378లోని 211.55 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: 33 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.1377, ఉత్తరం: ప్లాటు నెం.1379.
రిజర్వు ధర : రూ.4,46,000/- ధరావత్తు : రూ.44,600/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.20 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1379): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1379లోని 394.44 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: 33 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.1378, పడమర: ప్లాటు నెం.1376, ఉత్తరం: ప్రహరీగోడ.
రిజర్వు ధర : రూ.8,31,000/- ధరావత్తు : రూ.83,100/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 05-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: తేది:19-12-2025 నుండి 04-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేయాలని సూచించనైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది:15-12-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బాలిక బలవన్మరణం

బాలుడి వేధింపులు.. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం

నెల్లూరు (నేర విభాగం): సహచర విద్యార్థి వేధింపులు, పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంతో ఓ బాలిక బలవన్మరణానికి పాల్పడింది. పోలీసుల కథనం మేరకు.. నగరంలోని ఓ ప్రాంతానికి చెందిన బాలిక (15) ప్రైవేటు స్కూలులో పదో తరగతి చదువుతోంది. అదే పాఠశాలలో చదివే ఓ బాలుడు మూడున్నర నెలలక్రితం తనను ప్రేమించాలని ఇన్‌స్టాగ్రామ్‌లో సందేశం పంపించాడు. ఈవిషయాన్ని ఆమె తల్లిదండ్రులకు చెప్పడంతో పాఠశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. సందేశం పంపించిన అబ్బాయి మంచోడని, తమ బంధువు అని.. పునరావృతం కాకుండా చూస్తామని కరెస్పాండెంట్ చెప్పారు. ఈనేపథ్యంలో పాఠశాలలోనే 15 రోజుల క్రితం బాలిక బ్లేడుతో కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. తల్లిదండ్రులు యాజమాన్యానికి తెలిపారు. అయినా పట్టించుకోకపోగా దురుసుగా ప్రవర్తించారు. వేధించిన బాలుడికి మద్దతుగా మాట్లాడారు. ఈ క్రమంలో గురువారం పరీక్ష రాసి ఇంటికి వచ్చిన బాలిక చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె సోదరుడు కళాశాల నుంచి వచ్చి చూడగా ఉరికి వేలాడుతున్న సోదరిని గమనించాడు. విషయాన్ని తల్లిదండ్రులకు తెలపగా.. వచ్చి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. యాజమాన్యం నిర్లక్ష్యంపై బాధిత తల్లిదండ్రులు, దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేసి.. స్కూలు ఎదుట ఆందోళనకు దిగారు. చిన్నబజారు ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు వచ్చి బాలిక తల్లిదండ్రులతో మాట్లాడారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ వాలీబాల్ పోటీలు

విజేతలకు (బాలురు- చిత్తూరు, బాలికలు - గుంటూరు) బహుమతులిస్తున్న అతిథులు

బుచ్చిరెడ్డిపాళెం: చదువుతో పాటు క్రీడల్లో సత్తా చాటాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుచ్చిలోని డీఎల్ఎన్నార్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మూడురోజుల పాటు జరిగిన రాష్ట్రస్థాయి 69వ ఎస్‌జీఎఫ్ వాలీబాల్ పోటీల్లో విజేతగా చిత్తూరు బాలుర జట్టు నిలిచింది. గురువారం శ్రీకాకుళంతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఇరుజట్లు హోరాహోరీగా తలపడ్డాయి. దీంతో పాటు బాలికల విభాగంలో గుంటూరు జట్టు సత్తాచాటింది. ప్రకాశం జట్టుపై ఫైనల్‌లో విజయం సాధించింది. విజేతలకు ఛైర్‌పర్సన్ సుప్రజ, పీడీలు, ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ.12,698
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.1,01,584
వెండి గ్రాము :	రూ.211.90

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	143
లేయర్	118
బ్రాయిలర్స్	254
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	280
లేయర్ మాంసం	200

జేసీకి తెలుగుగంగ ప్రాజెక్టు బాధ్యతలు

నెల్లూరు (పద్మావతి సెంటర్), న్యూస్‌టుడే: తెలుగుగంగ ప్రాజెక్టు పూర్తి బాధ్యతలను జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యేక కలె[illegible]

వ్యక్తి ఆత్మహత్య

నెల్లూరు (నేర విభాగం): [illegible]

EENADU Classifieds
BUSINESS SERVICES
REAL ESTATE
PLOT FOR SALE
ప్లాట్లు అమ్మబడును
93469 48665
JOBS
[illegible]
నెల్లూరు
80080 01790
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తింపును

కావలి

•కావలి •ఉదయగిరి •కందుకూరు

మెరిసిన మెహరీన్

నృత్యం చేస్తున్న మెహరీన్, డ్యాన్స్ మాస్టర్ పండు

బిట్రగుంట, న్యూస్‌టుడే: సినీ నటి.. ఎఫ్2 ఫేం మెహరీన్ కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సందడి చేశారు. కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆటపాటలతో అదరకొట్టారు. 'హనీ ఇజ్ ద బెస్ట్' అంటూ తన ట్రెడ్ మార్కు డైలాగ్‌తో విద్యార్థులను ఉత్సాహపరిచారు. డ్యాన్స్ మాస్టర్ పండు, యాంకర్ శ్రావణి యువతను ఉర్రూతలూగించారు. ప్రిన్సిపల్ పీవీఎన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తొలగించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.

ఈఎస్ఈలో గౌరవరం యువకుడి ప్రతిభ

కావలి, న్యూస్‌టుడే: మండలంలోని గౌరవరంలోని వ్యవసాయ కుటుంబానికి చెందిన **సూరే రేవంత్ కృష్ణారెడ్డి..** జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారు. యూపీఎస్సీ నిర్వహించిన ఇంజినీరింగ్ సర్వీసెస్(ఈఎస్ఈ)ఫలితాలను గురువారం విడుదల చేయగా 72వ ర్యాంక్ సాధించాడు. గేట్-2025లో 16వ ర్యాంక్ సాధించడం విశేషం. ఇప్పటికే జాతీయ రహదారుల సంస్థ డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: లింగన్నపాలెం కొత్తూరు నుంచి గానుగపెంట వెళ్లే పంచాయతీ లింక్ రోడ్డు అధ్వానంగా ఉంది. గ్రావెల్ తోలించి చదును చేయించాలి. –ఎం. మాధవరావు, గ్రామస్థుడు

సమాధానం: పరిశీలించి రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. – ఆదినారాయణ, ఎంపీడీవో – న్యూస్‌టుడే, కొండాపురం

? స్థానిక బస్టాండు కూడలిని మూత్రశాలగా వినియోగిస్తున్నారు. బస్సుల కోసం వేచి ఉండే సమయంలో దుర్వాసన వస్తోంది. – లక్ష్మీ చైతన్య

✓ కార్మికులతో బ్లీచింగు చల్లించి ఇబ్బంది లేకుండా చూస్తాం. – నరేష్, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, గుడ్లూరు

? అల్లూరుపేటలోని ఇస్కపల్లి రోడ్డులో తాగునీటి సరఫరా పెంచాలి.–శ్రీనివాసులు, అల్లూరు

✓ వెంటనే చర్యలు తీసుకుంటాం. – ఉమామహేశ్వరరావు, కమిషనర్, అల్లూరు

? శ్రీరంగరాజపురం నుంచి కొండ దగ్గరకు వచ్చే రహదారి గోతులతో రాళ్లు లేచి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. –రమణారెడ్డి

✓ పరిశీలించి మరమ్మతులు చేయించే ఏర్పాటు చేస్తాను. – భరత్‌రెడ్డి, ర.భ ఏఈ. – న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

? కావలి పాతూరు వివేకానందపార్కు సమీపంలో తాగునీటి పైపులైన్ లీకు కావడంతో నీరంతా వృధాగా పోతోంది. –శివ

✓ ఈ విషయం నా దృష్టికి రాలేదు. వెంటనే పురపాలక సిబ్బందిని అప్రమత్తం చేస్తాం. లీకేజీల నివారణ దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటాం. – జి. శ్రావణ్‌కుమార్, కమిషనర్, కావలి పురపాలకం. – న్యూస్‌టుడే, కావలి

? గుడ్లూరు మండల కేంద్రంలో విద్యుత్తు సరఫరాలో నిత్యం అంతరాయాలు ఏర్పాడుతున్నాయి. – ఎం.వేణు, గుడ్లూరు

✓ విద్యుత్తు సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకుంటాం. – రాఘవేంద్ర,డీఈ – న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

పోటీలో రాణించి.. విజేతలుగా నిలిచి

కావలి, గుడ్లూరులోని పలుపాఠశాలల్లో ఈనాడు ఆధ్వర్యంలో గురువారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా సమకాలీన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, కావలి, గుడ్లూరు

● కావలి పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో పోటీలు జరగగా.. వి.చైతన్య, జె. హరిత, ఈ.పూజితలు విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల అధినేత రమణయ్య బహుమతులు అందజేశారు.

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

● కావలి విశ్వోదయ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలో.. వి.మహాలక్ష్మి, వి.మేఘన, కె.దేవకిలు విజేతలుగా నిలిచారు. వీరికి ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని మహాలక్ష్మి బహుమతులు పంపిణీ చేశారు.

బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయినులు

● గుడ్లూరులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలో ఎం. అర్జున్, ఆర్ త్రినాథ్, బి.నాగచందు విజేతలుగా నిలిచారు. వీరికి హెచ్ఎం రామ్మోహన్, ఉపాధ్యాయులు మురళి, రవీంద్రరెడ్డి బహుమతులు అందజేశారు.



విజేతలతో హెచ్ఎం రామ్మోహన్, ఉపాధ్యాయులు

● గుడ్లూరులోని అభ్యుదయ పాఠశాలలో ఎన్.రమణ అరవింద్, సీహెచ్ మణిదీప్, డి. హరి కృష్ణ విజేతలుగా నిలవగా పాఠశాల డైరెక్టర్ అద్దంకి అజయ్‌కుమార్,ఉపాధ్యాయినులు టాన్యా, శిరీషలు బహుమతులు అందజేశారు.

అభ్యుదయ పాఠశాలలో బహుమతులు అందజేస్తున్న అజయ్‌కుమార్

నిర్వహణ లేదు.. నిఘా ఉండదు

పనిచేయని సీసీ కెమెరాలు

● గత నెలలో సింగరాయకొండకు చెందిన దంపతులు ద్విచక్ర వాహనంపై రాత్రి సమయంలో కందుకూరు నుంచి వారి ఊరు వెళ్తున్నారు. గుర్తుతెలియని కారు వారిని ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ దృశ్యాలు పట్టణంలోని ఓవీ రహదారిలోని ఒక మండపం దగ్గర ఉన్న కెమెరాలో నిక్షిప్తమయ్యాయి. దీంతో పోలీసులు విచారణ చేసి కారు నడిపిన వ్యక్తిపై కేసు నమోదు చేశారు.

● కందుకూరు నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన 167బి జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు 32 మంది మృతిచెందారు. గుర్తుతెలియని వాహనాలు ఢీకొనడంతో చనిపోయిన కేసులే అధికంగా ఉన్నాయి. రహదారి వెళ్లే ఆయా గ్రామాల్లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో దర్యాప్తు కష్టతరంగా మారింది. ఇటీవల ఎన్‌హెచ్ఏఐ అధికారులతో కలిసి స్థానిక పోలీసులు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను పరిశీలించారు. వారిని కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసులు కోరినా నేటికీ ఆ దిశగా చర్యలు కనిపించటం లేదు.

న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

దొంగతనాలు, ప్రమాదాలు, ఇతర సంఘటనలు జరిగినపుడు కేసుల ఛేదనకు ఉపయోగపడే నిఘా నేత్రాలు కందుకూరు నియోజకవర్గంలో నిస్తేజంగా మారాయి. నిర్వహణ కొరవడడంతో నేలచూపులు చూస్తున్నాయి. పట్టణ, మండల, గ్రామస్థాయిలో పోలీస్‌శాఖ నిఘానేత్రాల(సీసీకెమెరాలు)ను దాత సహకారంతో ఏర్పాటు చేసింది.

మాచవరంలో ఉన్నత పాఠశాల సమీపంలో పనిచేయని సీసీ కెమెరా, ఛార్జింగ్ పరికరాలు

మండలకేంద్రాల్లో ఏర్పాటు చేసిన వాటిని స్థానిక పోలీస్‌స్టేషన్లకు అనుసంధానం చేశారు. గుడ్లూరు కేంద్రంలో 25 సీసీ కెమెరాలను ఉండగా.. మూడుచోట్ల మాత్రమే పని చేస్తున్నాయి. కందుకూరు మండలం మాచవరంలో ఎనిమిది ఉండగా ఒక్కటీ పనిచేయటం లేదు. వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాల్లో ఇదే పరిస్థితి ఉంది. ఉలవపాడు మండలం పరిధిలో ఎన్‌హెచ్16 ఎనిమిది కి.మీ మేర ఉండగా నాలుగు మాత్రమే ఉన్నాయి. కందుకూరు పట్టణం పరిధిలో 52 సీసీ కెమెరాలున్నాయి. సరిగ్గా పనిచేయడం లేదు. ఇటీవల రోడ్ల విస్తరణ పనులు చేపడుతుండడంతో 15 చోట్ల తొలగించారు. శాంతిభద్రతలు, చోరీలు జరగకుండా ఉండాలంటే మరమ్మతులకు గురైన వాటిని వెంటనే బాగుచేసి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేయిస్తున్నాం

బాలసుబ్రహ్మణ్యం, డీఎస్పీ, కందుకూరు

కందుకూరు సబ్‌డివిజన్‌లో కెమెరాలను మరమ్మతులు చేయిస్తున్నారు. పట్టణంలో రహదారుల విస్తరణలో భాగంగా కొన్ని తొలగించారు. వాటిని వెంటనే ఏర్పాటు చేయిస్తాం. మండల కేంద్రాల్లోనూ ఎక్కడైనా పనిచేయకపోతే వాటికి మరమ్మతులు చేయిస్తాం. 167బి జాతీయ రహదారిపై కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేయటం జరిగింది.

సరకుల స్వాహాపై కొనసాగుతున్న విచారణ

ఉదయగిరి: ఉదయగిరి సివిల్ సప్లయ్(ఎంఎల్ఎస్ పాయింట్) గోదాములో బియ్యం, ఇతర నిత్యవసర సరకులు స్వాహా అయిన ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతూనే ఉంది. ఉదయగిరి సీఐ వెంకట్రావు, ఎస్సై ఇంద్రసేనారెడ్డి సిబ్బందితో కలిసి నెల్లూరులోని పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యాలయంతోపాటు సరకుల నిల్వల గోదాములు, అధికారులు, అక్కడ పనిచేసే ఉద్యోగులను విచారణ చేశారు. వివరాలు తెలుసుకున్నారు.

నాణ్యమైన పొగాకు పండించాలి

మాట్లాడుతున్న పొగాకుబోర్డు ఆర్ఎం ఎస్.రామారావు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పొగాకు తోటల్లో ఎరువులు సమతుల్యంగా వాడి నాణ్యమైన దిగుబడి సాధించాలని పొగాకుబోర్డు ఆర్ఎం ఎస్.రామారావు తెలిపారు. కందుకూరు-1 పొగాకు వేలం కేంద్రంలో గురువారం నాణ్యమైన ఉత్పత్తి కోసం ఉత్తమ వ్యవసాయ పద్ధతులు అనే అంశంపై రైతులు, క్షేత్ర సిబ్బందికి కార్యశాల నిర్వహించారు. ఆర్ఎం మాట్లాడుతూ విచ్చలవిడిగా పురుగుమందులను వాడొద్దని సూచించారు. గుంటూరు ఎక్స్‌టెన్షన్ మేనేజర్ జె.సురేశ్ మాట్లాడుతూ నాణ్యమైన విధానంలో సాగు చేయడం ద్వారా పంట మొత్తం ఒకేసారి వస్తుందని తెలిపారు. సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి పురుగులు, తెగుళ్ల నివారణ చేపట్టాలన్నారు. కేవీకే ప్రధాన శాస్త్రవేత్త జె.ప్రసాద్‌బాబు, సీటీఆర్ఐ హెడ్ అనూరాధ, సీనియర్ శాస్త్రవేత్త కె.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నగదు మళ్లించారంటూ ఫిర్యాదు

కావలి: సంస్థకు చెందిన నగదు మళ్లించారంటూ ఓ వ్యక్తి ఫిర్యాదు చేయడంతో గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల మేరకు ఇండియన్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కావలి బ్రాంచి సహాయ మేనేజర్‌గా పనిచేస్తున్న ఎన్.నరేంద్రబాబు సంస్థకు చెందిన నగదు రూ. 2.33లక్షల మొత్తాన్ని వ్యక్తిగత ఖాతాలో జమ చేసుకున్నాడంటూ ఆ సొసైటీ మేనేజర్ ఎన్.శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఆ మేరకు విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

'పట్టా భూములను కబ్జాచేస్తున్నారు'

జలదంకి: మా పట్టా భూములకు తప్పుడు భూ దస్త్రాలు సృష్టించి కబ్జా చేసేందుకు కొందరు యత్నిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని గోపనపాలెం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు దూర్జటి వెంకట సుబ్రహ్మణ్యం, వలి కుమారిలు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం గ్రామంలోని రామాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అధికారులు న్యాయం చేయాలన్నారు.

స్వాతంత్ర్య సమరంలో ముస్లింల పాత్ర ఎనలేనిది

కావలి: భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన పోరాటంలో ముస్లింల పాత్ర ఎనలేనిదని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రఫీక్ అన్నారు. గురువారం ఆవాజ్ కార్యాలయంలో సయ్యద్ నజీర్ అహ్మద్ రచించిన 26వ చరిత్ర గ్రంథ పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అల్లూరి సీతారామరాజుకు సహాయ సహకారాలు అందించిన పఠాన్లు ఖాన్, మహిళల జీవితాన్ని ఆవిష్కరించిన పుస్తకమన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కిర్మాని, మాలకొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కావలిలో ప్రీ క్రిస్మస్ వేడుకలు

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఏబీఎం కాంపౌండ్‌లోని జోలాయిస్ సెంట్రల్ తెలుగుబాప్టిస్టు చర్చిలో గురువారం ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీ దివాకర్ ఆధ్వర్యంలో నూతన క్రిస్మస్ గీతాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మత పెద్దలు పాడేటి థామస్, దానం సునీల్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పోలీసుస్టేషన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులపై దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని డీఎస్పీ సీహెచ్.వి. బాలసుబ్రహ్మణ్యం సూచించారు. స్థానిక సబ్‌డివిజనల్ పోలీసు కార్యాలయంలో గురువారం డివిజన్‌లోని సీఐలు, ఎస్ఐలతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళలు, పిల్లలు, వృద్ధుల కేసులపై వివరాలు ఆరా తీశారు. సైబర్‌క్రైమ్‌లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 13న జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో మరిన్ని కేసులు పరిష్కారమయ్యేలా పనిచేసిన కోర్టు కానిస్టేబుళ్లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఐలు అన్వర్‌బాషా, మంగారావు, ఎస్సైలు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు రివార్డు అందజేస్తున్న డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం

సింహపురి ఎక్స్‌ప్రెస్ ఆలస్యం

బిట్రగుంట, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ నుంచి గూడూరుకు వెళ్లే సింహపురి ఎక్స్‌ప్రెస్(12710) రెండున్నర గంటలపాటు ఆలస్యంగా రానుంది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి గురువారం రాత్రి 10.05 గంటలకు బయల్దేరాల్సి ఉన్నా పలు కారణాలతో 12.35 గంటలకు బయల్దేరుతుందని అధికారులు ప్రకటించారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు గూడూరుకు చేరుకుంటుందని పేర్కొన్నారు.

అక్రమం.. అంతరాయం

కావలి పట్టణంలోని ఎంపీ ట్రంకురోడ్డు ఇది. గ్రావెల్ తరలిస్తున్న టిప్పర్ లారీ వల్ల ట్రాఫిక్‌కు అంతారాయం ఏర్పడింది. డివిజన్ పరిధిలో ఎక్కడా గ్రావెల్ తవ్వకాలకు ప్రస్తుతం అనుమతులు లేవని కావలి రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. కానీ, గ్రావెల్ టిప్పర్లు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. గురువారం మధ్యాహ్నం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ట్రాఫిక్ నిలిచిపోవడంతో 'న్యూస్‌టుడే' క్లిక్ మనిపించింది. –న్యూస్‌టుడే, కావలి

అండర్‌పాస్ నిర్మాణం ఎప్పుడో..?

కేజీటీ రహదారి మీదుగా వెళ్తున్న ఎన్‌హెచ్167బి దగ్గర అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలని కొండముడుసుపాలెం గ్రామస్థులు ఆందోళన చేసినా అధికారులకు మాత్రం పట్టడం లేదు. ఈ జాతీయ రహదారిపై టోల్‌గేట్ వసూలు ప్రారంభించినా ఇక్కడ మాత్రం పనులు పూర్తి చేయలేదని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం ఇక్కడ సర్వే నిర్వహించి నివేదికను ఉన్నతాధికారులకు పంపించామని చెబుతున్నారు. – న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

నూతన కమిటీ ఎన్నిక

వింజమూరు, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వింజమూరు తాలూకా యూనిట్‌ను మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వింజమూరు తాలూకా అధ్యక్షులుగా కె. ప్రత్యూష, అసోసియేట్ అధ్యక్షులుగా బి. శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యక్షులతోపాటు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. ఉద్యోగుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

పాఠశాలలో అల్పాహారం వితరణ

కలిగిరి, న్యూస్‌టుడే: పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం తప్పక అవసరమని, వారు ముందుకొస్తే పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళల్లో రోజూ అల్పాహారం ఏర్పాటు చేస్తామని కలిగిరి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం వి.వి.లక్ష్మీశ్రీ తెలిపారు. పాఠశాల పూర్వవిద్యార్థి, నెల్లూరు రూరల్ ఎంఈవో చెంజి హరిబాబు పదో తరగతి విద్యార్థులకు గురువారం అల్పాహారం పంపిణీ చేశారు.

పంపిణీ చేస్తున్న ఎంఈవోలు హరిబాబు, సురేష్

గ్రంధి సేవలు ఎనలేనివి

గ్రంధి యానాదిశెట్టి వర్ధంతిలో కావలి నాయకులు

కావలి, న్యూస్‌టుడే: దివంగత మాజీ పురపాలక ఛైర్మన్ గ్రంధి యానాదిశెట్టి నియోజకవర్గ ప్రజానీకానికి అందించిన సేవలు ఎనలేనివని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్‌గా నియమితులైన మలిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం గ్రంధి ద్వితీయ వర్ధంతి కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలతో నివాళి అర్పించారు. ఆయన కుమార్తె, మార్కెట్ ఛైర్మన్ పోతుగంటి అలేఖ్య మాట్లాడారు. తన తండ్రి ఆశయాలను తమవంతుగా ముందుకు తీసుకెళ్తామన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

వింజమూరు, న్యూస్‌టుడే: కాటేపల్లి పంచాయతీ పరిధిలో జరిగిన నిధుల దుర్వినియోగంతోపాటు పలు అంశాలపై వచ్చిన ఆరోపణలపై కావలి డీఎల్‌పీవో వెంకటరమణ గురువారం విచారణ చేపట్టారు. సర్పంచ్ ముప్పూరి విజయలక్ష్మమ్మ, కార్యదర్శి నరసింహారెడ్డి, వార్డు సభ్యులు, ఫిర్యాదులు చేసిన వారితో సమావేశమై మాట్లాడారు. విచారణ నివేదికలు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానన్నారు.

వంద శాతం పన్ను వసూలు చేయాలి

వింజమూరు, న్యూస్‌టుడే : పంచాయతీ కార్యదర్శులు వందశాతం ఇంటిపన్నులు వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని డి. వసుమతి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వింజమూరు, కలిగిరి, కొండాపురం, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల పరిధిలో స్వామిత్వ పథకంపై సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అందరూ సమన్వయంగా పనిచేయాలన్నారు. డీఎల్‌పీవో వెంకటరమణ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ఆవిష్కరణలు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీ బాలురోన్నత పాఠశాల ఆవరణలో గురువారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని ఆరు హైస్కూళ్ల నుంచి ఏడు అంశాల్లో 30 నమూనాలు ప్రదర్శించారు. ఎంఈవోలు నాగకుమార్‌శర్మ, సుబ్బారెడ్డి పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు ఈనెల 20న జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. **వలేటివారిపాలెం:** విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో సృజనాత్మక, శాస్త్రీయ ఆలోచనలు వెలికి తీసే అవకాశం ఉంటుందని ఎంఈవో మాల్యాద్రిరెడ్డి అన్నారు. పోకూరు ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు 50 ప్రయోగాలను ప్రదర్శించారు. ఎంఈవో 2 మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. **దగదర్తి:** గ్రామీణ విద్యార్థులు చదువుతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలలోనూ ప్రతిభ చూపుతున్నారని ఎంఈవో భాస్కర్ అన్నారు. దగదర్తిలోని ఉన్నత పాఠశాలలో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్నారు. విద్యార్థులు రూపొందించిన పలు నమూనాలను పరిశీలించారు. విజేతలను ప్రకటించారు. **సీతారామపురం:** స్థానిక జడ్పీ ఉన్నతపాఠశాలలో మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన గురువారం నిర్వహించారు. ఎంఈవోలు మస్తాన్‌వలి, ప్రవీణలు ప్రదర్శనలను పరిశీలించారు.

ప్రాజెక్టులు పరిశీలిస్తున్న విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

అల్లూరు, న్యూస్‌టుడే: భవన నిర్మాణ పనులు చేస్తుండగా.. ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కార్మికుడు మృతిచెందారు. వివరాల మేరకు మండలంలోని ఇందుపూరుకు చెందిన చెప్పల్లి సురేష్(36) పురిణి పంచాయతీ కొత్తపాలెంలో గురువారం భవన నిర్మాణ పనులకు వెళ్లారు. అక్కడ పిల్లర్లు వేసే క్రమంలో చేతిలో ఉన్న ఇనుప వస్తువు 11 కెవీ విద్యుత్ లైనుకు తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు అల్లూరు ఎస్సై శ్రీనివాసులురెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

ట్రంకురోడ్డు అభివృద్ధికి నిధుల కేటాయింపు

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎంపీ ట్రంకురోడ్డు అభివృద్ధి పనులకు రూ.35కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. గురువారం ఆ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి మొవ్వ తిరుమలకృష్ణ నుంచి పరిపాలక మంజూరు ఉత్తర్వులు విడుదలయ్యాయి. త్వరలో పట్టణంలోని 0-0 కి.మీ నుంచి 4-650 కి.మీ వరకు ఈ అభివృద్ధి పనులు జరగనున్నాయి.

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

KVB Karur Vysya Bank Smart way to bank

డి.నెం.76-7-18 మరియు 76-8-1, స్వాతి థియేటర్ రోడ్డు, భవానీపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)లకు నిబంధనతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తి అమ్మకం ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

[illegible]

ప.నెం.			
01	KVB STEEL PLUS-OCC	1494248000000046	30.11.2025 తేదీ నాటికి రూ.92,96,666.86

[illegible]

తేదీ : 17.12.2025 అధీకృత అధికారి

ప్రదేశం: విజయవాడ ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

విద్యార్థినులకు సకల వసతులు కల్పిస్తాం

ఉలవపాడు, న్యూస్‌టుడే: మండలంలోని వీరేపల్లిలోని ఆదర్శ పాఠశాలలో బాలికల వసతి గృహాన్ని బుధవారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. వసతి గృహంలో ప్రస్తుతానికి ఒక అంతస్తు మాత్రమే పూర్తి అయిందని, కొంతమందికి మాత్రమే అవకాశం ఉందన్నారు. త్వరలో ఇబ్బందులు లేకుండా సకల వసతులు కల్పిస్తామన్నారు. పాఠశాలలో భోజనం ఎలా ఉందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వసతి గృహాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు

ప్రథమ చికిత్స కిట్ల అందజేత

ఉదయగిరి: ఆర్టీసీ బస్సుల్లో అవసరమైన ప్రథమ చికిత్స కిట్లను పట్టణంలోని లక్ష్మీ శ్రీనివాస, శ్రీ విద్య వైద్యశాలల వైద్యులు శివరామ్ సిద్ధా, శివకుమార్‌లు గురువారం స్థానిక డిపోలో మేనేజరు రమేష్‌కుమార్‌కు అందజేశారు. వారిని డిపో మేనేజరు సన్మానించారు. కార్యక్రమంలో సిబ్బంది, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు. **కొండాపురం:** కొమ్మి గ్రామంలోని గుడిపాటి సుబ్బరామయ్య అనే వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో.. కోడె వెంకట్రావు ఛారిటబుల్ ట్రస్టు సభ్యుడు చెరుకూరి నవీన్ రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు.

మహాసభలకు తోడ్పాటునందించండి

ఉదయగిరి: విశాఖపట్నంలో ఈనెల 31 నుంచి వచ్చేనెల 4వ తేదీ నిర్వహించే 18వ అఖిల భారత మహాసభలకు ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని సీఐటీయూ నాయకులు కోడె రమణయ్య, జి.నాగేశ్వరరావు, నాయబ్‌లు పేర్కొన్నారు. పట్టణంలోని పలు దుకాణాలు, కార్యాలయాలు, ఆర్టీసీ డిపో, బస్టాండ్ ప్రాంతంలో గురువారం కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు.

కళాకృతులు.. సృజనకు రెక్కలు

న్యూస్‌టుడే, దుత్తలూరు

తెల్లకాగితం కనిపిస్తే.. చకచకా బొమ్మలు వేసేస్తారు. రంగులద్ది అందంగా తీర్చిదిద్దుతారు. నూలుతో సులువుగా అలంకార వస్తువులు తయారు చేస్తారు. తమలో సృజనకు రూపమిచ్చి కళాకృతులను సృష్టిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు.. మండలంలోని నందిపాడు కేజీబీవీ విద్యార్థినులు.

ఇక్కడ ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు 260 మంది వరకు చదువుకుంటున్నారు. వీరిలో దాదాపు 70 మంది విద్యార్థినులు హస్తకళ(హ్యాండ్ క్రాఫ్ట్)పై మక్కువ పెంచుకున్నారు. ఖాళీ సమయాల్లో ఇంటిలో పెట్టుకునే అలంకార వస్తువులు తయారుచేయడంతో పాటు పలు రకాల చిత్రాలను గీస్తున్నారు. వీరి ఆసక్తిని గమనించిన ప్రత్యేకాధికారిణి అంజనీదేవి అవసరమైన సామగ్రిని అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు.

చిత్రాలు, బొమ్మలు వేస్తున్న విద్యార్థినులు

ఇష్టంగా చేస్తున్నాం: యశ్విని, అనూషా, తొమ్మిది తరగతి

వివిధ రకాల అలంకార వస్తువులతోపాటు బొమ్మలు వేయడం సంతోషంగా ఉంది. ఉపాధ్యాయినులు చెప్పే సూచనలు, సలహాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. క్రాఫ్ట్, ఆర్ట్ వర్క్స్ వల్ల సృజనాత్మక ఆలోచనలు మెరుగుపరుతాయి. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

సామగ్రి అందించాలి: జీవిత, సునంద, ఎనిమిదో తరగతి

కళాకృతులను తయారు చేయడానికి ప్రభుత్వం అవసరమైన నూలు, చిన్నచిన్న అద్దాలు, పూసలు, డ్రాయింగ్ పెన్సిల్, స్కెచ్ పెన్నులు, చార్టులు అందిస్తే ఎంతో మేలు జరుగుతుంది. ప్రస్తుతం ఉపాధ్యాయినులు అవసరమైనవి అందిస్తున్నారు.

(c) eenadu

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, న్యూస్‌టుడే: పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా వంద రోజుల కార్యక్రమం పకడ్బందీగా సాగాలని జడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్‌రావు అన్నారు. గురువారం ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రత్యేకాధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో వంద రోజుల సంసిద్ధత కార్యక్రమానికి గైర్హాజరవుతున్న విద్యార్థుల వివరాలు తెలుసుకున్నారు. వారు హాజరయ్యేందుకు చేయాల్సిన కృషిపై ప్రత్యేకాధికారులతో మాట్లాడారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేద్దామన్నారు. అనంతసాగరం, ఏఎస్‌పేటలోని పాఠశాలల్లో అధికారులు పరిశీలించి పలు సూచనలు చేశారు.

ప్రేమ్‌సాగర్ రెడ్డి సహాయం మరువలేనిది

వెంకటాచలం : నిడిగుంటపాళెం ఉన్నత పాఠశాల అభివృద్ధికి ప్రవాస భారతీయులు ప్రేమ్‌సాగర్ రెడ్డి సహకారం మరులేనిదని హెచ్‌ఎం చలపతి అన్నారు. విద్యాభివృద్ధికి భారీగా నిధులు వెచ్చించి సహకరిస్తున్నారని ప్రసంచించారు. క్రీడాపోటీలకు ఆయన ట్రస్టు ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థులకు రూ.50 వేలు విలువ జేసే క్రీడా దుస్తులు గురువారం అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ట్రస్టు ప్రతినిధి రవీంద్రారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయురాలు సరిత పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి నుంచి కంపసముద్రం వేళ్లే రోడ్డు అధ్వానంగా మారడంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాం.– నవీన్, స్థానికుడు

సమాధానం : నిధులు కోసం ప్రతిపాదనలు పంపాం. – మవేక్, పీఆర్ ప్రాజెక్టు ఏఈ

? సంగం మండలం మర్రిపాడులో ప్రధాన రోడ్డు సమీపంలో మురుగు కాలువలు సక్రమంగా లేక ఇబ్బందికరంగా ఉంది.
– కోదండరామయ్య, మర్రిపాడు

✓ సమస్య పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయించడంతో పాటు నూతన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శికి సూచిస్తాం.–షాలెట్, ఎంపీడీవో

? అనంతసాగరంలోని గుంత బజారులో నివాసాలకు దగ్గరలోనే దుకాణదారులు వ్యర్థాలు వేస్తున్నారు. దుర్వాసనతో స్థానికంగా అవస్థలు పడుతున్నాం. – అస్లామ్

✓ పరిశీలించి చర్యలు చేపడతాం.
– ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి

? బుచ్చి పురపాలక పరిధిలోని 19వ వార్డులో వీధి దీపం సక్రమంగా వెలగడం లేదు. – రవి

✓ వీధి దీపం వేయించేలా సిబ్బందికి సూచిస్తాం.–బాలకృష్ణ, పురపాలక కమిషనర్

? కొడవలూరు మండలంలోని నార్కూరుపాళెం గిరిజనకాలనీలో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. – పాల్, స్థానికుడు

✓ దోమల నివారణకు చర్యలు చేపడతాం. – వెంకటసుబ్బారావు, ఎంపీడీవో

? తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెంలో రోడ్డు పక్కనే వ్యర్థాలు పడేస్తున్నారు. దీంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. – రామకృష్ణ, స్థానికుడు

✓ తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. – లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో

? తోటపల్లిగూడూరు మండలం మల్లికార్జునపురం వద్ద పారుదల కాలువలో పిచ్చి మొక్కలు పెరిగాయి. పారుదలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.–పరమేశ్, స్థానికుడు

✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – అలీ, నీటిపారుదలశాఖ ఏఈ

? పొదలకూరు డాలిల్ పరిధిలోని యాదవ వీధిలో నీళ్ల ట్యాంక్ వద్ద చెత్త తొలగించక దుర్వాసన వస్తోంది. – ప్రకాశ్, స్థానికుడు

✓ పంచాయతీ సిబ్బందికి చెప్పి శుభ్రం చేయిస్తాం. – నరసింహారావు, ఎంపీడీవో

? పొదలకూరు మండలంలోని చెర్లోపల్లి గ్రామ సమీపంలో పొదలకూరు-చునుటేలు ప్రధాన రహదారిపై పడిన గుంతలతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – చంద్రశేఖర్

✓ సమస్య పరిశీలించి గుంతలు పూడుస్తాం. – శ్రీనివాసులు, ఆర్.భ. ఏఈ.

? రాపూరు సిద్ధలయ్య ఆలయం నుంచి రాపూరమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో తాగునీటి కుళాయిల నుంచి కొన్ని రోజులుగా నీరు వృధాగా పోతోంది. – స్థానికులు

✓ పరిష్కరిస్తాం. – భవాని, ఎంపీడీవో

ప్రతిభ చాటారు.. బహుమతులు పట్టారు

ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాళెం పొదలకూరు, న్యూస్‌టుడే: బుచ్చిరెడ్డిపాళెం, ఆత్మకూరు, పొదలకూరులో 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో జరిగిన క్విజ్‌పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఆత్మకూరులో విజేతలతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

● ఆత్మకూరు పట్టణంలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో జాహ్నవి(ప్రథమ), ఆరాధ్య(ద్వితీయ), జెనీలియా(తృతీయ) స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ గంగాధరరావు, ఉపాధ్యాయులు వేణు, భాస్కర్ బహుమతులు అందజేశారు.

బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్

● బుచ్చిలోని రెయిన్‌బో ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో జరిగిన పోటీల్లో కుందన (ప్రథమ), ధనుష్ (ద్వితీయ), భవ్య (తృతీయ) ప్రతిభ చూపారు. వీరికి ప్రిన్సిపల్ ఇలియాజర్, కరస్పాండెంట్ పిట్టిబాబు బహుమతులు, ప్రశంసాపత్రాలిచ్చారు.

బుచ్చిలో విజేతలతో ప్రిన్సిపల్, డీన్

● బుచ్చిలోని శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో జరిగిన పోటీల్లో తేజ శంకర్ (ప్రథమ), తన్మయశ్రీ (ద్వితీయ), సాయి ప్రణతి(తృతీయ) స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ శ్రీనివాసులు, డీన్ షేక్ గౌస్ బహుమతులు అందించారు.

పొదలకూరులో బహుమతులిస్తున్న కరస్పాండెంట్ కామాక్షి

● పొదలకూరు విజేత హైస్కూల్‌లో నిర్వహించిన పోటీల్లో రోహిత్‌సాయి (ప్రథమ), శ్రీజ (ద్వితీయ), జ్ఞానేంద్ర (తృతీయ) స్థానాలు సాధించారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ కామాక్షి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తీర ప్రాంత పరిరక్షణే ధ్యేయం

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

దుగరాజపట్నం మెరైన్ పోలీసుస్టేషన్ పరిధిలోని అయిదు మండలాల పరిధిలోని సముద్రతీర భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. సముద్ర తీర ప్రాంత ప్రజల్లో సామాజిక అంశాల్లో అవగాహన కల్పించడంతో పాటు వారిని చైతన్యవంతం చేస్తున్నామన్నారు. బహిరంగ మద్యపానం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సందర్శకుల భద్రతపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని, మత్స్యకార యువతను తీర రక్షణలో భాగస్వాములను చేస్తున్నామన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, బీచ్ రక్షణ, సామాజిక కార్యక్రమాల నిర్వహణ, పర్యాటకుల భద్రత తదితర అంశాలపై 'ఈనాడు-ముఖాముఖి'లో ఆయన పలు అంశాలపై మాట్లాడారు.

● బీచ్ వద్ద ప్రతిరోజూ మెరైన్ సిబ్బంది గస్తీ నిర్వహిస్తున్నారు. సెలవు రోజుల్లో ఎక్కువ సిబ్బంది ఉంటారు. పర్యాటకులు సముద్రం లోపలికి వెళ్లకుండా జాగ్రత్తలు వివరిస్తున్నాం. వారి భద్రతపై ప్రత్యేక నిఘాతో సిబ్బంది వ్యవహరిస్తారు.

● మా పరిధిలో ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు, కోట, వాకాడు మండలాల పరిధిలోని గ్రామాలతోపాటు మైపాడు, కత్తకోడూరు, చిల్లకూరు, కృష్ణపట్నం, శ్రీనివాసపత్రం, తూపిలిపాలెం బీచ్‌లున్నాయి. లైఫ్ జాకెట్లు, ఎమర్జెన్సీ లైట్లతో మరిన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయి. సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

● ఈ ఏడాదిలో అలల తాకిడికి మునిగిపోతున్న 23 పర్యాటకులను మా సిబ్బంది కాపాడారు. అవసరమైన వారిని ఆసుపత్రులకు పంపిస్తున్నాం. తీరంలో బహిరంగ మద్యం సేవిస్తే చర్యలు తీసుకుంటున్నాం.

● మన పరిధిలోని తీర ప్రాంతాలకు ఇతర బోట్లు వస్తే తీసుకోవాల్సిన చర్యలపై స్థానికులకు అవగాహన కల్పిస్తున్నాం. మాదక ద్రవ్యాల సరఫరా, కొత్త వ్యక్తుల రావడంపై ప్రత్యేక నిఘా పెట్టాం. స్థానికుల సహకారం తీసుకుంటున్నాం.

● ప్రతి నెలలో మూడో శనివారం ఇతర శాఖల సమన్వయంతో సముద్ర తీరాల్లో శుభ్రత చర్యలు చేపడుతున్నాం. స్థానిక గ్రామాల్లో ప్రజలకు పర్యావరణ పరిరక్షణతో పాటు మొక్కల పెంపకం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నాం.

● సముద్రతీర ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నాం. వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తున్నాం. విద్య, ఉపాధి కల్పనపై అవగాహన కల్పిస్తున్నాం. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాల గురించి వివరిస్తున్నాం.

● తీరంపై నిత్యం ప్రత్యేక నిఘా ఉంచాం. సందర్శకులు సముద్రంలో అనుచితంగా ప్రవర్తించినా, మత్తు పదార్థాలు తీసుకుని మహిళలను ఇబ్బంది పెట్టినా కఠిన చర్యలు తీసుకుంటాం. దీంతో ఎలాంటి వివక్షకు తావులేదు.

● ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించింది. సిబ్బందితో పాటు తీర ప్రాంతాల్లోని ప్రజలతో డౌన్‌లోడ్ చేయించాం. ప్రమాదం ముందుగా పసిగట్టే అవకాశముంది. మత్స్యకార కుటుంబాలకు చెందిన యువకులకు హోంగార్డులకు అవకాశం కల్పిస్తున్నాం. వారికి సముద్రంపై అవగాహన, ఈత వచ్చి ఉండడంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

మైపాడు బీచ్ అభివృద్ధికి సహకరించండి



మంత్రి కందుల దుర్గేశ్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

కోవూరు, న్యూస్‌టుడే: ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్ అభివృద్ధికి సహకరించాలని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేశ్ కోరారు. విజయవాడలోని మంత్రి కార్యాలయంలో ఆమె గురువారం కలిసి బీచ్ సమగ్ర అభివృద్ధికి సంబంధించి వినతిపత్రం అందించారు. ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు, హరిత రిసార్టుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు.. తదితర అంశాలను ఆమె మంత్రికి వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ● కోవూరు నియోజకవర్గంలోని మినీ స్టేడియాలు, క్రీడా మైదానాలు నిర్మించి క్రీడా అభివృద్ధికి సహకరించాలని మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విజ్ఞప్తి చేశారు. మంత్రి కార్యాలయంలో కలిసి నియోజకవర్గంలోని క్రీడారంగ పురోగతికి చేపట్టాల్సిన వివిధ కార్యకలాపాల గురించి చర్చించారు.

ప్రజల మనోభావాలు సీఎం దృష్టికి తీసుకెళతాం

ఇంజినీర్లతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల

రాపూరు, న్యూస్‌టుడే: రాపూరు, సైదాపురం, కలువాయి మండలాలను నెల్లూరు నుంచి తిరుపతి జిల్లాలో కలిపేందుకు నోటిఫికేషన్ వెలువడ్డ నేపథ్యంలో మూడు మండలాల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం ఆయన కండలేరు జలాశయాన్ని సందర్శించారు. ప్రజల మనోభావాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి నెల్లూరులోనే కొనసాగేలా తనవంతు కృషి చేస్తామన్నారు. అనంతరం డ్యాం కట్టను పరిశీలించారు. కండలేరు స్థితిగతులపై అధికారులతో చర్చించారు. ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న హెడ్‌రెగ్యులేటర్ గేట్లకు డ్యాంలో నీరు తగ్గగానే మరమ్మతులు చేపడతామన్నారు. ఆయన వెంట డీఈ నాగేంద్రబాబు, ఏఈఈ అనిల్‌కుమార్ తదితరులున్నారు.

జిల్లాలో కొనసాగిస్తామని ప్రకటన చేయాలి

కలువాయిలో నిరసన తెలుపుతున్న ఐకాస సభ్యులు

కలువాయి, న్యూస్‌టుడే: కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే ఉంచాలంటూ ఐకాస సభ్యులు మండలంలో గురువారం సంపూర్ణ బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలు, దుకాణాలు అన్నీ మూతపడ్డాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో బంద్ జరిగింది. మరోవైపు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం నుంచి మాకు శుభవార్త వచ్చేంత వరకు నిరసనలు జరుగుతూనే ఉంటాయని ఐకాస సభ్యులు పేర్కొన్నారు. ● సైదాపురం మండలాన్ని జిల్లాలోనే కొనసాగించాలంటూ ఐకాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు మూడో రోజు నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో రిలే దీక్షలు జరిగాయి. ఐకాస కన్వీనర్ పోలయ్య, ఉద్యోగ, ఉపాధ్యాయ, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

లీకేజీతో అవస్థలు

కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని ఎగువపాళెం వద్ద జాతీయ రహదారి సమీపంలో పైపుల్లో లీకేజీ ఏర్పడింది. కొన్ని రోజులుగా నీరు వృధాగా పోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

పట్టించుకునేదెవరు

కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ కార్యాలయం వద్ద చెట్టు కొమ్మలు నరికి అక్కడే పడేయడంతో అపరిశుభ్రంగా మారింది. విష సర్పాలు చేరుతున్నాయని తొలగించాలని కార్యదర్శికి, సచివాలయ సిబ్బందికి చెబుతున్నా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు విన్నవిస్తున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

రోడ్డుపై చెత్త.. తప్పని వెత



తోటపల్లిగూడూరు మండలం నరుకూరు పంచాయతీ పరిధిలో ప్రధాన రోడ్డు పక్కనే చెత్త నిల్వ చేస్తున్నారు. స్థానికులతో పాటు వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. కూడలిలోని వ్యాపార దుకాణాల్లో వాడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు స్థానికులు ఇళ్లలోని చెత్తను రోడ్డు పక్కనే పడేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

రెండేళ్లుగా పునాదులకే పరిమితం



పొదలకూరు మండలం మర్రిపల్లి పాఠశాలలో అదనపు గదులు లేక ఇబ్బందులు పడుతున్నారు. గత పాలనలో నిర్మాణానికి పనులు ప్రారంభించారు. రెండేళ్లు గడుస్తున్నా పునాదుల్లో నిలిచి పోయాయి. కూటమి పాలనలోనైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి అసంపూర్తి భవనాలను త్వరగా పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు సూచిస్తున్నారు.– న్యూస్‌టుడే, పొదలకూరు

నత్తనడకన పనులు..వాహనదారుల అవస్థలు

కోవూరు మండలం పడుగుపాడు వద్ద జాతీయ రహదారి పనులు కొన్ని చోట్ల అసంపూర్తిగా ఉన్నాయి. పనులు కొన్ని రోజులుగా జరుగుతున్నా పూర్తి కావడం లేదు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్‌హెచ్ అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తిచేసి ట్రాఫిక్ కష్టాలు తొలగించాలని పలువురు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

పులి సంచరిస్తున్న ప్రాంతాల్లో పరిశీలన

కదిరినాయుడుపల్లి బీట్ పరిధిలో పరిశీలిస్తున్న స్క్వాడ్ డీఎఫ్‌వో

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు రేంజి పరిధిలోని కదిరినాయుడు పల్లి బీట్‌లో పులి సంచరిస్తున్న ప్రాంతాన్ని స్క్వాడ్ డీఎఫ్‌వో వేణు పరిశీలించారు. దేశంలో పులుల లెక్కలు సేకరణకు చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా ఆయన పరిశీలన చేశారు. రేంజర్ శేఖర్, ఇతర అధికారులు సిబ్బంది ఉన్నారు.

ఆకట్టుకున్న రచనలు

వెంకటాచలం: వీఎస్‌యూ ఆంగ్ల శాఖ ఆధ్వర్యంలో, పీఎం ఉషా నిధులతో రెండు రోజులుగా 'క్రియేటివ్ రైటింగ్ మరియు ప్రొఫెషనల్ కంటెంట్ డెవలప్‌మెంట్'పై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా గురువారం పాత్ర చిత్రణ-సంభాషణ నైపుణ్యాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు కల్పిత పాత్రలను సృష్టించి వివిధ సన్నివేశాలకు సంభాషణలు రాశారు. విద్యార్థుల సృజనాత్మక రచనలు ఆకట్టుకున్నాయి. వారిలో వృత్తిపరమైన రచనా నైపుణ్యాలు పెంచడమే కోర్సు ఉద్దేశమని అధ్యాపకులు తెలిపారు. డీకేడబ్ల్యూ కళాశాల అధ్యాపకురాలు తమన్నా రిసోర్సు పర్సన్‌గా వ్యవహరించారు.

రైతుల ఆర్థిక ఎదుగుదలకు చేయూత



ప్రసంగిస్తున్న ఎస్‌బీఐ ఆర్‌ఎం సత్యనారాయణస్వామి

మనుబోలు, న్యూస్‌టుడే : రైతుల ఆర్థిక ఎదుగుదలకు సహాయం చేసేందుకు ముందుంటామని, బ్యాంకు సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ ఆర్‌ఎం సత్యనారాయణస్వామి పేర్కొన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీనరసింహపురం గ్రామంలో అన్నదాత మాసోత్సవాల్లో భాగంగా మనుబోలు, వెంకటాచలం మండలాల్లోని ఎస్‌బీఐ బ్యాంకుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ కొనుగోలు చేసేందుకు, రైతులు పండించిన పంటలు భద్రపరచుకునేలా గోదాముల ఏర్పాటుకు రాయితీ రుణాలు అందిస్తామన్నారు. ఏడాదికి రూ.2000లు చొప్పున చెల్లిస్తే రూ.40 లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు చీఫ్ మేనేజర్లు సంతోష్‌కుమార్, హిమబిందు, క్షేత్ర అధికారులు మహేశ్, లక్ష్మణ్‌రావు, ఎంపీసీటీ సభ్యుడు గుమ్మడి వెంకటసుబ్బయ్య, సర్పంచి సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న జిల్లా అదనపు వైద్యాధికారి ఖాదర్‌వలి

ఇందుకూరుపేట, కొడవలూరు, న్యూస్‌టుడే: అయిదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు అందేలా చూడాల్సిన బాధ్యత ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లదేనని జిల్లా అదనపు వైద్యాధికారి ఖాదర్‌వలి అన్నారు. ఇందుకూరుపేట మండలం జగదేవిపేట పీహెచ్‌సీలో సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ నెల 21 నుంచి 23 వరకు జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలన్నారు. ● కొడవలూరు మండల పరిషత్తు కార్యాలయంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో బ్రిజిత పల్స్‌పోలియోను క్షేత్రస్థాయిలో అవసరమైన ప్రతి చిన్నారికి అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరి జలాశయం అభివృద్ధికి ప్రతిపాదనలు

సంగం ఆనకట్ట వద్ద పరిశీలిస్తున్న ఎస్‌ఈ దేశీనాయక్

సంగం, న్యూస్‌టుడే: జిల్లా సాగునీటి రంగంలో అత్యంత కీలకమైన కనిగిరి జలాశయం అభివృద్ధి కోసం రూపొందించిన ప్రతిపాదనలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని జలవనరుల శాఖ ఎస్‌ఈ దేశీనాయక్ సంగంలో గురువారం తెలిపారు. వరద నష్టం మరమ్మతుల కోసం ప్రతిపాదిత పనుల పరిశీలనకు వచ్చారు. ఆయన మాట్లాడుతూ వరుస విపత్తులతో పెన్నాడెల్టాతో పాటు కనుపూరు కాలువ పరిధిలో కాలువగట్లు కోతకు గురయ్యాయన్నారు. పూడికతో కట్టడాలు దెబ్బతిన్నాయన్నారు. రైతులు పొలాలకు రాకపోకలు సాగించే రహదారులు ధ్వంసమయ్యాయని, వాటిని బాగు చేస్తామన్నారు. రూ.93 కోట్లతో మరమ్మతులు చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. జలవనరుల శాఖ డీఈఈ పెంచలయ్య, ఏఈ వినయ్‌కుమార్ హాజరయ్యారు.

కూలిన కల్వర్టు.. రాకపోకల నిలిపివేత

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: ఏఎస్‌పేట మండలం కావలిఎడవల్లి సమీపంలో సంగం- కలిగిరి ప్రధాన రోడ్డుపై కల్వర్టు గురువారం సాయంత్రం కూలింది. సుమారు ఆరు అడుగుల లోతు ఉండడంతో ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. ఈ మార్గంలో నిత్యం నెల్లూరు, ఉదయగిరి, పామూరు, కావలి, ఆత్మకూరు మార్గాలకు ఆర్టీసీ బస్సులు, లారీలు, ఇతర అన్ని రకాల వాహనాలు రోజూ తిరుగుతున్నాయి. 70 ఏళ్ల క్రితం నిర్మించిన కల్వర్టు పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ఇటీవల వర్షాలకు కల్వర్టు ఒక వైపు పెద్ద దెబ్బతింది. అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేసి వదిలేయడంతో ఈ దుస్థితి నెలకొంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సిబ్బందితో వెళ్లి కూలిన బ్రిడ్జి వద్ద వాహనాల రాకపోకలను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లించారు. నెల్లూరు-1 డిపో, ఆత్మకూరు, కావలిడిపో అధికారులకు సమాచారం ఇచ్చినట్లు ఎస్సై తెలిపారు.

పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించండి

మర్రిపాడు, న్యూస్‌టుడే : మర్రిపాడు పోలీసుస్టేషన్‌ను ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి, సిబ్బందికి సూచనలు చేశారు. పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలన్నారు. సీఐ గంగాధర్, ఎస్సై శ్రీనివాసరావు ఉన్నారు.

కోరం లేక మండల సభ వాయిదా

చేజర్ల, న్యూస్‌టుడే: సభ్యులు హాజరు కాకపోవడంతో గురువారం జరగాల్సిన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. అనంతరం అధికారులు శాఖల వారీగా తమ ప్రణాళికల గురించి వివరించారు. ఎంపీపీ విజయ భాస్కర్‌రెడ్డి, సోమశిల ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు వేలూరు కేశవచౌదరి, ఎంపీడీవో అమర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో అక్రమాలపై విచారణ

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: మండలంలోని వరిగొండలోని జగనన్న కాలనీలో గురువారం కృష్ణపట్నం వలయాధికారి రవినాయక్, ఎస్సై వీరేంద్రబాబులు విచారణ చేపట్టారు. గిరిజనులకు ఇళ్ల నిర్మాణం విషయంలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో తమకు న్యాయం చేయాలంటూ వైకాపా నాయకులు, గుత్తేదారులపై లబ్ధిదారులు ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సీఐ జగనన్న కాలనీలో పరిశీలించి లబ్ధిదారులను విచారించారు.

సులువుగా అర్థమయ్యేలా క్షేత్ర పర్యటన



అవగాహన కల్పిస్తున్న సుబ్రహ్మణ్యం

సంగం, న్యూస్‌టుడే: విజ్ఞానం తెలుసుకునే మార్గమే సైన్స్ అని ఆ కేంద్రం క్యూరేటర్ సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం సంగం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ జిల్లాలో సైన్సు కేంద్రం ద్వారా పలు ప్రయోగాల గురించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు చెప్పారు. హెచ్‌ఎం బుజ్జయ్య, ఉపాధ్యాయులు రామ మల్లికార్జున, శ్రీనివాసరావు, సంధ్యారాణి హాజరయ్యారు.

ఆరోగ్య కేంద్రాలకు రూ.13.78 కోట్లు

న్యూస్‌టుడే, వెంకటాచలం

సర్వేపల్లి నియోజకవర్గంలో 35 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, మూడు బ్లాక్ ఆరోగ్య యూనిట్లు, ఒక పీహెచ్‌సీ కలిపి మొత్తం 39 ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలకు (జాతీయ ఆరోగ్య మిషన్, పీఎం-ఏబీహెచ్‌ఐఎం, 15వ ఫైనాన్స్ కమిషన్) ప్రభుత్వం రూ.13.78 కోట్లు మంజూరయ్యాయి. ముత్తుకూరు మండలం తాళ్లపూడిలో రూ.1.43 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రూ.2.52 కోట్లతో ముత్తుకూరు, వరిగొండ, తాళ్లపూడి ఆరోగ్య కేంద్రాల పరిధిలో మూడు బ్లాక్ ఆరోగ్య యూనిట్లు నిర్మించనున్నారు. వీటితో పాటు రూ.9.93 కోట్లతో మనుబోలు మండలం బద్దెవోలు, గురువిందపూడి, మనుబోలు, జట్లకొండూరు, కాగితాలపూరు, వీరంపల్లి, వెంకన్నపాళెం, ముత్తుకూరు మండలం ముత్తుకూరు, వల్లూరు, నేలటూరు, సర్వేపల్లి బిట్-5, తాళ్లపూడి, బ్రహ్మదేవం, పంటపాళెం, కృష్ణపట్నం, పొదలకూరు మండలం బత్తులపల్లి, దుగ్గుంట రాజుపాళెం, నేదురుపల్లి, మొగళ్లూరు, సూరాయపాళెం, పొదలకూరు, తోటపల్లిగూడూరు మండలం పొట్లపూడి, వెంకన్నపాళెం, ఈదూరు, ఇస్కపాళెం, నరుకూరు, వరిగొండ, చిన్న చెరుకూరు, కోడూరు వెంకటాచలం మండలం నిడిగుంటపాళెం, చవటపాళెం అనికేపల్లి, కంటేపల్లి, వెంకటాచలంలో గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ● సర్వేపల్లి నియోజకవర్గంలో ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలి

విడవలూరు, న్యూస్‌టుడే: సెక్స్ సార్టెడ్ సెమెన్(ట్రిపుల్ ఎస్ లింగ నిర్ధారణ వీర్యం)తో 95 శాతం పెయ్యి దూడలు పుడతాయని కోవూరు ప్రాంతీయ పశువైద్యశాల ఏడీ కృష్ణ మౌర్య అన్నారు. విడవలూరులోని పశు వైద్యశాలలో ఉచిత గర్భకోశ వ్యాధులు చికిత్స శిబిరం పశువైద్యాధికారిణి ప్రీతి సాల్మన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల కోసం ప్రభుత్వం రూ.150కే లింగ నిర్ధారణ వీర్యం అందిస్తోందని వివరించారు. లేగుంటపాడు పశువైద్యాధికారిణి షబాన, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందుకూరుపేట పీఏసీఎస్‌కు ఎక్సలెన్సీ అవార్డు

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: ఇందుకూరుపేట పీఏసీఎస్‌కు ఎక్సలెన్సీ అవార్డుకు వరించింది. జాతీయ కోఆపరేటివ్ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం నెల్లూరు తిక్కన భవన్‌లో జరిగింది. సీఈవో మహేశ్, ఛైర్మన్ గండవరపు అమరనాథ్‌రెడ్డి కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

పేరు మార్పు

నేను, అనగా **సుమన్ పెచెర్ల** (SUMAN PECHERLA) (పాతపేరు) నివాసం.. మాచర్లవారిపాళెం గ్రామం, టి.పి.గూడూరు మండలం, SPSR నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 524311. ఇందు మూలముగా తెలియజేయడం ఏమనగా.. నా పేరు **సుమన్ పేరిచెర్ల** (SUMAN PERICHERLA) (కొత్త పేరు) తండ్రి: **ఆదినారాయణ పేరిచెర్ల** (ADINARAYANA PERICHERLA) (ఆధార్ కార్డు) గా మార్చడమైనది.

బహిరంగ వేలం ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, A.S.పేట మండలం, జమ్మవరం గ్రామ పంచాయతీ నందు PWD పాత చెరువు నందు చేపలు పట్టుకునే హక్కుపై 1435 ఫసలి కాలమునకు బహిరంగ వేలం తేదీ **23-12-2025 దిన మంగళవారం ఉదయం 10 గంటలకు జమ్మవరం గ్రామ సచివాలయంలో** నిర్వహించబడును. వేలం పాటలో పాల్గొనే వారు డిపాజిట్ **రూ. 10,000/-లు** చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చును. షరతులకు లోబడి వేలంపాట నిర్వహించబడును. ఇతర వివరములకు కార్యాలయ పని దినములలో పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి తెలుసుకొనగలరు.

ఇట్లు: పి.ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి, జమ్మవరం,సెల్ 8328555654

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

చిన్నారులందరికీ పోలియో చుక్కలు : డీఎంహెచ్‌వో

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: జిల్లాలో 2,94,604 మంది సున్నా నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నారని, వీరికి 2,396 బూత్‌ల ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు డీఎంహెచ్‌వో వి.సుజాత తెలిపారు. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు జరిగే పల్స్‌పోలియోపై గురువారం తన కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి ఉమామహేశ్వరి, డీఎల్‌ఏటీవో ఖాదర్‌వలి, కావలి డిప్యూటీ డీఎంహెచ్‌వో బ్రిజిత, డెమో కనకరత్నం, డీఎంవో హుస్సేనమ్మ, డీపీఎంవో సునీల్‌కుమార్, ఎన్‌సీడీ పీవో యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

నేత్ర దానం

నెల్లూరు (ఏసీ నగర్), న్యూస్‌టుడే : నగరంలోని జనశక్తి నగర్‌లో మృతి చెందిన పైడాల మాల్యాద్రి (45) నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. గురువారం సింహపురి దేహ సమర్పణ సంస్థ కన్వీనర్ విజయ సమక్షంలో చిరంజీవి ఐ బ్యాంకు ప్రతినిధులు సేకరించారు. కుటుంబ సభ్యులకు ధ్రువపత్రాన్ని అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: వనంతోపు సెంటరు నాలుగో వీధిలో అక్టోబరు నెలలో కాలువలు శుభ్రం చేశారు. మట్టి రోడ్డుపై వేసి తొలగించలేదు. మళ్లీ కాలువల్లోకి చేరుతుంది. **- మమోలాజాన్**

సమాధానం: శుభ్రం చేయిస్తాం. **- డాక్టర్ కనకాద్రి, ఆరోగ్యాధికారి, నగరపాలక సంస్థ**

? కోటమిట్ట, మెక్లిన్స్ రోడ్డు ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీధుల్లో గుంపులుగా చేరి దాడులు చేస్తున్నాయి. **- నీలిమ**

✓ కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. **- డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి**

– న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

విజ్ఞానంలో మెరిసి.. విజేతలుగా నిలిచి

బహుమతులు అందుకున్న కేఎన్ఆర్ మున్సిపల్ స్కూల్ విద్యార్థులు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: నగరంలోని పలు పాఠశాలల్లో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. వీటిలో భాగంగా క్విజ్ పోటీలు జరగ్గా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బీవీనగర్‌లోని కేఎన్ఆర్ మున్సిపల్ స్కూల్లో పి.దీపక్, బి.పద్మప్రియ, ఎండీ అబ్దుల్లాహుసేనీ విజేతలుగా నిలిచారు. వీరికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయప్రకాష్, ఎన్‌సీసీ అధికారి నాగరాజు బహుమతులు అందజేశారు. ❖ నగరంలోని అన్నమయ్య సర్కిల్ సమీపంలోని విశ్వసాయి జూనియర్ కళాశాలలో వి.భార్గవి సంజన, కె.జస్విత, జి.బిందుప్రియ వరుస స్థానాల్లో నిలిచారు. వీరికి ఆ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ, డైరెక్టర్లు జి.కృష్ణమోహన్, ప్రిన్సిపల్ కె.రమాదేవి బహుమతులు ప్రదానం చేశారు.

విజేతలతో విశ్వసాయి జూనియర్ కళాశాల ప్రతినిధి

కుమ్మక్కు పనులు
నిబంధనలకు నీళ్లు

నెల్లూరు (నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే

నగరపాలకసంస్థ అభివృద్ధి పనులకు రూ.కోట్లు ఖర్చు చేస్తోంది. ఏళ్ల తరబడి ప్రజలకు ఉపయోగపడాల్సిన పనులు మూణ్నాళ్ల ముచ్చటగానే మారుతున్నాయి. నాణ్యతను పర్యవేక్షించాల్సిన ఇంజినీరింగ్ విభాగం అధికారులు గుత్తేదారులతో కుమ్మక్కవుతున్నారు. దీంతో మూడు నెలలకే పనుల నాణ్యతలో డొల్లతనం బయటపడుతోంది. ఇప్పటికే ప్రత్యేక అభివృద్ధి నిధితో చేపట్టిన పనుల్లో అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించిన ప్రభుత్వం ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎ.శేషగిరిరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎ.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజినీరు షేక్ ఫాజిల్, అప్పటి ఏఈ ఎస్‌కే ఖాదర్‌మస్తాన్‌ను విచారించేందుకు ప్రత్యేక అధికారిని నియమించింది. అయినా అక్రమాలు ఆగడం లేదు.

నగరంలో ఏటా రూ.100 కోట్లతో సిమెంటు రోడ్లు, కాలువల నిర్మాణాలు జరుగుతుంటాయి. సిమెంటు రోడ్లు మూడు నెలలకే రాళ్లు తేలుతున్నాయి. కాలువలు నెలరోజులకే కూలిపోతున్నాయి. దీన్నిబట్టి ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. వాకర్స్ రోడ్డులో రూ.3 లక్షలతో 30 అడుగుల కాలువను ఇటీవల నిర్మించారు. పూర్తయిన నెల రోజులకే ఇరువైపులా గోడలు కూలిపోయాయి. అధికారులు హుటాహుటిన పొక్లెయిన్‌తో కాలువలో శిథిలాలను తొలగించారు. 54వ డివిజన్ జనార్దన్‌రెడ్డి కాలనీలో సిమెంటు రోడ్ల నిర్మాణం నాసిరకంగా జరుగుతుంది. మధ్యలో విద్యుత్తు స్తంభాలను ఉంచి వేస్తున్నారు. స్తంభాలను మార్చాలంటే మళ్లీ రోడ్డును ధ్వంసం చేయాల్సి వస్తుందని స్థానికులు చెబుతున్నారు. పర్యవేక్షించాల్సిన ఇంజినీరింగ్ విభాగం అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించడం గమనార్హం. ఇసుక, కంకర, సిమెంటు తగిన పాళ్లలో కలపకపోవడంతో నిర్మించిన రోజుల వ్యవధిలోనే కంకర తేలుతోంది. పరిశీలించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ నందన్ వివరించారు.

వాకర్స్ రోడ్డులో కూలిపోయిన కాలువ

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు

నెల్లూరు (విద్యుత్తు): వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించాలని ఆ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ కె.రాఘవేంద్రం అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలోని స్పోడా కార్యాలయంలో ఇంజినీర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులను సమస్యలపై కార్యాలయాలకు పదే పదే తిప్పరాదని, తక్షణమే పరిష్కరించాలన్నారు. వారితో మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేసి సరఫరా మెరుగుపరచాలన్నారు. కార్యక్రమంలో ఈఈ శ్రీధర్, డీఈఈలు అశోక్, సునీల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్‌లో స్క్రబ్ టైఫస్ కేసు నమోదు?

నెల్లూరుగ్రామీణం : నెల్లూరు గ్రామీణ మండలం పరిధిలో స్క్రబ్ టైఫస్ కేసు నమోదైనట్లు సమాచారం. రూరల్ మండలం నరసింహకొండ పరిసర ప్రాంతాలకు చెందిన ఓ వృద్ధురాలు దీని బారిన పడ్డారు. వ్యాధి లక్షణాలు ఉండడంతో ఆమెను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది.

పులి సంచరిస్తున్న ప్రాంతాల్లో పరిశీలన

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు రేంజ్ పరిధిలోని కదిరినాయుడుపల్లి బీటులో పులి సంచరిస్తున్న ప్రాంతాన్ని స్క్వాడ్ డీఎఫ్‌వో వేణు పరిశీలించారు. దేశంలో పులుల లెక్కలు సేకరణకు చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా ఆయన పరిశీలన చేశారు. రేంజర్ శేఖర్, ఇతర అధికారులు సిబ్బంది ఉన్నారు.

ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి టెండర్లు ప్రారంభించండి

కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవియతో మాట్లాడుతున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు (నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: జిల్లా పరిధిలో కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నెల్లూరులో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి టెండర్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. గురువారం దిల్లీలో కేంద్ర కార్మిక, ఉపాధి, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి మన్సుఖ్‌మాండవియతో చర్చించారు. నెల్లూరులో స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీ చొరవతో జిల్లాకు కొత్తగా పది బీఎస్ఎన్ఎల్ 4జీ టవర్లు మంజూరయ్యాయి. ఈ మేరకు కేంద్ర టెలికాం శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశాలిచ్చారు.

నగరానికి కడియం మొక్కలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగర సుందరీకరణలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు వీధులకు ఇరువైపులా మొక్కలు పెంచాలని సంకల్పించారు. అందులో భాగంగా గురువారం నగరపాలకసంస్థ హార్టికల్చర్ ఏడీ నరసింహారావు రాజమండ్రి ప్రాంతంలోని కడియంలో నర్సరీలను సందర్శించి వివిధ రకాల పూల మొక్కలను పరిశీలించారు. ముందుగా 9, 14, 16, 39, 54 డివిజన్లలో నాటనున్నట్లు అధికారులు తెలిపారు.

కడియంలో పూలమొక్కలను పరిశీలిస్తున్న ఏడీ నరసింహారావు

ఇంటింటి సర్వే చేయాలి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వేలో భాగంగా మ్యాపింగ్, ప్రోజెని కచ్చితంగా నిర్వహించాలని కమిషనర్, నగర నియోజకవర్గ ఈఆర్‌వో వైవో నందన్ తెలిపారు. గురువారం నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎన్నికల సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏఆర్‌వో షమీమాలిక్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు ఆనందరావు, సూపరింటెండెంట్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో తాగునీటి సరఫరా సమయంలో నీటి నాణ్యతను విధిగా పరీక్షించాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. కార్యాలయంలో ఇంజినీరింగ్ విభాగం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ సిబ్బంది, ఫిట్టర్లు ఈనెల 31వ తేదీలోపు అనధికారకంగా ఉన్న కుళాయిలను గుర్తించి, యజమానులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. సమావేశంలో టీపీఆర్‌వో వాసుబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు శేషగిరిరావు, రహంతు జానీ, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. నగరంలో క్రమం తప్పకుండా కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. జీఎన్‌టీ రోడ్డులో కాలువల పూడికతీత పనులను పర్యవేక్షించారు.

ఘనంగా గంధ మహోత్సవం

దర్గాలో ప్రార్థనలు చేస్తున్న మతపెద్దలు

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నగరంలోని చిన్నబజారులోని పెద్ద దర్గా ఖ్వాజా పీర్ బందా నవాజ్ గంధ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము మేళతాళాలు, పకీర్ల జరుబులతో గంధం దర్గాకు చేరుకుంది. అనంతరం ఖ్వాజాపీర్ దర్గా సజ్జదానాషిన్ పీఠాధిపతులు కేఎస్ఎస్ మొహమ్మదుల్ హుస్సేనీ, అక్బర్ హుస్సేనీ చిష్టి, నాయబ్ సజ్జదానాషిన్, ఎస్ఏఎం హుస్సేనీ సాహెబ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గంధాన్ని భక్తులకు పంచిపెట్టారు.

తవ్వారు.. వదిలేశారు

నగరంలోని మహేశ్వరి నగర్ మూడో వీధి సమీపాన మెయిన్ రోడ్డు పక్కన గుంత తీసి వదిలేశారు. వేగంగా వచ్చే వాహనాలు అదుపుతప్పితే ఆ గుంతలో పడిపోతారని పలువురు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు దీన్ని పూడ్పించాలని స్థానికులు కోరుతున్నారు. **- బారకాసు (న్యూస్‌టుడే), నెల్లూరు**

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

నగరంలోని రైల్వేఫీడర్స్ రోడ్డులో మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా ఉంది. దీనిపై ఏర్పాటు చేసిన మూత వంగిపోయింది. పొరపాటున పాదచారులు అదమరిస్తే పడిపోయే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. **- నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే**

రోడ్డంతా చెత్త.. దుర్గంధం చింత

నగరంలోని రంగనాయకుల పేట ఇసుక డొంకలో రోడ్డు మీద చెత్త పరుచుకుంది. దుర్గంధం వెదజల్లుతుండడంతో వాహనదారులు, పాదచారులు ముక్కులు మూసుకొని రాకపోకలుగా సాగిస్తున్నారు. చెత్త శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు. **- నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే**

నడి రోడ్డుపై గండం

నగరంలోని మాగుంట లేఅవుట్‌లో నడి రోడ్డుపై గుంత ప్రమాదకరంగా మారింది. డీమార్ట్‌కు వెళ్లే దారి కావడంతో నిత్యం వాహనాలు, ప్రజల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. రాత్రి పూట గుంత కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో స్థానికులు గుంతపై చెక్కలు,ప్రమాద సూచికలు పెట్టారు. **- న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)**

మురుగు నీరు.. రోడ్డుపై పరుగు

నగరంలో ప్రధానమైన కొత్తహాలు ప్రాంతంలో ఉన్న స్వచ్ఛ మురుగుదొడ్ల వృథా నీరు రోడ్డుపై చేరుతుంది. ఆసుపత్రుల ప్రాంతం కావడంతో నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. వీధిలో చేరిన మురుగునీటిలో నుంచి నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ముక్కు మూసుకుని రాకపోకలు సాగించాల్సి వస్తోందని వాపోతున్నారు. **నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే**

వివాహితకు వేధింపులు

నెల్లూరు (నేర విభాగం) : అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త, అత్తింటి వారిపై వేదాయపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. నెల్లూరు గ్రామీణ మండలం టీచర్స్ కాలనీకి చెందిన మహిళకు ఆత్మకూరుకు చెందిన యస్దానీబాషాతో కొన్నాళ్ల క్రితం వివాహమైంది. కొంతకాలంగా భర్త, అత్తింటి వారు ఆమెను అదనపు కట్నం కోసం వేధిస్తున్నారు. వాటిని తట్టుకోలేక ఇటీవల ఆమె తన పిల్లలను తీసుకుని పుట్టింటికి వచ్చేసింది. గురువారం వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు జూదరుల అరెస్టు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: సింగిల్ నంబర్లాడుతున్న ఇద్దరు జూదరులను సంతపేట పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు.. కపాడిపాలెంలో కొందరు సింగిల్ నంబర్లాట ఆడుతున్నారని గురువారం సమాచారం అందింది. పోలీసులు దాడులు చేసి సింగిల్ నంబర్లాడుతున్న అదే ప్రాంతానికి చెందిన ఆర్య రాఘవ్, గోపి, టీసెంటరు ప్రాంతానికి చెందిన శ్రీనివాసులు అలియాస్ శ్రీనును అరెస్టు చేశారు. వారి నుంచి రూ.9800 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సంతపేట ఇన్‌స్పెక్టర్ వైవీ సోమయ్య తెలిపారు.

20న మత్స్యకారుల సమన్వయ కమిటీ సమావేశం

నెల్లూరు(మార్కెట్ సెంటర్) : నగరంలోని టౌన్‌హాల్‌లో ఈ నెల 20వ తేదీ మత్స్యకారుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి శాంతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని తీరంలో చేపల వేటకు వచ్చిన కరైకల్, పుదుచ్చేరి బోట్లను కృష్ణాపురం, చెన్నాయపాలెం మత్స్యకారులు గత జులై, సెప్టెంబరులో నిర్బంధించారని చెప్పారు. జువ్వలదిన్నె పోర్టు వద్ద పెట్టిన నాలుగు బోట్లను తిరిగి వారికి అప్పగించే అంశంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.

సీఆర్ఎంటీల పాత్ర కీలకం

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో సీఆర్ఎంటీల పాత్ర కీలకమని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.బాలాజీరావు పేర్కొన్నారు. నగరంలోని సెయింట్‌జోసెఫ్ స్కూల్లో గురువారం క్లస్టర్ రిసోర్స్ మానిటరింగ్ టీచర్లకు సోషల్ ఆడిట్ సర్వే మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఏ కార్యక్రమం నిర్వహించినా సీఆర్ఎంటీలు ముఖ్య పాత్ర పోషించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సమగ్రశిక్షా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డి.వెంకటసుబ్బయ్య, ఉపవిద్యాశాఖాధికారి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

పార్వీ సినిమాస్ (ఎం.ఐ) షెడ్యూల్ స్క్రీన్ 1..అవతార్ ఫైర్ అండ్ యాష్ ..3డి (తెలుగు) స్క్రీన్ 2.. అఖండ 2 (తెలుగు) స్క్రీన్ 3 ..అవతార్ ఫైర్ అండ్ యాష్ ..3డి (తెలుగు, ఇంగ్లీష్) **పార్వీ సినిమాస్ (స్పైస్)** స్క్రీన్.1 .అవతార్ ఫైర్ అండ్ యాష్ ..3డి (తెలుగు) స్క్రీన్ 2. ధురంధర్ (హిందీ) స్క్రీన్ 3 అవతార్ ఫైర్ అండ్ యాష్ ..3డి (తెలుగు) స్క్రీన్.4.. అఖండ 2 (తెలుగు) అవతార్ ఫైర్ అండ్ యాష్ ..3డి (తెలుగు) **రెయిన్ సినిమా** స్క్రీన్..1..అవతార్ ఫైర్ అండ్ యాష్ ..3డి (తెలుగు, ఇంగ్లీష్) స్క్రీన్..2. .అవతార్ ఫైర్ అండ్ యాష్ ..3డి (తెలుగు). అఖండ 2 (తెలుగు) స్క్రీన్..3. .అవతార్ ఫైర్ అండ్ యాష్ ..3డి (ఇంగ్లీష్),అఖండ 2 (తెలుగు) స్క్రీన్ 4.. గుర్రం పాపిరెడ్డి (తెలుగు), ధురంధర్ (హిందీ)

చంద్రబాబుకు అవార్డు రావడం గర్వకారణం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎకనమిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు రావడం గర్వకారణమని వక్ఫ్ బోర్డు రాష్ట్ర ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాలనలో సంస్కరణలను ధైర్యంగా ముందుకు తీసుకెళ్లిన నాయకుడిగా చంద్రబాబును జ్యూరీ ప్రశంసించిందని తెలిపారు.

గంజాయి అనర్థాలపై అవగాహన

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: గంజాయితో కలిగే అనర్థాలపై నగరంలోని హరనాథపురంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంజాయి వద్దు, జీవితం ముద్దు అంటూ జనసైనికుడు వర్షన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ యువత సరదా కోసం వ్యసనాలకు బానిసైతే జీవితం అంధకారం అవుతుందన్నారు. కార్యక్రమంలో జనసైనికులు, పాల్గొన్నారు.

సమ్మెలో కార్మికులు.. కదలని చెత్త

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరంలో పారిశుద్ధ్యం లోపించింది. గత సమ్మె కాలం 14 రోజుల జీతాలు చెల్లించాలని, సమస్యలు పరిష్కరించాలని నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులు మూడు రోజులుగా విధులు బహిష్కరించారు. దీంతో పౌర సేవలపై ప్రభావం కనిపిస్తోంది. నగరంలో ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. పారిశుద్ధ్య కార్మికులు రోజుకు సగటున 320 మెట్రిక్ టన్నుల చెత్త, వ్యర్థాలు సేకరిస్తున్నారు. కానీ వీరు విధులు బహిష్కరించడంతో వీధుల్లో చెత్త పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. ఇంటింటా చెత్త సేకరించే పారిశుద్ధ్య కార్మికులు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నగరంలో చెత్తకుండీలు నిండిపోయాయి. శాశ్వత కార్మికులతో అరకొరగా తొలగిస్తున్నారు. ప్రధాన రహదారులు, ముఖ్యమైన ప్రాంతాల్లో వ్యర్థాలను శుభ్రం చేస్తున్నారు. మిగిలిన ప్రాంతాలు, శివారు కాలనీల్లో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయింది.

కోటమిట్ట ఖతీజా మసీదు వద్ద పేరుకుపోయిన చెత్త

ఔరా.. ఇది రహదారేనా!

నగరంలోని ఫత్తేఖాన్‌పేటలో వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం సమీపంలో రహదారి ఛిద్రమైంది. బద్దలుగా పగిలిపోవడంతో పాదచారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి కొత్త రోడ్డు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

-నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే

డీకే కళాశాలలో ముగ్గుల పోటీలు

ముగ్గులు వేస్తున్న కళాశాల విద్యార్థినులు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: నగరంలోని డీకే ప్రభుత్వ మహిళా కళాశాలలో గురువారం చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ డి.గిరి మాట్లాడుతూ విద్యార్థులు సంస్కృతి, సంప్రదాయాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో చిన్మయ మిషన్ సెక్రటరీ రాంప్రసాద్, అధ్యక్షుడు వెంకట్రావు, జీవీ ప్రసాదరావు, కళాశాల హోమ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ సి.కళాప్రియ, అధ్యాపకులు పాల్గొన్నారు.

నగరంలో సీపీఐ నిరసన ప్రదర్శన

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ గురువారం నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడాన్ని మానుకోవాలని లేకుంటే పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. గాంధీ బొమ్మ నుంచి ట్రంకురోడ్డు, సంతపేట, రైల్వేఫీడర్స్ రోడ్డు వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అరిగెల సాయి. దామా అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందించడం అభినందనీయం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: చందన, సీఎమ్మార్‌లో క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండగలను పురస్కరించుకుని వినియోగదారులకు బహుమతులు అందించడం అభినందనీయమని నెల్లూరు నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తెలిపారు. గురువారం నగరంలోని షోరూంలో విజేత వి.జితేంద్రకు స్కూటీ అందించారు. డైలీ డ్రా విజేతలు 35 మందికి గ్రైండర్, పాన్‌సెట్, మిక్సీ, రైస్‌కుక్కర్, డిన్నర్ సెట్లు అందజేశారు. కార్యక్రమంలో షాపు అధినేత మావూరి శ్రీనివాసరావు, మోపూరు పెంచలయ్య, శైలేష్, మేనేజర్లు వాసు, కిశోర్ పాల్గొన్నారు.

స్కూటీ తాళం ఇస్తున్న ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్

అంగన్‌వాడీ కార్యకర్తల సేవలు అమూల్యం : ఎమ్మెల్యే

నెల్లూరు (నగరపాలకసంస్థ) : అంగన్‌వాడీ కార్యకర్తల సేవలు అమూల్యమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. గురువారం నెల్లూరులోని తన కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జీ స్మార్ట్ ఫోన్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఉద్యోగ విరమణ చేసిన తర్వాత రూ.లక్ష, ఆయాలకు రూ.60 వేలు ప్రయోజనం పొందేలా గ్రాట్యుటీ చెల్లింపునకు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ భానుశ్రీ పాల్గొన్నారు.

వేప గింజల కషాయంతో ప్రయోజనాలు

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: పంటల్లో రసం పీల్చే పురుగులు, లద్దె పురుగుల నివారణకు వేప గింజల కషాయం సమర్థంగా పనిచేస్తుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డి.విజయ్‌కుమార్ నాయక్ తెలిపారు. నగరంలోని కేవీకేలో ఎస్సీ ఉప ప్రణాళికలో భాగంగా రైతులకు శిక్షణ కార్యక్రమం గురువారం జరిగింది. కేవీకే సమన్వయకర్త జి.లలితాశివజ్యోతి, జెడ్‌బీఎన్ఎఫ్ డీపీఎం రవిచంద్రప్రసాద్ రైతులకు వేపగింజల కషాయాన్ని అందించారు.

రైతులకు కషాయం పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్తలు

ఖాళీ స్థలాలు.. దోమల ఉత్పత్తి కేంద్రాలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నగరంలోని ఖాళీ స్థలాలు, గుంతలు, కాలువల్లో నీరు నిలిచిపోయి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. నిల్వ నీరు లేకుండా చేయడం, డ్రోన్లతో ద్రావణం పిచికారీ తదితర దోమల నియంత్రణ చర్యలు మొక్కుబడిగా మారాయనే విమర్శలు వస్తున్నాయి. నగరంలో 54 డివిజన్లు ఉండగా.. దాదాపు 10 లక్షల మంది నివాసం ఉంటున్నారు. ఏటా పారిశుద్ధ్య పనుల నిర్వహణ, దోమల నివారణ చర్యలకు నగరపాలక సంస్థ రూ.కోట్లు ఖర్చు చేస్తుండగా.. ఈ పనులు నామమాత్రంగా జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నగరంలోని ఆవాస ప్రాంతాల మధ్య ఖాళీ స్థలాలు ఎన్నో ఉన్నాయి. నగర విస్తరణ ప్రాంతాల్లో ఇవి ఎక్కువగా ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు ఉన్నాయి. నిరుపయోగంగా ఉండడంతో పెద్దఎత్తున వర్షపునీరు నిలిచిపోతుంది. పలు చోట్ల ఖాళీ స్థలాల్లోకి మురుగునీరు వస్తోంది. వాటిలో దోమల ఉత్పత్తి చెందుతున్నాయి.

ఎస్వీజీఎస్ కళాశాల మైదానంలో నిలిచిన నీరు

మొక్కుబడిగా నివారణ చర్యలు

ఖాళీ స్థలాల్లో నీరు నిల్వకాకుండా చేయాల్సిన అధికార యంత్రాంగం ఆ పనులను పట్టించుకోవడం లేదు. ఇరుకు సందులు, మురుగునీటి ఖాళీ స్థలాలు, బురదమయమైన ప్రాంతాల్లో కార్మికులు వెళ్లలేని చోట్ల డ్రోన్లతో దోమల నివారణ మందు పిచికారీ చేయిస్తామని గతేడాది అధికారులు ఆర్భాటంగా ప్రకటించినా.. ఆ పనులు కానరావడం లేదు. కాలువలు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం లేదు. ఫాగింగ్ మాత్రం కొన్ని డివిజన్లలో అంతంత మాత్రంగా జరుగుతోంది. దోమల వ్యాప్తి అధికంగా ఉండడంతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు జ్వరపీడితులతో కిటకిటలాడుతున్నాయి.

డాక్యుమెంట్ పోయినవి

దొడ్డపనేని సదానందం S/o. డి.బుచ్చినాయుడు, D.No. 8-109, బంగారమ్మ కాలనీ, శ్రీకాళహస్తి, తొట్టంబేడు, చిత్తూరు జిల్లా-517640. A.P. వారి డాక్యుమెంట్ నెం. 4416/1980 రిజిస్టర్డ్, S.R.O. నెల్లూరు సంబంధించిన డాక్యుమెంట్ వెంకటాచలం మీసేవ దగ్గర పోయినవి. దొరికినవారు తెలుపగలరు.

98483 17895

(c) eenadu

చలి పంజా.. అనంత గజగజ

● రోజురోజుకు తగ్గుతున్న ఉష్ణోగ్రతలు

హిందూపురంలో రహదారిని కమ్మేసిన పొగమంచు

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంత జిల్లాలో చల్లని గాలులు వీస్తున్నాయి. దీనికితోడు చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. ప్రజలను గజ గజ వణికిస్తోంది. ఉదయం తొమ్మిది గంటలైన బయటకు రాలేని పరిస్థితి. పొగ మంచు కమ్మేస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనులకు వెళ్లే కూలీలు, రైతులు వణికిపోతున్నారు. చలి తీవ్రతతో పంటల ఎదుగుదలకు, తెగుళ్ల ఆశించి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు రావడంతో జలుబు, దగ్గు, ఆయాసం, ఊపిరితిత్తుల వంటి జబ్బులు పెరిగిపోతున్నాయి. ఆరోగ్య సమస్యలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది డిసెంబరులో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గాలిలో తేమశాతం పెరిగింది.

ఉష్ణోగ్రత వివరాలు

తేదీ	కనిష్ఠం	గరిష్ఠం
11	13.4	29.6
12	13.4	30.0
13	12.0	29.2
14	13.0	29.6
15	14.0	29.4
16	14.6	29.2
17	16.8	27.2
18	13.2	26.4

ఇంకా పెరిగే అవకాశం ఉంది

- డాక్టర్ గుత్తా నారాయణస్వామి, వాతావరణ ప్రధాన శాస్త్రవేత్త(రేకులకుంట)

జిల్లాలో చలి తీవ్రత పెరిగింది. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది ఉష్ణోగ్రతలు పడిపోయాయి. సంక్రాంతి పండగ వరకు చలి మరింత పెరిగే అవకాశం ఉంది. ఉదయం పొగ మంచు కమ్మేయడంతో పంటలకు ఆశించే తెగుళ్లకు మధ్యాహ్న సమయంలో పురుగు మందులు పిచికారీ చేసుకోవాలి. ప్రధానంగా కూరగాయలు, పూలతోటలను పాలిథిన్ సంచులతో రక్షించుకోవాలి. ఉదయం సూర్యకాంతి తర్వాతే వృద్ధులు, పిల్లలు బయటకు వెళ్లాలి.

జిల్లా సమగ్ర ప్రగతే లక్ష్యం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించేలా 2047 స్వర్ణాంధ్ర విజన్ 10 సూత్రాల లక్ష్య సాధన ప్రణాళికాలను పటిష్ఠంగా అమలు చేయడానికి జిల్లా యంత్రాంగం సమష్టిగా కృషి చేస్తోందని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో రెండో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సదస్సులో కలెక్టర్ పాల్గొని, జిల్లా ప్రగతిపై సమగ్ర నివేదిక సమర్పించారు. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల పురోగతి, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం, రైతు ఆదాయం పెంపుదలపై తీసుకుంటున్న చర్యలను సీఎంకు వివరించారు. నైపుణ్యాభివృద్ధి ఉపాధి కల్పన కార్యక్రమాల్లో భాగంగా ఉద్యోగమేళాల నిర్వహణ, స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన, పరిశ్రమలతో అనుసంధానం ద్వారా ఉపాధి పెంపుపై జరుగుతున్న చర్యలను క్షుణ్ణంగా వివరించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న ముందస్తు చర్యల గురించి ఎస్పీ సతీష్‌కుమార్ వివరించారు.

సదస్సులో కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్

ఉద్యానం.. అగ్రపథం

● రాష్ట్రంలో మొదటి, రెండు స్థానాల్లో అనంత, శ్రీసత్యసాయి జిల్లాలు
● జీడీడీపీలో 10, 14 ర్యాంకులకు పరిమితం

ఈనాడు, అనంతపురం: పండ్ల సాగులో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు రాష్ట్రంలోనే మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను ఉద్యాన రంగంలో స్థూల విలువ జోడింపు (గ్రాస్ వాల్యూ యాడెడ్)లో అనంతపురం జిల్లా లక్ష్యం రూ.21,228 కోట్లు కాగా సెప్టెంబరు వరకు రూ.5,759 కోట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. శ్రీసత్యసాయి జిల్లా లక్ష్యం రూ.13,946 కోట్లు కాగా రూ.3,218 కోట్లు సాధించి రెండో స్థానంలో నిలిచింది. అనంతపురం జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ) లక్ష్యం రూ.82,487 కోట్లు కాగా ప్రథమార్థంలో రూ.31,719 కోట్లు సాధించింది. ఇంకా రూ.50,768 కోట్లు రాబట్టాల్సి ఉంది. శ్రీసత్యసాయి జిల్లా జీడీడీపీ రూ.70,005 కోట్లు కాగా రూ.27,428 కోట్లు సాధించింది. ఇంకా రూ.42,577 కోట్లు రాబట్టాల్సి ఉంది. బుధవారం అవరావతిలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో సమర్పించిన నివేదికలో వ్యవసాయ, ఉద్యాన, పరిశ్రమల రంగాల్లో ప్రగతి ఆశాజనకంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది.



గుడ్ల ఉత్పత్తిలో వెనకడుగు

మాంసం ఉత్పత్తిలో శ్రీసత్యసాయి జిల్లా మొదటిస్థానంలో ఉంది. ఆ రంగంలో జీవీఏ లక్ష్యం రూ.7,668 కోట్లు కాగా రూ.3,386 కోట్లు సాధించింది. అనంతపురంలో రూ.4,382 కోట్లకు గాను రూ.2,229 కోట్లు సాధించింది. పాలు, గుడ్ల ఉత్పత్తిలో రెండు జిల్లాలు పూర్తిగా వెనకబడ్డాయి. చేపల ఉత్పత్తిలో 22, 23 స్థానాలకు పరిమితమయ్యాయి.

సుస్థిర అభివృద్ధిలో అనంతపురం 81 పాయింట్లు, శ్రీసత్యసాయి 79 పాయింట్లతో ఏ గ్రేడ్ సాధించాయి.

వాట్సప్ సేవలు బాగు

పౌరసేవలను మరింత సులభతరం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర పేరుతో ప్రవేశపెట్టిన వాట్సప్ సేవల్లో రెండు జిల్లాలు మెరుగ్గా రాణిస్తున్నాయి. ఈ సేవలపై ప్రభుత్వం ప్రజాభిప్రాయం తీసుకుంది. వాట్సప్ గవర్నెన్స్ గురించి తెలుసా? అని అడగ్గా శ్రీసత్యసాయి జిల్లాలో 35.3 శాతం మంది అవును అని, 64.7 శాతం లేదు అని. . అనంతపురం జిల్లాలో 33.8 శాతం అవును అని, 66.2 శాతం మంది లేదు అని సమాధానమిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లాలో 24.9 శాతం, అనంతపురంలో 23.8 శాతం మంది వాట్సప్ సేవల్ని వినియోగించుకున్నారు.

అభివృద్ధి పరుగు.. వృక్షాలు కనుమరుగు

హిందూపురం పట్టణంలోని హొండా షోరూం పక్కన నుంచి ఆర్టీసీ కాలనీలోకి వెళ్లే రహదారిని 80 అడుగుల వెడల్పుతో నూతనంగా వేస్తున్నారు. ఈ రహదారి అభివృద్ధికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగిస్తున్నారు. దశాబ్దాలుగా పెరిగిన వృక్షాలు నేలకూలుతుండటంతో పర్యావరణ వేత్తలు, వృక్ష ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వృక్షాలను పరిరక్షిస్తూనే రహదారి నిర్మాణం చేపట్టడానికి అవకాశం ఉన్నా, అధికారులు ఎందుకు అలాంటి చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వాటిని రక్షించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, హిందూపురం పట్టణం**

హెచ్చెల్సీ వాటా నేటితో పూర్తి

■ వెనువెంటనే కేసీ కాలువ కోటా..
■ జనవరి 15 వరకుఘ ప్రవాహం

కాలువలో నీటి ప్రవాహం

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: తుంగభద్ర ప్రధాన ఎగువ కాలువ (టీబీ హెచ్చెల్సీ) నీటి వాటా శుక్రవారంతో (19న) పూర్తి కానుంది. దామాషా నిష్పత్తి (ప్రొరేట్) ప్రకారం టీబీ మండలి కేటాయించిన నీటి కేటాయింపులో భాగంగా హెచ్చెల్సీకి 25.755 టీఎంసీలు లభించాయి. ఈ ఏడాది జులై 17న డ్యాం వద్ద నీరు విడుదల చేయగా.. జిల్లా సరిహద్దుకు అదే నెల 19వ తేదీన చేరాయి. ఆనాటి నుంచి ఇప్పటి దాకా నిర్విఘ్నంగా ప్రవాహం కొనసాగుతోంది. ఎపుడూ లేనివిధంగా ఈసారి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం ఏర్పడలేదు. గురువారం నాటికి టీబీ డ్యాం వద్ద 25.330 టీఎంసీలు విడుదల చేయగా.. జిల్లా సరిహద్దుకు 22.808 టీఎంసీలు చేరినట్లు గణంకాలు నమోదు చేశారు. నిర్దేశిత వాటాలో కేవలం 0.0425 టీఎంసీలు మాత్రమే సరఫరా కావాలి. శుక్రవారం నాటికి మిగిలిన జలాలు జిల్లాకు చేరుతాయి. వెనువెంటనే కేసీ కాలువ మళ్లింపు (డైవర్షన్) వాటా ప్రారంభం కానుంది. ఇదే విషయాన్ని హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్‌రావు పేర్కొన్నారు. తాగు, సాగునీటికి ఏ ఇబ్బంది ఉండదన్నారు. రబీలో వరి పంట వేయవద్దని ఇప్పటికే రైతులకు అవగాహన కల్పించామన్నారు.

నిండుగా జలాశయాలు

హెచ్చెల్సీ ప్రధాన కాలువ, గుంతకల్లు ఉప కాలువ(జీబీసీ), పీఏబీఆర్ లింకు కాలువ, ఎమ్పీఆర్ దక్షిణ, ఉత్తర, తాడిపత్రి, పులివెందుల.. ఇలా అన్ని ప్రధాన కాలువల్లో నీటి ప్రవాహం అంతరాయం లేకుండా కొనసాగుతోంది. జలాశయాలు సైతం నిండుగా కనిపిస్తున్నాయి. కణేకల్లు చెరువులో 0.242 టీఎంసీలు, పీఏబీఆర్‌లో 5.128, ఎమ్పీఆర్‌లో 4.841, సీబీఆర్‌లో 9.410, చాగల్లులో 0.854, పెండేకల్లులో 0.411, సుబ్బరాయసాగర్‌లో 0.010, ముచ్చుకోటలో 0.097 టీఎంసీల ప్రకారం నిల్వ ఉన్నాయి.

3 టీఎంసీలు అదనం

కేసీ కాలువ వాటా కింద హెచ్చెల్సీకి అదనంగా 3 టీఎంసీలు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ జలాలను జనవరి 15 దాకా తీసుకునే అవకాశం ఉంది. తొలుత 2 టీఎంసీలు కేటాయించినా.. తాజాగా మరొక టీఎంసీ ఇస్తామని ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది. మొత్తంగా 3 టీఎంసీలు హెచ్చెల్సీకి రానున్నాయి. ఇప్పటిదాకా హెచ్చెల్సీ నీటి ప్రవాహం 163 రోజులుగా నడుస్తోంది. మరో మూడు వారాలకుపైగా ప్రవాహం కొనసాగనుంది.

స్టేషన్‌కు వెళ్లకుండా ఎఫ్ఐఆర్ డౌన్‌లోడ్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రజలకు మరింత సులభమైన, వేగవంతమైన, పారదర్శకమైన పోలీస్ సేవలు అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 'మన మిత్ర' సేవలను విస్తృత పరిచింది. ప్రతి ఎఫ్ఐఆర్ నమోదు అనంతరం ఫిర్యాదుదారులు తమ ఎఫ్ఐఆర్ ప్రతిని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సులభంగా డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించింది.

ఎలా చేయాలి..

ఫిర్యాదుదారు 95523 00009 నంబరును చరవాణిలో సేవ్ చేసి వాట్సాప్‌లో 'Hi' అని పంపాలి. మెనూ నుంచి పోలీస్ ..సర్వీసెస్.. డౌన్‌లోడ్ ఎఫ్ఐఆర్‌ను ఎంపిక చేసుకోవాలి. అవసరమైన వివరాలను నమోదు చేసి ఎఫ్ఐఆర్ ప్రతిని వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

★ ఈ సేవల ద్వారా ప్రజలకు సమయం ఆదా కావడంతో పాటు, పోలీస్‌సేవల్లో మరింత పారదర్శకత పెరుగుతుంది. జిల్లా పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ల అధికారులు ఈ సేవపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

బాల్య వివాహాలను నియంత్రించాలి

గోడ పత్రాలను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు, డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజశేఖర్

అనంతపురం (మూడో రోడ్డు), న్యూస్‌టుడే: బాల్య వివాహాల నియంత్రణకు విశేషంగా కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు అన్నారు. జిల్లా కోర్టులోని తన ఛాంబర్‌లో బాల్య వివాహాల నియంత్రణ కార్యాచరణ గోడ పత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు బాల్య వివాహాల నియంత్రణ కోసం 100 రోజుల కార్యాచరణను అమలు చేస్తున్నామన్నారు. సంబంధిత శాఖల అధికారులతో కలిసి అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. గ్రామీణ స్థాయిలో మహిళల్లో అవగాహన పెంచాలన్నారు. ఆడపిల్లలకు చదువు పట్ల ఆసక్తి పెంచాలన్నారు. చదువుకున్నప్పుడే వారిలో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చిన్న వయసులో వివాహం చేయడంతో శారీరకంగా, మానసికంగా ఎదుగుదల సాధ్యం కాదన్నారు.

రైలు ఇంజిన్ మొరాయింపు..

● మూడు గంటలు ప్రయాణికులకు నరకం

బసంపల్లి (చెన్నేకొత్తపల్లి), న్యూస్‌టుడే: సాంకేతిక సమస్యతో ప్యాసింజర్ రైలు మూడు గంటలపాటు నిలిచిన సంఘటన చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లి గ్రామ రైల్వే స్టేషన్‌లో గురువారం చోటు చేసుకుంది. ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. బెంగళూరు నుంచి అనంతపురం వెళ్లే ప్యాసింజర్ రైలు బసంపల్లి స్టేషన్‌లో ఆగింది. తిరిగి అక్కడి నుంచి బయలుదేరే క్రమంలో ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో మొరాయించింది. లోకోపైలట్ సమస్యను రైల్వే ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారు అక్కడికి చేరుకుని మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించే సరికి 3 గంటల సమయం పట్టింది. సమస్య పరిష్కరించిన తరువాత రైలు అక్కడి నుంచి అనంతపురం వైపు కదిలింది. అయితే స్టేషన్ పరిధి, చుట్టుపక్కల ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు అసౌకర్యానికి లోనయ్యారు. ఎట్టకేలకు రైలు కదలడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.



క్రిటికల్ కేర్ పనులు చకచకా

■ త్వరలో అందుబాటులోకి రానున్న 50 పడకల సేవలు

ఏ బ్లాక్‌లో జరుగుతున్న టైల్స్ పనులు

హిందూపురం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద హిందూపురం జిల్లా ఆసుపత్రిలో రూ.14 కోట్లతో ఏర్పాటు చేస్తున్న 50 పడకల అత్యవసర క్రిటికల్ కేర్ కేంద్రం సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ఆసుపత్రి ఆవరణలోని మాతాశిశు కేంద్రం పైభాగంలో ఈ నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం టైల్స్, ఎలక్ట్రికల్, ఇతర పనులు వేగంగా జరుగుతున్నాయి. ఏ, బీ, సీ బ్లాకుల్లో 80 శాతం పనులు పూర్తికాగా డీ బ్లాకులో చేపట్టాల్సి ఉంది.

ప్రయోజనాలు

అన్ని అత్యవసర సేవలకు హిందూపురంలో వైద్యసేవలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. ఇప్పటివరకు ప్రమాదాలకు గురై ప్రాణాపాయంతో ఉన్నవారిని, ప్రసవాలు కాక చివరి నిమిషంలో ఇబ్బందులు పడే గర్భిణులను అనంతపురం, బెంగళూరుకు తరలిస్తున్నారు. ఇది పూర్తయితే ఇలాంటి వారికి ఇక్కడే వైద్యసేవలు అందించే వీలుకలుగుతుంది.

ఎలాంటి సౌకర్యాలు..

కేంద్రంలో లిఫ్ట్‌తో మొదలు అన్ని అత్యవసర సేవలు అందుబాటులోకి వస్తాయి. ఈ కేంద్రానికే ప్రత్యేకంగా వైద్యులు, సాంకేతిక సిబ్బందిని కేటాయిస్తారు. ట్రామాకేర్, ఐసీ యూనిట్, వెంటిలేటర్, ప్రత్యేక ఆపరేషన్ థియేటర్లు, సెంట్రల్ ఆక్సిజన్ సౌకర్యం, పరీక్షలు చేయటానికి ప్రత్యేక ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తారు.

ప్రత్యేక పర్యవేక్షణ

ఈ కేంద్రం సేవలు త్వరగా ప్రజలకు అందించేందుకు ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య విధానపరిషత్ అధికారి, తన సహాయకులు వీరయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ అన్నపూర్ణలు పనులు పర్యవేక్షిస్తున్నారు. ఈ కేంద్రం సేవలు త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకొంటామని మెడికల్ సూపరింటెండెంట్ అన్నపూర్ణ తెలిపారు.

పురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: హిందూపురంలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ గురువారం జిల్లా సాధన సమితి సభ్యులు ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ అత్యవసరంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి జిల్లా కేంద్రంగా తీర్మానం చేయాలన్నారు. ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లా కోసం కౌన్సిల్ ఏర్పాటు చేసే విషయాన్ని ఎమ్మెల్యేతో చర్చించి నిర్ణయం తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో జిల్లా సాధన సమితి గౌరవాధ్యక్షుడు బాలాజీమనోహర్, అధ్యక్షుడు ఇందాద్, సభ్యులు పాల్గొన్నారు.

(c) eenadu

విద్యార్థుల భవిష్యత్తు మెరుగుకు ఒప్పందం

అవగాహన ఒప్పందంలో జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, సంస్థ ప్రతినిధులు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగావకాశాల మెరుగు పరచడానికి ప్రైవేటు సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య పేర్కొన్నారు. బెంగళూరుకు చెందిన ఎం.ఎస్. ఎక్సెల్ రెడ్‌టెక్, జేఎన్‌టీయూ మధ్య గురువారం అవగాహన ఒప్పందం జరిగింది. వీసీ మాట్లాడుతూ.. స్కిల్ డెవపల్‌మెంట్, ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి ఈ ఒప్పందం తోడ్పడుతుందన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు, అధ్యాపకులకు నైపుణ్య శిక్షణ ఇస్తారన్నారు. స్వయంప్లస్ కోర్సుల కంటెంట్ అభివృద్ధికి కృషి జరుగుతుందన్నారు. పారిశ్రామిక ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. అధ్యాపకులు శిక్షణ ఇవ్వడం వల్ల అధునాతన సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు అందిస్తామన్నారు. ఈ ఒప్పందం విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందన్నారు. ఓఎస్‌డీ దేవన్న, స్కిల్‌డెవలప్‌మెంట్ డైరెక్టర్ శోభాబిందు, డీఏపీ సత్యనారాయణ, ప్రైవేటు సంస్థ ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, సుభాష్‌చంద్రబోస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కాపాడాలని వినతి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: నల్లచెరువు మండలం పంతులచెరువు రెవెన్యూ గ్రామ పరిధి చెరువు పరివాహక ప్రాంతంలో సర్వే నంబరు 55, 55-1, 55-2లోని ప్రభుత్వ భూమిని వైకాపా నాయకుడు, స్థానిక సర్పంచి భర్త కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని ఆర్డీఓ వీవీఎస్ శర్మకు ఫిర్యాదు అందింది. కొందరు రెవెన్యూ అధికారుల సహకారంతో ఆయన ఈ భూమికి పట్టా పొందడానికి చదును చేశారంటూ పంతులచెరువుకు చెందిన చక్రధర్‌యాదవ్, సాగునీటి సంఘం అధ్యక్షుడు నారాయణ, రైతులు చంద్రశేఖర్, ఆంజనేయులు, నాగమల్లు ఆరోపిస్తూ ఆర్డీఓకు ఫిర్యాదు ఇచ్చారు. ప్రభుత్వ భూమికి అక్రమంగా పట్టా పొందాలని చూస్తున్న సర్పంచి భర్తతో పాటు సహకరిస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు కోరారు.

జేఎన్‌టీయూలో పర్యవేక్షకుడి పునర్నియామకం

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో పర్యవేక్షకుడిగా పనిచేస్తున్న ఎం.డి. నాగభూషణం ఉద్యోగిని వైకాపా ప్రభుత్వ హయాంలో విధుల నుంచి తొలగించారు. రెడ్డి రాజ్యంలో పనిచేయలేం... అని ఆయన వ్యాఖ్యలు చేయడం అప్పట్లో వివాదంగా మారింది. దీంతోపాటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారంటూ ఆయనను ఉద్యోగం నుంచి రాజీనామా చేయించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు తనకు జరిగిన అన్యాయాన్ని విన్నవించారు. జేఎన్‌టీయూ పాలకమండలి సమావేశంలో ఎం.డి.నాగభూషణం ఉద్యోగ విషయంపై చర్చించారు. ఉద్యోగం తిరిగి కల్పించేందుకు పాలకమండలి ఆమోదించింది. ఆయనతో రాతపూర్వక ఒప్పంద పత్రం స్వీకరించి, ఉద్యోగం కల్పిస్తూ నియామకపత్రం అందజేశారు.

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్ సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్ సిటీ అందాలు ఆస్వాదించారు. విభిన్న దశలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్దా ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ అందాలు, ఆకట్టుకునే లోకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కులో విహరించి మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. కళాకారుల సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలవనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. సంపూర్ణ విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆఫ్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, వివిధ ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి ధనుర్మాస పూజల్లో భాగంగా శుక్రవారం వేకువజామునే పూజలు మొదలవుతాయి. ఉదయం 5 నుంచి 7 గంటల వరకు, 8 గంటల నుంచి 10 గంటల వరకు రెండు పర్యాయాలు అభిషేకాలు. తర్వాత మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

TO LET

COMMERCIAL

ATP, గుత్తిరోడ్, మెయిన్ రోడ్‌కు Opp: ఉమా గోడౌన్, 37' వె. x 200' పొ గల కార్నర్ ప్లాటు, టీకేఫ్, హోటల్స్, షోరూమ్స్‌కు బాడుగకు కలదు. సంప్ర: 9494311597, 9440093337.

JOBS

బెంగళూరులో పనిచేయుటకు ప్రముఖ వస్త్ర దుకాణంలో అనుభవం గల సేల్స్‌మెన్స్ కావలెను. ESI+ PF+ జీతం: 17K కలదు. ✆ 7019632854.

WE ARE HIRING
• SALES MANAGER 5-10 years experience
• AWM SERVICE 3-5 years experience
• SERVICE ADVISOR 3-5 years experience
• MECHANICS 5 years experience
Candidates can contact
NAVATA AUTOMOTIVES
✆ 9246494959

FACULTY/ TEACHERS

అనంతపురం విద్యానికేతన్, BKS నందు 6-10 తరగతులకు తెలుగు, ఇంగ్లీష్, హిందీ టీచర్లు కావలెను. అనుభవం కల వారికి ప్రాధాన్యత. సెల్: 9701278002

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు: 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

క్రీడోత్సాహం.. ఆదర్శం

అంతర్జాతీయంగా ఖ్యాతి తెచ్చేందుకు సాధన

హిందూపురం, హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఒకరు 38 సంవత్సరాలు పోలీస్ శాఖలో వివిధ హోదాలో సేవలు అందించి క్రీడలపై ఉన్న ఉత్సాహంతో అథ్లెటిక్ పోటీల్లో పాల్గొనగా మరొకరు హిందూపురం గ్రామీణ మండలం మలగూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పీడీగా పని చేస్తూ విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇస్తూనే అథ్లెటిక్ పోటీల్లో పాల్గొని రాణిస్తున్నారు.

పదవీ విరమణ చేసినా పట్టు వదలక

షాట్‌పుట్‌లో శిక్షణ పొందుతున్న వీవీ గిరి

పట్టణానికి చెందిన విశ్రాంత డీఎస్పీ వీవీ గిరి 38 సంవత్సరాలు పోలీస్‌శాఖలో వివిధ స్థాయిలో సేవలు అందించి ప్రత్యేక గుర్తింపు పొందారు. తండ్రి వెంకటరామప్ప ప్రోత్సాహంతో విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకొన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగిగా చేరిన తర్వాత విధి నిర్వహణలో తలమునకలై ఆటలకు దూరమయ్యారు. ఇటీవల పదవీ విరమణ చేయటంతో మళ్లీ ఆటలు మొదలెట్టారు. షాట్‌పుట్, డిస్క్‌త్రో, జావెలిన్‌తో విభాగాల్లో రాణించేందుకు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం శిక్షణ పొందుతున్నారు. జాతీయ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13, 14 తేదీల్లో రాష్ట్ర ఫెడరేషన్ బాపట్ల ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన 7వ ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్ పోటీలు అండర్ 60 షాట్‌పుట్, డిస్క్‌త్రోలో ప్రతిభ కనబరచి రెండు బంగారు పతకాలు, హ్యామర్ త్రోబాల్‌లో వెండిపతకం సాధించారు. 2026, జనవరి 30, 31, ఫిబ్రవరి 1వ తేదీల్లో రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరిగే పోటీలకు అర్హత సాధించారు. జాతీయ పోటీల్లో ప్రతిభ కనబరచి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలన్నదే లక్ష్యం అంటున్నారు ఈ విశ్రాంత డీఎస్పీ.

శిక్షణ ఇస్తూ.. క్రీడల్లో రాణిస్తూ

ఎన్‌సీసీ విద్యార్థినులతో పీడీ రమేశ్‌బాబు

హిందూపురం గ్రామీణ మండలం మలగూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్న రమేశ్‌బాబు విద్యార్థులకు రోజూ క్రీడల్లో శిక్షణ ఇస్తూ తానూ పాల్గొని వివిధ విభాగాల్లో రాణించి పతకాలు సాధిస్తున్నారు. గత సంవత్సరం విశాఖపట్నంలో అండర్ 50 విభాగంలో నిర్వహించిన అథ్లెటిక్ జాతీయ పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించారు. ఆదే సంవత్సరం మలేసియాలో జరిగే అంతర్జాయ పోటీలకు అర్హత సాధించినా అనివార్య కారణాలతో వెళ్లలేకపోయారు. ఈనెల 13, 14 తేదీల్లో రాష్ట్ర ఫెడరేషన్ బాపట్ల ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన 7వ ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్ పోటీలు అండర్ 55 విభాగంలో డిస్క్‌త్రోలో బ్రాంచ్, జావలిన్ త్రోలో సిల్వర్ మెడల్స్ సాధించి అంతర్జాతీయ ఛాంపియన్ పోటీలకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ పోటీల్లో విజయం సాధించాలన్నదే తన ఆశయం అంటున్నారు ఈ పీడీ.

చలికాలంలో చర్మసమస్యలు ఎదుర్కొంటున్నారా!

◆ చర్మవ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్ చల్ల నీలిమతో ఫోన్‌ఇన్

ఈనాడు మీ తోడు

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: చలికాలంలో చిన్న పిల్లల నుంచి వయసు పైబడిన వారి వరకూ చర్మ సమస్యలు ఎదురవుతుంటాయి.? ఈ కాలంలో చర్మం పొడిబారటం, చేతులు, ముఖం, శరీరంపై మచ్చలు, దద్దుర్లు రావటం వంటి ఇతర సమస్యలు వస్తుంటాయి! వీటి నివారణకు ఎలాంటి చికిత్సలు తీసుకోవాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే చర్మ సమస్యలు రాకుండా ఉంటాయో తెలుసుకోవాలనుకుంటున్నారా.. అయితే మీకోసం ఈనాడు-మీతోడు ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల చర్మవ్యాధుల విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న వైద్య నిపుణురాలు చల్లా నీలిమతో ఫోన్‌ఇన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. మీరు నిర్దేశిత సమయంలో ఫోన్ చేసి సమస్యను తెలియజేస్తే ఆమె విని సమస్య పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలియజేస్తారు.

ఫోన్ చేయాల్సిన తేదీ	: 20-12-2025 (శనివారం)
సమయం	: ఉదయం 9 నుంచి 10.30 గంటల మధ్య
ఫోన్ చేయాల్సిన నంబర్లు	: 8008573008

పెనుకొండ, మడకశిరలో ఎంఐజీ ప్లాట్ల విక్రయం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: త్వరలోనే అహుడా సారథ్యంలో పెనుకొండ, మడకశిర ప్రాంతాల్లో ఎంఐజీ లేఅవుట్ల ప్లాట్ల విక్రయానికి సంబంధించి వేలం నిర్వహించాలని అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్, వైస్ ఛైర్మన్, జేసీ శివనారాయణ శర్మ తెలిపారు. గురువారం జేసీ బంగ్లా కార్యాలయంలో అహుడా అధికారులతో ప్రత్యేక సమీక్ష జరిగింది. హిందూపురం, కోడూరు ఎంఐజీ లే అవుట్ల పనులకు శంకుస్థాపన చేయాలని సూచించారు. అక్రమ లే అవుట్లపై కఠిన చర్యలకు ఉపక్రమించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే అనుమతులు తీసుకున్న వారు మూడేళ్లలోపే పనులు పూర్తి చేసి యజమానులకు అప్పగించాలన్నారు. అనంత నగరంలో స్విమ్మింగ్ పూల్, జిమ్, ఫుడ్ కోర్టు ఏర్పాటుకు ప్రణాళిక తయారీ చేయాలన్నారు. ధర్మవరం మండలం కొణుతూరు లే అవుట్ల ప్లాట్ల విక్రయానికి సంబంధించి అహుడా కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు. అంతకుముందు ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. అహుడా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ప్రణాళిక అధికారి ఇషాక్, ఈఈ దుష్యంత్, డీఈ రేవంత్, జేపీఓ హరీష్‌చౌదరి, సర్వేయర్ శరత్, ఏఓ రవిచంద్రన్ పాల్గొన్నారు.

పట్టు రైతులకు నిధులు విడుదల హర్షణీయం

మాట్లాడుతున్న రాష్ట్ర పట్టు రైతుల సంఘం గౌరవాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి

హిందూపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా పట్టురైతులకు 2021- 22 సంవత్సరానికి పెండింగ్‌లో ఉన్న మల్బరి షెడ్లు, మొక్కలు, మందులు, చంద్రికల రాయితీ రూ.14కోట్లు ప్రభుత్వం విడుదల చేయటం హర్షణీయమని రాష్ట్ర పట్టు రైతుల సంఘం గౌరవాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఉమ్మడి జిల్లా పట్టురైతుల సంఘం అధ్యక్షులు సోమ్‌కుమార్, కార్యదర్శి సిద్దారెడ్డి, సంఘం నాయకులు నవీన్, రామకృష్ణారెడ్డి, హనుమంతరాయప్ప, రాజేశ్, శంకర్ తో కలిసి ఆయన మాట్లాడారు. బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు నిధులు విడుదల చేసినట్లు ప్రకటించగా రాష్ట్ర వ్యాప్తంగా 13,663 మంది రైతుల ఖాతాలోకి నేరుగా ఈ మొత్తం జమ అవుతోందన్నారు. అలాగే బైవోల్టిన్ పట్టురైతులకు బకాయి ఉన్న రూ.80 కోట్ల ప్రోత్సాహ బకాయిలు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

పరిష్కార వేదిక.. చిత్తశుద్ధి రాలేదింకా!

ఉదయం 11:35 అవుతున్నా ఖాళీగా కుర్చీలు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. ప్రతి గురువారం అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలో పలు సమస్యలకు సంబంధించి అనంతపురం అహుడా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. ఉదయం 10.30 గంటలకు జరగాల్సిన ఫిర్యాదుల స్వీకరణ 11.35 గంటలు దాటినా కనీసం ఒక్క అధికారి కూడా హాజరు కాలేదు. జేసీ పని ఒత్తిడి, ఇతర కారణాలతో హాజరు కాలేని పక్షంలో ఇతర అధికారుల్లో కనీసం ఎవరో ఒకరైనా ఉండి అర్జీలు స్వీకరించకపోవడం బట్టి ఇక్కడి అధికారులకు ఏ మేరకు చిత్తశుద్ధి ఉందో స్పష్టం అవుతోంది. ఇతర సమావేశాలు ఉంటే కొందరు హాజరు అయి కొందరైనా కూర్చొని అర్జీలు స్వీకరించాల్సి ఉన్నా అలా చేయలేదు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల పరిధి నుంచి తమ సమస్యలు తెలియజేయడానికి వచ్చిన ప్రజలు గంటల తరబడి వేచి ఉన్నారు. మధ్యాహ్నం 12.30 గంటల తర్వాత ఛైర్మన్ వరుణ్, కొందరు అధికారులు హాజరై మొక్కుబడిగా ఫిర్యాదులు స్వీకరించి ముగించారు.

● జేసీ శివనారాయణ శర్మ క్యాంపు కార్యాలయంలో అహుడా అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెనుకొండ, మడకశిర ఎంఐజీ లే అవుట్‌లో ప్లాట్లు విక్రయం, హిందూపురం, కోడూరు లేఅవుట్లలో పనులు ప్రారంభానికి శంకుస్థాపన చేయాలన్నారు.

- న్యూస్‌టుడే, అనంత నగరపాలక

కదిరిలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

పోటీలో తలపడుతున్న బాలికలు

కదిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లాస్థాయి కబడ్డీ లీగ్ (సీజన్-4) పోటీలు నిర్వహించారు. బత్తలపల్లి, ధర్మవరం, అనంతపురం నుంచి నాలుగేసి చొప్పున బాలుర, బాలికల జట్లు పాల్గొన్నాయి. ఎంఈఓలు చెన్నకృష్ణ, ఓబుళరెడ్డి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. చదువుతో పాటు ఆటలు అవసరమన్నారు. ఉత్తమ ప్రతిభ చూపితే భవిష్యత్తులో ఉద్యోగావకాశాలు లభించడంతో పాటు పేరు ప్రతిష్ఠలు వస్తాయన్నారు. ఈ పోటీల్లో ప్రతి జట్టు మరో జట్టుతో తలపడుతుందని, ఆటగాళ్లలో నైపుణ్యాలు వెలికితీయడమే లక్ష్యంగా లీగ్ నిర్వహించినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో ఆయా మండలాల పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో మార్పులు

మాట్లాడుతున్న పరీక్షల ప్రత్యేక అధికారి రమేష్

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షల్లో మార్పులు జరిగాయి. అందుకు అనుగుణంగా విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఇంటర్ పరీక్షల ప్రత్యేక అధికారి రమేష్ పేర్కొన్నారు. అనంత జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన ఈ సదస్సుకు ప్రధాన వక్తగా ఆయన హాజరయ్యారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు సిలబస్ మారింది. అలాగే పరీక్ష విధానంలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. గణితం 1, 2 సబ్జెక్టులుగా 150 మార్కులకు పరీక్షలు ఉండేవి. ఇక నుంచి ఒకే పేపరు 100 మార్కులకు ఉంటుందన్నారు. పరీక్ష తప్పిన విద్యార్థులకు పాత విధానంలో పరీక్షలు ఉంటాయి. వాటిని అధ్యాపకులు గుర్తించాలన్నారు. బయాలజీలో బాటనీ, జువాలజీ రెండు పరీక్షలు ఒకేసారి ఉంటాయి. సమాధానపత్రాలు తారుమారు కాకుండా ఇన్విజిలేటర్లు జాగ్రత్తలు తీసుకోవాలని. పరీక్షల షెడ్యూల్‌లో కూడా మార్పులు చేశామన్నారు. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 21 వరకూ పరీక్షలు జరుగుతాయన్నారు. నూతన జాతీయ విద్యావిధానం ప్రకారం సీబీఎస్సీ సిలబస్ ప్రవేశపెట్టినట్లు వివరించారు. సైన్స్ విద్యార్థులు 60 మార్కులకు కాకుండా 85 మార్కులకు పరీక్షలు రాయాల్సి ఉంటుందన్నారు. ఇన్‌ఛార్జి ఆర్జేడీ సురేష్‌బాబు, ఆర్ఐఓ వెంకటరమణనాయక్, కొత్తూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి ఎస్కేయూ అంతర్ కళాశాలల మహిళా క్రీడోత్సవాలు

అనంతపురం క్రీడలు: శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అనుబంధ అంతర్ కళాశాలల మహిళా క్రీడోత్సవాలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. రెండురోజులపాటు ఆర్ట్స్ కళాశాలలో ఈ పోటీల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. రెండు జిల్లాల పరిధిలోని 15 కళాశాలల జట్లు పాల్గొంటాయి. షటిల్ బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, చెస్, క్రికెట్, హాకీ, ఖోఖో, బాక్సింగ్ పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన మహిళలను దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ఎంపిక చేస్తారు. ప్రారంభోత్సవానికి ఎస్కేయూ వీసీ అనిత, అనంతపురం ఎమ్మెల్యే ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు పోటీల కార్యనిర్వాహక ఛైర్‌పర్సన్ డాక్టర్ పి.పద్మశ్రీ హాజరు కానున్నారు.

కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం

కలెక్టరేట్ ముందు బైఠాయించి సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నాయకుల నిరసన

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: వైద్యవిద్యలో పీపీపీ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ.. సీపీఐ, ఏఐఎస్ఎఫ్, అనుబంధ ప్రజాసంఘాల సారథ్యంలో గురువారం చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. విద్యార్థి నాయకులు బారికేడ్లను తోచుకుని కలెక్టర్ కార్యాలయ గోడ పైకి ఎక్కి నినాదాలు చేశారు. తొలుత అనంత నగర ప్రధాన వీధుల్లో నిరసన ర్యాలీ చేపట్టారు. ఆ తర్వాత కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఇక్కడి ప్రధాన గేటు ముందు నడిరోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన నినాదాలతో హోరెత్తించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డి.జగదీశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సి.జాఫర్, జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె.రాజారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎపుడూ లేనివిధంగా గత వైకాపా ప్రభుత్వం 107, 108 జీవోలను తెచ్చి ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 50శాతం సీట్లను అమ్మకానికి పెట్టారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అడుగు ముందుకేసి జీవో 590తో ఏకంగా పీపీపీ విధానాన్ని తీసుకొస్తామంటూ చెప్పడం పేదలకు అన్యాయం చేయడమేనని విమర్శించారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేస్తున్నారంటూ ఆరోపించారు. సత్వరమే ఆ జీవోలను రద్దు చేయకపోతే మున్ముందు ప్రజా పోరాటాలను ఉద్ధృతం చేస్తామన్నారు. సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శి రమణయ్య, కృష్ణుడు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజేశ్, రమేశ్, నాగార్జున, కుళ్లాయిస్వామి, సంతోశ్‌కుమార్, పెద్దయ్య, హనుమంతు, నరేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

డాక్టర్ రామసుబ్బయ్య మృతి వైద్యరంగానికి తీరనిలోటు

రామసుబ్బయ్య పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సునీత, తదితరులు

రాంనగర్, ఆర్కేనగర్: వైద్య రంగంలో విశేష సేవ లందించిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ రామసుబ్బయ్య మృతి చెందడం అత్యంత బాధాకరమని, వైద్యరంగానికే తీరని లోటని పలువురు తెదేపా నేతలు పేర్కొన్నారు. అనంతపురంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు, రెడ్‌క్రాస్ సొసైటీ ఏర్పాటుకు ఎంతో కృషి చేశారన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీత, పరిటాల శ్రీరామ్ గురువారం రామసుబ్బారెడ్డి పార్థివ దేహంపై పూలదండ వేసి నివాళుర్పించారు. తమ కుటుంబంతో ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైద్యసేవలో వివిధ హోదాల్లో ఎనలేని సేవ లందించారని ఆయన కొనియాడారు. మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, పలువురు వైద్యాధికారులు.. రామసుబ్బయ్య మృతికి సంతాపం తెలియజేస్తూ తెలియజేశారు.

O/o Executive Engineer, APMSIDC MC Division, Penukonda in Sri Sathyasai Dist.
'e' Procurement Short Tender Notice No. 06/EE/APMSIDC/MC Divn./Pkd/2025-26/Dt. 17-12-2025

Tenders are invited through 'e' procurement platform for the works "Repairs and Renovation of 2 works at CHC's Tanakal (Rs. 21.00 lakhs) and CHC, C.K.Palli in Sri Sathyasai District." The other details can be seen at website: **www.apeprocurement.gov.in.** Contact No. **8297467436.**

Sd/- Executive Engineer, APMSIDC, Ananthapuramu.

ఎంపీపీపై అవిశ్వాసానికి రంగం సిద్ధం

అమడగూరు వైకాపాలో అంతర్గత పోరు

అవిశ్వాస తీర్మానం కోరుతూ ఆర్డీఓకు విన్నవిస్తున్న ఎంపీటీసీ సభ్యులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: అమడగూరు వైకాపా ఎంపీటీసీ సభ్యుల మధ్య నెలకొన్న అంతర్గత పోరు రచ్చకెక్కింది. మండలాధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డిని గద్దె దింపడానికి ఎంపీటీసీ సభ్యులు, ఆ పార్టీ నాయకులు పావులు కదుపుతున్నారు. ప్రసాద్‌రెడ్డి ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు పట్టించుకోవడం లేదంటూ ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమావేశాలు నిర్వహించకుండా, తోటి ఎంపీటీసీ సభ్యుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తున్నారని, ఆయన ఎంపీపీ పదవి నుంచి వైదొలగాల్సిందేనని పట్టుబడుతున్నారు. మండలంలో మొత్తం ఎనిమిది మంది ఎంపీటీసీ సభ్యులుండగా, ఏడుగురు ఆయనను వ్యతిరేకిస్తున్నారు. వీరితో సర్పంచులు గళం కలిపారు. సమావేశాలు జరపకుండానే తమ సంతకాలను ఫోర్జరీ చేసి, తీర్మానాలు చేసి, వాటిని మినిట్స్‌లో చూపారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎంపీటీసీ సభ్యులు గంగులమ్మ, కళావతి, శకుంతలమ్మ, వెంకటరమణ, వెంకటలక్ష్మమ్మ, జయమ్మ కదిరి ఆర్డీఓ వీవీఎస్ శర్మను కలిసి ఎంపీపీపై అవిశ్వాస తీర్మానానికి అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో అవ్వా, మనవడు మృతి

పామిడి : మండల పరిధిలోని ఎద్దులపల్లి గ్రామ విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనం, ఆటో ఢీకొనడంతో ఇద్దరు దుర్మరణం చెందారు. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు పామిడి నుంచి ఎద్దులపల్లి గ్రామానికి అవ్వ, మనవడు ఆలూరు లక్ష్మీకాంతమ్మ(74), మనవడు లోకేశ్ రెడ్డి(22) ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలోకి రాగానే వజ్రకరూరు వైపు నుంచి పామిడి వైపునకు బియ్యం తరలిస్తున్న ఆటో ఎదురుపడి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవిప్రసాద్ తెలిపారు.

వైకాపా కార్యకర్తపై పీడీ యాక్టు

కౌలేపల్లి అంజాద్‌ఖాన్

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో తీవ్ర నేరాలకు పాల్పడిన వైకాపా కార్యకర్త కౌలేపల్లి అంజాద్‌ఖాన్‌పై పీడీ యాక్టు అమలు చేసినట్లు డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. అంజాద్‌పై నకిలీపత్రాలు సృష్టించి ఇతరుల భూములు కబ్జా చేయడం, గొడవలకు దిగడం, ట్విట్టర్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ప్రముఖులను కించపరిచేలా పోస్టులు, వ్యాఖ్యలు పెట్టడం, పార్టీలు, ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్నట్లు పోలీసులు గురించారన్నారు. నిందితుడిపై రాష్ట్రంలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో 15 కేసులు నమోదైనట్లు డీఎస్పీ వెల్లడించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో అంజాద్‌పై పీడీ యాక్టు అమలుచేసి కడప సెంట్రల్ జైలుకు తరలించినట్లు చెప్పారు. జిల్లాలో రాజకీయ వర్గాలను రెచ్చగొట్టేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు, వ్యాఖ్యలు పెట్టేవారు, భూకబ్జాలు, గంజాయి రవాణా, హత్యాయత్నాలు తదితర నేరాలకు పాల్పడిన వారిపైనా పీడీ యాక్టు అమలుకు ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు ఆయన వివరించారు.

సర్వేయర్ ఇంట్లో ఏసీబీ అధికారుల సోదాలు

శ్రీరాములు

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని మల్లిరెడ్డిపల్లి గ్రామంలో సచివాలయ సర్వేయర్ ఎద్దుల శ్రీరాములు ఇంట్లో గురువారం వేకువజామున అన్నమయ్య జిల్లా అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీ చేశారు. శ్రీరాములు పుంగనూరు మండలం మంగళం సచివాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 20 సెంట్ల భూమిని సర్వే చేయడానికి రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఈ నెల 10న ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఈ నేపథ్యంలో మల్లిరెడ్డిపల్లి గ్రామంలోని ఆయన ఇంట్లో ఏసీబీ అధికారులు దాదాపు రెండు గంటల పాటు తనిఖీ చేసి వెళ్లిపోయారు. ఇంట్లో శ్రీరాములు భార్య, అత్త, తల్లి ఉంటున్నారు. అతడు రోజూ ఇక్కడి నుంచి కార్యాలయానికి వెళ్లి వస్తున్నాడు. స్వగ్రామంలో రెండుకరాల భూమిని కౌలుకు తీసుకొని పంటలు సాగు చేస్తున్నట్లు సమాచారం.

హిందూపురం
• హిందూపురం • పెనుకొండ • మడకశిర

భక్తిశ్రద్ధలతో సత్యసాయి సేవాసదనం మండలిపూజ

గోరంట్ల, న్యూస్‌టుడే: సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో గోరంట్లలో నిర్మించిన సత్యసాయి సేవాసదనం భవనం ప్రారంభించి 45 రోజులు అయిన సందర్భాన్ని పురస్కరించుకుని మండలిపూజ గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భజనమండలి మహిళా విభాగపు జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, శివారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగాయి. ఇందులో భాగంగా మూడు గంటల పాటు బాబా భజనలు, కీర్తనల ఆలాపన జరిగింది. అనంతరం నిర్మాణానికి సహకరించిన దాతలను సత్కరించారు. చివరిలో నారాయణసేవ ఏర్పాటుచేశారు. సభ్యులు సుబ్బరాయుడు, సునీతమ్మ, రత్నమ్మ, కొండప్ప, వెంకటరెడ్డి, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

విద్యార్థి తయారు చేసిన నమూనాను పరిశీలిస్తున్న ఎంఈఓ నరసింహమూర్తి

రొద్దంలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎంజేపీ పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో -2

మడకశిర, న్యూస్‌టుడే : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. మండలంలోని 16 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా విద్యాలయం విద్యార్థులు రూపొందించిన వివిధ నమూనాలను ఎంఈఓ, సైన్స్ ఉపాధ్యాయులు పరిశీలించారు. గెలుపొందిన విద్యార్థులు నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈఓలు భాస్కర్, నరసింహమూర్తి తెలిపారు.

రొద్దం : రొద్దం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులు ఆలోచింపజేశాయి. ఎంఈవోలు అరవింద్ కుమార్, జయభాస్కర్‌ల ఆధ్వర్యంలో హెచ్‌ఎం లక్ష్మీనారాయణమ్మ పర్యవేక్షణలో మండలంలోని 11 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఎంజేపీ, దొడగట్ట ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: కదుపులయ్యపాళ్యంలో వీధి దీపాలు వెలగడం లేదు. **-తిమ్మారెడ్డి**
సమాధానం: మూడు రోజుల్లో ఏర్పాటు చేస్తాం **-నరసమ్మ, సర్పంచి, జమ్మలబండ**
సమస్య: కేకాతి నీటి ట్యాంకుకు కుళాయిలకు బిరడాలు లేవు. **-నాగరాజు**
సమాధానం: బిరడాలు బిగించి నీటి వృథాను అరికడతాం **-నరసమ్మ, సర్పంచి, జమ్మలబండ**
సమస్య: హిరేతుర్పి ఎస్సీ కాలనీలో మురుగు ప్రవహిస్తోంది. **లోకేశ్**
సమాధానం: హరితరాయబారుల ద్వారా తొలగిస్తాం. **-గౌరమ్మ, సర్పంచి, కరికెర**
సమస్య: పూజారిపల్లిలో కుళాయిల ద్వారా నీరు వృథా అవుతోంది. **-రంగనాథ్**
సమాధానం: బిరడాలు బిగించి వృథాను అరికడతాం. **-కవిత, సర్పంచి, కొంకల్లు**
సమస్య: పట్టణంలోని పెనుకొండ రోడ్డు నుంచి రైతుబజార్‌కు వెళ్లే రహదారిలో చెత్త పేరుకుపోయింది. **-అరవింద్‌కుమార్**
సమాధానం: కార్మికులను పంపి శుభ్రం చేయిస్తా. **-శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, హిందూపురం.**

-న్యూస్‌టుడే, గుడిబండ, హిందూపురం సాంస్కృతికం

కిలో ఎరువు తయారైతే ఒట్టు..

అమరాపురంలో సంపద కేంద్రానికి సమీపంలో పడేసిన చెత్త

లక్ష్యానికి దూరంగా చెత్తతో సంపద కేంద్రాలు

మడకశిర గ్రామీణం, గుడిబండ, అమరాపురం, న్యూస్‌టుడే: చెత్తతో సంపద తయారీ కేంద్రాలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయి. గ్రామాల్లో సేకరించిన తడి, పొడి చెత్తలను సంపద తయారీ కేంద్రాలకు తరలించి తొట్టెల్లో వేర్వేరుగా నింపి అందులోకి వానపాములు వదిలి సేంద్రీయ ఎరువులు తయారు చేయాల్సి ఉంది. ఇక్కడ తయారు చేసిన ఎరువులను రైతులకు తక్కువ ధరకు అందించి నాణ్యమైన దిగుబడులు సాధించాలన్నదే ఉద్దేశం. గత తెదేపా హయాంలో సంపద కేంద్రాలను నిర్మించారు. అయితే ఇప్పటివరకు ఏ ఒక్క కేంద్రంలోనూ ఎరువులు సిద్ధం చేసి రైతులకు అందించన దాఖలాలు లేవు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటిని పూర్తిగా విస్మరించింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా చొరవ తీసుకుని సంపద కేంద్రాలను వినియోగంలోకి తేవాలని రైతులు కోరుతున్నారు.

ఖాళీ తొట్టెలే దర్శనం

గ్రామాల్లో సేకరించిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించడం లేదు. చాలా చోట్ల బయట పడేస్తున్నారు. కొన్ని పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులు పూర్తిస్థాయిలో లేకపోవడంతో తూతూ మంత్రంగా చెత్తసేకరణ జరుగుతోంది. నియోజకవర్గ వ్యాప్తంగా 70 సంపద కేంద్రాలు ఉండగా ఇందులో సగం సంపద కేంద్రాలకు చెత్త చేరడం లేదు. అందులోని తొట్టెలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.

● మడకశిర మండలం ఆమిదాలగొంది, వైబీహళ్లి, గౌడనహళ్లి, బుళ్లసముద్రం, హరేసముద్రం, సి.కొడిగేపల్లి, మెళవాయి సంపద కేంద్రాలకు చెత్త చేరడం లేదు. ఆమిదాలగొందిలో ఏళ్లుగా చెత్త నింపకపోవడంతో తొట్టెలు బీటలు వారుతున్నాయి. వైబీహళ్లిలో గ్రామానికి దూరంగా నిర్మించారు. అంత దూరం చెత్తను తీసుకువెళ్లలేకపోతున్నారు.

● గుడిబండ మండలంలో గుడిబండ మినహా మిగతా 15 కేంద్రాలకు చెత్త చేరడం లేదు. కొంకల్లు, కేఎన్ పల్లి, జమ్మలబండ,రాళ్లపల్లి, మోరుబాగల్ సంపద కేంద్రాలను పట్టించుకునే నాథులే కరవయ్యారు. అవి నిరుపయోగంగా మారాయి.

● అమరాపురం మండలంలో మద్దనకుంట, నిద్రగట్ట, బసవనపల్లి, హలుకూరు, వలస, వి.అగ్రహారం, అమరాపురం పంచాయతీల్లో చెత్తను తరలించడం లేదు. హరితరాయబారులకు జీతాలు సకాలంలో ఇవ్వకపోవడంతో పనులకు రావడం లేదు. దీంతో నిర్వహణ అధ్వానంగా మారింది. అమరాపురం మేజర్ పంచాయతీ కేంద్రంలో సేకరించిన చెత్తను సంపద కేంద్రానికి సమీపంలోనే బయట పడేసి నిప్పు పెడుతుండటంతో అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదు.

నింపేందుకు చర్యలు చేపడతాం

ఆయా మండలాల డిప్యూటీ ఎంపీడీఓలతో చర్చించి సంపద కేంద్రాలకు చెత్త నింపేందుకు చర్యలు చేపడతాం.

- శివనారాయణరెడ్డి, డీఎల్‌పీఓ, పెనుకొండ

సత్యసాయి సేవా సమితి సభ్యుల మానవత్వం

స్నానం చేయించి దుస్తులు వేశాక అతడితో సభ్యులు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక వైఎస్సార్ కూడలిలో చొక్కా లేకుండా తిరుగుతూ.. అపరిశుభ్రంగా మారిన తమిళనాడు రాష్ట్రానికి చెందిన మతిస్థిమితం లేని వ్యక్తి పట్ల సోమందేపల్లి సత్యసాయి సేవా సమితి సభ్యులు మానవత్వాన్ని చాటుకొన్నారు. గురువారం సత్యసాయి సేవాదళ్ జిల్లా సమన్వయకర్త సీతారాములు, సేవా సమితి కన్వీనర్ గంగాధర్, సభ్యులు అతడిని చేరదీసి కటింగ్ చేయించారు. అనంతరం స్నానం చేయించి, కొత్త దుస్తులు వేసి భోజనం పెట్టించారు. కొత్త దుస్తుల్లో అందంగా మారిన ఆయన ముసిముసి నవ్వులతో సంతోషంలో మునిగిపోయాడు. సభ్యులు వెంకటరాముడు, మార్కెండేయ, రామకృష్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు విన్నారు... పరిష్కరించారు

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు 'ఈనాడు' లో ప్రచురితమయ్యే ''మేమున్నాం..మీకుతోడుగా'' దృష్టికి తీసుకురావడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. కిరికెర వినాయకనగర్‌లో రోడ్డు పక్కన చెత్తకుప్పలు వేయడంతో దోమల ప్రభావం ఎక్కువగా ఉందని ఈనెల 15న ప్రచురితం కావడంతో సర్పంచి భాగ్యమ్మ స్పందించి పారిశుద్ధ్య సిబ్బందితో చెత్తను తొలగించి శుభ్రం చేయించారు. దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయించారు. చౌళూరు పంచాయతీలోని హస్నాబాద్‌లో విద్యుత్తు వీధిదీపాలు వెలగడంలేదని ప్రచురితం కావడంతో ఏఈ మహేశ్ స్పందించి కొత్త దీపాలను ఏర్పాటు చేయించారు.

గంగాధర్, రెడ్డిప్రకాశ్‌ల సేవలు ప్రశంసనీయం

సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

గుడిబండ, న్యూస్‌టుడే: గుడిబండ మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఎంపీడీఓగా ఉంటూ ఇటీవల ఎంపీడీఓగా పదోన్నతిపై వెళ్లిన జి.గంగాధర్, గుడిబండ పంచాయతీ కార్యదర్శిగా ఉండి ఆగళి డిప్యూటీ ఎంపీడీఓగా పదోన్నతిపై వెళ్లిన రెడ్డిప్రకాశ్‌లను గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సన్మానసభ నిర్వహించారు. ఎంపీపీ రామప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంట టిప్పు, తెదేపా మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, న్యాయవాది శివకుమార్, తహసీల్దార్ శ్రీధర్, డిప్యూటీ ఎంపీడీఓ నాగరాజునాయక్, ఎంఈఓ-2 రవిచంద్రకుమార్, సర్పంచి రంగస్వామి, ఏఓ అబ్దుల్‌రెహ్మాన్‌లు వారి సేవలను కొనియాడారు. శాలువాలు, పూలహారాలతో ఘనంగా సత్కరించారు.

దక్షిణామూర్తికి రుద్రాభిషేకం

హిందూపురం సాంస్కృతికం: పట్టణంలోని సూరప్పకుంట సమీపంలో ఉన్న అతిపురాతనమైన దక్షిణామూర్తి ఆలయంలో గురువారం స్వామి వారికి వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ బిల్వార్చన, విభూది అభిషేకం, శివుని ఆకారంలో 108 శంఖాలతో రుద్రాభిషేకం, ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు.

నేడు ప్రజాసమస్యల పరిష్కార వేదిక

లేపాక్షి, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సౌజన్యలక్ష్మి తెలిపారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వచ్చే సమస్యలను తెలుసుకుని పరిష్కరించనున్నట్లు ఆమె వివరించారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని నిరసన

ఖాళీ బిందెలతో నిరసన తెలియజేస్తున్న మహిళలు

టేకులోడు(చిలమత్తూరు), న్యూస్‌టుడే: వేసవి రాక ముందే టేకులోడు గ్రామంలో తాగునీటి సమస్య మొదలైంది. గురువారం సచివాలయం ముందు గ్రామస్థులు ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు. తమకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో కొన్ని ఇళ్లకు నీళ్లు వచ్చిన వాటికి కూడా గేట్‌వాల్వులు ఎక్కువగా ఉన్నాయని, పంచాయతీ నీటిని కొంత మంది పొలాలకు వాడుకుంటున్నారని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్య తీర్చాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో గానామృతం

సమదుస్తులతో వాసవి మహిళా మండలి సభ్యులు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎంఎఫ్‌రోడ్డులో ఉన్న లక్ష్మీహయగ్రీవ ఆలయంలో గురువారం ధనుర్మాసం పురస్కరించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి విష్ణు, లలితా సహస్రనామాన్ని పఠించారు. అనంతరం వాసవి మహిళా మండలి సభ్యులు సమదుస్తులు ధరించి అమ్మవారిపై గానామృతం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ అధ్యక్షుడు దాసా సతీశ్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

నేడు గదుల కేటాయింపునకు వేలం పాట

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వివిధ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో 25 ఏళ్ల కాల పరిమితి ముగిసి, ఖాళీ అయిన 21 గదులను అద్దెకు ఇవ్వడానికి శుక్రవారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే ఈ వేలం పాటలకు రూ.2 లక్షల సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించిన వారు, మున్సిపాల్టీ నుంచి సాల్వెన్సీ సర్టిఫికెట్లు తీసుకొన్న వారు హాజరు కావాలని ఆయన కోరారు. పారదర్శకంగా నిబంధనల మేరకే గదుల కేటాయింపు ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు.

రాష్ట్రానికి చంద్రబాబుతోనే పెట్టుబడులు

బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు రావడం అభినందనీయం

మడకశిర, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి వల్లే సాధ్యమని రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చిన ఘనత ఆయనదే అన్నారు. ప్రముఖ దినపత్రిక ది ఎకనామిక్ టైమ్స్ అందించే బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ఆయనకు వచ్చినా.. అది మన రాష్ట్రానికి వచ్చినట్లు గర్వంగా ఉందన్నారు. నిరుద్యోగుల సమస్యలు తీర్చేందుకు కరవు జిల్లా అనంతపురంలో కియా పరిశ్రమ తీసుకువచ్చి వేల మందికి ఉపాధి కల్పించారని గుర్తు చేశారు. ప్రస్తుతం మడకశిరలో సైతం భారీ పరిశ్రమలు మంజూరయ్యాయని దీని వల్ల ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందంటే అందుకు కారణం చంద్రబావే అని తెలియజేశారు. సమావేశంలో తెదేపా మండల కన్వీనర్ నాగరాజు, నరసేగౌడ్ పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు గాయాలు

పెనుకొండ, న్యూస్‌టుడే: పెనుకొండ పట్టణ పరిధిలోని 44వ జాతీయ రహదారిపై బుధవారం అర్ధరాత్రి దాటాక రోడ్డు ప్రమాదం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి శబరిమలై యాత్రకు వెళుతున్న అయ్యప్ప మాలధారులు కారు ఆగి ఉన్న లైటు పరిశీలిస్తుండగా వెనుక వేగంగా వచ్చిన లారీ ఢీకొంది. ప్రమాదంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కండికొట్కూరు గ్రామానికి చెందిన దేవయ్య కాలు విరిగింది. మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. దేవయ్యను పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరు తరలించారు. ఈ ఘటనపై గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

రహదారులు, కాలువల ఏర్పాటుకు కృషి

ముద్దిరెడ్డిపల్లిలో సమస్యలను పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్మన్

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: కాలనీలో నూతన రహదారులు, కాలువల ఏర్పాటుకు కృషి చేస్తానని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం ముద్దిరెడ్డిపల్లిలో ఛైర్మన్ కాలనీని పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పిస్తామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో ఎమ్మెల్యే సహకారంతో విడుదల కానున్న రూ.92కోట్ల నిధులతో కాలనీని అభివృద్ధి చేస్తామన్నారు. తెదేపా నాయకులు ఏసీ నాగరాజు, మంచాల మారుతి, హరీశ్‌కుమార్, సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

అలరించిన నాటక ప్రదర్శన

దేశనాయకులు, ప్రముఖుల వేషధారణలతో విద్యార్థుల నాటక ప్రదర్శన

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: కిరికెరలోని ఎల్‌ఆర్‌జీ పబ్లిక్ స్కూలులో గురువారం నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవంలో దేశనాయకులు, ప్రముఖుల వేషధారణలతో విద్యార్థుల నాటక ప్రదర్శన అలరించింది. ప్రిన్సిపల్ భారతీ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ పట్టు పరిశోధనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ డా.సీతారాములు పాల్గొన్నారు. ప్రత్యేక అతిథి ఎల్‌ఆర్‌జీ విద్యాసంస్థల డైరెక్టర్ నిఖిల్ గోవింద్ రామమూర్తి మాట్లాడుతూ సంస్థల వ్యవస్థాపకుడు ఎల్‌జీ.రామమూర్తి పుట్టినరోజున పాఠశాల వార్షికోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు.

చెరువులో మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు, పొక్లెయిన్ స్వాధీనం

పోలీస్ స్టేషన్ వద్ద ఉంచిన ట్రాక్టర్లు, పొక్లెయిన్

చాలకూరు(సోమందేపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని చాలకూరు గ్రామ చెరువులో అక్రమంగా మట్టిని పొక్లెయిన్‌తో తవ్వించి, తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను గురువారం స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్సై రమేశ్‌బాబు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా చెరువు మట్టిని తరలిస్తున్న విషయాన్ని స్థానికుల సమాచారంతో జల వనరులశాఖ ఇన్‌ఛార్జి ఏఈ వినోద్‌కుమార్ వెంటనే అక్కడికి చేరుకొని పరిశీలించారని ఆయన చెప్పారు. అనంతరం ఆయన ఫిర్యాదు మేరకు చెరువు వద్దనున్న పొక్లెయిన్, ట్రాక్టర్లను జప్తు చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించి, వాటి యజమానులపై కేసు నమోదు చేశామని ఆయన వివరించారు.

మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలి

ఉప తహసీల్దార్ మైనుద్దీన్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు

హిందూపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని పీపీపీ విధానం వద్దని సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి ఉపతహసీల్దార్ మైనుద్దీన్‌కు వినతిపత్రం అందించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వినోద్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి మాట్లాడుతూ పీపీపీ విధానం అమలు చేస్తే వందలాది మంది ప్రతిభ గల పేద విద్యార్థులకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. వైద్య కళాశాలలు ప్రభుత్వమే నిర్వహిస్తోందని కూటమి ప్రభుత్వం ప్రకటించిందని ఆమేరకు వారు కట్టుబడి ఉండాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మారుతిరెడ్డి, బాబు, శ్రీనివాసులు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం, వస్త్రాల పంపిణీ

మడకశిర, న్యూస్‌టుడే : మండల పరిధిలోని ఆమిదాలగొంది శ్రీవెంకటేశ్వర వృద్ధాశ్రమంలో పింఛనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి పింఛనర్ల దినోత్సవం జరుపుకొన్నారు. అనంతరం వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పింఛనర్ల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జున, కార్యదర్శి ఫక్రుద్దీన్, గౌరవ అధ్యక్షుడు శాంతవీరప్ప, ప్రభాకర్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

గోరంట్లలో బ్యాడ్మింటన్ పోటీలు

షటిల్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో గురువారం షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించారు. ఇందులో పాల్గొనడానికి 12 జట్లు ముందుకొచ్చాయి. మొదటిరోజు జరిగిన పోటీల్లో పంచాయతీ కార్యదర్శి శంకర, ఉపాధ్యాయులు బయ్యారెడ్డి, నరేంద్రరెడ్డి, నిజాంలు విజేతలుగా నిలిచారు. గోరంట్లకు చెందిన శంకర్ సహకారంతో పోటీలు మూడురోజుల పాటు కొనసాగనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

భూ ఒప్పందాలను క్రమబద్ధీకరించుకోండి

రొళ్ల: గతంలో ఒప్పంద పత్రాల ద్వారా కొనుగోలు చేసిన భూములను (సాదాబైనామా) క్రమబద్ధీకరించుకోవాలని తహసీల్దార్ షేక్షావలి రైతులకు సూచించారు. గురువారం రత్నగిరి సచివాలయంలో గ్రామసభను నిర్వహించారు. సాదాబైనామాతో పాటు పట్టా భూముల సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. పత్రాలు ఉండి సాగు చేస్తున్న భూములకు పట్టాదారు పాసుపుస్తకం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గిరియప్ప, వీఆర్వో నరసింహమూర్తి రైతులు పాల్గొన్నారు.

వాల్మీకి సంఘం అభివృద్ధికి కృషి చేస్తాం

నూతనంగా ఎంపికైన వాల్మీకి ఉప సంఘం సభ్యులు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న వాల్మీకి దేవాలయంలో గురువారం ఆలయ గౌరవాధ్యక్షుడు ఆదినారాయణ, అధ్యక్షుడు వెంకటరమణ ఆధ్వర్యంలో నూతనంగా మేళాపురం వాల్మీకి ఉప సంఘం సభ్యులను ఎనుకున్నారు. అధ్యక్షుడిగా అశ్వర్థప్ప, కార్యదర్శిగా చంద్ర, కోశాధికారిగా లోకేశ్‌కుమార్, ఉపాధ్యక్షుడు మంజునాథ్, సమన్వయకర్త పవన్‌కుమార్, సురేశ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకి సంఘం అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

పంచాయతీల విభజనపై గ్రామసభ

గుడిబండ: మండలంలోని ముతుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం పంచాయతీల విభజనపై గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి అమరేశ్, సర్పంచి జగదాంబల అధ్యక్షతన గ్రామసభ జరగగా ప్రస్తుతం ముతుకూరు పంచాయతీని ముతుకూరు, మద్దనకుంట, కేకేపాళ్యం పంచాయతీలుగా చేసేందుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో మండల తెదేపా కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సింగిల్ విండో డైరెక్టర్ ప్రకాశ్, కుమార్, శివన్న, దర్శన్, నారాయణప్ప, మూడ్లగిరియప్ప, నిరంజన్, సిద్దేశప్ప, నరసింహస్వామి, వేణుగోపాల్‌రెడ్డి, జయరామ్‌నాయక్ పాల్గొన్నారు.

ఫోర్జరీ సంతకాలతో వేతనం కాజేశారని ఫిర్యాదు

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని శెట్టిపల్లి పరిధిలోని మారెమ్మ గ్రామైక్య సంఘం వీవోఏ జయలక్ష్మికి అందాల్సిన నాలుగ నెలల వేతనం గతంలో వీవోఏగా ఉన్న అశ్వర్థనారాయణమ్మ కాజేసినట్లు గురువారం ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఎస్సై వెంకటేశ్వర్లును వివరణ కోరగా ఈ విషయాని సంబంధిత అధికారుల ఫిర్యాదు చేస్తే చర్యలు చేపడతామని వివరించారు. గతంలో పనిచేసిన వీవోఏ కాజేసిందన్న విషయం తేలాల్సి ఉంది.

చిరుత సంచారంపై అప్రమత్తంగా ఉండాలి

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని చాలకూరు-మరకుంటపల్లి గ్రామాల నడుమ రహదారిపై బుధవారం సాయంత్రం చిరుత పులి సంచారంపై హిందూపురం అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు. బుధ, గురువారం రాత్రి చాలకూరు, అటవీ ప్రాంతంలో ఉన్న మరకుంటపల్లి, పెద్దిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో అటవీ అధికారి కుళ్లాయప్ప, అటవీ క్షేత్ర అధికారి రాహుల్ తమ సిబ్బందితో కలసి పర్యటించి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్కడా చిరుత జాడ కనిపించడం లేదని, పలుచోట్ల బాణసంచా కాల్చారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఒక్కొక్కరు బయటకు, పొలాలకు వెళ్లరాదని అధికారులు సూచించారు. పాడి పశువులను బయట కట్టేయరాదన్నారు.

సగంలో వదిలేసి పదేళ్లు

హట్టేబెట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పదేళ్ల క్రితం రక్షణ గోడ నిర్మాణం చేపట్టి సగంలోనే వదిలేయడంతో మొండి గోడలు దర్శనం ఇస్తున్నాయి. పాఠశాల కొండకు ఆనుకుని ఉండటంతో వన్య మృగాలు, విష సర్పాలు వస్తుంటాయి. ఈ విషయంపై ఎంఈవో శ్రీధర్ మాట్లాడుతూ ఉన్నతాధికారులకు నివేదించి మిగిలిన పనులు పూర్తయ్యేలా చూస్తామన్నారు. -న్యూస్‌టుడే, రొళ్ల

రక్షణ లేని ప్రయాణం

రామాపురం నుంచి ఆర్‌జీ పల్లి గ్రామానికి వెళ్లే రహదారిపై నిర్మించిన కల్వర్టుకు రక్షణ గోడ లేక వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిలో అగళి మండల కేంద్రం నుంచి కర్ణాటకలోని హొసకెర, మధుగిరి, తుమకూరు పట్టణాలకు నిత్యం వేలాది మంది ప్రయాణిస్తుంటారు. వెంటనే సంబంధిత అధికారులు రక్షణ గోడ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, అగళి



నీరు సరఫరా చేయండి

ఇటికేపల్లిలో కుళాయిలు ఏర్పాటు చేశారే తప్ప నీరు సరఫరా చేయడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటికేపల్లి ఇందిరమ్మ కాలనీలో సక్రమంగా నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి అమరేశ్ మాట్లాడుతూ నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. -న్యూస్‌టుడే, గుడిబండ

శుభ్రం చేశారు.. అక్కడే వేశారు

మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున చొరవతో పట్టణంలో పలు వార్డుల్లో స్పెషల్ డ్రైవ్ కింద మురుగు కాలువలను సిబ్బంది శుభ్రం చేస్తున్నారు. తీసిన పూడికను కాలువ పక్కనే వేస్తున్నారు. మూడు రోజులు గడిచినా అలాగే వదిలేస్తున్నారు. ఈ పూడిక మళ్లీ కాలువలోకి చేరుతోంది. దీనికితోడు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. -న్యూస్‌టుడే, హిందూపురం పట్టణం

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి •రాప్తాడు

యువజనోత్సవాల్లో పాలిటెక్నిక్ విద్యార్థుల సత్తా

పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టుకు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి దక్కింది. విజయవాడలోని కేఎల్ యూనివర్సిటీలో జరిగిన యువజనోత్సవాల్లో విద్యార్థులు సైన్స్ విభాగంలో ప్రదర్శించిన ప్రాజెక్టు అందరినీ ఆకట్టుకుందని ప్రిన్సిపల్ రమ తెలిపారు. విద్యార్థులు ఇర్ఫాన్, సుఫియాన్, విశ్వాస్ రావు, హరీష్, ఇమ్రాన్‌ను ఈ సందర్భంగా ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపకులు భాస్కర్, సహారాబాను, మహబూబ్‌బాషా అభినందించారు. -న్యూస్‌టుడే, కదిరి పట్టణం

'వైద్య కళాశాలల్లో పీపీపీ విధానం వద్దు'

వైద్య కళాశాలల నిర్మాణ, నిర్వహణ బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలని, పీపీపీ విధానం వద్దని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఆయన ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పీపీపీ విధానానికి వ్యతిరేకంగా గురువారం ఎన్టీఆర్ కూడలిలో ధర్నా చేశారు. జీఓ నంబరు 590ను రద్దు చేయాలంటూ నినాదాలు చేశారు. ధర్నాలో ఆందోళనకారులు పవన్, హుసేన్, లియాఖత్, మదన్‌నాయక్, మనోహర్, ఆదెప్ప, చలపతి నాయుడు, రెడ్డెప్ప, వెంకటరమణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, కదిరి పట్టణం

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: సాయినగర్ నుంచి చిన్నంపల్లి ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారిలో వీధిలైట్లు లేవు. రాత్రివేళల్లో ఇబ్బందులు పడుతున్నాం. -బాబా ఫక్రుద్దీన్, అంజనప్ప, సాయినగర్

పరిష్కారం: రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం. -క్రాంతికుమార్, మున్సిపల్ కమిషనర్, పుట్టపర్తి

-న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం

స్పందించారు.. పరిష్కరించారు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కదిరి మండలం కాళసముద్రం పంచాయతీ నడిమిపల్లి గ్రామంలో నిరుపయోగంగా ఉన్న తాగునీటి ట్యాంకుపై ఈనాడులో గురువారం 'నిర్వహణ లేక వృథాగా ట్యాంకు' శీర్షికన చిత్రకథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి రామ్మోహన్ సిబ్బందిని పంపించి ట్యాంకుకు మరమ్మతులు చేయించడంతో పాటు పరిసరాల్లో పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

నిర్మాణ పనులకు నిధులు విడుదల

బుక్కపట్నం, న్యూస్‌టుడే: కదిరి నియోజకవర్గంలోని గ్రామీణ రహదారులకు మహర్దశ కలిగింది. పంచాయతీ రాజ్ శాఖ నిధుల విడుదల చేయటంతో దుస్థితికి చేరిన రోడ్లు బాగుపడనున్నాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామీణ రోడ్ల నిర్లక్ష్యానికి గురైన విషయం తెలిసిందే. ఫలితంగా గుంతలు పడి ప్రయాణం నరకంగా మారింది. గ్రామస్థులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం కొత్త రోడ్ల నిర్మాణంతో పాటు దెబ్బతిన్న వాటి మరమ్మతులకూ పచ్చజెండా ఊపింది. పంచాయతీరాజ్ శాఖ ద్వారా మొత్తం 19 రోడ్లు, 72.5 కిలో మీటర్ల మేర పనులకు రూ.33.83కోట్లు నిధులు కేటాయించింది. త్వరలోనే టెండర్ల ప్రక్రియలు పూర్తిచేసి పనులు ప్రారంభిస్తామని ఆ శాఖ అధికారులు తెలిపారు.

రూపుమారనున్న రోడ్లు ఇవే..

- పుట్టపర్తి మండలంలో కోడూరు నుంచి పైపల్లికి రూ.94లక్షలతో 1.71 కి.మీలు. శెట్టిపల్లి-ఇరగరాజుపల్లికి రూ.59 లక్షలతో 108కి.మీలు. ఓబుళదేవరచెరువు మండలంలో చెర్లోపల్లి-బోగానిపల్లికి రూ.4.65 కోట్లతో 8.84 కి.మీలు, నల్లచెర్లోపల్లి-లింగాలవారిపల్లి, బలిజపల్లికి రూ.3.70 కోట్లతో 6.36కి.మీలు. టి.కుంట్లపల్లి-బోగానిపల్లికి రూ.11లక్షలతో 1.86కి.మీలు. హిందూపురం ప్రధాన రహదారి నుంచి ఉగ్గిరెడ్డిపల్లికి రూ. కోటితో 1.74కి.మీలు.
- నల్లమాడ మండలంలో జాతీయ రహదారి నుంచి కొండకిందతండాకు రూ.1.45కోట్లతో 2.64కి.మీలు. బొగ్గిటవారి పల్లికి రూ.46లక్షలతో 0.83కి.మీలు. కొత్తచెరువు మండలం శెట్టిపల్లి-భైరాపురానికి రూ.4.11కోట్లతో 8.22 కి.మీలు. మరకుంటపల్లి-పాతదేవరపల్లికి రూ.2.32కోట్లతో 3.89కి.మీలు. పోతులకుంట-విరుపాపురానికి రూ.63లక్షలతో 1.15 కి.మీలు.
- బుక్కపట్నం మండలంలో పాముదుర్తి ప్రధాన రహదారి నుంచి బోయముసలయ్యగారిపల్లికి రూ.4.63 కోట్లతో 9.26 కి.మీలు. జాతీయ రహదారి నుంచి యర్లంపల్లికి రూ.2.02కోట్లతో 8.61 కి.మీలు. పాముదుర్తి, రెడ్డిపల్లి రోడ్డు నుంచి రెడ్డివారిపల్లితండాకు రూ.2.87కోట్లతో 5.22 కి.మీలు. పాముదుర్తి-అగ్రహారం మధ్య రూ.99లక్షలతో 2.83 కి.మీలు.
- అమడగూరు మండలంలో ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి మద్దెమ్మగుడిపల్లి, దూదరగుట్ట వరకు రూ.36 లక్షలతో 2.71 కి.మీలు. మహమ్మదాబాదు-కందుకూరుపల్లికి రూ.1.14కోట్లతో 2.06 కి.మీలు. మహమ్మదాబాదు క్రాస్-కొక్కంటి క్రాస్ రోడ్డు నుంచి బోడిగుండ్లవారిపల్లికి రూ.1.05కోట్లతో 1.90 కి.మీలు. యేటిగడ్డతండాకు రూ.81లక్షలతో 1.63 కి.మీల మేర రోడ్డు పనులు జరగనున్నాయి.

అధ్వానంగా పాముదుర్తి-దొన్నికోట రోడ్డు

టెట్ నుంచి మినహాయించాల్సిందే..

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వం టెట్ నుంచి సీనియర్ ఉపాధ్యాయులను మినహాయించాలని, 2025 ఏడాది జూన్‌లో బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ వద్ద ఆయన ఆధ్వర్యంలో సామూహిక నాయకులు నిరసన తెలిపారు. టెట్‌పై సుప్రీం కోర్టులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్లు తక్షణమే దాఖలు చేయాలని నినాదాలు చేశారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు సెలవులు మంజూరులో కలుగుతున్న ఇబ్బందులను తొలగించాలని, వంద రోజుల ప్రణాళిక నుంచి ఆదివారం, రెండో శనివారం, పండగ సెలవులు మినహాయించాలని కోరారు. తమ డిమాండ్లపై వెంటనే ప్రభుత్వం స్పందించాలని, విద్యారంగ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జేసీ మౌర్యభరద్వాజ్‌కు అందజేశారు. నిరసన తెలిపిన వారిలో యూటీఎఫ్ నాయకులు శ్రీనివాసులు, లక్ష్మీపతి, నజ్మ, బాబు, విద్యాసాగర్, పర్వతయ్య, సురేష్, రాజేష్, రమేష్, ఉపాధ్యాయులున్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

స్వామిత్వ సర్వేకు సహకరించండి

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: గ్రామాల్లో జరుగుతున్న స్వామిత్వ సర్వేకు ఆయా గ్రామ ప్రజలు సహకరించాలని, ఇళ్ల యాజమాన్య హక్కులు పొందాలని డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి కోరారు. ఆయన గురువారం పి.కొత్తపల్లి సచివాలయంలో జరిగిన గ్రామసభలో పాల్గొని పలు సూచనలు చేశారు. గ్రామ కంఠాలను గుర్తించాలని, ఇళ్ల కొలతల్లో వ్యత్యాసం లేకుండా చూసుకోవాలన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

కదిరి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని యూటీఎఫ్ జిల్లా నాయకులు అన్నారు. స్థానిక ఎన్జీవో హోంలో గురువారం జరిగిన సమావేశంలో జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, ఎన్నికల అధికారి సునీల్‌కుమార్ పట్టణ కమిటీని ఎన్నిక చేశారు. కదిరి పట్టణ గౌరవాధ్యక్షుడిగా షమీమ్, అధ్యక్షుడిగా మధుసూదన్, ఉపాధ్యక్షులుగా అనిత, వెంగమునాయుడు, ప్రధాన కార్యదర్శిగా కిరణ్‌కుమార్‌గౌడ్, కోశాధికారిగా మానస, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా భార్గవ్, పవన్‌కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా సుదర్శన్, కార్యదర్శులుగా జబీవుల్లా, అనిల్‌కుమార్, హరవిందకుమార్, మొహిద్దీన్, ఇర్ఫాన్‌అలీ, వనజ ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల నిష్పత్తి మేరకు ఉపాధ్యాయులను నియమించాలన్నారు. మున్సిపాలిటీల్లోని మోడల్ ప్రైమరీ పాఠశాలలకు సదుపాయాలు కల్పించాలని కోరారు. వంద రోజుల ప్రణాళికలో సెలవు దినాలను మినహాయించాలని, ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. సమావేశంలో నాయకులు తాహిర్‌వలి, మల్లకార్జున, సంతోష్‌కుమార్, రవివర్ధన్‌రెడ్డి, ఖాజామోహిద్దీన్, నాగేంద్ర, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన పట్టణ కమిటీతో జిల్లా నాయకులు

ప్రజావేదికలో 273 అర్జీలు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆర్డీవో మహేష్ ఆదేశించారు. ఆయన గురువారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావేదికలో పాల్గొన్నారు. మొత్తం 273 అర్జీలు వచ్చాయి. ఎక్కువగా చుక్కల, ప్రీహోల్డ్ భూముల, అసైన్‌మెంట్, ఇళ్ల పట్టాలు, రీసర్వేపై ఫిర్యాదులు చేశారు. కస్తూర్బా కాలనీలో నివాసాలకు డోర్ నంబర్లు, మౌలిక వసతులు, బైపాస్‌రోడ్డులో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని, శ్మశానవాటికకు స్థలం ఏర్పాటు చేయాలని, పేదల ఇళ్ల పట్టాలను నాయకులు ఆక్రమించారని, జొన్నలకొత్త పల్లి పొలంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని సీపీఎం, సీపీఐ, సీఐటీయూ నాయకులు ఆర్డీవోకు వినతిపత్రాలు అందజేశారు. ముదిగుబ్బలోని 342వ జాతీయ రహదారి బైపాస్ పనులకు భూములు కోల్పోయిన రైతులకు పరిహారం పెంచి ఇవ్వాలని విన్నవించారు. కార్యక్రమంలో డీఐవో మురళి, ఏవో ఖతిజున్‌ఖుబ్రా, ఇన్‌ఛార్జి తహసీల్దార్ మునిస్వామి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

పరిశ్రమలతోనే ఉద్యోగావకాశాలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లాలో రానున్న పరిశ్రమలతో యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని జేసీ మౌర్యభరద్వాజ్ అన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యాలయంలో రేమండ్ సంస్థకు చెందిన జె.కె.మైని కంపెనీ ప్రతినిధులతో గురువారం జేసీ, డీఆర్‌డీఏ సూర్యనారాయణరెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరికృష్ణ సమావేశం అయ్యారు. గుడిపల్లి, టేకులోడు పారిశ్రామికవాడల్లో ఇంజినీరింగ్, గ్లోబల్ ఏరోస్పేస్ రంగాల్లో ఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన యువతకు ఉద్యోగావకాశాలపై చర్చించారు. జేకే మైని కంపెనీ 2027 జనవరి నాటికి తొలివిడత ఉత్పత్తి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కంపెనీ ప్రతినిధులు ప్రియామనోజ్, రామచంద్ర, ప్లేస్‌మెంట్ అధికారి తేజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'ప్రశాసన్ గావ్‌కీ ఓర్'

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలో శుక్రవారం నుంచి 25 వరకు నిర్వహించనున్న 'సుశాసన్ సప్తాహ్-ప్రశాసన్ గావ్‌కీ ఓర్' కార్యక్రమాన్ని అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. కేంద్ర పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా సుపరిపాలన, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రత్యేక శిబిరాల్లో పరిష్కరించిన ఫిర్యాదులు, ఉత్తమ సేవల విధానాలు, అనుభవాలు, సాధించిన విజయాలను రోజూ 'ప్రశాసన్ గావ్‌కీ ఓర్ పోర్టల్‌లో' అప్‌లోడ్ చేయాలని ఆదేశాల్లో స్పష్టం చేశారు.

చీనీ, అరటిచెట్లు దగ్ధం

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని గంటాపురానికి చెందిన రైతు శింగారం నాగేష్ పొలంలో మోటారు వద్ద అమర్చిన విద్యుత్తు తీగ వద్ద మంటలు చెలరేగడంతో చీనీ, అరటి చెట్లు, డ్రిప్ పైపులు కాలిపోయాయి. తీగల నుంచి వెలువడి మంటలు ఎండు గడ్డికి అంటుకొని తోటకు వ్యాపించాయి. ఫలితంగా 90 చీనీ, 40 అరటి చెట్లతో పాటు 20 కట్టల డ్రిప్ పైపు దగ్ధమైందని బాధిత రైతు వాపోయాడు. రూ. లక్షకుపైగా నష్టం వాటిల్లిందని తనను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఏపీటీఎఫ్-1938 కొత్త కార్యవర్గం

ఏపీటీఎఫ్-1938 మండల కొత్త కార్యవర్గ సభ్యులను గురువారం సాయంత్రం ఎగువ హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఎన్నికలో ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆ సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా పి.లక్ష్మీనారాయణ, అధ్యక్షుడిగా కె.దివాకర్, ప్రధాన కార్యదర్శిగా కిరణ్‌కుమార్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా వి.బాలామురళీకృష్ణ, వేణుగోపాల్, అబ్దుల్ రబ్బాని, సుబహాన్, రామ్‌ప్రసాద్, రాజేశ్వరి, ఖాదర్‌బాషా, ఆంజనేయులు ఎంపికైన వారిలో ఉన్నారు. -న్యూస్‌టుడే, తలుపుల

'అల్లూరికి అండగా..' గ్రంథావిష్కరణ

కదిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్జీవో హోంలో గురువారం రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులు 'అల్లూరికి అండగా నిలిచిన ఫజలుల్లాఖాన్, షేక్ మదీనా' అనే గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ చరిత్రలో కనుమరుగైన నాయకులు, సమర యోధుల చరిత్రను వెలికితీసి గ్రంథస్థం చేస్తున్న సయ్యద్ నసీర్ అహ్మద్ ప్రజల మనసులో నిలిచిపోతారన్నారు. మతసామరస్యాన్ని పెంపొందించేలా కార్యక్రమాలు చేస్తున్న రాజ్యాంగ పరిరక్షణ వేదిక కృషిని అభినందించారు. కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీధర్‌రెడ్డి, నాగరాజు, నాగరాజునాయక్, సాలెహ, జంషీద్, శ్రీనివాసులు, తాహిర్, ధనుంజయ, జమీర్, ముంతాజ్‌అలి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణలో వివిధ సంఘాల నాయకులు

తెదేపా మండల కొత్త అధ్యక్షుడికి సత్కారం

తలుపుల, న్యూస్‌టుడే: తెదేపా మండల కొత్త అధ్యక్షునిగా ఎన్నికైన మేడా శంకర్‌ను ఆ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు గురువారం సన్మానించారు. ప్రధాన కూడలిలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకొన్నారు. నూతన ఉత్సాహంతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని విజయం వైపు నడిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఆది, కిష్ట, మల్లి, గంగరాజు, విశ్వనాథ్‌రెడ్డి, శ్రీశైలం రమణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: తెదేపా మండల కన్వీనర్‌గా మల్లెం శ్రీరాములునాయుడు, ప్రధాన కార్యదర్శిగా రామాంజులు, ఉపాధ్యక్షుడిగా రంగారెడ్డి నియమితులైన సందర్భంగా వారిని ఆ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

తలుపుల: శంకర్‌ను సన్మానించిన నాయకులు, కార్యకర్తలు

జాతీయస్థాయి హాకీ పోటీలకు విక్కీ

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జీవన్‌జ్యోతి పాఠశాల విద్యార్థి విక్కీ అండర్-14 విభాగంలో జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈమేరకు ప్రధానోపాధ్యాయిని సుజాత గురువారం తెలిపారు. గత నెల తిరుపతిలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో విక్కీ జిల్లా జట్టు తరఫున అత్యుత్తమ ప్రతిభ చూపడంతో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 22 నుంచి 27 వరకు మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి హాకీ ఛాంపియన్స్ పోటీల్లో జిల్లా నుంచి విక్కీ రాష్ట్ర జట్టులో ఆడనున్నట్లు వెల్లడించారు. విక్కీని హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు సూర్యప్రకాష్, పాఠశాల కరస్పాండెంట్ రిన్సీ, ఉపాధ్యాయులు అభినందించారు.

విక్కీని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయిని సుజాత

అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జీ ఫోన్ల పంపిణీ

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణం, మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు గురువారం తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ 5జీ చరవాణులను పంపిణీ చేశారు. లక్ష్మీ చెన్నకేశవపురం వద్దనున్న క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన 230మంది కార్యకర్తలు, ఎనిమిదిమంది సూపర్‌వైజర్లకు వాటిని అందజేశారు. పలు సేవలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు సెల్‌ఫోన్లు ఉపయోగపడతాయని, వాటిని సక్రమంగా వాడుకోవాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కమతం కాటమయ్య, నూర్బాషా కార్పొరేషన్ డైరెక్టర్ రాళ్లపల్లి షరీఫ్, తెదేపా పట్టణాధ్యక్షుడు పరిశే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం: చరవాణులు అందజేస్తున్న పరిటాల శ్రీరామ్

- పట్టణంలో ఎన్డీయే కార్యాలయంలో బత్తలపల్లి మండలానికి చెందిన మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు పదోన్నతి పత్రాలను మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు అందజేశారు. అనంతరం కార్యకర్తలకు 5జీ ఫోన్లు అందజేశారు. కార్యక్రమంలో సీడీపీవో సరస్వతి, సూపర్‌వైజర్లు దేవమణి, చంద్రమ్మ, ఎర్రమ్మ, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు అవార్డుపై హర్షం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న, ముఖ్యమంత్రి చంద్రబాబుకు 'ది ఎకనామిక్ టైమ్స్' ప్రతిష్ఠాత్మక 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025' అవార్డును ప్రకటించడం గర్వకారణమని జడ్పీటీసీ మాజీ సభ్యుడు చెన్నకేశవులు, తెదేపా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. గురువారం సాయి రివర్‌వ్యూ ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో వారు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సంబరాలు జరుపుకొన్నారు.

నల్లమాడ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ప్రతిష్ఠాత్మక అవార్డు వరించిన సందర్భంగా తెదేపా మండల నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. స్థానిక సత్యమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారందరూ కలిసి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు కె.మంజు రెడ్డి, నాగభూషణ నాయుడు, పుట్లరవీంద్ర, పూల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ: ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న తెదేపా శ్రేణులు

పాకిస్థాన్‌కు అనుకూలంగా పోస్టులు

• యువకుడిని అరెస్టు చేసిన పోలీసులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: పాకిస్థాన్‌కు అనుకూలంగా నినాదాలు చేసిన దృశ్యాన్ని సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేసిన నల్లచెరువు మండలం దేవిరెడ్డిపల్లికి చెందిన ధనుంజయ అలియాస్ మహమ్మద్ ఆసిఫ్ అనే యువకుడిని గురువారం పోలీసులు అరెస్టు చేశారు. ధనుంజయ ముస్లిం మతంలో చేరి తన పేరును మహమ్మద్ యాసిన్‌గా మార్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. అతడు బెంగళూరులోని వైట్‌ఫీల్డ్ ప్రాంతంలో ప్రసన్నకుమార్‌రెడ్డి, అరవింద్, లోకేశ్వర్ అనే వ్యక్తులతో కలిసి 'ఐ లవ్ పాకిస్థాన్, పాకిస్థాన్ జిందాబాద్' అంటూ నినాదాలు చేశారన్నారు. ఆ దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారని చెప్పారు. అతడిపై చర్యలు తీసుకోవాలని నల్లచెరువు పోలీస్ స్టేషన్‌లో స్థానికులు ఫిర్యాదు చేశారని, కేసు నమోదుచేసి అరెస్టు చేసినట్లు కదిరి గ్రామీణ సీఐ నాగేంద్ర తెలిపారు.

పంచాయతీల విభజనపై గ్రామసభలు

కదిరి గ్రామీణం: మండలంలోని యర్రదొడ్డి, పట్నం పంచాయతీల విభజనపై గురువారం గ్రామసభలు నిర్వహించారు. పట్నం పంచాయతీలోని ఏటిగడ్డతండా, రాచువారిపల్లితండా గ్రామాలను ప్రత్యేక తండా పంచాయతీగా, యర్రదొడ్డి పంచాయతీలోని మీటేనాయక్‌తండా, బోడేనాయక్‌తండా, రాందాస్ నాయక్ తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేయడానికి ప్రజాభిప్రాయాలు సేకరించారు.

గాండ్లపెంట, న్యూస్‌టుడే: సాదులవాండ్లపల్లి గ్రామాన్ని కటారుపల్లి పంచాయతీలోనే కొనసాగించాలని, తుమ్మలబైలులో చేర్చాలన్న ప్రతిపాదన వద్దని గ్రామస్థులు తేల్చిచెప్పారు. తుమ్మలబైలు పంచాయతీలో సాదులవాండ్లపల్లిని చేర్చాలన్న ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయ సేకరణకు పంచాయతీ కేంద్రంలో గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా అత్యధికులు సాదులవాండ్లపల్లిని తుమ్మలబైలు పంచాయతీలో చేర్చకూడదని స్పష్టం చేశారు.

రైతు బిడ్డకు పోలీసు కొలువు

హేళన చేసిన వారే శభాష్ అనేలా..

కదిరి, న్యూస్‌టుడే: సామాన్య రైతు కుటుంబంలో పెద్ద కుమార్తెగా పుట్టిన ఆ అమ్మాయి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చక్కగా చదివి, కష్టాలకు ఎదురొడ్డి పోలీసు కొలువు సాధించి శభాష్ అనిపించుకుంది. తన విజయ ప్రస్థానం ఆమె మాటల్లోనే తెలుసుకుందాం రండి.

నా పేరు మమత. మాది శ్రీసత్యసాయి జిల్లా కనగానపల్లి మండలం కొండపల్లి. వ్యవసాయ కుటుంబం. అమ్మానాన్నలు నాగేంద్రమ్మ, నాగరాజు. ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలం. నేనే పెద్దదాన్ని. మా నాన్న వ్యవసాయం, ఇతర పనులు చేసి అందరినీ డిగ్రీ చదివించారు. పెద్ద కుమార్తెగా తమ్ముళ్లు, చెల్లెలికి స్ఫూర్తిగా ఉండాలని బీఎస్సీతో పాటు డీఎడ్ చేశా. ఈక్రమంలో ఎన్నో ఆర్థిక కష్టాలు ఎదురయ్యాయి. నాన్నపై బండరాయి పడటంతో కాలు విరిగి మంచానికే పరిమితమయ్యారు. నా తమ్ముళ్లు ట్రాక్టరు పనులకు వెళ్లి నన్ను డీఎస్సీ కోచింగ్‌కు పంపారు.

తల్లిదండ్రులతో మమత

అంత కష్టపడి ఆడపిల్లలను చదివించడం అవసరమా అని చాలామంది హేళన చేశారు. వాటిని మా తల్లిదండ్రులు లెక్క చేయలేదు. అప్పుడే నేను నిర్ణయించుకున్నా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని. పట్టుదలతో చదివా. కానిస్టేబుల్ ఉద్యోగం సాధించా. ఇప్పుడు అందరూ నాన్నను మెచ్చుకుంటున్నారు. అది నాకు ఎంతో గర్వంగా ఉంది. భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి ఎదగడమే నా లక్ష్యం.

స్త్రీనిధి మొండి బకాయిల వసూలు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: స్త్రీనిధి పథకం ద్వారా రుణం పొంది తిరిగి చెల్లించని సంఘాల నుంచి రికవరీ చేయడానికి గురువారం స్త్రీనిధి జీయం సిద్ధి శ్రీనివాస్ కదిరిలో పర్యటించారు. ఈక్రమంలో కుమ్మరవాండ్లపల్లిలోని శ్రీలక్ష్మి గ్రామ, శ్రీనివాస మహిళా సంఘాల్లోని సభ్యుల నుంచి 292 రోజులుగా బకాయిపడిన మొత్తం రూ.34వేలు లోన్ రికవరీ యాప్ ద్వారా జమ చేయించారు.

రావులచెరువులో దొంగతనం

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం గ్రామీణ మండలం రావులచెరువులో ఉంటున్న గ్రామస్థురాలు వడ్డే లక్ష్మీదేవి ఇంటిలో బుధవారం రాత్రి దొంగలు పడ్డారు. ఆమె ఇంటికి తాళంవేసి పుట్టినిల్లు శెట్టూరుకు వెళ్లింది. గమనించిన దొంగలు తాళం పగలగొట్టి ఇంటిలోకి ప్రవేశించి బీరువా తెరిచి రూ.20వేలు నగదు, తులం బంగారు నగలు ఎత్తుకెళ్లారు. గురువారం రావులచెరువుకు చేరుకున్న లక్ష్మీదేవి చోరీ జరిగినట్లు గ్రహించి గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

మద్యం దుకాణానికి మరోసారి నిప్పు

తాడిమర్రి, న్యూస్‌టుడే: తాడిమర్రిలోని అధికార పార్టీకి చెందిన బాలాజీ వైన్స్ మద్యం దుకాణానికి మరోసారి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. పోలీసులు, మద్యం దుకాణం నిర్వాహకులు తెలిపిన వివరాల మేరకు.. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత 1.10 గంటలకు మద్యం దుకాణం నుంచి పొగ వస్తోంది. దుకాణం పక్కన ఇంట్లో ఉంటున్న మురళీగౌడ్ అనే వ్యక్తి గమనించారు. వెంటనే ఆయన పక్కింటి వాళ్లను లేపి నీళ్లతో మంటలను ఆర్పాడు. సమాచారం అందుకున్న ఎస్సై కృష్ణవేణి దుకాణాన్ని పరిశీలించి సీసీ ఫుటేజీని తీసుకెళ్లారు. అనంతరం తెదేపా నాయకులు పోలీస్‌స్టేషన్ వద్దకు వెళ్లి రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. సీసీ ఫుటేజీలో దృశ్యాలు సరిగ్గా కనబడటం లేదని పోలీసులు తెలిపారు. గత నెలలోనూ ఇదే మద్యం దుకాణానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో భారీగా నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. అప్పుడు పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

గాండ్లపెంట: జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగిన నైపుణ్యాల వెలికితీతకు వైజ్ఞాన ప్రదర్శనలు దోహదం చేస్తాయని విద్యాధికారులు కృష్ణానాయక్, శ్రీనివాసులు తెలిపారు. మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను గురువారం స్థానిక ఉన్నత పాఠశాలలో జరిగింది. విద్యార్థులు వివిధరకాల విజ్ఞాన నమూనాలు ప్రదర్శించారు. గాండ్లపెంట ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు నిహారిక, ముస్కాన్, షాని, ఆసిఫా, కేరళ మోడల్ స్కూల్ పిల్లలు యశ్వంతి, జాఫర్ సాదిక్, శాంతినికేతన్ విద్యార్థులు సనా, గోవర్ధన్... అక్షర, ఆదర్శ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రత్యూష, హేమనాథ్, సాఫియా, ఆశిక్, సనా, సాదియాల నమూనాలు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు న్యాయనిర్ణేతలు ప్రకటించారు.

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. మండలంలోని ఉన్నత పాఠశాలల నుంచి 35 మంది విద్యార్థులు తాము రూపొందించిన వివిధ ప్రాజెక్టుల నమూనాలతో హాజరయ్యారు. వీటిలో ఏడు ప్రాజెక్టులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఓడీసీ, గౌనిపల్లి, కొండకమర్ల జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ధనుష్, మానస, పవన్‌కుమార్, సురేంద్ర, అనాజ్‌ఖాన్, శివనాగేంద్ర, అశ్రామ్ ఈ నెల 20న బుక్కపట్నంలోని డైట్ కళాశాలలో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో తమ ప్రాజెక్టులు ప్రదర్శిస్తారని ఎంఈఓ సురేష్‌బాబు, ప్రధానోపాధ్యాయిని శిరీషా తెలిపారు.

తాడిమర్రి, న్యూస్‌టుడే: తాడిమర్రి ఉన్నత పాఠశాల్లో జరిగిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌లో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు తమ ప్రాజెక్టు నమూనాలు ప్రదర్శించారు. వాటిని ఎంఈవోలు కృష్ణమోహన్, వెంకటేశ్వర్లు పరిశీలించారు. వీటిలో పావని, నవ్యశ్రీ, కౌసల్య(తాడిమర్రి), వంశీకృష్ణ(పిన్నదరి), రాజేశ్వరి(కేజీబీవీ), ప్రవీణ(ఆత్మకూరు) తయారుచేసిన నమూనాలు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవోలు తెలిపారు.

ఓడీసీచెరువు: నమూనాలను పరిశీలిస్తున్న ఎంఈఓ సురేష్‌బాబు, ఉపాధ్యాయులు

(c) eenadu

సత్తువ లేకుండా.. సత్తా చాటేదెలా..?

పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

సాయంత్రం అల్పాహారం అందక ఇబ్బందులు

పది ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధనే లక్ష్యంగా సర్కారు బడుల్లో 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. అందులో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి పొద్దుపోయాక 6 గంటల వరకు బడిలోనే ఉండాల్సి వస్తుండటంతో విద్యార్థులు నీరసించిపోతున్నారు. సాయంత్రమయ్యేసరికి ఆకలితో అలమటిస్తూ.. స్టడీ అవర్స్‌లో అవస్థలు పడుతున్నారు.

– న్యూస్‌టుడే, సోంపేట

కార్పొరేట్ బడులకు దీటుగా పది విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు శ్రమిస్తున్నారు. బోధన, సాధన, రోజువారీ పరీక్షలు, ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సబ్జెక్టుల వారీగా స్టడీ అవర్లు, వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నారు. ఇప్పటికే మెటీరియల్ కూడా పాఠశాలలకు అందజేశారు. పిల్లలు రోజంతా పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. సాయంత్రం 5 గంటల తర్వాత గంట సమయం వ్యాయామం, యోగా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు చేపట్టారు. ఉదయం 7 గంటలకు విద్యార్థి ఇంటి నుంచి బయలుదేరితే సాయంత్రం 7 గంటలకు తిరిగి చేరుతున్నారు.

జిల్లాలో ప్రభుత్వ యాజమాన్యాల్లోని పాఠశాలలు: 414

పదోతరగతి విద్యార్థులు: 21,343



అంతసేపు ఉండలేక..: చదవాలి, శ్రమించాలనే ఉత్సాహం విద్యార్థుల్లో ఉన్నా ఇంటికి చేరేటప్పటికి నీరసంగా కనిపిస్తున్నారు. కేవలం మధ్యాహ్న భోజనంతో అంతసేపు ఉండటం శ్రేయస్కరం కాదని, అనారోగ్య సమస్యలొస్తాయని వైద్యులు పేర్కొంటున్నారు. పట్టణం, మండల పరిధిలో ఉన్న ఉన్నత పాఠశాలల్లో చదివేందుకు గ్రామీణ విద్యార్థులు హాజరవుతుండటంతో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

వీరి చొరవ.. ఆదర్శనీయం..: సోంపేట మండలం గొనకపాడు ఉన్నత పాఠశాలలో 79 మంది పదో తరగతి విద్యార్థులున్నారు. చాలా మంది ఆరేడు కి.మీ. దూరం నుంచి రోజూ ఉదయం 7 గంటల్లోపే ఇంటి నుంచి బయల్దేరి వస్తున్నారు. సాయంత్రం 6 గంటల వరకు బడిలోనే ఉండాల్సి వస్తోంది. ఉపాధ్యాయులే కొంత మొత్తం సమకూర్చుకుని రోజూ అల్పాహారం తయారు చేసి అందజేస్తున్నారు.

అప్పటిలా అందిస్తే..: 2019 వరకు తెదేపా ప్రభుత్వం స్టడీ అవర్‌లో ఉండే విద్యార్థులకు అల్పాహారం అందించేది. అనంతరం వైకాపా అధికారంలోకి వచ్చాక ఎత్తివేసింది. ప్రస్తుతం అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళిక సత్ఫలితాలనివ్వాలంటే విద్యార్థులకు అలసట, నీరసం లేకుండా చూడాలని అంతా కోరుతున్నారు.

దాతలు ముందుకొస్తే..: విద్యార్థులు ఖాళీ కడుపుతో ఉండకుండా చదివితే మంచి ఫలితాలు సాధిస్తారు. పాలకులు, అధికారులతో పాటు దాతలు, స్వచ్ఛంద సంస్థలు సైతం స్పందిస్తే బాగుంటుంది. తేలికైన సాయం చేసి అల్పాహారం అందించేందుకు ముందుకు రండి. భావిభారత పౌరుల్లో సత్తువ నింపండి.

అదిగో అదే.. దాగి ఉన్నదే..!

లావేరు మండలం బుడుమూరులో అసంపూర్తిగా వదిలేసిన రైతు సేవా కేంద్ర భవనం ఇది. అదేంటి ఇక్కడ పనికిరాని మొక్కలే కనిపిస్తున్నాయి కదా అనుకుంటున్నారా.. వాటి వెనక ఉందదీ కేంద్రం. వైకాపా హయాంలో రూ.21.80 లక్షలతో దీన్ని మంజూరు చేశారు. అప్పట్లో రూ.7 లక్షల వరకు వెచ్చించి శ్లాబ్ వరకు నిర్మించారు. అనంతరం వదిలేయడంతో ఇలా ముళ్లపొదలు, తీగమొక్కలు చుట్టేశాయి. మండల ఇంజినీరింగ్ అధికారిణి పి.శ్రీవల్లి మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. – న్యూస్‌టుడే, లావేరు

30న తపాలా అదాలత్

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని తపాలా సూపరింటెండెంట్ కార్యాలయంలో ఈ నెల 30న ఉదయం 10 గంటలకు అదాలత్ నిర్వహించనున్నట్లు సూపరింటెండెంట్ వండాన హరిబాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తపాలా సేవలకు సంబంధించి వ్యక్తిగత సమస్యను తెలియజేసి 'తపాలా అదాలత్' పేరిట దరఖాస్తు లేఖను జిల్లా కార్యాలయం చిరునామాకు పంపాలని సూచించారు. ఈ నెల 29 లోగా దరఖాస్తులు కార్యాలయానికి చేరాలని స్పష్టం చేశారు. ఆ రోజు నేరుగా హాజరు కావొచ్చని.. ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించబోమని పేర్కొన్నారు.

వారు వదిలేశారు.. వీరు ఆరేశారు..!

ఇచ్ఛాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీడావికాస కేంద్రం పనులు నిలిచిపోయాయి. 2018లో సుమారు ఐదెకరాల్లో దీని ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. కొంత మేర పనులు చేపట్టారు. అనంతరం వైకాపా అధికారంలోకి వచ్చాక బిల్లుల చెల్లింపులు జరగక గుత్తేదారు ముఖం చాటేశారు. అప్పటి నుంచి ఆక్రమణలు పెరిగాయి. ఓవైపున ఆలయం నిర్మించేశారు. తాజాగా ఆ ప్రాంతంలో కొందరు ఇలా దుస్తులు ఆరేసుకుంటున్నారు. పనుల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని క్రీడాకారులు కోరుతున్నారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి.. నిధుల విడుదలకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డా.బెందాళం అశోక్ తెలిపారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

సమగ్రాభివృద్ధే లక్ష్యం

సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. అమరావతిలో జరుగుతున్న సదస్సులో గురువారం కలెక్టరు స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో పాటు ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరి సహకారంతోనే సిక్కోలు ప్రగతికి పాటుపడుతున్నామని, పరిశ్రమలు, ఉపాధి కల్పనే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

దార్శనికుడు కొత్త సచ్చిదానందమూర్తి

సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, వీసీ రజని తదితరులు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: విజ్ఞాన దార్శనికుడు, తాత్విక విశ్లేషకుడు ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని ఒడిశా గవర్నర్ డా. కంభంపాటి హరిబాబు అన్నారు. ఎచ్చెర్లలోని డా. బి.ఆర్.అంబేడ్కర్‌విశ్వవిద్యాలయంలో 'ద రోల్ ఆఫ్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ ఇన్ ఇండియా కల్చర్ అండ్ రెలిజియన్: పర్స్‌పెక్టివ్ ఆఫ్ కె.ఎస్.మూర్తి' అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహిస్తున్న జాతీయ సదస్సును రాజ్యసభ మాజీ సభ్యుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఇండియన్ ఫిలాసాఫికల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆచార్య ఎస్.పన్నీర్ సెల్వం, బ్రహ్మపుర వర్సిటీ వీసీ ఆచార్య గీతాంజలి దాస్ ప్రసంగించారు. సచ్చిదానందమూర్తిపై ప్రచురించిన సావనీర్‌ను అతిథులు ఆవిష్కరించారు. బీఆర్ఏయూ వీసీ ఆచార్య కె.ఆర్.రజని, రిజిస్ట్రార్ బిడ్డికి అడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

జీడీపీలో పైపైకి..!

పరిశ్రమలు, సేవారంగాల్లో సిక్కోలు ముందంజ

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

3 ☛ 2025-26కి జీడీపీ లక్ష్యం రూ.49,107 కోట్లకుగాను ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు రూ.21,534 కోట్లకు చేరుకుని రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది. తొలి రెండు స్థానాల్లో కృష్ణా, అనకాపల్లి ఉన్నాయి.

☛ ప్రాథమిక రంగం, ఉద్యానంలో 74 పాయింట్లతో బి-గ్రేడ్ వచ్చింది. పశుసంవర్ధకశాఖ పరంగా మాంసం ఉత్పత్తుల్లో వెనుకబడిన 5 జిల్లాల్లో నాలుగో స్థానంలో నిలిచాం. గత ఆర్థిక సంవత్సరం రూ.725 కోట్లు కాగా ఈ ఆర్థిక సంవత్సరం రూ.762 కోట్లతో కేవలం 1.88 శాతం మాత్రమే ఉత్పత్తులు పెరిగింది.

సిక్కోలు అభివృద్ధివైపు అడుగులేస్తోంది. స్థూల దేశీయోత్పత్తిలో(జీడీపీ) లక్ష్యాలకు అనుగుణంగా సాగుతోంది. 43.85 శాతంతో రాష్ట్రంలోనే మూడో స్థానంలో నిలిచింది. ఆ వివరాలను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో నివేదించారు. సేవలు, పారిశ్రామిక రంగాల్లో ప్రగతి, వ్యవసాయంలో వెనకబాటుకు కారణాలు వెల్లడించారు. ఆయా రంగాల వారీగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు (హెచ్ 1) వృద్ధిరేటు తీరు ఇలా ఉంది.

2 పీఎంఏవై గృహనిర్మాణాల పూర్తిలో రెండో స్థానంలో నిలిచింది.

- మంజూరు చేసిన ఇళ్లు : 77,496
- ప్రారంభం: 63,946 ● పూర్తి: 50,849

పారిశ్రామిక ఊపు..

4 పరిశ్రమల రంగంలో 52.81 శాతం వృద్ధి రేటుతో నాలుగో స్థానంలో నిలిచింది. పైడిభీమవరం పారిశ్రామికవాడలోని ఫార్మా, కెమికల్, వివిధ పరికరాల తయారీ సంస్థలు కీలకపాత్ర పోషించాయి. లక్ష్యం చేరాలంటే మూలపేట పోర్టు పూర్తి చేసి.. మరిన్ని పరిశ్రమలు నెలకొల్పాలి.

సేవల విస్తరణ..

3 సేవా రంగంలో 50.37 శాతం వృద్ధిరేటుతో మూడో స్థానంలో నిలిచాం. ఇందుకు కారణం జిల్లాలో సుదీర్ఘ జాతీయ రహదారి, రైల్వేలైను, స్టేషన్లు ఉండటమే. పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి.. రవాణా సదుపాయాలు మరింత మెరుగుపరిస్తే వృద్ధి రేటు పెరుగుతుంది.

ముందుకెళ్లని వ్యవసాయం..

✪ వ్యవసాయ అనుబంధ రంగాల్లో కేవలం 28.47 శాతమే వృద్ధి సాధించాం. ఇది ఇతర జిల్లాలో పోల్చితే వెనుక నుంచి నాలుగో స్థానంలో ఉన్నాం. వరి సాగుపైనే ఆధారపడటం, వాణిజ్య, ఉద్యాన పంటలపై మొగ్గు చూపకపోవడమే వెనకబాటుకు కారణం.

లక్ష్యం: రూ.13,399 కోట్లు

సాధించింది: రూ.3,815 కోట్లు

చేరుకోవాల్సింది: రూ.9,585 కోట్లు

శాతం: 71.53

✪ **వృద్ధి కోసం ఏం చేయాలి:** ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి. మత్స్యకారులకు సంబంధించి తీరంలో జెట్టీలు, ఫిషింగ్ హార్బర్లు పూర్తి చేయాలి.

20న జడ్పీ సర్వసభ్య సమావేశం

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని జిల్లా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 20న జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సీఈవో డి.సత్యనారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జడ్పీ అధ్యక్షురాలు పిరియా విజయ అధ్యక్షతన జరిగే సమావేశం జరుగుతుందని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన స్పష్టం చేశారు.

గడువు తెలుసుకో.. విద్యుత్తు సేవలందుకో..!

ముకోసం

జిల్లాలోని విద్యుత్తు వినియోగదారులకు సకాలంలో సేవలందించాలనే లక్ష్యంతో తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ(ఈపీడీసీఎల్) ముందుకు సాగుతోంది. జవాబుదారీతనంతో పని చేసేందుకు గడువులోగా సేవలందించాలని సంకల్పించింది. అందులో భాగంగా పౌర సేవల సమయ పట్టికను రూపొందించింది. ఆ ప్రకారమే సిబ్బంది పేర్కొన్న గడువులోపు తప్పనిసరిగా సేవలందించాలి. లేకుంటే వినియోగదారులకు పరిహారం చెల్లించాలి.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

సేవల రకం	గడువు (గంటల్లో..) పట్టణాలు	గడువు (గంటల్లో..) గ్రామాలు
సాధారణ ఫ్యూజ్ ఆఫ్ కాల్స్	04	12
ఓవర్ హెడ్‌లైన్ బ్రేక్‌డౌన్	06	24
నియంత్రిక విఫలమైతే	24	48
మీటరు ఫిర్యాదులు	07	15
కాలిపోయిన మీటరు పునరుద్ధరణ	07	07
వినియోగదారుని తప్పిదంతో మీటరు	**(రోజుల్లో..)**	
కాలిపోతే రుసుం చెల్లించాక	07	
11 కేవీ నుంచి సమస్య తలెత్తితే	15	
33 కేవీ నుంచి ఎదురైతే	30	
యాజమాన్యం టైటిల్ బదిలీ	07	
కేటగిరీ మార్పు	07	
ఎల్‌టీ ఫేజ్ 3లోకి మార్చేందుకు	30	
ఎల్‌టీ నుంచి హెచ్‌టీలోకి	60	

వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం కండి

ధర్నా చేస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిశోర్‌కుమార్ డిమాండు చేశారు. ప్రభుత్వం విద్యా రంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని.. దీనిపై పెద్దఎత్తున పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. శ్రీకాకుళం నగరంలోని జ్యోతిరావు పులే పార్కు వద్ద గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జూన్‌లో బదిలీ అయిన ఉపాధ్యాయుల్లో చాలా మంది రిలీవింగ్‌కు నోచుకోలేదన్నారు. వారి స్థానంలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించి రిలీవ్ చేయాలని డిమాండు చేశారు. సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఎల్.బాబూరావు, ప్రధాన కార్యదర్శి బి.శ్రీరామ్మూర్తి, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, యూటీఎఫ్ నేతలు పాల్గొన్నారు.

నీటి నిల్వలు పెంచే పనులకు ప్రాధాన్యం

గార (శ్రీకూర్మం), న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో నీటి నిల్వలు పెంచే పనులకు ప్రాధాన్యమివ్వాలని కేంద్ర జల్‌శక్తి అభియాన్ నోడల్ అధికారి వి.సుగుణాకరరావు సూచించారు. గార మండలం తూలుగు, శ్రీకూర్మం ప్రాంతాల్లో పని ప్రదేశాలను గురువారం ఉపాధి హామీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ప్రతి పనికి మూడు సార్లు జియోట్యాగింగ్ తప్పనిసరని తెలిపారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఏపీవో సంధ్యారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

శీతాకాలం.. ఆయుర్వేదంతో ఆరోగ్యం

– న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

చలి పులి చంపేస్తోంది. జిల్లాలో రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. శీతలగాలుల ప్రభావంతో శ్వాసకోశ, చర్మవ్యాధులు, కీళ్ల వాత నొప్పులు వంటి సమస్యలు ఎక్కువగా తలెత్తుతాయి. చిన్నారులు, వృద్ధులు ఆరోగ్యపరంగా మరింత ఇబ్బంది పడుతుంటారు. చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవడం, ఆహారశైలిని మార్చుకుంటే చలికాలంలో వచ్చే రుగ్మతల బారి నుంచి తప్పించుకోవచ్చని ఆయుష్ విభాగం సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి.జగదీశ్ సూచిస్తున్నారు.



డాక్టర్ జగదీశ్

? : సమస్య: చలిగాలి కారణంగా జలుబు, దగ్గు, ఉబ్బసం, న్యూమోనియా తదితర శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి.

☛ : ఏం చేయాలి: శ్వాసకోశ సమస్యలతో బాధపడే వారు ఉదయం లేచిన వెంటనే గోరు వెచ్చటి నీరు తాగాలి. అందుబాటులో ఉంటే నిమ్మరసం కలిపి తీసుకోవచ్చు. టీలో అల్లం, మిరియాలు, తులసి వంటివి వేసుకుని తాగినా కొంత ఉపశమనం కలుగుతుంది. ఐస్‌క్రీం, కూల్‌డ్రింక్స్, ఫ్రిజ్‌లో నిల్వ చేసే ఆహార పదార్థాలను దూరం పెట్టాలి. ఉదయం, సాయంత్రం పొగ మంచు కురిసే వేళల్లో బయటకు రాకపోవడమే మంచిది. మాస్కులు, వెచ్చదనం ఇచ్చే వస్త్రాలు ధరించాలి.

? : చర్మం పొడిబారి, పొలుసుదేరిపోతుంటుంది. పెదాలు, కాళ్లు, చేతులు పగుళ్లదేరుతుంటాయి.

☛ : శరీరం తేమగా ఉండేందుకు నెయ్యి, వెన్న, నువ్వులనూనె, గ్లిజరిన్ ఉండే సబ్బులు వంటివి ఉపయోగించాలి.

? : కీళ్ల నొప్పులు ఎక్కువగా ఇబ్బందిపెడతాయి.

☛ : ఒంటికి నూనె రాసుకుని అరగంట తర్వాత గోరు వెచ్చని నీటితో స్నానం చేస్తే ఉపశమనం లభిస్తుంది. మందులు వాడుతూనే యోగా, వ్యాయామాల ద్వారా కూడా కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందొచ్చు.

అప్పుడు చిన్నచూపు.. ఇప్పుడు విజయాలవైపు..!

జాతీయస్థాయిలో రాణిస్తున్న పారా క్రీడాకారుడు స్వరాజ్

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

నీకెందుకురా ఆటలని హేళన చేసేవారు.. దృష్టిలోపముందని తక్కువగా చూసేవారు.. అయితేనేం.. ఆ పిల్లాడు కుంగిపోలేదు.. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాడు.. ఆడి చూపిస్తాననే సంకల్పంతో అడుగులేశాడు అంధత్వమే మురిసిపోయేలా.. అద్వితీయ ప్రతిభతో అదరగొడుతున్నాడు. అతనే నందిగాం మండలం దేవుపురానికి చెందిన అంబటి స్వరాజ్. రెండు కళ్లు కనిపించకున్నా క్రీడల్లో రాణిస్తూ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. ఈ విజేత ప్రస్థానం గురించి తెలుసుకుందాం రండి..

● స్వరాజ్ తల్లి జ్యోతి క్రాఫ్ట్ టీచర్, నాన్న శ్యామలరావు పొక్లెయిన్ డ్రైవర్. బాల్యంలో దృష్టి లోపం కొంచెమే ఉండేది. వయసు పెరిగే కొద్దీ చూపు తగ్గిపోతూ ఉండేది. వైద్యులకు చూపించినా ప్రయోజనం లేకుండా పోయింది. కళ్లు కనిపించవని తోటి పిల్లలు ఆడిపించుకునేవారు కాదు. ఎలాగైనా క్రీడాకారుడిగా తనను తాను నిరూపించుకోవాలని అప్పుడే నిశ్చయించుకున్నాడు.

● పలాస, హరిదాసుపురంలో 8వ తరగతి చదువుకున్నాడు. ఆ తర్వాత చూపు మసకబారడంతో విశాఖపట్నంలోని చినజీయరు స్వామి నేత్ర విద్యాలయంలో చేరి పది పూర్తి చేశాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లో డిగ్రీ రెండో ఏడాది చదువుతున్నాడు. సాంకేతికత సాయంతో తోటి విద్యార్థులతో పోటీపడుతూ పరీక్షల్లో 85 శాతం మార్కులు సాధిస్తున్నాడు. తన గైడ్ రన్నర్ బలరాం, శిక్షకులు సురేష్, రమేష్‌ల తోడ్పాటుతోనే ఈ విజయాలు సాధిస్తున్నానని చెబుతున్నాడు స్వరాజ్.

సాధించిన విజయాలు..

◆ రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీల్లో పరుగు, లాంగ్ జంప్ అంశాల్లో ప్రతిభ చూపి అనేక పతకాలు సాధించాడు.

◆ 2024లో బెంగళూరులో జరిగిన లాంగ్‌జంప్ పోటీల్లో స్వర్ణం, అదే ఏడాది చెన్నైలో రజత పతకం అందుకున్నాడు.

◆ దిల్లీలో జరిగిన ఖేలో ఇండియా పోటీల్లో 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్‌లో రెండు రజతాలు దక్కించుకున్నాడు.

◆ ఈ ఏడాది పారా యూత్ ఆసియన్ గేమ్స్, మధ్యప్రదేశ్ గ్వాలియర్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో రెండేసి స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్నాడు.

◆ దుబాయ్‌లో జరిగిన యూత్ ఆసియా క్రీడల్లోనూ మంచి ఆటతీరును కనబరిచాడు.

టెలికాం కోర్సుల్లో ఉచిత శిక్షణ

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే లక్ష్యంతో టెలికాం నైపుణ్య శిక్షణ కోర్సులు ప్రారంభించనున్నట్లు బీఎస్ఎన్ఎల్ జీఎం మర్రినాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లో ఎర్రగడ్డ వద్ద ప్రాంతీయ టెలికాం శిక్షణ కేంద్రాలయంలో వైర్‌లెస్, బ్రాడ్‌బ్యాండ్, ఆప్టికల్ ఫైబర్, స్ప్లైసర్ విభాగాల్లో సాంకేతిక శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఐటీఐ పూర్తి చేసిన వారు, డిప్లొమా చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల యువత ఈ నెల 19న మధ్యాహ్నం 12.30 గంటల లోపు ఆధార్, పాన్‌కార్డు, విద్యార్హత పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. 22 నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు www.rttchyd.bsnl.co.in ను సందర్శించాలని కోరారు.

రేవుల్లో విధ్వంసం.. లెక్కల్లో మోసం..!

ఇసుక రవాణాలో నిబంధనలకు తూట్లు

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

జిల్లాలోని ఇసుక రేవుల్లో అక్రమాలకు అడ్డు లేకుండా పోతోంది. నిబంధనలకు తూట్లు పొడుస్తూ.. పరిమితికి మించి రవాణా చేస్తున్నారు. లెక్కల్లో మోసాలకు పాల్పడుతూ.. ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. ఓ వైపు విధ్వంసానికి పాల్పడటమే కాక అధిక లోడింగ్‌తో ప్రమాదాలకు ఆస్కారం కల్పిస్తున్నారు. స్థానిక రెవెన్యూ, సచివాలయ సిబ్బంది ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు.

కొత్తరోడ్డు వద్ద పరిమితికి మించి ఇసుక లోడుతో వెళుతున్న టిప్పర్

జిల్లాలో అనుమతులున్న రేవులు: 23

ఎక్కడెక్కడ: దూసి, నిమ్మతొర్లువాడ, అంగూరు, రోణంకి, కాఖండ్యం, కలివరం, నారాయణపురం, బలద, గార, భగీరథపురం, పొన్నుటూరు, తోటపాలెం, చేనేలవలస, పర్లాం, దొంపాక, భైరి, అంధవరం, పొన్నాం, మడపాం, కంబగాం, నైర, ఉప్పరవానిపేట, పురుషోత్తపురం.

చర్యలు తీసుకుంటాం..: నిబంధనల ప్రకారమే తవ్వకాలు చేపట్టాలి. ప్రభుత్వానికి ఇచ్చే నివేదికలో తప్పుడు లెక్కలు చూపినట్లు తేలితే ఉపేక్షించేది లేదు. వాహనాలు సీజ్ చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

– ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, జేసీ

లారీకి 20 టన్నులేనట..

జనవరి నుంచి ఇప్పటి వరకు అధిక లోడింగ్‌తో వెళ్తున్న 89 ఇసుక లారీలను వాటిని రవాణాశాఖ అధికారులే పట్టుకున్నారు. ఇవే కాక వందల సంఖ్యలో లారీలు పరిమితికి మించి లోడ్‌తో జిల్లాను దాటుతున్నాయి. లెక్కల్లో 20-25 టన్నులు మాత్రమే తీసుకెళ్తున్నామని చూపుతూ ప్రతి లారీ 30-35, 40 టన్నుల వరకు కొండలను తలపించేలా ప్రమాదకరంగా రవాణా చేస్తున్నారు. ఇక నకిలీ బిల్లులతో అక్రమ రవాణాకు అంతే లేదు. వంశధార, నాగావళి నదుల్లో ఇసుక తవ్వకాలు, రవాణాపై అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో రేవుల్లో ఇష్టారాజ్యమైపోతోంది.

రూ.లక్షల్లో నష్టం..

◆ ఈ నెల ఒకటో తేదీ నుంచి ఇప్పటి వరకు దూసి, గార రేవుల నుంచి మూడు చొప్పున లారీలు, రోణంకి నుంచి రెండు, పురుషోత్తపురం నుంచి ఒక్క లారీ రవాణా చేసినట్లుగా చూపించారు. ఇక్కడ నిత్యం పదుల సంఖ్యలో లారీల రవాణా సాగుతోంది. ఇలా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ రూ.లక్షల్లో నష్టం చేకూరుస్తున్నారు.

◆ అధికారిక రేవుల్లో టన్నుకు రూ.30 చొప్పున 20 టన్నుల లారీకి రూ.600 నిర్వహణ ఛార్జీల కింద ప్రభుత్వానికి కట్టాలి. చాలా రేవుల్లో రోజుకు ఒక్కలారీ కూడా రవాణా చేయట్లేదని చూపించి సొమ్ము జేబులో వేసుకుంటున్నారు. మరికొన్ని చోట్ల రేవులు లారీలతో కిటకిటలాడుతున్నా తూతూమంత్రం లెక్కలతో సరిపెడుతున్నారు.

22వ వర్ధంతి

మంచితనం మానవత్వం గల మహోన్నత వ్యక్తిగా అందరి మన్ననలు పొందిన మీరు, దైవసన్నిధికి చేరి 22 సంవత్సరంలు పూర్తియినను మీ మధురస్మృతులు మెదలుతూనే ఉన్నాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ శలపాక సత్యం గారు

రిటైర్డ్ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్

చిన్నమండల వీధి, శ్రీకాకుళం

జననం: 20-10-1940 మరణం: 02-01-2003

భార్య: శలపాక కళ్యాణి

సెల్: 9701698070, 9182161578

కుమారుడు - కోడలు

ఎస్. రవికుమార్ - సుభాషిని

USA

కుమార్తెలు - అల్లుళ్లు

ఎ. మణిమాల - సుబ్రమణ్యం

ఎల్. అరుణకుమారి - శాంతారావు

జె. సుజాత - సత్యన్నారాయణ

మనుమలు, మనుమరాండ్రు:

ఎస్. సుహాస్, ఎస్.ఆకాష్, ఎ. హరీష్, ఎ. సాహితీప్రియ, ఎల్. మంజీర, ఎల్. సాయిబిరేంద్ర, జె. యశశ్విని

మరియు బంధుమిత్రులు

VIGNAN's INSTITUTE OF INFORMATION TECHNOLOGY (AUTONOMOUS)

Accredited by NAAC with 'A+' Grade (CGPA of 3.40/4.00)

DUVVADA, VISAKHAPATNAM

website: vignaniit.edu.in

WALK-IN - INTERVIEW

Head - HR, 01 No. Annual Package: ₹8.0 LPA - 12.0 LPA

Essential : MBA / PGDM in HR; 8-12 years HR experience; Strong knowledge of recruitment, payroll & labour laws; Good leadership and communication skills.

HR Executives, 04 Nos. Annual Package: ₹3.6 LPA - 6.0 LPA

Essential : MBA / PGDM in HR, 2-4 years experience, Good in Documentation, MS Office & Recruitment

Head - Marketing, 01 No. Annual Package: ₹8.0 LPA - 12.0 LPA

Essential : MBA / PGDM in Marketing, 5-8 years experience in Marketing or Admissions, Strong communication & Presentation skills

Marketing Executives, 04 Nos. Annual Package: ₹2.4 LPA - 4.8 LPA

Essential : Any Degree (MBA Marketing Preferred), 1-3 years Experience in Marketing, Good Communication & Field-Work skills

Venue:

On 20-12-2025 (Saturday) SVN Lake Palace in Vizianagaram, Balaji Nagar, Vizianagaram.

On 21-12-2025 (Sunday) Varam Residency: Day & Night Junction, Srikakulam.

Timings: 10AM to 4PM

Principal

For further contact details: 90006 43259

(c) eenadu

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లోకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్ లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కులో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలవనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

ఘనంగా కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడి జన్మదిన వేడుకలు

రామ్మోహన్‌నాయుడు క్యాంపు కార్యాలయంలో కేకు కోస్తున్న ఎమ్మెల్యే శంకర్, తెదేపా పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కలమట వెంకటరమణ, చిత్రంలో కూటమి నాయకులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా గురువారం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు, ఆయన అభిమానులు ఆలయాల్లో పూజలు చేశారు. మసీదులు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శ్రీకాకుళం నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో 38 కిలోల కేకు కోశారు. తెదేపా పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కలమట వెంకటరమణ, ఎమ్మెల్యే గొండు శంకర్, నాయకులు మొదలవలస రమేష్, బోయిన గోవిందరాజులు, పిసిని చంద్రమోహన్, తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అన్న క్యాంటీన్‌లో ఒక రోజు ఖర్చును ఎమ్మెల్యే శంకర్ భరించి వచ్చిన వారికి భోజనాలు ఏర్పాటు చేశారు.

మత్తుకు దూరంగా ఉండండి

మడపాం టోల్‌గేట్ వద్ద సైకిల్ యాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా చేపట్టిన అభ్యుదయం సైకిల్‌యాత్ర గురువారం నరసన్నపేట మండలం మడపాం గ్రామానికి చేరుకుంది. ఈ యాత్రకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి స్వాగతం పలికారు. టోల్‌గేట్ నుంచి కోమర్తి కూడలి వరకు ఎమ్మెల్యే సైకిల్ తొక్కుతూ డ్రగ్స్, మత్తు పదార్థాలతో కలిగే నష్టాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, సీఐ శ్రీనివాసరావు, ఎస్సైలు అశోక్‌బాబు, శేఖరరావు, రంజిత్, అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కారి చెరువు.. వ్యర్థాలకు నెలవు

మందస మండలం హరిపురాన్ని ఆనుకుని ఉన్న కారిచెరువు ఇది. వరదలతో వచ్చి చేరిన వ్యర్థాలతో దుర్వాసన వ్యాపిస్తోంది. నీరు కలుషితం అవుతోంది. దీనికి తోడు పూడిక చేరడంతో అధ్వానంగా తయారైంది. ఉపాధి పనులు ప్రారంభం కాగానే శుభ్రం చేయిస్తామని సర్పంచి జె. పురుషోత్తం తెలిపారు.

– న్యూస్‌టుడే, హరిపురం (మందస

ప్రభుత్వ శాఖలకు డిజిటల్ రూపంలో పింఛను చెల్లింపు పత్రాలు

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతిప్రియ పాండే

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనుదారుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జీపీఎఫ్-పింఛను అదాలత్‌లు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతిప్రియ పాండే తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని జడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన పింఛను-జీపీఎఫ్ అదాలత్‌లో ఆమె మాట్లాడారు. ఉద్యోగ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రయోజనాలు త్వరగా అందించడానికి ఆర్బీపీఎస్ అనే వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. 20 రోజుల్లో ప్రయోజనాలు అందజేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఉద్యోగి విరమణకు మూడు నెలల ముందే దరఖాస్తు చేసుకుంటే చెల్లింపులో జాప్యం ఉండదని సూచించారు. ఈ నెల నుంచి పలు ప్రభుత్వ శాఖలకు పింఛను చెల్లింపు ఆర్డర్ పత్రాలను డిజిటల్ రూపంలో అందజేస్తామన్నారు. డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ అండ్ అకౌంట్స్ ఎస్.మోహనరావు, ఆ శాఖ రాష్ట్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బౌద్ధారామాల పరిశీలన

బౌద్ధారామాల వద్ద వసతులను పర్యాటక విభాగం (ఢిల్లీ) సీనియర్ ప్రాజెక్టు కన్సల్టెంట్ నిషితా యల్ పరిశీలించారు. గార మండలం శాలిహుండం, తొట్లకొండ, దంతపురి, జగతిమెట్ట తదితర ప్రాంతాల్లో బౌద్ధారామ ప్రదేశాలను గురువారం ఆమె పరిశీలించారు. శాలిహుండం కొండపై చారిత్రక అవశేషాలు, చారిత్రక ఆధారాలను సందర్శించారు. పర్యాటకులను ఆకర్షించడానికి చేపట్టాల్సిన చర్యలు, ఇతర అంశాలు తెలుసుకున్నారని జిల్లా పర్యాటక శాఖ అధికారి నారాయణరావు తెలిపారు.

– న్యూస్‌టుడే, గార(శాలిహుండం)

సినిమాను ఆదరించండి

ఎమ్మెల్యే శిరీషను కలిసిన సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి

పలాస, న్యూస్‌టుడే: యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా రివ్యూ షోలో పాల్గొని ఆదరించాలని సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి కోరారు. పలాస తెదేపా కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే గౌతు శిరీషను కలిసి ఆహ్వానించారు. ఈ నెల 24న పలాసలో రివ్యూ షోకు సహకారం అందించాలని కోరారు. తెదేపా నాయకులు పి.విఠల్, బి.నాగరాజు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో ఆధారాల సేకరణ

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్ విద్యార్థులు జాతీయ మహిళా కమిషన్‌కు ఈ-మెయిల్ ద్వారా ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ కొనసాగుతోంది. ఆర్జీయూకేటీ అధికారులు నియమించిన ముగ్గురు సభ్యుల ఐసీసీ కమిటీ రాతపూర్వక ఫిర్యాదులు సంబంధించి ఆధారాలు స్వీకరిస్తోంది. సభ్యులు ప్రొఫెసర్ శ్రావణి కనక కుమారి, న్యాయవాది పద్మజ, హెచ్‌సీ సరిత విద్యార్థినుల వద్దకు వెళ్లి వివరాలు ఆరా తీశారు. సందేశాలు, వాయిస్ రికార్డులు సేకరించారు.

స్ప్రీ-2025లో నమోదయ్యారా..?

ఈఎస్ఐసీ నుంచి పథకాల లబ్ధి పొందడానికి అవకాశం

– న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం

ప్రైవేటు కంపెనీలు, సంస్థల్లో తక్కువ వేతనంతో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికుల వివరాలు ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లో (ఈఎస్ఐసీ) నమోదై ఉంటే కొన్ని పథకాలు వర్తిస్తాయి. అయితే చాలా సంస్థలు సిబ్బంది వివరాలు నమోదు చేయకపోవడంతో లబ్ధి పొందలేకపోతున్నారు. నిబంధనల ప్రకారం 10 మంది మించి సిబ్బంది కలిగిన అన్ని సంస్థల యాజమాన్యాలు, గుత్తేదారులు వారి వివరాలను ఈఎస్ఐసీ పోర్టల్లో నమోదు చేయకుంటే సీజ్ చేసే అధికారం సంబంధిత అధికారులకు ఉంది. కొంతమందికి ఉపాధి కల్పిస్తున్నారన్న సానుకూల దృక్పథంతో వివరాలు నమోదు చేయాలని సూచిస్తున్నారు.

యాజమాన్యాలకు కలిగే ప్రయోజనాలు

★ తమ సిబ్బందిని ఈ పథకంలో సభ్యులుగా చేర్పిస్తే వర్క్‌మెన్ కాంపెన్సేషన్, మెటర్నిటీ చట్టాల నుంచి మినహాయింపు ఉంటుంది.
★ కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పించే బాధ్యత నుంచి వెసులుబాటు లభిస్తుంది. ★ యాజమాన్యపు చందా మొత్తం ఆదాయ పన్ను నుంచి మినహాయింపు లభిస్తుంది.

31 వరకు గడువు

ఈఎస్ఐసీ చట్టం నిబంధనల మేరకు అర్హులైనప్పటికీ రిజిస్ట్రేషన్‌కు దూరంగా ఉన్న యాజమాన్యాలు, ఉద్యోగులు తమ వివరాలు నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పథకం 'స్ప్రీ-2025' (స్కీమ్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎంప్లాయర్/ఎంప్లాయీస్)ను రూపొందించారు. ఈ నెల 31 లోగా రూ.21 వేల లోపు వేతనం ఉన్న వారి వివరాలు నమోదు చేసుకోవడానికి అవకాశమిచ్చారు. ఇందులో సభ్యులుగా చేరిన వారి వేతనం నుంచి 0.75 శాతం మినహాయింపు యాజమాన్యం 3.25 శాతాన్ని కలిపి ప్రతి నెల 15 లోగా ఈఎస్ఐసీకి చెల్లించాలి.

సిబ్బంది పొందే లబ్ధి

- ఉద్యోగి, తన కుటుంబ సభ్యులందరికీ అవసరమైతే అన్ని రకాల వైద్య సేవలు, శస్త్రచికిత్సలు ఉచితం.
- ఉద్యోగిని/కార్మికురాలు మొదటి రెండు కాన్పులకు 26 వారాల చొప్పున సెలవు తీసుకుంటే మూలవేతనాన్ని ఆమె ఖాతాలో కేంద్రం జమ చేస్తుంది.
- అనారోగ్యంతో విధులకు హాజరు కాకపోతే సెలవుల్లో ఉన్న రోజులకు సిబ్బంది మూలవేతనంపై 70 శాతం సంబంధిత ఖాతాకు జమవుతుంది.
- దీర్ఘకాలిక అనారోగ్యానికి గురైతే ఉద్యోగి మూలవేతనంలో 80 శాతం వరకు జమ చేస్తారు.
- ఏదైనా ప్రమాదానికి గురైనప్పుడు తిరిగి కోలుకునే వరకు మూలవేతనంలో 90 శాతం అందుకోవచ్చు.
- విధి నిర్వహణలో/విధులకు వస్తున్నప్పుడు, తిరిగి వెళ్తున్నప్పుడు ప్రమాదం చోటుచేసుకుని మృతి చెందినా.. శాశ్వత వైకల్యం కలిగినా మూలవేతనంలో 90 శాతం మొత్తాన్ని ఉద్యోగి కుటుంబానికి పింఛను కింద ప్రతి నెలా మంజూరు చేస్తారు.
- ఉద్యోగి మృతి చెందితే అంత్యక్రియలకు కేంద్రం రూ.15 వేలు మంజూరు చేస్తుంది. ఈఎస్ఐ డిస్పెన్సరీ లేని చోట జరిగే రెండు ప్రసవాల వరకు రూ.7,500 చొప్పున అందజేస్తారు.

1,100 సంస్థలు.. 31 వేల మంది సిబ్బంది

జిల్లాలో ఇప్పటివరకు 1,100 పరిశ్రమలు, సంస్థలు ఈఎస్ఐసీలో నమోదయ్యాయి. వాటి పరిధిలో ప్రస్తుతం 31 వేల మంది పని చేస్తున్నారని వివరాలు ఉన్నాయి. దీనికి రెట్టింపు సంఖ్యలో సంస్థలు, ఉద్యోగులు ఉన్నప్పటికీ నమోదు చేయడం లేదని సమాచారం. సిబ్బంది మరిన్ని వివరాల కోసం 08942-278088కు ఫోన్ చేయాలని ఈఎస్ఐసీ కార్పొరేషన్ బ్రాంచి మేనేజర్ ఎస్.శ్రీరామ్ సూచించారు. పని దినాల్లో శ్రీకాకుళం నగరం బలగ పెట్రోల్ బంకు పక్కన ఉన్న కార్యాలయంలో సంప్రదించొచ్చని తెలిపారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032

జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

(రూల్ 8 (1) చూడండి) **భౌతికంగా స్వాధీన ప్రకటన** (స్థిరాస్థి కొరకు)

Ref: Loan Account No. SRKL2TF1205310007

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 (చట్టం 54 యొక్క 2002) నందలి రూల్-3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడుతూ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం అయినది మరియు NCLT Bench-II, చెన్నై తేది.09.11.2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా రూపాంతరం చెందినది) మరియు ఆ తరువాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్చుకునేందుకు అనుమతి పొందినది. (కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది. 30.11.2022) యొక్క అధీకృత అధికారి బ్రాంచ్ చిరునామా : మెయిన్ రోడ్, శ్రీకాకుళం-1 బ్రాంచ్ వారిచే డిమాండ్ నోటీసు తేది 23.02.2023 న జారీ చేయటమైనది. ఋణగ్రహీతలు : R1. సాధు గంగారావు S/O రామారావు, R/O డో.నెం.:1-201, కిష్టప్పపేట గ్రామం, సింగుపురం పోస్ట్, శ్రీకాకుళం జిల్లా -532445. R2. పంచిరెడ్డి రమణ మూర్తి S/O యర్రయ్య, R/O డో.నెం. :11-95, మామిడివలస గ్రామం, సింగుపురం పోస్ట్, శ్రీకాకుళం జిల్లా -532445. R3. రామారావు సాధు S/O చిన్నగంగులు, 2-38, సాదు వీధి, కిష్టప్ప పేట, శ్రీకాకుళం జిల్లా 532445.

రూ. 1,16,16,195/- (రూపాయలు ఒక కోటి పదహారు లక్షల పదహారు వేల నూట తొంభై ఐదు మాత్రమే) తదుపరి వడ్డీ మరియు జరిమానాలతో కూడిన ఇతర ఒప్పంద చార్జీలతో కలిపి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులులోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది. ఋణగ్రహీతలు సదరు మొత్తమును తిరిగి చెల్లించక విఫలమైనందున సదరు చట్టంలో సదరు చట్టంలో సెక్షను 13(4) క్రింది దిగువ సంతకందారు తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని తేది. 16.12.2025 న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారని చట్ట ప్రకారం పేర్కొన్న సెక్షన్ 14 క్రింద పేర్కొన్న నిబంధనలలోని రూల్ 9 చూడండి. సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన రూ. 1,16,16,195/- (రూపాయలు ఒక కోటి పదహారు లక్షల పదహారు వేల నూట తొంభై ఐదు మాత్రమే) తదుపరి వడ్డీ మరియు జరిమానాలతో కూడిన ఇతర ఒప్పంద ఛార్జీలతో కలిపి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీలకి లోబడి ఉంటాయి.

అనుబంధం-II

డాక్యుమెంట్ నెంబర్ : 4590/2005 ప్రకారం గల స్థిరాస్తుల వివరణ

శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం సబ్ -రిజిస్ట్రార్, గార, మండలం అంపోలు గ్రామం అంపోలు గ్రామ పంచాయతీ మరియు రెవిన్యూ గ్రామ లెక్కదాఖలాలో గల సర్వే నెంబర్ :30/9 గల మొత్తం విస్తీర్ణం లో య.0.91 లోయ. 0.50 సెంట్లు లేదా 0.200 హెక్టార్లు గల మెట్టుభూమికి గల సరిహద్దులు : **తూర్పు:** సాదు మల్లయ్య గారి మెట్టు భూమి. **దక్షిణం:** యడ్లబండి రహదారి. **పడమర:** సాదు అప్పయ్య గారికి చెందిన మెట్టు భూమి, **ఉత్తరం:** పైలె సూర్యనారాయణ మరియు సీతారామ్ ఇతరులకు చెందిన మెట్టు భూమి.

సం/- అధీకృత అధికారి,

తేది : 16.12.2025 M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

20న ఉపాధి హామీ చట్టం సవరణలపై నిరసనలు

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింహాచలం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఉపాధి హామీ చట్టంలో మార్పులను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20న కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయాలని. . మండల కేంద్రాలు, సచివాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగరాపు సింహాచలం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ప్రసాదరావు కోరారు. శ్రీకాకుళం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్-గ్రామీణ్ బిల్లును ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్మిక సంఘాలను సంప్రదించకుండా బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని విమర్శించారు. ఆ చట్టం పేరు మార్చడమంటే గాంధీని అవమానించినట్లేనని వ్యాఖ్యానించారు. కౌలు రైతుల సంఘ అధ్యక్షుడు వి.రమణ, సీఐటీయూ కోశాధికారి సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, బి.రమణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హెరాల్డ్ కేసులో సత్యానిదే విజయం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: కుట్రపూరితంగా అక్రమ కేసుల్లో ఇరికించేందుకు యత్నిస్తున్న భాజపా నాయకత్వానికి నేషనల్ హెరాల్డ్ కేసు గుణపాఠంగా నిలిచిందని కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యానించారు. శ్రీకాకుళం నగరంలోని సూర్యమహల్ కూడలిలో గురువారం సత్యమేవ జయతే కార్యక్రమం నిర్వహించారు. ఈ కేసును దిల్లీ కోర్టు తిరస్కరించడంతో అంతిమ విజయం సత్యానిదేనని ఆ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి గాదె వెంకట త్రినాథరావు అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో అక్రమ లావాదేవీలు లేవనే విషయం తెలిసినా భాజపా తప్పుడు కేసులు బనాయించిందని ఆక్షేపించారు. డీసీసీ ఉపాధ్యక్షులు కేవీఎల్ఎస్ ఈశ్వరి, మంత్రి నర్సింహమూర్తి, మామిడి సత్యనారాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వైద్య కళాశాలల్లో పీపీపీ విధానం అమలు విరమించుకోవాల్సిందే

ధర్నా చేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీపీపీ విధానం అమలు చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రమాదకరమైందని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.యుగంధర్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని రామలక్ష్మణ కూడలి వద్ద గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించాలనే యోచన విరమించుకోవాలని డిమాండు చేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.వెంకటరావు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు సాయికుమార్, వేణు, మహేశ్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

కొలిక్కి వచ్చిన వివాహిత హత్య కేసు?

● పోలీసుల అదుపులో నిందితుడు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగర పరిధి ఏఎస్ఎన్ కాలనీకి చెందిన వివాహిత గురుగుబిల్లి సీతారత్నం హత్య కేసులో చిక్కుముడి వీడిందని తెలిసింది. నరసన్నపేటకు చెందిన ఓ ఆటో డ్రైవర్ నిందితుడని గుర్తించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారని సమాచారం. ఈ నెల 2న ఇంటి నుంచి ఆసుపత్రికి వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులు రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 3న ఎచ్చెర్ల మండలం కేశవరావుపేట సమీపంలో శవమై కనిపించడంతో అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. డే అండ్ నైట్ కూడలి వద్ద ఆసుపత్రికి వెళ్లిన ఆమె కేశవరావుపేట వరకు ఎలా వెళ్లారనే అంశంపై ప్రధానంగా దృష్టి సారించారు. సీసీ ఫుటేజీ, కాల్ డేటా ఆధారంగా నిందితుడ్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఎచ్చెర్ల పోలీసులు వివరాలు ఆరా తీస్తున్నారని సమాచారం.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ముకుందరావు (పాత చిత్రం)

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోట మండలం అలుదు సమీప జాతీయ రహదారిపై రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో గాయపడిన బురుజువాడ గ్రామానికి చెందిన రావాడ ముకుందరావు (39) మృతి చెందినట్లు హెచ్‌సీ భాస్కరరావు తెలిపారు. ఈ నెల 17న ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ముకుందరావు తలకు తీవ్ర గాయమైన విషయం తెలిసిందే. శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు చెప్పారు. ఆయన అన్నయ్య చిన్నారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు చెప్పారు. ముకుందరావుకు భార్య కావ్య, 9 నెలల కుమారుడు ఉన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే ఊరుకోం

మిల్లు యజమానితో మాట్లాడుతున్న పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శిరీష

పోలాకి, న్యూస్‌టుడే: రైతుల నుంచి మిల్లులకు వచ్చే ధాన్యం మిల్లింగ్‌లో నిబంధనలు మీరితే కఠిన చర్యలకు తప్పవని పౌరసరఫరాల సంస్థ రాష్ట్ర మేనేజర్ జి.శిరీష హెచ్చరించారు. గురువారం పోలాకి మండలం పిన్నింటిపేటలోని ఓ మిల్లును ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం మిల్లింగ్‌కు సంబంధించి దస్త్రాలు పరిశీలించారు. రైతులకు చెల్లింపుల విషయంలో జాప్యానికి తావివ్వరాదని మిల్లు యజమానికి ఆదేశించారు. ధాన్యం కొలతల విషయంలో అదనపు కిలోలు తీసుకుంటే మిల్లు సీజ్ చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ రాజారెడ్డి, డీటీ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

EENADU e Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

SAN గ్రూప్ వారి శ్రీకాకుళం దర్మపురం నరసన్నపేట సుభద్రాపురం భోగాపురం బీచ్ హైవేఫేస్ లేఅవుట్స్‌లో స్థలములు అందుబాటు ధరలో కలవు. ✆ 9032422525

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బులను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

JOBS

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

ప్రైవేట్ బ్యాంక్స్, హాస్పిటల్స్, రైల్వే, ఎయిర్‌పోర్ట్ కాంట్రాక్టర్స్ వద్దకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, టెల్లర్స్, క్యాషియర్స్, హెల్పర్స్, సెక్యూరిటీ సేఫ్టీ & ఫైర్. జీ: 20K to 40K. 9573635594, 9121044796.

శ్రీకాకుళం ప్రముఖ టూవీలర్ షోరూం నందు పూర్తి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన M/F-2 కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 9246631177.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం|| డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

21న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సీనియర్ జట్ల ఎంపికలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు క్రీడాకారుల ఎంపికలు ఈ నెల 21న నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఛైర్మన్, ఎమ్మెల్యే గొండు శంకర్, అధ్యక్షుడు నక్క రామకృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సింగుపురంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మైదానంలో ఉదయం 10 గంటలకు పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు (మహిళలు/పురుషులు) మరిన్ని వివరాలకు 93931 11267కు ఫోన్ చేయాలని సూచించారు. ఎంపికైన జట్లు కర్నూలులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	235	255

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11237

సైకిళ్లపై శబరిమలకు

రణస్థలం, న్యూస్‌టుడే: రణస్థలం మండలం నారువ గ్రామానికి చెందిన నిద్రబంగి రామకృష్ణ ఆధ్వర్యంలో 11 మంది అయ్యప్ప భక్తులు గురువారం మధ్యాహ్నం శబరిమలకు సైకిళ్లపై బయల్దేరారు. సంక్రాంతి రోజున మకర జ్యోతి దర్శనానికి చేరేలా ఏర్పాట్లు చేసుకున్నట్లు రామకృష్ణ తెలిపారు. పైడిభీమవరంలో ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు స్వాగతం పలికి అక్కడ నుంచి జెండా ఊపి యాత్ర ప్రారంభించారు.

పైడిభీమవరంలో సైకిల్ యాత్ర ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

ఏనేటికొండ కులం గుర్తింపుపై విచారణ

తర్లి గ్రామస్థుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న డీడీ అన్నాదొర

సారవకోట, న్యూస్‌టుడే: మండలంలోని తర్లి గ్రామంలో ఏనేటికొండ కులం గుర్తింపుపై సీతంపేట ఐటీడీఏ డీడీ ఎం.అన్నాదొర గురువారం విచారణ చేపట్టారు. 2004 వరకు తమను గిరిజనులుగా గుర్తించి కుల ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వం అందించిందని, 2005 నుంచి కులధ్రువీకరణ పత్రాల జారీని నిలుపుదల చేయడంతో ఉన్నత చదువులు, రిజర్వేషన్లు వర్తించక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు రాష్ట్రమంత్రి కె.అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి వినతులు సమర్పించారు. అంతర్జాలంలో నేరుగా ప్రభుత్వానికి గోడు వినిపించారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం విచారణ చేపట్టాలని సూచించడంతో డీడీ స్థానికులతో సమావేశమై వివరాలు సేకరించారు. 1994లో జారీచేసిన పట్టాదారు పాసుపుస్తకాల్లో ఎస్టీలుగా నమోదై ఉన్నట్లు గుర్తించారు. జిల్లాలోని పాతపట్నం, టెక్కలి, కోటబొమ్మాళి తదితర మండలాల్లో ఏనేటికొండ కులస్థులు ఉన్నారని, ఒక్కో మండలంలో ఒక్కో గ్రామంలో సమావేశమై వివరాలు సేకరించి కలెక్టర్‌కు నివేదిస్తానని డీడీ పేర్కొన్నారు. తహసీల్దార్ విజయలక్ష్మి, సర్పంచి చల్ల తాతయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

సత్తా చాటారు..

పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని చిన్నబడాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్. ఉషారాణి అన్నారు. పాఠశాల ఆవరణలో గురువారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. కె.సునీత (10వ తరగతి), ఆర్.శ్రావణి (9వ తరగతి), సీహెచ్.షర్మిల (9వ తరగతి) తొలిమూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు జగదీశ్వరరావు, బి.షణ్ముఖరావు, జయలక్ష్మి, మన్మథరావు, కె.గోవిందరాజులు, డి.ఉమామహేశ్వరరావు, జి.నిర్మల పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పలాస

మెదడుకు పదును

జ్ఞాపకశక్తిని మెరుగుపర్చుకోవడానికి పోటీ పరీక్షలు ఉపయోగపడతాయని సాయిశిరీష ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కవిటి భారతి అన్నారు. చిన్నబడాం సాయిశిరీష(శ్రీకృష్ణసాహితి) పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం క్విజ్ పోటీలు నిర్వహించారు. బి.జ్యోతిష్ (9వ తరగతి), ఎస్.వర్షిత్ (8వ తరగతి), డి.అభిషేక్‌యాదవ్ (8వ తరగతి) తొలిమూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ భారతి, రేణుకేశ్వరరావు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు డి.భాస్కరరావు, ఉపాధ్యాయులు రాజేశ్వరి, బి.మురళి, జి.లోకనాథం, జి.రవికుమార్ పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పలాస

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు పదిమంది ఇచ్ఛాపురం బాలికలు ఎంపికయ్యారని కాదాలక్ష్మీకాంతమ్మ పుర బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు. ఎంపికైన జి.చందన, గుజ్జు యామినిశ్రీ, సాడి తేజశ్రీ, రెయ్యి సరస్వతి, విజయలక్ష్మినాయక్, చాట్ల లావణ్య, చాట్ల హరిక, కొంతాల కావేరి, గొర్లె భవానీ, రెయ్యి తనూజ గురువారం పాఠశాలలో అభినందించారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

1,120 మంది సామూహిక గళార్చన

కాశీబుగ్గ జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో 1,120 మంది మహిళలు శివానందలహరి, సౌందర్యలహరిలోని 100 శ్లోకాలను సామూహిక గళార్చనలు చేశారు. ఎమ్మెల్యే గౌతు శిరీష జ్యోతి వెలిగించి ప్రారంభించగా మహిళలు రెండుగంటల పాటు గళార్చనలు జరిపారు. - న్యూస్‌టుడే, పలాస

వానరమూకల దాడులు.. జనం బెంబేలు

- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం పట్టణ రహదారులపై కోతులు

బడిలో ఉన్నా, రోడ్డున వెళ్తున్నా.. దుకాణంలో కూర్చున్నా.. ఎటువైపు నుంచి వస్తాయో తెలియదు కానీ వానరమూక ఒక్కసారిగా దాడికి పాల్పడి, అందిన వస్తువులు దోచుకుంటున్నాయి. గతంలో వీటి సంఖ్య తగ్గినా, కూనల సంఖ్య పెరిగి మళ్లీ అదే స్థాయిలో సంచరించడంతో ఇచ్ఛాపురం పుర ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇది 30 ఏళ్లుగా ఉన్న సమస్య.

★ పట్టిద్దామంటే.. అటవీశాఖ కొర్రీలు

★ రాత్రి, పగలు తేడా లేకుండా జనాన్ని ఇబ్బంది పెడుతున్న వానర మూకను చూసి పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సగటున రోజూ ఒకరిద్దరు కోతి దాడి బాధితులు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందుతున్నారు. ఇళ్ల వద్ద వీటికి భయపడి ఇనుప తలుపులు, దుకాణాల వద్ద ఇనుప జాలీలతో తడికలు ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో ఆహారం దొరక్క రోడ్డున సరకులతో నడిచి వెళ్తున్నవారిపై దాడిచేసి దోచుకుంటున్నాయి. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అనంతరం ఆహారం కోసం పరిసరాల్లోనే మాటువేస్తున్నాయి. ఈ క్రమంలో విద్యార్థులపైనా దాడులు చేస్తున్నాయి.

★ పలుమార్లు వాటిని పట్టించి, సమీప ఒడిశా అడవుల్లో వదిలిపెట్టినా, మళ్లీ పెరిగిపోతున్నాయి. సుదీర్ఘ కాలం తర్వాత గతేడాది కోతులు పట్టి దూరంగా వదిలిపెట్టే బృందాన్ని పురాధికారులు తీసుకొచ్చారు. కౌన్సిల్ నిధులు కూడా మంజూరు చేసింది. ఒకరోజు కోతులు పట్టుకున్నారు కూడా. అటవీశాఖ అధికారులు వచ్చి దీన్ని అడ్డుపడ్డారు. తమ అనుమతి లేనిదే పట్టుకోరాదని హుకుం జారీ చేయడంతో పురాధికారులు వెనక్కి తగ్గారు. తర్వాత వారు అనుమతి ఇవ్వలేదు. వీరు పట్టించలేదు.

ప్రభుత్వం దృష్టికి సమస్య

కౌన్సిల్ ఆమోదంతో కోతులను పట్టించేందుకు చర్యలు చేపట్టాం. ఈ ప్రక్రియలో వాటికి ఎలాంటి గాయాలు కాకుండా శ్రద్ధ తీసుకోవడంతోపాటు వాటికి ఆహారం, నీరు అందుబాటులో ఉంచి, సురక్షితంగా అడవులకు పంపించాలని భావించాం. అటవీశాఖ అధికారుల సూచనలతో మధ్యలోనే ప్రక్రియ ఆగింది. సమస్యను కౌన్సిల్ ద్వారా ప్రభుత్వానికి నివేదించి, చర్యలు చేపడతాం.

- నల్లి రమేష్, కమిషనరు, ఇచ్ఛాపురం

ఉపాధ్యాయులు ఉంటున్నారు..

మధ్యాహ్న భోజన వేళ ఆరుబయట, అరుగులపైనా భోజనం చేస్తుంటాం. కుక్కలు, కోతులు వచ్చి ఇబ్బంది పెడుతున్నాయి. కోతులు అయితే భయపెట్టి, పారిపోయేలా చేసి, అక్కడ దొరికినవి తీసుకుపోతున్నాయి. భోజనాలు అయ్యేవరకూ ఉపాధ్యాయులు మాతోనే ఉంటున్నారు. వారిపైనా దాడిచేస్తుంటాయి. - జి.జ్యోతి, విద్యార్థిని, పుర ప్రాథమిక పాఠశాల, బెల్లుపడకాలనీ

ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తమ బోధన

కొళిగాం పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

ఇచ్ఛాపురం/గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తమ బోధన లభిస్తుందని కళాశాల ప్రిన్సిపల్ శరత్‌బాబు కోరారు. కళాశాల ప్రవేశాల కసరత్తులో భాగంగా కొళిగాం, శాసనం, రత్తకన్న బిర్లంగి, మండపల్లి, పురుషోత్తపురం పాఠశాలల్లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు సూచనలు చేశారు. అధ్యాపకులు బాపూజీ, ప్రసాదరావు రాజశేఖర్, పాపారావు, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం.. కవిటి, మందస: బొరివంక ఉపకేంద్రం పరిధిలో బెజ్జిపుట్టుగ, బార్లవీది, పిరియావీధి, బొరివంక గ్రామాలకు శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్తు శాఖ ఈఈ యజ్ఞేశ్వరరావు తెలిపారు. హరిపురం ఉపకేంద్రం పరిధిలో బాలిగాం, పిడిమందస, సువర్ణాపురం, హరిపురం, రట్టి, అంబుగాం, లోహరిబంద, నారాయణపురానికి శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకటరమణ తెలిపారు.

పలక లేక ప్రమాదాలు

సోంపేట సామాజిక ఆసుపత్రి వెళ్లేందుకు కాలువపై పలక విరగడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కొత్త సోంపేట నుంచి వాహనాలు ప్రధాన రోడ్డు పైకి ఈ మార్గం నుంచే రాకపోకలు సాగిస్తుంటాయి. రోడ్డు ఇరుకుగా ఉండటంతోపాటు పలక విరిగి ఏడాది దాటినా పట్టించుకోకపోవడంతో ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. పంచాయతీ ఈవో ఎం.శాంతికుమారిని వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, సోంపేట

ఎప్పటికి పూర్తయ్యేనో..

మకరాంపురంలో వైకాపా హయాంలో ప్రారంభించిన విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో వైద్య సిబ్బంది విధులు నిర్వర్తించడానికి అవస్థలు పడుతున్నారు. భవన నిర్మాణం పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని పీఆర్ ఏఈ ప్రదీప్ వద్ద ప్రస్తావించగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. - న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

రోడ్డు వేశారు.. ప్లాట్‌ఫాం మరిచారు..

డొంకూరు కూడలి సమీపంలోని బావికి ఆనుకొని ఉన్న రోడ్డు వేసేందుకు బావి ప్లాట్‌ఫాంను తవ్వేశారు. రోడ్డు పనులు పూర్తి చేశారు కానీ ప్లాట్‌ఫాం నిర్మాణం చేయడం మరిచిపోయారు. దీంతో బావి వద్దకు వచ్చిన మహిళలకు ఇబ్బందులు తప్పడంలేదు. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు, మురుగు నీరు బావిలోకి వెళ్లి కలుషితమవుతోంది. దీనిపై పంచాయతీ కార్యదర్శి సంతోష్‌ను వివరణ కోరగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

కచ్చాకాలువతో అవస్థ

ఇచ్ఛాపురం పుర పరిధి కార్జీవీధి నుంచి బ్రాహ్మణవీధిని కలిపే ఖజానావీధిలో కచ్చాకాలువతో అవస్థలు తప్పడం లేదు. ఇళ్లలో వాడుకనీరు సక్రమంగా బయటక వెళ్లక, వర్షంపడితే మురుగు రోడ్డుపై ప్రవహిస్తోందని స్థానికులు వాపోయారు. దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధుల లభ్యత మేరకు సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ రమేష్ తెలిపారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

? ఇచ్ఛాపురం పుర పరిధి 11వ వార్డు కస్పా జాలారివీధిలో కుళాయి నుంచి మంచినీరు రావడం లేదు. - శివకుమార్, ఇచ్ఛాపురం

★ పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తాం. - ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఆక్రమణల తొలగింపు

స్పందనకు వందనం

ఇచ్ఛాపురం దినవారీ బజారు కూడలిలో రహదారిపైకి చొచ్చుకొచ్చిన చిరువ్యాపారులను కట్టడి చేశారు. రోడ్డు ఇరుకుగా ఉండటంతో స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పురాధికారులకు నివేదించారు. దీనిపై పురాధికారులు స్పందించి, చిరువ్యాపారులను హెచ్చరించారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కూటమి ప్రభుత్వంతోనే మహిళలకు లబ్ధి

మహిళలకు గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్న విప్ అశోక్

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే మహిళలకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. కవిటిలోని చింతామణి భారత్ గ్యాస్ వద్ద మహిళలకు ఉజ్వల్ గ్యాస్ సిలిండర్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిలిండర్ కావాల్సిన వారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే కనెక్షన్ అందిస్తామన్నారు. తెదేపా మండలాధ్యక్షుడు కృష్ణారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాసుదేవ్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు బి.రమేష్, శ్రీనివాస్ రౌళో పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు పునాది

పలాసలో అంగన్‌వాడీలకు చరవాణులు అందజేస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస, కవిటి గ్రామీణం, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసేలా అంగన్‌వాడీ కేంద్రాలు పని చేయాలని ప్రభుత్వ విప్ అశోక్, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. పలాస తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ అంగన్‌వాడీ కార్యకర్తలకు శిరీష గురువారం 5జీ చరవాణులు అందజేశారు. ★ ఇచ్ఛాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కార్యకర్తలకు ప్రభుత్వ విప్ అశోక్ రామయ్యపుట్టుగలోని క్యాంపు కార్యాలయంలో చరవాణులు పంపిణీ చేశారు. సీడీపీవోలు రాజేశ్వరి, కె.పార్వతి, పి.అరుణ పాల్గొన్నారు.

ఘనంగా కేంద్రమంత్రి జన్మదిన వేడుకలు

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల తెదేపా నాయకులు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ అశోక్, పలాస ఎమ్మెల్యే శిరీష కేకు కోసి కేంద్ర మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కవిటి మండలాధ్యక్షుడు కృష్ణారావు ఆధ్వర్యంలో బెజ్జిపుట్టుగలోని చక్రపెరుమాళ్‌స్వామికి ఇచ్ఛాపురం పట్టణ, మండలాధ్యక్షులు తవిటయ్య, పద్మనాభం ఆధ్వర్యంలో స్వేచ్ఛావతి అమ్మవారికి పూజలు చేశారు. హరిపురం ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, సోంపేట, పలాస, మందస, కవిటి గ్రామీణం

ఇచ్ఛాపురం స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయం వద్ద జరిగిన వేడుకల్లో తెదేపా నాయకులు

బెజ్జిపుట్టుగ చక్రపెరుమాళ్ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న కార్యకర్తలు

వైభవంగా ధనుర్మాస పూజలు

పలాస ఉలాసపేటలో వేంకటేశ్వర ఆలయంలో గురువారం ధనుర్మాస పూజలు నిర్వహించారు. విశేష పూలతో కౌన్సిలర్ జి.సూర్యనారాయణ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయప్రధాన అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పలాస

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

కవిటి బీచ్ రోడ్డులో వేంకటేశ్వరాలయ నిర్మాణానికి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ విన్నపం మేరకు తెలంగాణలోని 26 బీసీ కులాల జేఏసీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ చంద్రమూర్తి రూ.51,116 సేకరించారు. ఆ మొత్తాన్ని గురువారం కిరణ్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీకి అందజేశారు. - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

గోడప్రతుల ఆవిష్కరణ

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: భాజపా నిర్వహించబోయే అటల్‌మోదీ సుపరిపాలన బస్సుయాత్ర గోడప్రతులను పార్టీ ఇచ్ఛాపురం నాయకులు ఆవిష్కరించారు. పట్టణం వీకేపీ సమావేశ మందిరంలో పార్టీ జిల్లా కోశాధికారి వి.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన గురువారం కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఢిల్లీ, నాయకులు భాస్కర్‌రెడ్డి, శంకర్‌నారాయణ, ధర్మరాజు, వాసురెడ్డి పాల్గొన్నారు.

గ్రామీణ బ్యాంకు ఏర్పాటుకు వినతి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: జాడుపూడి ఆర్ఎస్‌లో గ్రామీణ బ్యాంక్ శాఖను ఏర్పాటు చేయాలని జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు శ్రీనివాస్ రౌళో అన్నారు. ఈ మేరకు గురువారం శ్రీకాకుళంలోని ఏపీ గ్రామీణ రీజనల్ బ్యాంక్ మేనేజర్ కార్యాలయంలో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. వాసుదేవు, చిన్నారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హౌస్‌హోల్డ్ సర్వేపై శిక్షణ

పలాస గ్రామీణం: ఎంపీడీవో కార్యాలయంలో యూనిఫైడ్ ఫ్యామిలీ హౌస్‌హోల్డ్ సర్వేపై సచివాలయ సిబ్బందికి గురువారం శిక్షణ ఇచ్చారు. ఎంపీడీవో వసంతకుమార్, డిప్యూటీ ఎంపీడీవోలు వైకుంఠరావు, ఉమాపతి పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ.. పలాస: సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. రైల్వేకాలనీలో గురువారం కళావేదిక గౌరవ కార్యవర్గసభ్యుడు జోగారావు ఆర్థిక సాయంతో వీటిని అందజేశారు.

ఘనంగా ధాన్యలక్ష్మి వారాలు

ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికందడంతో రైతన్నల ఇంట పండగ వాతావరణం నెలకొంది. మొంథా తుపాను ప్రభావంతో ఆశించిన దిగుబడులు లేకపోయినప్పటికీ మండలంలో పలు గ్రామాల్లోని కల్లాల్లో ధాన్యం రాసులుగా పోసి ధాన్యలక్ష్మికి వారాలు చేశారు. - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ప్రధానోపాధ్యాయిని బి.ఉమామహేశ్వరి కోరారు. ఈదుపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో(కంద్రవార్డు) పది చదువుతూ పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు గురువారం అవగాహన కల్పించారు. భాస్కరపాడి, ప్రశాంత్, కృష్ణచంద్రపాడి, సవిత, మురళీధర్ పాల్గొన్నారు.

బతుకు బండి నడుపుతూ.. ఆదర్శంగా నిలుస్తూ..

- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

అందరి ఆడపిల్లల్లాగే తాను చదువుకొని జీవితాన్ని సంతోషంగా గడపాలనుకుంది. చిన్న వయసులోనే వివాహం అవ్వడం.. భర్త దూరమై కన్నవారింటికి చేరడం.. తల్లిదండ్రుల స్థోమత కూడా అంతంతమాత్రం కావడంతో వారికి భారం కాకూడదని ట్రాక్టర్ డ్రైవింగ్ నేర్చుకొని వాహనం కొనుక్కొని కుటుంబానికి తోడుగా నిలిచింది. ప్రస్తుతం 11 మందికి జీవనం కల్పిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది ఇచ్ఛాపురం మండలం మత్స్యకార గ్రామం డొంకూరుకు చెందిన బడే తోటమ్మ.

డొంకూరులో ట్రాక్టర్‌ను నడుపుతున్న తోటమ్మ

★ అప్పన్న, పోలమ్మలకు నలుగురు సంతానం. వారిలో తోటమ్మ రెండో కుమార్తె. ఈమెకు 18వ ఏట వివాహమైంది. భర్త మద్యం, చెడు వ్యసనాలకు బానిసై ఆమెను వేధించేవాడు. కొద్ది నెలలకే పెద్దల సమక్షంలో అతని నుంచి దూరమై కన్నవారి చెంతకు చేరింది. తండ్రి సముద్రంలో వేటసాగిస్తూ చేపలు తెచ్చేవారు. వీటిని తల్లి ఊరూరా తిరిగి అమ్మి వచ్చిన కొద్దిపాటి మొత్తంతో కుటుంబ భారాన్ని ఈడ్చుకుంటూ వచ్చేది. తల్లిదండ్రుల బాధలు చూసిన తోటమ్మ వారిపై ఆధార పడకూడదని, తన తోబుట్టువులకు చేయూతగా నిలవాలని నిర్ణయించుకుంది.

★ స్థానికంగా వ్యవసాయ కూలి పనులకు వెళ్లడం ప్రారంభించింది. రోజుకు రూ.120 వచ్చేది. కొంత మేర తల్లిదండ్రులకు అండగా నిలిచింది. అంతలోనే తండ్రికి పక్షవాతం రావడంతో మంచానికి పరిమితమయ్యారు. ఈ పరిస్థితుల్లో కుటుంబ పోషణ క్లిష్టంగా మారింది. దీంతో మరింత ఆదాయం పెంచుకోవాలనే ఆలోచన, పట్టుదలతో స్థానికంగా ట్రాక్టర్ నడిపే ఒకరి వద్ద శిక్షణ తీసుకుంది.

★ మొదట్లో చాలా మంది హేళన చేసేవారు. అవేవీ పట్టించుకోకుండా ట్రాక్టర్ నడిపించడం నేర్చుకొని దాన్ని ద్వారా వచ్చే సొమ్ములో కొంత కుటుంబ పోషణకు ఉపయోగించేది. మిగిలిన మొత్తాన్ని సొంతంగా వాహనం కొనేందుకు దాచింది. ఏడాది తరవాత రూ.2 లక్షలతోపాటు మరో రూ. 3 లక్షలు అప్పుగా తీసుకొని ట్రాక్టర్ కొనుక్కొని స్వయంగా నడుపుతోంది. తన పాపను స్థానిక పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. ఓ మహిళ కష్టాలకు ఓర్చి పట్టుదలతో ముందుకు సాగితే ఎలా ఉంటుందో తోటమ్మ నిరూపించారు.

గణితావధానంతో వేగం, కచ్చితత్వం

గణితావధాని తిరుపతిరావును సన్మానిస్తున్న అధ్యాపకులు

సోంపేట, న్యూస్‌టుడే: గణితావధానం కార్యక్రమాలు విద్యార్థుల్లో వేగం, కచ్చితత్వం పెంచేందుకు ఉపయోగపడుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం సోంపేట కుమార్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ జి.గోపాల్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గణితావధాని మడ్డు తిరుపతిరావు 275వ అవధాన కార్యక్రమం జరిగింది. అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తిరుపతిరావును సన్మానించారు.

టెన్నికాయిట్ ఓపెన్ టోర్నమెంట్

పలాస క్రీడామైదానం వేదికగా క్రీడా ప్రోత్సాహకుడు సురేష్‌రెడ్డి స్మారక టెన్నికాయిట్ ఓపెన్ టోర్నమెంట్ గురువారం నిర్వహించారు. డబుల్స్‌లో బాలుర విభాగంలో విజేతలుగా సీహెచ్.తారకేశ్వరరావు, కె.ప్రవీణ్‌కుమార్, రన్నర్స్‌గా ఎల్.దిలీప్, బి.సిద్ధార్థ, తృతీయస్థానంలో ఎం.దామోదర, ఎం.మణికంఠ, బాలికల విభాగంలో విజేతలుగా కె.ఇందు, టి.లావణ్య, రన్నర్స్‌గా ఎం.ప్రియదర్శిని, కె.కావ్య, తృతీయస్థానంలో కె.జ్యోతిక, వై.మాధవి నిలిచారు. వీరికి జ్ఞాపికలు అందించారు. ప్రధానోపాధ్యాయుడు పి.రవికుమార్, రాష్ట్ర టెన్నికాయిట్ సంఘ ఉపాధ్యక్షుడు పి.తవిటయ్య పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పలాస క్రీడలు

విద్యార్థులకు అభినందన

ఇద్దివానిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రథమ స్థానం సాధించి జిల్లా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు మురళీ ప్రకాష్ తెలిపారు. ఈ మేరకు పాఠశాల వద్ద విజేతలు, సైన్స్ ఉపాధ్యాయులు కె.లింగరాజు, ఎస్.మురళీధర్‌ను గురువారం అభినందించారు. - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

క్రీడలూ ముఖ్యమే

కవిటి గ్రామీణం, పలాస, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలూ ముఖ్యమని ఎంఈవో-2 ఎస్.రామకృష్ణ అన్నారు. గురువారం బొరివంక స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 20 పాఠశాలలకు మంజూరైన క్రీడా పరికరాలను అందజేశారు. ★ చిన్నబడాం వేణుగోపాల స్వామి యువజన సంఘం, అక్కుపల్లి గణేష్ యువజన సంఘం, బాలిగాం యువజన సంఘాలకు ఎమ్మెల్యే గౌతు శిరీష క్రీడా పరికరాలు అందజేశారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

కంచిలి గ్రామీణం, వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే పల్లెల అభివృద్ధి సాధ్యమని కూటమి నాయకులు పేర్కొన్నారు. ఎంఎస్‌పల్లి నుంచి బురదపాడు వరకు తారు రోడ్డు నిర్మాణ పనులను గురువారం తెదేపా మండలాధ్యక్షుడు రామారావు ప్రారంభించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు సూర్యనారాయణ, ఐటీడీపీ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, హరిబాబు పాల్గొన్నారు. ● డోకులపాడు పెద్దవీధిలో రూ. 4 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కూటమి నాయకులు భూమిపూజ చేశారు.

బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీపీఐ నిరంతరం కృషి చేస్తుందని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామారావు, నాయకుడు లోకనాథం పేర్కొన్నారు. పార్టీ 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా గిరిజన గ్రామాల్లో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా గురువారం రంగోయి, కొనక గ్రామాల్లో కార్యకర్తల ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. - న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

వినోద్ మిశ్ర వర్ధంతి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: బొడ్డపాడులో సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ ఆధ్వర్యంలో వినోద్ మిశ్ర వర్ధంతి సభ గురువారం నిర్వహించారు. ఆ సందర్భంగా వినోద్ మిశ్ర రచనల తెలుగు అనువాద పుస్తకాన్ని ఆవిష్కరించారు. సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బంగారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సన్యాసిరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి వెంకటరమణ, సీపీఎం జిల్లా కార్యదర్శి గోవిందు, న్యూడెమోక్రసీ నాయకులు వీరాస్వామి, ఉత్తరాంధ్ర మహిళా సంఘం నాయకులు అరుణ, రామారావు, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుల సంస్మరణ సభ

పలాస గ్రామీణం: స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన అష్ఫాఖుల్లాఖాన్, రాంప్రసాద్ బిస్మల్, రోషన్ సింగ్, రాజేంద్రనాథ్ లహరిలను స్మరించుకుంటూ మాకన్నపల్లిలో దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం(పీడీఎం) ఆధ్వర్యంలో గురువారం సంస్మరణ సభ నిర్వహించారు. వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. పీడీఎం రాష్ట్ర బాధ్యులు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు వెంకటరావు, కార్యదర్శి వీరాస్వామి, పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు దానేష్, కులనిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ప్రభాకరరావు, అమరుల బంధుమిత్రుల సంఘ జిల్లా బాధ్యులు కోదండరావ్ పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో దిగుబడి

కాశీబుగ్గ: మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యమని పలాస ఏడీఏ రామారావు అన్నారు. కాశీబుగ్గలో రబీ సీజన్లో ఆరుతడి పంటల అధిక దిగుబడిపై గురువారం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం ఏడీ వెంకటరావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

పలాస: పురపాలక సంఘ పారిశుద్ధ్య కార్మికుడు పి.రాజు మృతిచెందటంతో దహన సంస్కారాల నిమిత్తం ఆయన కుటుంబానికి రూ.15వేలు చెక్కును గురువారం పురాధ్యక్షుడు గిరిబాబు అందజేశారు. కమిషనర్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఢిల్లీ ఫ్యాకల్టీచే సోంపేటలో కాంపిటీటివ్ కోచింగ్
SSC - GD కానిస్టేబుల్స్
DSC - SGT SA (All Subjects)
రైల్వే NTPC
Bank ఆర్ల్స్
ఒక్కసారి ఫీజు చెల్లిస్తే జాబ్ వచ్చేవరకు కోచింగ్ హాస్టల్ కలదు
NCC NARGITA COMPETITIVE CLASSES
SOMPETA, Ph: 9938583230

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

పొలం గట్లే మా దారి..

నందిగాం మండలం దేవళభద్ర పంచాయతీ జల్లపల్లి గ్రామంలో సుమారు 250 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇందులో రెండు ఎస్సీ వీధులకు సరైన మార్గం లేక వారు ప్రధాన రోడ్డుకు రావాలంటే పొలం గట్లు దాటుకుని గ్రామం చుట్టూ తిర గాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. విద్యార్థులు, వివిధ పనులకు వెళ్లే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వాపోతున్నారు. సర్పంచి దృష్టికి తీసుకెళ్లిచర్యలు తీసుకుంటామని కార్యదర్శి పావని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

మెళియపుట్టి, న్యూస్‌టుడే: చాపర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగిన విజ్ఞాన ప్రదర్శన ఆకట్టు కుంది. మండల స్థాయిలో ఈ ప్రదర్శనను విద్యాశాఖా ధికారులు ఎస్.దేవేంద్రరావు, పద్మనాభరావు ప్రారంభిం చారు. వివిధ పాఠశాలల నుంచి 45 మంది విద్యార్థులు 31 ప్రాజెక్టులు ప్రదర్శించారు.

ప్రదర్శన తిలకిస్తున్న ఎంఈవో పద్మానాభరావు

ప్రతిభ చాటారు..

టెక్కలి మండలం చాకిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వ ర్యంలో గురువారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొ న్నారు. ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని ప్రధానో పాధ్యాయుడు కె.నారాయణరావు అన్నారు. పోటీల్లో ఎ.స్వస్తిరంజన్ (10వ తరగతి), ఎస్. రూప (8వ తరగతి), ఎన్.యశ్వంత్ (9వ తర గతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజే తలకు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశం సాపత్రాలు అందించి అభినందించారు.

– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

సంకల్పమే విజయానికి పునాది

టెక్కలిలోని మహాత్మ జ్యోతిబాపులే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దృఢసంకల్పమే విజయానికి పునాది అని ప్రిన్సిపల్ పి.సుధా రాణి అన్నారు. పోటీల్లో బి.కావ్యశ్రీ (10వ తరగతి), ఐ.నిఖితరెడ్డి (9వ తరగతి), వి. స్పందన (8వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యా యులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.

– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

ఆశయం ఉన్నతం.. ఆచరణ శూన్యం...!

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

సాగులో విలువైన సూచనలు. సలహాలు ఇవ్వడం, నూతన సాంకే తిక పరిజ్ఞానాన్ని రైతులు వినియో గించుకునేలా ప్రోత్సహించాలన్న ఉద్దే శంతో కూటమి ప్రభుత్వం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహి స్తోంది. వ్యవసాయాధికారులు, సిబ్బంది తప్ప వాటి అనుబంధశా ఖల అధికారులు వీటికి హాజరు కాక పోవడంతో క్షేత్రస్థాయిలో తూతూ మంత్రంగా సాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

★ నియోజకవర్గ పరి ధిలోని నాలుగు మండ లాల్లో రబీలో కాలు వలు, వ్యవసాయ బోర్లు, చెరువుల ద్వారా 14,196 హెక్టా ర్లలో వివిధ రకాల పంటలు సాగుచేపట్టే అవకాశం ఉందని వ్యవసా యశాఖ అంచనాలు వేస్తోంది. ఇందులో ఉద్యాన పంటలతో పాటు వరి, మొక్కజొన్న మినుము, పెసర తదితర పంటలతో పాటు చెరకు, వేరుశెనగ, నువ్వు తదితర వాణిజ్య పంటలు ఉంటాయి.

తూతూ మంత్రంగా 'పొలం పిలుస్తోంది'

చెన్నాపురంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు

★ రైతులకు సకాలంలో సలహాలు అందించి అధిక దిగుబడులు సాధించేలా ప్రభుత్వం ప్రతి మంగళ, బుధవారాల్లో అన్ని మండలాల్లో రోజుకు రెండు గ్రామాల చొప్పున నాలుగు చోట్ల పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించేలా చర్యలు చేపట్టింది. ఇందుకు కొంత మేర నిధులు కూడా మంజూరు చేస్తోంది.

★ ఈ గ్రామసభల్లో వ్యవసాయాధికారులతోపాటు ఉద్యాన, బిందు, రెవెన్యూ, పశుసంవర్ధక, మార్కెటింగ్ శాఖల అధికారులు పాల్గొనాల్సి ఉంది. ఈ ఏడాది రబీకి సంబంధించి నవంబర్ నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి చివరి వరకు పలు శాఖల అధికారులతో ఈ కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని ప్రభుత్వ మార్గదర్శకా లున్నా వ్యవసాయశాఖ తప్ప మిగిలిన శాఖలకు సంబంధించి ఏ అధికారులు పాల్గొన్న పాపాన పోలేదు.

నరసన్నపేట నియోజకవర్గ వివరాలు

మండలం	రబీ సాగు (హెక్టార్లలో)
నరసన్నపేట	3,767
పోలాకి	4,207
జలుమూరు	3,916
సారవకోట	2,306

చర్యలు తీసుకుంటాం

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన సూచనల మేరకు అనుబంధ శాఖల అధికారులు హాజరై.. రైతులకు అధిక దిగుబ డులు సాధించేందుకు అవసరమైన సలహాలు, సూచ నలు మెలకువలు అందించే దిశగా చర్యలు తీసుకుంటాం.

– ఎల్.వి మధు, సహాయ సంచాల కులు, వ్యవసాయశాఖ

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

సమస్య: నందిగాం మండలం రథజనబొడ్డ పాడు పంచాయతీ సవరనీలాపురంలో మంచి నీటి పథకం పైపు మరమ్మతులకు గురైంది. తాగునీటికి ఇక్కట్లు పడుతున్నాం. - **ఉమాశం కర్, స్థానికుడు**

సమాధానం: క్షేత్రస్థాయిలో పరిశీలించి మరమ్మతులు చేయించి తాగునీరందజేస్తాం.

- **హేమసంధ్య, పంచాయతీ కార్యదర్శి, రథజనబొడ్డపాడు** –న్యూస్‌టుడే, నందిగాం

గ్రామాల విభజనపై సభ

హిరమండలం ,జలుమూరు, న్యూస్‌టుడే: లోకొండ పంచాయతీ కేంద్రంలో కార్యదర్శి ఎస్.సరళ గ్రామ సభ నిర్వహించారు. పంచాయతీలో ఏడు గ్రామాల్లో కొన్ని కొత్త పంచాయతీ ఏర్పాటును కోరగా ఈమే రకు సర్పంచి వి.లక్ష్మమ్మ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఏడుగురు వార్డు సభ్యులలో ముగ్గురు విభజనకు అనుకూలంగా, నలుగురు వ్యతి రేకంగా సంతకాలు చేశారు. ★ జలుమూరు పంచాయతీ పరిధిలో ఉన్న కోనసింహాద్రిపేట, కెల్లివానిపేట, పెద్దనామానపేట, చిన్ననామానపేట గ్రామాలను కలిపి ఒకే పంచాయతీగా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. ఈ సందర్భంగా ఆయా పల్లెలకు చెందిన పలువురు ఎంపీడీవో చిన్నమ్మడుకు వినతిపత్రం అందించారు.

గరిమెళ్లకు నివాళి

పోలాకి, న్యూస్‌టుడే: ప్రియాగ్రహారం ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా కవి గరిమెళ్ల సత్యనారాయణ వర్ధంతి కార్యక్ర మాన్ని గరిమెళ్ల మెమోరియల్ ట్రస్టు ఆధ్వ ర్యంలో గురువారం నిర్వహించారు. ఆయన విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శి బాడాన రాజు, హెచ్‌ఎం ఎస్.విశ్వేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సి పల్ టి.జగదీశ్వరరావు, ఉపాధ్యాయులు, గ్రామ స్థులు పాల్గొన్నారు.

బస్ షెల్టరే.. పరిశీలనా కేంద్రం

జాతీయరహదారిపై చిన్నబమ్మిడి వెయింగు బ్రిడ్జి దగ్గర బస్‌షెల్టరులో మార్కెట్ పరిశీలనా కేంద్రం నిర్వహిస్తున్నారు. ఇందుకు గతంలో పెద్దబమ్మిడి పంచాయతీ నిమ్మాడకూడ లిలో అద్దె గది ఉండేది. రోడ్ల విస్తరణ నేపథ్యంలో అక్కడి నుంచి చిన్నబమ్మిడి వేల్చిపై పక్కన బస్ షెల్టర్‌లోకి నిర్వహి స్తున్నారు. సుమారు రూ.56 లక్షలకు పైగా ఆదాయం వస్తున్నా సొంత గది లేకపోవడంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేస్తా నని కోటబొమ్మాళి మార్కెట్‌యార్డు ఇన్‌ఛార్జి కార్యదర్శి కర్రి రామారావు స్పష్టం చేశారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

ప్రమాదాలకు మార్గం

కంచిలి మండల పరిధిలోని గంగివలస గ్రామాన్ని రెండేళ్ల కిందట డీపీఎస్ రోడ్డు అనుసంధానం చేస్తూ రోడ్డు నిర్మించారు. ఇందుకు రూ.1.20 కోట్లు మంజూర య్యాయి. కి.మీ. పొడవు ఉండే ఈ మార్గంలో మూడు చోట్ల పొలాలకు నీరు వెళ్లే విధంగా కల్వర్టులు ఏర్పాటు చేయాల్సి ఉంది. రోడ్డు పూర్తి చేసినా మిగిలిన పని వది లేశారు. ఈ విషయమై ఎంపీడీవో రవికుమార్ మాట్లా డుతూ ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి పనులు పూర్తి చేసేలా చేస్తున్నాం అన్నారు. – న్యూస్‌టుడే, పోలాకి

బీటలు వారింది చూడండి..

నందిగాం మండలం బెజ్జిపల్లి పంచాయతీ సింగుపురం ప్రాథమిక పాఠశాల గదులు బీటలు వారుతుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. కొత్త పాఠశాల భవనం నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. పూర్తి శిథిలావస్థకు చేరకముందే దానిని వేరే చోటకు మార్చాలని ప్రధానోపాధ్యాయులను కోరుతున్నారు. ఈ విష యంపై ఆర్సీఎం అధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుం టామని ఎంఈవో జి.నరసింహులు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

రక్షణ కరవు..

మండల కేంద్రం జలుమూరులోని పశువైద్యశాలకు రక్షణ గోడ లేక ఇబ్బందులు తప్పడం లేదని పలువురు రైతులు పేర్కొంటున్నారు. 2015లో భవనం మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేశారు. రక్షణ గోడ లేకపోవడంతో పలువురు ఇక్కడ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతు న్నట్లు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. దీనిపై ఇన్‌ఛార్జి పశువై ద్యాధికారి ముద్దాడ దీప్తి వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికా రులకు సమస్యను నివేదించామని తెలిపారు. – జలుమూరు, న్యూస్‌టుడే

ఆదమరిస్తే ఆపదే..

మండల కేంద్రమైన కొత్తూరులోని పాలకొండ రహదా రిలో తాగునీటి పథకం సంపులపై సిమెంట్ పలకలు వేయ కుండా వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతు న్నారు. నిత్యం రద్దీగా ఉండే మార్గంలో వీటిని గమనించ కుండా రాకపోకలు సాగించే వారు ప్రమాదాల బారిన పడు తున్నట్లు వాపోతున్నారు. ఈ విషయమును ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాగర్ వద్ద ప్రస్తావించగా పలకలు ఏర్పాటు చేస్తా మని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

ఘనంగా కేంద్రమంత్రి జన్మదిన వేడుకలు

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడు కలు గురువారం టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల్లో తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహిం చారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తెదేపా కార్యాలయాల్లో కేకును కట్ చేసి సందడి చేశారు. అనం తరం వృద్ధులకు పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. –న్యూస్‌టుడే, బృందం

నరసన్నపేటలో కేకు కోస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

కోటబొమ్మాళిలో దుస్తుల పంపిణీ

మెళియాపుట్టిలో తెదేపా నాయకుడు మామిడి సాయి గణేష్, నాయకులు

ప్రభుత్వ న్యాయవాదిగా నియామకం

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా బుద్దుల ఈశ్వర సత్యనారాయణ గు రువారం నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ కార్య దర్శి నుంచి తనకు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పాతపట్నం కోర్టు పరిధిలో 34 సంవత్సరాలుగా న్యాయవాదిగా ఉన్న ఆయన గతంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు.

ప్రశాంతతతోనే విజయం సాధ్యం

పాతపట్నం: మానసిక ప్రశాంతతతోనే విజయం సాధ్యపడుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సమన్వయకర్త బి.ఈశ్వర రావు అన్నారు. పాతపట్నం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఉన్నత భారత్ అభియాన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ కె.చక్రపతి అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. అభియాన్ సమన్వ యకర్త శివరామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ హను మంతునాయక్ పాల్గొన్నారు.

సందడిగా విహారయాత్ర

హిరమండలం మండలంలోని జగన్నా థపురం, కొత్తపేట ఎంపీపీఎస్ పాఠశాల లకు చెందిన విద్యార్థులకు విహార యాత్ర నిర్వహించారు. గ్రామ సమీపంలోని ఉద్యా నవనంలో ఉల్లాసంగా నృత్యాలు చేస్తూ ఆటలాడుతూ ఆనందంగా గడిపారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు వేణు, సింహా చలం, చందు, నర్మద, పీఎంసీ అధ్యక్షుడు వనిత, ఎమ్మార్సీ ఉద్యోగులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, హిరమండలం

మార్పులు గమనించాలి

పోలాకి: ఉపాధి నిధులతో చేపడుతున్న పనులకు సంబంధించి నాణ్యత విషయంలో నిబంధనలు పాటించాలని ఆ పథకం తనిఖీ బృందం అధికారి ముకుందరావు అన్నారు. రాజపురం సమీపంలో కప్పలబంద చెరువు పనులను పరిశీలించి మాట్లాడారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

జలుమూరు, న్యూస్‌టుడే: తడి, పొడి చెత్త వేరు చేసి హరిత రాయబారులకు అందించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవా లని ఎంపీడీవో బి.చిన్నమ్మడు సూచించారు. చిన్నదూగాంలో ఈ విషయంపై ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు.

చైతన్యంతో సద్వినియోగం

మెళియాపుట్టి, హిరమండలం: విని యోగదారులు చైతన్యంగా ఉంటేనే వ్యాపారాల్లో మోసాలను అరికట్టగలమని మాస్టర్ ట్రైనీ ఎల్‌వీ చలం అన్నారు. కర జాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ★ హిర మండలంలో తహసీల్దారు జోగారావు, ఎంఈవో కె.రాంబాబు వినియోగదారుల వారోత్సవ ర్యాలీ నిర్వహించారు. జడ్పీ

చిన్నారులకు అభినందన

కోటబొమ్మాళి: విశాఖపట్నంలో జరిగిన అంతర్రాష్ట్ర కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ఉత్తమంగా నిలిచిన చిన్నారు లను ప్రోత్సాహించడం అవసరమని రాష్ట్ర కళింగ కోమట్ల చైర్మన్ బోయిన గోవిందరా జులు అన్నారు. రజతం, కాంస్యం పత కాలు సాధించిన చిన్నారులు యోగేశ్వర్, సిద్ధార్థ వెంకటేష్, హేమస్వరూప్, మనోజ్ లను ఆయన ప్రశంసించారు.

టీసీ సభ్యుడు పి.బుచ్చిబాబు, ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.

శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

నరసన్నపేట గ్రామీణం: ప్రణాళికాబ ద్ధంగా బోధన చేపట్టి శతశాతం ఉత్తీర్ణత సాధించాలని మండల విద్యాశాఖాధికారి ఉప్పాడ శాంతారావు అన్నారు. ఎస్ఎస్‌సీ వంద రోజుల ప్రణాళికలో భాగంగా సుంద రాపురం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న తరగతులను పరిశీలించారు.

ఎంఎంఎస్ అధ్యక్ష ఎన్నికలో ఉద్రిక్తత

కొత్తూరు, న్యూస్‌టుడే: పాత పట్నం నియోజకవర్గ రాజకీయాల్లో కీలకమైన కొత్తూరు మండల మహిళా సమాఖ్య అధ్యక్ష (ఎంఎం ఎస్) ఎన్నిక తాత్కాలికంగా వాయిదా పడింది. గురువారం నిర్వహించిన ప్రక్రియలో తెదేపా సభ్యుల మధ్య విబేధాలు గురువారం తోపులాటకు దారితీశాయి. కార్యాలయం బయట రెండు వర్గాలు పరస్పరం బాహాబా హీకి దిగడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి సముదాయించారు. దీంతో వెలుగు అధికారులు ఎన్నికను వాయిదా వేసినట్లు ప్రకటించారు. దీనిపై ఎంఎంఎస్ అధ్యక్షురాలు జయమ్మ, ఇతర మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.

కొత్తూరు మండల కేంద్రంలో తెదేపా వర్గాల మధ్య తోపులాట

మహిళల అభ్యున్నతికి సమగ్ర ప్రణాళిక

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్

టెక్కలి, న్యూస్‌టుడే: మహిళల జీవనోపాధి, అభ్యున్నతికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక అమలు చేస్తోందని డీఆర్‌డీఏ పీడీ ఎ.కిరణ్‌కుమార్ అన్నారు. డీపీఎం నారాయణరావు అధ్యక్షతన స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో గురువారం శిక్షణ సదస్సు నిర్వహించారు. సమావేశంలో ఎంపీ డీవో రేణుక, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జగదీశ్, ఉద్యానవనశాఖ అధికారి శంకరదాసు పాల్గొన్నారు.

శిర్డీగిరిపై ప్రత్యేక పూజలు

సాయిపారాయణ భక్తులతో ఆధ్యాత్మిక వేత్తలు

పాతపట్నం: పాతపట్నం శిర్డీ గిరిపై సాయినామ సంకీర్తన త్రిస హస్ర దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. 2017 అక్టోబ రులో సాయి సచ్చరిత్ర పారా యణం ప్రారంభమై బుధవారానికి 3 వేల రోజులు పూర్తవ్వడంతో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాపు తెంబూరు శ్రీదత్త పీఠానికి చెందిన నిర్విషయానంద, నెల్లూరుకు చెందిన ఆధ్యాత్మిక, మనస్తత్వ వేత్త కర్లపూడి కృష్ణ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు.

మారిన పల్లె దారులు

– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

దశాబ్దాల నుంచి సరైన రహదారులు లేని పట్టణ, పల్లె ప్రాంతాలకు కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నరలోనే పక్కా రోడ్లుగా రూపాంతరం చెందాయి. గత ఆరేళ్లుగా అధ్వాన దారుల్లో అవస్థలు ఎదు ర్కొంటున్న వారంతా ప్రస్తుతం సాఫీగా రాకపోకలు సాగిస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవతోనే రూ.కోట్ల వ్యయంతో పనులు జరుగు తున్నాయని ఆనందనం వ్యక్తం చేస్తున్నారు.

★ టెక్కలి నియో జకవర్గంలో కోటబొ మ్మాళి, సంతబొమ్మాళి, నందిగాం, టెక్కలి మండలాల్లో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ. 66.02 కోట్ల విలువైన 643 పనులు పూర్త య్యాయి.

★ గత వైకాపా పాల నలో గ్రామీణ ప్రాంతాల నుంచి మేజర్ పంచాయ తీల వరకు ఎక్కడ చూసినా గుంతల పడిన రోడ్లే దర్శనమిచ్చేవి. వీటన్నింటినీ క్షేత్రస్థాయిలో గుర్తించిన ప్రతినిధులు ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులను సద్వినియోగ పరుచుకునేలా పనులు రూపకల్ప నలు చేసి పూర్తి చేస్తున్నారు. ఓవైపు రహదా రులు వాటికి అనుసంధానంగా మురుగుకాలువ లను నిర్మిస్తున్నారు.

కూటమి పాలనలో గ్రామాలకు కొత్తరూపు

కోటబొమ్మాళి: పాకివలసలో నిర్మించిన రహదారి

టెక్కలి నియోజకవర్గ వివరాలు

మండలం	మంజూరు	నిధులు (రూ.కోట్లు)
టెక్కలి	163	17.10
నందిగాం	223	11.37
సంతబొమ్మాళి	137	19.87
కోటబొమ్మాళి	120	17.68
మొత్తం	643	66.02

సమస్య తీరింది...

గతంలో రహదారుల్లేక రాక పోకలకు చాలా ఇబ్బందులు పడేవారం. ప్రస్తుతం మా గ్రామంలో రహదారులు నిర్మాణ మయ్యాయి. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్యలు కూటమి ప్రభుత్వం పరిష్కారమవుతు న్నాయి.

– దండాసి కమలమ్మ, పాకివలస, కోటబొమ్మాళి మండలం

సమస్యలు..తలెత్తకుండా చర్యలు

గ్రామాల్లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా శాశ్వతంగా రహదారులు, మురుగు కాలువల పనులు నిర్వహించాం. ఇప్పుడిప్పుడే పనులు జోరందుకుంటున్నాయి. రానున్న సంక్రాంతిలోగా మరిన్ని అభివృద్ధి పనులు పూర్తిచేసేందుకు పక్కా ప్రణాళి కతో ముందుకు వెళ్తున్నాం.

- అంజిత్‌కుమార్, లక్ష్మంనాయుడు, సంతోష్‌కుమార్, జేఈఈలు టెక్కలి నియోజకవర్గం

పల్స్‌పోలియో విజయవంతం చేయండి

సారవకోట, ఎల్‌ఎన్‌పేట, న్యూస్‌టుడే: ఈ నెల 21న జరగనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో మేరీ కేథరిన్ ఆదేశించారు. మండలంలోని బొంతు పీహెచ్‌సీని ఆమె ఇతర సిబ్బంది గురువారం పరిశీలించారు. వైద్యురాలు డి.సుధారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో మేరీ కేథరిన్

చెరకు పంట దగ్ధం

నరసన్నపేట, న్యూస్‌టుడే: కిల్లాం గ్రామ శివా ర్లలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో 4.7 ఎక రాల్లో చెరకు పంట అగ్నికి ఆహుతైంది. రైతులు బాణ్న అప్పారావు, రువ్వ రమేష్, గొండు రమణలకు చెందిన చెరకు పంటకు అగ్ని ప్రమాదం సంభవించగా, స్థానిక రైతులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నిం చారు. అప్పటికే పంట కాలి బూడిదైందని రైతులు వాపోయారు. సుమారు రూ.6 లక్షలకు పైగా నష్టం ఉంటుందని పేర్కొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, టెక్కలి.

టెండరు ప్రకటన

రేఖా నెం. 119/2025/బి, తే: 18-12-2025ది

శ్రీకాకుళం జిల్లా, టెక్కలి మండలం, టెక్కలి గ్రామ పంచాయతీనకు ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు-1 నందు తెల్పిన సామాగ్రిని 2025-2026 సం. నందు సప్లై చేయుటకు గాను తే: 26-12-2025 ఉదయం గం.11-00 నుండి మధ్యాహ్నం గం.01-00 వరకు ఈ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద యీ దిగువ సంతకం దారునిచే గానీ లేదా వారి అనుమతి పొందిన ఇతర ఉద్యోగిచే గాని సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. టెండర్ దారులు టెండర్ ధరావత్తు చెల్లించి, టెండర్ షరతులకు లోబడి మాత్రమే టెండర్లలో పాల్గొనవలెను. స్వీకరించబడిన టెండర్లను అదే రోజు మధ్యాహ్నం గం. 02-00లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును..

షెడ్యూలు-1

వ. నెం.	సప్లై చేయవలసిన సామగ్రి వివరములు	సప్లై చేయవలసిన కాలము	చెల్లించవలసిన ధరావత్తు
1)	పి.హెచ్. ఆర్టికల్స్ (బ్లీచింగ్, పొడిసున్నం, మొదలగునవి)	2025-2026 సం.నకు	రూ. 500/-
2)	LED వీధి విద్యుత్ దీపములు మరియు విద్యుత్ సామాగ్రి	2025-2026 సం.నకు	రూ. 500/-
3)	కాంట్రాక్ట్ సిబ్బందికి యూనిఫార్మ్ (ఏకరూప దుస్తులు)	2025-2026 సం.నకు	రూ. 500/-
4)	కాంట్రాక్ట్ సిబ్బందికి సబ్బులు, కొబ్బరి నూనె	2025-2026 సం.నకు	రూ. 500/-
5)	కాంట్రాక్ట్ సిబ్బందికి పాదరక్షలు	2025-2026 సం.నకు	రూ. 500/-
6)	కార్యాలయ నిర్వహణ నిమిత్తం అవసరమైన స్టేషనరీ సామాగ్రి	2025-2026 సం.నకు	రూ. 500/-
7)	కార్యాలయమునకు అవసమైన కంప్యూటర్లు మరియు ప్రింటర్లు	15 దినములు	రూ. 500/-

టెండర్లను ఎట్టి కారణము చూపి గాని చూపకుండా గానీ, వాయిదా వేయుటకు గాని, తిరస్కరించుటకు గాని పూర్తి అధికారం ఈ గ్రామ పంచాయతీనకు మరియు అందులకు సంబంధించిన అధికారులదై యుండును. పూర్తి షరతులు మరియు ఇతర వివరములు కార్యాలయ పని వేళలయందు అడిగి తెలుసుకోవలెను.

సం/- వెంకట శ్రీనివాసరావు.ఏ, M.Com
కార్యనిర్వహణాధికారి (పంచాయతీ కార్యదర్శి)(FAC),
గ్రామ పంచాయతీ, టెక్కలి.

(c) eenadu

శ్రీకాకుళం
•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

సత్తా చాటారు ప్రశంసలు పొందారు

శ్రీకాకుళం నగరంలోని వికాస్ హైస్కూల్‌లో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్.కావ్య (7వ తరగతి), ఎ.చందు, జీవీ హేమంత్ (10వ తరగతి) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్ వేణుగోపాల్, ప్రిన్సిపల్ నిర్మల తదితరులు బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం),

ప్రతిభకు పట్టం

ఆమదాలవలస పట్టణంలోని మున్సిపల్ పాఠశాల లక్ష్మీనగర్‌లో గురువారం ఈనాడు ఆధ్వర్యంలో 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పి.సురేంద్ర (8వ తరగతి), పి.చందు (8వ తరగతి), ఎల్.వినయ్ (10వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.వి.రమణమ్మ, ఉపాధ్యాయులు సీహెచ్.వి.ఎస్.మూర్తి, బి.శ్రీనివాసరావు, కె.వాసుదేవరావు, బి.శ్యాంసుందరరావు, బి.పాపినాయుడు, టి.సూర్యనారాయణ తదితరులు ప్రశంసా పత్రాలు అందించి, బహుమతులు అందించారు.

–న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ఆమె రాణిస్తోంది..!

–న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం, సరుబుజ్జిలి

ఆమదాలవలస నియోజకవర్గంలో స్వయం శక్తి సంఘాల మహిళలు బ్యాంకుల్లో రూ.2 నుంచి రూ.10 లక్షల వరకు రుణాలు పొంది ఇంటి వద్ద వ్యాపారాలు చేసుకుంటూ.. కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. మరో పది మందికి ఉపాధి కల్పిస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

● ఆమదాలవలస తోటాడ కొత్తరోడ్డు వద్ద కుట్టు మిషన్ దుకాణం పెట్టుకున్నాను. యువ చైతన్య సంఘం ద్వారా రూ.లక్ష, శ్రీనిధి ద్వారా రూ. లక్ష, పీఎంఈ రూ.5 లక్షలు రాయితీపై రుణాలు పొందాను. చీరలు, ఇతర సామగ్రి కొనుగోలు చేసి సొంతంగా పని చేయడంతో పాటు 10 మందికి పని కల్పిస్తూ.. కుటుంబాభివృద్ధికి తోడ్పడుతున్నాను. - రేణుక, స్వయం శక్తి సంఘం సభ్యురాలు (తోటాడ)

సంతృప్తిగా ఉంది

సంఘంలో సభ్యురాలిగా రూ. లక్ష, శ్రీనిధిలో రూ.75 వేలు రుణం తీసుకుని ఇంటి వద్దే చేగోడి, మిక్చర్, చుప్పులు, నువ్వు ఉండలతోపాటు ఇతర తిను బండారాలు తయారు చేస్తున్నాను. ఆమదాలవలస, శ్రీకాకుళం ప్రాంతాల్లో దుకాణాలకు అందజేస్తున్నాను. మరో అయిదుగురికి పని కల్పించాను. ఎంతో సంతోషంగా ఉంది. -కంచరాన సుధా (దూసి)

తినుబండారాలు తయారుచేస్తున్న కంచరాన సుధ

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

చాణక్య స్వయం శక్తి సంఘం ద్వారా రూ.60 వేలు రుణం తీసుకుని పిండి మర పెట్టుకున్నాను. స్వయం ఉపాధికి ఆ సొమ్ము ఎంతగానో పనికొచ్చింది. ఇంటి అవసరాలు తీరుతున్నాయి. - బనిశెట్టి పార్వతి (శ్రీనివాసాచార్యులపేట)

మండలం	పంచాయతీలు	సంఘాలు
ఆమదాలవలస	30	1,163
సరుబుజ్జిలి	21	780
బూర్జ	30	1,099
పొందూరు	29	1,719

'స్వయం శక్తి సంఘంలోని మహిళలకు రుణం అందిస్తున్నాం. అంతా సద్వినియోగం చేసుకోవాలని వనితల ఆర్థిక స్వాలంబనకు ఇదో మంచి మార్గం.' అని వెలుగు ఏపీఎం నారాయణరావు తెలిపారు.

యోగాతో ఆరోగ్యం

మాట్లాడుతున్న ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పోలినాయుడు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: యోగా సాధనతో ఆనంద, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలమని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై.పోలినాయుడు అన్నారు. కళాశాలలో గురువారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యుల ఆధ్వర్యంలో ధ్యాన శిబిరం నిర్వహించారు.

తెరపై ఈనాడు

కిన్నెర, సరస్వతి, సూర్య: అవతార్
కీర్తన: ఆంధ్ర కింగ్ తాలూకా
కీర్తిక: గుర్రం పాపిరెడ్డి
మారుతి: మిస్టీరియస్ సన్‌మ్యాక్స్ : మోగ్లీ
ఎస్‌వీసీ(రామలక్ష్మణ): అఖండ 2

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

?: శాలిహుండం రక్షిత నీటి పథకం పైపులైనుకు పగుళ్లు ఏర్పడటంతో వేణుగోపాలపురం వద్ద నీరు వృథాగా పోతోంది. - జోగి సింహాద్రి, వేణుగోపాలపురం, గార మండలం ●: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - చంద్రకళ, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్, గార మండలం – న్యూస్‌టుడే, గార

?: బూర్జ మండలం పాలవలస ఉన్నత పాఠశాల వద్ద ప్రధాన రహదారిలో వేగ నియంత్రికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. - విద్యార్థుల తల్లిదండ్రులు ●: పరిశీలించి చర్యలు చేపడతాం. - ఆర్అండ్‌బీ జేఈ ఆంజనేయనాయక్, ఎం.ప్రవల్లిక ఎస్సై, బూర్జ – న్యూస్‌టుడే, బూర్జ

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే:

?: పుర పరిధిలోని వార్డు సచివాలయాల్లో ఆధార్ కేంద్రాల సేవలు పని చేయడం లేదు - రామకృష్ణ, స్థానికుడు ●: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస

?: రైల్వేస్టేషన్, ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద కుక్కలు సంచారం అధికంగా ఉండటంతో ప్రయాణికులు, స్థానికులు భయాందోళన చెందుతున్నారు. - మోహనరావు, స్థానికుడు ●: కట్టడికి చర్యలు తీసుకుంటాం. - జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

?: శ్రీకాకుళం నగర పరిధి బలగ అయ్యప్ప కాలనీలో పలు చోట్ల వీధి దీపాలు వెలగక రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - స్థానికులు, అయ్యప్ప కాలనీ ●: మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరిస్తాం. - పీవీవీడీ ప్రసాదరావు, కమిషనర్, శ్రీకాకుళం నగరపాలక సంస్థ

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

సులభ పద్ధతిలో మొక్కజొన్న సాగు

డబుల్ మార్కర్ యంత్రంతో మొక్కజొన్న విత్తనాలు వేస్తున్న రైతులు

లావేరు, న్యూస్‌టుడే: ప్రస్తుతం వ్యవసాయం రైతులకు తలకు మించిన భారంగా మారుతుందని రెడ్డీస్ ఫౌండేషన్ సీనియర్ ఏరియా మేనేజర్ పి.తవిటి నాయుడు అన్నారు. గురువారం లావేరు మండలం సూర్యనారాయణపురం గ్రామంలో వరిపంట కోత కోసిన పొలంలో డబుల్ మార్కర్ యంత్రంతో సులభ పద్ధతిలో మొక్కజొన్న విత్తనాలను వేసే పద్ధతిని వివరించారు. దీని వల్ల రూ.7 వేలు ఆదా చేయొచ్చన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సమన్వయకర్త వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

సమైక్య పోరాటానికి సిద్ధం కావాలి

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్న గుత్తేదారులకు వ్యతిరేకంగా సమైక్య పోరాటానికి సిద్ధం కావాలని ఇఫ్టూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వర్లు కోరారు. నగరంలోని అంబేడ్కర్ విజ్ఞాన మందిరంలో గురువారం రిమ్స్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గుత్తేదారులు జీవో ప్రకారం వేతనాలివ్వకుండా కార్మికులను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమైక్య ఉద్యమం చేస్తామని స్పష్టం చేశారు.

నాణ్యత తేల్చి చెప్పడం కష్టంగా మారింది

ఆమదాలవలస పట్టణం: వినియోగదారుల హక్కులు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని జిల్లా ప్రొడక్షన్ కౌన్సిల్ సభ్యుడు ధనంజయరావు అన్నారు. గురువారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. నేడు తయారవుతున్న ఉత్పత్తుల్లో నాణ్యత తేల్చడం కష్టంగా మారిందన్నారు.

అవగాహన ర్యాలీ చేస్తున్న వినియోగదారుల ఫోరం సభ్యులు

పనికిరాని మొక్కలు తొలగించారు

స్పందనకు వందనం

గార, న్యూస్‌టుడే: గార మండలం తూలుగు సచివాలయం వద్ద అసంపూర్తిగా ఉన్న ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి తీగజాతి మొక్కలు అల్లుకున్నాయి. ఈ విషయమై 'ఈనాడు'లో ఈ నెల 11న 'పొదరిల్లు కాదండి' శీర్షికతో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. భవనం చుట్టూ పనికిరాని మొక్కలు, తీగల్ని తొలగించారు.

అమ్మో.. కుక్కలు!

పొందూరులో కుక్కల స్వైరవిహారంతో వాహనదారులు, చిన్నపిల్లలు, వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారు. గుంపులుగా సంచరిస్తున్నాయని, నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు

అధ్వానం.. ఏవీ చర్యలు..!

పొందూరు మండలం మలకాం గ్రామంలోని ప్రధాన కాలువ అధ్వానంగా ఉండటంతో దోమల బెడద అధికంగా ఉందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. నెలలు తరబడి కాలువల్లో పూడికలు తీయక దుర్వాసన వెదజల్లుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి చర్యలు చేపడతామన్నారు. –న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

దోమల బెడద

శ్రీకాకుళం నగర పరిధి రెల్ల వీధిలోని కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగు నీరు ముందుకు పారడం లేదు. దుర్వాసన, దోమలు, ఈగల బెడదతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసాదరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

తుది దశలో వదిలేశారు

పొందూరు మండలం తండ్యాం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆరోగ్య కేంద్రం నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది. తండ్యాంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కూటమి హయాంలో ఆరోగ్య కేంద్రం పూర్తి చేయాలని కోరారు. ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. –న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

మురుగుతో తిప్పలు

జి.సిగడాం మండలం నాగులవలస ప్రధాన వీధిలో మురుగునీరు నిలిచి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నీటి పథకం నుంచి వచ్చేనీరు రహదారిపైకి చేరుతుండటంతో ఈ సమస్య తలెత్తింది. ఎంపీడీవో రామకృష్ణ వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, జి.సిగడాం

రోడ్డు ప్రమాదంలో గాయాలు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని కిన్నెర థియేటర్ సమీపంలో గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి వి.పాపారావు ఎదురుగా వస్తున్న మరో వాహనాన్ని తప్పించబోయి పడిపోయారు. తలకు బలమైన గాయం కావడంతో స్థానికులు 108 వాహనంలో కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై ఇమంది శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో మరో ఇద్దరికి ..

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం రాగోలు కూడలి వద్ద బుధవారం రాత్రి ఫ్లెక్సీలు కడుతుండగా కన్నేపల్లి తిరుపతిరావు (కిశోర్), నక్క ప్రసాద్ విద్యుదాఘాతానికి గురి కావడంతో గాయాలయ్యాయి. స్థానికులు వారిని జెమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని ఎస్సై కె.రాము తెలిపారు.

చోరీ కేసులో వ్యక్తి అరెస్టు

రణస్థలం, న్యూస్‌టుడే: చోరీ కేసులో వేముల శివశంకర్‌ను అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. తెలంగాణలోని మిర్యాలగూడకు చెందిన ఈయన ఇటీవల కోష్ట గ్రామంలో చోరీకి యత్నిస్తుండగా స్థానికులకు పట్టుబడ్డాడు. ఇతనిపై చాలా ప్రాంతాల్లో సుమారు ఎనిమిది చోరీ కేసులున్నట్లు తెలిపారు.

సాగునీరు విడుదల.. జి.సిగడాం: రబీ పంటకు మడ్డువలస కుడి ప్రధాన కాలువ ద్వారా సాగునీరు విడుదల చేసినట్లు మడ్డువలస ఎంఆర్‌పీ ఏఈఈ రాజశేఖర్ అన్నారు. జి.సిగడాం మండలంలో మడ్డువలస కుడి ప్రధాన కాలువ ద్వారా 3 వేల ఎకరాలకు మూడు విడతలుగా అందిస్తామన్నారు.

అంగన్‌వాడీల పాత్ర కీలకం

చరవాణులు అందుకున్న అంగన్‌వాడీ సిబ్బందితో ఎమ్మెల్యే గొండు శంకర్, నాయకులు, అధికారులు

గార, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్‌వాడీ సిబ్బంది పాత్ర కీలకమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం సీడీపీవో శోభారాణి ఆధ్వర్యంలో సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. అరకొర వసతులతో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ● చెత్త సేకరణకు సంబంధించి 14 ట్రాక్టర్లను పంచాయతీలకు అప్పగించే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్పీ నాయుడు సేవలు ఎనలేనివి

ఎస్పీ నాయుడు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: పేదల వైద్యుడిగా, సామాజికవేత్తగా ఎస్పీ నాయుడు ప్రజలకు అందించిన సేవలు ఎనలేనివని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఎస్పీ నాయుడు జయంతి సందర్భంగా గురువారం శ్రీకాకుళం నగరంలోని ఫాజుల్‌బేగ్‌పేట కూడలి వద్ద ఆయన విగ్రహానికి తెదేపా నేత రమేష్, వివిధ పార్టీల నాయకులు కిల్లి కృపారాణి, పి.సింధూర, ఎస్.ఉమామహేశ్వరి, కె.రామ్మోహనరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు.

విద్యుత్తును పొదుపుగా వినియోగించండి

కలెక్టరేట్(శ్రీకాకుళం), శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్తును పొదుపుగా వినియోగించాలని ఈపీడీసీఎల్ ఈఈ యోగేశ్వరరావు కోరారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూర్యఘర్ పథకంపై అవగాహన కల్పించారు.

పేరు మార్పు తగదు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు నియంత పాలనను గుర్తు చేస్తున్నాయని కాంగ్రెస్‌పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు వ్యతిరేకంగా గురువారం పట్టణంలోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించి, నిరసన తెలిపారు.

ఘనంగా మహా లింగార్చన

అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో గురువారం శివ పంచాయతన సహిత మహాలింగార్చన నిర్వహించారు. ప్రధానార్చకుడు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా క్రతువు జరిగింది. భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

● **ధనుర్మాస పూజలు..** శ్రీకాకుళం సాంస్కృతికం: శ్రీకాకుళం నగరంలోని పలు దేవాలయాల్లో ధనుర్మాసోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ● అరసవల్లిలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజలో మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

● **హుండీ ఆదాయం రూ.20 లక్షలు..** గార: గార మండలం శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రంలో గురువారం హుండీల్లో కానుకలు లెక్కించారు. 170 రోజులకు రూ.20,05,150 ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు.

అంబేడ్కర్ ఆదర్శనీయుడు

జి.సిగడాం, న్యూస్‌టుడే: అంబేడ్కర్ అందరికీ ఆదర్శనీయుడని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. జి.సిగడాం మండలం మెట్టవలస గ్రామంలో నూతన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. బడుగు, బలహీన వర్గాలతోపాటు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన మహనీయుడని కొనియాడారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పేదలకు బియ్యం, బట్టలు, నిత్యావసరాలు అందించారు. ● మెట్టవలస పంచాయతీ పాలకండ్యాం కూడలి వద్ద ఆర్అండ్‌బీశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కాలువ పనులను గురువారం ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు గురువారం పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్యశాఖ హెచ్‌ఐవీ పరీక్ష మొబైల్ వాహనాన్ని పరిశీలించారు.

గరిమెళ్లకు నివాళి

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని కేంద్ర గ్రంథాలయంలో గురువారం గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్వాతంత్య్ర సమర యోధుడు గరిమెళ్ల సత్యనారాయణ వర్ధంతి, స్మారకోపన్యాసం నిర్వహించారు. అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో గ్రంథాలయ విభాగం సహాయ ప్రొఫెసర్ కె.శ్రీనివాసరావు, సాహితీ స్రవంతి కన్వీనర్ కె.శ్రీనివాసులు గరిమెళ్ల స్మారక ఉపన్యాసంలో స్వాతంత్య్ర ఉద్యమంలో గరిమెళ్ల నిర్వహించిన పాత్ర, నిస్వార్థ సేవలను కొనియాడారు.

సామాజిక బాధ్యత అవసరం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: పేదలు, వృద్ధులు, నిరాశ్రయులకు సామాజిక బాధ్యతగా సాయమందించడంలో ముందుండాలని డీఎల్‌ఎస్ఏ కార్యదర్శి కె.హరిబాబు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని కార్యాలయంలో గురువారం ఎన్జీవోలు, బ్యాంకుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆర్థిక, సామాజిక అసమానతలను రూపుమాపడానికి ఆశ్రమాల్లో వృద్ధులకు, అవసరమైన వారికి సహకారం అందించాలని కోరారు.

రెడ్డీస్ ఫౌండేషన్ సహకారంతో పీహెచ్‌సీ ఆధునికీకరణ

లావేరు, న్యూస్‌టుడే: జిల్లాలోని పీహెచ్‌సీ, సీహెచ్‌సీల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి కె.అనిత అన్నారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో లావేరు మండలం మురపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆధునికీకరించారు. గురువారం రెడ్డీస్ ఫౌండేషన్ బృందంతో కలిసి పునఃప్రారంభించారు.

బొంబేడయింగ్ since 1879
స్టాకిస్టు మానస శ్రీకాకుళం 29వ వార్షికోత్సవ సేల్
15% సంపూర్ణ వస్త్రశ్రేణిపై డిస్కౌంట్ స్పెషల్ ఆఫర్
19 & 20 డిసెంబర్ 2 రోజులు మాత్రమే
కింగ్‌సైజ్ డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 2899
క్వీన్‌సైజ్ డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 2099
మీడియం డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 1799
60% డిస్కౌంట్
సింగల్ బెడ్‌షీట్స్ 3 కొనండి కేవలం రు.1000లు మాత్రమే
ప్యాంట్ బిట్స్ 1.30 మీ. 3 కొనండి కేవలం రు.1000లు మాత్రమే
పిల్లో 1కొనండి 1ఉచితం రు.799ల టర్కిష్‌టవల్ రు.299లు మాత్రమే
రు.360ల పిల్లో కవర్సు పెయిర్ 1కొనండి 1ఉచితం
డోర్‌మ్యాట్స్‌పై 50% డిస్కౌంట్
రు.149ల హ్యాండ్‌టవల్ రు.79లు మాత్రమే
సుందరం / శ్రీమాన్ లుంగీ 2కొనండి 1ఉచితం
గమనిక: ప్రత్యేక స్కీములున్న వాటికి 15% డిస్కౌంట్ వర్తించదు.
ది బొంబేడయింగ్ ప్రెస్టేజియస్ షోరూమ్ మానస
SBI ఎదురుగా, జి.టి.రోడ్, శ్రీకాకుళం. ఫోన్: 223530

మహాసభల విజయవంతానికి పిలుపు

జి.సిగడాం, న్యూస్‌టుడే: విశాఖలోని డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు సీఐటీయూ అఖిల భారత మహాసభలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలాకి ప్రసాదరావు, ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెలమల రమణ జి.సిగడాం మండలం బాతువ గ్రామంలో గురువారం పోస్టర్లను ఆవిష్కరించారు. సభను విజయవంతం చేయాలన్నారు.

గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న సభ్యులు

ఏటా కోతలు.. కనిపించని చేతలు

– న్యూస్‌టుడే, లావేరు

ఎచ్చెర్ల నియోజకవర్గం పరిధిలోని లావేరు, రణస్థలం మండలంలోని పలు చోట్ల కాజ్‌వేలు ఉప్పొంగి రాకపోకలకు ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఏటా ఇవి కోతకు గురై.. రోడ్లు సైతం కొట్టుకుపోతున్నా.. అధికారులు, పాలకులు పరిశీలించడమే తప్ప పట్టించుకున్న దాఖలాలు లేవు.

● లావేరు మండలం జాతీయ రహదారి అదపాక కూడలి నుంచి గుర్రాలపాలెం గ్రామాల మధ్య ఉన్న పెద్దగెడ్డ కాజ్‌వే పూర్తిగా దెబ్బతింది. ఇటీవల వర్షాలకు రహదారి సుమారు 50 మీటర్ల మేర కోతకు గురైంది. కంకర వేసి తాత్కాలిక పనులు చేపట్టి చేతులు దులుపుకొన్నారు. పొందూరు, జి.సిగడాం మండలాలకు చెందిన పలు గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు.

కోతకు గురైన చోట కంకర వేసి తాత్కాలిక మరమ్మతులు చేస్తున్న అధికారులు

● రాయిలింగారిపేట గ్రామానికి సమీపంలో ఉన్న కాజ్‌వే గతేడాది సగానికిపైగా కోతకు గురైంది. ఎక్కడైతే కొట్టుకుపోయిందో ఆ చోట తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. మిగిలిన చోట ఎలాంటి పనులు చేపట్టకుండా వదిలేశారు.

● రణస్థలం మండల పరిధి సంచాం, పాతర్లపల్లి, పున్నానపాలెం, కొచ్చెర్ల తదితర గ్రామాల సమీపంలోని కాజ్‌వేలు తక్కువ ఎత్తులో ఉండటంతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టడం తప్ప శాశ్వత పనులు చేయడం లేదని ఆయా గ్రామాలు ప్రజలు వాపోతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం...

అదపాక, గుర్రాలపాలెం గ్రామాల మధ్య కాజ్‌వే మరమ్మతులకు సంబంధించి రూ.2.20 కోట్లు, రణస్థలం నుంచి రాజాం వెళ్లే రహదారి మరమ్మతులకు రూ.4 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాం. నిధులు మంజూరైతే పనులు ప్రారంభిస్తాం. - ఎం.ఆంజనేయరాజు, ఏఈఈ, రహదారులు, భవనాలశాఖ

పెద్దకర్మ
స్వర్గీయ శ్రీమతి నౌపడ అనసూయ దేవి గారి యొక్క
19-12-2025 శుక్రవారం 10వరోజు
20-12-2025 శనివారం 11వ & 12వ రోజు
శ్రీకాకుళం లోని మా స్వగృహమునందు జరుపబడును, కావున తెలియపరచడమైనది.
ప్లాట్ నెం: 7-10-101/22D, ప్రకాష్ నగర్ కాలనీ శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532001

స్వర్గీయ శ్రీమతి నౌపడ అనసూయ దేవి గారు
W/o లేటు శ్రీ నౌపడ కోటేశ్వరరావు గారు
జననం: 16-05-1934 మరణం : 10-12-2025
సెల్ : 94402 86989, 94403 47636
ఇట్లు
కుమారుడు : శ్రీ డా॥ నౌపడ రామ్ గోపాల్
కోడలు : శ్రీమతి నౌపడ వాసంతి
నౌపడ ఈశ్వర్ మల్లిక్ - తనూజ - చరణ్యశ్రీ
నౌపడ ఈశ్వర్ దీపక్ - సింధూర - విరాన్ష్ ఆదిత్య
అల్లుడు & కుమార్తె : శ్రీమతి & శ్రీ కె.పి. పట్నాయక్ - గిరిజ
అల్లుడు & కుమార్తె : శ్రీమతి & శ్రీ వెంకటేష్ బాబు - వనజ
మరియు కుటుంబ సభ్యులు

(c) eenadu

నాడు ఊకదంపుడు మాటలు
నేడు ఊరటనిచ్చే చేతలు
పేదలకు అనువుగా గృహాల నిర్మాణం

ఊరందూరు జగనన్న లేఅవుట్‌లో అసంపూర్తిగా నిర్మాణాలు

ప్రాంతం	సేకరించిన ఎకరాలు	మంజూరైన ఇళ్లు	స్థానికులకు ఇచ్చినవి	స్థానికేతరులకు ఇచ్చినవి
చిందేపల్లి	407	10,500	2020	8480
ఊరందూరు	175	4,650	1,430	3,220

న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి, ఏర్పేడు: అవి కాలనీలు కాదు.. ఊళ్లు అంటూ జగనన్న కాలనీలపై ఊకదంపుడు ప్రచారం చేసుకున్న నాటి వైకాపా ప్రభుత్వం పట్టుమని పది ఇళ్లు కూడా నిర్మించలేకపోయింది. పాలకుల అనాలోచిత నిర్ణయం కారణంగా లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి అయిష్టత చూపారు. తాజాగా పేదల ఆశలకు తగినట్లుగా.. ఇళ్ల నిర్మాణానికి అనువుగా స్థలాలు అందుబాటులోకి తీసుకొచ్చేలా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

ఏర్పేడు మండలం చిందేపల్లి, శ్రీకాళహస్తి మండలంలోని ఊరందూరు గ్రామాల సమీపంలో భారీగా భూసేకరణ చేపట్టడంతో పాటు వేల సంఖ్యలో గృహ నిర్మాణాలు ప్రారంభించారు. ఇక్కడ పట్టాలు పొందిన వారిలో ఎక్కువగా స్థానికేతరులే ఉన్నారు. తిరుపతి, రేణిగుంట ప్రాంతాల వారికి చిందేపల్లిలో, తొట్టంబేడు, శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల వారికి ఊరందూరులో లబ్ధి కలిగించేలా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో పెద్ద ఎత్తున భూములు సిద్ధం చేసినా నిజమైన లబ్ధిదారులు అక్కడ పట్టాలు తీసుకునేందుకు ఆసక్తిని కనబరచకపోవడం విశేషం.

ఆశల.. ఆనందం..

తాజాగా అమరావతిలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులో జగనన్న కాలనీల్లో గృహప్రవేశాలు చేసేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపకపోవడానికి ప్రధాన కారణం స్థానికేతరులకు ఎక్కువగా పట్టాలు ఇవ్వడమేనని కలెక్టర్ వెంకటేశ్వర్ సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. లబ్ధిదారుల ఆశలకు తగ్గట్టుగా సమీపంలో స్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. దీంతో లబ్ధిదారుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. అదీ వీలైనంత సత్వరం చేపట్టేలా చర్యలు చేపట్టాలంటూ స్పష్టం చేయడం గమనార్హం. అవసరమైతే టిడ్కో తరహాలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సూచించారు.

పొదుపు మహిళల ఇళ్లలో సంతోషం
తొలి మెగా జాబ్‌మేళాలో 117 మంది ఎంపిక

నియామకపత్రాలతో యువతీయువకులు, పక్కన అధికారులు

పొదుపు మహిళల ఇంట్లో ఆనందం వెల్లి విరిసింది. పట్టణ పేదరిక నిర్మూలనసంస్థ (మెప్మా) అధ్వర్యంలో తొలిసారిగా తిరుపతి నగరపాలిక, గూడూరు, పుత్తూరు, నాయుడుపేట, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, వెంకటగిరి పురపాలికల్లోని మహిళా సంఘాల కుటుంబ సభ్యుల కోసం మెగా ఉద్యోగ మేళాను గురువారం నిర్వహించారు. తిరుపతిలోని కచ్ఛపి ఆడిటోరియంలో కార్యక్రమం జరిగింది. 20 బహుళజాతి సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశాయి. 454 మంది నిరుద్యోగ యువతీయువకుల అర్హతలను పరిశీలించి ఎంపికైన 117 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. **- న్యూస్‌టుడే, తిరుపతి(నగరపాలిక)**

ఇంకెన్నాళ్లీ ఉత్తుత్తి ప్రయోగాలు
పాఠశాల, ఇంటర్ స్థాయిలో కనిపించని శోధన

ఓ కళాశాలలోని ప్రయోగశాలలో కనిపిస్తున్న ఖాళీ బల్లలు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ప్రపంచమంతా శాస్త్ర, సాంకేతిక రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్నా మన విద్యావ్యవస్థలోని లోపాలు మాత్రం మారడం లేదు. పాఠశాల, ఇంటర్ స్థాయిలో విద్యార్థులు కనీసం ప్రయోగశాలల ముఖం చూడకుండానే ఉన్నత విద్య వైపు పరుగులు పెడుతూ ఆవిష్కరణల్లో పాతాళంలో ఉంటున్నారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల సైన్స్ ల్యాబ్‌లను పరిశీలిస్తే అదే కళ్లకు కడుతోంది.

- సైన్స్ విద్యార్థులకు ఇంటర్, డిగ్రీ స్థాయిలో ప్రయోగ పాఠాలు తప్పనిసరి. భౌతిక, రసాయన, జీవ, వృక్ష శాస్త్రాల్లో ప్రయోగపూర్వకంగా నేర్చుకొనే పాఠ్యాంశాలే ఎక్కువగా ఉంటాయి. ఇంటర్‌స్థాయిలో ప్రయోగశాల గదులు బోర్డులకే పరిమితమవుతున్నాయి. లోపల ఖాళీ టేబుళ్లు, పగిలిపోయిన సీసాలు, బూజు పట్టిన పరికరాలే కనిపిస్తున్నాయి. అడపాదడపా జరిగే సైన్స్ ప్రదర్శనల్లో కొనుక్కొచ్చినవే ఉంటున్నాయి.

జిల్లాలోని ఉన్నత పాఠశాలలు:	659
విద్యార్థులు:	1.26 లక్షలు
జూనియర్ కళాశాలలు	185
విద్యార్థులు:	59,472
తితిదే విద్యాసంస్థలు:	7
విద్యార్థులు:	7,674

తితిదేలోనూ సమస్యలే

తితిదే విద్యాసంస్థల్లో వేలసంఖ్యలో విద్యార్థులు ఉన్నారు. తగిన సంపత్తి ఉన్నా నిర్వహణ లోపాలు వెంటాడుతున్నాయి. ల్యాబ్‌లు ఉన్నా ప్రయోగాల విషయంలో ప్రోత్సాహం కరవైందని, పూర్తిస్థాయిలో పరికరాలు, రసాయనాలు లేవని చెబుతున్నారు. నిధుల కొరత లేని నేపథ్యంలో తితిదే ఆధ్వర్యంలో అధునాతన కేంద్రీయ ప్రయోగశాల నిర్మిస్తే మేలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

తనిఖీలు శూన్యం

విద్యాశాఖ అధికారుల తనిఖీలు నామమాత్రంగా మారడంతో సైన్స్ ప్రయోగశాలల నిర్వహణపై ఎవరికీ పట్టింపులేకుండా పోయింది. విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలు జరుగుతున్నాయా? లేదా? కావాల్సిన ముడిసరకులు, రసాయనాలు అందుబాటులో ఉన్నాయా? లేవా? వంటివి ఎవరూ పట్టించుకోవడం లేదు.

90% కళాశాలల్లో అదేతీరు

జిల్లాలోని విద్యాసంస్థల్లో పదిశాతం వరకే ప్రయోగశాలలు కొంతవరకు నిర్వహిస్తున్నాయని, మిగతా పాఠశాలలన్నీ వాటికి నీళ్లు వదిలేసినట్లు తెలుస్తోంది. 'న్యూస్‌టుడే' పరిశీలనలో బోర్డులు, టేబుళ్లు, నాలుగు సీసాలు మాత్రమే కనిపించాయి. పాఠశాలలు, జూనియర్ కళాశాలలు సైన్స్ ప్రాక్టికల్స్‌కు ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వడం లేదు. రెండో ఏడాదిలో 30 మార్కులు చొప్పున ఉన్నా మాయచేస్తున్నారు. చాలా కళాశాలల్లో సరైన ల్యాబ్ పరికరాలు, అందుకు ఉపయోగించే రసాయనాలు కనిపించట్లేదు. ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థులకు ప్రయోగాలంటేనే తెలియని పరిస్థితి నెలకొంది. యాజమాన్యాలు రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేసినా బట్టీ చదువులకు పరిమితం చేస్తున్నాయి. పైపెచ్చు ప్రాక్టికల్స్ మార్కుల పేరుతో బెదిరింపులకు దిగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

ప్రపంచ స్థాయి నగరంగా తిరుపతి
కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు

సమావేశంలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు

ఈనాడు- తిరుపతి: ప్రపంచ స్థాయి నగరంగా తిరుపతిని తీర్చిదిద్దాలన్నది తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తిరుమలలో జీవవైవిధ్యం పెంపునకు కృషిచేస్తామని ఆయన తెలిపారు. కొండపై పచ్చదనం పెంచుతామన్నారు. అమరావతిలో గురువారం చివరిరోజు జరిగిన కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

- కుప్పంలో సంతానోత్పత్తి పెంపునకు నూతనంగా వివాహమైన దంపతులకు కౌన్సెలింగ్ ఇస్తున్నామని సీఎం వెల్లడించారు. ఉగాదికి ఇందుకు సంబంధించి పాలసీ తీసుకొస్తామన్నారు.
- కొన్ని నిబంధనలతో క్యాన్సర్ బాధితులకు పింఛన్ రావడంలేదని తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్ సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఇన్‌ఛార్జి మంత్రి నేతృత్వంలో కమిటీని వేసి అలాంటి వారికి పింఛన్ ఇవ్వాలని కోరగా చంద్రబాబు అంగీకరించారు.
- తిరుపతి జిల్లాలో నేరాలు ఎందుకు పెరిగాయో లోతుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు.

అక్రమానికి బాటేసి.. ఇసుక మింగేసి

నాయుడుపేట మండలం చిగురుపాడు సమీపంలో గురువారం ఇసుక మాఫియా దౌర్జన్యంగా పొక్లెయినర్‌తో పొర్లుకట్టను ధ్వంసం చేసి స్వర్ణముఖి నదిలోకి అక్రమంగా దారి ఏర్పాటు చేసింది. దగ్గరలో ఉన్న కాంక్రీటు రెడి మిక్సర్ ప్లాంట్ల యాజమానులతో అక్రమ రవాణాదారులు ఒప్పందం చేసుకుని ఇక్కడి నుంచి రేయింబవళ్లు భారీగా ఇసుక తరలిస్తున్నారు. గతంలో పలుమార్లు రైతులు కలెక్టర్, ఆర్డీవోలకు ఫిర్యాదు చేశారు. వారు స్పందించి ఇసుక కోసం ఏర్పాటు చేసిన దారులను పూడ్పించారు. తాజాగా గురువారం వీఆర్వో గ్రామానికి వచ్చి గతంలో ఏర్పాటు చేసిన దారులు పూడ్చినట్లు స్థానికుల నుంచి స్టేట్‌మెంట్ తీసుకున్నారు. ఆ తరువాత గంటకే అక్రమార్కులు వచ్చి జేసీబీతో పొర్లుకట్టలను ధ్వంసం చేశారు. యథేచ్ఛగా దారులు ఏర్పాటు చేసి ఇసుక తరలిస్తున్నారు. **-న్యూస్‌టుడే, నాయుడుపేట**

పల్లె ఖజానా గలగల

పంచాయతీలకు నిధుల విడుదల
ఉమ్మడి జిల్లాకు రూ.60.76 కోట్లు

చిత్తూరు, తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: పంచాయతీల అభివృద్ధికి కేంద్రం నిధులు విడుదల చేసింది. వాటిని రాష్ట్ర ప్రభుత్వం 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలకు కేటాయించింది.

1427 పంచాయతీల ఖాతాల్లో..

కేంద్రం 2025-26 ఆర్థిక సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం నిధులు తొలి విడతగా మంజూరు చేసింది. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని 1,470 పంచాయతీలకు 1,427 పంచాయతీల్లో ఖాతాల్లో రూ.60,76,53,679 జమ చేశారు. వీటిలో అన్ టైడ్ నిధులను విద్యుత్తు ఛార్జీలు, ఎల్ఈడీ దీపాల నిర్వహణ, సీసీ రోడ్ల నిర్మాణం, శ్మశాన వాటికల అభివృద్ధితో పాటు ఇతర అవసరాలకు వినియోగించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. టైడ్ నిధులు 50 శాతం పారిశుద్ధ్యం, మిగిలిన 50 శాతం తాగునీటి అవసరాలకు వెచ్చించాలని స్పష్టం చేసింది. ఈ నిధులతో అభివృద్ధి పనులు ఊపందుకునే అవకాశం ఉంది.

చిత్తూరు జిల్లా వివరాలివీ..

పంచాయతీలు:	774
వచ్చిన నిధులు:	రూ.32.24 కోట్లు
సాధారణ నిధి (అన్‌టైడ్):	రూ. 12.90 కోట్లు
టైడ్ నిధి కింద:	రూ. 19.35 కోట్లు
జమైన పంచాయతీలు:	744
మిగిలినవి:	30 (గతంలో ఎన్నికలు జరగనవి)

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే): నేరుగా వచ్చే భక్తులకు 12 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. బుధవారం శ్రీవారిని 66,389 మంది భక్తులు దర్శించుకున్నారు.

యువతకు టెలికాం నైపుణ్యంలో శిక్షణ

తిరుపతి (కపిలతీర్థం), న్యూస్‌టుడే: బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో టెలికాం నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి జీఎం రమేష్ తెలిపారు. ఐటీఐ పూర్తిచేసిన, డిప్లొమా చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. ఆసక్తి గల యువత హైదరాబాద్‌లోని ఆర్‌టీటీసీ కార్యాలయంలో ప్రత్యక్షంగా లేదా వెబ్‌సైట్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, విద్యార్హత ధ్రువపత్రాలు, బ్యాంకు పాస్‌బుక్, పాస్‌ఫొటోలు సమర్పించాలని ఆయన సూచించారు.

- **శిక్షణ అంశాలు :** వైర్‌లెస్, బ్రాడ్‌బ్యాండ్, ఆప్టికల్ ఫైబర్ టెక్నీషియన్ తదితర కోర్సులు
- **ప్రారంభం :** ఈనెల 22వ తేదీ నుంచి బ్యాచ్‌ల వారీగా శిక్షణ.
- మరిన్ని వివరాలకు www.rttchyd.bsnl.co.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలి.

104FM Tirupati
104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

పుత్తూరు, న్యూస్‌టుడే

పంట తీపి.. ప్రతిఫలం చేదు..
నష్టాల్లో చెరకు రైతులు

రాష్ట్రంలో ఏ జిల్లాలో లేనన్ని చక్కెర కర్మాగారాలు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉండేవి. కానీ తదనంతర కాలంలో చాలా వరకు మూత పడటంతో రైతులు రోడ్డున పడ్డారు. వేరే దిక్కు లేక ఇతర పంటల వైపు మళ్లుతున్నారు.

అప్పులు తెచ్చి సాగు చేస్తున్నా..

అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టినా చెరకు పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. ఏటా పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ప్రభుత్వాలు ధర కల్పించడంలో విఫలమవుతున్నాయి. ఫలితంగా చాలా మంది రైతులు సాగుకు దూరం అవుతున్నారు.

రికవరీ వస్తేనే ధర..

ప్రభుత్వం ప్రకటించిన ధర రైతుల కష్టానికి సరిపోవడం లేదు. గతేడాది టన్ను రూ.3151 కాగా, ఈ ఏడాది రూ.3,290గా ప్రకటించారు. ఏడాదికి టన్నుకు రూ.139 పెంచారు. కానీ కూలీ, ఎరువులు, పెట్టుబడి ఖర్చులు పెరగడంతో రైతులు కుదేలవుతున్నారు. దీనికి తోడు 9.5 శాతం రికవరీ వస్తేనే ఆ ధర చెల్లిస్తున్నారు. లేకపోతే ధరలో వ్యత్యాసం చూపుతున్నారు.

మూతపడిన చిత్తూరు చక్కెర కర్మాగారం

ఉమ్మడి జిల్లా రెండు దశాబ్దాల క్రితం వరకు చెరకు సాగు విస్తీర్ణంలో ముందుండేది. తర్వాత కొత్తరకం విత్తనాలు అందుబాటులోకి రాకపోవడంతో కర్మాగారాలు మూతపడ్డాయి.

మిగిలింది ఒక్కటే..

చిత్తూరు, గాజులమండ్యం వద్ద ఎస్వీ చక్కెర కర్మాగారాలు, బీఎన్‌కండ్రిగ వద్ద మయూరి, నిండ్ర వద్ద నేతమ్స్, పుంగనూరులో వాణి కర్మాగారం మూతపడ్డాయి. ప్రస్తుతం జిల్లా రైతులు పంటను ఎస్ఆర్‌పురం మండలం నెలవాయి వద్దనున్న ఎస్ఎన్‌జే కర్మాగారానికి తరలిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇది ఒక్కటే దిక్కు. సరిహద్దు ప్రాంతాల్లోని రైతులు పంటను ఏజెంట్ల ద్వారా తమిళనాడు తరలిస్తున్నారు. దీంతో ధరలు రావడం లేదు.

ఉమ్మడి జిల్లా వివరాలు..

సంవత్సరం	విస్తీర్ణం (వేల హెక్టార్లు)	దిగుబడి (లక్షల టన్నులు)
2020-21	9,900	8.19
2021-22	10,200	8.26
2022-23	9670	7.88
2023-24	7430	6.18
2024-25	6500	4.70

శిల్పాన్ని చెక్కి.. జీవితాన్ని మలచి

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: భారతీయ పురాతన కళకు ప్రాణం పోస్తూనే జీవితాన్ని మలచుకునే అవకాశాన్ని యువతకు కల్పిస్తోంది తితిదే శిల్ప కళాశాల. హిందూ ఆలయాల సంస్కృతిని కాపాడుతూ.. సమాజంలో భక్తిభావాన్ని పెంపొందించాలనే సంకల్పంతో తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) 1960లో శ్రీవేంకటేశ్వర సంప్రదాయ ఆలయ శిల్ప శిక్షణ సంస్థ (శిల్ప కళాశాల) పేరుతో దీన్ని ప్రారంభించింది. నాటి నుంచి కళా సంపదకు.. సంప్రదాయ కళలకు ఇది పుట్టినిల్లుగా విరాజిల్లుతోంది. ఎందరో యువ కళాకారులను అక్కున చేర్చుకొని నిపుణులుగా తీర్చిదిద్దుతోంది.

- మొదట నాలుగేళ్ల వ్యవధితో కోర్సు ప్రారంభించారు. 1986 నుంచి రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ సంస్థ పర్యవేక్షణలో ఏటా పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్నారు.

ప్రస్తుత కోర్సులు: ఆలయ నిర్మాణం, సుధా శిల్పం, దారు శిల్పం, లోహ శిల్పం, సంప్రదాయ చిత్రలేఖనం, కలంకారి చిత్రలేఖనంపై కోర్సులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ చేరిన విద్యార్థులకు ఉచిత శిక్షణ, వసతి సదుపాయం ఉంటుంది.

ప్రవేశం పొందగానే ప్రోత్సాహం

ప్రతి విద్యార్థి పేరిట బ్యాంకులో తితిదే ఈవో సంయుక్త ఖాతాతో కలిపి రూ.లక్ష నగదు మొదటి ఏడాదిలో ప్రవేశం పొందిన వెంటనే డిపాజిట్ చేస్తారు. ఈ మొత్తాన్ని నాలుగు సంవత్సరాల కోర్సు పూర్తి అయిన తర్వాత బ్యాంకు వడ్డీతో కలిపి రూ.1.40 లక్షలు విద్యార్థుల ఉపాధి కోసం అందజేస్తారు.

- విద్యార్థులను నాలుగో సంవత్సరంలో దక్షిణ భారతదేశ ఆలయ సందర్శన పేరిట విజ్ఞాన యాత్రలకు తీసుకెళ్తారు. ఆలయాల విశేషాలతో పాటు శిల్పాలు ఎలా చెక్కారు.. నిర్మించారు.. అనే అంశంపై అవగాహన కల్పించే రీతిలో ఆచార్యులు ఉపదేశిస్తారు.

ఉపాధి, ఉద్యోగాలు తథ్యం.. – వెంకటరెడ్డి, శిల్ప కళాశాల ప్రిన్సిపల్

కళాశాలలో ఇప్పటి వరకు వెయ్యి మంది వరకు చదవగా వారందరూ పలు రంగాల్లో స్థిరపడ్డారు. వంద మంది దేవాదాయ శాఖలో, 30 మంది తితిదే ఇంజినీరింగ్ విభాగంలో 50 మంది శ్వేతలో పనిచేస్తున్నారు. 120 మంది దేవాలయ నిర్మాణ గుత్తేదారులుగా, 15 మంది సినీ సెట్టింగ్స్ విభాగంలో ఉన్నారు. విదేశాల్లో 20 మంది ఉద్యోగ అవకాశాలు పొందారు.

విద్యుత్తు సేవల్లో.. 18వ స్థానం
ఐవీఆర్ఎస్ సర్వేలో వెల్లడి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో ఆ శాఖ వెనుకబడింది. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో ఆ శాఖ సేవలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహించి వినియోగదారులు, రైతులకు నేరుగా ఫోన్లు చేసి అభిప్రాయాలు తెలుసుకుంటోంది. ఈ క్రమంలో ఎక్కువమంది సమస్యలు తెలియజేశారు.

ఎందులో.. ఏ స్థానం..

మీకు నిరంతర సరఫరా జరుగుతోందా?:	18
విద్యుత్తు సిబ్బంది అందుబాటులో ఉన్నారా?:	03
ఇంటికి నాణ్యమైన విద్యుత్తు అందుతుందా?:	16

ఇద్దరు నోడల్ అధికారులు..

నవంబరులో చేపట్టిన సర్వేలో 71.6 శాతం మంది మాత్రమే సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో జిల్లా 18వ స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో సంతృప్తి శాతం పెంచేలా ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ ప్రణాళిక రూపొందించారు. జిల్లాకు ప్రత్యేకంగా ఇద్దరు నోడల్ అధికారులను నియమించారు. వీరు డివిజన్ల వారీగా ఇంజినీర్లు, ఉద్యోగులకు అవగాహన కల్పిస్తారు.

ఈ ప్రాంతాల్లో అధ్వానం..

తిరుపతి సర్కిల్ పరిధిలోని ఏర్పేడు సెక్షన్ పరిధిలో అసంతృప్తి ఎక్కువగా ఉంది.

ఇక్కడ పర్వాలేదు..

తిరుపతి, చంద్రగిరి, చిన్నగొట్టిగల్లు, బుచ్చినాయుడుకండ్రిగ, కేవీబీపురం, గూడూరు, సూళ్లూరుపేట తదితర అనేక సెక్షన్ల పరిధిలో 80 నుంచి 90 శాతం సంతృప్తి స్థాయి నమోదైంది.

కన్నీటి వీడ్కోలు

కీ॥శే॥ శ్రీ ఓబులు వెంకట్రామి రెడ్డి గారు

మహోన్నత మార్గదర్శకత్వంతో ప్రేమ, ఆప్యాయత, అనురాగాలతో మమ్ములను ఆదరించి, మా మనస్సులలో చెరగని ముద్రవేసి, మా ఉన్నతికి కారకులైన మా ఇంటి దైవం శ్రీ ఓబులు వెంకట్రామి రెడ్డి గారు 18-12-2025వ తేది గురువారం మధ్యాహ్నం స్వర్గస్థులైనారు. తదుపరి వీరి దహనక్రియలు 19-12-2025వ తేది శుక్రవారం మధ్యాహ్నం 12 గం॥లపైన మా స్వగ్రామం నడింపల్లి, పెద్దమల్లెల గ్రామం, రొంపిచెర్ల మండలం, చిత్తూరు జిల్లా నందు జరుగునని తెలియజేయడమైనది. శోకతప్త హృదయాలతో ...

కుమారులు - కోడళ్ళు
ఓబులు రెడ్డప్పరెడ్డి - హిమ బిందు
ఓబులు నాగభూషణ రెడ్డి - ప్రేమలత

సోదరులు : రామచంద్రా రెడ్డి, రాజా రెడ్డి
బావమరిది : కంభం రామచంద్రా రెడ్డి
మనుమరాండ్రు : వేద, శ్రేయ, షమిత, వర్షిత

మరియు ఆత్మీయ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

(c) eenadu

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లోకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కుల్లో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

మాట రాకపోయినా.. కలంకారీగా

☛ నైపుణ్యంతో కళకు ప్రాణం

కళాకారుడు బాలసుబ్రహ్మణ్యం

ఈ కళలో చిన్న పొరపాటు తప్పిదం జరిగితే దాని రూపం మారిపోతుంది. అలాంటిది పుట్టుకతో మూగ. సాధించాలన్న తపన ఉంటే ఏ రంగంలోనైనా అద్భుతాలు సాధించవచ్చని నిజం చేసి చూపుతున్నాడు శ్రీకాళహస్తికి చెందిన కలంకారీ కళాకారుడు బాలసుబ్రహ్మణ్యం. చిన్నప్పటి నుంచి బొమ్మలు వేయాలన్న ఆసక్తిని కలంకారీ చిత్రాల వైపు ఆకర్షించింది. మొదట డిజైన్లతో తయారీకి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఎన్నో చిత్రాలకు జీవం పోస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును పొందుతుండటం విశేషం.

దేవతా రూపాలకు జీవం

తీగలు, చిలుకలు, సుందర చిత్రాలు వేస్తూ వచ్చిన బాలసుబ్రహ్మణ్యం ప్రస్తుతం దేవతామూర్తుల చిత్రాలపై దృష్టిసారించారు. వినాయకుడు, సూర్యనారాయణమూర్తి, రాధాకృష్ణులు, భగవద్గీత ఉపదేశం, మహాభారత, రామాయణ సన్నివేశాల మట్టలకు జీవం నింపుతున్నారు. ఆయన కుంచె నుంచి జాలువారుతున్న కలంకారీ చిత్రాలకు డిమాండ్ ఉండటంతో మరిన్ని చిత్రాల తయారీలో నిమగ్నమయ్యారు. హస్త కళలకు కాణాచిగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి కలంకారీ కళాకారుల జాబితాలో స్థానం సంపాదించుకున్నారు. రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రతిభ ప్రదర్శించి పురస్కారం సొంతం చేసుకోవడమే లక్ష్యంగా బాలసుబ్రహ్మణ్యం సాగుతున్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

బాలసుబ్రహ్మణ్యం కుంచె నుంచి జాలువారిన సూర్య నారాయణుడి రూపం

వేధింపుల ఆచార్యుడికి తిరిగి బాధ్యతలు

తిరుపతి (ఎస్వీయూ): ఎస్వీయూ సైకాలజీ విభాగం ప్రొఫెసర్ విశ్వనాథరెడ్డిని తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. ఆ విభాగం విద్యార్థినులు ర్యాగింగ్, తదనంతర వేధింపులపై గతనెలలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు ఒత్తిళ్ల నేపథ్యంలో టీసీలు తీసుకుని వెళ్లిపోయారు. ప్రభుత్వం తీవ్రంగా పరిగణించడంతో విశ్వనాథరెడ్డిని సస్పెండ్ చేసిన వర్సిటీ పాలకులు తదుపరి ఆదేశాలనుసారం నడుచుకుంటామని రాష్ట్ర ఉన్నత విద్యామండలికి అప్పట్లో నివేదించారు. అంతలో విచారణ కమిటీ వేయడం, ఆయనపై నిషేధాన్ని ఎత్తివేయడం వంటివి చకచకా జరిగిపోయాయి. తాను ఏ తప్పూ చేయలేదని విశ్వనాథరెడ్డి లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వగా విచారణ కమిటీ ఆయనపై నిషేధం ఎత్తివేత సిఫార్సు చేసినట్లు సమాచారం. ఈ నెల 16న ఆయనకు అనుకూలంగా ఉత్తర్వులు జారీచేయగా విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మళ్లీ జరిగినప్పటి నుంచి ఓ ఉన్నతాధికారి వెనకేసుకు రావడం, విచారణకు అడ్డుతగలడంపై అప్పట్లోనే విద్యార్థి సంఘాలు మండిపడ్డాయి. పోలీసు కేసు విచారణ దశలో ఉండగానే సస్పెన్షన్ ఎత్తివేయడంతో కేసు నీరుగారినట్లేనన్న విమర్శలున్నాయి. దీనిపై వీసీ నరసింగరావును సంప్రదించగా కమిటీ నివేదిక ప్రకారం నడుచుకున్నామని, రెక్టార్, రిజిస్ట్రార్‌లతో సంప్రదించి విశ్వనాథ్‌రెడ్డిపై నిషేధం ఎత్తివేసినట్లు పేర్కొన్నారు. ఆరోపణలపై విచారణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఛాంపియన్‌గా నిలిచేందుకు శ్రమిస్తూ..

ఏర్పేడు, న్యూస్‌టుడే: తిరుపతి ఐఐటీ వేదికగా జరుగుతున్న స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థులు పోటాపోటీగా తలపడుతున్నారు. గురువారం టెన్నిస్ పోటీలు ప్రారంభం కాగా చదరంగం పోటీలు నాలుగో రౌండ్‌కు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో చదరంగంలో ఐఐటీ ఖరగ్‌పూర్ అగ్రస్థానంలో నిలవగా ఐఐటీ ముంబయి, ఇండోర్‌లు ద్వితీయ, కాన్పూర్, వారణాసి, గువాహటి, పాట్నా ఐఐటీలు తృతీయస్థానంలో ఉన్నాయి. ఛాంపియన్‌గా నిలిచేందుకు ఐఐటీ క్రీడాకారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో నవంబరులో నిర్వహించిన వివిధ కోర్సుల సెమిస్టర్ పరీక్షా ఫలితాలను అధికారులు గురువారం విడుదల చేశారు. బి.ఫార్మసీ 2, 4 7 సెమిస్టర్లు, మూడు సంవత్సరాల ఎల్‌ఎల్‌బీ కోర్సుకు సంబంధించిన ఆరో సెమిస్టర్, ఎల్ఎల్ఎం నాలుగో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేశామని, వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ చూడాలని సూచించారు.

డీడీఈ ఫలితాల వెల్లడి

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ దూరవిద్య విభాగానికి సంబంధించి ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన ఎమ్మెస్సీ జువాలజీ (ప్రీవియస్, ఫైనల్), ఎంఏ ఫిలాసఫీ (ఫైనల్) పరీక్ష ఫలితాలను గురువారం విడుదల చేశారు. పూర్తి వివరాలను వర్సిటీ వెబ్‌సైట్ చూడాలని విభాగం అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

నేడు ఇంటర్ పరీక్షలపై సమీక్ష

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: మార్చిలో జరగనున్న ఇంటర్ పరీక్షలకు సంబంధించి శుక్రవారం తిరుచానూరు సమీపంలోని ప్రైవేటు పాఠశాలలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, బోధనా సిబ్బంది, పరీక్షా కేంద్రాల బాధ్యులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆర్ఐఓ రాజశేఖర్‌రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణ అంశాలపై ఆర్‌జేడీ పి.సురేష్‌బాబు, బి.చాణక్యుడు హాజరై దిశానిర్దేశం చేస్తారన్నారు.

ఎర్రచందనం స్వాధీనం

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: ఏపీ టాస్క్‌ఫోర్స్ బలగాలు శ్రీకాళహస్తి మండలం ఆదవరం పరిధిలోని తీర్థపాలకోన వద్ద గురువారం నిర్వహించిన దాడుల్లో ఆరు ఎర్రచందనం దుంగలు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితుడిది కర్ణాటక రాష్ట్రంగా గుర్తించారు. దాడుల్లో ఆర్ఐ సాయిగిరిధర్, రిజర్వు ఎస్సై మహేశ్వరనాయుడు, ఎఫ్‌బీవో దామోదరరావు బలగాలు పాల్గొన్నాయి.

ఈ ఏడాది శిక్షణ పూర్తిచేసుకున్న బ్యాచ్

ఫాదర్ల శిక్షణ కేంద్రం పలమనేరుకు ప్రత్యేకం

పలమనేరు, న్యూస్‌టుడే: పలమనేరులోని క్రైస్తవ శిక్షణ కేంద్రం దశాబ్దాలుగా అలరారుతోంది. దక్షిణ భారత్‌లో ఇది మొదటిదని చెబుతారు. టీఎస్‌అగ్రహారం రోడ్డు పక్కన ఉన్న బంగ్లాలో ఏటా 50 మందికి 'ఫాదర్' శిక్షణ ఇచ్చి క్రైస్తవ సంస్థలకు ప్రతినిధులుగా పంపుతుంటారు. 1949లో పట్టణంలో సెయింట్ లూయిస్ ఫ్రైయిరీస్ ఫాదర్ బంగ్లా ఏర్పాటైంది. బ్రిటిష్‌కాలంలో ఇక్కడి చర్చి, బంగ్లాల్లో నాటి కలెక్టర్లు, అధికారులు సేద తీరేవారు. తర్వాత ఫాదర్లకు శిక్షణ ఇవ్వడానికి గురుకులం ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు వేలాదిమంది శిక్షణ పొందారు. కనీసం పదేళ్ల వయసు ఉన్నవారికి ఇక్కడ మూడేళ్లు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తారు. 2012లో సెయింట్ లూయిస్ జూనియర్ కళాశాలను ఇదే ఆవరణలో స్థాపించారు. ప్రజలకు చేసే సేవను దేవుని సేవగా భావిస్తామని ఫాదర్ స్లీవారెడ్డి పేర్కొన్నారు.

ఎక్కడున్నా ఇక్కడే ఖననం

శిక్షణ పొందినవారు ప్రపంచంలో ఎక్కడున్నా చనిపోయిన తరువాత తమను ఇక్కడే ఖననం చేయాలని కోరుకుంటారు. దానికోసం ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించారు.

నిఫ్ట్ కోర్సులతో ఉన్నత అవకాశాలు

తిరుపతి (భవానీనగర్): నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) ద్వారా యువతకు ఉన్నత భవిష్యత్తు అవకాశాలు ఉన్నాయని అసిస్టెంట్ ప్రొఫెసర్లు నరేష్, వెంకటేష్ తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. 2026 అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని, ఫ్యాషన్ డిజైన్, టెక్స్‌టైల్ డిజైన్, యాక్సెసరీ డిజైన్ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. అండర్ గ్రాడ్యుయేషన్‌లో చేరాలంటే పది లేదా ఇంటర్ ఉత్తీర్ణులు, పీజీకి డిగ్రీ పూర్తిచేసిన వారు అర్హులన్నారు.

గ్రావెల్ భూముల్లో గద్దల గాట్లు

కోట మండలంలోని ఊనుగుంటపాలెం గ్రావెల్ అక్రమ తవ్వకాలకు చిరునామాగా మారింది. సాగరమాల పేరుతో అడ్డదారిన తవ్వకాలు జరుగుతున్నాయి. గూడూరు- దుగరాజపట్నం రహదారి నుంచి ఊనుగుంటపాలెం గ్రామం పొలిమేర వరకు ప్రజలు రాకపోకలు సాగించలేని పరిస్థితి. ప్రభుత్వ, అసైన్‌మెంట్ భూములను సైతం కొందరు కొనుగోలు చేసి దర్జాగా తవ్వేస్తున్నారు. చిట్టమూరు మండలం మెట్టు, వాకాడు మండలంలోని కొండాపురం వడ్డిపాలెం వద్దా ఇదే పరిస్థితి నెలకొంది. గూడూరు గ్రామీణ మండలం గాంధీనగర్, చిల్లకూరు మండలంలోని కలవకొండ తదితర ప్రాంతాల్లో భూములు లోయలను తలపిస్తున్నాయి. గనుల శాఖ ఏడీ శ్రీనివాసరావును వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. - న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

అంతర్జాతీయ కబడ్డీ రెఫరీగా శ్రీదేవి

వెంకటగిరి: ఖేలో ఇండియా కబడ్డీ రెఫరీగా కోమటి శ్రీదేవి ఎంపికయ్యారు. జనవరిలో నిర్వహించే అంతర్జాతీయ కబడ్డీ పోటీలకు ఏపీ నుంచి శ్రీదేవిని అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఇండియా ఎంపిక చేసింది. డమన్ డయ్యూ, దాద్రానగర్ హవేలీలో వచ్చే నెల 5 నుంచి 11 వరకు నిర్వహించే పోటీలకు రెఫరీగా వ్యవహరిస్తారు.

క్రమశిక్షణ చర్యలకు ఆదేశాలు

చిత్తూరు (సంతపేట), న్యూస్‌టుడే: పలు మార్గాల్లో హైలెవల్ వంతెనల పనుల్లో అవకతవకల ఆరోపణలపై 11 మంది ర.భ.శాఖ అధికారులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వీరిలో ఒకరు ఉద్యోగ విరమణ చేశారు.

జేబీ శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

కేక్ కోస్తున్న జేబీ శ్రీనివాస్, చిత్రంలో నరసింహయాదవ్, రవినాయుడు, ఊకా విజయకుమార్, మురళీకృష్ణారెడ్డి తదితరులు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నాయకుడు జేబీ శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను గురువారం కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక కపిలతీర్థం రోడ్డులోని కార్యాలయానికి భారీఎత్తున తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన కేక్ కోసి అభిమానులకు పంచిపెట్టారు. నగరంలో పలుచోట్ల అన్నదానం, వైద్య, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. పులివర్తి వినీల్, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఉపమేయర్ ఆర్సీ మునికృష్ణ, తాతయ్యగుంట ఆలయ ఛైర్మన్ మహేష్‌యాదవ్, పి.మురళీకృష్ణారెడ్డి, దంపూరి భాస్కర్‌యాదవ్, చిన్నంగారి రమణ, ఊకా విజయకుమార్, రఘురామ్, తోటవాసు, విజయ్, జనసేన నాయకులు రాజారెడ్డి, సుభాషిణి, కిరణ్‌రాయల్, మునిరామయ్య పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తుకు.. బలమైన పునాది

గాదంకి ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న మానసిక నిపుణురాలు కె.కృష్ణతేజ

● విద్యార్థుల ఆరోగ్యం, జ్ఞాపకశక్తికి మానసిక వికాస, ఆరోగ్య, పరిరక్షణ కౌన్సిలర్ల నియామకం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో వినూత్న బోధనా పద్ధతులు ప్రవేశపెడుతోంది. విద్యార్థులకు విద్యతోపాటు వృత్తి నైపుణ్యాలు, మానసిక ఒత్తిడి, ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు సైకాలజిస్టులను నియమించింది. ఆరు నుంచి పదో తరగతి చదివే పిల్లలకు వీరు శిక్షణ ఇస్తారు.

జిల్లా వ్యాప్తంగా నిపుణులు, వారు చూసే మండలాలు

నిపుణులు	మండలాలు
ఎస్ తేజోవతి	ఆర్సీ పురం, వెంకటగిరి, డక్కిలి, రేణిగుంట
కృష్ణతేజ	పాకాల, దొరవారిసత్రం, నాయుడుపేట, తడ
ఎస్.క్రాంతికుమార్	గూడూరు, చిల్లకూరు, కోట, ఓజిలి
పి.ఏడుకొండలు	ఏర్పేడు, తొట్టంబేడు
ఎ.శోభారాణి	తిరుపతి అర్బన్, శ్రీకాళహస్తి, పెళ్లకూరు, కేవీబీపురం
బి.భాగ్యశ్రీ	తిరుపతి, చంద్రగిరి, యర్రావారిపాలెం
జి.పవన్ కల్యాణ్	చంద్రగిరి, కేవీబీపురం, తడ, సూళ్లూరుపేట

విద్యార్థులకు నేర్పే అంశాలు

● విద్యార్థుల శక్తిసామర్థ్యాల అంచనా, వృత్తినైపుణ్య కోర్సులు నేర్పడం. ● వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన ● మంచి మార్కుల సాధనకు ప్రణాళికలు ● ఉపాధ్యాయులు, పెద్దలతో అనుసరించాల్సిన నడవడిక ● బాలికలకు ఆత్మరక్షణలో శిక్షణ ● చరవాణుల నష్టాలు తెలపడం ● యోగా సాధన అలవాటు చేయడం ● బృంద చర్చల ప్రాధాన్యం, నాయకత్వ లక్షణాలు, అభ్యసన నైపుణ్యాల పెంపు ● జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి మెలకువలు నేర్పడం ● మానసిక ఆరోగ్యంపై అవగాహన ● లక్ష్యాన్ని సాధించడానికి ప్రణాళికల రూపకల్పన ● పదో తరగతిలో మంచి మార్కుల సాధనకు మార్గనిర్దేశం ● చదివిన అంశాలు మననం చేసుకోవడం ● ఒత్తిడిని, బలహీనతలను అధిగమించడం ● దినచర్య ప్రాధాన్యం, ఆరోగ్యకరమైన ఆహారం

సౌరశక్తి.. మత్స్యకారుల యుక్తి

పులికాట్ సరస్సులో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు బోటులో టార్చిలైట్, రేడియో, చరవాణి రీఛార్జి కోసం సౌర పలకలు ఏర్పాటు చేసుకున్నారు. వేటకు వెళ్లినపుడు సౌర పరికరంతో చాలా ఉపయోగాలున్నాయని తడ మండలం వాటంమేడుకు చెందిన మత్స్యకారుడు శివాజీ తెలిపారు. - ఈనాడు, తిరుపతి

అదనపు సన్నిధి గొల్లల పోస్టుల ఏర్పాటు శుభపరిణామం

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో అదనపు సన్నిధి గొల్లల పోస్టులు ఏర్పాటు చేయాలనే తితిదే ధర్మకర్తల మండలి నిర్ణయం శుభపరిణామమని అఖిలభారత యాదవ మహాసభ తిరుమల అధ్యక్షుడు శీనుయాదవ్ హర్షం వ్యక్తంచేశారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర యువత అధ్యక్షుడు శంకర్ యాదవ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. పని ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్న సన్నిధి గొల్లలకు ఊరటనిస్తుందని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, తితిదే బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి

మాట్లాడుతున్న డీఈవో కేవీఎన్‌కుమార్

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చిగురువాడ వద్దనున్న ప్రైవేట్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ, రీచ్‌గ్లోబల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. 'మత్తుపదార్థాలకు దూరంగా ఉండటం -ఒత్తిడి వద్దు ఆత్మవిశ్వాసమే ముద్దు' అనే అంశంపై వక్తలు మాట్లాడారు. రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ డా.రమేష్‌నాథ్ లింగుట్ల, డా.రత్నశేఖర్ తదితరులు మాట్లాడారు. డా.మానస, డిప్యూటీ డీఈవో ఇందిరాదేవి, ఐటీసెల్ అధికారి ధనంజయనాయుడు, ఎస్ఎస్ ఎస్‌వో చంద్రశేఖర్‌నాయుడు, సురేష్, సుధాకర్, దేవారాజులు, ఎంఈవోలు పద్మజ, శంకరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంట్లో ఎంత మంది.. ఏం చేస్తారు?

■ పక్కాగా కుటుంబ ఏకీకృత సర్వే

గూడూరు, నాయుడుపేట, న్యూస్‌టుడే: గ్రామ, పట్టణాల్లో నివాసం ఉన్న ప్రతి కుటుంబ, ప్రతివ్యక్తి సమాచారాన్ని ఏకీకృత కుటుంబ సర్వే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వివరాలు సేకరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు తమకు నిర్దేశించిన ఇళ్లకు వెళ్లి కుటుంబాల ఆర్థిక, సామాజిక విద్య, ఉద్యోగ వివరాలను యూనిఫైడ్ సర్వే యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఈ సమాచారంతో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను సక్రమంగా అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు.

సరి చేసే అవకాశం

వైకాపా ప్రభుత్వంలో జరిగిన కుటుంబ మ్యాపింగ్ విధానం సరిగా లేకపోవడంతో అనేక మంది అర్హులకు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందే అవకాశం లేకుండా పోయింది. దీన్ని పరిశీలించి మ్యాపింగ్ చేయని కుటుంబాలను మళ్లీ చేయనున్నారు. ఇల్లు సొంతందైతే అందుకు సంబంధించిన దస్త్రాలు, ఇంటి పన్ను రసీదులు నమోదు చేస్తారు. కుటుంబంలో ఎంత మంది ఉన్నారు? వారి ఆస్తుల వివరాలు, విద్యార్హతల మార్కుల జాబితాలు, ఇతర దస్త్రాలను సేకరించి అప్‌లోడ్ చేస్తారు. సెల్‌ఫోన్‌కు వచ్చే ఓటీపీ ద్వారా ఈకేవైసీ కూడా చేయనున్నారు. వీటి ఆధారంగా కుటుంబ లబ్ధి కార్డులు జారీ చేయనున్నారు.

సర్వేకు సిద్ధమవుతున్న సచివాలయ సిబ్బంది

జిల్లాలో సర్వే వివరాలు	
మండలాలు	34
గ్రామాలు	1051
పట్టణాలు	07
కుటుంబాలు	3.23 లక్షలు

వచ్చే నెల 12 వరకు

జిల్లాలో గురువారం నుంచి వచ్చే నెల 12వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహించనున్నారు. సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఇప్పటికే ప్రారంభించారు. సర్వే చేసే విధానంపై మండల పరిషత్, పుర కార్యాలయాల్లో ఉద్యోగులకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సర్వే భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడుతుందని సూళ్లూరుపేట డివిజన్ డీడీ జాలిరెడ్డి తెలిపారు.

తెదేపా నేత మృతికి సంతాపం

నారాయణవనం: జిల్లా తెదేపా సీనియర్ నేత, సింగిరికోన ఆలయ ఛైర్మన్ పి.గుణవంతరావు (72) మృతికి పలువురు నేతలు సంతాపం తెలిపారు. గురువారం నియోజకవర్గ తెదేపా కార్యక్రమాల సమన్వయకర్త శంకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హేమలత ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గుణవంతరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న శంకర్‌రెడ్డి

EENADU Classifieds

EDUCATION
LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

HEALTH & CARE
PAEDIATRIC
శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పుట్టిన బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
చంద్రగిరి-తిరుపతిలో అంతర్భాగంగా గ్రేటర్ తిరుపతిలో కలవబోతున్న చంద్రగిరి టౌన్‌లో ఒకవైపు కాలేజ్ మరొకవైపు అమ్మవారి టెంపుల్‌కి దగ్గరలో 100 అడుగుల రోడ్డుకు TUDA అప్రూవల్స్ లేఅవుట్ నందు వెంటనే హౌస్, అపార్ట్‌మెంట్ కట్టుకునే PLOTS అమ్మబడును. 9505502346.
పుత్తూరు - నగరి మునిసిపాలిటీలో తక్షణమే ఇల్లు కట్టుకోవడానికి తక్కువ ధరకే రెసిడెన్షియల్/ కమర్షియల్ ప్లాట్స్ అమ్మబడును. మధ్యవర్తులు లేరు. ✆ 99515 17335.

TO LET
చిత్తూరు టాణాకు సమీపంలో తిరుత్తణి మెయిన్ రోడ్డులో 4 షాపులు 18.5 X 27.5 (2 షాపులు), 20 X 35 (1 షాపు) & 13.5 X 14.5 (1 షాపు) బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 99451 00777, 88808 71111.

JOBS
Wanted Retired Persons, Business Persons, Homemakers for Reputed Company in Tirupati. Qua: Inter to MBA, Age: 30 to 65 ✆ 76750 95860
E-KART M/F . Q: Inter, Any Degree, Salary: 15,000/-, Online Available. Cell: 9014120139.
తిరుపతిలో అగరబత్తి తయారుచేసే కంపెనీ నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన ఆఫీస్ స్టాఫ్ మరియు అనుభవం కలిగిన డ్రైవర్ కావలెను. 90002 62278
వార్డెన్ (మేల్) వాచ్‌మెన్, ఆయాలు వెంటనే కావలెను. మాతృశ్రీ హైస్కూల్, తిరుపతి. రైల్వేకాలనీ. ✆ 94407 29853.

(c) eenadu

తిరుపతి
•తిరుపతి • చంద్రగిరి

శ్రీవారిని దర్శించుకున్న మంత్రి నారాయణ

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ గురువారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న మంత్రికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. తెదేపా ఎమ్మెల్యే బొండా ఉమా, చిత్ర నిర్మాతలు ఏఎం రత్నం, దిల్‌రాజు, సినీనటుడు గంటా రవితేజ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

నగదు లెక్కింపు యంత్రం వితరణ

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయానికి గురువారం కెనరాబ్యాంకు ప్రతినిధులు నగదు లెక్కింపు యంత్రాన్ని కానుకగా అందజేశారు. డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ మునిచెంగల్రాయులు తదితరులు పాల్గొన్నారు.

సెలవులో ఉన్న వైద్యులకు నోటీసులు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ఏడాదికి పైగా అనధికార సెలవుల్లో ఉన్న వైద్యులకు కార్యాలయ డైరెక్టర్ రఘునందన్ గంబీర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 15 రోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎస్వీ వైద్య కళాశాలకు చెందిన ఇద్దరు అసోసియేట్, 8 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లకు వీటిని పంపారు.

నిఘా వైఫల్యాలేల శ్రీనివాసా..!

భక్తులకు తప్పని కష్టాలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నగరంలోని తితిదే వసతిగృహాలు, అలిపిరి తనిఖీ కేంద్రం, ఆలయాల వద్ద నిఘా, భద్రతా వైఫల్యంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా సిబ్బంది నిర్లక్ష్య ధోరణిని భక్తులు ఎండగడుతున్నారు. ఆలయాల వద్ద విజిలెన్స్ సిబ్బంది పేరుకే విధులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సరిగా తనిఖీ చేయకపోవడంతో భద్రత అంశంలో నిర్లక్ష్యం కనిపిస్తోందంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులతో సమన్వయం చేసుకోవాల్సిన విజిలెన్స్ విభాగం ఆదిశగా అడుగులు వేయకపోవడంలోని వైఫల్యాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది.

సమస్యలు ఇలా..

❖ వసతి కేంద్రాల వద్ద భక్తులకు సంబంధించిన సెల్‌ఫోన్లు, వస్తువుల చోరీ ఘటనలు ఇటీవల ఎక్కువగా చోటుచేసుకున్నాయి. ఒక్కోసారి సర్వం కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారు. తిరుగు ప్రయాణం కోసం దాతలపై ఆధారపడాల్సిన దుస్థితి ఎదురవుతోంది.

❖ అలిపిరి కాలిబాట మార్గంలో ఇటీవల కొందరు పారిశుద్ధ్య సిబ్బంది మాంసాహారం భుజించడం సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం కావడంతో విమర్శలు గుప్పించారు. ఆ మార్గంలో పలు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, ప్రైవేటు దుకాణదారులు సిగరెట్లు, గుట్కా తదితర నిషేధిత వస్తువులు అమ్ముతున్నట్లు భక్తులు పేర్కొంటున్నారు.

❖ అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద సరైన తనిఖీలు లేక అన్యమత చిహ్నాలుగల వాహనాలు, డ్రోన్లు తిరుమలకు చేరుకోవడం, మద్యం మత్తులో వాహనాలు నడపడం, విజిలెన్స్ సిబ్బందిపైనే గొడవలకు దిగడం వంటి ఘటనలు ఉన్నాయి.

❖ నూతనంగా భూదేవి కాంప్లెక్స్ పార్కింగ్ సమీపంలో మద్యం ఖాళీ సీసాలు దొరకడం, మాంసాహారం భుజించిన ఆనవాళ్లు తనిఖీల డొల్లతనాన్ని స్పష్టంగా చెబుతున్నాయి.

❖ తితిదేలో ఐపీఎస్ స్థాయి సీవీఎస్‌ఓతో పాటు వీజీవోలు, ఏవీఎస్‌ఓలు మరింత పర్యవేక్షణ పెంచాలని, సిబ్బంది నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలంటూ భక్తులు విన్నవిస్తున్నారు.



మానస విహార వద్ద వ్యక్తి చిత్రాన్ని గీస్తున్న విష్ణు

అతను బొమ్మ గీస్తే ఆశ్చర్యం మనవంతు

మాసిన గడ్డం.. తలపై సిగ.. భుజానికో సంచి.. ఒంటిపై నిక్కరు టీషర్ట్.. 35 ఏళ్లకు పైగా వయసు.. అతి సామాన్యమైన ఆహార్యంతో కనిపించే అతని కళానైపుణ్యం మాత్రం అబ్బురం. పదంటే పది నిమిషాల్లో అతని చేతులు మాయచేస్తాయి. మనల్ని సంభ్రమాశ్చర్యంలో ముంచెత్తుతాయి. తిరుపతిలోని ప్రకాశంరోడ్డులోని మానస విహార్ వద్దకు వచ్చిన ఆయన అక్కడ కూర్చున్న వారిలో ఒకరి బొమ్మను పెన్సిల్‌తో గీసి అతని చేతిలో పెట్టారు. దాన్నిచూసిన ఆవ్యక్తి ఆనందంలో మునిగిపోయారు. అద్భుతంగా ఉందంటూ ప్రత్యేకంగా అభినందించారు. అక్కడున్న మరికొందరు తమ ముఖారవిందాన్ని కర్బన స్కెచ్‌తో గీయించుకోవడానికి ఎగబడగా అతను ఓపిగ్గా వారి ప్రతిరూపాన్ని గీసి వారి చేతుల్లో పెడుతూ కనిపించారు. 'న్యూస్‌టుడే' అతన్ని పలకరించగా తన పేరు విష్ణు అని, కేరళ రాష్ట్రం త్రిసూర్ జిల్లా కోర్టివాసినిలో ఉంటున్నట్లు చెప్పారు. త్రిసూర్‌లోని ఫైన్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థిగా పరిచయం చేసుకున్నారు. ఇంటర్మీడియట్ చదువుతుండగా గురువు సురేష్ వద్ద పెన్సిల్ ఆర్ట్ నేర్చుకున్నట్లు వెల్లడించారు. దాదాపు 15 సంవత్సరాలుగా సాధన చేస్తున్నట్లు చెప్పారు. మనుషులు, జంతువులు, పక్షులు, ప్రకృతి సౌందర్యాన్ని చూసిన వెంటనే నిమిషాల్లో చిత్రం వేసే నైపుణ్యాన్ని సంపాదించినట్లు వెల్లడించారు. దక్షిణభారతంలో పర్యటిస్తూ ఇలాంటి చిత్రాలు గీయడం హాబీగా మార్చుకున్నట్లు వెల్లడించారు. **- న్యూస్‌టుడే, తిరుపతి (బైరాగిపట్టెడ)**

అమ్మవారిని దర్శించుకున్న జస్టిస్ దుప్పల వెంకటరమణ

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారిని గురువారం మధ్యప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకటరమణ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయం వద్ద డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఆలయ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవల్లిపుత్తూరు శ్రీశఠగోప రామానుజ జీయర్ వేరుగా అమ్మవారిని దర్శించుకున్నారు. సూపరింటెండెంట్ రమేష్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

విజేతలతో సిల్వర్‌ఓక్స్ ప్రిన్సిపల్ జె.శిరీష, పీఈడీ హరికృష్ణ, ఉపాధ్యాయిని లావణ్య

బహుమతులు అందుకున్న వారితో ప్రతిభా విద్యాలయ హెచ్‌ఎం బొమ్మి మిల్టన్, ఉపాధ్యాయిని సజీదా

పోటీతత్వంతోనే రాణింపు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులు పోటీతత్వంతో రాణించి ఉన్నతంగా ఎదిగేందుకు ప్రతినిత్యం సాధన అవసరమని కొమండూర్ విద్యా సంస్థల ఛైర్మన్ కేవీఎస్ వాసు, ప్రతిభా విద్యాలయ హెచ్ఎం బొమ్మి మిల్టన్ పేర్కొన్నారు. గురువారం 'ఈనాడు- ఈటీవీ ఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో 7, 8, 9, 10 తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయి. సిల్వర్‌ఓక్స్‌లో డి.కీర్తన, (ప్రథమ), సి. నితేష్‌రెడ్డి, జె.లీలావినోదిని.. ప్రతిభ విద్యాలయలో సి.సుదీప్, ఐ. హేమంత్, కె.పవనశ్రీలు మొదటి మూడుస్థానాల్లో నిలవగా వీరికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

ధ్యానంతో మానసిక ఆరోగ్యం

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: యోగా, ధ్యానంతో మానసిక, శారీరకంగా ఆరోగ్యంగా ఉండొచ్చని మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారిణి పల్లవి పేర్కొన్నారు. రామానుజపల్లిలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం పాఠశాల విద్యార్థులు, అంగన్వాడీ చిన్నారులకు యోగా, ధ్యానంపై శిక్షణ ఇచ్చారు. చదువుతో పాటు ఆటలు, క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా బాలబాలికలకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియో విజయవంతం చేద్దాం

తిరుమల, రామచంద్రాపురం, న్యూస్‌టుడే: పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని కుప్పం బాదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తేజేశ్వరి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించనున్న పోలియో చుక్కల కార్యక్రమ కరపత్రాలను ఎంపీడీవో పులిరాంసింగ్, తహసీల్దార్ మధుసూదన్‌రావులతో కలిసి ఆవిష్కరించారు. తిరుమలలో ఈనెల 21వ తేదీన కార్యక్రమం జరగనుంది. 20వ తేదీ ఉదయం 10 గంటలకు ఎస్వీ హైస్కూల్ నుంచి బాలాజీనగర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహిస్తారు.

29 నుంచి కపిలేశ్వరాలయంలో తెప్పోత్సవాలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: కపిలేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 29 నుంచి జనవరి 2వ తేదీ వరకు తెప్పోత్సవాలు జరగనున్నాయి. మొదటిరోజున శ్రీవినాయక స్వామివారు, శ్రీచంద్రశేఖర్ స్వామివారు పుష్కరిణిలో విహరిస్తారు. అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంకీర్తనలు ఆలపిస్తారు.

భూమి ఆరోగ్యంతోనే.. మనిషి మనుగడ

ప్లాస్టిక్ నిషేధంతోనే పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్-9 సమన్వయకర్త డా.జ్యోత్స్న కల్పన పేర్కొన్నారు. గొల్లపల్లిలో గురువారం ఎకో సేవియర్స్ ఆఫ్ తిరుపతి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. భూమి ఆరోగ్యంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. **- న్యూస్‌టుడే, తిరుపతి (గ్రామీణ)**

దయచేసి ఆలకించండి

అమ్మా, అయ్యా.. మీరు కట్టుకున్న రూ.కోట్ల విలువైన భవనం నగరపాలక సంస్థ నుంచి పొందిన అనుమతులకు భిన్నంగా నిబంధనలు ఉల్లంఘించి కట్టుకున్నారు. చట్టరీత్యా ఇది చాలా తప్పు. నిబంధనల ప్రకారం అనుమతి లేని భవనాలు కూల్చివేయాలి. అయితే ప్రభుత్వం అక్రమ భవనాల క్రమబద్ధీకరణకు అందుబాటులోకి తెచ్చిన బీపీఎస్ పథకం మీకో వరం. దాన్ని సద్వినియోగం చేసుకోండి అంటూ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఇళ్లకు వెళ్లి పథకం ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నారు. **- న్యూస్‌టుడే, తిరుపతి (నగరపాలిక)**

తీరిన వ్యర్థాల బాధ

తిరుపతి నగర పరిధి కరకంబాడి మార్గంలోని మురుగునీటి ట్రీట్‌మెంట్ ప్లాంటు ఆవరణాన్ని నగరపాలక సంస్థ తాత్కాలిక డంపింగ్ యార్డుగా మార్చింది. ఈ నేపథ్యంలో అక్కడ నిల్వచేసే వ్యర్థాలు కుళ్లిపోయి పెద్దఎత్తున దుర్వాసన వెదజల్లేది. నగరపాలక అధికారులు జనం ఇబ్బందులు అర్థం చేసుకుని, డంపింగ్ యార్డును పూర్తిగా తొలగించేశారు. ఇప్పుడు ఆప్రదేశం పూర్తిగా పరిశుభ్రంగా మారిపోయింది.

- న్యూస్‌టుడే, తిరుపతి (జీవకోన)

సచివాలయ ఉద్యోగుల క్రికెట్ పోటీలు ప్రారంభం

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ కార్యదర్శుల క్రికెట్ పోటీలు గురువారం తారకరామ స్టేడియంలో ప్రారంభం అయ్యాయి. ఈనెల 20 వరకు జరుగనున్న పోటీలను నగరపాలిక ఆర్వో రవి ప్రారంభించారు.

కేంద్ర మంత్రి జన్మదిన వేడుకలు

తిరుపతి (నగరం) : కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలను గురువారం తిరుచానూరులో ప్రణీత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎడిఫై డైరెక్టర్ ప్రణీత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ ముఖద్వారం వద్ద సభ్యులు భారీఎత్తున అన్నదానం చేశారు. రామ్మోహన్‌నాయుడిని దిల్లీలో ప్రణీత్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అన్నదానంలో రాజేష్, హేమంత్‌కుమార్(నాని), సురేంద్ర, మణి, సురేష్, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న ప్రణీత్ ఫౌండేషన్ సభ్యులు

జేబీని సన్మానిస్తున్న భానుకిరణ్‌రెడ్డి తదితరులు

సేవా కార్యక్రమాలు

తిరుపతి (నగరం, విద్య), న్యూస్‌టుడే: తెదేపా సీనియకుడు నాయకుడు జేబీ శ్రీనివాస్ జన్మదిన వేడుకలను గురువారం ఆయన సన్నిహితులు నిర్వహించారు. రిత్వా కన్‌స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధినేత నంగా భానుకిరణ్‌రెడ్డి, ఆయన మిత్రులు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. రుయా ఎదుట తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు.

గ్రంథాలయం తనిఖీ

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: ముత్యాలరెడ్డిపల్లిలోని బాలల గ్రంథాలయాన్ని ఏపీ గ్రంథాలయ పరిషత్ సభ్యురాలు పద్మజ తనిఖీ చేశారు. గురువారం ఆమె పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నపాటి వర్షం వచ్చినా భవనం ముందు నీళ్లు నిలిచిపోయి బురదమయంగా మారుతోందని మరమ్మతు చేయడానికి సహకరించాలని గ్రంథాలయాధికారి ధనంజయులు కోరారు.

తప్పుడు కేసులు దారుణం

తిరుపతి(భవానీనగర్) న్యూస్‌టుడే: ప్రజాసమస్యలపై పోరాడే కె.మురగారెడ్డిపై పుత్తూరు పోలీసులు తప్పుడు కేసులు పెట్టిడం దారుణమని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు.

చరిత్ర అందరికీ తెలిసేలా..!

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: దక్షిణభారత దేశంలోని శిల్పకళా సంపద, వైవిధ్య భరితమైన చిత్రలేఖనం, అందులో దాగున్న కళాత్మక అంశాలను అందరికీ అర్థమయ్యే రీతిలో ముగ్గురు రచయితలు, చరిత్రకారులు కలిసి రచించిన 'సౌత్ ఇండియన్ మురల్స్ - ఏ లెగసీ ఆఫ్ ఫెయిత్ అండ్ హార్ట్' పుస్తకాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గురువారం అమరావతిలో ఆవిష్కరించారు. తిరుపతికి చెందిన ఎస్వీయూ విశ్రాంత ఆచార్యులు, ప్రముఖ చరిత్రకారులు కిరణ్‌కాంత్ చౌదరి, ఆర్తి అయ్యర్, విజయ్ సుందర్‌రామన్ అయ్యర్ కలిసి 220 పేజీలతో ఈ పుస్తకాన్ని రచించారు. పుస్తకాన్ని హైదరాబాద్‌లో శుక్రవారం నుంచి జరగనున్న పుస్తక ప్రదర్శనలో ఉంచనున్నట్లు కిరణ్‌కాంత్ చౌదరి తెలిపారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి నారా లోకేశ్, చిత్రంలో రచయిత కిరణ్‌కాంత్ చౌదరి

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని 17 వైద్య కళాశాలను ప్రైవేటువ్యక్తులకు అప్పగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరించిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వైద్య విద్య వ్యవస్థను కుప్పకూల్చేలా ఉందన్నారు. నాయకులు సాయికుమార్, చిన్నం పెంచలయ్య, ప్రభాకర్, రాధాకృష్ణ, గురవయ్య, ఉదయ్‌కుమార్, నదియా, రవి, పద్మనాభరెడ్డి, మహేంద్ర, శ్రీరాములు, శివ, కేవై రాజా, ప్రవీణ్‌కుమార్, హరికృష్ణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ శ్రేణులు

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

తిరుపతి (గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: రూ.లక్షలు పెట్టి కొనుగోలు చేసిన భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు తమకు న్యాయం చేయాలంటూ స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద గురువారం సీపీఎం నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. గాంధీపురం పంచాయతీ పరిధిలోని సర్వే నంబరు 13లో 1.09 ఎకరాల భూమిలో మొత్తం 32 మంది కొనుగోలు చేసినట్లు బాధితులు వివరించారు. ప్రస్తుతం ఓ వ్యక్తి తమను బెదిరించి నిర్మాణాలు చేపడుతున్నారని, అక్రమ నిర్మాణాలు ఆపి కొనుగోలుదారులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఆర్డీవో రామమోహన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

నాన్న ఆశయం.. సాధించా

తోటి బేబిక

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: 'కానిస్టేబుల్ కావాలనేది నాన్న కోరిక. మగబిడ్డ లేకపోయినా ఉన్న ముగ్గురు ఆడబిడ్డల్లో ఒక్కరైనా పోలీసు కావాలనేది నాన్న ఆశయం. అదే నేను కానిస్టేబుల్‌గా ఎంపిక కావడానికి ప్రధాన కారణమైంద'ని ఇటీవల కానిస్టేబుల్‌గా ఎంపికై నియామకపత్రం అందుకున్న తోటి బేబిక పేర్కొంది. ఈనెల 20 నుంచి ప్రారంభమయ్యే తొమ్మిది నెలల శిక్షణకు వెళ్లనుంది.

ట్యాక్సీ డ్రైవర్ కుమార్తె

చిత్తూరు జిల్లా జీడీనెల్లూరు సమీపంలోని కాలేపల్లికి చెందిన పయణి, రోషిణి దంపతులకు ముగ్గురు కుమార్తెలు. పిల్లల చదువుల కోసం 25 ఏళ్ల కిందట వారు తిరుపతి ఎంఆర్‌పల్లి సమీపంలోని ఉల్లిపట్టెకు వచ్చారు. ట్యాక్సీ డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వారిలో మొదటి ఆడ బిడ్డ తోటి బేబిక. ఇంటర్ చదువుతున్న సమయంలో కానిస్టేబుల్ నోటిఫికేషన్ వెలువడటంతో దరఖాస్తు చేసుకుంది. సెలెక్షన్ వాయిదా పడటంతో బీఎస్సీలో చేరి పూర్తిచేసింది. కూటమి ప్రభుత్వం రాగానే కానిస్టేబుల్ ఎంపికకు అడ్డంకులు తొలగించి రాత పరీక్ష పెట్టింది. కష్టపడి చదివి 200కు 120 మార్కులు సాధించి కానిస్టేబుల్‌గా ఎంపికైంది. కానిస్టేబుల్ నియామకపత్రం అందుకునే సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగం మరింత స్ఫూర్తిని నింపిందని, కానిస్టేబుల్ ఉద్యోగం నిర్వహిస్తూనే భవిష్యత్తులో పోలీసు ఉన్నతోద్యోగాలపై దృష్టి సారిస్తాన'ని బేబిక పేర్కొంది.

ఎన్టీఆర్ రాజుకు అంతిమ వీడ్కోలు

తిరుమల, న్యూస్‌టుడే: అఖిల భారత ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్రరాజు అలియాస్ ఎన్టీఆర్ రాజుకు గురువారం నేతలు నివాళి అర్పించి అంతిమ వీడ్కోలు పలికారు. అంత్యక్రియలను కానుకమానువద్ద ఉన్న శ్మశానవాటికలో నిర్వహించారు. ఎమ్మెల్యేలు మురళీమోహన్, అమర్‌నాథ్‌రెడ్డి, కూటమి నాయకులు నరసింహయాదవ్, సుగుణమ్మ, రవినాయుడు, ఆర్సీ మునికృష్ణ, మబ్బు దేవనారాయణరెడ్డి, పులిగోరు మురళీకృష్ణారెడ్డి, వి.విజయ్‌కుమార్, తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి, మాజీ జేఈవో శ్రీనివాసరాజు, విజిలెన్స్ వింగ్ వీజీవో రామ్‌కుమార్, సురేంద్ర పాల్గొని నివాళులర్పించారు.

పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు మురళీమోహన్, అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: ?: కమళ్ల పంచాయతీ బొడ్డువాండ్లపల్లిలో మురుగునీటి కాల్వల లేమితో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. మురుగునీరు గుంతల్లో చేరి దుర్గంధం వెదజల్లుతోంది. దోమల ఉద్ధృతి ఎక్కువైంది.
- రెడ్డి, బోడేవాండ్లపల్లి

సమాధానం: కాల్వల ఆవశ్యకతను ఉన్నతాధికారుల దృష్టికి నివేదిస్తాం. ప్రస్తుతానికి మురుగు తొలగించి దోమల నివారణ చర్యలు చేపడతాం. **- రవితేజ, కార్యదర్శి**

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: ?: గోవిందారాజాస్వామి పుష్కరిణి పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. ట్రాఫిక్ సమస్యతో పాటు వాహనాల చాటున మల, మూత్ర విసర్జన చేస్తున్నారు. **- వెంకటరమణ, పెద్దకాపువీధి**

సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
- డా.యువ అన్వేష్, నగరపాలిక వైద్యాధికారి

?: వెస్ట్‌చర్చి నుంచి మహిళా వర్సిటీకి వెళ్లే మార్గంలో మామ్స్ కిచెన్ ఎదురుగా రోడ్డు దెబ్బతింది.
- దివాకర్, శ్రీకృష్ణ నగర్

సమాధానం: గుంతను పూడ్చేందుకు చర్యలు చేపడతాం. **- శ్యాంసుందర్, నగరపాలిక ఎస్ఈ**

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: ?: యర్రావారిపాలెం క్రాస్ రోడ్డుకి వెళ్లే మార్గంలో కొద్ది రోజులుగా వీధి దీపాలు వెలగడంలేదు. అటవీప్రాంతానికి దగ్గరగా ఉన్న గ్రామంలో రాత్రివేళ ఇంటి నుంచి బయటకు రావాలంటే విష సర్పాలతో భయంగా ఉంది. **-సుబ్రహ్మణ్యం, యర్రావారిపాలెం.**

● ఇటీవల కురిసిన వర్షాలతో వీధి దీపాలు పాడయ్యాయి. కొత్తవాటిని అమర్చి వెలుగులు నింపుతాం.
- గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి

వాహనం ఢీకొని ముంగీస మృతి.. తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల రెండో ఘాట్‌రోడ్డులో గుర్తుతెలియని వాహనం ఢీకొని ముంగీస మృతిచెందింది. ఘాట్‌రోడ్డులోని పదోకిలోమీటర్ వద్ద ఘటన జరిగింది. అనంతరం వాహన చోదకులు దానిని పక్కకు తొలగించారు.

౬వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
శ్రీసాయి చేనేత కాటన్ & సిల్క్ ఎక్స్‌పో
(ప్రదర్శన మరియు అమ్మకము)
19, 20, 21 డిసెంబరు 2025
3 చివరి రోజులు మాత్రమే
ఇందిరా మైదానం మార్కెట్ సెంటర్, తిరుపతి
10 to 30% Discount
పలు రాష్ట్రాల నుండి నేరుగా చేనేత వస్త్రాలు తయారీ ధరలకే అమ్మకాలు
మా వద్ద పాత పట్టు చీరలు కొనబడును

ఆలయాల హుండీల్లో నగదు చోరీ

పాకాల, న్యూస్‌టుడే: దామలచెరువు పంచాయతీ కుక్కలపల్లి పరిసరాల్లోని శ్రీవినాయకాలయం, ముత్యాలమ్మగుడి, నాగాలమ్మ పుట్ట వద్ద హుండీలను గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి పగులగొట్టి అందులోని నగదును అపహరించారు. గురువారం ఉదయం చోరీని గుర్తించిన గ్రామస్థులు పోలీసులకు సమాచారమిచ్చారు. రాత్రిపూట నిఘా కొరవడటంతో ప్రధాన రహదారుల పక్కనే ఉన్న ఆలయాల్లోనూ చోరీలు జరుగుతున్నాయని వారు తెలియజేశారు.

గుంత పూడ్చివేత

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరి-తిరుపతి మార్గంలోని వారాహి మార్ట్ సమీపంలోని గుంతను అధికారులు పూడ్చివేశారు. భూగర్భ కేబుల్ ఏర్పాటులో భాగంగా గొయ్యి తవ్వి సక్రమంగా పూడ్చకపోవడంతో ద్విచక్ర వాహనచోదకులు అదుపు తప్పి గుంతలో పడిన ఘటనలు ఉన్నాయి. స్పందించిన పంచాయతీ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి జేసీబీ, పారిశుద్ధ్య కార్మికులతో గుంతను పూడ్పించి సమస్యను పరిష్కరించారు.

గంజాయి స్వాధీనం

తిరుచానూరు, న్యూస్‌టుడే: దామినేడు ఇందిరమ్మ గృహాల వద్ద నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సునీల్‌కుమార్ గురువారం తెలిపారు. తిరుచానూరుకు చెందిన కుమార్, హైదరాబాద్‌కు చెందిన మహేష్, ఒడిశాకు చెందిన గౌరీనాథ్, బలరాంలను అరెస్టు చేసి వారి నుంచి 3.25 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని... వాటి ఖరీదు రూ.65వేలు ఉంటుందని ఆయన తెలిపారు. ఎస్సై సాయినాథ్ చౌదరి, సిబ్బంది పాల్గొన్నారు.

నిందితులతో సీఐ సునీల్‌కుమార్

సేవాటికెట్ల మోసంపై నిందితుడికి జరిమానా

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: తితిదేని మోసగించి అక్రమ మార్గంలో సేవాటికెట్లు పొందిన నిందితునికి రూ.15వేల జరిమానా విధిస్తూ రెండో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి పల్లపోలు కోటేశ్వరరావు గురువారం తీర్పు వెలువరించినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.జయశేఖర్ తెలిపారు. బెంగళూరులోని రజనీనగర్‌కు చెందిన సమీరాశర్మ చార్టర్ అకౌంటెంట్‌గా పనిచేస్తూ 2022లో 41 కొత్త మెయిల్ ఐడీలు, నకిలీ ఓటరు కార్డుల ద్వారా డిప్‌లో అర్చన, సుప్రభాతం టికెట్ల కోసం దరఖాస్తు చేశారు. 2022 ఏప్రిల్‌లో నాలుగుసార్లు, జూన్‌లో మూడుసార్లు టికెట్లు పొందారు. నకిలీ ఓటరు కార్డుతో దర్శనాలు చేసుకున్నారు. అదే ఏడాది జూన్ 8న విజిలెన్స్ అధికారులు నిందితున్ని పట్టుకుని తిరుమల రెండో పట్టణ పోలీసులకు అప్పగించగా కేసు సాక్ష్యాధారాలతో రుజువైంది.



5వ వర్ధంతి
మాకు మార్గదర్శకులు, మా ఉన్నతికి బాటలు వేసిన కీ॥శే॥ శ్రీ మడిదా బాల వెంకట సుబ్బారాయుడు (బాలన్న) గారు స్వర్గస్తులై 5 సం॥లు పూర్తియైననూ మీరు మా అభ్యున్నతికి చేసిన కృషి, ...
జననం: 01-01-1948 నిర్యాణం: 19-12-2020
ఇట్లు మీ కుటుంబ సభ్యులు
డో.నెం.18-2-93, దేవేంద్ర థియేటర్ ఎదురుగా, లక్ష్మీనగర్, తిరుపతి.
సెల్: 79951 67476, 73821 74047

(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు

దక్షిణామూర్తికి ప్రత్యేక అభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీమేధా దక్షిణామూర్తికి గురువారం ప్రత్యేక అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు కరుణాగురుకుల్ నేతృత్వంలో సంకల్ప పూజలు చేశారు. అనంతరం గోక్షీరంతో పాటు పలు పూజా ద్రవ్యాలతో అభిషేకాలు జరిపారు. అలంకరణలు పూర్తయ్యాక ధూప, దీప నివేదనలు సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

సిద్ధార్థ కళాశాలలో ఐడియాథాన్

పాల్గొన్న ఆర్టీహెచ్ నిపుణులు, ప్రిన్సిపాళ్లు

నారాయణవనం, న్యూస్‌టుడే: సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) విభాగం ఆధ్వర్యంలో ఐడియాథాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. తిరుపతి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సహకారంతో 40 బ్యాచ్‌లకు చెందిన 90 మంది విద్యార్థులు తమ స్టార్టప్ ఐడియాలు, సాంకేతిక పరిష్కారాలను ప్రదర్శించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ప్రిన్సిపాళ్లు మధుసూదన్‌రెడ్డి, జనార్దన్‌రాజు తెలిపారు. ఆర్టీహెచ్ నిపుణులు సిల్వియా, వినోద్ కుమార్, వీరేంద్ర సాయి, శ్రీనివాస్ విద్యార్థుల ఆలోచనలను పరిశీలించి సూచనలు చేశారు.

అంత్యక్రియల వేళ.. పుట్టెడు ఆవేదన

కంపచెట్లతో కమ్మేసిన బసవయ్యపాలెం శ్మశాన స్థలం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: ఆఖరి మజిలీకి అగచాట్లు తప్పడం లేదు. ఆప్తులను కోల్పోయి పుట్టెడు విషాదంలో మరుభూమికి వచ్చిన వారికి అసౌకర్యాలు వేధిస్తున్నాయి.

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఈ దుస్థితి నెలకొంది. అనేక గ్రామాల్లో శ్మశానాలు లేక ఏళ్లుగా అవస్థలు పడుతున్నారు. ఉన్నచోట మౌలిక వసతుల లేమి వెంటాడుతోంది.

శ్మశానాల ఆక్రమణలతో అగచాట్లు

శ్మశాన స్థలాల్లో కంప చెట్లు ఏపుగా పెరగడంతో మృతదేహాన్ని పక్కన పెట్టి స్థలం బాగుచేసుకుని అంతిమ సంస్కారం నిర్వహించాల్సి వస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్మశాన వాటికల్లో సమస్యలపై ఫిర్యాదులు చేస్తున్నా అధికారులు పట్టించుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారు. అంతిమ సంస్కారాలు గౌరవంగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఇటీవల హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో శ్మశాన వాటికల నిర్వహణ, సదుపాయాల కల్పన బాధ్యత పంచాయతీ అధికారులు తీసుకోవాల్సి ఉంది.

స్వర్ణముఖినదిలో దిగి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

సగౌరవంగా.. సాగనంపేదెలా?

అంతిమయాత్రలో పాడె మోసే నలుగురూ ఒకేసారి నడవలేని విధంగా దారులున్నాయి. శ్మశానాల్లో ముళ్ల పొదలు పెరిగిపోయాయి. స్నానం చేయాలంటే స్థానికంగా లభించే మురుగునీళ్లే గతి. వేసవిలో అయితే ఆ అవకాశం కూడా లేక నీటి ట్యాంకరు ఏర్పాటు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

నేతలైనా ఈదాల్సిందే..!

ఇటీవల శ్రీకాళహస్తి మండలానికి చెందిన వైకాపా నాయకుడి తల్లి మృతి చెందడంతో అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. ఆ గ్రామానికి రుద్రభూమి లేక స్వర్ణముఖి ఒడ్డున అంత్యక్రియలు చేశారు. నాయకులంతా నడుము లోతు నీటిలో దిగి అవతలివైపు ఒడ్డుకు చేరుకోవాల్సి వచ్చింది.

నైపుణ్యం.. బహుమతులు సొంతం

విజేతలతో ప్రధానోపాధ్యాయినులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని 'ద ఇంగ్లిషు మీడియం ఉన్నత పాఠశాల' ఆవరణలో 'ఈనాడు-ఈటీవీ' సంయుక్త ఆధ్వర్యంలో గురువారం క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాఠశాలకు చెందిన షేక్ అసబ్ బియబాని, ఉమశ్రీ, షేక్ ఖలీద్‌లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయిని విశాల బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధోరతి, సింధు తదితరులు పాల్గొన్నారు.

భక్తులను మోసగిస్తే సహించను

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సుదూర ప్రాంతాల నుంచి వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చే భక్తులను మోసాలకు గురిచేస్తే సహించబోమని ట్రస్టు బోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ స్పష్టం చేశారు. ఆలయ ఆవరణలోని క్యూలైన్లు, టికెట్ కౌంటర్లను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భక్తులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, అవినీతి, అక్రమాలకు పాల్పడే వాళ్లను ఉపేక్షించబోమని సిబ్బందిని హెచ్చరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

నారాయణవనం, న్యూస్‌టుడే: సమస్య: బ్రహ్మణతాంగేల్ గ్రామంలో వీధిదీపాలు వెలగక చీకట్లు కమ్ముకున్నాయి. - శరవణ, స్థానికుడు

సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. - అరుణ, ఎంపీడీవో

పైపులైన్ల పునరుద్ధరణ

స్పందనకు వందనం

నాగలాపురం, న్యూస్‌టుడే: టీపీకోటలో దెబ్బతిన్న తాగునీటి పైపులైన్లను సర్పంచి సక్కుభాయి గురువారం పునరుద్ధరించారు. ఈ సమస్యపై 'మేమున్నాం.. మీకు తోడుగా..'లో ప్రచురించడంతో ఆమె స్పందించారు. దెబ్బతిన్న పైపులు మార్చడంతో పాటు కొన్ని చోట్ల మరమ్మతులు చేయించి తాగునీటి లీకేజీ అరికట్టారు.

అలరించిన వైజ్ఞానిక ప్రదర్శన

ప్రదర్శన తిలకిస్తున్న డీవైఈవో ఇందిరాదేవి, ఎంఈవో రంగనాథయ్య

రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంట జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ఎనిమిది ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను డీవైఈవో ఇందిరాదేవి తిలకించారు. బయాలజీ ఉపాధ్యాయులు మురళి, సుజాత న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. గెలుపొందిన విద్యార్థులు త్వరలో జిల్లా స్థాయి ప్రదర్శనలో పాల్గొంటారని ఎంఈవో రంగనాథయ్య తెలిపారు.

వేదనారాయణుని దర్శనభాగ్యం కల్పించండి

తితిదే ఈవోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఆదిమూలం

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురంలోని వేదనారాయణస్వామి ఆలయంలో జీర్ణోద్ధరణ పనులు పూర్తి చేసి మహాకుంభాభిషేకం నిర్వహించాలని తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. గురువారం తిరుపతిలోని తితిదే కార్యాలయంలో ఈవోను కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ఆలయాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు. వేదనారాయణుని ఆలయంలో రెండేళ్లుగా జీర్ణోద్ధరణ పనులు పూర్తికాకపోవడంతో భక్తులకు దూరమైన మూలవిరాట్టు దర్శనాన్ని త్వరితగతిన కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యాన్నదాన పథకాన్ని ప్రారంభించాలని కోరారు. అనంతరం ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ కరుణాకర్‌ను కలిసి సత్యవేడు మండలం చమర్తి కండ్రిగలో ఉపకేంద్ర పనులు త్వరగా పూర్తిచేసి ప్రారంభించాలని, పిచ్చాటూరు మండలం ముడియూరులో కేంద్ర నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తిచేయాలని విన్నవించారు. ఆయన వెంట ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి ఉన్నారు.

పల్స్‌పోలియో విజయవంతం చేద్దాం

మాట్లాడుతున్న వైద్యాధికారి జగదీష్‌నాయక్

వరదయ్యపాలెం, న్యూస్‌టుడే: అందరి సహకారంతో ఈ నెల 21న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపీడీవో విజయమ్మ పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జాతీయ పల్స్‌పోలియోపై సమీక్షించారు. వైద్యాధికారి జగదీష్‌నాయక్ మాట్లాడుతూ మండలంలో అయిదేళ్లలోపు 3,047 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలన్నారు. దీనిపై గ్రామాల్లో దండోరా వేయించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వైద్యాధికారి ద్వైత, డిప్యూటీ ఎంపీడీవో బసిరెడ్డి, సీహెచ్‌వో కృష్ణమరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజరు శిల్ప పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన చోదకులకు శిరస్త్రాణమే రక్ష

పెట్రోల్ బంకు వద్ద అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ, ఎస్సై

బీఎన్ కండ్రిగ: ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో ద్విచక్ర వాహన చోదకులు శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలని మోటారు వాహనాల తనిఖీ అధికారి దామోదర్‌నాయుడు అన్నారు. స్థానిక పెట్రోల్ బంకు వద్ద గురువారం ఎస్సై హరిప్రసాద్, ఎంవీఐ ఆధ్వర్యంలో శిరస్త్రాణంపై అవగాహన కల్పించారు. శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడిపితే జరిమానా, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

హుండీ ఆదాయం రూ.10.59 లక్షలు

హుండీ నగదు లెక్కిస్తున్న సిబ్బంది

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయ హుండీ లెక్కింపును ఆలయ ఆవరణలో గురువారం నిర్వహించారు. హుండీల నుంచి రూ.9,98,500, అన్నదాన హుండీ నుంచి రూ.60,519 ఆదాయం వచ్చింది. మొత్తం 90 రోజుల వ్యవధిలో రూ.10,59,019 ఆదాయం సమకూరినట్లు ఛైర్మన్ పద్మనాభరాజు, ఈవో లత తెలిపారు.

ఓటరు జాబితాలో సవరణలకు అవకాశం

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రాజశేఖర్

సత్యవేడు, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితాలో సవరణలకు మరో వారంపాటు అవకాశం ఉందని సత్యవేడు తహసీల్దార్ రాజశేఖర్ తెలిపారు. ఈ అంశంపై స్థానిక రెవెన్యూ కార్యాలయంలో నాయకులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన వారిని కొత్త ఓటర్లుగా జాబితాలో చేర్చాలని సూచించారు. ఫారం-7 ద్వారా మృతి చెందిన వారిని, ఇతర ప్రాంతాలకు బయటకు వెళ్లిన వారిని జాబితాల నుంచి తొలగించడానికి వీలవుతుందన్నారు. తెదేపా నాయకులు దిలీప్, దయ, వీఆర్వో జగదీష్, కంప్యూటర్ ఆపరేటర్ మాధురి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ఏర్పాటు

సమావేశంలో మాట్లాడుతున్న సురేష్‌బాబు, చిత్రంలో సభ్యులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో సంఘం శ్రీకాళహస్తి తాలుకా నూతన కార్యవర్గాన్ని స్థానిక ఎన్జీవో సంఘ భవనంలో సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు సురేష్ బాబు నేతృత్వంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెంచురత్నం, సహాధ్యక్షుడిగా హరనాథ్, ఉపాధ్యక్షులు రమేష్‌రెడ్డి, తులసీరాం, రవీంద్రనాథ్, శివకుమార్, ఉపాధ్యక్షురాలిగా శాంతకుమారి, కార్యదర్శిగా బాలచంద్రయ్య, కార్యనిర్వాహక కార్యదర్శిగా వెంకటముని, పలువురు సభ్యులు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని పలువురు ఉద్యోగులు అభినందించారు. ఎన్నిక సక్రమంగా నిర్వహించలేదని ఓ ఉద్యోగి సామాజిక మాధ్యమాల్లో విమర్శలు చేయడం గమనార్హం.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

నిత్యాన్నదాన పథకానికి చెక్కు అందజేస్తున్న విశాఖపట్నానికి చెందిన భక్తులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయ నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్నానికి చెందిన రాజారాం దంపతులు రూ.99 వేలు నగదు చెక్కును విరాళంగా అందజేశారు. వీరికి ప్రత్యేక దర్శన వసతులు కల్పించి.. తీర్థప్రసాదాలు, నగదు రసీదులను ఏఈవో మోహన్ అందజేశారు. కార్యక్రమంలో ఏపీఆర్‌వో రవి, అధికారులు పాల్గొన్నారు.

ఇసుక మేట.. రైతుకు గుండెకోత

పాతపాళెం పొలంలో కన్పిస్తున్న ఇసుక మేట

కేవీబీపురం, న్యూస్‌టుడే: కేవీబీపురం మండలం పాతపాళెం పొలాల్లో ఇసుక మేటలు.. రైతుల గుండె కోతకు ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి. రాయలచెరువుకు గండి పడి 43 రోజులు గడుస్తున్నా కర్షకుల గుండె మంట చల్లారనే లేదు. వరద ప్రవాహానికి చెరువు సమీపంలోని పొలాలన్నీ కూడా ఎడారిని తలపించేలా మారిపోవడంతో కర్షకులు వాటిని బాగుచేసుకోలేక అలాగే వదిలేశారు. దీంతో వరి, వేరుసెనగ, నువ్వుల పంటలతో సస్యశ్యామలంగా ఉండాల్సిన పొలాలు బీడు భూములను తలపిస్తున్నాయి. దీంతో అన్నదాత ఈ ఏడాది సాగుకు ఉపక్రమించలేక కూలీలుగా మారారు. చెరువు కింద 1200 ఎకరాల ఆయకట్టు ఉన్నప్పటికీ అనధికారికంగా మరో 200 ఎకరాల్లో రైతులు పంటలు వేసేవారు. నేడు ఆ పరిస్థితికి భిన్నంగా మారిపోయింది. ప్రభుత్వం సమగ్రంగా సర్వేలు నిర్వహించి, పక్షపాతం లేకుండా నష్టపోయిన అందరికీ న్యాయం జరిగేలా చూడాలని బాధితులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే థామస్‌ను కలిసిన స్మైల్ ఇండస్ట్రీస్ ఎండీ

వరదయ్యపాలెం, న్యూస్‌టుడే: శ్రీసిటీలోని స్మైల్ ఎకో ఇండస్ట్రీస్ ప్రై.లి ఎండీ పరుచూరి మల్లికార్జున్ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమ కంపెనీలో తయారయ్యే శానిటరీ న్యాప్‌కిన్ల గురించి ఎమ్మెల్యేకు వివరించారు.

నేడు నాగలాపురంలో ప్రజాదర్బార్

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురం మండల కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బాలాజీనాయక్ తెలిపారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో జరుగనున్న కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా అందిస్తే పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

కోడి పందెం స్థావరాలపై దాడి

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని పాయిల్ సెంటర్ సమీపంలో కోడిపందెం స్థావరాలపై పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. తిరుపతికి చెందిన నలుగురు, మర్రిమందకు చెందిన ఒక్కరిని అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి నుంచి రెండు ద్విచక్రవాహనాలు, ఒక ఆటో, రెండు పందెంకోళ్లు, రూ.2800 నగదు స్వాధీనం చేసుకున్నారు. జూదరులపై కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మిట్టకండ్రిగ వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొంది. గురువారం రాత్రి జరిగిన ఘటనలో ద్విచక్ర వాహన చోదకుడు గాయపడ్డారు. దీనిపై పట్టణ పోలీసులకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. క్షతగాత్రుడ్ని మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి తరలించారు.

టిప్పర్ స్వాధీనం

పిచ్చాటూరు: అధిక బరువుతో వెళ్తున్న కంకర లారీని విజిలెన్స్ సీఐ వెంకటరవి, ఏవో రామాంజనేయరెడ్డిలు పిచ్చాటూరు శివారులో గురువారం స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పరిమితికి మించిన బరువుతో వెళుతున్న వాహనాల ధాటికి రహదారులు ఛిద్రమవుతున్నాయని గ్రామస్థుల ఫిర్యాదుతో వారు తనిఖీలు చేపట్టారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

కుర్చీలు అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

ఏర్పేడు, న్యూస్‌టుడే: బండారుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు ప్రభాకర్‌రెడ్డి, పూర్ణచంద్రారెడ్డిలు గురువారం రూ.10వేలు విలువైన ఐదు కుర్చీలు వితరణగా అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు రాజవేలు, సురేష్, సుబ్రహ్మణ్యం, కుమార్‌రాజ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆలయానికి బ్యాటరీ వాహనం అందజేత

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయానికి కెనరా బ్యాంకు తరపున రూ.5.30 లక్షలు విలువ చేసే బ్యాటరీ వాహనాన్ని వితరణగా అందజేశారు. బ్యాంకు జనరల్ మేనేజరు పాండురంగ మితంతయ ఈ వాహనాన్ని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్‌కు గురువారం అందజేశారు. బ్యాంకు అధికారులు రామమోహన్, సువర్ణకృష్ణ, త్రివేణి, శ్రీనివాస్‌తో పాటు ఆలయ ఇన్‌ఛార్జి ఈఈ శ్రీనివాసులరెడ్డి, ప్రొటోకాల్ ఏఈవో మోహన్ పాల్గొన్నారు.

భాజపా మైనార్టీ అధ్యక్షుడిగా ఇమ్మానుయేల్

రేణిగుంట : భాజపా రేణిగుంట మండల మైనార్టీ అధ్యక్షుడిగా ఇమ్మానుయేల్‌ను నియమించారు. ఈ సందర్భంగా గురువారం రేణిగుంటలో నిర్వహించిన పార్టీ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ సమక్షంలో ఈ నియామకం చేశారు. ఇమ్మానుయేల్‌ను పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం కష్టపడాలని సూచించారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ తేజోవతి, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్‌రెడ్డి, నాయకులు నరేష్, రాజారాయల్ తదితరులు పాల్గొన్నారు.

బాలలపై పుస్తెల భారం మోపొద్దు!

అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలతో ప్రమాణం చేయిస్తున్న సూపర్‌వైజర్ కల్పలత

కేవీబీపురం, న్యూస్‌టుడే: చదువుకోవాల్సిన వయసులో పుస్తెల భారం మోపితే వారి జీవితం ప్రమాదకరంగా మారుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కల్పలత అన్నారు. గురువారం కేవీబీపురంలో బాల్యవివాహాల నియంత్రణపై అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలతో ప్రదర్శన నిర్వహించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుపుతున్నారని తెలిస్తే వెంటనే మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

శిక్షణ తరగతులకు నేతలు

హాజరైన పట్టణ అధ్యక్షుడు, కార్యదర్శి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన రెండు రోజుల శిక్షణ తరగతులకు శ్రీకాళహస్తి నుంచి నేతలు హాజరయ్యారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సూచనల మేరకు గురువారం శిక్షణ తరగతుల్లో పాల్గొన్నట్లు పట్టణ కమిటీ అధ్యక్షులు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్‌లు సంయుక్తంగా తెలిపారు.

ముందస్తు జాగ్రత్తలతో క్యాన్సర్ నియంత్రణ

శిబిరంలో పాల్గొన్న వైద్యబృందం

ఏర్పేడు, న్యూస్‌టుడే: ముందస్తు జాగ్రత్తలతో క్యాన్సర్‌ను నియంత్రించవచ్చని పాపానాయుడుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి నాగరాజు తెలిపారు. స్విమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పెనుమల్లంలో గురువారం క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింక్ బస్సుతో గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ నియంత్రణపై ప్రభుత్వం పెద్దఎత్తున అవగాహన కల్పిస్తోందని వివరించారు. క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేపట్టి ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో డా. ప్రత్యూష, లలిత్, లావణ్య, హరిత, హరికృష్ణ, నిరంజన్‌బాబు నాయుడు, మంజులాదేవి, కవిత, తులసి పాల్గొన్నారు.

అడుగుకో గుంత.. నిత్యం చింత

వరదయ్యపాలెం మండలంలో కారిపాకం నుంచి తడ మండలం మాంబట్టు మీదుగా సూళ్లూరుపేట వెళ్లే రహదారి అడుగడుగునా గుంతలతో దర్శనమిస్తోంది. మండలంలోని పులివల్లం, కారిపాకం పంచాయతీల ప్రజలు వైద్యం, విద్య, ఇతర అత్యవసర, నిత్యావసరాల పనులకు సూళ్లూరుపేటకు ఈ మార్గంలోనే వెళుతుంటారు. అడుగుకో గుంత ఉండటంతో నిత్యం ఆటోలు, ద్విచక్రవాహనాల రాకపోకలకు నరకప్రాయంగా మారింది.

- న్యూస్‌టుడే, వరదయ్యపాలెం

జాగ్రత్త... లేకుంటే జారిపడతారు..!

రేణిగుంట-శ్రీకాళహస్తి మార్గంలో మట్టి పేరుకుపోయి ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. రేణిగుంట చెక్‌పోస్టు కూడలి నుంచి విమానాశ్రయ కూడలి వరకు ఉన్న రోడ్డులో ఇరువైపులా కొంత వరకు మట్టి పేరుకుపోయింది. ప్రస్తుతం విమానాశ్రయం కూడలి నుంచి మర్రిగుంత కూడలి వైపునకు నూతనంగా జాతీయ రహదారి నిర్మించడంతో ఇక్కడ కొన్ని వాహనాలు రద్దీ తగ్గినప్పటికీ స్థానికంగా ఉన్న వారు అనేక మంది ఆటోలు, ద్విచక్ర వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సు, విమానాశ్రయానికి వెళ్లే వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. ఉన్నట్టుండి బ్రేకు వేస్తే జారి పడే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, రేణిగుంట

అక్రమ కట్టడాల తొలగింపు .. నాయుడుపేట పట్టణం : తుమ్మూరులో ధ్వని బహుళ అంతస్తులోని కిందిభాగంలో అక్రమ కట్టడాల్ని గురువారం పుర కమిషనర్ ఎస్కే ఫజులుల్లా యంత్రాలతో తొలగించారు. అంతస్తు కింద పార్కింగ్ ప్రాంతంతో సూపర్‌మార్కెట్ తరహాలో వ్యాపారానికి, అద్దెలకు ఇచ్చేందుకు గోడలు కట్టేశారు. పైన సీలింగు పనులు చేశారు. అపార్టుమెంటులో కాపురాలు ఉంటున్న వాళ్లు అక్రమ కట్టడాలపై ఉన్నతాధికారులు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీంతో వారి ఆదేశాల మేరకు యజమానికి నోటీసులు ఇచ్చి కట్టడాలను తొలగించారు.

రైల్వేస్టేషన్ పరిశీలించిన డీఆర్ఎం.. నాయుడుపేట పట్టణం: స్థానిక రైల్వేస్టేషన్‌ను గురువారం సదరన్ రైల్వే డీఆర్ఎం శైలేంద్రసింగ్ పరిశీలించారు. రైల్వేక్వార్టర్స్‌కు చేరుకుని పనులను పరిశీలించారు. స్థానిక ఎన్ఎస్ఆర్ కాలనీవాసులు గేటు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించారు. సదరన్ రైల్వే వినియోగదారుల అసోసియేషన్ సభ్యులు మెమోలను నాయుడుపేట వరకూ పొడిగించాలని కోరారు. అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామని డీఆర్ఎం అన్నారు. వెంట మేనేజరు చిరంజీవి, సిబ్బంది ఉన్నారు

అచ్చిరాని సర్వే..!

బదిలీ అవుతున్న తహసీల్దార్లు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తహసీల్దార్లుగా పనిచేసేందుకు ఇక్కడకు వచ్చే అధికారులు అనతి కాలంలోనే బదిలీ అవుతున్నారు. రాజీవ్‌నగర్‌లో సర్వే జరిగిందంటే అధికారులు అసలు నిలబడటం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజీవ్‌నగర్ సర్వేకు తొలిసారిగా పాలకులు శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది మార్చిలో ప్రత్యేక బృందాలతో ఇంటింటా సర్వే చేయించారు. సర్వే పూర్తయి నివేదికలు సిద్ధమయ్యేలోగా అప్పటి తహసీల్దార్ లక్ష్మీనారాయణ బదిలీ అయ్యారు. జూన్‌లో జనార్దన్‌రాజు తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. మళ్లీ నవంబరులో రాజీవ్‌నగర్ సర్వే ప్రారంభమైంది. పూర్తిస్థాయి నివేదికలు సిద్ధమైనా ఇంకా అధికారికంగా బయటకు రాలేదు. ఇంతలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న జనార్దన్‌రాజు బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు ఎవరినీ ఇక్కడ తహసీల్దార్‌గా నియమించలేదు. సాధారణంగా ఇక్కడ విధులు నిర్వహించాలంటే కొంతమేర కష్టమే మరి. ముక్కంటి ఆలయ ప్రొటోకాల్ విధులు, పట్టణ పర్యవేక్షణతో పాటు పెద్దదైన మండల పర్యవేక్షణ ఇబ్బందికరమే. ఇలాంటి సమస్యలున్నా.. రాజీవ్‌నగర్ సర్వే చేపట్టాక ఇలా తహసీల్దార్లు బదిలీలపై వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారుతోంది. అధికారిని బదిలీ చేసిన జిల్లా ఉన్నతాధికారులు మళ్లీ నియామకం చేపట్టలేదు. దీంతో తహసీల్దార్ కార్యాలయం బోసిపోతోంది.

లీకేజీతో తాగునీరు కలుషితం

సత్యవేడు, న్యూస్‌టుడే: మండలంలోని అల్లపుగుంట గ్రామంలో కన్నావరం వెళ్లే ప్రధాన రహదారిపై తాగునీటి పైప్‌లైన్ పగిలి నీరు వృథాగా పోతోంది. గ్రామానికి ఎగువ భాగంలోని తాగునీటి ట్యాంకు నుంచి నీరు సరఫరా చేసే పైప్‌లైన్ వారం కిందట ధ్వంసమైంది. ఈ నేపథ్యంలో గ్రామ శివారులోని పలు కుటుంబాల వారు తాగునీటికి అవస్థలు పడుతున్నారు.

(c) eenadu

గూడూరు

•గూడూరు •వెంకటగిరి •సూళ్లూరుపేట

విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీవివేకానంద ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పాటవ పోటీలు జరిగాయి. 'కరెంట్ అఫైర్స్ - జనరల్ నాలెడ్జ్' అనే అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. 7, 8, 9, 10 తరగతి విద్యార్థులు పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎ.జోష్‌బాలాజీ, ఎస్.కె.ఫయాజ్, జి.జీవన్‌సిరాజ్ నిలిచారు. కరస్పాండెంట్ చంద్రమోహన్, డైరెక్టర్ వంశీ, ఉపాధ్యాయులు శివశంకర్, చిరంజీవి, రత్నశ్రీ, సంధ్య, హరిత, కోటి, శిరీషా వీరికి బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందించిన ఉపాధ్యాయులు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం:
కేజీ రూ. 16 నుంచి రూ. 20 వరకు
రెండో రకం:
కిలో రూ. 10 నుంచి రూ. 15 వరకు

సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ

కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయశ్రీ

సూళ్లూరుపేట గ్రామీణం: పట్టణ పరిధిలోని మన్నారు పోలూరు 12వ వార్డు వీఎం ఆర్‌నగర్ గిరిజన కాలనీలో గురువారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పర్యటించారు. కాలనీ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సీసీ రోడ్లు, మురుగు కాలువలు, విద్యుత్తు, తాగునీటి సమస్యలను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఏఎంసీ ఛైర్మన్ ఆకుతోట రమేష్, నాయకులు కిషోర్, తిరుమూరు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నేత కుటుంబానికి పరామర్శ

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: ఆనేపూడికి చెందిన తెదేపా నాయకులు లింగారెడ్డి మురళీకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు హరేరామరెడ్డి కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే విజయశ్రీ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. వీరి తల్లి అమృతమ్మ(90) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహానికి నివాళి అర్పించారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్‌రెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు, నాయకులు ఉన్నారు.

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	143
లేయర్	118
బ్రాయిలర్స్	254
బ్రాయిలర్‌స్కిన్‌లెస్	280
లేయర్ మాంసం	200

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

సూళ్లూరుపేట: కేఆర్‌పీ కాలనీ, బాపూజీ కాలనీ, కోళ్లమిట్ట, రామయ్యపేట, గురుకుల పాఠశాల, దేగలపాలెం, కసారెడ్డిపాలెం, చెరువు కండ్రిగ, కేసీఎస్‌గుంట, దావదినగర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9-11 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని డిస్కం ఏఈ ఆర్.శేఖర్ తెలిపారు.

మేమున్నాం... మీకు తోడుగా..

గూడూరు: 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966

నాయుడుపేట, న్యూస్‌టుడే: ? అగ్రహారపేట వెళ్లే ప్రధాన రహదారిపై వీధి దీపాలు వెలగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. –రవి, స్థానికుడు

? నాయుడుపేట జనరల్ పాఠశాల మలుపులో చెత్త వేస్తున్నారు. దుర్వాసన భరించలేకున్నాం. –శివ, స్థానికుడు

? రజక కాలనీ నుంచి అయ్యప్ప స్వామి గుడికి వెళ్లే రోడ్డు గుంతలమయమైంది. బాగు చేయాలి. –చెంచురత్నం

? శ్రీరామ్‌నగర్ అవతల సిమెంటు రోడ్డు పూర్తిగా వేయలేదు. –డి.వి.గౌతమ్, విశ్రాంత రైల్వే ఉద్యోగి

✔ సమస్యలన్నింటినీ పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాం. –ఎన్.ఇ.ఫజుల్లా, మున్సిపల్ కమిషనర్

కోట, న్యూస్‌టుడే: ? కేశవరం-కొండుగుంట మార్గం గుంతలమయమైంది. ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. – శీనయ్య, వాహన చోదకుడు

✔ మరమ్మతులు చేస్తాం. –మల్లికార్జునరావు, ఏఈ

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: ? పట్టణంలోని రామయ్యపేటకు వెళ్లే నేతాజీ వీధిలో రహదారి పక్కన చెత్త వేయకపోవడంతో దుర్వాసన వస్తోంది. – రాములు

✔ సిబ్బందితో తొలగిస్తాం. – చిన్నయ్య, కమిషనర్

వెంకటగిరి, న్యూస్‌టుడే: ? పట్టణంలోని తూర్పువీధిలో చెట్టు కొమ్మలు రోడ్డుపైకి వచ్చాయి. గాలి వీస్తే కొమ్మలు విరిగిపోయే ప్రమాదం ఉంది. –రమణయ్య

✔ చర్యలు తీసుకుంటాం. రామారావు, శానిటరీఇన్‌స్పెక్టర్

వీధి దీపాల ఏర్పాటు

నాయుడుపేట పట్టణం: పురపాలక కార్యాలయం పక్క వీధి మలుపులో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఈనాడులో వచ్చిన వార్తకు కమిషనర్ ఫజుల్లా స్పందించి చర్యలు తీసుకున్నారు.

స్పందనకు వందనం

వంతెనపై మరమ్మతులు

కోట: ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కోట-చల్లకాలువ వంతెనకు ఇరువైపులా అంచులు కోతకు గురయ్యాయి. ఈనాడులో సమస్య ప్రచురితం కాగా అధికారులు గురువారం మరమ్మతులకు శ్రీకారం చుట్టారు.

వ్యర్థాల తొలగింపు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: ఈ నెల 2వ తేదీన 'ఈనాడు'లో వచ్చిన వార్తకు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు స్పందించారు. పట్టణంలోని దివిపాలెం ప్రాంతంలో సిబ్బందితో చెత్తాచెదారాలు తొలగించారు.

అధికారం మారినా.. తీరు మారలేదు

✦ సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్‌లో అస్తవ్యస్తంగా రెవెన్యూ వ్యవస్థ

నాయుడుపేట, న్యూస్‌టుడే: అధికారం మారినా సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్‌లో కొందరు అధికారుల తీరులో ఎటువంటి మార్పు రాలేదు. గత వైకాపా ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే కూటమి పాలనలోనూ తిష్టవేసి ఉండడంతో మండలాల్లో రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది.

ఫ్రీహోల్డ్ జాబితాలో ఉంచి..

ఓజిలి, పెళ్లకూరు మండలాల్లో వైకాపా నాయకుల ఒత్తిళ్ల మేరకు వందల ఎకరాల ప్రభుత్వ భూములను కొందరు ఫ్రీహోల్డ్ జాబితాలో ఉంచారు. ఏకంగా కొన్ని భూములకు రిజిస్ట్రేషన్ చేసుకున్న దాఖలాలున్నాయి. ఇవి కాకుండా రీసర్వేలో అనేక మంది రైతుల భూములు రికార్డులను తారుమారు చేశారు.

❖ పారిశ్రామిక క్లస్టర్‌గా ఉన్న మేనకూరు రెవెన్యూ పరిధిలో గ్రామకంఠం, నిరుపేదలకు ఇచ్చిన భూములకు కబ్జా చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేశారు.

ఓజిలి మండలంలో వైకాపా ప్రభుత్వంలో మాచవరం, మానవోలి, వీర్ల గుంటపాడు గ్రామాల్లో అసైన్డ్ భూములను వెబ్‌ల్యాండ్‌లో కొందరు తారుమారు చేశారు. రాజకీయ ఒత్తిళ్ల కారణంగా తాహసీల్దారు అధికారులు ఇక్కడ జరిగిన అక్రమాలపై జిల్లా అధికారులకు సరైన నివేదికలు ఇవ్వలేదు. కొన్ని రోజుల క్రితం వీర్లగుంటపాడు అసైన్డ్ భూముల వివాదంపై రైతులు పీజీఆర్‌ఎస్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై సక్రమంగా విచారించకుండా వీఆర్వో ఇచ్చిన నివేదిక ఆధారంగా ఉన్న తాడికొండ తప్పుడు నివేదిక ఇవ్వడంతో వాళ్లగా తహసీల్దార్ పద్మావతి, వీఆర్వో డిల్లీరావును కలెక్టర్ సస్పెండ్ చేశారు.

ఓజిలి తహసీల్దారు కార్యాలయం

డివిజన్: సూళ్లూరుపేట మండలాలు: 9 రెవెన్యూ గ్రామాలు: 307

❖ నాయుడుపేట ఎల్ఏసాగరం, బీరదవాడ, మేనకూరు గ్రామాల్లో రూ.కోట్లు విలువ చేసే భూములను కొందరు కబ్జా చేసినా రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

వేటు పడుతున్నా అంతే

❖ కొన్ని నెలల క్రితం సత్యవేడు మండలంలో అటవీశాఖ భూములను వెబ్‌ల్యాండ్‌లో ప్రైవేటు భూములుగా నమోదు చేశారన్న ఆరోపణలపై తహసీల్దారు, ఆర్ఐ, ఇద్దరు వీఆర్వోలు సస్పెన్షన్‌కు గురయ్యారు.

❖ మూడు నెలల క్రితం పెళ్లకూరు మండలంలో ఒక మహిళా వీఆర్వో అక్రమాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. రాజకీయ ఒత్తిళ్లతో ఈమెపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో చిన్నపాటి పనికి కూడా వేలల్లో డిమాండ్ చేస్తోందన్న ఆరోపణలున్నాయి.

❖ నాయుడుపేట తహసీల్దారు కార్యాలయంలో కొందరు సిబ్బంది పనితీరుపై ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మేనకూరు రెవెన్యూలో పట్టాదారుల ప్రమేయం లేకుండా వెబ్‌ల్యాండ్‌లో పేర్లు మార్చారన్న ఫిర్యాదులున్నాయి.

పోలీస్‌స్టేషన్ తనిఖీ

వెంకటగిరి, న్యూస్‌టుడే: వెంకటగిరి పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని గూడూరు డీఎస్పీ గీతాకుమారి గురువారం తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ సంబంధించిన రికార్డుల పరిశీలన చేశారు. సిబ్బందికి సూచనలు చేశారు. సీఐ ఏవీ రమణ, ఎస్సైలు ఏడుకొండలు, నవనీత, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. గూడూరు రెండో పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై గురువారం ఆరా తీశారు. ఎమ్మెల్యే సునీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రతినెలా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని చెప్పారు. పేదలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు బిల్లు చెంచురామయ్య, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

చుట్టూ నీరు.. అవస్థ కనరు

వర్షాలకు సూళ్లూరుపేటలోని జగనన్న కాలనీ నీటిలోనే ఉంది. వర్షం తగ్గి 20 రోజులైనా ఇళ్ల చుట్టూ నీరు చేరింది. స్థానికులు ఇళ్లలో నుంచి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. పిల్లలు పాఠశాలకు వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు రోడ్డు కోసం తోలిన మట్టి గుట్టగా పోశారు. చదును చేయకపోవడంతో అధ్వానంగా మారింది. సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

ఆరూరు దారి.. బురదగా మారి

చిట్టమూరు మండలం ఆరూరు మార్గం గుంతలమయమై బురదతో చిద్రంగా ఉంది. వాహనచోదకులు ఈ రోడ్డుపై వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు. ఈ మార్గంలో వాహనాల రద్దీగా తిరుగుతుంటాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు మరమ్మతులు చేసి ప్రమాదాలు నివారించాల్సిన అవసరముంది. త్వరలోనే మరమ్మతులు చేస్తామని ర.భ.శాఖ అధికారులు అంటున్నారు. -న్యూస్‌టుడే, చిట్టమూరు

రెండ్రోజులుగా రోడ్డుపైనే వాహనాలు

పిచ్చిరెడ్డితోపు వద్ద అగ్రహారపేట మలుపులో యంత్ర సామగ్రితో ఉన్న రెండు భారీ వాహనాలు రెండు రోజులుగా ముందుకు సాగలేక నిలిపి ఉన్నారు. మేనకూరు సెజ్‌లోని కంపెనీలకు వస్తుసామగ్రి తరలించే వాహనాలు ఈ మార్గం మీదుగానే నగరాలకు వెళ్లాల్సి ఉంది. వైకాపా హయాంలో ఎత్తుగా కల్వర్టు నిర్మించడంతో భారీ వాహనాలు ఇరుక్కుపోతున్నాయి. దీంతో కల్వర్టు దాటలేక ఆగాయి. -న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

అల్లుకుని.. ప్రమాదకరంగా మారి

సూళ్లూరుపేట-దామానెల్లూరు మార్గమధ్యలో రహదారి పక్కన ఉన్న విద్యుత్తు స్తంభానికి తీగలు అల్లుకున్నాయి. గాలులు బలంగా వీస్తే సరఫరాకు అంతరాయం కలగడంతోపాటు ప్రమాదం జరిగే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

మురుగు నీటిలోనే రాకపోకలు

పట్టణంలోని అండర్ బ్రిడ్జి వద్ద రాకపోకలు సాగించాలంటే వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. గ్రామీణ ప్రాంతాల నుంచి నిత్యం వందలాది మంది పట్టణానికి వస్తుంటారు. బ్రిడ్జి వద్ద మురుగునీరు నిల్వ చేరి ఉంది. వాహనదారులు ఆ నీటిలోనే ప్రయాణం సాగిస్తున్నారు. అధికారులు స్పందించి మురుగునీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలి. -న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

పూడికలో తూములు.. పొలాల్లో ఇసుక మేటలు

వాకాడు, న్యూస్‌టుడే: రోడ్డు దెబ్బతినకుండా రహదారులు భవనాలు, పంచాయతీరాజ్ శాఖల ఇంజినీర్లు వరద సులువుగా బయటకు వెళ్లేలా పలుచోట్ల తూములు ఏర్పాటు చేశారు. కానీ కొందరు వాటిని పూడ్చివేయడంతో రైతుల పొలాల్లో ఇసుక మేటలు వేస్తోంది. దీంతో అన్నదాతలు రూ.లక్షల్లో నష్టపోతున్నారు. ఈ దుస్థితి వాకాడు మండలంలో ఏటా చోటు చేసుకుంటోంది.

వాకాడు వద్ద పొలాలను కప్పేసిన ఇసుక

ప్రయోజనం పక్కదారి

మండలంలోని వాకాడు, గొల్లపాలెం, ముట్టెంబాక, కల్లూరు, కొడివాక, వావిళ్లపాలెం, తిరుమూరు, తూపిలి, కాశీపురం, కొండాపురం తదితర గ్రామాలకు వెళ్లే రోడ్లకు అడ్డంగా ఇంజినీర్లు పలుచోట్ల తూములు ఏర్పాటు చేశారు. వరదల సమయంలో రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా వీటిని ఏర్పాటు చేశారు. కానీ అందుకు విరుద్ధంగా రోడ్డు పక్కనే ఉన్న పంట పొలాల్లోకి వరద ప్రవహిస్తూ ఇసుక మేటలు వేస్తోంది. వాటిని బాగు చేసుకునేందుకు రైతులకు రూ.లక్షల్లో ఖర్చు అవుతోంది. ప్రభుత్వం సాయం అందించకపోవడంతో బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వాకాడు- చిట్టమూరు మార్గంలో ఇలా..

దిత్వా తుపానులో వచ్చిన వరద నీరు పొలాల్లోకి చేరి పలు చోట్ల పంటలు ఇసుకలో కూరుకుపోయాయి. ఈ మార్గంలోని పొలాల్లో 2015, 2023, 2025 సంవత్సరాల్లో మూడు సార్లు ఇసుక మేటలు వేయడంతో.. ఏటా రూ.50 వేలు ఖర్చు అవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

రాయ్యల వాగుతోనూ నష్టమే..

రాయ్యలవాగు పొర్లుకట్టల పనులను పదేళ్ల కిందట చేపట్టారు. అయితే అప్పట్లో 200 మీటర్లు కట్ట పనులను అసంపూర్తిగా వదిలేయడంతో ఏటా వరదల సమయంలో నీరు వాగు నుంచి పొలాల్లోకి చేరుతూ పంట పొలాలు దెబ్బతింటున్నాయని వాకాడు, గొల్లపాలెం, ముట్టెంబాక రైతులు వాపోతున్నారు. ఇటీవల దిత్వా తుపాను కారణంగా మండలంలో 2500 ఎకరాల్లో వరి, వెయ్యి ఎకరాల్లో నారుమళ్లు ముంపులో ఉన్నట్లు వ్యవసాయ శాఖ నివేదికలు తయారు చేసినా.. ఇసుక మేటలు వేసిన పొలాల వైపు వ్యవసాయ శాఖ కన్నెత్తి చూడలేదు.

◆ ఈ విషయమై ర.భ.శాఖ గూడూరు ఈఈ రామాంజనేయులును వివరణ కోరగా పరిశీలించి తూములకు పూడిక తీయిస్తామన్నారు.

నాగేశ్వరస్వామికి రుద్రాభిషేకం

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడులోని శ్రీకామాక్షితాయి సమేత శ్రీనాగేశ్వర స్వామి శివాలయంలో కార్తిక మాసవర్జాత్రి పర్వదినం పురస్కరించుకొని స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలను గురువారం నిర్వహించారు. బ్రాహ్మణ సంఘం నాయకులు యామన రావు ఆధ్వర్యంలో పండితులు కందుర్తి సుదర్శన్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు.

అక్రమ కట్టడాల తొలగింపు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: తుమ్మూరులో ధ్వని బహుళ అంతస్తులలో కిందిభాగంలో అక్రమ కట్టడాల్ని గురువారం పుర కమిషనర్ ఎస్ఐ ఫజుల్లా యంత్రాలతో తొలగించారు. అంతస్తు కింద పార్కింగ్ ప్రాంతంలో సూపర్‌మార్కెట్ తరహాలో వ్యాపారాలు చేసేందుకు ఇచ్చేందుకు గోడలు కట్టేశారు. పైన సెల్లింగ్ పనులు చేశారు. అపార్టుమెంటులో కొన్ని పనులు ఉంటున్న వాళ్లకు ఆక్రమ కట్టడాలపై పురపాలక అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీంతో వారి ఆదేశాల మేరకు సంబంధిత యజమానికి నోటీసులు జారీ చేసి కట్టడాలను తొలగించారు.

అటకానితిప్పలో వైద్య శిబిరం

సూళ్లూరుపేట: అటకానితిప్ప గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో వైద్యాధికారి డా.ఆర్.జయశ్రీవి గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

దివ్యాంగులకు వితరణ

బాలాయపల్లి: యువతరం ఫౌండేషన్ ఆధ్వర్యాన భవిత కేంద్రంలో చిన్నారులకు గురువారం వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. పలువురికి హాట్‌బాక్స్‌లను పంపిణీ చేసిన కార్యక్రమంలో నిర్వాహకులు గుండ్లమిట్ట శ్రీనివాసులు, పద్మేర సరస్వతి రామ రాష్ట్ర నేత వెంకట ప్రసాద్, స్థానిక ఎంఈవోలు పాల్గొన్నారు.

జ్వరాలపై వైద్య సిబ్బంది సర్వే

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ పరిసర వైద్యులు, సిబ్బంది జ్వరాలపై సర్వే ప్రారంభించారు. పలువురికి జ్వరాలు సోకి ఆసుపత్రుల పాలవడంతో క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరిగి జ్వరపీడితుల వివరాలను తెలుసుకుంటున్నారు. స్థానిక మంగపతినాయుడు నగర్‌కు చెందిన ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు లీలాకృష్ణ చేరుకుని జ్వరంతో మృతి చెందిన ఎ.రవీంద్ర(49) కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

రైల్వేస్టేషన్ పరిశీలించిన డీఆర్ఎం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక రైల్వేస్టేషన్‌ను గురువారం సదరన్ రైల్వే డీఆర్ఎం శైలేంద్రసింగ్ పరిశీలించారు. రైల్వేక్వార్టర్స్‌కు చేరువని పనులను పరిశీలించారు. స్థానిక ఎన్ఎస్‌జీ కాలనీవాసులు గేటు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించారు. సదరన్ రైల్వే వినియోగదారుల అసోసియేషన్ సభ్యులు మెమోలను సమస్యలను పరిష్కరించాలని కోరారు. అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామని డీఆర్ఎం తెలిపారు. వెంట మేనేజరు చిరంజీవి, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మేనకూరు పంచాయతీ చలివేంద్రం వద్ద గురువారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో గీత కార్మికుడైన స్థానికుడు వెంకటయ్య(65) మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు రోడ్డుపై ఆయన నడిచి వెళ్తుండగా నాయుడుపేట నుంచి మేనకూరు వైపు వెళ్తున్న ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికంగా ప్రథమ చికిత్సలు చేయించి తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. మృతదేహానికి శుక్రవారం పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రైం కార్నర్

ఉపాధ్యాయుడికి గాయాలు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనంపై ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు గురువారం సాయంత్రం పాఠశాల నుంచి వస్తుండగా పందుల గుంపు ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో కింద పడ్డాడు. గాయపడడంతో తోటి ఉపాధ్యాయులు స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించి తిరుపతికి తరలించారు.

ద్విచక్ర వాహనాలను ఢీకొన్న బస్సు; నలుగురికి...

తడ, న్యూస్‌టుడే: మండలంలోని పూడి జాతీయ రహదారిపై గురువారం ఆపోలో బస్సు అదుపుతప్పి ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న ఆదే పరిశ్రమ కార్మికులను ఢీకొట్టింది. దీంతో నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని సూళ్లూరుపేటలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. గాయపడిన వారిలో దొరవారిసత్రం మండలం అగ్రహారానికి చెందిన దంపతులు రమేష్, సంపూర్ణ, వారి సమీప బంధువు రామయ్య, సూళ్లూరుపేట పట్టణంలోని కోళ్లమిట్టకు చెందిన సురేష్ తదితరులు ఉన్నారు. వీరంతా ఉదయం విధులకు వెళ్తున్న సమయంలో వెనుక వస్తున్న లారీ బ్రేక్ వేయడంతో బస్సు అదుపుతప్పి ప్రమాదం చోటు చేసుకుంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండప్ప నాయుడు తెలిపారు.

కోడిపందెం స్థావరాలపై దాడులు

దక్కిలి, న్యూస్‌టుడే: దగ్గవోలు పరిసరాల్లో గురువారం కోడిపందెం స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. నలుగురిపై కేసులు నమోదు చేసి మూడు కోళ్లు, రూ.5100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శివశంకర్ రావు తెలిపారు.

ప్రజల మనోభావాలను సీఎం దృష్టికి తీసుకెళతా

రాపూరు, న్యూస్‌టుడే: రాపూరు, సైదాపురం, కలువాయి మండలాలను నెల్లూరు నుంచి తిరుపతి జిల్లాలో కలిపేందుకు నోటిఫికేషన్ వెలువడ్డ నేపథ్యంలో మూడు మండలాల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. గురువారం ఆయన కండలేరు జలాశయాన్ని సందర్శించారు. ప్రజల మనోభావాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి నెల్లూరులోనే కొనసాగేలా తనవంతు కృషి చేస్తామన్నారు. కండలేరు డ్యాం కట్టను పరిశీలించి అధికారులతో చర్చించారు. ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న కండలేరు హెడ్‌రెగ్యులేటర్ గేట్లకు డ్యామ్‌లో నీరు తగ్గాకే మరమ్మతులు చేపడతామన్నారు.

ఇంజినీర్లతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల

670 క్వింటాళ్ల విత్తనాలు సిద్ధం

వాకాడు, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు పంపిణీ చేసేందుకు మండలంలో 670 క్వింటాళ్ల విత్తనాలను ప్రభుత్వం సిద్ధంగా ఉంచిందని తెదేపా మండల అధ్యక్షుడు మధురెడ్డి అన్నారు. గురువారం రైతులకు 60 శాతం రాయితీతో ఉచితంగా విత్తనాలను వాకాడు రైతు సేవా కేంద్రంలో పంపిణీ చేశారు. జిల్లా వనరుల కేంద్రం ఏడీ సౌభాగ్య లక్ష్మీ, నేతలు నందగోపాల్‌రెడ్డి, భార్గవరామ్, సుధాకర్‌రెడ్డి, గోవిందయ్య, ఏవో దీప పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు అందిస్తున్న అధికారులు, నాయకులు

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎంపిక

తడ, న్యూస్‌టుడే: యూటీఎఫ్ తడ మండల శాఖ నూతన కార్యవర్గం గురువారం ఎన్నికైంది. ఈ మేరకు గౌరవ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, అధ్యక్షుడిగా కె.సుధాకర్, ఉపాధ్యక్షులుగా కేటీ నవీన్‌కుమార్, కాంచన, ప్రధాన కార్యదర్శిగా రాంబాబు, కోశాధికారిగా రమేష్, కార్యదర్శులుగా సతీష్‌బాబు, భువనేశ్వరి, రామ్మూర్తి, రమణయ్య, సీనయ్య, ఎం.రమణయ్య, ఎం.రమేష్ తదితరులతో పాటు జిల్లా కౌన్సిలర్లుగా రవికుమార్, శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి కె.ప్రభాకర్ వ్యవహరించారు.

ఓజిలి ఇన్‌ఛార్జి తహసీల్దారుగా రాజేంద్ర

ఓజిలి, న్యూస్‌టుడే: ఇన్‌ఛార్జి తహసీల్దారుగా ఎం.రాజేంద్రకు బాధ్యతలు అప్పగించారు. గురువారం ఆయన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

శిరస్త్రాణధారణపై విద్యార్థులకు అవగాహన

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: మండలంలోని గోకుల్‌కృష్ణ ఇంజినీరింగ్ కళాశాలలో శిరస్త్రాణధారణపై విద్యార్థులకు గురువారం సీఐ మురళీకృష్ణ అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలపై కళాశాలకు వచ్చే విద్యార్థులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై బ్రహ్మనాయుడు, పోలీస్ సిబ్బంది, అధ్యాపకుల పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సీఐ మురళీకృష్ణ

సమాజ సేవకులు.. ఈ విద్యార్థులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: వారంతా విద్యార్థులు. జాతీయ సేవా పథకంలో భాగంగా ఓ ప్రాంతాన్ని దత్తత తీసుకుని అక్కడి ప్రజలను చైతన్యపరిచారు. మొక్కలు పెంచడం, పారిశుద్ధ్యం నిర్వహణపరిచారు. ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను తెలిపారు. వైద్యశిబిరం నిర్వహించి రక్తపరీక్షలు చేయించి ఆరోగ్యంపై సూచనలు చేశారు. ర్యాలీలు చేపట్టి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఎన్ఎస్ఎస్ ఎంతో ఉపయోగపడుతుందంటున్నారు వెంకటగిరి ఉషోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు.

మత్తుతో జీవితాలు నాశనం

మత్తు పదార్థాల విని యోగించడం వల్ల జీవితాలు నాశనమవుతాయి. ప్రస్తుత సమాజంలో గంజాయి, మద్యం వంటివి సేవించి ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయి. వీటిపై మా వంతుగా ప్రజలకు అవగాహన కల్పించాం. ర్యాలీలు చేపట్టి వివరించాం. భవిష్యత్తులో బ్యాంకు మేనేజర్ కావడమే నా లక్ష్యం.

– జాస్మిన్, బీకాం, ప్రథమ సంవత్సరం

నైపుణ్యాలు పెంచుకున్నాం

గ్రామంలో సమస్యలను సూచనలు చేశాం. చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశాం. బాల్య వివాహాల వల్ల వచ్చే ఇబ్బందులను వివరించాం. చాలా నైపుణ్యాలు పెంచుకున్నాం. పోలీస్ కావాలనేది నా కోరిక.

– పవన్‌కుమార్, బీకాం, ప్రథమ సంవత్సరం

నాయకత్వ లక్షణం పెంపొందింది

ఈ శిబిరం ద్వారా నాయకత్వ లక్షణాలు నేర్చుకున్నాం. ఇవి భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయి. ప్రస్తుతం డిజిటల్ మోసాలు పెరిగిపోతున్నాయి. వాటిపై అవగాహన కల్పించాం. భవిష్యత్తులో స్వచ్ఛమైన ఆఫీసర్ అవ్వాలనేది నా కోరిక. ఆరోగ్యం మారుతుంది. ఇంటింటా తిరిగి మొక్కలు పెంపకంపై అవగాహన కల్పించాం. ఉపాధ్యాయుని కావడమే ధ్యేయం. – వెంకటరమణమ్మ, బీఎస్సీ కంప్యూటర్, ప్రథమ సంవత్సరం

సేవ చేసే అవకాశం

సమాజంపై అవగాహన పెరగడమే కాకుండా సేవ చేసే భాగ్యం లభించింది. మారుమూల గ్రామాల్లో మా వంతుగా ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించాం. ప్రజలతో మమేకం కావడంతో చాలా విషయాలు తెలుసుకున్నాం. మా గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం లభించింది. భవిష్యత్తులో పోలీస్ కావడమే లక్ష్యం.

– నరసింహులు, బీకాం, రెండో సంవత్సరం

(c) eenadu

రైల్వే జోన్ పనులు చకచకా..!

★ రెండు అంతస్తుల మేర స్లాబు నిర్మాణం
★ ఏడాదిలోపు పూర్తయ్యేలా పర్యవేక్షణ

ఆరిలోవ, న్యూస్‌టుడే: దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం ముడసర్లోవ ప్రాంతంలో భూమి కేటాయించింది. అందులో ప్రధాన పరిపాలన భవనం నిర్మాణానికి ఈ ఏడాది జనవరిలో ప్రధానమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఫిబ్రవరిలో టెండర్ల ప్రక్రియ పూర్తయింది. కోల్‌కతా సంస్థ పనులు చేస్తోంది.

నిర్మాణంలో ఉన్న రైల్వే జోన్ ప్రధాన కార్యాలయ భవనం

★ **అడ్డంకులను అధిగమించి..:** నిర్మాణం ప్రారంభమైన తరువాత శ్రీకృష్ణాపురం రైతులు తమ భూములకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ పనులను అడ్డుకున్నారు. దీంతో 20 రోజులపాటు పనులు ముందుకు సాగక సందిగ్ధంలో ఉన్నప్పుడు ఈ ఏడాది ఏప్రిల్ 12న 'మట్టి పరీక్షలతో సరి' శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు స్పందించి కలెక్టర్ హరేంధిరప్రసాద్‌తో మాట్లాడారు. పరిహారంగా రైతులకు స్థలాలు ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో ఏప్రిల్ నెలాఖరు నుంచి పనులు తిరిగి ప్రారంభమయ్యాయి.

★ **ప్రస్తుతం జరుగుతున్నవి:** భూమిలో 20 అడుగుల లోతు వరకు తవ్వి అక్కడి నుంచి పునాదుల నిర్మాణం ప్రారంభించారు. ప్రస్తుతం రెండు అంతస్తుల వరకు స్లాబు నిర్మాణం పూర్తయింది. మరో 10 అంతస్తులకు వేయాలి. సంవత్సర కాలంలో నిర్మాణం పూర్తి చేసి భవనం అప్పగించాలనే లక్ష్యంతో పనులు సాగుతున్నాయి. జీఎం సందీప్ మాథుర్ ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పరిశీలిస్తున్నారు. పైనాపిల్‌కాలనీ విద్యుత్తు ఉప కేంద్రం నుంచి స్థలం వరకు భూగర్భ విద్యుత్తు కేబుల్ వేశారు.

రైల్వేజోన్ పనులు ఇలా...
★ **కేటాయించిన భూమి:** 54ఎకరాలు
★ **పరిపాలన భవనానికి ఖర్చు (అంచనా):** రూ.192కోట్లు
★ **అంతస్తులు:** 12
★ **విస్తీర్ణం:** లక్ష చదరపు అడుగులు

కఠోర సాధన

భారత క్రికెట్ మహిళా జట్టు సభ్యులు గురువారం రాత్రి విశాఖలోని అంతర్జాతీయ స్టేడియంలో ముమ్మరంగా సాధన చేశారు. శ్రీలంకతో జరిగే టీ-20కి సన్నద్ధమవుతున్నారు. -న్యూస్‌టుడే, విశాఖ క్రీడలు

భూ వివాదాల్లో నేతల ప్రమేయం

కీలక సమావేశంలో ప్రస్తావన

ఈనాడు, విశాఖపట్నం, వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ పరిసర ప్రాంతాల్లో కొందరు ప్రజాప్రతినిధులు భూవివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని, దీంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ తరహా భూవివాదాలపై ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని, నేతల ప్రమేయంతో అధికారులూ జోక్యం చేసుకోలేని దుస్థితి ఏర్పడుతుందన్నారు. ఇలాంటి అంశాలపై ఉపేక్షించవద్దని సీఎం కలెక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

అలా కబ్జా: కలెక్టర్ల సమావేశంలో నేతల ప్రమేయంపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నేరుగా సీఎం వద్ద ప్రస్తావించడం ప్రస్తుతం జిల్లాలో చర్చనీయాంశమవుతోంది. కూటమి పార్టీలకు చెందిన కొందరు ఎమ్మెల్యేలపై తీవ్ర ఆరోపణలు వస్తున్న అంశాలను పలువురు ప్రస్తావిస్తున్నారు. ఎమ్మెల్యేలతో పాటు నియోజకవర్గ బాధ్యులు, ఇతర నాయకులు పలు చోట్ల భూవివాదాల్లో తల దూర్చుతున్నారు. కొంద రైతే నేతల పేర్లతో దర్జాగా ఆక్రమణలకు దిగుతున్నారు. కొన్ని చోట్ల కీలక ప్రజాప్రతినిధులే స్థిరాస్తి వ్యాపారుల స్థలాలు కబ్జాకు పాల్పడుతున్నారు. కొంత స్థలం కొనుగోలు చేసి ఆ సమీప భూముల మీద కన్నేస్తున్నారు. జీవీఎంసీ పరిధిలో పార్కుల స్థలాలను కొట్టేసే ప్రయత్నాలు చేయడం, రహదారుల పేరుతో టీడీఆర్‌లు తీసుకోవడం వంటి ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం జిల్లాకు సంబంధించిన నేతల అంశాన్ని ప్రస్తావించి వీరి ప్రమేయాన్ని నియంత్రించాలని సీఎంను కోరారు.

సమావేశంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రతబాగ్చీ

చర్చించిన అంశాలతో...
రాష్ట్రంలోనే విశాఖ జిల్లా స్థూల ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉంది. వచ్చే సమావేశానికి ఇది మరింత పెరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ 'ఈనాడు'కు తెలిపారు. రెండు రోజుల సదస్సులో చర్చించిన అంశాలను తీసుకొని వెనుకబడిన వాటిలో ముందుండేలా చేస్తామన్నారు. పేదరిక నిర్మూలన, నీటి సంరక్షణ, నైపుణ్యాల కల్పన వంటి పది సూత్రాల మిషన్‌పై పూర్తిగా దృష్టిసారిస్తామన్నారు. అందులోని అంశాలను జిల్లాలో అమలు చేసి వృద్ధి రేటు పెంచుతామన్నారు. మ్యుటేషన్ల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

శెభాష్.. సుప్రియ..!

ఏఎంసీ వైద్యురాలికి పతకాల పంట

వన్‌టౌన్, న్యూస్‌టుడే : వైద్య విద్యకు సంబంధించిన వివిధ పోటీల్లో పాల్గొని, ప్రతిభ చూపుతున్న ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ) న్యూరోసర్జరీ విభాగం పీజీ డాక్టర్ అంకత్ సుప్రియకు పలు అవార్డులు దక్కాయి. తాజాగా న్యూరోలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇండోర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి, పలువురి ప్రశంసలు అందుకున్నారు.

క్విజ్ విజయాలు..!
★ విద్యార్థి దశలో నిర్వహించిన వివిధ పోటీల్లో పాల్గొని 9 బంగారు పతకాలు సొంతం చేసుకున్నారు.
★ 2024లో జరిగిన తెలంగాణ న్యూరోసైంటిస్ట్‌ల కాన్ఫరెన్స్‌లో, చెన్నైలో జరిగిన వైద్య సదస్సులో పరిశోధన పత్రాలు సమర్పించి... మొదటి బహుమతులు గెలుచుకున్నారు. ★ ఈ ఏడాది ఏపీ, తమిళనాడు, దిల్లీలో జరిగిన వైద్య సదస్సుల్లో పరిశోధన పత్రాలు సమర్పించి.. అవార్డులు సాధించారు. వీటితో పాటు ఇతర పురస్కారాలు సొంతం చేసుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని కీలక పరిశోధనలు చేస్తానని డాక్టర్ సుప్రియ పేర్కొన్నారు.

కుటుంబ నేపథ్యం..!
▶▶ హైదరాబాద్‌కు చెందిన అంకత్ సుప్రియ తల్లిదండ్రులు సుధారాణి, సునీల్ ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తున్నారు. ఆమె భర్త డాక్టర్ జీపీ.చక్రవర్తి కేజీహెచ్ న్యూరోసర్జరీ విభాగంలో సహాయ ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్నారు.
▶▶ ఉస్మానియా వైద్య కళాశాలలో ఎంబీబీఎస్, ఎంఎస్ (సర్జరీ) పూర్తి చేసిన సుప్రియ, మూడేళ్ల కిందట ఏఎంసీ న్యూరో సర్జరీ విభాగంలో ఎంసీహెచ్ (ఎన్ఎస్) కోర్సులో చేరారు.

'సరస్'కు విశేష స్పందన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న 'సరస్' జాతీయ ద్వారా బజారుకు నగర ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. మూడు రోజుల్లో రూ.2,80,81,500 వ్యాపారం జరిగినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు లక్ష్మీపతి తెలిపారు. ఈ బజార్‌లో వివిధ రాష్ట్రాల ఆహార పదార్థాలతో ప్రత్యేక ఫుడ్ స్టాళ్లు, హరియాణా, తెలంగాణ లెదర్ బ్యాగులు, రూర్కెలా దుస్తులు, చిప్స్, హల్వా, సుగంధ ద్రవ్యాలు, మహారాష్ట్ర కాటన్ దుస్తులు, కశ్మీర్ చీరలు, శాలువాలు, డ్రెస్ మెటీరియల్స్, ఒడిశా లేస్‌లు, తదితరాలు అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు.

నేవీ వాయుసేన విధుల్లోకి శక్తిమంత హెలికాప్టర్

సింధియా, న్యూస్‌టుడే : భారతీయ నౌకాదళానికి చెందిన నేవల్ వాయుసేన స్క్వాడ్రన్‌లో రెండో శక్తిమంతమైన ఎంహెచ్‌60ఆర్ హెలికాప్టర్ చేరిందని గురువారం నేవీ వర్గాలు తెలిపాయి. ఈనెల 17న గోవాలోని ఐఎన్ఎస్ హంస వద్ద ఈ హెలికాప్టర్‌కు సంప్రదాయ పద్ధతిలో నీటి తుంపర్లను వదిలి స్వాగతం పలికారు. భారత నౌకాదళ అధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సిరీస్‌లో ఇది రెండోదన్నారు. ఈ హెలికాప్టర్ రాత్రిపూట కూడా సబ్‌మెరైన్‌లను గుర్తించటం, అత్యవసర వైద్య సేవలను అందించటం వంటి ఎన్నో ప్రత్యేకతలు కలిగి ఉందన్నారు.

బస్సులు తక్కువ.. రద్దీ ఎక్కువ

విశాఖ నగరంలో ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు లేక అవస్థలు తప్పడం లేదు. ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యాలయాలకు వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు విద్యార్థుల యాతన అంతా ఇంతా కాదు. ఏ బస్సు వచ్చినా రద్దీనే. గంటల కొద్దీ నిరీక్షిస్తే తప్ప ఇంటికి చేరే దారి కనిపించడం లేదు. గురువారం సాయంత్రం పెందుర్తి జూనియర్ కళాశాల బస్‌స్టాప్‌నకు ఒకేసారి ఐదు బస్సులు వచ్చినా (చిత్రంలో) ఒక్కటీ ఖాళీ లేని పరిస్థితి. ఖాళీ బస్సు ఏముందా అని ప్రయాణికులు పరుగులు తీయాల్సి వచ్చింది. -ఈనాడు, విశాఖపట్నం

కారులో ఇక్కడికొస్తే ఇక్కట్లే

జగదాంబ కూడలిలోని మల్టీలెవెల్ కార్ పార్కింగ్ కేంద్రం వద్ద వాహన చోదకులకు కంగారు తప్పటం లేదు. రోడ్డుమీది నుంచి పార్కింగ్‌లోకి తీసుకువెళ్లే చోట కార్మికులు మురుగు కాలువపై మూడు చోట్ల పలకలు తీసేశారు. వీటి మీదుగా ముందుకు వెళ్తున్నప్పుడు ఇక్కట్లు ఎదురవుతున్నాయి. -ఈనాడు, విశాఖపట్నం

జడ్పీ స్థాయి సమావేశాలు 26కు వాయిదా

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఈనెల 20న నిర్వహించాల్సిన జిల్లా పరిషత్ స్థాయీ కమిటీ సమావేశాలను 26కు వాయిదా వేశామని జడ్పీ సీఈఓ పి.నారాయణమూర్తి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటల నుంచి జడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన సమావేశాలు జరుగుతాయని, సభ్యులతో పాటు ఉమ్మడి జిల్లా అధికారులంతా హాజరుకావాలని ఆయన కోరారు.

ప్రసవ వేదన.. తక్షణ సాంత్వన..!

కేజీహెచ్ ప్రసూతి విభాగంలో మెరుగైన సేవలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కింగ్‌జార్జ్ ఆసుపత్రి ప్రసూతి విభాగంలో గర్భిణులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో సంక్లిష్టమైన కేసుల్ని ఇక్కడికే తరలిస్తుండడంతో, మొత్తం ఆరు యూనిట్ల ద్వారా 24 గంటలు సేవలు అందుబాటులో ఉంటున్నాయి. గర్భిణులతో పాటు వివిధ రకాల గైనిక్ సమస్యలతో వచ్చే మహిళలకు వైద్యం చేస్తున్నారు.

➤ బాధితులు నేరుగా వార్డు వద్దకు వెళ్తే.. ప్రాథమిక వైద్య పరీక్షలు చేసి, అత్యవసరమైన వారిని వెంటనే అడ్మిట్ చేసుకొని వైద్యం అందిస్తున్నారు. ➤ 216 పడకలతో వార్డు విస్తరించి ఉంది. ఓపీ టికెట్లు తీసుకునేందుకు వీలుగా ఏసీతో కూడిన ప్రత్యేక గదులు అందుబాటులో ఉన్నాయి. ➤ సహాయకులకు ప్రత్యేక విశ్రాంతి గదులూ ఇక్కడ ఉన్నాయి.

➤ ఆదివారం, జాతీయ సెలవు రోజుల్లో మినహా, మిగిలిన అన్ని రోజుల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మళ్లీ 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓపీ ఉంటుంది.

➤ ల్యాప్రోస్కోపిక్ పరికరాలు, స్కానింగ్ యంత్రాలతో కూడిన అత్యాధునిక లేబర్ రూమ్ (ప్రసవ గది), ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయి. బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలకు మెమోగ్రఫీ యంత్రం ఉంది.

సిబ్బంది- సదుపాయాలు
➤ ఒక్కో యూనిట్‌లో ప్రొఫెసర్, సహ ప్రొఫెసర్, ఇద్దరు సహాయ ప్రొఫెసర్లు ఉంటారు. వారితో పాటు ప్రతి యూనిట్‌కు 9 మంది చొప్పున పీజీలు ఉన్నారు.
➤ ప్రసూతి విభాగాధిపతిగా ప్రొఫెసర్ డాక్టర్ సౌమని వ్యవహరిస్తుండగా, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ఎం.సంధ్యాదేవి ప్రొఫెసర్లుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

సురక్షిత ప్రసవాలకు ప్రాధాన్యం
సురక్షిత ప్రసవాలు, క్యాన్సర్ స్క్రీనింగ్, కుటుంబ నియంత్రణ వైద్యసేవలు అందిస్తున్నాం. నిరంతర వైద్య విద్య (సీఎంఈ) కార్యక్రమాలు, శిక్షణ, నైపుణ్య కార్యశాలలు నిర్వహిస్తూ.. వైద్య విద్యార్థులు, పీజీలు, నర్సింగ్ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నాం.
-డాక్టర్ సౌమని, ప్రసూతి విభాగాధిపతి, కేజీహెచ్

ఆరు నెలల్లో ఇలా
☛ ప్రసవాలు 2,395 (రోజుకు సగటున 13)
☛ యాంటినేటల్ అడ్మిషన్లు- 1075
☛ గైనకాలజీ అడ్మిషన్లు 728
☛ హైరిస్క్ గర్భిణి అడ్మిషన్లు 2300
☛ మైనర్ శస్త్రచికిత్సలు 1160
☛ మేజర్ శస్త్రచికిత్సలు 1433
☛ కుటుంబ నియంత్రణ చికిత్సలు 187

బడి పిల్లలకు సృజన పోటీలు

పెందుర్తి, న్యూస్‌టుడే: యాక్సిస్ బ్యాంకు ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు స్ప్లాష్ పేరిట 2013 నుంచి ఆన్‌లైన్ సృజన పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది చేపడుతున్న పోటీల్లో పాల్గొనాలని ఆ సంస్థ ఆహ్వానం పలుకుతోంది.

పోటీ కేటగిరీలు:
➤ **కళకు సంబంధించి** - చిత్రలేఖనం, రేఖాచిత్రం, డిజిటల్ ఆర్ట్.
➤ **సాహిత్య విభాగంలో** - వ్యాసరచన, పద్యాలు, సృజనాత్మక సాహిత్యం.
➤ **క్రాఫ్ట్‌లో** - హస్తకళలు, శిల్పం, వినూత్న ఆకృతులు

థీమ్ ఇదే..
» 7-10 ఏళ్లలోపు పిల్లలకు - 'నా కలల జీవితంలో ఒక రోజు'
» 11-14 ఏళ్లలోపు పిల్లలకు - 'నేను కలగన్న భవిష్యత్తు' అనే అంశాలకు సంబంధించి అభ్యర్థులు ఆయా కేటగిరీల్లో నమూనాలను పంపవచ్చు.

బహుమతులు ఇలా..:
★ విజేతలకు దుబాయ్‌లో జరిగే వర్క్‌షాప్‌లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. ★ రూ.10లక్షల వరకు ఉపకార వేతనాలు, జాతీయ స్థాయి గుర్తింపు, ధ్రువపత్రాలు అందిస్తారు.

నమోదు ఇలా..:
www.axisbanksplash.in వెబ్‌సైట్‌లో పాఠశాల వివరాలతో నమోదు చేసుకోవాలి.
★ పోటీ చేయబోయే కేటగిరిని ఎంపిక చేసుకోవాలి.

★ నిబంధనలకు అనుగుణంగా రూపొందించిన నమూనాలను అప్‌లోడ్ చేయాలి.
★ విజేతలను ఆన్‌లైన్‌లో ప్రకటిస్తారు.
★ **నమోదుకు చివరి తేదీ:** 24-12-2025

జగదాంబ
DOLBY ATMOS LASER 4K
TELUGU - 3D - 6.15 PM
ENG - 3D - 10.30 AM, 2.20 PM, 10.15 PM
రమాదేవి
4K DOLBY
TELUGU - 2D - 7.00 AM, 2.15 PM, 9.45 PM
నేడే విడుదల

KVB Karur Vysya Bank
Smart way to bank
స్థలం కావలెను
విశాఖపట్నం నగర పరిధిలో మెయిన్ రోడ్‌కు ఆనుకుని ఉన్న 50 సెంట్లు నుండి 1 ఎకరం వరకు ఖాళీ స్థలం కావలెను.
ఆసక్తి గల భూమి యజమానులు దయచేసి సంప్రదించగలరు
04324-269505 kvbod@kvbmail.com

ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసు రద్దు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి విశాఖపట్నం వెళ్లాల్సిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమాన సర్వీసు గురువారం రాత్రి రద్దయింది. రాత్రి 8 గంటలకు ఐఎక్స్2743 సర్వీసు విమానాశ్రయం నుంచి 165 మందితో బయలుదేరే సమయంలో సాంకేతికలోపం తలెత్తినట్లు పైలట్ గుర్తించి విమానాన్ని నిలిపివేశారు. సాంకేతిక లోపం సరిచేసేందుకు సమయం పట్టడంతో సర్వీసును రద్దు చేస్తున్నట్లు సంస్థ అధికారులు ప్రకటించారు. ఈ విమానంలో విశాఖపట్నం వెళ్లాల్సిన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి అమర్‌నాథ్, ప్రయాణికులు విమానాశ్రయం నుంచి తిరిగి వెళ్లారు.

సాగర్‌నగర్ టు సౌత్‌కొరియా..

రోలర్ స్కేటింగ్ హాకీలో రాణింపు | భారత జట్టుకు ప్రాతినిధ్యం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : యార్లగడ్డ మోనిష్ రోలర్ స్కేటింగ్ హాకీలో అద్భుత ప్రతిభ చూపి అంతర్జాతీయ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. సాగర్‌నగర్‌కు చెందిన మోనిష్.. మూడో ఏట నుంచే స్కేటింగ్‌లో ఆసక్తి చూపిస్తుండటంతో తల్లిదండ్రులు శిక్షణ ఇప్పించారు. దీంతో చదువుతో పాటు స్కేటింగ్‌లోనూ రాణిస్తూ జిల్లా.. రాష్ట్ర.. జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించాడు. భారత జట్టులోనూ చోటు దక్కించుకున్నాడు.

"ఫెడరేషన్ కప్‌కు హాజరవగా.. అందులో స్వర్ణం, రజితం సాధించడంతో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కింది. 2024 సెప్టెంబరులో ఇటలీలో జరిగిన ప్రపంచ ఛాంపియన్ షిప్ పోటీల్లో, ఈ ఏడాది జులైలో దక్షిణ కొరియాలో జరిగిన ఏసియన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించాడు. అక్కడ కూడా మంచి ప్రతిభ చూపాడు. అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణం సాధించడమే తన లక్ష్యమని చెప్తున్నాడు.

ఆడిన చోట అదరగొట్టె

మోనిష్ ఖాతాలో
ఇప్పటి వరకు మోనిష్ ఖాతాలో 14 జిల్లాస్థాయి పతకాలు, 9 రాష్ట్రస్థాయి పతకాలు, 4 జాతీయ స్థాయి పతకాలు ఉన్నాయి.

Grand Opening Today @ 10.30 AM
Title Sponsor SBI
CREDAI VISAKHAPATNAM
11th PROPERTY Expo 2025
Dec 19 20 21
Venue: Gadiraju Palace
Beach Road, Visakhapatnam
VIZAG RISING: INDIA'S NEXT AI & IT HUB
ENTRY FREE
WALK-IN & WIN
EVERY DAY GOLD COIN
BUMPER PRIZE
FLATS | VILLAS | PLOTS | HOME LOANS | BUILDING / INTERIOR MATERIALS
నేడు ప్రారంభోత్సవమునకు విచ్చేయుచున్న అతిరథ మహారథులకు
క్రెడయ్ విశాఖపట్నం వారి
ఆత్మీయ స్వాగతం!
ముఖ్యఅతిథి & ప్రారంభకులు :
శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారు
Minister of MSME, SERP, NRI Empowerment & Relations
గౌరవ అతిథులు:
శ్రీ మతుకుమిల్లి శ్రీభరత్ విశాఖ పార్లమెంటు సభ్యులు
శ్రీ గంటా శ్రీనివాసరావు M.L.A, భీమిలి
శ్రీ పల్లా శ్రీనివాసరావు President-AP TDP, M.L.A, గాజువాక
శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు M.L.A, విశాఖ తూర్పు
శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు M.L.A, విశాఖ ఉత్తరం
శ్రీ పి.వి.జి.ఆర్.నాయుడు M.L.A, విశాఖ పడమర
శ్రీ సి.హెచ్.వంశీకృష్ణ M.L.A, విశాఖ దక్షిణం
శ్రీ పంచకర్ల రమేష్‌బాబు M.L.A, పెందుర్తి
శ్రీ పీలా శ్రీనివాసరావు మేయర్, జి.వి.ఎం.సి
శ్రీ ప్రణవ్ గోపాల్, ఛైర్మన్, వి.ఎం.ఆర్.డి.ఏ.
శ్రీ ఆరె శివారెడ్డి ఛైర్మన్ APRERA
శ్రీ రాహుల్ సంకృత్యా డిప్యూటీ జనరల్ మేనేజర్, SBI
ఎమ్.ఎన్.హరేంధ్రప్రసాద్ I.A.S విశాఖ జిల్లా కలెక్టర్
శ్రీ కేతన్ గర్గ్, I.A.S, కమీషనర్, జి.వి.ఎం.సి.
శ్రీ ఎన్.తేజ్‌భరత్, I.A.S కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ.
శ్రీ పృథ్వీతేజ్ ఇమ్మండి, I.A.S ఛైర్మన్&మేనేజింగ్ డైరెక్టర్ APEPDCL
శ్రీ శంకబ్రత బాగ్చి, I.P.S పోలీస్ కమీషనర్, విశాఖపట్నం

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

దీప శిఖరం..'కాంతి' విహీనం..!

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఆర్కే బీచ్ వుడాపార్కు తీరాన ఉన్న ఈ లైట్‌హౌస్‌కు ఘన చరిత్ర ఉంది. సముద్రంలో వచ్చే నౌకలకు దారి చూపేందుకు 1903లో బ్రిటిషువారి హయాంలో నిర్మించారు. దీని ఎత్తు సుమారు 52 అడుగులు. 19 కిలోమీటర్ల దూరంలోని నౌకలు నేరుగా ఒడ్డుకు రాకుండా మలుపు తిరిగి ఓడరేవుకు సురక్షితంగా చేరుకొనేలా ఇది దారి చూపేది. తర్వాత అత్యాధునిక రాడార్లు, జీపీఎస్ సాంకేతిక విధానాలు అందుబాటులోకి రావడంతో 2015 నుంచి ఈ లైట్‌హౌస్‌ను ఉపయోగించడం లేదు. అనంతరం పర్యాటక ప్రాంతంగా మార్చారు. నిత్యం వందలాది మంది పర్యాటకులు ఇక్కడికి వస్తున్నారు. అయితే పలువురు దీనిపైకెక్కి సాహసాలు చేయడంతోపాటు మద్యం తాగడం, ప్రేమ విఫలమైందని దూకడం వంటి ఘటనలకు పాల్పడేవారు. అదే విధంగా పెచ్చులూడి శిథిలావస్థకు చేరుకోవడంతో 2024లో మూసేశారు. 120ఏళ్లలో ఎన్నో ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని ఇప్పటికీ నిలిచి ఉంది. విశాఖకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఈ లైట్‌హౌస్‌కు మరమ్మతులు చేపట్టి సంరక్షించాలని పర్యాటకులు కోరుతున్నారు.

శిథిలావస్థకు చేరుకున్న లైట్‌హౌస్

ఇగ్నో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) దూరవిద్య, ఆన్‌లైన్ కోర్సులకు జనవరి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సీనియర్ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు ఒక ప్రకటనలో తెలిపారు. డిప్లమో, డిగ్రీ, పీజీ కోర్సులకు దరఖాస్తులు కోరుతున్నామన్నారు. ఫీజులు ఆన్‌లైన్ విధానంలోనే చెల్లించాలన్నారు. 2026 విద్యాసంవత్సరానికి శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో ఇగ్నో అధ్యయన కేంద్రాన్ని పునః ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. మరిన్ని వివరాలకు ignouadmission.samarth.edu.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

అలంకరణలో అమ్మవారు

కనకమహాలక్ష్మికి సహస్ర ఘటాభిషేకం

భక్తిశ్రద్ధలతో 'నాలుగో గురువారం' పూజలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మార్గశిర మాసం నాలుగో గురువారం కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. బుధ వారం అర్ధరాత్రి దాటిన తర్వాత, 12.05 గంట లకు అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం వైభ వంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీని వాస్ దంపతులు, ఆలయ ఈఓ కె.శోభారాణి, ఆలయ ఈఈ సీహెచ్.రమణ, ఏఈఓలు ఆనం ద్‌కుమార్, రాజేంద్రకుమార్, ఇతర అధికారులతో పాటు రూ.10 వేలు చెల్లించి టికెట్ కొనుగోలు చేసిన ఉభయదాతలు అర్ధరాత్రి పూజల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత 2 గంటల నుంచి దర్శనాలు ప్రారంభమై, సాయంత్రం 4.30 గంటల వరకు కొనసాగాయి.

★ భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కావాల్సిన సహస్ర ఘటాభిషేకం 4.45 గంటలకు మొదలైంది. 6 గంటలకు పూజాధికాలు ముగించి, మళ్లీ భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి వరకు దర్శ నాలు కొనసాగాయి. పసుపు, కుంకుమ నీళ్లతో నింపిన కలశాలకు అర్చకులు పూజలు చేశారు. ఆ జలాలతో అమ్మవా రికి అభిషేకాలు చేశారు.

★ స్థానిక జగన్నాథస్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. దాదాపు 20 వేల మంది అన్నప్రసాదం స్వీకరించారని అధికారులు తెలిపారు.

కలశ పూజలో పాల్గొన్న ఈఓ శోభారాణి

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లోకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కుల్లో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: 76598 76598

హెచ్చరిక

ఐందుమూలముగా తెలియజేయు ముఖ్య విషయం: 1) 3 సర్వే నంబర్లో ఉన్న ఈ 102.72 ఎకరాల భూమిని సంబంధించి హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ [illegible] డబ్ల్యు.పి. 27058/2022; 13-6-2023; డబ్ల్యు.పి. 2525/2022; 02-02-2023 [illegible] 2) ఈ విషయం - ఆర్.సి. 141/2024; ఆర్ఓఆర్ 226/2007 [illegible] 3) [illegible] 4) [illegible] 5) [illegible] 20921/2025; 2178/2010 [illegible] 2026 [illegible] ఈ విషయంగా ఎవరి ప్రచారాలను, క్లెయిములను నమ్మవద్దని... హక్కుదార్లు కాని వ్యక్తులతో ఈ భూమి విషయంగా ఎలాంటి లావాదేవీలు చేసినా, వారిపై చట్టబద్ధంగా చర్య తీసుకుంటామని తెలియజేయటం జరుగుతోంది.

ఎస్.వి.ఇందిర (7066)
ఎడ్వకేట్, హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్.
సెల్ నెం. : **9246291248**

కేజీహెచ్‌లో బాలికకు వెన్నెముక శస్త్రచికిత్స

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కింగ్‌జార్జ్ ఆసుపత్రిలో (కేజీహెచ్) బాలికకు క్లిష్టమైన వెన్నెముక శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందాన్ని గురువారం సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి అభినందించారు. ఆ వివరాలు.. అనకాపల్లి జిల్లా మాడుగులకు చెందిన తేజస్విని(9) తీవ్రమైన మెడనొప్పి, తల నిలపలేకపోవడం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుండడంతో... కుటుంబీకులు నవంబరు 7న కేజీహెచ్ న్యూరోసర్జరీ విభాగంలో చేర్పించారు. రోగ నిర్ధారణ పరీక్షలు చేసిన వైద్యులు, బాలికకు వెన్నెముక సమస్యతో పాటు, క్షయ ఉన్నట్టు గుర్తించారు. న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ ఎం.ప్రేమ్‌జిత్‌రే ఆధ్వర్యంలో కార్డియోథొరాసిక్ సర్జరీ, ఆర్థోపెడిక్, ఎనస్థీషియా విభాగాలకు చెందిన వైద్యులు, సిబ్బంది ఈనెల 6వ తేదీన రూ.4 లక్షల విలువ చేసే శస్త్రచికిత్స ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఉచితంగా చేశారు. ప్రస్తుతం బాలిక కోలుకుందని, ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్ వాణి తెలిపారు. డాక్టర్ బాబూనాగేంద్ర, డాక్టర్ జీపీ.చక్రవర్తి, డాక్టర్ బీవీఎన్.రామన్, ఆర్ఎంఓ డాక్టర్ బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

కోలుకున్న చిన్నారితో కేజీహెచ్ న్యూరోసర్జరీ వైద్య బృందం, సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి

సింహాద్రి టీఎంటీ సంస్థకు గ్రీన్‌ప్రో సర్టిఫికెట్

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : ఆటోనగర్‌లోని సింహాద్రి టీఎంటీ పరిశ్రమకు గ్రీన్‌ప్రో సర్టిఫికెట్ లభించింది. ఈ మేరకు భారతీయ పరిశ్రమల సమాఖ్య గ్రీన్ ప్రొడక్ట్స్ అండ్ సర్వీసెస్ కౌన్సిల్ (సీఐఐ-జీపీఎస్‌సీ) ధ్రువీకరణ పత్రం అందించింది. వనరులను సమర్థంగా వినియోగిస్తూ పర్యావరణాన్ని కాపాడుతూ ఉక్కు తయారీ రంగంలో తనదైన ముద్రవేసినందుకు సీఐఐ ధ్రువీకరణ పత్రం ప్రదానం చేసినట్లు పరిశ్రమ ఉపాధ్యక్షులు బండి బన్సీదర్ తెలిపారు.

త్వరితగతిన ఫిర్యాదుల పరిష్కారం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) ద్వారా స్వీకరిస్తున్న ఫిర్యాదుల్ని సకాలంలో పరిష్కరించాలని అదనపు కమిషనర్ డీవీ.రమణమూర్తి సూచించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పట్టణ ప్రణాళిక, రెవెన్యూ విభాగాల్లో అందుతున్న ఫిర్యాదుల పరిష్కారం ఆలస్యమవుతోందని, వాటిపై దృష్టి సారించాలన్నారు. సమస్య పరిష్కరించిన తర్వాత ఫిర్యాదుదారులను కలిసి వివరించాలన్నారు. అదనపు కమిషనర్ ఎస్ఎస్.వర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : ఆటోనగర్ ఎంఎస్ఎంఈ కార్యాలయం ఆవరణలో ఎంఎస్ఎంఈ, వాసీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం-2025 గురువారంతో ముగిసింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని ఎంఎస్ఎంఈ జేడీ సెంథిల్ కుమార్ అన్నారు. గురువారం సాంకేతిక సమస్యలు, విడి భాగాల తయారీ, అమ్మకం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ ఏడీలు శివరామ్‌ప్రసాద్, చంద్రమౌళి, శ్రీనివాస్, ప్రభాకర్‌రావు, పీఎస్‌యూలు, వెండర్స్, పలువురు సీనియర్ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఓఎన్‌జీసీ స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎంఎస్ఎంఈ ఏడీ ప్రభాకరరావు, పారిశ్రామికవేత్తలు

విశాఖ పోర్టు సందర్శన

పోర్టు అధికారులతో అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ గురువారం విశాఖ పోర్టు అథారిటీ(వీపీఏ)ని సందర్శించారు. వీపీఏ ఉప ఛైర్మన్ దుర్గేష్‌కుమార్ దుబే, ఇతర సీనియర్ అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. పోర్టులో మౌలిక సదుపాయాలు, సముద్ర వాణిజ్య రంగంలో పోర్టు పోషిస్తున్న పాత్ర వంటి అంశాలపై కాన్సుల్ జనరల్ ఆరా తీశారు. సరకు నిర్వహణ సామర్థ్యం, యాంత్రీకరణ పనులు, నవీకరణ, పర్యావరణ పరిరక్షణకు పోర్టు తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు.

సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్' పురస్కారంపై హర్షం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రతిష్ఠాత్మక బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం లభించడంపై ఎంపీ శ్రీభరత్ హర్షం వ్యక్తం చేశారు. ఎకనమిక్ టైమ్స్ ఈ అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. సమర్థమంతమైన నాయకత్వం ద్వారా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తూ సంస్కరణలను ధైర్యంగా అమలు చేస్తున్నారని చంద్రబాబుకు సామాజిక మాధ్యమ ఖాతాలో శుభాకాంక్షలు తెలిపారు.

విజయమే లక్ష్యంగా సాధన

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : టీ-20 పోటీల్లో శ్రీలంక జట్టుతో తలపడేందుకు విశాఖ వచ్చిన భారత మహిళా క్రికెటర్లు గురువారం అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ముమ్మర సాధన చేశారు. ఫిట్‌నెస్ కోసం శరీరక కసరత్తులతో పాటు, బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ చేశారు. ఏయూలో జరిగిన ఓ కార్యక్రమంలోనూ పాల్గొన్నట్లు సమాచారం.

మైదానంలో మహిళా క్రికెటర్ల కసరత్తులు

వృత్తివిద్యా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : దయాల్బాగ్ విద్యా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తివిద్యా కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కోర్సుల సమన్వయకర్త దక్షిణామూర్తి తెలిపారు. ఆఫీస్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ (ఏడాది వ్యవధి. విద్యార్హత ఇంటర్), చరవాణి మరమ్మతులు, నిర్వహణ (మూడు నెలల వ్యవధి. విద్యార్హత పదోతరగతి.), టై అండ్ డై (మూడు నెలల వ్యవధి. విద్యార్హత 8వ తరగతి.) కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. డిసెంబర్ 31వ తేదీ లోపు దరఖాస్తులు పంపాలన్నారు. వివరాలకు 99633 40611 ఫోన్ నెంబరులో సంప్రదించాలని కోరారు.

26 నుంచి స్కౌట్స్ అండ్ గైడ్స్ శిబిరం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ఈనెల 26 నుంచి 30 వరకు విశాఖలో నిర్వహించే భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ నాలుగో రాష్ట్ర శిబిరం, ర్యాలీ లోగోను గురువారం వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తూర్పు కోస్తా రైల్వేలో సెంట్రల్, ఖుర్దా, వాల్తేర్, సంబల్‌పూర్ నుంచి బృందాలు పాల్గొంటాయన్నారు. కార్యక్రమానికి సంబంధించిన లోగో, ప్రచార పత్రిక, థీమ్ సాంగ్ రూపొందించడంలో వాల్తేర్ స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందం చేసిన కృషిని లలిత్‌బోహ్రా అభినందించారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

లోగో ఆవిష్కరణలో ఫైర్ గన్ పేల్చుతున్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా

ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ప్రతిష్ఠాత్మక సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీల్లో తలపడే రాష్ట్ర జట్టుకు నగర క్రీడాకారులు హర్షవర్ధన్, ప్రణీత్, వాసు ఎంపికయ్యారు. పోటీలు శుక్రవారం నుంచి అసోం రాష్ట్రంలో జరుగనున్నాయి. ఎంపికైన వారిని గురువారం నగరంలో తోటి క్రీడాకారులు, కోచ్‌లు అభినందించారు.

రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్‌డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910,
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98482 49289

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) **SARFAESI** చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (**SARFAESI** చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత: శ్రీ వలెగింటి అప్పారావు, తండ్రి : లేటు సూర్యారావు, డి.నెం.14-210, లక్ష్మీ నగర్, గోపాలపట్నం, విశాఖపట్నం-530027.
డిమాండ్ నోటీసు తేది: 19-09-2024 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.19-09-2024 నాటికి రూ.77,04,515/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం : **తేది.16-12-2025** నాటికి **రూ.88,45,820/-** + **తేది.17.12.2025** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూలు ఆస్తి వివరములు:
శ్రీ వలెగింటి అప్పారావు, తండ్రి : లేటు సూర్యారావు గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి (రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.5968/2023, తేది.05.10.2023, ద్వారకా నగర్, వైజాగ్ ఎస్ఆర్ఓ ప్రకారం): విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, మాధవధార, కళింగ నగర్, డి.నెం.39-22-55/1/1 మరియు 39-22-55/1/2 వద్ద, ఆర్.ఎస్.నెం.19/1బి, ప్లాట్ నెం.3 లోని 183 చ॥గ॥ల లోని ఉత్తరం భాగంలో 112 చ॥గ॥ల విస్తీర్ణంలో క్రింది, మొదటి మరియు రెండవ అంతస్తులతో కూడిన నివాస భవనం రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.5968/2023, తేది.05.10.2023 ప్రకారం శ్రీ వలెగింటి అప్పారావు, తండ్రి : వి. సూర్యారావు గారి పేరున కలదు. డాక్యుమెంట్స్ ప్రకారం హద్దులు: తూర్పు : రోడ్డు, దక్షిణం : ఎస్. గాయత్రి గారి ఇల్లు, పడమర : ప్లాట్ నెం.5, ఉత్తరం : ప్లాట్ నెం.2.

రిజర్వు ధర : రూ.91,53,000/- | ధరావత్తు : రూ.9,15,300/- | బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 07-01-2026 | సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:19-12-2025 నుండి 06-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

గమనిక : బ్యాంక్ సెక్యూర్డ్ ఆస్తి రిజిస్ట్రేషన్ రద్దు కొరకు శ్రీమతి ఎమ్. లక్ష్మీ గారు O.S. No.178/2024 దాఖలు చేసినారు. కానీ, బ్యాంకు తనఖా హక్కులు వర్తిస్తాయి.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 16-12-2025, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఈపీడీసీఎల్‌కు వాజ్‌పేయీ జాతీయ అవార్డు

గురుద్వారా, న్యూస్‌టుడే: గిరిజనుల నివాసాలకు విద్యుత్తు అందించడంలో విశేష కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ(ఏపీఈపీడీసీఎల్) ప్రతిష్ఠాత్మక భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయీ జాతీయ అవార్డు లభించింది. 'ఎంపవరింగ్ గ్రోత్, ప్రజ్వలింగ్ రూట్స్- ది పీఆర్ విజన్ ఫర్ 2047' అనే నినాదంతో ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన 47వ పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా(పీఆర్ఎస్ఐ)-2025 సదస్సులో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి, ఆ రాష్ట్ర స్పీకర్ రీతా ఖండూరి భూషణ్ చేతుల మీదుగా ఈపీడీసీఎల్ పీఆర్వో జి.ఎస్.ఎస్.ఎస్.వాసు అందుకున్నారు. ఆ అవార్డును గురువారం సంస్థ సీఎండీ పృథ్వీతేజ్‌కు వాసు అందజేశారు.

సీఎండీకి అవార్డును అందజేస్తున్న వాసు

29 నుంచి జిల్లా స్థాయి క్రీడలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : జిల్లాస్థాయి అంతర్ పాలిటెక్నిక్ కళాశాల క్రీడా పోటీలు ఈనెల 29 నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరుగుతాయని కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కె.రత్నకుమార్ తెలిపారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పోటీల ప్రచారపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అథ్లెటిక్స్, చెస్, ఖోఖో, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్ విభాగాల్లో జరిగే పోటీలకు ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో ఆచార్యులు పీఎం.బాషా, గోవర్ధనరావు, ఎం.నారాయణ, వి.సంధ్యారాణి, కె.ఫణికృష్ణ, పీడీ అబ్బాస్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారపత్రికలు ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ రత్నాకర్ తదితరులు

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్. స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇస్తాం. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396999669.

REAL ESTATE

FLAT FOR SALE

MADHURAWADA

మారికవలస ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గర నేషనల్‌హైవే ఆనుకొని 2BHK, 3BHK Flats కొరకు సంప్ర 6304618287, 9014572121

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

121 Sqyds North East Corner (Cellar- G-1) House for Sale 2700 Sqft at Just 3300 Per Sft Brand New ✆ 9885824528.

LAND FOR SALE

SEETHAMMADHARA

484 sq.yd, prime location corner land, no broker direct contact Phone No: 9441887237

GENERAL

పూసపాటిరేగ మం. గోవిందపురం రోడ్డు, హైవేకి 1/2km తా.రోడ్డు పేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట &13ఎకరాలు 100' రోడ్డు ఉన్న స్థలం అమ్మకం. 9440255187

PLOT FOR SALE

GENERAL

VMRDA Approved Plots for Sale. Spot Registration Nr.Bhogapuram Anandapuram Bheemili Kothavalasa. Ph: 8333747577

TO LET

GENERAL

760 Sft. N/F Shop/ Godown / Office for Tolet at 33 Feet Road, Chaluvathota, Allipuram, Visakhapatnam. Ph.: 7981235939.

COMMERCIAL

SIRIPURAM

Commrl 2 flrs 1550 sft each 3BHK lift car AC Furnishd kitchn cellar VIP Rd CBM Compound. ✆ 9848194142, 9290876448.

JOBS

A Fast Growing Org. No: 1 Position in AP & TG Looking for Vizag Branch. * Chief Managers: M/F * Professional Officers : M/F * Team Leaders: M/F. Qlf : Any Degree Retd/ VRS/ Insurance and Retired in Public Sector People/ Housewives. Interviews: 19th & 20th. ✆ 9441013349, 9980873738.

RECRUITMENT
One of World Largest Corporate Company Requires for Operations in Vizag
Special Invitation to Sales & MKTG Executives / Retired Government / Private Employees.
Part Time / Full Time
Age: above 40 only (Male/Female) Married.
• Salary: Fixed Payout • Flexible Work Timings • Huge Incentives
• Monthly Pension • Direct Company Offer • Family Medical Benefit • International & Domestic Family Trip
Call between 9AM to 7PM HR Ph: 76710 21629, 90143 21629.
Srinivas, Aishwarya Towers, R&B Jn., Nr. NAD Kotha Road, Vizag.

WANTED
Freelance HR (M/F)
Bank based Company
Offering Part Time / Full Time Employments. Age: above 30yrs.
Qlf: Any Degree / MBA (HR)
Exp: 2 to 3 Yrs. Salary : 30k to 50k.
Job Location: Vizag.
Kalyani, Nr NAD Kotha Road, Vizag.
Contact HR between 10am to 7pm
83096 55089

WALK-IN-INTERVIEW
A Reputed ORG. No:1 Position in Two States Required the Following Candidates in Visakha Region and Branches.
❖**REGIONAL MANAGERS:** VACANCIES - 6
☛Qlf: Retd; & Working Regional Heads in any Sectors.
Package: Yearly 15 to 25 Lakhs.
❖**MANAGERS/ MANAGER TRAINEES - P.R.O'S:** VACANCIES - 30 Posts.
☛Qlf: Working/ VRS in any Private Companies.
☛Package: Per Month 60,000 to 90,000 (Nego.)
INTERVIEWS ON: 19th & 20th to - Dec-25
Con: Y.K. RAO - DGM
DOCTORS COLONY - VSP
✆8121100599

JOB OPPORTUNITY
A well estd. Org. No.1 position in AP & TG shortly open New Branches at Vizag Division. Wanted the below candidates.
❖**CHIEF MANAGERS: M/F**
Qlf: Retd. / Would be Retd. / VRS / State / Central any Dept.
Mothly Package: 1,25,000/- (Salary + Other allowances nego.)
❖**CLIENT SUPPORTING MANAGERS: M/F**
Qlf: Any Degree; Age: 30 years +; Min 1 year exp. in any org.
Monthly Package: 60,000/- (Salary + Other allowances nego)
Interviews on 19th, 20th Dec. 2025
TIMINGS: 9 AM to 7 PM
Con: **MEGHANATH** - Sr. DGM
N.E.LAYOUT, VIZAG
✆9963666488

వాలెట్ పార్కింగ్ డ్రైవర్స్ కావలెను. జగదాంబ, RTC కాంప్లెక్స్ ఏరియాలకు. జీతము: 18,000/- & ఇతర సదుపాయాలు కలవు. డ్యూటి 9 గం॥. ✆ 8309564664/ 9603216460.

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

వైజాగ్‌లోగల షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువకులు కావలెను. జీతం: 15,000/- Ph: 9154296343, 9154296345.

ప్రముఖ అగ్రికల్చర్ వెంచర్ నందు పనిచేయుటకు సీనియర్ న్యూట్రీషనిస్ట్ కావలెను. మంచి జీతం+ ఇన్సెంటివ్ కలదు. 9896939399.

FACULTY/ TEACHERS

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీ కొరకు టెలీకాలర్స్ ఇంటర్/ డిగ్రీ. 8K. 9AM-6PM & సా॥ JL's 6.30PM-9.30PM. B.Sc. / B.Tech. 4K. 9848577745/ 9666694545.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం॥ డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ట్రాక్టర్ పైనుంచి జారి పడి కూలీ దుర్మరణం

కూండ్రపు శ్రీను (పాతచిత్రం)

పరవాడ, న్యూస్‌టుడే: వాహనం పైనుంచి కింద పడడంతో ఓ కూలీ మృతి చెందినట్లు సీఐ మల్లికార్జునరావు తెలిపారు. ఆ వివరాలిలా.. పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామానికి చెందిన కూండ్రపు శ్రీనివాసరావు (45) ఈనెల 16వ తేదీన చీడికాడ మండలం అప్పలరాజుపురం గ్రామంలోని పొలంలో పని చేసేందుకు ఇతర కూలీలతో కలిసి వెళ్లాడు. పని పూర్తయ్యాక బుధవారం రాత్రి పరవాడ-లంకెలపాలెం మార్గంలో అందరితో కలిసి తిరిగి ట్రాక్టరుపై బయలుదేరాడు. ఆ సమయంలో డ్రైవర్‌కు ఎడమవైపున కూర్చున్న అతడు ఫార్మా సింహాద్రి కూడలికి వచ్చేసరికి ట్రాక్టర్ పైనుంచి జారి పడడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో గురువారం పోస్టుమార్టం జరిగాక మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

భార్యను హత్య చేసిన భర్తకు జీవితఖైదు

విశాఖలీగల్, న్యూస్‌టుడే : భార్యను హతమార్చిన భర్తకు జీవితఖైదుతో పాటు రూ.20వేల జరిమానా విధిస్తూ ఆరో అదనపు జిల్లా న్యాయస్థానం కమ్ జిల్లా మహిళా సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి వి.శ్రీనివాసరావు గురువారం తీర్పు ఇచ్చారు. పోలీసుల వివరాల ప్రకారం.. అల్లూరి జిల్లా చింతపల్లి మండలం దబ్బగరువు గ్రామానికి చెందిన ఎస్.బాబూరావు(33) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. మద్యానికి బానిసై, ఓ రోజు డబ్బుల కోసం భార్యను డిమాండ్ చేశాడు. ఆమె నిరాకరించడంతో.. 2017 ఏప్రిల్ నెలలో కత్తితో హత్య చేశాడు. మృతురాలి సోదరుడి ఫిర్యాదుతో ఏ.అన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచడంతో, సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా తీర్పు ఇచ్చారు.

'జాతీయ జెండా' ఏర్పాటుకు చర్యలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : బీచ్‌రోడ్డులో సబ్‌మెరైన్ ఎదురుగా ఉన్న స్థలంలో 75 మీటర్ల నుంచి 100 మీటర్లు ఎత్తులో ఉండేలా జాతీయ జెండా ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. జెండా ఏర్పాటు చేసే ప్రాంతాన్ని గురువారం కమిషనర్ కేతన్‌గార్గ్ పరిశీలించి.. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ★ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో నగరంలోని రెండు ప్రాంతాల్లో సైక్లింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేయనున్నారు. రాడిసన్ బ్లూ హోటల్ నుంచి సాగర్‌నగర్ వరకు, ముడసర్లోవ పార్కు చుట్టూ ఇప్పటికే ఉన్న రహదారిపై ట్రాక్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఆయా ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు.

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ కేతన్‌గార్గ్

'విదేశీ పెట్టుబడులతో ప్రమాదం'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితి పెంచడం ప్రమాదకరమని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు జి.వరప్రసాద్ అన్నారు. గురువారం నగరంలోని జీవిత బీమా కార్యాలయం వద్ద సంస్థ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం నిర్ణయంతో దేశ ప్రజల పొదుపు నిధులన్నీ విదేశీ మూలధనానికి బదిలీ అవుతాయన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి... విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఆందోళనలో సంఘం సభ్యులు సత్యంబాబు, గణపతి, రామ్, ఫణీంద్ర, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీమా ఉద్యోగుల సంఘం నాయకుడు వరప్రసాద్

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	113	110
లైవ్	140	130
డ్రెస్డ్	203	230
స్కిన్‌లెస్	231	240

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1: అఖండ-2
స్క్రీన్-2: మోగ్లీ

ఇంధన పొదుపుతోనే భవిత

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఇంధన పొదుపును విధిగా పాటిస్తేనే భవిష్యత్తు ఉంటుందని మల్కాపురం ఏడీఈ మాధవి అన్నారు. గురువారం వికాసనగర్ ప్రభుత్వ జడ్పీలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఒత్తిడిని అధిగమిస్తే సత్ఫలితాలు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: యాంత్రిక జీవితంలో ఒత్తిడిని అధిగమిస్తేనే మంచి ఫలితాలు ఆస్వాదించవచ్చని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంస్థ కొత్తగాజువాక ఇన్‌ఛార్జి బీకే మణి అన్నారు. గురువారం గాజువాక కేంద్ర మెడిటేషన్ సెంటర్‌లో ప్రపంచ ధ్యాన వేడుకల్లో భాగంగా ధ్యాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

చురుకైన సమాధానాలకు చక్కని బహుమతులు

ఈనాడు-ఈటీవీ ప్రతిభా పాటవ పోటీలకు విశేష స్పందన

క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు, విజేతలకు బహుమతులు అందిస్తున్న పాఠశాల యాజమాన్య ప్రతినిధులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతిభ పాటవ పోటీల్లో భాగంగా గురువారం పెందుర్తిలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిక్కు ప్రశ్నలకు చురుకైన సమాధానాలిచ్చారు. విద్యార్థులు ఎస్.గిరినాథ్ (ప్రథమ), ఎం. హార్దిక్ (ద్వితీయ), డి.రితేష్ (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ కేఎస్ఎన్ రాజు, డైరెక్టర్లు అజిత్ వర్మ, వైష్ణవి వర్మ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ.10 నుంచి మ. ఒంటి గంట వరకు

వేపగుంట, న్యూస్‌టుడే: ?: నాయుడుతోట శ్రీసాయిమాధవనగర్ సెక్టార్-2లోని వీధిదీపాలు సరిగా వెలగడం లేదు. -రామారావు, శ్రీసాయిమాధవనగర్ ✓: వెలగని వీధిదీపాలకు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. -హరిబాబు, ఏఈ, జోన్-8

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ చిరికివారి నివాసాల నుంచి తానాం శ్మశానవాటిక వరకు స్తంభాలున్నా వీధిదీపాలు లేవు. -పైడినాయుడు, పరవాడ ✓: త్వరలో వీధిదీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. -రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం దుర్గానగర్ కాలనీలో వ్యర్థాలు భారీగా పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. -పి.రాంబాబు, దుర్గానగర్ కాలనీ, సబ్బవరం ✓: ఈ విషయాన్ని మండల పరిషత్ సమావేశంలో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. -వి.ఆనందరావు, గ్రామకార్యదర్శి, సబ్బవరం

?: అసకపల్లి నుంచి పైడివాడ అగ్రహారం వెళ్లే రహదారిపై ఎక్కడికక్కడ గోతులు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నాం. -కె.సోమేశ్వరరావు, సబ్బవరం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి రహదారి నిర్మాణానికి కృషి చేస్తాం. -పి.పద్మజ, ఎంపీడీవో సబ్బవరం

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ గొర్లివానిపాలెం జేఎన్ఎన్‌యూఆర్ఎం, టిడ్కో నివాస సముదాయ ప్రాంతాల్లో వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద వెంటాడుతోంది. -స్థానికులు. ✓: మీప్రాంతంలో వ్యర్థాలను తరలించడానికి చర్యలు తీసుకుంటాం. -రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ

పారిశ్రామిక కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి..

పట్టించుకోని యంత్రాంగం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.భోనంగి కొండవాలు ప్రాంతం ఫార్మా వ్యర్థాల డంపింగ్‌కు అడ్డాగా మారింది. సింహాద్రి కూడలికి కూతవేటు దూరంలో ఉన్న కొండ ప్రాంతంలో రాత్రి వేళ పెద్దఎత్తున వ్యర్థాలు డంప్ చేస్తున్నారు. పరవాడ, అచ్యుతాపురం ఫార్మా సంస్థల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళ వాహనాల్లో రసాయన వ్యర్థాలు పడేస్తుండడంతో ఈప్రాంతం కాలుష్యమయం అవుతోంది. పీసీబీ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు లబోదిబోమంటున్నారు. ఈ.భోనంగిలో ఇటీవల జరిగిన 'మన పల్లెకు మన ఎమ్మెల్యే' కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుకు ఈ సమస్యపై స్థానికులు ఫిర్యాదు చేశారు. ★ కొండ ప్రాంతంలో పెద్దలోయ(గొయ్యి) ఉంది. అక్రమార్కులు ఫార్మా వ్యర్థాలను ఇక్కడ పెద్దఎత్తున పడేసి నిప్పు పెడుతున్నారు. తర్వాత అక్కడ మంటలతో కూడిన దట్టమైన పొగ ఏర్పడుతోంది. ఘాటైన దుర్వాసన రావడంతో స్థానికులు అనారోగ్యానికి గురవుతున్నారు. ఒక రోజు గడిచినా పొగ, మంటలు అదుపులోకి రావడం లేదని అంటున్నారు. కొందరు తుక్కు దుకాణదారులు ఫార్మా సంస్థల నుంచి వీటిని తీసుకొచ్చి ఇక్కడ పారబోస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈనెల 17వ తేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇక్కడ వ్యర్థాలకు నిప్పు పెట్టగా ఈనెల 18వ తేదీ రాత్రికి కూడా పొగలు, మంటలు అదుపులోకి రాకపోవడంతో స్థానికులు ఇబ్బందులకు గురయ్యారు.

కొండవాలు ప్రాంతంలో వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో ఇలా..

ప్రజారోగ్యంతో చెలగాటమా..

ఇక్కడ ఫార్మా వ్యర్థాలతో పాటు బాయిలర్ బొగ్గు బూడిద కూడా డంప్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈప్రాంతంలో వందలాది బొగ్గు వ్యర్థాల కుప్పలున్నాయి. ఒక్కోసారి వేడిగా ఉన్న వ్యర్థాలను ఇక్కడ పడేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కొద్దిరోజుల క్రితం బొద్దపువానిపాలెం గ్రామానికి చెందిన పశువుల కాపరి(వృద్ధుడు) బొద్దపు మహాలక్ష్మినాయుడు కొండ ప్రాంతానికి పశువులను మేతకు తీసుకెళ్లగా....వేడిగా ఉన్న వ్యర్థాల పైనుంచి చూసుకోకుండా నడిచి వెళ్లడంతో కాళ్లు కాలిపోయి పెద్దఎత్తున పొక్కులు వచ్చాయి. గతంలో ఇక్కడ పశువులు, గొర్రెలు, మేకలు చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు.

ప్రత్యేక నిఘా పెడతాం....

వ్యర్థాలు డంపింగ్ చేసే ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటాం. పారిశ్రామిక వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లోకి రాకుండా చర్యలు చేపడతాం. ఫార్మా చెక్‌పోస్టులను మరింత పటిష్ఠం చేస్తాం. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఇక్కడ వ్యర్థాలు డంప్ చేసేవారిని గుర్తించి చర్యలు తీసుకుంటాం. -ముకుందరావు, ఈఈ, కాలుష్య నియంత్రణ మండలి.

నిధుల దుర్వినియోగంపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వెన్నెలపాలెంలోని ఏపీ కల్యాణ మండపం ద్వారా పంచాయతీకి వస్తున్న నిధులు దుర్వినియోగం అయ్యాయని... దీనిపై విచారణ చేయించాలని తెదేపా నాయకులు పైలా రథాల సన్యాసిరావు, బోణంకి నాయుడు, లోకిరెడ్డి అభినాయుడు తదితరులు కోరారు. ఈమేరకు వెన్నెలపాలెంలో గురువారం ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ మండపం ద్వారా పంచాయతీకి రూ.69లక్షల ఆదాయం రాగా...ఇందులో రూ.47 లక్షలు మాత్రమే పంచాయతీ ఖాతాలో జమ చేశారని...మిగతా రూ.22 లక్షలు దారి మళ్లించారని ఆరోపించారు. దీనిపై విజిలెన్స్ విభాగంతో విచారణ జరిపించాలని కోరారు. స్థానికులు వెన్నెల గిరి, పైలా ప్రసాదు, గొంప మారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

పరవాడ, న్యూస్‌టుడే: గ్రామాల్లో వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. మనపల్లెకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఈ.బోనంగి, పి.బోనంగి, వెన్నెలపాలెం గ్రామాల్లో గురువారం ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను స్థానికులు ఘనంగా సత్కరించారు. స్థానిక నాయకులు పైలా జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు, కన్నూరు వెంకటరమణ, బొద్దపు శ్రీనివాసరావు, ఎంపీడీవో రమేశ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తాడి గ్రామాన్ని తరలించాలి

నినాదాలు చేస్తున్న గ్రామస్థులు

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మాసిటీ కాలుష్య కోరల్లో చిక్కుకున్న తమ గ్రామాన్ని తరలించాలని తాడి గ్రామస్థులు గురువారం ఆందోళన చేపట్టారు. గ్రామాన్ని తరలించి కాలుష్యం నుంచి విముక్తి కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. ఫార్మాసంస్థల నుంచి విడుదలయ్యే కాలుష్యం వల్ల ప్రజలు రోగాలబారిన పడుతున్నందున తక్షణమే గ్రామాన్ని తరలించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

అన్నప్రసాద పథకానికి రూ.1.11లక్షల విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి హైదరాబాద్‌కు చెందిన వారాహి చలన చిత్ర సంస్థ తరపున గురువారం రూ.1,11,000 విరాళంగా సమర్పించారు. విరాళాన్ని సంస్థ ప్రతినిధి నగదు రూపంలో పీఆర్వో కార్యాలయంలోని సీనియర్ సహాయకుడు వి.సూర్యనారాయణకు అందజేశారు. వారిని పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

దాత ప్రతినిధికి ధ్రువపత్రం అందిస్తున్న ఆలయ ఉద్యోగి

ఇంటి నుంచే చెత్తను వేరు చేయాలి

రాజయ్యపేటలో తయారైన వర్మీ కంపోస్టును పరిశీలిస్తున్న డీఎల్‌డీవో ఉషారాణి

పెందుర్తి, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో ఇళ్ల నుంచి వ్యర్థాలు సేకరించినప్పుడే తడి, పొడి చెత్తను వేరు చేసి గ్రీన్ అంబాసిడర్లకు అందజేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా స్థాయి అభివృద్ధి అధికారి (డీఎల్‌డీవో) సి.ఉషారాణి అధికారులను ఆదేశించారు. పెందుర్తి మండలంలోని రాజయ్యపేట, గుర్రమ్మపాలెం పంచాయతీల్లో గురువారం ఆమె పర్యటించారు. రాజయ్యపేటలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో తయారవుతున్న వర్మీ కంపోస్టు నాణ్యత పరిశీలించారు. రైతుబజార్ల ద్వారా వర్మీ కంపోస్టు విక్రయాలకు ఉన్న అవకాశాలపై చర్చించారు. అనంతరం గుర్రమ్మపాలెం గ్రామ సచివాలయంలో సిబ్బందితో సమావేశమై వివిధ సర్వేలపై సమీక్షించారు. పీఎం సూర్య ఘర్ యోజన పథకాన్ని విస్తృతం చేయాలని ఆదేశించారు. పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు వీధి కుక్కల నియంత్రణ చర్యలు

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు దొగ్గవానిపాలెం సమీప శేషాద్రినగర్‌లో వీధికుక్కల బెడద అధికంగా ఉంది. ఈ సమస్యపై గురువారం ఈనాడులో 'శేషాద్రినగర్‌లో శునకాల బెడద' శీర్షికన వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. సంబంధిత సిబ్బందిని పంపించి శునకాల నియంత్రణ చర్యలు చేపట్టారు. సిబ్బంది పలు వీధికుక్కలను పట్టుకుని ప్రత్యేక వాహనంలో నగర శివారు ప్రాంతాలకు తరలించారు.

మురుగు సమస్య పరిష్కరించరూ..

సబ్బవరం, న్యూస్‌టుడే: పాత సబ్బవరం గంగిరెడ్ల కాలనీలో రోడ్లు, డ్రైనేజీల సమస్య పట్టి పీడిస్తోందని పాత సబ్బవరం గంగిరెడ్ల కాలనీకి చెందిన ప్రజలు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు సోదరుడు వెంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్థానిక నాయకులు బి.పద్మ, గండి దేముడు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: 97వ వార్డు చినముషిడివాడ ద్రోణంరాజునగర్‌లో పెందుర్తి ఆదర్శ్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ సేవా శిబిరంలో భాగంగా గురువారం మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపల్ ఫ్లోరా, కాలనీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు కనకరాజు, కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ పీవో సంధ్యారాణి పాల్గొని విద్యార్థులతో మొక్కలు నాటించారు. అనంతరం ముగింపు వేడుకలు జరిగాయి.

గుంతలకు మరమ్మతులు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ-లంకెలపాలెం మార్గంలో ఏర్పడిన గుంతలకు ఎట్టకేలకు మరమ్మతులు చేపట్టారు. కొన్నాళ్లుగా ఈ మార్గంలోని ఈ.భోనంగి రాణార్ కంపెనీ సమీపంలో పెద్దపెద్ద రాకాసి గుంతలు పడడంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు, ఫార్మా ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో వెలువడిన కథనానికి ఆర్అండ్‌బి అధికారులు స్పందించారు. తక్షణ మరమ్మతులు చేపట్టి గుంతలను పూడ్చడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చోరీలపై అప్రమత్తంగా ఉండాలి

అగనంపూడి, న్యూస్‌టుడే : రాత్రి సమయాల్లో చోరీలు జరగకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని దువ్వాడ క్రైమ్ సీఐ శ్రీనివాసరావు సూచించారు. గురువారం జాబిలీహిల్స్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అపార్ట్‌మెంట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గాజువాక తెలుగు మహిళా అధ్యక్షురాలు జి.కనకభవానీ, కాలనీ సంఘ ప్రతినిధులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, మాతృనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కర్మాగారాన్ని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించండి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : సెయిల్‌లో ఫైనాన్స్ విభాగంలో పని చేసిన అనుభవంతో విశాఖ ఉక్కులోని ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దాలని ఉక్కు ఎస్సీ, ఎస్టీ సంఘ నాయకులు నూతన డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వినయ్‌కుమార్‌కు విన్నవించారు. కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో తనవంతు కృషిచేస్తానని ఈ సందర్భంగా వినయ్‌కుమార్ హామీ ఇచ్చినట్టు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బి.తౌడన్న, బి.మల్లయ్య, బి.డి.నాయక్, ఎల్వీ రమణారావు, పైడికొండలరావు తదితరులు పాల్గొన్నారు.

పాశుర విన్నపం.. భక్తజన పరవశం

వేంకటాద్రిపై పూజలందుకుంటున్న స్వామివారు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గురువారం తిరుప్పావై సేవాకాలం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు స్వామి, అమ్మవార్లకు ధూపదీప సేవలు, ఆరాధనలు, సేవాకాలం నిర్వహించారు. తిరుప్పావై మూడవ పాశురాన్ని విన్నపం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాశుర పారాయణం చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

వేడుకగా ధనుర్మాసోత్సవాలు

గోదాదేవి

వేపగుంట, న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో మూడవరోజు తిరుప్పావై పాశుర విన్నపం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లక్ష్మీపురం పోర్టుకాలనీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు జరిగాయి. చింతలగ్రహారం కృష్ణాలయంలో ధర్మకర్త ఆళ్ల తాతారావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.

సింహాచలం, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా సింహగిరిపై జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా గురువారం అప్పన్న ఆలయంలో అమ్మవారి సేవ సంప్రదాయబద్ధంగా జరిగింది. అర్చకులు ఆండాళ్ అమ్మవారిని చూడముచ్చటగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. వేద పారాయణలు, నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ ఆలయ బేడామండపంలో తిరువీధి నిర్వహించారు. అనంతరం తిరుప్పావై సేవాకాలంలో భాగంగా మూడవ పాశురాన్ని విన్నపం చేశారు. స్వామి, అమ్మవార్లను ఆలయ ఆస్థాన మండపంలో కొలువుదీర్చి ధూపదీప సేవలు చేపట్టారు.

ప్రత్యేక అలంకరణలో ఆండాళ్ అమ్మవారు

వైభవంగా స్వర్ణ పుష్పార్చన

పూజలందుకున్న ఉత్సవ మూర్తులు

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆసీనులను చేశారు. బంగారు సంపెంగ పుష్పాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

గోవిందుడికి గరుడ వాహన సేవ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రినాథుడి సన్నిధిలో గురువారం గరుడ వాహన సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం జరిగింది. అర్చకులు గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని వెండి గరుడ వాహనంపై అధిష్ఠింపజేశారు. తులసీ దళాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. భక్తులు స్వామికి ప్రదక్షిణలు చేసి వింజామర సేవలు జరిపారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

'అమెరికన్ కార్నర్' కార్యక్రమాలు అభినందనీయం

లారా విలియమ్స్‌కు జ్ఞాపిక, పుస్తకాలు అందిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంతో అమెరికా కాన్సుల్ అనుబంధం మరింత బలోపేతం కావాలని హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం ఆమె ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించి వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్‌తో సమావేశమయ్యారు. ఏయూలోని అమెరికన్ కార్నర్ కేంద్రం చేపట్టిన కార్యక్రమాలు ఎంతో సంతృప్తి ఇచ్చాయన్నారు. కరిక్యులం, పరిశోధనలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కరిక్యులంలో ఆంత్రప్రెన్యూర్ ఒక భాగం కావాలని సూచించారు. నూతన రంగాల్లో కలిసి పనిచేయాలని కోరారు. వీసీ మాట్లాడుతూ ప్రస్తుతం అకడమిక్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అవుట్‌రీచ్ విభాగాలలో పనిచేస్తున్నామన్నారు. కొన్ని కార్యక్రమాల్లో అమెరికన్ కార్నర్‌తో కలిసి పనిచేయడానికి ఏయూ సిద్ధంగా ఉందని వివరించారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీని అక్కడి పార్లమెంట్ సభ్యులు, మంత్రులు కలవగా, వారిలో పలువురు ఏయూ పూర్వ విద్యార్థులు ఉండటం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా లారా విలియమ్స్‌ను శాలువాతో సత్కరించి, పుస్తకాలు, జ్ఞాపిక అందజేశారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఏయూలోని అమెరికన్ కార్నర్ సమన్వయకర్త ఆచార్య పాల్ డగ్లస్ తదితరులు పాల్గొన్నారు.

'పీపీపీ విధానంతో.. భవిష్యత్తులో ఇబ్బందులు'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్వహణను పీపీపీ విధానంలోకి మార్చే ప్రయత్నాలను విరమించుకోవాలని సీపీఐ నాయకుడు జేవీ.సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. గురువారం జగదాంబకూడలి వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహణ బాధ్యతలు చూడాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.రెహమాన్, సహాయ కార్యదర్శి కె.సత్యనారాయణ, నాయకులు పి.చంద్రశేఖర్, ఎ.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

జగదాంబకూడలిలో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

20న మెగా కంటి వైద్య శిబిరం

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి దరి ఫార్మాసిటీ పునరావాస కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఈనెల 20న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఫైజర్ ఫార్మా పరిశ్రమ యాజమాన్యం సామాజిక బాధ్యత కింద శంకర్ ఫౌండేషన్ సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేయనుంది.

ప్రధాన మార్గంలో పొంచి ఉన్న ప్రమాదం

దర్పణం

పెందుర్తి అన్నక్యాంటీన్ సమీపంలో ఇలా..

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి అన్నక్యాంటీన్ సమీపంలో ప్రమాదం పొంచి ఉందని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి పెట్రోల్ బంకు నుంచి అన్నక్యాంటీన్ వైపు వచ్చే బీఆర్టీఎస్ సేవా మార్గంలో గతంలో తాగునీటి పైపులైను లీకేజీ ఏర్పడింది. మరమ్మతుల కోసం గొయ్యి తవ్వి పనులు పూర్తయ్యాక మట్టితో కప్పి వదిలేశారు. దాంతో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట పరిసర ప్రాంతాల్లోని పలు చర్చిల్లో సెమీక్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆరు బయట ప్రదేశాల్లో వేదికలు ఏర్పాటు చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వేపగుంట బీసీకాలనీ సమీప విక్టర్ ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ చర్చి ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలు జరిగాయి. పాస్టర్ ఓలివ్‌గ్రీన్ అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సండే స్కూల్ విద్యార్థుల ఆటపాటలు, నమూనా క్రీస్తు మందిరాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

వేపగుంట బీసీకాలనీ వేదికపై సామూహిక ప్రార్థనలు

మహాసభల్ని విజయవంతం చేయాలి : సిటూ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖలో నిర్వహించే సీఐటీయూ(సిటూ) మహాసభల్ని విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏవీ.నాగేశ్వరరావు అన్నారు. గురువారం జగదాంబ కూడలిలోని సిటూ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో స్టార్ మేకర్ సత్యానంద్ పాల్గొని మహాసభల ప్రచార గీతాల సీడీని ఆవిష్కరించారు. మహాసభలకు దేశవ్యాప్తంగా 1600 మంది ప్రతినిధులు హాజరవుతారని నాగేశ్వరరావు తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు బయట ప్రపంచానికి తెలిసేలా ప్రచార గీతాలను రూపొందించామని ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో గాయకుడు వంగపండు దుష్యంత్, నాయకులు ఆర్‌కేఎస్‌వీ.కుమార్, నరసింహారావు, కె.మూర్తి తదితరులు పాల్గొన్నారు.



సీడీని ఆవిష్కరిస్తున్న స్టార్ మేకర్ సత్యానంద్, తదితరులు

మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంఈవో దివాకర్‌రావు, నమూనాలు ప్రదర్శించిన విద్యార్థులు

పరవాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు సైన్స్ తదితర రంగాల్లో రాణించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈవోలు దివాకర్‌రావు, సాయిశైలజ అన్నారు. పరవాడ జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను వీరు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా 13 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 8, 9 తరగతుల విద్యార్థులు 9 థీమ్స్‌లో.. సుమారు 30కి పైగా నమూనాలను తీర్చిదిద్ది ఇక్కడ ప్రదర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తిలకించి వాటి ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. మండలస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన 9 నమూనాలను ఈనెల 19, 20 తేదీల్లో జరగనున్న జిల్లాస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రభుత్వ హైస్కూల్‌లోనూ గురువారం సైన్స్ ఫెయిర్ జరిగింది. మండలంలోని 8హైస్కూళ్లు, ఒక ప్రాథమికోన్నత పాఠశాల నుంచి 22 ప్రాజెక్టులను ఇక్కడ ప్రదర్శించినట్లు ఎంఈవో ఎస్.లక్ష్మణరావు తెలిపారు. వీటిలో ఎంపిక చేసిన 9 ప్రాజెక్టులను జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌కు పంపిస్తామన్నారు.

బాలుడు కనిపించడం లేదని ఫిర్యాదు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : పాఠశాలకు వెళ్లి కనిపించకుండా పోయిన బాలుడి ఆచూకీని పోలీసులు ఎట్టకేలకు గుర్తించారు. దీనికి సంబంధించి దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజీవ్‌నగర్‌కు చెందిన దంపతులు బలిరెడ్డి వరాహనాగకృష్ణ, దుర్గ దంపతుల కుమారుడు లిఖితసాయి సింహాద్రి (8) ఈనెల 12న స్కూలుకు వెళ్లి తిరిగిరాలేదు. అయితే బంధువైన వరలక్ష్మి బాలుడిని తీసుకెళ్లినట్టు తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి వరలక్ష్మి వద్ద బాబు క్షేమంగా ఉన్నట్లు గుర్తించారు. అయితే ఆ బాబును 18 నెలల వయసప్పుడు వరలక్ష్మి వద్ద నుంచి వరాహనాగకృష్ణ దంపతులు పెంపకానికి తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. ఆర్థిక లావాదేవీల వల్ల వరలక్ష్మి బాలుడిని తీసుకెళ్లినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఎస్సై శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జన్మదిన శుభాకాంక్షలు

సహృదయులు, స్నేహశీలి శ్రీ గొర్లి సూరిబాబు గార్కి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

శ్రీ గొర్లి సూరిబాబు గారు
MPP అనకాపల్లి

బావ - చెల్లి
మేనకోడలు - మేనల్లుడు

పెదిశెట్టి సత్యారావు-సంధ్య
భరణికం, పరవాడ (మం)
కమలప్రియ
సాయివెంకటరమణ

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- **అవతార్**

రాములమ్మ- **అఖండ-2**

తాతా- **మోగ్లీ**

సప్తగిరి- **ఆంధ్రా కింగ్ తాలూకా**

'తెలుగు ప్రజలు గర్వించదగ్గ క్షణం'

పీఎంపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీయిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ(ది ఎకనమిక్ టైమ్స్) ప్రతిష్ఠాత్మక 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు లభించడం అభినందనీయమని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం 'ఎక్స్'లో తెలిపారు. పాలనలో సంస్కరణలు, పెట్టుబడుల ఆకర్షణ, రాష్ట్రాభివృద్ధికి ఆయన చూపిస్తున్న చొరవకు అవార్డు వచ్చిందని, ఇది తెలుగు ప్రజలు గర్వించదగిన క్షణమని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: ఎండాడ 100 అడుగుల దారిలో ఎక్కడికక్కడ వేగనిరోధకాలు వేయడంతో ఇబ్బందులు పడుతున్నాం. -అపార్ట్‌మెంట్ వాసులు ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు

?: సుభాష్‌నగర్(సాగర్‌నగర్) ప్రధాన దారిలో ఓ మద్యం దుకాణం వద్ద వాహనాలు ఇష్టారీతిన పెట్టడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. -కాలనీ వాసులు ✓: దుకాణదారులతో మాట్లాడి తగు చర్యలు చేపడతాం. -ప్రభాకర్, సీఐ

?: లక్ష్మీవానిపాలెం(మధురవాడ)లో కాలువలు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం. -లక్ష్మీవానిపాలెం వాసులు ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -అయ్యప్పనాయుడు, జెడ్సీ

?: బోయపాలెం-కాపులుప్పాడ ప్రధాన మార్గంలో కొద్ది రోజులుగా విద్యుత్ దీపాలు వెలగడం లేదు. -బోయపాలెం వాసులు ✓: వెంటనే పరిశీలించి వీధిదీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. -సురేష్, విద్యుత్ ఏఈ

?: పీఎంపాలెంలోని కంటి ఆసుపత్రి ఎదురుగా ఉన్న దారిలో వీధి దీపాలు వెలగడం లేదు. -శర్మ, పీఎంపాలెం ✓: వెంటనే పరిశీలించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపడతాం. -గాయత్రి, విద్యుత్ ఏఈ

?: మిథిలాపురి వుడాకాలనీ(మధురవాడ)లో బ్యాంక్ ఆఫ్ బరోడా ఎదురుగా విద్యుత్ దీపాలు వెలగడం లేదు. -ఎస్.వి.ఎల్‌రావు ✓: తక్షణమే పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. -సాయిరాం, విద్యుత్ ఏఈ

ఉద్యానవనాల్లో ఆహ్లాదం కరవాయే..!

కొమ్మాది, న్యూస్‌టుడే: 'ప్రతి రోజూ పిల్లలు ఆటలాడాలి.. ఆటలతో వారి ఎముకలు దృఢత్వాన్ని పొందుతాయి. ఆ దిశగా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని' పలు సమావేశాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు చెబుతుంటారు. అయితే పిల్లలు ఆడుకునేందుకు సదుపాయాలను కల్పించడంలో మాత్రం విఫలమవుతున్నారు. కాలనీల్లోని పార్కులను కనీసం పిల్లలు ఆడుకునేందుకు అనువుగా తయారు చేయకపోవడంతో నిరుపయోగంగా మారుతున్నాయి.

కొమ్మాది శ్రీనివాస్‌నగర్‌లో గేటు లేని పార్కు

★ జోన్-2 పరిధి 5, 6, 7, 8 వార్డుల్లో సుమారు 80కుపైగా పార్కులు ఉన్నాయి. అందులో ఏ ఒక్కటీ పిల్లలు ఆడుకునేందుకు అనువుగా లేవు. కొన్ని పైకి తేలిన కంకరతో మరికొన్ని పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. కొన్ని చోట్ల ఇనుప గేట్లు చోరీకి గురయ్యాయి. నిత్యం ఉదయం, సాయంత్రం వృద్ధులు సేదతీరేందుకు పార్కుల్లో ఆహ్లాదకర వాతావరణం అభివృద్ధి చేయలేదు.

స్థలాలున్నా.. సౌకర్యాలు శూన్యం: మారికవలస రాజీవ్‌గృహకల్ప, అమరావతినగర్, సేవానగర్, అన్నంరాజునగర్, శివశక్తినగర్, భరత్‌నగర్, అయోధ్యనగర్, సాయిప్రియ లేఅవుట్, సంపత్‌నగర్, వైభవ్‌నగర్, దుర్గానగర్, టీచర్స్ లేఅవుట్, కొమ్మాది శ్రీనివాస్‌నగర్ తదితర ప్రాంతాల్లోని ఉద్యానవనాలు నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తున్నాయి. నిధులు కేటాయిస్తామంటూనే వీటిని గాలికి వదిలేయడంతో నివాసితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల ప్రహరీలు కూలిపోవడం, గేట్లు లేకపోవడంతో పందులు, పశువులు లోపలికి ప్రవేశిస్తున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్నాయి. కాలనీ సంఘాల ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన ఉద్యానవనాల్లో ఆటవస్తువులు ఉన్నా మరమ్మతులకు గురికావడంతో చిన్నారులు అక్కడికి వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు.

ఆహ్లాదం పంచేలా అభివృద్ధి చేస్తాం: ఆహ్లాదం పంచేలా వార్డుల్లోని ఉద్యానవనాలను అభివృద్ధి చేస్తాం. ఇప్పటికే వార్డుకు ఒకటి చొప్పున అధిక విస్తీర్ణం ఉన్న పార్కులను ఎంపిక చేశాం. వాటి అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం. అంతేకాక మినీ పార్కులతో పాటు పలు సంఘాలతో చర్చించి ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంలో పార్కులను తీర్చిదిద్దుతాం.- మణికుమార్, డీఈ, జోన్-2

పోటీల్లో రాణించి... బహుమతులు గెలిచి..!

మాలతాంబ విద్యానికేతన్‌లో జరిగిన క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, విజేతలతో ప్రిన్సిపల్ బి.శ్రీదేవి, జీఎం జి.పి.ఆర్.కృష్ణ తదితరులు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: స్థానిక మాలతాంబ విద్యానికేతన్ స్కూల్‌లో గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జ్ తదితరాలపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. ఎన్.హనీష(తొమ్మిదో తరగతి), వి.వెంకటేష్(తొమ్మిదో తరగతి), ఎ.ప్రసాద్(పదో తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ బి.శ్రీదేవి, జీఎం జి.పి.ఆర్.కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ సీహెచ్.అనూరాధ తదితరుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెం ఆఖరి బస్‌స్టాప్ దరి సృజన స్కూల్‌లో గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పి.భూమిక(తొమ్మిదో తరగతి), కె.ఫణిప్రియ (తొమ్మిదో తరగతి), బి.భానుప్రకాష్(తొమ్మిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకున్నారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్ ఎస్.కె.ఎం.డి.షరీఫ్, హెచ్ఎం సీహెచ్.ప్రసాద్, ఉపాధ్యాయులు వై.పార్వతి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

సృజన పాఠశాలలో జరిగిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, విజేతలతో డైరెక్టర్ షరీఫ్, హెచ్ఎం ప్రసాద్ తదితరులు

ప్రయివేటు పాఠశాలల నూతన కార్యవర్గం ఎన్నిక

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండల ప్రయివేటు పాఠశాలల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 18 ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నాయి. అధ్యక్షుడిగా గణేష్, ఉపాధ్యక్షుడిగా రామారావు, కోశాధికారిగా రాధాకృష్ణ, జనరల్ కార్యదర్శిగా చార్లెస్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా శ్రీధర్, మీడియా సలహాదారుగా లెంక సురేష్ ఎంపికయ్యారు. సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ నిబంధనలపై యాజమాన్యాలకు అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు.

ఎన్నికైన నూతన కార్యవర్గం

23న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ఎండాడ, న్యూస్‌టుడే: రుషికొండలోని శ్రీమహాలక్ష్మి గోదాదేవి సహిత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 23వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆరోజు మధ్యాహ్నం 1 గంట నుంచి మాత్రమే భక్తులకు దర్శనాలు లభిస్తాయని ఏఈఓ జగన్మోహనాచార్యులు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ఎమ్మెల్యే గంటాకు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ హేమలత

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోన్-2 కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. రాజాం ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ వినతిపత్రం ఇచ్చేందుకు స్వయంగా రావడం విశేషం. పీఎంపాలెంలోని బిట్‌వైజాగ్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో శ్మశాన వాటిక ఉన్నందున విద్యార్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, శ్మశానం ప్రత్యామ్నాయ స్థలంలోకి మార్చే అవకాశాన్ని పరిశీలించాలని ఆయన కోరారు.

★ ఎండాడ, మధురవాడ తదితర ప్రాంతాల్లో బడ్డీలు తొలగించడంతో రోడ్డున పడ్డ తమను ఆదుకోవాలని పలువురు చిరువర్తకులు వినతిపత్రం అందించారు. 5వ వార్డులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, స్వతంత్రనగర్, మారికవలస ఓజోన్‌వ్యాలీ కాలనీ, ఎన్టీఆర్ హౌస్ హౌస్ గృహాలకు పైపులైన్లు ఏర్పాటు చేసి మంచినీటి సరఫరా చేయాలని 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత వినతి పత్రం ఇచ్చారు. జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు, కార్పొరేటర్లు హేమలత, పిళ్లా మంగమ్మ, లొడగల అప్పారావు, పి.వి.నరసింహం, తెదేపా రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణ్‌రావు, పిళ్లా వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద పథకానికి రూ.1.11లక్షల విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి హైదరాబాద్‌కు చెందిన వారాహి చలన చిత్ర సంస్థ తరఫున గురువారం రూ.1,11,000 విరాళంగా సమర్పించారు. విరాళాన్ని సంస్థ ప్రతినిధి నగదు రూపంలో పీఆర్వో కార్యాలయంలోని సీనియర్ సహాయకుడు వి.సూర్యనారాయణకు అందజేశారు. వారిని పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

దాతకు ధ్రువపత్రం అందిస్తున్న సూర్యనారాయణ

సీఐటీయూ మహాసభల ప్రచార ర్యాలీ

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: సీఐటీయూ 18వ అఖిల భారత మహా సభలను విజయవంతం చేయాలని కోరుతూ తగరపువలస, చిట్టివలస, సంగివలస, భీమిలి, ఆనందపురం, పద్మనాభం ప్రాంతాల్లో ఆ సంఘం నాయకులు గురువారం ద్విచక్ర వాహన ర్యాలీ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్.మూర్తి తగరపువలసలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 31 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు నగరంలో ఈ మహాసభలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్.అప్పలనాయుడు, రాము, పెంటరాజు, అప్పలకొండ, పోలయ్య, రాంప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్.మూర్తి, నాయకులు

హిందూ సమ్మేళనం విజయవంతానికి పిలుపు

పద్మనాభం, న్యూస్‌టుడే: ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 21న పద్మనాభంలో నిర్వహించనున్న హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆర్ఎస్ఎస్ జిల్లా సహ కార్యవాహక్ తమ్మిన నరసింగరావు కోరారు. స్థానిక కుంతీమాధవ స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం సమ్మేళనానికి సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ హిందూ సమాజం పట్ల గౌరవం, స్వధర్మం పట్ల అంకిత భావం కలిగించడం వంటి అంశాలతో గోస్తనీ విద్యాపీఠ్ పాఠశాల ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీహెచ్‌పీవీ జిల్లా అధ్యక్షుడు గాడు వెంకటనారాయణ, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు కె.కేశవనాయుడు, మొకర సన్నిబాబు, హంస మహేష్, తాలాడ పైడిరాజు తదతరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు

బాధితులకు ఆర్థిక సాయం అందజేత

పద్మనాభం, న్యూస్‌టుడే: అయినాడ గ్రామంలో ఈనెల 12న జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి బీఆర్ తాళ్లవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అండగా నిలిచి తమ పెద్ద మనసు చాటుకున్నారు. పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న చుక్క నిఖిత ఇల్లు ప్రమాదంలో కాలిపోవడంతో బాధిత బాలిక కుటుంబానికి రూ.పది వేలు ఆర్థిక సాయం, దుస్తులు గురువారం అందజేశారు. ఉపాధ్యాయులు శ్యామలత, సరోజిని, ఆంజనేయులు బాలిక ఇంటికి వెళ్లి నగదు అందజేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఉపాధ్యాయులు

వైభవంగా స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. బంగారు సంపెంగ పుష్పాలతో అష్టోత్తర శత నామార్చన జరిపారు.

'అమెరికన్ కార్నర్' కార్యక్రమాలు అభినందనీయం

లారా విలియమ్స్‌కు జ్ఞాపిక, పుస్తకాలు అందిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంతో అమెరికా కాన్సుల్ అనుబంధం మరింత బలోపేతం కావాలని హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం ఆమె ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించి వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్‌తో సమావేశమయ్యారు. ఏయూలోని అమెరికన్ కార్నర్ కేంద్రం చేపట్టిన కార్యక్రమాలు ఎంతో సంతృప్తి ఇచ్చాయన్నారు. కరిక్యులం, పరిశోధనలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కరిక్యులంలో ఆంత్రప్రెన్యూర్ ఒక భాగం కావాలని సూచించారు. నూతన రంగాల్లో కలిసి పనిచేయాలని కోరారు. వీసీ మాట్లాడుతూ ప్రస్తుతం అకడమిక్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అవుట్‌రీచ్ విభాగాలలో పని చేస్తున్నామన్నారు. కొన్ని కార్యక్రమాల్లో అమెరికన్ కార్నర్‌తో కలిసి పనిచేయడానికి ఏయూ సిద్ధంగా ఉందని వివరించారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీని అక్కడి పార్లమెంట్ సభ్యులు, మంత్రులు కలవగా, వారిలో పలువురు ఏయూ పూర్వ విద్యార్థులు ఉండటం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా లారా విలియమ్స్‌ను శాలువాతో సత్కరించి, పుస్తకాలు, జ్ఞాపిక అందజేశారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఏయూలోని అమెరికా కార్నర్ సమన్వయకర్త ఆచార్య పాల్ డగ్లస్ తదితరులు పాల్గొన్నారు.

'పింఛనుదారుల హక్కుల సాధనకు ఉద్యమిస్తాం'

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: చిట్టివలస జ్యూటుమిల్లు పీఎఫ్ పింఛనుదారుల సంఘం, ఆల్ రిటైర్మెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చిట్టివలసలోని ఓ కల్యాణ మండపంలో గురువారం సంఘం అధ్యక్షుడు కానూరి రాంబాబు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పింఛనుదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుధాకర్, ప్రతినిధి బాబూరావు హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పింఛనుదారుల పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంబించడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సామాజిక భద్రతా పింఛన్ల కంటే పీఎఫ్ పింఛన్లు తక్కువ ఇస్తే ఎలా బతకాలని ధ్వజమెత్తారు. పింఛనుదారుల హక్కుల సాధనకు ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కానూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి దామోదర బాబ్జీ, సహాయ కార్యదర్శి మోర అప్పలరాజు, నేతలు చిల్ల అప్పారావు, కొండపు ఈశ్వరరావు, పంపాన సూర్యనారాయణ, రవ్వ నర్సింగరావు, ఎస్.అప్పలనాయుడు, నాగోతి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుధాకర్

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ అండర్-14 క్రీడల్లో పాల్గొనే ఏపీ జట్టుకు సాగర్‌నగర్‌కు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారు. రుషికొండ సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న ఉప్పలపాటి నీల్, నెక్కంటి నవ్య.. బాలురు, బాలికల విభాగాల్లో అర్హత సాధించినట్లు సంబంధిత పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ వై.సునీత, సాగర్‌నగర్ బాస్కెట్‌బాల్ అకాడమీ కార్యదర్శి, కోచ్ ఆర్.సునీల్‌రెడ్డి గురువారం వెల్లడించారు. చిత్తూరులో రాష్ట్ర స్థాయిలో జరిగిన అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీల్లో వీరు ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు.

నీల్

నవ్య

రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు

భీమునిపట్నం, న్యూస్‌టుడే : రక్తదానంతో ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడొచ్చని పలువురు వక్తలు సూచించారు. గురువారం భీమిలిలో ఆర్నాల్డ్ స్ట్రాంగ్ జిమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో పలువురు రక్తం అందించారు. విమ్స్ రక్తనిధి కేంద్రం సిబ్బంది హాజరై సేవలు అందించారు. కార్యక్రమంలో మిషన్ గ్రీన్ భీమిలి ప్రతినిధి డాక్టర్ ఎం.ఆదిత్య, నిర్వాహకులు నాగరాజు, భీమిలి టెన్నిస్ క్లబ్ సభ్యులు షణ్ముఖరావు, వెంకటేష్, నూకరాజు పాల్గొన్నారు.

శిబిరంలో రక్తదానం చేస్తున్న దాతలు

వ్యాయామ పరికరాలు వచ్చాయ్..!

భీమునిపట్నం, న్యూస్‌టుడే : భీమిలి జమ్మిచెరువు పార్కులో కొత్తగా వ్యాయామ పరికరాలు అందుబాటులోకి తీసుకొచ్చారు. పార్కులోని బహిరంగ వ్యాయామ శాలలో అయిదేళ్ల కిందట ఏర్పాటు చేసిన పరికరాలు పూర్తిగా పాడైపోయాయి. దీంతో నిత్యం సాధన చేసే స్థానికులు ఇబ్బందులు పడేవారు వాటి స్థానంలో కొత్త పరికరాలు ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులు విన్నవించారు. స్పందించిన అధికారులు రూ.42.50 లక్షలతో చేపట్టిన పార్కు అభివృద్ధి పనుల్లో భాగంగా వ్యాయామ పరికరాలు అమర్చారు. పిల్లలకు క్రీడా పరికరాలు అందుబాటులో ఉంచారు. వాటిని త్వరలోనే ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించి, వినియోగంలోకి తీసుకొస్తామని అధికారులు పేర్కొన్నారు.

భీమిలి జమ్మిచెరువు పార్కులో..

ఫుట్‌పాత్ ఆక్రమణ.. ట్రాఫిక్‌కు అంతరాయం

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస బైపాస్ కూడలిలోని ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురికావడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జాతీయ రహదారి బస్‌స్టాప్ సమీపంలోని అండర్‌పాస్‌కు ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్‌లపై నిబంధనలకు విరుద్ధంగా తోపుడు బండ్లు పెట్టి వ్యాపారాలు చేస్తున్నారు. 'ఆపరేషన్ లంగ్స్' పేరుతో వీటికి పక్కనే ఈఎస్ఐ ఆసుపత్రికి ఆనుకుని సర్వీసు రోడ్డులోని ఫుట్‌పాత్‌లపై ఉన్న దుకాణాలను తొలగించిన జీవీఎంసీ యంత్రాంగం ఇక్కడి ఆక్రమణదారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి దుకాణాల వద్ద ద్విచక్రవాహనాలను గంటల తరబడి నిలిపివేయడంతో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని చెబుతున్నారు. పట్టణ ప్రణాళికా విభాగం స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

తగరపువలస కూడలి వద్ద నిలిపిన తోపుడు బండ్లు, వాహనాలు

సైకిల్ ట్రాక్‌ల నిర్మాణానికి పరిశీలన

మధురవాడ, సాగర్‌నగర్, న్యూస్‌టుడే: నగర ప్రజల సౌకర్యార్థం సైకిల్ ట్రాక్‌ల నిర్మాణానికి పరిశీలన చేస్తున్నామని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ అన్నారు. జీవీఎంసీ పరిధి సాగర్‌నగర్, ముడసర్లోవ ప్రాంతాల్లో సైకిల్ ట్రాక్ ప్రతిపాదిత ప్రదేశాలను జీవీఎంసీ ప్రధాన ఇంజినీరు సత్యనారాయణరాజుతో కలిసి ఆయన పర్యటించారు. రాడిసన్‌బ్లూ రిసార్టు నుంచి సాగర్‌నగర్ వరకు, ముడసర్లోవ పార్కు చుట్టూ 5 కి.మీ. మేర సైకిల్ ట్రాక్‌లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం మధురవాడ సమీపంలో మహిళా ఉద్యోగుల వసతిగృహానికి ప్రతిపాదిత భూమిని పరిశీలించారు. జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు ఏడుకొండలు, ఏపీ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎస్సెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్, ఏపీ యూఐఎంఎల్ ప్రాంతీయ హెడ్ చేతన్, సహాయక ఇంజినీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ కేతన్‌గార్గ్

సదస్సులతో ఉపాధ్యాయుల్లో నైపుణ్యాల పెంపు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: బూట్‌క్యాంప్ సదస్సులకు హాజరైన ఉపాధ్యాయుల్లో నూతన సాంకేతికత, సృజనాత్మక ఆలోచన తదితరాలు పెంపొందుతాయని ఏఐసీటీఈ ఛైర్మన్ టి.జి.సీతారాం, అక్షరాస్యత విభాగ అదనపు కార్యదర్శి ధీరజ్‌సాహు అన్నారు. పీఎంపాలెం సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్(అటానమస్) కళాశాలలో పీఎంశ్రీ పాఠశాలల ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులకు గురువారం ఇన్నోవేషన్ డిజైన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై బూట్‌క్యాంప్ నిర్వహించారు. 25 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 190 మందికి పైగా ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారని అక్షరాస్యత విభాగ ఉపాధ్యక్షుడు అభయ్ జెరె తెలిపారు. ఆళ్వార్‌దాస్ గ్రూపు కరెస్పాండెంట్, కార్యదర్శి ఎస్.వి.హెచ్.రాజేంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుంకరి రాహుల్, ఏఐసీటీఈ, ఎంఐసీ అధికారి ఆశిష్‌త్రిపాఠి, వాధ్వాని ఫౌండేషన్ ప్రతినిధులు రాజేష్‌కుమార్, కళాశాల ప్రిన్సిపల్ ఎ.రామకృష్ణ, పీఎంశ్రీ రాష్ట్ర సమన్వయకర్త పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సుకు హాజరైన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

'అడ్మిన్ సెక్రటరీలుగా పదోన్నతులు వద్దు'

కొమ్మాది, న్యూస్‌టుడే: సచివాలయ ఎడ్యుకేషన్ సెక్రటరీలుగా ఉన్న తమకు అడ్మిన్ సెక్రటరీలుగా పదోన్నతులు కల్పిస్తున్నారని, అలా కాకుండా విద్యార్హతలను బట్టి పలు శాఖల్లో పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ మేరకు జోన్-2 కార్యాలయంలో శుక్రవారం జెడ్సీ అయ్యప్పనాయుడికి వినతిపత్రం అందించారు. సమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌరసరఫరాలు, ఆర్థికశాఖ, సాధారణ పరిపాలనశాఖ, సచివాలయ పరిపాలన, కార్మిక, ఉపాధి, శిక్షణ అండ్ ఫ్యాక్టరీలు, రెవెన్యూశాఖ, రవాణా, రోడ్లు, భవనాలశాఖల్లో విధులు నిర్వహించేలా పదోన్నతులు కల్పించాలని కోరారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని జెడ్సీ హామీ ఇచ్చారు.

జెడ్సీకి వినతి అందిస్తున్న సచివాలయం ఉద్యోగులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎండాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 8వ వార్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రూ.7.74 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. వీటిలో రూ.4.28 కోట్లతో 9 రోడ్లు, రూ.కోటితో 4 మురుగు కాలువలు, రూ.38 లక్షలతో రెండు పార్కులు, రూ.1.60 కోట్లతో 2 శ్మశాన వాటికలు, రూ.46 లక్షలతో చెరువు అభివృద్ధి పనులు ఉన్నాయన్నారు. భీమిలి నియోజకవర్గంలోని 9 జీవీఎంసీ వార్డుల్లో రూ.150 కోట్లకు పైగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఒక్క నవంబరు నెలలోనే రూ.25 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. మరో రూ.500 కోట్లతో మధురవాడకు మంచినీటి ప్రాజెక్టు, రూ.465 కోట్లతో అండర్ గ్రౌండ్ కాలువ పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. సాగర్‌నగర్ బీచ్ సుందరీకరణకు రూ.16 కోట్లతో ప్రాజెక్టు సిద్ధమైందని, రూ.2.5 కోట్లతో సాగర్‌నగర్‌లో నైట్ ఫుడ్‌కోర్టు ఏర్పాటు జరుగుతుందని చెప్పారు. ఐటీకి మధురవాడ కేరాఫ్ అడ్రస్‌గా మారనుందని, ఐటీ సంస్థలన్నీ అందుబాటులోకి వస్తే రెండు లక్షల మందికి పైగా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, వార్డు కార్పొరేటర్ ఎల్.అప్పారావు, కూటమి నాయకులు విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

(c) eenadu

గుర్తింపులేని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జిల్లాలో గుర్తింపు లేకుండా కొనసాగుతున్న ప్రయివేటు ఇంటర్ కళాశాలలు, వసతి గృహాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు కోరారు. ఈ మేరకు గురువారం పిఠాపురంకాలనీలోని ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు (ఆర్.ఐ.ఒ.) పి.మురళీధర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. 2026-27 విద్యాసంవత్సరానికి పలు ప్రయివేట్ కళాశాలల యాజమాన్యాలు ఇప్పుడే ప్రవేశాలు ప్రారంభించాయన్నారు. ప్రస్తుతం ఇంటర్ విద్యార్థులకు నీట్, జేఈఈ మెయిన్ పేరుతో రాత్రి 8.30గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నారని, ఆయా కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, హేమానంద్, కిరణ్, అభిషేక్ పాల్గొన్నారు.

విశాఖ తూర్పు

'అమెరికన్ కార్నర్' కార్యక్రమాలు అభినందనీయం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంతో అమెరికా కాన్సులేట్ అనుబంధం మరింత బలోపేతం కావాలని హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. గురువారం ఆమె ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించి ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్‌తో సమావేశమయ్యారు. ఏయూలోని అమెరికన్ కార్నర్ కేంద్రం చేపట్టిన కార్యక్రమాలు ఎంతో సంతృప్తినిచ్చాయన్నారు. [illegible] తదితర అంశాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. [illegible] నూతన రంగాల్లో కలిసి పని చేయాలని కోరారు. వీసీ మాట్లాడుతూ ప్రస్తుతం అకడమిక్, ఇన్నోవేషన్, ఆంత్రప్రెన్యూర్‌షిప్ విభాగాల్లో పనిచేస్తున్నామన్నారు. కొన్ని కార్యక్రమాల్లో అమెరికన్ కార్నర్‌తో కలిసి పనిచేయడానికి ఏయూ సిద్ధంగా ఉందని వివరించారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీని అక్కడి పార్లమెంట్ సభ్యులు, మంత్రులు కలవగా, వారిలో పలువురు ఏయూ పూర్వ విద్యార్థులు ఉండటం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా లారా విలియమ్స్‌ను శాలువాతో సత్కరించి, పుస్తకాలు, జ్ఞాపిక అందజేశారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఏయూలోని అమెరికన్ కార్నర్ సమన్వయకర్త ఆచార్య పాల్ డగ్లస్ తదితరులు పాల్గొన్నారు.

లారా విలియమ్స్‌కు జ్ఞాపిక, పుస్తకాలు అందిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 23వ వార్డు నక్కవానిపాలెం 60అడుగుల రహదారి జయభేరి షోరూం, ప్రియదర్శినికాలనీ ప్రాంతాల్లో రహదారులకు మరమ్మతుల అనంతరం పిక్కను విడిచి పెట్టారు. రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. – పి.రాజు, నక్కవానిపాలెం ✓: పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. – రహీం, ఏఈ

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 11వ వార్డు అప్పరాకాలనీలో 164ఎ2/2ఎ నెంబరు విద్యుత్తు స్తంభానికి ఉన్న వీధి దీపం నెల రోజులుగా వెలగడం లేదు. రాత్రుళ్లు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – రామలక్ష్మి, అప్పరా కాలనీ ✓: సిబ్బందిని పంపి వెలగని దీపం స్థానంలో కొత్తది ఏర్పాటు చేయిస్తాం. –ఎం.రామకృష్ణ, వీధి దీపాల పర్యవేక్షకులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: 20వ వార్డు రామ్‌రాజ్ పార్కు ఆవరణలో చెత్త పేరుకుపోయింది. దుర్వాసన వస్తుండటంతో సందర్శకులు ఇబ్బందులు పడున్నారు. – రామిరెడ్డి, స్థానికులు ✓: రెండు రోజుల్లో సిబ్బందితో చెత్తను తొలగించి పార్కును శుభ్రం చేయిస్తాం. –ప్రకాష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: విశాలాక్షినగర్ పరిధి సంజీవ్‌నగర్ కాలనీలో తరచూ భూగర్భ డ్రైనేజీ పొంగుతోంది. – ఇందిర, సంజీవ్‌నగర్ కాలనీ. ✓: యూజీడీని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, ఏఈ

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: పాతడెయిరీఫారం, సుందర్‌నగర్, ఆదర్శనగర్ కూడళ్లలో హైమాస్ట్ దీపాలు సగం మాత్రమే వెలుగుతున్నాయి. – ప్రకాశరావు, సుందర్‌నగర్. ✓: దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగేలా చూస్తాం. – రామ్‌శంకర్, పర్యవేక్షకుడు

స్పందనకు వందనం

● కుక్కల పట్టివేత: మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 16వ వార్డు కేఆర్‌ఎంకాలనీ రామాలయం వీధిలో శునకాల బెడద ఎక్కువగా ఉందని గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు సంబంధిత అధికారి నరేష్‌కుమార్ స్పందించారు. వెంటనే సిబ్బంది చేత శునకాలను పట్టుకుని కు.ని. శస్త్రచికిత్సల కోసం తరలించారు.

● విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పాతడెయిరీఫారం కూడలి నుంచి సుందర్‌నగర్ వరకు ప్రధాన రహదారిలో పశు సంచారం అధికంగా ఉండటంతో వాహనాల ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు 'ఈనాడు మేమున్నాం మీకుతోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై గురువారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి జీవీఎంసీ పశుసంవర్ధక అధికారి డాక్టర్ రాజారవికుమార్ స్పందించారు. సిబ్బందిని పంపించి పశువుల నియంత్రణ చర్యలు చేపట్టారు.

రింక్‌లో దిగితే పతకమే..!

స్కేటింగ్‌లో రాణిస్తున్న అన్నాచెల్లెళ్లు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: వీరిద్దరు అన్నాచెల్లెళ్లు. కాళ్లకు స్కేటింగ్ బూట్లు ధరించి రింక్‌లో దూసుకెళ్తున్నారు. నిత్య సాధనతో నైపుణ్యాలు పెంచుకున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే స్థాయికి చేరుకున్నారు. ప్రతి పోటీలో ప్రత్యర్థులను అధిగమించి పతకాల పంట పండిస్తున్నారు. వీరే పెదవాల్తేరు రవీంద్ర నగర్‌కు చెందిన కనకల శేషుకేదార్, కనకల పూజిత.

■ దేశం తరఫున ఆడటమే లక్ష్యం..: మూడేళ్ల నుంచి స్కేటింగ్ నేర్చుకుంటున్నా. ఈ క్రీడ నేర్చుకున్న తర్వాత చురుకుదనం, ఏకాగ్రత పెరగడంతో చదువులో కూడా మంచి మార్కులు వస్తున్నాయి. [illegible] నాన్న నరసింహ మూర్తి [illegible] కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి కోమలి గృహిణి. అమ్మానాన్నల ప్రోత్సాహంతో చదువు, స్కేటింగ్‌లో రాణిస్తున్నా. పాఠశాల నుంచి వచ్చిన తరువాత గంటపాటు వుడా పార్కు రింక్‌లో స్పీడ్, రోల్‌బాల్, హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, హాకీ స్కేటింగ్‌లలో శిక్షణ పొందుతున్నా.

■ సాధించిన విజయాలు: ఈ ఏడాది నవంబరు 29, 30వ తేదీల్లో విజయవాడలో జరిగిన రోల్ బాస్కెట్‌బాల్ స్టేట్ ఛాంపియన్ షిప్‌లో రజతం, హైదరాబాద్‌లో జరిగిన జాతీయ రోలర్ బాస్కెట్‌బాల్ పోటీల్లో రజతం గెలుచుకున్నా. 2024, 2023 సంవత్సరాలలో... జాతీయ స్థాయిలో నాలుగు, రాష్ట్రస్థాయిలో 5, జిల్లా స్థాయిలో ఐదు పతకాలు కైవసం చేసుకున్నా. భవిష్యత్తులో దేశం తరఫున ఆడాలని లక్ష్యంగా పెట్టుకున్నా. – కనకల శేషు, 8వ తరగతి

■ ఐస్ స్కేటింగ్ హాకీలో బంగారు పతకం: అమ్మానాన్న, తాతయ్య, కోచ్ ప్రోత్సాహంతో నాలుగేళ్ల నుంచి వుడాపార్కులో స్కేటింగ్‌లో శిక్షణ తీసుకుంటున్నా. స్కేటింగ్‌తో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగాయి. నేర్చుకుంటున్నది బాగా గుర్తుంటోంది. ప్రతి రోజు స్పీడ్, బాస్కెట్‌బాల్, హాకీ స్కేటింగ్‌లో సాధన చేస్తున్నా. అన్నయ్యను చూసి స్కేటింగ్ నేర్చుకుంటున్నా.

■ సాధించిన విజయాలు: ఈ ఏడాది నవంబరులో గురుగ్రామ్‌లో జరిగిన బాండీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ హాకీ స్కేటింగ్‌లో కాంస్య పతకం, మే నెలలో దిల్లీలో జరిగిన జాతీయ ఐస్ స్కేటింగ్ హాకీలో బంగారు పతకం సాధించా. గతంలో జాతీయ స్థాయిలో రెండు, రాష్ట్రస్థాయిలో నాలుగు, జిల్లా స్థాయిలో ఆరు పతకాలు కైవసం చేసుకున్నా. భవిష్యత్‌లో దేశం తరఫున ఆడాలని అనుకుంటున్నా. – పూజిత, నాలుగో తరగతి

హిడెన్ స్ప్రౌట్స్ సంస్థ సందర్శన

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రత్యేక పాఠశాలల్లో శిక్షణ పొందుతున్న పిల్లలతో ఎలా వ్యవహరించాలి, చదువు, శిక్షణ పద్ధతులపై ఏయూలో బీఈడీ చేస్తున్న విద్యార్థులు అధ్యయనం చేశారు. ఈ మేరకు గురువారం పెదవాల్తేరు హిడెన్‌స్ప్రౌట్స్ మానసిక దివ్యాంగుల పాఠశాలను సందర్శించారు. ప్రత్యేక అవసరాల పిల్లల్ని పరిశీలించి నిర్వాహకుడు కండిపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. ఎంతో నేర్పు, ఓర్పుతో వారికి చదువు చెప్పాల్సి ఉంటుందని తెలిపారు. హెచ్.ఆర్.సి.ఎ. జిల్లా కన్వీనర్ కట్టా మల్లేశ్వరరావు మాట్లాడుతూ మానసిక దివ్యాంగ బాలలను తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు.

ముగిసిన బహుభాషా జాతీయ నాటకోత్సవాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పిఠాపురం కాలనీ కళాభారతి ఆడిటోరియంలో రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరిగిన బహుభాషా జాతీయ నాటకోత్సవాలు గురువారం సాయంత్రంతో ముగిశాయి. చివరిరోజున విజయనగరం కళాకారులు దన్యోస్మి, విశాఖపట్నం కళాకారులు ముళ్లతీగలు నాటికలను ప్రదర్శించారు. ఏయూ పూర్వ రిజిస్ట్రార్ వెలగపూడి ఉమామహేశ్వరరావు, విజయ్‌నిర్మాణ్ కంపెనీ అధినేత సూరపనేని విజయ్‌కుమార్, నిర్వాహకులు డాక్టర్ వేమలి త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి విశేష అలంకరణ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీ సెక్టార్-6లోని శ్రీవేంకటేశ్వరస్వామి, ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం స్వామి వారిని పులిహోర, వడలతో అలంకరించారు. భక్తులకు చక్కెర పొంగలి ప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ కార్యదర్శి సి.కె.వి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

★ హెచ్‌బీకాలనీలోని వేద మాత గాయత్రి పీఠంలో గురువారం రుగ్వేద సంపూర్ణ పారాయణం చేపట్టారు. ఈనెల 22 వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు వేణుగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రుద్ర హోమం నిర్వహించారు.

రుద్ర హోమం నిర్వహిస్తున్న అర్చకులు

స్వామివారిని పులిహోర, వడలతో తీర్చిదిద్దిన దృశ్యం

క్విజ్‌లో ప్రతిభ చూపి.. బహుమతులు పొంది..!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ టీఐసీ పాయింట్ దరి శ్రీ విజేత స్కూల్లో గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటారు. వి.చేతన్ సత్య స్వరూప్ (8వ తరగతి) ప్రథమ, జి.మోహనరావు (10వ తరగతి)ద్వితీయ, ఎండి. హంజాలా (9వ తరగతి) తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులు వై.రేఖ, వి.శ్రీనివాసరావు, ఆర్‌వీఎస్ మూర్తి బహుమతులు అందించి అభినందించారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవలోని భారతి ఉన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను కనబరిచారు. తొలి మూడు స్థానాలను పి.నవీన్ (7వ తరగతి), జె.హెచ్.సాయి రామ్ (10వ తరగతి), ఎం.వెంకట్ తనూజ్ (9వ తరగతి) దక్కించుకున్నారు. విజేతలకు కరస్పాండెంట్ ఎం.వి.రావు, ప్రిన్సిపల్ ఎం.అఖిల బహుమతులు అందించి అభినందించారు.

విజేతలతో శ్రీవిజేత పాఠశాల ఉపాధ్యాయులు

విజేతలతో భారతి పాఠశాల కరస్పాండెంట్ ఎం.వి.రావు

ముడసర్లోవలో సైకిల్ ట్రాక్ ఏర్పాటుకు ప్రతిపాదన

ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ కేతన్‌గార్గ్

ఆరిలోవ, న్యూస్‌టుడే: నగర పరిధిలో సైకిల్ ట్రాక్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. గురువారం ముడసర్లోవ రిజర్వాయరు ప్రాంతంలో ఆయన పర్యటించారు. ప్రజల సౌకర్యార్థం ముడసర్లోవ ఉద్యానవనం చుట్టూ 5 కి.మీ. మేర సైకిల్ ట్రాక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజినీరు ఏడుకొండలు, సహాయ ఇంజినీరు శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

180 మందికి గృహ పత్రాలు అందజేత

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వం కేటాయించిన ఒక సెంటు భూమిలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన 180 మంది లబ్ధిదారులకు గృహస్వాధీన పత్రాలు అందజేశారు. గురువారం తన కార్యాలయంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు లబ్ధిదారులకు ఆయా పత్రాలు అందించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుకు సంక్షేమ పథకాలు అందిస్తామని, సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లలా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కార్పొరేటర్ మంగవేణి, తెదేపా నాయకులు గొలగాని పోలారావు, కారి రామారావు, కొవ్వూరి నూకరాజు, సింహాద్రి, వాసుపల్లి పోతన్న తదితరులు పాల్గొన్నారు.

పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి తదితరులు

సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయుల ధర్నా

మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్ ఆధ్వర్యంతో గురువారం డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని, సింగిల్ టీచర్ల సెలవుల సమస్యను పరిష్కరించాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఈఓ ప్రేమకుమార్‌కు అందించారు. గౌరవాధ్యక్షుడు అనకాపల్లి పైడిరాజు, ప్రధానకార్యదర్శి టీఆర్ అంబేద్కర్, రాంబాబు, విజయకుమారి, ఎం.రామకృష్ణ, మహమ్మద్ రిజ్వాన్, రాజు నాయుడు, సీహెచ్ సంతోష్, మంగా రామలక్ష్మి, రియాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రేపు గాయత్రి కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే

మద్దిలపాలెం: గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ, పీజీ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శనివారం రుషికొండ గాయత్రి కళాశాలలో నిర్వహిస్తున్నట్లు గాయత్రి విద్యాపరిషత్ ఉపాధ్యక్షుడు డి.దక్షిణామూర్తి, సభ్యులు ఆచార్య పి.రాజగణపతి తెలిపారు. గురువారం ఎంవీపీకాలనీ గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ కళాశాలలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 2023 విద్యా సంసత్సరంలో ఉత్తీర్ణులైన యూజీ, పీజీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేస్తామన్నారు. సుమారు 1338 మంది విద్యార్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.ఎస్.బోస్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ ఎ.సాయిరూప్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో దక్షిణామూర్తి, ఆచార్య రాజగణపతి, తదితరులు

తీరంలో మేయర్ ఆకస్మిక తనిఖీలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: తీర ప్రాంతంలో పారిశుద్ధ్యం నిర్వహణలో అలసత్వం చూపిస్తే చర్యలు తప్పవని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు హెచ్చరించారు. ఆర్కేబీచ్‌లో గురువారం రాత్రి ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్యం తీరుతెన్నులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విశాఖకు నిత్యం వేలాది మంది సందర్శకులు వస్తున్నారని, వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడానికి జీవీఎంసీ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. సాగర్‌నగర్ వరకు తీరంలో పర్యటించారు.

అధికారులతో మాట్లాడుతున్న మేయర్ పీలా శ్రీనివాసరావు

దేశానికే ఆదర్శంగా రాష్ట్ర విద్యావ్యవస్థ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ కృషితో విద్యా రంగంలో గుణాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, బోధన మెరుగుపడినట్లు యునెస్కో అధ్యయనంలో గుర్తించిందన్నారు. స్మార్ట్ క్లాస్‌రూమ్‌లతో విద్యార్థులకు ఆధునిక బోధన, ఉపాధ్యాయుల నియామకాలతో విద్యాప్రమాణాలు మెరుగు పడ్డాయన్నారు. ఏపీ విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.

టెట్‌కు 91.76 శాతం హాజరు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాకు సంబంధించి గురువారం 10 కేంద్రాలలో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు 2284 మంది అభ్యర్థులకు 2096 మంది (91.76 శాతం) హాజరయ్యారని డీఈఓ ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. తాను రెండు కేంద్రాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ ఐదు కేంద్రాలను సందర్శించినట్లు చెప్పారు.

ప్రతిభా పరీక్షల విజేత.. అఖిల్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: రామానుజన్ మ్యాథమెటిక్స్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన రామానుజన్ టాలెంట్ టెస్ట్ లెవల్-2 పరీక్షల్లో ఎంవీపీకాలనీ భాష్యం స్కూలు విద్యార్థి ఎం.అఖిల్(9వ తరగతి) ద్వితీయ స్థానం సాధించాడు. 9వ తరగతి చదువుతున్న మరో విద్యార్థి బి.లలిత్, ఆరోతరగతి చదువుతున్న చరణ్‌సాయిశ్రీ జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు.

రోలర్ స్కేటింగ్ విజేతలకు అభినందన

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇటీవల వుడాపార్కులో జరిగిన రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఎంవీపీకాలనీకి చెందిన స్పెషల్ కేటగిరి విద్యార్థులు కె.కేదార్, లిఖిత బంగారు, రజత పతకాలు సాధించారు. ఈ సందర్భంగా వారిని గురువారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల విభాగంలో కనకళ కేదార్ బంగారు పతకం, 8నుంచి 10సంవత్సరాల కేటగిరీ విభాగంలో ఇ.లిఖిత రజత పతకం సాధించారు. కార్యక్రమంలో కోచ్‌లు అనుదీప్, సింహాద్రి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

విద్యార్థులతో ఎమ్మెల్యే వెలగపూడి తదితరులు

49 అనధికార దుకాణాల తొలగింపు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జోన్-3 పరిధిలో రహదారులు, నడకమార్గాలు ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలు, అనధికార బడ్డీలను గురువారం జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది, అధికారులు తొలగించారు. వెంకోజీపాలెం జాతీయ రహదారి, ఇసుకతోట జాతీయరహదారి, కృష్ణాకళాశాల రహదారి, హెచ్‌బీకాలనీ ప్రాంతాల్లోని సుమారు 49 అనధికార దుకాణాలను తొలగించామని జోన్-3 ఏసీపీ మధుసూదనరావు తెలిపారు.

మర్యాదపూర్వక కలయిక

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: భాజపా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్‌ను విశాఖ జిల్లా పూర్వ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయ కార్యాలయంలో గురువారం కలిసిన రవీంద్ర మాట్లాడుతూ నితిన్ పార్టీకి అందించిన సేవలను గుర్తించి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించడంపై హర్షం వ్యక్తం చేశారు.

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: చైతన్యనగర్, మద్దిలపాలెం 11కేవీ విద్యుత్తు ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు చైతన్యనగర్ కనకమ్మవారి వీధి, కేఆర్‌ఎంకాలనీ, గాయత్రి స్కూల్, సీఎంఆర్ శ్మశానవాటిక ప్రాంతం, మద్దిలపాలెం శివాలయం, పాతవెంకోజీపాలెం, జేఆర్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని జోన్-1 ఇ.ఇ. పోలాకి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

కనకమహాలక్ష్మికి విశేష పూజలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: సత్యసాయిసేవా సంస్థలు, జిల్లా సిటీ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఎంవీపీకాలనీ సత్యసాయి ప్రేమసదన్ మందిరంలో కనకమహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సత్యసాయి సేవా సంస్థల జిల్లా ఆధ్యాత్మిక మహిళా విభాగ సమన్వయకర్త రాధ నేతృత్వంలో ఈ పూజలు జరిగాయి. కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి శరణఘోష దండకం, మంత్రపుష్పాలతో పూజలు చేశారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ సెక్టార్-5 ఎస్‌కేఎంఎల్ నగర్‌లోని కనకమహాలక్ష్మి ఆలయంలో గురువారం విశేష పూజలు జరిగాయి. తెల్లవారుజాము 4 గంటలకు సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: విద్యార్థులు బాల్యం నుంచే నైపుణ్యాలను పెంచుకోవాలని ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి సూచించారు. సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో గురువారం డాక్టర్ కె.కె.ఆర్.గౌతం స్కూల్ వార్షికోత్సవం నిర్వహించారు. ఏసీపీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి, జానపద, సినిమా నృత్యాలు ఆకట్టుకున్నాయి. సంస్థ సీవో బి.గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

యువజనోత్సవాలకు తరలివెళ్లిన ఏయూ బృందం

ఏయూ సమాచారం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: చెన్నై వేదికగా అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ (ఏఐయూ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువజనోత్సవాలలో పాల్గొనేందుకు ఏయూ విద్యార్థుల బృందం గురువారం బయలుదేరి వెళ్లింది. వర్సిటీ పరిపాలనా భవనం వద్ద వీసీ ఆచార్య రాజశేఖర్ జెండా ఊపి వారి ప్రయాణాన్ని ప్రారంభించారు. రెండు బస్సులలో 59మంది విద్యార్థులు చెన్నై తరలి వెళ్లారు. వీరు 16 ఈవెంట్లలో పాల్గొంటారు. యూనిఫెస్ట్ పేరుతో చెన్నైలోని హిందుస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో శుక్రవారం నుంచి యువజనోత్సవాలు జరగనున్నాయి. ఏయూ విద్యార్థులు విజయాలు సాధించాలని వీసీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆచార్యులు హరనాథ్, డి.సింహాచలం, మేరీ సౌజన్య, సరస్వతి విద్యార్థి తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపుతున్న వీసీ ఆచార్య రాజశేఖర్

ఫిబ్రవరిలో వాప్‌కాన్ మహిళా సదస్సు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: విశ్వాయుర్వేద పరిషద్, ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సంయుక్తంగా ఫిబ్రవరి 6, 7తేదీలలో జాతీయ ఆయుర్వేద పరిషద్(వాప్‌కాన్-2026) మహిళా సదస్సు నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ గురువారం సెనేట్ మందిరంలో విడుదల చేశారు. 'స్వస్థ నారీ సశక్త్ భారత్' థీమ్‌తో బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఏయూ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఎ.పల్లవి, ప్రభారీ మహిళా ప్రకోస్తా వి.ఎ.పి. ఆంధ్రప్రదేశ్ డాక్టర్ టి.మహతి, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక విడుదల చేస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

దూరవిద్య పరీక్ష కేంద్రం మార్పు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్య పరీక్ష కేంద్రంలో మార్పు చేసినట్లు దూరవిద్య సంచాలకులు ఆచార్య డి.ఎ.నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం జిల్లా కొత్తవలస ప్రగతి డిగ్రీ కళాశాలలోని పరీక్ష కేంద్రాన్ని గోపాలపట్నంలోని ఆళ్వార్‌దాస్ డిగ్రీ, పీజీ కళాశాలకు మార్పుచేశామన్నారు. ఈనెల 22 నుంచి 27వ తేదీ వరకు జరిగే యూజీ మొదటి సంవత్సరం రెండో సెమిస్టర్ పరీక్షలకు విద్యార్థులు కొత్త కేంద్రంలో హాజరు కావాలని సూచించారు.

వృక్షశాస్త్ర మ్యూజియం సందర్శన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ వృక్షశాస్త్ర విభాగ మ్యూజియంను కర్ణాటక రాష్ట్రానికి చెందిన విద్యార్థులు గురువారం సందర్శించారు. విభాగాధిపతి ఆచార్య డి.సంధ్య దీపిక, విభాగ ఆచార్యులు ఎస్బీ పడాల్, క్యూరేటర్ జె.ప్రకాశరావు మ్యూజియంలో సంరక్షిస్తున్న అరుదైన వృక్షాలు, పురాతన చెట్ల స్పెషిమన్లు, వాటి ప్రత్యేకతల గురించి వివరించారు. పాఠ్యాంశాలకు సంబంధించిన అంశాలను ప్రత్యక్షంగా వీక్షించడంపై విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

మొక్కల గురించి వివరిస్తున్న క్యూరేటర్ ప్రకాశరావు

నిస్వార్థంతో సేవలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: శతాబ్ద కాలంగా రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో నిస్వార్థంగా సేలందిస్తున్నామని విశాఖపట్నం రామకృష్ణ ఆశ్రమం కార్యదర్శి స్వామి వేద్యానంద తెలిపారు. ఆర్.కె.బీచ్‌లోని రామకృష్ణ మిషన్లో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డిసెంబరు 14న బేలూర్ మఠంలో సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నివేదిక సమర్పించారని చెప్పారు. వివిధ సేవలకు చేసిన ఖర్చు వివరాలను వెల్లడించారు. దేశవ్యాప్తంగా విద్య, వైద్య, సంక్షేమం, పునరావాస రంగాలకు ఖర్చు చేసినట్లు తెలిపారు.

21న నాట్య సంకీర్తన

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: సాగరతీరంలో ఈనెల 21న నగర నాట్య సంకీర్తన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బత్తిన విక్రమ్‌కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6గంటలకు ఆర్కేబీచ్ కాళీమాత ఆలయం నుంచి అన్నమయ్య విగ్రహం వరకు సుమారు 200 మంది కళాకారులతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. నాట్య కళాకారులు, నాట్య గురువులు హాజరుకావాలని కోరారు. జనవరి 2 నుంచి 4వరకు జరిగే అంతర్జాతీయ నాట్య కాంగ్రెస్‌కు సన్నాహకంగా ఈ సంకీర్తన చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఎంవీపీ కాలనీ ఐఐఏఎం బిజినెస్ స్కూల్‌లో వాసన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బంది పాల్గొని 81 మంది విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఐఏఎం డైరెక్టర్ జనరల్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

28న విశ్వహిందూ పరిషత్ బహిరంగ సభ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో 28న స్టీల్‌ప్లాంట్ పార్కులో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు కూటమి నాయకులు సూరిబాబు తెలిపారు. ఈ మేరకు గురువారం పాతవెంకోజీపాలెం రామాలయం వద్ద గోడపత్రికను ఆవిష్కరించారు.

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

సీసీఎల్ జీవోపై హర్షం

మురళీనగర్, న్యూస్‌టుడే: మహిళా ఉపాధ్యాయులకు 180 రోజుల ఛైల్డ్‌కేర్ లీవ్(సీసీఎల్)ను పదవీ విరమణ లోగా ఎప్పుడైనా వినియోగించుకోవచ్చునని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మహిళా ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మాధవధారలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో వారంతా రాష్ట్ర ప్రభుత్వానికి, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

జీవో పత్రాలను చూపుతున్న మహిళా ఉపాధ్యాయులు

శ్రీలక్ష్మిని సత్కరిస్తున్న ఒడిశా గవర్నర్ హరిబాబు

క్రీడా విజేతకు అభినందనలు

వన్‌టౌన్,న్యూస్‌టుడే : రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో నాలుగు బంగారు పతకాలు సాధించిన వెటరన్ క్రీడాకారిణి ఎస్.శ్రీలక్ష్మిని గురువారం ఒడిశా గవర్నర్ కె.హరిబాబు అభినందించారు. ఈనెల 13, 14 తేదీల్లో బాపట్లలో జరిగిన పోటీల్లో శ్రీలక్ష్మి ప్రతిభ చూపారు. గురువారం నగరంలో జరిగిన కార్యక్రమంలో గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ అధ్యక్షులు ఆర్.రవికుమార్, ఇతర సభ్యులు ఆల్బర్ట్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 24వ వార్డు గాంధీనగర్ దరి తపాలా కార్యాలయం సమీప రహదారిలోని యూజీడీ నుంచి మురుగు లీకవుతోంది. – శ్రీను ✓: మరమ్మతులు చేసి లీకేజీలను అరికడతాం. – రహీం, వార్డు యూజీడీ విభాగం ఏఈ

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 50వ వార్డు మాధవధార కుంచుమాంబ వీధిలోని కాలువలు వ్యర్థాలతో నిండి, మురుగు నిల్వ ఉంటోంది. తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – ఎస్.రామారావు ✓: సిబ్బందిని పంపించి కాలువలను శుభ్రం చేయిస్తాం. – బి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: సెక్టార్-9లోని 78సీ/3 స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగక అవస్థలు పడుతున్నాం. – స్థానికుడు ✓: సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటాం. – అర్చన, వీధిదీపాల ఏఈ

పాఠశాలల్లో ఆధార్ నవీకరణ

మాధవధార, న్యూస్‌టుడే

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా ఆధార్ నవీకరణకు కోసం ప్రభుత్వం మరోక అవకాశం కల్పించింది. బుధవారం నుంచి ఈనెల 24 వరకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి వివరాలను నమోదు చేస్తున్నారు. బయోమెట్రిక్ అప్‌డేట్ (ఎంబీయూ)కు అవకాశం కల్పించింది. నియోజకవర్గంలోని 9 ప్రైవేటు పాఠశాలల్లో ఈ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలియజేశారు. గత నెలలో చేపట్టిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని 1150 విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఇంకా వెయ్యి మంది వరకు పెండింగ్‌లో ఉన్నారని వారి కోసం మరో అవకాశం కల్పించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో చిన్నారులు ఎక్కువ మంది పెండింగ్ ఉండటం వల్ల ముందుగా ఆయా పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు.

విద్యార్థుల వివరాలను నమోదు చేస్తున్న సిబ్బంది

■ ఉత్తరం నియోజకవర్గంలో: సీతమ్మధార వద్ద ఉన్న ఎస్ఎఫ్ఎస్, లిటిల్ ఏంజిల్స్, కె.కె.ఆర్ గౌతమ్, శ్రీ భావన విద్యా నికేతన్, శ్రీ విశ్వ హైస్కూల్, టినీటాయ్స్ స్కూల్, ద్వారకానగర్‌లోని పోలాక్స్, అక్కయ్యపాలెంలోని పెన్, ఎన్‌జీజీఓఎస్ కాలనీలోని నారాయణ స్కూల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు.

అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

రద్దీ నియంత్రణలో అధికారుల విఫలం

పూజల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు, ఈఓ శోభారాణి తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి నాలుగో గురువారం భక్తులు పోటెత్తారు. భద్రతా చర్యల పేరిట పోలీసులు ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకల్ని నియంత్రించడంతో పలువురికి ఇబ్బందులు తప్పలేదు. దర్శనాలకు వచ్చిన భక్తులు బురుజుపేట మీదుగా వెళ్లాల్సి రావడంతో స్థానిక రహదారులు రద్దీగా మారాయి. పర్యవేక్షించాల్సిన ఆలయ అధికారులు చూసీచూడనట్టు వదిలేయడంతో, చాలా మంది దగ్గర మార్గాల్లో ఆలయంలోకి ప్రవేశించారు. అధికారులు, కూటమి నాయకులు తమ అనుచరులతో రావడంతో సాధారణ భక్తుల దర్శనానికి అంతరాయం ఏర్పడింది. ఆలయ ఈఓ శోభారాణి, ఏఈఓలు రాజేంద్రకుమార్, ఆనంద్‌కుమార్, ఈఈ సీహెచ్‌వీ.రమణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

■ టౌన్‌కొత్తరోడ్డు వద్ద శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనాలకు వచ్చే భక్తులకు కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు (కేసీబీ) ప్రతినిధులు మజ్జిగ, చిల్లర నాణేలు పంపిణీ చేశారు. మేనేజర్ కె.విశ్వనాథం, డిప్యూటీ మేనేజర్ జె.శంకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

■ మార్గశిర మాసోత్సవాల సందర్భంగా కరూర్ వైశ్యా బ్యాంక్ ప్రతినిధులు ఆలయానికి 9 స్టీల్ వాటర్ సింక్‌లు అందజేశారు. బ్యాంకు ఏజీఎం ఎన్.మురళీకృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్న కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగులు

స్టీల్‌సింక్‌లు వితరణ చేసిన కరూర్ వైశ్యాబ్యాంక్ ప్రతినిధులు

మహాసభల్ని విజయవంతం చేయాలి : సిటూ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖలో నిర్వహించే సీఐటీయూ(సిటూ) మహాసభల్ని విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏవీ.నాగేశ్వరరావు అన్నారు. గురువారం జగదాంబకూడలిలోని సిటూ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో స్టార్ మేకర్ సత్యానంద్ పాల్గొని మహాసభల ప్రచార గీతాల సీడీని ఆవిష్కరించారు. మహాసభలకు దేశవ్యాప్తంగా 1600 మంది ప్రతినిధులు హాజరవుతారని నాగేశ్వరరావు తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు బయట ప్రపంచానికి తెలిసేలా ప్రచార గీతాలను రూపొందించామని ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో గాయకుడు వంగపండు దుష్యంత్, నాయకులు ఆర్‌కేఎస్‌వీ.కుమార్, నరసింహారావు, కె.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీడీని ఆవిష్కరిస్తున్న స్టార్ మేకర్ సత్యానంద్, తదితరులు

మాట్లాడుతున్న డీఈఈ జి.శివసత్యనారాయణ

■ సౌర ఫలకాల వాడకంతో విద్యుత్తు ఆదా

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డు ఏఎస్ఆర్‌నగర్ కమ్యూనిటీ హాలులో గురువారం విద్యుత్తు పొదుపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈపీడీసీఎల్ డీఈఈ జి.శివసత్యనారాయణ మాట్లాడుతూ సౌర ఫలకాలు ఉపయోగించడం వల్ల విద్యుత్తు బిల్లు భారం గణనీయంగా తగ్గుతుందన్నారు. సౌర ఫలకాల ఏర్పాటుకు కేంద్రం రాయితీ అందిస్తోందని వినియోగదారులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సుమారు 50 మంది హాజరైన ఈ సమావేశంలో 9 మంది ఈ పథకంపై మొగ్గు చూపినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మద్రిపాలెం ఏఈ ఎస్.చిట్టిబాబు, ఎన్ఎస్‌టీఎల్ ఏఈఈ జి.వెంకటేశ్వరరావు, మురళీనగర్ ఏఈ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

■ కార్టూన్లు వేయడంపై ఉచిత శిక్షణ

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: విశాఖ కార్టూనిస్ట్ సంఘం(వికాసం) ఆధ్వర్యంలో బాలబాలికలకు, యువతకు కార్టూన్లు వేయడంలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు వికాసం కన్వీనర్లు బి.హరి వెంకటరమణ, కోరాడ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 13 నుండి 29 ఏళ్ల వయసు గల వారికి సెలవు దినాల్లో కార్టూన్లు వేయడంలో శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు పూర్తి వివరాల కోసం 9866084124, 8247526737 నంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

■ మర్యాదపూర్వక కలయిక

గురుద్వారా, న్యూస్‌టుడే: విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్షుడి ఎంపికలో చోడే పట్టాభిరామ్ పేరు పరిశీలనలో ఉండటంతో గురువారం ఉదయం ఉత్తరం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజును ఆయన సీతమ్మధార కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్‌ను ఎమ్మెల్యే సత్కరించారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

■ వాహన చోదకుడికి తీవ్ర గాయాలు

గురుద్వారా, న్యూస్‌టుడే: వేగనియంత్రికను గమనించక ద్విచక్రవాహనంపై నుంచి బోల్తాపడి వాహన చోదకుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఓ వ్యక్తి ద్విచక్రవాహనంపై సత్యం కూడలి నుంచి సీతమ్మధార కూడలికి వెళ్తున్న క్రమంలో ఏడుగుళ్ల దరి ఉన్న వేగనియంత్రికను గమనించక వేగంగా వెళ్లడంతో కాస్త దూరం ఎగిరి పడ్డాడు. కాలు, తలకు తీవ్రగాయాలవ్వడంతో 108 సిబ్బంది వైద్యసేవలందించి ఆసుపత్రికి తరలించారు.

రహదారిపై క్షతగాత్రుడు

కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడి జన్మదిన వేడుకలు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదినం వేడుకలను గురువారం రాత్రి డైమండ్ పార్కు సమీపంలోని ఓ హోటల్‌లో కింజరాపు సూర్యనారాయణ, అల్లు శంకర్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పి.వి.జి.కుమార్, డైరెక్టర్ సీహెచ్.రామ్మోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కేక్ కోస్తున్న తెదేపా నాయకులు

వైభవంగా స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు.

లబ్ధిదారులతో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, నజీర్ తదితరులు

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

గురుద్వారా, న్యూస్‌టుడే: సీతమ్మధార భాజపా కార్యాలయంలో గురువారం ఉదయం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు మంజూరైన రూ.9.80 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్, కామేశ్వరి, కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్, శ్యామలాదీపిక, వార్డు అధ్యక్షులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా రుద్రాభిషేకం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 14వ వార్డు గణేష్‌నగర్‌లోని త్రిముఖ విఘ్నేశ్వర పంచాయతన దేవస్థానంలో గురువారం ఉదయం ఆలయంలోని శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు సారిపాక సూర్యనారాయణ, వి.ఎస్.కుమార్ మంత్రోచ్ఛారణ నడుమ రుద్రాభిషేకం చేశారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా కోదండ రామస్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. పరిసర ప్రాంతాల్లోని భక్తులు పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

శివలింగానికి అభిషేకం చేస్తున్న అర్చకులు

దివ్యాంగ విద్యార్థినులకు బ్యాగుల అందజేత

దివ్యాంగులతో అరుణ్‌కుమార్, మహంతి

గురుద్వారా, న్యూస్‌టుడే: క్రిస్మస్ సందర్భంగా ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పేద, పోలియో బాధిత విద్యార్థులకు సీతమ్మధారలోని సంస్థ కార్యాలయంలో బ్యాగులు, దుప్పట్లు, నిత్యావసరాలు, విద్యా సామగ్రి పంపిణీ చేశారు. సంస్థ డైరెక్టర్ అరుణ్‌కుమార్, కంటి మొహంతి చేతులమీదుగా వీటిని అందజేశారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని సత్‌ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

సోలార్ ప్లాంట్ ప్రారంభం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జడ్పీ కూడలిలోని అమెరికన్ ఆసుపత్రి ప్రాంగణంలోని ఓల్డ్ ఏజ్ హోమ్‌లో ఆశ్రయం పొందుతున్న వారి సౌకర్యార్థం వేదాంత ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రూ.1.50 లక్షలతో సోలార్ హాట్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. గురువారం ఆ ప్లాంట్‌ను కార్పొరేటర్ నారాయణరావు ప్రారంభించారు. నిర్వాహకులు శ్రీలక్ష్మి, ఆశిష్, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ పథకం పేరు మార్చడం తగదు'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మార్చడం సరైంది కాదని డీసీసీ అధ్యక్షుడు హాసినీవర్మ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో మహాత్ముల పేర్లు ఉన్న పథకాలను ఉద్దేశపూర్వకంగానే మార్చుతున్నారని ఆరోపించారు. కేంద్రం తీరును ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో గుణపాఠం చెబుతారన్నారు. ఆందోళనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఆందోళనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మత్స్యకారులను సురక్షితంగా తీసుకురావాలి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : బంగ్లాదేశ్‌లో చిక్కుకుపోయిన మత్స్యకారులను సురక్షితంగా విశాఖకు తీసుకురావాలని బోటు ఆపరేటర్ల సంఘం మాజీ అధ్యక్షులు వాసుపల్లి జానకీరామ్ కోరారు. గురువారం ఆయన సంఘం సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్పందించి, వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. సభ్యులు దానయ్య, హరి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బోటు ఆపరేటర్ల సంఘం మాజీ అధ్యక్షుడు జానకీరామ్

ఇంధన పొదుపు.. అందరి బాధ్యత

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ఇంధన వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా అన్నారు. జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల సందర్భంగా గురువారం డీఆర్ఎం కార్యాలయంలో ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేయడంతో పాటు, ఇంధన పరిరక్షణకు సంబంధించి వినూత్నంగా తయారు చేసిన నమూనాలను ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఆర్ఎం పలు అంశాలపై మాట్లాడి, నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందించారు. ఏడీఆర్ఎం రామారావు, సీనియర్ డివిజనల్ ఇంజినీర్ ఎం.ఎస్.ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శన తిలకిస్తున్న వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా

దుప్పట్లు అందజేస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, తదితరులు

రోగులకు దుప్పట్ల పంపిణీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న పేద రోగులకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సుల చొరవతో వితరణ చేపట్టారు. సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దాతల సాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ డి.రాధాకృష్ణ, డాక్టర్ శ్రీహరి, నర్సింగ్ ప్రతినిధులు పద్మావతి, భవానీ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

మాధవధార, న్యూస్‌టుడే: ఎన్ఎస్‌టీఎల్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్తు మరమ్మతులు నిర్వహిస్తుండటంతో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు జోన్-2 ఈఈ బి.కె.నాయుడు తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని మాధవధార, వుడాకాలనీ, ఎన్ఏడీ, కాకానినగర్, విమాన్‌నగర్, వినోద్‌నగర్, దుర్గానగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు నిలిచిపోనున్నట్లు తెలిపారు.

సచివాలయాల మార్పు.. సమాచారమివ్వని ఉద్యోగులు..

రామకృష్ణానగర్‌లో తాళం వేసి ఉన్న పాత సచివాలయం భవనం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే

అక్కయ్యపాలెం పరిధిలోని ఎన్‌జీజీఓఎస్‌కాలనీ, శాంతిపురం, రామకృష్ణానగర్, రజకవీధిలోని 125, 129 నెంబరు సచివాలయాలను ఇటీవల వేరే ప్రాంతానికి తరలించారు. దీంతో పాత సచివాలయాలకు తాళాలు వేశారు. ఆ విషయాన్ని సచివాలయం అడ్మిన్లు ప్రజలకు చెప్పకుండా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అక్కడికి వెళ్లిపోవడంతో స్థానికులు పాత సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఎప్పుడు వెళ్లినా తాళాలు వేసి ఉండటంతో ఏమి జరిగిందో తెలియక వారంతా అయోమయానికి గురవుతున్నారు. కనీసం పాత సచివాలయ భవనాల వద్ద చిన్న బ్యానర్ కూడా పెట్టలేదు. ఇక్కడి సచివాలయాల గురించి ప్రజలు వచ్చి ఆరా తీయడంతో సమాధానం చెప్పలేకపోతున్నామని పక్కనున్న కార్యాలయాల సిబ్బంది, ఇంటి యజమానులను ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శంకరమఠం రోడ్డు పక్కన శాంతిపురంలోని లాల్‌బహదూర్‌శాస్త్రి పార్కులో ఉన్న 125 సచివాలయం, రామకృష్ణానగర్ వివేకానంద ఆసుపత్రి రోడ్డులో ఉన్న 129 నంబరు సచివాలయాలను అక్కయ్యపాలెం జగ్గారావు బ్రిడ్జి వద్దనున్న మార్కెట్ భవనంపై ఏర్పాటు చేశారు.

సేవలు మరువలేనివి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఏవీఎన్ కళాశాల పూర్వ వైస్ ఛైర్మన్, విద్యావేత్త ఏవీ.జగ్గారావు జయంతిని గురువారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కృష్ణకుమారి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ మురళీ, ఇతరులు హాజరై జగ్గారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన సేవల్ని పలువురు ప్రశంసించారు. అధ్యాపకులు అర్చన, రజిని, మల్లిక, యేసయ్య, ప్రసన్నకుమార్, ఇందిరా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గారావు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపల్స్ కృష్ణకుమారి, మురళీ

జగదాంబకూడలిలో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

'పీపీపీ విధానంతో.. భవిష్యత్తులో ఇబ్బందులు'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్వహణను పీపీపీ విధానంలోకి మార్చే ప్రయత్నాలను విరమించుకోవాలని సీపీఐ నాయకుడు జేవీ.సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. గురువారం జగదాంబకూడలి వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహణ బాధ్యతలు చూడాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.రెహమాన్, సహాయ కార్యదర్శి కె.సత్యనారాయణ, నాయకులు పి.చంద్రశేఖర్, ఎ.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రిస్మస్ వేడుకలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఆర్టీసీ కాంప్లెక్స్ సమీప సన్ ఇన్‌స్టిట్యూట్‌లో గురువారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సతీమణి గంటా శారద కేక్ మిక్సింగ్ చేశారు. ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ఆశా జాస్తి, అధ్యాపకులు, విద్యార్థులు అభిషేక్ పాణి, రత్నాకర్, రాజ్‌కిరణ్, సాగర్, వివిధ హోటల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సతీమణి శారద, తదితరులు

9 నుంచి వివేకానంద జయంత్యుత్సవాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జనవరి 9 నుంచి 13 వరకు పాతనగరంలోని స్వామి వివేకానంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వివేకానంద జయంత్యుత్సవాలు నిర్వహించనున్నారు. గురువారం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరించారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని మాధవ్ సూచించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సభ్యులు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణలో భాజపా అధ్యక్షుడు మాధవ్, తదితరులు

'మోడిఫైడ్ ఆక్వా సైలెన్సర్' పరిశోధనకు ఉత్తమ అవార్డు

కంచరపాలెం, న్యూస్‌టుడే: కంచరపాలెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న అటల్ వాణి జాతీయ సదస్సులో వివిధ కళాశాలల నుంచి 55 పరిశోధన పత్రాలు సమర్పించారు. అందులో ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన పి.కృష్ణారెడ్డి, ఎం.విజయలక్ష్మి సమర్పించిన 'మోడిఫైడ్ ఆక్వా సైలెన్సర్ ఫర్ రెడ్యూస్డ్ టాక్సిక్ ఎమిసెన్స్' అనే పరిశోధన పత్రం ఉత్తమ సాంకేతిక పత్రంగా ఎంపికైంది. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఎం.మహాలక్ష్మి, ఆయిల్ టెక్నాలజీ విభాగాధిపతి డి.దామోదర్ అభినందించారు.

ఉత్తమ బహుమతి పొందిన పరిశోధన పత్రాన్ని చూపుతున్న ప్రిన్సిపల్ కె.వి.రమణ, విభాగాధిపతులు

'అమెరికన్ కార్నర్' కార్యక్రమాలు అభినందనీయం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంతో అమెరికా కాన్సుల్ అనుబంధం మరింత బలోపేతం కావాలని హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం ఆమె ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించి వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్‌తో సమావేశమయ్యారు. ఏయూలోని అమెరికన్ కార్నర్ కేంద్రం చేపట్టిన కార్యక్రమాలు ఎంతో సంతృప్తి ఇచ్చాయన్నారు. కరిక్యులం, పరిశోధనలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కరిక్యులంలో ఆంత్రప్రెన్యూర్ ఒక భాగం కావాలని సూచించారు.

అర్హులందరికీ పీఎం ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు

మాధవధార, న్యూస్‌టుడే: ప్రతి ఇంట్లో గ్యాస్ స్టౌవ్, భద్రతతో కూడిన వంట సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో పీఎం ఉజ్వల పథకాన్ని కేంద్రం ప్రవేశపెట్టిందని దీనివల్ల కోట్లాది మంది పేదలు లబ్ధిపొందుతున్నారని ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు. జీవీఎంసీ 51వ వార్డు కళింగనగర్ వద్ద జీవీఎంసీ 49, 50, 51 వార్డుల్లోని లబ్ధిదారులకు మంజూరైన గ్యాస్ సిలిండర్, స్టౌవ్‌లను అందజేశారు. కార్యక్రమంలో వార్డు భాజపా నాయకులు టి.పద్మజ, లోహిత రావు, ఎస్.రామకృష్ణ పలువురు వార్డు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లబ్ధిదారురాలికి గ్యాస్ స్టౌవ్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు

మురళీనగర్, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా జీవీఎంసీ 50వ వార్డులో అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్‌స్టౌ, సిలెండర్లు గురువారం సరఫరా చేశారు. హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీకి చెందిన దేముడుబాబు హాజరై సుమారు 65 మందికి ఉచితంగా వీటిని అందజేశారు. తెల్లకార్డు కలిగి గ్యాస్ కనెక్షన్ లేనివారెవరైనా తమను సంప్రదించవచ్చునని వార్డు తెదేపా అధ్యక్షుడు ఎస్.వరప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షుడు రవికిరణ్, కూటమి నాయకులు పెంటకోట శ్రీనివాస్, నంబాళ్ల నాగరాజు, చంద్రశేఖర రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

గోపాలపట్నంలో సినిమాలు

నరసింహ, మౌర్య: అఖండ-2
ఎస్బీజీవెల్‌లో: స్క్రీన్-1, 2, 4: అఖండ-2, స్క్రీన్-3: మోగ్లీ

మల్కాపురం సి.ఐ.తో మాట్లాడాలనుకుంటున్నారా?

పారిశ్రామిక ప్రాంతంలో ఈవ్‌టీజింగ్.. అసాంఘిక కార్యక్రమాలు.. బెల్టు దుకాణాలు.. ఇలా శాంతిభద్రతల సంబంధించిన ఏ సమస్య అయినా ప్రజలు మల్కాపురం స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ (సీఐ) గొలగాని అప్పారావు దృష్టికి తీసుకెళ్లవచ్చు. 'ఈనాడు' సి.ఐ.తో నేరుగా ఫోన్‌లో మాట్లాడే అవకాశం కల్పిస్తోంది. స్థానికులు స్టేషన్ పరిధిలోకి వచ్చే సమస్యలు చెప్పవచ్చు. -న్యూస్‌టుడే, సింధియా

ఈనాడు మీకోసం
తేదీ: 19.12.2025 (నేడు)
సమయం: మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు
ఫోన్ నెంబర్: 8074303500

సీఎం సహాయనిధి అందజేత

అజీమాబాద్(గాజువాక), న్యూస్‌టుడే : తీవ్ర అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గాజువాక 66వ వార్డు టీసీరోడ్డుకు చెందిన బాధితుడు పి.సతీష్‌కు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.3 లక్షల చెక్కును గురువారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అందజేశారు. సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడు సతీష్‌కు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ,

?: గాజువాక 73వ వార్డులోని వినాయకనగర్, కొత్త కర్ణవానిపాలెంలో నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. కొన్ని వీధుల్లో మురుగునీరు వస్తోంది. -బలగా బాలునాయుడు, పుజారిది ✓: పంపు ఉపకరణం పంపి సమస్యను పరిష్కరిస్తాం. -కేదార్‌నాథ్, ఏఈ

?: కర్ణవానిపాలెం శివారు ఫేజ్-6 గ్రీన్ ల్యాండ్‌లో రహదారి శుభ్రత, ఇంటింటి చెత్త సేకరణ జరగడం లేదు. వీధులన్నీ అధ్వానంగా ఉంటున్నాయి. -సునీత, కుర్నాస్వాపాలెం ✓: సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలిస్తాం. -కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 52వ వార్డు మర్రిపాలెం పుడలేవుట్-రైతుబజార్ రోడ్డులో చెత్త పేరింది. - ముత్యాలు, కరస ✓: ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. - మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: జీవీఎంసీ 89వ వార్డు చంద్రనగర్ మూడోలైన్‌లో కొత్త స్తంభాలకు వీధిదీపాలు వెలగడం లేదు. - పోలారావు, చంద్రనగర్ ✓: దీపాలకు మరమ్మతులు చేపడతాం. -గోవిందరావు, విద్యుత్ నిర్వాహకుడు

భవన యజమానులూ.. బీపీఎస్ పిలుస్తోంది!!

గాజువాక, న్యూస్‌టుడే : ప్రభుత్వ అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్(బీపీఎస్) సద్వినియోగం చేసుకోవాలంటూ జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం నగర వ్యాప్తంగా విస్తృత ప్రచారం సాగిస్తోంది. జోనల్ కార్యాలయాలు, సచివాలయాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద గోడ పత్రికలు అతికిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. గత నెల 12న ప్రభుత్వం జీవో ఎంఎస్ 225 జారీ చేసింది.

దరఖాస్తు అర్హతలు..
» 1.1.1985 నుంచి 31.8.2025లోపు నిర్మించిన భవనాలు.
» స్కీము అమల్లోకి వచ్చిన నాటి నుంచి 120 రోజుల్లోగా ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాలి.
» బిల్డింగ్ ప్లాన్, రిజిస్టర్డు దస్తావేజులు, లేటెస్ట్ ఈసీ, ఇండెమ్నిటీ బ్రాండు, స్ట్రక్చర్ స్టెబిలిటీ సర్టిఫికెట్.
» రూ.10వేలు ఆన్‌లైన్లో చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు.

జోనల్ కార్యాలయంలో బీపీఎస్ ప్రచారం

హెల్ప్ డెస్క్ సెల్: 1800 425 00009

ప్రయోజనాలివీ..
» భవనాలు క్రమబద్ధీకరిస్తే బ్యాంకుల నుంచి సులభతరంగా రుణాలు పొందొచ్చు.
» ఎంతో అందంగా పరిష్కరించుకున్న భవనాలకు మంచి రోజులు
» బీపీఎస్ పథకంలో క్రమబద్ధీకరించుకున్న భవన నిర్మాణాలకు తదుపరి ఏ విధమైన నిర్మాణాలు చేసుకున్నా అనుమతులు మంజూరు చేస్తారు.
» ఇంటి పన్నులను సరళీకరిస్తారు.

అవును.. రైతుబజారే.

న్యూస్‌టుడే, సింధియా : ఈ చిత్రం చూసి ఇదేదో ఊరి చివర శిథిల భవనం వద్ద సంచరిస్తున్న పందులు అనుకుంటే పొరపాటే.. ఇది పారిశ్రామిక ప్రాంతంలోని ములగాడ రైతుబజారు. కాస్తోకూస్తో పందుల విహార కేంద్రంగా మారుతోంది. నిత్యం వందల సంఖ్యలో వినియోగదారులు సంచరించే ప్రాంతంలో ఈ తరహా పందులు తిరుగుతుండటంతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. పందుల బెడద నివారణ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ములగాడ రైతుబజారులో వ్యర్థాలు తింటున్న పందులు

21న పల్స్ పోలియో

గాజువాక, న్యూస్‌టుడే : ఈనెల 21న జాతీయ పోలియో నివారణలో భాగంగా పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గాజువాక పీహెచ్‌సీ వైద్యాధికారులు శ్రీనివాస్, బద్రీనారాయణమూర్తి తెలిపారు. గురువారం పీహెచ్‌సీ ఆవరణలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వీరు మాట్లాడుతూ ఆరేళ్లు 11 సచివాలయాల పరిధిలో 3886 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు పేర్కొన్నారు. ఎంపీహెచ్ఈఓ, సీహెచ్ అప్పలరాజు, హెల్త్ సూపర్‌వైజర్ జి.రాము, రత్నాలు పాల్గొన్నారు.

పాఠశాలలోనే రక్తహీనత మందులు వేసుకోవాలని నిర్ణయం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో రక్తహీనత నుంచి బయటపడేందుకు ప్రభుత్వం ఆసుపత్రులు అందిస్తున్న ఐరన్ ఫోలిక్ యాసిడ్ ట్యాబ్లెట్లు పాఠశాలలోనే వేసుకునేందుకు కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్ణయించింది. వీటిని సక్రమంగా వాడకపోవడం వల్ల ఆశించిన ప్రయోజనాలు రావడం లేదని ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రతి గురువారం 1.40 గంటలకు ఈ ట్యాబ్లెట్లు వేసుకునేలా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి విస్తరణాధికారి దొరబాబు, ఏఎన్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్తహీనత నివారణ మాత్రలు వేసుకుంటున్న విద్యార్థినులు

గాంధీ పేరు తొలగింపుపై నిరసన

అగనంపూడి, న్యూస్‌టుడే : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించడం సరికాదని మహాత్మాగాంధీ సేవా సంఘం అధ్యక్షుడు చిత్తా రామారావు పేర్కొన్నారు. పేరు తొలగింపును వ్యతిరేకిస్తూ ఆయన అగనంపూడి దర్శనం కూడలిలో గురువారం నిరసన తెలిపారు. సంఘం ప్రతినిధులు ఎం.అప్పారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న రామారావు, తదితరులు

ఇంధన పొదుపుతోనే భవిత

సమావేశంలో మాట్లాడుతున్న ఏఈ రామకృష్ణ, చిత్రంలో ఏడీఈ మాధవి తదితరులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ఇంధన పొదుపుతో విద్యుత్ పొదుపు చేస్తేనే భవిష్యత్తు ఉంటుందని మల్కాపురం ఏడీఈ మాధవి అన్నారు. గురువారం వికాస్‌నగర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గంగవరం ఏఈ రామకృష్ణ, బాలికల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పోటీతత్వం చూపి.. భళా అనిపించి..!

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న శ్రీసాయి విద్యానికేతన్ ప్రతినిధులు... పోటీల్లో పాల్గొన్న బాలికలు

గాజువాక, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గాజువాక శ్రీనివాసనగర్‌లోని శ్రీసాయి విద్యానికేతన్‌లో గురువారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో కరెంట్ అఫైర్స్ కింద 18 మార్కులు, జనరల్ నాలెడ్జికి 7 మార్కులు ఇవ్వగా ఉత్సాహంగా బాలబాలికలు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన కె.అనూష, వర్షిత, పూర్ణశిరీషలకు పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.రవికుమార్, ఉపాధ్యాయులు శ్వేత, ప్రియాంక, రాజేశ్వరి, సాయి, లక్ష్మి చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఎక్స్‌లెంట్ హైస్కూలులో..

శ్రామికనగర్ (పెదగంట్యాడ), న్యూస్‌టుడే : గాజువాక 70వ వార్డులోని ఎక్స్‌లెంట్ హైస్కూల్లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్‌లో క్విజ్ పోటీలు నిర్వహించారు.. ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన కె.కార్తీక్, ఇంద్రజిత్, గీతికలకు పాఠశాల ప్రిన్సిపల్ సీహెచ్ సత్య కరస్పాండెంట్ సత్యశ్రీ, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎక్స్‌లెంట్ పాఠశాల ప్రతినిధులు... పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

● **ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించండి**

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : సెయిల్‌లో ఫైనాన్స్ విభాగంలో పనిచేసిన ఆయన అనుభవంతో ఉక్కుకు ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దాలని ఉక్కు ఎస్సీ, ఎస్టీ సంఘ నాయకులు నూతనంగా డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కుమార్‌ను కలిసి విన్నవించినట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారంతో తనవంతు కృషిచేస్తానని వినయ్ కుమార్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బి.తౌడన్న, బి.మల్లయ్య, బి.డి.నాయక్, ఎల్వీ రమణారావు, పైడికొండలరావు తదితరులు పాల్గొన్నారు.

● **బాక్సింగ్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ**

శ్రీనగర్(గాజువాక), న్యూస్‌టుడే : మహారాష్ట్రలో ఈ నెల13 నుంచి రెండురోజులపాటు నిర్వహించిన జాతీయ ఎల్బో బాక్సింగ్ సెలక్షన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో శ్రీకృష్ణ జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థి కౌశిక్ కుమార్ జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించినందున గురువారం కళాశాల ఛైర్మన్ జి.బలరామకృష్ణ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని కోరారు. పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

● **20న వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ**

పాతకర్ణవానిపాలెం(గాజువాక), న్యూస్‌టుడే : ఈనెల 20న బీసీరోడ్డులో వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కోరారు. గురువారం నగర కార్యాలయంలో భాజపా గాజువాక కమిటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

● **నేడు విద్యుత్తు అంతరాయం**

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధిలోని పలు కాలనీలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ నాయుడు తెలిపారు. మంగళపాలెం, అగనంపూడిలోని ఉపకేంద్రాల్లో నిర్వహణ పనుల కారణంగా దొంతాడ, బీసీ కాలనీ, కొండయ్యవలస, సాయినగర్, దానబోయినపాలెం, తారువానిపాలెం, పిసినాడ, పెదమడక, శనివాడ, జాబిలీపార్క్ కాలనీ, శాంతినగర్, దువ్వాడ, మంగళపాలెంకు విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

● **ఎన్‌సీసీలో ప్రతిభ చూపారు**

మల్కాపురం, న్యూస్‌టుడే : ఎన్‌సీసీ శిక్షణలో విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని నౌసేనాబాగ్ పీఎంశ్రీ కేవీ-1 ప్రిన్సిపల్ సుధీర్‌కుమార్ అన్నారు. నాయకత్వం, క్రమశిక్షణ, నిబద్ధత నైపుణ్యాన్ని ప్రదర్శించి 37 మంది విద్యార్థులు ఎన్‌సీసీ 'ఎ' సర్టిఫికెట్‌ను పొందారన్నారు. కార్యక్రమంలో కేవీ-1 అధ్యాపకుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాలతో విద్యార్థులు

● **జాతీయ మహాసభల ప్రచారచిత్రాల ప్రదర్శన**

సింధియా(నెహ్రూనగర్), న్యూస్‌టుడే: జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ గురువారం పలు పరిశ్రమల గేట్ల వద్ద పోరుబాట సాగించిన ఫొటోల ప్రదర్శన సిటూ ఆధ్వర్యంలో నిర్వహించారు. మల్కాపురం జోన్ సిటూ కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి, పి.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.


రిఫైనరీ గేటు వద్ద ఏర్పాటు చేసిన చిత్రాలు

పగలు.. వృథా వెలుగు..

షీలానగర్ ప్రధాన రహదారిపై పగలు కూడా వెలుగుతున్న విద్యుత్తు దీపాలు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : జాతీయ రహదారి నుంచి షీలానగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై వీధి దీపాలు పగలు సైతం వెలుగుతున్నాయి. షీలానగర్‌తో పాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కిమ్స్ ఆసుపత్రి, ఆటోనగర్ పరిసర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన రహదారి. ఈ రహదారిలో పగటి పూట దీపాలు వెలుగుతున్నాయని స్థానికులు చెప్తున్నారు. అధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

తవ్వకాలు తెచ్చిన తంటాలు

గాజువాక, న్యూస్‌టుడే : బీసీరోడ్డులో భూగర్భ విద్యుత్తు లైన్ల కోసం చేపట్టిన తవ్వకాల కారణంగా తాగునీటి పైపులైను పగిలింది. దీంతో గ్యాలన్ల కొద్దీ నీరు కాలువ పాలైంది. కేబీఆర్ నుంచి 64, 65 వార్డులు, పెదగంట్యాడ ప్రాంతాలకు వెళ్లే పంపింగ్ లైను ధ్వంసం కావడంతో విస్తరించిన నీరంతా దారి పాలంగా పోయింది. జీవీఎంసీ, విద్యుత్తు సిబ్బంది మధ్య సమన్వయలోపం కారణంగా ఈ తరహా ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.

చెట్టు కాదు..

కరస, న్యూస్‌టుడే : మర్రిపాలెం రైల్వేక్వార్టర్సులో ఉన్న విద్యుత్తు స్తంభాలకు తీగజాతి మొక్కలు చుట్టేస్తున్నా పట్టించుకునేవారు కరవయ్యారు. దీనివల్ల అది విద్యుత్తు స్తంభం అన్న సంగతి కూడా మర్చిపోతున్నారు. వర్షాల సమయంలో ప్రమాదాలకు ఆస్కారం ఉంది. తీగలను తొలగించాల్సిన అవసరం ఉంది.

బాలుడు కనిపించడం లేదని ఫిర్యాదు

బంధువు తీసుకెళ్లినట్లు గుర్తించిన పోలీసులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : పాఠశాలకు వెళ్లి కనిపించకుండా పోయిన బాలుడి ఆచూకీని పోలీసులు ఎట్టకేలకు గుర్తించారు. దీనికి సంబంధించి దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజీవ్‌నగర్‌కు చెందిన దంపతులు బలిరెడ్డి వరాహనాగకృష్ణ, దుర్గ దంపతుల కుమారుడు లిఖిత సాయి సింహాద్రి (8) ఈనెల 12న స్కూలుకు వెళ్లి తిరిగిరాలేదు. అయితే బంధువైన వరలక్ష్మి బాలుడిని తీసుకెళ్లినట్లు తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి వరలక్ష్మి వద్ద బాబు క్షేమంగా ఉన్నట్లు గుర్తించారు. అయితే ఆ బాబును 18 నెలల వయసప్పుడు వరలక్ష్మి వద్ద నుంచి వరాహనాగకృష్ణ దంపతులు పెంపకానికి తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. ఆర్థిక లావాదేవీల వల్ల వరలక్ష్మి బాలుడిని తీసుకెళ్లినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఎస్సై శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

త్రోబాల్ విజేతకు అభినందన

గాజువాక: శ్రీలంకలో జరిగిన పారా త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన సౌత్ ఏషియన్ పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో దివ్యాంగురాలు చీర సరోజిని బంగారు పతకం సాధించారు. గాజువాక పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఈమెను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు గురువారం ప్రత్యేకంగా అభినందించారు.

సరోజినిని అభినందిస్తున్న డీఎంహెచ్ఓ జగదీశ్వరరావు

సచివాలయ సిబ్బంది పారదర్శకంగా పనిచేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గణబాబు

కరాస, న్యూస్‌టుడే : సచివాలయ సిబ్బంది పారదర్శకంగా పనిచేయాలని ఎమ్మెల్యే పి.గణబాబు పేర్కొన్నారు. గురువారం 52, 56, 57వ వార్డులకు చెందిన వార్డు సచివాలయ సిబ్బంది, ఉన్నతాధికారులతో పాత ఐటీఐ కూడలిలో ఉన్న జీఆర్‌కే ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఉద్యోగుల్లో ఎవరికి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. జోన్-5 జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, గోపాలపట్నం ఎమ్మార్వో సీహెచ్ రమేష్, ఏపీ టూరిజం, పౌర సరఫరాలశాఖ, జీవీఎంసీ, వివిధ శాఖలకు చెందిన అధికారులు, కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

● **ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

అగనంపూడి, న్యూస్‌టుడే : రాత్రి సమయాల్లో చోరీలు జరగకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని దువ్వాడ క్రైమ్ సీఐ శ్రీనివాసరావు సూచించారు. గురువారం జాబిలీ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అపార్ట్‌మెంట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గాజువాక తెలుగు మహిళా అధ్యక్షురాలు జి.కనకభవానీ, కాలనీ సంఘ ప్రతినిధులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, మాతృనాయుడు తదితరులు పాల్గొన్నారు.

● **20న మెగా కంటి వైద్య శిబిరం**

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి దరి ఫార్మా సిటీ పునరావాస కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఈనెల 20న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఫైజర్ ఫార్మా పరిశ్రమ యాజమాన్యం సామాజిక బాధ్యత కింద శంకర్ ఫౌండేషన్ సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేయనుంది.

అనధికార కట్టడాల తొలగింపు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : రహదారిపై అడ్డదిడ్డంగా ఉన్న ఆక్రమణలను జీవీఎంసీ పట్టణ ప్రణాళిక సిబ్బంది గురువారం తొలగించారు. పెదగంట్యాడ నుంచి నెల్లిముక్కు కూడలి వరకూ రహదారికి ఇరువైపులా కాలువపై ఉన్న నిర్మాణాలను జేసీబీతో నేల కూల్చారు. ఏసీపీ వెంకటరావు పర్యవేక్షణలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

జీవనాధారం లేకుండా చేశారు..: తనకు చెందిన స్థలంలో దుకాణం పెట్టుకుని జీవిస్తే జీవీఎంసీ సిబ్బంది అన్యాయంగా తొలగించారని పెదగంట్యాడ గొడ్డవానిపాలేనికి చెందిన కొల్లి రమణమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత

మల్కాపురం, న్యూస్‌టుడే : ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలతోనే ప్రతిఒక్కరికీ మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. జీవీఎంసీ 63వ వార్డు క్రాంతినగర్‌లో గురువారం 'నార్త్ ఇండియన్స్ పూర్వాంచల్ కీర్తన మండల్' ఆధ్వర్యంలో విష్ణు పురాణం వేద పండితులతో ప్రవచనం, కలశయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. వార్డు కార్పొరేటర్ చిన్నా, భాజపా నాయకులు బద్రీనాథ్, కూటమి నాయకులు, నార్త్ ఇండియన్స్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న గణబాబు

సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన

విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను పరిశీలిస్తున్న హెచ్ఎం ఆంజనేయ, ఉపాధ్యాయులు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: మిందిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు తయారు చేసిన రెండు సైన్స్ ప్రాజెక్టులను శుక్రవారం నగరంలో జరిగే సైన్స్ ఎగ్జిబిషన్‌కు పంపనున్నామని పాఠశాల హెచ్ఎం పీవీఎస్ఎస్ఎస్ ఆంజనేయ తెలిపారు. ఈ నమూనాలను గురువారం పాఠశాలలో ప్రదర్శించారు. పిల్లలను, ఉపాధ్యాయులను హెచ్ఎం అభినందించారు.

ఒత్తిడిని అధిగమిస్తేనే ఫలితాలు

బీసీరోడ్డు(పెదగంట్యాడ): యాంత్రిక జీవితంలో ఒత్తిడిని అధిగమిస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంస్థ కొత్తగాజువాక ఇన్‌ఛార్జి బీకే మణి అన్నారు. గురువారం గాజువాక కేంద్ర మెడిటేషన్ సెంటర్‌లో ప్రపంచ ధ్యాన వేడుకల్లో భాగంగా ధ్యాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌పీసీఎల్ మాజీ సూపరింటెండెంట్ కె.వెంకటరావు, కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న బీకే మణి

జీతాల సమస్య పరిష్కరించాలని వినతి

ఉక్కు డైరెక్టర్(ఫైనాన్స్)వినయ్ కుమార్‌కు అభినందనలు తెలుపుతున్న ఇంటక్ నాయకులు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు ఉద్యోగులకు గత ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న జీతాల సమస్య పరిష్కరించాలని ఉక్కు డైరెక్టర్ వినయ్ కుమార్‌ను ఇంటక్ నాయకులు కోరారు. నూతనంగా డైరెక్టర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎం.రాజశేఖర్, పి.వి.రమణమూర్తి, కృష్ణారావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణరంగ విశ్రాంత ఉద్యోగుల సమావేశం

సింధియా, న్యూస్‌టుడే: దేశ త్రివిధ దళాల్లో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పింఛన్ల సమస్య పరిష్కారానికి గురువారం ఈస్టర్న్ నేవల్ కమాండ్‌కు చెందిన సముద్రికా ఆడిటోరియం వేదికైంది. డిఫెన్స్ అకౌంట్సు డిపార్ట్‌మెంట్, సైనిక సంక్షేమ బోర్డు సంయుక్తంగా నిర్వహించిన 'స్పర్శ్' కు విశాఖ నగరంతో పాటు పొరుగు జిల్లాలకు చెందిన 350 మంది పింఛనుదార్లు పాల్గొన్నారు. పింఛను సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంబంధిత విభాగాల అధికారులు అబ్దుల్ హఫీజ్, కేజీఎస్వీ ప్రసాద్, జి.రమేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైన రక్షణరంగ పింఛను విభాగాల అధికారులు

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

మల్కాపురం (యారాడ) న్యూస్‌టుడే : యారాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 'మై కెరియర్.. మై ఫ్యూచర్' అనే అంశంపై వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ములగాడ ఎం.ఇ.ఒ. త్రినాథ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆచితూచి కెరియర్‌ను ఎంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో త్రినాథ్, ఉపాధ్యాయులు

స్వచ్ఛతతోనే ఆరోగ్యం

ఎన్ఏడీకూడలి(బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే: స్వచ్ఛతతోనే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని ఎన్ఎస్‌టీఎల్ సంస్థ డైరెక్టర్ అబ్రహం వర్గీస్ అన్నారు. స్వచ్ఛతా పక్షోత్సవాల్లో భాగంగా ఎన్ఎస్‌టీఎల్, డీఆర్డీఓ ఉద్యోగులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. శాస్త్రవేత్తలు అశోక్‌కుమార్, రాహుల్ దీక్షిత్, వర్క్స్ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో పాల్గొన్న ఎన్ఎస్‌టీఎల్ ఉద్యోగులు

బాక్సింగ్‌లో సత్తాచాటారు

మల్కాపురం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి ఎల్బో బాక్సింగ్ పోటీల్లో ధనుశ్రీ జూనియర్ మహిళా విభాగంలో, వినయ్ సబ్ జూనియర్ బాలుర విభాగంలో, కె.శశాంక్ 47 కేజీల విభాగంలో, జి.చరణ్ తేజ 32 కేజీల కేటగిరిలో ప్రతిభ చూపి బంగారు పతకాలు, ప్రశంస పత్రాలను సాధించినట్లు కోచ్ రామారావు తెలిపారు. పుణెలో ఇటీవల ఈ పోటీలు జరిగాయన్నారు.

బంగారు పతకాన్ని సాధించిన ధనుశ్రీ

(c) eenadu

న్యూస్‌టుడే, చీపురుపల్లి

చీపురుపల్లి పట్టణానికి చెందిన పొదిలాపు చైతన్య ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్ (ఐఈఎస్)లో 135వ ర్యాంకు సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈయన ఎనిమిదో తరగతి వరకు గరివిడిలోని గోదావరిదేవి షిరిడీ హైస్కూల్‌లో.. 9, 10 తరగతులు విజయనగరం కోరుకొండ సైనిక పాఠశాలలో చదివారు. బిట్స్ హైదరాబాద్ క్యాంపస్‌లో సివిల్ ఇంజినీరింగ్ పూర్తిచేశారు.

ఎస్.. సాధించెను ఐఈఎస్

మూడో ప్రయత్నంలో విజయం..

చీపురుపల్లి వాసికి 135వ ర్యాంకు

ఐఈఎస్ సాధించాలనే లక్ష్యంతో 2017లో ఇంజినీరింగ్ పూర్తయిన పుటి నుంచి ప్రయత్నిస్తున్నారు. 2021లో సీపీడబ్ల్యూడీలో జేఈగా చేరారు. 2022, 2023లో ఐఈఎస్ ముఖాముఖి వరకు వెళ్లి విఫలమయ్యారు. సీపీడబ్ల్యూడీలో పనిచేస్తుండగా 2024 ఏప్రిల్‌లో దిల్లీలోని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డులో శాస్త్రవేత్తగా అవకాశం వచ్చింది. ఏదో ఉద్యోగం వచ్చిందని ఊరుకోలేదు. అయినా ఐఈఎస్ సాధించాలనే ప్రయత్నం వదల్లేదు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో జాతీయస్థాయిలో ఉత్తమర్యాంకు సాధించారు.

ఇదీ కుటుంబ నేపథ్యం: తండ్రి పొదిలాపు వెంకటరావు గరివిడి మండలం కాపుశంభాం ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు. తల్లి అలివేణి గృహిణి. చైతన్యకు ఇటీవల వివాహం జరిగింది. భార్య గర్విత. తమ్ముడు సునీల్ డీఆర్‌డీవోలో శాస్త్రవేత్త. చిన్నతనం నుంచి కష్టపడటాన్ని ఇష్టపడుతూ.. నచ్చిన రంగంలో ఉద్యోగం సాధించానని చైతన్య తెలిపారు.

గాల్లో కాలు గుండె జారు!

విజయనగరం నుంచి చీపురుపల్లి వెళ్లే మార్గంలో నిత్యం ఇలాంటి దృశ్యాలే కనిపిస్తున్నాయి. ఆర్టీసీ బస్సుల్లో కళాశాలల విద్యార్థులు ఇలా ఫుట్‌బోర్డు ప్రయాణాలు చేస్తున్నారు. సర్వీసులు సరిపోక ఈ దుస్థితి ఏర్పడుతోంది. ఏ మాత్రం అదుపుతప్పినా ముప్పు తప్పని పరిస్థితి. మరో 30 బస్సులు వస్తే గానీ సమస్య పరిష్కారం కాదని, ఫుట్‌బోర్డు ప్రయాణాలు నియంత్రణకు చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

పిల్లల భవితకు చుక్కానీ

1,99,386 మంది చిన్నారులకు టీకాలు వేయనున్నారు.

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

21న పల్స్ పోలియో

పోలియో అంతం దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకెళుతున్నాయి. ఇందులో భాగంగా ఏటా అయిదేళ్ల లోపు చిన్నారులకు చుక్కల మందు అందిస్తున్నాయి. విధిగా వేయించాలని ఇప్పటికే జిల్లా అధికారులు స్పష్టం చేశారు. వ్యాక్సినేషన్ కార్యక్రమం ఈనెల 21న జరగనుంది. ఈసారి

సిద్ధమయ్యాలిలా..

బూత్‌లు:	1171
సంచార బృందాలు:	66
ట్రాన్సిట్ బృందాలు:	20
హైరిస్క్ ప్రాంతాలు:	125
అవసరమయ్యే డోసులు:	2.43 లక్షలు

క్షేత్రస్థాయిలో ప్రచారం..

సుమారు అయిదు వేల మంది వైద్యాధికారులు, సిబ్బంది, ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీలు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ప్రధాన కార్యక్రమం రోజున ఎవరైనా అందుబాటులో లేకపోతే 22, 23, 24వ తేదీల్లో ఇంటింటికీ వెళ్లి చుక్కల మందు వేస్తారు. ఈ నాలుగు రోజులు సిబ్బందికి సెలవులు రద్దు చేశామని డీఎంహెచ్‌వో జీవనరాణి తెలిపారు.

పేరులోనే మాయ.. పెట్టెనిండా విజ్ఞానం!

జాదూయి పిటారా(మాయ పెట్టె) ఇది. అలా అని ఇందులో మాయలు.. మంత్రాలు ఉండవండోయ్. బాలలు ముచ్చటపడే 62 రకాల ఆట సామగ్రి ఉంటుంది. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు ఆటపాటలతో, సరదాగా చదువు, విజ్ఞానం నేర్చేలా ఉపకరణాలుంటాయి. 3-8 ఏళ్ల వయసున్న పిల్లల కోసం ఎన్‌సీఈఆర్‌టీ అభివృద్ధి చేసిన ఆట ఆధారిత అభ్యాస బోధనా సామగ్రి ఇది. జిల్లాలో 285 పాఠశాలలకు వీటిని పంపిణీ చేసినట్లు సమగ్ర శిక్షా ఏపీసీ రామారావు తెలిపారు. – న్యూస్‌టుడే, కొత్తవలస

– ఈనాడు, విజయనగరం

గత ప్రభుత్వ హయాంలో రీసర్వే ప్రక్రియ సక్రమంగా నిర్వహించకపోవడంతో అన్నదాతలను నేటికీ కష్టాలు వెంటాడుతున్నాయి. కూటమి ప్రభుత్వం దీన్ని తిరిగి చేపడుతుండడంతో సమస్యలు బయట పడుతున్నాయి. జాయింట్ ఎల్‌పీఎంలు, డూప్లికేట్ ఖాతా నంబర్లు, మల్టిపుల్ సర్వే నంబర్లు గందరగోళానికి గురిచేస్తున్నాయి. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జేసీ సేదుమాధవన్ అన్నారు. 'ఈనాడు' ముఖాముఖిలో పలు విషయాలను వెల్లడించారు.

రీ సర్వే సమస్యలు పరిష్కరిస్తాం

ముఖాముఖి

రీ సర్వేలో చాలాచోట్ల జాయింట్ ఎల్‌పీఎంలు ఉండిపోయాయి. సీసీఎల్ఏ దృష్టికి తీసుకెళ్లాం. జిల్లాలో 80 వేల వరకు మల్టిపుల్ జేఎల్‌పీఎంలు, డూప్లికేట్ ఖాతా నంబర్లు ఉన్నట్లు గుర్తించాం. వాటిని పరిష్కరిస్తున్నాం. మరో 400 గ్రామాల్లో రీ సర్వే జరగాలి. తొలి విడతలో 27 ప్రాంతాల్లో, రెండో సారి 51 గ్రామాల పరిధిలో ప్రక్రియను చేపట్టాం. మరో 36 ప్రాంతాల పరిధిలో వచ్చే మార్చికి లక్ష్యం నిర్దేశించాం.

ఇళ్లకు 30 ఎకరాలు అవసరం

ఇళ్ల పట్టాలు కావాలని 4,020 మంది ముందుకొచ్చారు. 1,200 మందిని అర్హులుగా గుర్తించాం. వారికి ప్రభుత్వ పేదల కాలనీల్లో ఖాళీ స్థలాలను గుర్తించాం. ప్రస్తుతం 700 ఖాళీ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. మిగిలిన వారికి మంజూరు చేసేందుకు 30 ఎకరాలు అవసరం. సుమారు రూ.75 కోట్ల వ్యయం అవుతుంది.

క్రమబద్ధీకరణ

ప్రభుత్వ భూముల్లో ఇళ్ల నిర్మాణాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశమిచ్చింది. 280 దరఖాస్తులు అందాయి. ఇందులో 87 ఆమోదించాం. త్వరలో పట్టాలిస్తాం.

1.80 లక్షల టన్నుల సేకరణ

ఈఏడాది ఇప్పటి వరకు 1.80 లక్షల టన్నులు సేకరించాం. రూ.240 కోట్లకు రూ.198 కోట్లు చెల్లించాం. బ్యాంకు గ్యారెంటీల సమర్పణలో వెనుకబడిన అయిదు మిల్లులకు నోటీసులిచ్చాం. బియ్యం ముక్కలవుతోందని అందిన ఫిర్యాదుపై ఉన్నతాధికారులు ఓ కమిటీని నియమించారు. ఒక ఆర్ఎస్‌కే పరిధిలో 40 కి.మీ. దాటి చుట్టుపక్కల మిల్లర్లకు ఆ ధాన్యం పంపించేలా చర్యలు తీసుకుంటున్నాం.

– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

ప్రోత్సాహం మాది.. పరిశ్రమ మీది!

పెద్దఎత్తున రాయితీ రుణాలు

విద్యావంతులై సాంకేతికతపై అవగాహన ఉండి, వ్యాపారాలు చేయాలని, పరిశ్రమలు పెట్టాలనే ఆలోచన ఉంటే ఇంకెందుకు ఆలస్యం.. ఒక్క దరఖాస్తుతోనే మీరు స్థిరపడొచ్చు. మరో పది మందికి ఉపాధి కల్పించవచ్చు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా ఈ అవకాశం లభిస్తోంది. రాయితీ రుణాలతో యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చు.

ఉండాల్సినవీ..

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు విద్యార్హత పత్రాలు, పరిశ్రమ ప్రాజెక్టు రిపోర్టు, రేషన్‌కార్డు, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, ఆధార్, పాన్‌కార్డు వివరాలతో www.kviconline.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పంచాయతీ ఎన్‌ఓసీ, రుణం పొందాలనుకుంటున్న బ్యాంకు, వ్యక్తిగత వివరాలు అందించాలి. ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు(కేవీఐబీ), ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్(కేవీఐసీ), జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు పరిశీలిస్తారు. కలెక్టర్ అధ్యక్షతన ఉన్న కమిటీ మౌఖిక పరీక్షలు నిర్వహించి యూనిట్ల స్థాపన, రుణాల మంజూరుకు సిఫార్సు చేస్తుంది.

గడువు: మార్చి, 2026
సంప్రదించాల్సింది: జిల్లా పరిశ్రమల కేంద్రం, వీటీ. అగ్రహారం, విజయనగరం

వీటికి అవకాశం..

ఆహార ఉత్పత్తి, తయారీ, టైలరింగ్, అగరబత్తులు, కలబంద ఉత్పత్తులు, వాటర్ సర్వీసింగ్, స్టేషనరీ, సబ్బులు, ఫర్నీచర్, కొబ్బరి పీచు ఉత్పత్తులు, కుండలు, చెక్కబొమ్మలు, ప్రింటింగ్, హార్డ్‌వేర్, కంప్యూటరు, మొబైల్ సర్వీసింగ్, అల్యూమినియం, స్టీలు పాత్రల తయారీ, సేంద్రియ ఆహారం.. ఇలా 120 లఘు పరిశ్రమలను ప్రారంభించవచ్చు. పర్యావరణానికి హాని కలిగించే యూనిట్లకు అనుమతులు ఇవ్వరు.

జిల్లాలో ఇలా..

సంవత్సరం	ఏర్పాటు
2022–23	89
2023–24	289
2024–25	215
2025–26	99

(ఇప్పటివరకు..)

★ 2022 నుంచి ఇప్పటివరకు పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో 692, కేవీఐబీ ఆధ్వర్యంలో 361 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయి

ఉత్పత్తి పరిశ్రమలకు రూ.50 లక్షలు..

సేవా పరిశ్రమలకు రూ.20 లక్షలు, ఉత్పత్తి పరిశ్రమలకు రూ.50 లక్షల వరకు రుణాలు అందిస్తారు. గతంలో రూ.10 లక్షలు, రూ.25 లక్షల చొప్పున ఇచ్చేవారు. ఈ సారి భారీగా పెంచారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికులకు 35 శాతం రాయితీ దక్కుతుంది. జనరల్ అయినా, పట్టణాల్లో నివసిస్తున్న వారికి 25 శాతం వరకు ఇస్తారు.

నిరుద్యోగులకు మంచి అవకాశం..

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎంఈజీపీ పథకం ద్వారా నిరుద్యోగులకు ప్రయోజనం కలుగుతుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే త్వరితగతిన అనుమతులు వచ్చేలా చూస్తాం. రుణ సదుపాయం కూడా ఉంటుంది. – మహ్మద్ షఫీ అహ్మద్, జీఎం, బి.రామకృష్ణ, ఏడీ, పరిశ్రమల కేంద్రం

కన్నా నువ్వు ఆడగలవ్.. ఆ ఒక్క అమ్మ మాట
జాతీయస్థాయిలో కాంస్య పతకం పొందేలా చేసింది
అయితే ఏంటి గొప్ప.. ఎందరో సాధిస్తున్నారుగా..
ఆ బాలుడు అందరిలా కాదు.. ఆటిజం బాధితుడు
సాధారణ వ్యక్తుల్లా వెంటనే అర్థం చేసుకోలేడు
తల్లి తనమీద పెట్టుకున్న నమ్మకం కోసం
ఒకటికి పదిసార్లు విని సాధన చేశాడు..
కాదు.. కాదు.. క్రీడా శిక్షణలో
అమ్మ ప్రేమ ఆ స్ఫూర్తి నింపింది
రింక్‌లో రయ్‌మంటూ దూసుకెళ్లాడు
పతకం గెలిచి.. పతాకస్థాయిలో నిలిచాడు

అమ్మ తలచుకుంది.. శ్రీవత్స సాధించాడు!

న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

లక్ష్య సాధనకు వైకల్యం అడ్డుకాదని నిరూపించాడు పదేళ్ల శ్రీవత్స. ఆటిజం(బుద్ధిమాంద్యం) గల ఈ బాలుడు నగరంలోని ఉన్న ఓ భవిత కేంద్రంలో అయిదో తరగతి చదువుతున్నాడు. నవంబరులో కాకినాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 37వ అంతర జిల్లాల రోలర్ స్కేటింగ్ పోటీల్లో స్వర్ణ, కాంస్య పతకాలను సాధించాడు. ఈ నెలలో విశాఖ ఏయూ వేదికగా జరిగిన 63వ జాతీయ రోలర్‌స్కేటింగ్ పోటీల్లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు.

తల్లి ఆలోచనతో ముందడుగు

తల్లిదండ్రులు పద్మ, రమేష్ శ్రీవత్సకు స్ఫూర్తిగా నిలిచారు. వీళ్ల ఇద్దరబ్బాయిల్లో శ్రీవత్స పెద్దవాడు. ఓ రోజు తల్లితో కలిసి క్రీడా మైదానానికి వెళ్లాడు. అక్కడ స్కేటింగ్ రింక్‌లో పలువురు బాలలను చూసి.. తన కుమారుడికి నేర్పిస్తే ఏకాగ్రత పెరుగుతుందని భావించారు పద్మ. ఆ ఆలోచనే జాతీయ క్రీడాకారుడిగా ఎదిగేలా చేసింది. రెండేళ్లుగా శిక్షణ పొందుతున్నాడు. ప్రత్యేక అవసరాలున్న పిల్లల పోటీల గురించి భవిత కేంద్రం అధికారుల ద్వారా తెలుసుకుని తల్లి సహకారంతో వెళ్లడం ప్రారంభించాడు. తొలి ప్రయత్నంలోనే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాడని పద్మ తెలిపారు. గురువారం విద్యార్థిని డీఈవో యు.మాణిక్యం నాయుడు అభినందించారు. రిసోర్స్ ఉపాధ్యాయులు గీత, సరస్వతి పాల్గొన్నారు.

ఈనాడు, విజయనగరం

నైపుణ్యంలో ముందు.. పీ-4లో వెనుక

కలెక్టర్ల సదస్సులో జిల్లా అంశాలపై చర్చ

నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ, జాబ్ మేళాల నిర్వహణ, ఉద్యోగావకాశాల కల్పనలో జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉంది. 2029 నాటికి పేదరికాన్ని దూరం చేసే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన పీ-4 అమలులో వెనుకబడింది. ప్రభుత్వ పథకాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల విషయంలో మరింత ముందుండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డికి సూచించారు. అమరావతిలోని సచివాలయంలో రెండో రోజు గురువారం నిర్వహించిన సదస్సులో వివిధ అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించి దిశానిర్దేశం చేశారు.

సదస్సులో పాల్గొన్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, ఎస్పీ దామోదర్

రెండో రోజు ఎస్పీలతో..

రెండో రోజు ఎస్పీ దామోదర్ హాజరయ్యారు. నేరాల అదుపునకు సాంకేతికతను ఉపయోగించాలని ముఖ్యమంత్రి సూచించారని ఆయన 'ఈనాడు'తో అన్నారు. సైబర్ నేరాలు పెరగకుండా కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, రౌడీల ఆగడాలకు కళ్లెం వేయాలని, గంజాయి, మాదకద్రవ్యాల తయారీ, రవాణా, అమ్మకం, వాడకంపై ప్రత్యేక దృష్టి సారించి, అరికట్టాలని సూచించినట్లు పేర్కొన్నారు.

చర్చించిన అంశాలివే..

★ పీ-4 కింద జిల్లాలో 82 వేల బంగారు కుటుంబాలను గుర్తించారు. ఇప్పటి వరకు 19,050 మంది మార్గదర్శులే ముందుకొచ్చారు.

★ జీఎంఆర్ సంస్థ 500 మంది నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ముందుకొచ్చింది. శిక్షణకు పిలుపునిస్తే 90 మంది దరఖాస్తు చేశారు. వారిలో సగం మంది వేసవిలో శిక్షణ తీసుకుంటామని చెబుతున్నారు.

★ అయిదు నియోజకవర్గాల్లో మెగా ఉద్యోగ మేళాల నిర్వహణతో రాష్ట్రంలో జిల్లా మూడో స్థానం

అక్కడ్నుంచే 96 సందేశాలు

సేంద్రియ ఉత్పత్తులు, మార్కెటింగ్‌కు సంబంధించి ప్రణాళిక రూపొందించాలని జిల్లా మార్కెటింగ్ ఏడీ, ప్రకృతి సేద్యం ప్రాజెక్ట్ మేనేజర్‌కు కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి అక్కడి నుంచే ఆదేశాలు జారీ చేశారు. పంట మార్పిడి, వ్యవసాయ యాంత్రీకరణపై సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ శాఖాధిపతులకు వాట్సప్ ద్వారా 96 సందేశాలు పంపించారు. వాటికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

VIGNAN's INSTITUTE OF INFORMATION TECHNOLOGY (AUTONOMOUS)
Accredited by NAAC with 'A+' Grade (CGPA of 3.40/4.00)
DUVVADA, VISAKHAPATNAM
website: vignaniit.edu.in

WALK-IN - INTERVIEW

Head - HR, 01 No. Annual Package: ₹8.0 LPA - 12.0 LPA
Essential : MBA / PGDM in HR; 8-12 years HR experience; Strong knowledge of recruitment, payroll & labour laws; Good leadership and communication skills.

HR Executives, 04 Nos. Annual Package: ₹3.6 LPA - 6.0 LPA
Essential : MBA / PGDM in HR, 2-4 years experience, Good in Documentation, MS Office & Recruitment

Head - Marketing, 01 No. Annual Package: ₹8.0 LPA - 12.0 LPA
Essential : MBA / PGDM in Marketing, 5-8 years experience in Marketing or Admissions, Strong communication & Presentation skills

Marketing Executives, 04 Nos. Annual Package: ₹2.4 LPA - 4.8 LPA
Essential : Any Degree (MBA Marketing Preferred), 1-3 years Experience in Marketing, Good Communication & Field-Work skills

Venue:
On 20-12-2025 (Saturday) SVN Lake Palace in Vizianagaram, Balaji Nagar, Vizianagaram.
On 21-12-2025 (Sunday) Varam Residency: Day & Night Junction, Srikakulam.

Timings: 10AM to 4PM
Principal

For further contact details: 90006 43259

స్వాగతోత్సవ సందడి

చీపురుపల్లిలో ఎస్వీఆర్ డిగ్రీ కళాశాల స్వాగతోత్సవం(ఫ్రెషర్స్ డే) పట్టణంలో ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం సందడిగా సాగింది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో కళాశాల నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించాలన్నారు – న్యూస్‌టుడే, చీపురుపల్లి

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి, అభినందనలు చెప్పండి. వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ ఈనాడు ద్వారా వారికి అందించండి పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు:
9000866020
8008597609



నేడు మాజీ ఉప రాష్ట్రపతి రాక

విజయనగరం కంటోన్మెంట్, అర్బన్, న్యూస్‌టుడే: మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ శుక్రవారం విజయనగరం రానున్నారు. వాజ్‌పేయీ శత జయంతిని పురస్కరించుకుని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ తలపెట్టిన బస్సు యాత్రలో పాల్గొంటారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్‌వర్మ తెలిపారు. నగరంలోని కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. పార్టీలకు అతీతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మధ్యాహ్నం 3 గంటలకు వై కూడలి వద్ద వాజ్‌పేయీ కాంస్య విగ్రహావిష్కరణ అనంతరం ఎగ్జిబిషన్ మైదానంలో బహిరంగ సభ ఉంటుందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్, రామకోటి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వస్తోంది.. ఎంఎస్ఎంఈ విస్తరణ కేంద్రం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అనంతపురం, విజయనగరంలో ఎంఎస్ఎంఈ విస్తరణ కేంద్రాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిందని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రెండూ విశాఖపట్నంలోని ఎంఎస్ఎంఈ సాంకేతిక కేంద్రం మార్గదర్శకత్వంలో పనిచేస్తాయని చెప్పారు. అందుబాటులోకి వస్తే స్థానిక పరిశ్రమలకు అధునాతన యంత్రాలను అనుసంధానం చేసే అవకాశం కలుగుతుందన్నారు. ఎంఎస్ఎంఈ సంస్థలను ప్రోత్సహించే లక్ష్యంతో ముఖ్యమంత్రి రూపొందించిన 'ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త' కార్యక్రమానికి అనుగుణంగా కేంద్రం చర్యలు చేపట్టిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

(c) eenadu

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లొకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కులో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు..** **www.ramojifilmcity.com** **లాగిన్ అవ్వండి.** కాల్ సెంటర్ నంబర్: **76598 76598**

విజయనగరంలోని ఎస్‌ఎంబీ చర్చిలో గురువారం రాత్రి క్రిస్మస్ ముందస్తు వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువతులు నృత్యాలతో అలరించారు. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

టెట్ మినహాయించాలని నిరసన

విజయనగరంలోని కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయవృత్తిలోకి 2010 ముందు వచ్చినవారిని టెట్ నుంచి మినహాయించాలని, పదో తరగతి వంద రోజుల ప్రణాళికలో ఉన్న అసంబద్ధ విధానాలను రద్దు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏవీఆర్‌కే. ఈశ్వరరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు రమేష్ పట్నాయక్, రాష్ట్ర నాయకురాలు కె. విజయగౌరి డిమాండు చేశారు. గురువారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆదివారాలు, సెలవు రోజుల్లో తరగతులను రద్దు చేయాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కె. శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

కొత్త కానిస్టేబుళ్లకు శిక్షణ

మహిళలకు ఒంగోలు.. పురుషులకు చిత్తూరు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: కొత్త కానిస్టేబుళ్లకు ఈనెల 22 నుంచి శిక్షణ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి విజయనగరం జిల్లాకు ఎంపికైన 133 మంది పురుష, మహిళా అభ్యర్థులు ఈనెల 20న నగరంలోని పోలీసు కార్యాలయానికి ఉదయం 8 గంటలకు రావాలని ఎస్పీ దామోదర్ సూచించారు. విలువైన వస్తువులను తీసుకు రావొద్దన్నారు. అయిదు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, రెండు స్టాంప్ సైజ్ కలర్ ఫొటోలు, ఒరిజినల్ ధ్రువపత్రాలు, నాన్ జ్యుడీషియల్ బాండు, రెండు దుప్పట్లు, రూ.10 వేలు(తిరిగి జమ చేసే నగదు) తీసుకురావాలన్నారు. పురుషులను చిత్తూరుకు, మహిళలను ఒంగోలు పీటీసీకి పంపుతామన్నారు. జిల్లా పరిధిలోని మిగిలిన అభ్యర్థులు ఎంపికైన ఇతర జిల్లాలకు వెళ్లాలని సూచించారు.

పోలింగ్ బూత్ స్థాయిలో ప్రతినిధులను నియమించాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి పోలింగ్ బూత్‌కు పార్టీ తరఫున ఒక ప్రతినిధి(ఏజెంట్/బీఎల్వో)ని నియమించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి మురళి సూచించారు. నగరంలోని తన ఛాంబర్లో గురువారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. నియోజకవర్గానికి చెందిన వారిని ఆ నియోజకవర్గం పరిధిలో ఎక్కడైనా నియమించుకునే అవకాశం ఉందన్నారు. ఓటర్ల మార్పులు, చేర్పులు, తొలగింపులకు ఎప్పుడైనా దరఖాస్తు చేయవచ్చన్నారు.

జాతీయస్థాయికి మన అశ్విని

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడిలోని గోదావరి దేవి సరాఫ్ సీనియర్ సెకండరీ పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని ఎం.అశ్విని అండర్-14 బాలికల విభాగంలో జాతీయస్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ బి.రవి తెలిపారు. కడపలో 2026 జనవరిలో జరగనున్న పోటీల్లో రాష్ట్రం తరఫున పాల్గొంటుందన్నారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి టోర్నమెంటులో జిల్లా జట్టుకు సారథ్యం వహించి ప్రతిభ చూపడంతో ఈ అవకాశం దక్కిందన్నారు.

పారా పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఇద్దరి ఎంపిక

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: ఉత్తరాఖండ్‌లో జనవరి 16 నుంచి 18 వరకు జరిగే పారా(దివ్యాంగుల)పవర్ లిఫ్టింగ్ జాతీయస్థాయి పోటీలకు రాష్ట్రం నుంచి అయిదుగురు క్రీడాకారులు అర్హత సాధించారని పారా క్రీడల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వి.రామస్వామి తెలిపారు. వారిలో ఇద్దరు వి.సతీష్ కుమార్ సాహూ(పార్వతీపురం), టి.గౌతమి(అయ్యన్నపేట, విజయనగరం) ఉమ్మడి జిల్లాకు చెందిన వారున్నారన్నారు. ఇటీవల విజయనగరం వేదికగా జరిగిన రాష్ట్రస్థాయి టోర్నమెంటులో స్వర్ణ పతకాలు సాధించడంతో ఈ అవకాశం దక్కిందన్నారు. క్రీడాకారులను జిల్లా గౌరవాధ్యక్షుడు కె.దయానంద్ తదితరులు అభినందించారు.

క్రీడాకారులతో నిర్వాహకులు

అటకెక్కిన 'ప్రయోగం'

ఓ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు

- తనిఖీలకు సిద్ధమైన ఇంటర్‌బోర్డు
- 21 నుంచి కార్యాచరణ

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

ఇంటర్ పరీక్షలకు ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. ముందుగా ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నారు. జనవరి 27 నుంచి వృత్తివిద్యాకోర్సుల వారికి, ఫిబ్రవరి ఒకటి నుంచి జనరల్ విద్యార్థులకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కార్పొరేట్, ప్రైవేటు కళాశాలల్లో ఏర్పాట్లు పరిశీలించేందుకు ఇంటర్‌బోర్డు తనిఖీలకు సిద్ధమవుతోంది. ఈనెల 21 నుంచి ల్యాబ్‌లను పరిశీలించనుంది. పరికరాలు ఉన్నాయా లేవా.. ఎంత మేర చేయగలుగుతున్నారు.. తరగతుల నిర్వహణ తదితర అంశాలపై ఆరా తీయనున్నారు.

ప్రధాన సమస్యలివీ..

❖ ఒక సబ్జెక్టుకు వారంలో రెండు పీరియడ్లు కేటాయించాలి. కార్పొరేట్, ప్రైవేటు కళాశాలలు పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి ❖ జేఈఈ, నీట్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు సమయం చాలదన్న భావన నెలకొంది. అందుకే విద్యాసంవత్సరంలో పది నెలలు సమయం కేటాయిస్తున్నారు. అయినా మార్పు లేదు. ❖ కొన్నిచోట్ల ప్రయోగశాలలున్నా, ల్యాబ్‌ల్లోకి తీసుకెళ్లడమే అరుదు. పరీక్షల సమయంలో యాజమాన్యాలే చూసుకుంటాయన్న ధీమాతో అధ్యాపకులు సైతం పట్టించుకోవడం లేదు.

ముట్టజెప్పాల్సిందే..

జిల్లాలో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులతో ప్రయోగాలు నిర్వహించే విషయంలో ప్రభుత్వ, ప్రైవేటులో వ్యత్యాసం కనిపిస్తోంది. కార్పొరేట్‌లో ఈ వ్యవహారమంతా డబ్బుతో ముడిపడి ఉంటోంది. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. మరోవైపు ఈ ఏడాది ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రయోగాలకు సంబంధించిన కరదీపికలను తొలిసారిగా అందజేశారు. పరికరాలు, వినియోగించడం, ఉపయోగం తదితర అంశాలను అందులో పేర్కొన్నారు.

జిల్లాలో ఇలా..

- ప్రయోగ పరీక్షల కేంద్రాలు: 98
- రాయనున్న విద్యార్థులు 15,158
- బైపీసీ: 4,027
- ఎంపీసీ: 11,131

'ప్రైవేటు విద్యార్థులకు నష్టం జరగకుండా ఉండాలన్నదే మా ఆలోచన. తనిఖీల నివేదిక ఆధారంగానే తదుపరి విద్యాసంవత్సరంలో అనుమతులు మంజూరు చేస్తాం' అని **ఇంటర్మీడియట్ అధికారి తవిటి నాయుడు** తెలిపారు.

పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పార్వతీపురం నియోజకవర్గంతో పాటు పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజయచంద్ర కోరారు. గురువారం అమరావతిలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణను మర్యాద పూర్వకంగా కలిసి, వినతిపత్రం అందించారు. బెలగాం నుంచి నర్సిపురం వరకు వీధి దీపాల ఏర్పాటు, పలు ఉద్యానాల బాగుకు మంత్రి హామీ ఇచ్చారన్నారు. జిల్లా కేంద్రంలో అత్యాధునిక ఉద్యాన నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు మంజూరుకు భరోసా ఇచ్చారని పేర్కొన్నారు.

ఎట్ హోమ్‌లో ఎట్టా ఉండేది?

కళాశాల వసతి గృహంలో సమస్యలు

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల వారు తమ పిల్లలను చదివించుకోలేరు. ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించే అవకాశం ఉన్నా రాకపోకలు, ఆహారం తదితర విషయాల్లో ఇబ్బంది పడుతుంటారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు గతంలో ప్రభుత్వం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లో **కాలేజీ ఎట్ హోమ్** పేరుతో వసతిగృహాలను ఏర్పాటు చేసింది. విజయనగరంలోని ఎంఆర్ కళాశాల సమీపంలో కొన్నేళ్లుగా నడుస్తోంది. నిర్వహణ లేకపోవడంతో విద్యార్థినులు సమస్యల నడుమ చిక్కుకున్నారు.

30 మంది వరకు..

ఇక్కడ 30 మంది వరకు ఉండేందుకు అవకాశముంది. ప్రస్తుతం 17 మంది కొనసాగుతున్నారు. కళాశాలయ్యాక ఇక్కడకు వచ్చి ఉండొచ్చు. ఈ హోమ్‌లో మ్యాట్రిన్, ఆయా ఉన్నారు. సకాలంలో భోజనం అందడం లేదని విద్యార్థినులు చెబుతున్నారు. తాగునీరు సైతం సక్రమంగా చేరడం లేదు. గతంలో కేటాయించిన అద్దె భవనం శిథిలస్థితికి చేరింది. నిర్వహణ లేకపోవడంతో గోడలన్నీ దెబ్బతిన్నాయి. స్లాబు పెచ్చు లూడుతోంది. కిటికీలు, తలుపులదీ అదే దుస్థితి. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

శిథిలావస్థకు చేరిన భవనం

అందని భోజనం..

గతంలో ఉన్న హోమ్ సూపరింటెండెంట్ ఈ ఏడాది సెప్టెంబరులో పదవీ విరమణ పొందారు. అప్పటి నుంచి జీతాలు లేక సొంత నిధులను ఖర్చు చేస్తున్నామని సిబ్బంది చెబుతున్నారు. జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం దక్కలేదని వాపోతున్నారు. దీంతో మెనూ ప్రకారం ఆహారం అందించలేక పోతున్నామన్నారు.

విద్యార్థినులకు ఆహారం కరవు

ఆకలితో కళాశాలలకు..

15 రోజుల ముందు వరకు ఆయానే వండేవారు. సమస్యను మ్యాట్రిన్ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో తాజాగా వంట మహిళను నియమించారు. ఉదయం 8 గంటలకు అల్పాహారం పెడతారు. కొన్నిసార్లు ఆలస్యమవుతుండడంతో కళాశాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నాం. మధ్యాహ్నం, రాత్రి వేళా ఇదే పరిస్థితి. **- అశ్విని, విద్యార్థిని**

కాపలాదారు లేరు..

నేను డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాను. మూడేళ్ల నుంచి ఇక్కడ కాపలాదారును నియమించలేదు. రాత్రి వేళల్లో భయం వేస్తోంది. రక్షణ లేకపోవడంతో గేట్లకు తాళాలు వేస్తున్నాం. అత్యవసర పరిస్థితుల్లో మ్యాట్రిన్‌ను సంప్రదిస్తున్నాం. **- రమ్య, విద్యార్థిని**

కొత్త భవనంలోకి..

భవనం శిథిలావస్థకు చేరినట్లు గుర్తించాం. ఎంఆర్ కళాశాల దగ్గర్లో కొత్త భవనాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం అక్కడ రెగ్యులర్ సిబ్బంది లేరు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. సూపరింటెండెంట్ స్థానంలో కొత్తగా అధికారిని నియమించినా ఆమె సెలవులో ఉన్నారు. విద్యార్థినులకు ఇబ్బంది లేకుండా చూస్తాం.

– టి.విమలారాణి, ఐసీడీఎస్ పీడీ

బస్తా కోసం బారులు

జిల్లాలో యూరియా కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. ఖరీఫ్‌లో ఎరువు సరిపోక రైతులు ఇబ్బంది పడ్డారు. తాజాగా మరోసారి కార్యాలయాల ముందు బారులుదీరుతున్నారు. గరివిడి మండలానికి వచ్చిన 120 మెట్రిక్ టన్నుల సరకును 16 రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తామని వ్యవసాయాధికారులు ప్రకటించడంతో గురువారం ఉదయం నుంచే పడిగాపులు కాశారు. గెడ్డపువలసలో ఇలా పెద్దఎత్తున కనిపించారు. – న్యూస్‌టుడే, గరివిడి

20న నగరంలో ధ్యాన దినోత్సవం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఈనెల 20న బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సేవా కేంద్రాల ఇన్‌ఛార్జి, రాజయోగిని బీకే.అన్నపూర్ణ తెలిపారు. గురువారం నగరంలోని శాఖ కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రపంచ శాంతి, ఐక్యత, స్నేహం, వ్యక్తిత్వ వికాసం, మానసిక పరివర్తన లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన యువత, విద్యార్థులు, సేవాకేంద్రాల అభ్యాసకులు పెద్దఎత్తున పాల్గొంటారని చెప్పారు. సాధారణ ప్రజలు ఆరోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 4.30 మధ్యలో హాజరవ్వాలని సూచించారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	132	234	244

EENADU Classifieds

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ గాయత్రీ జోతిష్యం. 25 సం VZMలో స్థిరపడి ఉన్నారు. విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం, మీకు ఎటువంటి సమస్యలున్నా ✆ 9701778711.

REAL ESTATE

PLOT FOR SALE

విజయనగరం నుండి వైజాగ్ వెళ్ళు NH-26 కు ప్రక్కన, రాయపూర్ హైవేకు దగ్గర్లో, ఎయిర్ పోర్ట్‌కు వెళ్ళు 80ft రోడ్డుకు ఆనుకొని VMRDA & RERA అనుమతులు కలిగిన లేఅవుట్‌లో 24 గం|| సెక్యూరిటీతో అన్ని సౌకర్యాలు కలిగిన ఇండ్ల స్థలములు డైరెక్ట్ కంపెనీ ధరకు అమ్మబడును. ఈ ఆఫర్ సేల్స్ సంక్రాంతి వరకు మాత్రమే. సంప్ర: 9502911068/ 8883375999.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

రామభద్రపురం (కాంప్లెక్స్‌కు 2km) - బొబ్బిలి రోడ్డులో ఎర్రచందనం మొక్కలతో ఫామ్ ల్యాండ్ సైట్స్ అమ్మకం. భవిష్యత్తుకు మెరుగైన పెట్టుబడి. డైరెక్ట్ ఓనర్. 9989773031

KVR Estates విజయనగరం టౌన్ రామనారాయణం టెంపుల్ వద్ద KVR Lake Viewలో ఈస్ట్ ఫేసింగ్ విల్లా ప్లాట్స్ అమ్మకం. ✆ 9493707594.

LEASE

విజయనగరం టౌన్, RKటౌన్‌షిప్ నందు 980 S.Yd., 880 S.Yd. లీజుకు ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్రదించగలరు ✆ 7382941809.

JOBS

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

ప్రైవేట్ బ్యాంక్స్, హాస్పిటల్స్, రైల్వే, ఎయిర్‌పోర్ట్ కాంట్రాక్టర్స్ వద్దకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, టెల్లర్స్, క్యాషియర్స్, హెల్పర్స్, సెక్యూరిటీ సేఫ్టీ & ఫైర్. జీ: 20K to 40K. 9573635594, 9121044796.

ప్రముఖ సంస్థ నందు OMS కేటగిరిలో పర్క్ చేయుటకు 25సం||లోపు యువతి, యువకులు కావలెను. Q:7th - డిగ్రీ (PF) స్టైపండ్ 10Kto35K ఫ్రీ రూం, ఫీజు లేదు. ✆ 9398756906.

VZM 90 రోజులు ఉచితంగా ఎలక్ట్రానిక్స్ & హార్డ్‌వేర్ సెక్టార్‌లో ట్రైనింగ్‌తోపాటు ఉద్యోగం కల్పించబడును. SSC (Pass), Inter, డిగ్రీ, ITI (Pass/Fail) Age: 18 to 35 ✆ 7036406699, 9493359472.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం|| డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కుటుంబాల లెక్క పక్కా!

ఏకీకృత సర్వేకు శ్రీకారం

న్యూస్‌టుడే- రాజాం

పదే పదే సర్వేలతో పనిలేకుండా సమగ్రంగా వివరాలు సేకరించేందుకు ఏకీకృత సర్వేకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్రామ, వార్డు సచివాలయాలకు బాధ్యత అప్పగించింది. జనవరి 12వ తేదీ నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ ప్రకటించింది. ప్రతి కుటుంబంలోని సభ్యులందరి వివరాలు సేకరించి, తగిన ఆధారాలను అప్‌లోడ్ చేయనున్నారు. ఉదాహరణకు సొంత ఇల్లు అని నమోదు చేస్తే.. దానికి సంబంధించిన దస్తావేజులు, ఇంటి పన్ను, ఇతర ఆధారాలు జతచేయాలి. వివరాలన్నీ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే యాప్(యూఎఫ్ఎస్)లో నమోదు చేయాలి. కుటుంబంలోని సభ్యులందరి ధ్రువీకరణ తీసుకుంటారు. ముఖచిత్రం లేదంటే ఓటీపీ ద్వారా ధ్రువీకరిస్తారు.

జిల్లాలో సచివాలయాలు: 626
గ్రామీణం: 530, పట్టణం: 96
కుటుంబాలు: 6,24,205

ఒకొక్కరికీ 200 కుటుంబాలు..

సచివాలయాల ఉద్యోగుల్లో ఒక్కొక్కరూ 200 నుంచి 250 కుటుంబాల వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. సర్వే బాధ్యత మొత్తాన్ని ప్రభుత్వం వారిపైనే పెట్టింది. ఎంపీడీవో, ఉప ఎంపీడీవో, పురపాలిక కమిషనర్లు పర్యవేక్షిస్తారు. ఏఎన్‌ఎంలను భాగస్వామ్యం చేయాల్సి ఉన్నా.. ఈనెల 21న పల్స్‌పోలియో కార్యక్రమం ఉండడంతో మినహాయించారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డును అందిస్తారు. భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలకు ఈ కార్డు కీలకం కానుంది.

ప్రజా మద్దతు కీలకం..

సర్వే సజావుగా సాగాలంటే ప్రజా మద్దతు కీలకం. ఏం వివరాలు చెబితే ఏం జరుగుతుందోనని చాలామంది భయపడుతుంటారు. దస్తావేజులు, ధ్రువీకరణ పత్రాలు వంటి ఆధారాలు చూపాల్సి ఉండడంతో మరిన్ని అనుమానాలు లేవనెత్తే అవకాశాలు లేకపోలేదు. ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించాలని అధికారులు ఇప్పటికే సచివాలయ ఉద్యోగులకు సూచించారు. పక్కాగా ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేకాధికారిణి రోజారాణి తెలిపారు.

7 గ్రామాలు.. 537.54 ఎకరాలు

పోలవరం కాలువ నిర్మాణానికి భూసేకరణలో కదలిక

న్యూస్‌టుడే, కొత్తవలస

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకంలోని కాలువ (పోలవరం ఎడమ కాలువ) నిర్మాణానికి ప్రతిపాదిత భూముల సేకరణ ప్రక్రియ మళ్లీ తెరపైకి వచ్చింది. జిల్లాలోని కొత్తవలస మండలంలో సర్వేపై భూసేకరణ అధికారులు స్థానిక తహసీల్దారు(ఎఫ్ఏసీ) సునీతతో చర్చించారు. ఈ కాలువ కోసం గతంలోనే భూములను గుర్తించారు. సర్వే చేసి మార్కింగ్ కూడా చేశారు. కొన్ని గ్రామాల్లో రైతులతో అధికారులు సమావేశాలు నిర్వహించారు. బహిరంగ మార్కెట్ ధర మేరకు పరిహారం చెల్లించాలని అప్పట్లో అన్నదాతలు డిమాండు చేశారు. ప్రభుత్వ ధరకు మూడురెట్లు అదనంగా చెల్లిస్తామని అధికారులు చెప్పినా, సమ్మతించకపోగా భూమికి భూమి ఇవ్వాలని డిమాండు చేశారు. వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో రామలింగపురం, దేవాడ రెవెన్యూలో జగనన్న కాలనీలకు కేటాయించిన స్థలాల్లో ఈ కాలువపై సర్వే జరగడంతో కాలనీల నిర్మాణాలు ఆపేశారు. అప్పటికే కొందరు పునాదులు తీశారు. సుజల స్రవంతి కాలువ నిర్మాణం విషయంలో వైకాపా ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించడంతో భూసేకరణ నిలిచిపోయింది.

గ్రామసభలతో ప్రక్రియ ప్రారంభం

భూసేకరణకు సంబంధించి సబ్‌డివిజన్ పనులు ప్రారంభమయ్యాయి. ముందుగా ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ సాగనుంది. భూసేకరణ అధికారులు గ్రామసభలు నిర్వహించి ప్రక్రియ మొదలుపెడతారు. కొత్తవలస మండలంలో ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇప్పటికే సంబంధిత అధికారులు మమ్మల్ని సంప్రదించారు' అని కొత్తవలస తహసీల్దారు సునీత 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

ప్రతిపాదనలు ఇలా..

కాలువ నిర్మాణం కోసం కొత్తవలస మండలంలోని ఏడు రెవెన్యూ గ్రామాల పరిధిలో మొత్తం 537.54 ఎకరాల భూసేకరణకు ప్రతిపాదించారు. ఇందులో కొంత ప్రభుత్వ భూమి ఉంది. దేవాడలో 144.81 ఎకరాలు, చీడివలస- 130.42 ఎకరాలు, చీపురువలస - 95.97 ఎకరాలు, రామలింగపురం- 84.25 ఎకరాలు, గులివిందాడ- 41.69 ఎకరాలు, దెందేరు- 26.35 ఎకరాలు, సంతపాలెం రెవెన్యూలో 14.05 ఎకరాలు సేకరించనున్నారు.

కడుపునొప్పి తాళలేక మహిళ ఆత్మహత్య

గేదెల లక్ష్మి (పాతచిత్రం)

సీతంపేట, న్యూస్‌టుడే: కడుపునొప్పి తాళలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన సీతంపేట మండలంలో జరిగింది. ఎస్సై మస్తాన్ వివరాల ప్రకారం.. అంబలగండికి చెందిన జి.లక్ష్మి(40) గైనిక్ సమస్య కారణంగా కొన్నేళ్లుగా కడుపు నొప్పితో బాధ పడేవారు. ఆసుపత్రులకు వెళ్లినా తగ్గకపోవడంతో ఈ నెల 15న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు వెంటనే సీతంపేటలోని ప్రాంతీయాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. ఆమెకు భర్త శోభన్‌బాబు, ముగ్గురు పిల్లలున్నారు. మృతితో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ఐటీడీఏ అంబులెన్స్‌లో స్వగ్రామానికి తరలించామని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: దత్తిరాజేరు మండలంలోని ఎం.లింగాలవలసలో ఈ నెల 12న ట్రాక్టరు ఢీకొన్న ఘటనలో గాయపడిన అలజంగి సన్యాసప్పడు(55) విశాఖలోని కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని పెదమానాపురం ఎస్సై జయంతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన ఇనుముల సత్యనారాయణ నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడపడం వల్ల తన తండ్రి మృతిచెందినట్లు కుమారుడు అలజంగి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

15 ఎకరాల్లో చెరకు పంట దగ్ధం

రేగిడి, న్యూస్‌టుడే: పక్క పొలాల్లోని రైతులు పంట వ్యర్థాలకు పెట్టిన నిప్పు వ్యాపించి, 15 ఎకరాల్లో చెరకు పంట దగ్ధమైన ఘటన గురువారం రేగిడి మండలంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో లావేటి విష్ణుమూర్తి, ఎం.సన్యాసినాయుడు, జె.సాయిరాం, జె.సింహాద్రి, కె.గోవింద, ఎం.వెంకటప్పలనాయుడు తదితర 15 మంది అన్నదాతలకు చెందిన తోటలు కాలిపోయాయి. బాధితులు పాలకొండ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఆర్ఐ గిరి సిబ్బందితో కలిసి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఆస్తి నష్టం రూ.6 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.

రైల్వేస్టేషన్ కూడలిలో గంజాయి పట్టివేత

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని రైల్వేస్టేషన్ కూడలిలో రెండు కిలోల గంజాయితో కర్ణాటకకు చెందిన పవన్‌కుమార్, మోహన్ సాయిను గురువారం అరెస్టు చేసినట్లు సీఐ సతీష్‌కుమార్ తెలిపారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అదుపులోకి తీసుకుని విచారించగా సరకు దొరికిందన్నారు. అరెస్టు చేశామని, బయట రాష్ట్రానికి చెందిన వ్యక్తులు కావడంతో అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు.

(c) eenadu

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

ఉపాధ్యాయ క్రికెట్‌లో విజేత తెర్లాం

విజయ సంకేతం చూపుతున్న తెర్లాం బృందం

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి డివిజన్ స్థాయిలో గురువారం జరిగిన ఉపాధ్యాయ క్రికెట్ పోటీల్లో తెర్లాం జట్టు రామభద్రపురం జట్టుపై 24 పరుగుల తేడాతో విజయం సాధించింది. డివిజన్ స్థాయిలో విజేతగా నిలిచింది. ఎమ్మెల్యే బేబీనాయన మ్యాచ్‌ను వీక్షించి, విజేతలను అభినందించారు. మండల విద్యాశాఖాధికారి త్రినాథ, మండల సమన్వయాధికారి సింహాచలం, డివిజన్ స్థాయి వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు రుణాలివ్వాలి

రాజాం, న్యూస్‌టుడే: బ్యాంకు లింకేజీ రుణాలు లక్ష్యాల మేరకు ఇవ్వాలని మెప్మా పీడీ వి.చిట్టిరాజు ఆదేశించారు. గురువారం రాజాం పురపాలిక కార్యాలయంలో మెప్మా బృందంతో నిర్వహించిన సమావేశంలో రుణ వితరణపై సమీక్షించారు. లక్ష్యాల్లో వెనుకబడినట్లు గుర్తించామన్నారు. ఎక్కడ ఇబ్బంది ఉందో గుర్తించి, ప్రగతి సాధించాలని సూచించారు. ముద్రా రుణాలను వ్యాపారులకు అందిస్తే ఉపయోగపడతాయన్నారు. డీపీఎం కార్యాలయ ప్రతినిధులు రాము, గోవింద, కృష్ణ, సమన్వయకర్త రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

★ ఎస్‌వీసీ సీతారామా: **అవతార్** ★ ఎస్‌వీసీ అప్సర: **అఖండ-2** – న్యూస్‌టుడే, రాజాం

బొబ్బిలిలో.. ★ లక్ష్మీ: మోగ్లీ ★ టీబీఆర్ స్క్రీన్-1: **అఖండ-2** ★ టీబీఆర్ స్క్రీన్-2: **అవతార్** – న్యూస్‌టుడే, బొబ్బిలి

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

బొబ్బిలి	80085 74367
గజపతినగరం	80085 74332
రాజాం	80085 74308
గరివిడి	80085 74348

? కొండతామరాపల్లిలో కాలువలు లేవు. రోడ్డుపై మురుగునీరు పారుతుండడంతో దుర్గంధం వస్తోంది. **- స్థానికులు** ★ చర్యలు తీసుకుంటాం. **- విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

? డోలపేట ప్రధాన రహదారి పాత ఆంజనేయస్వామి ఆలయం వద్ద కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. దోమలతో అనారోగ్యాల బారిన పడుతున్నాం. **- స్థానికులు** ★ చెత్తను తొలగిస్తాం. **- ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

? చింతలవలస గ్రామంలో ప్రధాన రహదారి రాళ్లు తేలింది. ప్రయాణం ఇబ్బందికరంగా ఉంది. **- ప్రయాణికులు** ★ నిధుల మంజూరుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తాం. **- రమేష్, ఏఈ** - రామభద్రపురం

? జగన్నాథవలస ప్రధాన వీధిలో విద్యుత్తు స్తంభం కింద భాగం పాడైంది. ఎప్పుడు కూలుతుందోనని భయంగా ఉంది. **- స్థానికులు** ★ కొత్త స్తంభం ఏర్పాటు చేస్తాం. **- సాంబశివరావు, ఏఈ** – న్యూస్‌టుడే, వంగర

ఆమె.. ఆర్థిక సారథి

స్వయం ఉపాధితో కుటుంబాలకు అండ

న్యూస్‌టుడే– రేగిడి, గుర్ల, వంగర, రాజాం గ్రామీణం

స్వయం శక్తి సంఘాల మహిళలు స్వయం ఉపాధి కల్పించుకుని ఆర్థిక స్వావలంబన పొందుతున్నారు. కుటుంబ బాధ్యతల్లో పాలుపంచుకుంటున్నారు. ఆర్థిక సారథిగా మారి నెట్టుకొస్తున్నారు. మరికొంత మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పలు పథకాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. విభిన్న వ్యాపారాలు ఎంచుకుని, మరింత ఉపాధి పొందాలని, రుణం అందించేందుకు కృషి చేస్తామని డీపీఎం చిరంజీవి సూచించారు.

సొంత వ్యాపారంతో ముందుకు..

రేగిడి మండలం సంకిలి గ్రామానికి చెందిన ఎన్.లక్ష్మి క్రీస్తు పొదుపు సంఘంలో సభ్యురాలు. సంఘంలో చేరక ముందు పెట్టుబడి లేక కొబ్బరి, నువ్వుల నూనెలు మార్కెట్లో కొని విక్రయించేవారు. చేరాక బ్యాంకు లింకేజీ కింద రూ.లక్ష, స్త్రీనిధి రూ.లక్ష, పీఎంఈజీపీ కింద రూ.2 లక్షలు రుణం పొందారు. నూనె తయారీ యంత్రాన్ని కొనుగోలు చేసి, వ్యాపారాన్ని ప్రారంభించారు. దీంతో పాటు పేపర్ పేట్ల తయారీ మొదలుపెట్టారు. ముడిసరకు, నిర్వహణ ఖర్చులు, రుణాల వాయిదాలు పోగా రూ.25 వేలు మిగులుతోందని చెబుతున్నారు.

నలుగురికి పని..

వంగర మండలం కొప్పరకు చెందిన ఎల్.మౌనిక రాజులమ్మ స్వయం శక్తి సంఘంలో సభ్యురాలు. స్త్రీనిధిలో రూ.లక్ష, పీఎంఈజీపీలో రూ.6 లక్షలు రుణం తీసుకుని 2021లో తుడుపుడు కర్రల తయారీ, మినపగుళ్ల మిషన్ ఏర్పాటు చేసుకుంది. నలుగురికి ఉపాధి కల్పిస్తోంది. భర్త సాయంతో రోజూ 300 కర్రలు ఉత్పత్తి చేసి, విక్రయిస్తున్నారు. డ్వాక్రా బజార్లలో తన ఉత్పత్తులు ప్రదర్శించి బహుమతులు అందుకుంటున్నారు. నికరంగా రూ.25 వేలు ఆదాయం వస్తోందని ఆమె చెప్పారు.

గానుగ ఇబ్బందులు తీరాయ్..

గుర్ల మండలం కోట గండ్రేడుకు చెందిన వి.అప్పలకొండ గతంలో చెక్క గానుగతో ఇబ్బందులు పడేవారు. రూ.2.5 లక్షలతో నూనె మిల్లు కొనుగోలు చేసి.. నువ్వుల నూనె, పిండిని ఉత్పత్తి చేస్తున్నారు. మార్కెట్లో విక్రయించి, ఆదాయం పొందుతున్నారు. ఇద్దరు పిల్లలను చక్కగా చదివించారు. కుమార్తె సచివాలయంలో ఉద్యోగం సాధించగా.. కుమారుడు బీటెక్ చదివి, వ్యాపారంలో సాయం చేస్తున్నాడు.

భర్తకు చేదోడుగా..

రాజాం మండలం బొద్దాంకు చెందిన బి.కుసుమ స్నేహలతా స్వయం శక్తి సంఘం సభ్యురాలు. పీఎంఈజీపీలో రూ.5 లక్షల రుణం తీసుకుని పిండి మర ఏర్పాటు చేశారు. భర్తకు చేదోడువాదోడుగా ఉంటున్నానని, అన్ని ఖర్చులూ పోను నెలకు రూ.15 వేలు ఆదాయం వస్తోందని చెబుతోంది. ఫ్యాన్సీ దుకాణం నడుపుతున్న భర్తకు సహాయపడుతున్నానని అంటోంది.

రైతుకు అన్యాయం చేస్తే ఊరుకోం

అధికారులతో మాట్లాడుతున్న బేబీనాయన

బొబ్బిలి, న్యూస్‌టుడే: రైతులకు మిల్లర్లు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే బేబీనాయన హెచ్చరించారు. గురువారం ఆర్డీవో రామ్మోహనరావు ఆధ్వర్యంలో వ్యవసాయ, రెవెన్యూశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. పండిన పంటలో 30 శాతం కొనుగోలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ నెలాఖరులోగా 80 శాతం పైగా కొనుగోలు చేసి తీరాలని ఎమ్మెల్యే ఆదేశించారు. క్వింటాకు 5 నుంచి 6 కిలోలు అదనంగా తూస్తున్నారని చాలామంది రైతులు చెబుతున్నారని, ఎందుకు చర్యలు తీసుకోలేదని అధికారులను నిలదీశారు. తెర్లాం మండలం సుందరాడ, అప్పయ్యపేట రవితేజ మిల్లులపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. బ్యాంకు గ్యారంటీలు కూడా ఇవ్వడంలేదని తెలిసిందని, ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు.

జీవన ధ్రువపత్రాలు అందించాలి

గజపతినగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు, కుటుంబ పింఛనుదారులు తమ జీవన ధ్రువపత్రాలను జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28వ తేదీలోగా కార్యాలయంలో అందించాలని గజపతినగరం ఉపఖజానాధికారి బి.సింహాచలం తెలిపారు. గురువారం గజపతినగరంలో మాట్లాడారు. గతంలో అందించిన ధ్రువపత్రాలు చెల్లుబాటుకావన్నారు. ఆన్‌లైన్‌లో సమర్పించేందుకు పీపీవో నంబర్, ఆధార్, బ్యాంకు ఖాతా, ఫోన్ నంబర్లు అందించాల్సి ఉంటుందన్నారు.

గంజాయి రవాణాపై నిఘా పెట్టండి

బొబ్బిలి, న్యూస్‌టుడే: రైళ్లలో గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని అసిస్టెంట్ రైల్వే డివిజనల్ ప్రబంధకుడు ఎ.రవికుమార్ అన్నారు. గురువారం బొబ్బిలి రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఒడిశా నుంచి మైదాన ప్రాంతాలకు గంజాయి తరలించకుండా రైళ్లలో తనిఖీలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. జీఆర్పీ పోలీస్‌స్టేషన్లో దస్త్రాలను తనిఖీ చేసి, పెండింగ్ కేసులపై ఆరా తీశారు.

పోటీ పడ్డారు.. బహుమతి పొందారు

గజపతినగరం: పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

గజపతినగరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో "ప్రతిభా పాటవ పోటీలు" జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబర్చారు. ఎల్.అప్పలనాయుడు (10వ తరగతి), డి.లోకేష్ (9వ తరగతి), వి.వినయ్ (10వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, గజపతినగరం

గజపతినగరం: బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

రాజాం: పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

రాజాం: బహుమతులు ప్రదానం చేస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపాల్స్

ప్రతిభ చూపారు.. పతకం పట్టారు

రాజాం పట్టణంలోని వేదగాయత్రీ, బొబ్బిలి పట్టణంలోని విద్యాన్ జూనియర్ కళాశాలల్లో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో "ప్రతిభా పాటవ పోటీలు" జరిగాయి. ఇంటర్ విద్యార్థులు ఉత్సాహంగా క్విజ్ పోటీల్లో పాల్గొని, ప్రతిభ కనబర్చారు. రాజాంలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు పి.గురుదినకర్ తేజ్, కె.సురేష్, పి.ముత్యాలనాయుడు.. బొబ్బిలిలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఎం.స్నేహ, టి.భరత్ కుమార్, బి.గౌతమ్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వేదగాయత్రి కరస్పాండెంట్ గట్టి పాపారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.సాంబారావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.జగదీష్, విద్యాన్ కళాశాల కరస్పాండెంట్ మరిపి వేణుగోపాలనాయుడు, ప్రిన్సిపల్ లక్ష్మీప్రసాద్ ఆయా చోట్ల విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, రాజాం, బొబ్బిలి

బొబ్బిలి: విజేతలకు బహుమతుల అందజేత

మురుగు తొలగదు.. సమస్య తీరదు

రాజాం పట్టణంలోని మెంతిపేట ఎస్సీ కాలనీలో మురుగు పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీకి చెందిన మురుగు నీరంతా సమీపంలోని ఖాళీ ప్రదేశంలో చేరుతోంది. దోమలు విపరీతంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రహదారులు ఏర్పాటు చేసినప్పటికీ కాలువలు నిర్మించకపోవడంతో ఈ దుస్థితి నెలకొందని వాపోతున్నారు. రోగాల బారిన పడుతున్నామని, సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. మురుగు తొలగింపజేస్తామని కమిషనర్ రామచంద్రరావు తెలిపారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని డీఎల్పీవో కొత్తకోట హేమసుందరరావు అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ నెలాఖరు నాటికి 50 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని సూచించారు. గ్రామాల్లో చేపడుతున్న ఆధార్, మొబైల్ నంబర్ అప్‌డేట్, స్వామిత్వ సర్వేను వేగవంతం చేయాలన్నారు. ఏపీ ఎన్జీజీవో రాజాం తాలూకా యూనిట్ అధ్యక్షుడిగా ఎన్నికైన డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావును సత్కరించారు. ఎంపీడీవో ఆనందరావు ఉన్నారు.

పశువైద్య విద్యార్థులకు అవగాహన

అధ్యాపకులతో బీవీఎస్సీ విద్యార్థులు

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి పశువైద్య కళాశాలలో సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టడీస్ (సీడబ్ల్యూఎస్) సంస్థ ఆధ్వర్యంలో వైల్డ్ సురక్ష- ప్రజారోగ్యం, భద్రతా కార్యక్రమం అనే అంశంపై బీవీఎస్సీ విద్యార్థులకు నిర్వహించిన కార్యశాల గురువారం ముగిసింది. అటవీ ప్రాంతాల సమీపంలో నివసించే ప్రజలు, పశువైద్య సిబ్బంది వన్యప్రాణులతో తలెత్తే సమస్యలను ఎలా ఎదుర్కోవాలనే విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అసోసియేట్ డీన్ మక్కెన శ్రీను పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పురపాలిక పరిధిలోని పలు అభివృద్ధి పనులకు పుర అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, కమిషనర్ రామలక్ష్మి గురువారం భూమి పూజ చేశారు. పదో వార్డు అంబేడ్కర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.4 లక్షలు, 15వ వార్డు మేదరబంద నెయ్యిలవీధిలో కల్వర్టు నిర్మాణానికి రూ.5 లక్షలు, 17వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.4 లక్షలు, 18వ వార్డులో సీసీ రోడ్డుకు రూ.2.30 లక్షలు, 17వ వార్డులో సీసీ డ్రైన్‌కు రూ.4.50 లక్షలు, 30వ వార్డులో రిటైనింగ్ గోడ నిర్మాణానికి రూ.4.50 లక్షలు, 25వ వార్డు మారుతీనగర్‌లో సీసీ రోడ్డుకు రూ.5 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల బారిన పడొద్దు.. తెర్లాం: మాదక ద్రవ్యాల బారిన పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని బొబ్బిలి సీఐ కె.నారాయణరావు అన్నారు. తెర్లాం వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులతో స్నేహం చేయొద్దని సూచించారు. ఎస్సై బి.సాగర్‌బాబు, ప్రిన్సిపల్ సీహెచ్.తిరుపతి, ఎన్ఎస్ఎస్ పీవో టి.రామరావు ఉన్నారు.

21న పోలియో చుక్కలు.. గంట్యాడ గ్రామీణం: మండలంలో ఈనెల 21న జరగనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గంట్యాడ పీహెచ్‌సీ వైద్యాధికారిణి హేమలత కోరారు. పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి తిప్పలు తీరేదెన్నడో?

బొండపల్లి మండలం దేవుపల్లి ఎస్సీ కాలనీవాసులను తాగునీటి సమస్య వేధిస్తోంది. ఏళ్లు గడుస్తున్నా తిప్పలు తప్పడంలేదు. స్థానికులు దూర ప్రాంతం నుంచి తాగునీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి. అధికారులు స్పందించి ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు. సమస్యను తాగునీటి సరఫరా శాఖ ఏఈ అలేఖ్య వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి, తాగునీటి సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, బొండపల్లి

వంతెన సమస్య పరిష్కరించాలి

బొబ్బిలి గ్రామీణం: ఎం.బూర్జివలస రైల్వే వంతెన కింద నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం నాయకుడు గోపాల అన్నారు. గురువారం స్థానికులు, విద్యార్థులతో కలిసి ధర్నా చేశారు. కొత్తపెంట, పనుకువలస, ఎం.బూర్జివలస గ్రామాలతో పాటు బాడంగి మండలానికి చెందిన ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే భార్య మృతి

బాడంగి, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే తెంటు జయప్రకాశ్ భార్య సత్యవతమ్మ బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని కుమార్తె ఇంటి వద్ద నిద్రలోనే మృతిచెందారు. వీరి స్వగ్రామం బాడంగి మండలం ముగడ గ్రామం. తెంటు జయప్రకాశ్ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ప్రజా సేవ చేశారు. వీరి కుమారుడు తెంటు లక్ష్మునాయుడు బుడా ఛైర్మన్‌గా ఉన్నారు. సత్యవతమ్మ మృతికి ఎమ్మెల్యే బేబీనాయన, గురజాడ విద్యాసంస్థల అధినేత జి.స్వామినాయుడు, తెదేపా మండలాధ్యక్షుడు తెంటు రవిబాబు తదితరులు సంతాపం తెలిపారు. శుక్రవారం ముగడ గ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

అంధుల పాఠశాలకు వస్తువుల అందజేత

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: విశాఖకు చెందిన వైజాగ్ దివ్యాంగ విద్యార్థి సేవ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మెట్టవలస సమీపంలోని ఏషియన్ ఎయిడ్ అంధుల పాఠశాల విద్యార్థులకు రూ.22 వేల విలువైన వస్తువులను గురువారం పంపిణీ చేశారు. క్రీడా సామగ్రి, దుస్తులు, బోధనా సౌకర్యం కోసం వైర్‌లెస్ మైకులను అందజేశారు. ఉదయం మధ్యాహ్నం భోజనాలు పెట్టారు. ట్రస్ట్ ప్రతినిధులు చంద్రలాల్, చైతన్య, మధు, ప్రిన్సిపల్ శాంతాలాల్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం

తెర్లాం, న్యూస్‌టుడే: తెర్లాం మండలం కె.సీతారాంపురంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో 12 పూరిళ్లు దగ్ధమై.. వృద్ధురాలు మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న గొలుగువలస గ్రామానికి చెందిన బలగ జగన్నాథనాయుడు గురువారం బాధిత కుటుంబాలకు తన వంతు సాయం అందజేశారు. అవసరమైన సామగ్రి, కొంత నగదు ఇచ్చారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

గుర్ల, చీపురుపల్లి గ్రామీణం: పదో తరగతి విద్యార్థులు ప్రణాళికతో చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని భూగర్భజలశాఖ ఏడీ, మండల ప్రత్యేకాధికారి దినకర్ అన్నారు. గురువారం పల్లపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. ఎంఈవో భానుప్రసాద్, హెచ్ఎం ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు. ★ చీపురుపల్లి మండలం మెట్టపల్లి ఉన్నత పాఠశాలలో ఎంఈవో-2 విజయకుమార్ మాట్లాడారు.

ఇద్దరు క్షేత్రసహాయకులకు మెమోలు

వంగర: వేతనదారులకు సక్రమంగా పనులు కల్పించకపోతే చర్యలు తప్పవని ఎంపీడీవో రాజారావు హెచ్చరించారు. డ్వామా కోర్టు డైరెక్టర్ చిన్నంనాయుడుతో కలిసి గురువారం వంగరలో క్షేత్రసహాయకులతో సమీక్ష నిర్వహించారు. జీవీక్ డ్వామా పీడీ హెచ్చరించిన పనులు కల్పించడంలో వెనుకబడిన వంగర, కొప్పర గ్రామాల క్షేత్రసహాయకులకు మెమోలు జారీ చేశామన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది దాతృత్వం

పెదమజ్జిపాలెం (గంట్యాడ, గ్రామీణం): మండలంలోని పెద మజ్జిపాలెం గ్రామంలో శిథిలావస్థకుచేరిన అంగన్‌వాడీ కేంద్రానికి సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. రూ.9 వేల వ్యయంతో పెచ్చులూడిన శ్లాబు, మరుగుదొడ్లకు మరమ్మతులు చేశారు. తలుపులు, కిటికీలకు మెస్‌లను అమర్చారు.

ఎన్జీజీవో తాలుకా యూనిట్ ఎన్నిక

రాజాం, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీజీవో సంఘం రాజాం తాలూకా యూనిట్ అధ్యక్షుడిగా రాజాం డిప్యూటీ ఎంపీడీవో వావిలపల్లి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గురువారం ఎన్నిక నిర్వహించారు. కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అసోసియేట్ అధ్యక్షుడుగా కరణం హరిబాబు, ఉపాధ్యక్షులుగా డి.అప్పలనాయుడు, బి.అనిల్‌కుమార్, డి.కిశోర్‌కుమార్, కె.వేణు, ఉపాధ్యక్షురాలిగా కె.జ్యోతిర్మయి, కార్యదర్శిగా బి.ప్రకాశ్‌రాజ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఆర్.పవన్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా వి.సన్యాసినాయుడు, జి.వెంకటేష్, ఎం.తరుణ్‌కుమార్, కె.రాము, టి.ఈశ్వరమ్మ, కోశాధికారిగా కె.ఈశ్వరరావు ఎన్నికయ్యారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థినులు

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల మండలం గరికివలస ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎస్.పూజిత (తొమ్మిదో తరగతి), ఎస్.లక్ష్మి ప్రసన్న, కె.పావని, బి.నీలవేణి (ఎనిమిదో తరగతి) రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని పీడీ బి.మల్లికార్జునరావు గురువారం తెలిపారు. ఈనెల 19 నుంచి 21 వరకు జరగనున్న పోటీల్లో పాల్గొంటారన్నారు. హెచ్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు విద్యార్థినులను గురువారం పాఠశాలలో అభినందించారు.

ఆక్రమించెయ్.. అడిగేదెవరు

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి- చీపురుపల్లి పట్టణాల మధ్య విజయనగరం- పాలకొండ ప్రధాన రహదారిలో ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. ఖాళీ జాగా కనిపిస్తే దుకాణాలు పెట్టేస్తున్నారు. దీంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ప్రమాదాలూ చోటుచేసుకుంటున్నాయి. రోజురోజుకూ మితిమీరుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

డిగ్రీ కళాశాల ఎదుట ఏర్పాటు చేస్తున్న దుకాణాలు

ఇదీ పరిస్థితి..

ఆదర్శ డిగ్రీ కళాశాల ఎదుట రహదారి పక్కన, గరివిడి ఎస్‌డీఎస్ డిగ్రీ కళాశాల సమీపంలో రోడ్డు పక్కన స్థలాలను ఆక్రమించి దుకాణాలు, శాశ్వత నిర్మాణాలు చేశారు. కోడూరు రెవెన్యూ పరిధిలోని రస్తా భూమిలోనూ ఇదే పరిస్థితి. ★ గరివిడి ఎస్‌బీఐ ఎదురుగా రహదారి పక్క నుంచి ఆర్ అండ్‌బీ భూముల్లో రక్షిత మంచినీటి పథకం ప్రధాన పైప్‌లైన్ పైనా ఆక్రమించేశారు. ★ చీపురుపల్లి పట్టణంలో, బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలకు ఆనుకుని సుమారు 15 దుకాణాలు వెలిశాయి. ★ రావివలస కూడలి నుంచి కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం వరకు ఇరువైపులా స్థలాలు, గెడ్డవాగును ఆక్రమించి నిర్మాణాలు చేశారు. పుర్రేయవలస, అలజంగి, కర్లాం కూడళ్ల వద్ద ర.భ స్థలాల్లో దుకాణాలు ఏర్పాటు చేశారు.

అధికారులకు లేఖ రాశాం..

రహదారి పక్కన ఆర్‌అండ్‌బీ స్థలాల ఆక్రమణలపై సర్వే చేసి, హద్దులు నిర్ధారించాలని రెవెన్యూ అధికారులకు లేఖ రాశాం. ఇప్పటికే నాలుగు చోట్ల సర్వే చేశారు. మిగతా చోట్ల పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. – జార్జి వెస్లీ, ఏఈ, ర.భ.శాఖ

కాలువల్లేక కష్టాలు..!

రాజాం మండలం గడిముడిదాం ప్రధాన వీధిలో మురుగు కాలువలు శిథిలావస్థకు చేరాయి. ఇళ్ల వాడుకనీరు పోయేందుకు వీల్లేక ఎక్కడికక్కడే నిల్వ ఉంటోంది. దుర్వాసన వస్తోందని, రాత్రివేళల్లో దోమల బెడద అధికంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం ఎంపీడీవో ఆనందరావు వద్ద ప్రస్తావించగా.. కార్యదర్శితో మాట్లాడి, కాలువల నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం గ్రామీణం

మహిళా సాధికారతతో గ్రామాల అభివృద్ధి

మాట్లాడుతున్న పీడీ శ్రీనివాస్ పాణి

గజపతినగరం, న్యూస్‌టుడే: మహిళా సాధికారతతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని డీఆర్‌డీఏ పథక సంచాలకుడు శ్రీనివాస్ పాణి అన్నారు. గజపతినగరంలోని వెలుగు కార్యాలయంలో మహిళా సమాఖ్యల విజన్ బిల్డింగ్ రెండో విడత శిక్షణ కార్యక్రమంలో గురువారం మాట్లాడారు. సంస్థాగత నిర్మాణ విభాగం డీపీఎం ఎ.చిరంజీవి, పింఛన్ల విభాగం డీపీఎం రవి, ఏపీఎంలు విశ్వేశ్వరరావు, శేషగిరి, నారాయణరావు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

సంతకవిటి, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ బి.సుదర్శనరావు, ఏవో యశ్వంతరావు అన్నారు. గురువారం మండల పరిషత్తు కార్యాలయంలో వీఏఏలు, పొక్యూర్‌మెంట్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొనుగోళ్లపై ఫిర్యాదులు వస్తే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

త్వరితగతిన కేసులు పరిష్కరించేందుకు కృషి

మాట్లాడుతున్న డీఎస్పీ భవ్యారెడ్డి

తెర్లాం, న్యూస్‌టుడే: కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టిసారించినట్లు బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి చెప్పారు. వార్షిక తనిఖీలో భాగంగా గురువారం తెర్లాం పోలీసుస్టేషన్‌కు వచ్చారు. విలేకరులతో మాట్లాడారు. రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 112 నంబరుకు ఫోన్ చేస్తే 12 నిమిషాలలోనే వివరాలు సేకరిస్తారన్నారు. మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి 60 రోజుల్లోగా, హత్యలకు సంబంధించిన 90 రోజుల్లోగా దర్యాప్తు పూర్తి చేస్తామన్నారు. సీఐ కె.నారాయణరావు, ఎస్సై బి.సాగర్‌బాబు ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మాట్లాడుతున్న తెదేపా నాయకులు

రామభద్రపురం, న్యూస్‌టుడే: పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, మండలాధ్యక్షుడు కరణం భాస్కరరావు అన్నారు. గురువారం రామభద్రపురంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నాయుడువలసలో వైకాపా కార్యకర్తల ఇళ్లకు జియోట్యాగింగ్ చేయలేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అధికారులు అర్హులందరికీ జియోట్యాగింగ్ చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే బేబీనాయన నియోజకవర్గంలోని పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషిచేస్తున్నారన్నారు. బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మునాయుడు తల్లి తెంటు సత్యవతమ్మ మృతికి సంతాపం తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి.. రేగిడి: సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించి, ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల ప్రత్యేకాధికారి ఎం.విజయకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని ఆముదాలవలస సచివాలయాన్ని సందర్శించారు. దస్త్రాలు పరిశీలించారు. పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.

డ్రోన్‌తో భద్రత.. గుర్ల: డ్రోన్ వినియోగంపై గుర్లలో పోలీసులు అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం, జూదం, కోడిపందేలు నిర్వహిస్తున్న వారిపై నిఘా పెట్టొచ్చని ఎస్సై నారాయణరావు తెలిపారు.

(c) eenadu

విజయనగరం

● విజయనగరం ● నెల్లిమర్ల ● ఎస్.కోట

వైభవంగా తిరువీధి

జామి, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గురువారం పుష్పగిరి వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామివారిని, గోదాదేవిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు. అర్చకుడు రవిశర్మ ఆధ్వర్యంలో గోదాదేవిని ఊరేగించారు. ఎల్.కోట: ఎల్.కోటలో అర్చకులు సోమేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఊరేగింపు జరిగింది.

గోదాదేవికి పసుపు కొమ్ములతో అర్చన

ఉడాకాలనీ: ధనుర్మాస వ్రత మహోత్సవాల్లో భాగంగా నగరంలోని వివేకానంద కాలనీలో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి గురువారం పసుపు కొమ్ములతో అర్చన నిర్వహించారు. తిరువీధి నిర్వహించారు.

అమ్మా.. కరుణ చూపమ్మా

మార్గశిర మాసం నాలుగో గురువారం సందర్భంగా సిటీబస్టాండ్ వద్ద అభయాంజనేయస్వామి ఆలయంలో వెంచేసి ఉన్న కనకమహాలక్ష్మికి అభిషేకాలు, అర్చనలు జరిగాయి. దర్శనాలకు భక్తులు తరలివచ్చారు. - న్యూస్‌టుడే, కంటోన్మెంట్

నేడు విద్యుత్తు అంతరాయం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: మండలంలో సతివాడ, రామతీర్థం విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో శుక్రవారం విద్యుత్తు అంతరాయం ఉంటుందని ఈఈ పి.త్రినాథరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సతివాడ, ఒమ్మి, మల్యాడ, వెంకన్నపాలెం, మధుపాడ, పినతరిమి, బొడ్డపేట, బొప్పడాం, బుచ్చన్నపేట, వల్లూరు గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

సీఎం సహాయనిధి అందజేత

విజయనగరం అర్బన్: విజయనగరం నియోజకవర్గానికి చెందిన 13 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.9,62,293 విలువైన చెక్కులను గురువారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు అందజేశారు. ఏఎంసీ ఛైర్మన్ నర్సింగరావు, నాయకులు వరప్రసాద్, రవి, కోదండరాం, పోలినాయుడు, విజయ్, అనూరాధ బేగం పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

● ఎన్సీఎస్: **అవతార్** ● శ్రీకృష్ణ: **మోగ్లీ** ● ఆదిత్య: **ఫైటర్ శివ** ● లీలామహల్: **గుర్రం పాపిరెడ్డి** ● రంజనీ స్క్రీన్- 1: **అవతార్** ● శివరంజనీ స్క్రీన్-2: **అఖండ 2, ఫెయిల్యూర్ బాయ్స్** ● హిమగిరి: **అవతార్** ● సప్తగిరి: **అఖండ 2**

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

?: కొత్తపేట కుమ్మరి వీధి దారిలోని పట్టణ ఆరోగ్య కేంద్రం నుంచి వైఎస్సార్ నగర్ దారిలో వీధి దీపాలు వెలగడం లేదు. **- మురళి, స్థానికుడు** ● సిబ్బందిని పంపించి, బాగు చేయిస్తాం. **- స్రవంతి, ఏఈ** – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

విద్యుత్తు వెలుగులు

విజయనగరం పట్టణం: నగరంలోని ఏజీ రోడ్డులో వీధిదీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను డీఈఈ రత్నాకర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి చర్యలు తీసుకున్నారు.

పరిసరాలు శుభ్రం

విజయనగరం పట్టణం: నగరపాలిక పరిధిలోని బాలాజీ వస్త్ర దుకాణం సమీపంలో వ్యర్థాలు పేరుకుపోవడంపై 'ఈనాడు'లో వచ్చిన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. గురువారం ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేయించారు.

సమస్యలు పరిష్కరిస్తేనే అభివృద్ధి

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

సచివాలయాల్లో సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని, ఇన్‌ఛార్జి కార్యదర్శులే ఉంటున్నారని నగరపాలిక కార్పొరేటర్లు వాపోయారు. వీధుల్లో కుక్కలు, పందులు, దోమల బెడద ఎక్కువగా ఉందని చెప్పారు. ఉద్యానాలు, ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని తెలిపారు. డివిజన్లకు కేటాయించిన నిధులతో పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని, సకాలంలో సమస్యలు పరిష్కరించాలన్నారు. మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం జరిగిన పాలకవర్గ సమావేశంలో సభ దృష్టికి తమ ఇబ్బందులను తెలియజేశారు. అజెండాలోని 17 అంశాలు, అనుబంధ అజెండాలోని మరో నాలుగు అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు.

సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తున్న కమిషనర్ నల్లనయ్య, చిత్రంలో మేయర్ విజయలక్ష్మి

సిబ్బంది ఎక్కడ..

సచివాలయ కార్యదర్శులు కానరావడం లేదని కార్పొరేటర్లు ఎ.చాణక్య, ఎం.శ్రీనివాసరావు, జి.నారాయణరావు, కో-ఆప్షన్ సభ్యులు ఎం.రమణి, ఎ.ఆశపువేణు తెలిపారు. సర్వేల నేపథ్యంలో క్షేత్రస్థాయికి వెళ్తున్నారని, తాము తరచూ తనిఖీలు చేస్తున్నట్లు కమిషనర్ నల్లనయ్య తెలిపారు. బదిలీలు, ఖాళీల కొరతతో కొంతమేర ఇబ్బందులున్నాయని చెప్పారు. మూవ్‌మెంట్ రిజిస్టర్ అమలు చేస్తే ఎక్కడికి వెళ్లారో తెలుస్తుందని ఫ్లోర్ లీడరు ఎస్‌వీవీ.రాజేష్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

70 శాతం పూర్తి..

నగరంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులు 70 శాతం పూర్తయ్యాయని మేయరు తెలిపారు. సచివాలయాల్లో పౌరసేవలు మెరుగయ్యే విధంగా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, కుక్కల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ మేయరు కోలగట్ల శ్రావణి, సహాయక కమిషనరు కె.అప్పలరాజు పాల్గొన్నారు. ● 55 మందికి గానూ 32 మంది కార్పొరేటర్లు, ముగ్గురు కో-ఆప్షన్ సభ్యులే హాజరయ్యారు.

ఆమోదించిన అంశాల్లో కొన్ని..

● ఎన్‌క్యాప్ నిధులు రూ.1.50 కోట్లతో అయిదు పనులకు టెండర్లు ● ట్రాఫిక్ నియంత్రణ ● గ్రంధి కిత్తయ్య కోనేరు వద్ద వీధి కుక్కల కోసం షెడ్లు, పాండ్లు, కేజ్‌ల నిర్మాణానికి రూ.39.98 లక్షల కేటాయింపు ● రూ.1.82 కోట్లతో వీధిదీపాల నిర్వహణ ● ట్రాఫిక్ సిగ్నల్ లైట్ల నిర్వహణ ● 15వ ఆర్థిక సంఘ నిధులతో పలు నిర్మాణాలు.

చంద్రబాబుకు అవార్డు రావడం గర్వకారణం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు రావడం తెలుగుజాతికి గర్వకారణమని ఎమ్మెల్యే **లలితకుమారి** గురువారం పేర్కొన్నారు. పారిశ్రామిక రంగ సంస్కరణలు, పెట్టుబడుల ఆకర్షణలు ఆయన విజనరీ నాయకత్వానికి నిదర్శనమన్నారు. విధానపరమైన నిర్ణయాలు, మౌలిక సదుపాయాలు, పారదర్శక పాలన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయన్నారు. ● **జామి:** రాష్ట్ర కొప్పలవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.శ్రీలక్ష్మి, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సాయిలక్ష్మి, మండలాధ్యక్షుడు వి.రమణ, పి.స్వామినాయుడు, పైడిరాజు, సూర్యారావు, జగన్నాథం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

పోటీల్లో పాల్గొని.. ప్రతిభ కనబర్చి

శ్రీలక్ష్మీ గణపతి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయులు

శ్రీలక్ష్మీ గణపతి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో జరిగిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కంటోన్మెంట్ గురజాడ పాఠశాలలో విజేతలతో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు

విజయనగరంలోని కేఎల్‌పురంలో ఉన్న శ్రీలక్ష్మీ గణపతి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 7, 8, 9, 10 చదువుతున్న విద్యార్థులు క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బి.కార్తీక్(ఏడో తరగతి), పి.నిషాంత్(ఏడో తరగతి), జె.నిఖిల్‌కుమార్(ఎనిమిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ప్రధానోపాధ్యాయిని జి.పద్మజారాజు, ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, ఉమ విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. ● కంటోన్మెంట్ గురజాడ పాఠశాలలో జరిగిన పోటీల్లో జి.లిఖిత్‌కుమార్(పదో తరగతి), పి.గుంజన్(తొమ్మిదో తరగతి), పి.ప్రేమన్విత(ఎనిమిదో తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. కరస్పాండెంట్ ఎం.స్వరూప, ప్రధానోపాధ్యాయుడు పూడి శేఖర్, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

అశోక్ బంగ్లాలో క్రిస్మస్ సంబరాలు

ఎమ్మెల్యే అదితికి కేకు తినిపిస్తున్న చిన్నారి

విజయనగరం అర్బన్, కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విజయనగరంలోని అశోక్ బంగ్లాలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు చిన్నారులతో కలిసి కేకు కోశారు. పాస్టర్లు, క్రైస్తవ సోదరులు ప్రార్థనలు చేశారు. క్రిస్టియన్ మైనార్టీ కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడు గుల్లిపల్లి రాజు, ఫాదర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ● ఎస్ఎంబీ చర్చి కార్యదర్శి ఆర్.ఎస్.జాన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లోనూ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ఉపాధ్యాయినులకు అభినందన

పతకాలతో ఉపాధ్యాయినులు

వేపాడ, న్యూస్‌టుడే: విజయనగరం విజ్జీ మైదానంలో జరిగిన జోనల్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వేపాడ మండల ఉపాధ్యాయినులను ఎంఈవోలు నాగభూషణరావు, బాల భాస్కరరావు గురువారం అభినందించారు. వీరు కోచ్ డి.ప్రసాద్ సారథ్యంలో మహిళల త్రోబాల్‌లో రన్నరప్‌గా నిలిచారు. పలువురు వీరిని అభినందించారు.

వంద రోజుల ప్రణాళికపై అవగాహన

వేపాడ: ఎంపీడీవో కార్యాలయంలో పదో తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళికపై హెచ్ఎంలకు మండల ప్రత్యేకాధికారి పి.లక్ష్మీనారాయణ అవగాహన కల్పించారు. 9 ఉన్నత పాఠశాలలకు 9 మంది మండల అధికారులను పర్యవేక్షకులుగా నియమించామన్నారు. ఎంపీడీవో సూర్యనారాయణ, తహసీల్దారు రాములమ్మ, ఉపతహసీల్దారు రామకృష్ణ, ఎంఈవోలు నాగభూషణరావు, బాలభాస్కరరావు పాల్గొన్నారు. ● మండలంలోని కరకవలస పాఠశాలను ఎంఈఓ పి.బాల భాస్కరరావు సందర్శించి విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించారు. పరిసరాలు, తరగతి గదులు, పెరటితోట పరిశీలించారు.

విద్యార్థులకు పోషకాహారం అందించాలి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: విద్యార్థులకు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని ఆ పథక సహాయ సంచాలకుడు శ్రీరామమూర్తి తెలిపారు. గురువారం కోటపల్లి, కొత్తూర ఉన్నత పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్న భోజన పథక నిర్వహణ, పదో తరగతి వంద రోజుల ప్రణాళికపై ఆరా తీశారు. కోటపల్లిలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులకు మెలకువలు నేర్పాలన్నారు. ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, అప్పలనాయుడుకు సూచనలు చేశారు. ఎంఈవో కూర్మారావు ఉన్నారు.

చిక్కీలు పరిశీలిస్తున్న శ్రీరామమూర్తి, ఎంఈవో కూర్మారావు

ఆలోచనా శక్తిని పెంపొందించుకోవాలి

ప్రాజెక్టుల ప్రదర్శనను తిలకిస్తున్న డీఈవో మాణిక్యంనాయుడు

భోగాపురం, వేపాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆలోచన శక్తిని పెంపొందించుకోవాలని డీఈవో మాణిక్యంనాయుడు అన్నారు. గురువారం మండలంలోని రావాడ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి సైన్స్ వైజ్ఞానిక వేదికను ఆయన ప్రారంభించారు. పదో తరగతి విద్యార్థుల పరీక్షలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● ఎంఈవోలు ఎస్.నాగభూషణరావు, పి.బాల భాస్కరరావు ఆధ్వర్యంలో వేపాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు.

నగర పంచాయతీలో ప్లాస్టిక్ నిషేధం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నగర పంచాయతీ పరిధి నెల్లిమర్ల, జరజాపుపేట ప్రాంతాల్లో ప్లాస్టిక్ నిషేధం తప్పనిసరిగా అమలు చేయాలని కమిషనర్ జనార్దనరావు ఆదేశించారు. గురువారం కార్యాలయంలో పారిశుద్ధ్య నిర్వహణ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని వార్డుల్లో ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యామ్నాయంగా ఎకో ప్లాస్టిక్ వాడకం అలవాటు చేయాలన్నారు. నగర పంచాయతీ ప్రబంధకుడు టి.జయరాం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమాభాస్కరరావు తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ జనార్దనరావు

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న యూటీఎఫ్ కార్యవర్గం

ఎస్.కోట, న్యూస్‌టుడే: యూటీఎఫ్ మండలాధ్యక్షుడు ఎంపీపీఎస్ నారాయణ అధ్యక్షతన బుధవారం రాత్రి జరిగిన కౌన్సిల్ సమావేశంలో మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా వీవీఎస్ దేముడు, ప్రధాన కార్యదర్శిగా వి.రాము, ఉపాధ్యక్షులుగా ఎ.శ్రీనివాస్, ఏవీ లక్ష్మి, కోశాధికారిగా టి.ప్రసాద్, ఇతర సభ్యులు, జిల్లా కౌన్సిలర్లుగా టీవీ సత్యవతి, ఎం.కొండలరావు, జి.అరుణకుమారి, ఎ.రవిశంకర్, వి.అర్జున, వి.వెంకటరావు, వి.భాస్కరరావును ఎన్నుకున్నారు. అనంతరం బదిలీ ఉపాధ్యాయులను సన్మానించారు. ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి రమణ, పరిశీలకుడిగా జేవీవీఆర్కే ఈశ్వరరావు వ్యవహరించారు.

పునాదులకే పరిమితం

కొత్తవలస మండలం తుమ్మికాపల్లి-1 అంగన్‌వాడీ కేంద్రానికి మంజూరైన భవన నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయింది. 'నాడు-నేడు' కింద సచివాలయానికి పక్కన దీని నిర్మాణం చేపట్టారు. సకాలంలో నిధులు విడుదలకాక పనులు ఆగిపోయాయి. ఎండావానలకు పునాదులు శిథిలం అవుతున్నాయి. వెంటనే పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ఐసీడీఎస్ పీవో ఆర్.ఉమాదేవిని సంప్రదించగా నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు మొదలు పెడతామని చెప్పారు. – న్యూస్‌టుడే, కొత్తవలస

మురుగుతో అవస్థలు

విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని పద్మావతినగర్, నటరాజ్ కాలనీ, వినాయకనగర్, నాయుడు కాలనీ, భగవాన్‌నగర్, షిర్డీసాయి నగర్, ధర్మపురి దారిలో సమస్యలు విస్తరించాయి. ● షిర్డీసాయినగర్‌లో 1600 ఇళ్లకు సంబంధించిన మురుగు ఒకేచోట చేరి, దుర్వాసన వెదజల్లుతోంది ● స్థానికంగా ఉన్న ఉద్యానం అధ్వానంగా దర్శనమిస్తోంది ● నటరాజ్ కాలనీ-5లోని పార్కు స్థలం ఆక్రమణకు గురవుతోందని స్థానికులు చెబుతున్నారు ● పద్మావతినగర్-4లోని ఖాళీ స్థలంలో వ్యర్థాలు పేరుకుపోయాయి ● పద్మావతినగర్, గాయత్రీనగర్, వెంకటేశ్వరకాలనీలో మట్టిదారులు కనిపిస్తున్నాయి ● వెంకటేశ్వరకాలనీ, గాయత్రీనగర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు గుంతలమయంగా మారింది ● ధర్మపురి దారిలో ఆక్రమణలు పెరిగాయి ● నిధుల లభ్యత మేరకు రహదారులు, కాలువలు నిర్మిస్తామని కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు. ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

సదుపాయాలు కరవు..!

నగరంలోని మూడు డివిజన్ల పరిధిలో విస్తరించిన పూల్‌బాగ్ కాలనీలో మౌలిక సదుపాయాలు దూరమయ్యాయి. కాలనీ ఏర్పడినప్పుడు రోడ్లు, కాలువలు ఎక్కువగా ఉండటం వల్ల శిథిలావస్థకు చేరాయి. ● మూడో డివిజన్ పరిధిలో ఆక్రమణలపై ఫిర్యాదులున్నాయి. ఇక్కడ సచివాలయం సిబ్బంది తక్కువ మంది ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు ● పారిశుద్ధ్య సిబ్బంది కొరత ఉందన్నారు ● బిటి-4 పార్కు ముందు కూలాలు మరమ్మతులకు తవ్విన గుంతను పూడ్చకుండా వదిలేశారు ● బిటి-1 డ్రైవర్స్ కాలనీలో రోడ్లు, కాలువలు నిర్మించాలి ● లక్ష్మీగణపతికాలనీ, సిద్ధి వినాయక నగర్, అయ్యప్పనగర్, హనుమాన్ నగర్‌లో మౌలిక సదుపాయాలు లేవు ● మారుతీ ధ్యానమందిర్ దారిలో పార్కు ఆక్రమణకు గురవుతోంది ● పూల్‌బాగ్ ప్రధాన వీధుల్లో పందులు, కుక్కల బెడద ఎక్కువ ఉంది. చర్యలు తీసుకుంటామని కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు.

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

పక్కాగా సర్వే నిర్వహించాలి

ఎస్.కోట: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పక్కాగా చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా గిరిజన సంక్షేమాధికారి కె.శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఎస్.కోటలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఏవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

కంటోన్మెంట్: పైడితల్లి అమ్మవారి గ్రూపు దేవాలయమైన శివాలయం వీధి ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 8 నెలల 22 రోజులకు రూ.6,99,400 సమకూరినట్లు ఈవో శిరీష తెలిపారు. ● ఎల్.కోట: కొట్యాంలోని కోటమ్మ అమ్మవారి హుండీ ఆదాయం రూ.3,82,467 వచ్చినట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు. దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వైవీ రమణ, గ్రామ పెద్దలు, అర్చకులు, వీఆర్వో సమక్షంలో లెక్కించారు.

రుద్రాభిషేకం

కొత్తవలస: తుమ్మికాపల్లిగేటుకు సమీపంలో 'ఓం నమఃశివాయ' ఉన్న 108 శివలింగాలకు గురువారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, బిల్వార్చన చేశారు. వ్యవస్థాపకుడు బ్రహ్మశ్రీ అంబోల్ల ఉమామహేశ్వర శర్మ, అర్చకులు కిరణ్‌కుమార్ శర్మ పూజలు చేశారు.

ప్రకృతి వ్యవసాయంతో ప్రయోజనం

విజయనగరం గ్రామీణం: రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తే చాలా ప్రయోజనాలుంటాయని ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రాంతీయాధికారి ప్రకాష్ అన్నారు. గురువారం దుప్పాడలో రైతులకు అవగాహన కల్పించారు. రసాయన, పురుగుల మందులను వినియోగించవద్దని హితవు పలికారు. సేంద్రియ ఉత్పత్తులను ప్రజలకు అందించాలని కోరారు.

వృత్తిపరమైన శిక్షణకు దోహదం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో నేర్చుకున్న వృత్తిపరమైన శిక్షణ ఎంతగానో దోహదపడిందని ఎన్‌సీసీఎస్ పూర్వ విద్యార్థి కనకమహాలక్ష్మి అన్నారు. గురువారం ఆమె పూర్వ విద్యార్థుల చర్చలో పాల్గొన్నారు. ప్రస్తుత సమాజంలో వృత్తిపరమైన నైపుణ్యాలు నేర్చుకున్న నాణ్యమైన విద్య ఎంతో అవసరమన్నారు. మరో విద్యార్థి ఎస్.వెంకటశ్వేత, తేజ, ఎం.వినోద్‌కుమార్, కె.సౌగంధిక తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభ

ఎంఈవో శ్రీదేవి తదితరులతో విద్యార్థులు

కొత్తవలస, న్యూస్‌టుడే: జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకుని మండల విద్యా వనరుల కేంద్రంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు గురువారం నిర్వహించారు. వ్యాసరచనలో ఏపీ ఆదర్శ పాఠశాలకు చెందిన ఎం.జయశ్రీ(తెలుగు), ఎస్.కీర్తిక(ఆంగ్లం), వక్తృత్వంలో ఎం.దివ్య(తెలుగు), వియ్యంపేట డా.బి.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకులానికి చెందిన జి.అక్షయ విజేతలుగా నిలిచారని ఎంఈవో జి.శ్రీదేవి తెలిపారు. కళాశాల స్థాయిలో వ్యాసరచనలో ఆదర్శ కళాశాలకి చెందిన ఎస్.భాగ్యశ్రీ(తెలుగు), బాలికల గురుకులానికి చెందిన బి.పురందేశ్వరి(ఆంగ్లం), వక్తృత్వంలో ఆదర్శ కళాశాల విద్యార్థులు ఎన్.ప్రేమ్ సాయిలత(తెలుగు), బి.శరన్(ఆంగ్లం)లో గెలుపొందారన్నారు. ఈనెల 20న జరిగే జిల్లా స్థాయిలో వీరు పాల్గొంటారన్నారు. సీఆర్ఎంటీలు అర్జునరావు, నాగరాజు, భవానీ, గణేష్ పాల్గొన్నారు.

నెల్లిమర్ల సబ్‌పోస్టు కార్యాలయానికి పురస్కారం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల సబ్ పోస్టు కార్యాలయానికి అరుదైన గౌరవం దక్కింది. కార్యాలయంలో బీమా, తపాలా ఖాతాలు, పీఎల్ఐ వంటి పథకాలను సకాలంలో పూర్తి చేసినందుకు గాను సబ్‌పోస్టు మాస్టర్ ఎర్రయ్యకు అవార్డు, ప్రశంసాపత్రాన్ని విశాఖ పోస్టుమాస్టర్ జనరల్ వి.జయశంకర్ గురువారం విజయనగరంలో అందజేశారు. సూపరింటెండెంట్ కె.శ్రీనివాసరావు, ఉద్యోగులు, సిబ్బంది అభినందించారు.

ఇబ్బందుల నడుమ ఎంఎస్ఎంఈ ఏర్పాటు సరికాదు

ఎస్.కోట, న్యూస్‌టుడే: కంపెనీలో భాగస్వాములుగా ఉన్న రైతుల ప్రమేయం లేకుండా 2023లో జారీ చేసిన జీవో 14, రెక్టిఫికేషన్ డీడ్ ఎలా చెల్లుతాయని ఎమ్మెల్సీ రఘురాజు ప్రశ్నించారు. గురువారం బొడ్డవరలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం, రైతులు, జిందాల్ యాజమాన్యం మధ్య జరిగిన త్రైపాక్షిక ఒప్పందాన్ని తుంగలో తొక్కారన్నారు. న్యాయపరమైన సమస్యల మధ్య ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు సరికాదన్నారు.

భవన నిర్మాణానికి రూ.29 లక్షల మంజూరు

వరండాలో భవిత కేంద్రం నిర్వహణ

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఎల్.కోట భవిత కేంద్రానికి మంచి రోజులొచ్చాయి. సొంత గూడు లేక దీన్ని ప్రాథమిక పాఠశాలలోని ఓ భవనంలో నిర్వహిస్తున్నారు. అది శిథిలావస్థకు చేరడంతో తొలగించారు. చేసేది లేక వరండాలో నిర్వహిస్తున్నారు. దీనిపై అధికారులకు తెలియజేయడంతో కూటమి ప్రభుత్వం కొత్త భవన నిర్మాణానికి సమగ్ర శిక్షా ద్వారా రూ.29 లక్షలు మంజూరు చేసింది.. త్వరలో పనులు ప్రారంభిస్తామని ఇంజినీరింగు అధికారి రామచంద్రరావు తెలిపారు.

'ప్రైవేటీకరణ నిర్ణయం మానుకోవాలి'



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామేశ్వరరావు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.కామేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం ఎస్.కోటలో సీపీఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనివల్ల పేదలు, సామాన్యులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు వైద్య విద్యకు దూరమవుతారన్నారు. నాయకులు సీహెచ్ ముత్యాలు, డి.అప్పలరాజు, కె.భీముడు, బంగారునాయుడు, నానాజీ, అచ్చిబాబు, పి.వెంకటరమణ, షేక్ రహమాన్, వెంకటరావు, పి.జగదీష్, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణంలో చోరీ

కొత్తవలస: కె.కోటపాడు రోడ్డులో ఉన్న జడ్పీ వాణిజ్య సముదాయంలోని శ్రీ వాసవీ ఎలక్ట్రికల్, హార్డ్‌వేర్, ప్లంబింగ్ దుకాణంలో బుధవారం రాత్రి చోరీ జరిగినట్లు నిర్వాహకుడు ఎన్.ప్రసాద్ తెలిపారు. ఎప్పటిలాగే గురువారం దుకాణం తెరిచానని, ఒకరికి డబ్బులు ఇవ్వాల్సి రావడంతో కౌంటర్ తెరిచి చూసేసరికి అందులో ఉన్న రూ.40 వేలు కనిపించలేదన్నారు. దుకాణం వెనుక వైపు కిటికీ ఇనుప ఊచలు వంచి ఉన్నాయన్నారు. దీనిపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

పేరు మార్పు

నేను, వెంపాడ సోంబాబు తండ్రి పెంటయ్య, నివాసం: బసవపాలెం గ్రామం, భోగాపురం మండలం, విజయనగరం జిల్లా-535 216. ఆం॥ప్ర॥ ఇందుమూలంగా తెలుపడమేమనగా నా కుమారుని (పాత) పేరు: "వెంపాడ సుశాంతి"ని ఇప్పుడు "వెంపాడ సుశాంత్" (కొత్తపేరు)గా అన్ని విషయాలకు మార్చడమైనది. దీనిలో ఎలాంటి ద్వేషభావం మరియు తప్పుడు ఉద్దేశం లేదు.

- వి.సోంబాబు

ఈనాడు
పశ్చిమగోదావరి

21న ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

తెలుగువారి ప్రియమైన దినపత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అనగానే మూడు దశాబ్దాలుగా తెలుగుప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు @50, ఈటీవీ@30 వసంతాల వేడుకలకు ఏలూరు నగరం వేదిక కాబోతోంది. ఈనెల 21న నరసింహారావు పేటలోని ఇండోర్ స్టేడియంలో సాయంత్రం 6 గంటల నుంచి ఈ వేడుకలు జరగనున్నాయి. సినీ గీతాలు, కడుపుబ్బ నవ్వించే హాస్యం, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. వేడుకలకు ప్రముఖ సినీ నేపథ్య గాయని గాయకులు గీతామాధురి, సునీత, సాకేత్, ఇండియన్ ఐడల్ వాగ్దేవి, ఆర్.పి.పట్నాయక్, రేవంత్ సహా పలువురు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ప్రముఖ డ్యాన్సర్లు మానస్, కావ్య, శిల్పా చక్రవర్తి తదితరులు డ్యాన్స్‌లతో అలరిస్తారు. బుల్లితెర ప్రయోక్తలు రవి, అశు ఈవెంట్ యాంకర్లుగా వ్యవహరిస్తారు. ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి.
- న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం

రేపు పాస్‌ల పంపిణీ

- డిసెంబర్ 20న ఉదయం 10గం. నుంచి మ.2.00 గంటల వరకు నరసింహారావుపేటలోని కలెక్టరేట్ ఎదుట ఇండోర్ స్టేడియం వద్ద పాస్‌లు పంపిణీ చేస్తారు.
- పాస్‌తో పాటు ప్రత్యేక ఆకర్షణంగా రిస్ట్‌బ్యాండ్‌లు ఇస్తారు. అవి ధరించిన వారికే ప్రవేశం ఉంటుంది.

అభివృద్ధికి అడుగులు.. సాధనకు ప్రణాళికలు

ఈనాడు డిజిటల్, భీమవరం: అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఆరోగ్యం, సంపద, సంతోషమే లక్ష్యంగా కలెక్టర్లు పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఈ క్రమంలో జిల్లా తలసరి ఆదాయం పెంచడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధిపై జిల్లా అధికారులు దృష్టి సారించారు. జిల్లా స్థూల దేశీ యోత్పత్తి (జీడీడీపీ), తలసరి ఆదాయం పెంపునకు యంత్రాంగం ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేపడుతోంది. వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధి కోసం ప్రణాళికతో కృషి చేస్తున్నారు.

సదస్సుకు హాజరైన కలెక్టర్ నాగరాణి, ఎస్పీ అస్మి

జీడీడీపీలో ప్రగతి.. 2025-26 సంవత్సరానికి రూ.78,306 కోట్ల లక్ష్యంగా కాగా మొదటి త్రైమాసికంలో 21.11 శాతం, రెండో త్రైమాసికానికి అది 43.48 శాతం సాధించింది. తలసరి ఆదాయంలో జిల్లాను ముందుకు తీసుకెళ్లేలా రంగాల వారీగా ప్రణాళికలు రూపొందించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధన దిశగా జిల్లాలో 30 శాఖల కీలక పనితీరు ఆధారంగా 287 పాయింట్లతో 13వ స్థానంలో నిలిచింది.

సాగుదాం.. వ్యవసాయం, ఉద్యాన, పశు సంపద, మత్స్య, అటవీ సంపద ఆధారంగా జిల్లాకు రూ.34,130 కోట్లు లక్ష్యం కాగా మొదటి త్రైమాసికంలో 21.55 శాతం, రెండో త్రైమాసికానికి 44.28 శాతానికి పెరిగింది. స్థానిక పరిస్థితుల ఆధారంగా జీవీఏ లక్ష్యాలు సాధించేందుకు ఆక్వా, వరిపై దృష్టి సారించనున్నారు. ఎరువుల వినియోగం, వరిలో ప్రాధాన్యం లేని రకాలను తగ్గించేలా ప్రణాళిక చేశారు. ఉద్యాన పరంగా విభిన్న పంటల పెంపకంపై దృష్టి సారించాలి. డ్రోన్ల వినియోగం పెంచాల్సిన అవసరం ఉంది.

- సుస్థిర అభివృద్ధి, లక్ష్యాల సాధనలో 17 శాఖల పనితీరు ఆధారంగా 85 పాయింట్లతో రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది. పర్యాటక రంగంలో మరింత వృద్ధి సాధించాల్సిన అవసరముంది.
- పాలు, గుడ్లు, మాంసం ఉత్పత్తిలో స్థూల విలువ 2024-25లో 777 ఉంటే 2025-26లో 672కి తగ్గింది. మత్స్య ఉత్పత్తిలో రూ.23,644కోట్లకు రూ.11,592తో 49.03 శాతం సాధించింది.
- పీఎంఏవై 1.0 గృహ నిర్మాణాల ప్రగతిలో 56,210 మంజూరు కాగా 37,821 పూర్తి చేసుకుని రాష్ట్రంలో అయిదో స్థానంలో నిలిచింది. 2026 ఉగాది నాటికి వివిధ దశల్లో ఉన్న 11,873 గృహాలు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేసేలా లక్ష్యంగా నిర్దేశించారు.
- పీజీఆర్ఎస్ పరిష్కారంలో ఈ ఏడాది జూన్ 15 నుంచి డిసెంబరు 15 వరకు మొత్తంగా 16,411 ఫిర్యాదులు రాగా 10,368 పరిష్కరించారు. మిగిలినవి పరిశీలనలో ఉన్నాయి.
- వివిధ ప్రభుత్వ ఖాతాల్లో క్లెయిమ్ చేయని సొమ్ములను, ఉపయోగంలో లేని ఖాతాలను పరిశీలించి వాటిని ఆర్థిక విభాగానికి పంపించాలని సూచించారు. ఇందులో జిల్లాకు సంబంధించి 1,526 ఖాతాల్లో రూ.6.12 కోట్లు ఉన్నాయి.
- ముఖ్యమంత్రి సూచనలతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా కృషి చేస్తామని, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను విజయవంతం చేస్తామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

పట్టుదలతో చదివి.. కొలువు వరించి!

ఐఈఎస్‌లో లంకలకోడేరు యువతికి 48వ ర్యాంకు

పాలకొల్లు మార్కెట్, గ్రామీణ, న్యూస్‌టుడే: తొలిప్రయత్నంలో విఫలమైనా.. పట్టుదలతో చదివి అనుకున్నది సాధించారు పాలకొల్లు మండలం లంకలకోడేరుకి చెందిన గోపిశెట్టి కవిత బేబీ. బుధవారం రాత్రి విడుదలైన యూపీఎస్సీ(ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్-ఐఈఎస్) పరీక్ష ఫలితాల్లో ఆమె జాతీయ స్థాయిలో 48వ ర్యాంక్ సాధించారు. కవిత తండ్రి సత్యనారాయణ విశ్రాంత పంచాయతీ కార్యదర్శి కాగా, తల్లి హైమావతి గృహిణి. ఆమె ఎన్ఐటీ సూరత్కల్ నుంచి బీటెక్, ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఎంటెక్ పూర్తి చేశారు. అనంతరం హైదరాబాద్‌లో ఏడాది పాటు కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో ఉద్యోగం చేశారు. తొలిసారి 2024లో యూపీఎస్సీ పరీక్షకు హాజరైనా మంచి ర్యాంకు సాధించలేకపోయారు. వెంటనే ఉద్యోగం వదిలి పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యారు. ఆన్‌లైన్‌లో మాక్‌టెస్ట్‌లకు హాజరయ్యేవారు. ఆమెకు కృషికి ఫలితంగా ఈ ఏడాది నిర్వహించిన యూపీఎస్సీ పరీక్షలో జాతీయ స్థాయిలో ర్యాంకు దక్కింది. దీంతో స్వగ్రామం లంకలకోడేరులో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. టెలీ కమ్యూనికేషన్స్ శాఖలో తనకు ఉద్యోగం వస్తుందని కవిత 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

నాడు ఎంతో.. నేడూ అంతే

పాఠశాలల్లో ముందుకు సాగని నిర్మాణాలు

పాలకోడేరు మండలం విస్సాకోడేరు శివారు విస్సాకోడేరుపాలెం ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదుల భవన నిర్మాణం రెండున్నరేళ్లుగా పునాది స్థాయిలోనే నిలిచిపోయింది. దీంతో పాత భవనంలోనే ఒకే గదిలో రెండు, మూడు తరగతులు నిర్వహిస్తున్నారు.

పెనుగొండ మండలం రామన్నపాలెంలో నాడు-నేడు పథకం రెండో దశలో నిర్మాణం చేపట్టిన ప్రాథమికోన్నత పాఠశాల భవనం దుస్థితి ఇది. నిధుల జాప్యంతో నిర్మాణం పూర్తికాక నేటికీ పాతబడిన భవనంలోనే తరగతులను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ 58 మంది చదువుతున్నారు.

విస్సాకోడేరు(పాలకోడేరు), పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో నాడు-నేడు పథకంలో రెండో దశలో చేపట్టిన పనులకు నిధులు మంజూరు చేయకపోవడంతో నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 750 పాఠశాలల్లో సుమారు 5వేల పనులను ప్రతిపాదించగా, 90 శాతం ప్రారంభించారు. 50 శాతం పూర్తికాగా, నిధుల లేమితో మిగిలినవి వివిధ దశల్లో నిలిచిపోయాయి.

పరిశీలన

కిటికీలు, తలుపులు లేవు.. కొత్త భవనాల నిర్మాణం, పాత భవనాల ఆధునికీకరణ 40 శాతం పూర్తిచేసినా చాలా చోట్ల కిటికీలు, తలుపులు పెట్టకుండా వదిలేశారు. మరుగుదొడ్లు, వంట గదులకు సైతం నేటికీ తలుపుల ఏర్పాటు పూర్తికాలేదు.

పెనుగొండ మండలం మునమర్రు ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో నాడు-నేడు పథకం రెండో దశలో ఎంపికైంది. సకాలంలో నిధులు విడుదల కాకపోవడంతో నిర్మాణ పనులు చేపట్టలేదు. భవనం పూర్తిగా దెబ్బతినడంతో ప్రస్తుతం సమీప పంచాయతీ కార్యాలయ భవనంలో తరగతులను నిర్వహిస్తున్నారు.

పనులకు గుర్తించిన	
పాఠశాలల సంఖ్య - 750	
మంజూరైన పనులు - 5164	
జరుగుతున్నవి - 2211	
ప్రతిపాదిత వ్యయం రూ.257 కోట్లు	ఖర్చు చేసింది రూ.145 కోట్లు

అసంపూర్తిగా నిర్మాణం.. రెండో దశలో మంజూరైన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు చాలా చోట్ల మధ్యలోనే నిలిచిపోయాయి. పాలకోడేరు, భీమవరం, పెనుగొండ, పెనుమంట్ర, మొగల్తూరు, ఆచంట, గణపవరం మండలాల్లో చేపట్టిన నిర్మాణాలు పునాది, శ్లాబు దశలో నిలిచిపోయి అసంపూర్తిగా ఎదురుచూస్తున్నాయి.

సిద్ధం చేస్తున్నాం.. నిలిచిపోయిన పనుల పూర్తికి అవసరమైన నిధుల వ్యయంపై ప్రభుత్వ ఆదేశాల మేరకు అంచనా వేస్తున్నాం. కొత్తగా చేపట్టాల్సిన పనులకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం' అని సమగ్ర శిక్షా సమన్వయకర్త శ్యామ్‌సుందర్ తెలిపారు.

సర్పంచి శక్తి.. మహిళా యుక్తి!

ఉభయ జిల్లాల నుంచి ముగ్గురి ఎంపిక

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఉభయ జిల్లాల నుంచి ముగ్గురు మహిళా సర్పంచులకు అరుదైన గౌరవం లభించింది. దిల్లీలోని పార్లమెంటు, గతి శక్తి మ్యూజియం తిలకించడంతో పాటు మంత్రులతో చర్చలో పాల్గొనేందుకు వీరు దిల్లీ వెళ్లారు. భారత నాణ్యత మండలి ఆధ్వర్యాన నిర్వహిస్తున్న సర్పంచ్ సంవాద్ మొబైల్ అప్లికేషన్ ద్వారా 'సర్పంచ్ శక్తి' పేరుతో. . ఈ నెల 16 నుంచి 19 వరకు శిక్షణకు శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా 50 మంది మహిళా సర్పంచులు ఎంపికయ్యారు. వీరిలో ఉంగుటూరు మండలం చేబ్రోలు సర్పంచి రాంధే లక్ష్మీసునీత, ఉంగుటూరు సర్పంచి బండారు సింధు, పెంటపాడు మండలం ముదునూరు సర్పంచి భావన ధాన్యలక్ష్మి ఉండటం విశేషం.

1,600 దరఖాస్తులకు..

సర్పంచ్ సంవాద్ మొబైల్ అప్లికేషన్ లింక్‌లో.. సమగ్ర వివరాలు నమోదు చేయాలి. డిజిటల్ సాధనాలు, ఇ-గవర్నెన్స్, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక(జీపీడీపీ)-అమలు, తొమ్మిది సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక నిర్వహణ- వనరుల సమీకరణ, ప్రభుత్వ పథకాలు- అవగాహన- అమలు తదితరాలను ఆన్‌లైన్‌లో నింపి సబ్మిట్ చేయాలి. దేశ వ్యాప్తంగా 1,600 దరఖాస్తులందగా.. 50 మందికి మాత్రమే అవకాశం దక్కింది.

దాచిందంతా దోచేస్తూ.. ఇదంతా దాచేస్తూ

- అక్రమాలకు చిరునామాగా మెప్మా
- చేసేది లేక పోలీసులను ఆశ్రయిస్తున్న సభ్యులు

☛ నరసాపురం పట్టణంలోని ఒక ఎస్ఎల్ఎఫ్ పరిధిలోని మహిళా సంఘాల పొదుపు నగదును బ్యాంకులో జమ చేయకుండా ఆర్పీ కాజేశారంటూ పట్టణ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. గత రెండేళ్లుగా ఆర్పీ పొదుపు నగదు వసూలు చేసి బ్యాంకులో జమచేయలేదని మహిళలు చెప్పడంతో సీఐ ఆరా తీశారు.

☛ తీర్మానం, లావాదేవీల పుస్తకాలు ఆర్పీ తీసుకుని తిరిగి ఇవ్వడం లేదంటూ భీమవరం నాలుగో వార్డులోని కనక మహాలక్ష్మి ఎస్ఎల్ఎఫ్‌కు చెందిన హైమావతి ఎస్పీ కార్యాలయంలోని పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. తీర్మానాల్లో కొందరి సంతకాలను ఫోర్జరీ చేశారని, దస్త్రాల ప్రకారం సభ్యురాలిగా చూపించి అనధికారికంగా జీతం పొందుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ఎస్పీ విచారణ చేయాలని ఆదేశించారు.

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, నరసాపురం, ఆకివీడు, న్యూస్‌టుడే: పిల్లల చదువుకో.. పెళ్లిళ్లకో కాయకష్టం చేసి మహిళా సంఘాల్లో దాచుకుంటున్న సొమ్మును మెప్మాలో కొందరు పక్కదారి పట్టిస్తున్నారు. ముందుగా గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, చేసేది లేక పోలీసులను ఆశ్రయిస్తున్నామని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లో ఎక్కడో ఒక చోట నిధుల దుర్వినియోగం ఉదంతాలు బయట పడుతూనే ఉన్నాయి. తణుకు, తాడేపల్లిగూడెం, ఆకివీడు, భీమవరం, నరసాపురం.. అన్నిచోట్లా అవకతవకలు బయట పడినా సంబంధిత సిబ్బంది తూతూమంత్రంగా చర్యలు చేపట్టడం, విచారణలు చేయడంతో కొందరు చేతివాటానికి పాల్పడుతూనే ఉన్నారు. గతంలో నరసాపురంలోని కౌన్సిల్ సమావేశంలో మెప్మా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలంటూ ఓ కౌన్సిలర్ నిరసన తెలిపారు.

ఆర్పీల చేతివాటం.. సంఘ సభ్యులు పొదుపు, అప్పులను, సమావేశాలను సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాలను ఎప్పటికప్పుడు సీవో పరిశీలిస్తే, ఆపైన ఐబీ పర్యవేక్షించాలి. సీవోలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయకపోవడంతో ఆర్పీలు చేతివాటానికి పాల్పడుతున్నారని డ్వాక్రా మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఆకివీడులో ఒక ఆర్పీ అవకతవకలకు పాల్పడిన ఘటన చర్చనీయాంశమైంది. ఆమె పరిధిలో ఉన్న 17 సంఘాలకు చెందిన సుమారు రూ.కోటి సొంతానికి వాడుకున్నట్లు గుర్తించారు. మరో ఆర్పీ కొన్ని సంఘాలను మోసం చేసినట్లు గుర్తించడంతో సభ్యులు రోడ్లపై ధర్నాలు చేయడంతో పాటు పోలీసులను ఆశ్రయించారు.

హేలాపురి సిరి.. ఏడేళ్లకోసారి!

ఏలూరు నగరంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఏడేళ్లకోసారి నిర్వహించే గంగానమ్మ జాతరతో.. హేలాపురి నలువైపులా సందడి నెలకొంది. కొర్లపాటి అంకమ్మ, గంగానమ్మ, మహాలక్ష్మమ్మ, వినుకొండ అంకమ్మ, పోతురాజుబాబును విశేషంగా అలంకరించి.. మేడల్లో కొలువుదీర్చి దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. -న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం

ఆర్టీసీ సేవలు ఎలా ఉన్నాయ్?

ప్రయాణికులకు ఐవీఆర్ఎస్ కాల్స్

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ సేవలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రయాణికులకు ఐవీఆర్ఎస్ కాల్స్ చేసి వారి అభిప్రాయాలను సేకరించింది. బస్‌ప్రాంగణాల్లో వసతులు ఎలా ఉన్నాయి..సిబ్బంది ప్రవర్తన ఎలా ఉంది. ..వంటి ప్రశ్నలతో సర్వే చేశారు. జిల్లాలోని నాలుగు డిపోల(భీమవరం, నరసాపురం, తణుకు, తాడేపల్లిగూడెం) పరిధిలో ప్రయాణికులకు ఫోన్లు చేశారు. అన్ని చోట్లా పరిశుభ్ర వాతావరణం లేదని, బస్సు ప్రాంగణాల్లో కుక్కలు యథేచ్ఛగా సంచరిస్తున్నాయని, మౌలిక వసతులు అంతంత మాత్రంగా ఉన్నాయని, తాగునీటి వసతి సరిగా లేదని దాదాపు సగం శాతం తెలిపారు. బస్సుల్లో భద్రత ఉందని, సిబ్బంది ప్రవర్తన బాగానే ఉందని 70 శాతం మంది తెలిపారు.

	బాగానే ఉంది	బాగో లేదు
డ్రైవర్, కండక్టర్ల ప్రవర్తన ఎలా ఉంది?	76	24
బస్సుల్లో భద్రత ఉందా?	76.4	23.6
బస్సుప్రాంగణాల్లో పరిశుభ్రత, వేచి ఉండే ప్రాంతాలు, సీట్ల విషయంలో మీరు సంతృప్తి చెందారా?	54	46
తాగునీటి వసతి ఎలా ఉంది?	50.7	49.3
మరుగుదొడ్ల సౌకర్యవంతంగా ఉన్నాయా?	72	28

పరుగుల సాహిల్!



ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఆ యువకుడు పేద కుటుంబంలో జన్మించారు. కష్టాలకు ఎదురీదుతూ.. కన్నీటిని దిగమింగుతూ.. అథ్లెటిక్స్‌లో ముందుకు సాగుతున్నారు. అతడే ఏలూరు ఒకటో పట్టణం వంగాయగూడేనికి చెందిన సాహిల్ బాబు. ఈయన తండ్రి మణిబాబు, అమ్మ సులోచన రోజువారి కూలీలు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. పేదరికం అడ్డొచ్చినా.. చదువు కొనసాగిస్తూ.. క్రీడల్లో పతకాలు సాధిస్తున్నారు.

రికార్డు సాధించి..

పాఠశాల స్థాయిలో సాహిల్‌బాబు ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా మైదానంలోకి అడుగెట్టారు. పరుగులో అతడి ప్రతిభను గుర్తించిన.. 'ఈనాడు' లక్ష్య శిక్షకుడు దేవరపల్లి ప్రసాద్ అథ్లెట్‌గా మార్చారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు వేదికగా నిర్వహించిన అఖిల భారత జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో స్వర్ణం సాధించారు. ఆ పోటీల్లో 10.55 సెకన్లలో పరుగు పూర్తి చేసి. . రికార్డు సాధించారు.

అయిదు ఏళ్లుగా అవార్డులు

ఇప్పటి వరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయుల్లో 50కి పైగా పతకాలు సాధించారు. అయిదేళ్లుగా రాష్ట్ర ఉత్తమ అథ్లెట్‌గా అవార్డులు కైవసం చేసుకుంటున్నారు. ఒలింపిక్స్‌లో పతకమే లక్ష్యంగా కఠోర సాధన చేస్తున్నారు. 'అమ్మానాన్నలు, శిక్షకుడు ప్రసాద్, సహచరుల ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్నా. శ్రమిస్తే క్రీడల్లో ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. మరింత వెన్ను తట్టితే ఒలంపిక్స్‌లోనూ పతకం సాధిస్తా' అని సాహిల్‌బాబు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

తేలిన లెక్క

కొలిక్కి వచ్చిన యానిమేటర్ల అవకతవకలపై విచారణ

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులో డ్వాక్రా సంఘాల సభ్యులను ఇద్దరు యానిమేటర్లు బురిడీ కొట్టించి రూ.కోట్లల్లో స్వాహా చేసిన ఘటనపై అధికారులు చేపట్టిన విచారణ గురువారం సాయంత్రానికి కొలిక్కి వచ్చింది. 32 డ్వాక్రా సంఘాల సభ్యులకు సంబంధించి మొత్తం రూ.2.36 కోట్ల మేర అవకతవకలకు పాల్పడ్డట్లు లెక్క తేల్చారు. ఒక యానియేటర్ పరిధిలో 19 సంఘాల మహిళలకు చెందిన రూ.1.39 కోట్లు, మరో యానియేటర్ పరిధిలోని 13 సంఘాలకు సంబంధించి రూ.96 లక్షలు స్వాహా చేసినట్లు నిర్ధారించారు.

కొన్నేళ్లుగా సొంతానికి.. ఇప్పటికే మెప్మా అధికారులు వారిని విధుల నుంచి తొలగించారు. నమ్మిన డ్వాక్రా సంఘాల మహిళల అమాయకత్వం అవకాశంగా తీసుకుని కొన్నేళ్లుగా మోసగిస్తూ.. రూ.కోట్లలో నగదును సొంత అవసరాలకు వినియోగించుకున్న ఇద్దరు యానిమేటర్లపై శుక్రవారం బ్యాంకు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు మెప్మా జిల్లా అధికారి నానిబాబు తెలిపారు. ఇదిలా ఉంటే అవకతవకలు బయట పడినప్పటి నుంచి ఆకివీడులోని 676 డ్వాక్రా సంఘాల మహిళలు వారు రుణం తీసుకున్న వివిధ బ్యాంకుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. మరో పక్క మెప్మా, బ్యాంకు అధికారులు పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. తమకు న్యాయం చెయ్యాలని డ్వాక్రా మహిళలు విన్నవిస్తున్నారు.

సమీకృతం.. విజయ పథం!

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: 'ధైర్యే సాహసే లక్ష్మి' అన్నారు పెద్దలు. ఆ మాటను నిజం చేస్తూ.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వీడి.. పొలంబాట పట్టాడో యువకుడు. సమీకృత వ్యవసాయంతో.. ఆదాయం గడిస్తూ ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మన్ననలు అందుకున్నారు. ఉంగుటూరు మండలం వెల్లమిల్లికి చెందిన పరిమి రాజేంద్ర ప్రసాద్ ఇంజినీరింగ్ చదివారు. హైదరాబాదులోని కొన్నాళ్లు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశారు. అయిదేళ్లలో రెండు కంపెనీలు మారినా.. జీతం మాత్రం రూ.30 వేలు మించలేదు. ఈ రంగంలో ఎదుగుదల ఉండటం లేదని భావించి.. కొలువు వీడి సాగు బాట పట్టారు.

తండ్రి సూచనలతో.. మూస పద్ధతుల్లో కాకుండా వినూత్నంగా వ్యవసాయం చేయాలని తండ్రి సత్యనారాయణ చెప్పడంతో. . ప్రకృతి సాగుపై రాజేంద్ర ప్రసాద్ దృష్టి సారించారు. 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం సమీకృత వ్యవసాయాన్ని ప్రవేశపెట్టి.. కర్షకులను ప్రోత్సహించేందుకు రైతు సాధికారిక సంస్థ(ఆర్వైఎస్ఎస్) ద్వారా రూ.57,500 సాయం అందించింది. ఈ నగదుతో ఎకరా పొలాన్ని సమీకృత సాగుకు అనువుగా తవ్వించారు. 50 సెంట్లలో వరి, 25 సెంట్లలో చేపల చెరువు, మిగతా 25 సెంట్లలో గట్టు వేశారు.

సీఎం మన్ననలు పొందిన రైతు

ఏమయ్యా.. ఎకరా విస్తీర్ణంలో వరి, మత్స్య, కూరగాయల సాగు చేస్తున్నావు.. బాగుంది! ఇదే సాగును పదెకరాల్లో చేస్తావా? ఇలాగే కష్టపడి లాభాలు సాధిస్తావా? అంటూ ఈ నెల 1న ఉంగుటూరు మండలం నల్లమాడులో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. రైతు రాజేంద్రప్రసాద్‌ను ఆరా తీశారు.

దేశీయ సాగుకు ప్రాధాన్యం..

50 సెంట్లలో దేశవాళీ రకం కూజీ పటాలియా సాగుకు శ్రీకారం చుట్టారు. ఏడాదికి 30 బస్తాల(75 కిలోలు) దిగుబడి సాధించారు. ప్రైవేటు హేచరీస్‌లో శీలావతి, రూప్‌చంద్, బొచ్చు, దడ్డువాయి చేపల నారు కొనుగోలు చేసి పెంచుతున్నారు. నాలుగు వైపులా గట్ల మీద కూరగాయలు, ఆకుకూరలు, వివిధ రకాల పండ్ల మొక్కలు వేసి ఫలసాయం పొందుతున్నారు. సాగు ఆరంభంలో ఏటా రూ.70 వేలు లాభం వచ్చేదని.. ప్రస్తుతం రూ.2.30 లక్షలకు పైగా ఆదాయం వస్తోందని రాజేంద్ర ప్రసాద్ చెబుతున్నారు.

పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల్లో పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. సీట్లు పొందిన వారికి ఉపకులపతి కె.ధనంజయరావు ప్రవేశపత్రాలు అందజేశారు. 27 సీట్లకు కౌన్సెలింగ్‌లో 20 సీట్లు భర్తీ చేశామని రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు తెలిపారు. పరీక్షల నియంత్రణాధికారి ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ | అంతర్‌జిల్లా దొంగల ముఠా అరెస్టు | ఇంకా కావాలి నీరు ఆశల సాగుకు సన్నద్ధం 8లో

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

భక్తవత్సలా.. బస్టాండ్లలో ఇన్ని బాధలా!

భీమడోలు బస్టాండ్ ఆవరణలో సీసీ రోడ్డు కంకర తేలిన దృశ్యమిది. ఇక్కణ్నుంచి నిత్యం 250 బస్సు సర్వీసులు, 2 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. బస్సులెక్కేటప్పుడు, దిగేటప్పుడు ప్రయాణికుల కాళ్లకు రాళ్లు తగిలి గాయపడుతున్నారు. మరుగుదొడ్లు దెబ్బతిని.. దుర్వాసన వస్తోంది. బస్టాండ్ దేవస్థానం పరిధిలో ఉన్నప్పటికీ.. ఆర్టీసీ బస్సులు తిరుగుతుండటంతో.. వారే సీసీ రోడ్డు వేసుకోవాలని దేవస్థానం అధికారులు చెబుతున్నారు.

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల చిన తిరుపతిగా ఖ్యాతిగడించింది. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం నిత్యం వేలాది మంది తరలివెళ్తుంటారు. ఆర్టీసీ బస్సుల్లో వచ్చే భక్తులు ఎక్కువ శాతం మంది భీమడోలు బస్టాండ్‌కు చేరుకుంటారు. అక్కణ్నుంచి ద్వారకాతిరుమల వస్తుంటారు. ఇంతటి కీలకమైన ప్రయాణ ప్రాంగణాల్లో అసౌకర్యాలు రాజ్యమేలుతున్నాయి. ఏళ్లుగా సమస్యలు పేరుకుపోవడంతో ప్రయాణికులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్లలో సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని ఈఈ భాస్కర్ తెలిపారు.

ద్వారకాతిరుమల బస్టాండులో ప్రయాణికులు కూర్చొనేందుకు ఏర్పాటు చేసిన ఇనుప కుర్చీలు దెబ్బతిన్న చిత్రమిది. బస్టాండ్ ప్రాంగణంలో సీసీ రోడ్డు పక్కనే పిచ్చి మొక్కలు, తుప్పలు పెరిగిపోయాయి. రాత్రివేళ పాములు బస్టాండ్‌లోకి వచ్చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ప్రవేశ ద్వారం వద్ద వేగ నిరోధకాలు లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

28న కేంద్ర ఆర్థిక మంత్రి రాక!

నరసాపురం, న్యూస్‌టుడే: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 28న జిల్లాకు రానున్నట్లు తెలిసింది. ఆమె గతంలో దత్తత తీసుకుని అభివృద్ధి చేసిన పీయంలంకలో పర్యటించనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో సముద్రకోత నివారణకు ఆమె చేపట్టిన గోడనిర్మాణ పనులు, డిజిటల్ భవనాన్ని సందర్శించి అక్కడ నిరుద్యోగులకు అందుతున్న శిక్షణ పరిశీలిస్తారన్నారు. గ్రామంలో పలువురి ఇళ్లకు నూరుశాతం రాయితీపై ఏర్పాటు చేస్తున్న సౌరవిద్యుత్తు ప్యానళ్లు, విద్య అంశాలపై మంత్రి స్పష్టత ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

(c) eenadu

పేదరికమే నేపథ్యం
పట్టుదలే సామర్థ్యం

బీటెక్ చదివినా ప్రైవేటు కొలువు దక్కలేదు. అమ్మానాన్నలు కూలి పనులు చేస్తూ నన్ను చదివించారు. వారి కష్టం ఎంతో కదిలించింది. ఏదో ఒక ఉద్యోగం చేసి వారికి అండగా నిలవాలనుకున్నా. అదే సమయంలో కానిస్టేబుల్ నోటిఫికేషన్ వచ్చింది. కోచింగ్‌కు వెళ్లి చదువుకునే ఆర్థిక స్థోమత లేదు. పరీక్ష రాసి అంబేడ్కర్ స్టడీ సర్కిల్‌లో సీటు సాధించా. కానిస్టేబుల్ కొలువే లక్ష్యంగా చదివి ఉద్యోగ కలను సాకారం చేసుకోవటం ఆనందంగా ఉంది. **- చింతల సుధీర్‌బాబు, నాగేశ్వరపురం**

నాన్న తాపీ పనిచేసేవారు. అకాల మరణం చెందారు. కుటుంబ పోషణ భారం అమ్మపై పడింది. మా సొంతూరు టి.నరసాపురం మండలం అల్లంచెర్లరాజుపాలెం. అక్కడి నుంచి భీమవరం వెళ్లి డిగ్రీ చదువుకోవాలి. బస్‌పాస్‌కు అమ్మ మీదే ఆధారపడాల్సి వచ్చేది. 2018లో డిగ్రీ పూర్తి కాగానే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తుండగా కానిస్టేబుల్ నోటిఫికేషన్ పడింది. అమ్మ రెక్కల కష్టంతో కాకినాడలో కోచింగ్ తీసుకుని విజేతనయ్యా. కోర్టు వివాదాలు పరిష్కరించి పరీక్షలు పెట్టి ఉద్యోగమిచ్చిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఉంటా. **- చీకటి అజయ్‌బాబు**

ఈనాడు-ఏలూరు

ఏరంతా రెక్కాడితే కానీ డొక్కాడని బడుగు జీవుల పిల్లలు. ఎట్టకేలకు వారి శ్రమకు ఫలితం దక్కింది. కఠోర సాధనకు కొలువు వరించింది. జిల్లాలో కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన పలువురి కుటుంబ నేపథ్యాలు, వారి ప్రయత్నం స్ఫూర్తిదాయకం

నాన్న లేరు. సొంతిల్లు లేదు. అమ్మే అన్నీతానై చదివించింది. బీటెక్ సీటు భీమవరం కళాశాలలో వచ్చింది. అక్కడ వసతిగృహంలో ఉండి చదువుకునే స్థోమత లేక ఆర్టీసీ బస్సులో వెళ్లేవాణ్ని. అమ్మకు వచ్చే కూలి డబ్బులతో కుటుంబ పోషణే కష్టంగా ఉంది. 2022లో ఎంటెక్ పూర్తికాగానే పార్టుటైం ఉద్యోగం చేస్తుండగా కానిస్టేబుల్ నోటిఫికేషన్ వచ్చింది. అది రాసి ఎంపికైనందుకు ఆనందంగా ఉంది. **- మహబూబ్ బాషా, వంగాయగూడెం**

నాన్న పోలీసు శాఖలో చిరుద్యోగి. అమ్మ గృహిణి. 2022లో డిగ్రీ పూర్తి పూర్తికాగానే ఎస్సై నోటిఫికేషన్ పడింది. ఇంటర్వ్యూ దాకా వచ్చి వైఫల్యం చెందినా ఏమాత్రం నిరాశ చెందలేదు. కానిస్టేబుల్ నోటిఫికేషన్ రాగా అది రాసి ఎంపికయ్యా. ఎస్సై కావాలనేది లక్ష్యం. **- భూక్యా ప్రవీణ్, ఏలూరు**

కొల్లేరు అభయారణ్య హద్దులు నిర్ణయించాలి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కొల్లేరు అభయారణ్య హద్దులు నిర్ణయించాలని జేసీ అభిషేక్ గౌడ అన్నారు. ఈ హద్దుల నిర్ధారణపై సంబంధిత శాఖల అధికారులతో గురువారం కలెక్టరేట్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ కొల్లేరు అభయారణ్య పరిధిలోని మొత్తం 55 గ్రామాల్లో 77 వేల ఎకరాల భూమి ఉందని తెలిపారు. ఆయా గ్రామాల్లో హద్దులు నిర్ధారించాల్సి ఉండగా 44 గ్రామాల్లో పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన 11 గ్రామాల్లో హద్దుల నిర్ధారణ ప్రక్రియను 20 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. డీఆర్వో విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీశ్, నీటిపారుదల శాఖ ఎస్ఈ దేవప్రకాశ్ పాల్గొన్నారు.

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి



రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్‌సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్‌సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లోకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కులో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు.. www.ramojifilmcity.com లాగిన్ అవ్వండి.** కాల్ సెంటర్ నంబర్: **76598 76598**

21న జిల్లా నెట్‌బాల్ ఎంపిక పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నెట్‌బాల్ పురుషులు, మహిళల జట్ల ఎంపికలను ఈ నెల 21న భీమవరంలో నిర్వహిస్తామని నెట్‌బాల్ సంఘ జిల్లా కార్యదర్శి ఎన్.విజయలక్ష్మి తెలిపారు. బ్రౌనింగ్ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం 2 గంటలకు ఎంపికలు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 27, 28 తేదీల్లో రావులపాలెంలో జరిగే సీనియర్ రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు.

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
18వ రాత్రి 10గంటల సమయానికి	19న	20న
ధర్మప్పారావు నిలయం	114	118
తితిదే సత్రం	13	16
రాణి చిన్నమ్మారావు సత్రం	28	31
కాటేజీలు	28	28
బాలాజీ	07	07

సంప్రదించాల్సిన నంబర్లు:
90375 69891, 90375 67892
ఆన్‌లైన్ బుకింగ్ కోసం:www.aptemples.ap.gov.in

నూతనంగా ఎన్నికైన ఏపీ జేఏసీ జిల్లా కార్యవర్గం ప్రతినిధులు

హక్కుల సాధనకు ఉద్యమాలు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: హక్కుల సాధన కోసం ఉద్యమాలు నిర్మించాలని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. భీమవరంలో గురువారం జరిగిన ఆ సంఘం జిల్లా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఫిబ్రవరి 5న వేలాది మందితో నిర్వహించబోయే అమరావతి జేఏసీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వీవీ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా అల్లం నారాయణ, కోశాధికారిగా కనకారావుతో పాటు జిల్లా మహిళా కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. వారిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రమేశ్, పేర్రాజు, విజయలక్ష్మి, ఆంజనేయకుమార్ పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష రుసుం గడువు పెంపు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలకు రుసుము చెల్లించడానికి రూ.500 అపరాధ రుసుముతో ఈ నెల 19, 20 వరకు అవకాశం ఉందని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. రెండ్రోజుల గడువును సద్వినియోగం చేసుకోవాలని గురువారం ప్రకటనలో కోరారు.

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

ఏపీనిట్ (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరికీ అప్రమత్తత అవసరమని ఏపీనిట్ సంచార్ మిత్ర నోడల్ అధికారి, ఈసీఈ విభాగాధిపతి నరసింహారావు బసవత సూచించారు. ఏపీనిట్‌లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం, కేంద్ర ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏపీ టెలికం శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.రవి శంకర్ ఆదేశాల మేరకు సైబర్ విజిలెన్స్-ఏఐ, 'క్వాంటమ్ యుగంలో పెరుగుతున్న మోసాలకు వ్యతిరేకంగా రక్షణ' అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో సందేశాలు, లింకులు చరవాణులకు పంపుతున్నారు. పొరపాటున వాటిని క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలోని సొమ్మును ఖాళీ చేస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ఎంత అవసరమో అంతే వినియోగించుకోవాలని సూచించారు. సంచార్ మిత్రగా ఎంపికైన విద్యార్థులు కె.వి.ఎస్.చైతన్య ప్రతాప్, కె.వెంకట రాజీవ్ రెడ్డి, జి.ధీరజ్ మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలను చైతన్యపరిచేందుకు చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆచార్యులు పాల్గొన్నారు.

పాల్గొన్న విద్యార్థులు, ఆచార్యులు

విజయవంతంగా ధాన్యం సేకరణ: జేసీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేసి ధాన్యం కొనుగోళ్లను పూర్తిగా విజయవంతం చేయాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. సంబంధిత శాఖల అధికారులతో ఆ అంశంపై గురువారం తన ఛాంబర్ నుంచి గూగుల్ మీట్ నిర్వహించారు. ధాన్యం సొమ్ము 48 గంటల్లో రైతుల ఖాతాల్లోకి జమ చేయాల్సిందేనన్నారు. కొన్ని మిల్లుల వద్ద ట్రక్‌షీట్లు ఆలస్యమవుతున్నట్లు ఫిర్యాదులొచ్చాయని, అవి రాకుండా చూడాలన్నారు. టోల్‌గేట్ దాటి వేరే ప్రాంతాలకు ధాన్యాన్ని పంపాల్సి వస్తే మిల్లర్లు ముందుగానే మాకు తెలియజేయాలని సూచించారు.

నేత్రపర్వంగా శ్రీవారి గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి గ్రామోత్సవం గురువారం నేత్రపర్వంగా జరిగింది. ధనుర్మాసం సందర్భంగా తొలుత స్వామి, అమ్మవార్లను తొళక్కం వాహనంపై ఉంచి ప్రత్యేకంగా అలంకరించారు.

అనిశా డీఎస్పీ బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరించిన కృష్ణారావు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అవినీతి నిరోధక శాఖ(అనిశా) ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా డీఎస్పీగా జీవీ కృష్ణారావు బాధ్యతలు స్వీకరించారు. 1991 బ్యాచ్‌కి చెందిన ఆయన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎస్సైగా పనిచేశారు. తర్వాత చింతలపూడి, పెరవలి పోలీస్ స్టేషన్లలో పనిచేసి ఉద్యోగోన్నతిపై పాలకొల్లు, ఏలూరు ఇంటెలిజెన్స్ కార్యాలయంలో, జిల్లా క్రైమ్ రికార్డ్ బ్యూరోలో పనిచేశారు. 2020లో డీఎస్పీగా ఉద్యోగోన్నతి పొంది ఏలూరు ఇంటెలిజెన్స్ కార్యాలయంలో పనిచేశారు. ఏలూరు నుంచి పాలకొండ ఎస్డీపీవోగా, ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో డీఎస్పీగా పనిచేశారు. అక్కడి నుంచి ఏలూరు అనిశా డీఎస్పీగా బదిలీపై వచ్చారు.

రాష్ట్ర మహాసభల విజయవంతానికి పిలుపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏపీ ఐకాస అమరావతి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక రెవెన్యూ భవన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ ఐకాస అమరావతి రాష్ట్ర మహాసభలను వచ్చే ఏడాది ఫిబ్రవరి 5న విజయవాడలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

24 కాసుల బంగారు ఆభరణాల చోరీ

దెందులూరు, న్యూస్‌టుడే: దెందులూరులోని ఓ ఇంట్లో జరిగిన చోరీలో 24 కాసుల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దెందులూరుకు చెందిన మాధవి తన సోదరికి చెందిన రెస్టారెంట్‌లో పని చేస్తోంది. తన సోదరి వద్ద ఆరోగ్యం బాగోలేక ఉంటున్న తండ్రిని చూసేందుకు ఈ నెల 13న వెళ్లింది. మరుసటి రోజు రెస్టారెంట్‌లో పని ముగించుకొని ఇంటికి వెళ్లే సరికి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లో బీరువా తాళాలు పగలగొట్టి 24 కాసుల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. మాధవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

18 కిలోల గంజాయి స్వాధీనం

ఏలూరు (గ్రామీణ), న్యూస్‌టుడే: రైల్లో తనిఖీల్లో భాగంగా 18 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈగల్ ఐజీ ఆర్.కె.రవికృష్ణ, ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ ఆదేశాల మేరకు ఈగల్ పోలీసులు, జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా గురువారం ఒడిశా నుంచి వచ్చిన రైలును ఏలూరు స్టేషన్‌లో తనిఖీ చేశారు. ఈ తనిఖీలో 18 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని జీఆర్పీ అధికారులకు అప్పగించారు. ఈ తనిఖీలో ఈగల్ ఆర్ఎస్సై బి.ఉదయభాస్కర్, వన్ టౌన్ ఎస్సై సీహెచ్‌కే.దుర్గాప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

వన్‌టౌన్ భీమవరం బ్రాంచ్, డి.నెం.23-2-36, త్యాగరాజ భవన్ వీధి, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534201.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీత: మెస్సర్స్ సమతం బిల్డర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్, డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ – 534202. **మేనేజింగ్ పార్ట్‌నర్స్: 1. శ్రీ సమతం వెంకట రామకృష్ణ సుబ్రహ్మణ్యం (లేటు),** డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 534202. **2. శ్రీ సమతం హేమంత్ సంతోష్ కుమార్,** డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 534202. **3. శ్రీమతి సమతం కోటి సూర్య కుమారి,** డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 534202. **4. శ్రీ బోనం శ్రీనివాసరావు,** డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 534202. **హామీదారులు: 1. శ్రీ సమతం వెంకట రామకృష్ణ సుబ్రహ్మణ్యం,** ప్రాతినిధ్యం వహిస్తున్న వారి లీగల్ వారసురాలు **శ్రీమతి సమతం కోటి సూర్య కుమారి,** డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 534202. **2. శ్రీ సమతం వెంకట రామకృష్ణ సుబ్రహ్మణ్యం,** ప్రాతినిధ్యం వహిస్తున్న వారి లీగల్ వారసుడు **శ్రీ సమతం హేమంత్ సంతోష్ కుమార్,** డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 534202. **3. శ్రీమతి సమతం కోటి సూర్య కుమారి,** డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 534202. **4. శ్రీ బోనం శ్రీనివాసరావు,** డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 534202. **5. శ్రీ సమతం హేమంత్ సంతోష్ కుమార్,** డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 534202.

విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, వన్‌టౌన్ భీమవరం బ్రాంచ్, భీమవరం మీకు మంజూరు చేసిన ఆర్థిక సహాయం- (ఓవర్ డ్రాఫ్ట్ ఖాతా నెం. 7537050000006, టెర్మ్‌లోన్ ఖాతా నెం. 75370600000701, టెర్మ్‌లోన్ ఖాతా నెం. 75370600001527 & టెర్మ్‌లోన్ ఖాతా నెం. 75370600003583) యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.03-12-2025**న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు నోటీసు తిరిగి వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.29-11-2025** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఏ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **తేది.30.11.2025** నాటికి **రూ.2,27,40,763.25/-** (అక్షరాల రెండు కోట్ల ఇరవై ఏడు లక్షల నలభై వేల ఏడు వందల అరవై మూడు రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) + **తేది.30.11.2025** నుండి ఇంకా వర్తించని వడ్డీ+విధించని వడ్డీ, ఛార్జీలు, ఇతర ఖర్చులు, మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తుల వివరములు:

ఆస్తి నెం.1:- పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం సబ్-డిస్ట్రిక్ట్, గునుపూడి గ్రామం, భీమవరం మున్సిపల్ కార్పొరేషన్ / గ్రామ పంచాయితీ ఏరియా వద్ద సమీప డోర్ నెం.9-4-13, ఆర్.ఎస్.నెం.583 & 584 లోని 2251 చ॥గ॥లు లేదా 1881.83 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : ఇతరుల స్థలం, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : బిహెచ్.వి. సత్యనారాయణ రాజు గారి స్థలం, **దక్షిణం** : బిహెచ్.వి సత్యనారాయణ రాజు మరియు కె. ఆదియ్య గార్ల స్థలం.

ఆస్తి నెం.2:- పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం సబ్-డిస్ట్రిక్ట్, గునుపూడి గ్రామం, భీమవరం మున్సిపల్ కార్పొరేషన్ / గ్రామ పంచాయితీ ఏరియా వద్ద సమీప డోర్ నెం.9-4-13, ఆర్.ఎస్.నెం.583 & 584 లోని 2020 చ॥గ॥లు లేదా 1638.72 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : ఇతరుల స్థలం, **పడమర** : కట్టమూరి ఆదియ్య మరియు ఇతరుల స్థలం, **ఉత్తరం** : బిహెచ్.వి. సత్యనారాయణ రాజు గారి స్థలం, **దక్షిణం** : ఇతరుల స్థలం.

ఆస్తి నెం.3:- పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం సబ్-డిస్ట్రిక్ట్, గునుపూడి గ్రామం, భీమవరం మున్సిపల్ కార్పొరేషన్ / గ్రామ పంచాయితీ ఏరియా వద్ద సమీప డోర్ నెం.9-4-13, ఆర్.ఎస్.నెం.583 & 584 లోని 2251 చ॥గ॥లు లేదా 1881.83 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : ఇతరుల భూమి, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : అల్లు ప్రసాద్ మరియు ఇతరుల స్థలం, **దక్షిణం** : బిహెచ్.వి సత్యనారాయణ రాజు గారి స్థలం.

ఆస్తి నెం.4:- పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం సబ్-డిస్ట్రిక్ట్, భీమవరం మున్సిపల్ కార్పొరేషన్ / గ్రామ పంచాయితీ ఏరియా వద్ద, శ్రీరామపురం గ్రామం ఆర్.ఎస్.నెం.95/5ఏ, డి.నెం.27-11-10/6, 750 చ॥అ॥లు, 56 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో ది భీమవరం కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, నెం.477, బ్లాక్-సి, ఫ్లాట్ నెం.20 నందు గల "శ్రీ మాతా నిలయం" అపార్ట్‌మెంట్ 3వ అంతస్తు నందు 1293.75 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా మరియు 1035 చ॥అ॥ల కార్పెట్ ఏరియాతో ఉన్న సి-బ్లాక్, నివాస అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.20 యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : ఆర్‌జి సత్య సాయి రామ్ & ఇతరుల స్థలం – 68'-00" అ॥లు, **పడమర** : రాజా వీధి – 66'-9" అ॥లు, **ఉత్తరం** : రాజా వీధి – 66'-9" అ॥లు, **దక్షిణం** : దండు రామరాజు గారి స్థలం – 44'-86" అ॥లు.,

తేది : 03-12-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : భీమవరం బ్యాంక్ ఆఫ్ బరోడా

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: అంతర్ జిల్లా దొంగల ముఠాను తడికలపూడి పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ మేరకు జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏఎస్పీ సుస్మిత వివరాలు వెల్లడించారు. కొయ్యలగూడెం మండలం మంగపతిదేవి గ్రామం, యర్రంపేట గ్రామాలకు చెందిన జువ్వ సురేశ్, నేకూరి ప్రదీప్‌కుమార్, పోలు పాము కల్యాణ్‌లతోపాటు కడియం మండలం జేగూరుపాడు గ్రామానికి చెందిన మంగళగిరి శ్రీనులు కలిసి ముఠాగా ఏర్పడి గత కొంత కాలంగా జిల్లాలో నేరాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే ఈ నెల 14న రాత్రి కామవరపుకోట మండలం వీరిశెట్టిగూడేనికి చెందిన సూరం జయరాజు ద్విచక్ర వాహనంపై ఏలూరు వెళ్లి తిరిగి వస్తుండగా.. తడికలపూడి గ్రామ శివారు వద్దకు వచ్చేసరికి అతడి ద్విచక్ర వాహనాన్ని నలుగురు వ్యక్తులు అడ్డగించడంతోపాటు చాకుతో బెదిరించి రూ.20 వేలు దోచుకుని అక్కడి నుంచి పరారయ్యారు. దీనిపై జయరాజు 16 తేదీన తడికలపూడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. దర్యాప్తులో భాగంగా ఎస్సై చెన్నారావు తన సిబ్బందితో జంగారెడ్డిగూడెం పట్టణం శివారులోని చెక్‌పోస్టు వద్ద బుధవారం వాహన తనిఖీలు చేపట్టారు. అదే సమయంలో 3 ద్విచక్ర వాహనాలపై వస్తున్న నలుగురు అనుమానితులను అదుపులోనికి తీసుకున్నారు. కాగా నిందితులు దారికాచి నగదు దోచుకున్న కేసుతో పాటు అనంతపల్లి, తడికలపూడి, ద్వారకాతిరుమల పోలీస్‌స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని చెప్పారు. దీంతో నిందితుల వద్ద నుంచి రూ.16 వేలు నగదు, 3 ద్విచక్రవాహనాలు, ఓ ట్రాక్టర్, ఓ ట్రాలీతోపాటు ఓ చాకును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సీఐ సుభాశ్, జంగారెడ్డిగూడెం, తడికలపూడి ఎస్సైలు వీరప్రసాద్, చెన్నారావు, ఏఎస్సై సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను చూపుతూ వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ

కాంక్రీట్ గట్టితనంపై పరీక్షలు

పోలవరం, న్యూస్‌టుడే: కేంద్ర జలసంఘంలోని మట్టి, రాయి పరిశోధన కేంద్రం నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు రవి అగర్వాల్, లలితకుమార్ సోలంకిలు గురువారం పోలవరం ప్రాజెక్టులో పనులను పరిశీలించారు. ప్రాజెక్టులో ప్రధానమైన డయాఫ్రంవాల్ నిర్మాణంలో వినియోగిస్తున్న కాంక్రీట్‌లోని గట్టితనంపై పరీక్షలు నిర్వహించారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా వచ్చిన శాస్త్రవేత్తలు తొలుత డీవాల్ నిర్మాణ ప్రాంతానికి వెళ్లి అక్కడ జరుగుతున్న కాంక్రీట్ పనులు పరిశీలించారు. అనంతరం కాంక్రీట్ నమూనాలు సేకరించి ప్రాజెక్టులోని ప్రయోగశాలకు తీసుకెళ్లి గట్టితనంపై పరీక్షలు నిర్వహించారు. వారి వెంట ఈఈ డి.శ్రీనివాసరావు, డీఈ నిర్మలకుమారి, మేఘా ఇంజినీరింగ్ సంస్థ పీఎం పి.మురళీ తదితరులున్నారు.

డయాఫ్రంవాల్ నిర్మాణంలో వినియోగిస్తున్న కాంక్రీట్‌కు పరీక్షలు చేస్తున్న శాస్త్రవేత్తలు

88 మంది గైర్హాజరు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని 6 పరీక్షా కేంద్రాల్లో గురువారం జరిగిన టెట్ పరీక్షకు 88 మంది గైర్హాజరయ్యారని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. మొత్తం 802కు 714 మంది హాజరయ్యారని ఒక ప్రకటనలో తెలిపారు.

భీమడోలు ఠాణా రైటర్‌పై సస్పెన్షన్ వేటు

భీమడోలు, న్యూస్‌టుడే: క్రమశిక్షణ చర్యల్లో భాగంగా భీమడోలు పోలీసు ఠాణాలో రైటర్‌గా పని చేస్తున్న డి.శ్రీనివాసరావుపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు ఎస్పీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చాయని ఎస్.ఐ. మదీనా బాషా తెలిపారు. కురెళ్లగూడెం గ్రామానికి చెందిన భార్యాభర్తల కేసులో శ్రీనివాసరావు దురుసుగా వ్యవహరించగా భర్త ఆత్మహత్య యత్నానికి దారితీసినట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో పాటు ఆయన అవినీతికి పాల్పడినట్లు పోలీసు ఉన్నతాధికారులకు కొందరు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావును తొలుత వీఆర్‌లో ఉంచారు. తాజాగా ఆయనపై సస్పెన్షన్ వేటు పడింది.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -123 రిటైల్ ధర 150 చికెన్ విత్ స్కిన్ - 218, చికెన్ స్కిన్‌లెస్ - 248.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, 149, 160 చికెన్ విత్ స్కిన్ - 266 చికెన్ స్కిన్‌లెస్ - 276.

హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శనలో 65 స్టాళ్లు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలం రుస్తుంబాదలోని అంతర్జాతీయ లేసు ట్రేడ్ సెంటర్‌లో ఈ నెల 20 నుంచి 24 వరకు నిర్వహించే హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భారతీయ హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ సభ్యుడు కల్వకొలను నాగతులసీరావు, ఈడీ రాకేశ్ శర్మ కోరారు. లేసు ట్రేడ్ సెంటర్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ (న్యూ దిల్లీ) ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రదర్శనలో దేశంలోని 15 రాష్ట్రాలకు చెందిన 65 స్టాళ్లు ఏర్పాటు చేస్తామన్నారు. క్రిస్మస్, సంక్రాంతి పండగలను దృష్టిలో పెట్టుకుని హస్తకళల వస్తు ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. ఉమ్మడి పశ్చిమ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల స్థాయిలో ఏర్పాటు చేసే ఈ ప్రదర్శనకు పలు రాష్ట్రాలతో పాటు ముంబయి, దిల్లీ మహానగరాల నుంచి లేసు ఉత్పత్తుల కొనుగోలు దారులు, ఉత్పత్తిదారులను ఆహ్వానించామన్నారు. ఈ ప్రదర్శనను ఈ నెల 20న కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ప్రారంభిస్తారన్నారు. సమావేశంలో లేసు ఎగుమతిదారులు కల్వకొలను తాతాజీ, అడ్డగళ్ల బాబు, కావలి నాని, టి.నటేశ్‌కుమార్, ఈపీసీహెచ్ సబ్ కమిటీ సభ్యులు అడ్డగళ్ల సాయిబాబా, కల్వకొలను రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

ఇంకా కావాలి నీరు
ఆశల సాగుకు సన్నద్ధం

ఉండి, న్యూస్‌టుడే: ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ఖరీఫ్ పంట ఒడ్డుకు చేరిన చోట్ల రబీ సాగుకు రైతన్న పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతున్నాడు. నారు మడులు పోసుకుంటునే చేలు దమ్ము చేస్తున్నారు. దీంతో సాగునీటి అవసరాలు అన్ని చోట్లా పెరుగుతున్నాయి. పశ్చిమ, మధ్య, తూర్పు డెల్టాలకు ఈనెల 12న 10 వేల క్యూసెక్కుల నీరివ్వగా.. గురువారం 12,600 క్యూసెక్కులకు పెంచి విడుదల చేస్తున్నారు. కాలువల శివారు, మెరక భూముల్లోనూ రబీ ముందుకెళ్లాలంటే నీటి విడుదలను మరింతగా పెంచాలని సాగుదారులు డిమాండ్ చేస్తున్నారు.

ఎక్కడి నుంచి నీరొస్తుందంటే..

పూర్వ ఉభయగోదావరి జిల్లాల్లో 8,96,507 ఎకరాల ఆయకట్టు విస్తీర్ణంలో సాగుకు 86.04 టీఎంసీలు నీరు అవసరం. తాగునీటికి మరో 7.22లతో కలిపి మొత్తంగా 93.26 టీఎంసీలు ఉండాలి. సీలేరు నీటి లభ్యత 43.910 టీఎంసీలు ఉండొచ్చు. పోలవరం ప్రాజెక్టు క్రస్ట్ లెవెల్ వరకూ 20 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. గోదావరిలోకి నీటి లభ్యత 9.45 టీఎంసీలు రావొచ్చు. మొత్తంగా చూస్తే 73.36 టీఎంసీలుంటాయి. మిగిలిన 19.90 టీఎంసీల నీటిని సీలేరు బైపాస్ నుంచి పొందేందుకు ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని అధికారులు పేర్కొన్నారు.

పశ్చిమ డెల్టాలో ఇలా..

అధిక వర్షాలతో ఖరీఫ్ పంట దిగుబడులు పడిపోయి రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారు. ఈ దశలో రబీపై ఆశలు పెరుగుతున్నాయి. గత మూడు, నాలుగు రోజుల నుంచే కాలువలకు నీటి విడుదలను పెంచారు. పశ్చిమ డెల్టాలో 5.29 లక్షల ఎకరాలకు 4.60 లక్షల ఎకరాలకు నీరందించనున్నారు. ప్రస్తుతం 6,000 క్యూసెక్కులిస్తుండగా.. దాన్ని 6,500 క్యూసెక్కులకు పెంచితే శివారు ప్రాంతాల్లోనూ రబీ సాగు త్వరగా పూర్తవుతోందని సాగుదారులు అభిప్రాయపడుతున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BEAUTY & PERSONAL CARE

సౌత్‌కొరియాయొక్క హెల్త్&బ్యూటీకు సంబంధించిన ట్రైనింగ్ ఇప్పించబడును. ఏమీ పెట్టుబడి కాకుండా బిజినెస్‌కు సపోర్ట్ చేయబడును 10AM to 6 PM. 77804 56812.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, Kanakam Sai mounika w/o kanakam chiranjeevi have changed my name from Dadige sai mounika to Kanakam sai mounika vide affidavit.

JOBS

WANTED Accountant with Multimedia Knowledge Hiring Male Accountant with Tally & Multimedia Knowledge. B.Com./M.Com. for Saraswathi Vidyalai, Prathipadu, Pentapadu Mandal. Cont: 96036 45678.

దక్షిణ భారతదేశంలో ప్రముఖ చేపల రొయ్యల మందుల తయారీ ISO సర్టిఫైడ్ కంపెనీకి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, కైకలూరు, అమలాపురం, ఆకివీడు, గణపవరం హెడ్‌క్వార్టర్స్‌గా మా ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుటకు అనుభవంగల పురుష అభ్యర్థులు కావలెను. లోకల్‌వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం&అలవెన్సులు కలవు. 2వీలర్ తప్పనిసరి. సంప్ర॥ అల్ట్రాటెక్ మినరల్స్, గుంటూరు. మెయిల్: ultratechminerals@gmail.com. Ph: 95733 08158. గమనిక: ఆక్వా రంగంలో అనుభవం కల్గిన అభ్యర్థులు మాత్రమే సంప్ర.

మదర్ హోంకేర్ సర్వీస్: Hyd. లేడీ టెలికాలర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, 2వీలర్ లైసెన్స్ కల్గి తెలుగు, హిందీ, ఇంగ్లీష్ తెలిసిన 40సం॥ వారు కావలెను. జీ: 18-20K. భో+వసతి. ✆ 9618300688, 9666314488

తణుకులో వర్క్‌చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, ఆటోక్యాడ్ సివిల్ ఇంజినీర్స్ కావలెను. సెల్: 91601 52999, 88867 81226.

MARKETING/ SALES

కైకలూరులో చేపల మేత తయారీ మిషన్స్ సేల్స్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర. Cell No: 99899 88993.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.75 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

భీమవరం

●భీమవరం ●ఉండి

పేరు మంచినీటి చెరువు..
తీరు పశువుల మడుగు

అధ్వానంగా గాలిబ్ తటాకం

ఆకివీడు, న్యూస్‌టుడే: మంచినీటి చెరువుల నిర్వహణ అధ్వానంగా మారింది. ఆకివీడు నగర పంచాయతీ పరిధిలో నివసిస్తున్న సుమారు 45 వేల మంది ప్రజలకు కుళాయిల ద్వారా తాగు నీటిని సరఫరా చేయడానికి గాలిబ్ చెరువు, భుజబలరాయుడు, సమ్మర్ స్టోరేజ్, ఆనాల, ధర్మాపురం అగ్రహారం చెరువుల్లోని నీటిని వినియోగిస్తున్నారు. అయితే కనీసం చెరువుల్లో పూర్తిస్థాయిలో నీటిని నింపే ప్రక్రియ సక్రమంగా చేయడం లేదు.

ఇనుప కంచెలూ లేవు.. ఉన్న 5 చెరువుల్లో పెద్దదైన సుమారు 15 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గాలిబ్ చెరువులో నీరు ప్రస్తుతం అడుగంటింది. ఈ చెరువులో నీటిని 6 వార్డుల ప్రజలకు సరఫరా చేస్తున్నారు. చెరువు నిండా తామరాకులు నిండి ఉన్నాయి. నీరు తగ్గడంతో ఆకులు ఎండిపోయి నీరు కలుషితమవుతున్నాయి. అలాగే మిగిలిన చెరువుల్లోనూ ముందస్తుగా పరిశీలించి నీటిని నింపడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే మొత్తం అయిదు చెరువుల చుట్టూ కనీసం ఇనుప కంచె కూడా లేదు. దీంతో పశువులు చెరువుల్లో దిగుతున్నాయి. ఈ విషయమై కమిషనర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ.. వెంటనే మంచినీటి చెరువుల్లో నీటితో నింపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల చుట్టూ రక్షణ ఏర్పాట్లు చేస్తామన్నారు.

పట్టుబట్టి.. బహుమతి గెలిచి..

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను భీమవరంలోని డీఎన్నార్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం నిర్వహించారు. క్విజ్ పోటీలో బి. జ్యోత్స్న శశి ప్రియాంక(9వ తరగతి), కె.లోకేశ్వరి(9వ తరగతి), సీహెచ్ హనితశ్రీ(7వ తరగతి) ప్రతిభ కనబరచగా. బహుమతులను పాఠశాల కరస్పాండెంట్ కె.రామకృష్ణంరాజు అందజేశారు. ప్రిన్సిపల్ ఆర్.వరప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ సీహెచ్ నిర్మలకుమారి పాల్గొన్నారు.

విజేతలతో కరస్పాండెంట్ రామకృష్ణంరాజు

పస్తుల సాగరం పురపాలకోన్నత పాఠశాలలో ఐ. హరిణీ(7వ తరగతి), ఎం.సుధీర్(9వ తరగతి), ఐ. సురేష్(9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా.. బహుమతులను హెచ్.ఎం ఎస్.సునీత, ఉపాధ్యాయులు అందజేశారు.

శాంతి సందేశాన్ని ప్రజలకు చేరవేయండి

ఉండి, న్యూస్‌టుడే: ఏసు క్రీస్తు అందించిన శాంతి సందేశాన్ని ప్రజలందరికీ చేరవేయాలని యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (యూపీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి మేడిద జాన్సన్ పిలుపునిచ్చారు. చెరుకువాడలోని చర్చ్ ఆఫ్ క్రైస్ట్‌లో యూపీఎఫ్ కుటుంబసభ్యుల క్రిస్మస్ వేడుకలు గురువారం నిర్వహించారు. మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సోడదాసి పీటర్, ములపర్తి యోనాతాను, కోశాధికారి జయరాజు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జాన్సన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

జాన్సన్‌ను సత్కరిస్తున్న పాస్టర్లు

మొక్కల తొలగింపు

ఉండి, న్యూస్‌టుడే: ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై మొలకెత్తుతున్న పిచ్చిమొక్కలు, ఇతర వ్యర్థాలను అధికారులు ఎట్టకేలకు తొలగించారు. 'అక్కడ నిర్లక్ష్యం మొలకెత్తుతోంది' శీర్షికన 'ఈనాడు'లో నవంబరు 30న ప్రచురితమైన వార్తకు ఆ శాఖ అధికారులు స్పందించి పనులు చేయించారు.

ఇంటర్ పరీక్షల సంస్కరణలపై అవగాహన

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షల-2026లో ప్రవేశపెట్టిన నూతన సంస్కరణలపై అవగాహన కార్యక్రమాన్ని భీమవరం డీఎన్నార్ కళాశాలలో గురువారం నిర్వహించారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జి.ప్రభాకరరావు పర్యవేక్షణలో జి. నరసింహారావు రిసోర్సుపర్సన్‌గా వ్యవహరించారు. సిలబస్, ఎలక్టివ్ సబ్జెక్టు విధానం, అదనపు(6వ) సబ్జెక్టు నిబంధనలు, ప్రశ్నాపత్రం రూపకల్పన, జవాబు పత్రం బుక్‌లెట్ వినియోగంపై వివరించారు.

అందుబాటులో 250 టన్నుల యూరియా

ఉండి, న్యూస్‌టుడే: రబీ సాగుకు 250 టన్నుల యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ తెలిపారు. వాండ్రం, పెదపుల్లేరు గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించి రైతులతో మాట్లాడారు. ఖరీఫ్ పంట ఇప్పటివరకు 20,500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఆర్‌ఎస్‌కేల ద్వారా కొనుగోలు చేశామన్నారు. మరో లక్ష గోనె సంచులు అందుబాటులో ఉంచామన్నారు. రబీ సాగుకు అవసరమైన ఎరువులు సిద్ధంగా ఉన్నాయని, రైతులెవ్వరూ ఆందోళన చెందొద్దని సూచించారు. నారుమడి దశలోనే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీపీఏలు సూర్యకళ, శిరీష పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న శ్రీనివాస్

చూశారు.. చక్కదిద్దారు..

● గంటల వ్యవధిలో పలు సమస్యల పరిష్కారం
● 'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: శివారు ప్రాంతాలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా ఉండాలని కమిషనర్ కె. రామచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో 'వాక్‌విత్ కమిషనర్' కార్యక్రమాన్ని దుర్గాపురంలో గురువారం నిర్వహించారు. పురపాలక వివిధ విభాగాల అధికారులను వెంటబెట్టుకుని పలు వీధుల్లో పరిశీలించారు. స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సమస్యలను గంటల వ్యవధిలో కొన్నింటిని పరిష్కరించారు. డీఈ శ్రీనివాసు, ఏఈ సురేంద్ర, శరత్, టీపీవో పార్థసారథి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.వి.రమణ పాల్గొన్నారు.

దుర్గాపురంలో పర్యటిస్తున్న రామచంద్రారెడ్డి

గుర్తించినవి ఇవే..
● శివారు ప్రాంతాలకు నీటి ఇబ్బందులు
● డ్రెయిన్ల పక్కన గడ్డి, ముళ్ల చెట్లు ఉండటం ● విద్యుత్తు స్తంభాలకు అడ్డుగా తీగలు ● రహదారులపై ఆక్రమణలు ● డ్రెయిన్లలో పూడిక, చెత్త ● కుళాయి కనెక్షన్లు ఇంటింటికీ లేకపోవడం

వెంటనే స్పందించి.. కమిషనర్ పర్యటన అనంతరం శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ పర్యవేక్షణలో డ్రెయిన్లను వెంటనే శుభ్రం చేశారు. అదనంగా ట్యాంకర్లతో నీటిని సరఫరా చేశారు. రహదారులపై చెత్తను తొలగించారు. రహదారులు ఆక్రమించిన వారికి నోటీసులతో పాటు విద్యుత్తు స్తంభాలకు ఉన్న కేబుల్ తీగల విషయమై అధికారులతో కమిషనర్ రామచంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

ఉండి, న్యూస్‌టుడే: ? చెరువుగట్టుపాలెంలోని సమీపంలో ఉండి ప్రధాన పంట కాలువలో తూడు, గుర్రపు డెక్క అల్లుకుపోయి సాగునీటి పారుదల వ్యవస్థకు అవరోధంగా మారాయి.
- కోటేశ్వరరావు, చెరువుగట్టుపాలెం
✔ ఆ కాలువను పరిశీలించి అవరోధాలుంటే తొలగించి, సమస్య పరిష్కరిస్తాం.
- ఫణిశంకర్, ఏఈ, జలవనరులశాఖ

కరాటేలో మెరిసిన చిన్నారులు

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలం పెనుమంచిలి ఉన్నత పాఠశాల చిన్నారులు చిట్టి చేతులతో గట్టి కరాటే పంచ్‌లే ఇస్తున్నారు. వీరంతా ఎనిమిదో తరగతి చదువుతున్నారు. తణుకు ఎస్‌కెఎస్‌డీఎస్ మహిళా కళాశాలలో వారం రోజుల కిందట నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పెనుమంచిలికి చెందిన నలుగురు చిన్నారులు బంగారు పతకాలు సాధించారు. పెనుమాక తులసీ జాస్మిన్, చామన నవ్యశ్రీ, పుప్పాలపు దీక్షిత కుమితే విభాగంలో, బీటెలా కీర్తన కట్టా విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణాలు సాధించారు.

అందజేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

12 మందికి నియామక పత్రాలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం, వీరవాసరం మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకులను నియమించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాలను 12 మందికి ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అందజేశారు. సీడీపీవో టి.కె.వి.లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనాలు నిర్వహించడం అభినందనీయం..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఈ నెల 25న భీమవరంలోని శ్రీకృష్ణదేవరాయ కల్యాణ మండపంలో నిర్వహించే హిందూ సమ్మేళనం ఆహ్వాన పత్రికను నిర్వాహకులు గురువారం ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.

రోజూ ఇంతే.. చెత్త తొలగదంతే!

ఉండిలో చెత్త తొలగింపు పనులు సక్రమంగా జరగడం లేదనేందుకు ఈ చిత్రమే నిదర్శనం. అక్కడక్కడ చెత్త పడవేసిన ప్రాంతంలోని నివాసిత ప్రజల కోసం ఏర్పాటు చేసిన చెత్త కుండీలు పూర్తిగా నిండి కనిపిస్తున్నాయి. ఉండి తోట, ఎన్నార్పీఅగ్రహారం, మహదేవపట్నం గ్రామాల వైపు రాకపోకలు సాగించేందుకు అక్కడక్కడ వద్ద భరించలేని దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై ఉండి పంచాయతీ అభివృద్ధి అధికారి అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, ఉండి**

విద్యా హక్కు చట్టంలో సవరణలు చేయాలి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యా హక్కు చట్టంలో అర్హత, నిబంధనల సెక్షన్ 23(2)ను సవరించాలని యూటీఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. ఆ మేరకు కలెక్టరేట్ వద్ద గురువారం ధర్నా చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి. గోపీమూర్తి తదితరులు మాట్లాడారు. విద్యాశాఖాధికారులు సెలవు దినాల్లోనూ పాఠశాలలు నిర్వహించడం తగదన్నారు. అనంతరం జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. యూటీఎఫ్ నాయకులు విజయరామరాజు, పట్టాభి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: జాతీయ వినియోగదారుల దిన వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఏఎస్ఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినియోగదారుల రక్షణ చట్టం అనే అంశంపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు.

మహారాజశ్రీ భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
గార్డియన్ ఓ.పి.నం. 49/2025
(In the Matter guardianship of Minor Vegesna Aghat Murari D.O.B.19-07-2009 age 16 years 12 Days) Aadhar No. 8169 9904 0016

బిట్వీన్
పిటీషనరు: వేగేశ్న రవీంద్రకుమార్‌వర్మ, తండ్రి: క్రిష్ణంరాజు, ఫ్లాట్ నెం. 504, జయభేరి షిప్టలింగ్ కోర్టు, నార్త్ బ్లాక్, గచ్చిబౌలి, హైదరాబాద్
రెస్పాండెంట్లు: -నిల్-

పిటీషనరు తరపున దాఖలు చేసుకున్న పేపరు ప్రకటన

పై నెంబరు తాలూకా పిటీషన్‌లో మైనర్ అయిన వేగేశ్న అగత్ మురారి తాలూకా పిటీషన్ షెడ్యూల్ ఆస్తిని పిటీషనర్ & తండ్రి లీజుకి ఇచ్చుటకు పర్మిషన్ ఇప్పించమని పై నంబరు పిటీషన్ దాఖలు చేసినందున అందుపై ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ది.వి.06-01-2026వ సంవత్సరం ఉదయం 10.30 నిమిషములకు పైకోర్టు వారి ఎదుట హాజరై తెలియపరచుకొనగలరు. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

SCHEDULE: Item No.1: West Godavari District, Bhimavaram SRO, Bhimavaram R.S.No. 75/19 an extent of 193.6 sq.yds of site with in the following Boundaries: **East:** Site of Penmetsa Naga Raju, **West:** Site of Chandika Sriramulu, **North:** Item No.2 Shed, **South:** Juvvalapalem Road
Item No.2: West Godavari District, Bhimavaram SRO, Bhimavaram R.S.No. 67/C an extent of 3,760-92 sq.yards of site with Ac Sheet Shed with assessment nos. 1074037003, 1074024613, 1074007456, 1074007455 Door no.s 1-2-36/a, 1-1-10/1, 1-1-7/1, 1-1-8 in LP No, 144/9 within the following Boundaries: **East:** Site of Vegesna Yagna Nandan, **West:** Site of Tatavarthi Venkanna, **North:** 40Ft. Layout Road, **South:** Item no.1 to some extent and site of Chandika Sriramulu to some extent.
Total extent of 3954-52 sq.yds of site with AC Sheet Shed.

వాయిదా తేది: 06-01-2026 — చిత్తగించవలెను
భీమవరం, — పిటీషనరు తరపున అడ్వకేట్
తేది: 18-12-2025 — సం/- పి.నరసింహం, బీఎస్సీ., బియల్.
అడ్వకేట్ భీమవరం-2. సెల్: 98491 21863

స్కేటింగ్‌లో సత్తా

చినఅమిరం(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: విశ్వకవి పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో సత్తా చాటారు. అండర్-10 విభాగంలో మూడో తరగతి విద్యార్థులు ఆరాధ్య స్వర్ణం, లయకర్ మనోజ్ కాంస్య పతకం సాధించారు. అండర్-12 విభాగంలో ఐదో తరగతి విద్యార్థి జస్వంత్‌నాగసాయి కాంస్య పతకం గెలుచుకున్నారు. వారంతో త్వరలో పూణె(మధ్యప్రదేశ్)లో జరిగే జాతీయ పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పొట్లూరి రఘుబాబు తదితరులు వారిని అభినందించారు.

అభినందిస్తున్న రఘుబాబు తదితరులు

నిర్మాణ దశలో.. నిర్లక్ష్యపు నీడలో..

బిల్లులు రాక.. నిర్మించిన చోట్ల గుత్తేదారులకు రూ.లక్షల్లో బిల్లులు పెండింగ్‌లో ఉండిపోయాయి. తమ బిల్లులు చెల్లించాలంటూ గుత్తేదారులు చెప్పులరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. రైతు సేవా కేంద్రాల పరిస్థితీ పలు ప్రాంతాల్లో ఇలానే ఉంది. ఉణుదుర్రు, వాండ్రం, చిలుకూరు, పాములపర్రు, ఎన్నార్పీఅగ్రహారం తదితర గ్రామాల్లో శిథిలావస్థలో నిరుపయోగంగా వదిలేసిన భవనాలనే రైతు సేవా కేంద్రాల కోసం వినియోగిస్తున్నారు.

అసంపూర్తిగా భవన నిర్మాణాలు

ఉండి, న్యూస్‌టుడే: గ్రామాల్లో చేపట్టిన నిర్మాణాలు పలు చోట్ల మొండి గోడలతో దర్శనమిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో పనులు మధ్యలోనే ఆపేశారు. దీంతో అవసరమైన ప్రాంతాల్లో సైతం అనువైన కార్యాలయాలు అందుబాటులోకి రాకపోవడంతో అటు ప్రజలు.. ఇటు అధికారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో అద్దె భవనాల్లో సిబ్బంది విధులు నిర్వహిస్తూ.. నిత్యం నరకం అనుభవిస్తున్నారు.

అర్ధాంతరంగా నిలిచి.. ఉండి నియోజకవర్గంలోని ఉండి, ఆకివీడు, పాలకోడేరు, కాళ్ల మండలాల్లో సుమారు 22 చోట్ల గ్రామ సచివాలయాల నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. వాటిలో పాములపర్రు, ఎన్నార్పీఅగ్రహారం, వాండ్రం, కలిగొట్ల తదితర గ్రామాలకు అనువైన పంచాయతీ కార్యాలయాలు లేకపోవడంతో సిబ్బంది నరకం చూస్తున్నారు. ఏదొక అవసరంతో పంచాయతీలకు వచ్చే సిబ్బంది ఆరు బయట వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది.

● ఉండి కొండ్రు పేటలో గ్రామ సచివాలయ భవనాన్ని శ్లాబ్ దశలో వదిలేశారు. మూడేళ్ల నుంచి అలానే ఉంది. దీంతో ఈ భవన పిల్లర్లకు కొందరు పశువులను కట్టేస్తూ.. వాటి ఆవాసిత ప్రాంతంగా మార్చేశారు.

ఉండి మార్కెట్‌లో గ్రామ సచివాలయం కోసం నిర్మించిన భవనమిది. తొలుత ఎంతో ఆర్భాటంగా ఈ పనులు చేపట్టినా.. వైకాపా ప్రభుత్వం బిల్లుల చెల్లింపులో గుత్తేదారులకు మొండి చేయి చూపించింది. దీంతో తుది దశ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. నేడు ఈ భవనం అక్కరకు రాకుండా పోయింది. అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది.

అనుమతి వస్తేనే పనులు.. గ్రామ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాల్సి ఉంది. అక్కడ అంగీకారమైతే మిగిలిన పనులు చేపట్టేందుకు అవకాశముంది.' అని పంచాయతీరాజ్ శాఖ డీఈఈ శ్రీనివాసరావు తెలిపారు.

నిరసనలో ఉద్యోగులు

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల బిల్లుకు వ్యతిరేకం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 శాతం బీమా రంగంలో ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతిస్తున్న బిల్లును ఎల్ఐసీ ఉద్యోగ సంఘం వ్యతిరేకించింది. ఈ మేరకు స్థానిక బీమా శాఖలో గురువారం భోజన విరామ సమయంలో నినాదాలు చేశారు. యూనియన్ అధ్యక్షుడు మాణిక్యాలరావు, కార్యదర్శి కల్యాణ్‌వర్మ, స్టేట్ బ్యాంకు యూనియన్ నాయకులు రామకృష్ణ సంఘీభావం తెలిపారు.

దుప్పట్ల పంపిణీ

ఆకివీడు, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నాయకుడు మోటుపల్లి రామవరప్రసాద్ పుట్టినరోజు వేడుకలు గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు దుప్పట్లు, పండ్లు అందజేశారు.

ప్రకటన

మా క్లయింటు పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం మున్సిపల్ ఏరియా శివరావుపేట, డో.నెం. 25-7-242 కాపురస్తురాలు ద్రోణాద్రి వెస్లీ గారి భార్య ద్రోణాద్రి రూతు గారి వల్ల సంజాయిషీ పొంది యుండుమూలముగా యావన్మందికీ తెలియచేయునది ఏమనగా.

మా క్లయింటు యీ దిగువ షెడ్యూలు ఆస్తిని భీమవరంలోని డో.నెం. 1-4-17/ఎ కాపురస్తులు ముదునూరి సూర్యనారాయణ రాజు గారి కుమారుడు ముదునూరి శ్రీనివాసరావు గారి వద్ద నుండి ది.18-10-2017 తేదీన దస్తావేజు నెం. 5187/2017రుగా క్రయంపొంది నారనిన్నీ, అప్పటి లగాయితూ వారి స్వాధీన హక్కు భుక్తములలో పున్నదనిన్నీ సదరు ఒరిజినల్ దస్తావేజు నెం. 5189/2017 మా క్లయింటు పద్ద గైర్ వీల్యా అయిసట్లు (పోయిసట్లు) అందుకుగాను సదరు దస్తావేజుకు నకలును మాత్రం మా క్లయింటు వద్ద వున్నట్లుగాను, మరియు సదరు ఆస్తిని తనఖీగా వుంచి మా క్లయింటు Catholic Syrian Bank, భీమవరం వారి వద్ద నుండి ఋణ సదుపాయములు పొందుసట్లుగా తెలిపియున్నారు. కావున షెడ్యూలు ఆస్తిని గురించి గాని పైన తెలిపిన ఒరిజినల్ క్రయదస్తావేజు గురించి గాని ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరములు దావా తగాయిదాలు క్లయిములు, చెల్లదగు జప్తులు తనఖా వగైరాలు ఏవైనా వున్న ఎడల తగిన లిఖిత పూర్వక ఆధారములతో వ్రాత పూర్వకముగా, రిజిష్టర్ పోస్టు ద్వారా యీ ప్రకటన తేదీలగాయితూ 7 రోజులలోపు యీ దిగువ చిరునామాకు తెలియచేయగలరు. గడువుప్రకటన దాటి వచ్చిన అభ్యంతరములు మా క్లయింటు వారిని బైండు చేయుజాలవు మరియు ఎటువంటి అభ్యంతరములు లేని ఎడల సదరు ఆస్తిని నిష్పేచీ గల ఆస్తిగా పరిగణించి మా క్లయింటు ఋణ సదుపాయములు పొందు దురనిన్నీ యిందుమూలముగా యావన్మందికీ తెలియ చేయడమైనది. **షెడ్యూలు:** పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం స॥రి॥ వారి యిలాకా, భీమవరం, పాత వార్డునెం.2, కొత్తవార్డు నెం.2, ప్రస్తుత వార్డు నెం. 33, ఆర్.ఎస్.నెం. 110/21, ఫ్లాట్.నెం.3, గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.వి.ఆర్. టవర్స్ దాఖలా స్థిరాస్తికి **హద్దులు: తూర్పు:** ఇందుకూరి రామకృష్ణ గాంధీ రాజు గారి ఆస్తి, **దక్షిణం:** జె.పి.రోడ్, **పడమర:** పెన్మత్స అనంతరాజు గారి ఆస్తి, **ఉత్తరం:** కూచంపూడి అప్పల నరసమ్మ గారి ఆస్తి. యీ హద్దుల మధ్య చ.గ.562.03 (చ.మీ. 469.94)లోని 50 చ॥గ॥ (4.8 చ.మీ)ల అ నిర్విభక్త హక్కు మరియు అందులో నిర్మించిన అపార్టుమెంటులోని గ్రౌండ్ ఫ్లోరు భాగంలోని 2100 చ.అ॥ల విస్తీర్ణం గల భాగం ఫ్లాటు.నెం.3 సహా. **ఫ్లాటు హద్దులు: తూర్పు:** ఇందుకూరి రామకృష్ణ గాంధీరాజు గారి ఆస్తి గోడ, **దక్షిణం:** జె.పి.రోడ్, **పడమర:** పెన్మత్స అనంతరాజు గారి ఆస్తి, **ఉత్తరం:** కామన్ కారిడార్, మెట్లు, లిఫ్టు.

ఇట్లు
పలివేటి శ్రీనివాసు, అడ్వకేట్
లైబ్రరీ వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-520011.

రహదారి ప్రమాదంలో దంపతులకు గాయాలు

ఉండి, న్యూస్‌టుడే: యండగండిలో బుధవారం రాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. యండగండి నుంచి గరగపర్రు వైపు దంపతులు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. అది అదుపు తప్పి రహదారిపై పడిపోయారు. వెనుక నుంచి వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వారికి గాయాలయ్యాయి. స్థానికులు వారిని వెంటనే భీమవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులెవ్వరు, ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తున్నారనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ సంఘటనపై సమాచారం అందాల్సి ఉందని ఉండి పోలీసులు గురువారం రాత్రి తెలిపారు.

ఇరువర్గాలపై కేసులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: తన ఇంటి ముందు ద్విచక్రవాహనాలు అడ్డుగా పెట్టడమే కాకుండా తన కారు తగిలిందని దౌర్జన్యం చేశారని భీమవరం రెండో పట్టణంలోని నేతాజీ వీధికి చెందిన మునకాల చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. చంద్రశేఖర్ ఇంటి ముందు కొందరు ద్విచక్రవాహనాలను అక్రమంగా పార్కింగ్ చేస్తున్నారు. ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో పార్కింగ్ చేసుకోవాలని గతంలో చెప్పినా.. వినకుండా ఇంటిముందు పెడుతున్నారు. బుధవారం రాత్రి కారును తీస్తుండగా.. ద్విచక్రవాహనానికి తగిలి కింద పడిపోయింది. దీంతో ద్విచక్రవాహన యజమాని ఎం.హరీశ్ మరో నలుగురు వచ్చి చంద్రశేఖర్ కారుపై దాడి చేశారు. అద్దాలను పగలగొట్టారు. ఆ సమయంలో అడ్డు వెళ్లిన ఫిర్యాదుదారునిపై దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు. ఇదిలా ఉండగా మునకాల చంద్రశేఖర్ కారుతో తన ద్విచక్ర వాహనాన్ని ఢీకొని నష్టం కలిగించాడని మెంటాడ హరీశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కౌంటర్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

ఆలయాలకు నూతన కమిటీలు

ఉండి, న్యూస్‌టుడే: ఉణుదుర్రులోని రెండు ప్రధాన ఆలయాలకు నూతన కమిటీలను గురువారం నియమించారు. ఈనెల 23న మంగళవారం ఈ కమిటీల ప్రమాణ స్వీకారం నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కేశవస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్‌గా ఉపసభాపతి రఘురామకృష్ణరాజు తనకిచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని భక్తుల సమస్యలు పరిష్కరిస్తానని వాసాభక్తుల రామభద్రరావు తెలిపారు. ఆలయ ట్రస్టీగా దాట్ల వెంకటేశ్వరరాజు, సభ్యులుగా తీపర్తి వెంకట సాయి దుర్గాప్రసాద్, మజ్జి శ్రీలక్ష్మి, దొంతర లక్ష్మి, పాలకీర్తి శివ, అల్లూరి పార్వతీదేవి, కరికిరెడ్డి రత్నకుమార్, చేబోలు సత్యనాగకుమార్ నియమితులయ్యారు.

రామభద్రరావు

సత్యనారాయణరాజు

★ రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్‌గా పిన్నంరాజు సత్యనారాయణరాజు, సభ్యులుగా తిపర్తి సురేశ్, దాట్ల ఆంజనేయరాజు, గోవర్దనం విజయలక్ష్మి, బండారి నాగేశ్వరరావు, పెనుమజ్జి దుర్గా నాగలక్ష్మి, పైలా వెంకటరమణ, గంగిశెట్టి నాగమణి, పప్పల శివన్నారాయణ నియమితులయ్యారు.

పనులు ప్రారంభించడంపై ఫిర్యాదు

చినమిల్లిపాడు (ఆకివీడు), న్యూస్‌టుడే: చినమిల్లిపాడులో చేపట్టబోయే అభివృద్ధి పనుల విషయంలో తనకు తెలియకుండా తెదేపా నాయకులు పనులు ప్రారంభించడంపై సర్పంచి గురుదాసు సీత అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై గురువారం ఎంపీడీవో బాబూరావుకు ఫిర్యాదు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి స్థానిక తెదేపా నాయకులు తనను అవమానపరిచేలా ప్రవర్తిస్తున్నారని, గతంలో వాటర్ ప్లాంట్ విషయంలోనూ నియంతలుగా వ్యవహరించారన్నారు. సర్పంచి వెంట వైకాపా మండలాధ్యక్షుడు నంధ్యాల సీతారామయ్య, పట్టణ అధ్యక్షుడు అంబటి రమేశ్, జి. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

క్షీరారామంలో రుద్రాభిషేకం

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మాసశివరాత్రిని పురస్కరించుకుని పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం స్వామికి రుద్రాభిషేకం జరిపారు. ఈ సందర్భంగా స్వామి వారికి పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సీపీఐ శ్రేణులు

'వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు'

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్య కళాశాలలను ప్రభుత్వమే నిర్మించి, నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ విషయంలో ప్రైవేటు భాగస్వామ్యం వద్దని, దాని కోసం ఇచ్చిన జీవో 590ని ఉపసంహరించుకోవాలన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణతో బలహీనవర్గాలకు అన్యాయం జరుగుతుందన్నారు. అనంతరం డీసీహెచ్ఎస్ సూర్యనారాయణను కలిసి వినతి పత్రం అందజేశారు. నాయకులు చెల్లబోయిన రంగారావు, సీతారాంప్రసాద్, కలిశెట్టి రంగారావు, సనపల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టానికి తూట్లు: సీపీఎం

వీరవాసరం(పాలకోడేరు), న్యూస్‌టుడే: పేదల పొట్ట కొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్ విమర్శించారు. ఇప్పటి వరకు ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం ఖర్చు చేస్తుండగా. కొత్తగా మార్పు చేసి కేంద్ర ప్రభుత్వం కేవలం 60 శాతం మాత్రమే భరించేందుకు నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. ఈ చర్యలను నిరసిస్తూ.. శుక్రవారం మండల, పట్టణ కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన ఏరియా కమిటీ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్ పాల్గొని మాట్లాడారు. కె.తవిటినాయుడు, పెంకి అప్పారావు, డోకల లక్ష్మి, బీవీ వర్మ, బి. రాంబాబు, బి.కల్యాణి, డోకల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడు: మాట్లాడుతున్న గోపాలన్

మహాత్మా గాంధీ పేరు మార్పు..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి మహాత్మాగాంధీ పేరు మార్చడం జాతిపితను, యావత్తు భారతీయులను అవమానించడమే అవుతుందని రాష్ట్ర సర్వోదయ మండలి ప్రతినిధి ఇందుకూరి ప్రసాదరాజు అన్నారు. భీమవరంలోని కస్తూర్బా గాంధీ భవనం దగ్గర గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ అభివృద్ధికి గాంధీజీ ఆశయాలు పునాది అన్నారు.

రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ వైజాగ్ నుండి రాక
డా॥ V.రవిచంద్ర MBBS, DNB, (Ortho)
సీనియర్ కన్సల్టెంట్, ఆర్థోపెడిక్స్, కేర్ హాస్పిటల్స్, వైజాగ్
డాక్టరు గారు తేది: 20-12-2025 (శనివారం) విచ్చేయుచున్నారు
అపాయింట్‌మెంట్ కొరకు: 94947 97156, 98854 22345, 99858 88188
A+ అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

హార్దిక శుభాకాంక్షలు
డా॥ దేవి శరణ్య గారు MDS ఉత్తీర్ణులైన శుభసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ..
భర్త: డా॥ తివ్వా వీరేష్ చంద్ర MBBS, MD (Consultant at NRI Medical College)
డా॥ దేవి శరణ్య MDS Paedodontist
మావయ్య: టి.ఆర్.ఎల్. ప్రసన్నకుమార్ అత్తయ్య: రజనిసాయి & తివ్వా ఫ్యామిలీ
తండ్రి: గాంధ్ల నరసింహారావు-తల్లి: మాధవి, చెల్లెలు: డా॥ (ప్రావణి)
శ్రీ దేవి జ్యూయలర్స్, ఆకివీడు

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

క్షీరారామంలో రుద్రాభిషేకం

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మాసశివరాత్రిని పురస్కరించుకుని పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం స్వామికి రుద్రాభిషేకం జరిపారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు.

కూలీలకు అదనపు వేతనం ఇవ్వాలి

పోడూరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో కూలీలకు ఎక్కువ పనులు కల్పించి వారికి అదనపు వేతనం లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచి గుంటూరి రామకృష్ణంరాజు (ఒక్కడు) కోరారు. కొమ్ముచిక్కాల పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. 2024-25 సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన 60 పనులకు గాను రూ.24,82,749 ఖర్చు చేసినట్లు ఏపీవో కోట బాబూరావు నివేదించారు.

సమృద్ధిగా యూరియా

పెనుగొండ, న్యూస్‌టుడే: రబీ పంటకు యూరియా సమృద్ధిగా రైతులకు అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారిణి పి.స్పందన తెలిపారు. గురువారం వడలి సొసైటీని ఆమె ఆకస్మిక తనిఖీ చేసి ఎరువుల అమ్మకాలు, నిల్వలు, ధరలు తదితర అంశాలను పరిశీలించారు.

శివయ్యకు అభిషేకాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని పార్వతి బసవేశ్వర స్వామి ఆలయంలో గురువారం మాసశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కామాక్షి సమేత ఏకాంబరేశ్వర, కపిలమల్లేశ్వర, అమరేశ్వర స్వామి, పార్వతి విశ్వేశ్వర స్వామి ఆలయాల్లో అభిషేకాలు, పంచామృతాభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహించి పంచహారతులు ఇచ్చారు. స్వామిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

సాయిబాబాకు పూజలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలో స్వరాజ్య రామం, పార్కు రోడ్డుల్లోని శిర్డీ సాయిబాబా ఆలయాల్లో గురువారం సాయిబాబాకు విభూతి అభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించి పంచ హారతులు ఇచ్చారు. భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

జాతీయ రహదారి.. ప్రమాదాలకు నెలవు

రుస్తుంబాదలో ప్రమాదకర కూడలి ఇలా..

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని తీరప్రాంత గ్రామాలను అనుసంధానం చేస్తూ నిర్మించిన 216 జాతీయ రహదారి జిల్లా పరిధిలో ప్రమాదాలకు నెలవుగా మారింది. చించినాడ నుంచి లోసరి వరకూ 42 కిలో మీటర్ల మేర ఉన్న ఈ రోడ్డుకు పలుచోట్ల కూడళ్లు ఉన్నాయి. దిగమర్రు నుంచి లోసరి వరకూ పలుచోట్ల ప్రమాదకర మలుపులు ఉన్నాయి. దీంతో వాహన చోదకులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు.

అతివేగం.. ఈ మార్గంలో ద్విచక్ర వాహన చోదకులు గంటకు 100 కిలోమీటర్ల వేగం, ఇతర భారీ వాహన చోదకులు 150 పైబడి కి.మీ. వేగంతో ప్రయాణిస్తున్నారు. మార్గం పొడవునా పక్కనే ఉన్న గ్రామాల్లో అంతర్గత దారుల నుంచి నేరుగా జాతీయ రహదారిపైకి చేరుకునే క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ రహదారి పొడవునా కిలోమీటరుకు ఒకటి చొప్పున ప్రమాదకర మలుపులు ఉన్నాయి.

● లక్ష్మణేశ్వరానికి చెందిన యువకుడు నాలుగు రోజుల కిందట ద్విచక్ర వాహనంపై పాలకొల్లు వెళ్తూ చిట్టవరం వద్ద పెట్రోలు బంకుకు వెళ్తుండగా మరొక ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతడిని ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గం మధ్యలోనే మృతిచెందారు.

● ముత్యాలపల్లికి చెందిన వ్యక్తి రెండు నెలల కిందట మొగల్తూరు వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా కుక్కలవారితోట సమీపంలోని కూడలిలో వ్యాను ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.

మొగల్తూరు- ముత్యాలపల్లి మధ్య మలుపు

కూడళ్లు.. నరసాపురం పట్టణంలోని ఇసుకరేవు, అంబేడ్కర్ కూడలి, ఆంజనేయస్వామి ఆలయంవద్ద, మిషనరీ ఆసుపత్రి, సీతారామపురం, ముత్యాలపల్లి తదితర గ్రామాల్లో ఉన్న కూడళ్ల వద్ద తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రహదారి విస్తరించాల్సి ఉంది. జాతీయ రహదారిపై పోలీసుల వాహన తనిఖీలు, వాహన చోదకులకు శ్వాసవిశ్లేషణ పరీక్షలు కూడా అంతంత మాత్రంగానే నిర్వహిస్తున్నారు.

నివారణకు చర్యలు.. జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు వాహన తనిఖీలు విస్తృతం చేస్తాం. పలుచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. పలు కూడళ్ల వద్ద ఓఎన్జీసీ సహకారంతో ప్లాస్టిక్ డ్రమ్ములు ఏర్పాటు చేశాం. - జి.శ్రీవేదఅరవింద, డీఎస్పీ, నరసాపురం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	:80085 74504	ఆచంట	:90631 44737
పాలకొల్లు	:80085 74510	పెనుగొండ	:80085 74469
పోడూరు	:90631 44741	పెనుమంట్ర	:91212 29087

నరసాపురం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని కోవెలవీధిలో చెత్త సక్రమంగా తరలించడంలేదు. పారిశుద్ధ్యం క్షీణించి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. **-నరేష్, నరసాపురం**

✔ చర్యలు చేపడతా. **-జీవీవీఎస్ పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పురపాలకసంఘం, నరసాపురం**

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ? గ్రామంలోని పెదపేట ప్రధాన రహదారి చెంత ఉన్న కచ్చా డ్రెయిన్‌లో మురుగు ముందుకు సాగడం లేదు. **-ఎన్.రత్నరాజు, కొప్పర్రు, పెదపేట**

✔ చర్యలు చేపట్టాలని గ్రామ కార్యదర్శికి సూచిస్తా. **కె.నాగేంద్రకుమార్, ఈవోపీఆర్డీ, నరసాపురం**

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని మునసబు వారి వీధిలో డ్రెయిన్ నిర్వహణ సక్రమంగా లేక మురుగు రహదారిపై చేరుతోంది. **-పి.కృష్ణబాబు, నరసాపురం**

✔ చర్యలు తీసుకుంటాం. **పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పురపాలక సంఘం**

త్రివిక్రమునిగా లక్ష్మీనారాయణుడు

అలంకరణలో స్వామివారు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ధనుర్మాస వ్రత మహోత్సవాలు పాలకొల్లు అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం స్వామిని త్రివిక్రమునిగా అలంకరించారు. అనంతరం అర్చకుడు పవన్‌స్వామి బ్రహ్మత్వంలో ఆగమోక్తంగా పూజలు జరిపించారు. శ్రీమాన్ రంగనాథ స్వామి తిరుప్పావై ప్రవచనం పఠనం చేశారు. ఈవో బిరుదుకోట శంకర్, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు ప్రజా వినతుల స్వీకరణ

నరసాపురం, న్యూస్‌టుడే: జనసేన కార్యాలయంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ శుక్రవారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహిస్తారని ఆయన కార్యాలయ వర్గాలు తెలిపాయి. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ● పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో ప్రజలనుంచి వినతులు స్వీకరిస్తారని ఆ పార్టీ నాయకులు తెలిపారు.

విరిసిన ప్రతిభ 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

విజేతలతో పాఠశాల ఉపాధ్యాయులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: 'ఈనాడు' నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలను పాలకొల్లు ఏవీఎస్ఎన్ఎమ్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. 'కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్'కు సంబంధించి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. 46 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో టి.రమ్యశ్రీ(10వ తరగతి), సీహెచ్.రూపాభవానీ(10వ తరగతి), ఆర్.నందకిశోర్(9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులు కె.గోపికృష్ణ, తానేటి చినబాబు, రావూరి రాధాకృష్ణ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

☛ పాలకొల్లు ఎంఎంకేఎన్ఎమ్ ఉన్నత పాఠశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్'కు సంబంధించి నిర్వహించిన క్విజ్ పోటీల్లో 42 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ఆర్.లాస్యమణి(10వ తరగతి), పి.హరిణి(8వ తరగతి), కె.హారికశ్రీ(8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు హెచ్.ఎం. ఎ.వి.వి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు సీహెచ్.జ్యోతి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోండి: ఎమ్మెల్యే

స్కౌట్ విద్యార్థులతో నాయకర్

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుని విద్య, ఉద్యోగాల్లో రాణించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సూచించారు. సీతారామరాజు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు ఇటీవల వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, ప్రధానోపాధ్యాయుడు మంతెన రామరాజు, తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షుడు నాగిడి రాంబాబు, పలువురు కూటమి నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు. ● మండలంలోని పలుగ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే రూ.7,87,498 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

సంచుల కొరత లేదు: ఆర్డీవో

రైతులతో మాట్లాడుతున్న దాసి రాజు

పోడూరు, న్యూస్‌టుడే: లక్ష్యాలకు మించి ధాన్యం కొనుగోలు చేస్తామని, సంచుల కొరత కూడా లేదని నరసాపురం ఆర్డీవో దాసి రాజు తెలిపారు. పెనుమదం రైతు సేవా కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి రైతులతో మాట్లాడారు. స్థానిక కుమార్ రైస్ మిల్లు లక్ష్యం పూర్తికావడంతో ధాన్యం కొనడం లేదని పలువురు రైతులు ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన స్పందించి మిల్లర్లతో మాట్లాడతానన్నారు. 38 వేల సంచులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయన వెంట తహసీల్దార్ ఎస్ఎం ఫాజిల్, సీఎస్‌డీటీ కట్టా నాగదేవి, ఏడీఏ మురళీకృష్ణ, సర్పంచి తానేటి బాబూరావు తదితరులు ఉన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించండి

ఉద్యోగులతో మాట్లాడుతున్న డీఎల్‌డీవో రాణి

మార్టేరు, న్యూస్‌టుడే: ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన సేవలు అందించాలని నరసాపురం డీఎల్‌డీవో జి.రాణి సూచించారు. నెగ్గిపూడి గ్రామ సచివాలయాన్ని గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల హాజరు, ఇతర రికార్డులను పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో ఉన్న వివిధ రకాల సమాచార బోర్డులను ఆమె పరిశీలించారు.

విద్యుత్తు తీగలకు మరమ్మతులు

పోడూరు, న్యూస్‌టుడే: గుమ్మలూరు శివారు రావిగొప్పులోని వరిచేలల్లో కిందకు వేలాడుతున్న విద్యుత్తు తీగలను గురువారం మరమ్మతులు చేశారు. ఈ నెల 17న 'స్తంభం విరిగి... తీగలు సాగి' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఏడీఈ సీహెచ్ రామకృష్ణ, ఏఈ సత్యనారాయణ స్పందించారు. సిబ్బందితో విరిగిన స్తంభం స్థానే కొత్త స్తంభం ఏర్పాటు చేశారు. అలాగే చేలల్లో ఒరిగిన మరో రెండు స్తంభాలను నిలబెట్టి విద్యుత్తు తీగలు కిందకు వేలాడకుండా చర్యలు తీసుకున్నారు.

మ్యాన్‌హోల్‌పై మూత ఏర్పాటు.. మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు గాంధీబొమ్మకూడలిలో ఉన్న మ్యాన్‌హోల్‌పై మూత ఏర్పాటు చేశారు. గురువారం 'ప్రమాదకరంగా మ్యాన్‌హోల్' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి వై.మహేశ్ స్పందించారు. సిబ్బందితో మ్యాన్‌హోల్‌పై మూత వేయించి సమస్య పరిష్కరించారు.

పెనుగొండ: చెరుకువాడ తిలక్‌వీధిలో నాలుగు వీధి దీపాలు వెలగడం లేదని ఈ నెల 17న 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు సర్పంచి నక్కా శ్యామలాసోని, ఎంపీడీవో టి.సూర్యనారాయణమూర్తి స్పందించారు. సిబ్బందితో వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు.

షటిల్ పోటీల్లో సత్తా

విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాలల షటిల్ పోటీల్లో పాలకొల్లు డీఎన్నార్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ పి.శోభారాణి గురువారం తెలిపారు. వీరిలో కళాశాలకు చెందిన యమునాదేవిని విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపికైందన్నారు. వీరికి పీడీ లంకపల్లి రమేష్ శిక్షణ తర్ఫీదు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

గోదారి గట్టుపై.. వ్యర్థాల గుట్టలు!

శ్మశానవాటిక సమీపాన ఇలా..

నరసాపురంలో వశిష్ఠ గోదావరి గట్టు పొడవునా ఇలా వ్యర్థాల గుట్టలు కనిపిస్తున్నాయి. డంపింగ్ యార్డును ఇక్కడి నుంచి మరో చోటకు తరలించినా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదు. గోదావరి రేవు స్వాగత ద్వారం నుంచి శ్మశాన వాటిక వరకు ఏటి గట్టుపై వ్యర్థాలు పోసి నిప్పంటిస్తున్నారు. వాటి నుంచి వెలువడే పొగతో ఉక్కిరిబిక్కిరవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై పురపాలక కమిషనర్ అంజయ్య మాట్లాడుతూ గోదారి గట్టుపై వ్యర్థాలు వేయకుండా చర్యలు చేపట్టడంతో పాటు ఆ ప్రాంతంలో మొక్కలు నాటుతామన్నారు. **- ఈనాడు, నరసాపురం**

పట్టని నిబంధన యథేచ్ఛగా రవాణా

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా కొందరికి నిబంధనలు పట్టడం లేదు. పాలకొల్లు పట్టణంలో గురువారం కర్రలు బయటకు వచ్చేవిధంగా వ్యాన్‌పై అమర్చి తీసుకెళ్లారు. డ్రైవర్‌కు వెనుక ఎవరు వస్తున్నారనే విషయం తెలియదు. హఠాత్తుగా వ్యాన్‌కు బ్రేక్ వేస్తే వాటి వెనక వచ్చే వాహనచోదకులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. వీటిపై వాహనదారులకు, డ్రైవర్లకు అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

అల్లుకున్న పాదులు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం వెలివెల గ్రామంలోని కడలివారిపాలెం వాటర్ ట్యాంక్ వద్ద విద్యుత్తు తీగలకు దట్టంగా పాదులు అల్లుకుపోయాయి. దీంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతోందని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ సమస్యపై విద్యుత్తు ఏఈ శ్రీనివాసరావు వివరణ కోరగా పరిశీలించి పాదులను తొలగిస్తామన్నారు.

విద్యుత్తు పొదుపుతో భవిష్యత్తు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగం, వాడకంపై విద్యార్థి దశ నుంచే అవగాహన తప్పనిసరని విద్యుత్తు ఏడీఈ సీహెచ్.రామకృష్ణ అన్నారు. విద్యుత్తు శాఖ వారోత్సవాల్లో భాగంగా రెండు రోజులుగా పాలకొల్లు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యుత్తు పొదుపుపై చిత్రలేఖనం, వ్యాసరచనలు పోటీలు నిర్వహిస్తున్నారు. గురువారం స్థానిక బ్రాడీపేట ఏవీఎస్ఎన్ఎమ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఏఈ షేక్ బాబ్జీ, విద్యుత్తు సిబ్బంది, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

సమావేశంలో పాల్గొన్న సంఘ నాయకులు

నరసాపురం, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏపీఎన్జీవో సంస్థ కృషిచేస్తోందని సంఘ నాయకులు అన్నారు. నరసాపురం తాలూకా సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక, అభినందన కార్యక్రమంలో వారు మాట్లాడారు. వైకాపా ప్రభుత్వంలో రివర్సు పీఆర్సీ అమలు చేశారని, డీఏ బకాయిలు ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో పలు సమస్యలు పరిష్కరించుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి నెరుసు రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో కార్యవర్గ ఎన్నిక

నరసాపురం, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో సంఘ తాలూకా అధ్యక్షుడిగా మొగల్తూరు పీహెచ్‌సీ సీనియర్ అసిస్టెంటు మరడాని రాజేష్‌చంద్ర ఎన్నికయ్యారు. పట్టణంలోని ఎన్జీవో హోమ్‌లో గురువారం సంఘ సమావేశం నిర్వహించారు. అడహాక్ కమిటీ ఛైర్మన్ యూవీ పాండురంగారావు పర్యవేక్షణలో పాలకొల్లు యూనిట్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు గుడాల హరిబాబు, రమేష్‌రెడ్డి ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. తాలూకా సంఘ సహ అధ్యక్షురాలిగా కె.లీలా రాజేశ్వరి, కార్యదర్శిగా ఎన్.వరప్రసాద్, కోశాధికారి వీవీఎన్ఆర్ కిశోర్, ఉపాధ్యక్షుడిగా జీవీకే దుర్గాప్రసాద్, కె.పుల్లాజీ, ఆర్.ప్రసన్నకుమార్, పలువురిని సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను, సంఘ రాష్ట్ర మాజీ కార్యదర్శి పాలంకి సుబ్బరాయన్ తదితరులను సత్కరించారు. కార్యక్రమాల్లో నరసాపురం యూనిట్ మాజీ అధ్యక్షులు ఆత్మూరి వెంకట నర్సయ్య, మామిళ్ల రామసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

తనిఖీ పారదర్శకంగా చేయాలి

మాట్లాడుతున్న త్రిశూలపాణి

మొగల్తూరు, న్యూస్‌టుడే: ఉపాధి పథకం పనులపై నిర్వహించే సామాజిక తనిఖీ పారదర్శకంగా చేయాలని ఎంపీడీవో త్రిశూలపాణి సూచించారు. మొగల్తూరు మండల పరిషత్తు సమావేశ మందిరంలో సామాజిక తనిఖీ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఆర్పీ కేవీ రమణ, డీఆర్పీ గంగుల సత్యనారాయణ, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వరరావు, ఏపీవో జె.వెంకటేశ్వరరావు, జేఈ వి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ట్రక్కులు వచ్చాయి

కొమ్ముచిక్కాలకు కేటాయించిన ట్రక్కు

పోడూరు, న్యూస్‌టుడే: మండలంలోని మూడు పంచాయతీలకు కొత్త ట్రక్కులు అందజేశారని డిప్యూటీ ఎంపీడీవో పడాల నాగిరెడ్డి తెలిపారు. గతంలో మట్టపర్రు, పండితవిల్లూరు, కొమ్ముచిక్కాల గ్రామాలకు ట్రాక్టర్లు అందజేశారన్నారు. ట్రక్కులు కేటాయించకపోవడంతో గ్రామంలో చెత్త సేకరణ భారంగా మారిందన్నారు. ప్రస్తుతం వాటిని సమకూర్చడంతో గ్రామంలో సేకరించిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించడానికి వెసులుబాటు కలుగుతుందన్నారు. అయితే చెత్త సేకరణకు ఇచ్చిన ట్రక్కులు నాసిరకం ఇచ్చారని కొమ్ముచిక్కాల సర్పంచి గుంటూరి రామకృష్ణంరాజు ఆరోపించారు. ట్రక్కు సైడు డోర్లు, ప్లాట్‌ఫాం గుల్ల శబ్దం వస్తోందని తెలిపారు. ట్రక్కు, ఇంజిన్ కలిపే ఇనుప రాడ్డు, గొలుసులు ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

మొగల్తూరు, న్యూస్‌టుడే: చిన్నారులు అందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని మొగల్తూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి కె.లక్ష్మీపార్వతి సూచించారు. జాతీయ పోలియో నిర్మూలనా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న సున్నా నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.

నేడు హిందూ సమ్మేళనం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్య పరిచేందుకు నరసాపురం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఈనెల 19న సాయంత్రం 4 గంటలకు నరసాపురం వశిష్ఠ గోదావరి తీరాన ఎన్టీఆర్ ఘాట్(వలందర్ రేవు)లో హిందూ సమ్మేళనం, గోదావరి అమావాస్య హారతి నిర్వహిస్తునట్లు సంఘ సభ్యులు తెలిపారు.

రామేశ్వరస్వామి దేవస్థానానికి భూదానం

పెనుమంట్ర, న్యూస్‌టుడే: నత్తారామేశ్వరంలోని శ్రీరామేశ్వర స్వామి దేవస్థానానికి గ్రామానికి చెందిన తమనంపూడి భైరవ రెడ్డి, జానకీరత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆలయ ప్రాంగణం పక్కనే ఉన్న రూ.15 లక్షల విలువైన 97.12 చదరపు గజాల స్థలాన్ని దేవస్థానానికి దానంగా ఇచ్చారని గురువారం ఈవో పి.వేణుగోపాలరావు తెలిపారు. ఈ మేరకు సదరు భూమిని దేవస్థానం పేరిట రిజిస్ట్రేషన్ చేయించారని తెలిపారు. దాతలను ఈవో వేణుగోపాలరావు, గ్రామ పెద్దలు, భక్తులు అభినందించారు.

పాస్‌పోర్ట్ పోయినది

BOLLA SATYANARAYANA అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు S5318682 నెంబరు గల పాస్‌పోర్ట్ మంజూరు చేశారు. ది.8-12-2025న సదరు పాస్‌పోర్ట్ జిరాక్స్ కాపీలు తీయించుకునేందుకు నరసాపురం మెయిన్‌రోడ్ వద్ద గల జిరాక్స్ షాపునకు ఒరిజినల్ పాస్‌పోర్ట్ తీసుకుని వెళ్లుచుండగా దారిలో పడిపోయినది. గాన నా పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది చిరునామాకు అందించగలరని కోరుతున్నాను.

BOLLA SATYANARAYANA
S/o BOLLA SRINIVAS
D.No.1-6-5, Opp: Ramalayam, Madavayyapalem
Narasapuram-534275, W.G.Dt.

వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: జాతీయ వినియోగదారుల దిన వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఏఎస్ఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినియోగదారుల రక్షణ చట్టం అనే అంశంపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టంతో మోసాలు, అక్రమ వ్యాపారాలపై వినియోగదారులు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

పాల్గొన్న ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి తదితరులు

శాంతిని కాంక్షించే పండగ క్రిస్మస్

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: శాంతిని కాంక్షిస్తూ జరుపుకొనే పండగ క్రిస్మస్ అని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, ఆర్డీవో దాసిరాజు అన్నారు. నరసాపురంలోని ట్యాక్సీ స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో వారు మాట్లాడారు. కార్యక్రమంలో తెదేపా ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: కారు ఢీకొని ఒకరికి గాయాలైన ఘటన యలమంచిలి మండలం చించినాడలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కె.సాయిబాబు ద్విచక్ర వాహనంపై ఈ నెల 6న భగ్గేశ్వరంలో సోదరి ఇంటికి వెళ్లి తిరిగి చించినాడ వచ్చేసరికి ఎదురుగా వస్తున్న కారు ఆటోను తప్పించబోయి ఢీకొట్టింది. ఈ ఘటనలో సాయిబాబుకు తీవ్ర గాయం కావడంతో స్థానికులు పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. సాయిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కె.గుర్రయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

నరసాపురం, న్యూస్‌టుడే: వ్యక్తి అదృశ్యమైన సంఘటనపై కేసు నమోదు చేశామని పట్టణ ఎస్సై ఎస్ఎన్ ముత్యాలరావు గురువారం తెలిపారు. ఆయన కథనం మేరకు.. పట్టణంలోని పీతలవారిపేటకు చెందిన అమ్మిరెడ్డి తిరుపతి రెడ్డి(33) పాలకొల్లులోని ప్రైవేటు ఆసుపత్రిలో బిల్డింగ్ ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్నారు. ఈ నెల 16న రాత్రి విధులకు వెళ్లి తిరిగి రాలేదు. అప్పటి నుంచీ ఆయన ఆచూకీ లభ్యంకాలేదు. దీనిపై ఆయన భార్య సౌమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

బాల్య వివాహాలను వ్యతిరేకించాలి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను సమాజం వ్యతిరేకించాలని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సీహెచ్ దుర్గా భవాని అన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో బి.ఊర్మిళ ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల క్యాంపెయిన్ సందర్భంగా యర్రంశెట్టిపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

ఆర్టీసీ డోర్ డెలివరీ సేవలు సద్వినియోగం చేసుకోండి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం ఆర్టీసీ డిపోలో గురువారం నిర్వహించిన ఆర్టీసీ డోర్ డెలివరీ మాసోత్సవాల్లో నరసాపురం సీఐ బి.యాదగిరి, ఆర్టీసీ డీఎం ఎస్.సుబ్బన్న రెడ్డి పాల్గొన్నారు. మాసోత్సవాల కరపత్రాలు విడుదల చేశారు. ఈ నెల 20 నుంచి జనవరి 19వ తేది జరిగే మాసోత్సవాల్లో రాష్ట్రంలోని 84 ముఖ్య నగరాల్లో పట్టణాల్లో కొరియర్లతో పాటు 50 కేజీల బరువు గల పార్సిల్స్‌కు డోర్ డెలివరీ సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. 10 కి.మీ. పరిధిలో తక్కువ ఖర్చుతో డోర్ డెలివరీ సౌకర్యం ఉందని అన్నారు.

వాకర్స్ క్లబ్ చేయూత

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: మేడపాడుకు చెందిన వృద్ధురాలికి వినికిడి యంత్రం, స్థానిక 23వ వార్డుకు చెందిన అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వ్యక్తికి వైద్యఖర్చుల నిమిత్తం రూ.5 వేలను పాలకొల్లు క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు, సభ్యులు కలిసి గురువారం ఇచ్చారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
రీజనల్ ఆఫీస్, భీమవరం

కార్యాలయం కొరకు లీజుకు కావలెను

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, భీమవరం లీజుపై ప్రాంగణం కొరకు రాయపేట, నరసాపురం వాణిజ్య శాఖను ప్రత్యామ్నాయ ప్రాంగణానికి మార్చడానికి లీజు ప్రాతిపదికన కమర్షియల్/ఆఫీస్ ప్రాంగణానికి యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ల నుండి రెండు బిడ్ సిస్టమ్‌లో సీల్డ్ టెండర్లను ఆహ్వానించడం జరిగినది. కనీస కార్పెట్ ఏరియా 278 చ॥మీ॥లు (3000 చ॥అ॥లు) గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే కలిగి ఉండవలెను. ప్రాధాన్య ప్రదేశం: రాయపేట, నరసాపురం ఏరియాలో. ఆసక్తి గల పార్టీలు బ్యాంక్ వెబ్‌సైట్: https://sbi.bank.in/web/sbi-in-the-news/procurement-news. నుండి టెండర్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను సీల్డ్ కవర్‌ను "రీజనల్ మేనేజర్, రీజనల్ బిజినెస్ ఆఫీస్, భీమవరం నందు తేది. 02-01-2026 సా॥ 3.00 ల లోపు సమర్పించవలెను.

సం/- రీజనల్ మేనేజర్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
సిద్ధాంతం బ్రాంచ్

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది బంగారు ఆభరణములపై ఋణములు పొంది తిరిగి సకాలములో చెల్లించనందున ఈ క్రింద తెలియపరచిన బంగారు ఆభరణములను భారతీయ స్టేట్ బ్యాంక్, నరసాపురం డివిజన్ నందు తేది.30.12.2025, మంగళవారం మధ్యాహ్నం 3 గం.లకు వేలం వేయుటకు నిర్ణయించడమైనది.

క్ర. సం	ఖాతా నెంబర్లు	ఖాతాదారుల పేర్లు మరియు చిరునామా	బంగారం గ్రా॥లలో	బకాయి రూ.లలో
1)	41849702498	కోసమణికంఠ తల్లి : కోసలక్ష్మీసరసమ్మ, దొంగరావిపాలెం, పెనుగొండ మండలం	11.6 గ్రా॥	రూ.35,753/-

షరతులు-నిబంధనలు: 1) వేలం నందు పాల్గొనదలచినవారు రూ.5,000/-ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. అట్లు చెల్లించని ఎడల పాటదారులు తమ యొక్క ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. 3) నగల బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి హామీ ఏమాత్రం లేదు. 4) ఏవిధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ, బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 5) ఈ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 6) అప్పు పనూలు నోటీసులు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటనను తుది నోటీసుగా భావించి వేలము తేదీలోగా సొమ్ము చెల్లించవచ్చును.

తేది : 18.12.2025 సం/- బ్రాంచి మేనేజర్, సిద్ధాంతం బ్రాంచ్

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

మానవ అక్రమ రవాణా అరికడదాం

ఇరగవరం, న్యూస్‌టుడే: సమాజంలో జరుగుతున్న మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో అందరూ భాగస్వామ్యం కావాలని ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు కోరారు. మానవ అక్రమ రవాణాపై హైదరాబాద్‌కు చెందిన ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులకు ఇరగవరం మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వస్తే జాగ్రత్తగా ఉండాలన్నారు. 1930 టోల్‌ఫ్రీ నెంబరుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సేవా సంస్థ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ అంబర్ సింగ్, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌పై అవగాహన సదస్సు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్.పై మున్సిపల్ అధికారులు అందరూ అవగాహన కలిగి ఉండాలని, సాధ్యమైనంత ఎక్కువ మంది ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌ను సద్వినియోగం చేసుకునే విధంగా ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలని రాజమండ్రి రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోత్స్న అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఇంజినీరు వై.వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జ్యోత్స్న పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టీపీఓ జగదీశ్, మేనేజర్ రవి సుధాకర్, ఏసీపీ సీతారాం మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం : 99488 53114
తణుకు : 85558 50851
తణుకు గ్రామీణం: 63005 79402
అత్తిలి : 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? మండలంలోని నవాబ్‌పాలెంలో జగనన్న కాలనీ రహదారిలో చెత్త పేరుకుని విషపురుగులకు నిలయంగా మారింది. **- అనిరుధ్, స్థానికుడు**

✔ చర్యలు చేపడతాం. **- శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి**

? కడకట్ల శీలివారి రోడ్డు నుంచి హెచ్‌పీ గ్యాస్‌రోడ్డుకు వెళ్లే రహదారిలో మురుగుబోదె నిండుకుని భరించలేని దుర్వాసన వస్తోంది **- భార్గవ్, స్థానికుడు**

✔ వ్యర్థాలు తొలగించి నీరు సాఫీగా ముందుకు సాగేలా చర్యలు తీసుకుంటాం. **- సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

? తాడేపల్లిగూడెం నుంచి నిడదవోలు, జగన్నాథపురం నుంచి అప్పారావుపేట, ఆరుళ్ల నుంచి ముద్దాపురం వెళ్లే రోడ్లు గుంతలు పడి అధ్వానంగా మారాయి. **- కనకారావు, స్థానికుడు**

✔ నూతన రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టాం. **- మణికుమార్, ఆర్‌అండ్‌బీ డీఈ తాడేపల్లిగూడెం**

కష్టాలకోర్చి.. అనుకున్నది సాధించి

తణుకు, న్యూస్‌టుడే

ఒకరికి పోలీసు శాఖపై ఇష్టం. మరొకరికి ప్రజాసేవపై మక్కువ. భర్త ప్రోత్సాహంతో లక్ష్యం వైపు సాగిన మహిళ ఇంకొకరు. నేపథ్యాలు వేరైనా ఆశయం ఒక్కటే. పట్టణంలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయాన్నే శిక్షణా కేంద్రంగా భావించారు. చీత్కారాలే సత్కారాలుగా, అవరోధాలే అవకాశాలుగా భావించారు. ఒకటి రెండు సార్లు విఫలమైనా వెనుదిరగలేదు. పట్టుదలతో చదివి కానిస్టేబుల్ నియామక పత్రాలు అందుకున్నారు.

భర్త ప్రోత్సాహంతోనే...

మా సొంతూరు బి.కొండేపాడు. టీచర్ అవ్వాలనుకున్నా. ఈలోపే వివాహం నిశ్చయమైంది. నా భర్త అప్పటికే ఆర్మీలో పని చేస్తున్నారు. నేను ఎస్సై అవ్వాలని ఆకాంక్షించారు. వివాహానికి ముందే 2019-20 వరకు కాకినాడలో శిక్షణ ఇప్పించారు. 2021లో వివాహం అయ్యాక తణుకు వచ్చేశాం. అప్పటి నుంచి ప్రథమ శ్రేణి గ్రంథాలయంలోనే చదివేదాన్ని. మూడు సార్లు విఫలమైనప్పటికీ భర్త ప్రోత్సహిస్తూనే ఉన్నారు. 2022 నోటిఫికేషన్‌లో మంచి మార్కులు సాధించి ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో ఉద్యోగం సాధించాను. **-యార్లగడ్డ సరిత**

సేవే స్ఫూర్తి..

మాది మోర్త గ్రామం. తండ్రి శ్రీనివాస్, తల్లి నాగమణి వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. చిన్నతనం నుంచి అమ్మానాన్నల కష్టం చూసి పెరిగాను. ప్రజలతో మమేకమై వారికి సేవ చేయాలనే దృక్పథం నాకు బలంగా ఉండేది. దీంతో 2018 నుంచి ఉదయం 9 నుంచి 6 వరకు గ్రంథాలయంలోనే చదువుకుని సాయంత్రం 6:30 నుంచి 8 గంటల వరకు ఎస్సీఐఎం మైదానంలో సాధన చేసేవాడిని. గతంలో ఎస్సైకి స్వల్ప మార్కులతో వెనుతిరిగాను. ఈ నోటిఫికేషన్‌లో జిల్లాలో 8వ ర్యాంకు సాధించడం గర్వంగా ఉంది. **-అంగడాల విజయ్**

ఎన్నో వదులుకున్నా



మాది చిన్న స్థాయి కుటుంబం. నాన్న దేవ సుబ్రహ్మణ్యం ఆర్టిస్టు, అమ్మ అరుణ గృహిణి. చిన్న నాటి నుంచి పోలీసు శాఖలో కొలువంటే ఇష్టం. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ అమ్మానాన్నలు నన్ను ఎంతో పోత్సహించేవారు. స్థానిక ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో చదివేవాడిని. 2016 సీఆర్‌పీఎఫ్, 2018లో ఎస్ఎస్‌బిలో కొలువులు సాధించినప్పటికీ పోలీసు శాఖపై ఉన్న మక్కువతో వాటిని వదులుకున్నా. అనంతరం 2022 నోటిఫికేషన్‌లో ప్రతిభ కనబరచినప్పటికీ కోర్టు కేసులతో నిలిచిపోయింది. ఇప్పుడు అడ్డంకులన్నీ తొలగి కానిస్టేబుల్ కొలువు వరించడంతో నా సంతోషానికి అవధుల్లేవు. **-దేవ సురేశ్**

నిండు జీవితానికి రెండు చుక్కలు

తణుకు, న్యూస్‌టుడే: చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వహించాలని జిల్లా ఆర్‌బీఎస్‌కె ప్రోగామ్ మేనేజర్, తణుకు అర్బన్ పోలియో నోడల్ అధికారి డా.కిశోర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక మహిళా కళాశాలలో పల్స్ పోలియో టీకాలు వేసే వారికి దిశానిర్దేశం చేసి మాట్లాడారు. ఈ నెల 21 పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని, 5ఏళ్ల లోపు చిన్నారులకు చుక్కలు వేయాలన్నారు. తణుకు పట్టణంలో మొత్తం 50 కేంద్రాలతో పాటు 2 ట్రాన్సిట్ బూత్‌లు, 3 మొబైల్ టీంలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో యుహెచ్‌సీ వైద్యులు డా కె.పృథ్వీరాజ్, డా రాజా నాగభూషణం, పారా మెడికల్ అధికారి జి.వి.ఎస్.ఎన్.మూర్తి, సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: ఎకనమిక్ టైమ్స్ సంస్థ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ప్రకటించడం రాష్ట్రానికి గర్వకారణమని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నో సంస్కరణలను ధైర్యంగా ముందుకు తీసుకెళుతుండడం హర్షణీయమన్నారు. కూటమి పాలనలో సంస్కరణలు, వేగం, విశ్వాసంపై చూపిన నిబద్ధతకు ఈ అవార్డు వచ్చిందన్నారు.

ఉమా చంద్రశేఖర స్వామికి విశేషపూజలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు రోడ్డులోని వాసవీ కన్యకాపరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో గురువారం మాసశివరాత్రి సందర్భంగా ఉమా చంద్రశేఖర స్వామి వారికి ఆలయ అర్చకులు నారాయణశర్మ విశేష అభిషేకాలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా లక్ష్మీనారాయణ స్వామికి విశేషపూజలు నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అన్న సమారాధన.. కె.పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: మండలంలోని కె.పెంటపాడులో సిద్ధిబుద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ క్రతువులో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. సుమారు మూడు వేల మందికి పైగా ఆలయ కమిటీ అందజేసిన అన్న ప్రసాదాలు స్వీకరించారు.

క్రిస్మస్ వేడుకలు

తణుకు, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో డిపో మేనేజర్ సప్పా గిరిధర్‌కుమార్ అధ్యక్షతన గురువారం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తణుకు సబ్ ట్రెజరీ అధికారిణి బి.జ్యోతి రాణి పాల్గొని కేకును కోసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ జి.మురళి, శేఖర్, ఆలీ, దుర్గా, యామిని పాల్గొన్నారు.

అభివృద్ధిలో రైతులు భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: నియోజకవర్గం అభివృద్ధిలో రైతులు భాగస్వాములు కావాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. మండలంలోని నవాబుపాలెం, ఆరుగొలను ఆర్ఓబీ స్థల సేకరణ కోసం ఎమ్మెల్యే విడిది కార్యాలయంలో గురువారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నవాబుపాలెం, ఆరుగొలను ఆర్ఓబీ నిర్మాణానికి సుమారు 7 ఎకరాల భూమి అవసరం అవుతుందన్నారు. అదే క్రమంలో మారంపల్లి గ్రామానికి శాశ్వత రహదారి ఏర్పాటుకు ఎకరా డెబ్బై సెంట్ల పొలం అవసరం కానుందని వివరించారు. ఆయా భూములను రైతులు ప్రభుత్వానికి అందిస్తే మార్కెట్ ధర అందించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం తహసీల్దార్ ఎం.సునీల్‌కుమార్, డిప్యూటీ సర్వేయర్ రైతు రామకృష్ణ, మండల సర్వేయర్ చక్రవర్తి, రెవెన్యూ అధికారులు, మారంపల్లి, నవాబుపాలెం, ఆరుగొలను రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తూర్పు గోదావరి జిల్లా వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారిని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, అర్చకులు ఎమ్మెల్యేకు స్వామి వారి పటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రకు కృషి

తణుకు, న్యూస్‌టుడే: స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర సాధనకు అందరూ సమష్టిగా కృషి చేయాలని పురపాలక కమిషనర్ టి.రామ్‌కుమార్ పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ హాల్‌లో పారిశుద్ధ్య కార్మికులు మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ పి.రాము ఘన వ్యర్థాలు, ఆక్యుపేషనల్ సేఫ్టీ, ప్రథమ చికిత్స, పీపీఈ కిట్టు ఆవశ్యకత, ఉపయోగాలు, సీపీఆర్, సంక్షేమ పథకాలపై శిక్షణ ఇచ్చారు. మూడు రోజులుగా సుమారు 170 మంది కార్మికులు శిక్షణ పొందారని తెలిపారు. కార్యక్రమంలో డీఈఈ ఈశ్వర్‌రెడ్డి, ఏఈ సతీష్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాల్గొన్న కార్మికులు

పాఠశాలకు వితరణ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ డైరెక్టర్ లయన్ ఇంద్రవాణి ఆధ్వర్యంలో రీడింగ్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. లయన్స్ జిల్లా పూర్వపు గవర్నర్ లయన్ మాణిక్యాలరావు, లయన్ మురళీకృష్ణంరాజు పాల్గొన్నారు. 316జి జిల్లా లయన్ టీమ్ పుస్తకాలను విద్యార్థులకు అందచేశారు.

ప్రతిభ చాటి.. విజేతలుగా నిలిచి

తణుకు, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఇంపల్స్ జూనియర్ కళాశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలకు సంబంధించి ఈనాడు పత్రికలో అక్టోబరు, నవంబరు నెలలో ప్రచురించిన జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, నియామకాలు, రాజీనామాలు, క్రీడలు, ప్రముఖుల మరణాలతో పాటు సాధారణ జ్ఞానం అంశాలపై క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరచిన టి.నిహారిక, డి.సాహితి, జి.సులోచన వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ కె.ఎన్.వి.రామ్‌కుమార్, డైరెక్టర్లు ఎం.సూరిబాబు, డి.కేశవరావు బహుమతులు అందజేశారు.

తణుకు, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో గురువారం స్థానిక నారాయణ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలపై క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 7 నుంచి 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరచిన కె.శ్రీ తేజ్, ఆర్.వంశీ సాయి, బి.కారుణ్య వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.సత్యనారాయణ, అకడమిక్ డీన్ టి.శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు.

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం సుబ్బారావుపేటలోని మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్ క్విజ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన పి.సాయి దుర్గ శ్రీనివాస్, ఎం.మహిమ సునయన, ఎం.శ్రుతిలకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని ధనలక్ష్మి, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

'ఈనాడు' ఆధ్వర్యంలో యాగర్లపల్లిలోని మహాత్మ గాంధీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్ క్విజ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఆర్.అమూల్య, జి.శ్రావణి, వై.హేమంత్‌లకు పాఠశాల ప్రధానోపాధ్యాయని కె.వనజ బహుమతులు అందజేశారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎరువుల దుకాణాలను తాడేపల్లిగూడెం సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్.గంగాధర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ-పాస్‌లో నమోదు చెయ్యని, రశీదులు లేని ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. ఎరువుల అమ్మకాల్లో ఎటువంటి వ్యత్యాసం కనిపించినా డీలర్లపై చర్యలు తీసుకుని వారి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. అత్తిలి వ్యవసాయాధికారి రాజేశ్ ఆయన వెంట ఉన్నారు.

సకాలంలో వేతనాలు అందేలా కృషి

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలో పని చేసే పొరుగు సేవల (ఆప్కాస్) ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బందికి సకాలంలో వేతనాలు అందేలా కృషి చేస్తానని ఉపకులపతి కట్టుపల్లి ధనంజయరావు పేర్కొన్నారు. స్థానిక వర్సిటీ పరిపాలన భవనంలో సంఘ ప్రతినిధులు శ్రీనివాస్, రాజు, బాబు, కృష్ణారావు, కుమార్ తదితరులు వీసీని కలిసి అభినందనలు తెలిపారు. గతేడాది వేతన సమస్యలు, అక్రమ బదిలీల అంశాన్ని పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

మధుమేహ పరీక్షలు

తణుకు, న్యూస్‌టుడే: సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కార్యాలయంలో సాయిశ్రీ శ్వేత డయాగ్నొస్టిక్ ల్యాబ్ సహకారంతో ఉచిత మధుమేహ రక్త పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 48 మందికి రక్తపరీక్షలు చేశారు.

ప్రమాదాలకు దగ్గర దారి

మంచిలి నుంచి కంచుమర్రు వెళ్లే దారిలో

రహదారుల్లో ప్రమాదాలను నివారించేందుకు మలుపులు, వంతెనలు, రద్దీగా ఉండే జంక్షన్ల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలి. కానీ ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టడం లేదు.

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : అత్తిలి, ఇరగవరం, తణుకు మండలాల్లో పలు ర.భ.శా రహదారుల మలుపులు ప్రమాదాలకు పిలుపులుగా మారాయి. ఎదురుగా వచ్చేవారు కనిపించకపోవడంతో రహదారులు నెత్తురోడుతున్నాయి. నిత్యం రద్దీగా, ఇరుకుగా ఉండే ఈ మార్గాల్లో ఎటువంటి ప్రమాద సూచికలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కొన్ని మార్గాల్లో పిచ్చి మొక్కలు పెద్దఎత్తున పెరగడంతో సూచికలున్నా చోదకులకు కనిపించడంలేదు.

ఇవీ ఘటనలు

ఇటీవల అత్తిలి మండలం పాలూరు గ్రామం నుంచి కొమ్మర వెళ్లే మలుపులో ఆటో రివర్స్ చేస్తుండగా ద్విచక్ర వాహనం ఆటోను ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై ఉన్న యువకుడు మృతి చెందాడు.

● గతంలో మంచిలి గ్రామం నుంచి కంచుమర్రు వెళ్లే మార్గంలోని మలుపులో డంపింగ్ యార్డు వద్ద ద్విచక్రవాహనంపై నుంచి మహిళ జారి రహదారిపై పడటంతో అదే మలుపులో వెనుక నుంచి వచ్చిన బస్సు ఆమెపై నుంచి వెళ్లడంతో ఆమె అక్కడిక్కడే మృతి చెందారు.

ఎక్కడెక్కడంటే

అత్తిలి, పాలూరు, మంచిలి, స్కిన్నెరపురం, ఈడూరు, కె.సముద్రపుగట్టు ఇరగవరం మండలం రేలంగి, అర్జునుడిపాలెం, తూర్పువిప్పర్రు, తణుకు మండలంలో కోనాల, ముద్దాపురం, మండపాక గ్రామాల్లో ప్రమాదకర మలుపులున్నాయి. రాత్రి సమయాల్లో ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించక వాహనాలను తప్పించబోయి పంట కాలువల్లోకి, బోదెల్లోకి వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలబారిన పడుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం..

నియోజకవర్గంలో ఎక్కడెక్కడ ప్రమాదకర మలుపులు, వంతెనలు ఉన్నాయో పరిశీలించి సూచికల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ర.భ.శా అధికారి వరలక్ష్మి తెలిపారు.

ఫజుల్లా ఖాన్, షేక్ మదీనా పుస్తకావిష్కరణ

తణుకు, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజుకు పలు విధాలుగా అండగా నిలిచిన ఇద్దరు ముస్లింలు ఫజుల్లా ఖాన్, షేక్ మదీనాలు సహకారానికి అక్షర రూపం ఇచ్చిన చరిత్రాకారుడు సయ్యద్ నజీర్ అహ్మద్ అభినందనీయుడని డి.వి.వి.యస్ వర్మ కొనియాడారు. గురువారం స్థానిక సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయ ఆవరణలో అసోసియేషన్ అధ్యక్షులు కరుణాకర్ చౌదరి అధ్యక్షతన నిర్వహించిన ఫజుల్లా ఖాన్, షేక్ మదీనా పుస్తకావిష్కరణలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా హుస్సేన్ అహ్మద్, డా రమేష్, సంకు మనోరమ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో యూరియా

ఇరగవరం, న్యూస్‌టుడే: మండలంలో 114మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని ఇరగవరం మండల వ్యవసాయాధికారి వై. రాఘవేంద్రరావు చెప్పారు. తూర్పువిప్పర్రు, కె.కుముదవల్లి ఇరగవరం, అయినపర్రు, రేలంగి సహకార సంఘాల్లో యూరియా బస్తాల నిల్వలను గురువారం పరిశీలించారు. యూరియా 45కిలోల బస్తా ధర రూ.267గా ఉందని, దీని కంటే అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 5 సెంట్ల వరి నారుమడిలో 2.5కిలోల యూరియా, 6 కిలోల సూపర్ ఫాస్ఫేట్, 1.5కిలోల పొటాష్ కలిపి వేయాలన్నారు.

PASSPORT MISSING
I, **JULURI SASTRULU**, S/o. Venkateswara Rao, D. No.1-45, Mandapaka, Tanuku Mandal, W. G.Dt., A.P., I lost my **Passport No. H7315325** while i was shifting from rented house to my own house in Mandapaka on **01.11.2025**. If any one found please Call: **99634 62732.**

ఆర్టీసీ డోర్ డెలివరీ సేవలు ఉపయోగకరం

తణుకు, న్యూస్‌టుడే: ఆర్టీసీ అందిస్తున్న డోర్ డెలివరీ సదుపాయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తణుకు మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్ పేర్కొన్నారు. డిసెంబరు 20 నుంచి జనవరి 19వరకు జరిగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న డోర్ డెలివరీ మాసోత్సవ ప్రచార ప్రారంభోత్స కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. మాసోత్సవాల పురస్కరించుకుని ప్రతి వారం ఒక లక్కీడిప్ విజేతను ఎంపిక చేసి బహుమతులు అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా మాసోత్సవ ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ గొల్లపల్లి మురళి, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ లాల్, ఆఫీస్ సూపరింటెండెంట్ కొత్తలంక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరించి చూపుతున్న రామ్‌కుమార్, డిపో ఉద్యోగులు

విద్యతో పాటు నైపుణ్యాలు కూడా కీలకం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు ఏదో ఒక వృత్తిలో నైపుణ్యం సంపాదించాలని పశ్చిమ గోదావరి జిల్లా సమగ్ర శిక్షణ అదనపు ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ పి.శ్యాంసుందర్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన కెరీర్ ఫెస్ట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చదువుతోపాటు ఒకేషనల్ విద్య నేర్చుకుంటే వృత్తి విద్యలో నైపుణ్యం సంపాదించి మంచి ఉద్యోగం సాధించవచ్చన్నారు. గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంటు అధికారి జెస్సికా దీవెనమ్మ మాట్లాడుతూ జిల్లాలో 320 ప్రభుత్వ పాఠశాలలను కెరీర్ ఫెస్ట్‌కు ఎంపిక చేశారని వాటిలో తాడేపల్లిగూడేనికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో ఎం.చంద్రశేఖర్, ఎంఈవోలు వి.హనుమ, పి.ఎం.కె.జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో శ్యాంసుందర్ తదితరులు

విద్యుత్తు ఉపకేంద్రం ప్రారంభం

కె.పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలంలోని పలు గ్రామాలకు లోవోల్టేజ్ సరఫరా అవుతున్న నేపథ్యంలో ఆయా గ్రామాల విద్యుత్ సమస్యలు తీర్చేందుకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సహకారంతో నూతన విద్యుత్తు ఉపకేంద్రాన్ని నేడు ప్రారంభించనున్నారని తాడేపల్లిగూడెం తూర్పుప్రాంత ఈఈ కె.నరసింహారావు గురువారం తెలిపారు. గతంలో కె.పెంటపాడు, యానాలపల్లి, పరిమళ్ల, పడమర విప్పర్రు గ్రామాలకు తాడేపల్లిగూడెం జయలక్ష్మి పాత సినిమా హాలు ఎదురుగా ఉన్న విద్యుత్ ఉపకేంద్రం నుంచి ఆయా గ్రామాలకు విద్యుత్తు సరఫరా జరిగేది. దీంతో శివారు గ్రామం అయిన పడమర విప్పర్రు, పరిమెల్ల గ్రామాలు సుమారు 10కిలో మీటర్లు పైమాటే దీంతో ఆయా గ్రామాలకు లో వోల్టేజ్ సమస్య వచ్చేది. ఈ క్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్థులు సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లగా నిర్మాణం పూర్తి చేయించారు. అందుకు 40 సెంట్ల విస్తీర్ణంలో రూ.3.53 కోట్లు వెచ్చించి ఉపకేంద్రాన్ని నిర్మించారు. దీంతో ఆయా గ్రామాలకు నిరంతరాయ విద్యుత్తు సరఫరాను మూడు ఫీడర్ల ద్వారా అందించనున్నారు.

కరపత్రాలను ఆవిష్కరించి చూపుతున్న నాయకులు

మహాసభల విజయవంతానికి పిలుపు

తణుకు, న్యూస్‌టుడే: విశాఖలో డిసెంబరు 27 నుంచి జనవరి 4 వరకు జరగనున్న సీఐటీయూ మహాసభలు విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ విజ్ఞప్తి చేశారు. గురువారం పట్టణంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. లేబర్ కోడ్ల రద్దు కోరుతూ ఫిబ్రవరి 22న దేశవ్యాప్తంగా సమ్మె చేయాలని అన్ని యూనియన్లు నిర్ణయించాయన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపి, కోకన్వీనర్ ఆదినారాయణ బాబు, అజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

బీమారంగంలో వందశాతం ప్రత్యక్ష పెట్టుబడులు ప్రమాదకరం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: బీమారంగంలో వందశాతం విదేశ ప్రత్యక్ష పెట్టుబడుల పెంపుదల దేశీయ ఆర్థిక వ్యవస్థలో తిరోగమన చర్య అని, ఈ నిర్ణయం దేశీయ పెట్టుబడులకు ప్రమాదం కలిగిస్తుందని తాడేపల్లిగూడెం బ్యాంక్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. బ్యాంకు యూనియన్ల దేశవ్యాప్త నిరసనలో భాగంగా స్థానిక కె.ఎన్.రోడ్డులో ఉన్న ఎస్బీఐ ఈ కార్నర్ శాఖ వద్ద గురువారం సాయంత్రం యూనియన్ నాయకులు మాట్లాడారు. ఎస్బీఐ అధికారుల సమాఖ్య జోనల్ కార్యదర్శి జి. జవహర్‌లాల్, వివిధ బ్యాంకు అధికారులైన హెచ్.ఎం.వీ.కె. చైతన్య బి.ఏడుకొండలు, లింగంపల్లి గాంధీ పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంకు అధికారులు

స.హ. చట్టంపై విస్తృత ప్రచారం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స.హ. చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని సీపీవో వాసుదేవరావు అన్నారు. ఈ చట్టం అమల్లోకి వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా స్థానిక సీపీవో కార్యాలయంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత పెంపొందించడానికి ఈ చట్టం దోహదపడుతుందన్నారు.

ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సప్తశక్తి సంఘం కార్యక్రమం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక బి.వి.కె.డి.ఆర్.గోయంకా మహిళా డిగ్రీ కళాశాలలో ఆరెస్సెస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా మాతృమూర్తులకు సంబంధించిన "సప్తశక్తి సంఘం" కార్యక్రమం గురువారం జరిగింది. స్త్రీలో నిక్షిప్తమైన శక్తి, కుటుంబ వ్యవస్థను గురించి ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి వివరించారు. కార్యక్రమానికి ముత్తా సుశీల అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు వివిధ వేషధారణలతో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థినులకు బాడ్మింటన్ బ్యాట్‌లు అందచేశారు.

వివిధ వేషధారణలలో బాలికలు

న్యాయం గెలిచింది..

తణుకు, న్యూస్‌టుడే: నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై ఈడీ అక్రమంగా దాడులు చేసి వేసిన అభియోగ పత్రంపై విచారణను ధర్మాసనం తిరస్కరించడంతో న్యాయం గెలిచిందని, ఇది భాజపాకు చెంపపెట్టు అని కాంగ్రెస్ పార్టీ తణుకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దిర్శపో రామకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు న్యాయం గెలిచిందంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణంరాజు, ఏసురత్నం, శాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
ఆర్.పి.రోడ్, తణుకు బ్రాంచ్

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది బంగారు ఆభరణములపై ఋణములు పొంది తిరిగి సకాలములో చెల్లించనందున ఈ క్రింద తెలియపరచిన బంగారు ఆభరణములను భారతీయ స్టేట్ బ్యాంక్, ఆర్.పి.రోడ్ బ్రాంచ్, తణుకు నందు తేది.30.12.2025, మంగళవారం మధ్యాహ్నం 3 గం.లకు వేలం వేయుటకు నిర్ణయించడమైనది.

వ.నెం	ఖాతా నెంబర్లు	ఖాతాదారుల పేర్లు మరియు చిరునామా	బంగారం గ్రా॥లలో	బకాయి రూ.లలో
1)	41944062505	పట్టికూటి శ్రావణి కేరాఫ్ పట్టికూటి దుర్గారావు, యర్రాయి చెర్వు, తణుకు (మం)	11.6 గ్రా॥	రూ.24,754/-
2)	41869986599	శ్రీమతి గుబ్బల జయలక్ష్మి, భర్త : సత్యనారాయణ, తణుకు	19.6 గ్రా॥	రూ.35,753/-

షరతులు-నిబంధనలు: 1)వేలం నందు పాల్గొనదలచినవారు రూ.5,000/-ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2)హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. అట్లు చెల్లించని ఎడల పాటదారులు తమ యొక్క ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. 3) నగల బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏవిధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకు గానీ,వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ, బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 5) ఈ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 6) అప్పు వసూలు నోటీసులు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటనను తుది నోటీసుగా భావించి వేలము తేదీలోగా సొమ్ము చెల్లించవచ్చును.

తేది : 18.12.2025 సం/- బ్రాంచి మేనేజర్, ఆర్.పి.రోడ్, తణుకు బ్రాంచ్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
తాడేపల్లిగూడెం బ్రాంచ్

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది బంగారు ఆభరణములపై ఋణములు పొంది తిరిగి సకాలములో చెల్లించనందున ఈ క్రింద తెలియపరచిన బంగారు ఆభరణములను భారతీయ స్టేట్ బ్యాంక్, తాడేపల్లిగూడెం బ్రాంచ్ నందు తేది.30.12.2025, మంగళవారం మధ్యాహ్నం 3 గం.లకు వేలం వేయుటకు నిర్ణయించడమైనది.

వ.నెం	ఖాతా నెంబర్లు	ఖాతాదారుల పేర్లు మరియు చిరునామా	బంగారం గ్రా॥లలో	బకాయి రూ.లలో
1)	41669608037	శ్రీ దూళ్ళపాల వెంకటేష్, హరిజనవాడ, రామన్నగూడెం, తాడేపల్లి, టి.పి.గూడెం	29.71 గ్రా॥	రూ.1,29,778/-

షరతులు-నిబంధనలు: 1)వేలం నందు పాల్గొనదలచినవారు రూ.5,000/-ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2)హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. అట్లు చెల్లించని ఎడల పాటదారులు తమ యొక్క ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. 3) నగల బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏవిధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకు గానీ,వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ, బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 5) ఈ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 6) అప్పు వసూలు నోటీసులు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటనను తుది నోటీసుగా భావించి వేలము తేదీలోగా సొమ్ము చెల్లించవచ్చును.

తేది : 18.12.2025 సం/- బ్రాంచి మేనేజర్, తాడేపల్లిగూడెం బ్రాంచ్

(c) eenadu

ఈనాడు
వైఎస్సార్ కడప
శుక్రవారం డిసెంబరు 19, 2025

అడ్డగోలుగా మట్టి దోపిడీ

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట మండలం మంటపంపల్లె శివారులో ప్రభుత్వ భూమి ఉంది. స్థానికులు వన్నెల బోడుగా పిలుచుకుంటారు. ఇక్కడ కొందరు మట్టి అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారు. కడప నగరానికి చెందిన ఓ నాయకుడి కనుసన్నల్లో ఈ దందా సాగుతోంది. రెవెన్యూ రికార్డుల్లో ఆర్ఎస్ఆర్ ప్రకారం సర్వే సంఖ్య 336లో 43.26 ఎకరాలు నమోదై ఉంది. కడప- రేణిగుంట జాతీయ రహదారి పక్కనే ఉండటంతో యంత్రాలతో తవ్వేస్తున్నారు. ప్రతిరోజూ 50-70 టిప్పర్ల వరకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. స్థానికులు అడ్డుకోవాలని చూస్తే బెదిరింపులకు దిగుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా.. రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు.

శెభాష్ భవదీప్

యూపీఎస్సీ ఇంజినీరింగ్ సర్వీసులో ప్రతిభ

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: యూపీఎస్సీ ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్ విభాగంలో ఎర్రగుంట్ల సమీపంలోని డాక్టర్ ఎంవీఆర్ ఆర్టీపీపీకి చెందిన కేశంరెడ్డి భవదీప్ మెరిశారు. అఖిల భారత స్థాయిలో 77వ ర్యాంక్ సాధించి శెభాష్ అనిపించుకున్నారు. భవదీప్ తండ్రి నాగిరెడ్డి డీఏవీ పాఠశాలలో ఉపాధ్యాయునిగా, తల్లి భారతి ఆర్టీపీపీలో ఏఈఈగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన గేట్ ఫలితాల్లోనూ అతను 49వ ర్యాంక్ సాధించారు. ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాలో జూనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారిగా పనిచేస్తున్నారు. తాజాగా యూపీఎస్సీ ఇంజినీరింగ్ సర్వీస్‌లో మంచి ర్యాంక్ సాధించడంపై కుటుంబ సభ్యులు మిఠాయిలు పంచుకుని గురువారం సంబరాలు నిర్వహించుకున్నారు.

దేశం మెచ్చిన మన వంటగది

స్మార్ట్ కిచెన్ విధానానికి ప్రశంసలు

ఈనాడు, కడప: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన స్మార్ట్ కిచెన్ల విధానం దేశ దృష్టిని ఆకర్షించాయి. నీతి ఆయోగ్ కూడా ప్రశంసలు కురిపించి నగదు ప్రోత్సాహాన్ని అందించింది. ఈ కార్యక్రమమే దేశంలోని ఆకాంక్షిత జిల్లాల మధ్య పోటీలో కడపను ప్రథమ స్థానంలో నిలిచేలా చేసింది. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా మంత్రి నారా లోకేశ్ ద్వారా కార్యక్రమం అమలుపై ఇటీవల ఆరా తీసేలా చేసింది. తాజాగా అమరావతిలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులోనూ కితాబు అందుకుంది. కడపలోని స్మార్ట్ కిచెన్లను రాష్ట్రమంతా చేపట్టాలని ఆదేశించేలా ప్రశంసలు దక్కించుకుంది.

● **కడప గడపలో మొదలు:** దేశంలోనే ప్రప్రథమంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సొంత నిధులతో కడప పురపాలక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి స్మార్ట్ కిచెన్ నిర్మితమైంది. ఇక్కడి నుంచి పన్నెండు పాఠశాలలకు చెందిన 2,200 మంది విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనాన్ని సరఫరా చేస్తున్నారు. అత్యంత సుచిగా, రుచిగా, పోషకాలతో నాణ్యంగా అందిస్తున్నారు. కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చొరవతో అత్యాధునికంగా నిర్మించారు. ఐదు నక్షత్రాల హోటల్ తరహాలో వంట కార్మికులు డ్రెస్ కోడ్‌తో పాటు, పరిశుభ్రతా చర్యలు పాటిస్తున్నారు. రెండో దశలో సీకేదిన్నె, జమ్మలమడుగు మండలాల్లో నాలుగింటిని నిర్మించారు. వీటిని మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ప్రస్తుతం 136 పాఠశాలల్లోని 10,322 మంది విద్యార్థులకు ఆహారం అందిస్తున్నారు.

కడప స్మార్ట్ కిచెన్‌లో వంటకాల తయారీ

మరో 33 ప్రాంతాల్లో నిర్మాణాలు: జిల్లాలో మరో 33 ప్రాంతాల్లో స్మార్ట్ కిచెన్లు నిర్మితమవుతున్నాయి. జనవరి 26న ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి దానికి 3 మెగావాట్ల సౌర విద్యుత్తు ప్లాంట్, బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. సెంట్రల్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తారు. ఎండీయూ వాహనాల ద్వారా సరఫరా చేస్తూ.. విద్యార్థులకు వడ్డిస్తారు. ఈ విధానంతో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తినే విద్యార్థుల సంఖ్య గణనీయంగా 15 శాతం పెరగడం విశేషం.

పాఠశాలలకు వాహనంలో వంటకాల తరలింపు ఇలా...

21 నుంచి కానిస్టేబుళ్లకు శిక్షణ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈ నెల 21వ తేదీ నుంచి శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పురుషులు పీటీసీ కళ్యాణ్ డ్యామ్ తిరుపతి, మహిళలు పీటీసీ ఒంగోలుకు వెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తొమ్మిది నెలలపాటు శిక్షణ ఉంటుందని.. అన్ని విద్యార్హత పత్రాల నకళ్లతో పాటు, ఎస్బీఐ ఖాతాకు సంబంధించిన పాస్‌పుస్తకంతో వెళ్లాల్సి ఉంటుందని వివరించారు. శిక్షణకు వెళ్లే అభ్యర్థుల వెంట బంధువులను అనుమతించరని సూచించారు.

చిందులేసి సందడి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: కడప నగర శివారు సీకే దిన్నె మండల పరిధిలోని ఫిజియోథెరపీ కళాశాలలో గ్రాడ్యుయేషన్, స్వాగత దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆడిపాడారు. అందుకున్న పట్టాలతో సంతోషం వ్యక్తం చేశారు. కొత్తగా కళాశాలలో చేరిన వారికి ఆహ్వానం పలికారు.

ఏ కన్నూ చూడదనా.. ఎందుకింత ధీమా!

ద్విచక్ర వాహనంపై నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణిస్తున్న ఈ చిత్రాలు కడప నగరంలో గురువారం కనిపించాయి. నిబంధనలకు విరుద్ధంగా ఒక ద్విచక్ర వాహనంపై నలుగురు, ఐదుగురితో ప్రయాణించడం పరిపాటిగా మారింది. అధిక శబ్దాలతో మితిమీరిన వేగంతో దూసుకెళ్లడమూ తరచూ కనిపిస్తోంది. మరికొందరు నగరం చుట్టూ ఉన్న రహదారుల్లో ద్విచక్ర వాహనాలపై ప్రమాదకరంగా ప్రయాణిస్తూ విన్యాసాలు చేస్తున్నారు. విస్తృతంగా తనిఖీలు సాగిస్తున్నామని ఓ వైపు పోలీసులు పదే పదే చెబుతున్నారు. అదే సమయంలో నగరంలోని పరిస్థితులు ఏమాత్రం మారకపోవడం చర్చనీయాంశంగా మారింది. పోలీసులు జరిమానాలు విధించడంతో పాటు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే బాగని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. **- న్యూస్‌టుడే, అరవిందనగర్(కడప)**

కాకి బంగారమూ ముద్దే

విస్తరిస్తున్న వన్ గ్రామ్ గోల్డ్ మార్కెట్

కమలాపురం, న్యూస్‌టుడే: కొన్నాళ్లుగా పసిడి ధరలు పైపైకి పరుగులు తీస్తున్నాయి. నగలు కొనాలంటే పేద, మధ్యతరగతి ప్రజలు భయపడే పరిస్థితి. ఈ నేపథ్యంలో కొందరు ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నారు. అలాంటి వారికి వన్ గ్రామ్ గోల్డ్ ఆకర్షణీయంగా మారుతోంది. ఒకప్పుడు కాకి బంగారంగా పిలిచే ఈ వన్ గ్రామ్ గోల్డ్ నేడు ట్రెండ్‌గా మారిందని వ్యాపారులు చెబుతున్నారు. జిల్లాలో ఒక గ్రామ్ సీడెడ్స్ పేరిట ఆభరణాలు విక్రయిస్తున్నారు. గతంలో పట్టణానికి ఒక రోల్డ్ గోల్డ్ దుకాణం ఉంటే, ప్రస్తుతం వీధికి ఒకటి చొప్పున కనిపిస్తోంది. ప్రముఖ సంస్థలకు చెందిన అన్ని రకాల వస్త్ర వ్యాపార సముదాయాలు, బంగారు వస్తువులు అమ్మే షోరూంలలో ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేసి వీటి అమ్మకాలు చేస్తున్నారు.

కమలాపురంలోని ఓ దుకాణంలో అమ్మకాలకు సిద్ధంగా ఉంచిన నగలు

జిల్లాలో 500 వరకు.. జిల్లా కేంద్రం కడపతో పాటు ప్రొద్దుటూరు, కమలాపురం, జమ్మలమడుగు, కొండాపురం, బద్వేలు, మైదుకూరు లాంటి పట్టణాల్లో వన్ గ్రామ్ గోల్డ్ వస్తువులకు ప్రత్యేక దుకాణాలు ఉన్నాయి. వీటితో పాటు కొన్ని వస్త్రదుకాణాల్లో వీటిని విక్రయిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 500 వరకు ఉన్నట్లు అంచనా.. ఈ వస్తువుల అమ్మకాలు నిత్యం రూ. లక్షల్లో సాగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు.

నచ్చిన ఆకృతులు: వన్ గ్రామ్ గోల్డ్ ఆభరణాల్లో నచ్చిన ఆకృతులు లభిస్తుండటంతో కొందరు వీటి వైపు మొగ్గు చూపుతున్నారు. కేవలం రూ.వేల ఖర్చుతో పెద్దపెద్ద, ఆకర్షణీయమైన నగలు లభిస్తుండటంతో వినియోగించేందుకు మగువలూ ఆసక్తి చూపుతున్నారు.

పసిడి ధరలు ఇలా (10 గ్రాములు)..

2010	20,728
2015	24,930
2020	50,150
ప్రస్తుతం	1,34,510

హంతకుల చేతుల్లోనే తుపాకులు

ఈనాడు, కడప: జిల్లాలో మొత్తంగా 854 తుపాకులకు లైసెన్సులున్నాయి. వీటిలో చాలా వరకు వైకాపా హయాంలో అనర్హులకు ఇచ్చేశారు. ఆయుధాలను చేతబట్టుకుని పలువురు అరాచకాలకూ గతంలో పాల్పడ్డారు. ఈ విషయాన్ని తెలుపుతూ 'ఈనాడు'లో గత నెల 26న 'అరాచక శక్తుల చేతుల్లో తుపాకులు' శీర్షికన కథనం ప్రచురితమైంది. కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ స్పందించి విచారణకు ఆదేశించారు. మొదటి దశలో మొత్తం 90 మంది నేరస్థులను గుర్తించారు. హంతకుల చేతిలో 11 తుపాకీ లైసెన్స్‌లున్నట్లు తేల్చారు. వీరిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోదు కావడంతో లైసెన్స్‌ల రద్దుతో పాటు స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించారు. వీరే కాకుండా మరో 79 మంది మందిపై వివిధ రకాల కేసులున్నట్లు తేలింది. ఈ మేరకు జమ్మలమడుగుకు చెందిన మలికిరెడ్డి హనుమంతరెడ్డి తుపాకీ లైసెన్స్ ఇప్పటికే రద్దు చేశారు. వైకాపా హయాంలో చోటుచేసుకున్న మద్యం కుంభకోణంలో ఇతని పాత్ర ఉండటంతో పాటు తుపాకీతో పలువురిని బెదిరించినట్లు అభియోగాలు ఎదుర్కొన్నారు. అతనితో పాటు మరి కొందరి లైసెన్స్‌ల రద్దుకూ కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌కు సిఫార్సు చేస్తూ ప్రతిపాదనలు తయారు చేస్తున్నారు.

లేదు అంతర్జాలం... ఆడి పాడేదెలా బాల్యం!

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: చిన్నారుల విద్యా ప్రగతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సక్షం కేంద్రాలు ఏర్పాటు చేసింది. వీడియో పాఠాలు, వివిధ రకాల బొమ్మలు, పద్యాలు, గణితాలు పిల్లలకు చూపించి వారితో చేయించేందుకు స్మార్ట్ టీవీలు అందించింది. చిన్నారులకు అవగాహన కల్పించి విద్యా సామర్థ్యాలు మెరుగుపరిచేలా రోజూ రెండు గంటల పాటు వీటి ద్వారా ఆట, పాటలతో కూడిన విద్యను అందించాల్సి ఉంది. ఆచరణలో ఈ లక్ష్యం నెరవేరడం లేదు.

● జిల్లాలో 2,389 అంగన్‌వాడీ కేంద్రాలకుగాను 903 సక్షం కేంద్రాలుగా ఎంపిక చేసి టీవీలు అందించారు. వీటికి ఇంటర్నెట్ సదుపాయం కల్పించకపోవడంతో అవి అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. విధి లేక కొన్ని చోట్ల పెన్‌డ్రైవ్ ద్వారా పిల్లలకు సంబంధించిన వీడియోలు డౌన్‌లోడ్ చేసుకొని చూపిస్తున్నారు. చరవాణులు, నెట్ సౌకర్యం సమకూర్చి చిన్నారుల భవితకు బాటలు వేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. దీనిపై ఐసీడీఎస్ జిల్లా అధికారిణి రమాదేవిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. 2,389 అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త చరవాణులు వచ్చాయి. వీటిని త్వరలో కార్యకర్తలకు అందజేసి, నెట్ సౌకర్యం కల్పిస్తామన్నారు.

జిల్లాలో ఐసీడీఎస్ ప్రాజెక్టులు	మొత్తం కేంద్రాలు	అందులో సక్షం కేంద్రాలు	చిన్నారులు	గర్భిణులు, బాలింతలు
13	2,389	903	1,18,609 మంది	19,767



అంతర్జాతీయ ఆటకు లక్ష్మీకటాక్షం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: ప్రపంచ క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన భారత మహిళా జట్టు క్రీడాకారిణి శ్రీచరణి కుటుంబసభ్యులకు కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి రూ.5 లక్షల పారితోషిక చెక్కును అందించారు. గురువారం కడపలోని తన కార్యాలయంలో తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డితో కలిసి మెగా చెక్కును శ్రీచరణి తండ్రి చంద్రశేఖర్‌రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీచరణి సన్మాన సభలో రూ.5లక్షలు ఇస్తామని ప్రకటించామని ఆ మాట నిలబెట్టుకున్నట్లు వివరించారు.

హాయ్ అంటే ఎఫ్ఐఆర్ కాపీ

వాట్సాప్ గవర్నెన్స్‌లో పోలీసు సేవలు

ముకోసం

ములకలచెరువు, రాయచోటి- న్యూస్‌టుడే: ప్రజలకు పారదర్శకంగా, వేగంగా సేవలందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ తెచ్చింది. నమోదైన కేసుకు సంబంధించి ప్రాథమిక సమాచార నివేదిక(ఎఫ్ఐఆర్) కాపీ కోసం గతంలో బాధితులు రోజుల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. ఇకపై వాట్సాప్‌లోనే పొందే వెసులుబాటు కల్పించింది. ఇ-చలానా, కేసు స్థితి తెలుసుకునే అవకాశాన్నీ తెచ్చింది.

● **నిబంధనలు వర్తిస్తాయి:** ప్రాథమిక సమాచార నివేదిక కాపీ పొందేందుకు కొన్ని నియమాలున్నాయి. ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసిన ఫిర్యాదుదారు, కేసులో పేర్కొన్న బాధితుడు, లేదా చట్టబద్ధ హక్కు ఉన్న వ్యక్తులు మాత్రమే అర్హులు. కేసు దర్యాప్తులో గోప్యత దృష్ట్యా ప్రతి ఒక్కరికీ అన్ని ఎఫ్ఐఆర్‌లు అందుబాటులో ఉండవు.

ఇలా పొందొచ్చు

ముందుగా 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో హాయ్ అని సందేశం పంపాలి. అనంతరం తెరపై కనిపించే సేవలో పోలీస్ సర్వీసులను ఎంపిక చేసుకోవాలి. ఎఫ్ఐఆర్ నంబర్, జిల్లా, పోలీస్ స్టేషన్ వివరాల నమోదుకు సూచనలు వస్తాయి. వాటి నమోదు పూర్తయ్యాక చరవాణికి ఓటీపీ వస్తుంది. ఓ నంబర్‌ను ధ్రువీకరించిన వెంటనే పీడీఎఫ్ ఫార్మాట్‌లో ఎఫ్ఐఆర్ వాట్సాప్‌కు వస్తుంది.

● **కొన్ని పరిమితులూ ఉన్నాయి:** లైంగిక, పిల్లలపై నేరాలు(పోక్సో కేసులు), జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలు, కోర్టు ఆదేశాల మేరకు గోప్యంగా ఉండాల్సిన కేసులు అందుబాటులో ఉండవు.

సోను.. హంతకుడిని పట్టించాడు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: నేరం చేసిన వాళ్లను పోలీసులు పట్టుకుంటే అందులో విశేషమేముంది అంటారా! హత్య చేసిన నిందితుడి ఆచూకీని ఇక్కడ గుర్తించింది ఓ పోలీసు జాగిలం మరి. ఇందుకు సంబంధించిన వివరాలను కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు తన కార్యాలయంలో గురువారం మీడియాకు వివరించారు.

పోలీసు జాగిలం సోను

● **ఏంటి విషయం!:** కడప నగరం శ్రీరాంనగర్‌కు చెందిన వల్లెపు వెంకటయ్య అలియాస్ వెంకట్(27), అదే ప్రాంతానికి చెందిన అరుణ్ స్నేహితులు. డబ్బుల విషయంలో వీరిద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తాయి. ఈ క్రమంలో అరుణ్ కుటుంబ సభ్యులను వెంకటయ్య అసభ్యకరంగా దూషించాడు. దీంతో అతను కక్ష పెంచుకుని వెంకటయ్యను హతమార్చాలని పథకం పన్నాడు. ఈ నెల 11న తన బంధువైన బాలుడి సహకారంతో వెంకటయ్యకు అతిగా మద్యం తాగించాడు. అనంతరం ఎన్జీవో ప్లాట్స్ వద్ద ఉన్న మైదానం వద్దకు తీసుకెళ్లి సిమెంట్ దిమ్మెలతో కొట్టి హత్య చేశారు.

● **పసిగట్టిన జాగిలం:** హంతకులు ఎవరనే విషయంలో పోలీసులు నిర్ధారణకు రాలేకపోయారు. పోలీసు జాగిలమైన సోను సాయం తీసుకున్నారు. సోను ఘటనా స్థలం వద్ద వాసన పసిగట్టి అక్కడి నుంచి నేరుగా నిందితుడైన అరుణ్ ఇంటి వద్దకు వెళ్లింది. దీంతో పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం వెల్లడైంది. వెంకటయ్యను హత్య చేసే దృశ్యాలను అరుణ్ తన చరవాణిలో రికార్డు చేశాడు. ఆధారాలు లభించకుండా అరుణ్ ప్రయత్నించినప్పటికీ జాగిలం నిందితుడిని గుర్తించడం విశేషం.

లంచమడిగారా.. 94404 46191కు ఫోన్ చేయండి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉమ్మడి కడప జిల్లాలో అవినీతి అధికారులను ఉపేక్షించేది లేదని ఏసీబీ డీఎస్పీ సీతారామారావు అన్నారు. ఉమ్మడి జిల్లా ఏసీబీ డీఎస్పీగా కడపలోని కార్యాలయంలో ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అవినీతి అధికారులతో మా శాఖలోని ఉద్యోగులు లాలూచీ పడినా చర్యలుంటాయని హెచ్చరించారు. చట్టబద్ధమైన పనికి అధికారులు ఎవరైనా లంచం అడిగితే తగిన ఆధారాలతో 9440446191, టోల్‌ఫ్రీ నంబరు 1064కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఆ ఊరంతా శనగ పంట

సాగులో ఉన్న పంట

రాజుపాళెం, న్యూస్‌టుడే: సాధారణంగా గ్రామాల్లోని రైతులు వేర్వేరు పంటలు సాగు చేస్తుంటారు. రాజుపాళెం మండలంలోని చిన్నశెట్టిపల్లె కర్షకులు మాత్రం అందుకు భిన్నం. ఇక్కడ మొత్తం 1,400 మంది జనాభా ఉంది. వీరిలో 400 మంది వరకు రైతులున్నారు. వీరికి 7,000 ఎకరాల వరకు సాగు పొలాలున్నాయి. రబీ సీజన్‌లో మొత్తం శనగ పంటే సాగవుతుంది. 2000 సంవత్సరం నుంచి ఈ ఆనవాయితీ కొనసాగుతోంది. అంతకుముందు జొన్న, వేరుశనగ సాగు చేసేవారు. కొన్నిసార్లు నష్టాలు చవిచూడాల్సి వచ్చేది. ఈ క్రమంలో కొందరు శనగ వైపు మళ్లి లాభాలు ఆర్జించడంతో ఇతరులూ అదే బాట నడిచారు. దీంతో రబీ సీజన్ వచ్చిందంటే గ్రామ పరిసరాల్లో కనుచూపు మేర పచ్చదనం పరుచుకుని కనిపిస్తుంటుంది. ఈ ఊరికి ఇంకో విశేషమూ ఉంది. ప్రతి రైతుకు దాదాపు ట్రాక్టర్ ఉంటుంది. దీంతో కాడెద్దులు లేని గ్రామంగానూ ఇది గుర్తింపు పొందింది.

మన్ను తింటున్న అక్రమం



మైదుకూరు పురపాలక పరిధి ఎల్లంపల్లె సమీపంలో గగ్గితిప్ప కొండలున్నాయి. నాణ్యమైన మట్టి ఇక్కడ లభిస్తుంది. దీంతో అక్రమార్కుల కళ్లు పడ్డాయి. యంత్రాలతో కొండను గుల్ల చేస్తున్నారు. మట్టి తవ్వి ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు. అయినా భూగర్భ గనులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. ఎల్లంపల్లె సమీప గ్రామాల రైతులతో పాటు పలువురు జీవాలు, పశువులను మేత కోసం గగ్గితిప్ప కొండకు తోలుకెళ్తుంటారు. గుట్టకు ఎసరు పెడుతుండటంతో మేత కష్టమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువులు, గొర్రెలు గోతుల్లో పడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. అక్రమాన్ని అడ్డుకోవాలని స్థానికులు ప్రయత్నించినా ఫలితం ఉండటం లేదు. **- న్యూస్‌టుడే, మైదుకూరు**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ భేష

కడప వైద్యం, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య సేవలు అందించడంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు రాష్ట్రంలో మొదటి స్థానం దక్కింది. 2025 నవంబరులో అందించిన సేవలకు గాను జిల్లాను మొదటి ర్యాంక్‌కు ఎంపిక చేశారు. ఆసుపత్రుల్లో ప్రసవాలు, ఇన్‌పేషెంట్లు, కాపర్ టీ, వ్యాధి నిరోధక టీకాలు, మాతా శిశు సంరక్షణ సేవలు, ఎన్సీడీ, ఆర్బీఎస్కే, ఆయుష్మాన్ భారత్ ఐడీ కార్డుల జారీ తదితర అంశాలను ఇందుకు పరిగణనలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో నాగరాజు మాట్లాడుతూ.. కలెక్టర్ శ్రీధర్ సహకారం, అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయడం వల్ల ప్రథమ స్థానం దక్కిందని చెప్పారు.

మేల్కొనేలోపే మస్కా కొడుతున్నారు

◆ **అడ్డుకట్ట పడని సైబర్ నేరాలు**

◆ **లబోదిబోమంటున్న బాధితులు**

● జమ్మలమడుగు మండలం మోరగుడికి చెందిన ఓ యువకుడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. బెంగళూరులో పనిచేస్తున్న ఓ ఉద్యోగినితో అతడికి ఆన్‌లైన్ ఛాటింగ్‌లో స్నేహం ఏర్పడింది. కుటుంబ అవసరాల పేరుతో అతని నుంచి విడతలవారీగా రూ. 70 లక్షలు తీసుకుంది. చివరికి మోసమని తెలుసుకున్న ఆ యువకుడు పోలీసులను ఆశ్రయించాడు.

●జమ్మలమడుగుకు చెందిన ఓ చీటీల వ్యాపారి ఖాతాలో రూ. 50 వేల నగదు జమ అయింది. మరుసటి రోజు అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి పొరపాటుగా డబ్బు ఖాతాలో జమ అయిందని.. తిరిగి పంపమని చెప్పగా పంపాడు. కాసేపటికి మళ్లీ అదే వ్యక్తి ఫోన్ చేసి మీ ఫేస్‌బుక్‌లో అశ్లీల ఫొటోలు, వీడియోలుగా అప్‌లోడ్ చేస్తామని బెదిరించి రూ. 4.85 లక్షలు దోచుకున్నారు.

- న్యూస్‌టుడే, జమ్మలమడుగు

Dear Customer, Account numb
XXXX38103 is credited with Rs
35000, Register [illegible] ar
Claim bit.ly/3zKAFlg the cash r
HDFSDY

ఒక నకిలీ నంబరు నుంచి రూ.35 వేలు జమ అయినట్లు వచ్చిన సంక్షిప్త సందేశం

విస్తృతంగా ప్రచారం చేస్తున్నప్పటికీ... సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకుంటే మళ్లీ రాబట్టుకోవడం చాలా కష్టం. బాధితుల ఖాతాల నుంచి కాజేసిన సొమ్మును నిమిషాల వ్యవధిలోనే డ్రా చేయడం లేదా ఇతర ఖాతాలకు మళ్లిస్తుండడంతో రికవరీ శాతం తక్కువగానే ఉంటోంది. సైబర్ పోలీసులు 'గోల్డెన్ అవర్' పేరుతో ప్రచారం చేస్తున్నా.. ఈ తరహా నేరాలకు ఇంకా అడ్డుకట్ట పడటంలేదు. కడప జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబరు వరకు రూ. 22.42 కోట్ల మేర సైబర్ నేరాల్లో బాధితులు నష్టపోయారు. వీటికి సంబంధించి 1,843 కేసులు నమోదయ్యాయి.

ఆలస్యమైతే ఇక సొమ్ములు అంతే...: దోచేసిన సొమ్మును సైబర్ నేరగాళ్లు నిమిషాల వ్యవధిలోనే వేర్వేరు ప్రాంతాల్లోని ఖాతాలకు బదిలీ చేస్తున్నారు. కొన్ని గంటల వ్యవధిలోనే ఏటీఎంల నుంచి డ్రా చేసుకుంటున్నారు. ఈ తరహా ఖాతాలు ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్, రాజస్థాన్ వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటున్నాయి. దీంతో గుర్తించి రికవరీ చేయడం పోలీసులకూ కష్టమవుతోంది. నేరం చోటుచేసుకున్న గంటలోపే ఫిర్యాదు చేస్తే పోలీసులు వెంటనే డబ్బులు బదిలీ అయిన ఖాతాలను స్తంభింపజేస్తారు. ఒకవేళ అప్పటికే ఆ ఖాతా నుంచి మళ్లించి ఉంటే బ్యాంకు అధికారుల సాయంతో హోల్డ్‌లో పెడతారు. ●సైబర్ నేరాల కట్టడికి కేంద్రం, ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్‌ను ప్రారంభించింది. ఇందులో దర్యాప్తు సంస్థలు, బ్యాంకులు వివిధ ఆర్థిక సంస్థలను భాగస్వాముల్ని చేసింది. సైబర్ నేరాల బాధితులు ఫిర్యాదు చేసేందుకు 1930 టోల్‌ఫ్రీ నంబరును కేటాయించింది. దీంతోపాటు సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో కూడా బాధితులు ఫిర్యాదు నమోదు చేయవచ్చు.



(c) eenadu

ముంగిట్లో ముప్పు.. పాలకులకేదీ కనువిప్పు

స్తంభం పడిపోకుండా అడ్డుపెట్టిన కొయ్య

చాపాడు మండలం సిద్దారెడ్డిపల్లె పంచాయతీ ద్వారకానగరం ఎస్సీ కాలనీ ప్రధాన వీధిలో రెండు విద్యుత్తు స్తంభాలు దెబ్బతిన్నాయి. ప్రమాదవశాత్తు స్తంభాలు ఎక్కడ కూలిపడిపోతాయోనని స్థానికులు కొయ్యలు అడ్డుగా పెట్టారు. నష్టం జరగకముందే విద్యుత్తు శాఖాధికారులు స్పందించి కొత్త స్తంభాలు అమర్చేలా చూడాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. సమస్యపై లైన్‌మెన్ డేవిడ్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా శ్రీనగరం సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

-న్యూస్‌టుడే, చాపాడు

తెదేపాతోనే యువతకు ఉపాధి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితోనే ఉపాధ్యాయ, పోలీసు ఉద్యోగాలు వస్తాయని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ స్పష్టం చేశారు. పోలీసు ఉద్యోగ నియామక పత్రం అందుకున్న ముద్దనూరుకు చెందిన షేక్ గుండ్లూరు హాఫిజున్‌ను గురువారం సాయంత్రం టీఎన్ఎస్ఎఫ్ కార్యాలయంలో ఆయన సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఇఫ్తకర్ బాషా, సుబ్రహ్మణ్యం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హాఫిజున్‌ను సత్కరిస్తున్న టీఎన్ఎస్ఎఫ్, ప్రజా సంఘాల నేతలు

రామోజీ వింటర్ ఫెస్ట్ షురూ

మిన్నంటిన పర్యాటకుల సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పర్యాటకుల స్వర్గధామం రామోజీ ఫిల్మ్ సిటీలో గురువారం రామోజీ వింటర్ ఫెస్ట్ ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగే ఈ ఫెస్ట్‌లో తొలి రోజే సందడి మిన్నంటింది. సందర్శకులు ఫిల్మ్ సిటీ అందాలు ఆస్వాదించేలా, వినోదంతో ఆనందతీరాలను చేరేలా ఏర్పాట్లు చేయడంతో చిన్నా పెద్ద ఉత్సాహంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. కార్నివాల్ పరేడ్, మ్యూజికల్ గ్లో గార్డెన్, మాయాలోక్ సందర్శనతో ఆనందించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన వేళలను రాత్రి 9 గంటల వరకు పొడిగించడంతో.. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతుల్లో గార్డెన్ల అందాలు, ఆకట్టుకొనే లొకేషన్లలో సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో సరదాగా గడిపారు. అద్భుతమైన సినిమా సెట్లు, చిత్రలోకాన్ని కళ్లముందుకు తెచ్చే స్టూడియో టూర్‌తో సరికొత్తగా విహార అనుభూతిని సొంతం చేసుకున్నారు. వైల్డ్ వెస్ట్ స్టంట్స్, రైడ్స్, లైవ్ షోలు, సాహస్, బర్డ్ పార్కుల్లో విహారాన్ని మధుర జ్ఞాపకాలుగా పదిలం చేసుకున్నారు.

కార్నివాల్ పరేడ్..

రామోజీ వింటర్ ఫెస్ట్‌లో భాగంగా రాజసం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్నివాల్ పరేడ్ ఆకట్టుకుంటోంది. శకటాలతో సాగే ఈ పరేడ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారులు సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. మ్యూజికల్ గ్లో గార్డెన్ పర్యాటకులను కలల ప్రపంచంలో విహరించేలా చేస్తోంది. ఐకానిక్ సినిమా సెట్ల మాయాజాలాన్ని మాయాలోక్ కళ్ల ముందుకు తెస్తుండటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్నివైబ్ 2026కు సిద్ధం

డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే క్షణాలను ఆస్వాదించేందుకు 'రామోజీ కార్నివైబ్ - 2026' వేదిక సిద్ధమైంది. ఇక్కడ వార్ ఆఫ్ డీజేలు, లైవ్ బ్యాండ్, ప్రత్యేక ప్రదర్శనలు ఆకర్షణగా నిలువనున్నాయి. అతిపెద్ద ఓపెన్ ఎయిర్ డ్యాన్స్ ఫ్లోర్‌లో 2026 కౌంట్‌డౌన్ ఉత్కంఠభరిత క్షణాలను బంధుమిత్రులతో కలిసి గడిపేందుకు అవకాశం ఉంటుంది. పసందైన విందు, అపరిమిత పానీయాలు, వీనులవిందైన సంగీతంతో సందడి చేయవచ్చు. కాల్ ఆన్ డ్రైవర్, బేబీ కేర్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక ప్యాకేజీలు..

వింటర్ ఫెస్ట్, న్యూ ఇయర్ వేడుకలకు వివిధ ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఈ వేడుకలను ఆస్వాదించాలనుకొనే వారి కోసం ప్రత్యేక, విడిది ప్యాకేజీలు ఉన్నాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలో బస చేసి వేడుకల్లో పాలుపంచుకోవచ్చు. **మరిన్ని వివరాలకు.. www.ramojifilmcity.com** లాగిన్ అవ్వండి. కాల్ సెంటర్ నంబర్: **76598 76598**

ఆత్మ డీపీడీ బదిలీ

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లా అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ (ఆత్మ) ఏజెన్సీలో డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేస్తున్న పద్మలత బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమెను తన మాతృశాఖ ఉద్యానశాఖకు బదిలీ చేశారు. అక్కడి నుంచి డిప్యుటేషన్‌పై నెల్లూరు జిల్లా 'ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సాగునీటి (ఏపీఎంఐపీ) ప్రాజెక్టు' డైరెక్టరుగా నియమించారు.

IN THE COURT OF THE 4TH ADDITIONAL DISTRICT JUDGE, KADAPA
Guardian O.P. No.42 of 2025
(In the matter of permission to alienate the property of Chi. Sangapatnam Ananya, aged about 16 years)
Between:
Chi. Sangapatnam Ananya, minor represented by her Mother Smt. Sangapatnam Sailaja, Wife of Late Praveen Kumar, aged about 40 years, Hindu, House hold resident of D.No.17/598-1, Habeebulla Street, Kadapa City and District. ...Petitioner
And
Nil ...Respondents
GENERAL NOTICE
పైన తెలుపబడిన పిటీషనులో మైనరు అయిన సంగపట్నం అనన్య యొక్క భాగమును ఆమె సంక్షేమము కొరకు ఈ క్రింద కనపరచిన షెడ్యూల్ ఆస్తిలో ఆమె భాగమునకు రాబడే ఆస్తిని అమ్మదలిచి సంగపట్నం అనన్య తల్లిగారైన సంగపట్నం శైలజ అమ్ముటకు కోర్టు వారు అనుమతి దయచేయవలసినదిగా కోరుతూ సదరు కోర్టులో పైన తెలుపబడిన పిటీషను దాఖలు చేసి ఉన్నారు. సదరు G.O.P.ని కోర్టు వారు తేదీ: 05.01.2026కు వాయిదా వేసి [illegible]
SCHEDULE
Kadapa District, Kadapa Sub-District, Kadapa Mandal, Gudur Village Panchayath and Polam, Sircar D.No.316/B.2 to an extent of Ac. 1.45 cents or 0.587 hectors full.
(As mentioned in the registered partition deed dt. 31.07.1993, covered by B - Schedule)
//BY ORDER OF THE COURT//
Sri M.SURESH KUMAR, M.A., B.L., Advocate, Kadapa. Cell No.9440673990.

రవాణా శాఖ గాడిలో పడేనా?

- కీలక పోస్టుల ఖాళీలతో సతమతం
- ఎనిమిది జిల్లాల అధికారులతో జేటీసీ సమావేశం నేడు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడప శివారులోని అన్నమయ్య ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం రాయలసీమ జోన్ పరిధిలోని ఎనిమిది జిల్లాల డీటీసీలు, ఆర్టీవోలు, బ్రేక్ ఇన్‌స్పెక్టర్లతో ఆరుమాసాల సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంయుక్త రవాణా శాఖ కమిషనర్ కృష్ణవేణి రానున్నారు. గత ఆరు మాసాల్లో సాధించిన ప్రగతి రానున్న రోజుల్లో శాఖను ఎలా ముందుకు తీసుకెళ్లాలి, సమస్యలు తదితర వాటిపై సమావేశంలో చర్చిస్తారు.

★ రవాణాశాఖకు గత నాలుగేళ్ల నుంచి ఆర్టీవో లేరు. గత వైకాపా హయాంలో జిల్లాల విభజన సమయంలో కడపలో ఉన్న ఆర్టీవోను అన్నమయ్య జిల్లాకు బదిలీ చేశారు. అప్పటి నుంచి జిల్లా కేంద్రమైన కడపకు ఆర్టీవోను నియమించలేదు. దీంతో అదనపు పనులన్నీ ఇన్‌ఛార్జి డీటీసీ చేయాల్సి వస్తుంది. ప్రొద్దుటూరు ఆర్టీవో ఇన్‌ఛార్జిగా ఉన్నారు. ★ గత ఎనిమిది నెలల నుంచి జిల్లాకు రెగ్యులర్ డీటీసీ లేరు. గతంలో ఉన్న చంద్రశేఖర్‌ను అనివార్య కారణాలతో సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు రెగ్యులర్ డీటీసీ లేరు. అనంతపురం డీటీసీ వీర్రాజును ఇన్‌ఛార్జి డీటీసీగా నియమించారు. ఈయన వారంలో బుధ, గురువారాలు మాత్రమే వస్తారు. ఆ రెండు రోజుల్లో పనులు ముగించుకుని వెళ్తారు. ★ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు ఏజెన్సీ ఆధ్వర్యంలో పని చేస్తున్న డీబీ ఏలను ప్రభుత్వం తొలగించింది. కడపలో కూడా తొలగించారు. అయినా అప్పుడప్పుడు అనధికారికంగా కార్యాలయానికి వస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వమే తొలగిస్తే వారిని రవాణాశాఖ అధికారులు కార్యాలయంలోకి అనుమతించడం చర్చనీయాంశంగా మారింది. ఏదైనా రవాణా శాఖకు సంబంధించిన విలువైన సమాచారం బయటికి వెళ్లే అవకాశం ఉంది. ★ జిల్లా కేంద్రమైన కడప రవాణాశాఖ కార్యాలయానికి ఇప్పటికీ డ్రైవింగ్ ట్రాక్ లేకపోవడం గమనార్హం. మట్టి ట్రాక్‌పై పరీక్షలు నిర్వహిస్తున్నారు. వర్షాలు వస్తే పరిస్థితి అధ్వానంగా ఉంటుంది. ఓ వైపు వర్షంనీరు, బురద ఉన్నప్పటికీ అలానే డ్రైవింగ్ పరీక్షలు నిర్వహిస్తుంటారు. అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి డ్రైవింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాల్సి ఉంది.

7 నుంచి జిల్లా మహాసభలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జనవరి 7వ తేదీ నుంచి రెండు రోజుల పాటు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు స్పష్టం చేశారు. గురువారం కడప కలెక్టరేట్ ఎదుట జిల్లా మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, బాదుల్లా, నరసింహులు, తారకరామారావు, రాజశేఖర్, యాకోబ్, సునీస్, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి కృషి చేయండి

సమావేశంలో పాల్గొన్న మేయర్ పాకా సురేష్

కడప నగరపాలక, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగరాభివృద్ధి కోసం కేటాయించిన నిధులను సకాలంలో వినియోగించేలా ఇంజినీరింగ్ యంత్రాంగం కృషి చేయాలని మేయర్ పాకా సురేష్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నగరపాలక కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో అధికారులను కోరారు. మరో మూడు నెల్లలో పదవీ కాలం పూర్తవుతున్న నేపథ్యంలో కార్పొరేటర్లు వారి డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడానికి తమ వంతు సహకారం అందించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాలను నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్పొరేటర్ మక్బుల్, షఫీ, గౌస్ తదితరులు సచివాలయ కార్యదర్శులు తమ వెంట రావడం లేదని ఆరోపించారు. కార్పొరేటర్ల మధ్య ఈ అంశంపై కొంత సేపు చర్చ జరిగింది. సమావేశంలో కమిషనర్ మనోజ్‌రెడ్డి, ఎస్ఈ చెన్నకేశవరెడ్డి, సిటీ ప్లానర్ శైలజ, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

టెట్ నుంచి మినహాయించాలని వినతి

కడప విద్య, న్యూస్‌టుడే : సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్‌బాబు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కలెక్టరేట్ ఎదుట గురువారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. విద్యాశాఖమంత్రి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తామని చెప్పినా ఆచరణలో అమలు కాలేదన్నారు. పదోతరగతి వందరోజుల ప్రణాళిక పేరుతో ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేయడం తగదన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నరసింహారావు, ఏజాస్‌అహ్మద్, కృష్ణారెడ్డి, బత్తుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: సామాన్య ప్రజలకు వైద్య విద్యను దూరం చేసే వైద్యకళాశాలల ప్రైవేటీకరణను తక్షణమే ఆపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. గురువారం కడప కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆందోళన చేపట్టారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేసే జీవోను రద్దు చేసే వరకు ఉద్యమం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నాగసుబ్బారెడ్డి, వీరశేఖర్, కేసీబాదుల్లా, వేణుగోపాల్, విజయలక్ష్మి, సుబ్బారెడ్డి, సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

సోమశిల వెనుక జలాల్లో అలివి వల స్వాధీనం

స్పందనకు వందనం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మండలంలోని కుడమలూరు శివారు సోమశిల వెనుక జలాల్లో నిషేధిత అలివి వలతో చేపల వేట సాగిస్తుండటంపై ఈ నెల 13న 'సోమశిలలో [illegible]' శీర్షికతో కథనం ఈనాడులో ప్రచురితమైంది. స్పందించిన కడప, బ్రహ్మంగారిమఠం ఎఫ్‌డీవోలు కిరణ్‌కుమార్, బాలరాజు, చెన్నూరు పీవీపీ బాలకుమార్‌రెడ్డి, సిబ్బంది గురువారం తనిఖీలు చేశారు. నీటిలోని అలివి వలను స్వాధీనం చేసుకున్నారు.

ప్రకృతి వ్యవసాయంతో రైతులకు మేలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతులు తాము సాగు చేసిన పంటలకు రసాయన మందుల వినియోగం బాగా తగ్గించాలని ప్రకృతి వ్యవసాయ విభాగ జిల్లా అధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం నగర శివారులోని జిల్లా మహిళా సమాఖ్య భవన్‌లో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు.

భజన మందిర నిర్మాణాలకు ఆర్థిక సాయం

చాపాడు, ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: తితిదే, దేవాదాయ ధర్మాదాయశాఖ సంయుక్తంగా భజన మందిర నిర్మాణాలకు ఆర్థిక సాయం చేస్తున్నట్లు సహాయ కమిషనర్ శంకర్‌బాలాజీ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార కాలనీల్లో ఒక్కో గ్రామ పంచాయతీకి ఒక భజన నిర్మాణాన్ని ఆమోదించినట్లు చెప్పారు. సదరు దేవస్థానం పేరుతో తహసీల్దారుతో జారీ చేసిన ధ్రువీకరణ పత్రాల్లో ఐదు సెంట్ల స్థలానికి రూ.10 లక్షలు, 8 సెంట్లకు రూ.15 లక్షలు, పది సెంట్లకు రూ.20 లక్షలు చొప్పున మంజూరు చేస్తారని వివరించారు.

ANDHRA PRADESH INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION LIMITED
(An undertaking of A.P. Govt.)
Office of the ZONAL MANAGER: INDUSTRIAL ESTATE: KADAPA -516 004
'e' Procurement Notice
Zonal Manager, APIIC Limited, Kadapa invites bids for the following works: 1. Construction of CC Storm Water Drains & Culverts along internal roads at IP(Expn), Kadapa, Y.S.R. Kadapa District under IALA 2025. ECV: Rs. 19,06,097.00 2. Removal of Scrub Jungle, Cleaning of Drains & Removal of solid waste/Debris/Soil heaps in IDP Kadapa under IALA. ECV:Rs. 14,34,877.00 3. Repairs and Maintenance of existing street lights by Providing 60W LED street lights fitting on existing PSCC poles along the internal roads at IP&IP(EXPN), Kadapa, YSR Kadapa District with IALA Funds. ECV: Rs. 2,82,526.00 4. Providing 150W LED Street lights, R&M for existing street lights in existing internal roads & Repairs to existing internal roads at MIH Kopparthy, YSR Kadapa Dist under IALA (2025-26) ECV: Rs.17,15,071.00. The details can be downloaded from website www.apeprocurement.gov.in
Sd/- ZONAL MANAGER, APIIC LTD : KADAPA

గ్రామాల్లో చెత్త నిర్వహణపై సీఈవో సీరియస్

అట్లూరు, న్యూస్‌టుడే: అట్లూరులో చెత్త నిర్వహణ సరిగా చేపట్టడంలేదని జడ్పీ సీఈవో సి.ఓబులమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సీఈవో అట్లూరు ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించారు. అన్యాక్రాంతమైన ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని గుర్తించి తక్షణమే స్వాధీనపరచుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఎస్సీ కాలనీ దారిలోని మురికి బావిని పూడ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. శిథిలమైన ఎంపీడీవో కార్యాలయ భవనానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. పంచాయతీ నిధులతో పారిశుద్ధ్యం, తాగునీటికి మాత్రమే నిధులు కేటాయించాలన్నారు. ఎంపీడీవో వెంగమునిరెడ్డి, స్థానిక కార్యదర్శి సుబ్బరాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ముందుకెళ్లాలంటే ముఖం కడగాల్సిందే

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రమాదాల నివారణలో భాగంగా వాహన డ్రైవర్లకు రాత్రి వేళల్లో స్టాప్.. ఫేస్ వాష్.. గో కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారుల సమీపంలోని దాబాల పరిధిలో వాహన డ్రైవర్లను ఆపి వాటర్ ముఖం కడిగించి పంపుతున్నారు.

డ్రైవర్‌తో ముఖం కడిగిస్తున్న పోలీసు

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు కమిటీల ఏర్పాటు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జనవరి 5 నుంచి 9వ తేదీ వరకు జమ్మలమడుగులో జరిగే 69వ బాలికల అండర్-14 జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని స్కూల్‌గేమ్స్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తిరాజు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రిపబ్లిక్ క్లబ్‌లో ఆయన గోడపత్రికను ఆవిష్కరించారు. ముద్దనూరురోడ్డులోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మైదానంలో జరిగే ఈ పోటీల్లో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, టోర్నమెంట్ కార్యదర్శి శివశంకర్‌రెడ్డి సూచనలు ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఎంఈవోలు చంద్రశేఖర్, రమేష్, చౌడయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులురెడ్డి, సుబ్రహ్మణ్యం, పీఈటీలు పాల్గొన్నారు.

జమ్మలమడుగులోని రిపబ్లిక్ క్లబ్‌లో గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న స్కూల్ గేమ్స్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తిరాజు, అధికారులు, ఉపాధ్యాయులు

EENADU Classifieds

AUTO
JOBS

VEHICLES FOR SALE

Vehicle For Sale Registration No: AP40BE9007, Toyota Glanza VMT G2 Petrol BSVI Buyers Has Come to Along With ID'S Address Proof Cont: Indusind Bank Ltd, W/14-245 1st Floor, IVR Towers, Beside Saibaba School, ITI Circle, Kadapa-516003, Cont: 9952095789, 7550065615.

E-KART M/F Q: Inter, Any Degree, Salary: 15,000/-, Online Available. Cell: 9014120139.

శ్రీవెంకటేశ్వర రియల్ ఎస్టేట్ బిల్డర్స్ సందు పనిచేయుటకు వీడియో ఎడిటర్స్, టెలికాలర్స్ కావలెను. శాలరీ 25K - 30K, ఎర్రముక్కపల్లి, R.S.రోడ్డు, కడప. ✆ 9885523043, 9949790325.

కామర్స్, సివిక్స్, ఎకనామిక్స్, తెలుగు లెక్చరర్లు, గణితం టీచర్స్, వార్డెన్ క్లర్క్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్, బస్సు డ్రైవర్ కావలెను. ✆ 9966006758.

BUSINESS SERVICES

తాకట్టులో ఉన్న బంగారు విడిపించి ఆదే రోజు మార్కెట్ ధరకి కొనబడును. బంగారంపై ఋణాలు ఇవ్వబడును, 'గోల్డ్ లోన్ ఫ్రాంఛైజీ' ఇవ్వబడును. 8008195434

WE ARE HIRING
• SALES MANAGER 5-10 years experience
• AWM SERVICE 3-5 years experience
• SERVICE ADVISOR 3-5 years experience
• MECHANICS 5 years experience
Candidates can contact
NAVATA AUTOMOTIVES ✆ 9246494959

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

REAL ESTATE

LEASE/ RENT

జమ్మలమడుగు ప్రాంతంలో రెండు అగ్రికల్చర్ గోడౌన్లు లీజుకు / బాడుగకు ఇవ్వబడును. ఒక్కొక్క గోడౌన్ 30,240 చదరపు అడుగులతో 72 అడుగులు వెడల్పు 420 అడుగులు పొడవు, 18 అడుగులు ఎత్తుతో సీటి వసతి ట్రాన్స్ ఫార్మర్ కలదు. ✆ 9963478103.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 350/- మాత్రమే
Contact : KDP: 9989997626 8008514248 PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

క్రాస్ కంట్రీ పోటీలో రాష్ట్రస్థాయికి ఎంపిక

ప్రశంసా పత్రాలతో రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రాస్ కంట్రీ క్రీడాకారులు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: దూరపు పరుగు (క్రాస్ కంట్రీ) పందెంలో రాణిస్తే పోలీసు, ఆర్మీ ఉద్యోగాలు, చక్కని ఆరోగ్యం పొందుటకు ఎంతో దోహదపడుతోందని వైవీఎస్ పురపాలకోన్నత పాఠశాల వ్యాయామ సంచాలకురాలు లక్ష్మీదేవి అన్నారు. గురువారం బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలోని ఖాళీ ప్లాట్ల రహదారుల్లో జిల్లా వ్యాప్తంగా హాజరైన వంద మంది బాలబాలికలు, పురుషులు, మహిళలకు దూరపు పరుగు పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. వీరిని ఈ నెల 24న కాకినాడ జిల్లా పెద్దాపురంలో జరిగే ఏపీ రాష్ట్ర క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్ టోర్నీకి ఎంపిక చేశామని ఫౌండేషన్ కార్యదర్శి వై.అహమ్మద్ బాషా తెలిపారు. వ్యాయామ సంచాలకులు రాఘవ, నాగేశ్వరావు, సంజీవ్, శివ పర్యవేక్షించారు.

సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

కడప విద్య, న్యూస్‌టుడే : విద్యారంగ, ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ రాజీలేని పోరాటాలు చేస్తోందని ఎస్టీయూ రాష్ట్ర సంయుక్త అధ్యక్షుడు ఎస్ఎండీ ఇలియాస్‌బాషా అన్నారు. స్థానిక వీవీఆర్ ఎస్టీయూ భవన్‌లో గురువారం మెగా డీఎస్సీ-2025 ఉపాధ్యాయుల సమావేశం నగర అధ్యక్షుడు షేక్ సాదిక్‌అలీ అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల కొరతను తీర్చడం సంతోషమన్నారు. పూర్తిస్థాయిలో ఖాళీ పోస్టులను భర్తీచేయాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులకు సేవ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ రవిశంకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య, నాయకులు సురేష్‌బాబు, కంభం బాలగంగిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలతో ఉపాధ్యాయులు, ఎస్టీయూ నాయకులు

విదేశీ బీమా కంపెనీలతో సామాన్యులకు నష్టం

నిరసన తెలుపుతున్న ఎల్ఐసీ ఉద్యోగులు, వామపక్ష నేతలు

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: బీమా రంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు దేశ ఆర్థిక ప్రయోజనాలకు విరుద్ధమని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం డివిజనల్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. గురువారం కడపలోని నాగరాజుపేట ఎల్ఐసీ కార్యాలయం ఎదుట వామపక్షనేతలతో కలిసి ఎల్ఐసీ ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఇందుకు ఉద్యోగ, కార్మిక సంఘాలు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు అక్బర్‌బాషా, కామనూరు శ్రీనివాసరెడ్డి, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిదో తరగతి బాలిక ప్రసవం

- వేంపల్లె మండల పరిధిలో ఘటన

వేంపల్లె, న్యూస్‌టుడే : వైఎస్సార్ కడప జిల్లా వేంపల్లె మండల పరిధికి చెందిన 8వ తరగతి బాలిక గురువారం ఓ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాలు.. నంద్యాల జిల్లాలోని ఓ ప్రాంతానికి చెందిన ఓ బాలిక తల్లిదండ్రులు విభేదాలతో కలిసిఉండటం లేదు. ఈ క్రమంలో వేంపల్లె మండలపరిధిలోని అమ్మమ్మ వద్ద ఉంటూ చదువుతోంది. ఈ నేపథ్యంలో గడిచిన మూడు నెలలుగా ఆమె పాఠశాలకు వెళ్లలేదు. గుర్తించిన పాఠశాల హెచ్ఎం విద్యార్థిని ఎందుకు పాఠశాలకు రావడం లేదని ఆరా తీశారు. ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని పేరును తరగతి హాజరు పట్టిక నుంచి తొలగించి డ్రాప్‌ఔట్ బాక్సులో వేశారు. ఈ క్రమంలో బాలికకు పురిటినొప్పులు రావడంతో ఆ విద్యార్థిని అమ్మమ్మ, మరో మహిళ పులివెందులలోని ఓ ఆసుపత్రికి తరలించగా అక్కడే బాలిక ఆడబిడ్డకు జన్మనిచ్చింది. విషయం తెలుసుకున్న పులివెందుల పట్టణ సీఐ సీతారామిరెడ్డి, వేంపల్లె ఎస్ఐ తిరుపాల్‌నాయక్, ఐసీడీఎస్ అధికారులు సదరు ఆసుపత్రికి వెళ్లి ఈ ఘటనపై ఆరా తీశారు. ఇందుకు కారణం ఎవరని సదరు బాలికను పోలీసులు అడిగినా సమాధానం ఇవ్వలేదు. వారి అమ్మమ్మ ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అపహరణ కేసులో ఆటో డ్రైవర్‌కు ఐదేళ్ల జైలు శిక్ష

కంబగండ్ల ఓబయ్య, అలియాస్ నవీన్

బద్వేలు, బి.కోడూరు, న్యూస్‌టుడే: ఓ బాలిక కిడ్నాప్ కేసులో ఆటో డ్రైవర్ కంబగండ్ల ఓబయ్య అలియాస్ నవీన్ (21)కు ఐదేళ్ల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ బద్వేలు న్యాయమూర్తి వై.జె.పద్మశ్రీ గురువారం తీర్పు చెప్పారు. బి.కోడూరు మండలం అక్కుపాళెం గ్రామానికి చెందిన కంబగండ్ల ఓబయ్య అలియాస్ నవీన్ 2019 జనవరి 1వ తేదీన బాలికను మాయమాటలతో కిడ్నాప్ చేసి నంద్యాల జిల్లా అహోబిలానికి తీసికెళ్లాడు. ఈ ఘటనపై బి.కోడూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి ఎస్సై ఘన మద్దులేటి కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు తరఫున బద్వేలు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీవీఎస్ కృష్ణ తన వాదనలను న్యాయస్థానంలో వినిపించారు. కేసు విచారణకు వచ్చి నేరం చేసినట్లు నిందితుడు అంగీకరించడంతో శిక్ష విధించారు.

దాడి కేసులో ముగ్గురికి ...

మైదుకూరు: మండలంలోని జీవీసత్రానికి చెందిన రామిశెట్టి శాంతమ్మపై దాడి చేసిన ముగ్గురికి మూడు నెలల జైలుశిక్ష లేక రూ.3 వేలు చొప్పున జరిమానా విధిస్తూ మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎస్.ఖాజా మొయినుద్దీన్ గురువారం తీర్పు ఇచ్చినట్లు అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.రమణారెడ్డి తెలిపారు. 2016లో వ్యవసాయబోరు బావి వద్ద శాంతమ్మపై వరదాయపల్లెకు చెందిన ముడుమాల వేణుగోపాల్‌రెడ్డి, ఉడపా వెంకటేశ్వర్లు, ముడుమాల కల్పనలు కర్రలు, రాళ్లతో దాడి చేశారని పేర్కొన్నారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించినట్లు వెల్లడించారు. ఏపీపీ షేక్ మహ్మద్ సమీర్ వాదనలు వినిపించారని, కానిస్టేబుల్ డి.వి.రమణ, పక్కీరప్ప సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచారని వివరించారు.

ఆర్టీపీపీ క్వార్టర్స్‌లో దొంగల హల్‌చల్

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ఆర్టీపీపీలో వి.విరెడ్డి నగర్‌లోని 'జి' టైపు 350 క్వార్టర్స్‌లో చోరీ జరిగినట్లు గురువారం కలమల్ల పోలీసులు తెలిపారు. ఉద్యోగి దేవచంద్ర కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామమైన చిలమకూరుకు వెళ్లారు. తన నివాసంలో తలుపులు తెరచి ఉండటంతో చుట్టుపక్కల వారు సమాచారం ఇవ్వడంతో వెళ్లి పరిశీలించగా 3 తులాలు బంగారం, 150 గ్రాముల వెండి చోరీ జరిగినట్లు గుర్తించినట్లు వివరించారు. మరో మూడు క్వార్టర్స్‌లో చోరీకి ప్రయత్నించినప్పటికీ ఎటువంటి నష్టం ఏర్పడలేదన్నారు.

ఆర్టీపీపీలో చోరీ చేసే ప్రయత్నంలో తెరచిన బీరువా

గుండెపోటుతో ఏఆర్ఎస్సై మృతి

వసంత్‌కుమార్ (పాత చిత్రం)

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప పోలీసు కార్యాలయంలో ఎంటీ విభాగంలో ఏఆర్ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వసంత్‌కుమార్ (55) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య అతని స్వగృహానికి వెళ్లి మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. బాధిత కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుందన్నారు. పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ సోమశేఖర్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పుశంకర్ తదితరులున్నారు.

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : మండలంలోని ఎర్రమాచుపల్లె గ్రామానికి చెందిన బుర్రి లక్ష్మీదేవి (44) గురువారం ఉరేసుకుని మృతి చెందినట్లు సీకేదిన్నె సీఐ బాల మద్దిలేటి తెలిపారు. లక్ష్మీదేవి కడుపు నొప్పి, కాళ్ల నొప్పులు భరించలేక ఇంట్లోని బాత్‌రూమ్‌లో ఉన్న ఇనుప పైపునకు ఉరివేసుకుంది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

(c) eenadu

ప్రొద్దుటూరు
● ప్రొద్దుటూరు ● జమ్మలమడుగు ● బద్వేలు ● మైదుకూరు

ఆకట్టుకున్న సైన్స్ నమూనాలు

విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాల నమూనాలు

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు సైన్సుపై ఆసక్తి పెంచుకోవాలని ప్రొద్దుటూరు ఎంఈవోలు సావిత్రమ్మ, శోభారాణి తెలిపారు. గురువారం స్థానిక అనిబిసెంట్ పురపాలిక ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 8, 9 తరగతులకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన 70 నామూనాలు ఆకట్టుకున్నాయి. అడవుల పరిరక్షణ, వాననీటితో ఉపయోగం, ప్లాస్టిక్‌తో కలిగే అనర్థాలను వివరిస్తూ రూపొందించిన నమూనాలు ప్రత్యేకతను చాటాయి. విజేతలకు బహుమతులు అందించారు.

పల్స్ పోలియోపై అశ్రద్ధ వద్దు

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు పురపాలకలో ఐదేళ్లలోపు పిల్లలందరికి వంద శాతం పల్స్ పోలియో చుక్కలు వేయాలని పుర కమిషనర్ నరసింహారెడ్డి సూచించారు. బద్వేలులో గురువారం జరిగిన పల్స్ పోలియో అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని అశ్రద్ధ చేయరాదని సూచించారు.

భూ సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతాం

బి.కోడూరు, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టరు ఆదేశాలతో 'గోల్డెన్ రికార్డు' భూరెవెన్యూ పైలట్ ప్రాజెక్టు క్రింద భూముల సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించిన క్రమంలో గురువారం మరాటిపల్లె గ్రామాన్ని రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు. రైతులతో తహసీల్దారు దస్తగిరయ్య మాట్లాడారు. గ్రామంలో భూమి సమస్యలు ఉంటే రెవెన్యూ దృష్టికి రెండు రోజుల్లో తీసుకువస్తే ఈనెల 30వ తేదీకి పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన ఈ రీసర్వేల వల్ల సర్వే నెంబర్లకు బదులుగా ఎల్‌పీఎం నెంబర్లు వచ్చాయని గ్రామస్థులు చెప్పారు.

రక్షణ గోడ విరిగి.. ప్రమాదకరంగా మారి

విజయవాడ-బెంగళూరు హైవే నిర్మాణానికి సంబంధించిన భారీ వాహనాలు ఢీకొని జడ్డికొట్టలు వద్ద కేసీ కాలువ వంతెనపై రక్షణగోడ విరిగిపడింది. చాపాడు మండలం సోమాపురం, సిద్దారెడ్డిపల్లె, ముర్రాయిపల్లె వాసులు కడప-కర్నూలు జాతీయ రహదారిపైకి ఈ మార్గంలో వెళతారు. పూర్వం వ్యవసాయ పనులకు యోగ్యంగా ఉంటుందని నిర్మించిన దీనిపై అధికంగా టిప్పర్లు తిరగడంతో వంతెన శిథిలావస్థకు చేరుతోందని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రక్షణగోడ విరిగిందని తెలుసుకున్న కేసీ కాలువ అధికారులు లారీలు తిరగకుండా ఆపారు. విరిగిన గోడను మాత్రం వదిలేశారు. -న్యూస్‌టుడే, చాపాడు

విదేశీ పెట్టుబడులు ప్రయోజనాలకు విరుద్ధం

ప్రొద్దుటూరు వైద్యం, ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: బీమా రంగంలో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) దేశ ఆర్థిక ప్రయోజనాలకు విరుద్ధమని ప్రొద్దుటూరు ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బీటీ.వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఓబులేసు అన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రొద్దుటూరు కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపారు. ఇప్పటివరకు 74 శాతం ఎఫ్‌డీఐ పరిమితి ఉందని, దానిని ప్రైవేటు బీమా కంపెనీలు పూర్తిగా వినియోగించుకోలేదన్నారు.

ప్రాణాంతకంగా రక్షణ లేని కాలువలు

✦ అదుపుతప్పి పడిపోతున్న ప్రజలు, మూగజీవాలు ✦ పట్టించుకోని పురపాలక అధికారులు

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

శ్రీనివాసనగర్‌లో ప్రహరీ లేక ప్రమాదకరంగా మదురుకాలువ

బంగారం, వస్త్ర నిలయంగా ప్రసిద్ధిచెందిన ప్రొద్దుటూరు పట్టణంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. మురుగుకాలువలుగా మారిన ఈ వరదకాలువలకు రక్షణగోడలు లేక ప్రజలకు ప్రాణాపాయంగా మారాయి. స్థానికులు వాటిలో పడి ప్రాణాపాయపరిస్థితికి గురవుతున్నారు. మూగజీవాలు పడి గల్లంతవుతున్నాయి. ప్రధానంగా మదూరు, కొత్తపల్లె, ప్రొద్దుటూరు 1, 2, దొరసాని పల్లె కాలువలు వివిధ ప్రాంతాల్లో ఉన్నాయి. ఇవన్నీ సుమారు 2 కిలో మీటర్ల మేర ప్రవహిస్తున్నాయి. మధ్యనే గృహ నిర్మాణాలు ఉన్నాయి. కొన్ని చోట్ల ఐదు అడుగులకు పైగా లోతుల్లో ఉన్నాయి. వీటిపైనే కొందరు నిర్మాణాలు చేపట్టారు. దీంతో రోడ్డుకు సమాంతరంగా ఉన్నాయి. బుద్ధాయపల్లె వద్ద ఉన్న మదూరు కాలువపై రాత్రి వేళ మద్యం సేవించి పడిన సంఘటనలు నిత్యం జరుగుతూ ఆ ప్రాంతవాసులు తెలిపారు. వీటిపైన ఎటువంటి ప్రహరీలు లేవు. చెత్తచెదారాన్ని కాలువల్లోకి వేయకుండా కంచెల నిర్మాణం చేపట్టలేదు. ఎత్తుగా గోడల నిర్మాణం చేపట్టకపోవడం వలన వర్షాల సమయంలో వరదనీరంతా రోడ్లపైకి చేరుతోంది. పురపాలక అధికారులు చొరవచూపి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సమస్యపై కమిషనర్ రవిచంద్రారెడ్డి దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా రక్షణ గోడల అవసరం ఎంతైనా ఉందని ఓ ప్రణాళిక ప్రకారం నిధులను వెచ్చించి సమస్య పరిష్కరిస్తామన్నారు.

మోడంపల్లె శ్మశానవాటిక వద్ద కొత్తపల్లెకాలువకు లేని రక్షణ గోడ

ఇవీ సంఘటనలు

✤ శ్రీనివాసనగర్ మదూరు కాలువ వద్ద పదేళ్ల కిందట ముగ్గురు చిన్నారులు సైతం కాలువల్లో పడి మరణించిన సంఘటనలు ఉన్నాయి.

✤ ఆరు నెలల్లో బురుసాధుమఠం వద్ద ఉన్న మదూరు కాలువల్లోకి వివిధ సమయాల్లో మూడు ఆవులు కాలువల్లోకి పడ్డాయి. నాలుగు గంటలపాటు అగ్నిమాపక, పారిశుద్ధ్య సిబ్బంది స్థానికుల సహకారంతో శ్రమించారు.

✤ మోడంపల్లె శ్మశానవాటిక వద్ద మూడు మాసాల కిందట ఓ లేగ దూడ కాలువలో పడడంతో స్థానికులు కాపాడారు.

✤ నెల రోజుల కిందట రెండో పురపాలక ఉన్నత పాఠశాలలోని ఆరో తరగతి విద్యార్థి సైకిల్ తొక్కుతూ కాలువల్లోకి దూసుకుపోగా అదృష్టవశాత్తు స్థానికులు రక్షించారు. దీంతో ఆ పాఠశాల విద్యార్థి ఎబినేజర్ మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశాడు.

✤ వారం రోజుల కిందట మద్యం మత్తులో శ్రీనివాసనగర్‌లో ప్రవహిస్తున్న మదూరుకాలువల్లో పడడంతో స్థానికులు రక్షించారు.

✤ నాలుగు రోజుల కిందట శాంతకుమారివీధిలో ఉస్మాన్ మసీదుకు ఎదురుగా ఉన్న కొత్తపల్లె కాలువలోకి ఓ ఇటుకల ట్రాక్టర్ పడడంతో డ్రైవర్ మురుగుకాలువలోకి పడి గాయాలబారిన పడ్డారు.

క్రిస్మస్ సంబరాలకు సిద్ధమవుతున్న టౌన్ చర్చి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: సుమారు 115 ఏళ్ల కిందట నిర్మించిన ప్రార్థనా మందిరం క్రిస్మస్ సంబరాలకు సిద్ధమవుతోంది. చర్చిని విద్యుత్తు దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్తు దీప కాంతులతో ఈ పురాతన కట్టడం క్రిస్మస్ శోభ సంతరించుకుంది. పూర్తిగా రాతికట్టడమైన ఈ చర్చిని 1901లో నిర్మాణానికి పునాదులు పడగా, 1907లో నిర్మాణ పనులు పూర్తయ్యాయి. 1910 సంవత్సరంలో క్యాంబెల్ దొర తమ్ముడు సిడ్నీ నికల్సన్ దొర ఈ ప్రార్థనా మందిరాన్ని ప్రారంభించారు. శిలువ ఆకారంలో తయారైన ఈ మందిరంలో క్రిస్మతోపాటు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుగుతాయి.

విద్యుత్తు దీప కాంతులతో చర్చి

యూటీఎఫ్ నూతన కార్యవర్గం

బద్వేలు గ్రామీణ, గోపవరం, దువ్వూరు, న్యూస్‌టుడే: బద్వేలు, గోపవరం, దువ్వూరు మండలాలకు యూటీఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ పేర్కొన్నారు. ఈ వివరాలను గురువారం ఆయన విడుదల చేశారు. బద్వేలు మండల గౌరవాధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి, అధ్యక్షుడిగా దేవానందం, సహాధ్యక్షులుగా వై రామయ్య, శివభారతి, ప్రధాన కార్యదర్శిగా కంచిరెడ్డి, కోశాధికారిగా లాజరయ్య, గోపవరం మండల గౌరవాధ్యక్షుడిగా వెంకటసుబ్బయ్య, అధ్యక్షుడిగా మస్తాన్‌వల్లి, సహాధ్యక్షులుగా వెంకటరమణ, అనురాధ, ప్రధాన కార్యదర్శిగా రామచంద్రయ్య, కోశాధికారిగా ఓబన్న, దువ్వూరు మండల అధ్యక్షుడిగా బి.సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శిగా పి.శశి కిరణ్‌కుమార్, కోశాధికారిగా ఎస్.జావీద్‌లను ఎంపికచేశామని వివరించారు.

ప్రొద్దుటూరు గీతాంజలి పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ శివరామిరెడ్డి, ప్రిన్సిపల్ అరుణ

ప్రొద్దుటూరు గౌతమ్ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న కరస్పాండెంట్ సుధీర్‌నాయుడు, డైరెక్టర్ మునిస్వామి

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు విద్య, మైదుకూరు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం పలు పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. అంతర్జాతీయ, జాతీయ సంఘటనలతోపాటు కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జి అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రొద్దుటూరు పట్టణంలోని గీతాంజలి పాఠశాల విద్యార్థులు తరుణి (8వ తరగతి), సంతోష్ (9వ తరగతి), షారోన్ (9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ శివరామిరెడ్డి, ప్రిన్సిపల్ అరుణ బహుమతులు అందించారు. ✶ ప్రొద్దుటూరు వైఎంఆర్ కాలనీలోని గౌతమ్ పాఠశాల విద్యార్థులు పార్థసంజయ్ (9వ తరగతి), జశ్వంత్‌యాదవ్ (7వ తరగతి), ఫాతిమా (9వ తరగతి) వరుస విజయాలతో సత్తా చాటారు. వీరికి కరస్పాండెంట్ సుధీర్‌నాయుడు, డైరెక్టర్ మునిస్వామి బహుమతులు అందించారు. * ప్రొద్దుటూరు మిట్టమడి వీధిలోని శ్రీరవీంద్ర పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు యశ్వంత్, నవనీత్, కార్తికా విజేతలుగా నిలిచారు. కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, హెచ్‌ఎం ఖాదర్‌వల్లి బహుమతులు అందించారు. ✶ మైదుకూరు పట్టణంలోని శాంతినికేతన్ హైస్కూల్ విద్యార్థులు ఎల్.వి.ఎన్.భావన, వి.ప్రణీతదేవి, ఎం.శివ ఆదిత్యరెడ్డి వరుస విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ జి.మదన్ మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ కోటేశ్వరరావు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

ప్రొద్దుటూరులోని శ్రీరవీంద్ర పాఠశాలలో బహుమతులు అందిస్తున్న కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, హెచ్‌ఎం ఖాదర్‌వల్లి

విజేతలతో మైదుకూరు శాంతినికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ జి.మదన్ మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ కోటేశ్వరరావు

మెరుగైన సేవలందించినప్పుడే గుర్తింపు

సెల్‌ఫోన్‌ను చూపుతున్న ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి తదితరులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణులు, బాలింతలకు సేవలందించాలని ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే కార్యాలయంలో అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని 280 మంది కార్యకర్తలకు 5జీ సెల్‌ఫోన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలందించినప్పుడే మంచి గుర్తింపు ఉంటుందన్నారు. సీడీపీవో భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, సూపర్‌వైజర్లు, తెదేపా నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్ నేడు : ప్రొద్దుటూరు వైద్యం: ప్రొద్దుటూరులోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం 'ప్రజాదర్బార్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చేవారు ఆధార్, రేషన్ కార్డు తీసుకునిరావాలని తెలిపారు.

భద్రతపై ఆర్టీపీపీ సీఈకి వినతి

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ఆర్టీపీపీలోని వి.విరెడ్డి నగర్ భద్రతపై సీఈ వాసుదేవరావుకు ఉద్యోగులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీపీపీలో విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగులు నివాసం ఉండే వి.వి.రెడ్డి నగర్‌లో వరుసగా చోరీలు జరుగుతున్నాయని వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.

మహిళల బలోపేతానికి కృషి

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల మహిళలు జీవనోపాధులను మెరుగుపరుచుకుని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాలని డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి తెలిపారు. గురువారం పట్టణ శివార్లలోని మండల సమాఖ్య భవనంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ ఆరోగ్యం, విద్య, స్థిర జీవనోపాధి తదితర అంశాలలో మెరుగుపడాలని సూచించారు.

సునీల్‌కుమార్‌ను విధుల నుంచి తొలగించాలి

మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగారెడ్డి పక్కన నాయకులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: సస్పెండ్ అయిన సీఐడీ డీజీపీ సునీల్‌కుమార్‌ను విధుల నుంచి శాశ్వతంగా తొలగించాలని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి అన్నారు. గురువారం ప్రొద్దుటూరులో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనను సస్పెండ్ చేశారని అదేవిధంగా డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును కూడా పదవి నుంచి సస్పెండ్ చేయాలంటూ సునీల్‌కుమార్ సామాజిక మాధ్యమాల ద్వారా మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. వైకాపా నాయకుల అడుగులకు మడుగులొత్తి ఇలా మాట్లాడటం సరికాదన్నారు. నాయకులు కామిశెట్టిబాబు, రామునాయుడు, షామీర్‌బాషా, టప్పా బాషా పాల్గొన్నారు.

ENDOWMENTS DEPARTMENT
Sri Rama Swamy Temple
Gangadevipalli (V), Muddanur (M), Y.S.R. Kadapa District
e-Procurement Tender
NIT No. P/COE/1527/2025-18 Dt: 24/11/2025
E-Tenders are invited through the e-Procurement portal for **Reconstruction of Temple.** Interested bidders may visit the official website **www.apeprocurement.gov.in** for detailed information, eligibility criteria and submission guidelines.
Trustee

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని తెదేపా కార్యాలయంలో గురువారం మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మను ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు కేవీ.సుబ్బారావు, ఏఎంసీ డైరెక్టరు కొలిశెట్టి నాగరాజ, ఆర్యవైశ్య వర్తక సంఘం గౌరవాధ్యక్షుడు కె. రామచంద్రవరప్రసాద్, తదితరులు సన్మానించారు. అనంతరం ఆర్యవైశ్యులకు సంబంధించిన కొన్ని సమస్యలను ఆమె దృష్టికి తెచ్చారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు కూటమి ప్రభుత్వంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. నిరుపేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

మాజీ ఎమ్మెల్యే విజయమ్మను సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

మహాత్మాగాంధీ పేరు తొలగింపు తగదు

చాపాడు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య భారతదేశ ఆవిర్భావానికి తన జీవితాన్ని త్యాగం చేసిన జాతిపిత మహాత్మాగాంధీ పేరును జాతీయ ఉపాధిహామీ పథకానికి తొలగించడం దారుణమని కాంగ్రెస్ పార్టీ మైదుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చాపాటి రామసుధాకర్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 2006లో ప్రధానమంత్రి మన్‌మోహన్ సింగ్ నేతృత్వంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఆ పథకానికి ఆ మహనీయుడి పేరు పెట్టారన్నారు. గాంధీజీ ఆశయాలకు, సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న భాజపా తీరును ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

సీఐ బాధ్యతల స్వీకరణ

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు ఒకటో పట్టణ ఠాణా సీఐగా **శ్రీరామ్** గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆదోనిలో పనిచేస్తూ బదిలీ పై ప్రొద్దుటూరుకు వచ్చారు. ఆయన మాట్లాడుతూ సమస్యలతో వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. అన్యాయాలపై బాధితులు నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

హామీలు విస్మరించిన కూటమి ప్రభుత్వం

మాట్లాడుతున్న పీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి నర్రెడి తులసిరెడ్డి

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించిందని పీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి నర్రెడి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం బద్వేలులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. యువతకు ఉద్యోగం వచ్చేంత వరకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి, 50 సంవత్సరాలకే బీసీ, ఎస్సీ, ఎస్టీల వారికి వృద్ధాప్య పింఛను ఇస్తామని హామీ ఇచ్చి 18 నెలలు గడిచినా ఇవ్వలేదన్నారు. నాయకులు అచ్యుతరాజు, నరసింహ, సుధాకర్‌రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

చాపాడు, న్యూస్‌టుడే: మైదుకూరు-ప్రొద్దుటూరు రహదారిపై నాగులపల్లె సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని శేషాద్రి అనే యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. చాపాడు మండలం పల్లవోలుకు చెందిన శేషాద్రి గురువారం రాత్రి ప్రొద్దుటూరు పట్టణం నుంచి తన పని ముగించుకుని ఇంటికి ద్విచక్ర వాహనంలో వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. రక్తగాయాలతో రోడ్డుపై యువకుడు పడిపోయి ఉన్న ఇతన్ని స్థానికులు గమనించి కుటుంబికులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఇతన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం కడపకు సిఫారసు చేశారు.

చికిత్స పొందుతూ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడి మృతి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగుకు చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు సుబ్బగాళ్ల నరసింహులు (65) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పట్టణ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. గత నెల 17వ తేదీ గొరిగనూరుకు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ఆగిఉన్న లారీని ఢీ కొని తీవ్రంగా గాయపడినట్లు చెప్పారు. కేసు దర్యాప్తులో ఉందన్నారు.

వైకాపా ప్రభుత్వ నిర్వాకం.. స్థానికుల నిరసన పర్వం

✦ గత పంచాయతీ ఎన్నికలను బహిష్కరించిన నిర్వాసితులు ✦ కూటమి ప్రజాప్రతినిధులపైనే ప్రజల ఆశలు

-న్యూస్‌టుడే, కొండాపురం

కొండాపురం మండలంలో 26.85 టీఎంసీల సామర్థ్యంతో గండికోట జలాశయాన్ని నిర్మించడంతో 22 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. 28 పంచాయతీలున్న స్థానిక మండలంతోపాటు పొరుగు ప్రాంతాల్లోనూ నిర్వాసితులకు పునరావాసం కల్పించారు. దీంతో పంచాయతీల సంఖ్య 24కు చేరింది. ఈక్రమంలో కె.బొమ్మేపల్లె, బుక్కపట్నం, దత్తాపురం, చౌటిపల్లె పంచాయతీలను ముంపుబారిన పడని వాటిల్లో విలీనం చేయడంపై స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సమస్య అపరిష్కృతంగా ఉండడంతో గతన ప్రభుత్వం నిర్వహించిన స్థానిక ఎన్నికలను వీరు బహిష్కరించారు. రానున్న ఏడాది ఫిబ్రవరిలో మళ్లీ స్థానిక ఎన్నికలు జరుగనున్నందున మళ్లీ ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.


సుగుమంచిపల్లెలో విలీనమైన దత్తాపురం పంచాయతీ

ఏకపక్ష నిర్ణయంపై ఆగ్రహం

పంచాయతీలను విలీనం చేసేటప్పుడు ప్రజల అభిప్రాయాలను తీసుకోవాల్సి ఉంటుంది. దానికి విరుద్ధంగా తమ గత వైకాపా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ముంపువాసులు ఆవేదనచెందుతున్నారు. దత్తాపురం, బుక్కపట్నం, బొమ్మేపల్లె పంచాయతీలను సుగుమంచిపల్లె పంచాయతీలో, చౌటిపల్లె పంచాయతీని ఓబన్నపేటలో కలిపారు. దీంతో 'దత్తాపురం, బుక్కపట్నం, బొమ్మేపల్లె, కె.సుగుమంచిపల్లె' పంచాయతీలకు చెందిన ఓటర్లు గత వైకాపా ప్రభుత్వంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించారు. ఇందులో భాగంగా కె.సుగుమంచిపల్లె-1, కె.సుగుమంచిపల్లె-2 ఎంపీటీసీ స్థానాలకు ఒక్క నామినేషన్ సైతం దాఖలు కాలేదు. గండికోట జలాశయం సందర్శనకు వచ్చిన ప్రజాప్రతినిధులు, నాయకుల దృష్టికి నిర్వాసితులు తమ పంచాయతీలను గతంలో లాగే యథాతథంగా ఉంచాలని కోరారు. ఈ సమస్యలపై మండల పరిషత్తు అభివృద్ధి అధికారి నాగప్రసాద్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ నిర్వాసితుల అభిప్రాయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోపు పంచాయతీల పునర్విభజన చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారన్నారు.

IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE, KAMALAPURAM
E.P. No. 42/2019 in O.S. No. 180/2008
Yaparalla Samba Siva Reddy, Son of Nagi Reddy, aged about 63 years, Hindu, Retired Employee in I.C.L., residing at Yerraguntla Town and Mandal, Kadapa District. - D.Hr
Vs
S.K.Shabbir Peera, Son of Ghouse Peera, died his L.Rs as J.Drs No. 1 to 4
1) S.B.Bhanu, Wife of Late S.K. Shabbir Peera, aged about 50 years, House Wife,
2) S.Ghousiya, Daughter of Late S.K.Shabbir Peera, aged about 32 years, House Wife,
3) S.Haseena, Daughter of Late S.K.Shabbir Peera, aged about 30 years, House Wife,
4) S.Ghouse Peera, Son of Late S.K.Shabbir Peera, aged about 28 years, Muslim.
All are residing at Ramalayam Street, Main Bazaar, Yerraguntla Town and Mandal, Kadapa District. - J.Drs
PROCLAMATION
ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా ఈ క్రింది షెడ్యూల్‌లో వివరించబడిన ఆస్తిని 05-01-2026వ తేదీన రాజశ్రీ కమలాపురం జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు బహిరంగంగా ఉదయం 10.30 గం॥ల నుంచి సాయంత్రం 05.00 గం॥ల లోపల వేలం జరపబడును. వేలము నందు ఎవరైననూ పాల్గొనవచ్చును, కోర్టు షరతులు వర్తించును.
షెడ్యూల్
1) Door No. 1/236 గల ఇల్లు కడప జిల్లా, కమలాపురం సబ్-డిస్ట్రిక్ట్, యర్రగుంట్ల మండలం, యర్రగుంట్ల గ్రామ పొలంలోని సర్వే నెం. 378/1 an extent of 34.8 Sq. yards మరియు 314 Sq.Ft కి చెక్కుబంది **తూర్పు :** రస్తా, **పడమర :** రామిరెడ్డి సందు రస్తా, **ఉత్తరం:** షబ్బీర్ పీరా ఇల్లు, **దక్షిణం:** మగ్దూం పీరా ఇల్లు.
2) Door No. 1/238 గల ఇల్లు కడప జిల్లా, కమలాపురం సబ్-డిస్ట్రిక్ట్, యర్రగుంట్ల మండలం, యర్రగుంట్ల గ్రామ పొలంలోని సర్వే నెం. 378/1 an extent of 37.3 Sq. yards మరియు 336 Sq.Ft కి చెక్కుబంది **తూర్పు:** రస్తా, **పడమర:** రామిరెడ్డి సందు రస్తా, **ఉత్తరం:** షబ్బీర్ పీరా ఇల్లు, **దక్షిణం:** షబ్బీర్ పీరా ఇల్లు.
3) Door No. 7/25 గల ఇల్లు కడప జిల్లా, కమలాపురం సబ్-డిస్ట్రిక్ట్, యర్రగుంట్ల మండలం, యర్రగుంట్ల గ్రామ పొలంలోని సర్వే నెం. 388/2 an extent of 31.93 Sq. yards మరియు 182 Sq.Ft కి చెక్కుబంది **తూర్పు:** చిన్న సుబ్బిరెడ్డి ఇల్లు, **పడమర:** రస్తా, **ఉత్తరం:** నడిపి సుబ్బిరెడ్డి ఇల్లు, **దక్షిణం:** మగ్దూం పీరా ఇల్లు.
వాయిదా తేదీ : 05-01-2026 వాది తరఫున న్యాయవాది
స్థలము : కమలాపురం సం/- B.NARAYANA REDDY
Advocate, Kamalapuram.

శ్రద్ధాంజలి
బ్రహ్మంగారిమఠం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ దేవస్థానం అభివృద్ధికి కృషిచేసిన శ్రీ ముచ్చర్ల చిన్నవెంకటసుబ్బయ్య గారు 18.12.2025వ తేదీ గురువారం స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...
ఇట్లు : శ్రీ అయ్యప్ప వెంకట సురేష్‌బాబు
ఆర్యవైశ్య సభ అధ్యక్షులు,
శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ దేవస్థానం, బ్రహ్మంగారిమఠం
శ్రీ యాదాల వెంకటసుబ్బయ్య, యువజన సంఘం అధ్యక్షులు
శ్రీమతి ముచ్చర్ల పద్మజ, మహిళా మండలి అధ్యక్షురాలు
శ్రీ ముచ్చర్ల శేషయ్య, AVOPA (అవోపా) అధ్యక్షులు
శ్రీ ముచ్చర్ల కృష్ణ వీరబ్రహ్మం, వాసవి క్లబ్ అధ్యక్షులు

కీ॥శే॥ ముచ్చర్ల చిన్నవెంకట సుబ్బయ్య గారు
శ్రీ వాసవికన్యకా పరమేశ్వరీ దేవస్థానం మాజీ అధ్యక్షులు, బ్రహ్మంగారిమఠం
మరణం : 18.12.2025

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

రిమ్స్ పీజీ విద్యార్థులకు అభినందనలు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ జమున

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో కడప రిమ్స్ కళాశాల పీజీ విద్యార్థులు క్విజ్ పోటీల్లో రెండోస్థానంలో నిలిచారు. ఈ మేరకు గురువారం విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ జమున అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్లు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీచరిత, వెంకటరాముడు, అనిల్‌కుమార్, వంశీకృష్ణ, సందీప్, రవికుమార్ విశాలాక్షి, సురేష్‌కుమార్ తదితరులున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

వేంపల్లె, న్యూస్‌టుడే : వేంపల్లెలోని ఆలయాల్లో గురువారం ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఆర్యవైశ్యులు కన్యకాపరమేశ్వరి అమ్మవారి పల్లకిని మోస్తూ ప్రాకారోత్సవం నిర్వహించారు.

కన్యకాపరమేశ్వరి అమ్మవారి పల్లకిని మోస్తున్న ఆర్యవైశ్యులు

ఉద్యోగ మేళా సద్వినియోగం చేసుకోండి

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే : ఉద్యోగ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి తెలిపారు. గురువారం కడప నగరంలోని తన కార్యాలయంలో ఈ నెల 20న జరిగే ఉద్యోగ మేళా గోడపత్రాలను ఆయన మెప్మా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కమలాపురం నియోజకవర్గంలోని స్వయం సహాయక బృందాల కుటుంబ సభ్యులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో ఏపీడీ ప్రసాద్, కమలాపురం టీఎంసీ ప్రసాద్, సీఎంఎం రాజేశ్వరి, సీవో లావణ్య, ఆర్పీలు పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు తీర్చడంలో ముందుంటా

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రజల కష్టాలు తీర్చేందుకు తమ పార్టీ ముందుంటుందని తెదేపా పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి అన్నారు. గురువారం సింహాద్రిపురంలోని ఆయన ఇంటివద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

సెల్లార్.. నిబంధనలు బేఖాతర్..!

✤ ఆక్రమణకు గురవుతున్న నడకదారులు
✤ నగరంలో పార్కింగ్ సమస్య

కడప నగరపాలక, న్యూస్‌టుడే: నగరంగా రూపుదిద్దుకుంటున్న కడపకు కొత్త సమస్యలు పుట్టుకొస్తున్నాయి. నగరంలో ఇప్పుడిప్పుడే భారీ షాపింగ్ మాల్స్, ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు, హోటళ్లు వెలుస్తున్నాయి. భారీ భవనాల ముందు వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేకంగా సెల్లార్లకు అనుమతి తీసుకుంటున్నారు. కానీ ఆసుపత్రి సెల్లార్లను ల్యాబ్‌లు, పరిపాలనా కార్యాలయాలు ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు.

● షాపింగ్ మాల్స్ సెల్లార్లను పాత సామాన్లను భద్రపరిచే గోదాములుగా మార్చారు. హోటళ్ల సెల్లార్లకు తాళం వేసి ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు.

పార్కింగ్ సెల్లార్‌కు తాళం వేశారిలా..

● ప్రధాన రహదారులు, వాణిజ్య ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య సముదాయాల ముందు ప్లాన్ ప్రకారం వదలాల్సిన పార్కింగ్ స్థలాన్ని వదలడం లేదు. పాదచారులు నడక సాగించడానికి ఏర్పాటు చేసిన దారి ఆక్రమణలకు గురవుతున్నాయి. చిరు వ్యాపారులు రహదారులపైనే వ్యాపారాలు నిర్వహించడంతో రోడ్లు సంత బజారులా తయారవుతున్నాయి.

● నగరంలోని రాజీవ్ మార్గ్‌లో ఒక ఎలక్ట్రానిక్ ఉపకరణాల మాల్ సెల్లార్ పాత వస్తువులతో నిండింది. ఇదే భవనానికి ఎదురుగా ఉన్న బహుళ అంతస్తుల షాపింగ్ సముదాయం సెల్లార్లో దాదాపు పది షాపింగ్ గదులు నిర్మించారు. యర్రముక్కపల్లి కూడలికి సమీపంలోని వైద్యశాల సెల్లార్‌ను ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో పార్కింగ్ స్థలానికి తాళం వేసి ఉంచారు. ఏడురోడ్ల కూడలికి సమీపంలోని మరో వైద్యశాల సెల్లార్లో అనుబంధ వైద్యవిభాగాలను నిర్వహిస్తున్నారు. వన్‌టౌన్ కూడలి నుంచి ట్రంకు రోడ్డులో మట్టి పెద్దపులి విగ్రహం వరకు షాపుల ముందు పార్కింగ్‌కు కావాల్సిన స్థలాన్ని వదలేదు. బీకేఎం వీధి, వైవీ స్ట్రీట్, మునిరావు వీధి, శ్రీరాములు బజారు, ఆర్కేఎం వీధి తదితర ప్రాంతాల్లో పార్కింగ్‌కు స్థలాలు వదలకుండానే వాణిజ్యసముదాయాలను కట్టేశారు.

షాపింగ్‌మాల్ ముందు పాదచారుల నడకదారిపై వాహనాల పార్కింగ్

చర్యలు తీసుకుంటాం

సెల్లార్లకు అనుమతి తీసుకున్న అన్ని భవనాలను పరిశీలించి ఇతర అవసరాలకు వినియోగిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం. వాణిజ్య ప్రాంతాల్లోని దుకాణదారులు వాహనాల పార్కింగ్‌కు కచ్చితంగా స్థలం వదలాలి. లేని పక్షంలో ఆక్రమణదారులుగా గుర్తిస్తామన్నారు.

- శైలజ, సిటీ ప్లానర్, నగరపాలక సంస్థ

సమస్యాత్మక గ్రామాలపై నిఘా

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే : సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచాలని కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పెండ్లిమర్రి పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. కార్యక్రమంలో సీఐ చల్లని దొర, ఎస్సై మోహన్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి పనుల అడ్డగింత

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల మండలం కనంపల్లె గ్రామం వద్ద విజయవాడ-బెంగుళూరు జాతీయ రహదారి నిర్మాణ పనులను గురువారం గ్రామస్థులు అడ్డుకున్నారు. తమకు పొలాలకు వెళ్లే రోడ్డు లేకుండా చేస్తున్నారని వాపోయారు. డీఎస్పీ మురళీనాయక్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.

చెన్నూరులో ప్రజాదర్బార్ నేడు

చెన్నూరు, న్యూస్‌టుడే: చెన్నూరు ఎంపీడీవో సభా భవనంలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి సమక్షంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు.

ఇంధన పొదుపు వారోత్సవాలు

పులివెందుల, న్యూస్‌టుడే: భావి తరాల కోసం ఇంధనాన్ని పొదుపు చేయడం తప్పనిసరి అని పులివెందుల విద్యుత్ శాఖ డీఈ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా గురువారం పులివెందులలో ర్యాలీ నిర్వహించారు. ఏడీఈ గురుమోహన్‌రెడ్డి, ఏఈ విజయలక్ష్మి, జగదీశ్వరరెడ్డి, రమేష్‌రెడ్డిపాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

బిల్టప్, కడప న్యూస్‌టుడే: సమయపాలన పాటించాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని నగరపాలక కమిషనర్ మనోజ్‌రెడ్డి కార్మికులకు సూచించారు. గురువారం నగరంలోని 8, 25వ డివిజన్ ప్రాంతాల్లో పర్యటించారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి

కడప విద్య, న్యూస్‌టుడే : ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కోసం సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి ప్రత్యేక చట్టం తేవాలని ప్రైవేట్ ఉపాధ్యాయ, అధ్యాపక ఐక్య వేదిక సమన్వయకర్త గంగాసురేష్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక జిల్లాపరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ఐక్య వేదిక నాయకులతో కలిసి 'జనవరి 11 వ తేదీ నిర్వహించే సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

విద్యుత్తు నియంత్రిక ధ్వంసం

పులివెందుల: నల్లపురెడ్డిపల్లెకు చెందిన రఘునాథరెడ్డికి బ్రాహ్మణపల్లె సమీపంలో పొలాలున్నాయి. ఇందులోని ట్రాన్స్‌ఫార్మర్‌ను దొంగలు ధ్వంసం చేసి అందులో ఉన్న రాగి తీగలను, ఆయిల్‌ను చోరీ చేశారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం

కడప విద్య, న్యూస్‌టుడే : కడప నగరం బాలాజీనగర్‌లోని శ్రీభాష్యం పబ్లిక్ స్కూల్‌లో గురువారం ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై క్విజ్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో కె.ఈశ్వరప్రసాద్ (9వ తరగతి), ఎం.కల్యాణ్‌కుమార్‌రెడ్డి (9వ తరగతి), డి.దివ్యశ్రీ (8వ తరగతి) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ నాగసుబ్బారెడ్డి, డైరెక్టర్ దేవి, విశ్వనాథం బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

కడప శ్రీభాష్యం పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన క్విజ్‌పోటీలకు హాజరైన విద్యార్థులు

ప్రతిభ చాటిన విద్యార్థులతో కరస్పాండెంట్ నాగసుబ్బారెడ్డి, విశ్వనాథం

నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కడప ఎమ్మెల్యే మాధవి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గురువారం నగరంలోని 14వ డివిజన్ పరిధిలోని మన కడప స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని నిర్వహించారు. కడపలో చెత్తా చెదారం లేకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో దివాకర్, ఉదయ్, మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

■ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఎమ్మెల్యే మాధవి స్వీకరించారు. తన నివాసంలో గురువారం ఆమె ప్రజాదర్బార్ నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

■ నగరంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎమ్మెల్యే సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. సాంకేతికతను వినియోగించుకుని విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు.

■ కడప అసెంబ్లీ నియోజకవర్గంలో 40 మంది లబ్ధిదారులకు రూ.18.67 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మాధవి అందజేశారు.

■ ప్రభుత్వ పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని కోరుతూ ఎమ్మెల్యే మాధవికి ఎస్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుపాకుల మురళి, జిల్లా గౌరవాధ్యక్షులు నాగరాజు, జిల్లా కార్యదర్శి శ్రీరాములు వినతిపత్రం సమర్పించారు.

■ రిమ్స్‌లో తొలగించిన పారిశుద్ధ్య కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకునేలా చర్యలు చేపట్టాలని సీఐటీయూ నాయకులు ఎమ్మెల్యే మాధవికి వినతి పత్రం అందించారు.

సమస్యలు వింటున్న ఎమ్మెల్యే మాధవి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

గిరిజన గ్రామాలు అభివృద్ధి చేయండి

వేంపల్లె, న్యూస్‌టుడే : గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇప్పించాలని రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలిసి పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

సీఎం చంద్రబాబుతో రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ రవికుమార్

విద్యాశాఖ మంత్రికి కృతజ్ఞతలు

పులివెందుల, న్యూస్‌టుడే: ప్రైవేటు విద్యాసంస్థలకు ఆర్థిక భారంగా ఉన్న అగ్నిమాపక సమస్యలను కూటమి ప్రభుత్వం తొలగించిందని, ఇందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భాను ప్రకాష్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ విషయమై ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, పేరాబత్తుల రాజశేఖర్‌లు కలిసి మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారానికి చర్యలు తీసుకున్నారని స్పష్టం చేశారు.

అంతర్జాతీయ పోటీల్లో అధ్యాపకుడి ప్రతిభ

వేంపల్లె, న్యూస్‌టుడే : సౌత్ ఏషియన్ గోల్‌షాట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీడీ రాచవీటి తేజేంద్ర సత్తా చాటారు. నేపాల్‌లో ఈ నెల 16 నుంచి 18 వరకు నిర్వహించిన ఈ పోటీల్లో బంగారు పతకాన్ని అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

జాతీయ పతాకంతో తేజేంద్ర

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

పులివెందుల, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక లాభాలు ఆర్జించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని రాష్ట్ర ప్రకృతి వ్యవసాయం శిక్షకులు సురేష్, మీరాబాయి అన్నారు. గురువారం పులివెందులలోని ఐజీ కార్ల్‌లో ఉన్న వ్యవసాయ కళాశాలలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై వ్యవసాయ శాఖ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతను తెలిపారు. జిల్లా ప్రాజెక్టు మేనేజరు వి.ప్రవీణ్‌కుమార్, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-40, క్యాబేజి-28, క్యారెట్-68, బీన్స్-65, బీట్‌రూట్-40, కీర-40, దోస-40, దొండకాయలు-45, ముల్లంగి-35, అల్లం-60, 80, కాలీఫ్లవర్-38, క్యాప్సికం-70, టమాట-25, మిరపకాయలు-45, వంకాయలు-30, బెండకాయలు-45, బీర-50, కాకర- 50, మటిక్కాయ-45, చిక్కుడు-45, అలసందకాయలు-50, అనపకాయలు-50, ఉల్లిపాయలు-20, 25.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

పోలియో రహిత సమాజమే ధ్యేయం

పులివెందుల, న్యూస్‌టుడే: పోలియో రహిత సమాజం కోసం పాటుపడాలని పులివెందుల పురపాలక ఛైర్మన్ వరప్రసాద్ అన్నారు. గురువారం పులివెందులలోని బాకరాపురంలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వీరపునాయునిపల్లె: పోలియో రహిత సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని మండల వైద్యాధికారి మహమ్మద్ తాహా అన్నారు. ఈ నెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో కార్యక్రమంపై అవగాహన కల్పించారు.

భవిత కేంద్రాలు దివ్యాంగులకు వరం

వల్లూరు, న్యూస్‌టుడే: దివ్యాంగుల పిల్లలను భవిత కేంద్రాలకు సక్రమంగా తీసుకొచ్చి వారిలో మానసిక వికాసాన్ని పెంచాలని ఎంఈవో కరిముల్లా చెప్పారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గురువారం వల్లూరులోని భవిత కేంద్రంలో వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో2 విజయారెడ్డి, లక్ష్మిప్రసన్న, అలివేలమ్మ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు ఉద్యమిద్దాం

వేంపల్లె, న్యూస్‌టుడే : పోరాటాల ద్వారానే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమవుతాయని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం యూటీఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ నెల 21న మైదుకూరులో నిర్వహించే జిల్లా కౌన్సిల్ సమావేశాల్లో ఉపాధ్యాయ సమస్యలను చర్చించి కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: విద్యార్థులు వైవిధ్యంగా రాణించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈవోలు బి.లావణ్య, వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. ఒంటిమిట్ట జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విభిన్నంగా రూపొందించిన నమూనాలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. హెచ్ఎంలు రవికుమార్, జమాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కమలాపురం : స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ఎంఈవో బేబి, పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మీ విద్యార్థుల ప్రదర్శనలను తిలకించారు.

జిల్లా స్థాయి ఎంపికైన విద్యార్థులతో కమలాపురం ఎంఈవో బేబి

నైపుణ్యాభివృద్ధితోనే కొలువులు

కడప ఏడురోడ్లు: నైపుణ్యాభివృద్ధితోనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు సాధించవచ్చని శ్రీనివాస ఇంజినీరింగ్ అటానమస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాగరాజా పేర్కొన్నారు. నాలుగో ఏడాది బీటెక్ విద్యార్థులకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహకారంతో ఐసీటీ అకాడమీ గత మూడు వారాలుగా సాఫ్ట్‌వేర్ నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. గురువారం శిక్షణ ముగింపు సందర్భంగా కళాశాల ఛైర్మన్ శ్రీనివాసులు నైపుణ్య శిక్షణా తరగతులను ప్రతి ఏడాది తప్పనిసరిగా నిర్వహిస్తూ ఉద్యోగాలు వచ్చేలా చూస్తున్నారన్నారు. జోయల్, సతీష్‌కుమార్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈడీ సెల్ సమన్వయకర్త మదన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యాలపై కంప్యూటర్‌లో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు

క్రిస్మస్ ముందస్తు వేడుకలు

కడప చిన్నచౌకు, కమలాపురం: కడప రిమ్స్ ఠాణాలో సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఠాణాలోని సిబ్బంది పిల్లలతో కేకు కోయించారు. ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్సై సుభాష్‌చంద్రబోస్ సిబ్బంది ఉన్నారు. కమలాపురంలోని నిస్సీ చర్చిలో ముందస్తు వేడుకలు నిర్వహించారు.

కంది పంట పరిశీలన

కమలాపురం: ఐసీజీవి 21333 కంది రకంతో 130 నుంచి 140 రోజుల్లో అధిక దిగుబడినిస్తోందని ఊటుకూరు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చదిపిరాళ్లలో శాస్త్రవేత్తలు సునీల్‌కుమార్, శ్రీవల్లితో కలిసి కంది, శనగ, కుసుమ పంటలను పరిశీలించారు.

ప్రజా ఫిర్యాదులను సత్వరం పరిష్కరించండి

పులివెందుల, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్‌కు వచ్చే సమస్యలను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ తెలిపారు. గురువారం పులివెందులలోని జేఎన్‌టీయూ కళాశాలలో సీసీటీఎన్ కింద సబ్ డివిజనల్ పరిధిలోని సీఐలకు, ఎస్ఐలకు, సిబ్బందికి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. ప్రతి ఒక్క ఫిర్యాదును స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. పులివెందుల గ్రామీణ సీఐ ఎన్వీ రమణ, ఎస్ఐ తిమోతి, మండలాల ఎస్ఐలు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పులివెందుల డీఎస్పీ మురళీనాయక్

మట్టి అక్రమంగా తరలిస్తుంటే నిద్రపోతున్నారా?

రెవెన్యూ అధికారులపై తెదేపా నాయకుల ఆగ్రహం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మట్టి అక్రమంగా తరలిస్తే మీరేం చేస్తున్నారని రెవెన్యూ అధికారులపై తెదేపా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప-రేణిగుంట జాతీయ రహదారి పక్కనే గుట్ట నుంచి ఎలాంటి అనుమతి లేకుండా కొందరు యంత్రాలతో తవ్వేసి టిప్పర్లతో అడ్డగోలుగా రవాణా చేస్తున్నారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు జడ్పీటీసీ సభ్యుడు అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డి పలుమార్లు ఫిర్యాదు చేసినా అక్రమ తవ్వకాలు ఆపలేదు. ఈ నేపథ్యంలో మంటపంపల్లె ఎంపీటీసీ సభ్యుడు సుంకేసుల బాషా, మైనార్టీ నాయకుడు కరముల్లా మహింబాషా, తదితరులు గురువారం అక్కడికి చేరుకుని అక్రమంగా మట్టి తవ్వకాలు ఎలా చేస్తారని తీసుకెళ్తున్న టిప్పర్లను అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న గెడ్డం వెంకటసుబ్బారెడ్డి అక్కడికి చేరుకుని మట్టిని తీసుకెళ్తున్న తమ టిప్పర్లను ఎలా అడ్డుకుంటారంటూ ఎంపీటీసీ సభ్యుడు బాషాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మట్టి దోపిడీ చేస్తుంటే మీరెందుకు అడ్డుకోలేదని వీఆర్వో శ్రీనివాసులు, తహసీల్దారు దామోదర్‌రెడ్డిపై ఎంపీటీసీ బాషా చరవాణిలో నిలదీశారు. వీఆర్వో శ్రీనివాసులు అక్కడికి చేరుకుని మాట్లాడారు. తాను అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఆ తర్వాత టిప్పర్లను అక్కడి నుంచి పంపించారు.

మట్టి అక్రమంగా తరలిస్తున్న టిప్పరును అడ్డుకుంటున్న నాయకులు

అంకిత భావంతో వైద్యసేవలందించండి

పట్టాలు అందుకున్న విద్యార్థులు

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : అంకిత భావంతో ఫిజియోథెరపిస్టులు రోగులకు సేవలందించాలని డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో, కడప జీజీహెచ్ డాక్టర్ ఆనంద్ మోహన్‌రావు అన్నారు. గురువారం సీకేదిన్నె మండల పరిధిలోని రామిరెడ్డి ఫిజియోథెరపీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారికి పట్టాలు పంపిణీ చేశారు. కొత్తగా కళాశాలలో చేరిన వారికి ఆహ్వానం పలికారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యుగందర్, కరస్పాండెంట్ గౌతమ్‌రెడ్డి, కార్యదర్శి సుబ్బారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తాం



ఒంటిమిట్టలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న నాయకులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలను వైఎస్సార్ కడప జిల్లాలోనే కొనసాగించాలని చేస్తున్న ఉద్యమాన్ని రానున్న రోజుల్లో మరింత ఉద్ధృతం చేస్తామని నాయకులు తెలిపారు. ఒంటిమిట్టలో 13వ రోజు గురువారం ఐకాస నాయకులు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు.

సిద్దవటం : గత వైకాపా ప్రభుత్వ జిల్లాల విభజనలో రాయచోటి జిల్లా కేంద్రంగా కాకుండా రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించి ఉంటే ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలకు ఇటువంటి కష్టాలు ఉండేవి కావని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్‌రెడ్డి విమర్శించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట 9వ రోజు మండల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి ఆయన మద్దతు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE ADDI. SENIOR CIVIL JUDGE, KADAPA
I.P. No.76 of 2025

Between:
Shaik Kalesa Valli, Son of Shaik Masthan Valli, residing at 9/185-2, Ukkayapalli Village, Patha Kadapa Post, Kadapa Corporation, Kadapa District. **...Petitioner**

AND

1. Garla Narasimha Reddy, residing at D.No.37/1053-A, Nehru Nagar, Chinna Chowk, Kadapa City. 2. Venugopal, residing at IV Floor, Prashanthi Towers, Near Nehru Park, Kadapa City. 3. Radha Krishna, residing at D.No.41/1496-2, Sankarapuram, Kadapa City. 4. Bommapati Siva Narayana, Sahil Solution, Sun Direct Office, Near Dr.Khaleel Basha Hospital Street, Kadapa City. 5. Yogi, Father's name not known, residing at Park Street, Chennuru Village and Mandal, Kadapa District. 6. Mallaiah, Father's name not known, residing at Kondayapalli Village, Nehru Nagar, Kadapa City. 7. Krishna Reddy, residing at Sabhapathi Street, Co-Operative Colony, Kadapa City. 8. Thotakuri Hari Prasad, residing at D.No.36/65-1-1, Chinna Chowk, Kadapa City. 9. Devendhar, residing at Pushpagiri Road, Upprapaili Village, Chennuru Mandal, Kadapa District. **...Respondents**

GENERAL PUBLIC NOTICE

The above named Petitioner / Debtor filed the above I.P. to declare him as an Insolvent and to discharge him from A schedule liabilities. If any person having objections, appear on **22.12.2025** before the above named Hon'ble Court at about 10:30 A.M. either in person or through their authorized counsel, failing which the matter will be decided as Exparty.

//BY Order of the Court//

Sri **A.VENKATESH,** B.Tech., LL.B.,
Advocate, KADAPA, Mobile No.98482 34686.

పబ్లిక్ నోటీసు

నా కక్షిదారులైన ముడమాల బాలమునిరెడ్డి, జొన్నలగడ్డ శివప్రసాద్, కాకర్ల లక్ష్మీదేవి మరియు మాదిరెడ్డి కృష్ణారెడ్డి వారలు రాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కడప వారి కోర్టులో O.S.No. 880/2024 దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ఈ క్రింద కనపరిచిన షెడ్యూలు దాఖలా I.A.No. 515/2024లో ఇంజంక్షన్ పొలించియున్నారు. ప్రస్తుతం కొంతమంది వ్యక్తులు సదరు షెడ్యూలు దాఖలా S.No.11ను తప్పుడు సర్వే నెంబర్లు వేసి ఇతరులకు అమ్మజూపుతున్నారని తెలియవచ్చినది. అట్లా ఎవరైనా అమ్మినా లేక కొనినా సదరు అమ్మకం చెల్లనేరదు. పిమ్మట నా కక్షిదారులు తీసుకొనబోయే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని తెలియజేయడమైనది.

SCHEDULE:- Vacant site of an extent of Ac. 8.83 cents out of Ac. 2.00 cents or 0.810 Hectares in Circar Punji D.No.11 of Ramarajupalli Village and Gram Panchayat, Kadapa City and Kadapa District, within the following Boundaries.
EAST : Land belongs to Sivashankar, **WEST :** Land belongs to Vallamkondu Sandeep Kumar, **NORTH:** Land belongs to others, **SOUTH:** Land belongs to Krishna Kumar. With all easementary rights.

Sd/- **P.S. BALA SUBRAHMANYAM,** B.Com. B.L.
ADVOCATE, LI.G.H-II, APHB COLONY, KADAPA.
Cell: 9440174160, 9398897319.

(c) eenadu